ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 5
10 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
2-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

### బీహార్ నర్తకుల ప్రతిభ

న్యూఢిల్లీ, జనవరి 31—ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాలలో జరిగిన జానపద నృత్యాలలో పాల్గొన్న జట్టులలో బీహార్‌కు చెందిన ధాంగర్ల జట్టుకు ప్రథమ బహుమతి ఇవ్వబడింది. ప్రథమ బహుమానం బీహార్‌కు లభించడం ఇది రెండవసారి. ధాంగర్ల జట్టు కరమ్ నృత్యం చేసింది. ఇరవై ప్రాంతాలకు చెందిన జట్లు ఈ నృత్యోత్సవంలో పాల్గొన్నవి.

# కృత్రిమ ఉపగ్రహ ప్రయోగంలో అమెరికాచేకూడా విజయసాధన

## శుక్రవారం రాత్రి 30 పౌనుల గోళాన్ని రోదసిలోనికి పంపించినట్టుగా ప్రకటన

### 90 నిమిషాలకొకసారిచొప్పున భూమండలం చుట్టూ ప్రదక్షిణం

#### సుమారు 700 మైళ్ల ఎత్తున 2½ నుంచి 10 ఏళ్ల వరకు తిరుగుతూ వుండగలదట

కేప్‌కనవెరాల్ (ఫ్లోరిడా), ఫిబ్రవరి 1—

తొలి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం అమర్చబడిన "జూపిటర్-సి" రాకెట్‌ను అమెరికా నిన్న రాత్రి ఇచ్చటి రాకెట్ ప్రయోగ స్థావరంనుంచి జయప్రదంగా రోదసిలోనికి పంపింది.

ఈ ఉపగ్రహం ఇప్పుడు 90 నిమిషాలకు ఒకసారి చొప్పున భూమండలం చుట్టూ సుమారు 700 మైళ్ల ఎత్తున ప్రదక్షిణాలు చేస్తున్నట్టు ప్రకటించబడింది.

ఈ కృత్రిమ ఉపగ్రహం బరువు దాదాపు 30 పౌనులు.

అమెరికన్ సైనిక శాఖచే నిర్మించబడిన బ్రహ్మాండమైన ఈ రాకెట్ తన అగ్ర భాగంలో అమర్చబడిన కృత్రిమ ఉపగ్రహం సమేతంగా నిన్న రాత్రి దాదాపు 10-45 గంటలకు (స్థానిక కాలమానం; ఇండియా కాలమానం ప్రకారం శనివారం ఉదయం 9-18 గంటలు) చిమ్మచీకట్లను చీల్చుకుంటూ, అగ్ని జ్వాలలను చిమ్ముకుంటూ ఆకాశపు లోతుల లోనికి ఎగసిపోయింది.

"ఎక్స్‌ప్లొరర్" అని నామకరణం చేయబడిన ఈ తొలి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం ఫిరంగి గుండు ఆకారంలో రూపొందించబడింది. ఇది రాకెట్ కట్ట కడపటి అంచె రాకెట్‌లో అమర్చబడి దాని సమేతంగా సుమారు 90 నిమిషాల కొకసారి చొప్పున భూప్రదక్షిణాలు చేస్తున్నది.

రష్యా తన తొలి కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి పంపిన సరిగా పదిహేడు వారాలకు, ఈ అమెరికన్ ఉపగ్రహం అంతరిక్షంలోనికి ప్రయోగించబడింది.

మరి రెండు గంటల అనంతరం, ఈ ఉపగ్రహం జయప్రదంగా భూగోళం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నట్టు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రకటించాడు.

ఈ క్రొత్త కృత్రిమ ఉపగ్రహం నేటి ఉదయం సరిగా 9—25 గంటలకు (ఇండియా కాలమానం) భూ ప్రదక్షిణాలను ప్రారంభించినట్టు వాషింగ్టన్‌నుంచి అధికారరీత్యా ప్రకటించబడింది.

నిన్న ఉపగ్రహాన్ని ప్రయోగించే ముహూర్తం సమీపిస్తున్న కొద్దీ ఇక్కడ ఉద్రిక్తత క్రమంగా హెచ్చునారంభించింది.

సరిగా నిర్ణీత ముహూర్తంలో ఇది రోదసిలోనికి విడిచిపెట్ట బడడంతోనే రాకెట్ అడుగు భాగంనుంచి బ్రహ్మాండగా అగ్ని జ్వాలలు ఒక్కుమ్మడిని విరజిమ్మబడ్డాయి. అంతట అది, దానిని నిల్పివుంచిన చట్రాన్ని విడిచి నెమ్మదిగా ఆకాశంలోనికి లేచి క్రమక్రమంగా వేగాన్ని హెచ్చించుకుంటూ దిక్కులు పిక్కటిల్లే మహాధ్వనితో రోదసిలోతుల లోనికి దూసుకుపోయింది.

రాకెట్ వెనుక భాగంనుంచి వెడలగ్రక్కబడుతున్న మంటల కాంతితో అంధకార బంధురంగా వున్న ఆకాశమంతా దేదీప్యమానమైంది. క్రిందుగా వున్న మేఘాలు నారింజపండు రంగుతో వెలుగొందాయి.

ప్రయోగం జరిగిన దాదాపు ఒక నిముషం సేపటికి ఈ రాకెట్ ఆకాశపు లోతులలోని గాఢాంధకారంలో అదృశ్యమైపోయింది.

అంతట, 70 అడుగుల నిడివిగల ఈ రాకెట్ ప్రయోగం అత్యంత జయప్రదంగా జరిగినట్లు అనుభవజ్ఞులైన పరిశీలకులు తెలియజేశారు.

ద్వితీయ ప్రపంచ మహాయుద్ధ కాలంలో లండన్‌పై దాడి జరపడానికి నాజీ "వి—2" రాకెట్‌ను రూపొందించిన జర్మన్ శాస్త్రజ్ఞుల సహాయ సహకారాలతో ఈ "జూపిటర్" రాకెట్ నిర్మించబడింది. దీనిని నిన్న కేప్ కనవెరాల్ రాకెట్ ప్రయోగ స్థావరపు పరిశోధన కేంద్రాధిపతి డాక్టర్ ఎర్నెస్ట్ స్టూలింగర్ బటన్ నొక్కడం ద్వారా స్వయంగా ప్రయోగించాడు.

ఇక్కడకు సమీపంలోని సముద్ర తీరంలో వుండి పత్రికా విలేకరులు ఈ అద్భుత దృశ్యాన్ని కళ్లారా వీక్షించారు.

ఈ కృత్రిమ ఉపగ్రహపు పరిభ్రమణమార్గం భూమధ్యరేఖకు 40 డిగ్రీలకోణంలో వుంటుంది. ఇది ప్రపంచంలో జనాభా ఎక్కువగా ఉండే ప్రాంతాలమీదుగా పరిభ్రమిస్తూ వుంటుంది.

ఈ కృత్రిమ ఉపగ్రహం భూలోకానికి తిరిగి రాదు. దీని శక్తి తగ్గిపోవడంతోనే ఇది దిగజారి సాంద్రమైన వాయుమండలపు పొరలలో ప్రవే

(మిగతా 2 వ పేజీలో)



జనవరి 30 వ తేదీన మృతవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంలో రాజ్‌ఘాట్ కు వెళ్ళి గాంధీజీ సమాధికి పుష్పాంజలి ఘటించిన తర్వాత ప్రెసిడెంట్ ప్రసాద్ దేశ స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన వీరవరులకు జోహారు చేశారు

### అలవాటువల్ల జరుగుతున్న పొరపాటు సవరణ

న్యూఢిల్లీ, జనవరి 31—దేశస్వాతంత్ర్యలబ్ధికి పూర్వం ఇండియాలో వున్న వివిధ రైల్వే మార్గాలు విదేశ కంపెనీల యాజమాన్యంలో వుండడంవల్ల అప్పటి నుంచి ఒక రైల్వే మరొక రైల్వేను "ఫారెన్" (విదేశ) రైల్వేగా వ్యవహరించడం, తన రైల్వేకు సంబంధించిన ప్రసక్తి వచ్చినప్పుడు "హోమ్" (సొంత) రైల్వే అని వ్యవహరించడం పరిపాటిగా వుంది. స్వాతంత్ర్య సంసిద్ధికి పూర్వం అనుసరించబడుతున్న ఈ విధానం ఇప్పటికీ అమలులో వున్నందున, దీనిని వెంటనే విరమించాలని రైల్వేబోర్డు ఉత్తరువు చేసింది.

సౌలభ్యంకోసం ఇంతవరకు "ఫారెన్" రైల్వే అని వ్యవహరించబడుతున్న వానిని ఇతర రైల్వేలు అని వ్యవహరించవచ్చునని కూడా సూచించింది.

కొన్ని రాష్ట్రాలలోని కొన్ని బ్యాంకుల వ్యాపారాన్ని స్టేట్ బ్యాంకు తీసికొనడానికి అధికారమివ్వగల బిల్లు ఫిబ్రవరి 10 వ తేదీ పార్లమెంట్‌లో ప్రతిపాదించబడగలదు.

## "కాశ్మీర్ విషయంలో అబ్దుల్లా వైఖరి దేశద్రోహకరం"

### ఇండియా రక్షణ మంత్రి శ్రీ మీనన్ ప్రకటన

#### యూనియన్‌లో చేరిన తర్వాత విడిపోయే అవకాశం రాజ్యాంగంలో లేదని స్పష్టీకరణ

(మా బొంబాయి కార్యాలయంనుంచి) బొంబాయి, జనవరి 31—

ఇండియాలో కాశ్మీర్ లీనీకరణపై తుది నిర్ణయం జరగలేదంటూ యిప్పుడు ప్రస్తావించేవారు ముందు బయటకు పోయి మన శత్రు శిబిరంలో బాహాటంగా చేరవచ్చునని ఇండియా రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు యిక్కడ పేర్కొన్నారు.

బొంబాయిలో కొత్తగా ఏర్పడ్డ కాశ్మీర్ కమిటీ తాజ్‌మహల్ హోటల్‌లో జరిపిన తొలి సమావేశంలో ప్రసంగిస్తూ షేక్ అబ్దుల్లా చేస్తున్న ప్రసంగాలను పేర్కొని ఒకప్పుడు లీనీకరణకు సమ్మతించిన వారు యిప్పుడు వెనుతీయజాలరని, "యిప్పుడు వారు మాట్లాడేది దేశద్రోహకరమైన"దని శ్రీ మీనన్ వక్కాణించారు.

ఇండియా రాజ్యాంగంలో దేశం నుంచి విడిపోవడానికి అవకాశం లేదని, ఇండియాలో తన చేరికను కాశ్మీర్ యిప్పుడు ఉపసంహరించుకొనడమే జరిగితే అది దేశం సర్వసత్తాక ప్రతిపత్తికి భంగకరం కాగలదని శ్రీ మీనన్ నొక్కి చెప్పారు.

అటువంటి పరిస్థితి దేశ వ్యవస్థకు ప్రాతిపదిక యైన కుల మత వర్ణ విచక్షణ లేని రాజ్యమన్న లక్ష్యానికి కూడా భంగకరమని, కాశ్మీర్ సమస్య మొత్తం దేశం సమస్య అనీ, కాగా దేశంలోని ఏ భాగమూ చీలిపోకుండా జాగ్రత్తగా చూస్తూ వుండడం అవసరమనీ శ్రీ మీనన్ అన్నారు.

"కాశ్మీర్ లీనీకరణ తుదిసారిగా జరిగింది. భారత రాజ్యాంగం అక్కడ దేశంలోని తదితర ప్రాంతా లన్నిటిలో వలెనే అమలు జరుగుతూ వుంది" అని ఆయన ఉద్ఘాటించారు.

ఇటీవల కొందరు చేస్తున్న ప్రకటనలు దేశంలోని అధిక సంఖ్యాకులైన ముస్లిములలో ఉద్రిక్తత, ఆందోళన కలిగించడానికే ఉద్దేశించ బడినవని శ్రీ మీనన్ అన్నారు.

కాశ్మీర్ విషయమై ప్రజలకు భోగట్టాను సేకరించి అందజేసే అభిప్రాయంతోనే కాశ్మీర్ కమిటీ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. కె. షా ఛైర్మన్‌గా ఏర్పాటు చెయ్యబడింది.

**బక్షీ వైఖరి**

వివత్కరమైన ప్రచారం జరుగుతున్న సమయంలో బక్షీ ఘులాం మహమ్మద్, కాశ్మీర్ ప్రజలు క్రిందటి వారంలో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఇండియా పట్లనే తమ విశ్వాసాన్ని వెలిబుచ్చుతూ అవలంబించిన వైఖరిని రక్షణ మంత్రి పేర్కొని ప్రశంసించారు.

గత 20 సంవత్సరాలుగా కాశ్మీర్ కని ఎరుగని వాతావరణంలో శ్రీనగర్ ప్రజలలో సగంమందికి పైగా ఇండియాలో కాశ్మీర్ చేరి కిక శేదన్న శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ పునరుద్ఘాటించగా వినడానికి హాజరైనారని శ్రీ మీనన్ వక్కాణించారు.

"ఈ సమావేశంలో ఇండియాలో కాశ్మీర్ చేరిక పూర్తిగా స్థిరపడినట్లే అని, దానికి తిరుగు లేదని, ఆ విషయాన్ని తిరగతోడడానికి అవకాశం లేదని కాశ్మీర్ ప్రధాని అన్నారు. కాశ్మీర్ లీనీకరణను ముందు ఒప్పుకొని, యిప్పుడు అదే తుది నిర్ణయం కాదనడం దేశద్రోహకరమైన చర్య అని కూడా బక్షీ ఘులాం మహమ్మద్ వక్కాణించారు. బక్షీ ఘులాం మహమ్మద్ ఈవిధంగా స్పష్టీకరించడం హర్షనీయం" అని శ్రీ మీనన్ అన్నారు.

పాకిస్తాన్ నుంచి, ఉత్తర వర్గాల నుంచి కొన్ని సందర్భాలలో మన పక్షంవారే చేస్తున్న సహాయాన్ని పురస్కరించుకొని, కాశ్మీర్ విషయంలో జరుగుతున్న దుష్ప్రచారానికి బక్షీ ఘులాం మహమ్మద్ నాయకత్వంలో కాశ్మీర్ జాతీయసభ ఎంతమాత్రం ఆందోళన పడకపోవడాన్ని శ్రీ మీనన్ ప్రశంసించారు.

శ్రీ మీనన్ ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు:

"ఈవిధంగా ప్రచారం సాగుతున్నప్పటికీ కాశ్మీర్‌లో ప్రభుత్వం యథాతథంగా తన కృషిని కొనసాగిస్తూ వుంది. ఈ ప్రభుత్వ పరిస్థితి దుర్బలం కావడం కంటె పాకిస్తాన్‌కు కావలసినదేమీ లేదు. పది సంవత్సరాలనాటి క్రితం కంటె నేడు కాశ్మీర్‌లో ఆరు నుంచి పది రెట్లు ఎక్కువగా ప్రజలకు ఆరోగ్య, విద్యా సౌకర్యాలు కలిగాయి. ప్రజల జీవన ప్రమాణం చక్కబడ్డది. యాత్రికులై అనేకమంది వస్తున్నారు. ఆటు 'ఆజాద్ కాశ్మీర్'లో వందలాది ప్రజలు జైలులో వున్నారు. అక్కడ స్థిరమైన ప్రభుత్వ మంటూ ఏదీ లేనే లేదు.

"విధ్వంసక చర్యలు, దౌర్జన్యాలు జరిపించడం ద్వారా కూడా కాశ్మీర్ ప్రజలను లొంగదీసుకోడానికి పాకిస్తాన్ యత్నిస్తున్నది. బాంబులు ప్రయోగించబడిన సంఘటనలు ఎన్ని జరిగినవో నేను తు. చ. తప్పకుండా చెప్పలేను కాని అవి మూడు అంకెలు దాటి వుంటాయి. ప్రతి సందర్భంలోను కూడా ఉద్రిక్తత రేపడానికి, కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి మాత్రమే ప్రయత్నం జరిగింది.

"కాశ్మీర్ విషయంలో చర్చలు జరిపే నిమిత్తం డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం ఇండియాకు వచ్చాడు. కాశ్మీర్ నిస్సైన్యీకరణను గురించి ప్రస్తావన కూడా వచ్చింది. అయితే వీటి కన్నిటికీ మన సమాధానం ఒక్కటే. పాకిస్తాన్ దురాక్రమణ ముందు రద్దు కావాలి. పాకిస్తాన్ సైన్యాలు కాశ్మీర్ నుంచి పూర్తిగా తొలగించబడాలి. అప్పుడు కాని కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మార్గం కుదరదు.

"పాకిస్తాన్ బలాల ఉపసంహరణ, అంటే దగ్గరలోనే వున్న అబ్బోటాబాద్‌కుగాని, సరిహద్దు వెలుపల వున్న మరొకచోటుకుగాని కాదు. పాకిస్తాన్ సిబ్బంది, సాధన సంపత్తి, ఉద్యోగులు అన్నీ కూడా పూర్తిగా తొలగించబడి, ఇండియాకు చేరి పాకిస్తాన్ ప్రస్తుతం ఆక్రమించుకొని వున్న భాగం పూర్తిగా ఏదిరిసేయ బడటం జరగాలి.

"దీనికి కారణం ఒక్కటే. ఆ ప్రాంతంలో చైనాతో, ఆఫ్ఘనిస్తాన్‌తో, రష్యాతో, పాకిస్తాన్‌తో మన సరిహద్దు వున్నది. మొదటి మూడు దేశాల విషయంలోను మనకు తగవు లేదు. ఈ సమష్టి సరిహద్దులు, లేదా అంతర్జాతీయ సరిహద్దులు పాకిస్తాన్ ఆక్రమణవల్ల గాని, ప్రచారంవల్ల గాని రేగదగు సంఘర్షణలకు రంగం కారాదనే మా కోరిక.

**దురాక్రమణ పరులతో పరిష్కార ప్రసక్తి లేదు**

"ఇండియా మతంతో నిమిత్తం లేని రాజ్యమన్న మన ఆదర్శానికి భిన్నంగా పాకిస్తాన్ ప్రచారం సాగిస్తున్నది. కొందరు—మన వారే కూడా ఇండియా ఏదో ఒక విధంగా కాశ్మీర్ విషయమై పాకిస్తాన్‌తో పరిష్కారం కుదుర్చుకోవాలంటూ వుంటారు. దురాక్రమణ పరులతో పరిష్కారం ప్రస్తావన రాదు.

"కాశ్మీర్ విషయంలో ప్రజలకు సరియైన భోగట్టా అందజేయడానికి ఒక సంస్థ ఏర్పడవలసిన అవసరం వున్నది. ఇండియా వాదం సక్రమమైనది కనక దాని విషయం వివరించవలసిన పనిలేదని దేశంలో కొందరు భావిస్తున్నారు. అయితే అవతలివైపు (పాకిస్తాన్) నుంచి సాగే ప్రచారం మరి ఎక్కువ విషపూరితంగా వుంటున్నందున వాస్తవిక విషయాలను విపులంగా సమీకరించవలసిన ఆవశ్యకత ఏర్పడుతున్నది.

"మిత్రరాజ్యసమితి బలాలు ఆక్రమిత కాశ్మీర్ లో దిగడం సముచితం కాగలదా అని మమ్ము అడిగారు. మేము ఆ ప్రాంతం—42,000 చదరపుమైళ్ల మేర పాకిస్తాన్ ఆక్రమణలో వున్నదని, అది కూడా ఇండియాలోని భాగమేనని, అక్కడకు సేన లేవీ పంపబడరాదనీ చెప్పాము.

"తన సాయుధ బలాలను ఆట్టే పెట్టవలసిన పద్ధతిని గురించి ఇండియాకు, మిత్రరాజ్యసమితిగాని, మరెవ్వరికీ గాని చెప్పే అధికారం ఏమీలేదు. మీ సైన్యాలను ఇలా ఉంచండి—అలా వుంచండి అని ఎవరైనా నాతో చెప్పితే రక్షణశాఖ మంత్రి బాధ్యత నిర్వహిస్తున్న నేను ఇండియా రక్షణ మాటేమిటని అడుగుతాను. కాశ్మీర్ సమస్య వేరే విషయం. డాక్టర్ గ్రాహం ప్రస్తుతం యిక్కడ వున్నాడు. కాశ్మీర్‌ను నిస్సైన్యం చెయ్యడం అవసరమని మాకు తెలియజేయబడుతున్నది. నిజమే. కాని ఆ పని చెయ్యవలసినది పాకిస్తాన్, ఇండియా కాదు.

**అపోహ**

"కొన్ని సమయాలలో 'మన ప్రజలే' కాశ్మీర్‌లో ఇండియా సైనిక సన్నాహం విశేషమైన వ్యయభారాన్ని తెచ్చిపెట్టినదని భావిస్తూ వున్నారు. ఇది సరియైన అభిప్రాయం కాదు. ప్రచ్ఛన్న యుద్ధంలోను, ప్రజలు ప్రచ్ఛన్న యుద్ధం సాకున ఆయుధాలు సమకూర్చుకొనడంలోను మాత్రమే నిజమైన భారం వున్నది.

"పాకిస్తాన్ సైన్యాలు మనకు వ్యతిరేకంగా నిలిచివున్నవి. మనం అందరమూ కూడా యుద్ధాన్ని ఏవగించుకొంటున్నాము. అయితే మన భూభాగంలో ప్రతి అంగుళం మేరను కాపాడుకొనడానికై పోరి తీరుతాము.

(మిగతా 2 వ పేజీలో)

### బక్షీఘులాం మహమ్మద్

#### ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 31—కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ నేటి ఉదయం జమ్మూనుంచి ఇక్కడికి వచ్చాడు.

1958—59 సంవత్సరంలో కాశ్మీర్‌లో ద్వితీయ ప్రణాళిక కింద అమలు జరగవలసిన కార్యక్రమాలను గురించి ఈయన ప్లానింగ్ కమిషన్ సభ్యులతో చర్చిస్తారు.

ఢిల్లీ రైల్వేస్టేషన్‌వద్ద అనేక వేలమంది ప్రజలు కాశ్మీర్ ప్రధానికి స్వాగత మిచ్చారు.

గత మాసంలో షేక్ అబ్దుల్లా డిటెన్షన్ నుంచి విడుదల చేయబడిన తర్వాత కాశ్మీర్ ప్రధాని ఢిల్లీ రావడం ఇదే మొదటిసారి.

## అబ్దుల్లా అసలు రంగు

### కాశ్మీర్ స్వయం నిర్ణయాధికారాన్ని సమర్థించని రాజ్యాలను తమ శత్రువులుగానే పరిగణించాలట

శ్రీనగర్, జనవరి 31—

కాశ్మీర్ స్వయం నిర్ణయాధికారాన్ని సమర్థించని రాజ్యాలు-మా పొరుగు రాజ్యాలైనా మాకు శత్రు రాజ్యాలే. దానిని సమర్థించే రాజ్యాలు ప్రాక్పశ్చిమ ప్రపంచ కూటాలలో దేనికి చెందినప్పటికీ మాకు మిత్ర రాజ్యాలు" అని షేక్ అబ్దుల్లా నేడు యిక్కడ హజరత్ బల్ మందిరం దగ్గర జరిగిన సమావేశంలో పేర్కొన్నాడు.

దురాక్రమణ జరిపిన ఆరోపణనుంచి పాకిస్తాన్‌ను తప్పించడానికియత్నిస్తూ, ఇండియానే నిరసించడానికి పూనుకొనడం ద్వారా, డిటెన్షన్ నుంచి విడుదల పొందిన తర్వాత సాగిస్తూ వచ్చిన ప్రసంగాల ధోరణిని షేక్‌అబ్దుల్లా మరికొంత ముందుకు తీసుకు వెళ్లాడని పరిశీలకులు తలపోస్తున్నారు. నేటి ప్రసంగంలో ఇండియాను 'శత్రువు' గాను, పాకిస్తాన్‌ను 'మిత్రుని' గాను భావించాలనే షేక్ అబ్దుల్లా తన అనుచరులకు సూచించాడని కూడా పరిశీలకులు తలపోస్తున్నారు.

స్వయం నిర్ణయాధికారాన్ని గురించి పేర్కొంటూ షేక్ అబ్దుల్లా ఈ విధంగా అన్నాడు:

"నిన్నటి వరకు ప్రపంచం ముందు ప్రజలందరికీ స్వయం నిర్ణయాధికారం యివ్వబడాలని ఇండియా ఘోషిస్తూ వచ్చింది. కాశ్మీర్ ప్రజలు ఈ హక్కు ననుభవించి, తమ భవిష్యత్తును తామేనిర్ణయించుకొనడానికి వీలులేకుండా ఇండియా యింతలోనే భిన్నమైన వైఖరి నవలంబింపవలసిన పని ఏమి?

"ఇండియాలో ముఖ్యంగా పత్రికలు—కులతత్వవాదిగానన్నువిమర్శిస్తున్నాయి. ఎవరైనా కుల తత్వవాదో, కాదో నిర్ణయించడానికి కొన్ని ప్రమాణా లుండాలి. వైనారితీలను, నాటి నాయకులే వదిలివేసిన సమయంలో వారిని కాపాడిన నా చర్యలే నేను కుల తత్వవాదినో కానో నిర్ణయించగలవు. జమ్ములోను, ఇండియాలోను వున్న ముస్లిములు చంపివేయ బడగలరనే బెదరింపులు జరిగినప్పటికీ నేను మతంతోనిమిత్తం లేనివానివలెనే వుండిపోయాను. అయితే ఈ నాడు నేను కులతత్వ వాదినని అంటున్నారు.

"కాశ్మీర్ సమస్య నేను కులతత్వవాదినని ఆరోపించినంత మాత్రానగాని, బక్షీని సమర్థించడం వల్లగాని పరిష్కారం కానేరదు.

"కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ప్లెబిసైట్ ను మార్గంగా గ్రహించడాన్ని ఇండియా వ్యతిరేకిస్తున్నదని ప్రజలు అంటున్నారు. మనకు కావలసినది సంకల్ప బలం, దైవం పట్ల, రసూల్‌పట్ల విశ్వాసం. ఇవే కనక వుంటే ప్రజలను తమ లక్ష్యాన్ని సాధించుకొనడంలో ఏ శక్తి అడ్డగించజాలదు. ప్రజలు నా వాదాన్ని గ్రహించి నన్ను అనుసరించగలరనే నేను విశ్వసిస్తున్నాను. ఇండియా, పాకిస్తాన్‌ల సంబంధాలు చక్కబడడానికి వీలుగా ఈ విషయం గౌరవ ప్రదమైన మార్గంలో పరిష్కారం కాగలదనే నేను విశ్వసిస్తున్నాను.

"కాశ్మీర్ విషయంలో ఈరెండు దేశాలు సమాధానానికి రాగలిగితే అవి శాంతియుతంగా, స్నేహంగా వుండగలదనే అభిప్రాయం ఆసియాలో అనేక మందికలదు."

### అమెరికా ఆర్థిక వ్యవస్థ

#### పటిష్ఠమని ఐక్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 31—అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్ఠమైనది కావడంచేత ఈ సంవత్సరంలో మున్ముందు దేశంలో ఆర్థిక పరిస్థితి మరింత చక్కబడగలదని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ పేర్కొన్నాడు.

వైట్ హౌస్‌లో రిపబ్లికన్ కమిటీ సభ్యులతో ఉదయం ఆయన విందారగిస్తూ, అమెరికా ప్రజలు దృఢ విశ్వాసంతో వుండగలరని వక్కాణించాడు.

## ఖండాంతరాలకు వెళ్లే రాకెట్‌లనుంచి రక్షణకు కొత్తరకం అస్త్రాలు

### —అమెరికా రూపొందిస్తున్నదట

వాషింగ్టన్, జనవరి 31—

ఖండాంతరాలకు వెళ్ళే రాకెట్ల బారినుంచి రక్షణకు అనువైన క్రొత్త అస్త్రాలను అమెరికా రూపొందిస్తున్నట్టు అమెరికన్ పరమాణుశక్తి వ్యవహారాల సంఘం నేడు తన అర్ధసాంవత్సరిక నివేదికలో విశదం చేసింది.

నేడిక్కడ ప్రకటించబడిన ఈ నివేదికలో ఇంకా క్రింది విధంగా పేర్కొనబడింది:

"వచ్చే వసంత కాలంలో పసిఫిక్‌లోని ఎనివాటాక్‌లో అమెరికా జరుపనున్న అస్త్ర పాటవ పరీక్షల ఫలితాలు, అది రూపొందిస్తున్న క్రొత్త రక్షణ ఆయుధాలకు తుది మెరుగులు దిద్దడానికి తోడ్పడగలవు. విమానాల ద్వారా గాని, రాకెట్ల ద్వారా గాని, తదితర విధములైన మరే ఆయుధాల ద్వారా గాని జరగగల దురాక్రమణ బారినుంచి సమర్థమైన రక్షణకు ఈ క్రొత్త ఆయుధాలు ఉద్దేశించబడ్డాయి.

"గత ఆరు మాసాలలోను అస్త్రాల నిర్మాణంలో, ముఖ్యంగా చిన్న చిన్న రక్షణ ఆయుధాల నిర్మాణం విషయంలోను, యాటంబాంబులు ప్రేలినప్పుడు వెలువడే రేడియో ధార్మిక శక్తితో కూడిన "'మృత్యు ధూళి'' ని కనిపెట్టడానికి రూపొందించబడిన ఆయుధాల నిర్మాణం విషయంలోను ముఖ్యమైన అభివృద్ధి సాధించబడింది.

"వచ్చే వసంత కాలంలో జరపడానికి తలపెట్టబడిన అస్త్ర ప్రయోగాలు, 'మృత్యు ధూళి' ని చాలా తక్కువగా, అది కేవలం దాడి చేయబడిన సైనిక స్థావరానికి పరిమితమయే విధంగా మాత్రమే వెదజల్లే అస్త్రాలను నిర్మించడానికి తగు సమాచారాన్ని సేకరించే నిమిత్తం ప్రధానంగా ఉద్దేశించబడ్డాయి. ఇట్టి అస్త్రాల నిర్మాణం సాధ్యమేననే విషయం 1956 లో పసిఫిక్‌లో జరపబడిన అస్త్ర పరీక్షలలో తొలిసారిగా నిరూపితమైంది.

"కాగా, మెదడులో పుట్టే 'ట్యూమర్' లు వ్యాప్తి నందకుండా అణచివుంచడానికి రేడియో ధార్మిక శక్తి గల ద్రవ్యాల వినియోగంలో సంయుతం విశేషంగా అభివృద్ధి సాధించబడింది.

"ఇక, పరిశ్రమలలో రేడియో ధార్మికశక్తి గల ఐసోటోప్‌ల వినియోగం వల్ల అమెరికన్ కంపెనీలకు సాలీనా 50 కోట్ల డాలర్లు ఆదా జరుగుతున్నది.

"వ్యవసాయంలో ఐసోటోప్‌ల వినియోగం పంటల అభివృద్ధికి, పశుపోషణ అభివృద్ధికి, వాటి తెగుళ్ల నివారణకు విశేషంగా తోడ్పడుతున్నది."

(యు. పి. ఐ.)

## మితవాద ధోరణికి మావోచే ముగ్గురు మంత్రుల బర్తరఫ్

హాంగ్‌కాంగ్, జనవరి 31—

మితవాదులనే ఆరోపణపై ముగ్గురు సీనియర్ మంత్రులను చైనీస్ రిపబ్లిక్ ఛైర్మన్ శ్రీ మావోసె-టుంగ్ నేడు బర్తరఫ్ చేసినట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

వీరి పేర్లివి: చాంగ్ నై—ఛి (ఆహార శాఖా మంత్రి), చాంగ్ పో—చున్ (రహదార్ల శాఖా మంత్రి), లో లాంగ్—ఛి (పారిశ్రామిక శాఖా మంత్రి).

నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ స్థాయి సంఘం తీర్మానం అనుసరించి మావోపై నిర్ణయం చేశాడు.

మంత్రి చాంగ్ పో—చున్, లో లుంగ్—ఛి కమ్యూనిస్టు పార్టీకి విరుద్ధంగా చేసిన పనులను ఒప్పుకొన్నట్లు న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ ఇటీవల ప్రకటించింది.

ఈ ముగ్గురు రాజ్యాంగ సూత్రాలను అతిక్రమించారని, రాజకీయంగా ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకొన్నారని స్థాయి సంఘం ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది. చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వంలో మంత్రిపదవులలో వుండే అర్హతను వారు పోగొట్టుకొన్నట్లు కూడా తెలియపరచింది.

ఆహ్వానము

మా నూతన ప్రకాశభవనమందు సర్వోదయ హాలునందు 6—2—58 ఉ. 9—30 గం.కు ప్రవేశ మహోత్సవము జరుగును. గాన యిదే ఆహ్వానముగా గైకొని మా మిత్రులు, క్షేమాభిమానులు విచ్చేసి మాచే నొసంగబడు ఆతిథ్యములు గైకొన కోరుచున్నాము.

ఇట్లు,
అప్పల ఆంజనేయులు గుప్త, వెంకటలక్ష్మీదేవి,
నెల్లూరు.

**భూస్వామ్య సంస్కరణలు**

(సమస్యా స్వరూప చిత్రణం)

రచన: వి. వి. నరసింహారావు

"రానున్న సంస్కరణలకు ఈ పుస్తకం పీఠిక" అని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రశంసించిన రచన.

250 పేజీలు: వెల రు. 2.50

[వి. పి. పద్ధతి లేదు—పోస్టేజి అదనం]

వేమూరి ప్రచురణలు

40, పైక్రాఫ్ట్స్ ఫస్ట్ స్ట్రీట్,

రాయపేట, మద్రాసు-14.

**సువర్ణా రహట్**



యొడ్లకు తేలికగా తిరుగుటకుగాను నవీన పద్ధతులతో బాల్‌బేరింగ్సు అమర్చి సామానులన్నియు కావలసినదానికంటె రెట్టింపు బలంగా చేయబడినవి. అతి తక్కువ ఖర్చుతో యొడ్లకు తక్కువ కష్టముతో ఎక్కువ నీరు తోడును. విడి సామానులు కూడ రెడీ స్టాకునుంచి సప్లయి చేయబడును.

తయారుచేయువారు:

శ్రీ సువర్ణా ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,

ఎనికేపాడు, రామవరప్పాడు పోస్టు, కృష్ణా జిల్లా.

నేడు ప్రదర్శింపబడుచున్నది!

మద్రాసు సన్ & సెలెక్టులలో

విజయావారి

**మాయాబజారు**

(తెలుగు)

ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు,

రేలంగి, సావిత్రి

నటించిన చిత్రము

**కనబడలేదు**



శ్రీ చాటకొండు శంకరయ్య కొమారుడు వెంకటసుబ్బయ్య, వయస్సు 26 సం.రములు, సామనచాయ (అతని ఫోటో) 11-1-58 తేదీ నుండి కొంచెము జబ్బుగాయుండి ఎక్కడికో వెళ్లిపోయినాడు. కొద్దిగా గడ్డముమీద వెంట్రుకలు పెరిగియుండినవి. ఎవరైన గుర్తించి మా ఇంటికి చేర్చినవారికి రు. 216/— బహుమతి ఇవ్వబడును.

ఇట్లు,

చాటకొండు శంకరయ్య (శెట్టి),

మహానందిపల్లె గ్రామం, కల్లపాడు పోస్టు,

బద్వేల్ తాలూకా, (కడప జిల్లా).

**ఆరోగ్యం అంటే ఏమిటి?**

"ఆరోగ్యం అంటే వ్యక్తి యొక్క భౌతిక, మానసిక శక్తులు సమధికంగా వికాసం పొంది ఫలవంతమై, పరిపూర్ణమైన జీవితాన్ని అనందింప జేయగల సుస్థితి."

(ఇండియా ప్లానింగ్ కమిషన్)

నవరత్నములు చేరిన కాంపౌండు.

**నవరత్న-కల్ప తో**

మీ ఆరోగ్యమును భద్రపరచుకొనండి

కనిపెట్టినవారు

కవిరాజ్ పండిట్

దుర్గాదత్ శర్మ

వైద్య వాచస్పతి

ఉచిత కరపత్రాలకు వ్రాయండి:

NAVRATNA KALPA PHARMACY,

Jullundur City, (India).

N 39

**సంగ్రహ ప్రకటనలు**

ఏజంట్లు కావలెను

ఆర్టు సిల్కు జంపకాణాలకు, కాటన్ జంపకాణాలకు, రంగువెలవని బెడ్‌షీట్లకు ఏజంట్లు కావలెను. మంచికమిషన్. సదవకాశాన్ని వినియోగించుకోండి.

RAGHUPATHY TEXTILES

BHAVANI (via Erode).



ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

1958 ఫిబ్రవరి 2, ఆదివారం


## ఈజిప్టు - సిరియాలు

ఒకటి రెండు రోజులలో ఆరంభం కానున్న ఈజిప్టు నేషనల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఈజిప్టు-సిరియాల సమ్మేళనకు సంబంధించిన ప్రకటన జరగబోతున్నదనీ, పై సమావేశంలో పాల్గొనడానికి సిరియా ప్రెసిడెంట్ శ్రీ కువాట్లీ తన మంత్రులందరితో కయిరో చేరినాడనీ నేటి వార్తలు తెలుపుతున్నాయి.

ఈజిప్టు, సిరియాల సమ్మేళనం ఫలితంగా ఏర్పడగల నూతన అరబ్ యూనియన్ ఒకే ప్రెసిడెంటు, ఒకే పార్లమెంటు, ఒకే పతాక, ఒకే ప్రభుత్వాలను కలిగివుండగలదనీ, ప్రస్తుతం ఈజిప్టు ముఖ్య పట్టణమైన కయిరోయే నూతన రాజ్యానికి కూడా రాజధానిగా వుండగలదనీ తెలుస్తున్నది. క్రొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చే వరకైనా, ఈజిప్టు ప్రెసిడెంట్ నాజరే నూతన యూనియన్‌కు ప్రెసిడెంట్ కాగలదని చెప్పవచ్చు.

ప్రాదేశికంగా ఈజిప్టు, సిరియాలకు సంబంధం లేనిమాట నిజమే. నాల్గువైపుల సిరియాను అనుకుని వుండేవి ఇరాక్, ఇజ్రాయల్, లెబనాన్, జోర్డాన్, టర్కీ, దేశాలు కావడం కూడా వాస్తవమే. విస్తీర్ణం, జనాభా రెంటిలోనూ ఈజిప్టుకంటె సిరియా చాలా చిన్నదేశమే. అయినా, ఆ రెండుదేశాల లీనీకరణకు పై కారణా లేవీ ఆటంకాలు కావు. నూతనంగా నిర్మాణం కానున్న అరబ్ యూనియన్ సుమారు నాలుగున్నర లక్షల చదరపు మైళ్ళ విస్తీర్ణాన్ని, రెండు కోట్ల యాభై లక్షల జనాభాను కలిగి పశ్చిమ ఆసియాలోని ప్రధాన రాజ్యాలలో నొకటిగా ఉండగలదు.

పశ్చిమ ఆసియా ప్రాంతవాసులకు బంగారం కంటె కూడా అక్కడ ఉత్పత్తి అయ్యే పెట్రోల్ ఎక్కువ విలువ అన్న విషయం సుప్రసిద్ధం. మొత్తం పశ్చిమ ఆసియాలో ఉత్పత్తి కాబడే పెట్రోలులో నూటికి తొంభై పాళ్ళు సూయజ్ కాల్వ ద్వారా కానీ, సిరియా పైపుల లైన్లనుంచి కానీ ఇతర దేశాలకు రవాణా కావలసి వుంటుంది. అందుచేత, పెట్రోల్ రవాణా సౌకర్యాల దృష్ట్యా క్రొత్త యూనియన్‌కు ఆర్థిక, వాణిజ్య రంగాలలో విశేష ప్రాముఖ్యం ఏర్పడగలదు.

వెనుకటి పరిస్థితుల మాట ఏమైనా, ఇటీవల కొలది సంవత్సరాలుగా రాజకీయ లక్ష్యాలలో, వైదేశిక విధానాలలో ఈజిప్టు, సిరియాలకు గల సన్నిహితత్వం ప్రస్ఫుటమే. మత సాంఘికాది ఇతర కారణాలకంటె కూడా రాజకీయ విధానాలలో ఉభయ రాజ్యాలకున్న ఈ సాన్నిహిత్యమే రెంటి సమ్మేళనానికి దారితీసిందని చెప్పవచ్చు.

అంతే కాక, సూయజ్ కాల్వ వివాదం సందర్భంలో ఈజిప్టుపై జరిగిన దాడి, సిరియా అవలంబించిన వైదేశిక విధానం కారణంగా అగ్రరాజ్యాలవల్ల దానికి కలిగిన వొత్తిడి ఇవి కూడా రెండు దేశాల లీనీకరణకు దోహదం కలిగించి వుండవచ్చు.

ఒకే అరబ్ జాతికి చెందిన, ఈజిప్టు, సిరియాలు ఏకం కావడం ఆశ్చర్య కారణం కానక్కరలేదు. మొదటి ప్రపంచ సంగ్రామారంభం వరకు ఒట్టమాన్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా వుండి, అనంతరం వేర్వేరు రాజ్యాలుగా రూపొందిన అరబ్ జాతులన్నిటిలో ఏదో ఒక విధంగా తిరిగి ఏకం కావాలన్న అభిలాష తలయెత్తక పోలేదు. అయితే, వానిలో వానికి ఉదయించిన అంతః కలహాలవల్ల నైతేనేమి, అగ్రరాజ్యాలు పురికొల్పిన విభేదాల మూలంగానేమి అట్టి సమైక్యత సాధ్యం కాలేదు.

ఈజిప్టు, ఇరాక్, లెబనాన్, సిరియా, సవూదీ అరేబియా, జోర్డాన్, పాలస్తీనాలలోని అరబ్బులు కలిసి 1945 లో స్థాపించుకున్న 'అరబ్ లీగ్' అరబ్ రాజ్యాల లీనీకరణను సంకల్పించకపోయినా, నేటి పరిణామానికి తోడ్పడిన బీజాలు నాటి 'అరబ్ లీగ్' నిర్మాణంలోనే ఉన్నాయనవచ్చు.

అరబ్ జాతుల సమ్మేళనం ప్రస్తుతం ఈజిప్టు, సిరియాలకు మాత్రమే పరిమితం. కాని, మరి కొన్ని రాజ్యాలు కూడా క్రొత్త యూనియన్‌లో చేరడం అసంభవం కాదని లెబనాన్ ప్రధాని ఈ సందర్భంలో వెల్లడించిన సదభిప్రాయం సూచిస్తున్నది.

ఇతర రాజ్యాలు చేరడం మాట ఎట్లా వున్నా, ఈజిప్టు, సిరియాలతో నిర్మాణం కానున్న నూతన అరబ్ యూనియన్ అగ్రరాజ్య వైరి వర్గాలలో, వానికి సంబంధించిన సైనిక ఒడంబడికలలో ప్రవేశించక ఇదివరలో వలెనే స్వతంత్ర విధానాలను అవలంబించడం ముమ్మాటికి నిశ్చయం. బాగ్దాద్ సైనిక ఒడంబడికలో భాగస్వాములైన టర్కీ, ఇరాక్, ఇరాన్, పాకిస్తాన్, బ్రిటన్ వగైరాలకు ఈ క్రొత్త యూనియన్ గొంతు దిగకపోవచ్చు, అయినా, అంకారా సమావేశ ఫలితాలపై అందులో పాల్గొన్న రాజ్యాంగవేత్తలుచేసిన ప్రకటనల వేడి చల్లారకముందే దానికి విరుగుడుగా అరబ్ యూనియన్ అవిర్భవించడం విశేషం.

## బాగ్దాద్ రాజ్యాలకు సైనిక సహాయం: మిస్టర్ డల్లెస్ హామీ

వాషింగ్టన్, జనవరి 31— కమ్యూనిస్టుల దురాక్రమణను ప్రతిఘటించడానికి, అమెరికా అవసరమైతే సైనికచర్య తీసుకోగలదని బాగ్దాద్ రక్షణ వ్యవస్థ రాజ్యాలకు శ్రీ డల్లెస్ యిచ్చిన హామీ పశ్చిమ ఆసియా రక్షణ కార్యక్రమాలలో అమెరికా పూర్తి బాధ్యత వహించడానికి సందేహిస్తున్నదన్న భావనికి ఆస్కారం లేకుండా చెయ్యగలదని నిన్న నిక్కడ పరిశీలకులు పేర్కొన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రి ప్రకటన బాగ్దాద్ ఒడంబడిక పాఠంలో పేర్కొనబడినదానికంటె గట్టి నైతిక హామీ నిస్తున్నదని ఇక్కడి అధికారులు అభిప్రాయపడుతున్నారు.

బాగ్దాద్ రక్షణ వ్యవస్థకు చెందిన సైనిక వ్యవహారాల సంఘంతో సహా మూడు కమిటీలలో అమెరికాకు సభ్యత్వం ఉన్నది. అయితే రక్షణ సంస్థలో అమెరికా పూర్తిగా చేరివుండలేదు. రక్షణ వ్యవస్థలో సభ్యత్వం గల పాకిస్తాన్, బ్రిటన్, టర్కీ, ఇరాక్, పర్షియాలు పరస్పర రక్షణలో సహకరించగలమని మాత్రమే చెప్పివున్నవి.

రక్షణ వ్యవస్థలో అమెరికా పూర్తిగా చేరడంకంటె కూడా డల్లెస్ హామీ గొప్పదని యిక్కడ తలంచబడుతున్నది.

### తీవ్రమైన అభిప్రాయ భేదాలు

అంకారా, జనవరి 31—సమష్టి ప్రకటన స్వరూపంపై బాగ్దాద్ రాజ్యాల వారి మధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు ఏర్పడిన కారణంగా బాగ్దాద్ కౌన్సిల్ సమావేశం ముగియడం నిన్న ఆలస్యమైనదని తెలియవచ్చింది.

సమష్టి ప్రకటనలో కాశ్మీర్ ప్రస్తావన వుండకూడదని బ్రిటన్, అమెరికాలు గట్టిగా చెప్పినందువల్ల ఇరాక్ కోరిన పాలస్తీనా, టర్కీ కోరిన సైప్రస్ సమస్యల ప్రస్తావన కూడా వుండరాదని పాకిస్తాన్ గట్టిగా పట్టుపట్టినదట. సమష్టి ప్రకటనలో ఈ మూడింటి ప్రస్తావన లేదు.

### "ప్రావ్దా" వ్యాఖ్య

అంకారాలో జరిగిన బాగ్దాద్ కౌన్సిల్ సమావేశం అమెరికా, బ్రిటన్‌ల మధ్య, బాగ్దాద్ రక్షణ వ్యవస్థలోని ఆసియా రాజ్యాల మధ్య అభిప్రాయ భేదాలను బట్టబయలు చేసిందని, వీటిని కప్పిపుచ్చే యత్నంలో అమెరికా తన ఆర్థిక సహాయం గురించి ఆడ్వర్టయిజు చేసుకున్నదని "ప్రావ్దా" నేడు సంపాదకీయంలో విమర్శించింది.

అంకారా సమావేశం అమెరికా రాకెట్‌ల వలె విఫలమైందని సోవియెట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" విమర్శించింది.

## కువాట్లీ-నాజర్ చర్చ

### సిరియన్ - ఈజిప్షియన్ యూనియన్‌కు రాజధాని కయిరో

కయిరో, జనవరి 31—ఈజిప్టు ప్రెసిడెంట్ నాజర్‌తో నేడిక్కడ సమావేశం జరిపిన సిరియా ప్రెసిడెంట్ కువాట్లీ సిరియా—ఈజిప్టుల యూనియన్ ఏర్పాటు గురించి నేడు అధికార పూర్వకంగా చర్చలు ప్రారంభించనున్నారు.

యూనియన్ అవతరణోత్సవం రేపు జరగవలెనా, లేక ఆదివారం నాడు జరగవలెనా అన్న విషయం యింకా నిర్ధారణ కాలేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకడు చెప్పాడు.

ఈజిప్టు సిరియాలు ఒకే రిపబ్లిక్‌గా అవతరించగలవని, దానికి ఒకే ప్రెసిడెంట్, ఒకే పార్లమెంటు, ఒకే సైన్యం, ఒకే పతాకం వుండగలవని, రిపబ్లిక్ రాజధాని కయిరో కాగలదని మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

## లండన్‌కు లాయిడ్ పయనం

అంకారా, జనవరి 31—బాగ్దాద్ రక్షణ వ్యవస్థ మంత్రుల సమావేశంలో పాల్గొని, సైప్రస్ సమస్యపై టర్కిష్ నాయకులతో చర్చలు జరిపిన బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్‌లాయిడ్ నేడిక్కడ నుంచి విమానంలో లండన్‌కు తిరిగి బయలుదేరాడు. చర్చలు అత్యంత మైత్రీపూర్వకంగా జరిగినట్లు విలేకరులతో ముచ్చటిస్తూ పేర్కొన్నాడు.

## మీనన్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

కొన్ని రోజుల క్రితం అంకారాలో సభ జరిగింది. పాకిస్తాన్, బాగ్దాద్ రక్షణ సంధిలోని మరో రాజ్యం తమ పాశ్చాత్య మిత్రరాజ్యాల నుంచి అణ్వస్త్రాలను కోరాయి.

"యాటంబాంబులను తమ దగ్గర వుంచుకొని మమ్ముగాని, యితరులను గాని భయపెట్టాలని పాకిస్తాన్ తలపోస్తూ వుంటే, అది పొరబడుతూ వుందని చెప్పగలం. పాశ్చాత్య రాజ్యాల నుంచి కొన్ని యాటంబాంబులను అరువు తెచ్చుకొని దగ్గర అట్టేపెట్టుకొంటే రష్యా హడలిపోతుం దనుకోవడం అవివేకమే కాగలదు. ఇండియా శాంతినే కాంక్షిస్తున్నది. ఇండియాకు పాకిస్తాన్‌తో గల అంతర్జాతీయ సరిహద్దులో ఒక భారతీయ సైనికుడైనా లేడు.

"కాశ్మీర్ కమిటీతోపాటు ఒక ప్రచార సంస్థకూడా ఏర్పాటు చేయ్యబడింది. దీనిలో శ్రీ ఫ్రాంక్ మోరేస్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ ఇన్—చీఫ్), శ్రీ శ్యామలాల్ టైమ్స్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ ఎడిటర్, శ్రీ ఎ. హరిహరన్, (ఫ్రీ ప్రెస్ జర్నల్ ఎడిటర్), శ్రీ వాగిల్, (ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ కలరు.

తేయాకుపై ఎగుమతి సుంకాన్ని నిర్ణయించే నిమిత్తం తేయాకు ధరను పౌను ఒకటికి 2.99 రూపాయలుగా నిర్ణయిస్తూ ఇండియా ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీచేసినట్లు పత్రికా ప్రకటన వెలువడింది.

## ఫిరోజ్‌ఖాన్ నూన్ మంత్రివర్గం భవిష్యత్తు

### కరాచీలో జరుగనున్న చర్చలలో తేలగలదా?

కరాచీ, జనవరి 31—ఆరు వారాల క్రితం ఏర్పడిన ఫిరోజ్ ఖాన్‌నూన్ మంత్రివర్గం భవిష్యత్తును తేల్చివేయగల అతి ముఖ్యమైన చర్చలు వచ్చేవారం కరాచీలో ప్రారంభం కానున్నవి.

ఈ చర్చలలో కేంద్రంలోని ఫిరోజ్ ఖాన్ నూన్ మంత్రివర్గం భవిష్యత్తుతోపాటు పశ్చిమ పాకిస్తాన్‌లోని సర్దార్ అబ్దుల్ రషీద్ మంత్రివర్గం భవిష్యత్‌కూడా తేలవచ్చు.

వచ్చేవారం రిపబ్లిక్‌పార్టీ నాయకులు చాలా మంది, పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ అక్తర్ హుస్సేన్ కూడా ఇక్కడికి రానున్నారు.

రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఖాన్ సాహెబ్, పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రి సర్దార్ అబ్దుల్ రషీద్, పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ హుస్సేన్ రేపే ఇక్కడకు రానున్నారు.

పశ్చిమ పాకిస్తాన్ ముఖ్య మంత్రి రషీద్‌పై తమకు విశ్వాసం లేదని రిపబ్లిక్ పార్టీ సభ్యులు కనీసం 30 మంది అయినా ప్రకటించి వున్నారని ప్రతిపక్షమైన ముస్లింలీగ్ ప్రచారం చేస్తున్నది. ముఖ్యమంత్రిపై తమకు విశ్వాసం లేదని వివరిస్తూ రిపబ్లికన్‌పార్టీ సభ్యులు మెమొరాండం పంపినట్లుగా కూడా ముస్లింలీగ్ వర్గాలు ప్రచారం చేస్తున్న వదంతులను రిపబ్లికన్ పార్టీ వర్గాలు ఖండిస్తున్నవి.

అయితే రిపబ్లికన్ పార్టీ నాయకులు కరాచీ చేరిన తర్వాత రషీద్ మంత్రివర్గం వ్యవహార సరళి గురించి చర్చలు జరుగవచ్చునని రిపబ్లికన్ వర్గాలవారు చెబుతున్నారు. వెనుకటి చిన్న రాష్ట్రాలు సింధు సరిహద్దు రాష్ట్రాలకు చెందిన రిపబ్లికన్‌పార్టీ సభ్యులు పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రిపై తమకు విశ్వాసం లేదని తెలియజేసినారన్న వదంతులు ఎంతవరకు నిజమో పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్‌ను ప్రెసిడెంట్ మీర్జా అడిగి తెలుసుకొన గలరు.

సంయుక్త నియోజకవర్గాల పట్ల తమ వైఖరిని మార్చుకొని, ముస్లింలీగ్ సూచిస్తున్న ప్రత్యేక నియోజకవర్గాల పద్ధతినే ఆమోదించడానికి రిపబ్లికన్‌పార్టీ సభ్యులు సుముఖంగా వున్నారని ముస్లింలీగ్ సభ్యులు చేస్తున్న ప్రచారం కూడా అసత్యమైనదేనని రిపబ్లికన్ వర్గాలవారు అంటున్నారు.

ప్రస్తుతం కేంద్రంలో వున్న ఫిరోజ్ ఖాన్ మంత్రివర్గం భవిష్యత్తుకు నియోజకవర్గాల సమస్య అతి ప్రధానమైనది. కేంద్రంలోని మిశ్రమ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్న అవామీలీగ్ సంయుక్త నియోజక వర్గాలను మార్చబోమని ఫిరోజ్ ఖాన్‌నూన్ హామీ నిచ్చిన పిమ్మటనే ఆ మంత్రివర్గాన్ని సమర్థించడానికి అవామీలీగ్ ఆమోదించింది.

కనుక ఈ సమస్యలన్నీ వచ్చే వారంలో జరిగే చర్చలలో తేలగలవు.

## ఇండో-పాక్ కాల్వల వివాదం

### త్వరలోనే చర్చలు ప్రారంభం కాగలవట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—ప్రపంచబ్యాంకి వైస్ ప్రెసిడెంట్ డబ్ల్యు. ఎ. బి. ఇలిఫ్ నేడు యిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇండో—పాకిస్తాన్ కాల్వల వివాదం పరిష్కారానికి చర్చలు త్వరలోనే ప్రారంభం కాగలవని చెప్పారు.

తను, ఇండియా, పాకిస్తాన్‌ల అధికారులు ఇతర పని వొత్తిడినుంచి తీరికగా వున్నప్పుడు ఈ చర్చలు ప్రారంభించగలమని కూడా ఆయన చెప్పారు.

శ్రీ ఇలిఫ్ ఇక్కడి నుంచి బయలుదేరి విమానంలో కరాచీ వెళ్లారు.

## జస్టిస్ కోకా సుబ్బారావుగారు

### సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదవీస్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 31—శ్రీ జస్టిస్ కోకా సుబ్బారావుగారు నేడు ఇండియా సుప్రీం కోర్టు జడ్జిగా సుప్రీం కోర్టు జడ్జిలందరి ముందు చీఫ్ జస్టిస్ శ్రీ సుధీరంజన్ దాస్ నుంచి పదవీస్వీకారం చేశారు.

నేటి మధ్యాహ్నం 1-55 గంటలకు రాహుకాలం వెళ్లిన తరువాత ఈ స్వీకరణోత్సవం జరిగింది.

1902 లో రాజమండ్రిలో జన్మించిన శ్రీ సుబ్బారావుగారు 1948 మార్చి 22 వ తేదీన మద్రాసు హైకోర్టు జడ్జిగా సరాసరిని బార్ నుంచి నియమితులైనారు. బార్‌లో వుండగా మద్రాసు చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్ గారితో కలిసి వారికి సివిల్ అప్పీల్ కేసులలో పెద్దగా ప్రాక్టీసు వుండేది. శ్రీ సుబ్బారావుగారు మైసూరు రిటైర్డ్—చీఫ్ జస్టిస్ శ్రీ వెంకటరమణ రావుగారికి అల్లుడు. మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్ గారికి బావమరిది కూడాను.

మద్రాసు రాష్ట్రంనుంచి ఆంధ్ర రాష్ట్రం విడిపోయినప్పుడు మద్రాసు హైకోర్టు విభజనకు స్పెషల్ ఆఫీసర్‌గా జస్టిస్ సుబ్బారావుగారు ముందుగా నియమించబడ్డారు. ఆ తరువాత ఆంధ్రరాష్ట్రానికి ఆ పిమ్మట ఆంధ్రప్రదేశ్‌కు తొలి ప్రధాన న్యాయమూర్తి అయినారు. జస్టిస్ శ్రీ పి. గోవింద మీనన్ గారి మరణంతో ఏర్పడిన ఖాళీలో శ్రీ సుబ్బారావుగారు సుప్రీం కోర్టు జడ్జిగా నియమితులైనారు.

## తంతి-తపాలా సిబ్బంది

### విడిగా సంక్షేమ సంస్థ స్థాపనకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, జనవరి 30— తంతి - తపాలా సిబ్బంది సంక్షేమం కోసం ఆట పాటలకు, వినోద కార్యక్రమాలకు గాను ఒక సంక్షేమ సంస్థను ఏర్పాటు చేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సంస్థకు తంతి తపాలా శాఖలో మంత్రి శ్రీ రాజబహదూర్ అధ్యక్షులుగా వుంటారు.

ఈ విషయాన్ని కేంద్ర కమ్యూనికేషనుల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిచ్చట వెల్లడిస్తూ, కనీసం పది లక్షల రూపాయలనైనా ఈ సంస్థకు కేటాయింపు చేయడం సాధ్యపడవచ్చు నన్నారు.

ఇక్కడ జరిగిన ఎనిమిదవ అఖిల భారత తంతి—తపాలా ఆటల, సాంస్కృతిక ప్రదర్శనలకు మంత్రి శ్రీ లాల్‌బహదూర్ ప్రారంభోత్సవం చేస్తూ, తంతి—తపాలా ఉద్యోగుల పిల్లలకు ప్రాథమిక విద్యా సౌకర్యాలను, వైద్య సహాయాలు, ఫలహారశాలల ఏర్పాట్లు, అలాంటి ఇతర సాంఘిక సౌకర్యాలకోసం ఈ బోర్డువారు ప్రత్యేక శ్రద్ధ చూపగలరని అన్నారు.

ప్రతి జిల్లా కేంద్రంలోను స్వల్పమైన మొత్తాల చందాలతో కనీసం ఒకటైనా క్లబ్ ఏర్పాటు కావాలన్నారు. ఈ క్లబ్బులకు సంక్షేమ సంస్థవారు మార్గదర్శకులుగా వుండగలరని, శక్తికొలది ఆర్థిక సహాయాన్ని కూడా చేయగలరని మంత్రి శ్రీ లాల్‌బహదూర్ వివరించారు.

### టెలిగ్రాఫ్ దర్యాప్తు సంఘం

అలహాబాద్, జనవరి 30—ఇండియా—ప్రభుత్వం వారు టెలిగ్రాఫ్ ఆఫీసుల నిర్వహణ పద్ధతులను మెరుగుపరచడాన్ని గురించి పరిశీలించడానికి నియమించబడిన దర్యాప్తు సంఘం నివేదిక వచ్చే జులై నాటికి సిద్ధం కాగలదని ఆ సంఘం చెయిర్మన్, తంతి, తపాలాశాఖ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ ఎస్. కె. కంజీలాల్ నేడిచ్చట చెప్పారు.

ఈ దర్యాప్తు సంఘం కార్యక్రమాలు ఆరు నెలలో పూర్తి కాగలవని తలంచబడుతున్నది.

సర్వెంట్స్ ఆఫ్ ఇండియాసొసైటీ కౌన్సిల్ బొంబాయిలో సమావేశమై హిందీని అధికార భాషగా నిర్ణయించడానికి సమ్మతిని వివరిస్తూ అయితే 1965 తర్వాతకూడా ఇంగ్లీషు వినియోగానికి అవకాశం వుండాలని సూచించింది.

## ఆసియా విదేశాంగ మంత్రుల సమావేశం: జపాన్ ప్రతిపాదన

టోకియో, జనవరి 31— ప్రపంచంలో ఏర్పడివున్న ఉద్రిక్తతను తగ్గించడంలో తోడ్పడే నిమిత్తం ఆసియా దేశాల విదేశాంగ మంత్రులు సమావేశం జరపాలనే ప్రతిపాదన తాను చేశానని జాపనీస్ విదేశాంగ మంత్రి శ్రీ ఫుజియామా నేడు యిక్కడ పేర్కొన్నాడు.

పార్లమెంటులో ప్రశ్నలకు జవాబిస్తూ ప్రతి అవకాశాన్ని వినియోగించుకొనడంద్వారా ప్రపంచ శాంతి స్థాపనకు జాపనీస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని శ్రీ ఫుజియామా అన్నాడు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తో తాను జరిపిన ఆంతరంగిక సంభాషణలలో సోవియెట్ యూనియన్‌తో నిర్యుద్ధ సంధికై బ్రిటన్ చేసిన ప్రతిపాదనను గురించి ఆయన వివరించాడని శ్రీ ఫుజియామా అన్నాడు.

శ్రీ ఫుజియామా జపాన్—ఇండోనేసియాల శాంతి సంధిపై సంతకాల నిమిత్తం జాకార్తాకు వెళ్లుతూ జనవరి 19 వ తేదీని శ్రీ మాక్మిలన్‌ను సింగపూర్‌లో కలుసుకొన్నాడు.

ఆసియాదేశాల విదేశాంగమంత్రుల సమావేశం జరిపించడానికి నిర్దిష్టమైన చర్యలేవీ యింకా గైకొనబడలేదని జపాన్ విదేశాంగ కార్యాలయం అన్నది.

## అమెరికా విజయం

(1 వ పేజీ తరువాయి)

ఉంచి, ఆ రాపిడికి నిప్పు అంటుకొని మండిపోతుంది. దీనిలో అమర్చబడిన యంత్రాలు, రోదసిలో తిరుగుతున్నప్పుడు దీనిచుట్టూవుండే ఉష్ణోగ్రతను, దీనిలోపల వుండే, ఉష్ణోగ్రతను కాస్మిక్ ధూళివల్ల దీనికి మెరుగులో కలిగే తరుగదలను, కాస్మిక్ కిరణాలకు సంబంధించిన వివరాలను రికార్డు చేసి వాటిని భూమండలానికి ప్రసారం చేస్తాయి.

దీనిలో రెండేసి పౌనులు బరువుగల రెండు రేడియో ట్రాన్స్‌మీటర్లు కూడా అమర్చబడివున్నవి. వీటిలో ఒకటి 108.03 మెగాసైకిల్స్ పైన, రెండవది 108 మెగాసైకిల్స్‌పైన పై విధంగా సేకరించబడిన వివరాలను ప్రసారం చేస్తాయి. వీటిలో మొదటిది రెండు మూడు వారాలపాటు, రెండవది రెండు మూడు మాసాలపాటు పనిచేయడానికి తగినట్లుగా నిర్మించబడ్డాయి.

ఈ కొత్త కృత్రిమ ఉపగ్రహం, సోవియెట్ కృత్రిమ ఉపగ్రహంవలె పైకి లేస్తూ క్రిందికి దిగుతూకాక, భూగోళానికి ఒకే ఎత్తులోవుంటూ ప్రదక్షిణాలు చేస్తుంది.

నాలుగు అంచెలపై పయనించే ఈ 'జూపిటర్' సి. తరగతికి చెందిన రాకెట్‌ద్వారా కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి పంపడానికి అమెరికా ఇంతకు ముందు చేసిన ఒక ప్రయత్నం విఫలమైంది. రెండవసారి నిన్న జరిగిన ప్రయోగం జయప్రదమైంది.

అసలు ఉపగ్రహం బరువు 18.13 పౌనులు; ఉపగ్రహాన్ని రోదసిలోకి నెట్టిన తుది రాకెట్ బరువు 12.67 పౌనులు. ఇవి రెండూ కలిసి భూప్రదక్షిణం చెయ్య నుద్దేశించబడిందని అమెరికా వైమానిక దళం ప్రకటించింది.

ఇదవ లేక ఆరవ మేగ్నిట్యూడ్ నక్షత్రపు కాంతి ఉపగ్రహానికి వుండగలదని, భూతద్దాలతో కాని అది కనిపించకపోవచ్చునని అమెరికా పదాతిదళం ప్రకటించింది.

ఉపగ్రహ పరిభ్రమణ మార్గంలో చాలా దూరపు స్థానం భూమికి దాదాపు వెయ్యిమైళ్ల దూరంలోను చాలా దగ్గర స్థానం భూమికి 200 మైళ్ల దూరంలోను వున్నట్లు వాషింగ్టన్‌లో అధికారరీత్యా ప్రకటించబడింది.

భూమిని చుట్టి రావడానికి కృత్రిమ ఉపగ్రహానికి దాదాపు రెండు గంటలు పట్టుతున్నట్లు అధికారరీత్యా అంచనా వేయబడింది. అది గంటకు అది గంటకు 19,420 మైళ్ల వంతున పరిభ్రమిస్తున్నదట.

ఉపగ్రహ పరిభ్రమణ మార్గం రాకెట్ ప్రయోగించబడిన కేప్ కానవెరాల్ ప్రదేశానికి 110 డిగ్రీల కోణంలో వున్నది.

### ఉపగ్రహం "సంగీతం"

ఉపగ్రహంలోని రెండు ట్రాన్స్‌మిటర్లలో ఒకటి, 108.03 మెగా సైకిల్స్‌తో పనిచేస్తున్నట్టిది. వివిధ సంగీత ధ్వనుల మేళవింపును స్ఫురింపచేసే సంకేతాలను వినిపింప జేస్తున్నదనీ, ఒకేసారి వేర్వేరు పియానో కీలను నొక్కితే వచ్చే స్వర విరుద్ధ శబ్దాన్ని అది పోలివున్నదనీ, అది సోవియెట్ కృత్రిమ ఉపగ్రహం పంపిన "బీప్", "బీప్" ధ్వని కానేకాదని వాషింగ్టన్‌లోని విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

అమెరికా ఉపగ్రహాన్ని భారత కాలమాన ప్రకారం ఉదయం 9-00 గంటలకు ప్రయోగించవలెనని మొదట తలపెట్టబడిందట. అయితే ప్రయోగానికి దాదాపు పావు గంట ముందు ఏదో ఒకటి ఎగ చిమ్ముతున్నట్లు కనుగొనబడినందున ప్రయోగం కొంత ఆలస్యం అయింది. తీరా పరిశీలించగా ఒక ఇంధనం ఎక్కువై యంత్ర భాగంపైన వున్నదే కాని ఎట్టి "లీక్" లేదని రూఢి అయినది.

106 నిమిషాల తర్వాత అమెరికా ఉపగ్రహం ఒక భూ ప్రదక్షిణను ముగించినట్లు యిక్కడ ప్రకటించబడింది.

### రోదసిలో కృత్రిమ ఉపగ్రహం వుండగల కాలం

మొట్టమొదటి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం రెండున్నర సంవత్సరాలు మొదలు పదేళ్ల వరకు రోదసిలో వుండవచ్చునని అమెరికా పదాతిదళానికి చెందిన రాకెట్ కేంద్రాధినేత మేజర్ జనరల్ జాన్ మెడారిస్ నేటి ఉదయం కేప్‌కానవెరాల్‌లో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ పేర్కొన్నాడు.

రోదసిలో ఉపగ్రహం వుండగల కాలం ఒక్కటే దృష్టిలో పెట్టుకొన్నట్లయితే సోవియెట్ ఉపగ్రహం కంటె అమెరికన్ ఉపగ్రహం గట్టిదని చెప్పవచ్చునని కూడా ఆయన అన్నాడు.

### త్వరలో మరొక ఉపగ్రహం ప్రయోగం

మరొక ఉపగ్రహాన్ని కూడా తాను ప్రయోగించనున్నానని జనరల్ జాన్‌మెడారిస్ చెప్పినాడు కాని ఎప్పుడు ఆ ప్రయోగం జరుగగలదో ఆయన వెల్లడించలేదు.

భూమండలానికి దాదాపు 707 మైళ్ల ఎత్తున కృత్రిమ ఉపగ్రహం పరిభ్రమిస్తున్నదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ జనరల్ మెడారిస్ వెల్లడించాడు. అది సెకండుకు ఐదు మైళ్ల వంతున ప్రయాణిస్తున్నదట.

అమెరికా వైజ్ఞానిక శాస్త్ర పరిషత్తు వారు అమెరికా మొదటికృత్రిమ ఉపగ్రహాన్ని "1958 ఆల్ఫా" గా వ్యవహరిస్తున్నారు.

ఈ ఉపగ్రహం పంపే సమాచారం భూపదార్థ పరిశోధనలతో పాల్గొంటున్న సోవియెట్ యూనియన్‌తో సహా అన్ని రాజ్యాలకు తెల్పబడుతుందని కూడా వైజ్ఞానిక శాస్త్ర పరిషత్తు తెలియజేసింది.

### ఐసెన్‌హోవర్ ప్రకటన

అగస్టా, జార్జియా, ఫిబ్రవరి 1—మొట్టమొదటి అమెరికా కృత్రిమ ఉపగ్రహం భూప్రదక్షిణం చేస్తున్నదని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడుదయం ప్రకటించాడు.

## హైడ్రోజన్ బాంబు విధ్వంసక శక్తి

చికాగో, జనవరి 31—అమెరికాపై అటో యిటో తేల్చివేసే విధంగా హైడ్రోజన్ బాంబులతో దాడి జరగగల పక్షంలో పదికోట్ల మంది ప్రజలు మరణించగలరని ఇద్దరు అమెరికన్ అణుశాస్త్రజ్ఞులు నేడు జోస్యంగా ప్రకటించారు.

అణుశాస్త్రజ్ఞుల పత్రికకు చెందిన అనుబంధ సంచికకు వ్రాసిన ఒక వ్యాసంలో, మొత్తం ప్రపంచ జనాభాలో మూడవ వంతు అట్టి దాడి ఫలితంగా విపరీతంగా వెదజల్లబడే 'మృత్యుధూళి' సోకి తీవ్రరోగగ్రస్తులు కాగలరని డాక్టర్ డబ్ల్యు. ఎఫ్. కెల్లాగ్, డాక్టర్ ఛార్లెస్ షేఫర్ వివరించారు కూడా.

రేడియో ధార్మిక శక్తి సమస్యలలో నిపుణులైన డాక్టర్ కెల్లాగ్ అమెరికాపై అట్టి మహోధృతమైన హైడ్రోజన్ బాంబుల దాడి జరిగినప్పుడు ఆ దెబ్బకు అయిదుకోట్ల మంది వెంటనే మరణిస్తారని, తరవాత వ్యాపించే రేడియో ధార్మిక శక్తి దుష్ఫలితాలకు గురి అయి మరి [illegible] కోట్ల మంది ఏడాదిలోపున మరణిస్తారని ధ్రువీకరించాడు.

అమెరికాపై దాడిలో 2,500 మెగాటన్నుల హైడ్రోజన్ గోళాలు ప్రేల్చబడితే పై విధంగా మహానర్థం సిద్ధించగలదని ఆయన పేర్కొన్నాడు. ఒక మెగాటన్ను పది లక్షల టన్నుల "టి. ఎన్. టి."కి (విపరీతమైన ప్రేలుడు శక్తి గల పదార్థం) సమానం.

నేపాల్‌లో డెమొక్రాటిక్ ఫ్రంట్‌ను స్థాపించుకున్న ప్రధానమైన మూడు రాజకీయపక్షాలు ఆదివారంనాడు తమ బలాన్ని పరీక్షించుకోడానికై బీర్‌గంజ్‌లో సమావేశం కానున్నవి.

## విజ్ఞతతో త్వరితంగా న్యాయ విచారణ

### తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డిగారి హామీ

హైదరాబాద్, జనవరి 31—"న్యాయానికి దెబ్బతగలకుండా, త్వరితంగా న్యాయ విచారణలు కొనసాగింపజేయడానికి నేను శక్తి వంచనలేకుండా కృషి చేస్తాను" అని ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి పదవి స్వీకరించిన జస్టిస్ చంద్రారెడ్డిగారు నేడు హైకోర్టులో చెప్పారు.

అందరు జడ్జిలతోను, లాయర్లతోను కోర్టు గది క్రిక్కిరిసి పోయింది.

తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి పదవిని స్వీకరించిన పిమ్మట జస్టిస్ చంద్రారెడ్డిగారు ప్రసంగిస్తూ, హైకోర్టు ఉత్తమ సంప్రదాయాలను, దాని దక్షతను నిలబెట్టుకొనడమనేది తనకు, తన సోదర జడ్జిలకు ప్రధానమైన విధ్యుక్త ధర్మం కాగలదన్నారు. ఈ విషయంలో తనకొక సహాయం కలదని, ఇంతవరకు ప్రధాన న్యాయమూర్తిగా వున్న మార్గదర్శకులు పెద్దలు, చక్కని పరిపాలనా వ్యవస్థను ఏర్పాటుచేశారని, దానిని కాపాడుకొనడం కూడా అత్యవసరమన్నారు. పరిపాలనా వ్యవహారాలలో తెలివితేటలకు, శీలానికి, సీనియారిటీకి మాత్రమే తాను పూర్తి ప్రాధాన్యమిచ్చి, ఆ ప్రకారం వ్యవహరించగలనన్నారు. నిల్వలో వున్న బకాయి కేసుల సత్వర పరిష్కారానికి శ్రద్ధ చూపగలమని, తన విధ్యుక్త ధర్మాల నిర్వహణలో న్యాయవాదుల నుంచి రాగల సహాయం తన కెంతో బలమివ్వ గలదని అన్నారు.

అడ్వకేట్—జనరల్ శ్రీ డి. నరసరాజుగారు మాట్లాడుతూ, హైకోర్టు జడ్జిలలో సీనియరుగా జస్టిస్ చంద్రారెడ్డిగారు ఇప్పుడీ ఉన్నత పదవికి చెందిన బాధ్యతలను నిర్వహించే అవకాశం లభించడం హర్షనీయ మన్నారు. త్వరలోనే శాశ్వతమైన ప్రధాన న్యాయమూర్తిగా నియమించబడాలని తాము కోరుకుంటున్నామన్నారు. ఉత్తమమైన జడ్జికి ఓర్మి, సహనం పూర్తిగా కావాలని, అవి చంద్రారెడ్డిగార్లో సంపూర్ణంగా కలవన్నారు. వారు—ప్రధాన న్యాయమూర్తి ద్వారా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు గట్టి పునాదులు పడినవని, ఆ పునాదులమీద మహత్తరమైన, భవన నిర్మాణానికి శ్రీ చంద్రారెడ్డిగారు కృషి చేయగలరనడానికి ఎలాంటి సందేహం లేదన్నారు.

అడ్వకేట్—జనరల్ ప్రశంసలకు జస్టిస్ చంద్రారెడ్డిగారు సమాధానంచెబుతూ హైకోర్టుమీద ప్రజలకు విశ్వాసం వుండడమనే దానిమీదనే నిజమైన, వ్యక్తిగతమైన స్వేచ్ఛకు తగిన పునాది ఏర్పడగలదన్నారు.

## పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం

### ప్రయివేటు రంగంలో క్రమంగా మార్పులను లక్షిస్తున్నామని మంత్రి శ్రీ నందా వివరణ

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, జనవరి 31—

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిచ్చట మాట్లాడుతూ పరిశ్రమల నిర్వహణలో కార్మికులు భాగస్వాములు కావడంతో, సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపన లక్ష్యాలకు అనువుగా పరిశ్రమలలోని ప్రయివేటు రంగం ప్రశాంతంగా పరిణామం చెందగలదని తలంచబడుతున్నట్టు నేడిచ్చట వెల్లడించారు.

విజ్ఞాన భవనంలో "కార్మికులు—భాగస్వామ్యం" అనే విషయమై రెండు రోజుల విద్వద్గోష్ఠికి మంత్రి శ్రీ నందా ప్రారంభోత్సవం చేస్తూ పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యమివ్వడంద్వారా ఈనాడు పబ్లిక్—ప్రయివేటు రంగాలను ఏటుల్లోకున్న పరస్పర విరుద్ధాలను చాలవరకు పరిష్కరించవచ్చునని తాను విశ్వసిస్తున్నట్లుగా కూడా శ్రీ నందా చెప్పారు.

అనేక సంవత్సరాలుగా దేశంలో పారిశ్రామిక రంగంలో పెక్కు రకాలుగా సంభవించిన పరిణామాల చివరి దశకు సంబంధించిన సమస్యలను ఈనాడు పరిష్కరించవలసి వస్తున్నదని కేంద్ర కార్మిక మంత్రి వివరిస్తూ "ఉమ్మడిగా కోర్కెల సాధన, రాజీ పద్ధతులు, మధ్యవర్తి తీర్పులు" అనే విధంగా కొన్ని సంప్రదాయాలు పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందాయని, ఇక వీనికి జతగా పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్య మివ్వడ మనేది సహజ పరిణామమే కాగలదని తాను భావిస్తున్నట్టు చెప్పారు.

ఇండియాలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ కలదని, పార్లమెంటులోను, బయట కూడా సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపన మన లక్ష్యంగా తీర్మానాలు, వాగ్దానాలు జరిగివున్న సంగతిని మంత్రి శ్రీ నందా ఈ సందర్భంలో ఉదాహరిస్తూ, ఈనాడు తాము అనుసరిస్తున్న పద్ధతులకు, ఈ లక్ష్యాలకు కూడా సన్నిహితమైన సంబంధం కలదన్నారు. యజమానులు, కార్మికుల ప్రతినిధులతో కూడిన ఈ సంఘాల ద్వారా పరిశ్రమల నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లు సోషలిస్టుపద్ధతిసమాజస్థాపనలక్ష్యాలకుఅనువుగా ప్రయివేటు కంపెనీల పరంగా వున్న పారిశ్రామిక రంగం క్రమక్రమంగా పరిణామం చెందగలదని భావిస్తున్నా మన్నారు.

ఇలా కొత్త పద్ధతిని అనుసరించడానికి అంగీకరిస్తున్న కంపెనీల సంఖ్యను బట్టి చూడగా, ఈ పథకం జయప్రదం కాగల సూచనలు కానవస్తున్నవన్నారు. ప్రపంచం మొత్తంమీద ఎక్కడ చూచినా, పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్య మివ్వడమనేది ఈనాటి ప్రధాన చర్చనీయాంశంగా కలదన్నారు. ఈ విషయాన్ని ఇండియాలో కూడా అధికారరీత్యా గుర్తించి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో దానికి తగిన ప్రాధాన్య మివ్వా మన్నారు.

ఈ పథకాన్ని చట్టబద్ధం చేయా లనడాన్ని తాము ఎలా నిరాకరించింది, చివరకు స్వచ్ఛంద పద్ధతుం ప్రకారం దీనిని ఎలా నిర్వహిస్తున్నదీ మంత్రి శ్రీ నందా వివరిస్తూ, చట్టం అనేది లేకుండానే దేశంలోని అన్ని పరిశ్రమలలో ఈ పథకాన్ని అమలు జరిపించడంలోనే ఇండియాకు ప్రత్యేకత కలదన్నారు.

కార్మికుల, యజమానుల ప్రతినిధులు ఈ సమావేశంలో దాదాపు వంద మంది పాల్గొంటున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కార్మిక శాఖల ప్రతినిధులు కూడా ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

ఆంధ్ర ప్రభ వివిధవ్యాసానుబంధం

# శుకసప్తతి - మూడు శతాబ్దాల నాటి ఆంధ్ర సాంఘిక జీవితం తొణికిసలాడే సుందరకావ్యం

(శ్రీ) సి. నారాయణరెడ్డి

మన ప్రబంధ కవులలో రెక్కలు గట్టుకొని ఎగసిన వాళ్ళూ, చుక్కలపై విడిది చేసినవాళ్ళే ఎక్కువ. రెండు కాళ్ళలో నేలమీద తిరిగిన వాళ్లను, రెండు కళ్ళలో తమ చుట్టూ ఉన్న లోకాన్ని చూచినవాళ్లను వేళ్లమీద లెక్క పెట్ట వచ్చు. వాళ్లలో పలువురికి "న్యస్తశ్రీ చుంబితాంబర"లైన సౌధాల మీద ఉన్న దృష్టి "ఇంటిలో పూరియుడి విసరక రాజని" సాయిలుండే అడుసు గుడిసెల మీదికి అంతగా పోలేదు. వాళ్ళు ఊ అంటే 'గోక్షీరంబులతో' ఘృతంబులతో, గోస్తనీ ఫలాలతో మిసమిసలాడే షడ్రసోపేత భోజనాలను నోరార ఎర్కొంచినారే కానీ, గురుగుకూర, చెంచలికూర, తుమ్మికూర, చింత చిగురూ కలిపి తాలింపు చేసిన కూరల్ని, చిన్నారిసి అన్నాన్ని, నాల్కపైకి రానీయలేదు. కృష్ణదేవ రాయలవంటి ఒకరిద్దరు మాత్రం తాము పూపిరి పీలుస్తున్న సమాజానికి స్వరూప దర్శనం చేయించే నిలువు టద్దాలవంటి నిద్దాకావ్యాలు సృష్టించినారు.

ఈ దృష్టితో పాలవేకరి కదిరీపతి వ్రాసిన శుకసప్తతి చక్కని కావ్యం. కదిరీపతి ఇంచుమించు క్రీ. శ. 1630 ప్రాంతంవాడని శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు అభిప్రాయపడినారు. శుకసప్తతిలో ఈ కవి తన వంశావళిని సుదీర్ఘంగా వర్ణించినాడు. ఈ వర్ణనలను బట్టి కదిరీపతి తాత రామరాజు "శ్రీ రంగరాయదత్త మత్స్య మకరధ్వజాధ్యుడై"నట్లు తెలుస్తున్నది. శ్రీ రంగరాయలు 1572—85 నాటివాడని చరిత్రకుల అభిప్రాయం. ఇంతకీ కదిరీపతి 17 వ శతాబ్దపు తొలిపాదమువాడని నిర్ణయించడానికి వీలుంది. ఇక శుకసప్తతిలో 17 వ శతాబ్దినాటి సాంఘిక జీవనం ఎలా ప్రతిబింబించిందీ వివరిస్తాను.

కదిరీపతి నన్నయ్య మొదలుకొని తన దాకా ఉన్న కవుల మర్యాద అన్నిటినీ తనలో ఆకళించుకున్నాడు. సామెతలకు, తెలుగు పలుకుబళ్లకు ఇతడు కాణాచి. సహజోక్తులకు, నిసర్గ వర్ణనలకు ఇతని కావ్యం పెట్టనికోట. అయితే ప్రబంధ కవుల గాలి సోకినవాడు కాబట్టి "పద్మాప్త పద్మాప్త పద్మాప్త తుల్యుడు" వంటి శ్లేషోత్కర్షలూ, "సురసరి త్సురహరస్తి రశరత్" వంటి అనుప్రాసల హడావిడులూ చేయకుండా ఉండలేకపోయినాడు. అలా అని కేవలం శుష్క పదబంధాలతో చిత్రకవిత్వాలతో చేతులుదులుపుకొన్నవాడు కాడితడు. వాస్తవికత పేరులో ఎండు గడ్డిని మేసినవాడూ కాదు. చీకట్లను 'కకుబబ్జ ముఖులకు కస్తూరి పూతలు'గా, తోటలకు కోయిల పాటలుగా, కొలకులకు ఎలదేటులుగా వూహించిన ప్రజ్ఞాచక్షువు. ఇలాంటి ఎన్ని కల్పనలున్నా, ఎన్ని చమత్కారాలున్నా శుకసప్తతిలో అడుగడుగునా గిలిగింతలు పెట్టేది అనాటి సాంఘిక జీవన ప్రతిబింబం. ఒక రకంగా చూస్తే సింహాసన ద్వాత్రింశిక, హంస వింశతి మొదలైన వాటివలె ఈ శుకసప్తతి ప్రబంధం పేరుతో చలామణిలో ఉన్న సాంఘిక చరిత్ర.

శుకసప్తతిలో 17 వ శతాబ్దినాటి మతపరిస్థితులు, వివిధ వర్ణాలకు చెందిన ప్రజల ధోరణులు, వాళ్ల ఆచార వ్యవహారాలు, వాళ్ల వేషభాషలు, అనాటి వ్యాపారం, వ్యవసాయం ఆటలూ పాటలూ, వినోదాలూ, విలాసాలూ, ఒకటేమిటి సంఘచక్రానికి ఉండే అంచులన్నీ తళతళమెరుస్తూ కనిపిస్తాయి. అనాటి పల్లెలు ఉత్సవాలతో, ఊరేగింపులతో కలకలలాడుతూ ఉండేవి. 'నిత్య కళ్యాణం పచ్చ తోరణం' అనే మాట అనాటి పల్లెల్లో అక్షరాలా అనువర్తించేది. ముఖ్యంగా రథోత్సవాలనాటి వేడుక అతిలోకంగా ఉండేది. స్వామి,రథం కదిలిందంటే పణవాలూ, మురజాలూ, దుర్దమాలూ రోదసి బ్రద్దలయ్యేట్టు మ్రోగేవి. 'కటఘటితార్ద్ర వసనఖండములతో' పొర్లు దండాలు పెట్టేవాళ్ళు, 'భక్తిపారవశ్యంబున ఆయాస మెరుగక వర్తించు భాగవతులు', ఆగంతకులకు శీతలోదకంబులును, నీరు మజ్జిగయు తెచ్చియిచ్చేవారూ, రాజవీధుల గుండా రథం కదలడానికి వీలు లేకుండా క్రిక్కిరిసేవారు.

అనాడు క్షుద్రదేవతా పూజలు విశేషంగా జరిగేవి. 'గ్రామగంగ' నాటి ప్రముఖ దేవత. చూడండి గంగమ్మ గుడిలో జరిగే బలిపూజా విశేషాలు.

'కాపు గుబ్బెతలు పొంగళ్ళు పెట్టిన పాల
కడవ చారికల పొక్కళ్ళరాలు
తొరలు తెప్పించి బంతులు గట్టి యుర్పించు
పొట్టేళ్ల నెత్తురు బురద రొంపి
కొర్కు చెల్లిన ఖుటంగు లోనగ పెరికిన
కుక్కుట పటలంపు రెక్క గుంపు
మంత్రముల్ ఫలియింప మాంత్రికుల్ పయు జోతి
పన్నె యుంచిన పంచె పన్నె కోళ్లు
పరగ గుగ్గిలంగురు ధూప పరిమళంబు
శాకినీ డాకినీ భూత సంభ్రమంబు
చరదిత ప్రాణపుత్తా తురగచయము
నలమ నా గంగ గుడి జేర నరుగునపుడు!

గంగమ్మ కాక పుట్టలమ్మ, నెక్కలమ్మ, ధర్మరాజులు, సందివీరులు మున్నగు గ్రామదేవతలు పూజ లందుకొనేవారు. మరి ఈ దేవతలకు వంది మాగధులుగా సివసత్తులు, తలారులు, బవనీలు ఉండేవారు.

సంక్రాంతి నాటికీ నేటికీ లచ్చువైన తెలుగు పబ్బం. శుకసప్తతిలో కదిరీపతి దీనిని "పసుల పొంగలి" అని పేర్కొన్నాడు. రాయలసీమలో దీనిని నేటికీ 'పసుల పొంగలి' అంటారని ప్రతాపరెడ్డిగారు వ్రాసినారు. ఈ పండుగనాటి సంబరాన్ని సంభ్రమాన్ని కదిరీపతి ఈ రకంగా వర్ణించినాడు.

"ఇంక నాల్గా వంబు లిడనైతిగాయుంచు
కుమ్మరి నెమ్మది కుందికొనగ
కుడుము రూకల్ల కెల్ల కొనసైతిగా యుంచు
చేరితేరని అరివేర మొంద
గొరెయ మందల నించుకొనసైతిగాయుంచు
గొల్లవా డూరక క్రుళ్లుకొనగ
పెనుపసుపే విత్తుకొనసైతిగా యుంచు
కాపు నిద్దురలేక కళవళింప
మొనసి వెలచూపి చూపకమునుపె వారి
సరకు లమ్ముడువోయె——"

ఈ పద్యాన్ని బట్టి ఆకాలంలో సంక్రాంతిరోజున కొత్త కుండలు విశేషంగా కొనేవారనీ, గొర్రె మాంసమును ఇష్టపూర్తిగా తినేవారనీ తెలుస్తుంది. ఆ పండుగపూట పసుపు విపరీతంగా అమ్ముడుపోయేది. కొత్తగా చేతి కందిన చింత కాయల తొక్కు పెట్టడానికి పసుపు సమృద్ధిగా వాడేవారు. ఇక 'కుడుము' తప్పు పాఠమనీ, 'గుడము'ంటే' సార్థకంగా ఉంటుందనీ ప్రతాపరెడ్డి గారి అభిప్రాయం. పండుగనాడు పిండి వ[illegible] 'గుడం' (అంటే బెల్లం) ఎక్కువగా చెల్లడం సహజంగా ఉంటుంది.

శుకసప్తతిలో వివిధ వర్ణాలకు చెందిన ప్రజల వేషభాషలు సహజంగా చిత్రింపబడినాయి. గ్రామాల పెత్తనం కరణాల చేతుల్లో, రెడ్ల చేతుల్లో ఉండేది. 'రెడ్డి' శబ్దం కేవలం కులవాచియే కాదు. గ్రామాధికారిని అనాడు 'రెడ్డి' అనేవారు. ఇప్పటికీ రాయలసీమలో ఇలాగే అంటారు. తెలంగాణాలో కొన్ని మండలాలలో రెడ్ల నందరిని పటేండ్లని అంటారు. నాటి కరణం, "ముదుకు తలపాగతో బాహుమూలమందు కవిలెతో, చర్మపు టొరలోని కత్తిగంటముతో, నీర్కావి దోవతితో" ఉన్నట్లు వర్ణింపబడినాడు. రెడ్డి మొలకు నగంబునను తలకు నగంబుగా కట్టిన యయుగారి కరల చీరతో, పై నల్లకమ్ముల పచ్చడముతో చేతిలో కర్రతో ఉండేవాడు. బవనీలు జవనిక వాయిస్తూ కైవారాలు చేసేవారు. కోర సిగలతో, దుసికిల్లిపోతున్న దుప్పటితో, లలాటంపై మెరిసే విభూతి పసుపు బొట్లతో, మది రాతిరేకంలో ఎర్రవారిన చూపులతో ఉండేవాళ్ళు. తురక సర్దారు కదలు పాపోసులు తొడుక్కొని, పలిపెంపు శాలువ వల్లెవాటుగా వేసి, నడుము చుట్టు సీలున్న తోలుపట్టీ కట్టుకొని గుఱ్ఱం మీద వచ్చి ఊరి వెలుపల రచ్చ రావి చెట్టుక్రింద దిగేవాడు. రెడ్డికి అడలు పుట్టేటట్టు 'తలారికి బులావ్'అని గద్దించేవాడు. ఇలాంటి గద్దింపులు మొన్నమొన్నటి దాకా తెలంగాణాపల్లెటూళ్లు అనుభవించినవే! ఎరుకసానులు నెత్తిమీద పుత్తడి బుట్టలు పెట్టుకొని "ఎరుకో అవ్వా ఎరుకో" అంటూ వీధుల వెంబడి తిరిగేవాళ్ళు. వాళ్ల దగ్గర అమూల్యమైన మూలికలు, మందులూ ఉండేవి. 'దారికట్టు' 'కాంతా వశీకరణం' మొదలైన బదనికలు మామూలు వాళ్లకే కాదు; మహారాజులకు సైతం నిర్భయంగా అందిస్తుండేవాళ్ళు. ఆ నాటి జంగమురాళ్లకు నాగబెత్తము, రాగి నందిముద్ర ఉంగరము, యోగపట్టె విధిగా ఉండేవి.

రాజుల నుండి రౌతుల వరకు, రాణులనుండి సానుల వరకు ఏ రకంగా సింగారించుకునేవాళ్లో శుకసప్తతిలో అచ్చుగ్రుద్దినట్టుగా కనిపిస్తుంది. వేటవేడుకతో అంతఃపురము నుండి బయలుదేరుతున్న ఒక రాజచంద్రుని వర్ణన చూడండి:

"పసరుపట్టు మీజారు మిసమిసలరుత వా
ల్మెరుగుటంగికి వింత యొరపు నింప
కాశ్మీర పంక సంకలితాంగ దీధితుల్
కప్పు-దుప్పటికి చెంగావులీన
జాళువాజిగి జీరా సరిపెణల మెరుంగు
చియక తాళికి నొక్కసిరి యొసంగ
సిగ తాయెతుల నిగ్గు జిలుగు తాపెత పన్ని
సరిగ జంట కుళాయి కొరవు నెరప
నుదుటి కస్తూరిరేక వీనుల కిరీటి
పచ్చరా పోగులు కృపాణపాణి నలర
పాదముల జీవదంతపు పావలాది
రాజ కందర్పు దంతఃపురంబు వెడలె."

రాజకందర్పుని అడుగుజాడల్లో నడిచే రౌతు గూడా దర్జాగా ఉండేవాడు. గీర నామము, చిన్న కోర మీసలు, వెనుకకట్టు రుమాలు, కమ్మి పంచె, దుప్పటి వల్లెవాటు, చేతిలో కత్తి—ఈ రకంగా నిండుగా మెండుగా ఉండి చూపర నాకర్షించేవాడు.

ఆ కాలంలో నొసట కస్తూరి బొట్టు, పుక్కిట కర్పూర తాంబూలం లేని పూబోణులు ఉండేవాళ్లు కారు. కురులకు 'జవ్వాది పదనిచ్చి' వాటిలో క్రొవ్విరులు ముడిచి 'చలువ దువ్వలువ కుచ్చెల యందు ముత్తెముల్ పదనఖ ప్రభకు సలామ సేయగా' వరల మట్టెల రవళితో, మొలనూలి చిరుగంటల ఝుళం ఝుళం ధ్వనులతో, 'మాటాడనేర్చిన మణి శలాకల'వలె,'ఘుమఘుమ వాసించు పుత్తడి బొమ్మల వలె నడయాడేవారు. కలవారింటి ఆడపడుచులు వజ్రపు కడియాలను, రవల మట్టియలను ధరిస్తే, కాపు పడతులు గొంటు పూసలు, రెండు గుండ్ల ముంగరలు, పెద్ద మట్టెలు, మట్టి పిల్లాండ్లు, బొబ్బిలి కాయలు, ఒత్తుల తోడి కడియాలు పెట్టుకొనే వాళ్లు. గుత్తపు రవికెలు మాత్రం నాటి గుబ్బెతలందరూ గుత్తకు పుచ్చుకున్నవే.

ఆ కాలంలో సంపన్నులకు ముక్కారులూ బంగారం పండే మళ్ళు, నడబావులు, ఆకుదోటలు, పోక మ్రాకులు, గొర్రెల కదుపులు, చెరకు గానుగలు ఉండేవి. ఇంత వైభవంతో పెంపెసలారే ఇండ్ల ముందు 'తులసమ్మ గద్దె' తప్పనిసరిగా ఉండేది. ఆనాడు బ్రాహ్మణుల ఇండ్లు ఎలా వో ఈ పద్యం వల్ల తెలుస్తుంది.

'అలికి ముగ్గులు పెట్టినట్టి తిన్నెలు, కంచు
బోరు తల్పులు, పాలు పోసి చాల
ఇయ్యార్పవచ్చు ననంగ నొనర చావడి, తాళు
వారంబు, చిన్న గవాక్షములరు
వంట కొట్టము, బలువాన మించిన విద్దె
పట్టె మంచెము తోడి పడుకటిల్లు
పడసాల ముంగిలి పందిరి, పసిగాడి
కాయధాన్యములున్న కణజములును
పెరటిలో నారికేళ జంబీర ముఖ్య
నిఖిల ఫలవృక్షములు మంచినీళ్ల బావి
అమర నయ్యింట నిత్యకళ్యాణములును
పచ్చ తోరణములు మించ పరగునతడు.'

రెడ్ల ఇంటి ముందు రచ్చ తీర్చడానికి 'పంచతిన్నె' లుండేవి. ఇండ్ల చుట్టూ పారిగోడ లుండేవి. లేకుంటే కంప తెట్టులు. గొర్రు, కురుగాడి, ఏడి కోలలు,కాడి, పలుపులు— ఇవి అనాటి వ్యవసాయ పరికరాలు. వీటిని భద్రపరచడానికి 'అటుక' లుండేవి. ఇంటింటికీ కోళ్ల గూళ్లుండేవి. మరి రుబ్బురోలు, పిడికెల కుచ్చెల, దాలిగుంత, ఇవి లేని కాపు ఇల్లు ఉండేది కాదు.

ఆనాడు ద్వీపాంతరాల నుండి విరివిగా వ్యాపారం సాగుతుండేది. ఈళ, విళంద, ముమ్మొంగి, బంగాళం, పైగోవ మున్నగు దీవులు అనాటి విదేశ వ్యాపారానికి పేరెన్నిక గన్నవి. ఈళ మొదలైన ఈ దీవుల పేర్ల అపపాములని ప్రతాపరెడ్డిగారు సాంఘిక చరిత్రలో వ్రాసినారు. ఈళమే ఈడమట. ఈడము అరేబియా దేశంలోని రేవు ఏడన్. ఇళిందయే వళంద. వళంద అనగా డచ్చివారి హాలెండు దేశం. డచ్చివారిని ఆకాలంలో మనవాళ్ళు 'వళందు'లని పిలిచేవారట. పైగోవ అనేది పెగూ దేశమట. బంగాళం సరేసరి. ఈ దీవుల నుండి నవరత్నాలు, జవ్వాది, కుంకుమపువ్వు, పచ్చ కర్పూరం, పన్నీరు చెంబులు, పటీర తరువులు, అందలపు కొమ్మలు, పాదరసం, జాజి, ఇంగువ, ఏలాలు, లవంగాలు, పోకలు, గోరోజనం ఇత్యాదులు దిగుమతి అవుతుండేవి.

నాటి గృహపరిశ్రమలలో నూలు వడకడం ప్రముఖంగా ఉండేది. ముసలవ్వలతోపాటు మిసిమి జవ్వనంలో ఉన్న మించుబోణులు గూడా రాట్నాలు వడికేవాళ్లు. ఆనాటి రాట్నాలకు వడి దారము, చెవులు, త్రొక్కుడుపలక, దిండు, కదురు, గుంజలు, త్రొక్కుడుబొమ్మ, త్రిప్పుడు పుడక ఉండేవి.

'ఎడమ దెస దొడ్డుగా వైచి యేకులెల్ల
కెలన బలువగ వేపుడు గింజలునిచి
చేవ పీటలమీద ఆసీనలైన
వారలై వావివరుసలు వదరికొనుచు'

రమణులు రాట్నాలు వడికేవాళ్ళు.

అనాడు పల్లెల్లో సువ్వాలు, శోభనాలు, ధవళాలు మొదలైన పాటలు పాడేవాళ్ళు. ముఖ్యంగా స్త్రీలు వీటియందు ఆసక్తి కలిగిఉండేవాళ్ళు. ఇవేకాక ఏలపాటలు, గొబ్బిళ్ల పాటలు, జోల పాటలు విశేషంగా ప్రచారంలో ఉండేవి. 'గొబ్బి' అనేది గర్భ శబ్దమునకు వికృతియని ప్రతాపరెడ్డి గారి అభిప్రాయం. స్త్రీలు వలయాకారంగా తిరుగుతూ చప్పట్లు చరుస్తూ పాడె పాటలను గొబ్బిళ్ల పాటలంటారు. 'కొలనులోలికి గొబ్బిళ్లో', యదుకుల స్వామికిని గొబ్బిళ్లో' వంటి పాటలు నేటికీ ఆంధ్రదేశంలో ప్రచారంలో ఉన్నవి. తెలంగాణాలో చలామణిలో ఉన్న బతుకమ్మ పాటలు ఇలాంటివే. అయితే, బతుకమ్మ పాటల చివర "గొబ్బిళ్లో" లనే పదానికి బదులుగా 'ఉయ్యాలో'అని ఉంటుంది. కదిరీపతి "బాలసిమ్మ పాటలను" పేర్కొన్నాడు. ఇవి బహుశః వృద్ధలైన బ్రాహ్మణ స్త్రీలు పాడే నీతి గర్భితములైన పాటలు కావచ్చును.

ఈ రకంగా 17 వ శతాబ్దినాటి సాంఘిక జీవన సర్వస్వం శుకసప్తతి. ఒకవైపు చిక్కని కథలను మొక్కవోనీయకుండా చెక్కుతూ, మరో వైపు సామాన్య విషయాల తఫసీళ్లను గుప్పిస్తూ, శుకసప్తతిని సరస కావ్యంగా, సాంఘిక చరిత్రగా సంతరించిన కదిరీపతి తెలుగు కవులలో గణనీయుడు.



హైదరాబాద్‌లోని నారాయణగూడాలో నెలకొల్పబడిన శ్రీ వెంకట్రామారెడ్డి కాంస్య విగ్రహాన్ని గత 26వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆవిష్కరించారు. మంత్రులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ కె. వి. రంగారెడ్డిగార్లుకూడా ఫొటోలో వున్నారు

# పశ్చిమ ఆసియా రాజ్యాల సమస్యలు

## పాశ్చాత్యరాజ్యాల ఎత్తులను కట్టించిన ప్రజా చైతన్యం

(శ్రీ) పి. వి. ప్రసాదరావు

సమస్యలు ఏమిటో తెలుసుకొనేముందు, పశ్చిమ ఆసియా రాజ్యాలు ఏమిటి, వాని పరిస్థితులు ఏమిటి అనే వానిని గూర్చి అవగతం చేసికోవాలి.

మధ్యప్రాచ్య రాజ్యాలలో ఈనాడు ఈజిప్టు, అరేబియా, జోర్డాన్, సిరియా, ఇరాక్, ఇరాన్, లెబనాన్ రాజ్యాలు ముఖ్యంగా చెప్పుకొనబడుచున్నవి. ఈ రాజ్యాలలో ఒక్క ఇస్రాయల్ మినహా, అన్ని రాజ్యాలు ఇస్లాంమతం అవలంబీకులవే.

50 సంవత్సరాలకు పూర్వం అట్టోమాన్ సామ్రాజ్యం సమీప ప్రాచ్యం అని పిలవబడేది. మధ్యప్రాచ్యానికి దూరంగా ఉన్న పర్షియా, ఆఫ్ఘనిస్థానం—ఈ రాజ్యాలనుంచి వేరు చేయడానికి అనాడు సమీప ప్రాచ్యం అని అన్నారు. కాని ప్రస్తుతం టర్కీ సామ్రాజ్యం అంతరించటంతో ఈజిప్టునుంచి తూర్పుముఖంగా ఉన్న రాజ్యాలన్నింటిని మధ్యప్రాచ్యం అన్నారు. ఆ రాజ్యాలే అరబ్ రాజ్యాలు.

ఈ పశ్చిమ ఆసియాకు ఒక ప్రత్యేక విశిష్టత ఉన్నది. కొన్ని శతాబ్దాల తరబడి ఏదో ఒక బలవత్తరమైన రాజ్యానికి లోబడి ఆ తరువాత చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోవటం జరిగింది. మరల ఎవరో ఒక బలవత్తరమైన రాజు ఆధిపత్యం క్రిందికి వస్తుంది. మరల మొత్తం రాజ్యం ఛిన్నాభిన్నం అవుతుంది. గత 2 వేల సంవత్సరాలలో ఇలా ఏ పది పన్నెండుసార్లో జరిగింది. గ్రీకులను జయించి రోమనులు, రోమనులను జయించి బైజయన్టయినులు పదవికి వచ్చారు. 7, 8 శతాబ్దులలో అరబ్బులు పాలనాధిపత్యం వహించారు. మధ్య ఆసియానుంచి చెంగిజ్ ఖాన్ వచ్చి ఆ ప్రాంతాన్ని ఎడారిగా మార్చేశాడు. ఆ తరువాత టర్కీ సామ్రాజ్యం వచ్చింది.

టర్కీ పాలకుల ప్రాబల్యం ఈ శతాబ్ది ఆరంభంవరకు ఉన్నది. అనంతరం బ్రిటిష్ సామ్రాజ్య ప్రాబల్యం వచ్చింది. ఈనాడు బ్రిటిష్ ప్రాబల్యం మధ్యప్రాచ్యంలో పూర్తిగా అంతరించిపోయింది.

ఇక ఈనాడు మధ్యప్రాచ్యం మొత్తాన్ని తన చెప్పుచేతల క్రింద ఉంచుకొనే బలవత్తరమైన జాతి ముందుకు రావటం లేదు. అది జరిగేవరకు ఈ మధ్యప్రాచ్యానికి కొంచెం విశ్రాంతి, విరామమూ ఉంటుంది. కాగా ఈ విశ్రాంతికి అంతరాయం గల్గించడానికి రష్యా అయినా పూనుకోవాలి. లేకపోతే అమెరికా అయినా రంగంలోకి దుముకాలి. కాని ఇది జరగడానికి ఇంకా కొంత కాలం పడుతుంది. కారణం ఈ రెండూ సమఉజ్జీలు కావటమే.

ఇక పశ్చిమ ఆసియా సమస్యలు ఏమిటి?

### అరబ్ జాతీయ వాదం

ఈ పశ్చిమఆసియాసమస్యలలో అరబ్ జాతీయవాదానికి సంబంధించిన సమస్య ప్రప్రధానంగా పేర్కొనదగినది.

పాశ్చాత్య రాజ్యాలన్నీ బ్రహ్మాండంగా ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో పురోగమించటం తాము వెనకబడి ఉండటం అరబ్ రాజ్యాలు చూడలేకపోయినవి. అవి అంతగా ముందంజ వేస్తున్నవి అంటే కారణం వారి బలవత్తరమైన జాతీయవాదమేనని అరబ్‌లు విశ్వసించారు.

పాశ్చాత్య రాజ్యాలన్నీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనీ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలని అంటుంటే వానిని తాము గూడ అమలులో జరపాలనీ, విదేశ రాజ్యాలపై ఆధారపడటం తమ భవిష్యత్తుకు పెద్ద దెబ్బ అని గాఢంగా భావించి ఏ రాజ్యానికి ఆ రాజ్యం స్వతంత్రించి జాతీయవాద సౌధాన్ని నిర్మించుకోవటం ప్రారంభించినవి. క్రమ క్రమంగా ఆర్థికంగా, విద్యా విషయకంగా, పారిశ్రామికంగా పురోగమనాన్ని సాధిస్తున్నవి కాని ఈ సాధనలో విదేశ రాజ్యాలమీద ఆధారపడక తప్పదు. ఈ ఆధారపడటం, ఏ రాజ్యంమీద, అనేది వేరు విషయం. ఈ సాధన, తమలో తాము ఐక్యతగా ఉండటం అనే దానిమీదకి కూడా ప్రసరించింది. తమలో తమకు అంతరంగికంగా ఎన్ని అభిప్రాయ భేదాలు ఉన్నా, ఏ విదేశంతో నయినా వ్యవహరించవలసివస్తే, ఆ రాజ్యాలన్నీ ఏకం అవుతవి. సామాన్యంగా. ఇదే అచ్చట విజృంభిస్తున్న జాతీయవాదానికి ఫలితం. ఈ జాతీయ వాదాన్ని చూచి పాశ్చాత్య రాజ్యాలు ఈ రాజ్యాలను తెగించి ఏమీ చేయలేకపోతున్నవి. ఇదే ప్రధానాంశం. ఇది విస్మరించరాదు.

### ఇస్రాయల్ సమస్య

పశ్చిమ ఆసియా సంక్షుభిత వాతావరణానికి దోహదం కలిగిస్తున్న కారణాలలో ఇస్రాయల్ వ్యవహారం ముఖ్యంగా పేర్కొనదగినది.

అసలు అక్కడ గనుక యుద్ధమంటూ రావటం తటస్థపడిందీ అంటే, దానికి కారణం ఇస్రాయల్ సమస్యే.

ఇస్రాయల్ 1948 లో యూదులకోసం పాలస్తీనానుండి ఏర్పడిన రాజ్యం. పాలస్తీనానుండి 9 లక్షలమంది అరబ్‌లు ఏ విధాన అయితేనేం నిష్క్రమించటం, ప్రపంచంలోని ఏ ప్రాంతం నుండి అయినా సరె వలసవచ్చే యూదులకు ఇది స్థావరంగా తయారుగావటం—(ఇలా గావటం వలన ఇస్రాయల్ రాజ్యం ఇంకా వ్యాప్తి పొందుతుంది అనే భయం అరబ్ రాజ్యాలందు ఏర్పడినది) ఈ రెంటికీ మత విషయక విభేదాలు, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థికపరిస్థితులలో అభిప్రాయ భేదాలు ఉండటం ఇస్రాయిల్ ఈజిప్టు మీద 1956 అక్టోబరు 31 వ దండెత్తటం. ఇంకను ఇలాంటి ఎన్నో కారణాలవలన ఇస్రాయిల్‌కు అరబ్ రాజ్యాలకు ఎప్పుడూ కలతలే; సంఘర్షణలే.

ఇస్రాయల్‌ను అనుకొని మూడు ప్రక్కలా 500 మైళ్ళ సరిహద్దున అరబ్ రాజ్యాలైన సిరియా, జోర్డాన్ ఈజిప్టులు ఉన్నవి. ఏ క్షణంలో నిప్పు అంటుకొన్నా అంటుకోవచ్చు. ఈ ప్రమాదం అనేది ఎప్పటికీ ఉండనే ఉన్నది.

ఇస్రాయల్‌కు అమెరికా అండ దండలు ఉన్నంతకాలం, అరబ్ రాజ్యాలకు ఇస్రాయల్‌కు స్పర్థలు ఉంటూనే ఉంటవి.

ఇస్రాయల్ గనుక తన సరిహద్దులమీదగల ఏ అరబ్ రాజ్యంమీద నయినా దండెత్తటం సంభవిస్తే, దాన్ని ఆపటానికి అటు అమెరికా బ్రిటనులు,ఇటు మిత్రరాజ్య సమితి శక్తిహీనులు అయితేంటే అప్పుడు వచ్చే యుద్ధం మూడవ ప్రపంచ సంగ్రామమే అవుతుంది. ఆనాడు రష్యా అమెరికాల బలా బలాలు ఏమిటో లోకానికి వెల్లడి అవుతవి.

ఈ యుద్ధమే గనుక ఏర్పడితే ముందు బాగా దెబ్బ తినేది జోర్డాన్. జోర్డాన్‌కు ఇస్రాయల్‌తో గల సరిహద్దు పొడవు 332 మైళ్ళు. జోర్డాన్ గనుక దెబ్బ తినటం సంభవిస్తే అరబ్ రాజ్యాలలో వాటిలో వాటికి జోర్డాన్ మీద ఆధిపత్యం వహించే విషయంలో స్పర్థలు బయలుదేరుతవి. కనుక ఈ పరిస్థితులవలన ఒక విషయం బయటపడుతున్నది. ఇస్రాయల్ గనుక దాడి చెయడం ఆరంభిస్తే, జోర్డాన్ రాజ్యంమీద పెత్తనం చెలాయించడానికి ఈ అరబ్ రాజ్యాలలో తగవులాటలు బయలుదేరుతవి.

మొత్తంమీద ఇస్రాయల్ సమస్య మధ్యప్రాచ్య సంక్షుభిత వాతావరణాన్ని మరింత కలుషితం చేయడానికి తోడ్పడుతున్నదని చెప్పాలి.

### జోర్డాన్ వ్యవహారం

జోర్డాన్ విషయం ఎప్పుడూ సమస్యే. ఎందుకంటే మొన్న మొన్నటివరకు బ్రిటన్ ఇచ్చే సబ్సిడీలమీద ఆధారపడ్డది. ఈనాడు బ్రిటన్ సబ్సిడీ ఇవ్వడం మానివేసింది. దానితో పెద్ద చిక్కు వచ్చింది.

అది అలా ఉండగా, జోర్డాన్ రాజు హుస్సేన్ పశ్చిమ రాజ్యాల పక్షపాతి. దేశంలో ఇతనంటే గిట్టని వర్గాలు కొన్నిఉన్నవి. అవి ఇస్రాయల్ చేత పాలస్తీనానుండి వెడలగొట్టబడిన అరబ్ కాందిశీకులు. వారికి సిరియా జాతీయ వాదం అంటే చాలా ఇష్టం. వారి పట్టుదల ఏమిటి అంటే ఇతను సిరియా—ఈజిప్టు కూటమిలో చేరాలి అని.

దేశంలో ఈజిప్టు చేతగాని, సిరియాచేత గాని పురికొల్పబడిన కొన్ని మహత్తర శక్తులువిప్పుడో ఒకప్పుడు విజృంభించక మానవని, హుస్సేన్ పదవీచ్యుతుడు అవుతాడని ఒక వదంతి ఉన్నది.

ఒకవేళ సిరియా గనుక జోర్డాన్‌మీద దండెత్తడం జరిగితే, ఇస్రాయల్, ఇరాక్‌లు తిరుగుదాడి చేస్తవి. అప్పుడు భయంకరమైన పరిణామాలు వస్తవి.

సిరియాకు ఆపదవస్తే రష్యా ఏ మాత్రం సహించదు. రష్యా రంగంలోకి దూకగానే ఇస్రాయల్ పక్షాన అమెరికా యుద్ధ రంగంలోకి ప్రవేశిస్తుంది. అదే మూడవ ప్రపంచ యుద్ధం అవుతుంది.

### అరబ్ కాందిశీకులు

అరబ్ కాందిశీకుల వ్యవహారం ఒక పెద్ద సమస్యగా పరిణమించింది.

ఇస్రాయల్ నుంచి, పాలస్తీనానుంచి వెళ్ళగొట్టబడిన లక్షలాది కాందిశీకులను ఇస్రాయిల్ తిరిగి తీసికోవాలనీ, లేకపోతే నష్ట పరిహారంగా కొంత మొత్తాన్ని చెల్లించనయినా చెల్లించాలని మిత్రరాజ్యసమితి పట్టుబట్టాలని అరబ్ రాజ్యాల ప్రముఖులు అంటున్నారు. కాని, ఇది ఎంతవరకు ఆచరణ సాధ్యమూ అనేది ఒక పెద్ద సమస్య.

ఇది అలాఉండగా, కొద్దిమంది కాందిశీకులు తిరిగి ఇస్రాయల్ రోనికి రావడానికి కోరుకోవచ్చు. కాని ఈ సిద్ధాంతానికి అంగీకరించడం అంటూ జరిగితే, ఇక కాందిశీక సమస్య రాజకీయ సమస్యగా అంటూ ఉండటం పరిసమాప్తమౌతుంది. అయితే, ఇది జరగడానికి అవకాశమున్నదా అనేదే నేటి ప్రశ్న.

ఈ కాందిశీక సమస్యకు తోడు అరబ్, ఇస్రాయల్ రాజ్యాల సరిహద్దుల సమస్యకూడా ఒకటి ఉన్నది. ఈ సరిహద్దులను స్థిరంగా ఏర్పాటు చేసే పనికి మిత్రరాజ్యసమితి పూనుకోవాలి. ఈ సందర్భంలో అటు ఇస్రాయల్‌కు, ఇటు అరబ్‌లకు ఒక విధమైన హామీ ఇవ్వడం మినహా మరో మార్గం లేదు. అదే శాశ్వత శాంతి భద్రతలకు పశ్చిమ ఆసియా అవకాశం కల్పిస్తుంది. మిత్ర రాజ్య సమితి సైన్యం సరిహద్దుల కావలా నిమిత్తం ఉపయోగింపబడవచ్చు. కాని, దీనిని అరబ్‌లు అంగీకరిస్తారా అనేది ఒక పెద్ద ప్రశ్న.

### సిరియా, టర్కీల వ్యవహారం

సిరియా, టర్కీలకు ఈ మధ్య బెడిసింది అన్న విషయం పాఠకులకు తెలిసిన సంగతే. దానికి అనేక కారణాలు కలవు. గత అగస్టులో సిరియాలోని కొందరు ఉద్యోగులు—కమ్యూనిస్టు అభిప్రాయాలు గలవారు—పెద్ద పదవులకు వేయబడడంతో ప్రక్కనే ఉన్న టర్కీ, టర్కీకి బాసటగా నిలుస్తున్న అమెరికా భయపడినవి. దీని కారణంగా అనేక సంఘటనలు జరిగినవి. టర్కీ సైనికులు, సిరియా సైనికులు ఒకరిమీద ఒకరు కాల్పులు జరుపుకోవడంవరకు వచ్చింది.

కనుక ఈ విధంగా వారి స్పర్థలు ఉన్నవి. అవి ఇప్పట్లో పోయేవి గావు. ఇది అలా ఉండగా, ఈ స్పర్థలకు అనాదినుంచి వస్తున్న కారణం మరొకటి ఉన్నది. 1939 లో ఏర్పడిన ఒత్తిడివలన టర్కీకి సిరియా అలెగ్జాండ్రెట్టా అనే ప్రాంతాన్ని ఇచ్చింది. ఆ ప్రాంతం ఈనాడు ఇస్కెందరన్ అనే పేరుతో పిలువబడుతున్నది. ఈనాడు సిరియా మరల దీన్ని తనకు ఇమ్మంటుంది. తనమీద దండెత్తడానికి రష్యా సిరియాను స్థావరంగా చేసికొంటుందని టర్కీ భయపడుతున్నది. ఈ భయమే ఈనాడు ద్వేషంగా పరిణమించడం జరిగింది. ఈ ద్వేషమే పశ్చిమ ఆసియా రష్యా, అమెరికాలు బలా బలాలు చూపుకోవడానికి ఆస్కారం అవుతుందేమో.

సిరియా, టర్కీల వ్యవహారం అలా ఉండగా, సిరియాలోనే కమ్యూనిజంపట్ల వ్యతిరేకత గల ప్రాంతం ఒకటి ఉన్నది. దానిపేరు అలెప్పో. ఇది సరిగ్గా టర్కీ సరిహద్దు సమీపంలో ఉన్నది. ఏదో ఒకనాడు టర్కీ ఈ అలెప్పోను వశపరచుకొంటుందని సిరియాకు తెలుసు. ఈ రకమైన అనుమానం గలగడానికి కారణం ఒకటి ఉన్నది. ఈ అలెప్పోలోని ప్రజలు తిరుగుబాటు లేవదీస్తారనే సంశయం ఒకటి రోజులు గడచినకొలదీ బలపడుతున్నది. వారు నిజంగా తిరుగుబాటే గనుక లేవదీస్తే తక్షణం టర్కీ మద్దత్తు, సైనిక సహాయం ఆ ప్రాంతీయులకు లభిస్తవి. కాని, ఇది ప్రమాదంతో కూడిన విషయం. అయినా అలాంటి సాహసానికి దిగుతే దిగవచ్చు. కాని రష్యా వూరుకొంటుం దనుకోవటం కల్ల. అలా అనుకోవటం భ్రమ తప్ప వేరొకటి గాదు.

సిరియాకు ఇరాక్, జోర్డాన్‌లతో స్పర్థలు ఉన్నవి. ఈ స్పర్థలు— చాలాకాలం నుంచి ఉన్నవి. ఇరాక్, జోర్డాన్, సిరియా—ఈ మూడు కలిసి ఏక రాజ్యం కావాలనీ, అలా జరగటంవలన ఇస్రాయల్‌ను త్రిముఖంగా ఎదుర్కొనటానికి అవకాశం ఉంటుందనీ, ఆ సంఘటన ఈ మూటికి ఆర్థికంగానే గాక భౌతికమైన స్థానం కారణంగా కూడా చాలా లాభదాయకమని, కనక ఇలాంటి పథకం అమలు జరగాలని ఒక సూచన ఉన్నది. కాని దీనికి సిరియా, అరేబియాలు అంగీకరించటం లేదు.

ఇరాక్, జోర్డాన్—ఈ రెంటి రాజులు హషిమైట్ రాజ కుటుంబానికి చెందినవారు. అన్నదమ్ములు అవుతారు వరుసకు. ఇరాక్ బాగ్దాద్ కూటమిలోని రాజ్యం. జోర్డాన్ పాశ్చాత్య రాజ్యాల సహాయంమీద ఆధారపడిన రాజ్యం. కనుక ఈ రెంటితో కలవటానికి అటు సిరియాకు గానీ, ఇటు అరేబియాకు గాని, ఇష్టం లేదు. వీటి విషయం ఎలా ఉన్నా, పోనీ ఇరాక్, జోర్డాన్‌లు అలాంటి ప్రయత్నం ఏమైనా చేస్తవా అంటే వాటికి అంత తాహతు లేదు. కనుక అది జరిగే పని కాదు.

అరేబియాకు ఇరాక్ అంటే గిట్టదు. దానికి ఒక కారణం ఉన్నది. ఇరాక్ బాగ్దాద్ కూటమిలో ప్రధాన స్థానం అలంకరిస్తున్నది. బాగ్దాద్ కూటమి అరేబియాకు వ్యతిరేకం. ఈ కూటమిని భగ్నం చేయటానికి అరేబియా చాలా లక్షలు ఖర్చు పెట్టింది. ఇరాక్‌కు బాగ్దాద్ కూటమి ద్వారా అరబ్ రాజ్య నాయకత్వం ఇప్పించాలని పాశ్చాత్య రాజ్యాల పన్నాగం. ఈ పన్నాగం తెలిసే అరేబియా, సిరియా, ఈజిప్టులు తదనుగుణంగా వ్యవహరిస్తున్నవి.

ఇరాక్‌లో షియా తెగకు చెందిన మహమ్మదీయులు గలరు. అరేబియా, ఈజిప్టులలో అధిక సంఖ్యాకులు సున్నీ తెగకు చెందినవారు. ఈ కారణంగా గూడా ఇరాక్‌తో అరేబియా, సిరియా, ఈజిప్టులు సంబంధాలను పెట్టుకోవు.

ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఇంకా చాలా ఉన్నవి. ఇవన్నీగూడ పశ్చిమ ఆసియా రాజకీయాలను సంక్షుభితం చేస్తున్నవి.

### అరేబియా ఆశయం

ఇక అరేబియా విషయం.

అరేబియా ఆశయం ఒకటే. ఇరాక్, జోర్డాన్‌లు కలిసి బలవత్తరమైన రాజ్యంగా ఏర్పడకుండునట్లు చేయాలని, బాగ్దాద్ సంధి రాజ్యాల మధ్య చీలికలు తీసికొనిరావాలనీ అరేబియా ఆశిస్తున్నది.

మొదటి పని జరగటానికిగాను ఏక కుటుంబానికి చెందిన ఆ ఉభయ దేశాల రాజుల మధ్య సిరియా అడ్డుపడడానికి అరేబియా ప్రోత్సహిస్తున్నది. దాన్నే పరోక్షంగా చెప్పాలి అంటే, సిరియాను బలపరుస్తున్నదని చెప్పాలి. సిరియా గనుక ఇరాక్, జోర్డాన్‌లతో కలిసిపోయినట్లయితే, అరబ్ దేశా లన్నింటిని తను గుప్పిట్లో పెట్టుకోగలవని, అలాంటి సమయంలో అరబ్ రాజ్యా లన్నింటిని తాను నడిపించాలనే ఆశయం భగ్నమౌతుందని అరేబియా వూహిస్తున్నది. ఎప్పటికైనా అరబ్ రాజ్యా లన్నింటిమీద తాను ఆధిపత్యం చెలాయించాలని అరేబియా రాజు అభిమతం.

మధ్యప్రాచ్యం మీద ఆధిపత్యం కోసం రష్యా, అరబ్ రాజ్యా లన్నిటిని ఒక తాటిమీద నడిపించే ఘనత తాము సంపాదించుకోవాలనీ, అటు అరేబియా, ఇటు ఈజిప్టులు తమలో తాము కలహించుకుంటున్నవి. కాని ఈ కలహం బాగా బయటికి పొక్కటం లేదు. ఇది ఏనాటికైనా తీవ్ర రూపం దాల్చితే దాల్చవచ్చు కూడా.

ఇక్కడే ఇంకో విషయం గూడా చెప్పాలి. ఈజిప్టు, అరేబియాలతోపాటు ఇరాక్ గూడ అరబ్ ప్రపంచంమీద ఆధిపత్యం నిమిత్తం కృషి చేస్తున్నది. ఈ కృషికి బలం పాశ్చాత్య రాజ్యాలనుంచి లభిస్తున్నది. కాని ఈ లభించటం ఎంతవరకు సాగుతుందీ అనేది ఒక ప్రశ్న.

అరేబియా వ్యవహారం చాలా చిత్రంగా ఉంటున్నది. అమెరికానుంచి, నూనె బాపతు ఏడాదికి 300 మిలియనుల డాలర్లవరకు రాయల్టీల క్రింద అరేబియా సంపాదించుకొంటున్నది. కనుక అమెరికాతో తగవులాట తెచ్చుకోదు. అది అలా ఉండగా, అరబ్ రాజ్యాల మధ్య ఐకమత్యాన్ని తీసికొని రావడానికి కృషి చేస్తున్నట్లు నటిస్తున్నది. సిరియామీదగాని, ఏ ఇతర రాజ్యంమీద గాని అటు ప్రక్కనున్న రాజ్యాలలో ఏది అయినా

(మిగతా 7 వ పేజీలో)


మీకు అధిక శక్తి ఉండవలెను



మీరు అశ్రద్ధగానుండి అలసియున్నారా?

మీరు జవసత్వ హీనంగా మున్నారా? అయితే మీకు గ్లూకోవిటా కావాలి, గ్లూకోవిటా మీకు శక్తిని కలిగిస్తుంది. గ్లూకోవిటాయందు తక్షణం జీర్ణమగు నట్టి రూపంలో ముఖ్యావశ్యకమైన నెత్తురు-చక్కెర లున్నవి — కాబట్టి గ్లూకోవిటా మీకు కావలసినప్పుడల్లా మీకు అవసరమైనటువంటి శక్తిని, జవసత్వములను గలిగించును.

గ్లూకోవిటా యందున్న విటమిన్‌లు మిమ్ములను బలంగాను, జవసత్వంగాను, ఆరోగ్యంగాను వుంచును.

గ్లూకోవిటా
తక్షణ శక్తిని కలిగించును




కార్న్ ప్రాడక్ట్స్ కో., (ఇండియా) ప్రయివేట్ లి.,
బొంబాయి-1
ఏజెంట్లు : హారి అండ్ కో. లిమిటెడ్.,






హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్‌బజార్ సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఎదురుగా (ఒక్కన్)

# తారాబలం-చంద్రబలం

1958 ఫిబ్రవరి 2 వ తేదీ ఆదివారంనుంచి ఫిబ్రవరి 8 వ తేదీ శనివారంవరకు

## గ్రహస్థితి:

మేషంలో కేతువు; తులలో గురు, రాహువులు; వృశ్చికంలో శని; ధనుస్సులో కుజుడు; మకరంలో సూర్య, బుధ, శుక్రులు; చంద్రుడు మిథున, కటక, సింహ, కన్యలలో.

* * * *

బంగారు ధర 2 3 తేదీలలో తగ్గుదలలో ఉండి 4, 5 తేదీలలో పెరుగుతుంది.

వేరుశనగపప్పు, నూనె ధరలు 5, 6 తేదీలలో పెరుగుతవి.

**మేషం:** [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం లోక వ్యవహారాలలో మీరు విజయం గౌరవ ప్రతిష్ఠలు సాధించగలుగుతారు. ఈ వారంలో శుభకార్యాల విషయంలో అనుకూలమైన వార్తలు వినగలుగుతారు. ప్రయాణాలున్నా చేస్తారు. డబ్బు యిబ్బంది లోగడకన్నా తగ్గుతుంది. స్థిరాస్తి మార్పులు, వృద్ధి మొదలయిన సందర్భాలలో మొదట కొన్ని అభ్యంతరాల్లు కనబడినా క్రమంగా మీ సంకల్పం ప్రకారం పనులు నెరవేరుతవి. వారం చివర రోజులలో ఆరోగ్యంలో కొద్ది చిక్కులు ఏర్పడవచ్చు. వ్యాపార ఉద్యోగాలలో యీ వారం బాగా వృద్ధిప్రదంగా ఉంటుంది. లాటరీ, రేసులలో అనుకూలం తక్కువ. 7, 8 తేదీలలో ఆయుధ, అగ్ని, విష ప్రాణులవల్ల ఉపద్రవాలు; ప్రయాణాలు.

**వృషభం:** [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం డబ్బు యిబ్బందులు యెక్కువ. ఎంత డబ్బు చేతిలోకి వచ్చినా చాలదు. ఎప్పటికప్పుడు ఖర్చులు పెరుగుతూ ఉంటవి. ఈ వారంలో మీకు లౌకిక వ్యవహారాల సందర్భంలో విశ్రాంతి తక్కువగా ఉంటుంది. త్రిప్పట యెక్కువ. అయినా, ఫలితం చాలా అనుకూలంగా ఉంటుంది. అధికారులవంటి వారివల్ల మీరు ఎదురుచూచినదానికన్నా యెక్కువమంచి ప్రయోజనం కలుగులుంది మీకన్నా తక్కువ హోదాలలో వుండే కొందరు మీపైన నిందలు, చిక్కులు తెచ్చి పెట్టటానికి ప్రయత్నిస్తారు. ఈ సంబంధంలో మీరు జాగ్రత్తగా ఉండటం మంచిది. వృత్తిలో కొద్దిలో స్థానం మార్పులు రాగల పరిస్థితులకు ఆరంభం యీ సమయంలో జరుగుతుంది. 6, 7 తేదీలలో కోర్టులలో అనుకూలత; శుభకార్యాలు, ప్రయాణాలు.

**మిథునం:** [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

డబ్బు విషయంలో యీ వారం బాగా యోగదాయకంగా ఉంటుంది. మీరు ఎదురుచూచిన దానికన్నా యెక్కువగా డబ్బు చేతిలోకి వస్తుంది. త్రిప్పట, శరీరశ్రమ యీ వారం యెక్కువ. మీ కుటుంబంలోని వారి అనుకూల భావం మీ పట్ల తక్కువగా ఉండటంవల్ల మనశ్శాంతి, జీవితపు ఉత్సాహం వుండవు. కత్తులమీద సాము చేస్తున్నట్లుగా ఉంటుంది. లౌకిక వ్యవహార విషయాలలో అందివచ్చిన విజయం తిరిగి వెనకకు పోతుంది. స్థిరాస్తి అభివృద్ధి విషయంలో మొదట కనబడిన ఆశలకు కొన్ని అభ్యంతరాలు అడ్డుపడుతవి. వృత్తిలో యోగదాయకమైన సూచనలు కనబడుతవి. 3, 4 తేదీలలో సినిమాలు; పుణ్య ప్రసంగాలు.

**కర్కాటకం:** [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

మీ సంకల్పాలు మీకు శ్రమకలిగించకుండా తృప్తికరంగా కార్యరూపం పొందుతవి. ఇది మీ అదృష్టానికి పెద్ద తార్కాణం. విలువగల స్థిరాస్తి సంపాదిస్తారు. పుణ్య యాత్రలు నెరవేర్చుకొంటారు మీచుట్టూ వుండే వాతావరణం మీకు మనశ్శాంతి నిస్తుంది. పిల్లల శుభ, సంతోష కార్యాలు నెరవేర్చగలుగుతారు. ఈ సంబంధంలో మీకు దైవంతోపాటు-అప్పులున్న తగినంతగా తోడుపడుతారు. మీ వృత్తిలో కూడా యీ వారం ఎంతో మంచి మార్పులు రాబోతున్నవి. కోర్టు కచేరీ పనులలో మొదట కొంత శ్రమకనబడినా,ఫలితం లనుకూలంగా వుంటుంది. 2, 3 తేదీలలో కొద్ది అనారోగ్యం, డబ్బు రాబడి, వివాదాలలో గెలుపు.

**సింహం:** [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం మొదట సగం అంతా చాలా అశాంతితో గడుస్తుంది. చేసిన ప్రతి ఆలోచనకూ, చేతపట్టిన ప్రతి ప్రయత్నానికీ ప్రొద్దు ఎదురు అవుతూ ఉన్నట్లే కనబడుతుంది. ఈ ప్రతికూల దర్శనంతో మనస్సులోని ధైర్యోత్సాహాలు చాలా సన్నగిల్లుతవి. వృత్తి, ఉద్యోగాలలో ఏవో చిక్కులు తల యెత్తడం, వాటిని మీకన్నా దిగువ హోదాలో ఉండే మనుష్యులు సవరించవలసిరావటం—ఇవన్నీ చూస్తే చాలా చికాకు కలుగుతుంది. కాని రెండవ సగంలో యీ ఉపద్రవాలు చాలావరకు తగ్గి దారి చక్కబడుతుంది. అప్రయత్నంగా డబ్బు వస్తుంది. లౌకిక వ్యవహారాలు అనుకూలతకు వస్తవి. చుట్టాలకోసం డబ్బు ఖర్చు పెట్టుతారు 5, 6 తేదీలలో అనారోగ్యం; ప్రయాణం; పుణ్యకార్యాలు.

**కన్య:** [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

మీరు కూడదీసుకొనివచ్చిన ప్రతి ప్రయత్నాన్నీ వికలం చెయ్యటానికి ఒకరు ప్రయత్నిస్తూ ఉంటారు. అదృష్టబలం బాగుండటంవల్ల ఎవరు ఎన్నివిధాల చిక్కులు పెట్టటానికి ప్రయత్నించినా ఆ చిక్కులు తీవ్రమైన రూపం పొందలేవు. మీకు అపకారం జరగదు. పిల్లల శుభ, సంతోష కార్యాలు అందివస్తవి. మీరు సంకల్పించిన దానికన్నా యెక్కువ విజయవంతంగా నెరవేరిపోతివి. స్థిరాస్తి సంబంధమైన పాత పేచీలు కొన్ని యింకా కొద్ది కాలందాకా ఒక దారికి రాకుండా కొద్ది అశాంతి కలిగిస్తూ ఉంటవి. వృత్తి, ఉద్యోగాలలో లోగడకన్నా యింకొక అడుగు ముందుకు పోగలుగుతారు 3, 4, 5 తేదీలలో డబ్బు రాబడి, వినోద విలాసాలు, శుభకార్యాల విషయంలో అనుకూలత.

**తుల:** [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

గత వారంకన్నా యీ వారం శ్రమ యెక్కువ. పైన పెట్టుకొన్న పెద్ద ప్రయత్నాలు ఎటు తేలుతవో తెలియని స్థితి ఏర్పడి ఉక్కిరి బిక్కిరి అవుతారు. కాని, మీకు ప్రతికూలత జరగదు. ధైర్యంగా ఉండండి. పెద్ద హోదాలలో ఉన్న వ్యక్తులు కొందరు అవసరం లేకపోయినా చిక్కు వ్యవహారాలను కల్పించి వేదన కలిగిస్తారు. ఈ పరిస్థితులలో గుండె నిబ్బరం తెచ్చుకొని తొట్రుపాటు రాకుండా వచ్చిన అశాంతికి ప్రతిక్రియ ఆలోచించడం మంచిది. విజయం సాధించగలుగుతారు. వారం ఆరంభంలో ఉన్న డబ్బు చిక్కు వారం చివర రోజులలో ఉండదు. వ్యాపార ఉద్యోగాలలో కూడా వారం రెండవ భాగంలో కొంత అనుకూలత ఉంటుంది 7, 8 తేదీలలో శుభ, సంతోష కార్యాలకై పెద్ద ఖర్చులు, అసౌఖ్యం, వివాదాలు.

**వృశ్చికం:** [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం దైవానుకూలత చక్కగా ఉండడంవల్ల యిటు డబ్బు మద్దత్తు, అటు మాట కరుకుదనం బాగా అమరి, మీకు మీ ప్రయత్నాలలో కీర్తి గౌరవాలు వస్తవి. ఎంతోకాలంనుంచి యీడ్చుకొనివస్తూ ఉన్న వ్యవహారపు పేచీలు ఒక దారికి వచ్చే సూచనలు కనబడుతున్నవి. వీలయినంతవరకు ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉండడం అవసరం. ఈ వారం మీరు ముందుగా ఊహించి వుండని కార్యభారాలు కొన్ని పైన బడుతవి. కోర్టు వ్యవహారాలలో అనుకూల పరిస్థితులు కనబడుతవి. వృత్తిలో ధన, గౌరవాలు పెరుగుతవి. ఉన్నల బాధ, బాధ్యతలు పైన బడుతవి. 2, 5, 4 తేదీలలో శుభకార్యాల విషయంలో అనుకూలత, ప్రయాణాలు.

**ధనుస్సు:** [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

మీరు ఆలోచించే పెద్ద ప్రయత్నాలు కార్యరూపం పొందుతవి. అయితే, డబ్బు ఖర్చు మీరు అనుకొన్నదానికన్నా చాలా యెక్కువగా అవుతుంది. అధికారులు మొదలయినవారు మీకు అవసరమైన సహాయం చేస్తారు. మీ గౌరవ మర్యాదలు విస్తరిల్లుతవి. రాబోయే వారంలో చేయవలసిన ప్రయాణాలను గురించిన నిర్ణయాలు యీ వారం మధ్యలోనే జరుగుతవి. పెద్ద హోదాలలో ఉండే మనుష్యులతో గట్టి స్నేహానుబంధాలు ఏర్పడుతవి. మీ వ్యాపార, ఉద్యోగాలలో లాభకరమైన మార్పులు వస్తవి. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. అన్ని విధాలా ప్రోత్సాహకరమైన వార్తలు వింటారు. 3, 4 తేదీలలో సంఘంలో గౌరవవృద్ధి, వినోద విలాసాలు, శుభకార్యాల విషయమై అనుకూలత.

**మకరం:** [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం చాలావరకు విజయవంతంగానే ఉంటుంది. మీరు సాధించుకోవాలనుకొన్న పనులను సాధించుకొంటారు. అయితే, అనారోగ్యం యెక్కువ. మొదట్లో అనుకోని ఉండని ప్రయాణాలు చెయ్యడం జరుగుతుంది. స్థిరాస్తిని అభివృద్ధి చేసుకొనగలుగుతారు. రాజకీయ వ్యవహారంలో యీ వారం జయప్రదంగా ఉంటుంది. ఉద్యోగంలో సుఖవంతమైన మార్పులు కొన్ని కనబడుతవి. మీరు మీ విద్యాబలంతో, బుద్ధిబలంతో గొప్ప పేరుయాలు సాధిస్తారు. యంత్రాలు, మందులు వ్యాపారంచేసేవారికి యెక్కువ లాభకరంగా ఉంటుంది. శుభకార్యాలు నెరవేరుతవి. 3, 4 తేదీలలో దేవతోపాసన మొదలయిన కార్యాలు, విజయవార్తలు, కొత్త వారితో మైత్రి.

**కుంభం:** [ధనిష్ఠ 3, 4, పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

అకస్మాత్తుగా ప్రయాణాలు చెయ్యడం జరుగుతుంది. ఈ సంబంధంలో అసౌఖ్యం అనుభవించడం జరుగుతుంది. అయినా, పనులు చిక్కులలో పడకుండా నెరవేరుతవి. ఉన్నత, అధికార హోదాలలో ఉండేవారు కొందరు మీకు అపకారం చెయ్యవలెనని అనుకొనవచ్చు. కాని, మీరు సమర్థతతో అటువంటి ఉపద్రవాలు రాకుండా తప్పించుకొనగలుగుతారు. ఇతరుల చేతులలో చిక్కి ఉన్న డబ్బు, విలువగల వస్తువాహనాలు మొదలయినవి పెద్ద ప్రయత్నంతో చేతికి వస్తవి. పిల్లల ఆరోగ్య క్షేమాలు కొంత చికాకు కలిగించి స్వస్థపడుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో లాభకరమైన మార్పులు వస్తవి. మాట పలుకుబడి పెరుగుతుంది. 7, 8 తేదీలలో శుభకార్యాలలో జోక్యం, ప్రయాణాలు, దైవబలానుకూలత.

**మీనం:** [పూర్వాభాద్ర 4 వ పాదం. ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం మొదటి సగం అంతా బాగానే గడుస్తుంది. రెండవ సగంలో శ్రమ, మానసిక అశాంతి ఎక్కువ అవుతవి. మొదటి సగంలో జోరుగా ముందుకు సాగిన పనులు రెండవ సగంలో మొందిపడడం ప్రారంభం అవుతుంది. ఎంతో ఉత్సాహంతో తలపెట్టిన పనులు నెరవేరవా అనిపిస్తుంది. దీనితోపాటు డబ్బు చిక్కు అన్ని విధాలా యెక్కువ అవుతుంది. మీకు తెలిసిన ఖర్చులే మొదట కనబడినదానికన్నా పెరిగిపోతవి. వివాద వ్యవహారాలలో విజయం లభిస్తుంది. మాట పలుకుబడి పెరుగుతుంది. ఉద్యోగంలో రాబడి, గౌరవం యెక్కువ అవుతవి. వ్యాపారంలో హెచ్చుతగ్గు మార్పులు విశేషంగా వస్తవి. పిల్లల ఆరోగ్యం సరిగా వుండదు. 1, 3, 4 తేదీలలో విందులు, పుణ్యకార్యాలు, అనుకూల ప్రయాణాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు-14.

ఉత్తమ సిద్ధౌషధ చికిత్సచే
ఉబ్బసము (ఆసుపత్రి)
కడుపునొప్పులకు, బహుపాత ఉబ్బసము, దగ్గులను, కడుపులో పుండ్లతో సహా సమస్త శూలల రూఢిగా 4 వారములలో సంపూర్ణముగా నిర్మూలించబడును.
కవరుతో: డా. పి. భీమారావు,
4-5-55, కోటిదగ్గర-హైదరాబాదు,
(ఆంధ్రప్రదేశ్.)




HEWLETT'S
MIXTURE
హ్యూలెట్స్ మిక్చర్
కడుపులోని సంకటములను క్రమపరచడానికి ప్రపంచ మంతటా పేరొందినది. వైద్యులచే సిఫారసు చేయబడింది.
C. J. HEWLETT & Son (India) Private Ltd., MADRAS-5
నమ్మకమైన కెమిస్టు లందరివద్ద నదొరకును.
సి. జే. హ్యూలెట్ అండ్ సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు—3.



ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ సతి శ్రీమతి లలితా సచార్ ఇటీవల గుడివాడ వచ్చినప్పుడు స్థానిక మహిళా సంఘంవారు స్వాగత మిచ్చారు

## పదునాల్గవ వ్యాసం:

# "నా స్మృతి పథంలో...."

శ్రీ
**ఆచంట జానకిరామ్**

నా విరుల తోట పెంచికొన్నాడ నొక్క-
పడపడపు గులాబిమొక్క నా ప్రణయజీవ
నమ్ము వర్షముగా నయమ్ము గురిసె
కొన్నినాళ్లాయె, సుకుమార కుసుమ మొకటి
నవ్వె కలకల మని నా వనమ్ములోన
అంత దానినె నా జీవితాశయమ్ము
పూవుగా వింతగా మారిపోయినటులు
వలచికొన్నాడ, నా ప్రసమ్ము నేను
నన్ను మనసార నా ప్రసూనమ్ము, కనులు
విచ్చి కాంచుచు గాలము పుచ్చినాము
ఎదల నిశ్శబ్దముగ బల్కరించుకొనుచు....

కృష్ణశాస్త్రి చదువుతున్నాడు ఈ తన రచనను. మా స్వగ్రామమైన మాధవరంలో, నన్ను చూడడానికి వచ్చారు స్నేహితులు: తెలికిచర్ల వెంకటరత్నం, అతని తమ్ముడు కృష్ణమూర్తి, దేవులపల్లి కృష్ణశాస్త్రి. అంతకు ముందురోజు కవితాగోష్ఠి జరిగింది. ఈ ఉదయం వారు రైలుకు వెళ్లబోతుండగా చెప్పులలోకాళ్లు పెట్టుకొని ఉన్న కృష్ణశాస్త్రిని చూచి, 'నా విరులతోట' ఇంకో సారి వినాలని వున్నది అన్నది శ్రీదేవి.

ఇంకేముంది! అందరం నడవాలోకి వచ్చాము. ఓ పద్యం తర్వాత ఇంకో పద్యం; ఆ తర్వాత ఇంకో పద్యం—అన్నీ మరోసారి విన్నా అనిపించేవే! బండి అతను, హుసేన్ సాహెబ్, కేక వేయబట్టిగాని, ఆ పూటా, ప్రయాణం ఆగిపోవలసిందే. ఎలాగో జట్కాలో ఎద్దాము—నేను కూడా తయారయ్యా నారితో రాజమహేంద్రం వెళ్ళడానికి.

మా వూరికి స్టేషన్ ఐదుమైళ్ళు. జట్కా త్వరగానే వెళ్ళింది పాపము. కాని, ఏమి లాభం! మేము స్టేషన్‌కి ఇరవై గజాల దూరాన, మధుపు తిరిగేసరికి రైలు స్టేషన్‌లో ఉంది. గబగబ దిగాము మేము ముగ్గురమూ. కృష్ణశాస్త్రి తాపీగా దిగాడు. పరుగెత్తి రైలు అందుకుందామన్నా కృష్ణశాస్త్రి కదలండే! కొండ విరిగి నెత్తి మీద పడుతున్నా సరే, అతి ప్రశాంతంగా ఉంటాడు అతను. పద్యాలలో అతని మనస్సు పరుగులెత్తుతుందేమో గాని, అతను, భౌతికంగా ఒక్క అడుగు వడిగా వెయ్యలేడు. అలా చూస్తూ నుంచున్నాము నలుగురమూ. మనం ఎక్కవలసిన రైలు మనం లేకుండా వెళ్ళిపోవడం చూస్తూ నుంచోవడము ఒక వింత అనుభవమే. ఇది తరుచు జరుగుతుంది, కొందరి జీవితాలలో.

స్టేషన్‌లో ఉన్న తీగ సంపెంగ పందిరి చూపించాను వారికి. పువ్వులు విరగపూసింది ఆ తీగ. స్టేషన్‌కి కాస్త లవతల ఉన్న పడవల కాలవవద్దకు వెళ్ళి కూర్చున్నాము కాసేపు. తెల్లని తెరచాపలతో వా ముందు సాగిపోతున్న పడవలను చూస్తూ అక్కడే ఉండిపోయాము. కాని, కాస్సేపటికి ఆకలేసింది, అందరికీని. తిరిగి స్టేషన్‌లోకి వచ్చి, పన్నెండు గంటల రైలులో వెళ్ళే జనం కోసం పెట్టిన దుకాణ మతను చేసి ఉంచిన ఫలహారమంతా కాజేశాము. ఎంత!—ఆ స్టేషన్‌లో ఒక్క రెండు నిమిషాలు ఆగుతుంది రైలు. ఎంతో ఫలహారం లేదు.

అప్పుడు నా కో ఆలోచన తట్టింది. స్టేషన్‌కి ఒక పావు మైలు దూరంలో ఉన్న పూళ్ళో, పెద్దింటాయన కంట్రాక్టర్ నాయుడుగారు జ్ఞాపక మొచ్చారు. పోర్టర్‌ని పిలిచి, అతని చేతిలో ఒక పావలా ఉంచి, ఈ చీటీ నాయుడు గారికి ఇయ్యమని చెప్పి, అతని ద్వారా నాయుడు గార్కి ఉత్తరం పంపాను. ఇదివరకు నేను వారిని ఎరుగను, కానీ, మా నాన్నగారిని గురించీ, మా పినతండ్రిగారిని గురించి ఆయన తప్పకుండా ఎరిగి ఉంటారని నా ధైర్యం. నాయుడుగారు తమ కుమారుణ్ణే పంపారు మావద్దకు. ఆనాడు వారింట రాజభోగంగా జరిగింది మాకు. అంతకు నాలుగు రోజుల ముందే వారింట పెండ్లి జరిగింది. ఆ ఏర్పాటులన్నీ అలాగే వున్నాయి. స్నానానికని నూతివద్దకు వెళ్ళగా, పూరంత కాగులో వేన్నీళ్ళు మసులుతున్నాయి. తలంటుకో నూనె, వాసన సున్ని పిండి, కుంకుడు కాయలు అమర్చి ఉంచారు. వడ్డె మంగలి సిద్ధంగా ఉన్నాడు. కృష్ణశాస్త్రి సరదాగా తలంటించుకున్నాడు. అరగంటో, గంటో పట్టింది అతని అభ్యంగన స్నానము. పంచభక్ష్య పరమాన్నాలతో విందారగించి, కొంతసేపు విశ్రమించి సాయంత్రం రైలు వచ్చేవేళకు, స్టేషన్‌కి జేరుకున్నాము, నాయుడుగారి అతిథి సత్కారాన్ని ఎంతో మెచ్చుకుంటూ.

ఆ రాత్రి చింతా దీక్షితుల వద్దకు తీసుక వెళ్ళాడు నన్ను కృష్ణశాస్త్రి. ఎంతో దూరం వెళ్ళాము ఒంటెద్దు బండిమీద వారింటికి. ఈసారి, కృష్ణశాస్త్రి ఒక్క ఇరవైనాలుగు గంటలే ఆలస్యంగా వస్త! అప్పటికే నేను దీక్షితులు రచనలు చదివి వున్నాను. వారితో కులాసాగా కబుర్లు చెప్పుకొని రాత్రి పదింటికి కాబోలు మొక్కపాటి రామమూర్తి ఇంటికి వెళ్ళాము. ఆయన అప్పుడు సెంట్రల్ జయిల్‌లో పెద్ద ఉద్యోగిగా ఉన్నారు. ఇంత రాత్రివేళ వారిని లేవడము ఎందుకన్నాను గాని, కృష్ణశాస్త్రి వినలేదు. ఆయన మమ్మల్ని ఎంతో దయతో ఆహ్వానించారు. చాలాసేపు ఈ మాటా ఆ మాటా మాట్లాడాము. "నేను ప్రొద్దున్నే పది గంటలకు సీతాపురం వెళుతున్నా. ఇతను రేపు మధ్యాహ్నం వస్తాడు మళ్ళా", అన్నాడు కృష్ణశాస్త్రి నన్ను ముందు అడగకుండానే. రాత్రి పన్నెండింటికి కాబోలు వూళ్ళోకి వచ్చి మెయిన్ రోడ్‌లో ఉన్న ఏదో ప్రెస్‌లో ఆ బల్లలమీద పడుకున్నాము.

ఉదయానే గోదావరి స్నానంచేసి, కాఫీ హోటలుకి వెళ్ళాము. ఒక బల్లవద్ద అదివరకే ఇద్దరు కూర్చొని ఉన్నారు. ఒకరు స్ఫురద్రూపి, కళ్ళకు క్షేములేని "పాన్స్‌నే" ఉంది. ఆయనను చూస్తేనే నమస్కరింప బుద్ధి వేస్తుంది. రెండవ అతను పొట్టిగా, నల్లగా ఉన్నారు. ముఖాన స్ఫోటకపు మచ్చలు. కాని, ముఖం మాత్రం ఎప్పుడూ నవ్వుతూ ఉంటుంది. కృష్ణశాస్త్రీ నేనూ వెళ్ళి, వారి ప్రక్కనే కూర్చున్నాము. మేము కూర్చోగానే, మావద్దకు వచ్చిన సర్వర్‌తో ఆ నవ్వు మొఖము ఆయన బిగ్గరగా "నాకు ఇడ్లెనలు వలదనినాను!" అన్నాడు. కృష్ణశాస్త్రి రచించిన "నాకు మరణంబు వలదని నాను" అనే పద్య పాదానికి పారడీ ఇది. కృష్ణశాస్త్రి: "ఇతనే వేదుల సత్యనారాయణ శాస్త్రి" అన్నాడు. వేదులను గురించి విని ఉన్నాను. లతని రచన నాకు చాలా ఇష్టము. ఐతే, 'ఎంత సుందరతరమైన విషయమునును వర్ణిస్తున్నా, అతను వ్యక్తిగా చాలా బాధపడుతూన్నట్టు తోస్తుంది. అటువంటి మనిషి ఇంత నవ్వుతూ, ఇంత సరదాగా ఉండడము నా కెంతో ఆశ్చర్యమైంది. లోలోపల కుమిలిపోతున్నా, పైకి ఇంత ఆనందంతో ఉండడము చాలా కష్టం.

పాన్స్‌నే పెట్టుకున్న స్ఫురద్రూపికి నన్ను పరిచయం చేసి, "వీరే తల్లావజ్ఝలశివశంకర శాస్త్రి" అన్నాడు కృష్ణశాస్త్రి. సాహితీ సమితి స్థాపకులూ, వీరందరికీ గురువు లాంటివారూ ఆయన. నమస్కరించాను. కాని, ఆసారి ఆయనతో ఎక్కువగా మాట్లాడలేదు.

మధ్యాహ్నం, అనుకున్న ప్రకారం మొక్కపాటి రామమూర్తిని చూడడానికి వెళ్ళాను.

అతనితో కలిసి జైలులో భోజనశాల, కర్మాగారము అవీ చూశాను. ఎన్నో విషయాల గురించి మాట్లాడాను ఆయనతో. కృష్ణశాస్త్రి అన్నట్టు రామమూర్తి ఎంతో స్నేహశీలి. అనేక విషయాలలో లతని అభిప్రాయాలు సమకాలిక అభిప్రాయాలకు భిన్నమైనా, నా ఉద్దేశంలో ఎంతో సమంజసంగా తోచాయి. మాటల సందర్భంలో టాల్‌స్టాయ్ ప్రసక్తి వచ్చి, ఆ రోజులలో నేను చదువుతూన్న రిసరెక్షన్ అనే టాల్‌స్టాయ్ రచన గురించి చెప్పాను ఆయనతో. "చాలా గొప్ప పుస్తకమట గదా, నేను చదువలేదు ఇంకా" అన్నారు. "బెంగుళూర్ వెళ్ళాక నా కాపీ పంపుతాను" అన్నాను. కాని, ఏ కారణంవల్లనో పంపలేకపోయినా. జీవితంలో నేను చేసిన విషయం గురించి గాని, చేయని విషయం గురించి గాని, దేనిని గురించీ నేను అంతగా చింతించను. రామమూర్తికి ఈ పుస్తకం పంపలేదని మాత్రం ఇప్పటికీ చింతిస్తూ ఉంటాను.

ఈ మా సమావేశం జరిగిన రెండేళ్ళలోగా ఆయన చనిపోయారు. ఆ సమయాన నేను మరో పుస్తకం చదువుతున్నా: "ది ఉమన్ హు డిడ్" అనే గ్రంథం. కేవలం ఆదర్శజీవి ఐన ఒక ఆమె తన అభిప్రాయాలు లోకసంప్రదాయానికి విరుద్ధమైనా, అవి మార్చుకోక, అవే సత్యమని నమ్మి ఆ ప్రకారమే నడచుకుంటుంది. కాని, ఆమె కని, పెంచి, పెద్దదానిని చేసిన కుమార్తెకు మాత్రం ఈ అభిప్రాయాలు నచ్చవు. కూతురు మతం మార్చడానికి తల్లి ప్రయత్నించపడు సరికదా, తన వల్ల కూతురు భావి సౌభాగ్యానికి ఆటంకం కలుగుతుంది అని దృఢమైనప్పుడు నిశ్చింతంగా ప్రాణత్యాగం చేస్తుంది ఆ తల్లి. తన అభిప్రాయాలకు తానే బలి అవుతుంది—కూతురు సుఖాన్ని ఆపేక్షించి.

ఇంచుమించు ఇటువంటి ఆకస్మిక మరణమే పొందాడు మొక్కపాటి రామమూర్తి. నేను ఆన్నో సర్వాయాలు అనుకున్నాను: అతను ఇంకొక్క ఏబై ఏళ్ళ తర్వాత పుట్టినుంటే అతని అభిప్రాయాలు అంత లోకవిరుద్ధంగా కనపడి ఉండవేమోనని. ఆ మాట అల్లా ఉండగా, ఎంతో మంచివాడు అతను; వెన్నవంటి మనస్సు. ముమ్మాటికీ స్నేహశీలి. అందుకే కృష్ణశాస్త్రి తన "ప్రవాసం" అతనికి అంకితమిస్తూ ఇలా అంటాడు: "ఈ పాట బ్రతుకు నీ కేపాటిదోయి, నా నెచ్చెలీ! నెచ్చెలీ!"—అని. రామమూర్తి ఆఖరి నిమిషాలను తలపిస్తూ, రామమూర్తి అన్నట్లే, ఇలా అంటూ, కావ్యం ముగిస్తాడు:

నేను మరణించుచున్నాను; ఇటు నశించు
నా కొరకు చెమ్మగిలు నయనమ్ము లేదు.
పసిడి వేకువ పెండిండ్ల పడి ఎవరు
కరుగ నేర్తురు జరఠాంధకార మృతికి....

అరుణోదయపు బంగారపు కాంతిలో పెండ్లి సందడిలో ఉన్నవారు, అయ్యో! పాపము! ముసలిదై, నిశాతన్వి చనిపోతోందే! అని, చింతిల్లరుగా, అని.

ఆనాడు పూల పల్లకిలో పూలమాలలను కూర్చోపెట్టిన కవే ఈనాడు స్నేహితుని మరణశయ్యను చిత్రిస్తాడు.

ఇదే కాబోలు జీవితమంటే!

* * * *

ఏకాకియగు నా యెడదకెంత ఆశ గొలిపెడి
నిర్మల నీలాంబరంబు దేదీప్యమానమగు దివ్య
వర్ణములతోడ నీ కనుల మిరుమిట్లు గొలుపు
నంచు....
అతిదూరమైనట్టి యీ నీలనగమంటి
నివిషమాత్రముతోన నింగిపిడి
అరుణ కాంతులతోడ నదృశ్య మగునట్టి
కనుల మిత్రుడు నీ కనుల యెదుట
సాగదాంతర మందుండి స్నానమాడుచు లేచి
ప్రకృతిని మేల్కొలుపు ప్రభల తోడుత
పాడుచూపునంచు.....
ఇచటగల వింత సుందరాసంపేకర సర్వ వస్తు
చయము
నీ దెసనె యున్న అద్భుతానందమయ మహా
ప్రపంచమునకు
ప్రతిబింబమే యంచు......
ప్రభుని యానతిచే బగలు రేయి
తమ తమ విధుల దప్పక చరించు
చుక్కగుంపులు, చంద్రుడును కూడ
నీదు చల్లని సేమవార్తను దెల్పు
దూతలే యంచు.....
తలచినపు డంత,
నీవు నేనును కూడ, నిఖిల లోకముల నావరించి
యుట్టి
ఆ బ్రహ్మాండతేజ మందలి బాల కిరణాల
మంచు
బోధపడదె సఖియ!

నాలో అవతరించిన మొదటి ప్రేమ గీతము ఇదే అనుకుంటాను. "సఖి" ఎవరో చెప్పడం మాత్రం కష్టం. ఇరవైయేళ్ల వయస్సులో వ్యక్తులకంటె గుణాలు మనలను ఎక్కువగా ఆకర్షిస్తాయి. సౌజన్యము, త్యాగము, దయ, ఆదరణ, ఇటువంటి గుణగణాలు మన ప్రేమకు పాత్రమవుతాయి. అని చాలా ప్రస్ఫుటంగా ఒక వ్యక్తిలో కనిపిస్తే ఆ గుణాల కొరకు ఆ వ్యక్తి మన ఆరాధ్యదేవత కావచ్చు. కాని, తానొక పూజావేదికపై ప్రతిష్ఠితమైనట్టు ఆ వ్యక్తికి తెలియకపోవచ్చు కూడా.

1924లో, బెంగుళూరు సైన్స్ ఇన్స్టిట్యూట్‌లో చేరిన కొద్ది రోజులకే నా జీవితంలో కొన్ని విశేషానుభవాలు కలిగాయి. భారతదేశంలోనికల్లా గొప్ప సంస్థ ఈ పరిశోధనాలయం. నాన్నగారు మిక్కిలి మనసుంచిన వనమూలికలను గురించిన రసాయనిక శాస్త్ర పరిశోధనలో నిమగ్నుడనయాను. ఇది వారు చెప్పినట్టు, అంతులేని మహాసముద్రము. జీవితమంతా ధారపొయ్యవచ్చు ఈ పరిశోధనకు. మా ప్రొఫెసర్ డాక్టర్ జె. జె. సడ్‌బరో మిక్కిలి ప్రజ్ఞావంతుడు. ఆయన నాయందు విశేషమైన శ్రద్ధ తీసుకుని నాకు త్రోవ చూపించారు. కాని, కొద్ది నెలలలోనే, ఇరవై ఏళ్లకు పైగా ఈ సంస్థకు సేవ జేసిన ఆయన, పింఛను తీసుకుని స్వదేశానికి వెళ్లిపోయారు. వారికి వీడ్కోలుగా గొప్ప సభ జరిగింది. ఆ సభలో ఆయన శాస్త్ర పరిశోధకుల విధులను గురించి ఉపన్యసిస్తూ అన్నారు: "నిరంతర కార్యదీక్షతో మీరు సాధింపవలసినది ఎంతో ఉన్నది. సత్య స్వరూపాన్ని సాక్షాత్కరింప జేసుకొనడము అంత సులభం కాదు. ఉత్సాహము, నేర్పు, ఒక్కొక్కప్పుడు ఎంతో త్యాగము అత్యవసరము. దీనికి తోడు 'కాలము' అనేది ఒక పెద్ద ఆటంకంగా కనపడవచ్చు. కొన్ని కొన్ని విషయాలు నిర్ణీత కాలములో చేసితీరాలి. లేకుంటే, మన శ్రమ వృధా అనిపిస్తుంది" అన్నారు. ఈవిధంగా ఉద్బోధించి, మాకు తమ ఆశీస్సులను అందిస్తూ అన్నారు. "ఎక్కడన్నా ఉన్నా, ఇక్కడ నాతో కలిసి పనిచేసిన ఒకవ్యక్తి నాకు మరీ మరీ జ్ఞాపకం వస్తూ ఉంటాడు. నా విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చడములో అతడు నా కెంతో మార్గదర్శకు డయ్యాడు. ఎండనక, వాననక, పగలనక, రాత్రి అనక, అతడు తన పనియందు పూర్తిగా నిమగ్ను డయ్యాడు. అతనిని నే నెన్నడూ మరువను. ఎప్పుడూ అతనిని గౌరవిస్తాను. అదుగో! అవైపు కూర్చున్న వ్యక్తి అతనే!" అంటూ చేయెత్తి చూపారు మా ప్రొఫెసర్. అందరూ ఆవైపు చూశారు. అక్కడ ఉన్న నలుగు రైదుగురు విద్యార్థులూ ప్రొఫెసర్ ప్రశంస తమ్ము గురించే ఏమో అని ఉత్సాహంతో లేచి నిలబడ్డారు. కాని, వారిని, ఒకరి తర్వాత ఒకరిని 'నీవుకాదు', 'నీవుకాదు' అని, కూర్చోపెట్టి, చిట్టచివర బెంచీలో కడాన కూర్చొన్న వ్యక్తిని వేలుపెట్టి చూపారు ప్రొఫెసర్. అతడు అతివృద్ధుడైన లాబరేటరీ బంట్రోతు, డేవిడ్. ఏమి జరుగుతోందో అతనికి తెలియదు. విద్యార్థులు అతనిని చేయి పట్టుకు తీసుకువెళ్లి ప్రొఫెసర్ ముందు నిలబెట్టారు. ప్రొఫెసర్, డేవిడ్ చేతులు రెండూ తన చేతులోకి తీసుకుని, తన జ్ఞాపకార్థంగా ఒక బంగారపు పతకం బహూకరించాడు అతనికి. తరువాత, చాలా కాలము పనిచేశాడు డేవిడ్. అప్పటికి అతనికి ఎ అరవై ఏళ్లో వుంటాయి. ఓ పది ఏళ్ల తర్వాత, నేను మళ్లా ఓనాడు ఇన్‌స్టిట్యూట్‌కి వెడితే, ఇంకా అక్కడే తన పనిని తాను యథావిధిని నిర్వర్తిస్తూ ఉన్నాడు. సడ్‌బరో యిచ్చిన పతకం తన మిలిటరీ మెడల్స్‌తోపాటు కోటుకు తగిలించుకు ఉన్నాడు, డెబ్బై ఏళ్ల డేవిడ్.

ఊళ్లో ఏమి జరిగినా ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులైన మమ్మల్ని పిలిచేవారు. భారతీయ చిత్రకళా ప్రదర్శనానికి నాకు ఆహ్వానము వచ్చింది. ఎ.లో అందమైన బొమ్మలు వచ్చాయి ప్రదర్శనానికి. అడివి బాపిరాజువి కొన్నీ, కొతా ఆనందమోహనువి కొన్నీ, మహనీయులు ప్రమోదకుమార్ చటర్జీవి కొన్నీ, ప్రదర్శనానికి ఎంతో వైభవమిచ్చాయి. బాపిరాజు బావా వచ్చాడు. అప్పుడే మోహనుని కలుసుకొన్నాను. సౌజన్యనిగర్వి, అతి ప్రతిభావంతుడు ఆనందమోహన్. ఆ తరువాత అహమ్మదాబాద్ వెళ్లి అక్కడ ఒక కళాకేంద్రం స్థాపించాడు. అక్కడ ఉండగానే, జబ్బుచేసి, పిన్న వయసులోనే చనిపోయాడు ఆనందమోహన్. అతను పోవడము మన కళా ప్రపంచానికి ఒక తీరని వెలితి.

చిత్రకళా ప్రదర్శనలోబాటే, హరీంద్రనాథ్ చటోపాధ్యాయ, అతని సతీమణి కమలాదేవి, వీరి ఫోర్ట్‌నైట్ ఎంటర్‌టెయిన్‌మెంట్ కూడా జరిగింది. హరీన్‌ను ఐదారేళ్ల క్రితం మద్రాసులో చూచాను. తాను రచించిన అబూ హసన్ సంగీత నాటికను అద్భుతంగా ప్రదర్శించాడు. తరువాత ఒకసారి విశాఖపట్నం టౌన్ హాలులో మా బావ మల్లవరపు వెంకటకృష్ణారావు, నేను, అతని సంగీతము విన్నాము. అంత శ్రావ్యముగాని హార్మోనియము కూడా అత డెంతో నిపుణతతో వాయించేవాడు. అతని హార్మోనియం వింటూవుంటే, అచ్చంగా వయొలిన్ వింటూన్నట్టు వుంటుంది. అంతటి ప్రజ్ఞ చూపిస్తాడు. ఈరోజు వా రుభయులూ కలిసి కొన్ని కళా ఖండాలను చక్కగా ప్రదర్శించారు. "తరుణ అరుణసే" అనే పాట ఎంతో అందంగా పాడుతూ, అభినయించాడు హరీన్. ఎక్కువ రంగస్థల పరికరం లేకుండా, కేవలం కళా సృష్టి వల్ల, విపరీతంగా రంజింపచేయ కలిగారు వా రిద్దరూ. ప్రదర్శనానంతరం నాకు వా రిద్దరితోనూ పరిచయ మైంది. హరీన్ విషయంలో పరిచయ మంటూ లేదు. అది వెంటనే స్నేహంగా పరిణమిస్తుంది. ఏమాత్రం సహృదయత్వమున్నా ఇట్టే తనతో కలుపుకుంటాడు మనలను హరీన్. "ఉదయం మా యింటికి రా, పాట విందువు గాని" అన్నాడు. ఉదయమే వెళ్లాను. అప్పటికే తంబూర శ్రుతి చేసుకొని హాయిగా పాడుకుంటున్నాడు హరీన్. హిందూస్థానీ భైరవ్ కాబోలు ఆలాపిస్తున్నాడు. గంటసేపు కూర్చొని ఏకాగ్రతతో విన్నాను అతని గానము.

తరువాత, మా కిద్దరికీ చాలా స్నేహమైంది. నాకే కాదు. నన్ను చూడడానికి బెంగుళూరు వచ్చిన దేవులపల్లి కృష్ణశాస్త్రి, గుడిపాటి వెంకటచలము కూడా, అప్పుడే హరీన్‌ను కలుసుకుని అతనికి ఆప్తమిత్రు లయ్యారు. కృష్ణశాస్త్రి రచనలను కొన్నిటిని హరీన్ ఇంగ్లీషులో వ్రాయ ప్రయత్నించాడు. వెంకటచలం హరీన్‌ల మధ్య అతి గాఢమైన పరస్పర సానుభూతి ఏర్పడింది. ఒక రోజు ఉదయం షికారుకని వెళ్లి, మధ్యాహ్నం రెండు దాటాక గాని, తిరిగి రాలేదు వా రిద్దరూ. ఎక్కడికి వెళ్లారూ అంటే, పార్సీ గోరీలవద్ద గులాబీ తోటలో కూర్చున్నాము, మాట్లాడుకుంటూ ఉండిపోయాము అన్నారు. ఆనాడు ఇద్దరూ కూడా కొంతవరకు సంఘ శత్రువులే. సంఘం చేతులో తాము పడిన గాయాల గురించి ఒకరిని ఒకరు పరామర్శించు కొన్నారు కాబోలు! అన్నారు కమలాదేవి.

* * * *

ఇన్‌స్టిట్యూట్‌లో అందరితోనూ నాకు స్నేహమైనా, నలుగురు నాకు చాలా ఆప్తులయ్యారు. సింధ్ దేశస్థుడు మీర్‌చందానీ, గుజరాతీ యువకుడు శుక్లా, కన్నడ బాలుడు గోపీనాథ్, కేరళ కుమారుడు పనిక్కర్. మేము ఐదుగురం ఎక్కడికి వెళ్లినా కలిసి వెళ్లేవారము. అనేక విషయాలలో మా అభిప్రాయాలు ఎంతో ఏకీభవించేవి. ముఖ్యంగా మీర్‌చందానీ, శుక్లా నాకు కాసా— అన్నదమ్ముల కంటె ఎక్కువ ఆప్తు లయ్యారు. కాలక్రమేణ, కొన్ని ఏళ్ల తర్వాత, శుక్లాకు జబ్బు చెయ్యగా, అతనిని చూడడానికి బొంబాయి వెళ్లిన నేను, ప్రమాద స్థితితో ఉన్న అతనిని విడువలేక అక్కడే ఉండి అతనికి పరిచర్య చేశాను. విధి బలీయమై, ఎంతటి గొప్ప వైద్యమూ ఫలించక, నా చేతులలోనే అతను కళ్లు మూశాడు. మృత్యువును అంత సమీపంగా చూడడము అదే మొదటిసారి. నా జీవితంలో. ఆప్త స్నేహితుని పోగొట్టుకున్నాను అనే దుఃఖభారము కంటే ఎక్కువగా, ఎడతెగని శారీరకమైన బాధనుండి అతని ఆత్మకు విముక్తి కలిగినందుకు ఎంతో శాంతి కలిగింది, నా మనస్సుకు. మరునాడు గాని తెలియలేదు, అతను లేని వెల్తి.

మీర్‌చందానీ అతి స్నిగ్ధ హృదయుడు. పురుష శ్రేష్ఠుడు అనడం అతిశయోక్తి కాదు. యుక్తాయుక్త విచక్షణ అతనివద్ద నేర్చుకోవాలి ఎవరన్నా. కేవలం సంతోషప్రియుడైన నాకు అనేక పర్యాయాలు కలిగిన సమస్యలను అతని ముందు వుంచేవాడను. మనస్సు ఒక మార్గం చూపిస్తే, హృదయం మరో మార్గం చూపిస్తూ ఉండేది నాలో. అప్పుడూ, యిప్పుడూ కూడా, అంతే. ఏమి చెయ్యాలో తెల్సుకోలేక, అతని వద్దకు వెళుతూ వుండేవాడను. అతను సమపర్మగా ఆలోచించి, ఇలా చేస్తే నీకు ఇష్టం, ఇలా చేస్తే నీకు మంచిది, అని చెప్పేవాడు. చివరకు నాకు మంచిదైన విధంగా గాక, నాకు ఇష్టమైన విధంగానే నిర్ణయించేవాడను. అంతమాత్రంచేత అతనికి నాపై ప్రేమ తగ్గలేదు. నన్ను ఎంతో దయగా చూచేవాడు. నా సంతోషమే అతని సంతోషంగా భావించేవాడు. అందుచేతనే గాబోలు, సెలవు రోజులలో నన్ను చూడడానికి బెంగుళూరు వచ్చిన మా అక్కయ్య అతని సుగుణాలు వెంటనే గ్రహించింది. తరువాత పదేళ్లకు అతనిని పెండ్లాడింది. రత్నమాణిక్యాలలాంటి కూతురూ, కొడుకూ పుట్టారు వారికి.

నాలో ఏదో మార్పు వచ్చింది. ఇది పూర్తిగా ఒకవ్యక్తి ప్రభావంవల్ల అనలేను. అది నిమిత్తమాత్రమో ఏమో. కాని, నిగువుంగా ఖద్దరు, ముతుక ఖద్దరు, కట్టసాగాను. వేషభాషలలో మిక్కిలి పాశ్చాత్య పద్ధతులకు అలవాటైన ఇన్‌స్టిట్యూట్‌లో అందరికీ ఇది చాలా వింతగా కనుపించింది. శ్రద్ధగా నూలు వడకడం ప్రారంభించాను. నూలు వడకడము ఒక విచిత్రానుభవము. వీలైనంత త్వరలో నూరో నెంబరు నూలు వడకాలని వుండేది. తగని ఆవేశం. కదురు నుంచి నూలు సన్నగా చేతిలోకి వచ్చేటప్పుడు చిన్నప్పుడు, మా ఇంట, మా పిన్నికి వీలు కానప్పుడు, ఆమె పెంపుడు ఆవును పాలు పితికిన అనుభవం జ్ఞాపకం వచ్చేది. ఈ నూలు ఆసన్నని పాలధారగా వుండేది. పాదరక్షలు మాని, పావుకోళ్ళు తొడుక్కోసాగాను, గాంధీజీ తత్వానికి ఇంకా దగ్గరగా వుండాలని.

ఇదంతా ఒక వ్యక్తిపై ఉండే గౌరవంవల్లనే కావచ్చు. ఇదివరకే వున్న పరోపకార చింత నాలో మరీ అతిశయించింది. అదీ ఒక వ్యక్తిని ఉద్దేశించినది ఐనా ప్రతి చేష్టలోనూ, మేలుకొన్నా నిద్రిస్తున్నా, "నీ వెత హరింతు సుఖమెల్ల నీకె యుంతు" అనే ఆశయం ఆవహించింది నా ప్రతి ఆలోచననూ.

ఐతే, ఎవరిమీదా అంత ఆపేక్ష వుండరాదు. ఆపేక్ష మన దృష్టిని తప్పకుండా సంకుచితపరుస్తుంది. పైగా, ఆపేక్షవల్ల ఎంతో బాధ కలుగుతుంది. మనం ప్రేమించిన వారు నిరంతరం మన సమక్షాననే వుండా లనిపిస్తుంది. అది సాగక,

(మిగతా 6 వ పేజీలో)

# రూపవాణి

## సినీ ప్రముఖులకు సత్కారం

ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం సందర్భాన ప్రకటించబడిన సన్మానాలలో చలన చిత్రరంగానికి చెందిన నలుగురు ప్రముఖ కళాకారు లుండడం ముదావహం.

'పద్మశ్రీ' బిరుద సత్కారం పొందిన వారు నటీమణులు శ్రీమతి దేవికారాణి, కుమారి నర్గిస్, డైరెక్టర్లు శ్రీ దేవకీ బోస్, సత్యజిత్ రాయ్, .

భారతి ప్రభుత్వం చలన చిత్ర రంగానికి చెందిన కళాకారులను సన్మానించడానికి యిదే మొదలు. లోగడ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో ముందంజ వేసిన సంగతి పాఠకులకు విదితమే.

పద్మశ్రీ బిరుదం పొందిన ఈ నలుగురు ప్రముఖ వ్యక్తులు కూడా సర్వవిధాల అందుకు అర్హులు.

శ్రీమతి దేవికారాణి ప్రముఖ నటి. బొంబాయి టాకీస్ సంస్థ సంస్థాపకురాలు. టాకీ యుగం ప్రారంభమైన తొలిరోజులలో బొంబాయి టాకీస్‌వారు తయారు చేసిన అచూత్ కన్య, కిస్మత్, బంధన్, కంకణ్ మొదలైన చిత్రాలు హిందీ చలనచిత్ర పరిశ్రమకు బొంబాయి ప్రధాన కేంద్రం కావడానికి విశేషంగా దోహద మిచ్చినవి. పరిశ్రమకు ఒక ప్రత్యేక ప్రతిపత్తిని సమకూర్చినవి. కులీన కుటుంబాలకు చెందినవారు చలన చిత్ర రంగంలో ప్రవేశించడం తప్పుగా భావించబడ్డ రోజులలో ఆ దురభిప్రాయం తొలగడానికి ఆమె చేసిన కృషి అనల్పం.

బెంగాల్‌ను భారత చలనచిత్ర పరిశ్రమ పటంలలో ప్రవేశ పెట్టిన తొలి వంగ దర్శకుడు శ్రీ దేవకీ కుమార్ బోస్.

ఆయన న్యూ థియేటర్స్ వారికి, యితర సంస్థలకు నిర్మించిన విద్యాపతి, రత్నదీప్, సౌనేరా సంసార్‌వంటి చిత్రాలు అమూల్య కళా ఖండాలు. చలనచిత్ర నిర్మాణంలో—దర్శకత్వంలో—అధ్యదయ చిత్ర నిర్మాణంలో కొంగ్రొత్త విధానాల ననుసరించిన తొలి దర్శకులలో ఈయన ఒకరు.

ఇటీవలనే రంగంలో ప్రవేశించినా 'పథేర్ పాంచాలి', 'అపరాజిత' వంటి చిత్రాలతో దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయ సరిహద్దులు దాటించిన ప్రఖ్యాత దర్శకుడు శ్రీ సత్యజిత్‌రాయ్.

నర్గిస్ ప్రఖ్యాత గాయకురాలు జద్దన్‌బాయ్ కుమార్తె. బాల్యంనుంచి చలన చిత్రాలలో నటిస్తూ వుంది. అభినయంలో అనన్యమైన కీర్తిని సంపాదించింది. ఇటీవల దేశ విస్తృతంగా ప్రదర్శించబడి ప్రజల నాకర్షించిన 'మదర్ ఇండియా' చిత్రం ఆమె అభినయ ప్రతిభకు అత్యుత్తమ తార్కాణం.

కళాకారులను సన్మానం చెయ్యడం ఒక్క మన దేశంలోనే కాక—విదేశాలలో కూడా జరుగుతూ వున్నది. బ్రిటన్‌లో ప్రముఖ ఫిలిం నిర్మాతలు ఆర్థర్ రాంక్, అలెగ్జాండర్ కోర్డా, లారెన్స్

శ్రీ బి. ఏ. ఎస్. ప్రొడక్షన్స్‌వారి "చెంచులక్ష్మి" చిత్రంలో లక్ష్మీదేవిగా శ్రీమతి అంజలీదేవి

ఆలివర్‌లు కళకు, దేశ సంక్షేమానికి చేసిన కృషికి ప్రభుత్వం వారికి 'సర్' బిరుదమిచ్చి సత్కరించింది.

ఫిలిం పరిశ్రమకు చెందినవారు ప్రభుత్వం నుంచి అనేక విధాలుగా గౌరవ సన్మానాల నందుకోవడం హర్షదాయకం. ఇటీవలనే కలకత్తా కార్పొరేషన్ శ్రీ సత్యజిత్ రాయ్‌కి పౌర సన్మానం జరిపింది.

ఫిలిం దర్శకత్వానికి, స్క్రిప్టు రచనకు క్రిందటి సంవత్సరంలో బహూకృతులు వచ్చిన సంగీత నాటక అకాడెమీ ఈ సంవత్సరం అభినయంలో శ్రీమతి దుర్గాఖోటేకు, నాటక, చలన చిత్రరంగాలలో అభినయ ప్రతిభకు శ్రీ అహీంద్ర చౌధురికి, ఫిలిం సంగీతానికి శ్రీ ఎస్. డి. బర్మన్‌కు బహూకృతులిచ్చింది. వీరు బహు సమర్థులు.

అకాడెమీ ఇదే విధంగా ప్రతి సంవత్సరం అన్ని రంగాలలోను విశిష్టత, ఉన్నత ప్రమాణాలు సాధించిన వారికి బహూకృతు లిచ్చే సంప్రదాయాన్ని అనుసరించాలని ఆశిస్తున్నాము. ఈ బహూకృతులు పొందదగినవారి ఎన్నికలో వివాదాలకు, విమర్శలకు తావు లేని ఒక ప్రమాణ పద్ధతిని కూడా అకాడెమీ రూపొందించాలని ఆశించవచ్చు.

—('స్క్రీన్' నుండి)

---

రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో పని చేస్తున్న 3,000 మంది కార్మికులు శుక్రవారం నాడు సమ్మెచేశారు.


**ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్**
స్థాపితం: 1895
హెడ్ ఆఫీసు: ఢిల్లీ

మీకు లాభప్రదమైన క్యాష్ సర్టిఫికేట్ల స్కీముతో లాభం పొందండి

| 3-ఏళ్ల క్యాష్ సర్టిఫికేట్లు వడ్డీ | 5-ఏళ్ల క్యాష్ సర్టిఫికేట్లు వడ్డీ |
|---|---|
| 4.23% | 4.39% |
| పెట్టుబడి పెట్టండి రు. 88:75 | పెట్టుబడి పెట్టండి రు. 82.00 |
| పుచ్చుకోండి రు. 100.00 | పుచ్చుకోండి రు. 100.00 |

స్వల్పకాలిక డిపాజిట్లు కూడా మీకు లాభప్రదమైన షరతులపైన తీసికొనబడగలవు.

మీ సమీపంలో వున్న బ్రాంచిలో సలహా చేయండి

ఛెయిర్మన్ ఎస్. పి. జైన్
జనరల్ మేనేజర్ ఏ. యం. వాకర్.

# సంగ్రహ ప్రకటనలు

### ఉంగరాల జుట్టు

తల జుట్టును పుంగరాలవలె వంకీలుగా చేయును. తెలుపు, చుండ్రు, పేను కొరుకు పోగొట్టును. కర్లింగ్ హెయిరాయిలు సీసా రు. 5/— లు. (ప్రొ. Md. గౌస్, కర్లింగ్ ప్రొడక్ట్స్), తణుకు.

### జ్యోతిష్యం

ఐదు ప్రశ్నలు వ్రాసి కవరులోవేసి మీ సీలు వేసి పంపిన, కవరు విప్పకనే సరియైన ఫలితములు వ్రాసి మీ కవరుతో సహా చేర్చి వి. పి. చేయుటకు రు. 2/—

శ్రీ దేవీ ప్రసన్న, బెంగుళూరు—2.

### ప్రకటన

16 వ బరాబతి టిక్కెట్లు అమ్ముటకు డిస్ట్రిబ్యూటరుగా నన్ను నియమించినారు. కాన పుస్తకములు అమ్మదలచినవారు 0—2—6 పోస్టేజి పూర్తి వివరములు కొరకు పంపండి. విడి టిక్కెట్లు కావలసినవారు టిక్కెట్టు 1 కి రు. 1—15 న. పై. మనిఆర్డరు చేస్తూ మీ అడ్రసు విపులంగా వ్రాయండి.

బొగ్గవరపు సోమేశ్వరరావు, డిస్ట్రిబ్యూటర్, బరాబతి, మెయిన్ రోడ్డు, కాకినాడ, తూ.గో.

వివిధ బ్రాండుల మేలురకం ఇంటికప్పు పెంకులు, వెన్నులు,సీలింగ్స్ వగైరాకు మమ్ము సంప్రదించండి,

**T. J. AUGUSTINE,**
**Angamally, P.O., (Kerala State).**

**1958 మార్చి ప్రీ యూనివర్సిటీ తెలుగు**
**FIVE PANDITS NOTES.**

మోడలు పేపర్లు బాల వ్యాకరణములతో 284 పేజీలు రు. 2—12—0 మోడలు పేపర్లు బాల వ్యాకరణము 44 పే. 0—6—6. ఎస్.ఎస్.ఎల్.సి, తెలుగు నాన్‌డిటెయిల్డు నోట్సు 0—6—6 టెస్టు పేపర్లతో 0—8—0 వ్యాసమంజరి + వ్యాకరణసారము 0—10—0. అన్ని షాపులలో దొరకును. ఏ కే ప్రతులకైన అడ్వాన్సు పంపువారికి పోస్టేజి ఉచితము. బులుసు సీతారామశాస్త్రి, 22/234, రాజమండ్రి.

### కొడుమూరు పంచాయితీ, కర్నూలు తాలూకా అండ్ జిల్లా

(1) 1958—59 వ సం. నకుగాను కొడుమూరు పంచాయతీ సంతమార్కెట్టు, దినమార్కెట్టు, మటన్‌మార్కెట్టు, స్లాటరుహౌస్సు, బండ్ల మెట్టు,బస్‌స్టాండులయందు రుసుములు వసూలు చేసుకొను హక్కు 19—2—58 తేదీ ఉ. 9 గంటల లగాయితు పంచాయతీ ఆఫీసుయందు బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు మొదలగునవి పంచాయతీ ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(2) 1958-59 వ సం. నకు ఈ క్రిందచూపిన పాటికి టెండర్లు పిలువబడుచున్నది. టెండర్లు సీలువేసిన కవరులయందుంచి 10—3—58 తేదీ సా. 3 గంటలకు చేరులాగున పంపుకొనవలయును. ఆ దినమే 4 గంటలకు టెండర్లు తెరవబడును.

1. 14 పెట్రోమాక్సు లైట్లు వెలిగించుట. ధరావతు రు. 10/—
2. మీనియల్సుకు దుస్తులు వగైరా సప్లయి చేయుట. ధరావతు రు. 20/—
3. పంచాయతీ పశువులకు మేత వగైరా సప్లయి చేయుట. ధరావతు రు. 20/—
4. స్టేషనరీ సామానులు సప్లయి చేయుట. ధరావతు రు. 10/—
5. లైటింగు సామానులు సప్లయి చేయుట. ధరావతు రు. 20/—
6. కిరసనాయిలు సప్లయి చేయుట. ధరావతు రు. 10/—

పై విషయములను గురించిన వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు కనుగొనవచ్చును.

కార్యనిర్వాహకాధికారి, కొడుమూరు పంచాయతీ.

### వేలం ప్రకటన

కృష్ణాజిల్లా, చల్లపల్లి పంచాయతీ.

1958 వ సం.రము ఫిబ్రవరి 10 వ తేదీ సా. 2—0 గం. లకు చల్లపల్లి పంచాయతీకి చెందిన 1. వారపు సంత, 2. రోజువారి చేపలు, మాంసము మార్కెట్లు, 3. రోజువారి కూరగాయలు మార్కెట్లు, 4. పశువధశాల మరియు 5. బండ్లదొడ్లపై రూల్సు ప్రకారము 1958—59 సం. నకు ఫీజు వసూలు చేసికొనే హక్కు ఈ ఆఫీసు వద్ద బహిరంగ వేలం వేయబడును. వలయువారు ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. వేలము షరతులు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. టి. బ్రహ్మానందం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

పంచాయతీ ఆఫీసు, చల్లపల్లి, 30—1—58

### మార్కెట్ల గుత్త వేలం ప్రకటన

శ్రీకాకుళం జిల్లా బోర్డు వారి అజమాయిషీలో నున్న మార్కెట్లలో 1—4—58 తేదీ నుండి 31—3—59 తేదీ వరకు గల ఒక సంవత్సర కాలములో రుసుములు వసూలు చేసుకొనే అధికారమును 5—2—58, 8-2-58, 11—2—58, 13-2-58, 17-2-58, 18—2—58, 21-2-58 తేదీలలో వరుసగా బొబ్బిలి, రాజాం, పాలకొండ, ఆముదాలవలస, నరసన్నపేట, టెక్కలి, ఇచ్ఛాపురం రహదారి బంగళాలయొద్ద బహిరంగముగా వేలం వేయబడును. వేలం జరుపబడు మార్కెట్ల వివరములు, షరతులు మొదలగునవి శ్రీకాకుళం జిల్లా జానూవరి నెల ప్రత్యేక గెజిటులో చూడవచ్చును. మరియు ఈ విషయములో వేలం వేయు మార్కెట్లు వగైరా కార్యక్రమము జిల్లా బోర్డు లైసెన్సు ఇన్‌స్పెక్టర్ల నుండి గాని లేక శ్రీకాకుళం జిల్లా బోర్డు ఆఫీసులోగాని భోగట్టా చేసి తెలుసుకొనవచ్చును.

(సం) కె. నరసింహరాజు,
స్పెషల్ఆఫీసరు తరపున, శ్రీకాకుళం జిల్లాబోర్డు,
శ్రీకాకుళం, 29—1—58.

### కావలెను

'స్క్రీన్' వలె దినపత్రికల సైజులో ప్రముఖ సినిమా పక్షపత్రికగా వెలువడుచున్న 'గౌతమి' పత్రికకు డిపాజిట్టు కట్టగల ఏజంట్లు కావలెను. 4 అణాల స్టాంపు పంపినవారికి శాంపిల్ కాపీ పంపబడును. విడి ప్రతి 20 న.పై. ఇతర వివరములకు: బిజినెస్ మేనేజరు, "గౌతమి", 14, సారథి స్ట్రీట్, మద్రాసు—17.

జంపకానాలకు, రంగు వెలవని దుప్పట్లకు కమిషన్ పద్దతిమీద ఆర్డర్లు సేకరించుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. ధారాళమైన షరతులు. వివరములకు: **KUMARESAN TEXTILES, P.B. No. 61. Bhavani.**

### ఏజంట్లు కావలెను

సినీవాతారల కేలండర్లు అమ్ముటకు అన్నిగ్రామములలోను ఏజంట్లు కావలెను. కేలండర్లు, నమూనాలు ఉచితం. 8 న. పై. స్టాంపు పంపండి. భవానీ కేలండరు డిస్ట్రిబ్యూటర్సు, తణుకు.

తీరిక వేళల్లో చీరలు, శాలువలు, వివిధ రకాల వస్త్రాలు అమ్మడానికి సైకిలు, రు. 150/— మీద ప్రతినిధులు కావాలి.

**Lion Fabrics Mills, Ludhiana.**

### ఎలెక్ట్రికల్ సామానులు

మీకు నాణ్యమే కావాలంటే మీరు "యూనివర్సల్" మీద ఆధారపడి వుండవచ్చును. లైటుకు గానీ, పవరుకుగానీ కరెంటుకు యూనివర్సల్ కేబిల్స్ బాగా పనిచేయును. రిప్రజెంటేటివులు: జవేరి సేల్సు కార్పొరేషన్, 19, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు—1.

### నోటీసు

ది బాపట్ల కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్) వారి మెంబర్లు, క్రెడిటర్ల సాధారణ సమావేశము 20—2—58 వ తేదీన సా. 5 గం.లకు లిక్విడేటరుగారి ఆఫీసులో జరుగును. గాన యావన్మంది రా ప్రార్థన. లిక్విడేటరు, బాపట్ల, 29—1—1958

### వేలం నోటీసు

అనంతపురం జిల్లా, పామిడి పంచాయతీకి చెందిన 1. వారపుసంత మార్కెట్టు, 2. బస్‌స్టాండు, 3. బండ్లమెట్టు, 4. కమేలాలలో 1958—59 వ సం. సుంకములు వసూలు చేసుకొను హక్కును 1958 వ సం. ఫిబ్రవరినెల 12 వ తేదీ బుధవారం సా. 3 గంటలకు పామిడి పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారిచే బహిరంగముగా వేలం వేయబడును. సవాలుదార్లు యితర వివయములు పంచాయతీ ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వరిగి వెంకోబరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
పామిడి పంచాయతీ, 28—1—58.

### టెండరు నోటీసు

మోరి (గామ పంచాయతీ (తూ. గో. జిల్లా) రాజోలు తాలూకా మోరి గ్రామ పంచాయతీ విస్తీర్ణములో ఈ క్రింది పని 15—3—58 లోగా జరిపించుటకు సీలువేసిన టెండర్లు 10—2—58 తేదీ సా. 3 గం. లకు తీసికొనబడి, అధ్యక్షునిచే తెరువబడును.

వివరం: మోరి చానల్‌పై బల్ల వంతెన నిర్మించుట.

ఎస్టిమేటు మొత్తం రు. 3,800/— లు. ధరావతు: రు. 190/— లు.

మా కార్యాలయము వద్ద ఎస్టిమేటు వివరం, నిబంధనలు తెలుసుకొనవచ్చును. ధరావతు ముందుగా కట్టి, రశీదును టెండరు ఫారమునకు జతపరచవలెను. ధరావతు లేనిదే టెండరు ఆమోదింపబడదు.

(సం) ముప్పర్తి సత్యనారాయణమూర్తి,
అధ్యక్షుడు,
మోరి, 30—1—58.

### సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు

మద్రాసు—10, కిల్పాక్, సి.పి.డబ్ల్యు.డి., మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్తు), ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇండియా ప్రెసిడెంటు తరఫున దిగువ తెల్పిన పనులకు టెండరు ఫారములు అమ్మకమునకు, టెండరులు తీసికొనుటకు ముగింపు తేదీలు వరుసను 5-2-58 మ. 1 గం.కు మరియు 7-2-58 మ. 3 గం.ల వరకు పొడిగించుచున్నారు.ఇతరషరతులలో మార్పులేదు.

(1) విజయవాడలో కాన్‌టీన్, గరాజిలతోసహా ఇన్‌కంటాక్సు మరియు సెంట్రల్ ఎక్సైజులకు రెంటికి కలిపి ఒక భవనము నిర్మించుట. (2) ఇన్‌కంటాక్సు మరియు సెంట్రల్ ఎక్సైజులకు విజయవాడలో ప్రధాన భవనము నిర్మించుట. (3) ఇన్‌కంటాక్సు మరియు సెంట్రల్ ఎక్సైజులకు విజయవాడలో కాన్‌టీన్, గరాజిలను నిర్మించుట. **DA-105 (23)**

### వేలం నోటీసు

విశాఖపట్టణం టౌను ఫైరు స్టేషను వద్ద 10—2—58 వ తేదీ ఉ. 11 గం. లకు క్రెయిలరు పంపు ఎ. డి. కె. 281 కవెంట్రి క్లైమాక్సు లార్జి 1941 మోడల్ వేలంలో అమ్మబడును. విశాఖపట్నం ఆంధ్ర ఫైరు సర్వీసు స్టేషను ఆఫీసరు నుండి పూర్తి వివరములు పొందవచ్చును. పాటదారు వేలం ముందుగా రు. 100/— లు డిపాజిట్టు కట్టవలెను. అపులుగా వున్న రూల్సుకు లోబడి హెచ్చు పాటదారు పేరట వేలం కొట్టివేయబడును.

(సం) ప. ధనరాజులు,
డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు,
విశాఖపట్నం.

# క్రీడాలోకం

## జాతీయ పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ జట్టు ఎన్నిక

### శ్రీ డి. ఆర్. గోపాల్ నాయకత్వం

విజయవాడ, జనవరి 30—నిన్న ఇక్కడి ఆంధ్ర వ్యాయామ, ప్రకృతి చికిత్సా కేంద్రం ఆవరణలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ఒలింపిక్ ఎసోసియేషన్ ఫైనల్ సెలక్షన్ కమిటీ సమావేశంలో, ఫిబ్రవరి ఆరవ తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు కటక్‌లో జరుగనున్న జాతీయ క్రీడోత్సవంలో పాల్గొనడానికై క్రింది ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రతినిధివర్గం ఎన్నుకోబడింది.

సెలక్షన్ కమిటీ సమావేశానికి శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారు నాయకత్వం వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి వర్గం వివర మిది: ఒలింపిక్ టీమ్ మేనేజర్—శ్రీ మోచర్ల శ్రీహరిరావుగారు; జాయింట్ మేనేజర్లు—శ్రీ చెన్నుపాటి రామకోటయ్య, రాజా రామచంద్రారెడ్డి; మొత్తం టీమ్ కెప్టెన్—శ్రీ డి. ఆర్. గోపాల్; శిక్షకుడు శ్రీ వి. ఎస్. ఎన్. మూర్తి; పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్—శ్రీ బొమ్మకంటి సుబ్బారావు.

### వెయిట్ లిఫ్టింగ్ టీము

బాంటమ్ వెయిట్:—శ్రీ ఎస్. రామస్వామి, శ్రీ బి. జ్వాలారావు; ఫెదర్ వెయిట్: శ్రీ కె. రాజా రామమోహనరావు, శ్రీ ఆర్. జనార్దన్: లైట్ వెయిట్: డాక్టర్ ఏ. పి. రంగా, శ్రీ డి. వెంకటరామారెడ్డి, శ్రీ ఎం. ఇబ్రహీం (రిజర్వు), మిడిల్ వెయిట్—శ్రీ ఆర్. సూర్యనారాయణ, శ్రీ డి. సత్యానందం: లైట్ హెవి—శ్రీ బొబ్బా వెంకటేశ్వరరావు, శ్రీ ఎం. అచ్యుతరావు; మిడిల్ హెవి—శ్రీ కామినేని ఈశ్వరరావు; హెవి వెయిట్—శ్రీ డి. ఆర్. గోపాల్, శ్రీ కె. సుబ్బారావు, "భారత్ శ్రీ" పోటీలకు—ఎస్. రంగారావు, కె. ఈశ్వరరావు, కె. అరుణకుమార్; మేనేజర్: చెన్నుపాటి శేషగిరిరావు; కెప్టెన్: శిష్ట్లా సోమయాజులు; శిక్షకుడు: శ్రీ కొల్లి రంగదాసు చౌదరి.

### ఎథ్లెటిక్స్

సీనియర్స్: శ్రీయుతులు—వీరయ్య, టి. ఏ. కృష్ణమూర్తి, విన్సెంట్ కోయిల్ పిళ్లె, సి. హెచ్. జోసఫ్, కె. రామరాజు, అరుమయ్య, కె. సుబ్రహ్మణ్యం; బాలురు: జి. జీవరత్నం, ఎన్. బి. హుస్సేన్, ప్రేమ్‌నాథ్, సత్యనారాయణ; శిక్షకుడు—పి. పాపారావు.

### కుస్తీ

శ్రీయుతులు ఎం. సి. కేశవరావు, ఎన్. రంగు, ఏ. నారాయణరావు, ఆర్. ముని, ఎ. సామ్యూల్, వై. మస్తాన్‌రావు, కె. కృష్ణారెడ్డి: అధికారులు—ఎల్. సూర్యనారాయణ, ప్రి. వి. ఎల్. వి. ప్రసాదరావు, కె. వి. రమణ (శిక్షకుడు.)

### వాలీబాల్

శ్రీయుతులు సి. హెచ్. బుచ్చిరామయ్య, ఆర్. నరేంకరెడ్డి, పి. వి. రమణరావు, పి. గోవిందప్ప, పి. హెచ్. కృష్ణ, ఎస్. నారాయణప్ప, కె. వెంకటేశ్వర్లు, కె. వి. సుబ్బారావు, సి. హెచ్. బలరామదాసు, సి. హెచ్. వీరేశలింగం, కౌరయ్య, యూసఫ్ ఖాన్; మేనేజర్—శ్రీ వై. వి. కృష్ణారావు నాయుడు.

### ఆంధ్ర ప్రభుత్వం ధన సహాయం

ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధి వర్గం విజయవాడ నుంచి ఫిబ్రవరి నాల్గవ తేదీ వుదయం ఆరు గంటలకు కలకత్తా మెయిలులో కటక్‌కు బయలుదేరుతుంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగు ధనసహాయం చేస్తున్నది.

## కూచిపూడి చెడుగుడు పోటీలు

### ఆటగాళ్ళకు సన్మానం

కూచిపూడి, జనవరి 23—ప్రముఖ చెడుగుడు ఆటగాండ్రు శ్రీయుతులు కనుమూరి లక్ష్మీనారాయణ, మేకా సీతారామయ్య, కాజా రామమోహనరావు, జి. జయరామయ్య గార్లకు యిక్కడ కోగంటి ధనంజయ చెడుగుడు టోర్నమెంట్సు సందర్భంగా సన్మానం జరుపబడింది.

టోర్నమెంట్సు జరిగే క్రీడాస్థలానికి ముందు ఒకమైలు దూరంనుండి సన్మానితులకు సుస్వాగతమివ్వబడింది. పూర్వము తమ ప్రతిభను చూపిన, ఇప్పుడు చూపుతున్న ప్రఖ్యాత ఆటగాండ్ర పేర్లతో ద్వారములు అలంకరించబడినవి. 1. శ్రీ కోగంటి ధనంజయ ద్వారము, 2. శ్రీ సుబ్బులు ద్వారము, 3. శ్రీ కనుమూరి సత్యము ద్వారము, 4. శ్రీ గరికపాటి నాగేశ్వరరావు ద్వారము, 5. శ్రీ వెలసాని నరసింహారావు ద్వారము, 6. శ్రీ జాస్తి రాజారావు ద్వారము, 7. శ్రీ గుళ్లపల్లి రాజారావు ద్వారము, 8. శ్రీ తురిమెళ్ల సత్యము ద్వారము, 9. శ్రీ మూల్పూరి సుబ్బారావుద్వారము, 10. కీ. శే. దాసరి శ్రీరాములు ద్వారము, 11. కీ. శే. దాసరి శీతారామయ్యద్వారములు ఏర్పాటు చేయబడినవి.

6 వతేదీ నుండి 14 వతేదీ సాయంత్రము వరకు టోర్నమెంట్సు జరిగాయి. మొత్తము 36 టీములు ఆంధ్రదేశము నలుమూలలనుండి పాల్గొన్నవి. 12 వతేదీ ఉదయం నుండి లీగ్ బేసిస్ ఆటలు జరిగినవి. ఈ టోర్నమెంట్సులో విన్నర్సు, రన్నర్స్ క్రమముగా పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జి. ఆర్. ఆర్. యమ్. పెదపాడు; గుంటూరు జిల్లాకు చెందిన సి. యు.టీమ్ సూరవల్లి టీములవారు వచ్చారు. ఈ సంవత్సరమే మొదటిసారి ప్రవేశపెట్టబడి వరుసగా ఎవరైతే మూడు సంవత్సరములు గెల్చుకొంటారో వారికి శాశ్వతముగా నిచ్చు 'రోలింగ్ కప్' ఈ సంవత్సరము పెదపాడు టీముకు లభించినది.

వర్తమాన ఆటగాండ్రు: శ్రీ మేకా సత్యనారాయణ, శ్రీ వి. భాస్కరరెడ్డి, శ్రీ శాస్త్రి రామయ్య చౌదరి, వా అనువాద పోటీలో ఛాంపియన్లుగా ఎంచబడ్డారు. విన్నర్సుకు, రన్నర్సుకు, చాంపియన్లకు రజత పాత్రలు బహూకరించబడినవి.

14 వతేదీ సాయంత్రం సన్మానసభ ఏర్పాటు చేయబడింది. వందలాది ప్రజలు ఆ సన్మాన సభలో పాల్గొన్నారు. సన్మాన సభకు శ్రీ డి. నరసింహము అధ్యక్షత వహించారు. శ్రీ రావెళ్ల రామయ్య చౌదరి, శ్రీ కోగంటి సుబ్రహ్మణ్యం, శ్రీ జాస్తి జగన్నాథం, శ్రీ యలవర్తి సాంబశివరావు, శ్రీ జాస్తి జవహర్‌లాల్‌గారు ప్రసంగించారు.

ప్రసంగానంతరం సన్మానం, బహుమతి ప్రదానము శ్రీ కోగంటి ధనంజయుగారిచే జరుపబడినది.

సన్మానితులకు ఒక్కొక్కరికి నూరు రూపాయలు, ఒక పెద్ద రజతపాత్ర నొసంగారు.

రిఫరీ శ్రీ కోగంటి ధనంజయగారికి కమిటీ వారు వెండి నటరాజ విగ్రహం బహూకరించారు.

సన్మానము అందుకొన్న తరువాత సన్మానితులకు నలుగురు కమిటీవారికి, గ్రామ ప్రజలకు, ప్రాంత ప్రజలకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

సభాధ్యక్షులు శ్రీ డి. నరసింహము తుది పలుకుల తరువాత టోర్నమెంట్సు కార్యదర్శి శ్రీ వట్టికూటి సాంబశివరావు అభినందనములతో సభ ముగిసింది.

## జోన్స్‌కు స్నూకర్ ఛాంపియన్ షిప్

### హిర్జీపై విజయం

కలకత్తా, ఫిబ్రవరి 1—బొంబాయి ఆటగాడు శ్రీ విల్సన్ జోన్స్ నేడిక్కడ జాతీయ స్నూకర్ ఛాంపియన్‌షిప్ పోటీల ఫైనలులో శ్రీ చంద్రా హిర్జీ అనే పశ్చిమ బెంగాల్ ఆటగానిని 6–5 ఫ్రేములతో 57–64, 68–44, 49–66, 66–4, 51–63, 32–98, 85–42, 86–33, 76–30, 46–48, 56–45 పాయింట్ల ప్రకారం ఓడించివేశారు.

శ్రీ జోన్స్ లోగడ 1948, 1952, 1954 సంవత్సరాలలో జాతీయ స్నూకర్ ఛాంపియన్.

శ్రీ హిర్జీ ఇంతవరకు ఎన్నడూ జాతీయ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొని వుండలేదు. 1951, 1952, 1953, 1954, 1956, 1957 సంవత్సరాలలో ద్వితీయ స్థానం మాత్రం వహించాడు.

శ్రీ హిర్జీ ఇటీవలనే జాతీయ బిలియార్డ్సు ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొనివున్న విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

# బేసిక్ విద్య

(5 వ పేజీ తరువాయి)

కంటి ద్వారా అవగతము చేసికొనిన విషయములు చాలకాలము జ్ఞప్తియందుండును. ఒకే ఇంద్రియ ముపయోగించి నేర్చిన విషయముల కన్న బహు ఇంద్రియము లుపయోగించి నేర్చిన విషయములు మనస్సులో బాగుగా హత్తుకొనును. చాలాకాలము జ్ఞప్తియం దుండును. కావున పరిశీలన ద్వారాను, అనుభవము ద్వారాను గ్రహించిన జ్ఞానము, పుస్తకముల ద్వారాను, కర్మేంద్రియము ద్వారాను గ్రహించిన జ్ఞానముకంటె ఉపయుక్తకరముగ నుండును. విద్యార్థులకు ప్రత్యక్షానుభవము కలుగుటకును, పరిశీలన ద్వారా జ్ఞానము లభించుటకును పాఠశాలలో విహారములు తప్పక ఏర్పాటు చేయవలెను. విహారములనగా దూరముగనుండు స్థలములకు పోవలెను. చాలమంది దురభిప్రాయపడుచుందురు. పరిసరములలోనుండి భౌతిక, సాంఘిక, పరిస్థితులన్నియు పూర్తిగ గమనించిన పిమ్మట దూరమును గూర్చి ఆలోచింపవచ్చును. కావున ప్రారంభదశలో విహారమ్ము లన్నియు కాలినడకను పోదగిన పరిసరముల కేర్పాటు చేయవలెను. ఇట్లే విహారములతో అప్పుడప్పుడు విందులు, అల్పాహార స్వీకరణము కూడ ఏర్పాటు చేయవచ్చును.

### సాంఘిక జీవితం

సంఘములో ఇతరులతో కలసి మెలసి యుండు నలవాటు తప్పక ప్రతి విద్యార్థికి చేకూర్చవలెను. ఆటల, పాటల ఏర్పాటులోను, వైజ్ఞానిక కార్యక్రమములు నడపించుటలోను, విందు భోజనములు, అనుదిన ప్రార్థన, విహారములు, సాంఘిక సేవ, సఫాయి, తోటపని మొదలగు వానిలో బిడ్డలందరు కలసియుండుటచే సాంఘిక జీవన లాభములను పొందవలెను.

### సహకార సంఘాలు

పాఠశాలలో సహకార సంఘమును స్థాపించి యున్నయెడల దానియొక్క జమా ఖర్చులను విద్యార్థులచే వ్రాయించియు, క్రయ విక్రయాది కార్యములలో వారు పాల్గొను నటులచేసియు తరిఫీదును విద్యార్థుల కొసగవలెను. జనాభా సేకరణ, గ్రామములలోని వృత్తులను గురించి భోగట్టా వ్రాయుట మొదలగు వానిలో గూడ సాధ్యమైనంతవరకు విద్యార్థుల సహకారమును తీసికొనినయెడల బిడ్డలకు కావలసిన పౌరశిక్షణ తప్పక లభించును.

### స్కూలు రికార్డులు

ప్రతి పాఠశాలకును తప్పక కొన్ని రిజిస్టరులు, కొంత రికార్డు ఉండవలెను. తోటకు సంబంధించిన ఆయ, వ్యయ పట్టికలు, వృత్తికి సంబంధించిన ఆయ, వ్యయ పట్టికలు, విద్యార్థుల వేగమునకు సంబంధించిన సంఖ్యల వ్రాత, వైజ్ఞానిక కార్యక్రమములు, విద్యా విహారములు మొదలగువానికి సంబంధించిన రికార్డు, పాఠశాల తరపున జరిపించబడు ఉత్తర ప్రత్యుత్తరముల వ్రాత, పాఠశాలయొక్క రిజిస్టరుల వ్రాత మొదలగువానిలో విద్యార్థులకు తరిఫీదు ఇచ్చుట కవకాశములు కలవు. ఉపాధ్యాయుడు శ్రద్ధగా పరిశీలించుచు విద్యార్థులచే యీ పనులను చేయించిన యెడల అమితముగా లాభము విద్యార్థులకే చేకూరును.

పైన తెలుపబడిన సలహాల ననుసరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలోను పై 17 లక్షణములను వెంటనే ప్రవేశపెట్టి పాఠశాలలు చక్కని పౌరశిక్షణను, సంపూర్ణమైన విద్యను బిడ్డలకిచ్చెదరని ఆశించుచున్నాను.

మధ్యప్రదేశ్‌లోని రేవా డివిజన్‌లో కరువుకు గురియైన ప్రజలలో కొందరు మరణించినట్లుగా తనకు వార్తలు వచ్చినవని అలహాబాద్‌లో సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా వెల్లడించాడు.

# గోవా, పాకిస్తాన్‌లకు బియ్యం దొంగరవాణా

## కృష్ణా, గుంటూరు, తూర్పుగోదావరులనుంచి హైదరాబాదు మీదుగా సాగుతున్నదట

(మన విలేకరి) విజయవాడ, జనవరి 31—

కృష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి జిల్లాలలోని బియ్యపు నిల్వలు రైళ్ళమీద, రోడ్లమీద కూడా విపరీతంగా హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలకు ఎగుమతి చేయబడుతున్నట్టు ఇక్కడ చెప్పబడుతున్నది. హైదరాబాద్‌లో పెద్ద పెట్టుబడిదారులు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠపు కంట్రోలు ధరలకంటె పెచ్చు మొత్తాలకు మిల్లర్ల దగ్గర ఖరీదు చేస్తున్నారని అంటున్నారు.

బొంబాయి, మైసూరు రాష్ట్రాలలో బియ్యానికి హెచ్చుధరలు పలుకుతున్నవని, రెండు మణుగుల బస్తాకు అయిదారు రూపాయల లాభం కనిపిస్తున్నదని, అందువల్లనే వారిలా కొనగలుగుతున్నారని చెప్పబడుతున్నది.

అదీకాక, ఇలా హైదరాబాద్‌కు చేరుతున్న బియ్యం, మైసూరులోని బెల్గాం జిల్లామీదుగా గోవాకు, అక్కడనుంచి పాకిస్తాన్‌కు దొంగ రవాణా సాగుతున్నట్లుగా కూడా తెలుస్తున్నది.

హైదరాబాదు పట్టణం దక్షిణాది ఆహార మండలంలో వున్నప్పటికీ, డిసెంబరు 15 వ తేదీవరకు ఒక్క బస్తా బియ్యం కూడా అక్కడకు ఎగుమతి కాలేదు. సర్కారు జిల్లాల బియ్యానికి గతంలో ఎన్నడూ హైదరాబాదు, సికిందరాబాదు పట్టణాలు "మార్కెట్" కాలేదు. గత ఏడాది అక్టోబరు, నవంబరు నెలలలోను, డిసెంబరు నెల మొదటి పక్షంలోను కటకటగా వున్నప్పుడు కూడా విజయవాడలో వున్న ధరలు చాలా తక్కువగావుండి, హైదరాబాద్‌లో తగిన ధర పలుకుతున్నప్పటికీ కూడా విజయవాడలోని వ్యాపారులు ఒక్క బస్తా బియ్యాన్ని కూడా అక్కడికి ఎగుమతి చేయలేదు. పైగా, బియ్యం సప్లయిలలో తెలంగాణా జిల్లాలు స్వయం పోషకంగా వున్నాయి కూడా.

కింది అంకెలనుబట్టి, చూస్తే, హైదరాబాదు, సికిందరాబాదు పట్టణాలకు ఎంత హెచ్చుగా బియ్యపు నిల్వలు రవాణా జరుగుతున్నదీ గ్రహించవచ్చు.

డిసెంబర్ 15 నుంచి డిసెంబరు 30 వ తేదీకి కృష్ణా,గుంటూరు జిల్లాలలోని రైల్వే స్టేషనులనుంచి విజయవాడమీదుగా 274 వ్యాగనుల బియ్యం ఎగుమతి జరిగినట్టు అధికారరీత్యా తెలియవస్తున్నది.

జనవరి 1 వ తేదీనుంచి 28 వ తేదీకి దాకా జరిగిన ఎగుమతి 600 వ్యాగనులు.

ఇలా రైళ్లమీద జరిగే ఎగుమతి కాక, డిసెంబరు మూడవ వారంనుంచి, రోడ్లమీద లారీలద్వారా ఈ రెండు జిల్లాలనుంచి రోజుకు 230 లారీల చొప్పున బియ్యం రవాణా హైదరాబాదు, సికిందరాబాదులకు జరుగుతున్నది.

ఇలా మధ్యరకం, సన్నరకం బియ్యం హైదరాబాదుకు చేరుతున్నది. అక్కడనుంచి ఈ సరుకు గోవా మీదుగా పాకిస్తాన్‌కు దొంగ రవాణా జరుగుతున్నట్టు తెలుస్తున్నది. ఈ "చీకటి వ్యాపారం" కొందరు పెట్టుబడి దారుల అండతో జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ప్రముఖ మిల్లరు ఒకరు నేడు "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ ధరల విషయంలో, దక్షిణ ఆహార మండలానికి బయట, బొంబాయిలోను, తదితర రాష్ట్రాలలోను వ్యత్యాసం కానవస్తున్నంతవరకు దొంగ రవాణా సాగుతూనే వుండగలదన్నారు.

హైదరాబాద్ వర్తకులు రెండు మణుగులు బియ్యం బస్తాకు, రకాన్నిబట్టి 38 రూపాయల నుంచి 48 రూపాయల వరకు ధరచెల్లించి, రైల్వే వ్యాగనులు అందుబాటులో వుంటే వాని ద్వారాను, లేదా బస్తాకు రెండు రూపాయల చొప్పున రవాణా చార్జీ చెల్లించి లారీలమీద హైదరాబాదుకు తీసుకువెడుతున్నారని ఆయన వివరించారు. అక్కడనుంచి బొంబాయి వర్తకులు, హైదరాబాదు వర్తకులనుంచి రెండు రూపాయల లాభమిచ్చి వీనిని కొని లారీలమీద బొంబాయి, మైసూరు రాష్ట్రాలకు నాలుగైదు "రూట్ల" మీద తీసుకుని పోతున్నారన్నారు. ఇలా పెక్కు "దొంగ రవాణా కేంద్రాలకు" సొంత పూచీమీద బియ్యపు నిల్వలు రవాణాచేయడానికిగాను "ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్లు" బస్తాకు ఎనిమిదినుంచి పది రూపాయలవరకు రవాణా చార్జీని వసూలు చేస్తున్నారట కూడా.

ఇంతగా హెచ్చు ఛార్జీలు చెల్లించి నప్పటికి కూడా, గోవాకు దొంగరవాణా చేసిన ప్రతి బస్తా బియ్యానికి చివరకు నాలుగు రూపాయల లాభం కనిపిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

కేంద్ర ఆహార శాఖకు చెందిన జాయింటు డైరెక్టర్, జనవరినుంచి విజయవాడలో వుండి 60 వేల టన్నుల బియ్యం సేకరించారు. ఇందులో నాటికి 60 వంతులు కలకత్తాకు పంపించారు.

ఈ కేంద్ర అధికారి నేడిక్కడ ఆంధ్రప్రభ విలేకరితో మాట్లాడుతూ "కేంద్రప్రభుత్వం ఆహార విధానంతో రాష్ట్ర ప్రభుత్వం సహకరించి, బియ్యం దొంగ రవాణాలను అరికట్టనప్పుడు, ధరలు తగ్గుముఖం చూపడమంటూవుండదు" అని అన్నారు.

స్థానికంగా చిల్లర వర్తకులకు అమ్మజూపే బియ్యానికి కూడా మిల్లర్లు రసీదులు గవర్నమెంటు ధరలతో యిస్తున్నా సొమ్ముమాత్రం "చీకటి బజారు" ధర ప్రకారం వసూలు చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు.

## పశ్చిమ ఆసియా

(3 వ పేజీ తరువాయి)

దండెత్తితే సహించేది లేదని అనేకసార్లు అరేబియా రాజు అన్నాడు. ఒకవైపు సిరియా రక్షణకు హామీ ఇస్తూ, వేరొకవైపు అమెరికాతో తనకు గల సంబంధ బాంధవ్యాలను గట్టి చేసికొంటున్నాడు. దీన్నిబట్టి ఇతను అరబ్ రాజ్యాలకు ఎంతవరకు నిజాయితీ అయిన మిత్రుడు అయినదీ అవగతం కాగలదు.

పశ్చిమఆసియాలో సిరియాసమస్య అపరిష్కృతంగా ఉన్న ఈ సమయంలో, అక్కడ ఆధిపత్యం కోసం రష్యా, అమెరికాలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్న సమయంలో అగ్రరాజ్యాల మధ్యగల వైమనస్యాలను ఆధారం చేసికొని అరబ్ రాజ్యాలు తమ దేశాలతో పెట్రోలు వ్యాపారం చేసికొంటున్న ఆయా విదేశీ కంపెనీలను ఇంకా ఎక్కువ రాయల్టీలను ఇమ్మని ఒత్తిడి పెట్టవచ్చునని తెలుస్తున్నది.

రాయల్టీల విషయం అలా ఉండగా, నూనెను విదేశాలకు జేరవేయటానికి గల ప్రస్తుత మార్గాలు మున్ముందు ఇప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి క్షేమకరం గాదని, కనుక ఇక కొన్ని వందల కోట్లు ఖర్చుపెట్టి సిరియా సరిహద్దు ప్రక్కగా టర్కీలో గుండా పైపు మార్గాలను వేయాలనే ఆలోచన ఒకటి ఉన్నది. ఇంత డబ్బు ఖర్చు పెట్టడం అనే విషయం అలా ఉండగా అరబ్ రాజ్యాలు తమ నూనెను టర్కీ గుండా ఎగుమతి చేయటానికి అంగీకరిస్తా వా అనేది ఒక ప్రశ్న.

ఇక నూనె వ్యాపారం విషయంలో గూడ కూడా బ్రిటను, అమెరికాలు పోటీ పడుతున్నవి. బ్రిటన్ ఇరాక్‌లో, అమెరికా అరేబియాలో నూనె వ్యాపారం చేస్తున్నవి. ఈ రెండూ ఒకదాన్ని మించి ఒకటి ఆయా రాజ్యాలనుండి ఎక్కువగా నూనె కొళ్ళను సంపాదించుకోవాలని ప్రయత్నిస్తున్నవి. కాని ఈ ప్రయత్నాలను రష్యా ఆటంకపరచటానికి కృషి చేస్తుందని, సిరియాలో తన ప్రాబల్యం హెచ్చించుకోవటానికి చేస్తున్న కృషి అందులోని భాగమేనని గుర్తించాలి. ఈ కృషిలో గనుక రష్యా విజయం పొందితే చైనా కమ్యూనిస్టు రాజ్యం అయినపుడు ఎలాంటి ఘనతను రష్యా పొందినదో అలాంటి ఘనతను రష్యా పొందగలదు.

కాని ఎప్పటికైనా మధ్యప్రాచ్యంలో పెట్రోలు సమస్య చాలా గడ్డు సమస్యే.

ఈ విధంగా చెప్పుకుంటూ పస్తే పశ్చిమ ఆసియా రాజకీయ వాతావరణాన్ని సంక్షుభితపరుస్తున్న సమస్యలు ఇంకా అనేక ఉన్నవి. ఈ సమస్యలు పరిష్కృతం కావాలి అంటే.

1. అరబ్ ఇజ్రాయల్ రాజ్యాలమధ్య గల స్పర్థలు శాశ్వతంగా పరిష్కారం కావాలి. అందుకు మిత్రరాజ్య సమితి పూనుకోవాలి. వాని మధ్య శాంతి రక్షణ సంధులు ఏర్పాటు కావాలి, దురాక్రమణకు పూనుకోకుండా ఉండటానికి ఒప్పందాలు జరగాలి. వానిని అమలు జరపాలి ఐక్య రాజ్యసమితి.

2. రష్యా, అమెరికాలు నిరాయుధీకరణ ఒడంబడికలు జరుపుకొని, మధ్యప్రాచ్య రాజ్యాలకు ఆయుధాలను సప్లయి చేయటం తగ్గించాలి. దురాక్రమణ వాంఛను పూర్తిగా వదులుకోవాలి.

3. అరబ్ రాజ్యాలమీద ఆధిపత్యం కోసం ఇరాక్, ఈజిప్టు, అరేబియాల మధ్య పోటీలు అంతరించాలి.

4. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు దేశాలు పశ్చిమఆసియాలో ప్రాబల్యం కోసం వేస్తున్న ఎత్తులు అనుసరిస్తున్న విధానాలు తమ శ్రేయస్సుకు ఎంతమాత్రం దోహదం గల్గించవని పై పెచ్చు కొత్త సమస్యలను ఉత్పన్నం చేయటానికి అవి తోడ్పడతవని ఆ రాజ్యాలు గ్రహించాలి. వానిలో వానికే వైమనస్యాలు ఉన్నవి.

ఇరాక్ సైనిక, ఆర్థిక, సహాయం అందచేసే విషయంలో ఇరాక్, అరేబియాలలో పెట్రోలు కొళ్ళను సంపాదించుకొనే విషయంలో అరబ్ రాజ్యాలమధ్య చీలికలు తీసికొని వచ్చే విషయంలో

(మిగతా 4 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

బ్రిటను అమెరికాలకు పూర్వంగా గుబులుతున్నది. ఒకరికి తెలియకుండా ఒకరు ప్రాబల్యం కోసం ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. ఇవన్నీ అరబ్ రాజ్యాలకు బాగా తెలుసు. అందుకే అవి పనయి స్వార్థంతో వ్యవహరిస్తున్నవి. తనకోసం రెండు అగ్రరాజ్యాలు కలహించుకోవటం తనకు అన్న సిద్ధాంతం ఆరబ్ రాజ్యాలకు తెలుసు. వానికి ఈ సంగతి తెలుసునన్న విషయం అగ్రరాజ్యాలకూ తెలుసు! కాని దురాక్రమణ వాంఛ తొలగనంతవరకు వాసిపట్ల ద్వేషం పశ్చిమ ఆసియాలో—ప్రపంచం అంతటా తగ్గదు. కనుక ఎప్పటికైనా పశ్చిమ ఆసియా ఒక అగ్ని పర్వతమే.

## నర్సాపురం–నిడదవోలు మధ్య రెండు రైలు కార్లు

### నడపబడగలవని సదరన్ రైల్వేల డివిజనల్ సూపరింటెండెంట్ వివరణ

పాలకొల్లు, జనవరి 31—సదరన్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీయం. యస్. మూర్తిగారు (విజయవాడ) స్పెషల్ రైలులో నిన్న మధ్యాహ్నం యిక్కడికి వచ్చారు.

స్థానిక వర్తక ప్రముఖులు పలువురు ఆయనను కలుసుకొని వాగన్ల సప్లయిలేక సరుకుల రవాణాలో తాము పడుతున్న యిబ్బందులను తెలియజేశారు.

శాసన సభ్యులు శ్రీ తద్వేపల్లి సత్యనారాయణమూర్తిగారు, శ్రీ బొండాడ వెంకటరాజు గుప్తగారు వాణిజ్య మండలి తరపున, శ్రీ చోడిసెట్టి చంద్రరావుగారు కొబ్బరి వర్తకుల తరపున, శ్రీ గాదె వెంకటరామయ్యగారు రైస్ మిల్లర్ల తరపు'న డివిజనల్ సూపరింటెండెంట్‌కు మెమొరాండం లు సమర్పిస్తూ బియ్యం, కొబ్బరికాయల రవాణాకు రోజూ వాగన్లు సప్లయి చెయ్యవలసిందిగా కోరారు.

వాణిజ్య మండలి తరపున సమర్పించిన మెమొరాండంలో స్టేషన్‌లో రెస్టారెంటు, స్త్రీలకు వెయిటింగ్ రూమ్ ఏర్పాటు చెయ్యవలసిందని అర్థించారు. గూడ్సు షెడ్డును విస్తృతం చెయ్యవలసిందని కోరారు.

వారు తెలియజేసిన కోర్కెలు న్యాయమైనవే నని, అవి సాధ్యమైనంతవరకు తీర్చబడగలవని శ్రీ మూర్తిగారు తమ సమాధానంలో చెప్పారు. బెజవాడ స్టేషన్‌లో వాగన్లు కేటాయించడం సులభమని కూడా ఆయన అన్నారు.

అందువల్ల,బెజవాడ,నిడదవోలు మధ్య జరుగుతున్న విస్తారమైన రవాణాకు యిబ్బంది కలుగదన్నారు. తనకు తెలియజేసిన కోర్కెలు తీర్చడానికి తప్పక ప్రయత్నిస్తానన్నారు. ఆరు వారాల లోపుగానే కొత్తగా నర్సాపురం నిడదవోలుమధ్య రెండు రైలుకార్లు వేయబడగలవని తెలియజేశారు. అవి ఉపయోగకరంగా వుంటే వాటి సంఖ్య పెంచబడగలదని చెప్పారు.

ఆయన గౌరవార్థం శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగారు తేనీటి విందు చేశారు.

# చిత్రజగతి

అంజలీ పిక్చర్స్‌వారు తెలుగు, తమిళ భాషలలో జయప్రదంగా నిర్మించిన "సువర్ణ సుందరి" చిత్రం ఇప్పుడు హిందీలో తయారవుతూ వుంది. ఈ హిందీ 'వెర్షన్'తో కూడా శ్రీమతి అంజలీదేవి, నాగేశ్వరరావులే ప్రధానపాత్రలు ధరిస్తున్నారు. వీరు గాక శ్రీ గుమ్మడి, చౌదరి, ఆగా, రాధాకిషన్, ఐ. ఎస్. జోహార్, శ్యామ్, కుంకుం, డెయిసీ ఇరానీ (బాలనటి) నటిస్తున్నారు.

శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకులు

* * * *

శ్రీ బి. ఏ. సుబ్బారావు ప్రొడక్షన్స్ వారు శ్రీమతి అంజలీదేవి, పుష్పవల్లి, శ్రీ ఏ. నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, ఏ. వి. సుబ్బారావు, రేలంగి మున్నగువారితో నిర్మిస్తున్న 'చెంచులక్ష్మి' చిత్రానికి తుది మెరుగులు దిద్దబడుతూ వున్నాయి.

ఈ చిత్రంలో అంజలీదేవి చెంచులక్ష్మిగాను, లక్ష్మిగాను కూడా నటించింది.

అంజలీదేవి, ఇ. వి. సరోజల నృత్యాలు కూడా వున్నాయి. చిత్రానికి శ్రీ రాజేశ్వరరావు సంగీత దర్శకుడు.

## "జగన్నాటకం"

### చిత్రం ప్రారంభోత్సవం

శ్రీ పద్మశ్రీ పిక్చర్స్ వారి తొలి సాంఘిక చిత్రానికి జనవరి 22 వ తేదీ సాయంకాలం విజయ స్టుడియోస్‌లో ప్రారంభోత్సవం జరిగింది.

శ్రీ బి. నాగిరెడ్డిగారు కెమెరా 'స్విచ్ ఆన్' చేశారు. ఈ సమయంలో శ్రీ ఏ. నాగేశ్వరరావు, డైరెక్టర్ శ్రీ కె. వి. రెడ్డి, శ్రీ పి. ఎల్. నారాయణ, శ్రీ ఆర్. నాగేశ్వరరావు, "ఆంధ్ర ప్రభ" ఎడిటర్ శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగార్లు, యింకా యితర ప్రముఖులు అనేక లు హాజరైనారు.

చిత్రానికి దర్శకుడు శ్రీ శోభనాద్రిరావు, కృష్ణకుమారి, అమరనాథ్, సూర్యకళ, కె. వి. ఎస్. శర్మ, బాలకృష్ణ మున్నగువారు నటిస్తున్న చిత్రమిది.

1957–58 సీజన్‌లో ఉత్పత్తి అయిన సరుకు నుంచి 1.55 లక్షల టన్నుల పంచదారను విక్రయానికి ఇండియా ప్రభుత్వం విడుదల చేసింది.




రస్టన్ ఆయిల్ ఇంజన్లు

పనిచేయుటలో మిక్కిలి శ్రేష్ఠమైనవి

అవి చాలకాలము తృప్తికరముగ పనిచేయుటచేత వాడుకదారు నమ్మకమును బడసినవి.

తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు

గ్రీవ్స్ కాటన్ అండ్ కో, లిమిటెడ్ వారి అప్రూవ్డ్ డీలర్లు:

ది అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కం.,

మెయిన్ రోడ్, కాకినాడ.

ప్రత్యేక డిస్కౌంట్లు మార్చి నెలాఖరు వరకు మాత్రమే.

రేడియోలో విన్న కార్యక్రమాలు ఇప్పుడు మీరు చదువుకొని ఆనందించవచ్చు!

ఆకాశవాణి ప్రసారిక

తెలుగులో ప్రచురింపబడుతూన్నది

ఆల్ ఇండియా రేడియో వారి వివిధ కేంద్రాలనుండి ప్రసారమయ్యే ప్రముఖుల ప్రసంగాలు, నాటికలు, ఇతర విశేష కార్యక్రమాలు మొ॥ విజ్ఞాన, వినోదప్రదమైన రచనలు ప్రతి సంచికలోను ముద్రింపబడతాయి.

విడి ప్రతి వెల: 75 నయాపైసాలు.

ప్రతులకు:

స్టేషన్ డైరెక్టర్, ఆల్ ఇండియా రేడియో, మద్రాసు

వారికి వ్రాయండి.

పబ్లికేషన్స్ డివిజన్ (ఢిల్లీ-8) వారి ప్రచురణ

PRASARIKA-Telugu DA57|3.2



దిగువ తెలిపినవి స్టాకునుండి దొరకును.

రస్టన్ ఆయిల్ ఇంజన్లు

1 ZHR 11 B.H.P.
2 XHR 14 B.H.P.

ఇంకను రస్టన్ పంపులు.

రస్టన్ ఇంజన్లకు విడి భాగములుకూడా దొరకును.

షవేకాకుండ, పెట్టర్, పెట్టర్—ఫీల్డింగ్, యి స్మార్, లిస్టర్, రసెల్—న్యూవెరీ ఆరం స్ట్రాంగ్ సిడ్లీ, నేషనల్ ఆయిల్ యింజన్ల విడిభాగములు మా వద్ద లభించును.

అప్రూవుడు డీలర్లు: సిగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లి.,

26, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు—1.

ఆదివారం—తలంట్ల రోజు

మీ జుట్టు వొత్తుగా, నల్లగా, పొడుగుగా పెరగాలని మీరు తప్పక ముచ్చటపడుతారు. కాని, దానికి ఎంతపోషణ అవసరమో, అంతగా పోషించుకొడానికి మీరు సిద్ధపడగలరా? మురికిపోవడానికి, తలపొట్టు రేగకుండా వుండడానికి వారానికొకసారి తలంటి పోసుకోవడం అవసరం. తలంటిపోసుకున్నాక, బాగా జుట్టును ఆరనిచ్చి, ఆరగా ఆరగా పదినిమిషాల సేపు జబకుసుమ్‌ను నెత్తికి ఇంకేటట్టుగా రుద్దుకుంటే మీ జుట్టుకు అందానికి అందం వస్తుంది. కుదుళ్ళు గట్టిపడి రాలిపోకుండా వుంటుంది.

జబకుసుమ్ తల నూనె

సి. కె. సేన్ & కో. ప్రయివేట్ లిమిటెడ్,

జబకుసుమ్ హౌస్, కలకత్తా - 12.
117, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు - 1.

JK-55E Telugu

# 'సౌందరనందం' రచనలోని మాధుర్యం

## రజతోత్సవ సభలో ప్రశంసలు

గుడివాడ, జనవరి 27—గుడివాడ ప్ర ''ఆంధ్రనలంద'' ఆధ్వర్యాన 'సౌందరనందం' రజతోత్సవం ఇటీవల జరుపబడింది.

ఈ సందర్భంలో నాటి ఉదయం శ్రీ దాలిపర్తి పిచ్చహరి బృందంవారి సన్నాయి కచేరీ జరిగింది.

మధ్యాహ్నం మూడు గంటలకు మరల సభ ప్రారంభమైంది.

సరస్వతీ ప్రతిమ నొకరు, సౌందరనందన కావ్యము నొకరు ఇరుప్రక్కల వింజామరలు వీచువారును, కుంభకలశధారులై వేదాశీర్వచనం చేయుచు పండితు లిర్వురు మంగళహారతు లిస్తూ బాలికలు 'బహుపరాక్' చెపుతూ కవులు, పండితులు, శిష్యులు వెంటరాగా సౌందరనంద కావ్యకర్తలు జంటకవులు శ్రీ పింగళి లక్ష్మీకాంతం శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారలు వేదిక వద్దకు నడచినారు. దారిలో చేమంతులు చల్లబడినవి. కవులపై పూలవాన కురిసినది. మంగళ-వాద్యములు ప్రతిధ్వనించినవి.

సభకు ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కందా భీమశంకరంగారు అధ్యక్షత వహించారు. శ్రీకాకాని నరసింహారావుగారు 'స్వాగతాంజలి' సమర్పించారు. శ్రీ కోట వీరాంజనేయ శర్మగారు 'పన్నీటి జల్లు' అందించారు.

శ్రీపుత్తిరుముల గుదిమెళ్ల వరదాచార్యులుగారు సభ ప్రారంభించేస్తూ ''ఆనాడు ఈ కావ్యం నా అధ్యక్షతనే వీరి గురుదేవులకు అంకితం చేయబడ్డది. నేడు నా సమక్షంలోనే ఈ రజతోత్సవం జరుగుతున్నది. నాకు చాలా ఆనందంగా ఉన్నది'' అన్నారు.

సభాధ్యక్షులు శ్రీ భీమశంకరంగారు మాట్లాడుతూ ''నేడు ప్రజలే రాజులు. వారే కవులను సన్మానించాలి. సన్మానిస్తున్నారు. క్రొత్త పద్ధతుల్లో కవిత్వాన్ని నడిపించినవారు శ్రీ రాయప్రోలువారు, ఈ జంట కవులూను'' అన్నారు.

శ్రీ శివశంకరస్వామి జంట కవులను ఆశీర్వదిస్తూ ''వీరు సంస్కృతంనుంచి సౌందరనంద శబ్దాన్నిమాత్రం అనుకరించారు. గ్రంథం అనుకరణకాదు. వీరికి ఇతరులను అనుకరించవలసిన పనిలేదు. వీరు సిద్ధ హస్తులు'' అన్నారు.

తదుపరి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు మాట్లాడుతూ ''1950 వరకు నూటికి 90 మంది నియోగులే కవులు. వీరు అట్టివారిలో ప్రముఖులు. ఈ యుగ ప్రభావం బాగా ప్రతిఫలించే కావ్యం సౌందరనందం'' అన్నారు.

శ్రీ సర్వా శేషయ్యగారు తాము సౌందరనందంపై వ్రాసిన శ్లోకాలు చదివారు.

ఆంధ్రనలంద అధ్యక్షులు డాక్టర్ నారాయణరావుగారు మాట్లాడుతూ సౌందరనంద కావ్యంలోని సున్నితమైన శృంగారం సంసార పక్షంగా హృద్యంగా వున్నదన్నారు.

మోచర్ల రామకృష్ణయ్యగారు, ప్రతివాది భయంకర పార్థసారథి ఆచార్యులుగారు ప్రసంసా పద్యాలు చదివారు.

పిల్లలమఱ్ఱి హనుమంతరావుగారు మాట్లాడుతూ ''సత్యం, శివం, సుందరమైనది సాహిత్యం దీనివలన కలిగే ఆనందం అనశ్వరం. మానవుడు దానవునిగా మారక మానవత్వం నిలుపుకోగల్గాలంటే ఉత్తమ కావ్యాలు పఠించాలి. కవులు ఆత్మశుద్ధితో అందించిన కావ్యం ప్రయోజనం మానవత్వాన్ని నిలుపుట'' అన్నారు.

శ్రీ వేదుల సత్యనారాయణగారు ''నన్నయ నుండి నావరకు రచనలన్నీ నా దగ్గర ఉన్నవి. కాని, నేను మనశ్శాంతి కోరునప్పుడు చదివేది సౌందరనందాన్ని మాత్రమే'' అన్నారు.

శ్రీ నండూరి వెంకట కృష్ణమాచార్యులుగారు ఇలా ఉపన్యసించారు:

''ఈ గ్రంథాన్ని ఆంగ్లభాషలోనికి అనువదించవలసిన అవసరం ఎంతైనా ఉంది. మొదలి శివకామయ్యగారివంటి ఆంగ్ల పండితులు ఈ కావ్యాన్ని ఆంగ్లంలోనికి అనువదిస్తే దీనికి తప్పక నోబెల్ బహుమతి వచ్చి తీరుతుంది.'' అని చెప్పారు.

శ్రీ మొదలి శివకామయ్యగారు మాట్లాడుతూ ''మావంటివారికి తెలుగు సాహిత్యంపై అభిరుచి కలిగించగల గ్రంథం సౌందరనందమే! ఈ కావ్యం హృదయాన్ని తాకుతుంది. మా దృతులకు ఇట్టి అభిరుచి కలిగించిన ఈ కావ్యానికి మేము ఎంతో కృతజ్ఞులము. ఆ కృతజ్ఞతకు రూపకల్పన నేను 'త్రివేణి' పత్రికలో ఈ కావ్యంలోని కొన్ని ఘట్టాలకు ఆంగ్లానువాదం చేసి ప్రచురించటం. ఆంగ్లంలో ఎందరో పండితులున్నారు. వారు ప్రయత్నిస్తే దీనిని సమర్థంగా అనువదించగలరు. ఆ పని త్వరలో జరుగగలదని నమ్ముతున్నాను'' అన్నారు.

శ్రీ నాగగోపాలరావుగారు, శ్రీ మానాప్రగడ శేషశాయి (సురభి) గారు, గురజాడ రాఘవశర్మ, చోడవరపు జానకి రామశర్మ, వేదులసూరి తమ పద్యాలు చదివారు. శ్రీ కోకా నరసింహారావుగారు సంస్కృతంలో ఉపన్యసించారు.

శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు మాట్లాడుతూ ''నూతన పరిశోధనలనుబట్టి తిక్కన ఎఱ్ఱాప్రెగ్గడ వేర్వేరు శతాబ్దుల వారనుటకు వీలులేదు. తిక్కన ఎఱ్ఱాప్రెగ్గడలు సమకాలీనులు. ఇందుకు అనేక దృష్టాంతములుగలవు.'' అని చెప్పి, జంట కవులను ఆశీర్వదిస్తూ ''ఈ ఉత్సవాన్ని గురుదేవులు తిరుపతి వెంకట కవులు కనులారచూచే భాగ్యంలేదు. వీరిని నేను వారికి ప్రత్యామ్నాయంగా ఆశీర్వదిస్తున్నాను''అన్నారు.

శ్రీయుతులు మల్లంపల్లి రాజమల్లికార్జునుడు, మల్లంపల్లి రామలింగశర్మగారలు జంట కవులను ప్రస్తుతిస్తూ పద్యాలు చదివారు.

శ్రీఅడుసుమిల్లి నారాయణరావుగారు తమ నివేదికలో సుభాష్‌చంద్రబోసు నవల, కావ్యం పోటీలు మరుసటి సంవత్సరానికి పొడుగించినట్లు ప్రకటించారు.

తదుపరి శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు సమాధానమిస్తూ ఇలా అన్నారు:

''నారాయణరావుగారు మాకేదో సన్మానం జరిపిస్తున్నట్లు మాట్లాడారు. కాదు. ఆయన మాటలు నమ్మకండి. ఇప్పుడు జరిపింది మాకు కాదు. 'సౌందరనందం' గ్రంథానికి. ఆయన మాకు షష్టిపూర్తి ఉత్సవం జరపవలసిందే! నాకు అరవై ఏళ్లుదాటిపోయిన వనుకుంటున్నారేమో, కాదు అరవైనుంచి డెబ్బయివరకు షష్టిపూర్తి జరుపుకోవచ్చును. ఆయన కింకా ఏడేళ్లు అవకాశం ఉన్నది. సౌందరనందంలో ''ఉంటిని సదోష సుందర....'' అనే పద్యంలో తప్పు ఉన్నదని విమర్శించారు. అవును తప్పే. ''చేసిదాకన్ గొనయుమ్ము...'' అనే పద్యంలో తప్పును ఒక సహృదయుడు చెప్పగా దిద్దుకున్నాం. తప్పు ఉంటే దిద్దుకోటానికి ఏమీ అభ్యంతరంలేదు. ఇంతవరకు సౌందరనందాన్ని ఎంతో పొగిడారు. నాకూ అనిపిస్తోంది. నిజానికి కిది గొప్ప కావ్యమేనేమో! అని''

తరువాత ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు మాట్లాడారు. ''ఇప్పటికి సౌందరనందం వ్రాసి 30 ఏళ్లు అయింది. పదిమంది పిల్లలు ఉంటే ఏ పిల్లనీ ఎక్కువ ముద్దు చేయటం కుదరదు. మాకు ఒక్కతే పిల్ల—సౌందరనందం కావటం వల్ల నెత్తినెక్కి పిండికొడుతోంది. మళ్లీ పాతికేళ్లనాటికి మరొక పిల్ల కలిగితే దాని బారసాల, దీని స్వర్ణోత్సవం చేయవచ్చు. ముప్పయి ఏళ్ల ఈ కావ్యం నిలిచిందంటే ఇక నిలుస్తుందనే నమ్మకంగా ఉండచ్చు.''

జంట కవులకు బంగారంతో చేయబడిన సన్మాన పత్రాలు సమర్పించబడ్డాయి.

డాక్టర్ నారాయణరావుగారు వందన సమర్పణ చేశారు. ఆంధ్రనలందవారు ప్రకటించిన ''హేమలంబ హేమంత సారస్వత మహోత్సవములు'' నేటితో దిగ్విజయంగా ముగిసింది.



ఇటీవల జరిగిన ఆంధ్ర నలంద (గుడివాడ)సాంస్కృతిక మహోత్సవాలకు లోకసభస్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభోత్సవంజరిపారు



ఆంధ్ర నలంద ఆధ్వర్యాన, శ్రీ తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రిగారి అధ్యక్షతను, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి షష్టి పూర్త్యుత్సవం జరిగినప్పటి ఫోటో



ఆంధ్ర నలంద అధ్యక్షులు డాక్టర్ అడ్సుమిల్లి నారాయణరావు, ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, 'భారతీస్తవం' గ్రంథ రచయిత శ్రీ కలశపూడి శ్రీశైలంగార్లు



''సౌందరనంద'' కావ్య రజతోత్సవం జరిగినపుడు సన్మానింపబడిన తత్కృతి కర్తలు ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతం, శ్రీ కోటూరి వెంకటేశ్వరరావుగార్లు



ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కందా భీమశంకరంగారి అధ్యక్షతను ''సౌందరనంద''. కావ్య రజతోత్సవం జరిగింది

# తాడికొండలో ఆరోగ్య కేంద్రం

## స్థాపనకు ప్రభుత్వం నిర్ణయం

తాడికొండ, జనవరి 27— గుంటూరు తాలూకా తాడికొండలో ప్రభుత్వ రూరల్ ఆరోగ్య కేంద్రం పెట్టడానికి నిర్ణయించి ఉత్తర్వులు స్థానిక పంచాయతీ బోర్డుకు జారీ చేసినటుల, అధికారరీత్యా తెలుస్తున్నది.

ఈ ఆరోగ్య కేంద్రంలో, ఇద్దరు అసిస్టెంట్ సర్జన్లు, ఒక హెల్త్ ఆఫీసర్, ఒక హెల్త్ ఇన్‌స్పెక్టర్, నలుగురు మంత్రసానులు, ఇద్దరు కాంపౌండర్లు, ఒక హెల్త్ ఎడ్యుకేటర్, ఇద్దరు ప్రజారోగ్య నర్సులు, ఒక సహాయ ప్రజారోగ్య శాఖల ఇంజనీర్, యింకా కొందరు చిన్న తరగతికి చెందిన పనివారలు పని చేస్తారట.

ప్రతి సంవత్సరం, మందులకు పదివేలు, మలేరియా నిరోధనకు రు. 6,500 లు, ఔషదాది వస్తు పరిశోధనశాలకు రు. 3,00 లు యివిగాక యింకను మరికొన్ని మందులు, పరికరములు సప్లయి చేయుటకుగాను మొత్తము రు. 30,000 లు మంజూరు చేశారు.

ఇప్పుడు ఈ కేంద్రమును, నూతనంగా, స్థాపించుటకుగాను, ఔషధాది వస్తు పరిశోధన శాల (లేబరేటరీ)కి రు. 25,000 లు, సినీ యంత్రమునకు రు. 4,000లు, అంబులెన్సుకు రు. 15,000లు ఆసుపత్రికి కావలసిన పరికరములు (ఎక్విప్‌మెంట్) రు. 5,000లు,కాన్పులు, శిశుపోషణ శాఖకు కావలసిన పరికరములకు రు. 2,000లు, మరికొన్ని యితర శాఖలకుకలిపి మొత్తం రు. 1,01,000లు మంజూరు చేశారు. ప్రతి సంవత్సరం ఈ మొత్తములో సగం రాష్ట్ర ప్రభుత్వం, మిగతా సగం కేంద్ర ప్రభుత్వము భరించవలెనని తెలుస్తున్నది.

శ్రీ యెజ్జుకోటి రత్నంగారిచే నూతనముగా నిర్మించుచున్న భవనమును, తనపేరుతో ఆసుపత్రిని నడుపుట కంగీకరించి, గుంటూరుజిల్లా ప్లానింగ్ ఆఫీసర్‌కు, వ్రాసియిచ్చుటచే, స్థానిక పంచాయతీ బోర్డువారు గత అక్టోబర్‌లో జరిపిన, సాధారణ సమావేశములో శ్రీ కోటిరత్నంగారి ఔదార్యమును కొనియాడుచూ, బోర్డువారి కృతజ్ఞతను తెలియజేసిన విషయం ''ఆంధ్రప్రభ'' పాఠకులకు విదితమే.

ఇప్పుడు తాడికొండలో స్థాపించబోవు రూరల్ ఆరోగ్య కేంద్రం శ్రీ కోటిరత్నంగారి భవనమందే ప్రారంభించగలరని తెలుస్తున్నది. ఈ గ్రామప్రజలే కాక చుట్టుపట్ల సుమారు 40 గ్రామ పేదప్రజానీకం ఈ ఆరోగ్య కేంద్రం వలన ప్రయోజనములు పొందగలరని భావించబడుచున్నది.

---

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్ ఉక్కు కర్మాగారానికి ముడి ఇనుము త్వరితంగా రవాణా చేయుడానికిగాను 9 మైళ్ల పొడవున్న కొత్తగా బ్రాడ్‌గేజ్ రైలు మార్గాన్ని తూర్పు రైల్వే మండలం నిర్మించనున్నది.

# వైజ్ఞానిక దృక్పథం ఆవశ్యకత

## బందరులో సంస్కృతీ ఉత్సవాలలో ప్రబోధం

బందరు, జనవరి 28-ఆంధ్ర జాతీయకళాశాల విద్యార్థి సంఘం యాజమాన్యాన సంస్కృతీ ఉత్సవాలు 24, 25, 26 తేదీలలో వైభవంగా జరుపబడినవి. మొదటిరోజు సభకు హిందూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. గౌరీనాథశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

స్థానిక సివిల్ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎ. టి. విజ్ఞాన ప్రకాశంగారు (రెక్టైర్డు సూపరింటెండింగ్ ఇంజనీర్) 'శాస్త్రీయ దృక్పథం' గూర్చి ప్రసంగించారు. అణకువ, ఓర్పు వ్యక్తులను ఉన్నతికి తీసుకొనిపోగా అహంకారం పతనం కలిగిస్తుందని చెప్పారు.

అధ్యక్షులు మాట్లాడుతూ వైజ్ఞానికునికి, తత్వవేత్తకు ఉపాస్య లక్ష్య మొక్కటే నన్నారు.

శ్రీ చిట్టా బాలకృష్ణమూర్తిగారు(హిందూ కళాశాలలో లెక్చరర్) నేడు దేశాన్ని కలవరపెడుతున్న రాష్ట్రభాష హిందీ, ఇంగ్లీషుల స్థానం గూర్చి ప్రస్తావించారు. ఆయనతమ ప్రసంగంలో రాజాజీ వాదం, దానిపై చెలరేగిన దుమారం, గౌహతి కాంగ్రెస్ నిర్ణయాలు—మున్నగు పెక్కు విషయాలు చర్చించి, హిందీ విషయమై అంతగా భయపడవలసిన పని లేదన్నారు. ఇంగ్లీషు నుండి హిందీకి మార్పు జరిపే విషయంలో కాంగ్రెస్ చేసిన నిర్ణయాలు సర్వులకు ఆమోదకరములని వుడివారు.

రెండవనాటి సభకు జిల్లా జడ్జి శ్రీ ఎస్. నారాయణరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు 'కవిత్వం' గూర్చి ప్రసంగించారు. పద్యరచన నన్నయకు పూర్వం నుండివున్నా, కవిత్వం అని చెప్పతగ్గ రచన నన్నయ భారతమే మొదటి దన్నారు. ఆంధ్ర కవులు పెక్కురున్నా వీరు ఆంధ్ర కవులు అని పేర్కొనతగ్గ వారు వేళ్లమీద లెక్కించవచ్చునంటూ, కవిత్రయము, శ్రీనాథుడు, పోతన, రామకృష్ణుడు, పెద్దన్న, భట్టుమూర్తి, చామకూరి వెంకనలు ఆ కోవలోని వారని పేర్కొన్నారు.

ఆనాటి రెండవ ఉపన్యాసకులు డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రసంగ విషయం 'ఆంధ్ర సంస్కృతి', వేదకాలం నుండి నేటివరకు నడచిన ఆంధ్రుల చరిత్రను గురించి చెప్పారు.

చివరిరోజు మధ్యాహ్నం రాష్ట్ర శాసనసభ—అనుకరణ సభ జరిగింది. స్థానిక మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ కోళ్లపర్తి నరసింహారావుగారు స్పీకర్‌గా వ్యవహరించారు. విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ పి.సంజీవరాజు ముఖ్యమంత్రిగను, శ్రీవిన్. మధురబాబు, రెవిన్యూ మంత్రిగను వ్యవహరించారు. ప్రతిపక్ష నాయక, ఉపనాయకులుగా శ్రీ జి. సుబ్బారావు, శ్రీ వి. ఎస్. ఆర్. ఆంజనేయులు ప్రసంగించారు. ప్రశ్నకాలం ప్రస్తుత దేశ సమస్యలపై పెక్కు ప్రశ్న, ఉపప్రశ్నలతో రసవంతంగా జరిగింది. రెవిన్యూ మంత్రి భూసంస్కరణల బిల్లు ప్రతిపాదించారు. దీనిపై గంటకు పైగా చర్చలు జరిగి బిల్లు స్వల్ప మార్పులతో ఆమోదింపబడింది.

ఆ సాయంత్రం జరిగిన చివరిసమావేశమునకు సెటిల్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎస్. కె. సేతీ అధ్యక్షత వహించారు. శ్రీ వెంకటేశ్వర విద్యాలయ ఆర్థిక శాస్త్రాధ్యాపకులు శ్రీ ఎం. ఎస్. ప్రకాశరావుగారు లలిత కళలలో 'చిత్రలేఖనం' గూర్చి మహోపన్యాసం చేశారు. ప్రపంచ విఖ్యాతులగు పెక్కురు చిత్రకారులు రచించిన పటములను పేర్కొంటూ, వాని వైశిష్ట్యంగూర్చి చెప్పారు.

శ్రీ పుత్తిరుముల గుదిమెళ్ల వరదాచారిగారు లలిత కళలైన కవిత, చిత్రలేఖనం, సంగీతములు ధ్వని ప్రధానము లైనప్పుడు ఏ విధంగా ఉత్తమస్థాయి పొందునో వివరించారు.

విద్యార్థి సంఘ కార్యదర్శి [illegible] నివేదిక చదివారు. ప్రతి దినం సభల అనంతరం నాటకం, [illegible] ప్రదర్శింపబడెను. తెలుగులో 5, ఇంగ్లీషులో 3, హిందీలో 2, సంస్కృతమున 1—మొత్తం 11 నాటికలు ప్రదర్శించారు.

# యువజన కాంగ్రెస్ చెయ్యదగు ప్రజాసేవ

## అలంకానిపల్లె సంఘ స్థాపన సందర్భంలో హితవు

కడప, జనవరి 29—ఇంతవరకు కడప జిల్లాలో కమ్యూనిస్టులకు పెట్టనికోటగా పరిగణింపబడుచుండే, అలంకానిపల్లెలో, జిల్లాయువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. బాలయ్యసెట్టిగారి ఆధ్వర్యాన యువజన కాంగ్రెస్ సంఘం ఏర్పాటు గావించబడింది.

ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సభలో శ్రీ బాలయ్యసెట్టిగారు ప్రసంగిస్తూ, యువజన కాంగ్రెస్ సంఘం ప్రజలకు చెయ్యదగు సేవను విశదీకరిస్తూ, దేశం సర్వతోముఖాభివృద్ధి గాంచుటకు, పంచవర్ష ప్రణాళికలు జయప్రదం కావడానికి ప్రజలు ప్రభుత్వానికి సహాయం చెయ్యాలని కోరారు. గ్రామ ప్రజలలో చైతన్యం కలిగించడానికి ప్రపంచ పోకడలను గమనించి తదనుగుణంగా నడచుకొనుటకు విద్య, విజ్ఞానం, పత్రికలు అవసరమని తెలిపారు. భూసంస్కరణలు అమలుపరచుటకు, వినోబాజీ భూదాన ఉద్యమం జయప్రదం అగుటకు ప్రజలు తోడ్పడుట అవసరమని తెల్పారు. ప్రభుత్వం ప్రజలకు చేయు అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుచూ, అందుకు ప్రజలు భాగస్వాములు కావాలని, దేశం సస్యశ్యామల మగుటకు కష్టపడి పండించాలనికోరారు. యువజన కాంగ్రెస్ సంస్థ ద్వారా వైజ్ఞానిక, సాహిత్య పోటీలను ఏర్పరచుకొని అభివృద్ధి గాంచాలని కోరారు.

తరువాత అలంకానిపల్లె యువజన కాంగ్రెస్ సంఘమునకు అధ్యక్షులుగా శ్రీ అంబటి మునిరెడ్డిగారిని, శ్రీ రాగుల సుబ్బారెడ్డిగారిని కార్యదర్శిగాను, శ్రీ జి. వెంకయ్యగారిని సహాయకార్యదర్శిగాను ఎన్నుకొన్నారు. సభ్యులుగా శ్రీయుతులు అంబటి చిన్నసుబ్బారెడ్డి, రామరెడ్డి సుబ్బారెడ్డి, నంద్యాల వసుదేవ రెడ్డి, నంద్యాల వెంకటరామరెడ్డి, చిన్నెంరెడ్డి నాగమల్లారెడ్డి, రంతూ చిన్నసుబ్బన్న పెద్దసుబ్బన్నగార్లను ఎన్నుకున్నారు. (మ. వి.)

# శ్రీ కల్లూరి సుబ్బారావుగారి సంగీత కచేరి

మద్రాసు, జనవరి 28—గత 26 తేదీన చెన్నపురిఆంధ్రమహాసభవారునిర్వహించిన రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలోనాటి సాయంత్రం 6గంటలకు సభా భవనంలో తూర్పు గోదావరి జిల్లా వాస్తవ్యులు శ్రీ కల్లూరి సుబ్బారావు గారు సంగీత కచ్చేరి చేశారు. శ్రీ సుబ్బారావుగారు హిందూస్థానీ, కర్ణాటకసంప్రదాయాలు రెంటిలో శాస్త్రీయ సంగీతం పాడి వినిపించారు. శ్రీ కొండలరావుగారు తబలా వాయించారు.

శ్రీ నీలంరాజా వెంకటశేషయ్యగారు గాయకుని అభినందిస్తూ శ్రీ సుబ్బారావుగారు కర్ణాటక, ఔత్తరాహ సంప్రదాయాలు రెండింటి విశిష్టతలను ప్రదర్శించగలిగారనీ, కర్ణాటక, హిందూస్థానీ గాయకులు పరస్పరం తెలుసుకొనవలసిన విషయాలు చాలా కలవనీ చెప్పి, సంగీత, సాహిత్యాలను సరసంగా మేళవించి పాడడం శ్రీ సుబ్బారావుగారి ప్రత్యేకత అన్నారు.

సభవారి పక్షాన శ్రీ గాడేపల్లి శంకరం గాయకులకు వందన సమర్పణ చేశారు.

---

నర్సాపురం, జనవరి 30—నర్సాపురం—అంతర్వేది మధ్య పడవలు, లాంచీలు రాత్రులందు సహాటం ప్రయాణం చెయ్యడానికి అనుమతి యివ్వబడింది. తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంటు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌తో సంప్రదించిన మీదట కలెక్టర్ అనుమతి యిచ్చారు.

అంతర్వేదికి పెళ్లి [illegible] ప్రయాణం [illegible] స్టీం లాంచీ [illegible]. నర్సాపురంలో యాత్రికుల [illegible] ఏర్పాట్లు, వంటవస్తు ఏర్పాట్లు చెయ్యబడుతున్నవి.

# రాళ్లపాడు ప్రాజెక్టు

## మార్చి నెలకు పూర్తి కాగలదట

ఒంగోలు, జనవరి 24—ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు మొన్న రాత్రి యిచ్చటికి వచ్చారు.

శ్రీ వి. సి. కేశవరావు (యం. పి.), శ్రీ నలమలపు సీతారెడ్డి (పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు) గార్లు, మరికొందరు స్టేషన్‌వద్ద మంత్రికి స్వాగత మిచ్చారు.

శ్రీయుతులు ఆర్. వెంకట్రామన్ (చీఫ్ ఇంజనీర్), కృష్ణారెడ్డి (సూపరింటెండింగు ఇంజనీర్) బషీరుద్దీన్ (యస్. యి. నెల్లూరు), ఇతర—ఉద్యోగులు మంత్రితో నిన్న ఉదయం కందుకూరు తాలూకాలోని రాళ్లపాడు ప్రాజెక్టు చూచి, సాయంకాలం ఒంగోలువచ్చారు.

శ్రీ నరసింగరావుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తాము రాళ్లపాడు ప్రాజెక్టు చూచామని, ఈ ప్రాజెక్టు 1951 లో ప్రారంభింప బడిందని, ఈ ప్రాజెక్టుకు వేయబడిన 105 లక్షలలో యిప్పటికి 85 లక్షల రూపాయలు ఖర్చు చెయ్యబడిందని, ఇప్పటికే తలుపులు బిగించటం తప్ప మిగతా పని పూర్తి అయినదని అన్నారు.

దేశంలో ఉక్కు కొరతగా నున్నదని, ఎలాగయినా మార్చినాటికి ఈ ప్రాజెక్టు పూర్తిచేసి, జూన్ నెలనుంచి వ్యవసాయపు పనులకు నీరు సప్లయి చేస్తామని మంత్రి హామీనిచ్చారు.

ఈ ప్రాజెక్టు క్రింద సాగుబడిని గురించి మాట్లాడుచూ, ప్రస్తుతం 11000 ఎకరాలు ఆయకట్టులో చేర్చబడిందని, ఎడమ ప్రక్కన తూములు గూడ ఏర్పాటు చేస్తే క్రమేణా మరి అయిదువేల ఎకరాలకు నీరు సప్లయి చేయబడగలదని, యిప్పుడు కాలవల త్రవ్వకం గూడ పూర్తి అయినదని అన్నారు. వంశధార ప్రాజెక్టు విషయంలో ఒరిస్సా, ఆంధ్ర ప్రభుత్వాలకు ఒడంబడిక కుదరలేదని, యిటీవల జరిగిన ముఖ్య మంత్రుల సమావేశంలో ఒక నిర్ణయానికి వచ్చి వుంటారేమో నని అన్నారు.

పట్టణ కాంగ్రెసు సంఘం తరఫున శ్రీ యస్. సీతారెడ్డిగారు ఒక మెమోరాండం సమర్పిస్తూ అందులో ఒంగోలు పట్టణంలో అభివృద్ధి చెందిన ప్రాంతాలలో విద్యుద్దీపాలు లేవని, వ్యక్తిగతంగా ఒక్కరే ఈ ఖర్చు భరించటం కష్టం గనుక ప్రభుత్వం ఈ ప్రాంతాలలో దీపాలు వెయ్యడానికి అనుమతించ వలసిందని కోరారు.

మంత్రి ఈ విషయమై శ్రద్ధగా పరిశీలించగలవన్నారు.

పట్టణ కాంగ్రెసు వారు మంత్రికి విందు చేశారు.

మంత్రి యిష్టా గోష్ఠిలో మాట్లాడుచూ పొదుపు ఉద్యమంలో యితర అభివృద్ధి పనులలో ప్రజలు సహకరించ వలెనని కోరారు. నాగార్జున సాగర్‌నుండి, యితర ప్రాజెక్టు పనులనుండి సిమెంటు రహస్యంగా చేరవేయబడుచున్నదని ఒకరు చెప్పగా, అట్లాంటివి జరగకుండా ప్రజలు చూడవలెనని, ఈ విధమైన రిపోర్టులు వస్తే శ్రద్ధగా విచారణ జరిపించ గలమని, ప్రభుత్వపు సిమెంటుకు ఒక ప్రత్యేక రంగు ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో గలదని చెప్పారు.

అల్లూరు రైతులు సమర్పించిన మెమోరాండంకు సమాధానంగా మంత్రి రైతులు యకరానికి కొంత ఖర్చు భరించటానికి సిద్ధంగా వుంటే, పల్ల వాగుకు కట్ట ఏర్పాటు చేయించి రైతుల పొలాలు వరదల వల్ల నష్టపడకుండా వెంటనే ప్రారంభించ గలమని, ప్రస్తుత మ బడ్జెట్‌లో యిది చేర్చ బడలేదని పేర్కొన్నారు.

శ్రీ చావలి కోటయ్యగారు మంత్రిగారికి యీ సాయంకాలం తేనీటి విందు చేశారు.

బ్లాక్ ఏరియాలో అభివృద్ధి పనులను సమీక్షించి శ్రీ సి. పి. రామారావు, ఐ. ఎ. యస్. సబ్ కలెక్టరు, ఆర్. వెంకట్రామన్, (చీఫ్ ఇంజనీరు), ఇతర ఉద్యోగులతో సమాలోచనలు గావించారు.

# పేదలకు దివిసీమలోని బంజరు భూముల పంపకం

## రైతుసభ అభ్యర్థన

అవనిగడ్డ, జనవరి 28—దివి సీమలోని 15 వేల ఎకరాల భూమిని ఆ ప్రాంతంలోని బీద ప్రజలకు యిప్పించి, అధికాహారోత్పత్తికి తోడ్పడ వలసిందిగా, ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ మొన్న మంద పాకల గ్రామంలో పార్లమెంటు సభ్యులు శ్రీమండలి వెంకటకృష్ణారావుగారి అధ్యక్షతను జరిగిన దివి సీమ బంజరు రైతుల మహాసభ తీర్మానించింది.

మహాసభకు వివిధ గ్రామాల పంచాయతీ అధ్యక్షులు, రైతులు, వచ్చారు. దివి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సిద్దినేని వెంకట సుబ్బారావుగారు స్వాగతం చెప్పారు, పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు. బంజరు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చేస్తూ వచ్చిన కృషిని, సమీక్షిస్తూ ఇలా అన్నారు:

''దివి సీమకు 15 వేల ఎకరాల బంజరు భూమి వున్నది. దివి సీమ సముద్రకట్ట, ఎరిగేషన్ స్కీములు 10 లక్షలు ఖర్చుపెట్టి ప్రభుత్వము అమలు జరపడం వలన మొత్తం బంజరు భూమి సాగుకు లాయకీగా రాగలదు. దీనిలో చాల కాలంగా అయిదు వేల యకరాలు బీద రైతులు సాగుకు చేసుకొంటున్నారు. బీద రైతులకు మాజీ సైనికులకు వచ్చిన తగాదాలను ప్రభుత్వము పరిష్కారం చేసింది. ఆక్రమణలో నున్న బీద రైతులకు ఉచితంగా బంజరు భూములను యివ్వాలని మనం ఆందోళన చేశాము. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన వెంటనే బంజరు భూములను ఉచితంగా యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

''22 వ తేదీన భావదేవర పల్లిలో రెవిన్యూ మంత్రిగారు 2½ ఎకరాలు వంతున బీదలకు బంజరు భూమి పంచి పెట్టారు. ఆ విధంగా 2 లక్షల ఎకరాలు ఆంధ్రలో బీదలకు యిచ్చారు. 1955 జనవరిలో ప్రాజెక్టు ప్రాంతములో ని బంజరు భూములను, అధవు రేటుకు బీదలకే 20 సంవత్సరాల వాయిదాలపై ఇవ్వవలెనని, కేంద్ర ప్రభుత్వం సలహా యిచ్చింది. 131 కోట్లు ఖర్చు పెట్టి నాగార్జున సాగర్ ప్రాజెక్టు, 3 కోట్లు ఖర్చు పెట్టి కృష్ణా బ్యారేజినిర్మాణము చేస్తున్నారు. కోట్ల కొలది డబ్బు ఖర్చు పెట్టి, నీటి వనరులు నిర్మాణము చేస్తున్నారు.

''బంజరు భూములను ఉచితంగా ఇవ్వటం సాధ్యంకాదు. కృష్ణా బ్యారేజి పూర్తి అయినది. ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. బ్యారేజి స్కీము క్రింద మనకు నీటి సప్లయి ఎక్కువకాగలదు. అందుచే దివిసీమ లోని బంజరుభూములను బీదలకు స్వల్ప ఖరీదు నిర్ణయించి వాయిదాల పద్ధతిని త్వరలో యివ్వగలరని ఆశిస్తున్నాను. ఈ విషయమై రెవిన్యూ మంత్రితో మాట్లాడి, పరిష్కారము చేయుటానికి పి. డబ్ల్యు.డి. మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు, కృషి చేయగలరని దివిసీమ సముద్రకట్ట శంకు స్థాపన సందర్భంలో చెప్పారు. రైతులంతా ఈ సమస్యా పరిష్కారానికి శాంతియుతంగా తోడ్పడగలరని ఆశిస్తున్నారు.''

దివి సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, కృష్ణా బ్యారేజి ద్వారా వచ్చే అదనపు నీటిని దివిసీమలో అమలు జరుపుచున్న ఇరిగేషన్ స్కీముల సక్రమ వినియోగం లో అధికాహారోత్పత్తికి, తోడ్పడవలసింద కోరారు. దివి తాలూకా తహసీలుదారు గారు, శ్రీ వణుకూరు వెంకటేశ్వర రావుగారు మాట్లాడుతూ, బంజరు భూముల సమస్య త్వరలో పరిష్కారం జరగటానికి కృషి జరుగగలదని చెప్పారు. బ్లాకు డవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ చింతాలుగారు మాట్లాడుతూ, అధికాహారోత్పత్తికి బంజరు భూముల సమస్య త్వరలో తేల్చడం, అవసరమని చెప్పారు. సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్ శ్రీ రాఘవయ్యగారు దివి సీమలో వైజ్ఞానికాభివృద్ధి కృషి జరగాలన్నారు.

శ్రీయుతులు పరిశ నరసింహం, వక్కలగడ్డ జగన్నాథం, రజాక్ కోట కేశవ పెరుమాళ్లుగారు బంజరు భూముల పంపక విషయమై సూచనలు చేశారు. తరువాత దిగువ తీర్మానములను ఏకగ్రీవంగా ఆమోదించారు.

దివి సీమలో నున్న బంజరు భూములను ఆ ప్రాంతంలోని బీద రైతులకు, వ్యవసాయ కూలీలకు, ప్రభుత్వం నిర్మించిన అతరాసు రేట్ల ప్రకారం వెంటనే పట్టాలు యిప్పించ వలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరారు.

సత్వరంగా, సక్రమంగా, యీ భూముల పంపిణీ జరుగుటకు 2 వ సలహా సంఘాన్ని ఏర్పాటు చేసి, ప్రత్యేక రెవిన్యూ సిబ్బందిని నియమించ వలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని అర్థించారు.

బంజరు భూముల విషయమై సత్వర పరిష్కారానికి ప్రభుత్వముతో సమాలోచనలు చేయుటకు పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు, దివి తాలూకా కాంగ్రెసు అధ్యకులు సిద్దినేని వెంకట సుబ్బా రావుగార్లకు అధికార మిచ్చారు.

శ్రీ సిద్దినేని వెంకట సుబ్బారావు అధ్యక్షులుగా శ్రీ నాయుడు చంద్రయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ చాట్రగడ్డ మారయ్య కార్యదర్శిగా 19 మంది సభ్యులతో దివిసీమ బంజరు రైతు సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు.

# 'నవ్వారుపై అమ్మకం పన్ను మోయలేని బరువు'

## శ్రీ బి. యస్. మూర్తిగారి వివరణ

రాజోలు, జనవరి 25—చేనేత పరిశ్రమకు భారత ప్రభుత్వం శాశ్వత రక్షణ కలుగజేయాలని, తాత్కాలికమైన యిప్పటి సహాయం సంతృప్తికరంగా లేదనే చెప్పవచ్చునంటూ లోకసభ సభ్యుడు శ్రీ బి. ఎస్. మూర్తిగారు ఇటీవల జగ్గన్నపేట బహిరంగ సభలో వక్కాణించారు.

ప్రాంతీయ చేనేత పారిశ్రామికులు, చేనేత వస్త్ర వర్తకులు, చేనేత, నవ్వారు వర్తకులు, దేవ తెలిక సంఘ సభ్యులు తదితరులు పెక్కుమంది సభకు హాజరయ్యారు. సభకు శ్రీ మీర్ జైనుల్లా అబెద్దీన్ మహహద్దాగారు అధ్యక్షత వహించారు.

శ్రీ పెచ్చెట్టి సూర్యనారాయణగారు వినతిపత్రం అందజేస్తూ నవ్వారు. కరగానుగలతో తయారవుతున్న నూనెలపైన అమ్మకం పన్ను విధింపబడడం ఆందోళనకు దారితీస్తున్నదని పేర్కొన్నారు.

శ్రీ బి. ఎస్. మూర్తిగారు తన సమాధానంలో నవ్వారు. పరిశ్రమ నిరుపేదల నిత్యజీవనాధారమని, పెట్టుబడిలేని బలహీనులకు, వృద్ధగాత్రులు కానివారికి కూడా. వీలైన వృత్తి అని, దానిపై అమ్మకం పన్ను విధింపు బలహీనులపై బరువు పెట్టటమే కాగలదని కూడా స్పష్టపరిచారు.

కరగానుగలతో తీయబడుతున్న నూనెపై పడుతున్న అమ్మకం పన్ను మాట ప్రస్తావిస్తూ, శ్రీ మూర్తిగారు ఆహార పదార్థాలకు ఆధారమైన గానుగ నూనెమీద పన్ను సమంజసం కాదని, వీటిని గురించి తన శక్తివంచన లేకుండా ప్రభుత్వంతో పోరాడగలననీ వెల్లడించారు. శ్రీయుతులు బిళ్ల చలమయ్యగారు (గ్రామ పంచాయతీ ప్రెసిడెంటు) జాన ఉమామహేశ్వరరావుగారు, తాళ్ల వెంకటపేర్రాజు గారు తేనీటి విందు చేశారు.

---

ఫిబ్రవరి పదవ తేదీ నుంచి ఇండియా మొత్తంలోవున్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌కు చెందిన 5 వేల మంది ఫీల్డుఉద్యోగులు సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించగలరనిఉద్యోగుల నేషనల్ ఫెడరేషన్ అధ్యక్షుడు అలహాబాద్‌లో ప్రకటించాడు.

# రేడియో

(ఫిబ్రవరి 3, సోమవారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్టూ. రి); 7-0 (తె. వా); 7-15 మంచాల జగన్నాథరావు: వీణ (హైదరాబాద్ నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వీణ: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 2-40 వీణ: నిలయ నిలయవిద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేష లేమిటి? జానపదకళలు: సంగీతం—ప్రసంగం; నూతనవ్యవసాయపద్ధతులు, చెరుకుసాగు: దున్నడం, భూమిని అనుకూలం చేయడం — ప్రసంగం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—'అంపశయ్య' రూపకం; 7-30 మనదేశపు ఆర్థిక విధానము: జాతీయ ఋణము, పొదుపు — ప్రసంగం (హైదరాబాద్ నుండి రిలే); 7-45 (స్టూ. రి); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 (రి); 9-45 ధ్రువవిజయం-హరికథాకాలక్షేపం: చిట్యాల అంజనేయ భాగవతర్; 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-30 ఎ. వేణుగోపాలపిళ్లై: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు సాయంత్రం: 5-30 బృందా నిరోడి-హిందూస్థానీ గాత్రసంగీతం; 6-15 అరుప్పెరుంజోతి—రామలింగస్వామికి శ్రద్ధాంజలి; 6-45 బి. ఎస్. లలితాబాయ్; 8-30 శ్రీనివాసరాఘవన్; 9-15 హిందీపాఠం; 9-30 ఆర్. పిచ్చుమణి: వీణ, ఎస్. వి. ఎస్. నారాయణన్: మృదంగం; 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 (రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం, 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వీణ: నిలయవిద్వాంసుడు (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 మనదేశపు ఆర్థికవిధానము: జాతీయ ఋణాలు, పొదుపు—ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే); 7-40 (స్టూ. రి); 9-0 (ఆం. వా); 9-15 ఉఱుసుపోక:రూపకం; 10-30 ప్రసారసమాప్తి.

**హైదరాబాద్:** 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 మంచాల జగన్నాథరావు: వీణ; 8-0 (ఆం. హిం. వా); 8-30 కర్ణాటక సంగీతపాఠం; 8-45 మంచాల జగన్నాథరావు: వీణ, మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాలలకు (ఆం); 2-40 (రి); 2-50 మాధ్యమిక పాఠశాలలకు; సాయంత్రం: 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ — విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ - విజయవాడ వలె; 7-30 మనదేశపు ఆర్థికవిధానము: జాతీయ ఋణము, పొదుపు—ప్రసంగం; 7-45 (స్టూ. రి); 8-45(రి); 9-0 (ఆం.ఉ.వా); 9-30 ప్రసంగం (ఆం); 9-45 కుమార్ పీస్సే: రాగ్‌కుడ్ కల్యాణ్; 10-30 ప్రసార సమాప్తి.







సుప్రసిద్ధఆయుర్వేదౌషధములు త్వరితముగపనిచేయు పేటెంటు మందులకు శ్రీసూర్యఆయుర్వేదనిలయం,పిఠాపురం

## చాగలమర్రిలో గ్రామదాన మహాసభ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 30—కర్నూలు జిల్లా చాగలమర్రిలో గ్రామదాన మహాసభ నేడు ప్రారంభమైంది. జిల్లా అస్పృశ్యతా నివారణ మహాసభ కూడా నేడే ఇక్కడ ప్రారంభముయింది.

గాంధీజీ మనుమడు శ్రీ కనూగాంధి నాయకత్వాన వలంటీర్లు రేపు కర్నూలుకు, నందికొట్కూరుకు వస్తారు. వీరు ఫిబ్రవరి 1, 2 తేదీలలో అనంతపురం జిల్లాలోను, 3, 4 తేదీలలో చిత్తూరు జిల్లాలోను, ఫిబ్రవరి 5 వ తేదీన కడప జిల్లాలోను, ఫిబ్రవరి 6 వ తేదీన నెల్లూరు జిల్లాలోను పర్యటన జరుపుతారు. ఈ పర్యటనలో ప్రధాన విషయం తిరుమలలో శ్రీ వేంకటేశ్వర సన్నిధితోపాటు పెక్కు దేవాలయాలలో హరిజన ప్రవేశం.

ఫిబ్రవరి 8 వ తేదీన వినయాశ్రమంలో హరిజన సేవక్ సంఘ రజతోత్సవం జరుగుతుంది. శ్రీ కనూగాంధీ దళం ఫిబ్రవరి 9 వ తేదీన పశ్చిమ గోదావరి, 10 వ తేదీన తూర్పు గోదావరి జిల్లాలలో పర్యటన జరుపుతుంది. ఈ పర్యటన విజయవాడ చేరడంతో సమాప్తమౌతుంది. అక్కడ గాంధీజీ చితాభస్మం నిమజ్జనం జరిగిన కృష్ణాతీరంలో సూత్రయజ్ఞం జరుగుతుంది.

## తెలుగులో పార్లమెంటరీ పదకోశ నిర్మాణయత్నం

### కృతక భాషను సృష్టించడం తగదని హెచ్చరిక

బందరు, జనవరి 25—"మన మాతృభాషే ప్రభుత్వ భాష కావాలనడం నిర్వివాదం. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణ తరువాత ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానంతరం మన భాషకు అన్నివిధాల ప్రాధాన్యం రావాలనడం సందేహంలేని మాట. పరిపాలనా యంత్రాంగ మంతా మాతృభాషలోనే జరగడం నూటికి నూరుపాళ్లు సముచితమే. దీనికోసమని ప్రత్యేకంగా ఒక పదకోశాన్ని తయారు చేయవలసిన అవసరం బొత్తిగా కనిపించడంలేదు. దీనికోసమని ప్రభుత్వం యే ఒక్క రూపాయిని వెచ్చించినా అది ప్రజల సొమ్మును దుబారా చేయడమే అవుతుంది" అని శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు నేడిక్కడ మాట్లాడుతూ అన్నారు.

పార్లమెంటరీ పదకోశ నిర్మాణ యత్నాన్ని గురించి మాట్లాడుతూ శ్రీ గోపాలకృష్ణయ్యగారు యిలా వివరించారు:

"లోకంలో యేదైనా జీవద్భాష మాత్రమే నిలుస్తుంది. అంటే లోకవ్యవహారమే భాషకు జీవం. లోక వ్యవహార ప్రయుక్తం కాని పదాన్ని దేన్నయినా మనం ఎన్నివేల పుస్తకాల్లో అచ్చు వేయించినా అది సజీవపదం కాలేదు. అది కేవలం పట్టే ప్రధాన మాత్రమే. కృత్రిమ భాష జీవరహితమైనది. ఇటువంటి మృతభాష ప్రజల వాంఛలపై నిలవ నేరదని గత చరిత్ర నిరూపిస్తున్నది. దేశ భాషాభిమానం ముదిరి వెర్రితలలు వేసిన పూర్వకాలంలో మృతభాష కొంత సృష్టించబడింది. అది సృష్టించబడ్డ మృతభాషే కాబట్టి సజీవం యెన్నటికీ కాలేకపోయింది. అచ్చ తెలుగు పేరుతో, అరవది మోములలోవ్వు, మిసిమిగ దయ్యం, నుసుగాట్పుతిండి పొనువున పండెడు మేటి, బంగారు బొక్కసము చేసిన మేటివంటి నిర్వీర్య వికృత పదజాలాన్ని కొందరు సృష్టించి పెట్టారు. సంస్కృత పదాలు వాడకూడదనే పట్టుదలతో వాటి అర్థాన్ని యిచ్చే అచ్చ తెలుగు పదాల్ని సృష్టించుకొనడంతో యీ చచ్చు భాష తయారయింది. "శేషవాయు" అనడానికి వచ్చిన తిప్పలు నుసుగాట్పు తిండి పొనువున పండెడుమేటి అనడం. హిరణ్యగర్భుడికి కడుపు బంగారు బొక్కసము చేసిన మేటిఅట. స్వీయ దేశభాషాభిమానం యెంత ఉన్నా యిటువంటి పిచ్చి రూపాలను ధరించడానికి యే మానవుడూ అంగీకరించడు.

"పూర్వకాలంలో దేశ భాషాభిమానం మితిమీరగా సృష్టించబడ్డ జీవరహితమైన యీ కృతక భాష ఆ పుస్తకాల్లో మిగిలిపోయింది. అలాగే యీనాడు పార్లమెంటరీ పదకోశం నిర్మాణంతో సిద్ధిస్తున్న కృత్రిమపు సంస్కృతాంధ్ర భాషా పదజాలం సజీవం అవుతుందనుకోవడం చాలా పొరపాటు. ఆ పదకోశం రూపొంది బయటికి వస్తే లైబ్రరీలలోను, మ్యూజియంలలోను ఉండవలసినవే. వాటిల్లో అవి అలంకారార్థం ఉంటాయనే చెప్పవలసి ఉంటుంది. కొందరు ప్రబుద్ధులు "ధూమశకటం", "మండల కర్రగాహకుడు" వంటి కృత్రిమ పదాలను సృష్టించారు. కాని, అవి యెంతవరకు సజీవాలుగా ఉన్నావనేదే మనం ఆలోచించవలసిన విషయం. ఈనాడు రైలు అనకుండా ధూమశకటం అనండి అంటే యెవరైనా అంటారా? రైలు రోడ్డు అనకుండా ఇనుపదారి యని మనం నిత్యం వ్యవహరించగలమా? బొత్తిగా భాషాజ్ఞానం లేనివాడు కూడా "కలెక్టర్" అనలేకపోతే దానినే కొంచెం మార్చి "కలకటేరు" అన్నైనా అంటాడు గాని మండల కర్రగాహకుడు అని అనగలడా? కలెక్టర్ అనకండి మండల కర్రగాహకుడు అని అనండి అని చెప్పడం యెంత వెర్రితనమో ఈ పార్లమెంటరీ పదాలను మక్కికి మక్కిగా తెలుగులో/ తేవాలని ప్రయత్నం చేయడం అంత వెర్రితనం. "ఈ పదకోశం తయారయ్యాక శాసన సభ్యులు అంతా ఈ పదకోశాన్ని బట్టే పడతారు కాబోలు. అసెంబ్లీలో అసర్థకంగా రిహార్సల్సు లేకుండా మాట్లాడవలసిన శాసన సభ్యులు ఈ పదకోశాన్ని తమ దగ్గర ఉంచుకొని ఏలానా ఇంగ్లీషు పదానికి తెలుగు పదం యేమిటీ అని వెతుక్కుంటూ ఉంటారు కాబోలు. ఈ పదకోశ నిర్మాణ యత్నాన్ని గురించి యేం చెప్పాలో అర్థంకావడం లేదు. ఈ పదకోశ నిర్మాణాన్ని పురస్కరించుకొని యే ఒక్క రూపాయి ఖర్చు పెట్టినా ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లే. ఏమైనా కొందరు వ్యక్తుల పట్టుదలతో ఈ పదకోశ నిర్మాణ ప్రయత్నం ఫలించినా, లంగించినా వచ్చే ప్రయోజనం పూజ్యం అని మాత్రం నొక్కి చెప్పగలను."

## 'కర్నూలు పట్టణాన్ని నగరంగా మార్చవద్దు'

### మునిసిపల్ కౌన్సిల్‌కు ఇండియా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ హితవు

కర్నూలు, జనవరి 29—"పట్టణాన్ని విస్తృతం చెయ్యడానికి, అనేకమంది ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నించడం మంచి పనికాదు. మహానగరాలు చూడ్డానికి సుందరంగానే వుండవచ్చు. అక్కడ ధనవంతు లనేకమంది ఖరీదయిన దుస్తులు ధరించేవారు ఉండవచ్చు. మోటారు కార్లతో, లారీలతో బస్సులతో ఆడంబరంగా వుండవచ్చు. కాని, నగరాలలో ప్రతి నాలుగు వేల మంది ప్రజలలో, మూడు వేలమంది ఏదో ఒక విధమైన జబ్బుతో బాధ పడుతున్నవారే." అని ఇండియా ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ యిక్కడ తనకు కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ పౌరసన్మానం చేసిన సందర్భంలో జరిగిన సభలో వచించారు. ఆయన తన ప్రసంగంలో యింకా ఇలా తెలియజేశారు:

"నగరాలలో ఎంతటి ఘోరమైన వ్యాధులు వ్యాపిస్తున్నవో అందరికీ తెలియవు.

"ఆరోగ్యం దృష్ట్యా చూస్తే రాజధానిని యిక్కడ నుంచి మార్చడం మహా వరప్రసాదమనక తప్పదు. విద్యాభివృద్ధి, సాంకేతిక సంస్థల అభివృద్ధి, యిక్కడ జరగడం సంతోషించతగ్గ విషయం. నగరాలలో అనేక జబ్బులతో బాధ పడుతున్న వారనేకమంది వున్నారు.

"మునిసిపల్ కౌన్సిల్ కోరిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజి స్కీము, అందుకు ధన సహాయం మొదలైన విషయాలు అత్యవసరమైనవే. ప్రభుత్వము ధనం మంజూరు చెయ్యవలసిందే, చెయ్యగలదు కూడా. మీ వంతు వచ్చేవరకు వేచి వుండాలి. అన్ని స్థానిక సంస్థల అన్ని కోర్కెలు ఒక్కసారిగా తీర్చడం ప్రభుత్వానికి సాధ్యంకాదు. చిన్న చిన్న స్కీములకు దానశీలురైన ధనవంతుల సహాయం పొందటం మంచిది.

"క్షయ, కుష్ఠు, మలేరియా, కేన్సర్‌వంటి భయంకర వ్యాధులను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక స్కీములను సంకల్పించింది. అయితే వీటికి 28 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది."

ఇంతకుముందు చెయిర్మన్ శ్రీ మహబూబ్ అలీఖాన్ మంత్రిని గురించి పరిచయ వాక్యాలు పలికారు.

కౌన్సిలర్ శ్రీ సుబ్రహ్మణ్యంగారు మునిసిపల్ కౌన్సిల్ తరపున మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

కౌన్సిలర్ సెంఫర్‌ఖాన్ వందన సమర్పణతో సభాకార్యక్రమం ముగిసింది.

## అంబర్ చరఖాతో ఆదాయం పెంపు

### పేద, మధ్య తరగతి కుటుంబాలకు సలహా

కడప, జనవరి 29—కడప జిల్లా యువజన కాంగ్రెసు యాజమాన్యాన, ఖాదీ కమిషన్‌వారిచే, కడప టవున్‌లో అంబర్ చరఖా శిక్షణాలయం ప్రారంభించబడింది. ప్రారంభోత్సవానికి మహిళా సంక్షేమశాఖ అధికారిణి శ్రీమతి శేషురంగంగారు అధ్యక్షత వహించారు.

సభకు సుమారు 500 మంది హాజరైనారు. శిక్షణ గైకొనుటకు 40 మంది స్త్రీలు హాజరైనారు. జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ యల్. గంగిరెడ్డిగారు సభను ప్రారంభించారు. జిల్లా యువజన కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ బి. హోబుళరెడ్డిగారు జాతీయ గీతంతో సభ ప్రారంభమైంది.

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బి. బాలయ్య సెట్టిగారు అంబర్‌చరఖా ప్రాముఖ్యం గురించి ముచ్చటిస్తూ, దేశంలో నిరుద్యోగ సమస్యను కొంతవరకైనా తగ్గించుటకు ఇది కొంత వరకు సాధనమని చేతి పరిశ్రమ, కుటీర పరిశ్రమల అభివృద్ధికి ఇది ఒక అంగమని, బయట తిరిగి శ్రమపడలేని స్త్రీలు, ఒకరు సంపాదించి పది మందిని పోషించవలసివచ్చే మధ్య తరగతి కుటుంబం స్త్రీలు, పురుషులకు, అంబర్ చరఖాలో నూలు వడుకుటవల్ల వారి జీవనోపాధికి ఒకవిధంగా సహాయకారి కాగలదని, ఇతరులుకూడా తీరిక వేళలలో అంబర్ చరఖా వల్ల ఏదో కొంత ఆదాయం చేకూర్చుకొనవచ్చునని తెలిపారు.

శిక్షణాలయంలో ఉచిత శిక్షణ యిస్తూ, యితర విధములైన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయబడునని చెప్పారు. శిక్షణ ప్రోత్సాహకరమును ననుసరించి పట్టణము ప్రతి వార్డులో కూడా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చెయ్యబడగలవని, పల్లెలలో కూడా శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఏనులు మురుకుగా కొనసాగుతున్నవని, ప్రతి ఒక్కరు శిక్షణ కేంద్రములో పాల్గొనాలని విన్నవించారు.

జిల్లా కాంగ్రెస్‌కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. మల్లికార్జున రెడ్డిగారు అంబర్ చరఖా పుద్యమం గురించి వాటి ఉపయోగాలను, లాభాలను తెలియజేశారు. వ్యయ, శ్రమల కోర్చి అంబర్ చరఖా ఉద్యమమును జయప్రదంగా జరిపి, అంబర్ చరఖా శిక్షణాలయాలను స్థాపించిన జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. బాలయ్య, వి. రామసుబ్బారెడ్డి, ఎ. హోబుళరెడ్డిగార్లను అభినందించారు.

శ్రీమతి శేషురంగంగారు ప్రసంగిస్తూ, అంబర్ చరఖా ముఖ్యముగా పేద తరగతి, మధ్య తరగతి స్త్రీలకు చాలా ఉపయోగకారిగాను, లాభదాయకముగాను వుంటున్నదని, ఉబుసుపోకలతో కాలము వెళ్ళబుచ్చుటకన్నా ఉపయోగకారి, లాభదాయకమైన అంబర్ చరఖాను చేపట్టి, ప్రతి స్త్రీ, పురుషుడు తన కుటుంబాన్ని, దేశాన్ని, కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయాలని కోరుతూ స్త్రీలు ఎక్కువగా ఇందులో పాల్గొనాలని శిక్షణాలయాన్ని జయప్రదంగా కొనసాగించాలని కోరారు.

శ్రీ బి. బాలయ్యగారు వందన సమర్పణ చేశారు.

రక్షణశాఖ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ శనివారంనాడు బొంబాయి నుంచి విమానంలో కలకత్తా చేరారు.



గుంటూరులో గత 19 వ తేదీన జరిగిన గుంటూరు తాలూకా పంచాయతీల అయిదవ మహాసభ సందర్భంలో తీయబడిన ఫొటో

## పొదుపు ఉద్యమానికి గూడూరు డివిజన్‌లో ప్రముఖుల సహకారం

### రెవిన్యూబోర్డు సభ్యుని ప్రచార ఫలితం

గూడూరు, జనవరి 27—రెవిన్యూ బోర్డు రెండవ సభ్యుడు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యంగారు గత వారంలో చెన్నూరు, సైదాపురం, కోట, పొరిచెర్లవారిపాళెం, అత్తివరం గ్రామాలలో పర్యటించి రైతు సమావేశములలో పాల్గొని "పొదుపు ఉద్యమం" ఆవశ్యకతను గూర్చి చెప్పి, అందుకు గ్రామాల ప్రజలెల్లరు తోడ్పడవలెనని వినతిచేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ మొహిబుల్లా, సబ్-కలెక్టర్ నరేంద్ర లూథరు, జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ పి. మల్లికార్జునం నాయుడు, తహసీల్దార్ శ్రీ ఇ. బాబురావు, మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పి. సిద్దయ్య నాయుడుగార్లతో కలిసి పర్యటించిన సందర్భంలో చెన్నూరులో 36 మంది గ్రామస్థులు రు. 5,100 లు, కోటలో 20 మంది రు. 70,700 లు, పొరిచెర్ల వారి పాళెంలో 40 మంది రు. 3,445 లు, అత్తివరంలో 20 మంది రు. 2,000 లు, పొదుపు ఉద్యమానికి సర్టిఫికెట్లు కొనగలమని వాగ్దానం చేశారు.

బోర్డు సభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యంగారు గూడూరుకు రాగానే రైతు ప్రముఖులు శ్రీ ఎర్రం రెడ్డి లక్ష్మీ నారాయణరెడ్డి, శ్రీ మనుబోలు రంగారెడ్డి, మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పి. సిద్దయ్యనాయుడుగార్లు ఘనస్వాగతమిచ్చారు. శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యంగారు సంవత్సరాల క్రితం గూడూరులో సబ్-కలెక్టర్‌గా పనిచేసి గూడూరు డివిజన్ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.

మైకా పరిశ్రముఖులు శ్రీ పొన్నలూరు వీరరాఘవ రెడ్డిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ, "స్వాతంత్ర్యం వచ్చి 10 సంవత్సరాలైనా, పేదరికం అలాగే వుంది. పాశ్చాత్య దేశాలవలె మన దేశం కూడా ఆర్థిక స్వామత సాధించేందుకు రైతులు, వ్యాపారస్థులు కృషిచేయాలి. ముఖ్యంగా రైతులు రసాయనిక ఎరువులతో పాటు, పశువుల రొట్ట, ఆకులు భూములలో వేసి హెచ్చుగా ధాన్యమును పండించాలి. పైర్లు కోసిన పిదప తడి వుండగానే పొలాలలో జనుము, జీలుగ, పిల్లి పెసర, వేంపల్లి వేసినచో పొలాలకు మంచి ఎరువులు లభ్య పడగలవు. మన ప్రభుత్వానికి ఆరుకోట్ల రూపాయల లోటు బడ్జెటు వుంది. కాన కలవారు, మైకా గని యజమానులు, వ్యాపారస్థులు, రైతులు, నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లను విరివిగా తీసికొని సర్కారుకు అప్పుగా యివ్వండి. జాతీయ సంపద అభివృద్ధికి, పంచవర్ష ప్రణాళికల విజయానికి, ధనవంతులకు, దేశభక్తి ప్రపూరితులకు ప్రసిద్ధి కెక్కిన నెల్లూరు, గుంటూరు జిల్లాలలో పొదుపు ఉద్యమ విజయం ప్రతి ఒక్కరి కృషిపై ఆధారపడివుంది. బీద రైతులు కూడా సుఖంగా వున్ననాడే ఉద్యమాశయం సాధ్యంకాగలదు" అన్నారు.

గూడూరు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పి. సిద్దయ్య నాయుడు గారు "పొదుపు ఉద్యమ పుద్దేశాలు గ్రామీణ ప్రాంతాలలో హెచ్చుగా వ్యాప్తం చేయాలి. అప్పుడే ప్రజల సంపూర్ణ సహకారం లభించగలదు. ప్రజా ప్రతినిధుల సహకారంతో విజయం పొందవలెనే గాని, పూర్తిగా అధికారులచే ఈ కార్యక్రమం జరిపించడం మంచిదికాదు. రు. 10,000 లు ఈ పొదుపు ఉద్యమానికి గూడూరు మునిసిపాలిటీ లోగడ యిచ్చింది. మరి రు. 10,000 యివ్వనున్నాము" అని వాగ్దానం చేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ మహమ్మద్ మొహిబుల్లా గారు, శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు రు. 500,000 లు, శ్రీ పెల్లేటి వెంకట కృష్ణా రెడ్డిగారు రు. 50,000 లు, గూడూరు మునిసిపాలిటీవారు రు. 10,000లు, మరి కొందరి వల్ల రు. 15,000 లు, మొత్తం రు. 1,25,000 లు, పుద్యమానికి యిచ్చారని ప్రకటించారు.

జిల్లా సేవింగ్స్ స్కీమ్ ఆఫీసర్ శ్రీ కె. కొండారెడ్డిగారు, గడువులోగా 60 లక్షలు పరిమితిని పూర్తి చేయుటకు కృషి చేయాలని కోరారు.

ప్రముఖ మైకా గని యజమాని శ్రీ పెల్లేటి వెంకట కృష్ణారెడ్డిగారు లోగడ ఇచ్చిన రు. 50,000 లు గాక యీదినం మరి రు. 50,000 లు పొదుపు ఉద్యమానికి వాగ్దానం చేశారు.

బోర్డు సభ్యులు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యంగారు ప్రభుత్వ సింగాణి ఫ్యాక్టరీని సందర్శించారు.

## కోయిలకుంట్ల తాలూకా కరువు ప్రాంతంగా ప్రకటించాలి

### రైతుసభ అభ్యర్థన

కోయిలకుంట్ల, జనవరి 28—బనగానపల్లి తాలూకాలోని గ్రామాల రైతులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం. పి.) గారి అధ్యక్షత కింద యిటీవల బనగానపల్లిలో సమావేశమయ్యారు.

శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యగారు ఈ తాలూకాలో వర్షాభావం వల్ల ఈ సంవత్సరం ఏర్పడిన కరువు పరిస్థితులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని చెప్పారు. ఈ విషయమై ఆయన ఇలా అన్నారు:

"ఈ తాలూకాలో పోయిన సంవత్సరం అధిక వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నవి. గోరుచుట్టుపై రోకటి పోటు అన్నట్లు ఈ సంవత్సరం వర్షాభావంవల్ల పంటలు పండక పోవడమువల్ల రైతులు చాలా కష్టములకు గురి అవుతున్నారు. రైతులు స్థైర్యం వహించాలి. కాంగ్రెసు ప్రభుత్వం రైతుల నివేదిక చూచి తగిన విధముగ సహాయం చేయగలదు."

శ్రీ పి. నాగయ్య, శ్రీ లక్ష్మిరెడ్డి, శ్రీ టంగుటూరి నారాయణరెడ్డి, శ్రీ జి. రామసుబ్బారెడ్డి, (జిల్లా ప్లానింగ్ సభ్యులు) గారలు కరువు పరిస్థితులను గురించి ప్రసంగించారు.

తరువాత క్రింది తీర్మానములు చేశారు:

బనగానపల్లి తహసీల్దార్ సకాలంలో తాలూకాలోని గ్రామాలు తిరిగి, నందవరం, తమడపల్లి, రాళ్లకొత్తూరు, ఎర్రగుడ, ఉసేనాపురం, మిట్టపల్లి, ఇల్లూరు కొత్తపేట, పండ్లాపురం, బత్తులూరు గ్రామాలకు రెవిన్యూ కిస్తు పోస్టుపోను మెంటుకు ప్రాస్ పుత్తర్వులు తెప్పించినందుకు కృతజ్ఞత తెలియజేశారు.

ఈ తాలూకాలోని అప్పలాపురం, విఠలాపురం, సంకలాపురం, కైప, బనగానపల్లి, భానుముక్కల, జంబులదిన్నె, నిలుగండ్ల, ఎనకండ్ల, వెంకటాపురం గ్రామాలలోని పైర్లు కూడా వర్షాభావము వల్ల పండలేదు కాన ఈ గ్రామాలకు కూడ రెవిన్యూ కిస్తు పోస్టుపోను చేయుచూ రెమిషన్ యివ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

మొత్తం ఈ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి పాటక పురజనులకు తగిన పనులు పెట్ట వలసిందిగా కోరారు.

తక్కావి, బుణాలను వసూలుచేయు నిలుపుదల చేయాలని అర్థించారు.

రైతులు, పాటకపు జనులు, ఆహార పదార్థములు ఎడ్లకు మేతకొనుటకు గాను ప్రభుత్వం ప్రత్యేక బుణములు మంజూరు చేయవలసిందని కోరారు.

రోడ్డు పనులు, చిన్న చిన్న జలాధారములకు ఆనకట్టలు కట్టువనులు, జర్రేరు రిజర్వాయరు కట్టుటకున్ను, చరఖా పరిశ్రమాలయములను, సబ్బు పరిశ్రమలున్నూ ఏర్పాటు చేయుటయున్నూ విజ్ఞప్తి చేశారు.

కరువు పరిస్థితుల గూర్చి తెలుపుటకు కర్నూలు జిల్లా కలెక్టర్‌వద్దకు, ఆంధ్రప్రభుత్వ రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు గారి వద్దకు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బారావుగారి ఆధ్వర్యమున శ్రీ జిం. రామసుబ్బారెడ్డి (జిల్లా ప్లానింగ్ సభ్యుడు), శ్రీ పి. నాగయ్య, శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం, శ్రీ పి. చెన్నారెడ్డి, (నందవరం) శ్రీ కె. నరసింహారెడ్డిగార్లతో రాయబారం వెళ్లడానికి ఒక కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హైదరాబాద్ వెళ్లి రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారిని కలుసుకొని పరిస్థితులు తెలిపి రెమిషన్ మంజూరు చేయవలసినదిగా కోరడానికి నిశ్చయించారు.

## మోటూరు గ్రామంలో హైస్కూలు భవన శంకుస్థాపన

గుడివాడ, జనవరి 28—గుడివాడ తాలూకా, మోటూరు గ్రామంలో నూతనముగా కట్టబోవు మన్న హైస్కూలు భవనాలకు యిటీవల తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీ పిన్నింటి పమిడేశ్వరరావుగారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ యం. వి. యస్. బ్రహ్మానందంగారు అధ్యక్షత వహించారు.

సెనేట్ సభ్యులు శ్రీ కటారి సత్యనారాయణ రావు, గుడివాడ రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీ ఎన్. వి. రాఘవయ్య మున్నగు ప్రముఖులు, దొండపాడు, సైదేపూడి, శేరీగొల్వేపల్లి, గుంటకోడూరు మున్నగుపరిసర గ్రామాలప్రజలు సభకువచ్చారు. హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీ జానకిరామయ్య గారు దినదినాభివృద్ధి గాంచుతున్న హైస్కూల్ చరిత్ర వివరించిన పిమ్మట పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తిగారి అభివందనములతో సభ ముగిసింది.

మధ్యభారత్ కమ్యూనిస్టుపార్టీ వార్షిక సమావేశం రెండు రోజులు జరుగగా పార్టీ నియమావళికి ప్రతిపాదించబడిన సవరణలు స్వల్ప మార్పులతో ఆమోదించబడినవని భోపాల్ వార్త.

## గొల్లపాలెం, మండపాకల ఇరిగేషన్ స్కీములు

### ప్రారంభోత్సవం

అవనిగడ్డ, జనవరి 27— దివి సీమలో నాలుగు లక్షల ఖర్చుతో ఏడు ఇరిగేషన్ స్కీములు ప్రభుత్వం మంజూరు చేసింది. భారత రిపబ్లిక్ వార్షికోత్సవ సందర్భంలో 42 వేల ఖర్చుకాగల గొల్లపాలెం స్కీముకు పార్లమెంట్ సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు, లక్ష రూపాయల ఖర్చు కాగల మండపాకల స్కీముకు దివి అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ కె. రామకృష్ణారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు.

వందలాది రైతాంగం మహానందంతో గొల్లపాలెం, మండపాకల గ్రామములో జరిగిన సభలకు హాజరైనారు. పార్లమెంట్ సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు ఇరిగేషన్ స్కీముల ప్రాముఖ్యం గురించి చెప్పారు. దివిసీమ సముద్ర కట్టకు 6 లక్షలు, ఇరిగేషన్ స్కీమును 4 లక్షలు మొత్తము 4 లక్షల రూపాయలు ప్రభుత్వం, దివిసీమకు ఖర్చు చేస్తున్నదని, రైతులంతా, ఈ స్కీము క్రిందనున్న భూమిని సాగు చేసి, అధికాహారోత్పత్తికి తోడ్పడాలని చెప్పారు.

దివి సబ్ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కె. రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, ఈ స్కీములన్నీ, యింత త్వరితంగా, అమలుజరుపుట దివి సీమ రైతాంగం యొక్క అదృష్టమని, ఈ స్కీముల వల్ల వచ్చే సత్ఫలితాన్ని రైతాంగం పొందగలదని, ఆశిస్తున్నానని చెప్పారు.

దివి తాలుకా తహసీల్దారు శ్రీ హనుమారు వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ బంజరు భూములను గూర్చి త్వరలోనే నిర్ణయం చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, అంతవరకు రైతాంగం ఓపిక పట్టడం, అవసరమనిచెప్పారు.

నాగాయలంక బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ చింతాలుగారు మాట్లాడుతూ దివి సీమ గ్రామంలో అభివృద్ధికి, అనేక కార్యక్రమములు ఆమలుజరుపుటకు కృషి జరుగుతున్నది. కార్యక్రమ నిర్వహణలో అందరూ తోడ్పడవలసిందిగా విజప్తి చేశారు.

సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్‌గారుబ్లాక్‌లో జరగవలసినవివిధ కార్యక్రమములు పేర్కొన్నారు.

దివి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సిద్ధినేని వెంకటసుబ్బారావుగారు వచ్చిన పెద్దలకు అభినందనములు తెలిపారు.

## బేసిక్ విద్యా వారోత్సవాలు

### రాజమహేంద్రవరంలో

రాజమహేంద్రవరం, జనవరి 29—రాజమండ్రిలోని ప్రభుత్వ బేసిక్ ట్రెయినింగ్ స్కూలు ఆవరణలో 20 వ తేదీనుంచి 26 వరకు బేసిక్ విద్యా వారోత్సవాలు జరిగాయి. నగరంలోని వివిధ పాఠశాలలోనూ, పరిసర గ్రామాలలకినూ ఈ సందర్భంలకినూ విద్యా విషయక సభలు ఏర్పాటు చేయబడ్డాయి.

మొదటిరోజు సభకు శ్రీ బి. రాజుగారు అధ్యక్షత వహించారు. రెండవరోజు సభకు అధ్యక్షత వహించిన శ్రీ క్రొవ్విడి లింగరాజు గారు బేసిక్ విద్యా లక్ష్యాలను గురించి ప్రసంగించారు.

ఆఖరురోజున శ్రీ వల్లా ప్రసాదరావు, (బి. ఏ. యల్. టి. గారి అధ్యక్షతను సభ జరిగింది.

మొత్తంమీద వివిధ ప్రాంతాలలో జరిగిన ప్రచారకార్యక్రమంలో శ్రీయుతులు విద్వాన్ భిమిడి సాటి సుబ్రహ్మణ్యం, అయ్యగారి రామమూర్తి, ఎ. ఎ. యఫ్. నారాయణమూర్తిగార్లు మొదలైన అధ్యాపకులు బేసిక్ విద్యపై ఉపన్యాసాలిచ్చారు. ఈ వారం రోజులూ విద్యా విషయక ప్రదర్శనలు కూడా జరుపబడ్డాయి.

## పళ్ల ఉత్పత్తిదార్ల సహకార సంఘ విక్రయశాల ప్రారంభోత్సవం

రాజమహేంద్రవరం, జనవరి 30—రాజమండ్రి పండ్ల ఉత్పత్తిదార్ల సహకార సంఘం సేల్సు ఎంపోరియం సీతానగరంలో స్థానిక సహకార డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వి. సత్యనారాయణ చౌదరిగారు ప్రారంభోత్సవం జరిపారు.

సంఘాధ్యక్షుడు శ్రీ చోరగుడి కృష్ణారావుగారు పండ్ల ఉత్పత్తి సంఘ కార్యకలాపాలను వివరించిన తర్వాత శ్రీయుతులు రెబ్బాప్రగడ సుబ్రహ్మణ్యం, పెండ్యాల సత్యం, దిగుమర్తి వెంకటరత్నం, వెన్నేటి సత్యనారాయణగార్లు కూడా ప్రసంగించారు.

డిప్యూటీ రిజిస్ట్రార్‌గారు తమ ప్రసంగంలో ఈ ఎంపోరియం ద్వారా లభించిన అభివృద్ధి కలుగ గలదన్న ఆశాభావం ప్రకటించి తమ సహాయ సహకారాలను వాగ్దానం చేశారు.

## లక్ష రూపాయలతో శ్రీశైల క్షేత్రంలో సత్రం

### కట్టించడానికి తిరుపతి దేవస్థానంబోర్డు నిర్ణయం

తిరుపతి, జనవరి 28—తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలబోర్డు సమావేశం నిన్న తిరుమలలో బోర్డు అధ్యక్షులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన క్రింద జరిగింది. సమావేశంలో శ్రీ అంపాటి వెంకట్రామయ్యగారిచే ప్రతిపాదించబడిన క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

శ్రీశైలంలో కొత్తగా లక్ష రూపాయలు ఖర్చుపెట్టి ఒక సత్రం కట్టించడానికి దేవస్థానంబోర్డు వెంటనే చర్యతీసుకోవాలి.

కాళహస్తిలోకూడా ఒక సత్రం కట్టే ఏర్పాటు చెయ్యడానికి అంగీకరించబడింది.

తిరుపతి గొప్ప యాత్రాస్థలమైనందున దానికి వచ్చేరోడ్లు మరమత్తు చెయ్యవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. (మ. వి.)

## అగ్ని ప్రమాదంలో 80 ఇళ్లు నష్టం

### అనకాపల్లి సమీప గ్రామంలో

యలమంచిలి, జనవరి 26—యలమంచిలికి మూడు మైళ్ల సమీపానవున్న తెరవపల్లి గ్రామములో 25 వ తేదీ వుదయం అగ్నిప్రమాదం సంభవించగా 80 ఇళ్లు కాలిపోయినవి.

కూలి నాలి చేసుకొని జీవించే ఆ ఇళ్లవారు ప్రమాదమప్పుడు ఇళ్ల వద్ద లేరు. 20 వేలు నష్టమైనట్టు అంచనా వేయబడింది.

### అగ్నిప్రమాదంలో 9 వేల నష్టం

(మన విలేకరి)

ప్రొద్దుటూరు, జనవరి 26— నిన్నరాత్రి సుమారు ఒంటి గంటప్పుడు హొమ్సుపేటలో హఠాత్తుగా అగ్నిప్రమాదంసంభవించగా తొమ్మిది కొట్టములు పరుశురామ ప్రీతియయినవి.

సమీపంలో వున్న అగ్నిమాపకదళం ప్రమాద స్థలానికి వచ్చినప్పటికి, నీటి కొరత కారణమున అగ్నిని అదుపులోనికి తీసుకునిరాజాలకపోయినవి. సుమారు 9 వేల రూపాయల నష్టం సంభవించి వుండవచ్చునని అంచనా వేయబడింది. ప్రమాద కారణము తెలియడంలేదు.

సోమాపురంలో అగ్ని ప్రమాదం వల్ల 19 కొట్టములు, ఒక గడ్డివాము, సుమారు 30 పుట్ల వడ్లను ప్రమాదమునకు గురి య్యైనవట, సుమారు రు. 8,000 లు నష్టం సంభవించి నట్లును తెలుస్తున్నది. స్థానిక అగ్నిమాపకదళం సబ్ ఆఫీసర్ శ్రీ హెచ్. ఎ. ఖాన్‌గారి ఆధ్వర్యమున అచ్చటకువెళ్లి అగ్నిని అదుపులోనికి తెచ్చినదట.

## రాజమండ్రిలో త్యాగరాజ ఉత్సవాల ముగింపు

రాజమహేంద్రవరం, జనవరి 28— రాజమండ్రిలో త్యాగరాజ, నారాయణదాసు, బాపూజీల సేవా సమితి ఆధ్వర్యాన ఈ నెల 17 వ తేదీన ప్రారంభమైన మహోత్సవాలు 26 వ తేదీతో జయప్రదంగా సమాప్తమయ్యాయి.

23 వతేదీ సభకు వెస్టుగోదావరి జిల్లాజడ్జి శ్రీ యలమర్తి సుబ్బారావుగా రధ్యక్షత వహించారు. శ్రీ వోలేటి వెంకటేశ్వర్లు గారి గానసభ జరిగిన తర్వాత శ్రీ చింతలపాటి వీరరాఘవయ్యగారు హరికథాగానం చేశారు. 24 వ తేదీన శ్రీ వుండవల్లి సుబ్బారావుగా రధ్యక్షత వహించారు. శ్రీ మహాది వెంకటప్పయ్య శాస్త్రిగారి గానసభ జరిగింది. 25 వతేదీన సభకు శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్యగా రధ్యక్షత వహించారు. కుమారి పద్మ భరతనాట్యం, శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణగారి గాత్రం ఏర్పాటు చేయబడ్డాయి.

ఆఖరు రోజున సభకు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ టి. ఆర్. సుబ్రహ్మణ్యంగారి గానసభకు పిమ్మట శ్రీ కప్పగంతుల రామం అండ్ పార్టీ వారిచే బుర్రకథ చెప్పబడింది.

ఈ ఉత్సవాలు అత్యంత జయప్రదంగా జరగడానికి శ్రీయుతులు నిడదవోలు అచ్యుతరామయ్య, ముక్కపాటి రామకృష్ణమూర్తి, సత్యవోలు పార్వతీశం, గూడ శ్రీహరి, బుగ్గా పాపయ్య శాస్త్రి, నిడమర్తి నరసింహం ప్రభృతులు విశేష కృషి జరిపారు.

ద్రావిడ కజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్‌ను నిర్బంధించి వుంచడం న్యాయశాస్త్ర సమ్మతం కాదో, ఆయనను వెంటనే మద్రాసు ప్రభుత్వం విడుదల చేయాలని అలహాబాద్‌లో సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ మనోహర్ లోహియా ఒక ప్రకటన చేశారు.

## 'చిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలి'

### బందరులో ఉత్పత్తి చెయ్యబడిన వస్తువుల ప్రదర్శనంలో ప్రజలకు విజ్ఞప్తి

బందరు, జనవరి 27—ఆంధ్రలో చిన్న తరగతి పరిశ్రమలను ప్రోత్సహించడానికిగాను డాక్టర్ రాళ్లపల్లి అచ్యుతరామయ్యగారు అధ్యక్షులుగా, డాక్టర్ జె. జె. రావు, కార్యదర్శిగా ఏర్పడిన సంఘం యాజమాన్యాన రిపబ్లిక్ దినోత్సవం నాడు చిన్న గృహపరిశ్రమల ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడింది. పురమందిరంలో రెండురోజులు జరిగిన ఈ ప్రదర్శనంలో దాదాపు 20 స్టాల్సు గలవు. పరిశ్రమలన్నీ బందరులోనివే. ఇనప బందులు, ఎలక్ట్రిక్ సామాను, శరీరావయవముల నిర్మాణము, కలంకారీ మున్నగునవి ప్రదర్శింపబడినవి.

ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. చంద్రశేఖరరావు వ్యక్తుల జీవన ప్రమాణం పెంచడానికి చిన్న గృహ పరిశ్రమలు చాలా ఉపయోగపడగలవన్నారు. వానిని ప్రతివారును ప్రోత్సహించవలసిందిగా కోరారు.

డాక్టర్ అచ్యుతరామయ్యగారు సంఘ ఉద్దేశ్యములను గూర్చి చెప్పారు. గృహ పరిశ్రమలకు కావలసిన ముడి వస్తువుల సంపాదనలోను తయారైన వస్తువుల విడుదల ఎగుమతి దిగుమతి వ్యాపారాలలోను ప్రభుత్వానికి పరిశ్రమలదారులకు మధ్య సహాయకులుగా పని చేయడం తమ ఉద్దేశ్యమని వారు నుడివారు. నేటి ప్రదర్శనముద్వారా బందరు పౌరులకు బందరులో తయారుచేసిన ఉపయుక్తమగు వస్తువులను చూపి స్వస్థాన పరిశ్రమలపై అభిమానము పెంపొందించటం ప్రశంసనీయమన్నారు. శ్రీ చిట్టా బాలకృష్ణ శాస్త్రిగారు వందనా ర్పించారు.

## తూర్పు గోదావరిజిల్లాలో పరిశ్రమలు

### పోత్సహించాలని సూచన

రాజమహేంద్రవరం, జనవరి 28—"తూర్పు గోదావరి జిల్లా పారిశ్రామికంగా విశేషాభివృద్ధిని సాధించడానికి అనేక అవకాశాలున్నా, ఈ జిల్లా పరిశ్రమల విషయంలో వెనుకబడి వుంది. కొద్దిగా కుటీర, లఘు పరిశ్రమలు మాత్రమే యిక్కడ వున్నాయి. ఈ విషయంలో అభివృద్ధి జరగాలంటే పరిశ్రమల పట్ల ప్రజల ఆసక్తి పెంపొందడం, ప్రభుత్వం సహకరించడం అవసరం" అంటూ 26వ తేదీన జరిగిన గౌతమీ ఛేంబర్ ఆఫ్ కామర్సు వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన బాలకర్ణ నాగవరపు శేషగిరిరావు గారు అన్నారు.

శ్రీ శేషగిరిరావుగారు తమ ప్రసంగంలో నేడు దేశానికి పరిశ్రమలు ముఖ్యావసర మన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌ను పారిశ్రామికంగా అభివృద్ధిపరచాలన్న రాష్ట్ర ప్రభుత్వసంకల్పాన్నిగురించిఆయనప్రస్తావిస్తూ ఆంధ్ర వాణిజ్య ప్రతినిధివర్గ సభ్యుడుగా తాను తూర్పు దేశాలలో పర్యటించిన విషయాన్ని తెలియచేశారు.

ఛేంబర్ గౌరవ కార్యదర్శి శ్రీ యస్. యస్. బాలగారు వార్షిక నివేదిక సమర్పించారు.

నూతన సంవత్సరానికి ఛేంబర్ అధ్యక్షులుగా శ్రీ నాగవరపు శేషగిరిరావుగారు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కె. జె. గోపాలరావ్, జె. వెంకటేశ్వరరావుగార్లు, కార్యదర్శులుగా శ్రీయుతులు డి. దత్తాత్రేయమూర్తి, యస్. యస్. బాలగార్లు, శాశ్వత డైరెక్టర్‌గా శ్రీ యస్. వెంకట సూర్యనారాయణగారూ ఎన్నుకొనబడ్డారు. మొత్తం 24 మంది సభ్యులతో వివిధ శాఖల కార్యవర్గ సభ్యులు ఎన్నుకొనబడ్డారు.

ఏ వయస్సువారికైనా బలప్రవర్ధకౌషధం

రుచిగా ఉండును.
ఆడ్కో కాంపౌండ్ ఆరోగ్యానికి మంచి టానిక్కని నిరూపించబడింది. మంచి జవ సత్వాలకు, దార్ఢ్యతకు అది అదనంగా శక్తి చేకూర్చును. అలసట, దగ్గులు, జలుబులు నిరోధించడానికి బలమిచ్చును బాలింతలకు, జబ్బుపడి లేచినవారి ఆడ్కో కాంపౌండు మంచి ఆరోగ్యమిచ్చును.

ADCCO'S COMPOUND
each spoonful leads to health

మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు: రావ్ & కో., 32, మింట్ స్ట్రీట్, మద్రాసు-1.

ప్రత్యేక ఫలహారాలకు, భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* ఎయిర్ కండిషన్ గదులు * దివ్యమైన పాకములు * సరసమైన చార్జీలు
ఫోన్: 84170 లేదా 84173

ఆంధ్రప్రభ 5-2-58
సచిత్ర వార పత్రిక

ఇందులో

"సంతులమ్మ క్లాసుతో పిల్లపిల్లపీడ వ్రాస్తున్నది. మొదటి సంతులమ్మ వ్రాస్తుండగా ఆమె నిజమైన ఆకారంతోనే ఏదో సంతులమ్మ ఆమెను అనుకరిస్తున్నది. కవల పిల్లలవంటి ఆ సంతులమ్మలను చూచి పిల్లలు గాభరా పడిపోయారు." ఒకరు ఇద్దరుగా కన్పించారు.
అసాధారణమైన అద్భుత విషయాలను తెలియజేసే వ్యాసం...

ఆత్మ—శరీరాలు

నిత్య దారిద్ర్యంలో సతమతమయ్యే ఖర్చు పరి కొత్త సమాటుతో కారునుండి దిగుతుంటే చూచిన ఇల్లాలు విస్తుపోయింది. ఆపైనిక జరిగే సంఘటనలు హృదయాలను కదిలించే సన్నివేశాలు...

త్యాగమూర్తి—కథ

మరో ఏడు మధుర కథానికలు:
వక్రరేఖలు; అర్ధాంగి; వార ఫలాలు: శ్రమ ఫలితం; పెళ్లి చూపులు; గురి తప్పిన సరదయ్య మామ; బాలచంద్రుడు
షడ్రసోపాఖ్యానం—వ్యంగ్య రచన
ప్రమదావనం:
దంతాల శుభ్రత—వ్యాసం
బాలప్రభ:
తేనెటీగలు—గేయం; ఏనుగు తొండం; ముగ్గురు మిత్రులు; భాగ్యదేవత—కథలు.
చిత్రప్రభ:
టూరింగ్ సినిమాలు—వ్యాసం
మామూలు శీర్షికలతో పాటు రిపబ్లిక్ దృశ్యాల ఫోటోలు
వచ్చేవారం కొత్త సీరియల్ ఆరంభం

64 పేజీలు వెల: 25 నయాపైసలు

# ఎన్. జి. వోల వేతనాలకు ప్రత్యేకంగా పన్ను విధింపు

## ప్రజలు సమ్మతిస్తే, ప్రభుత్వం సిద్ధమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి వివరణ

హైదరాబాద్, జనవరి 31—

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిచ్చట మాట్లాడుతూ రాష్ట్రంలోని నాన్-గెజిటెడ్ ఉద్యోగుల వేతనాలను పెంచడానికి అవసరమైన సొమ్ముకోసం ప్రత్యేకంగా పన్ను విధించాలని తాను తన ప్రభుత్వంలో ప్రతిపాదించదలచినట్టు చెప్పారు.

ఈ ప్రతిపాదనను తన మంత్రివర్గం ముందు అసెంబ్లీ సభ్యుల ముందు పెట్టి, అది ఆమోదయోగ్యమైతే, ఆపన్నును చెల్లించవలసిన వున్న ప్రజల సమ్మతిని కూడా పొందగలనని ముఖ్యమంత్రి వివరించారు.

రాష్ట్ర సెక్రటేరియట్ సర్వీసుల మూడు రోజుల గోష్ఠికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహిస్తూ, ఎస్. జి. ఓ. కోసం పన్నుల విధిస్తున్నారనే అపకీర్తి తనకు రాకుండా వుండడానికిగాను, ఆ పన్నుకు ప్రజల అనుమతిని కూడా తాను పొందదలుస్తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ గోష్ఠికి గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ ప్రారంభోత్సవం చేస్తూ ఉద్యోగులు గెజెటెడ్, నాన్—గెజెటెడ్ అనే సంకుచిత దృక్పథంతోకాక ఇండియా పౌరులమనే విశాల దృక్పథంతో సమస్యలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. సోషలిస్టు సమాజ స్థాపన ఫలితాలను ముందుతరాల వారు అనుభవించగలరని, ఇక ఈ తరం వారు అందుకు తగిన త్యాగాలు చేయడం తప్పని సరి కాగలదనే విషయాన్ని కూడా గుర్తించాలని శ్రీ సచార్ విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రివైపు చూడక, తమ సమస్యల పరిష్కారానికి తాముగా ఆలోచించి, ఒక పథకాన్ని సిద్ధపరచి, మంత్రివర్గం ముందు వుంచాలని కూడా గవర్నర్ సూచించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ సంజీవిరెడ్డిగారు తన ఉద్యోగుల కోర్కెలపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేక దృక్పథం లేదన్నారు. వాస్తవానికి ఈ నెల 19 వ తేదీన రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర ప్రతినిధులు కూడా గౌహతిలో ఈ సమస్యలను పరిశీలించారన్నారు. ఈ సమావేశంలో జరిగిన విషయాలను తాను చెప్పబోవడంలేదు కాని, ఎన్.జి.వోల సమస్యలు శ్రద్ధగాను, తీవ్రంగాను పరిశీలనకు వచ్చాయని మాత్రం తాను చెప్పగలనన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ఉద్యోగులకు యింతవరకు పన్నెండు రూపాయల వరకు కరువు భత్యం పెంచిందని, దీనినిబట్టి తన ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి గల సానుభూతి, శ్రద్ధ స్పష్టమౌతొన్నాదని అన్నారు. నేడున్న పరిస్థితులనుబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వేతనాలను పెంచడానికి సహాయపడగల స్థితి కేంద్రానికి లేదని కూడా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇక రాష్ట్రప్రభుత్వానికి ఈ విషయంలో రెండే మార్గాలు కలవన్నారు. ఒక మార్గం కొన్ని ప్రణాళికలను నిలిపివేసి, అలా పొదుపు జరిగిన మొత్తంలో ఉద్యోగుల కోర్కెలు తీర్చడం; లేదా ప్రజలమీద ఇందుకోసం ప్రత్యేకంగా పన్నులు విధించడం. ఈ రెండవ ప్రతిపాదనను తాను కేవలం నవ్వుతూ, సందర్భవశాత్తుగా చేయడంలేదని, ప్రభుత్వం, ఎన్. జి. వోలు కలిసి ఈ విషయాన్ని శ్రద్ధగా ఆలోచించాలని అన్నారు.

అభివృద్ధి ప్రణాళికలను కత్తిరించడానికి చివరకు ఎన్. జి.వోలు కూడా అంగీకరించరని, పోతే ప్రత్యేక పన్ను చెల్లించడానికి ప్రజలు సమ్మతిస్తే ప్రభుత్వం అందుకు సిద్ధపడగలదని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆర్థిక స్తోమత అసంతృప్తికరంగా లేదని, బహిరంగ సభలో అయితే మనకు గల పెద్ద లోటును గురించి తానింతగా చెప్పడం జరగదన్నారు. గ్రామాలలో దారుణమైన పరిస్థితులలో వుంటున్న లక్షల, కోట్ల మంది ప్రజల శ్రేయస్సును గురించి కూడా ఆలోచించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. సత్వరిపాలన దృష్ట్యా నేటి పరిపాలనా వ్యవస్థను ఎలా సంస్కరించాలనే విషయం కూడా ఈ గోష్ఠిలో చర్చ జరగాలని కోరారు.

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ, ఎన్ని చిక్కులు కలిగినప్పటికీ, సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపనకు ఇండియా సంకల్పించి కృషి చేస్తున్నదన్నారు. కనక ఆ లక్ష్య సాధనకు ఎలా కృషిచేయాలనే విషయంలో ఎన్. జీ. వోలతో సహా ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.

ఉద్యోగుల చిక్కులు ప్రభుత్వానికి తెలియకపోలేదని, అయితే రాష్ట్ర ప్రభుత్వానికి గల ఆర్థిక పరిస్థితిని బట్టే ఆ చిక్కుల పరిష్కారం ఎలా సాధ్యమన్నది పరిశీలనాంశంగా వుందన్నారు. అవకాశం వుంటే, నెలకు వందరూపాయల కనీసపు జీతం వుండాలనే ఉత్తరువును శ్రీ సంజీవ

(మిగతా 5 వ కాలంలో)



స్విట్జర్లెండ్‌లోని పోస్ట్, టెలిగ్రాఫ్, రైల్వే, బ్రాడ్‌కాస్టింగ్, టెలివిజన్ శాఖల ఫెడరల్ కౌన్సిలర్ శ్రీ జి. లెపోరీ జనవరి 27 న ఢిల్లీ ఆలిండియా రేడియో కేంద్రంలో స్టుడియో ఆర్కెస్ట్రాను వింటున్న దృశ్యం. ఆయనతో సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. రామాధ్యాని కూడా వున్నారు

# అధికోత్పత్తికి సమష్టి కృషి: ఆంధ్రప్రదేశ్ పొగాకు కంపెనీల సిబ్బంది సభలో సూచన

చీరాల, జనవరి 28—గత రెండు రోజుల నుంచి ఇచ్చట జరుగుతున్న ఆంధ్ర ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఉద్యోగుల సంఘ 10 వ వార్షిక మహాసభ నిన్నటితో సమాప్తమైంది.

ఉద్యోగుల సంఘం వారు 70 వేల రూపాయల ఖర్చుతో తమ కేంద్ర కార్యాలయం కొరకు నూతనంగా యిచ్చట నిర్మించిన "యూనిటీ భవనం" ఆవరణ కన్నుల పండుగగా అలంకరించబడినది.

26 వ తేదీ ఉదయం ఐ. యల్. టి. డి. కంపెనీ డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు శ్రీ జి. హెచ్. క్లార్క్ (కలకత్తా) గారు 'యూనిటీ' భవనానికి ప్రారంభోత్సవం చేశారు. చీరాల ఐ. ఎల్. టి. డి. కంపెనీ లేబర్ లైజాన్ ఆఫీసరు శ్రీ ఆర్. రామనాదన్ గారు జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు కాటూరి జమీందారు శ్రీ యార్లగడ్డ రామనాథ బాబుగారు అధ్యక్షత వహించారు.

సంఘం వారి సభను అఖిలభారత హింద్ మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. వి. గిరి (హైదరాబాద్‌గారు) ప్రారంభించారు. శ్రీమతి మధురాబాయ్ కేట్కార్ (మద్రాసు) సభకు అధ్యక్షత వహించారు. ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఉన్నతాధికారులు, కార్మిక నాయకులు, పుర ప్రముఖులు, వెయ్యిమందికి పైగా హాజరైన ప్రతినిధులకు సంఘాధ్యక్షులు శ్రీ టి. యఫ్. రామానుజం స్వాగతం చెప్పారు.

సంఘ కార్యదర్శి శ్రీ పి. తిరుమల రావుగారు, 'యూనిటీ' భవన నిర్మాణం, గురించి తెలియచేశారు. అందరు ఐకమత్యంతో వ్యవహరించవలసిందిగా ఆయన అర్థించారు.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ కార్మిక సంఘాధ్యక్షులు, శ్రీ కె. ఎల్. నరసింహం (ఎం. పి.) గారు, ప్రజా—సోషలిస్టు, విశాఖపట్టణం కార్మిక నాయకులు శ్రీ బి. ఎస్. మల్లికార్జున రావుగార్లు కార్మిక సమస్యలపై ఉపన్యసించారు.

మహాసభ జయప్రదంగా జరగాలని కోరుతూ ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరి, చైనా వ్యావసాయక, పొగాకు కార్మిక సంఘాల ప్రముఖ్య అధ్యక్షులు శ్రీ ఉంగ్‌చా గార్లు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ గార్లు పంపిన సందేశాలు సభలో చదవబడినవి. ఆనాటి సాయంత్రం శ్రీ ఆర్. రామసంధరావుగారు కలకత్తా బదిలీ అయిన సందర్భంతో వారి గౌరవార్థం సంఘంవారు అల్పాహార విందు చేశారు. రాత్రికి వివిధ బ్రాంచీల నుండి వచ్చిన ప్రతినిధులు నాటికలు ప్రదర్శించారు.

27 వ తేదీ ఉదయం తిరిగి ప్రతినిధుల సభ జరిగింది. వివిధ సంఘ సమస్యలు చర్చించబడి ఆమోదించబడినవి. అనంతరం శ్రీ టి. ఎఫ్. రామానుజం, శ్రీ పి. తిరుమల రావుగార్లు తిరిగి సంఘ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్ష పదవికి శ్రీ ప్రదగ కోటయ్య గారు శ్రీ యం. ఆదిశేషయ్యగారు ఎన్నుకోబడ్డారు. కార్యవర్గ సభ్యుల ఎన్నిక అనంతరం సభ జయప్రదంగా ముగిసింది.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 1,500 మంది డెలిగేట్లు సభకు వచ్చారు.

సభ్యులలో పొదుపరితనం అలవాటు చెయ్యడానికి, అందుకు సహాయపడడానికి ఈ సంఘం తరఫున ఒక కో—ఆపరేటివ్ సొసైటీ స్థాపించబడిందని, ఈ సొసైటీ సభ్యులకు అప్పులిస్తుంటుందని శ్రీ టి. ఎఫ్. రామానుజంగారు తమ స్వాగతోపన్యాసంతో తెలియజేశారు. ఆయన అసోసియేషన్ గత సంవత్సరం కార్యకలాపాలను సమీక్షించారు. సభ్యులకు అసలు ఖరీదుకే అవసర వస్తువులు సప్లయి చెయ్యడానికి కూడా కోఆపరేటివ్ సొసైటీ ద్వారా ఏర్పాటు జరిగిన సంగతి కూడా ఆయన తెలియ జేశారు. తర్వాత సభ్యులకు ఇళ్ళు కట్టించి యివ్వడానికి కూడా కృషి జరుగుతున్నదని, యిందుకు సంబంధించిన స్కీములు ప్రభుత్వ పరిశీలనలో కలవని అన్నారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో అసోసియేషన్ తరఫున గృహ నిర్మాణానికి జరుగుతున్న కృషిని ప్రశంసించారు.

కంపెనీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మల్లిఖార్జునరావుగారు తమ ప్రసంగంలో పరిశ్రమల వల్ల అధికోత్పత్తిని సాధించడానికి ట్రేడ్ యూనియన్‌లు సహాయపడాలని చెప్పారు. ఇందుకు మేనేజిమెంటు వారు, వారికింద పనిచేసే సిబ్బంది సంపూర్ణంగా సహకరించడం ముఖ్యంగా అవసరమని వక్కాణించారు. సమష్టి కృషి అధికోత్పత్తికి విధిగా కావలసి వున్న దన్నారు. ఐ. ఎల్. టి. డి. కంపెనీ మేనేజిమెంటు, సిబ్బంది, పరస్పర సుహృద్భావంతో పనిచేస్తుండడం అభినందించదగ్గ విషయమని చెప్పారు. మేనేజిమెంటు వారు సిబ్బంది అసోసియేషన్ ఫర్నిచర్ నిమిత్తం పదివేల రూపాయల విరాళ మిచ్చినది. మేనేజిమెంటు అందరిని విస్పష్ట సాతంతో చూడవలసిందని, ప్రస్తుత జీవన వ్యయ ప్రమాణానికి అనుగుణంగా జీతాల స్కేళ్ళు ఏర్పాటు చెయ్యవలసిందని కోరారు.

సభలో దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి:

సిబ్బందికి యిప్పుడిస్తున్న కరువు భత్యం నూటికి పది వంతులచొప్పున పెంచవలసిందిగా మేనేజిమెంటును కోరారు.

ప్రావిడెంట్ ఫండ్ కాంట్రిబ్యూషన్ జీతం, కరువుభత్యంపై 8 1/3వంతుల వరకు పెచ్చు చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని అర్థించారు.

కంపెనీల డిస్పెన్సరీల అభివృద్ధికి తీసుకోదగు చర్యలను గురించి చర్చించడానికి కంపెనీతాలూకు మెడికల్ ఆఫీసర్లు, ఉద్యోగుల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చెయ్యవలసిందని మేనేజిమెంటును కోరారు.

సీజన్‌లో పనిచేసే సిబ్బందికి న్యాయమైన జీతాలు యిచ్చే నిమిత్తం వేజ్‌బోర్డులను నియమించవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడానికి ఒక మెమోరాండం తయారు చెయ్యవలసిందని కార్యదర్శికి అధికారమిస్తూ వేరొక తీర్మానం చేశారు.

ఈ సారి వార్షిక మహాసభ అనపర్తిలో జరపడానికి నిర్ణయించడమైనది.

---

న్యూఢిల్లీ, జనవరి 30—రష్యా నుండివచ్చిన ఉజ్బెక్ సాంస్కృతిక ప్రతినిధివర్గం ఈవేళ బ్రాడ్‌కాస్టింగ్ భవనాన్ని సందర్శించారు. భారతీయ సాంస్కృతిక ప్రతినిధివర్గంలో ఆ మధ్య రష్యా వెళ్లిన సురేంద్రకౌర్‌ను వారిక్కడ కలుసుకున్నారు. ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ శ్రీ జె.సి. మథుర్ ప్రతినిధివర్గానికి ఆకాశవాణి భారతీయ సంగీతపు రికార్డులు కొన్ని బహూకరించారు. తమకు బహూకరించిన రికార్డులలోని పాటలలో ఒకదానిని తాను నేర్చుకొని దానిని మళ్లీ రికార్డు తీయించి ఆలిండియా రేడియోకు ఆ రికార్డును పంపిస్తానని తమరఖనాం అనే ప్రతినిధివర్గ సభ్యురాలు డైరెక్టర్ జనరల్‌కు చెప్పింది.

# బాన్‌లో గాంధిజీ వర్ధంతి

డాక్టర్ శ్రీ జి. కె. ముఖర్జీ జోహారులు

బాన్, జనవరి 31—నిన్నరాత్రి యిక్కడకు చేరువగానున్న బాడ్‌గోడ్‌సెబర్‌లోని సోషియాలజీ, పాలిటిక్స్ ఇన్‌స్టిట్యూట్‌లో గాంధిజీ దశమ వర్ధంతి జరుపబడింది.

బాన్‌లోని ఇండియా రాయబారి కార్యాలయాధికారి డాక్టర్ జి. కె. ముఖర్జీ ప్రసంగిస్తూ, గాంధిజీ ఆత్మశక్తి ప్రభావం ప్రపంచం అంతటా వ్యాపించివుందని, హైడ్రోజన్‌బాంబుల భీతి ఒకప్రక్క ఎదుర్కొంటున్న భవిష్యత్తుపట్ల ప్రపంచానికి యిప్పటికీ విశ్వాసం, ఆశ కలవని అన్నారు.

స్వాతంత్ర్య సాధనకు దౌర్జన్యాలు, హత్యలు సమర్గం కావన్న గాంధిజీ వాదం ప్రపంచానికి నేడు దివ్య సందేశంగా వున్నదని ఆయనఅన్నారు.

బాన్‌లోని ఇండియా, ఈజిప్టు, ఇండొనేసియా, సూడాన్, రాయబారులు ఈ సమావేశానికి సందేశాల నందజేశారు.

# నిర్వాసిత ప్రభుత్వోద్యోగులకు పెన్షన్ సౌకర్యాలు

ఇండియా,పాకిస్తాన్‌ల ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 30—అవిభక్తరాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, మాజీ సంస్థానాలకు చెందిన ఉద్యోగులు, వలసకు పూర్వం సాధారణ నిబంధనల క్రింద పెన్షన్ తీసుకోడానికి గల సర్వీసు లేక వయస్సు పూర్తి అయి, రిటైరు కావడానికి అనుమతి కోరుతూ అధికారులకు దరఖాస్తులు పెట్టకుండానే లేక దరఖాస్తులు తిరస్కరించబడినా, అట్టి వారికి ప్యారు-రిటైరు కావడానికి అనుమతించబడినప్పుడు చెల్లించే మామూలు నిబంధనల ప్రకారం వారికి పెన్షన్ ఇవ్వడానికి అంగీకరిస్తూ ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలు ఒప్పందం చేసుకొన్నాయని భారత ప్రభుత్వ పునరావాస కల్పన మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

ఈ ప్రకటనలో యింకా ఇలా వున్నది:

"ఈ ఒప్పందం మేరకు, పెన్షన్ మంజూరుకు, దాని బదిలీకి అర్హులైన, నిర్వాసులైన ప్రభుత్వోద్యోగులు, మాజీ సంస్థానాల ఉద్యోగులు తమ క్లెయిములను 1958 ఏప్రిల్ 30 వ తేదీలోగా ఈ క్రింది చిరునామాకు పంపాలి. "ఆఫీసర్ ఇన్-ఛార్జి, సెంట్రల్ క్లెయిమ్సు ఆర్గనైజేషన్, ఇండియా, జామ్‌నగర్ హౌస్, న్యూఢిల్లీ.

క్లెయిములను పంపేవారు ఈ క్రింది వివరాలను యివ్వాలి.

1. క్లెయిముదారు పూర్తి పేరు, భారత దేశంలోని ఆయన ప్రస్తుత చిరునామా.
2. క్లెయిముదారు పాకిస్తాన్‌లో లోగడ చేసిన ఉద్యోగం, తాను ఉద్యోగం చేసిన కార్యాలయం పేరు.
3. పెన్షన్ అర్హత గలిగి తాను చేసిన సర్వీసు మొత్తం సర్వీసు ప్రారంభం, ముగింపు తేదీలు.
4. భారత దేశానికి వలస వచ్చిన తేదీ.
5. రావలసిన పెన్షన్ మొత్తం సుమారుగా.
6. పెన్షన్ మొత్తం భారత దేశంలోని ఏ ట్రెజరీ ద్వారా పొందగోరుతారో ఆ ట్రెజరీ పేరు.

1955 జూన్ 30 వతేదీ తర్వాత ఒకదేశం నుంచి మరొక దేశానికి వలస వెళ్లినవారికీ, పూర్వపు పంజాబ్, బెంగాల్, అస్సాం రాష్ట్రాలకు చెందిన నిర్వాస ప్రభుత్వోద్యోగులకు పై ఏర్పాట్లు వర్తించవు. పాకిస్తాన్ నుంచి చెల్లింపు అనుమతి వచ్చిన తర్వాతనే పెన్షన్ చెల్లించబడుతుంది.

(2 వ కాలం తరువాయి)

రెడ్డిగారే ముందుగా జారీ చేయగలరన్నారు. కనకనే ఉద్యోగులు తమ సమస్యలను, వారి పరిష్కార మార్గాలను కేవలం ముఖ్యమంత్రి బాధ్యతకు వదిలిపెట్టక, తమలో తాము చర్చించుకొని, పరిష్కార మార్గాలను కూడా తామే సూచించాలన్నారు.

ప్రభుత్వోద్యోగులు తామొక ప్రత్యేక వర్గంగా భావించుకోనరాదని, తాము కూడా దేశ పౌరులలో భాగంగా పరిగణించుకోవాలన్నారు.

అంతకుముందు ఎన్. జీ. వోల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. రామమూర్తి గారు గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి స్వాగత వచనం చెబుతూ, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత బ్రహ్మాండమైన మార్పులు పెక్కు సంభవించినప్పటికీ, ఎన్. జీ.వోల వేతనాలలో ఏలాంటి మార్పులు రాలేదన్నారు. ప్రాజెక్టులకువలెనే ఎన్.జీ.ఓల సమస్యలు కూడా ప్రభుత్వం శ్రద్ధ చూపాలని, అభివృద్ధి కార్యక్రమాలకు వలెనే ఈ సమస్యకు కూడా శ్రద్ధ చూపాలన్నారు.

ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యలపై జరిగిన ఈ గోష్ఠిలో హోం మంత్రి శ్రీ రంగా రెడ్డిగారు, చీఫ్ సెక్రటరి శ్రీ యం. పి. పాయ్, డిప్యూటీ సెక్రటరీ (హోం) శ్రీ ఎస్. రామేశం, సూపరింటెండెంట్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) శ్రీ ఎం. ఎస్. భారతిగార్లు హాజరైన్నారు. శ్రీ ఎస్. కనకారావుగారు అభినందనాలు చెప్పారు.

# విశాఖ రేవుకు భారత పతాక నౌక రాక

రియర్ అడ్మిరల్ ఆర్. కటారికి మున్సిపల్ కౌన్సిల్ పౌరసన్మానం

విశాఖపట్టణం, జనవరి 30— భారత పతాకనౌక పతాక నౌకాదళాధికారి రియర్ అడ్మిరల్ శ్రీ ఆర్. కటారి పతాక ధరించి నేడిక్కడికి వచ్చింది. ఇది యిక్కడ మూడు రోజులు వుంటుంది.

రియర్ అడ్మిరల్ శ్రీ ఆర్. కటారికి విశాఖపట్నంలోని నౌకాదళాధికారి కెప్టెన్ యం. కె. హెబిల్ స్వాగత మిచ్చారు. ఇక్కడ నావికా శిక్షణ పొందుతున్న బాలురు అడ్మిరల్ కటారికి సైనిక వందనం చేశారు. అడ్మిరల్ కటారికి స్వాగత మిచ్చినవారిలో విశాఖజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. జె. కామత్, విశాఖపట్టణం మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఎ. వి. భానోజీరావుగార్లు కూడా కలరు.

తరువాత శ్రీ ఆర్. అడ్మిరల్ కటారి, కెప్టెన్ శ్రీ ఎస్. ఎస్. నందా (మైసూరు) కలెక్టర్‌ను,చెయిర్మన్‌ను వెళ్లిచూచారు.

పతాక నౌక ఫిబ్రవరి 2 వతేదీని కొచ్చిన్ వెడుతుంది. ఈ రోజు సాయంకాలం మునిసిపల్ కౌన్సిల్‌చే ఆర్. కటారికి, కెప్టెన్ నందాకు ఘన స్వాగతమివ్వడానికి ప్రత్యేకమైన సభ ఏర్పాటు చెయ్యబడింది.

చెయిర్మన్ శ్రీ భానోజీరావుగారు అడ్మిరల్ కటారికి, భారత నౌక కెప్టెన్ నందా (మైసూరు)కు స్వాగత వచనాలు పలికారు. ఆయన దంతపు పేటికను అడ్మిరల్ కటారికి బహూకరించారు.

తీర రక్షణలో విశాఖ ప్రాధాన్యం విశేషమైనదని చెయిర్మన్ ప్రకటించిన అభిప్రాయంతో తానేకీభవిస్తున్నానని అడ్మిరల్ ఆర్. కటారి పౌరసన్మానానికి సమాధానం చెబుతూ అన్నారు.

తరువాత బాలికల నృత్య ప్రదర్శనాలు జరిగినవి.

## లండన్ వెళ్ళనున్న భారత ఆర్థిక ప్రతినిధివర్గ

న్యూఢిల్లీ, జనవరి 30— కామన్‌వెల్త్ ఆర్థిక వాణిజ్య మహాసభ సందర్భంగా జరుగనున్న తొలి చర్చలలో పాల్గొనగల భారత ప్రతినిధివర్గానికి భారత ఆర్థిక వ్యవహారాల శాఖ సెక్రటరీ శ్రీ బి. కె. నెహ్రూ నాయకత్వం వహించనున్నట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

ఈ ప్రతినిధివర్గంలో యింకా శ్రీ టి. ఎస్. స్వామినాథన్, డాక్టర్ ఐ. జి. పటేల్ (ఆర్థిక శాఖలో డిప్యూటీ అడ్వయిజర్) వుండగలరు. తొలి చర్చలు ఫిబ్రవరి 11 వ తేదీన లండన్‌లో జరుగగలవు.

# వ్యవసాయ డిగ్రీ పరీక్షా ఫలితాలు

ఆంధ్రా యూనివర్సిటీ

వాల్తేరు, జనవరి 29—ఆంధ్రా యూనివర్సిటీ యాజమాన్యాన 1958 జనవరి నెలలో జరిగిన వ్యవసాయ డిగ్రీ రెండవ సంవత్సరం పరీక్షలలో దిగువ పేర్కొన్న రిజిస్టర్ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించబడింది:—

పూర్తి పరీక్ష: 1 4 5 6 8 11 13 15 17 18 21 22 24 26 27 28 31 32 33 34 36 37 40 41 42 43 45 46 48 52 54 55 61 62 65 67 68 70 72 73 75 76 78 80 82 84 85 86 87 88 92 94 మరియు 95.

ఎగ్రానమీ—ప్లాంట్‌హజ్‌బెండ్రీ:—7 9 10 12 14 25 29 30 35 38 44 47 49 51 53 56 59 63 64 69 71 74 77 79 81 83 89 90 93 మరియు 96.

ఎగ్రికల్చరల్ బాటనీ 7 10 12 16 19 20 23 25 29 30 35 38 39 44 49 51 53 56 58 59 60 63 64 66 71 77 79 83 93 96 మరియు 97.

ఎగ్రికల్చరల్ కెమిస్ట్రీ:—2 3 7 9 14 16 19 25 30 35 38 39 51 53 63 69 81 83 89 90 96 97 మరియు, 98.

ఎగ్రికల్చరల్ ఎంటమోలజీ:—3 7 9 10 12 14 16 19 20 23 25 29 30 35 38 39 44 49 50 51 56 59 64 66 69 71 74 77 79 81 83 89 90 91 93 మరియు 96.

ఎగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (మెకానికల్):—2 3 7 9 10 12 14 19 20 23 39 44 49 59 63 64 66 69 71 74 77 79 81 90 91 మరియు 93.

ఎనిమల్ హైజీన్: 2 3 9 10 12 14 16 19 20 23 25 29 30 35 38 39 44 47 49 50 51 53 56 58 59 63 64 66 69 71 74 77 79 81 83 89 90 91 93 మరియు 96.

# లండన్ వద్ద రైలు ప్రమాదం

పదిమంది మృతి: 80 మందికి గాయాలు

డాగెనెహం(ఎసెక్స్), జనవరి 31—లండన్‌కు దగ్గరగావున్న డాగెనెహం దగ్గర నిన్న రాత్రి చీకటిలో రెండు రైళ్లు ఢీకొడం ఫలితంగా మరణించినవారి సంఖ్య నేటి ఉదయానికి పదికి హెచ్చింది. గాయపడినవారు సుమారు 80 మంది అని,వీరిలో 40 మంది ఆసుపత్రికిగొనిపోబడినారని ఒక రైల్వే ప్రతినిధి అన్నాడు.

క్రిందటి నెలలో దక్షిణ లండన్‌లోని లెవిషామ్‌కు చేరువగా 90 మంది మృతికి కారణమైన ప్రమాదం దొరలిలోనేనిన్న రాత్రి ప్రమాదం కూడా జరిగింది. అయితే ఈ ప్రమాదంలో మృతినొందిన వారి సంఖ్య తక్కువకావడమే తేడా. స్టేషన్‌లో ఒక రైలు వుండగా మరొక రైలు వెళ్లి ఢీకొనడంవల్లనే ఈ ప్రమాదం సంభవించింది.

# విపణి వీధి

## సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 1— రు. అ. పై.

| | |
|---|---|
| సవరం చిల్లరధర | 71-0-0 |
| పాట్నా బంగారం | 113-10-0 |
| సూరా బంగారం | 111-10-0 |
| వెండి 100 తులాలు | 191-0-0 |
| వెండి తులం 1-4 | 1-15-0 |

## వేరుసెనగ గింజలు

(531 సేర్లు) కొత్త పంట 142-0-0

మొత్తం సెల రెడీ జీరం 1¼ ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 285·00

ఆముదం 500 తిరుపత్తూరు 320·00

సేలం "తామరహంస" (37½) 27·50

కొబ్బరినూనె 37½ వీసె

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 40·25 |
| రాజా బేండ్ | 39 25 |
| ఆరోన్స్ బ్రేక్ | 39·25 |

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 108.25 |
| నైజాం | రు. 108·81 |
| ఉయ్యూరు | రు. 108.50 |

## బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 1— రు. అ.పై.

| | |
|---|---|
| వెండి 100 తులాలు | 188-2-0 |
| పాట్నా బంగారం | 112-0-0 |
| సవరను | 71-4-0 |

## కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 1— రు. న.పై.

| | |
|---|---|
| వెండి 100 తులాలు | 184.81 |
| మైసూరు బంగారం రెడీ | 113.25 |
| సవరను | 71.75 |

## న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, జనవరి 31—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.27 |
| నేటి క్లోజింగ్ .... | 35.32 |

1958 ఫిబ్రవరి 2. ఆదివారం

## హేమలంబనామ సంవత్సర

మాఘ శుద్ధ త్రయోదశి

త్రయోదశి సా॥ 7-6 గంటలవరకు
ఆరుద్ర ప॥ 9-21 గంటలవరకు
వర్జ్యం: రా॥ 8-14 నుండి 9-44 గం॥కు

న్యూఢిల్లీ, జనవరి 27—వ్యవహార సౌలభ్యం కోసం కొన్ని తరగతుల సరళాంకాలకు భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను నిర్ణయించింది. ఏ వస్తువు యొక్క ఉత్పత్తి కైనా సైజులు నిర్ణయానికి ఈ సంఖ్యలు విశేషంగా తోడ్పడతాయి. ఈ అంకెలు 1,10,100 వరసలో వుంటాయి. అట్టి అంకెలు ఫ్రాన్సులో 19 వశతాబ్దం చివరలో వాడుకలోకి వచ్చాయి. ఈ ప్రమాణాల ప్రతులు కావలసినవారు భారత ప్రమాణీకరణ సంస్థ, మనక్ భవనం, 9—మధుర రోడ్డు, న్యూఢిల్లీ—1కి గాని, మద్రాసు, బొంబాయి, కలకత్తాల లోని దాని ఉప కార్యాలయాలకు గాని వ్రాయవచ్చును.

జస్టిస్ Doubly Protected

స్విస్ సాంకేతిక అభివృద్ధి చిహ్నము (Doubly Protected) వాటర్ ప్రూఫ్ మరియు షాక్ ప్రూఫ్, 21 జువెల్డ్ లివర్ మూవెంటు. గ్లాసిడర్ బ్యాలెన్సు అనగా ఖచ్చితముగా టైము చూపునట్టిది. జీవిత పర్యంతము తెగిపోని స్ప్రింగు. ప్రతి వాచికి ఒక సంవత్సరము గ్యారంటీ. గ్యారంటీ కాలములో విరిగిపోయిన భాగాలు కంపెనీచే ఉచితముగా మార్చబడును.

10½ పూర్తి స్టీలు రు. 171/-.
8¾ పూర్తి స్టీలు రు. 169/-.

JUSTIS WATCH CO., BELLARY-2.

పలుకుబడిగల డీలర్ల వద్దనుంచి ఏజన్సీకి దరఖాస్తులు కోరబడుచున్నవి.

స్టాకిస్టులు: ఎస్. సి. కొమరప్ప అండ్ సన్స్, బళ్లారి; అరేబియన్ వాచ్ కం., గుంటూరు; మెట్రో వాచ్ కం., నెల్లూరు., సి. పి. హరిత, కర్నూలు; శ్రీ లక్ష్మీ వాచ్ కం., తెనాలి; శ్రీ వెంకటేశ్వర వాచ్ కం., గుడివాడ; వుక్‌బూట్ వాచ్ కం., విజయవాడ; భారత్ వాచ్ కం., చీరాల; గిరి వాచ్ కం., మచిలీపట్నం; ఏరుకొండ వెంకన్న, రాజమండ్రి; రాజారాం బ్రదర్స్, ప్రొద్దుటూరు; వి. కాళిదాసు నాయుడు అండ్ బ్రదర్స్, ఒంగోలు; ఎస్. ఎస్. వాచ్ కం., పత్తికొండ; స్విస్ వాచ్ కం., బళ్లారి అండ్ ఆదోని. హింద్ వాచ్ కం, కాకినాడ; శ్రీ విజయ వాచ్ కం, ఏలూరు; వైజాగ్ ఎంపోరియం, విశాఖపట్నం.

If YOU ARE PLANNING A PUBLICITY PROGRAMME
YOU ARE INTRODUCING A NEW PRODUCT
YOU ARE SELLING OR BUYING

The Indian Express

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS, MADURAI, BOMBAY & DELHI.

WITH NETT CIRCULATION OF 1,15,261 COPIES PER ISSUE
is your first CHOICE

NO ONE PAPER IN INDIA GIVES YOU THIS COVERAGE FOR NORTH, SOUTH, EAST, WEST

Contact:
ADVERTISEMENT MANAGER, INDIAN EXPRESS, MOUNT Rd., MADRAS-2.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 27
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
3-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

801136

## పేర్ల మార్పు

కోజికోడ్, ఫిబ్రవరి 1—వివిధ ప్రజాసంస్థలు, వ్యక్తులు వెల్లడించిన అభిప్రాయం ప్రకారం కోజికోడ్ పేరును తిరిగి మార్చాలని, ఇంగ్లీషులో కాలికట్ అన్న పాతపేరుతోను, మలయాళంలో కోజికోడ్ అని వ్యవహరించాలని స్థానిక పురపాలకసంఘం తీర్మానించింది. బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో కాలికట్ అన్న పేరు ఈ పట్టణానికి వచ్చింది. స్వాతంత్ర్య సంసిద్ధి వెంటనే ఆ పేరును మార్చి అసలు పేరు అయిన కోజికోడ్ పెట్టారు. కాని మళ్ళీ ఇప్పుడు మార్చారు.

# కాకినాడలో శ్రీ బులుసు సాంబమూర్తిగారి కన్నుమూత

## స్వాతంత్ర్య సమరంలో అశేష త్యాగాలను చేసిన ఆంధ్ర నాయకుడు

### కాకలుతీరిన మరొక మహాయోధుని కోల్పోయినామని శ్రీ రాజాజీ సంతాపం

### "మహర్షి" మనకిక లేడని సంజీవరెడ్డి, గోపాలరెడ్డి, కాళేశ్వర రావు, వెంకటరావు ప్రభృతుల విచారం

చెన్నపురి ఆంధ్రమహాసభలో ఆవిష్కరించబడి వున్న సాంబమూర్తిగారి చిత్రం (చిత్రకారుడు శ్రీ చేమకూర సత్యనారాయణ)

కాకినాడ, ఫిబ్రవరి 2—

మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారు నేటి తెల్లవారు జామున స్వగృహంలో కన్ను మూశారు. శ్రీ సాంబమూర్తిగారి వయస్సు 72 సంవత్సరాలు. కొన్నాళ్ళుగా రక్తపుపోటుతో బాధపడుతున్నారు. గత 28 వ తేదీనుంచి స్పృహ తప్పిపోగా ఆక్సిజన్ ఇస్తున్నారు. నేటి తెల్లవారుజామున ఆయన పరమపదించారు.

మహర్షిగారి మృతివార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ నగరం విషాదంలో మునిగిపోయింది. శ్రీ సాంబమూర్తిగారి సహచరులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు చలించిపోయారు. రెవిన్యూ మంత్రి శ్రీ కళావెంకటరావుగారు చింతాక్రాంతులైనారు.

కాంగ్రెసు కురువృద్ధుని నిర్యాణ వార్త కంటే విషాదకరమైన వార్త మరొకటి వుండదని శ్రీ సాంబమూర్తిగారికి సహాయ కార్యదర్శిగా పనిచేసిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అన్నారు.



మహర్షి శ్రీ సాంబమూర్తిగారు 1886 లో తూర్పు గోదావరి జిల్లాలోని దుళ్ల గ్రామంలో జన్మించారు. మద్రాసు యూనివర్శిటీలో పట్టభద్రులై విజయనగరం మహారాజా కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా చేరారు. తర్వాత న్యాయశాస్త్రం చదివి, 1911 లో కాకినాడలో న్యాయవాద వృత్తి స్వీకరించారు.

1919 లో హోం రూల్ ఉద్యమంలో ప్రవేశించి, మరుసటి సంవత్సరమే గాంధిజీ పిలుపుతో ప్రాక్టీసు త్యజించి, సహాయ నిరాకరణోద్యమంలో ప్రవేశించారు.

1923 లో కాకినాడలో కాంగ్రెసు మహాసభ జరిగినపుడు అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి పదవిని నిర్వహించారు.

1927 లో నాగపూర్‌లో జరిగిన పతాక సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 1928 లో హిందూస్థాన్ సేవాదళం అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఆ సంవత్సరమే శ్రీ ఎస్. శ్రీనివాసయ్యంగార్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులైనారు.

సైమన్ కమిషన్ బహిష్కరణోద్యమాన్ని నిర్వహిస్తూ వుండగా 1929 ఫిబ్రవరిలో శ్రీ సాంబమూర్తిగారు అరెస్టు గావించబడినారు.

1930 లోను, 1932 లోను సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నందుకు శిక్షించబడినారు. 1932 లో సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నపుడు విపరీతంగా లాఠీ దెబ్బలకు గురియైనారు.

1935 నుంచి 1937 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి పదవిని నిర్వహించారు.

1937 లో మద్రాసులో కాంగ్రెసుపార్టీ మొదటిసారిగా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసినపుడు మద్రాసు అసెంబ్లీ స్పీకరుగా పనిచేశారు. ఆ సంవత్సరమే మంత్రివర్గం రాజీనామా చేసినపుడు శ్రీ సాంబమూర్తిగారుకూడా స్పీకర్ పదవికి రాజీనామా చేశారు.

విశాలాంధ్ర సంస్థాపనకు అమితాసక్తితో కృషి చేశారు. 1952 లో శ్రీ పొట్టి శ్రీరాములుగారు నిరాహార దీక్షను ప్రారంభించి ఆత్మార్పణం చేసింది మద్రాసులో శ్రీ సాంబమూర్తిగారి ఇంటిలోనే. అమరజీవి స్మారక చిహ్నంగా ఈ గృహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసికొంటున్నది.

శ్రీ సాంబమూర్తిగారి పట్ల తమ భక్తికి చిహ్నంగా 1956 లో ఆంధ్ర ప్రజలు ఆయనను సన్మానించారు.

### రాజాజీ సంతాపం

"కాకలుతీరిన మరొక యోధాగ్రగణ్యుడు వెళ్లిపోయినాడు. ఒక నిమిషమైనా విశ్రమించి ఎరుగని ఆయన ఆత్మ నేడు శాశ్వత విశ్రాంతిని గైకొన్నది" అని శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు అన్నారు.

ఈ సంతాప సందేశంలో రాజాజీ ఇంకా ఇలా పేర్కొన్నారు :—

"పార్లమెంటరీ ప్రభుత్వ నిర్వహణంలో ప్రయోగాత్మకంగా కాంగ్రెసు అధికారాన్ని స్వీకరించినపుడు 1937 లో మద్రాసు అసెంబ్లీలో ఆయన స్పీకర్ పదవిని స్వీకరించారు. దేశంలోని అందరు స్పీకర్లకంటె సమర్థుడని, ఇతరులకు మార్గదర్శకుడని పేరుపొందారు. విప్లవ వీరుడైన శ్రీ సాంబమూర్తి వంటివారు స్పీకర్ పదవిని నిర్వహించగలరా అని అనేకమంది స్నేహితులు అనుమానిస్తున్నపుడు స్పీకర్ పదవిని స్వీకరించవలసిందని నేను ఆయనను కోరాను. అయినా ఆయన అందరికీ అత్యంత సంతృప్తికరంగా ఆ పదవిని నిర్వహించారు. నేనెంతో గర్వించాను.

"సాంబమూర్తిగారు ప్రజాస్వామిక వాది. గాంధేయ తత్వాన్ని జీర్ణించుకున్న హృదయం ఆయనది. జైలుశిక్ష ననుభవిస్తున్నపుడు క్రమశిక్షణతో వ్యవహరించడంతో ఆయన ఇతరులకు మార్గదర్శకుడు. జైలులో వున్నా, బయట వున్నా, ఏ పదవిలో వున్నా క్రమశిక్షణతోను, హుందా తనంతోను వ్యవహరించేవారు. ఆయన జీవిత పర్యంతం ఆయన ప్రేమాభిమానాలను పొందే మహద్భాగ్యం నాకు కలిగింది. ఆయన భౌతికదేహం మన కింక కనుపించదు. కాని, ఆయన మహనీయతను ఆంధ్ర ప్రజలు అనుక్షణం స్మరించుకుంటూనే వుంటారు."

### 'చిరస్మరణీయుడు'

#### మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి విచారం

శ్రీ సాంబమూర్తిగారి మరణ వార్తను విన్న వింటనే, రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు, తమఆవేదనను ఆపుకొనలేకపోయారు. చివరకు ఆయన ఇలా అన్నారు:

"దేశంలో అధినివేశ స్వాతంత్ర్యాన్ని అందరు కోరుతూ వుండగా, శ్రీ బులుసు సాంబమూర్తిగారు, పూర్తి స్వాతంత్ర్యం కావాలనే ప్రచారం చేశారు. ఆంధ్రలో త్యాగాలకు ఆయన చిహ్నం. ఎంతో ధైర్యంతోను, కట్టుదిట్టంగాను ఆయన స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపించారు. 1920 లోను, ఆ తరువాతను కూడా నాతోసహా పెక్కుమంది యువకులకు ఆయన చక్కని శిక్షణ యిచ్చారు. ఆయన జీవితానికి "సేవ—క్రమశిక్షణ" అనేవి మార్గదర్శకంగా వుండేవి. అవే మాకూ బోధిస్తూ వచ్చారు. వారు కొంతకాలం కాంగ్రెసుకు దూరంగా వున్నా, చివరకు పూర్తి ఉత్సాహంతో తిరిగి కాంగ్రెసులోకి వచ్చి కృషి చేశారు. ఆంధ్రులకు, ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా వారికి ఆయన చిరస్మరణీయులు. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక.

### 'ఎంతటి విచారవార్త'

#### మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు

శ్రీ సాంబమూర్తిగారితో కొంతకాలం సన్నిహితంగా వ్యవహరించిన ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తమ ఆవేదన ఇలా వ్యక్తం చేశారు:

"మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణ వార్త నాకు తీరని విచారాన్ని కలిగించింది.

### "సాటిలేని సాహసి"

#### ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి జోహార్లు

ఈ విచారవార్తను ముందుగా విన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, తమ విచారాన్ని ఇలా వ్యక్తం చేశారు:

"శ్రీ బులుసు సాంబమూర్తిగారు మన ప్రముఖ కాంగ్రెసు నాయకులలో అగ్రగణ్యులు. దేశ సేవలో ఆయన తన సర్వస్వం త్యాగంచేశారు. ధైర్య, సాహసాలకు, అనుచరులపట్ల ఆదరణ చూపడంలోను ఆయన ప్రసిద్ధి చెందారు. అనారోగ్య కారణాలవల్ల వారు ఈ మధ్యను చురుకుగా రాజకీయాలలో పాల్గొననప్పటికీ, మాలో పెక్కుమందికి ఆయన ఆదర్శమూర్తిగా వుంటున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక. విచారంలో మునిగివున్న ఆయన కుటుంబానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను."

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహా వీరుడు ఆయన. ఆంధ్ర కాంగ్రెసు కమిటీకి ఆయన కార్యదర్శిగా వున్నప్పుడు, సహాయ కార్యదర్శిగా నేను వారితో కలిసి సన్నిహితంగా వ్యవహరించే అవకాశం లభించింది. ఆయన ఎంత శ్రద్ధగా, గౌరవగా వ్యవహరిస్తారో అప్పుడు నేను తెలుసుకొనే భాగ్యం కలిగింది.

"ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తొలి కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడినప్పుడు శ్రీ సాంబమూర్తిగారు మనకు తొలి స్పీకరు. అక్కడ కూడా ఆయన స్పీకరుగా తన దక్షతను పూర్తిగా చూపించారు. దేశంకోసం ఆయన తన సర్వస్వాన్ని త్యాగం చేశారు. అలాంటి వారి మరణవార్త కంటె విచారమైన వార్త మరేముంటుంది? ఆయన కొంతకాలంగా అనారోగ్యంగా వుంటున్నారు. కాని ఇంత త్వరగా కన్నుమూస్తారని నేను తలంచలేదు. ఆయనకు ఇవే నా జోహార్లు."

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు ఇలా అన్నారు:

"ఒక మహా నాయకుడు కన్నుమూసినాడు. ఇది చాలా సంతాపకరమైన వార్త."

### "మరొక నక్షత్రం రాలిపోయింది"

#### శ్రీ కాళేశ్వరరావుగారి సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 2—ఆంధ్ర కాంగ్రెసు కురువృద్ధులుగా మిగిలివున్న పెద్దలలో ఒకరైన శ్రీ బులుసు సాంబమూర్తి గారి మరణ వార్త రాజధానీ నగరంలో అందరికీ విచారాన్ని కలిగించింది.

స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖంగా నాయకత్వం వహించిన శ్రీ సాంబమూర్తిగారు కాకినాడలో కన్నుమూసిన వెంటనే, ఆ విచార వార్త రాజధానికి చేరింది.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, ఈ వార్త విన్నవెంటనే చలించిపోయినట్టు కనిపించారు. విచారవదనంతో ఆయన ఇలా చెప్పారు:

"ఆంధ్ర రాజకీయాకాశంనుంచి మరొక నక్షత్రం రాలిపోయింది. స్వాతంత్ర్యోద్యమంలో

(మిగతా 2 వ పేజీలో)

మద్రాసు అసెంబ్లీ స్పీకర్‌గా వుండగా రాజాజీతో రహస్యమంతనం చేస్తున్న శ్రీ సాంబమూర్తి

## ప్రధానమంత్రి లేని మంత్రివర్గ స్థాపనకు నేపాల్ రాజు నిర్ణయం

ఖట్మండూ, ఫిబ్రవరి 1—ప్రధాన మంత్రి లేకుండా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని తాను నిర్ణయించుకున్నట్లు నేపాల్ రాజు మహేంద్ర నేడు ప్రకటించాడు.

నూతన రాజ్యాంగ చట్టాన్ని తయారు చేయడానికై ఇప్పుడు నియమించబడనున్న కమిషన్ రాజ్యాంగాన్ని తయారు చేసిన పిమ్మట, ఆ రాజ్యాంగం ప్రాతిపదికగా జనరల్ ఎన్నికలు జరిగేవరకు ఈ మంత్రివర్గం అధికారంలో వుండగలదని కూడా నేపాల్ రాజు వివరించారు.

ప్రస్తుతం దేశంలో రాజకీయంగా ఏర్పడిన అనిశ్చిత పరిస్థితిని తొలగించడానికై తలపెట్టబడిన అనేక చర్యలు రాజు చేసిన ఈ ప్రకటనలో వివరించబడినవి. ప్రభుత్వానికి సహాయకారిగా పనిచేయగల అడ్వయిజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం ఇందులో ఒకటి.

గత నవంబరులో డాక్టర్ కె. ఐ. సింగ్ మంత్రివర్గం పతనంతో సరాసరి రాజు పరిపాలన ప్రారంభమైంది. దీనిని అంతమొందించడానికి ఈ చర్యలు ఉద్దేశించబడినవి.

రాజు ఏర్పాటు చేయదలచిన అడ్వయిజరీ అసెంబ్లీ నామినేట్ చేయబడిన పార్లమెంట్‌వలె వ్యవహరిస్తుంది. ఇది చేయగల నిర్ణయాలు కేవలం సలహాలరూపంలో నే వుండగలవు. దాని నిర్ణయాల ఫలితంగాగాని, దాని చర్యల ఫలితంగాగాని మంత్రివర్గం రాజీనామా చేయవలసిన పనివుండదు. ప్రస్తుతం వున్న ఎలెక్షన్ బోర్డు రద్దుచేయబడగలదు. ఎన్నికల నిర్వహణకై కొత్త బోర్డు ఒకటి చిత్తు రాజ్యాంగం ప్రకారం ఏర్పాటుచేయబడుతుంది.

రాజు నేడు చేసిన ప్రకటనతో ఎన్నికల లక్ష్యమేమిటని గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న వివాదం పూర్తి అయింది. పార్లమెంట్‌కు ఎన్నికలు జరగాలా లేక రాజ్యాంగ నిర్మాణ సభను ఎన్నుకొనడానికి ఎన్నికలు జరుగాలా అని ఇంత కాలంగా వివాదం వుంది.

అయితే, చిత్తు రాజ్యాంగాన్ని పార్లమెంట్ ఆమోదించవలెనా లేదా అన్న విషయం రాజు ప్రకటనలో వివరించబడలేదు.

### క్యాతాబా ప్రాంతంపై బ్రిటిష్ దాడి: ఎమెన్ ఆరోపణ

వాషింగ్టన్, ఫిబ్రువరి 1—గత గురువారం నాడు క్యాతాబాలోని ఎమెని ప్రాంతాలపై బ్రిటిష్ వైమానిక, శతఘ్ని దళాల్లు దాడిజరిపినవని ఆరోపించే ప్రకటన ప్రతులను వాషింగ్టన్‌లోని ఎమెని ప్రతినిధివర్గం నేడు పంచి పెట్టింది.

## స్టాలిన్ గ్రాడ్ యుద్ధ విజేత

### క్రుశ్చేవ్‌కాని స్టాలిన్ కాదట

మాస్కో, ఫిబ్రవరి 1—1942 లో స్టాలిన్ గ్రాడ్ వద్ద జర్మన్ సైన్యాలకు పరాజయం ఘటించడానికి విశేషంగా బాధ్యుడైన నాయకుడు శ్రీ నికిటా క్రుశ్చేవ్‌గాని మార్షల్ స్టాలిన్ కాదని సోవియట్ సేనాని మార్షల్ ఆంద్రూ ఇవ్‌నోవిచి ఎరెమెంకో "కమ్యూనిస్టు" అనే సోవియట్ పత్రికకు వ్రాసిన వ్యాసంలో వెల్లడించాడు.

స్టాలిన్‌గ్రాడ్ రంగంలో సేనానిగా వున్న మార్షల్ ఎరెమెంకో ఈ వ్యాసంలో శ్రీ నికిటా క్రుశ్చేవ్ అప్పట్లో సోవియట్ సైనిక ప్రధాన కార్యాలయంలో రాజకీయోద్యోగిగా వుంటూ, ప్రతి సైనికునకుపార్టీ లక్ష్యాలు, పార్టీవారినుంచి కోరుతున్నదీ వివరించడంద్వారా విజయానికి విశేషంగా కారకుడైనాడని, అయితే వీరారాధన తత్వం దృష్ట్యా ఈ ఘనత మార్షల్ స్టాలిన్‌కే ఆపాదించబడ్డదని మార్షల్ ఎరెమెంకో అన్నాడు.

ఈ యుద్ధం విషయంలో మార్షల్ ఝుకోవ్ కాని, మార్షల్ వాసిలెవిస్కీనిగాని మార్షల్ ఎరెమెంకో పేర్కొనలేదు.

మార్షల్ స్టాలిన్ యుద్ధంలో విజయం సాధించడానికి బదులు తన జోక్యంవల్ల అగమ్య పరిస్థితి తెచ్చిపెటాడనీ, 1942 ఆగస్టులో స్టాలిన్ గ్రాడ్‌వద్ద మరొకచోట రెండు రంగాలలో పోరుకు ఆదేశించడంతో అనవసర కాలయాపన జరిగి, ఆయిదు రోజులకు పిదప రెండు రంగాలు ఏకం చెయ్యవలసి వచ్చిందనీ కూడా మార్షల్ ఎరెమెంకో అన్నాడు.

## కొలంబోకు డాక్టర్ రాధాకృష్ణన్ రాక

కొలంబో, ఫిబ్రవరి 1—లంక దశమ స్వాతంత్ర్య వార్షికోత్సవాలలో పాల్గొనే నిమిత్తం ఇండియా వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌గారు నేడు యిక్కడకు వచ్చారు.

లంక ప్రధాని శ్రీ భండారనాయకే, లంకలోని ఇండియా హై కమీషనరు శ్రీ గుండెవియా, లంక మంత్రివర్గం సభ్యులు, విదేశ రాయబారి కార్యాలయ ప్రతినిధులు యితర ఉద్యోగులు ఆయనను విమానాశ్రయం వద్ద కలుసుకొన్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌గారు విమానంలో వచ్చిన సమయానికి వర్షం కురుస్తున్నందున సైనిక వందనానికి చేసిన ఏర్పాట్లు రద్దు చెయ్యవలసి వచ్చింది.

విమానాశ్రయం నుంచి డాక్టర్ రాధాకృష్ణన్‌గారు లంక ప్రధానితో కలిసి కారులో గవర్నర్ జనరల్ బస (క్వీన్స్ హౌస్)కు వెళ్లారు. అక్కడ ఆయన ప్రభుత్వం అతిథిగా వుంటారు.

బాగా ఆడా! ఒకే ఒకసారి తోముకుంటే
కాల్గేట్ డెంటల్ క్రీమ్
85% వంతుల వరకు
కాల్గేట్‌కు నిదర్శనమున్నది! ఒకే ఒకసారి తోముకుంటే దుర్గంధాన్ని తక్షణం ఆపుతుంది!
దంతక్షయం
కాల్గేట్‌కు నిదర్శనమున్నది! ఒకే ఒకసారి కాల్గేట్ తోముకుంటే దంతక్షయానికి కారణమైనక్రిములను 85% వంతులు తొలగిస్తుంది!
దుర్గంధం కలిగించే క్రిములను
కాల్గేట్‌కు నిదర్శనమున్నది: రుచికి దేశంలో మన్నన పొందింది!
తొలగిస్తుంది
ఇండియాలో విశేషంగా అమ్ముడవుతున్న టూత్‌పేస్టు!
ఎకానమీ సైజు కొనండి— ఆదాచేసుకోండి!




కాల్గేట్ ఒక్కటే ఈ మూడింటినీ చేస్తుంది, పండ్లను పరిశుభ్రంచేస్తూనే దుర్గంధాన్ని నివారించి, దంతక్షయాన్ని నిరోధిస్తుంది!
సత్ఫలితాలకు సర్వదా వాడండి. కాల్గేట్ టూత్ బ్రష్

## అమెరికాకు సోవియట్ శాస్త్రజ్ఞుల అభినందనాలు

### కృత్రిమ ఉపగ్రహాన్ని జయప్రదంగా రోదసిలోనికి పంపగలిగినందుకు

మాస్కో, ఫిబ్రవరి 1—అమెరికన్ విజ్ఞాన శాస్త్రజ్ఞులు రోదసిలోనికి కృత్రిమ ఉపగ్రహాన్ని జయప్రదంగా పంపినట్టు వెలువడిన వార్తను విని సోవియట్ శాస్త్రజ్ఞులు తప్పక హర్షం ప్రకటించగలరని సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ ఏ. ఎన్. నెస్‌మ్యానోవ్ నేడిక్కడ పేర్కొన్నాడు.

అంతర్జాతీయ భూపదార్థ విజ్ఞానశాస్త్ర పరిశోధనల సంవత్సరానికి సంబంధించిన సోవియట్ కార్యక్రమ సంఘం కార్యదర్శి ఇలా అన్నాడు: "ఇది శుభవార్త. అమెరికన్ శాస్త్రజ్ఞుల కృషి ఫలించినందుకు వారిని నేను అభినందిస్తున్నాను."

"ఎక్స్‌ప్లోరర్" అనే కృత్రిమ ఉపగ్రహాన్ని జయప్రదంగా రోదసిలోనికి పంపించినందుకు సోవియట్ కృత్రిమ ఉపగ్రహ నిర్మాణ ప్రవీణుడు ప్రొఫెసర్ ఏ. ఏ. బ్లాగన్రావోవ్ అమెరికనులను అభినందించాడు. అయితే, అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం పరిభ్రమణ మార్గం సోవియట్ యూనియన్ మీదుగా వెళ్లకపోవడం శోచనీయమని ఆయన అన్నాడు.

ఈ క్రొత్త కృత్రిమ ఉపగ్రహాన్ని చూడడానికిగాని, అది పంపే రేడియో సంకేత ధ్వనులను వినడానికిగాని సోవియట్ శాస్త్రజ్ఞులకు అవకాశం లేకుండా చేయబడినందుకు తాను చింతిస్తున్నానని ఆయన అన్నాడు.

రెండవ సోవియట్ కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి పంపిన రాకెట్ బరువు ఆరటన్నుకు పైగా వున్నదనీ, దానితో పోల్చిచూస్తే ఇప్పుడు అమెరికన్లు "ఎక్స్‌పోరర్"ను రోదసిలోనికి పంపడానికి ప్రయోగించిన రాకెట్ శక్తి చాలా తక్కువ అనీ, రష్యా మునుముందు ఇంకా చాలా బరువైన పెద్ద పెద్ద కృత్రిమ ఉపగ్రహాలను అంతరిక్షంలోనికి పంపగలదనీ ఆయన వివరించాడు.

అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం రోదసిలోనికి పంపబడిన వార్తను సోవియట్ వార్తా సంస్థ "టాస్" నేడు ఆరు పంక్తులలో ప్రకటించింది.

మాస్కో రేడియో ఈ వార్తకు నేడు తన మధ్యాహ్నపు వార్తా ప్రసార కార్యక్రమంలో ప్రకటించింది.

అయితే, అమెరికన్‌లు కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి పంపడంవల్ల అంతర్జాతీయ రాజకీయాల తీరు ఎంతగా మారినప్పటికీ, ఈ వార్త మాస్కోలోని జన సామాన్యంలో మాత్రం ఎట్టి సంచలనాన్ని కలిగించలేకపోయింది.

ఈ వార్తపై వ్యాఖ్యానించవలసిందిగా పత్రికా విలేకరులు కోరగా సోవియట్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి క్రిందటి నవంబర్‌లో శ్రీ క్రుశ్చేవ్ చేసిన ప్రకటనను మరొకసారి చదువుకొనవలసిందిగా వారికి సూచించాడు. ఆ ప్రకటనలో శ్రీ క్రుశ్చేవ్ ఇలా పేర్కొన్నాడు: "మన కృత్రిమ ఉపగ్రహాలు భూగోళం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నవి. అవి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహాలు, తదితర దేశాల ఉపగ్రహాలు వచ్చి తమను కలుసుకొనగలవనీ, వాటితో కలిసి రోదసిలో ఒక ఉపగ్రహ కుటుంబంగా పరిభ్రమించవచ్చుననీ ఎదురు చూస్తున్నవి. ఈ ఉపగ్రహ నిర్మాణంలో పోటీ ఆయుధ నిర్మాణంలో పోటీకంటె చాలా మంచిది."

రోదసిలో అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం గతిని రష్యన్ శాస్త్రజ్ఞులు కనుగొనగలరనే తాను విశ్వ

(మిగతా 2 వ పేజీలో)

—: శుభ వార్త :—
మా ఖాతాదార్లు, వ్యాపారస్తుల సౌకర్యార్థమై
మా మద్రాస్ బ్రాంచి
"247, వాల్ టాక్సు రోడ్‌లో"
నేటి నుండి ప్రారంభించుచున్నాము
ఆంధ్ర రోడ్ ట్రాన్సుపోర్టు (A.R.T.) వారికి మాకును ఏవిధమైన వ్యాపార సంబంధములు లేవు గాన మా ఖాతాదార్లు గమనించగలరు.
ఇట్లు,
కొట్టు సుబ్బారావు, ప్రొప్రయిటర్.
"శ్రీ రామాంజనేయ మెయిల్ లారీ సర్వీస్"
విజయవాడ-1.

## నాగార్జున సాగర్ ప్రాంతం భూములు

### ఆంధ్ర ప్రాంతంలో అమలులోవున్న స్వాధీన చట్టం తెలంగాణాకు వర్తింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 1—ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలో అమలులో వున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు (భూముల స్వాధీన) చట్టం విభజనలు ఇకనుంచి తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపజేయాలన్న నిర్ణయం జరిగింది. ఇందుకు సంబంధించిన బిల్లు చిత్తు నేటి ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటన జరిగింది కూడా.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద కాల్వలు, పంటకాల్వలు త్రవ్వకం, వంతెనలు, భవనాలు వగైరాల నిర్మాణానికిగాను భూములను స్వాధీనపరచుకున్నప్పుడు ఈ ప్రాజెక్టు కారణంగా రకరకాల పరిస్థితులలో భూములకు అదనంగా పెరిగిన ధరలు వుంటే వాటిని లెక్కలోకి తీసుకొన రాదని ఈ చట్టం స్పష్టం చేస్తున్నది. అయితే, తెలంగాణా ప్రాంతానికి ఇలాంటి చట్టం లేనందున ఆంధ్ర ప్రాంతంలోని నిబంధనలు యిక్కడ కూడా వర్తింపజేయాలని యిప్పుడు నిర్ణయించి ఈ బిల్లును సిద్ధపరచారు.

నేడు ప్రదర్శింపబడుచున్నది!
మద్రాసు సన్ & సెలెక్టులలో
విజయావారి
మాయా బజారు
(తెలుగు)
ఎన్. టి. రామారావు, నాగేశ్వర రావు, ఎస్.వి. రంగారావు, రేలంగి, సావిత్రి
నటించిన చిత్రము

# సంగ్రహ ప్రకటనలు

**కావలెను**

జంపకానాలకు, రంగు వెలవని దుప్పట్లకు కమిషన్ పద్ధతిమీద ఆర్డర్లు సేకరించుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. ధారాళమైన షరతులు.

వివరములకు: **KUMARESAN TEXTILES, P.B. No. 61. Bhavani.**

**ప్రకటన**

ఉద్యోగం లేకపోతే పరిశ్రమలు ప్రారంభించండి. 100 జపనీస్ చిన్న రకం కుటీర పరిశ్రమల పుస్తకం చదవండి. రు. 8/-
**K. Manubhai & Co., Anand (Kd.)**

**నోటిఫికేషన్**

**చీరాల మునిసిపాలిటీ**

క్రొత్తగా నిర్మింపబడి పూర్తి కాబడిన చీరాల మార్కెట్టులోని స్టాల్సు అనగా 12 గదులు విడివిడిగా 5—2—58 తేది బుధవారం సాయంత్రం 3—30 గంటల నుండి చీరాల మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా ఆడ్డి వేలము వేయబడును. సదరు వేలము అక్రమిత తేదీ లగాయతు మూడు సంవత్సరముల కాలమునకు పూర్తియగు కాలమునకు అని తెలియజేయుడమైనది. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

యస్. పి. రంగనాయకులు,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు, చీరాల.

**వేలం నోటీసు**

తొట్లవల్లూరు పంచాయితీ ఏరియాలోని రోజా వారీ మార్కెట్టులోనున్నా, బస్సు స్టాండు పబ్లిక్ పార్కింగ్ ప్రదేశములలోనున్నా, పశువధ శాలలోనున్నా 1958—59 సం. నకు పన్ను వసూలు చేసుకొనే హక్కును 10-2-58 తేదీన ఉదయం 11 గంటల నుండి తొట్లవల్లూరు పంచాయితీ ఆఫీసువద్ద సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని, వారిచే అధికారము పొందిన వారివల్ల గాని బహిరంగ వేలం జరుపబడునని ఇందుమూలముగా తెలియపరచుటైనది. పాట షరతులు వగైరా పంచాయితీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

కె. గోపాలరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
తొట్లవల్లూరు. 30—1—58.

**నోటీసు**

శ్రీకాకుళం జిల్లాబోర్డు యాజమాన్యములో యున్న ప్రాథమిక పాఠశాలలకు అవసరమైన యీ దిగువ పేర్కొనబడిన సామగ్రి సప్లయి చేయుటకు టెండర్లు 12—2—58 తేది సాయంకాలం 4 గంటలకు లోపుగా పంపుకొనవలెను. ఆ రోజున 4—30 గం. లకు సదరు టెండర్లు తెరువబడును.

200—ఆఫీసు కుర్చీలు—స్టాండర్డు కొలతలు కాళ్ల కొలతలు 2"×2"
50—టీచర్ల పెట్టెలు—2'—0" పొడవు, 1'—6" వెడల్పు, 1'—6" ఎత్తు.
150—నల్లబల్లలు (బ్లాక్‌బోర్డులు) స్టాండులు లేకుండా 4'—0" ఎత్తు, 2'—6" వెడల్పు, 0—6" దళసరి.
150—అలారం గడియారములు 3½" డయల్.
300—ఆలిమరు 2"—తాళంకప్పలు (చెవులతో సహా).

టెండరు షరతులు, తదితర విషయములు శ్రీకాకుళంజిల్లా బోర్డు ఆఫీసునకు వ్రాసిగాని, స్వయముగా వచ్చి గాని పొందవచ్చును.

(సం) కె. నరసింహరాజా,
పర్సనల్ అసిస్టెంటు స్పెషలాఫీసరు వారి తరపున, జిల్లాబోర్డు ఆఫీసు, శ్రీకాకుళం.

**1958 ఫిబ్రవరి 3, సోమవారం**
**హేమలంబనామ సంవత్సర**
**మాఘ శుద్ధ చతుర్దశి**
చతుర్దశి సా॥ 4-32 గంటలవరకు
పునర్వసు ఉ॥ 7-27 గంటలవరకు
పుష్యమి తె॥ 5-19 గంటలవరకు
వర్జ్యం: ప॥ 2-45 నుంచి 4-13 గం॥వరకు

# మంత్రి శ్రీ భగవంతరావు

## కృష్ణాజిల్లాలో వారం రోజుల పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 2—ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు ఫిబ్రవరి రెండవ తేదీన కాకినాడనుంచి కారులో బయలుదేరి విజయవాడవచ్చి, ఎనిమిదవ తేదీ వరకు కృష్ణాజిల్లాలో పర్యటిస్తారు. మచిలీపట్టణం, మాజేరు, చల్లపల్లి, కప్తానుపాలెం, పులిగడ్డ, అశ్వారావుపాలెం, నాగాయిలంక, గణపేశ్వరపురం, నంగిగెడ్డ, కొక్కిలిగడ్డ, కోడూరు, కూచిపూడి, కోసూరు, కాజ, గూడూరు, పెడన, మంజులూరు, బంటుమిల్లి, పల్లేశ్వరం, తుమ్మిడి, వడాలి, కైకలూరు వెళ్లి ఎనిమిదవ తేదీకి విజయవాడ చేరుతారు.

# ఉద్యోగులు

హైదరాబాద్, జనవరి 29— మెదక్‌లో ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎం. మెహిదీకి 60 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

హైదరాబాద్‌లో అసిస్టెంట్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీ భూమారావు వరంగల్లులో ఎక్సయిజ్ సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు.

శ్రీ వి.కె. బవాసుంచి పరిశ్రమలు, వాణిజ్యంశాఖ అడిషనల్ డైరెక్టర్, కంట్రోల్ వస్తువుల డైరెక్టర్ పదవులను శ్రీ సయ్యద్ అహమ్మద్ స్వీకరించారు.

పార్వతీపురంలో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ జి. రాజారావు శ్రీకాకుళంలో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ పదవిని పుల్ అడిషనల్ చార్జిగా నిర్వహిస్తారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఎం. గోపీనాథరావు శ్రీకాకుళం కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి స్పెషల్ ఆఫీసర్‌గా నియమించబడ్డారు.

# యూనివర్శిటీ చట్టాల సవరణ

## పరిశీలక సంఘం చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1—విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పట్టాభి రామారావుగారి అధ్యక్షతను నియమించిన ఉస్మానియా ఛార్టరు పరిశీలక సంఘం మూడు రోజుల సమావేశం నేటితొ ఉదయంతో సమాప్తమైంది. ఉస్మానియా యూనివర్శిటీ చట్టానికి, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ చట్టానికి జరగవలసిన కొన్ని సవరణలను గురించి వీరు పరిశీలనలు పూర్తి జేశారు.

ఉస్మానియా యూనివర్శిటీ ఛార్టరు సవరించి, మిగిలిన రెండు యూనివర్శిటీలతోను సమానస్థాయిలో దానిని వుంచడానికి చేయవలసిన ఏర్పాట్లు కోసం ఆదిలో ఈ సంఘాన్ని ఉద్దేశించారు. అయితే ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీల నిర్వహణలో పొందిన అనుభవందృష్ట్యా వాని చట్టాలను కూడా సవరించవలసిన అవసరం కనిపించిందట. అందువల్లనే ఈ సంఘంలో ప్రాతినిధ్యాన్ని పెంచారు. ఆంధ్రా యూనివర్శిటీ నుంచి మాజీ వైస్—ఛాన్సలర్ శ్రీ లక్కరాజు సుబ్బారావుగారిని, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ నుంచి శ్రీ ఓ. చిన్నపురెడ్డిగారిని ఈ సంఘంలో సభ్యులుగా చేర్చుకున్నారు.

ఇలా ఈ సంఘంలో మొత్తం సభ్యులు 12 మంది నేటి సమావేశానికి హాజరయ్యారు. వారి పేర్లివి:—శ్రీయుతులు పట్టాభి రామారావు, కె. వి. రంగారెడ్డి, జె. వి. నరసింగరావు, గోపాలరెడ్డిగార్లు (మంత్రులు), వి. ఎస్. కృష్ణ, యస్. గోవిందరాజులు నాయుడు, డి. ఎస్. రెడ్డిగార్లు (వైస్—ఛాన్సలర్లు), డాక్టర్ ఎస్. రామలాల్ (విద్యాశాఖ డైరెక్టర్), శ్రీ గ్విన్ (విద్యాశాఖ కార్యదర్శి), పద్మభూషణ మాటపాటి హనుమంతరావుగారు శ్రీ లక్కరాజు సుబ్బారావుగారు శ్రీ ఓ. చిన్నపురెడ్డిగార్లు.

నేటి సమావేశం పూర్తి కాగానే విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు ఆంధ్రప్రభ విలేకరితో మాట్లాడుతూ, తుది నిర్ణయాలు రూపొందించడానికిగాను ఈ సంఘం మరొకదఫా సమావేశం కాగలదన్నారు.

# కేరళ మంత్రివర్గం వైఫల్యం

## పరిపాలక యంత్రాన్ని అభివృద్ధి చేయలేకపోయిందని కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఆమోదం

కాలికట్, ఫిబ్రవరి 2—కేరళ మంత్రివర్గం ముఖ్యమైన లోపం ఆది పరిపాలకయంత్రం సామర్థ్యాన్ని అభివృద్ధిచేయజాలక పోవడమేనని కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎన్. నాయర్ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నాడు.

ఇటీవల జరిగిన కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో మంత్రులతో సహా అందరూ పరిపాలక యంత్రం సామర్థ్యాన్ని మంత్రివర్గం అభివృద్ధి చేయజాలక పోయిందన్న అభిప్రాయాన్ని వెల్లడించారని కూడా ఆయన అన్నాడు.

పరిపాలనా నిర్వహణ సంస్కరణల కమిటీ కార్యక్రమం పూర్తి కాగానే ఈ సమస్యను గురించి తీవ్రంగా పరిశీలించ డానికి కేరళ ప్రభుత్వానికి అవకాశం చేకూర గలదని కూడా శ్రీ నాయర్ అన్నాడు.

భూస్వామ్య సంస్కరణలకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడమే కేరళ మంత్రివర్గాన్ని ప్రస్తుతం ఎదుర్కొన్న ప్రధాన సమస్యయని, ఈ సమస్య విషయంలో ప్రతి పక్షాలకు ప్రాథమికంగా లక్ష్యాలూ అంటూ ఏమైనా వుంటే, ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వంతో సహకరించగలవని ఆశించ బ డు తు న్న న ని కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అన్నాడు.

ఒక ప్రశ్నకు శ్రీ నాయర్ సమాధానం చెబుతూ మంత్రివర్గ పునర్నిర్మాణ ప్రశక్తి రానే రాదని అన్నాడు.

ఇక పోతే మిగతా విషయాలన్నింటిలోను గత పది మాసాలలోను కేరళ మంత్రివర్గం అనేక విజయాలు సాధించిందని శ్రీ నాయర్ అన్నాడు.

కేరళకమ్యూనిస్టు పార్టీ సమావేశం ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్నది. అమృతసర్‌లో ఏప్రిల్‌లో జరుగనున్న ప్రత్యేక పార్టీ మహాసభకు ప్రతిపాదింపబడవలసిన అంశాలు ప్రస్తుతం యిక్కడ చర్చింపబడుతున్నవి.

పార్టీ నియమావళికి లోగడ ప్రతిపాదింపబడిన సవరణలను ఆమోదించాలని కూడా సభ్యులలో చాలా మంది అభిప్రాయ పడ్డారు.

కాలా—పుల్లి బందిపోటు జట్టును పోలీసులు హతమార్చడంతో బందిపోటుదారులకు గురియవుతున్న మధ్యప్రదేశ్‌లోని భింద్, మోర్నియా జిల్లాల ప్రజలలో ఆత్మ విశ్వాసం పెరిగిందని ఆ రాష్ట్రం ముఖ్యమంత్రి డాక్టర్ కట్జూ భోపాల్‌లో అన్నారు.

# అమెరికా ఉపగ్రహం

(1 వ పేజీ తరువాయి)

సిస్తున్నానని మాస్కో ప్లానెటేరియం సలహాదారు శ్రీ వైటారీ బ్రాన్‌స్టెన్ తెలియజేశాడు.

త్వరలోనే రష్యా మరొక కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి పంపబోతున్నదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఈయన విశదంచేశాడు. కాని, సరిగా ఏ తేదీని పంపబోతున్నదీ తాను తెల్పజాలనని అన్నాడు.

## లక్నోలో రేడియో సంకేత ధ్వనులు వినిపించినవట

లక్నో, ఫిబ్రవరి 1—అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం పంపుతున్న రేడియో సంకేత ధ్వనులను యు. పి. పోలీసు రేడియో శాఖలోని పరిశోధన సెక్షన్‌కు చెందిన రేడియో ఆఫీసర్ శ్రీ సి. పి. జోషీ నేటిరాత్రి 10-47 గంటలకు విన్నారు.

ఈ సంకేత ధ్వని 108 మెగాసైకిల్స్‌పై ఎడతెగకుండా ఆరు నిమిషాలసేపు వినిపించిందని ఆయన విశదం చేశారు.

## ప్రధాని మాక్మిలన్ సందేశం

బ్రిస్బేన్, ఫిబ్రవరి 1—కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి జయప్రదంగా పంపినందుకు అమెరికాను అభినందిస్తూ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు ఒక సందేశం పంపించాడు.

తూర్పు ఆస్ట్రేలియాలోని నూశా నుంచి పంపిన ఈ సందేశంలో "విజ్ఞానశాస్త్ర రంగంలో అమెరికా ఈ ఘనవిజయాన్ని సాధించినందుకు నేను నిజంగా ఎంతో సంతోషిస్తున్నా"నని ఆయన పేర్కొన్నాడు.

ఈలోగా, బ్రిటన్‌లోని శాస్త్రజ్ఞులు ఈ అమెరికన్ "ఎక్స్‌ప్లోరర్"ను టెలిస్కోప్‌లతో చూడడానికి ఎట్టి ఏర్పాటులు చేయడంలేదు. జోడ్రెల్ బ్యాంక్‌లో గల బ్రహ్మాండమైన రేడియో టెలిస్కోప్ నిర్వహణాధికారి ప్రొఫెసర్ లొవెల్ తాను ఆ టెలిస్కోప్‌ను ఈ క్రొత్త కృత్రిమ ఉపగ్రహం పరిభ్రమణాన్ని కనిపెట్టడానికి వినియోగించుకొన దల్చలేదని, రోదసిలో కృత్రిమ ఉపగ్రహాల గమనాన్ని కనిపెట్టడానికి అమెరికన్‌లకు సమగ్రమైన యంత్రాలు కలవని తెలియజేశాడు.

## సంకేత ధ్వనులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 1— శనివారం నాటి వేకువజామున 4-45 గంటలకు (గ్రీన్విచ్ కాలమానం) తన ఇంజనీర్లు క్రొత్త రేడియో సంకేత ధ్వనులను విన్నారనీ, అవి తొలి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహంనుంచి ప్రసారితమైనట్టు తోస్తున్నదని రేడియో కార్పొరేషన్ ఆఫ్ అమెరికా (ఆర్. సి. ఏ.) నేడు ప్రకటించింది.

తన రేడియో శ్రోతృకేంద్రాలలో ఒకటి నేడు తొలి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహంనుంచి వస్తున్న సంకేత ధ్వనులను విన్నట్టు టోకియోలో జాపనీస్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ ధ్వనులు దాదాపు ఒక గంట యాభై మూడేసి నిమిషాల కొకసారి చొప్పున 108 మెగా సైకిల్స్‌పైన, 108.03 మెగాసైకిల్స్‌పైన కూడా వినిపించినట్టు ఈ ప్రకటనలో వివరించబడింది.

# చంద్రుని చుట్టూ రాకెట్ ప్రదక్షిణాలు

## 25 ఏళ్లలో సంభవమట

లండన్, జనవరి 30—చంద్రమండలంపై దిగకుండా దానిచుట్టూ రేడియో తరంగబోదితములైన రాకెట్లు ప్రదక్షిణాలు చేయడం 25 సంవత్సరాలలో సాధ్యం కావచ్చునని ప్రముఖ బ్రిటిష్ రాకెట్ ఇంజన్ నిర్మాణ నిపుణుడు శ్రీ ఏ. వి. క్లీవర్ నేడిక్కడ ప్రచురించబడిన ఒక గ్రంథంలో జోస్యం చెప్పాడు.

ఈ శతాబ్దాంతంలో చంద్రమండలానికి, ఇతర గ్రహాలకు మానవుని తొలి యాత్రలు ప్రారంభం కావచ్చునని "ప్రాజెక్టు శాటలైట్" అనే గ్రంథంలో ఈయన పేర్కొన్నాడు.

చంద్ర మండలాన్ని చేరడానికి అయిదు రోజులు, అంగారక గ్రహాన్ని చేరడానికి 250 రోజులు, శుక్రగ్రహాన్ని చేరడానికి 150 రోజులు పట్టవచ్చుననీ ఆయన సూచించారు.

# రోదసిపై ఆధిపత్య సమస్య

## సమితి అధ్యక్షుడు ఒక సమావేశం ఏర్పాటు చేస్తాడట

న్యూయార్క్, జనవరి 31—రోదసిపై ఆధిపత్య సమస్య గురించి చర్చించడానికి రెండు మూడు నెలలలో మిత్రరాజ్య సమితి సమావేశం జరుపబడునని సమితి అధ్యక్షుడు సర్ లెస్లీ మన్రో నేటిరాత్రి ఒక గోష్ఠిలో సూచించాడు.

మొదటి సమితిలో సభ్యత్వం కల రాజ్యాల రాజకీయవేత్తల, శాస్త్రజ్ఞులసమావేశం ఏర్పాటు చేయడం తన అభిమతమని ఆయన చెప్పాడు.

ఇట్టి సమావేశం జరగడానికి బ్రిటిష్, అమెరికన్, సోవియెట్ రాజకీయ వేత్తల సహకారం అవసరమని సర్ లెస్లీ వ్యాకుచ్చాడు.

సెప్టెంబర్ 16 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఆయుధ విసర్జన సమస్య, చర్చకు రాగలదని ఆయన అన్నాడు.

# గ్రోమికోతో పోలిష్ విదేశాంగ మంత్రి చర్చ

## యూరప్‌లో అణ్వస్త్ర నిషిద్ధ మండల స్థాపన సూచనపై

లండన్, ఫిబ్రవరి 1—మధ్య యూరప్‌లో ఒక అణ్వస్త్ర నిషిద్ధ మండలం ఏర్పాటు చేయబడాలనే పోలెండ్ ప్రతిపాదనను గురించి సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోతో సంభాషణలకై పోలిష్ విదేశాంగ మంత్రి శ్రీ ఆడం రపాకి మాస్కోకువచ్చినట్టు నేడు మాస్కో రేడియో వెల్లడించింది.

నేటితో వీరి ఉభయుల మధ్య చర్చలు పరిసమాప్తమైనవనీ, వీరు మరికొన్ని ముఖ్య అంతర్జాతీయ సమస్యలను గురించి కూడా చర్చించారనీ ఈ రేడియో వివరించింది.

పోలెండ్, చెకోస్లోవాకియా, తూర్పు, పశ్చిమ జర్మనీలను ఒక మండలంగా ఏర్పరచి దానిలో అణ్వస్త్రాలనునిల్పచేయడాన్నినిషేధించాలనిపోలిష్ ప్రణాళికలో సూచించబడిన సంగతి పాఠకులకు విదితమే.

# ప్రస్తుతపు బర్మా వైదేశిక నీతి - పార్టీ ఆమోదం

## బర్మా ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి అధ్యక్షుడుగా తిరిగి ఉ నును ఎన్నిక

రంగూన్, ఫిబ్రవరి 1—బర్మాలోని ప్రభుత్వ పక్షమైన ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి ప్రధాని ఉ నును నేటి మండలి మహాసభలో తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకొంది.

ఈ పదవికి మరెవరి పేరు ప్రతిపాదించబడలేదు.

ఫాసిస్టు వ్యతిరేక ప్రజా మండలి కాంగ్రెస్ ఏ అగ్రరాజ్యాల కూటంలో చేరక, అన్ని దేశాలతోను స్నేహపూర్వక సంబంధాలు పెట్టుకొని, పంచశీల ప్రాతిపదికగా శాంతియుత సహజీవనం నెరపే ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

విదేశాంగ విధానంపై ఒక తీర్మానాన్ని కాంగ్రెస్ ఆమోదిస్తూ స్వయంగాను రాయబారుల స్థాయిని, ముఖ్యులైన రాజకీయ నాయకులతోను సమావేశాలు జరిపించడం ద్వారా ప్రపంచ శాంతికి కృషి చెయ్యవలసిందని బర్మీస్ ప్రభుత్వాన్ని కోరింది.

ప్రపంచంలో ఎక్కడ, ఏ రూపంలో వున్నా కలోనియలిజం నిర్మూలించబడవలసిందే అని కూడా తీర్మానం అన్నది.

మరొక తీర్మానంలో ప్రభుత్వానికి లొంగిపోయిన విప్లవకారులను అభినందిస్తూ మిగిలిన వారిని కూడా ఆదేవిధంగా లొంగిపోవలసిందని సిఫారసు చేసింది.

శ్రీ ఉ ను నాయకత్వంలోని ప్రభుత్వం, ఫాసిస్టు వ్యతిరేక ప్రజా మండలి తమ దృష్టిలో వుంచుకో దగు ఆరు సూత్రాలను నిర్ణయిస్తూ ఆవి వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం, సమావేశ స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యం, నిర్నిబంధమైన ఎన్నికల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకొనే స్వాతంత్ర్యం న్యాయం లభించగల స్వాతంత్ర్యము అని వివరిస్తూ యివి దేశంలో ప్రజాస్వామికాభివృద్ధికి దారితీయగలవని పేర్కొన్నారు.

మండలి సభ్యులు ప్రజాస్వామిక సిద్ధాంతాలను అక్షరాలా పాటించాలని, ఒకరి యిష్టా యిష్టాలు యితరులపై విధించబడరాదని కూడా సమావేశం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

హైదరాబాద్, జనవరి 31—సికింద్రాబాద్ సోషలిస్టు పార్టీవారు, ఇంగ్లీషు భాషను ప్రజలు ఉపయోగించడాన్ని నివారించడానికి సోషలిస్టు పార్టీ చేస్తున్న ప్రయత్నాలకు సి. ఐ. డి. పోలీసులు అడ్డువస్తున్నారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రికి లేఖ వ్రాశారు. సైను బోర్డుల నుంచి ఇంగ్లీషు పేర్లు తుడిచివేయాలని సోషలిస్టు వలంటీర్లు యిక్కడ ప్రచారం చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే.

# ఆంధ్ర నాయకుని అస్తమయం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ బులుసు చేసినంత మహత్తర త్యాగాలు మరెవ్వరూ చేయలేదు. ఆయన తన సర్వస్వాన్ని చివరకు తనకు గల ఒకేఒక కుమారుని కూడా కోల్పోయారు. ఆయన మహాధైర్యశాలి. చైతన్యవంతమైన మూర్తి. ఆయన స్థానాన్ని మరెవ్వరూ భర్తీ చేయులేరు.''

# ఆంధ్రులలో యోధాన యోధుడు

## మాజీ మంత్రి శ్రీ కె. భాష్యం జోహార్లు

మద్రాసు, ఫిబ్రవరి 2—ఉమ్మడి మద్రాసు మాజీమంత్రి శ్రీ కె. భాష్యంగారు శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణవార్త విన్న వెంటనే తన విచారాన్ని వ్యక్తం చేస్తూ ఇలా అన్నారు:

"ఆంధ్రదేశ భక్తులలో, యోధనయోధుడు, సంపూర్ణ స్వతంత్రుడు శ్రీ బులుసు సాంబమూర్తిగారు. స్వాతంత్ర్యోద్యమంలో పోలీసులు ఆయనను దారుణంగా లాఠీచార్జి చేసినా ఆయనే చివరకు నెగ్గారు. ఆ నాటి యువక సత్యాగ్రహులకు ఆయన వీరుడుగా కానవచ్చేవారు.

"1942 లో వెల్లూరు జైలులో ఆయనను నేను కలుసుకున్నాను. జైలు జీవితంలో కూడా ఆయన ప్రశాంతంగా వుండేవారు. ముఖవర్చస్సు ఎంతమాత్రం తగ్గలేదు. అదే వారిలో ప్రత్యేకమైన ఆకర్షణగా వుండేది. జీవితంపట్ల ఆయనకు గల దృక్పథం అలా వ్యక్తమయ్యేది.

"మద్రాసు అసెంబ్లీ స్పీకర్‌గా వున్నప్పుడు ఆయన పెక్కు సంస్కరణలు ప్రవేశపెట్టడానికి ప్రయత్నించారు. ఖద్దరుపంచి కట్టి, పైపంచి కప్పుకొని స్పీకర్ పీఠాన్ని స్వీకరించడంలో కూడా ఆయన పూర్వపు అధికార లాంఛనాలను ధిక్కరించారు. ఏ విధంగా చూచినా ఆయన నిర్వహించిన స్పీకర్ పదవి చిరస్మరణీయమైనది. రాజాజీ నాయకత్వాన కాంగ్రెసు ప్రభుత్వం నడుస్తున్నప్పటికి స్పీకర్‌గా శ్రీ సాంబమూర్తిగారు తనస్వతంత్ర శక్తిని నిలబెట్టుకొన్నారు. స్వాతంత్ర్య యోధుడుగా ఆయన చిరస్మరణీయుడు.''

## చెన్నపురి ఆంధ్ర మహాసభ

మద్రాసు, ఫిబ్రవరి 2—శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాప సూచకంగా నేడు, రేపు కూడా చెన్నపురి ఆంధ్ర మహాసభ కార్యాలయం మూసివేయబడింది.

# "శిఖరాగ్ర చర్చలకు ఇదే తగుతరుణం"

## సిరోకీ-భండారనాయకే ప్రకటన

కొలంబో, ఫిబ్రవరి 1—అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి ఇక జాగ్గు చెయ్యకుండా అత్యంత ఉన్నత స్థాయిని శిఖరాగ్ర సమావేశం జరగడానికి తగు తరుణం యిదేనని చెకొస్లోవాకియా ప్రధాని శ్రీ సిరోకీ, లంక ప్రధాని శ్రీ భండారనాయకే కలిసి నేడిక్కడ చేసిన సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశారు.

అగ్రరాజ్యాలు యాటంబాంబులను, హైడ్రోజన్ బాంబులను పోటీపడి నిర్మించి నిల్వ చేస్తున్నందుకు ఆందోళన ప్రకటిస్తూ, ప్రపంచంలో సమస్త దేశాల శ్రేయస్సు దృష్ట్యా ముందు ఈ అణ్వస్త్రాల పాటవ పరీక్షలు వెంటనే విరమించబడడం, పిమ్మట వాటి ఉత్పత్తి వినియోగాలను నిషేధిస్తూ ఒడంబడిక జరగడం అత్యంత అవసరమని ఈ యిద్దరు నాయకులు నేటి ప్రకటనలో పేర్కొన్నారు.

పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నందుకు కూడా వీరు ఆందోళన ప్రకటిస్తూ పైవారి జోక్యం లేకుండా తమ భవితవ్యాన్ని స్వయంగా తామే నిర్ణయించుకొనే అవకాశం ఆ ప్రాంత దేశాలకు కలిగించబడాలని వక్కాణించారు. స్వాతంత్ర్య సముపార్జనకై పోరాడుతున్న వలస దేశాల ప్రజల పట్ల వీరు సానుభూతిని వెలిబుచ్చారు. చైనీస్ రిపబ్లిక్‌కు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వ మివ్వబడాలనీ, 1954 నాటి బాండుంగ్ మహాసభలో ప్రతిపాదించబడి ఆమోదించబడిన శాంతియుత సహజీవనాది సూత్రాలను సమస్త దేశాలు ఆచరణలో పెట్టాలనీ విజ్ఞాపన చేశారు.

# ఉత్తరదిశనుంచి రష్యా దురాక్రమణకు ఆటకట్టు

## అమెరికాసహా బాగ్దాద్ సంధి రాజ్యాలు అడ్డుకోగలవని డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 1—ఉత్తర దిశనుంచి సోవియెట్ సాయుధ దురాక్రమణను నిరోధించడానికి ఐదు బాగ్దాద్ సంధి రాజ్యాలు, అమెరికా సమైక్యంగా నిలబడగలవని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు యిక్కడకు అంకారా నుంచి తిరిగి రాగానే అన్నాడు.

బాగ్దాద్ రక్షణ సంధి రాజ్యాల మంత్రుల సమావేశంలో అమెరికన్ పరిశీలకుల జట్టుకు నాయకత్వం వహించిన శ్రీ డల్లెస్ యిక్కడకు తిరిగి రాగానే ఒక ప్రకటన చేస్తూ, బాగ్దాద్ సంధి లక్ష్య ప్రయోజనాలు తనకు ఎక్కువ ప్రోత్సాహం కలిగించినవని, సమావేశం వివరాలను తాను వారాంతంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు తెలియజేయదలచుకొన్నానని అన్నాడు.

బాగ్దాద్ సంధి రాజ్యాల హద్దులను అధిగమించి అరబ్ ప్రాంతాలలో కాలూనడానికి అంతర్జాతీయ కమ్యూనిజం యత్నిస్తున్నదనే సంగతిని కౌన్సిల్ గుర్తించిందని ఆయన అన్నాడు.

ఐసెన్‌హోవర్ సిద్ధాంతం పరంగా అమెరికా ఈ రక్షణ సంధితో సంబంధం పెట్టుకోనడం ఆ రాజ్యాలకు ధైర్య విశ్వాసాలను కలిగించడానికి ఎక్కువగా ఉపకరించగలదనే తాను విశ్వసిస్తున్నానని కూడా ఆయన అన్నాడు.

అమెరికాకు బాగ్దాద్ రక్షణ సంధిలో సభ్యత్వం లేదు. కాని, దాని సైనిక, విద్రోహ చర్యల నివారక, ఆర్థిక వ్యవహారాల సంఘాలలో మటుకు సభ్యత్వం వుంది. ఐసెన్‌హోవర్ సిద్ధాంతం పరంగా కమ్యూనిస్టు దురాక్రమణకు లోబడ్డ ఏ దేశమైనా సహాయం కోరితే అమెరికా చేస్తుంది.

# అమెరికాలో రైతు యువకుల పర్యటన

హైదరాబాద్, జనవరి 31—అమెరికాలోని 4 హెచ్. క్లబ్‌వారి ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న అంతర్జాతీయ రైతు యువకులపర్యటన కార్యక్రమం కింద అమెరికాకు పంపడానికికొందరు రైతు యువకులను, యువతులను ఎన్నిక చేయవలసిపుంటుందని కేంద్ర వ్యవసాయ శాఖవారు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల మీద శ్రద్ధ కలవారిని, వ్యవసాయపు పనులలో పాల్గొనేవారిని ఎన్నికచేసి 1958 ఏప్రిల్‌లో అమెరికాకు పంపుతారు. వా రక్కడ రైతు యువజన సంస్థలనిర్మాణం, ఆ దేశ రైతుల సంగతులు, వ్యవసాయ పద్ధతులు తెలుసుకోనడానికి ఆరు నెలలపాటు కొన్ని అమెరికన్ కుటుంబాలకు అతిథులుగా వుంటారు. ఇండియాకు తిరిగివచ్చిన తరువాత ఇక్కడ గ్రామాలలో అటువంటి సంస్థల నిర్మాణానికి కృషి చేస్తారు.

# హైదరాబాద్‌కు భారత రక్షణ మంత్రి రాక

## కేడెట్లకు సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 2—ఇండియా ప్రభుత్వ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ సైనిక యుద్ధ తంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ కె. ఎస్. తిమ్మయ్యతో కలిసి నేడు భారత వైమానిక దళం విమానంలో కలకత్తా నుంచి నేటి ఉదయం యిక్కడకు వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, యితర మంత్రులు, కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ రక్షణ మంత్రి శ్రీ కె. రఘురామయ్య, గారు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల మేయర్లు శ్రీ కిషన్‌లాల్, ఏ. విశ్వనాథన్ గార్లు విమానాశ్రయం వద్ద కలుసు కున్నారు.

గవర్నర్‌కు ప్రతినిధిగా ఆయన సైనిక కార్యదర్శి వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, కేంద్ర డిప్యూటీ రక్షణమంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోశాధికారి శ్రీ కె. రఘురామయ్యగారు శ్రీ మీనన్‌కు పూలదండలు వేశారు.

వైమానిక దళం నుంచి శ్రీ మీనన్ సైనిక వందనం స్వీకరించారు.

ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ 12 వ సర్కిల్ నేషనల్ కేడెట్ కోర్, ఆక్సిలియరీ కేడెట్ దళాలలోని బాలబాలికలు జరిపిన విన్యాసాన్ని తిలకించిన మీదట వారి నుద్దేశించి శ్రీ మీనన్ ప్రసంగిస్తూ సంఘీభావాన్ని, సమైక్యతను అలవరచుకో వలసిందన్నారు.

నేషనల్ ఆక్సిలియరీ కేడెట్ దళాల ఏర్పాటుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించినందుకు ప్రశంసించారు.

జనరల్ కె. ఎస్. తిమ్మయ్య ప్రసంగిస్తూ, ఈ దళాల అభివృద్ధి విషయంలో నాటి "ఉద్యోగులు" ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపడం అవసరమన్నారు.

పదివేల మందికి పైగా ప్రజలు, ప్రముఖులు ఈ విన్యాసం చూడడానికి వచ్చారు.

పంజాబ్‌లో రాబీపంట బాగానే వుందని, ఇక్కడినుంచి వాతావరణ పరిస్థితులు చక్కగా వుంటే, ఈ ఏడు బాగా పంట పండగలదని పంజాబ్ వ్యవసాయశాఖా మంత్రి చాండిఘర్‌లో అన్నారు.

# యూరప్‌లో అణ్వస్త్ర నిషిద్ధ మండల స్థాపన

## ప్రతిపాదనకు ప్రధాని నెహ్రూ సమర్థన

బెర్లిన్, ఫిబ్రవరి 1—మధ్య యూరప్‌లో ఒక అణ్వస్త్ర నిషిద్ధ మండలం ఏర్పాటు చేయబడాలనే సూచనను ఇండియా ప్రధాని నెహ్రూ బలపరుస్తున్నట్టు తూర్పు జర్మన్ కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక "న్యూవ్ డ్యూష్‌లెండ్" నేడు ప్రకటించింది. అట్టి మండలం ఏర్పాటు కడకు తూర్పు, పశ్చిమ జర్మనీల ఏకీకరణకు దారితీయ వచ్చునని అంటూ ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ ప్రకటన నొకదానిని ఉల్లేఖించింది.

తూర్పు జర్మన్ కమ్యూనిస్టు ప్రభుత్వం బలపరుస్తున్న ఈ సూచనను పశ్చిమ జర్మనీ త్రోసిపుచ్చింది.

తన విలేకరి కిచ్చిన ఒక ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ అణ్వస్త్ర నిషిద్ధ మండలం ఏర్పాటు శాంతియుతంగా జర్మనీ ఏకీకరణ సాధనకు దోహదం చేయగలదని పేర్కొన్నట్టు ఈ పత్రిక వివరించింది.

శ్రీ నెహ్రూ ఇంకా క్రిందివిధంగా విపులీకరించారట:

'ఈ విషయమై ఒడంబడిక జరిగితే అది తూర్పు, పశ్చిమ జర్మనీల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత తొలగింపుకు తగు చర్య తీసుకోబడడానికి దారితీయగలదనడాని కేమీ సందేహం లేదు.

"ఉభయ జర్మనీల సమాఖ్య ఏర్పాటు అట్టి చర్య కావచ్చు.

"ఇప్పుడు 'శిఖరాగ్ర' సమావేశం జరిగితే తత్ఫలితంగా ఆయుధ విసర్జన సంభాషణలు మరి కొంతకాలం పాటు సాగగల అవకాశం ఏర్పడుతుంది. అట్టి సమావేశానికి తగు ఏర్పాటు చేయడానికి ముందుగా ఇష్టాగోష్ఠి సంభాషణలు జరగడం మంచిదే."

## విదేశాంగమంత్రుల సభ విషయమై బ్రిటన్ వైఖరి

లండన్, ఫిబ్రవరి 1—శిఖరాగ్ర సమావేశం జరగడానికి ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలనే అమెరికా ప్రతిపాదనతో ఇప్పుడు బ్రిటన్ ఏకీభవిస్తున్నదని లండన్ "డెయిలీ ఎక్స్‌ప్రెస్" వాషింగ్టన్ విలేకరి నేడు వ్రాస్తున్నాడు.

శిఖరాగ్ర సంభాషణలకు తగు ఏర్పాటులన్నీ ముందుగా రాయబారి కార్యాలయాల ద్వారా జరగాలని బ్రిటన్ కోరుతున్నదని ఈ పత్రిక వివరించింది.

మధ్య యూరప్‌లో ఒక అణ్వస్త్ర నిషిద్ధ మండలం ఏర్పాటు జరగాలనే పోలిష్ ప్రతిపాదన ఆమోదించబడగల పక్షంలో, అమెరికా యూరప్‌లోని తన సేనలను ఉపసంహరించుకొనగలదనీ, తన సేనలకు అణ్వస్త్రాల సప్లయి నిషేధించబడినప్పుడు ఇక పశ్చిమ జర్మనీలో తన సేనలను, విమాన దళాలను నిల్పివుంచే ఉద్దేశం అమెరికా ప్రభుత్వానికి లేదనీ "డెయిలీ ఎక్స్‌ప్రెస్" పేర్కొన్నది.

# ముంద్రాపై నమ్మక ద్రోహం నేరారోపణ

## కలకత్తాలో విచారణ

కలకత్తా, జనవరి 30—యఫ్. సి. ఆస్లర్ కంపెనీ డైరెక్టర్ హరిదాస్ ముంద్రా, మరొక నలుగురిపైన, ఆ కంపెనీ మేనేజింగ్ ఏజెన్సీ అయిన యస్.బి. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కంపెనీపైన నమ్మకద్రోహం నేరారోపణ జరుగగా ఈ కేసు నేడు కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో విచారణకు వచ్చింది.

ఆస్లర్ కంపెనీ వాటాలు 9,500 వరకు 95,000 రూపాయలు పెట్టి తాము మోసగించబడినామని భారతనిధి లిమిటెడ్ వారు కేసు పెట్టారు.

ఈ పిటీషన్‌ల దర్యాప్తుకై కలకత్తా పోలీసు డిటెక్టివ్ డిపార్టుమెంట్‌కు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు పంపుతూ ఫిబ్రవరి 13 వ తేదీకి రిపోర్టు పంపించవలసిందిగా ఉత్తరువు జారీ చేశారు.

భారతనిధితరఫున శ్రీ దుజారీ ఫిర్యాదుచేస్తూ, ఆస్లర్ కంపెనీకి చెందిన 12,000 ఆర్డినరీ వాటాలు పది రూపాయల చొప్పున తాము ఖరీదు చేసి, ఆ వాటాలను భారతనిధి పేర రిజిస్టరు చేయించవలసిందిగా కోరుతూ తాము పంపినామని, వాటాలతోపాటు ట్రాన్స్‌ఫర్ దస్తావేజును కూడా పంపినామని, దీనితోపాటు ఒకఉత్తరంకూడా వ్రాసినామని ఫిర్యాదులో పేర్కొనబడింది.

ఆ తరువాత అనేకసార్లు తాము లేఖలు వ్రాయగా, సెప్టెంబరులో 2,500 వాటాలు మాత్రమే భారతనిధి పేరుతో రిజిస్టరు చేయబడినవని, మిగతా 9,500 వాటాలు దుర్వినియోగం చేయబడినవని కూడా ఫిర్యాదులో వివరించబడింది. ఈ వాటాల ధర 95,000 రూపాయలు.

పశ్చిమ బెంగాల్ కంపెనీల రిజిస్ట్రారు ఫిర్యాదు చేయగా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుముంద్రాకు, ఆస్లర్ కంపెనీ డైరెక్టర్లకు నోటీసులు జారీ చేశారు.

1956 లో కంపెనీ జనరల్ మీటింగును వీరు జరపలేదని ఆరోపించబడింది. ఈ కంపెనీకి 1956 సంవత్సరంనాటి రిటరన్‌కు కంపెనీల రిజిస్ట్రారుకు పంపలేదని కూడా ఫిర్యాదు చేయబడింది. ఈ కేసు విచారణ ఫిబ్రవరి 13 వ తేదీకి వాయిదా వేయబడింది.

# బీహార్ గ్రామాల్లో బందిపోటుల దోపిడీలు

గయ, ఫిబ్రవరి 1—గత గురువారం రాత్రి నవాదా సబ్ డివిజన్‌లోని ఇత్వాక్వా గ్రామంలోని అమిత ధనవంతుడైన ఒక వర్తకుని ఇంటిపై 20 మందిగల బందిపోటుల జట్టు దాడిచేసి, తనను ప్రతిఘటించిన గ్రామస్థులను బెదరించడానికి తుపాకులు కాల్చగా ఒక స్త్రీతో సహా నలుగురికి తుపాకి తూటాల దెబ్బలు తగిలినవని ఇక్కడికి చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది. రెండు రోజుల తర్వాత అదే సబ్ డివిజన్‌లోవున్న నజారిథా గ్రామంలోని భాగ్యవంతుని ఇంటిని దోచుకొన్న ఈ బందిపోటుల జట్టు ఇద్దరు గ్రామస్థులను కాల్చివేసింది. ఇత్వాక్వా గ్రామంలో జరిగిన దోపిడీ సందర్భంలో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

# 100 మంది బాల బాలికలకు గాయాలు

## బొంబాయిలో గ్యాలరీ కూలిపోగా

బొంబాయి, ఫిబ్రవరి 1—ఇండియా—చైనా సుహృద్భావక సంఘం ఆధ్వర్యాన నేడిక్కడ ఏర్పాటు చేయబడిన బొమ్మలాట ప్రదర్శనంలో గ్యాలరీ కూలిపోగా దాదాపు 100 మంది బాలబాలికలు గాయపడ్డారు.

బొమ్మలాటను చూడ్డానికి వచ్చిన బాలబాలికలు దాదాపు 800 మంది దాకా ఈ గ్యాలరీపై కూర్చొని వుండగా, అది కూలిపోయింది.

గాయపడినవారిని మూడు ఆస్పత్రులలో చేర్చారు. అక్కడికి వెళ్లి విచారించగా 20 మంది ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని, వీరిలో చాలామందికి చేతులూ, కాళ్లూ విరిగినవని, దాదాపు 60 మందికి చిన్నచిన్న గాయాలు తగులగా వారికి ఔట్ పేషెంట్లుగా చికిత్స చేయబడుతున్నదని తెలిసింది. మిగతావారు ప్రదర్శనం వద్దనే ప్రథమ చికిత్స చేయించుకుని తమ తమ ఇళ్లకు వెళ్లిపోయారు.

9 అంతస్థులుగా కట్టబడిన ఈ గ్యాలరీ ఇంకొక అయిదు నిమిషాలకు బొమ్మలాట ప్రారంభం కానున్న దనగా కూలిపోయింది. అంతటితో బాలబాలికలు ఒకరిమీద మరొకరు తలక్రిందులుగా పడ్డారు. వెంటనే ఇండియా—చైనా సుహృద్భావ సంఘానికి చెందిన వలంటీర్లు, ఆటను చూడ్డానికి వచ్చిన ప్రేక్షకులు గబగబా వెళ్లి పడిన బాలబాలికలను పైకి తీసి ఉపచారాలు చేశారు. ఈలోగా అంబ్యులెన్స్‌లు, పోలీసు వైర్‌లెస్ వ్యాన్‌లు వచ్చి గాయపడినవారిని ఆసుపత్రులకు చేర్చినవి.

అనేకమంది ప్రయివేట్ డాక్టర్లు కూడా ప్రదర్శనశాలలో ప్రథమ చికిత్స చేశారు. ఇండియా—చైనా సుహృద్భావ సంఘం తృతీయ వార్షిక సమావేశం సందర్భంలో ఈ బొమ్మలాట ఏర్పాటు చేయబడింది. ఈ ఆటను చూడ్డానికి ఇండియాలోని చైనా రాయబారి, చైనా ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వశాఖ డిప్యూటీ మంత్రి ఆధ్వర్యాన ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న చైనా ప్రతినిధివర్గ సభ్యులు కూడా వచ్చారు. ఇండియాలోని చైనా రాయబారి డాక్టర్ టెంగ్ సీలింగ్, ఇండియా—చైనా సుహృద్భావ సంఘం అధ్యక్షుడు పండిట్ సుందర్‌లాల్ కలిసి ఆసుపత్రులకు వెళ్లి గాయాలతో అక్కడ చేర్చబడిన బాలబాలికలను చూసి వచ్చారు.

పాట్నాలోని రాజభవన్‌లో ప్రెసిడెంట్ ప్రసాద్‌ను బీహార్ మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు శుక్రవారంనాడు కలుసుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోను పంటలకు సంభవించిన నష్టం వివరాలు తెలియజేశారు.

# క్రీడాలోకం

## జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు ఆంధ్ర టీమ్

### 30 మందికి శిక్షణ

రాజమండ్రి, జనవరి 30—జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో పూర్వాంధ్ర రాష్ట్రం జట్టును నిర్ణయించే సందర్భంలో శిక్షణ నివ్వడానికి తాత్కాలికంగా క్రింది ఆటగాళ్లు ఎన్నుకోబడినట్లు పూర్వాంధ్ర రాష్ట్రఫుట్‌బాల్ ఎసోసియేషన్ అధ్యక్షులు శ్రీ దేవత రామమోహనరావు గారు తెలియజేస్తున్నారు:—

శ్రీయుతులు: పుల్లయ్య, శేషగిరిరావు, అరుల్‌దాస్, హనుమంతరావు, కుప్పుస్వామి, డాము, అప్పలరాజు, రాఘవ, రాజరత్నం, పోతారెడ్డి, తాతారావు, ఆనందరావు, జబ్బార్, సీతారామ్, శంకరం, వాగంటి, శామ్యూల్ కాటన్, మూర్తి, ప్రతాప్, జె. సూర్యారావు, శ్రీ రామమూర్తి, వెంకట రమణరావు, శ్రీ కె. బి. శర్మ, ఆర్. పల్లయ్య, బాబూరావు, ఆరోగ్యవరం, రజాక్, జె. అప్పారావు, ఎస్. అప్పారావు, తాతాలు.

ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి హైదరాబాద్‌లో సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు జరుగుతవి. ఆంధ్ర జట్టు శ్రీ దేవత రామమోహనరావుగారి ఆధ్వర్యంలో ఈ పోటీలకు వెడుతుంది.

## వుయ్యూరులో ఆటల పోటీలు

### చెడుగుడు, చదరంగం, బాడ్మింటన్

వుయ్యూరు, జనవరి 29— శ్రీ మైనేని రామకోటయ్య స్మారక సంక్రాంతి కృష్ణా జిల్లా ఆటల పోటీలు వుయ్యూరు రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన సందర్భంలో చెడుగుడులో విన్నర్సుగా కాటూరు టీమ్, రన్నర్సుగా వుయ్యూర్ టీమ్ బాడ్‌మింటన్‌లో విన్నర్సుగా యలమర్రు టీమ్, రన్నర్సుగా ఈడ్పుగల్లు టీమ్; కేరమ్స్‌లో విన్నర్‌గా యల్. రామమోహనరావు 'గుడివాడ', రన్నర్‌గా యం. వెంకటరత్నం 'గండిగుంట'; చెస్‌లో విన్నర్‌గా టి. సీతారామయ్య 'తెన్నేరు', రన్నర్‌గా వి. జె. కె. మూర్తి 'విజయవాడ'; బ్రిడ్జిలో విన్నర్‌గా వి. నాగేశ్వరరావుటీమ్, రన్నర్‌గా డి. అంజయ్య టీమ్ 'గండిగుంట'; పొటోగ్రఫీ పోటీలలో డి. మోహనరావు 'వుయ్యూరు'; చిత్రలేఖనం పోటీలో పి. సుబ్బారావు (గండిగుంట) వచ్చారు.

పోటీలలో గెలుపొందిన వారందరకూ వుయ్యూరు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ పి.హెచ్. బి. శర్మగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ వెలగపూడి మారుతీరావుగారిచే బహుమతులు అందజేశారు.

## బందరులో ఆటల పోటీలు

బందరు, జనవరి 29—స్థానిక సెకండరీ స్కూల్ ఆటల పోటీలు మైదానంలో నిన్న మధ్యాహ్నం డాక్టర్ పోతరాజు శోభనాచలపతిరావుగారు జాతీయ జెండాను ఎగురవేశారు. స్కూల్ పాలకవర్గ అధ్యక్షులు శ్రీ కాళీపట్నం నరసింహమూర్తిగారు ఆటల జెండాను ఎగురవేసి, ఆటగాండ్ర కవాతు ప్రదర్శనం చూచి వందన స్వీకారం చేశారు.

సీనియర్ విద్యార్థులకు 11, జూనియర్లకు 6, సబ్ జూనియర్లకు 5, సీనియర్ బాలికలకు 5, జూనియర్లకు 5, సబ్ జూనియర్లకు 4, పూర్వ విద్యార్థులకు 2, ఉపాధ్యాయులకు 2 అయిటములు గల్పవు. స్కూల్ సీనియర్, జూనియర్ ఛాంపియన్‌లుగా యం. ఎన్. ఏ. రజ్వీ, పి. వి. నాగేంద్రరావులు నిర్ణయింపబడి వెరియొక వెండి కప్పును బహూకరింపబడ్డారు.

బహుమతి ప్రదానోత్సవానికి స్టేట్ బ్యాంకు స్థానికశాఖ ఏజంటు శ్రీ కోవి సుందరరామయ్యగారు అధ్యక్షత వహించి, విద్యార్థులు కష్టించి పనిచేయడం అలవర్చుకొని విద్యారంగంలోనూ, ఆటలలోనూ కూడా ప్రజ్ఞ సంపాదించి ఉత్తమ పౌరులు కాతగ్గ శిక్షణ పొందాలన్నారు. వారి సతీమణి శ్రీమతి సీతారామమ్మగారు బహుమతులు పంచిపెట్టారు.

హెడ్‌మాస్టర్ శ్రీ కలపటపు సూర్యప్రకాశ రావుగారు వందనాలర్పించారు. (మ. వి.)

# వెంకటగిరి హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ వి. యస్. రామచంద్రయ్యర్ మృతి

వెంకటగిరి టవున్, జనవరి 27—వెంకటగిరి ఆర్. వి. యం. హైస్కూలు హెడ్మాష్టర్ శ్రీ వి. యస్. రామచంద్రయ్యర్ (యం. ఏ. యల్. టి.) నిన్న వుదయం 9 గంటలకు స్వరస్థులైనారు. ఈయన అయిదు సంవత్సరాలు శ్రీ వెంకటగిరి కుమారరాజాగారికి ట్యూటరుగా పని చేశారు. 1947 సంవత్సరంలో ఈ హైస్కూలుకు ప్రధానోపాధ్యాయులుగా నియమింపబడ్డారు.

తదాది ఈయన హైస్కూలును అనేక విధాల అభివృద్ధి చేశారు. స్టేట్సు డైరెక్టరుగా వున్నప్పుడు బియ్యం రేషను రోజులలో టవున్ ప్రజలకు సేవచేశారు. ఈయన హైస్కూలు వుపాధ్యాయుల, పిల్లల ప్రేమ గౌరవాలకు పాత్రులైనారు. ఈయన వయస్సు 49 సంవత్సరాలు.

ఈయన భౌతిక కాయాన్ని ఊరిలోని వందలాది పురప్రముఖులు, పూర్వ విద్యార్థులు కడసారి దర్శనం చేసుకున్నారు. ఈయనకు ముగ్గురు కుమాళ్లు, ముగ్గురు కుమార్తెలు, అన్నదమ్ములు, భార్య, ముదుసలి తల్లి వున్నారు. ఈయన మరణంపట్ల సంతాప సూచకంగా హైస్కూలు, వెంకటగిరిక్లబ్బు, వెంకటగిరి కో—ఆపరేటివ్ సొసైటీ మూసివేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి హైస్కూలు స్టాఫున్ను, పాత విద్యార్థులు, ఐదిసిల్లలు, పురప్రముఖులు సుమారు 600 మంది శ్మశానం వరకు వెళ్లారు.

## కెనడాలో జనరల్ ఎన్నికలు

### మార్చి 31 వ తేదీన జరుగనున్నట్లు ప్రకటన

ఆట్వావా, ఫిబ్రవరి 1— కెనడాలో మార్చి 31 వ తేదీన జనరల్ ఎన్నికలు జరుగగలవని కెనడా ప్రధాని జాన్ డిఫెన్ బేకర్ నేటి రాత్రి ప్రకటించాడు.

కామన్స్‌సభలో ఈ ప్రకటన చేస్తూ, పార్లమెంట్ నేటినుంచి రద్దవుతున్నట్లుగా కూడా ఆయన వెల్లడించాడు. పార్లమెంట్‌లో మైనారిటీ పక్షమైన తన మంత్రివర్గం వ్యవహరించడం దుర్లభంగా వున్నందునే జనరల్ ఎన్నికలు నిర్వహించబడి వున్నవని ఆయన వివరించాడు.

జనరల్ ఎన్నికలు జరుగగలవని ప్రధాని కామన్స్‌లో ప్రకటించడానికి సభలోని అన్ని రాజకీయ పక్షాలకు చెందిన సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

మార్చి 31 వ తేదీన జరిగే ఎన్నికలలో ఏర్పడగల కొత్త పార్లమెంట్ మే 5 వ తేదీన సమావేశం కాగలదనికూడా ఈ ప్రకటనలో కెనడా ప్రధాని వివరించాడు.

## చెకొస్లోవాకియా ప్రధాని తిరుగు ప్రయాణం

కొలంబో, ఫిబ్రవరి 2—చెకొస్లోవాకియా ప్రధాని విలియం సిరోకీ మూడు రోజులపాటు సింహళంలో జరిపిన పర్యటన పూర్తికాగా, నేడు ఇక్కడి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

అక్కడి నుంచి ఆయన స్వదేశానికి తిరిగి వెళ్లగలడు.

విమానాశ్రయంలో సింహళ ప్రధాని శ్రీ భండారనాయకే శ్రీ సిరోకీకి వీడ్కోలు చెప్పారు.


Danish make
G. SCHOU'S
Precision
CRANKSHAFT GRINDERS
Capacity: 60" & 84"
త్వరలో డెలివరి

JAYEMS ENGINEERING CO.
26, Erabalu Chetty Street, MADRAS.
Phone: 55137. Gram: "JAYEMS"
also at: AHMEDABAD, BANGALORE, COIMBATORE, CALCUTTA, NEW DELHI, KANPUR, BOMBAY, NAGPUR, SECUNDERABAD, LUDHIANA, BATALA



వారికి శుభవార్త

...న నిపుణులు శ్రీ కే. ఆర్. ... దిగువ పట్టణములకు వాటి... ట తెల్పిన తేదీలలో విచ్చేసెదరు. వారిని కలుసుకొనండి. ఆయన పరీక్ష చేయుటకు ఆడియోమీటరును, మైకో మరియు లెక్ట్రాన్ శ్రవణ సాధనములతో సహా పూర్తి సాధన సంపత్తిని కలిగి మీకు సరిపోవు సాధనమును అమర్చగలరు.

కాకినాడ - రావ్స్ ఎం. ఎల్. హోం, మెయిన్‌రోడ్. 5, 6-2-58
రాజమండ్రి - శాంతి నివాస్, మెయిన్‌రోడ్. 7, 8-2-58
ఏలూరు - వసంత మహల్, జి. టి. రోడ్. 9, 10-2-58

మోడరన్ రేడియో కంపెనీ
మద్రాసు-10.



ఆగ్నేయ రైల్వే - టెండర్లు

దిగువ సామగ్రికి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి :—

Tender No. CON|COS|1|F2|202|58 for supply of 50 Transmitter Key as per Drag. No. 23626|SE. Tender will be opened at 12 noon on 6-3-'58.

టెండరు ఫారములు (ఇవి ఒకరిని మరొకరికి మార్చుకొనకూడదు.) ఫారము కాపీ 1 కి రు. 2/—ల చొప్పున కలకత్తా—23, గార్డెన్ రీచ్‌లో దిగువ తెల్పినవారి (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) వద్ద నుంచి పొందవచ్చును.

ధరావతు సొమ్ము రు. 300/—లకు ఈ రైల్వే చీఫ్ కాషియరువద్ద నుంచి పొందిన రసీదును, సక్రమమైన ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటును టెండరు ఫారములతో చేర్చి పంపవలెను. ఇవి లేనిచో టెండరు నిరాకరింపబడవచ్చును. దిగువ తెల్పినవారివద్ద రు. 1,000/— పర్మనెంటు డిపాజిట్టు కలిగినవారు మినహాయించబడుదురు.

స్టోర్సు కంట్రోలర్.



కావలెను

భీమిలిపట్నం, చిట్టివలస (విశాఖపట్నం జిల్లా)లలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలను అమ్ముటకు ఏజంటు కావలెను.

గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా, జాగర్లమూడిలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజెంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.


# యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ అవతరణ

### ఈజిప్ట్, సిరియాల ఏకీకరణ ఫలితంగా

కయిరో, ఫిబ్రవరి 1—

ఈజిప్టు, సిరియాలు ఏకం కావడంతో నేడు 2,70,00,000 జనాభాతో "యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్" అవతరించింది. తమ ఉభయదేశాల ఏకీకరణకు సంబంధించిన పత్రాలపై ప్రెసిడెంట్ నాజర్ ప్రెసిడెంట్ షుక్రీ ఎల్ కువాట్లీ నేడు ఈజిప్షియన్ మంత్రివర్గం కార్యాలయమైన ప్రభుత్వభవనంలో సంతకాలు చేశారు.

రిపబ్లిక్‌కు ఒకే పతాకం, ఒకే సైన్యం, ఒకే ప్రభుత్వం, ఒకే ఒక ప్రెసిడెంట్ వుండగలరని ప్రకటించబడగానే, వెలుపల గుమిగూడిన వేలాది ఈజిప్షియన్ ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ఈజిప్టుకు, సిరియాకు సమిష్టి సరిహద్దు లేదు. రెండూ ఇజ్రాయిల్, జోర్డాన్‌ల వల్ల వేరు చెయ్యబడి వున్నవి. రెండు దేశాలలోను ఈజిప్టు శక్తివంతమైనది. సంపన్నమైనది. ఈజిప్టు వైశాల్యం 3,86,000 చతురపు మైళ్లు. జనాభా 2,30,00,000 కు పైన. సిరియా వైశాల్యం 72,000 చతురపు మైళ్లు. జనాభా సుమారు 40,00,000.

సిరియన్, ఈజిప్షియన్ మంత్రులు వెనుక కార్లలో రాగా ప్రెసిడెంట్ నాజర్, ప్రెసిడెంట్ కువాట్లీ పోలీస్ రక్షణ దళాలు వెంట నుండగా ఒక కారులో లిబరేషన్ స్క్వేర్ మీదుగా చరిత్రాత్మకమైన ప్రకటన చేసే నిమిత్తం ప్రభుత్వ భవనానికి వెళుతూ వుంటే దారి పొడుగున బారులు తీరివున్న ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

కయిరో రేడియో నేడు 'అరబ్‌ల మధ్య సమైక్యత కుదరడంతో వారు తమ హుందా, గౌరవాలను తిరిగి పొందారు'' అని పదేపదే బ్రాడ్‌కాస్ట్ చేస్తూవచ్చింది.

యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ అవతరణ ప్రకటనను ప్రెసిడెంట్ కువాట్లీ ప్రభుత్వ భవనం వెలుపల గుమిగూడివున్న వేలాది ప్రజలకు చదివి వినిపించడానికి కయిరో రేడియో అన్నది.

రెండు దేశాల ఏకీకరణకు ఈ క్రింద పేర్కొన్న అయిదు అంశాలు ప్రాతిపదిక:

మొదటిది : సిరియా ఈజిప్టులను ఏకం చేసి, యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ అనే పేరుతో వ్యవహరించాలి.

రెండవది : రిపబ్లిక్‌కు ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పాటు చెయ్యబడాలి.

మూడవది : రిపబ్లిక్‌కు ఒకే జెండా, సైన్యం, ప్రభుత్వం, ఒకే ప్రెసిడెంటు వుంటారు.

నాలుగవది : యూనియన్ ప్రధాన లక్ష్యాలపై ప్రెసిడెంట్ నాజర్ ఫిబ్రవరి అయిదో తేదీని ఒక ప్రకటన చేస్తారు.

ఐదవది : సిరియాలోను, ఈజిప్ట్‌లోను కూడా 30 రోజులలోపుగా యూనియన్ పైన, ప్రెసిడెంట్ విషయంలోను ప్లెబిసైట్ జరుగుతుంది.

''ఈ సమైక్యత ఆరబ్ విప్లవానికి తొలి మెట్టు. ఇది ఆరబ్ రాజ్యాలన్నిటినీ ఏకం చేరతగలదనే నేను ఆశిస్తున్నాము'' అని ఒక ఉన్నవర్గంవారు అన్నారు.

## జోర్డాన్-ఇరాక్-సవూదీ అరేబియాల యూనియన్

అమ్మాన్, ఫిబ్రవరి 1— ఈజిప్ట్, సిరియాల యూనియన్‌కు పోటీగానే జోర్డాన్, ఇరాక్, సవూదీ అరేబియాల యూనియన్‌ఏర్పాటు చేసుకొనే అభిప్రాయంతోనే ఒక జోర్డాన్ రాయబార వర్గం యిప్పుడు ఇరాక్ రాజు ఫైజల్‌ను, సవూదీ అరేబియా రాజు సవూద్‌లను దర్శిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ మూడు దేశాల మధ్య త్వరలోనే యూనియన్ ఏర్పాటు చెయ్యబడవచ్చుననీ, హుస్సేన్, ఫైజల్, సవూద్ రాజుల సమావేశం త్వరలోనే జరుగవచ్చుననీ యిక్కడి రాజకీయ పరిశీలకులు తలపోస్తున్నారు.

జోర్డాన్ ఆస్థాన మంత్రి సులేమాన్ టౌకాన్ హుస్సేన్ రాజు నుంచి ఫైజల్ రాజుకు ఒక సందేశం అందజేసి, బాగ్దాద్ నుంచి నేడే తిరిగి వచ్చాడు. తిరిగిరాగానే ఫైజల్ రాజు యిచ్చిన జవాబును జోర్డాన్ రాజుకు అందజేశాడు.

ఇదేవిధంగా జోర్డాన్ విదేశాంగ మంత్రి సమీర్ రిఫాయ్ రియాద్‌కు వెళ్లి, సవూద్ రాజుకు ఒక సందేశాన్ని అందజేసి ఆయన సమాధానంతో నిన్ననే అమ్మాన్‌కు తిరిగి వచ్చాడు.

## కొరడా దెబ్బల శిక్ష

### తిరిగి ప్రవేశపెట్టడానికి బ్రిటిష్ హోం మంత్రి నిరాకృతి

లండన్, జనవరి 30—బ్రిటిష్ ప్రభుత్వ హోంమంత్రి శ్రీ ఆర్. ఏ. బట్లర్ దౌర్జన్యంతో కూడిన నేరాలకు శిక్షగా కొరడా దెబ్బలు కొట్టడాన్ని తిరిగి ప్రవేశపెట్టడానికి నేడు నిరాకరించాడు.

శాంతియుతంగా జీవించగోరే పౌరుల పైన ముఠాలు తరచుగా జరుపుతున్న దాడులను నివారించడానికి కొరడా దెబ్బల శిక్షను తిరిగి ప్రవేశపెట్టవలసిందని కన్సర్వేటివ్ సభ్యుడు శ్రీ ఎరిక్ జాన్సన్ కోరాడు.

1938 లో ఈ కొరడా దెబ్బల శిక్ష విషయం విచారణ జరిపిన కమిటీ అది నేరాలను నిరుత్సాహపరచడానికి తగిన శిక్షకాదని నిర్ణయించిందని, దానిని యిపుడు పునఃప్రవేశపెట్టవలసిన పరిస్థితి ఏర్పడివుండలేదనీ శ్రీ బట్లర్ అన్నాడు.

జైలు వార్డరులపై దౌర్జన్యం చెయ్యబడిన సందర్భాలలో తప్పితే కొరడా దెబ్బల శిక్ష 1948 లో రద్దు చెయ్యబడింది.

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీ పి. రామమూర్తి మెంగుళూరులో ఉపన్యసిస్తూ, ఇప్పుడు వేసంగి రోజులలో చల్లదనానికై ధనవంతులు కొండలమీద విశ్రాంతి కేంద్రాలకు వెళ్లి వస్తున్నట్టే ఏదో సంవత్సరాలలో రష్యాలోని కార్మికులు చంద్రమండలానికి వెళ్లి విశ్రాంతి పొంది తిరిగి వస్తూ వుండగలరన్నారు.

## ప్రధాని నెహ్రూతో బక్షీ చర్చలు

### అబ్దుల్లా విడుదల అనంతర పరిస్థితి నివేదించి వుండవచ్చునట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులామ్ మహమ్మద్ నేడు ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను కలుసుకుని కాశ్మీర్ రాష్ట్రం పరిస్థితులను వివరించారు.

కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లా జైలు నుంచి విడుదల చేయబడిన తర్వాత ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొని బక్షీ ఘులామ్ మహమ్మద్ మాట్లాడ్డం ఇదే మొదటిసారి.

అందుచేత అబ్దుల్లా విడుదల ఫలితంగా పుట్టుకొచ్చిన సమస్యలను గురించి వీరిద్దరూ మాట్లాడి వుంటారని భావించవచ్చు.

రేపు ఇండియా ప్రభుత్వం విద్యాశాఖా మంత్రి శ్రీ మౌలానా ఆజాద్‌తో కాశ్మీర్ ప్రధాని ప్రసంగించనున్నారు.

కాశ్మీర్ ప్రధాని బక్షీ ఇక్కడికి వచ్చిన వెంటనే తన వెంట వచ్చిన మంత్రులతోను, ఇతర వుద్యోగులతోను కలసి వెళ్లి ప్లానింగ్ కమిషన్ సభ్యులతో సమావేశమై 1958—59 సంవత్సరంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద కాశ్మీర్‌లో అమలుజరుపవలసిన కార్యక్రమాలను గురించి చర్చించారు. కాశ్మీర్ ప్రభుత్వం వచ్చే సంవత్సరానికి అమలుజరుప దలచిన కార్యక్రమాలకు 6.58 కోట్ల రూపాయలను కోరగా, 5.56 కోట్ల రూపాయలను ప్లానింగ్ కమిషన్ మంజూరు చేసింది.

## షేక్ అబ్దుల్లాకు మష్రికీ మద్దత్తు

కరాచీ, జనవరి 3—దేశ రక్షణ చట్టం క్రింద మూడు మాసాలు జైలులో నిర్బంధించబడి నేడు రావల్పిండి జైలునుంచి విడుదల చెయ్యబడ్డ ఖక్సార్ నాయకుడు అల్లామా మష్రికీ ఏ విధంగానైనా షేక్ అబ్దుల్లాకు సహాయం చెయ్యవలసి వుంటే అందుకు తన దళం సిద్ధపడగలదని అన్నాడు.

ఇండియాకు తన దళం వలంటీర్లతో పశ్చిమ పాకిస్తాన్‌లోని వాఘా సరిహద్దు వద్ద 'సాయుధ యాత్ర'లను జరిపించడానికి, ఆజాద్ కాశ్మీర్‌నుంచి శ్రీనగర్ పైకి సాయుధ వలంటీర్లను పంపడానికి యత్నించిన సందర్భంలోనే మష్రికీని పాకిస్తాన్ పోలీసులు అరెస్టు చేశారు.

## కరాచీకి గ్రాహం ప్రయాణం

(''ఆంధ్ర ప్రభ'' ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, జనవరి 3—మిత్రరాజ్యసమితి ప్రతినిధి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం రేపు కరాచీకి బయలుదేరి వెళ్ళి, వచ్చే వారంలో న్యూఢిల్లీకి తిరిగి వస్తాడని తెలుస్తున్నది.

డాక్టర్ గ్రాహం సలహాదారులు శ్రీ ఎల్మర్ జాక్సన్, డాక్టర్ జె. ఎఫ్. ఎంగర్స్ లిరువురూ కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌తో 65 నిమిషాలపాటు నేడుచర్చలు జరపడంతో చర్చలలో ప్రస్తుత ఘట్టం ముగిసింది. ఈ చర్చలు ఇండియా విదేశాంగ శాఖా కార్యాలయంలో జరిగాయి.

చర్చల ధోరణిని గురించి చెప్పడానికి అధికార వర్గాలవారు విముఖంగావున్నప్పటికీ, కాశ్మీర్‌లోని కొంత భాగంపై జరిపిన దురాక్రమణను పాకిస్తాన్ రద్దు చెయ్యడం విషయంలో ఇండియా దృఢతర వైఖరినే వహించినట్లు చెప్పబడుతున్నది.

ఇండియా పట్ల పాకిస్తాన్ దురాక్రమణ వైఖరి తీవ్రం చెయ్యబడుతూ వుండడం కూడా డాక్టర్ గ్రాహంకు గుర్తుకు తేబడినదట.

## బొంబాయిలో పెద్ద అగ్నిప్రమాదం

### 30 లక్షల దాకా నష్టం

బొంబాయి, ఫిబ్రవరి 1—బొంబాయి నగరంలో వున్న ప్రముఖ ఇంజనీరింగ్ కంపెనీలు మూడింటికి చెందిన 12 షెడ్లు, గిడ్డంగులు గత రాత్రి తగులబడగా, 30 లక్షలదాకా నష్టం సంభవించి వుంటుందని అంచనావేయబడింది. అయితే, జననష్టమేమీ సంభవించలేదు. వ్యవసాయ యంత్ర పరికరాలు, డీసెల్ ఇంజన్‌లు, రోడ్‌రోలర్లు, రంగుల డబ్బాలు మొదలగునవి షెడ్‌లలోను, గిడ్డంగులలోను వున్నవి వున్నట్లుగానే తగులబడిపోయినవి.

అగ్ని ప్రమాదం సంగతి తెలియగానే 12 అగ్నిమాపక యంత్రాలు వెళ్లి, ప్రమాదానికి లోనైన ఇంజనీరింగ్ కంపెనీల ప్రక్కనే వున్న పెట్రోల్ గిడ్డంగులకు కూడా అగ్ని ప్రమాదం సంభవించకుండా కాపాడగలిగినవి.

రెండవ లోకసభ సభ్యుల జీవిత విశేషాలు, వారి ఫోటోలు, వారి అభిరుచులు అభిమాన విషయాలతో లోకసభ కార్యదర్శికాలయంవారు ''లోకసభ దర్శిని'' (కొత్త సంపుటాన్ని ప్రచురించారు.




"కాశ్మీర్ స్వయం నిర్ణయాధికారాన్ని సమర్థించని రాజ్యాలను మన శత్రువులుగానే పరిగణించాలి"—షేక్ అబ్దుల్లా

# పెకింగ్‌లో మితవాదులపై కొత్త చర్యలు: కాంగ్రెస్‌నుంచి 38 మంది తొలగింపు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 1—

కమ్యూనిస్టు వ్యతిరేకచర్యలకు ముగ్గురు మాజీ మంత్రులు సహా 38 మంది "మితవాదులను" బర్తరఫ్ చెయ్యవలసినదిగా పెకింగ్‌లో సమావేశమైన చైనీస్ కమ్యూనిస్టు నేషనల్ కాంగ్రెస్‌ను సభ్యత్వార్హతల పరిశీలక సంఘం నేడు కోరింది.

కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో సభ్యత్వార్హతలపరిశీలక సంఘం ఈ సూచనను చేస్తూ, ''మితవాదులైన'' 16 మందిని వారి ఎన్నికల సంఘాలు తిరిగి పిలిపించివేసినవని కూడా అన్నదని న్యూచైనా న్యూస్ ఏజెన్సీ తెలుపుతూ వుంది.

సభ్యత్వం నుంచి బర్తరఫ్ చెయ్యవలసినదిగా అర్హతల సంఘం నివేదికలో పేర్కొనబడిన వారిలో ప్రభుత్వం నుంచి నిన్న బర్తరఫ్ చెయ్యబడిన ముగ్గురు మంత్రులు చాంగ్ నై—చి (ఆహార శాఖా మంత్రి,) చాంగ్‌పో—చున్ రహదార్ల మంత్రి, లో లుంగ్—చి అటవీ శాఖా మంత్రి), వీరుగాక కవయిత్రి టింగ్ లీ కూడా వున్నారు.

కాంగ్రెస్ సభ నేడు ఉపప్రధాని లియూ షావో—చి అధ్యక్షతను జరిగింది. పార్టీ అధ్యక్షుడు మావో సె—టుంగ్, ప్రధానమంత్రి చౌ ఎన్—లై, ఉప సహా ఉన్నత ప్రభుత్వాధికారులు హాజరైనారు.

సమావేశం ముందుగా ఆర్థిక మంత్రి లి హిసిన్—నియెన్ సమర్పించిన బడ్జెట్ నివేదికను గురించి చర్చించింది. 1958 రక్షణ వ్యయం 83 కోట్ల యువాన్ (సుమారు 12 కోట్ల స్టర్లింగ్)తగ్గించబడిందని ఆయన ప్రకటించాడు.

1958 బడ్జెట్ ఉత్పత్తిని హెచ్చించడానికే నిర్దేశించబడ్డదనీ, చైనీస్ ప్రజలు ఉక్కు ఉత్పత్తిలోను, యితర పారిశ్రామిక వస్తు సామగ్రి ఉత్పత్తిలోను 15 ఏళ్లలో గాని, అంత కంటె కొంచెం ఎక్కువ కాలంలో గాని బ్రిటన్‌ను మించిపోవడానికి యత్నిస్తున్నారని శ్రీలి అన్నాడు.

ఆర్థిక పునర్నిర్మాణం, సంస్కృతి, విద్యాభివృద్ధుల ఖర్చును కంట్రోల్ చెయ్యడానికి స్థానిక కారులకు ఎక్కువగా అధికారాలు యివ్వబడినవని ఆయన అన్నాడు.

స్థాయి సంఘంలోను, కాంగ్రెస్ యితర కమిటీలలోను, జాతీయ రక్షణ సంఘంలోను తాము నిర్వహిస్తున్న పదవుల నుంచి పదిమంది మితవాదులను తొలగిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత కాంగ్రెస్ సమావేశం నేటి మధ్యాహ్నం వాయిదా పడ్డది.

ఈ పదిమందిలోను యునాన్ రాష్ట్రం మాజీ గవర్నర్ లుంగ్ యున్ కూడా వున్నాడు.

ఈ పది మంది సహా 38 మంది మితవాదులు ఈ సమావేశంలో పాల్గొనరాదని కాంగ్రెస్ నిర్ణయించింది.

వచ్చే సోమవారం నుంచి కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరుగుతుంది.

## అమెరికా రక్షణ వ్యయంలో మార్పు

వాషింగ్టన్, జనవరి 31—అత్యవసర రక్షణ కార్యక్రమాల కింద 141 కోట్ల డాలర్లను వ్యయపరచడానికై అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ రూపొందించిన బిల్లును నేడొక పెద్ద మార్పుతో సెనెట్ అప్రోప్రియేషన్స్ కమిటీ ఆమోదించింది.

రక్షణ శాఖ నెలకొల్పనున్న పరిశోధనసంస్థకు సంబంధించిన విషయాలన్నీ బిల్లునుంచి మినహాయించబడినట్లు కమిటీ అధ్యక్షుడు సెనెటర్ కార్ల్ హేడెన్ తెలియజేశాడు.

## యెమెనీ దళాలపై విమానదాడి

ఏడెన్, జనవరి 31—నిన్న ఏడెన్ ప్రొటెక్టొరేట్ గస్తీదళాలపై కాల్పులు ప్రారంభించిన యెమెని శత్రు దళాలను ప్రతిఘటించడానికై వైమానిక దళం తగు చర్యలు తీసుకోవలసి వచ్చిందని నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

యెమెని కేంద్రాలు మూడింటిలోను ఒకటి విధ్వంసమైనదట. ఏడెన్‌దళాలకు నష్టం వాటిల్లలేదు.

కిందటి జనరల్ ఎన్నికల అనంతరం దాఖలు చేయబడిన పిటీషన్‌లలో, ఇప్పటికి 269 పిటీషన్‌లను ట్రిబ్యునల్స్ పరిష్కరించినవని ఎలెక్షన్ కమిషన్ ప్రకటించింది.

## శిఖరాగ్ర చర్చలపట్లనే రష్యా ఆసక్తి

### శ్రీ ఖ్రుశ్చేవ్ సూచన

లండన్, ఫిబ్రవరి 1—లండన్ 'టైమ్స్' పత్రిక నేడు ప్రచురించిన ఒక ఇంటర్వ్యూలో శిఖరాగ్రచర్చలకు ముందుగా విదేశాంగమంత్రుల సమావేశం జరగాలన్న సూచనకు సోవియెట్ యూనియన్ సుముఖంగా లేదని, దీనికి కొందరు పాశ్చాత్య విదేశాంగ మంత్రులు బిడ్డ పుట్టడాని కిష్టపడని మంత్రసానుల వంటి వారు కావడమే కారణమని శ్రీ ఖ్రుశ్చేవ్ పేర్కొన్నాడు.

మాస్కోలోని 'టైమ్స్' ప్రత్యేక విలేకరితో జరిపిన ఈ ఇంటర్వ్యూలో సోవియెట్ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వ నాయకుల సమావేశమే జరగాలని కోరుతున్నదని, అటువంటి సమావేశం జరగదగు తేదీ సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన విధంగా రెండు మూడు నెలలలో జరగడం సంభవం కాకపోతే, అది వాయిదా పడడానికి సోవియెట్ ప్రభుత్వం యిష్టపడగలదని శ్రీ ఖ్రుశ్చేవ్ అన్నాడు.

ప్రధాన ప్రపంచ సమస్యపై ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య ఒడంబడిక కుదరడానికి వీలుగా యిప్పుడున్న విభేదా లన్నిటిని తొలగించుకొనడం కోసమే. ఈ శిఖరాగ్ర చర్చలు లక్ష్యించబడినవని, ప్రచ్ఛన్న యుద్ధంలో విసిగివున్న ప్రజల అభిప్రాయంకూడా యిందుకు సుముఖంగానే వుండగలదని ఆయన పేర్కొన్నాడు.

యూరోప్‌లో అణ్వస్త్ర నిషిద్ధ మండలం స్థాపనకు పోలిష్ విదేశాంగ మంత్రి ఆడాం రాపోకీ సూచించి సపథకాన్ని గురించి పేర్కొని ఈ పథకానికి అదనంగా సామాన్యంగా వుంచుకోదగు సైన్యాల విషయంలో ఒక ఒడంబడిక చేసుకొనే అవకాశం లేకపోలేదనీ శ్రీ ఖ్రుశ్చేవ్ అన్నాడు.

పశ్చిమ ఆసియాను గురించి పేర్కొని, యిటీవల 'టైమ్స్' పత్రిక సూచించినట్లు ఆ ప్రాంతానికి ఆయుధాల రవాణాను నిలిపివేసినంత మాత్రాన అక్కడి విద్వేష కావేషాలు రూపుమాయవనీ, ఆరబ్ వ్యవహారాలలో జోక్యం పెట్టుకోని ఒడంబడిక జరగడం వల్ల ప్రయోజనం వుండగలదనీ శ్రీ ఖ్రుశ్చేవ్ అన్నాడు.

రష్యా ఆయుధ విసర్జనను కోరుతున్నప్పటికీ, అన్ని బెదరింపులను ఎదుర్కొనడానికి బలిష్ఠమైన సైన్యంకూడా సోవియెట్ యూనియన్‌కు అవసరమని ఆయన అన్నాడు.

పశ్చిమ ఆసియా వ్యవహారాలలో అగ్రరాజ్యాలు జోక్యం పెట్టుకోకుండా వుంటే, ఆరబ్ రాజ్యాలకు, ఇజ్రాయిల్‌కు మధ్య శాంతి త్వరగా ఏర్పడే అవకాశం కలదని, ఇజ్రాయిల్ తన ప్రస్తుతపు దురాక్రమణ వైఖరిని విడిచి, తన పరిస్థితిని, ఆరబ్ రాజ్యాలు ప్రయోజనాలను గమనించడం అవసరమని కూడా శ్రీ ఖ్రుశ్చేవ్ అన్నాడు.

## ఇండియాకు జపాన్ ఋణ సహాయం

### సోమవారంనాడు ఒడంబడికపై సంతకాలు

టోకియో, జనవరి 31—ఇండియాకు జపాన్ ఋణమివ్వడంపై ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య శనివారంనాడు తిరిగి ప్రారంభం కానున్న చర్చలు ఫలించే పక్షంలో సోమవారం మధ్యాహ్నం ఒడంబడికపై సంతకాలు చెయ్యబడగలవని తెలుస్తున్నది.

భారత ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ కే. బి. లాల్, ఎగుమతి దిగుమతి బ్యాంకి అధికారులు నేటి సాయంకాలం మిక్కడ సుదీర్ఘంగా చర్చలు జరిపారు. వాణిజ్య, బ్యాంకింగ్ విషయాలపై ముఖ్యంగా చర్చలు జరిగినవి.

## పాకిస్తాన్‌లో ఆఫ్ఘన్ రాజు పర్యటన

### కరాచీ ఆగమనం

కరాచీ, ఫిబ్రవరి 1—ఆఫ్ఘన్‌రాజు జహీర్‌షా కాబూల్ నుంచి నేడు విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆఫ్ఘన్‌రాజు వెంట ఆఫ్ఘనిస్తాన్ డిప్యూటీ ప్రధాని ఆలీ మహమ్మద్‌ఖాన్, ఆరోగ్య శాఖా మంత్రి అబ్దుల్ జహీర్ వున్నారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ మీర్జా ఆఫ్ఘన్ రాజుకు స్వాగతమిచ్చారు.

పాకిస్తాన్‌లో సుహృద్భావ పర్యటనకై ఆఫ్ఘన్ రాజు ఇక్కడికి వచ్చారు.

## పాక్ ఉద్యోగికి బహు భార్యలుంటే...

### వారిలో ఒకరికే ఉచిత వైద్య సౌకర్యం

లాహోర్, ఫిబ్రవరి 1—పాకిస్తాన్ ప్రభుత్వోద్యోగుల భార్యలకు ప్రభుత్వం వుచితంగా వైద్య సదుపాయాలను ప్రకటించింది. అయితే, పాకిస్తాన్ ప్రభుత్వోద్యోగులలో బహు భార్యలు కలవారు ఎక్కువ కనుక, తమ భార్యలలో ఎవరికి ఈ సౌకర్యం కలిగించవలెనో వుద్యోగి తెలియజేయాలని, ఒకసారి ఆ విధంగా ఒక భార్య పేరును తెలిపిన తర్వాత ఆమె మరణించేవరకు ఆ పేరును మార్చడానికి వీలులేదని పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ నిర్ణయం ఇటీవల ప్రభుత్వోద్యోగులందరికీ తెలియజేయబడింది.

ఇండియాకు గూఢచారిగా వ్యవహరించినాడని ఆరోపించి, ఆ నేరానికి కాజర్‌ఆగా అనే పాకిస్తానీ పౌరునికి శిక్ష విధిస్తూ కరాచీ స్పెషల్ జడ్జి శుక్రవారంనాడు తీర్పు చెప్పారు.

## అమెరికాలోని చైనీయులు

### తమ యిష్టానికి వ్యతిరేకంగా వున్న సూచన ఏదీ లేదట

వాషింగ్టన్, జనవరి 31—

అమెరికాలో తమ యిష్టానికి వ్యతిరేకంగా చైనీయులు వున్న సూచన ఏదీ లేనేలేదని అమెరికన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

అమెరికాలోని చైనీస్ విద్యార్థులు సుమారు 1,000 మందికి స్వదేశానికి తిరిగి వెళ్లడానికి అమెరికా అనుమతి నిరాకరించడం పట్ల చైనాకు కలిగిన మనస్తాపాన్ని తాను గ్రహించగలనంటూ ఇండియారక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ బొంబాయిలో చేసిన ప్రసంగంపై వ్యాఖ్యానించవలసిందని కోరగా విదేశాంగశాఖ ప్రతినిధి పై విధంగా పేర్కొన్నాడు.

బొంబాయి సమావేశంలో శ్రీ మీనన్ ఇలా అన్నారట.

''ఇష్టంలేని వారెవరు తమ దేశంలో వుండరాదనే తాను అభిప్రాయపడుతున్నట్లు అమెరికన్ ప్రభుత్వం అన్నది. అమెరికా ప్రెసిడెంట్ కూడా మాతో ఆ మాట అన్నారు. ఇది చెప్పడం మాత్రమే చాలదు. ఆచరించబడాలి.''

అమెరికన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇలా అన్నాడు:

''అమెరికాలోని చైనీయులు, వివరకు నేరాలకు జైళ్లలో శిక్ష అనుభవిస్తున్నవారుసహా తమ యిష్టానికి వ్యతిరేకంగా యిక్కడ వున్న జాడేమీ కనిపించదు. చైనీస్ నేరస్థులకు కూడా ఇక్కడ జైళ్లలో శిక్ష ననుభవించడానికి బదులు, కమ్యూనిస్టు చైనాకు తిరిగిపోయే అవకాశం ఇవ్వబడగా తాము జైళ్లలో శిక్షనే అనుభవిస్తామని వారు అన్నారు.

''చైనీయు లెవరైనా స్వదేశానికి పోగోరితే వారి విషయంలో మధ్యవర్తిగా వుంటూ ప్రయాణానికి సదుపాయాలు చేసే బాధ్యతను వాషింగ్టన్‌లోని ఇండియా రాయబారి కార్యాలయం వహిస్తూ వుంది కూడా.''

''ఈ ఏర్పాటుపరంగా చైనా వడిగడ్డకు తిరిగి పోగోరిన వారి సంఖ్య బహు తక్కువ.'' అని ఇండియా రాయబారి కార్యాలయం ప్రతినిధి ఒకరు అన్నారు.

ప్లానింగ్ కమిషన్ సీనియర్ ఉద్యోగులు, ఆయా కేంద్ర మంత్రిత్వ శాఖల సీనియర్ ఉద్యోగులు, జమ్ము—కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు శుక్రవారంనాడు ఢిల్లీలో సమావేశమై 1958—59 వ సంవత్సరపు జమ్ము—కాశ్మీర్ వార్షిక ప్రణాళికను గురించి చర్చించారు. ప్లానింగ్ కమిషన్ కార్యదర్శి శ్రీ నవాబ్ సింగ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

# అల్జీరియాకు పరిమితంగా స్వపరిపాలనాధికారం

### ఫ్రెంచి పార్లమెంటులో బిల్లుకు ఆమోదం

పారిస్, జనవరి 31

నాలుగు మాసాలపాటు తీవ్రమైన తర్జన భర్జనలు జరిపిన పిమ్మట అల్జీరియాకు పరిమితంగా స్వపరిపాలనాధికారమిచ్చే బిల్లుకు ఫ్రెంచి ప్రభుత్వం పార్లమెంటు ఆమోదాన్ని నేడు సాధించింది.

బిల్లుకు అనుకూలంగా 296 వోట్లు, వ్యతిరేకంగా 244 వోట్లు వచ్చాయి.

మూడు సంవత్సరాలుగా ఫ్రెంచి పాలనకు వ్యతిరేకంగా ముస్లిములు పోరాడుతున్న అల్జీరియాకు క్రమ ఘట్టాలలో రాజకీయ పరిష్కారానికి ఈ కొత్త చట్టం దారితీయుగలదు.

జాతి మత విచక్షణ, స్త్రీ పురుష వివక్షత లేకుండా వయోజన వోటింగ్ ప్రాతిపదికగా స్థానిక శాసన సభలను ఎన్నుకొనడానికి, ఆ శాసనసభలు స్థానిక ప్రభుత్వాల నెన్నుకొనడానికి ఈ కొత్త చట్టం అవకాశమిస్తుంది.

ఈ స్థానిక శాసన సభలు అఖిల అల్జీరియన్ అసెంబ్లీని గాని. ఫెడరల్ అసెంబ్లీనిగా ఏర్పాటు చేసుకోవచ్చు.

80లక్షల మంది అల్జీరియనుల వోట్లవల్ల తమకు విశేష ప్రాతినిధ్యావకాశం వుండబోదన్న 15 లక్షల మంది యూరోపియనుల భయ సందేహాలను తీర్చడానికి కూడా ఈ చట్టం ఏర్పాట్లు చేసింది. వేర్వేరు జాతుల ప్రజలకు కౌన్సిల్స్ ఏర్పాటు చెయ్యడానికి ఆ కౌన్సిల్స్‌కు స్థానిక వ్యవహారాల నిర్వహణలో తగినంత బాధ్యత నివ్వడానికి, యూరోపియనులు, యూదీయులు, బెర్బరులు మున్నగు మైనారిటీలకు ప్రాంతీయ శాసనసభలలో తగినంత ప్రాతినిధ్యం కూడా యివ్వడానికి ఈ శాసనం వుద్దేశిస్తుంది.

ఫెడరల్ అసెంబ్లీకి, ఒక ప్రభుత్వ కౌన్సిల్ వుంటుంది. ఆ కౌన్సిల్‌కు ఫ్రెంచి ప్రభుత్వంలోని అల్జీరియన్ వ్యవహారాల మంత్రి అధ్యక్షత వహిస్తూ వుంటాడు. ప్రధానిగా ఎవరూ వుండరు.

విదేశాంగ వ్యవహారాలు రక్షణ, పోలీసు, ఆర్థిక శాఖలు ఫ్రెంచి పార్లమెంటు క్రిందనే వుంటాయి.

''అల్జీరియాను అయిదురుమండలాలుగా విభజించ కోరుతున్నాము. ప్రతిమండలంలోను ప్రజలుఎన్నుకోగల ప్రతినిధులతో అసెంబ్లీ, స్థానికప్రభుత్వం వుండగలవు. పార్లమెంటు కోరే పక్షంలో ఈ ఏర్పాటంతా రెండు మూడు నెలలలోపుగానే పూర్తి కాగలదు'' అని అల్జీరియాలోని ఫ్రెంచి మంత్రి శ్రీ రాబర్ట్ లాకోస్తే అన్నాడు.


1958 లో మీ అదృష్టము

మీ పేరు, అడ్రసు, ఒక పుష్పం పేరు పోస్టు కార్డుమీద వ్రాసి పంపండి. రు. 1-4-0 లకు (పోస్టేజి అదనం.) రాబోవు 12 నెలలకు మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్ట గ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి.
పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్‌జ్యోతిషి,(ఎం-13)జలందర్‌సిటీ.
Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.



పుబ్బసము మరియు కడుపు నొప్పి రోగములకు
'గ్యాస్టోపిల్' ఉపయోగించండి.

ఉబ్బసం, కడుపులో విషవాయువులు పుట్టడం, అజీర్ణం, ఆమ్లజని అధికమవడం, త్రేన్పు, కడుపులో వాతం అధికమవడం, ఉబ్బసంతో వూపిరి పీల్చుకోలేక పోవడం, కడుపు పొంగడం, గుండె నొప్పి, ఆయాసం, భోజనానంతరం కడుపు ఉబ్బడం, ఆకలికాకపోవడం, మలబద్ధం వాతనమైన ఇలాంటి అనేక రోగములకు గ్యాస్టోపిల్ ఎంతో ఉపయోగకరమైనది. ఒకసారి సేవించినచో లివర్ మరియు ప్రేగులు ఎంత వికారంగా వున్నా వెంటనే మాయమగును. జీర్ణకోశం స్వచ్ఛమై ఎక్కువ ఆకలి పుట్టించును. 50 మాత్రలు గల చిన్న సీసా రు. 3/—. 100 మాత్రలు గల పెద్ద సీసా రు. 5/— తపాలా ఖర్చులు ప్రత్యేకం.
దయచేసి జాబులు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి.
మధుసూదన అండ్ కంపెనీ, P. O. 91, జాంనగర్, సౌరాష్ట్ర



ఆంధ్రప్రభ 5-2-58
సచిత్ర వార పత్రిక

ఇందులో

''పంతులమ్మ క్లాసులో నల్లబల్లమీద వ్రాస్తున్నది. మొదటి పంతులమ్మ వ్రాస్తుండగా ఆమె నిజమైన ఆకారంతోనే మరో పంతులమ్మ ఆమెను అనుకరిస్తున్నది. కవల పిల్లలవంటి ఆ పంతులమ్మలను చూచి పిల్లలు గాభరా పడిపోయారు.'' ఒకరు ఇద్దరుగా కన్పించారు.
అనేకమైన అద్భుత విషయాలను తెలియజేసే వ్యాసం...

ఆత్మ—శరీరాలు

నిత్య దారిద్ర్యంలో సతమతమయ్యే భర్త పరి కొత్త పాటులో కారునుండి దిగుతుంటే చూచిన ఇల్లాలు నివ్వెరపోతుంది. ఆవెనుక జరిగే సంఘటనలు హృదయాలను కదిలించే సన్నివేశాలు...

త్యాగమూర్తి—కథ

మరో ఏను మధుర కథానికలు:
వక్రరేఖలు; అర్ధాంగి; వార ఫలాలు; శ్రమ ఫలితం; పెళ్లి చూపులు; గురి తప్పిన గురవయ్య మామ; బాలచంద్రుడు
షడ్రసోపాఖ్యానం—వ్యంగ్య రచన
ప్రమదావనం:
దంతాల శుభ్రత—వ్యాసం
బాలప్రభ:
తేనెటీగలు—గేయం; ఏనుగు తొండం; ముగ్గురు మిత్రులు; భాగ్యదేవత—కథలు.
చిత్రప్రభ:
టూరింగ్ సినిమాలు—వ్యాసం
మామూలు శీర్షికలతో పాటు రిపబ్లిక్ దృశ్యాల ఫోటోలు
వచ్చేవారం కొత్త సీరియల్ ఆరంభం
64 పేజీలు వెల: 25 నయాపైసలు

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES,
MADRAS-4 BANGALORE-3

## ఆగ్నేయ రైల్వే టెండర్లు

దిగువ తెల్పిన సామగ్రికి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి :—

Tender No. CON|GM|1|P&M|B|58 for supply of 8 Diesel driven Pumping sets capacity 35,000 G.P.H. at 250 ft. head H.P. of Engine not less than 82 H.P. at speed not exceeding 1600 R.P.M. The Pump sets should be delivered before 15-4-1958. Offers subject to recommendation for import license will not be considered but firms may quote for supply from their own import quota. Tender will be opened at 12 noon on 4-3-58.

టెండరు ఫారములు (ఇవి ఒకరివి మరొకరికి మార్చుకొనకూడదు.) స్టోర్సు కంట్రోలరు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్), ఆగ్నేయరైల్వే, గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి ఫారము కాపీ 1 కి రు. 5/— చొప్పున (ఇది వాపసు చేయబడదు) చెల్లించి పొందవచ్చును.

ధరావతు సొమ్ము రు. 1,000/—గార్డెన్ రీచ్, ఆగ్నేయ రైల్వే, చీఫ్ కాషియరుకు చెల్లించి సదరు రశీదున్ను, సరైన ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్టున్ను టెండరుతో జతపర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరింప బడవచ్చును. స్టోర్సు కంట్రోలర్ వద్ద ఇదివరకే రు. 1,000/—పర్మనెంట్ డిపాజిట్టు కట్టిన కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరములేదు.

జనరల్ మేనేజరు.

## హైవేసు డిపార్టుమెంటు
## చిట్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు 1958-59 సంవత్సరపు గవర్నమెంటు మరియు డిస్ట్రిక్టు బోర్డు రోడ్డు మెయింటెనెన్సు పనులకుగాను గుంటూరు హైవేసు డివిజనల్ యింజనీరుగారిచే 27-2-58 తేదీన పగలు 2 గంటలకు తీసుకొనబడును. టెండర్లు అదే రోజున 2—30 గంటలకు తెరువబడును.

పనులయొక్క వివరములు ధరావతు సొమ్ము వగైరా వివరములు ఆఫీసు నోటీసు బోర్డులో పొందుపరచబడినవి.

టెండరు ఫారములు వగైరా ఆఫీసు పని చేయు కాలములో 17—2—58 తేదీనుండి 26—2—58 తేదీ వరకు నోటీసు బోర్డులో ఉదహరించినట్లు ఖరీదు ఆఫీసు హెడ్ క్లార్కు గారి వద్ద చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

య. పద్మనాభం,
డివిజనల్ ఇంజినీరు (హైవేసు),
గుంటూరు, 27—1—58.

## ఆగ్నేయ రైల్వే
### ఎంప్లాయ్‌మెంటు నోటీసు

ఆగ్నేయ రైల్వేలో 15 మంది మంత్రసానుల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. స్వంత అడ్రెసు వ్రాసిన కవరు పంపుతూ దిగువ సంతకందారునుండి నిర్ణీత దరఖాస్తు ఫారములు పొందవచ్చును. జీతం స్కేలు రు. 60—5/2—105 లున్నూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగములకు అనుమతింపబడు మామూలు డియర్‌నెస్ అలవెన్సున్ను, సాలుకు రు. 100/— యూనిఫారం అలవెన్సున్ను యివ్వబడును. సదరు ఉద్యోగములు దిగువ తెలిపిన మాదిరి ఆయా కులముల వారికి కేటాయించబడినవి.

షెడ్యూల్డు కులములు—3, షెడ్యూల్డు జాతి—2, ఆంగ్లో ఇండియన్—1, అన్‌రిజర్వుడు—9.

ఈ ఉద్యోగములు మొదట తాత్కాలికముగా వుండును. కొంతకాలం తరువాత అవి ఖాయం చేయబడవచ్చును.

నిర్ణీతమైన అర్హతలు: అభ్యర్థి మిడ్‌వైఫరీలో జూనియర్ లేదా సీనియర్ సర్టిఫికేటు పొంది ఇంగ్లీషున్ను, ఆగ్నేయ రైల్వేలో అమలులో నున్న భాషలలో అనగా బెంగాలీ, ఒరియా, హిందీ, తెలుగువగైరాలలో ఏఒకదానియం దున్ను చదువను వ్రాయను తెలిసివుండవలెను.

వయస్సు: అభ్యర్థి వయస్సు 18 మరియు 30సంవత్సరముల మధ్య వుండవలెను. షెడ్యూలు కులం అభ్యర్థుల విషయంలో 35 సంవత్సరముల వరకు వయోపరిమితి సడలింపబడును.

రికగ్నైజు కాబడిన వ్యక్తులనుండి గాని, సంస్థలనుండి కాని, పైన తెలిపినమాదిరి రిజిస్టరు పొందిన వారు పోస్టులకు సర్టిఫికెట్టులను పొంది వుండవలెను. సెలెక్టు అయిన అభ్యర్థులు, స్టేట్ రైల్వే రూల్సు ప్రకారం రైల్వే డాక్టరుచే చేయబడు పరీక్షయందు ప్యాసు కావలెను. వారికి ఆగ్నేయ రైల్వేలో ఎక్కడనైనను ఉద్యోగములు వేయబడవచ్చును.

షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు చెందిన అభ్యర్థులకు తప్ప ఇతరులకు ఇంటర్‌వ్యూ నిమిత్తం, ప్యాసులు యివ్వబడవు.

సక్రమంగా పూర్తిచేసిన దరఖాస్తులను, అక్నాలెడ్జిమెంటు డ్యూతో రిజిస్టర్డు పోస్టులో దిగువ సంతకందారుకు హోదా పేరట 15—2—58 లోగా చేరునట్లు పంపుకొనవలెను. కవరుపైన "మంత్రసాని ఉద్యోగమునకు దరఖాస్తు" అని సూపర్‌స్క్రయిబ్ చేయవలెను. దరఖాస్తులను స్వయంగా అందచేయకూడదు.

ఏ రూపంలోనైనా కాన్వాసింగు జరిగె పక్షంలో అది అభ్యర్థులను అనర్హులుగా చేయును.

చీఫ్ మెడికల్ ఆఫీసరు.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras Editor: Narla Venkateswar Rao

# "భూసంస్కరణలవల్ల హెచ్చుగా భూములు సాగులోకి రావాలి"
## —వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి వాదన

హైదరాబాద్, ఫిబ్రవరి 1—

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, నిన్న సాయంకాలం యిక్కడ మాట్లాడుతూ భూసంస్కరణల ఫలితం పూర్తిగా కనిపించాలంటే, అందుబాటులోవున్న సేటిపారుదల సౌకర్యాలను వినియోగించుకొనడంద్వారా అనేకంగావున్న బంజరు భూములను సాగులోకి తీసుకొని రావడానికి ఆ సంస్కరణలు సహాయ పడాలని అన్నారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో ఫలపుష్ప ప్రదర్శనానికి రాష్ట్ర వ్యవసాయమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ అధికంగా పంటలు పండించడం లేదన్న నెపాన్ని రైతులమీదవేయడం నేరం కాగలదని అన్నారు. అవసరమైన సహాయాలు చేసి, పూర్తి ప్రోత్సాహమిస్తే, ఇతరదేశాలలోని రైతు అందరికంటే హెచ్చు పంటలను ఇక్కడి రైతులు పండించి యివ్వగలరని వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సాగుకు అందుబాటులో వున్న బంజరు భూములు 40 లక్షల ఎకరాలవరకు కలవన్నారు. ఈ భూములకు ఇరిగేషన్ సౌకర్యాలు కలిగించడం లేదా ఆ భూములను లోతుగా దున్ని సాగుకు లాయకీ చేయడమనేది తక్షణ కర్తవ్యం కావాలన్నారు. "రిజర్వు అడవుల పేరుతో మనం కొన్ని భూములను రిజర్వు చేశాం. ఈ నాటికి రిజర్వు అడవులనే పిలుస్తున్నాం. యిలాంటి భూములను కూడా సాగుకిందకు పెట్టాలని నేను కోరుతున్నాను" అని చెప్పారు.

వ్యవసాయాన్ని గురించి ఏ విషయం తెలియని వారందరూ, ఆహారధాన్యాల అధికోత్పత్తిని గురించి, అతి ఘాటుగా ఉపన్యాసాలు దంచడం నిజంగా దురదృష్టమన్నారు. అధికోత్పత్తి పేరుమీద జరుగుతున్న ప్రతిపాదనలలో భూసంస్కరణలనేవి ఒక భాగంగా వుంటున్నాయన్నారు. అయితే ఈలాంటి వారి అభిప్రాయంతో రైతులు ఏకీభవించక పోతున్నారన్నారు. భూసంస్కరణలను గురించి ఇలా మాట్లాడుతున్నందున ఇతరులు తనను అపార్థం చేసుకొనరాదనీ, అధికాహారోత్పత్తి దృష్ట్యానే తానీ విషయాలను గురించి ఇలా ఆలోచించి చెప్పడం జరుగుతున్నదని కూడా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు అన్నారు.

రైతులు పండిస్తున్న పంటల్లో నూటికి పదినుంచి ఇరవై వంతులవరకు తెగుళ్లవల్లను, గిడ్డంగుల లోపంవల్లను నష్టపోవడం జరుగుతున్నదని, అంటూ ఇలాంటి నష్టాలను నివారించడం సంస్కరణలలో ఉత్తమమైన అంశం కాదా అని ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఇరిగేషన్ సౌకర్యాలలో నూటికి పది వంతులుమాత్రమే వినియోగంలో వున్నాయని, మిగిలినవన్నీ వృధాపోతున్నాయని దదాహరిస్తూ అందుబాటులో వున్న ఈ వనరులను పూర్తిగా వినియోగంలో పెట్టడం భూసంస్కరణలు అనిపించుకోవాలని అడిగారు.

రాయలసీమ, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలలోను, సర్కార్లలోని మెట్ట ప్రాంతాలలోను కరువు పీడిత ప్రాంతాలు కలవని, ఈ ప్రాంతాలకు నీటిని ప్రవహింపజేస్తే, అంతకంటే మహత్తరమైన సంస్కరణ మరొకటి వుండదని, అప్పుడు హెచ్చు పంటలు పండగలవని కూడా చెప్పారు.

భారత రైతాంగానికి భూమి మీద వున్న మక్కువ జగత్ప్రసిద్ధమని, రైతులకు కుటుంబం మీదకంటె తన పొలంమీద ప్రేమ హెచ్చుగా వుంటుందని అంటూ అలాంటి రైతులకు తగినంతగా ప్రభుత్వం సహాయపడితే, ఆంధ్రప్రదేశ్ మరొక లక్ష టన్నులు అదనంగా ఆహార ధాన్యాలను పండించి దేశానికి యివ్వగలదన్నారు. ఆంధ్ర రైతాంగం కష్టపడి పనిచేస్తుందని, వారిలో శాస్త్రజ్ఞానం కూడా హెచ్చుగా కలదని అంటూ అలాంటి రైతుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశపు ధాన్యాగారంగా చేయడానికి వ్యవసాయ శాఖలోని ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయడం హర్షనీయ మన్నారు.

అంతకుముందు వ్యవసాయ శాఖ డైరెక్టరు, ఈ ప్రదర్శనం ఉపసంఘపు చెయిర్మన్ శ్రీ ఐ. జె. నాయుడుగారు మాట్లాడుతూ హైదరాబాదులోని మిశ్రమ సంస్కృతి, సుందరమైన ఉద్యానవనాలవల్ల పరిపాలనా సమైక్యత వల్ల సాధించడానికి కృషి చేస్తున్న వారు తాము ఎదుర్కొంటున్న చిక్కులను మర్చిపోవడానికి వీలు కలుగుతున్నదని అన్నారు. ఫల పుష్ప ప్రదర్శనాల ప్రాధాన్యాన్ని అందరూ గుర్తించాలని అంటూ ఆందుకు సంబంధించిన పథకాలను, అప్పు లివ్వడానికి చేసిన ఏర్పాట్లను వివరించారు. ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటుచేసిన శ్రీమతి షమీన్ జూరీని ప్రశంసించారు.

శ్రీ కె. ఎన్. కౌల్ (లక్నో) ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ఫల, పుష్ప వనాల అభివృద్ధికి హెచ్చు అవకాశాలు కలవన్నారు. ఇండియా మొత్తంమీద ద్రాక్ష తోటలకు హైదరాబాదు త్వరలోనే ప్రసిద్ధి చెందగలదన్నారు. తోటలకు పనికివచ్చే భూములు చెక్కు కలవని, వానిని వినియోగించుకొనడంలో రైతులకు తగిన శిక్షణ యివ్వాలని అన్నారు. విద్యావంతులైన యువకులు ఈ విషయంలో హెచ్చు శ్రద్ధచూపాలన్నారు.

శ్రీమతి షమీన్ జూరీ నివేదికను సమర్పిస్తూ హైదరాబాదు, సికిందరాబాదు కార్పొరేషన్‌లు ఇకనుంచి ఈ ఫల పుష్ప ప్రదర్శనంలో హెచ్చు శ్రద్ధ చూపాలన్నారు.

ఈ ప్రదర్శనంలో పాల్గొన్న ప్రభుత్వానికి చెందిన వనాల సూపర్నింటెండెంటు, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఆఫీసరు, శ్రీ షా అలంఖాన్, శ్రీమతి తహీరా సయీద్, కర్నల్ కె. కె. రావు, శ్రీ జి. రాజగోపాలరావు, రాణీశ్యామ్‌కరన్, బిగ్‌పాల్, మిస్ నాజీమగౌడ్, మిస్. జి. రాజామణి గారు బహుమతు పొందారు.

## లఘు పరిశ్రమల అభివృద్ధి
### రాష్ట్రాలకు 38 లక్షల రూపాయల సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—ఒరిస్సా, బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో లఘు పరిశ్రమల అభివృద్ధికి భారత ప్రభుత్వం పథకాలు మంజూరు చేసింది.

ఆ పథకాల నిర్వహణకుగాను ఆయా రాష్ట్రాలకు కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వ శాఖ రమారమి 38 లక్షల రూపాయల సొమ్మును మంజూరు చేసింది.

ఈ మొత్తంలో ఒరిస్సా రాష్ట్రానికి అప్పులు గాను, గ్రాంటులుగాను 12 లక్షల రూపాయలు, బీహారు రాష్ట్రానికి 11 లక్షల రూపాయలు, పశ్చిమ బెంగాల్‌కు తొమ్మిదిన్నర లక్షల రూపాయలు, అస్సాం రాష్ట్రానికి లక్ష 66 వేల రూపాయలు, మంజూరు చేయబడింది.

హైదరాబాద్, జనవరి 31—హైదరాబాద్ పోలీసు కమిషనరు నే డొక అధికార ప్రకటన చేస్తూ ఈ ప్రకటన జరిగిన నాటి నుంచి పోలీసుల నుంచి ముందుగా అనుమతి పొందకుండా ఊరేగింపులు జరపరాదని, ఎలాంటి సభలు జరపరాదని ప్రకటించారు. ఇందుకు కనీసం 24 గంటలు ముందుగానైనా పోలీసు కమిషనరు నుంచి అనుమతి పొందాలని వివరించారు. వివాహాలు, దహన సంస్కారాల ఊరేగింపులకు, ప్రభుత్వపు కార్యక్రమాలకు ఈ ఉత్తరువు వర్తించదు.

# "కొత్తగా పన్నులు విధించగల అవకాశాలు ఏమాత్రం లేవు"
## సెక్రటేరియట్ సంఘం విద్వద్గోష్ఠిలో ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 1—ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు నేటి సాయంకాలం యిక్కడ మాట్లాడుతూ రిజర్వు బ్యాంకినుంచి హెచ్చుసొమ్ము వాడుకొనడంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకంటె అగ్రగామిగా వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జమాఖర్చుల పరిస్థితి చాలా క్లిష్టంగా వుందని ఆయన వెల్లడిస్తూ, మొత్తం మీద చూచినట్లయితే పదిహేనుకోట్ల రూపాయల లోటు కనబడుతున్న దన్నారు.

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సంఘం వారు ఏర్పాటుచేసిన "ఉద్యోగుల గోష్ఠి"లో ఆర్థిక మంత్రి మాట్లాడుతూ స్మాల్‌సేవింగ్స్ కింద ఉద్దేశించిన తొమ్మిది కోట్ల రూపాయలు కూడా సమకూర లేదన్నారు. మంత్రులు, జిల్లా కలక్టర్లు ఎంతగా ఉత్సాహంతో కృషి చేసినప్పటికీ, ప్రోత్సాహకరమైన పరిస్థితులు కనిపించడంలేదని ఇందుకింద అయిదారు కోట్లు సేకరించివుంటే, అదే గొప్పగా తాను భావించగలనని అన్నారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగులమధ్య వేతనాలలో వున్న వ్యత్యాసాలను తొలగించాలన్న సూచనలను గురించి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రస్తావిస్తూ ఇలాంటి వ్యత్యాసాలు తప్పనిసరి అని, ప్రకృతిలో కూడా ఇలాంటి వ్యత్యాసాలు కలవని అంటూ నాన్—గెజెటెడ్ ఉద్యోగులు కేవలం ఈ విషయాన్ని గురించి మాత్రమే యోచనలు చేయడం తగదని చెబుతూ ఇలా అన్నారు:

"ప్రభుత్వానికి — ఉద్యోగులకు మధ్య ఎలాంటి ప్రచ్ఛన్న యుద్ధం తగదు. మీరుకూడా కొన్ని విషయాలు గుర్తించాలి. ప్రభుత్వం యిప్పటికే పెక్కు కొత్త పన్నులను విధించింది. ఆంధ్రప్రదేశ్‌లో పన్నుల పరిస్థితి చివరి దశను అందుకున్నది. యిన్ని పన్నులు విధించడంలో, నేను హృదయం లేకుండా వ్యవహరిస్తున్నానా అనే బాధ నాలో నాకే కలుగుతూ వుంటుంది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత, కొత్తగా పాలకులైన వారిని, పెక్కు సంవత్సరాలనుంచి అపరిష్కృతంగా వున్న సమస్యలన్నీ ఒకే దఫా చుట్టుముట్టాయి. తొలి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలు వేసుకొని, పనిచేసుకున్నా, మన అవసరాలు పూర్తిగా తీరలేదు.

"వచ్చే ఆర్థిక సంవత్సరంకోసం 43 కోట్లు ఖర్చు కాగల పథకాలను సిద్ధం చేసుకొని మేము ప్లానింగ్ కమిషన్ముందుకు వెళ్లాం. ఇందులో మేము ఎంత సొమ్ము సేకరించగలమని వారు ప్రశ్నించారు. స్మాల్ సేవింగ్స్‌తో వచ్చే ఆరుకోట్లు చేర్చి, పన్నెండు కోట్లు రాబట్టగలమని మేము వారికి వనచ్చెప్పడం కష్టమైపోయింది. ఆ తరువాత మా 43 కోట్ల ప్రణాళికలోను పది కోట్ల రూపాయలను ప్లానింగ్ కమిషన్‌కు సహజంగానే కత్తిరింపు వేసింది.

"రిజర్వు బ్యాంకినుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతివారం దాదాపు బెదిరింపు లేఖ ఒకటి వస్తున్నది. ఈ లోగా ఫైనాన్సు కమిషన్ వారి సిఫారసుల పుణ్యమా అని కొంత అదాయం కనిపించింది. అది లేకపోతే ఆర్థికంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చాలా క్లిష్టంగా వుండేది.

"1953 అక్టోబరులో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన నాటినుండి 1957 అక్టోబరు నాటికి లోటుగా ఏస్తున్న మొత్తం దాదాపు పది హేను కోట్లను అందుకున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వడ్డీల కింద సాలీనా అరవై లక్షలు చెల్లిస్తున్నది. దీనికితోడు పెన్షనుల కింద సాలీనా చెల్లించవలసిన మొత్తం రెండు కోట్లుగా వుంది. ఇదీ మన రాష్ట్రం ఆర్థిక స్థితి."

ఫైనాన్సు కమిషన్ సిఫారసుల ఫలితంగా ఈ ఏడాది, బహుశా వచ్చే ఏడాదికి కూడా రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ పరిస్థితి సంతృప్తికరంగా వున్నప్పటికీ, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరి రెండు సంవత్సరాలలోను పరిస్థితులు తిరిగి క్లిష్టం కాగల వన్నారు. ఒక వైపున రిజర్వు బ్యాంకినుంచి వస్తున్న బెదిరింపు లేఖలు, మరొక వైపున పన్నులపట్ల ప్రజల వ్యతిరేకత. ఈ పరిస్థితులతో ఉద్యోగుల వేతనాలను పెంచడమనేది రాష్ట్ర ప్రభుత్వానికి అసాధ్యమని స్పష్టం చేశారు.

పన్నులు విధించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు ముందుకు పోవాలో అంతవరకూ పోయిందని, మోటారుబండ్లపై పన్నులు ప్రపంచంలో ఎక్కడా లేనంత హెచ్చురేట్లు ఆంధ్రప్రదేశ్‌లో కలవని, రిజిస్ట్రేషనుఫీజులు, స్టాంపు డ్యూటీలు, తదితర పన్నులు పూర్తిగా పెరిగిపోయాయని, కనక పన్నుల విధించడానికి మిగిలిన అవకాశాలు దాదాపు లేవని తాను స్పష్టంగా చెప్పగల నన్నారు.

గోష్ఠి అనేదానికి విశాలమైన అర్థం కలదని, ఉద్యోగులు కేవలం తమ కోర్కెలను వ్యక్త్యం చేయడానికి దీనినొక వేదికగా వినియోగించుకొనరాదని, తమ కోర్కెలను చీఫ్ సెక్రటరీకి ఎప్పుడుపడితే అప్పుడు వివరించవచ్చునని, ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి వగైరాలు తమ తమ సమస్యలను కేవలం చర్చించడానికి మాత్రమే అందుబాటు కాగలరని అంటూ "పాదుపరితనం దక్షత, వేగం" అనే లక్ష్యంతో ఉద్యోగులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ వ్యవహార కాండకు సంబంధించిన నిబంధనలలో అవసరమైన మార్పులు చేయడానికి నియమించిన కమిటీనివేదిక ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో కలదని, త్వరలోనే ప్రభుత్వం దానిపై తుది నిర్ణయం చేయగలదని కూడా ఆర్థిక మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ పెన్షన్ నిబంధనలు ఆంధ్రఉద్యోగులకు కూడా వర్తింప జేసే విషయం పరిశీలనలో కలదన్నారు.

అంతకుపూర్వం సెక్రటేరియట్ సంఘం అధ్యక్షుడు శ్రీ యస్. రామమూర్తి గారు, ఆర్థిక మంత్రికి, తదితర పెద్దలకు స్వాగతం చెప్పారు.

శ్రీ ఎల్. భక్తవత్సలం (డిప్యూటీ సెక్రటరీ ప్లానింగ్) శ్రీ కె. రామమూర్తి (అసిస్టెంట్ సెక్రటరీ. అడ్మినిస్ట్రేషన్) శ్రీ వి. వి. రాఘరావు (వైస్—ప్రెసిడెంట్) శ్రీ కోటేశ్వరన్ (మెహబూబ్ కాలేజీ ప్రిన్సిపాల్) గార్లు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు. చివరకు వినోద కార్యక్రమాలతో గోష్ఠి సమాప్తమైంది.

(8 వ కాలం తరువాయి)

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 దోమాడి చిట్టి అబ్బాయి: నాదస్వరం (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; 8-45 (రి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళాసమాజం—కావ్యాలలో స్త్రీలు: ఆదర్శ గృహిణి-ప్రసంగం; పదండి చూద్దాం: ఆంధ్ర యువతీ మండలి రేడియో నివేదిక; స్త్రీలపాటలు; మాటామంతీ; 1-30 లయవిన్యాసం, 1-45 (రి); 1-50 (తె. వా); 2 0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు—ప్రబంధకథలు: నిగమశర్మ; బృందగానం, పాఠశాల దినచర్య; 2-40 (రి); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 3-45 పాఠశాలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ—విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—విజయవాడ వలె; 7-30 ఆంధ్రభోజ మంగళ కావ్య — ప్రసంగం (హిం) వి. సుబ్రహ్మణ్యం; 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉ); 7-50 శ్లోకాలు, తరంగాలు (నారాయణతీర్థ); 8-0 మాధవరావ్ పోత్‌దార్: ఖయాల్; 8-30 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్; 9-0 (ఆం. ఉ. వా); 9-30 ఫర్ యాహా షెల్—నాటక(హిందీ): హరికృష్ణ ప్రేమీ; 10-0 మాధవరావ్ పోత్‌దార్: రాగ్: మరుబిహాగ్—విలంబిత్(ఏక్‌తాళ్), ధృత్(తీన్‌తాళ్); 10-30 ప్రసార సమాప్తి.

## అధికార భాషా సమస్యకు రాజాజీ రాజీ మార్గం

మద్రాసు, జనవరి 31—హిందీని అధికార భాషగా ఆమోదించిన రాష్ట్రాలకు హిందీని, ఇంగ్లీషును అధికార భాషగా కోరిన రాష్ట్రాలకు ఇంగ్లీషును అధికార భాషావిర్ణయించడం రాజీ మార్గం కాగలదని శ్రీ రాజాజీ నేడు సూచించారు.

ఇది కొంచెం విచిత్రంగానే వుంటుందిగాని, ఇంతకు మించిన న్యాయమైన రాజీమార్గం వుండదని కూడా ఈ సందర్భంలో ఆయన అన్నారు.

కాంగ్రేసేతర కన్వెన్షన్ ఆధ్వర్యాన గోఖ్లేహాలులో జరిగిన సభలో ఉపన్యసిస్తూ శ్రీ రాజగోపాలాచారిగారు పై విధంగా అన్నారు.

ఇండియాలోని 14 రాష్ట్రాలలోను నాలుగైదు రాష్ట్రాలు తమ ప్రాంతీయ భాషయే తమ రాష్ట్రానికి అధికార భాషగా కావాలని, ఇంగ్లీషు యూనియన్ అధికార భాష కావాలని కోరి, మిగతా ఎనిమిది, తొమ్మిది రాష్ట్రాలు తమ ప్రాంతీయభాష తమ రాష్ట్రానికి అధికార భాష కావాలని, హిందీ యూనియన్ అధికార భాష కావాలని కోరగల పక్షంలో యూనియన్ అధికార భాష హిందీ కావాలని కోరుతున్న రాష్ట్రాలకే మెజారిటీ రావచ్చునని, మెజారిటీ నిర్ణయమే పరిగణించబడాలనేది ధర్మం కావచ్చునని, అంతమాత్రంచేత మైనారిటీకి అన్యాయం జరగకుండాచూడాలని కూడా ఆయన అన్నారు.

ఇంగ్లీషు భాష ఇంగ్లీషు వారితోనే పోయిందని, దానిని గురించి మాట్లాడ్డం అర్థంలేనిదని అంటున్నవారిని గురించి ప్రస్తావించి, వారు ప్రతిఘటిస్తున్నది ఇంగ్లీషును కాదని, ఇంగ్లీషు సమేతంగా విద్యనే వారు ప్రతిఘటిస్తున్నారని చెప్పవచ్చునని, ఇంగ్లీషు పోతే మరొక "పెద్ద పిశాచి" రావచ్చునని అన్నారు.

అధికార భాషా సమస్యపై మద్రాసు ప్రభుత్వం వహించిన వైఖరిని రాజాజీ విమర్శించారు.

ఈ సమస్యపై తను ద్రావిడ మున్నేట్రకజగంతో కలిసినానని విమర్శిస్తున్నవారిని గురించి ప్రస్తావించి, ఇతర రాజకీయ పక్షాలతో సహకరించరాదన్న భావం తనది కాదని, మద్య నిషేధానికి ప్రచారం చేసినప్పుడు జస్టిస్ పార్టీ సహకారాన్ని తను పొంది వున్నానని అన్నారు. ఏ పార్టీతోనైనా దాని విధానాలతో నిమిత్తం లేకుండా, అది ఒక మంచి విషయాన్ని చెప్పినపుడు, చిత్తశుద్ధితో వ్యవహరించే వారికి అది ధర్మమని తోచినపుడు దానిని సమర్థించవలసిందేనని కూడా అన్నారు.

## రెవెన్యూ సంస్కరణల కమిటీ
### ఫిబ్రవరి 8 నుంచి కర్నూలుజిల్లాలో పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 1—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన రెవెన్యూ సంస్కరణల కమిటీ వారు తెలంగాణా ప్రాంతంలోనే భూముల వర్గీకరణ, ఇరిగేషన్ సౌకర్యాల తరగతులనుగురించి వివరంగా దర్యాప్తు చేశారు.

రెవెన్యూ బోర్డు సభ్యుడు శ్రీ కె. అనంతరామన్ అధ్యక్షతను నలుగురు సభ్యులతో నియమించబడిన ఈ సంఘం వారు జనవరి 27 నుంచి 31 వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. కోయిలసాగర్, ప్రాజెక్టు ప్రాంతాన్ని జెడిచెర్ల మార్కెట్‌ను, చిన్నరజమూరు, బండారుపల్లి, ఏనుగొండ, తిమ్మాజీపేట, బిజనపల్లి, వనపర్తి, జనంపేట, గ్రామాలను సందర్శించిన కమిటీ కార్యదర్శి శ్రీ డి. బసవరాజుగారు కూడా కమిటీ వెంట వున్నారు.

ఈ కమిటీ వారు తమ పర్యటనలో రైతులకు తమ పొలాలలో వచ్చే ఆదాయాన్ని, వ్యవసాయపు ఖర్చులను, నికరాదాయాన్ని, ఇరిగేషన్ పద్ధతులను, ఇరిగేషన్ వనరుల స్థితి గతులను, ఋణభారాన్ని, ఆర్థిక స్తోమతను దర్యాప్తు చేసి, వివరాలను రికార్డు చేశారు.

ఈ కమిటీ వారు ఫిబ్రవరి 8 నుంచి 13 వ తేదీ వరకు కర్నూలు జిల్లాలో పర్యటించి, ఇలాగే ఆ ప్రాంతాల పరిస్థితులను దర్యాప్తు చేస్తారు.

## ఢిల్లీలో విందులు
### అతిథుల సంఖ్య పరిమితం చేస్తూ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 31—ఢిల్లీ యూనియన్ ప్రాంతంలో జరిగే మామూలు విందులలోను, వివాహాలు, పితృకార్యాల సందర్భంలో ఏర్పాటుచేసే భోజనాలలోను గోధుమ, బియ్యం, పదార్థాలను వాడితే మామూలు విందులకు 50 మందిని మించి, వివాహాలు, పితృ కార్యాల సందర్భంలో 100 మందిని మించి పిలువరాదని భారత ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీచేసింది. అయితే, ఈ ఉత్తరువు ఢిల్లీ యూనియన్ ప్రాంతంలోని దూత్య ప్రతినిధుల కార్యాలయాలు, విదేశ ప్రభుత్వాల ప్రతినిధివర్గాలు వున్న స్థలాలకు వర్తించదు. అయితే, యిట్టి విందులలో బిస్కట్లు, కేకులు వడ్డించడానికి ఎట్టి అభ్యంతరం లేదు.

## గ్రామ నాయక శిక్షణ శిబిరాల నిర్వహణ

హైదరాబాద్, జనవరి 31—కడప జిల్లాలోని ఎర్రగుంట్ల బ్లాక్ గ్రామీణులు గ్రామ నాయక శిక్షణ శిబిరాలకు కాగల ఖర్చును పూర్తిగా భరించి అందుకు సంబంధించిన బ్లాక్‌నిధి నుంచి జరగవలసిన ఖర్చును యిచ్చివేశారు.

శ్రీకాకుళం జిల్లాలోని బూరజ బ్లాక్ గ్రామీణ నాయక శిబిరంగా కూడా ఇదే విధంగా గ్రామీణుల సొంత ఖర్చుమీద జరిగింది.

ఈవిధంగానే రాష్ట్రంలోని ఇతర బ్లాకులలో కూడా జరిగేటట్టు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు ఆదేశాలు పంపించింది.

"స్టేట్ ఆఫ్ మద్రాసు" నౌక 1958 ఫిబ్రవరి 7 వ తేదీన మద్రాసు నుంచి సింగపూరుకు బయలు దేరుతుంది.

# పార్లమెంట్ బడ్జెట్టు సమావేశం
## చాగ్లాకమిషన్ విచారణతో అనిశ్చిత పరిస్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—

వచ్చే వదవతేదీనుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్టు సమావేశానికి అన్ని ఏర్పాట్లు గబగబా జరిగిపోతున్నప్పటికీ, జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడులను గురించి బొంబాయిలో చాగ్లా కమిషన్ జరుపుతున్న విచారణ దృష్ట్యా అనిశ్చిత పరిస్థితి ఏర్పడివుంది.

బడ్జెట్టు సమావేశంలో ప్రతిపాదించబడవలసిన బిల్లులు, ప్రభుత్వం తరపున చేయవలసిన ప్రకటనలు అప్పుడే తయారు చేయబడినవి.

ఇందులో విచిత్రమేమంటే, భీమా కార్పొరేషన్ పెట్టుబడుల విషయమై సలహానిచ్చే పెట్టుబడుల సంఘాన్ని న్యాయచట్టం రీత్యా ఏర్పాటుచేయడానికి అనువుగా భీమా కార్పొరేషన్ చట్టాన్ని సవరించడానికి తయారు చేయబడిన ఒక బిల్లుకూడా సిద్ధమై వుండడమే.

ఈ సవరణబిల్లు మామూలుగా గత పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించబడవలసి వుంది. కిందటి సమావేశంలోనే దీనిని పార్లమెంట్ చేత ఆమోదింపజేయాలని ఆర్థిక మంత్రి చాలా పట్టుదలతో వ్యవహరించినప్పటికీ, ఇతర బిల్లులు చాలా వున్నందున దానిని ప్రతిపాదించడానికే వీలులేకపోయింది.

అందుచేత ఈ సవరణ బిల్లు పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించబడినప్పుడు దీనిపై తీవ్రమైన చర్చ జరుగగలదని అందులోను చాగ్లా కమిషన్ విచారణలో వెల్లడైన అంశాలదృష్ట్యా చర్చ అత్యంత ప్రధానమైనదిగా వుండగలదని భావించవచ్చు.

1958-59 సంవత్సరానికి ఆర్థిక మంత్రిత్వ శాఖ విధించదలచుకొనగల కొత్త పన్నుల ప్రతిపాదనల సమేతంగా వుండగల ఫైనాన్స్ బిల్లు లేకుండా బడ్జెట్టు సమావేశంలో ప్రతిపాదించడానికి 18 కొత్త అధికార బిల్లులు సిద్ధంగా వున్నవి. విరకోటలో భద్రపరచాలని కోరుతున్న తీర్మానాలు కూడా వినిలో వున్నాయి.

ఈ తీర్మానాలకు లోక సభ చర్చలలో వరస క్రమాన్ని నిర్ణయించడానికిగాను లాటరీ వేయనున్నారు.

## యాభైనాలుగు అనధికార తీర్మానాలు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, జనవరి 31—ఫిబ్రవరి 10 వ తేదీ నుంచి ప్రారంభంకానున్న లోకసభ సమావేశాలలో ప్రతిపాదనకుగాను దాదాపు 54 తీర్మానాలు సభ్యులనుంచి చేరాయి. అయితే, ఈ తీర్మానాలలోని పెక్కింటి సమస్యలు ఏమాత్రం కొత్తవి కావు కాని కొన్నింటిలో గమనీయమైన విశేషాలు కొన్ని వున్నాయి.

ఉదాహరణకు శ్రీమతి ఇలాపాల్ చౌదరి పిల్లలకోసం కేవలం గ్రామీణ ప్రాంతాలలో వినియోగించడానికిగాను మోటారుకారుకు అమర్చిన సినిమా యూనిట్లు అవసరమని సూచిస్తున్నది. ప్రొఫెసర్ దివాన్‌చంద్‌శర్మ దేశంలోని రేడియో బ్రాడ్‌కాస్టింగ్ ఏర్పాట్లను గురించి దర్యాప్తు జరిపించి, అది ప్రజలకు పూర్తిగా వినియోగపడే సాధనంగా చేయడానికి తగిన సూచనలు చేయాలని కోరుతున్నారు.

ఆచార్య వినోబా భావే ప్రారంభించిన ఉద్యమాలు భూదాన్, సంపత్తిదాన్, శ్రమదాన్, బుద్ధిదాన్, గ్రామదాన్‌కు చెందిన తీర్మానాలు మరి రెండు వున్నాయి. బీహార్ సభ్యుడు శ్రీ విభూతి మిశ్రా తన తీర్మానం ద్వారా ఈ ఉద్యమాలను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అంతర్భాగం చేయా లంటున్నారు. ఇక ప్రొఫెసర్ దివాన్‌చంద్‌గారు ప్రజలలో ఈ ఉద్యమాల ప్రబోధాలకుగాను అఖిల భారత సంస్థను ఏర్పాటు చేయా లంటున్నారు.

జమ్మూ—కాశ్మీర్‌కు రైల్వే మార్గంద్వారా మిగిలిన దేశంతో సన్నిహితమైన సంబంధం కలిగించాలని, అందుకుగాను పఠాన్‌కోట్ నుంచి జమ్మూ వరకు రైలు మార్గం వేయాలని కొందరు సభ్యులు ఉమ్మడి తీర్మానం తెచ్చారు.

విద్యావంతులైన యువకులలో ప్రబలంగా వున్న నిరుద్యోగాన్ని గురించి డాక్టర్ రాం సుభాగ్ సింగ్ ఒక తీర్మానం తెచ్చారు. ఈ విషయాన్ని ఒక కమిటీ ద్వారా పరిశీలింపజేయాలని మరొక సభ్యుడు సూచించాడు.

కనీసం ముగ్గురు సభ్యులు ప్రభుత్వోద్యోగులలో అవినీతి నిర్మూలనావశ్యకతను సూచిస్తూ కొన్ని తీర్మానాలు తెచ్చారు. లంచగొండితనం, ఆశ్రితపక్షపాతం వంటి చర్యల నివారణకు తీవ్రంగా శిక్షలు విధింపజేయడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని బీహార్ సభ్యులు మరొకరు కోరారు.

సహకార వ్యవసాయ క్షేత్రాలను ప్రోత్సహించడం, హోమియోపతి వైద్యానికి కేంద్ర సంస్థ స్థాపన, కేంద్ర వ్యవసాయ పరపతి సంస్థ స్థాపనకు, హెచ్చుగా జనతా ఎక్స్‌ప్రెస్‌లు నడపడానికి, పంటలకు, పశువులకు భీమా స్కీములు వంటి వానిని సూచిస్తూ పెక్కుమంది సభ్యులు తీర్మానాలు ప్రతిపాదించడానికి నోటీసులు యిచ్చారు.

అన్ని కాలేజీలలోను విధిగా మిలిటరీ శిక్షణను ప్రవేశపెట్టడాన్ని గురించి పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాలని ఒక సభ్యుడు సూచించాడు. పరిపాలనా వ్యవస్థను పూర్తిగా సంస్కరించడానికిగాను ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని మరొక సభ్యుడు కోరుతున్నాడు. రాజకీయ బాధితులకు తగిన ఆర్థిక సహాయం చేయాలని కూడా పెక్కు తీర్మానాలు వచ్చాయి.

పోతే ప్రాంతీయ సమస్యలకు సంబంధించిన తీర్మానాలు కూడా కొన్ని వున్నాయి. రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో వున్న భాషలలో "సింధీ" ని కూడా చేర్చాలని ఒక తీర్మానం కోరుతున్నది. హుగ్లీ పశ్చిమ తీరంలోని జియోనీ కాళీలో రేవును ఏర్పాటు చేయాలని మరొక సభ్యుడు సూచిస్తున్నాడు. ఈశాన్య భారతంలోని సరిహద్దు ప్రాంతాల ప్రజల స్థితిగతుల పరిశీలనకు కమిషన్ నియామకాన్ని మరొక సభ్యుడు కోరుతున్నాడు. ఒరిస్సా—బీహార్ రాష్ట్రాల సరిహద్దు వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునల్ నియామకాన్ని ఇంకొక సభ్యుడు సూచిస్తున్నాడు.

నేతాజీ సుభాస్‌చంద్రబోస్ చితాభస్మాన్ని జపాన్ నుంచి ఇండియాకు కొనివచ్చి ఢిల్లీలోని

## గాంధీజీ వ్రాసిన లేఖలు
### ఢిల్లీలో ప్రదర్శనం

న్యూఢిల్లీ, జనవరి 30— మహాత్మాగాంధి జీవిత కథకు సంబంధించిన పత్రాల, ఫోటోల ప్రదర్శనం ఇవాళ యిక్కడ విజ్ఞాన భవనంలో ప్రారంభమయింది. గాంధీజీ వర్ధంత్యుత్సవ సందర్భంలో భారత ప్రాచీన పత్రశాఖ ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది.

ఈ ప్రదర్శనంలో మొత్తం 126 పత్రాలు ఉన్నాయి. వాటిలో చాలావరకు గాంధీజీ వ్రాసిన లేఖలే. మహాత్మా గాంధి జీవిత గమనాన్ని, కార్యక్రమాన్ని, ఆయన ఆదర్శాలనూ, ప్రబోధించిన సూత్రాలనూ గురించినవి ఆ పత్రాలు.

దక్షిణాఫ్రికా సత్యాగ్రహం సందర్భంలో వ్రాసిన లేఖలు కూడా ఇందులో పొందుపరచబడ్డాయి. నేటాల్ భారతీయులు వోటర్ల బిల్లును ప్రతిఘటిస్తారని ప్రకటిస్తూ 1896 లో సర్ విలియమ్ వెడర్‌బర్న్‌కు వ్రాసిన లేఖ, ఆసియా జాతీయుల పేర్లను నమోదు చేసే విషయమై రాజీ మార్గాన్ని అవలంబించవలసిందని కోరుతూ గాంధీజీ 1908 లో జనరల్ స్మట్స్‌కు వ్రాసిన లేఖ, ట్రాన్స్‌వాల్ ప్రజల అహింసాయుత పోరాటాన్ని ఆశీర్వదిస్తూ గాంధీజీకి టాల్‌స్టాయ్ వ్రాసిన లేఖ కూడా వీటిలో ఉన్నాయి.

ఈ పత్రాలలో చాలాభాగం సబర్మతి ఆశ్రమ నిధి, గాంధీజీ స్మారక నిధి నిర్వాహకులు సేకరించినవే. వీటిలో కొన్నిటిని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, శాంతినికేతన్‌లోని రవీంద్ర సదనంవారు ఇచ్చారు.

ఈ పత్రాలకు సంబంధించిన కొన్నిఫోటోలు కూడా విజ్ఞాన భవనంలో ప్రదర్శించబడ్డాయి. ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంకాలం 7 గంటల వరకూ ఈ ప్రదర్శనం తెరచి ఉంటుంది. 1958 ఫిబ్రవరి 8 వతేదీన సమాప్తమౌతుంది.

హిమాచల్ ప్రదేశ్‌లోని పొనేటా ప్రాంతంలో ప్రయివేట్ యాజమాన్యాన ఒక సిమెంట్ ఫ్యాక్టరీని స్థాపింపజేయడానికి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని లెఫ్టినెంట్ గవర్నర్ రాజా బజ్రంగ్‌బహదూర్‌సింగ్ వెల్లడించారు.

## రేడియో
### (ఫిబ్రవరి 4, మంగళవారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6-30 సూర్యోదయం; 6-35 ప్రభాతభేరి; 6-40 (న్యూ. ఓ.); 7-0 (తె. వా); 7-15 దోమాడ చిట్టి అబ్బాయి: నాదస్వరం; 7-45 భక్తిరంజని; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషాలేమిటో విరసిన చామంతులు: ఆధునికగేయం; వ్యవసాయ గోష్ఠి: దుంపల సేద్యము—పి. సోమసుందరం; ఫిల్మ్‌గీతం; పిరి పోరు ఇంటింతకాదు: చేయదున్ను తీసుకొన్నవారు—ప్రసంగం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—పురాణకాలక్షేపం: పమ్మి లక్ష్మీనారాయణశాస్త్రి; 7-30 సంగీత సంచిక—సంపాదకీయం: ఓలేటి వెంకటేశ్వర్లు; నెరవల్—ప్రసంగం: మంగళంపల్లి బాలమురళీకృష్ణ; పండితారాధ్యచరిత: సంగీత ప్రశంస—ప్రసంగం; రగడలు—బిస్తుతి: నిలయ విద్వాంసులు; 8-0 ద్వారం భావనారాయణరావు; 8-30 (రి); 9-0 (ఆం. వా); 9-15 సాహిత్య నందిని — చింతస్వభావం: కథానిక — రచన: ఆచంట శారదాదేవి; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 10-0 దోమాడ చిట్టి అబ్బాయి: నాదస్వరం; 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-30 వి. ఆర్. రామలింగం: గాత్రం; మధ్యాహ్నం: 1-30 (రి); 1-40 (హిం. వా): 1-50(రి); 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 వి. ఎల్. వేదగిరి: వయొలిన్; 6-15 వి. ఆర్. రామలింగం; 6-45 రుక్మిణి సంజీవ్; 7-30 (రి); 7-45 మదురై సూరియప్పస్వామి (తిరుచ్చినుండి రిలే); 9-0 (న్యూ. రి.); 9-15 హిందీ సాహిత్యకే నాటక్‌కార్: జయశంకర్ ప్రసాద్ — ప్రసంగం (హిం) (తిరుచ్చినుండి రిలే); 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (విజయవాడనుండి రిలే); 10-0 (న్యూ. రి); 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 (న్యూ. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు: 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థు సాయంత్రం: 5-30 పాశ్చాత్య సం 5-50 స్థానిక వాణిజ్యవార్తలు; 6-0 (ఆం ప్రాంతీయ వార్తలు; 6-1 కార్యక్రమం; 7-0 (తె. వా); స్కూల కార్యక్రమం; 9- 10-30 ప్రసార సమాప్తి.

(మిగతా 2 వ

పశ్చిమ గోదావరి జిల్లా యువజన కాంగ్రెసు
మహాసభలు
తణుకులో ఫిబ్రవరి 7, 8 తేదీలలో
శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, పెమ్మరాజు వెంకట్రావు, వల్లూరి బసవరాజు, అల్లూరి బాపినీడు, ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్, జవ్వాది లక్ష్మయ్యనాయుడు, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, గాదిరాజు జగన్నాథరాజు, చోడగం అమ్మన్నరాజా, చేకూరి వెంకట్రామరాజు, యర్రమిల్లి నరసింహారావుగార్లు ఉపన్యసించెదరు.
వైజ్ఞానిక కార్యక్రమములు గలవు ప్రతి నిధి రుసుము రు. 1/—
భోజనవసతి సదుపాయములు కలవు
నిడదవోలు మృత్యుంజయరావు,
అధ్యక్షుడు. ఆహ్వాన సంఘము.




టాటావారి
హమామ్
టాయిలెట్ సబ్బును వాడుడు
ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్
SISTA'S-TOM-38-TEL

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 28
6 పేజీలు: వెల వీడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
4-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

801137

## పాక్ ఏజంట్లకు ఇండియానుంచి మద్దత్తు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— "ఢిల్లీనుంచే కాశ్మీర్‌కు, కాశ్మీర్ ప్రజలకు వ్యతిరేకంగా పెద్ద ప్రచారం సాగుతూ వుంది. ఇండియాకు, కాశ్మీర్‌కు వ్యతిరేకంగా లక్షలకు లక్షలు ఖర్చుచెయ్యబడుతున్నాయి. ఒక పెద్ద భారతీయ వాణిజ్య సంస్థ నుంచే పాకిస్తానీ ఏజంట్లకు, విద్రోహులకు ఈ డబ్బు అందజేయబడుతూ వుంది" అని కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ నేడు యిక్కడ సమావేశంలో చెప్పగా "సిగ్గు, సిగ్గు" అని ప్రేక్షకులు కేకలు వేశారు.

# తెలంగాణా ప్రాంతీయ సంఘం ఏర్పాటు-ప్రెసిడెంట్ ప్రసాద్ ఉత్తరువు

## సంఘం విధుల, బాధ్యతల నిర్ణయం

### అసెంబ్లీలో, మంత్రివర్గంలో దాని సిఫారసులకు వుండగల ప్రతిపత్తిని వివరిస్తూ ప్రకటన

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—

తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని, ఆ ప్రాంతానికి చెందిన అసెంబ్లీ సభ్యులతో 1958 ఫిబ్రవరి 1 వ తేదీనుంచి ఏర్పాటు చేస్తున్నట్టు ఇండియా ప్రెసిడెంట్ నేడు అధికార ప్రకటన చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం ఆర్డర్ (1958) అనే పేరుతో ప్రెసిడెంట్ జారీచేసిన ఈ ప్రకటన వివరాలు ఇండియా ప్రభుత్వం నేటి అసాధారణ గెజెట్‌లో ప్రకటించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహణ నియమావళిని, ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ నిర్వహణ నిబంధనావళిని ఏ విధంగా సవరిస్తున్నదీ దీనిలో వివరణ జరిగింది కూడా.

ఈ తెలంగాణా ప్రాంతీయ సంఘంలో కింది తెలంగాణా జిల్లాలనుంచి ఎన్నికైన అసెంబ్లీ ప్రతినిధులు సభ్యులుగా వుంటారు.

హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్లు, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాలు, రాయచూరు జిల్లాలోని అలంపూర్, గద్వాల్ తాలూకాలు, గుల్బర్గా జిల్లాలోని కోడంగల్లు, తాండూరు తాలూకాలు, బీదర్ జిల్లాలోని జహీరాబాద్ (నిర్నా సర్కిల్ మినహా) తాలూకా, బీదర్ తాలూకాలో న్యాల్‌కల్ సర్కిల్, నారాయణఖేడ్ తాలూకా, నాందేడ్ జిల్లాలోని దిగులూరు తాలూకాలోని బిచ్కొండ, జుక్కల్ సర్కిల్, ముధోల్ తాలూకాలోని ముధోల్, భియాన్సా, కుబేర్ సర్కిల్స్, ఇస్లాపూర్ సర్కిల్, కిన్వట్ తాలూకా, రాజూరా తాలూకా మినహా అదీలాబాద్ జిల్లా.

ఈ ప్రాంతీయ సంఘంలో ముఖ్యమంత్రి, స్పీకరు సభ్యులుగా వుండరు.

ప్రతి మంత్రికి ఈ సంఘ సమావేశాలలో పాల్గొనడానికి హక్కు వుంది. అయితే తెలంగాణా ప్రాంతానికి చెందినప్పుడు ఆ మంత్రికి ఈ సమావేశంలో వోటుచేసే హక్కు వుండదు.

ప్రెసిడెంట్ ఉత్తరువు ప్రకారం ఈ ప్రాంతీయ సంఘం క్రమ పద్ధతిని పనిచేసేటట్టు చూడవలసిన ప్రత్యేక బాధ్యత ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌మీద వుంది.

తెలంగాణా ప్రాంతీయ సంఘం సమావేశాలు ప్రయివేటుగా జరుగుతాయి. తన కార్యక్రమ నిర్వహణకు తన నిబంధనలు తయారుచేసుకొనే అధికారం దీనికి వుంది. ఒకటి, అంతకుమించిన ఉప సంఘాలను నియమించి, వాని చేత కొన్ని సమస్యలను పరిశీలింపజేసే అధికారం కూడా ఈ సంఘానికి వుంది.

ఈ ప్రాంతీయ సంఘం ఇద్దరు సభ్యులను అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు గాను ఎన్నిక చేసుకుంటుంది. వీరు అసెంబ్లీసభ్యులు కానప్పుడు ఆ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినప్పుడు ప్రాంతీయ సంఘంలోని అప్పుడున్న సభ్యుల మెజారిటీ నిర్ణయం ద్వారా తొలగింపు తీర్మానం చేసినప్పుడు, వీరి అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను కోల్పోవలసివస్తుంది.

మొత్తం సభ్యులలో మూడవ వంతుమంది, అంతకు దగ్గరమంది హాజరు అయినప్పుడు సమావేశానికి "కోరం" వున్నట్టు భావిస్తున్నారు.

ప్రాంతీయ సంఘంలో చర్చకు వచ్చిన సమస్యలన్నింటిని, హాజరై వున్న సభ్యుల మెజారిటీ ప్రకారం తుది నిర్ణయం చేస్తారు. చెరి సమానంగా వోట్లు వచ్చినప్పుడు, చైర్మన్ కాస్టింగ్ వోటుతో నిర్ణయం జరుగుతుంది.

ఈ ప్రాంతీయ సంఘానికి, షెడ్యూల్‌రీత్యా వున్న అన్ని విషయాలలోను అధికారం వుంది. అందులో కింది విషయాలు చేరివున్నాయి:

(1) స్థానిక స్వపరిపాలన (మునిసిపల్ కార్పొరేషన్‌ల నిర్మాణం, వానికి వుండగల అధికారాలు, అభివృద్ధి ట్రస్టులు, జిల్లా బోర్డులు, స్థానిక స్వపరిపాలనకు లేదా గ్రామ పాలనకు సంబంధించిన ఇతర ఏర్పాట్లు (2) పబ్లిక్, సెకండరీ విద్య; (3) ప్రజారోగ్యం, శానిటేషన్, స్థానిక ఆసుపత్రులు, డిస్పెన్సరీలు, (తెలంగాణా ప్రాంతంలోని విద్యా సంస్థలలో ప్రవేశానికి, సెకండరీ విద్యను క్రమబద్ధం చేయడం; (4) వైద్యానికి మినహా మత్తు కలిగించే మద్యాలు, మందులు వగైరాల వినియోగం నిషేధం, (5) వ్యవసాయ భూముల విక్రయం, (6) కుటీర పరిశ్రమలు, లఘు పరిశ్రమలు (7) వ్యవసాయం, సహకార సంఘాలు, మార్కెట్లు, సంతలు, (8) రాష్ట్ర అసెంబ్లీ సిద్ధపరచిన మొత్తం ప్రణాళికలో చేరివుండే అభివృద్ధి, ఆర్థిక ప్రణాళికలు.

డబ్బుకు సంబంధించినవి మినహా, తెలంగాణాకు వర్తించే మిగిలిన బిల్లు అన్నింటిని, అందులో పైన వివరించిన జాబితాలోని విషయాలకు సంబంధించి వున్నప్పుడు ఈ సంఘం పరిశీలనకు పంపించి, అసెంబ్లీకి నివేదికను తెప్పించవలసి వుంటుంది. ఇలా ప్రాంతీయ సంఘానికి పంపించిన బిల్లును, అందులో విషయాలు తెలంగాణాకు వర్తింపజేయడంలో సిఫారసు చేసిన సవరణలు, మార్పులు వగైరా, ఆ బిల్లును అసెంబ్లీ ఆమోదించవలసి వుంటుంది.

ఇలా ఒక బిల్లు ప్రాంతీయమైనది అవునా, కాదా అనే అనుమానం కలిగినప్పుడు, ఆ విషయం గవర్నర్ పరిశీలనకు పంపాలి. ఈ విషయంలో ఆయన యివ్వగల సర్టిఫికెట్ చివరిది కాగలదు కూడా.

పైన వివరించిన జాబితాలోని విషయాలపై, ఈ ప్రాంతీయ సంఘం పరిశీలనలు జరిపి, తీర్మానాలు చేసి, అందుకు తగిన బిల్లులను, లేదా ఉత్తరువులను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడానికి అధికారాన్ని కలిగివుంది. అయితే ప్రభుత్వం ఉత్తరువు ద్వారా అమలు జరపడానికి సంబంధించిన విషయం, ప్రభుత్వ విధానాలకు చెందినదిగా వుండాలి. అంతే కాదు ఇలా బిల్లులు చేయడానికి, ఉత్తరువులు జారీ చేయడానికి, మామూలుగాను, సందర్భవశాత్తు గాను జరిగేవి మినహా కొత్తగా ఖర్చులు చేయడానికి సంబంధించినవిగా వుండరాదు.

ప్రాంతీయమైన విషయాలకు చెందిన బిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించినప్పుడు లేదా ఆ తరువాతను, ఆ బిల్లు ప్రతిపాదకులు, ఆ బిల్లును, ప్రజాభిప్రాయం కోసం, ప్రాంతీయ సంఘం పరిశీలనకు పంపమని కోరవచ్చు. అయితే ఆ ప్రతిపాదకుడు బిల్లులోని ప్రధాన సూత్రాలను, ఏర్పాట్లను వివరించాలే గాని, వివరాలను మాత్రం చర్చించరాదు.

ప్రజాభిప్రాయం కోసం, ఒక బిల్లును ప్రచురించినప్పుడు, దానిమీద అభిప్రాయాలు వచ్చిన తరువాత కూడా, ఆ బిల్లును దాని ప్రతిపాదకుడు ఈ ప్రాంతీయ సంఘం ముందు పరిశీలనకు పెట్టవచ్చు. ఇలా పంపిన బిల్లును అసెంబ్లీ నిర్ణయించిన గడువులోగా ప్రాంతీయ సంఘం దఫాలవారీగా పరిశీలించి, తన నివేదికను సిద్ధపరచవలసి వుంటుంది. ప్రాంతీయ సంఘం సభ్యులెవ్వరైనా, ఈ సందర్భంలో ఈ బిల్లుమీద విభిన్నాభిప్రాయాన్ని రికార్డు చేయవచ్చు. అది సముచితమైన పదజాలంతో, హుందాతనంగాను, పార్లమెంటరీ సంప్రదాయాలకు అనువైన విధంగా సముచిత పద్ధతిలో వుండాలి. అవసరమైతే, అందులోని పదాలను, భాగాలను ప్రాంతీయ సంఘం అధ్యక్షుని ఉత్తరువులతో రికార్డునుంచి తొలగింపజేయవచ్చు కూడా.

ఇలా ఆయా బిల్లులమీద ప్రాంతీయ సంఘం సిద్ధపరచిన నివేదికను, సభ్యుల విభిన్నాభిప్రాయాలు వుంటే, వానితోపాటే, సంఘం చైర్మన్ ఆయన లేనప్పుడు ఆ సంఘం సభ్యులలో ఒకరు అసెంబ్లీకి సమర్పించాలి.

ఇలా ఈ నివేదిక అసెంబ్లీకి సమర్పించబడిన తరువాత అసెంబ్లీలో ఆ బిల్లు ప్రతిపాదకులు ఆ నివేదికతోసహా బిల్లును సభవారు పరిశీలించాలని ప్రతిపాదించవచ్చు. ఈ సందర్భంలోనే, ఏ సభ్యుడైనను, ఈ బిల్లును తిరిగి ప్రాంతీయ సంఘం పరిశీలనకు పంపాలని సవరణ తీసుకురావచ్చు. ఇలా ప్రాంతీయ సంఘం నివేదికతోపాటే బిల్లుపైన అసెంబ్లీలో జరిగే చర్చ, ప్రాంతీయ సంఘం నివేదికకు, లేదా బిల్లులోని సూత్రాలకు తగినట్టుగా ప్రత్యామ్నాయంగా జరిగే సూచనలకు పరిమితం కావలసి వుంటుంది.

ప్రాంతీయ సంఘం సభ్యుల, విభిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేయకుండా, ఆ సంఘం నివేదికమీద ముందుగా సంతకం చేసివున్నప్పుడు, ఆ బిల్లును అసెంబ్లీ చర్చించే సమయంలో, సవరణను ప్రతిపాదించే అవకాశం ఆయనకు వుండదు కూడా.

ప్రాంతీయ సంఘంనుంచి వచ్చిన నివేదిక ప్రకారం బిల్లును, అసెంబ్లీ నిరాకరించినా, పూర్తిగా మార్పులు చేసినా, స్పీకరు యిష్టపడినప్పుడు ఆ విషయాన్ని గవర్నరుకు తెలియజేయవచ్చు. దానిమీద, గవర్నరు సాధ్యమైనంత త్వరలో అసెంబ్లీకి (1) బిల్లును ఉపసంహరించాలని లేదా (2) ప్రాంతీయ సంఘంనుంచి వచ్చిన రూపంలో బిల్లును ఆమోదించాలని లేదా (3) అసెంబ్లీ ఆమోదించిన రూపంలోనే ధృవపరచవచ్చునని సందేశం పంపవచ్చు.

ఇలా గవర్నరునుంచి వచ్చిన సందేశాన్ని, అసెంబ్లీకి స్పీకరు అందజేసినప్పుడు, ఆయా పరిస్థితులనుబట్టి ఆయా బిల్లులను ఉపసంహరించినట్టు, ఆమోదించినట్టు, గవర్నరు సిఫారసు ప్రకారం మార్పు చేసినట్టుగా పరిగణించడం జరుగుతుంది.

### మంత్రివర్గం బాధ్యత

తెలంగాణాకు చెందిన విషయాలలో బిల్లులు సిద్ధపరచడానికి, ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేయడానికి ప్రాంతీయ సంఘం చేసిన సిఫారసులను ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం మామూలుగా కార్యరూపంలో పెడుతుంది.

అయితే అలాంటి సిఫారసులను అమలు జరపడం సాధ్యపడదని మంత్రివర్గం భావించినప్పుడు లేదా అలాంటి సిఫారసు చేయడానికి అధికారం ప్రాంతీయ సంఘానికి లేనప్పుడు, ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గవర్నరు పరిశీలనకు పంపుతారు. దానిమీద గవర్నరు నిర్ణయం తుది నిర్ణయంగాను, మంత్రివర్గం ఆమోదించవలసింది గాను వుంటుంది. ఆ ప్రకారం తగిన చర్యలుకూడా ప్రభుత్వం తీసుకుంటుంది.

## అమెరికా ఉపగ్రహ పరిభ్రమణం

### కొత్త అంచనాలు

కేప్ కానావెరాల్, ఫిబ్రవరి 1—అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం పరిభ్రమణం, మున్ముగు విషయాలలో కొన్నింటి గురించి లోగడ వేయబడిన అంచనాలు పునర్నిర్ణయించబడుతున్నవి. ఉపగ్రహ పరిభ్రమణంపై పరిశీలనలు జరుపుతున్న కేంద్రాలనుంచి కొత్త వార్తలు చేరుతున్న కొద్దీ కొత్త అంచనాలు వేయబడుతున్నవి.

"ఎక్స్‌ప్లోరర్" గంటకు 19,500 మైళ్ల వేగంతో ప్రయాణిస్తున్నట్టు మొదట అంచనా వేయబడింది. తర్వాత 18,000 మైళ్ల వేగంతో పోతున్నట్టు అంచనా వేయబడింది.

పరిభ్రమణ మార్గంలో భూమికి ఉపగ్రహం చాలా దూరంలో వుండే ప్రదేశం భూమికి 1,700 మైళ్ళు, చాలా దగ్గరగావుండే ప్రదేశం దాదాపు 200 మైళ్ళు అని అంచనావేయబడింది. అది 113-114 నిమిషాల కొకసారి భూప్రదక్షిణం చేస్తున్నది.

సోదసిలో కృత్రిమ ఉపగ్రహం రెండు మొదలు 10 సంవత్సరాల వరకు వుండవచ్చునని అమెరికా సైనిక దళానికి చెందిన రాకెట్ శాఖ అధినేత మేజర్ జనరల్ జాన్ మెడారిస్ చెప్పగా, "అనేక నెలలు వుంటుంది" అని కాలిఫోర్నియాలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జెట్ ప్రొపల్షన్ లేబరేటరీ అధినేత డాక్టర్ విలియమ్ పికరింగ్ నేటి రాత్రి పత్రికా విలేకరులకు తెలియజేశాడు.

అమెరికా కృత్రిమ ఉపగ్రహాన్ని పంపడంలో ముఖ్యోద్దేశం కాస్మిక్ రేడియేషన్ ప్రమాణాన్ని నిర్ణయించడమని చెప్పబడుతున్నది. ఉపగ్రహంలో ఒక చిన్న జెగర్ కౌంటర్ వున్నది. అది కాస్మిక్ కిరణ శక్తి గురించి సమాచారాన్ని వెల్లడి చేస్తుంది. గోళంపై ఉల్కల రజను పడినప్పుడు ఆ విషయాలను తెల్పగల చిన్న మైక్రోఫోన్ కూడా ఉపగ్రహంలో కలదు.

"బాలచంద్రుని" ఉష్ణోగ్రత తెల్పడానికి కూడా తగు ఏర్పాట్లు చెయ్యబడినవి.

ఉపగ్రహం "అనుభవాలను" భూమికి ప్రసారం చేసేందుకు రెండు చిన్న రేడియోలు కూడా అమర్చబడినవి. అవి ఎంత నెమ్మదిగా సంకేతాలు పంపినా 3,000 మైళ్ళ వరకు వాటిని రికార్డు చెయ్యవచ్చునట. ఉపగ్రహం అడుగున, వంచ పేల్చైన తీగెల ఏరియల్స్ నాలుగు వున్నవి. పీటి పొడవు రెండడుగులు.

## ఏప్రిల్‌లోగా మరొక ఉపగ్రహ ప్రయోగం

### అందులో టేప్ రికార్డర్ వుంటుందట

వాషింగ్టన్, ఫిబ్రవరి 1—ఏప్రిల్ లోగా మరొక కృత్రిమ ఉపగ్రహాన్ని తాము ప్రయోగించదలచామని అమెరికా పదాతిదళం రాకెట్ శాఖాధినేత డాక్టర్ వెర్నర్ వాన్‌బ్రౌన్ నేటి రాత్రి వెల్లడించాడు.

మొదటి ఉపగ్రహంలో లేని మాగ్నెటిక్ టేప్ రికార్డర్ రెండవ ఉపగ్రహంలో వుండగలదని, అది పరిభ్రమణ కాలమంతటిలో వివిధ శాస్త్ర విషయాలను సేకరించి, రేడియో ద్వారా అమిత వేగంతో భూమికి పంపుతుందని డాక్టర్ జేమ్స్ వాన్ ఆల్లెన్ అనే విజ్ఞాన శాస్త్రవేత్త తెలియజేశాడు. ఈయన అయోవా యూనివర్శిటీలో పదార్థ విజ్ఞాన శాఖాధినేత. రెండవ ఉపగ్రహం కూడా భూమికి తిరిగి తెప్పించబడదని ఆయన చెప్పారు.

హాలివుడ్, రష్యన్ ఫిలిమ్‌ల మార్పిడి గురించి వివరంగా చర్చలు జరపవలెనని రష్యాను అమెరికా కోరింది.

## "పూర్ణ స్వరాజ్ శంఖం పూరించిన ఉత్తమ దేశభక్తుడు"

### -సాంబమూర్తిగారికి అల్లూరి జోహార్లు

కాకినాడ, ఫిబ్రవరి 2—

అధికార, అనధికార ప్రముఖులతో వేలాది పౌరుల సమక్షంలో ఆంధ్ర నాయకులు శ్రీ బులుసు సాంబమూర్తిగారి భౌతిక కాయానికి ఆయన అల్లుడు శ్రీ వి. దక్షిణామూర్తిగారు అంత్యక్రియలు జరిపారు.

ఆ సమయంలో అక్కడ హాజరైన వారిలో అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు కూడా వున్నారు. పలువురు శ్రీ సాంబమూర్తిగారికి జోహారు లర్పిస్తూ ప్రసంగించారు.

"శ్రీ బులుసు సాంబమూర్తిగారు అసంఖ్యాక ఆంధ్ర యువకులను దేశభక్తి పరాయణులనుగా మార్చి, స్వాతంత్ర్యోద్యమంలోకి ఆకర్షించారు. ఈయన 'పూర్ణ స్వరాజ్' తీర్మానం కాంగ్రెస్‌చే ఆమోదింప జేశారు" అని శ్రీ సత్యనారాయణరాజుగా రన్నారు.

శ్రీ సాంబమూర్తిగారు పోయినారన్న వార్త తెలియగానే వేలాది పౌరులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి దర్శించడానికి హుటాహుటి వచ్చారు.



ఆ సమయంలో కాకినాడలో వున్న మంత్రి శ్రీ ఎ. భగవంతరావుగారు, కలెక్టరు శ్రీ కృష్ణస్వామిగారు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎల్. జె. విక్టర్, శ్రీ దంటు భాస్కరరావుగారు (మునిసిపల్ చెయిర్మన్), శ్రీ పైడా వెంకటనారాయణ (యం. పి.) గారు, శ్రీ యం వల్లభరాజు (యం. ఎల్. ఏ) గారు కూడా శ్రీ సాంబమూర్తిగారి భౌతిక కాయాన్ని తుదిసారి సందర్శించారు.

ప్రభుత్వం తరపున మంత్రి శ్రీ ఎ. భగవంతరావుగారు, కలెక్టర్ శ్రీ కృష్ణస్వామిగారు, సిటీ కౌన్సిల్ తరపున శ్రీ భాస్కరరావుగారు, ప్రదేశ్ కాంగ్రెస్ తరపున శ్రీ రావు అప్పయరావుగారు, రాజమహేంద్రవరం పౌరుల తరపున శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు దహన సంస్కారమప్పుడు శ్రీ సాంబమూర్తిగారి భౌతికకాయం మీద పూలమాలలు వుంచారు. శ్రీ సాంబమూర్తిగారిని గురించి కొందరు ప్రసంగాలు చేశారు. తరువాత పోలీసు మర్యాదలతో అంత్యక్రియలు జరిగినవి.

శ్రీ సాంబమూర్తిగారికి కొమార్తె, అల్లుడు, పదిమంది మనుమలు, సోదరి కలరు. ఆయన ఏకైక పుత్రుడు 1923 వ సంవత్సరంలో శ్రీ సాంబమూర్తిగారు స్వాతంత్ర్యోద్యమంలో ముమ్మరంగా పాల్గొంటున్న సమయంలో చనిపోయినాడు. శ్రీ సాంబమూర్తిగారి సతీమణి 1943 వ సంవత్సరంలో చనిపోయినది.

ఇంతకు ముందు శ్రీ సాంబమూర్తిగారి అనుచరులు ఆయన భౌతిక కాయాన్ని పూలమాలలతో అలంకరించి ఊరేగించారు. ఊరేగింపు సూర్యారావుపేటలోని ఆయన పోయిన చోట ఉదయం 10 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం వేళకు శ్మశాన వాటికకు చేరింది.

### కాకినాడకు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రయాణం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 2—అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు శ్రీ బులుసు సాంబమూర్తిగారు పోయినారన్న వార్త వినగానే ఇలా అన్నారు:—

"దేశానికి ఒక మహానాయకుడు లేని వెలితి కలిగింది. ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక మహర్షి లేని కొరత ఏర్పడింది. శ్రీ బులుసు సాంబమూర్తిగారు పేరవరుడు, త్యాగమూర్తి."

శ్రీ బులుసు సాంబమూర్తిగారు స్వర్గస్థులైన సంగతి తెలిపే సమయానికి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో వున్నారు. ఆయన తన పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకొని వెంటనే కారులో కాకినాడ వెళ్లారు.

### "అగ్రశ్రేణికి చెందిన దేశ భక్తుడు"

#### కేరళ రాష్ట్రం గవర్నర్ ప్రకటన

తిరువేంద్రం, ఫిబ్రవరి 3—శ్రీ బులుసు సాంబమూర్తిగారి అస్తమయం గురించి కేరళ రాష్ట్రం గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ఇలా అన్నారు:—

"శ్రీ బులుసు సాంబమూర్తిగారి అస్తమయంతో ఆంధ్ర ప్రదేశ్ నుంచి మరొక స్వాతంత్ర్య సమర నాయకుడు నిర్గమించాడు.

"ఆయన ప్రముఖ న్యాయవాదిగా పనిచేశారు. ఆయన దేశభక్తులలో అగ్రశ్రేణికి చెందిన వారు. గాంధీ మహాత్మునికి విశ్వాసపాత్రులైన అనుభూతంగా పని చేశారు.

ఆయన అనేక వర్యాయాలు జైళ్ళకు గిరాహోత్ర ... ఆయన లేని వెలితి భర్తీకావడం చాలా కష్టం."

### మద్రాసు గవర్నర్ సానుభూతి

మద్రాసు, ఫిబ్రవరి 3—శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాం మేధి తమ సంతాప సందేశంలో ఇలా తెలియజేశారు:—

"మాజీ మద్రాసు అసెంబ్లీ స్పీకర్ శ్రీ బులుసు సాంబమూర్తిగారు పరమపదించిన వార్త విని నేను మిక్కిలి దుఃఖించాను. గాంధీ మహాత్ముడు సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించిన నాటినుంచి భారతదేశ స్వాతంత్ర్య సమరంలో ప్రముఖపాత్ర వహించిన యోధాగ్రేసరులలో ఆయన ఒకరు. ఖాదీ ఉద్యమం సల్లా ఆయన విశ్వాసం అచంచలమైనది. ఆయన కుటుంబంలోని వారికి, మద్రాసు రాష్ట్ర ప్రజలకు కలిగిన ఈ దుఃఖంలో నేను కూడా పాల్గొంటున్నాను. ఆయన కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ క్లిష్ట సమయంలో ఆయన లేని వెలితి భర్తీకావడం చాలా కష్టం."

## ఏ కూటంతోను పొత్తులేని రాజ్యాలమధ్య "శిఖరాగ్రచర్చ"

### ఫలితమేమీ వుండదని నెహ్రూ అనుమానం

లండన్, ఫిబ్రవరి 2—

యుగోస్లోవియా ప్రెసిడెంట్ మార్షల్ టిటో సూచించిన విధంగా ఏ అగ్రరాజ్య కూటంతోను సంబంధంలేని రాజ్యాలు చిన్న "శిఖరాగ్ర సమావేశం" జరిపించడంవల్ల ఫలితమేమీ వుండకపోవచ్చు నన్న అభిప్రాయాన్నే ప్రధాని పండిట్ నెహ్రూ నేడు వెలిబుచ్చారు.

"చిన్న శిఖరాగ్ర" సమావేశం ప్రధాన సమస్యలను పరిష్కరించలేక పోవచ్చునని పండిట్ నెహ్రూ అన్నారు.

వారపత్రిక లండన్ పత్రిక 'రేనాల్డ్స్ న్యూస్' విలేకరి పాలిన్ విల్సన్‌తో న్యూఢిల్లీలో జరిపిన ఇంటర్వ్యూలో ప్రధాని పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"ప్రధానంగా సమావేశం కావలసిన రాజ్యాలు అమెరికా, రష్యాలు. వీటిలో ఏది లేకున్నా సమావేశం ఫలించబోదు. ఆ రెండు రాజ్యాలు సమావేశం కావడమే ముఖ్యమైన సంగతి.

"కమ్యూనిజాన్ని గురించి నేను భయపడడం లేదు, ఆందోళన పడడమూ లేదు. దాని లక్ష్యంలో పెక్కు నాకు ఎంతమాత్రం నచ్చలేదు. అయితే "ఇక్కడ నాకు కమ్యూనిజం వద్దు" అనే నేను స్పష్టంగా చెప్పగోరుతున్నాను.

"ఇక ఇండియా—బ్రిటన్‌ల సంబంధాల మాటా? విదేశీయుల పట్ల ఇండియాకు విచక్షణ లేదు కనక బ్రిటిష్‌వారికి ఇండియాలో ఎప్పుడూ చోటు వుంటుంది.

"బ్రిటిష్ వాణిజ్య సంస్థలను ఇండియా జాతీయం చెయ్యడానికి ఆలోచించడం లేదు. ఆగ్నేయ ఆసియా దేశాలతో వాణిజ్యాన్ని ఇండియా వృద్ధి చేసుకోగోరుతూ వుంది. వస్త్ర పరిశ్రమలో తనతో ఎక్కువగా పోటీకి రాగల జపాన్‌కు ముడి పదార్థాలను ఎగుమతి చెయ్యదలుచుకొని వుంది కూడా."

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణను గురించి పేర్కొని, "రాకెట్లను, బాంబులను విర్వసేను కొని, అస్పైన నగరాలపైన, పట్టణాలపైన వాటితో విమానాలు ప్రయాణాలు చేసే పద్ధతి నాకు ఎంతమాత్రం అర్థం కావడం లేదు" అని పండిట్‌నెహ్రూ అన్నారు.

"ఏదో ఆకస్మికంగా సంభవించి, మీద పడిపోతుందనే భయంతోనే యింత ఎక్కువగా సన్నాహాలు జరుగుతున్నాయని నాకు తోస్తున్నది. ఈ భయం పూర్తిగా అకారణమైనది. ప్రపంచ సమస్యల పరిష్కారానికి ఈ ఉన్మత్త మార్గాన్ని కొనసాగనియ్యరాదనే నాకు తోస్తున్నది. ఏదో అనర్థం చివరకు సంభవించేవరకు ఈ ప్రస్తుత విధానాన్ని కొనసాగించడానికి ఆ పద్ధతిని పూర్తిగా వదులుకోవడమే ప్రత్యామ్నాయ మార్గం. వదులుకోవడంలో పాటవ పరీక్షల విరమణ కూడా యిమిడివుంది కదా" అని ప్రధాని వక్కాణించారు.

దేశదేశాల రాజనీతిజ్ఞుల మధ్య ఈనాడు తరుచుగా జరుగుతున్న సుహృద్భావ సమావేశాలకు, 1930 లో తను యూరప్‌లో పాల్గొన్న సమావేశాలకు ప్రమాదకరమైన పోలికలు కనిపిస్తున్నవని కూడా ఆయన అన్నారు.

## జైలులోని రాకుమారుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—షేక్ అబ్దుల్లా నిర్బంధంలోవున్న గత నాలుగేళ్లలోను కాశ్మీర్ ప్రభుత్వానికి 1,76,000 ఖర్చయింది. ఇది గాక ఆయన కుటుంబానికి పంపబడిన మొత్తం 53,000 రూపాయలు.

ఆయన నిర్బంధంలో వుండగా వుపయోగించుకొనడానికి అయిదు ఇళ్ళు ప్రత్యేకించ బడ్డాయి. ప్రపంచంలోని ముఖ్యమైన పత్రికలన్నీ ఆయనకు సప్లయి చెయ్యబడ్డాయి.

"జైలులో ఏ నాయకునకు ఇంత ఘనమైన మర్యాద జరిగివుండలేదు. కాశ్మీర్ ప్రధానిగా నేను నెలకు 800 రూపాయలు మాత్రమే తీసుకుంటున్నాను" అని ప్రధాని బక్షీఘులాం మహమ్మద్ అన్నారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— భారత లోక్‌సభ స్పీకర్ చెయిర్మన్ శ్రీ గుల్జారీలాల్ నందా, నేడు ఒక విజ్ఞప్తి ప్రకటన చేస్తూ సమాజ్ వారు నేటినుంచి ప్రారంభించిన జాతీయ సంక్షేమ నిధికి ప్రజలు విరివిగా విరాళాలు యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఇండియా ప్రభుత్వం పునరావాస సౌకర్యాల కల్పన శాఖామంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా కరాచీ నుంచి విమానంలో శుక్రవారంనాడు బొంబాయి చేరారు. అక్కడి నుంచి ఆదివారం నాడు బయలుదేరి ఆయన కలకత్తా వెడతారు.

## చాగ్లా కమిషన్ విచారణ:

## భీమా కార్పొరేషన్ తరఫున వాదన ప్రారంభం

### రిజర్వు బ్యాంకి గవర్నర్ పక్షాన అడ్వకేట్ వాదించడానికి అనుమతి నిరాకరణ

బొంబాయి, ఫిబ్రవరి 3—

చాగ్లా కమిషన్ విచారణ నేటి ఉదయం ప్రారంభమైనప్పుడు, బొంబాయి సీనియర్ అడ్వకేట్ శ్రీ జమ్‌షెడ్జీ కాంగా రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్‌పై అటార్నీ-జనరల్ చేసిన కొన్ని వ్యాఖ్యానాలకు సమాధానం చెప్పడానికిగాను తాను హాజరు కావడానికి అవకాశమివ్వాలని కోరగా, ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లా నిరాకరించారు.

కమిషన్ ముందుకు వచ్చిన సాక్ష్యులనిబట్టే అటార్నీ—జనరల్ అలాంటి వ్యాఖ్యానాలు చేశారని, అదికాక తన సాక్ష్యాన్ని గురించి వ్యాఖ్యానించారనే కారణంతో ఒక సాక్షి తరపున ప్లీడరు కోర్టుకు హాజరై వాదించిన నిదర్శనం మరెక్కడా కనిపించడం లేదని కూడా ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లా ఈ సందర్భంలో అన్నారు.

ఈ దర్యాప్తుకు సంబంధించినంతవరకు రిజర్వు బ్యాంకిమీద గాని, దాని గవర్నర్‌మీద గాని ఎలాంటి తీర్పు చెప్పడం జరగదని కూడా శ్రీ చాగ్లా ఈ సందర్భంలో హామీ యిచ్చారు.

రిజర్వు బ్యాంకి గవర్నరు తరపున హాజరు కావడానికి అవకాశమివ్వాలని శ్రీ కాంగా, కమిషన్ వారిని కోరుతూ భీమా కార్పొరేషన్ కేరంలో గవర్నర్ జోక్యం కలిగించుకొనడం విధ్యుక్త ధర్మం కాగలదనే ధోరణిలో అటార్నీ—జనరల్ సూచించినట్టు కనిపిస్తున్నదన్నారు. గవర్నర్, రిజర్వు బ్యాంకి దృష్ట్యా ఈ సమస్యకు అత్యధిక ప్రాధాన్యం కలదని కూడా ఆయన అన్నారు.

ఇంతలో అటార్నీ—జనరల్ శ్రీ సెతల్వాడ్ జోక్యం కలిగించుకొని, అలా శ్రీ అయ్యంగార్ జోక్యం కలిగించుకొనడం విధ్యుక్త ధర్మమని తాను చెప్పలేదన్నారు. కాగా, శ్రీ అయ్యంగార్ తన సాక్ష్యంలో ఒకప్పుడు శ్రీ ముంద్రా తనను చూడడానికి రాగా, ఆయనను తాను బయటికి పంపించివేసినట్టుగా చెప్పారని, ఆ విషయాన్ని పురస్కరించుకొని తాను శ్రీ అయ్యంగార్ ఈ విషయంలో కూడా శ్రీ పటేల్‌తో మాట్లాడి ఈ షేర్ల బేరాన్ని ఆపించివుంటే బాగుండేదని మాత్రమే చెప్పానన్నారు.

ఆ మీదట శ్రీ చాగ్లా, శ్రీ కాంగా వైపు తిరిగి ఇలా అన్నారు:—

"మీరు తాయరుగా పెక్కుమంది ప్రముఖ సాక్షులను విమర్శించి వుండవచ్చు. అందుకు పరిష్కారమేమిటి? జడ్జి వ్యతిరేకంగా రిమార్కులు చేస్తే, వానిని రికార్డులనుంచి మినహాయింపు చేయించవచ్చు. అంతటితో అది సరి."

### శ్రీ చౌధురి వాదన

ఆ తరువాత భీమా కార్పొరేషన్ తరపున శ్రీ సచీన్ చౌధురి వాదించడం ప్రారంభించారు. తాను వ్యక్తుల తరపున కాక కేవలం భీమా కార్పొరేషన్ తరపున వాదిస్తున్నామన్నారు. ఈ వ్యవహారంలో కమిషన్‌వారు వాస్తవం తెలుసుకొనడంలో సహాయపడడానికి తాను ప్రయత్నించగలనన్నారు.

ఈ దర్యాప్తు ఇలా బహిరంగంగా జరగడం సముచితంగానే వుందని, ఇది ప్రజల నిధికీ, ప్రజల పాలనకు సంబంధించినది కనక ఇలా జరగవలసిందేనని అటార్నీ—జనరల్ చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నా మన్నారు.

పోతే ఈ విచారణకు సంబంధించిన నిధులు "ట్రస్టు నిధు"లుగా వున్నాయని అటార్నీ—జనరల్ చెప్పిన విషయాన్ని గురించి శ్రీ చౌధరి ప్రస్తావిస్తూ "చట్టరీత్యా ఆ పరిస్థితి వుందో, లేదో మీరే నిర్ణయించాలి" అన్నారు. "ప్రజల సొమ్ముగా ఈ నిధులు వున్నప్పటికీ, లేనప్పటికీ నిధులను నిర్వహించేవారు సక్రమమైన సూత్రాల ప్రకారం, సరిగా వ్యవహరించవలసి వుంటుందన్నారు.

చాగ్లా:— జీవిత భీమా వ్యాపారాన్ని జాతీయం చేస్తూ, అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ ఈ భీమా నిధులు "పవిత్రమైన ట్రస్టు" వంటివని చెప్పారు.

శ్రీ చౌదరి:—ఆ విషయం అవునో కాదో చట్టం నిర్ణయిస్తున్నది.

ఈ దర్యాప్తు జరుగుతూ వుంటే ప్రజలు హాజరు కావడాన్ని ఇలా బహిరంగ విచారణ జరగా

(మిగతా 2 వ పేజీలో)

## యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో చేరడానికి ఎమెన్ సంసిద్ధత

కయిరో, ఫిబ్రవరి 2—

ఈజిప్టు, సిరియాలు నిన్న ప్రకటించిన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో ఎమెన్ కూడా చేరవచ్చునని ఎమెన్ యువరాజు తమ దేశం రిపబ్లిక్‌లో చేరడంపై చర్చల నిమిత్తం కయిరోకు రానున్నాడని నేడు యిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అవతరణ నిన్న జరగడంతో ఈజిప్షియనులు ఈ రోజును సెలవు దినంగా పరిగణించి వేడుకలు జరుపుకొంటున్నారు.

మార్చి; శాసనోల్లంఘనోద్యమాన్ని నడిపారు. అగ్రశ్రేణికిచెందిన ఆట్టి వృద్ధనాయకుడు చిరమనంవల్ల కలిగేలోటు సులభంగా తీరేదికాదు."

ఈజిప్టు, సిరియాల ప్రజలను, సైన్యాలను, ఒకే జెండా క్రింద, ఒక్కటి నాయకత్వంలోనే ఏకం చేసిన యూనియన్ వివరాలను గురించి చర్చించడానికై నేడు సమావేశ మౌతున్న ప్రెసిడెంట్ నాజర్‌తోను, ప్రెసిడెంట్ ఎల్ కువాట్లీతోను ఎమెన్ యువరాజు మహమ్మద్ అహమ్మద్ ఖిల్‌బదార్ సంప్రతిస్తాడు.

ప్రెసిడెంట్ కువాట్లీ నేడు యిక్కడి సవూదీ అరేబియన్ రాయబారి ఇబ్రహీం ఎల్ సులేమాన్‌తో కూడా సమావేశం జరిపాడు. ఈ సమావేశాన్ని గురించి ముందు ఏ ప్రకటన జరగలేదు కాని అది యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను గురించి, యితర అరబ్ రాజ్యాలను కూడా రిపబ్లిక్‌లో చేరవలసినదిగా కోరడాన్ని గురించి అయి వుండాలని తెలుస్తున్నది.

ఈజిప్టు, సిరియాల తటస్థ జాతీయ విధానాలనే ఎమెన్ కూడా తన వైదేశిక విధానంగా అనుసరిస్తున్నందున కొత్త రిపబ్లిక్‌తో ఎమెన్ ముందుగా సంబంధాలు పెట్టుకోవచ్చునని యిక్కడి అరబ్ రాజకీయ వర్గాల వారు అన్నారు. ఎమెన్ యువరాజు క్రిందటి నెలలో చాలా రోజులు కయిరో, డమాస్కస్‌లలో గడిపినపుడు ఈ రిపబ్లిక్ విషయం ఆయనకు పూర్తిగా తెలియజేయబడినట్టు విశదమౌతుంతూ వుంది.

## శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామా వదంతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు, కేంద్ర మంత్రివర్గం నుంచి రాజీనామా చేశారనే వదంతులు రాజధానీ నగరంలో విరివిగా వినవస్తున్నవి.

గత నెలలో గౌహతిలో కాంగ్రెసు మహాసభ జరిగినప్పుడు, చాగ్లా కమిషన్ వారు ముంద్రా కంపెనీలషేర్ల బేరాన్ని గురించి దర్యాప్తు ప్రారంభించడానికి ముందుగానే శ్రీ కృష్ణమాచారిగారు రాజ్యాంగ సంబంధమైన కారణాలతో మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్టు తన సహచరులతో చెప్పారని, ఆయన నిర్ణయం ప్రధాన మంత్రికి కూడా చేరిందని, కొన్ని వార్తలు వినవచ్చాయి.

శ్రీ కృష్ణమాచారిగారు తనను ఆర్థిక మంత్రి బాధ్యతలనుంచి తప్పించ వలసిందిగా ప్రధానికి తిరిగి విజ్ఞప్తి చేశారని, ప్రధాన మంత్రి మాత్రం ఈ విషయంలో ఇంకా తుది నిర్ణయానికి రాలేదని చెప్పబడుతున్నది.

ఈ లోగా, శ్రీ కృష్ణమాచారిగారు — 1958—59 కొత్త బడ్జెట్టు ప్రతిపాదనలు రూపొందించడంలో నిమగ్నులై నారట. ఆ ప్రతిపాదనల చిత్తు కూడా పూర్తి కావచ్చినదట. ఫిబ్రవరి నెల చివరిరోజున ఈ బడ్జెట్టును లోక సభలో ప్రతిపాదిస్తారు.

ఆర్థిక మంత్రి రాజీనామా ఆమోదించబడినప్పుడు, బహుశా ప్రధాని శ్రీ నెహ్రూ, తానే కొత్త బడ్జెట్టును పార్లమెంటులో ప్రతిపాదించగలరట. రాజ్యాంగ నిబంధనల ప్రకారం, ఒక మంత్రి రాజీనామా చేసినప్పుడు, ఆ మంత్రికి చెందిన శాఖ నిర్వహణ బాధ్యతల, మరొకరి నియామకం జరిగేవరకు, ప్రధాని మీద వుంటుంది.

ముంద్రా కంపెనీ షేర్ల వ్యవహారాన్ని పరిశీలిస్తున్న చాగ్లా కమిషన్ నివేదిక ఫిబ్రవరి 10వ తేదీ నాటికి ప్రభుత్వానికి చేరగలదట.




యునైటెడ్ కన్సర్న్, మద్రాసు—1.
(బ్రాంచిలు : హైదరాబాదు, విజయవాడ.


## ఆగ్నేయ రైల్వే - టెండర్లు

దిగువ సామగ్రికి సీలువేసిన టెండర్లు కోర బడుచున్నవి :—

Tender No. CON|COS|1|F2|202|58 for supply of 50 Transmitter Key as per Drag. No. 23626|SE. Tender will be opened at 12 noon on 6-3-'58.

టెండరు ఫారములు (ఇవి ఒకరివి మరొకరికి మార్చుకొనకూడదు.) ఫారము కాపీ 1 కి రు. 2/—ల చొప్పున కలకత్తా—23, గార్డెన్ రీచ్‌లో దిగువ తెల్పినవారి (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) వద్ద నుంచి పొందవచ్చును.

ధరావతు సొమ్ము రు. 300/—లకు ఈ రైల్వే చీఫ్ కాషియరువద్ద నుంచి పొందిన రసీదును, సక్రమమైన ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటును టెండరు ఫారములతో చేర్చి పంపవలెను. ఇవి లేనిచో టెండరు నిరాకరింపబడవచ్చును. దిగువ తెల్పినవారివద్ద రు. 1,000/— పర్మనెంటు డిపాజిట్టు కలిగినవారు మినహాయించబడుదురు.

స్టోర్సు కంట్రోలర్.

## ఆగ్నేయ రైల్వే - టెండర్లు

Sealed tenders are invited for tender No. |PB|1|58|GM|WS|456A|EAT|(57) for supply of 6,000 Nos. of Brake Blocks (for Engine) as per Rly. Drg No. BG-138 and to specn. IS-210 Grade 10C. Tender will be accepted upto 12 noon on 28-2-58.

టెండరు ఫారములు, కాపీ 1 కి రు. 5/—ల వంతున (ఈ సొమ్ము వాపసు చేయబడదు) కలకత్తా—23, గార్డెన్ రీచ్, కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ ఆఫీసునుంచి పొందవచ్చును. ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు.

రైల్వే కంట్రాక్టర్ల అప్రూవుడు జాబితాలో లేని ఫరములు ధరావతు సొమ్ము (క్రింద ఈ రైల్వే చీఫ్ కాషియర్‌నుండి రు. 1,000/—లకు రశీదున్ను, సరైన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టున్ను టెండర్లతో జతపరచి పంపవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడవచ్చును.

జనరల్ మేనేజరు.

## ఆగ్నేయ రైల్వే - టెండర్లు

దిగువ సామగ్రి సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

Tender No. CON|GM|2|D|58 for supply of (a) 450 Nos. self reversing lever with steel vertical handle as per G. K. Williams Drg. No. 38015-1; (b) 564 Nos. spring points lever self reversing steel handles IRS Drg. S.H. 900; (C) 200 Nos. point lever C. I. Tumbler complete. P. L. No. B|653 CE ex B. N. Rly. Drg BG M|3; (d) 1014 Nos. Pull over rod for use with H. Williams Point lever CE ex B. N. Rly. Drg 12246A; (e) 200 Nos. Pull over rod for Tumblers type, point lever as per CE ex B. N. Rly. Drg No. 12246A and (f) 1700 Nos. clamps for Pod locking point as per CE's Drg No. 11585.

టెండర్లు 7—3—58 మ. 12 గం.కు తెరవబడును. టెండరు ఫారములు కాపీ 1 కి రు. 5/— ల వంతున (ఈ సొమ్ము వాపసు చేయబడదు.) కలకత్తా—23, గార్డెన్ రీచ్, కన్‌స్ట్రక్షన్ సెక్షన్, స్టోర్స్ కంట్రోలరునుండి పొందవచ్చును. ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు.

రైల్వే కంట్రాక్టర్ల అప్రూవుడు జాబితాలో లేని ఫరములు ధరావతు సొమ్ము (క్రింద ఈ రైల్వే చీఫ్ కాషియరునుండి రు. 1,000 లకు నగదు రశీదున్ను, సరైన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టున్ను టెండరుతో జతపరిచి పంపవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడవచ్చును.

జనరల్ మేనేజరు.

## సంగ్రహ ప్రకటనలు

**Notification**

THIS is to notify to all concerned that there has been a change in the constitution of the Firm Messrs. Ravanam Bros., Chopperla Subbaraju & Co., of Gollaprolu, East Godavary District, (Registered as Firm No. 1175 of 1950 with the Registrar of Firms, Madras) with effect from 1-1-1957, the details of the change being that one of the old Partner Mirhipati Thalupulu has retired. The above change has been duly intimated to The Registrar of Firms, Andhra, and registered in his books. The out-going Partner has no Rights whatsoever in the past or future business of the Firm or in any of its assets including the goodwill. Export Quota Rights etc.

Any objections against the above may be sent to The Chief Controller of Exports & Imports, New Delhi within three weeks of the issue of this advertisement.

RAVANAM BROS.,
CHOPPERLA SUBBARAJU & CO.
Gollaprolu,
Date, 13-1-1958.


ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 4, మంగళవారం

# శ్రీ సాంబమూర్తి

శ్రీ బులుసు సాంబమూర్తిగారి నిర్యాణంతో ఆంధ్రదేశం—ఆంధ్రదేశమే కాదు, అఖిల భారతం—మరొక దేశభక్తుని, త్యాగమూర్తిని, స్వాతంత్ర్య యోధుని, సాహసోపేతుని కోల్పోయింది.

ఔను; దేశభక్తికి మారుపేరు శ్రీ సాంబమూర్తిగారు. గాంధిజీ పిలుపు విని 1921 లో న్యాయవాద వృత్తిని వదిలిపెట్టినది మొదలుకుని మొన్న కాకినాడలో కన్ను మూసినంతవరకు ఆయన జీవితం దేశసేవకే అంకితమైంది.

గాంధిజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ, సత్యాగ్రహోద్యమాలలో ఆంధ్రదేశం ముందు నడిచిందంటే, స్వాతంత్ర్య సంరంభంలో ఆంధ్రదేశం కాంగ్రెస్‌కు పట్టుకొమ్మగా, పర ప్రభుత్వానికి సింహస్వప్నంగా పరిగణించబడిందంటే, స్వాతంత్ర్య సమరాంగణానికి ఆంధ్రజాతి వేల సంఖ్యలలో దేశారాధకులను సమకూర్చ గలిగిందంటే, దేశభక్త వెంకటప్పయ్య, దేశోద్ధారక నాగేశ్వరరావు, ఆంధ్రకేసరి ప్రకాశం, మహర్షి బులుసు సాంబమూర్తివంటి వ్యక్తులు మార్గదర్శకులై జాతీయోద్యమంలో ప్రజలకు నాయకత్వం వహించడం ఒక ప్రధాన కారణం.

శ్రీ సాంబమూర్తిగారి దేశసేవ తెలుగు దేశానికి మాత్రమే పరిమితం కాలేదు. 1923 లో అఖిలభారత కాంగ్రెసు మహాసభకు కార్యదర్శియైనది మొదలుకుని ఆయన తన దేశారాధనకు యావద్భారతాన్ని కార్యరంగంగా చేసుకున్నాడు. మొత్తం భారత దేశంలో శాసనోల్లంఘనానికి ఎక్కడనుంచి పిలుపు తగిలినా, పట్టపగ్గాలు లేని బ్రిటిష్ సామ్రాజ్యాధికారాన్ని ఏమూల ఎదుర్కొనవలసివచ్చినా—నాగపూర్‌లోనే కాదు, మద్రాసులోనే కాదు—అన్ని నగరాలలో శాసనోల్లంఘనానికి ముందు పంక్తిలో ఆయనే హాజరు. 1928 లో అఖిలభారత హిందూస్థాన్ సేవాదళ్ కు అధ్యక్షుడుగా కూడా వరించబడ్డాడు.

అంతేకాదు; కాంగ్రెసు మహాసభ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని భారతజాతి లక్ష్యంగా నిర్దేశించుకొనక పూర్వమే, గాంధి మహాత్మునితోపాటు అగ్రనాయకులెవ్వరూ సంపూర్ణ స్వాతంత్ర్యాశయాన్ని అంగీకరించక ముందే శ్రీ సాంబమూర్తిగారు ఆసేతు హిమాచలం యావద్భారతంలో సంపూర్ణ స్వాతంత్ర్య వాదాన్ని ప్రచారం చేశారు.

శ్రీ సాంబమూర్తిగారి దేశభక్తి ఎంత అచంచలమో, ఆయన త్యాగశక్తి కూడా అంత సమున్నతం. చేతికి అంది వచ్చిన ఏకైక పుత్రుని కోల్పోయినప్పుడు కూడా, పుత్రశోకాన్ని దిగమ్రింగి, 1923 లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభ ఆహ్వాన సంఘ కార్యక్రమాన్ని అకుంఠిత దీక్షతో కొనసాగించి, సరోజినీ నాయుడు మొదలైనవారి ప్రశంసలకు పాత్రమైనట్టిది సాంబమూర్తిగారి త్యాగనిష్ఠ.

144 వ సెక్షను క్రింద నిషేధపు ఉత్తరువును ధిక్కరించి కాకినాడ పురవీధులలో బహిరంగ సభ జరిపినందుకు స్మృతి తప్పి పడిపోయేవరకు పోలీసు భటులు లాఠీలతో, బూటు కాళ్ళతో క్రూరంగా హింసించినా ఒక్కింత కూడా చలించని వ్యక్తి శ్రీ సాంబమూర్తి. అనేక సత్యాగ్రహోద్యమాలలో ఆయన జైలు యాత్రలేమి, జైళ్ళలో ఆయన కఠోర నిరశన వ్రతాలేమి, జీవితాంతంవరకు ఆయన వలచిన కటిక దారిద్ర్యమేమి శ్రీ సాంబమూర్తిని త్యాగమూర్తినిగా మలిచాయి.

శాసనోల్లంఘకునిగా, సత్యాగ్రహోద్యోగిగా, సంపూర్ణ స్వాతంత్ర్యవాదిగా గానే కాక 1937 లో కాంగ్రెస్ మొట్ట మొదటసారి ప్రభుత్వాధికారం చేపట్టినప్పుడు సమష్టి మద్రాసు రాష్ట్రం అసెంబ్లీకి స్పీకర్‌గా ఎన్నుకొనబడి, శాసనసభా కార్యక్రమ నిర్వహణలో, పార్లమెంటరీ సంప్రదాయానుగుణ్యమైన సిద్ధాంత నిరూపణలో శ్రీ సాంబమూర్తి అఖిలభారత ప్రశస్తిని పొందగలిగాడు.

ఆంధ్ర దేశానికే కాక, మొత్తం ఇండియాకు కూడా అట్టి మహాయోధుడు, అట్టి ధీరోదారుడు, అట్టి ప్రముఖ నాయకుడు లేని కొరత ఇంతలో తీరునది కాదు.

## రెండవ రష్యను ఉపగ్రహం బరువు

### దానిని తీసుకొనివెళ్ళిన రాకెట్ తో సహా 7,500 పౌనులట

విక్టోరియా (బ్రిటిష్ కొలంబియా), ఫిబ్రవరి 3—రెండవ రష్యను కృత్రిమ ఉపగ్రహం స్పుట్నిక్, తనను రోదసిలోకి నెట్టిన రాకెట్ తో కలసి వున్నదని, రోదసిలో పరిభ్రమిస్తున్న ఈ రెండింటి మొత్తం బరువు 7500 పౌనులని సోవియట్ యూనియన్ చెప్పినట్లు లిటిల్ శానిక్ స్కైగల అగోళ పరిశోధనకేంద్రంశాస్త్రజ్ఞుడు శ్రీ ఎడ్వర్డ్ ఆర్‌ఫ్లే గత రాత్రి యిక్కడ ప్రకటించాడు.

మరికొంతకాలం రోదసిలో వుండగల ఈ ఉపగ్రహం బరువు దాదాపు 1120 పౌనులని యింతవరకు భావించబడింది.

## ఢిల్లీ శిఖ్ఖుల నిరసన

### తమ పవిత్ర దేవాలయాలను అపవిత్రం చేస్తున్నందుకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాలలోని శిఖ్ఖులు తమ పవిత్రమైన దేవాలయాలను, మత గ్రంథాలను ధ్వంసం చేస్తున్నారనే ఆరోపణతో నేడు నిశ్శబ్దంగా తమ నిరసనను తెలియజేశారు.

రాజధానీ నగరంలోని ప్రధానమైన వీధులలో ఆరు మైళ్ళ పొడువున ఢిల్లీ, పంజాబ్, బీహార్, యు. పి., రాజస్థాన్‌లకు చెందిన దాదాపు రెండు లక్షలమంది శిఖ్ఖులు పురుషులు నీలిరంగు తలగుడ్డలతోను, స్త్రీలు నీలిరంగు దుప్పట్లు కప్పుకొని "విచార సూచకంగా" వూరేగింపు జరిపారు.



సోవియట్ రెండవ స్పూట్నిక్‌తోపాటు అమెరికా పంపించిన ఉపగ్రహంకూడా రోదసీలో పరిభ్రమిస్తున్నది

# "మానవ సంస్కృతి చరిత్రను ప్రతి విద్యార్థికి తప్పక బోధించాలి"

## "ఉస్మానియా" స్నాతకోపన్యాసంలో కృష్ణమీనన్ సూచన

(మన విలేకరి) హైదరాబాద్, ఫిబ్రవరి 2—

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసమిస్తూ ప్రతివిశ్వవిద్యాలయంలోను, ప్రతివిద్యార్థికి మానవ సంస్కృతి చరిత్రను విధిగా బోధించాలని ఉద్బోధించారు.

తమ శక్తిని విధ్వంసక చర్యలకు వినియోగించబోమని ఇండియావలెనే చైనాతోసహా ఇతర ఆసియా రాజ్యాలు కూడా ప్రకటించినట్లయితే అణ్వస్త్ర యుద్ధంలోనే తటస్థ మండలం ఏర్పడగలదని భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి సాయంకాల మిక్కడ వక్కాణించారు.

శ్రీ కృష్ణమీనన్ ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసమిస్తూ అటువంటి ప్రకటన రష్యాతో సహా పాశ్చాత్య రాజ్యాల ధోరణిని చాలావరకు మార్చివేయగలదని కూడా పేర్కొన్నారు.

దేశ సమైక్యత ఆవశ్యకతను ఉద్బోధిస్తూ శ్రీ కృష్ణమీనన్ యిలా అన్నారు:

"మనల నందరినీ సమైక్య పరచగలది ఒక్కటి వున్నది. అదే మనం నివసిస్తున్న దేశం, మాతృదేశం. దానికి ఏమైనా కీడు వాటిల్లితే మన మందరము సమైక్యమై ప్రతిఘటించాలి. మన అందరి ఆవాసం ఒక్కటే అన్నభావం కలిగినందుననే స్వతంత్ర దేశం అవతరించింది. దీనిని పటిష్ఠం చేయాలి; ధ్వంసమై పోకుండా నివారించాలి.

### వైజ్ఞానిక దృక్పథం

"నేటి విద్యా విధానంలో వైజ్ఞానిక దృక్పథానికి ప్రాధాన్యమివ్వాలి.

కొత్త పదార్థాలను, కొత్త ఇంధనాలను, న్యూట్రానులను, ఎలక్ట్రానులను కనిపెట్టడమే విజ్ఞానంకాదు. నిర్భయంగా సత్యశూర్గాన్ని అన్వేషించడం విజ్ఞానం. ఇట్టి దృక్పథానికి విద్యా విధానంలో ప్రాధాన్యమివ్వాలి.

విశ్వవిద్యాలయ రంగంలోనైనా ప్రాబల్య సాధనకు రాజకీయ పక్షాలు పోటీపడడం క్షేమకరం కాదు. ఒక సమస్య మంచి చెడ్డలు రెండూ తెలుసుకోనకముందే విద్యార్థి ఒక వాదంవైపు చేరిపోతాడు. ఈ విధంగా అతడు పక్షపాతం వహించడమేకాక, కొన్ని విషయాలను కొత్తగా తెలుసుకొనలేకపోతాడు. తాను అవలంబించిన వైఖరే సవ్యమన్న దృఢవిశ్వాసంలో ఎదుటి పక్షం వాదాన్ని ఆలకించనైనా ఆలకించడు.

వైజ్ఞానిక విద్యాబోధ ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించి, దాతలు ముందుకు రానికారణంగా కూడా, సాంకేతిక విద్యాసంస్థలను నెలకొల్పడానికి ప్రభుత్వం ధన సహాయం చేస్తున్నది.

తగు సాధన సంపత్తి కలిగి, సమర్థంగా పని చేసే ప్రయోగశాలల (లేబరేటరీల) గురించి యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ జాగ్రత్త వహిస్తున్నారు. విజ్ఞాన శాస్త్రంలో ఉన్నత శిక్షణ పొందినవారికి ప్రయివేటు లేదా ప్రభుత్వపు పరిశ్రమలలో స్థానం వుండనే వుంటుంది.

సాంకేతిక విద్యాబోధ ఏసక లక్ష్యనికైతే ఉద్దేశించబడిందో అది నెరవేరక పోయినట్లయితే పెద్ద పెద్ద సంస్థలు సయితం కేవలం విక్రయశాల లవుతవి.

కొత్త విషయాలను కనిపెట్టడంలోనేమి, సమస్యలను కూలంకషంగా పరిశీలించడంలోనేమి శాస్త్రీయ పద్ధతి అనుసరించాలనేదే నేను కోరేది. విశ్వవిద్యాలయాలలో బుద్ధి సార్థ్యమౌతుంది. నిర్భయంగా సత్యాన్ని అన్వేషించే ఉత్తమమైన గుణాన్ని కాలేజి జీవితంలో అలవరచుకొంటే ఈ శాస్త్ర పరిశీలన, కారిడీ నుంచి డిప్పను వేరు చేయడం, మంచి చెడ్డలను తెలుసుకొనడం—అబ్బుతుంది.

నిర్భయం అంటే తోటి విద్యార్థులు చాబాదినా దెబ్బలుతిని పడివుండడంకాదు. ఇంకా అటువంటి పిరికి కృత్యం చెయ్యడం కూడా కాదు. తాను చేసిన నిర్ణయంవల్ల కలిగే పరిణామాలను నిర్భయంగా ఎదుర్కొనడమే కావలసింది.

యుద్ధం చెయ్యడంలో ప్రభుత్వం శక్తి, తను వుంచుకొనవలసిన రక్షణ దళాలను నిర్ణయించడం విజ్ఞానశాస్త్ర రంగంలో దేశం సాధించే అభ్యుదయంపై ఆధారపడి వుండడమనేది రోజు రోజుకు అర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో ఒక ముఖ్యమైన విషయం. విజ్ఞాన శాస్త్రం ఎంతగా అభివృద్ధి చెందిందంటే, ఒక విషయంలో ప్రత్యేకత సాధించడమనేది ఎట్టి పరాకాష్ఠను అందుకొన్నదంటే నా ముందు కూర్చునివున్న వైద్య పట్టభద్రులను స్పెషలిస్టులు నిజమైన డాక్టర్లుగా గుర్తించలేరు; ఎందుచేతనంటే, ముక్కు ఒక్క రంధ్రం—కుడి రంధ్రం లేదా ఎడమ రంధ్రం—బాగా బాగు చేయడం తెలిసినవారే డాక్టర్లని స్పెషలిస్టులు అభిప్రాయపడుతున్నారు!

### చరిత్ర బోధ

ప్రతి సబ్జక్టు చరిత్రను విధిగా బోధించే ఏర్పాటు ప్రతి విశ్వవిద్యాలయంలోను అమలు పరచాలి.

యుద్ధాల చరిత్ర, గత వైభవ చరిత్ర బోధించమని కాదు నా ఉద్దేశం. వైద్య చరిత్ర, శిల్ప చరిత్ర, ఇంజినీరింగ్ చరిత్ర—ఇలా ప్రతి ఒక్క విషయం చరిత్ర బోధించాలి.

అటువంటి చరిత్రల అధ్యయనంవల్ల మానవ మేధ వికసిస్తుంది. తాను సాధించినది స్వల్పమని, సాధించవలసిన దానికి అంతం లేదనే అభిప్రాయం ఇటువంటి విద్యార్జనవల్ల కలుగుతుంది.

విజ్ఞానానికి అంచులు లేవని తెలుసుకొన్నప్పుడే మానవుడు సహనాన్ని అలవరచుకొంటాడు. సహనం అలవరచుకొన్నప్పుడే కాంతియుత ప్రపంచంలో బ్రతక గలుగుతాడు. విద్యకు యిదే ప్రాతిపదిక కావాలి. ఇటువంటి ప్రాతిపదిక ఏర్పడాలంటే ఉపాధ్యాయులకే విశ్వవిద్యాలయం నిర్వహించాలి.

విదేశాలలో ఇట్టి ఏర్పాటు వున్నది. అక్కడ పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు.

### "మన విద్యార్థులు ఎవ్వరికీ తీసిపోరు"

మన విద్యార్థులు ఏ దేశపు విద్యార్థులకు తీసిపోరు. అయితే మనం అలవరచుకోవలసింది ఒకటి వుంది. అదే కలిసి పని చెయ్యకలగడం.

మన సాంఘిక వ్యవస్థలో ఒక విచిత్ర గణిత సూత్రం వున్నది—ఒకటినీ ఒకటినీ చేర్చితే రెండుకంటె తక్కువ అవుతుంది. (నవ్వు)

మన ప్రజలవిజయాలను సంఘం విజయాలుగా, మొత్తందేశం విజయాలుగా మనం పరిగణించము.

మనకు భవిష్యత్తు ప్రధానం; భవిష్యత్తుకు అవధులులేవు. మానవ శక్తి లక్ష్యం అపారం కావడమే ఇందుకు కారణం.

గతంలో విజ్ఞాన శాస్త్ర రంగంలో అద్భుత విజయాలను సాధించినవారు మనకువలె మానవులే. వారు సాధించకలిగింది మరెవ్వరికైనా సాధ్యం కావచ్చు.

### కృత్రిమ ఉపగ్రహం

నిన్నటి విజయం నేటికి పాతబడిపోతున్నది; విజయంగా వుండడం లేదు. అమెరికనులు ఏమీ అనుకోకుండావుంటే ఒక్కటి చెప్పగలను.

ఈ భూపదార్థ పరిశోధన సంవత్సరంలో రష్యనులు కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోకి జయప్రదంగా పంపగా మొత్తం మానవజాతి గర్వపడింది. కాని నేటి వుదయం అదే కార్యాన్ని మరొక దేశం నిర్వహిస్తే దాని ప్రాధాన్యం చాలా తగ్గిపోయింది.

### వ్యక్తి వికాసం

శ్రీ మీనన్ ఇంకా ఇలా అన్నారు:

"విద్యావంతులలో నిరుద్యోగ సమస్య గురించి పరిశీలిద్దాము. ఈ సమస్యకు పరిష్కారం చాలా వరకు విద్యార్థుల కృషిపైనే ఆధారపడి వున్నది. మనదేశంలో పురుషుని జీవితం గాని, స్త్రీ జీవితం గాని ప్రభుత్వ కార్యకలాపాలకు మాత్రమే పరిమితమై వున్నట్టు మనం ఎక్కడ కనుగొనలేము.

వ్యక్తికి సముచిత స్థానం లేనిదే ప్రజాస్వామ్యం మనజాలదు. ఇప్పుడు ఖర్చులు బాగా పెరిగిపోయినవి. అందుచేత విశ్వ విద్యాలయాలు వ్యక్తుల దాతృత్వంపై ఆధారపడజాలవు. మన దురదృష్టాలలో ఇదొకటి. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి ప్రాబల్యం ఏర్పడడం అన్నిటికంటె శోచనీయం కాగలదు. స్వచ్ఛంద సంస్థలకు స్థానం లేకపోతే పార్లమెంటరీ ప్రభుత్వమే రద్దు కాగలదు. కాబట్టి వ్యక్తుల వికాసానికి విశ్వ విద్యాలయాలు సాధనాలుగా వుండడం అవసరం.

"అంతర్జాతీయ రంగంలో మనం సైనిక ఒడంబడిక కుదుర్చుకోవాలని కోరడం లేదు. సైనిక ఒడంబడిక కుదుర్చుకుంటే మనం నిర్వహించగల పాత్ర ఏమీ వుండదు. అప్పుడు కొందరి చేతులలో మనం కీలుబొమ్మలం కావలసి వుంటుంది. కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన జాతికి సైనిక ఒడంబడిక అంటే కలోనియలిజం. అందువల్ల మనం సైనిక ఒడంబడికలకు దూరంగా వుంటున్నాము.

"ప్రపంచ యుద్ధం చెలరేగకుండా నివారించడానికి మనం శక్తికొలదీ పాటుపడతాము. అదే సమయంలో మన దేశానికి చుట్టూగల పరిస్థితుల దృష్ట్యా ఆంతరంగిక భద్రత విషయమై అప్రమత్తతతో వ్యవహరించగలము. రాజకీయ, నైతిక, లేదా చట్ట సంబంధమైన హక్కులను రక్షించుకోడానికి మనం ఎన్నడూ బలప్రయోగానికిదిగబోమని ప్రపంచానికి చాటుదాము. కాని, మన భూభాగంపై దాడి జరిగినప్పుడు దానిని నివారించడానికి ప్రయత్నించగలము. జాతీయంగా, అంతర్జాతీయంగా అది మన విధ్యుక్త ధర్మం. మన ప్రధాని చెప్పినట్టు మన దేశంలో శక్తియుక్తులన్నిటినీ కేంద్రీకరించి రెండు, మూడు, లేదా నాలుగు సంవత్సరాలలోనే అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయడం సాధ్యమే. కాని, మనం అందుకు ప్రయత్నించడం ఆత్మ హత్య చేసుకొనడమే కాగలదు. అట్టి మహా శక్తులను మానవకోటి వినాశనానికి వినియోగించబోమని మన ప్రభుత్వం, ప్రజలు శపథం తీసుకున్నారు. ఆ శక్తులను మనం మానవ కల్యాణానికే వినియోగిస్తాము.

"చైనా సమేతంగా ఆసియా జాతులు ఇట్టి ప్రకటన చేసిన పక్షంలో రష్యాతోసహా ఇతర పాశ్చాత్య రాజ్యాలపై దాని ప్రభావం వుండగలదు. దాని ఫలితంగా అణ్వస్త్ర యుద్ధ తంత్రంలో తటస్థ మండలాన్ని సృష్టించినవారముకాగలము.

"జాతీయతను పెంపొందించడానికి కృషి జరపడం అవసరం. విద్యార్థులు ఒక జట్టుగా పరస్పర సహకారంతో పని చేయుగలరు. కాబట్టి జాతీయతను పెంపొందించడానికి విద్యార్థి దశలో వుండగా కృషి చేయడానికి హెచ్చు అవకాశాలు వున్నవి."

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి, యూనివర్శిటీ ఛాన్సలర్ అయిన శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చెయిర్మన్ శ్రీ సి. డి. దేశముఖ్‌కు "డాక్టర్ ఆఫ్ లాస్" అనే గౌరవ బిరుదాన్ని బహూకరించారు.

ఈ ఉత్సవంలో 341 మంది స్త్రీల సమేతంగా 2044 మంది అభ్యర్థులు తమ డిగ్రీలను తీసుకున్నారు. దాదాపు 10,000 మంది ప్రజలు ఉత్సవానికి వచ్చారు.

# "పంచాంగాలను నమ్ముకుంటే ఏ పనీ జరగదు"-నెహ్రూ

## స్వయం కృషిపై ఆధారపడాలని హెచ్చరిక

జయపూరు, ఫిబ్రవరి 2—

"పంచాయతీ రాజ్యం" కేవలం లాంఛనప్రాయమైన నినాదంగా మనం పరిగణించడంలేదు; జాతీయ జీవితానికి ప్రాతిపదిక అయిన సార్థక విధానమని భారత పౌరులమైన మనం బుద్ధిపూర్వకంగా కోరుకొన్నాము." అని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జోత్వారాలో రాజస్థాన్ పంచాయతీ సమ్మేళన్‌కు ప్రారంభోత్సవంచేస్తూ వక్కాణించారు.

ఆయన తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు:—

"పంచాయతీలు గ్రామ జీవితంలో వహించగల పాత్ర ప్రముఖమైనది. ప్రాముఖ్యంగల పదవులను విధులు, బాధ్యతలు వెన్నంటియేవుంటవి. మనం భావించే ప్రజాస్వామ్యానికి పంచాయతీలు ప్రాతిపదిక.

"దేశం భవిష్యత్తును గురించి యిదమిత్థమని నిర్ధారణగా చెప్పడం చాలా కష్టమైన పని. కొందరు అంతరిక్షంలోని నక్షత్రాలకేసి రెప్పవాల్చకుండాచూస్తుంటారు. కాని,నాకుఅటువంటి వైఖరి పట్ల నమ్మకం లేదు. తన భవిష్యత్తుకు ఆకాశంలోని గ్రహతారగతులపై ఆధారపడదలుచుకున్న ఏ జాతి అయినా అధోగతి పాలు కాకతప్పదు. భారత జాతి వాస్తవిక దృష్టితో స్థితిగతులను గ్రహిస్తూ తదనుగుణంగా వ్యవహరించవలసి వుంది.

"ఏ దేశం బాగుపడినా దాని ప్రజల మేధాశక్తి, శీల సంపద అందుకు కారణం. లోకంలో జరుగుతున్న మార్పులను ప్రజలు అనుక్షణం, శ్రద్ధతో గమనిస్తుండాలి. వైజ్ఞానిక సాంకేతిక రంగాలలో కలుగుతున్న మార్పులను పరిశీలిస్తుండాలి. అమెరికన్‌లు రోదసీకుహరంలోనికి ఉపగ్రహం పంపడం ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించింది.

"మారణం కోసం వినియోగించడం కొరకు అయినా వైజ్ఞానిక, సాంకేతిక విషయాలలో జరుగుతున్న మార్పులను గురించి ఈ రోజులలో దాపరికం లేదు. అనక్తి, శ్రద్ధ గల వారెవరయినా సరే చదివి, తెలుసుకోవచ్చు. భారతీయ విధానం మాత్రం సుస్పష్టం. సంహారం కోసం అణుశక్తిని భారతీయులు ప్రయోగించబోరు. నిర్మాణాత్మకమైన కృషికి ఆర్థికాభివృద్ధికి మాత్రమే భారతీయులు అణుశక్తిని వినియోగించగలరు. కొలది సంవత్సరాలలో అటంబాంబులు తయారు చెయ్యగల ప్రజ్ఞ, శక్తి భారతీయులకు కలిగితే ఆశ్చర్యపడవలసిన పనిలేదు. కాని, వాటిని తయారు చెయ్యబోరు. సంహారకాండకు అణుశక్తిని ప్రయోగించడం తప్పు. దానివల్ల దారుణమైన దుష్ఫలితాలు కలుగగలవు. ఇండియా అగ్ర రాజ్యాలను అణ్వస్త్రాలను ప్రయోగించవలదని పలుమారు కోరింది. వాటి ఉత్పత్తిని కూడా యిక కట్టిపెట్టవలసిందని కోరింది. అగ్రరాజ్యాలు ఈ విషయమై సందిగ్ధ స్థితిలో పడినవి. అగ్రరాజ్యాలవారు పిరిని చూచివారు, వారిని చూచి వీరు భయపడుతున్నారు. ఈ భయం వల్ల విష ఫలితాలు కలుగుతున్నవి.

"ఈ పరిస్థితులలో భారత జాతి తనకు లోకానికి చెయ్యగల మహోపకారం వుంది. అందుకు ముందుగా మనం స్వోమత కలవారమయి వుండాలి. స్వోమత కలిగింపడానికే పంచవర్ష ప్రణాళికలు అమలు పరచబడుతున్నవి. ప్రజలు శ్రమించి, అధికోత్పత్తిని సాధించి, దేశాన్ని స్వయం పోషకం చేస్తేనే గాని ఆర్థిక బాధ తొలగిపోదు అధికాహారోత్పత్తికి గ్రామ పంచాయతీలు, సహకార సంఘాలు ప్రాజెక్టుల నిర్వాహకులు, వ్యవసాయ శాఖవారు, తదితరులు బాధ్యతతో తోడ్పడాలి. పంచాయతీలు, సహకార సంఘాలు ప్రముఖ పాత్ర వహించాలి. ఈ విషయంలో మన మిప్పుడు అగ్ని పరీక్షలో వున్నాము. ఈ పరీక్షా ఫలితం మన కృషిపై ఆధారపడివుంటుంది."

# "కొన్ని వర్గాల చేతులలోనే ఆస్తులు పెరిగిపోవడానికి అనుమతించబోము"

## —ప్రధాని నెహ్రూచే స్పష్టీకరణ

బొంబాయి, ఫిబ్రవరి 3—

ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రసంగిస్తూ, ఇతరులకు కష్టనష్టాలు కలిగే విధంగా ప్రజలలో కొన్ని వర్గాల చేతులలో ఆస్తులు విపరీతంగా పెరిగిపోడానికి అనుమతించజాలమని ప్రకటించారు.

నేడు ఇక్కడ భారత వర్తక మండలి స్వర్ణోత్సవానికి ప్రారంభోత్సవంచేస్తూ, కొన్ని వర్గాల చేతులలో ఆస్తులు విపరీతంగా పెరిగిపోయే సమస్యను పరిష్కరించడానికి గత సంవత్సరం బడ్జెట్టులో కొన్ని కొత్త పన్నుల ప్రతిపాదనలు ప్రవేశ పెట్టబడినవని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:—

"ఈ కొత్త పన్నుల ప్రతిపాదనలను నేనే సూచించాను. కొన్ని వర్గాల చేతులలో ఆస్తులు విపరీతంగా పెరిగిపోయే సమస్యను పరిష్కరించడానికి నేను కొన్ని ప్రతిపాదనలను రూపొందించి మంత్రివర్గం ముందు చర్చకు పెట్టాను. మనం పాతమార్గంలోనే నడుచుకొంటూ వెళ్ళజాలము. కనుక ఈ కొత్త ప్రతిపాదనలు అవసరమైనవి. ఈ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టే కార్యక్రమాన్ని ఆర్థికమంత్రి చాలా సమర్థంగా నిర్వహించారు. ఈ విషయంలో ఆయన చేసిన కృషిని నేను ప్రశంసిస్తున్నాను.

"పారిశ్రామికవేత్తలు వర్తకులు ఎప్పటికప్పుడు పన్నులు తక్కువ కావాలని కోరవచ్చు. పరిశ్రమలలో తిరిగి పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడిని సమకూర్చుకోడానికి అట్టి విధానాన్ని అనుసరించడం అవసరమని వారు వాదించవచ్చు. కాని, ప్రజలకు కష్టనష్టాలు కలిగే విధంగా ఈ పద్ధతి కొనసాగించడానికి మేము అంగీకరించజాలము. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం అనుసరించిన పన్నుల విధానం సముచితమైనదని నేను భావిస్తున్నాను."

సైనిక రవాణాకు చెందిన రవాణా విమానం ఒకటి కాలిఫోర్నియాలో ప్రమాదానికి లోనై కాలిపోయిందని, దానిలో 42 మంది వున్నారని లాస్ ఏంజెల్స్ వార్త.

## చాగ్లా కమిషన్ విచారణ

(1 వ పేజీ తరువాయి)

లని కమిషన్ నిర్ణయించడాన్ని శ్రీ చౌదరి ఆక్షేపిస్తూనే, ఇలాంటి దర్యాప్తులో ప్రజలు పెక్కురకాల వదంతులు వింటూ వుంటారని, పార్లమెంటు చర్చల వంటివి పత్రికలలో చదువుతూ వుంటారని, ఆ విధంగా "ఏదో జరిగింది. ఎవ్వరో చాటుగా వ్యవహరించారు. ఎక్కడో చిక్కువుంది" అనే భావాలతో ఈ విచారణను వినడానికి వస్తూ వుంటారన్నారు. ఇక ఈ కమిషన్ ముందుకు వచ్చి సాక్ష్యమిస్తున్నవారు ఈ దర్యాప్తుతో సన్నిహితమైన సంబంధంకలవారు కానప్పటికీ, ప్రజలు తమ వైపు దృష్టిని నిమగ్నం చేయడాన్ని తెలుసుకున్నప్పుడు వారికి కొంత కష్టం కలిగి, చిక్కులు ఏర్పడగలవన్నారు. కమిషన్‌వారు చేస్తూ వచ్చిన కొన్ని రిమార్కులు, కమిషన్ వారి ఆలోచనా ధోరణిని వ్యక్తం చేస్తున్నట్టుగా ప్రజలకు అపోహలు కలగవచ్చుననే అభిప్రాయంతో తాను విషయాన్ని గురించి ఇలా ప్రస్తావించడం జరిగిందన్నారు. న్యాయవాద వృత్తిలో వున్నవారికి అయితే, ఇలాంటి రిమార్కులు జడ్జీల యోచనా ధోరణి సూచించవనేది అనుభవమే నన్నారు:—

శ్రీ చాగ్లా:—మీ వాదన, శ్రీ మున్షీ వాదన కూడా విన్నతరువాతనే నేనొక నిర్ణయానికి రాగలనని యిప్పుడు మీకు హామీ యిస్తున్నాను.

చౌదరి:—ఆ విషయంలో నాకెలాంటి సందేహం లేదండి.

భీమా కార్పొరేషన్ నిధులను సక్రమంగా నిర్వహించారా లేదా, ఉన్నత పదవులలో వున్నవారి సలహాను వారు పాటించారా, అసలు ఆ సలహా సక్రమమైనదా, సరైనదా అనే విషయాలు తెలుసుకొనడంలో కమిషన్ వారికి సహాయపడడానికే తానీ వాదన చేస్తున్నామన్నారు. అదీ కాక కార్పొరేషన్‌వారు, తన బాధ్యతలను నిర్వహించడంలో ప్రజలతో సహా ఎవ్వరూ విమర్శలు చేయకుండా దానిని కాపాడడమనేది తన బాధ్యతగా వుందన్నారు. పోతే అటార్నీ—జనరల్ అవసరించిన మార్గంలోనే ఈ దర్యాప్తులోని వాస్తవ విషయాలను, చట్టరీత్యా పరిస్థితులను, చివరకు రాదగిన నిర్ణయాలను తాను వివరించగలనన్నారు.

ఆ తరువాత శ్రీ చౌదరి, అటార్నీ—జనరల్ చేసిన కొన్ని రిమార్కులను గురించి ప్రస్తావించారు. భీమా కార్పొరేషన్‌వారు ముంద్రా కంపెనీలలో పెట్టుబడులు పెట్టడం మార్చి 9 వ తేదీనుంచి ప్రారంభమైనట్టు శ్రీ సెతల్వాడ్ చెప్పిన దానిని గురించి ప్రస్తావిస్తూ 1956 సెప్టెంబరులో భీమా కార్పొరేషన్ స్థాపన జరిగిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మార్చి 9 వ తేదీన షేర్ల బేరం జరిగినప్పుడు, శ్రీ హెచ్. యం. పటేల్ ఆ కార్పొరేషన్ చెయిర్మన్‌గా వున్నారు. అలా ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శిని ఇలా చెయిర్మన్‌గా చేయడాన్ని గురించి కూడా అటార్నీ—జనరల్ వ్యాఖ్యానించాడు. ఈ విషయాన్ని గురించి శ్రీ చౌదరి ప్రస్తావిస్తూ పార్లమెంటు చట్టం ద్వారా ఈ కార్పొరేషన్ ఏర్పడిందని, చెయిర్మన్‌ను, డైరెక్టర్ల బోర్డును నియమించే అధికారాన్ని ప్రభుత్వం పొందిందని, కార్పొరేషన్ పెట్టుబడి, దానికి నిబంధనలు చేసే అధికారం కూడా ప్రభుత్వానికే చెందివున్నదనీ కూడా ఆయన అన్నారు. ఇలా పార్లమెంటు తరఫున అధికారాలు పొందిన ప్రభుత్వం, కార్పొరేషన్‌కు ఆరంభదశలో ఆర్థిక వ్యవహారాలలో అనుభవజ్ఞులైనవారికి, అవసరమైతే ప్రభుత్వానికి, కార్పొరేషన్‌కు మధ్య సన్నిహితత్వం సమకూర్చగలవారిని చెయిర్మన్‌గా నియమించడం సముచితమేననీ శ్రీ చౌదరి అన్నారు. పోతే, అవకాశం లభించగానే ప్రభుత్వం కూడా ఆర్థిక ప్రధాన కార్యదర్శి స్థానే కార్పొరేషన్ చెయిర్మన్‌గా శ్రీ కామత్‌ను నియమించిందన్నారు. శ్రీ కామత్ కూడా సివిల్ ఉద్యోగి అయినప్పటికీ, శ్రీ పటేల్‌కువలె ప్రభుత్వంతో సరాసరి సంబంధం లేదా, పూర్తి పరిచయం కలవారు కాదన్నారు. అదీకాక విధానాల దృష్ట్యా ప్రభుత్వం కూడా కార్పొరేషన్ హక్కులకు భంగం కలిగించేదేమీ చేయలేదన్నారు.

శ్రీ చాగ్లా:—చట్టరీత్యా ఈ కార్పొరేషన్‌కు పూర్తి స్వాతంత్ర్యం వుంది. తనక దాని చెయిర్మన్ ప్రభుత్వంనుంచి పూర్తి స్వతంత్రుడుగా వ్యవహరించాలి కదా.

శ్రీ చౌదరి:—చట్టరీత్యా ఈ కార్పొరేషన్‌కు పూర్తి స్వాతంత్ర్యం కలదో లేదో ఆ తరువాత వివరిస్తాను. కాని కార్పొరేషన్ విషయంలో ప్రభుత్వానికి విధ్యుక్తధర్మం ఒకటి వుంది. ఆ పరిస్థితిలో ప్రభుత్వంలో బాధ్యతకలవారు దానికి చెయిర్మన్‌గా వుండి వ్యవహరించడం సక్రమమో, అక్రమమో మీరే పరిశీలించాలి. ఈ కార్పొరేషన్ స్థాపించినప్పుడు అయిదుకోట్లు పెట్టుబడి ప్రభుత్వం పెట్టింది. నిబంధనలు ప్రభుత్వం ఆమోదించాలి. లిక్విడేషన్ జరిగితే ప్రభుత్వమే వ్యవహరించాలి. ఇన్ని బాధ్యతలు ప్రభుత్వంమీద వున్నప్పుడు, ఆరంభదశలో ఒకరిని, ఆ తరువాత మరొకరిని ప్రభుత్వం నియమించడం న్యాయమే కాగలదు. అలా కానప్పుడు ప్రభుత్వం పార్లమెంటుకు, ప్రజలకు విరుద్ధంగా వ్యవహరించినట్టు కాగలదు.

కాన్పూర్ సమీపంలో గల పలిగా వంతెనమీద శనివారం మధ్యాహ్నం ఒక ప్యాసింజర్ రైలు వెళ్తూవుండగా పట్టాలు క్రుంగిపోగా, అకస్మాత్తుగా ఇంజిని డ్రైవర్ ఆపివేసి, ప్రమాదాన్ని నివారించాడని కాన్పూర్ వార్త.

# "స్వారి చేయగోరేవారిని ఇండియా సహించదు"

## రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

### ఇండియానుంచి కాశ్మీర్‌ను ప్రపంచంలోని ఏ శక్తి విడదీయజాలదని కూడా స్పష్టీకరణ

("ఆంధ్రప్రభ" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 2—

"ఇండియాకు ఓర్పున్నది. పరిస్థితులను అది గ్రహించ గలదు. రెచ్చగొట్టడానికి అది సమ్మతించబోదు. మా నైతిక, రాజకీయ హక్కులను అమలు జరుపుకొనడానికైనా బల ప్రయోగానికి పూనుకోవడం మా అభిమతం కానే కాదని రక్షణ మంత్రి హోదాలో నేను చెబుతున్నాను అయితే, ఇండియాపై స్వారి చేయగోరితే మాత్రం సహించబోము" అని కేంద్ర ప్రభుత్వం రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు యిక్కడ ఉద్ఘాటించారు.

ఇండియాలో కాశ్మీర్ చేరికను ప్రపంచంలోని ఏ శక్తి విచ్ఛిన్నం చెయ్యజాలదని కూడా ఆయన అన్నారు.

నేషనలిస్టు కాశ్మీర్ ఫ్రంట్ ఆధ్వర్యాన నేడు యిక్కడ జరిగిన సమావేశానికి హాజరైన 50,000 మంది ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ రాజకీయ కుల, మతాది లక్ష్యాలతో సంబంధం లేకుండా, కేవలం భారత పౌరుల విధినే దృష్టిలో పెట్టుకొన్నవారు ఏర్పాటుచేసిన యీ సమావేశంలో ప్రసంగించడం తనకు హర్షదాయకమని శ్రీ మీనన్ అన్నారు.

ఈ సమావేశంలో శ్రీ మీనన్ ఇంకా ఈ విధంగా అన్నారు:

"1947 అక్టోబర్ 29 వ తేదీని కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో చేరింది. ఈ విలీనీకరణను ప్రపంచంలోని ఏ శక్తి విచ్ఛేదించజాలదు. మన ముందున్న సమస్య ఒక్కటే. అది కాశ్మీర్ భూభాగాన్ని పాకిస్తాన్ ఖాళీచేసి వెళ్ళడం. దండయాత్ర జరగనున్న పరిస్థితిని సహించి మన. పూరుకోవలసిందేనా అన్నదే ప్రతి భారతీయుడూ యిప్పుడు ఎదుర్కొంటున్న సమస్య.

"1947 లో ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించినపుడు దేశంలో అనేక సంస్థానాలున్నాయి ఇండియా, పాకిస్తాన్‌లలో దేనిలోనో వారి ఇచ్ఛ వచ్చిన చొప్పున చేరే అవకాశం ఆ సంస్థానాలకీయబడింది. అప్పట్లో కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ ఏ కోరికలూ వెలిబుచ్చలేదు; ఏ ఆరోపణలూ చెయ్యలేదు. అయితే, అనాది జాతులవారు పాకిస్తాన్ ప్రభుత్వ సైన్యాల మద్దత్తుతో కాశ్మీర్‌పై దండయాత్ర జరిపినపుడు కాశ్మీర్ ఇండియాలో చేరింది. ఈ చేరికను ప్రపంచంలోని ఏ శక్తి యిప్పుడు విచ్ఛిన్నం చెయ్యజాలదు.

"ఇండియా భద్రతే మన కందరకూ లక్ష్యం. మన సైన్యం శ్రీనగర్‌లోను, జమ్ములోను వుంచ[illegible] ఇండియా సరిహద్దుల రక్షణకై జమ్ము, కాశ్మీర్‌లకు వెళ్ళినవి. అది పరదేశం కాదు, ఇండియా భూభాగం. భద్రతా సంఘానికి ఇండియా ఫిర్యాదు చేసినది పాకిస్తాన్ చర్యలను నిరసించవలసినదిగా కోరడానికి కాదు. దురాక్రమణపరులను ఉపసంహరింపజేయడానికి వీలుగా తమ మధ్యవర్తిత్వాన్ని వినియోగించవలసిందనే మేము కోరాము. మేము ఆ దాడిని సులభంగా చెదరగొట్టి వుండేవాళ్ళం. కాని అది పాకిస్తాన్‌పై దండయాత్రతో సమానమై వుండేది. మాకు ఆ పని యిష్టం లేకపోయింది. అప్పుడే భద్రతా సంఘానికి ఈ విషయమై ఫిర్యాదు చేశాము.

### పాకిస్తాన్ జవాబు

"ఇండియా ఫిర్యాదుకు పాకిస్తాన్ 14 అంశాలు గల ఒక సమాధానాన్ని అందజేసింది. ఆ జవాబులోని చిట్టచివరి పేరాలోమటుకు కాశ్మీర్‌ను "పర్మెంటూ మేము (పాకిస్తానీలు) ఇండియా భూభాగంపై దాడి జరపలేదు." అని అన్నది. రాయబారాలు జరుగుతూవున్న సమయంలో మా సైన్యం కాశ్మీర్‌పై దండయాత్ర జరిపిన అనాది జాతులవారిని నిలవరించింది. కాశ్మీర్‌పైకే నడచి వస్తున్న పాకిస్తాన్ సైన్యం వెనుకకు తిరిగింది." అంటూ ఇండియా భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసిన పిమ్మట జరిగిన సంఘటన లన్నిటిని శ్రీ మీనన్ వివరించారు.

ఆయన ఇంకా ఈ విధంగా అన్నారు:

"మేము శాంతియుత విధానాలనే అనుసరించగోరుతున్నాము. అయితే యిది మా దౌర్బల్యానికి చిహ్నంగా భావించబడుతూ వుంది. మామూలు పరిస్థితులు నెలకొనడానికి వీలుగానే ఇండియా సైన్యం ఉపసంహరించబడ్డది. అది పరాజిత సైన్యంగా ఉపసంహరించబడలేదు. కాశ్మీర్‌లో ఎట్టి విషమ పరిస్థితి ఏర్పడినప్పటికీ పాకిస్తాన్‌తో యుద్ధ చర్యలను మేము కొనసాగించవలసిన అవసరం లేకుండా చెయ్యాలనే అభిలషించాము. నిజానికి మేము పాకిస్తాన్ సహకారాన్నే కోరుతున్నాము. పాకిస్తాన్ అభ్యున్నతి మాకు సహాయకరంగా వుండగలదు.

"13 మాసాలకు పిమ్మట పోరు నిలిచిపోయింది. రాయబారాలు ప్రారంభమైనాయి. దురాక్రమణ జరిపిన పాకిస్తాన్ ఉపసంహరించుకోవాలనే ఇండియా వాదించింది. ఇండియా భూభాగంలో 42 వేల చతురపు మైళ్ళు పాకిస్తాన్ ఆక్రమణలోవుంది. ఆజాద్ దళాలపేరుతో 32 సైనిక పటాలాలు అక్కడ వుంచబడ్డవి. దండయాత్ర జరిపినవారు వెనుకకు మరలిపోవడంపైనే ఈ సమస్యా పరిష్కారం ఆధారపడివున్నది.

### ఇది జాతీయ సమస్య

"ఇది కాశ్మీర్ సమస్య కాదు. ఇండియా సమస్య. అందులో జాతీయ సమస్య. మన భూభాగం అన్యాక్రాంతం కావడానికి అంగీకరించడమా అన్నదే సమస్య. దురాక్రమణ ఉపసంహరించబడడం వినా దీనికి మరొక మార్గం లేదు.

"బ్రిటన్, ఫ్రాన్సులు ఈజిప్ట్‌పై దాడి జరిపాయి. బ్రిటన్‌కు, ఇండియాకు స్నేహం వున్నది. అయినప్పటికీ ఇండియా బ్రిటన్‌తో "ముందు మీ రక్కడనుంచి తొలగిపోవాలి" అని చెప్పింది. బ్రిటన్ అలాగే వెళ్ళిపోయింది కూడా.

"ఆంగ్లో—ఫ్రెంచి బలాలకు, ఈజిప్ట్‌కు మధ్య పోరు నిలిచిపోగానే, ఈజిప్ట్‌కు కొంత భాగాన్ని అప్పగించవలసిన ప్రసక్తి ఏదీ రానే లేదు. అలాగే కాశ్మీర్ విషయంలో కూడా దీన్ని అంగీకరించాలని, ఇండియాచెప్పే అధికారం ఎవరికీ లేదు. మేము ఏమంత తెలివిలేనివాళ్ళమా?" అని శ్రీ మీనన్ నవ్వుతూ అన్నారు.

స్వయం నిర్ణయాధికారాన్ని గురించి ప్రస్తావిస్తూ "స్వయం" అనేది వున్నప్పుడే నిర్ణయించే అధికారం మాట వస్తుంది. పది లక్షల మంది ప్రజలను స్వతంత్రంగా మాట్లాడుకొనడానికి సమావేశాలు జరపడానికి స్వాతంత్ర్యం లేకుండా వారిస్తున్నవి. పాకిస్తాన్, దాని అనుయాయులూనూ, పాకిస్తాన్‌లో రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం లేదు. ఇవి అన్ని ఎలా వున్నప్పటికీ పాకిస్తాన్‌తో వాణిజ్యాది విషయాలలో సంబంధాలు కొనసాగిస్తూనే వున్నాము. పాకిస్తాన్‌తో ఎప్పుడూ మేము స్నేహపూర్వక సంబంధాలనే పెట్టుకోగోరినాము.

"పాకిస్తాన్‌లో ఇండియాకు గాని అంతర్జాతీయ సరిహద్దులో ఒక్క భారతీయ సైనికుడైనా లేడు. మేము అక్కడ సైన్యాలను నిలవడం లేదు. మా భూభాగాన్ని ఎవరైనా అతిక్రమించే పక్షంలో మా సేనలు తప్పక దానిని

(మిగతా 6 వ పేజీలో)



ఇటీవల కేప్ కనవెరాల్ రాకెట్ ప్రయోగ స్థావరంలో రోదసిలోనికి పోయే ఒక మూడు అంచెల రాకెట్ అగ్రభాగంలో అమెరికన్ ఇంజనీర్‌లు ఒక చిన్న 3¼ పౌనుల బరువుగల గోళాన్ని పదిలంగా అమరుస్తూ వుండడం ఈ చిత్రంలో చూడవచ్చు. 6.4 అంగుళాల వ్యాసం కలిగి, రెండు రేడియో ట్రాన్స్‌మిటర్‌లు అమర్చబడిన ఈ చిన్న గోళం, ఇప్పుడు 20 అంగుళాల వ్యాసం కలిగి సకల విధములైన పరిశోధక యంత్రాలు అమర్చబడిన అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం "ఎక్స్‌ప్లోరర్" రోదసిలోనికి పంపబడడానికి పూర్వం అంతరిక్షంలోనికి ప్రయోగించబడింది



అమెరికన్ కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి పంపించడానికి నిర్మించబడిన రాకెట్‌లో అన్ని భాగాలు సరిగా అమర్చబడినదీ లేనిదీ, దాని ఇంజన్‌లు అనుకొన్న ప్రకారం పని చేస్తున్నదీ, లేనిదీ పరీక్షిస్తున్నప్పటి చిత్రం. ఈ పరీక్షలో, నిజంగా రాకెట్‌ను రోదసిలోనికి వదలేటప్పుడు చేయబడే విధంగానే దాని ఇంజనులు స్టార్ట్ చేయబడ్డాయి. కాని, ఆకాశంలోనికి ఎగసిపోకుండా రాకెట్ దానిని ఎత్తివుంచిన చట్రానికి గట్టిగా బంధించి వుంచబడింది

# న్యూయార్క్ పౌరులలో అపూర్వ ఆనందోత్సాహాలు

## ఉపగ్రహ ప్రయోగంలో విజయం ఫలితంగా

### శిఖరాగ్ర చర్చలు జరగగల అవకాశం హెచ్చినదట

("ఆంధ్రప్రభ" ప్రతినిధి) న్యూయార్క్, ఫిబ్రవరి 2—

త్రిమ "బాలచంద్రుడు" కూడా రోదసిలో పరిభ్రమిస్తున్నందున ఈ వారాంతంలో న్యూయార్క్ మహానగరవాసులలో అపూర్వానందోత్సాహాలు వెల్లివిరిసినవి.

గత రాత్రి న్యూయార్క్‌లోని ముఖ్య విమానాశ్రయంనుంచి ఫిఫ్త్ ఎవెన్యూకు కారులో వెడుతుండగా ప్రతి మార్గమూ ఉత్సాహవంతులైన అమెరికనుల కార్లతో క్రిక్కిరిసిపోయింది. వారందరూ అమెరికన్ ఉపగ్రహ ప్రయోగ విజయోత్సవం జరుపుకొనే సరంభంలో వున్నారు.

మాన్‌హాటన్‌లో విపరీతమైన కార్ల రద్దీవల్ల నా కారు ఆగిపోయినప్పుడు నా డ్రైవర్ నాతో యిలా అన్నాడు:

"మే మీ సుదినంకోసం వేచివున్నాము. మా ఐసెన్‌హోవర్ ఎవ్వరినైనా దృఢ విశ్వాసంతో యిప్పుడు ఎదుర్కొనగలడనే ధైర్యం, విశ్వాసం మా కిప్పుడు కలిగింది."

నేటి వుదయం నేను అనేకమంది అమెరికన్ మిత్రులను కలుసుకొన్నాను. చైనాలో నిర్బంధించబడిన అమెరికన్ వైమానికులను ప్రభుత్వం విడుదల చేయాలని శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రకటించినందుకు ఆయనను అందరూ అభినందిస్తున్నారు. మావో సె—టుంగ్ భారత రక్షణమంత్రి విజ్ఞప్తిని పాటించి,సద్భావ వ్యాప్తికి దోహద మివ్వగలడనే ఆశాభావాన్ని కూడా వారు వ్యక్తపరుస్తున్నారు. ఇందువల్ల చైనాపట్ల అమెరికా వైఖరి మారిపోగలదని కూడా కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

శిఖరాగ్ర సమావేశం జరుగగల తేదీ మరింత దగ్గరకు వస్తున్నదని యిక్కడ భావించబడుతున్నది. సోవియట్ రష్యాకంటె తాము ఎన్నటికీ వెనుకబడి వుండలేదనే ధైర్యంతో అమెరికా యిప్పుడు శిఖరాగ్ర చర్చలకు వెళ్ళవచ్చునంటున్నారు.

నేటి వుదయం మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయాన్ని నేను సందర్శించి, అనేకమందిని కలుసుకొన్నప్పుడు "యుద్ధంకంటె చర్చలకే మా వోటు" అన్న అభిప్రాయం వినవచ్చింది. సరిగా ఈ విషయాన్నే బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ తొగడ చెప్పివున్నాడు. కొద్ది కాలంక్రితం ఆయనకు ఆతిథ్య మిచ్చిన భారత ప్రధాని నెహ్రూ కూడా అట్టి అభిప్రాయాన్ని పునరుద్ఘాటించి వున్నారు.

ఆయుధ విసర్జన సమస్యపై అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్‌తో శ్రీ హెరాల్డ్ స్టాస్సెన్‌కు అభిప్రాయభేదం వచ్చిందని, ఐసెన్‌హోవర్ డల్లెస్ పక్షం వహిస్తున్నాడని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

రెండున్నర అంగుళాల పొడవు మాత్రమే వుండే "టేప్ రికార్డర్" వుండడం వల్ల రెండు మూడు గంటలలో సేకరించే సమాచారాన్ని ఐదు సెకండులలో భూమండలానికి పంప వీలవుతుందని అన్నాడు.

ఇప్పటి ఉపగ్రహం భూమండలంలోని వార్తా సేకరణ కేంద్రాలకు దగ్గరలో వున్నప్పుడు మాత్రమే సమాచారాన్ని పంపగలుగుతుంది.

రష్యన్ కృత్రిమ ఉపగ్రహాలతో పోల్చి చూస్తే అమెరికన్ "బాలచంద్రుని" బరువు చాలా స్వల్పమని, అందుచేత తాము కృత్రిమ ఉపగ్రహాలకు సంబంధించినంతవరకు శాస్త్ర సిద్ధాంతాలలో మాత్రమే రష్యాతో పోటీ చేస్తున్నట్లు భావించవలెనని డాక్టర్ వాన్ బ్రాన్ అన్నాడు.

### సింగపూర్‌లో సంకేత ధ్వనులు

సింగపూర్, ఫిబ్రవరి 1—సింగపూర్‌లోని శ్రోత్ర కేంద్రంలో అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం సంకేత ధ్వనులు వినిపించినవి.

17 నిమిషాల సేపు కృత్రిమ ఉపగ్రహ మార్గం తెలుసుకొనబడిందని యిక్కడ ప్రకటన వెలువడింది.

### నాలుగు అంచెల రాకెట్ వెళ్లిన రీతి

కేప్‌కానావెరాల్ (ఫ్లారిడా), ఫిబ్రవరి 2—అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం "ఎక్స్‌ప్లోరర్"ను రోదసీ కుహరంలోకి తీసుకొని వెళ్ళినది నాలుగు అంచెల రాకెట్ అని అనధికార వర్గాలు తెలియజేసినవి.

మొదటి రాకెట్ అది బయలుదేరిన సమయంనుంచి 150 సెకండుల తర్వాత దగ్ధమైపోయిందట. అయితే, అది తగులబడిపోతూ దాదాపు 200 మైళ్ళ ఎత్తువరకు మిగిలిన మూడు అంచెల రాకెట్‌తోపాటు పైకి చొచ్చుకుపోయినదట.

భూమినుంచి పంపబడిన ఒక సంకేతంతో రెండవ రాకెట్ ప్రేల్చబడింది. మొదటి రాకెట్ సుడులు తిరుగుతూ ఫ్లారిడా తీరానికి ఎదురుగా 400—500 మైళ్లలో అట్లాంటిక్ మహా సముద్రంలో పడిపోయింది.

ఆరు సెకండ్లు ప్రయాణించిన రెండవ రాకెట్ మిగిలిన రెండు రాకెట్‌లను సరియైన స్థితిలో పెట్టి, మూడవ రాకెట్‌ను ప్రేల్చిన పిమ్మట పడిపోయింది.

మరొక ఆరు సెకండులకు, కృత్రిమ ఉపగ్రహం కల నాల్గవ రాకెట్ పైకి చిమ్మింది. సరిగా అదే సమయంలో మూడవ రాకెట్ పడిపోయింది.

### అమెరికా ఉపగ్రహం రష్యాపైకి వెళ్ళదట

మాస్కో, ఫిబ్రవరి 1—అమెరికన్‌లు జయప్రదంగా కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపినందుకు వారిని సోవియట్ ఉపగ్రహ ప్రవీణుడు ప్రొఫెసర్ ఏ. ఏ. బ్లాగోన్రావోవ్ అభినందించాడు. కాని, దాని పరిభ్రమణ మార్గంలో సోవియట్ యూనియన్ లేనందుకు విచారం ప్రకటించాడు.

### బి. బి. సీకి ఉపగ్రహ సంకేతాలు వినిపించలేదట

లండన్, ఫిబ్రవరి 2—టాట్స్ ఫీల్డ్ (సర్రే) లోని బి. బి. సి. తో మొదటి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహ సంకేతాలు వినబడలేదు.

సంకేతాలు స్పష్టంగా లేవని, బ్రిటన్‌కు తగినంత దగ్గరకు రావడం లేదని సంకేతాలు వినడానికై నియోగించబడిన ఒక ప్రవీణుడు అన్నాడు.

### స్టాస్సెన్ రాజీనామా పెట్టవచ్చునట

న్యూయార్క్, ఫిబ్రవరి 2—అమెరికా విజయవంతంగా ఉపగ్రహాన్ని ప్రయోగించినందువల్ల మొట్టమొదట నష్టం కలిగేది శ్రీ హెరాల్డ్ స్టాస్సెన్‌కే అని తెలియవచ్చింది. ఈయన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు ఆయుధ విసర్జన సమస్యలపై సలహాదారు.

శ్రీ స్టాస్సెన్ రాజీనామా యిచ్చే పక్షంలో దానిని ఆమోదించడానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సిద్ధంగా వున్నాడనే వదంతి ఒకటి ప్రచారంలో వుంది. ఆయన రాజీనామా యివ్వకపోతే యివ్వవలసిందని ఒత్తిడి చెయ్యగల పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

### పశ్చిమ జర్మనీకి రాకెట్ దళం

#### అమెరికా యోచన

వాషింగ్టన్, జనవరి 31—రెండు వందల మైళ్ళ దూరం వరకు వెళ్ళగల రెడ్‌స్టోన్ రాకెట్లతో సన్నద్ధం చేయబడిన ఒక సైనిక దళాన్ని జూన్‌లో పశ్చిమ జర్మనీలో నిల్పడానికి అమెరికా యోచిస్తున్నదని అమెరికన్ సైన్యానికి చెందిన ఒక ప్రతినిధి నేటిరాత్రి ఇక్కడ విశదం చేశాడు.

పరిశ్రమలమయమైన రూర్ ప్రాంతం రక్షణకు ఉత్తర రైన్—వెస్ట్ ఫాలియా ప్రాంతంలో గొలుసుకట్టుగా అమెరికన్ విమాన విధ్వంసక రాకెట్ ప్రయోగ స్థావరాలు స్థాపించబడగలవని ఒక పశ్చిమ జర్మన్ సైనిక ప్రతినిధి నిన్న డస్సెల్‌డార్ఫ్‌లో ప్రకటించాడు.

షిల్లాంగ్, జనవరి 31— గత బుధవారం నాడు కొహిమాలో జరిగిన నాగకొండల ప్రాంతం పాలక సంస్థ సమావేశంలో 1958—59 వ సంవత్సరానికి గాను [illegible] బడ్జెట్టు సిద్ధమైనట్టు నేడిక్కడ అధికార రీత్యా తెలియవచ్చింది.

శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ప్రైవేట్) లిమిటెడ్, కాకినాడ.

29-12-57 నుండి 5-1-58 తేదీ వరకు ఆల్ ఇండియా ఆటోమొబైల్ అన్సిలరీ ఇన్‌డస్ట్రీస్ అసోసియేషన్ ప్రదర్శనను బొంబాయిలో జరిగినపుడు వారి ప్రదర్శనశాలకు పరిశ్రమల శాఖా డైరెక్టరుగారు విచ్చేసిన సందర్భములో తీసిన ఫోటో.

వారు ప్రస్తుతము పలురకములైన కింగు పిన్నులు, షాకిలు పిన్నులు, పెర్కిన్స్ మెయిన్ బేరింగ్ ఆయిల్ సీల్సు వగైరా తయారుచేయుచున్నారు.

# "కాశ్మీర్ విషయంలో ఆందోళన అనవసరం"

## ప్రధాని బక్షి ఘులాం మహమ్మద్ విస్పష్ట ప్రకటన

### అబ్దుల్లా ప్రచారం ఒక సమస్యే కాదని. ఇండియాతో కాశ్మీర్ సంబంధం శాశ్వతమైనదని ఉద్ఘాటన

("ఆంధ్రప్రభ ప్రతినిధి") న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—

కాశ్మీర్‌ను గురించిగాని, దాని భావిని గురించిగాని, షేక్ అబ్దుల్లా కార్యకలాపాలను గురించిగాని, చివరకు పాకిస్తాన్, భద్రతా సంఘాలను గురించి గాని ఏమంత ఎక్కువ ఆందోళన పడవలదని కాశ్మీర్ ప్రధాని బక్షి ఘులాం మహమ్మద్ నేడు భారత ప్రజలను కోరాడు.

"కాశ్మీర్ శాశ్వతంగా ఇండియా అంతర్భాగంగానే వుండగలదు. ఇండియా భూభాగంలో ఒక్క అంగుళం మేర అయినా విడిపోవడానికి అనుమతించబోము" అని కూడా శ్రీ బక్షి ఘులాం మహమ్మద్ వక్కాణించాడు.

"కాశ్మీర్ కథ చాలా చిన్నది. సూక్ష్మమైనదీని. ఇండియాలో అంతర్భాగంగా అది పెట్టుకొన్న సంబంధం స్థిర చారిత్రక సత్యం. ఈ సంబంధాన్ని విచ్ఛిన్నం చెయ్యడానికి ఎవరైనా యత్నించే పక్షంలో వారిపై గట్టి చర్య తీసుకోబడగలదు" అని శ్రీ బక్షి అన్నాడు.

కాశ్మీర్ విషయంలో ఇండియా వాదాన్ని వివరించే నిమిత్తం యిక్కడ కొంతకాలంక్రితం అన్ని పార్టీల ప్రతినిధులతోను ఏర్పడ్డ కాశ్మీర్ కమిటీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, కాశ్మీర్ ప్రధాని ఇంకా ఈ విధంగా అన్నాడు:

"షేక్ అబ్దుల్లా మనకు ఒక సమస్యకాదు. కాశ్మీర్ ప్రజల అండ ఆయనకు లేదు. షేక్ అబ్దుల్లా యిప్పుడు ఒక సాధారణ వ్యక్తి మాత్రమే. 1953 లో ఆయనను అరెస్టు చెయ్యడాన్ని సమర్థించడానికి ఆయన యిటీవల డిటెన్షన్ నుంచి విడుదల పొందిన పిమ్మట చేస్తూ వచ్చిన ప్రసంగాలే చాలు. కాశ్మీర్ ప్రజలు స్వయం నిర్ణయాధికారాన్ని, ప్లెబిసైట్ హక్కును యింతకుముందే పెక్కుసార్లు వినియోగించుకొన్నారు.

"ఒకవేళ ఏ పరిస్థితిలోనైనా దైవ దుర్విపాకంవల్ల కాశ్మీర్ ఒక్కక్షణంపాటు ఇండియా నుంచి వేరుచెయ్యబడినా, మొత్తం ప్రపంచం ఛిన్నాభిన్నమై పోగల మహా భీషణ సమరానలంలో చిక్కుబడి పోగలదు. సైనిక సంధులలో పాకిస్తాన్ చేరిక ప్రభావం ఈ ప్రాంతంపై ఏవిధంగా ప్రసరించగలదో, దానిని ప్రపంచ రాజ్యాలు గుర్తించాలి."

ప్రధాని బక్షి మాట్లాడుతూ వున్నంతసేపు "కాశ్మీర్—ఇండియా సంబంధాలు చిరకాలం మనుగాక" అనే నినాదాలతో ప్రేక్షకులు హర్షధ్వానాలు చేస్తూ వచ్చారు.

శ్రీ బక్షి ఘులాం మహమ్మద్ ఇంకా ఈ విధంగా అన్నారు:

"కాశ్మీర్ సమస్య ప్రతిభారతీయునకు సంబంధించిన జాతీయ సమస్య. అన్ని పక్షాలు, అన్ని వర్గాలు, తమ రాజకీయ సిద్ధాంతాలు ఎలావున్నా, ఈ విషయంలోమట్టుకు ఒకే అభిప్రాయం కలిగి వున్నాయి.

"40 కోట్లమంది భారత ప్రజల ప్రధాన సమస్య కాశ్మీర్ భావికాదు. కాశ్మీర్ భవితవ్యం యింతకుముందే స్థిరపడ్డది. వారి సమస్య జమ్ము, కాశ్మీర్‌లు అంతర్భాగమైన ఇండియా భద్రత, రక్షణ, అభ్యున్నతిని.

"షేక్ అబ్దుల్లా ఒక సమస్యకాదు. పాకిస్తాన్, భద్రతా సంఘాలను కాక మిత్రరాజ్య సమితిని గురించి కూడా ప్రజలు తాపత్రయ పడవలసిన పనిలేదు. గాంధీజీ కన్న కలలు నిజం కావడానికి ప్రజలందరు తమ శక్తిసామర్థ్యాలను వినియోగించాలి. దేశమంతా అభ్యున్నతి పొందితే, కాశ్మీర్ కూడా అభ్యున్నతి నందగలదు.

"కాశ్మీర్ సమస్యను గురించి గాని, ఈ విషయమై భావికాలంలో ఏమి జరుగగలదనే సంగతిని గురించి గాని ఆందోళన పడవలదని మీకు నేను విజ్ఞాపన చేస్తున్నాను. ఇండియా జనాభా 40 కోట్లమంది ఏ విధంగా కోరితే అదే జరుగగలదు.

"అణ్వస్త్రాలతో బెదరింపులకు గాని, సైనిక పాటవంతో జడిపింపులకు గాని మేము చలించబోము. భారత ప్రజలకు మరే యితర జాతికీ లేని మహత్తర బలం వున్నది. తమ సిద్ధాంతాలకు, లక్ష్యాలకు కట్టుబడి శాంతియుతంగా జీవించాలన్న సంకల్ప బలమే అది."

### అబ్దుల్లా అరెస్టు: విడుదల

క్రిందటి నెలలో విడుదల పొందిన షేక్ అబ్దుల్లా అరెస్టుకు కారణమైన పరిస్థితులను, గత పది సంవత్సరాలలోను జరిగిన సంఘటనలను వివరిస్తూ శ్రీ బక్షి ఘులాం మహమ్మద్ ఈ విధంగా అన్నాడు:

"శ్రీ అబ్దుల్లాను నిర్బంధించడానికి గల కారణాలు ఎంతవరకు సమంజసమైనవని కొందరు సందేహించవచ్చు. నాలుగేళ్లకు పిమ్మట ఆయన అరెస్టు సర్వవిధాల సమర్థనీయమైనదని అందరకు ఆయన యిటీవల విడుదల పొందిన పిదప చేస్తూ వచ్చిన ప్రసంగాలే నిరూపించినవి. షేక్ అబ్దుల్లా విడుదలకు పిమ్మట రాజకీయంగా విషమ పరిస్థితులు ఏర్పడి ప్రభుత్వం కూలిపోవచ్చుననే కొందరు భయపడ్డారు. అటువంటిదేమీ జరగలేదు. పైగా జాతీయ సభ,ప్రభుత్వం కూడా పునరుజ్జీవనం పొందినవి.

"కాశ్మీర్ ప్రజలు ఆయనకు అండగా లేరనే సంగతిని మీరంతా గమనించారు. షేక్ అబ్దుల్లాయే కాశ్మీర్ కాదు. కాశ్మీర్‌లోని 50 లక్షల మంది ముస్లిములు కాశ్మీర్ కాదు. షేక్ అబ్దుల్లాకున్న ప్రతిపత్తి ఒక్కటే. ఆయన షేక్ అబ్దుల్లా మాత్రమే.

"కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారం ప్రస్తావన జరుగుతూ వుంది. ఈ హక్కును జమ్ము, కాశ్మీర్‌ల ప్రజలు ఒకసారి కాక పెక్కుసార్లు వినియోగించుకొన్నారు.

"ఇండియాలో కాశ్మీర్ చేరికను ధ్రువపరచిన రాజ్యాంగ పరిషత్తు ఎన్నిక ద్వారా, ఈ సమస్యపైనే జరిగిన జనరల్ ఎన్నికల ద్వారా, జాతీయ సభ సభ్యులను ప్రభుత్వానికి ఎన్నుకొనడంద్వారా ఇండియాలో కాశ్మీర్ చేరికను గురించి పునరుద్ఘాటించడం ద్వారా ఇంకా అనేకవిధాల కాశ్మీర్ ప్రజలు ఈ హక్కును వినియోగించుకొన్నారు.

"బ్రిటిష్‌వారు వైదొలగిన పిదప సంస్థానం ప్రజలను పాకిస్తానీలు దోచుకొన్నారు. పాకిస్తాన్ సైనికులు అనేకమందిని చిత్రవధ చేశారు. అయినప్పటికీ భారత సైన్యాలు తమకు సహాయంగా వచ్చేవరకు కాశ్మీర్ ప్రజలు నిరాయుధులైనా ధైర్య సాహసాలతో పోరుసాగించారు.

"న్యాయంపొందడంకోసం ఇండియా ప్రభుత్వం పాకిస్తాన్ దురాక్రమణను గురించి భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసింది. భద్రతా సంఘం దురాక్రమణ జరిపినవారిని, దీనికి బలియైన వారిని కూడా ఒకే ప్రమాణంలో గమనించింది. అప్పటినుంచీ ఈ విషయంలో తర్జన భర్జనలు జరుగుతూనే వున్నాయి. సమితి పట్ల మాకు గౌరవం వున్నది కాని ఇక్కడ యింతవరకు జరిగిన దానినిబట్టి న్యాయం జరుగుతుందనే నమ్మకంలేదు.

"విడుదలకు పిమ్మట షేక్ అబ్దుల్లా దుర్భాషలకు పూనుకొంటున్నాడు. నిందాలోపణలు చేస్తున్నాడు. దూషణకు ప్రతిచర్యగా దూషించడం నా మతంకాదు. నేను భారత ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన్ని అంగీకరించిన సామాన్య సైనికులలో ఒకడను. ప్రజలతో వ్యవహరించవలసి వచ్చినపుడు వచ్చుచేస్తే, వారి వెంట నడిపించుకొని పోవడమే నావిధానం. షేక్ అబ్దుల్లా విడుదలతో జాతీయ సభ మరింత బలపడింది. కాశ్మీర్ ప్రజలు హిందువులు, ముస్లిములు, శిక్కులు అంతా తమ బాధ్యతలను నిర్వహించే నిమిత్తం ఏకమైనారు. షేక్ అబ్దుల్లాను 10 లేక 20 వేల మంది ప్రజలు సమర్థించవచ్చు. కాశ్మీర్‌లోని 40 లేక 50 లక్షలమంది ప్రజలలో ఈ సంఖ్య చాలా తక్కువ.

"విడుదలకు పిమ్మట తన యిచ్ఛవచ్చిన విధంగా మాట్లాడే స్వాతంత్ర్యం ఆయనకు యివ్వబడింది. అయితే, కాశ్మీర్ భద్రతకు గాని, ఇండియా భద్రతకు గాని ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడితేమాత్రం గట్టి చర్య తీసుకొంటాము. ఆ విషయంలో మీకు సందేహం అక్కరలేదు. ఒక్క షేక్ అబ్దుల్లా వున్నా, వెయ్యిమంది షేక్ అబ్దుల్లాలు వున్నా ఇండియా భద్రతకు ఏ రూపంలోను సవాల్ జరగడానికి అంగీకరించబోము. (హర్షం)

"కాశ్మీర్ స్వయం నిర్ణయాధికారాన్ని సమర్థించినవారు తన (షేక్) శత్రువు లన్నమాటకు అర్థంలేదు. భారతీయు డెవరైనా యిలా మాట్లాడగలడా? ఇండియా పార్లమెంటు నిర్ణయాలను తాను ఆమోదించనని ఎవరైనా అంటే అతడు దేశానికి ద్రోహం చేస్తున్నట్లే.

"షేక్ అబ్దుల్లాను సమర్థిస్తున్నవారు ఆయన ప్రకటనలను సరిదిద్ది పునశ్చరిస్తున్నారు. ఇది విపరీతం.

"షేక్ అబ్దుల్లా పాకిస్తాన్‌కు అభిమానంగాను, కుల మతతత్వ ధోరణిలోను మాట్లాడుతున్నారు. భారతీయులకు ద్విజాతి సిద్ధాంతం పట్ల నమ్మకంలేదు. ముస్లిం మెజారిటీ ప్రాంతం కనక, కాశ్మీర్ పాకిస్తాన్‌లోనే చేరాలన్న వాదం పరిశీలనకు నిలబడదు.

"అనాదినుంచి కాశ్మీర్ ఇండియాలో భాగం. ప్రపంచం నిలచి వున్నంతకాలం అది అలాగే వుండిపోగలదు."(హర్షం)

ఈ సమావేశానికి కాశ్మీర్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి అరుణ అసఫ్‌అలీ అధ్యక్షత వహించారు.

### విడుదలకు ఆక్షేపణ

ఢిల్లీలో నేటి సాయంకాలం ఢిల్లీ రాష్ట్ర హిందూ మహాసభ ఆధ్వర్యాన జరిగిన సమావేశం షేక్ అబ్దుల్లా విడుదల పట్ల ఆక్షేపణ తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదించింది. ఆయనను తిరిగి అరెస్టు చేసి దేశద్రోహ నేరానికి విచారించాలని కూడా సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

### ఈ సమస్య యిదివరకే పరిష్కృతమైంది

#### చెక్ ప్రధాని సిరోకీ ప్రకటన

కొలంబో, ఫిబ్రవరి 2—చెకోస్లొవేకియా ప్రధాని శ్రీ సిరోకీ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో గోవా, కాశ్మీర్‌లను గురించి సంభాషిస్తూ కాశ్మీర్ సమస్య కాశ్మీర్ ప్రజల ఆమోదంతో ఈవరకే పరిష్కారమైపోయిందని పోర్చుగీస్ ప్రభుత్వం ఇండియా భూభాగంపై తాను వున్నాననే సంగతిని గుర్తిస్తే, ప్రపంచ రాజ్యాల మధ్య శాంతియుత, స్నేహపూర్వక సహకారం సాగగలదనీ అన్నారు.

### కంపెనీల లాభాలు

#### పరిమితుల నిర్ణయానికి లోకసభలో తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—లోకసభలోని కమ్యూనిస్టు పక్ష సభ్యులు లిమిటెడ్ కంపెనీలు చెల్లించే లాభాలకు పరిమితులు నిర్ణయించాలని కోరుతున్న తీర్మాన ప్రతిపాదనకు నోటీసు ఇచ్చారు.

శ్రీమతి రేణుకా చక్రవర్తి, శ్రీ తంగమణి, శ్రీ ఖలియాన్, శ్రీ పున్నూజ్‌గార్లు ఈ తీర్మానాన్ని ప్రతిపాదనకు నోటీసు యిచ్చారు.

తూర్పు పాకిస్తాన్ శరణార్థుల సముద్ధరణకు సంబంధించిన సమస్యల పరిశీలనకు పార్లమెంటు ఉపసంఘాన్ని నియమించాలని కూడా కమ్యూనిస్టు సభ్యులొకరు తీర్మాన ప్రతిపాదనకు నోటీసు యిచ్చారు. కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి ఖలియాపాల్ చౌదరి కూడా ఇట్టి తీర్మానం తెచ్చారు.

### బొంబాయిలో ప్రధాని శ్రీ నెహ్రూ

బొంబాయి, ఫిబ్రవరి 3—ప్రధాని శ్రీ నెహ్రూ ఒక రోజు వుండటానికిగాను నేటి ఉదయమే యిక్కడికి వచ్చారు. "మేఘదూత్" విమానంమీద ఆయన విమానాశ్రయానికి రాగానే గవర్నరు శ్రీ ప్రకాశ్, ముఖ్యమంత్రి శ్రీ చవాన్, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, పుర ప్రముఖులు పెక్కుమంది ప్రధానిని చూడగానే హర్షధ్వానాలుచేశారు.

సిరియా ప్రెసిడెంట్ కువాట్లీకి రష్యా ప్రెసిడెంట్ వొరొషిలోవ్ సోవియట్ ఇల్యూషిన్ విమానాన్ని కానుకగా ఇచ్చారు.



# 'విద్యావ్యాప్తికి ఎందరైనా దాతలు ముందుకు రావాలి

## సూరేపల్లి స్కూలు భవన ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి విజ్ఞప్తి

రేపల్లె, జనవరి 29— సూరేపల్లిలోని వేపూరి పిచ్చమ్మ అండ్ గోవర్ధనగిరి శేషయ్య మెమోరియల్ హైస్కూల్‌కు శ్రీ వేపూరి నారయ్యగారిచే నిర్మించబడిన నూతన భవనానికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

మంత్రి సూరేపల్లికి రాగా శ్రీ వేపూరి నారయ్య, శ్రీ గోవర్ధనగిరి సీతారామయ్య, శ్రీ పోతుకుచ్చి సూర్యనారాయణ (స్కూల్ ప్రధానోపాధ్యాయులు) గార్లు స్వాగతమిచ్చి మేళతాళాలతో ఊరేగించి, నూతన భవనంవద్దకు తీసుకొని వచ్చారు. అక్కడ మంత్రిని పుష్పమాలాలంకృతుని చేశారు.

శ్రీ మంతెన వెంకటరాజుగారు (ఎం. ఎల్.ఏ.) ప్రతాకోత్సవంగావించినమీదట మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు విద్యార్థుల జయజయ నినాదాలతో, మంగళ వాయిద్యములతో స్కూలు నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ మంతెన వెంకటరాజుగారు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు. మంత్రికి పాలకవర్గం తరఫున సన్మానపత్రం శ్రీ చావలి వామనమూర్తిగారు సమర్పించారు. పంచాయతీ బోర్డు తరఫున అధ్యక్షులు శ్రీ గోవర్ధనగిరి విశ్వేశ్వరరావుగారు మంత్రికి సన్మాన పత్రం సమర్పించి, పూలమాల వేశారు. మంత్రి తమకు చేసిన సన్మానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇలా అన్నారు:

''ప్రభుత్వ మిచ్చిన గ్రాంటు 25 వేల రూపాయలతోపాటు వీరారు కూడా లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టి సుందర భవనాన్ని నిర్మించి విద్యార్థులకు శాశ్వత సౌకర్యం కలిగించినందుకు దాతలను—ముఖ్యంగా శ్రీ వేపూరి నారయ్యగారిని అభినందిస్తున్నాను. ప్రస్తుతం దేశంలో మహత్తరమైన మార్పులు జరుగుతున్నవి. మనం ఈ కాలంలో జన్మించటం మన అదృష్టం. విద్యావ్యాప్తి కొరకు ప్రభుత్వం శాయశక్తులా పని చేస్తున్నది. 1937 వ సంవత్సరం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం విద్యకొరకు మూడు కోట్లు ఖర్చు చేసింది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 11 కోట్లు ఖర్చు పెట్టింది. ఇంకా అభివృద్ధి జరగవలసివున్నది. శ్రీ నారయ్యగారి వంటి దాత లెందరో ముందుకు రావలసివున్నది. ఇలాంటి సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకొని వృద్ధిలోకి రావాలి.

ఉపాధ్యాయుల వేతనాభివృద్ధికి ప్రభుత్వం త్వరలో చర్య తీసుకొనబోతున్నది. అందరు ప్రభుత్వంతో సహకరించి తగిన సౌఖ్యములను పొందవలసినది.''

సభాధ్యక్షులు ఉపాధ్యాయులు తమ బాధ్యతను గుర్తించి కృషి చెయ్యాలన్నారు. స్వర్గీయ గోవర్ధనగిరి శేషయ్యగారి చిత్రపటమును జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఉప్పల చినవయ్యగారు ఆవిష్కరించారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పోతుకుచ్చి సూర్యనారాయణగారు వందనాలు అర్పించారు. శ్రీ నారయ్యగారు చేసిన విందులో మంత్రి పాల్గొని సవరివారంగా తెనాలి వెళ్లారు.

అనంతరం జరిగిన స్కూలు సారస్వత సంఘ ప్రారంభోత్సవ సభకు శ్రీ చెన్నుభొట్ల భానుమూర్తిగారు అధ్యక్షత వహించారు.

స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పోతుకుచ్చి సూర్యనారాయణగారు తమ నివేదికను చదివారు. శ్రీ దివి శ్రీనివాసాచార్యులు, బొవట్ల రెంజి డి. ఇ. ఒ. శ్రీ షేక్ మేలాగారు విద్యాభివృద్ధికి తగు సూచనలు చేశారు.

శ్రీ సూర్యనారాయణగారు వందనములు అర్పించారు. ఛాత్రికే ఋగ్ర కథలు, నాటికలు ప్రదర్శింపబడినవి. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

లండన్, ఫిబ్రవరి 2—సోవియెట్ ప్రభుత్వం తరఫున నడుపబడిన ఒక లాటరీని సక్రమంగా నిర్వహించకుండా పొరపాటులు, అక్రమాలు జరగడానికి అవకాశ మిచ్చినందుకు సోవియెట్ ఆర్థిక శాఖకు చెందిన ముగ్గురు ఉన్నతాధికారులను సోవియెట్ ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం నేటిరాత్రి ఒక సంయుక్త ప్రకటనద్వారా బహిరంగంగా మందలించినట్టు మాస్కో రేడియో ప్రకటించింది.



ఇండియా ప్రభుత్వ ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ డి. పి. కర్మార్కర్ కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో కొత్తగా కట్టిన ఔట్ పేషంట్ బ్లాక్‌కు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుగార్లను కూడా ఫొటోలో చూడవచ్చు

# "ప్రజాస్వామ్య వ్యవస్థకు స్థానిక స్వపరిపాలన పునాది"

## హైదరాబాద్, సికింద్రాబాద్‌ల సంయుక్త పౌర సన్మాన సభలో శ్రీ కృష్ణమీనన్ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 2—

యూనియన్ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ హైదరాబాద్, సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లు సంయుక్తంగా తనకు జరిపిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ, పార్లమెంటరీ ప్రజా స్వామ్యం వర్ధిల్లడానికి విస్తృత ప్రాతిపదికపై స్థానిక స్వపరిపాలన కొనసాగవలసిన ఆవశ్యకతను స్పష్టీకరించారు.

శ్రీ మీనన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:—

''పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక స్వపరిపాలన సంస్థలు విశిష్టమైన పాత్రను నిర్వహించగలవు. ఉత్తమంగా ప్రజాసేవ జరపడానికి అవి తోడ్పడగలవు. స్థానిక స్వపరిపాలనలో పార్టీ లవల్ల కలిగే అనర్థాలకు తావు వుండదు.

''నాకు సమర్పింపబడిన సన్మానపత్రంలో దేశం సాధించిన పెక్కు విజయాల గురించి పేర్కొనబడింది. అయితే, ఆ విజయాలు సిద్ధించడానికి ఒకే వ్యక్తి కారణభూతుడని (శ్రీ మీనన్) ప్రకటించడం ఒక లోపం. అట్టి లోపం వున్నప్పటికీ అది మీ ఔదార్యాన్ని ప్రకటిస్తున్నది. (నవ్వు)

''విదేశ వ్యవహారాల విషయంలో బాధ్యతారహితంగా వ్యవహరించవచ్చు ననడంలో నాకు విశ్వాసంలేదు. పౌరుల సంక్షేమానికి కృషి చేయడంలో ఎంత శ్రద్ధ వహించవలసి వున్నదో విదేశ వ్యవహారాల విషయంలో కూడా అంత శ్రద్ధానక్తులు చూపవలసి వున్నది. పౌరులందరు ప్రపంచ వ్యవహారాలలో అత్యంత శ్రద్ధానక్తులు వహిస్తున్నారు. విదేశ వ్యవహారాలు సక్రమమార్గాన నిర్వహింపబడని పక్షంలో ప్రపంచం యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కోవలసి రాగలదు. ప్రపంచంలోని ఇతర జాతులకు కర్తవ్యాన్ని ఆదేశించాలని ఇండియా వాంఛించడంలేదు. అట్టి ఆశయం ఇండియాకు వుండడం కూడా ఉచితం కాదు. మనం ఒక సర్వ స్వతంత్ర జాతికి చెందినవారము. మన స్వాతంత్ర్యాన్ని మనం సంరక్షించుకుంటాము. మన దేశంలో మహాత్మాగాంధి విశిష్టమైన విధానాల ననుసరించి జాతీయ స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపారు. అవి నేటి మన దృక్పథంలో ప్రతిఫలిస్తున్నవి. గత పది సంవత్సరాలలోను అతి క్లిష్టమైన సమస్యల పట్ల మనం విశిష్టమైన, స్వతంత్రమైన విధానాన్ని అవలంబించాము. ఆ కృషిలో పాల్గొనే అవకాశం నాకు కలగడం అదృష్టం. ఇండియా ప్రభుత్వం, మన ప్రధాని విశ్వాసాన్ని చూరగొన గలిగినందుకు నేను కృతజ్ఞుడను.

''మనం ఎంత నేర్పుతో మన అభిప్రాయాలను ప్రకటించగలిగినా, మనం న్యాయంకోసం పోరాడినా ప్రపంచ సంఘాలలో భారత దేశ వాణి మన్ననలను పొందగలిగినదంటే అందుకు మన కోట్లాది ప్రజల కృతనిశ్చయం, సమైక్యత కారణం.

''హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలకు ఒక ప్రత్యేకత వున్నది. ఇవి ఇండియాలో అతి ప్రధానమైన నగరాలు కాకపోవచ్చు. కాని, ఈ నగరాలలో దేశంలోని అన్ని జాతులవారు నివసిస్తున్నారు. వివిధ సంస్కృతుల సమ్మేళనానికి ఇవి ప్రాతినిధ్యం వహిస్తున్నవి.

''పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు స్థానిక స్వపరిపాలనే పునాది. మునిసిపల్ పరిపాలనలో నేను 13 ఏళ్లు కృషిచేశాను. ప్రస్తుతం నేను జాతీయ, అంతర్జాతీయ రంగాలలో వివిధ సమస్యలను పరిష్కరించడంలో మునిసిపల్ పరిపాలనలో నేను పొందిన అనుభవం ఎంతగానో తోడ్పడుతున్నది. స్థానిక స్వపరిపాలన బాధ్యతలను నిర్వహించడానికి ప్రజలు సంసిద్ధం కాగలరని నేను ఆశిస్తున్నాను.''

హైదరాబాద్ మేయర్ శ్రీ కిషన్‌లాల్ హిందీలోను, సికిందరాబాద్ మేయర్ శ్రీ ఏ. విశ్వనాథంగారు తెలుగులోను సన్మాన పత్రాన్ని చదివి వినిపించారు.

ఇక్కడ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన ఈ ఉత్సవానికి ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, న్యాయమూర్తులు, జంట నగరాలలోని పలువురు ప్రముఖులు హాజరైనారు.

## బీహార్ క్షామ పీడిత ప్రాంతాలు

### ప్రెసిడెంట్ పర్యటన

దర్భంగా, ఫిబ్రవరి 2—బీహార్ రాష్ట్రంలో దుర్భిక్షానికి గురిఅయిన పూర్ణియా, సహర్సా, దర్భంగ జిల్లాలు మూడింటిలోను గత రెండు రోజులుగా ప్రెసిడెంట్ ప్రసాద్ పర్యటించి, అనేక సభలలో ఉపన్యసించారు. 363 మైళ్లు రైలులోను, దాదాపు 100 మైళ్లు కారులోను ప్రయాణంచేసి మొత్తం 130 లక్షల మంది హాజరైన సభలలో ప్రెసిడెంట్ ప్రసాద్ ఉపన్యసించారు.

## మద్రాసులో ఛాయా చిత్రాల ప్రదర్శనం

మద్రాసు, ఫిబ్రవరి 2—ప్రసిద్ధ బ్రిటిష్ ఛాయా గ్రాహకులు 40 మంది తీసిన ఛాయా చిత్రాలు అమెరికాలో న్యూస్ పేపర్ నేషనల్ స్నాప్ షాట్ అవార్డులు పొందిన ఛాయా చిత్రాలు నేటినుంచి యిక్కడి సెయింట్ మేరిస్ హాలులో (ఆర్మీనియన్ స్ట్రీట్) ప్రదర్శించబడుతున్నవి.

లండన్, బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో ఈ వరకే నిర్వహించబడిన ఈ ప్రదర్శనాన్ని కొడక్ కంపెనీ వారు ఏర్పాటు చేశారు. 160 ఛాయా చిత్రాలు కల ఈ ప్రదర్శనానికి శనివారం సాయంకాలం ఇక్కడి బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ ఆర్. జి. బిషోప్ ప్రారంభోత్సవం జరిపారు. ఫిబ్రవరి రెండవ తేదీనుంచి తొమ్మిదవ తేదీ వరకు ఉదయం 10 నుంచి రాత్రి ఏడు గంటల వరకు తెరచి వుండగల ఈ ప్రదర్శనానికి ప్రవేశం ఉచితం.

శనివారం సాయంకాలం ప్రారంభోత్సవ సమయంలో కొడక్ కంపెనీ మద్రాసు శాఖ యాక్టింగు మేనేజర్ సదస్యులకు స్వాగతమిస్తూ ఛాయా గ్రహణ శాస్త్రంలో గొప్ప పరిణామాలు సాధించిన ఘనత కొడక్‌కు చెందుతుందన్నారు. ఈ సందర్భంలో రోల్ ఫిల్మును కనిపెట్టడాన్ని ఆయన ప్రస్తావించారు.

శ్రీ బిషోప్ ఛాయా చిత్ర ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ దీని నిర్వాహకులను అభినందించారు.

కెమెరా ప్రపంచాభ్యుదయానికి ముఖ్యంగా విజ్ఞాన శాస్త్రరంగంలో అభివృద్ధికి దోహదమిస్తున్నదంటూ కంటికి కనిపించని క్రిములు, అణువులు మున్నగు వాటిని వేల రెట్లు ప్రమాణానికి పెంచి కెమెరా చూపుతున్నదన్నారు.

వైజ్ఞానిక, సాంస్కృతిక, శాస్త్ర సంబంధమైన ఛాయా చిత్రాలే కాక జీవిత ఘట్టాలను కూడా తెల్పే అత్యుత్తమమైన చిత్రాలు ఈ ప్రదర్శనంలో కలవు.

## డాక్టర్ గ్రాహం కరాచీ ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—మిత్రరాజ్యసమితి ప్రతినిధి డాక్టర్ గ్రాహం నేడిక్కడ నుంచి బయలుదేరి పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకై కరాచీ వెళ్లారు. ఆయన శుక్రవారం నాడు తిరిగి ఇక్కడికి రాగలరు.

గూడూరు, జనవరి 29—గూడూరు పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. రామకోటారెడ్డి, గూడూరు, వెంకటగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు మహబూబ్, మునిరత్నంగార్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు పి. సుబ్రహ్మణ్యం, రమణారెడ్డి, ఆర్. పి. నరసింహం, జార్జి వాషింగ్టన్, వెంకటేశ్వరరావుగార్లు, సిబ్బంది సహాయంతో 20 వ తేదీ రాత్రి తడ, సూళ్ళూరుపేట దగ్గర ప్రాంతాలలో మితిమీరిన వేగంతో పోతున్న 87 లారీలను, ఒక బస్సును పట్టుకొన్నారు.

మరునాడు సూళ్ళూరుపేట మకాంలో వున్న వెంకటగిరి టౌన్ సబ్ మేజిస్ట్రేటు శ్రీ సుబ్రహ్మణ్యంగారి కోర్టులో 88 మంది డ్రైవర్లను హాజరుపెట్టగా మేజిస్ట్రేటు వివారించి జరిమానాలు విధించారు. నాటి జరిమానా మొత్తం రు. 1,320/-లు (మ. వి.)

## హైదరాబాద్ నగరంలో పోలీసు ఏర్పాట్లు

హైదరాబాద్, జనవరి 30—హైదరాబాద్ నగర పోలీసు వ్యవస్థను పునర్నిర్మాణం చేయడమనేది పోలీసు బలం దక్షతను పెంచడానికి, పౌరులకు పూర్తి భద్రతను సమకూర్చడానికి తొలిచర్య కాగలదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిప్పుడు పత్రికా విలేకరులతో చెప్పారు.

నగరంలో నేరాలు పెరిగిపోవడాన్ని గురించి కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ, 1956తో పోల్చిచూస్తే హైదరాబాద్ నగరంలో నేరాల సంఖ్య తగ్గిందన్నారు. 34 పోలీసు స్టేషన్‌లలోను 31 మంది సబ్—ఇన్‌స్పెక్టర్లు నేరాల దర్యాప్తుకు శ్రద్ధ చూపుతున్నా రన్నారు.

## హైదరాబాద్ సమీపంలో "కాశ్మీర్ గార్డెన్స్" అభివృద్ధి

హైదరాబాద్, ఫిబ్రవరి 1—''కాశ్మీర్ గార్డెన్స్'' నమూనాగా ఒక భవనాన్ని అభివృద్ధి చేయడానికిగాను ఇక్కడికి అయిదుమైళ్ల దూరంలో వున్న గండిపేట రిజర్వాయర్ దగ్గర ఒక స్థలాన్ని నిర్ణయించినట్టు వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడిప్పుడు చెప్పారు. ఈ స్థల నిర్ణయానికి ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు సమ్మతించారట కూడా.


మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్స్

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

- మద్రాసునగరం మధ్యలో స్థాపించబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినస్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాకిలి వద్దనే కవాకా వసతులు కలవు.
- హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రశస్తమైన శాకాహార ఫలహారములు కలవు.

టెలిఫోన్: 84170

మూలవ్యాధికి ఆపరేషన్ అవసరంలేదు



''హార్‌సోమా'' (HARSOMA) ఇది శుద్ధ ఆయుర్వేద వనస్పతి జన్య మలాముగావుండును. దీన్ని వుపయోగించినందువల్ల వేలమంది ప్రజల మూలవ్యాధి ఆపరేషన్ లేకుండానే నయమయింది. మూలవ్యాధి మూలంగా దుస్సహమైన బాధ ననుభవించు రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అనేక కష్టాలననుభవిస్తున్నారు. అందువల్ల జీర్ణకోశం సరిగా పని చేయక ఎప్పుడూ బాధలు, పంచిపలె సాగడం, ఉబ్బడం, రక్తస్రావం, దురద మొదలగునవి లేకుండా నిలిచిపోవును. మరియు చల్లబరచును. దీన్ని సేవించిన కొన్ని రోజులకే ఆపరేషన్ లేక వెంటనే గుణం కనిపించును.

వెల: 5 రూపాయలు. తపాలా ఖర్చు ప్రత్యేకం.

ఉత్తర ప్రత్యుత్తరములు హిందీ లేక ఇంగ్లీషులో జరపండి.

వి.పి. లకు: మధుసూదన & కంపెనీ, సి.బి. 91, జామ్‌నగర్, సౌరాష్ట్ర.


## సస్య సంరక్షణకు మందుల వాడకం

### రైతులకు అమెరికా ప్రవీణుని సలహా

బాపట్ల, జనవరి 27—నెల్‌సికాల్ కెమికల్ కార్పొరేషన్ డైరెక్టర్, మైనూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ ఫుత్పత్తి, సలహా వుద్యోగులు శ్రీ స్టీఫెన్ ఎస్. ఉన్నర్ కృష్ణా, గుంటూరు జిల్లాలలోని కొన్ని గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంలో ఆయన బాపట్ల వ్యవసాయ కళాశాలను కూడా సందర్శించారు.

గ్రామంలో రైతులు అధిక వుత్సాహంతో పై అధికారులతో నవీనమైన మందులు, ముఖ్యంగా హెప్టాక్లోర్, క్లోర్‌డేన్, ఎండ్రిన్ వుపయోగించే విషయమై సమాలోచనలు జరిపారు.

రైతులు ఈ మందులు అధికంగా వుపయోగంలోకి తెచ్చి సస్యరక్షణ చేసుకొనుటకు సంసిద్ధంగా నున్నామని శ్రీ ఉన్నర్‌గారికి చెప్పారు. శ్రీ ఉన్నర్ తను వెళ్ళిన గ్రామాలలో రైతులు చేసిన సన్మానాలకు కృతజ్ఞత ప్రకటించి, రైతుల విజ్ఞానము, నిశిత పరిశీలన శక్తిని ప్రశంసించారు. వారు పై చెప్పబడిన మందులు అధికంగా వినియోగించుట చూచి సంతృప్తి చెందుచూ నీటి అధిక వుత్పత్తి వల్ల ధరలు మరింత తగ్గుటకు అవకాశ మున్నదన్నారు.

## అయిదవ చేనేత వారోత్సవాలు

న్యూఢిల్లీ, జనవరి 30—ఫిబ్రవరి 8 వ తేదీన మొదలు కానున్న అయిదవ అఖిల భారత చేనేత వారోత్సవానికి న్యూఢిల్లీలో కేంద్ర దేశీయాంగ మంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ ప్రారంభోత్సవం చేస్తారు. అదే రోజున చేనేతవస్త్ర ప్రదర్శనానికి కూడా పండిట్ పంత్ ప్రారంభోత్సవం జరుపుతారు. ప్రదర్శనం కాన్‌స్టిట్యూషన్ క్లబ్బులో ఏర్పాటు చేయబడుతుంది. ఇందులో 23 శాలలు ఉంటాయి. అఖిల భారత చేనేత బోర్డువారు బొంబాయిలో నెలకొల్పిన నమూనా కేంద్రం చేత రూపొందించబడిన వందలాది కొత్త నమూనాలు కూడా ప్రదర్శించబడతాయి. చేనేత వారోత్సవాలు రాష్ట్రాల రాజధాని నగరాలలోను, ముఖ్యమైన చేనేత పరిశ్రమికకేంద్రాలలోను కూడా జరిగాయి. ఈ సందర్భంలో ప్రదర్శనాలు చేనేత పనివారల వూరేగింపులూ జరుగుతాయి. దేశ-ఆర్థిక వ్యవస్థలో చేనేత పరిశ్రమకుగల ప్రాముఖ్యాన్ని గురించి ప్రచారం చెయ్యడమే ఈ వారోత్సవాల ముఖ్యోద్దేశం.

చేనేత వస్త్రాల అమ్మకంపై రూపాయికి 6 నయా పైసల వంతున ప్రస్తుతం ఇస్తున్న ముదరా కాకుండా ఈ వారోత్సవాల సందర్భంలో అదనంగా మరో 6 నయా పైసల వంతున ప్రత్యేక ముదరా ఇవ్వబడుతుంది.

## "సంస్కృత వాణి" ప్రారంభోత్సవం

రాజమహేంద్రవరం, జనవరి 29—''యుగయుగాలుగా భారతదేశమంతటా సంస్కృత భాష ప్రచారంలో వున్నది. అటువంటి భాషకు సేవ చేసే నిమిత్తం ''సంస్కృతవాణి'' పత్రికను నెలకొల్పుతున్నందుకు సంతోషిస్తున్నాను. సంస్కృతం చదవాలన్న అభిలాషను ప్రజలకు కలిగించే బాధ్యత యీ పత్రికా నిర్వాహకులపై వున్నది'' అంటూ 26 వ తేదీని రాజమండ్రిలో ''సంస్కృత వాణి'' పక్ష పత్రిక ప్రారంభోత్సవ సభ కధ్యక్షత వహించిన తూర్పు గోదావరి జిల్లా జడ్జి శ్రీ టి. హెచ్. యు.ం సదాశివయ్యగారు వచించారు.

శ్రీమతి యన్. సి. జగన్నాథంగారి సంపాదకత్వాన వెలువడే యీ తెలుగు—సంస్కృతపత్రికను ఆంధ్ర ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు ఆవిష్కరించారు. సంస్కృతభాషా ప్రాశస్త్యాన్ని గురించి, యీ పత్రిక ఆవశ్యకతను గురించి శ్రీయుతులు నిర్వికల్ప నందస్వామి, వి. వి. జగన్నాథాచారి, వాసా అన్నపూర్ణశాస్త్రి, టి. కె. గోపాలాచార్యులు, పిడపర్తి కృష్ణమూర్తి శాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, శ్రీ సి. హెచ్. అన్నపూర్ణయ్య, శ్రీ యం. నరసింహాచార్యులు గార్లు పత్రికను ఆశీర్వదిస్తూ ప్రసంగించారు.

శ్రీమతి యం. భానుమతిగారు కూడా మాట్లాడిన తర్వాత శ్రీ గంటి సూర్యనారాయణ శాస్త్రిగారి వేదోక్త ఆశీస్సులతో కార్యక్రమం ముగిసింది.

## మద్దిపాడులో కుట్టుపని కేంద్రం

ఒంగోలు, జనవరి 25—మద్దిపాడు కమ్యూనిటీ బ్లాక్ యాజమాన్యాన మద్దిపాడులో స్త్రీలకు కుట్టుపని కేంద్రానికి శ్రీమతి విలియమ్స్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీమతి సరస్వతీదేవిగా రధ్యక్షత వహించారు.

శ్రీమతి విలియమ్స్ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ, విదేశాలలో స్త్రీలు కుట్టుపని వల్ల వచ్చే ఆదాయం కుటుంబానికి వుపయోగిస్తున్నారని, యిందువల్ల కుటుంబం సుఖంగా జరుగుటకు అవకాశం కలుగుతున్నదన్నారు. శ్రీమతి టి. ఆర్. కుమారి (యస్. యి. ఒ.), శ్రీ పి. లక్ష్మణబాబుగారు మాట్లాడారు. శ్రీ కె. సత్యనారాయణగారు వందన సమర్పణ గావించారు.

## చీమకుర్తిలో గ్రామ నాయకుల శిక్షణ శిబిరం

చీమకుర్తి గ్రామంలో మద్దిపాడు బ్లాక్ యాజమాన్యమున గ్రామనాయకుల శిక్షణ శిబిరం మూడు రోజులు నడుపబడింది. శ్రీ నుంకర వెంకటసుబ్బారెడ్డి (పంచాయతీ అధ్యక్షులు) పతాకం ఎగురవేశారు. శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి (యస్. యి. ఒ.)గారు సదస్యులకు స్వాగతమిస్తూ, ఈ శిక్షణ శిబిరంవల్ల గల లాభాలను పేర్కొన్నారు.

వివిధ అంశములను గురించి బ్లాక్ ఆఫీసర్లు ఉపన్యాసా లిచ్చారు. కుమారి విలియమ్స్ (జిల్లా ప్లానింగ్ కమిటీ మెంబరు)గారు బహుమతి ప్రదానం గావించారు.

శ్రీ పి. లక్ష్మణబాబు (బ్లాక్ ఆఫీసర్)గారు హాదుపు వుద్యమమును గురించి చెప్పి, ప్రజాసహకారం మర్థించారు. ఈ ఉద్యమానికి హుండీలు పంచారు.

## పోతన మహత్వ కవిత్వపటుత్వ సంపద

### ఉస్మానియా కాలేజీ సంస్కృతీ మహోత్సవాలలో ప్రసంగాలు

కర్నూలు, జనవరి 31—ఉస్మానియా కళాశాల సంస్కృతీ మహోత్సవాల సందర్భంగా 25 వ తేదీని పోతన మహాకవి జయంత్యుత్సవం జరుపబడింది. ప్రభుత్వ బోధనాభ్యసన కళాశాల ఆంధ్రాచార్యులు శ్రీ జి. యస్. యన్. ఆచార్య అధ్యక్షత వహించారు. శ్రీ అబ్దుల్ ముజాఫ్ స్వాగతం చెప్పారు.

అధ్యక్షులు తిక్కన గంభీరమైన జ్ఞాన మార్గాన్ని, పోతన భక్తి ప్రోవను పోల్చి చెప్పారు. తిక్కన సూచించిన విద్వత్సంస్కృతీయు భవ్య కవితావేశం. లోకహితనిష్ఠ పోతనలో గాఢంగా వున్నాయని అన్నారు.

''తన్మయమైన భక్త్యావేశంలో తన్ను తాను మరచి వ్రాసేకవి పోతన. ఆ భాగవాహినిలో పాఠకులు, శ్రోతలు కూడా కొట్టుకుపోయి ప్రక్షాళిత హృదయు లౌతారు. భావావేశ ప్రధానమైనవే తప్పనితోవరం తెరుగ ననే భక్తి, ప్రభువుల బహుమానాలు కోరని వైరాగ్యమూ, ఆత్మానాత్మ వివేక విశిష్టమైన జ్ఞానమూ, గంగా, యమునా సరస్వతులవలె సంగమించిన ప్రయాగ పోతన మహాకవి. పెక్కు తావుల ఆత్మాశ్రయముగ సొంపు నింపిన ఇతని కవిత ఉదాత్త సెలికి ఆలవాలం'' అని కూడా అన్నారు.

శ్రీ చెన్నుభట్ల వెంకటకృష్ణశర్మగారు ఉపన్యసిస్తూ వ్యాసభగవానుని మూల భాగవతమును పోతన అనుసరణను పోల్చిచూపిగజేంద్రమోక్షము, వామనావతారము, ప్రహ్లాద చరిత్ర, రుక్మిణీ కల్యాణం మొదలైన ఘట్టాల్లో పోతన తన ప్రతిభను, సహజ పాండిత్యమును ఎలా ప్రకటించాడో చూపారు.

తెలుగు భాషాసమితి ఉపాధ్యక్షులు శ్రీ మే. డి. వెంకటసుబ్బయ్యగారు పోతన రత్నాలు కొన్ని మధురంగా గానంచేసి సభ్యులను ముగ్ధులను గావించి విద్యార్థులు పోతన పద్యాలు కంఠస్థం చేసి ఆంధ్ర సాహిత్యాన్ని, భారతీయ సంస్కృతిని ఆకళించుకోవాలని హెచ్చరించారు.

శ్రీ లక్ష్మీకాంతరెడ్డి వందన సమర్పణ చేశారు.

ఉస్మానియా కళాశాల తెలుగు భాషాసమితి జరుపుతున్న సంస్కృతి మహోత్సవాల సమాప్తి వాచక సమావేశం 26 వ తేదీ సాయంకాలం కర్నూలు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సి. వెంకటరామయ్యగారి అధ్యక్షతను జరిగింది.

అధ్యక్షులు కళాశాల విద్యార్థులు బుద్ధిసంపద, హృదయవికాసం పెంపొందించుకొని సంస్కృతీపరులు కావాలని హెచ్చరించారు. శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగారు మన సంస్కృతి సమన్వయ సంస్కృతి అని నిరూపిస్తూ ప్రసంగించారు. ''ఆధ్యాత్మిక సంపదను, భౌతిక సమృద్ధిని సమన్వయం చేసుకోవాలి. ప్రాచీన భారతీయ సంస్కృతిలోని వైశిష్ట్యమే అది. అందుచేతనే అది చిరస్థాయి కాగలిగింది. ఆ సంస్కృతి దీపం మనం పరిరక్షించుకోవాలి'' అని చెప్పి యింకా ఇలా అన్నారు:

''మన జాతీయ గ్రంథం భారతవ్మాఙ్మయం చతుర్వర్గ సామరస్య బోధకం. మన పూర్వ పాలకులు రాజర్షులు. మన కళలన్నీ ఆధ్యాత్మము ప్రాంచితాలు. పరుల కొరకై తాను త్యాగంచేసే అంతస్సంజల్ప మానజీవ హృదయం కలిగిఉండేదే మనసంస్కృతి. ఆధ్యాత్మతత్త్వంలో భక్తి జ్ఞానాలు పరస్పర పోషకాలు. భక్తి మార్గమూ అసిధారా వ్రతమే. భక్తికీ, కరుణకూ అవినాభావ సంబంధం. కరుణామూర్తి భగవంతుడు. మధుర భక్తిని ఒక రసంగా పరిగణించారు వంగదేశ పండితులు.''

అనంతరం అధ్యక్షులు వివిధ సారస్వత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచారు. శ్రీ మే. డి. వెంకటసుబ్బయ్యగారు, శ్రీ పి. వి. ధర్మారెడ్డిగారువందన సమర్పణ చేశారు.

### కవి సమ్మేళనం

కళాశాల సంస్కృతి మహోత్సవాల సందర్భంలో కవిసమ్మేళనం జరిగింది. శ్రీ నండూరి రామకృష్ణమాచార్యులుగారు సభకు అధ్యక్షతవహించారు. అధ్యక్షులు కవితాలక్షణాలను, ప్రయోజనాలను సమీక్షిస్తూ సంఘంపై కవుల ప్రభావాన్ని తెలియజేశారు. భారత ప్రజాస్వామ్య దినంనాడు కవి సమ్మేళనం నిర్వహించే ఆలిండియా రేడియోవారిని అభినందించారు. ఎడనెడ తమ కావ్యాలలోంచి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రి, శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి గారల కావ్యాలలోనుంచి కొన్ని పద్య భాగాలు వినిపించారు. శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు రైతు జీవితాన్ని చిత్రిస్తూ, ధార్మికతనూ, దేశభాషా భక్తినీ ప్రబోధిస్తూ తమ రచనలలోని పెక్కు భాగాలు వినిపించారు.

''హితవాది'' పత్రికా సంపాదకులు శ్రీ పసుం శంకరశర్మగారు సాహిత్యరీతులను, ప్రభావమును ఉగ్గడిస్తూ విద్యార్థులు తమ జాతీయ సాహిత్య రంగంలో కృషి చేయాలని ప్రబోధించారు. తమ రచనలు కొన్ని వినిపించారు.

శ్రీ ఎల్. వేణుగోపాలరావు వందన సమర్పణ చేశారు.

### లారీలు ఢీకొనగా టి. యు. సి. యస్. మేనేజింగ్ డైరెక్టర్ మృతి

గూడూరు, జనవరి 29—సూళ్లూరుపేట చెంగాళమ్మ దేవాలయానికి దగ్గరగా జి. యన్. టి. రోడ్డులో ఎడమ ప్రక్కన రాళ్ల కుప్పలకు అనుకొని నిలబడి వున్న ఒక లారీతో మద్రాసు నుంచి వస్తూన్న లారీ ఒకటి ఢీకొన్నది. మద్రాసునుంచి వస్తున్న లారీకి దెబ్బ తగిలినది. అందులో ప్రయాణం చేస్తున్న టి. యు. సి. యస్. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. వి. వెంకటాచారిగారికి గాయాలు తగిలినవి. వెంటనే ఆయన సూళ్లూరుపేట ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకొన్నారు.

ఆ మధ్యాహ్నం ఆయనను చికిత్సకు మద్రాసుకు పంపారు. ఆ రాత్రి ఆయనను జనరల్ ఆస్పత్రిలో చేర్పించుటకుగాను తీసుకొని పోగా సరిగా ఆస్పత్రిలో అడుగు పెట్టేసరికి ప్రాణం పోయింది.

సూళ్లూరుపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. పి. నరసింహంగారు కేసు దర్యాప్తు చేస్తూ, ఈ సందర్భంలో మద్రాసు లారీ డ్రైవరును అరెస్టు చేశారు. (ప్ర. ఇ.)

## "నివేదనము" కృతి ప్రత్యేకత

### ఆవిష్కరణోత్సవంలో వివరణ

ఆములాపురం, జనవరి 31—శ్రీ కందుకూరి రామభద్రరావుగారు రచించిన ''నివేదనము'' అను పద్య కావ్యమునకు ఆవిష్కరణ సభ అములాపురం కోనసీమ సెంట్రల్ బ్యాంకి భవనంలో వైభవంగా జరిగింది. సభకు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. సభకు శ్రీ నడింపల్లి రామభద్రరాజు (ఎం. ఎల్.ఏ.) గారు, శ్రీ పేరూరు జమీందారు, సబ్ జడ్జి, ప్రిన్సిపాల్ మొదలగు ప్రముఖులు, పండితులు చాలామంది వచ్చారు.

బాలికల సరస్వతీ ప్రార్థనతో సభ ప్రారంభింపబడినది. కార్యకర్త పక్షాన స్థానిక కళాశాలాధ్యాపకులు శ్రీ లక్ష్మణరావుగారు అధ్యక్షులకు, కవిగారికి, వక్తలకు, పండితులకు నూతన వస్త్రాలు బహూకరించి, పుష్పమాలాలంకృతులను చేసి సత్కరించారు. శ్రీ దువ్వూరి రామమూర్తిగారు స్వాగత వచనాలు చెప్పారు. స్థానిక హైస్కూలు ఉపాధ్యాయ బృందం తరఫున శ్రీ డి. కామేశ్వరరావుగారు కవిగారిని సత్కరించారు.

పిమ్మట ఆయన విద్వత్కవిశేఖర శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, శ్రీ కవికొండల వెంకటరావు, శ్రీ నండూరి బంగారయ్య, శ్రీ జమ్ములమడక మాధవరామ శర్మ, శ్రీ జమదగ్ని శర్మ, శ్రీ యర్రోజు మాధవాచార్యులు ప్రభృతులు పంపిన శుభాకాంక్షలను చదివారు.

అధ్యక్షులు గ్రంథమును ఆవిష్కరిస్తూ ఇలా ప్రసంగించారు:

''ఈ గ్రంథం నూరు పద్యాలతో వున్న ఈశ్వర నివేదనమైనను మామూలు శతకం కాదు. ఇందు ఈశ్వరుని కొక రూపం కల్పించి సంబోధించేమకుటం లేదు. స్తోత్రంతోకూడిన వర్ణన లేదు. నీతిబోధ లేదు. కవి ఏదో బాధ పడి ఆబాధ నివారింపుమనిగాని, మోక్షము కటాక్షింపుమనిగాని వేడికోలు లేదు. ఇదొక ప్రత్యేక విశిష్టత కలది. జగత్తంతయు వ్యాపించి, జగత్స్వరూపమే అయిన ఈశ్వరుని ప్రతిపాదించునది. ఈ ప్రకృతి, ఈ జీవలోకం—సర్వం అతని విలాసములు, అతని సౌందర్య మయములు; ఆనంద రసమయములు అని ప్రతి పదము నందు వ్యంగ్యము సంతరించి చెప్పిన సౌందర్యార్చనము. ఈ కవి ద్వేషము పుట్టని ప్రేమమయ హృదయాన్ని కటాక్షించుమని కోరుకుంటాడు. ఈశ్వరుని అందాన్ని సర్వత్ర దర్శించి, ఆనందిస్తూ, జీవితమంతా గడపవలెనని కాంక్షిస్తాడు. జీవితమునకు కరుణ, హృదయమునకు ఆర్ద్రత, ఈశ్వర సౌందర్యాదిదృక్కు ఈయన కోరేవి. జీవితమున కింతకన్నా కావలసిన దేమున్నది?''

ఆయన గ్రంథం నుంచి పద్యములను ఎత్తి వ్యంగ్యములను వివరించుచూ సహృదయాహ్లాదకరముగా ఉపన్యసించారు.

పిమ్మట ప్రసిద్ధ పండితులు శ్రీ కొల్లి పద్మనాభశాస్త్రిగారు ఆలంకారిక నిర్వచనాలు చేస్తూ, ఈ గ్రంథానికి కావ్య లక్షణములు పూర్ణముగా నున్నవని, ప్రతి పద్య మొక కావ్య మనవచ్చునని, గ్రంథమును కావ్యసమం, కావ్యుచ్చయమని పిలువ వచ్చునని, శైలి మిక్కిలి రమణీయముగా నున్నదని చెప్పారు.

శ్రీ ద్విభాష్యము వెంకటరావు, వక్కలంక లక్ష్మీపతిరావు, శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తి మున్నగువారు కావ్యమును ప్రశంసించుచూ ఉపన్యసించారు. కవిగారు తమ సంతోషమును వెల్లడించుచూ, ప్రియమిత్రులైన డాక్టర్ మంధా సుబ్బారావు గ్రంథము ప్రచురించుటయు, పెద్దల సమక్షమున దీనికి ఆవిష్కరణము జరుగుటయు సంతోషదాయకమనితెలుపుచూ, యథోచితముగా ప్రసంగించారు. వందన సమర్పణము పిమ్మట మంగళముతో సభ ముగిసినది.

# రేడియో

### (ఫిబ్రవరి 5, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6–30 శుభోదయం; 6–35 ప్రసార విశేషాలు; 6–40 (న్యూ. ఠి); 7–0 (తె. వా); 7–15 బెజవాద వినాయకరావు చౌదరి; 7–45 సంగీత శిక్షణ; 8–0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1–0 (ఠి); 1–30 (న్యూ. ఠి); 1–40 (హిం. తె. వా); 2–0 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2–10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2–40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2–50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 6–0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషమేమిటి? అభ్యుదయగేయము; మార్కెట్ సమీక్ష; ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి — ప్రసంగం; ప్రభుత్వ విషయములు—ప్రసంగం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం — పురాణ కాలక్షేపం: పమ్మి లక్ష్మీనారాయణశాస్త్రి; 7–30 మన హక్కులు, విధులు: నగరవాసి — ప్రసంగం; 7–40 (ఠి); 8–0 సత్యాగ్రహి — నాటిక (మద్రాసునుండి రిలే); 8–30 ఢిల్లీనుండి రిలే; 8–50 యువజన వసతిగృహ ఉద్యమం—పరిచయ ప్రసంగం; 9–0 (ఆం. వా); 9–15 బెజవాద వినాయకరావుచౌదరి; 10–0వాద్య సంగీతం; 10–30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6–50 స్వాగతం; 7–30 ఎస్. సీత: వీణ (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 1–30 (ఠి); 1–40 (హిం. వా); 1–50 (ఠి); 2–40 గోటువాద్యం: నిలయ విద్వాంసుడు: సాయంత్రం: 5–30 (న్యూ. ఠి); 7–30 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి; 8–0 కె. సి. సుబ్రహ్మణ్యం; 8–30 ఎస్. లలిత; 9–0 పిఠాపురం సత్యనారాయణ; క్లారినెట్; 9–30 (ఠి); 10–30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7–0 (తె. వా); 7–15 (న్యూ. ఠి); 8–0 (ఆం. వా); మధ్యాహ్నం: 12–0 కార్మికుల కార్యక్రమం, 1–0 (ఠి); 1–30 (ఆం. వా); 1–40 (ఠి); 1–50 (తె. వా); 2–0 (ఠి); 2–10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2–40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు (విజయవాడనుండి రిలే); 2–50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5–30 (ఠి); 5–50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6–0 (ఆం. వా); 6–05 ప్రాంతీయవార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–30 మన హక్కులు, విధులు: నగరవాసి—ప్రసంగం; 7–40 (న్యూ. ఠి); 8–0 సత్యాగ్రహి: నాటిక—రచన: జి. బాలసుందరరావు; 8–30 ఢిల్లీనుండి రిలే; 8–50 వీరామ సంగీతం; 9–0 (ఆం. వా); 9–15 ప్రసంగం (ఆం); 9–30 (న్యూ. ఠి); 10–30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6–50 (ఠి); 7–0 (తె. వా); 7–15 బెజవాద వినాయకరావు చౌదరి (విజయవాడనుండి రిలే); 8–0 (ఆం. హిం. వా); 8–30 కర్ణాటక సంగీతపాఠం; 8–45 లాల్ గరిబే: తబ్లా; మధ్యాహ్నం: 12–30 (ఠి); 1–30 (ఠి); 1–50 (తె. వా); 2–0 (ఠి); 2–10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు — అణుశక్తి, మానవాభ్యుదయము: ఐసోటోప్స్, వ్యవసాయం—ప్రసంగం; హిందీపాఠం; 2–40 (ఠి); 2–50 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే); సాయంత్రం: 3–45 పాఠశాలలకు (ఉ); 6–0 స్థానిక ప్రకటనలు; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామసీమ—విజయవాడ వలె; 7–0 (తె. వా); 7–15 గ్రామసీమ - విజయవాడ వలె; 7–30 మన హక్కులు, విధులు: నగరవాసి — ప్రసంగం (మద్రాసునుండి రిలే); 7–40 (ఠి); 7–55 (ఠి); 8–0 సత్యాగ్రహి – నాటిక (మద్రాసునుండి రిలే); 8–40 ఢిల్లీనుండి రిలే; 8–50

(మిగతా 7 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

(ఠి); 9–0 (ఆం. ఉ. వా); 9–30 వింజమూరి వరదరాజ అయ్యంగార్: పురందరదాస్ కీర్తనలు; 10–0 బొంబాయినుండి రిలే; 11–0 ప్రసార సమాప్తి.


ఆంధ్రప్రభ 5-2-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

''సంతులమ్మ కళ్లనుంచి నల్లబల్లపీట ఇవాళ్ళ పుట్టింది. మొదటి సంతులమ్మ ప్రాస్తుందగా ఆమె పిశాచమైన ఆకారంతోనే మరో సంతులమ్మ జనించి ఉయ్యాలవూపుతున్నది. కవల పిల్లలవంటి ఆ సంతులమ్మలను చూచి పిల్లలు గాభరా పడిపోయారు.'' ఒకరు ఇద్దరుగా కన్పించారు.

అనేకమైన అద్భుత విషయాలను తెలియజేసే వ్యాసం...

ఆత్మ—శరీరాలు

నిత్య దారిద్ర్యంలో సతమతమయే భర్తనూ కొత్తసూటుతో కారునుండి దిగుతుంటే చూచిన ఇళ్లాలు విస్తుపోతుంది. ఆపెనుక జరిగే సంఘటనలు హృదయాలను కదిలించే సన్నివేశాలు...

త్యాగమూర్తి—కథ

మరో ఏడు మధుర గాథానికలు:

వక్రరేఖలు; అర్ధాంగి; వార పహాలు; శ్రమ ఫలితం; పెళ్లి చూపులు; గురి తప్పిన సుబ్బయ్య మామ; బాలచంద్రుడు

షడ్రసోపాఖ్యానం—వ్యంగ్య రచన

ప్రమదావనం:

దంతాల శుభ్రత—వ్యాసం

బాలప్రభ:

తేనెటీగలు—గేయం; ఏనుగు తొండం; ముగ్గురు మిత్రులు; భాగ్యదేవత—కథలు.

చిత్రప్రభ:

టూరింగ్ సినిమాలు—వ్యాసం

మామూలు శీర్షికలతో పాటు రిపబ్లిక్ నృత్యాల ఫోటోలు

వచ్చేవారం కొత్త సీరియల్ ఆరంభం

64 పేజీలు వెల: 25 నయాపైసలు

## సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

వివిధ బ్రాండుల మేలురకం ఇంటికప్పు పెంకులు, పెన్నులు,సీలింగ్స్ వగైరాకు మమ్మును సంప్రదించండి,
T. J. AUGUSTINE,
Angamally, P.O., (Kerala State).

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు గ్రామములో తారు రోడ్డులు, సిమెంటు రోడ్డులు వేయుటకు రిక్షా నింగు గోడలు కట్టుటకు ఎస్టిమేట్లు తయారు కాబడియున్నవి. సదరు పనులకు 14—2—58 తేది మ. 1 గంటవరకు సీలు వేయబడిన టెండర్లు యీ క్రింద సంతకము చేసినవారిచే గాని, లేక వారి అధికారము పొందిన మరి ఒకరిచేగాని తీసుకొనబడును. అదే రోజు 2 గంటలకు టెండర్లు తెరువబడును. పనుల వివరములున్ను టెండరు షరతులున్ను పంచాయితీ ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

మరియు 14—2—58 తేది 3 గంటలనుండి కొవ్వూరు పంచాయితీ యాజమాన్యమున వున్న రోజువారి మార్కెట్లు, వారపు మార్కెట్టు, బస్సుఅండ్ కార్టు స్టాండు, స్లాటరు హౌసులలో ఫీజు వసూలు చేసుకునే హక్కు 1958—59 సం. నకు యీ క్రింద సంతకం చేసినవారిచే గాని లేక వారి అధికారము పొందిన మరి ఒకరిచే గాని బహిరంగముగా వేలం వేయబడును. పాట షరతులు, ఇతర అవసర వివరములు పంచాయితీ ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

జి. విశ్వనాథరాజు, కార్యనిర్వాహకాధికారి,
పంచాయితీ ఆఫీసు, కొవ్వూరు.

### టెండరు నోటీసు

విజయవాడ మునిసిపాలిటీ

దిగువ తెల్పిన పనులకు నిర్ణీత ఫారములతో సీలు వేసిన టెండర్లు దిగువ సంతకముదారుకు 17—2—58 తేది సా. 4 గంటల లోపున చేరునట్లు పంపగోరడమైనది. టెండర్లు అదే తేది సా. 4—30 గంటలకు దిగువ సంతకముదారుచే మునిసిపల్ ఆఫీసులో తెరువబడును. టెండరును అంగీకరించుటకుగాని, ఏ టెండర్లను గాని, అన్నిటిని గాని ఎట్టి కారణములను తెల్పకయే నిరాకరించుటకు గాని కౌన్సిలుకు అధికారము కలదు. టెండరు ఫారములు వాటి ఎదుట తెల్పబడిన ఖరీదు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించినవారికి 14—2—58 తేది సా. 4 గంటల వరకును అమ్మబడును. కంట్రాక్టు డాక్యుమెంట్లు మునిసిపల్ ఇంజనీరువారి ఆఫీసులో ఆఫీసు పనిచేయు వేళలలో ఎప్పుడైనను చూచుకొనవచ్చును.

1. ప్రేజరుపేట ఎలిమెంటరీ స్కూలుకు కాంపౌండు గోడ కట్టుట.

అంచనా మొత్తము రు. 4,700/—
టెండరు డిపాజిటు రు. 117/—
ధరావతు డిపాజిటు రు. 117/—
టెండరు ఫారము ఖరీదు రు. 2/—

కమిషనరు, మునిసిపల్ ఆఫీసు,
విజయవాడ, 28—1—58.

### టెండర్లు

గుంటూరుజిల్లా, కొల్లిపర పంచాయితీ.

7-2-58 సా. 3 గం.ల వరకు కొల్లిపర పంచాయితీ యేరియాలో 5 రోడ్ కల్వర్టులు కట్టుటకుగాను కొల్లిపర పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారివల్ల సీల్డు టెండర్లు అందుకోబడును. సదరు టెండర్లు అదే రోజు సా. 5 గం. కు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

5 కల్వర్టులు కట్టుటకు అంచనా రు. 3,250 చెల్లించవలసిన ధరావతు రు. 5% (100 కి రు. 5) ధరావతు చేసిన రసీదు, టెండరుకుజతపర్చవలెను.

(సం) ఎం. కొండారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కొల్లిపర పంచాయితీ, గుంటూరు జిల్లా.

### వేలం నోటీసు

గుత్తలు 1958-59 సంవత్సరమునకుగాను 1-3-58వ తేది మధ్యాహ్నం 1 గంట లగాయతు అనంతపురం మునిసిపల్ ఆఫీసులో కమీషనరుగారిచే గాని, వారి అధికారము పొందిన వారిచే గాని వేలము వేయబడును. తదితర వివరములు మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

1. మార్కెట్లు.
2. బండి మోట్లు.
3. జంతు వధశాలలు.
4. మోటారు బస్సు స్టాండు.
5. మాంసము, చేపల మార్కెట్టు.
6. మునిసిపల్ స్టాల్సు.

(సం) కె. సత్యనారాయణ,
మునిసిపల్ కమీషనరు, మునిసిపల్ ఆఫీసు,
అనంతపురం, 31-1-58.

పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు తాలూకా, దేవరపల్లి పంచాయితీ వీక్లీ మార్కెట్టులో 1—4—58 నుంచి 31—3—59 సం. ఆఖరు వరకు ఫీజు వసూలు చేసుకునే హక్కు 11—2—58 సం. మ. 3 గంటలకు పంచాయితీ బోర్డు ఆఫీసువద్ద ప్రెసిడెంట్‌గారిచే బహిరంగముగా వేలము వేయబడును. వేలము పాట షరతులు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

చింతపల్లి నర్సరాజు, ప్రెసిడెంట్,
పంచాయితీబోర్డు, దేవరపల్లి.

### కావలెను

గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా, జాగర్లమూడిలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజెంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.


## 'ఆహారం కొరతను తీర్చడానికి రైతులు బాధ్యత వహించాలి'

### శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ పశు ప్రదర్శనంలో ప్రబోధం

శ్రీకాకుళం, జనవరి 29—శ్రీకాకుళంజిల్లా వ్యవసాయ సంఘం అధ్వర్యాన ఏర్పాటు చేయబడిన శ్రీకాకుళం జిల్లా 5 వ వ్యవసాయ పశు పుష్ప ఫల కళా ప్రదర్శనానికి నిన్న శ్రీ బి. రాజగోపాలరావు(ఎం. పి.) ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ పి. సూర్యనారాయణ (ఎం. ఎల్. ఏ.) మునిసిపల్ చెయిర్మన్ పతాకాన్ని ఎగురవేసి మొక్క నాటారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభకు జిల్లా కలెక్టర్ శ్రీ వి. సుందరేశన్ అధ్యక్షత వహించారు.

వ్యవసాయ ప్రదర్శనం శ్రీకాకుళం ఎలిమెంటరీ స్కూలు ఆవరణలో ఏర్పాటు చేయబడినది. సుమారు వంద స్టాలు వ్యవసాయ ప్రదర్శన వస్తువులతో నిండిపోయింది. జిల్లా మార్కెట్ కమిటీవారి జనపనార, గార బ్లాక్‌వారి చేతి పనులు , అసిస్టెంట్ ఇండస్ట్రీస్‌వారి ఇనుప సామానులు, ఫారెస్టు డిపార్టుమెంట్‌వారి విచిత్ర వస్తువులు మొదలగునవి చాలా ఆకర్షణీయంగా ఉన్నవి. ఇవేగాక ఆరు ఆడుగుల ఎత్తుగల అరటి గెల్లు, బస్తా బరువుగల గుమ్మిడిపండు, మంచి రకం బంగారు తీగెల చెరుకులు, ఒకటవ రకం కాబేజీ, కాలీఫ్లవర్, రకరకాల పువ్వులు, తేనె పరిశ్రమ మొదలగునవి వేలాది ప్రజలను ఆకర్షిస్తున్నాయి.

పశువుల ప్రదర్శనం కూడా భారీ ఎత్తున పశువుల శాఖాధికారి శ్రీ జి. సీతారామమూర్తిగారి నిర్వహణ క్రింద ఏర్పాటు చేయబడింది. ఒంగోలు ఆవులు, ఎద్దులు, ముర్రా దున్నపోతు, అన్యదేశ పశువుల జాతులు, వివిధ రకముల, మేలు రకముల కోళ్ళు, ఉత్తమ జాతి కుక్కలు, అడవి కోళ్ళు, పావురాలు, బాతులు, నెమళ్ళు, శేళ్ళు మొదలగువాటితో పశుప్రదర్శనం కలకలలాడుతూంది.

ప్రత్యేకంగా వినోదముల కోసం బహిరంగసభల కోసం ప్రత్యేకమైన మంటపం ఏర్పాటు చేయబడినది. 'కృషితో నాస్తి దుర్భిక్షమ్' అని ధాన్యపు గింజలతో అక్షరాలు కూర్చబడినవి.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ ఎం. వి. భాస్కరరావుగారు సదస్యులకు స్వాగతం చెప్పారు. జిల్లా వ్యవసాయ సంఘ కార్యదర్శి శ్రీ బి. యస్. శాస్త్రిగారు నివేదిక చదువుతూ, జిల్లా వ్యవసాయ సంఘంవారి కనీస ఆశయం ఫలోన్ముఖానికి వచ్చిందని, ఆదే రాజాంలో నిర్మించిన వ్యవసాయ పరిశోధన కేంద్రమని, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు వంశధార ప్రాజెక్టు స్థల నిర్ణయానికి ఒడంబడికకు రావడం చాలా సంతోషకరమని, వంశధార ప్రాజెక్టు నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జరపాలని, మత్స్య పారిశ్రామిక కేంద్రం కళింగ పట్టణంలో నెలకొల్పాలని, అఖిలభారత ఫల ప్రదర్శనం బొంబాయిలో జరిగినప్పుడు శ్రీకాకుళం జిల్లావాసులైన శ్రీ పాల సీతారామస్వామి, శ్రీ కె. సుబ్బానాయుడు గార్లకు మొదటి బహుమతులు వచ్చినందుకు తమ సంఘం గర్విస్తున్నదని చెప్పారు.

తర్వాత ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ టి. వి. శివరావుగారు వ్యవసాయప్రదర్శనాన్ని ఉద్దేశించి వ్రాసిన గేయాన్ని చదివి వినిపించారు.

పతాకోత్సవం చేసిన శ్రీ పనగాడ సూర్యనారాయణగారు రైతు లందరు అధునాతన వ్యవసాయ పద్ధతులు అనుసరించి అధికోత్పత్తికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్ శ్రీ సుందరేశన్ ఈ ప్రదర్శనం ఇంత వైభవంగా ఏర్పాటు చేసిన ఆర్గనైజర్లకు అభివందనలు తెలుపుతూ ప్రదర్శనాలు కర్షకులకు వారి వారి వస్తువులు ప్రదర్శించుకొని మిగతావాటి నుండి నేర్చుకొనడానికి ఉపకరించగలవని, రైతు లందరు ఇది కేవలం వినోదంగా పరిగణించక ప్రదర్శనం విజ్ఞానశాల అనుకొని దేశాభ్యుదయానికి కృషి చేయాలని ఉద్బోధించారు.

శ్రీ బి. రాజగోపాలరావుగారు ప్రారంభోత్సవం చేస్తూ రెండవ ప్లానులో వ్యవసాయానికి హెచ్చు ప్రాముఖ్యం యివ్వబడినదని, దానిని కర్షకులు అవగాహన చేసుకొని రైతు అభివృద్ధే దేశాభివృద్ధి కావున వారు అధికతరంగా పంటలుపండించడానికి వ్యవసాయ పరిశ్రమను ఉపయోగించుకోవాలని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి నాయకత్వాన వంశధార ప్రాజెక్టు ఫలించగలదని, తద్వారా భూమి సస్యశ్యామలమై రైతు జీవితంలో ఆనంద హర్షాతిశయాలు తొణికిసలాడగల వని చెప్పారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇన్-చార్జి శ్రీ కె. సుబ్బారావు, జిల్లా ఫారెస్టు ఆఫీసర్ శ్రీ రమణ, పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ శివసుబ్రహ్మణ్యం, ప్రాజెక్టు స్పెషల్ ఇంజనీర్ శ్రీ మాధవేంద్రరావుగార్లు, శాసనసభ్యులు హాజరయ్యారు.

రాత్రి శ్రీమతి కె. విజయలక్ష్మి అండ్ పార్టీ వారి సంగీతం, ఢిల్లీ ఇష్టా సాంస్కృతిక ప్రదర్శనాలలో బహుమతి పొందిన సంపత్‌కుమార్ అండ్ పార్టీ భరతనాట్య ప్రదర్శనం, శ్రీమతి సరోజిని (స్వర్గీయ కొప్పరపు సుబ్బారావుగారి సతి) అండ్ పార్టీ "అయిదు చక్రాల బండి" అనే దప్పుల డ్యాన్సు డ్రామా ప్రదర్శింపబడినవి. పదివేలమంది హాజరయ్యారు.

## మలేరియా నివారణ

### రాష్ట్రానికి మరికొన్ని పథకాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1—ఇండియాలోని అమెరికా సాంకేతిక సహాయ సంస్థ డైరెక్టర్ శ్రీ హొవర్డ్ హౌస్టన్ నేటి సాయంకాలం యిక్కడ మాట్లాడుతూ దోమల బాధ నివారణకు ప్రస్తుతం వినియోగిస్తున్న మందులకు దోమలు అలవాటుపడే లోగానే మలేరియా నివారణ కార్యక్రమాన్ని ఇండియా అంతటికీ వర్తింపజేయవలసిన ఆవశ్యకతను వివరించాడు. ఇందుకు ఇప్పుడు చురుకుగా కృషి చేయడంవల్ల సత్ఫలితాలు కలుగగలవని అన్నాడు. మలేరియా నివారణ కార్యక్రమాలు ప్రోత్సాహకరమైన ఫలితాలను యిచ్చిన వన్నాడు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం మలేరియా నివారణకు తొమ్మిది యూనిట్లు పనిచేస్తున్నాయి. మరి 25 యూనిట్లు త్వరలో ప్రారంభింపనున్నారు.

సూరేపల్లిలోని "వేపూరి పిచ్చమ్మ అండ్ గోవర్ధనగిరి శేషయ్య మెమోరియల్ హైస్కూలు" నూతన భవనానికి ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం.

# నిరుద్యోగ నివారణకు బేసిక్ విద్యలో శిక్షణ

### ప్రజలు ఇతోధికంగా ప్రోత్సహించాలని సప్తాహం సభలలో విజ్ఞప్తి

తాడికొండ, ఫిబ్రవరి 2—

ఇచట, తాడికొండలోని గవర్నమెంట్ బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలలో బేసిక్ విద్యా వారోత్సవాలు జరుపబడినవి. పాఠశాల భవనం, రంగురంగుల జెండాలతోను, మామిడాకు తోరణాలతోను అలంకరించారు.

ట్రెయినింగ్ పొందుతున్న ప్రాథమికోపాధ్యాయులు, ప్రారంభ దినమున, ప్రభాత సేవ చేసి, మౌనం వహించి, అఖండ సూత్రయజ్ఞం చేశారు. గుంటూరు నార్తు రేంజి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఎస్. రామశాస్త్రిగారు పాఠశాల ఆవరణలో త్రివర్ణ జెండా ఆవిష్కరించారు.

సాయంత్రం జరిగిన సభలో, స్థానిక యస్. వి. వి. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీమాచిరాజు నరసింహారావు (యం.ఏ. యల్. టి.)గారు బేసిక్ విద్యను గురించి ఉపన్యసించారు. సభకు పెద్దలు, ప్రాథమికోపాధ్యాయులు, పురజనులు వచ్చారు.

తరువాత వరుసగా ప్రతిరోజు సూత్రయజ్ఞం చేశారు. సాయంత్రం వినోద ప్రదర్శనాలు జరిపారు, ఉత్సవం మూడవరోజున, ఉపాధ్యాయులు, ట్రెయినింగ్ పొందుచున్న ఉపాధ్యాయులు, గ్రామసేవ చేస్తూ, దేశ సౌభాగ్యానికి, గ్రామ సౌభాగ్యమే ముఖ్యమని నిరూపించారు.

చివర రోజున కవి సమ్మేళనం, కావ్యగానం జరిపారు. సభలో స్థానిక బేసిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. శ్రీనివాసయ్యంగారు నూతన విద్యావిధానం గురించి మాట్లాడుచూ, గాంధి మహాత్ముడే ఈ బేసిక్ విద్యావిధానం నిర్మించారని, తరువాత మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన మీదట, అన్ని రాష్ట్రాలలో ఈ విద్యావిధానము అనుసరింపబడి, దినదినాభివృద్ధి కెందుచున్నదని అన్నారు. ఈ నూతన విద్యను, విద్యార్థుల మనస్తత్వానికి అనుగుణంగా బోధించుచూ, విద్యార్థులలో గర్భితంగా వున్న ప్రజ్ఞావిశేషాలను బహిర్గత మొనర్చి, విద్యార్థి దశానంతరం స్వయంపోషకత్వం కలిగించగలదని, ఒజ్జలకును, శిష్యులకులను మధ్య అనురాగం ఎక్కువగునని, కాయకష్టం చెయ్యడంలో గౌరవము కలుగుటయేగాక, సంఘ జీవనానికి పరమత సహనమునకును, ఈ బేసిక్‌విద్య పునాది వంటిదని, ఇందు జాతి, మత, కుల, విచక్షణలేక శిక్షణాలయములో సామాజిక జీవితము గడిపెదరని, ప్రతి పాఠశాలలోను, నూలు వడకుట, నేయుట తోట పెంచుట, ప్రధాన పరిశ్రమలని చెప్పారు. ఈ జాతీయ ధర్మాశయాలు గొప్పదనమునుగుర్తెరింగియే, మనజాతీయ ప్రభుత్వం క్రమేణా రాష్ట్రములోని ప్రాథమిక పాఠశాలలన్నింటిని, బేసిక్ పాఠశాలలుగా మార్చుదురను ఆశాభావమును వెల్లడించి, ప్రస్తుతం తాడికొండకు చుట్టూ ఐదు మైళ్ళ పరిధిలో నున్న ప్రాథమిక పాఠశాలల నన్నింటిని, బేసిక్ పాఠశాలలుగా మార్చిరని ఉపన్యాసాన్ని ముగించారు.

తరువాత, శ్రీ కె. మల్లిఖార్జునరావు, శ్రీ చిట్టా ఆంజనేయులు బేసిక్ విద్యను గురించి మాట్లాడారు. ఈ వారోత్సవములను, జయప్రదముగా జరుపుటలో తోడ్పడిన వారందరికిని శ్రీ అయ్యంగార్ కృతజ్ఞత తెలియజేశారు.

### మెడ్‌బల్‌లో

ప్రభుత్వ బేసిక్ శిక్షణ కేంద్రము, మెడ్‌బల్ (హైదరాబాద్ జిల్లా)లో యిటీవల ప్రారంభమైన అఖిల భారత బేసిక్ విద్యావారోత్సవాలు జనవరి 25 వ తేదీన జయ ప్రదంగా ముగిసినవి. 25 వ తేదీన హోంశాఖామంత్రి శ్రీ కొండా వెంకటరెడ్డిగారు బహిరంగ సభకు అధ్యక్షత వహించి, బహుమతులు పంచిపెట్టారు.

సభలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు శ్రీ భోజరెడ్డిగారు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు ఉపన్యసించారు.

మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో బేసిక్ విద్య నిరుద్యోగనిర్మూలన కనువైన సాధనమని, నిర్మాణాత్మక కార్యక్రమాల నిర్వహణకు ఈ విద్యావిధానం తోడ్పడగలదని [illegible] నూటికి ఆరుగురు మాత్రమే అక్షరాస్యులుగా ఉండగా నేడు రాష్ట్రములో అక్షరాస్యత అత్యంత అభివృద్ధి నందినదని దేశంలో నూటికి నూరుమంది అక్షరాస్యులయ్యేవరకు అవిరళ కృషి కొనసాగవలసినదని కోరారు.

మంత్రి రాగానే పాఠశాల సూపరింటెండెంట్ శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ శ్రీ కె. రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యాయ విద్యార్థుల ప్రతినిధి శ్రీ శివనారాయణ ఘన స్వాగతమిచ్చారు. కళల చేతిపనుల ప్రదర్శనమును సందర్శించినపిమ్మట శ్రీ రంగారెడ్డిగారు బహిరంగ సభకు అధ్యక్షత వహించారు.

కార్యక్రమం వందేమాతరం ప్రార్థనతో ప్రారంభమైంది. పాఠశాల డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ పి. వి. రామకృష్ణారావు బేసిక్ విద్యావారోత్సవము నివేదికను చదివారు.

అనంతరం స్థానిక ఎడ్యుకేషన్ కమిటీ కార్యదర్శి శ్రీ యల్. జగదీశ్వరయ్యగారు నివేదికను సమర్పించారు. హోంమంత్రిగారు పారితోషిక ప్రదానముకావించిన తదుపరి పాఠశాల విద్యార్థుల విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమములను ప్రదర్శించారు. శ్రీ బాబన్‌జీ, శ్రీమతి పి. సరసమ్మగారల కృతజ్ఞతా వందనములతో కార్యక్రమం ముగిసినది.

### అడవిపాలెంలో

బేసిక్ విద్యావారోత్సవాలు ఇచ్చుటకు సమీపాన వున్న అడవిపాలెం బేసిక్ విద్యా పాఠశాల ఆధ్వర్యమున జరుపబడినవి.

శ్రీ దాసరి పెరుమాళ్లు (యం. యల్. ఏ.) గారు జాతీయ పతాకను ఎగురవేసి దాని ప్రాముఖ్యం గూర్చి ప్రసంగించారు.

శ్రీ బంగారు విశ్వనాథంగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. శ్రీయుతులు యం. సూర్యనారాయణ, యోగానందం, వేమవరపు సత్యనారాయణగార్లు నవీన విద్యా ప్రాముఖ్యతను గూర్చి ప్రసంగించారు.

రెండవ రోజు గ్రామ కరణంగారి అధ్యక్షతను బహిరంగ సభ పూరేగింపు జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. సత్యనారాయణగారు ప్రసంగించారు.

### పెంటపాడులో

అఖిల భారత బేసిక్ విద్యా వారోత్సవాల సందర్భంలో పెంటపాడు పోస్టుగ్రాడ్యుయేట్లు బేసిక్ ట్రెయినింగ్ కాలేజీలో వుదయం ప్రభాతఫేరీ, శ్రీ సి. హనుమంతరావుగారిచే పతాకోత్సవం శ్రీ ఎ. వి. వి. నరసింగరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడినవి. సభలో బేసిక్ విద్యా విధానావశ్యకత,దాని ప్రయోజనాలను గూర్చి శ్రీయుతులు బి. హెచ్. సత్యనారాయణ, కుమారి వై. నిర్మల, ఆర్. వి. రత్నం, ఎం. గోపాలస్వామి, జి. సర్వేశ్వరరావుగార్లు ఉపన్యసించారు. విజయవాడ రేడియోకేంద్రం నుంచి బేసిక్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీడి. వెంకటస్వామిగారు,'బేసిక్ విద్యాకేంద్రాలు, అను శీర్షికపై ప్రసంగించారు.

### నల్లకొండలో

అఖిల భారత బేసిక్ విద్యా సప్తాహం ఉన్నత స్థాయిని యిక్కడి బేసిక్ స్కూల్‌లో జరుపబడినది.

అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు దువ్వలపల్లి, కొత్తగూడెం, గొల్లగూడెం, పానగల్లు, బక్కరేబాద్, రాంగిరి గ్రామాలలో ప్రచార సభలను జరిపారు.

ప్రతిరోజు వైజ్ఞానిక ప్రదర్శనములు జరిపారు. పలువురు ప్రజల ప్రశంసల నందుకొన్నవి నాటి ప్రదర్శనలు.

పాఠశాలలో వారం రోజులపాటు విద్యార్థులు తయారుచేసిన వివిధ వస్తువుల ప్రదర్శనం జరిగినది. స్థానిక ప్రజలేకాక పలువురు పలుగ్రామాల నుండివచ్చి ప్రదర్శనమును చూచారు.

26 వ తారీఖున సామూహిక భోజనంఏర్పాటు చేయబడినది. విద్యార్థులందరు సమధికోత్సాహముతో పాల్గొన్నారు. నల్లగొండలో స్థానికముగా సాయంత్రం సూత్రయజ్ఞం చేశారు. పెద్ద బహిరంగసభ జరిగింది. రాత్రి 9 గంటల నుంచి 12 గంటల వరకు నాటకములు, గొల్ల సుద్దులు, బుర్ర కథలు ప్రదర్శించారు.

ప్రజలు పలువురు కృషిని హర్షించారు.

## "ఐకమత్యంతో పట్టణాభివృద్ధికి కృషి"

### రేపల్లె కౌన్సిలర్లకు మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి సలహా

రేపల్లె, జనవరి 30—ఆర్థిక శాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న ఉదయం ఇచ్చటికి వచ్చారు. మునిసిపాలిటీ కార్యాలయంలో ఆయనకు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ గొల్లపూడి విజయరామయ్య, కమీషనర్ శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు నాయుడుగార్లు స్వాగత మిచ్చి పుష్పమాలాలంకృతుని చేశారు. మంత్రికి చెయిర్మన్ శ్రీ విజయరామయ్యగారు స్వాగతపత్రం సమర్పించారు. కౌన్సిలర్లను పరిచయం చేశారు.

అనంతరం రేపల్లె మండల కాంగ్రెస్ తరఫున అధ్యక్షులు శ్రీ వడ్లమూడి వాసుదేవ జనార్దనరావుగారు స్వాగతపత్రం చదివి సమర్పించారు.

శ్రీ కావూక్షి సువర్ణ రజత పనివారి తరఫున అధ్యక్షులు శ్రీ రాలి సత్యనారాయణగారు స్వాగతపత్రమును చదివి సమర్పించినారు.

మంత్రి తమకు చేసిన సన్మానానికి ధన్యవాదాలు తెలిపి దేశంలోనే కావలసిన పనులు చాలా ఎక్కువగా వున్నవని అందు అవసరమైనది, ప్రధానమైనది ధనంకొరకు అని, అందుచేత అందరకు అడిగినంత ధన మివ్వడం ప్రభుత్వానికి సాధ్యం గాదని అయినా, ఈమునిసిపాలిటీ కొత్తగా ఏర్పడినది గాన, మీకు చాలా అవసరాలు వుండునని అందుకు ముఖ్యంగా మీరంతా ఐకమత్యంతో వుండి పట్టణ ప్రజల సహకారమును పొంది, పట్టణాభివృద్ధికి కృషి చెయ్యవలెనని, ప్రభుత్వం కూడా వున్నదాంట్లో మీకు సహాయపడగలదని చెప్పారు.

శ్రీ మేకా కోటేశ్వరరావుగారి ధన్యవాదములు చెప్పిన మీదట మంత్రి గౌరవార్థం అల్పాహార విందు జరిగింది. తరువాత మంత్రిగారు, శ్రీ మంతెన వెంకటరాజుగారు(ఎం. ఎల్. ఏ.), జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఉన్నవ చినపయ్యగార్లు ట్రావెలర్సు బంగళాకు వెళ్లారు.

### భారత్ సేవక్ సమాజ్ కార్యాలయ ప్రారంభోత్సవం

భారత సేవక్ సమాజ్ తాలూకా కార్యాలయానికి ప్రారంభోత్సవం మంత్రి గోపాలరెడ్డిగారు చేశారు. మంత్రి కార్యాలయానికి రాగానే తాలూకా కన్వీనర్ శ్రీ పరుచూరు వెంకటరత్నంగారు, మూడు వందలమంది విద్యార్థులు ఘనమైన స్వాగత మిచ్చారు.

మంత్రిని శ్రీ వెంకటరత్నంగారు పుష్పమాలాలంకృతుని గావించారు. విద్యార్థుల జయజయ నినాదములతో మంత్రి గోపాలరెడ్డిగారు కార్యాలయ ప్రారంభోత్సవం గావించారు. జండా ప్రతిష్ఠను ఆంధ్రప్రదేశ్ ఆదివెలను సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సిద్ధాబత్తుల దుర్గయ్యగారు చేశారు.

సభకు మునిసిపాలిటీ చెయిర్మన్ శ్రీ గొల్లపూడి విజయరామయ్యగారు అధ్యక్షతవహించారు. మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు భారత సేవక్ సమాజ్ సభ్యులు దేశంలోని పరిస్థితులను గమనించి, దేశ ఔన్నత్యమునకు చెయ్యవలసినంత కృషిని చెప్పారు. శ్రమదానం చెయ్యవలసినదిగా కోరారు.

అధ్యక్షులు తమకు ఇచ్చిన గౌరవానికి ధన్యవాదాలు తెలిపినారు. శ్రీ పరుచూరు వెంకటరత్నంగారు అందరకు వందన సమర్పణ గావించినారు. మంత్రి వారి పరివారంతో సూరేపల్లి వెళ్ళినారు.

## రాజోలులో మంత్రి శ్రీ మొహిదీ నవాజ్ జంగ్ పర్యటన

రాజోలు, జనవరి 31— ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామంత్రి శ్రీ మొహిదీ నవాబ్‌జంగ్ గారు నిన్న రాజోలు తాలూకాలో పర్యటనకు వచ్చారు.

ఆయన వెంట కోనసీమ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ప్రెసిడెంట్ శ్రీ పెన్మత్స సత్యనారాయణరాజుగారు, శ్రీ పల్ల వెంకట్రావు గారు, ఇతర ఆధికార, అనధికార ప్రముఖులు వున్నారు.

ఉదయమే మంత్రి సపరివారంగా అమలాపురం నుంచి బయలుదేరి నగరం చేరారు. పుర వీధులు పతాకాలతో, తోరణాలతో చక్కగా అలంకరించబడ్డాయి.

వివిధ వర్గాలవారు మంత్రి శ్రీ నవాబ్‌జంగ్ గారికి స్వాగతమిచ్చి, పూలమాలలు వేశారు. శ్రీ సర్కిల్ కల్పే ఆలీబేగ్, శ్రీ సర్కిల్ మీర్జామహమ్మద్ ఆలీబేగ్‌గార్లు తేనీటివిందు చేశారు. శ్రీ నిస్సారల్లీ మంత్రిని ప్రశంసిస్తూ అరబ్బీ భాషలో పద్యాలు చదివారు.

నగరం సహకార పరపతి సంఘ కార్యాలయానికి మంత్రి వెళ్లారు. తరువాత వందలాది మహమ్మదీయ సోదరులు వెంట రాగా మసీదుకువెళ్లి ప్రార్థనలు జరిపారు.

రాజోలు వచ్చిన మంత్రి శ్రీ మొహిదీన్‌కు భూమి తనఖా బ్యాంకి వద్ద ఘనంగా స్వాగతమివ్వబడింది. బ్యాంక్ పాలకవర్గం సిబ్బంది, రాజోలు తాలూకా కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు రుద్రరాజు రామలింగరాజు,మండెల విశ్వనాథంగార్లు, చింతలపల్లి అల్లూరి పెద సూర్యనారాయణరాజుగారు, పురప్రముఖులు స్వాగత మిచ్చినవారిలో వున్నారు.

మంత్రికి తేనీటి విందు చేసిన బ్యాంకి ప్రెసిడెంట్ శ్రీ కస్తూరి నర్సరాజుగారు సన్మానపత్రం సమర్పించారు. దానికి మంత్రి ఉచిత రీతిని సమాధాన మిచ్చారు. వారంతాఅమలాపురంబయలు దేరి వెళ్లారు. (మ. వి.)

## హైదరాబాదు తోటమాలీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు తోటలలో పనిచేస్తున్న దాదాపు 400 మంది తోటమాలీలు నేడు తమ జీతాలను తీసుకొనడానికి నిరాకరించారు.

తోటమాలీల సంఘం ప్రతినిధి శ్రీ ఎస్. వి. గిరి నేడిక్కడ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి కరువుభత్యం కింద గత ఏడాది ఏప్రిల్ నుంచి అదనంగా యిస్తున్న ఆరు రూపాయలను, ఇతర ఉద్యోగులకు వలె అదనపు అలవెన్సులను యివ్వనందుకు నిరసనగా వీ రిలా చేశారన్నారు. ఈ అదనపు మొత్తాలు చెల్లించే వరకు వీరెవ్వరూ జీతాలు తీసుకో రన్నారు.



రేపల్లె మునిసిపాలిటీ మొదటి చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ గొల్లపూడి విజయరామయ్యగారు

## భూ సంస్కరణలు

### ప్రస్తుతానికి వాయిదా వెయ్యడం మంచిదని బందరు, కైకలూరు తాలూకాల రైతు సభ విజ్ఞప్తి

బందరు, జనవరి 30—బందరు, కైకలూరు తాలూకాల రైతు సభ యిటీవల పెడన శ్రీ ప్రభాత్ టాకీస్‌లో జరిగింది. రాబోవు భూసంస్కరణలను గూర్చి సభ్యులు సాకల్యంగా చర్చించి కొన్ని తీర్మానాలు చేశారు.

సభకు శ్రీ కె. వి. రమణయ్యనాయుడుగారు అధ్యక్షత వహించారు.

"భూ సంస్కరణలను గూర్చి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, లోకసభ, ప్లానింగ్ కమిటీలు, కాంగ్రెసు సంఘాలు జరుపుతున్న చర్చలను సాకల్యంగా పరిశీలించి, మద్రాసు, ఆంధ్ర రాష్ట్రాల భూ సంస్కరణ సంఘాల నిర్ణయాలను ఆంధ్ర ప్రభుత్వం తమ కమిటీ నిర్ణయాలను ఆమోదించిన విషయం గమనించి ప్రస్తుత కమతములపై గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడంలో ప్రమాదాన్ని గుర్తించి క్రింది సూచనలు చేస్తున్నారు:

"ప్రస్తుతం భూస్వాములపై గరిష్ఠ ప్రమాణం నిర్ణయించే ప్రయత్నం విరమింపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము. ప్రభుత్వం బంజర్లను అనవసరంగా అడువులుగా రిజర్వు చేసిన భూభాగాలను పంపిణీ చేయడం ద్వారా సమస్యను కొంతవరకు పరిష్కరించవచ్చు.

"భూసంస్కరణలు తప్పనిసరి అయినచో వ్యవసాయ రంగానికే గాక వాణిజ్య, పారిశ్రామిక, ఉద్యోగ రంగాలలో కూడ ప్రవేశపెట్టగోరెదము.

"భూసారం, ఫలితం, నీటివసరులు మున్నగువానివల్ల భూముల స్వభావం, పంట దిగుబడి ప్రాంత ప్రాంతమునకూ, ఒకే ప్రాంతములో చెక్కచెక్కకు భేదం కలదు. అంతేగాక బందరు, కైకలూరు తాలూకాలలో పెక్కు ప్రాంతాలు ఇరిగేషన్ వసతులకు అతి దూరమున చివరి భాగములలో వుండుటచే ఎన్నడూ అదనుకు నీరుగాని, మురుగుపోవు వసరులు గాని లేక సకాలంలో వ్యవసాయముగాక, సక్రమమైన పంట దిగుబడిలేకున్నవి. కావ, భూసంస్కరణల విషయంలో ఈ ప్రాంతముల విషయమై ప్రత్యేక వసరులు చేయవలసిందిగా కోరడమైనది.

ఆంధ్రలో కేంద్రప్రభుత్వం నిర్ణయించిన ధాన్యపు ధరలు యదార్థ పరిస్థితులకు దూరమై గిట్టుబాటుకానిదిగా వుంటున్నది. రైతుకు కావలసిన వస్తువులు, సిమెంటు, ఇనుము, ఎరువులు మున్నగువాని గిట్టుబాటు ధరకు, ధాన్యాల అమ్మకం ధరకు సమన్వయం ఉండేటట్లు చూడవలసిందిగా కోరడమైనది.

పై అంశాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు శ్రీయుతులు కె. వి. రమణయ్యనాయుడు,పి. పమిడేశ్వరరావు, కమ్మెల అప్పారావు వరుసగా బందరు, మల్లేశ్వరం, కైకలూరు శాసన సభ్యులు కాళీపట్నం నరసింహమూర్తి గార్లను నియమించారు.

## కేంద్ర విద్యా సలహా సంఘం

### ఫిబ్రవరి 5 న సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 1—రాష్ట్ర విద్యా మంత్రులు, విద్యాశాఖల కార్యదర్శులు, డైరెక్టర్లతో ఏర్పాటైన కేంద్ర విద్యా సలహా సంఘ సమావేశం ఫిబ్రవరి 5 నుంచి 7 వ తేదీ వరకు వివిధ రాష్ట్రాలలోని విద్యాభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించడానికి గాను న్యూఢిల్లీలో సమావేశ మౌతున్నది.

ఈ సమావేశానికి కేంద్ర విద్యా మంత్రి మౌలానా అజాద్ అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు గారు, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ గ్విన్, విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ రామలాల్ గార్లు ఈ సమావేశంలో పాల్గొంటారు.

## కొండపల్లిలో నూతుల త్రవ్వకం వ్యవహారం

### దర్యాప్తు జరిపించగలనని కృష్ణా జిల్లా ప్లానింగ్ కమిటీకి కలెక్టర్ హామీ

బందరు, జనవరి 30—కృష్ణాజిల్లా ప్లానింగ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆఫీసులో యిటీవల జరిగింది. జిల్లా కలెక్టర్ శ్రీ వి. చంద్రశేఖర్‌గారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

గత సమావేశంలోని అంశాలు చదువుచుండగా కొంత తీవ్ర చర్చ జరిగింది. వెనుక ఒకప్పుడు ప్రకటింపబడిన అంశం—కొండపల్లిలో నిర్మింపబడిన నూతుల విషయంలో విచారణ జరగవలెనని శ్రీ కాకాని వెంకటరత్నం ప్రభృతులు కోరారు. కలెక్టర్ స్వయంగా విచారిస్తానని చెప్పారు. తరువాత కొంతమంది సభ్యులు నిశితంగా విమర్శిస్తూ మాట్లాడారు. ఈ విషయమై యిప్పుడే చర్చ జరగాలని కొందరు పట్టుపట్టారు. శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు కూడా ఈ విషయమై మాట్లాడారు. శ్రీ పి. సుందరయ్యగారు కాకాని వెంకటరత్నంగారి వద్దనున్న అంకెల కాగితాలు సభ్యులందరికి అందజేసి వచ్చే సమావేశంలో ఈ విషయం చర్చించా లన్నారు. కలెక్టర్ సభలో చర్చ అనవసరమనీ. ఇందు ఆసక్తిగల కొద్ది సభ్యులుతన్ను కలుసుకొని వివరాలు తెలుసుకోవచ్చునని సర్దుబాటు చేశారు.

జిల్లా ప్లానింగ్ కమిటీకి శ్రీ కట్టా అచ్యుయ్యగారిని కో—అప్టు చేసుకున్నారు. రెండరుపెస్టు నివారణ కమిటీకి ప్లానింగ్ ఉప సంఘాన్ని నియమించారు. అందు కలెక్టర్ అధ్యక్షుడు; జిల్లా పశు వైద్యాధికారి కార్యదర్శి; శ్రీయుతులు యం. ఆర్. అప్పారావు, వి. విశ్వేశ్వరరావు, పి. పమిడేశ్వరరావుగార్లు సభ్యులుగా గత మూడు మాసాలలో బ్లాకులలో జరిగిన పనులను గూర్చి సాధారణ చర్చ జరిగింది. వచ్చే సంవత్సరం ప్రణాళికా ఖర్చులను గూర్చి ఆయా శాఖల అధికారులు తయారుచేసిన అంచనాలు మూడుగంటల కాలం చర్చించి స్వల్ప సవరణలతో ఆమోదించారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు తమ తమ ప్రతిపాదనలను తెలియజేశారు.

అనంతరం స్థానిక పురమందిరంలో జరిగిన సెమినారుకు శ్రీ ఎ. చంద్రశేఖరుగారు అధ్యక్షత వహించి, ప్లానింగ్ పథకాలు జయప్రదం కావడానికి సెమినార్ లే విధంగా సాయపడగలవో చెప్పారు. పొదుపు ఉద్యమం నడకను గురించి చెప్పి, సభ్యులు ఎక్కువ శ్రద్ధ వహించాలని కోరారు. సెమినార్‌కు ఆహూతులైన సభ్యులు నాలుగువర్గాలుగా ఏర్పడి చర్చల అనంతరం తమ తమ ప్రతిపాదనలను అధ్యక్షులకు అందజేశారు.

తరువాత సమావేశమైన జనరల్ కౌన్సిల్ స్వల్ప మార్పులతో ఆ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ విధంగా సభ్యులు చూపిన ఉత్సాహానికి శ్రమకూ అధ్యక్షులు అభివందనలు తెలిపారు.

ఈ రెండునాళ్ళనూ జిల్లాలోని బ్లాక్ లయాలనుండి తీసుకురాబడిన వ్యక్తులు, సమూజాలు పెక్కు విజ్ఞాన ప్రదర్శనాలు జరిపారు.

## రాజోలు తాలూకాలో కాలేజీ స్థాపిస్తే...

### 50 వేలు వసూలుచేసి పెట్టగలనని శ్రీ బి. యస్. మూర్తిగారి ప్రకటన

రాజోలు, జనవరి 31— రాజోలు తాలూకాలో కాలేజీ స్థాపింపబడగలఎక్షంలో యితర ప్రాంతాల నుంచి రు. 50,000లు తెచ్చియివ్వగలనని వాగ్దానం చేస్తూ, ఇంతకుపూర్వం రమారమి లక్ష రూపాయలతో మామిడికుదురుబోర్డు హైస్కూలు భవనాలు కట్టించి యిచ్చిన శ్రీ గోకవరపు పెరుమాళ్లు స్వామిగారివంటి ధర్మాత్ములు ఈ కృషికి సంపూర్ణ సహకారమివ్వాలని లోకసభ సభ్యుడు శ్రీ బి. ఎస్.మూర్తిగారు తన స్వగ్రామమైన మామిడికుదురులో తన సన్మానికి సమాధాన మిచ్చిన సందర్భంలో కోరారు.

శ్రీ బి. యస్. మూర్తిగారికి సన్మానం జరిపేందుకు మామిడికుదురు బోర్డు హైస్కూలులో సభ జరుపబడింది. శ్రీ గోకవరపు పెరుమాళ్ళస్వామిగారే అధ్యక్షత వహించారు. హెడ్మాస్టర్ శ్రీ ఆకుల బ్రహ్మన్నగారు శ్రీ మూర్తిగారి ప్రతిభా విశేషాలను ప్రస్తుతించారు.

ఆరు హైస్కూళ్లు వున్నాయి.కాని, రాజోలు తాలూకాకు యితర ప్రాంతాలతో ప్రయాణ సౌకర్యాలు లేవు. ఆ కారణాల వల్ల కాలేజీమాత్రం తప్పనిసరిగా అవసరం. శ్రీ మూర్తిగారు యాభై వేలు యిస్తే మిగిలిన మొత్తం యిచ్చి తోడ్పడగలనని శ్రీ పెరుమాళ్లు స్వామిగారు వాగ్దానం చేశారు. మార్చి నెలలో మరల శ్రీ బి. ఎస్.మూర్తిగారు వచ్చి, ప్రారంభ చర్యలు తీసికొనగలరు. హిందీ ఉపాధ్యాయుడు శ్రీ కొమరగిరి సాంబశివరావుగారు కృతజ్ఞత తెలియజేశారు.

* * * *

రాజోలు, జనవరి 31— రాజోలు తాలూకా ప్రాథమికోపాధ్యాయ యూనియన్ తరపున అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు ఈలి స్వామినాయుడు, బోళ్ల బుచ్చిరాజుగార్లు లోకసభ సభ్యుడు శ్రీ బి. ఎస్. మూర్తిగారికి నగరంబోర్డు ఎలిమెంటరీ పాఠశాలలో జరిగిన బహిరంగ సభలో వినతి పత్రం సమర్పించారు.

ప్రాథమికోపాధ్యాయుల ప్రస్తుత దీనావస్థ ఆ వినతి పత్రంలో వివరించబడింది. శ్రీయుతులు వడ్డిపర్తి రాజారావు (ఉభయభాషాప్రవీణ), కస్తూరి సోమరాజు, నీతిపూడి గణపతిరావుగార్లు కూడా ప్రసంగించారు.

శ్రీ మూర్తిగారు తన ప్రత్యుత్తరంలో ఇతోధికమైన తన సహకారం సర్వకాల సర్వావస్థలయందు ఉపాధ్యాయులకు వుంటుందని స్పష్టపరిచారు. (మ. వి.)

6—4—48 తేదీ మద్రాసు నుండి యాత్ర ప్రారంభము

75 రోజులలో కాశీ, బదరీ, కాశ్మీరు చూపబడును. I క్లాస్ చార్జీ 2 భోజనాలు, టిఫన్, బదరీకి బస్సు చార్జీ 750/-; III క్లాసు రు. 400/-.

స్పెషల్ ప్రోగాం 30-4-58 తేదీ బదరీ, కాశ్మీరు 35 రోజులలో జరుపబడును.

III క్లాసు టిక్కెట్టు 2 వేళల భోజనం, ఉదయం కాఫీ, బదరీ, కాశ్మీరుకు బస్సు చార్జీలు రు. 290/-

వివరములకు: శ్రీ బాలాజీ యాత్రా స్పెషల్

ప్రొప్రయిటరు, కె. మునిరెడ్డి, ల్యాండ్ లార్డ్.

ఫోన్ నెం. 4 తిరుపతి టెలిగ్రాం "బాలాజీ"






అపక్వకాలంలో బ్యాటరీ చెడిపోవడానికి గల సాధారణ కారణాలను పోర్‌విక్ తొలగించింది

★ పోర్‌విక్ సపరేటర్లు: ఇవి మన్నికలో ఏమాత్రం నాశనం కాని సూక్ష్మాతిసూక్ష్మమైన రంధ్రములు కల ప్లాస్టిక్.

★ సిలి 95 మిశ్రమ లోహపు ప్లేట్ తగడులు: ఇవి పోర్‌విక్‌తో కలిసి తమ దీర్ఘకాలపు మనుగడ శక్తిని నేడు ప్రదర్శింపగలవు.

★ గట్టి రబ్బరు కంటెయినర్: బిరుసుగా వుండి, లీక్ కాకుండ, ఎట్టి విద్యుత్ ఆఘాతాలను అయినా తట్టుకోగలవు.

ఈ బ్యాటరీ సరి కొత్తది

ఇప్పుడు భారతదేశంలో చేయుబడుతున్నాయి

క్లోరైడ్ అండ్ ఎక్సైడ్ తయారి

సిల్వర్ ఎక్సైడ్

మామూలు ఖరీదు కే

దక్షిణ ఇండియాలో అన్ని స్టేట్స్‌క హోల్ డిస్ట్రిబ్యూటర్లు:

జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2.

బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగళూరు మరియు సికింద్రాబాద్.

GECZ-8

## ఆగ్నేయ రైల్వే టెండర్లు

దిగువ తెల్పిన సామగ్రికి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి :—

**Tender No. CON|GM|1|P&M|B|58** for supply of 8 Diesel driven Pumping sets capacity 35,000 G.P.H. at 350 ft. head H.P. of Engine not less than 82 H.P. at speed not exceeding 1600 R.P.M. The Pump sets should be delivered before 15-4-1958. Offers subject to recommendation for import license will not be considered but firms may quote for supply from their own import quota. Tender will be opened at 12 noon on 4-3-58.

టెండరు ఫారములు (ఇవి ఒకరివి మరొకరికి మార్చుకొనకూడదు.) స్టోర్సు కంట్రోలరు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్), ఆగ్నేయరైల్వే, గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి ఫారము కాపీ 1 కి రు. 5/— చొప్పున (ఇది వాపసు చేయబడదు) చెల్లించి పొందవచ్చును.

ధరావతు సొమ్ము రు. 1,000/—గార్డెన్ రీచ్, ఆగ్నేయ రైల్వే, చీఫ్ కాషియరుకు చెల్లించి సదరు రశీదున్ను, సరైన ఇన్‌కం టాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్టున్ను టెండరుతో జతపర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరింప బడవచ్చును. స్టోర్సు కంట్రోలర్ వద్ద ఇదివరకే రు. 1,000/—పర్మనెంట్ డిపాజిట్టు కట్టిన కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరములేదు.

**జనరల్ మేనేజరు.**


# "ప్రభుత్వంపైనే ఎక్కువగా ఆధారపడరాదు"

## ఇంతే జరిగితే పదేళ్లలో ప్రజాస్వామ్యం దెబ్బతినగలదని శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 2—

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ ప్రసంగిస్తూ, ప్రతి పనికి పూర్తిగా ప్రభుత్వంపై ఆధారపడడం ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన నిర్వహించడానికి ప్రతిబంధకం కాగలదని హెచ్చరించారు.

"ఇప్పటి పరిస్థితులు కొనసాగిన పక్షంలో వచ్చే పది సంవత్సరాలలోనే ప్రజాస్వామ్య భవితవ్యాన్ని నిర్ణయించగల పరిస్థితి ఏర్పడగలదు" అని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

నేటి సాయంకాలం ఇక్కడ గాంధీ భవన్‌లోని "ప్రకాశం హాలు"లో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ, స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని పొందగల్గినప్పుడే భారత దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లగలదన్నారు.

అధికార వికేంద్రీకరణ వాంఛనీయమైనప్పటికీ, అట్టి వ్యవస్థ నెలకొనినప్పుడు ప్రజలు కేవలం స్థానిక సమస్యలవరకే తమ కార్యక్రమాలను పరిమితం చేసుకోగల ప్రమాదం ఏర్పడగలదని ఆయన హెచ్చరించారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు ఈ సభకు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈ సభలో మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణవార్తను తెలియజేశారు. శ్రీ సాంబమూర్తిగారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ, సభాధ్యక్షుడు తీర్మానాన్ని ప్రతిపాదించగా సభవారు లేచినిల్చొని రెండు నిమిషాలు మౌనం వహించడం ద్వారా దానిని ఆమోదించారు.

శ్రీ కృష్ణమీనన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:—

"స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత గత పది సంవత్సరాలలోను అనేక ఘన విజయాలు సాధించబడిన వనడంలో సందేహం లేదు. కాని, విజయపరంపర సాధనలో ఒక్కొక్క సంవత్సరం పూర్తి కావడంతో మనపైగల కార్యభారం గురుతరమౌతున్నది. అందుచేత వచ్చే పది సంవత్సరాలు మన జాతికి చాలా కష్ట సమయం. గత పది సంవత్సరాలలోను సర్వ స్వతంత్ర జాతిగా మనం వ్యవహరించాము. భారతదేశ చరిత్రలో ఇది అపూర్వం. విజయనగర సామ్రాజ్యంవంటి స్థానిక రాజ్యాలు వుండేవి. కాని, పూర్వం మన జాతి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని పొందినప్పుడు అది విచ్ఛిన్నమయ్యేది. అందుకు జాతి దౌర్బల్యాలే కారణం. మనలోగల అనైక్యత, అంతఃకలహాలు పారతంత్ర్యానికి దారితీసినవి.

"జాతీయ సమైక్యాన్ని సాధించడానికి కృషి చేయడం అత్యవసరం. మనకుగల బలం ఒక్కటే. అది మనము కలిసి వుండడమే.

"కాంగ్రెసు మహాసభలో ప్రతి సంవత్సరం విదేశ వ్యవహారాల తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడుతున్నది. అయితే, ఆ తీర్మానంలోని ప్రతి పదానికి వెనుక సమైక్య ప్రజాబలంవున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రపంచంలోని వివిధ జాతులలో భారతదేశం కీర్తి ప్రతిష్ఠలను కలిగివుండడానికి అదొక్కటే ప్రాతిపదిక కాగలదు.

"బ్రిటిష్ పరిపాలన రోజులలో మన ప్రాచీనపు టౌన్నత్యాన్ని గురించి, సమైక్యతను గురించి ప్రజలు ఎక్కువగా మాట్లాడుతూ వుండేవారు. కాని, భారతదేశంలో గత పది సంవత్సరాలలోను గల సమైక్యత దాని చరిత్రలో ఎన్నడూ లేదనే చెప్పవచ్చు. దేశంలో పెక్కు జాతులు వున్నవి. అనేక భాషలు మాట్లాడేవారు వున్నారు. అయితే, ప్రజలలో ఏకత్వం కూడా వున్నది. 1905 లో బెంగాల్ విభజన జరిగినప్పుడు జాతీయ సమైక్యానికి విత్తనాలు నాటబడినవి. మొత్తం భారతదేశంలో ఆంధ్రులు, తమిళులు, మలయాళీలు, ఇతర అన్నిజాతులవారు బెంగాల్ విభజనకు ప్రతికూలంగా ఆందోళన జరిపారు. ప్రజలలో గొప్ప ఉద్యమం ప్రారంభమైంది. "వందేమాతరం" గేయంతో మనలో జాతీయ భావం పూర్తిగా అభివృద్ధి పొందింది. అదే విధంగా ఖిలాఫత్ ఉద్యమం ప్రజలలో జాతీయ సమైక్యభావం దృఢతరం కావడానికి తోడ్పడింది.

"భారతదేశంలో ప్రతి వ్యక్తి రాజకీయాలలో సాధారణంగా హెచ్చు ఆసక్తిని చూపుతున్నాడు. మన జాతి ఆర్థిక విప్లవంకంటె ముందుగా రాజకీయ స్వాతంత్ర్యాన్ని పొందింది. ఇది చరిత్రలో అద్వితీయం. పాశ్చాత్య దేశాలలో మొట్టమొదట పారిశ్రామిక విప్లవాలు సంభవించి, ఆటు తర్వాత రాజకీయ స్వాతంత్ర్యాన్ని పొందినవి. మనము ఇప్పుడు పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి, ఫ్యూడలిజం నిర్మూలించడానికి పూనుకున్నాము.

"భారతదేశంలో సంపూర్ణ ప్రజాస్వామ్యం వున్నది. కాని, కొంతమేరకు కేంద్రీకరణ కూడా అవసరమే. జాతిపట్ల మనం ఎంతగా భక్తివిశ్వాసాలను ప్రకటించినా, జాతీయ సమైక్యంలో ఎంతగా విశ్వాసాన్ని కలిగివున్నా మనం ఇంకా వ్యక్తిగత దృక్పథంతోనే వ్యవహరిస్తున్నాము.

"మన మాతృ భూమి మనందరికి సమానం. మనం అందరం భారతీయులం. ఆధునిక జాతీయతకు ప్రాంతీయ భూభాగం ప్రాతిపదికగా వున్నది.

"భారతదేశం మత ప్రసక్తిలేని రాజ్యం. మత విధానాలన్నీ ఆధునిక జాతీయతకు విరుద్ధం. శాసనం ద్వారా మనం కులాలను రద్దు చేయవచ్చు. కాని, కొత్త రూపంలో మరొక కులం ఏర్పడవచ్చు. ప్రపంచ శాంతి వాంఛనీయమేకాక, ఆత్యవసరం కూడా. మన లక్ష్యాలకు, మన విధానాలకు మధ్య ఎట్టి వైరుధ్యాలు లేకుండా వుండాలి.

"మనం, కొందరికి నచ్చజెప్పడానికి ప్రయత్నించవచ్చు. అయితే, అంతకుముందు మనకు ఇతరులు నచ్చజెప్పడానికి కూడా అవకాశ మివ్వడం అవసరం.

"జాతి సర్వసత్తాక ప్రతిపత్తిని పరిరక్షించడం జాతీయంగా, అంతర్జాతీయంగా మన విధి. ఈ దృష్టితోనే మనం ఈజిప్టుపై జరిగిన దాడిని నిరసించాము. కాశ్మీర్ వివాదం కూడా అదేవిధమైనది."

శ్రీ పి. వి. నరసింహారావు (ఎం. ఎల్. ఎ.) గారు వందన సమర్పణ చేశారు.

సింహళంలో ఇటీవల వచ్చిన వరదలవల్ల రోగపీడితులైన వారికి చికిత్స చేయుటంలో ఉపయోగించటానికై బ్రిటన్ రెండున్నర లక్షల 'పెల్వా డైజెస్టిన్' బిళ్లలను జనవరి 21 వ కొలంబో పంపింది. ఈ బిళ్లల మొత్తం విలువ 1,300 పౌన్లు. లండన్‌లోని [illegible] ఫౌండేషన్ సంస్థ వీటిని కానుకగా ఇచ్చింది.

తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ చంద్రారెడ్డిగారిచే గవర్నర్ శ్రీ పవార్ ప్రమాణస్వీకారం చేయించినప్పటి ఫొటో

# వైస్ అడ్మిరల్ హోదాతో శ్రీ రామదాసు కటారికి భారత నౌకా దళాధిపత్యం

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—

రియర్-అడ్మిరల్ శ్రీ రామదాస్ కటారి, ఇండియా నౌకాదళం పతాకాధికారి, ఈ ఏడాది ఏప్రిల్‌నుంచి భారత నౌకా దళాధిపతిగా, ప్రస్తుతం ఆ పదవిలో వున్న వైస్-అడ్మిరల్ సర్ స్టీఫెన్ కార్లిల్ నుంచి పదవీ స్వీకారం చేస్తారు.

సర్ కార్లిల్ తన పదవీకాలం పూర్తి అయినందున స్వస్థలానికి వెళ్ళిపోతున్నారు.

భారత నౌకా దళాధిపతిగా రియర్—అడ్మిరల్ కటారి నియామకంతో, భారత రక్షణ బలాలలోని వైమానిక, నౌకా, కాల్బలాల ఉన్నతాధికార పదవులన్నీ భారతీయుల నిర్వహణలోకి వచ్చాయి.

నౌకాదళం పతాకాధికారిగా శ్రీ కటారి స్థానే, ప్రస్తుతం నౌకా దళ సిబ్బంది డిప్యూటీ చీఫ్‌గా వున్న కమొడోర్ ఎ. చక్రవర్తి నియమితులైనారు. ఆయన మార్చి మూడవ వారంలో ఈ పదవిని స్వీకరిస్తారు.

కెప్టెన్ ఎ. కె. చటర్జీ, బ్రిటన్‌లోని ఇంపీరియల్ డిఫెన్స్ కాలేజీలో శిక్షణను యిప్పుడు పూర్తి చేశారు. ఆయనను కమొడోర్ (రెండవ తరగతిగా) ఫిబ్రవరి 7 వ తేదీన కమొడోర్ చక్రవర్తినుంచి డిప్యూటీ చీఫ్ పదవిని స్వీకరిస్తారు.

రియర్—అడ్మిరల్ కటారీ-ఇకనుంచి వైస్—అడ్మిరల్ హోదాను స్వీకరిస్తారు. కమొడోర్ చక్రవర్తి రియర్—అడ్మిరల్‌గా ప్రమోట్ చేయబడినారు. ఈ పదవీ స్వీకరానికి ముందు అయిదు వారాలపాటు విదేశాలలో పరిశీలనకు పర్యటన వెడతారు కూడా.

### తొలి భారతీయ అడ్మిరల్

రియర్—అడ్మిరల్ కటారి 1956 అక్టోబర్ 2 నుంచి తొలి భారత పతాక నౌకా దళాధికారిగా వుంటున్నారు. విద్యార్థిగా వున్నప్పుడు, ఆ తరవాత వృత్తిని స్వీకరించినప్పుడు ఆయనది అన్ని విషయాలలోను ప్రథమ స్థానం. దానికి తగినట్టుగా ఆయన ఇప్పుడు అడ్మిరల్ పదవిని పొందిన తొలి భారతీయులైనారు.

నౌకా దళంలోని సీనియర్ ఆఫీసర్‌గా వున్న రియర్—అడ్మిరల్ కటారి, చెంగల్పట్టు జిల్లాలోని తెలుగు కుటుంబంలో జన్మించారు. పసితనం, విద్యార్థిదశ హైదరాబాద్‌లో గడిచింది. విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్న తరువాత శ్రీ కటారి "డఫ్రిన్" అనే శిక్షణ నౌకలోచేరి, ప్రవేశ పరీక్షలో ప్రథములుగా ఉత్తీర్ణులైనారు. ఈ సంస్థ 1927 లో నెలకొల్పబడింది. అనాటి నుంచి నైస్రాయి బంగారు పతకాన్ని ప్రప్రథమంగా [illegible] తరవున "డఫ్రిన్" నిర్వాహక సంస్థలో ప్రాతినిధ్యం వహించే గౌరవం శ్రీ కటారికి లభించింది.

గత యుద్ధంలో ఆయన అట్లాంటిక్, హిందూ మహాసముద్రాలలో నౌకా దళాలలో చురుకుగా వ్యవహరిస్తూ, క్లిష్టమైన పెక్కు బాధ్యతలను నిర్వహించారు. నర్వేకర్లుగ ఏదు [illegible] లో ప్రత్యేక ప్రావీణ్యం సంపాదించినందున, కొంతకాలం అందుకు సంబంధించిన స్కూలులో ఇన్‌స్ట్రక్టరుగా వున్నారు.

యుద్ధానంతరం మరికొన్ని బాధ్యతలను నిర్వహించారు. అండమాన్, నికోబార్ దీవులలోని మందుగుండుగనులను తొలగించారు. "ఐ. ఎన్. ఎస్. కృష్ణ"కు అధికారిగా వుండి, కథియవార్ కోస్తాకు సమీపంలో జరిగిన విన్యాసాలకు నాయకత్వం వహించారు. ఆ నౌకలోనే బ్రిటన్‌కు తన రేటింగ్స్‌తో వెళ్ళి, అక్కడనుంచి ఇండియా తొలి క్రూయిజర్ "ఐ. ఎన్. ఎస్. ఢిల్లీ"ని తీసుకొని వచ్చారు. 1948 జూలై నుంచి 1949 ఆరంభం వరకు ఆ పతాక నౌకకు కమాండర్‌గా వున్నారు.

1948 లో కెప్టెన్‌గా ప్రమోట్ చేయబడి, ఆ తరువాత నౌకాదళ కేంద్రంలో "చీఫ్"గా నియమితులైనారు. 1951 డిసెంబరునుంచి ఒక సంవత్సరంపాటు డిస్ట్రాయర్ల దళానికి కెప్టెన్‌గాను, ఐ. ఎన్. ఎస్. రాజపుట్‌కు ఆఫీసర్‌గాను వున్నారు. 1953 లో ఇంపీరియల్ డిఫెన్స్ కాలేజీ తరగతులకు హాజరై, ఇండియాకు తిరిగి వచ్చిన తరువాత 1954 లో "డిప్యూటీ చీఫ్" పదవిని స్వీకరించారు. ఆ సంవత్సరంలోనే తాత్కాలిక నౌకా దళాధిపతి పదవిని కూడా నిర్వహించారు. అలా ఆ పదవిని నిర్వహించిన తొలి భారతీయుడు ఆయనే. 1956 మార్చిలో రియర్—అడ్మిరల్‌గా ప్రమోట్ చేయబడి, విదేశాలలో పర్యటించి 1956 ఆగస్టులో ఇండియాకు తిరిగివచ్చి, అప్పటినుంచి తాక నౌకా దళాధిపతిగా వుంటున్నారు.

## విపణివీథి

### సవరను రేటు

మద్రాసు ఫిబ్రవరి 3—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 71-8-0 |
| పట్నా బంగారం | 114-10-0 |
| మూసా బంగారం | 112-10-0 |
| వెండి 100 తులాలు | 191-4-0 |
| వెండి తులం 1-కి | 1-15-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 139-0-0

మొత్తం పెల రెడీ బేరం 1కి ఎక్సైజు డ్యూటీ రు 25/— వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎన్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 287·00

ఆముదం 500 తీరువతో రు 320·00

పేలం "తామరహంస" (37½) 27·50

కొబ్బరినూనె 37½ పౌండ

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 40·00 |
| రాజా బేండ్ | 39 25 |
| ఆరోస్ బ్రేకడ్ | 39·75 |

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 108.25 |
| నైజాం | రు. 108 06 |
| ఉయ్యూరు | రు. 108.25 |
| తణుకు | రు. 106.81 |

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 3—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 189-0-0 |
| పట్నా బంగారం | 112 11-0 |
| సవరను | 71 8-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 3—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 185.81 |
| మేలినూరు బంగారం రెడీ | 113.75 |
| సవరను | 71.75 |

ప్రాచీన భారత, గ్రీకు సంస్కృతుల సంగమస్థానమైన చారిత్రక ప్రదేశాన్ని, బి. బి. సి. టెలివిజన్ ఫిబ్రవరి 7 వ బ్రిటిష్ ప్రేక్షకులకు ప్రదర్శించబోతున్నది. పూర్వం తక్షశిల నగరం వున్న ప్రాంతం,—ఇప్పుడిది పశ్చిమ పాకిస్తాన్‌లో ఉన్నది—"భూగర్భం పాతిన నిధులు" అనే శీర్షిక కింద బి. బి. సి. ప్రారంభించుతున్న ఒక కొత్త కార్యక్రమంలో మొదటిదిగా ప్రసారమవుతుంది.

1958 ఫిబ్రవరి 4, మంగళవారం

**హేమలంబనామ సంవత్సర**

**మాఘ శుద్ధ పూర్ణిమ**

పూర్ణిమ ప॥ 1-32 గంటలవరకు

ఆశ్లేష రా॥ 2-51 గంటలవరకు

వర్జ్యం: సా॥ 4-48 నుంచి 6-14 గం॥వరకు





అది తల వెంట్రుకలను పెంచును. రాలిపోకుండ నిలుపును. నూతన శోభ చేకూర్చును.

తయారుచేసినవారు: కేశవర్ధిని ప్రాడక్ట్సు, క్రాస్ కట్ రోడ్డు, కోయంబత్తూరు.








### బి. ఐ. యస్. యస్. కంపెనీ, లిమిటెడ్



**S. S. "RAJULA" ఎస్. ఎస్. "రజూలా"**

మద్రాసు - నాగపట్టణం - పెనాంగ్ - సింగపూరు

పై నౌక ప్రయాణమగు వివరములు:

| మద్రాసునుండి | నాగపట్టణంనుండి |
|---|---|
| 18-2-58 | 19-2-58 |
| 16-3-58 | 17-3-58 |
| 11-4-58 | 12-4-58 |

బంకులతోను, బెర్తులు లేకుండగను, "భోజనముతో" గాని, "భోజనము" లేకుండగాని కావలసినన్ని టిక్కెట్లు దొరకును. ప్రయాణపు డాక్యుమెంట్లు చూపించి సరాసరి కంపెనీ ఏజంట్లవద్ద టిక్కెట్లు కొనవచ్చును. అప్ కంట్రీ ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ టిక్కెట్లు కంపెనీ ఏజంట్లచే రిజర్వు చేయబడును. అందుకుగాను ప్రయాణీకులు ముందుగా పూర్తి ప్యాసేజీ రుసుము మనిఆర్డర్లు ద్వారాకాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాకాని పంపవలెను. అట్టి సందర్భములలో ప్యాసేజీ టిక్కెట్లు ప్రయాణం రోజుకు కనీసం మూడు రోజులు ముందుగా పూర్తి ప్రయాణం డాక్యుమెంట్సు చూపించి ఏజంట్ల ఆఫీసులో ప్రయాణీకులు తీసుకోవలెను.

పెనాంగు, పోర్టు స్వెట్టెన్‌హాం, సింగపూరులకు సరాసరిగాను, హాంగ్‌కాంగ్‌కు సింగపూరు వద్ద ట్రాన్‌షిప్‌మెంటులోను సరుకులు అంగీకరింపబడును.

ప్యాసేజి మరియు సరుకుల బుకింగ్సు గురించి మిగతా వివరములు దిగువ వారి నుండి తెలుసుకొనవచ్చును.

| బిన్నీ అండ్ కో (మద్రాసు) లి॥ | మధుర కంపెనీ ప్రైవేట్ లి॥ |
|---|---|
| 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1. | వుస్ట్రలెన్ బీచ్ రోడ్డు, నాగపట్నం. |


# "ఆందోళన కారణమేదీ లేదు"—కాశ్మీర్ ప్రధాని ప్రసంగం

(3 వ పేజీ తరువాయి)

కాపాడుకొనగలవు. కాశ్మీర్ విషయంలో ఇండియా వాదం చక్కగా వివరించబడిందంటే, దీనికి ఆ సమస్యను వివరించడంలోని నేర్పు కారణం లేదు. నేను అక్కడ ఏ ఉద్రేకాన్ని ఉద్వేగాన్ని ప్రదర్శించనప్పటికీ అది భారత ప్రజల మనఃపూర్వకమైన అభిప్రాయాన్నే ప్రతిఫలింపజేసింది.

"కాశ్మీర్‌లో మిత్రరాజ్య సమితి అత్యవసర సైనిక దళం వుంచబడగలదని ప్రజలనుకొంటున్నారు. 1947 ఆగస్టు 15 వ తేదిని తన భూభాగంలో ఏ విదేశీయ సైన్యాలు వుండరాదనే ఇండియా నిశ్చయించుకొన్నది. ఇప్పుడు గాని ముందుగాని ఏ విదేశీయ సైన్యాలు ఇండియా భూభాగంలో వుండడానికి మేము అనుమతించబోము. కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలంటే పాకిస్తాన్ వైదొలగాలి. మొత్తం కాశ్మీర్ ప్రాంతమంతా ఏకం కావాలి. మతం పేరిట యుద్ధం జరగాలనే నినాదాలు కూడా వినవస్తున్నాయి. ఆ నినాదాలు ఎంత శూన్యాలో వేరే చెప్పనక్కరలేదు.

"ఒక సందర్భాన కాశ్మీర్‌లో తనవి రెండు సైనిక పటాలాలు వున్నాయని పాకిస్తాన్ తన జవాబులో పేర్కొన్నది. అవి ఇండియానుంచి జరగడగు దండయాత్రను ప్రతిఘటించడానికే వున్నవని అన్నది. ఒక దేశం మరొక దేశంపై దండయాత్ర జరపవచ్చునన్న భయంతో తానే దండయాత్రకు పూనుకోవడం ఆశ్చర్యకరం. ఇదే కనక జరిగితే ప్రపంచం గతి ఏమి కాను?

"ఇండియాకు పాకిస్తాన్‌తో పోరు సాగించాలనే అభిప్రాయం లేదు. మేము అంత సులభంగా రెచ్చగొట్టబడని పరిస్థితిని, ఓర్పుకోగల నేర్పును, చలించని పటిష్ఠతను పెంపొందించుకొనే వున్నాము.

### బాంబు ప్రేలుడు

"ఇటీవల కాశ్మీర్‌లో బాంబు ప్రేలుడులు సంభవించినవి. సిటీతో పాకిస్తాన్‌కు సంబంధం కలదని పూర్తిగా బుజువు అయింది. ఈ కేసులలో పాకిస్తాన్ రహస్య పోలీసు శాఖవారే సాక్ష్యం లిస్తున్నారు.

"పాకిస్తాన్ ప్రధాని అంకారాకు వెళ్ళినప్పుడు తనకు అణ్వస్త్రాలు కావాలని కోరాడు. ఇంతకంటె బాధ్యతారహితమైన కోరికను ఏ దేశం ప్రధాని వెలిబుచ్చజాలడు. ఇవి రష్యా చైనాలకు ప్రతికూలంగా ఉపయోగించబడబోవని ఆయన స్పష్టంగా చెప్పాడు. విజ్ఞానికి పాశ్చాత్య రాజ్యాలు అభిలషించేది అదే. కాని యివి తన శత్రువుపైనే ఉపయోగించబడగల వన్నాడు. శత్రువు అంటే ఇండియా అనే ఆయన తాత్పర్యం.

"దీనిని మన ప్రధాన మంత్రి ప్రకటనతో పోల్చి చూడండి. అణుశక్తిని మానవజాతి విధ్వంసనకు ఇండియా ఎన్నటికీ వుపయోగించబోదని, అది మానవజాతి సంక్షేమానికి, వ్యవసాయ, పారిశ్రామిక, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్వహణకు మాత్రమే వినియోగించబడగలదని, మన ప్రధాని అన్నారు. పాకిస్తాన్ మాట ఎలా వున్నప్పటికీ అణుశక్తిని యీటం బాంబుల ఉత్పత్తిని మేము ఎన్నటికీ వినియోగించుకొనబోము. పాకిస్తాన్ ప్రధాని ఎట్టి ప్రకటనలు చేసినప్పటికీ ఇండియా ఆయుధ నిర్మాణంలో పోటీకి దిగబోదు. తన ఆయుధాలను సరిహద్దుల రక్షణకు, కొన్ని అంతర్జాతీయ బాధ్యతల నిర్వహణకు మాత్రమే ఇండియా ఉపయోగించుకొనగలదు. భారత సాయుధ బలాలకు నేను జోహారు లర్పిస్తున్నాను. దేశంలోని రాజకీయ పరిస్థితులను అవి పూర్తిగా ఆకళింపు చేసుకొన్నవి.

### నెహ్రూ ప్రతిపాదన

"గత ఏడు సంవత్సరాలలోను పాకిస్తాన్‌లో ప్రధాన మంత్రిత్వం వహించిన వారి కందరకీ కూడా నిర్యుద్ధ సంధి చేసుకొందామనే ప్రధాని పండిట్ నెహ్రూ సూచిస్తూ వచ్చారు. కాని ఈ ప్రతిపాదనకు ఏమీ జవాబు లేదు.

"కాశ్మీర్ విషయంలో హిందూ ముస్లిం సమస్య ఏమీ లేదు. మతంతో నిమిత్తంలేని దేశాన్ని గురించి మనం పెట్టుకొన్న లక్ష్యాలకు కాశ్మీర్ సమస్య ఒక పరీక్ష. ఇది మనలక్ష్యాలకు. మన సంఘీ భావానికి, ఇండియా సర్వ స్వాతంత్ర్యాధికారానికి సవాల్.

"పాకిస్తాన్ పత్రికలలోను దేనిని చూసినా అబద్ధాలే. ఇండియాలోని పత్రికలు ప్రజలకు నిజాన్నే ఉన్నదున్నట్టు తెలియజేయాలి. మనకు రాజ్యాంగం అతి పవిత్రమైనది. దానిని కూలద్రోసే ప్రయత్నాలను సహింపజాలము. మన ప్రజల సంకల్పబలం ఆ రోజు కారోజు పెంపొందుతున్నది. ఇది యీటం బాంబులకంటె హైడ్రోజన్ బాంబులకంటె కూడా శక్తివంతమైనది. వారిలలోని నేర్పుగాక, ప్రజల విశ్వాసమే దేశం సమస్యల పరిష్కారానికి మార్గాలను చూపగలదు."

దీనికి ముందు నేషనల్ కాన్ఫరెన్స్ కాశ్మీర్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ సిరాజుద్దీన్ బాబూఖాన్ రక్షణమంత్రికి స్వాగత మిచ్చారు. శ్రీ ఎం. ఎం. హస్సెన్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 21 — సంచిక : 29
6 పెజీలు : వెల ఏడు నయాపైసలు
మద్రాసు : బుధవారం
5-2-1958

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 801138

## బొంబాయి లోపం

బొంబాయి, ఫిబ్రవరి 3—పార్కులు, పబ్లిక్ హాల్స్ మున్నగు పౌర సౌకర్యాలు బొంబాయిలో లేకపోవడం పెద్ద లోపమని, ప్రపంచంలోని అయిదు పెద్దనగరాలలోను ఒకటి అయిన బొంబాయిలో ఇలాంటివి లేకపోవడం పౌరులపట్ల బాధ్యత వున్నదన్న భావమే లేనట్టు గోచరిస్తున్నదని ప్రధాని నెహ్రూ నేడు అన్నారు. వాణిజ్యమండలి స్వర్ణోత్సవం సినిమాహాలులో ఏర్పాటు చేయబడడమే ప్రధాని నెహ్రూ ఇలా అనడానికి కారణం.

# 107 కోట్ల రూపాయల అప్పుకు అమెరికాతో ఇండియా చర్చలు

## ఇందులో మూడింట రెండు వంతులను ఏడాదిలోనే తీర్చాలని వాషింగ్‌టన్ పట్టుపట్టగలదా?

వాషింగ్టన్, ఫిబ్రవరి 4—

ఇండియా ద్వితీయ ప్రణాళిక నిర్వహణకై అప్పుగాను, సహాయంగాను అమెరికా ఇవ్వగలనన్న 106,80,00.000 రూపాయల విషయమై ఇండియా, అమెరికాల మధ్య షరతులను రూపొందించడానికి చర్చలు నేడు ప్రారంభించబడినవి.

అమెరికా సూచించిన దానికంటే ఎక్కువ సంవత్సరాలలో ఈ అప్పును తీర్చేందుకు అవకాశమివ్వాలని ఇండియా కోరుతున్నదని ప్రాథమిక చర్చలు పూర్తికాగానే అభిజ్ఞులు చెప్పారు.

ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ బి. కె. నెహ్రూ నాయకత్వాన ముగ్గురు సభ్యులుగల ఇండియా ప్రతినిధివర్గం నిన్న వాషింగ్టన్ చేరింది. నేడు ఎగుమతి, దిగుమతి బ్యాంకు అధికారులతో చర్చలు ప్రారంభించడానికి పూర్వం ఇండియా ప్రతినిధివర్గ సభ్యుల అమెరికా విదేశాంగ శాఖకు వెళ్ళి అక్కడి అధికారులను మర్యాదకోసం చూసివచ్చారు.

ఇండియాకు అమెరికా ఇవ్వదలచిన 22½ కోట్ల డాలర్ల (106 కోట్ల 80 లక్షల రూపాయలలోను) మూడింట రెండువంతులు ఎగుమతి దిగుమతి బ్యాంకు ఇవ్వగలదని, మిగతా ఒకవంతు అభివృద్ధి నిధినుంచి కేటాయించబడగలదని తెలుస్తున్నది.

కిందటి మాసంలో 22½ కోట్ల డాలర్లు ఇండియాకు అమెరికా అప్పుగా ఇవ్వనున్నదని ప్రకటించబడినపుడు 10,00,000 టన్నుల గోధుమ (దీని ఖరీదు 6,50,00,000డాలర్లు) అర్జెంటుగా ఇండియాకు అమెరికా అమ్మగలదని, దీని ఖరీదు రూపాయలలో తీసికొనబడగలదని కూడా ప్రకటించబడింది.

ఎగుమతి, దిగుమతి బ్యాంకు ద్వారాను, అభివృద్ధి నిధినుంచి ఇండియాకు ఇవ్వబడగల రెండు అప్పుల షరతులను రూపొందించడానికి చర్చలు కొద్దిరోజులపాటు జరుగవచ్చు.

అభివృద్ధి నిధినుంచి ఇండియాకు అమెరికా ఇవ్వదలచిన అప్పుకు పెట్టబడే షరతులు ఇండియాకు పూర్తిగా ఆమోదదాయకం కాగలవని ఇక్కడి అధికారులు అన్నారు. ఈ అప్పును 40 సంవత్సరాలలో తీర్చవలసి వుంటుందని, దీనికి వడ్డీరేటు నూటికి మూడున్నర మాత్రమేనని, ఈ అప్పుకింద తీసికొనే డబ్బును ఫలానా విధంగా ఖర్చుపెట్టాలన్న షరతు లేదని, పైగా బాకీ చెల్లించేటప్పుడు ఇండియా సొంత నాణెములలోనే చెల్లించవచ్చునని వీరు సూచించారు.

అయితే, ఎగుమతి, దిగుమతి బ్యాంకుద్వారా ఇవ్వగల అప్పు విషయమై దీర్ఘంగా చర్చలు జరుగవచ్చునట.

పారిశ్రామిక ముడిసరుకుల కొనుగోలుకు ఈ అప్పుకింద ఇవ్వబడే సొమ్మును 12 మాసాలలో చెల్లించాలని, భారీ యంత్రాలకు పెట్టే డబ్బు మూడునుంచి అయిదేళ్ళలోను, మేజర్ ప్రాజెక్టు కిచ్చేడబ్బు 15 ఏళ్ళలోను తీర్చాలని, ఈ అప్పుకింద ఇచ్చే సొమ్మునంతా అమెరికానుంచి వస్తువుల కొనుగోలుకే ఖర్చుపెట్టాలని షరతు ఉన్నవి.

ఇదివరకు కప్పుడే ఖరీదు చేయబడి, 1958 సంవత్సరంలో దిగుమతి కానున్న వస్తువులకు డబ్బు చెల్లించడమే ఇండియాకు ప్రస్తుతం వొత్తిడి వున్నందున, అందుకే అప్పును అడిగిందని, ఇందులో చాలా భాగం ముడివస్తువులేనని తెలుస్తున్నది.

ఇలా అమెరికాలో ఇండియా కొన్న వస్తువులు చాలా తక్కువని, వాటికి చెల్లించవలసిన సైకం ఎగుమతి దిగుమతి బ్యాంకు ఇవ్వదలచిన దానికి చాలా తక్కువ భాగంగా వుంటుందని వాషింగ్టన్ వర్గాలవారు భావిస్తున్నారు.

ముడి వస్తువుల ఖరీదుకు తీసుకొనే బాకీని తీర్చడానికి 12 మాసాలకు పైగా గడువు నివ్వడానికి వీలుగా బ్యాంకు నియమావళిని మార్చాలని ఇండియా ప్రతినిధివర్గం కోరనున్నది. ఈ నియమాన్ని సవరించడానికి బ్యాంకు ఆమోదించకపోవచ్చునని అమెరికన్ వర్గాలవారు చెబుతున్నారు.

## ఇండియాకు మరీ తక్కువ సహాయం

### అమెరికా లక్ష్యాలను భంగపుచ్చగలదని స్టీవెన్సన్ హెచ్చరిక

న్యూయార్క్, జనవరి 31—సైనిక సంధులలో చేరడానికి యిష్టపడని రాజ్యాలకు మరీ తక్కువగా ఆర్థిక సహాయం చెయ్యడం ద్వారా అమెరికా రష్యా ప్రాబల్య విస్తరణకు ఎక్కువ అవకాశం కల్పించిందని డెమొక్రాటిక్ నాయకుడు శ్రీ అడ్లై స్టీవెన్సన్ నేడు కీర్తిశేషుడైన ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ సంస్మరణార్థం జరిగిన సమావేశంలో పేర్కొన్నాడు.

విదేశాలనుంచి ఋణ సహాయం లభించని కారణంగా ఇండియా తాను తన ఆర్థికాభివృద్ధికై తలపెట్టిన బృహత్తర ప్రణాళికలను తగ్గించివేసుకొనక తీరని పరిస్థితి నెదుర్కొనవచ్చునని ఆసియాకు ఇండియాకు కీలకంవంటిదేశమనీ, ఆయన అన్నాడు.

"పునర్నిర్మాణానికి ఇండియా అక్కడ అనుసరిస్తున్న ప్రజాస్వామిక విధానాలు విఫలమైతే మన కృషి మరొకచోట ఎక్కువగా దెబ్బతినవచ్చు. మరీ ఆలస్యంగా మరీ తక్కువ సహాయం చెయ్యడంవల్ల ఎక్కువగా నష్టం కలిగేచోటు ఇండియా తప్పితే మరొకటి లేదు" అని కూడా శ్రీ స్టీవెన్సన్ అన్నాడు.

"అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం తగ్గినకొలదీ సహాయం ద్వారా, వాణిజ్య, ప్రచారాల ద్వారా బడుగుదేశాలలో ప్రాబల్య విస్తరణకు రష్యా, చైనాలు చేసే ప్రయత్నాలవల్ల కలగగల ప్రమాదం సోవియట్ రాకెట్లవల్ల కలగగల ముప్పుకంటె హెచ్చు" అని కూడా శ్రీ స్టీవెన్సన్ వక్కాణించాడు.

## "షేక్ అబ్దుల్లా చేయగలిగింది ఏమీ లేదు"

### ప్రజలు అసలు సంగతి గ్రహించగలిగినారని బక్షీ వివరణ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 3—షేక్ అబ్దుల్లా కాశ్మీర్ ప్రధాని పదవి, జాతీయ మహాసభ అధ్యక్ష పదవులను నిర్వహిస్తున్నపుడు చేసిన ప్రకటనలకు, ఇప్పుడు ఆయన చేస్తున్న ప్రకటనలు ఎంత విరుద్ధంగా వున్నవో కాశ్మీర్ ప్రజలు గమనించగలిగారని నేటి సాయంత్రం పత్రికా విలేకరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ అన్నారు.

షేక్ అబ్దుల్లా ఎంతో శక్తివంతుడని, ఆయన ఏమో చేయగలడని ఇంతవరకు జరుగుతూ వచ్చిన ప్రచారం కూడా ఎంత అసత్యమైనదో రుజువైనదని, కాశ్మీర్ ప్రభుత్వం పరిస్థితిని పూర్తిగా అదుపులోవుంచుకొనగలిగిందని, ప్రజలు మామూలుగా తమ పనులు చూచుకుంటూ వున్నారని కూడా కాశ్మీర్ ప్రధాని అన్నాడు.

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశించడం జరిగిపోయిందని, ఇక దానిని తిరగతోడడానికి వీలులేదని వివరిస్తూ, ప్రజలందరు ఆర్థిక, సాంఘిక అభ్యుదయాల పట్లనే తమ దృష్టిని లగ్నం చేసుకొని వున్నారని ఆయన అన్నాడు.

ఒక ప్రశ్నకు బక్షీ ఘులాం మహమ్మద్ సమాధానం చెబుతూ,ఢిల్లీనుంచి షేక్‌అబ్దుల్లాకు ఎలాంటి ఆహ్వానం పంపబడలేదని, అలాంటి ఆహ్వానం పంపబడగల అవకాశం కూడా లేదని కాశ్మీర్ ప్రధాని అన్నాడు. షేక్ అబ్దుల్లా తన ఇష్టం వచ్చినట్టు మాట్లాడవచ్చుననీ,ఆయనకు ఆ స్వాతంత్ర్యం వున్నదని వివరిస్తూ ఆయన కాశ్మీర్ శాంతి, భద్రతలకు ప్రమాదం కలిగించినపుడు మాత్రమే ప్రభుత్వం జోక్యం కలిగించుకొనక తప్పదని అన్నాడు.

షేక్‌అబ్దుల్లా ప్రచారాన్ని ఎదుర్కొనడానికై జాతీయ మహాసభ ఏమి చేయనున్నదన్న ప్రశ్నకు కాశ్మీర్ ప్రధాని సమాధాన మిస్తూ, కాశ్మీర్‌లో మత తత్వ ప్రచారానికి ఎలాంటి అవకాశం లేదన్నాడు. కొత్త నినాదాల వల్ల ప్రజలను మోసపుచ్చడం అసంభవమని అన్నాడు. జాతీయ మహాసభ వర్కర్లు ప్రతి శుక్రవారంనాడు సమావేశమౌతున్నారని, పరిస్థితి నిజానిజాలను ప్రజలకు తెలియపరచడంలో తమపైగల బాధ్యత పూర్తిగా వారికి తెలుసునని, అందుకు అనుగుణంగానే వారు వ్యవహరిస్తున్నారని బక్షీ ఘులాం మహమ్మద్ అన్నాడు.

తన ప్రసంగాలు కత్తిరించి, చిందరవందరలు చేసి అపార్థాలువచ్చే విధంగా ప్రచురించబడుతున్నవని షేక్ అబ్దుల్లాచేసిన ఫిర్యాదు సంగతి ప్రశ్నించగా, ఇండియాలోను, విదేశాలకు చెందిన ప్రముఖ పత్రికా రచయితలు ఆయనను కలుసుకొని మాట్లాడిన వార్తలను పంపించారని, షేక్ అబ్దుల్లా ప్రసంగాలు కొన్ని టేప్ రికార్డు కూడా చేయబడినవని, ఆయన వైఖరికి అపార్థం వచ్చేటట్టుగా ప్రకటించడానికి ఎవ్వరూ ప్రయత్నించడం లేదని కాశ్మీర్ ప్రధాని అన్నాడు.

1958—59 సంవత్సరంలో కాశ్మీర్‌లో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద అమలు జరుగదగు కార్యక్రమాలకు 8.8 కోట్ల రూపాయలను ప్లానింగ్ కమిషన్ ఆమోదించిన సంగతి కాశ్మీర్ ప్రధాని వెల్లడించి, ఇందులో మూడున్నర కోట్లను కేంద్రం ఇవ్వగలదని, మిగతా రెండు కోట్లను కాశ్మీర్ సేకరించవలసి వున్నదని బక్షీ అన్నాడు.

కాశ్మీర్ పారిశ్రామికంగా అభివృద్ధిగాంచలేకపోవడానికి రహదారి మార్గాలు లేకపోవడమే ముఖ్య కారణమని, ఉద్దంపూర్, ఖాశీగుండాల మధ్య 100 మైళ్ళ దూరాన రోడ్‌నే నిర్మించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని అన్నాడు.

## సాలీనా 25 లక్షల టన్నుల ఆహార ధాన్యాల తరుగు

### శ్రీ జైన్ వివరణ

పాటియాలా, ఫిబ్రవరి 3—ఇండియాలో సాలీనా 20 నుంచి 25 లక్షల టన్నులదాకా ఆహార పదార్థాల కొరత తేలుతున్నవని, ఇప్పుడు దేశంలో జరుగుతున్న ఆహార ధాన్యాల ఉత్పత్తికి నూటికి 5 వంతుల వరకు పెంచగలిగిననాడు విదేశాలనుంచి ఆహార పదార్థాలను దిగుమతి చేసుకొనవలసిన అవసరమే వుండదని ఇండియా ప్రభుత్వం ఆహారశాఖా మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడు ఇక్కడ అన్నారు.

పంజాబ్ రైతు సంఘం ఆధ్వర్యాన నేడు ఇచ్చట జరిగిన పంజాబ్ రైతుల సభలో ఉపన్యసిస్తూ, సాధ్యమైనంత త్వరితంగా విదేశాలనుంచి ఆహార పదార్థాల దిగుమతిని నిలిపివేయడానికి ఇండియా ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదని కూడా ఆయన అన్నారు,

దేశంలో సాధన సంపత్తికేమీ కొదువలేదని, రైతులు ఇప్పటికంటె కొంచెం శ్రద్ధాసక్తులు ప్రదర్శిస్తే, ఈసమస్యను అతి తేలికగా పరిష్కరించవచ్చునని ఆహారశాఖా మంత్రి అన్నారు.

తొలి పంచవర్ష ప్రణాళిక అమలు జరిగిన కాలంలో 89 లక్షల ఎకరాల భూమి కొత్తగా సాగులోనికి తీసికొని రాబడిందని, అయితే ఇందులో సగభాగం మాత్రమే కొత్తగా కలిగించబడిన ఇరిగేషన్ సౌకర్యాలకు వినియోగించుకుంటున్నదని తెలిసినపుడు చాలా బాధ కలుగుతుందని ఆయన అన్నారు. అమిత శ్రమపడి, అమిత డబ్బు ఖర్చుచేసి త్రవ్వించబడిన గొట్టపు బావులు అనేక రాష్ట్రాలలో వాడుకొనబడ్డంలేదని, ఇలా పంజాబ్‌లో 170 బావులు వాడుకలో లేకుండాపోయినవని వివరిస్తూ, అయితే ఇరిగేషన్ సౌకర్యాలు మాత్రం కావాలని రైతులు కోరుతూ వుండడం ఆశ్చర్యకరంగా వున్నదని కూడా మంత్రి శ్రీ జైన్ అన్నారు.

## ఆర్థిక అసమానత్వాన్ని తొలగించవలెనంటే....

### నవ శక్తులను ఉద్భవింపజేయాలని ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ ఉద్బోధ

బొంబాయి, ఫిబ్రవరి 3—

ప్రజాస్వామ్యం సంపూర్ణంగా వికసిస్తున్న ఈ కాలంలో పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసం తొలగించడానికై కొత్త శక్తులను ఉద్భవింపజేయాలని, ఇందుకు తగు పథకాలు రూపొందించి, నిర్ణీత కార్యక్రమం ప్రకారం ముందుకు సాగిపోవడం అవసరమని భారత ప్రధాని నెహ్రూ నేడిక్కడ వక్కాణించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అత్యాశతో కూడుకొన్నట్టిదని చెయ్యబడుతున్న విమర్శలకు భారత ప్రధాని జవాబిస్తూ, నెమ్మదిగా దేకుకుంటూపోవడంకంటె అత్యాశతో వుండడమే తమ అభిమతమని నొక్కి చెప్పారు.

బొంబాయిలోని భారత వర్తక మండలి స్వర్ణోత్సవాలను పండిట్ నెహ్రూ ప్రారంభిస్తూ, వెనుకబడి వుండడమనే ఊబినుంచి బైటపడి, క్రమాభ్యుదయానికి కృషి జరపవలెనని ఉద్బోధించారు.

### "దోపిడికి తావు లేదు"

ఇప్పుడు పేదలను దోచుకోడానికి తావు లేదంటూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:

"ప్రభుత్వం జోక్యం కల్పించుకొని ధనికులనుంచి పేదలను రక్షించినప్పటికీ పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసం పెరిగిపోతున్న సమస్య వుండనే వున్నది. బీదలను మరింత దరిద్రులను చేసే పరిస్థితులను తొలగించడం పట్ల మనం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ వ్యత్యాసాన్ని పెంచే స్థితిగతులనుంచి బైటపడడానికి మనం కొత్త శక్తులను ఉద్భవింపజేయాలి.

"ఆర్థికాభ్యుదయాన్ని అరికట్టుతున్న శక్తులన్నింటిని అణచివేయాలంటె "ప్లానింగ్" అవసరం; కొత్త శక్తులను ఉద్భవింపజేసినట్లయితే దేశం మరింత భాగ్యవంతం కాగలదు; ప్రజలు మరింత ఐశ్వర్యవంతులు కాగలరు.

"జననష్టంతో సోవియట్ యూనియన్ అద్భుత విజయాలను సాధించింది. విపరీతమైన నష్టాలు లేకుండా, వ్యక్తి స్వాతంత్ర్యం దెబ్బతినకుండా దారిద్ర్యనిర్మూలనం చెయ్యడమే ఇండియాను ఎదుర్కొంటున్న సమస్య.

"మనం పేదలముగానే వుండి వ్యక్తి స్వాతంత్ర్యాన్ని రక్షించుకొందాము అనే సిద్ధాంతాన్ని మనం ఆమోదించజాలము. సమగ్ర దృష్టిని ప్రదర్శించి ఈ సమస్యను తప్పక పరిష్కరించవచ్చు."

వర్తక మండలి అధ్యక్ష పదవినుంచి విరమిస్తున్న శ్రీ నావల్ తాతా యిచ్చిన స్వాగతోపన్యాసం గురించి భారత ప్రధాని ప్రస్తావించి నిర్మాణాత్మకమైన విమర్శలకు ఎట్టి అభ్యంతరం వుండబోదని హామీ యిచ్చారు.

ప్రసంగానంతరం పండిట్ నెహ్రూ మెమెంటోలను బహూకరించారు. తమ ఉద్యోగుల కృషికి ప్రశంసాచిహ్నంగా మండలివారు ఈ బహూకరణలను తలపెట్టారు.

### "దగ్గరదోవ లేదు"

అభ్యుదయ దేశాలు మరింత భాగ్యవంతం కావడం, వెనుకబడిన దేశాలు మరింత వెనుకబడిపోవడం అనే సమస్య, అంతర్జాతీయ రంగంలో పరిష్కరించడం ముఖ్యమేనని, జాతీయరంగంలో ధనికులు మరింత భాగ్యవంతులు కావడం, పేదలు మరింత దరిద్రులు కావడం అనే సమస్యను పరిష్కరించడంపై సమన్వయంకంటె అత్యవసరమైనదని కూడా పండిట్ నెహ్రూ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"పశ్చిమ యూరప్‌లోను, అమెరికాలోను 19 వ శతాబ్దంలో పారిశ్రామికాభ్యుదయం ప్రారంభమై త్వరత్వరగా సాధించబడింది. ఇందుకు కారణం అప్పటి ప్రజాస్వామిక వ్యవస్థ ఇప్పటివలె లేకపోవడమే. రెండు వ్యవస్థలు భిన్నమైనవి. పారిశ్రామికాభ్యుదయ కాలంలో పెట్టుబడిదారులు ప్రజా సామాన్యాన్ని దోపిడిచేసి సంపదను రెండు చేతులతో ప్రోగు చేసుకొన్నారు.

"కాని, ఇప్పుడు సంపూర్ణంగా వికసిస్తున్న ప్రజాస్వామ్యంపై ప్రజాసామాన్యం పలుకుబడి చాలా కలదు. వారికి తమ హక్కులు తెలుసు. ప్రభుత్వాన్ని పార్లమెంటును కంట్రోలు చేస్తున్నది ప్రజాసామాన్యమే.

19 వ శతాబ్దారంభంలో బ్రిటన్‌లో ఇప్పట్ని ప్రజాస్వామిక పద్ధతులే వుండి వున్నట్లయితే బ్రిటన్ అప్పటి అంత త్వరితంగాపారిశ్రామికంగా అభ్యుదయం చెందివుండేదికాదు.

ఇప్పుడు ఇండియాలో ప్రజాస్వామ్యం సంపూర్ణంగా వికసిస్తున్నది. అందువల్ల దగ్గరదోవలో హుటాహుటిగా పారిశ్రామికాభ్యుదయం సాధించడం ప్రమాదకరం."

### పేద, ధనిక దేశాలు

విదేశాల పరిస్థితులను గురించి ప్రస్తావించి పండిట్ నెహ్రూ యిలా అన్నారు:

"అమెరికా, కెనడా, పశ్చిమ యూరోపియన్, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లు చాలా భాగ్యవంతమైనవి. సంక్షేమ రాజ్యం సమస్యలను పరిష్కరించగల స్థితిలో అవి వున్నవి.

రష్యా కూడా సంక్షేమ రాజ్యమే. అది ఒక ప్రత్యేక తరగతికి చెందిన రాజ్యం.

పేద, ధనిక రాజ్యాలకు సరిహద్దు గీస్తే జపాన్ అట్టి సరిహద్దుపై వుంటుంది. అటు పేదవర్గానికి కాని, ఇటు ధనిక వర్గానికి కాని చెందని దేశాలూ వున్నవి. ఇంకా బడుగు దేశాలు అనేకం వున్నవి. అక్కడ జీవన వ్యయప్రమాణం చాలా తక్కువ.

బడుగు దేశాలలో ప్రజల దారిద్ర్యం, విద్యా సౌకర్యాల లేమి వంటివి అభ్యుదయాన్ని అరికట్టగా అభ్యుదయ దేశాలలో ప్రజలకు విద్య, ఆరోగ్య వినోద వసతులు పెంపొంది మరింత త్వరగా అభ్యుదయం సాధించబడింది.

"గత పదేళ్లలోను, ముఖ్యంగా గత యుద్ధానంతరం పేద ధనిక దేశాల మధ్య వ్యత్యాసాన్ని గ్రహించడం, దాని ఫలితాలను చవిచూడడం ఎక్కువైంది.

"ధనిక, పేద దేశాల మధ్య వ్యత్యాసం ప్రపంచ శాంతిని భగ్నపరచగలద్దైనది. పెక్కు ధనిక దేశాలు బడుగు దేశాల అభ్యుదయానికి సహాయపడవలసిన ఆవశ్యకతను గుర్తించినవి.

"అమెరికా ఉదారంగా బడుగు దేశాలకు సహాయం చేసింది. ఇది మంచిదే అయినా ఏ ఆశయంకోసం సహాయం ఉద్దేశించబడిందో అది ఒక్కొక్కప్పుడు నెరవేరలేదు. ప్రజలకు ప్రజలకు మధ్య, దేశానికి దేశానికి మధ్య వ్యత్యాసం తొలగించడం ఇట్టి సహాయం లక్ష్యమై వుండాలి."

### సాంఘికాచారాలు

ఇండియాలో ఆర్థిక వ్యత్యాసాలకు సాంఘికాచారాలు కొంతవరకు కారణమంటూ పండిట్ నెహ్రూ యిలా వివరించారు:

"భారతదేశంలో వర్ణ వ్యవస్థ అనేకమైన చిక్కులను కలిగించింది. కోట్లాది హరిజనులకు కొన్ని యిబ్బందులు కలుగజేసింది. ఇవి అన్నీ మొత్తం దేశ అభ్యున్నతికి ఆటంకాలైనవి.

"మన మిప్పుడు పేదలకు తగు సౌకర్యాలు కలుగజేయాలి. విద్య, ఆరోగ్య వసతులను వృద్ధిపొందించాలి. ఇందుకు ఏ మార్గం అనుసరించినా అది నిర్మాణాత్మకమైనదై వుండాలి. అందువల్లనే ప్లానింగ్ అవసరమై వున్నది."

### విదేశాల సహాయం

అటుపిమ్మట పండిట్ నెహ్రూ విదేశాలనుంచి ఇండియాకు లభించిన సహాయం గురించి ప్రస్తావించి అమెరికా, బ్రిటన్, రష్యా, పశ్చిమ జర్మనీ, జపాన్‌లు ఉదారంగా చిత్తశుద్ధితో ఇండియాకు సహాయం చేసినవన్నారు.

అన్యులనుంచి సహాయం పొందడంలో తప్పేమీ లేదని అయితే పూర్తిగా బైటి సహాయంపైనే ఆధారపడడంమాత్రం మంచిదికాదని హెచ్చరించారు. అలా ఆధారపడితే మన శక్తులన్నీ వృధా అయిపోతవని, దేశంలోని శక్తులను పెంపొందించి, ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని అభ్యుదయ పథంలో పురోగమించాలని హితవు చెప్పారు. ధనంకంటె మానవశక్తి ప్రధానమైనదన్నారు.

### కృత్రిమ ఉపగ్రహాలు

రోదసిలోకి ఉపగ్రహాలను జయప్రదంగా పంపడం గురించి పండిట్ నెహ్రూ ప్రస్తావించి వీటికి అత్యధిక ప్రాముఖ్యం కలదన్నారు.

"స్పూట్నిక్‌లు", "ఎక్స్‌ప్లోరర్‌లు" అపూర్వమైన వైజ్ఞానిక విజయాలను, శక్తులను ఎన్నింటినో వెలికితీసి మొత్తం జీవిత విధానాన్నే మార్చివేయడానికి దోహద మివ్వగలవని చెప్పారు.

ఈతరంవారే ఈ సత్ఫలితాలను చవి చూడగలరంటూ ఆర్థిక, రాజకీయ, సాంఘికాది రంగాలలో సాధించబడుతున్న అభ్యుదయంతోపాటు తామూ పరుగులిడాలని, వెనుకబడి పోరాదని పండిట్ నెహ్రూ హెచ్చరించారు.

## "ముంద్రాకంపెనీలలో షేర్లబేరం లాభమే"

### శ్రీ చౌధురి వాదన సమాప్తం

బొంబాయి, ఫిబ్రవరి 2—భీమా కార్పొరేషన్ లాయర్ శ్రీ సచిన్ చౌధురి, నేటి ఉదయం చాగ్లా కమిషన్ ముందు వాదిస్తూ, భీమా కార్పొరేషన్ నిధులను ముంద్రా కంపెనీలలో పెట్టుబడిగా పెట్టడాన్ని సమర్థిస్తూ "మొత్తం మీద చూస్తే, ఈ బేరం లాభమే" నన్న సారాంశాన్ని తెల్పారు.

ఈ బేరానికి భీమా కార్పొరేషన్ సలహా సంఘం అభ్యంతరం చెప్పకపోవడం, నిరసన తెలియజేయడం, విడిగా లేఖ వ్రాయకపోవడం, రిమార్కులు చేయకపోవడం వగైరాలను గురించి శ్రీ చౌధురి ప్రస్తావిస్తూ అప్పటి పరిస్థితులను బట్టి ఈ విషయంలో వ్యాఖ్యానాలు విమర్శలు తగవని సలహా సంఘం వారు భావించి వుండవచ్చునన్నారు. ఇలా ముంద్రా కంపెనీలలో పెట్టుబడులు పెట్టడానికి ఇతరత్రా కారణాలు వున్నాయోమో కూడా కమిషన్ వారు దర్యాప్తు చేయాలన్నారు.

శ్రీ చౌధురి వాదన పూర్తి కావడంతో ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ పటేల్ తరఫున శ్రీ కె. యం. మున్షీ వాదించడం ప్రారంభించారు.

ఇతర వివరాలు
(3—6 పేజీలలో)

## కోటి రూపాయల గోధుమ

### నేపాల్‌కు అమెరికా కానుక

ఖట్మండూ, ఫిబ్రవరి 3—ఇండియా, నేపాల్‌లలోని అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ కొద్ది రోజులు ఖట్మండూలో గడపడానికి వచ్చిన సందర్భంలో 20 వేల టన్నుల గోధుమను నేపాల్‌కు అమెరికా కానుకగా ఇవ్వడానికి నిర్ణయించినట్టు ప్రకటించాడు.

నేడు ఇక్కడ జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో శ్రీ బంకర్ ప్రసంగిస్తూ నేపాల్‌లో ఆహార పదార్థాల కొరతను తీర్చడానికి ఈ గోధుమను కానుకగా అమెరికా ఇవ్వదలచినట్టు నేపాల్ రాజుకు తను తెలియజేసినానని అన్నాడు.

త్వరలోనే ఈ గోధుమ నేపాల్‌లో దిగుమతి కావడం ప్రారంభం కాగలదని, ఈ గోధుమను ఇండియా వద్ద అప్పుగా తీసికొని నేపాల్‌కు అమెరికా పంపించి, తర్వాత ఇండియాకు ఆ మొత్తాన్ని ఇవ్వగలదని కూడా ఆయన అన్నాడు. నేపాల్‌కు అమెరికా కానుకగా ఇవ్వదలచిన గోధుమ ధర దాదాపు కోటి రూపాయలు వుండగలదని కూడా ఆయన చెప్పాడు.

## ఒకటిన్నర టన్నుల సోవియెట్ స్పూట్నిక్

### —త్వరలోనే ప్రయోగించబడగలదట

లండన్, ఫిబ్రవరి 3—ఒకటిన్నర టన్నుల బరువు వుండగలమూడవ కృత్రిమ ఉపగ్రహాన్ని సోవియెట్ యూనియన్ అనతికాలంలో ప్రయోగించనున్నట్లు మాస్కోనుంచి తమ విలేకరి పంపిన వార్తను హంగరీ వార్తా సంస్థ ఎమ్. టి. ఐ. నేడు ప్రకటించింది.

మూడవ స్పూట్నిక్ ప్రయోగానికి సన్నాహాలు చాలా వరకు సాగినవని తనకు తెలియవచ్చినట్లు కూడా ఎమ్. టి. ఐ. విలేకరి వెల్లడించాడు.

రెండవ స్పూట్నిక్, "ఆల్ఫా 1958" దాదాపు వెయ్యి మైళ్ళ ఎత్తువరకు పోయి పరిభ్రమిస్తున్నవి. మొదటి స్పూట్నిక్ 630 మైళ్ళ ఎత్తుకుమించి పోలేదు.

రెండు సోవియెట్ కృత్రిమ ఉపగ్రహాలలో వలె అమెరికన్ ఉపగ్రహంలో కూడా రెండు రేడియో ట్రాన్స్మిటర్లు కలవు. ఇవి భూమండలానికి సమాచారం పంపుతున్నవి.

## రష్యన్, అమెరికన్ ఉపగ్రహాల పోలిక

లండన్, ఫిబ్రవరి 3— రష్యను స్పూట్నిక్‌లతో పోల్చిచూస్తే అమెరికా కృత్రిమ ఉపగ్రహం చాలా చాలా చిన్నది. అయితే, రోదసిలో సోవియెట్ ఉపగ్రహాలకంటె అమెరికన్ ఉపగ్రహం ఎక్కువ కాలం వుండగలదని ఆశించబడుతున్నది.

అక్టోబర్ నాల్గవ తేదీన ప్రయోగించబడిన మొదటి స్పూట్నిక్ మూడు నెలలలో రూపుమాసిపోయింది. "లైకా" అనే శునకం కల రెండవ స్పూట్నిక్—అది ప్రయోగించబడిన దాదాపు ఆరు నెలలకు—వచ్చే ఏప్రిల్ మాసాంతంలో కాని మేలో కాని భువిపై పడిపోవచ్చు.

అమెరికన్ ఉపగ్రహం "ఆల్ఫా 1958" రెండున్నర సంవత్సరాలనుంచి 10 సంవత్సరాల వరకు భూ ప్రదక్షిణచేస్తూ వుండవచ్చునని కేప్ కనవెరల్‌లో అమెరికన్ పదాతి దళానికి చెందిన రాకెట్ ప్రవీణుడు చెప్పాడు.

30 పౌనుల బరువుగల అమెరికన్ ఉపగ్రహం రష్యనుల వాటికంటె చాలా చాలా చిన్నది. మొదటి స్పూట్నిక్ బరువు 184 పౌనులు కాగా, రెండవ స్పూట్నిక్ బరువు 1118 పౌనులు. (ఇప్పుడు దానిని అంటిపెట్టుకొని వున్న రాకెట్‌తో సహా బరువు 7,500 పౌనులంటున్నారు.

రెండవ స్పూట్నిక్, "ఆల్ఫా 1958" తమను రోదసీకుహరంలోకి నెట్టిన రాకెట్‌తో సహా పరిభ్రమిస్తున్నవి.

మొదటి స్పూట్నిక్‌ను రాకెట్ ముక్కోణపు టోపీ మొదట తరిమిందిగాని, తర్వాత తర్వాత ఉపగ్రహమే వెనుక బడింది.

రెండు స్పూట్నిక్‌లూ గంటకు 18,000 మైళ్ళ వేగం వంతున పరిభ్రమించినవి. మొదటిది 96.2 నిమిషాల కొకసారి, రెండవది 103.7 నిమిషాల కొకసారి భూ ప్రదక్షిణం చెయ్యగా "ఆల్ఫా 1958" గంటకు 1,9400 మైళ్ళ వేగం వంతున పోతూ, రెండేసి గంటల కొకసారి భూ ప్రదక్షిణం చేస్తున్నది.

## 3 టన్నుల బరువును 1,900 మైళ్లకు తీసుకుపోగల రాకెట్

### 1950 లోనే రష్యాలో జర్మన్ ప్రవీణుడు నిర్మించినాడట

హేంబర్గ్, ఫిబ్రవరి 3—మూడు టన్నుల బరువును 1875 మైళ్ళవరకు తీసుకొనిపోగల రాకెట్‌ను 1950 లో సోవియెట్ యూనియన్‌లో తాను నిర్మించానని శ్రీ హెల్మట్ గ్రొయ్ట్రెప్ నేడు తెలియజేశాడు.

జర్మనీలో జన్మించిన అమెరికన్ రాకెట్ ప్రవీణుడు శ్రీ వెర్నెర్‌వాన్‌బ్రౌన్‌కు శ్రీ గ్రొయ్ట్రెప్ లోగడ సహాయకుడుగా పనిచేశాడు.

ఈ రోజువరకు అమెరికన్ రాకెట్లు తన రాకెట్ అంతదూరం పోలేదని ఆయన పేర్కొన్నాడు.

సోవియెట్ కృత్రిమ ఉపగ్రహాలను రోదసిలోకి తీసుకొని వెళ్ళిన రాకెట్లను నిర్మించింది రష్యాకు పంపబడిన జర్మన్ శాస్త్రవేత్తలు, సాంకేతిక ప్రవీణులు కాదంటూ సోవియెట్ సాంకేతిక ప్రవీణుల శక్తి సామర్థ్యాల గురించి తక్కువగా అంచనా వేయవద్దని పాశ్చాత్యరాజ్యాలను ఆయన హెచ్చరించాడు.

### ప్రధాని నెహ్రూ

బొంబాయి, ఫిబ్రవరి 4—ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి విమానంలో ఢిల్లీ వెళ్లారు.

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చావన్, మంత్రులు, అధికార, అనధికార ప్రముఖులు ఆయనకు వీడ్కోలు చెప్పారు.

---

టోకు ధరల సూచి జనవరి 18 వ తేదీతో అంతమైన వారంలో 106.0గా వుంది. ఆ క్రితం వారంలో ఎంత ఉందో అంతే వుంది.

## ఇండియాకు జపాన్‌నుంచి ఋణం

### 24 కోట్ల రూపాయలు యివ్వడానికి ఒడంబడిక

టోకియో, ఫిబ్రవరి 3—ద్వితీయ ప్రణాళిక నిర్వహణలో ఇండియాకు తోడ్పడే నిమిత్తం జపాన్ మూడు సంవత్సరాలలో 18 బిలియన్ల ఎన్నులు (24 కోట్ల రూపాయలు) ఋణం యివ్వడానికి అంగీకరించింది.

ఈ సందర్భంలో నేటి ఉదయం యిక్కడ వెలువరించబడిన సమష్టి ప్రకటన ఈ విధంగా తెలుపుతూ వుంది:

"1957 అక్టోబర్ 13 వ తేదీని జాపనీస్ ప్రధాని శ్రీ కిషి, ఇండియా ప్రధాని శ్రీ నెహ్రూలు చేసిన సమష్టి ప్రకటనలోని ఆరవ పేరా దృష్ట్యా జపాన్,ఇండియాల ప్రభుత్వాల్ని ఇండియా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిర్వహణలో జపాన్ సహకరించడాన్ని గురించి చర్చ జరిగింది. ఆ చర్చల ఫలితంగా మూడు సంవత్సరాలలో జపాన్ ఎక్స్‌పోర్ట్, ఇంపోర్టు బ్యాంకి ద్వారా 18 బిలియన్ ఎన్ (24 కోట్ల రూపాయలు) ఇండియా ప్రభుత్వానికి గాని ఇండియా ప్రభుత్వం నియమించిన పార్టీలకు గాని జపాన్ నుంచి యంత్ర సామగ్రి ఖరీదుచేసే నిమిత్తం లభ్యం చెయ్యడానికి ఒక ఏర్పాటు జరిగింది.

ఇండియాకు యిచ్చిన ఈ ఋణం అంతర్జాతీయ బ్యాంకి సాధారణంగా తీసుకొనే వడ్డీ రేటుకు పది సంవత్సరాలలో తిరిగి చెల్లిస్తుంది.

ఇండియా జపాన్‌లు నేడు ఒక వాణిజ్య ఒడంబడికపైన కూడా సంతకాలు చేసుకొన్నాయి. సుంకాలు, ఎగుమతి దిగుమతులు, ప్రయాణం ఒకదేశం ప్రజలు మరొక దేశంలో ఉనికి మొదలైన విషయాలలో పరస్పరంగా ఎక్కువ సౌకర్యాలు సమకూర్చుకోవాలనే ఈ ఒడంబడిక లక్షిస్తుంది. ఇది రెండు సంవత్సరాలు అమలులో వుంటుంది.

దీనిపైన టోకియోలోని ఇండియా రాయబారి,జాపనీస్‌విదేశాంగమంత్రి సంతకాలు చేశారు.

---

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—హరిజనులకు నివేశన స్థలాలను కేటాయించడానికై వచ్చే సంవత్సరం బడ్జెట్టులో తగు కేటాయింపులు చేయవలసిందిగా వివిధ రాష్ట్రాలకు, కేంద్ర పరిపాలన కింది యూనియన్ ప్రాంతాలకు ఇండియా ప్రభుత్వం తెలియజేసింది.

హరిజన సంక్షేమ కేంద్ర సలహా సంఘం సిఫారసు చేయగా ఇండియా ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు ఈ సూచన చేసింది.

## 'ధనంకాదు వస్తూత్పత్తి ముఖ్యం'

### పండిట్ నెహ్రూ ఉద్బోధ

బొంబాయి, ఫిబ్రవరి 3—స్టాక్ ఎక్స్‌ఛేంజిలను "భయంకర ప్రాంతాలుగా" పండిట్ నెహ్రూ నేడు యిక్కడ వర్ణించి, ధనమే ప్రధానమనే ఉద్దేశంతో అక్కడ చెయ్యబడే "రణగొణ ధ్వని" ఆయన నిరసించారు.

"ధనం కాదు వస్తూత్పత్తి ప్రధానమని గుర్తించడం ముఖ్యం" అంటూ పండిట్ నెహ్రూ యిలా పేర్కొన్నారు.

"స్టాక్ ఎక్స్‌చేంజీలలో జరిగే కార్యకలాపం ఘోరమైనదని నా ఉద్దేశంకాదు, అక్కడనుంచి వెలువడే ధ్వనులు వినలేనివి.

"స్టాక్ ఎక్స్‌చేంజీలలో కొందరు దోసిళ్ళతో డబ్బు సంపాదిస్తారు; మరి కొందరు డబ్బు పోగొట్టుకొంటారు. చిటికలపై కుబేరులు కావాలనే ఉద్దేశంతో వాళ్ళక్కడకు చేరుతారు."

## "ప్రజాసేవకు జీవితం ధారవోసిన మేటి"

### సాంబమూర్తిగారికి ప్రసాద్, నెహ్రూల జోహార్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 3—

శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపాన్ని తెలియజేసి, ఆయన కుటుంబానికి సానుభూతిని అందజేస్తూ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూలు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి సందేశాలు పంపారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ తమ సందేశంలో ఇలా అన్నారు:

"శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణవార్త విని నేను కడు దుఃఖించాను. ఆయన స్వాతంత్ర్య సమరంలో నిర్విరామంగా కృషి చేసిన ప్రజా సేవకుడు. దేశసేవలో ఆయన కాకలుదీరిన వ్యక్తి. ఆటు తర్వాత ఆయన దేశంలో, ప్రత్యేకించి రాష్ట్ర ప్రజా జీవితంలో ప్రశంసార్హమైన పాత్ర వహించారు. ఆయన కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతిని అందజేయాలని కోరుతున్నాను."

ప్రధాని నెహ్రూ తమ సందేశంలో ఇలా అన్నారు:

"నా పాతమిత్రుడు, సహచరుడు అయిన శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి నేను అమిత పరితాపాన్ని పొందాను. ఆయన కుటుంబానికి నా విచారాన్ని, సానుభూతిని అందజేయాలని కోరుతున్నాను."

### శ్రీ రంగాగారి సంతాపం

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. జి. రంగాగారు ఇలా ప్రకటిస్తున్నారు:—

"శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణానికి నేను చాలా విచారిస్తున్నాను. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు. దేశసేవలో ఆంధ్ర యువకుల ఆయన మార్గదర్శకుడు. కాళి కాంగ్రెసు మంత్రివర్గం నాటి చరిత్రాత్మక రోజులలో మద్రాసు అసెంబ్లీ స్పీకర్‌గా ఆయన కృషి అనన్యం."

### "త్యాగమూర్తి"

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ఇలా ప్రకటిస్తున్నారు:

"శ్రీ సాంబమూర్తిగారి నిర్యాణం తన కాలంలో దేదీప్యంగా ప్రకాశించిన ఒక గొప్ప నక్షత్రం రాలినట్లున్నది. అనేకమంది ఆది కాంగ్రెసు నాయకులవలెనే శ్రీ సాంబమూర్తిగారు కూడా కండ్లు చెదిరేటంత త్యాగాన్ని చేసినా జీవితాంతంలో అనేక కష్టాలు సహించవలసివచ్చింది. ఆయన ఆత్మ శాంతిని పొందింది."

## 'కష్టాలను లక్ష్యపెట్టని ధీరోదాత్తుడు'

### శ్రీ బులుసు సాంబమూర్తిగారికి శ్రీ అనంతశయనం అయ్యంగార్ జోహార్లు

తిరుపతి, ఫిబ్రవరి 3—"శ్రీ బులుసు సాంబమూర్తిగారు భారత దేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న అత్యుత్తమ యోధులలో ఒకరు. త్యాగశీలంలోను, కష్టాలను భరించడంలోను ఆయనకు ఆయనే సాటి." అని లోక సభ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ శ్రీ సాంబమూర్తిగారి మృతికి సంతాపం తెలియ జేస్తూ అన్నారు. ఆయన యింకా ఇలా చెప్పారు:

"శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించగా ఆయనను శ్రీ సాంబమూర్తిగారు కుడిభుజంగా పని చేశారు.

"సాంబమూర్తిగారు అనేకమంది యువకులను స్వాతంత్ర్య సమరయోధులనుగా తయారు చేశారు.

"తన ఏకైక పుత్రుడు చనిపోయిన రోజున, దహన సంస్కారాది క్రియలు జరిగిన వెంటనే సాంబమూర్తిగారు కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభలో స్వాగతోపన్యాసం చదివిన సంగతి ఎన్నటికీ మరువరాని సంఘటన.

"శ్రీ సాంబమూర్తిగారు పెక్కుమంది కాంగ్రెస్ సేవకులకు ఆర్థికంగాను, ఇతర విధాల చాలా సహాయం చేశారు.

"మద్రాసు అసెంబ్లీ స్పీకర్‌గా ఆయన శాసన సభా కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించి అందరి మన్ననలకు పాత్రులైనారు. ఆయన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పునాది వేశారు.

"పూర్ణస్వరాజ్ తీర్మానాన్ని కాంగ్రెస్

(మిగతా 2 వ పేజీలో)




బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.

ఉత్తమ సిద్ధౌషధ చికిత్సచే
ఉబ్బసము
కడుపు నొప్పులకు
ఆస్పత్రి

బహుపాత ఉబ్బసము, దగ్గులకు, కడుపులో పుండ్లతోసహా సమస్త శూలలకు—రూఢిగా 4 వారములలో సంపూర్ణముగా నిర్మూలించబడును.

కవరుతో: డా. పి. భీమారావు, 4-5-55, కోటిదగ్గర-హైదరాబాద్ (ఎ.పి)

గొంతు నొప్పి?



త్వరగా విముక్తి పొందడానికి వాక్స్

పారిస్ కన్ఫెక్షనరీ లి., మద్రాసు-1.

టాన్సిల్ పైంటు

ఈ మందు రెండు పూటల రాయుచుండిన గొంతులోని ఉండలను (Tonsils) వాపును, పెరుగుదలను తగ్గించి స్వస్థతను తెచ్చును వెల. సీసా రు. 2. అన్ని మందులషాపులలో దొరుకును. ఓషధి ఫార్మస్యూటికల్స్, గుడివాడ.

ది ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లి.,

మద్రాసు—నాగపట్టణం/స్ట్రెయిట్స్

టి.ఎస్.ఎస్. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

పై స్టీమరు ప్రయాణీకులతో మద్రాసు నుండి 7-2-1958, నాగపట్టణం నుండి 8-2-1958 తేదీ బయలుదేరును.

ప్రయాణపు లాంఛనాలు మద్రాసు సౌత్ క్వే వద్ద ప్రయాణపు దినము ఉ. 1 గంటకు ప్రారంభమగును.

స్టీమరు సా. 5 గం.లకు బయలుదేరును.

ఏజంట్లు:
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
టెలిఫోన్ నం. 4972/3.
Telegrams: "EASTSHIPCO"


# ఉస్మానియా యూనివర్సిటీ

(4 వ పేజీ తరువాయి)

సమస్య. ఈ కార్యక్రమాలను, ఇతర అభివృద్ధి పథకాలను నిర్వహించడానికి యూనివర్సిటీవారు ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారు చేయగల సహాయానికి ఎదురు చూస్తున్నారు.

"యువజన సంక్షేమ కార్యక్రమాన్ని అనుసరించి నిజాం కాలేజీలో ఈత కొలను ఏర్పాటు చేయబడింది. యూనివర్సిటీ ఆవరణలో మరొకటి ఏర్పాటు చేయబడుతున్నది. ఇదే పథకాన్ని అనుసరించి వరంగల్లు కాలేజీలో వినోద ప్రదర్శనశాల నిర్మాణం త్వరలోనే ప్రారంభింపబడగలదు. యూనివర్సిటీ ఇంజనీరింగు కాలేజీ విద్యార్థులకు ప్రత్యేకంగా హాస్టల్ నిర్మింపబడుతున్నది. ఇండియా ప్రభుత్వంవారు 1956, 1957 సంవత్సరాలలో న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలలో యూనివర్సిటీకి చెందిన దళాలు పాల్గొని ప్రతిభావంతంగా ప్రదర్శనాలు జరిపి పెక్కు బహుమతులను పొందినవని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను."

## బాపట్ల

బాపట్ల లోకల్ కో-ఆపరేటివ్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక యిటీవల జరుపబడింది. యూనియన్ అధ్యక్షులుగా శ్రీమతి భీమరాజు వరలక్ష్మిగారు ఎన్నుకోబడ్డారు. శ్రీ యల్. బి. మనోహరరావుగారు కార్యదర్శిగాను, శ్రీ కోనా ప్రభాకరరావుగారు కోశాధికారిగాను ఎన్నుకోనబడ్డారు. శ్రీయుతులు కరి చలమయ్య, వి. జయరామదాస్, ఆచంటి నాగయ్య, పండలనేని కోటేశ్వరరావుగార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 5, బుధవారం

# "ఆల్ఫా"

ఓం ప్రథమంగా భూమి చుట్టూ ప్రదక్షిణం చేసే కృత్రిమ ఉపగ్రహాన్ని సోవియెట్ రష్యా కనిపెట్టిన నాలుగు నెలల తరవాత గత శుక్రవారం అమెరికా కూడా తన తొలి ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి జయప్రదంగా ప్రయోగించగల్గింది.

"1958 ఆల్ఫా" అని నామకరణం చేయబడిన అమెరికన్ ఉపగ్రహం రోదసిలోకి ప్రయోగించబడిన 2 గంటల తరవాత, ఇండియా కాలమానం ప్రకారం ఈ నెల 1 వ తేది ఉదయం 9-25 గంటలనుంచి, 113 నిమిషాలకు ఒకసారి చొప్పున అది భూమండలం చుట్టూ ప్రదక్షిణాలు ప్రారంభించినట్టు అమెరికా ప్రెసిడెంట్ శ్రీ ఐసెన్‌హోవర్ ప్రకటించాడు.

సోవియెట్ రష్యా రోదసిలోకి పంపించిన రెండు "స్పూట్నిక్"లతో పాటు అమెరికా వారి "ఆల్ఫా" కూడా గంటకు 18,000 మైళ్ళ వేగంతో పరిభ్రమిస్తున్నా, రష్యన్ ఉపగ్రహాలకంటె అమెరికన్ "ఆల్ఫా" పరిమాణంలో చాలా చిన్నది.

సోవియెట్ రష్యా గత అక్టోబర్ 4 వ తేది మొట్టమొదట ప్రయోగించిన ఉపగ్రహమే 184 పౌనుల బరువు కలది. "లైకా" అనే కుక్కను రోదసిలోకి కొనిపోయిన రెండవ స్పూట్నిక్ బరువు రాకెట్‌తో చేరి (రష్యా నిన్న క్రొత్తగా వెలువరిచిన ప్రకటన ననుసరించి) 7,500 పౌనులు.

పరిభ్రమణ వేగంలో, భూమండలంనుంచి దూరానికి వెళ్ళడంలో రెండవ రష్యన్ ఉపగ్రహానికి అమెరికన్ "ఆల్ఫా" తీసిపోదు. కాని, అసలు ఉపగ్రహం, దానిని అంటివుండే రాకెట్ రెండు చేరినా "ఆల్ఫా" మొత్తం బరువు 30 పౌనులు మాత్రమే.

అందరికంటె ముందు అణ్వాయుధాన్ని సృష్టించి అశేష ప్రపంచాన్ని విభ్రమం పాలుచేసిన తాము రాకెట్, ఉపగ్రహాల నిర్మాణంలో సోవియెట్ రష్యా కంటె వెనకపడినందుకు అమెరికన్‌లు నిరుత్సాహం చెందిన మాట నిజమే. ఇంతకుముందొకసారి ప్రయత్నించి విఫలమైనందుకు అమెరికన్ ప్రజలు మరింత ఆశాభంగానికి లోనైన మాట కూడా వాస్తవమే. పోనీ, నాలుగు నెలల తరవాత ఉపగ్రహాన్ని ప్రయోగించగల్గినా, రష్యా పంపినవాటికంటె చాలా తక్కువ పరిమాణం గల "ఆల్ఫా"ను ప్రయోగించిన మాట కూడా యథార్థమే.

అయినప్పటికీ, రాకెట్, ఉపగ్రహాల నిర్మాణంలో ఆలస్యంగానైనా రష్యాను అమెరికా అందుకోగల్గినందుకు అమెరికన్‌లు ఆనందభరితులు కావడం సహజమే. వైజ్ఞానిక విషయాలలో అమెరికా, సోవియెట్ రష్యాలు ఒకదానికొకటి తీసిపోయేవి కాకపోవడంచేత ఒకప్పుడు, ఒక పరిశోధనలో రష్యాది పైచెయ్యి అయినా, మరొకప్పుడు, మరొక విషయంలో అమెరికా రష్యాను మిగిలిపోవచ్చు. అందువల్ల, అమెరికన్‌ల ఆనందోత్సాహాలు ఆశ్చర్యాన్ని జనింపచెయ్య నక్కరలేదు.

ప్రకృతి రహస్యాల పరిశోధనమే, ప్రకృతి శక్తుల స్వాధీనమే, వాని మూలంగా మానవ సుఖాధారాల అభ్యుదయమే ఉపగ్రహాల నిర్మాణోద్దేశమైన పక్షంలో, లోగడ రష్యా ప్రదర్శించిన శాస్త్ర విజ్ఞానానికి, ప్రస్తుతం అమెరికా సాధించిన విజయానికి రెంటికి కూడా పైరెండు దేశాలతోపాటు యావత్ప్రపంచం హర్షిస్తుంది. లోక కళ్యాణానికి, శాంతి సంరక్షణలకు కాక, మానవ సంహారానికి మరొక మహాయుద్ధానికి రాకెట్లు, ఉపగ్రహాలు వినియోగపడే పక్షంలో వాటి నిర్మాణం ప్రపంచానికి సంతాపహేతువే కాని, సంతోష కారణం కాజాలదు.

అమెరికా, రష్యాల మధ్య వైజ్ఞానిక రంగంలో ముమ్మందు జరగగల పోటీ మాట ఎలా వున్నా, రాకెట్లు, ఉపగ్రహాల విషయంలో రష్యాతో అమెరికా సమానబలం సాధించడం ఒక విధంగా సంతృప్తికరమే. రష్యా తనకంటె పైచెయ్యిగా వున్నంతవరకు దానితో సంప్రతింపులకు దిగరాదన్న తలంపు ఇదివరలో అమెరికాకు ఉన్నట్లయితే, ఇటుపై అమెరికాకు అట్టి భావం తొలగిపోవచ్చు. అమెరికన్ ఉపగ్రహ నిర్మాణంతో ఉభయరాజ్యాలకు సమధిక బలం కల్గడంచేత సోవియెట్ నాయకులు ప్రతిపాదించిన "శిఖరాగ్ర" సమావేశానికి త్వరలో అనుకూల వాతావరణం ఏర్పడగలదేమో!

# మాజీ గీతపనివారి సమస్యలు

## పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని మంత్రి మొహిదీ నవాజ్‌జంగ్ హామీ

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 1—"మాజీ గీత కార్మికుల కష్టనిష్ఠురాలు ప్రభుత్వానికి తెలుసు. వాటిని తొలగించి గీత కార్మికుల అభ్యున్నతికి తోడ్పడే నిమిత్తం ప్రభుత్వం యత్నిస్తున్నది. కనుక ప్రభుత్వం యేమి చేస్తుందో వేచి చూడవలసిందని నా సలహా" అని ఆంధ్రప్రదేశ్ సహకారశాఖా మంత్రి శ్రీ మొహిదీ నవాజ్‌జంగ్ బహదూర్‌గారు నిన్న సాయంత్రం రాజమండ్రిలోని ఆంధ్రప్రదేశ్ మాజీ గీతపనివారి కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన సమావేశంలో చెప్పారు.

సంఘాధ్యక్షులు శ్రీ కాసాని అప్పారావుగారు మంత్రిగారికి స్వాగత మిచ్చారు. శ్రీ కె. భుజంగరావుగారు గీత కార్మికుల యిక్కట్లను మంత్రిగారికి విన్నవించారు. మంత్రి గౌరవార్థం అల్పాహార విందు జరిగింది.

ఇంతకుముందు ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి ఆవరణలో బ్యాంకి మాజీ డైరెక్టర్లయిన శ్రీ మైలవరపు సాంబశివరావు, శ్రీ యస్. జోసెఫ్‌గార్ల చిత్రపటాలను నవాజ్‌జంగ్‌గారు ఆవిష్కరిస్తూ, వారు చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని యిప్పటి డైరెక్టర్లు వ్యవహరించాలని కోరారు.

సాంబశివరావుగారి ప్రతిభా విశేషాలను వివరిస్తూ శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు, జోసెఫ్‌గారి గుణగణాలను ప్రశంసిస్తూ శ్రీ అంకరాజు శంకరరావుగారు మాట్లాడారు. శ్రీ చిత్రపు సుబ్బారావుగారు మాట్లాడుతూ, కో-ఆపరేటివ్ స్టోర్స్ చరిత్రను సమీక్షిస్తూ త్వరలో స్టోర్సుకు సొంతభవనం ఏర్పడనున్నదనీ దాని ప్రారంభోత్సవానికి కూడా మంత్రిగారు రాగలరని ఆశిస్తున్నామనీ అన్నారు. బ్యాంకు అధ్యక్షులు శ్రీ పొన్నాడ భాస్కరంగారి వందనాలతో సభ ముగిసింది.

## అంబర్ చరఖా శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం

రాజమండ్రిలో ఏర్పాటు చేయబడిన అంబర్ చరఖా శిక్షణ కేంద్రానికి నిన్న మంత్రి నవాజ్‌జంగ్‌గారు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సభకు పార్లమెంటు సభ్యులు కల్నల్ డి. యస్. రాజుగా రధ్యక్షత వహించారు. అంబర్ చరఖా కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి కె. కమలాదేవిగారు మంత్రిగారికి స్వాగతపత్రం సమర్పిస్తూ, ఈ ప్రాంతంలో యిది పదవ అంబర్ చరఖా కేంద్రమనీ, మార్చి ఆఖరులోగా ఈ నగరంలో 200 మందికి శిక్షణ నియ్యడాన్ని తాము పూర్తిచేయదలుస్తున్నామనీ, ట్రెయినింగ్ తర్వాత ఆ స్త్రీలు గౌరవప్రదంగా రోజుకు రూపాయినుంచి రూపాయిన్నర వరకూ సంపాదించగలరనీ తెలియజేశారు. మంత్రిగారు కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఇది యింకా అభివృద్ధికి రాగలదని ఆశిస్తున్నామన్నారు.

మంత్రి నిన్న ఉదయం అమలాపురంనుంచి రాజమండ్రి రాగానే స్థానిక కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి, ల్యాండు మార్టిగేజ్ బ్యాంకు, అర్బన్ స్టోర్సు, రామదాసు కో-ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూటు, పండ్ల ఉత్పత్తిదారుల సహకార సేల్సు ఎంపోరియంలను సందర్శించారు. నవాజ్‌జంగ్‌గారు గాంధీ కుటీర్‌ను కూడా సందర్శించగా శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు స్వాగతమిచ్చి వివిధ శాఖలను చూపించారు.

కలకత్తాలో ఇండియా రక్షణశాఖా మంత్రి శ్రీ కృష్ణమీనన్ శనివారంనాడు పత్రికా విలేకరులతో యిప్పటిస్తూ జర్నలిస్టులు అందరూ ప్రాంతీయ సైనికదళాలలో చేరాలన్నారు.

# గ్రంథ ప్రచురణ సమస్యలు

## హైదరాబాద్ గోష్ఠిలో గవర్నర్ శ్రీ సచార్ సూచనలు

హైదరాబాదు, ఫిబ్రవరి 1—గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, నేడిచ్చట పుస్తకాల ప్రచురణకు సంబంధించిన సమస్యలపై జరగనున్న గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందుతున్న సమయంలో ఇతర భాషలనుంచి ఉత్తమమైన గ్రంథాలను తర్జుమా చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదన్నారు.

నిన్న సాయంకాలం వుమెన్స్ కాలేజీలో జరిగిన ఈ సమావేశంలో గవర్నరు ప్రసంగిస్తూ పుస్తకాల ప్రచురణ చాలా క్లిష్టమైన, సాంకేతికమైన సమస్య కనక ఇలాంటి గోష్ఠులవల్ల సత్ఫ్రయోజనాలు కలగగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇండియాలో ప్రజాస్వామ్యం సక్రమంగా పెంపొందడ మనేది ప్రజల ఉత్సాహంమీద ఆధారపడి వుంటుందని, తమకు కావలసిన దేమిటో ప్రజలు తెలుసుకున్నప్పుడు కాని ఆ ఉత్సాహమనేది పుట్టదన్నారు. ఇందుకు విద్యాభివృద్ధి అవసరమని, ఇక్కడ విద్యాభివృద్ధి అంటే పుస్తకవిజ్ఞాన మనే అర్థం చెప్పుకొననలసి వుంటుందన్నారు. ఉత్తమమైన గ్రంథాలనుంచి ఉత్తమమైన విజ్ఞాన సేకరణ అవసర మన్నారు.

పుస్తకాల ప్రచురణకుగల అవకాశాలు అన్ని సందర్భాలలోను సద్వినియోగం కావడం లేదని, దానితో "ఆ నిముషానికి పనికివచ్చే పుస్తకాలు" హెచ్చు సంఖ్యలో విపరీతంగా తయారౌతున్నవన్నారు. మేలు రకం పుస్తకాల కోసం వెళ్ళేవారికి నేరాలకు చెందినవి, కామిక్ పుస్తకాలు వంటివి సులభంగా అందుబాటు అవుతున్నదన్నారు. కనక ఉత్తమ గ్రంథాలను విరివిగా ప్రచురించడ మనేది అవసరంగా వుందన్నారు. చౌకదనమనే దాని ప్రభావం మేధాశక్తి దృష్ట్యా పరానివ్వరాదన్నారు. ఉత్తమ గ్రంథ పఠనమనేది అదొక అలవాటు కావా లన్నారు.

నేటి జీవిత రంగంలో బహుముఖమైన ఆకర్షణలు వున్నందున, జీవిత గమనం హెచ్చు స్థాయిలో వున్నందున పూర్తి విజ్ఞానాన్ని సేకరించడానికి అనువుగా గ్రంథాలను సమగ్రంగా చదువుకొనడానికి వ్యవధి చిక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలా ఇతరత్రావున్న ఆకర్షణలను, ప్రేరణ శక్తులను అధిగమించడానికి గ్రంథ ప్రచురణలో ప్రయత్నాలు జరగాలని అన్నారు.

ప్రాంతీయ భాషలలో అపారమైన సాహిత్య సంపద కలదని, దానిని ఇతర భాషలవారికి అందజేయడానికి గాను తర్జుమాలు అవసరంగా కావాలని కూడా గవర్నరు శ్రీ సచార్ అన్నారు.

గ్రంథాలమీద ఆసక్తి కలవారందరూ, గ్రంథాలు కొనడానికి పెద్ద మొత్తాలను ఖర్చు చేయగల స్తోమత వుండదని, కనక వారికి అందుబాటైన విధంగా కూడా గ్రంథ ప్రచురణ అవసరమవుతున్న దన్నారు. ఈ లక్ష్యంతోనే "తక్కువ ధరకు ఉత్తమ గ్రంథాలను" హెచ్చు మందికి అందుబాటు చేయడానికి దక్షిణభాషల పుస్తక సంస్థ స్థాపించబడడం హర్షణీయమని, ఈ పుస్తకాలలో హెచ్చు భాగం ఇండియాలోని పరిస్థితులను వివరించేవిగా వుండడ మనేది కూడా సముచితంగా వుందన్నారు. ఈ సంస్థ కార్యక్రమం ప్రశంసనీయంగాను, ఈ ప్రాంతంవారి అవసరాలను తీర్చేదిగాను కలదన్నారు కూడా. లాభ దృష్టిలేకుండానే, కేవలం ప్రజలకు లాభింపజేసే దృష్టితో పుస్తక ప్రచురణ చాలా ఉన్నతమైన, ఉత్తమమైన లక్ష్యంగా చెప వచ్చునన్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ శ్రీ గోవిందరాజులు నాయుడుగారు ప్రసంగిస్తూ అందుబాటైన ధరలకు ఉత్తమమైన గ్రంథాలను ప్రచురించవలసిన అవసరం ఎంతైనా కలదన్నారు. విద్యావంతులకు, సామాన్య ప్రజలకు మధ్య పెద్ద "అగాధం" కానవస్తున్న దన్నారు. బుక్ ట్రస్టువారు పెక్కు విషయాలపై ప్రాంతీయ భాషలలో పుస్తకాలు ప్రచురిస్తున్నా రన్నారు. ఇప్పుడున్న ముద్రణాయంత్రాలు ప్రచురణ సంస్థలతోనే ఈ పని యావత్తు జరుగుతున్నదని అంటూ పుస్తకాల విక్రయానికి ఏర్పాట్లు తగినంతగా లేవన్నారు. ఇందులో పోటీ అనేది అవసరమైనప్పటికీ, అందరికీ సంబంధించిన విషయాలలో సహకారానికి పూర్తి అవకాశాలు కలవన్నారు.

అంతర్జాతీయ విజ్ఞాన సమితి, అసిస్టెంటు డైరెక్టరు డాక్టర్ యం. ఎస్. ఆదిశయ్యగారు మాట్లాడుతూ ఒకవైపున చరిత్రకు, పవిత్రమైన మతాలకు సంబంధించిన గ్రంథాలు, మరొకవైపున వినోదానికి సంబధించిన పుస్తకాలు విశేషంగా ప్రచురించబడుతూ వుండగా, నిత జీవితానికి ఆచరణరీత్యా ఉపయోగించగల గ్రంథాల లోపం హెచ్చుగా కలదన్నారు. సృజనాత్మకమైన శక్తి కలిగినరచయితలు పెక్కు రకాల చిక్కులు అనుభవిస్తున్నారని, అలాంటివారందరికీ ఈ గోష్ఠిలో పాల్గొంటున్న ప్రచురణకర్తలు, ప్రచురణ సంస్థలు సహాయపడాలన్నారు. ప్రతి వ్యక్తి తన కొక గ్రంథాలయం, చిన్నదైనా వుండాలనే సంప్రదాయాన్ని పాటించనంతవరకు పుస్తకాల వ్యాపార మనేది అవసరమైన విధంగా జరగ దన్నారు. పుస్తకాల ప్రచురణ, పంపిణీ, వ్యాపారానికి సంబంధించిన విషయాలలో అందరూ సహకరించుకొని, అంతర్జాతీయ విజ్ఞాన సమితి సహాయాన్ని పొందాలన్నారు. పిల్లల పుస్తకాల ప్రచురణకు కూడా శ్రద్ధ చూపాలన్నారు.

# బుగ్గారం బై-ఎలెక్షన్

## కాంగ్రెసు, పి. డి. ఎఫ్. ల మధ్య సరాసరి పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 3—బుగ్గారం నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి జరగనున్న—బై ఎలెక్షన్‌లో కాంగ్రెసు, కమ్యూనిస్టుల ఆధ్వర్యాన గల పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ అభ్యర్థుల మధ్య సరాసరి పోటీ జరగగలదు. స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురూ తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కె. లక్ష్మీనరసింహారావు, పి.డి.ఎఫ్. అభ్యర్థిగా శ్రీ బద్దం ఎల్లారెడ్డిగార్లు పోటీ చేయగలరు.

ఈ బై—ఎలెక్షన్‌తో మార్చి 2 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

శ్రీ మోహనరెడ్డి (సోషలిస్టు)గారి ఎన్నికను ఎలెక్షన్ ట్రిబ్యునల్ రద్దుచేసిన కారణాన ఈ బై—ఎలెక్షన్ జరుగుతున్నది.

# ఎరువుల వాడకంలో గ్రామస్థులకు తర్ఫీదు

## వ్యవసాయ శాఖాధికారికి శ్రీకాకుళంజిల్లా సెమినార్ సూచన

శ్రీకాకుళం, జనవరి 30—శ్రీకాకుళంజిల్లా 3 వ సెమినార్ శ్రీకాకుళం కలెక్టరు ఆఫీసు ఆవరణలో జనవరి 28, 29 తేదీలలో జరిగినది. జిల్లా అడిషనల్ జడ్జి శ్రీ దేవత సుబ్బారావుగారు-జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కలెక్టరు-సెమినార్ చెయిర్మన్ శ్రీ వి. సుందరేశన్ అధ్యక్షతవహించారు. సెమినార్ కన్వీనరు—ప్లానింగు ఆఫీసరు శ్రీ ఎం. వి. సుబ్రహ్మణ్యం సెమినార్‌లో పాల్గొన్నవా రందరికీ స్వాగతమిచ్చారు. కలెక్టర్—సెమినార్ ముఖ్యోద్దేశములు ఆశయములను గురించి చెబుతూ రెండవ ప్లాను కృషి మీద ఆధారపడి వుంటుందనిచెప్పారు.

శ్రీమతి కోడూరు లీలావతిగారు మాట్లాడుతూ గ్రామీణ స్త్రీలను ముందుకు తీసుకురావాలని స్త్రీ సతిగా కంటే మాతగానే భారత దేశానికి ఖ్యాతి తీసుకొని వచ్చిందని—కాబట్టి గ్రామాలలో మహిళా ఉద్యమానికి హెచ్చు ప్రోత్సాహ మివ్వాలని చెప్పారు.

తర్వాత శ్రీయుతులు రొక్కం లక్ష్మీనరసింహం పి. సూర్యనారాయణ, ఎల్. ఎల్. దాసు, టి. వి. శివరావుగార్లు కూడా మాట్లాడారు.

జిల్లా ప్లానింగ్ ఆఫీసరు మిగతా కార్యక్రమము ఎలా పాల్గొని జరిపించాలో, ఏవిధంగా గ్రూపులుగా మారి ఎజెండాలో విషయాలు చర్చించాలో డెలిగేట్లకు చెప్పగా శ్రీయుతులు ఎల్. ఎల్. దాసు, పి. సూర్యనారాయణ, చౌదరి సత్యం, బుర్రా వెంకటేశ్వరరావు, జి. ఎల్. నాయుడు, జి. చంద్రశేఖరం, టి. పాపారావు ప్రభృతులు ఎజెండాలో నున్న విషయాలకు సవరణలు సూచించారు. వాటిలో ముఖ్యమైనవి:

విస్తారమైన పంటకు ఇన్సూరెన్సు విధానం, క్షామ పరిస్థితులను ఎదుర్కొనేందుకు మార్గములు, ఆయకట్టు దార్లకు ఇరిగేషన్‌పనులను కంట్రాక్టు యివ్వడం, అప్పు మంజూరు చేయడంలో ఆలస్యమును తొలగించడం, ప్లానింగ్ డెవలప్‌మెంటు కమిటీల సభ్యులు ఒకనెల రాబడి చిన్న పాదువు ఉద్యమం క్రింద పెట్టుబడి యివ్వడం, మోడల్ ఫారమ్ ఉత్తమ పద్ధతులలో నెలకొల్పడం, పంట పోయిన ప్రదేశాలు, కరువు నివారణకు పనులుకల్పించడం, సరసమైన ధరలకు బియ్యం షాపులు నెలకొల్పడం.

తర్వాత ఆరుగ్రూపులు ఏర్పడినవి ఒక్కొక్క గ్రూపునకు ఒక్కొక్కనాయకుడు, ఒక కార్యదర్శి కలరు. చర్చలు వారు జరిపారు.

జనవరి 29 వ తేదీన కలెక్టరు అధ్యక్షతను తిరిగి సెమినార్ డెలిగేట్లు సమావేశమై చర్చించి దిగువ తీర్మానములు ఆమోదించారు.

శ్రీయుతులు టి. ఎన్. గుప్త ప్రభృతులు వ్యవసాయ పురోగమనం గురించి చర్చించగా డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. సుబ్బారావుగారు ఎరువుల వృద్ధి పొందించడానికి యింకా గ్రామాలలో తగినంత సిబ్బందిని వేయాలి.

ఫారెస్టు ఆఫీసర్ శ్రీ రవణగారు "జిల్లా కొకమట్టిని శోధించే లేబొరేటరీ ఏర్పాటుచెయ్యాలి.

జిల్లా హెల్త్ ఆఫీసరు ప్రతి బ్లాకులోను ఒక మంచినీటి నుయ్యిని త్రవ్వి దానికి చేతి పంపు అమర్చడం అన్న సలహా కూడా పాటింపబడింది.

జిల్లా విద్యా శాఖాధికారికి కొత్త స్కూళ్ళ తెరవడం విషయంలో పూర్తి అధికారమివ్వాలి.

శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు (ఎం. పి.) మైన్స్ ఉన్న ప్రదేశాలలో లైసెన్సు వచ్చినపుడు దరఖాస్తుదారులు, పక్కారోడ్డు, ఒక స్కూలు, ఒక హాస్పిటల్ కట్టతానని వాగ్దానం చేసినపుడే లైసెన్సును జారీచేయాలి.

మొత్తంమీద సెమినార్ గ్రామాధికారుల కొన్ని సంస్థలకు ప్రాతినిధ్యం కలిగించాలని, డెవలప్‌మెంటు పనులక్రింద పంచాయతీలు మహత్తర కార్యాలు సాధించాలని ప్రతి సభ్యుడు ఒక గ్రామం ఎంచి దానిని ఆదర్శప్రాయంగా చేయడానికి కృషిచేయాలని, కలెక్టర్ పూర్తి అధికారాలిచ్చి, ఆర్థిక విషయములలో ఒకదాని క్రింద నున్న ధనం మరొకదానికి పిరయించి పనులు జరిపించడానికి వీలు కల్పించాలని చూచించారు.

చెయిర్మన్, కలెక్టరుగారు, సభ్యులు సహకారం అందించినందుకు వారికి కృతజ్ఞత తెలియపర్చారు.

వినోద ప్రదర్శనములు ఏర్పాటు చేయబడినవి.

# శ్రమలేకుండా ప్రభుత్వానికి సాయం

## నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కొనదగునని సూచన

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 1—స్త్రీల నేషనల్ సేవింగ్సు ఉద్యమ కేంద్ర సలహా సంస్థ సభ్యురాలు శ్రీమతి జి. కె. హెడా గారు నిన్న రాజమండ్రి మునిసిపల్ హాలులో జరిగిన సభలో మాట్లాడుతూ రెండవ పంచవర్ష ప్రణాళిక జయప్రదం చేసే నిమిత్తం నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రజలు ప్రభుత్వానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలోనే రాష్ట్ర సలహా సంస్థ ఉపాధ్యక్షురాలు శ్రీమతి పి. జి. హైమవతిగారు ఉపన్యసిస్తూ యింతవరకు తూర్పు గోదావరి జిల్లాలో 70 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టబడిందనీ యింకా 30 వేల రూపాయలు రాగల వని అంచనావేయబడిందనీ అన్నారు.

నిన్న శ్రీమతులు హెడా, హైమవతి గార్లు శ్రీమతి అద్దేపల్లి వివేకానంద దేవి (కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ తూర్పు గోదావరి బ్రాంచి అధ్యక్షురాలు) గారితో కలిసి హితకారిణి సమాజం తాలూకు మహిళా సముద్ధరణాలయాన్ని, స్త్రీ సంక్షేమ కేంద్రాన్ని, వెదుళ్లపల్లి ప్రసూతి వైద్యాలయాన్ని సందర్శించారు.

బెల్గామ్‌లో శనివారం నాడు స్పిరిట్ బుడ్డి ఒకటి పగిలిపోగా ఇద్దరు మరణించారు. నలుగురికి గాయాలు తగిలినవి.

# "కార్యదర్శి చేసిన ప్రతి పనికి బాధ్యత మంత్రిదే"

## పటేల్ తరపున శ్రీ మున్షీ వాదం

బొంబాయి, ఫిబ్రవరి 4—ముంద్రా కంపెనీల వాటాలను జీవిత భీమా కార్పొరేషన్ ఖరీదు చేయడంగురించి చాగ్లా కమిషన్ ఇక్కడ జరుపుతున్న విచారణలో ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ పటేల్ తరపున శ్రీ కె. యం. మున్షీ నేడు వాదన ప్రారంభించారు.

ఈ సందర్భంలో కార్యదర్శికి మంత్రికి మధ్య రాజ్యాంగచట్టరీత్యా గల సంబంధాన్ని వివరిస్తూ శ్రీ మున్షీ ఇలా అన్నారు:—

"నిజం చెప్పాలంటే ఇండియా ప్రభుత్వం వివిధ మంత్రిత్వశాఖల-కింద, చాలావరకు స్వతంత్రంగా పనిచేసే శాఖలుగా విభజించబడింది. ఏ మంత్రిత్వశాఖకు ఆ శాఖలో పూర్తి స్వాతంత్ర్యంవుంది. తన కిందవున్న ఉద్యోగుల చర్యలన్నింటికీ ఆ శాఖ మంత్రియే బాధ్యుడు. తన పేరుతో ఏమి జరుగుతున్నదీ మంత్రికి తెలియక పోయినప్పటికీ కూడా బాధ్యత ఆయనదే.

"అలా కాని పక్షంలో ఏ శాఖ కార్యదర్శి కూడా స్వతంత్రించి ఒక నిర్ణయాన్ని ఎన్నడో చేయడు. మంత్రి పార్లమెంట్‌లోగాని, లేదా పర్యటనలోగాని వున్నపుడు తనదే మిపోయిందని కార్యదర్శి చేతులు ముడుచుకొని కూర్చుంటాడా? అలా జరిగిననాడు ప్రభుత్వయంత్రాంగం స్తంభించి పోతుంది.

"కార్యదర్శి ప్రధానంగా మంత్రిపట్ల పూర్తి భక్తి విశ్వాసాలతో వ్యవహరించాలి. మంత్రుల విధానాలను, కోర్కెలను కార్యదర్శి అమలుజరిపి తీరాలనడం నిర్వివాదాంశం.

"మంత్రి, కార్యదర్శి పరస్పరం ఒకరితో ఒకరు చర్చించుకొంటూ వుంటారు. వారి సంబంధ బాంధవ్యాలు ఎంత సన్నిహితంగా వుండగలవంటే మంత్రి, భావాలను వ్యక్తం చేయగలస్థితిలో కార్యదర్శి వుండగలిగేటంత సన్నిహితంగా వుంటుంది ఒకవేళ మంత్రి లేనపుడు ఆయన తరపున వ్యవహరించేది కార్యదర్శియేగాని మరొకరుకారు. పార్లమెంటు సభ్యుడైన డిప్యూటీ మంత్రి కూడా ఈ విధానం ప్రకారం నడుచుకొన వలసిందే ఈ విషయాన్ని తన సాక్ష్యంతో ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి కూడా ఒప్పుకున్నారు. (సశేషం)

# సైప్రస్ విభజనకు మకారియోస్ విముఖత

## విభజన శాశ్వత సంఘర్షణలకు దారితీయవచ్చునని హెచ్చరిక

"(న్యూస్ క్రానికల్ తో" ఏర్పాటుద్వారా)

ఏథెన్స్, ఫిబ్రవరి 3—సైప్రస్ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం తన విధానాన్ని ప్రకటించదగు ఈ వారం ఆర్చిబిషప్ మకారియోస్ జీవితానికి సైప్రస్‌కు గడ్డు ఘట్టమనిచెప్పక తప్పదని జేమ్స్ కామెరాన్ వ్రాస్తున్నాడు.

తాను యిటీవలనే శ్రీ మకారియోస్‌ను కలుసుకొన్నాననీ, ఆయన సైప్రస్ భావిపట్ల తనకు యిప్పుడు ఆశాభావం లేదన్నాడనీ శ్రీ కామెరాన్ అన్నాడు.

ఈ విలేకరి ఇంకా ఇలా అన్నాడు:

"బ్రిటిష్ విదేశాంగ మంత్రి అంకారానుంచి విడుదల చెయ్యనున్న బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనలను గురించి శ్రీ మకారియోస్ నాతో అన్నదిది:

"బ్రిటిష్ ప్రభుత్వం యిప్పుడు పూర్తిగా టర్కీ అభిప్రాయానికే కట్టుబడిపోయింది. ఈ అభిప్రాయాన్ని కలిగించినది బ్రిటిష్ వారే. టర్కీలను సమాధానపరచడమే బ్రిటిష్ విధానానికి ప్రస్తుతంలో ప్రధాన లక్ష్యమైనట్లుకనిపిస్తుంది. సైప్రస్ విభజన తప్పదన్న మాటకే టర్కిష్ ప్రజలు పట్టుదలగా వున్నారు. అయితే విభజన అసంభవ విషయం సైప్రస్ అవిభాజ్యమైనది. రెండు జాతుల ప్రజలు కలిసి మెలిసి నివసించక తీరని పరిస్థితి. విభజన నాకు సమ్మతం కాదు అది శాశ్వత సంఘర్షణకే దారి తీయగలదు.

"సైప్రస్ గవర్నర్ సర్ హ్యూఫుట్‌ను నేను ఎప్పుడూ కలుసుకోలేదు. ఇదివరకు ఆయన సైప్రస్‌లోవున్నప్పుడు నే నక్కడ లేను. ఆయన మితవాది అని,సదభిప్రాయం కలవాడని విన్నాను. సైప్రస్‌కు నన్ను తిరిగి రప్పించడానికి ఆయన చేసిన ప్రయత్నాలు నెరవేరలేదు. నేను లేకుండా గ్రీక్ సైప్రియట్ ప్రజలు రాయబారాలకు యిష్టపడలేదు."

"టర్కీని నిజంగా ఒత్తిడి పెట్టగల దేశం ఒక్క అమెరికాయే. అయితే యిది అంత ఆవసరం కాదనే అమెరికా అభిప్రాయ పడుతూవుంది.

"సైప్రస్ విషయంలో టర్కీని ఒత్తిడి పెడితే అది తాటస్థ్య విధానాన్ని ఎన్నుకోవచ్చునని అమెరికా భయం. కాని రష్యా విషయంలో టర్కీ తటస్థంగా వుండజాలదు.

"పశ్చిమ ఆసియా విషయంలో వారు అనుసరిస్తున్న దంతా తప్పు విధాన మనే నా భావం. బాగ్దాద్ రక్షణ సంధి ద్వారా అరబ్ రాజ్యాలను బలపరచడానికి యత్నం జరిగింది కాని అది వారిని చీలదీసింది. అరబ్ రాజ్యాలకు ద్రవ్యం వాగ్దానం చెయ్యడం ద్వారా కమ్యూనిజాన్ని అరికట్టవచ్చునని వారు ఆశించారు కాని అది కమ్యూనిజానికి కొత్త ద్వారాలను తెరిచింది.

"క్రిందటి వారంలో మితవాదులైన ఏయోకా ఉద్యమంవారు వామపక్షపు ట్రేడ్‌యూనియనులతోను, కమ్యూనిస్టు రహస్యోద్యమాలతోను ఘర్షణకు తలపడ్డట్లు తోచింది. వారిరో వారు సామరస్యం పెంపొందించుకొని సమాధానపడకపోతే మోక్షం లేదని నేను మూడు రోజుల క్రితం ఒక విజ్ఞాపన చేశాను. ప్రస్తుతానికి తాము శాంతంగానే వుంటామని నాకు వాగ్దానంచేస్తూ వారు పెట్రోలు గాములు పంపారు."

సైప్రస్‌కు వెళ్ళడానికి న్యాయుతః అవకాశం లేని శ్రీ మకారియోస్ ఏథెన్స్‌లో తన వతినే ఒక హొటల్ గదిలో నివసిస్తున్నాడని కూడా జేమ్స్ కామెరాన్ పేర్కొన్నాడు.

# లక్ష్యం ఒక్కటే, విధానాలు వేరు కావచ్చు

## దేశాభ్యుదయ కృషిపై నావల్ తాతా వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 3—రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే ప్రజా సామాన్యాన్ని ఉత్సాహపరచదని, సాంఘిక న్యాయం చేకూరి జీవిత పరిస్థితులు కూడా మెరుగైనప్పుడే రాజకీయ స్వాతంత్ర్యం ఆనందోత్సాహాలను కలుగజేయగలదని వర్తక ప్రముఖులు గుర్తించినట్లు భారత వర్తక మండలి అధ్యక్షుడు శ్రీ నావల్ హెచ్. తాతా నే డిక్కడ ప్రధాని నెహ్రూకు హామీ యిచ్చాడు.

వర్తక మండలి రజతోత్సవంలో శ్రీ తాతా స్వాగతోపన్యాస మిస్తూ క్రమ పద్ధతిలో ఆర్థికాభ్యుదయం సాధిస్తూ త్వరితగతిని భారతదేశం ఆర్థిక రంగంలో అభ్యుదయం సాధించవలసిన ఆవశ్యకతను కూడా వర్తకులు గుర్తించారని అన్నాడు. ప్రభుత్వం లక్ష్యం, తమ లక్ష్యం ఒక్కటే అయినా దానిని సాధించడానికి ఒకే మార్గంఅనుసరిస్తున్నామని మాత్రం తాను చెప్పకొనడం లేదని అన్నాడు. వర్తకులు ప్రాధాన్య మిచ్చే విషయం, అనుసరించే విధానాలు ప్రభుత్వాల విధానాలకు ఒక్కొక్కప్పుడు కొంతవరకు భిన్నంగా వుండవచ్చు నన్నాడు.

నవ భారత నిర్మాణ మంతటి బృహత్ కార్యసాధనలోవున్న రాజకీయ నాయకుల లక్ష్యాలను, ఆశయాలను తాము గ్రహించి వున్నామని శ్రీ తాతా వాక్రుచ్చాడు.

జాతీయ భావం స్పందించినందువల్లనే 1907 లో ఈ వాణిజ్య మండలి నెలకొల్పబడిందంటూ స్వాతంత్ర్య సాధనకు ముందు, ఆర్థికాభ్యుదయం సాధించాలనే తలంపు భారతీయులలోను, ఆత్మ గౌరవం పెంపొందించుకోవాలనే భావన వర్తకులలోను కలగజేయడానికి ఈ సంస్థ కృషి చేసిందని శ్రీ తాతా వక్కాణించాడు.

వాణిజ్య విధానాలలోను, వాణిజ్య సంస్థల నిర్వహణలోను శిక్షణ నివ్వడానికి ఒక ప్రణాళికను అమలుపరిచేందుకు స్వర్ణోత్సవం సందర్భంగా తాము నిర్ణయించామని, ఇందుకు రతన్‌తాతా ట్రస్ట్ లక్ష రూపాయల విరాళాన్ని మంజూరు చేసిందని ఆయన ప్రకటించాడు.

ఆధునిక ఆర్థిక సమస్యల సమగ్ర పరిశీలనకు ప్రత్యేకంగా ఒక శాఖను ఏర్పాటు చేయడానికి కూడా మండలి నిర్ణయించింది.

మండలి కొత్త అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన శ్రీ గోపాల్‌దాస్ పి. కపాడియా వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైనది.

కేంద్ర వాణిజ్య పారిశ్రామికశాఖ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్, బొంబాయి మంత్రులు ఇంకా అనేకమంది పురప్రముఖులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

## ప్రెసిడెంట్ ప్రసాద్ సందేశం

భారత వర్తక మండలి స్వర్ణోత్సవం సందర్భంగా ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఒక సందేశం పంపుతూ, గత అర్ధశతాబ్దంలోను ఈ సంస్థ ఇండియాలో ఆర్థిక పారిశ్రామికాభ్యుదయానికి నిర్వహించిన కృషి గర్వనీయమైన దన్నారు.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో నాయకులకు ఈ సంస్థ చేసిన సహాయం తలచుకొంటే ఆనంద పరవశులు కాకమాన రంటూ స్వతంత్ర భారతంలో ఈ సంస్థ మునుపటికంటె కూడా ఘనమైన కృషిని నిర్వహించగలదనే ఆశాభావాన్ని రాజేన్‌బాబు వ్యక్తపరిచారు.

స్వర్ణోత్సవం శోభాయమానంగా జరగాలని కోరుతూ యింకా క్రింది ప్రముఖులు సందేశాలు పంపారు:

వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి పండిట్ పంత్, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, కేంద్ర విద్యామంత్రి ఆజాద్, యూనియన్ ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, పారిశ్రామికశాఖ మంత్రి శ్రీ మనూభాయ్‌షా, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—బెంగాలీ మార్కెట్టు, సుందర్‌నగర్ మార్కెట్టు, ఎంబాసిడర్ హోటలు ప్రాంతాలలో గత 6 నెలలలోను సంచార తపాలా కార్యాలయానికి పనిలేనందున ఫిబ్రవరి 3 వ తేదీ నుంచి ఆ ప్రాంతాలకు సంచార తపాలా కార్యాలయ సౌకర్యాలు రద్దు చేయబడతాయి.

# 'ఇక అంగ్ల భాషకు ప్రాధాన్య మివ్వరాదు'

## రాజమండ్రి సభలో శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ ప్రసంగం

రాజమహేంద్రవరం, జనవరి 30—"జాతీయ భాషగా హిందీయే గాక తెలుగు గాని, తమిళంగాని, మరే యితర దేశీయ భాషగాని వుండాలని తీర్మానించినా నాకు సంతోషమే. కాని, యింకా ఆంగ్లభాషను అధికారభాషగా వుంచాలన్న వారిదేశభక్తిని మాత్రం శంకించకతప్పదు" అని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ నిన్న రాజమండ్రి మునిసిపల్ స్టేడియంలో జరిగిన సభలో అన్నారు.

స్థానిక రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన యీ సభకు మాజీ మంత్రి శ్రీ ఏ. బి. నాగేశ్వరరావుగా రధ్యక్షత వహించారు.

సభా ప్రారంభానికి ముందు సంఘ సేవకుల విన్యాస కార్యక్రమం జరిగింది. అధ్యక్షులు నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ అన్ని రాజకీయ సంస్థలు కోరే అభ్యున్నతిని రాజకీయాలతో సంబంధంయాలేకుండా ఆర్. యస్. యస్. కోరుతున్నదనీ, రామరాజ్య స్థాపనకు ఇది కృషి చేస్తున్నదన్న విశ్వాసం తనకు కల్గినదనీ, అందువల్లనే ఈ సభకు అధ్యక్షత వహిస్తున్నాననీ చెప్పి ఆర్. యస్. యస్. సేవకుల కీయబడే శిక్షణ యన్. సి. సి. వంటిదని కూడా తాను భావిస్తున్నానన్నారు.

తర్వాత గోల్వాల్కర్ తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

"రాజకీయ సంస్థలు తాత్కాలికం. కాని, దేశం ప్రజలు శాశ్వతం. నేడు దేశ స్థితిగతులను పరిశీలిస్తే ఉన్నత వర్గాలలో సహితం అవినీతి పెచ్చుపెరిగి పోయింది. అంతేగాక ప్రజల ఆత్మవిశ్వాసాన్ని కూడా అణగద్రొక్కడానికి కుయత్నాలు సాగుతున్నాయి. మన నాయకులువిజాతీయ దృష్టితో ప్రవర్తిస్తుండడంవల్ల బ్రిటిష్‌వారు వెళ్లిపోయినా మనం స్వరాజ్య సుఖాన్ని అనుభవించలేక పోతున్నాము.

"ఇక మత విషయంలో చూస్తే హిందువులు తాము హిందువుల మనిపించుకొనడానికి కూడా నేడు సిగ్గుపడుతున్నారు. ఇది చాలా పొరపాటు. హిందూజాతిది ఆధ్యాత్మిక శక్తిపై ఆధారపడిన ధార్మిక జీవనం. వారి సాంఘిక కట్టుబాట్లలోను, ఆచార వ్యవహారాలలోను ఒక విశిష్టత వున్నది. వారి చాతుర్వర్ణ విధానానికి కూడా ప్రత్యేకత వున్నది. ఇలా విశిష్ట స్థానాన్ని ఆక్రమించినందువల్లనే హిందూమతం కాలచక్రపు విషమ పరీక్షలకు తట్టుకొని నిలబడింది. ప్రతివారూ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు ఒకే ఒక రాష్ట్ర భావంతో హిందూదేశాన్ని నిర్మించడానికి పాటుపడాలని నా కోరిక. ఆర్. యస్. యస్. యీ లక్ష్యాలతోనే కృషి సాగిస్తున్నది."

# ఉస్మానియా యూనివర్సిటీ

## వేతనాలు పెంచడానికి వైస్-ఛాన్సలర్ యోచనలు

హైదరాబాద్, జనవరి 29—ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగు కాలేజీ సిబ్బందికి కనీసం అఖిల భారత సాంకేతిక విద్యా సంఘం సిఫారసు చేసిన వేతనాలనైనా యివ్వడం వాంఛనీయం కాగలదని వైస్—ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డిగారు నిన్న సాయంకాలం యిక్కడ చెప్పారు.

కాలేజీ వార్షికోత్సవానికి ఆయన అధ్యక్షత వహిస్తూ విశ్వవిద్యాలయం స్వతంత్ర సంస్థ కనక, దానికింద వున్న ఇంజనీరింగు కాలేజీలో కొత్త వేతనాల స్కేలును ప్రవేశపెట్టడాన్ని గురించి యోచించవచ్చు నన్నారు. పి. డబ్ల్యు. డి. లో కంటె మంచి వేతనాలు వున్నప్పుడే, ఇంజనీరింగు అర్హతలు కలవారు యూనివర్సిటీలో పనిచేయగలరన్నారు. ఉపాధ్యాయుల, కార్మికుల వేతనాలు పెంచడానికిగాను యూనివర్సిటీ ఇతర త్రా ఖర్చులు పొదుపు చేయాలనే యోచనలు జరుగుతున్నట్టు వెల్లడించారు. వరంగల్లులో ఇంజనీరింగు కళాశాల స్థాపనకురాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణా ప్రజలు పూర్తిగా సహాయపడగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయుద్దీన్ అన్సారీ ప్రసంగిస్తూ యూనివర్సిటీని పెంపొందజేయడంలో వైస్—ఛాన్సలర్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఇండియా ప్రభుత్వం సహాయంతోపాటు కాలేజీలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య కూడా నూరునుంచి 240 వరకు పెరిగిందన్నారు. ఈ ఏడాది గనులకు సంబంధించిన ఇంజనీరింగు కోర్సును ప్రారంభించారని, వచ్చే ఏడాదికి టెలీ—కమ్యూనికేషన్స్ కోర్సు ప్రారంభించదలచామన్నారు.

కాలేజీ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ చంద్రకాంత్, కార్యదర్శి శ్రీ అబ్దుల్ జఫార్ కూడా వైస్—ఛాన్సలర్‌కు స్వాగతం చెబుతూ ప్రసంగించారు.

# శ్రీ సాంబమూర్తి

(1 వ పేజీ తరువాయి)

సభలో మొట్టమొదట ప్రతిపాదించినవారు శ్రీ బులుసు సాంబమూర్తిగారు. ప్రధానంగా ఆయన ప్రజా ప్రతినిధి. ఇతరులకంటె ఎక్కువగా శ్రీ సాంబమూర్తిగారు ఆంధ్రులలో రాజకీయ చైతన్యం కలిగించారు."

* * * *

మద్రాసు, ఫిబ్రవరి 3—శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాప సూచకంగా ఆంధ్ర మహిళా సభ, ఆంధ్ర మహిళా సభకు సంబంధించిన మహిళా విద్యాలయం, (మైలాపూర్), నాగేశ్వర శిశువిహార్ (నాగేశ్వరపురం), ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్ (శాంథోమ్), వర్కింగ్ హోం (అడయార్) ఈ రోజున మూసి వేయబడినవి.

శ్రీ సాంబమూర్తిగారు ఆంధ్ర మహిళా సభ స్థాపకులలో ఒకరు.

# ముంద్రా కంపెనీల షేర్ల బేరానికి మూల కారకుడు శ్రీ హెచ్. యం. పటేల్

## భీమా కార్పొరేషన్ తరఫున శ్రీ చౌధురి వాదన

## హడావుడిగా బేరం జరిగిపోయిన కారణాల వివరణ

(మన ప్రత్యేక విలేకరి) బొంబాయి, ఫిబ్రవరి 3—

భీమా కార్పొరేషన్ లాయరు శ్రీ సచిన్ చౌధురి నేడు చాగ్లా కమిషన్ ముందు వాదిస్తూ, ముంద్రా కంపెనీల షేర్ల బేరం జరగడానికి మూలకారకుడు ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ అని పేర్కొన్నారు.

ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి, ఆయన స్వభావంవల్ల, విద్యవల్లనూ, సివిల్ ఉద్యోగిగా పొందిన వల్లనూ, పథకాలను త్వరితంగా కార్యరూపంలో పెట్టడానికి ప్రయత్నిస్తూ, అందుకు సంబంధించిన అవరోధాలు ఇతరత్రా తలెత్తడానికి ఉన్న పడకపోవడమనే దాసిఎల్లనే ఈ షేర్ల బేరం ఇంత త్వరితంగా జరిగిపోయిందని కూడా శ్రీ చౌధురి వాదించారు.

జీవిత భీమా కార్పొరేషన్ "స్వతంత్ర" ప్రభుత్వం దాని వ్యవహారాలపట్ల శ్రద్ధ చూపి జోక్యం కలిగించుకుంటూ వుండడం సముచితమే, అని కూడా శ్రీ చౌదరి వాదిస్తూ, భీమా కార్పొరేషన్ పూర్తిగా స్వతంత్ర సంస్థ అని అటార్నీ జనరల్ వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని వ్యతిరేకించారు.

అయితే ఈ వాదనను శ్రీ చాగ్లా కాదన్నారు. భీమా కార్పొరేషన్ చట్టరీత్యా పూర్తి స్వాతంత్ర్యాన్ని కలిగివున్న దన్నారు. ఇంత హడావుడిగా ఈ షేర్ల బేరం జరిగిపోవలసిన అవసరం తనకు అర్థం కావడం లేదన్నారు. కలకత్తా షేర్ మార్కెట్‌లో క్లిష్ట పరిస్థితి ఏర్పడినదనే వాదనను, కమిషన్ ముందుకు వచ్చిన సాక్ష్యం కాదంటున్న దన్నారు.

ఏప్రిల్ 5 వ తేదీన జరిగిన ముంద్రా షేర్ల బేరంలో ప్రధాన సూత్రధారి శ్రీ పటేల్ అని కూడా శ్రీ చౌధురి వాదించారు. అయితే ఆయన భీమా కార్పొరేషన్ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే వ్యవహరించి వుండవచ్చుననీ, కాగా శ్రీ ముంద్రాకు సహాయపడడ మనేది సందర్భవశాత్తుగా సంభవించి వుండవచ్చు నన్నారు.

ఈ షేర్ల బేరానికి మూలకారణం తనకు వ్యక్తం కావడం లేదని కూడా శ్రీ చౌదరి చెబుతూ ఆర్థిక శాఖలోను, వాణిజ్య శాఖలోను వున్నవారు, బహుశా ఈ బేరంవల్ల ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు లాభిస్తుందని భావించి వుండవచ్చు నన్నారు. "ఈ వ్యవహారం యావత్తు శ్రీ పటేల్ తన చేతులలో వుంచుకున్నారు. అందుకు కారణాలు ఆయన చెప్పలేకపోతున్నారు. అయినప్పటికీ ఈ వ్యవహారం మాత్రం ఆయన ద్వారానే జరిగిన మాట నిజం" అని కూడా ఆయన వివరించారు.

శ్రీ పటేల్ చెప్పిన సాక్ష్యాన్నిబట్టి, దేశం ఆర్థిక వ్యవహారాలు చర్చించడానికి గాను రిజర్వు బ్యాంకిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముంద్రా షేర్ల బేరం చేయడ మనేది "మామూలు ప్రస్తావనగా" వచ్చినట్టు తెలుస్తున్నదని, అయితే అది ఆ సమావేశం చర్చనీయాంశాలలో లేదని, బహుశా ఆర్థికమంత్రి కూడా "మీరు ఈ వ్యవహారం చర్చించవచ్చును" అని చెప్పి వుండవచ్చునని అన్నారు.

పోతే కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ కామత్ శ్రీ ముంద్రా ప్రతిపాదనలను ప్రతిఘటించారని వానిమీద శ్రీ పటేల్ ఆయనకు నచ్చ చెప్ప ప్రయత్నించాలని, షేర్ మార్కెట్‌లో క్లిష్ట పరిస్థితి తొలగించాలనే లక్ష్యాన్ని ఇలా కూడా సాధించవచ్చునని శ్రీ పటేల్ వాదించినట్టు కనిపిస్తున్నందున, శ్రీ కామత్ అవివేకంగా వ్యవహరించిన దేమీ లేదన్నారు. ఆ సమయానికి బొంబాయిలో ఆర్థిక మంత్రి వుండడాన్ని కూడా ఈ సందర్భంలో వినియోగించుకొనడానికి శ్రీ పటేల్ ప్రయత్నించా రన్నారు. ఇక కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ యల్. ఎస్. వైద్యనాథన్, తనపై అధికారులుగా వున్న శ్రీ పటేల్, శ్రీ కామత్ గార్ల ఆదేశాలను కార్యరూపంలో పెట్టారని, ఈ వ్యవహారం చివర దశలో మాత్రమే శ్రీ వైద్యనాథన్‌ను పిలిపించి వున్నందున "ఇందులో నేనెందుకు జోక్యం కలిగించుకోవాలని" బహుశా ఆయన భావించి, తనకు పై అధికారులు ఇచ్చిన ఆదేశాన్ని అమలు జరిపి రన్నారు.

పోతే శ్రీ ముంద్రా భీమా కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ కామత్‌ను కాక, శ్రీ పటేల్‌ను మాత్రమే కలుసుకొనడంలో అర్థం కాని దంటూ ఏమీ లేదని, పూర్వంనుంచి ఆర్థిక శాఖ కార్యదర్శితోనే ఆయన వ్యవహరిస్తూ వచ్చారని కూడా విశదం చేశారు.

### శ్రీ పటేల్ బాధ్యతలు

శ్రీ సచిన్ చౌధురి తన వాదనలో ఇంకా ఇలా అన్నారు:

"శ్రీ పటేల్ 1957 మార్చిలో భీమా కార్పొరేషన్ చెయిర్మన్‌గా వున్నారు. అప్పుడు కార్పొరేషన్ సలహా సంఘం నిర్ణయాల ప్రకారం మార్కెట్‌లో షేర్లు కొనే విధానాలను అనుసరించడానికి ఆయన బాధ్యత వహించారు.

"శ్రీ ముంద్రా సంగతి శ్రీ పటేల్‌కు తెలియదనుకోరాదు. పూర్తిగా తెలుసు. అయితే మార్కెట్‌లో షేర్లు కొనడమనే దానికి ఒకవ్యక్తి చెడ్డవా డనేది ప్రతిబంధక కారాదని ఆయన భావించి వుండవచ్చు. అందువల్లనే షేర్లు కొనడం సక్రమమని తలంచి వుండవచ్చు. షేర్లు కొనడంలో ఆయన కంపెనీల మంచి చెడ్డలను పరిగణించారు కూడా.

"ఏప్రిల్ 5 వ తేదీన జెస్సప్స్ కంపెనీల షేర్లు 5,000 కొనడం కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వైద్యనాథన్ ద్వారా జరిగింది. శ్రీ ముంద్రా ఈ సందర్భంలో శ్రీ వైద్యనాథన్‌ను కలుసుకున్నారు. ఈ షేర్లు కొనమని ట్రంక్ టెలిఫోన్ ద్వారా శ్రీ పటేల్‌నుంచి తనకు వర్తమానం వచ్చినట్టు శ్రీ వైద్యనాథన్ సాక్ష్యంలో చెప్పారు. శ్రీ ముంద్రా ప్రతినిధిగా న్యూఢిల్లీలో శ్రీ సోధని, బహుశా శ్రీ పటేల్‌ను కలుసుకొని, ఈ షేర్లు కొనవలసిందిగా శ్రీ వైద్యనాథన్‌ను టెలిఫోన్ చేయమని, శ్రీ పటేల్‌ను కోరివుండవచ్చు ననిపిస్తున్నది. మొత్తంమీద ఈ ఏర్పాట్లన్నీ శ్రీ పటేల్ ద్వారా జరిగాయి.

"ఇందులో కొంత తొందరపాటు, హడావిడి కనిపిస్తున్నది. ఎందువల్ల? దీనికి మూల కారణమేమిటి? నే నెవ్వరికీ దురుద్దేశ్యాలను అంటగట్ట దలచడం లేదు. ఏమైనప్పటికీ, శ్రీ పటేలుకు ఒక ఆలోచన తట్టితే, దానిని వెంటనే వ్యవధి నివ్వకుండా ఆచరణలో పెట్టగలడని దీనివల్ల కనిపిస్తున్నది. శ్రీ పటేల్ ఉన్నత విద్యావంతుడు. చక్కని శిక్షణ, అనుభవం కలవాడు. ఒక్క విషయాన్ని గురించి సంతృప్తి కలిగినపుడు, ఆ వెంటనే ఆయన దాని కార్యాచరణకు ప్రారంభిస్తాడు.

చాగ్లా: ఆ సమయంలో మార్కెట్ లో వత్తిడి అనే సమస్యే కనిపించడం లేదు.

చౌధురి: శ్రీ పటేల్ తానుగా శ్రీ వైద్యనాథన్ ద్వారా కార్పొరేషన్ తరఫున బేరం జరిపించారు. ఆయన చెప్పారు తా నెవ్వరికీ అన్యాయం చేయ తలపెట్టలేదని. ఏప్రిల్ అయిదవ తేదీన జరిగిన బేరంలో పై చేయి శ్రీ పటేల్‌ది అనేది కనిపిస్తున్నది. అయితే ఇందుకు మూల కారణం, ఇలా వ్యవహరింపజేస్తున్న శక్తి ఎక్కడిదన్నదే నాకూ తెలియకుండా వుంది.

చాగ్లా: అది భీమా కార్పొరేషన్‌నుంచి మాత్రం రాలేదు.

చౌధురి: ఆ మాట నిజం. మూల కారణం తెలుసుకొనడ మనేది నా బాధ్యత కాదు. నే నలా చేయలేను కూడా. అయితే ఈ వ్యవహారాన్ని జరిపించినవాడు, ఈ బేరానికి సూత్రధారుడు ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి అనే మాట నిజం. ఆయనకు గల పూర్తి అనుభవాన్ని బట్టి, తాను చేస్తున్న పనివల్ల దేశానికి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు, భీమా కార్పొరేషన్‌కు లాభిస్తుందని బహుశా ఆయన నమ్మి వుండవచ్చు. ముంద్రా కంపెనీలలో రెండు, జెస్సప్స్, రిచర్డ్సన్ క్రూడాస్‌లు, ఇండియా ప్రభుత్వం తరఫున భిలాయ్, రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీలకు, రైల్వేలకు పెక్కు కంట్రాక్టు పనులు చేస్తున్నాయి.

చాగ్లా: ఈ వ్యవహారానికి మూలశక్తిని చట్ట నిబంధనల ప్రకారమే వినియోగింపజేయడానికి చిక్కులు ఏమి వున్నాయి.

చౌధురి: భీమా కార్పొరేషన్ అనుమతి లేదా, సలహాతో ఈ లక్ష్యం నెరవేరితే భీమా కార్పొరేషన్ చట్టంలోని 21 వ సెక్షన్ ప్రకారం వ్రాత మూలకమైన ఆదేశం అవసరం లేదు.

చాగ్లా: భీమా కార్పొరేషన్‌వారు విశేషించవచ్చునే కాని, దానికి చట్టరీత్యావున్న హక్కులను వదులుకొనరాదు. అది సొంత యోచనలు చేయాలి.

చౌధురి: కార్పొరేషన్ తన వ్యవహారాలలో సలహా తీసుకొనే హక్కును కలిగివుంది. ఈ విషయంలో శ్రీ పటేల్‌కు పూర్తి అనుభవం వుంది. రిజర్వు బ్యాంకినుంచి వచ్చే సమాచారం ఆయనకు తెలుసు. షేర్ మార్కెట్టు పరిస్థితి ఆయనకు అవగాహనమే. కనక అలాంటి శ్రీ పటేల్‌తో భీమా కార్పొరేషన్ భేదించలేదు కనక అది సొంత ఆలోచనలు చేయలేదని చెప్పడానికి వీలుపడదు.

చాగ్లా: దేశ శ్రేయస్సును శ్రీ ముంద్రా శ్రేయస్సును ఒక్కటిగా పరిగణిస్తారా?

చౌధురి: శ్రీ ముంద్రా కేవలం సందర్భవశాత్తుగా వున్నవారే.

చాగ్లా: మీ వాదన ధోరణి చూస్తే శ్రీ పటేల్‌ను కీర్తిస్తున్నారు. కార్పొరేషన్ బాధ్యతలు తప్పించ జూస్తున్నారు.

చౌధురి: ఈ వ్యాపారానికి మూల శక్తిని మీరు తెలుసుకొనడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ మూలశక్తి ఎక్కడినుంచి వచ్చిందో వివరించడానికి నేను ప్రయత్నిస్తున్నాను. ఈ బేరానికి సంబంధించిన వివరాలు, అంటే సలహా సంఘాన్ని సంప్రతించడం వంటివానిని చేయడానికి శ్రీ పటేల్‌కు వ్యవధి లేకపోయింది. ఆయన ఆ వెంటనే విదేశ పర్యటనకు వెళ్ళారు.

చాగ్లా: ఐ. సి. ఎస్. వారు చాలా ప్రముఖులే కాని, ప్రజాస్వామ్యానికి సంబంధించిన వ్యవహారాలు వారికి అలవాటు లేవని మీరు చూపించ దలచుకున్నారా?

చౌధురి: బహుశా శ్రీ పటేల్, ఈ ప్రతిపాదనను భీమా కార్పొరేషన్‌వారు, దానినిధుల సలహా సంఘంవారు ఆమోదించగలరనే భావించి వుండవచ్చు.

### శ్రీ చతుర్వేది పాత్ర

"ఇక జూన్ నెలలో జరిగిన షేర్ల బేరంలో కలకత్తా మార్కెట్ పరిస్థితిని గురించి స్టాక్ ఎక్స్చేంజి ప్రెసిడెంట్‌గా తనకు, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ పటేల్‌కు, రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ అయ్యంగార్‌కు మధ్య సమాలోచనలు జరిగినట్టే గుర్తున్నదని శ్రీ చతుర్వేది తన సాక్ష్యంలో చెప్పారు. అప్పటికి ముంద్రా కంపెనీల షేర్లు అనేకం బ్రోకర్ల చేతులలో వున్నందున కలకత్తా మార్కెట్‌లో చిక్కులు ఏర్పడ్డాయి."

శ్రీ చాగ్లా: భీమా కార్పొరేషన్‌వారు షేర్లు కొనాలని తాను సలహా చెప్పలేదని శ్రీ చతుర్వేది చెబుతున్నారు.

శ్రీ చౌధురి: శ్రీ ముంద్రా తన సాక్ష్యంలో తాను కొన్ని టిక్కెట్లమీద శ్రీ చతుర్వేది బొంబాయికి వచ్చినట్టుగా చెప్పారు. తన కంపెనీల షేర్లకు ఒక హోల్డింగ్ కంపెనీని పెట్టమని కూడా శ్రీ చతుర్వేది సూచించినట్టు, అయితే, శ్రీ ముంద్రా అందుకు కొంత విభిన్నమైన ప్రతిపాదనలు శ్రీ పటేల్‌కు సమర్పించినట్టు చెప్పబడింది. ముంద్రా కంపెనీల నిర్వహణాను భీమా కార్పొరేషన్ స్వీకరించాలని కూడా శ్రీ చతుర్వేది సూచించి వున్నారు. కనక ఎప్పుడో ఒకప్పుడు షేర్ మార్కెట్ పడుదుడుకులు అలా వదిలి శ్రీ ముంద్రా తన చిక్కులను గురించి శ్రీ చతుర్వేదితో మాట్లాడి వున్నారా లేదా అన్న ప్రశ్న ఉక లేదు.

"జూన్ 33 వ తేదీన కూడా శ్రీ చతుర్వేది బొంబాయిలో వున్నాడు. ఆయనే శ్రీ పటేల్‌ను కలుసుకోవలసిందిగా శ్రీ ముంద్రాకు సలహా చెప్పినట్టు కనిపిస్తున్నది. మార్కెట్‌లో క్లిష్ట పరిస్థితి కలదన్న వదంతి కూడా వుంది. అదీకాక శ్రీ ముంద్రా నరాసరిని శ్రీ పటేల్‌తో వ్యవహరించా దన్నా అసహజ మేమీ లేదు. అయితే శ్రీ పటేల్ ఎందువల్ల శ్రీ ముంద్రాను శ్రీ కామత్ దగ్గరకు పంపించలేదో నాకూ ఆశ్చర్యంగానే వుంది.

"శ్రీ కామత్ భీమా కార్పొరేషన్ చెయిర్మన్. ఆ కార్పొరేషన్ చట్టరీత్యా స్వతంత్ర సంస్థ. అయినప్పటికీ, ఈ వ్యవహారంలో వ్యక్తిత్వం, పలుకుబడి అనేది ప్రముఖ పాత్ర వహించింది. దేశంలోని ఆర్థిక సంస్థ లన్నింటిని శ్రీ పటేల్ అజ్మాయిషీగా చూస్తూవుంటారు. పైగా ఆయనలో ఆత్మవిశ్వాసం హెచ్చు. కనకనే ఆయనే సొంతంగా ఈ నిర్ణయం చేసుకొనడం సముచితమని తలంచి వుండవచ్చు.

"పోతే శ్రీ పటేల్ శ్రీ ముంద్రాను శ్రీ కామత్ దగ్గరకు పంపించకపోగా, ఆయా ప్రతిపాదనలను ఒక లేఖగా తనకే వ్రాయమని ఎందువల చెప్పవలసి వచ్చిందో కూడా నాకు అర్థం కావడం లేదు."

### పాప అప్పగింత

శ్రీ పటేల్ సాక్ష్యాన్ని ఉదహరిస్తూ శ్రీ చౌధురి ఇలా అన్నారు:

"ఈ విషయాన్ని వివరించవలసినదిగా కోరబడినపుడు శ్రీ పటేల్ తన సాక్ష్యంలో "ఎందుకు వ్రాయమన్నానో చెప్పలేను గాని శ్రీ ముంద్రాను నాకే వ్రాయమని చెప్పాను" అని పేర్కొన్నారు. అంటే తాళం చెవిని ఆయన తన దగ్గరనే వుంచుకొన్నా రన్నమాట. శ్రీ కామత్‌కు అప్పగించలేదు. పాప—కార్పొరేషన్ స్వాతంత్ర్యానికే అనుభవంలేని వ్యక్తికే అప్పగించబడింది."

శ్రీ చాగ్లా: ఆ పాపకు శ్రీ ముంద్రాయే ఆహారం పెడతా నన్నారు.

శ్రీ చౌధురి రిజర్వు బ్యాంకిలో జూన్ 22 వ తేదీని జరిగిన సమావేశాన్ని గురించి ఇలా పేర్కొన్నారు.

"ఆ సమావేశంలో పెట్టుబడులను గురించి చర్చించబడింది. సమావేశానంతరం ముంద్రా వ్యవహారాన్ని గురించి ఏదో మొత్తంమీదనే చర్చించబడింది. భీమా కార్పొరేషన్ కొన్ని షేర్లు కొనదలచినట్లు కాకతాళీయంగా ఉదహరించబడింది. ఆ వ్యవహారాన్ని చూడవలసిందని మంత్రి శ్రీ పటేల్‌కు చెప్పారు.

"ఆ తర్వాత శ్రీ పటేల్ శ్రీ కామత్‌ను ఒక సమావేశానికి రమ్మన్నారు. శ్రీ భట్టాచార్యకూడా ఆ సమావేశానికి హాజరైనాడు. శ్రీ కామత్ తన సాక్ష్యంలో అది ఒక పెద్ద ఉత్తరువు అని పేర్కొన్నాడు. మంత్రి బొంబాయికి వచ్చివుండడమే తాను తొందరగా వ్యవహరించడానికి కారణమని శ్రీ పటేల్ తన సాక్ష్యంలో వివరించారు. అప్పటికే ఒక విధంగా తానే ఆ నిర్ణయం చేశానంటూ ఆ బాధ్యతను శ్రీ పటేల్ వహించారు.

"ఇది కేవలం పెట్టుబడి సమస్య మాత్రమే అయివుంటే సక్రమ మార్గంలోనే ఎందుకు వ్యవహరించకూడదు? దీని అంతర్యం మరేదో అయివుండాలి" అన్నారు శ్రీ చాగ్లా.

కార్పొరేషన్ వ్యవహారాల నిర్వహణలో శ్రీ కామత్ శ్రీ పటేల్ విజ్ఞతపైన, మార్గదర్శకత్వంపైన ఆధారపడ్డారనీ, శ్రీ పటేల్‌కు వ్యతిరేకంగా అసమర్థనీయమైన దేదీ తాను చెప్పబోవడం లేదనీ శ్రీ చౌదరి అన్నారు.

"మనిషి నైజంతో నిమిత్తం లేదు. అవి మంచి షేర్లేనా కావా అన్నదే సమస్య. శ్రీ కామత్ శ్రీ పటేల్‌ను ప్రతిఘటిస్తున్నప్పటికీ చివరకు కామత్ శ్రీ పటేల్‌ను విశ్వసించారు" అని శ్రీ చౌదరి అన్నారు.

శ్రీ చాగ్లా: అయితే, కార్పొరేషన్ చెయిర్మన్‌గా శ్రీ కామత్ ఆ సలహా మంచిదో, కాదో తాను స్వయంగా యోచించుకొని తృప్తిపొందాలి. ఆయన అది చెయ్య లేదు.

శ్రీ చౌధురి జవాబిస్తూ శ్రీ కామత్ శ్రీ పటేల్‌పై ఆధారపడి తన విధులను నిర్వహిస్తూ వచ్చా రన్నాడు. ఆయన ఎవరిమీద ఆధారపడ్డారో ఆయన అన్ని విషయాలు బాగా తెలిసినవారని కూడా శ్రీ చౌధురి అన్నాడు.

శ్రీ చాగ్లా: అయితే, పెట్టుబడుల సలహా సంఘంతో సంప్రతించవలసిన బాధ్యతలేదా? మీరు ఆ విషయాన్ని గురించి యోచించారా?

శ్రీ పటేల్, మంత్రి ఇచ్చిన సాక్ష్యాన్ని శ్రీ చౌధురి పరిశీలించడానికి పూనుకొనగా శ్రీ పటేల్ సాక్ష్యంలోను మంత్రి సాక్ష్యంలోను గల లోపాల మూలంగా కార్పొరేషన్‌కు నష్టం కలగని పరిస్థితినే ఆయన వివరించాలని శ్రీ చాగ్లా అన్నాడు.

ఈ సమయంలో అటార్నీ—జనరల్ శ్రీ చౌధురి మంత్రి తరఫున వాదిస్తున్నారా అని ప్రశ్నించగా తనకు ఆ మేరకు ఆదేశాలు ఏవీ లేవని శ్రీ చౌదరి జవాబిచ్చినట్లు వినిపించింది.

శ్రీ చౌధురికి సంబంధించినంతవరకు కమిషన్‌కు పెట్టుబడి మంచిదో కాదో చెప్పడమే పని అని శ్రీ చాగ్లా అన్నారు.

ఆ షేర్లు కొనడంలోని ఔచితిపై తన అభిప్రాయాన్ని వివరించడానికి శ్రీ చౌధురి ఉపక్రమించి, షేర్ల రేటు దృష్ట్యాగాక దీర్ఘకాలిక వ్యాపార సరళిలో అవి మంచి షేర్లో కావో యోచించవలసి వున్న దన్నాడు.

మంచి షేర్లకు మార్కెట్‌లో కొరవ ఏర్పడ్డదా అని శ్రీ చాగ్లా అడిగారు. మంచి షేర్ల కొరవ సమస్య లేదని శ్రీ చౌధురి జవాబిచ్చారు. భారీ పెట్టుబడులకు కార్పొరేషన్‌కు గల అవకాశాల దృష్ట్యానే ఈ షేర్లు కొనడం మంచి దనే అభిప్రాయం కలిగివుండవచ్చు నన్నారు.

జెస్సప్స్, ఏంజిలో బదర్స్, స్మిత్ స్టానిస్ట్రీట్ షేర్లు మంచివని ఏకగ్రీవంగా అంగీకరించబడ్డదనీ, రిచర్డ్సన్ అండ్ క్రూడాస్ షేర్ల విషయంలో భిన్నాభిప్రాయం వెలువరించబడ్డదనీ, ఆ కంపెనీ పంచిపెడుతున్న లాభాల దృష్ట్యాను, దీర్ఘకాలిక పెట్టుబడి దృష్ట్యాను దాని షేర్లు కొనడం కూడా యుక్తమేననీ శ్రీ చౌధురి విశదీకరించారు. ఆస్లర్ ఎలెక్ట్రిక్ కంపెనీ షేర్ల విషయంలో అది కొత్త ఇంజనీరింగ్ కంపెనీ అని శ్రీ వైద్యనాథన్ చెప్పారని శ్రీ చౌధురి పేర్కొన్నారు.

కమిషన్ ఫలహారాలకై చర్చ నిలిపింది.

### చెడ్డషేర్లు కావు

మధ్యాహ్నం తన వాదం కొనసాగిస్తూ, జూన్ 24 వ తేదీ బేరం విషయమై తాను లెక్కలు వేశాననీ, 1,24,00,000 పైన నూటికి 6.20 వంతున కిట్టుబడి కాగలదని తేలిందనీ ఈ లెక్కలో మంచి షేర్లు, చెడ్డ షేర్లు కూడా కలిసినవని అవి చెడ్డ షేర్లు కావనీ—అయితే అవి ఉపయుక్తం కాని షేర్లు అని చెప్పవచ్చుననీ శ్రీ చౌధురి అన్నారు.

శ్రీ చౌధురి వాదంలో సహేతుకంగా కనిపించని విషయాలు రెండు కలవని శ్రీ చాగ్లా అన్నారు. "బి. ఐ. సి., అస్లర్‌ల షేర్లు కొనివుండకపోతే ఇంకా ఎక్కువ లాభం కిట్టుబడి అయివుండేది. మీరు వాటిని తక్కువ రేటుకు కొన్నామంటున్నారు. కాని మార్కెట్ రేటుకంటె హెచ్చుధర యిచ్చారు. మంచి షేర్లు అయివుంటే ధర ఎక్కువగా వుండాలి గాని తక్కువగా వుండదు కదా!" అని శ్రీ చాగ్లా అన్నారు.

శ్రీ చౌధురి: కొనుగోలుదారుల దృక్పథాన్ని బట్టి మీరు దీనిని గమనించవద్దు. ఇది మొత్తంగా జరిగిన బేరం. మంచి షేర్లకు గరిష్ఠ ధరలు, చెడ్డ షేర్లకు తక్కువ ధరలూను మంచి షేర్లు, చెడ్డ షేర్లు కూడా కలిపిబేరం చెయ్యబడ్డాయి. కార్పొరేషన్ కేవలం జెస్సప్స్, స్మిత్ స్టానిస్ట్రీట్, ఏంజెలోస్‌ల షేర్లే ఖరీదు చేసివుంటే డబ్బు తక్కువే అయివుండేది. శ్రీ ముంద్రా షేర్లు అమ్మి వుండేవాడు కాడు నాకు ఈ బేరంపట్ల ఆసక్తి లేదనే వాడు.

శ్రీ చాగ్లా: ఆ షేర్లు కొనకుండావుంటే మిన్ను విరిగి పడిపోయి వుండేది కాదు.

శ్రీ చౌధురి: మిన్ను విరిగి మీదపడి వుండేది కాదు. ఆ మాట నిజం.

శ్రీ చాగ్లా: శ్రీ ముంద్రా చిక్కులు తీరడం పట్ల మీకు ఆసక్తి వుంది. గిరాకీ లేని ఈ షేర్లు మార్కెట్‌లో లేకుండా చెయ్యాలనే మీరు అనుకొన్నారు. బి. ఐ. సి. షేర్లు, రిచర్డ్సన్ అండ్ క్రూడాస్ షేర్లు శ్రుతిమయ్యేవని ప్రజలకు తెలుసు. వాటి జోలికి వారు పోరు.

శ్రీ చౌధురి: ఆ షేర్లు కూడా మార్కెట్‌లో అమ్మబడుతున్నాయి. సాక్ష్యం ఇచ్చిన అరడజను మంది బ్రోకర్లే కాక మార్కెట్‌లో ఇంకా చాలా మంది వున్నారు.

శ్రీ చాగ్లా: నా ఎదటవున్న సాక్ష్యాన్నిబట్టే చెబుతున్నాను.

శ్రీ చౌధురి: ఇది న్యాయ స్థానం కాదు. విచారణచేసే కమిషన్.

శ్రీ చాగ్లా: మీరు ఎవరి సాక్ష్యమైనా కోరదలచుకొంటే నేను పిలిపిస్తానని సూచించాను. మీరు వాని కేమీ సూచన చెయ్యలేదు. నన్ను నెపుపెట్టవద్దు.

శ్రీ చౌధురి: సాక్షులను పిలిపించకపోవడం లోపం నాదే.

శ్రీ చాగ్లా: శ్రీ పటేల్ శ్రీ ముంద్రాను గురించి వివరించివుంటే శ్రీ కామత్ ఆ షేర్లు కొనివుండేవాడు కాదు. అది చాలా ముఖ్యమైనది.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన జానపద నృత్యాలలో పాల్గొన్న కళాకారులకు ప్రధాని నెహ్రూ ఇటీవల తన ఇంటిలో సమ్మానం చేసినపుడు జానపద నర్తకుల దుస్తులు ధరించిన ప్రధాని నెహ్రూకు బొంబాయి నర్తకుడు "తిప్రీ"ని (నృత్యంలో ఉపయోగించే కోలాటపు కర్రల జతను) బహూకరించాడు

పార్లమెంటులో ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనల్ని బట్టి మంచి షేర్లు ఖరీదు చెయ్యడమే కార్పొరేషన్ విధానమని తేలింది. అయితే కార్పొరేషన్ ఆ విధానాన్ని అనుసరించలేదు.

శ్రీ చౌధురి: కార్పొరేషన్ మంచి షేర్లు కోసాక.

శ్రీ చాగ్లా: శ్రీ పటేల్ అనుసరించిన విధానమదే.

శ్రీ చౌధురి: ఆ షేర్లు నేను కొని, ఏమిలేమి జరుగుతుందో అనే యోచన లేకుండా వాటిని అట్టే పెట్టుకొన్నారు.

శ్రీ చాగ్లా: ఆ బేరం జరిగిన తేదీలలో శ్రీ ముంద్రా సంగతి తెలిసివుండి చేసిన ఈ పెట్టుబడి సమర్థనీయం కాగలదా? (నవ్వు)

శ్రీ చౌధురి: శ్రీ కామత్ ఈ రంగానికి కొత్త. ఆయన దేశంలో లేరు. ఆయన ఉద్యోగంలో చేరగానే సంస్థ ఏర్పాటు విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించారు. కాని పెట్టుబడుల విషయంలో కాదు. పెట్టుబడుల విషయం ముఖ్యంగా చూడవలసినది శ్రీ వైద్యనాథన్. శ్రీ కామత్ చైర్మన్ పదవి స్వీకరించినపుడు కార్పొరేషన్ నుంచి వెళ్ళిపోయిన శ్రీ పటేల్ అప్పటి మార్కెట్ రేటునుబట్టి షేర్లు కొనాలనే ప్రతిపాదన ఆయన ముందు వుంచబడ్డది.

శ్రీ చాగ్లా: రేట్లు పరిశీలించకుండా 1,24,00,000 రూపాయలు పెట్టుబడి పెట్టడం మీకు ఆశ్చర్యం కలిగించడం లేదా? ప్రపంచంలో ఏ వ్యాపారస్థుడూ కూడా చెయ్యని బేరాన్ని ఎలా సమర్థిస్తారు?

శ్రీ చౌధురి: కార్పొరేషన్ శాయశక్తులా వక్రమంగానే వ్యవహరిస్తూ వుంది. (నవ్వు)

శ్రీ చాగ్లా: తాను శ్రీ కామత్ అభిప్రాయాన్ని గ్రహించానని, శ్రీ చౌధురి అంతకుమించి దానికి అర్థం చెప్పవలసిన పనిలేదని అన్నారు.

శ్రీ చౌధురి: శ్రీ వైద్యనాథన్ రేట్లు సరిచూచాడు.

"ఆయన రేట్లే సరియైన రేట్లా? మార్కెట్ రేట్లు అవేనా?" అని శ్రీ చాగ్లా అడిగారు.

కార్పొరేషన్ అవి మంచి రేట్లో, ఏదో నిర్ణయించుకొనడానికి ఇంకా ఉత్తమ ఏర్పాట్లను అనుసరించి వుండవలసిన మాట నిజమేనని శ్రీ చౌధురి ఒప్పుకొన్నారు.

శ్రీ చాగ్లా: కనీసంలో అంతకుముందు వారం రేట్లు గమనించి ఒకవేళ అవి హెచ్చివుంటే దీనికి కారణం శ్రీ ముంద్రాను అడిగి వుండవలసింది.

శ్రీ చౌధురి: అదే శ్రీ వైద్యనాథన్ చేశారు. శ్రీ కామత్ కాదు.

శ్రీ చాగ్లా: ఆ రోజునవున్న రేటు విషయంలో కొంత అగమ్య పరిస్థితి ఏర్పడివుంది.

శ్రీ చౌధురి: కొన్ని షేర్ల ధరలు బ్రోకర్ల నుంచి టెలిఫోన్‌లో సేకరించబడ్డాయి. కొన్ని బొంబాయిలో "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక టెలిప్రింటర్‌నుంచి సేకరించబడ్డాయి. ఆ రోజునవున్న రేటునే ఇవ్వడానికి కార్పొరేషన్ అంగీకరించింది. కాని ఆ రోజున ఏ టైములో వున్న రేటూ చెప్పలేదు. కాగా క్లోజింగ్ టైము వున్న రేటే తీసుకోబడింది.

చాగ్లా: టెలిప్రింటరునుంచి శ్రీ ముంద్రా సేకరించిన రేటే మీరు ఇస్తున్నారు. అవునా?

శ్రీ చౌధురి: కొన్నింటికి.

శ్రీ చాగ్లా: శ్రీ కామత్, వైద్యనాథన్‌ల బాధ్యత ఏమిటి?

శ్రీ చౌధురి: శ్రీ కామత్‌కు కొత్త. శ్రీ వైద్యనాథన్‌ను మొదటి రెండు సమావేశాలకు పిలవలేదు. శ్రీ వైద్యనాథన్‌కు తప్పు చివరి క్షణంలో పిలిచి ఈ సంగతి తెలియజేయడం కష్టంగా తోచింది. దీనితో "జోక్యం పెట్టుకోడానికి నేనెవర్ని?" అనే అభిప్రాయం ఆయనకు కలిగింది.

శ్రీ చాగ్లా: అయితే శ్రీ పటేల్ చెప్పడం—శ్రీ కామత్ చెయ్యడం జరిగిం దన్నమాట.

శ్రీ చౌధురి: శ్రీ వైద్యనాథన్‌కు సంబంధించినంతవరకు అది వేరే సంగతి. ఈ వ్యవహారం చివరి మెట్టు చేరిన తర్వాతనే దీనిని జరిపించవలసినదిగా తనకు ఉత్తరువు చెయ్యబడినట్లు శ్రీ వైద్యనాథన్ భావించారు. వ్యవహారమంతా

(మిగతా 8 వ పేజీలో)

## ముంద్రాపై క్రిమినల్ కేసు

### కలకత్తాలో విచారణ ప్రారంభం

కలకత్తా, ఫిబ్రవరి 3—పశ్చిమ బెంగాల్ కంపెనీల రిజిస్ట్రారు చేసిన ఫిర్యాదుపై జెస్సప్స్ కంపెనీ డైరెక్టర్లు అయిదుగురు కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో విచారించబడుతున్నారు.

జెస్సప్స్ కంపెనీ చెయిర్మన్ శ్రీ హరిదాస్ ముంద్రా మేనేజింగ్ డైరెక్టర్లు యఫ్. యస్. హెచ్. సిట్‌వెల్, సి. వి. గ్రాహాము, డైరెక్టర్లు ఎ. హెచ్. మిచెల్, కె. యస్. తాపూరియాలు అయిదుగురు ఇందులో ముద్దాయిలు.

కంపెనీల చట్టంలోని 168,210—5 సెక్షన్ల కింద ముద్దాయిలపై నేరారోపణ జరిగింది. 1956 సంవత్సరంలో వీరువాటాదార్ల సమావేశాన్ని జరపలేదని, ఆ సమావేశానికి పూర్వం బ్యాలెన్స్ షీటును తయారు చేయడంగాని, లాభనష్టం వివరాలు తయారు చేయడంగాని జరుగలేదని ఆరోపించబడింది.

ముద్దాయి లందరూ సొంత పూచీ కత్తులపై విడుదల చేయబడినారు. వీరందరి తరఫున న్యాయవాదులు విచారణకు హాజరవుతున్నారు.

శ్రీ హరిదాస్ ముంద్రా, శ్రీ తాపూరియాల తరఫున వాదిస్తున్న న్యాయవాదులు తమపై మోపబడిన మొదటి నేరాన్ని ఆమోదించారు కాని రెండవ నేరాన్ని నిరాకరించారు.

మిగిలిన ముగ్గురు ముద్దాయిలు రెండు నేరాలను నిరాకరిస్తూ సమష్టిగా ఒక పిటీషన్ పెట్టుకున్నారు. సకాలంలో వాటాదార్ల సమావేశాన్ని ఎందువల్ల జరపడానికి సాధ్యం కాలేదో వారు ఇందులో వివరించారు.

1913 నాటి కంపెనీల చట్టాన్ని పూర్తిగా మార్చివేసి 1956 లో కొత్త చట్టాన్ని ప్రభుత్వం అమలులోనికి తేవడం వల్ల, 1956 అక్టోబర్ 31 వ తేదీ వరకుపూర్తి అయిన సంవత్సరానికి అంతకు ముందునుంచి తాము అనుసరిస్తున్న పద్ధతుల ప్రకారమే తయారు చేయబడిన లెక్కలన్నింటినీ తిరిగి వ్రాయవలసి వచ్చిందని, 1957 లో జరగవలసిన వాటాదార్ల సమావేశంలో ప్రతిపాదించే ముందు ఇలా లెక్కలన్నింటినీ తిరిగి వ్రాయవలసి వచ్చిందని, 1957 లో కంపెనీ ఆర్థికంగా తీవ్రమైన చిక్కులకు లోనుఅయిందని కూడా వారు పేర్కొన్నారు.

కంపెనీ ఎదుర్కొన్న ఆర్థికపు చిక్కులను వివరిస్తూ 1955 ఫిబ్రవరిలో శ్రీ హరిదాస్ ముంద్రా కంపెనీలోని వాటాలలో నూటికి 70 వంతుల వరకు కొనివేసినాడని, అందుచేత ఆయనకు ఆయన సహచరులకు కంపెనీ ఆర్థిక వ్యవహారాలపై పూర్తిగా కంట్రోల్ లభించిందని, 1956 జనవరి 3 వ తేదీన శ్రీ ముంద్రా చెయిర్మన్ పదవిని స్వీకరించి, సాంకేతిక వ్యవహారాలను నిర్వహిస్తున్న డైరెక్టర్లకు ఆర్థిక బాధ్యతలు తొలగించి, వారు కంపెనీ అభివృద్ధి వ్యవహారాలలోనే పూర్తిగా పాల్గొనడానికి వీలుగా ఆర్థిక విషయాలు తానే చూచుకోగలనని చెప్పినాడని, కేంద్ర ప్రభుత్వం ఈ కంపెనీ కిచ్చిన ఆర్డర్ల ప్రకారం సప్లయిలు చేయడానికి కంపెనీని వృద్ధిపరచడం అవసరమైందని పేర్కొన్నారు.

1956 జులైలో రిచర్డ్సన్, క్రూడాస్ కంపెనీల యాజమాన్యాన్ని హస్తగతం చేసుకొనడానికి వీలుకాగలంతగా వాటాలను జెస్సప్స్ కంపెనీ కొనాలని శ్రీ ముంద్రా నిర్ణయించాడని, అందుచేత రిచర్డ్సన్ క్రూడాస్ కంపెనీ సాంకేతిక శక్తి సామర్థ్యాలను డైరెక్టర్లు సాంకేతిక దృష్టితో పరిశీలించి సంతృప్తి వెల్లడించారని కూడా ఇందులో పేర్కొనబడింది.

(నెల్లూరు జిల్లా) నాయుడుపేట పంచాయతీ వారి

### ప్రకటన

అందువలన యావన్మందికి తెలియపరచడ మేమనగా బస్‌స్టాండువద్ద యుండు నాయుడుపేట పంచాయతీ వారి హోటల్ కట్టడమున్ను, దాని బయట నాలుగు అంగడి గదులున్ను, ప్యాసెంజరు షెడ్డుకు వెనుకవైపున యుండు మంగలి షాపుయున్ను 1—4—58తేది మొదలు 3సంవత్సరముల కాలము బహిరంగ వేలము ద్వారా అద్దెకు ఇవ్వబడును.

2. ఇదిగాక బస్‌స్టాండులోయున్ను మత్స్య మాంసముల మార్కెట్‌లోయున్ను 1—4—58 నుండి ఒక సంవత్సర కాలము వరకు నిర్ణీత రుసుములు వసూలు చేయు హక్కు ఇజారాను గూడ బహిరంగ వేలము ద్వారా పరిష్కరింపబడును.

వేలము పాటలు 22—2—58 శనివారము మ. 3 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిద్వారా గాని, వారిచే అధికారము పొందబడిన వారిద్వారా గాని జరుపబడును. పాటలో పాల్గొనదలచుకొన్నవారు, పాట ప్రారంభించుటకు ముందు యీ క్రింద కనుపరిచిన మేరకు తాలూకా తహసీల్దార్ల సంతకముతోటి ఆస్తి సర్టిఫికేట్లు దాఖలుచేసి, నగదు ధరావతు చెల్లించవలెను.

పాటకు సంబంధించిన కండిషన్‌లు, మున్నగు వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో ఉ. 10-30 గంటల నుండి సా. 5 గంటల వరకు తెలుసుకొనవచ్చును.

| వరస నెం. | కట్టడము | ఆస్తి సర్టిఫికేటు | నగదు ధరావతు |
|---|---|---|---|
| 1. | హోటల్ కట్టడము. | రు. 10,000/— | రు. 500/— |
| 2. | ప్రతి అంగడి గది 1 కి | 5,000/— | 100/— |
| 3. | మంగలి షాపు | 5,000/— | 100/— |
| 4. | మత్స్య మాంసముల మార్కెటు | 2,000/— | 100/— |
| 5. | బస్సు స్టాండు | 2,000/— | 250/— |

ఈ క్రింద పేర్కొనబడిన ఎస్టిమేటు పనులు చేయించు నిమిత్తం 12—2—58 తేదీ సా. 4 గంటల వరకు నాయుడుపేట పంచాయతీ ఆఫీసులో యీ క్రింద సంతకము చేసినవారిచే పిలువబడిన టెండరు అర్జీలు స్వీకరింపబడును. అర్జీలతోటి ఎస్టిమేటు మొత్తము 100 కి రు. 5/— ల వంతున నగదు డిపాజిట్టు చెల్లించనిదే టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు రోజులలో ఉ. 10-30 గంటల మొదలు 5 గంటల వరకు తెలుసుకోవచ్చును.

| వరస నెం. | పని యొక్క పేరు | ఎస్టిమేటు మొత్తం | నగదు డిపాజిట్టు |
|---|---|---|---|
| 1. | పూతలపట్టు రోడ్డు రిపేరు (బిడ్జి మొదలు ట్రంకు రోడ్డులో కలియువరకు | రు. 2,000/— | రు. 100/— |
| 2. | అగ్రహారపేట హరిజనవాడకు పోవు దారిలో ఆర్. సి. స్లాబ్‌తో ఎంబెన. | 1,040/— | 52/— |
| 3. | నాగేశ్వరపురం రోడ్డు రిపేరు | 400/— | 20/— |

నాయుడుపేట పంచాయతీ ఆఫీసు,
1—2—58 తేది

(సం) ఎస్. బలరామిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

# "ప్రభుత్వం లక్ష్యం విషయమై మార్పు లేదు"

## చాగ్లా కమిషన్ విచారణ దృష్ట్యా అనుమానాలు వెల్లడిస్తున్నవారికి నెహ్రూ సమాధానం

బొంబాయి, ఫిబ్రవరి 3—నేడు ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రధాని నెహ్రూ ఉపన్యసిస్తూ, జీవితభీమా కార్పొరేషన్ పెట్టుబడులను గురించి చాగ్లా కమిషన్ జరుపుతున్న విచారణ సంగతి ప్రస్తావించి, ఈ విచారణ పట్ల ప్రజలు కౌతుకం ప్రదర్శిస్తున్నారని తను పత్రికలలో చూసినానని, ఇది మంచిదని అన్నారు.

ఇలాంటి విచారణను కౌతుకంతో గమనించి, అలాంటివానివల్ల గుణపాఠాలను నేర్చుకొనడం చాలా మంచిదని ప్రధాని అన్నారు. కోర్టు హాలులో మాత్రమే గాకుండా ఆవరణ కూడా పట్టకుండా ప్రజలు వస్తున్నందున లౌడ్‌స్పీకర్లను పెట్టవలసి వచ్చిందని కూడా తను పత్రికలలో చదివినానని చెబుతూ, ఈ కమిషన్ విచారణతో అసాధారణమైన దేదైనా వున్నదా అని తనకు ఆశ్చర్యం కలిగిందని అన్నారు. విచారణ పట్ల ప్రజలు కౌతుకం కలిగి వుండడాన్ని హర్షిస్తూ, అయితే కోర్టు హాలుకు వెలుపల ప్రజలు క్రిక్కిరిసి వుండడంద్వారా కమిషన్ గౌరవ ప్రతిష్ఠలను తగ్గింపరాదని అన్నారు.

కమిషన్ విచారణను సంబంధించిన వార్తలను పత్రికలలో చదివిన తర్వాత ప్రభుత్వ లక్ష్యాన్ని గురించి కొందరు అనుమానిస్తున్నట్లు కూడా తను పత్రికలలో చూసినానని వివరిస్తూ, సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపనమే ప్రభుత్వం లక్ష్యమని, ఈ విధానంలో ఎలాంటి మార్పు లేదని తను స్పష్టంగా ప్రకటించదలిచానని శ్రీ నెహ్రూ అన్నారు. అయినా ఈ విధానం విషయంలో ప్రభుత్వంతో పూర్తిగా ఏకీభవించలేకుండా వున్నవారు చాగ్లా కమిషన్ విచారణను అవకాశంగా తీసికొని ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొన్నదని ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.

ఒక ప్రభుత్వోద్యోగి కోర్టులో తను చేసిన పనిని సమర్థించుకుంటున్నాడంటే, (ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ తరఫున శ్రీ కె. యం. మున్షి వాదిస్తున్నారు) అది వ్యక్తి స్వాతంత్ర్య పరిరక్షణమే కాగలదని, ప్రభుత్వ విధానాలకు దీనికి ఏమాత్రం సంబంధంలేదని, ఈ రెండింటినీ జోడించి మాట్లాడటం ఎంతమాత్రం సబబుకాదని ప్రధాని నెహ్రూ అన్నారు.

అత్యంత సమర్థనీయుడైన న్యాయమూర్తి విచారణ నిర్వహిస్తున్నారని, కమిషన్ నివేదికను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించగలదని కూడా ప్రధాని నెహ్రూ అన్నారు.

## సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు

1950 మద్రాస్ సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు ఆక్టు 47 సెక్షన్ క్రింద నోటిఫికేషన్

హామిల్టన్ బ్రిడ్జి ఏరియా స్ట్రీట్ స్కీం

ఇందుమూలమున తెలియపరచున దేమనగా దిగువ షెడ్యూలు దాఖలా హద్దులలోని ఏరియాకు మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టీల బోర్డువారు ఒక స్ట్రీట్ స్కీమును తయారు చేసి వున్నారు.

2. దిగువ డాక్యుమెంట్లతో సహా స్కీమును గురించిన అన్ని వివరములు ఉచితంగా ఆఫీసు వేళలలో (ఉ. 11 గం. నుంచి సా. 5 గం. వరకు) మద్రాసు—15, నం. 33, మౌంట్‌రోడ్డు నందలి బోర్డు ఆఫీసులో చూచుకొనవచ్చును.

(1) స్కీము డ్రాఫ్ట్, క్లాజులు.
(2) స్కీములో చేరిన (ప్లాన్—1) ఏరియా పటము.
(3) స్కీము కొరకు సేకరించబడు భూమి స్టేటుమెంటు.

3. పై (1) నుంచి (3) అయిటములలో తెలిపిన డాక్యుమెంట్ల కాపీలు ఒక్కొక్కదానికి నగదుగా రు. 4/— చెల్లించి బోర్డు చేర్మన్ నుంచి పొందవచ్చును. స్కీములో ఒక భాగంగా చేరిన నం. 2 ప్లాను కాపీలు కూడా రు. 2/— చెల్లించి చేర్మన్‌నుంచి పొందవచ్చును.

4. స్కీములో ఉద్దేశించిన ప్రతిపాదనకు ఏవైనా ఆక్షేపణలు వున్నయెడల, అవి 1—3—58 లోగా బోర్డు చేర్మన్‌గారిచే తీసుకొనబడును.

షెడ్యూలు:

హామిల్టన్ బ్రిడ్జి ఏరియా స్ట్రీట్ స్కీం

ఏరియా హద్దులు:

ఉత్తరం: ముత్తయ్యమొదలి స్ట్రీట్, మరియు ఆర్. ఎస్. నం. 787, 745/2, 5, 6, 10, 14, 20, 25, 758 కలిగిన భూములు.

తూర్పు: 821/1, 829 అండ్ 832.

దక్షిణం: లాయడ్స్ రోడ్డు.

పడమర: ముత్తయ్య మొదలివీధి అండ్ వెంకటాచల మొదలి వీధి.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టీల బోర్డు తరఫున నాచే ప్రకటింపబడింది.

(Sd.) (CAPT.) D. GNANAOLIVU,
CHAIRMAN.

నం. 33, మౌంట్ రోడ్డు,
మద్రాసు—15, 18—1—58.

## ఆగ్నేయ రైల్వే - టెండర్లు

దిగువ సామగ్రి సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

Tender No. CON|GM|2|D|53 for supply of (a) 450 Nos. self reversing lever with steel vertical handle as per G. K. Williams Drg. No. 38015-1; (b) 564 Nos. spring points lever self reversing steel handles IRS Drg. S.H. 900; (C) 200 Nos. point lever C.I. Tumbler complete. P.L. No. B|653 CE ex B. N. Rly. Drg BG M|3; (d) 1014 Nos. Pull over rod for use with H. Williams Point lever CE ex B. N. Rly. Drg 12246A; (e) 200 Nos. Pull over rod for Tumblers type, point lever as per CE ex B.N. Rly. Drg No. 12246A and (f) 1700 Nos. clamps for Pod locking point as per CE's Drg No. 11585.

టెండర్లు 7—3—58 మ. 12 గం.కు తెరవబడును. టెండరు ఫారములు కాపీ 1 కి రు. 5/— ల వంతున (ఈ సొమ్ము వాపసు చేయబడదు.) కలకత్తా—23, గార్డెన్ రీచ్, కన్‌స్ట్రక్షన్ సెక్షన్, స్టోర్సు కంట్రోలరునుండి పొందవచ్చును. ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు.

రైల్వే కంట్రాక్టర్ల అప్రూవుడు జాబితాలో లేని ఫరములు ధరావతు సొమ్ము క్రింద ఈ రైల్వే చీఫ్ కాషియరునుండి రు. 1,000 లకు నగదు రశీదున్ను, సరైన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టున్ను టెండరుతో జతపరిచి పంపవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడవచ్చును.

జనరల్ మేనేజరు.

## ఆగ్నేయ రైల్వే - టెండర్లు

Sealed tenders are invited for tender No. |PB|1|58|GM|WS|456A|EAT|(57) for supply of 6,000 Nos. of Brake Blocks (for Engine) as per Rly. Drg No. BG-138 and to specn. IS-210 Grade 10C. Tender will be accepted upto 12 noon on 28-2-58.

టెండరు ఫారములు, కాపీ 1 కి రు. 5/—ల వంతున (ఈ సొమ్ము వాపసు చేయబడదు) కలకత్తా—23, గార్డెన్ రీచ్, కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ ఆఫీసునుంచి పొందవచ్చును. ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు.

రైల్వే కంట్రాక్టర్ల అప్రూవుడు జాబితాలో లేని ఫరములు ధరావతు సొమ్ము క్రింద ఈ రైల్వే చీఫ్ కాషియర్‌నుండి రు. 1,000/—లకు రశీదున్ను, సరైన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టున్ను టెండర్లతో జతపరచి పంపవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడవచ్చును.

జనరల్ మేనేజరు.





# పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పార్లమెంటు సభ్యుల కమిటీవారి ముఖ్య సూచనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3—

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి తగు వాతావరణాన్ని కల్పించ దానికి పరపతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, సాంకేతిక విధానాల గురించి ప్రచారం జరపాలని కృష్ణా, తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీ కాకుళం జిల్లాలలో పర్యటన జరిపి, పరిశ్రమల పరిస్థితులను పరిశీలించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యుల బృందంవారు సూచించారు.

శ్రీ హెచ్. సి. హెడాగారు ఈ పర్యటన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ పార్లమెంటు సభ్యుల బృందంవారు జనవరి 27 వ తేదీనుంచి 31 వ తేదీ వరకు పర్యటన జరిపారు ఈ బృందంలో శ్రీవినాయకరావు, శ్రీ డి. రాజయ్య, శ్రీ వి. కేశవరావు, శ్రీ రమణ, కుమారి వేద కుమారిగార్లు వున్నారు.

ఆ బృందంవారి పర్యటనానుభవాల గురించి శ్రీ హెడా తెలియ జేస్తూ, ప్రయివేట్ రంగంలో పరిశ్రమలు విజయవంతంగా నిర్వహింపబడుతున్న వనడానికి ఉయ్యూరులోని పంచదార ఫ్యాక్టరీ చక్కని నిదర్శనమని, ఆ ఫ్యాక్టరీలో పంచదార బిళ్ళలు, ఆల్కహాల్, సోడా గ్యాస్‌కూడా ఉత్పత్తి చేయబడుతున్నవని, చెరకు పిప్పితో కార్డ్ బోర్డును ఉత్పత్తి చేయడానికి ఒక యంత్రానికి ఆర్డరు ఇవ్వబడిందని, కొన్ని మాసాలలోనే ఈ కొత్త పరిశ్రమ ప్రారంభం కావచ్చునని ప్రకటించారు.

ఉయ్యూరులో పాలి టెక్నిక్ ఉత్తమంగా పని చేస్తున్నదని కనుగొనబడింది. ఈ సంస్థకు శాశ్వత స్థలం విషయమై తుది నిర్ణయం ఇంకా తీసుకొనబడనందున ఆ సంస్థ విస్తరణ కార్యక్రమాలు కొనసాగడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది.

మచిలీపట్నం రేవువల్ల గొప్ప ప్రయోజనాలు కలుగగలవని, ఈ రేవులో చిన్నచిన్న సర్దుబాట్లు చేసినా ఇప్పటికంటె ఎక్కువగా వ్యాపారం జరగడానికి వీలు ఏర్పడగలదని శ్రీ హెడా అన్నారు.

ఈ బృందంవారి రాక సందర్భంలో మచిలీపట్టణంలో లఘుపరిశ్రమల ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. చేతి పరిశ్రమలలో కలంకారీ, బంగారపు పూత, ఆట బొమ్మల పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి విశేషమైన అవకాశాలు కలవని భావింపబడుతున్నది. ఈ పరిశ్రమలలో ఉత్పత్తి హెచ్చడానికి నక్షమ ప్రోత్సాహం, వ్యవస్థీకరణ, ఇతోధిక ఆర్థిక సహాయం అవసరమని ఆ బృందంవారు అభిప్రాయపడినారు.

మచిలీపట్టణంలో రెండు కెమికల్ పరిశ్రమలు వుండడంవల్ల రసాయన వస్తువుల ఉత్పత్తికి సంబంధించిన లఘు పరిశ్రమలను ఎక్కువగా ప్రారంభించడానికి తగు వాతావరణం ఏర్పడినట్టు భావింపబడుతున్నది. ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీలో ఉత్పత్తి అయ్యేవస్తువులు దేశమంతట ప్రసిద్ధి కెక్కినవి.

విశాఖపట్నం నౌకా నిర్మాణ కేంద్రంలో జరుగుతున్న బహు ముఖ్య కార్యక్రమాలను ఆ బృందంవారు పరిశీలించారు. కొద్ది సంవత్సరాలలోనే ఆ కేంద్రంలో ఉత్పత్తి రెట్టింపు కాగలదని ఆశింపబడుతున్నది.

చిట్టివలస జ్యూట్‌మిల్లు కూడా ఇటీవల విస్తరింప జేయబడింది. ఆంధ్ర ప్రాంతంలోని జ్యూట్ మిల్లులు ఇంకా తగినంతగా అభివృద్ధి పరచబడలేదు. ఆంధ్ర ప్రాంతంలో ఉత్పత్తి చేయబడుతున్న జనపనారను పూర్తిగా వినియోగించడానికి కావలసిన సౌకర్యాలు ఆ ఫ్యాక్టరీలలో లేవు. ఒక్క పశ్చిమ బెంగాల్ లో జనపనార మిల్లులకు చెందిన మగ్గాలు పని లేకుండా వున్నవట. ఆ మగ్గాలను ఆంధ్రప్రదేశ్‌కు సప్లయి చేయడానికి ప్లానింగ్ కమిషన్ అనుమతించగలదని ఆశింపబడుతున్నది. ఆంధ్ర ప్రాంతంలో మేలిరకం జనపనార ఉత్పత్తికి వ్యవసాయశాఖవారు తగు ప్రోత్సాహమివ్వగలరని భావింపబడుతున్నది.

గరివిడి ప్రాంతంలోని మాంగనీస్ ఖనిజాన్ని సద్వినియోగపరచడానికి ఫెర్రో — మాంగనీస్ ఫ్యాక్టరీ స్థాపించబడడంతో తగు అవకాశాలు కలిగినందుకు ఆ బృందంవారు సంతృప్తి ప్రకటించారు.

సింహాచలంలో గాజులు, పూసల ఉత్పత్తి శిక్షణ కేంద్రం ప్రారంభింపబడింది. ఇందువల్ల ఆ ప్రాంతంలో ఆ కుటీర పరిశ్రమ అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఏర్పడినవి.

రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ మిల్స్ కాక ఈ ప్రాంతంలోనే చిన్నచిన్న పేపర్ ఫ్యాక్టరీలను ప్రారంభించడానికి అవకాశాలు కలవని ఆ కమిటీవారు అభిప్రాయపడ్డారు. రాజమండ్రిలో ఇటీవల పింగాణి పరిశ్రమ కేంద్రం ప్రారంభింపబడింది. ఈ ప్రాంతంలోగల కొన్ని చిన్న ఫ్యాక్టరీల అవసరాల దృష్ట్యా ఆ కేంద్రం ప్రారంభింపబడింది. రాజమండ్రిలో కలపవర్తకం కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి పరచబడుతున్నది.

కాకినాడ రేవును ప్రధానమైన రేవుగా అభివృద్ధి పరచడానికి అవకాశాలు వున్నవని; గత సంవత్సరంలో ఆ రేవుద్వారా నాలుగులక్షల టన్నుల సామగ్రిరవాణా చేయబడిందని శ్రీ హెడా పేర్కొన్నారు.

ఈ బృందంవారు త్వరలో సిర్పూర్ ప్రాంతంలోని పరిశ్రమలను, కొత్తగూడెం బొగ్గుగనులను సందర్శిస్తారు,

తమ అనుభవాల గురించి ముఖ్యమంత్రికి తెలియజేసినట్టు శ్రీ హెడా వెల్లడించారు.

రాష్ట్రానికి త్వరలోనే పరిశ్రమల సలహా సంఘం ఏర్పాటు చేయబడగలదని భావింపబడుతున్నది.

---

కలకత్తాలోని జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థకు 70 అర్స్‌పవర్‌లో మూడు డీసెల్ లోకోమోటివ్‌లను, ఒక లండన్ సంస్థ సప్లయి చేయనున్నది జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థనుంచి ఇటువంటి ఆర్డరు రావడం ఇదే మొదటి సారి. ఈ ఆర్డరు మొత్తం విలువ 22,000 పౌన్లు.

## కొండజాతులకు వ్యవసాయంలో శిక్షణ

ప్రభుత్వానికి ఏజెన్సీ సలహా సంఘం సిఫారసు

రాజమహేంద్రవరం, జనవరి 30—తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీ గిరిజన అభివృద్ధి సలహా సంఘం ఈ నెల 27 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ కృష్ణస్వామి గారి అధ్యక్షతను సమావేశమైనది.

కొండజాతి వారి భూములను అనుభవించే హక్కులకు సంబంధించిన కోర్టు తగాదాలలో కోర్టు ఫీజు స్టాంపు రద్దుచేసి ప్రభుత్వపు వకీలుసహాయం కల్పించాలని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానం చేసింది.

ఏజెన్సీలో జరిగే సంతలలో సరకుల క్రయ విక్రయ దారులకు లైసెన్సు పద్ధతి పెట్టి కొనుగోలుపై కొన్ని నిబంధనలు చేయాలని విజ్ఞప్తి చేసింది.

కొండ వాగులకు ఆనకట్టలు కట్టాలని, పోడువ్యవసాయం నిషేధించి కొండజాతులవారికి వ్యవసాయ శిక్షణ నిమిత్తం తాలూకాకొక కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించింది.

ఏజెన్సీ అభివృద్ధి ప్రణాళిక నిమిత్తం ఫారెస్టు సేల్సు రెవిన్యూపై లోకల్ సెస్సు, అడవుల సంపద క్రయ విక్రయాలపై ప్రత్యేక ఏజెన్సీ అభివృద్ధి సెస్సు విధించాలని, ఏజెన్సీలో గోదావరి ఫెర్రీ రేవుల వేలం పద్ధతిలో వున్న షెడ్యూలు రేట్లకు రెట్టింపు పెంచి వేలం కాలపరిమితి 3 నుంచి 5 సంవత్సరాలవరకు హెచ్చించాలని అర్థించింది.

ఏజెన్సీలోని మైనరు రోడ్లను మెయిన్ రోడ్లతో కలపాలి. ఏజెన్సీలోని ఆడ్డాకులు విస్తళ్ళగా కుట్టే గిరిజనులు అమ్మేపనిని ప్రోత్సహించే నిమిత్తం విడి ఆకుకు యిచ్చే పర్మిట్ మార్పు చేయాలని విజ్ఞప్తి చేసింది.

## ప్రతిపక్షంపై మద్రాసు మంత్రుల తీవ్ర విమర్శ

మధురై సభలోకి పామును విసరివేశారట

(మా మధురై కార్యాలయం)

మధురై, ఫిబ్రవరి 2—మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, మంత్రులు శ్రీ భక్తవత్సలం, కక్కన్‌లు ప్రతిపక్షాన్ని నిశితంగా నేటి సాయంకాలం జరిగిన సమావేశంలో విమర్శించినపుడు అలజడి చెలరేగింది.

శ్రీ భక్తవత్సలం ప్రసంగిస్తూ వుండగా బ్రతికి వున్న పాము ఒకటి జనంలోకి విసర బడింది. శ్రీ కామరాజ్ ఉపన్యసిస్తూ వుండగా అల్లరి మరీ తీవ్రరూపం ధరించింది.

అయితే విషంలేని ఆ పాము చంపివేయబడింది ముఖ్య మంత్రి ప్రసంగించినపుడు "మాట్లాడవద్దు. ఉపన్యాసం నిలిపివేయండి" అనే కేకలు మిన్నుముట్టాయి.

సమావేశానికి హాజరైన 15,000 మంది చుట్టూ పోలీసు కావలా వుంచబడింది. పోలీసులు ఎటు అల్లరి జరిగితే అటు పరుగెత్తుతూ వచ్చారు.

ఈ పరిస్థితిలో ప్రతి పక్షాన్ని 'ఉన్మాదులు, బందిపోటులు, దుండుగులు' అని భక్తవత్సలం నిందించారు.

శ్రీ కక్కన్ ప్రతిపక్షాన్ని అణచివేయడానికి ప్రభుత్వం పోలీసులను, సైన్యాన్ని వినియోగించక మానదన్నారు.

ప్రతిపక్షానికి వచ్చే ఎన్నికవరకు ఓర్పులేక, అప్పుడు కూడా పరాజయం తప్పదనే గ్రహించి, ఈ విధంగా అల్లరులకు పూనుకొంటున్నదని, ప్రజలు కాంగ్రెస్‌నే సమర్థించాలని శ్రీ కామరాజ్ అన్నారు.

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఒక్కరే మృదు ధోరణిలో మాట్లాడారు. సమావేశంలోనుంచి వెళ్ళేటప్పుడు కొందరు శ్రీ కామరాజ్ కారుపై రాళ్ళు రువ్వి పారిపోయారు.

---

వరంగల్లు కళాశాల ఆధ్వర్యంలో జరిగే రిపబ్లిక్ టోర్నమెంటు షటిల్ టోర్నమెంటు సెమీ ఫైనల్సులో బ్యాడ్‌మెంటన్ ఛాంపియన్ శ్రీ పిచ్చయ్య సోదరులు (పురుషులు) పోటీలలో రెండుసెట్టు గేములలో శ్రీయుతులు సత్యనారాయణ జనార్దన్‌గారలను ఓడించి ఫైనలుకు వచ్చినారు.

శ్రీ పిచ్చయ్య సోదరులు ఆటలో బాగా నైపుణ్యం చూపించారు. వారిషేట్సుకు ప్రజల కరతాళధ్వనులు బాగా వినబడినవి.

స్కోరు: 15—6, 15—2.

(6 వ కాలం తరువాయి)

ప్రథమంలో బేసిక్ విద్యా మహాసభకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశానికి శ్రీ పానిచంద్రుడు అధ్యక్షత వహించారు. శ్రీ కృష్ణా రెడ్డి గారు కూడా పాల్గొన్నారు.

పురపాలక సంఘం సమావేశానికి శ్రీ చెరుకు కాంతయ్యగారు అధ్యక్షత వహించారు.



ఇండియా ఫిలిం ఫెడరేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఎం. బి. బిల్లిమోరియా జనవరి 29 వ తేదీని మద్రాసు వచ్చినప్పుడు మీనంబాకం విమానాశ్రయంలో తీసినఫొటో. కుడినుంచి పూలదండలను చేబూని నిలిచిన మూడవవారు శ్రీ బిల్లిమోరియా, ఆయనకు ఎడమవైపున నిలిచినవారు శ్రీ ఆర్. ఆర్. బెంజమెన్, ఏ. రామయ్యగార్లు, కుడివైపున నిలిచినవారు శ్రీ డి. రామానుజం, ప్రొఫెసర్ ఎం. ఎస్. జయశేఖర్

# వర్గరహిత సమాజం

## ప్రజాస్వామ్య బద్ధమైన అహింసా విధానాల ద్వారా స్థాపించడమే ఇండియా లక్ష్యమని ప్రధాని నెహ్రూ వివరణ

(మా బొంబాయి కార్యాలయంనుంచి) బొంబాయి, ఫిబ్రవరి 3—

ప్రజాస్వామిక, అహింసా విధానాల ద్వారా వర్గ రహిత సమాజ నిర్మాణాన్నే ఇండియా లక్షిస్తున్నది. ప్రచ్ఛన్న యుద్ధానికి, పంచశీలకు మధ్యస్థంగా మరో మార్గ మేదీ లేదని నేను సిద్ధాంత రీత్యానే గాక యిటీవలి నా అనుభవాల మూలంగా కూడా గ్రహించాను" అని ప్రధాని పండిట్ నెహ్రూ నేడు యిక్కడ పేర్కొన్నారు.

చౌపాటిలో బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, యుద్ధాన్ని ఎవరూ అభిలషించకపోయినప్పటికీ ప్రచ్ఛన్న యుద్ధం ప్రమాదవశాత్తు వాస్తవిక యుద్ధానికి దారితీసి, విధ్వంసనను సంఘటించవచ్చునని పండిట్ నెహ్రూ వక్కాణించారు.

పాకిస్తాన్ అని పేర్కొనకపోయినప్పటికీ బాగ్దాద్ రక్షణ సంధి రాజ్యాల కౌన్సిల్ సమావేశం యిటీవల అంకారాలో జరిగినపుడు ఒక "పొరుగు రాజ్యం" హైడ్రొజన్ బాంబులు కావాలని కోరిందని, వాటిని ఎలా ప్రయోగించాలో తెలియకుండానే ఈ విధంగా కోరడం జరిగిందని పండిట్ నెహ్రూ అన్నారు. (నవ్వు) కనీసంతో ప్రస్తుతానికైనా ఆ బాంబులు కల దేశం వాటిని యివ్వడానికి అంగీకరించకపోవడం తనకు హర్షం కలిగించిందని కూడా ఆయన అన్నారు.

కుల మత వర్గ రహితమైన వ్యవస్థను ప్రజాస్వామిక, అహింసా విధానాల ద్వారా రూపొందించుకొనడానికి ఇండియా కోరుతున్నదని,ఆ మార్గాన్ని ఇండియా వదులుకొన్నట్లయితే అంతర్యుద్ధం సంభవించగలదని ప్రధాని పేర్కొన్నారు.

దేశంలో కుల కక్షలు, సంఘర్షణలు రేగుతున్నమాట నిజమేనని ఒప్పుకుంటూ, సంక్షేమ రాజ్యసాధనకు ఒక నూతన "యుగధర్మాన్ని" అనుసరించవలసిందని ఆయన ప్రజలను కోరారు.

50 నిమిషాలపాటు చేసిన ఈ ప్రసంగంలో అమెరికా కృత్రిమోపగ్రహ ప్రయోగాన్ని గురించి రెండు రష్యన్ స్పుట్నిక్‌లను గురించి పేర్కొంటూ, ప్రపంచ చరిత్రలో యివి ముఖ్యమైన సంఘటనలని అన్నారు.

ఆహారోత్పత్తిని ఇతోధికంగా సాధించడానికి యింకా కృషి చెయ్యాలని సూచిస్తూ, విందులలోను, యితరత్రాను ఆహార ధాన్యాలను వ్యర్థం చెయ్యవలదని బొంబాయి ప్రజలకు ప్రత్యేకంగా విజ్ఞాపన చేశారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న సోషలిస్టు మార్గంపై జరుగుతున్న విమర్శల వల్ల ప్రజల హృదయాలలో కలగదగు సందేహాసుమానాలను తాను నివృత్తి చెయ్యగోరుతున్నానని ప్రధాని పేర్కొన్నారు. ప్రజాస్వామిక పద్ధతులను అనుసరించడం ద్వారాను, 'వ్యక్తి స్వాతంత్ర్యాన్ని' అట్టే పెట్టడం ద్వారాను తాము సంక్షేమ రాజ్యాన్ని రూపొందించ గోరుతున్నామని, ఆ లక్ష్యంనుంచి ఒక్క పీసంపాలైనా అడుగు తప్పదలచుకోలేదని ఆయన ఉద్ఘాటించారు.

### యుగధర్మం

వాణిజ్య మండలి సమావేశంలో తాను అంతకుముందే ప్రతి యుగానికీ ఒక ధర్మం వుంటుందని చెప్పానని, ప్రపంచానికి ఒకప్పుడు కేపిటలిజం వల్ల లాభం వుండేదని, యిప్పుడు అది పాతబడిపోయి, మార్గానికి అడ్డుపడుతున్నదని, కాగా తాము ఒక నూతన యుగ ధర్మాన్ని రూపొందించుకోవలసి వున్నదని పండిట్ నెహ్రూ అన్నారు.

"వెయ్యి సంవత్సరాల క్రితం భారతీయ సంస్కృతి ప్రపంచంలోని వేర్వేరు దేశాలకు ప్రాకినది. అయితే ఒక దౌర్బల్యం ప్రవేశించింది. కులతత్వం వ్యాపించింది. ఒకప్పుడు జాగీర్దారులు ఉన్నత స్థితిలో వుండేవారు. ఇప్పుడు డబ్బు వుండడం వల్ల ప్రత్యేక ప్రతిపత్తి ఏమీ కలగడం లేదు. ఏమైనప్పటికీ వైజ్ఞానిక రంగంలోను, యితర రంగాలలోను ఇండియా వెనుకబడేవుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

### యుద్ధం, శాంతి

ప్రపంచంలోని యితర దేశాలు సాధించినపురోభివృద్ధిని గురించి పేర్కొంటూ, యుద్ధమో, శాంతో అన్నదే ప్రధాన సమస్యగా వున్నదన్నారు. ఎవరూ యుద్ధాన్ని కోరకపోయినా, యుద్ధాన్ని గురించి, ప్రచ్ఛన్న యుద్ధాన్ని గురించి మాత్రమే తరుచుగా వినవస్తున్నవని, అటువంటి పరిస్థితి ప్రమాద వశాత్తు యుద్ధానికే దారితీయవచ్చునని ఆయన అన్నారు.

"అగ్రరాజ్యాలు సమావేశమై శమస్యలను పరిష్కరించుకోవాలనే ఇండియా అభిప్రాయపడుతున్నది. యుద్ధనివారణమే మా లక్ష్యం. అయితే, ఈ విషయంలో మా కృషి అంతగా ఫలించడం లేదు. ఈ పరిస్థితిలో మనకు రెండు మార్గాలు మాత్రమే కనిపిస్తున్నాయి. ఒకటి యుద్ధానికి, విధ్వంసనకు దారితీయగల ప్రచ్ఛన్న యుద్ధం; మరొకటి పంచశీల ద్వారా శాంతి. మధ్యేమార్గం మరొకటి లేదు" అని కూడా పండిట్ నెహ్రూ విశదం చేశారు.

## 'జోనల్ కౌన్సిల్స్‌వల్ల అన్ని ప్రాంతాల వారికి న్యాయం జరగగలదు'

డాక్టర్ పట్టాభి అభిభాషణ

వరంగల్లు, జనవరి 30—మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు గత సాయంత్రం వరంగల్లు పురపాలక సంఘంవారు తమ గౌరవార్థం సమర్పించిన సన్మానపత్రానికి బదులు చెప్పుతూ దేశం మొత్తంమీద మద్యపాన నిషేధం చాలా అవసరమని, దానివలన ప్రజలలో నీతి అభివృద్ధి చెందగలదని అన్నారు.

హిందూకోడ్ బిల్లు వలన దేశానికి ఏమాత్రం లాభంలేదని, శాసనానికి అనుగుణంగా సమాజ నియమాలను పాటించినప్పుడే అది సాధ్యం కాగలదని అన్నారు.

ఆంధ్రులు అంతా కలిసి విశాలాంధ్రంగా ఏర్పడినందులకు ఆయన సంతోషం ప్రకటించారు. జోనల్ కౌన్సిల్స్ ఏర్పాటువల్ల అన్ని ప్రాంతాలవారికి న్యాయం జరుగగలదని అభిప్రాయం ప్రకటించారు.

ఆయన ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి వరంగల్లుకు వచ్చినారు.

(మిగతా 3 వ కాలంలో)

# ఉస్మానియా విశ్వవిద్యాలయం అభివృద్ధి సాధనకు చర్యలు

## స్నాతకోత్సవ సభలో వైస్-ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డిగారి ప్రసంగం వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3—

ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డిగారు నిన్న సాయంకాలం యిక్కడ జరిగిన స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయ కార్యకలాపాలను సమీక్షిస్తూ, జాతీయ జీవనంలో విశ్వవిద్యాలయాలు వహించదగు పాత్ర విశిష్టతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగా గుర్తిస్తే అంతగా విశ్వ విద్యాలయాలు పురోభివృద్ధి చెందగల వన్నారు.

వైస్—ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డిగారు తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"రాష్ట్రంలో విద్యావిషయకంగా వెనుకబడిన ప్రాంతంలో విద్యా వ్యాప్తికి ఉస్మానియా విశ్వవిద్యాలయం కృషిచేస్తున్నది. ఈయూనివర్సిటీకి అనుబంధం చేయబడిన కళాశాలలు నగరంలోను, ఇతర జిల్లాలలోను వున్నవి. నగరంలోగల కళాశాలలు పాతవి. జిల్లాలలోగల కాలేజీలలో చాలా సంస్థలు ఇటీవలనే ప్రారంభింపబడినవి. జిల్లాలలోగల కాలేజీలు నాటికి సంబంధించిన వసతులలోగాని, వివిధ రకాల కోర్సులను కలిగి వుండడంలోగాని నగరంలోగల పాత విద్యా సంస్థలతో ఏమాత్రం సాటికి రావు. ఈ విద్యా సంస్థలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం మరింత ఉదారంగా సహాయం చేయడం అవసరం.

"ఈ ప్రాంతంలో ఉన్నత విద్యాభివృద్ధికి తగు అవకాశాలను కల్పించవలసిన అవసరం ఇటీవల ఎంతగానో ఏర్పడింది. విశ్వవిద్యాలయం వారు ప్రయివేట్ సంస్థలకు, దాతలకు తమ శక్తి కొలదీ ప్రోత్సాహమివ్వడం ద్వారా, తమకు చెందిన సంస్థలను అభివృద్ధి పరచడంద్వారా కృషి జరిపినప్పటికీ అవసరాలకు తగినట్టుగా విద్యాసౌకర్యాలు కల్పించబడినవని చెప్పజాలము.

"ఈ విశ్వవిద్యాలయానికి చెందిన సంస్థలలో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగింది. కొత్తగా 4,000 మంది విద్యార్థులు కాలేజీలలో ప్రవేశించారు. మలక్‌పేటలోని ముంతాజ్ కాలేజీకి, ఆదిలాబాద్‌లోని సైన్సుకాలేజీకి ప్రీ-యూనివర్సిటీ కోర్సులో అఫిలియేషన్ మంజూరు చేయబడింది. ఈ రెండూ కొత్త కళాశాలలు. ఇప్పటి అఫిలియేటెడ్ కాలేజీలలో తొమ్మిదింటిలోను, కాన్‌స్టిట్యూయెంట్ కాలేజీలలో రెండింటిలోను డిగ్రీ కోర్సులు ప్రారంభించడానికి వీలుగా అప్‌గ్రేడ్ చేయబడినవి. ప్రాచ్యభాషలలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శిక్షణ నిచ్చే సది సంస్థలకు కూడా రికగ్నిషన్ మంజూరు చేయబడింది.

"వృత్తి విద్యా కళాశాలలలో ప్రవేశించే అభ్యర్థుల సంఖ్యను విశ్వవిద్యాలయం హెచ్చించగలిగింది. అందుకు ఉదారంగా గ్రాంటులు మంజూరు చేసిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషనుకు, భారత వ్యవసాయ పరిశోధనా సంస్థకు, అమెరికా సాంకేతిక సహకార సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి నేను కృతజ్ఞత తెల్పుతున్నాను. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో సీట్ల సంఖ్య 240 వరకు హెచ్చింపబడింది. వైద్య, వ్యవసాయ కళాశాలలలో సీట్ల సంఖ్యలు వరుసగా 90,80 వరకు హెచ్చింపబడినవి.

"మైనింగ్ ఇంజనీరింగ్‌లో కొత్త కోర్సు ప్రారంభింపబడింది. వైద్యశాస్త్రంలో ఎం.డి., ఎం. ఎస్., పోస్ట్—గ్రాడ్యుయేట్ కోర్సులు ఏర్పాటు చేయబడినవి. రష్యన్, ఇటాలియన్ భాషలలో కోర్సులు ప్రారంభింపబడినవి.

నిజామియా అబ్జర్వేటరీ అభివృద్ధి పరచబడుతున్నది. ఖగోళ శాస్త్రంలో ప్రత్యేకంగా ఒక శాఖ ఏర్పాటు చేయబడింది. న్యూఢిల్లీలోని సోవియట్ రాయబారి కార్యాలయంవారు ప్రొఫెసర్ వి. ఎల్. క్రాషెనిన్నికోవ్ సర్వీసులను తమ వ్యయంపై యూనివర్సిటీకి అప్పగించారు.

"అమెరికన్ సాహిత్యంలో ఎం. ఏ. కోర్సు కూడా ప్రవేశపెట్టబడింది. ఫుల్‌బ్రయిట్ కార్యక్రమాన్ని అనుసరించి ఇండియాకు వచ్చిన అమెరికన్ ప్రొఫెసర్ విలియం ముల్లర్ ఈ కోర్సును నిర్వహిస్తున్నాడు. ఈ కోర్సును ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం. దీనివల్ల మంచి ఫలితాలు కలుగుతున్నవి. ఇటీవల ఇక్కడ జరిగిన అఖిల భారత ఇంగ్లీష్ అధ్యాపక మహాసభలో ఇండియాలోని ఇతర యూనివర్సిటీలలో కూడా ఇట్టి కోర్సును ప్రారంభించాలని సూచించబడింది.

"సాంకేతిక విద్యాభివృద్ధికి కృషి చేయడానికి కెమికల్ టెక్నాలజీ పేరుతో ఒక కొత్త ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబడింది. దానితో యూనివర్సిటీలోని ఫ్యాకల్టీల సంఖ్య పదినుంచి పదకొండుకు పెరిగింది.

"అమెరికా గోధుమ సహాయ నిధి నిర్వాహకులు చరిత్ర, కళలకు సంబంధించిన విషయాలపై, వైజ్ఞానిక శాస్త్రాలపై గ్రంథాలను కొనడానికి డాలర్ల రూపంలో చాలా హెచ్చు మొత్తంలో గ్రాంటును మంజూరు చేశారు. ఈ విషయాన్ని ప్రకటించకపోతే నా కర్తవ్యాన్ని నేను విస్మరించినట్టు కాగలదు. అమెరికా సాంకేతిక సహకార సంస్థవారు కూడా పశు వైద్య, వ్యవసాయ కళాశాలలకు ఉదారంగా విరాళాలు యిచ్చారు.

"మూడేళ్ళ డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టడాన్ని అనుసరించి యూనివర్సిటీ కోర్సులను పునర్నిర్మించడానికి ఉద్దేశింపబడిన కార్యక్రమాన్ని ఇంకా పూర్తిచేయవలసి వున్నది. అదనంగా వసతి సౌకర్యాలను కల్పించడం కూడా మరొక తక్షణ

(మిగతా 2 వ పేజీలో)

# అభివృద్ధి కార్యక్రమాలకు విద్యార్థుల సహకారం

## బ్లాకులలో వారు విధిగా ఒక పక్షం రోజులు పని చేయాలనే ప్రతిపాదన పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 3—

వృత్తి విద్యా కళాశాలల విద్యార్థులు ప్రాక్టికల్ ట్రెయినింగ్ పొందుతున్నట్టుగానే డిగ్రీకోర్సుల అభ్యసించే విద్యార్థులు సమాజాభ్యుదయ, జాతీయ వికాస కార్యక్రమాలు అమలుజరుగుతున్న ప్రాంతాలకు వెళ్ళి విధిగా ఆ కార్యక్రమాలలో పాల్గొనవలెనన్న ప్రతిపాదనపై నేడిక్కడ జరిగిన ప్లానింగ్ ఫోరం కార్యవర్గ సమావేశంలో చర్చ జరపబడింది.

ఈ ప్రతిపాదనపై ఇంకా ఎట్టి నిర్ణయం తీసుకొనబడలేదు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు. విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు, ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్‌గార్లు, కళాశాలల అధ్యాపకుల, విద్యార్థుల ప్రతినిధులు, ఇతర ప్రభుత్వాధికారులు ఆ సమావేశంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు, అధ్యాపకులకు జాతి అభ్యుదయానికి ఉద్దేశింపబడిన ప్రణాళిక గురించి తెలియజేసి, వారిలో ప్రణాళిక పట్ల ఉత్సాహాన్ని, శ్రద్ధాసక్తులను పెంపొందించి, ప్రణాళికను, ప్రత్యేకించి సమాజాభ్యుదయ, జాతీయ వికాస కార్యక్రమాలను అమలు పరచడంలో వారి సహకారాన్ని పొందడానికి ప్రయత్నించడం ప్లానింగ్ ఫోరం లక్ష్యం. ఈ ఫోరం సంవత్సరానికి రెండుసార్లు సమావేశం కాగలదు.

ఈ సమావేశంలో పరిశీలించబడిన ప్రతిపాదన ప్రకారం ఆర్ట్సు కాలేజీల, యూనివర్సిటీల విద్యార్థులు సమాభ్యుదయ, జాతీయ వికాస కార్యక్రమాలు (కమ్యూనిటీ డెవలప్‌మెంట్, నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ బ్లాకులు) అమలు జరపబడుతున్న ప్రాంతాలలో కనీసం ఒక పక్షం రోజులు వుండి, సాంఘిక సేవలో, కాయకష్టం చేయడంలో పాల్గొనవలసి వుండగలరు. ఈ ప్రతిపాదనపై ఇంకా ఎట్టి నిర్ణయం తీసుకొబడలేదు. దానిని గురించి సమగ్రంగా పరిశీలన జరపబడుతుంది.

గ్రామాలలో విద్యార్థులు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి విశ్వవిద్యాలయం వారు సూచించిన స్పష్టమైన పథకంపై కాగల ఖర్చులో సగంవరకు భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధం కాగలదని అధికార ప్రతినిధులు ఆ సమావేశంలో తెలియజేశారు.

విద్యార్థులు ప్రణాళిక గురించి సమగ్రంగా తెలుసుకోడానికి వీలుగా ప్రణాళికకు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సాహిత్యంతో ప్రతి విశ్వవిద్యాలయంలోను, కళాశాలలోను సమాచార కేంద్రాన్ని ప్రారంభించాలని ఈ సమావేశంలో సూచించబడింది.

---

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—కల్కాజీవద్ద నిర్మించిన కొత్త వైర్లెస్ స్టేషనుకు కేంద్ర రవాణా వార్తావాహన సౌకర్యాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఫిబ్రవరి 6 వ ప్రారంభోత్సవం జరుపుతారు. కల్కాజీ స్టేషన్ ఇండియాలోని అగ్రగణ్యమైన టెలికమ్యూనికేషన్ కేంద్రాలలో ఒకటి. ఈ స్టేషను ప్రారంభోత్సవం విదేశ వార్తావాహన సౌకర్యాల విస్తరణ కార్యక్రమంలో ఒక ప్రధాన ఘట్టం.


జమ్మి వారి "లివర్‌క్యూర్"

## బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

క్రమం తప్పకుండ నెలసరి పర్యటన

రోగుల సౌకర్యార్థం, ప్రతినెల ఆయా తేదీలలో దిగువచోట్ల మా డాక్టరు మకాం చేయును. దిగువ తెలిపిన వేళల ప్రకారం ఆయనను సంప్రదింపవచ్చును.

ఉ. 9 గం.ల నుండి 11 గం.ల వరకు   సా. 3 గం.ల నుండి 5 గం.ల వరకు

| స్థలము | తేదీ | అడ్రసు |
|---|---|---|
| నెల్లూరు | 6 (ఉదయం) | అజంతా కఫే, ట్రంక్‌రోడ్డు. |
| సికింద్రాబాద్ | 8 (ఉదయం) | డి. జె. పరేక్ అండ్ కో., కెమిస్టులు, జుమ్మామసీదు. |
| హైదరాబాద్ | 9 (ఉదయం) | డి. జె. పరేక్ అండ్ కో., కెమిస్టులు, రెసిడెన్సీ రోడ్డు. |
| తెనాలి | 12 (ఉదయం) | కన్యకా పరమేశ్వరి సత్రం. |
| గుంటూరు | 14 (ఉదయం) | మెడికల్ స్టోర్సు, కొత్తపేట. |
| మచిలీపట్నం | 16 (ఉదయం) | ఆనంద ఫార్మసీ కెమిస్టులు, మెయిన్ రోడ్డు. |
| రాజమండ్రి | 19 (ఉదయం) | ఈశ్వరదాస్ అండ్ కో., ఏజంట్లు జాండు కంపెనీ, 3/101, ఇన్నీస్‌పేట. |
| భీమవరం | 20 (ఉదయం) | ప్రసాద్ సన్స్ అండ్ కో., కెమిస్టులు. |
| జంషెడ్పూర్ | ప్రతినెల ఆఖరు | |
| | ఆదివారం ఉ. & సా. | ఆంధ్ర డ్రమాటిక్ & లిటరరీ సొసైటీ, సాక్చి. |
| ఖరగ్‌పూర్ | 4 ఉ. & సా. | యునైటెడ్ మెడికల్ స్టోర్స్, కెమిస్టులు అండ్ డ్రగ్గిస్టులు, ఎస్.టి.ఇ. 155, రైల్వే మార్కెట్టు. |
| రాయపూర్ | 25 ఉ. & సా. | సి. పి. మెడికల్ స్టోర్స్, కెమిస్టులు అండ్ డ్రగ్గిస్టులు, సాదర్ బజార్, టెలిఫోన్ 118 |

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్,

బ్రాంచీలు:

గుండా కృష్ణమూర్తి బిల్డింగ్, 17/329, నాగేశ్వరరావు పంతులు రోడ్డు, గాంధినగర్, పి. ఓ. విజయవాడ.

వోరుగంటి వారి వీధి, విజయనగరం సిటీ.   182/1, హారిసన్ రోడ్డు, కలకత్తా.

ఆంధ్రప్రభ 5-2-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

"పంతులమ్మ క్లాసులో నల్లబల్లమీద వ్రాస్తున్నది. మొదటి పంతులమ్మ వ్రాస్తుండగా ఆమె నిజమైన ఆకారంతోనే మరో పంతులమ్మ [illegible] పిల్లలవంటి ఆ పంతులమ్మలను చూచి పిల్లలు గాభరా పడిపోయారు." ఒకరు ఇద్దరుగా కన్పించారు.

అనేకమైన అద్భుత విషయాలను తెలియజేసే వ్యాసం...

ఆత్మ—శరీరాలు

నిత్య దారిద్ర్యంలో సతమతమయ్యే భర్త సరి కొత్త మోటారులో కారులోంచి దిగుతుంటే చూచిన ఇల్లాలు విస్తుపోతుంది. ఆవెనుక జరిగే సంఘటనలు హృదయాలను కదిలించే సన్నివేశాలు...

త్యాగమూర్తి—కథ

మరో ఏడు మధుర కథానికలు:

వక్రరేఖలు; అర్ధాంగి; వార ఫలాలు; శ్రమ ఫలితం; పెళ్ళి చూపులు; గురి తప్పిన గురవయ్య మామ; బాలచంద్రుడు

షడ్రసోపాఖ్యానం—వ్యంగ్య రచన

ప్రమదావనం:

దంతాల శుభ్రత—వ్యాసం

బాలప్రభ:

తేనెటీగలు—గేయం; ఏనుగు తొండం; ముగ్గురు మిత్రులు; భాగ్యదేవత—కథలు.

చిత్రప్రభ:

టూరింగ్ సినిమాలు—వ్యాసం

మామూలు శీర్షికలతో పాటు రిపబ్లిక్ దృశ్యాల ఫోటోలు

వచ్చేవారం కొత్త సీరియల్ ఆరంభం

64 పేజీలు   వెల: 25 నయాపైసలు

# సంగ్రహ ప్రకటనలు

### పుస్తకములు

How to speak & write correctly Rs. 2|- A Dictionary of idioms & phrases Rs. 1-4-0.ఎ.ఎస్. మణి & కో, (a) 14, సాంబయర్ వీధి, మద్రాసు—1

### కావలెను

జంపకానాలకు, దుప్పట్లకు కమీషన్ మీద ఏజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. "PACHAIAPPA TEXTILES," BHAVANI (P.O.), (Via) Erode."

### అమ్మకము

ఫోర్డ్, చెవ్రలెట్, బస్సులు (194" వీల్ బేస్) ఇతర స్టోరులు క్రోం పేటలో స్టేట్ ట్రాన్స్ పోర్టు సెంట్రల్ వర్కుషాపు వద్ద 11-2-58 ఉ. 10—30 గం.కు అమ్మబడును. ముత్రేస్, మద్రాసు—1.

### మెషినరి

టర్రెట్‌లేత్ 7/8" కెపాసిటి. సరి క్రొత్తది. స్విస్ తయారి. రెడిస్టాకు. వివరములకు: ఆర్నో ఇంజనీరింగ్ కంపెనీ, 38, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు—1.

### మెషినరి మరియు పనిముట్లు

1" నుండి 12" వరకు ఆయిల్ సీల్స్, లూజ్ పిస్టన్స్ రింగ్స్ వగైరాలకు మమ్ము సంప్రతించండి. రజనీకాంత్ ఎం. మెహతా, 37, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు—1.

### ఎలెక్ట్రికల్ సామానులు

మీకు నాణ్యమే కావాలంటే మీరు "యూనివర్సల్" మీద ఆధారపడి వుండవచ్చును. లైటుకు గాని, పవరుకుగానీ కరెంటుకు యూనివర్సల్ కేబిల్స్ బాగా పనిచేయును. రిప్రజెంటిటివులు: జవేరి సేల్సు కార్పొరేషన్, 19, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు—1.

### ప్రకటన

కొక్కోక శాస్త్రము పుస్తకం రు. 5/— మీ అభిమాన సినీతారలు, దేవుళ్లు, నాయకుల ఫోటోలు పెద్దసైజు 25రు. 3/–; 100 రు. 10/– Paradise Agency, 8, Choolai, Madras.

### వేలం నోటీసు

గుంటూరు మునిసిపాలిటీ

14—2—1958 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గం. నుండి అవసరమైన తరువాత రోజులలోను, మునిసిపల్ ఆఫీసు ఆవరణములో శ్రీ కమీషనరు గారిచే 1958—59 సం. నకు మార్కెట్లు, బస్సుస్టాండులు, కబేళా, బండ్ల స్టాండులు వగైరాల మీద సుంకము వసూలు చేసుకొనే హక్కు బహిరంగముగా వేలం వేయబడును. పాటకు సంబంధించిన షరతులు, రూల్సు 25—1—58 వ తేదీ గల గుంటూరు జిల్లా గెజెటులో ప్రచురించబడెను. సదరు కాపీలు కావలసినవారు దరఖాస్తు పెట్టుకొని ఉచితముగా పొందవచ్చును.

(సం) పి. ఎస్. వాసుదేవన్, కమీషనరు, మునిసిపల్ ఆఫీసు, గుంటూరు.

తెనాలి మునిసిపాలిటీ

వేలము మరియు టెండరు నోటీసు

తెనాలి మునిసిపాలిటీకి చెందిన కూరగాయల మార్కెట్లు, చేపల మార్కెట్లు, పెరుగు మార్కెట్లు, జంతు వధశాల, బస్సు స్టాండు, కార్టు స్టాండు, ప్రకటనబోర్డులు, పత్రములు మొదలగువాటి నుండి నిర్ణయింపబడిన రేట్ల ప్రకారము రుసుము వసూలు చేసికొనుటకున్నూ, గొడౌనులు, పూర చెరువు ప్లాటులు, స్టాల్సు వగైరాలను 1958—59 సం,మునకు ఉపయోగించుకొను హక్కును తెనాలి మునిసిపల్ కమీషనరు గారిచే 20—2—1958 తేదీ గురువారం, తదుపరి రోజులలోను ఉదయం 9 గంటల నుండి తెనాలి మునిసిపల్ ఆఫీసులో బహిరంగ వేలములో అమ్మబడును.

1958—59 సంవత్సరమునకు తెనాలి మునిసిపాలిటీకి కావలసిన స్టేషనరి, పబ్లిక్ హెల్తు యింజనీరింగ్ డిపార్టుమెంటులకు కావలసిన వస్తువులు, అచ్చు పనులు వగైరాలకు 17—2—58 తేదీ సోమవారం సాయంత్రం 3 గంటల వరకు మునిసిపల్ కమీషనరు గారిచే గాని, లేక వారిచే అనుమతించబడిన వారిచే గాని సీల్డు టెండర్లు తీసుకొనబడును.

షరా :—వివరములు తెలిసికొన గోరువారు మునిసిపల్ ఆఫీసులో ఆఫీసు పనిచేయు రోజులలో ఉదయం 10-30 గం.నుండి సాయంత్రం 5— గం. వరకు తెలిసికొనవచ్చును.

(సం) పి. నాగభూషణంనాయుడు, కమీషనరు, తెనాలి మునిసిపాలిటీ.

### టెండరు నోటీసు

గుంటూరు మునిసిపాలిటీ

25—2—58 వ తేదీ మంగళవారం సాయంత్రము 3 గం. వరకు శ్రీ కమీషనరు గారిచే 1958—59 సం. నకు కావలసిన స్టేషనరీ సామానులు, మోటారు ఆయిల్సు, లైటింగు మరియు కన్సర్వెన్సీ ఆర్టికల్సు వగైరాలకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. వచ్చిన టెండర్లను ఆరోజు సాయంత్రమే 4 గం. లకు హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

25—1—58 వ తేదీ గల గుంటూరుజిల్లా గెజెటులో సదరు టెండర్లకు సంబంధించిన నిబంధనలు వగైరాలు ప్రచురించబడెను. సదరు కాపీలు కావలసినవారు దరఖాస్తు పెట్టుకొని ఉచితముగా పొందవచ్చును.

(సం) పి. ఎస్. వాసుదేవన్, కమీషనరు, మునిసిపల్ ఆఫీసు, గుంటూరు.

గూడూరు మునిసిపల్ ఆయుర్వేద అనువత్రికి కావలసిన మందులు సప్లయి చేయుటకుగాను గూడూరు మునిసిపల్ కమీషనర్ వారిచే 14—2—58 తేదీన సా. 4 గంటల వరకు సీలు టెండర్లు తీసుకొనబడును. మందుల యొక్క వివరములు, టెండరు ఫారములు వగైరాలు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. (సం) బి. జయరాం, కమీషనరు, మునిసిపల్ ఆఫీసు, గూడూరు.

తాడికొండ పంచాయతీలో ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకుగాను సీలు టెండర్లు పంచాయతీ కార్యనిర్వాహకాధికారిగారిచే గాని, లేక వారి అనుమతి పొందిన వారిచే గాని 17-2-58 తేదీ సా. 4 గంటలులోగా తీసుకొబడును. టెండర్లు అదే రోజున సా. 4—30 గంటలకు కంట్రాక్టర్ల సమక్షమందు తెరువబడును. టెండరుతోపాటు 5% డిపాజిట్టు చెల్లించని వారి టెండర్లు నిరాకరించబడును. టెండరు షరతులు, మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికోవచ్చును. రిజిష్టర్డు కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పెట్టుకోవలెను.

1. తాడికొండ—కంతేరు రోడ్డువాగు బ్రిడ్జి నిర్మించుటకుగాను.
   ఎస్టిమేటు రు. 11,800/—
   డిపాజిట్టు రు. 590/—
2. హరిజన వాడలో లైబ్రరీ భవనము కట్టుటకు. ఎస్టిమేటు రు. 2,000/—
   డిపాజిట్టు రు. 100/—
3. పోలీసు స్టేషను వద్దనుండి శ్మశానం వరకు రోడ్డు రిపేరు చేయుట.
   ఎస్టిమేటు రు. 1,900/—
   డిపాజిట్టు రు. 90/—

(సం) డి. సంగీతరావు, కార్యనిర్వాహకాధికారి, తాడికొండ పంచాయతీ, గుంటూరు తాలూకా.

డోన్ పంచాయతీలో ఈ దిగువ కనుపరచబడిన పనులకు సీల్డు టెండర్లు 20—2—58 తేదీ గురువారం సాయంత్రం 4 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. అదే దినము సాయంత్రం 4—30 గం.కు టెండర్లు పరిశీలించబడును. డిపాజిట్టు లేని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమునందు తెలుసుకొనవచ్చును.

1. మెయిన్‌రోడ్డుకు పక్క కాలువ కట్టుట
   ఎస్టిమేటు మొత్తము రు. 6,700/—
   ధరావత్తు రు. 335/—
2. అంకాళమ్మ వీధి రోడ్డుకు పక్క కాలువ కట్టుట
   ఎస్టిమేటు మొత్తము రు. 5,500/—
   ధరావత్తు రు. 275/—
3. కొటికె వెంకటస్వామి వీధి రోడ్డుకు పక్క కాలువ కట్టుట
   ఎస్టిమేటు మొత్తము రు. 2,800/—
   ధరావత్తు రు. 140/—
4. కొండపేటలో పడమటదిశకు పాయిఖానా దొడ్డి కట్టుట
   ఎస్టిమేటు మొత్తము రు. 1,900/—
   ధరావత్తు రు. 95/—
5. కొండపేటలో దక్షిణదిశకు పాయిఖానా దొడ్డి కట్టుట
   ఎస్టిమేటు మొత్తము రు. 1,900/—
   ధరావత్తు రు. 95/—
6. చర్చివీధి రోడ్డుకు మెటలు వేయుట
   ఎస్టిమేటు మొత్తము రు. 420/—
   ధరావత్తు రు. 20/—
7. అలా లక్ష్మమ్మ సందు రోడ్డుకు మెటలు వేయుట
   ఎస్టిమేటు మొత్తము రు. 1,350/—
   ధరావత్తు రు. 70/—
8. కాలువ బండలతో కనువుతొట్లు కట్టుట
   ఎస్టిమేటు మొత్తము రు. 1,300/—
   ధరావత్తు రు. 65/—
9. ఆఫీసు పనివాండ్రకు డ్రస్సు సప్లయిచేయుట
   ధరావత్తు రు. 50/—

(సం) ఎల్. సి. తిమ్మప్ప, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డోన్ పంచాయతీ.


ఎల్లప్పుడు సూపర్ పవర్ బ్యాటరీలనే కోరి కొనండి



వేలకొలది మోటారు కార్లకు, ట్రాక్టర్లకు మా సూపర్ పవర్ బ్యాటరీలు ఉపయోగింపబడుచున్నవి. సాధారణంగా దానినే అందరూ కోరుచున్నారు.

మీరుకూడా దానిని ఉపయోగించుకోవచ్చు

త్వరలో స్టార్టు చేయుటకు. ప్రకాశమైన దీపములకు ఉత్తరవాదముగా పనిచేయును. ఇప్పుడు నవీనముగా ద్రావకములచేత చెడనటువంటి "పైపర్ గ్లాస్" ప్రత్యేకముగా అమర్చబడి యున్నది. తయారుచేయువారు:

SUPER POWER BATTERIES INDIA, PRIVATE LTD., Krishna Nivas, Charni Road Corner, New Queen's Road, BOMBAY - 4.

హెడ్డాఫీసు: బొంబాయి

డిస్ట్రిబ్యూటర్లు: రహీం & బ్రదర్స్, నార్తుబ్లాక్ నం. 21, కాశేశ్వరరావు మార్కెట్, విజయవాడ.




కర్నూలులో స్త్రీల కళాశాల స్థాపించే నిమిత్తం కాలేజీ నిధిసేకరణ సంఘం వసూలు చేసిన రెండు లక్షల రూపాయలకు ఒక చెక్కును ముఖ్యమంత్రికి సమర్పించిన సందర్భం. స్వాగతపత్రం చదువుతున్న నంద్యాల మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఆత్మకూరు నాగభూషణం చెట్టిగారిని. విద్యామంత్రిని, కాలేజీకి లక్ష రూపాయలు విరాళ మిచ్చిన శ్రీ కాశిరెడ్డి వెంకటరెడ్డిగారిని కూడా ఫొటోలో చూడవచ్చు

# "పేదల మేలుకొరకు ధనికులు పన్నుల భారం మోయక తప్పదు"

## పత్తికొండలో నీటి సరఫరా ప్రణాళిక ప్రారంభోత్సవ సభలో మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి వివరణ

పత్తికొండ, ఫిబ్రవరి 1—

"సోషలిస్టు సమాజ ఆశయం దృష్ట్యా పేదల పరిస్థితులను చక్కబరచడానికి ధనికులపై పన్నుల భారం మోపక తప్పదు. ఇందుకు ధనికులు మనఃపూర్వకంగా సమ్మతించాలి" అని స్థానిక సంస్థల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు యిక్కడ నీటి సరఫరా ప్రణాళిక ప్రారంభోత్సవ సభలో విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి నీటి సరఫరా ప్రణాళికకు ఇక్కడ జనవరి 29 వ తేదీ సాయంకాలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ కార్మిక శాఖామాత్యులు శ్రీ డి. సంజీవయ్య గారు ప్రారంభోత్సవం చేశారు.

సభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ప్రారంభోత్సవ సభావేదిక విద్యుద్దీపాలతో అతి సుందరంగా అలంకరించబడింది. మంత్రులు హైదరాబాద్‌నుండి కర్నూలు మీదుగా యిక్కడికి వచ్చారు. వారికి పంచాయతీ అధ్యక్షులు శ్రీ హెూసూరు శ్రీరాములు గారు, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. ప్రతాపరెడ్డి గారు, పంచాయతీ సభ్యులు, కాంగ్రెసు వాదులు, పురప్రముఖులు, నీటి సరఫరా ప్రారంభోత్సవ ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ టి. వెంకట సిద్ధయ్యగారు తదితర్లు స్వాగతం చెప్పారు.

తేనీటి విందు అనంతరం మంత్రులు పరివారంతో సహా హెడ్ వాటర్‌వర్క్సు వద్దకు వెళ్లి చూచారు. తరువాత ముసాఫర్ బంగాళా నుంచి మంత్రులు శ్రీ సంజీవయ్యగారు, బ్రహ్మానందరెడ్డిగార్లను మేళతాళములతో, ఊరేగింపుతో సభా వేదిక దగ్గరకు తీసుకొని వచ్చారు. పంచాయతీ పారిశుద్ధ్య శాఖ కార్మికులు శ్రీ రంగన్న, శ్రీ పాపయ్యగార్లు మంత్రులకు పూలమాలలు వేశారు. పిమ్మట మంత్రి శ్రీ సంజీవయ్యగారు నీటి కొళాయిని తెరిచారు.

### ప్రకాశం ఛాయాచిత్రం ఆవిష్కరణ

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంగారి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేశారు. తరువాత ఈ విధంగా ఉపన్యసించారు:

"మూడుదశాబ్దాలకుపై గాని ద్రాణమై యుం ద్రాణమై వున్న ఆంధ్రజాతిని త్యాగముల ద్వారా మేల్కొల్పి అనవరతం ప్రజాసేవకే తన సర్వస్వమును త్యాగం చేసిన ఆకుంఠిత దేశభక్తుడు, త్యాగి, వీరకేసరి శ్రీ ప్రకాశం గారి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించే మహాభాగ్యం తనకు కలిగినందుకు మిక్కిలి గర్విస్తున్నాను. పత్తికొండ పంచాయతీ వారు వీరుడు, త్యాగి పేర తమ నీటి సరఫరా ప్రణాళికలను ప్రారంభించడం అమరజీవి శ్రీ ప్రకాశం గారి సేవలకు వీర పూజ వంటిది.

"నిజంగా పత్తికొండ తాలూకా ప్రజలు, ప్రత్యేకంగా పత్తికొండ పట్టణ ప్రజలు ఎంతో అదృష్టవంతులు. 8,500 జనాభా గల పట్టణాలలో మా గుంటూరు జిల్లాలో ఈపాటి సౌకర్యాలు లేవు. దేశానికి స్వరాజ్యం వచ్చి, ప్రజా ప్రభుత్వాలు ఏర్పడిన ఇంత అచిరకాలంలో అభివృద్ధి కార్యక్రమాలు యిక్కడ వ్యాపించడానికి ప్రజల ఆందోళన, ఉత్సాహాల కారణం. ఈ తాలూకా ఆర్థికంగా మిక్కిలి వెనుకబడి బడి వున్నది. రాష్ట్రంలో ప్రతి ప్రాంతమును అభివృద్ధి చేయడమే ప్రభుత్వం తన లక్ష్యంగా పెట్టుకున్నది.

"మూడు దశాబ్దాలుగా పత్తికొండ పట్టణంలో గల నీటి కొరతను తీర్చడానికి ప్రారంభమయిన ఉద్యమం నేటితో సఫలీకృతం అయింది. ఇకనుండి పత్తికొండలో నీళ్ల కరువు అనే సమస్య వుండదు. నీటి సౌకర్యమే మానవుని నాగరికతను అభివృద్ధి పరుస్తుంది. నీటి సంపుల ద్వారా మంచి నీరు సరఫరా అయితే మీ ప్రాంతంలో విశేషంగా వ్యాపించిన నారికురుపులు, మలేరియా నిర్మూలించబడుననుటలో సందేహం లేదు. మీ ప్రాంతాభివృద్ధికి ప్రభుత్వం ఎలెక్ట్రిసిటీ, జాతీయ గ్రామీణ నీటి సరఫరా, మరియు పారిశుద్ధ్య ప్రణాళిక, మలేరియా నిరోధక ప్రణాళిక, పక్కా ఆసుపత్రి భవనం, హైస్కూలు భవనం లాంటివి సహాయం చేశారు. ప్రభుత్వము ప్రజలు ఈ నాడు వేరు గాదు. ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికా లక్ష్యాలను ప్రజలు బలపరచాలి. ఎక్కడైనా మన దేశంలో మేలు చేసిన వారిని, ఆపదనుండి రక్షించిన వారిని మరచిపోయే పద్ధతి లేదు. పత్తికొండ ప్రజలు, తాలూకా వాసులు ఈ విషయాలను జ్ఞాపకం చేసుకోండి. భవిష్యత్తులో కూడా జ్ఞాపకం వుంచుకోండి.

"ప్రభుత్వ విధానాలను ఈనాడు చీటికి మాటికి విమర్శిస్తూ వుంటారు. నిజంగా ప్రజాస్వామిక వ్యవస్థలో పాలక పక్షమునకు నిర్మాణాత్మక విమర్శలు అవసరమే. కాని, ప్రభుత్వ పరిపాలన గమనాన్ని నిరోధించే విచ్ఛిన్న కర విమర్శలు పనికి రావు. పన్నుల విధానం ఈ నాడు ప్రభుత్వం ఆశించిన సోషలిస్టు సమాజ స్థాపన ఆశయం తోనే వేయబడినవి. డబ్బు లేనిదే అభివృద్ధి ఎలా సాధ్యం? ధనవంతులపై పన్నులు వేయకుండా ఆర్థిక సమానత్వాలను తొలగించడం ఎలా సాధ్యం. ప్రపంచ శాంతి దూత భారత దేశఆశాజ్యోతి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంతో కాంగ్రెసు తప్పక సోషలిజమును సాధించుతుంది. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఆ యిలు చేయ దలచిన, పాఠ్య గ్రంథాల ప్రచురణ, బస్సుల జాతీయకరణ, భూ సంస్కరణలు అభివృద్ధి దాయకం కావా? క్రమేణా ప్రజలకు సరిసమాన అవకాశములను కల్పించి, ప్రజా జీవితాలను ఆనందదాయకం చేయాలనేది మా లక్ష్యం. ఈ అభ్యుదయ లక్ష్య సాధనలో ప్రజలు మాతో ఏకీభవించి బలపరచాలి.

"ఈనాడు ప్రభుత్వ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి నాయకత్వం క్రింద తలపెట్టిన భూ సంస్కరణల విధానం ను ఏ శక్తి కూడ ఎంత బలమైనదైనా అడ్డలేదు. భూ సంస్కరణలు అమలుపరుస్తాము. చిన్నకారు రైతులకు భూ సంస్కరణలు చాలా అవసరం. చిన్న రైతులు నిజంగా రేయనక, పగలనక శ్రమించి కృషి చేయాలి. పండించే పేదరైతుల భూములకేమీ ముప్పు రాదు. వేల ఎకరాలు కలిగి, భూమి ఎంత పరిమితి వుందో, ఏదిశలో పొలం వున్నదో తెలియక, కేవలం శ్రమజీవుల శ్రమ ఫలితాలను దోచుకొని కులికి ఆనందించే భూస్వాముల భూస్వామ్య పద్ధతి నిర్మూలనకే సామాజిక న్యాయమును నెలకొల్పుటకే భూ సంస్కరణలు పెట్టుతాము. దున్నే వానికి భూమిపై హక్కును స్థిరపరుస్తాం. గరిష్ఠ పరిమితి కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే భూమిని ప్రభుత్వం తీసుకొని భూమిలేని నిరుపేదలకు పంచుతుంది. భూ సంస్కరణలను ప్రవేశపెట్టడంలో ప్రభుత్వ విధానములు తిరుగులేనివి."

తరువాత మంత్రి శ్రీ సంజీవయ్య గారు తమ ఉపన్యాసంలో ఇలా ముచ్చటించారు:

"ప్రభుత్వ లక్ష్యం ఈ నాడు సోషలిస్టు సమాజ స్థాపనే. ప్రపంచంలో యే దేశముకూడా యింత స్వల్ప వ్యవధిలో భారత దేశములా అభివృద్ధి సాధించలేదు. నిజంగా యిది గర్వ కారణం. ప్రభుత్వం అది చేయలేదు, యిది చేయలేదు, పన్నులు విశేషంగా వేస్తుంది, అనే విమర్శలు చేయవచ్చు. కాని, బాధ్యతతో, సేవా దృక్పథంతో దేశ శ్రేయస్సును ప్రధానంగా పెట్టుకొని నిర్మాణాత్మకంగా పరిపాలన చేయడం అత్యంత కష్టం. ఎన్ని విచ్ఛిన్నకర విమర్శలు వచ్చినా ప్రజా క్షేమం, అభ్యుదయమే మా ప్రభుత్వ లక్ష్యం. ఈ నాడు త్యాము మన నాయకుడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యము కింద చేస్తున్న కార్యములు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారి నాయకత్వమున జరుగుతున్న అభ్యుదయ కార్యక్రమాలు గమనిస్తే ప్రజల కర్తవ్యమవుతుంది. పన్నులు వేయకుండా డబ్బులేకుండా దేశాభివృద్ధిని సాధించడమెలాగా? ధనవంతులపైన పన్నులు వేస్తే ప్రజలకు వ్యతిరేకమా? ప్రజా బలము మాకున్నది. "ఎవరెన్ని అడ్డంకులు పెట్టినా భూ సంస్కరణలు తెచ్చి తీరుతాం. ఆర్థిక, సాంఘిక వ్యత్యాసములను రూపుమాపి సమాజస్థాపన చేస్తాం. నిజంగా ప్రభుత్వం మన ప్రాంతానికి చేసిన అభివృద్ధిని ప్రజలు విస్మరించ రాదు. ఈనాటితో పత్తికొండలో నీటి కరువు తీరిపోయింది. ప్రజలు ఆరోగ్యకరమైన త్రాగునీటిని 3 దశాబ్దముల కృషి ఫలితంగా సాధించారు. ప్రజల వైద్య సదుపాయానికి పక్కా ఆసుపత్రి భవనం తయారు అగుచున్నది. ఇంక హైస్కూలు భవన నిర్మాణానికి భవన నిర్మాణ కమిటీ ఏర్పడింది. కలవారు ఉదారంగా ధన సహాయము చేసి తోడ్పడితే హైస్కూలుకు శాశ్వత భవనము తయారవుతుంది. జిల్లాబోర్డు నుండి రు. 50,000 లు రైల్వే సెస్సు నిధినుండి పత్తికొండ హైస్కూలుకు డబ్బు మంజూరు అయినది. స్థానికాభివృద్ధి కార్యక్రమాల కింద రు. 30,000 ల వరకు వస్తుంది. ప్రజలు ధనరూపకంలో శ్రమరూపంలో రు. 25 వేల వరకు విరాళములు ప్రోగుచేస్తే పని సులభం. శ్రమ అనక. 30 యేండ్లుగా కృషిచేసి నీటి కొరతలను తీర్చుటకు రు. 13,000 లతో నీటి సరఫరా ప్రణాళికను విజయవంతం చేసుకున్నందుకు పంచాయతీ వారిని, ముఖ్యంగా ప్రజలను అభినందించక తప్పదు."

పంచాయతీ అధ్యక్షులు శ్రీ హెూసూరు శ్రీరాములు గారి వందన వాదకముతో సభ ముగిసింది.

అమాత్యుల గౌరవార్థం రాత్రి క్రొత్త ఆసుపత్రి భవనంలో శ్రీ తొమ్మండ్ర వెంకట సిద్ధయ్య గారు విందు చేశారు.

## అంతర్వేది ఆలయం మరమ్మత్తు

### దేవస్థానం కమిటీ కృషికి మంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడుగారి సంతృప్తి

రాజోలు, జనవరి 31—ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖా మంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడుగారు నిన్న మధ్యాహ్నంఅంతర్వేదివచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చెయిర్మన్ శ్రీ ముప్పర్తి వెంకటరత్నంగారు, ఇతర అధికార అనధికార ప్రముఖులు పెక్కుమంది కాంచీల రేవు వద్ద మంత్రికి స్వాగతమిచ్చి బ్యాండు వాయిద్యము లతో తోడ్కొని వచ్చారు.

తాము దేవాదాయ—ధర్మాదాయ శాఖను నిర్వహించినప్పుడు ప్రారంభమై యిప్పటికీ జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం మరమత్తు పని శ్రీ రెడ్డి నాయుడు గారు శ్రద్ధగా పరిశీలించారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి సందర్శనంచేసుకొని, తీర్థం నలుమూలల చూచారు. ఆలయ మరమ్మత్తును గురించి ఆయన కొన్ని సలహాలిచ్చారు. దేవస్థానం కమిటీ కృషిని శ్రీ నాయుడు గారు ప్రశంసించారు.

అంతర్వేది పురోభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా తోడ్పడ గలనని శ్రీ వెంకటరెడ్డి నాయుడు గారు అన్నారు. రాత్రికి మంత్రి నర్సాపురం వెళ్లారు.

## 8 మంది జూదరులకు జరిమానా

గూడూరు, జనవరి 28—గూడూరు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వి. రామకోటారెడ్డిగారు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌గారు, టౌన్ రూరల్ సబ్-ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు యస్. రామమూర్తి, పి. సుబ్రహ్మణ్యంగార్లు సిబ్బందితో అకస్మాత్తుగా గూడూరు టౌన్‌లో రెండు కాటన్ మార్కెటు జూదపు కంపెనీలపై దాడిచేసి, ఎనిమిదిమందిని అరెస్టుచేస్తూ, జూదానికి సంబంధించిన పరికరాలు, నగదు రు. 725-11-3 లు స్వాధీన పరచుకొన్నారు.

సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు శ్రీ బి. క రాయిగారు ఇద్దరికి చెరి రు. 75—లు, ఇతర ఆరుగురికి రు. 25 — లు చొప్పున జరిమానాలు విధించారు.

జరిమానాల మొత్తంలోను, పట్టుబడిన పైకంలోను సగభాగం దాడిచేసి ముద్దాయిలను పట్టుకొన్న పోలీసు అధికారులకు బహుమతులుగా చెందాలని మేజస్ట్రేటు తీర్పులో పేర్కొన్నారట.

## బట్టల నిల్వలపై పన్ను చెల్లింపు

### ప్రభుత్వ విధానం త్వరలో ప్రకటించబడగలదని ఆర్థికమంత్రి అభిభాషణ

తెనాలి, జనవరి 31—ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తెనాలి పట్టణ క్లాతు మర్చంట్సు అసోసియేషన్ 14 వ వార్షికోత్సవ సభలో ఉపన్యసిస్తూ, ఆంధ్రప్రభుత్వం బట్టల వ్యాపారస్థులు తమ నిల్వలపై పన్ను చెల్లించవలసిన పద్ధతిని విజయవాడ, సికిందరాబాదు వస్త్ర వ్యాపారస్థుల అసోసియేషన్ విజ్ఞప్తుల మేరకు మద్రాసు స్టేటులోని విధానాన్ని అనుసరించి సెంట్రల్ ఎక్సయిజ్‌వారి లెవీ ప్రకారం నిర్ణయిస్తూ ఉత్తరువులు చేసిందనీ, ఆ ఉత్తరువులు కొలది కాలంలోనే ప్రచురించబడగలవనీ తెలియజేశారు. ఉద్యోగులతో సహకరించి పన్నులు చెల్లించ వలసిందని ఆయన కోరారు.

శ్రీ మద్ది సుదర్శనం గారు తమ అధ్యక్షోపన్యాసంలో నుడివినట్లు ప్రభుత్వానికి వాణిజ్య మండలిని అగౌరవ పరిచే అభిప్రాయం ప్రభుత్వానికి లేదని, అన్ని ముఖ్య విషయాలలోను మండలితో సంప్రతిస్తున్నదని ఏలూరు వర్తకుల విజ్ఞప్తుల మేరకు పొగాకుపై కూడా కేంద్రప్రభుత్వానికి పన్ను చెల్లించేచోట్ల రాష్ట్రాలకు చెల్లించిన పన్నులు తిరిగి యివ్వడానికి ఉత్తరువులు జారీ చేయబడగలవని తెలియజేశారు. ఆంధ్రలో పరిశ్రమలు నెలకొల్ప డానికి మూలధనం తగినంతగా ఇయటికి రావడం లేదని, సహకార పద్ధతిపై మూడు చక్కెర ఫ్యాక్టరీలు అతి కష్టంపై షేరు ధనం వసూలు చేయ గలిగిన వని అన్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో రాబోవు సంవత్సరానికి ఆంధ్రకు 30 కోట్లు అతి కష్టంపై కేంద్రప్రభుత్వం కేటాయించిందనీ, దానిలో 18 కోట్లు కేంద్రప్రభుత్వం అప్పుగా యిస్తే మిగిలిన 12 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సేకరించవలసి వున్నదనీ, దానికిగాను ఆరుకోట్లు వరకు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ద్వారా పోగు చెయ్యవలసి వున్నదని, కనుక వర్తకులు, రైతులు ఈ ఉద్యమానికి అప్పుయిచ్చి దేశాభివృద్ధికి తోడ్పడవలసిందను మంత్రి కోరారు.

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ 30 కోట్ల రూపాయలతో విర్లాలు పెట్టడానికి సిద్ధంగా వున్నప్పటికీ, ఆంధ్రలోని ప్రజలు కొంతలో కొంత మొత్తమైనా వాటాలు కొనడానికి ఆసక్తి చూపడంలేదన్నారు. కాని ఆదాయం పన్ను లేని చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో ప్రజలు విరివిగా పాల్గొని దేశాభివృద్ధికి తోడ్పడవలెనని కోరరు

## కలరావల్ల ఇద్దరి మృతి

### గూడూరు సమీపంలో

గూడూరు, జనవరి 27 —గూడూరుకు తూర్పుగా సుమారు మైలు దూరంలో నూతనంగా ట్రంకురోడ్డును మరలిస్తూ వంబలేరు రోడ్డు బ్రిడ్జి నిర్మాణంలో పనిచేస్తున్న సుమారు 50 మందిలో నిన్న 11 మందికి ఆకస్మాత్తుగా కలరా వ్యాధి సోకగా దొరస్వామి అనే అతను వెంటనే మరణించినట్లు వార్త వచ్చింది. ఆ రోజునే గూడూరు గవర్నమెంటు ఆస్పత్రిలో చేర్పించిన పదిమందిలో కుప్పయ్య అనే ఆతడు చనిపోయాడు.

గూడూరు ఆస్పత్రి డాక్టర్లు శ్రీ కె. జె. యుఫ్. రాజశేఖర్, శ్రీమతి యం. సి. యల్. రాధాకృష్ణయ్యగార్లు కలరా రోగులకు చికిత్స చేస్తున్నారు. మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారులు, హెల్తు ఇన్‌స్పెక్టర్ వ్యాధి నిరోధానికి తగు చర్యలు తీసుకొంటున్నారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. జయరాం నాయుడుగారు కలరా నివారణకై ప్రజలు పాటించవలసిన ఆరోగ్య నియమాలు తెలియ జేశారు. (ను.వి.)

## వేరుసెనగపై అమ్మకం పన్ను బదులుగా....

### ఎక్సైజ్ సుంకం విధించ దగునని సూచన

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 1—కడపజిల్లా నూనె ఉత్పత్తిదారుల సప్తమ వార్షికోత్సవం నిన్న కొండాపురంలో శ్రీ తల్లం బదరప్ప అండ్ కంపెనీ వారి ఫ్యాక్టరీ ఆవరణలో జరుపబడింది.

సభకు శ్రీ జె. వేమయ్యగారు అధ్యక్షత వహించారు.

నూతన సంవత్సరానికి సంఘానికి శ్రీ ఎ. నాగభూషణరావుగారు అధ్యక్షులుగాను, శ్రీ టి. బాలసుబ్రహ్మణ్యంగారు ఉపాధ్యక్షులుగాను, శ్రీ ముడియం కృష్ణమూర్తిగారు కార్యదర్శిగాను, శ్రీ జూటూరు రమణయ్యగారు సహాయ కార్యదర్శిగాను, శ్రీ ఎం. వెంకటసుబ్బయ్యగారు కోశాధిపతిగాను ఎన్నుకోబడ్డారు.

కడప జిల్లాలో సాంకేతిక కళాశాల లేనందున ప్రభుత్వం నెలకొల్పనున్న ఇంజనీరింగ్ కళాశాలను కడప జిల్లాలో నెలకొల్పవలెనని, త్వరలోనే పులివెందుల, కొండాపురం ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని, తుంగభద్ర యెగువ కాల్వ నిర్మాణం ప్రారంభించాలని, వేరుసెనగకాయలు, వేరుసెనగపప్పు, నూనె, చెక్క వస్తువులపై అమ్మకం పన్నుకు మారుగా ఎక్సయిజు సుంకం విధించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానాలు గావించారు.

## మంత్రి శ్రీ భగవంతరావుగారు

హైదరాబాద్, ఫిబ్రవరి 3—అభు పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. భగవంతరావుగారు ఫిబ్రవరి 8 వ తేదీన విజయవాడలో చేనేత పారిశ్రామికుల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. ఆయన తర్వాత గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, పెద తంబలం తదితర దేవాలయాలను, రేణిగుంట, తిరుపతి, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను సందర్శించి ఫిబ్రవరి 13 వ తేదీన తిరిగి హైదరాబాద్ వస్తారు.

## సిర్పూరుతాలూకా రజక సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 3— సిర్పూరు తాలూకా రజక సంఘం భారత ట్రేడ్ యూనియన్ల చట్టం (1926) కింద రిజిష్టర్ చేయబడింది. ఈ సంఘానికి అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీ కుమరయ్య, శ్రీ యస్. కాంతి గార్లు ఎన్నుకోబడ్డారు.

1958 ఏప్రిల్ నుంచి సెప్టెంబరువరకు ఇండియా దిగుమతి విధానాన్ని వివరిస్తూ మార్చి నెలాఖరులో దిగుమతుల కంట్రోలర్ ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

# రేడియో

(ఫిబ్రవరి 6, గురువారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం, 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (న్యూ. రి); 7-0 (తె. వా); 7-15 పి. కుప్పుస్వామి: వయొలిన్ (హైదరాబాద్‌నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళా మండలి (మద్రాసునుండి రిలే); 1-30 (న్యూ. రి); 1-40 (హిం. తె. వా); 2-0 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషాలేమిటి? ఇన్నికల్లి: రామదాసుకీర్తన; వ్యవసాయగోష్ఠి: కోడూరు కేంద్రపు తియ్యనారింజ—సి. భుజంగరావు; వాద్యబృందము; మర్రిచెట్టుక్రింద లోకాభిరామాయణం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — సుగమ్ సంగీత్: ఇ. మనోమోహిని; 7-30 తెలుగులోని చారిత్రక కావ్యాలు: రంగరాజ చరిత్ర — ప్రసంగం (హైదరాబాద్ నుండి రిలే); 7-45 రాగం, తానం, పల్లవి—మహారాజపురం విశ్వనాథ అయ్యర్ (మద్రాసు నుండి రిలే); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 (రి); 9-0 (ఆం. వా); 9-15 సుగమ్ సంగీత్: ఇ. మనోమోహిని; 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం; 'కారువగి' (హైదరాబాద్‌నుండి రిలే); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ. 6-50 స్వాగతం; 7-30 ఏ. వేదనాయకి; మధ్యాహ్నం; 1-0 మహిళామండలి—"శంకర పార్వతి" సంగీత రూపకం — రచన: విద్వాన్ విశ్వం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-40 వేణువు: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 కె. ఎ. స్వామినాథన్: నాదస్వరం; 6-15 ఎ. వేదనాయకి; 6-45 హెచ్. శంకరభాగవతర్; 7-40 (రి); 6-45 రాగం, తానం, పల్లవి—మహారాజపురం విశ్వనాథ అయ్యర్: గాత్రం, ఎ. గోవిందస్వామినాయకర్: వయొలిన్, మద్రాసు ఎ. కణ్ణన్: మృదంగం; 8-30 (రి); 9-0 (న్యూ. రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ. 7-0 (తె. వా); 7-15 (న్యూ. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం, 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమికపాఠశాల విద్యార్థులకు; (విజయవాడనుండి రిలే) సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 (న్యూ. రి); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 కేరళప్రాంతపు జానపద గీతాలు; 8-55 విరామ సంగీతం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం— కారువగి (హైదరాబాద్‌నుండి రిలే); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ. 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 పి. కుప్పుస్వామి: వయొలిన్; 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం;

(మిగతా 7 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

8-45 (న్యూ. రి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళామండలి (మద్రాసునుండి రిలే); 1-30 లయవిన్యాసం; 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు — ఏలాచదవాలి? ఉద్యోగపర్వము నుండి పద్యపఠనము; ప్రశ్నావళి; 2-40 (రి); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు సాయంత్రం: 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ — విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-విజయవాడవలె; 7-30 తెలుగులోని చారిత్రక కావ్యాలు; రంగరాజ చరిత్ర—ప్రసంగం; 7-45 రాగం, తానం, పల్లవి-మహారాజపురం విశ్వనాథ అయ్యర్: (మద్రాసునుండి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 విరామ సంగీతం; 8-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-50 (రి); 9-0 (ఆం. ఉ. వా); 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం— 'కారువగి'; 10-30 ప్రసార సమాప్తి.


మనోహరమైన కేశములకు సులభమైన కిటుకు

టాటావారి సుగంధిత కొబ్బరి తలనూనె మరియు షాంపూ



టాటా ఆయిల్ మిల్స్ కంపెని లిమిటెడ్



'అనాసిన్'

తలనొప్పులు, జలుబులు, జ్వరం, వొళ్లు నొప్పుల నుండి శీఘ్ర విముక్తిని గలిగించును

ఎందుచేతననగా దానిలో నాలుగు మందులున్నవి

ప్యాకెట్ ధర 12 నయాపైసలు

Registered User : GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

# క్రీడాలోకం

## తిరుపతి కళాశాలల ఆటల పోటీలు

### విన్సెంట్, శ్యామలగార్లకు ఛాంపియన్ షిప్‌లు

**తిరుపతి, ఫిబ్రవరి 2**—శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీకి అనుబంధంగావున్న కళాశాలకు గాను యేర్పాటు చేయబడ్డ పోటీలు జనవరి 31, ఫిబ్రవరి 1 వ తేదీలలో తిరుపతిలో జరిగినవి. యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. యస్. జి. మనవాళ రామానుజం అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టారు. శ్రీ యల్. కె. గోవిందరాజులు వార్షిక నివేది చదివారు. శ్రీ టి. ఇ. వీరరాఘవన్ వందన సమర్పణ చేశారు.

గెలుపొందిన వారి వివరమిది: 100 మిటర్స్: కె. విన్సంటు, ఇంజనీరింగ్ కళాశాల అనంతపురం 1; యస్. రామచంద్రారెడ్డి, కడప కళాశాల 2; 200 మీ: కె. విన్సంటు; యస్. రామచంద్రారెడ్డి 2; 400 మీ: వీరారెడ్డి, ఆర్ట్సు కళాశాల అనంతపురం 1; వి. క్రిస్టోఫర్: ఉస్మానియా కళాశాల కర్నూలు 2; 1500 మీ: పి. తిమ్మయ్య, ఆర్ట్సు కళాశాల అనంతపురం 1; గౌరి శంకర్, ఇంజనీరింగ్ కళాశాల అనంతపురం 2; 110 మీ: హర్డిల్స్: విన్సెంటు 1; సి. హరాయన, బి. టి. కళాశాల మదనపల్లి 2; 400 మీ: హర్డిల్స్: వీరారెడ్డి—క్రిస్టోఫర్ 2; బ్రాడ్ జంపు: గోవిందరాజులు, బి. టి. కళాశాల మదనపల్లి 1; యం. కొండన్న, కడప కళాశాల 2; హై జంపు: మదనమోహన రెడ్డి, శ్రీ వెంకటేశ్వర కళాశాల, తిరుపతి, సుదర్శనంనాయుడు, శ్రీ వెంకటేశ్వర కళాశాల తిరుపతి 2; హాప్ స్టెప్ అండ్ జంపు: కె. విన్సంటు 1; గోవిందరాజులు 2; పోల్‌వాల్ట్: నాగసుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అనంతపురం 1: దక్కరాజు, శ్రీ వెంకటేశ్వరకళాశాల, తిరుపతి 2, జావలిన్‌త్రో: రఘునాధరెడ్డి, బి. టి. కళాశాల, మదనపల్లి 1; బి. సీనునాయుడు, బి. టి. కళాశాల తిరుపతి 2; డిస్కస్‌త్రో: జి. కె. ఆదిశేషు, ఇంజనీరింగ్, అనంతపురం 1; ఎ. గోవిందప్ప; బి. టి. కళాశాల మదనపల్లి 2; హామర్‌త్రో: వెంకట్రామయ్య, ఇంజనీరింగ్ అనంతపురం 1, గోవిందప్ప 2; షాట్‌పుట్: పయ్యద్ మన్సూర్, బి. టి. కళాశాల, మదనపల్లి 1; ఎ. గోవిందప్ప: 4×100 మీటర్ల రిలే: బి. టి. కళాశాల మదనపల్లి 2; 4×400 మీటర్ల రిలే; బి. టి. కళాశాల మదనపల్లి 1; ఉస్మానియా కళాశాల, కర్నూల్.

ఛాంపియన్ సంస్థ: బి. టి. కళాశాల మదనపల్లి: వ్యక్తిత్వ ఛాంపియన్ షిప్: కె. విన్సంటు:. స్త్రీలు: 75 మీటర్స్: ఓ శ్యామల పద్మావతి కళాశాల, తిరుపతి 1; యం. మధురం, పద్మావతి కళాశాల 2; 80 మీటర్స్ హర్డిల్స్: ఓ. శ్యామల 1; జాన్సి: బి. టి. కళాశాల మదనపల్లి 2; బేస్కట్‌బాల్‌త్రో: ప్రమీల బి. టి. కళాశాల. మదనపల్లి 1; నారాయణమ్మ, పద్మావతి కళాశాల తిరుపతి 2; షాట్‌పుట్: జాన్సి 1; ఓ. శ్యామల 2; లాంగ్ జంపు: ప్రభావతి పద్మావతి కళాశాల తిరుపతి 1; ఓ. శ్యామల 2; 4×50 మీటర్స్ రిలే: బి. టి. కళాశాల మదనపల్లి 1; శ్రీ పద్మావతి కళాశాల తిరుపతి 2; 4×50 షటిల్ రిలే: శ్రీ పద్మావతి కళాశాల 1; బి. టి. కళాశాల 2.

ఛాంపియన్ సంస్థ: పద్మావతి కళాశాల-తిరుపతి; వ్యక్తి ఛాంపియన్—ఓ. శ్యామల. (మ. వి.)

## అస్సాంపై సర్వీసెస్ విజయం

### జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో

హైదరాబాద్, ఫిబ్రవరి 3—నేడిక్కడ జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో సర్వీసెస్ జట్టు అస్సాంపై 5—0 గోలులతో గెలుపొంది క్వార్టర్ ఫైనల్సు చేరుకొన్నది.

పోటీ ఆద్యంతం సర్వీసెస్‌దే పైచేయిగా వున్నా మొత్తంమీద ఆట వేగంగాను, ఉత్సాహవంతంగాను సాగడం ఒక విశేషం.

## ఆంధ్ర ప్రభుత్వం ధనసహాయం

### జాతీయ పోటీలలో పాల్గొంటున్న జట్లకు 5 వేల రూపాయల మంజూరు

విజయవాడ, ఫిబ్రవరి 3—ఫిబ్రవరి ఆరవ తేదీనుంచి కటక్‌లో జరుగనున్న జాతీయ క్రీడోత్సవంలో పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రతినిధివర్గం ఖర్చులకుగాను 5,000 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ డి. ఆర్. గోపాల్‌గారు తెలియజేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఒలింఫిక్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రశాసన సభ్యులు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు గారికి ఈ మొత్తం అందజేయబడుతున్నది.

---

కొలంబో, ఫిబ్రవరి 3— మలయా ముఖ్యమంత్రి టెంగ్‌కు అబ్దుల్ రహమాన్ నేడు లంక ప్రధాని శ్రీ భండారనాయకేను కలుసుకొని ఇటీవల సంభవించిన వరద బాధితుల సహాయార్థం 25,425 రూపాయల చెక్కులు రెండింటిని అందజేశారు. వీటిలో 15,425 మలయా ప్రభుత్వం, మిగిలినది అక్కడి సంస్థలు యిచ్చినవి.

హైదరాబాద్‌లో ఫిబ్రవరి ఒకటవ తేదీన జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభమైనప్పుడు ఆటగాళ్ళు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి పరిచయం చెయ్యబడుతున్న చిత్రం

# చాగ్లా కమిషన్ విచారణ

(3 వ పేజీ తరువాయి)

పరిశీలించారు. కొన్ని షేర్లు మంచివని, కొన్ని అంత చెడ్డవి కావని, బేరం చెడ్డ బేరం కాదని నిర్ణయించుకొన్నారు. రేట్ల విషయంలో తాను తగు చర్య తీసుకోవచ్చు ననుకున్నారు శ్రీ ముంద్రా నుంచి ఆ రేట్లను సేకరించారు.

## మంచి యోధుడు

"నాపై యజమాను లిద్దరూ ఈ పని చేస్తూవుంటే మధ్య ప్రశ్నించడానికి నే నెవర్ని?" అనే శ్రీ వైద్యనాధన్ అభిప్రాయపడ్డారు. మంచి యోధునివలె తన అధికారుల ఉత్తరువులను ఆయన పాలించారు.

కార్పొరేషన్ తన ప్రమాణాలను తగ్గించి వేసుకొనకుండా హోరియంటల్ భీమా కంపెనీ హుందాగానే కొనసాగించి వుండవలసిందనీ, చాగ్లా అన్నారు. పెట్టుబడుల విషయంలో సక్రమమైనవని భావించబడ్డ పద్ధతులనే అనుసరించి వుండవలసిందని కూడాఆయన అన్నారు.

కార్పొరేషన్ తన ప్రమాణాలను తగ్గించి వేసుకొన్నదంటే తాను అంగీకరింపజాలననీ, అదియుతర ప్రమాణాలకు పూనుకొని వుండవచ్చుననీ శ్రీ చౌధురి అన్నారు.

పెట్టుబడుల విషయంలో ఎప్పుడూ ఉన్నత ప్రమాణాలనే అనుసరించాలని శ్రీ చాగ్లా వాదించారు.

అసలు విధానాల మంచి ఎంతవరకు వైదొలగి ప్రవర్తించదగినదీ కమిషన్ నిర్ణయించాలని శ్రీ చౌదరి అన్నారు.

శ్రీ చాగ్లా: వైదొలగే అవకాశ మెవ రిచ్చారు?

శ్రీ చౌధురి: ఆర్థిక మంత్రి ప్రసంగం, పెట్టుబడి సలహా సంఘం స్థిరపరిచిన సెక్షన్ 27-ఏ, పెట్టుబడి సంస్థను స్థాపించాలన్న ప్రభుత్వాభిప్రాయం ఎదట వున్నవి. వీటి దృష్ట్యానే కార్పొరేషన్ తన విచక్షణను వినియోగించి వ్యవహరించవలసివుంది. శ్రీ చతుర్వేది కలకత్తా మార్కెట్‌లో మాంద్యం ఏర్పడి వుందనీ, తగు చర్య తీసుకొని వుండనట్లయితే అది విషమ పరిస్థితి దారితీసి వుండేదనీ తన సాక్ష్యంలో పేర్కొన్నారు.

శ్రీ చాగ్లా: అయితే అక్కడ విషమ పరిస్థితి ఏర్పడి వుండలేదు. శ్రీ పటేల్ తప్పితే ఆ మాటమ రెవ రన్నారు? ఈ మాంద్యం 1956 ఆగస్టు నుంచి కొనసాగుతూనే వుందనీ, యిది విషమ స్థితి కాదనీ సూచించే సాక్ష్యాన్నే తీసుకొందాము. కలకత్తా మార్కెట్ పరిస్థితి చక్కబడడానికి శ్రీ ముంద్రా షేర్లు పెద్ద అవరోధంగా వున్నవని శ్రీ చతుర్వేది పేర్కొన్నారని శ్రీ చౌధురి అన్నాడు.

శ్రీ ముంద్రా షేర్లు నిరోధంగా వున్నాయంటే తను దానికి సమ్మతిస్తాననీ, అయితే ముంద్రా షేర్లను కార్పొరేషన్ ఖరీదు చెయ్యడంలోని తొందర విషమ పరిస్థితి ఏర్పడి వుంటేనే సమర్థనీయమై వుండేదని శ్రీ చాగ్లా అన్నారు.

ముంద్రా షేర్లు తాను ఖరీదు చేస్తున్నదనే సంగతి వెల్లడిఅయితే అదే మార్కెట్ పరిస్థితిని కలవళ పరచవచ్చునన్న అభిప్రాయంతోనే కార్పొరేషన్ ఈ వ్యవహారాన్ని తొందరగా ముగించిందని శ్రీ చౌధురి అన్నారు. తనకు లాభదాయకం కాగలవని తోచిన షేర్లను ఖరీదు చెయ్యడంలో కార్పొరేషన్‌కు ఆసక్తి కలదని శ్రీ చౌధురి అన్నారు

శ్రీ చాగ్లా: శ్రీ ముంద్రాకు సహాయం చెయ్యడానికే మీరు వాటిని కొన్నారా?

శ్రీ చౌధురి: కొనడంలో రెండు అభిప్రాయాలున్నాయి. మొదటిది కార్పొరేషన్‌కు లాభసాటి కాగల షేర్లు ఖరీదు చెయ్యడం. రెండవది మార్కెట్‌కు తోడ్పడడం.

శ్రీ చాగ్లా: దీనిలో ఏది చాలా ముఖ్యమైన అభిప్రాయం?

శ్రీ చౌదరి: నాకు లాభకరమని తోచిన దానిని కొనడం.

మార్కెట్ నిలకడ సాధించడమే ముఖ్యాభిప్రాయం కాదా అని శ్రీ చాగ్లా ప్రశ్నించగా కాదు అని శ్రీ చౌధురి అన్నారు.

మార్కెట్ నిలకడే ముఖ్యాభిప్రాయమైనట్లు శ్రీ పటేల్ సాక్ష్యం సూచించిందని, మార్కెట్ నిలకడకు శ్రీ ముంద్రా షేర్లకు ముడి పెట్టబడ్డదని, ఈ షేర్లను కొనడమే ప్రభుత్వ విధానమైనదని శ్రీ చాగ్లా అన్నారు.

మార్కెట్ నిలకడ పరిస్థితిపట్ల కార్పొరేషన్‌కు, ప్రభుత్వానికి కూడా ఆసక్తి వున్నదనీ, కనుకనే ప్రభుత్వం మంచి షేర్లను కొనే విధానాన్ని అవలంబించిందనీ, ముంద్రా షేర్ల కొనడం ఆ విధానానికి అనుగుణమైనదనే శ్రీ పటేల్ సూచించారని శ్రీ చౌధురి పేర్కొన్నారు.

## పటేల్ ఉత్తరం

ఇంతలో శ్రీ చాగ్లా అడ్డుతగిరి, అది బ్లూచిప్స్ విధానానికి సంబంధించిన విషయమని అన్నారు. గత మే నెలలో కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వైద్యనాధన్‌కు శ్రీ పటేల్ వ్రాసిన ఉత్తరం సంగతి ప్రస్తావించి, మార్కెట్ ధరలను స్థిరీకరింపజేయడం ఇండియా ప్రభుత్వ విధానం కనుక జెస్సప్స్ కంపెనీకో 50,000 షేర్లు కొనవలసిందిగా ఈ లేఖలో ఆయన పేర్కొన్నాడని చెప్పి, ఇది ప్రభుత్వ విధానమేనా అని శ్రీ చాగ్లా ప్రశ్నించాడు.

చౌధురి:—ఈ ఉత్తరం వ్రాసింది జీవిత భీమా కార్పొరేషన్ లెటర్‌హెడ్‌పైనే ఇది కార్పొరేషన్ విధానమని నేను అంటాను. కాని, ఆ సంగతి గట్టిగా చెప్పలేను.

శ్రీ చాగ్లా:—ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి దీనిని అనుమానానికి తావులేకుండా ఖండించాడుగా.

ఈ విధానాన్ని రూపొందించింది శ్రీ పటేల్ అని, ఆ విషయంలో ఎలాంటి సూచన లేకుండానే ఆ విధానాన్ని శ్రీ కామత్ అనుసరించినాడని శ్రీ చౌధురి సమాధానం చెప్పాడు.

తర్వాత వాటాలను ఖరీదు చేయడం ఎంత వరకు న్యాయసమ్మతమైనదో శ్రీ చౌధురి వివరించడం ప్రారంభించాడు. ఈ వాటాలు ఖరీదు చేయబడిన తర్వాత మార్కెట్‌లో వాటికి గల ధరలనుబట్టి వాటాలను ఖరీదు చేయడం ఎంతవరకు సమంజసమైనదని విచారించడం సబబు కాదని, ఆ విధంగా వాటాల ఖరీదును సమర్థించడం కూడా తనకు సాధ్యం కాదని శ్రీ చౌధురి అన్నాడు. దీర్ఘకాలం పెట్టుబడితో చూస్తే, ఎంతవరకు ఈ వాటాల కొనుగోలు సమర్థనీయమో తాను వివరించగలనని. ఆ దృష్టితో చూస్తే ఇది సమర్థనీయమేనని ఆయన అన్నాడు.

కమిషన్ ఎదుట ఇవ్వబడిన సాక్ష్యంలో జెస్సప్స్, ఏంజిలో బ్రదర్స్, స్మిత్ సానిస్ట్రీట్ కంపెనీల వాటాలన్నీ మంచివనే ఏకగ్రీవంగా వివరించబడిందని, రిచర్డ్సన్ క్రుడ్డాస్ కంపెనీల వాటాల విషయమై భిన్నాభిప్రాయం వెల్లడించబడిందని అన్నాడు.

ఇకపోతే బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ వాటాల విషయమై అది అటూ, ఇటూ గాకుండా వున్న కంపెనీ అని పెట్టుబడుల కమిటీ సభ్యుడు శ్రీ పరేఖ్ అన్నాడని, గత రెండు మూడేళ్లుగా దాని పరిస్థితిని గమనించక పోతే కార్పొరేషన్ పెట్టుబడులకు కమిటీ నిర్ణయించిన విధానానికి అనుగుణంగానే అది వుండగలదని ఆయన వివరించాడు. వాట దార్లకు ఆ కంపెనీ లోగడ పంచిపెట్టిన లాభాల దృష్టితోను, దీర్ఘకాలం పెట్టుబడి దృష్టితోను చూస్తే ఆ కంపెనీ వాటాలను ఖరీదు చేయడం మంచిదే నని చెప్పవచ్చునని శ్రీ చౌధురి అన్నాడు.

అస్లర్ ఎలెక్ట్రిక్ కంపెనీ విషయమై ప్రసంగిస్తూ ఇది కొత్త ఇంజినీరింగ్ కంపెనీ అని, దానికి వరసన నష్టాలు వచ్చినవని, దాని వాటాలను ఖరీదు చేసినపుడు అది పైకి పోతూనే వున్నని, ఈ కంపెనీ బ్యాలెన్స్‌షీటును చూస్తే 9 లక్షల లాభం వచ్చినట్టు కనుపిస్తున్నదని అన్నాడు.

తర్వాత న్యాయశాస్త్రరీత్యా గల అంశాలను వివరిస్తూ జీవిత భీమా కార్పొరేషన్‌కు సంబంధించినంతవరకు ప్రభుత్వానికి గల అధికారాలను గురించి ఇన్సూరెన్స్ చట్టంలోని క్లాజులను శ్రీ చౌధురి ఉదహరించాడు.

చెయిర్మన్‌ను, బోర్డులోని ముగ్గురు సభ్యులను ప్రభుత్వం నియమించగలదని, కార్పొరేషన్‌కు అవసరమైన పెట్టుబడి 5 కోట్లను పార్లమెంట్ ఆమోదించిన తర్వాత ప్రభుత్వమే పెట్టుబడి పెట్టాలదని వివరించబడిన క్లాజును ఉదహరించి, కార్పొరేషన్‌కు పెట్టుబడినంతా ప్రభుత్వమే పెట్టించునున, దాని యజమాని ప్రభుత్వమేనని శ్రీ చౌధురి అన్నాడు.

కార్పొరేషన్ విధులకు సంబంధించిన క్లాజులను ఉదహరిస్తూ ప్రజలకు పూర్తిగా శ్రేయస్కరం కాగల విధంగా ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని కార్పొరేషన్ నిర్వహించాలని వివరిస్తున్న అంశాన్ని ఆయన పేర్కొన్నాడు.

ప్రభుత్వం నిర్ణయించిన నియమావళికి లోబడి కార్పొరేషన్ వ్యాపారాన్ని నిర్వహించవలెననడంలో సందేహ మేమీ లేదని, కార్పొరేషన్ ఎలా వ్యవహరించవలెనో చెప్పడానికి ప్రభుత్వానికి అధికారం కలదని శ్రీ చౌధురి అన్నాడు. పాలిసీదార్లకు లాభసాటిగా ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని కార్పొరేషన్ నిర్వహించవలసి వున్నదని పేర్కొన్నాడు. ఈ దృష్టితోచూసినపుడు పాలిసీదార్లకు తక్షణమే నష్టం వాటిల్లు నున్నప్పటికీ దేశ ప్రజలందరికీ అది లాభదాయకం కాగలపక్షంలో అట్టి పనిని కార్పొరేషన్ చేయవచ్చునని శ్రీ చౌధురి వాదించాడు.

ఇంతలో శ్రీ చాగ్లా అడ్డుతగిలి ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని వృద్ధిచేయడమంటే పెట్టుబడులు పెట్టడం కారని అన్నాడు. జీవిత భీమా సాంఘికావసరమని, సంఘ అవసరాలను తీర్చడం ప్రభుత్వం విధియని శ్రీ చింతామణి దేశముఖ్ పార్లమెంట్‌లో వివరించి వున్నాడని ఉదహరిస్తూ కార్పొరేషన్ చేయవలసిన పని ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని అభివృద్ధిపరచడమే నని శ్రీ చాగ్లా అన్నాడు.

పెద్ద పెద్ద లాభాలను సంపాదించడానికై కార్పొరేషన్ అనేక పనులు చేయవచ్చునని, కార్పొరేషన్ ముఖ్యంగా చేయవలసింది జీవిత భీమా వ్యాపారమనడంలో సందేహం లేదని, అయితే కార్పొరేషన్ స్వాధీనపరుచుకొన్న అన్ని భీమా కంపెనీల వ్యాపారాన్ని కార్పొరేషన్ నిర్వహించవలసి వున్నదని, అనగా పెట్టుబడులను కూడా కార్పొరేషన్ పెట్టుతూ వుండాలని శ్రీ చౌధురి అన్నాడు.

చాగ్లా:—మీరు చెప్పినదే సరియైన వ్యాఖ్యానమని అనుకుందాము. మరి అప్పుడ ఇందులో ప్రభుత్వం ఎక్కడ వస్తుంది?

చౌధురి:—ప్రభుత్వం జోక్యం కల్పించుకొనకుండానే, పాలసీదార్లకు తక్షణమే లాభదాయకంగాని పనులను కార్పొరేషన్ చేయవచ్చు. స్టాక్ ఎక్స్‌ఛేంజి, స్టాక్ మార్కెట్‌ల శ్రేయస్సును స్వీయశ్రేయస్సు దృష్టితో కార్పొరేషన్ ఆలోచించడం కూడా పూర్తిగా అనూహ్యమైన విషయం కాదు.

చాగ్లా:—దానికి ఇక్కడ ఎంతవరకు అవకాశం వున్నదో నాకు తెలియదు. జీవిత భీమా వ్యాపారాభివృద్ధి సమాజశ్రేయస్సుకు అనుగుణంగా వుండాలన్నది ఖాయమే. స్టాక్ ఎక్స్‌ఛేంజిని సమర్థించడం ద్వారా జీవితభీమా వ్యాపారాన్ని మీరు అభివృద్ధిపరచజాలరుగా?

చౌధురి:— జీవితభీమా వ్యాపారాన్ని నిర్వహించేందుకై కార్పొరేషన్ స్టాక్ ఎక్స్‌ఛేంజి వ్యాపారాన్ని చేయాలి. కార్పొరేషన్ తన వ్యాపారాన్ని నిర్వహించుకొనడానికై స్వీయబుద్ధి కుశలత నుపయోగించి వ్యవహరించడానికి దానికి అధికార మిస్తున్న చట్టంలోని క్లాజులను వివరిస్తూ, ఈ నియమ నిబంధనలకు అనువుగా ఈ పని చేయబడినపుడు కార్పొరేషన్ ఉద్యోగులను అనుమానించతగిన ఆధారాలు లేనపుడు, కార్పొరేషన్ ఉద్యోగులను ఏవిధంగా ఆరోపించడానికి వీలుండదని శ్రీ చౌధురి అన్నాడు.

చాగ్లా:—అది వ్యాపార సూత్రాలకు సంబంధించి వుండాలికదా!

ఇన్సూరెన్స్ చట్టంలో వ్యాపార సూత్రాలేమిటో ఉదహరించబడలేదని పేర్కొని శ్రీ చౌధురి ఇలా అన్నాడు:

"అందుచేతనే మన మిక్కడికి చేరాము. ఇలాంటి వ్యాపారాలు చేస్తున్న వారివద్దకు మనం వెళ్లి, వారు అనుసరిస్తున్న సూత్రమేమిటో మనం కనుక్కోవాలి."

ఇపుడు జరిగింది వ్యాపార సూత్రాలకు విరుద్ధమైనదని ఏమైనా సాక్ష్యంలో తేలిందా అని శ్రీ చౌధురి ప్రశ్నించాడు.

ఒక వ్యాపారం చేసినపుడు తను పెడుతున్న పెట్టుబడి సురక్షితంగా వుండేటట్టు కార్పొరేషన్ చూడాలని వివరిస్తూ శ్రీ చాగ్లా ఇలా అన్నాడు:

"బలమైన కారణాలు వుంటే తప్ప ఈ సూత్రాన్ని మీరు విడనాడరుగా."

చౌధురి:—అవును అంతే. కాని అది ఒక్కటి మాత్రమే వ్యాపార సూత్రం కాదు.

చాగ్లా:—ధరను నిర్ణయించా లన్నది కూడా వ్యాపార సూత్రమే. మీరు డబ్బు చెల్లించే ముందు మీరు పుచ్చుకున్న వాటాలు నికరమైనవిగా వుండేటట్టు చూసుకోవాలన్నది కూడా వ్యాపార సూత్రమే. దివాలా తీసిన వ్యక్తి ఇస్తున్న హామీపై ఆధారపడి మీరు బేరం పైసలు చేయరాదు.

చౌధురి:—ఆయన దివాలా తీసినట్లుగా అప్పటికి తెలియదు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విశ్వవిద్యాలయం

### అమెరికన్ నిపుణుని ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 1—ఇండియాలో అమెరికా సాంకేతిక సహాయ సంస్థ డైరెక్టరు శ్రీ హొవర్డ్ హౌస్టన్ నిన్నను యిక్కడ అమెరికా సమాచార కార్యాలయం వారు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల పరిచయ సమావేశంలో ప్రసంగిస్తూ గ్రామీణ విశ్వవిద్యాలయ స్థాపనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న సన్నాహాలు సంతృప్తికరంగా సాగిపోవడం హర్షణీయ మన్నారు.

హైదరాబాద్‌కు సమీపంలోని రాజేంద్రనగర్లో ఈ విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పదలుస్తున్నారు. ఆ సమీపంలో వున్న వ్యవసాయపు భూములు, గ్రామీణ సేవకుల శిక్షణ శిబిరం ఈ విశ్వ విద్యాలయానికి పూర్తిగా సహాయ పడగలదన్నారు. వ్యవసాయానికి సంబంధించిన పరిశోధనలలో విద్యార్థులు శ్రద్ధ చూపాలని, ఈ యూనివర్శిటీకి తన సాంకేతిక సంస్థ కూడా సహాయ పడగలదన్నారు.

కొందరు సలహా దారులతో శ్రీ హౌస్టన్, మద్రాసు ప్రభుత్వం కోయంబత్తూరులో నెలకొల్పదలుస్తున్న ఇలాంటి యూనివర్శిటీ ప్రాంతాన్ని సందర్శించనున్నారు.

---

కేరళరాష్ట్ర రవాణాశాఖ, తన రోడ్డు రవాణా బలగంలోకి మరి 80 లేలెండ్ కామెట్ ప్రయాణికుల బస్సులను తీసికొనబోతున్నదని, లాంక్‌షైర్‌లోని లేలెండ్ మోటార్స్ కంపెనీ ప్రకటించింది. వీటితో కలిపి, కేరళ రాష్ట్రంలో ఉపయోగంలోనున్న లేలెండ్ కామెట్ బస్సుల సంఖ్య 140 అవుతుంది.

# విపణివీథి

### సవరను రేటు

మద్రాసు ఫిబ్రవరి 4—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 71-4-0 |
| పాన్లా బంగారం | 114-4-0 |
| మూసా బంగారం | 112-8-0 |
| వెండి 100 తులాలు | 191-8-0 |
| వెండి పలం 1-కి | 1-15-0 |

### వేరుసెనగ గింజలు

| | |
|---|---|
| (531 పౌనులు) కొత్త పంట | 140-0-0 |

మొత్తం వెల రెడీ బేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/- వేరుసెనగనూనె బజారు ధర:—

| | |
|---|---|
| 3% ఎఫ్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) | 281·00 |
| ఆముదం 500 తిరుపత్తూరు | 320·00 |
| సేలం "తామరహంస" (37½) | 27·00 |
| కొబ్బరినూనె 37½ పౌండ్ | |
| ఎం. ఎస్. బ్రేండ్ | 40·00 |
| రాజా బేండ్ | 39 25 |
| ఆరోస్ బ్రేకడ్ | 38·75 |

### పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 108.25 |
| ఉయ్యూరు | రు. 108.25 |

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 4—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 188-15-0 |
| పాన్లా బంగారం | 112 3-0 |
| సవరను | 71-8-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 4—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 185.56 |
| మైసూరు బంగారం రెడీ | 114.00 |
| సవరను | 71.75 |

### న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 3—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.30 |
| నేటి క్లోజింగ్ .... | 35.05 |

1958 ఫిబ్రవరి 5 బుధవారం

**హేమలంబనామసంవత్సర**

మాఘ బహుళ పాడ్యమి

పాడ్యమి ప॥ 10-13 గంటలవరకు

మఖ రా॥ 12-13 గంటలవరకు

వర్జ్యం. ప॥ 1-32 నుంచి 2-57 గం॥లవరకు

తూర్పు రైల్వేలోని ఓంధాలు రైలు స్టేషను ఆవరణాన్ని కొత్త నమూనా ప్రకారం పునర్నిర్మించాలని రైల్వేబోర్డు నిశ్చయించింది. పని తక్షణమే ప్రారంభమౌతుంది.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ పేరొందిన ఔషధములు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి

సిద్ధమకరధ్వజ: (మిక్కిలి శ్రేష్ఠమైనది) మెదడు, నరముల బలహీనతకు సాటిలేని టానిక్. వివిధ అనుపానములతో వివిధ జబ్బులనుకుదిర్చి తిరిగి శక్తి, బలము చేకూర్చును. ధాతుపుష్టి లోపించినవారికి, పురాణ వ్యాధులతో బాధపడుతున్నవారికి ఇది వరప్రసాదము.

వసంత కుసుమాకర రస: అతిమూత్ర వ్యాధులను పోగొట్టడానికి పెట్టిన పేరు. మూత్ర సంబంధమైన సమస్త వ్యాధులను పోగొట్టును. దీనిని మధ్య వయస్సువారు, వార్ధక్యం వచ్చినవారు వాడితే చాల మంచిది. ఇది నరములమీద బాగా పనిచేయును.

చ్యవనప్రాశ: (శుద్ధమైనది) ఊపిరితిత్తులకు బలము కలిగించును. బలహీనతను పోగొట్టును. వర్షాకాలంలో మంచి టానిక్. చ్యవనప్రాశ అన్నిచోట్లను విరివిగా వాడబడుతూ ప్రజాదరణ పొందినది.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కో ప్రైవేట్ లిమిటెడ్

18/1 & 19, లోయర్ చిట్‌పూర్ రోడ్డు, కలకత్తా-1.




దక్షిణ ఇండియాకు ఏజంట్లు: వనేచంద్ అండ్ కో., 4, బందర్ వీధి, మద్రాసు-1.






## సన్‌లైట్ పోటీ

హిందుస్థాన్ లివర్ లిమిటెడ్‌వారు తమ సన్‌లైట్ సబ్బుకు ఇటీవల ఒక పోటీ జరిపారు. ఒక బొమ్మనిచ్చి దానిని హాస్యపు ధోరణిలో ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ భాషలలో వర్ణించడానికి ఒక్కొక్కభాషకు రు. 3000/-లు మొదటిబహుమతి ఇచ్చారు. ప్రతిభాషలోను తరువాత పది ఉత్తమ ఎంట్రీలలో ప్రతిఎంట్రీకి ఒక ఫిలిప్స్ ఆల్-వేవ్ రేడియో ఇచ్చారు. ఇంగ్లీషుభాషలో మొదటి బహుమతి పొందిన ఘనత మద్రాసులోని మిస్టర్ డబ్ల్యు. ట్రెడ్సన్‌కు దక్కింది. జనవరి 29 వ తేదీన వీరిని అభినందించడానికి కెనమెరా హోటల్‌లో తేనీటివిందు జరిగింది. మద్రాసు బ్రాంచి సేల్సు మేనేజర్ శ్రీ కె. ఎస్. ఫన్సల్కర్ మిస్టర్ ట్రెడ్సన్‌ను అభినందించి వారికి రు.3000/-లకు చెక్కును బహూకరించారు.




Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 30
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
6-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

801139

### బడి జవానుకు పిల్లల కానుక

సూరత్, ఫిబ్రవరి 4—సూరత్‌లోని ఖాద్‌సూపా విద్యాలయంలో చాలాకాలంగా ఉద్యోగంచేసిన జవాను చిట్టిదాదా రిటైరుకాగా, ఆ విద్యాలయానికి చెందిన విద్యార్థులందరూ సేకరించిన 2,500 రూపాయలతో స్మాల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కొని బహూకరించారు. ఈ సర్టిఫికెట్లను బొంబాయి ముఖ్యమంత్రి జవానుకు బహూకరిస్తూ విద్యార్థుల కృషిని, వారు సేకరించిన డబ్బుతో స్మాల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కొని బహూకరించడాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు.

# భారత దేశంలో పర్యటనకు డాక్టర్ హోచి-మిన్ ఆగమనం

## ఢిల్లీ విమానాశ్రయంలో ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రభృతుల ఘన స్వాగతం

## ఇండో-చైనాకు శాంతిని సాధించి పెట్టినందుకు ఇండియాకు డాక్టర్ హో కృతజ్ఞతా ప్రకటన

### నెహ్రూ, కృష్ణమీనన్‌లతో ప్రాథమిక చర్చల ప్రారంభం

("మన ప్రత్యేక ప్రతినిధి") న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—

యుద్ధంవల్ల ఛిన్నాభిన్నమై అపార కష్ట నష్టాలను పొందిన ఇండో-చైనాకు ఇండియా శాంతిని సాధించిపెట్టినందుకు ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హో చి-మిన్ నేడిక్కడకు రావడంతోనే కృతజ్ఞత తెలియజేశారు.

ఇండియాకు, ఉత్తర వియత్‌నామ్‌కు మధ్య నెలకొనివున్న పరస్పర సహకారపూర్వకమైన స్నేహానుబంధం ఆసియా ప్రజల మధ్య సమైక్య సాధనకు, ప్రపంచ శాంతి పరిరక్షణకు తప్పక దోహదం చేయగలదని తాను గాఢంగా విశ్వసిస్తున్నట్టు డాక్టర్ హో ప్రకటించారు కూడా.

విమానాశ్రయంనుంచి ఊరేగుతూ రాష్ట్రపతి భవనానికి వెళ్ళిన పిమ్మట ప్రెసిడెంట్ హో ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకొన్నారు. పిమ్మట ఆయన ప్రధాని నెహ్రూను, శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను వేర్వేరుగా కలుసుకొని వారితో ప్రాథమిక చర్చలు ప్రారంభించారు.

ప్రెసిడెంట్ హో ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌కు చెందిన ప్రత్యేక విమానం నుంచి విమానాశ్రయంలో దిగుతూవుండగా ఆయన గౌరవార్థం 21 సార్లు ఫిరంగులు వేయబడ్డాయి.

ఈ విమానాన్ని వెంట తోడుగా వుండి 8 వాంపైర్ జెట్ ఫైటర్ విమానాలు గౌరవ పురస్సరంగా తోడ్కొనివచ్చాయి.

ప్రెసిడెంట్ హోకు ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ, తక్కిన ఇండియా మంత్రులు, కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ ప్రభృతులు ఘనంగా స్వాగతమిచ్చారు.

అనంతరం, ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ ఇండియా త్రివిధ యుద్ధశాఖల దళాలు సమర్పించిన సైనిక వందనం స్వీకరించారు. తరవాత, అక్కడ చక్కగా అలంకరించబడిన మండపంలో ఆయన న్యూఢిల్లీలోని విదేశాల రాయబారులకు, మంత్రులకు, పార్లమెంటు సభ్యులకు, ప్రభుత్వ ఉన్నతోద్యోగులకు పరిచయం చేయబడ్డారు.

ప్రధాని నెహ్రూతోకలిసి ఊరేగుతూ రాష్ట్రపతి భవనానికి బయలుదేరడానికి ముందు, డాక్టర్ హో తనకు స్వాగతమివ్వడానికై విమానాశ్రయానికి తండోపతండాలుగా వచ్చిచేరిన ప్రజలను ఉద్దేశించి ఆ మండపంలోని వేదికపై నుంచి ఉపన్యసించారు.

ప్రెసిడెంట్ హోను అప్పటివారికి పరిచయం చేస్తూ, ప్రెసిడెంట్ ప్రసాద్ కొంచెం అస్వస్థతగావుండి మాట్లాడజాలవందున తాను ఆయన తరపున మాట్లాడుతున్నానని ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

ఆనందం ముప్పిరిగొన్న ప్రెసిడెంట్ హో ప్రధాని నెహ్రూతో హృదయ పూర్వకంగా కరచాలనంచేసి, తనకు స్వాగతమిచ్చి తనపట్ల ఇంతగా ఆదర గౌరవాలను ప్రదర్శిస్తున్నందుకు ఇండియా ప్రభుత్వానికి ప్రజలకు కృతజ్ఞత తెలియజేశారు.

ప్రెసిడెంట్ హో చి-మిన్‌కు ప్రెసిడెంట్ ప్రసాద్ స్వాగత వాక్యాలను ప్రధాని నెహ్రూ క్రింది విధంగా చదివి వినిపించారు:

"ఈ దేశానికి తొలి సారిగా వచ్చిన మీకు స్వాగత మిచ్చే అవకాశం కలిగినందుకు నా కెంతో ఆనందంగా వున్నది. స్వాతంత్ర్య యోధుడుగా, ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న నాయకుడుగా మా మిత్రరాజ్యమైన ఉత్తర వియత్‌నామ్‌కు ప్రభుత్వాధిపతిగా మేమందరం మీకు హృదయ పూర్వకంగా స్వాగత మిస్తున్నాము.

"ప్రజాభిమతానికి వ్యతిరేకంగా విదేశ ప్రభుత్వాల ఆధిపత్యం క్రింద అష్టకష్టాలు అనుభవించే దేశాల విమోచనపట్ల ఇండియా అమిత శ్రద్ధానక్తులను ప్రదర్శిస్తుంది. మేము స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న పిమ్మట, మా సహాయ సహకారాలు పరిమితమైనవే అయినప్పటికీ, మేము పరతంత్ర దేశాలపట్ల శక్తివంచన లేకుండా క్రియాత్మకమైన సానుభూతిని ప్రదర్శిస్తున్నాము.

"మీరు ఇప్పటిక్కడకు వచ్చినందుకు మా కందరకు ఎంతో ఆనందంగా వున్నది. భారత ప్రభుత్వం తరపున, ప్రజల తరపున, నా తరపున మీకు హృదయపూర్వకంగా స్వాగత మిస్తున్నాము.

"మా దేశంలో మీ పర్యటన సుఖంగా, ఫలప్రదంగా కొనసాగగలదనీ, ఈ అవకాశాన్ని పురస్కరించుకొని మా దేశంలో శ్రీ భరద్వాజ్యాన్ని స్థాపించుకోవాలనే ఆదర్శాన్ని ఆచరణలో పెట్టడంలో ఇంతవరకు మేము సాధించిన విజయాలను మీరు చూడగలరనీ ఆశిస్తున్నాము."

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌కు అస్వస్థతగా వున్నందున, ప్రెసిడెంట్ హోచి మిన్‌కు స్వాగతమివ్వడంతోనే ఆయన రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళిపోయారు.

ప్రెసిడెంట్ హో వియత్‌నమీస్ భాషలో ప్రసంగించారు. ఆయన ప్రసంగం ప్రేక్షకులకు వెంటనే అనువదించబడి వినిపించబడింది.

ఆయన ఇలా పేర్కొన్నారు:

"ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ ఆహ్వానంపై మహత్తరమైన మీ ఇండియన్ రిపబ్లిక్‌కు వచ్చే భాగ్యం నాకు చేకూరినందుకు నా కెంతో ఆనందంగా వున్నది. మీరు మాకు ఇంత ఘనంగా, హృదయ పూర్వకంగా స్వాగతమిచ్చినందుకు మీకు కృతజ్ఞత తెల్పుతున్నాము. మీకు తక్కిన సోదర భారత ప్రజలకు వియత్‌నమీస్ ప్రజలు పంపిన అభినందనాలను, శుభాకాంక్షలను అందజేస్తున్నాము.

"మన ప్రజల మధ్య దృఢానుబంధంగా నెలకొనివున్న పరస్పర సానుభూతిని పురస్కరించుకొని మహత్తరమైన మీ భారత దేశానికి నేనిప్పుడు వచ్చాము. ప్రస్తుతం 40 కోట్లమంది భారతీయులతోసహా 120 కోట్ల మందికిపైగా ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజలు విమోచనం పొందివున్నారు. ఇది బ్రహ్మాండమైన సంఘటన.

"భారత రిపబ్లిక్ ఇప్పుడు సర్వస్వతంత్రమైన, మహత్తరమైన రాజ్యంగా వరిధిల్లుతున్నది. ఆసియాలోను, మొత్తం ప్రపంచంలోను కూడా శాంతిస్థాపన కృషికి అది పెక్కుసార్లు అమూల్యంగా దోహదం చేసింది. ప్రపంచ రంగంలో అది అత్యంత ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నది.

"జాతీయ విమోచన సాధనకై దాదాపు తొమ్మిదేళ్ళ పాటు హోరాహోరిగా పోరాడిన పిదప వియత్‌నమీస్ ప్రజలు కడకు విజయాన్ని సాధించారు.

"వియత్‌నామ్‌లో శాంతి పునస్థాపనకు ఇండియా ఎంతగానో తోడ్పడింది. అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం అధ్యక్షపదవిని స్వీకరించి ఇండియా ఇండో-చైనాలో జెనీవా ఒడంబడికలు సక్రమంగా అమలు జరిగేటట్టు చూడడంలో అనన్యసామాన్యమైన సేవ చేసింది. ఇందుకు వియత్‌నామ్ ప్రజలు ఇండియాకు, దాని ప్రజలకు సర్వదా కృతజ్ఞులై వున్నారు.

"ఆసియాలోను, మొత్తం ప్రపంచంలోను శాంతి శాశ్వతమై విలుచుగాక!"

### కలకత్తాకు రాక

కలకత్తా, ఫిబ్రవరి 5—ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హో చి-మిన్ ఇండియాలో పర్యటనకై నిన్న రాత్రి 9—59 గంటలకు సపరివారంగా హనోయ్‌నుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఆయన ఇండియాలో పది రోజులపాటు పర్యటిస్తారు.

తెల్ల దుస్తులను ధరించి మందహాసంచేస్తూ విమానం దిగిన ప్రెసిడెంట్ హోకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజానాయుడు స్వాగతం చెప్పారు. పిమ్మట ఆయనను పశ్చిమ బెంగాల్ చీఫ్ సెక్రటరి శ్రీ ఎస్. ఎన్. రే, విదేశాల దౌత్య ప్రతినిధులకు పరిచయం చేశారు.

విమానాశ్రయంలో లాంఛనాలు పూర్తి కాగానే డాక్టర్ హో చి-మిన్ గవర్నర్ పద్మజ నాయుడుతోకలిసి కారులో రాజ్‌భవన్‌కు బయలుదేరి వెళ్లారు. డండం విమానాశ్రయం నుంచి రాజభవన్ వరకుగల 8 మైళ్లరోడ్డు పొడుగునా ప్రజలు రెండు వైపుల గుంపులు గుంపులుగా చేరి ఆయనను చూడడంతోనే మిన్ను ముట్టేలాగ హర్షధ్వానాలు చేశారు.

(మిగతా 2 వ పేజీలో)



## తన తరఫున కూడా వాదం పెట్టాలని ముందు టి. టి. కె. ఆలోచన; తర్వాత విరమణ

బొంబాయి, ఫిబ్రవరి 5—

ముంద్రా కంపెనీల వాటాలు భీమా కార్పొరేషన్ ఖరీదు చేయడం గురించి విచారణ జరుపుతున్న చాగ్లా కమిషన్ ఎదుట తన తరపున శ్రీ చౌధురి వాదించాలని నిన్న కోరిన ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, నేడు ఆ కోర్కెను ఉపసంహరించుకున్నారు.

నేడు విచారణ ప్రారంభం కాగానే కమిషన్ ఎదుట తన తరపున ఎవ్వరూ వాదించవలసిన అవసరం లేదని ఆర్థిక మంత్రి నేడు తెలియజేసినాడని కమిషన్‌కు శ్రీ సచిన్ చౌధురి తెలియజేశాడు.

కమిషన్ పట్ల తనకు విశ్వాసం కలదని, తన ప్రయోజనాలు కమిషన్ చేతిలో సురక్షితంగా వుండగలవని ఆర్థిక మంత్రి భావిస్తున్నాడని కూడా ఈ సందర్భంలో శ్రీ చౌధురి అన్నాడు.

తన సంగతి విచారించడానికి కమిషన్ ఎదుట అప్పుడే ఆర్థిక మంత్రి సాక్ష్యమిచ్చి వున్నాడని, విచారణలో ఎవరేమి చెప్పినప్పటికీ, తను ఇచ్చిన సాక్ష్యానికి మొప్పం వుండదని ఆర్థిక మంత్రి భావిస్తున్నాడని కూడా ఆయన అన్నాడు.

నిన్న తనను (చౌధురిని) తన (ఆర్థికమంత్రి) తరపున వాదించవలసిందిగా ఆర్థిక మంత్రి కోరినపుడు, తనను రక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆయన అలా కోరలేదని, ఈ విచారణవల్ల దెబ్బతినడానికి వీలున్న ప్రభుత్వ విధానాన్ని రక్షించాలన్న తలంపుతోనే అలా తను కోరినానని కమిషన్‌కు తెలియచేయవలసిందిగా తనకు ఆర్థిక మంత్రి చెప్పినారని కూడా శ్రీ చౌధురి అన్నాడు.

"అంతా నీమీదే ఆయన (ఆర్థికమంత్రి) పెట్టుతున్నారు. ఇక మీరేమి చేసినాసరే" అని శ్రీ చౌధురి వివరించి, అటార్నీ—జనరల్‌కు వ్యక్తిగతంగా ఒక విజ్ఞాపన చేస్తూ ఈ విషయంలో (ప్రభుత్వంలో భాగమైన ఒక మంత్రి తన తరపున వాదించడానికి ప్రత్యేకంగా న్యాయవాదిని నియమించుకోవడం) రాజ్యాంగ, చట్టరీత్యా వున్న ఔచిత్యాన్ని పరిశీలించవలసిందిగా కోరాడు.

ఆర్థిక మంత్రి తరపున తాను వాదించడం లేదని, మంత్రి తరపున ప్రత్యేకంగా ఒక న్యాయవాది వాదించడానికి కమిషన్ ఆమోదించడం సంభవిస్తే అది ఒక ఆచారంగా పరిణమించగలదని నిన్న కమిషన్ వెల్లడించిన అభిప్రాయంమీద తాను విజ్ఞాపన చేస్తున్నానని కూడా ఆయన అన్నాడు.

[నిన్నమధ్యాహ్నం కమిషన్ విచారణ ప్రారంభమైనపుడు తన తరపున వాదించవలసిందిగా తనను (చౌధురిని) ఆర్థిక మంత్రి కోరినాడని అందుకు అనుమతి నివ్వించవలసిందని శ్రీ చౌధురి తెలియజేయగా దానిమీదట కొంచెం సేపు వాద ప్రతివాదాలు జరిగినవి. ఆ భాగాలను ఈ వార్తకు అడుగున ప్రకటిస్తున్నాము.]

### (తొలి వార్తలు)

బొంబాయి, ఫిబ్రవరి 4—ముంద్రా కంపెనీల వాటాలను జీవితభీమా కార్పొరేషన్ ఖరీదు చేయడం గురించి ఇక్కడ విచారణ జరుపుతున్న చాగ్లా కమిషన్ ఎదుటనే నేటి మధ్యాహ్నం ఫలాహారాల అనంతరం భీమా కార్పొరేషన్ న్యాయవాది శ్రీ సచిన్ చౌధురి ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తరపున వాదించడానికి తన కనుమతి నివ్వించవలసిందిగా కోరాడు.

శ్రీ చౌధురి కోర్కె పట్ల ఆశ్చర్యాన్ని వెల్లడిస్తూ "ఇంతదూరం గడిచిపోయినాక, ఇది సక్రమం కాదా" అని శ్రీ చాగ్లా అన్నాడు.

ఆర్థిక మంత్రి దగ్గరనుంచి అరగంట క్రితమే తనకు వర్తమానం వచ్చిందని, తను వకాలత్ దాఖలు చేయడానికి పూర్వమే కమిషన్‌కు ఈ

(మిగతా 2 వ పేజీలో)

## చాగ్లా కమిషన్ విచారణ సమాప్తం

### టి. టి. కె. అభిమతానుసారమే ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ పటేల్ వ్యవహరించినట్టు శ్రీ కె. యం. మున్షీ వాదం

(మన ప్రత్యేక విలేకరి) బొంబాయి, ఫిబ్రవరి 5—

శ్రీ కె. యం. మున్షీ, నిన్న, నేడు చాగ్లా కమిషన్ ముందు కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ తరపున వాదిస్తూ, ముంద్రా షేర్ల బేరం సంగతి తెలిసివున్న ఆర్థికమంత్రి అభిమతం ప్రకారమే శ్రీ పటేల్ ముంద్రా కంపెనీల షేర్లను భీమా కార్పొరేషన్‌చేత కొనిపించారన్నారు.

నేటి ఉదయం శ్రీ మున్షీ వాదన సమాప్తమైన పిదప అటార్నీ జనరల్ సెతల్వాడ్ తా నింకా కొత్తగా చెప్పవలసిందేమీ లేదన్నారు. ఆ తరువాత ఈ దర్యాప్తు పూర్తిఅయినట్టు శ్రీ చాగ్లా ప్రకటించారు.

ఈ దర్యాప్తులో తనతో పూర్తిగా సహకరించినందుకు శ్రీ చాగ్లా, అటార్నీ—జనరల్ శ్రీ సెతల్వాడ్‌ను, శ్రీ మున్షీని, శ్రీ సచిన్ చౌధురిని అభినందిస్తూ ఇలా అన్నారు:—

"నిజం తెలుసుకొనడ మనేది ఎల్లప్పుడు క్లిష్టంగానే వుంటుంది. అయితే ఇలాంటి సలహాదారులు ముగ్గురు నాకు లేకపోతే, నా బాధ్యత ఇంకా క్లిష్టమయ్యేది."

ఆర్థికశాఖ కార్యదర్శి చర్యలను సమర్థిస్తూ నిన్న దాదాపు అయిదు గంటలసేపు వాదించిన శ్రీ మున్షీ, ఆర్థిక కార్యదర్శి నిరంతరం తన మంత్రిని సంప్రతిస్తూ, ఆయన మనస్సులోని ఆలోచనలకు అనువుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ విధానాల దృష్ట్యా తగు నిర్ణయాలు చేస్తూ వచ్చారని కూడా పేర్కొన్నారు.

"శ్రీ పటేల్, ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శిగా ముంద్రా షేర్ల బేరంలో వ్యవహరించినట్టుగా ఆర్థిక మంత్రికి తెలియకుండాను, ఆయన అభిమతం, అనుమతి, ఒప్పందం లేకుండాను ఎలా వ్యవహరించగలరు" అని ప్రశ్నించారు.

జూన్ 21 వ తేదీన ఆర్థిక మంత్రికి, ఆర్థికశాఖ కార్యదర్శికి మధ్య జరిగిన చిన్న సంభాషణను బట్టి చూడగా, శ్రీ ముంద్రా అమ్మజూపిన షేర్లకు సుముఖత్వం కలదనే ధోరణే కానవస్తున్నదని కూడా శ్రీ మున్షీ వివరించారు.

ఈ వ్యవహారంలో దురుద్దేశ్యాలు అంటగట్టడానికి అవకాశాలు లేవని, ఇందులో ఏ వ్యక్తికి ప్రత్యేకంగా సహాయపడడ మనే దేమీ లేదని కూడా శ్రీ మున్షీ వాదించారు.

జీవిత భీమా కార్పొరేషన్ పూర్తిగా స్వతంత్ర సంస్థ కాదని చెబుతూ 1957 జూన్‌వరకు ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి దానికి చైర్మన్‌గా వున్నాడని, ఆ కార్పొరేషన్ నిధులను ప్రభుత్వ విధానాలకు అనువుగా షేర్ మార్కెట్‌తో వినియోగించారని కూడా శ్రీ మున్షీ వివరించారు.

ఈ పరిస్థితులలో స్టాక్ మార్కెట్‌లో షేర్లు కొనాలనే విషయంలో పూర్తి ఏకాభిప్రాయం వుందని పిదప మంత్రివద్దనుంచి నిడిగా ఆదేశం పొందవలసిన అవసరం లేదని, ఈ విషయంలో ఆర్థికశాఖ కార్యదర్శి స్వతంత్రంగా వ్యవహరించక, ఆర్థికమంత్రిని సంప్రతిస్తూ వచ్చారని కూడా శ్రీ మున్షీ వివరించారు. దీనిని గురించి తన కేమీ తెలియదని మంత్రి చెప్పడం సముచితం కాదని కూడా ఆర్థికశాఖ కార్యదర్శి లాయరు చెప్పారు. భీమా కార్పొరేషన్ కేంద్ర ఆర్థికశాఖకు లోబడి వుండాలనేది ప్రభుత్వ విధానంగా ఉన్నప్పుడు అందుకు సంబంధించిన విషయంలో దక్షత చూపిన శ్రీ పటేల్‌ను యిప్పుడు విమర్శించి లాభం లేదన్నారు.

ఈ దర్యాప్తు చాలా ప్రధానమైనదని, మంత్రికి ఆయన కార్యదర్శికి మధ్య రాజ్యాంగరీత్యా నిర్వచించబడకుండా వున్న బాధ్యతలకు సంబంధించిన విషయాలు యిందులో ప్రముఖంగా వున్నాయని అన్నారు. రాజ్యాంగరీత్యా వున్న సంబంధాలు బ్రిటన్‌లోవలె ఇండియాలో కూడా కాపాడుకొననప్పుడు, ఇండియాలో "పరిపాలనా యంత్రంవిచ్చిన్నమై పోగలదు" అనికూడా శ్రీమున్షీ హెచ్చరించారు. గత పది సంవత్సరాలు ఇండియా రాజ్యాంగ చరిత్రలో ఇది చాలా ప్రధానమైన దర్యాప్తుగా వుందని చెబుతూ యిందులో కింది విషయాలను (1) ప్రజల సొమ్మును పెట్టుబడులుగా పెట్టడం (2) ప్రభుత్వానికి, చట్టరీత్యా నెలకొల్పబడిన కార్పొరేషన్‌లకు మధ్య వుండవలసిన సంబంధాలు (3) వానిమధ్య రాజ్యాంగ రీత్యాను, శాసనాల రీత్యానువున్న ఏర్పాట్లు అనే మూడు విషయాలను ప్రధానంగా పరిగణించా అన్నారు. అదికాక పరిపాలనా వీథి అనేది కూడా ఇందులో చేరివుందని, ప్రజల సొమ్మును వినియోగించే బాధ్యతలు అప్పగింతపెట్టబడినవారు, అనుమానాలకు అవకాశ మివ్వకుండా వ్యవహరించాలని కూడా శ్రీ మున్షీ అన్నారు. ఇలాంటి వ్యవహారాలు ప్రజల సమ్మతిని, పార్లమెంటు సమ్మతిని పొందేవిగా వుండాలన్నారు.

శ్రీ పటేల్ తరపున తాను ఈ దర్యాప్తు ఆరంభంనుంచి ప్రాతినిధ్యంవహించి వున్నట్టయితే, సాక్షులలో కొంతమందిని క్రాసు పరీక్ష చేసి, బహిరంగం కాకుండా వున్న మరికొన్ని విషయాలను వెల్లడింపజేసే అవకాశం తనకు వుండేదని, అది లోపించినందునే తాను శ్రీ పటేల్ తరపున వాదించడంలో కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చిందని శ్రీ మున్షీ ముందుగా చెప్పారు. అయినప్పటికీ, కమిషన్ ముందుకు వచ్చిన సాక్ష్యాన్నిబట్టి, తాను ఈ వ్యవహారానికి

(మిగతా 3 వ పేజీలో)

## రెండవ కృత్రిమ ఉపగ్రహ ప్రయోగంలో అమెరికా వైఫల్యం

కేప్ కనావెరాల్ (ఫ్లోరిడా), ఫిబ్రవరి 5—

రెండవ అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం కల వాన్‌గార్డ్ రాకెట్ నే డిచ్చట ప్రయోగించబడింది. కాని, అది గగనంలోకి ఉవ్వెత్తుగా పోయిన కొద్ది క్షణాలలోనే ప్రేలిపోయి రెండు ముక్కలుగా నేలపై పడింది.

రాకెట్ బయలుదేరడం మాత్రం చాలా సవ్యంగా జరిగింది. అనేక వేల అడుగుల ఎత్తుకు అది పోయి ఆ పిమ్మట రెండు భాగాలుగా ప్రేలిపోయి, సుడులు తిరుగుతూ భూమిపై పడింది.

అమెరికా నౌకా దళం ప్రయోగించిన రాకెట్ విఫలం కావడం ఇది రెండవ సారి.

### మూడు అంచెల రాకెట్

రాకెట్‌కు ఏమి జరిగినదో ఇప్పుడే తామేమీ చెప్పజాలమని రాకెట్‌ను నిర్మించిన మార్టిన్ కంపెనీ ప్రతినిధి ఒకడు చెప్పాడు.

అమెరికా నేడు ప్రయోగించింది మూడు అంచెల రాకెట్ అని, మొదటి భాగం పడిపోయిందని, చాలా దూరానికి రెండు ప్రేలుళ్లు వినిపించినవని అమెరికా సాయుధ దళ ప్రతినిధులు చెప్పారు.

వెళ్లవలసిన మార్గంనుంచి తప్పిపోయినందున రాకెట్‌ను ఒక అధికారి ప్రేల్చివేసినట్లు వాషింగ్టన్‌లో రక్షణ శాఖ ప్రకటించింది.

గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం 7—33 గంటలకు రాకెట్ ప్రేల్చబడింది. మరి 10 సెకండులలోనే అది మెలికలు తిరిగి రెండుగా ప్రేలిపోయినట్లు కన్పించింది. పెద్ద భాగం దట్టమైన తెల్లటి మంటలు విరజిమ్ముతూ పడిపోయింది. రెండవ భాగం మరి కొద్ది క్షణాలు పైకివెళ్లి అటుయిటు కదిలి చివరకు భూమిపై పడిపోయింది.

ప్రస్తుతం భూగోళం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్న తొలి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి పంపడానికి జనవరి 31 వ తేదీని ప్రయోగించబడిన "జూపిటర్—సి" రాకెట్

## అమెరికన్ "బాలచంద్రుని" అనుభవాలు

న్యూయార్క్, ఫిబ్రవరి 4—నీరు గడ్డ కట్టడానికిఅవసరమయ్యే ఉష్ణోగ్రతకంటె 212 డిగ్రీల తక్కువ మొదలు 572 డిగ్రీల హెచ్చు వరకు ఉష్ణోగ్రతకల మార్గంలో అమెరికా కృత్రిమ ఉపగ్రహం "ఎక్స్‌ప్లోరర్" పరిభ్రమిస్తున్నట్లు అంచనా వేయబడిందని గత రాత్రి యిక్కడ వెల్లడి చెయ్యబడింది.

ఉపగ్రహం లోపలి ఉష్ణోగ్రత 50—86 ఫారెన్‌హీట్ డిగ్రీల మధ్య వుంటుందని కాలిఫోర్నియా టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రజ్ఞులు అంచనా వేశారు.

## మద్రాసుపై అమెరికా ఉపగ్రహం

బొంబాయి, ఫిబ్రవరి 5— అమెరికా కృత్రిమ ఉపగ్రహం నేడు మద్రాసు, భావనగర్, నాగపూర్‌ల మీదుగా వెడుతుందని ఇక్కడి అమెరికన్ సమాచారశాఖ కార్యాలయం ఈ పుదయం ప్రకటించింది.

అమెరికా నౌకాదళానికి చెందిన పరిశోధన శాఖ అంచనా ప్రకారం మద్రాసు మీదుగా మధ్యాహ్నము 2—20 గంటలకు, భావనగర్ పైగా సాయంకాలం 4—23 గంటలకు, నాగపూర్‌పై రాత్రి 10—30 గంటలకు వెళ్ళవలసివున్నది.

## ఇండియాకు తిరిగి పశ్చిమ జర్మనీ ఋణ సహాయం

### ఉభయ ప్రభుత్వాల మధ్య చర్చ

బాన్, ఫిబ్రవరి 3—రూర్కేలా ఉక్కు ప్రాజెక్టుకు పశ్చిమ జర్మనీ ఋణాన్ని వాయిదాల పద్ధతిపై తీరా చెల్లించడానికి ఒడంబడిక రూపొందించడం గురించి ఇండియా, పశ్చిమ జర్మనీ ప్రతినిధుల మధ్య నే డిక్కడ చర్చలు తిరిగి ప్రారంభమైనవి.

లండన్‌లోని ఇండియన్ హైకమీషన్‌కు చెందిన శ్రీ టి. ఎస్. స్వామినాథన్ భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

1961 వరకు జర్మనీ భారీ పారిశ్రామిక సంస్థలు సప్లయి చేయగల యంత్రాలకుగాను 60 కోట్ల మార్కులను వాయిదా పద్ధతిపై చెల్లించవలెనని ఇండియా అభిలషిస్తున్నట్లు పశ్చిమ జర్మనీ వార్తా సంస్థ డి. పి. ఏ. తెలియజేసింది.

15 కోట్ల మార్కుల మేరకు కొత్తగా ఋణ మివ్వవలెనని ఇండియా పశ్చిమ జర్మనీని కోరుతున్నట్లు కూడా తెలుస్తున్నది. విదేశ కరెన్సీ పరిస్థితి దృష్ట్యా ఇండియా ఈ అభ్యర్థన చేస్తున్నదట.

జర్మనీలో పెట్టుబడుల నిధి చాలా తక్కువగా వున్నదనే కారణంపై ఈ కొత్త మొత్తాన్ని బాన్ మంజూరు చెయ్యకపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నట్లు డి. పి. ఏ. పేర్కొన్నది.

## కోస్తా జిల్లాలనుంచి దొంగతనంగా బియ్యం రవాణా

### పూర్తి దర్యాప్తుకై ప్రభుత్వం ఉత్తరువు

గుంటూరు, ఫిబ్రవరి 4—ఆంధ్రదేశం నుంచి పాకిస్తాన్‌కు దొంగతనంగా బియ్యం రవాణా చేయబడుతున్నదని ఇటీవల వార్తలు ప్రకటించబడినందున, ఈ విషయాన్ని గురించి పూర్తిగా దర్యాప్తు చేయవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు జేసిందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు వెల్లడించారు.

కోస్తా జిల్లాలనుంచి బియ్యం దొంగతనంగా పాకిస్తాన్‌కు రవాణా అవుతున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చినవని కూడా ఆయన అన్నారు.

(యు. పి. ఐ.)

## భూమిశిస్తు నిబంధనలు

### ఆంధ్ర ప్రభుత్వం సవరణలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4—ఆంధ్ర ప్రాంతానికి వర్తించగల భూమి శిస్తు (లదపు మాగాణి శిస్తు) నిబంధనలను (1957) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సవరించింది.

ఆ సవరణలలో ఒక దాని ప్రకారం వర్షాధారంపై గల చెరువుల విషయంలో భూమి శిస్తుల గురించి జిల్లా కలెక్టర్ నిర్ణయాలు జరుపుతారు. ఆ చెరువులలో సంవత్సరంలో ఎనిమిది మాసాల వరకు సాధారణంగా నీటి సప్లయిని పొందుతున్న వాటికి ఏ సంవత్సరంలోనైనా ఆ చెరువుల కింద గల భూములలో ఎరిపంటకు కావలసినంత నీరు సప్లయి కానప్పుడు జిల్లా కలెక్టర్ నిర్ణయాలు జరపగలరు. ఆయన నిర్ణయం తుది నిర్ణయంగాపరిగణించబడగలదు.

మరొక సవరణ ప్రకారం ఈ నిబంధనలలో సూచించబడిన నీటి వనరుల జాబితాలో ఏదైనా మార్పు చేయబడితే ఆ సవరణ గురించి జిల్లా గెజెట్టులో జిల్లా కలెక్టర్ ప్రకటన చేయవలసి వుండగలదు.

కయిరో, ఫిబ్రవరి 4—యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో యెమెన్ చేరడం గురించి చర్చలు జరపడం నిమిత్తం యెమెన్ రాకుమారుడు మహమ్మద్ ఎల్ బద్రి రేపు యిక్కడకు రానున్నట్లు యిక్కడి యెమెని ఛార్జిడిఎఫైర్స్ నేటి రాత్రి ప్రకటించినారు.

ఈజిప్టు—సిరియాల విలీనంలో ఏర్పడిన అరబ్ రిపబ్లిక్‌లో చేరవలెనని యెమెన్ ఆశిస్తున్నట్లు ఈజిప్షియన్ వార్తా పత్రిక "అల్ అహ్రామ్" ప్రకటించింది.

## అంకారా సభలో పాకిస్తాన్ అణ్వస్త్రాలు కోరలేదట

### ప్రభుత్వ వర్గాల ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 4—ఇటీవల అంకారాలో జరిగిన బాగ్దాద్ సంధి రాజ్యాల కౌన్సిల్ సమావేశంలో తనకు అణ్వస్త్రాలను సప్లయి చేయవలసిందిగా పాకిస్తాన్ ఆ సంధిలో సభ్యత్వం గల మిత్రరాజ్యాలను అర్థించి వుండలేదని నేటి రాత్రి ఇచ్చటి పాకిస్తానీ అధికార వర్గాల వారు విశదం చేశారు.

"తమ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించబడగల పక్షంలో, ఆ పరిస్థితిని ఎదుర్కొనడానికి తగు సమర్థమైన ఆయుధాలు బాగ్దాద్ సంధి రాజ్యాలకు సప్లయి చేయబడా" లంటూ పాక్ ప్రధాని మాలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ అంకారాలో చేసిన ప్రకటనపట్ల ప్రపంచ దేశాల రాజధానులలో ప్రదర్శించబడుతున్న వైఖరిపై వ్యాఖ్యానిస్తూ వీరు పై విధంగా పేర్కొన్నారు.

ప్రధాని నూన్ ప్రకటనలో పాకిస్తాన్ అణ్వస్త్రాలను అర్థిస్తున్నట్లు ఎక్కడాలేదనీ, బాగ్దాద్ సంధి రాజ్యాలు ఆధునిక ఆయుధాలను కలిగి వుండడం అవసరమని ఏ మాత్రమే ఆ ప్రకటన తాత్పర్యమనీ ఈ వర్గాలవారు వివరించారు.

తాము, బాగ్దాద్ సంధికి చెందిన తక్కిన ముస్లిం రాజ్యాలు చేసిన విజ్ఞప్తులు తప్పక మన్నించబడగలవనే పాకిస్తాన్ నమ్ముతున్నదని వీరు తెలియజేశారు. కాని, ఆ విజ్ఞప్తు లేమిటో మాత్రం వీరు వెల్లడించలేదు.

బాగ్దాద్ సంధి కేవలం రక్షణకోసం మాత్రమే ఉద్దేశించబడిందంటే తాము నమ్మజాలమంటూ ప్రస్తుతం ఇక్కడ వున్న సుప్రీం సోవియెట్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఐ. ఏ. బెనెడిక్టోవ్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, పాకిస్తాన్ కేవలం తన సర్వస్వాతంత్ర్యానికి హామీ లభించగలదనే ఉద్దేశంతో మాత్రమే ఆ సంధిలో చేరిందని పాక్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి నేడు పేర్కొన్నాడు.

పాకిస్తాన్‌లో ఎట్టి అణ్వస్త్ర ప్రయోగ స్థావర స్థాపనకు కూడా తాము సమ్మతించబోమని పాకిస్తాన్ నాయకులు రష్యాకు హామీ నిచ్చినట్టు శ్రీ బెనెడిక్టోవ్ చేసిన మరొక ప్రకటనను గురించి చర్చించడానికి ఈ ప్రతినిధి నిరాకరించాడు.

అయితే, పాకిస్తాన్ తన సరిహద్దులలో అణ్వస్త్ర స్థావరాల స్థాపనకు అనుమతించని మాట నిజమే అయినప్పటికీ, అది ఎవరికీ పై విధంగా ఎట్టి వాగ్దానాలను చేసి వుండలేదని పాక్ విశ్వసనీయ వర్గాలవారు అంటున్నారు.

## "శ్రీశైల క్షేత్రము"

పై పుస్తకములు ఆంధ్రదేశములోని శ్రీశైల క్షేత్రమును గురించి వివరముగా క్షేత్ర మహాత్యము, చరిత్ర విషయాలు, శిల్పము, ప్రకృతి దృశ్యాలు, దర్శనీయ స్థలాలు, ప్రజలకు కలిగించే సౌకర్యాలు మున్నగు విషయాలా సంగ్రహముగా క్షేత్రములో వుండే పటములతో సహా ముచ్చటగా మూడు రంగుల ముఖచిత్రముతో 100 పేజీలతో ముద్రించబడినది. యాత్రికులకు బస్సు, రైల్వే రోడ్లు తెలుపు ఆంధ్రప్రదేశ్ మ్యాపు కూడ కలదు. వెల రు. 1/- వలయువారు:

బాలసరస్వతీ బుక్ డిపో, కర్నూలు, మద్రాసు-1.

## రు. 50/- బహుమానం

31—12—57 నుండి వయస్సు 21 సంవత్సరములు, ఎత్తు సుమారు 5 అడుగులు, నల్లని శరీరచ్ఛాయ, నుదుటి కుడి భాగమున దెబ్బతాలూకు మచ్చ, ఎడమ మోచేతిపై గుర్రపు కాట్లవలన రెండు కాయలు గల పై పిల్లవాడు తప్పిపోయెను. కొద్ది మాటలే వచ్చును. ప్రశ్నలకు జవాబు చెప్పలేడు. అందరినీ ''ఏయ్'' అని పిలుచును. ఇప్పటికి బహుశా ఏ సంస్కారములేక యుండును. బహుశ రైల్వే స్టేషన్ల ననుసరించిగాని, రైళ్లలో టిక్కెట్లు లేకుండా తిరుగుచూ గాని యుండును. ఈ పిల్లవానిని ఈ క్రింది ఎడ్రసుకు అందజేసిన వారికి ఖర్చులు గాక 50/- రూపాయలు బహుమానమివ్వబడును.

ప్రొఫెసర్ వి. రామస్వామి,
మహారాణిపేట, విశాఖపట్నం—2.

## నోటిఫికేషన్

పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరులోని హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రియందు 1—4—58 లగాయితు ప్రారంభింపబడు గ్రామ వైద్యుల కోర్సుకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశముగోరు అభ్యర్థులు దరఖాస్తు ఫారం క్రింద రు. 0.50 న. పై.లకు ట్రెజరీ చలానున్ను, స్వంత ఆడ్రసు వ్రాసి 25 న. పై. స్టాంపులు అంటించిన కవరున్ను పంపుతూ పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరుకు దరఖాస్తు పెట్టుకొనవలెను. సదరు రుసుము ''XXVII మెడికల్—మిస్ లేనియస్ వసూళ్లు'' అకౌంట్ హెడ్ క్రింద జమకట్టవలెను.

దరఖాస్తులు సదరు దరఖాస్తుదారు ప్రాక్టీసు చేస్తున్న జిల్లా కలెక్టరుద్వారా 1—3—58 'గా పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరుకు పంపవలెను.

1—1—58 ముందు చేరు దరఖాస్తులు విచారించబడవు. దరఖాస్తుదారు అవసరమైనచో ట్రెయినింగుకోర్సు నిమిత్తం సెలెక్షన్ కమిటీ యెదుట ఇంటర్వ్యూకు తన స్వంత ఖర్చులమీద హాజరు అయేందుకు సిద్ధపడి వుండవలెను.

హెచ్. ఎం. రావు,
డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు, ఏలూరు.

## నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్తు డిపార్టు మెంటులో హెల్తు ఇన్ స్పెక్టర్ల తాత్కాలిక ఉద్యోగములకు నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి. లిఖిత పూర్వకంగా వ్రాసుకొని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, పబ్లిక్ హెల్తు డైరెక్టరునుండి దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

అర్హత:—శానిటరీ ఇన్ స్పెక్టర్ సర్టిఫికేటు.

వయస్సు:—1—7—58 తేదీ నాటికి 25 సం. లోపు వయస్సు కలిగి వుండవలెను.

నోటు:—(1) 20—2—58 లోగా పబ్లిక్ హెల్తు డైరెక్టరుకు దరఖాస్తులు చేరవలెను.

(2) లోకల్ బోర్డులలో ఏ ఉద్యోగంలో కూడా లీన్ లేని అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును.

డాక్టర్ జి. సి. సుదర్శనం నాయుడు,
డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్తు,
సుల్తాన్ బజార్, హైదరాబాద్, దక్కన్.

## వరంగల్లులో ఫోనోగ్రామ్ సర్వీస్

హైదరాబాద్, ఫిబ్రవరి 4—నాందేడ్, వరంగలు తంతి, తపాలా ఆఫీసులలో ఫోనోగ్రామ్ సర్వీసు ప్రారంభింపబడింది. ఈ పద్ధతి ప్రకారం టెలిఫోనులోనే టెలిగ్రాములు స్వీకరింపబడగలవు. తిరిగి అవి ఫోనులోనే అందజేయబడులాయి. అందుకు కొంత చార్జీ వసూలు చేయబడుతుంది.

## బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 5—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 188-14-0 |
| పాల్తా బంగారం | 112-7-0 |
| సవరను | 71-2-0 |

## కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 5—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 185.94 |
| మైసూరు బంగారం రెడీ | 114.00 |
| సవరను | 72.00 |

జమ్ములో ఉత్తర వైరేవద్ద, జోట్వార్ లోని శివ పరగణాలలో హోలీకిడానివద్ద, శంతాక్ పరగణాలలో రిన్ సూరవద్ద బెంటానైజ్ ముట్టి ఉన్నట్లు కనుగొనబడింది. బిక్ నీర్ లో పర్గానుపద్దు బికనీర్ లో గజ్సేర్ వద్ద కూడా యీ ముట్టి స్వల్పంగావున్నట్లు కనుగొనబడింది.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 6, గురువారం

## హోచిమిన్ రాక

ప్రాక్పశ్చిమ దేశాలలోని ఏ రాజ్యాధిపతికైనా ఇండియా మనః పూర్వక స్వాగతం అందజేస్తుంది. ప్రపంచంలోని ఏ ప్రముఖ వ్యక్తి అయినా భారతీయులకు సమ్మాన్యార్హుడే. కాగా, ఓం ప్రథమంగా నేడు న్యూఢిల్లీకి అరుదెంచిన ఉత్తర వియత్నామ్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ రాక భారత ప్రజలకు మరింత ముదావహం.

వియత్నామ్ ప్రజలు ఆసియా ఖండవాసులు కావడమే కాకుండా, ఇండియావలెనే వియత్నామ్ కూడా చిరకాలం వలస రాజ్యాధికారంకింద అనేక కష్టాలపాలైంది. స్వాతంత్ర్య సాధనలో ఇండియా, వియత్నామ్ లు అనుసరించిన మార్గాలు వేరైనా, విశేష త్యాగంచేసి వియత్నామ్ చిట్ట చివరకు రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నది. ఇండియా, వియత్నామ్ ల పరిపాలనా విధానాలు భిన్నమైనా, ఇండియావలెనే వియత్నామ్ కూడా రాజకీయ దాస్య విమోచనానంతరం ఆర్థిక, సాంఘిక రంగాలలో సత్వరాభ్యుదయానికి తీవ్రంగా పాటుబడుతున్నది.

వియత్నామ్ కంటె ముందే దాస్య శృంఖలాలను తెంచివేసుకున్న భారతీయులు వియత్నామ్ ప్రజల స్వాతంత్ర్యాశయాల పట్ల సానుభూతిని ప్రకటించారు. అంతేకాదు; ఇండో-చైనాలో శాంతిస్థాపనకు ఇండియా ప్రత్యేక శ్రద్ధ వహించింది. అంతర్జాతీయ పరిశీలనా సంఘానికి అధ్యక్షత వహించి జెనీవా ఒడంబడిక షరతులను అమలు జరపడానికై ఇండియా సల్పినకృషి వియత్నామ్ ప్రజల సంతృప్తిని చూరగొన్నది.

అనంతరం, ఇండియా ప్రధాని పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ, వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ ల ఉత్తర వియత్నామ్ పర్యటనలవల్లనేమి, పై సందర్భాలలో వియత్నామ్ ప్రజలు మన నాయకుల పట్ల కనపరచిన ప్రేమానురాగాలవల్లనేమి ఇండియా, వియత్నామ్ ల బాంధవ్యం క్రమంగా పెంపొందింది.

ప్రెసిడెంట్ హోచిమిన్, వైస్-ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ ల సంప్రతింపుల ఫలితంగా పంచశీల సిద్ధాంతాన్ని వియత్నామ్ ఆమోదించింది. అణ్వాయుధాలు నిషేధించబడాలనీ, ఆసియా, ఆఫ్రికా ఖండాలలో వలస రాజ్య విధానం అంతరించాలనీ, ఇండియాలో అంతర్భాగమైన గోవా వలస రాజ్యాధిపత్యంనుంచి విముక్తం కావాలనీ, జెనీవా ఒడంబడిక ప్రకారం ఉత్తర, దక్షిణ వియత్నామ్ ల ఏకీకరణ జరగాలనీ ఉభయదేశాలు అంగీకరించాయి.

శతాబ్దాల తరబడి ఇండియా, వియత్నామ్ ల మధ్యగల సాంస్కృతిక సంబంధంతోపాటు ప్రస్తుతం ఉభయదేశాల అంతర్జాతీయ విధానాలు ఏకీభవించడం వల్ల ఇండియా, వియత్నామ్ దేశాలు ఒకదానికొకటి మరింత సన్నిహితం కావడం సహజమే.

నేడు న్యూఢిల్లీ కేతెంచిన వియత్నామ్ ప్రెసిడెంట్ హోచిమిన్ కు ఇండియా ఘనమైన స్వాగతం అందజెయ్యడానికి పై సుదహరించిన కారణాలే చాలు. అయినా, వ్యక్తిగతంగా కూడా డాక్టర్ హోచిమిన్ భారత ప్రజల ప్రశంసలకు, ప్రేమానురాగాలకు పాత్రుడు కాదగిన పెక్కు కారణాలు కూడా ఉన్నాయి.

నావలలో పనిచేసే సాధారణ కార్మికుడుగా జీవితం ప్రారంభించి రచయితగా, పత్రికా నిర్వాహకుడుగా, రాజకీయ నాయకుడుగా, వదకాచిన విప్లవకారిగా వివిధ రంగాలలో అనుభవం గడించి, అనేక పోరాటాలలో పాల్గొని, తుట్టతుదకు వియత్నామ్ అధ్యక్షపదవి నధిష్ఠించిన డాక్టర్ హోచిమిన్ చరిత్ర స్వాతంత్ర్య సంపాదనకై పాటుబడిన భారత ప్రజల హృదయాన్ని ఆకర్షించడం అబ్బురం కాదు.

ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికా, రష్యా, మొదలైన పలు దేశాలలో హోచిమిన్ పర్యటనలేమి, దేశ స్వాతంత్ర్యానికై ఆయన పడిన పాట్లేమి, మరణశిక్ష విధించబడినప్పుడు ఫ్రెంచి అధికారుల కళ్ళలో కారం చల్లి తప్పించుకుని తిరగడంలో ఆయన ప్రదర్శించిన సాహసమేమి, చివరకు 1954 లో డిన్ బిన్ ఫ్యూ యుద్ధంలో కొద్దిమంది తన అనుయాయులతో ఫ్రెంచివారిపై ఆయన సాధించిన చరిత్రాత్మకమైన విజయమేమి, అన్నీ ఏకమై డాక్టర్ హోచిమిన్ అసమాన దేశభక్తుడుగా, అత్యద్భుత వ్యక్తిగా పరిగణించబడడానికి తోడ్పడినవి.

అట్టి ప్రముఖుని రాక ఇండియాకు హర్ష కారణం కాక తప్పదు. హోచిమిన్ రాక వల్ల ఇండియా, వియత్నామ్ ల సంబంధం మరింత వృద్ధి చెందగలదు.

## బడుగు ప్రాంతాలకు వైద్య సహాయం

### అమెరికా పథకం

న్యూయార్క్, ఫిబ్రవరి 4—ఆసియా, ఆఫ్రికాలలోని బడుగు ప్రాంతాల ప్రజలకు అమెరికన్ అనధికార ప్రముఖులు వైద్య సహాయం సమకూర్చడానికి ఒక ప్రణాళిక రూపొందించబడినట్లు అంతర్జాతీయ ఆర్త సహాయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆంజియర్ బిడిల్ డ్యూక్ నేడు ప్రకటించాడు.

ఈ అంతర్జాతీయ వైద్య సహాయ ప్రణాళిక ననుసరించి వైద్యులు, వైద్య శిక్షణ పొందిన సహాయకులు ప్రపంచంలోని బడుగు ప్రాంతాలకు పంపబడుతారు. వారిక్కడ చిన్న వైద్యశాలలను నిర్మించి, వైద్యశాలలకు అవసరమైన వాటిని సమకూర్చుతారు.

ఈ వైద్యులు తమను ఆహ్వానించే ప్రభుత్వాలు సూచించే మూరు మూల ప్రాంతాలకు వెళ్లి చికిత్సా విధానాలలో శిక్షణ నివ్వగలరని శ్రీ డ్యూక్ పత్రికా ప్రతినిధులకు తెలియజేశాడు.

## ఆంధ్రప్రదేశ్ లో కార్మిక పరిస్థితి

### నవంబర్ లో అయిదు చోట్ల సమ్మెలు జరిగినవట

హైదరాబాద్, ఫిబ్రవరి 3—ఆంధ్రప్రదేశ్ లో గత నవంబర్ లో కార్మికులు అయిదుచోట్ల సమ్మెలు జరిపారు. ఆ సమ్మెలలో మొత్తం 2647 మంది కార్మికులు పాల్గొన్నారు. 1241 రోజుల పని నష్టమైనది. గత అక్టోబర్ లో 630 మంది కార్మికులు అయిదు చోట్ల సమ్మెలు జరపగా 2057 రోజుల పని నష్టమైనది.

రాష్ట్రంలోగల రెండు టెక్స్ టైల్ మిల్లులలో గత అక్టోబర్ లో నూటికి 7 వంతులమంది కార్మికులు గైర్హాజరు కాగా నవంబర్ లో నూటికి 9 వంతుల మంది కార్మికులు పనులకు హాజరు కాలేదు.

గత అక్టోబర్ లో 173 ప్రమాదాలు జరిగి, ఒక వ్యక్తి మరణించడం, 21 మందికి గాయాలు తగలడం జరగగా నవంబర్ లో 229 ప్రమాదాలు సంభవించినవని, అందులో పది తీవ్రమైనవని ప్రకటింపబడింది.

గత డిసెంబర్ లో అయిదు కేసుల విషయంలో నష్టపరిహారంగా 11,228 రూపాయలుసొమ్ము చెల్లించబడింది.

రోడ్డు రవాణాశాఖ అధికారులకు, కార్మికుల యూనియనుకు మధ్య గత డిసెంబర్ లో వివిధ అంశాలపై ఒడంబడిక కుదిరింది.

బుడాపెస్టు విశ్వవిద్యాలయంలో ఆరబ్బీ విజ్ఞానాచార్యులైన డాక్టర్ జూలియస్ జెర్మానుస్ భారత ప్రభుత్వం ఆహ్వానంపై సతీ సమేతంగా ఫిబ్రవరి 5 నుంచి మార్చి 31 వరకు ఇండియాలో పర్యటించనున్నారు.

పై సూచనలో పర్యవేక్షణ, చేపల ఎగుమతి వంటి పనులను అభివృద్ధి పరిచే నిమిత్తం ఇండియా ప్రభుత్వం 1957—58 లో అధికారోత్పత్తి కార్యక్రమం కింద 12 పథకాలను మంజూరు చేసింది.

## మాక్మిలన్ అమెరికా వెళ్లవచ్చునట

### లండన్ లో అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 4—బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఆస్ట్రేలియా నుంచి సింగపూర్ మీదుగా బ్రిటన్ కు తిరిగి రావడానికి కార్యక్రమం నిర్ణయించుకొన్నప్పటికీ, స్వదేశానికి తిరిగి వచ్చేలోగా వాషింగ్టన్ సందర్శించే అవకాశం లేకపోలేదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది.

కామన్ వెల్తు రాజ్యాలలో పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగివెళ్లేలోగా శ్రీ మాక్మిలన్ ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ తో శిఖరాగ్ర సమావేశ విధానంపై చర్చలు జరపడానికిగాను వాషింగ్టన్ కు రావచ్చునని వాషింగ్టన్ నుంచి వెలువడిన వార్తలపై అభిజ్ఞవర్గాల వారు వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు.

ఇంతవరకు శ్రీ మాక్మిలన్ పర్యటన కార్యక్రమంలో మార్పులేదని, ఆయన సింగపూర్ లో 12—13 తేదీలలో వుండి 14 వ తేదీకి బ్రిటన్ కు తిరిగి రానున్నాడని కూడా అభిజ్ఞవర్గాలు పేర్కొన్నవి.

## డాక్టర్ హోచిమిన్ ఆగమనం

(1 వ పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ హోవెంట ఉత్తర వియత్నామ్ ఉపప్రధాని శ్రీ ఫాన్ కే టోవాయ్ కూడా వచ్చారు.

### ఢిల్లీకి పయనం

ఉత్తర వియత్నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హో చి-మిన్ నేటి ఉదయం 7—35 గంటలకు ఇక్కడ నుంచి విమానంలో సపరివారంగా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

గవర్నర్ పద్మజనాయుడు, చీఫ్ సెక్రటరీ రేప్రభృతులు ఆయనకు విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు.

### ఢిల్లీలో స్వాగతపు ఏర్పాటులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—ప్రెసిడెంట్ హో చి-మిన్ కు నేటిమధ్యాహ్నం విమానంలో ఇక్కడకు వచ్చినప్పుడు ఘనంగా స్వాగతమివ్వడానికి న్యూఢిల్లీలో ఏర్పాటులన్నీ పూర్తి చేయబడ్డాయి.

డాక్టర్ హో చి-మిన్ కు స్వాగతమివ్వడానికి ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ కూడా నిన్న మధ్యాహ్నానికే న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు.

ప్రెసిడెంట్ హోచిమిన్ కు గురువారంనాడు ప్రసిద్ధమైన లాల్ ఖిల్లాలో పౌరసన్మానం జరుపుతారు. ఆనాటి రాత్రి ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ డాక్టర్ హో గౌరవార్థం పెద్ద విందు చేస్తున్నారు.

ప్రెసిడెంట్ హో రాజఘాట్ కువెళ్లి గాంధి మహాత్ముని సమాధిపై గౌరవ పురస్కారంగా పుష్పదామాన్ని వుంచి, తరువాత నేషనల్ ఫిజికల్ లేబొరేటరీని, పూసాలోని వ్యవసాయ పరిశోధనాలయాన్ని సందర్శిస్తారు. ఫిబ్రవరి 8 వ తేదీన ఆయన నంగల్ కు వెళ్లి అచ్చటి ప్రాజెక్టును చూస్తారు. అనంతరం, ఆయన వరుసగా ఆగ్రా, బొంబాయి, బెంగుళూరు, కలకత్తాలకు వెడతారు. ఫిబ్రవరి 14 వ తేదీన ఇండియా పర్యటనను ముగించుకొని ఆయన రంగూన్ కు బయలుదేరి వెడతారు.

## బాపట్ల వ్యవసాయ కళాశాల

### ఫిబ్రవరి 8 వ తేదీనుంచి ఉత్సవాల ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 3—బాపట్లలో ఫిబ్రవరి 8 వ తేదీనుంచి 10 వ తేదీ వరకు వ్యవసాయ కళాశాల దినోత్సవాలు జరుగగలవు. ఈ ఉత్సవాల సందర్భంలో వ్యవసాయ పరిశోధకుల సమావేశం కూడా జరుగుతుంది.

ఈ ఉత్సవాలలో మంత్రులు శ్రీ బి. గోపాలరెడ్డి, శ్రీ పి. తిమ్మారెడ్డిగార్లు, శ్రీ బి. రామచంద్రారెడ్డిగారు పాల్గొనగలరని భావింపబడుతున్నది.

ఫిబ్రవరి 9, 10 వ తేదీలలో వ్యవసాయ శాస్త్ర పరిశోధకుల సమావేశం జరగ గలదు. బాపట్లలో వ్యవసాయ కళాశాల దినోత్సవాలు తొలిసారిగా పెద్ద ఎత్తున జరపబడుతున్నవి. ఈ కళాశాల 1945 లో ప్రారంభింపబడింది.

## "విద్యా సమస్య పరిష్కారానికి వాస్తవిక దృక్పథాన్ని అలవరచుకోవాలి"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—వాస్తవిక దృక్పథంతో విద్యా సమస్యల పరిష్కారానికి పూనుకోవాలనీ భారత ప్రభుత్వ విద్యా శాఖ సలహాదారు శ్రీ కె. జి. సయ్యిదైన్ యీ ఉదయం ఇక్కడ జరిగిన విద్యాశాఖ డైరెక్టరుల ఇష్టాగోష్టి సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘోషించారు.

బోధనా ప్రమాణాలు దిగజారడానికీ, విద్యాసంస్థలలో క్రమశిక్షణ తగ్గిపోవడానికీ ప్రస్తుత విద్యా వ్యవస్థ ఎంతవరకు కారణ మవుతుందో, అసలు ఆ ఫిర్యాదులు ఎంతవరకు సమర్థనీయమైనవో తెలుసుకునేందుకుగాను నిష్పాక్షికమైన పరిశీలన జరపాలని శ్రీ సయ్యిదైన్ కోరారు.

ఉపాధ్యాయుల సాంకేతిక పరిజ్ఞానాన్నీ, బోధనా ప్రమాణాలనూ పెంపొందించడం ఎంతయినా ఆవశ్యకమని శ్రీ సయ్యిదైన్ చెప్పారు.

సేవాపారాయణతను పరిగణించి, వారిని ప్రోత్సహించేందుకుగాను ప్రాథమిక సెకండరీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకూ ఏదో ఒక విధమైన బహుమతులను అందజేసే పథకాన్ని గురించి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోందని ఆయన వెల్లడించారు.

అధ్యాపకుల సామాజిక ప్రతిపత్తిని పెంపొందించడం కూడా ఎంతైనా అవసరమని ఆయన శ్రీ సయ్యిదైన్ తమ ప్రసంగాన్ని ముగించారు.

ఆ తరువాత రాష్ట్రాల విద్యాశాఖ డైరెక్టర్లు ప్రధాన విద్యా సమస్యలను గురించి చర్చలు జరిపారు.

## శిఖరాగ్ర చర్చలకై రష్యా ప్రధాని ప్రతిపాదన

### మరింత నిర్దిష్టమైన సూచనలు చేయాలని ఐసెన్ హోవర్ కోరగలడట

వాషింగ్టన్, ఫిబ్రవరి 4—శిఖరాగ్ర సమావేశానికి సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ చేసిన తాజా ప్రతిపాదనకు ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ జవాబిచ్చినపుడు ఇంకా నిర్దిష్టంగా తన ప్రతిపాదనలను వివరించవలసినదిగా సోవియెట్ యూనియన్ ను కోరవచ్చునని అమెరికన్ ప్రభుత్వాధికారులు నేడు అన్నారు.

సోవియెట్ ప్రధాని లేఖ ఫలితంగా శిఖరాగ్ర సమావేశానికి అవకాశాలు హెచ్చుటేరవన్న అభిప్రాయమే వాషింగ్టన్ లో ప్రబలి వుంది. ఆ లేఖలో నిర్మాణాత్మకమైన సూచన ఏదీ లేదని వైట్ హౌస్ లో భావించబడుతున్నదని మాత్రమే అధికారపూర్వకంగా యింతవరకు వ్యాఖ్యానించబడింది.

జనవరి 12 వ తేదీని తాను స్వయంగా సూచించిన ఎజెండా ప్రతిపాదనలకు రష్యా తిరస్కృతి భావి పరిణామాలకు అంత అనుకూలంగా లేదని ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ తలపోస్తున్నాడనుకొంటున్నారు.

ప్రథమ పరిశీలనలో కనిపించని అనుకూలాంశమేదైనా మలి పరిశీలనలో కనిపించగలదేమో అన్న అభిప్రాయంతో ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్, విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ లు ఇప్పటికీ ఆలేఖను పరిశీలిస్తున్నారని చెప్పబడుతూ వుంది.

పడిశంతో బాధపడుతున్నందున శ్రీ డల్లెస్ తన కార్యాలయానికి యింకా వెళ్లడం లేదు కాని తన యింటితో వుండే పని చూచుకొంటూ, ప్రస్తుతం వాషింగ్టన్ కు వచ్చివున్న మాస్కోలోని అమెరికన్ రాయబారి శ్రీ లెలివెలిన్ థాంప్సన్ తో సహా తన ముఖ్య సలహాదారులతో సంప్రదిస్తూ వున్నాడని తెలుస్తున్నది.

మార్షల్ బుల్గానిన్ లేఖలో వెనకటి ప్రతిపాదనల పునశ్చరణమేగాని కొత్త ప్రతిపాదన లేవీ లేవని, శిఖరాగ్ర సమావేశంలో చర్చనీయాంశాలపై ప్రెసిడెంట్ చేసిన సూచనల పట్ల అనుకూల వైఖరి కూడా వాటిలో కానరాదని వైట్ హౌస్ నేడు వ్యాఖ్యానించింది.

ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్, విదేశాంగ మంత్రి, శ్రీ డల్లెస్ తో టెలిఫోన్ లో సంభాషించినవిమ్మటనే వైట్ హౌస్ ప్రకటన వెలువడింది.

ఇప్పటికీ శిఖరాగ్ర సమావేశానికి ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలన్న వైఖరికే అమెరికా కట్టుబడి వున్నదా? అని విదేశాంగ శాఖ ప్రతినిధిని ప్రశ్నించగా, సోవియెట్ ప్రధాని లేఖ మాట ఎలా వున్నప్పటికీ అమెరికా క్రిందటి వారంలో చేసిన ప్రకటనకే నిలబడుతున్నది'' అని ఆ ప్రతినిధి జవాబిచ్చాడు.

మార్షల్ బుల్గానిన్ ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ కు యిటీవల వ్రాసిన లేఖతో ఈ సంవత్సరంలో శిఖరాగ్ర సమావేశం జరిగే అవకాశాలు చాలా మట్టుకు సన్నగిల్లినవని లండన్ లోని పరిశీలకులు నేటి రాత్రి అన్నారు.

శిఖరాగ్ర చర్చలకు ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలని ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ ప్రతిపాదించగా, ఆ ప్రతిపాదనను మార్షల్ బుల్గానిన్ తిరస్కరిస్తూ, శిఖరాగ్ర చర్చలకు ముందు రాయబారులద్వారానే ఏర్పాట్లు జరగవచ్చునని చెబుతూ వచ్చాడు.

విదేశాంగ మంత్రుల సమావేశం జరిగితే అందులో శ్రీ డల్లెస్ పాల్గొనడానికి మార్షల్ బుల్గానిన్ ఆక్షేపణ చెప్పాడని పరిశీలకులు అంటున్నారు. ఇది ఇలా వుండగానే ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ శాంతి కాముకుడనే తాము భావిస్తున్నామని సోవియెట్ నాయకులు పెక్కుసార్లు అన్నారు.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ క్రిందటివారం అంకారాలో చేసిన ప్రసంగాన్ని బట్టి శిఖరాగ్ర చర్చలకు రాయబారుల ముఖతా ఏర్పాట్లు జరగాలన్న రష్యా సూచనకు బ్రిటన్ అంగీకరించేటట్లే కనిపిస్తూ వుంది.

## ఆఫ్రికాపై ఇండియా, రష్యాల కన్ను

### ఎరిక్ లో ఆరోపణ

కేప్ టౌన్, ఫిబ్రవరి 2—ఇండియా, రష్యాలు ఆఫ్రికాపై కన్నువేసి వున్నవని, ఆఫ్రికా విషయమై బాండుంగ్ వ్యతిరేక సమావేశం జరగాలని దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి శ్రీ ఎరిక్ లో నేడు అన్నాడు.

ప్రభుత్వ సమాచార శాఖా కార్యాలయం ప్రచురించే "దక్షిణాఫ్రికావ్యవహారాలడైజెస్టు"లో ఒక వ్యాసం వ్రాస్తూ కయిరోలో సమావేశాన్ని తాను రెండవబాండుంగ్ సభ అనే నిర్ణయించదలిచానని అన్నాడు.

ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల సమైక్య సాధన సంఘం లక్ష్యాలను పరిశీలించేటప్పుడు బాండుంగ్ రాజ్యాల సమావేశం జరిపించాలనే కోరిక ప్రాచ్య దేశాలనుంచే వ్యాపించిన సంగతిని జ్ఞాపకం వుంచుకోవాలని, ఆ సమావేశానికి సూచన ఇండియా నుంచి జరిగిందనే అభిప్రాయం ఎక్కువగా వ్యాపించి వుందని శ్రీ లో అన్నాడు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి పిమ్మట శ్రీ నెహ్రూ చేస్తున్న ప్రకటనలను పరిశీలించినవారికి ప్రాచ్య, మధ్యప్రాచ్య దేశాలను ఇండియా నాయకత్వంలో నడిపించడానికి ఆయన యోచిస్తున్నట్లు విశదం కాగలదని శ్రీ లో అన్నాడు.

"ఇండియా నాయకత్వాన్ని శ్రీ వా ఎస్ శై అంగీకరిస్తాడా? రష్యా మాటేమిటి? ఆసియా సమస్యలు ఏర్పడుతున్నాయి. కయిరోలో సమావేశంలో రష్యా ప్రాధాన్యం వహించడం శ్రీ నెహ్రూకు అంత ఇష్టంలేకపోయి వుండవచ్చు. స్వీయ సార్వభౌమ విధానం ఇండియా ఏర్పాటు చేయదలచిన ఆఫ్రికా ప్రయోజనాలను హిస్తున్నదని తప్పక చెప్పవచ్చు. ఆఫ్రికా సహజ సంపదలు, దాని కీలక ప్రాధాన్యం, అంగబలం యిందుకు కారణాలు. అయితే రష్యాకు కూడా ఆఫ్రికాపై కన్నుంది. ఇండియా కన్నువేయడానికి గల కారణాలు రష్యా విషయంలో స్పష్టం. ఆఫ్రికాతో సమన్వయము నిర్వహించాలని ఆసియాకు సహాయం ద్వారా అక్కడ ప్రాబల్యం సంపాదించుకోవడమే రష్యా అభిప్రాయం అన్నట్లు స్పష్టపడుతూ వుంది'' అని కూడా శ్రీ ఎరిక్ లో అన్నాడు.

## ఇండొనేసియా నాయకుల హత్యకు ప్రయత్నం

### అమెరికా రాయబారులు కుట్రచేసినట్టు జకార్తా వార్తలు

మాస్కో, ఫిబ్రవరి 3—ఇండొనేసియా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఇద్దరు అమెరికా మాజీ రాయబారులు పన్నుగడ పన్నారని ఇండొనేసియా సమాచారశాఖ ఆరోపించిందని 'టాస్' వార్తాసంస్థ నేడు తెలిపింది.

జకార్తానుంచి ఇటీవల అక్కడవున్న అమెరికా రాయబారి శ్రీ జాన్ ఆల్లిసన్ స్వదేశానికి పిలిపించబడడానికి కారణం ఇండొనేసియాలోని సుమత్రా, కలిమందిర్, తదితర ద్వీపాలతో నూతన రాజ్యం స్థాపించాలనే లక్ష్యంతో జరుపబడిన విచ్ఛిన్నకర విధానాలు బట్టబయలు కావడమేనని జకార్తా నుంచి 'టాస్' వార్తాసంస్థ ప్రతినిధి తెలుపుతున్నాడు.

శ్రీ ఆల్లిసన్ గడచిన సంవత్సరం మేనెల నుంచి ఇండొనేసియాలో రాయబారిగావున్నాడు. ''టాస్'' విలేకరి ఇంకా యిలా తెలిపాడు:

''శ్రీ ఆల్లిసన్ కు ముందున్న అమెరికా రాయబారి శ్రీ హగ్ కమ్మింగ్ ఇండొనేసియా ప్రెసిడెంట్ సోకర్నోను, మాజీ ప్రధాని శాస్త్రమిడ్జోజోను, ఉపప్రధాని హాలీద్ ను, ఇండొనేసియా కమ్యూనిస్ట్ పార్టీ సెక్రటరీ జనరల్ ను, ఇతర ప్రజాస్వామ్య పక్షాల నాయకులను—ఇండొనేసియాను ఇస్లామిక్ రిపబ్లిక్ గా చేయడానికి తొలిమెట్టుగా, చంపివేయడానికి కుట్ర చేశాడని ఇండొనేసియా సమాచారశాఖ తెలుపుతున్నది.

''శ్రీకమ్మింగ్ సర్లిహ్ హసిబువాన్ అనే ఏజంటు ద్వారా ఈ కుట్ర సాగించాడు. ఈ ఏజంటు ప్రస్తుతం అరెస్టు చేయబడ్డాడు. అమెరికా మాజీ రాయబారి చర్యలకు దాఖలాలైన పత్రాలున్నాయి.

''జావాలో కేంద్ర పరిపాలనను స్తంభింపజేసి వేరుచేయాలనే కుట్ర 1955 లో ఇండొనేసియా కమ్యూనిస్టుల ప్రాబల్యంలో వున్నదని అమెరికా అభిప్రాయ పడినప్పుడు మొదలు అమెరికా వర్గాలనుంచి ప్రారంభమైంది. ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థను రక్షించుకొనడం కోసం అమెరికా ప్రజాస్వామ్య పక్షాలను వెన్నులో పొడవ దలచింది.

''తర్వాత అమెరికా రాయబారి ఆల్లిసన్ కొన్ని ప్రాంతాలలో ప్రజలను రెచ్చగొట్టి, సాయుధ సంఘర్షణ వరకు అల్లర్లు జరిగేట్టు చేశాడు. కాని, రాజకీయ పక్షాల నాయకులను, ముఖ్యంగా ప్రెసిడెంటు సోకర్నోను చంపించడానికి వేసిన ఎత్తులు విఫలమైపోయాయి.''

### మరి రెండు ప్రాంతాలలో నూనెగనులు జాతీయం

ఇండొనేసియా ప్రభుత్వం ఇండొనేసియాలోని రెండు ప్రాంతాలలో బ్రిటిష్ వారి పెట్టుబడులుగూడ గల రాయల్ డచ్ షెల్ ఆయిల్ కంపెనీ తాలూకు కొన్ని పెట్రోలు గనులను, సంస్థలను స్వాధీనం చేసుకున్నట్టు హాలెండ్ రాజధాని డి హేగ్ లో నేడు ప్రకటించబడింది.

ఉత్తర సుమాత్రాలోని పెట్రోలు గనులు, సంస్థలు ప్రభుత్వం సొమ్మంటూ ఇండొనేసియన్ కేంద్ర యుద్ధ నిర్వాహకుడు నేడు జకార్తానుంచి ప్రకటించాడని, రాయల్ డచ్ షెల్ కంపెనీకి పెట్రోలు గనులను తవ్వడం కోసం ఇచ్చిన సౌకర్యాలు ఉపసంహరించబడ్డాయని నెదర్లాండ్స్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

## ఐసెన్ హోవర్ కు స్వల్ప అనారోగ్యం

వాషింగ్టన్, ఫిబ్రవరి 4—ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ కు కొంచెం పడిశం పట్టిందని, ఆయన గొంతు నొప్పితో బాధపడుతున్నాడని వైట్ హౌస్ సెక్రటరీ శ్రీ జేమ్స్ హాగర్టీ నేడిక్కడ ప్రకటించాడు.

ప్రెసిడెంట్ ఇప్పటికీ తన పదవికి సంబంధించిన మామూలు కార్యకలాపాలలో పాల్గొంటున్నాడనీ, ఆయనకు ఆయన సొంత వైద్యుడు మేజర్ జనరల్ హోవార్డ్ స్నైడర్ చికిత్స చేస్తున్నాడని శ్రీ హాగర్టీ వివరించాడు.

ఖరగ్పూర్ లోని భారతీయ సాంకేతిక సంస్థ తృతీయ వార్షిక స్నాతకోత్సవం ఫిబ్రవరి 22 వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుంది.

1956-57 సంవత్సరంలో కలకత్తా రేవుద్వారా 88,69,210 టన్నుల సరుకులు రవాణా అయ్యాయి. అంతకు ముందు సంవత్సరంలో 80,30,735 టన్నుల సరుకులు మాత్రమే రవాణా అయ్యాయి.

## పి. టి. కె. నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

సంగతి నివేదించడం మంచిదని, ఆ సంగతి చెబుతున్నానని శ్రీ చౌధురి అన్నాడు.

శ్రీ చాగ్లా:—ఆర్థికమంత్రి కూడా ఇండియా ప్రభుత్వంలో ఒక భాగమేగా. ఇండియా ప్రభుత్వం తరఫున ఆటార్నీ—జనరల్ వాదిస్తున్నారుగా.

శ్రీ చౌధురి:—ఈ విచారణలో ఆర్థిక మంత్రి కూడా ఇండియా ప్రభుత్వంలో ఒక భాగమే అయినప్పటికీ, ఆయన (కృష్ణమాచారి) తరఫున తను (సెతల్వాడ్) వాదించలేనని ఆర్థిక మంత్రికి ఆటార్నీ—జనరల్ చెప్పాడు.

శ్రీ చాగ్లా:—సత్యాన్ని కనుగొనడంలో ఇతరులు ఎంత ఔత్సుక్యం కలిగి వున్నారో అంతటి ఔత్సుక్యాన్ని ఇండియా ప్రభుత్వం కూడా కలిగివున్నదని ఆటార్నీ జనరల్ చెప్పారు.

శ్రీ చౌధురి:—అది నిజమే. ఈ వ్యవహారానికి కృష్ణమాచారియే బాధ్యత వహించాలని ఆటార్నీ జనరల్ చెప్పివున్నారు. ఈ కేసును సాగించడంలో ప్రాథమిక బాధ్యత ఆర్థిక మంత్రిదని కూడా ఆయన వాదించి వున్నాడు.

ఇంక ఏమీ చేయడానికి వీలులేనందునే, ఇంత గడిచిపోయిన తర్వాత కూడా ఇప్పుడైనా ఆర్థిక మంత్రి తరఫున తను వాదించదలిచి వున్నానని, విచారణ ముగిసేముందు వాదించడానికి తనకు అవకాశమిస్తే చాలునని శ్రీ చౌధురి అన్నాడు.

శ్రీ చాగ్లా:—ఆ పని ఆటార్నీ—జనరల్ చేయగలడు. నాకు మీ సహాయం అక్కర్లేదు. మీరు ప్రత్యేకించి భీమా కార్పొరేషన్ తరఫున వాదిస్తున్నారు. ప్రభుత్వం తరఫున కూడా మీరే వాదించలేరు.

ఈ కేసులో భీమా కార్పొరేషన్ ప్రయోజనాలకు, ఆర్థిక మంత్రి ప్రయోజనాలకు వైరుధ్యంలేదని తను అనుకుంటున్నానని, అందుచేత తను ఆర్థిక మంత్రి తరఫున కూడా వాదించగలనని శ్రీ చౌధురి అన్నాడు.

శ్రీ చాగ్లా:—వైరుధ్యం ఎందుకులేదు? ఇది ఆర్థిక మంత్రి బాధ్యతగాదని, మరొకరి బాధ్యత అని మీ రెలా చెప్పగలరు?

భీమా కార్పొరేషన్ కు సంబంధించినంత వరకు ఎంతమాత్రం ఇది చిక్కు విషయంగాదని, తనకే ఇది కొంతవరకు చిక్కు విషయమని, రెండు పక్షాల తరఫున తను వాదించలేదని తనకు తెలుసునని, ఇలాంటి కోర్కెను కోరడమే చాలా కష్టమని, అయినా ఇప్పుడే ఆర్థిక మంత్రి తనను కోరినందున, ఈ స్థితిలో మరొకరు ఆయనకు దొరకజాలరు కనుక తను అంగీకరించక తప్పలేదని శ్రీ చౌధురి అన్నాడు.

తనకు సంబంధించినంతవరకు భీమా కార్పొరేషన్ అధికారులను సమర్థించడమే తన పని అయినా, భీమా కార్పొరేషన్ సక్రమమైన పని కోసమే ఈ పెట్టుబడి పెట్టిందని నిరూపించడమే తన విధియని, కృష్ణమాచారి ఇచ్చిన సాక్ష్యంతో తనకు నిమిత్తం లేదని శ్రీ చౌధురి అన్నాడు.

### "న్యాయం కాదు"

శ్రీ చాగ్లా:—నిజమే మీకు సంబంధం లేదు. కాని, ఆర్థిక మంత్రి తరఫున మీరు వాదించడం భీమా కార్పొరేషన్ కు న్యాయంచేసినట్టు కాజాలదు. ఆర్థిక మంత్రి తరఫున మీరేమీ చెప్పదలిచారు.?

శ్రీ చౌధురి:—బాధ్యత తనదికాదని కృష్ణమాచారి చెప్పదలుచుకొన్నాడని నేను వివరించదలిచాను. అయితే బాధ్యత ఫలానావారిదని ఆయన చెప్పదలచడం లేదు.

శ్రీ చాగ్లా:—సందిగ్ధమైన పరిస్థితిని మీకు మీరే తెచ్చిపెట్టుకుంటారో లేదో నిర్ణయించుకోవలసింది మీరే. మీరు భక్తివిశ్వాసాలతో వాదించవలసింది భీమా కార్పొరేషన్ తరఫునే.

శ్రీ చౌధురి:—అవునండి. తుది క్షణంలో నన్ను వాదించవలసిందిగా మంత్రి కోరాడు. మీరు కావాలంటే ఆటార్నీ—జనరల్ తో సంప్రదించి, రేపు శ్రీ మున్షీవాదం ముగియగానే నేను వాదన ప్రారంభిస్తాను.

వకాలత్ వ్రాసి దాఖలు చేయవలసిందిగా శ్రీ చౌధురికి శ్రీ చాగ్లా సలహా నిస్తూ ఇలా అన్నారు:

''మీరు ఆర్థిక మంత్రి తరఫున కూడా వాదించడం న్యాయమో కాదో నిర్ణయించుకోవలసింది మీరే. అయినా నేను కూడా ఆ సంగతి ఆలోచించి, రేపు ఉదయం రాగానే ముందు ఆ సంగతి తేల్చి చెబుతాను.''

ఆర్థిక మంత్రి తరఫున తను వాదించడానికి కమిషన్ అనుమతినిస్తే, కొత్తగా సాక్ష్యులను విచారించాలని గాని, కొత్తగా కాగితాలను దాఖలు చేయాలని గాని తను కోరబోనని, ఇప్పుడు కమిషన్ ముందు గల సాక్ష్యాన్ని ఆధారం చేసుకొనే తను వాదించగలనని శ్రీ చౌధురి హామీ నిచ్చారు.

శ్రీ చాగ్లా:—ఆర్థికమంత్రి బాధ్యులు కారని మీరు చెబితే, బాధ్యత శ్రీ పటేల్ (ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి) పై పడుతుంది. ఈ వ్యవహారంలో ప్రధాన పాత్రధారి శ్రీ పటేల్ అని సాక్ష్యం వుంది. అయినా దీనికంతా బాధ్యులెవరు ?

శ్రీ చౌధురి:—నేరం జరిగిన విధానం స్పష్టంగానే వున్నదని, ఇందులో ఎవరినీ అనుమానించడానికి వీలులేదని మీరు నిర్ణయిస్తే అప్పుడు ఎవ్వరికీ బాధ్యత వుండదుగా. (నవ్వు).

శ్రీ చాగ్లా:—ఎవ్వరూ బాధ్యులు కారని నేను చెప్పలేను.

శ్రీ చౌధురి:—నేరం మంచిదో కాదో తేలినపుడే అందుకు ఒకరిని బాధ్యులను చేయవచ్చు.

ఇటీవల బ్రిటన్ లో బ్యాంకు వడ్డీ రేటువెల్లడి గురించి విచారణ జరిగినపుడు బ్రిటిష్ ఆటార్నీ-జనరలే కోశాంగశాఖా మంత్రి తరఫున కూడా వాదించాడని, మీరు ప్రత్యేకంగా న్యాయవాదిని పెట్టుకుంటారా అని కోశాంగశాఖా మంత్రిని అడిగినపుడు, ప్రభుత్వంలో తను కూడా ఒక భాగం కనుక ఆటార్నీ—జనరలే తన తరఫున కూడా వాదించగలడని కోశాంగ మంత్రి సమాధానం చెప్పినాడని ఉదహరించి శ్రీ చాగ్లా ఇంకా ఇలా అన్నారు:—

''ఆర్థిక మంత్రి ప్రభుత్వంలో ఒక భాగం. నిజం వెల్లడి కావడానికిగాను ఒక చర్య తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం ఆటార్నీ జనరల్ వాదిస్తున్నారు. అందుచేత విచారణలో తన తరఫున ప్రత్యేక న్యాయవాది వాదించాలని మంత్రి కోరడం సబబా? ఆయన మంత్రివర్గంలో సభ్యుడు. మనదేశంలో మంత్రివర్గం సమిష్టి బాధ్యత అంటూ వుంది. ప్రభుత్వం అంతర్భాగమైనవారు ప్రత్యేక వైఖరిని అవలంభించడం ఎలా సాధ్యం?''

శ్రీ చౌధురి:—ఈ సంగతి నేను ఆటార్నీ—జనరల్ తో మాట్లాడగలను.

శ్రీ చాగ్లా:—ఆటార్నీ—జనరల్ కు అభ్యంతరంలేకపోతే, ఆర్థిక మంత్రి తరఫున మొత్తం మంత్రివర్గం తరఫున మీరు వాదించడానికి ఆయన సమ్మతించినాడని లెక్క.

ఇంతలో శ్రీ పటేల్ తరఫున వాదిస్తున్న శ్రీ మున్షీ అందుకొని న్యాయవాది ద్వారా కమిషన్ విచారణలో మంత్రి ఎలా పాల్గొనగలడని ప్రశ్నించి ఇంకా ఇలా అన్నారు:—

''అప్పుడు నేను ఎవరి తరఫున వాదిస్తున్నానని ఆటార్నీ—జనరల్ ఎవరి తరఫున వాదిస్తున్నారని, శ్రీ చౌధురి ఎవరి తరఫున వాదిస్తున్నారని ప్రశ్నలు ఉదయించగలవు.''

కమిషన్ విచారణలో మంత్రి తరఫున న్యాయవాది వాదించడానికి సమ్మతించడం పక్రమంగాదని శ్రీ మున్షీ అన్నారు.

## ఇండియాలో అమెరికా పెట్టుబడులు

### హెచ్చుతున్నందుకు మెహతా హర్షం

శాన్ ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 4—ఇండియాలో అమెరికన్ పెట్టుబడులు హెచ్చుతున్న విధం ప్రోత్సాహకరంగా వున్నదని ఇండియా రాయబారి శ్రీ జి. ఎల్. మెహతా నేడిక్కడ పేర్కొన్నారు.

పత్రికా ప్రతినిధులతో ఆయన ముచ్చటిస్తూ గత ఏడు సంవత్సరాలలోను ఇండియాలో అమెరికన్ పెట్టుబడులు $2\frac{1}{2}$ కోట్ల డాలర్లనుంచి 11 కోట్ల డాలర్లకు పెరిగిందని అన్నారు.

ఇండియాలో బ్రిటిష్ పెట్టుబడులు 60 కోట్ల డాలర్లకు పైగా వున్నప్పటికీ అమెరికన్ పెట్టుబడులు అంత త్వరితంగా బ్రిటిష్ పెట్టుబడులు పెరగడంలేదని కూడా ఆయన తెలియజేశారు.

బహుశా న్యూయార్క్ లో విదేశ పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని నెలకొల్పే విషయమై భారత ప్రభుత్వము, భారత పారిశ్రామికులు కలిసి ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు.

గోధుమ పుచ్చుకొని ముడి మాంగనీస్ ఇవ్వడానికై అమెరికాతో ఒడంబడిక చేసుకోడానికి ఇండియా ఒక ప్రతిపాదన చెయ్యగలదని శ్రీ మెహతా రాయిటర్ విలేకరికి తెలియజేశారు. ఈ సందర్భంగా చర్చలు ప్రారంభించడానికి భారత వాణిజ్య పారిశ్రామిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ పది రోజులలో రానున్నాడట.

## ఎగుమతి-దిగుమతి బ్యాంకి ఋణం

వాషింగ్టన్, ఫిబ్రవరి 4—ఎగుమతి—దిగుమతి బ్యాంకి అధ్యక్షుడు శ్రీ సామ్యూల్ సి. వాస్ నిన్న కాంగ్రెసులో ప్రసంగిస్తూ కొత్తగా 200 కోట్ల డాలర్ల ఋణ మివ్వడానికై అధికారాన్ని తాము కోరుతున్నామని, ఈ మొత్తం ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని బడుగు ప్రాంతాల అభ్యుదయానికి వినియోగింపబడగలదని అన్నాడు.

అమెరికా ప్రభుత్వపు సంస్థ అయిన ఎగుమతి దిగుమతి బ్యాంకి ఋణ ప్రదాన అధికారాన్ని హెచ్చించడానికి చట్టంచేసే విషయమై పరిశీలన జరుపుతున్న సెనేట్ బ్యాంకింగ్ కమిటీ ఎదుట శ్రీ వాస్ సాక్ష్యమిస్తూ ఆర్థిక శాఖ ద్వారా ఇప్పటికంటె ఎక్కువ మొత్తాలు తీసుకోడానికి బ్యాంకికి అధికార మివ్వక పోయినట్లయితే కొలది నెలలలోనే బ్యాంకి తాను యిచ్చే అప్పులను బాగా తగ్గించవలసి వస్తుందని వెల్లడించాడు.

ఈయన సాక్ష్యం పిమ్మట సెనేట్ కమిటీ ఒక ప్రకటన చేస్తూ ఎగుమతి దిగుమతి బ్యాంకి లోగడవలె 500 కోట్ల డాలర్లు కాక 700 కోట్ల డాలర్ల వరకు ఋణ ప్రదానం చెయ్యడానికి అధికార మివ్వడానికి ఉద్దేశించబడిన బిల్లును తాము ఆమోదించామన్నది.

ఇక ఈ బిల్లును సెనేట్ పరిశీలించవలసి వున్నది. సెనేట్ ఎట్టి అభ్యంతరం చెప్పబోదని ఆశించబడుతున్నది.

## ఉస్మానియాలో కరస్పాండెన్స్ కోర్సులు

### ఎకడమిక్ కౌన్సిల్ లో చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 4—ఉస్మానియా యూనివర్శిటీలో ''కరస్పాండెన్సు కోర్సులు'' ప్రారంభించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు అసెంబ్లీలో చేసిన సూచనను గురించి అభిప్రాయాలు తెలియ జేయుమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉస్మానియా యూనివర్శిటీని కోరింది.

రాష్ట్ర అసెంబ్లీలో ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీల చట్టాలమీద చర్చ జరిగినప్పుడు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ పోస్టులో ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా విద్యార్థులు పాఠాలు అభ్యసించి (కరస్పాండెన్స్ కోర్సు) పరీక్షలకు హాజరు కాగల అవకాశాలు కలిగించాలని కోరారు. ఈ సూచనను ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన సమావేశం కానున్న ఉస్మానియా యూనివర్శిటీ ఎకడమిక్ కౌన్సిల్ లో చర్చిస్తారు.

## రాయలసీమలో పచ్చి ఎరువు తోటలు

### 1367 వ ఫసలీవరకు సీటితీరువ మినహాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 3—రాయలసీమ ప్రాంతంలో వ్యక్తుల యాజమాన్యాన, ప్రభుత్వం యాజమాన్యాన గల పచ్చి ఎరువు, సరుగుడు వగైరా తోటల విషయంలో అమలులో వున్న సీటితీరువ మినహాయింపు ఉత్తరువు గడువును 1367 వ ఫసలీ వరకు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ఉత్తరువు చేసింది.

# చాగ్లా కమిషన్ విచారణ సమాప్తం

(1 వ పేజీ తరువాయి)

సంబంధించిన విజం తెలుసుకొనడంలో కమిషన్ వారికి పూర్తిగా సహాయపడగల వన్నారు.

## ప్రజల దృష్టి

ఈ దర్యాప్తులో రెండు అంశాలు ప్రజల దృష్టిని ఆకర్షించాయని ముందుగా శ్రీ ముస్షి చెప్పారు. అందులో ఒకరు, పారిశ్రామిక సామ్రాజ్యాన్ని స్థాపించాలనే కోర్కెతో సాహసంగా వ్యవహరిస్తున్న శ్రీ ముంద్రా. ఆయన వ్యక్తిత్వం, ఆయన పనులు, అవి మంచివి కావచ్చు, చెడ్డవి కావచ్చు, అనేవి అన్నింటికంటె ప్రధానాంశంగా కానవస్తున్న దన్నారు. పోతే రెండవది. ఈ వ్యవహారం ప్రజల కోపాగ్నికి గురికావడం. భీమా కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ కామత్ జూన్ 16 వ తేదీన వ్రాసిన లేఖను, పార్లమెంటు ముందు వుంచినట్టయితే ఈ బేరానికి సంబంధించిన వ్యవహారాలన్నీ పూర్తిగా వెల్లడై వుండే వన్నారు.

ఇక తన క్లయింటుకు సంబంధించినంతవరకు "జూన్ 18 నుంచి 24 లోగా శ్రీ పటేల్ తనకు తానుగా వ్యవహరించాడా, తన మంత్రి నిర్ణయించిన విధానాలకు అనువుగా ఆయన అభిమతం ప్రకారం ఆచరించాడా" అన్నది ప్రధానాంశంగా వుందని, ఇవి మినహా మరొక మూడవ మార్గం విచారణాంశం కాదని చెప్పారు. అయితే భీమా కార్పొరేషన్ తరఫున వాదించిన లాయరు శ్రీ చౌధురి, శక్తివంతుడైన, పరిపాలనా వ్యవస్థలో అనుభవం కలిగిన సివిల్ ఉద్యోగి, షేర్ మార్కెట్ వడుదుడుకులు తగ్గించాలనే అభిప్రాయంలో వుండి, కలకత్తానుంచి బొంబాయి వరకు ఆర్థిక మంత్రితో ప్రయాణంచేసి, భీమా కార్పొరేషన్ ఆఫీసర్లను, కాదనడానికి వీలులేనట్టుచేసి వ్యవహరించాడనేది మరొకటి కూడా కలదని ఈ సందర్భంలోనే శ్రీ ముస్షి ఉదాహరించారు.

## బృహత్తర బాధ్యత

ఆర్థిక మంత్రిని గురించి శ్రీ ముస్షి ప్రస్తావిస్తూ, ఆయన బృహత్తరమైన బాధ్యతలను నిర్వహిస్తున్నారని, మే నెలలో సంపదల పన్ను, ఖర్చులమీద పన్నుతో బడ్జెట్టును ప్రతిపాదించారన్నారు. ఇక రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ ప్రముఖ సివిల్ ఉద్యోగి అని, హోం శాఖకు, రాజ్యాంగ పరిషత్తుకు పరిశ్రమలశాఖకు కార్యదర్శి పదవులను నిర్వహించి రిజర్వు బ్యాంకి గవర్నర్‌గా వెళ్ళా రన్నారు. పోతే, శ్రీ భట్టాచార్య మరొక ప్రముఖ సివిల్ ఉద్యోగి అని, ఆర్థిక శాఖకు కార్యదర్శిగాను, రైల్వేల ఆర్థిక వ్యవహారాల కమిషనర్‌గాను వుండి, ప్రస్తుతం స్టేట్ బ్యాంకిలో చెయిర్మన్‌గా వున్నా రన్నారు. శ్రీ పటేల్ కూడా అనుభవజ్ఞుడైన సివిల్ ఉద్యోగిగా వుండి, ప్రముఖమైనవెన్నో బాధ్యతలను నిర్వహించారని, ఆహారశాఖ కార్యదర్శిగాను, మంత్రివర్గానికి కార్యదర్శిగాను, దేశ విభజన వ్యవహారాలశాఖ కార్యదర్శిగాను వున్నారని, రక్షణ శాఖను పునర్నిర్మాణం చేయించారని, 1954 నుంచి ఆర్థిక శాఖలో కార్యదర్శిగా వున్నారని, ఈ బాధ్యతల నిర్వహణలో ఆయనను గురించి ఎవ్వరికీ ఎలాంటి అనుమానాలు కలగలే దన్నారు. ఇలా శక్తి సామర్థ్యాలు కలిగివుండి, ప్రముఖులుగా ప్రసిద్ధి చెందిన నలుగురు ఈ వ్యవహారంలో చిక్కుకొని వున్నా రన్నారు. ఇందులో శ్రీ అయ్యంగార్ రిజర్వు బ్యాంకికి, శ్రీ భట్టాచార్య స్టేట్ బ్యాంకికిపూర్తి స్వాతంత్ర్యం కలిగిన అధికారులుగా వున్నారని, పోతే, ఆర్థికమంత్రి, పరిపాలనరీత్యా తన శాఖకు పూర్తి బాధ్యుడుగా వున్నారన్నారు. ఇండియా ప్రభుత్వంలోని శాఖలు వేర్వేరు శాఖలుగా పూర్తి స్వాతంత్ర్యాన్ని కలిగివున్నాయని, ప్రతి శాఖామంత్రికి తన శాఖమీద పూర్తి అధికారం వుంటున్నదని కూడా వివరించారు.

రాజ్యాంగరీత్యా వున్న సంప్రదాయాల ప్రకారం ప్రతి మంత్రి తన కింద పని చేస్తున్న కార్యదర్శులు అధికారరీత్యా చేసే చర్యలకు బాధ్యుడుగా వుంటా రన్నారు. తన శాఖలో ఏమి జరుగుతున్నదీ తనకు తెలియని మంత్రి చెప్పుకొనడం సరైనసంజాయిషీ, సమర్థన కాబోదన్నారు. అలా అయితే ఏ శాఖ కార్యదర్శి తెలిపి ఎలాంటి నిర్ణయం చేయలేరన్నారు. ఈ సందర్భంలో సివిల్ ఉద్యోగులు, పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన పెక్కు గ్రంథాలనుంచి కొన్ని భాగాలను శ్రీ ముస్షి చదివి వినిపించారు.

శ్రీ చాగ్లా: నే నీ సంగతి అటార్నీ జనరల్—

సిరియా, ఈజిప్టుల విలీనంతో "యునైటెడ్ అరబ్ రిపబ్లిక్" అవతరించిన సందర్భంలో ఫిబ్రవరి ఒకటవ తేదీన కయిరోలో అందుకు సంబంధించిన ఒడంబడికపై సిరియా ప్రెసిడెంట్ కువాట్లీ, ఈజిప్టు ప్రెసిడెంట్ నాజర్ సంతకాలు చేస్తున్నప్పటి చిత్రం

ప్రశ్నించాను. అయితే, ఇది నా పరిశీలనాంశాలలో లేదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ ముస్షి: ఈ వ్యవహారానికి "బాధ్యులెవ్వరు" అనేది మీరు కనుగొనాలి కనక, శ్రీ పటేల్ బాధ్యతలను గురించి నేను వివరించ దలుస్తున్నాను. మంత్రి అభిమతం ప్రకారమే కార్యదర్శి వ్యవహరిస్తారు. ఆ వ్యవహారాలకు మంత్రి తన బాధ్యత లేదన్నప్పుడు మొత్తం ప్రభుత్వం స్తంభించిపోతుంది.

శ్రీ చాగ్లా: రాజ్యాంగరీత్యా ఆయన తన బాధ్యతను తప్పించుకొనలేదు.

శ్రీ ముస్షి: తన భావాల ప్రకారం కార్యదర్శి వ్యవహరించడం లేదని మంత్రి తలంచినప్పుడు, కార్యదర్శిని ట్రాన్స్‌ఫర్ చేయించవచ్చు. ఇంకా కార్యదర్శిపట్ల మంత్రికి అసంతృప్తి వుంటే, క్రమశిక్షణలకు సంబంధించిన కమిటీ వుంటుంది. దాని ముందుకు కార్యదర్శిని పంపించవచ్చు. అయితే, సామాన్యంగా ఇలా ఎప్పుడూ జరగదు. తన శాఖ వ్యవహారాలకు పూర్తి బాధ్యతను మంత్రి సొంతంగా స్వీకరిస్తాడు.

## ప్రభుత్వ విధానాలు

ఆ తరువాత జీవిత భీమా కార్పొరేషన్‌పట్ల ప్రభుత్వ విధానాలను గురించి శ్రీ ముస్షి వాదిస్తూ, భీమా కార్పొరేషన్‌ను స్వతంత్ర సంస్థగా ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ, అది కొత్త సంస్థ కనక దానిని కొంత కాలం జాగ్రత్తగా నడిపించడానికిగాను ప్రభుత్వం లేదా ఆర్థికశాఖ దాని అజమాయిషీని చూడడానికిగాను ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శిని దానికి చెయిర్మన్‌గా ముందు కొంతకాలం వుంచా రన్నారు. ఆ విధంగా చేసినప్పుడు భీమా కార్పొరేషన్ పూర్తిగా స్వతంత్ర సంస్థ అని చెప్పడం సరికాదని, చివరకు దాని చెయిర్మన్‌గా శ్రీ పటేల్ సామర్థ్యాన్ని యిప్పుడు నిందించి ప్రయోజనం లేదన్నారు.

ఆ తరువాత జూన్ 58 వ తేదీకి పూర్వం రోజువారీగా సంభవించిన పరిణామాలను కమిషన్ వారు జాగ్రత్తగా గమనించా లన్నారు. 1957 మే 15 వ తేదీన ఆర్థికమంత్రి కొత్త పన్నులతో బడ్జెట్టును ప్రతిపాదించారు. అందుకు సంబంధించిన బిల్లులపై చర్చ సందర్భంలో దేశంలోను, పార్లమెంటులోను కూడా ఉద్రేకపూరితమైన వాతావరణం ఏర్పడింది. పారిశ్రామికులు, వాణిజ్యవేత్తలు, ఆదితరులు కూడా ఈ పన్నుల ప్రతిపాదనలను తీవ్రంగా ఖండించారు. ఈ పరిస్థితి యావత్తు షేర్ మార్కెట్లో ప్రతిబింబించింది. మే, జూన్‌లలో షేర్ మార్కెట్ ధరలు బాగా పడిపోయాయి. అప్పుడు ఈ పరిస్థితిని పరిష్కరించడానికి ఈ నలుగురు పెద్దలు—శ్రీ కృష్ణమాచారి, శ్రీ పటేల్, శ్రీ అయ్యంగార్, శ్రీ భట్టాచార్యలు ఎలాంటి ఆలోచనలు చేశారన్నది కమిషన్‌వారు యోచించాలని శ్రీ ముస్షి కోరారు.

ఆర్థిక మంత్రి దృష్ట్యా చూస్తే, బడ్జెట్టు ప్రతిపాదనలకు దేశంలో సుముఖత్వం లేదు. పెట్టుబడులు తగ్గిపోయాయి. కనక మార్కెట్లో ప్రతిష్టంభన ఏర్పడే పరిస్థితి వచ్చింది. దీనిని ఆర్థిక మాంద్య మనడం సరికాదు. పోతే పరిశ్రమలు, ఫ్యాక్టరీలు కొన్ని మూతపడి నిరుద్యోగం ఏర్పడే ప్రమాదం కూడా అప్పుడు కానవచ్చింది. ఈ సమస్య లన్నింటిని పరిష్కరించడానికిగాను, భీమా కార్పొరేషన్ నిధులను షేర్ మార్కెట్లో వినియోగించి, ఆ మార్కెట్‌ను నిలబెట్టాలనే విధానాన్ని ఆర్థికమంత్రి నిర్ణయించాడు. ఇలా భీమా కార్పొరేషన్ నిధుల వినియోగంలో, దానికి గల స్వతంత్రాధికారాలను కత్తిరించి, రిజర్వు బ్యాంకి గవర్నరు, స్టేట్ బ్యాంకి గవర్నరు, కార్పొరేషన్ చెయిర్మన్‌తో కూడిన చిన్నకమిటీకి ఆఅధికారాలను ఆర్థికమంత్రి అప్పగించ దలచాడు. ఆయన అనుసరించిన ద్వంద్వ విధానం యిదేనని, ఆర్థిక మంత్రి మనస్సులోవున్న యోచన యిదే నని కూడా శ్రీ ముస్షి వివరించారు.

శ్రీ చాగ్లా: ఆ విధానాన్ని భవిష్యత్తులో ఉద్దేశించారు.

శ్రీ ముస్షి: ఈ నలుగురు పెద్దల మనస్సులలో అనాడుపనిచేసిన ప్రధానమైన విషయాలని కమిషన్ దృష్టికి తీసుకొని రావాలనే ఇదంతా చెబుతున్నాను.

క్లిష్టమైన బడ్జెట్టును ప్రతిపాదించిన ఆర్థిక మంత్రి, దానివల్ల మార్కెట్లో కలిగిన పరిణామాలను నివారించడానికిగాను భీమా కార్పొరేషన్ నిధులను వినియోగించాలనే విధానాన్ని అనుసరించాడు. కొత్త బడ్జెట్టు ప్రతిపాదనకు ముందు కూడా, షేర్ మార్కెట్‌ను నిలబెట్టే విధానాలను భీమా కార్పొరేషన్‌వారు అనుసరించారు. ఇలా షేర్లు కొనడంలో మంచి లాభం వచ్చే కంపెనీల షేర్లు అని కాక, అన్ని రకాల కంపెనీల షేర్లను బేరం చేశారు. అయితే బడ్జెట్టు ప్రతిపాదన తరువాత హెచ్చు మొత్తాలను ఇలా పెట్టుబడి పెడుతూ వచ్చారు. ఇందుకు సంబంధించిన విధాన మొకటి ఆర్థిక శాఖకు కలదని కమిషన్‌వారు గుర్తించాలి.

ఇందుకు అనువుగా కమిషన్ ముందుకు కొంత సాక్ష్యం వచ్చింది. ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు తన సాక్ష్యంలోమంచి షేర్లు కొనడమనే విధానాన్ని భీమా కార్పొరేషన్ అనుసరిస్తున్నదని, దానిని తాను ఆమోదించి వున్నా మని చెప్పారు. ఆ ప్రకారం దానివు చెయ్యి కంపెనీలలో భీమా కార్పొరేషన్‌వారు పెట్టుబడులు పెట్టా రనికూడా ఆయన చెప్పారు.

శ్రీ చాగ్లా:— మంచి షేర్లు కొనడమనే విధానం మార్కెట్‌ను నిలబెట్టడానికి ఉద్దేశించిందని ఆర్థికమంత్రి ఇక్కడగాని, పార్లమెంటులోగాని చెప్పలేదనుకుంటాను.

శ్రీ ముస్షి :— షేర్‌మార్కెట్‌ను నిలబెట్టడానికి మార్కెట్‌లో షేర్లుకొనడమనేది ప్రభుత్వ విధానంగా కలదని ఆర్థికమంత్రి చెప్పివున్నారు.

## బడ్జెట్ ఫలితం

మే నెలలో ప్రతిపాదించబడిన బడ్జెట్ పరిణామాలను వారించే నిమిత్తం మంచి షేర్లలోనే డబ్బు పెట్టుబడి పెట్టవలసిందిగా మంత్రి ఆదేశించారని, ఆ పరిణామాలు అనర్థకంగా పరిణమించకుండా వారించడం నిమిత్తమే ఈ ఆదేశాల నివ్వడం అవసరమైనదని, ఈ సలహానే మంత్రి యిచ్చారనీ శ్రీ ముస్షి అన్నాడు.

ముఖ్యంగా ఈ సమయంలో మార్కెట్ నిలకడను సాధించడానికై మార్కెట్‌లో ప్రవేశించే విధానం వుండడానికి సందేహంలేదని, ఈ పరిస్థితిలోనే నలుగురు పెద్ద మనుష్యులూ కలకత్తాకు బయలుదేరి వెళ్ళారని చెప్పి శ్రీ ముస్షి ఇంకా ఇలా అన్నారు:

"వీరు అక్కడి వ్యాపారస్థుల మనస్సులలోని భయ సందేహాలను తొలగించడానికే వెళ్ళారు. ఇది కులాసా ప్రయాణం కాదు. జూన్ 15 వ తేదీన మార్కెట్ బాగా దిగజారి పోయివుందని వారికి తెలుసు. కనకనే కలకత్తా వెళ్ళడం అవసరమని వీరికి తోచివుండవచ్చు. ఇది ఇంకా దిగజారి పోకుండా మార్కెట్‌కు కొంత నిలకడ సాధించాలనే వారు తలపోసి వుండవచ్చు. మార్కెట్‌లో విషమ పరిస్థితి ఏర్పడి వున్నట్టు శ్రీ పటేల్ తన సాక్ష్యంలో ఎక్కడా చెప్పివుండలేదు. పరిస్థితి క్లిష్టంగా పరిణమించవచ్చునని శ్రీ పటేల్, శ్రీ ఎప్పిన్స్‌లు అంగీకరించారు. 'విషమ పరిస్థితి'ని యిదమిత్థంగా నిర్వచించడం కష్టమని శ్రీ పటేల్ అన్నారు కూడా.

"మార్కెట్ నిలకడ సాధించడానికి చర్యలు తీసుకొనబడివుండకపోతే విషమ పరిస్థితి ఏర్పడే అవకాశం వుంది. మార్కెట్ మందంగానే వుంది. మంత్రి షేర్ల మార్కెట్‌లో అవరోధంగా వున్నారు.

శ్రీ ఛాగ్లా: ఎవరన్నారు? ఎవరూ అనలేదే.

శ్రీ ముస్షి: అది మనస్తత్వానికి సంబంధించిన విషయమేమో నేను చెప్పలేను.

పార్లమెంటులో శ్రీ కృష్ణమాచారి చేసిన ప్రకటనను పేర్కొంటూ ఆయన అసందిగ్ధమైన ప్రకటన చెయ్యడంతో ఉద్యోగులు క్లిష్ట పరిస్థితిలో పడ్డారని, ఆరోజు కరోజు సంభవించిన పరిణామాలు మంత్రికి తెలియజేయబడుతూ వచ్చినవనీ శ్రీ ముస్షి పేర్కొన్నారు.

"జూన్ 28 వతేదీన ఆర్థిక మంత్రి శ్రీ పటేల్, శ్రీఅయ్యంగార్, శ్రీభట్టాచార్యలకు కలకత్తాలో జూన్ 15 నుంచీ బాగా దిగజారి పోయివున్న మార్కెట్ పరిస్థితిని గురించి, మార్కెట్‌లో ముంద్రా షేర్లు భారంగా వున్న సంగతి తెలిపివుండవచ్చు. కనకనే వారు మార్కెట్ నిలకడను సాధించడానికి ఏదో ఒకటి చేసే అభిప్రాయంతో కలకత్తా వెళ్లారు.

"జూన్ 15 వతేదీకిపూర్వం మార్కెట్లో ముంద్రాషేర్ల పరిస్థితి బాగా ప్రబలంగా వుంది. అక్కడి పరిస్థితిపూర్తిగా ఆర్థిక మంత్రికి తెలియజేయబడ్డది. కలకత్తా స్టాక్ ఎక్స్‌చేంజికి అధ్యక్షుడుగా వున్న శ్రీ చతుర్వేదికి పెట్టుబడుల సలహా సంఘంలో కూడా సభ్యత్వం వుంది. కలకత్తా స్టాక్ ఎక్స్చేంజి పరిస్థితిని నిలకడ చెయ్యడానికి ఏదో ఒక చర్య తీసుకోవాలని ఆయన స్పష్టీకరించారు" అని శ్రీ ముస్షి విశదం చేశారు.

ఈ ఘట్టంలో కమిషన్ భోజనానికని చర్చ నిలిపింది.

భోజన విరామానికి పిమ్మట శ్రీముస్షి తన వాదం కొనసాగిస్తూ ముంద్రాషేర్ల భారం తొలగించకపోతే మార్కెట్ పరిస్థితి చక్కబడ జాలదని చెప్పడానికి శ్రీ చతుర్వేది ఆదుర్దాగా వున్నారన్నారు.

కలకత్తా షేర్ మార్కెట్‌లో ముంద్రాషేర్ల భారాన్ని గురించి శ్రీ చతుర్వేదితో తాను జరిపిన సంభాషణను శ్రీ పటేల్ ఆర్థిక మంత్రికి వివరించినట్లు కనిపిస్తుందని కూడా శ్రీ ముస్షి అన్నారు.

శ్రీ చాగ్లా: ఆర్థిక మంత్రి ఈ విషయాన్ని సుస్పష్టంగా చెప్పాలి. ఆయన యిచ్చిన సాక్ష్యం తద్వ్యతిరేకంగా వుంది. ఆర్థిక మంత్రి అక్కడ హాజరై వున్నప్పుడు శ్రీ పటేల్ ఆయనకు చెప్పకుండా వుంటారనుకోవడం అసంభవం. ఆర్థిక మంత్రి తన జ్ఞాపకాన్ని బట్టే సాక్ష్యమిచ్చారు.

## అయ్యంగారి సాక్ష్యం

ఈ సంభాషణల సమయంలో హాజరైనట్లు శ్రీ చతుర్వేది పేర్కొన్న వ్యక్తులలో శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ ఒకరని శ్రీ ముస్షి అన్నారు. శ్రీ అయ్యంగారి సాక్ష్యాన్ని గురించి చెబుతూ 1957 మే మాస మధ్యలో ముంద్రా విషయంలో రిజర్వు బ్యాంకి గవర్నర్ చాలా ఆందోళన చెందారని, శ్రీ ముంద్రా అప్పులను గురించి తెలుసుకొనడానికి బ్యాంకుల సమావేశం జరిపించాలని తాను అభిలషించినట్లు శ్రీ అయ్యంగారు తన సాక్ష్యంలో చెప్పారని, అయితే ఆ సమావేశం జరగలేదనీ శ్రీ ముస్షి అన్నారు.

శ్రీ ముంద్రా ఎత్తుల తత్వం శ్రీ అయ్యంగారికి ఆదినుంచీ తెలుసునని శ్రీ ముస్షి అన్నారు.

శ్రీ ముస్షి ఇంకా ఈ విధంగా అన్నారు:

"కలకత్తా సమావేశంలో అంతకు ముందే పడిపోయివున్న మార్కెట్‌కు ముంద్రా షేర్లు భారంగా వున్నట్లు ఒకరిద్దరు బ్రోకర్లు మాత్రమే చెప్పారు. ఈ పరిస్థితు లన్నింటి దృష్ట్యా శ్రీ చతుర్వేదికి మరొకరికి మధ్యనో, మరొకరికీ మరొకరికీ మధ్యనో ఏదో జరగడం, తత్పర్యవసానంగా మార్కెట్ నిలకడ సాధించడానికి ప్రభుత్వం ఆత్రంగా వున్నందున శ్రీ ముంద్రా ప్రభుత్వంతో సంప్రదిస్తే ఆయన ఆంతరంగిక చిక్కులు తీరవచ్చునని సూచన జరిగింది. అప్పుడే శ్రీ ముంద్రా శ్రీ పటేల్‌ను కలుసుకొనడం, ఆయనకు, శ్రీఅయ్యంగారికి, శ్రీ భట్టాచార్యకు లేఖలు వ్రాయడం జరిగింది.

"ఒక విషయం ముఖ్యమైనది. ముంద్రా వ్యవహారంగాని, కలకత్తాలో జరిగిన సంభాషణలను గురించిగాని ఆర్థిక మంత్రికి ఎంతమాత్రం తెలియక పోయివుంటే 1957 జూన్ 21 వతేదీ సంభాషణలు ఆ విధంగా ఎలా రూపొందగలవు? ఆరోజున జరిగిన కొద్ది సంభాషణ మార్కెట్ నిలకడ సాధించాలన్న ప్రభుత్వ విధానం వరంగా ముంద్రా వ్యవహారం పట్ల అనుకూలవైఖరిని వహించడానికి అంతకుముందే ఒక నిశ్చయానికి రావడాన్ని సూచిస్తుంది. ఇలా అని నేను ఎవరి విషయంలోను ఆరోపణలు చెయ్యడంలేదు.

"శ్రీముంద్రా సంగతి అందరకూ తెలుసు. ముంద్రాషేర్లు మంచివై వుంటే ఆయన నడవడి, వ్యక్తిత్వం మార్గానికి అడ్డురావు. అది మంచి పెట్టుబడేనా అన్నదే సమస్య. తాను కొన్ని కంపెనీలకు చైర్మన్ కావడం తప్పితే, శ్రీ ముంద్రా ఆ కంపెనీల నిర్వహణలో జోక్యం పెట్టుకోలేదు. అంతకుముందున్న నిర్వాహకులనే ఆయన వుంచారు.

శ్రీ చాగ్లా: ఇది సూక్ష్మమైన పెట్టుబడి అయివుంటే మామూలు పద్ధతిలోనే జరిగివుండేది. అటువంటి వాతావరణాన్ని సృజించి వుండేది కాదు.

శ్రీ ముస్షి: ఇది శవపరీక్షలా వున్నది. నిర్ణయంలో పొరపాటుగాని, శ్రీ చతుర్వేది వాగ్దాటి కాని దీనికి కారణమై వుండవచ్చు. మార్కెట్‌లో భారం తొలగించాలంటే శ్రీ ముంద్రాను తత్‌క్షణంలో ఎదుర్కొంటున్న చిక్కులనుంచి తప్పించాలని శ్రీ పటేల్ సంప్రదించిన వారంతా అంగీకరించారు. మార్కెట్‌లోని భారాన్ని తొలగించడానికై కార్పొరేషన్ ముంద్రా షేర్లు కొనాలని ఆర్థికమంత్రిని నిర్ణయించడమే దీని పర్యవసానం. షేర్లను ఖరీదు చెయ్యడంలో దురుద్దేశ మేదీ లేదని, ఏ వ్యక్తిపట్ల ప్రత్యేకాభిమానం చూపబడలేదని ఆర్థిక మంత్రికూడా పేర్కొన్నారు. మార్కెట్ భారం తగ్గించడం అవసరమని ఆ నలుగురు పెద్దమనుష్యులూ మనస్ఫూర్తిగా భావించారు. ముంద్రా షేర్లకు దొంగ ధరలు సృష్టించబడలేదని, ప్రభుత్వానికి వాటితో సంబంధం లేదనీ మంత్రినొక్కి చెప్పారు. ఇదే మీరు నిర్ణయించవలసిన విషయం. ఈ ప్రకటన సక్రమమైనదో, కాక ఈ ప్రవర్తన నిజమైనదో మీరే నిర్ణయించాలి.

## అనుమానం

శ్రీ చాగ్లా: ఇది ఈ బేరం ఎంత అనుమానాస్పదమైనదో సూచిస్తుంది. ప్రభుత్వాని కేమీ సంబంధంలేదని బాధ్యతగల మంత్రి చెబుతున్నారు.

శ్రీ ముస్షి: ఆయన మాటలు నిశ్చయంగా అసందిగ్ధంగా వున్నవి. ఇదే నిజమైతే జూన్ 21 వ తేదీకి పిమ్మట ఆయన ప్రవర్తన నాకు అర్థం కావడంలేదు. పార్లమెంటులో ఆయన కచ్చితమైన ప్రకటన చేసివుండేవారే. కార్పొరేషన్ ముంద్రా షేర్లను కొనడంలో అదే విధానాన్ని కొనసాగిస్తూ వున్నదనీ, ఆ షేర్ల వల్ల కార్పొరేషన్‌కు లాభం కలగగలదని ఆర్థిక మంత్రి అభిప్రాయ పడ్డారు. ఈ బేరం అనుమర్థనీయమైనదని ఆయన ఆలోచించలేదు.

ముంద్రా, శ్రీ పటేల్‌ను కలుసుకొనడం, ఆయనకు లేఖ వ్రాయడం, ఆ కాపీలను శ్రీ భట్టాచార్యకు, శ్రీ అయ్యంగారికి పంపడం వారికి విషయం ఏమీ తెలియకుండానే ఎలా సంభవించింది? ఇదంతా నిగూఢంగా వుందని నేను అంగీకరిస్తాను. ఈ ముగ్గురు తన ప్రతిపాదనకు సుముఖంగా వుండగలరనీ దానిని సానుభూతితో పరిశీలించగలదనీ తోచివుండకపోతే శ్రీ ముంద్రా శ్రీ పటేల్‌ను కలుసుకొన లేకపోయివుండే వాడనే నాకు ఎట్టుపోలావుంది.

శ్రీ చాగ్లా: శ్రీ ముంద్రాకు యిది ఎలా తట్టింది?

శ్రీ ముస్షి: శ్రీ చతుర్వేదీ ముంద్రమ వారికి ప్రేరకుంచి వుండడం సంభవం.

శ్రీ చాగ్లా: శ్రీ చతుర్వేదీ ఈ షేర్లు అమ్మలేదే?

శ్రీ ముస్షి: నేను వ్యాపార పరిభాషనే ఉపయోగిస్తున్నాను.

శ్రీ చాగ్లా: ఓహో, అమెరికన్ పరిభాషా? నాకు బోధపడ్డది.

శ్రీ ముస్షి: మార్కెట్ నిలకడ చెయ్యడానికై ప్రభుత్వం కార్పొరేషన్ ద్రవ్యాన్ని వినియోగించనుంది. అంటే ఈ ప్రతిపాదనను మంత్రి సానుభూతితో పరిశీలించ గలరన్నమాట. ప్రభుత్వానికి మార్కెట్ నిలకడ సాధించడంపట్ల ఆసక్తి వుంది. కనకనే ముంద్రా ప్రభుత్వంతో బేరం పెట్టాడు. మార్కెట్‌లోనే నేను భారంగా వున్నాను. మార్కెట్‌నుంచి నన్ను బయటకు లాగండి" అని ఆయన భావించి వుంటారు.

"మార్కెట్ నిలకడ చెయ్యడానికి కార్పొరేషన్ డబ్బును వినియోగించడం ప్రభుత్వ విధానమన్న మాటకు యిక తిరుగులేదు. ఇది తప్పో, కాదో ఎవరూ చెప్పలేదు. సాక్ష్యాధారాలు లేని అక్రమాభిప్రాయం కావడం తప్పితే దీనికి సంజాయిషీ లేదు.

"శ్రీ ముంద్రా ఉత్తరం అందగానే ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్థిక మంత్రి దగ్గరకు వెళ్ళారు. ఇది ముఖ్యమైన సంగతి. శ్రీ ముంద్రా సంగతి నలుగురికీ తెలుసు. ఈ విషయంలో కొంత చర్చ జరిగింది. కొన్ని కంపెనీలు పేర్కొనబడ్డట్లు శ్రీ భట్టాచార్య సాక్ష్యం తెలుపుతూ వుంది. శ్రీ ముంద్రాకు మనం సాయపడగలమా అన్నదే ఆ చర్చ అయి వుండాలి. ఆ చర్చ గాలి కబురయి వుండదు. ఆర్థిక మంత్రికి, కార్యదర్శికి మధ్య మొత్తంమీద సూచనేగాని ఉత్తరువులు వుండవు. శ్రీ పటేల్ తన స్వీయ బాధ్యతతోనే ఈ పని చేశాడని ఆర్థిక మంత్రి అనలేదు. దీనిని యిదమిత్థమని ఆయన చెప్పడానికి విడియపడ్డారు.

"ఆర్థిక మంత్రితో శ్రీ పటేల్ జరిపిన సంభాషణలు ఈ ప్రతిపాదన అక్కడే కూర్చుని వున్న స్టేట్ బ్యాంకి చెయిర్మన్‌కు చెయ్యబడినట్లు శ్రీపటేల్‌కు తట్టి వుండవచ్చు. ఆర్థిక మంత్రికి ఈ ప్రతిపాదనను గురించి తెలియజేసిన పిమ్మట శ్రీ పటేల్ చేసినది అసాధారణమైనదికాదు. ఉభయుల మధ్య అభిప్రాయ భేదం ఏమీ లేనందున మంత్రినుంచి ఆదేశానికి అవకాశంలేదు. ఈ విధంగాచేస్తే సరి. దీనికి ఏ ఆదేశమూ అవసరంలేదు" అనే ఆయన చెప్పి వుండవచ్చు.

"ముంద్రా షేర్ల ప్రస్తావన చెయ్యడానికే యిష్టపడక, ముంద్రావస్తే తన యింటినుంచి బయటికి వెళ్లగొట్టాలన్న శ్రీ అయ్యంగార్ మంత్రితో సంభాషణలు జరిగిన సమయంలో హాజరై వున్నారు."

శ్రీ ముంద్రా శ్రీ అయ్యంగారికి వ్రాసిన ఉత్తరాన్ని శ్రీ ముస్షి చదివి ఇలా అన్నారు:

"మై డియర్ మిస్టర్ అయ్యంగార్" అనే యిది ప్రారంభమైంది. ఇది నిజంగా అపరిచితుడు వ్రాసిన లేఖకాదు. జూన్ 25 వ తేదీని ఆ లేఖమీద శ్రీ అయ్యంగార్ కార్పొరేషన్ ఈ విషయం పరిశీలిస్తున్నది అని ఒక నోట్ వ్రాశారు. జూన్ 23 నుంచి జూన్ 25 వ తేదీవరకు ఆ లేఖ ఆయనవద్దనే వున్నది. ఆ విషయం ఆయనకు పూర్తిగా తెలుసు. ముంద్రా షేర్ల విషయంలో ఆయనకు ఎక్కువ ఆసక్తి వుంది.

"ఈ నలుగురు పెద్ద మనుష్యులు కూర్చుని ఈ సమస్యను గురించి కాకతాళీయంగా పేర్కొని వుండలేదు. చర్చించారు. ప్రతిపాదన జరిగాక శ్రీ పటేల్ ఈ విషయంలో చర్య తీసుకోవాలని అంగీకరించబడింది. ఇది బహిరంగంగా జరిగిన లావాదేవీ కాకపోతే మరేమిటి?

"దీనిలో రహస్యమేదైనా వుందా? ఆయన అధికారి కాదా? ఆర్థిక మంత్రి శ్రీ పటేల్‌కు అధికార మిచ్చారు. దీనిని చూడండి.

"తనకు ప్రతిపాదనలను ఆయన తిరస్కరించారు. మార్కెట్‌లో పేర్కొనబడిన టర్నర్ మారిసన్ షేర్లను ఆయన నిరాకరించారు. నేనే పెద్ద అధికారిని. నేను చెప్పినదానికే నువ్వు అంగీకరించాలి అనే ధోరణిలో ఆయన వ్యవహరించలేదు. శ్రీ కామత్ యిచ్చినదిది స్వతంత్ర సాక్ష్యం.'

## "మేజాబల్లమీది బొమ్మ"

"మార్కెట్టులో సుస్థిరతను ఏర్పాటు చేయడమే దీనివుద్దేశమని శ్రీ కామత్ అన్నారు. మార్కెట్టును సుస్థిరం చేయడానికి ఈ లావాదేవీ అవసరమని, దానికి ఆర్థిక మంత్రి అభిప్రాయాన్ని తీసుకున్నామని శ్రీ పటేల్ అనుకున్నాడు. స్టేట్ బ్యాంకి చెయిర్మన్ శ్రీ భట్టాచార్య ఈ విషయమై తన అభిప్రాయం తెలియజేయకపోగా, శ్రీ అయ్యంగార్ మేజాబల్లమీది బొమ్మవలె చెవుగును చూడలేదు. వినలేదు. మాట్లాడలేదు కూడా.

"తాము నింపాదిగా మాట్లాడుతూ వుండినట్లు భట్టాచార్య తెలిపాడు. దీనిని నమ్మాలని కోరుతున్నాను. ఈ పెద్ద మనుష్యులు ఒక పరిస్థితిలో పడ్డారని ఇది తెలుపుతున్నది. దీనిని నేను వివరించడానికి సంకోచిస్తున్నాను.

"ఈ లావా దేవీ ముంద్రాకేమీ ముఖ్యం కాదు. తను భీమాకంపెనీల కార్పొరేషన్‌తో సంప్రదిస్తున్నానని ముంద్రాకు తెలిసివుంటే, షేర్ల ధరలు పెరిగిపోయివుండేవి. దీనివల్ల ఆయనకు కలిగే నష్టమేమీలేదు. మార్కెట్టును స్థిరపరచి, అసాధారణ పరిస్థితి ఏర్పడకుండ చూడడం అత్యవసరం. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పటేల్ జూన్ 29 వ తేదీని విదేశాలకు వెళ్ళుతున్నారు. ఆర్థిక మంత్రికూడా వెళ్లుతున్నారు. మార్కెట్టును విషమ పరిస్థితి నుంచి తప్పించి స్థిరపరచడానికి అదొక ముఖ్యమైన లావాదేవీ కనుకనే అంత తొందర.

చాగ్లా: మీరు నచ్చిన ప్రకారం చేయవలసిందని శ్రీ పటేల్ కామత్‌కు ఎందుకు చెప్పలేదు.

శ్రీముస్షి: బొంబాయిలోని రిజర్వు బ్యాంకిలో జరిగిన సమావేశానికి శ్రీ కామత్‌తో సహా పటేల్ వెళ్లేటప్పటికే ప్రభుత్వం ఆ నిర్ణయం చేసింది. పటేల్ ఆ నిర్ణయాన్ని శ్రీ కామత్‌కు అందజేసిన వాడు మాత్రమే. శ్రీ కామత్ శ్రీ పటేల్ ఆదేశాలను అమలు పరచవలసివుంది. ఈ సత్యాన్ని కాదన్నవారెవరూ లేరు.

"పక్షేమిటంటే, పటేల్ స్వయంగా వ్యవహరించాడా, లేక ప్రభుత్వాదేశాలపై వ్యవహరించాడా అన్నదే. ఆర్థిక మంత్రికి ముంద్రా తన కంపెనీల వ్యవహారాలను అప్పజెప్పడం తెలుసు. కార్పొరేషన్ నిధులను ముంద్రా కంపెనీల షేర్ల మద్దతుతో మార్కెట్టులో ఏర్పడిన విషమ పరిస్థితిని తొలగించడానికి వినియోగించవచ్చునని కూడా ఆయనకు తెలుసు. ఇది ఆదేశం కాకపోతే, మరేమిటి? ఈ విషయాన్ని ఆర్థిక మంత్రికి పటేల్ తెలుపకపోవడం అస్వాభావికం. మొట్టమొదట ముంద్రా సంగతి వచ్చిన తర్వాత ఎప్పుడూ ఈ విషయాన్ని గురించి పటేల్ తనతో ముచ్చటించ లేదని ఆర్థికమంత్రి అంటున్నాడు. తాను ఆయన (మంత్రి) అంగీకారాన్ని స్థూలంగా పొందానని పటేల్ అంటున్నాడు.

"శ్రీ భట్టాచార్య సాక్ష్యాన్నిబట్టి—ముంద్రా కంపెనీలషేర్లు, చట్టాషేర్లు విషయంలో జాగ్రత్తగావుండలిమన్నగువాటినిబట్టి—పటేల్ తనకా సంగతిని తెలుపలేదని మంత్రి అనడం సబబుగా కనిపించడంలేదని తోస్తున్నది. లావాదేవీ స్థిరపడిన మీదటగాని ఆర్థికమంత్రి ఈ హెచ్చరిక చేసివుండడు. ఈ విషయంలో మంత్రి ప్రకటన సరియైనదికాదని మనవి చేస్తున్నాను.

"శ్రీ పటేల్ చెప్పిన సంగతులను భట్టాచార్య చెప్పిన సాక్ష్యం ధ్రువపరుస్తున్నది. దీనినిబట్టి లావాదేవీ తుది పరిష్కారం 1957 జూన్ 23 వ తేదీన జరిగిందని భావించవలసివస్తున్నది. జూన్ 29 వ తేదీన పటేల్ ఇండియాను వదలి విదేశాలకు వెళ్ళాడు. జులై 6 వ తేదీన రిజర్వు బ్యాంకి వుద్యోగి రామన్, ఆ బ్యాంకి వుద్యోగే అయిన మదన్‌కు ఒకవుత్తరంవ్రాశాడు. దీని ప్రతి ఒకటి ఆర్థిక మంత్రికి పంపబడింది. దీనినిబట్టి ఆర్థిక మంత్రికి ముంద్రా షేర్ల లావాదేవీని గురించి, షేర్లను కొన్న ధరలను గురించి, ఉద్దేశం పూర్వంయినదని కూడా తెలుసునడం సహేతుకం. ఈ లావాదేవీని గురించి తనకేమీ తెలీదనడం విడ్డూరమే.

చాగ్లా: ఆయన అలా అనలేదే?

తర్వాత ముస్షి జులై 16 వ తేదీన కామత్ కౌల్‌కు వ్రాసిన లేఖను పేర్కొని, ఆ లేఖ ఈ కేసునంతా తెలుపువున్నదని, కామత్ అంగీకారానికి ఆ లేఖ నిదర్శనమని అన్నాడు. ముంద్రాకు మార్కెట్టు విషయంలో అంతమీ శ్రద్ధలేదు. ముంద్రాకు తోడ్పడితే మార్కెట్టుకు తోడ్పడినట్టు కాగలదని ఈ పెద్దమనుష్యులే అనుకున్నారని, కామత్ ఈ వుత్తరం పంపిన రోజున పటేల్ భారతదేశంలో లేడని శ్రీముస్షి అన్నాడు.

చాగ్లా: ఈ వుత్తరం సంగతి మంత్రికి తెలుసునని మీరు ఎలా ఊహిస్తారు?

ముస్షి: ఆర్థిక మంత్రికి దాని సంగతి తెలుసు. ఈ విషయంలో కామత్‌ది పొరపాటు కావచ్చు; పటేల్‌ది అనుమానం కావచ్చు. కాని పటేల్ మాత్రం మార్కెట్టు సుస్థిర పరచాలనే హృదయపూర్వకంగా భావించాడనడం విస్పష్టం. ఇక పార్లమెంటులో ఆర్థిక మంత్రి ప్రశ్నలకు సమాధానమిచ్చిన సంగతికి వద్దాము. మంత్రి శ్రీ కౌల్ వ్రాసిన సమాధానాలను బాగా పరిశీలించిన తర్వాతనే వాటిని ఆమోదించాడు. కనుక కామత్ కౌల్‌కు వ్రాసిన వుత్తరం ఆర్థికమంత్రికి తెలుపకుండావారుగుచేసి వుండడనే మనం అనుకోవాలి. ఒక్క ప్రైవేటు పరిశ్రమలోనే కార్పొరేషన్ రాలాకు కోటి రూపాయలు పెట్టుబడి పెట్టలేదు—అని పార్లమెంటులో మంత్రి యిచ్చిన సమాధానం తెలివిగలదే అయినప్పటికీ, సూటి సమాధానంకాదు. ఈ డబ్బు ఒక ప్రైవేటు పరిశ్రమలో కాక, బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ నిర్వహించే పెక్కు ప్రైవేటు సంస్థలలో పెట్టుబడి పెట్టబడింది. ఆర్థికమంత్రి ఆమీదట "ఈవిషయమై మనం ఏమిచేద్దాం?" అనికూడా ప్రశ్నించాడు. మంత్రికి ఈ లావాదేవీ సంగతి తెలీకపోయి, తన అనుమతికూడా లేకపోతే ఈ విధంగా ప్రశ్నించి వుండేవాడా? ఆర్థిక మంత్రి ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, మార్కెట్టు విషమ పరిస్థితిని ఎలా తొలగించడమని చర్చించుకున్నారు. ఇప్పుడేమో, దీని కంతా పటేల్‌దే బాధ్యుడంటున్నారు.

చాగ్లా: ఆర్థికమంత్రికి అన్ని సంగతులు తెలిస్తే, పార్లమెంటులో యథార్థ విషయాలెందుకు తెలుపలేదు.

ముస్షి: ఆ వివరాలన్నీ పార్లమెంటుకు తెలిపితే, ఆర్థిక మంత్రి జీవిత భీమా కార్పొరేషన్‌ను సర్వస్వతంత్ర సంస్థగా భావించడంలేదని, షేర్లు తప్ప మరొకటి కొనడానికి అనుమతించడం లేదని స్పష్టంకాదా? కనుక కామత్ ఉత్తరం ఆర్థిక మంత్రికి తెలియదనుకొనడానికి అవకాశం లేదు.

చాగ్లా: పార్లమెంటులో అనుబంధ ప్రశ్నలకు మంత్రి యిచ్చిన సమాధానాలను మీరు చూచారా?

ఈ సందర్భంలో అటార్నీ జనరల్ శ్రీ సెతల్వాడ్ జోక్యం చేసుకుని అనుబంధ ప్రశ్నల సమాధానంలోని "కార్పొరేషన్‌కు మార్కెట్టుతో సంబంధంలేదు, పెట్టుబడులతోనే సంబంధం" అన్న భాగం చదివి వినిపించాడు.

చాగ్లా: ఈ సంగతిని పటేల్‌నే ప్రశ్నిస్తాను ప్రభుత్వ విధానం యిదేఅని పటేల్ గ్రహించలేదా?

ముస్షి: పటేల్ ఆర్థిక మంత్రి అభిప్రాయా

(మిగతా 4 వ పేజీలో)


## సరుకుల వారపు మార్కెటు రిపోర్టు

లాభపు మార్కెట్ల వల్ల ఎక్కువ డబ్బు సంపాదించే నిమిత్తం తోడ్పడడానికే ఈ బుల్లెటిన్ ఉద్దేశింపబడింది.

కాటన్, వేరుశనగ, ఆముదం గింజలు, నూనెలు, వెండి, బంగారం, సంబారం సరుకులు, వగైరాల గురించిన తాజా సమాచారములు, మా వారపు ఫలితాలు ఇందులో వుండును.

ఒక స్పెసిమెన్ కాపీకి, వ్యాపార నిబంధనలకు వ్రాయండి.

జాబులు ఇంగ్లీషులో గాని, హిందీలో గానీ వ్రాయండి.

మేము అన్ని సరుకులలో వ్యాపారం చేయుదుము.

మంచి షరతుల మీద ఆర్డర్లు కోరుతున్నాము.

**SUKHDAYAL RAJKUMAR PRIVATE LTD.,**
P. O. BOX 67, BOMBAY-1.



## 1958 లో మీ అదృష్టము



మీ పేరు, అడ్రసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డుమీద వ్రాసి పంపండి. రు. 1–4–0 లకు (పోస్టేజి అదనం.) రాబోవు 12 నెలల మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సుఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్టగ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్‌జ్యోతిషి, (ఎం-13) జలంధర్‌సిటీ.

**Pt. DEV DUTT SHASTRI,**
RAJ JYOTISHI, (M-13), Jullundur City.


## తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

### టెండరు నోటీసు

దిగువ పనులకు డూప్లికేటులో సీలువేసిన టెండర్లు 17—2—58 సా. 4 గం. లోగా చేరులాగున ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే కోరబడుతున్నవి. మిగతా వివరములు దేవస్థానం సివిల్ ఇంజనీరునుండి పొందవచ్చును.

| వరుస నెం. | పనిపేరు | ఎస్టిమేటు మొత్తం | ధరావతు సొమ్ము | పూర్తిచేయవలసిన కాలం | టెండరు ఫారము ఖరీదు (ఫారమునకు) |
|---|---|---|---|---|---|
| | | రు. | రు. | | రు. |
| 1. | (ఏ) ఒక ఇంహాఫ్ టాంకు నిర్మాణం | 56,000/- | 1,300/- ప్రారంభం 1,300/- దరిమిలా | 3 నెలలు | 5/- |
| | (బి) స్టీర్ రూం నిర్మాణం. | 7,000/- | 350/- | 4 నెలలు | 2/- |
| 2. | ట్రిక్లింగు ఫిల్టర్స్ నిర్మాణం. | 23,500/- | 550/- ప్రారంభం 550/- దరిమిలా | 3 నెలలు | 2/- |
| 3. | స్లడ్జ్ డ్రయింగు బెడ్స్ నిర్మాణం. | 26,000/- | 550/- ప్రారంభం 550/- దరిమిలా | 3 నెలలు | 2/- |
| 4. | స్క్రీన్ అండ్ డిట్రిటస్ చేంబర్ నిర్మాణం. | 1,850/- | 100/- | | |
| 5. | స్టారం వాటర్ కోర్సుకు మరమ్మతులు | 21,300/- | 500/- ప్రారంభం 500/- దరిమిలా | 4 నెలలు | 2/- |

సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుపతి, 1–2–58.


## ది బెథెల్‌హెం స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ అమెరికా

చే తయారుచేయబడిన ఇనుప సంబంధపు వస్తు సామగ్రికి సోల్ ఇంపోర్టర్లయిన

### వోల్టాస్ లిమిటెడ్

దిగువ వాటికి వినియోగదార్ల/స్టాకు హోల్డర్ల వద్దనుండి ఎంక్వయిరీలు కోరుచున్నారు.

- పిగ్ ఐరన్ అండ్ సెమి-ఫినిష్డ్ స్టీల్సు
- అల్లాయ్ అండ్ స్పెషల్ స్టీల్సు
- కడ్డీలు, ఆంగిల్సు అండ్ స్ట్రక్చరల్ షేప్సు
- స్ట్రక్చరల్ స్టీల్సు అండ్ షీట్ పైలింగ్
- ప్లేట్లు, స్కెల్ప్స్ అండ్ డిస్క్ ప్రాడక్టులు
- షీట్ అండ్ స్ట్రిప్
- గాల్వనైజ్డ్ రూఫింగ్ అండ్ టిన్‌ప్లేట్
- తీగె అండ్ తీగె మేకు
- రోడ్లు అండ్ పట్టాలు, స్లీపర్లు వగైరాలతోసహా రైల్వే సామగ్రి
- గొట్టపు సామగ్రి (కాపడమువి అండ్ అతుకులేనివి)

ఆఫర్లు అన్నియు అమెరికన్ మిల్లు ధరలకు.

మీ ఆఫర్లు దిగువవారికి పంపండి:

VOLTAS వోల్టాస్ లిమిటెడ్

బొంబాయి, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, న్యూఢిల్లీ.






Here is a watch that will wake you up softly but securely. The *Skymaster* Alarm will also remind you of your next appointment. In keeping with the precision of all *Skymasters*, the timing of this model has been acheived with an accuracy that reaches the extreme limit of possibilities. It is WATERPROOF, SHOCK-PROTECTED, ANTI-MAGNETIC, fitted with a 17 jewels precision movement, also provided with an ARMOURED GLASS and UNBREAKABLE MAINSPRING.

Ref: 586 STAINLESS STEEL CASE Rs. 340 . 00
Ref: 587 ROLLED GOLD 40 MICRONS STEEL BACK Rs. 360 . 00

SOLE IMPORTERS:

**A. R. KHALEEL & SONS,**
POST BOX No. 708
CHICKPET : : BANGALORE-2.

హోల్‌సేల్ రిప్రజెంటిటివులు:

ఓ. కే. రాధా అండ్ సన్స్, పో. బా నం. 6, మదనపల్లి.

అధికారం పొందిన డీలర్లు:

ఆంధ్ర వాచ్ కంపెనీ, మచిలీపట్టణం అండ్ తెనాలి; కపూర్ వాచ్ కంపెనీ, ఒంగోలు; ఏ. నాగరాజా అండ్ బ్రదర్స్, విశాఖపట్టణం; ప్రభాత్ వాచ్ కంపెనీ, హిర్కు రోడ్, విజయవాడ-1; ఏ. సీతారామయ్య, మెయిన్ రోడ్, విజయనగరం; హింద్ వాచ్ కంపెనీ, కాకినాడ; కే. వి. రావు అండ్ సన్స్, మెయిన్ రోడ్, రాజమండ్రి; వాచ్ పలెండ్, ఆబిడ్ రోడ్, హైదరాబాద్ ద.; ఫ్రీ ఇండియా వాచ్ కంపెనీ, అనంతపూర్ అండ్ బళ్ళారి; మెట్రో వాచ్ కంపెనీ, నెల్లూరు; అరేబియన్ వాచ్ కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు; తటపర్తి నారాయణమూర్తి అండ్ సన్స్, వాచ్ డీలర్స్, భీమవరం.

# కేరళ మాజీ కాంగ్రెసు నాయకులు

## తిరిగి కాంగ్రెసులో చేరడానికి నిర్ణయం

త్రివేండ్రం, ఫిబ్రవరి 4—కాంగ్రెసు సంస్థ నుంచి రాజీనామా చేసిన కేరళ నాయకులు కొందరితో ఇండియా రక్షణశాఖా మంత్రి శ్రీ కృష్ణ మీనన్ నిన్న మాట్లాడినట్లు తెలుస్తున్నది. వీరిలో మాజీ మంత్రులు కోరా, కున్హిరామన్, చంద్రశేఖరపిళ్లై ప్రభృతులు వున్నారు.

వివిధ వర్గాలకు చెందిన ఈ నాయకులు తిరిగి కాంగ్రెసులో చేరగలమని, కేరళ కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికి తమ శక్తి కొలదీ కృషి చేయగలమని వీరు శ్రీ కృష్ణమీనన్‌కు హామీ నిచ్చినట్లు తెలుస్తున్నది.

కేవలం వ్యక్తిగత విభేదాలవల్లనే కాంగ్రెసు సంస్థనుంచి రాజీనామా చేసిన ఈ నాయకులు వ్యక్తిగత విభేదాలను విస్మరించి, కేరళను కమ్యూనిస్టు ప్రాబల్యంనుంచి తప్పించడానికి కృషి చేయగలమని కూడా వీరు శ్రీ కృష్ణమీనన్‌కు హామీ నిచ్చారట.

తర్వాత కాంగ్రెసు వర్కర్ల సమావేశంలో శ్రీ కృష్ణమీనన్ ఉపన్యసించారు. రాష్ట్రంలో కాంగ్రెసును పటిష్ఠం చెయ్యడానికి సర్వవిధాలా కృషి చేయాలని ఈ సమావేశంలో ఆయన హెచ్చరించినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశానికి పత్రికా విలేకరులను రానివ్వలేదు. అయితే అఖిల కేరళ రాజకీయ మహాసభ ఏప్రిల్‌లో కన్ననూర్‌లో జరపాలని ఈ సమావేశంలో నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— తూర్పు పాకిస్తాన్‌లోని హిందూవులపై ఇటీవల పెద్ద ఎత్తున దౌర్జన్య హింసాకాండ ప్రారంభమైందని హిందూ మహాసభ నాయకుడు శ్రీ ఎన్. సి. చటర్జీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు

## చిట్ టెండరు నోటీసు

నెం ఎం:—కృష్ణా జిల్లా లోని విజయవాడ సమీపములో వున్న విద్యాధరపురము దగ్గర ఇండస్ట్రియల్ పనివారి వసతి గృహములకు సూవేజ్ సిస్టము నిర్మించుట.

పై సుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు ఎల్. ఎమ్. ఫారంలో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వారిచే విజయవాడలో వారి ఆఫీసువద్ద 26—2—58 తేదీ సా. 4 గంటల వరకు తీసుకొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారికి దరఖాస్తు పెట్టుకొనవలయును.

ప్రథమ ధరావత్తు రు. 3,200/—
అదనపు ధరావత్తు రు. 3,200/—
టెండరు షెడ్యూల్సు ఖరీదు రు. 15.30
షెడ్యూల్సుకు ఆఖరు తేదీ 20-2-58

సి. క్రిష్టా రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్.


బంగారు కవరింగు ప్రఖ్యాత ఉమా బ్రాండు నగలనే కొనండి. భారతదేశ ప్రముఖులచే తయారు చేయబడినవి. అనేక సంవత్సరములు మన్నిక యుండి తృప్తి నిచ్చును.







ప్రతి ఆర్డరుకు కనీసము రు. 2/— అడ్వాన్సు పంపవలెను.
వస్తువుల వి. పి. పార్సిలు ఛార్జీలు రు. 1.37

ఉమా గోల్డు కవరింగు వర్క్సు

హెడ్డాఫీసు:
ఉమా మహల్
మచిలీపట్టణం.

సేల్సు బ్రాంచీలు:
90, చైనాబజార్ రోడ్డు, మద్రాసు.
581, శివాలయం వీధి, విజయవాడ.
ఉత్తర ప్రత్యుత్తరములకు హెడ్డాఫీసుకు వ్రాయండి.


# భారత రైల్వేల ఆదాయం

## 1957 డిసెంబర్‌లో 30.31 కోట్ల రూపాయలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— 1957 డిసెంబరులో భారత రైల్వేల మొత్తం ఆదాయం 30.31 కోట్ల రూపాయలనీ, ఈ మొత్తం 1956 డిసెంబరులోని ఆదాయం కంటె 17 లక్షల రూపాయలు ఎక్కువనీ, ప్రయాణికుల వల్ల 10.82 కోట్ల రూపాయలు, సరుకుల రవాణా వల్ల 18.98 కోట్ల రూపాయలు, ఇతరత్రా 0.41 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చినదనీ రైల్వే బోర్డు 1958 జనవరి 29 వ తేదీన పత్రికా ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా వున్నది: "1957 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి 1957 డిసెంబరు 31 వ తేదీ వరకు భారత రైల్వేలకు వచ్చిన మొత్తం ఆదాయం 274.84 కోట్ల రూపాయలు. గత సంవత్సరం ఇదే కాలానికి వచ్చిన ఆదాయం కంటె ఇది 22.56 కోట్ల రూపాయలు ఎక్కువ.

1957 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి డిసెంబరు 31 వరకు బ్రాడ్‌గేజ్ మార్గంలో 65,797,000 టన్నులు, 1956 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి డిసెంబరు 31 వరకు 62,723,000 టన్నుల సరుకు రవాణా అయింది. మీటరుగేజ్ మార్గంలో వరుసగా 16,600,000 టన్నులు, 15,384,000 టన్నుల సరుకు రవాణా అయింది.

# రైళ్ల ద్వారా సరుకుల రవాణా

## రద్దీని తట్టుకోడానికి ప్రణాళికలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—క్రొత్త ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన దృష్ట్యా వచ్చే సంవత్సరంలో రైల్వేలలో సరుకుల రవాణా రద్దీ ఎక్కువ కాకున్నందున, దానిని తట్టుకోడానికి సమగ్రమైన ప్రణాళికలు ఇటీవల న్యూఢిల్లీలో రైల్వేబోర్డు ఆధ్వర్యాన జరిగిన ఎనిమిది రైల్వే మండలాల చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటుల సమావేశంలో తయారు చేయబడ్డాయి.

ఈ సంవత్సరం మధ్యభాగం నుంచి సరుకుల రవాణా రద్దీ ఎక్కువ కాగలదనీ, ఆగ్నేయ, తూర్పు రైల్వేలలో ఈ రద్దీ ఎక్కువగా సంభవించగలదనీ, ఈ సమావేశంలో వెల్లడించబడింది. వివిధ రైల్వేల నిర్వహణ సామర్థ్యం వివరాలు ఈ సమావేశంలో సమీక్షించబడ్డాయి. ముఖ్యమైన సరుకుల ఎగుమతి, సరఫరా కేంద్రాలలో సరుకుల ఎగుమతిని శాస్త్రీయ పద్ధతులలో జరపాలని నిర్ణయించబడింది.

బెంగాలు, బీహారులలోని బొగ్గు గనుల నుంచి బొగ్గు ఎగుమతుల పెరుగుదలను సత్యాల దృష్టికి తెస్తూ మొగల్ సెరాయి ద్వారా ఉత్తర పశ్చిమ భారత దేశాలకు, వాల్తేరు విజయవాడల ద్వారా దక్షిణ భారతానికి హెచ్చు మొత్తం రవాణా కావాలని నిర్ణయించబడింది.

# సినిమాహాలుల లైసెన్సు నిబంధనలు

## ప్రభుత్వం కొత్త ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 4—శాశ్వతమైన సినిమా హాలులకు లైసెన్సులు మంజూరు చేయడంలో ఏ ప్రాంతంలోనైనా జనాభా ప్రాతిపదిక అనే అభ్యంతరం వుండరాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

ఒకచోట శాశ్వతమైన సినిమా హాలులను టూరింగ్ సినిమాలను కంట్రోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపరచిన నిబంధనావళిలో ఇది ప్రధానాంశంగా వుంది.

10 వేలు అంతకు తక్కువ జనాభావున్నచోట శాశ్వతమైన సినిమాలు లేనప్పుడు ఒక టూరింగ్ సినిమాకు అనుమతిస్తారు. ఒకటికి మించినవి శాశ్వతమైన సినిమాలు వున్నప్పుడు టూరింగ్ సినిమాలకు అవకాశ మివ్వరు.

10వేలకు పైన 20 వేలకు లోపు జనాభా వున్నచోట శాశ్వతమైన సినిమా లేనప్పుడు రెండు టూరింగ్ సినిమాలకు అవకాశ మిస్తారు. ఒకటి, అంతకు మించిన శాశ్వతమైన హాలులు వున్నప్పుడు టూరింగ్ సినిమాలకు అవకాశ మివ్వరు.

10వేలకు పైన30 వేలకు తక్కువజనాభా వున్నప్పుడు శాశ్వతమైను సినిమా వున్నప్పుడు, టూరింగ్ సినిమాకు అవకాశ మివ్వరు. ఒక శాశ్వతమైన హాలువుంటే టూరింగ్ సినిమాకు అవకాశ మిస్తారు. ఒకటికి మించిన శాశ్వతమైన హాలువుంటే టూరింగ్ సినిమాకు అవకాశ మివ్వరు.

30 వేలకు లోపు 40 వేలకు పైన జనాభాలో, శాశ్వతమైన సినిమా లేనప్పుడు, రెండు టూరింగ్ సినిమాలకు అవకాశ మిస్తారు. రెండింటికి మించిన శాశ్వతమైన సినిమాలు వుంటే టూరింగ్ సినిమాలకు అవకాశ మివ్వరు.

40 వేలకుపైన 50 వేలకు లోపు జనాభాలో వుండి శాశ్వతమైన సినిమా లేనప్పుడు లేదా ఒకటి రెండు శాశ్వతమైనవి రెండు టూరింగ్ సినిమాలకు అవకాశ మిస్తారు. మూడింటికి మించిన శాశ్వతమైన సినిమాలు వున్నప్పుడు టూరింగ్‌లకు అవకాశ మివ్వరు.

50 వేలకు పైన జనాభాలో ఒక శాశ్వతమైన సినిమా హాలువున్నా, అసలు అది లేకపోయినా మూడు టూరింగ్ సినిమాలకు అవకాశ మిస్తారు. రెండు శాశ్వతమైనవి వున్నప్పుడు రెండు టూరింగ్‌లకు అవకాశ మిస్తారు. మూడింటికి మించిన శాశ్వతమైన హాలులు వున్నప్పుడు టూరింగ్ సినిమాలకు అసలు అవకాశ మివ్వరు.

రాజమండ్రి, ఫిబ్రవరి 1—రాజమండ్రి జాంపేట హరిజన యువకులు ఇటీవల శ్రీ జాలా లక్ష్మీపతిగారి అధ్యక్షతను సమావేశమై ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్న కేంద్ర రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాంకు రాజమండ్రిలో ఘన స్వాగతమివ్వడానికి తీర్మానించారు.

సమావేశంలో శ్రీ మూట్నూరి కృష్ణారావుగా రువన్యసిస్తూ హరిజనులలోని అనైక్యతకు స్వస్తి జరగాలనీ, అంతాకలిసి జాతి అభ్యున్నతికి కృషి సలపాలనీ చెప్పారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శిగా నియమించబడినందుకు హర్షిస్తూ వారి స్థానే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ డి. సంజీవయ్య గారిని ఎన్నుకోవాలని కోరారు.



ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రసంగించడానికి ముందు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులతో కలిసి తీయించుకున్న చిత్రం. ఇందులో కార్యదర్శి శ్రీ రాయ్ హీరాలాల్ మోరియా, అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు, కార్యదర్శి శ్రీ యస్. సిద్ధారెడ్డి, శ్రీమతి లక్ష్మీ కాంతమ్మగార్లు మున్నగువారు కలరు

# శిస్తులు, తక్కావీ ఋణాలు

## మరికొన్ని ప్రాంతాలలో కూడా వసూళ్ల వాయిదాకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు

హైదరాబాద్, ఫిబ్రవరి 4—

అనావృష్టివల్ల దెబ్బతిన్న మరికొన్ని ప్రాంతాలలో భూమి శిస్తుల, తక్కావీ అప్పుల వసూళ్ళను ఒక సంవత్సరం వరకు వాయిదా వేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఈ ఉత్తరువు ప్రకారం అనావృష్టివల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో ఈ సంవత్సరం చెల్లించవలసిన భూమి శిస్తుల, వాటికి సంబంధించిన బకాయీల వసూళ్లు ఒక సంవత్సరంవరకు నిలిపివేయబడగలవు. అదేవిధంగా తక్కావీ అప్పుల వాయిదాల, వాటికి సంబంధించిన బకాయీల వసూళ్లు కూడా ఒక ఏడాది వరకు వాయిదా వేయబడగలవు. ఈ ఉత్తరువు దిగువ ప్రాంతాలకు వర్తించగలదు:—

అనంతపురం జిల్లా:—తాడిపత్రి తాలూకాలోని పుట్లూరు, ఎల్లనూరు ఫిర్కాలు; కదిరి తాలూకాలోని గుండేపల్లి ఫిర్కా; ధర్మవరం తాలూకాలోని తాడిమర్రి ఫిర్కా; అనంతపురం తాలూకాలోని నార్పల ఫిర్కా, కళ్యాణదుర్గ తాలూకాలోని బ్రహ్మసముద్రం ఫిర్కాలో గల కుందుర్పి, కంబదూరు, మరికొన్ని ప్రాంతాలు (వాటిని కలెక్టర్ నిర్ణయించగలరు) పెనుకొండ తాలూకాలోని కొట్టచెరువు ఫిర్కా.

నెల్లూరు జిల్లా:—పొదిలి తాలూకా.

కర్నూలు జిల్లా:—బనగానపల్లి సబ్—తాలూకాలోని తమ్మడపల్లి, రాళ్లకొత్తూరు, మిట్టపల్లి, నందవరం, ఎర్రగుడి, హుస్సేన్‌పురం, ఇల్లూరు కొత్తపల్లి, వండ్లపురం, ఐత్తూరు పాడు; కోయిలకుంట్ల తాలూకాలోని లింగాల, పెద కొప్పెర్ల, చిన కొప్పెర్ల, వల్లం పాడు.

గుంటూరు జిల్లా:—వినుకొండ తాలూకా; నరసరావుపేట తాలూకాలో దెబ్బతిన్న గ్రామాలు. (ఆ గ్రామాలను కలెక్టర్ నిర్ణయించగలరు.)

# భూమిశిస్తు సంస్కరణల కమిటీ

## ఫిబ్రవరి 8 వ తేదీనుంచి కర్నూలు జిల్లాలో విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 4— ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించిన భూమి శిస్తు సంస్కరణల కమిటీ వారు ఫిబ్రవరి 8 వ తేదీ నుంచి ఆరు రోజుల వరకు కర్నూలులో విచారణ జరుపుతారు.

కర్నూలు జిల్లాలో ప్రస్తుతం అమలులో వున్న భూమి శిస్తు విధానాలలో, నీటి తీరువ రేట్లలో చెయ్యదగు మార్పుల గురించి జిల్లా, స్థానిక అధికారుల పార్లమెంటు సభ్యుల, శాసన సభ్యుల, వ్యవసాయదారుల అభిప్రాయాలను ఆ కమిటీవారు స్వీకరిస్తారు. ఫిబ్రవరి 9 వ తేదీన వారు సుంకేశుల ఆనకట్టను, కర్నూలు—కడప కాల్వ ఆయకట్టు ప్రాంతాలను పరిశీలిస్తారు.

ఫిబ్రవరి 10 వ తేదీన కనల, దూబగుంట్ల, ఎర్రగుంట్ల, బత్తులూరు గ్రామాల రైతులను ఆ కమిటీవారు కలుసుకుంటారు. కర్నూలు—కడప కాల్వ ఆయకట్టు ప్రాంతంలో, నంద్యాల, మార్కాపురం డివిజన్‌లలోని మెట్ట ప్రాంతాలలోను రెవిన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ సమస్యలపై శాసన సభ్యుల విజ్ఞప్తులు స్వీకరింపబడగలవు. ఫిబ్రవరి 11 వ తేదీన ఈ కమిటీ వారు పత్యాల చెరువును సందర్శించి, ఉరవకల్లులో రైతులను కలుసుకుంటారు. ఆ తర్వాత ఆదోని పరిసర గ్రామాల రైతులను కూడా వారు కలుసుకుంటారు. ఫిబ్రవరి 12 వ తేదీన సిరుగుప్ప వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శిస్తారు. తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలోని ముఖ్య గ్రామాలను కూడా సందర్శిస్తారు. ఫిబ్రవరి 13 వ తేదీన ఎమ్మిగనూరు సందర్శిస్తారు. నలుగురు సభ్యులతో ఏర్పాటు చేయబడిన ఈ కమిటీకి రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ కె. ఎస్. అనంతరామన్‌గారు చెయిర్మన్‌గా వున్నారు.

# కడపజిల్లాలో గవర్నర్ పర్యటన

## ఫిబ్రవరి 7 నుంచి 10 వరకు

కడప, ఫిబ్రవరి 3—ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ తన సతీమణితో కడప జిల్లాలో నాలుగు రోజులు దిగువ కార్యక్రమం ప్రకారం పర్యటించ గలరు:

ఫిబ్రవరి నెల 7 వ తేదీ మధ్యాహ్నం మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్‌నుంచి కడప చేరుకుంటారు. జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటులతో సంప్రతించిన మీదట పత్రికా ప్రతినిధులను సకలుసుకొని మాట్లాడుతారు. సాయంకాలం నాలుగు గంటలకు శ్రీ ముద్దుకృష్ణ థియేటరులో మునిసిపల్ కౌన్సిలర్లను, చెయిర్మన్‌ను, జిల్లా పంచాయితీ బోర్డు అధ్యక్షుల అసోసియేషన్ వారిని, ఇంకా ఇతర సంస్థల వారిని కలుసుకుంటారు. సాయంకాలం 9 గంటలకు ముసాఫిర్ బంగళాలో ఇతరులకు ఇంటర్వ్యూలు ఇస్తారు.

8 వ తేదీ:—ఉదయం ఎనిమిది గంటలకు ఒంటిమిట్టకు బయలుదేరి వెళ్లి శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం దర్శించి, అక్కడి గ్రామస్థులను కలుసుకొని మంటపంపల్లెకు వెళ్లి అక్కడినుంచి అనంతరాజుపేటకు వచ్చి, పండ్ల పరిశోధనశాలకు వెళ్లి అక్కడి కార్యక్రమమును చూచుకొని, కోడూరుకు వెళి, అక్కడ ఫారెస్టు బంగళాలో మకాంచేసి, పంచాయితీబోర్డు మెంబర్లను, అధ్యక్షున్ని కలుసుకుంటారు. భోజనానంతరం విశ్రమిస్తారు.

సాయంకాలం మూడు గంటలకు బయలుదేరి కడపకు వచ్చి కడప బార్ అసోసియేషన్ వెళ్లి న్యాయవాదులను కలుసుకొంటారు. సాయంకాలం 6 గంటలకు ప్రభుత్వ కళాశాలకు వెళ్లి కళాశాల, హైస్కూళ్ల విద్యార్థి, విద్యార్థినులను ఉపాధ్యాయులను కలుసుకొని మాట్లాడుతారు.

9 వ తేదీ:—గవర్నరు తమ సతీమణి సమేతంగా నందిమండలంకు ఉదయం వెళ్లి స్త్రీజనాభ్యుదయ కేంద్రమును దర్శిస్తారు. తరువాత కడపకు వచ్చి రహంతుల్లా ముగ్గురాళ్ల ఫ్యాక్టరీని, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, శిక్షణ కేంద్రాలను దర్శిస్తారు.

సాయంకాలం ఇంటర్వ్యూల అనంతరం, రెడ్‌క్రాస్ సొసైటీ వారి నూతన భవనానికి ప్రారంభోత్సవం జరుపుతారు. కడప పట్టణంలో వుండే స్త్రీ జనాభ్యుదయ శాఖ కేంద్రాన్ని దర్శిస్తారు. తరువాత మునిసిపల్ హైస్కూలు ఆవరణలో పిల్లల ప్రోగ్రాములు, ర్యాలీలు, ఓపెన్ ఏర్ థియేటర్‌లో కల్చరల్ ప్రోగ్రాము చూస్తారు.

10 వ తేదీ:— చెన్నూరులో నూతనముగా పెన్నానదిపై నిర్మించిన వంతెనకు గవర్నర్ ప్రారంభోత్సవం జరుపుతారు.

## గవర్నర్ సతీమణి కార్యక్రమం

గవర్నర్ సతీమణి శ్రీమతి లలితా సచార్ గారు 7 వ తేదీ సాయంకాలం శిశు సంరక్షణ కేంద్రాన్ని అంబర్ చరఖా కార్యాలయాన్ని, ముస్లిం బీద విద్యార్థుల వసతి గృహాన్ని, అంధ విద్యార్థుల పాఠశాలను దర్శిస్తారు.

8 వ తేదీ ఉదయం ఒంటిమిట్టకు వెళ్లి శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం దర్శించి, అక్కడనుంచి మంటపంపల్లెకు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమములో పాల్గొని, అనంతరాజుపేట, కోడూరు గ్రామాలకు గవర్నరుగారితో కలిసి సాయంత్రానికితిరిగి కడపకు వచ్చి కడప ప్రభుత్వ ఆసుపత్రిని మహిళా సమాజమును స్త్రీ జనాభ్యుదయ శాఖ కేంద్రాన్ని, మహిళలను,గెజిటెడ్ ఆఫీసర్లను నారీమణులను కలుసుకుంటారు.

బొంబాయి రాష్ట్రంలోని సహకార సంఘాలు ఈ సంవత్సరం మార్చిలోగా విదేశాలకు ఉల్లిపాయలు ఎగుమతి చేయడానికి అదనపు కోటాలు మంజూరు చేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

వ్యవసాయ సంరక్షణకై నియమించబడిన బోర్డు ఫిబ్రవరి 14 నుంచి 16 వ తేదీ వరకు ఢిల్లీలో సమావేశమౌతుంది.

# కౌన్సిల్ వోటర్ల జాబితాలు

## ఉపాధ్యాయులవి, పట్టభద్రులవి శుక్రవారం ప్రచురణ

హైదరాబాద్, ఫిబ్రవరి 4—ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజక వర్గాల వోటర్ల ప్రాథమిక జాబితాలు ఫిబ్రవరి ఏడవ తేదీన ప్రచురిస్తున్నారు.

ఈ వోటర్ల జాబితాలలో పేర్లు చేర్పడానికి అర్హతలు కలిగినవారు, వానిని జేర్పించుకొనే అవకాశ మివ్వడానికి, చేర్పివున్న పేర్లను గురించి వున్న అభ్యంతరాలను తెలియజేయడానికి అనువుగా ఈ ప్రాథమిక జాబితాను యిప్పుడు ప్రచురిస్తున్నారు.

అభ్యంతరాలకు, చేర్పులకు సంబంధించిన అర్జీలు జిల్లా కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, హైదరాబాదు, సికిం దరాబాదు కార్పొరేషనుల కమిషనర్ల దగ్గర ఉచితంగా లభ్యం కాగలవు. వీనిని వ్యక్తిగతంగా గాని, ఏజెంట ద్వారాగాని, రిజిస్టరు పోస్టులో గాని రివైజింగు అధికారులకు ఫిబ్రవరి 28 వ తేదీలోగా పంపించాలి. అభ్యంతరాలు చెప్పేవారు, వోటర్ల జాబితాలో పేరున్నవారుగా వుండాలి కూడా.

ఒక జాబితానుంచి మరొక జాబితాకు తన పేరును మార్పు చేసుకొనదలుస్తున్నవారు, అందుకు సంబంధించిన అధికారికి ముందుగా తన పేరును ఫలానా జాబితాలో చేర్పడానికి అభ్యంతరాన్ని, ఆ తరువాత ఫలానా జాబితాలో తన పేరును చేర్చాలని కోరుతున్న అర్జీని విడిగా పెట్టుకోవలసి వుంటుంది.

జాబితాలో వున్న పేర్లలో తప్పులు, అంటే తండ్రిపేరు, భర్తపేరు, భార్యపేరు వగైరాలలోను, అక్షరాలలోను, ముద్రణలోను, తప్పులు వున్నప్పుడు ఆ విషయాన్ని లేఖద్వారా ఎలెక్టొరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరును తెలియజేస్తే సరిపోతుంది.

ఇలా వచ్చిన అర్జీలమీద తుది నిర్ణయాలు జరిగిన తరువాత సరియైన జాబితాను ముద్రింపజేసి, ప్రచురిస్తారు. అలా సవరణలతో ప్రచురించబడిన వోటర్ల జాబితా, ఆయా నియోజక వర్గాలకు వోటర్ల జాబితాగా వుంటుంది.

### విజయవాడ

స్థానిక కెమెరా క్లబ్ సర్వసభ్య సమావేశంలో దిగువ పేర్కొన్న సభ్యులతో కార్యవర్గం ఎన్నుకొనబడింది: శ్రీ ఎస్. ప్రసాదరావు, ప్రెసిడెంట్; శ్రీ పి. ఆర్. కృష్ణమూర్తి, వైస్—ప్రెసిడెంట్; శ్రీ వి. సీతారామ శాస్త్రి సెక్రటరీ. కమ్ ట్రెజరర్; శ్రీ ఆర్. సంపూర్ణం, జాయింట్ సెక్రటరీ; శ్రీయుతులు ఎస్. వి. సుబ్బారావు, ఎన్. జనార్దనరావు, ఎ. వి. ప్రసాద్, జి. రంగారావు, కె. యస్. మోహనా, జి. రామారావు, కె. శ్రీనివాసరావుగార్లు సభ్యులు.

(3 వ పేజీ తరువాయి)

లనే నెరవేరుస్తూ వుండేవారు. కొందరికి కొన్ని వేళలలో ధైర్యం లేకపోతుందని చెప్పడానికి విచారిస్తున్నాను. దాని ఫలితంగా పార్లమెంటులో ఆ వివరాలన్నీ తెలుపబడలేదు. ఇదంతా మంత్రికి తెలిసే జరిగింది. పటేల్‌పై ఆరోపణ సమర్థనీయంకాదు. పటేల్ సమర్థుడైన సెక్రటరీ, మంత్రి భావాలకు అనుగుణంగా నడుచుకొనేవాడు. ఈ విచారణ ఫలితాలు ముందు ముందు హెచ్చుగా వుండగలవు గనుక, ఈ విచారణలో ఎవరు కూడా పటేల్ లంచగొండి అని గాని, ముంద్రాతో మైత్రితో మెలిగాడని కాని, డబ్బు తీసుకున్నాడని గాని సూచింతలేపోవడం మనం మనస్సులో పెట్టుకోవాలి.

"మార్చి 9 వ తేదీన కార్పొరేషన్ జెస్సప్స్ తాలూకు 10 వేల షేర్లను కొన్నది. దీనిని పెట్టుబడుల కమిటీ ఆమోదించింది. ఇది బహిరంగంగా జరిగిన లావాదేవీ. జెస్సప్సుకు సంబంధించిన రెండవ లావాదేవీ కూడా, సరాసరి ముంద్రాతోనే జరిగింది. దీనిని కూడా పెట్టుబడుల కమిటీ ఆమోదించింది. సరాసరి సంప్రతింపులకు ఈ కమిటీ ప్రతికూలంగాలేదు. ఈ లావాదేవీని పెట్టుబడుల కమిటీ ఆమోదించి, ఆ కంపెనీ తాలూకు మరికొన్ని షేర్లను కొనడానికి కూడా అంగీకరించినప్పుడు పటేల్‌పై సందేహం కావలసిన అవసరం ఏమిటి?

ఛాగ్లా: ఈ లావాదేవీ జరిగిన పద్ధతిని కమిషన్ విమర్శిస్తున్నదంతే.

మున్షీ: పటేల్ తనను కార్పొరేషన్ చెయిర్మన్‌గా నియమించవలసిందని ఎన్నడూ కోరలేదే?

శ్రీ మున్షీ బుధవారంకూడ తనవాదం కొనసాగించాడు. ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి పక్షాన వాదించడానికి అనుమతికోరిన శ్రీ చౌదురికి అనుమతి యివ్వబడేట్టయితే, ఆయన కృష్ణమాచారి పక్షాన వాదిస్తాడు.

# 'ప్రభుత్వాన్ని ఆశ్రయించకుండా పురోగమించాలి'

## గ్రామరాజ్యాల మహాసభలో వివరణ

చాగలమర్రి, జనవరి 31—"గ్రామ రాజ్యాల స్థాపనకు కేవలం ప్రభుత్వం మీద ఆధారపడకుండా ప్రజలు తమకుతామై సంపత్తి, భూదానం, శ్రమ, బుద్ధి దానాల ద్వారా తోడ్పడి, దానం, ప్రతి భారత పౌరుడు శాంతి సైనికుడుగా తయారు కావాలి" అని చాగలమర్రిలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామరాజ్యాల మహాసభను ఆంధ్ర ప్రదేశ్ భూదాన ప్రచారకులు శ్రీ ప్రభాకర్‌జీ ప్రారంభిస్తూ ప్రబోధించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని గ్రామదానాల విషయమై చర్చించేందుకు ఈ మహాసభ ఇక్కడ ఏర్పాటుచేశారు. సభకు శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డిగారు అధ్యక్షత వహించారు. సభకు శ్రీయుతులు కనూ గాంధి, చెరుకువాడ నరసింహారావు, శాసన సభ్యులు శ్రీ పి. వెంకటసుబ్బయ్య, వేముల కూర్మయ్య, ఆంధ్ర ప్రదేశ్ హరిజన సేవక్ సంఘకార్యదర్శి శ్రీ వుప్పులూరు నరసింహారావు గార్లు ఇంకా తదితర ప్రతినిధులు పలు మూలలనుండి వచ్చారు.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారు స్వాగతం చెప్పారు.

అనంతరం శ్రీ ప్రభాకర్‌జీ ఉపన్యాసంలో ఇలా అన్నారు:—

"మనకు స్వరాజ్యం వచ్చింది కాని ప్రజలను సంపూర్ణంగా అన్ని విధాల ఎలాంటి సదుపాయాలు యింకా రాలేదు. కేవలం రాజకీయ స్వరాజ్యం వచ్చింది కాబట్టి ప్రజలు భారతీయులే గాక విశ్వ మానవులుగా తయారై భారత దేశంలో నూతన చైతన్యాన్ని కలిగించాలి. ప్రస్తుతం 'జై హింద్' నినాదాలు విడిచి "జై జగత్" నినాదాలతో విశ్వాసికంతా చాటాలి. చాలమంది గ్రామాల అభివృద్ధికి మిలిటరి, పోలీసుల సహకారం అవసరమని, ప్రభుత్వం వారి సహాయం చట్టాల ద్వారా అవసరమని తోచడం భావ్యం కాదు. కాని, ముఖ్యంగా ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు బ్రిటిషు పరిపాలనా పద్ధతులను విడనాడి, దేశాభిమానంతో విద్యార్థులకు నూతన చైతన్యాన్ని కలిగించేందుకు సర్వవిధాల సహకార మిస్తే దేశంలోని గ్రామాలంతా అభివృద్ధి చెందుతుంది."

తర్వాత కడపజిల్లా భూదాన ప్రధాన కార్యకర్త శ్రీ వి. వీరబ్రహ్మంగారు, తన జిల్లాలోని గ్రామదానాల అభివృద్ధిని గురించి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

గ్రామ స్వరాజ్యాల అభివృద్ధికి జాతీయ విస్తరణ ప్రణాళికల ద్వారా ప్రభుత్వం సహకారమిస్తున్నందులకు అభినందనాలు తెల్పారు.

# 'చదువుతోపాటు సౌశీల్యం ముఖ్యం'

## విద్యార్థుల క్రమశిక్షణలో తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి

రాజమండ్రి, ఫిబ్రవరి 1—స్థానిక ప్రభుత మోడల్ స్కూల్ వార్షికోత్సవ సభ జనవరి 27 తేదీన ట్రెయినింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. పున్నయ్యగారి అధ్యక్షతను జరిగింది.

ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రామకృష్ణయ్యర్ గారు వార్షిక నివేదిక సమర్పించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ విద్యా రంగంలో అభివృద్ధి యావత్తూ సెకండరీ విద్యాస్థాయిపైనే ఆధారపడి వుంటుందని అందువల్ల కేంద్రం కూడా ఈ విద్య పట్ల విశేష శ్రద్ధను చూపుతున్నదని చెప్పి విద్యార్థులు చదువుతోపాటు సౌశీల్యాన్ని, క్రమశిక్షణను అలవరచుకోవాలన్నారు. విద్యార్థుల తలిదండ్రులు ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కూడా ఆయన కోరారు.

వివిధ పోటీలలో గెలిచిన వారికి గవర్నమెంట్ గరల్సు స్కూలు సూపరింటెండెంట్ కుమారి కోమలవల్లిగారిచే బహుమతులు పంచిపెట్టబడ్డాయి.

ఈ ఉత్సవ సందర్భంలో వస్తు ప్రదర్శనం కూడా ఏర్పాటు చేయబడింది.

చెన్నపట్టణం, ఫిబ్రవరి 4—కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ పంచవర్ష ప్రణాళికా కార్యక్రమాలను గురించి వివరించే ఒక ప్రదర్శనాన్ని పుదుచ్చేరిలో ఏర్పాటు చేయ నిర్ణయించింది. ఈ ప్రదర్శనం యీ నెల 10 వ తేదీన ప్రారంభమౌతుంది.

(6 వ కాలం తరువాయి)

టాక్సు ఆఫీసరు సెలవు నుంచి రాగానే నల్లగొండలో ఆ పదవిని స్వీకరిస్తారు. అక్కడ వున్న శ్రీ సి. వి. ఎస్. ప్రకాశరావుగారు, వరంగల్లు డిప్యూటీ కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరుగా రివర్టు అయినారు.

శ్రీ జి. రామచంద్రయ్య చెట్టి, డిప్యూటీ కలెక్టరు సెలవు నుంచి తిరిగి రాగానే, అనంతపురంజిల్లా, కళ్యాణదుర్గంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా నియమించబడ్డారు. అక్కడ వున్న శ్రీ కె. కృష్ణస్వామిగారు ఫిబ్రవరి 8 వ తేదీన సర్వీసు నుంచి రిటైరు అవుతున్నారు.

శ్రీ ఆర్. శ్రీరామరెడ్డిగారు, కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరు సెలవు పూర్తికాగానే, హైదరాబాద్‌లో ఆ పదవిని స్వీకరిస్తారు. అక్కడ వున్న శ్రీ ఎస్. కృష్ణమూర్తిగారు నెల్లూరుకు, అక్కడ వున్న శ్రీ పి. నరసింహదాస్‌గారు శ్రీకాకుళంలో, శ్రీ పి. భీమరాజుగారు స్థానే నియమించబడ్డారు.

శ్రీ మీర్ లియాకత్ అలీఖాన్, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుకు జనవరి 30 నుంచి పది రోజులు సెలవు మంజూరు చేశారు.

ప్రభుత్వం తోటల శాఖ సూపరింటెండెంటు ఇకనుంచి భవనాల చీఫ్ ఇంజనీర్ కంట్రోలులో వుంటారు.

శ్రీ కె. ఎల్. బిస్నీ, శ్రీ ఎ. వి. నాగభూషణరావుగార్లు గుంటూరులో సెకండు క్లాసు మేజిస్ట్రేట్లుగా నియమితులైనారు.

# రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అడ్వర్‌టైజ్‌మెంట్లు

## ప్రతి ఏడాది వివరాలు ప్రకటించాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—ప్రభుత్వం అడ్వర్‌టైజ్‌మెంట్లు ప్రచురిస్తున్న పత్రికల వివరాలను, ఒక్కొక్క పత్రికకు ఎంతెంత డబ్బు చెల్లించింది వివరంగా ఏడాది కొకసారి ఒక జాబితాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించవలెనని అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ స్థాయీ సంఘం నేడు కోరింది.

ప్రభుత్వం అడ్వర్‌టైజ్‌మెంట్లను వివిధ పత్రికలకివ్వడంలో పక్షపాతం చూపబడుతున్నట్టు స్థాయీ సంఘానికి ఫిర్యాదులు వచ్చినందున ఇలా కోరుతున్నట్టు ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ ఏర్పడినప్పటినుంచి ఆ సంస్థ వ్యవహారాలలో అత్యంతాసక్తిని ప్రదర్శిస్తూ వచ్చిన శ్రీ నిర్మలఘోష్ హఠాన్మరణానికి సంతాపం వెల్లడిస్తూ మరొక తీర్మానం చేయబడింది.

మహాసభ అధ్యక్షుడు శ్రీ జె. నటరాజన్ ("ట్రిబ్యూన్"సంపాదకుడు)అధ్యక్షతన"హిందూస్థాన్ టైమ్స్" పత్రికా కార్యాలయంలో స్థాయీ సంఘ సమావేశం జరిగింది.

# ప్రావిడెంట్‌ఫండ్ చట్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—పబ్లిక్, ప్రయివేట్ రంగాలను కనీసం ఒక విషయంలోనైనా సమానంగా పరిగణించడానికి ప్రయత్నం జరుగుతున్నట్టు నేడు తెలిసింది.

1952 నాటి ప్రావిడెంట్ ఫండ్ చట్టంలో ప్రభుత్వానికి చెందిన సంస్థలకు, స్థానిక వ్యవహార పాలన శాఖకు చెందిన సంస్థలకు ఆ చట్టం వర్తించదని పేర్కొనబడింది.

ఇప్పుడు జాతీయం చేయబడిన సంస్థలను కూడా ప్రయివేట్ సంస్థలతో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించినంతవరకు సమానంగా వుంచడానికి గాను చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఈ సవరణ బిల్లు ప్రతిపాదించబడగలదు.

# ఉద్యోగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3—శ్రీ బి. ఆర్. సోమయాజులుగారు, ఎలక్ట్రిసిటీ, చీఫ్ ఇంజనీర్‌గా కంట్రాక్టు మీద అదే పదవిలో 8-12-57 నుంచి మరొక సంవత్సరం వుండాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

శ్రీ ఆర్. జగదీశ్వరరావు, బాయిలర్ల ఇన్స్పెక్టర్ కాకినాడ సెలవు నుంచి వస్తున్న శ్రీ సి. టి. శంకరన్ నాయర్‌గారికి అక్కడ అధికారాలు అప్పగించి, కర్నూలులో అదే పదవిలో 30 రోజుల సెలవుమీద వెడుతున్న శ్రీ కె. వి. నరసింహులు గార్ల స్థానే నియమించబడినారు.

ఈ క్రింది డిప్యూటీ కలెక్టర్ల వారి పేర్లకు ఎదురుగా ఉదహరించబడిన తేదీలలో, వయస్సు మీరిన (సూపరాన్యుయేషన్) కారణాన సర్వీసు నుంచి రిటైర్ కానున్నారు.

శ్రీ కె. కృష్ణస్వామి (10—2—1958), శ్రీ వి. వీరభద్రరావు (1—7—58) శ్రీ సి. సంగంబాబు (1—7—58) శ్రీ పి. సీతారామయ్య (1—7—58) శ్రీ కోటేశ్వరరావు (15—7—58) శ్రీ జి. రామచంద్రయ్య చెట్టి (15—7—58) శ్రీ డి. రామచంద్రరావు (24—9—58) శ్రీ జి. కృష్ణస్వామి అయ్యంగార్ (26—9—58) శ్రీ జి. ఎస్. రామమూర్తి (8—10—58) శ్రీ డి. కృష్ణమూర్తి (20—10—58) శ్రీ టి. రామమోహనరావు (19—11—58).

శ్రీ ఎస్. ఆర్. షి, అసిస్టెంటు కమాండెంటు, మైసూరు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రాగానే హైదరాబాద్‌లోని స్పెషల్ పోలీసు నాల్గవ దళం అసిస్టెంటు కమాండెంటుగా శ్రీ సయ్యద్ జాఫర్ రజ్వీ స్థానే నియమించబడినారు.

శ్రీయుం. ఎస్. హనుమంతరావు, (సహకార సంఘాలు డిప్యూటీ రిజిస్ట్రారు, వరంగల్లు)కు 1958 ఫిబ్రవరి 1 నుంచి 60 రోజులు సెలవు మంజూరు అయింది.

శ్రీ వి. అహ్మద్ హుస్సేన్, సెలవు పూర్తి కాగానే, మహబూబ్‌నగర్‌లో కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరుగా నియమించబడ్డారు. అక్కడ వున్న శ్రీ యం. సి. వి. సుబ్బారాయుడుగారు తాత్కాలికంగా కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరుగా ఒంగోలుకు మార్చబడ్డారు. అక్కడ వున్న శ్రీ ఎం. రామయ్యగారు అనంతపురం ట్రాన్స్‌ఫర్ అయినారు. అక్కడ వున్న శ్రీ ఎస్. కృష్ణమూర్తిగారు సెలవుమీద వెడుతున్నారు.

శ్రీ సర్దార్ ఆలీ అబ్బాసీ, కమ్మర్షియల్

(మిగతా 8 వ కాలంలో)


అజీర్ణము మరియు కడుపు నొప్పి రోగములకు

'గ్యాస్ట్రో పిల్' ఉపయోగించండి.

ఉబ్బసం, కడుపులో విషవాయువులు పుట్టడం, అజీర్ణం, అమ్లజని అధికమవడం, నొప్పి, కడుపులో వాతం అధికమవడం, ఉబ్బసంతో పూపిరి పీల్చుకోలేక పోవడం, కడుపు పొంగడం, గుండె నొప్పి, ఆయాసం, భోజనానంతరం కడుపు ఉబ్బడం, ఆకలికాకపోవడం, మలబద్ధం నాశనమై ఇలాంటి అనేక రోగములకు గ్యాస్ట్రోపిల్ ఎంతో ఉపయోగకరమైనది. ఒకసారి సేవించినచో లివర్ మరియు ప్రేగులు ఎంత వికారంగా వున్నా వెంటనే మాయమగును. జీర్ణకోశం స్వచ్ఛమై ఎక్కువ ఆకలి పుట్టించును. 50 మాత్రలు గల చిన్న సీసా రు. 3/—. 100 మాత్రలు గల పెద్ద సీసా రు. 5/— తపాలా ఖర్చులు ప్రత్యేకం.

దయచేసి జాబులు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి.

మధుసూదన అండ్ కంపెనీ, P. B. 91, జామనగర్, (సౌరాష్ట్ర)

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్సు

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

• ఎయిర్ కండిషన్ గదులు • దివ్యమైన పిండులు • సరసమైన చార్జీలు

ఫోన్: 84170 లేదా 84178

ఆంధ్రప్రభ 12-2-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

ఎక్కడికి వెళ్లాడో తండ్రి తనకు తెలియదు. అమ్మను అడిగినా చెప్పనంటుంది. ఉన్న చిన్నాన్న పగవాడై కూచున్నాడు. అతి విషాదకరమైన పరిస్థితిలో అడుగు పెట్టిన పసివాని జీవితంలో ఎన్ని సుడి గుండాలు!

హృదయాలు జలదరించే సన్నివేశాలతో కన్నీటిని తెప్పించే పెద్ద కథ...

రాం బాబు

క్రొత్త సీరియల్: అనుబంధాలు

ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు విజ్ఞాన కిరణాలను ప్రసరించే క్రొత్త శీర్షిక...

రమణాశ్రమ లేఖలు: కర్మా - కర్మ

ఆరు రసవత్తరమైన కథానికలు:

కర్మా—సంధ్యా; "అంబా"; ఆత్మీయత; కాలంగి; విజిటర్ గణేశం; దాంపత్యం

ఏలా ఏలా ఏలేలా?—కవిత

ప్రమదావనం:

హింస—వ్యాసం

బాలప్రభ:

రహస్యం—గేయం; అసహాయ శూరులు—పెద్ద కథ; వీలి నక్క; గొర్రె దాటు—కథలు

చిత్రప్రభ:

తారల సొంత చిత్రాలు—వ్యాసం

మామూలు శీర్షికలన్నీ

తెలుపు—నలుపు

64 పేజీలు వెల: 25 నయాపైసలు

# ఒక్క నెలలో తొమ్మిదిసార్లు అగ్ని ప్రమాదం

## కడపపట్టణం సరిహద్దు గ్రామాలలో

కడప, ఫిబ్రవరి 3—1958 వ సంవత్సరం జనవరినెలలో కడప పట్టణం, సరిహద్దు గ్రామాలలో తొమ్మిది పర్యాయాలు అగ్నిప్రమాదం సంభవించింది. సుమారు 14,000 రూపాయలవరకు నష్టం సంభవించింది. ముఖ్యంగా మోదీన్‌సాబుపల్లె అను గ్రామంలో వుండే సుమారు 200 కొట్టములు పూర్తిగా కాలిపోయినవి. ఆ సమయంలో ఆ గ్రామంలో నీరు లేకపోతే కపిలె కట్టించి, కడప ఫైర్ సర్వీసువారు పోరాడి ప్రాణాపాయం లేకుండా కాపాడారు.

యర్రముక్కపల్లె, నబికోట, రాచిన్నాయపల్లె, చిన్నమాచుపల్లె, కడప పట్టణంలో పూరి కొట్టాలు తగులబడి పొయ్యాయి. కొన్ని ప్రదేశాలలో గడ్డి వాములు కాలిపోయాయి. అగ్ని ప్రమాదం వార్త అందీ అందకముందే, కడప అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసరు శ్రీ పి. వి. సుబ్బారావుగారు, స్టేషన్ ఆఫీసరు శ్రీ పి. అబ్దుల్ రవూఫ్‌గారు, తన సిబ్బందితో యెక్కడికి పడితే అక్కడికి వెళ్లి అగ్ని ప్రమాదాలను ధైర్యంతో ఎదుర్కొంటూ ప్రజల ప్రశంసలను పొందుతున్నారు. ముఖ్యంగా మోదీన్‌సాబు పల్లెగ్రామం పూర్తిగా తగులబడి పోతూవుండగా, నీరే చిక్కకుండా వున్న పరిస్థితులలో కూడా, అనుకున్నట్టు కపిలె కట్టించి మంటలు నార్పుతూ, ప్రాణాపాయమును ఏమాత్రం కూడా లేకుండా కాపాడడం గమనార్హం. (మ.వి)

# వరంగల్లులో ఇంజనీరింగ్ కాలేజి

## ప్రతిపాదనపై త్వరలో ప్రాంతీయ సంఘం పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 14—అఖిల భారత సాంకేతిక విద్యా సంఘానికి చెందిన దక్షిణ ప్రాంతీయ సంఘంవారు మద్రాసులో ఫిబ్రవరి 18 వ తేదీన సమావేశమైనప్పుడు వరంగల్లులో ఇంజనీరింగ్ కాలేజీని ప్రారంభించే సమస్యగురించి పరిశీలించగలరని భావింపబడుతున్నది.

వరంగల్లులో ఇంజనీరింగ్ కాలేజీ ప్రారంభింపబడినప్పుడు దానిని ఉస్మానియా యూనివర్శిటీ నిర్వహించగలదు. మొత్తం 120 మంది విద్యార్థులు ఆ కాలేజీలో ప్రవేశించడానికి తగు సౌకర్యాలు కల్పింపబడగలవు.

## మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు

హైదరాబాద్, ఫిబ్రవరి 4—విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు ఫిబ్రవరి 8 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి విజయవాడ మీదుగా మంగళగిరి వెళ్ళి, తిరిగి 11 వ తేదీన హైదరాబాద్ వస్తారు.

ఉభయ గోదావరిజిల్లాల రైతు సంఘ మహాసభ ఫిబ్రవరి 8,9 తారీఖులలో రాజమండ్రిలో శ్రీ నాగవరపు బుచ్చి అబ్బాయి గారి సత్రం మేడమీద జరుగుతుంది. మొదటిరోజు మధ్యాహ్నం 1 గంటకు, మరునాడు ఉదయం, సాయంత్రం జరుగుతుంది.



పాలకొల్లు వాణిజ్య మండలి వార్షికోత్సవం జరిగిన సందర్భంలో తీసిన ఫొటో. కుమారి మోతే వేదకుమారి (యం. పి.) ఎం. ఎ., శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (యం. యల్. ఎ.) గార్లు కూడా యిందు కలరు

# ప్రభుత్వం కల్పించే అవకాశాలతో పంచాయతీల ఆదాయం పెంపు

## పశ్చిమ గోదావరిజిల్లా పంచాయతీ అధ్యక్షుల మహాసభలో మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి సూచన

### గ్రామాల అవసరాలు తీర్చడానికి గ్రామస్థుల సహాయం పొందాలని సలహా

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 2—

గ్రామాలలోని ప్రత్యేక అవసరాలను గమనించి వాటిని ప్రజల సహకారంతో తీర్చడానికి పంచాయతీలు కృషి చెయ్యాలి. పంచాయతీలు తమ ఆదాయం వృద్ధి చేసుకొనడానికి ప్రభుత్వం కొన్ని అవకాశాలు కల్పించగలదు" అని స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు పశ్చిమ గోదావరిజిల్లా పంచాయతీ అధ్యక్షుల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

మంత్రి తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు :— "పంచాయతీల ప్రశక్తి ఎత్తగానే పంచాయతీలు సక్రమంగా పనిచెయ్యడంలో, గ్రాంటులన్నీ ప్రజా సౌకర్యముల నిమిత్తం సద్వినియోగం చెయ్యడంలో మీ పశ్చిమ గోదావరి జిల్లాయే ప్రథమ స్థానం ఆక్రమించిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను. ఆరు లక్షలు గ్రాంటు రూపంలో యిస్తే అందులో 4 లక్షలు పశ్చిమ గోదావరి వారే తీసుకొనేవారు. ఉత్సాహంతో పని చేసేవారికే ప్రోత్సాహ మివ్వాలని మా ఆశయం కూడా. జిల్లా పంచాయతీ ఆఫీసరు తమ నివేదికలో పంచాయతీనల ఆదాయం, 30 లక్షలు సక్రమంగా, నలక్షణంగా వినియోగింపబడినట్లు తెలిపినారు."

సభకు అధ్యక్షత వహించడానికి వచ్చిన అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు మహర్షి సాంబమూర్తిగారి అస్తమయం వార్త వినగానే కాకినాడ వెళ్ళిపోవుటచే జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడుగారు సభకు అధ్యక్షత వహించారు. సభకు స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ వి. రాఘవరెడ్డి, జిల్లాలోని, జిల్లా అవతల నుండు పంచాయతీ ఆఫీసర్లు, పంచాయితీ అధ్యక్షులు, స్త్రీ ప్రతినిధులు హాజరయ్యారు. సభకు స్థానిక హైస్కూలు భవనములో ఏర్పాటుగావింపబడినది.

### స్వాగతోపన్యాసం

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వల్లభనేని రామారావుగారు డెలిగేట్లకు స్వాగత మిస్తూ ఇలా అన్నారు :

"పంచాయతీలకు గల యిక్కట్లు చాలా గలవు. వాటిని నేడు మేము ఉద్ఘాటించ దలచ లేదు. మాకు గల యిబ్బందులను మంత్రివర్యులే స్వయముగా గ్రహించి నివారణకు కృషి సలుపుచుండ మేము వేరుగ ఇక్కడ ప్రస్తావించ నవసరము లేదు. పుంతలు, పోరంబోకులు, పరివర్తన, చేపల పాటలు సెస్సులు సకాలములో జమకట్టుట పంచాయతీల ఉపయోగం నిమిత్తం ప్రతికను నిర్వహించుట, ఫారములు, పుస్తకములు సకాలములో సప్లయి జరుగుట మొదలగు పంచాయతీ ఇబ్బందులపట్ల ప్రభుత్వం వారు అనుకూలమైన ఆర్డర్లు యిచ్చుటకు ప్రయత్నించుచున్నట్లు తెలుసుకుని ఆనందించుచున్నాము. ఆర్థిక లోపముచే కటకట పడుచున్న పంచాయతీల దుస్థితి వర్ణనాతీతము. కాని నేడు ప్రభుత్వమునకు గల ఆర్థిక చిక్కులలో మేము మా ఇబ్బందులను జతపరచ లేదు. ముఖ్యముగా మేము కోరునది మా అధ్యక్షులకు, మా శాఖోద్యోగులకు పరపతి, గౌరవము కోరుచున్నాము. ఇతర శాఖల ఉద్యోగులకు గల సదుపాయములు మా ఉద్యోగులకు లేక నిరుత్సాహము కలిగి వున్నారు. అతి ముఖ్యమైన కార్యములు మే మొనర్చినను మా సేవ సరిగా గుర్తించబడుట లేదు.

"ప్లానింగ్ శాఖలో మాకు సన్నిహిత సంబంధములు కలిగించు పథకములు ఏర్పాటు చేయవలెను. మేము కొనియాడ దలచిన ముఖ్య విషయ మేమనగా, ప్రభుత్వంవారు జిల్లాబోర్డులను రద్దుపరచి వాటి విధులను పంచాయతీ సమితులకు సంక్రమింపజేయుటకు తీసుకున్న చర్య. మెహతా కమిటీ వారి సిఫార్సు ప్రకారం అధికారముల వికేంద్రీకరణ మార్గములకు ప్రథమ ప్రయత్నము మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిదే నని చెప్పుటకు గర్వించుచున్నాము.

జిల్లా పంచాయతీ ఆఫీసరుగారు నివేదిక సమర్పించారు.

శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు తమ ప్రారంభోపన్యాసంలో యింకా యిలా అన్నారు :—

"స్థానికసంస్థల విషయంలో యితర రాష్ట్రాలతోపోల్చిచూస్తే మన రాష్ట్రమే ముందడుగు వేసిందని చెప్పక తప్పదు. కొత్త పంచాయతీ చట్టం ఈ పంచాయతీల కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికే నిర్మాణం గావింపబడినది. కార్యరూపంలో కొన్ని ప్రతిబంధకాలు తప్పడం లేదు. వ్యవసాయం, పశు సంరక్షణ, విద్య, ఆరోగ్యాది అనేక రంగాలలో మనం త్వరితంగా అభ్యుదయం సాధించడానికి యింత పెద్ద జిల్లాలో ఒక్క పంచాయతీ మాత్రమే పనిచేయగలదా అను సందేహం కలిగినది. కమ్యూనిటీ ప్రాజెక్టుల పనులు చూచిన తర్వాత వికేంద్రీకరణ సిద్ధాంతం అమలుపరచదలచింది. కాశ్మీర్‌లో కూడా స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రులు సమావేశమై బ్లాకు డెవలప్‌మెంటు సంస్థలు నిర్వహించాలని తీర్మానించారు. అది తప్ప వేరే మార్గం లేదు. గ్రామాలలో ఒక స్కూలు, ఒక రోడ్డు వగైరాలవల్ల పంచాయతీ కార్యక్రమం పూర్తి కాదు. అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలి.

"మైనర్ ఇరిగేషన్, అడవులవగైరా కంట్రాక్టు పాటల విషయంలో కంట్రాక్టు మొత్తంతో నిమిత్తం లేకుండా వీ పంచాయతీ చేయుటకు సంసిద్ధమైతే దానికి యివ్వాలని నా అభిప్రాయం. దీనివల్ల రెవిన్యూకు యిబ్బంది కలుగవచ్చు కాని చెరువులు, చేపల పాటలు మొదలైన వాని ద్వారా కొంత ఆదాయం మీరు సంపాదించాలి. అడవులకు పర్మిట్లు కూడా కొంతవరకు పంచాయతీలకే యిస్తాము. ప్రింటింగు విషయంలో ఫిర్యాదు వస్తున్నవి. అవి జిల్లాలోనే అచ్చు వేయించి ఆ యిబ్బంది లేకుండా చేస్తాము. మీకులన్ని విషయములు తెలియుటకు పంచాయతీ జర్నలును ఒకటి నడుపుతాము. క్రొత్త పంచాయతీచట్టం త్వరలో అమలు పరచుటకు కొంత యిబ్బందనిపిస్తోంది."

"పంచాయతీలలోని పనులకు ప్రజలే సర్వ స్వతంత్రులు. ప్రభుత్వం సలహా యివ్వునే గాని యితర జోక్యము పెట్టుకొనదు. ప్రజలెన్నుకొన్న అధ్యక్షుని ద్వారా వారి కార్యక్రమములు స్వతంత్రంగా సాగించుకొనవచ్చును. క్రొత్తగా జిల్లాబోర్డు పనులు కూడా పంచాయతీలకే సంక్రమిస్తుంది. గ్రామ ప్రజలు, పెద్దలు కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరుపుకొనేదరనే ఉద్దేశంతోనే యీ పద్ధతి అమలుపరుస్తున్నాము. మీ పనులకు ప్రభుత్వం నుండి మెప్పు లేదన్నారు. మీరు స్థిర బుద్ధితో పనిచేస్తే, ప్రభుత్వ మేమిటి ఎవరు వడితే వారే మెచు కొంటారు. అట్లు చేయు బాధ్యత మాత్రము మీదే.

"ఈ రోజులు పంచాయతీలకు చాలా మంచివని తెలుసుకోండి. పండిట్ నెహ్రూ మొదలు ప్రతి చిన్న నాయకుని వరకు నేడు పంచాయతీలు తప్ప దిక్కు లేదని ఘోషిస్తున్నారు. మీకు బ్లాకుల నిర్మాణం నిమిత్తం 13 లక్షలు యిస్తారు. ఇతర చోట్లది కలిపి 19 లక్షల వరకు కేటాయింపబడుతోంది. 50 గ్రామాలలో చక్కగా పని సాగించడానికి కది సరిపోతుంది. కాని, ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థికంగా చిక్కులలో వుంది. ఎల్లరికీ పొదుపు ఉద్యమం సంగతి తెలిసియే వుంటుంది. అది వ్యక్తిగతంగానే కాక, దేశానికే లాభదాయకం. ఎవరికి వారు ఏమి పొదుపు చేయుచున్నారో ఆలోచించండి. గ్రామాలలో మంచి పనులకు డబ్బు లేదంటారా ? ఆలోచిస్తే ఎన్ని స్వంత పనులకు డబ్బు ఖర్చవడం లేదు. గ్రామ పెద్దలు తలుచుకొంటే డబ్బుకు కొదువా? మీ పంచాయతీ ప్రాతిపదికగా డిపాజిట్ల ద్వారా ఎక్కువ ధనం సేకరించవచ్చు. దీనివల్ల గ్రామానికి, దేశానికి సాయం చేసినవారే గాక $5\frac{1}{2}$% వడ్డీ కూడా వస్తుంది. దీనిని వెంటనే అన్ని పంచాయతీలు అమలు పరచవలని నా విజ్ఞప్తి. దేశంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సక్రమంగా అమలు జరగాలంటే ప్రజలు హృదయపూర్వకంగా అన్ని విధాలా సహకరించాలి. యుద్ధంవల్ల శిథిలమై పోయిన జర్మనీ దేశంకూడా నేడు తిరిగి పునర్నిర్మింపబడి ఎత్తి వివిధ దేశాలతో వ్యాపారం చేస్తున్నది. మన ప్రణాళికలు కూడా జయప్రదమవడానికి సాయపడండి.

"18,000 పంచాయతీ లున్నవి. ఎంత తక్కువ యిచ్చినా అన్నింటికి కలిపితే ప్రభుత్వానికి మితిమీరిన ఖర్చు అవుతుంది. ఇవును పూర్తిగా ప్రభుత్వంపై ఆధారపడక, మీరు సంఘీభావంలో వాతావరణానికి అనుకూలంగా కార్యకలాపాలు సాగించుకోవాలి. పంచాయతీలలో తగాదాలు సమసిపోవాలంటే మెజారిటీ పార్టీ సహకారం సాధించడానికి తెలివి తేటలతో వ్యవహరించాలి. ఈ విషయాలు అధ్యక్షులుగా వచ్చిన ఎల్లరూ తప్పక పాటిస్తారని నమ్ముతున్నాం. అధికారులు కూడా అధికారుల ననుకొనక అధ్యక్షులతో సహకరించాలి. ఉభయులు సంప్రదించుకొని వివిధ సమస్యలు తొలగించాలి. గ్రామస్థులతో వ్యవహరించేటప్పుడు కేవలం అధికారాలు చెల్లను. పశ్చిమగోదావరిజిల్లా యిదివరలో సంపాదించిన మంచి పేరుకు నాలుగు రెట్లు యింకా పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదిస్తున్నాను."

సభాధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడుగారు (పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు)ఎం. ఎల్. ఎ) ముందుగా మహాత్యాగి, మహర్షి బులుసు సాంబమూర్తి అస్తమయానికి సంతాపం ప్రకటించారు. ఇప్పుడు మన పంచాయతీలలో వున్నవి ఏమి మార్చవలెనో, ఏమి చేర్చవలెనో మంత్రి వచ్చిన ఈ సమయంలో చర్చించి నిర్ణయించా లన్నారు. గ్రామ ప్రజలలో పార్టీ సంబంధం లేకుండా గ్రామ రాజ్యం ఏర్పడేలాగు గ్రామ పంచాయతీలు పటిష్టం చేయుటకు ప్రభుత్వం పూనుకోవా లన్నారు. ఇక్కడి ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడేవారు గావున పరిశ్రమలపై ఆధారపడే పంచాయతీలను ఏర్పాటు చేయాలె వన్నారు. 150 కోట్ల తిండిగింజలు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన దుస్థితి పట్టినందుకు విచారిస్తూ, త్వరలో అందరకు అనుకూలమైన భూ సంస్కరణలు అమలు పరచా లన్నారు. ప్రతివారు యీ సంస్కరణల విషయంలో తమ వోటును సద్వినియోగం చేయా లన్నారు.

### అధికారులతో సహకారం

మంత్రి ప్రారంభోపన్యాసానంతరం లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి. రాఘవరెడ్డిగారు మాటాడుతూ ఈ జిల్లాలో పంచాయతీ పరిపాలన ఎల్లరి మన్ననలకు పాత్ర మవడాన్ని ప్రశంసించి ఇలా చెప్పారు :—

"4 సంవత్సరముల పంచాయతీ పరిపాలనలో యింతటి మార్పు వస్తుందని నేను వూహించ లేదు. నిజంగా వీటి అభివృద్ధికి పంచాయతీలలోని ప్రజల, పంచాయతీ అధ్యక్షుల శ్రద్ధ, పట్టుదలయే కారణమని చెప్పక తప్పదు. ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులు ఎప్పుడో చెప్పినట్లు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పంచాయితీలకు అన్ని అధికారాలు యివ్వబడగలవు. ఈ ప్రణాళికల ద్వారా 'రామ రాజ్యం' ఆకాంక్షిస్తున్నాము. ఇది సాధించడానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక నమ్మకమైన ఏజంటు వుండాలి. రెండు మూడు సంవత్సరాల నుండి పంచాయతీలకు అధికారా లివ్వాలని చెప్పబడుతోంది. ఈ సభలలో ముఖ్యంగా ఆ విషయంలో వివిధాభిప్రాయాలు చర్చించబడాలి. జీతం పుచ్చుకొనే అధికారులు, ప్రజా నాయకులు, ప్రజా ప్రతినిధులైన మీరు కలిసి పనిచేసిన పనులు సక్రమంగా జరుగుతుందనే నా ఉద్దేశం.

"ప్రజా నాయకులు కొత్త ఎన్నికల నాటికి చేస్తున్న పనులు చేయకపోతే, వారి మర్యాదలు ప్రజలు దక్కనీయరు. జీతం పుచ్చుకొనే మేము తప్పు చేస్తే ప్రభుత్వం శిక్షిస్తుంది. అందుచేత ఎలరూ నిష్కల్మషంగా కృషిచేసి అన్ని పనులు కొనసాగించుకొంటారని ఆశిస్తున్నాను. పంచాయతీ ప్రభుత్వంలో సెస్సులు అదిగా గల విషయాలలో చిక్కులున్న మాట నిజమే. కాని, గడ్డిపాటలు, చెరువు పాటలు లాంటి వానిలో మీకు అనుకూలమైన వుత్తర్వులు వస్తవి. మీరు కూడా లోపాయికారీగా పాడటంవంటి తప్పులు చేయవద్దని నా సలహా. అట్టి తప్పులు చేస్తే మీ కిక ఉపకృతి వుండదని ఐ. జి. గా గాక మీలో ఒకడుగా సలహా యిస్తున్నాను. ఏవో ఫిర్యాదులు చేయడానికి తప్పులు పంచాయతీ ఆఫీసర్లలోను, ప్రభుత్వం లోను, సిబ్బోను కూడా వుండవచ్చును. అట్టివి మామూలే.

"నేనుమూలాఫీసర్లకు ఎన్నిసార్లు సలహోయిచ్చినా మీకు తెలుగులో లేఖలు వ్రాయరు. కాని, కొత్తగా పెట్టుచున్న పంచాయతీ పత్రికలో, ఫిలిం ఇండియాలో వలె మీ ప్రశ్నావళి ప్రచురింపబడును. కాబట్టి మీ సందేహములు తీర్చుకొనవచ్చును. మీరు ప్రతి చిన్న విషయం సరాసరి నాకుగాని, మంత్రికి గాని వ్రాయుట సమంజసం కాదు. మీరు మీ డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్ ద్వారా మీ పనులు నెరవేర్చుకోవాలి. ఆయన అవసరమైతే నాకు వ్రాస్తారు. నేను అవసరమైతే ప్రభుత్వానికి తెలిపెదను.

"మీ గ్రామంలో ఏ పనులు ముఖ్యమో గ్రామస్థులు చర్చించుకొని, పరస్పర సహకారంతో ఒక్కొక్కపని ఒక్కొక్క సంవత్సరంలో చేయుట చాలా మంచిది. మీకు అవసరమైన స్కూళ్ళు, హాస్పిటల్సు, వగైరా పెట్టుకొనవలసిందని మేము వచ్చి హెచ్చరించవలెనా? మీ అవసరం మీరే గుర్తించి మాకు కూడా తెలిపితే అది వెంటనే నెరవేరుతుంది. విద్యుచ్ఛ్, ప్రాజెక్టుల వంటి పెద్ద పనులు మాపై వదలండి. మీ పనులు మీరు చేసుకొనునప్పుడు ప్రభుత్వం డబ్బు యివ్వలేదనే బాధ వద్దు. ప్రభుత్వం ఎక్కువగా యివ్వకపోయినా కొంతయైనా యివ్వకపోదు. ఈ విషయం గుర్తించిన నాడు, ప్రభుత్వం—ప్రజలు కలిసి పనులు చేసిననాడు, సర్వము సుకరమే."

స్త్రీ ప్రతినిధుల వంక చూసి ఆయన ఇలా అన్నారు :—

"పురుషులు యింకనైనా స్త్రీలను చూచి జాగ్రత్త వహించండి. అన్ని రంగములలోను వారు పున్నతి పొందుచున్నారు. అట్టివారు మీకు సహకరించుచుండగా మీ పనులు తప్పక జరిగి తీరుతవి. అనవసరపు కలహములకు ఏడమివ్వకండి. రెండు చేతులుకలిసినగాని చప్పుడు గాదు."

అనంతరం పశ్చిమ గోదావరిజిల్లా సంచాయతీ సంఘాధ్యక్షుడు అయ్యగారి సుబ్బారావుగారు మాట్లాడుచూ, పంచాయతీ సంఘాలవల్ల ఫలానా సొమ్ము వసూలు అగునని ప్రభుత్వానికి యింకా నమ్మకం కలుగలేదని, అటు వారికి కలగనిదే మన కెందుకని వీరి అభిప్రాయమని చెప్పుచూ సంఘమును గౌరవ పురస్సరంగా గుర్తించి, నమ్మక ముంచి అప్పగించిననాడు, కోరిన ధనము తప్పక సేకరించగలమని వాగ్దానము చేయుచుంటిమని చెప్పారు. వివిధ సందేహముల విషయంలో నేడు మంత్రిగారు వాగ్దానాలు చేసివున్నారు గాన అవి కార్యరూపము చెందిన యిక చిక్కులే వుండవన్నారు.

శ్రీ ఆర్. వీరభద్రాచార్యులుగారు శ్రీ మంత్రికి నెహ్రూ పటము కర్రపై చెక్కుడు శిల్పమును బహూకరించారు. శ్రీయుతులు ఇందుకూరి సత్యనారాయణరాజు, భూపతిరాజు సుబ్బరాజు, మెండు నరసింహారావు గారు ఆదిగా గల ప్రముఖులు వుపన్యసించిన మీదట వివిధ నృత్య ప్రదర్శనల అనంతరం సభ ముగిసింది.

# ఆంధ్రలో అభివృద్ధి పథకాల పురోగతి

## నవంబర్‌లో జరిగిన కృషి

హైదరాబాద్, ఫిబ్రవరి 4— ఆంధ్ర ప్రాంతంలోని 31 కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకులలో గత సంవత్సరం నవంబర్ మాసంలో దాదాపు 2,238 ఎకరాలలో పండ్ల తోటలు, కూరగాయల తోటలు పెంచబడినవి.

గత ఏప్రిల్‌నుంచి నవంబర్‌వరకు నిర్వహింపబడిన కార్యక్రమాలను బట్టి చింతలపూడి, నూజివీడు బ్లాకులు ఉత్తమ కేంద్రాలుగా నిర్ణయింపబడినవి.

ఈ బ్లాకులలో 5,390 మణుగుల మేలిరకం విత్తనాలు, 75,544 మణుగుల రసాయనపు ఎరువులు సప్లయి చేయబడినవి. 13,239 వ్యవసాయ ప్రదర్శనాలు నిర్వహింపబడినవి.

5,808 ప్రదర్శన క్షేత్రాలు, 848 ఎకరాల విత్తన ఉత్పత్తి క్షేత్రాలు, 10,496 తోటలు ప్రారంభింపబడినవి.

21 మంచినీటి బావులు త్రవ్వబడినవి. 41 బావులు బాగు చేయబడినవి. పన్నెండు కొత్త పాఠశాలలు ప్రారంభింపబడినవి. 66 సాధారణ పాఠశాలలు బేసిక్ విద్యాసంస్థలుగా మార్చబడినవి. 1,995 హుండీపెట్టెలు పంచిపెట్టబడినవి. చిన్నమొత్తాల పొదుపు ఉద్యమం ద్వారా 1,22,801 రూపాయల సొమ్ము వసూలు చేయబడింది.

గత నవంబర్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలనుంచి విరాళాల రూపంలో 3,47,136 రూపాయలమేరకు సొమ్ము వసూలు చేయబడింది. ఈ బ్లాకులలో నవంబర్‌లో ప్రభుత్వం 9,40,272 రూపాయల సొమ్మును ఖర్చు చేసింది.

## రంపచోడవరం గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లయి

హైదరాబాద్, ఫిబ్రవరి 4—తూర్పు గోదావరి జిల్లాలోని రంపచోడవరం గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరింపజేసే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పథకం ప్రకారం ఆ గ్రామంలో 50,470 రూపాయల ఖర్చుతో డీసెల్ స్టేషన్ ఏర్పాటు చేయబడగలదు.

# తణుకులో పాలీటెక్నిక్ స్థాపనకు ఏర్పాట్లు

## శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌గారి భూరి విరాళం

హైదరాబాద్, ఫిబ్రవరి 4— పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకులో పాలీ టెక్నిక్‌ను ప్రారంభించడానికి రొక్కం రూపంలో, భూమి రూపంలో శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ గారు పది లక్షల రూపాయలమేరకు విరాళ మివ్వగలమని తెలిపారు.

ఈ పాలీటెక్నిక్‌కు కేంద్ర ప్రభుత్వం సహాయం లభించగలదని, ఈ సంవత్సరంలోనే ఈ సంస్థ ప్రారంభింపబడగలదని భావింపబడుతున్నది.

(8 వ కాలం తరువాయి)

నుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం.వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-45 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 ఎస్. ఎస్. మహదేవన్: గాత్రం; 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; 8-45 (స్థా. రి); మధ్యాహ్నం : 12-30 (రి); 1-0 ఫ్రీనంసార్ (ఉ); 1-45 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు — ప్రపంచం అంతా ఒక్కటే: కొత్తగా కనిపెట్టబడిన విషయాల ప్రభావము—ప్రసంగం; సంస్కృత పాఠము; 2-40 (రి); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు: సాయంత్రం: 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ – విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ–విజయవాడ వలె; 7-30 ఎస్. ఎస్. శెల్వపుళ్ళై అయ్యంగార్ 9-0 (ఆం. ఉ. వా); 9-30 (స్థా. రి); 9-50 గాంధీ చర్చ, 10-0 (స్థా. రి); 10-30 ప్రసార సమాప్తి.

# రేడియో

(ఫిబ్రవరి 7, శుక్రవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం; 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (స్థా. రి); 7-0 (తె. వా); 7-15 శిష్ట్లు సర్వశాస్త్రి: వయొలిన్; 7-40 గాంధీ చర్చ—భజనావలి; 8-0 (ఆం. హిం. వా) మధ్యాహ్నం: 1-0 (స్థా. రి); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వేణువు; నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వేణువు: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—సీతాటరేవు, ముచ్చటలు; గ్రామస్త్రీల వినోదాలు—ప్రసంగం; విలుకముగ్గులపాట; గ్రామపరిశ్రమలు: అల్లికలు, కుట్లు—ప్రసంగం; పిచ్చాపాటి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — రంగులరాట్నం; 7-30 ఎస్. ఎస్. శెల్వపుళ్ళై అయ్యంగార్ బెంగుళూరునుండి రిలే; 9-0 (ఆం. వా); 9-15 'పిరిబోణి' పచ్చిమిరియం ఆది అప్పయ్య వర్మ ము సాధారణముగాగొని రచించిన నాటిక; 9-30 (స్థా. రి); 9-50 (రి); 10-0 శిష్ట్లు సర్వశాస్త్రి: వయొలిన్; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-30 (స్థా. రి); మధ్యాహ్నం ; 1-30 (రి); 1-40 (హిం.వా); 1-50 (రి); 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; సాయంత్రం : 5-30 ఎ. వేణుగోపాలరెడ్డి : ముఖవీణ; 6-0 (రి); 6-15 చిట్టిబాబు: వీణ; 6-45 శారదా రాజభూషణం; 7-30 ఎస్. ఎస్. శెల్వపుళ్ళై అయ్యర్ (బెంగుళూరునుండి రిలే); 9-0 (స్థా. రి); 9-15 ఆకాశవాణి రికార్డులు; 9-30 (స్థా. రి), 9-50 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 (స్థా. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం, 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వేణువు: నిలయ విద్వాంసుడు (విజయవాడ

(మిగతా 2 వ కాలంలో)

# సంగ్రహ ప్రకటనలు

**కావలెను**

రు. 50 జీతంమీద నిప్పు పెట్టెల డిస్ట్రిబ్యూషన్‌కు డిపో మేనేజర్లు, సేల్స్‌మెన్ కావలెను. మీ అడ్రెసుతో పోస్టుకవరు పంపండి. జాబులు ఇంగ్లీషులో. Bharath Commercial Corporation, Tuticorin.

**టెండరు నోటిఫికేషన్**

విజయనగరం మునిసిపల్ ఆఫీసు

1958—59 లో దిగువవాటికి నిర్ణీత ఫారములలో టెండర్లు కోరబడుతున్నవి.

1. స్టేషనరీ సామానుల సప్లయి.
2. బండ్లకు వాహనములకు లైసెన్సు నంబరు ప్లేట్లు.
3. ప్రింటింగ్ అండ్ బైండింగు పని.

టెండర్లు 25—2—58 సా. 4 గం. వరకు తీసుకొనబడును. ఒక్కొక్క ఐటుముకు ఒక్కొక్క టెండరు ఫారముకు రు. 1/— చెల్లించవలెను. 1, 2 ఐటుములకు రు. 50 లున్ను, 3 వ ఐటుముకు రు. 25 లున్ను డిపాజిటు చేయవలెను. మిగతా వివరములు ఆఫీసు వేళలలో ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

(సం) సి.వి. సుబ్బయ్యచౌదరి, కమీషనరు.

**నోటిఫికేషన్**

తాడిపత్రి మునిసిపాలిటీ

1958—59 సంవత్సరమునకు గాను, శనివారపు మార్కెట్టు, దిన కూరగాయల మార్కెట్టు, మరియు రోడు మార్జినులలో రుసుములు వసూలుచేసుకొనే హక్కున్ను, జంతువధశాల, బస్‌స్టాండ్, కార్టుస్టాండు, న్యూల్పీజా, మాంసపు మార్కెట్లు వగైరాలలో రుసుములు వసూలు చేసుకొనే హక్కున్ను శ్రీ కమీషనరు గారిచే గాని, లేక వారిచే అధికారముపొందిన వారిచే గాని 25—2—1958 మంగళవారం ఉదయం 9 గంటలకు తాడిపత్రి మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును. మిగిలిన వివరములు మునిసిపల్ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

(సం) యం. యస్. వరప్రసాదరావు, కమీషనరు, తాడిపత్రి మునిసిపాలిటీ.

**ప్రకటన**

వివిధ బ్రాండుల మేలురకం ఇంటికప్పు పెంకులు, పెన్నులు,సీలింగ్స్ వగైరాకు మమ్మునంప్రదించండి,

T. J. AUGUSTINE, Angamally, P.O., (Kerala State).

రేపల్లెతాలూకా బలుసులపాలెం వాస్తవ్యులు బలుసులపాలెం వెంకటేశ్వరరావుగారివల్ల యిన్స్ట్రక్షన్లు పొంది అడ్వొకేటు శ్రీ సి. హెచ్. సుబ్బారావు తెలియజేయునది.

నా క్లయింటు జనక తండ్రి బలుసులపాలెం వెంకటసుబ్బారావుగారు 16—1—58 న చనిపోయినాడనిన్నీ, ఆయనకు నా క్లయింటు ఏక కుమారుడనీ, తాను అన్యగ్రామాదులలో వుంటున్నందువల్ల జబ్బుసంగతి ఆలస్యముగా తెలిసి వచ్చినాడనిన్నీ, తానువచ్చిన రెండు రోజులకు తండ్రి చనిపోయినాడనిన్నీ, తాను రాగానే తనచేత తెల్ల కాగితములమీద ప్రేలిముద్రలు అప్పటికే దగ్గరవున్న అచ్యుతన్న రామయ్య ఆయన జ్యేష్ఠ కుమారుడు రాధాకృష్ణ రావు, ఆతనిభార్య వెంకటసుబ్బమ్మలు తన విరోధుల దుస్సలహాల వలన వ్రేలి ముద్రలు వేయించుకొన్నట్లుగా తనక సౌంజ్ఞల ద్వారాతెలియజేసినాడనిన్నీ, నా క్లయింటు అగపరచగా సమాధానము చెప్పకుండా రామయ్య, రాధాకృష్ణరావు, వెంకటసుబ్బమ్మలు వెళ్లిపోయినారనిన్నీ, యింట్లో వున్న నా క్లయింటు తాలూకు సుమారు వెయ్యి రూపాయలు, కొంత ముఖ్యమైన రికార్డు, రిజిష్టరు దస్తావేజులు కనబడలేదనిన్నీ, విచారించగా కాగితములమీద ఏవో సృష్టి చేసినట్లు నా క్లయింటుకు తెలియవచ్చిన ..., అలాంటికాగితాలు ఏవైనా సృష్టించబడి యున్నవో నా క్లయింటును గాని, ఆయన తండ్రిని గాని బైండు చేయజాలవనిన్నీ, చెల్లనేరవనిన్నీ నా క్లయింటు నాకు యిన్‌స్ట్రక్షన్సు యిచ్చినాడు గాన అందరికి తెలియజేయడమైనది.

సి. హెచ్. సుబ్బారావు, అడ్వొకేటు, తెనాలి, 21-1-58.

**టెండరు నోటీసు**

పుయ్యూరు పంచాయతీ ఏరియాలో యీ దిగువ సుదహరించిన రోడ్ల పనులు చేయుంచుటకుగాను సీల్డు కవర్లలో టెండర్లు 14-2-58 తేదీ సా. 3 గంటల వరకు పుయ్యూరు పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. సదరు టెండర్లు అదే తేదీ సా. 3—30 గంటలకు టెండరుదారుల ఎదుట తెరువబడును. ఎస్టిమేటు విలువపై నూటికి రు. 5/— లు ధరావతు చెల్లించవలెను. చేయవలసిన పనుల వివరములు, టెండరు షరతులు తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. వల్లూరు గోపాలరావు యింటివద్ద నుంచి ఆర్. గురవ్ప యింటివరకు (ఎగ్జిపాడులో) మట్టిరోడ్డు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 550/—
2. బల్లకట్టు వద్దనుంచి రెడ్డపంగి భూషయ్య యింటివరకు (ఎగ్జిపాడులో) మట్టిరోడ్డు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 750/—
3. వెలివల వెంకయ్య బజారు రిపేరు చేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 350/—
4. శ్మశాన భూమిలో షెడ్డు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 1,300/—
5. ట్రావెలర్సు బంగళా వెనుక బజారుకు మెటలు చేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 1,240/—

(సం) బి.వి. వీరయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పంచాయతీ ఆఫీసు, పుయ్యూరు.

శ్రీ గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా, చావలి గ్రామ పంచాయతీకి యీ దిగువ సుదహరించబడిన వానిని సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గారిచే 18—2—58 మ. 3 గంటల వరకు తీసికొనబడి తిరిగి అదేరోజు సా. 4 గంటలకు తెరువబడును. డిపాజిట్టులేని టెండర్లు స్వీకరించబడవు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. 1958—59 సం. నకు లైటింగునకు కావలసిన తెల్ల కిరసనాయిలు సప్లయిచేయుట. డిపాజిట్టు మొత్తం రు. 40/—
2. 1958—59 సం. నకు లైటింగునకు కావలసిన పెట్రోమాక్సు, అర్ధనరీ లైటింగు స్పేర్ పార్టులు (లిస్టు దాఖలా) డిపాజిట్టు మొత్తం రు. 30/—
3. 1958—59 సం. నకు స్టేషనరీ సప్లయి చేయుట. (లిస్టు దాఖలా) డిపాజిట్టు మొత్తం రు. 20/—
4. 60''×6' సైజుగల కర్ర కర్టెన్ ఎర్ర గుడ్డతో సహా 2 డిపాజిట్టు మొత్తం రు. 10/—
5. సుమారు 700 యిండ్లకు డోర్ నంబర్స్ 6''×3'' సైజు నల్లరంగులో తెల్లని అక్షరములతో వేయుట. డిపాజిట్టు మొత్తం రు. 15/—

(సం) పి. చంద్రారెడ్డి, స్పెషల్ ఆఫీసరు, చావలి పంచాయతీ.

నిడుబ్రోలు పంచాయతీకి "ట్రాక్టరు, ట్రైలరు"తో సప్లయిచేయు సీల్డు వేసిన టెండర్లు 20—2—58 తేదీ గురువారము సాయంత్రం 4 గంటలవరకు ఈ దిగువసంతకముచేసినవారిచే తీసుకొనబడును. సదరు టెండర్లు ఆ తేదీననే 4—30 గంటలకు తెరువబడును. వివరముల కొరకు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవలయును.

పొలడుగు గోపాలకృష్ణయ్య, కార్యనిర్వాహణాధికారి, పంచాయతీ ఆఫీసు, నిడుబ్రోలు, గుంటూరుజిల్లా.

**కావలెను**

కడప జిల్లా టి. సుండుపల్లిలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను. సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, మద్రాసు.

డీసెల్ ఇంజన్ వాడుకదారు లందరికీ

వాడిన మీ నోజిల్స్‌ను పారవేయవద్దు

ప్రెసిషన్ మెషిన్లమీద, ఇన్‌స్ట్రుమెంట్సుతో, సాంకేతిక నిపుణులచేత వాటిని రీ-కండిషన్ చేయించి అవి ఇంకను ఎక్కువకాలం పనిచేసేట్టు వాటిజీవితం పొడిగించగలము.

రీ కండిషన్ చేయబడిన నోజిల్స్ కొత్తవాటివలెనే పనిచేయును.

దయచేసి నోజిల్సు మాకు పంపండి :

DIESEL (INDIA) COIMBATORE, 6/124-B, TRICHY ROAD, POST BOX No. 107, COIMBATORE.

# క్రీడాలోకం

## మధ్యప్రదేశ్‌పై హైదరాబాద్ విజయం

### జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో

హైదరాబాద్, ఫిబ్రవరి 4—మంగళవారం ఇక్కడ గోషామహల్ స్టేడియమ్‌లో జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల రెండవ ఘట్టంలో మధ్యప్రదేశ్‌ను హైదరాబాద్ (నిరుటి విజేతలు) 6—1 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనల్సు చేరుకొన్నది.

మధ్యప్రదేశ్ డిఫెండర్‌లకు గురి సరిగా లేకపోవడంతో హైదరాబాద్ ఫార్వర్డ్‌ల పని మరీ సులువైనది.

రెండు జట్ల ఆటగాళ్ళ పేర్లివి:

హైదరాబాద్: నబి; ఆజీజ్, కలీం, లతీఫ్; హకీం, నూర్; మొయిన్, లాయక్, కన్నన్, జుల్ఫికర్, యూసఫ్.

మధ్యప్రదేశ్: నజీర్; ఇబ్రహీం, హషీం; లక్ష్మణ్ వర్మ, హబీబుల్లా; రామప్రసాద్, ఎమ్. యూసఫ్, రషీద్, జస్టిన్, బద్రుద్దీన్.

రిఫరీ: చక్రవర్తి (బెంగాల్)

## హైదరాబాద్ బాడ్మింటన్ పోటీ

### పిచ్చయ్య, ప్రసాద్ జట్లకు ప్రథమ, ద్వితీయ స్థానాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4—ఇక్కడి ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ బాల్ బాడ్మింటన్ టోర్నమెంటులో జట్టుకు ఐదుర్గురు పాల్గొనే పోటీలు రెండవ తేదీన సమాప్తమైనవి.

ఆరోజు జరిగిన కడపటి పోటీలో వరంగల్లు జట్టు పిచ్చయ్య ఫైవ్స్, మద్రాసుజట్టు ప్రసాద్ ఫైవ్స్‌ను 29—23, 29—22 పాయింట్లతో ఓడించింది. గెలుపొందిన జట్టులో శ్రీ జె. పిచ్చయ్యగారు ఓడిన టీములో శ్రీ వై. వి. ఎస్. రామప్రసాద్‌గారు అత్యంత ప్రతిభా పూర్వకంగా ఆడినారు.

## జాతీయ క్రీడోత్సవం

### 15000 మందికి పైగా పాల్గొంటారట

కటక్, ఫిబ్రవరి 4—ఫిబ్రవరి ఆరవ తేదీ నుంచి తొమ్మిదవ తేదీవరకు యిక్కడి బరాబటి స్టేడియమ్‌లో జరుగనున్న 18 వ జాతీయ క్రీడోత్సవంలో యువకులు, యువతులు, బాలురు 1,500 మందికి పైగా పాల్గొంటారు.

స్టేడియమ్, దాని ప్రక్కనేవున్న క్రీడ ప్రవీణులపేట క్రీడా నగరపు వెలుగులతో శోభిస్తున్నవి. స్టేడియమ్ మొత్తం 22 ఎకరాల ఆవరణలోవున్నది.

## విద్యుత్కాంతిలో హాకీ పోటీ

### బొంబాయిలో కొత్త ఏర్పాటుకు నెహ్రూచే ప్రారంభోత్సవం

బొంబాయి, ఫిబ్రవరి 3—బొంబాయి రాష్ట్ర హాకీ ఎసోసియేషన్ వారికి చెందిన ఆటస్థలంలో రాత్రి వేళ హాకీ పోటీలు నిర్వహించడానికి వీలుగా అమర్చబడిన విద్యుద్దీపాలను భారత ప్రధాని నెహ్రూ నేటి రాత్రి 9—30 ప్రాంతాల తొలిసారి వెలిగించారు.

ఫ్లడ్ లైట్ల వెలుగులో పెద్ద పెద్ద ఔట్ డోర్ ఆటల పోటీలు నిర్వహించడానికి ఆసియాలో మొట్టమొదటిసారి పండిట్ నెహ్రూ నాందీ వాచకం పలికినట్లు చెప్పబడుతున్నది.

పండిట్‌జీ మీటనొక్కేసరికి ఆటస్థలం నలుమూలలలో 85 అడుగుల ఎత్తున టవర్‌లకు అమర్చబడిన 144 విద్యుద్దీపాలు వెలిగినవి.

ఈ ఏర్పాటుకు సాధారణంగా రెండు లక్షల రూపాయల వ్యయమౌతుంది. కాని పెక్కు ఇంజనీరింగ్ సంస్థలు సహాయ పడినందున 50,000 రూపాయలు ఖర్చుతోనే అన్నీ సిద్ధమైనవి.

ప్రారంభోత్సవం జరిపిన మీదట పండిట్ నెహ్రూ ప్రసిద్ధ ఆటగాళ్ళు పాల్గొన్న హాకీ పోటీని శ్రద్ధగా తిలకించారు.

మెల్‌బోర్న్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న ఇండియా హాకీ జట్టుకు, ఆలిండియా జట్టుకు ఈ పోటీ జరిగింది. మొదటిజట్టు 2—0 గోలులతో గెలుపొందింది.

కొంతెం సేపు ఆట చూసి వెళ్ళిపోదామనుకొన్న పండిట్ నెహ్రూ, పోటీ రసవత్తరంగా సాగేసరికి, స్థానం వదలక చివరి వరకు చూశారు.

బొంబాయి ముఖ్య మంత్రి శ్రీ వై. బి. చావన్, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, ఇంకా 10,000 మంది ప్రేక్షకులు ఈ పోటీని తిలకించారు.

ప్రధాని నిధి సహాయార్థం ఏర్పాటు చేయబడిన ఈ పోటీ ద్వారా 1,00,000 రూపాయలు సేకరించబడినవి.

విద్యుద్దీపాలు చక్కగా అమర్చబడినవని ఆటగాళ్ళు సయితం అంగీకరించారు. సూర్యకాంతిలోనే ఆడినంత వేగంగా విద్యుద్దీపాల కాంతిలో వారు ఆడారు. ఎత్తుగా వచ్చిన బంతులను తంచనుగా టపీమని ఆపగలిగారు.

ప్రేక్షకులు కూడా పోటీని సూక్ష్మ దృష్టితో తిలకించగలిగారు.

తెల్లటి చిన్న బంతితో అమిత వేగమైన హాకీ ఆటనే విద్యుద్దీపాల కింద ఆడవచ్చునని, నేటి పోటీతో క్రీడాచరిత్రలోనే నూతనాధ్యాయం ప్రారంభమైనదని అందరూ భావిస్తున్నారు.



ఖమ్మంమెట్టులో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ బ్రాంచి ఆఫీసుకు శ్రీ చెఱుకువాడ వెంకట నరసింహం పంతులుగారు ప్రారంభోత్సవం చేశారు

## "రష్యనుల వలలో మరొక అరబ్ రాజ్యం"

### ఎమెన్ కూడా త్వరలోనే పడిపోనున్న సూచన

("న్యూస్ క్రానికిల్"తో ఏర్పాటు ద్వారా)

బీరూట్, ఫిబ్రవరి 3— సిరియావలెనే మరొక అరబ్ రాజ్యం కూడా త్వరలోనే సోవియెట్ వలలో పడిపోనున్నది.

ఈసారి రష్యనుల వలలో పడుతున్నది ఎమెన్. దీనికి బదులుగాఎమెన్‌కు టాంకులు, భారీ ఫిరంగులు, విమానాలు సమకూర్చబడినవి. ఎమెన్ ఏడెన్ ప్రొటెక్టొరేట్ సరిహద్దులో వున్న అరబ్ దేశం ఇప్పటికే అక్కడ బానిసత్వం వున్నది.

అస్వస్థులై వున్న ఎమెన్ ఇమాం కుమారుడు యువరాజు సెయిఫ్ ఎల్ ఇస్లాం ఎల్ బదర్ యిప్పుడు సోవియెట్ కూటం రాజ్యాలన్నీ తన దేశంలో అడుగు పెట్టడానికి అవకాశం కలిగించాడు.

ఎమెన్, ఏడెన్‌ల వివాద పరిష్కారానికి యువరాజు లండన్‌లో జరిపిన సంభాషణలు విఫలం కావడంతో తన దృష్టిని తూరుయూరోపేల పట్ల ప్రసరించాడు. ఇటీవల కమ్యూనిస్టు దేశాలలో ఆయన సాగించిన పర్యటన ఫలితం ప్రకటించబడింది.

చైనా, రుమేనియా, యుగోస్లేవియాలతో ఆయన నది కొత్త ఒడంబడికలు—ఆర్థిక, సాంకేతిక సహాయానికి సంబంధించినవి చేసుకొన్నాడు.

ఈ నెలలోనే పెకింగ్‌లో చైనా, ఎమెన్‌ల శాశ్వత మైత్రి ఒడంబడికపై సంతకాలు చేశాడు.

దీనితో చైనా పెద్దయెత్తున అరబ్ రాజ్యాలతో చొరబడడానికి అవకాశం కలిగింది. అక్కడ నుంచి ఏడెన్‌ను ఒత్తిడి పెట్టడానికి—సవూదీ అరేబియాలో ప్రవేశానికి చైనాకు అవకాశాలు కలిగాయి.

పశ్చిమ ఆసియాలో స్థావరంగా సైప్రస్ ప్రాధాన్యం తగ్గడంతో బ్రిటన్ ఏడెన్‌కే తన పెట్రోలు సరఫరాల పరిరక్షణకు స్థావరంగా ప్రాధాన్య మిస్తున్నది.

ఇదే సమయంలో రోగగ్రస్తుడైన ఎమెన్ ఇమాంహత్యకు ఒక కమ్యూనిస్టు వ్యతిరేకులకుట్ర జరిగిందన్న వార్త నిరాధారమైనదని లండన్‌లోని ఎమెన్ ప్రతినిధివర్గం అన్నది. ఈ కుట్రను బ్రిటన్ ప్రోత్సహించిందని కయిరో నుంచి వార్తలు వ్యాపించినవి.

లండన్‌లోని ఎమెన్ ప్రతినిధికి బ్రిటిష్ విదేశాంగకార్యాలయం కబురంపి ఈ విషయంలో న జాయిషీ కోరి—ఎమెన్ వ్యవహారాలలో తమకు ఏమీ సంబంధంలేదని నొక్కి తెలియజేసింది.

"ఇవి అగమ్యస్థితి కల్పించడానికి వ్యాప్తం చెయ్యబడిన వార్తలు' అని నిన్న రాత్రి ఈ వర్తమానాలు త్రోసివేయబడ్డాయి.

## నాజర్ ఎన్నిక

### యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నాయకుడుగా

కయిరో, ఫిబ్రవరి 3—సిరియా ప్రెసిడెంట్ షుక్రీ ఎల్ కువాట్లీ బుధవారంనాడు సిరియన్ పార్లమెంటులో యునైటెడ్ సిరియా ఈజిప్టు రిపబ్లిక్ నాయకత్వానికి అభ్యర్థిగా ప్రెసిడెంట్ నాజర్ పేరు ప్రతిపాదించగలడని కయిరో రేడియో నేడు అన్నది.

## బ్రిటిష్ విమానం విశిష్టత

### శబ్దాన్ని మించిన వేగంతో 23 నిమిషాలసేపు ప్రయాణించిందట

లండన్, ఫిబ్రవరి 3—పి. ఐ. బి. ఫైటర్ విమానం శబ్ద వేగాన్ని మించిన వేగంతో 23 నిమిషాల సేపు వెళ్ళినదని నేటి రాత్రి యిక్కడ ప్రకటించబడింది. ఇంతవరకు ఏ విమానమూ ఇంత సేపు ఇంతవేగంతో ప్రయాణించి వుండలేదని చెప్పబడుతున్నది.

క్రిందటి శుక్రవారంనాడే పి. ఐ. బి. విమానం అట్టి అపూర్వ ప్రదర్శనం చేసిందట. విమానాశ్రయంనుంచి బయలుదేరిన నిమిషానికే శబ్దాన్నిమించిన వేగంతోవెళ్ళినది. అది 30,000 అడుగుల ఎత్తులో శబ్దంకంటె హెచ్చువేగంతో ప్రయాణించింది.

[illegible] "యూనిటీ [illegible]" నో ఈ నెల 6 వ తేది సాయంకాలం 4—45 [illegible] మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ప్రారంభోత్సవం చేస్తారు.

# లంక స్వాతంత్ర్యం దశమ వార్షికోత్సవం

## —కామన్‌వెల్త్ దేశాల శుభాకాంక్షలు

కొలంబో ఫిబ్రవరి 4—

నేడిక్కడ లంక స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో కామన్‌వెల్త్ దేశాల ప్రతినిధులు ఉపన్యసిస్తూ తమ దేశాల తరపున లంకను అభినందించి శుభాకాంక్షలను అందజేశారు.

ఇండియా, మలయా, ఆస్ట్రేలియా, పాకిస్తాన్, ఘనా, బ్రిటన్, దక్షిణాఫ్రికా, కెనడా, న్యూజిలాండ్‌ల ప్రతినిధు లందరు కూడా ప్రపంచంలో శాంతి స్వాతంత్ర్యాల పరిరక్షణ విషయంలో కామన్‌వెల్త్ నిర్వహిస్తున్న ప్రముఖ పాత్రను గురించి ఉద్ఘాటించారు.

సభకు అధ్యక్షత వహించిన లంక ప్రధాని శ్రీ భండార నాయకే ప్రసంగిస్తూ నూతన సంవత్సరం లంకకు సౌఖ్య సౌభాగ్యాలను ఒనగూర్చగలదనే ఆశాభావం చిగురించిందనీ, క్రిందటి సంవత్సరం అనేక సంఘటనలతో గడిచిందనీ, వాటిలో ముఖ్యమైనవి ప్రభుత్వ భాషా సమస్యను, అపార కష్టనష్టాలను తెచ్చిపెట్టిన వరదల బాధను ఎదుర్కొన్నామనీ, విశదం చేశాడు. ఈ క్లిష్ట పరిస్థితు లన్నింటిని ఇప్పుడు తాము దాదాపు గడిచి గట్టెక్కామనీ, ఇప్పుడు దేశ ప్రజలలో అపూర్వమైన సమైక్య భావం నెలకొని వున్నదనీ ఆయన వివరించాడు.

### డాక్టర్ రాధాకృష్ణన్ ఆశాభావం

ఇండియా వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌గారు భారత ప్రభుత్వం తరపున, ప్రజల తరపున లంక ప్రజలకు శుభాకాంక్షలను అందజేస్తూ ఇలా పేర్కొన్నారు:

"లంక దిన దినాభివృద్ధి నంది మానవ జాతి శ్రేయోభివృద్ధి సాధన కృషికి దోహదం చేయగలదని నేను హృదయ పూర్వకంగా ఆశిస్తున్నాను.

"పదవ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ శుభ సమయంలో, స్వాతంత్ర్యం ప్రసాదించిన దివ్య వరాలను పరిరక్షించుకుంటూ వాటిని పరిపుష్టం గావించుకొనడానికి మీ జీవితాలను, సర్వస్వాన్ని అంకితం చేసుకొని, న్యాయమైన సౌభాగ్యాలనే భావితరాలవారికి అందజేసే గురుతరమైన బాధ్యత మీపై వున్నది"

పిమ్మట, ఆయన అభ్యుదయ సాధన కృషికి ఆటంకంగా నిలుస్తున్న పారిశ్రామిక సమస్యలను, జాతి భాషా విభేదాలకు సంబంధించిన సమస్యలను గురించి ప్రస్తావించి, సమాజంలో ముందు సమైక్యత సాధించబడితే తప్ప అభివృద్ధిని సాధించలేమనీ, ఇందుకు కేవలం యుక్తులు కాక స్వార్థరాహిత్యం నేడు ప్రపంచానికి ఎంతైనా అవసరమనీ ఆయన స్పష్టం చేశారు.

ఏదేశమైనా అభివృద్ధి పొందాలంటే దానికి ఆదర్శప్రాయమైన నాయకత్వం వుండాలనీ, నైతికంగా గట్టి పునాదులు లేనినాడు భౌతిక సంపదలు గాని, రాజకీయ అధికారం గాని వర్ధిల్లబోవనీ, స్వధర్మ నిరతులు, త్యాగధనులు అయినవారే ప్రపంచంలో సుస్థిరతను నెలకొనజేయగలరనీ ఆయన వక్కాణించారు.

మలయా ముఖ్యమంత్రి టంగ్‌కూ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ లంకలోని వరద బాధితులకు తన దేశం ఇతోధికంగా సహాయం చేయగలదని వాగ్దానం చేశాడు.

సహజ సంపదల విషయంలో నేమి, న్యాయం, స్వాతంత్ర్యం, మానవ స్వత్వాల రక్షణ మున్నగు ఉన్నతాదర్శాల విషయంలో నేమి ఆగ్నేయ ఆసియా దేశాలు మరే దేశానికి తీసిపోవు అని, వాటికి సమానంగా ఆసక్తి గల సమస్య లెన్నో వున్నవనీ, కనుక ఆ దేశాలన్నీ మరింత సమైక్య భావంతో కలసి మెలసి కృషి చేయడం ద్వారా ఆ సమస్యలను సమర్థంగా పరిష్కరించుకొనవచ్చునని ఆయన పేర్కొన్నాడు.

ఆగ్నేయ ఆసియా దేశాలు గనక పరస్పర విభేదాలతో చీలిపోతే, అవి సహాయానికై అగ్రరాజ్యాలను ఆశ్రయించవలసి వుంటుందనీ, అప్పుడు అవి అనివార్యంగా పరిగణించుకుంటున్న స్వాతంత్ర్యం నిరర్థకమై పోతుంది గనక వాటి సమైక్య వ్యవహారాలకు ఎన్నడూ విఘాతం కలగకుండా పదిలంగా కాపాడుకోవలసి వున్నదని ఆయన హెచ్చరిక చేశాడు.

ఈ సమైక్యాన్ని పెంపొందించుకోవడానికి అనతి కాలంలోనే ఆగ్నేయ ఆసియా నాయకుల సమావేశం జరగడం అవసరమని ఆయన సూచించాడు కూడా.

బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ రాస్ [illegible] కామన్‌వెల్త్ [illegible] వివరించాడు.

ఈ ఉపన్యాసాలన్నీ సింహళీస్, తమిళ భాషలలోకి అనువదించబడి వినిపించబడ్డాయి. సభ బౌద్ధ మతాచార్యుల ధ్యాన శ్లోక పఠనంతో ప్రారంభమైంది.

## లంక అంతటా ఆనందోత్సవాలు

కొలంబో, ఫిబ్రవరి 4—నేడు లంక అంతటా పదకొండవ స్వాతంత్ర్య దినోత్సవాలు దేవాలయాలలోను, చర్చీలలోను ఘంటా నినాదాలతోను ప్రార్థనలతోను సమధికానందోత్సాహాలతో ప్రారంభమైనాయి.

నేటి ఉదయం రాజధాని నగరం కొలంబోలో ఇండిపెండెన్స్ స్క్వేర్‌లో బడిపిల్లలు నృత్య ప్రదర్శనాలు, డ్రిల్లు ప్రదర్శనాలు జరిపారు.

ఈ ఏడు ఈ ఉత్సవాలలో అన్ని కామన్‌వెల్త్ దేశాల ప్రతినిధులు పాల్గొనడంతో వాటికి మరింత వన్నె వచ్చింది.

ఇండియా వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌గారు ఈ ఉత్సవాలకు హాజరైనారు. ఆయన ఇక్కడకు ఆరు రోజులపాటు సద్భావ పర్యటనకై వచ్చారు.

డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం ఇక్కడ లంక గవర్నర్—జనరల్ సర్ ఆలివర్ గుణతిల్లెకేను, ప్రధాని భండార నాయకేను కలుసుకొని వారికి ఇండియా తరపున అభినందనాలను, శుభాకాంక్షలను అందజేశారు. ఆయన గవర్నర్—జనరల్‌కు కొన్ని కానుకలను సమర్పించారు కూడా.

లంకలో వరద బాధితుల సహాయార్థం మరొక పది లక్షల రూపాయల విలువగల వస్తువులను అందజేయగలమని ఆయన ఇండియా తరపున వాగ్దానం చేశారు.

ఇక్కడ నుంచి వెలువడే ప్రాచీనతమ తమిళ దిన పత్రిక "వీరకేసరి" నేడు 16 పుటలతో ఒక ప్రత్యేక సంచికను ప్రచురిస్తూ, మొదటి పుటలో శ్రీ రాజగోపాలాచారిగారి సందేశాన్ని ప్రముఖంగా ప్రచురించింది. ఈ సంచికలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ సందేశం కూడా ప్రచురించబడింది.

### తమిళుల ప్రాతికూల్యం

అయితే, ఉత్తర జాఫ్నా రాష్ట్రంలోను, తూర్పు బత్తికలోవాలోను గల తమిళులు నేడు నిరశన వ్రతాలతో, ప్రార్థనలతో, నల్లజెండాల ప్రతిష్ఠాపనతో దుఃఖ దినంగా పరిగణించారు. ఈ స్వాతంత్ర్యోత్సవాలను బహిష్కరించవలసిందిగా లంకలోని తమిళులను వారి ఫెడరల్ పార్టీ ఆదేశించింది.

మొత్తం మీద, అధికార భాషకు, మైనారిటీల హక్కులకు సంబంధించి లంక ప్రధాని భండారనాయకేకు, ఫెడరల్ పార్టీ నాయకుడు శ్రీ చెల్వనాయకంకు మధ్య జరిగిన ఒడంబడిక దృష్ట్యా ఈ యేడు తమిళుల ప్రాతికూల్యం, నిరశన ప్రదర్శనాలు నిరుడంత ఎక్కువగా లేవనే చెప్పాలి.

ఈ ఉత్సవాలలో పాల్గొనడానికి ప్రభుత్వం కేవలం కామన్‌వెల్త్ ప్రతినిధులను మాత్రమే ఆహ్వానించినందుకు ఆక్షేపణ సూచకంగా ట్రాట్‌స్కైట్ నవలంకా సమసమాజ్ వారు కూడా ఉత్సవాలను బహిష్కరించారు.

లంక గవర్నర్—జనరల్ పెట్టా సమీపంలోని వుల్ వెండాల్‌లో గల డచ్ చర్చిలోను, ప్రధాని భండారనాయకే "టెంపుల్ ట్రీస్" సమీపంలోని బౌద్ధాలయంలోను నేడు ప్రార్థనలు జరిపారు.

ఇండియా ప్రధాని నెహ్రూ, అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్, సోవియెట్ ప్రెసిడెంట్ వొరొషిలోవ్, పాక్ ప్రెసిడెంట్ మీర్జా ప్రభృతులు లంక గవర్నర్— జనరల్‌కు అభినందన సందేశాలను పంపించారు.

నేడు కొలంబో నగరమంతా జాతీయ పతాకాలతోను, ఆర్చీలతోను కడు రమ్యంగా అలంకరించబడింది.

## జపాన్‌లో తిరిగి శీతజ్వరం

### అప్పుడే 500 మంది విద్యార్థులకు తగిలిందట

టోకియో, ఫిబ్రవరి 4—జపాన్‌లో తిరిగి ఆసియా శీతజ్వరం ప్రారంభమైనదని జపాన్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ శాఖ నేడు ప్రకటించింది.

అప్పుడే 509 మంది విద్యార్థులకు ఇన్‌ఫ్లుయెంజా తగిలిందని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

## క్రమ పద్ధతిలో విద్యాభివృద్ధి

### మద్రాసు ప్రణాళికను కేంద్ర విద్యా సలహా సంఘం పరిశీలిస్తుందట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలం ముగిసే వరకైనా ఒక నిర్దిష్టమైన క్రమపద్ధతిని విద్యాభివృద్ధి సాధించడానికి మద్రాసు ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికను ఫిబ్రవరి ఆరవ, ఏడవ తేదీలలో యిక్కడ సమావేశం జరపనున్న కేంద్ర విద్యా సలహా సంఘం చర్చించనున్నట్లు తెలుస్తున్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో చివరి సంవత్సరం 1965—66. అప్పటికి విద్యాభివృద్ధిపై వ్యయం సగటున తలకు 7.50 రూపాయలు కావలసని, అందులో ఐదు రూపాయలు ప్రభుత్వ నిధులనుంచి,ఒక రూపాయి స్థానిక సంస్థల నిధులనుంచి, మరొక రూపాయి వివిధ సంస్థలపరంగాను, అర్ధ రూపాయి విరాళాలనుంచి వెచ్చింపబడవలెనని మద్రాసు ప్రణాళిక సూచించింది.

మద్రాసు విద్యామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ పథకాన్ని తయారు చేసి వున్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాలం అంతం వరకే అమలుపరచడానికి ఏ విద్యాభివృద్ధి ప్రణాళికను తయారుచేసినా అది సంతృప్తికరంగా, సమగ్రంగా వుండబోదని తమ అనుభవంవల్ల సువిదితమైనట్లు శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించేశాడు.

భారత రాజ్యాంగం 45 వ సూత్రం విద్యా సౌకర్యాల అభివృద్ధికి ఒక గడువు నిర్ణయించింది కాని దానిని కార్యరూపంలో పెట్టడం సాధ్యం కానిదని అని తలంచబడుతున్నది. విద్యాభివృద్ధి కార్యక్రమం వ్యయాన్ని సరిగా అంచనా వేయకుండా, కార్యక్రమానికి తగు మొత్తం ఎలా సమకూర్చవలెననే విషయంపై ప్రభుత్వపు విధానాన్ని ఇదమిత్థంగా చెప్పకుండా పై లక్ష్యం నిర్ణయించబడిందని అంటున్నారు.

ఇండియా ప్రభుత్వం రూపొందించగల ఆదర్శ విద్యాభివృద్ధి పథకాన్ని అన్ని రాష్ట్రప్రభుత్వాలకు పంపవలెనని, రాష్ట్రాలలో సమగ్ర విద్యాభివృద్ధి పథకాని కిది ప్రాతిపదిక కాదగునని కూడా కేంద్రం సలహా యివ్వదగునని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించాడు.

సగటున తలకు 7½ రూపాయలు ఖర్చు పెట్టవలెనని తాను చేసిన సూచనను శ్రీ సుబ్రహ్మణ్యం మరికొంత వివరించారు.

ఇందులో మూడు రూపాయలు లోయర్ ఎలిమెంటరీ తరగతులలో మామూలు విద్య గరపడానికి, రెండు రూపాయలు హయ్యర్ ఎలిమెంటరీ సెకండరీ విద్యకు, అర్ధ రూపాయి వృత్తి, సాంకేతిక, తదితర ప్రత్యేక విద్యలకు, ముప్పావలా కాలేజీ, యూనివర్శిటీ విద్యకు, మిగిలినది (1.25 రూపాయలు) ఇతరములైన కార్యక్రమాలకు వినియోగించవలెనని మద్రాసు ఆర్థిక మంత్రి సూచించాడు.

## ఉపాధ్యాయుల వ్యక్తిత్వం

### విద్యార్థులను ఆకర్షించేదిగా వుండాలని సూచన

రాజమహేంద్రవరం, జనవరి 31—స్థానిక గవర్నమెంట్ ట్రెయినింగ్ కాలేజీ వార్షికోత్సవం, పూర్వ విద్యార్థి సంఘం వార్షికోత్సవం 26 వ తేదీని ఆచార్య రాళ్లబండి సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగాయి.

కాలేజీ తరపున శ్రీ కె. వి. పున్నయ్య ప్రిన్సిపాల్ గారు పూర్వ విద్యార్థి సంఘం తరపున శ్రీ వి. ఎల్. ఎస్. వెంకటరామయ్యగారు వార్షిక నివేదికలు అందజేశారు.

అధ్యక్షులు సుబ్బారావుగారు ఉపన్యసిస్తూ ఉపాధ్యాయునకు క్రమ శిక్షణ, ఓర్పు, ఆకర్షణ, హాస్యం, సౌజన్యం అత్యవసరమని వివిధ విధాలుగా విద్యార్థుల వికాసానికి కృషి చేయడం ద్వారా నవభారత నిర్మాణంలో అధ్యాపకులు ప్రముఖ పాత్ర వహించాలని చెబుతూ, విద్యార్థులకు కూడా సత్ప్రవర్తననూ, విద్యాశక్తినీ, పరిశుభ్రతనూ, సత్యసంధతనూ అలవరచుకోవాలన్నారు.

ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ ఎల్. శ్యామల రావుగారు బహుమతులు పంచిపెట్టారు. పూర్వ విద్యార్థి సంఘానికి జరిగిన ఎన్నికలలో రాళ్లబండి సుబ్బారావుగారు అధ్యక్షులుగనూ, కె. వి. పున్నయ్య గారు ఎక్స్ ఆఫీషియో ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఎన్. రామచంద్రమూర్తి కార్యదర్శిగనూ, శ్రీ ఆర్. చక్రధరరావు కోశాధికారిగనూ ఎన్నుకొనబడ్డారు.

ఆర్ట్సు కళాశాల సమీపాన ట్రెయినింగ్ కళాశాలకు ప్రత్యేకించిన సంస్థలోని నూతన భవనానికి పై అంతస్థు కూడా నిర్మించాలని కోరుతూ తీర్మానించారు. ఈ విషయమై సంప్రతింపులు సాగించేందు నిమిత్తం నలుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించబడింది.

# విపణివీథి

## సవరను రేటు

మద్రాసు ఫిబ్రవరి 5—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 71 4-0 |
| హిల్లా బంగారం | 114 5-0 |
| మూసా బంగారం | 112-8-0 |
| వెండి 100 తులాలు | 191 8-0 |
| వెండి తులం 1-కి | 1-15-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 141-0-0

మొత్తం వెల రెడీ బేరం 1కి
ఎక్సయిజు డ్యూటీ రు 25/-
వేరుసెనగనూనె బజారు ధర:—

| | |
|---|---|
| 3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (పన్నుతోసహా) | 284·00 |
| ఆముదం 500 తిరుపతులు | రు 320·00 |
| నేలం "తామరహంస" (37½) | 27·00 |
| కొబ్బరినూనె 37½ పౌండ్ | |
| ఎం. ఎస్. బ్రేండ్ | 40·00 |
| రాజా బ్రేండ్ | 39 25 |
| ఆరోన్స్ బ్రేండ్ | 38·75 |

పంచదార
(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 108.25 |
| ఉయ్యూరు | రు. 108.25 |
| తనుకు | రు. 106.31 |

### న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 4—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.10 |
| నేటి క్లోజింగ్ .... | 35.11 |

1958 ఫిబ్రవరి 6, గురువారం

హేమలంబనామ సంవత్సర మాఘ బహుళ విదియ

విదియ ఉ॥ 6-53 గంటలవరకు
తదియ తె॥ 3-56 గంటలవరకు
పుబ్బ రా॥ 9-37 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 7-20 నుంచి 8 46 గం॥ వరకు

మద్రాసు, ఫిబ్రవరి 3—మద్రాసు ఏరియా కమాండర్ మేజర్ జనరల్ ఘన్‌శ్యామసింగ్ కంబోడియాలోని అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘానికి అధ్యక్షుడుగా నియమించబడ్డారు. ఆయన స్థానే జనరల్ ఆర్. కె. కోచర్ నియమించబడ్డారు.



Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 31
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శుక్రవారం
7-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

801140

## టికెట్ లేకపోగా....

హైదరాబాద్, ఫిబ్రవరి 4—గడచిన ఆదివారం టికెట్ లేని ఒక ప్రయాణీకుడు శ్రీ సోమసుందరం అనే ఒక టికెట్ ఎగ్జామినర్‌ను వికారాబాద్ – శంకరంపల్లి రైలుస్టేషను మధ్య రైలునుంచి కిందికి తోసివేసి, రైలు ఆగగానే పెట్టెదిగి పారిపోయాడు. టికెట్ ఎగ్జామినర్‌కు తలమీద గాయాలు తగిలాయి. సికిందరాబాద్ రైల్వే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు ఆ దుండగుని కోసం గాలిస్తున్నారు.

# తక్కువ ఖర్చుతో కట్టడాలు, ఆరుబయట తరగతులు

## ధనాభావం వున్నా విద్యావ్యాప్తిని సాధించడానికి మౌలానా ఆజాద్ సూచన

### కేంద్ర విద్యా సలహా సంఘ సమావేశాల ప్రారంభం

### సాంకేతిక విద్యకు ఆంగ్ల భాషా జ్ఞానం అత్యవసరంగా కావాలని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—

కేంద్ర విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేడిచ్చట మాట్లాడుతూ, దేశంలో విద్యా వ్యాప్తికి డబ్బు కొరతగా వుండనే సమస్యను తప్పించుకొనడానికిగాను ఆరు బయట తరగతులు, చౌకగా నిర్మించిన భవనాల వినియోగం వంటి పద్ధతులను అనుసరించాలని సూచించారు.

తన అధ్యక్షతను ఏర్పడిన కేంద్ర విద్యా సలహా సంఘం 25 వ సమావేశంలో ప్రసంగిస్తూ మౌలానా ఆజాద్ ఈ సూచన చేశారు.

రెండు రోజులు జరిగే ఈ సమావేశంలో విద్యాశాఖలో మంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి, డిప్యూటీ మంత్రి డాక్టర్ యం. యం. దాస్, పెక్కు రాష్ట్రాల విద్యా మంత్రులు, కేంద్ర విద్యాశాఖసలహాదారు డాక్టర్ కె. జి. సైయిదీన్, రాష్ట్ర విద్యాశాఖల డైరెక్టర్లు, యూనివర్శిటీల వైస్—ఛాన్సలర్లు, తదితర విద్యావేత్తలు కూడా పాల్గొన్నారు.

ఇంగ్లీషులో విద్యా ప్రమాణాలు తగ్గిపోవడాన్ని గురించి కేంద్ర విద్యామంత్రి ప్రస్తావిస్తూ సెకండరీ దశలో ఇంగ్లీషు విద్యా ప్రమాణాలను పెంచడం అత్యవసర మౌతున్నదన్నారు. హైదరాబాదులో ఇంగ్లీషు భాషా పరిశోధనలకుగాను ఒక జాతీయ సంస్థను నెలకొల్పడానికి బ్రిటిష్ కౌన్సిల్, ఫోర్డు సంస్థవారి సహాయంతో ఒక పథకాన్ని కేంద్ర విద్యాశాఖా వారు సిద్ధపరచారన్నారు.

సాంకేతిక విద్యావ్యాప్తిని గురించి మౌలానా ఆజాద్ ప్రస్తావిస్తూ ఈ విషయంలో పూర్తి అభివృద్ధి కానవస్తున్న దన్నారు. పోస్టు గ్రాడ్యుయేట్, ఆపై కోర్సులకు సంబంధించిన సాంకేతిక సంస్థలో 1947 లో అయిదు మాత్రమే వుండగా, ఈనాడు అలాంటివి పదిహేను వరకు కలవన్నారు. వీనిలో చేరేవారి సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందన్నారు.

పరీక్షలకు సంబంధించిన సమస్యల పరిశీలనకు, పరీక్షా పద్ధతులను మెరుగుపరచడానికి సంబంధించిన పరిశోధనకుగాను ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా కేంద్ర సెకెండరీ విద్యాసంస్థవారు నిర్ణయించారని వెల్లడించారు.

ఆయన తన ప్రసంగంలో యింకా యిలా చెప్పారు:—

"స్వాతంత్ర్యం వచ్చిననాటినుంచి యీ రంగంలో మనం ఒకదాని వెంట ఒకటి అనేక కష్టాల నెదుర్కొన్నాము. కేంద్రం, రాష్ట్రాలు అన్యోన్యం పూర్తిగా సహకరించుకొనిదే మన విద్యా సమస్య పరిష్కారం కాదని నేను విద్యామంత్రిగా పదవీ స్వీకారం చేసిననాడే గ్రహించాను. ఈ విద్యా సమస్యను గూర్చి విచారించడానికి నాటి బొంబాయి ముఖ్యమంత్రి అయిన బి. జి. ఖేర్ అధ్యక్షతను ఒక కమిటీని నియమించాము. సార్వజనీన ఉచిత ప్రాథమిక విద్యను 16 ఏళ్లలో ప్రవేశ పెట్టడానికి వారొక పథకాన్ని తయారు చేశారు. ఈ పథకం ఇందు ఇందుకయే వ్యయంలో కనీసం నూటికి 30 వంతులు కేంద్రం భరించవలసి ఉంటుంది.

కాని దురదృష్టవశాత్తు యీ పథకాన్ని అమలు జరపలేక పోయినామని చెప్పడానికి విచారిస్తున్నాను. ప్రథమ ప్రణాళికి తొలి ముసాయిదా తయారుచేసినప్పుడు, విద్యా విషయాన్ని పూర్తిగా ఉపేక్షించడం జరిగింది. లక్షణ ఫలితాలను ఇచ్చే విషయాలకు మాత్రమే ప్రాధాన్యం యివ్వాలని అప్పట్లో వారి అభిప్రాయమై నట్లు తోస్తుంది. దృక్పథం సరియైనది కాదని నేను వేరే చెప్పవలసిన పనిలేదు. నా ఉద్దేశ్యంలో విద్యారంగంలో అభివృద్ధి సాధిస్తేనే గాని యితర రంగాలలో అభివృద్ధి సాధించడం పడదు. సాంకేతిక విద్య లేనిదే పారిశ్రామిక అభివృద్ధిని సాధించడం అసంభవం. మరికొంత స్థూలంగా చెప్పాలంటే విద్యలేనిదే ఏ జాతీయ నిర్మాణ కార్యక్రమం కొనసాగదు. యూరప్‌లో కన్నా అమెరికాలో పారిశ్రామిక విప్లవం చాలా ఆలస్యంగా ప్రారంభమైనా అమెరికాలో విద్యా వ్యాప్తి కారణంగా ఆ దేశం యూరప్‌ను త్వరలో అధిగమించ గల్గింది. రష్యా సాధించిన పురోభివృద్ధికి కూడా ఇదే కారణం.

పోతే, విద్యావ్యాప్తి ప్రాముఖ్యాన్ని త్వరలో గుర్తించడం జరిగింది. అందువల్ల ప్లానింగు కమిషనులో విద్యా విషయాలను చూడడానికి ఒక సభ్యుడు ప్రత్యేకంగా నియమించబడ్డాడు. ప్రథమ ప్రణాళిక తుది ముసాయిదాలో విద్య నిమిత్తం కొంత డబ్బు కేటాయించబడింది గాని అది చాలా స్వల్పం. ద్వితీయ ప్రణాళిక కింద పరిస్థితి బాగుపడేట్టు చూడడానికి విద్యామంత్రిత్వశాఖ తగు చర్యలు తీసుకున్నది.

ప్రథమ ప్రణాళిక పూర్తికాకపూర్వమే కేంద్ర విద్యామంత్రిత్వశాఖవారు రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతింపులు జరిపి, ఖేర్ కమిటీ సిఫార్సులను అమలుజరిపే నిమిత్తం ఒక జాతీయ ప్రణాళికను రూపొందించారు. ఈ ప్రణాళిక కింద వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. ఇంత డబ్బు సమకూరడం కష్టం అనే ఉద్దేశ్యంతో తర్వాత 500 కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన చిన్న ప్రత్యామ్నాయ పథకం ఒకటి రూపొందించడం జరిగింది. కాని నేను ఎంత ప్రయత్నించినా యీ కనీసపు మొత్తం కూడా ప్రణాళికలో కేటాయించబడలేదు. అంతిమంగా సుమారు 300 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది.

(మిగతా 2 వ పేజీలో)

### దక్షిణ ధ్రువంవద్ద మంచుక్రింద పర్వతాలు

లండన్, ఫిబ్రవరి 4—దక్షిణ ధ్రువానికి ఇరు పైపుల 1,500 నుంచి 2,000 అడుగుల ఎత్తువరకు పేరుకొని వున్న మంచు అడుగున పర్వతాలు కలవనే విషయాన్ని తాము కనుగొన్నట్టు బ్రిటిష్ అంటార్క్‌టిక్ పరిశోధక యాత్రిక బృందంవారు వార్త పంపారు.

దక్షిణ ధ్రువంపై మంచు 7,000 అడుగుల ఎత్తున వున్నదట.

ఈ బ్రిటిష్ బృందం నాయకుడు డాక్టర్ వివియన్ ఫుచ్స్ దక్షిణ ధ్రువం వద్ద మంచు క్రింద కప్పబడి వున్న నేల నిమ్నోన్నతాలగురించి వివరిస్తూ పంపిన కేబుల్ వార్త నిన్న ఇక్కడ ప్రచురణార్థం విడుదల చేయబడింది.

### అణ్వస్త్ర దానంవల్ల కలగగల మహానర్థం

#### కింగ్స్లీ మార్టిన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—"చిరకాలంగా పరస్పర స్పర్థలతో కలహించుకుంటూ సామాన్యంగా అస్థిర ప్రభుత్వాలతో కూడివుండే చిన్న చిన్న దేశాలకు" దయా ధర్మంగా అణ్వస్త్రాలను పంచి పెట్టడం వల్ల ఏర్పడగల ప్రమాదకర పరిస్థితిని గురించి బ్రిటిష్ వామ పక్ష వార పత్రిక "న్యూ స్టేట్స్‌మన్" ఎడిటర్ శ్రీ కింగ్స్లీ మార్టిన్ నేడు హెచ్చరిక చేశాడు.

ప్రస్తుతం ఇండియాలో ఉపన్యాసాలిస్తూ పర్యటిస్తున్న శ్రీ మార్టిన్ నేడిక్కడ ఒక సమావేశంలో "మానవ స్వభావం, చరిత్ర, యుద్ధం" అనే విషయంపై ప్రసంగిస్తూ పై విధంగా హెచ్చరించాడు.

భావి యుద్ధంలో తనకు మిత్ర రాజ్యాలుగా వుండగలవని అమెరికా భావించిన వాటి కన్నింటికి ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రక్షణ వ్యవస్థ అణ్వస్త్రాలను సప్లయి చేయగలదంటూ వెలువడుతున్న దారుణ వార్తల ప్రసక్తి తెచ్చి, ఈ విధంగా అణ్వస్త్రాల సప్లయి గనక జరగగల పక్షంలో, రష్యన్‌లు కూడా వెంటనే తమ మిత్ర రాజ్యాలకు అట్టి అస్త్రాలను సప్లయి చేయగలరనడానికి కేమీ సందేహం లేదని ఆయన స్పష్టం చేశాడు.

కోరితే అమెరికా రష్యాను, రష్యా అమెరికాను పూర్తిగా నాశనం చేసివేయగల స్థితిలో వుండడం వాటి మధ్య యుద్ధం రాకుండా నివారిస్తున్న దనడంనిజమే అయినప్పటికీ, అది కేవలం తాత్కాలికమైన పరిస్థితి మాత్రమే నని శ్రీ మార్టిన్ పేర్కొన్నాడు. "అయినప్పుడు, జర్మనీ, ఫ్రాన్సు, ఇస్రాయల్, ఈజిప్టు, గ్రీస్, టర్కీ, పాకిస్తాన్, ఇండియా మున్నగు దేశాలన్నీ హైడ్రోజన్ బాంబులను, అణుగోళాలను ప్రయోగించగల రాకెట్‌లను కలిగివున్ననాడు మనందరకు ఇక జీవితాశ ఎక్కడిది?" అని ఆయన ప్రశ్నించాడు.

ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హోచిమిన్ బుధవారంనాడు న్యూఢిల్లీ పాలం విమానాశ్రయానికి రాగానే ప్రెసిడెంట్ ప్రసాద్‌ను సాదరంగా ఆలింగనం చేసుకొంటున్నప్పటి ఫొటో

### టి. టి కె. రాజీనామా పెట్టినట్టు ఢిల్లీలో ఎడతెగని వదంతులు

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు తాము కేంద్ర మంత్రివర్గంనుంచి తాను రాజీనామా చేస్తున్నట్టు ఒక లేఖను ప్రధాని నెహ్రూకు అందజేసినట్టు నేటి సాయంకాలం ఇక్కడ పదేపదే విన వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ముంద్రా కంపెనీల షేర్ల వ్యవహారంలో చాగ్లా కమిషన్ నివేదిక ఎలా వున్నప్పటికీ, మంత్రి పదవికి రాజీనామా చేయాలనే కృతనిశ్చయానికి శ్రీ కృష్ణమాచారిగారు వచ్చారట. అంతేకాదు. గత పర్యాయం పార్లమెంటు సమావేశాలు సమాప్తంకాక పూర్వమే, తనను ఆర్థిక మంత్రి బాధ్యతలనుంచి తప్పించాలని ప్రధానిని శ్రీ కృష్ణమాచారిగారు కోరినారట కూడా.

ఆర్థిక మంత్రి కూడా ఎదురు చూస్తున్నారని చెప్పబడుతున్న చాగ్లా కమిషన్ దర్యాప్తు యిప్పుడు సమాప్తమైనది కనక, కేంద్రమంత్రివర్గంలో రానున్న మార్పులను గురించి ఇక్కడి వారందరూ అప్పుడే ఎదురు చూడడం ప్రారంభించారు.

శ్రీ కృష్ణమాచారిగారు తన అభిమతం ప్రకారం వ్యవహరించినప్పటికీ, చాగ్లా కమిషన్ నివేదికను పరిశీలించిన పిమ్మటనే ఆర్థికమంత్రి రాజీనామాను ఆమోదించాలా లేదా అనే నిర్ణయానికి ప్రధానమంత్రి సహజంగా రావలసివుంటుందని అంటున్నారు. చాగ్లా కమిషన్ నివేదిక ఫిబ్రవరి 10 నాటికి, సాధ్యపడితే ఆలోగానే ప్రధానికి చేరగలదట.

చాగ్లా కమిషన్ నివేదిక దృష్ట్యా, రాజ్యాంగరీత్యా వున్న పరిస్థితులనుబట్టి ఆర్థికమంత్రి మాత్రమే రాజీనామా చేస్తే సరిపోతుందా, లేక కేంద్ర మంత్రివర్గం మొత్తంగా రాజీనామా చేసి, తిరిగి పునర్నిర్మాణం చేయవలసి వుంటుందా అనే విషయమై రకరకాలుగా వూహాగానాలు జరుగుతున్నవి కూడా.

పార్లమెంటరీ సంప్రదాయాల ప్రకారం శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు లోకసభ బహుశా తొలిరోజు సమావేశంలోనే తాను మంత్రివర్గంనుంచి రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ ఒక ప్రకటన చేయగలరని తలంచబడుతున్నది.

తన రాజీనామా ఆమోదించబడే పక్షంలో లోకసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలనే వాంఛ కూడా శ్రీ కృష్ణమాచారిగారికి కలదని తెలుస్తున్నది. అయితే కాంగ్రెసు పార్టీనుంచి కూడా ఆయన రాజీనామా చేయగలరనే వదంతులకు మాత్రం ఎంతమాత్రం ఆధారం లేదంటున్నారు.

డూప్లే రోడ్డులోని అయిదవ నెంబరు భవనంలో వున్న ఆర్థిక మంత్రిని చూడడానికి వెళ్లిన ప్రతి ఒక్కరికి శ్రీ కృష్ణమాచారిగారు తన నివాసాన్ని ఢిల్లీనుంచి మద్రాసుకు మార్చు చేసుకొనే సన్నాహాలలో వున్నారని స్పష్టంగా కానవస్తున్నది.

శ్రీ కృష్ణమాచారిగారు కేంద్రంనుంచి రాజీనామా చేసిన ఆర్థిక మంత్రులలో నాల్గవవారు కాగలరు. మిగిలిన ముగ్గురు కీర్తిశేషుడు శ్రీ ఆర్. షణ్ముగంశెట్టి, ప్రస్తుతం కేరళ యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ జాన్‌మత్తయ్, ప్రస్తుతం యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ చెయిర్మన్ శ్రీ సి. డి. దేశముఖ్‌గార్లు కూడా వివాదాస్పదమైన విభిన్న సమస్యలపై ఆర్థిక మంత్రి పదవులకు రాజీనామాలు చేసి వెళ్లిపోయారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, పంజాబ్ పట్టణాలలో హిందూ మహాసభ కాశ్మీర్, తూర్పు బెంగాల్ దినం పరిగణించబడింది.

### "మరొక పదేళ్లలో చంద్రమండలం చేరగలము"

#### అమెరికనుల భావం

కేప్‌కానవెరాల్ (ఫ్లోరిడా), ఫిబ్రవరి 5—"పదేళ్లలో మనం చంద్రమండలం చేరి భూమికి తిరిగి రాగలుగుతాము" అని డాక్టర్ వెర్నర్‌వన్ బ్రౌన్ నేడు తెలియజేశాడు. జర్మనీలో జన్మించిన డాక్టర్ బ్రౌన్ అమెరికా మొదటి ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపిన జూపిటర్—సి రాకెట్‌కు డిజైను తయారు చేసిన ప్రవీణుడన్న విషయం పాఠకులకు విదితమే.

శుక్రవారంనాడు జరిగిన అమెరికన్ ఉపగ్రహం "ఎక్స్ ప్లోరర్" ప్రయోగం దాదాపు విఫలమైనదని న్యూహావెన్‌లో (కన్నెక్టికట్) నేడు వెల్లడి చెయ్యబడింది.

ప్రయోగం జరగడానికి ఐదు సెకండుల ముందు ఎలక్ట్రానిక్ ఏర్పాట్లలో స్వల్పమైన లోపం కనిపించిందని, ఒక టెక్నీషియను "మరేమీ ఫరవాలేదు. ప్రయోగించండి" అని తుది క్షణాలలో చెప్పగానే ఆయన ఉత్తరువు అమలు పరచబడి అదృష్ట వశాత్తు అది ఫలించిందని కాలిఫోర్నియా టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ మిడ ట్రిడ్జి నిన్న జాతీయ విజ్ఞాన శాస్త్ర మహాసభలో వెల్లడించాడు.

కృత్రిమ ఉపగ్రహం రోదసిలో ప్రవేశించి, అమెరికా మీదుగా తిరిగి వచ్చేవరకు తమ ప్రయోగం ఫలించినట్లు ఐసెన్‌హోవర్ ప్రకటించి వుండలేదట.

ఉపగ్రహం ప్రయాణిస్తున్న మార్గంలో భూమికి చాలా తక్కువ దగ్గర వున్న ప్రదేశం భూమికి 200—300 మైళ్లలోను, చాలా ఎక్కువ దూరంలో వున్న ప్రదేశం 1,700 మైళ్ల మొదలు 1,900 మైళ్ల వరకు వున్నట్లు కొత్తగా అంచనా వేయబడింది.

ఉపగ్రహం ఉల్కలను ఎదుర్కొన్నట్లు ఇంతవరకు ఎట్టి ఆధారం కన్పించలేదు.

విజ్ఞానశాస్త్ర విషయాలలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు సలహాలు యిచ్చే డాక్టర్ జేమ్స్ ఆర్ హిల్లియన్ నేడు వాషింగ్టన్‌లో ఐసెన్‌హోవర్‌కు, ఇతర రిపబ్లికన్ పార్టీ నాయకులకు రోదసి సమస్యలు గురించి వివరించాడు.

రోదసిపై విజయ సాధన అమెరికా రక్షణ కార్యక్రమంలో ఎలా చేర్చవచ్చునన్న అంశంపై డాక్టర్ హిల్లియన్ ఒక ప్రత్యేక నివేదికను తయారు చేస్తున్నట్లు సెనేటర్ నోలాండ్ తరువాత తెలియ జేశాడు.

#### రెండవ ప్రయోగం లోపం

జూపిటర్—సి తరగతి రాకెట్ కంటె వాన్‌గార్డ్ రాకెట్ విశ్వస్యమైనదని, దాని రెండవ అంచె రాకెట్‌లో మూడవ, చివరి రాకెట్‌ను తగు సమయంలో తనంత తానే ప్రయోగించే సాధనం వున్నదని అమెరికన్ ప్రవీణులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమం జూపిటర్—సి రాకెట్ అయితే భూమినుంచి నిర్వహించవలసి వుంటుంది.

నేడు వాన్‌గార్డ్ రాకెట్‌లోని ముఖ్యమైన రెండవభాగం గతి తప్పిపోయి క్రింద పడిందని మొదటి భాగం చక్కగానే వెళ్లినదని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లో 34 వార్డులకు ఓటర్ల జాబితాలు నేడు ప్రకటితమయ్యాయి.

### "శిఖరాగ్ర చర్చలకు ఇంతలో అవకాశాలేవీ కానరావు"

#### —ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అభిప్రాయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 5—

శిఖరాగ్ర సమావేశం విషయమై అనుకూల నిర్ణయానికి ప్రాతిపదిక కాగలిగిన దేదీ బుల్గానిన్ లేఖలలో ప్రస్తుతానికి కానరావడం లేదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు.

ఈ లేఖలు అమెరికా, రష్యాల సంబంధాలను చక్కబరచడానికి అంతగా అవకాశాల నీయదంలేదని కూడా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సూచించాడు.

ఏ అంశాలను గురించి చర్చించాలని ఉభయపక్షాలు అనుకొంటున్నవో అవి తెలియకుండా శిఖరాగ్ర సమావేశం జరిపించి ప్రయోజనం లేదని ఆయన అన్నాడు.

తాను (ఐసెన్‌హోవర్) జనవరి 12 వ తేదీ నాటి లేఖలో సూచించిన ఎనిమిది అంశాలలోను ఒక్క అంశానికి మాత్రమే మార్షల్ బుల్గానిన్ అనుకూలంగా సమాధాన మిచ్చాడని ఆయన వక్కాణించాడు. తలవని తలంపుగా జరగదగు ముట్టడులను వారించడానికి తగిన చర్యలను నిర్ణయించుకొనడానికి సంబంధించిన అంశమిది అని, దీనినిమించి తాను చేసిన ఏ ఒక్క ప్రతిపాదనకు అనుకూలంగా జవాబీయలేదనీ, ఉదాహరణకు న్యాయసమ్మతమైన చర్చనీయాంశాలని సోవియట్ ప్రధానే అంగీకరించిన రోదసిపై కంట్రోల్ సమస్యను గురించి గాని, జర్మనీ విషయంగాని ఆ లేఖలలో పేర్కొనబడలేదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నాడు.

ఏయే అంశాలను గురించి చర్చించాలో ముందు తెలుసుకోకుండా సమావేశంలో ఒకరి కొకరు అభిముఖంగా కూర్చోవడం తప్పితే చెయ్యవలసిన దేమీ వుండదని ఆయన అన్నాడు.

ఎజెండాపై ఒడంబడిక కుదరాలని సూచించినదీ, లేక ఒడంబడికకు కొంతవరకు అవకాశమీయడానికి వీలుగా తక్కువ స్థాయిలోనేముందు సమావేశం జరగాలని కోరేదీ స్పష్టీకరించవలసినదని కోరినపుడే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పై విధంగా అన్నాడు.

రాయబారుల స్థాయిని, విదేశాంగ మంత్రుల స్థాయిని ముందు తగు ఏర్పాట్లు చేసుకొన్న పిమ్మట శిఖరాగ్ర సమావేశానికి తాము సిద్ధపడగలమన్న వైఖరినే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్‌లు యింతవరకు వహిస్తూ వచ్చారు.

మార్షల్ బుల్గానిన్ బహుశా శ్రీ డల్లెస్‌ను ఉద్దేశించే తన లేఖలో విదేశాంగ మంత్రుల సమావేశంలో కొందరు పాల్గొనడం పక్షపాత భావానికి దారితీయగలదని అన్నాడు.

తాను ఎరుగున్నంతవరకు శ్రీ డల్లెస్ మహోవిజ్ఞులైనవారిలో ఒకడని యిటీవల పేర్కొన్న ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను బుల్గానిన్ లేఖలోని ఆ మాటపై మీ అభిప్రాయమేమని ప్రశ్నించగా మార్షల్ బుల్గానిన్ తన విదేశాంగ మంత్రి శ్రీ ఆంద్రీ గ్రోమికోను గురించే అల్లా అన్నాడని తాను అనుకొంటున్నానని చెప్పేసరికి పత్రికా ప్రతినిధులు విరగబడి నవ్వారు.

#### డల్లెస్‌తో చర్చ

సోవియట్ యూనియన్‌తో సమావేశానికి తగు సన్నాహాలకు దారితీయగల మార్గం ఏదైనా వున్నదేమో కనిపెట్టాలనే అభిప్రాయంతో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, విదేశాంగమంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్‌తో రెండు గంటలపాటు చర్చించాడు.

ప్రభుత్వంతో సంప్రతింపులకై వాషింగ్టన్‌కు వచ్చివున్న మాస్కోలోని అమెరికన్ రాయబారి

### వాదానికి తావుండరాదని ఇండియా సూచన

('ఆంధ్రప్రభ' ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—బుల్గానిన్, ఐసెన్‌హోవర్‌ల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు శిఖరాగ్ర సమావేశం విషయంలో వాదోపవాదాలకు తావుండరాదన్న ఇండియాసూచనను బలపరిచాయి.

క్రిందటి నెలలో మార్షల్ బుల్గానిన్‌కు లేఖ వ్రాస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ ఈ విషయాన్నే నొక్కి వివరిస్తూ, సమావేశం విషయంలో అతి జరుగురుగా ఒడంబడికకు రావలసిన రాజ్యాలు అమెరికా, రష్యాలే అని అన్నారు.

శాంతి సహకారాలను దృష్టిలో పెట్టుకునే ఈ చర్చలను మనఃపూర్వకంగా జరపాలని కూడా పండిట్ నెహ్రూ అన్నారు.

మార్షల్ బుల్గానిన్ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు వ్రాసిన లేఖలో సూచించిన తొమ్మిది అంశాల ఎజెండాలోని కొత్త అంశాలేమీ లేవు. అయితే అన్నిటికంటె ముఖ్యమైనది అణ్వస్త్రాల పరీక్షల, ఉత్పత్తి వినియోగాలను బ్రిటన్, అమెరికా, రష్యాలచే విరమింపజేయడం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే భిన్నాభిప్రాయాల మధ్య సమన్వయం సాధించాలి."

శ్రీ లెవెలిన్ థాంప్సన్ ఈ చర్చల సమయాన హాజరైనాడు.

వైట్ హౌస్‌నుంచి వెళ్లిపోతూ శ్రీ డల్లెస్ పత్రికా ప్రతినిధులతో తాము శ్రీ థాంప్సన్ చెప్పినదే వినిపించామన్నాడు. మరేమీ వివరించక 'మేము కొన్ని అంశాలను చర్చించినాము' అని మాత్రమే ఆయన అన్నాడు.

దీనికిముందు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ డల్లెస్‌తో తాను సమావేశం తరువుతున్నాననీ, రష్యాతో సమావేశానికై వీలిచ్చే మార్గమేదైనా వున్నదేమో పరిశీలించడానికే ఈ సమావేశం ఏర్పాటు చెయ్యబడినదని కూడా అన్నాడు.

### బ్రిటన్ అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 5—శిఖరాగ్ర చర్చలకు తగు ఏర్పాట్లు చెయ్యడానికి వీలుగా విదేశాంగ మంత్రుల సమావేశం ముందు జరిపించదమే బ్రిటన్ అభిప్రాయమని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు పునరుద్ఘాటించాడు.

బాదాన్, ఫిబ్రవరి 3—జనవరి 30 వ తేదిని లాహిరి గ్రామంలో ఒక గోడ నిర్మాణంపై రగడా ఫలితంగా జరిగిన సంఘర్షణలో ఒకరు నిహతులై, పెక్కుమంది గాయపడ్డారు.

### భారత పారిశ్రామిక సంస్థలకు విదేశాలనుంచి ఋణాలు

#### వడ్డీలమీద ఆదాయం పన్ను మినహాయింపు

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—

ఇండియా ప్రభుత్వంవారు, మూడు అంతర్జాతీయ సంస్థలు—వాషింగ్టన్‌లోని ఎగుమతులు, దిగుమతుల బ్యాంకి, అంతర్జాతీయ పెట్టుబడుల కార్పొరేషన్, లండన్‌లోని కామన్‌వెల్త్ అభివృద్ధి నిధి కంపెనీలు—ఇండియాలోని పారిశ్రామిక సంస్థలకు మంజూరు చేయగల అప్పులమీద వచ్చే వడ్డీలను ఆదాయం పన్నునుంచి మినహాయించాలని నిర్ణయించారు.

ఈ సంధ్యను అమెరికా ప్రభుత్వం ఇండియాకు ఋణ్యజాపిన $22\frac{1}{2}$ కోట్ల డాలర్ల అప్పులోను, 15 కోట్ల డాలర్లు ఎగుమతి దిగుమతి బ్యాంకినుంచి రాగలవని భావిస్తున్నారు. అవసరమైతే లండన్‌లోని కామన్‌వెల్త్ డెవలప్‌మెంట్ కంపెనీనుంచి కూడా అవసరమైన సొమ్ము సేకరిస్తారట.

ఇండియా ఆదాయం పన్ను చట్టం ప్రకారం ఏ పారిశ్రామిక సంస్థ అయినా ప్రభుత్వం సమ్మతి లేదా ఉత్తరువు పొందిన ప్రకారం విదేశాలలోని పెట్టుబడి సంస్థలనుంచి అప్పులు పొందినప్పుడు, వాటిమీద చెల్లించే ఆదాయం పన్నులకు మినహాయింపు ఏర్పాటు కలదని నేడిచ్చట అధికార రీత్యా తెలియవచ్చింది. ఈ ప్రకారం పైన వివరించిన మూడు సంస్థలకు మినహాయింపు అనుమతిని ఇండియా ప్రభుత్వంవారు రిప్పుడు అధికారరీత్యా ప్రకటించారు.

ఆంధ్రప్రభ 12-2-58

నచిత్ర వార పత్రిక

ఇందులో

ఎక్కడికి వెళ్లాడో తండ్రి తనకు తెలియదు. అమ్మను అడిగినా చెప్పనంటుంది. ఉన్న చిన్నాన్న పగవాడై చూచున్నాడు. అతి విషాదకరమైన పరిస్థితిలో అడుగు పెట్టిన పసివాని జీవితంలో ఎన్ని సుడి గుండాలు!

హృదయాలు జలదరించే సన్నివేశాలతో కన్నీటిని తెప్పించే పెద్ద కథ...

రాం బాబు

కొత్త సీరియల్: అనుబంధాలు

ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు విజ్ఞాన కిరణాలను ప్రసరించే క్రొత్త శీర్షిక...

రమణాశ్రమ లేఖలు: కర్తా - కర్మ

ఆరు రసవత్తరమైన కథానికలు:

శర్మా—సంధ్యా; "అంబా"; ఆత్మీయత; శాళంగి; విజిటర్ గణేశం; దాంపత్యం

ఏలా ఏలా ఏలేలా?—కవిత

క్రతు దాశకం:

హింస—వ్యాసం

శాంప్రభ:

రహస్యం—గేయం; అనహేయ ఊరులు—పెద్ద కథ; పీలి నక్క; గొర్రె దాటు—కథలు

చిత్రప్రభ:

తారల సొంత చిత్రాలు—వ్యాసం

మామూలు శీర్షికలన్నీ

తెలుపు—నలుపు

64 పేజీలు వెల: 25 నయాపైసలు

గొప్ప అదృష్టము! సిక్కిం లాటరీ ఏజంటు: లాటరీ, యాడికి

(కంపెనీ ఆర్డరుచే ప్రకటించినది. —ఏజంటు)

టిక్కెట్టు 1కి రు. 1-10-0

డ్రా తేదీ 7-3-58 ముగింపు తేదీ 17-2-58

మొదటి ప్రయిజు రు. 55,000; రెండవ ప్రయిజు రు. 14,000; రు. 1,00,000 లకుపైగా పంచబడును. ప్రయిజులు 500 కు పైన. 2 టిక్కెట్లు రు. 3-2-0; 3 టిక్కెట్లు రు. 4-6-0; 4 టిక్కెట్లు రు. 5-10-0; 8 టిక్కెట్లు రు. 10-12-0; 16 టిక్కెట్లు రు. 19-8-0 మీ డబ్బు ముట్టినవెంటనే మీకు రసీదును, టిక్కెట్లను పంపబడును. నేడే మీ ఆర్డర్లు పంపి గొప్ప సంపదను ఆహ్వానించండి.

బి. రామకృష్ణ, పాండురంగాలయ వీధి, యాడికి, అనంతపురం జిల్లా.

లూమ్ మరియు లిమిట్ స్విచ్ లు

నిర్మాతలు: హిందుస్థాన్ క్లోకనర్ స్విచ్‌గేర్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-1




హోల్ సెల్లింగ్ ఏజెంట్లు: ఆర్మ్ స్ట్రాంగ్ స్మిత్ ప్రైవేట్ లి.

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES,
MADRAS-4 BANGALORE-3

రెడీ స్టాకులలోనుండి దొరకును
రస్టన్ హారిజంటల్ ఆయిల్ ఇంజన్లు
(అప్రూవ్డు గవర్నమెంటు లిస్టులో)
మరియు
రస్టన్ సెంట్రిఫ్యూగల్ పంపులు
మరియు
ఫెన్నర్స్ కాటన్ అండ్ హెయిర్ బెల్టింగులు
వివరములకు:
గ్రీవ్స్ కాటన్ & కో., లిమిటెడ్.,
19, సెకండ్ లైన్ బీచి, మద్రాసు-1.


## నోటీసు

1—4—58 లగాయితు 31—3—59 వరకు గుంతకల్లు రైల్వే ఆస్పత్రికి ఆహార పదార్థములు సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

దిగువ తెలిపిన అయిటములలో ఒక్కొక్క గ్రూపుకు టెండర్లు విడివిడిగా పంపవలెను.

గ్రూప్— 1 పాలు, వెన్న.
గ్రూప్— 2 మాంసాహార పదార్థములు.
గ్రూప్— 3 రొట్టె.
గ్రూప్— 4 ఇతర ఆహార పదార్థములు.
గ్రూప్— 5 వంటచెరకు, బొగ్గు.

గుంతకల్లు దక్షిణ రైల్వే డివిజనల్ పే మాస్టరుకుగానీ, గుంతకల్ స్టేషన్ మాస్టరుకు గానీ ధరావతు సొమ్ము క్రింద రు. 200/— చెల్లించి సదరు రశీదును జతపరుస్తూ అయిటముల ఒక్కొక్క గ్రూపుకు టెండరు ఫారములు పంపవలెను. సదరు సొమ్ము దిగువ పద్ధతులలో ఏ ఒక పద్ధతిలోనైనా చెల్లించవలెను. ధరావతు సొమ్ము 18—2—58 సా. 4 గంటల వరకు తీసుకొనబడును.

1. గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకు నగదు చెల్లించవలెను.
2. గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకు మనియార్డరు ద్వారా చెల్లించవలెను.

నోటు: ధరావతు సొమ్ము క్రింద చెక్కులు అంగీకరింపబడవు. అట్టి డిపాజిటుమీద వడ్డీ యివ్వబడదు.

టెండరు షరతులు గల టెండరు ఫారం కాపీలు, కావలసినసరుకుల షెడ్యూలు, కంట్రాక్టు షరతులు వగైరా ఒక్కొక్క దానికి రు. 2/— చెల్లించి, గుంతకల్లు రైల్వే ఆస్పత్రి డివిజనల్ మెడికల్ ఆఫీసరు ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారములు 15—2—58 సా. 4 గం. వరకు అమ్మబడును. ఆ తేదీ తరువాత టెండరు ఫారములు అమ్మబడవు.

సీల్డు కవర్లమీద "గుంతకల్ రైల్వే ఆస్పత్రికి ఆహార పదార్థముల సప్లయి నిమిత్తం టెండరు" అని సూపర్‌స్క్రయిబ్ చేసి, 24—2—58 సోమవారము సా. 4 గం. మించకుండా చేరునట్లు గుంతకల్లు రైల్వే ఆస్పత్రి డివిజనల్ మెడికల్ ఆఫీసరు ఆఫీసుకు పంపవలెను.

టెండర్లు 26—2—58 బుధవారం ఉ. 11 గం.కు గుంతకల్లు రైల్వే ఆస్పత్రి డివిజనల్ మెడికల్ ఆఫీసరు ఆఫీసులో తెరవబడును. టెండర్లు పెట్టినవారుగాని వారి ఏజంట్లుగాని ఆ సమయమున హాజరుకావచ్చును.

కే. రఘువేంద్రరావు,
డివిజనల్ మెడికల్ ఆఫీసరు,
దక్షిణరైల్వే, గుంతకల్లు.
గుంతకల్, మెడికల్ బ్రాంచి, డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు, 3—2—58.

## కావలెను

కడప జిల్లా టి. సుండుపల్లిలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

---

హైదరాబాద్, ఫిబ్రవరి 3—ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు న్యాయమూర్తి శ్రీ శ్రీపత్‌రావు పళనిత్కర్‌కు జోహారు అర్పించింది. ఆయన జనవరి 31 వ తేదీన బొంబాయిలో మరణించారు. ఆయన లోగడ హైదరాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను, ఇటీవలి వరకు బొంబాయి హైకోర్టు న్యాయమూర్తిగాను వున్నారు.

ఆంధ్రప్రభ
(ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు)
1958 ఫిబ్రవరి 7, శుక్రవారం

## పంచాయతీలు

పంచాయతీ పరిపాలనకు భారత రాజ్యాంగమే సముచిత ప్రాముఖ్యం ఇచ్చింది. రాజ్యాంగంలోని 40 నిబంధన ప్రకారం గ్రామ పంచాయతీల స్థాపన ప్రభుత్వ కర్తవ్యం, అంతే కాదు; పంచాయతులు స్వపరిపాలనా సంస్థలుగా కొనసాగడానికి తగు సౌకర్యాలను, అధికారాలను సమకూర్చడం కూడా ప్రభుత్వ బాధ్యతగా పై నిబంధన పేర్కొన్నది.

అందుచేతనే, రెండు మూడు రోజుల కిందట ప్రధాని నెహ్రూ జయపూర్‌లో రాజస్థాన్ పంచాయత్ సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తూ "పంచాయతీ రాజ్యం" కేవల నినాదం కాదనీ, భారతదేశం తనకై తాను కోరి వరించిన మూలసూత్రమనీ వక్కాణించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట భారతదేశంలో పరిపాలనా వ్యవస్థ మార్పు చెందిందని చెబుతూ, ప్రస్తుత వ్యవస్థలో స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి కూడా గ్రామ పంచాయతీలే ప్రాతిపదికలని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. పై అభిప్రాయాన్నే మరికొంత విపులీకరిస్తూ ప్రతి గ్రామంలో సౌష్ఠవమైన పంచాయతీ స్థాపితమై ప్రజావసరాలను తృప్తిపరచగలిగినప్పుడే ప్రజాస్వామికం జయప్రదం కాగలదని కూడా ఆయన వివరించారు.

భారత రాజ్యాంగ నిబంధననుసరించి కానీ, పైనుదహరించిన ప్రధాని వాక్యాలనుబట్టి కానీ నూతన వ్యవస్థలో పంచాయతీల పరిపాలన లోగడ బ్రిటిష్ హయాములో అమలునందున్న నామమాత్రపు స్థానిక స్వపరిపాలనా విధానం వంటిది కాదు. వికేంద్రీకరణ సూత్రాన్ని వాంఛించేవారి కంటినీరు తుడవడానికో, లేదా గ్రామపెద్దలలో కొందరికి పదవులు కట్టబెట్టి స్థానికాభిమానాలను సంతృప్తిపరచడానికో సృష్టించబడిన పథకం కాదు.

"ఇండియాలోని 37 కోట్ల జనాభాలో నూటికి 80 వంతులు ప్రజలు నివసించే లక్షలాది గ్రామాలను, ప్రస్తుతం వాటి శోచనీయ స్థితిని దృష్టిలో పెట్టుకుని రచించబడిన పథకం అది. పదేళ్ళ క్రితం దేశానికి సిద్ధించిన స్వాతంత్ర్య ఫలితాన్ని కొద్దిమంది పట్టణవాసులకే కాక, జాతి మత కుల వర్గ విచక్షణ లేకుండా అసంఖ్యాక ప్రజానీకానికి అందజేసే సంకల్పంతో కల్పించబడిన కార్యక్రమం అది. అధికారవర్గంచే పరిపాలించబడుతున్నామనే భావం తొలగిపోయి, పరిపాలనలో స్వయంగా పాల్గొంటున్నామనే భావాన్ని ప్రజాబాహుళ్యంలో పెంపొందించడానికై అన్వేషించబడిన వ్యవస్థ అది. ప్రతిపౌరుడు తాను కోరదగిన హక్కులేకాక నిర్వర్తించవలసిన బాధ్యతలు కూడా కలవని గుర్తించడానికై నిర్మించబడిన ప్రణాళిక అది.

సమతా సిద్ధాంతంపై ఆధారపడిన నూతన సమాజానికి ప్రాతిపదికగా, శాంతియుతమైన ఆర్థిక, సాంఘిక విప్లవానికి ఉపకరణంగా, సంక్షేమ రాజ్య స్థాపనకు ప్రధానాంగంగా పరిగణించినప్పుడే పంచాయతీ సంస్థల నిజతత్వాన్ని గుర్తించడానికి వీలున్నది.

పంచవర్ష ప్రణాళిక కర్తలు కూడా గ్రామపంచాయతీల విలువను గుర్తించారు. గ్రామపునరుద్ధరణకు సమగ్రమైన ప్రణాళిక లేనిపక్షంలో చిన్న కమతదారులు, భూవసతి లేని కార్మికులు, స్వల్పజీవనాధారాలుగల ఇతర వృత్తులకు చెందినవారు మొదలైన దుర్బల వర్గాలకు ప్రభుత్వ సహాయం సక్రమంగా అందజాలదనీ, అందుచేత గ్రామ పంచాయతీలకు ఎక్కువ బాధ్యతలను సంక్రమింపజేసి, వానిని బలపరచడం అవసరమనీ రెండవ పంచవర్ష ప్రణాళిక సూచించింది.

అంతేకాదు; ప్రస్తుతం మన దేశంలోని కొన్ని రాష్ట్రాలు మాత్రం ఆహార స్వయం సమృద్ధిని సాధించగల్గినా, మొత్తం దేశాన్ని తీవ్రంగా ఎదుర్కొంటున్న ఆహార సమస్యను త్వరగా పరిష్కరించాలన్నా, గృహపరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగాన్ని తొలగించాలన్నా, కమ్యూనిటీ ప్రాజెక్టులు మొదలైన సంక్షేమ కార్యక్రమాలను వృద్ధిపరచాలన్నాకూడా గ్రామపంచాయతీలను సర్వాంగ సంపన్నంగా చెయ్యడం అవసరమే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీల విలువను గుర్తించిందనడానికి, ఆర్థికంగా, ఇతర విధాల కూడా సాధ్యమైనంత వరకు పంచాయతీలకు తోడ్పడేందుకు సిద్ధంగా వున్నదనడానికి పశ్చిమ గోదావరి జిల్లా పంచాయతీ అధ్యక్షుల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న తాడేపల్లి గూడెంలో చేసిన ప్రసంగం తార్కాణం.

స్థానిక సంస్థల విషయంలో ఇతర రాష్ట్రాలకంటె ఆంధ్ర రాష్ట్రం ముందడుగు వేస్తున్నందుకు, పంచాయతీల నిర్వహణలో ఆంధ్ర మహిళలు సయితం శ్రద్ధ వహిస్తున్నందుకు సంతోషిస్తున్నాము.

పంచాయతీలు గ్రామాలలోని ప్రజలందరి సహకారాన్ని పొందగల్గిన పక్షంలో ప్రభుత్వంపై ఆధారపడకుండానే స్వయం సహాయంతో అనేక కార్యాలను సాధించవచ్చు. ప్రజోద్యమాలకు ప్రభుత్వ సహాయంకూడా అమరినప్పుడు గ్రామ సౌభాగ్యానికి లోటే ఉండదు.

## పెదనందిపాడు హైలెవెల్ ఛానల్

### వెంటనే ఏర్పాటుకు విజ్ఞప్తి

మంగళగిరి, ఫిబ్రవరి 4—కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, కేంద్ర ఇరిగేషన్‌శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యం. యల్. హాతీ, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగార్లు విజయవాడనుంచి గుంటూరు వెడుతూ మంగళగిరికి రాగానే వారికి మండలి కాంగ్రెసు తరఫున అధ్యక్ష కార్యదర్శులు శ్రీ శిరందాసు సాంబయ్య, శ్రీ గ్రంధిశిరి వెంకటేశ్వర్లుగార్లు స్వాగతమిచ్చి, పుష్పమాలలు వేశారు.

మంత్రులకు ఒక మెమొరాండం సమర్పించారు. అందులో ఇలా పేర్కొన్నారు:

"పెదనందిపాడు హైలెవల్ ఛానల్ వెంటనే త్రవ్వించి, రైతులు అధికోత్పత్తి చేయుటకు అవకాశం కల్పించాలి. అనేక సంవత్సరముల నుంచి మా పట్టణం నీటి కరువుతో బాధపడుచున్నది గాన నందిపాడు హైలెవల్ ఛానల్ ఆత్మకూరుకు పడమర ప్రక్కగా ఏర్పాటు చేసినచో మంగళగిరికి నీటి సరఫరా స్కీముకు అవకాశం కలుగును గాన మంగళగిరి ప్రజల నీటి యిబ్బంది తొలగించాలి. పెదనందిపాడు హైలెవల్ ఛానల్ మంజూరుచేస్తూ వెంటనేత్రవ్వించు ఏర్పాట్లు చేయించాలి.

"పట్టణ జనాభా 25 వేలు. మా పట్టణం వ్యాపారకేంద్రం. చుట్టుపట్ల గ్రామాల ప్రజల సౌకర్యములు, వర్తకుల సౌకర్యముల నిమిత్తం యిచ్చట స్టేట్ బ్యాంకి ఏర్పాటు చేయాలి. మంగళగిరి పట్టణ నీటి సరఫరా స్కీముకు సగం ఖర్చు గ్రాంటుగా యివ్వించాలి.

"మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ క్షేత్రం ముఖ్య క్షేత్రాలలో ఒకటి. కేంద్ర యాత్రా స్థలములలో యీ క్షేత్రమును గూడా చేర్పించి, యిచ్చట యాత్రికులకు సకల సౌకర్యములు గలుగజెయ్యాలి".

మంత్రులు ఇచ్చటనుంచి పరివారంతో గుంటూరు వెళ్లారు.

---

మధురై, ఫిబ్రవరి 4—భాషా సమస్యపై శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఫిబ్రవరి 6, 7 తేదీలలో యిక్కడ మూడు సమావేశాలలో ప్రసంగిస్తారు.

## భారత ప్రభుత్వం అధికార భాషపై చర్చ

### మార్చిలో కలకత్తాలో అఖిలభారత మహాసభ ఏర్పాటు

కలకత్తా, ఫిబ్రవరి 4—అధికార భాషల సమస్యను గురించి చర్చించడానికి మార్చి 1, 2 తేదీలలో ఒక అఖిల భారత మహాసభ ఏర్పాటు చేయబడ నున్నదని జాతీయ భాషా ప్రచారక సంఘం (అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ ది నేషనల్ లాంగ్వేజస్ ఆఫ్ ఇండియా) నేడిక్కడ ప్రకటించింది.

బెంగాలీ మహాసభ ఏర్పాటు చేసిన కార్యవర్గం ఆమోదించిన తీర్మానానుసారం ఈ మహాసభ ఏర్పాటు చేయబడింది.

శ్రీయుతులు సి. రాజగోపాలాచారి, మీర్జా ఇస్మాయిల్, సి. పి. రామస్వామి అయ్యర్, ఏ. కోదండరావు, మాస్టర్ తారాసింగ్, వి. పి. మీనన్, సర్ శామ్యూల్ రంగనాధన్, ఫ్రాంక్ ఆంథోనీ మున్నగువారు ఆహ్వానించబడ్డారు.

### ఇంగ్లీష్ ఇంకా పెక్కేళ్లువుండాలని డాక్టర్ సుబ్బరాయన్ ప్రసంగం

కోయంబత్తూర్, ఫిబ్రవరి 2— డాక్టర్ పి. సుబ్బరాయన్ నిన్న సాయంకాలం ఇక్కడి గవర్నమెంట్ ఆర్ట్సు కాలేజి వుత్సవాలకు అధ్యక్షత వహించిన సమయంలో ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వం అధికార భాషపై జరుగుతున్న వాదవివాదాలను ప్రస్తావించి, ఇంగ్లీషు పెక్కు సంవత్సరాలవరకు ఇండియన్ యూనియన్ అధికార భాషగా కొనసాగాలని అన్నారు.

"దక్షిణ భారతంలోని ప్రజలు తమకు దీనివల్ల హాని కలుగగలదంటున్నారు. భారత దేశంలోని ఇతర ప్రాంతాలవారు తమిళుల అభిప్రాయాలను గ్రహించి, వారి భయానుమానాలను తొలగించడానికి ప్రయత్నించాలి. ఇది జరిగితే దేశమంతా ఒక్కటనే భావం కలుగడానికి కూడా యిది తోడ్పడగలదు. హిందీ ప్రచారకులే హిందీకి ఘోర శత్రువులు. భాషలు వాటంతట అవి అభివృద్ధి కావడానికి అవకాశ మివ్వాలి. కెనడాలో రెండు భాషలకు సమాన ప్రాధాన్యం వుంది. కొందరు ఫ్రెంచి మాట్లాడుతారు: తక్కినవారంతా ఇంగ్లీషే మాట్లాడుతారు. స్విట్జర్లాండులో జర్మన్, ఫ్రెంచి, ఇంగ్లీష్, రోమనిక్ భాషలు వ్యవహరించబడుతాయి. వీటికి సమప్రాధాన్య మివ్వబడింది. సహనభావం పెక్కు సమస్యలను పరిష్కరిస్తుంది. సహనం లేకపోవడం, నా భాష, నా కులం— అనేవి పెక్కు అల్లర్లకు కారణాలు." అని ఆయన అన్నారు.

## శ్రీ సాంబమూర్తిగారికి ఢిల్లీ ఆంధ్రుల జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి ఢిల్లీ నగరంలోని ఆంధ్రులు నేడు సంతాపం ప్రకటించారు.

ఈ సందర్భంలో ఆంధ్రా అసోసియేషన్ ఆధ్వర్యాన సభ జరుపబడింది. డాక్టర్ బి. విశ్వనాథ్ సభకు అధ్యక్షత వహించారు.

భారతదేశ స్వాతంత్ర్య సమరంలో శ్రీ బులుసు సాంబమూర్తిగారు వహించిన ప్రముఖ పాత్రను గురించి వక్తలు ప్రసంగించారు.

తరువాత సభవారు రెండునిమిషాల సేపు మౌనం వహించారు.

### శ్రీకాకుళం పౌరుల శ్రద్ధాంజలి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 5—నిన్న సాయంకాలం జిల్లా కాంగ్రెస్‌కార్యాలయంలో సభ జరిగింది. శ్రీ యం. వెంకటరెడ్డి పంతులుగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపం ప్రకటిస్తూ, ఆయన త్యాగశీలం, ధైర్య సాహసాలను ప్రస్తుతిస్తూ శ్రీయుతుల పోలాకి సూర్యనారాయణ, కొమర శంకరనారాయణ, బంధ్యాల సుబ్బారావుగార్లు ప్రసంగించారు.

తరువాత సభవారు సంతాప తీర్మానం చేసి, కొంతసేపు నిశ్శబ్దంగా వున్నారు.

### బందరు మునిసిపల్ కౌన్సిల్ సంతాప తీర్మానం

బందరు, ఫిబ్రవరి 3—బందరు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ కోళ్లపర్తి నరసింహారావుగారి అధ్యక్షతను నిన్న సాయంకాలం సమావేశమై, మహర్షి బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాప తీర్మానం చేసింది. శ్రీ సాంబమూర్తిగారి కుటుంబానికి సానుభూతిని తెలియజేసింది. ఆయన గౌరవార్థం సమావేశం వాయిదా వేయబడింది.

### వెంకటగిరిలో సంతాపసభ

వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 4—వెంకటగిరి టౌన్ కాంగ్రెస్ యాజమాన్యాన వెంకటగిరి బజారులో, గాంధీజీ చౌకువద్ద నిన్న సాయంకాలం మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణంపట్ల సంతాపం తెలియజెయ్యడానికి శ్రీ కనుపర్తి నారాయణరావుగారి అధ్యక్షతన సభ జరిగినది.

శ్రీ పుదుచ్చేరి రామకృష్ణయ్య, శ్రీ బీరం రామనాథం, శ్రీ నారాయణరావుగార్లు శ్రీ సాంబమూర్తిగారి ధైర్యసాహసాలు, పట్టుదల, త్యాగం, కాంగ్రెస్ యెడ భక్తివిశ్వాసాలను గురించి ప్రసంగించారు. తదుపరి సంతాప తీర్మానం సభవారు లేచి నిలబడి ఆమోదించారు.

---

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—పార్లమెంటులో అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ప్రభుత్వంచేసే ప్రకటనలను పార్లమెంటు సభ్యులు పరిశీలించడానికి ఇకమీద ఇతోధికంగా సమయం కేటాయించబడుతుందని తెలుస్తున్నది.

ఇంతవరకు ఈ ప్రకటనలు లోకసభలో ప్రశ్నల సమయానికి పదిహేను నిమిషాలకు ముందు ప్రశ్నలువేసే సభ్యులకు అందజేసేవారు. పార్లమెంటు కార్యక్రమ నిబంధనలలో స్వీకరుచేసిన సవరణ మేరకు ఇకమీద ఈ ప్రకటనలు అరగంట ముందు అందజేయబడుతాయి.

# దక్షిణ రాష్ట్రాలలో మైనారిటీల సంక్షేమం

## పదేళ్ళలో వారికి గల ప్రతిబంధకాలు తొలగిపోగలవని శ్రీ మాలిక్ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5—దక్షిణ రాష్ట్రాలలో భాషరీత్యా గల అల్పసంఖ్యాక వర్గాలకు ప్రస్తుతం వున్న ప్రతిబంధకాలన్నీ పది సంవత్సరాలలో తొలగిపోగలవని కమిషనర్ శ్రీ బి. మాలిక్ నేడిక్కడ మాట్లాడుతూ పేర్కొన్నారు.

శ్రీ మాలిక్ ఇక్కడ అల్ప సంఖ్యాక వర్గాల ప్రతినిధులతో చర్చలు జరిపారు.

ఆ చర్చల అనంతరం శ్రీ మాలిక్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మైనారిటీల సమస్యల గురించి సమగ్రంగా పరిశీలన జరపడమే తన కార్యక్రమమని, దేశంలోని అన్ని ప్రాంతాలను సందర్శించిన తర్వాత బహుశా ఆరు మాసాల లోపల తాను ప్రెసిడెంట్‌కు సరాసరి నివేదికను సమర్పించగలనని తెలిపారు.

మద్రాసు రాష్ట్రంలోని కన్యాకుమారి జిల్లాలో గల తమిళుల సమస్యలు దక్షిణ రాష్ట్రాలలో వున్న ఇతర మైనారిటీల సమస్యల కంటె తీవ్రమైనవని అక్కడ నివసిస్తున్న తమిళులకు మలయాళం మాత్రమే తెలుసునని, వారు ఇప్పుడు ప్రభుత్వంతో తమిళంలో తమ వ్యవహారాలను జరుపుకోవలసి వచ్చిందని ఆయన అన్నారు.

భాషాప్రయుక్త రాష్ట్రాలవల్ల భాషరీత్యాగల అల్పసంఖ్యాకవర్గాలకు కొన్ని చిక్కులు కలిగినవని, అయితే, దక్షిణ భారతంలో ఆంధ్ర ప్రదేశ్, మైసూర్ రాష్ట్రాలలో మైనారిటీలకు కొన్ని సమస్యలు వున్నప్పటికీ అవి అంత తీవ్రమైనవి కావని శ్రీ మాలిక్ పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని మైనారిటీల సంక్షేమానికి అన్ని చర్యలను తీసుకోగలదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు హామీ యిచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఆయన ఇక్కడ ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్ గార్లతో, ఇతర అధికారులతో చర్చలు జరిపారు.

ఇతర రాష్ట్రాలలో వున్న విధంగానే ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా మైనారిటీలకు గల సమస్యలలో విద్యా సౌకర్యాలను కల్పించడానికి, తెలంగాణా ప్రాంతంనుంచి ఆంధ్రకు ఆంధ్రనుంచి తెలంగాణా ప్రాంతానికి ఆఫీసర్లను బదిలీ చేయడానికి సంబంధించిన సమస్యలు ప్రధానమైనవని ఆయన అన్నారు.

భాషా మైనారిటీల సంఘం ప్రతినిధులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ (ఎం. పి.) నాయకత్వాన తనను కలుసుకొని రాష్ట్రంలో మైనారిటీ వర్గాలైన ముస్లింలు, కన్నడిగులు, మహారాష్ట్రులకుగల చిక్కుల గురించి తెలియజేసినారని శ్రీ మాలిక్ ప్రకటించారు.

ఆంధ్ర, తెలంగాణాల మధ్య ఉద్యోగుల బదిలీల విషయమై వారు మరికొన్ని ఫిర్యాదులు చేసినారని, ఉదాహరణకు డాక్టర్లను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి బదిలీచేయడంవల్ల రోగుల భాష తెలియని చిక్కు ఏర్పడు తున్నట్టు వారు తెలియజేశారని, న్యాయ శాఖకు సంబంధించిన అధికారుల బదిలీల విషయంలో అదే విధమైన చిక్కుల గురించివివరించబడిందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ మాలిక్ ఇప్పటికి మద్రాసు, తిరువేంద్రం, కన్యాకుమారి, బెంగుళూరు, మైసూరు ప్రాంతాలను సందర్శించారు. ఆయన ఔరంగాబాద్ సందర్శించిన తర్వాత బొంబాయి వెళ్లి అక్కడినుంచి తన ప్రధాన కేంద్రమైన అలహాబాద్ చేరుకుంటారు.

## భూ సంస్కరణల విధానాలు

### స్పష్టమైన ప్రభుత్వ ప్రకటన అవసరమని వివరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 5—ఇండియాలో అమెరికా సాంకేతిక సహాయ సంస్థ డైరెక్టరు శ్రీ హొవార్డు ఇ. హౌస్టన్ నేడిచ్చట రోటరీ క్లబ్బు సమావేశంలో ప్రసంగిస్తూ భూ సంస్కరణలపై ప్రభుత్వం తన విధానాలను సాధ్యమైనంత తక్కువ ఆలస్యంతో నిర్ణయించి ప్రకటించడం అవసరమని అన్నారు.

భూ సంస్కరణల విధానంలో ప్రభుత్వం సందిగ్ధంగా వుంటున్నందున ప్రభుత్వం చేయనున్నదేమిటో తెలియని కారణాన వ్యవసాయోత్పత్తి దెబ్బ తింటున్న దన్నారు. వ్యవసాయపు పంటల ఉత్పత్తి పెరగాలంటే ఈ సందిగ్ధ పరిస్థితి వెంటనే తొలగిపోవాలన్నారు.

అమెరికా ఆర్థిక సహాయ కార్యక్రమాలను గురించి ఆయన ప్రస్తావిస్తూ మధ్యరకం పరిశ్రమలకు అప్పులు పెట్టడానికిగాను ప్రయివేటు బ్యాంకులకు డబ్బును అందుబాటు చేయడంతో కొత్తరకం కార్యక్రమాలు ప్రారంభం కాగలవన్నారు. వచ్చే కొన్ని నెలలోనే ఈ కార్యక్రమం అమలు జరగగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ మధ్యను ఇండియాకు అమెరికా యిచ్చిన అప్పును గురించి శ్రీ హౌస్టన్ ప్రస్తావిస్తూ, దానినిబట్టి అమెరికా ప్రజలకు ఇండియా పట్ల గల ఆదరాభిమానాలు వ్యక్తమౌతున్నాయన్నారు. పంచవర్ష ప్రణాళికకు యిస్తున్న అప్పులలో యిది చివరిది కాబోదని కూడా తెలియజేశారు.

---

చినకాకాని, ఫిబ్రవరి 4—కేంద్ర రక్షణ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, కేంద్ర ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యం. యల్. హాతీ, రాష్ట్ర నీటి ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగార్లు యిచ్చటికి వచ్చారు. వారికి పంచాయతీ అధ్యక్షులు శ్రీ గుర్రం వెంకటేశ్వరరావుగారు పుష్పమాలలు వేసి స్వాగత మిచ్చారు.

బాలబాలికల స్కౌట్లు మంత్రులకు సైనిక వందన మాచరించారు.

మంత్రులు పరివారంతో యిచ్చటనుంచి గుంటూరు వెళ్లారు.

## రష్యా విమానానికి అమెరికన్ వైమానికులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 4—అమెరికాలో రష్యా కొత్త రాయబారిగా నియమించబడిన శ్రీ మెన్షికోవ్ గురువారంనాడు ఒక సోవియెట్ టి. యు. 104 జెట్ వాణిజ్య విమానంలో వస్తారని అమెరికన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

శ్రీ మెన్షికోవ్ కోపెన్‌హేగన్, లండన్, కెఫ్లావిక్, గాండర్‌లమీదుగా ప్రయాణం చేస్తారు.

అమెరికా హద్దులోకి ఆయన ప్రయాణం చేస్తున్న విమానం రాగానే అమెరికన్ పౌర విమాన సంస్థ ఆ విమానంపై కంట్రోల్ తీసుకొంటుంది. అమెరికన్ వైమానికులు గాండర్‌దగ్గరే ఆ విమానంలో ఎక్కుతారట.

## ఏ. ఐ. సి. సి. కార్యదర్శులు

### శ్రీ అల్లూరికి ఉత్తరాది రాష్ట్రాల బాధ్యతలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు కొత్తగా నియమించబడిన ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శిని, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, బొంబాయి, పంజాబు, హిమాచల్ ప్రదేశ్ ఢిల్లీ రాష్ట్రాల కాంగ్రెసు వ్యవహారాలను చూస్తూ వుండాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ కోరినట్లు తెలుస్తున్నది. మిగిలిన రాష్ట్రాల వ్యవహారాలను మరొక కార్యదర్శి శ్రీమన్ నారాయణ చూడగలరని కాంగ్రెసు అధ్యక్షునికి సన్నిహితమైన వర్గాల ద్వారా తెలుస్తున్నది.

గత సంవత్సరాలలో వలె, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా మూడవ వారి నియామకం ఇక జరగక పోవచ్చునట.

## కృష్ణాజిల్లాలో బస్సు ఛార్జీలు

### జాతీయం చేసినప్పుడు మైలుకు నాలుగు నయా పైసలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6—కృష్ణా జిల్లాలో రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ వారు 66 బస్సు రూట్లను స్వాధీనం చేసుకొని, తమ బస్సులను నడిపినప్పుడు మైలుకు నాలుగు నయా పైసలు చొప్పున గరిష్ఠమైన రేటును అన్ని రూట్లలోను వసూలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

మోటారు బండ్ల చట్టం ప్రకారం ప్రయాణీకుల మీద విధించే పన్ను కూడా ఈ నాలుగు నయా పైసలలోను చేరి వుంటుంది.

ఇలా నిర్ణయించిన ఈ రేటు ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం అమలులో వున్న రేటుకు సమానంగా వుందని, బస్సు సర్వీసులను జాతీయం చేసినందున రేట్లు పెరగవని తెలుస్తున్నది.

ఇలా ప్రభుత్వం ఉద్దేశిస్తున్న రేట్లకు సంబంధించిన చిత్తు ప్రతిపాదనను ప్రభుత్వం నేడు ప్రకటించింది. అభ్యంతరాలకు, సూచనలకుగాను నెల రోజుల వ్యవధిని యిచ్చింది కూడా.

## అలంపురం అసెంబ్లీ సభ్యుని ఎన్నిక రద్దు

### ఎలక్షన్ ట్రిబ్యునల్ తీర్పు

హైదరాబాదు, ఫిబ్రవరి 6—శ్రీమతి జయలక్ష్మీ దేవమ్మగారు, ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యురాలు, ఎన్నిక చెల్లదని ఎలక్షన్ ట్రిబ్యునల్ నిన్న తీర్పు చెప్పింది.

ఆమె మహబూబ్ నగర్ జిల్లా అలంపురం నియోజక వర్గంనుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు. అయితే ఆమెతో ముఖాముఖి పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ జనార్దన రెడ్డిగారు, ఆమెకు గవర్నమెంటు కంట్రాక్టులతో సంబంధం కలదని, ఆ నియోజక వర్గంలో కొందరు వోటర్ల పేర్లు చేర్చలేదని ఎన్నికల అర్జీని దాఖలు చేయగా, శ్రీ షరీపుద్దీన్ అహ్మద్ ఎలక్షన్ ట్రిబ్యునల్‌గా దానిని విచారించి ఆమె ఎన్నికను రద్దు చేశారు.

అసెంబ్లీకి ఎన్నికైన కాంగ్రెసు సభ్యుని ఎన్నిక చెల్లదని ట్రిబ్యునల్ తీర్పు రావడం ఇదే ప్రథమం.

---

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—1957 వ సంవత్సరపు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (బొంబాయి సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. శలవుపైన వెళ్లినందున ఏర్పడిన ఖాళీలలో స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్లను నియమించడానికి ఈ బిల్లు సెషన్సు జడ్జీలకు అధికార మిస్తుంది.

# విద్యావ్యాప్తి - ఆజాద్ సూచనలు

(1 వ పేజీ తరువాయి)

ద్వితీయ ప్రణాళిక ప్రథమ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వాలు పునర్వ్యవస్థీకరణ వ్యవహారంలో లగ్నమయాయి. విద్యా విషయమై తగు శ్రద్ధ వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు తీరికలేకపోయింది. దీనికితోడు దేశంలో ఆర్థికంగా తీవ్ర పరిస్థితి ఏర్పడింది. సర్వావసానం విద్యా భవనాల నిర్మాణ కార్యక్రమాన్ని తగ్గించవలసి వచ్చింది.

కిందటి సెప్టెంబర్‌లో రాష్ట్ర విద్యామంత్రుల సమావేశం జరిగింది. ద్వితీయ ప్రణాళిక లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రత్యేక శ్రద్ధ వహించి కృషి చేయగలమని వారు హామీ యిచ్చారు. తగిన సిబ్బంది లేకపోవడం, ప్రజల ఔదాసీన్యం యీ సమస్యలు కూడా ఆర్థిక చిక్కులకు తోడయాయి. ఈ చిక్కుల మాట ఎలావున్నా, విద్యా విషయంలో మనం గమనీయమైన అభివృద్ధిని సాధించామనడానికి ఒక ఉదాహరణ చెబితే చాలు. విద్యామంత్రిగా నేను మొదట పదవీ స్వీకారం చేసినపుడు కేంద్ర బడ్జెటులో విద్య క్రింద 2 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించబడింది. కాని ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.

30 కోట్లు పైగా యీ పద్దుకింద ఈ ఏడు కేటాయించబడింది. కేవలం కేటాయింపు పెరగడమే కాదు. అన్ని రకాల విద్యా విషయక కార్యకలాపాలలోను అభివృద్ధి సాధించబడింది.

### జాతీయ భాషావివాదం

భాషా సమస్యపై దేశంలో ప్రస్తుతం వివాదం చెలరేగుతున్నదనే విషయం మీకు తెలియంది కాదు. ఈ సమస్యపై ప్రస్తుతం పార్లమెంటు కమిటీ ఒకటి విచారణ జరుపుతోంది. గనుక దీని బాగోగులను గురించి నేను ప్రస్తావించదలచుకోలేదు. అయితే హిందీ ఏ తేదీన అధికార భాషగా ప్రవేశ పెట్టినప్పటికీ, దానిని సాధ్యమైనంత త్వరలో అభివృద్ధి చేయడానికి మనం కృషి చేయాలి. యీ విషయంలో విద్యామంత్రిత్వశాఖవారు తీసుకొన్న చర్యలను మీకు సమర్పించిన నివేదికలో వివరించడమైంది. హిందీని విరివిగా ఉపయోగించడానికి అడ్డువస్తున్న ప్రధాన ప్రతిబంధకాలలో ఒకటి చాలవరకు తొలగిపోయింది. మాధ్యమిక దశకు కావలసిన సాంకేతిక వైజ్ఞానిక పదజాలం యిప్పుడు రూపొందించబడింది. విశ్వ విద్యాలయ దశకు కావలసిన పదజాలాన్ని తయారుచేసే పని ఇటీవల ప్రారంభమైంది. ఈ పని త్వరలో పూర్తి కాగలదనీ, వివిధ దశలలో భారతీయ భాషలను విరివిగా వాడడానికి అడ్డు వస్తున్న ప్రధాన ప్రతిబంధకాలలో ఒకటి తద్వారా తొలగిపోగలదని ఆశిస్తున్నాము. వైజ్ఞానిక సాంకేతిక గ్రంథాలను హిందీలోకి అనువదించే కార్యక్రమం కూడా ప్రారంభించబడింది.

ఈ రంగంలో ఒక ముఖ్య విషయాన్ని గురించి జరిగిన కృషిని మీకు వివరిస్తున్నాను. హిందీ భాషకు, యితర భారతీయ భాషలకు సామాన్యమైన పదాలను పరిశీలించడానికి భారత విద్యామంత్రిత్వ శాఖ ఒక కమిటీని నియమించిన సంగతి మీకు జ్ఞాపకం వుండి వుంటుంది. ఈ కమిటీ తన పనిని పూర్తి చేసింది. ఇతర భారతీయ భాషలలో వాడుకలో వున్న హిందీ పదాల జాబితాలుగల నిఘంటువులు ప్రచురించబడ్డాయి. భాషా విషయక పరిశీలనతోబాటు, అన్ని భారతీయ భాషలలో సామాన్యమైనవిగా వున్న పదాలను సూచించడం జరిగింది. హిందీ, తదితర భారతీయ భాషలను అభివృద్ధి చేయడానికి ఆ పరిశీలన ఎంతో ఉపయోగం. ఈ సామాన్య పదాలను విడనాడితే, సామాన్యంగా అందరికీ అర్థమయ్యే పదాలను మనం పోగొట్టుకోడమే గాక, భారత దేశంలోని వివిధ భాషావర్గాల సన్నైక్యతకు, సామరస్యానికి భంగం వాటిల్లగలదు.

### ఆంగ్లభాష ప్రతిపత్తి

భారతీయ విద్యలో ఇంగ్లీషు యొక్క స్థానాన్ని గురించి కొద్దిగా ప్రస్తావిస్తాను. కుంజ్రూ కమిటీ తయారు చేసిన నివేదికనుమీరు చూసేవుంటారు. ఆ నివేదిక అభిప్రాయార్థం రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడినందున, ఈ దశలో ఆ నివేదికను గురించి ఎట్టి వ్యాఖ్యానాలు చేయదల్చలేదు. అయితే ప్రస్తుత పరిస్థితులలో విశ్వ విద్యాలయాలలో సక్రమమైన విద్యా ప్రమాణాలు వుండాలంటే, ఆంగ్ల భాషాజ్ఞానం అత్యవసరం. ఆంగ్ల భాషలోని ప్రామాణిక పాఠ్య గ్రంథాలను, విషయ సేకరణ గ్రంథాలను విద్యార్థులు సక్రమ వినియోగం చేసుకోలేకపోతే విద్యా రంగంలో ముఖ్యంగా శాస్త్రీయ, సాంకేతిక విద్యలలో అభ్యుదయం కుంటుపడక తప్పదు.

విద్యార్థుల ఆంగ్లభాషా ప్రమాణాలు పన్నగిలినందుకు అనేకమంది విద్యావేత్తలు ఆందోళన పడుతున్న సంగతి మీకు తెలిసిన విషయమే. ఇందువల్ల మిగతి అన్ని రంగాలలోని ప్రమాణాలు కూడా కొంతవరకు క్షీణిస్తున్నాయి. సెకండరీ దశలో ఆంగ్లభాషా ప్రమాణాలను పెంపొందించడం అత్యవసరమైంది. బ్రిటిష్ కౌన్సిలు, ఫోర్డు ధర్మ సంస్థల తోడ్పాటుతో భారత విద్యామంత్రిత్వ శాఖ హైదరాబాదులో ఆంగ్ల భాషా పరిశీలనల జాతీయ సంస్థను నెలకొల్పడానికి ఒక పథకం ఖరారు చేయబడింది.

ప్రపంచంలోని సుప్రసిద్ధ మానసిక శాస్త్రవేత్త డాక్టర్ పెన్‌ఫీల్డు విదేశ భాషాభ్యాసాన్ని గురించి వెల్లడించిన అభిప్రాయాలు మీ అందరకూ పంపబడ్డాయి. విద్యార్థులు తమ లేత వయస్సులోనే విదేశ భాషను అతి త్వరగా అభ్యసించగలరని డాక్టర్ పెన్‌ఫీల్డు పేర్కొన్నారు. అందువల్ల జూనియర్ బేసిక్ విద్యాదశ చివర ఆంగ్లభాషా బోధనను ప్రవేశ పెట్టడం సముచితమనే భావాన్ని ఆయన అభిప్రాయాలు బలపరుస్తున్నాయి. హైదరాబాదులోని ఆంగ్లభాషా పరిశీలనల జాతీయ సంస్థ సెకండరీ దశలో ఆంగ్ల భాషా బోధనా ప్రమాణాలను పెంపొందించడానికే గాక, ఈ సమస్య పట్ల కూడ తన దృష్టిని సాధించగలదని భావిస్తున్నాను.

### సాంకేతిక విద్యా వ్యాప్తి

ఇప్పుడు మీ యెదుట వుంచబడిన సాంకేతిక విద్యా నివేదికను గురించి ప్రస్తావిస్తాను. సాంకేతి విద్య నాణ్య, పరిమాణాల పెంపుదల విషయంలో ప్రశంసనీయమైన అభ్యుదయాన్ని సాధించాం. బహుశః ఈ నగరంలోని అత్యద్భుతమైన విజయాన్ని సాధించామని చెప్పాలి. పోస్టు గ్రాడ్యుయేటు, ఉన్నత విద్యా కోర్సులు గల విద్యా సంస్థలు 1957 లో 5 వున్నాయి. వీటి సంఖ్య 1959 నాటికి 15 కు పెరిగింది. అట్టి సంస్థలలో సీట్ల సంఖ్య రెండింతలైంది. డిగ్రీ, డిప్లొమాల స్థాయిలో సౌకర్యాలు కూడ విశేషంగా పెంపొందాయి. ప్రస్తుత అభివృద్ధి కొనసాగితే త్వరలోనే భారత దేశానికి అవసరమైన సాంకేతిక సిబ్బంది సమకూరడమే గాక, ఇరుగుపొరుగు దేశాలకు కూడా సహాయం చేయవచ్చు.

ఖర్గపూరులోని భారత సాంకేతిక విద్యా సంస్థ స్వయం నిర్ణయాధికారాన్ని పనిచేస్తున్నది. ఆ సంస్థ ప్రశంసనీయమైన అభ్యుదయాన్ని సాధించినందుకు ఆ సంస్థ డైరెక్టరును, ఆయన సహచరులను అభినందిస్తున్నాను. బొంబాయిలో వెస్టర్న్ హయ్యర్ టెక్నలాజికల్ ఇన్స్టిట్యూటును నెలకొల్పడానికి కూడా ప్రశంసనీయమైన కృషి జరుగుతున్నది. ప్రపంచ వైజ్ఞానిక సంస్థ సహాయంతో ఈ నిర్వహణ కృషి సాగుతున్నది. ప్రవీణుల తోడ్పాటు పరికరాల, సహాయం లభించింది. 1958 జులై నాటికి ఈ సంస్థ పనిచేయగలదని ఆశించబడుతున్నది.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వ సహాయంతో మద్రాసులో కూడా అట్టి సంస్థను నెలకొల్పడానికి కృషి జరుగుతున్నది. కాన్పూర్లో ఉత్తర ప్రాంత ఉన్నత సాంకేతిక విద్యా సంస్థను నెలకొల్పడానికి అమెరికాతో సంప్రతింపులు జరుగుతున్నాయి.

### సామాన్య విద్య

సాంకేతిక విద్యా రంగంలో మనం సాధించిన కృషి మనకు గర్వ కారణమైనా, సామాన్య విద్యను ఎదుర్కొంటున్న సమస్యలను మనం విస్మరించరాదు. మన పరిశ్రమల అభివృద్ధికి ఇంజనీర్లను, సాంకేతిక సిబ్బందిని తయారు చేయడం అవసరం. దేశంలోని ఆర్థిక కార్యకలాపాల స్థాయిని పెంపొందించడానికి సామాన్య విద్యను అభివృద్ధి చేయడం కూడా అంతే అవసరం. వ్యవసాయం భారతీయుల ప్రధాన వృత్తిగా వుండగలదు. సామాన్య విద్యా విస్తరణ జరగనిదే వ్యవసాయం అభివృద్ధి చెందదని అందరూ గుర్తించిన విషయమే.

రైతులు అక్షరాస్యులై, ఆధునిక సాంకేతిక వైజ్ఞానిక విధానాలను ఆకళించు కొన్ననాడే భారత దేశంలో వ్యవసాయం అభివృద్ధి చెందగలదు. యూరప్, అమెరికాలు సాధించిన విజయాలకు అక్కడి విద్యాభివృద్ధే ప్రధాన కారణం. విద్య, ఆర్థిక రంగాల సంబంధాన్ని గుర్తించనందునే మనం వెనకబడి వున్నాం.

ద్రవ్య కొరతవల్లనే విద్యాభివృద్ధి సత్వరంగా కొనసాగడం లేదని నాకు తెలుసు. మనకు వున్న ధనాన్ని విద్యా విస్తరణకు వుపయోగించాలి. గాని పాఠశాలా భవనాల నిర్మాణానికి వుపయోగించరాదని నా అభిప్రాయం. మన దేశం శీతోష్ణ పరిస్థితులు దృష్ట్యా సంవత్సరంలోని ఎక్కువ రోజులు క్లాసులను ఆరు బయట నిర్వహించవచ్చు. పాఠశాలలకు శలవులు వర్షాకాలంలో యిచ్చేటట్లయితే పాఠశాలలకు పెద్ద భవనాలు అవసరం వుండదు. ప్రాచీన కాలంనుంచి భారతదేశంలోని గ్రామ ప్రజలు చెట్ల, చెరువు, తాటాకు ఇండ్లలో నివసిస్తున్నారు. అటు వంటప్పుడు పాఠశాలలు కూడా అట్టి స్థలాలలో ఎందుకు నెలకొల్పరాదో నాకు అర్థం కావడం లేదు. మన దృష్టిని సుందరమైన పాఠశాల భవనాల నిర్మాణం వైపుగాక అర్హత గల అధ్యాపకులు, మేలురకం బోధనా విధానాల వైపు మళ్లించాలి. మనం పరికరాలను సప్లయి చేసి, అట్టి పాఠశాలా భవనాలను నిర్మించమని గ్రామ ప్రజలను కోరవచ్చును. రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యామంత్రులు, మిత్రులు ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

### ప్రాథమిక విద్య

అఖిల భారత ప్రాథమిక విద్యాసంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రాథమిక విద్యా విషయాలలో సలహాలిచ్చి, ప్రాథమిక విద్యా విస్తరణకు తగు సూచనలు చేస్తుంది. ప్రాథమిక విద్యను విస్తరింపచేయడానికి తాపత్రయ పడుతున్నాం. ఇటీవలి విద్యా ప్రమాణాలు పలు విమర్శలకు గురైనాయి. పరీక్షలకు ప్రాముఖ్యం యివ్వడం వల్లనే విద్యా ప్రమాణాలు క్షీణించి పోతున్నాయని పలువురు అంటున్నారు. ప్రస్తుత విధానం పట్ల అసంతృప్తి, దానిని మార్చు చేయాలన్న కోర్కెలు తీవ్రంగా వున్నాయి గాని, పరీక్షలకు ప్రత్యామ్నాయం ఏమిటో ఎవరూ ఆలోచించలేదు. ఈ సమస్య భారత విద్యావేత్తలనే గాక విదేశ విద్యావేత్తలను గూడా ఎదుర్కొన్నది. ప్రముఖ అమెరికన్ విద్యావేత్త డాక్టర్ బి. యస్. బ్లూమ్ పరీక్షా విధానాల క్రమాభివృద్ధిని గురించి వెల్లడించిన అభిప్రాయాలు సమంజసంగా వున్నాయి. అఖిల భారత సెకండరీ విద్యాసంస్థ పరీక్షా విధానాలను గురించి పరిశీలనలు జరిపి, పరీక్షా విధానాలను చక్కబరచడానికి ఒక ప్రత్యేక శాఖను నెలకొల్పింది. ఈ శాఖ ఈ సంవత్సరం జులైనుంచి పూర్తి పనిని ప్రారంభించగలదు.

ఈ సందర్భంలో ఒక ముఖ్య విషయాన్ని విస్మరించరాదు. మనం ఎట్టి విధానాలను అమలు పరచినా, అధ్యాపకుల ప్రమాణాలు పెంపొందనిదే విద్యాభివృద్ధిని సాధించలేము. పలు కారణాల వల్ల మన అధ్యాపకులు అసౌఖ్యంతో వున్నారు. అధ్యాపకుల జీతాలను పెంచి, సంఘంలో వారి ప్రతిపత్తిని పెంపొందించడానికి విద్యామంత్రిత్వ శాఖ తీసుకొన్న చర్యలను మీరు ఎరిగే వున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సాధించిన విజయాలలో ప్రైమరీ, బేసిక్ పాఠశాలలలోని అధ్యాపకుల జీతాల పెంపుదల ముఖ్యమైనది. వారికి యితర సౌకర్యాలు కల్పించే విషయం పరిశీలనలో వున్నది.

అయితే, అధ్యాపకులను తీవ్రంగా విమర్శించడం వల్ల కొంత నష్టం కలుగుతున్నది. వారిలో అనేకమంది శిక్షణ సరిగా లేనివారు. వేరు గత్యంతరం లేక అధ్యాపక వృత్తిని చేబట్టిన వారు మరికొందరు. అయినప్పటికీ అట్టి ఒడుదుడుకు పరిస్థితులలో వారు దేశ సేవను చేస్తున్నారు. వారి కష్టాలను మనం గుర్తించి, వారు చేస్తున్న సేవను మనం ప్రశంసించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాలను గుర్తించి, అధ్యాపకులకు ఎట్టి నష్టం కలగకుండా చూడాలి."

# యూగోస్లావియాలో సోషలిస్టు ప్రముఖులకు కఠిన శిక్షలు

టిటో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రచేసినట్టు నేరారోపణ

బెల్‌గ్రేడ్, ఫిబ్రవరి 4—టిటో ప్రభుత్వాన్ని కూలద్రోసే నిమిత్తం అజ్ఞాతంగా ఒక జాతీయోద్యమాన్ని ఏర్పాటు చేసి నడుపుతున్నారనే నేరారోపణతో ఇటీవల అరెస్టు చేయబడిన కాకలు తీరిన యుగోస్లావ్ సోషలిస్టులకు నేడిక్కడ కఠిన శిక్షలు విధింపబడ్డాయి.

ఇంకా మరికొన్ని అరెస్టులు జరిగాయనీ, వారిపై విచారణలు త్వరలోనే జరగవచ్చుననీ తెలుస్తున్నది.

యుద్ధానికి పూర్వపు యుగోస్లావ్ సోషలిస్టు పార్టీ ఉపాధ్యక్షుడు అలెగ్జాండర్ పావ్లోవిక్‌కు (వయస్సు 73 ఏళ్లు) 8½ ఏళ్లు, ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు బాగ్డాన్ క్రెకిట్ (వయస్సు 70 ఏళ్లు) కు ఏడేళ్లు, బెల్‌గ్రేడ్ యూనివర్సిటీ న్యాయశాస్త్ర శాఖ మాజీ డిప్యూటీ డీన్ డాక్టర్ మిలాన్ ఉజోవిక్ (వయస్సు 58 ఏళ్లు) కు నాలుగేళ్లు నేడు కఠిన శిక్షలు విధించబడ్డాయి. వీరందరూ కూడా తాము నేరం చేయలేదని వాదించారు.

నాలుగవ ముద్దాయి డాక్టర్ (డ్రాగోస్లావ్ స్ట్రాంజకోవిక్) వాదించడానికి వీలులేనంత అస్వస్థుడుగా వున్నందున ఆయనపై కేసు విచారణ తరవాత జరగగలదట.

యుగోస్లావియాలో ఇట్టి ప్రభుత్వ వ్యతిరేక యత్నాలపై కేసుల విచారణ జరగడం చాలా సంవత్సరాలకు తరవాత ఇదే ప్రథమం.

శత్రువులతో సహకరించిన నేరానికి యుద్ధానంతరం కఠిన శిక్ష విధించబడిన శిక్ష పూర్తి అయిన వెనుక విడుదల చేయబడిన పావ్లోవిక్, యుగోస్లావియాలో కింక స్థానాలను కలుపుతూ ఒక రైలు మార్గాన్ని నిర్మించడానికి నిమిత్తం ధన సేకరణకై అమెరికన్ రాయబారి కార్యాలయంతో చర్చలు జరపడానికి ప్రయత్నించా డనేది నేటి విచారణలో చేయబడిన ప్రధాన నేరారోపణలలో ఒకటి.

# కొత్త అరబ్ రిపబ్లిక్‌కు సప్తదశ సూత్ర రాజ్యాంగం

## ఈజిప్టు, సిరియాల పార్లమెంటుల ఆమోదం

## నాజర్‌కు ప్రెసిడెంట్ పదవి

కయిరో, ఫిబ్రవరి 5—ఈజిప్టు, సిరియాల విలీనంతో అవతరించిన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు 17 సూత్రాల తాత్కాలిక రాజ్యాంగాన్ని ప్రెసిడెంట్ నాజర్ నేడు ఈజిప్షియన్ నేషనల్ అసెంబ్లీలో ప్రతిపాదించగానే సభ్యులు మిన్నుముట్టేటట్టు హర్షధ్వానాలు చేశారు.

రెండు దేశాల విలీనంపైన ప్లెబిస్సైట్, కొత్త రిపబ్లిక్ ప్రెసిడెంట్ ఎన్నిక ఆమోదం ఫిబ్రవరి 21 వ తేదీన జరపబడగలవని ప్రెసిడెంట్ నాజర్ ప్రకటించాడు.

సభ్యులు చేసిన హర్షనినాదాలు తాత్కాలిక రాజ్యాంగాన్ని ఏకగ్రీవంగా ఆమోదానికి సూచన అని ఈజిప్షియన్ అధికారులు పేర్కొన్నారు.

"అరబ్ యునైటెడ్ రిపబ్లిక్" ఒకే ధ్వజం కింద రెండు మండలాలుగా వుండగలదని నాజర్ ప్రకటించాడు.

ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క కార్య నిర్వాహకవర్గం వుండగలదని, దానికి రిపబ్లిక్ ప్రెసిడెంట్‌చే నియమించబడే ప్రాంతీయ ప్రెసిడెంట్ వుండగలడని, రిపబ్లిక్ ప్రెసిడెంట్ ప్రాంతీయ ప్రెసిడెంట్ సూచనపై మంత్రులను నియమిస్తాడని, ప్రెసిడెంట్‌కు ఈ మంత్రులు సహాయపడతారని నేడు వెల్లడించబడింది.

ప్రభుత్వ వ్యవస్థ ప్రెసిడెంట్ ఆధిపత్యం కింద వుండే ప్రజాస్వామిక సంస్థ. రిపబ్లిక్ ప్రెసిడెంట్‌కు కార్యనిర్వాహణాధికారం వుంటుంది. దానిని అమలుపరచడంలో ఆయనకు ఆయనచే నియమించబడే మంత్రులు సహాయపడుతారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు శాసన నిర్మాణాధికారం వుంటుంది.

ఈను రాజ్యాంగం "చరిత్రలో ఒక ప్రయోగం" వంటిదని ప్రెసిడెంట్ నాజర్ ప్రకటించి ఇంకా ఇలా అన్నాడు:

"ఇన్నాళ్లూ మనం స్వాతంత్ర్యంతో జీవించాము. నేటినుంచి సమైక్యతతో జీవించుదాము."

### కువాట్లీ ప్రతిపాదన

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్‌గా నాజర్ వ్యవహరించాలని డమాస్కస్‌లో డిప్యూటీల సభలో సిరియా ప్రెసిడెంట్ శ్రీ షుక్రీ‌ఎల్ కువాట్లీ ప్రతిపాదించినట్లు కయిరో రేడియో ప్రకటించింది.

కయిరోలో నాజర్ ప్రసంగిస్తున్న సమయంలో కువాట్లీ సిరియా డిప్యూటీల సభలో కొత్త రిపబ్లిక్ నిర్మాణానికి సంబంధించిన ఒడంబడిక షరతులను వివరిస్తూ పై ప్రతిపాదన చేశాడు.

అటుపిమ్మట, నేటి రాత్రి కొత్త రిపబ్లిక్‌కు ప్రెసిడెంట్ నాజర్ అభ్యర్థిత్వాన్ని సిరియన్, ఈజిప్షియన్ నేషనల్ అసెంబ్లీలు బలపరచినవి.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సప్తదశసూత్ర రాజ్యాంగాన్ని ప్రెసిడెంట్ కువాట్లీ చదివి వినిపించాడు. సిరియన్ పార్లమెంటు దానిని ఏకగ్రీవంగా ఆమోదించింది. కువాట్లీ ప్రకటించిన రాజ్యాంగం, నాజర్ ప్రకటించిన రాజ్యాంగం ఒక్కటే.

ప్రెసిడెంట్ కువాట్లీ ఇలా అన్నాడు:

"ఫిబ్రవరి 21 వ తేదీన ప్లెబిస్సైట్ జరిగే రోజున నేను ఈజిప్టు విప్లవ నాయకుడు నాజర్ అరబ్ జాతీయోద్యమ నాయకుడుగా కొత్త రిపబ్లిక్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకొనడం ద్వారా నా శిరబాధ్యతను నిర్వహిస్తాను. ఇట్టి బాధ్యతను నిర్వహించేవారిలో నేనే ప్రప్రథముణ్ణి కాగలను."

ప్రెసిడెంట్ కువాట్లీ ప్రకటనను ఈజిప్షియన్ జాతీయ అసెంబ్లీలో స్పీకర్ చదివాడు. కొత్త రిపబ్లిక్ ప్రెసిడెంట్‌గా నాజర్‌ను తాను నామినేట్ చేస్తున్నట్లు కువాట్లీ తన ప్రకటనలో పేర్కొని వున్నాడు.

అటుపిమ్మట అసెంబ్లీ రెండు బిల్లులను ఆమోదించింది. తాత్కాలిక రాజ్యాంగం కింద రిపబ్లిక్ అవతరణను ఒక బిల్లు ఆమోదిస్తున్నది. కొత్త రిపబ్లిక్‌కు ప్రెసిడెంట్‌గా నాజర్ నామినేషన్‌ను రెండవ బిల్లు ఆమోదిస్తున్నది. ప్లెబిస్సైట్ నిర్వహణ ప్రతిపాదనను కూడా ఈ బిల్లులు ఆమోదిస్తున్నవి.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ రాజ్యాంగ సూత్రాలివి:

(1) ఈజిప్టు, సిరియాలు ఇక సమైక్య అరబ్ రాజ్యం. ఇది స్వతంత్ర, ప్రజాస్వామిక రాజ్యం. సర్వసత్తాక ప్రతిపత్తికల రాజ్యం. మా ప్రజలు అరబ్ జాతిలోని వారు.

(2) చట్టం ప్రకారం స్వాతంత్ర్యానుభూతి వుంటుంది.

(3) జనరల్ ఎన్నికలు చట్టబద్ధమైన ప్రజల హక్కు. ప్రజాహిత జీవనంలో కూడా వారు స్వేచ్ఛగా పాల్గొనవచ్చు.

(4) "కౌన్సిల్ ఆఫ్ ది నేషన్స్‌కు" శాసనాధికారం వుంటుంది. దీనికి సభ్యులు ప్రెసిడెంట్ జారీచెయ్యగల డిక్రీ ద్వారా నిర్ణయించబడుతారు. మొత్తం సభ్యులలో కనీసం సగంమంది సిరియన్ డిప్యూటీల ఛాంబర్‌నుంచి, ఈజిప్షియన్ నేషనల్ కౌన్సిల్‌నుంచి ఎన్నుకోబడాలి.

(5) రిపబ్లిక్ ప్రెసిడెంట్‌కు కార్యనిర్వాహణాధికారం వుంటుంది.

### ప్రయివేటు ఆస్తులు

(6) ప్రయివేటు ఆస్తులు పరిరక్షించబడుతవి. ప్రజాక్షేమంకోసం తప్ప అవి స్వాధీనం చేసుకోబడవు. ఒకవేళ స్వాధీనం చేసుకోబడితే చట్టం ప్రకారం నష్టపరిహారం మివ్వబడుతుంది.

(7) పన్నుల ప్రతిపాదన, మార్పు రద్దు చట్టం ప్రకారం సాగుతవి. చట్టం అనుమతించని పరిస్థితిలో పన్నులు విధించబడవు.

(8) జడ్జీలు సర్వ స్వతంత్రంగా వ్యవహరిస్తారు. వారిపై చట్టానికి తప్ప మరెవ్వరికీ అధికారంలేదు.

(9) సిరియా, ఈజిప్టులలో వున్న అన్ని చట్టాలు ఆ యా ప్రాంతాలలో ఇకముందు కూడా అమలులో వుండగలవు. అయితే ఈ చట్టాలను రద్దు చెయ్యవచ్చు. లేదా సవరించవచ్చు.

(10) సిరియా, ఈజిప్టులనే రెండు మండలాలు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో వుండాలి.

(11) ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క కార్యనిర్వాహకవర్గం, దానికి ప్రెసిడెంట్ వుండగలరు. రిపబ్లికన్ ప్రెసిడెంట్ డిక్రీ ద్వారా ఈ ప్రెసిడెంట్ నియామకం జరుగుతుంది. రిపబ్లిక్ ప్రెసిడెంట్‌చే నియమించబడే మంత్రులు కార్యనిర్వాహక వర్గానికి తోడ్పడుతారు.

(12) కార్యనిర్వాహకవర్గం అధికారాలను రిపబ్లిక్ ప్రెసిడెంట్ తగు డిక్రీ ద్వారా నిర్వచిస్తాడు.

(13) ఈజిప్టు, సిరియా, తదితర దేశాల మధ్య జరిగిన అంతర్జాతీయ పాలసీలు, ఒడంబడికలు అంతర్జాతీయ చట్టం అనుసరించి ఆయా మండలాలలో ఇకముందు కూడ అమలులో వుంటవి.

(14) సిరియా, ఈజిప్టు లలోని ప్రభుత్వ శాఖలు ప్రెసిడెంట్ డిక్రీల ప్రకారం విలీనం చెయ్యబడేవరకు పూర్వంవలెనే వుంటవి.

(15) జాతీయ లక్ష్యాల సాధనకు సేంటలు జాతీయ యూనియన్‌ను నెలకొల్పుతారు.

(16) యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు శాశ్వతమైన రాజ్యాంగం రూపొందించడానికి చర్యలు తీసుకోబడుతవి.

(17) ఈజిప్టు, సిరియాల విలీనంపైన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నామినేషన్‌పైన ఫిబ్రవరి 21 వ తేదీన ప్లెబిస్సైట్ జరుగుతుంది.

# సుప్రీం సోవియెట్‌కు నామినేషన్‌లు

మార్చిలో ఎన్నికలు జరగగలవట

మాస్కో, ఫిబ్రవరి 4—సుప్రీం సోవియట్ (రష్యా పార్లమెంటు)కు వచ్చే మార్చిలో జరిగే ఎన్నికలకు అభ్యర్థులుగా నామినేట్ చేయబడిన ప్రముఖుల పేర్లతో కూడిన తొలి పట్టికను మాస్కో పత్రికలు ఈ వారంలో ప్రకటించాయి.

ఈ పట్టిక అగ్ర భాగంలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ కృశ్చేవ్, ప్రెసిడెంట్ వోరషిలోవ్, ఉపప్రధాని మికోయన్‌ల పేర్లు వరుసగా వున్నవి. ఇంతకుముందు ఈ పట్టికలో పేర్ల క్రమం, ఆయా నాయకులు వరుసగా ఎవరి తరవాత ఎవరు ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తున్నదీ తెలుసుకోడానికి గీటురాయిగా పరిగణించబడుతూ వుండేది. ఇప్పుడు ప్రకటించబడిన పట్టికలో తరువాత వరుసగా ఈ క్రిందివారి పేర్లు వున్నవి: అలెక్సీ కిరిచెంకో, మైఖైల్ సుస్లోవ్, నికోలై ష్వెర్నిక్. ఈ ముగ్గిరికీ కూడా ప్రెసిడియంలో సంపూర్ణ సభ్యత్వం ఉన్నది.

అయితే ఈ తొలి నామినేషన్‌ల పట్టికలో ప్రధాని బుల్గానిన్ మున్నగు నాయకుల పేర్లు కానరానంతమాత్రంచేతవారి ప్రాముఖ్యం తగ్గినట్టు భావించ నవసరంలేదు.

నామినేట్ చేయబడిన అభ్యర్థుల పేర్లతో కూడిన సమగ్రమైన పట్టిక వచ్చే కొద్ది వారాలలో ప్రకటించబడగలదని విశ్వసించబడుతున్నది. కనుక, తక్కిన నాయకులు కూడా నామినేట్ చేయబడడానికి ఇంకా వ్యవధి వున్నదన్నమాట.

సోవియట్ జాతుల సభకు మాస్కో నగరంనుంచి ఇంతకు ముందు పలిమార్లు బుల్గానిన్ కాక ఈ సారి శ్రీ ష్వెర్నిక్ నామినేట్ చేయబడడం గమనార్హమైన విషయమని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. శ్రీ ష్వెర్నిక్ పార్టీనుంచి విద్రోహుల వరివేతను, క్రమ శిక్షణను అమలు జరిపించే కమ్యూనిస్టు పార్టీ కంట్రోల్ కమిటీకి అధ్యక్షుడు.

నేడు ప్రకటించబడిన నామినేషన్‌ల పట్టికలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రెసిడియం సభ్యురాలు మిసెస్ ఎకతెరినా ఫర్ట్‌సేవా పేరు, ఉపప్రధానులు కొసిజిన్, కుజ్మిన్, ఉస్తినోవ్‌ల పేర్లు కూడా లేవు.

### అమెరికన్ పరిశీలకులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 4—సోవియట్ రష్యా అంతటిలోను సుప్రీం సోవియట్ (పార్లమెంటు)కు జరిగే ఎన్నికలను చూడడానికి ముగ్గురు అమెరికన్ పరిశీలకులు వచ్చే నెలలో సోవియట్ యూనియన్‌కు బయలుదేరి వెళ్లగలరని అమెరికన్ విదేశాంగ కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

ఈ పరిశీలకులు సోవియట్ రష్యా ప్రభుత్వపు ఆహ్వానంపై వెడుతున్నారట. ఈ ముగ్గురిలోను ఒక జర్నలిస్టు, స్లావ్ భాషలలోనిపుణుడు ఒకరు, ఒక రాజకీయ శాస్త్ర విశారదుడు వుంటారని విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి వివరం చేశాడు.


# గ్రామదానోద్యమంలో ఒరిస్సాకు అగ్రతాంబూలం

జాప్టన్‌గంజ్, ఫిబ్రవరి 3—ఆచార్య వినోబాభావే ప్రవర్తింపజేసిన భూదానోద్యమానికి 1957 డిసెంబర్ ఆఖరువరకు దేశం మొత్తంమీద 3,467 గ్రామాలు దానమివ్వబడ్డాయని ఇక్కడి భూదానసమితికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి. రాష్ట్రాలవారీగా గ్రామదానం వివరాలివి: అస్సాం: 77, ఆంధ్ర: 206, పశ్చిమ బెంగాల్: 8, బిహార్: 100, మద్రాసు: 223, మైసూరు: 21, రాజస్థాన్: 14, ఉత్తరప్రదేశ్: 35, బొంబాయి: 306, మధ్యప్రదేశ్: 107, ఒరిస్సా: 1,933, కేరళ: 437.


# "ఏ కూటంలోను చేరని ఆసియా రాజ్యాలపై ఇండియా పలుకుబడిని గుర్తించాలి"

## —బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ సూచన

మెల్‌బోర్న్, ఫిబ్రవరి 5—కామన్వెల్త్ రాజ్యాలలోని ఇండియాకు - ఏకూటంలోను చేరని ఆసియా దేశాలలో అత్యధికమైన పలుకుబడి కలదనీ, ఆ దేశాలు కమ్యూనిస్టు శిబిరంలో చేరకుండా వారించడంలో ఇండియా ఇతోధికమైన బాధ్యతను నిర్వహించవలసి వున్నదనీ బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేడు యిక్కడ పేర్కొన్నాడు.

ఈను గౌరవార్థం ప్రభుత్వంచే ఇవ్వబడిన విందులో ప్రసంగిస్తూ, కామన్వెల్త్‌లోని పెక్కు రాజ్యాలు అవసరమైతే సైనిక బలం సహాయంతోనే అంతర్జాతీయ కమ్యూనిజాన్ని ప్రతిఘటించడానికి ప్రతిన పూని వున్నవని ఆయన అన్నాడు. అయితే కొన్ని దేశాలు సైనిక ఒడంబడికలలోను, కూటాలలోను చేరడంవల్ల యుద్ధప్రమాదం హెచ్చుగలదనే అభిప్రాయంతో రక్షణ ఒడంబడికలకు వెలుపలనే వున్నవని ఆయన అన్నాడు.

"ఈ అభిప్రాయంతో మనం ఏకీభవించక పోవచ్చు కాని మనం ఆ అభిప్రాయం మన్నించక తప్పదు. ఏ కూటంలోను చేరని ఆసియా దేశాలలో ఇండియాకు అగణ్యమైన పలుకుబడి కలదు. పార్లమెంటరీ ప్రజాస్వామిక లక్ష్యాలను ఆచరణలో పెట్టడం ద్వారానేమి, స్వాతంత్ర్య ప్రియ సమాజం ద్వారా వ్యక్తిస్వాతంత్ర్యంతో జోక్యం పెట్టుకోనగత్యం లేకుండానే తన ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధి చేసుకోవచ్చునని నిరూపించడం ద్వారా నేమి ప్రజాస్వామిక జీవన విధానంలోని ప్రయోజనాలు ఆసియాలోని యితర రాజ్యాల ప్రజలకు గాఢంగా నాటుకొని పోగల తార్కాణాన్ని రూపొందించుకొంటున్నది" అని శ్రీ మాక్మిలన్ అన్నాడు.

ఆస్ట్రేలియా పర్యటనలో చేసిన ప్రసంగాలలో ముఖ్యమైనదిగా భావించబడుతున్న ఈ ప్రసంగంలో "ప్రపంచ సంగ్రామాన్ని నిరుత్సాహపరచడానికి యుద్ధ తంత్రశాస్త్ర అణ్వస్త్ర బలంపైనే బ్రిటన్ ఆధారపడగల"దని శ్రీ మాక్మిలన్ అన్నాడు.

యూరోప్‌లోను, యూరప్ వెలపల గల ప్రాంతాలలోను బ్రిటన్ రక్షణ వప్పాలోను వివరిస్తూ అమెరికా ఎప్పటికీ బ్రిటన్‌కు మిత్రరాజ్యంగా వుండి తీరవలసిందే నన్నారట.

శ్రీ మాక్మిలన్ ఇంకా ఇలా అన్నాడు:

"మా రక్షణ విధానం పెద్ద యుద్ధానికి బ్రిటన్‌ను సన్నద్ధం చెయ్యడానికి వుద్దేశించబడినట్టిది కాదు. మా ప్రధాన లక్ష్యం యుద్ధ నివారణ. దానికోసమే యుద్ధాన్ని నిరుత్సాహపరచడగు సాధనంగా అణ్వస్త్ర శక్తిపై ఆధారపడగోరుతున్నాము. పాశ్చాత్య రాజ్యాలలో అణ్వస్త్ర సంపద ఎక్కువగా కల దేశం అమెరికాయే అయినప్పటికీ బ్రిటన్ కూడా ప్రత్యేక ప్రయత్నం చేస్తున్నది.

"అయితే అన్నిరకాల అణ్వస్త్రాలకు, మేము తయారు చేసుకోవడం లేదు. అనేక రకాల అణ్వస్త్రాలను నిర్మించుకొంటున్న అమెరికాతో పోటీ చేసే అభిప్రాయం మాకు ఎంతమాత్రం లేదు. బ్రిటన్, అమెరికాలు రెండూ ఒకే తరహా ఆయుధాలు నిర్మించుకోనకుండా తమ ఆయుధ సంపదను పంచుకోగలవనే ఆది ఆశిస్తున్నవి.

"యూరోప్ వెలుపలి ప్రాంతాలలో తమకు తామై చర్య తీసుకోగల విధంగానే బ్రిటన్ తన బలాన్ని ఏర్పాటు చేసుకోవలసి వుంది. ఉదాహరణకు మలయాకు తూర్పున సింగపూర్‌లో ఒక విమాన వాహక నౌకను, దానికి తోడుగా మరికొన్ని నౌకలను మనం అట్టే పెడితే, అవసరమైనపుడు వాటికవే చర్య తీసుకోవలసి వుంటుంది.

"ఆగ్నేయ ఆసియాలో సైనికంగా దురాక్రమణ జరిగే ప్రమాదం కంటె విద్రోహక చర్యలే ఎక్కువగా కొనసాగే ప్రమాదం వుంది. సామాన్య సైనిక బలాలను నిలుపుకొనడం ద్వారానే దీనిని ఎదుర్కొనవచ్చు. అలా అని ఆగ్నేయ ఆసియాలో అసలు యుద్ధం సంభవించే అవకాశం లేనే లేదని చెప్పలేకపోవడంలేదు. అటువంటిది సంభవిస్తే అమెరికా సహా ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడిక రాజ్యాలతో పాటు బ్రిటన్ కూడా తన భాగస్వామ్యాన్ని పురస్కరించుకొని చర్య తీసుకోవలసి వుంటుంది.

"స్వతంత్ర రాజ్యాలు రక్షణ బాధ్యతలను పంచుకోవలసి వుంది. అన్ని రాజ్యాలు తమ శాయశక్తుల కృషి చెయ్యవలసి వుంది. యూరోప్‌లో పెద్ద యుద్ధం ఏర్పడితే ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక సంస్థ రాజ్యంగానే బ్రిటన్ అందులో పాల్గొనగలదు. అయితే ఇతర ప్రాంతాలలో యుద్ధాలు సంభవించినపుడు కూడా బ్రిటిష్ బలాలు పాల్గొనే అవసరం వుండబోదని చెప్పలేము. కీన్యాలో వలె పోలీసు చర్యలోనో కొరియాలో వలె పరిమిత యుద్ధాలలోనో అవి పాల్గొనే అవసరం ఏర్పడవచ్చు."

### అమెరికాకు వెళ్ళే అభిప్రాయం లేదు

సిడ్నీ, ఫిబ్రవరి 5—బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ అమెరికా మీదుగా ఇంగ్లాండుకు తిరిగి వెడతాడని, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో సంభాషిస్తాడని సూచిస్తూ వ్యాపించిన వదంతులు నిజం కావని ఆయన సంభాషణాధికారి శ్రీ హెరాల్డ్ ఇవాన్స్ అన్నాడు.

# ఉద్ధృతమైన సోషలిజం

## కాంగ్రెసు-సోషలిస్టు సదస్సు లక్ష్యాలు

కటక్, ఫిబ్రవరి —కేంద్రంలో మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడిక్కడ మాట్లాడుతూ కాంగ్రెసు సంస్థలోనే నిర్మాణాత్మకమైన సోషలిస్టు సదస్సు, అనేక ప్రత్యేక సంస్థలు కాదని, కాగా త్వరితంగా మార్పు చెందుతున్న పరిస్థితులకు అనుగుణంగా కాంగ్రెసులో కూడా మార్పులు రావాలని ప్రోత్సహించడానికి ఒక "వేదిక"గా దానిని ఉద్దేశించారని అన్నారు.

స్వరాజ్యభవనంలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, కాంగ్రెసు కార్యదర్శులు పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందనప్పుడు రాజకీయంగా పతనం పొందగలరని హెచ్చరించారు. ఈనాడు పది సంవత్సరాల ముందు చూపుతో కాంగ్రెసు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నా, కాంగ్రెసు వాదులలో ఇంకా ఒక దక్షిణం కింటటి భావాలే ప్రబలంగా వున్నందున ఈనాడు సంస్థలో రకరకాలుగా విభిన్నమైన భావాలు కానవస్తున్నవన్నారు. ఉద్ధృతంగా ముందడుగు వేయగలిగిన సోషలిజం మినహా మరేదీ నేటి సమస్యలను పరిష్కరించ వివాదాలతో అంతు బాటులో వున్నదేదని, ఆ వివాదాన్ని కాదకుండా అనవసరమైన శక్తిని వినియోగం చేసుకోవడం తగదని హెచ్చరించారు.

కాంగ్రెసు వాంఛిస్తున్న సోషలిజం తీవ్రతటాన్ని రూపొందించడానికిగాను సోషలిస్టు సదస్సు వారు త్వరలోనే ఒక ప్రశ్నావళిని రూపొందించి, అందరినుండి సమాచారం సేకరించగలరన్నారు.

ఉద్ధృతమైన సోషలిజం అంటే అనవసరం,

(మిగతా 8 వ కాలంలో)

# తాటిబెల్లం పరిశ్రమ అభివృద్ధి

## హైదరాబాద్ గ్రామ పరిశ్రమల బోర్డువారి స్కీములు

హైదరాబాద్, ఫిబ్రవరి 5—తాటిబెల్లం పరిశ్రమను అభివృద్ధిపరచడానికి సహకార సంఘాలకు, ఇతర అధికార సంస్థలకు గ్రాంటులు మంజూరు చేయడానికి కావలసిన నిధులను ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్‌వారు కేటాయించారు. ఆ నిధులు హైదరాబాద్ ఖాదీ, గ్రామపరిశ్రమల బోర్డువారికి అప్పగింపబడినవి.

తాటిబెల్లం పరిశ్రమకు అభివృద్ధిపరచినప్పుడు ప్రస్తుతం వరకు వండింపబడుతున్న భూముతో ఆహార ధాన్యాలను పండించడానికి అవకాశాలు కలుగగలవని, ఆహార సమస్యా పరిష్కారానికి అది దోహదమివ్వగలదని హైదరాబాద్ బోర్డువారు ప్రకటించారు.

రాజమండ్రి, ఫిబ్రవరి 1—స్థానిక దివ్య జీవన సంఘం పక్షాన జాన్సి కోత్సవ సమావేశం యుటేవం గౌతమీ గ్రంథాలయం ఆవరణలో ఆచార్య తామెర్ల వెంకటరావుగారి అధ్యక్షతను జరిగింది.

వెంకటరావుగారు ప్రసంగిస్తూ, సృష్టి జరిగిన నాటినుంచి సంపూర్ణత జరుగుతూనే వున్నదని, దానిని ప్రతిఘటించే సహజీవన సిద్ధాంతాన్ని అనుసరిస్తూ మానవుడు దివ్య జీవనం పొందాలన్న ఆశయంతోనే స్వామి శివానంద ఆధ్యాత్మిక ప్రబోధం చేస్తున్నారని పేర్కొన్నారు.

శివానంద జీవితంపై డాక్టర్ పిలకా దీక్షితులుగారు, జ్ఞానాన్ని గురించి శ్రీ అవసరాల రామారావుగారు, నిత్య జీవితంలో యోగాన్ని గురించి శ్రీ యస్. ఎస్. వి. బాపుగారు ప్రసంగించారు.





పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ల పరీక్షలకు మాన్యుయల్

(గ్రూప్ II సర్వీసులు — బి. ఏ. ప్రమాణం)

రచయిత: శ్రీ కె. వి. వి. శేషాచలం, బి. ఏ.

రాజకీయాలు, చరిత్ర, భూగోళశాస్త్రము, విజ్ఞానం, క్రీడలు వగైరాలగురించి సమగ్రంగా ప్రాపంచిక సమాచారములు దీనిలో తెలుపబడ్డవి. ఇంకను విరివిగా సర్వసాధారణ సమాచారములు ఇన్‌కంటాక్స్, అమ్మకంపన్ను, పోస్టల్, సెంట్రల్ ఎక్సైజు మొదలయిన విషయాలు — సంక్షేప్త రచనలు — సంగ్రహ రచనలమీద అభ్యాసములు — పోటీ పరీక్షా ప్రశ్నములకు అవసర్మ మున్నగు అనేక విషయములు కలవు.

ధర: రు. 3-12-0; పోస్టేజి రు. 0-12-0 అదనము.

సొమ్ము ముందుగా పంపవలెను. వి. పి. పి. పద్ధతి లేదు.

లక్ష్మీ & కో., ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్, ఏ




కిర్లోస్కర్ ఇనుప న

ఖి గట్టిగాను, నిర్దుష్టమైన డిజై అనేక సంవత్సరాలు డం వల్ల ఈ దేశంలో పోతున్నవి. అనేక కొరకు...

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.

కిర్లోస్కర్‌వాడి, డిస్ట్రిక్టు ఎస్ సతారా.

ఆంధ్ర రాజధానీ నగరంలో డిపో సేల్సు ఆఫీసు:

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.

రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.

ప్యారీ అండ్ కో లిమిటెడ్.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు.


# "తొలి పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను చైనా సాధించింది"

## చైనా ఉప ప్రధాని పోయ్‌పో ప్రకటన

పెకింగ్, ఫిబ్రవరి 4—చైనా తొలి పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు అన్నిందాల నిర్ణీత ప్రమాణాలను మించి నిర్వహించబడినవని చైనా ఉప ప్రధాని జాతీయార్థిక సంఘాధ్యక్షుడయిన శ్రీ పోయ్‌పో నిన్న యిక్కడ పేర్కొన్నాడు.

1957 లో సాధించబడిన ఆర్థిక విజయాలపైన, 1958 కార్యక్రమంపైన చైనీస్ పార్లమెంటుకు ఒక నివేదికను అందజేస్తూ క్రిందటి సంవత్సరంలో పారిశ్రామికోత్పత్తుల సవరించబడిన ప్రణాళికల లక్ష్యాన్ని మూరింట 4.1 వంతులు మించినవని, వాటివిలువ 6,281 కోట్ల యువాన్ వుండవచ్చునని అన్నాడు.

క్రిందటి సంవత్సరం ధాన్యం ఉత్పత్తి 18,50,00,000 టన్నుల లక్ష్యాన్ని అందుకొనడానికిగాను 25,00,000 టన్నుల హెచ్చు ఉత్పత్తిని సాధించిందని, ప్రత్తి ఉత్పత్తి 1956 లో 16,138 టన్నులే కాగా 1957 లో అది 18,188 టన్నులకు హెచ్చిందని మొత్తంవ్యవసాయోత్పత్తులవిలువ1956లో ఉత్పత్తుల విలువకంటె నూరింట 3.5 హెచ్చు అని, దీని విలువ 6,035 కోట్ల యువాన్ అని శ్రీ పోయ్‌పో అన్నాడు.

ప్రజల వినియోగానికి అవసరమైన వస్తు సామగ్రిలో ఉత్పత్తి హెచ్చుగా జరిగి, ధరల నిలకడ సాధించబడ్డదనీ, ప్రజల జీవన ప్రమాణం కూడా హెచ్చిందనీ, విద్య, ఆరోగ్యం, సంస్కృతి రంగాలలో పురోభివృద్ధి జరిగిందనీ కూడా ఆయన అన్నాడు.

1958 లో పెట్టుబడులు తాత్కాలికంగా 1,457 కోట్ల యువాన్‌కు నిర్ణయించబడినదనీ యిది క్రితం సంవత్సరం పెట్టుబడికంటె నూరింట 17.8 వంతులు ఎక్కువ అని శ్రీ పోయ్‌పో అన్నాడు.

# సంస్కృతికి జీవగర్ర

## జాఫ్నా పౌరసన్మాన సభలో డాక్టర్ రాధాకృష్ణన్ వివరణ

జాఫ్నా, ఫిబ్రవరి 5—ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ జాఫ్నా మునిసిపల్ కౌన్సిల్ మేయర్ శ్రీ పి. కాశిపిళ్లే తనకు ఇచ్చిన సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ, ఏ సంస్కృతి అయినా ప్రపంచంలో మనడానికి నిత్య యౌవనం, నిత్యనూతనత ప్రాణంవంటిదన్నారు.

కాలపరిస్థితులకు బద్ధంకాక మార్పులకు అనుగుణంగా మార్పుచెందగల కౌశలం వున్నప్పుడే, సంస్కృతి నిత్యనూతనంగా వికసించగలదని ఆయన అన్నారు.

సన్మానపత్రం తాటాకులో వ్రాసి, వెండి పనితనం గల కర్రమందసంలో వుంచబడి బహూకరించబడింది.

తమిళ సంస్కృతి జాఫ్నాలో మనడానికి కారణం, అది నిత్యనూతనంగా అభివృద్ధి పొందడమేనని ఆయన అంటూ, ఆయన ఇంకా యిలా అన్నారు:

"మన సంస్కృతి మనలను సర్వసంగ పరిత్యాగంచేసి, ముక్కు మూసుకుని వుండమని చెప్పలేదు. ప్రజాసామాన్యం కష్టనిష్ఠురాలలో పాల్గొని వాటిని రూపుమాపాలని ఉద్బోధించింది. ప్రజలకు వెలిగా, ఎక్కడో పై అంతస్తుపై వుండడం భారతీయ సంస్కృతికి అనుగుణంకాదు.

"మునిసిపల్ కౌన్సిల్‌లో ఒక్క మహిళకూడ లేకపోవడం చూచి చాల ఆశ్చర్యం కలిగింది. భారతదేశంలో మహిళలు సాధ్యమైనంత ఎక్కువ మంది రాజకీయాలలో పాల్గొనడానికి, ఉద్యోగాలలో ప్రవేశించడానికి ప్రోత్సాహ మివ్వబడుతున్నది. నిజమైన నాగరికతకు పరీక్ష స్త్రీలకుగల ప్రతిపత్తే."

ప్రారంభంలో మేయరు శ్రీ పి. కాశిపిళ్లే డాక్టర్ రాధాకృష్ణన్‌కు, తదితరులకు స్వాగతం చెప్పి, జాఫ్నాలోని తమిళులు అనాదిగా తమ సంస్కృతిని రక్షించుకుంటూ, దక్షిణ భారతంలోని తమ తమిళ సోదరులతో సంబంధాన్ని కూడా కాపాడుకుంటున్నారని అన్నారు.

టౌన్‌హాలులో జరిగిన ఈ పౌర సన్మాన సభకు వేయి మంది ప్రముఖులు హాజరయారు. హాలు వెలుపల వేలాది జనం డాక్టర్ రాధాకృష్ణన్ దర్శనం కోసం వేచివున్నారు. తర్వాత ఇండియా వైస్-ప్రెసిడెంట్‌కు మేయరు, మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు విందు చేశారు.

### ఘన స్వాగతం

డాక్టర్ రాధాకృష్ణన్ కొలంబోనుంచి ఇక్కడికి (జాఫ్నాకు) రాగానే ప్రజలు అపూర్వ స్వాగతమిచ్చారు.

ఆయన కంకేశాన్‌తురై విమానాశ్రయంలో దిగగానే "రాధాకృష్ణన్‌కీ జై", "ఇండియా జిందాబాద్" అనే నినాదాలు మిన్నుముట్టాయి.

డాక్టర్ రాధాకృష్ణన్ తొలిసారిగా జాఫ్నాకు వచ్చారు.

# ఇండియాతో అమెరికా వినిమయ ఒడంబడిక

## త్వరలోనే జరగగలదట

న్యూయార్క్, ఫిబ్రవరి 5—సుమారు 350 లక్షల డాలర్ల విలువగల వస్తువులలో పరస్పరం వినిమయం జరగడానికి అనువుగా పెద్ద ఎత్తున ఒక వినిమయపు ఒడంబడిక త్వరలోనే అమెరికా, ఇండియాల మధ్య జరగగలదని తెలుస్తున్నది.

ఈ ఒడంబడిక ప్రకారం అమెరికా ఇండియాకు దాదాపు అయిదు లక్షల టన్నుల గోధుమను, బహుశా వ్యవసాయ ఉత్పత్తులను, ఇందుకు ప్రతిగా ఇండియా అమెరికాకు మాంగనీస్, మైకామున్నగు కొన్ని రకాల యుద్ధావసర వస్తువులను నష్టాయి చేసుకోగలవట.

## కటక్‌లో జాతీయ పోటీలకు గవర్నర్‌చే ప్రారంభోత్సవం

బరోడా, ఫిబ్రవరి 6—బొంబాయినుంచి అహమ్మదాబాద్ వెడుతున్న జనతా ఎక్స్‌ప్రెస్ బరోడా స్టేషన్‌వద్ద ఒక లైట్ ఇంజనుతో ఢీ కొనడం ఫలితంగా మూడు ప్రయాణికుల పెట్టెలు పట్టాలనుంచి తొలగిపోయినవి. ఈ ప్రమాదం ఫలితంగా ఎవరూ గాయపడలేదని తెలుస్తున్నది.

# సుమత్రాలో విప్లవ ప్రభుత్వం

## కమ్యూనిస్టులను బర్తరఫ్ చెయ్యకపోతే తప్పదని సుకర్నోకు రాయబారవర్గం సూచన

### హట్టాను తొలి ప్రధానిగా ఎన్నుకొనడానికే తిరుగుబాటుదారులు యోచిస్తున్నారట

టోకియో, ఫిబ్రవరి 6—తమతో వ్యవహరించే తుది అవకాశాన్ని ప్రెసిడెంట్ సుకర్నో జారవిడిచాడని ఇండొనీసియన్ విప్లవ నాయకులు నేడు యిక్కడ అన్నారు.

సుమత్రాలోని పిన్న వయస్కులైన ఇండొనీసియన్ కర్నల్స్‌కు ప్రతినిధులుగా క్రిందటి వారంలో వీరు జపాన్‌కు వచ్చారు. తన ప్రభుత్వంనుంచి కమ్యూనిస్టులను తొలగించవలసిందని ఆయనకు నచ్చచెప్పడానికే వీరు వచ్చారు.

"కమ్యూనిస్టుల పనిపట్టడానికే మేము నిర్ణయించుకొన్నాము. కమ్యూనిస్టు సైన్యాలతో వారు మాపై దెబ్బతీయబూనితే అలాగే చెయ్యవచ్చు." అని వీరి ప్రతినిధి ఒకరు అన్నారు.

కమ్యూనిస్టులను ప్రభుత్వంనుంచి బర్తరఫ్ చెయ్యవలసిందన్న తమ కోరికను మన్నించకపోతే ఈ కర్నల్స్ విప్లవ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యగలమని ప్రెసిడెంట్ సుకర్నోను బెదిరించారు. కమ్యూనిస్టులని అనుమానించి బర్తరఫ్ చెయ్యగోరుతున్న వారి పేర్ల జాబితాను అందజేశారని ప్రెసిడెంట్ సుకర్నో పరివారంలోని ఒక ఉద్యోగి అన్నాడు.

అయినప్పటికీ ప్రెసిడెంట్ కమ్యూనిస్టు అభిమానంగల మంత్రివర్గాన్నే సమర్థిస్తున్నాడని వీరు ఆరోపిస్తున్నారట.

### ప్రెసిడెంట్ సుకర్నో

#### పర్యటన కార్యక్రమం తగ్గింపు

ఒసాకా జపాన్, ఫిబ్రవరి 5—జకార్తాకు తాను తొందరగా తిరిగి వెళ్ళవలసినంత పని ఏమీ లేదని నిర్ణయించు కున్నప్పటికీ ప్రెసిడెంట్ సుకర్నో జపాన్‌లో తన విశ్రాంతి పర్యటన కార్యక్రమం తగ్గించుకొని, వచ్చే వారంలో జకార్తాకు తిరిగి విమానంలో వెళ్లిపోతున్నాడు.

ప్రెసిడెంట్ తరపున ఆయన సమాచార శాఖాధికారి శ్రీ సెందుక్ ఒక ప్రకటన చేస్తూ ఇండొనీసియన్ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు వున్నట్టు విదేశాలకు కనిపించినప్పటికీ నిజానికి ఎవరూ లేరని అన్నారు.

ప్రెసిడెంట్ సుకర్నో భార్య గర్భవతిగా వున్నందున ఈ మాసాంతానికి ప్రసవ సమయం రాగలదు కనక ఆయన జకార్తాకు తిరిగి వెళుతున్నారని తెలుస్తున్నది.

## సిరియాలోని అన్ని పార్టీల రద్దు

లండన్, ఫిబ్రవరి 5—సిరియా, ఈజిప్టుల విలీనంతో యునైటెడ్ అరబ్ లీగ్ అవతరించనందున సిరియాలోని రాజకీయ పక్షాలన్నింటిని రద్దుచెయ్యడానికినిర్ణయించబడిందని ప్రెసిడెంట్ నాజర్ కయిరోలో నేటిరాత్రి ప్రకటించాడు.

ఈజిప్టు నేషనల్ యూనియన్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రెసిడెంట్ నాజర్ పై విషయాన్ని వెల్లడించారు.

## ముఖ్య సంఘటన

### ఫ్రాన్సు వ్యాఖ్య

పారిస్, ఫిబ్రవరి 4—యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అవతరణ ఒక ముఖ్య సంఘటన అనీ, దీనివల్ల తీవ్రపరిణామాలు ఏర్పడవచ్చుననీ ఫ్రెంచి విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకడన్నాడు.

పశ్చిమ ఆసియాలో ఈ కొత్త పరిణామం గురించి మిత్రరాజ్యాలతో ఫ్రాన్సు సంప్రదింపులు జరుపుతున్నదని పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఆయన పేర్కొన్నాడు.

## ప్రాగ్‌కు సిరోకీ పునరాగమనం

ప్రాగ్, ఫిబ్రవరి 4—చెకోస్లోవాక్ ప్రధాని ఇండియాలోను, ఆసియా రాజ్యాలలోను ఆరు వారాల పర్యటనకు పిమ్మట నేడు మాస్కో నుంచి తిరిగివచ్చాడు.

(7 వ కాలం తరువాయి)

హింసా ప్రయోగించకాదని కూడా శ్రీ మాలవీయ వివరించారు. ఇందుకు సహకార వ్యవసాయాన్ని ఉదాహరణగా శ్రీ మాలవీయ వివరిస్తూ, ఒక ప్రాంతంలోని వారు నూటికి 90 మంది కొన్ని ఏర్పాట్లకు సమ్మతిస్తే, కేవలం పదిమంది మాత్రమే విరసించినప్పుడు, సహకార వ్యవసాయానికి తగిన పథకాన్ని పూర్తి చేయడానికి తగిన ప్రభుత్వం ఆయా భూములను స్వీకరించవలసి వుంటుందన్నారు.

## బ్రిటిష్ బ్యాంకి రేటు తగ్గించ బడవచ్చు

(లండన్ న్యూస్ క్రానికల్‌తో ఏర్పాటు ద్వారా)

లండన్, ఫిబ్రవరి 5—బ్యాంకి రేటు తగ్గించబడవచ్చునని లండన్‌నగరంలోవదంతులుగా వుంది. బ్యాంకి రేటు నూటికి ఏడు వంతులనుంచి 6½ వంతులకు తగ్గించబడినట్లు రేపు ప్రకటించబడవచ్చు.

ఇది ఇలా వుండగా ఇన్‌ఫ్లేషన్ నివారణకు సాగిస్తున్న యుద్ధంలో విజయం లభించిందని, గాని, ఉత్పత్తిని విస్తరించడానికి, వేతనాలను హెచ్చించడానికి యింక అభ్యంతరం లేదనే అభిప్రాయం కలిగించరాదనే కోశాంగశాఖ, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండు తలపోస్తున్నాయి.

విదేశాలలో ద్రవ్యం విలువ త్వరితంగా దిగజారుతున్నందున ఆరున్నర వంతులు—లేదా ఆరు వంతులైనా యింకా ఎక్కువ అనే భావించబడుతూ వుంది.

లండన్‌లోను, న్యూయార్క్ వంటి విదేశీ కేంద్రాలలోను గల వడ్డీ రేటులలో వ్యత్యాసం లండన్‌కు విదేశ ద్రవ్యం ఆకర్షింపబడడానికి అనుకూలంగా లేదు.

ఈనో 'ఫ్రూట్ సాల్ట్'

ఆమ్లనిరోధకమైన మెరయుచు పొంగే పానీయము

'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు

హ్యూగ్ ఈనో (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్







బీహార్‌లో ఆహార పరిస్థితిని గురించి, రాష్ట్ర ప్రభుత్వం దానిని చక్కబరచడానికి తీసుకొన్న చర్యలను గురించి ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ యిటీవల పాట్నా వెళ్లిన సందర్భాన బీహార్ గవర్నర్ డాక్టర్ జకీర్ హుస్సేన్‌తోను, ఇతర ఉన్నతాధికారులతోను చర్చించినప్పటి ఫోటో

చాగ్లా కమిషన్ విచారణ ముగింపు

# "జరిగినపని పార్లమెంటుకు చెప్పకపోవడం మంత్రి తప్పు"

## —శ్రీ మున్షీ చేసిన వాదం వివరాలు

బొంబాయి, ఫిబ్రవరి 6—

కేంద్ర ఆర్థికమంత్రి, కలకత్తా షేర్ మార్కెట్‌ను నిలబెట్టడానికిగాను భీమా కార్పొరేషన్ నిధులతో ముంద్రా కంపెనీల షేర్లను కొనివుండడం జరిగిందని పార్లమెంటుకు చెప్పివుంటే, ఈ దర్యాప్తు ఇంతగా అవసరమయ్యేది కాదని ఆర్థికశాఖ కార్యదర్శి తరఫున వాదిస్తున్న శ్రీ కె. యం. మున్షీ నిన్న చాగ్లా కమిషన్ ముందు తన వాదాన్ని ముగిస్తూ స్పష్టం చేశారు.

రాజ్యాంగబద్ధమైన సంప్రదాయాల ప్రకారం మంత్రి తన కింద సివిల్ ఉద్యోగులు చేసిన పనులకు పార్లమెంటు ముందు పూర్తి బాధ్యత వహించితీరాలని కూడా శ్రీ మున్షీ వాదిస్తూ దానిని కాదని ఆర్థిక మంత్రి ఒక రకంగానూ, ఆయన కార్యదర్శి మరొక రకంగాను చెప్పడంతో 'ఇప్పుడు ఏర్పడిన అసహ్యకరమైన పరిస్థితుల వంటివి ఏర్పడగలవు'' అని కూడా అన్నారు.

భీమా కార్పొరేషన్‌వారు ఏమి చేసింది వివరిస్తూ దాని కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ కామత్ జులై 16 వ తేదీన ఆర్థిక మంత్రికి లేఖ వ్రాశారని, దురదృష్టవశాత్తు దానిని కాదని మంత్రి వ్యవహరించారని కూడా శ్రీ మున్షీ చివరకు అన్నారు.

## మంత్రివర్గం సమష్టి బాధ్యత

బొంబాయి, ఫిబ్రవరి 5—ముంద్రా కంపెనీల వాటాలను భీమా కార్పొరేషన్ ఖరీదు చేయడం గురించి విచారణ జరుపుతున్న చాగ్లా కమిషన్ ముందు తన తరఫున శ్రీ సచీన్ చౌధురి ప్రత్యేకంగా వాదించాలని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు మొన్నను కమిషన్‌ను కోరారు. కాని, నేడు ఆయన ఆ కోర్కెను ఉపసంహరించుకున్నారు. ఆ వార్తను ఆంధ్రప్రభ నిన్ననే అందినంతవరకు ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ విషయం నేటి ఉదయం చాగ్లా కమిషన్ ముందు చర్చకు వచ్చినప్పుడు అటార్నీ—జనరల్ శ్రీ సెతల్వాడ్ మాట్లాడుతూ ఇప్పుడు ఆర్థిక మంత్రి తరఫున ప్రత్యేకంగా ఒక న్యాయవాదిని వాదించనిస్తే అది ముమ్ముందు ఒక ఆచారంగా పరిగణించాలని, నిన్న కమిషన్ వెలువరించిన అభిప్రాయం ఈ విషయంలో ఎంతవరకు వర్తించగలదో తను చెప్పజాలనన్నారు. పార్లమెంట్‌లో మంత్రి ఇచ్చిన సమాధానాలు వాస్తవానికి విరుద్ధంగా వున్నవని ఇక్కడ వాదనలు జరిగినపుడు ప్రభుత్వం తరఫున అటార్నీ—జనరల్ వాదిస్తున్నప్పటికీ, ఆ మంత్రి తరఫున ప్రత్యేకంగా న్యాయవాది వాదించడం సబబో కాదో నిర్ధారణగా తాను చెప్పలేనని, అయినా వకాల్తా దాఖలు కానందున ఆ ప్రసక్తి ఇప్పుడు రాదని అన్నారు.

శ్రీ చాగ్లా:—బ్రిటన్‌లో మంత్రివర్గం రహస్యాలను వెల్లడిచేసినారని మంత్రిపై ఆరోపణ జరిగింది. ఇది వ్యక్తిగతంగా కోశాంగశాఖా మంత్రిపై జరిగిన ఆరోపణే. అక్కడ విచారణ జరిగింది కూడా మంత్రివర్గం రహస్యాలు ఎలా వెల్లడి అయినవన్న విషయం గురించే. కోశాంగశాఖా మంత్రిపైన ఆరోపణలు జరిగినప్పటికీ, ఆయన కూడా మంత్రివర్గ సభ్యుడేనని, సత్యాన్ని కనుగొనడం పట్ల ప్రభుత్వం ఔత్సుక్యంతో వున్నందున మంత్రిని తను సమర్థించబోనని బ్రిటిష్ అటార్నీ—జనరల్ చెప్పాడు.

''ఇక్కడ సూత్రమేమంటే మన మంత్రివర్గం సమష్టి బాధ్యతతో వ్యవహరించేది. మంత్రివర్గంలో ఒక సభ్యునికి అందులో సంబంధం వున్నప్పటికీ మంత్రివర్గం మొత్తంగా విచారణకు ఉత్తరువు చేసింది. అందుచేత ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అటార్నీ—జనరల్ ఇక్కడ వున్న సాక్ష్యాన్నిబట్టి ఆయన కోరితే ఆ మంత్రి తరఫున వాదించవచ్చు. మీరు (అటార్నీ—జనరల్) ఇక్కడ వున్నది ప్రభుత్వం తరఫున వాదించడానికే.

శ్రీ మున్షీ వాదనకు సమాధానంగా అటార్నీ—జనరల్ ఏమైనా చెప్పదలిస్తే తను అందుకు అవకాశ మివ్వగలనని, అటార్నీ—జనరల్ ఒకరి తరఫున వాదించడానికి రానందున ఆయనకు ఈ సౌకర్యం ఇవ్వగలనని కూడా శ్రీ చాగ్లా అన్నారు.

అటార్నీ—జనరల్:—విచారణవల్ల నష్టం పొందే వ్యక్తి న్యాయవాది ద్వారా తన వాదమేమిటో కమిషన్‌కు చెప్పుకోవచ్చుగదా. అట్టి వ్యక్తి ప్రభుత్వంలో సభ్యుడైనా ఆయనపైన అసత్యారోపణలు జరిగినపుడు ఆయన తరఫున వాదించడానికి కమిషన్ ఎందుకు అవకాశమివ్వరాదు.

శ్రీ చౌధురి మొదటన్నో అనుమతిని అడిగినపుడు తనకూ ఈ అభిప్రాయమే తోచిందని, అయితే మంత్రి వ్యక్తిగతంగా వ్యవహరించాడా లేక ప్రభుత్వం తరఫున వ్యవహరించినాడా అన్న అనుమానం కలిగిందని వివరిస్తూ శ్రీ చాగ్లా ఇలా అన్నారు:—

''మీరు (అటార్నీ—జనరల్) ప్రభుత్వం తరఫున ఇక్కడ వాదిస్తున్నారు. ప్రభుత్వంలో ఒకరి తరఫున, మరొకరి తరఫున మరొకరు వాదించడం సబబుకాదు.''

చర్చ దృష్టితో ఈ సంగతి చర్చిస్తే మంత్రి ఒకవేళ పార్లమెంట్‌లో అసత్యమేదైనా చెప్పివుంటే, దానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసి వుంటుందా అని అటార్నీ—జనరల్ ప్రశ్నించాడు. అప్పుడు ఆ మంత్రి వ్యక్తిగతంగా వ్యవహరించాడా, లేక మంత్రివర్గం తరఫున వ్యవహరించాడా అని కూడా చర్చించవలసి వుంటుందని అటార్నీ—జనరల్ అన్నాడు.

అంతట శ్రీ చాగ్లా బ్రిటిష్ బ్యాంకురేటు పెంపు సంగతి ప్రస్తావించి, కోశాంగశాఖా మంత్రి బడ్జెట్టు రహస్యాలను వెల్లడించివుంటే అది ప్రభుత్వం చర్య ఎలా కాగలదని ప్రశ్నించారు.

తర్వాత శ్రీ మున్షీని వాదన ప్రారంభించవలసిందిగా శ్రీ చాగ్లా కోరారు.

అంతట ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ తరఫున శ్రీ కె. యం. మున్షీ తన వాదనను కొనసాగిస్తూ స్టాక్ మార్కెట్‌ను నిలబెట్టడానికిగాను భీమా కార్పొరేషన్ వారుషేర్లు కొనడమనేది ప్రభుత్వం విధానంగా కలదని పేర్కొన్నారు.

ఇలా కొన్న షేర్లలో ఏసిసి, టాటా, ఇండియన్ ఐరన్ కంపెనీలకు చెందినషేర్లు మంచివని తాను భావిస్తున్నట్టుగా ఆర్థిక మంత్రి తన సాక్ష్యంలో చెప్పారన్నారు. అయితే, భీమా కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ కామత్ జులై 16 వతేదీన ఆర్థిక శాఖకు లేఖ వ్రాస్తూ కార్పొరేషన్ వారు కొన్న మంచి షేర్లలో, బి. ఐ. సి, జెస్సప్స్ వంటివి కలవన్నారు. భీమా కార్పొరేషన్ వారు ఏకొంటి కంపెనీషేర్లు కొన్నదీ తెలగా జేయమని ఆర్థిక మంత్రి కోరిన మీదటనే జులై 16 వ తేదీన శ్రీ కామత్ ఈ లేఖను వ్రాశారన్నారు. దీనిని బట్టి చూడగా మంచిషేర్లు కొనడమనే విధానాన్ని శ్రీ కామత్ ఒక రకంగాను, ఆర్థిక మంత్రి మరొక రకంగాను అర్థం చేసుకున్నారని, అయినప్పటికీ, ఇలా భీమా కార్పొరేషన్ వారు షేర్లు కొనడమనేది ప్రభుత్వ విధానంగా వుందన్నారు.

శ్రీ చాగ్లా:—భీమా కార్పొరేషన్‌కు రోజా పది లక్షల ఆదాయం వుంది. ఆ సొమ్మును అది పెట్టుబడిగా పెట్టవలసివుంది. అయితే వాని మీద మంచి లాభాలు రాగలవా లేదా అన్నది కార్పొరేషన్ వారు చూసుకోవాలి.

శ్రీ మున్షీ:—జూన్ 21 వ తేదీకి మంచి షేర్లు కొనడమనేది వుంది. దానిని శ్రీ కామత్ ఒక రకంగాను, ఆర్థిక మంత్రి మరొక రకంగాను అర్థం చేసుకొన్నారని నేనుచెప్పదలుస్తున్నాను. జూన్ 21 వ తేదీన కనక, ముంద్రాషేర్లు కొన్ని కొనమని మంత్రి అనుమతితో శ్రీ పటేల్ చెప్పి వుండడం జరిగితే అందులో తప్పు ఏమిటి? అదేమంత విప్లవాత్మకమైన చర్యకాదే.

శ్రీ చాగ్లా:—కోటి ముప్పయ్ లక్షలు కిమ్మతు చేసే షేర్లు ఒకే దఫాగా కొనమని శ్రీ పటేల్ భీమా కార్పొరేషన్‌కు ఎందువల్ల చెప్పవలసి వచ్చింది? మంచిషేర్లు యున్ని కొనమని మాత్రమే ఎందువల్ల చెప్పలేదు.

శ్రీ మున్షీ:—కలకత్తా మార్కెట్ మీద ముంద్రాషేర్లవల్ల వచ్చినవడుదుడుకులు తగ్గించాలన్నదే అప్పటి యోచనగా వుంది. ముంద్రాషేర్లను తొలగిస్తే, మార్కెట్ పరిస్థితి మెరుగుపడుతుందనుకున్నారు. అదే మంత్రి, తదితరులు ఉద్దేశించిన విధానంగా వుంది. ఈ వ్యవహారానికి ప్రధానోద్దేశ్యం, మూలకారణం కూడా యిదే. దీనిని కాదంటే నేనిక చెప్పవలసిందేమీ వుండదు. అది కాక భీమా కార్పొరేషన్ వారు ఎల్లప్పుడూ మంచిషేర్లనే కొనడంలేదు. మంచివి కాని పెక్కుషేర్లలో కూడా వారు పెట్టుబడులు పెట్టారు.

ఈ విధానానికి అనుగుణంగానే జూన్ 23 వ తేదీ ఉదయాన శ్రీ పటేల్, ముంద్రా కంపెనీల షేర్లను, తగు చర్చల అనంతరం కొనాలనే విషయాన్ని చెప్పివున్నారు.

''ఇలా షేర్లు కొనడానికి ముందు, అందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ వివరంగా చూడమని కార్పొరేషన్ అధికారులను శ్రీ పటేల్ కోరి వున్నారు కూడా. మంత్రితో మాట్లాడిన తరువాత, షేర్లు కొనాలనే నిర్ణయాన్ని మాత్రమే శ్రీ పటేల్ వీరికి చెప్పారు.''

పోతే భీమా కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ కామత్‌కు అన్ని విషయాలు తెలుసునని, ప్రభుత్వం విధానాలు కూడా ఆయనకు అవగతమేనని, సలహా సంఘం నిబంధనలు కూడా ఆయనకు తెలుసునని శ్రీ మున్షీ వాదిస్తూ, ఈ విషయంలో తనకేమీ తెలియదని శ్రీ కామత్ చెప్పిన సాక్ష్యాన్ని కాదన్నారు. షేర్లు కొనాలనే నిర్ణయం జరిగిన తరువాత, అందుకు సంబంధించిన బేరం యావత్తు శ్రీ కామత్ కొనసాగించా రన్నారు. తననుంచి నరాసరిని 80 లక్షల రూపాయలవి, మార్కెటునుంచి 40 లక్షల రూపాయలవి కార్పొరేషన్ కొనాలని, తనకు అప్పుగా కోటి రూపాయలు యివ్వాలనే ప్రతిపాదనలు శ్రీ ముంద్రా చేయగా, అప్పుకు సంబంధించిన ప్రతిపాదనను శ్రీ కామత్ నిరాకరించాడని, మంచి షేర్లను మాత్రమే కొనగలనని చెప్పివున్నాడన్నారు. చివరకు కోటి 24 లక్షల రూపాయల కిమ్మతుచేసే షేర్లు కొన్నారన్నారు. బ్రోకర్లకు తాను సొమ్ము చెల్లించనిదే కలకత్తా మార్కెట్ మీద వత్తిడి తగ్గదని శ్రీ ముంద్రా కూడా తన సాక్ష్యంలో చెప్పివున్నా రన్నారు.

శ్రీ చాగ్లా:—ఇలా చేస్తే మార్కెట్‌మీద వత్తిడి తగ్గగలదనే గ్యారంటీ ఎక్కడ వుంది? బ్యాంకుద్వారా శ్రీ ముంద్రాకు కార్పొరేషన్ వారు సొమ్ము చెల్లించారు. ఇందుకు సంబంధించిన షేర్లు బ్యాంకులనుంచి వచ్చాయి. ఈ సొమ్మును బ్రోకర్లకు చెల్లింపజేసి, మార్కెట్ మీద వత్తిడి తగ్గించేటట్లు భీమా కార్పొరేషన్ అధికారులు జాగ్రత్త పడ్డారా?

శ్రీ మున్షీ:—వారు ఈ షేర్లను బ్రోకర్ల నుంచి కొని వున్నారు.

శ్రీ చాగ్లా:—కాదు. బ్రోకర్లనుంచి కాదు. బ్యాంకులనుంచి కొన్నారు.

శ్రీ మున్షీ:—ఆ విషయానికి తరువాత వద్దాం. జూన్ 23,24 తేదీలలో జరిగిన చర్చలు ఏ షేర్లు, ఎంత ధరకు కొనాలనే విషయానికి మాత్రమే సంబంధించి వున్నాయి. వాని సొమ్ము ఎలా చెల్లించాలి, ఆ షేర్లు ఎలా తీసుకోవాలనేది అప్పుడు చర్చకు రాలేదు. ఈ షేర్లు తీసుకొనడం తనకు అభ్యంతరం లేదని ఆర్థిక మంత్రి కూడా ఇక్కడ చెప్పారు.

శ్రీ చాగ్లా:—నిర్ణీతమైన ఈ షేర్లనా?

శ్రీ మున్షీ:—షేర్లు తీసుకోవాలని.

శ్రీ చాగ్లా:—ఈ పెట్టుబడులు మార్కెట్ మీద వత్తిడిని తగ్గించడంతో పాటు, ఈ షేర్లు కూడా మంచివనేది మీ వాదనగా వుందా?

శ్రీ మున్షీ:—అవునండి.

శ్రీ చాగ్లా:—అన్ని షేర్లూనా?

శ్రీ మున్షీ:—అన్నీనండి.

అంతట శ్రీ చాగ్లా మాట్లాడుతూ ముంద్రా కంపెనీల షేర్లలో కార్పొరేషన్ పెట్టిన పెట్టుబడులు, మామూలు వ్యాపార సూత్రాల ప్రకారం జరిగినట్టుగా ధ్రువపరిస్తే, ఈ వ్యవహారంలో ఫిర్యాదు చేయడానికే అవకాశం వుండదన్నారు.

అంతట శ్రీ మున్షీ ముంద్రాషేర్లను కంపెనీలవారీగా పరిస్థితిని వివరించారు. జెస్సెప్స్, ఆంగ్లో (బ్రదర్స్), స్మిత్స్, కంపెనీల షేర్లను గురించి వివాదం లేదు కనక వాని జోలికి తాను పోవడం లేదన్నారు.

అంతలో శ్రీ చాగ్లా జోక్యం కలిగించుకొని, చివరకు ఈ కంపెనీల షేర్లలో కూడా శ్రీ ముంద్రా సంగతి సందర్భాలన్నీ తెలిసి వున్నప్పటికీ, ఆయన యాజమాన్యం వున్న కంపెనీలలో షేర్లు కొనడం సక్రమం కాగలదా అని ప్రశ్నించారు. పెట్టుబడులు పెట్టడానికి ముందు ఆయా కంపెనీల యజమానుల మంచి చెడ్డలు కూడా గమనించడం మామూలు కాదా అన్నారు.

శ్రీ మున్షీ:—శ్రీ ముంద్రా తన కంపెనీల నిర్వహణలలో జోక్యం కలిగించుకొనే అలవాటు లేదని సాక్ష్యంలో వుంది.

శ్రీ చాగ్లా:—దైనందిన వ్యవహారాలలో అలా కావచ్చునేమో కాని ఆర్థికంగా మాత్రం కాదు.

శ్రీ మున్షీ:—అవునండి. ఆర్థికంగా కూడా జోక్యం కలిగించుకోడు.

ఆ తరువాత రిచర్డ్‌సన్ క్రూడాస్ షేర్లను గురించి శ్రీ మున్షీ ప్రస్తావిస్తూ, జూన్ 15 వ తేదీన వాని ధర 12 రూపాయలు కాగా జూన్ 21 వ తేదీకి పదమూడున్నర రూపాయలుగా మారింది.

శ్రీ చాగ్లా:— అయినా ఇంకా హెచ్చుధర చెల్లించారు.

మొత్తంమీద రిచర్డ్‌సన్ క్రూడాస్ షేర్లు కొనడం సమర్థనీయమేనని శ్రీ మున్షీ వాదించారు.

పోతే బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌ను గురించి శ్రీ మున్షీ ప్రస్తావిస్తూ, దీని కింద వున్న కాన్పూర్ మిల్లులు మినహా మిగిలినవన్నీ మంచి కంపెనీలని, అభివృద్ధి చెందగలవని చెప్పారు. లలాగే ఆస్లర్ కంపెనీ కూడా క్రమక్రమంగా పెరుగుతున్నదన్నారు.

షేర్లకు నిర్ణయించిన ధరలను గురించి శ్రీ మున్షీ ప్రస్తావిస్తూ, జూన్ 23, 24 తేదీలలో జరిగినషేర్ల బేరంలో పాల్గొన్న ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ పటేల్ మార్కెట్‌లో వున్న ధరను గురించి ప్రస్తావించారన్నారు.

శ్రీ చాగ్లా:—మార్కెట్‌లో వున్న ధర అంటే ఏమిటి?

శ్రీ మున్షీ:— ఆ రోజున వున్న ధర.

శ్రీ చాగ్లా:—జూన్ 23 వ తేదీ మార్కెట్‌కు సెలవు. ఆ కిందటి రోజున కూడా మార్కెట్ మూసివేశారు.

శ్రీ మున్షీ:—అలా అయితే మార్కెట్ పనిచేసిన ఆ క్రితం రోజు ధర.

శ్రీ చాగ్లా:—అప్పటి మార్కెట్ రేటు అనే దానిని శ్రీ కామత్ ఒక రకంగాను, శ్రీ వైద్యనాథన్ మరొక రకంగాను, మంత్రి ఇంకొక రకంగాను అర్థం చేసుకున్నారు. ఏమైనప్పటికీ ముందరోజున మార్కెట్ మూసివేసే నాటికి ముందు వున్న ధర అనే అర్థం మాత్రం కాదు.

శ్రీ మున్షీ:—ఎన్నటికీ కాదు.

శ్రీ చాగ్లా:— నే నిప్పుడు ఈ వ్యాపారం సరిగా జరిగిందా లేదా అని మాత్రమే కాక వ్యాపార ధర్మాలను పరిశీలించవలసివుంది. కనక బేరం జరిగినప్పుడు ధర నిర్ణయించకపోవడమనేది మంచిది కాగలదా? ఇందులో జరిగిన తప్పు వల్ల భీమా కార్పొరేషన్ ఎంత హెచ్చు మొత్తాన్ని చెల్లించవలసి వచ్చింది?

శ్రీ మున్షీ:— ఆ అంకెలు లెక్కగట్టలేదండీ ఏమైనప్పటికీ భీమా కార్పొరేషన్ వారు జూన్ 24 వ తేదీన చెల్లించినంత హెచ్చు రేటును చెల్లించే విషయంలో శ్రీ పటేల్‌కు సంబంధం లేదు.

శ్రీ చాగ్లా:— ఎందువల్ల లేదు.

శ్రీ మున్షీ:— ఆ భాగం నా బాధ్యతకు చెందదు (నవ్వు).

### రాజ్యాంగ నిబంధనలు

శ్రీ మున్షీ తన వాదనను ముగింపు చేయడానికి ముందు రాజ్యాంగానికి సంబంధించిన విషయాలను తిరిగి చర్చించారు. రాజ్యాంగ సంప్రదాయాల ప్రకారం, పార్లమెంటు ముందు నిలబడిన ప్రతి మంత్రి తన కింద వున్న సివిల్ ఉద్యోగుల చర్యలకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. అలా కాదన్నప్పుడు మంత్రులు ఒక వైపున, ఉద్యోగులు మరొక వైపున ఎవ్వరికివారు రక్షణ పొందడానికి ప్రయత్నిస్తే, పరిపాలన అధోగతికి వస్తుందన్నారు. షేర్ మార్కెట్‌ను సరిగా వుంచడానికిగాను భీమా కార్పొరేషన్ చేత కంపెనీల షేర్లను కొని పించడం జరిగిందనేది వెంటనే పార్లమెంటుకు చెప్పి, ఆ విషయమై కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ కామత్ వ్రాసిన లేఖను దానికి సమర్పించివుంటే, అసలు ఈ దర్యాప్తు అవసరమై వుండేది కాదన్నారు. ప్రభుత్వంలో దక్షత కలిగిన వారుగా ప్రసిద్ధి చెందిన వారిని గురించి, అందులోను తనకు పరిచయం వున్న వారిని గురించి యిలా తాను చెప్పవలసి రావడం నిజంగా తనకు దురదృష్టమన్నారు.

తన క్లయింటుగా వున్న ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ పటేల్‌కు సంబంధించినంతవరకు, ఆయన వ్యక్తిగతమైన అభిప్రాయాలతో వ్యవహరించారా, అవి నీతి భావాలు వున్నాయా, లేక తనకు గల పదవి, పలుకుబడి, ప్రతిష్టతో శ్రీ ముంద్రాకు వ్యక్తిగతమైన కారణాలతో లాభింపజేయడానికి చూచారా, లేక నేను చెప్పినట్టుగా బడ్జెట్టు పరిణామాలను తట్టుకొనడానికి మంత్రి నిర్ణయించిన విధానాలను ఆచరణలో పెట్టం వాడా అనేది కమిషన్ వారు ఆలోచించాలన్నారు. ఇందులో శ్రీ పటేల్‌కు వ్యక్తిగతమైన ప్రేరణ, ప్రతిఫలం, వగైరాలు లేవని, కాగా మంత్రి నిర్ణయించిన విధానాలను మాత్రమే అమలు జరపారన్నారు. ఇక ముంద్రా కంపెనీలషేర్లకు ధరలు నిర్ణయంలో శ్రీ పటేల్ తప్పు నిర్ణయం చేశారంటే, అందుకు కూడా బాధ్యత ఆయనది మాత్రం కాబోదని తన వాదనను శ్రీమున్షీ ముగింపు చేశారు.

ఆ తరువాత అటార్నీ—జనరల్ శ్రీసెతల్వాడ్, తానిప్పుడు కొత్తగా చెప్పవలసిందేమీ లేదన్నారు.

చివరకు శ్రీ చాగ్లా శ్రీ సెతల్వాడ్‌ను, శ్రీ చౌధురిని, శ్రీ మున్షీని అభినందించి, ఈ దర్యాప్తు సమాప్తమైనట్టు ప్రకటించారు.

ముంద్రా కంపెనీలషేర్లలో భీమా కార్పొరేషన్ పెట్టుబడులు పెట్టడాన్ని గురించి శ్రీ ఫిరోజి గాంధీ పార్లమెంటులో తెచ్చిన చర్చ ఫలితంగా ఆ విషయం దర్యాప్తు చేయడానికి చాగ్లా కమిషన్ నియామకం జరిగింది. జనవరి 20 వ తేదీన ప్రారంభమైన ఈ కమిషన్ బహిరంగ విచారణ వంటిది, ఇండియాలో ఇదివర కెన్నడూ జరగలేదు ఈ దర్యాప్తు ప్రజల దృష్టినిపూర్తిగా ఆకర్షించింది. 20 మంది సాక్షులు కమిషన్ ముందు సాక్ష్యం చెప్పారు. సాక్ష్యం రికార్డు సరిగా వుండడానికిగాను టేపు రికార్డరులను ఉపయోగించారు. అధికార పత్రాలను తప్పులు లేకుండా సరిచేశారు. సాక్ష్యంలో 40 పత్రాలు దాఖలు చేయబడ్డాయి. కౌన్సిల్ హాలులో గత మూడు వారాలుగా జరుగుతున్న ఈ కమిషన్ దర్యాప్తులో ప్రజలు విరివిగా పాల్గొన్నారు కూడా.

# రేడియో సప్తాహం

## సంగీత కార్యక్రమాలకు ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 4—రేడియో సప్తాహం సందర్భంలో ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం నుంచి ఫిబ్రవరి 9 వ తేదీనుంచి 15 వ తేదీ వరకు సంగీత కార్యక్రమాలు ప్రసారం చెయ్యబడుతవి.

ఈ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు.

# కొత్త ఆయుధాల చట్టం

## కేంద్ర ప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో ఆలోచించినమీదట ఆయుధాలను, మందుగుండు సామగ్రిని వుంచుకొనడానికి సంబంధించిన నియమ నిబంధనలను సడలించడానికి నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం ఆయుధాల చట్టం 1878 లో అమలుపరచబడింది. ఈ చట్టం కింద వున్న నియమ నిబంధనలు చాల గడ్డుగా వున్నాయి. ఈ విషయాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో ఆలోచించిన మీదట దేశం స్వతంత్రమైన తర్వాత మారిన పరిస్థితిని బట్టి ఆయుధాలు, మందు గుండు సామగ్రి మిలిటరీ స్టోర్స్‌కు సంబంధించిన నిబంధనలు లోగడకన్నా సరళంగా వుండాలని అభిప్రాయపడింది.

1878 నాటి చట్టం రద్దు చేయబడి దాని స్థానంలో కొత్త చట్టం అమలుపరచబడుతుందని తెలుస్తున్నది.

న్యూయార్క్ (కాలిఫోర్నియా), ఫిబ్రవరి 2—అమెరికన్ నౌకాదళానికి చెందిన ఒక ఫైటర్ విమానం, రవాణా విమానం ఆకాశంలో ఢీకొని యుక్కడి పోలీసు స్టేషన్ ఆవరణలో కూలిపోయిన సందర్భంలో 47 మంది నిహతులైనారు.

# ఇండియాకు అమెరికా సహాయం

## ఈ ఏడాది పద్ధతిలోనే వచ్చే ఏడు కూడా కొనసాగగలదట

మద్రాసు, ఫిబ్రవరి 5—ఇండియాకు అమెరికా వచ్చే ఏడు చెయ్యదగు సహాయం ప్రస్తుతపు సంవత్సరం పద్ధతిలోనే కొనసాగగలదని అంటే ప్రభుత్వం ఇండియాకు సహాయం విషయంలో ప్రత్యేక శాసనాన్ని ఆమోదించవలసిందిగా కాంగ్రెసును కోర నగత్యం లేకుండానే సమకూర్చబడగలదని అమెరికా సాంకేతిక సహకార సంఘం డైరెక్టర్ శ్రీ హెవార్డ్ ఇ. హౌస్టన్ నేటి ఉదయం యిక్కడ జరిపిన పత్రికా ప్రతినిధులసమావేశంలో పేర్కొన్నాడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా యిలా అన్నాడు:

''ఇండియాకు అమెరికా సహాయం యిప్పుడు ఏ ప్రత్యేక శాసనంతోను నిమిత్తం లేకుండా పి. ఎల్. 480, అభివృద్ధి ఋణ నిధి, ఎగుమతి, దిగుమతి బ్యాంకులనుంచి సమకూర్చబడుతున్నది. ఇవి అన్నీ ప్రత్యేకంగా కేటాయింపులు చేసుకొన్నవి. ఈ కేటాయింపులను కాంగ్రెస్ ఆమోదించింది.

''ఇలా అని ఇండియాకు అమెరికా చెయ్యదగు సహాయం యిదే ప్రమాణంలో వుండగలదని అర్థంకాదు. ఈ సంవత్సరంలో కూడా పైన పేర్కొన్న సంస్థల పరంగా ఎక్కువగా సహాయం జరగవచ్చు.

''ఉదాహరణకు: ఈ ఏడాది అభివృద్ధి ఋణ నిధి కార్యక్రమ పరంగా ప్రెసిడెంట్ 62,50,00,000 డాలర్లు మొత్తాన్ని కోరాడు. క్రిందటి సంవత్సరం 30 కోట్ల డాలర్లనే కోరాడు. ఈ 30 కోట్ల డాలర్ల కేటాయింపులోను ఇండియాకు 7,50,00,000 డాలర్లు—అంటే మొత్తం కేటాయింపులో నూరింట 25 వంతులు ఇండియాకు, మిగిలిన 75 వంతులు ఇదేవిధంగా సహాయం అందుకుంటున్న 57 దేశాలకు కేటాయించబడుతుంది.

''ప్రెసిడెంట్ కోరినవిధంగా రెట్టింపు మొత్తం మంజూరు చెయ్యబడితే ఇండియాకు చేసే సహాయం హెచ్చగలదు.''

ప్రశ్నలకు జవాబిస్తూ, 1951 లో గోధుమ సరఫరా జరిగినప్పటి వలె కాంగ్రెస్ ఆమోదించదగు శాసనం పరంగానే ఇండియాకు సహాయం చెయ్యవలసివస్తే దానికి చాలా నిలంబన కాగలదనీ, ఇండియాకు తక్షణం ద్రవ్యం అవసరం కనుక అభివృద్ధి ఋణ నిధి, ఎగుమతి దిగుమతి బ్యాంకుల ద్వారానే సహాయం చెయ్యబడుతూ వుందని శ్రీ హౌస్టన్ వివరించాడు.

ఇండియా, అమెరికాల సహాయంపరంగా కొనసాగించబడుతున్న కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాలను గురించి పేర్కొని, దేశ విస్తృతంగా జరగవలసిన ఈ కార్యక్రమం విషయంలో ముందు పరిమితంగానే యిది తలపెట్టబడివుంటే ఎక్కువగా ఫలించి వుండేదని, త్వరలో దేశంఅంతా ఈ కార్యక్రమాన్ని విస్తరించడానికి యత్నించడంతో కొన్ని లోపాలు ఎదురైనవనీ, గ్రామ పంచాయతీలకు ఎక్కువ అధికారాలిస్తే ఈ కార్యక్రమాలు మరింత విశిష్టంగా ఫలించవచ్చునని శ్రీ హౌస్టన్ అన్నాడు.

# ఇద్దరు బాలలకు బంగారు పతకాలు

## సచ్చరిత్ర, క్రమశిక్షణ, సాహస కృత్యాలకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ తన బసలోని పచ్చిక బయలులో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఇద్దరు ఢిల్లీ పిల్లలకు బంగారు పతకాలు బహూకరించారు. ఉత్తమ శీలం, క్రమశిక్షణ యుత ప్రయత్నం, సాహసకృత్యాలు—వీటికోసం ఆ బాలలకు ఈ పతకాలు యివ్వబడ్డాయి. ఈ సమావేశాన్ని భారత ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసింది.

ప్రధాని నెహ్రూ వారిద్దరినీ భావి భారత ఉత్తమ పౌరులని ప్రశంసించారు. బహుమతి పొందిన ఇద్దరిలోను ఒకరు అవినాశ్‌కౌర్ అనే 15 సంవత్సరాల బాలిక. ఈమె ఢిల్లీలోని గర్ల్స్ నేషనల్ కేడెట్ కోర్ బటాలియన్‌ల మొదటి కేడెట్ సార్జంటు. ఈమె క్రమశిక్షణను, సాంఘిక సేవకు సంసిద్ధతను నెహ్రూ ప్రశంసించారు. ఈమె 10 వ తరగతి చదువుతూ వున్నది.

రెండవ వారు 14 సంవత్సరాల బాయ్ స్కౌట్. 9 వ తరగతి చదువుతున్నాడు. ఈ సంవత్సరం రామ్‌లీలా మైదానంలోని మండపంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు, ధైర్యంతో నిప్పును ఆర్పడానికి ప్రయత్నించాడు. గాంధి జయంత్యుత్సవాలలో తప్పిపోయిన యిద్దరు పిల్లలను రక్షించి, వారి తలిదండ్రుల వద్దకు చేర్చాడు. ఒక జేబు దొంగను పట్టుకొనడంలో పోలీసులకు తోడ్పడ్డాడు.

బంగారు పతకాలు బహూకరించిన మీదట ప్రధాని పిల్లవారితో కలిసి ఫోటో తీసుకున్నారు. తర్వాత తేనీటి విందు జరిగింది. ప్రారంభంలో భారత ప్రభుత్వం శిశుసంక్షేమ సంస్థ ఉపాధ్యక్షులు శ్రీమతి ఇందిరా గాంధి స్వాగతం చెప్పారు.

## రాజభవన్ వార్తలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5—ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ నేడు హుసేనాలం, ధూల్పేటలను సందర్శించారు. రాజభవన్‌లో జరిగిన స్త్రీల ఆస్పత్రి కమిటీ సమావేశానికి శ్రీమతి లలితసచార్ అధ్యక్షత వహించారు. గవర్నర్ శ్రీ సచార్ మిలిటరీ సెక్రటరీ సమేతంగా బయలుదేరి హిమాయత్ నగర్‌లోని డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి ఇంటికి వెళ్ళి వచ్చారు.

## అసెంబ్లీ స్పీకర్

హైదరాబాద్, ఫిబ్రవరి 5—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు శ్రీ ఏ. కాశీశ్వరరావుగారు ఫిబ్రవరి 10 వ తేదీన ఇక్కడినుంచి రైలులో బయలుదేరి నెల్లూరు, విజయవాడ, ఏలూరు, ఆరుగొలను ప్రాంతాలను సందర్శించి తిరిగి 14 వ తేదీన ఇక్కడికి వస్తారు.

ఆంధ్రప్రదేశ్
పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు
**చిట్ టెండరు నోటీసు**

పనిపేరు:—కృష్ణాజిల్లా లోని విజయవాడ సమీపములో వున్న విద్యాధరపురము దగ్గర ఇండస్ట్రియల్ పనివారి వసతి గృహములకు సూవేజ్ సిస్టము నిర్మించుట.

పై నుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు ఎల్. ఎస్. ఫారంలో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వారిచే విజయవాడలో వారి ఆఫీసువద్ద 26—2—58 తేదీ సా. 4 గంటల వరకు తీసుకొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారికి దరఖాస్తు పెట్టుకొనవలయును.

ప్రథమ ధరావత్తు రు. 3,200/—
ఆదనపు ధరావత్తు రు. 3,200/—
టెండరు షెడ్యూల్సు ఖరీదు రు. 15.30
టెండరు షెడ్యూల్సుకు ఆఖరు తేదీ 20-2-58

సి. క్రిష్ణా రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్.


# అజీర్ణము

## మీరు చింతించుచున్నారా?

అజీర్ణ బాధితులు భోజనవేళ కడుపునిండా మరియు సంతుష్టిగా భుజించరు. తరుచుగా చింతాక్రాంతులనుచేయు ఈ యొవక తవకంతు కారణము కడుపులోని అత్యధిక వాయువు. అజీర్ణవ్యాధిని వక్రమదర్యాప్తికి దెచ్చు శమనకరమైన హరింపజేయు నివారణ అవసరం.

### సంతుష్టిగా భుజించుటయెట్లు

'బిస్‌మాగ్' (Bismag) శీఘ్రవిముక్తిని కలిగించును, దాని నెల్లప్పుడూ దగ్గరనుంచుకొనుడు భోజనానంతరము సేవించిన యెడల 'బిస్‌మాగ్' (Bismag) కడుపును శీఘ్రముగా శమనపర్చును మరియు అత్యధిక వాయువును హరింపజేయును. జీర్ణము మామూలుగా వక్రము చర్యను జరుపుచుండును గనుక మీరు మరోమారు సంతుష్టిగా భుజించగలరు.

'బిస్‌మాగ్' (Bismag) అజీర్తినుండి శీఘ్ర విముక్తికి, చూర్ణము లేక మాత్రలు.
జనరల్ ఉపయోగకులు
స్ఫెన్సర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

# తరచుగా మూత్ర విసర్జన

రోగి కానీ, చక్కెర లేకుండా కానీ మూత్రం విసర్జించడం ప్రమాదకర చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చే కాకుండా, రోజా రోజుకూ రోగిని సమీపానికి తీసుకవస్తుంటుంది. ఆరంభంలో శారీరకంగా కానీ, మానసికంగా కానీ శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడల వద్ద తిమ్మిరి, సర్వసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనబడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంతోనే తగిన చికిత్స చేయకపోతే, పుత్రోత్కారా అమిత దాహం, ఆకలి, నోరు గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్ళలో సంకటం, బరువు తగ్గడం, శరీరమంతా పొట్లు, కీళ్ళవాతం, కళ్లసొం, టి. బి., కురుపులు, రాచ పుండు ఇదితర తీవ్ర వ్యాధులకుగురి కావలసి వస్తుంది. ''పీనస్ చారం'' బిళ్లలు వాడి, వేలాది మంది శమనంపొంది మృత్యువాత పడకుండా తప్పించుకొన్నారు. ''పీనస్ చారం'' బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా, అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారు చేయబడ్డవి. ఈ చికిత్స మొదలుపెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే మూత్రంలో చక్కెర తగ్గిపోతుంది. తరచుగా మూత్ర విసర్జన చేయడం నిలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు సగానికి పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. ''పీనస్ చారం'' ఖర్చు తక్కువ. నిరపాయమైనది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠిన పథ్యాలు కానీ, ఉపవాసాలు చేయవలసిన అవసరం కాని వుండవు. రోగులు పుష్టికోసం బలప్రవర్ధకమైన వివిధ పదార్థములను భుజించవచ్చును. కోరినవారికి పూర్తి వివరాలు కల సారస్వతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు రు. 6.75 న. పై. మాత్రమే. ప్యాకింగ్, పోస్టేజి వుచితం. దొరకుచోటు

ఫీనస్ రీసర్చి లేబరేటరి, (A. H.)
పో. బా. నం. 587, కలకత్తా.

Skymaster
Precision



Skymaster Precision
Skymaster Precision
Skymaster Precision



EXCLUSIVE IMPORTERS
A. R. KHALEEL & SONS
IMPORTERS OF PRECISION WATCHES
POST BOX NO. 708, 743. CHICKPET. BANGALORE-2.

హోల్‌సేల్ రిప్రజెంటేటివులు:
ఓ. కె. రాధా అండ్ సన్స్, పో. బా. నం. 6, మదనపల్లి.
అధికారం పొందిన డీలర్లు:
ఆంధ్ర వాచ్ కంపెనీ, మచిలీపట్నం అండ్ తెనాలి.
కమార్ వాచ్ కంపెనీ, ఒంగోలు.
ఏ. నాగరాజా అండ్ బ్రదర్స్, విశాఖపట్నం.
ప్రభాత్ వాచ్ కంపెనీ, పార్కు రోడ్, విజయవాడ—1.
ఏ. సీతారామయ్య, విజయనగరం.
హింద్ వాచ్ కంపెనీ, కాకినాడ.
కె. వి. రావు అండ్ సన్స్, మెయిన్ రోడ్, రాజమండ్రి.
శ్రీ ఇండియా వాచ్ కంపెనీ, అనంతపూర్ అండ్ బళ్ళారి.
మెట్రో వాచ్ కంపెనీ, నెల్లూరు.
అరేబియన్ వాచ్ కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు.
తటపర్తి నారాయణమూర్తి అండ్ సన్స్, భీమవరం.

# మూలవ్యాధికి ఆపరేషన్ అవసరంలేదు



''హారసోమా'' (HARSOMA) ఇది శుద్ధ ఆయుర్వేద వనస్పతి జన్య మలామాగావుండును. దీన్ని వుపయోగించినందువల్ల వేలమంది ప్రజల మూలవ్యాధి ఆపరేషన్ లేకుండానే నయమయింది. మూలవ్యాధి మూలంగా దుస్సహమైన బాధ ననుభవించు రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అనేక కష్టాలనుభవిస్తున్నారు. అందువల్ల జీర్ణకోశం సరిగా పని చేయక వచ్చేబాధలు, సంచివలె సాగడం, ఉబ్బడం, రక్తస్రావం, దురద మొదలగునవి లేకుండా నిలిచిపోవును. మరియు చల్లబరచును. దీన్ని సేవించిన కొన్ని రోజులకే ఆపరేషన్ లేక వెంటనే గుణం కనిపించును.

వెల: 5 రూపాయలు. తపాలా ఖర్చు ప్రత్యేకం.
ఉత్తర ప్రత్యుత్తరములు హిందీ లేక ఇంగ్లీషులో జరపండి.
వి.పి. లకు: మధుసూదన & కంపెనీ, పి.బి. 91, జామ్‌నగర్, సౌరాష్ట్ర.

# ఇపుడు నరముల సంకటం లేదు!

మీరు జీవిత యాత్ర కొరకు పనిచేస్తున్నా, గృహ నిర్వహణం చేస్తున్నా, ప్రతి విషయం తారుమారయ్యే సమయాలు మీకు తెలుస్తాయి. అటువంటి కష్టాలను అధిగమించడానికి నిబ్బరమైన మనస్సు కావలెను భోజనముతోనున్నూ రాత్రిళ్లు నిద్రపోవుటకు ముందున్నూ ''ఓవల్‌టైన్'' తీసుకుంటే, అది నరములను పోషించి, జీవశక్తిని బరువును పెంపొందించును రుచికరమైన ఈ పానీయం ప్రకృతి సంబంధమైన ఉత్తమ ఆహారములతో తయారుచేయబడి బి, డి విటమినులు చేర్చబడ్డాయి సులభంగా జీర్ణమవుతుంది ఇతర పదార్థములు జీర్ణమయ్యేందుకు గూడ తోడ్పడుతుంది. ''ఓవల్‌టైన్'' కోసమే పట్టుపట్టండి.

ప్రతి డిబ్బాలో ఆరోగ్యం వున్నది
**ఓవల్‌టైన్**

డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్

IV.496

# భూసంస్కరణల స్వరూపం

## ఇంచుమించుగా హైకమాండ్ సూచనల ప్రకారమే వుండవచ్చునని మంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడుగారి వివరణ

### వేగేశ్వరపురం స్కూలు సంస్థాపకులు శ్రీ కైగాల సూర్యచంద్రరావుగారి చిత్రపటావిష్కరణ

కొవ్వూరు, ఫిబ్రవరి 4—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయశాఖా మంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడుగారు నిన్న సాయంత్రం యిచ్చటికి 12 మైళ్ల దూరంలో వున్న వేగేశ్వరపురం గ్రామంలోని కైగాల సూర్యచంద్రరావు బోర్డు ఉన్నత పాఠశాలా సంస్థాపకులు శ్రీ కైగాల సూర్యచంద్రరావుగారి చిత్రపటాన్ని పాఠశాలలో ఆవిష్కరించారు.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు (ఎం.ఎల్.ఏ.) గారు సభకు అధ్యక్షత వహించారు. సభకు చుట్టుపట్ల గ్రామాలనుంచి అనేకమంది వచ్చారు.

మంత్రి రెడ్డి నాయుడు గారు సర్వాపురం నుంచి వేగేశ్వర పురం వచ్చారు. వేగేశ్వరపురం మండలి కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కైగాల వెంకట్రావు, మలకపల్లి మండలి కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ మద్దకూరి వెంకట్రావు గార్లు తదితర్లు మంత్రిని పుష్పమాలాంకృతుని చేసి మేళతాళాల పూరేగిస్తూ, గ్రామం చివరి నుంచి సభాస్థలికి తీసుకువెళ్లారు. పిమ్మట అచ్చట స్కౌట్ మాస్టర్ శ్రీ డి. వి. నరసింహమూర్తి గారి ఆధ్వర్యాన పాఠశాల బాలభటులు స్వాగతమిచ్చారు.

పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పిల్లల ఆటస్థలము, పార్కుకు మంత్రి రెడ్డి నాయుడు గారు ప్రారంభోత్సవం చేశారు.

సభాధ్యక్షులు శ్రీ బాపినీడు గారు శ్రీ కైగాల సూర్యచంద్రరావుగారిని గురించి మాట్లాడుచూ తాలూకా అభివృద్ధిలో కాని మరి రాజకీయ సమస్యా పరిష్కారంలో కాని మరి యితర ఏ రంగంలోనైనా గాని, తదితర నాయకులు, పెద్దలు, వీరి సలహా తీసుకుని పనిచేసేవారని, తాలూకాలో చాలాకాలం వీరు ప్రముఖపాత్ర వహిస్తున్నారని చెప్పారు. ఈ పాఠశాల భవనం స్వయం కృషిచే నిర్మించారని చెప్పి వీరి కృషిని ఆదర్శప్రాయంగా విద్యార్థులు, తదితర్లు గ్రహించగలరని ఆశాభావం ప్రకటించారు.

#### ఉపాధ్యాయుల విజ్ఞాపన

పాఠశాల ఉపాధ్యాయ సంఘం తరపున శ్రీ ఆర్. యం. సుబ్బారాయుడు గారు, ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. సత్యనారాయణ గారు, పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులు జనాబ్ అబ్దుల్ జలీల్, కొవ్వూరు తాలూకా ఆది యాంధ్రులు, ఆది ఆంధ్ర క్రైస్తవుల తరపున శ్రీ సుదర్శనం గారు, పోలవరంతాలూకా తరపున శ్రీ ప్రతివాది భయంకర రంగాచార్యులు గార్లు, ఫ్రెండ్స్ యూనియన్‌వారు మంత్రికి సన్మాన పత్రాలు సమర్పించారు.

సన్మానపత్రాలలో ఇలా పేర్కొన్నారు:

''కొవ్వూరు తాలూకా మెట్ట ప్రదేశం. అతివృష్టి, అనావృష్టులకు తరచుగా ఈ ప్రాంతం గురిఅవుతుంటుంది. నిపుణులచే జలసమృద్ధి స్థలాలను రైతుల కెరింగించి, తద్వారా గొట్టపు బావుల నెలకొల్పి అధికాహారోత్పత్తికి కృషి చేయుటకు రైతులు సంసిద్ధముగా వున్నారు. గూటాల పంపింగ్ పథకం, విద్యుచ్ఛక్తి విస్తరణ పథకం అమలు పరచవలసినది. ఈ ఉన్నత పాఠశాలను 'బహుళార్థక పాఠశాల'గా మార్పించుటకు తగిన ఏర్పాట్లు చేయవలసినది. నెలకు 250 రూపాయల జీతం తీసుకొనే ఉద్యోగ వర్గానికంతకూ నెలకు 12 రూపాయల అలవెన్సు మంజూరు చెయ్యాలి. ఉపాధ్యాయుల పదవీ విరమణ కాలం 68 సంవత్సరాలు నిర్ణయించాలి. ఫండమెంటలు రూల్సును ఆంధ్రప్రదేశ్ అంతటా వర్తింపజేయాలి. సర్టిఫికేట్ కోర్సులో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులకు విద్యాశాఖ డైరెక్టరు సిఫార్సు చేసిన అలెవెన్సు యిప్పించాలి. హయ్యరు సెకండరీ పాఠశాలల్లో అయిదవ ఫారమునుండియే వీరినే బోధకులుగా నిర్ణయింపజేయాలి.''

వేగేశ్వరపుర గ్రామమందున్న వి. ఇ. ఎల్. సి. విద్యార్థి వసతి గృహానికి 1956 నుండి బోర్డింగ్ గ్రాంట్ రాలేదు. కావున త్వరలో గ్రాంట్ విద్యాశాఖ డైరెక్టర్ మంజూరుచేయు ఏర్పాట్లు చేయవలసిందని విజ్ఞప్తి చేశారు. పోలవరంలో 'మునసబు కమ్ మేజిస్ట్రేట్' కోర్టు స్థాపించవలసినదని కోరారు.

శ్రీ రెడ్డి నాయుడుగారు సన్మాన పత్రాలకు సమాధానం చెబుతూ శ్రీ సూర్యచంద్రరావుగారు తమకు చిరకాల స్నేహితుడని, వారి స్వయం కృషిచే తన స్వంత ధనం రు. 25,000 లు తోను ప్రజల వద్దనుండి తగినంతగా సహాయ సంపత్తి లభింపక పోయినను సుమారు రు. 15,000 లు వసూలు చేసి ఈ పాఠశాల భవన నిర్మాణమునకు తోడ్పడి ఈ గ్రామ ప్రజలకేకాక పరిసర గ్రామాల పిల్లల సౌకర్యార్థం యిచ్చట పాఠశాల నెలకొల్పినందుకు తామే కాక ప్రజలు కూడా వారి ఔదార్యాన్ని కొనియాడెదరన్నారు.

ఆయన ఇంకా యిలా చెప్పారు:

#### బహుళార్థసాధక పాఠశాలగా మార్పు

ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ననుసరించి మీరు పనిచేసే పక్షంలో నేను, మీ శాసన సభ్యుడు శ్రీ అల్లూరి బాపినీడు గారు కలిసి ఈ పాఠశాలను బహుళార్థ సాధక పాఠశాలగా మార్చుటకు శాయశక్తులా ప్రయత్నిస్తామని వాగ్దానం చేస్తున్నాను.

''ఈ భవనం నేల గచ్చు చేయుంచుటకు ధనాభావం కలిగిందని నుడివారు. శ్రీ సూర్యచంద్రరావుగారే దీనికి పూనుకొనడ, చాలా సమంజసంగా వుంటుంది. ప్రజలు దీనికి తగువిధంగా యిప్పుడైనా ధన సహాయం చేయుదురని ఆశించుచున్నాను. అందుకు శ్రీ బాపినీడు గారు కూడా చేయూతనిచ్చెదరని భావించుచున్నాను.

''ఆదిఆంధ్ర వసతిగృహ గ్రాంట్ విషయం ఆ శాఖామంత్రితో సంప్రతిస్తాను.

''పోలవరంలో 'మేజిస్ట్రేట్ కోర్టు నెలకొల్పే విషయంలో ప్రభుత్వం విధానం ఏమనగా ఎచ్చట ఏ కోర్టు నెలకొల్పాలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వమునకు సలహా యివ్వాలి. ప్రభుత్వం ఆ సలహా పాటించి సాధారణంగా ఆ కోర్టు ఆ ప్రాంతంలో నెలకొల్పుతుంది. కాన ముందు మీరు హైకోర్టునకు విన్నవించి వారు యిచ్చట(పోలవరంలో)కోర్టు అవసరమనేపక్షంలో ప్రభుత్వం పరిశీలించుటకు అభ్యంతరం లేదు. కావున హైకోర్టుకు ఈ విషయం తెలియపర్చమని కోరుతున్నాను.

''ఇంక భూ సంస్కరణల విషయం: యింత వరకు మంత్రివర్గ సమావేశమునకు ఈ సంస్కరణలు రాలేదు. బహుశాకొంచెం హెచ్చుతగ్గులలో 'హై కమాండ్' (అనగా కాంగ్రెసు అధిష్ఠాన వర్గం) వారు నిర్ణయించిన రూపంలో ఉండవచ్చునని తలంచుచున్నాను''

కొవ్వూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. జోగారావు, ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ డి. జగన్నాథ రావు, సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ బుచ్చిరాజు, ఏ. పి. పి. శ్రీ బి. గంగాధరరావు, మలకపల్లి జాతీయ విస్తరణ ప్రణాళిక ఆఫీసర్ శ్రీ బి. వెంకటస్వామి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. రాజేశ్వరరావు, సబ్—ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. రంగారావు, శ్రీ అల్లూరి సర్వారాయుడుమున్నగు వార్లను మంత్రికి ఎరుక పర్చారు.

మంత్రి గౌరవార్థం రాత్రి విందు చేశారు.

మల్లాది సోదరుల భరతనాట్య ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడింది.

అనంతరం యిటీవల హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ''స్కౌట్ జాంబ్రీ'లో పాల్గొన్న బాలభట విద్యార్థులు పి. రామమూర్తి పి. రాధాకృష్ణరావు పి. వి. నరసింహమూర్తి గార్లకు సర్టిఫికేట్లు మరి పాఠశాల వార్షికోత్సవ సందర్భంలో ప్రథమ స్థానం వహించిన విద్యార్థిని టి. సరస్వతికి డాక్టరు రాజుగారు సమర్పించిన రజత పాత్ర శ్రీ మంత్రిగారు వారలకు బహూకరించారు.

## కాళహస్తిలో గంటసేపు కార్మికుల పని నిలుపుదల

కాళహస్తి, ఫిబ్రవరి 5—కాళహస్తిలోని తొమ్మిది లోహపు ఫ్యాక్టరీలకు చెందిన కార్మికులెల్లరు నేటి ఉదయం 11 గంటలనుంచి 12 గంటలవరకు పని మానివేశారు.

వారు ఆ సమయంలో తమ సంఘ సర్వ సభ్య సమావేశానికి హాజరైనారు. సమావేశం తమ సంఘ కార్యాలయంలో జరిగింది.

సమావేశంలో కమ్యూనిస్టు శ్రీ పి. వెంకటప్పయ్యగారు మాట్లాడుతూ కార్మికుల జీతాలు పెంచవలసిందిగా అధికారులను కోరారు.

సమావేశం అనంతరం కార్మికులందరు పనిలోకి వెళ్లారు.

రక్షణ ఉపమంత్రి శ్రీ రఘురామయ్యగారు గుడివాడ పురమందిరానికి శంకుస్థాపన చేసిన సందర్భంలోని ఫొటో. ఆయన ప్రక్కనున్నవారు డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావుగారు

# సహకార సంఘాల కిచ్చే అప్పులపై వడ్డీరేటు తగ్గింపు

## సాధ్యమైన మేరకు ప్రయత్నించగలమని మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ హామీ

### చాటపర్రు గ్రామంలో గిడ్డంగులకు ప్రారంభోత్సవం

ఏలూరు, ఫిబ్రవరి 4—''గిడ్డంగుల నిర్మాణానికి గాను విశాల సహకార సంఘాలకు ప్రభుత్వమిచ్చే అప్పులకు చెల్లించవలసిన వడ్డీ, పంచాయతీబోర్డువారు విధించే రుసుములు హెచ్చుగా వున్నవి. ఇందువల్ల సంఘాలకు గిడ్డంగుల నిర్మాణంవల్ల నష్టం కలుగుతున్నది. కనుక వడ్డీరేటును తగ్గించడం చాలా అవసరం'' అని నిన్న సాయంకాలం చాటపర్రు, కొవ్వలి గ్రామాల విశాల సహకార పరపతి సంఘాలు ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామాత్యులు శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ బహదూర్‌కు సమర్పించిన స్వాగత పత్రాలలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ నవాజ్ జంగ్ నిన్న ఉదయం తాడేపల్లిగూడెంనుంచి ఏలూరుకు వచ్చారు. వారికి స్థానిక సహకారవాదులు, కాంగ్రెసు పెద్దలు, ఉద్యోగస్థులు చాలామంది ఘనమైన స్వాగతమిచ్చారు.

శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. వెంకటరామయ, డిప్యూటీ కలెక్టర్ శ్రీ డబ్ల్యు. నికోడమస్, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. విశ్వనాద్‌గార్లతో కలిసి మంత్రి పశ్చిమ గోదావరి జిల్లాసహకార సెంట్రల్ బ్యాంకి తిలకించారు.

బ్యాంకి భవనానికి రాగానే మంత్రికి బ్యాంకి అధ్యక్షులు, ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు, బ్యాంకి మేనేజర్ శ్రీసి. హెచ్. రామకృష్ణయ్య, బ్యాంకి డైరెక్టర్లు శ్రీయుతులు మోచర్ల వియ్యన్న, ఎం. సీతారామాంజనేయులు, భోగరాజు బుచ్చిరామయ్య గార్లు స్వాగతమిచ్చి సభామందిరానికి తీసుకొని వచ్చారు.

శ్రీ జె. లక్ష్మయ్యనాయుడుగారు మంత్రికి పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ. అసెంబ్లీ సభ్యులు శ్రీ శీర్ల బ్రహ్మయ్యగార్లను, బ్యాంకి డైరెక్టర్లను, ఉద్యోగులను పరిచయం చేశారు.

తరువాత బ్యాంకి తరపున అధ్యక్షులు శ్రీ జె. లక్ష్మయ్య నాయుడుగారు మంత్రిని పుష్పమాలతో సత్కరించి స్వాగతపత్రం సమర్పించారు.

స్వాగతపత్రంలో శ్రీ నవాజ్ జంగ్ చేసిన బహుముఖ దేశ సేవను కొనియాడి, రిజర్వు బ్యాంకి వారి గ్రామీణ సర్వే నివేదిక సిద్ధాంతానికి అనుగుణంగా ఒక రెవిన్యూజిల్లాకు ఒక సెంట్రల్ బ్యాంకి ఉండాలన్న దానికి విరుద్ధంగా ఈ జిల్లాలోని భీమవరం, పోలవరం తాలూకాలు కృష్ణాజిల్లా సహకార సెంట్రల్ బ్యాంకి, రాజమహేంద్రవరం సహకార సెంట్రల్ బ్యాంకి (వరుసగా) వలన ధన సహాయమును పొందుతున్నాయని, వాటిని తమ బ్యాంకి పాలనలోకి తేగలందులకు తాము చేసిన కృషి నెరవేరలేదని, మంత్రి సహాయ సహకారాల వలన తమ కోరిక నెరవేర గలదని ఆశించుచున్నామని, దానికి మంత్రి కృషి చేయవలెనని పేర్కొన్నారు.

స్వాగతపత్రానికి సమాధానమిస్తూ మంత్రి శ్రీ నవాజ్ జంగ్ సహకారోద్యమం ఆంధ్రలో జయప్రదంగా అభివృద్ధి పొందుతున్నందుకు అభినందించుచున్నానని, ఈ అభివృద్ధికి కారణం భాగ్యవంతులు కూడా ఈ సహకారోద్యమంలో శ్రద్ధ తీసుకొని పనిచేయడమేనని, తెలంగాణాలో ఇయ్యాది యింతవరకు బీదల ఉద్యమంగానే పని చేయబడుతుంచడడంవల్ల అనుకున్నంతగా సహకారోద్యమం అభివృద్ధి చెందలేదని, తెలంగాణాలోని భాగ్యవంతులు కూడా ముందుకు వచ్చి. ఈ సహకారోద్యమంలో చేరి ఆంధ్రప్రాంతాలతో పాటు సరిసమానంగా పనిచేయాలనడాని కొంత మాత్రం సందేహం లేదని, సన్మానపత్రంలో ఉదాహరించిన విషయాన్ని గూర్చి ప్రభుత్వం పరిశీలించగలదని అన్నారు.

తరువాత కొంతసేపు సభ్యులతో ఇష్టాగోష్ఠి జరిపి, బ్యాంకి పాలకవర్గంచేసిన అల్పాహార విందు స్వీకరించి, పశ్చిమ గోదావరి జిల్లా మార్కెటింగు ఫెడరేషన్ భవనానికి వెళ్లి, మంత్రి జిల్లా మార్కెటింగు సంఘాన్ని, ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకిని సందర్శించారు.

జిల్లా మార్కెటింగు ఫెడరేషన్ భవనంలో ఫెడరేషన్ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, భూమి తనఖా బ్యాంకి కోశాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సభ్యులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ గార్లు శ్రీ మెహిదీ నవాజ్‌జంగ్‌గారిని పూలమాలలతో సత్కరించి స్వాగతమిచ్చారు. తమ తమ సంఘాల పరిపాలనా నివేదికలను మంత్రికి సమర్పించారు.

మంత్రి వాటిని తిలకించి, చక్కగా సంఘాలు పనిచేస్తున్నందుకు హర్షించారు.

శ్రీ సూర్యనారాయణగారు చేసిన అల్పాహార విందు స్వీకరించి అశోక నగరంలోని ఏలూరు సహకార గృహ నిర్మాణ సంఘాన్ని తిలకించడానికి వెళ్లారు.

సహకార గృహ నిర్మాణ సంఘంవద్ద, సంఘాధ్యక్షులు డాక్టర్ వి. వి. జి. తిలక్ గారుమంత్రిని పూలమాలలతో సత్కరించి, స్వాగతమిచ్చి సంఘ పరిపాలనా నివేదిక సమర్పించారు. సంఘ పరిపాలన విశేషాలను తెలుసుకొని మంత్రి తమ సంతోషాన్ని తెలియజేసి, చల్లని పానీయాలను స్వీకరించారు.

తదుపరి తమ కార్యక్రమంలో లేకపోయి నప్పటికీ శ్రీమతి కొండ పార్వతీదేవి థియోసాఫికల్ హైస్కూల్ కరస్పాండెంటు శ్రీ భోగరాజు బుచ్చిరామయ్యగారి కోరికపై సందర్శించారు. స్కూలు హెడ్మాస్టరు శ్రీ శోభ్యుల వెంకట్రావుగారు మంత్రికి స్వాగతమిచ్చి వివిధ తరగతులకు తీసుకొని వెళ్లి చూపారు. మంత్రి నిరాడంబరంగా విద్యాసేవ చేస్తున్న పాలకవర్గాన్ని అభినందిస్తూ, స్కూలుకు వలయు విద్యార్థి వసతి గృహ నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయం ప్రభుత్వం చేయవలసి వుంటుందని లిఖితపూర్వకంగా తెలియజేశారు.

#### చాటపర్రులో కార్యక్రమం

సాయంకాలం శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ చాటపర్రు విశాల సహకార సంఘంవారు నూతనంగా నిర్మించిన గిడ్డంగులకు ప్రారంభోత్సవం చేయడానికిగాను చాటపర్రు గ్రామానికి వచ్చారు.

గ్రామ పొలిమేర వద్ద మంత్రికి గ్రామస్థుల స్వాగతమిచ్చి మేళతాళాలతో ఊరేగిస్తూ, నూతన గిడ్డంగుల భవనం వద్దకు తీసుకొని వచ్చారు. చక్కగా అలంకరించబడిన భవన ఆవరణలో సభ జరిగింది. సభకు శ్రీ జె. లక్ష్మయ్య నాయుడుగారు అధ్యక్షత వహించారు.

సమావేశానికి చాలామంది హాజరయ్యారు. వారిలో శ్రీయుతులు కొమ్మారెడ్డి సూర్యనారాయణ, వేగుంట సూర్యప్రకాశరావు, ఎం. సీతారామస్వామి, నందిగం రెడ్డయ్య, వీరమాచనేనివెంకటనారాయణ, భోగరాజు, బుచ్చిరామయ్య, మాగంటి సీతారామదాసు, గారపాటి వెంకట కృష్ణయ్య, మాగంటి చిన సీతారామదాసు, డి. నారాయణరావు, పట్టయ్య, జిల్లారపు అప్పలస్వామి, జి. మాణిక్యాలరావుగార్లు ఉన్నారు.

అసెంబ్లీ సభ్యులు డాక్టర్ ఎం. రంగయ్యగారు సహకార పతాకాన్ని ఎగురవేసి ఇరుగు పొరుగు వారికి పరస్పర సహకారంతో ప్రతి మానవుడు జీవించాలని, ఆశ, స్వార్థం ప్రతి మానవునికి ఉండడం సహజమని, కాని ఆ ఆశ, స్వార్థం ఎక్కువైతే ఆ మానవుడు సంఘానికి ఏడపురుగుగా తయారవుతాడని, సహకార పతాకంలో ఏడురంగులున్నాయని, ఆ రంగులన్నీ కలిస్తే తెలుపురంగవుతుందని స్వచ్ఛమైన తెలుపురంగుస్వచ్ఛతకు, శాంతికి చిహ్నమని, కాబట్టి అందరు యీ పతాకం కింద పరస్పర

(మిగతా 3 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

సహకారం వర్ధిల్లాలని తా మాశించుచున్నామని అన్నారు.

పిదప చాటపర్రు విశాల సహకార సంఘాధ్యక్షులు శ్రీ మాగంటి రాఘవేంద్రరావుగారు మంత్రిని పూలమాలలతో సత్కరించి, సంఘం తరపున పంచాయతీ బోర్డు తరపున స్వాగతపత్రములను చదివి సమర్పించారు.

సన్మాన పత్రాలకు ఉచిత రీతిని సమాధానమిస్తూ మంత్రి పరస్పర సహకారంతోమీ గ్రామం సహకార భూమిగా నిరూపించడం చాలా ఆనందంగా ఉందని, మీ సంఘాభివృద్ధి చాలా ప్రశంసనీయంగా వుందని, మీ సన్మానపత్రంలో ఉదహరించిన వడ్డీ విషయం జ్ఞప్తిలోవుంచుకొని ప్రభుత్వం చేయగలిగిన దంతా చేస్తుందని మీ గ్రామానికి విద్యుచ్ఛక్తి లేనట్లు కనబడుచున్నదని, దాని విషయంలో కూడా తాము చేయగలిగినదంతా చేస్తామని చెప్పి నూతన గిడ్డంగులకు ప్రారంభోత్సవం చేశారు.

అసెంబ్లీ సభ్యులు శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారు బొంబాయి స్టేటు బ్యాంకికి వ్యవసాయ పరపతి, మార్కెటింగు ప్రధాన ఆఫీసర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారు చాటపర్రు గ్రామ విశాల సహకార సంఘాధ్యక్షుడు, శ్రీ మాగంటి రాఘవేంద్రరావుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

శ్రీ మాగంటి రాఘవేంద్రరావుగారి వందన సమర్పణతో సమావేశం ముగింపుచేయబడింది.

విశాల సహకార సంఘం వారు మంత్రి గౌరవార్థంతేనేటివిందుచేశారు. విందులోపాల్గొని మంత్రిగారు పరివార సహితంగా కొవ్వలి గ్రామానికి బయలుదేరి వెళ్లారు.

#### కొవ్వలిగ్రామంలో సన్మానం

కొవ్వలిగ్రామ సరిహద్దులలో గ్రామస్థులు మంత్రికి ఘన స్వాగతమిచ్చి బ్యాండు మేళంతో ఊరేగించారు. కొవ్వలి పంచాయతీబోర్డు వారు బోర్డు ఆఫీసులో మంత్రిగారికి స్వాగతమిచ్చారు. పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ వడ్లపట్ల పాండురంగారావుగారు పంచాయతీ బోర్డు తరపున స్వాగతపత్రాన్ని చదివి మంత్రిగారికి సమర్పించారు.

సన్మానపత్రానికి ఉచిత రీతిని మంత్రి సమాధానమిచ్చారు.

పిదప కొవ్వలి విశాల సహకార సంఘం గిడ్డంగుల భవనంలో జరిగిన సభకు మంత్రిగారు వచ్చారు.

సభకు అసెంబ్లీ సభ్యులు డాక్టర్ యం. రంగయ్య గారు అధ్యక్షత వహించారు.

శ్రీ మోటపర్తి సీతారామాంజనేయులుగారు సహకార ఉద్యమ చరిత్రను, సహకార పతాక ప్రాముఖ్యంగురించి చెప్పి, సహకార పతాకాన్ని ఎగురవేశారు.

కొవ్వలి విశాలసహకారపరపతి సంఘాధ్యక్షులు శ్రీ వెలమాటి పద్మనాభంగారు సంఘం తరపున స్వాగతపత్రమును చదివి మంత్రికి సమర్పించారు.

సన్మానపత్రములో గిడ్డంగుల నిర్మాణమునకు గాను ప్రభుత్వమిచ్చే అప్పులకు వడ్డీరేటు ఎక్కువగా నున్నదని, దానిని తగ్గించవలెనని కోరబడింది.

మంత్రి స్వాగతపత్రానికి ఉచితరీతిని సమాధానమిచ్చి, వడ్డీరేటు తగ్గింపు విషయం పరిశీలించగలనని తెలియజేశారు.

గిడ్డంగుల నిర్మాణంలో పనిచేసిన మేస్త్రీలకు శ్రీ వెలమాటి పద్మనాభం గారు నూతన వస్త్రములను అధ్యక్షులు రంగయ్యగారి ద్వారాబహూకరింప జేశారు.

శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారు శ్రీ వి. పద్మనాభంగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

తరువాత అల్పాహార విందు జరిగింది. రాత్రి విజయ సంకర నాట్యబృందం వారి భరతనాట్య ప్రదర్శనం జరిగింది.

శ్రీ మొహిద్దీ నవాజ్‌జంగు గారు యివాళ ఉదయం వాల్తేరు వెళ్లారు.

# రేడియో

(ఫిబ్రవరి 8, శనివారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం; 6–30 శుభోదయం; 6–35 ప్రసార విశేషాలు; 6–40 (స్వా. రి); 7–0 (తె. వా); 7–15 బొమ్మరిల్లు: రారండీ, తపాలసంచి; ఆపోలింగం: రూపకం; సామయ్యకథ, మన పాట, చిలుక పలుకులు, సెలవు; 8–0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1–0 వనితావాణి-సంసారసాగరంలో అమృత బిందువులు—ప్రసంగం: తోలేటి శేషమ్మ; 'పేరంటం' బందరు కలంకారీ అద్దకాలను చిత్రించు రూపకము—రచన: లత; జాలవిహార్; మంగళం; 1–30 (రి); 1–40 (హిం.తె.వా); సాయంత్రం: 6–0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6–05 ప్రాంతీయవార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషాలేమిటి? మగ్గం పట్టేనేసి: తత్వం; చేనేత పరిశ్రమ, ప్రభుత్వ సహాయం – పరిచయ ప్రసంగం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం – శ్రమజీవి: చేనేత పనివారల జీవితమును, చేనేత పరిశ్రమనుచిత్రించు బుర్రకథ—రచన: ప్రయాగ నరసింహశాస్త్రి; 7–30 ఆంధ్రలో మత్స్య పరిశ్రమ: మంచినీటి చేపలు—ప్రసంగం: ఎస్. ఎన్. రావు; 7–40 (రి); 7–50 వార్తా ప్రదర్శిని; 8–0 టి. ఎస్. ఎన్. రామమోహినిబాయి: గాత్రం; 8–30 రేడియో న్యూస్ రీల్; 8–40 (రి); 9–0 (ఆం. వా); 9–15 రాగప్రస్తారము: వేణువు – ఎ. ఐ. ఆర్. వాద్యబృందము సహా; 9–30 అఖిలభారత సంగీత కార్యక్రమ (బొంబాయినుండి రిలే); 11–45 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఏ):** 319.1 మీటర్లలో ఉ॥ 6–50 స్వాగతం; 7–10 విరామ సంగీతం; 7–30 మయూరం ఎస్. పార్థసారథి: గాత్రం; మధ్యాహ్నం; 1–0 (రి); 1–40 (హిం. వా); 1–50 (రి); సాయంత్రం: 5–30 వి. సుశీల: గాత్రం; 6–15 మయూరం ఎస్. పార్థసారథి: గాత్రం; 6–45 వి. సుశీల: గాత్రం; 8–00 మద్రాస్ బివలె; 8–30 తేదియూర్ ఆర్. నారాయణస్వామి: గాత్రం, టి. ఆర్. పాప: వయొలిన్, పాలఘాట్ కె. కుంజుమణి: మృదంగం; 9–30 (రి); 10–0 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7–0 (తె. వా); 7–15 (రి); 8–0 (ఆం. వా); మధ్యాహ్నం: 1–0 పిల్లల కార్యక్రమం (ఆం); 1–30 (ఆం. వా); 1–40 (రి); 1–50 (తె. వా); 2–0 వీణ: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5–30 (రి); 5–50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6–0 (ఆం. వా); 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–30 ఆంధ్రలో మత్స్య పరిశ్రమ: మంచినీటి చేపలు – ప్రసంగం (విజయవాడనుండి రిలే); 7–40 (స్వా: రి); 7–45 డి. కిట్టప్ప: గోటువాద్యం; 8–30 రేడియో న్యూస్ రీల్; 9–0 (ఆం. వా); 9–15 ప్రసంగం (ఆం); 9–30 అఖిల భారత సంగీత కార్యక్రమం (బొంబాయినుండి రిలే); 11–45 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 411.0 మీటర్లలో ఉ॥ 6–50 (రి); 7–0 (తె. వా); 7–15 వి. ఎస్. లక్ష్మీనారాయణ్: గాత్రం; 8–0 (ఆం. హిం. వా); 8–30 కర్ణాటకసంగీతపాఠం; 8–45 (స్వా. రి); మధ్యాహ్నం: 12–30 (రి); 1–0 వనితావాణి (విజయవాడనుండి రిలే); 1–30 (రి); 1–50 (తె.వా); సాయంత్రం: 4–0 బాలానందం కార్యక్రమం; 6–0 స్థానిక ప్రకటనలు; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామసీమ – విజయవాడ వలె; 7–0 (తె. వా); 7–15 గ్రామసీమ-విజయవాడ వలె; 7–30 ఆంధ్రలో మత్స్యపరిశ్రమ: మంచినీటి చేపలు – ప్రసంగం (విజయవాడనుంచి రిలే); 7–45 ప్రసంగం (ఉ); 8–0 ప్రసంగం (ఆం); 8–15 సంస్కృత సాహిత్యమే: హాస్యరస—ప్రసంగం: భీష్మదేవశాస్త్రి; 8–30 రేడియో న్యూస్ రీల్; 8–40 (రి); 9–0 (ఆం. ఉ. వా); 9–30 అఖిలభారత సంగీత కార్యక్రమం (బొంబాయినుండి రిలే); 11–45 ప్రసార సమాప్తి.

# సంగ్రహ ప్రకటనలు

### కావలెను

పోస్టు అండ్ టెలిగ్రాఫ్, రైల్వే, టెలిఫోను ఎక్స్‌ఛేంజి మొదలగు ఆఫీసులలో వైర్‌లెస్ ఆపరేటర్స్, సిగ్నలర్స్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్స్, వైర్‌లెస్ ఇన్‌స్పెక్టర్స్, రేడియో ఇంజనీర్స్ మరియు మెకానిక్ వుద్యోగములకొరకు ట్రెయినింగ్ పొందుటకు స్త్రీ, పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు:—ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాస్ లేక ఫెయిల్డ్. మీ పూర్తి వివరములతో త్వరగా 15 న. పై. పంపవలెను. Principal, **INSTITUTE OF RADIO CRAFTS, Trunk Road, Guntur-1.**

రు. 50 జీతంమీద నిప్పు పెట్టెల డిస్ట్రిబ్యూషన్‌కు డిపో మేనేజర్లు, సేల్స్‌మెన్ కావలెను. మీ అడ్రెసుతో పోస్టుకవరు పంపండి. జాబులు ఇంగ్లీషులో. Bharath Commercial Corporation, Tuticorin.

### మెషినరీ & పనిముట్లు

ప్రెసిషన్ పనిముట్లకు, ఫొండ్రీ పరికరములకు మమ్ము సంప్రతించండి.

జోషి అండ్ జోషి,
8-డి, ఇంపీరియల్ బ్యాంక్ వీధి, మద్రాసు—2.

### ప్రకటన

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూనిట్: యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్స్ కంపెనీ, మద్రాసు.

కర్నూలు జిల్లా, నంద్యాల తాలూకా, బండి ఆత్మకూరు, ప్రైమరీ హెల్త్ సెంటర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్, డాక్టర్ నాగిచెట్టి వెంకట సుబ్బయ్య ఎం. బి. బి. ఎస్. జీవితము మీద మద్రాసులోని యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్స్ కంపెనీచే జారీచేయబడిన 214660 నంబరు పాలిసీ పోయినదని తెలియజేయబడినందున ఈ తేదీ నుండి నెల లోగా మాకు ఎట్టి ఆక్షేపణలు. దాఖలు చేయబడనిచో డూప్లికేట్ పాలిసీ జారీ చేయబడును.

కె. బాలసుబ్రహ్మణ్యం,
జోనల్ మేనేజర్, మద్రాసు—1.

### వేలం నోటీసు

గిద్దలూరు పంచాయతీ, (కర్నూలు జిల్లా) 20—2—58 వ తేదీ ఉ. 8 గం. లకు గిద్దలూరు పంచాయతీకి చెందిన బస్‌స్టాండు, బండ్లమెట్టు, కూరగాయల మార్కెట్టు, కమేలా, మాంసపు అంగళ్లు 1958—59 సం. రుసుము వసూలు చేసుకొను హక్కును సదరు ఆఫీసు వద్ద వేలం వేయబడును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

### టెండరు నోటీసు

గిద్దలూరు పంచాయతీ, (కర్నూలు జిల్లా) 10—2—58 వ తేదీ 4 గం. ల వరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌చే సుమారు రు. 18,000/— లకు తారు వేయుట సిమెంటు రోడ్డులు వగైరా పనులకు సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్ద నుండి తీసికొనబడును. ధరావత్తు 5%. ఇతరవివరములు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసుకున్ను, బోర్డు అధికారం క్రిందనున్న కార్యాలయముల వుపయోగమునకున్ను 1958—59 సం. నకు కావలసిన (1) స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు, (2) ముద్రణ పనులు చేయుటకు, కృష్ణాజిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్ వారికి అడ్రసుచేయబడి, సీలు చేయబడిన టెండర్లు అందుకు నిర్ణయింపబడిన ఫారములో 24—2—1958 సా. 4 గం. ల వరకు కృష్ణా జిల్లాబోర్డు ఆఫీసులో తీసికొనబడును. టెండరు షరతులు ఇతర వివరములు టెండరు ఫారముతో సప్లయి చేయబడును. టెండరు ఫారము ఒక్కొక్కటి రు. 3/—ల ఖరీదు. సదరు సొమ్ము మనియార్డరు చేసిగాని, స్వయముగా చెల్లించిగాని టెండరు ఫారమును పొందవచ్చును.

(సం) పి. ఎ. ఆదినారాయణరెడ్డి,
ఫర్ స్పెషల్ ఆఫీసర్, డిస్ట్రిక్టు బోర్డు కృష్ణా,
కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసు, చిలకలపూడి.









# క్రీడాలోకం

## ఆంధ్ర, హైదరాబాద్ రంజీ క్రికెట్ పోటీ

### భాగ్య నగర్‌లో ఏర్పాటు

కలకత్తా, ఫిబ్రవరి 4—తమ మధ్య రంజీ క్రికెట్ పోటీ హైదరాబాద్ (భాగ్యనగర్) లో జరుపవలెనా, గుంటూరులో జరుపవలెనా అన్న అంశంపై హైదరాబాద్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లకు ఏర్పడిన వివాదాన్ని ఇండియా క్రికెట్ కంట్రోలు బోర్డుకు చెందిన కమిటీ నేడు పరిష్కరించివేసింది.

ఈ పోటీ హైదరాబాద్‌లో జరుగవలెనని రంజీట్రోఫీ కమిటీ నిర్ణయించినట్లు ఇండియా క్రికెట్ కంట్రోలు బోర్డు గౌరవ కార్యదర్శి శ్రీ ఎ. ఎన్. ఘోష్ ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియజేశారు.

ఇక ఈ పోటీ ఫిబ్రవరి ఎనిమిదవ తేదీనుంచి హైదరాబాద్‌లో జరుగుతుంది.

## యు. పి. పై బీహార్ విజయం

### జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో

హైదరాబాద్, ఫిబ్రవరి 5—నేడిక్కడ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బీహార్ ఉత్తరప్రదేశ్‌ను 2—1 గోలులతో ఓడించివేసింది.

ఇక శుక్రవారంనాడు హైదరాబాద్‌కు (నిరుటి విజేతలు) బీహార్‌కు క్వార్టర్ ఫైనలు పోటీ జరుగుతుంది.

కోయంబత్తూరు, ఫిబ్రవరి 6—ప్రస్తుతం దక్షిణ భారత దేశంలో పర్యటన చేస్తున్న అమెరికా సాంకేతిక సహకార సంఘం డైరెక్టర్ శ్రీ హెవార్ ఇ. హౌస్టన్ నేడు మద్రాసు నుంచి కోయంబత్తూరు వచ్చి అక్కడి సాంకేతిక సహకారశాఖ ఉద్యోగులతో సంభాషించారు.



ట్రాక్షన్ హై - మైలర్





ఎక్‌స్ట్రా గ్రిప్




GOODYEAR
THE GREATEST NAME IN RUBBER

Ramaswami Iyer, B.A., B.L., at the Estates, Mount Road, Madras. Printed and Published by A. "Indian Express" Press Express Editor: Narla Venkateswar Rao.



రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారితో గుడివాడ కాలేజి యన్. సి. సి. దళ సభ్యులు, కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ త్యాగరాజు గార్లు కలిసి తీయించుకొన్న ఫొటో

## నేటి, నిన్నటి ఆటగాళ్ల క్రికెట్ పోటీ

### ఢిల్లీలో నెహ్రూ 15 వ తేదీన ప్రారంభిస్తారట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—భారత శిశు సంక్షేమ సమితి సహాయార్థం ఫిబ్రవరి 15, 16, 17 తేదీలలో యిక్కడ జరుగనున్న నేటి, నిన్నటి క్రికెట్ ఆటగాళ్ల క్రికెట్ పోటీకి భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ పోటీలో పాల్గొనగల ఆటగాండ్ర వివర మిది:—

క్రికెట్ పెద్దల జట్టు: శ్రీయుతులు పాటియాలా మహారాజా (కెప్టెన్), లెఫ్టినెంట్ కర్నల్ కొఠారి కనకయ్యనాయుడు, కెప్టెన్ కొఠారి సుబ్బయ్యనాయుడు, అమర్‌నాథ్, హజారీ, ముష్టాక్‌అలీ, మన్‌కడ్, సోహనీ, పి. సేన్, పృథ్వీరాజ్, ఇ. బి. అయిబారా.

క్రికెట్ యువకుల టీము: శ్రీయుతుల ఘులాం అహమ్మద్ (కెప్టెన్), పి. రాయ్, ఉమ్రీగర్, కంట్రాక్టర్, కృపాల్‌సింగ్, టావ్‌హేవే, భండారి, మెహ్రా, ఛటర్జీ, మోహన్‌రాయ్, ఠాకూర్.

## పోలీసు క్రీడోత్సవం

### పంజాబ్‌కు ప్రథమస్థానం

బొంబాయి, ఫిబ్రవరి 5—నేడిక్కడ సమాప్తమైన ఆలిండియా పోలీసు ఎథ్లెటిక్, స్పోర్ట్సు ఉత్సవంలో మొత్తం 315 పాయింట్లు సంపాదించి పంజాబ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. 101 పాయింట్లతో మద్రాసు ద్వితీయ స్థానాన్ని, 71 పాయింట్లతో ఉత్తరప్రదేశ్ తృతీయ స్థానాన్ని వహించినవి.

మద్రాసు ప్రతినిధి రాయప్పన్ అద్వితీయ క్రీడా ప్రముఖునిగా నిర్ణయించబడినాడు.

ఈ పోటీలలో ఇటీవలనే ఆంధ్రప్రదేశ్, ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకొన్నది.

## భీమవరంలో మంచినీటి సరఫరా ప్రణాళికకు సాయం

### వీలైన సహాయం చెయ్యగలనని మంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడుగారి వాగ్దానం

భీమవరం, ఫిబ్రవరి 3—ఆంధ్ర ప్రదేశ్ న్యాయ శాఖామాత్యులు శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడుగారికి, సహకార శాఖామాత్యులు శ్రీ మెహిదీ నవాజ్‌జంగ్‌గారికి భీమవరం పురపాలక సంఘం నిన్న శిరసన్మానం చేసింది. చెయిర్మన్ శ్రీ కురిశేటి నాగభూషణంగారు సన్మానపత్రం చదివి మంత్రులకు సమర్పించారు. మంత్రులు సన్మానపత్రానికి ఉచితరీతిని సమాధానం చెప్పారు.

శ్రీ వెంకటరెడ్డి నాయుడుగారి అధ్యక్షతను జరిగిన ఈ సభలో ఈ పురపాలక సంఘ ప్రథమ అధ్యక్షులయిన శ్రీ గంధం వెంకయ్య నాయుడు గారిని సన్మానించారు.

శ్రీయుతులు గాదిరాజు జగన్నాధరాజు (శాసనసభసభ్యులు) నిమ్మల సంఘయ్యనాయుడు, పోడూరి జోగయ్యగార్లు శ్రీ వెంకయ్యనాయుడు గారి ప్రతిభా విశేషాలను గురించి ముచ్చటించారు. శ్రీ పులఖండం వీరాస్వామిగారిచే చిత్రించబడిన శ్రీ వెంకయ్య నాయుడుగారి తైలవర్ణ చిత్రపటాన్ని మంత్రి ఆవిష్కరించారు.

శ్రీ నాయుడుగారు తనకు చేసిన సన్మానానికి సకు కృతజ్ఞత చెప్పారు.

శ్రీ వెంకటరెడ్డి నాయుడుగారు తనకు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానం చెబుతూ, ఈ పురపాలక సంఘం ఏర్పడి 10 సంవత్సరాలు అయినప్పటి మంచినీటికి సరఫరా ప్రణాళికను రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చనందుకు అసంతృప్తి ప్రకటించారు. అప్పుగా గాని, గ్రాంటుగా గాని సొమ్ము ఇవ్వకపోవుట విచారకరంగా వున్నదన్నారు. ఈ విషయమై తగిన సహాయం చేయుటకు ప్రయత్నించెదనని మంత్రి చెప్పారు.

పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ కురిశేటి నాగభూషణంగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

మంత్రి వెంట శాసన సభ్యులు శ్రీ నాచు వెంకట్రామయ్యగా రున్నారు.

---

రాజమండ్రి, ఫిబ్రవరి 3—శ్రీ బాలయోగీంద్రులు మహాశివరాత్రి వెళ్లిన మరునాడు అనగా ఫిబ్రవరి 17 వ తేదీ తెల్లవారుజామున 4—30 లగాయతు రాత్రి 12 గంటలవరకు ప్రజలెల్లరకు దర్శన మివ్వగలరని అందుకు సంబంధించిన కమిటీ సభ్యుడు బి. పోలయ్యరెడ్డిగారు తెలియజేస్తున్నారు. (మ. వి.)

## డాక్టర్ కేసరి, శ్రీ రాజగోపాల నాయుడుగార్ల ఔదార్యం

### విద్యా ప్రచారకులకు వరవడి కావాలని శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఉద్బోధ

#### కేసరి ఎడ్యుకేషన్ సొసైటీ వార్షికోత్సవంలో ప్రసంగం

మద్రాసు, ఫిబ్రవరి 5—లోకసభ స్పీకర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ నేడిక్కడ మైలాపూర్‌లోని కేసరి హైస్కూలులో కేసరి ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపక దినోత్సవానికి అధ్యక్షతవహించిన సందర్భంలో ప్రసంగిస్తూ, ఈ సంఘ కార్యకలాపాలకు తన ఆస్తిపాస్తులలో అధికభాగాన్ని వినియోగించినందుకు డాక్టర్ కె. ఎన్. కేసరిగారిని ప్రశంసించారు.

ఈ సొసైటీకి ఉదారంగా పెద్ద మొత్తాలను విరాళమిచ్చిన కీర్తిశేషులు శ్రీ ఎం. ఆర్. రాజగోపాల నాయుడు (చిత్తూరు) గారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, శ్రీ నాయుడుగారి వితరణశీలం ప్రజలకు ఉదాహరణప్రాయం కావాలని ఆయన అన్నారు.

రాష్ట్ర విభజనవల్ల ఏమీ నష్టపడని తెలుగు వ్యాపారస్థులు, తెలుగు సినిమా కళాకారులు ఈ సొసైటీకి విరాళమిచ్చి, ఈ పాఠశాలను కాలేజీగా మార్చడానికి తగిన సౌకర్యాలు కలిగించాలని ఆయన అభ్యర్థించారు.

హిందీ భాషాధ్యయనం కొద్దిగా నిర్బంధం అవసరమని, ముఖ్యంగా దక్షిణ భారతంలో అది ఇంకా అవసరమని అన్నారు.

హిందీని జాతీయభాషగా అమలుపరచడంవల్ల హిందీ మాతృభాషకాని వారి అభివృద్ధికి ఆటంకం కలుగగలదనే భయాందోళనలను ఆయన నిరాకరిస్తూ, ఉత్తరాదివారి భాష ఆయిన సంస్కృతం దక్షిణాదిని శ్రీ శంకర, శ్రీ రామానుజులవంటి మహా విద్వాంసులను అవతరింప జేయడ మొక ఉదాహరణంగా పేర్కొనవచ్చునని, కనుక కొంత సహనంతో హిందీ నేర్చుకొనడం ప్రారంభిస్తే కొంత కాలానికి హిందీ మాతృభాషకానివారుకూడా దానిని నేర్చి మహాపండితులు కాగలరని ఆయన అన్నారు. కనుకనే హిందీని నేర్పడంలో కొంత నిర్బంధం అవసరమన్నారు.

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్ర వ్యవహారానికి ప్రాంతీయ భాషలను వినియోగించడం హర్షించదగిందని అన్నారు. కనుక రాష్ట్రంలో ఏ భాషలో పరిపాలన జరగాలనడంలో పేచీ లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించినంతవరకు హిందీలోనే వ్యవహారం జరగాలని పెద్దలు నిర్ణయించారని, కనుక హిందీని జాతీయ భాషగా స్వీకరించవలసిన బాధ్యత గలదని అన్నారు. వారు స్వయంగా ఉత్సాహం చూపకపోతే, నిర్బంధం అవసరం కాగలదని అన్నారు.

చెన్నరాష్ట్రంలోని తెలుగు పాఠశాలల సంగతిని ఆయన ప్రస్తావించి, చెన్నరాష్ట్రం క్రమంగా తమిళ భాషలలోనే పరిపాలనా కార్యక్రమం సాగిస్తున్నది గనుక, ఉద్యోగాలకు తమిళ భాష అవసరం గనుక ఇక్కడి తెలుగు పాఠశాలలోను తమిళ భాష నేర్పాలని అన్నారు.

ఇకమీద పాఠశాలలన్నీ బహుళార్థ సాధక పాఠశాలలుగా వుండాలని అన్నారు. తాను ఇంగ్లీషును ద్వేషించే వాడిని కానని, కాని, ఆ భాషను విశ్వవిద్యాలయ విద్యను కోరేవారికి పరిమితం చేయడం అవసరమని అన్నారు. బాల బాలికలు, యన్. సి. సి., ఎ. సి. సి. శిక్షణ పొందాలని, దానివల్ల క్రమశిక్షణ దృష్టి, కలిసికట్టుతనం వారికి అలవడగలవని అన్నారు.

ప్రారంభంలో కేసరి ఎడుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ టి. ఎం. నెడుంగాడి శ్రీ అనంతశయనం అయ్యంగారికి, ఇతరులకు స్వాగతమిచ్చారు. కార్యదర్శి శ్రీ బి. వి. శ్రీహరిరావు నాయుడుగారు వార్షిక నివేదిక చదివారు. మద్రాసు ప్రభుత్వం విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎ. గోపాలస్వామిగారి సతీమణి పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

విద్యార్థుల చాచా ప్రదర్శనంతో ఉత్సవం సమాప్తమైంది.

#### శ్రీ హరిరావునాయుడుగారి అభ్యర్థన

కార్యదర్శి శ్రీ బి. వి. శ్రీహరిరావు నాయుడుగారు నివేదికను సమర్పిస్తూ ఇలా పేర్కొన్నారు:—

"ప్రధాని నెహ్రూ ఇటీవల రాజస్థాన్‌లో గల వనస్థలి విద్యాపీఠంలో ప్రసంగిస్తూ భారతదేశంలో నలుమూలల 6 నుంచి 15 సంవత్సరాలకు లోపుగా వయస్సుగల పిల్లలందరికి ప్రాథమిక విద్యను బోధించడానికి వీలుగా ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించడానికి ఉదారంగా విరాళాలు యిచ్చి తోడ్పడవలసిందిగా ప్రజలకు ఉద్బోధించారు. ప్రాథమిక విద్య అన్నిటికంటె ముఖ్యావసరం. కాబట్టి, విద్యావసరాలకు ప్రత్యేకంగా యిచ్చే విరాళాల విషయంలో ఆదాయపు పన్నును మినహాయించాలని నేను కోరుతున్నాను. ఇండియా ప్రభుత్వంతో ఈ విషయాన్ని గురించి సంప్రతింపులు జరపడం ద్వారా దానిని సాధించడంలో తోడ్పడవలసిందిగా ఈ సభకు అధ్యక్షత వహించిన లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్‌కు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇట్టి ఏర్పాటు జరగని పక్షంలో ప్రాథమిక విద్యాభివృద్ధి సాధించడానికి హెచ్చుగా విరాళాలు పొందజాలము.

"ప్రాథమిక విద్యార్థులకు ఒకటవ తరగతి నుంచి అయిదవ తరగతి వరకు మాత్రమే కాక ఏడవ తరగతి వరకు గల కొత్త ప్రయిమరీ కోర్సును నిర్బంధ ప్రాథమిక విద్యగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కొత్త ప్రయిమరీ కోర్సు ప్రవేశపెట్టబడిన పాఠశాలలలో లేదా, హైయర్ సెకండరీ పాఠశాలలలో ఒకటవ తరగతినుంచి ఏడవ తరగతి వరకు గల అన్ని తరగతులకు ప్రభుత్వం సహాయంగా పూర్తి గ్రాంటులను మంజూరు చేయాలని కోరుతున్నాను. బడికివెళ్లే వయస్సుగల పిల్లలందరికి మధ్యాహ్నపు భోజన సౌకర్యాలతో ప్రాథమిక పాఠశాలలను నిర్వహించడానికి కావలసిన నిధులను సమకూర్చుకోడానికి అదనపు విద్యా పన్నును విధించవచ్చును.

#### ఆంధ్రులకు కర్తవ్యం

"త్యాగరాయనగర్, సైదాపేట, కోడంబాకం తదితర ప్రాంతాలలో నివసిస్తున్న ఆంధ్రులు కేసరి మిడిల్ స్కూల్‌ను హైస్కూల్‌గా అభివృద్ధి పరచడానికి విరివిగా విరాళాలు యిచ్చి తోడ్పడంలో ముందంజ వేయాలని నేను కోరుతున్నాను. మన తెలుగు సంస్థకు అత్యంత ఉదారంగా విరాళాలు యిచ్చి తోడ్పడడానికి శ్రీ సి. ఎస్. లోకనాధ ముదలియార్, శ్రీ టి. ఏ. రంగాచారివంటి తమిళ ప్రముఖులు ముందుకు రావడం గమనార్హం. కాబట్టి, త్యాగరాయనగర్‌లోను, దానికి పరిసర ప్రాంతాలలోను నివసిస్తున్న తెలుగువారి పిల్లలకు ఉన్నత విద్యా సౌకర్యాలను కల్పించడానికి అందరు సహకరించాలని, ప్రత్యేకించి, చలనచిత్ర రంగంలో కళాకారులుగా, దర్శకులుగా, నిర్మాతలుగా, స్టుడియో అధిపతులుగా ధనాన్ని ఆర్జించిన ఆంధ్ర ప్రముఖులు మాకు తోడ్పడాలని నేను హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీమతి భానుమతి, శ్రీమతి అంజలీదేవిగార్లు పాఠశాలకు చెరొక 4,000 రూపాయలను విరాళంగా యిచ్చారు. అయితే, అందరూ ఆ విధంగా విరాళాలు యివ్వలేరని నాకు తెలుసు. కాని, ఈ సందర్భంలో నేను ఒక విషయం చెప్పదలచాను. శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు పేద విద్యార్థుల సౌకర్యార్థం వినియోగించడానికి తాము పొదుపుచేసే సొమ్ములో కొంత భాగాన్ని యిస్తున్నారు. ఈ విధంగా ఆయన విద్యా సంస్థలకు ఉదారంగా విరాళాలు యిచ్చి తోడ్పడడానికి మంచి సంప్రదాయాన్ని నెలకొల్పారు. ఈ మార్గాన్ని ప్రఖ్యాత కళాకారులు అనుసరించగలరని నేను ఆశిస్తున్నాను. సినిమారంగంలో పని చేస్తున్న వారి సమావేశాన్ని ఏర్పాటుచేసి, విరాళాలను వసూలు చేయడానికి ప్రయత్నించాలని శ్రీ నాగిరెడ్డి, శ్రీ చక్రపాణి గార్లవంటి ఉదార హృదయులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంలోనే ప్రసిద్ధ పారిశ్రామికవేత్త శ్రీ వి. రామకృష్ణగారిని కూడా మాతో సహకరించాలని నేను కోరుతున్నాను."

## ఖమ్మంజిల్లాలో బావుల నిర్మాణం

### రు 30,000/-లు మంజూరు

(మన విలేకరి)

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి 3—ఖమ్మం జిల్లా బోర్డు సమావేశం శ్రీ జె. వి. ధర్మరాజు (కలెక్టరు) గారి అధ్యక్షతన జరిగింది. గ్రామాలలో బావుల త్రవ్వకానికి రు 30,000 లు, రోడ్లకు రు 15,000 లు, ప్రాథమిక పాఠశాలా భవనాల నిర్మాణానికి 17,000 లు, ఫర్నిచర్ నిమిత్తం రు 11,000 లు మంజూరు చేశారు.

ఈ సొమ్ము ఈ మార్చిలోగా వ్యయపరచడానికి నిర్ణయించనైనది.

## తమిళనాడు ఎన్. జి. ఓ. ల కష్ట నిష్ఠురాలు

### ఈ నెల 13 న ముఖ్యమంత్రివద్దకు రాయబారం

మధురై, ఫిబ్రవరి 5—తమిళనాడు నాన్‌గెజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్‌వారు నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల కష్టనిష్ఠురాలను తెలియజేయడం నిమిత్తం తననద్దకు రాయబారం పంపడానికి మద్రాసు ప్రభుత్వం అనుమతించింది.

ఈనెల 13 వ తేదీన ఈ రాయబారవర్గం సెయింట్ జార్జి కోటలోని సెక్రటేరియట్ భవనంలో మంత్రులను కలుసుకుంటుంది. ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగార్లు ఈ రాయబారవర్గంతో చర్చలు జరుపుతారు.

ఈ రాయబారవర్గంలో చేరడానికి తమతమ ప్రతినిధులను పంపవలసిందిగా యూనియన్ ప్రధాన కార్యదర్శి జిల్లా శాఖలకు సర్క్యులర్ పంపాడని తెలుస్తున్నది.

రెండవ వేతన నిర్ణయ సంఘం చర్చ నియామకాలలో మద్రాసు నాన్‌గెజెటెడ్ ఆఫీసర్ల జీతబత్తెలు, ఉద్యోగ నిబంధనలు చేర్చాలని రాష్ట్ర యూనియన్ చేసిన అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం తోసివేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతనాతాలలోని వ్యత్యాసాలను తొలగించాలని లోగడ చేసిన తీర్మానం మేరకు రాష్ట్ర యూనియన్ ఆర్థిక శాఖద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కలుసుకుని పైన పేర్కొన్న అభ్యర్థన చేసింది.

## హైదరాబాద్‌లో మురికిపేటలు

### గవర్నర్‌చే సందర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 4—ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడు హైదరాబాద్ మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్‌తో కలిసి నగరంలోని కొన్ని మురికి పేటలను సందర్శించారు. మురికిపేటలలో నివసించే వారికి బాకూత్పురా, మలక్‌పేటలలో నిర్మింపబడుతున్న ఒక గది, రెండు గదుల గృహాలను కూడా ఆయన పరిశీలించారు.

హైదరాబాద్ నగరంలో ఫతేసుల్తాన్ లేన్ మురికిపేటలో ఒక భాగం. అందులో గల ఒక పాఠశాలకు కప్పువేయడడానికి గవర్నర్ శ్రీ సచార్ ఒక వంద రూపాయలను విరాళంగా ప్రకటించారు. తత్తా నగరంలో గల పాఠశాల భవనానికి మరమత్తులు జరగడానికి మరొక వందన్నర రూపాయలను గవర్నర్ విరాళం యిచ్చారు. ఆ పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టబడినవి.

మురికిపేటలలో నివసించే వారికి ఫతేసుల్తాన్ లేన్‌లో రెండులంతస్థుల బ్లాకును నిర్మించడానికి 4,12,440 రూపాయలను సిటీ కార్పొరేషన్ వారు మంజూరు చేశారు. ఈ బ్లాకు నిర్మాణం ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ఆఖరులోగా ప్రారంభింపబడగలదు.

## విపణివీధి

### సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 6—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 71-4-0 |
| పాట్నా బంగారం | 114-4-0 |
| మూసా బంగారం | 112-8-0 |
| వెండి 100 తులాలు | 191-8-0 |
| వెండి తులం 1-కి | 1-15-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 141-0-0

మొత్తం వెల రెడి శేరం 1కి

ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎన్. ఎన్. ఎ. రెడీ (పన్నుతోసహా) 286·00

ఆముదం 500 తిరువత్తూరు 320·00

సేలం "తామరహంస" (37½) 27·00

కొబ్బరినూనె 37½ పౌండ

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 40·00 |
| రాజా బ్రేండ్ | 39 25 |
| ఆరోస్ బ్రేకడ్ | 38·75 |

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 109 00 |
| నైజాం | రు. 109.31 |

### అదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 6—

పత్తి:—కాపస్, 392 పౌనులుపున్న అరపుట్టిధర.

ముంగారి—.........

ఫారమ్—7 3/4 పౌనులు.

లక్ష్మి—11 1/2 పౌనులు.

ఫారమ్—9 1/2.

వేరుశెనగ:—కాయలు: పుట్టి 144.00

| | |
|---|---|
| పీనట్ (గుత్తి)- | 5-12-3 |
| కోరమాండల్ | 5-11-3 |

వేరుసెనగ గింజలు 531 పౌనుల పుట్టి 164 రూ. నుంచి 165 రూ.

వేరుసెనగనూనె: 24-5/8 పౌనులు ఫిబ్రవరి 13.73; మార్చి 13.85.

వేరుసెనగ పిండి: టన్ను రు. 203.00.

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 6—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 188 15 0 |
| పాట్నా బంగారం | 111 2-0 |
| సవరను | 71 0-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 6—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 185.75 |
| మైసూరు బంగారం తెడీ | 114.00 |
| సవరను | 72.00 |

### న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 5—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.20 |
| నేటి క్లోజింగ్ .... | 35.07 |

1958 ఫిబ్రవరి 7, శుక్రవారం

హేమలంబనామ సంవత్సర మాఘ బహుళ చవితి

చవితి రా॥ 12—30 గంటలవరకు

ఉత్తర రా॥ 7—15 గంటలవరకు

వర్జ్యం: రా॥ 2—53 నుంచి 4—22 గం॥ వరకు

కలకత్తాలోని సీల్దా స్టేషన్‌లో తలదాచుకుంటున్న శరణార్థుల గుంపు శుక్రవారంనాడ నిర్వాసితుల సహాయ కేంద్రాలకు చెందిన ఆఫీసర్ల మీద, పోలీసుల పైన దాడి చేసింది. ఈ సంఘర్షణలో 20 మందికి గాయాలు తగిలినవి.


శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు (ప్రైవేట్) లిమిటెడ్.

విజయవాడ ఫోన్: | కాకినాడ ఫోన్: 60 | విశాఖపట్టణం ఫోన్: 546

రిగ్యులర్ పార్శిలు లారీ సర్వీస్

విజయవాడ నుండి కటక్ వరకు

(ఈ దిగువ స్టేషన్ల మీదుగా నడుపబడుచున్నవి.)

విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, ద్వారపూడి, సామర్లకోట, కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, తుని, పెనుగొల్లు, యలమంచిలి, అనకాపల్లి, విశాఖపట్టణం, సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, టెక్కలి, పలాస, సోంపేట, యిచ్ఛాపురం, బరంపురం, రంభ, బల్లుగాం, టాంగి, కురదా, భువనేశ్వరం, కటక్.

మేము తయారుచేయు విడిభాగములు:

కింగు పిన్నులు, షాకిలు పిన్నులు, బోల్టులు, క్లచ్ అండ్ బ్రేక్ పెడలు షాఫ్టులు మొదలగునవి అన్నిరకముల ట్రక్కులకున్నూ, పెర్కిన్సు పి 6 నకు ఇంజను బెడ్డింగు బోల్టులు క్రాంకు షాఫ్టు రేర్ ఎండ్ ఆయిలు సీల్సు, వాటర్ పంపు షాఫ్టులున్నూ నవీన పద్ధతులలో తయారు చేయుచున్నాము.

SRMT ప్రాడక్ట్సు

ఏజన్సీలు: మైకోబాష్ ఫ్యూయల్ యింజక్షన్, ఎలెక్ట్రికల్ ఎక్విప్‌మెంటు అండ్ ప్లగ్గులు (ఆంధ్రప్రదేశ్‌నకు)





తయారు చేసినవారు: గవర్నమెంట్ మాచ్‌వర్క్స్, పెరంబూర్, మద్రాసు

మద్రాసు, వాణిజ్య పరిశ్రమశాఖలో ఒకభాగము.

మద్రాసు సిటీ, ఆంధ్రప్రదేశ్‌కు సోల్ సెల్లింగు ఏజంట్లు: నేషనల్ ప్రాడక్ట్సు సిండికేట్, 292, టి.హెచ్. రోడ్డు, మద్రాసు—21. ఫోన్: 3189.



హెచ్చరిక! మీబిడ్డ జలుబు ప్రమాదకరంగావచ్చు!

జలుబు ముదిరి, ప్రమాదకరమైన వ్యాధికి దించకముందే ఘాటైన పూత మందుతో జలుబు బాధలు నివారించుకోండి!

జలుబును 2 విధాల నివారిస్తుంది!

1 ముక్కు ద్వారా పనిచేస్తుంది.

2 చర్మం ద్వారా పని చేస్తుంది.

మీ బిడ్డకు విక్స్ వేపోరబ్ తిక్కి పట్టుదు ఘాటైన ఆ మందు వావనమై మీ బిడ్డ పీల్చగలడు తమత ఆది శ్వాసనాళాలలోనికి పోయి ముక్కు, గొంతులోని జలుబు బాధలను నివారిస్తుంది.

విక్స్ వేపోరబ్ చర్మాన్ని వెచ్చపరచి, చర్మం లోపలికి పోయి, మీ బిడ్డ గుండెలోని జలుబు బాధను నివారిస్తుంది.




విక్స్ వేపోరబ్

రొమ్ము, గొంతు వీపులపై రుద్దండి!



చూడండి! సన్‌లైట్ సగంబిళ్ల మాత్రమే ఈ బట్టలన్నిటిని ఉతికింది!




అట్లు చేసినట్టిది దాని అధికమైన నురగ!

అంత కొద్ది సన్‌లైట్‌తో మీరు అన్ని ఎక్కువ బట్టలను ఉతుకగలుగునట్లు చేసినట్టిది ఆ అధికమైన నురగ!

సన్‌లైట్‌తో ఉతుకబడిన బట్టలు ఎంతో సొగసైన తెల్లగాను కాంతివంతముగాను ఉండునట్లుచేయునట్టిది ఆ అధికమైన నురగ.

సన్‌లైట్‌తో బట్టలను ఉతుకుట ఎంతో సులభమగునట్లు చేయునట్టిది ఆ అధికమైన నురగ, బాద నక్కర్లేదు. అనగా సన్‌లైట్‌తో ఉతుకుటవల్ల మీ బట్టలు చాలా కాలము మన్నును.

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను, కాంతివంతముగాను ఉతుకును

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్, బొంబాయి, వారి ఒక తయారు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 32
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శనివారం
8-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

## మానవ వసంతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—ఇక్కడి ప్రజలు శాంతి, సహకారం, స్నేహసంబంధాలకై ఇంతగా కృషి చేస్తూ వుండడం చూస్తే తనకు వసంతఋతువులో వున్నట్టు వున్నదని నేడు ఇక్కడ జరిగిన సన్మానంలో డాక్టర్ హోచిమిన్ అన్నారు. వసంతఋతువురాగానే వృక్షాలన్నీ పుష్పించి, పక్షులు కలకలారవములతో శీతకాలంలో తాము అనుభవించిన కష్టాలన్నింటినీ విస్మరించగలవని, ఇక్కడ తను మానవ వసంతాన్ని చూస్తున్నానని కూడా ఆయన అన్నారు.

# పోచంపాడువద్ద గోదావరిపై ప్రాజెక్టు నిర్మాణానికి పరిశీలన

## అత్యంత ప్రధానంగా పరిగణించబడుతున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ప్రకటన

### సిద్ధేశ్వరం ప్రాజెక్టు విషయమై జల, విద్యుచ్ఛక్తి కమిషన్ అభిప్రాయాలు

### గోదావరి అదనపు జలాలు మద్రాసుకు తరలించే స్కీము మంజూరు చేయించడంలో మద్రాసు ప్రభుత్వం సహకారానికి విజ్ఞాపన

కర్నూలు, ఫిబ్రవరి 6—

గోదావరి నదిలో అదనంగా మిగులగల జలాన్ని మద్రాసు రాష్ట్రంతో పంచుకోడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా సంతోషించగలదని నిన్న ఇక్కడ జరిగిన జిల్లా ఇరిగేషన్ మహాసభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అన్నారు.

దక్షిణాది నదులన్నింటినీ కలిపి, అన్ని నదుల జలాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొనడానికి దోహదమివ్వగల స్కీములను కేంద్ర ప్రభుత్వంచేత మంజూరు చేయించడానికి ఆంధ్ర ప్రభుత్వంతో మద్రాసు ప్రభుత్వంకూడా చేరి కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపిన ఇండియా ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జైసుకలాల్ హాథీ ప్రస్తుతం మధ్యరకం, చిన్నరకం ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యం కలదని, ద్వితీయ ప్రణాళికలో చేర్చబడిన 195 స్కీములలోను 143 ప్రాజెక్టులు ఈ రకాలకు చెందినవేనని అన్నారు.

ఈ సభకు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు అధ్యక్షత వహించారు.

మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ డి. సంజీవయ్యగారలు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. ఆర్. వెంకట్రామన్ ఈ సభకు హాజరైనారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తూ, గుంటూరులో ఇటీవల జరిగిన సభలో గోదావరిలో అదనపు జలాలను మద్రాసుతో పంచుకొనడం పట్ల తీవ్ర విమర్శ చేయబడిన సంగతి ప్రస్తావించి, రాష్ట్రీయ సంకుచితత్వంతో వ్యవహరించడానికి ప్రజలు స్వస్తి చెప్పి వున్నారు.

కృష్ణానదిపై నిర్మించబడనున్న సిద్ధేశ్వరం ప్రాజెక్టు దక్షిణాది నదులన్నింటినీ కలిపి ఆ నదీ జలాలను పూర్తిగా వినియోగించుకొనడానికి ఉద్దేశించబడిన బృహత్తర ప్రణాళికలో ఒక భాగం మాత్రమేనని ముఖ్యమంత్రి అన్నారు.

పోచంపాడువద్ద గోదావరిపై ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన స్కీమును పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య మిస్తున్నదని, తెలంగాణాలో వెనుకబడి వున్న ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు ఇది అతి ముఖ్యమైనదని కూడా అన్నారు.

గోదావరి నదిలో అదనంగా మిగులు తేలగల జలాలు ముందు కృష్ణానదికి, తర్వాత పెన్నార్ నదికి, అక్కడినుంచి మద్రాసు రాష్ట్రానికి తరలించాలన్న అభిప్రాయంకలదని, ఆంధ్ర దేశంలోని అన్ని అవసరాలకు పోగా ఈ నదులలో మిగులగల జలాలను మాత్రమే మద్రాసు తరలించాలని ఉద్దేశిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ బృహత్తర ప్రణాళికకు అవసరమైన డబ్బును కేంద్రంచేత మంజూరు చేయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మద్రాసుకు ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలుకలిసి కేంద్రాన్ని ఈ స్కీము మంజూరు చేయాలని కోరితే, పని త్వరితంగా తేలగలదని కూడా అన్నారు.

సిద్ధేశ్వరం ప్రాజెక్టును గురించి ఇటీవలనే తాము కేంద్ర ప్రభుత్వం జల, విద్యుచ్ఛక్తి కమిషన్‌తో చర్చించినామనీ, సిద్ధేశ్వరం, శ్రీశైలం ప్రాజెక్టులురెండింటినీ ఇరిగేషన్‌కు, విద్యుచ్ఛక్తికి ప్రత్యేకంగా నిర్మించేకంటే సర్వార్థ సాధకమైన ఒక ప్రాజెక్టునే నిర్మించడం మంచిదని, అది లాభదాయకం మాత్రమేగాక చౌకగా తేలగలదని కూడా వారు అభిప్రాయపడుతున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు తాలూకాలో వరదరాజ ప్రాజెక్టు మంజూరు చేయబడిందని కూడా ఆయన వెల్లడించారు.

### లోథాల్‌లో 4 వేల ఏళ్లనాటి అస్థిపంజరాలు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 3—అహమ్మదాబాద్ నగరానికి 58 మైళ్ల దూరంలో వున్న ప్రాచీనమైన రేవు పట్టణం లోథాల్‌లో జరుగుతున్న తవ్వకాలలో నిన్న క్రీస్తుకుముందు 2000 ఏళ్లనాటి రెండు అస్థిపంజరాలు బయట పడ్డాయి.

ఈ అస్థిపంజరాలవద్ద కొన్ని గుర్తులుగల మృణ్మయ పాత్రలుకూడా కనిపించాయి.

లోథాల్ తవ్వకాలు భారతదేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ఏడుగురు విద్యాంసుల పర్యవేక్షణలో కొనసాగుతున్నవి.

ఈ లోథాల్ సంస్కృతికి మొహెంజోదారో సంస్కృతిని పోలివుండడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

### అంతర్జాతీయ ద్రవ్యనిధి డైరెక్టర్

#### ఇండియా పర్యటనకై ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—అంతర్జాతీయ ద్రవ్యనిధి మానేజింగ్ డైరెక్టర్ పేర్‌జాకోబ్‌సన్ ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖా మంత్రి ఆహ్వానంపై నేడు ఇక్కడికి వచ్చారు. ఆయన రెండువారాలపాటు ఇండియాలో పర్యటిస్తారు.

విమానాశ్రయంవద్ద ఆయనకు ఆర్థికశాఖ కార్యదర్శి ఎ. కె. రాయ్, అంతర్జాతీయ ద్రవ్యనిధిలోని ఇండియా ప్రతినిధి ఆదర్‌కార్, ఇతర ఉద్యోగులు స్వాగత మిచ్చారు.

శ్రీ జాకోబ్‌సన్ రేపు ప్రధాని నెహ్రూతోను, ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారితోను మాట్లాడగలరు.

ఆర్థిక మంత్రితో శ్రీ జాకోబ్‌సన్ మాట్లాడినపుడు ఇండియాలో ఆర్థిక పరిస్థితి గురించి చర్చించబడగలదని భావించబడుతున్నది.

నిరుడు విదేశ ద్రవ్యమారకం కొరతను ఎదుర్కొనడానికిగాను ఇండియా ద్రవ్యనిధినుంచి 20 కోట్ల డాలర్ల నుపసంహరించుకున్నది.

ఆంధ్రప్రభ 12-2-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

ఎక్కడికి వెళ్లాడో తండ్రి తనకు తెలియదు. అమ్మను అడిగినా చెప్పనంటుంది. ఉన్న చిన్నాన్న పగవాడై కూచున్నాడు. అతి విషాదకరమైన పరిస్థితిలో అడుగు పెట్టిన పసివాని జీవితంలో ఎన్ని సుడి గుండాలు!

హృదయాలు జలదరించే సన్నివేశాలతో కన్నీటిని తెప్పించే పెద్ద కథ...

రాం బాబు

క్రొత్త సీరియల్: అనుబంధాలు

ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు విజ్ఞాన కిరణాలను ప్రసరించే క్రొత్త శీర్షిక...

రమణాశ్రమ లేఖలు: కర్తా - కర్మ

ఆరు రసవత్తరమైన కథానికలు:

శర్మా—సంధ్యా; "అంబా"; ఆత్మీయత; కాళంగి; విజిటర్ గణేశం; దాంపత్యం

ఏలా ఏలా ఏలేలా?—కవిత

ప్రేమ దావనం:

హింస—వ్యాసం

బాలప్రభ:

రహస్యం—గేయం; అసహాయ శూరులు—పెద్ద కథ; నీలి నక్క; గొర్రె దాటు—కథలు

చిత్రప్రభ:

తారల సొంత చిత్రాలు—వ్యాసం

మామూలు శీర్షికలన్నీ

తెలుపు—నలుపు

64 పేజీలు వెల: 25 నయాపైసలు



గత 5 వ తేదీన ఢిల్లీలో రాజభవన్‌లో ప్రెసిడెంట్ ప్రసాద్‌తో వియత్‌నామ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ హోచి-మిన్ మాట్లాడారు

## శాంతిసాధనకై నిర్విరామ కృషి చేస్తున్న ఇండియాకు ప్రెసిడెంట్ హో జోహార్లు

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—

ప్రపంచ శాంతి పరిరక్షణకు, పంచశీల ప్రాతిపదికగా ప్రపంచ దేశాల మధ్య స్నేహ సహకారాలను పెంపొందింపజేయడానికి నిర్విరామంగా దోహదం చేయడం ద్వారా ఇండియా మహత్తర రాజ్యంగా రూపొందిందని ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హోచి-మిన్ నేడిక్కడ ప్రకటించారు.

నేటి రాత్రి రాష్ట్రపతి భవనంలో ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ, కలోనియలిస్టులు ఎంతగా జోక్యం కలిగించుకుంటున్నప్పటికీ, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం ప్రాతిపదికగా శాంతియుత మార్గాల ద్వారా తమ దేశ పునస్సమైక్య సాధనకు వియత్‌నామ్ ప్రజలు బద్ధకంకణులై వున్నారని డాక్టర్ హో పునరుద్ఘాటించారు.

ప్రపంచంలో నేడు శాంతి శక్తులు విశేష ప్రాబల్యాన్ని సంతరించుకొని వున్నవనీ, వాటికి యిప్పుడు యుద్ధాన్ని నివారించగల సామర్థ్యం వున్నదనీ, వియత్‌నామ్ సైనిక కూటాలను పూర్తిగా వ్యతిరేకిస్తుందని, ఆయుధ విసర్జన, పాటవ పరీక్షార్థం యాటం, హైడ్రోజన్ బాంబుల ప్రయోగాల విరమణ సత్వరంగా జరగాలని అది కోరుతున్నదనీ ఆయన వక్కాణించారు.

తన ప్రసంగాన్ని ముగిస్తూ సోదర భారత ప్రజలకు ఇతోధికంగా సౌఖ్య సౌభాగ్యాలు, ఘనతర విజయ పరంపర కలగాలని కోరుతున్నానని ఆయన పేర్కొన్నారు.

ఇంతకుముందు ప్రెసిడెంట్ ప్రసాద్ డాక్టర్ హోకు స్వాగతం చెబుతూ, ఆయన ప్రఖ్యాతి చెందిన ప్రజా నాయకుడనీ, కాకలు తీరిన స్వాతంత్ర్య యోధుడనీ వర్ణించారు. యుద్ధానంతరం 1954 లో జెనీవా ఒడంబడిక జరిగే పర్యంతం వియత్‌నామ్‌లో జరిగిన సంఘటనలను ఇండియా అమిత ఆసక్తితోను, సానుభూతితోను పరికించిందని విశదం చేసి ప్రస్తుతం అక్కడ కానవస్తున్న అస్థిర పరిస్థితి అనతికాలంలోనే శాంతియుత మార్గాల ద్వారా, ప్రజా స్వామిక సూత్రాలు ప్రాతి పదికగా సమైక్య వియత్‌నామ్ అవతరణతో తొలగిపోగలదని ఆశిస్తున్నానని ఆయన తెలియజేశారు.

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి ఇలా వ్రాస్తున్నాడు:

ప్రెసిడెంట్ ప్రసాద్ చేసిన విందుకు ప్రధాని నెహ్రూ, తక్కిన ఇండియామంత్రులు, విదేశాల రాయబారులు హాజరైనారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"క్రొత్తగా అవతరించిన రిపబ్లిక్కులలో ఇండియా ఒకటి. అంతా రెండు వారాల క్రిందట మనం మన రిపబ్లిక్కు అష్టమ వార్షికోత్సవం జరుపుకున్నాము. చిరకాలం విదేశీయుల ఆధిపత్యం క్రింద మగ్గినందువల్ల రాజకీయ స్వాతంత్ర్య సంసిద్ధి ఎంత దివ్యమైన వరమో మనకు బాగా తెలుసు. అందుచేతనే మనం విదేశీయ పాలన నుంచి విమోచనం పొందడానికి పోరాడుతున్న దేశాలపట్ల ఆదినుంచి హృదయపూర్వకమైన సానుభూతిని ప్రదర్శిస్తున్నాము. వియత్‌నామ్‌లో యుద్ధానంతరం వచ్చిన పరిణామాలను మనం అమిత ఆసక్తితో, సానుభూతితో పరికిస్తున్నాము. అక్కడ ప్రస్తుతం కానవస్తున్న అస్థిరత అనతికాలంలోనే శాంతియుతంగా సమైక్య వియత్‌నామ్ అవతరణతో తొలగిపోగలదని ఆశిస్తున్నాము.

"ఇండియాకు అత్యంత ప్రాచీనమైన చరిత్ర కలదు. చాలా శతాబ్దాల క్రిందటినుంచి వియత్‌నామ్‌తో సహా ఆగ్నేయ ఆసియాలో పెక్కు దేశాలతో మనకు సన్నిహితమైన మత, సాంఘిక, సాంస్కృతిక సంబంధ బాంధవ్యాలు కొనసాగుతున్నవి. మన రెండు దేశాలు సుదృఢ స్నేహ బంధంతో జీవనం సాగించిన ఆ కాలాన్ని మననం చేసుకొంటే నా కెంతో ఆనందం కలుగుతుంది. పైగా, దేశీయ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి, సుస్థిర ప్రపంచ శాంతి సాధనకు సమైక్యం కృషి చేయుడం ద్వారా మన ప్రాచీన స్నేహ సంబంధాలను దృఢతరం గావించుకోవాలని మనం కోరుతున్నందున ఈ విషయం నాకు మరింత సంతోష దాయకమౌతున్నది.

### ఇండియాలో ప్లానింగ్

"వియత్‌నామ్ వలెనే ఇండియా కూడా వ్యవసాయం ప్రధాన వృత్తిగా గల దేశం. మనకు స్వాతంత్ర్య ప్రదానం జరిగినప్పటినుంచి మన సంపదలను సద్వినియోగంలోనికి తెచ్చుకోడానికి మన అభివృద్ధి ప్రణాళికలను రూపొందించు కుంటున్నాము. మనమిప్పుడు భారీ పరిశ్రమల స్థాపనతో సహా విస్తృతమైన అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు జరుపుకుంటున్నాము. మీరు ఇక్కడ ఉన్న రోజులలో మా ప్రాజెక్టులలో కొన్నింటినైనా చూడగలరని ఆశిస్తున్నాము.

"భారత ప్రజల తరఫున ప్రభుత్వం తరఫున మరొకసారి మీకు హృదయ పూర్వకంగా స్వాగతం చెబుతున్నాను. మా దేశంలో మీ పర్యటన సౌఖ్యవంతంగా జరగగలదనీ, అది మన ఉభయ దేశాల ప్రజల మధ్య స్నేహ సహకారాలు మరింత సన్నిహితంగా దృఢతరంగా పెంపొందడానికి దోహదకరంకాగలదని ఆశిస్తున్నాను."

### మహత్తర రాజ్యం

తరువాత, ప్రెసిడెంట్ హోచి-మిన్— ప్రసంగిస్తూ, విశేష గౌరవాదరాలతో తనకు ఘనంగా స్వాగతమిచ్చి సమ్మానిస్తున్నందుకు ప్రెసిడెంట్ ప్రసాద్‌కు, ప్రధాని నెహ్రూకు, భారత ప్రజలకు కృతజ్ఞత తెల్పి, ఈ గౌరవ సత్కారాలు వ్యక్తిగతంగా తనకు మాత్రమే కాక మొత్తం వియత్‌నామ్ ప్రజలందరికి జరిగినట్టు తాను పరిగణిస్తున్నానని వక్కాణించారు.

ఆయన ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు:

"ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రాచీనమైన ఒక నాగరికతకు పుట్టినిల్లయిన మహత్తర రాజ్యం ఇండియాను సందర్శించే ఈ అవకాశం కలిగినందుకు నా కెంతో ఆనందంగా వున్నది. నిజంగా నేను ముగ్ధుడనైనాను. భారతీయ సంస్కృతి, తత్త్వ శాస్త్రం, కళలు నిరంతరంగా అభివృద్ధి చెందినట్టివి. అవి మానవజాతి వికాసానికి విశేషంగా దోహదం చేశాయి. భారతీయ తత్త్వ శాస్త్రానికి సంప్రదాయ సిద్ధంగా ఉన్న శాంతి సౌభ్రాత్ర ఆదర్శాలు ప్రాతి పదికలు. చాలా శతాబ్దాలుగా బౌద్ధ తత్త్వం, భారతీయ కళలు, విజ్ఞాన శాస్త్రాలు ప్రపంచ మందంతటా వ్యాప్తి చెందుతున్నవి.

"కాని, కొన్ని శతాబ్దాల తరబడి కలోనియలిజం భారత దేశంపై ఆధిపత్యం చెలాయించి భారతీయ అభివృద్ధిని అరి కట్టింది. తమ

(మిగతా 2 వ పేజీలో)

## బోధన్ ఫ్యాక్టరీ కార్మికుల కోరికల పరిశీలన

### శ్రీ విద్యాసాగర్ హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7—నిజాం పంచదార ఫ్యాక్టరీలో ఉత్పత్తి తగినంతగా హెచ్చిన పక్షంలో లాభాలలో వాటా యిచ్చే విషయమై మేనేజిమెంటు సానుభూతితో పరిశీలించగలదని ఆపరేటివ్ డైరెక్టర్ శ్రీ కె. ఎల్. విద్యాసాగర్ ఆ ఫ్యాక్టరీలో పని చేస్తున్న 20 వేల మందికి పైగా కార్మికులకు హామీ యిచ్చారు.

బోధన్‌లో ఫిబ్రవరి 4 వ తేదీన పంచదార ఫ్యాక్టరీ మజ్దూర్ సభ యాజమాన్యాన జరిగిన సభలో శ్రీ విద్యాసాగర్‌గారు ప్రసంగిస్తూ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికి మేనేజిమెంటుకు, కార్మికులకు మధ్య సుహృద్భావపూర్వకమైన సంబంధాల ఆవశ్యకత గురించి వివరించారు. ఆపరేటివ్ డైరెక్టర్‌గా నియమింపబడిన సందర్భంలో ఆయనకు స్వాగత మివ్వడానికి ఈ సభ ఏర్పాటు చేయబడింది.

ఈ సభకు శ్రీ ఎస్. బి. గిరిగారు అధ్యక్షత వహించారు. జనరల్ మేనేజర్ శ్రీ డి. కె. బ్రహ్మ, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ నజీరుద్దీన్‌ల సమేతంగా దాదాపు ఆఫీసర్లు అందరు సభకు వచ్చారు.

శ్రీ గిరిగారు స్వాగతం చెబుతూ, ఆపరేటివ్ డైరెక్టర్‌గా శ్రీ విద్యాసాగర్‌గారి నియామకం కార్మికులకు తమ కోరికలు సానుభూతితో పరిశీలింపబడగలవనే ఆశాభావాన్ని కలిగించిం దన్నారు.

1955 లో జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించే సమస్యను సానుభూతితో పరిశీలించాలని ఆయన కోరారు.

కార్మికుల కోరికలు సానుభూతితో పరిశీలింపబడగలవని శ్రీ విద్యాసాగర్ హామీ యిచ్చారు. శ్రేయోరాజ్యంలో నిర్వహించవలసిన పాత్ర ప్రాధాన్యాన్ని గుర్తించాలని ఆయన కార్మికులకు ఉద్బోధించారు.

ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని నూటికి 25 వంతుల వరకు హెచ్చించడానికి కావలసిన యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకోడానికి మేనేజిమెంటువారు కృషి చేస్తున్నారని, అయితే, విదేశ మారకం విషయంలో కొన్ని చిక్కులను ఎదుర్కోవలసి వచ్చినదని, ఉత్పత్తి పెరిగిన పక్షంలో లాభాలలో కార్మికులకు వాటా యిచ్చే విషయమై మేనేజిమెంటు సానుభూతితో పరిశీలించగలదని ఆయన పేర్కొన్నారు.

ప్రారంభంలో కార్మికులు పెద్ద ఊరేగింపు జరిపారు.

## సమితి ప్రధాన కార్యదర్శికి సోవియెట్ రష్యా ఆహ్వానం

### వసంతంలో హామర్‌షెల్డ్ వెళ్ళవచ్చునట

న్యూయార్క్, ఫిబ్రవరి 6—

మాస్కోకు తాను ఆహ్వానించబడినానని, వచ్చే వసంతంలో రష్యనువారు దానికి వెళ్ళడానికి ప్రయత్నించగలనని మిత్రరాజ్యసమితి సెక్రటరీ - జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ నేడు తెలియజేశాడు.

పత్రికా ప్రతినిధులతో ఆయన ముచ్చటిస్తూ ఇంతవరకు తన కార్యక్రమం ఇదమిత్థంగా నిరయించబడ లేదన్నాడు.

మార్చి ఐదవ తేదీన కౌలాలంపూర్‌లో జరుగనున్న ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల ఆర్థిక వ్యవహారాల సంఘ సమావేశంలో శ్రీ హామర్‌షెల్డ్ పాల్గొన్నాడు. మలయాకు వెళ్లేటప్పుడు కాని, మలయానుంచి తిరిగి వచ్చేటప్పుడు కాని శ్రీ హామర్‌షెల్డ్ మాస్కో వెళ్లవచ్చునని సమితివర్గాలు ఊహిస్తున్నవి.

ఆయుధ విసర్జన చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభనతో సహా ప్రపంచ సమస్యల గురించి శ్రీ హామర్‌షెల్డ్ ఈ వసంతే పాశ్చాత్య అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులతో ఈవరకే చర్చ జరిపి వున్నాడు.

శిఖరాగ్ర చర్చలు చాలా జాగ్రత్తగా ఏర్పాటుచేసి, ఇదమిత్థమైన సమస్యల పరిష్కారానికి ఉద్దేశించబడితే అప్పు ప్రయోజనం వుండగలదని ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ సమితి సెక్రటరీ-జనరల్ అన్నాడు.

రోదసిపై ఆధిపత్య సాధన సమస్యలు గురించి మిత్రరాజ్య సమితిలో చర్చించదగునని సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు సర్ లెస్లీ మన్రో చేసిన సూచన గురించి ప్రశ్నించగా సమితి చర్చిస్తున్న అణుశక్తి, శాంతికాల వినియోగ సమస్య వంటిదే యిది అని సర్ లెస్లీ వెలిబుచ్చిన అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని శ్రీ హామర్‌షెల్డ్ జవాబిచ్చాడు. ఈ సమస్యపై కూడా ఒడంబడిక సాధించడంతో సమితి ప్రయోజనకరమైన పాత్రను నిర్వహించవచ్చునని చెప్పాడు.

ఆయుధ నిర్మాణంలో జరుగుతున్న పోటీ వెర్రి తలలు వేస్తున్నదంటూ, ఈ పోటీవల్ల ఎవరి గోతిని వారే త్రవ్వుకోగలరని ఆయన హెచ్చరించాడు.

## సమితిలో ఈజిప్టు, సిరియాల సభ్యత్వం

### సమస్యపై యిప్పుడే నిర్ణయం చెయ్యజాలమని హామర్‌షెల్డ్ వివరణ

న్యూయార్క్, ఫిబ్రవరి 6—ఈజిప్టు సిరియాలు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌గా అవతరించినందువల్ల సమితిలో ఈజిప్టు, సిరియాలకు నికిగా సభ్యత్వం వుండగలదా? అన్న సమస్యపై న్యాయశాస్త్ర రీత్యా ఇదమిత్థమైన అభిప్రాయం యిప్పుడే వెల్లడించ సాధ్యంకాదని సమితి సెక్రటరీ—జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ పేర్కొన్నాడు.

న్యాయశాస్త్ర రీత్యా ఈ సమస్యను కూలంకషంగా పరిశీలించవలెననీ, అంతేకాక ఈజిప్టు, సిరియాల విలీనం ఏ ప్రాతిపదికపై జరిగిందన్న విషయం కూడా పరిశీలించవలసి వుంటుందని శ్రీ హామర్‌షెల్డ్ అన్నాడు.

పశ్చిమ ఆసియాలో శాంతి అవకాశాలపై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అవతరణ ప్రభావం ఎటువంటిదని ప్రశ్నించగా ఇది చెప్పడమూ అకాలమేనని ఆయన అన్నాడు.

సహకార, ఐక్యతోద్దేశాల ఫలితాలకోసం వేచి వుండడం మంచిదని ఆయన సలహా యిచ్చాడు కూడా.

## "యునైటెడ్ అరబ్ రిపబ్లిక్"

### అరబ్ ప్రజలకు పెట్టనికోట అని ప్రశంస

కయిరో, ఫిబ్రవరి 6—"అరబ్ ప్రజలందరికి పెట్టనికోట" అని ప్రెసిడెంట్ నాజర్ ఏర్పరుస్తున్న "యునైటెడ్ అరబ్ రిపబ్లిక్"లో చేరవలసిందిగా కయిరో రేడియో అరబ్ శాఖ దాదాపు రాత్రిం బగళ్లు ప్రచారం చేస్తున్నది.

ఈజిప్టు, సిరియాల విలీనం అరబ్ ప్రపంచంలో కలిగించిన సంచలనం గురించి తక్కువగా అంచనా వేయరాదని "న్యూస్ క్రానికల్" హెచ్చరించింది.

## ఇండియా బడ్జెట్టుపై అప్పుడే నిర్ణయాలు

### —ఆర్థిక మంత్రి రాజీనామా ఫలితంగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—

వచ్చే సంవత్సరానికి (1958-59) బడ్జెట్టును గురించి ఇండియా ప్రభుత్వం తుది నిర్ణయాలు చేసినట్టు నేడు తెలిసింది.

ఇంతకుముందు ఎన్నడూ ఇంతముందుగా బడ్జెట్టును గురించిన నిర్ణయాలు జరిగిన సంఘటన ఒక్కటికూడా లేకపోయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బడ్జెట్టుపై చాలా తొందరగానే ప్రభుత్వం నిర్ణయాలు గైకొనవలసివచ్చినట్టు తెలుస్తున్నది.

ఫిబ్రవరి నెలాఖరుకు పార్లమెంటులో ప్రతిపాదించబడనున్న బడ్జెట్టు విషయమై ఫిబ్రవరి నెల ప్రారంభంలోనే నిర్ణయాలు గైకొనడం ఎన్నడూ జరిగి వుండలేదు.

బడ్జెట్టును గురించిన నిర్ణయాలు మాత్రమే గాక పార్లమెంట్ సమావేశంలో ప్రతిపాదించబడిన ఆర్థిక బిల్లుల విషయమై కూడా నిర్ణయాలు జరిగినట్టు తెలుస్తున్నది.

ఎస్టేట్ డ్యూటీ చట్టానికి సవరణ బిల్లు, బహుమానాలపై పన్నును విధించేందుకు ఒక బిల్లు, ఈ రెండింటిని జత పరుస్తూ వేరొక బిల్లు మున్నగునవి ఇందులో కలవని తెలుస్తున్నది. వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఈ బిల్లులను ప్రతిపాదించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆర్థికమంత్రి వెల్లడించాడు.

స్వపరిపాలనాధి కారాన్ని కలిగి వున్న కార్పొరేషన్‌లకు, ఇతర సంస్థలకు కేంద్ర ప్రభుత్వము అప్పులు మంజూరు చెయ్యడానికి సంబంధించిన షరతులను స్పష్టపరచగల ఒక బిల్లు కూడా ప్రభుత్వం [illegible] కలదని తెలుస్తున్నది.

### ఆర్థికమంత్రి రాజీనామా

హడావిడిగా పార్లమెంటులో ప్రతిపాదించవలసిన ఆర్థికబిల్లులను గురించి, బడ్జెట్టునుగురించి మూడు వారాలు ముందుగానే ఇండియా ప్రభుత్వం నిర్ణయాలు చేయడానికి కారణం ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు తన పదవికి రాజీనామా నిచ్చి వుండడమేనని తెలుస్తున్నది. ఆయన రాజీనామా దృష్ట్యా ప్రభుత్వానికి అన్ని ఏర్పాట్లు చేసుకొనక తప్పలేదు.

ఆర్థికమంత్రి రాజీనామా ఇంకా ఆమోదించబడలేదు. భీమా కార్పొరేషన్ ముంద్రా కంపెనీల వాటాల కొనుగోలును గురించి విచారణ జరిపిన చాగ్లా కమిషన్ నివేదిక చేరిన తర్వాతనే గాని ఆర్థిక మంత్రి రాజీనామాపై తుది నిర్ణయం గైకొనబడక పోవచ్చునని కూడా తెలుస్తున్నది.

### వచ్చే బుధవారంనాడే నిర్ణయం

చాగ్లా కమిషన్ నివేదిక వచ్చే శనివారం నాటికి ఇండియా ప్రభుత్వానికి అందగలదని, దీనిపై వచ్చే బుధవారంనాడు ప్రభుత్వం నిర్ణయాన్ని గైకొనగలదని తెలుస్తున్నది.

శనివారంనాడు చాగ్లా కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందగలదు గనుక, ఆదివారం నాడు జరుగనున్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంపై ఆ నివేదికపై ప్రభుత్వం వైఖరి ఏమిటో వెల్లడి కావచ్చునని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

## మ్యూనిక్‌వద్ద విమాన ప్రమాదం

### బ్రిటిష్ ఫుట్‌బాల్ ఆటగాళ్ళ మృతి

లండన్, ఫిబ్రవరి 6—మ్యూనిక్ వద్ద నేడు భారత కాలమానం ప్రకారం రాత్రి 8—30 గంటలకు జరిగిన విమాన ప్రమాదంలో 20 మంది మృతి చెందినట్లు ఇప్పటికి చేరిన వార్తల బట్టి తెలుస్తున్నది. వీరిలో బ్రిటన్‌లో అగ్రస్థానం వహిస్తున్న ఫుట్‌బాల్ ఆటగాళ్లు కలరు.

ఐదుగురు వైమానికులతో సహా 44 మంది విమానంలో కలరు. విమానం కెప్టెన్ మాత్రం బ్రతికివున్నాడు. మాన్‌చెస్టర్ ఫుట్‌బాల్ టీమునకు చెందిన 18మంది జాడ తెలియలేదు. బ్రిటిష్ ఫుట్‌బాల్ రంగంలో ఈ జట్టు ప్రముఖస్థానం వహించి వున్నది.

బెల్‌గ్రేడ్‌నుంచి లండన్‌కు బయలుదేరిన బ్రిటిష్ యూరోపియన్ ఎయిర్‌వేస్ విమానం మ్యూనిక్ విమానాశ్రయానికి సమీపాన గల రీమ్ గ్రామం వద్దనుంచి బయలుదేరిన కొద్దిసేపటిలోనే భగ్నమయిపోయి నేల కూలిపోయిందని ఒకరు చెప్పగా, విమానం ఎత్తును అందుకోలేక, ఒక భవనాన్ని ఢీకొని మండిపోయిందని మరొకరు అన్నారు.

తనతోపాటు 22 మంది క్షతగాత్రులైనవారు మ్యూనిక్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు ఆసుపత్రినుంచి విమానం కెప్టెన్ రాయిటర్ విలేకరికి టెలిఫోన్‌తో చెప్పాడు.

## చెడ్డ ఉబ్బసం రొమ్ముపడిశెం, కఫం
**మీరు నిద్రపోతూ ఉండగా కరిగిస్తుంది**

ఉబ్బసము రొమ్ము పడిశెము, జలుబులతో బాధపడే వేళాది మెండాకో (Mendaco) సేవించడంవల్ల నెంటనే శ్వాసావరోధం, దగ్గు, శ్వాశకోశ చిక్కబట్టడం, వీరసు కొని ఉండడం మున్నగువాటి నుంచి విముక్తి పొందుతున్నారు. ఈ క్రొత్త శాస్త్రీయ అమెరికన్ ఔషధం రక్తంద్వారా ఊపిరితిత్తులలోనికి. అక్కడి నుంచి శ్వాస కోశాల ద్వారా ముక్కులోనికిపోయి కఫాన్ని వదలదీసి, తర్వాత క్రమేపీ కరిగించివేస్తుంది. అప్పుడు హాయిగా ఊపిరి ఆడుతుంది. పసిపిల్లవానివలె నిద్రపోతారు. మందుల దుకాణం నుంచి మెండాకో (Mendaco) తెచ్చుకోండి. తృప్తి లేకపోతే ఖాళీ పాకెట్ వాపసు ఇవ్వబడగల దన్న హామీ వుంది.



సి. పి. డబ్ల్యు. డి., నాగపూర్

దిగువ పనులకు సీల్డు ఐయిటం రేట్ టెండర్లు, సి. పి. డబ్ల్యు. డి. అప్రూవ్డ్ లండ్ ఆర్హులైన కంట్రాక్టర్ల నుండి, స్టేట్ పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్. రైల్వేస్ జాబితాలోవున్న కంట్రాక్టర్ల నుండి 24-2-58 సా. 3 గం.వరకు ఇండియా ప్రెసిడెంట్ తరఫున నాగపూర్, కటోల్ రోడ్డు, సి.పి.డబ్ల్యు. డి. నాగపూర్ సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిచే కోరబడుతున్నవి.

(1) సికింద్రాబాద్, కావర్స్‌లైన్ వద్ద పి అండ్ టి సిబ్బందికొరకు నివాసగృహముల నిర్మాణము, టైప్ ii(ఎ) 28 క్వార్టర్లు, ఎస్టిమేటు ఖరీదు రు. 1,67,364/- ధరావతు సొమ్ము రు. 4,184/-.

(2) సికింద్రాబాద్, కావర్స్‌లైన్ వద్ద నివాస గృహముల నిర్మాణము, టైప్ i-8 క్వార్టర్సు, ఎస్టిమేటు ఖరీదు రు. 25,915/- ధరావతు సొమ్ము రు. 648/-.

టెండర్లు ఆ రోజుననే మ. 3-30 గం.కు తెరవబడును. ధరావతు సొమ్ము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్‌చేసి సదరు రశీదు చలాను టెండరుతో జతపరిచి పంపవలెను. షరతులు, టెండరు ఫారములు ఆయన ఆఫీసునుండి శనివారములు మ. 1-30 గం. వరకు, ఇతర ఆఫీసు రోజులలో సా. 5 గం. వరకు, 1 అయిటమునకు రు. 10/- అవంతున, 2 అయిటమునకు రు. 5/- వంతున 22-2-58 వరకు పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. పైన తెలిపినమాదిరి ధరావతు సొమ్ము లేకుండా పంపే టెండర్లు వెంటనే నిరాకరింపబడును. D-A 92 (19)



హైదరాబాద్, బెజవాడ, రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు పిలుపు.

హైదరాబాద్—రాజమండ్రికి తేదీ, వేళ మార్పులకు గమనించండి

క్లిష్టమైన మీ వ్యాధులకు దిగువచోట్ల వీరిని సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచప్రసిద్ధిగాంచి
నవరత్న కల్ప
కనిపెట్టినవారు



హైదరాబాద్: ప్రతినెల 10 తేదీ (సా. 4 గం. నుంచి 7-30 వరకు), 11 తేదీ (ఉ. 7-30 నుంచి మ. 12—30 వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) 27 తేదీ (ఉ. 9—30 నుంచి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్డు, ఫోన్: 5591.

బెజవాడ: ప్రతినెల 12 తేదీ (ఉ. 7—30 నుంచి మ. 12-30 వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) వెల్‌కమ్ హొటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్: 286.

రాజమండ్రి: ప్రతినెల 13 తేదీ (ఉ. 7—30 గం. నుంచి సా. 4 గం. వరకు) శాంతినివాస్, ఫోన్: 22—ఏ.

నెల్లూరు: ప్రతినెల 14 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 గం. వరకు) అజంతా హొటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100.

మద్రాసు: ప్రతినెల 14 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు), 15 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) 26 తేదీ (ఉ. 9-30 నుంచి మ. 12—30 వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) అంబాసడర్ హొటల్, 151, మౌంట్‌రోడ్, ఫోన్: 84291.

బెంగుళూరు: ప్రతినెల 16 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30, సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు), 25 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్స్ హొటల్, 5, సంపంగి టాంకు రోడ్డు ఫోన్: 2161.

మైసూరు: ప్రతినెల 17 తేదీ (ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం. వరకు) ఇంద్రాభవన్ హొటల్, ధన్వంత్రి రోడ్డు, ఫోన్: 590.

యందు వీరిని కలుసుకొని ఆరోగ్యకరమైన వారి సలహా పొందండి.

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న-కల్ప
వాడి చూడండి.

ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఫిష్టులా, బోదకాలు, రక్తం విషమెక్కుట, మూలవ్యాధి, బొల్లి, ఉబ్బసం వగైరాలకు, తదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘ నివారిణి.

తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.

ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
9



# ఆంధ్రప్రభ
సంపాదకుడు: నార్ల వెంకటేశ్వర రావు

1958 ఫిబ్రవరి 8, శనివారం


## విద్యావ్యాప్తి

"మొట్టమొదట 1947 లో విద్యామంత్రిగా నేను పదవీ స్వీకారం చేసినప్పుడు కేంద్రప్రభుత్వం బడ్జెట్టులో విద్యాశాఖకింద 2 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించబడినవి. కాని, ఈ యేడు విద్యాశాఖ పద్దుకింద 30 కోట్ల రూపాయలకు పైగానే ప్రత్యేకించబడినవి. అంతేకాదు; అన్ని విధాలైన విద్యా విషయక కార్యకలాపాలలో కూడా అభివృద్ధి సాధించబడింది"

నిన్నటిదినం న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర విద్యాసంఘం 25 వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ నుడివిన పై మాటలు గడచిన పదేళ్ళలోపల దేశంలో విద్యావ్యాప్తికై ప్రభుత్వం చేసిన కృషికి తార్కాణ మనడానికి సందేహం లేదు.

అయినా, 37 కోట్ల జనాభాగల ఇండియావంటి దేశాన్ని గురించి మాట్లాడుతున్నప్పుడు, ఆ 37 కోట్ల ప్రజలలో అక్షరాస్యుల సంఖ్య మొత్తం మీద నూటికి 16 పంతులకు మించదన్న విషయం గుర్తుంచుకున్నప్పుడు, విద్యావ్యాపనపైనే తక్కిన శాఖలలోని అభివృద్ధి చాలావరకు ఆధారపడగలదని గమనించినప్పుడు, ఒక్క కేంద్ర ప్రభుత్వమే కాదు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కలసి విద్యకై పెట్టుతున్న మొత్తం ఖర్చుకూడా తక్కువేనని చెప్పక తప్పదు.

పై సంగతిని కేంద్ర విద్యామంత్రి మౌలానా ఆజాద్ అంగీకరించక పోవడంలేదు. సార్వజనీన ప్రాథమిక విద్యా విధానం విషయంలో "ఖేర్ కమిటీ" సిఫారస్‌లను అమలు జరపడానికి రూపొందించబడిన జాతీయ ప్రణాళికకు వెయ్యికోట్ల రూపాయలు ఖర్చుకాగలవని మొదట అంచనావెయ్యడమేమి, అంత మొత్తాన్ని సమకూర్చడం కష్టమన్న అభిప్రాయంతో 500 కోట్ల రూపాయలు ఖర్చు తగ్గించి మరొక ప్రత్యామ్నాయ పథకాన్ని తయారు చెయ్యడమేమి, చివరకు పై మొత్తం కూడా లభ్యం కాకపోగా, ద్వితీయ ప్రణాళికలో 307 కోట్ల రూపాయలను మాత్రమే విద్యకై ప్రత్యేకించడమేమి, వీటినన్నిటిని కేంద్ర విద్యాశాఖ మంత్రే పేర్కొన్నారనుకోండి.

విద్యాశాఖకు ప్రభుత్వం చాలినంత ద్రవ్యాన్ని వెచ్చించక పోవడానికి కారణం ప్రజల విద్యావసరాలను అది గ్రహించలేకపోవడం కాజాలదు. ప్రణాళిక నిర్వహణకు సమకూరిన మొత్తంలో ఇతరశాఖల ఖర్చుపోను విద్యాశాఖకు అంతకంటె ఎక్కువ ప్రత్యేకించడానికి వీలు కాకపోవచ్చు.

విద్యాశాఖ ప్రాముఖ్యాన్ని ప్రభుత్వం గుర్తించినప్పటికి కూడా, ప్రజల విద్యావసరాలకు తగినంత ద్రవ్యాన్ని సమకూర్చలేని పరిస్థితిలో ప్రజాశయాలను తృప్తిపరచాలన్నప్పుడు అందుకు అవలంబించదగిన మార్గాలు రెండే కన్పిస్తున్నాయి. వానిలో మొదటిది విద్యాశాఖ మంత్రి శ్రీ ఆజాద్ సూచించిన విధంగా పాఠశాలల భవన నిర్మాణంపై ప్రస్తుతం జరుగుతున్న అపారమైన ఖర్చులను తగ్గించి, ఆ ద్రవ్యాన్ని ఇతర విధాల విద్యావిస్తరణకు, విద్యా ప్రమాణాన్ని వృద్ధిచెయ్యడానికి వినియోగ పరచడం సముచితం కాగలదు.

మౌలానా ఆజాద్ నుడివినట్టు ఎక్కువ మంది ప్రజలను అక్షరాస్యులనుగా చెయ్యడమే మన లక్ష్యమైనప్పుడు, ద్రవ్యాభావమేర్పడిన ప్రస్తుత పరిస్థితులలో విశేష వ్యయంతో తప్ప సాధ్యం కాని సుందర సౌధాలపైనే మన దృష్టిని లగ్నం చెయ్యనక్కరలేదు. వైజ్ఞానిక, సాంకేతిక శిక్షణకు మాత్రమే కొన్ని సందర్భాలలో విశేష వ్యయభరితమైన భవనాలు అవసరం కాగలవు. ఇతర చదువులకు సామాన్యమైన గృహవసతి లభించిన చాలు.

అంతేకాదు; పై సందర్భంలోనే కేంద్ర విద్యామంత్రి పేర్కొన్నట్టు మన దేశపు శీతోష్ణ స్థితినిబట్టి కూడా, సంవత్సరంలో కొన్ని నెలలు మినహాగా పూరి పాకలలో కానీ, ఆరుబయట చెట్ల నీడలలో కానీ విద్యాభ్యాసం చెయ్యడానికి అభ్యంతరం ఉండదు. పాఠశాలలకు అనువైన, సువిశాలమైన స్థలాలను సేకరించుకొన్న పక్షంలో వాని ఆవరణలలోనే పూల మొక్కలను, చెట్టు చేమలను పెంచి, కంటికి ఇంపైన రమణీయ పరిసరాలలో బాలబాలికలచే విద్యాభ్యాసం చేయించవచ్చు. భవన నిర్మాణానికి వెచ్చించబడే ద్రవ్యాన్ని స్వల్ప వేతనాలతో జీవనం గడపలేక అవస్థల పాలౌతున్న ఉపాధ్యాయుల వేతనాభివృద్ధికి వినియోగ పరచవచ్చు.

పోతే, విద్యాభివృద్ధికి అనుసరించదగిన రెండవమార్గం వదాన్యులు, విద్యాభిమానులైన వారినుంచి పాఠశాలల స్థాపనకై విరివిగా విరాళాలను సేకరించడం. భారతీయులు విద్యాదానం విలువను గుర్తించలేనివారుకారు. అందుచేతనే, ఇండియా ప్రధాని నెహ్రూ కూడా ఇటీవల వనస్థలి విద్యాపీఠంలో ముచ్చటిస్తూ సార్వజనీన ప్రాథమిక విద్యావ్యాప్తికి విరివిగా విరాళాలు ఇవ్వవలసిందని ప్రజల నుద్బోధించారు.

పై సందర్భంలో, పశ్చిమ గోదావరిజిల్లా తణుకులో పాలీటెక్నిక్ విద్యాలయం స్థాపనకు ద్రవ్యరూపంగానేమి, భూమి రూపంలోనేమి పది లక్షల రూపాయలు దానం చేసిన శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గారి ఔదార్యాన్ని కొనియాడుతున్నాము. ఇదే విధంగా దేశంలో మూలమూలల దాగివున్న దాతలనేకులు ముందుకు వచ్చి తమ వితరణను, విద్యాభిమానాన్ని ప్రకటించుకోవాలని కోరుతున్నాము. శ్రీమంతుల సంపదకింతకంటె సద్వినియోగమేమున్నది?

## ఇండియాకు హొచి-మిన్ జోహార్లు

(1 వ పేజీ తరువాయి)

స్వాతంత్ర్యాన్ని పునస్సంపాదించుకోడానికి భారత ప్రజలు కలోనియలిజంకు వ్యతిరేకంగా అనన్య సామాన్య ధైర్య సాహసాలతో వీరోచితంగా దీక్షతో పోరాడారు. ఇప్పుడు ఇండియా ప్రపంచ రంగంలో నానాటికి మరింత ఎక్కువగా ప్రముఖ పాత్రను నిర్వహిస్తూ, మహత్తర రాజ్యంగా రూపొందింది.

### యుద్ధానికి కుట్ర

ప్రస్తుతం ప్రపంచంలోని దురాక్రమణపరశక్తులు మానవాళిని సర్వ నాశన కరమైన యుద్ధంలోనికి దిగలాగడానికి కుట్ర చేస్తున్నవి. కాని, ప్రపంచ ప్రజానీకం యుద్ధాలతో విసుగెత్తిపోయి వున్నది. అది యుద్ధాలను హృదయ పూర్వకంగా ద్వేషిస్తున్నది. అది సుస్థిర శాంతి సాధనకై నిర్విరామ కృషిని కొనసాగిస్తున్నది. ఈ కృషికి ఇండియా ప్రశంసాపాత్రంగా దోహదం చేస్తున్నది.. ప్రపంచంలో శాంతి శక్తులు నేడు అశేష ప్రాబల్యాన్ని సంతరించుకొన్నవి. యుద్ధాన్ని నివారించగల స్తోమత వాటికి కలదు. అయితే, యుద్ధ ప్రేరేపకులు మాత్రం తమ దురాక్రమణ యత్నాలను ఇంకా మానలేదు.

అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి ఉద్దేశించబడిన చర్యలన్నింటిని మా ఉత్తర వియత్‌నామ్ ప్రభుత్వం హర్షిస్తుంది.

ప్రపంచ శాంతి సుస్థిరం గావించడానికి, అంతర్జాతీయ పరస్పర సహకార విశ్వాసాలను పెంపొందించే నిమిత్తం వివిధ దేశాల నాయకుల సమావేశం కావాలంటూ సోవియెట్ రష్యా చేసిన సూచనను ప్రధాని నెహ్రూ వలెనే మేము కూడా గట్టిగా బలపరుస్తున్నాము. సైనిక కూటాలను మా ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తుంది.

"ప్రస్తుతం కలోనియలిస్టుల జోక్యం ఫలితంగా జెనీవా ఒడంబడికలో విధించబడిన ప్రకారం జనరల్ ఎన్నికల ద్వారా ఉభయ వియత్‌నామ్‌ల ఏకీకరణ ఇంతవరకు జరగలేదు. అయితే శాంతికి, వియత్‌నామ్ పునస్సమైక్య సాధనకు వియత్‌నామ్ ప్రజలు బద్ధకంకణులై వున్నారు. మా ప్రజలలో సమైక్యత ప్రపంచ ప్రజల సానుభూతి సహకారాల బలంతో ఈ ఏకీకరణను సాధించి తీరగలదని నేను ఘంటాపథంగా చెప్పగలను. మా దేశ పునస్సమైక్య సాధన కృషిపట్ల, మా శాంతి సాధన దీక్షపట్ల హృదయ పూర్వకమైన సానుభూతి సహకారాలను ప్రదర్శిస్తున్నందుకు మా ప్రజలు ఇండియా ప్రజలకు, ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పుతున్నారు. తాము కలోనియలిజంకు వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమం ప్రారంభించిన మొదటి రోజులలో ఆ ఉద్యమాన్ని గాంధి మహాత్ముడు బలపరచిన సంగతిని మా ప్రజలు ఎన్నటికీ మరువజాలరు.

"మా దేశానికి లోగడ ప్రధాని నెహ్రూ వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ రావడంతో మన ఉభయ దేశాల మైత్రీ బంధం దృఢతరమైంది. ఆ స్నేహానుబంధం ఇప్పుడు ఇండియాకు మా రాకతో మరింత దృఢపడ గలదని ఆశిస్తున్నాను."

## విప్లవకారులకు, సుకర్నో ప్రతినిధికి మధ్య చర్చలు

### జరుగనున్నవట

టోకియో, ఫిబ్రవరి 7—ఇండొనీసియా విప్లవకారులకు చెందిన "యంగ్ కర్నల్స్" వర్గం ప్రతినిధి ఒకడు జపాన్‌లోని కోబ్‌లో ఇండొనీసియా ప్రెసిడెంట్ సుకర్నో స్వంత సిబ్బందికి చెందిన ఒకరితో చర్చలు జరపడానికి వేచివున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది. ఇండొనీసియా ప్రెసిడెంట్ బృందం నేటి వుదయం కోబ్ చేరవలసి వున్నది.

తమ దృష్టిలో కమ్యూనిస్టు అభిమానులైన మంత్రులను తొలగించవలెనని "యంగ్ కర్నల్స్" కోరుతున్నారు. ఈ మంత్రులలో ఒకరు స్టాలిన్ శాంతి బహుమాన గ్రహీత, విద్యామంత్రి అయిన ప్రొఫెసర్ ప్రాజోనో.

## ప్రధాన మంత్రిగా హట్టా ఎన్నిక

### సుమత్రాలోని విప్లవ ప్రభుత్వం యోచన

టోకియో, ఫిబ్రవరి 6— ఇండొనీసియన్ ప్రభుత్వంనుంచి కమ్యూనిస్టులు ప్రెసిడెంట్ సుకర్నోను తొలగించిన పక్షంలో అక్కడ విప్లవ ప్రభుత్వం ఏర్పడ వచ్చుననీ, ఈ విప్లవ ప్రభుత్వం మాజీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ హట్టాను తమ ప్రధానిగా ఎన్నుకొనవచ్చుననీ, ఆయన నిరాకరిస్తే, మరొకరిని ఎన్నుకొంటామని టోకియోకు వచ్చిన ముగ్గురు విప్లవ రాయబార వర్గం సభ్యులు అన్నారు.

సోమవారం లోపుగా విప్లవ ప్రభుత్వ స్థాపన జరిగినట్లు సుమత్రా రేడియో ప్రకటించేవరకు అక్కడి సైనికోద్యోగులు ఏ చర్య తీసుకోదలచలేదని వీరి ప్రతినిధి అన్నాడు.

వారు ఎట్టి చర్య తీసుకొనేదీ వివరించలేదు. తిరుగుబాటు తలపెట్టిన సైనికోద్యోగులను బహిష్కరించడానికి సంబంధించిన పార్లమెంటరీ కార్యక్రమంపై ప్రెసిడెంట్ సుకర్నోకు జకార్తా నుంచి ఒక తంతి అందినదని ఆయన సమాచార శాఖాధికారి అన్నాడు.

## మధ్య సుమిత్రాలో పోటీ ప్రభుత్వం లేదట

### జకార్తా ప్రకటన

జకార్తా, ఫిబ్రవరి 7—మధ్య సుమత్రాలో ఏరకపు పోటీ ప్రభుత్వం ఏర్పడి వుండలేదని, అలా ఏర్పడినట్లు వెలువడిన వార్త నిజంకాదని ఇండొనీసియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

సుమాత్రాలోని పాడంగులో కొత్త ప్రభుత్వం ఏర్పడినట్లు వెలువడిన వార్త కేవలం దుష్ప్రచారానికి ఉద్దేశించబడిందని ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

## డచ్-ఇండొనీసియా వివాదం

హేగు, ఫిబ్రవరి 6—డచ్—ఇండొనీసియా వివాద పరిష్కారానికి నిజమైన అవకాశాలు లేనంతవరకు ఇండొనీసియాతో చర్చలు గురించి ఆలోచించడం వ్యర్థమని డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ జోసెఫ్ లూన్స్ నేడు పార్లమెంటులో ప్రకటించాడు.

"డచ్ న్యూగినీలో" విద్య,తదితర అభ్యుదయ కార్యక్రమాలను నిర్వహించడంలో మిత్రరాజ్యాలు హాలెండుకు సహాయపడగలవని తాను విశ్వసిస్తున్నానని కూడా ఆయన అన్నాడు.

## కేసరి హైస్కూలు సహాయార్థం ప్రదర్శనం

మద్రాసు, ఫిబ్రవరి 7— మైలాపూర్‌లోని కేసరి హైస్కూలుకు నిధి సేకరణ నిమిత్తమై శనివారం ఉదయం 10 గంటలకు పారగన్ టాకీస్‌లో ఆర్. యస్. ఆర్. "ప్రేమే దైవం" చిత్రాన్ని, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు వజ్రోత్సవ చిత్రాన్ని ఆ స్కూలు పాత విద్యార్థులు ప్రదర్శిస్తున్నారు.

# అందరికీ అర్థమయ్యే అన్యభాషా పదాలు

## వదులుకోనక్కరలేదని పారిభాషిక పదాల సంఘం సమావేశంలో డాక్టర్ పట్టాభి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 7—

"అందరికీ సులభంగా అర్థమయ్యే పరభాషా పదాలు మన తెలుగు భాషలో అంతర్భాగమై పోయినాయి. వాటికి రూఢమైన అర్థం ఏర్పడిపోయింది. వాటిని మనం నిరభ్యంతరంగా గ్రహించవచ్చును."అని మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నియమించిన 'తెలుగు పారిభాషిక పదాల సంఘం' సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ, డాక్టర్ పట్టాభి ఇంకా ఇలా అన్నారు:

"1950 సెప్టెంబర్ 1 వ తేదీనుంచి మధ్యప్రదేశ్‌లో ఇంగ్లీషు స్థానే ప్రాంతీయభాషలను కొన్ని ఫైల్సులో వాడడం ప్రారంభించారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ రవిశంకర శుక్లాగారు వారి ఫైల్సులో హిందీలో నోట్స్ వ్రాయడం ప్రారంభించారు. దానిమీద కొంత గడబిడ సాగింది. శ్రీ ఆర్. కె. పటేల్‌గా రన్నది మధ్యప్రదేశ్ రాష్ట్రం ద్విభాషా రాష్ట్రం కాబట్టి రెండు భాషలను పరిపాలన భాషలుగా వుపయోగించాలని వాదించారు. తర్వాత హిందీలోను, మహారాష్ట్రంలోను కూడా కాబినెట్ తీర్మానాలు చేయడం జరుగుతూ వుండేది. నాకు హిందీ బోధపడుతుండేది గాని, మహారాష్ట్రం తెలిసేది కాదు. అయితే, అక్కడ పనిచేసే యిద్దరు రిపోర్టర్లు మహారాష్ట్రులు గనుక ఆ తీర్మానాలను తర్జుమాచేసి చెప్పేవారు. ఈ విధంగా పరిపాలన రంగంలో ప్రాంతీయభాషలను ఉపయోగించడానికి వారు ప్రయత్నంచేశారు. అయితే వారు ఉరుదూ పదాల పట్ల వుపేక్షాభావం చూపిస్తూ వచ్చారేమోననికనిపిస్తుంది. ఎంతోకాలంగా ఉరుదూ పదములు మన భాషలో చొచ్చుకొనిపోయి, బాగా వ్యాపకమైనవనే విషయం మనకు తెలిసిందే. ముఖ్యంగా రెవిన్యూ, సివిల్ కోర్టులకు సంబంధించిన విషయములలో చాలా ఉరుదూ పదములు వ్యాపకమైన వున్నవి. అట్టి పదవులను ఈనాడు గురుతించక సంస్కృత భూయిష్ఠమైన కొత్త పదములను సృష్టించినట్టయితే అవి చాల కఠోరంగా వుంటాయి. అర్థంకాము, వ్యర్థమవుతాయి. ఈ విషయం నేను వారికి చెప్పాను. వారు కూడా కొంతవరకు వారి విధానం మార్చుకున్నారు.

"హిందీలో పారిభాషిక పదాలు తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం డాక్టర్ రఘువీరగారిని నియమించింది. వారు నాగపూర్‌లో తమ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని, ఆ విషయమై ఎంతో కృషిచేశారు. అయితే ఆ పదములు అంత రంజకముగా వున్నట్టు లేదు. ఎంతో కాలంగా వాడుకలో వున్న పదములనే మనం పారిభాషిక పదములుగా గుర్తిస్తే బాగుంటుందని నాకు తోస్తున్నది.

"ఏమైనా కొత్త పదములు సృష్టించుకోవాలంటే, అందుకు కూడా ప్రయత్నించేయవలసి వుంటుంది. అంతే కాని, వాడుకలో లేని పదాలకు ప్రాముఖ్యమిస్తే అవి యిబ్బెట్టుగా వుంటాయి.

"1908 వ సంవత్సరంలో బందరులో ఒక సభ జరిగింది. రాజకీయేతర ఆంధ్ర మహాసభ అది. నిజాం ప్రాంతంలోని వారు కూడా వచ్చి ఆ సభలో పాల్గొనుటకు అవకాశం కలిగించే నిమిత్తం రాజకీయాలకు అతీతమైనదిగా దానిని మేము ఏర్పాటు చేసుకోవలసి వచ్చింది. అది ఒక చిన్న సభ. తరువాత ప్రజల భాషలలోనే పరిపాలన నిర్వహింపబడాలనే వాంఛ ప్రబలింది. కోర్టులలోను, శాసన సభలలోను, తదితర ప్రభుత్వ కార్యకలాపాలలోను వాడబడే భాష ప్రజాసామాన్యానికి తెలిసినటువంటిభాషగా వుండాలనే ఆశయంలో 1913 నుంచి భాషా రాష్ట్ర నిర్మాణానికి ప్రయత్నిస్తూ వచ్చాము. ఇంగ్లీషు భాష ఏ విధంగా ప్రజాసామాన్యానికి తెలియదో, అదే విధంగా హిందీ కూడ తెలియదు. కాబట్టి దానిని యిప్పుడు ప్రవేశపెట్టి ప్రయోజనం లేదు.

"అయితే ప్రజాసామాన్యానికి అర్థమయ్యే భాష తెలుసుకోవాలనే ఒక రోజు బజారులో కూర్చుంటే చాలు. ఆడవాళ్లతో నాలుగు గంటలు మాట్లాడితే చాలు. ఒకరోజున మా అక్కగారు వచ్చి, "మరదలు ప్రసవించే సమయం వచ్చింది. ఏ గది ఖాళీ చేదాము" అన్నది. మేము ఆ గది ఖాళీ చేయడమా, యీ గది ఖాళీ చేయడమా అని అనుకుంటున్నాము. ఇంతలోకే ఆవిడ "చల్ల గది చోటుచేద్దాం" అన్నది. చోటు చేయడమంటే "నెకెట్" చేయడ మన్నమాట. ఆడవాళ్లతోను, పిల్లలతోను మాట్లాడితే, మనకు అసలైన వాడుక భాష అవగత మౌతుంది.

"నేను చదువుకునే రోజులలో సెలవులలో మా మేనమామగారింటికి వెడుతుండేవాడిని.. ఆయన కరణీకం లెక్కలు నాచేత వ్రాయిస్తూ వుండేవారు. ఆ లెక్కలలో 'తరి, ఖుష్కి' అనే పదాలు వాడుతూ వుండేవారు. ఇలాగనే 'నంజ, పుంజ' (ఇవి అరవ పదాలు) అనేటటువంటి మాటలు కూడా వున్నవి. అటువంటి పదాలను మనం పారిభాషిక పదాలుగా గుర్తించడానికి అభ్యంతరం వుండనక్కరలేదు. 'రోజా' అనేది ఉరుదూ పదజన్యమేనని మిత్రులు చెబుతున్నారు. అంతమాత్రంచేత మనం దానిని పరిహరించనక్కరలేదు. రోజా అనేది నేనింతకాలమూ తెలుగు పదమేనని అనుకుంటున్నాను.

"అలహాబాదులో కాంగ్రెస్ సభలు జరిగినప్పుడు ఉరుదులోను, హిందీలోను కూడా నివేదిక తయారుచేశారు. గంగా, యమునలవలె ఎంతదూరం వెళ్లినా, సంగమం కాలేదు. మధ్యప్రదేశ్, మధ్యభారత్, ఉత్తరప్రదేశ్, భోపాల్ ప్రాంతాలలో హిందీ ఆధిక్యంవుంది. వారు కొంతవరకు ఉరుదూ పదములను తగ్గించుకొనడానికి ప్రయత్నిస్తున్నట్లు కనబడుతుంది. మనం అట్లా చేయగూడదు. గాంధిగారుకూడా "హిందీ—హిందూస్తానీ"అన్నారేగాని, 'హిందీ' అని అనలేదు. చారిత్రక కారణాలవల్ల ఎన్నో ఉరుదూ పదాలు మన భాషలోకి చొచ్చుకొని పోయాయి. వాటిని యీనాడు మనం సంస్కరించవలసిన పనిలేదు.

"అదేవిధంగా ఈనాడు వాడుకలో ఒక రూఢమైన అర్థము కలిగినటువంటి ఇంగ్లీషు పదములను కూడా మనం వదలుకోనవసరం లేదు. రైల్వే స్టేషన్, టికెట్ వంటి మాటలకు తెలుగులో ఏమని చెప్పగలం? అలాగే 'పేపర్' అనేదానికి వార్తాపత్రిక అనే అర్థం రూఢి అయిపోయినది. మనం నౌకర్లకు కూడా సులభంగా అర్థమయ్యే పరభాషా పదాలు ఈనాడు మనభాషలో అంతర్భాగమైపోయినవి. వాటికి రూఢమైన అర్థం ఏర్పడిపోయింది. వాటిని మనం నిరభ్యంతరంగా గ్రహించవచ్చును. బజారులలోను, ఇండ్లలోను వాడుకునే భాష నిజమైన వాడుక భాష. పిల్లలు మాట్లాడుకునే భాష వాస్తవికమైన భాష. అంతే కాని, ఏ బి. ఏ. పట్టమో పుచ్చుకున్నవాడు మాట్లాడేది సరైన భాషకాదు. కృతక పదములుండేది సరైన భాష కాదు.

'ఇక సాంకేతిక పదముల విషయంలో కూడ మనం కొన్నిటిని గత 40 సంవత్సరాలుగా వాడుకుంటున్నాము. అట్టి వాటికి ఈనాడు వేరు పదాలను సృష్టించవలసిన అగత్యంలేదు. మనమందరమూ గ్రామ ప్రాంతములనుంచి వచ్చినవారమే. మన చుటు పట్ల ప్రజలు మాట్లాడుకొనేటటువంటి మాటలకే మనం ప్రాధాన్యమిస్తే బాగుంటుంది.''

### ఉపసంఘాల కృషి ఆమోదం

తర్వాత తెలుగు పారిభాషిక పదాల సంఘం "ఏ" ఉపసంఘం 137 పదాలకు తయారుచేసిన ( 255నుంచి 392 వరకు (తెలుగు పర్యాయ పదాలను ఆమోదించింది.

"విశాలాంధ్ర" దినపత్రిక నిర్వాహక సంఘ సభ్యుడు శ్రీ కంభంపాటి సత్యనారాయణగారు పారిభాషిక పదాల సంఘం సభ్యులుగా కో—ఆప్ట్ చేసుకోబడ్డారు.

పారిభాషిక పదాల సంఘం నేడు కూడా సమావేశమై ఉప సంఘాలు తయారుచేసిన ఇతర పదాల తెలుగు పర్యాయాలను పరిశీలించింది.

## వరంగల్లు జిల్లాలో కోయలకు స్థిర నివాస సౌకర్యాల కల్పన

హైదరాబాద్, ఫిబ్రవరి 7— వరంగల్లు జిల్లాలో కోయలకు స్థిర నివాస సౌకర్యాలను కల్పించడానికి దాదాపు 90,000 రూపాయల ఖర్చుతో ఒక పథకాన్ని అమలు పరచడానికి నిశ్చయింపబడింది. ఈ స్కీము ప్రకారం నరసంపేట తాలూకాలోని నాలుగు గ్రామాలలో, ములుగు తాలూకాలోని ఎనిమిది గ్రామాలలో కోయలకు స్థిర నివాస సౌకర్యాలు కల్పింపబడగలవు.

వాషింగ్టన్, ఫిబ్రవరి 6— రోదసిపై విజయ సాధనకు కార్యక్రమాన్ని నిర్ణయించడం నిమిత్తం ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించడానికి అమెరికా సెనెట్ నేడు తన ఆమోదాన్ని తెలియపరచింది.

## అనంతపురం జిల్లా ఆస్పత్రి

### నూతన భవనాలకు వైస్-ప్రెసిడెంట్ చే శంకుస్థాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 6—ఇండియా వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ రేపు అనంతపురంలో జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి కొత్త భవనాలకు శంకుస్థాపనోత్సవం జరుపుతారు. ఈ ఉత్సవంతో నాలుగు సంవత్సరాలుగా ఉద్దేశింపబడుతున్న పథకం స్పష్టమైన రూపాన్ని పొందగలదు.

ఈ కొత్త భవనాలు నిర్మించడానికి 32.98 ఎకరాల స్థలం నిర్ణయింపబడింది. ఈ స్థల నిర్ణయాన్ని పూర్వపు ఆంధ్ర ప్రభుత్వం 1954 లో నియమించిన సెలెక్షన్ కమిటీ వారు జరిపారు. ఈ భవనాల నిర్మాణానికి 19 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. ఆ భవనాల నిర్మాణానికి ప్రస్తుత సంవత్సరంలోనే 1.5 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడగలదు.

ఈ భవనాలు నిర్మింపబడినప్పుడు ఆస్పత్రిలో 250 మంది రోగులు వుండి చికిత్స పొందడానికి తగిన సౌకర్యాలు ఏర్పడగలవు. 18 స్పెషల్ వార్డు మంచాలు వుండగలవు. మంత్రసానులకు, నర్సులకు శిక్షణ ఇవ్వడానికి తగు ఏర్పాట్లు చేయబడగలవు. 30 మంది నర్సులకు, ఆరుగురు హెడ్ నర్సులకు, ముగ్గురు రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్లకు ఇళ్లు నిర్మింపబడగలవు. పాత ఆస్పత్రి కూడా కొత్తదానికి అనుబంధంగా వుండగలదు.

## పాక్-పర్షియన్ సరిహద్దు వివాదం

### పరిష్కారానికి కృషి

టెహరాన్, ఫిబ్రవరి 6—ఒక శతాబ్దంగా వున్న పర్షియన్—పాకిస్తాన్ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించి వేయ గల ఒడంబడికపై ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు నేడు సంతకం చేశారు.

సరిహద్దును నిర్ణయించడం నిమిత్తం ఒక సమష్టి సంఘం నియమించ బడింది.

## మనిలా వ్యవస్థపట్ల మలయా వైముఖ్యం

### శ్రీమతి లక్ష్మీమీనన్ హర్షం

కౌలాలంపూర్, ఫిబ్రవరి 6—ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థలో చేరక పోవడంద్వారా మలయా తన విజ్ఞతను ప్రదర్శించిందని ఇండియా విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడిక్కడ ప్రకటించింది.

ఆస్ట్రేలియానుంచి ఇండియాకు తిరిగి వెడుతూ ఆమె యిక్కడ రెండు రోజులు బస చేస్తున్నది.

"సైనిక రక్షణ వ్యవస్థల అవసరమే లేదు. సమష్టి భద్రతకు మిత్రరాజ్య సమితి అనే అంతర్జాతీయ సంస్థ వుండనే వున్నది. ప్రాంతీయ ఏర్పాట్లకు అవకాశం వుండనే వున్నది. అవి కాక వేరుగా రూపొందించబడుతున్న ప్రాంతీయ రక్షణ ఏర్పాట్లు ఏవో కొన్ని శక్తులను ఊహించుకొని. వాటిని ప్రతిఘటించడానికై ఉద్దేశించ బడినట్టివి. '' అని ఆమె నొక్కి చెప్పింది.

బొంబాయి ప్రభుత్వం ఆరోగ్యశాఖా మంత్రి కన్నమ్‌వార్ పూనాలో మానసిక వ్యాధుల చికిత్స నిపుణుల సమావేశంలో ప్రసంగిస్తూ మానసిక వ్యాధులను నివారించడానికి మాత్రమే గాక వాటిని నిరోధించడానికి ప్రయత్నించాలని అన్నారు.

# పాకిస్తాన్‌గాని, మరొక దేశం కాని, కాశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని మార్చలేవు"

### —బక్షీ పునరుద్ఘాటన

జమ్మూ, ఫిబ్రవరి 6—ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశ చతుర్థ వార్షికోత్సవంలో భాగంగా ఇక్కడ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ నాయకత్వాన నేడిక్కడ రెండు మైళ్ల పొడవు వూరేగింపు జరిగింది.

ఈ వూరేగింపులో పాల్గొన్నవారిలో అత్యధిక సంఖ్యాకులు కర్షకులు. వేలకొలదిగా పాల్గొన్నారు. ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశం జిందాబాద్, నెహ్రూ జిందాబాద్, బక్షీ జిందాబాద్ అనే నినాదాలు మిన్నుముట్టాయి.

మేడల బాల్కనీలనుంచి స్త్రీలు వూరేగింపుపై పుష్పవర్షం కురిపించారు.

పెక్కుచోట్ల బక్షీకి పౌరులు పూలమాలలు వేశారు.

వూరేగింపు తర్వాత జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో బక్షీ ప్రసంగిస్తూ, 'ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశం చెరుపరానిది, అంతిమమైనది. భూమండలంపై ఏ శక్తి—అది పాకిస్తాన్ అయినా, దానికన్నా పెద్దదయినా, రాష్ట్ర ప్రజల నిర్ణయాన్ని అన్యథా చేయడానికి వీలులేదు'' అని ఎలుగెత్తి చెప్పగా, లక్షలాది శ్రోతలు సముద్రంవలె గర్జించారు. బక్షీ యింకా యిలా అన్నాడు:

"ఈ చరిత్రాత్మక దినాన కాశ్మీర్ ప్రజలు ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని ముక్తకంఠంతో సమర్థించారు.

"స్వయం నిర్ణయాధికారమనేది కాశ్మీర్ ప్రజలు ఒక్కసారు కాదు, పెక్కుసార్లు వినియోగించారు.

"పాకిస్తాన్ కాశ్మీర్‌లో విద్రోహచర్యలు జరిపించడానికి తన ఏజంట్లకు లక్షలకొలది రూపాయలు చెల్లించింది. కాని, ఆ విద్రోహచర్యలను ప్రజలు ఎదిరించి అరికట్టారు.

"కాశ్మీర్ ప్రజలు "కాశ్మీర్ సమస్య'' అనే దానిని గురించి గాని, గ్రాహం రాకను గురించి కాని పట్టించుకోడమే లేదు. వారు తమ భావి ప్రతిపత్తిని ఎప్పుడో తుదిసారిగా నిర్ణయించుకొనే వున్నారు.''

షేక్ అబ్దుల్లా జాతి ప్రతికూల ప్రసంగాలను బక్షీ ప్రస్తావించి, అబ్దుల్లా విడుదల జరిగిన తర్వాత రాష్ట్రంలో ఏమీ అవాంతరం జరుగలేదని, రాష్ట్రం అభ్యుదయ మార్గంలో ముందుకు సాగిపోతున్నది. కనుక ఒక్క వ్యక్తి—ఒంటరి వ్యక్తి— నినాదాలు ఏమీ హాని కలిగించవని అన్నాడు.

"నాపైనా, జాతీయ మహాసభపైనా అబ్దుల్లా నిందలు కురిపిస్తున్నప్పటికీ, నాకు ఆయనంటే చాల గౌరవముంది. ఎందుకంటే ఈ మహాసంస్థను—జాతీయ మహాసభను ఒకప్పుడు ఆయన నడిపించాడు. బెదిరింపులు, నిందలు దేశ సమస్యలను పరిష్కరించవు. ప్రజలకు సౌకర్యాలు కలిగించే నిర్మాణ కార్యక్రమమే సమస్యలను పరిష్కరించేది. దానిని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్నది'' అని ఆయన అన్నాడు.

పాకిస్తాన్ తాను బలవంతంగా ఆక్రమించుకున్న కాశ్మీర్ ప్రాంతంనుంచి తన సైన్యాన్ని వుపసంహరించుకోవాలని అనగా అక్కడ సమావేశమైన లక్షలాది జనం చేతులెత్తి, బక్షీ మాటలను సమర్థించారు.

# "రైతుల పరిస్థితి ప్రభుత్వం గమనిస్తున్నది"

### గుడివాడ సభలో శ్రీ కొత్త రఘురామయ్యగారి అభయం

గుడివాడ, భారత రక్షణ శాఖా ఉప మంత్రి శ్రీ కొత్త రఘు రామయ్యగారు, శ్రీ కాకాని వెంకటరత్నం, జాగర్లమూడి చంద్రమౌళి, బాచిన సుబ్బారావు, శ్రీ యెనిగళ్ల వెంకటేశ్వరరావు ప్రభృతులతో కలసి నిన్న ఉదయం గుడివాడ వచ్చారు. ఉదయం గుడివాడ కళాశాల ఎన్. సి. సి. గుడివాడ హైస్కూలు, శేతరోలు హైస్కూల్ మిడిల్ స్కూల్, ఎ. సి. పి. అంగలూరు గరల్స్ హైస్కూల్, ముదినేపల్లి హైస్కూల్, బాలికల యన్. సి. సి. డివిజన్ వారు సమర్పించిన గౌరవ వందనం స్వీకరించారు.

గుడివాడ కాలేజి యన్. సి. సి. ఆఫీసరు శ్రీ కె. జె. ప్రసాదరావుగారి ఆధిపత్యాన జరిగిన పెరేడ్‌ను శ్రీ రఘు రామయ్యగారు తిలకించారు. గుడివాడ చరిత్రలోనే ఇలాంటి పెరేడ్ జరగడం ప్రప్రథమం. ఇందు బాలికలు ప్రశంస నీయముగా పాల్గొన్నారు. తరువాత శ్రీ రఘు రామయ్యగారు గుడివాడలో నూతనముగా కట్టబోవుచున్న టౌన్ హాలుకు శంకుస్థాపన చేశారు.

పిమ్మట గుడివాడ మహిళా సంఘం భవనంలో మహిళా సంఘం బాలానంద సంఘం వారి సన్మాన పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కాకాని వెంకట రత్నంగారు అధ్యక్షత వహించారు. తరువాత శ్రీ రఘు రామయ్యగారు ఆంధ్ర హోమియో మెడికల్ కాలేజిని సందర్శించారు. కాలేజి వద్ద ప్రిన్సిపాల్ డా. ఎమ్. గుర్రాజా స్వాగత మిచ్చారు. కాలేజీలోని వివిధ భాగములను సందర్శించిన పిదప జరిగిన సభలో పాల్గొన్నారు. ఉప మంత్రికి కాలేజి కమిటీ తరఫున విద్యార్థుల తరఫున మెమోరాండంలు సమర్పించారు. డాక్టర్ గుర్రాజు డాక్టర్ అద్దు మిల్లి నారాయణరావు, శ్రీ గద్దె మాణుగు వెంకట అప్పారావుగారలు కాలేజీకి ప్రభుత్వ సహాయం ఆవశ్యకత, తెలియజేశారు.

శ్రీ రఘు రామయ్యగారు ఉచిత రీతిని సమాధాన మిచ్చిన పిమ్మట ఆంధ్ర సలంద స్థలంలో విజయ ధ్వజంకు శంకుస్థాపన గావించారు. తరువాత శ్రీ రఘు రామయ్యగారి గౌరవార్థం శ్రీ అడుసుమిల్లి విశ్వేశ్వర రావుగారు చేసిన విందులో పాల్గొన్నారు.

మధ్యాహ్నం తాలూకా కిసాన్ సమ్మేళనము కార్యాలయములో ఆచార్య రంగాగారి చిత్ర పటమును ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శాసన సభ్యులు శ్రీ కమ్మిల అప్పారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ పర్వతనేని లక్ష్మణ రావుగారు మంత్రిగారికి స్వాగత పత్రం సమర్పించారు. శ్రీ రఘు రామయ్యగారు మాటాడుతూ, "రైతుల బాధలు ప్రభుత్వం గమనిస్తూనే ఉన్నదని రైతులలోనే దేశ సౌభాగ్యం కలదని, రైతు నిరుత్సాహ పడగూడదని. రైతాంగం నిరుత్సాహ పడితే, దేశం ఏమవుతుందో చెప్పలేమని అన్నారు.

తరువాత రైతాంగమునకు శ్రీ ఎన్. జి. రంగా చేస్తున్న సేవను ప్రస్తుతించారు. శ్రీ కమ్మిల అప్పారావుగారు మాట్లాడుతూ రైతు లోకానికి శ్రీ రంగాగారి సేవ అమూల్యమైనదని, 1955 నాటి ఎన్నికలలో కాంగ్రెసు అఖండ విజయానికి కారకులైన శ్రీ రంగా, ప్రకాశంగార్లను ఎప్పుడు స్మరిస్తూనే ఉంటామన్నారు. రైతులు మిల్లర్ల పట్ల, ప్రభుత్వం చూపుతున్న వైఖరి చాల నిరుత్సాహంగా ఉన్నదని, ఈ ప్రజా వాణిని కేంద్రంలో వినిపించ గలందులకు శ్రీ రఘు రామయ్యగారిని కోరారు.

శ్రీ రఘు రామయ్యగారు గుడివాడ బార్ ఎసోసియేషన్ వారు చేసిన సన్మానమును స్వీకరించిన పిదప కవిరాజ నర్సింగ్ హోమ్‌లో రాష్ట్రపతి, నెహ్రూ, రాధాకృష్ణన్‌గార్ల చిత్ర పటాలను ఆవిష్కరించిన పిదప గుడివాడ సేవా సమాజమువారి పాల కేంద్రానికి వచ్చారు.

సేవా సమాజం కార్యదర్శి శ్రీ యన్. వి. యన్. ప్రసాదరావుగారు స్వాగత మిచ్చారు. మంత్రి పాలకేంద్రవుబిడ్డ పిల్లలకు పాలు పంచి పెట్టిన పిదప, కవిరాజ సాహిత్య విహార్ సాహిత్య సభలో ప్రారంభోపన్యాసం గావించారు.

తరువాత గుడివాడ డివిజన్ మిల్లర్స్ ఎసోసియేషన్ కార్యాలయములో శ్రీ అడుసుమిల్లి సుబ్బారావుగారు అధ్యక్షతను జరిగిన సభలో పాల్గొన్నారు. మిల్లర్ల తరపున శ్రీ బలుసు విశ్వేశ్వరరావుగారు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

తరువాత మంత్రి గుడివాడ కళాశాల వద్దకు రాగానే ప్రిన్సిపాల్ శ్రీ త్యాగరాజ శ్రీ పర్వతనేని వెంకటరత్నం, శ్రీ. లింగం వెంకట కృష్ణయ్య ప్రభృతులు మంత్రిగారికి స్వాగతమిచ్చారు. మంత్రిగారు కళాశాలలోని వివిధ భాగములను సందర్శించారు.. తేనీటి విందు అనంతరం జరిగిన విద్యార్థుల సభలో శ్రీ రఘు రామయ్యగారు గంభీరోపన్యాసము గావించారు. ఆయన గుడివాడ మునిసిపాలిటీ వారి పౌరసన్మానం, పిదప గుడివాడ క్లబ్‌లో వైజ్ఞానిక సారస్వత సంఘం సమర్పించిన స్వాగతపత్రం స్వీకరించిన పిమ్మట అంగలూరులో గవర్నమెంట్ గరల్స్ హైస్కూల్ వద్దకు రాగానే ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వరి, గ్రామ పెద్దలు స్వాగత మిచ్చారు.

శ్రీ కమ్మిల అప్పారావుగారి అధ్యక్షతను జరిగిన సభలో హైస్కూలు ఉపాధ్యాయినీ వర్గం, గ్రామ పంచాయతీల తరపున సమర్పింప బడిన సన్మాన పత్రములు స్వీకరించారు. మంత్రి సమాధానం పిమ్మట హైస్కూల్ బాలికల వినోద ప్రదర్శనముల తిలకించారు. తరువాత సూజెల్ల గ్రామంలో మంత్రి గౌరవార్థం శ్రీ పర్వతనేని వెంకట బ్రహ్మరావుగారు చేసిన విందులో పాల్గొన్నారు.

కాష్మీర్-కుసుమ
సాంటలక్స్
ఏజంటులు: యునైటెడ్ కన్సర్న్, మదరాసు-1.
బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.


## నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటులో హెల్తు ఇన్‌స్పెక్టర్ల తాత్కాలిక ఉద్యోగములకు నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడుతున్నవి. లిఖిత పూర్వకంగా వ్రాసుకొని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, పబ్లిక్ హెల్తు డైరెక్టరునుండి దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

అర్హత:—శానిటరీ ఇన్‌స్పెక్టర్ సర్టిఫికెటు.

వయస్సు:—1—7—58 తేదీ నాటికి 25 సం.

లోపు వయస్సు కలిగి వుండవలెను.

నోటు:—(1) 20—2—58 లోగా పబ్లిక్ హెల్తు డైరెక్టరుకు దరఖాస్తులు చేరవలెను.

(2) లోకల్ బోర్డులలో ఏ ఉద్యోగంలో కూడా లీన్ లేని అభ్యర్థులకు ప్రాముఖ్యమివ్వబడును.

డాక్టర్ జి. సి. సుదర్శనం నాయుడు,
డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్తు,
ఖిల్వత్ బజార్, హైదరాబాద్, దక్కన్.

## దక్షిణ రైల్వే

### మద్రాసు—హౌరా త్రూ క్యారేజి సర్వీసు

ఇప్పుడు మంగళవారములు నం. 15 మద్రాసు — న్యూఢిల్లీ గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు సెంట్రల్ నుంచి బెజవాడ వరకు, తరువాత బెజవాడ నుంచి హౌరాకు నం. 46 హైదరాబాద్—హౌరా ఎక్స్‌ప్రెస్‌లోను, తిరుగు ప్రయాణములో శుక్రవారములు నం. 45 హౌరా—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో హౌరా నుంచి బెజవాడకు, తరువాత బెజవాడ నుంచి మద్రాసు సెంట్రల్‌కు నం. 16 న్యూఢిల్లీ మద్రాసు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లోను నడుపబడుతున్న మద్రాసు — హౌరా త్రూ మూడవ తరగతి పెట్టె 11—2—58 మంగళవారం లగాయతు మానివేయబడును. దానికి బదులు రెండు మూడవ తరగతి పెట్టెలు త్రూకోచీలుగా మద్రాసు—హౌరా మధ్య అన్ని రోజులు నం. 17 మరియు 18 మద్రాసు—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్‌లలో మద్రాసు—బెజవాడ సెక్షన్ మీద, నం. 46 అండ్ 45 హైదరాబాద్ హౌరా ఎక్స్‌ప్రెస్‌లలో బెజవాడ హౌరా సెక్షన్ మీద నడుపబడును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

## ఇండియన్ సెంట్రల్ టుబాకో కమిటి

హున్‌సూరులో కమిటీ వారి టుబాకో రీసర్చి స్టేషన్‌లో క్యూరర్ల వుద్యోగములకు దరఖాస్తులు కోరబడుతున్నవి. జీతం స్కేలు రు. 60—4—120—ఇ బి—5—150 లున్ను అప్పుడప్పుడు కమిటీవారిచే మంజూరు చేయబడు అలవెన్సులున్ను ఇవ్వబడును.

అర్హతలు: ఎస్. ఎస్. ఎల్. సి. కాని, మెట్రిక్యులేషన్ కాని ప్యాసు కావలెను. వర్జీనియా పొగాకు ఫ్లూక్యూరింగ్, బల్కింగ్, గ్రేడింగ్ వగైరాలలో అయిదు సంవత్సరముల అనుభవము కలిగి వుండవలెను. రాజమండ్రి, సెంట్రల్ టుబాకో రీసర్చి ఇన్‌స్టిట్యూటులో ఫ్లూక్యూరింగ్ నందు శిక్షణ పొందినట్లు సర్టిఫికెట్టు పొంది వుండవలెను.

దరఖాస్తులు (ఉద్యోగంలో వున్నచో సదరు అధికారి ద్వారా) సక్రమంగా పూర్తి చేసిన నిర్ణీత ఫారములో 24—2—58 వ తేదీ మించకుండా చేరునట్లు హున్‌సూరు టుబాకో రీసర్చిస్టేషన్, ఆఫీసర్—ఇన్‌చార్జికి పంపవలెను. ఆయనకు చెల్లింపబడేట్లు ఆయన పేర రు. 3/— లకు (షెడ్యూల్డ్ కులాలు, జాతుల అభ్యర్థులకు 50 న. పై. మాత్రమే) క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరున్ను, దరఖాస్తు ఫారములో తెలిపిన ఇతర వివరములున్ను దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. ఇతర విషయములు సరిగా వున్నచో షెడ్యూల్డు కులాలు, జాతుల అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును.

నిర్ణీత దరఖాస్తు ఫారముల కాపీలు స్వంత అడ్రెసు వ్రాసి 8 నయాపైసల పోస్టేజి స్టాంపు అంటించిన 9″ పొడవు గల కవరు పంపి, హున్‌సూరు టుబాకో రీసర్చి స్టేషన్ ఆఫీసర్—ఇన్—చార్జి నుండి తెప్పించుకొనవచ్చును.

హున్‌సూరులో ఇంటర్‌వ్యూకు అభ్యర్థులు పిలవబడవచ్చును. వారికి నిర్ణీతమైన రేట్ల ప్రకారం ప్రయాణపు అలవెన్సు ఇవ్వబడును.


నవయౌవ్వనులుగావుండండి
నూతనముగా వుండండి
ఆహ్లాదముగా వుండండి

వయోవృద్ధులుగా, అలసటగా విసుగ్గావుగా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతోకూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అటులైనచో యిప్పుడే, యీ రోజే మీ మందుల షాపునకు వెళ్లి వై-టాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ ఆధునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా చలనము గలిగించి, మిమ్ములను యవ్వనులుగాను, శక్తివంతులుగాను మరియు శరీర కష్టముతోకూడిన పనులన్నియు ఉత్సాహముతో చేయునట్లుగా చేయును. దీనిని విసర్జించి, అకాల వృద్ధాప్యము పాల్పడకండి. యీ రోజే మీ మందుల షాపునుంచి వై-టాబ్స్ (Vi-Tabs) తెచ్చుకొని సేవించి త్వరగా యౌవ్వనులుకండి. సంపూర్ణ తృప్తికి హామీ యిచ్చుచున్నాము.


# 'వియత్‌నామ్ ఏకీకరణను ఎంతటి శక్తీ ఆపజాలదు'

## —ప్రెసిడెంట్ హో చి-మిన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—

స్వాతంత్ర్య సముపార్జనకై అశేష త్యాగాలను చేసిన వియత్‌నామ్ ప్రజలు తమ దేశ పునస్సమైక్య సాధనకు చేసుకున్న సుదృఢ నిర్ణయం కార్యరూపం పొందకుండా ప్రపంచంలో ఏశక్తీ అడ్డుపడజాలదని ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హో చి-మిన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

"మహత్తరమైన భారత కుటుంబంలో గోవా శీఘ్రగతిని విలీనం కావాలని వియత్‌నమీస్ ప్రజలు ఆత్రంతో ఎదురుచూస్తున్నట్టుగానే, వియత్‌నామ్ ఏకీకరణ సత్వరంగా జరగాలని భారత ప్రజలు ఆత్రంతో ఎదురు చూస్తున్నారని మేము గాఢంగా విశ్వసిస్తున్నా"మని నేడిక్కడ తనకు పౌరసన్మానం జరిగిన సందర్భంలో ఆయన ప్రకటించినప్పుడు ప్రేక్షకులు మిన్నుముట్టేలాగ హర్షధ్వానాలు చేశారు.

భారత రాజధానీ నగరం ఢిల్లీ పౌరులు సమర్పించిన స్వాగత పత్రాన్ని స్వీకరించడానికి ప్రధాని నెహ్రూతో కలిసి ప్రెసిడెంట్ హో కారులో సుప్రసిద్ధమైన లాల్ ఖిల్లాలోని దివాన్—ఇ—ఖాస్‌కు ఊరేగుతూ వెడుతున్నప్పుడు దారిపొడుగునా ప్రజలు తండోప తండాలుగా వచ్చి రోడ్డుకు రెండు వైపుల గుంపులుగా చేరి వారి కారు తమను సమీపించడంతోనే దిక్కులు పిక్కటిల్లేటట్టు జయజయధ్వానాలు చేశారు.

దివాన్—ఇ—ఖాస్, దాని చుట్టూ గల పచ్చికమైదానాలు రంగురంగుల విద్యుద్దీపాలతో కడు మనోహరంగా అలంకరించబడ్డాయి. డాక్టర్ హో పూవులతో రమ్యంగా అలంకరించబడిన వేదికపై ఆసీనులౌతున్నప్పుడు బ్రహ్మాండమైన ఈ పౌర సమ్మాన సభకు వచ్చిన వేలాది ప్రేక్షకులు "ఇండియా—వియత్‌నామ్ భాయ్ భాయ్!", "డాక్టర్ హో చి-మిన్ జిందాబాద్!" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

### ఇండియా ప్రముఖ యాత్ర

డాక్టర్ హో ఉపన్యాసాన్ని ఆయన వెంట వచ్చిన ఒక వియత్‌నమీస్ ఉద్యోగి ఆయన సరసను నిలబడి హిందీలో చదివి వినిపించాడు.

ప్రెసిడెంట్ హో తన ఉపన్యాసంలో క్రింది విధంగా పేర్కొన్నారు:

"సంప్రదాయసిద్ధంగా నెలకొని వున్న స్నేహానుబంధం ఇండియా, వియత్‌నామ్‌లను సర్వదా సన్నిహితంగా కట్టి వుంచుతున్నది.

"ఇండియా ఇప్పుడు మహత్తర రాజ్యంగా విలసిల్లుతూ ప్రపంచ రంగంలో ప్రముఖపాత్రను నిర్వహిస్తున్నది. విజ్ఞతతోను, దూరదృష్టితోను కూడుకున్న ప్రధాని నెహ్రూ నాయకత్వం క్రింద దేశీయాభ్యుదయ సాధనపరంగా అది ఎన్నో ఘనవిజయాలను సాధించింది. భారతీయ శాస్త్రజ్ఞులు దేశీయ పునర్నిర్మాణ కృషి సందర్భంగా అద్భుత విజయాలను సాధించారు. ప్రథమ పంచవర్ష ప్రణాళిక ద్వారా సత్ఫలితాలు కలిగాయి. మీ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ద్వారా మీరు ఇంతకంటె ఘనతర విజయాలను సాధించాలని కోరుతున్నాను.

"ఆసియా, ఆఫ్రికా ఖండాలలో అనేక దేశాలవారు పారతంత్ర్య పిశాచాన్ని పారద్రోలి స్వాతంత్ర్యం పొందారు. చైనీస్ ప్రజలు సమధిక ఉత్సాహంతో సోషలిజంను ఆచరణలో పెడుతున్నారు. కాగా, ఆగ్నేయ ఆసియాలోను, పశ్చిమ ఆసియాలోను అనేక దేశాల ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని పునస్సంపాదించుకోడానికి అసమాన ధైర్య సాహసాలతో పోరాడారు. ఆఫ్రికన్ దేశాలవారు కలోనియలిజం పీడనుంచి విమోచనం పొందడానికి వీరావేశంతో పోరాడుతున్నారు.

"కలోనియలిజం ఇప్పుడు క్రమంగా క్షీణించి నశించిపోతున్నది. ఇక దాని నే శక్తీ రక్షించజాలదు. ప్రపంచ జాతులవారు తమ వ్యవహారాలను తామే స్వయంగా నిర్వహించుకొనే తరుణం వచ్చింది."

### దురాక్రమణ కూటాలు

వియత్‌నామ్ విప్లవ నాయకుడు డాక్టర్ హో (వయస్సు 76 ఏళ్ళు) ఇంపీరియలిజం కుతంత్రాలను, కుట్రలను నిశితంగా విమర్శిస్తూ ఇలా అన్నారు:

"ఇంపీరియలిస్టులు దురాక్రమణోద్దేశంతో ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థ, బాగ్దాద్ రక్షణ వ్యవస్థ మున్నగు సైనిక కూటాలను స్థాపించుకొని ఆ ప్రాంతాల దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకుంటున్నారు. కాని, ఈ ఇంపీరియలిస్టుల ఎత్తులు విఫలమైనవి. ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజలు క్రమంగా తమ సమైక్యతను పెంపొందించుకొని, కలోనియలిసులను ప్రతిఘటించడంలో పరస్పరం సహకరించుకొంటున్నారు.

"కలోనియలిజం వ్యతిరేకోద్యమంలో భారత ప్రజలు ప్రశంసనీయమైన పాత్రను నిర్వహిస్తున్నారు. గత 80 ఏళ్లుగా వియత్‌నమీస్ ప్రజలు కూడా ఫ్రెంచి కలోనియలిజంకు వ్యతిరేకంగా ఇట్టి ఉద్యమాన్నే నడుపవలసివచ్చింది. సుసంఘటితులై, ప్రపంచ దేశాల సహాయ సహకారాలను పొందిన ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని తప్పక పునస్సంపాదించుకొనగలరని వియత్‌నమీస్ సాధించిన విజయం స్పష్టంగా నిరూపిస్తున్నది."

ఇండో—చైనా సమస్యా పరిష్కారానికి 1954 లో జెనీవాలో జరిగిన సమావేశం జయప్రదమయేటట్టు వియత్‌నామ్‌లో దురాక్రమణ యుద్ధానికి స్వస్తి జరిగి, వియత్‌నమీస్ సర్వస్వాతంత్ర్య ప్రతిపత్తి గుర్తించబడేటట్టు తోడ్పడినందుకు ప్రెసిడెంట్ హో భారత ప్రజలకు కృతజ్ఞత తెలియజేశారు. వియత్‌నామ్‌లో అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘాధ్యక్ష పదవిని స్వీకరించి అక్కడ జెనీవా ఒడంబడికలు సక్రమంగా అమలు జరిగేటట్టు చూస్తున్నందుకు ఇండియాను కీర్తించారు.

తమ దేశ పునస్సమైక్యాన్ని సాధించుకొనడమే వియత్‌నమీస్ ప్రజల హృదయైక వాంఛ అనీ, ఉత్తర దక్షిణ వియత్‌నామ్‌ల ఏకీకరణ ప్రసక్తిని భస్మం చేయడానికి ఇంపీరియలిస్టులు, వారి ఏజెంటులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారనీ, కాని ఒకే భాష, ఒకే సంస్కృతి, చరిత్ర, ఒకే ఆర్థిక వ్యవస్థ గల ఉభయ వియత్‌నామ్‌ల ఏకీకరణను తాము ప్రపంచంలో ఇండియా వంటి స్వాతంత్ర్య ప్రియ దేశాల సానుభూతి సహకారాలతో తప్పక సాధించగలమనీ ఆయన వక్కాణించారు.

### పంచశీలకు మద్దతు

తమ ప్రజలు శాంతినే హృదయపూర్వకంగా కాంక్షిస్తున్నారనీ, వారు యుద్ధాన్ని ద్వేషిస్తున్నారనీ చెప్పి, తమ ప్రభుత్వం శాంతియుత సహజీవనాది పంచ సూత్రాలతో కూడిన పంచశీలను పూర్తిగా బలపరుస్తున్నదని ఆయన ప్రకటించారు.

శాంతియుత సంప్రదింపుల ద్వారా సమస్త సమస్యలను పరిష్కరింప జేయడానికి శిఖరాగ్ర సమావేశం జరగాలని ప్రపంచ ప్రజలు యావన్మంది కోరుతున్నారనీ, శాంతి పరిరక్షణ జరగాలనే ప్రపంచ ప్రజల వజ్ర సంకల్పం యుద్ధం తెచ్చిపెట్టడానికి కొందరు చేస్తున్న ప్రయత్నాలను తప్పక వమ్ము చేయగలదనీ ఆయన ఉద్ఘాటించారు.

ఇండియాకు తన రాక ఇండియాకు, వియత్‌నామ్‌కు మధ్య నెలకొని వున్న స్నేహసంబంధబాంధవ్యాలు దృఢతరం కావడానికి, ఆసియా, ఆఫ్రికా సమైక్యత ఇతోధికంగా అభివృద్ధి చెందడానికి, ఆసియాలోను, మొత్తం ప్రపంచంలోను శాంతి సుస్థిరం కావడానికి దోహదం చేయగలదని తాను విశ్వసిస్తున్నానని వివరం చెశారు.

"ఇండియా వియత్‌నామ్‌ల మైత్రి చిరస్థాయి అగుగాక! ఆసియాలోను, మొత్తం ప్రపంచంలోను శాంతి శాశ్వత మగుగాక! వియత్‌నామ్ హిందే భాయ్ భాయ్!" అంటూ ప్రెసిడెంట్ హో చి-మిన్ తన ఉపన్యాసం ముగించారు.

"పంచశీల జిందాబాద్!" అని డాక్టర్ హో నినాదం చేసినప్పుడు ప్రేక్షకులు యావన్మంది కూడా ఆ నినాదాన్ని మూడు సార్లు ఉచ్చైస్వరంతో ఉచ్చరించారు.

### ప్రధాని నెహ్రూ ప్రసంగం

ప్రధాని నెహ్రూ క్లుప్తంగా ప్రసంగిస్తూ ఇలా పేర్కొన్నారు:

"డాక్టర్ హో గత 40 ఏళ్లుగా ప్రపంచ చరిత్రలో మహత్తర ప్రఖ్యాతిని ఆర్జించుకొన్న మహా వ్యక్తి. ఆయన ఉత్తమ శ్రేణికి చెందిన స్వాతంత్ర్య యోధుడు. ప్రెసిడెంట్ హోను గౌరవించే అవకాశం కల్గడం భారత ప్రజలకొక మహద్భాగ్యం. ఆయన మహత్తర ప్రభావం భారత ప్రజల మనో ఫలకాలపై ప్రస్ఫుటంగా చిత్రించబడి వున్నది. ఆయన చిత్తశుద్ధి, ఆయన నిరాడంబరత్వం ఆయన ఎక్కడకు వెడితే అక్కడ ప్రజల ఆదర గౌరవాలను చూరగొనేటట్టు చేస్తున్నవి.

"నేను మూడున్నర ఏళ్ల క్రిందట చైనాకు వెడుతూ దారిలో హనోయ్‌లో డాక్టర్ హోను తొలిసారిగా కలుసుకొన్నప్పుడు ఆయన నన్ను ప్రబలంగా ఆకర్షించారు. ఆయనను చూసి నేను ముగ్ధుడనైనాను. మరపురాని ఆ సన్నివేశం నాస్మృతి పథంలో సంతతం మెదులుతూ వుంటుంది.

"ఆయన గత నలభై ఏళ్లుగా తన దేశ స్వాతంత్ర్యం కోసం అశేష త్యాగాలను చేసి, అసమాన ధైర్య సాహసాలతో పోరాడిన యోధాగ్రేసరుడు.

"ఇండో—చైనాలో యుద్ధానికి స్వస్తి చెప్పి, శాంతిని పునస్థాపించడానికి జెనీవాలో ఒడంబడికలు జరిగేటట్టు చేయడంలో ఇండియా తగు పాత్రను నిర్వహించింది. సిమ్మట, మూడు ఇండో—చైనా రాష్ట్రాలలోను ఆ ఒడంబడికలు సక్రమంగా అమలు జరిగేటట్టు చూడడానికి నియమించబడిన అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాలకు అధ్యక్షతను స్వీకరించి ఇండియా తన విధ్యుక్త ధర్మాలను ప్రశంసా పాత్రంగా నిర్వహిస్తున్నది."

శ్రీ ఆర్. ఎన్. అగర్వాల్ ఢిల్లీ పౌరుల తరపున ప్రెసిడెంట్ హో చి-మిన్‌కు స్వాగత పత్రం సమర్పించారు. అది బంగారు జరీతో పూవులు, లతలు కుట్టబడిన శాటిన్ గుడ్డపై ముద్రించబడింది. శ్రీ అగర్వాల్ డాక్టర్ హోకు ఒక చక్కని తివాచీని కూడా బహూకరించారు.

డాక్టర్ హో ఢిల్లీ ప్రజలకు హనోయ్ ప్రజల నుంచి కానుకగా ఇండియా, వియత్‌నామ్‌ల మైత్రిని ఉగ్గడిస్తున్న వాక్యాలు ముద్రించబడి వున్న ఒక పాళ్ళముల్లు రువాలును సమర్పించారు.

## "ఇంకా పూర్తిగా బాధలు తొలగలేదు"

### డాక్టర్ హో ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—తన దేశ ప్రజలు విదేశీయులచే అణిచి వేయబడుతూ వున్నందున చింతా క్రాంతుడనై 57 సంవత్సరాల క్రితం స్వదేశాన్ని తను విడిచి పెట్టినానని, అదే ఇక్కడ కూడా చూసినానని, ఇలాంటి బాధలనే ఆఫ్రికా, అమెరికాలలో కూడా తను చూసినానని నేడు ఇక్కడ డాక్టర్ హోచిమిన్ అన్నారు.

ఆ తర్వాత ఆసియా ఆఫ్రికా ఖండాలలోని అనేక దేశాలు స్వతంత్రమైనవని, కాని ఈ దేశాలు నూటికి నూరు పాళ్లు సౌఖ్యవంతంగా లేవని ఆయన అన్నారు.

వియత్‌నామ్ తాత్కాలికంగా విభజించబడి వున్నదని, ఇండియాలో కూడా గోవాలో ఇంకా విదేశీయుల దౌర్జన్యానికి గురి అవుతున్న వారు కలరని, ఆఫ్రికాలో కూడా విదేశ సామ్రాజ్య వాదుల దమన నీతికి గురి అవుతున్న వారు కలరని, అమెరికాలో కూడా లిటిల్ రాక్ వంటి సంఘటనలు జరుగుతూనే వున్నవని ఆయన అన్నారు.

అన్ని రాజకీయ పక్షాలు డాక్టర్ హోచిమిన్‌కు చేసిన సమ్మాన సభలో డాక్టర్ హో ప్రసంగించిన తర్వాత ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ వివాదాలతో చిన్నాభిన్నమైవున్న నేటి ప్రపంచంలో ఆ వివాదాలను అనువయింప జేయగల శక్తి సామర్థ్యాలు కలిగి వున్న డాక్టర్ హో వంటి ప్రముఖులు వున్నారని, అనన్య సామాన్యమైన ఆ వ్యక్తిని చూడడం తోటే ఆయనపై ప్రేమ గలగడం పథ్యమని అన్నారు.

కొంతమంది బాల బాలికలు తనకు కానుకగా ఇచ్చిన దుస్సిని చంక నెత్తుకొని ఆ పిల్లల మధ్యన నిల్చుని డాక్టర్ హో పాటోతీయించుకున్నాడు.

అంతకుముందు ఢిల్లీ పురపాలక సంఘం లాల్ ఖిల్లాలో డాక్టర్ హోకు పౌర సమ్మానం చేయడానికై ఏర్పాటు చేసిన సభలో ఆయన కోసం ప్రత్యేకంగా అలంకరించి తెచ్చిన పెద్ద కుర్చీని డాక్టర్ హో నిరాకరించి, దానిలో కర్చొన తగినంత పెద్దవాడను తను కానని ఆయనన్నాడు. అప్పుడు అక్కడ వున్న ప్రధాని నెహ్రూతో సహా ప్రేక్షకు లంతరూ నవ్వారు. అంతట ఆయన కోసం ఒక సాదా కుర్చీ వేయబడింది.

## కొద్ది రోజులలో తిరిగి ఉపగ్రహ ప్రయాణం

### వాన్‌గార్డ్ రాకెట్ చే

కేప్ కానవెరాల్ ఫ్లారిడా, ఫిబ్రవరి 6—కృత్రిమ వుపగ్రహం కల వాన్‌గార్డ్ రాకెట్ ప్రయోగం నిన్న విఫలం కావడానికి గల కారణాలను తెలుసుకొనడానికి విజ్ఞాన శాస్త్రవేత్తలు, టెక్నీషియన్‌లు తీవ్ర కృషి జరిపి, తిరిగి అదే రాకెట్‌తో వుపగ్రహాన్ని రోదసిలోకి పంపడానికి ప్రయత్నించనున్నారు. కొంది రోజులలోనే ఈ ప్రయత్నం జరుగవచ్చునట.

వాన్‌గార్డ్ రాకెట్ ప్రయోగం రెండు సార్లు విఫలమైనందున ఇక దానిని మూల పడవెయ్యవచ్చునని వెలువడిన వదంతులను వాన్‌గార్డ్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ జాన్ హేగన్ నేడు ఖండించి, దాని ప్రయోగానికి మరి కొన్ని ప్రయత్నాలు జరుగగలవని వాషింగ్టన్‌లో వెల్లడించాడు.

నిన్న ప్రయోగించబడిన రాకెట్ మొదటి అంచె భాగంలోని ఇంజన్ ఎందుకు చెడిపోయినదీ సాకల్యంగా పరిశీలిస్తున్నారు. విధ్వంసమైన భాగాల పరిశీలన కూడా జరుగుతున్నది. ఇట్టి పరిశీలనల ఫలితంగా మరి కొంది రోజులలోనే మరొక వుపగ్రహాన్ని అమెరికా ప్రయోగించగలదని ఆశించబడుతున్నది.

రాకెట్ మొదటి అంచె భాగపు యంత్రంలోని కంట్రోల్ ఏర్పాట్లు సరిగా లేనందున రాకెట్ ప్రయోగం విఫలమైనదని అమెరికన్ నౌకా దళం నేటి రాత్రి వాషింగ్టన్‌లో ఆరోపించింది.

కోజికోడ్, ఫిబ్రవరి 4—విదేశ మారక ద్రవ్య నిబంధనలకు వ్యతిరేకంగా ఇండియా కు 14,00,000 రూపాయల విలువగల బంగారాన్ని దొంగతనంగా చేరవేసి నందుకు 'అల్ మంజూర్' అనే అరబ్ నౌక కెప్టెన్‌ను యిక్కడి అడిషనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ ఏడాది కఠిన ఖైదు, 11 మంది అరబ్ కళాసీలకు ఆరేసి నెలల కఠినశిక్ష విధించారు.

# ఈజిప్ట్, సిరియాల కొత్త రిపబ్లిక్‌లో ఎమెన్ చేరిక

## ప్రెసిడెంట్ నాజర్‌తో జరిపిన చర్చలలో ప్రధాన సూత్రాలపై ఒడంబడిక కుదిరిందట

కయిరో, ఫిబ్రవరి 6—

ప్రెసిడెంట్ నాజర్‌తో నేడు సమావేశం జరిపిన పిదప ఎమెన్ యువరాజు మహమ్మద్ ఎల్‌బదర్ ఒక ప్రకటన చేస్తూ ఈజిప్టు, సిరియాల యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు, ఎమెన్‌కు మధ్య విస్తృతమైన యూనియన్ విషయంలో ప్రధాన సూత్రాలపై పూర్తి ఒడంబడిక కుదిరిందని అన్నాడు.

వివరాలను నిర్ణయించే నిమిత్తం రెండు పక్షాలకు చెందిన సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చెయ్యడానికి తాము అంగీకరించామని ఆ వివరాలపై తర్వాత చర్చ జరగగలదని ఎమెన్ యువరాజా అన్నట్టు కయిరో రేడియో ప్రకటించింది.

ఈ సమావేశం తనకు పూర్తిగా తృప్తి కలిగించిందనీ, ప్రెసిడెంట్ నాజర్‌తో తాను తిరిగి రేపు సమావేశం జరపడానికి ఏర్పాటు చేసుకొన్నాననీ కూడా ఎమెన్ యువరాజాఅన్నాడు.

ఒకవేళ ఎమెన్ కొత్త రిపబ్లిక్‌కు కట్టుబడి వుండడానికే కనక నిశ్చయించుకొంటే రిపబ్లిక్ తాత్కాలిక రాజ్యాంగం అనువర్తించదనీ, కొత్త ఏర్పాటు జరుగవలసి వుంటుందనీ అరబ్ రాజకీయ వర్గాలవారు అన్నారు.

ఈజిప్షియన్ కార్మికులు రిపబ్లిక్ స్థాపనకు అనుకూలంగా నేడు ప్రదర్శనలు జరిపారు. "నాజర్ చిరకాలం జీవించుగాక, ఇంపీరియలిజం నశించుగాక" "స్టర్లింగ్, డాలర్లు వలదు" అనే నినాదాలుగల అట్టలతో కయిరో నగర వీధులలో వీరువూరేగారు కూడా.

# "శిఖరాగ్ర సమావేశంలో ఇండియా కూడా పాల్గొనాలి"

## బ్రిటిష్ లేబర్ వర్గాల సూచన

## బుల్గానిన్‌కు మాక్మిలన్ సమాధానం ఈ వారాంతంలోపున అందజేయవచ్చు

లండన్, ఫిబ్రవరి 6—

ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య జరుగదగు శిఖరాగ్ర సమావేశంలో ఇండియా పాల్గొనడం పట్ల బ్రిటిష్ లేబర్‌పార్టీలోని పలుకుబడి కల వర్గాలవారు సుముఖత్వం వెలిబుచ్చారు.

ఇదే సమయంలో శిఖరాగ్ర సమావేశంపై మార్షల్ బుల్గానిన్ లేఖకు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ఈ వారం తన జవాబు నందజేస్తాడని తెలుస్తున్నది.

ఏ కూటంలోను చేరని రాజ్యం యిటువంటి చర్చలలో పాల్గొనడం అవసరమని, ఆటువంటి బాధ్యతలను నిర్వహించడానికి ఇండియాయే తగివున్నదనీ పెక్కుమంది లేబర్ వర్గాలవారు భావిస్తున్నారు.

ప్రధాని పండిట్ నెహ్రూ మార్షల్ బుల్గానిన్‌కు వ్రాసిన లేఖలో చేసిన సూచనను వీరు హర్షిస్తున్నారు. శిఖరాగ్ర చర్చలకు ఇండియా హాజరుకావడం అభిలషణీయమని తోచే పక్షంలో తాను హాజరుకావడం శాంతి స్థాపనకు దోహదకారి కాగలదని ఇండియా కూడా భావించే పక్షంతో ఆటువంటి ఆహ్వానాన్ని ఇండియా సంతోషంతో పరిశీలించగలదనే పండిట్ నెహ్రూ సోవియెట్ ప్రధానికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

మధ్య యూరప్‌లో అణ్వస్త్రాలు వుంచబడని ప్రాంతాన్ని ఏర్పాటు చెయ్యాలనే సూచననుంచే ప్రాక్పశ్చిమ రాజ్యాలు, రాయబారాలు ప్రారంభించవచ్చునని యిక్కడి లేబర్ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

పోలిష్ ప్రధాని రపాకీ మధ్య యూరప్‌లో అణ్వస్త్ర నిషిద్ధమండలం ఏర్పాటుకు చేసిన ప్రతిపాదనలో కొన్ని లోపాలున్నందున అదియథాతథంగా ఆమోదించబడకపోవచ్చునని, అయినప్పటికీ ప్రాక్పశ్చిమరాజ్యాల మధ్య మధ్యయూరప్‌లో అణ్వస్త్ర నిషేధ మండలం ఏర్పాటు విషయంలో కొంతవరకు సమాధానం కుదిరే వున్నదని యిక్కడి రాజకీయపరిశీలకులు అన్నారు.

తూర్పు జర్మనీనుంచి యితర వార్సా సంధి రాజ్యాలనుంచి రష్యాను బలాలు ఉపసంహరించబడాలని. యూరప్ నడిగడ్డనుంచ బ్రిటిష్, అమెరికన్ బలాలు ఉపసంహరించబడాలనీ కూడా రపాకీ ప్రతిపాదన తెలుపుతున్నది.

ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక రాజ్యాలలో పెక్కు పశ్చిమ జర్మనీవంటి మధ్య యూరప్ దేశాలు అణ్వస్త్రాలు సమకూర్చడం సమ్మతం కాదు.

ఈ విషయంలోను, దీనికి సంబంధించిన విషయాలలో పాశ్చాత్య రాజ్యాలు దృఢస్థితిగట్టిగా నిలబడవలసి వుంటుంది. అయితే. లేబర్ వర్గాలవారు రపాకీ ప్రతిపాదనలు ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య సంభాషణల ప్రారంభానికి ఉపకరించగలవనే భావిస్తున్నారు.

### బుల్గానిన్‌కు మాక్మిలన్ లేఖ

లండన్, ఫిబ్రవరి 6—ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య శిఖరాగ్ర చర్చలకు షరతులను ఉద్బోధిస్తూ బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్‌కు కొత్తగా ఒక లేఖ వ్రాయగలడని, ఆ లేఖ శనివారంనాడు మాస్కోలో అందజేయబడవచ్చునని ఒక అభిజ్ఞవర్గంవారు అన్నారు.

శ్రీ మాక్మిలన్ వ్రాసే లేఖ పాఠం ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక రాజ్యాల కౌన్సిల్ సభ్యులు లేక పారిస్‌లో సమావేశమైనపుడు అందజేయబడగలదని, యిది మార్షల్ బుల్గానిన్ నుంచి జనవరి తొమ్మిదవ తేదీని అందిన లేఖకు సమాధానమని తెలుస్తున్నది.

## ఆయుధ విసర్జన సంభాషణలలో చైనాకు స్థానం

### అమెరికన్ సెనెటర్ సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 4—పాశ్చాత్యరాజ్యాలు 1957 లో సమర్పించిన ఆయుధ విసర్జన ప్రణాళికలోని అంశాల నన్నింటిని ఒకేసారి ఒకే ప్రతిపాదనగా కాక, వాటిని విడి విడిగా తీసుకొని చర్చించడానికి అమెరికా ఆమోదించాలని అమెరికన్ కాంగ్రెస్‌కు చెందిన ఆయుధ విసర్జన సమస్యల సంఘం అధ్యక్షుడు సెనెటర్ హ్యూబర్ట్ హంఫ్రీ నేడిక్కడ వక్కాణించాడు.

కాగా, ఆయుధ విసర్జనపై జరగగల ఏ ఒడంబడికలోనైనా చైనీస్ రిపబ్లిక్‌కు కూడా సభ్యత్వం వుండవలసిన ఆగత్యాన్ని గురించి శ్రద్ధగా ఆలోచించడం అవసరమని కూడా సెనెటర్ హంఫ్రీ స్పష్టం చేశాడు.

సెనేట్‌లో ప్రసంగిస్తూ ఆయన ఇంకా యిలా వివరించాడు:

"రాజీకి రావడానికి ప్రాతిపదికలు కాదగు ప్రతిపాదనలను రష్యాకు చేయడం ద్వారా సమాధాన వైఖరిని ప్రదర్శించకుండా, దానిచేత తాను రూపొందించిన ఆయుధ విసర్జన ఒడంబడికకు ఒప్పించగలంతటి బలదర్పాలు తనకు కలవని అమెరికా భ్రమపడరాదు." (యు.పి.ఐ.)

## అమెరికా రక్షణ వ్యయం హెచ్చింపు

### సెనేట్ ఆమోదం

వాషింగ్టన్, ఫిబ్రవరి 3—ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రక్షణ వ్యయం క్రింద నిరుటికంటె 126 కోట్ల డాలర్లు అధికంగా కేటాయించబడాలనే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రతిపాదనను నేడు అమెరికన్ సెనేట్ అత్యధిక సంఖ్యాకమైన వోట్లతో ఆమోదించింది.

అదనంగా మంజూరు చేయబడే ఈ మొత్తం రాకెట్‌ల నిర్మాణానికి, ఖండాంతరాలకు వెళ్లే రాకెట్‌లకు ప్రయోగ స్థావరాల స్థాపనకు, రాకెట్‌లను ప్రయోగించే జలాంతర్గాముల నిర్మాణానికి మున్నగువాటికై వినియోగించబడుతుంది.

ఈ ప్రతిపాదనతో కూడిన బిల్లును ప్రతినిధుల సభ ఇంతకుముందే ఆమోదించింది గాని, బిల్లులో సెనేట్ పొందుపరచిన సవరణలను గురించి చర్చించడానికి అది తిరిగి ప్రతినిధుల సభకు పంపబడవలసి వున్నది.

## దయామయుడైన భారతీయ వైద్యుడు

లండన్, ఫిబ్రవరి 4—భారతీయ వైద్య ప్రముఖుడు డాక్టర్ ఏ. చౌధురి (వయస్సు 54 ఏళ్లు) క్రిందటి శుక్రవారంనాడు హృద్రోగం వల్ల మరణించాడు. ఆయనకు అంత్యక్రియలు నేడిక్కడకు సమీపంలోని బార్కింగ్‌సైడ్ (ఎసెక్స్) లో జరిగాయి.

డాక్టర్ చౌధురి అమిత దయార్ద్ర హృదయుడనీ, ఆయనను స్థానికులు దైవసమునిగా పరిగణించేవారనీ నేడు "స్టార్" పత్రిక వ్రాసింది.

డాక్టర్ చౌధురి 14 ఏళ్లనుంచి బార్కింగ్‌సైడ్‌లోను, అంతకుముందు బెథ్నాల్ గ్రీన్‌లోను వైద్యుడుగా వుండి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నాడు.

నేడు ఆయన శవవాహనంపై ఓంప్రథమంగా ఆయనవల్ల చికిత్సపొందిన వారిలో మిక్కిలి చిన్న వయస్కుడైన రాయ్ కార్బీ (వయస్సు 22 మాసాలు) పుష్పదామాన్ని వుంచాడు. డాక్టర్ చౌధురికి పసిపిల్లలంటే ఎంతో ప్రేమ. తరవాత వుంచబడిన పుష్పమాలికలకు "మానవాళికి ఆప్తమిత్రుడు" వంటి శ్లాఘావాక్యాలు గల చీటీలు అతికించబడి వున్నవి.

డాక్టర్ చౌధురి వద్ద చికిత్స పొందుతున్న రోగులు 3,000 మంది వున్నారు. ఆయన భౌతిక దేహం శ్మశానవాటికకు గొనిపోబడడానికి ముందు వందలాది రోగులు ఆయన వైద్యశాలకు వెళ్లి తుది దర్శనం చేశారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—భారతదేశంలో ముడి ఆభ్రకం 1957 సెప్టెంబరుతో అంతమయ్యే సాదంలో 130,547 హండ్రెడ్ వెయిట్లు ఉత్పత్తి అయిందనీ, గత సంవత్సరం యిదే కాలంలో 125,445 హండ్రెడ్ వెయిట్లు ఉత్పత్తి అయినదనీ భారత గనుల సమాచార కార్యాలయం ప్రచురించింది.

శ్రీనగర్ లోయలోను, పెక్కుచోట్ల ఉత్సవాలు జరిగాయి. శ్రీనగర్‌కు 30 మైళ్ల దూరంలోని బందిపూర్‌లో జరిగిన మహాసభలో జాతీయ మహాసభ ప్రధాన కార్యదర్శి బక్షి అబ్దుల్ రషీద్ ప్రసంగించాడు.

## నేపాల్ రాజు నూతన సంస్కరణలు

### నేపాల్ కాంగ్రెస్ ఆమోదం

బీర్‌గంజ్, ఫిబ్రవరి 4—నేపాల్ రాజా గడచిన వారాంతంలో రేడియోలో ప్రసారం చేసిన తాజా పరిపాలన, నియోజకవర్గ చర్యలను నేపాల్ కాంగ్రెస్ నేడు ఆమోదించింది. అంటే ఇదిలోగడ నేపాల్ కాంగ్రెస్ నేపాల్ రాజ్యాంగ రచన పట్ల అవలంబించిన వైఖరిని వదలుకొన్నదన్నమాట.

దేశంలో పార్లమెంట్‌కు మొదటి సారిగా ఎన్నికలు జరుగుతాయని, స్పెషల్ కమిషన్ రాజ్యాంగం ముసాయిదాను సిద్ధపరుస్తుందని నేపాల్ రాజా చేసిన ప్రకటనను నేపాల్ కాంగ్రెస్ మహాసమితి అంటే, సుప్రీం కౌన్సిల్ ఆమోదించింది.

రాజ్యాంగాన్ని ప్రత్యేక రాజ్యాంగ నిర్మాణ సభ రచించాలని నేపాల్ కాంగ్రెస్ చాల కాలంగా వాదిస్తున్నది. రాజుకు, ప్రజాస్వామ్య శక్తులకు మధ్యన గల అభివృద్ధి నిరోధకులను తొలగించడానికి, రాజా గడచిన శనివారం చేసిన ప్రకటన కోని ప్రజాస్వామ్య హక్కులన్నిటనీ తాను అంగీకరించి, రాజాతో సహకరించడానికి నిర్ణయించిందని కాంగ్రెస్ మహాసమితి తీర్మానించింది.

డెమొక్రాటిక్ ఫ్రంట్‌లో చేరిన ఏడు రాజకీయ పక్షాలు గత డిసెంబర్ 7 వ తేదీనుంచి జరుపుతున్న శాసనోల్లంఘనోద్యమాన్ని ఆపివేయడానికి నిర్ణయించాయి.

## తూర్పు పాకిస్తాన్ మైనారిటీ నాయకుడు

### నూన్ మంత్రివర్గంలో స్థానం

కరాచి, ఫిబ్రవరి 6—పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ పార్టీ నాయకుడు శ్రీ బసంత్ కుమార్ దాస్ త్వరలో నూన్ మంత్రివర్గ సభ్యుడు కాగలడని నేడు రాత్రి ప్రధానికి సన్నిహితమైన వర్గాలవారు తెలుపుతున్నారు.

దీనిని గురించి అధికార ప్రకటన రేపు వెలువడగలదు.

80 మంది సభ్యులున్న పాక్ నేషనల్ అసెంబ్లీలో కాంగ్రెస్‌వారు నలుగు రున్నారు. నూన్ మంత్రివర్గాన్ని సమర్థిస్తున్న ఆరు పార్టీలలోను కాంగ్రెస్ కూడా ఒకటి.

శ్రీ దాస్‌ను మంత్రిగా నియమించడంతో నూన్ మంత్రివర్గ సభ్యుల సంఖ్య, ఆయనమినహాగా పదికి పెరుగుతుంది. వీరితో ఐదుగురు తూర్పు పాకిస్తాన్‌వారు, ఐదుగురు పశ్చిమ పాకిస్తాన్‌వారు.

నూన్ ఆహ్వానంపై శ్రీ దాస్ నిన్న రాత్రి ఢాకానుంచి ఇక్కడికి వచ్చాడు. నేడు సాయంకాలం ప్రధానితో చర్చలు జరిపాడు.

ఈయనకు ఏ శాఖ అప్పగించేదీ రేపు నిర్ణయించబడుతుంది.

తన మంత్రివర్గంలో తూర్పు పాకిస్తాన్‌కు పూర్తిగా ప్రాతినిధ్యం కల్పించడంకోసం మంత్రిగా చేరవలసిందని నూన్ శ్రీ దాస్‌ను కొంతకాలంగా కోరు న్నాడని ప్రధానికి సన్నిహిత వర్గాలవారు అంటున్నారు.

శ్రీ దాస్, కృషిక్ శ్రామిక్‌వర్గ నాయకుడు శ్రీ హమీదుల్ హక్ చౌధురి—ఇద్దరూ ఒక్కమారే మంత్రులుగా నియమించబడవలసింది. కాని, శ్రీ చౌధురి (విదేశాంగ శాఖ మాజీ మంత్రి) ఏ ప్పుడు ప్రభుత్వంలో చేరుతాడో ఇంకా తెలియదు.

మాస్కో, ఫిబ్రవరి 5—రష్యాలోని అసిస్టెంట్ బ్రిటిష్ ఎయిర్ అట్టాచీ స్క్వాడ్రన్ లీడర్ ఎల్. ఎ. డాలే, అమెరికా మిలిటరీ అట్టాచీ కర్నల్ ధామస్‌డబ్ల్యు. ఉల్ఫ్, ఆయనఅసిస్టెంట్ మేజర్ ఛార్లెస్ పార్టలుప్పి, కెనేడియన్ ఎయిర్ అట్టాచీ గ్రూప్ కెప్టెన్ సిడ్నీమిచెల్ ఐవన టిన్లిన్—బాకూల మధ్య రైలులో ప్రయాణం చేస్తూ అందులో తాను ఎక్కివుండగా అడ్డగించి, దుర్భాషలిడి ఒక పెట్టెను విసిరివేశారని స్వెట్లానోస్కీ అనే ఒక రష్యన్ విద్యార్థి యువజన వార్తా పత్రిక "కొమ్సొమోల్‌స్కాయ "ప్రావ్దా"లో ప్రకటించాడు.


## ఆగ్నేయ రైల్వే

### అమ్మకం నోటీసు

ఇందు మూలముగ తెలియపరచుట యేమనగా ఆయా తేదీలలో కొత్తవలసకుచేరి, క్లెయిము చేయబడకుండా కొత్తవలసలో పడివున్న దిగువ కన్‌సైన్‌మెంట్లు బహిరంగ వేలములో 25—2—58 ఉ. 9 గం. కు కొత్తవలస రైల్వే స్టేషన్‌వద్ద అమ్మబడును.

(1) ఒక గోనెమూటలో పుస్తకములు ఫారములు—కర్నూలు టౌన్‌నుంచి 326 ప్యాకింజరుతో 19—12—56 తేదీ చేరినవి. తూకం 3 శేర్లు—రైల్వే మార్కులు కెఆర్‌ఎస్‌టి 2025/42/1 కెటివి—(2) ఒక సీల్డ్ టిన్ తూకం 20 శేర్లు. లోపల ఏమి వున్నదీ తెలియదు. మార్కులు లేవు. 326 ప్యాసెంజరులో 9—6—56 తేదీ చేరినది. (3) ఒక హెర్క్యులెస్ సైకిల్—నంబరులేదు. కొత్తవలస ప్లాట్‌ఫారంమీద 7—1—57 తేదీ దొరికింది.

పాట పెట్టదలచినవారు వేలమునకు సకాలంలో హాజరు కావలసిందిగా కోరబడుతున్నారు. వేలం షరతులు నిబంధనలు దరఖాస్తుమీద కొత్తవలస స్టేషన్‌మాస్టరునుండి తెలుసుకొనవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్

## సంగ్రహ ప్రకటనలు

### అమ్మకము

మెం జరన్ క్లాడ్స్, సెలెనియం పౌడర్, జర్మన్ శ్వాన్ పేటెంట్ ఫౌంటెన్‌పెన్ ట్యూబులు వగైరాలలో తక్కువ ధరలకు మీకు కావలసినవాటికి మమ్ము సంప్రతించండి. అగ్రవాల్, 89, పెరుమాల్ మొదలివీధి, మద్రాసు—1.

ఎలెక్ట్రిక్ మోటార్లు, పంపు సెట్లు, ఆయిల్ ఇంజన్లు సరసమైన ధరలకు సప్లయి చేయబడును. చౌక ధార్లలో గ్యారంటీగా మోటార్లు రివైండింగు చేయబడును. వివరములకు:

ఇండియా ఎలెక్ట్రిక్ కంపెనీ,
43, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

పెర్కిన్స్ పి—6 డీసెల్ ఇంజన్‌తో అమర్చబడిన డాడ్జ్ లారీ, 16—2—58 ఉ. 10—15 గం. లకు మద్రాసు, 3/18, హౌంట్‌రోడ్డు వద్ద అమ్మబడును. ముర్రేస్, మద్రాసు—1.

మార్చుకోనండి
Aryan
సరియైన ఆకారము గల టూత్ బ్రష్





ప్రకాశవంతమైన, తెల్లని మరియు ఆరోగ్యకరమైన పళ్లకు....

ఆర్యన్ టూత్ బ్రష్ నిర్మలముగా, బిరుసుగా, స్టెరిలైజ్డ్ నిలాన్ బ్రిస్టల్ కలిగివుండి, మీ పళ్లను చక్కగా శుభ్రపరుస్తూ, బహు కాలము మన్నును.

డిస్ట్రిబ్యూటర్లు: అసోసియేటెడ్ మర్కంటైల్ కార్పొరేషన్, పో.బా. నం. 1395, మద్రాసు

నేడే చూడండి!

* గోవిందరాజులు
* శివరావు
* రంగరాజు
* కమలాకోట్నీస్
* సూర్యకాంతం

నటించిన

ప్రభాత్ స్టూడియోస్ వారి

సామ్రాట్ విక్రమార్క

(అను భట్టి విక్రమార్కుని కథ)

మాటలు, పాటలు: తాపీ ధర్మారావు నాయుడు

'NVKR' 'ఫిలిం ఆస్ట్రో రిలీజ్'

మహాశాంత చలన చిత్రము

గొంతు నొప్పి
తక్షణం పోయింది

ఆతని గొంతు నొప్పిగా నుండి, మంచుచుండెను, ఆతని గుండెలో బాధగా నుండెను. ఆతడేమి చెయ్యాలి? ఆతడు గొంతు మరియు గుండె విక్లకైన పెప్స్ సీసాకోసం మందుల వ్యాపారి వద్దకు వెళ్లాడు. ఆతడు ఆరుచియైన పెప్స్‌బిళ్లను భక్షిరించ నారంభించాడు. వివారణ అద్భుతం, త్వరలో ఆంధరి శమనకర ఆవిరులు క్రిములన్నిటినీ చంపి నొప్పంతను పోగొట్టినవి. గొంతు మరియు గుండె విక్లకైన పెప్స్ ఆతని గొంతు నొప్పిని ఒక్క రోజులో నివారించినవి.

పెప్స్

గొంతు మరియు గుండె విక్లలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులు.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

సోల్ ఏజంట్లు దాదా అండ్ కో.
86, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు—3.



హింద్ సైకిల్. ఆర్డరుతో రు. 40/— లున్ను తరువాత 10 నెలల వరకు నెలకు రు. 11/— లున్ను చెల్లించి ఒక హింద్ సైకిల్ కొనక్కోండి. సమీపమున గల రైల్వే స్టేషన్ పేరు తెలుపుతూ ఇంగ్లీషులో ఆర్డరు పంపండి.
MERCANTILE CO., 'C' Bombay-23.


## నోటీసు

1—4—58 లగాయితు 31—3—59 వరకు గుంతకల్లు రైల్వే ఆస్పత్రికి ఆహార పదార్థములు సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

దిగువ తెలిపిన ఆయిటములలో ఒక్కొక్క గ్రూపుకు టెండర్లు విడివిడిగా పంపవలెను.

గ్రూప్— 1 పాలు, వెన్న.
గ్రూప్— 2 మాంసాహార పదార్థములు.
గ్రూప్— 3 రొట్టె.
గ్రూప్— 4 ఇతర ఆహార పదార్థములు.
గ్రూప్— 5 వంటచెరకు, బొగ్గు.

గుంతకల్లు దక్షిణ రైల్వే డివిజనల్ పే మాస్టరుకుగానీ, గుంతకల్ స్టేషన్ మాస్టరుకు ధరావతు సొమ్ము క్రింద రు. 200/—లు చెల్లించి సదరు రశీదును జతపరుస్తూ ఆయిటమ్ ఒక్కొక్క గ్రూపుకు టెండరు ఫారములు పంపవలెను. సదరు సొమ్ము దిగువ పద్ధతులలో ఒక పద్ధతిలోనైనా చెల్లించవలెను. ధరావతు 18—2—58 సా. 4 గంటల లోపల కొనబడును.

గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకు నగదు చెల్లించవలెను.

2. గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకు మనియార్డరు ద్వారా చెల్లించవలెను.

ధరావతు సొమ్ము క్రింద చెక్కులు అంగీకరింపబడవు. అట్టి డిపాజిటుమీద వడ్డీ యివ్వబడదు.

టెండరు షరతులు గల టెండరు ఫారం కాపీలు, కావలసినసరుకుల పేర్లు, కంట్రాక్టు షరతులు వగైరా ఒక్కొక్క దానికి రు. 2/— చెల్లించి; గుంతకల్లు రైల్వే ఆస్పత్రి డివిజనల్ మెడికల్ ఆఫీసరు ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారములు 15—2—58 సా. 4 గం. వరకు అమ్మబడును. ఆ తేదీ తరువాత టెండరు ఫారములు అమ్మబడవు.

సీల్డు కవర్లమీద "గుంతకల్ రైల్వే ఆస్పత్రి ఆహార పదార్థముల సప్లయి నిమిత్తం టెండరు" అని సూపర్‌స్క్రయిబ్ చేసి, 24—2—58 సోమవారము సా. 4 గం. మించకుండా చేరునట్లు గుంతకల్లు రైల్వే ఆస్పత్రి డివిజనల్ మెడికల్ ఆఫీసరు ఆఫీసుకు పంపవలెను.

టెండర్లు 26—2—58 బుధవారం ఉ. 11 గం.కు గుంతకల్లు రైల్వే ఆస్పత్రి డివిజనల్ మెడికల్ ఆఫీసరు ఆఫీసులో తెరవబడును. టెండర్లు పెట్టినవారుగాని వారి ఏజంట్లుగాని ఆ సమయమున హాజరుకావచ్చును.

కే రఘువేంద్రరావు,
డివిజనల్ మెడికల్ ఆఫీసరు,
దక్షిణరైల్వే, గుంతకల్లు.
గుంతకల్ మెడికల్ బ్రాంచి, డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు, 3-2-58.

## ఉద్యోగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5—పబ్లిక్‌వర్క్సు శాఖలో అసిస్టెంట్ సెక్రటరి శ్రీ కె. ప్రసాద్‌కు జనవరి 16 వ తేదీనుంచి 60 రోజులవరకు సెలవు మంజూరు చేయబడింది.

కెనిమ్యూ బోర్డులో తాత్కాలికంగా అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్న శ్రీ ఎన్. ఎన్. కిర్మాణి పబ్లిక్‌వర్క్సు శాఖలో శ్రీ కె. ప్రసాద్‌స్థానే అసిస్టెంట్ సెక్రటరీగా నియమింపబడ్డారు.

విద్యాశాఖలో సూపరింటెండెంట్ శ్రీ కె. కేశవరావు తాత్కాలికంగా స్థానిక స్వపరిపాలన శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా నియమింపబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఇ. ఎల్. జనార్ధనరావు స్పెషల్ అసిస్టెంట్ సెక్రటరీగా నియమింపబడ్డారు.

సాంఘిక సంక్షేమ, కార్మికశాఖలో అసిస్టెంట్ సెక్రటరి శ్రీ వి. రామస్వామి కేరళ గవర్నర్‌కు ప్రయివేట్ సెక్రటరీగా మరొక సంవత్సరం పనిచేసే ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదించింది.

శ్రీ యం. ఏ. వెంకటరమణనాయుడు జనవరి 28 వ తేదీన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చెయిర్మన్ పదవిని స్వీకరించారు.

తెనాలి సబ్—డివిజన్‌లో ప్రొబేషనరీ అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ఎన్. శ్రీనివాసన్ కర్నూలు సబ్—డివిజన్‌కు బదిలీ చేయబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ సి. వి. ఎం. కృష్ణారావు డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు.

గుంటూరు జిల్లాలో శిక్షణ పొందుతున్న అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ సి. ఎన్. శాస్త్రి మార్చి 10 వ తేదీ నుంచి రెండు వారాలపాటు గుంటూరు జిల్లా ట్రెజరీ బాధ్యతలను నిర్వహిస్తారు.

ఇల్లందులో స్పెషల్ సోషల్ సర్వీస్ ఆఫీసర్ శ్రీ ఫాజునుద్దీన్ అహమ్మద్ కొత్తగూడెం డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేయబడిన తర్వాత 120 రోజుల పాటు సెలవు మంజూరు చేయబడింది.

డిప్యూటీ కలెక్టర్ శ్రీ జి. మహమ్మద్ నాశింకు జనవరి 25 వ తేదీ నుంచి ఒక నెల రోజులవరకు సెలవు పొడిగించబడింది. ఈయన సెలవు అనంతరం ఆదిలాబాద్ కలెక్టర్‌కు పర్సనల్ అసిస్టెంట్‌గా వుంటారు.

శ్రీ కె. భీమశంకరరావు గుంతకల్లులో రైల్వే పోలీస్ టెంపరరీ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు.

శ్రీ ఆర్. గోవిందరాజులు నాయుడు ఆదిలాబాద్‌లో టెంపరరీ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఆర్. బి. భూపాల్‌కు సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ ఎస్. ఏ. హక్ మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేటలో టెంపరరీ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు. శ్రీ పి. సూర్యారావు జగిత్యాలలో టెంపరరీ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు.

శ్రీ మీర్ లియాఖత్ అలీఖాన్ సెలవు అనంతరం వికారాబాద్‌లో డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు. శ్రీ ఇ. సంపత్‌రావు సెలవు అనంతరం హైదరాబాద్‌లో సి. ఐ. డి. క్రయిమ్ బ్రాంచి డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు.

ఆదోని మునిసిపల్ కమిషనర్ శ్రీ జి. మోహనరావు మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్‌గా బదిలీ చేయబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఇ. రామమూర్తి ఆదోని మునిసిపల్ కమిషనర్‌గా నియమింపబడ్డారు.

భీమవరం మునిసిపాలిటీ వాల్యుయేషన్ ఆఫీసర్ శ్రీ ఎన్. పేర్రాజు ఆ కార్యక్రమం పూర్తి కావడంతో చీరాల మునిసిపాలిటీ వాల్యుయేషన్ ఆఫీసర్‌గా బదిలీ చేయబడ్డారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 5—కలకత్తాలో ఫిబ్రవరి 8,9 తేదీలలో జరగనున్న అఖిల భారత ప్రాథమికోపాధ్యాయ సభలో పాల్గొనడానికిగాను, హైదరాబాదు టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డిగారి నాయకత్వాన తెలంగాణాలోని వివిధ జిల్లాలకు చెందిన 50 మందితో ఉపాధ్యాయ ప్రతినిధులవర్గం యిక్కడనుంచి బయలుదేరి వెళ్లింది.

(7 వ కాలం తరువాయి)

వాతావరణం, వాణిజ్యవార్తలు; 6–0 (ఆం. వా); 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–30 అరియక్కుడి రామానుజ అయ్యంగార్ (తిరుచ్చినుండి రిలే); 9–0 (ఆం. వా); 9–15 ఎస్. బాలచందర్: వీణ; 10–30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6–50 (ఠి); 7–0 (తె. వా); 7–15 రేడియోవార ప్రారంభోత్సవం — ఎన్. సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్; దాలిపర్తి పిచ్చిహరి: నాదస్వరం (విజయవాడనుండి రిలే); 8–0 (ఆం. హిం. వా); 8–30 అమరవాణి—సంస్కృత కార్యక్రమం (విజయవాడనుండి రిలే); 8–45 'రామున్న తరంలో' గోష్ఠి (విజయవాడనుండి రిలే); 9–45 నేటి వినోద కార్యక్రమం (ఉ); 10–15 సి హెచ్. భీమశంకరరావు: హిందూస్థానీ గాత్రసంగీతం; 11–0 కవిగోష్ఠి (హిం); 11–30 హిందూస్థానీ గానసభ (బొంబాయినుండి రిలే); మధ్యాహ్నం: 12–30 (ఠి); 1–45 (ఠ); 1–50 (తె. వా); 2–0 బాలవినోదం — పిల్లల విశేష కార్యక్రమం; 3–0 బంగారుపాప: తెలుగుటాకీ: రేడియో సంక్షిప్త చిత్రం (మద్రాసునుండి రిలే); 4–0 పిల్లల ఉత్సవము (ఉ); సాయంత్రం: 6–0 స్థానిక ప్రకటనలు; 6–05 ప్రాంతీయవార్తలు; 6–15 గ్రామసీమ – విజయవాడ వలె; 7–0 (తె. వా); 7–15 గ్రామసీమ-విజయవాడ వలె; 7–30 సుగమ సంగీత సభ (విజయవాడనుండి రిలే); 8–30ఢిల్లీనుండి రిలే: 8–45చేనేత జన్మస్థలములు: ప్రసంగం (ఆం); 8–55 విరామ సంగీతం; 9–0(ఆం.ఉ.వా); 9–30రసమయి—ఆంధ్ర చారిత్రక ప్రబంధములు—ప్రసంగం: పండితారాధ్యుల వీరేశలింగం (విజయవాడనుండి రిలే) 9–45 వి. అంకయ్య: గాత్రం, నోరి నాగభూషణం: వయొలిన్, అల్లూరి వెంకటేశ్వరరావు: మృదంగం, కె. ఎస్. వెంకటరమణ: ఘటం; 10–30 ప్రసార సమాప్తి.

## "ఆంధ్ర నలంద"లో హిందీబోధనకు స్థానం

### శ్రీ కొత్త రఘురామయ్యగారి సూచన

గుడివాడ, ఫిబ్రవరి 4—భారత రక్షణశాఖ ఉప మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు "ఆంధ్ర నలంద" వారు నిర్మింపనున్న "విజయధ్వజం"కు శంకుస్థాపన చేసే నిమిత్తం యిక్కడికి వచ్చారు. "ఆంధ్ర నలంద" అధ్యక్షులు డాక్టర్ అడ్డుమిల్లి నారాయణరావుగారు, శ్రీ కాకాని నరసింహారావుగారు, మరికొందరు ప్రముఖులు శ్రీ రఘురామయ్యగారికి స్వాగత మిచ్చారు. సభకు స్థానిక శాసనసభ్యులు శ్రీ అడ్డుమిల్లి వెంకటసుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించారు.

శ్రీ కాకానివారు పుష్పాంజలి సమర్పించారు. శ్రీ పెన్మత్స సత్యనారాయణరాజుగారు అభినందన పద్యం చదివారు. "నలంద" అధ్యక్షులు శ్రీ నారాయణరావుగారు శ్రీ రఘురామయ్యగారికి స్వాగతపత్రం సమర్పిస్తూ, యిప్పటికి అయిదెకరాల స్థలం ఆంధ్ర నలంద సేకరించుకున్నదని, ఈ సంస్థ ప్రజాదరణమీద ఆధారపడి వున్నదని, దాత లిచ్చే విరాళాలపైన ఆదాయపు పన్ను పడకుండా చెయ్యవలసిందని కోరారు.

"విజయధ్వజ" నిర్మాణార్థం రు. 1,116లు విరాళ మిచ్చిన శ్రీ ఎర్నేని హేమాద్రి గారికి కృతజ్ఞత తెలియపరచారు.

సభాధ్యక్షులు శ్రీ అడ్డుమిల్లి వెంకటసుబ్రహ్మణ్యంగారు ఇలా చెప్పారు:

"పూర్వమతం అధిక వ్యాప్తిలో వున్న కాలంలో బీహార్ రాష్ట్రంలో నలంద విశ్వవిద్యాలయం జగద్విఖ్యాతి గాంచినది. మన భారత ప్రభుత్వం కూడ ఆ నలంద పునరుద్ధరణకు సంకల్పించిన సంగతి పత్రికా ముఖమున చదువుచునే యున్నాము. దానిననుకరిస్తూ, సంస్కృతమును తిరిగి ఉద్ధరించడానికి ఆంధ్ర నలందవారు సంకల్పించడం సమంజసం. సుమారు 13, 14 నెలల్రకితం స్థాపింపబడిన ఆంధ్ర నలంద, ఒకప్రక్కన సంస్కృతాంధ్ర కళాశాలను స్థాపించడానికి అందరి విద్యార్థులకు ఉచిత భోజన వసతులు కల్పించడానికి మరొక వంక పురాతన గ్రంథసముద్ధరణకు గ్రంథార్ణవం నిర్మించడం, ఇంకొక ప్రక్క ఓరియంటల్ హైస్కూల్ స్థాపించడం 2½ ఎకరముల భూమి సముపార్జించి గంట స్తంభం నిర్మించడ నిజంగా అనన్య సామాన్యం.

"గుడివాడ దినదినాభివృద్ధి నొందుచున్న పట్టణములలో నొకటి. దీనికి ఒక టౌన్ హాలు క్లాక్ టవర్ అవసరమని నేనెన్నటి నుండియో తలంచు చుంటిని. నేటికి రెండును నెరవేరినవి. ఆ రెంటికిని కూడ శ్రీ కొత్త రఘురామయ్యగారు శంకుస్థాపన చేయుట ఎంతో సంతోషం. వారివలన ఈ సంస్థకు తప్పక సహాయం కలుగునని ఆశిస్తున్నాను."

'ఆంధ్ర నలంద' 'విజయధ్వజం'కు శంకుస్థాపన చేసిన పిమ్మట శ్రీ రఘురామయ్యగారు ఉపన్యసిస్తూ, వెనుకటి "నలంద" విశ్వవిద్యాలయం ఏవిధంగా విదేశాలలో గొప్ప పేరు గడించు కొన్నదో తెలియజేశారు. ప్రస్తుతం మన దేశ విద్యార్థులు ఉన్నత విద్యకై విదేశాలకు వెళ్లుతున్నట్లుగానే జపాన్, చైనా మున్నగు దేశాలనుంచి "నలంద"లో చదువుకొనుటకు విద్యార్థులు వచ్చేవారని అన్నారు. ఆంధ్ర నలంద కూడ తెలుగు, సంస్కృత ములతో పాటు, హిందీకి కూడ ప్రాముఖ్యమిస్తే ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడ వచ్చి విద్య నభ్యసించుటకు వీలు కాగలదని ఆయన సూచించారు.

శ్రీ యర్రోజు మాధవాచార్యుల గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

### ఖాదీ గ్రామోద్యోగ భవనానికి ట్రోఫీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—రిపబ్లిక్ దినోత్సవ ఊరేగింపు జరిగిన మార్గంలో ఇండియా గేటునుంచి ఎర్రకోట వరకు గల రాజమార్గంలో అత్యంత సుందరంగా అలంకరించబడిన దుకాణానికి ఇచ్చే ట్రోఫీని యీ ఖాదీ గ్రామోద్యోగభవనం గెలుచుకుంది.

ఆ మార్గంలో ఏ గృహమూ కూడా ప్రమాణాలకు తగినట్లు అలంకరించబడనందున ఆ రెండవ ట్రోఫీని చాందినీచౌక్‌లోని ఢిల్లీ హిందూస్థానీ వ్యాపార సంస్థకు యిస్తారు.

### శ్రీమతి నక్కా రంగనాయకమ్మగారి మృతి

గూడూరు, జనవరి 30—సుప్రసిద్ధ కాంగ్రెసు సేవకురాలు శ్రీమతి నక్కా రంగనాయకమ్మగారు గూడూరులో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు పరమపదించారు.

ఈమె గూడూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షురాలుగా కొంతకాలం పనిచేశారు. దాదాపు 25 సంవత్సరాలు కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమాలలో గొప్ప కృషి చేశారు. గూడూరులో ఖాదీ కేంద్రాన్ని స్థాపించారు. హిందీ ప్రచారంలో పాటుపడినారు. గూడూరు స్త్రీల గృహ పరిశ్రమల సహకార సంఘం, మహాత్మా ఆదివాసి హాస్టల్ భవనం స్థాపించారు.

జాతీయ విద్యా కుటీర భవనంలో శ్రీ ఇస్కా రామయ్య నాయుడుగారి అధ్యక్షత క్రింద వీర సంస్మరణ దినోత్సవం జరిగింది. శ్రీమతి నక్కా రంగనాయకమ్మగారి మృతికి సంతాప తీర్మానం చేశారు. అధ్యక్షులు శ్రీ రామయ్య నాయుడుగారు ఆమెను గురించి ప్రసంగించారు.

శ్రీమతి నక్కా రంగనాయకమ్మ గారి మరణానికి స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సంతాప తీర్మానం చేసింది. కౌన్సిల్ సాధారణ సమావేశానికి వైస్—చెయిర్మన్ శ్రీ సి. సి. సుబ్బయ్య గారు అధ్యక్షత వహించారు. రెండు నిముషాలు సభా కార్యక్రమం వాయిదా వేయబడింది. (మన విలేకరి)

జోధ్‌పూర్, ఫిబ్రవరి 5—మధ్యప్రదేశ్ రాజస్థాన్ సరిహద్దులోని ఒక బందిపోటు దొంగల ముఠా పోలీసు యూనిఫారాలు ధరించి ఆధునిక ఆయుధాలతో యిక్కడకు చేరువగావున్న హరోతీ గ్రామంపై దాడిజరిపి 2,50,000 రూపాయలువిలువగల నగదు, నగలు దోచుకొనిపోయారు.

ఇండియా ప్రభుత్వఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ డి.పి.కర్మార్కర్ కర్నూలు మెడికల్ కాలేజీకి వెళ్ళినప్పుడు, అక్కడ ఒక మైక్రాస్కోప్‌గుండా చూస్తున్న దృశ్యం. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ సి. వెంకటరామయ్యగారు మందహాసం చేస్తూ ఏదో చెబుతున్నారు

## మూర్తీభవించిన త్యాగశక్తి

### శ్రీ సాంబమూర్తిగారి దేశసేవకు చెన్నపురి ఆంధ్రమహాసభలో ప్రముఖుల జోహార్లు

మద్రాసు, ఫిబ్రవరి 7—మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపం ప్రకటించడానికి చెన్నపురి ఆంధ్ర మహాసభ యాజమాన్యాన నిన్న సాయంకాలం యిక్కడ జరిగిన సభలో శ్రీ సాంబమూర్తిగారు స్వాతంత్ర్య సమరంలో చేసిన అశేష త్యాగాలను, సేవలను కీర్తిస్తూ పలువురు ప్రముఖులు జోహారు లర్పించారు.

ఈ సభకు మద్రాసు అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ యు. కృష్ణారావుగారు అధ్యక్షత వహించారు.

డాక్టర్ కృష్ణారావుగారు తన ప్రసంగంలో శ్రీ సాంబమూర్తిగారి త్యాగాలను ప్రస్తుతిస్తూ ఇలా అన్నారు:—

"మహాత్మా గాంధీ ఉత్తమ అనుచరులలో శ్రీ సాంబమూర్తిగారు ఒకరు. స్వాతంత్ర్యోద్యమానికి ఆయన సర్వదా ఆవేశశక్తి స్వరూపుడు."

1919 నాటినుంచి దేశ రాజకీయాలలో శ్రీ సాంబమూర్తిగారు నిర్వహించిన ప్రముఖపాత్ర గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు:—

"శ్రీ సాంబమూర్తిగారు నిర్భయస్వాతంత్ర్య యోధుడు. ఆయన మహాచైతన్య విలసితుడు. స్వాతంత్ర్య సమరం కొనసాగిన రోజులలో ఆయన యువకులకు మహోత్తేజ స్వరూపుడు.

"శాసన సభా వ్యవహారం నిర్వహణలో ఆయనను ఎల్లప్పుడూ మేము గురువుగా భావిస్తున్నాము. మద్రాసు అసెంబ్లీ స్పీకర్‌గా ఆయన చేసిన కొన్ని నిర్ణయాలు నాకు ఈ నాటికీ కూడా అనుసరణీయములు. ఆ రోజులలో సెంట్రల్ అసెంబ్లీకి శ్రీ విఠలభాయి పటేల్ ఎటువంటి వారో మద్రాసు అసెంబ్లీకి శ్రీ సాంబమూర్తిగారు అట్టివారు.

"స్వాతంత్ర్య జ్యోతిని జాజ్వల్యమానం చేసిన వారిలో శ్రీ సాంబమూర్తిగారు ఒకరు. ఆరంభ దశలో ఆంధ్రోద్యమ నిర్మాతలలో ఆయన ఒకరు. రాజకీయ, శాసన నిర్మాణ, సాంఘిక సేవా రంగాలలో ఆయన కృషి గణనీయం. ఆయన గొప్ప వ్యక్తి."

శ్రీ జి. హరిసర్వోత్తమ రావుగారు శ్రీ సాంబమూర్తిగారి ధైర్య సాహసాలను గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:—

"దేశ సేవకు జీవితాలను అంకితం చేయడానికి యువకులకు శ్రీ సాంబమూర్తిగారు గొప్ప ఉత్సాహాన్ని కలిగించేవారు. శ్రీ సాంబమూర్తిగారు తన జీవితారంభంలో విశృంఖలంగా గడిపేవారు. ఆయన తర్వాత తన జీవిత సర్వస్వాన్ని దేశానికి అంకితం చేసి నిరాడంబర జీవితాన్ని గడపడం ఆశ్చర్య కరం."

చెన్నపురి ఆంధ్ర మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. రామారావు గుప్తగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"దేశ నాయకాగ్రేసరులలో శ్రీ సాంబమూర్తిగారు ఒకరు. మద్రాసు నగరంలోని ఆంధ్రుల న్యాయమైన హక్కులకోసం ఆయన ఎల్లప్పుడూపోరాడేవారు. మద్రాసులో పెక్కు ఆంధ్రసంస్థలను స్థాపించడానికి ఆయన ప్రధాన కారకులు."

"ఆంధ్రప్రభ" అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ ఎన్. వి. శేషయ్యగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"శ్రీ బులుసు సాంబమూర్తిగారివంటి మహావ్యక్తి తన జీవితకాలంలో చివరదశలో అనేక కష్టాలు అనుభవించడం, తగిన గౌరవ సత్కారాలను పొందలేకపోవడం దురదృష్టం. చెన్నపురి ఆంధ్రమహాసభకు ఆయన చిరస్మరణీయుడు."

శ్రీ డి. ఎస్. శాస్త్రి, శ్రీ బి. ఎస్. శర్మ, లెఫ్టినెంట్ కర్నల్ శాస్త్రిగార్లు కూడా శ్రీ సాంబమూర్తిగారి గుణగణాలను కీర్తిస్తూ జోహారు లర్పించారు.

ప్రారంభంలో సభ ఉపాధ్యక్షులలో మరొకరైన శ్రీ వి. వెంకటశేషయ్యగారు సభికులకు స్వాగతం చెప్పారు.

దేశానికి, రాష్ట్రానికి, సభకు శ్రీ బులుసు సాంబమూర్తిగారు చేసిన అమూల్యమైన సేవలను ప్రస్తుతించి, ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ, సభాధ్యక్షుడు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ్యులు అందరు రెండు నిమిషాలసేపు లేచి నిల్చొని మౌనం వహించడం ద్వారా ఆమోదించారు.

### రంగూన్ ఆంధ్రుల జోహార్లు

శ్రీ సాంబమూర్తిగారి మృతికి రంగూన్ ఆంధ్రులు తమ సంతాపాన్ని తెలియజేస్తూ ఇలా తంతి పంపారు:—

"మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణవార్త విని రంగూన్ ఆంధ్రులు మిక్కిలి దుఃఖించారు. స్వాతంత్ర్య సమరంలో దేశానికి

### త్యాగోత్సాహాలు మూర్తీభవించిన వ్యక్తి

#### శ్రీ సాంబమూర్తిగారికి శ్రీ ఢేబర్ జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—శ్రీ బులుసు సాంబమూర్తిగారి కాలధర్మానికి సంతాపం తెలుపుతూ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నేడొక ప్రకటన చేశారు.

"శ్రీ సాంబమూర్తిగారు మరణించిన వార్తవిని శోకసంతప్తుణ్ణయాను. ఆయన ఎంతో అనారోగ్యంతో బాధపడుతున్నా, ఎన్నికల సభకు రావడం నాకు బాగా జ్ఞాపకం వుంది. ఆయన నిత్యనూతనోత్సాహానికి అదే తార్కాణం. ఆయనది స్వచ్ఛందంగా దారిద్ర్యాన్ని కోరుకున్న త్యాగమయ జీవితం; దేశానికి సర్వస్వమూ ధారపోసిన, అంకితం చేసిన జీవితం. భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన చూపిన వుత్సాహం, చిత్తశుద్ధి, స్పీకర్‌గా ఆయన ప్రజాస్వామ్య యంత్రాంగాన్ని నడపిన కౌశలం శాశ్వతంగా మనకు జ్ఞాపకముంటాయి. తమ మహానాయకుని కోల్పోయిన ఆంధ్ర ప్రజలకు, ఆయన కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి."

జీవిత సర్వస్వాన్ని త్యాగంచేసిన ఆంధ్రమాత గొప్ప పుత్రులలో ఆయన ఒకరు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మేము ప్రార్థిస్తున్నాము.

ఈ ప్రకటన ద్వారా మేము ఆయన కుటుంబానికి హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము."

#### కర్నూలు పట్టణ కాంగ్రెస్ కమిటీ సానుభూతి

కర్నూలు, ఫిబ్రవరి 4—కర్నూలుపట్టణ కాంగ్రెస్ కమిటీ నేటి సాయంకాలం 5 గంటలకు శ్రీ పి. రామయ్యగారి అధ్యక్షతను సమావేశమైంది.

సమావేశంలో శ్రీ బులుసు సాంబమూర్తిగారికి జోహారు లర్పిస్తూ, ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

సమావేశంలో శ్రీయుతులు యం. రామకృష్ణారెడ్డి, వి. గిడ్డయ్య, సి. యం. రామయ్య, కె. రంగయ్య, శ్రీమతి రామానుజమ్మ, శ్రీ జి. సత్యనారాయణరావుగార్లు ప్రసంగించిన వారిలో కలరు.

సమావేశం జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరిగింది.

తీర్మాన పాఠ మిది:—

"భారతదేశ స్వాతంత్ర్యం కొరకు తమ సర్వస్వమర్పించిన త్యాగమూర్తి శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణమునకు ఈ సభవారు చింతించుచూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థించుచూ, వారి కుటుంబం వారికి యీ సంఘంవారు సానుభూతి తెలియజేస్తున్నది."

#### శ్రీ కాశేశ్వరరావుగారి రేడియో ప్రసంగం

హైదరాబాద్, ఫిబ్రవరి 6—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు ఈ నెల 7 వ తేదీ శుక్రవారం రాత్రి 9–50 గంటలకు ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్ కేంద్రం నుంచి శ్రీ బులుసు సాంబమూర్తిగారికి జోహార్లర్పిస్తూ ప్రసంగిస్తారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—నూలు వస్త్రాల రంగు చిరకాలం ఉంటుందో లేదో తెలుసుకునేందుకు, వాటి గాఢతను నిర్ణయించేందుకు భారత ప్రమాణీకరణ సంస్థ ఆరు తాత్కాలిక ప్రమాణాలను రూపొందించి ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ప్రకటించింది. వీటిని గురించి తమ అభిప్రాయాలు తెలుపగోరేవారు 1958 ఏప్రెల్ 8 వ తేదీలోగా ఈ క్రింది చిరునామాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి. "భారత ప్రమాణీకరణ సంస్థ, మనక్ భవనం, 9, మధురా రోడ్డు, న్యూఢిల్లీ."

## "ప్రజలు శ్రద్ధ వహిస్తే మన సమస్యలు త్వరలో తీరగలవు"

### సత్తెనపల్లి సభలో సత్యనారాయణరాజుగారి ప్రబోధం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3—అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు, స్థానిక సంస్థల మంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డిగారు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు, శ్రీ మంతెన వెంకట్రాజుగారు ఈ రోజు ఉదయం గుంటూరునుంచి యిచ్చటికి వచ్చారు. వారిని చూడడానికి తాలూకా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అనేకమంది వచ్చారు.

స్థానిక పెద్దలు, వివిధ వాద్య సమ్మేళనం నాయకులకు ఎదురేగి స్వాగత మిచ్చి కారులో పూరేగించారు.

శ్రీ మంతెన వెంకట్రాజుగారిని అశ్వంపై లనుఎక్కి పూరేగించారు. మార్గమధ్యంలోకాంగ్రెస్ కార్యాలయానికి ప్రారంభోత్సవం శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు, పంచాయతీ బోర్డు గ్రంథాలయ నూతన భవన ప్రారంభోత్సవం మంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డిగారు జేశారు.

శ్రీ పొట్టి శ్రీరాములు పార్కులో నూతనంగా ఏర్పాటు జేయబడిన 'బాలవినోదకు' శ్రీ మంతెన వెంకట్రాజుగారు ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీబోర్డు వారిచే పార్కులో నిర్మింపబోవు రేడియో నిలయానికి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు శంకుస్థాపన చేశారు. శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారు పార్కులో జాతీయ జండా ప్రతిష్ఠించారు.

పార్కు ఆవరణలో సభ ఏర్పాటు చెయ్యబడింది. గుంటూరు మార్కెట్ కమిటీ చెయిర్మన్ శ్రీ ఆరె వీరారెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. నాయకులకు సన్మాన, స్వాగత, వినతి పత్రాలు వివిధ సంస్థల వారిచే సమర్పింపబడినవి. శ్రీ మంతెన వెంకట్రాజుగారికి ప్రత్యేక పౌరసన్మానం జరిపి నూతన వస్త్రములు, సువర్ణాంగుళీయం బహూకరింపబడినవి.

తమకుచేసిన గౌరవానికి కృతజ్ఞత తెలియజేస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ వెంకట్రాజు, శ్రీ రామచంద్రారెడ్డిగార్లు ప్రసంగించారు.

శ్రీ సత్యనారాయణరాజుగారు తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:

"మీ అందరి ఆదరాభిమానాలతోను, ఆశీర్వాదబలంతోను అతి సామాన్యుడైన నేను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిని కాగలిగాను. పదవి స్వీకరించిన వెంటనే ఆంధ్రప్రదేశ్ పర్యటన ప్రారంభించాను. పదవిలో ఉన్నా, సామాన్య పౌరుడుగా ఉన్నా మన ధ్యేయమొక్కటే దేశ పురోభివృద్ధి, సోషలిస్టు వ్యవస్థ మరువరానివిగావు. పండిట్ జవహర్‌లాల్ నాయకత్వాన భారత దేశ పురోభివృద్ధి. శ్రీ సంజీవరెడ్డిగారి సారథ్యంతో జరుగగలదనడానికి సందేహంలేదు. ప్రజలందరి సహకారంతో నిర్విరామంగా దేశపురోభివృద్ధికి పాటుపడగలరని మనవి జేస్తున్నాను."

మంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డిగారు ఇలా నుడివారు:

"మన కోర్కెలు ఎంతో పెద్దవి. ఆర్థికంగా చాలా వెనుకబడి వున్నాము. కాస్త ఓపికపట్టి మీరందరు ప్రభుత్వంతో సహకరిస్తే అందరి కోర్కెలు అనతికాలంలోనే తీరగలవనడానికి సందేహంలేదు. మీ రందరూ కాంగ్రెస్ కమిటీలలో, ప్రభుత్వంతో సహకరించి దేశం పురోభివృద్ధికి తోడ్పడవలెనని కోరుచున్నాను. ఈనాడు మీ రిచ్చిన సన్మానమునకు కృతజ్ఞుడను."

శ్రీ మంతెన వెంకట్రాజుగారు సత్తెనపల్లి పౌరులు తన కిచ్చిన అఖండ సన్మానమునకు కృతజ్ఞత తెలియజేస్తూ కాంగ్రెస్ సంస్థలో ఒక సామాన్య సేవకుడుగా ఉన్న కారణంగానే నాకీ గౌరవం లభించినట్లుగా భావించుచున్నానన్నారు. దేశ ప్రజలందరు కాంగ్రెస్ సంస్థ అనుచరులై నాయకుల అడుగు జాడలలో నడచి, దేశ పురోభివృద్ధికి తోడ్పడవలెనని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు ఇలా నుడివారు:

"ఒకప్పుడు ఆంధ్ర,తెలంగాణ అన్నవి వేర్వేరు. ఈనాడు ఏకము కాగలిగాము. తెలంగాణాకంటె ఆంధ్రదేశం అన్నివిధాల ముందడుగు వేసింది గాని ఒక్క భూసంస్కరణ విషయంలో వెనుకబడిపోయినది. ఈనాడు మన నాయకులు సంజీవరెడ్డి, సత్యనారాయణరాజు గార్లు మొదలగువారి సారథ్యం క్రింద అనతికాలంలో మనదేశం అభివృద్ధిని సాధించగలదు. వారికి మనందరి సహకారం అత్యంతావసరం."

సభా ప్రారంభంలో నాయకులను పరిచయం జేస్తూ శ్రీ వీరారెడ్డిగారు మాట్లాడారు.

పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఆరె వీరారెడ్డిగారి కృతజ్ఞతాభివందనాలతో సభ ముగింపబడింది.

వచ్చిన అతిథు లందరికి పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ అన్నం వెంకటనారాయణ గుప్తగారు విందు జేశారు.

నాయకులు శ్రీ సాధువమ్మ సేవాసదనం దర్శించిన అనంతరం తిరిగి గుంటూరు వెళ్లారు.

కయిరో, ఫిబ్రవరి 6—విషం కలిసిన రొట్టెలను గత మంగళవారంనాడు తినడం ఫలితంగా 27 మంది మరణించారని, 233 మంది ఆసుపత్రిలో వున్నారని ఈజిప్షియన్ పత్రికలు నేడు ప్రకటించాయి.

## రేడియో

(ఫిబ్రవరి 9, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం; 6–30 శుభోదయం; 6–35 ప్రసార విశేషాలు; 6–40 (న్యూ. ఠి); 7–0 (తె. వా); 7–15 రేడియోవార ప్రారంభోత్సవం—దాలిపర్తి పిచ్చిహరి: నాదస్వరం; 8–0 (ఆం. హిం. వా); 8–30 అమరవాణి – సంస్కృత కార్యక్రమం; 8–45 'రామున్న తరంలో' గోష్ఠి; మధ్యాహ్నం: 12–30 (న్యూ. ఠి); 1–0 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (మద్రాసునుండి రిలే); 1–30 (న్యూ. ఠి); 1–40 (హిం. తె. వా); 2–0 బాలవినోదం—పిల్లలవిశేష కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే);3–0 బంగారుపాప: తెలుగుటాకీ,రేడియో సంక్షిప్త చిత్రం (మద్రాసునుండి రిలే); సాయంత్రం: 5–30 (న్యూ. ఠి); 6–0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం — భీమ్మని శతకల్పము: హరికథా కాలక్షేపం— ఆ మ్ముల విశ్వనాథభాగవతర్; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం – రాజశేఖరచరిత్ర (మొదటిభాగం): కే. కే. కందుకూరి వీరేశలింగం పంతులు నవలకు రేడియో అనుసరణ 'అమరేంద్ర'; 7–30 సుగమ సంగీత సభ: మల్లాది అన్నపూర్ణ, వి. లక్ష్మి, ఎన్. గోపాలరత్నం, ఎమ్. వి. రమణమూర్తి, ఎమ్. బాలమురళీకృష్ణ, పి. బి. శ్రీనివాసన్; ఎమ్. ఎస్. రామారావు; 8–30 (ఢిల్లీనుండి రిలే); 8–45 (ఠి); 9–0 (ఆం. వా); 9–15 (న్యూ. ఠి); 9–30 రసమయి-ఆంధ్రచారిత్రక ప్రబంధములు — ప్రసంగం: పండితారాధ్యుల వీరేశలింగం; 9–45 వీణాత్రయం: వాసా కృష్ణమూర్తి, అయ్యగారి సోమేశ్వరరావు, రామవరపు సుబ్బారావు, కె. హనుమంతరావు: మృదంగం; 11–0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6–50 స్వాగతం; 7–10 విరామ సంగీతం; 7–30 ఎన్. రాధాకృష్ణనాయుడు: క్లారినెట్; మధ్యాహ్నం; 1–0 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 1–30 (ఠి); 1–40 (హిం. వా); 1–50 (ఠి); 2–10 ఆకాశవాణి రికార్డులు; 2–30 (న్యూ. ఠి); 3–0 బంగారుపాప: తెలుగుటాకీ—రేడియో సంక్షిప్త చిత్రం; సాయంత్రం: 5–30 (న్యూ. ఠి); 6–15 పరూర్ సుందరం అయ్యర్, ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ యుగళం,ఎస్. వి. ఎస్. నారాయణన్: మృదంగం; 7–30 సుగమ సంగీత సభ (విజయవాడనుండి రిలే); 8–30 ఢిల్లీనుండి రిలే; 8–45 (న్యూ. ఠి); 9–30 (ఠి); 10–30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7–0 (తె. వా); 8–0 (ఆం. వా); 8–30 'అమరవాణి' సంస్కృత కార్యక్రమం (విజయవాడనుండి రిలే); మధ్యాహ్నం: 1–30 (ఆం. వా); 1–40 (ఠి); 1–50 (తె. వా); 2–0 బాలవినోదం—పిల్లల విశేష కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే); సాయంత్రం: 5–30 (ఠి); 5–50 స్థానిక ప్రకటనలు,

(మిగతా 2 వ కాలంలో)


మూత్రాశయపు నొప్పి దేహదార్ఢ్యతను తగ్గించును

సిస్టైటిస్, సైలైటిస్ వంటి సాధారణ మూత్రపిండముల రుగ్మతలే 35 సం॥ వయస్సు దాటిన స్త్రీ, పురుషుల శక్తిని, ఆరోగ్యమును కోల్పోవుదురు. ఇట్టి మూత్ర పిండముల వ్యాధి అపాయించినప్పుడు వెన్నుపోటు, కీళ్లు, కండరములలోని నొప్పి, తరచు నొప్పి, మంట, దురదతో మూత్రము వెడలుట, రాత్రిగావి పగలుగాని తరచు మూత్ర విసర్జన, కాళ్లు బొప్పలుండి తుదకు వీర్యకోశమునకు, శక్తి హీనతను కలిగించును, తరచు దలి, జ్వర లక్షణములు కనుపించును. ఇట్టి మూత్ర పిండ వ్యాధులకు ఎదుర్కొనుటకు మరియు మూత్ర పిండములను శుభ్రపరచుటకు 30 సం॥ నుండి లక్షలాది జనులు దీనిని ఉపయోగించుచున్నారు. యీ రోజే మందుల షాపునుండి సిస్టెక్స్ (CYSTEX) తెచ్చుకొనండి. అది ఎంత త్వరగా గుణమిచ్చునో మీకే తెలియును.



పాదముల గజ్జి
3 రోజులో నయమగును

మీకు వేరియె తిరించేంతగా మీ పాదములకు గజ్జి, తీట, మంట అధికంగా వున్నదా? చర్మము పగిలి, పొట్టులేచి, నెత్తురు కారుతుంటుందా? ఈ చర్మ వ్యాధులకు నిజమైన కారణము సామాన్యంగా పిలవబడే అత్లెట్ పాదాలు, సింగపూరుగజ్జి, ధోబిగజ్జి మున్నగువాటిని పవంచమంతటా వ్యాపింపజేయు ఒక విధమైన క్రిమిజాతి. ఆ క్రిములను సంహరించినగాని యీ బాధలు తొలగవు. నూత్నంగా కనిపెట్టబడిన నిక్‌సోడెర్మ్ (NIXODERM) అనే మందు 7 నిమిషములలో గజ్జిని ఆపును. 24 గంటలలో క్రిములను చంపును. 3 రోజులలో తిరిగి చర్మమును మామూలుగా బాగుపరచును, నిక్‌సోడెర్మ్ (NIXODERM) అమోఘంగా పనిచేయును. పాదములమీద గజ్జి నేకాక అది శరీరంమీది మొండిరకం ఎగ్జిమా, మొటిమలు, అక్కి, బొబ్బలు, తామర మున్నగువాటినికూడా కుదుర్చును. లేనిచో ఖాళీ అట్టపెట్టె పంపిన యెడల డబ్బు వాపసు చేయబడును. నేడు మీ కెమిస్టునుండి నిక్‌సోడెర్మ్ (NIXODERM) కొనండి అది పనిచేయనిచో ఖాళీ ప్యాకేజి పంపి నమీ సొమ్ము వాపసు చేయబడును.
Nixoderm
నిక్‌సోడెర్మ్
చర్మ వ్యాధులకు.



కావలెను

కడప జిల్లా టి. సుండుపల్లిలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.
సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.



అన్ని విధములైన కండరముల నొప్పులకు
హక్స్‌లీ వింటోజెనో వాడండి
అది నడుము నొప్పి, తుంటి నొప్పి, వాతరోగము, నాడీ వ్యాధి, రొమ్ము పడిశము వగైరాలను వెంటనే కుదుర్చును.

అన్ని స్టోరులలోను, కెమిస్టుల వద్దను దొరకును. స్టాకిస్టులు:
దాదా అండ్ కో.,
నైనియప్పనాయక్ వీధి, మద్రాసు.
బిడిల్ సాయర్ అండ్ కో.,
(ఇండియా) ప్రైవేట్ లి.,
నం. 20, అంగప్పనాయక్ వీధి,
మద్రాసు.




షీట్ మెటల్ మెషినరీలో
మీకు కావలసిన సామానులను మేము సప్లయి చేయగలము
భారీగా స్టాకులు సిద్ధంగా వున్నవి

నాణెమునకు
ఎం అండ్ ఎస్ మెషిన్లనే
కోరండి
ఆంధ్ర ఏజంటు.
టాటాప్రభా అండ్ కో.,
విజయవాడ-2.
మనెక్‌లాల్ & సన్స్, ఖార్‌ఖాయ్ మొహల్లా, బొంబాయి-4.



పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్) లిమిటెడ్.
మదరాసు-17.

## సంగ్రహ ప్రకటనలు

### వేలం నోటీసు

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట పంచాయతీ ఏరియాలోయుండు (1) బస్‌స్టాండు, (2) బస్‌స్టాండు కాఫీ అండ్ భోజన హోటలు, (3) బస్‌స్టాండు బీడీ, కిళ్లీ స్టాలు, (4) చేపల మార్కెట్టు. (5) కూరగాయల మార్కెటు, (6) బండ్ల దొడ్డి 1958—59 సం. నకు 21—2—58 వ తేదీ మ. 1 గం. ల నుండి పంచాయతీ ఆఫీసు వద్ద ఈ క్రింద సంతకం చేయబడినవారిచే వేలం వేయబడును. పాడదలచిన వారు పూర్తి వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

కె. సైదయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సూళ్ళూరుపేట పంచాయతీ, సూళ్ళూరుపేట.

తూర్పు గోదావరి జిల్లా బోర్డు వారి యాజమాన్యంలోనున్న, రామచంద్రపురం తాలూకా హసంబాద గ్రామంలో వుండుకున్న బోర్డు ప్రాథమిక పాఠశాల భవనమున్నూ, సదరు పాఠశాల ఖాళీ స్థలమున్నూ 19—2—58 తేదీని హసంబాద గ్రామంలో విక్రయించుట బహిరంగ వేలము వేయబడును.

(సం) ఎ. వెంకటస్వామి, ఫర్ స్పెషల్ ఆఫీసర్, తూర్పు గోదావరి జిల్లాబోర్డు ఆఫీసు, కాకినాడ, 3—2—58.

### టెండరు నోటీసు

కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసుకున్ను, బోర్డు అధికారం క్రిందనున్న కార్యాలయముల వుపయోగమునకున్ను 1958—59 సం. నకు కావలసిన (1) స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు, (2) ముద్రణ పనులు చేయుటకు, కృష్ణాజిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్ వారికి అడ్రసుచేయబడి, సీలు చేయబడిన టెండర్లు అందుకు నిర్ణయింపబడిన ఫారములో 24—2—1958 సా. 4 గం. ల వరకు కృష్ణా జిల్లాబోర్డు ఆఫీసులో తీసికొనబడును. టెండరు షరతులు ఇతర వివరములు టెండరు ఫారములో సప్లయి చేయబడును. టెండరు ఫారము ఒక్కొక్కటి రు. 3/—ల ఖరీదు. సదరు సొమ్ము మనియార్డరు చేసిగాని, స్వయముగా చెల్లించిగాని టెండరు ఫారమును పొంద వచ్చును.

(సం) వి. ఎ. ఆదినారాయణరెడ్డి, ఫర్ స్పెషల్ ఆఫీసర్, డిస్ట్రిక్టు బోర్డు కృష్ణా, కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసు, చిలకలపూడి.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా కడపజిల్లా బద్వేలు పంచాయతీ వారి మార్కెట్ స్లాటర్ హవుసు మరియు బండ్ల మెట్టులలో 1958—59 సం. నకు ఫీజు వసూలు చేసికొను హక్కు ఫిబ్రవరి 28 వ తేది శుక్రవారం సా. 3 గంటలకు వేలము వేయబడును. డిపాజిట్టు వేలము వివరములు ఆఫీసు నుండి తెలిసికొనవలయును. మరియు అదే దినమున రెండు గంటలకు సీల్డు వేసిన కవరులలో పై సంవత్సరమునకే క్రింద తెల్పినవానిని సప్లయి చేయుటకు టెండర్లు పంచాయతీ స్పెషల్ ఆఫీసరు వారిచే తీసికొనబడి అదే దినము 2—30 గంటలకు తెరువబడును.

| పని వివరము | కట్టవలసిన డిపాజిట్టు |
|---|---|
| స్టేషనరీ సామానులు | రు. 30/— |
| లైటింగు సామానులు | రు. 30/— |
| కిరసనాయిలు | రు. 30/— |
| పెట్రోమాక్సులైట్లు వెలిగించుట | రు. 30/— |
| మైలబండికి దున్నపోతు, మనిషి. | రు. 30/— |
| కసువుబండ్లు 2 (1) వంపెద్దు బండి (2) రెండెద్దుల బండి గిత్తలతో | రు. 50/— |

(సం) పి. నరసింహులు, బి. ఏ., స్పెషల్ ఆఫీసరు, బద్వేలు.

### ప్రకటన

ఉద్యోగం లేకపోతే పరిశ్రమలు ప్రారంభించండి. 100 జపనీస్ చిన్న రకం కుటీర పరిశ్రమల పుస్తకం చదవండి. రు. 8/—
**K. Manubhai & Co., Anand (Kd.)**

1958—59 సం. నకు చిలకలూరిపేట పంచాయతీకి సంబంధించిన (1) కూరగాయల మార్కెటు (2) బస్‌స్టాండు (3) లారీ స్టాండు (4) కార్టు స్టాండు (5) స్లాటర్ హౌస్ మరియు మాంసపు మార్కెట్టులలో రుసుములు వసూలుచేసుకొనే హక్కు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని 20—2—58 సా. 3 గం. లకున్నూ, తరువాత రోజులలోను బహిరంగముగా పంచాయతీ ఆఫీసు వద్ద వేలం వేయబడును. మరియు ఈ దిగువ వాటికి 24—2—58 సా. 4 గం. ల వరకు టెండర్లు తీసుకొని 4—30 గం. లకు తెరువబడును. వేలంపాట షరతులు, టెండరు షరతులు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

(1) చెత్త, మురికినీరు, పాకీ, బండ్లు లాగుటకు ఎద్దులు లేక దున్నలు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 30/—
(2) బస్‌స్టాండునందున్న చలివేంద్రకు మంచి నీళ్లు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 10/—
(3) వీధి దీపములకు తెల్ల కిర్సనాయిలు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 20/—
(4) వీధి దీపములకు అగ్గిపెట్టెలు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 5/—
(5) స్టేషనరీ మరియు లైటింగ్ ఆర్టికల్స్ సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 20/—
(6) పబ్లిక్ హెల్త్ కన్సర్‌వెన్సీ సామానులు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 10/—
(7) పంచాయతీ రోడ్లపై నీళ్లు చల్లుట. డిపాజిట్టు రు. 20/—

(సం) కె. కన్నారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పంచాయతీ ఆఫీసు, చిలకలూరిపేట.

## కుటీర పరిశ్రమల సహకార సంఘాలకు అప్పుల మంజూరు

### నల్లగొండలో మంత్రి శ్రీ భగవంతరావుగారిచే

నల్లగొండ, ఫిబ్రవరి 2—లఘు పరిశ్రమల మంత్రి శ్రీ అసగాని భగవంతరావుగారు నల్లగొండలో గల చర్మ పారిశ్రామిక సహకారసంఘం, వడ్రంగి పారిశ్రామిక సహకార సంఘాలను ఇటీవల సందర్శించారు.

ఈ సందర్భంలో వాణిజ్య పరిశ్రమల శాఖ కార్యాలయ ఆవరణలో జిల్లాలోని చేనేత, వడ్రంగి, కంచరి, చర్మకార, కుట్టు మొదలగు అన్ని పరిశ్రమల సహకార సంఘాల ఆధ్యక్ష, కార్యదర్శుల, ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

శ్రీ మసురం నర్సయ్య (కేంద్ర చేనేత సహకార సంఘ ప్రాంతీయ అధికారి) మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

శ్రీ కొండా లక్ష్మణ్ (డిప్యూటీ స్పీకర్) సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ జి. జయచంద్రుడుగారు (వాణిజ్యపరిశ్రమలశాఖఅసిస్టెంట్ డైరెక్టర్) జిల్లాలోని వివిధ పారిశ్రామిక సహకార సంఘాల కార్యకలాపాలను తెలియజేశారు. ఈ జిల్లాలో ఆముదం తయారుచేసే పెద్ద పరిశ్రమకు, గ్రామ కుటీర పరిశ్రమల అభివృద్ధికి రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంచి అవకాశాలు ఉన్నవన్నారు.

తర్వాత సభాధ్యక్షులగు శ్రీ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ, "దేశంలోని కుటీర, గ్రామ పరిశ్రమలు అభివృద్ధి కావాలంటే కళ, కళాకారుడు గ్రామస్థుల శక్తిని సంఘటితపరచాలన్నారు. అది సహకార సంఘాల వల్ల తగిన ఆర్థిక పుష్టి కలిగి రాణిస్తుంది. దీనికి దేశంలోని సంఘ సేవా శీలురగు కార్యకర్తలు నడుము కట్టినపుడే దేశంలోని దారిద్ర్యం తొలగిపోతుంది. ఇపుడు కార్యకర్తలు, నాయకులంతా రాజకీయ విభేదాలలో మునిగి ఆర్థిక రంగంలో పనిచేసే వారిపై విమర్శలు చేస్తూ వుంటారు. నిర్మాణ కార్యకర్తలకు ఆటంకాలు కలిగిస్తున్నారు. ఇది చాల తప్పు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త త్యాగం చేయాలి. ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ద్వారా మన పరిశ్రమల అభివృద్ధికై కేటాయించిన ధనం యెంతయో మనం ఖర్చు పెట్టలేక పోతున్నాము. ఇపుడు ఈ జిల్లాలో ఈ పరిశ్రమల శాఖ యేర్పడినది. కావున మీరంతా సహకరిస్తే సాధ్యమైనంతత్వరలో ఈ అభివృద్ధి సాధ్యమవుతుంది" అన్నారు.

మంత్రి శ్రీ భగవంతరావు మాట్లాడుతూ, "మీరంతా కలిసి ఈ దేశ దారిద్ర్య నిర్మూలన కార్యక్రమంలో నా కొక పని అప్పగించారు. మనమందరం సహకరించి దారిద్ర్యాన్ని పారద్రోలవలసి వున్నది. నిద్రలో కూడా నాకు పూరి గుడిసెలు, మురికి కాలువలు, అర్ధాకలితో, చింపిరి గుడ్డలతో కాలం గడిపే ప్రజలే కనుపిస్తారు. అందరికీ తలదాచుకొన యిల్లు, తనువుకు సరిపడే అన్న వస్త్రాలు కలిగే వరకు కృషి చేయవలసి వున్నది. దీనికి పంచవర్ష ప్రణాళికే సాధనం.

"ఈ ప్రణాళికల ద్వారా కలిగే ప్రతిఫలం శ్రమించి జీవించే శ్రామికుడికే కలుగుతుంది. మీరంతా సహాయం పొందడానికి జరిగే ఈ కృషిలో మీ పరిశ్రమల ద్వారా మీరుతోడ్పడాలి.

దిగువ పేర్కొన్న శ్రామిక సహకార సంఘాలకు మంత్రి అప్పులు పంచిపెట్టారు:

రు. 8,000 లు పానగల్లు వడ్రంగి సహకార సంఘానికి, రు. 3,250 లు పానగల్లు పారిశ్రామిక సహకార సంఘమునకు, రు. 2,250 లు నల్లగొండ చర్మ పారిశ్రామిక సహకార సంఘమునకు, రు. 4,000 లు చందూరు కంచు పారిశ్రామిక సహకార సంఘమునకు, రు. 1000 హుజూరునగర్ కుట్టు పారిశ్రామిక సహకార సంఘమునకు రు. 3,000 లు పైదపూర వడ్రంగి సహకార సంఘమునకు, రు. 1,500 లు పెద ఆర్మర్లపల్లి చర్మ పారిశ్రామిక సహకార సంఘమునకు—మొత్తం రు. 23,000 వేల రూపాయలు.

తర్వాత పానగల్లు వడ్రంగి సహకార సంఘ కార్యదర్శిగారైన శ్రీ వి. పురుషోత్తమరావుగారిచే కృతజ్ఞత సమర్పించబడినది.

తిరిగి సాయంత్రం హైస్కూలు విజ్ఞాన సమితి వారిచే నాటకములను ప్రదర్శించబడెను.

తర్వాత బాలికలచే భారతమాత బిడ్డలు భరతనాట్యం చూపబడింది.

### హరిజన బాలిక శవం

మార్టేరు, ఫిబ్రవరి 4—జుత్తిగపాకల (వెలగలవారి పాలెం) హరిజనవాడకు చెందిన చీకట్ల చంద్రలీల అనే బాలిక (వయస్సు 18 ఏళ్లు) శవం అక్కడ ఒక చెరువులో నీటి మీద తేలుతుండగా జనవరి 30 వ తేదీని కనుగొనబడింది.

ఈ వార్త తెలియగానే పోలీసు అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ రంగయ్యనాయుడు తణుకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. అప్పలస్వామి, స్పెషల్ సబిన్‌స్పెక్టర్ శ్రీ సి. డేనియల్ గార్లతో కలిసి అక్కడికి వెళ్లారు.

అనుమానంపై ఇద్దరు అరెస్టు చెయ్యబడినారు.

జుత్తిగపాకల యిక్కడికి ఏడు మైళ్ల దూరంలో వున్నది.

### రాజభవన్ వార్తలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6—ఉత్తరన్ జోన్ రాష్ట్ర సాంఘికసంక్షేమ సలహా సంఘ సభ్యులు, చెయిర్మన్, శ్రీమతి మసూమాబేగమ్ (ఎం. ఎల్.ఏ.), ఆంధ్రప్రదేశ్ మహిళా సంక్షేమ శాఖా డైరెక్టర్ కుమారి జమునాబాయిగార్లు గవర్నర్ దంపతులను కలుసుకున్నారు.

గవర్నర్ శ్రీ సచార్ తన సతీమణి శ్రీమతి లలితా సచార్, మిలిటరీ సెక్రటరీల సమేతంగా బయలుదేరి కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో పర్యటనకు వెళ్లారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5— వియత్నాంలోని అంతర్జాతీయ పర్యవేక్షణ కంట్రోలు కమిషన్ ప్రధాన కార్యాలయం హనోయ్‌నుండి మార్చి మాసాంతంలో సైగాన్‌కు మార్చబడుతుంది. కార్యాలయాన్ని మార్చు చేయడానికి వలసిన ఏర్పాట్లన్నీ చేయబడ్డాయి.



చీరాలలో ఐ. యల్. టి. డి. ఉద్యోగుల యూనియన్‌క్లబ్ భవనం "యూనిటీ హౌస్" ప్రారంభోత్సవ సందర్భంలో తీయబడిన ఫొటో

## గుంటూరు-పెదనందిపాడు కాల్వ నిర్మాణం

### ప్రజలు కొంత వ్యయభారం భరిస్తే, ప్రభుత్వం ఆలోచించగలదట

కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ మంత్రులు శ్రీ హాథీ, శ్రీ రఘురామయ్య, రాష్ట్ర మంత్రి శ్రీ నరసింగరావుగార్ల వివరణ

గుంటూరు, ఫిబ్రవరి 5—నిన్న మధ్యాహ్నం గుంటూరు—పెదనందిపాడు కాలువ మహాసభ మల్లాయపాలెం గ్రామంలో జరిగింది. కేంద్ర ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ జె. ఎల్. హాథీగారు, కేంద్ర రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు, ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు శ్రీ జె. వి. నరసింగరావుగారు, ఆంధ్రప్రదేశ్ స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు మహాసభలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. నరసింహారావుగారు ఇతర పబ్లిక్ శాఖోద్యోగులు మహాసభకు వచ్చారు. శ్రీయుతులు మంతెన వెంకటరాజు, ఆలపాటి వెంకటరామయ్య, మేడూరి నాగేశ్వరరావు, జి. రామస్వామిరెడ్డి, జి. బాపయ్య చౌదరి, మేకా కోటిరెడ్డి, గాలేబు సాహెబు గార్లు కూడా సభకు వచ్చారు. రైతు ప్రముఖులు, వందలాది కాంగ్రెసు సేవకులు పరిసర గ్రామాల నుంచి వచ్చారు. సుమారు 50 వేల మంది గ్రామ సభకు ఉత్సాహంతో వచ్చారు.

శ్రీయుతులు హాథీ, నరసింగరావు, బ్రహ్మానందరెడ్డి, రఘురామయ్యగారలు నిన్న మధ్యాహ్నం గుంటూరు నుంచి మల్లాయపాలెం వచ్చారు. వారికి దారిపొడుగునా గ్రామాలలో ఘనమైన స్వాగత మిచ్చారు.

మల్లాయపాలెంలో విశాలమైన పందిరి వేయబడింది. సభలో పలువురు రైతు ప్రముఖులు, పరిసర గ్రామ పంచాయతీ బోర్డుల ఆధ్యక్షులు, సభ్యులు, మంత్రివర్యులకు పుష్పమాలలు వేసి సన్మానపత్రాలు సమర్పించారు.

#### కాల్వ పథకం

గుంటూరు—పెదనందిపాడు కాలువ రైతుల మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ తమ్మా రంగారెడ్డిగారు రైతులందరి తరపున మంత్రులకు వినతి పత్రము సమర్పించారు. అందులో, "ఈ కాలువ యిపుడు స్వర్ణవరకు పోవునట్లు కనుపించుచున్నది. అతివృష్టి, అనావృష్టి దోషముల వలన మెట్టపైర్లు అనాదిగా వేయుట వలన భూములు నిస్సారమై సరిగా పండక రాబడి తక్కువై నానాటికి క్లిష్ట పరిస్థితులేర్పడి, జీవన ప్రమాణము పెరుగుటకు అవకాశము లేనందువల్ల యిప్పటి కనేక సంవత్సరముల నుండి ఈ కాలువను గురించి ఆందోళన జరుగుచున్నది. ఎన్నియో సభలు, సమావేశాలు జరిగినవి. లెక్కకు మిక్కిలి వినతిపత్రములు, విజ్ఞాపనములు పంపబడి ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ దృష్టికి తెచ్చుచుండిరి. ఈ పథకం అమలులో లేదని కొందరు, అమలులోఉన్నదికాని యామ్రరు వరకేనని మరికొందరు, నందిపాడు కొరకేనని కొందరు, స్వర్ణకని మరికొందరు చెప్పుట వలన ప్రజలు ఆయోమయ స్థితిలో వడ్డారు.

"ఈ పథకం వలన సుమారు 75 గ్రామాలకు లక్ష ఇరువదివేల ఎకరాలకు సుమారు 3 లక్షల మంది ప్రజలకు నీరు సరఫరా కాగలదు. కృష్ణా హైలెవల్ ఛానల్ క్రింద ఆయకట్టు భూమి 23,000 ఎకరాలు, ఆత్మకూరు లిఫ్ట్ ఇరిగేషన్ 1,113 ఎకరాలు, కాజ—చిన కాకాని లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద భూమి, అప్పాపురం ఛానల్ క్రింద భూమి ఈ స్కీము క్రిందకు వచ్చును. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభదాయకమైనది. ఆచరణ యోగ్యమైనది. ప్రజలకు, పశువులకు త్రాగుటకు మంచినీరు కూడా కరువై ఇతర గ్రామముల మీద ఆధారపడి బాధలు పడవలసి వచ్చుచున్న యీ ప్రాంతమునకు యీ స్కీము నవులు పరచినచో తడవుగ భూములను మాగాణి సాగులాయకిచేసి ఆహార పంటలు పండించుటకు రైతులు సిద్ధముగ నున్నారు.

"ఇదివరలో గుంటూరు కాలువ స్కీ మొకటి సక్రమముగ పరిశీలింపబడి ప్రభుత్వ ఆమోదము నెదురు చూచు చున్నది. దీని పొడవు 28 మైళ్ళ 5 ఫర్లాంగులు. దీనివల్ల యిదివరలో ఆయకట్టులోనున్న 26,400 ఎకరములు కాక మరి 24,000 ఎకరములు భూమి ఆయకట్టులోకి వచ్చును. దీనికి మొత్తం ఖర్చు 6,892 లక్షల రూపాయలు. కొత్తగా ఆయకట్టులోకి వచ్చు ప్రతి ఎకరమునకు 283 రూపాయలు ఖర్చు అవుతుంది. నికరపు ఆదాయము 7.78% 12,000 టన్నుల ఆహారధాన్యము ఉత్పత్తి కాగలదు. 62,300 టన్నుల ఆహారధాన్యం అధికంగా ఉత్పత్తి కాగలదు.

"ఇప్పుడు ఈ స్కీమును మార్చి గుంటూరు, పెదనందిపాడు కాలువగ రూపొందించినట్లయితే దీని పొడవు 64 మైళ్ళు. కొత్త ఆయకట్టు 1,24,600 ఎకరాలు. మొత్తం ఖర్చు 353.62 లక్షల రూపాయలు. నికరపు ఆదాయము 7.850% ఆయకట్టులో కొచ్చు ఎకరానికి ఖర్చు 283 రూపాయలు. ఈనీటివల్లి నాగార్జునసాగర్ వద్ద 34,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదు." అని పేర్కొన్నారు.

మహాసభకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు శాఖామాత్యులు శ్రీ జె. వి. నరసింగరావుగారు అధ్యక్షత వహించారు.

కేంద్ర ప్రభుత్వ నీటి ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ జె. ఎల్ హాథీ గారు మహాసభకు ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవ ఉపన్యాసంలో శ్రీ హాథీ గారు "ఈ మహాసభ పట్ల మీరు చూపుతున్న ఉత్సాహమే మీ హృదయాలలోని భావాలను స్పష్టీకరిస్తున్నది. నీరు కావాలని మీ రెంతో ఆత్రంగా ఉన్నారని మీరు చెప్పక యేమీ ఉత్సాహం వెల్లడి చేస్తున్నది. దేశంలో నున్న నదులలో 135 కోట్ల ఎకరాల ఘన అడుగుల నీరు వుంది. అయితే అందులో 760 లక్షల ఎకరాల ఘన అడుగుల నీరే మనం ఉపయోగించుకుంటున్నాం. మొత్తం దేశంలో 5 కోట్ల ఎకరాల భూమే సాగు అవుతున్నది. దేశంలో మొత్తం వున్న భూమి లో యిది 16% మాత్రమే.

"ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంలో మరొక కోటి ఏబది లక్షల ఎకరాల భూమి సాగయింది. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో మరి రెండు కోట్ల 20 లక్షల ఎకరాల భూమి సాగుబడి కాగలదు. నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల పద్దు క్రింద భారత ప్రభుత్వం ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంలో 660 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో 900 కోట్ల రూపాయలు యీ పద్దు క్రింద ఖర్చు కాగలదు. నాగార్జున నిర్మాణం ప్రథమ దశలో 84 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదు. మొత్తం పూర్తి అగుటకు 122 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదు. ఈ సాగర్ నిర్మాణంవల్ల అన్నిటికన్న ఎక్కువ లాభం పొందగలది గుంటూరు జిల్లా. ప్రథమ దశ పూర్తి అగుట వల్లనే యీ జిల్లాలో 9 లక్షల ఎకరాలకు నీరు సప్లయి కాగలదు. అయితే మీరు గుంటూరు ఛానల్ స్కీము ద్వారా మీ పొలాలకు నీరు తెచ్చుకోవాలని ఎంతో ఆత్రంగా వున్నారు. ఇదివరకే ఈ స్కీమును గురించి నాకు కొంత తెలుసు. ఈ స్కీము ఎక్కువ లాభదాయకంగా వున్నది. ఎక్కువ ఆహారం కూడా ఉత్పత్తి కాగలదు. ప్రతి విషయంలోను ప్రభుత్వమే నడుం కట్టుకోవాలని ఆశించకండి. ప్రజల కృషి, సహాయము కూడ ఉండాలి కదా ? ఇటు ప్రజల సహకారం అటు ప్రభుత్వ సహాయం—రెండూ కలిసి యిటువంటి స్కీములు సక్రమంగా, జయప్రదంగా నిర్వహింపబడుటకు ఉపయోగపడగలదు" అన్నారు.

సభాధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావుగారు ప్రసంగిస్తూ, "ఈ స్కీముకు మొత్తం మూడు కోట్ల రూపాయలకు పైగా ఖర్చవుతుంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఈ స్కీము చేర్చబడలేదు. అయినప్పటికీ, ఇంతమంది ప్రజలు యింత ఉత్సాహంతో గాఢంగా యీ విషయాన్ని కోరుచున్నారు. కాబట్టి ఏవిధంగా ఈ స్కీము నిర్వహించటానికి అవకాశమున్నదా అని ఆలోచిస్తున్నాము. ఏదో ఒకరీతిని ఈ స్కీము అమలు జరపాలనే ప్రభుత్వం వుద్దేశిస్తున్నది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తన ఖర్చు అంతా ఒక్క గుంటూరు జిల్లాలోనే వినియోగం చేస్తుందనే విమర్శ సంజీవరెడ్డిగారి నాయకత్వం నిర్వహింపబడియున్న ఈ ప్రభుత్వం మీద వుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఖర్చు ఎంతో చూడండి. కృష్ణా బ్యారేజి ఖర్చు ఎంతో చూడండి.

"ఈ ఖర్చు అంతా ఎక్కువగా ఈ జిల్లాలకు వినియోగపడుతున్నదే కదా. మీ ఉత్సాహం చూస్తే అట్టి విమర్శనకు గురి అయి ఫరవాలేదులే, ఈ స్కీము అమలు చేయుటానికి కృషి చేద్దాం అనుకుంటున్నారు. ఈ జిల్లాలరైతులు తెలివిగలవారు, చైతన్యవంతులు. రాజకీయ పరిజ్ఞానం ఎక్కువ. కార్యక్రమాలు, కార్య సాధకులు కూడా. అందువల్లనే ప్రభుత్వ దృష్టికి యిన్ని పర్యాయముల ఈ విషయం తీసుకొని రాగలిగారు. అందువల్లనే ఈనాడు కనుల పండువుగ ఇంత మహాసభ చేసుకోగలిగారు. అయితే సాధించడ మెట్లా అనేది ప్రశ్న. ప్రజలు కూడా ముందుకు వస్తే పని అవుతుంది. ప్రభుత్వ ఆర్థిక స్థితి మీకు తెలియనిది కాదు.

"ఏ స్కీమూ నిలిపివేసి ఈ స్కీము చేపట్టడానికి వీలుకాదు. కేంద్రప్రభుత్వం కూడా ఎక్కువ సహాయం చేయలేదు. ఈ పరిస్థితులలో ఈ స్కీము అమలు జరగాలి. చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. నరసింహారావుగారు ఈ స్కీము మూడు దశలలో పూర్తి చేయుటకు అవకాశ మున్నదని భావిస్తున్నారు. అప్పుడు మొదటి దశ పూర్తి చేయుటకు 80 లక్షల రూపాయల పైచిలుకు కావాలి. మొదటి దశ గుంటూరు వరకు, రెండవ దశ పెదనందిపాడు వరకు, మూడవ దశ స్వర్ణ వరకు ఈ స్కీము అమలు జరిగితే యిక్కడి రైతులు కొన్ని సంవత్సరాలపాటు అదివృద్ధి పన్ను చెల్లించాలి కదా. ఆ చెల్లించే యావత్తు మూడు వాయిదాలమీద చెల్లించటానికి యిక్కడి రైతులు సిద్ధపడితే ఈ స్కీము అమలుజరపటానికి అవకాశముంటుంది."

తరువాత శ్రీ కొత్త రఘురామయ్యగారు ప్రసంగిస్తూ, "ఇంతటితో ఈ స్కీము ఆచరణ యోగ్యమా, అమలు జరపబడగలదా అనే సంశయం పూర్తిగా తొలగిపోయింది. కేంద్ర ప్రభుత్వం తరపున శ్రీ హాథీగారు, రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ నరసింగరావుగారు విస్పష్టంగా ఈ విషయం యావత్తు చెప్పారు. ప్రభుత్వ మేమి చేస్తుందో, ప్రజ లేమి చెయ్యాలో తేటతెల్లంగా చెప్పారు. ఇక ప్రజలు నిర్ణయించుకోవాలి. కష్టపడండి—త్యాగం చేయునిదే ఏమీ సాధించలేము. అందువల్ల ఆలోచించుకొని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సహకారంతో, మీ స్వాతంత్ర్య సహాయంతో ఈ స్కీమును సాధించుకోండి" అని ప్రబోధించారు.

అనంతరం శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ప్రసంగిస్తూ, "ఈమహాసభజరగటంశుభసూచన. ఈ స్కీము అమలు జరిగే తీరుతుంది. అనటానికి తార్కాణం, కాని కేవలం మహాసభలు చేసినంత మాత్రాన లాభంలేదు. మొదటి రెండు వాయిదాలు పని పూర్తికాక ముందు యిచ్చినా మూడవ వాయిదా పని పూర్తి అయి ఫలసాయం అనుభవించినప్పుడే కదా యిచ్చేది. రైతులకు లాభం. ప్రభుత్వం అధిక ఆహారం ఉత్పత్తి చేయ గలుగుతుంది. మన ప్రాంతానికే కాక యితర ప్రాంతాలకు ఈ ఆహారధాన్యాలు ఉపయోగపడగలవు" అన్నారు.

శ్రీ హాథీ, శ్రీ నరసింగరావు, శ్రీ రఘురామయ్య, శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు చెముళ్లమూడి గ్రామంలో పంచాయతీ బోర్డు వారు సమర్పించిన సన్మానపత్రాన్ని స్వీకరిస్తూ ఇంజనంపాడు, కాట్రపాడు, వట్టి చెరుకూరు, వంగిపురం, వల్లూరు గ్రామ పంచాయతీలు, ప్రజలు సమర్పించిన విజ్ఞప్తులు స్వీకరించారు.

మద్రాసులో వేసవి కాలంలో బస్సులలో ప్రయాణం చేసేవారికి నీడ నివ్వగల "షెల్టర్ల"ను నిర్మించడానికి విరాళాలనిచ్చి ప్రోత్సహించవలసిందని మద్రాసు మేయర్ శ్రీమతి తారాచెరియన్ విజ్ఞాపన చేశారు.

## 'ఆర్థికాభివృద్ధికి సహకార పద్ధతి ఉత్తమం'

### భీమవరం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి రజతోత్సవంలో వివరణ

భీమవరం, ఫిబ్రవరి 4—"మానవ ఆర్థిక, సాంఘిక అవసరాలకు, దేశ కళ్యాణానికి సహకారోద్యమం నేడు అవసరం. కాన సహకార సంస్థలకు మంచి భవిష్యత్తు గలదు. వీటి పరిపాలనా యంత్రం వక్రమంగా నడిపాలి. అప్పుడే మన కలలు నిజం కాగలవు." అని నిన్న యిచ్చట వర్తక సంఘం భవనంలో భీమవరం కో—ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి రజతోత్సవాన్ని ప్రారంభిస్తూ ఆంధ్ర ప్రదేశ్ న్యాయ శాఖా మంత్రి శ్రీ గంధి వెంకటరెడ్డి నాయుడుగారు చెప్పారు.

మంత్రి నిన్న యిచ్చటకు నరసాపురంనుంచి వచ్చారు. ఆయన వెంట శ్రీయుతులు నాబు వెంకట్రామయ్య, యమ్. (యల్. ఎ.) గారి వెంకటస్వామినాయుడుగార్లు కలరు.

శ్రీ పి. వి. నరసింహరాజుగారు సహకారోద్యమ జండాను ఎగుర వేశారు. శ్రీ గాలి వెంకటస్వామినాయుడుగారు ఈ ఉత్సవమును ఆశీర్వదించుచూ పెద్దల పంపిన సందేశాలను చదివారు. శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, అయ్యదేవర కాళేశ్వరరావు, కళా వెంకట్రావుగార్లు ఆశీర్వాదాలు పంపిన వారిలో కలరు.

ఈ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ నిమ్మల సంగయ్యనాయుడుగారు తన స్వాగతోపన్యాసములో బ్యాంకి చరిత్ర తెలియజేశారు. దేశం ఆర్థిక పరిస్థితి కడు మాంద్యములో వున్నప్పుడు ఈ బ్యాంకు స్థాపించబడింది. ఇప్పటికి 27 సంవత్సరాలు కావచ్చినది. 1930 సంగరం 31 మంది మెంబర్లతో రూ 1650 లు షేరు ధనంతో ప్రారంభించబడి ఇప్పటికి 1114 గురు మెంబర్లు రూ 41,248 లు షేరు ధనం, రూ 40,798 లు వ్యాపార ధనం, రూ 7034 లు నిధి కలిగి వున్నది. దీనికి రూ 20,000 లు విలువచేసే స్వంత బిల్డింగు కలిగి వున్నది. బంగారపు వస్తువుల హామీ మీద అప్పులు కూడ యివ్వబడుతున్నవని తెలియపరిచారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. వి. రమణయ్యనాయుడుగారు తన అధ్యక్షోపన్యాసంలో యిలా చెప్పారు:

"ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టిన భూమి పరిమితి పద్ధతి దారిద్ర్యాన్ని పంచిపెట్టుటే అవుతుంది. భూములున్న వారిమీదశాసనం పెడితే ఫ్యాక్టరీ లున్నవారు, ధనవంతులు, పెద్ద పెద్ద జీతాలు తీసుకొనే వారి సంగతేమటని ప్రశ్నవస్తుంది" తరువాత సహకార సంస్థలు నిర్వర్తించవలసిన పాత్ర గురించి తగు సలహా లిచ్చారు. శ్రీయుతులు నండూరి శేషారావు, పోడూరు జోగయ్య, పి. వి. నరసింహరాజు, మాట్లాడారు.

శ్రీ రమణయ్యనాయుడుగారు బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ నిమ్మల సంగయ్యనాయుడుగారి తైలవర్ణ చిత్రము (శ్రీ పులఖండం వీరస్వామిగారిచే చిత్రించబడినది) అవిష్కరించారు. తేనీటి విందు జరిగినది. రాత్రి జరిగిన వినోద కార్యక్రమాలలో కుమారి సుబ్బలక్ష్మి భరత నాట్యంలో చూపిన ప్రతిభకుగాను శ్రీ గాలి వెంకటస్వామి నాయుడుగారు ఒక వెండి కప్పు బహూకరించారు. ఈ బ్యాంకి సకాలంలో అప్పులు చెల్లించిన వారికి బహుమతి ప్రదానం జేసింది శ్రీ నిమ్మల సంగయ్య నాయుడుగారి వందన సమర్పణలో సభ ముగిసింది.

### ఇరువురు సోదరుల దారుణ హత్య

కోయిలకుంట్ల, ఫిబ్రవరి 3—కోయిలకుంట్ల తాలూకా గుండుపాపల గ్రామంలో 2 వ తేదీ తెల్లవారుజామున ఇరువురు అన్నదమ్ములు—పాలిమేర నడిపి సుబ్బారెడ్డి, పాలిమేర రామసుబ్బారెడ్డి దారుణంగా హత్య చేయబడ్డారు. వీరిలో ఒకరు ఊరిలోను, మరొకరు తూర్పు వైపున కోయిలకుంట్ల—నంద్యాల రోడ్డు సమీపాన చంపివెయ్యబడ్డారు.

నడిపి సుబ్బారెడ్డికి 14 గాయాలు, రామసుబ్బారెడ్డికి 18 గాయాలు తగిలినవి.

రేవనూరు స్టేషన్ హెడ్ కానిస్టేబిల్ శ్రీ రామయ్య, కోయిలకుంట్ల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. కె. నాయుడు, బనగానపల్లి అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ సుషీల్ కుమార్‌గారలు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు శవములు నంద్యాల హాస్పిటల్‌కు పోస్టుమార్టం నిమిత్తం పంపబడినవి.

## "గరివిడిలోని మాంగనీస్ గనులను జాతీయం చేయాలి"

### ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కమిటీవారి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 5—అఖిల భారత రేవు పనివారల యూనియన్ వారు తమ కోరికలను సాధించడానికి మార్చిలో సమ్మెను ప్రారంభించడానికి చేసిన నిర్ణయాన్ని అఖిల ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రప్రదేశ్ కమిటీ వారు నేడు సమర్థించారు. రేవు పనివారల యూనియన్ వారు తమ వేతనాలను హెచ్చించాలని, సర్వీస్ పరిస్థితులను అభివృద్ధి పరచాలని కోరుతున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కమిటీ అయిదు రోజుల సమావేశం నేడిక్కడ సమాప్తమైనది. తాత్కాలిక సహాయపు మొత్తాన్ని హెచ్చించడం, కేంద్ర ప్రభుత్వోద్యోగుల నియమావళిలో ఇటీవల చేయబడిన సవరణను రద్దుచేయడం అనే కోరికలను సాధించడానికి వచ్చే మార్చి 11 వ తేదీన ప్రదర్శనాలు జరపడానికి కేంద్ర ప్రభుత్వోద్యోగుల యూనియన్‌ల సమాఖ్య వారు చేసిన నిర్ణయం పట్ల ఆ కమిటీ వారు హర్షం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల నియమావళిలో ఇటీవల చేయబడిన సవరణ ప్రకారం ఉద్యోగులు ప్రభుత్వం గుర్తించని యూనియన్‌లలో సభ్యులు కావడానికి వీలులేదు.

గరివిడి మాంగనీస్ గనులను జాతీయం చేయాలని కూడా వారు ప్రభుత్వాన్ని కోరారు. మేనేజిమెంటు వారు ఆ గనులను మూసివేయడం వల్ల దాదాపు పది వేల మంది కార్మికులు నిరుద్యోగులైనారని ప్రకటించబడింది.

విశాఖపట్నంలోని హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో డ్రయిడాక్‌ను నిర్మించే ప్రతిపాదనను వాయిదా వేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని పునః పరిశీలించవలసిందిగా ఆ కమిటీ వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

వివిధ కార్మిక శాసనాల ననుసరించి ప్రావిడెంట్ నిధి సలహా సంఘం, కనీస వేతనాల సలహా సంఘం, ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజి కమిటీలను ఏర్పాటు చేయనందుకు రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని ఆ కమిటీవారు విమర్శించారు.

కార్మికులకు ప్రాతినిధ్యంతో ఆ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇటీవల ఏర్పాటు చేయబడిన రోడ్డు రవాణా కార్పొరేషన్‌లో కార్మికులకు ప్రాతినిధ్య మివ్వనందుకు కూడా వారు ప్రభుత్వాన్ని విమర్శించారు.

దేశంలోని ఇతర ప్రాంతాలలో గల బొగ్గు గనులలో ప్రవేశ పెట్టబడిన గ్రాట్యుయిటీ స్కీమును సింగరేణి బొగ్గు గనుల కార్మికుల విషయంలో అమలు పరచనందుకు విరసించబడింది.

ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్, శ్రీ కె. ఎల్. నరసింహం గార్లు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ, ప్రభుత్వానికి చెందిన పారిశ్రామిక, వాణిజ్య సంస్థలలోని, పబ్లిక్ వర్క్సు శాఖలోని కార్మికుల యూనియన్‌ల ప్రతినిధుల సమావేశం మార్చిలో జరపబడగలదని, హైదరాబాద్ మజ్దూర్ సంఘం యాజమాన్యాన గల యూనియన్‌ల ప్రతినిధులు కూడా ఆహ్వానింప బడగలరని తెలిపారు.

## అభివృద్ధి పథకాలకు ప్రజాదరణ

### తెలంగాణాలోని బ్లాకులలో నవంబర్‌లో 47 వేలు వసూలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5—తెలంగాణా ప్రాంతంలోని 19 జాతీయ వికాస కేంద్రాలలో 1957 నవంబర్‌లో అభివృద్ధి పథకాలను అమలు పరచే నిమిత్తం ప్రజలనుంచి విరాళాల రూపంలో 47,465 రూపాయల సొమ్ము వసూలు చేయబడింది. ఆ బ్లాకులలో చిన్న నీటివనరుల పాటుపు ఉద్యమం ద్వారా 16,261 రూపాయల సొమ్ము వసూలు చేయబడింది. బ్లాకుల నిధులనుంచి నవంబర్‌లో 87 వేల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడింది.

ఈ బ్లాకులలో దాదాపు 927 ఎకరాలలో పండ్లు, కూరగాయల తోటలు వెయ్యబడినవి. 70 ప్రదర్శన క్షేత్రాలు ప్రారంభింపబడినవి. దాదాపు 23,736 మొక్కలు నాటబడినవి. 1,733 ఎకరాల భూమి కొత్తగా సాగులోకి తీసుకొని రాబడింది. 70 కొత్త మంచి నీటి బావులు నిర్మింపబడినవి. ఏడు సాధారణ పాఠశాలలు బేసిక్ విద్యా సంస్థలుగా మార్చబడినవి.

61 కొత్త సహకార సంఘాలు ప్రారంభింపబడినవి. కొత్తగా 210 మంది వ్యక్తులు సహకార సంఘాలలో సభ్యులుగా చేరారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—భారత రాజధానిలో మొన్న రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఏర్పాటు చేయబడిన జానపద నృత్యప్రదర్శనానికి టిక్కెట్ల ద్వారాను, నర్తక బృందాలను గురించి సమాచార పత్రికల విక్రయం ద్వారాను దాదాపు 50 వేల రూపాయలు వసూలయింది. నిరుడు యీ ఉత్సవ సందర్భంలో 43,500 రూపాయలు వసూలయింది. ఈ ఏడాది వసూలయిన యీ మొత్తమంతా ప్రధాని జాతీయ సహాయ నిధికి జమ కట్టబడింది.







దిగువచోట్ల దొరకును :

ఏ. అర్. ఖలీల్ అండ్ సన్స్, 743, చిక్‌పేట, బెంగుళూరు.
కృష్ణనాయర్ అండ్ సన్స్, కొట్టాయం.
కృష్ణనాయర్స్ వాచ్ కంపెనీ, పి. ఓ. బాక్స్ నం. 93, ఎర్నాకుళం.
కనియంపురంబ్రదర్స్ వాచ్ కో., పి. ఓ. బాక్స్ నం. 82, ఎర్నాకుళం.
గని అండ్ సన్స్, 55-57, రత్తన్ బజార్, మద్రాసు—3.
ఇ. ఏ. వాచ్ కంపెనీ, రత్తన్ బజార్ రో, మద్రాసు.
కే. సాము అయ్యర్ బ్రదర్స్, మరతుపూరి వీధి, కొట్టాయం పి.ఓ.
ఎం. శంకర అయ్యర్ & సన్స్, అలెప్పీ.

# క్రీడాలోకం

## ఆంధ్రపై కేరళ, రాజస్తాన్‌పై హైదరాబాద్ విజయం

### జాతీయక్రీడోత్సవంలో వాలీబాల్, మరికొన్ని పోటీల ఫలితాలు

కటక్, ఫిబ్రవరి 6— నే డిక్కడ బరాబటి స్టేడియమ్‌లో ప్రారంభమైన 18 వ జాతీయ క్రీడోత్సవంలో పురుషులకు జరిగిన వాలీబాల్ పోటీలో కేరళ ఆంధ్రను 15—13, 13—15, 15—10 పాయింట్లతో ఓడించగా, హైదరాబాద్ రాజస్తాన్‌పై 15—7, 15—9 పాయింట్లతో విజయమొందింది. స్త్రీలకు జరిగిన పోటీలో ఢిల్లీ ఆంధ్రపై 15—0,15—0 పాయింట్లతో గెలుపొందింది.

ఇంకా తెలుగువారు పాల్గొన్న పోటీలలో వారి ప్రజ్ఞా ప్రదర్శనం యిలా వుంది.

స్త్రీలకు జరిగిన 100 మీటర్ల పరుగు తొలి పోటీలో (హీట్స్) ఆంధ్ర, బొంబాయి ప్రతినిధురాలు మేరీ లీలారావు 12.6 సెకండులలో ఆ దూరాన్ని పూర్తిచేసి ప్రథమ స్థానం వహించారు.

బాలురకు జరిగిన 100 మీటర్ల పరుగు తొలి పోటీలో (హీట్స్) షఫీకుర్ రహ్మాన్ అనే హైదరాబాద్ ప్రతినిధి తృతీయ స్థానం వహించాడు. 200 మీటర్ల పరుగులో తొలి పోటీలో హబీబ్ అబ్దుల్లా అనే మరొక హైదరాబాద్ ప్రతినిధి తృతీయ స్థానం వహించాడు.

బాలికలకు జరిగిన 100 మీటర్ల పరుగు తొలి పందెములో (హీట్స్) హైదరాబాద్ ప్రతినిధురాలు ఉమారెడి 14.2 సెకండులలో ఆ దూరాన్ని పూర్తిచేసి తృతీయ స్థానం వహించింది.

### ప్రారంభోత్సవ విశేషాలు

కటక్, ఫిబ్రవరి 6—ఒరిస్సా గవర్నర్ శ్రీ వై. ఎన్. సుక్థాంకర్ నేటి మధ్యాహ్నమిక్కడ బరాబటి స్టేడియమ్‌లో 18 వ జాతీయ క్రీడోత్సవానికి ప్రారంభోత్సవం జరిపారు.

అంతకు ముందు 22 రాష్ట్ర క్రీడా సంస్థలలో 14 సంస్థల ప్రతినిధులు ఆంగ్ల వర్ణక్రమ ప్రకారం "మార్చి పాస్ట్" జరిపారు. ఇందులో ఆంధ్ర, బీహార్, బొంబాయి, ఢిల్లీ, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు,పంజాబ్,రాజస్తాన్, సర్వీసెస్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మైసూర్, ఒరిస్సా క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు. వారి వందనాన్ని శ్రీ సుక్థాంకర్ స్వీకరించారు.

క్రీడోత్సవ నిర్వాహక సంఘం అధ్యక్షుడు డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ క్రీడా ప్రతినిధి వర్గాలతోని గీతం పలికారు.

శ్రీ సుక్థాంకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన పిదప శాంతి సుహృద్భావ సూచనగా శ్వేత కపోతాలు ఎగురవేయబడినవి.

ఇండియన్ ఒలింపిక్ ఎసోసియేషన్ అధ్యక్షుడు పాటియాలా మహారాజా, గవర్నర్ శ్రీ సుక్థాంకర్‌కు క్రీడా ప్రతినిధి వర్గాల అధికారులు పరిచయం చెయ్యబడినారు.

## కేరళపై సర్వీసెస్ గెలుపు

### జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో

హైదరాబాద్, ఫిబ్రవరి 6—నే డిక్కడ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మొదటి క్వార్టర్ ఫైనల్సులో సర్వీసెస్ కేరళను 1—0 గోలుతో ఓడించి వేసింది.

మైసూర్ అంతటి పటిష్ఠమైన జట్టును ఓడించిన కేరళపై విజయ మొందడానికి సర్వీసెస్ వర్ణనాతీతమైన శ్రమపడింది.

## భద్రాచలం బాడ్మింటన్ పోటీలు

### దుమ్ముగూడెం ప్రతినిధుల విజయం

భద్రాచలం, ఫిబ్రవరి 4—ఇటీవల 15 రోజులుగా భద్రాచలం గ్రామంలో నేతాజీ గ్రౌండ్స్‌లో జరిగిన తూము వెంకటరత్నం మెమోరియల్ బాడ్ మింటన్ టోర్నమెంటు జనవరి 29 వ తేదీతో సమాప్తమైనవి. పలు గ్రామాలనుండి పోటీదార్లు వచ్చి పాల్గొన్నారు. శ్రీ టి. వి. సుబ్బారావు (టోర్నమెంటు కమిటీ కార్యదర్శి) కడు నిపుణతతో యీ పోటీలు నిర్వహించారు.

పోటీల అనంతరం శ్రీ ఎస్. డి. సరస్వతిరావు (అడ్వకేటు) గారిచే జట్టులకు బహుమతులు యివ్వబడినవి. శ్రీ డి. పుండరీకాక్షుడు, సుందరరావు సరస్వతి రావుగార్లు శ్రీ వెంకటరత్నం పంతులుగారిని గురించి ఉపన్యసించారు.

గెలుపొందిన జట్టులు, ఓడిన జట్టులు వరుసగా తెల్పబడినవి. ఫైనల్స్: ఎం. జాన్‌రాజు కెప్టెన్)వి.గాంధి,సిహెచ్.జోసెఫ్ జి. అప్పారావు, ఎస్. రాధాకృష్ణ (దుమ్ముగూడెం),టి. వి. సుబ్బారావు (కెప్టెన్), టి. కృష్ణ, టి. రాములు, వి. ఆర్. పుష్పాల, ఎం. అచ్యుతాచారి (భద్రాచలం).

డబుల్స్: వి. గాంధి, సిహెచ్, జోసెఫ్,దుమ్ముగూడెం, టి. వి. సుబ్బారావు, పి. శ్రీరామారావు (భద్రాచలం.)

సింగల్సు: వి. గాంధి (దుమ్ముగూడెం), వి. ఆర్. పుష్పాల (భద్రాచలం.) (మ. వి.)

## రంజీ సెమిఫైనల్‌కు హైదరాబాద్ రాక

### క్రికెట్ పోటీనుంచి ఆంధ్ర విరమించిన ఫలితం

హైదరాబాద్, ఫిబ్రవరి 6—దక్షిణ మండలం రంజీ ట్రోఫీ క్రికెట్ చాంపియన్ షిప్ పోటీలనుంచి ఆంధ్ర విరమించిన కారణంగా ("వాకోవర్" యిచ్చిన కారణంగా) ఈ మండలంలో హైదరాబాద్ ప్రథమస్థానం

### బాంబి డిఫాల్ట్

ఫిబ్రవరి పదిహేడవ తేదీనుంచి ఇక్కడ జరగవలసిన ఆంధ్ర—హైదరాబాద్ రంజీ పోటీలో తాము పాల్గొనలేకుండా వున్నామని ఆంధ్ర క్రికెట్ ఎసోసియేషన్ తంతి ద్వారా తెలియ పరచింది.

మద్రాసు అంతటి పటిష్ఠమైన జట్టును ఈ యేడు ఓడించిన ఆంధ్ర అభ్యుదయ విశిష్టమైన టీముతో పూర్వాంధ్ర రాష్ట్రం టీము పోటీ చేయడం వల్ల పొందే అనుభవం కూడా ఎంతో లాభదాయక మయ్యేది.

ఆంధ్ర వాకోవర్‌తో హైదరాబాద్‌కు ఎనిమిది పాయింట్లు లభించినవి. దక్షిణ మండలంలో హైదరాబాద్ మొత్తం 29 పాయింట్లు సాధించింది.

మూరానికి ఈ విధంగా గండి పడడం స్థానికి మిక్కిలి దురదృష్ట హైదరాబాద్ అంతట

# ఐ. ఏ. ఎఫ్. విమానానికి మున్నార్ వద్ద ప్రమాదం

## వైమానికులతో సహా 10 మంది దుర్మరణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—

ఇండియా విమాన దళానికి చెందిన "లిబరేటర్" విమానం నిన్న కోయంబుత్తూరుకు సమీపంలోని సూలూర్ విమానాశ్రయానికి పడమటగా 35 మైళ్ళ దూరాన వున్న కొండలపై కూలిపోయిందని, విమానంలోవున్న పదిమందీ మరణించారని భారత ప్రభుత్వం రక్షణ శాఖ నేడు ప్రకటించింది.

మామూలుగా జరిగే నావికా—వైమానిక సహకార విన్యాసాల కోసం నిన్న ఉదయం 8-50 గంటలకు బయలుదేరిన ఈ "లిబరేటర్" విమానం మధ్యాహ్నానికి రేడియో ద్వారా సంబంధాలు కోల్పోయి, కొండలమీద వాన కురవడం వల్ల దారి తెలియక, కొండ కొనను ఢీకొన్నది.

మరణించినవారిలో ఒక నౌకాదళోద్యోగి, తొమ్మండుగురు విమాన దళాధికారులు, వైమానికులు వున్నారు. ఈ ప్రమాదానికిగల కారణాలను దర్యాప్తు చేయడానికి రక్షణ శాఖ పుత్తర్వు చేసిందని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

నేడు తెల్లవారుజామున కొచ్చిన్ నుంచి బయలుదేరిన అన్వేషక దళం ప్రమాదం జరిగిన స్థలానికి చేరింది. ఈ స్థలం మున్నార్‌కు 25 మైళ్లలో వుంది.

మరణించినవారిలో ఒకరి భౌతికకాయం నేటి సాయంకాలం అన్వేషక దళానికి దొరికిందని కొట్టయంనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి. అన్వేషక దళం రాత్రి 7—0 గంటలకు గాని మున్నార్‌కు తిరిగి రాలేదు.

మరణించిన వారి పేర్లను అధికార ప్రకటన కింది విధంగా తెలుపుతున్నది:

ఫ్లయిట్ లెఫ్టినెంట్ డి. కోచార్, ఫ్లాగ్ ఆఫీసర్ ఎస్. డి. జాదవ్, ఫ్లాగ్ ఆఫీసర్ ఎ. కె. ఘోష్, ఫ్లాగ్ ఆఫీసర్ ఎస్. కె. తంబన్‌కర్, లెఫ్టినెంట్ ఎల్. పి. రామచంద్రన్ (నౌకాదళం), వారంట్ ఆఫీసర్ పి. బి. మీనన్, ఫ్లయిట్ సార్జెంట్ ఎస్. గోవిందస్వామి, సార్జెంట్ కె. నటరాజన్, సార్జెంట్ ఎస్. ఎస్. శర్మ, సార్జెంట్ ఎస్. ఎస్. సవార్.

కేరళ న్యాయ శాఖా మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ కొచ్చిన్ నౌకాశ్రయం కమొడోర్‌కు కింది విధంగా సంతాప సందేశం పంపారు:

"మున్నార్‌కు ఆవల వున్న కొండల వరుసకు భారత వైమానికదళం తాలూకు విమానం ఢీకొని ప్రమాదం జరిగిందని విని నాకు చాల సంతాపం కలిగింది. ఈ ప్రమాదంలో అసువులు బాసిన దేశభక్తులైన నవయువకుల కుటుంబాలకు నా హృదయావేదనను, సానుభూతిని తెలియజేయగోరుతున్నాను."

## "భారత్ దర్శన్ స్పెషల్"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—పశ్చిమ బెంగాల్‌లోని తక్కువ రాబడిగలవారు దేశమంతా యాత్రచేసి, అభివృద్ధి పథకాలు, తదితర దృశ్యాలు చూచిరావడానికి ఒక స్పెషల్ రైలు ఏర్పాటు చేయబడింది.

ఈ యాత్ర గురువారం నుంచి ప్రారంభం కాగలదు. ఇది పశ్చిమ బెంగాల్ కమ్యూనిటీ అభివృద్ధి శాఖ అభ్యర్థన వల్ల ఏర్పాటు చేయబడింది.

ఈ యాత్రలో రైతులకు ప్రత్యేకావకాశం ఇవ్వబడుతున్నప్పటికీ, నెలకు 500 రూపాయలకు మించని రాబడిగల ప్రతివారు చేరవచ్చు. ఈ స్పెషల్ రైలును "భారత్ దర్శన స్పెషల్" అంటారు. యాత్రికులు మామూలు మూడవ తరగతి చార్జీలో సగం చెల్లించవలసి వుంటుంది.

## ముంద్రాపై క్రిమినల్ కేసు విచారణ ముగింపు

### 13 వ తేదీకి తీర్పు వాయిదా

కలకత్తా, ఫిబ్రవరి 6—ముంద్రాకు చెందిన కంపెనీలలో ఒకటి అయిన జెస్సప్ కంపెనీ డైరెక్టర్ల అయిదుగురిపై కంపెనీల చట్టం కింద కంపెనీల రిజిస్ట్రారు ఫిర్యాదుపై కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ విచారణ జరుపుతున్న క్రిమినల్ కేసు విచారణ నేడు పూర్తి అయింది. ఫిబ్రవరి 13 వ తేదీకి తీర్పు వాయిదా వేయబడింది.

కంపెనీ చెయిర్మన్ శ్రీ హరిదాస్ ముంద్రా, మేనేజింగ్ డైరెక్టర్లు యన్. యస్. హెచ్. సిట్‌వెల్, సి. ఎ. గ్రాహంలు, డైరెక్టర్లు ఎ. హెచ్. మిచెల్, కె. యన్. తాపూరియాలు ఈ కేసులో ముద్దాయిలు.

1956 వ సంవత్సరంలో కంపెనీ వాటాదార్ల సమావేశం వీరు జరపలేదని వీరిపై క్రిమినల్ కేసు పెట్టబడిన సంగతి, ఆ కేసు విచారణకు వచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

కరాచీ, ఫిబ్రవరి 6— మిత్రరాజ్యసమితి ప్రతినిధి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం రెండవ దఫా చర్చలలో నేడు సాయకాలం ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్‌తో కాశ్మీర్ సమస్యపై ఆఖరుచర్చలు జరిపాడు.

నేటి చర్చలు దాదాపు 80 నిమిషాలపాటు జరిగాయి.

డాక్టర్ గ్రాహం రేపుసాయంకాలం విమానంలో ఢిల్లీకి వెళ్లి బుధవారంనాటికి కరాచీకి తిరిగివస్తాడని ఇప్పటి కార్యక్రమం ప్రకారం తెలుస్తున్నది.

నేటి చర్చలలో పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. ఎ. బేగ్, ఇతర కాశ్మీర్ సంహాదారులు, డాక్టర్ గ్రాహం తాలూకు మిత్రరాజ్యసమితి సలహాదార్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రణాళికల సమర్థ నిర్వహణకు కార్యక్రమాల సవరణ

("ఆంధ్రప్రభ" ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—

అభివృద్ధి ప్రణాళికలను మరింత సమర్థంగా నిర్వహించడానికి వీలుగా సమాజ వికాస మంత్రిత్వశాఖచే సవరించబడిన కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వాలకు వాటి అభిప్రాయాలను తెలిపే నిమిత్తం అందజేయబడినట్లు తెలియవస్తున్నది. తమ అభిప్రాయాలను ఈ నెల మూడో వారంనాటికి తెలుపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలు కోరబడ్డాయి.

సవరించబడిన కార్యక్రమాన్నిబట్టి జాతీయ వికాస సమాజాభ్యుదయ కార్యక్రమాల మధ్య ప్రస్తుతం వున్న వ్యత్యాసం రద్దు చెయ్యబడుతుంది. గ్రామాలలోని ఆర్థికస్థితి మరింత ఉన్నత స్థాయికి పెంపొందించవలసిన ఆవశ్యకత దృష్ట్యా గ్రామ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత తీవ్రంచేసి, ఎక్కువకాలం కొనసాగించడానికి యోచించబడుతూ వుంది. కార్యక్రమాలకు సంబంధించిన వేర్వేరు ఘట్టాల నిర్వహణకు ఆరు సంవత్సరాలు, యింకా ఎక్కువకాలం వినియోగించడానికి బదులు—అయిదేసి సంవత్సరాలవి రెండు ఘట్టాలలోనే ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రతిపాదించబడింది.

ప్రతి బ్లాకుకు మొదటి ఘట్టంలో కార్యక్రమ నిర్వహణకు 12 లక్షల రూపాయలు, ద్వితీయ ఘట్టానికి అయిదు లక్షల రూపాయలు సమకూర్చబడుతాయి. ఈ కొత్త ఏర్పాటు ప్రకారం యిప్పుడున్న జాతీయ వికాస కార్యక్రమాలు బడ్జెట్‌లో ఎక్కువ కేటాయింపుతో సమాజాభ్యుదయ కార్యక్రమాలుగా మార్చబడతాయి.

ద్వితీయ ప్రణాళికలో ప్రస్తుతం కేటాయించబడిన 200 కోట్ల రూపాయల మొత్తానికి లోపుగానే ఈ కార్యక్రమం నిర్వహించబడవలసి వున్నందువ, సవరణల దృష్ట్యా మొత్తం ప్రణాళికలో తలపెట్టబడిన లక్ష్యాలలో కొంత మార్పు అనివార్యం కావచ్చు.

ద్వితీయ ప్రణాళికలో మొత్తంమీద దేశంలో జాతీయవికాసకార్యక్రమాలవిస్తరణ1961నాటికి పూర్తిచెయ్యాలని తలపెట్టబడింది. తాజా ప్రతిపాదనపరంగా యిది 1963 అక్టోబర్ నెల నాటికే సాధ్యపడగలదు. 1913 అక్టోబర్ నుంచి దేశవిస్తృతంగా ప్రవేశపెట్టబడిన జాతీయ వికాస కార్యక్రమాలు పూర్తియై అప్పటికిదశ వర్షాలునిండగలవు.1952లో అధికఆహారోత్పత్తి సాధక సంఘం చేసిన సిఫారసులకు కూడా అది అనుగుణంగా వుండగలదు.

సవరించబడిన కార్యక్రమాలు సుశిక్షితులైన పర్యవేక్షకులు సరిపోని కొరతను కూడా తీర్చగలదు. ఈ కొత్త ఏర్పాట్లను వచ్చే ఏప్రిల్ నుంచి అమలుజరపడానికి యోచించబడుతూంది.

## కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు

### వారి పర్యవేక్షణకింద వుండగల రాష్ట్రాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులలో ఒకరుగా నియమించబడిన శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారిని ఉత్తర ప్రదేశ్, రాజస్తాన్, మధ్య ప్రదేశ్ పంజాబు, బొంబాయి, హిమాచల ప్రదేశ్, ఢిల్లీ కాంగ్రెసు సంఘాల వ్యవహారాలను చూడవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేబర్ కోరారు. మిగతా రాష్ట్రాలలోని కాంగ్రెసు వ్యవహారాలను మరొక కార్యదర్శి శ్రీమన్నారాయణ్ చూస్తారు.

వెనుకటినుంచి వస్తున్న ఆచారం ప్రకారం మరొక కార్యదర్శిని కూడా నియమించే అవకాశం లేదని శ్రీ దేబర్‌కు సన్నిహితులైన వర్గాల ద్వారా తెలుస్తున్నది.

## "భాషా సమస్య రాజకీయం కాదు"

### మధురైలో రాజాజీ ప్రసంగం

మధురై, ఫిబ్రవరి 6—శ్రీ సి. రాజగోపాలాచారి నేడు సాయంకాలం ఇక్కడ తిలక్ ఘాట్‌లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఆహార సమస్యలాగే భాషా సమస్య కూడ ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిందన్నారు. భాషా సమస్య రాజకీయ సమస్య అనడం పొరపాటని అన్నారు.

మద్రాసు ప్రభుత్వానికి ప్రజల వాదం సహేతుక మన్న సంగతి పూర్తిగా తెలుసునని, కాని, కేంద్రంలో అధికారంలో వున్న పార్టీకి తాను అంటిపెట్టుకుని వుండడంవల్ల నిస్సహాయస్థితిలో వున్నదని అన్నారు. ఇంతేకాక మద్రాసు మంత్రులు ఈ సమస్యను ఉపేక్షించి, ఫక్కదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

"మద్రాసు మంత్రులు రాష్ట్ర ప్రజలను, తమ పార్టీని సంతృప్తి పరచడానికి ఒకే మార్గముంది. అడిగినా కూడా ఈ విషయమై తమ అభిప్రాయం తెలుపకపోవడమే ఈ మార్గం. అప్పుడే ఉత్తరాదినివున్నవారు ఇక్కడివారిభావాలను గుర్తించగలరు. ఈ సమస్యవిషయంలో సహేతుక వాదానికే ప్రాధాన్యంకాని, వ్యక్తులు, వారివయస్సు ప్రధానమైనవికావు. కేంద్రంలో వున్న వయోవృద్ధులు సహేతుకంగా ప్రవర్తించివుంటే, నేను ఎంతో శ్రమపడి సంపాదించిన విశ్రాంతిని ఈ విధంగా వ్యర్థంచేసే అవకాశం వుండేదికాదు" అని ఆయన అన్నారు.

అధ్యక్షత వహించిన జస్టిస్ పార్టీ నాయకుడు శ్రీ పి. టి. రాజన్ (యం. యల్. సి.) ప్రసంగిస్తూ, ఇప్పటి సమస్య రాష్ట్రాల భాషలను గురించి కాదని, రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య వ్యవహరించ దగు భాషను గురించేనని అన్నారు.

రాజాజీ 90 నిమిషాల ప్రసంగాన్ని శ్రోతలు అతి శ్రద్ధతో విన్నారు. తర్వాత "హిందీ ముర్దాబాద్", "రాజాజీ జిందాబాద్" అనే నినాదాలు బయలుదేరాయి.

## న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 6—

| | | |
|---|---|---|
| నేటి ఓపెనింగ్ | .... | 35.08 |
| నేటి క్లోజింగ్ | .... | 35.20 |

1957—58 సంవత్సరంలో పశ్చిమ పాకిస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థుల పిల్లలకు విద్యాబోధన వసతులు కల్పించడానికై విద్యాసంస్థలకు 22.04 లక్షలను శరణార్థుల పునరావాస సౌకర్యాల కల్పనశాఖ కల్పించినట్లు ప్రకటించబడింది.

## విపణివీథి

### సవరను రేటు

మద్రాసు ఫిబ్రవరి 7—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం విల్లరధర | 71-4-0 |
| పొల్నా బంగారం | 114 0-0 |
| మూసా బంగారం | 112-6-0 |
| వెండి 100 తులాలు | 191-8-0 |
| వెండి కుంం 1-కి | 1-15-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 141-0-0

మొత్తం వెల రెడీ బేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎన్. ఏ. రెడీ (వస్తుతోసహా) 284·00

ఆముదం 500 తరువతూ రు 315·00

నేలం "తామరహంస" (37½) 27·00

కొబ్బరినూనె 37½ పౌండి

| | |
|---|---|
| ఎం. ఎన్. బ్రేండ్ | 39·50 |
| రాజా బేండ్ | 38 25 |
| ఆరోస్ బ్రేకడ్ | 37·75 |

### పంచదార

(సేల్సుటాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా సామర్లకోట (2 కట్స్), రు. 109 50

| | |
|---|---|
| నైజాం | రు. 109.06 |
| ఉయ్యూరు | రు. 109.25 |

### ఆదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 7—

ప్రత్తి:—కాపస్, 392 పౌనుయున్న అర పుట్టిధర.

ముంగారి—.........

పారస్—7 3/4 పౌనులు.

లక్ష్మి—11 1/2 పౌనులు.

పారస్—9 1/2.

వేరుశెనగ:—కాయలు: పుట్టి 144.50

| | |
|---|---|
| పీసట్ (గుత్తి)- | 5-13-3 |
| కోరమాండల్ | 5-13-3 |

వేరుసెనగ గింజలు 531 పౌనుల పుట్టి 164 రూ. నుంచి 165 రూ.

వేరుసెనగనూనె: 24-5/8 పౌనులు ఫిబ్రవరి 13.70; మార్చి 13.80.

వేరుసెనగ పిండి: టన్ను రు. 203·00

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 7—

| | రు. అ.పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 187-14-0 |
| పొల్నా బంగారం | 113 4-0 |
| సవరను | 71 2-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 7—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 185.12 |
| మైసూరు బంగారం రెడీ | 114.00 |
| సవరను | 72.25 |

1958 ఫిబ్రవరి 8, శనివారం

హేమలంబినామ సంవత్సర

మాఘ బహుళ పంచమి

పంచమి రా॥ 9—45 గంటలవరకు

హస్త సా॥ 5—5 గంటలవరకు

వర్జ్యం: రా॥ 12-33 నుంచి 2-3 గం॥ వరకు

ఇంక్ అనకండి - క్వింక్ అని అడగండి




క్వింక్ ఒక్కటే, మీరు వ్రాయుచుండగా మీ పెన్నును శుభ్రపరచు సర్వ సాల్వ్ - X ను గలిగియున్న సిరా. రసాయనం, పూర్తిగా కరిగిపోయేటందు కరుగు సరికీ ప్యాంకను వాడండి. శాశ్వతంగా నిలవుండుటకు శ్వేత (పర్మనెంట్) క్వింక్‌తో వ్రాయండి.

బిన్నులు, 20 బిన్నులు, సీసాలలో దొరకును.

ఏక పంపిణీదారులు: పారీ అండ్ కంపెనీ లిమిటెడ్ దేర హౌస మద్రాసు-1.

K. 2




"ఆడది అబలకాదు

ఆడించినట్లల్లా ఆడే కీలుబొమ్మ కాదు

అన్యాయానికి ఎదురు తిరిగే శక్తి వున్నది

హక్కులను సాధించే అధికారం వున్నది"

అని పోరాడి తన కాపురం నిలబెట్టుకున్న ఆదర్శ స్త్రీ రత్నం సరోజను

ఈ ఉన్నత సాంఘిక చిత్రములో చూచి ఆనందించండి

రచన: ఆచార్య ఆత్రేయ ★ రిలీజ్: విజయా పిక్చర్స్

డిస్ట్రిబ్యూటర్లు:

ఆంధ్ర అండ్ నైజాం: ప్రభాత్ పిక్చర్స్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ అండ్ సికింద్రాబాద్.

సీడెడ్: వసంతా అండ్ మహాత్మా పిక్చర్స్ (ప్రైవేట్) లిమిటెడ్, గుంతకల్.


Ramaswami Iyer, B.A., B.L., at the Estates, Mount Road, Madras. Printed and Published by A. "Indian Express" Press Express Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 33
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
10-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

801142

### డాక్టర్ హొ చి-మిన్ అభ్యర్థన

నంగల్, ఫిబ్రవరి 8—భాక్రా-నంగల్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిననాడు తాను అభినందిస్తూ తంతి పంపుతానని ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హో చి-మిన్ నేడు భాక్రా డామ్ సైటులో చీఫ్ ఇంజనీర్ భాక్రా-నంగల్ ప్రాజెక్టు 1960 మార్చికి పూర్తికాగలదని తనకు తెలుపగా అన్నాడు. "ఆ రోజు నవభారత చరిత్రలో సుదినం. నేను ఆ రోజు మిమ్మల్ని అభినందిస్తూ సందేశం పంపుతాను. ఎందుకంటే, మీ విజయమే మా విజయం" అని ఆయన అన్నాడు. భాక్రా-నంగల్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత వియత్‌నామ్‌లో ఇలాటి ప్రాజెక్టు నిర్మించడంకోసం ఇక్కడి ఇంజనీర్లను, సాంకేతిక నిపుణులను తమ దేశానికి పంపవలసినదిగా కూడా ఆయన కోరాడు.

# ఇండియా, కాశ్మీర్‌ల మధ్య మరింత దృఢతర సంబంధం

## సుప్రీం కోర్టుకు, ఆడిటర్-జనరల్‌కు పూర్తి అధికారాలివ్వాలని సాదిక్ సూచన

### "యూనియన్ ప్రవేశంవల్ల కాశ్మీర్ ప్రజలు పూర్తిగా లాభం పొందడం అవసరం"

#### షేక్ అబ్దుల్లా అనుచిత వైఖరిపై విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—

కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తుచే ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశం ధ్రువపరచబడినందున కాశ్మీర్ ప్రజలు ఇతోధిక ప్రయోజనాలు పొందగల విధంగా ఇండియా, కాశ్మీర్ ప్రజల మధ్య సన్నిహితత్వం రాజకీయంగాను, మానసికంగాను ఇంకా దృఢతరం కావలెనని కాశ్మీర్ డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు శ్రీ జి. యం. సాదిక్ అన్నాడు.

శ్రీ సాదిక్ ఆయన ముఖ్య సహచరుడైన శ్రీ డి. పి. ధర్‌లు ప్రధాని నెహ్రూను, ఇతర నాయకులను కలుసుకొని, న్యాయ వ్యవహారాలలో సుప్రీం కోర్టుకు, ఆర్థిక వ్యవహారాలలో ఆడిటర్ జనరల్‌కు ఇతర రాష్ట్రాలపై అధికారం వున్నట్టే కాశ్మీర్‌పైన కూడా పూర్తి అధికారాలివ్వాలని వీరు సూచించారు.

ప్లెబిసైట్ విస్తృత సమస్యయని, ఇక ఇప్పటికైనా షేక్ అబ్దుల్లా ఇండియాలో కాశ్మీర్ విలీనాన్ని సమర్థించడం ద్వారా సహేతుకంగా వ్యవహరించగలడని తానాశిస్తున్నానని, కాశ్మీర్ ప్రజలకు అంతకు తప్ప వేరొక మార్గం లేదని ఆయన గ్రహించగలడని ఆశిస్తున్నానని విలేకరుల గోష్ఠిలో శ్రీ సాదిక్ అన్నాడు.

అప్పుడే అంతా నిశ్చయంగా వున్నదని చెప్పడానికి వీలులేకపోయినప్పటికీ అబ్దుల్లాను విడుదల చేయడంవల్ల కాశ్మీర్ పరిస్థితులు ఏమాత్రం తారుమారు కాలేదని కూడా సాదిక్ అన్నాడు.

ప్రధాని నెహ్రూతో తాను మాట్లాడిన విషయాలను గురించి వివరిస్తూ షేక్ అబ్దుల్లా విడుదల అనంతరం కాశ్మీర్ పరిస్థితులపై తనకు తన సహచరులకు కలిగిన అభిప్రాయాలను ఇండియా ప్రభుత్వానికి నివేదించినామని అన్నాడు.

బక్షీ గులాం మహమ్మద్‌తోను, ఆయన పార్టీ అయిన జాతీయ మహాసభతోను తనకు, తన పార్టీకి రాజీ కుదిరిందన్న వదంతులు సాదిక్ ఖండించాడు.

ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీ ధర్ కూడా శ్రీ సాదిక్‌తోపాటుగా ఈ విషయమై ముఖ్యంగా చెబుతూ ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశ సమస్య, ఇండియా కాశ్మీర్ సంబంధ బాంధవ్యాల విషయంలో తాము, తమ పార్టీ కూడా వెనుకటివలెనే దృఢమైన వైఖరి కలిగి వున్నామని అన్నారు.

కాశ్మీర్‌లో పరిపాలన సక్రమంగాను, శాంతియుతంగాను సాగడానికి వీలుగా తమ పార్టీ ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగా ప్రతిపక్షంగా వ్యవహరించగలదని వారిద్దరూ అన్నారు.

రేపు అసెంబ్లీ సమావేశంలో [illegible] నిర్మాణానికి తామొక బిల్లును ప్రతిపాదించబోతున్నామని కూడా వారు వెల్లడించారు.

ప్రస్తుతం ఇండియా పౌరులకు కాశ్మీర్ వెళ్ళడానికి ఇవ్వబడుతున్న పర్మిట్ విధానాన్ని తొలగించి, వారు ఇప్పటికంటె తేలికగా కాశ్మీర్‌కు రావడానికి అవకాశాలు కల్పించాలన్నారు.

ఇండియా, కాశ్మీర్‌లకు ప్రత్యేకంగా హైకోర్టు స్థాపించడమే కాక, కాశ్మీర్‌పై ఎలక్షన్ కమిషన్‌కు అధికార మివ్వాలని కూడా వారిద్దరూ సూచించారు.

పార్లమెంటుకు పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీలు వున్నట్లే కాశ్మీర్ అసెంబ్లీలో కూడా పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీలను స్థాపించాలని తమ పార్టీ కోరుతున్నదని కూడా వారు వెల్లడించి, ప్రజల ధనం వేలంవెర్రిగా ఖర్చుపెట్టబడకుండా చూడ్డానికి ఇది అవసరమన్నారు.

విలేకరుల గోష్ఠి ప్రారంభంలో శ్రీ సాదిక్ ఒక ప్రకటనను అందజేస్తూ, షేక్ అబ్దుల్లా విడుదల చేయబడినప్పటినుంచి తమ పార్టీ అనుసరిస్తున్న విధానం మార్చబడవలసి వచ్చిందని, షేక్ అబ్దుల్లా ఎన్నడో పరిష్కారమైపోయిన సమస్యలను గురించి ఇప్పుడు ఆందోళన ప్రారంభించడం తన సహచరులకు, అబ్దుల్లా అనుయాయులకు కూడా చాలా ఆశ్చర్యం కలిగించిందని శ్రీ సాదిక్ అన్నాడు.

షేక్ అబ్దుల్లా బాగా చర్చించిన తర్వాతనే 1953 సంవత్సరానికి చాలా పూర్వమే స్వయం నిర్ణయ సూత్రాన్ని, ప్లెబిసైట్‌ను త్యజించివేశారని, వెనుకనే ఇది మంచి నిర్ణయమైతే, ఇప్పుడు కూడా మంచి నిర్ణయమే కాగలదని శ్రీ సాదిక్ అన్నాడు.

నాలుగేళ్ళ డిటెన్షన్‌లో గడిపిన తర్వాత, స్థిరపడిపోయిన విషయాన్ని మళ్ళీ అబ్దుల్లా త్రవ్వడం బాగాలేదని శ్రీ సాదిక్ అన్నాడు.

అబ్దుల్లా ఇంతవరకు మామూలుగా ప్రజలు చేరే మసీదుల వద్దనే ఉపన్యాసాలు సాగిస్తున్నాడని, ఇందువల్ల ఆ ఉపన్యాసాలకు రాజకీయంగా ఏలాంటి ప్రాబల్యం వచ్చిందీ చెప్పడం దుర్లభమని కూడా అన్నాడు.

షేక్ అబ్దుల్లా విడుదల చేయబడడానికి పూర్వం ఆయనకు తానొక లేఖ పంపించినానని, అందులో కాశ్మీర్‌లో మారిన పరిస్థితులు వివరించి, ఇండియాతోనే కాశ్మీర్ సన్నిహితత్వం దృఢతరం కావలసిన అవసరాన్ని తను వివరించి వున్నానని, దానికి ఆయన సమాధానమే ఇవ్వలేదని సాదిక్ అన్నాడు.

అబ్దుల్లా అనుచరులు కొందరు తను అబ్దుల్లాను కలుసుకొని మాట్లాడాలని సూచించినారని, అబ్దుల్లా ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని ధ్రువపరచినపుడు మాత్రమే ఆయనతో తను మాట్లాడ్డానికి అవకాశం వుండగలదని తాను చెప్పినానని సాదిక్ అన్నాడు.

1947 లో ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశం పూర్తి అయిందని, తర్వాత కాశ్మీర్ రాజ్యాంగ-పరిషత్తు దానిని ధ్రువపరిచిందని, దానితోనే ఎవరికైనా అనుమానాలు వుండివుంటే అవి తొలగిపోక తప్పదని, జరిగినదంతా కాశ్మీర్ ప్రజలకు శ్రేయస్కరమేనని అన్నాడు.

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశం వల్ల కాశ్మీర్ ప్రజలు పూర్తిగా లాభం పొందడానికి, ఇండియన్ రిపబ్లిక్ మత ప్రసక్తి రహితమైన, విస్తృతమైన రిపబ్లిక్‌గా పరిఢవిల్లడానికి ఇప్పుడు కృషి జరగవలసి వున్నదని, అన్యమార్గం లేదని కూడా శ్రీ సాదిక్ అన్నాడు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—కేరళలో మేలి రకం ధాన్యం రకాలను అభివృద్ధి పరచడానికి మూడు సంవత్సరాలు పరిశోధనలు జరపడానికి ఒక పథకాన్ని భారత వ్యవసాయ పరిశోధన సంస్థవారు మంజూరు చేశారు. ఈ పథకం ఏప్రిల్‌లో ప్రారంభం కాగలదు. మొత్తం 3,24,720 రూపాయలు ఖర్చుకాగలదు.

గత 6 వ తేదీన లాల్‌ఖిల్లాలో వియెత్‌నామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హొచి-మిన్‌కు ఢిల్లీ పురపాలక సంఘం పౌరసన్మానం చేసినపుడు మునిసిపల్ చెయిర్మెన్ శ్రీ ఆర్. యన్. అగర్వాలా డాక్టర్ హోకు సమ్మానపత్రం సమర్పించారు

### నాజర్, కువాట్లీలకు నెహ్రూ అభినందనలు

#### నూతన రాజ్యావతరణ సందర్భంలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—సిరియా, ఈజిప్టు ల విలీనం చరిత్రాత్మకమైన, అత్యధిక ప్రాధాన్యం గల సంఘటనగా ఇండియా పరిగణించి హర్షిస్తున్నది.

భారత ప్రధాని నెహ్రూ ఈజిప్టు నాయకుడు నాజర్‌కు, సిరియా నాయకుడు కువాట్లీకి క్రింది సందేశం పంపారు:

"సిరియా, ఈజిప్టుల యూనియన్ అవతరణం అత్యధిక ప్రాధాన్యం కల చారిత్రాత్మక సంఘటన. మేమిందుకు హర్షిస్తున్నాము. ప్రభుత్వం తరపున, ప్రజల పక్షాన, నా తరపున మీకూ, మీ ప్రజలకు అభినందనలు అందజెయ్యడానికి ఎంతో ఆనందిస్తున్నాను."

తమ మధ్య స్నేహ, సహకార, సుహృద్భావ వృద్ధికి మొరాకో, సవూద్ అరేబియాలు ఒక ఒడంబడిక చేసుకొన్నట్లు మెక్కానుంచి గతరాత్రి అధికార ప్రకటన వెలువడింది.

### ఇండొనేసియా ప్రభుత్వానికి నేషనల్ ఫ్రంట్ "అల్టిమేటమ్"

#### రాజీనామా యివ్వకపోతే పోటీ ప్రభుత్వం స్థాపించగలమని సుమిత్రాన్ వివరణ

జెనీవా, ఫిబ్రవరి 8—

శ్రీ జువాండా నాయకత్వాన గల ఇండొనేసియా ప్రభుత్వం రాజీనామా యివ్వవలెనని ఇండొనేసియా నేషనల్ ఫ్రంట్ నేడు "అల్టిమేటమ్" యిచ్చింది.

ఇట్టి అల్టిమేటమ్ యిచ్చినట్టు ఫ్రంట్ అగ్రనాయకులలో ఒకడైన డాక్టర్ సుమిత్రాన్ ఇక్కడ నుంచి వెలువడే "ట్రిబ్యూన్ డిజెనీవ్" అనే వార్తాపత్రిక విలేకరితో జరిపిన ఒకగోష్ఠిలో వెల్లడించాడు.

జువాండా ప్రభుత్వం రాజీనామా యివ్వడానికి నిరాకరించిన పక్షంలో, ఇండొనేసియా బ్యాంకి మాజీ గవర్నర్ షఫ్రుద్దీన్ ప్రవిర నెగారా ప్రధానిగా సుమిత్రాతో పోటీ ప్రభుత్వం ఏర్పాటు చేసి, జువాండా గౌరవంగా రాజీనామా యివ్వడానికి మరొక అవకాశ మివ్వగలమని, అప్పటికీ ఆయన రాజీనామా యివ్వకపోతే నేషనల్ ఫ్రంట్ ప్రాబల్యంలో కల ప్రాంతాలను తన అధీనంలోకి తీసుకొని, న్యాయసమ్మతమైన ఇండొనేసియా ప్రభుత్వం ఏర్పడినట్టు ప్రకటించి, తమను గుర్తించవలసిందిగా ప్రపంచ రాజ్యాలను కోరగలమని డాక్టర్ సుమిత్రాన్ తెలియజేశాడు.

ఇండొనేసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నో, ప్రధాని జువాండాలు దేశ సంపదలను దుర్వినియోగం చేసి, ఎన్నెడలా కల్లోల పరిస్థితి తెచ్చిపెట్టినారని ఆయన విమర్శించాడు.

ఇప్పుడు ఇండొనేసియన్ ప్రభుత్వ నాయకులు కమ్యూనిస్టులనునమ్ముకుని వున్నారంటూ, ఈ కమ్యూనిస్టులు ఇండొనేసియాలో ఆకస్మిక విప్లవం తేవడానికి పథకం వేస్తున్నారని చెప్పాడు.

### సుకర్నోకు రక్షణ ఏర్పాట్లు హెచ్చింపు

క్యోటో (జపాన్), ఫిబ్రవరి 8— జపాన్‌లో వినోదార్థం పర్యటిస్తూ యిక్కడకు వచ్చిన ఇండొనేసియా ప్రెసిడెంట్ సుకర్నోకు రక్షణ సిబ్బందిని జాపనీస్ అధికారులు హెచ్చించారు.

ఇండొనేసియా మంత్రివర్గంలోని కమ్యూనిస్టులను బహిష్కరించాలని కోరుతున్న "యంగ్ కర్నల్స్" వర్గం నాయకుడు కర్నల్ వెంజీ సుసువుల్ టోకియో నుంచి అకస్మాత్తుగా వెళ్ళిపోయినందున జాపనీస్ అధికారులు ఈ చర్య తీసుకొన్నట్టు భావించబడుతున్నది.

### కర్నల్ లూబిస్ అరెస్టుకు ఉత్తరువు

జకార్తా, ఫిబ్రవరి 8— గత నవంబర్‌లో ఇండొనేసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నోను హత్య చెయ్యడానికి ప్రయత్నించాడన్న ఆరోపణపై కర్నల్ జుల్కిఫ్లీ లూబిస్‌ను అరెస్టు చెయ్యడానికి సైనికాధికారులు ఉత్తరువుచేశారు.

### ఫ్రెంచి విమానాలచే టునీసియా సరిహద్దు గ్రామం విధ్వంసం

#### స్కూలుపై, రెడ్‌క్రాస్ వ్యానులపై దాడిచెయ్యగా 100 మంది మరణం, 90 మందికి గాయాలు

ఫ్రాన్సులోని టునీసియన్ రాయబారికి పిలుపు

ట్యూనిస్, ఫిబ్రవరి 8—

టునీసియన్ సరిహద్దు గ్రామంపై ఫ్రెంచి విమానాలు దాడిచేసిన కారణంగా ఫ్రాన్సుకు, పూర్వపు ఫ్రెంచి ప్రొటెక్టరేట్ టునీసియాకు మధ్య నేటిరాత్రి కొత్త తీవ్రవివాదం ప్రారంభమైంది.

సకియెట్ సిది యూసఫ్ అనే గ్రామంపై ఫ్రెంచి విమానాలు దాడి చేసి మూడింట రెండువంతుల గ్రామాన్ని విధ్వంసం చేసివేసినవని, తత్ఫలితంగా 64 మంది మరణించారని, 87 మంది క్షతగాత్రులైనారని టునీసియనులు పేర్కొంటున్నారు.

ఈ దుర్ఘటన జరిగిన వెనువెంటనే ఫ్రాన్స్‌లోని తమ రాయబారిని టునీసియా పిలిపించివేసింది. టునీసియాకు స్వాతంత్ర్య ప్రదానం జరిగిన మీదట జరిగిన ఫ్రాంకో టునీసియన్ ఒడంబడికవరంగా టునీసియాలో వుంచబడిన ఫ్రెంచి దళాలను ఉపసంహరించుకోవాలని ఫ్రాన్సును టునీసియా హెచ్చరించింది కూడా.

ఫ్రెంచి విమానంపై కాల్పులు జరిగిన కారణంగా సరిహద్దు గ్రామంలోని విమాన విధ్వంసక స్థావరాలపై 25 ఫ్రెంచి బాంబర్ ఫైటర్ విమానాలు దాడి చేసినట్లు ఫ్రెంచి మిలిటరీ అధికారులు పేర్కొన్నారు.

టునీసియాలోని విమాన విధ్వంసక స్థావరాలపై తమ విమానాలు తీసుకున్న చర్య న్యాయమైన ఆత్మరక్షణ చర్యఅని ఫ్రెంచి రక్షణ మంత్రి శ్రీ జాక్వెస్ చాబన్ డెల్మాస్ ప్రకటించాడు.

1200 మంది జనాభాగల గ్రామంపై ఫ్రెంచి విమానాలు గంటంబావు ఎడ తెరిపి లేకుండా బాంబుల వర్షం కురిపించిందని, ఒక బాంబు ఒక స్కూలుపై పడగా దానిమూలంగా బడి పిల్లలు మరణించారని టునీసియన్ అధికారులు తెలియజేశారు.

క్షతగాత్రులైన టునీసియనులను కెఫ్ అనే గ్రామానికి తీసుకొనిపోబడగా అక్కడ ఫ్రెంచి వ్యతిరేక ప్రదర్శనలు జరిగినట్లు నేటిరాత్రి తెలియవచ్చింది.

సరిహద్దు దేశం అల్జీరియా విప్లవకారులకు టునీసియా తోడ్పడుతున్నట్లు ఫ్రాన్సు కొంతకాలంగా ఆరోపిస్తున్నది.

#### బొర్గిబా హెచ్చరిక

ట్యూనిస్, ఫిబ్రవరి 8—టునీసియా ప్రెసిడెంట్ బొర్గిబా నేటిరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ ఫ్రాన్సులోని తమ రాయబారిని పిలిపించివేసినామని, ఇక ఫ్రాన్సు, టునీసియాల మధ్య మామూలు సంబంధాలు వుండబోవని టునీసియాలోని ఫ్రెంచి ప్రతినిధికి స్పష్టం చేసినామని వెల్లడించాడు.

వాషింగ్టన్‌లోని టునీసియన్ రాయబారికి ఫ్రెంచి విమానాల చర్య గురించి తెల్పబడిందని కూడా ఆయన అన్నాడు.

"ఫ్రెంచి దళాల ఉపసంహరణను [illegible] ప్రారంభమైంది. ఇక జర్నీ నుంచి కూడా ఫ్రెంచివారు వైదొలగేటట్లు చూస్తాము.

"ఫ్రాన్సుతో మనకు సంఘర్షణ లేదు. అయితే నేడు ఫ్రాన్సు జరిపిన దురాక్రమణ శత్రుత్వానికి నాంది. ఇకముందు కూడా మనం శాంతియుత విధానాలనే అనుసరించుదాము. శాంతినే నమ్ముకొనివుందాము" అని కూడా ఆయన అన్నాడు.

తొమ్మిదిమంది స్త్రీలు, 12 మంది పిల్లలతో సహా 72 మంది ఫ్రెంచి విమానాల దాడి వల్ల మరణించినట్లు నేటిరాత్రి బాగా ప్రొద్దుపోయాక టునీసియన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఫ్రెంచి విమానాలు రెడ్‌క్రాస్ వ్యానులను కూడా విధ్వంసం చేసినవి.

టునీసియాలో వుంచబడిన ఫ్రెంచి దళాల రాకపోకలు నిషేధించ బడినట్లు టునీసియా మంత్రివర్గ అత్యవసర సమావేశం జరిగిన మీదట ఒకఅధికార ప్రకటన వెలువడింది.

ఫ్రెంచి విమానాల దాడుల వల్ల 100 మంది మరణించారని, 75 మంది క్షతగాత్రులైనారని రాబట్ (మొరాకో)లోని టునీసియన్ రాయబారి కార్యాలయం ప్రకటించింది. ట్యూనిస్‌లో అధికారులు కూడా ఫ్రెంచి విమానాల దాడుల వల్ల 100 మందికి పైగా మరణించినట్లు చెబుతున్నారు.

సకియెట్ సిది యూసఫ్‌కు ఎదురుగా కల ఫ్రెంచి సరిహద్దు స్థావరంపై విహరిస్తున్న తమ విమానంపై టునీసియా నుంచి కాల్పులు జరుపబడినవని, టునీసియాపై అది బలవంతంగా దించబడిందని ఫ్రెంచి మిలిటరీ అధికారులు అంటున్నారు.

సకియెట్ సిది యూసఫ్ టునీసియా—అల్జీరియా సరిహద్దులో వున్నది.

### యెమెన్ రాజుచే సింహాసన పరిత్యాగం

అడెన్, ఫిబ్రవరి 8—వ్యాధిగ్రస్తుడైవున్న యెమెన్ రాజు అహమ్మద్ సింహాసన పరిత్యాగం చేసినట్టు, ఒక వార్త చేరగా, ఈజిప్షియన్—సిరియన్ రిపబ్లిక్‌లో యెమెన్ చేరనున్నదని మరొ వార్త చేరినట్లు "న్యూస్ క్రానికల్" ప్రకటించింది.

ఏడెన్‌లోని [illegible] యెమెన్ రాజును [illegible] కుట్ర పన్నినట్టుగా కైరోనుంచి వెలువడిన వార్తలు సత్యదూరమని అధికారవర్గాల [illegible] తెలియ[illegible]

### ఆధునిక ప్రపంచపు అద్భుతాలలో ఒకటి

#### భాక్రా-నంగల్ ప్రాజెక్టుకు డాక్టర్ హో ప్రశంస

ఐదు శతాబ్దాలుగా ఆసియా అంతటా మహా నిర్మాణాలు సాగించిన భారతీయులకు అనుగుణంగా వున్నదని ఉప ప్రధాని జోహార్లు

నంగల్, ఫిబ్రవరి 8—

ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హో చి-మిన్ నంగల్ సమీపంలోని ఒక గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, "నేను నా సోదరుల మధ్య, సోదరీమణుల మధ్య వున్నట్టే భావిస్తున్నాను. వియత్‌నామ్‌కు, భారత దేశానికి పెక్కు విషయాలలో సామ్యం వుంది. మీరూ, మేమూ కలిసి శాంత్యభ్యుదయాల వైపుకు పరిక్రమిద్దాము" అన్నాడు.

డాక్టర్ హో చి-మిన్ నేడు ఉదయం భాక్రా డామ్ సైటులో మూడు గంటలపాటు గడిపాడు. ఇరుకైన భాక్రా చరియగుండా శరవేగంతో ప్రవహిస్తున్న సట్లెజ్ నదీ తీరంలో ఆయన నిలబడి "మీరు మీకోసం అత్యద్భుతమైన పని చేస్తున్నారు. మీ విజయమే మా విజయం గనుక, మీ విజయాన్ని చూచి మాకు చాల సంతోషంగా వుంది." అని అన్నాడు.

డాక్టర్ హో చి-మిన్ తర్వాత పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో భాక్రా ప్రాజెక్టుపై తన భావాలు తెలుపుతూ, "మా ప్రియమిత్రులు పండిట్ నెహ్రూ, పంజాబ్ గవర్నర్, చీఫ్ ఇంజనీర్‌గార్ల అనుమతితో భాక్రా డామ్‌ను చూడగలిగాము. అది ఆధునిక ప్రపంచంలోని అద్భుతాలలో ఒక్కటని అన్నాడు. భారతదేశం వివిధ రంగాలలో సాధిస్తున్న విజయానికి ఆయన సంతోషం ప్రకటించాడు.

"మీరు ఎవరికోసం, ఎందుకు ఇదంతా చేస్తున్నారో తెలుసా? మీ సౌభాగ్యం కోసం, మీ సంతానం సౌభాగ్యం కోసం, శాంతి, ప్రజాస్వామ్యాల కోసం ఈ పని చేస్తున్నారు" అని ఆయన తనే ప్రశ్నించుకుని తనే సమాధానమిచ్చాడు.

"వియత్‌నామ్‌లోను ఇలాటి ప్రాజెక్టులు నిర్మించబడుతున్నావా?" అని ప్రశ్నించగా, "భారతదేశం జరుపుతున్న గొప్ప అభివృద్ధి కార్యక్రమాన్ని చూడడానికే వచ్చాము. మీ ఈ అనుభవం నుండి మేము కొంతనేర్చుకుంటాము. మీ దేశంలో లాగే మా దేశంలోను దారిద్ర్యం, తక్కువ రాబడి వున్నాయి. ఈ మానవజాతి ఇరు శత్రువులపై మీ లాగే మేమూ పోరాటం ప్రారంభించాము" అని ఆయన సమాధానం చెప్పాడు.

"మీరు మీ పని ముగిసిన తర్వాత అనుభవం గలవో ఇంజనీర్లను మా దేశానికి పంపుతారని ఆశిస్తున్నాను" అని ఆయన పంజాబ్ గవర్నర్ వైపు తిరిగి అన్నాడు.

భారత ప్రభుత్వం ఘనవిజయాలవట్ల తన పక్షాన, తన దేశం పక్షాన ఆయన శుభాకాంక్ష లందజేశాడు. సమీప భవిష్యత్తులో ఇతోధిక విజయం చేకూరాలని కూడా ఆయన కోరాడు.

ఉత్తర వియత్‌నామ్ ఉపప్రధాని, హోం శాఖా మంత్రి శ్రీ ఫామ్ టోయాంగ్ ముచ్చటిస్తూ ఐదు శతాబ్దాల కిందట ఒక్క భారత దేశంలోనే కాక, ఆసియా అంతటా అపూర్వమైన కట్టడాలు కట్టిన భారతీయులకు తగినట్టుగానే భాక్రా ప్రాజెక్టు వున్న దన్నాడు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొంటున్న కార్మికులకు ఆయన హృదయ పూర్వకమైన శుభాకాంక్షలు అందజేశాడు.

హో చి-మిన్ సపరివారంగా ఢిల్లీనుంచి స్పెషల్ రైలులో నేడు ఉదయం నంగల్ డామ్ రైల్వే స్టేషనుకు వచ్చాడు. రైలుస్టేషను రంగు రంగు కాయితాలతోను, భారత, ఉత్తర వియత్‌నామ్ పతాకాలతోను రమ్యంగా అలంకరించబడింది. రైలు స్టేషనులో వేచివున్న అసంఖ్యాక ప్రజలు డాక్టర్ హోకు, పంజాబ్ గవర్నర్ శ్రీ సి. పి. ఎన్. సింగ్ స్వాగత మివ్వగా జయ జయ ధ్వానాలు చేసింది.

డాక్టర్ హో తర్వాత కారులో భాక్రాడామ్ సైటుకు వెళ్ళాడు. దారి కిరు ప్రక్కల చేరిన అసంఖ్యాక జనం ఆయన కారులో వెళ్ళుతుండగా జయ జయ నినాదాలు చేసింది.

ప్రాజెక్టు జనరల్-మేనేజర్ శ్రీ [illegible] ఆయనను ప్రాజెక్టు అంతటా త్రిప్పి వివిధ విషయాలు తెలిపాడు. 174 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న ఈ ప్రాజెక్టు 1960 మార్చినెలకు పూర్తికావలసి వుందని, దీనివల్ల అదనంగా కోటియకరాలకు సేద్యపునీరు కల్పించబడుతుందని, 10 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని అన్నాడు.

తర్వాత ఇంజనీరు నదికి ఎదురుగా 50 అడుగుల వ్యాసంగల ఒక సొరంగంలో సట్లెజ్ నది నిరువడుతున్న ప్రాంతాన్ని చూపించాడు.

డాక్టర్ నంగల్ ప్రాజెక్టు [illegible] హారకు, ఉత్తమ యంత్ర సామగ్రిని మెచ్చుకున్నాడు. తర్వాత ఆయన నెల్లా సస్పెన్షన్ బ్రిడ్జిని చూచినపిదప భోజనానికి సట్లెజ్ సదన్‌కు వచ్చాడు.

డాక్టర్ హో చి-మిన్ నంగల్‌కు ఆరు మైళ్ళ దూరంలోని బెహొదల గ్రామంలో నేడు మధ్యాహ్నం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, తను ఇక్కడ తన సోదర సోదరీమణుల మధ్య వున్నట్టుగానే భావిస్తున్నానని అన్నాడు. వియత్‌నామ్‌కు, భారత దేశానికి పెక్కు విషయాలలో సామ్యమున్నదని, రెండు శాంత్యభ్యుదయ లక్ష్యంతో సాగిపోతున్నవని అన్నాడు.

బెహొదల గ్రామవాసులు... డాక్టర్ హోకు ఘన స్వాగతమిచ్చారు. ఈ గ్రామం ఊనా కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతంలో వుంది.

పంజాబీలకు వియత్‌నాం ప్రజలపట్లగల ప్రేమాదరాలను తను తనదేశం వెళ్ళిన తర్వాత తెలియజేస్తానని అన్నాడు. పంజాబ్ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి పొందాలని ఆయన ఆశించాడు.

### సుకర్నో హత్యకు కరాచీలోనే కుట్ర జరిగిందా?

కరాచీ, ఫిబ్రవరి 8—ఆఫ్ఘన్ రాజును, ఇటీవల కరాచీ వచ్చి వెళ్ళిన ఇండొనేసియా ప్రెసిడెంట్ సుకర్నోను హత్య చేయడానికి కుట్ర చేసినాడన్న ఆరోపణపై 8 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు కరాచీ పత్రిక "అంజామ్" నేడు ప్రకటించింది.

ఈ వార్తను గురించి వ్యాఖ్యానించడానికి పోలీసు అధికారులు నిరాకరించారు. కాని, కొందరిని ప్రశ్నించడానికి తాము అరెస్టు చేసివున్నామని వారు చెప్పారు.

ఆఫ్ఘన్ రాజు పాకిస్తాన్ పర్యటనకై కరాచి వచ్చినపుడు పోలీసులు ఈ కుట్ర సంగతి విన్నారని, పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఇస్కందర్ మీర్జా సూచనలపై ప్రత్యేకంగా సిబ్బంది దర్యాప్తు జరుపుతున్నదని కూడా ఈ పత్రిక ప్రకటించింది.

#### "ఆజాద్ కాశ్మీర్ దళ" నాయకుల అరెస్టు

శ్రీనగర్, ఫిబ్రవరి 8—"ఆజాద్ కాశ్మీర్ సైన్యం" అని వ్యవహరించబడుతున్న దళాలకు చెందిన ఇద్దరు సీనియర్ కమీషన్ అధికారులను, ఒక సీనియర్ నాన్ కమిషన్ అధికారిని రెండు వారాల క్రితం పాకిస్తాన్ ప్రభుత్వం దీర్ఘకాలక శిక్షలను విధించినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ ఆక్రమణ కిందగల కాశ్మీర్ భూభాగంలో వున్న పాకిస్తాన్ సైన్యంపై పోరాడడానికి వీరు కుట్ర చేసినట్టుగా వీరిపై నేరారోపణ జరిగింది.

సుధన్‌లు పాకిస్తాన్ సైనికులతో తగాదాలు పడుతూ వున్నందున, వారితో తగాయిదా పెట్టుకొనడమే సుధన్‌ల స్వభావమైనందున "ఆజాద్ కాశ్మీర్ సైన్యానికి చెందిన సుధన్ దళాలను పాకిస్తాన్ ప్రభుత్వం రద్దు చేసినట్టు కూడా తెలుస్తున్నది.

"ఆజాద్ కాశ్మీర్" సైన్యంలో విలీనం చేయబడిన సుధాన్ వాజీ సైనికులు ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో అనేక రంగాలలో పోరాడినవారు.

"ఆజాద్ కాశ్మీర్ సైనికులు" పూర్తిగా అసంతృప్తి చెందినారని, పాకిస్తాన్ ఆక్రమణ కింద కాశ్మీర్ ప్రాంతం సొంత రాజ్యాంగ నిర్మాణ పథకం ఏర్పాటుచేసికొని, ఆ ప్రాంతీయులే తమ భవిష్యత్తును నిర్ణయించుకొనవలెనని వారు కోరుతున్నారని కూడా తెలుస్తున్నది.

మంగ్లా ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రచారం సాగించిన "ఆజాద్ కాశ్మీర్" పౌరులను అనేకమందిని పాకిస్తాన్ సైన్యం వధించడంతో పాకిస్తాన్ సైన్యానికి "ఆజాద్ కాశ్మీర్ సైన్యా"నికి తరుచు సంఘర్షణలు జరుగుతూ వస్తున్నవని కూడా తెలుస్తున్నది.

### కార్మిక వివాదాల పరిష్కార పద్ధతులపై గిరి-నందాగార్ల మధ్య విభిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—కార్మికుల వివాదాలను విధిగా ట్రిబ్యునల్స్ ద్వారా పరిష్కారం చేయించే పద్ధతిని రద్దు చేయాలని కేంద్ర మాజీ కార్మిక మంత్రి, ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరిగారు చేసిన సూచనకు, వెంటనే కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సమాధానం చెబుతూ శ్రీ గిరిగారి సూచన ఆచరణలో కల్లోల పరిస్థితులకు దారి తీయగలదని వివరించారు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంతో సన్నిహితమైన సంబంధాలను కలిగివున్న ఈ ఉభయ నాయకులు నేడిక్కడ పరిశ్రమల నిర్వాహకులకు సంబంధించిన సమస్యలపై జరిగిన విద్వద్గోష్ఠిలో పాల్గొని పైన వివరించిన విభిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు.

అయితే శ్రీ గిరిగారి సూచనను, రెండు మూడు సంవత్సరాలపాటు కొన్ని చోట్ల ప్రయోగంగా అమలు జరిపి ఫలితాలు చూడవచ్చునని మంత్రి శ్రీ నందా ఆమోదించారు. ఈ విషయాన్ని వచ్చే కార్మిక సలహా సంఘ సమావేశంలో ప్రతిపాదించి, కార్మిక వివాదాలను రాజీ జరిపించడానికి ప్రభుత్వానికిగల అధికారాలను ఆరు నెలలు లేదా సంవత్సరంపాటు వినియోగించకుండా వుండడానికి ఎంతవరకు అంగీకరించగలరో తెలుసుకొనగలనని అంటూ శ్రీ నందా నవ్వుతూ ఇలా అన్నారు:

"కార్మిక మంత్రిగా వున్నవారు, ప్రస్తుతానికి కార్మిక మంత్రి కానివారు చెప్పింది చేసి చిక్కులలో పడలేరు."

అంతకు ముందు శ్రీ గిరిగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"పారిశ్రామిక సంబంధాలు సక్రమంగా వుండాలంటే, పరిశ్రమల స్థాయిలోనే వివాదాలు, అభిప్రాయ భేదాలు పరిష్కారం కావాలంటే, ఇతరుల ద్వారా రాజీ జరిపించడమనే దానికి అవకాశం లేదు. అందుకు సంబంధించిన చట్టాలలో వున్న ఏర్పాట్లను తొలగించవలసిందే. దానివల్ల ట్రేడ్

(మిగతా 2 వ పేజీలో)







అన్ని మందుల షాపులలోను లభించును.

మధురమైన మీ ఆనందానికి

నూట్రైన్ మేలిరకం మిఠాయిలు

ది నూట్రైన్ కన్ఫెక్షనరీ కంపెనీ లిమిటెడ్
చిత్తూరు — ఆంధ్ర.


R. N. DIESEL ENGINES 7/10 B.H.P., 800/1200 R.P.M.
స్టాకువద్ద
Imperial Keighley
CRUDE OIL ENGINES
15/16 B.H.P., 490. R.P.M.
JAYEMS ENGINEERING CO.
26, Erabalu Chetty Street, MADRAS.
Phone: 55137. Gram: "JAYEMS"
AHMEDABAD BANGALORE COIMBATORE CALCUTTA NEW DELHI KANPUR BOMBAY NAGPUR SECUNDERABAD LUDHIANA BATALA
R.C.Adv.


## హైవేను డిపార్టుమెంటు
### శ్రీకాకుళం డివిజన్
### చిట్ టెండరు నోటీసు

R.C. No. 2200|- 58 HD D|30-1-58

(శ్రీకాకుళం జిల్లాలో గవర్నమెంటు సీలు వేసిన టెండర్లు, జిల్లాబోర్డు రోడ్డు మరమ్మత్తు 1958—59 సం.కు శ్రీకాకుళము డివిజనల్ ఇంజనీరుగారిచే 4—3—1958 తేదిన 2 గంటలవరకు తీసుకొనబడును. టెండర్లు అదే రోజున 2—15 గంటలకు తెరువబడును.

(1) పనియొక్క వివరము (2) ధరావత్తు సొమ్ము (3) టెండరు ఫారముల ఖరీదు మొదలగు వివరములు డివిజనల్ ఇంజనీరు గారి ఆఫీసు నోటీసు బోర్డునందు చూచి తెలుసుకొనగలరు.

టెండరుఫారములు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో 20—2—1958 తేదీ నుండి 3—3—58 వరకు పైన ఉదహరించినట్లు టెండరు ఫారము ఖరీదు అమ్మకము పన్నుతో సహా హైవేను III other remittances కు డివిజనల్ ఇంజనీరు, హైవేను, శ్రీకాకుళం వారి పద్దుకు జమకట్టి చలానా పంపినవారు డివిజనల్ ఇంజనీరు వారి ఆఫీసు హెడ్ గుమాస్తా నుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడదు.

ప్రతి టెండరు పదరునకు ఎదురుగా నోటీసు బోర్డులో ఉదహరించిన సొమ్మును గవర్నమెంటు పనులకు, రెవిన్యూ డిపాజిట్సుకున్ను, జిల్లాబోర్డు పనులకు (శ్రీకాకుళం, జిల్లాబోర్డు జనరల్ఫండ్సు) కున్ను, ట్రెజరీలో కట్టి, చలానులు టెండరుతో జతపరిచి టెండరు పెట్టవలెను.

డివిజనల్ ఇంజనీర్ (హైవేస్) శ్రీకాకుళం.

## ఆగ్నేయ రైల్వే
### టెండరు తెరచు గడువు తేదీ పొడిగింపు

1-4-58 లగాయితు 31—3—59 వరకు ఆగ్నేయ రైల్వే సిబ్బందికి దుస్తులు తయారుచేసే విషయంలో ఇటీవల ఈ పత్రికలో ప్రకటించబడిన GM|S1|A|4(58-59) నంబరు టెండరు తెరచే తేదీ 11—2—58 నుంచి 17—2—58 తేదీకి పొడిగింపబడింది.

జనరల్ మేనేజరు.

**1958 ఫిబ్రవరి 10, సోమవారం**
**హేమలంబనామసంవత్సర**
**మాఘ బహుళ సప్తమి**
సప్తమి సా॥ 5-45 గంటలవరకు
స్వాతి ప॥ 2-15 గంటలవరకు
వర్జ్యం: సా॥ 7-45 నుంచి 9-20 గం॥ కు

## తెలంగాణా పురోభివృద్ధికి కృషి

హైదరాబాద్, ఫిబ్రవరి 8—తెలంగాణా ప్రజల యోగక్షేమాలను పరిరక్షించుకోడానికి తీసుకోదగు చర్యల గురించి పరిశీలించే నిమిత్తం ఈ నెల ఆఖరువారంలో హైదరాబాద్లో తెలంగాణా మహాసభ సమావేశాన్ని జరపడానికి ఏర్పాట్లు చేయబడుతున్నవి.

ఇండియా ప్రెసిడెంట్ జారీ చేసిన ఉత్తరువు ననుసరించి తెలంగాణాకు ఏర్పాటు చేయబడిన ప్రాంతీయ సంఘ కార్యక్రమాలను శ్రద్ధగా పరిశీలించడం మహాసభ లక్ష్యంగా ప్రకటింపబడింది.

తెలంగాణా ప్రజల సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించవలసినట్లు కనాడా తెలియజేయబడింది. ఈ సందర్భంలో మహాసభవారు ఒక ప్రశ్నావళిని ప్రకటించారు. అందులో తెలంగాణాకు హామీ ఇవ్వబడిన రక్షణలను అమలు పరచడానికి తీసుకోదగు చర్యల గురించి సమాచారాన్ని కోరే ప్రశ్నలు వున్నవి

# దిగుమతులపై ఇంకా కొంతకాలం కట్టుదిట్టాలు
## —మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, నేడిచ్చట దిగుమతుల సలహా సంఘసమావేశంలో ప్రసంగిస్తూ విదేశాలనుంచి దిగుమతులమీద ఇకముందు కూడా తగిన ఆంక్షలు గత ఏడాది వలెనే వుండిపోగలవని అన్నారు.

విదేశ కరెన్సీ నిల్వల పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు, పరిణామాలు కానవస్తున్నవని, వానిని ఎంతమాత్రం విస్మరించరాదని హెచ్చరించారు కూడా.

గత ఏడాది చివరి నాలుగు నెలలలోను స్టర్లింగ్ నిల్వల తగ్గుదల 58 కోట్లు రూపాయలు కాగా, ఆ కిందటి నాలుగు నెలలో తగ్గుదల 100 కోట్ల రూపాయలుగా వుందన్నారు. ఇక ఈ ఏడాది మొదటివారంలో స్టర్లింగ్ నిల్వల తగ్గుదల మరీ తక్కువగా వుందన్నారు. కొత్త దిగుమతుల ఫలితం, ఇంతవరకు అనుసరిస్తూ వచ్చిన దిగుమతుల విధానం ఫలితాలు కొంతవరకు కానవస్తున్నవని, పరిస్థితి కొంత మెరుగుపడినా, ఇంకా తీవ్రంగానే వుందని హెచ్చరించారు.

వచ్చే అర్థ సంవత్సరానికి కొత్త దిగుమతుల విధానాన్ని రూపొందించడంలో పరిశ్రమలకు కావలసిన మేరకు ముడి పదార్థాలను సప్లయి చేయడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నం జరుగుతుందన్నారు. అప్పటికి పరిస్థితి కటకటగానే వుంటుందన్నారు. "అయితే ఇందువల ఏర్పడగల కొరతలను అవరాగా తీసుకొని ధరలు పెరిగిపోకుండా చూడడం చాలా అవసరం. అందులో మీ సహాయం కావాలి." అని కూడా ఆయన సలహా సంఘ సభ్యులను కోరారు.

కొత్తగా తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన యంత్రాలు దిగుమతికంటె పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాల సప్లయికి హెచ్చు ప్రాధాన్య మివ్వాలన్నారు దేశంలోవున్న పరిశ్రమల ఉత్పాదక శక్తిని పూర్తిగా వినియోగించుకొన లేనప్పుడు, కొత్త పరిశ్రమలను వెంటనే నెలకొల్పడ మనేది అవాంఛనీయం కాగలదని కూడా మంత్రి శ్రీ దేశాయ్ చెప్పారు.

వాయిదాలమీద చెల్లింపు పద్ధతిని యంత్రాలు వగైరాల దిగుమతికి పరిమితమైన అవకాశాలు కలవన్నారు. చిత్తం వచ్చినట్టుగా దిగుమతులు చేసి, దేశం భవిష్యత్తును తనఖా పెట్టడానికి ఏ విధంగాను ప్రయత్నించరా దన్నారు. వాయిదా చెల్లింపు పద్ధతిని దిగుమతి చేసుకొనే యంత్రాలతో ఏర్పాటుచేసే పరిశ్రమలు, ఆ సొమ్ము చెల్లించవలసి వచ్చే సమయానికి తగిన విధంగా ఉత్పత్తిని ప్రారంభించి, విదేశ కరెన్సీని సంపాదించేవిగా వుండాలని, అలాంటి వానికే వాయిదాల చెల్లింపు పద్ధతిని అనుమతిస్తారని అన్నారు. అలా కానప్పుడు, కేవలం అప్పులు పెంచుకొనడానికి గాను దిగుమతులు చేసుకోరాదని స్పష్టం చేశారు. అందువల్లనే వాయిదాల పద్ధతిని విదేశాలనుంచి దిగుమతులు చేసుకొనదలుస్తున్న వారు ముందుగా తమ పథకాలను గురించి ప్రభుత్వానికి సంతృప్తి కలిగించా లన్నారు.

విదేశ పెట్టుబడులను గురించి మంత్రి శ్రీ మొరార్జీ ప్రస్తావిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను బలపరచి, విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న కొన్ని వస్తువులను దేశంలోనే ఉత్పత్తి చేసిపెట్టగల పరిశ్రమలలో విదేశ పెట్టుబడులను హెచ్చుగా ఆహ్వానించగల మన్నారు.

అమెరికా, రష్యా, పశ్చిమ జర్మనీ, బ్రిటన్, జపాన్లనుంచి వచ్చిన హెచ్చు మొత్తాల ఆర్థిక సహాయాన్ని గురించి పరిశ్రమల మంత్రి ప్రస్తావిస్తూ, వీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలపడి, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక జయప్రదం కావడానికి సహాయం జరిగిం దన్నారు. ప్రపంచ బ్యాంకి, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థవంటి అంతర్జాతీయ సంస్థలు కూడా పూర్తిగా సహాయపడిన వన్నారు.

అయినప్పటికి దేశం ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వుందని, ఇంకా కొంతకాలంవరకు ఇలాగే వుండగలదని, అందుకు కారణాలు అందరికీ తెలిసినవేనని కూడా చెప్పారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని కీలకమైన కార్యక్రమాలను పూర్తి చేయాలనే పట్టుదల కలదని, వానితోపాటు పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు కూడా సప్లయి చేయవలసి వుందని, వీటన్నింటికి హెచ్చు మొత్తాలు విదేశ కరెన్సీలో చెల్లించవలసి వుంటుందన్నారు.

విదేశాలనుంచి ముడి పదార్థాలను దిగుమతి చేసుకొనడంకంటె, దేశంలోనే లభ్యమౌతున్నవారిని వానిని వినియోగించుకొనడానికి దేశంలోని పారిశ్రామికులు ప్రయత్నించాలని కూడా మంత్రి శ్రీ దేశాయ్ విజ్ఞప్తి చేశారు.

### చర్చల వివరాలు

ఆ తరువాత జరిగిన చర్చలలో భారత వాణిజ్య మండలుల ఫెడరేషన్ ప్రెసిడెంట్ శ్రీ బాబూభాయ్ షినాయ్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా దేశానికి 289 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం లభించిందని, ఆ మొత్తంతో విదేశ కరెన్సీ చిక్కులను పరిష్కరించుకోవచ్చు నన్నారు. అందువల్లనే దిగుమతుల విధానాన్ని సడలించి, ధారాళంగా దిగుమతులకు అవకాశ మివ్వాలన్నారు. విదేశాలలో తయారైన వస్తువులకంటె, వానిని ఇండియాలో తయారు చేసుకొనడానికి అనువుగా ముడి పదార్థాలను దిగుమతి చేసుకోవా లన్నారు.

శ్రీ హెచ్. సి. దాసప్పగారు, త్వరితంగా ఫలితాల నిచ్చే పథకాలకు అవసరమైన దిగుమతులకు అవకాశ మివ్వాలన్నారు. అందుకు స్టెయిన్లెస్ స్టీలును ఉదాహరణగా చెప్పారు.

శ్రీ మదన్మోహన్ రుయా, విదేశాలనుంచి ఆను ముఖ్యంగా ఆఫ్రికానుంచి పత్తి దిగుమతి ఆవశ్యకతను వివరించారు. అమెరికానుంచి దిగుమతికి ఇచ్చిన లైసెన్సులు పూర్తి అయినవన్నారు. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో కలదని మంత్రి శ్రీ దేశాయ్ సమాధానం చెప్పారు.

దిగుమతుల వ్యాపారంలో కంట్రాక్టులకు ఏజెన్సీగా మాత్రమే ప్రభుత్వ వాణిజ్య సంస్థ వ్యవహరించాలని, మొత్తం దిగుమతుల వ్యాపారం ప్రయివేటు సంస్థలకు వదిలిపెట్టాలని శ్రీ ఎస్. యం. షా చేసిన సూచనను పరిశ్రమల మంత్రి నిరాకరించారు.

శ్రీ కె. ఆర్. సుందరం అయ్యర్ మాట్లాడుతూ సైకిల్లు పరిశ్రమను ఎదుర్కొంటున్న చిక్కులను వివరించి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అర్థించారు. తగిన సూచనలు చేయుమని ఆయనను మంత్రి కోరారు.

శ్రీ కె. ఆర్. చంద్రన్, మందుల తయారీలో కొన్ని ముడి వస్తువుల సప్లయి కొరతగా వుండడాన్ని వివరించారు. శ్రీ యల్. ఆర్. పటేల్, ప్రాజెక్టులలోని యంత్రాలకు కావలసిన విడి భాగాలను సరాసరిని కాక, ప్రయివేటు వ్యాపార సంస్థల ద్వారా దిగుమతి చేయించా లన్నారు.

మధ్యాహ్నం సమావేశంలో డాక్టర్ పి. ఎస్. లోకనాథన్, విదేశ కరెన్సీ నిల్వల పరిస్థితి మెరుగుపడినా, దిగుమతుల విధానంలో మార్పులు తగవని, జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. చిక్కులను అతిగా అంచనా వేయడం, పరిస్థితి మెరుగుపడినప్పుడు అంతా సవ్యంగా వుందనుకొని సంతృప్తిపడడం తగదన్నారు. విదేశ పెట్టుబడులకు సంబంధించిన కేంద్ర సంస్థను వెంటనే నెలకొల్పా లన్నారు.

శ్రీ యం. వి. బిల్మోరియా, ముడి ఫిల్ము దిగుమతులపై ఆంక్షలవల్ల ఎదుర్కొనవలసి వస్తున్న చిక్కులను వివరించారు. ఫిల్ము ప్రొడ్యూసర్లు తాము తీసే చిత్రాల నిడివిని తగ్గించుకొనే విషయంలో ప్రభుత్వంనుంచి అధికార ప్రకటన కోసం ఎదురు చూస్తున్నా మన్నారు. అలా చూడవలసిన అవసరం లేదని మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సమాధానం చెప్పారు.

శ్రీ ఎ. ఎస్. సత్యనాథన్, రంగులు, పిరాలు తయారు చేసేవారికి కొత్త ఫ్యాక్టరీలకు ప్రత్యేకమైన అవకాశ మివ్వాలన్నారు. మద్రాసు, మైసూరు, కేరళ ప్రాంతాలు ఈ విషయంలో వెనకబడి వున్నాయని, వానికి తగిన అవకాశ మివ్వాలని కోరారు.

చర్చకు మంత్రి శ్రీ మొరార్జీ, చర్చలను ముగింపుచేస్తూ, సభ్యులు చేసిన సూచనలకు అభినందించారు. మొత్తంమీదచూస్తే దేశంలో ఆత్మ విశ్వాసం పెరిగిందని, కొన్ని రకాల వస్తువుల సప్లయిలో లేనప్పటికీ, సర్దుబాటు చేసుకొనగలగడ మనేది నిజంగా గొప్ప విషయమని చెప్పారు.

# ఉస్మానియా విశ్వ విద్యాలయం
## "కరెస్పాండెన్స్ కోర్సు"లకు అకడమిక్ కౌన్సిల్ విముఖత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 8—ఉస్మానియా యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ నేడు విశ్వవిద్యాలయంలో "కరెస్పాండెన్స్ కోర్సు"లను ప్రవేశపెట్టడానికి ప్రతికూలంగా నిశ్చయించింది. ఆ కౌన్సిల్ సమావేశానికి వైస్—ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

విశ్వవిద్యాలయంలో "కరెస్పాండెన్స్ కోర్సు" లను ప్రవేశపెట్టే ప్రతిపాదన విషయమై ప్రభుత్వం చేసిన సూచన పరుసరించి అకడమిక్ కౌన్సిల్ అభిప్రాయాలను వైస్—ఛాన్సలర్ కోరారు. ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీల శాసనాలకు ప్రతిపాదించబడిన సవరణల పై అసెంబ్లీలో ఇటీవల జరపబడిన చర్చలలో విశ్వవిద్యాలయంలో "కరెస్పాండెన్స్ కోర్సు"లను ప్రారంభించడాన్ని పరిశీలించాలని ప్రతిపక్ష నాయకుడు సూచించిన సంగతి పాఠకులకు విదితమే.

### వ్యవసాయ శాస్త్రంలో ఎం. ఎస్సి. కోర్సు ఏర్పాటు

వ్యవసాయ శాస్త్రంలో యం. ఎస్సి. కోర్సును ఏర్పాటు చేయడానికి అకడమిక్ కౌన్సిల్ నిశ్చయించింది. వ్యవసాయ రంగంలో పరిశోధకులు తక్కువగా వున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోబడింది. ఈ కొత్త కోర్సును ప్రారంభించే ప్రతిపాదనను వ్యవసాయ శాస్త్ర శాఖ డీన్ ప్రతిపాదిస్తూ, రాజేంద్రనగర్లోని వ్యవసాయ కళాశాలలో ఉన్నత విద్యలో శిక్షణ గరపడానికి, పరిశోధనలు నిర్వహించడానికి అదనపు ఖర్చు చేయవలసిన అవసరం లేకుండానే ఇప్పటి సౌకర్యాలను వినియోగించుకోవచ్చునని తెలిపారు.

ఇంజనీరింగ్, వ్యవసాయ శాస్త్రం మున్నగు శాఖలు కొన్ని సంయుక్తంగా చేసిన సిఫారసు ననుసరించి వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డు జాతులకు ప్రత్యేకించబడిన నూటికి 15 వంతుల సీట్లలోను యోగ్యతలనుబట్టి ప్రవేశార్హతలను పొందిన పై తరగతుల విద్యార్థులకు ఇచ్చే సీట్లను చేర్చాలనే ప్రతిపాదనపై కౌన్సిల్ నిర్ణయం వాయిదా వేయబడింది.

హైదరాబాద్ హిందీ ప్రచార సభ వారు నిర్వహించే విద్వాన్ పరీక్షను గుర్తించరాదని కూడా కౌన్సిల్ నిశ్చయించింది.

ఇంజనీరింగ్ కోర్సుల కాలపరిమితిని మూడు సంవత్సరాలనుంచి నాలుగు సంవత్సరాలకు హెచ్చించడానికి కూడా కౌన్సిల్ నిశ్చయించింది.

దశాంశ పద్ధతిలో మందుల కొలత పాత్రలను తయారుచేయడానికి భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలు నిర్ణయించింది.

# వేరుసెనగనూనె ఎగుమతిపై నిషేధం తొలగించడానికి మంత్రి శ్రీ మొరార్జీ నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ దేశంలోని ప్రతి పరిశ్రమ విదేశాలనుంచి తాను దిగుమతి చేసుకొనే ముడి పదార్థాలకు కాగల ఖర్చును రాబట్టదగినంతగా తన సరుకులను విదేశాలకు ఎగుమతికి చేయడాని ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు.

ఇలా చేయాలంటే విదేశాలలో లాభాలు లేకుండా సరుకుల విక్రయానికి సిద్ధపడాలని, సరుకుల నాణ్యాన్ని కచ్చితంగా కాపాడుకోవాలని, ఒక మాటలో చెప్పాలంటే "కొంత త్యాగం చేయాలని" కూడా నేడిచ్చట విజ్ఞాన భవనంలో సమావేశమైన ఎగుమతుల సలహా సంఘ సమావేశంలో మంత్రి శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ చెప్పారు.

ఇతర దేశాలలో విదేశ కరెన్సీ చిక్కులు వచ్చినప్పుడు ఆయా దేశాల పరిశ్రమలు ఎంతగా కృషి చేసి, వాని సరుకుల ఎగుమతిని పెంచినవో ఆదే విధంగా ఇండియాలోని పారిశ్రామికులు కూడా ఈనాడు తగినంత పట్టుదలగా కృషి చేయగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఇండియాకు ఆర్థికంగా వున్న చిక్కులకు దీర్ఘకాల పరిష్కార మార్గం, హెచ్చుగా ఉత్పత్తి చేసుకొని, విరివిగా ఎగుమతి చేసుకొనడంలోనే కలదని కేంద్ర పరిశ్రమల మంత్రి చెబుతూ, కాఫీ, తేయాకు, వ్యవసాయపు పంటలు, ముడి ఖనిజాలు, జనపనార సామానులు, పత్తి వస్త్రాలు వంటివి విరివిగా ఎగుమతి చేయడానికి ఇక "పరిమిత"మైన అవకాశాలు మాత్రమే వున్నందువల, పారిశ్రామిక వస్తువుల ఎగుమతికి గాను ఇకనుంచి ప్రయత్నించా లన్నారు.

1957 లో ఎగుమతులవల్ల ఇప్పటికి తెలిసిన అంకెలనుబట్టి, ఇండియాకు వచ్చిన ఆదాయం, 1956 లో వచ్చిన 619 కోట్ల రూపాయలకంటె మించదని కూడా ఆయన అన్నారు.

1957లో ఎగుమతి జరిగిన వానిలో పత్తి వస్త్రాలు, మాంగనీసు, పొగాకు, చర్మాలు, చదును చేసిన తోళ్ళు, హెచ్చుగా కలవన్నారు. ఇక జీడిపప్పు, మిరియాలు, తేయాకు, లక్క, అవిశె నూనె, ఉక్కు పత్తి ఎగుమతి 1956లో కంటె తగ్గిందన్నారు.

ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలనుగురించి మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రస్తావిస్తూ ఎగుమతుల భీమా కార్పొరేషన్, ఎగుమతుల డైరెక్టరేట్, విదేశ వాణిజ్యం బోర్డు, సరుకులవారీగా నిర్ణయించిన ఎగుమతి కోటాలు, ఎక్సయిజ్ సుంకాల రిబేట్లు వంటివాని ఫలితాలు క్రమ క్రమంగా కానవస్తున్న వన్నారు. ప్రభుత్వ వాణిజ్య సంస్థవారు కూడా ఎగుమతులను పెంచడానికి పూర్తిగా కృషి చేస్తున్నా రన్నారు.

ఎగుమతులకు సంబంధించిన సమస్యలలో పారిశ్రామికుల దృక్పథం ప్రధానమని శ్రీ దేశాయ్ చెబుతూ, ఇంతవరకు దేశంలో అమ్ముకొనానికి, హెచ్చు లాభం వుంటే విదేశాలలో విక్రయానికి అనే ఆలోచనలతో ఇండియా పారిశ్రామికులు వస్తువుల ఉత్పత్తిని కొనసాగిస్తూ వుండేవా రన్నారు. అందువల్లనే నూనెలు, నూనె విత్తనాలు, ముడి పత్తి ఎగుమతి చేసేవారికి, వానిని విదేశాలలో మంచి ధర వచ్చేదని, పొగా వానికి పారిశ్రామిక వస్తువులుగా తయారుచేసి దేశంలో అమ్మ జూసేవా రన్నారు. కనక ఇందుకు సంబంధించిన యోచనలో మార్పులు రావాలన్నారు.

వేరుసెనగ నూనె ఎగుమతిమీద నిషేధం తొలగించాలనే సూచనను కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు నిరాకరించారు. వేరుసెనగ నూనెను ఎగుమతి చేయవచ్చు ననే ఆశలు పెట్టుకొనవలదని ఆ పరిశ్రమకు సంబంధించిన ప్రతినిధులకు చెప్పారు.

శ్రీ యం. సుదర్శనంగారు, ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించాలని కోరగా మంత్రి శ్రీ దేశాయ్ ఇలా సమాధానం చెప్పారు:

"ఈ విషయంలో ఏలాంటి పరిశీలనకు కూడా నేను సిద్ధపడడం లేదు. ఒకవేళ నేను పరిశీలించ జాలినా, ఆ విషయం మాత్రం మీకు తెలియదు. ఇందుకు సంబంధించిన ఆశ వుంటే, ధరలు లేపే పెరిగిపోగలవు. పరిస్థితి సుముఖంగా వున్నదని భావించినప్పుడు, ఈ విషయం నేను ఆలోచిస్తాను. కాని, ఇప్పుడు ఆ విషయాన్ని ఆలోచించడం కూడా మంచిది కాదని భావిస్తున్నాను."

ఇలాగే పత్తి ఎగుమతికి విధించే కోటా వుండదని కూడా పరిశ్రమల మంత్రి స్పష్టం చేశారు.

అమెరికాలోను, బ్రెజిల్లోను పోటీని తట్టుకొనడానికిగాను ఆముదంమీద ఎగుమతి సుంకాన్ని టన్నుకు 175 రూపాయలనుంచి 75 రూపాయలకు తగ్గించవేయాలనే సూచనను పరిశీలించడానికి మంత్రి అంగీకరించారు.

# యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్
## తొలి మంత్రివర్గం ఏర్పాటు గురించి చర్చలు

కయిరో, ఫిబ్రవరి 8—ఫిబ్రవరి 24 న తేదీన యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ అవతరణ గురించి ప్లెబిసైట్ జై కొనబడిన వెంటనే స్థాపించబడగల తొలి మంత్రివర్గాన్ని గురించి ప్రెసిడెంట్ నాజర్, ప్రెసిడెంట్ కువాట్లీలు చర్చలు జరుపుతున్నారు.

ఈజిప్ట్లో సిరియా ఏకీకరణ సమస్యపై సిరియా ప్రజాభిప్రాయం తెలుసుకొనడమేగాక ఒకే ప్రెసిడెంట్ను ఎన్నుకొనడం గురించి కూడా ప్లెబిసైట్ ద్వారా ప్రజాభిప్రాయం తెలుసుకొనబడుతుంది. యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్గా శ్రీ నాజర్నే ఎన్నుకోవాలని ప్రెసిడెంట్ కువాట్లీ ప్రకటించివున్నారు.

యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్కు ఒకే మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడమేగాక, రిపబ్లిక్ అంతర్భాగాలుగా ఈజిప్ట్, సిరియాల పరిపాలనా నిర్వహణకు రెండు కార్యనిర్వాహక వర్గాలు కూడా ఏర్పాటు చేయబడగలవు.

యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్లో చేరడానికి, ఎమెన్ కూడా సంసిద్ధతను ప్రకటించినందుకు హర్షం వెల్లడించ బడినప్పటికీ, ఇలాంటి ప్రతిపాదనను త్వరపడి అమలుజరపాలన్న అభిప్రాయం కయిరోలో లేదు. ఇతర ఆరబ్ రాజ్యాలు కూడా కోరితే యునైటెడ్ రిపబ్లిక్లో చేరడానికివీలుగా రిపబ్లిక్ను సుస్థిరంగా స్థాపించాలన్న దీక్షతోనే ఈజిప్ట్ కృషి చేస్తున్నది. ఈజిప్ట్, సిరియాలు రెండూ రిపబ్లిక్లే కనుక వాటి ఏకీకరణ చాలా సులభసాధ్యమని, ఇతర ఆరబ్ రాజ్యాలతో సహా ఫెడరేషన్ స్థాపించాలంటే కొన్ని వివాదగ్రస్త సమస్యలు ఉద్భవించవచ్చునని తెలుస్తున్నది.

ఆరబ్ రాజ్యాలు చాలాభాగం రాజరికం కలిగి వున్నవి. చివరకు దీనికి కారణం ఆరబ్ రాజ్యాల ఫెడరేషన్లో చేరే ఆరబ్ రాజ్యాలన్నింటిలోను ప్రస్తుతం వున్న ప్రభుత్వం యథాతథంగా వుండాలని ప్రెసిడెంట్ నాజర్, ప్రెసిడెంట్కువాట్లీలు స్పష్టపరచివున్నారు.

# అల్పవ్యయంతో విద్యాభివృద్ధి
## కేంద్ర విద్యా సలహా సంఘం నూతన పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత సాంఘిక విద్యల వివిధ దశలకు సంబంధించిన విషయాలను గురించి కేంద్ర విద్యా సలహా సంస్థ కొన్ని ముఖ్యమైన సిఫారసులను చేసింది. ఈ సంస్థ రెండు రోజుల సమావేశం నేటి మధ్యాహ్నంతో ముగిసింది. ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ మౌలానా అబుల్కలాం ఆజాద్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

విద్యా ప్రమాణాలను, అధ్యాపకుల ప్రావీణ్యాన్ని పెంపొందించడానికి ఈ సిఫారసులు చేయబడ్డాయి.

బేసిక్, నాన్ బేసిక్ విద్యల మధ్య వివిధ దశలలోను గల తారతమ్యాలను తొలగించాలని, ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సంస్థ సూచించింది. విశ్వవిద్యాలయ స్థాయిలో వృత్తి విద్యా కోర్సులలో విషయమై చర్చించి, అఖిలభారత సాంకేతిక విద్యా సంస్థ, దేశముఖ్ కమిటీల నివేదికలు వచ్చిన తర్వాత దీనిని తిరిగి చర్చించాలని ఈ సంస్థ నిర్ణయించింది. గ్రామీణ ఉన్నత విద్యా సంస్థలలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల భవిష్యత్తును గురించి చర్చ జరిగింది. ఈ విద్యా సంస్థలు ఇచ్చే డిగ్రీలు, డిప్లొమాల పరిగణన విషయాన్ని పరిశీలించడానికి ఉన్నతాధికారుల సంఘాన్ని నెలకొల్పాలని 1957 సెప్టెంబరులో న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్ర విద్యా మంత్రుల సమావేశం తీర్మానాన్ని ప్రస్తావించి, ఈ విషయాన్ని వెంటనే పరిశీలించాలని ఈ సమావేశం కోరింది.

అఖిలభారత సెకండరీ విద్యా సంస్థ కృషిని ప్రస్తుతించి, క్రొత్తగా నెలకొల్పబడిన విద్యా విస్తరణశాఖలను శాశ్వతంచేయాలని కోరబడింది ఆధునిక భారతీయ భాషల అభివృద్ధికి విద్యా మంత్రిత్వ శాఖ తలపెట్టిన పథకం మంజూరు చేయబడింది. ఈ పథకం క్రింద ప్రస్తుతం జరుగుతున్న కృషి ముందు కూడా కొనసాగించబడాలని, కేంద్ర సహాయానికి గ్రంథాలను నిర్ణయించడానికి నిబంధనలను రూపొందించాలని కోరబడింది.

ఇంగ్లీషు క్రమంగా వైదొలగ నున్నందున ఆధునిక భారతీయ భాషలను అభివృద్ధి చేయడానికి ఈ పథకం తలపెట్టబడింది. వైజ్ఞానిక పారిభాషిక పదాలు, విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన గ్రంథాల తయారీ, ప్రముఖ గ్రంథాల ప్రచురణ, నిఘంటువుల తయారీ, పరిశోధకులకు స్కాలర్షిప్పులు, స్టయిపెండ్ల ఏర్పాటు చేయడం మొదలైన అంశాలు ఈ పథకంలో వున్నాయి.

విద్యావేత్తలతో ఒక ప్రత్యేక కేంద్ర శాఖను నెలకొల్పే విషయంలో ఒక సంవత్సరం గడిచి పోయినా చెప్పుకోదగ్గ కృషి ఏమీ జరుగలేదనీ, వెంటనే ఒక పథకాన్ని తయారుచేసి ఈ సంస్థకు నివేదించాలని సిఫారసు చేయబడింది.

### బేసిక్ విద్య

బేసిక్ విద్యా పాఠశాలలో తయారయ్యే వస్తువుల విక్రయం వల్ల వచ్చిన లాభంతో పిల్లలకు మధ్యాహ్నపు భోజనాలు, స్కూలు దుస్తులు ఇవ్వాలని, ఈ ఉత్పత్తుల విక్రయానికి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఒక శాఖను ఏర్పాటు చేయాలనీ, అఖిలభారత ఖద్దరు, గ్రామ పరిశ్రమల సంఘం, సమాజ వికాస మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ స్టోర్సు కొనుగోలు శాఖ సన్నిహిత సహకారంతో ఈ కృషి జరగాలని ఈ సంస్థ సిఫారసు చేసింది.

బేసిక్ విద్యను ముగించుకొన్న విద్యార్థుల, అనంతర విద్య, బేసిక్ విద్యా శిక్షణ పాఠశాలలో శిక్షణ ముగించు కొన్న అధ్యాపకుల భవిష్యత్తుల విషయంలో ఉన్న అవరోధాలను వెంటనే తొలగించాలనీ, పోస్టు బేసిక్ పాఠశాలలు, బహుళ ప్రయోజనకర పాఠశాలలు సెకండరీ విద్యా విధానంలో భాగంగా పరిగణించాలనీ ఈ సంస్థ సిఫారసు చేసింది.

వెనుకబడ్డ ప్రాంతాలలో బేసిక్ విద్యను విస్తరింపజేయడానికి అదనపు ఆర్థిక సహాయం జరగాలనీ, బోధనా పరికరాలు, వృత్తి విద్యా పరికరాల సప్లయి, గ్రామ పరిశ్రమల బోర్డు, ఉత్పత్తి—శిక్షణ కేంద్రాలు, బేసిక్ శిక్షణ కేంద్రాలు, పోస్టు బేసిక్ పాఠశాలలు, గ్రామ వృత్తి పనివారలను ఉత్పత్తుల తయారీకి ప్రోత్సహించాలని కూడా సిఫారసు చేయబడింది.

### సెకండరీ విద్య

వికలాంగులైన వారికి శిక్షణ ఇవ్వడానికి అమలు జరుగుతున్న వివిధ పథకాలను ప్రశంసించి ఈ సౌకర్యాలను ఇంకా విస్తరింపజేయాలనీ, శిక్షణ పొందిన వారికి ఉద్యోగ సదుపాయాలను కల్పించాలని సిఫారసు చేయబడింది. శ్రవణ సాధనాలు, దృశ్య విద్యా పరికరాలు అవసరమైన వారికి ఉచితంగా గాని తక్కువ రేట్లకు గాని ఇవ్వాలనీ, వీటిని భారత దేశంలో తయారు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని సిఫారసు చేయబడింది. వికలాంగులకు ఆదర్శ పాఠశాలలను నెలకొల్పాలని కనాడా కోరబడింది.

### సాంఘిక విద్య

కేంద్రంలోను, రాష్ట్రాలలోను, సాంఘిక విద్యా ప్రణాళికల రచన, నిర్వహణ విద్యాశాఖల ద్వారా మాత్రమే జరగాలనీ, కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ అప్పుడప్పుడు కృషి సమీక్షా కార్యక్రమాలను నిర్వహించాలనీ, క్రొత్తగా అక్షరాస్యులైన వారికి అవసరమైన సాహిత్యాన్ని, పిల్లలకు సమగ్ర గ్రంథాలను తయారు చేయాలని ఈ సంస్థ కోరింది.

సాంఘిక విద్య విస్తరణకు దోహదకర పాఠశాలలనునెలకొల్పాలనీ, అట్టిపాఠశాలలను వెంటనే నెలకొల్పి, వాటి ఫలితాలను ప్రజలకు తెలియజేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫారసు చేయబడింది.

### విశ్వవిద్యాలయ విద్య

విశ్వవిద్యాలయ విద్యా పునర్నిర్మాణానికి మూడేళ్ల డిగ్రీ కోర్సు విషయంలో దేశముఖ్ కమిటీ సిఫారసులను అమలు పరచాలనీ, ఈ మార్పుకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలనీ, దృశ్య విద్యా పరికరాలు ఎక్కువ ప్రచారంలోకి రావడానికి వాటిని విద్యా సంస్థలకు ఉచితంగా ఇచ్చేటప్పుడు కస్టమ్సు సుంకాలు విధించరాదనీ కోరబడింది.

### బాలికల విద్య

బాలికలకు విద్యా సౌకర్యాలు, స్త్రీ అధ్యాపకుల శిక్షణకు కేంద్ర మంత్రిత్వ శాఖ పథకం ఆమోదించబడింది. గ్రామ ప్రాంతాలలో ముఖ్యంగా స్త్రీ అధ్యాపకులకు శిక్షణ సౌకర్యాలను పెంపొందించాలనీ, స్త్రీ అధ్యాపకులకు నివాస గృహాలు కల్పించబడాలనీ, సెకండరీ స్కూళ్ళలోను, తదితర విద్యా సంస్థలలోని అధ్యాపకులు ప్రయివేటుగా ఎం. ఏ., ఎం. ఎస్. సి., తదితర విశ్వవిద్యాలయ పరీక్షలకు కూర్చోడానికి అనుమతి ఇవ్వాలని ఈ సంస్థ సిఫారసు చేసింది.

మద్రాసు ప్రభుత్వం సూచించిన ఖర్చు తక్కువ లక్ష్యాలలో కూడిన సమగ్ర ప్రణాళిక ప్రయోజనాలను గురించి చర్చించి, దానిని స్థూలంగా ఆమోదించి, పరిశీలనకు ఆ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని ఈ సంస్థ కోరింది.

6 నుంచి 11 సంవత్సరాలలోపు వయస్సుగల వారికి ఉచిత, నిర్బంధ విద్యను ప్రవేశపెట్టే విషయంలో రాష్ట్ర విద్యా మంత్రుల సమావేశం చేసిన నిర్ణయాలను ఈ సంస్థ ఆమోదించింది. బాలలకు లేత వయస్సులో ఒకటికి మించిన భాషలను నేర్పాలని డాక్టరు విక్టర్ విల్డర్ పెన్ఫీల్డు చేసిన సూచనను కొంతవరకు చర్చించి,, ఈ విషయానికి సంబంధించిన అన్ని విషయాలను సేకరించి తిరిగి చర్చించాలని నిర్ణయించబడింది.

### స్కూలు బ్రాడ్కాస్టులు

స్కూలు బ్రాడ్కాస్టుల యొక్క ఆవశ్యకతను, వాటి ప్రయోజనాలను, వాటిని బహుళ ప్రచారంలోకి తీసుకురావలసిన అవసరాన్ని ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ జనరలు శ్రీ జె. సి. మధూర్ వివరించారు. స్కూలు బ్రాడ్కాస్టులు ప్రస్తుతం వలె పాఠశాలల బయట గాక పాఠ్య విషయాలలో భాగంగా చేయాలనీ, అధ్యాపకుల శిక్షణ కళాశాలలో రేడియో శాస్త్రం పాఠ్య విషయంగా చేయాలనీ, స్కూలు బ్రాడ్కాస్టులలోని ముఖ్య విషయాలను రాష్ట్ర ప్రభుత్వాలు, ఆల్ ఇండియా రేడియోవారు సమష్టిగా ప్రచురించాలని శ్రీ మధూర్ సూచించారు.

ఆల్ ఇండియా రేడియోవారు ప్రతి సంవత్సరం స్కూలు బ్రాడ్కాస్టులకు 5 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారనీ, శాస్త్రీయ సంగీతాన్ని ప్రోత్సహించాలనీ, సంగీత విషయంలో కొన్ని జాతీయ సంస్థలు ఇచ్చే డిగ్రీలు డిప్లొమాలను రాష్ట్ర విద్యామంత్రులు కనిపెట్టి సంగీత పరీక్షల నిర్వహణకు ప్రత్యేక సంస్థలను ప్రభుత్వం నెలకొల్పాలని ఆయన కోరారు.

# ఇండియా పెన్షన్ల తాలూకు 120 లక్షల స్టెర్లింగులు
## ముందుగా చెల్లించడానికి బ్రిటిష్ ప్రభుత్వం సమ్మతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7—1955 లో జరిగిన స్టెర్లింగ్ పెన్షన్ ఏర్పాట్ల ప్రకారం 1958 ఏప్రిల్ వతేదీకి మామూలు సాలుసరి దఫాలుగా బజానాగా కోటి 20 లక్షల స్టెర్లింగులను చెల్లించడానికి బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఆమోదించింది.

ఈ ఒడంబడిక ప్రకారం సాలుసరి చెల్లింపబడుతున్న 40 లక్షల స్టెర్లింగ్లకు ఈ మొత్తం అదనం.

భారతదేశానికి ప్రస్తుతమున్న విదేశ మారక సౌకర్యం అవసరాలను బట్టి బ్రిటిష్ ప్రభుత్వం వైఖరిని భారత ప్రభుత్వం చాలా ప్రశంసించింది.

ఈ సందర్భంలో చేసిన అధికార ప్రకటనలో ఈ స్టెర్లింగ్ చెల్లింపు ఏర్పాట్ల విషయమై ఇండియాఆర్థిక మంత్రికి, న్యూఢిల్లీ లోని బ్రిటిష్ హైకమీషనర్కు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇతర ఏర్పాట్లు జరుగుతున్నవని తెలుపబడింది.

1955 నాటి స్టెర్లింగ్ నిల్వల ఒడంబడిక ప్రకారం బ్రిటిష్ ప్రభుత్వ పెన్షన్ల కొనుగోలు తాలూకు నిల్వలను కొంత మనకు చెల్లించవలసి వుంది. ఈ మొత్తం నాలుగు కోట్ల స్టెర్లింగ్లు.

1958—59 లో భారత ప్రభుత్వం విదేశ మారక సౌకర్యాలు పొందడంకోసం బ్రిటిష్ ప్రభుత్వం 10 దఫాలలో 40 లక్షల స్టెర్లింగుల చొప్పున చెల్లిస్తున్నది. సాలుసరి దఫాలుగాకాక 1958 లోనే నాలుగు దఫాలుగా చెల్లించడానికి అంగీకరించింది. ఈ విధంగా భారత ప్రభుత్వం కోటి 60 లక్షల స్టెర్లింగులు—మామూలుగా పొందే 40 లక్షల స్టెర్లింగులుగాక కోటి 20 లక్షల స్టెర్లింగులు మొత్తం కోటి 60 లక్షల స్టెర్లింగ్లు సంపాదించగలదు.

బ్రిటిష్ ప్రభుత్వం నేడు కామన్సుసభలో ఒక ప్రశ్నను సమాధానం చెబుతూ పైవిషయాన్ని తెలియజేసింది.

సోవియట్ పార్లమెంటరీ రాయబారవర్గం ఫిబ్రవరి 14 వ తేదీన ఢిల్లీ వచ్చి మూడు వారాలపాటు దేశంలో పర్యటిస్తుంది.

# పంజాబులో హిందీ సమ్మేళన్ ఊరేగింపుపై దౌర్జన్యం
## ఇద్దరి మరణం: 26 మందికి గాయాలు

జలంధర్, ఫిబ్రవరి 8—నేడు సాయంకాలం హోషియార్పూర్ సమీపంలోని గురుద్వారా సింగ్ సాహబ్ వెలుపల అల్లరి మూకను చెదరగొట్టడం కోసం పోలీసులు గాలిలో తుపాకులు ప్రేల్చగా, ఇద్దరు మరణించారు.

రాళ్ళు ఇటుకలు విసరడం కారణంగా ముగ్గురు పోలీసులతోసహా 26 మందికి గాయాలు తగిలాయి. వీరిలో 10 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

హిందీ సమ్మేళన్వారి యాజమాన్యాన జరిగిన వూరేగింపు గురుద్వారాసింగ్సాహబ్ ముందు నుంచి వెళ్లినప్పుడు అల్లర్లు జరిగా యని తెలుస్తున్నది.

హిందీ సమ్మేళన్కు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన శ్రీఘనశ్యామ్సింగ్ గుప్తను రైల్వేస్టేషన్ నుంచి ఊరేగింపుతో తీసుకొని వెళ్ళుతుండగా ఈ రేగింపు గురుద్వారా సంఘసభ ముందు వచ్చినప్పుడు, గురుద్వారా పైనుంచి ఊరేగింపుపై రాళ్ళు, ఇటుకలు పడ్డాయని తెలుస్తున్నది. ఊరేగింపులోనివారు కూడా వెంటనే ప్రత్యక్రియగా గురుద్వారామీదికి రాళ్ళు, ఇటుకలు విసిరారు. దీనితో ఉభయపక్షాల వారికి తీవ్రమైన గాయాలు తగిలాయి. పలువురికి గాయాలు తగిలాయి.

పోలీసులు మొదట బాష్పవాయువు ప్రయోగించి జనాన్ని చెదరగొట్టడానికి ప్రయత్నించారు. కాని, సాధ్యం కానందున గాలిలో తుపాకులు ప్రేల్చారు.. దాని ఫలితంగా ఒకరు వెంటనే మరణించారు. మరొకరు ఆస్పత్రిలో మరణించారు.

ఊరేగింపులో పాల్గొన్నవారు రాత్రి 9—15 వరకు అక్కడి నుంచి కదలలేదు. ఇద్దరి మరణానికి కారణమైన వారిని అరెస్టు చేయాలని కోరుతూ అక్కడి నుంచి కదలలేదు. తర్వాత వూరేగింపు ముందు ఏర్పాటు చేసుకున్న దాని సాయుధ పోలీసుల రక్షణతో జరుపబడి, రాత్రి 10—30 గంటలకు స్థానిక పాఠశాలలో ఆగింది.

ఈ దుర్ఘటనను గురించిన అధికారుల పాఠం రేపు ప్రకటించబడుతుంది.

వూరేగింపు తర్వాత జరిగిన బహిరంగసభలో శ్రీ ఘనశ్యామ్సింగ్ గుప్త ప్రసంగిస్తూ, నేడు సాయంకాలం జరిగిన దుర్ఘటనకు తాను చాల ఖేదపడుతున్నానన్నాడు. దుండగాలు ఏమతానికీ కీర్తి తేవని, ఆ మతాన్ని అధోపాతాళానికి అణచివేస్తాయని అన్నాడు.

అలాటి అల్లరి పరిస్థితులు కల్పించేపక్షంలో సార్వదేశిక్ సమాజ్ దానిని తీవ్రంగా ప్రతిఘటిస్తుందని అన్నాడు.

ప్రారంభంలో హిందీ సమ్మేళన్ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ లాల్చంద్ సభర్వాల్ సభ్యులకు స్వాగతం చెబుతూ, నేటి దుర్ఘటనలో మరణించినవారి భౌతికదేహాలు పోలీసు సూపరింటెండెంట్ ఆఫీసు సమీపంలోని దోభీమండీనుంచి రేపు ఉదయం 8—0 గంటలకు ప్రశాంతమైన వూరేగింపుతో శ్మశానానికి తీసుకు పోబడుతాయని అన్నారు.

నేడు జరిగిన దుర్ఘటనకు నిరసనగా, నేటి తక్కిన హిందీ సమ్మేళనం కార్యక్రమం వాయిదా వేయబడింది. సమావేశం రేపు మరల జరుగుతుంది.

### అల్లర్ల దర్యాప్తుకు వుత్తర్వు

చండీఘర్, ఫిబ్రవరి 9—నిన్న హోషియార్పూర్ సమీపంలో జరిగిన అల్లర్లను గురించి దర్యాప్తు చేయడానికి పంజాబ్ ప్రభుత్వం పంజాబ్ హైకోర్టు జడ్జి శ్రీ జి. డి. ఖోస్లాను నియమించింది. దర్యాప్తు త్వరలో ప్రారంభం కాగలదు.

(1 వ పేజీ తరువాయి)

యూనియన్ వివాదాలతో సర్వ జనామోదమైన పరిష్కార మనేది వుండదు."

"కార్మికులకు పరిశ్రమల నిర్వహణలో భాగస్వామ్య మివ్వడానికి ప్రభుత్వం చురుకుగా ప్రయత్నిస్తున్న పరిస్థితులలో, నూటికి నూరుమంది సభ్యులతో బలం కలిగిన ట్రేడ్ యూనియన్లు అవసరంగా వుండాలి. ప్రజలకు, ప్రభుత్వానికి, యజమానులకు కూడా సమాధానం చెప్పగల స్థితిలో అవి వుండాలి. కాని ఇతరుల ద్వారా విధిగా రాజీ చేయించవలెనేఏర్పాటు చట్టంలో వున్నంతవరకు బలం కలిగిన ట్రేడ్ యూనియన్లు ఏర్పడవనే నేను నమ్ముతున్నాను."

దీనికి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక మంత్రి శ్రీ నందా వాదించారు. వివాదాలను విధిగా రాజీ జరిపించడానికి ప్రభుత్వానికిగల అధికారాలను రద్దు చేయడానికి ముందు దేశంలో బలం కలిగిన ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఏర్పాటు కావాలన్నారు. ప్రస్తుతానికి ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఇంకా పరిణత దశకు రాలేదని, అది ప్రస్తుతానికి అభివృద్ధి చెందుతున్న దశలో వుందనిఅంటూ మంత్రి శ్రీ నందా ఇలా అన్నారు:

"రాజీ పరిష్కార పద్ధతివున్నా, ట్రేడ్ యూనియన్ ఉద్యమం దేశంలో బలపడుతున్నది. అయినప్పటికి కూడా, ట్రేడ్ యూనియన్లు కార్మికుల అండ, దండలుపొందడానికి ఇంకా కార్మికులను ఉద్రేకపరచే పద్ధతులమీద ఆధారపడుతున్నారు. ఉదాహరణకు, ఒక యూనియన్, ఒక యజమానితో నూటికి అయిదు వంతులు హెచ్చుగా పొందడానికి ఒడంబడిక చేసుకొనగానే, మరొక యూనియన్ ఆ వెంటనే నూటికి పది వంతులు పొందగల అవకాశాలను ఆ ఒడంబడిక చేసుకున్నవారు లంచాలు వగైరాలు తిని పోగొట్టారనే ఆరోపణలు చేస్తారన్నారు. కనక కార్మికులు విద్యావంతులై, ఇలాంటి విషయాలను గ్రహించుకోవాలని, అంతవరకు పారిశ్రామిక వివాదాలలో జోక్యం లేకుండా ప్రభుత్వం దూరంగా వుండడం సంభవం కాదు."

ఆదీకాక, విధిగా రాజీకి పంపుతున్న కేసులలో నూటికి 99 వంతులు కార్మికులు కోరుతున్నవే అని, అలా చేయడం జరుగు తుందని, ... ఉన్నప్పుడు, ప్రభుత్వం తనవంతు ఈ అధికారాన్ని వదులుకున్నప్పుడు, యజమానులకు సాయం చేయడానికే ఇలా చేస్తున్నారనే అపవాదు రాగల దన్నారు.

# ఉత్తమ గ్రంథాలకు సాహిత్య అకాడెమీ బహుమతులు
## పథకం రూపొందించడానికి ఉపసంఘం నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 8—ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ కార్యవర్గం నిన్న సాయంత్రం జరిపిన సమావేశంలో ఉరుదూ ఉపసంఘం సిఫారసులను ఆమోదించింది.

ఆగస్టు మొదటివారంలో ఉరుదూ గద్య, పద్య సంపుటాలు రెండు ప్రకటించాలని తీర్మానించబడింది. ఈ ప్రచురణ కార్యక్రమం గద్య, పద్య సంకలన కర్తలకు అప్పగించబడింది.

సాహిత్య అకాడెమీ ప్రతి సంవత్సరం తెలుగులో ఉత్తమ గ్రంథాలకు బహుమతు లివ్వడానికి తగు పథకాన్ని సిద్ధపరచడానికి శ్రీయుతులు వార్ల వెంకటేశ్వరరావు, విశ్వనాథ సత్యనారాయణ, అబ్బూరి రామకృష్ణారావుగార్లతో ఒక ఉపసంఘం నిర్ణయించబడింది. కార్యవర్గం మరునటి సమావేశంలో ఈ పథకంపై తుది నిర్ణయం జరుగుతుంది.

అకాడెమీ ముద్రకోసం వచ్చిన నమూనాలలో ఉత్తమమైనది ఎన్నుకోబడింది. ఎన్నుకోబడిన ఈ నమూనాలో కొన్ని మార్పులు చేయడానికి కూడా నిర్ణయించబడింది.

వచ్చే ఆగస్టులో సామెతల సంపుటిని ప్రకటించడానికి నిర్ణయించబడింది. ఈ సంపుటికి శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు చీఫ్ ఎడిటర్గా వుంటారు.

ఈ సంవత్సరం ఆఖరులో ప్రచురణకు సిద్ధమయ్యే నుడికారాల సంపుటికి శ్రీ వార్ల వెంకటేశ్వరరావుగారు చీఫ్ ఎడిటర్గా వుంటారు. వీరికి ఇద్దరు అసోసియేటెడ్ ఎడిటర్లువుంటారు.

నన్నయ పదప్రయోగకోశం ఉపసంఘం సిద్ధపరచిన నివేదికను కార్యవర్గం ఆమోదించింది. ఈఉపసంఘంలో సభ్యులు శ్రీయుతులు అబ్బూరి రామకృష్ణరావు, శంభవరం సంపత్రాఘవాచార్యులు తిరుమల రామచంద్ర, డాక్టర్ భద్రరాజు కృష్ణమూర్తి, డాక్టర్ జి.వి. కృష్ణారావుగార్లు నన్నయ పదప్రయోగ కోశ నిర్మాణ కార్యం శ్రీ అబ్బూరి రామకృష్ణరావుగారికి అప్పగించబడింది. ఈ కోశం కూడా ఈ సంవత్సరం ఆఖరుకు సిద్ధం కాగలదు.

నన్నయ సమకాల భాషా సాహిత్యాల సమగ్ర స్వరూపం తెలియడానికి ఆ కాలపు తక్కిన గ్రంథాల —నన్నె చోడుని కుమార సంభవం—, పావులూరి మల్లన గణితం—, శివతత్వసారం—, కవిజనాశ్రయం—పదప్రయోగ కోశాలు సిద్ధపరచవలసిందిగా ఈ ఉపసంఘం సిఫార్సు చేసింది.

మాండలికాల విషయంలో దాని కన్వీనర్ శ్రీ సి. నారాయణరెడ్డిగారు అందజేసిన నివేదికను కార్యవర్గం ఆమోదించింది. మాండలికాలసేకరణ విషయంలో ఒక పథకాన్ని సిద్ధపరచడానికిడాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తిగారికి అధికార మివ్వబడింది. ఈయన ఈ పథకాన్ని వచ్చే కార్యవర్గం సమావేశానికి అందజేస్తారు.

కార్యవర్గ సమావేశానికి ఆర్థిక శాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ (ఉపాధ్యక్షుడు), డాక్టర్ భద్రరాజు కృష్ణమూర్తి, ఎం. ఎం. ఎ. అబ్బాసి, ఫజలుల్ రహమాన్, సి. నారాయణరెడ్డి, చేదలవాడ పిచ్చయ్య, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, వాయిని సుబ్బారావు, అబ్బూరి రామకృష్ణరావు, వార్ల వెంకటేశ్వరరావు, దేవులపల్లి రామానుజరావు (కార్యదర్శి) గార్లు పాల్గొన్నారు.

కార్యవర్గం మరునటి సమావేశం 1958 మే నెలలో జరుగుతుంది.

# ముంద్రా వ్యవహారాలు
## యు. పి. అసెంబ్లీలో చర్చకు విఫల ప్రయత్నం

లక్నో, ఫిబ్రవరి 7—ముంద్రా ఆర్థిక వ్యవహారాలను గురించి ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో చర్చించడానికి సోషలిస్టు నాయకుడు రాజ్ నారాయణ్ సింగ్ చేసిన ప్రయత్నం నేడు వ్యర్థమైంది. ఆయన ఒక అడ్జర్నమెంట్ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి యత్నించగా, దానిని స్పీకర్ త్రోసిపుచ్చారు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్కు చెందిన కొన్ని మిల్లులలో శ్రీ ముంద్రా ఆస్తిపాస్తులు సంపాదించినాడని, ఇందులో కాన్పూర్లోని లాల్ ఇంలీ వులెన్ మిల్లు, కూపర్ అలెన్మిల్లు, కాన్పూర్ కాటన్ మిల్లు, కాన్పూర్ టెక్స్టైల్స్ కలవని, ఇవి గాక అయిదు చక్కెర ఫ్యాక్టరీలు కూడా కలవని ఈ ప్రతిపాదనలో శ్రీ సింగ్ పేర్కొన్నాడు.

ఈ మిల్లుల రిజర్వు నిధులను అక్రమంగా ముంద్రా ఖర్చు చేసినాడని, దీని ఫలితంగా దాదాపు రెండు మాసాల క్రితం కాన్పూర్ కాటన్ మిల్స్ మూసివేయబడిందని, లాల్ ఇమ్లీ మిల్లు కూడా నేడో, రేపో మూసివేయబడే స్థితికి వచ్చిందని కూడా వివరించాడు.

పారిశ్రామిక అభివృద్ధి చట్టం కింద రిసీవరును రాష్ట్ర ప్రభుత్వం నియమించబడేటట్లు చూడలేక పోయిందని, ఇందువల్ల 3300 మంది కార్మికులు నిరుద్యోగులై నారని పేర్కొంటూ ఇందువల్ల ఏర్పడిన పరిస్థితి వెంటనే చర్చించాలని ఈ ప్రతిపాదనలో శ్రీ సింగ్ వివరించాడు.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కార్మికశాఖ మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ, ఇది ఒకే ఒక సమస్యకు సంబంధించినది గాక అనేక సమస్యలకు సంబంధించినదని, దీనిద్వారా చర్చించవలచుకున్న విషయాలు ఇటీవల సంభవించినవి కావని, పైపెచ్చు కాన్పూర్ టెక్స్టైల్ మిల్లు మూసివేయబడిన సంగతి అసెంబ్లీ చర్చించిందని ఆయన అన్నారు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ వాటాలను ముంద్రా కొన్నసంగతి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అని స్పీకర్ అడుగగా, అది కేంద్రానికి సంబంధించిన విషయమని, ఇందునుగురించి తమకేమీ తెలియదని కార్మికశాఖ పార్లమెంటరీ కార్యదర్శి బదులుచెప్పారు. తర్వాత ఆ ప్రతిపాదనను స్పీకరు త్రోసిపుచ్చారు.

# సంగ్రహ ప్రకటనలు

## ప్రకటన

శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం, శ్రీ కాళహస్తి.

మహా శివరాత్రి బ్రహ్మోత్సవము

11—2—58 తేది లగాయతు 23—2—58 వరకు అఖండ వైభవోపేతముగా జరుపబడును.

16—2—58 ఆదివారం "మహా శివరాత్రి" నంది సేవ ఉత్సవము, లింగోద్భవాభిషేకదర్శనం.

17—2—58 సోమవారం "రథోత్సవము"

18—2—58 మంగళవారం "కళ్యాణము హా త్సవము"

20—2—58 గురువారము "కైలాస గిరి ప్రదక్షిణము"

భక్తుల్లెల్లరు విచ్చేసి శ్రీ స్వామివార్ల అనుగ్రహము పొందుదురు గాక.

డి. సుబ్రహ్మణ్య శాస్త్రి, హెయిడ్ ట్రస్టీ, 4—2—58.

---

బాపట్ల మునిసిపాలిటీ

బాపట్ల మునిసిపల్ మార్కెట్లు, జంతు వధ శాలలు, బండ్ల స్టాండులు వగైరా 1958—59 సం.నకు పేజావసూలు చేసుకొను హక్కును 20—2—58 తేదీ గురువారం సాయంకాలం 4 గం. నుండి పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఈ దిగువ సంతకముచేసిన వారిచే గాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలము వేయబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది. యితర వివరములు మునిసిపల్ ఆఫీసుకు వ్రాసికాని, లేదా ఆఫీసు పనిచేయు కాలమందు స్వయముగా వచ్చిగాని తెలుసుకొనవచ్చును.

(సం) ఎన్. రామకోటేశ్వరులు నాయుడు, కమీషనరు,

మునిసిపల్ ఆఫీసు, బాపట్ల, 6—2—58.

---

బి. ఏ., ఇంటరు; ప్రీ యూనివర్శిటీ పరీక్షలలో పార్టు I ఇంగ్లీషులో జయముపొందవలెనంటే మా Apollo Examiner నే చదవండి: పరీక్షకు కావలసిన అన్ని విషయములు కలవు.

వివరములకు: మినర్వా బుక్కుడిపో, మచిలీపట్టణము.

---

1958—59 సం. నకు చిలకలూరిపేట పంచాయతీకి సంబంధించిన (1) కూరగాయల మార్కెటు (2) బస్‌స్టాండు (3) లారీ స్టాండు (4) కార్టు స్టాండు (5) స్లాటర్ హౌస్ మరియు మాంసపు మార్కెటులలో రుసుములు వసూలుచేసుకొనే హక్కు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని 20—2—58 సా. 3 గం. లకున్నూ, తరువాత రోజులలోను బహిరంగముగా పంచాయతీ ఆఫీసు వద్ద వేలం వేయబడును. మరియు ఈ దిగువ వాటికి 24—2—58 సా. 4 గం. ల వరకు టెండర్లు తీసుకొని 4—30 గం. లకు తెరువబడును. వేలంపాట షరతులు, టెండరు షరతులు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

(1) చెత్త, మురికినీరు, పాకి, బండ్లు లాగుటకు ఎద్దులు లేక దున్నలు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 30/—

(2) బస్‌స్టాండునందున్న చలివేంద్రమునకు మంచి నీళ్ళు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 10/—

(3) వీధి దీపములకు తెల్ల కిరసనాయిలు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 20/—

(4) వీధి దీపములకు అగ్గిపెట్టెలు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 5/—

(5) స్టేషనరీ మరియు లైటింగ్ ఆర్టికల్స్ సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 20/—

(6) పబ్లిక్ హెల్త్ కన్సర్‌వెన్సీ సామానులు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 10/—

(7) పంచాయతీ రోడ్లపై నీళ్ళు చల్లుట. డిపాజిట్టు రు. 20/—

(సం) కె. కన్నారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పంచాయతీ ఆఫీసు, చిలకలూరిపేట.

---

## వేలం ప్రకటన

పేరేరు పంచాయతీ

1\. 1958 సంవత్సరము ఫిబ్రవరి నెల 28 వ తేదీ ఉదయము 9 గంటల నుండి 12 గంటల వరకు పంచాయతీ ఆఫీసు వద్ద ప్రస్తుతం పంచాయతీకి పనికిరాని లైటింగుకు సంబంధించిన సామానులు బహిరంగ వేలము వేయబడును.

2\. ఆదే రోజు మధ్యాహ్నం 2 గంటలనుండి 1958—59 వ సంవత్సరంకు పేరేరు పంచాయతీ ఆధీనములోని 1. వారపు సంతమార్కెట్టు 2. వారపు పశువుల సంత, 3. బస్సుస్టాండులో రుసుములు వసూలుచేయు హక్కు, 4. బస్సు స్టాండులోని పంచాయతీ షెడ్డులో హోటలు పెట్టుకొను హక్కు, 5. బస్సుస్టాండులో బంకు పెట్టుకొనుహక్కునుమరియుబస్సుస్టాండులోని పండ్ల దుకాణములమీద పేజీ వసూలుచేయు హక్కును, 6. పంచాయతీ జంతు వధశాలలో రుసుములు వసూలు చేయు హక్కును, 7. పంచాయతీ మాంసపువిక్రయశాలలోరుసుములు వసూలుచేయు హక్కును పేరేరు పంచాయతీ ఆఫీసు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు వారివల్లగాని లేక వారివల్ల అధికారము పొందిన వారిచే బహిరంగ వేలము వేయబడును.

ఎస్. సంజీవరాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

పేరేరు పంచాయతీ, 6—2—58.

షరా:—అయిటం నెం. 1 లోని వేలపు వస్తువుల లిస్టును సదరు పంచాయతీ ఆఫీసులో ఆఫీసు పనిచేయుకాలమందు తెలుసుకొనవచ్చును. వేలపు షరతులు కూడా తెలుసుకొనవచ్చును. అయిటం నెం. 2 లో ఉదహరించిన వాటి వేలం షరతులు, మరియు యితరవివరములు ఈ ఆఫీసులో, ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొన వచ్చును.

---

## ప్రకటన

ఎస్. ఐ. పి. అండ్ ఏ. టి. ఏ. బులెటిన్ 2. మెంబర్‌షిప్ గడువు 28—2—58 వరకు పొడిగించబడిందని కేరళ, కర్నాటక, ఆంధ్ర, మద్రాసు, స్టేట్సులోని ఫొటోగ్రాఫిక్ అండ్ గ్రాఫిక్ వ్యాపారస్థులందరు దయచేసి గమనించండి. సౌత్ ఇండియన్ ఫొటోగ్రాఫిక్ అండ్ అలయిడ్ ట్రేడ్స్ అసోసియేషన్, మద్రాసు-2

---

## వేలము నోటీసు సవరణ

18—1—58 తేదీన ప్రకటించబడిన గూడూరు మునిసిపాలిటీ తాలూకు వేలము నోటీసులో, 2 వ పేరాలో బస్సు స్టాండులోని నెం. 2, 6 కొట్లుకు బదులు నెం. 2, 2—ఎ., మరియు 6 నెంబరు కొట్లు అని చదువ వలయును. బి. జయరాం, కమీషనరు, 4—2—58.

---

## ఆగ్నేయ రైల్వే - టెండర్లు

దిగువ సామగ్రి సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

Tender No. CON|GM|3|F2|440|58 for supply of (a) 8 Nos. lifting barrier for level crossing interlocked for 18' ft. gate as per Drg. No. CSO|C 1433A-36B; (b) 2 Nos. lifting barrier for level crossing non-interlocked for 18' ft. gate as per Drg. No. CSO|C 1433A-36B.

టెండర్లు 12—3—58 తేదీ ు. 12 గం.లకు తెరవబడును. టెండరు ఫారములు (ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు) ఫారం సెట్టు 1 కి రు. 5/— లు చెల్లించి (ఈసొమ్ము వాపసు చేయబడదు) కలకత్తా—23, గార్డెన్ రీచ్, స్టోర్స్ కంట్రోలరు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) నుండి పొందవచ్చును.

ఈ రైల్వే కంట్రాక్టర్ల అప్రూవ్డ్ జాబితాలోలేని వరములు రైల్వే చీఫ్ కాషియరునుండి రు. 1,000/— లకు ధరావతు సొమ్ముక్రింద నగదు రశీదున్ను, సరైన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టున్ను టెండరుతో జతపరచి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరింపబడవచ్చును.

జనరల్ మేనేజరు.

---

హైదరాబాద్, బెజవాడ, రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు పిలుపు.

హైదరాబాద్—రాజమండ్రికి తేదీ, వేళ మార్పులు గమనించండి

క్లిష్టమైన మీ వ్యాధులకు దిగువపోట్ల వీరిని సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ



వైద్య వాచస్పతి

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నవరత్న కల్ప కనిపెట్టినవారు

హైదరాబాద్: ప్రతినెల 10 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 వరకు), 11 తేదీ (ఉ. 7—30 నుంచి మ. 12—30 వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) 27 తేదీ (ఉ. 9—30 నుంచి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) లాడ్‌మహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్డు, ఫోన్: 5591.

బెజవాడ: ప్రతినెల 12 తేదీ (ఉ. 7—30 నుంచి మ. 12—30 వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) వెల్‌కమ్ హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 286.

రాజమండ్రి: ప్రతినెల 13 తేదీ (ఉ. 7—30 గం. నుంచి సా. 4 గం. వరకు) శాంతినివాస్, ఫోన్: 22—ఏ.

నెల్లూరు: ప్రతినెల 14 తేదీ (ఉ. 7-30 గం. నుంచి మ. 12—30 గం. వరకు) అజంతా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100.

మద్రాసు: ప్రతినెల 14 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు), 15 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) 26 తేదీ (ఉ. 9—30 నుంచి మ. 12—30 వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) ఆంబాసడర్ హోటల్, 151, మౌంట్‌రోడ్, ఫోన్: 84291.

బెంగుళూరు: ప్రతినెల 16 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30, సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు), 25 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్స్ హోటల్, 5, సంపంగి టాంకు రోడ్డు ఫోన్: 2161.

మైసూరు: ప్రతినెల 17 తేదీ (ఉ. 7—30 గం. నుంచి సా. 5 గం. వరకు) ఇంద్రాభవన్ హోటల్, ధన్వన్తరి రోడ్డు, ఫోన్: 590.

యందు వీరిని కలుసుకొని ఆరితేరిన వారి సలహా పొందండి.

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

## నవరత్న-కల్ప

వాడి చూడండి.

ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఫిష్టులా, బోదకాలు, రక్తం విషమెక్కుట, మూలవ్యాధి, బొల్లి, ఉబ్బసం వగైరాలకు, ఆదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘ నివారిణి.

తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.

ఉచిత పరిస్థితులకు వ్రాయుండు:

NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India).

N 9

---

# క్రీడాలోకం

## శ్రీ కె. ఈశ్వరరావుచే నాలుగు జాతీయ ప్రమాణాల సాధన

### నేషనల్ గేమ్స్‌లో కబడీ సెమిఫైనల్సులో ఆంధ్ర ఓటమి

కటక్, ఫిబ్రవరి 8—పూర్వాంధ్ర రాష్ట్రం ప్రతినిధి, స్వేచ్ఛానగర్ (కంకిపాడు) లోని శ్రీ కొల్లి రంగదాసు చౌదరిగారి వ్యాయామశాల ప్రవీణుడు శ్రీ కామినేని ఈశ్వరరావుగారు నేడిక్కడ జాతీయ క్రీడోత్సవంలో వెయిట్ లిఫ్టింగ్‌లో (బరువు ఎత్తడం) మిడిల్ హెవి వెయిట్ తరగతిలో పాల్గొంటూ ప్రథమ స్థానం వహించి ఛాంపియన్ షిప్ నిలుపుకొనడమేకాక ప్రెస్, శ్నాచ్, జెర్క్ రీతులు మూడింటిలోను, మొత్తంలోను కొత్త జాతీయ ప్రమాణాలను స్థాపించారు.

ఈ యువకుడు ప్రెస్ రీతిలో 280 పౌనులు, శ్నాచ్ పద్ధతిలో 260 పౌనులు, జెర్క్ విధానంలో 340 పౌనులు ఎత్తినారు. మూడు రీతులలో కలిపి 880 పౌనులు లేపినారన్నమాట. ఈనాలుగు కూడా కొత్త రికార్డులే. పూర్వపు రికార్డులను ($250\frac{1}{2}+250\frac{1}{2}+300\frac{1}{2}=801\frac{1}{2}$ పౌనులు) కూడా ఈయనే సాధించి వున్నారు. జెర్క్ రీతిలో దాదాపు 40 పౌనుల అభివృద్ధి సాధించడం అద్భుత కృత్యం.

లైట్ వెయిట్ తరగతి పోటీలలో హైదరాబాద్ ప్రతినిధి శ్రీ పి. మంహాందర్ తృతీయ స్థానం సంపాదించాడు ($205+190+250=645$).

జాతీయ కబడీ పోటీలలో ఒక సెమిఫైనలులో బెంగాల్ ఆంధ్రను 39—15 పాయింట్లతో ఓడించింది.

### వాలీబాల్ పోటీలో హైదరాబాద్ ఓటమి

తెలుగువారు పాల్గొని, చెప్పదగిన స్థానాలు వహించిన పోటీల ఫలితాలు దిగువ తెల్పబడినవి: వాలీబాల్: సెమిఫైనలు—సర్వీసెస్ హైదరాబాద్‌పై విజయ మొందింది.

### మేరీ లీలారావుచే ఆసియా రికార్డు స్థాపన

బొంబాయి ప్రతినిధురాలు, ఆంధ్రి 80 మీటర్ల హార్డిల్స్‌ను 11.5 సెకండులలో పూర్తి చేసి జాతీయ, ఆసియా రికార్డులను స్థాపించారు.

## హైదరాబాద్‌లో జాతీయ క్రీడోత్సవం

### 1960 ఫిబ్రవరిలో

కటక్, ఫిబ్రవరి 7—ఈసారి జాతీయ ఆటల పోటీలను 1960 ఫిబ్రవరి మొదటి వారంలో హైదరాబాద్‌లో జరపడానికి ఇండియన్ ఒలింపిక్ ఎసోసియేషన్ నేటి సాయంకాలం నిర్ణయించింది.

టోకియోలో జరుగనున్న ఆసియా గేమ్స్‌లో ఎథ్లెటిక్స్, ఫుట్‌బాల్, హాకీ, వాలీబాల్, రైఫిల్ షూటింగ్‌లలో ఇండియా పాల్గొనడానికి కూడా ఒలింపిక్ ఎసోసియేషన్ తీర్మానించింది.

## గుంటూరు హిందూ కాలేజి పోటీలు

### మహమ్మద్ ఖాసీమ్‌కు ఎథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్

గుంటూరు, ఫిబ్రవరి 8—స్థానిక పోలీసు గ్రౌండ్స్‌లో జరిగిన హిందూ కాలేజీ వార్షిక ఎథ్లెటిక్ పోటీలలో శ్రీ మహమ్మద్ ఖాసీం ఛాంపియన్ షిప్‌ను సాధించారు. ఈయన ఆంధ్ర యూనివర్శిటీ ఛాంపియన్ కూడా.

కాలేజీ ఎథ్లెటిక్ పోటీలలో శ్రీ సి. హెచ్. రాధాకృష్ణమూర్తిగారికి ద్వితీయ స్థానం లభించింది.

## వేంకటేశ్వర కళాశాల పోటీలు

### నిర్మల, చంద్రశేఖరయ్యగార్లకు ఛాంపియన్‌షిప్

తిరుపతి, ఫిబ్రవరి 5—నిన్న తిరుపతి శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ కళాశాల ఆటల పోటీలు జరిగినవి. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ కార్యదర్శి శ్రీ సామ్యూల్ మాతాయి పోటీలకు ప్రారంభోత్సవం చేశారు.

ఫలితాల వివరాలు: పరుగు: 100 మీటర్లు: యస్. శ్రీనివాసులు 1, టి. చంద్రశేఖరయ్య 2; 200 మీటర్లు: యస్. శ్రీనివాసులు 1, కె. మునిరత్నం నాయుడు 2; 800 మీటర్లు: టి. చంద్రశేఖరయ్య 1, వి. బి. యస్. నారాయణరాజు 2; 1500 మీటర్లు: వి. బి. యస్. నారాయణరాజు 1, సి. జి. పాండురంగం 2, బ్రాడ్ జంప్: టి. చంద్రశేఖరయ్య 1, టి. వెంకటాచలపతి 2; హైజంప్: బి. పద్మనాభ నాయుడు 1, సి. జి. పాండురంగం 2; హాప్ స్టెప్ అండ్ జంప్: టి. చంద్రశేఖరయ్య, 1,సి. జి. పాండురంగం 2; డిస్కస్ త్రో: కె. మునిరత్నం నాయుడు 1, కె. బలరామరెడ్డి 2; షాట్‌పుట్: కె. మునిరత్నం నాయుడు 1, టి. రామచంద్ర నాయుడు 2; జావలిన్‌త్రో: వి. బి. యస్. నారాయణరాజు 1, యం. జె. జనార్దనం 2; ఛాంపియన్ షిప్: టి. చంద్రశేఖరయ్య.

స్త్రీలు: 80 మీటర్లు: సి. నిర్మల 1, సుశీల 2; బాస్కెట్ బాల్ త్రో: ఉమాదేవి 1, శ్రీదేవి 2; లాంగ్‌జంప్: శాంతకుమారి 1, యస్. సరస్వతి 2; మ్యూజికల్ చెయిర్: సి. నిర్మల 1, వసంతవల్లి 2; షాట్‌పుట్: యస్. సరస్వతి 1, యస్. శామియమ్మ 2;

త్రోం అండ్ స్పూన్ రేస్: యస్. శారద 1, బి. సూర్యనారాయణమ్మ 2; ఛాంపియన్‌షిప్ సి. నిర్మల. (మ. వి.)

## హైదరాబాద్-బెంగాల్ క్రికెట్ పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 8—రంజీట్రోఫీ క్రికెట్ పోటీలలో దక్షిణ మండలం విజేతలు హైదరాబాద్‌కు తూర్పు మండలం విజేతలు పశ్చిమ బెంగాల్‌కు ఫిబ్రవరి 21 వ తేదీనుంచి అంతర్ మండలం క్వార్టర్ ఫైనలు పోటీ జరుగుతుంది.

బహుశా హైదరాబాద్‌లోనే ఈ పోటీ ఏర్పాటు కావచ్చు.

ఈ మ్యాచీలో గెలుపొందినవారు సెమి ఫైనల్సులో సర్వీసెస్‌తో పోటీ చెయ్యవలసివుంటుంది.

---

# తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ నాయకులలో ఒక వర్గం బహిష్కరణ

బెర్లిన్, ఫిబ్రవరి 8—

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ నుంచి ఒక వర్గానికి చెందిన వారు బహిష్కరించబడ్డారు.

పార్టీ నియమావళిని ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగా సవరించాలని కోరుతూ పార్టీ నాయకుడు హెర్ వాల్టర్ ఉల్ బ్రిట్‌ను విమర్శిస్తున్న వర్గంవారు ఈ విధంగా బహిష్కరించబడినట్టుగా కమ్యూనిస్టు పార్టీ పత్రిక "న్యూస్ డ్యూష్‌ల్యాండ్" నేడు ప్రకటించింది.

ఈ విధంగా పార్టీనుంచి బహిష్కరించబడిన వర్గంలో పొలిట్ బ్యూరో సభ్యుడు హెర్‌కారల్ షిర్డెవాన్, కేంద్ర కమిటీ కార్యదర్శి హెర్ ఎర్నెస్ట్ ఫ్రెడెక్‌వూల్ శిబర్, సెక్యూరిటీశాఖ మాజీ మంత్రి, మరికొందరు వున్నారని కూడా ఈ పత్రిక వెల్లడించింది. ఈ వర్గానికి సహాయం చేస్తున్నందుకుగాను పార్టీ విధానాల వ్యాఖ్యాత కర్త అయిన హెర్ ఫ్రెడ్ ఆల్బ్సనర్ కూడా బహిష్కరించబడినాడు.

హెర్ షిర్డెవాన్, హెర్‌వూల్‌వెబర్‌లు కేంద్ర కమిటీనుంచి కూడా బహిష్కరించబడ్డమేగాక, వారిని గట్టిగా విమర్శించి, హెచ్చరించడం జరిగింది. హెర్‌ఆల్బ్సనర్ పొలిట్‌బ్యూరోనుంచి బహిష్కరించబడినాడు.

తూర్పు జర్మనీ సోషలిస్టు యూనిటీ(కమ్యూనిస్టు) పార్టీ సెంట్రల్ కమిటీ నాలుగు రోజులుగా సమావేశాలు జరుపుతూ నిన్న ఒక ప్రకటన జారీచేసినపుడు, పార్టీలో విభేదాలు పొడసూపిన వన్న తొలి సూచన కనుపించింది.

ఈ వారం ప్రారంభంలో సమావేశమైన కేంద్ర కమిటీకి కొత్తగా పార్టీ కార్యదర్శిగా నియమించబడిన హెర్‌ఎరిక్ హానెకర్ ఈ వర్గం చర్యలను వివరించినాడని, షిర్డెవాన్ 1956 లో హంగరీలో విప్లవం నాటినుంచి పార్టీ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని వివరించినాడట.

సెంట్రల్ కమిటీకి, ఈ వర్గానికి ముఖ్యంగా పొడసూపిన విభేదాలు కూడా వివరించబడినవి.

## అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం

### తొలగించడానికే అమెరికా కృషి చేస్తున్నదట

లండన్, ఫిబ్రవరి 6—అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తరఫున లండన్‌లోని వామపక్ష వారపత్రిక "న్యూస్టేట్స్‌మన్"కు ఒక లేఖ వ్రాస్తూ అణ్వస్త్ర యుద్ధ ప్రమాదాన్ని తొలగించడానికి అమెరికా మనఃపూర్వకంగా కృషి చేస్తున్నదని పేర్కొన్నాడు.

బ్రిటిష్ తత్వశాస్త్రవేత్త లార్డ్ బెర్ట్రాండ్ రస్సెల్ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, శ్రీ నికిటా ఖృశ్చేవ్‌లకు వ్రాసిన బహిరంగ లేఖకు యిచ్చిన సమాధానంలోనే శ్రీ డల్లెస్ పై విధంగా పేర్కొన్నాడు.

లార్డ్ రస్సెల్ లేఖ 1957 నవంబర్ 23 వ తేదీనాటి 'న్యూ స్టేట్స్‌మన్' పత్రికలో ప్రచురించబడింది.

దీనితో సహజీవన పరిస్థితులను గురించి చర్చించడానికి స్వయంగా సమావేశం కావలసిందని లార్డ్ రస్సెల్ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, శ్రీ నికిటా ఖృశ్చేవ్‌లకు విజ్ఞాపన చేశాడు.

శ్రీ ఖృశ్చేవ్ డిసెంబర్ ఏడవ తేదీని లార్డ్ రస్సెల్‌కు సమాధాన మిస్తూ అమెరికా, సోవియట్ రష్యా నాయకులు సమావేశం కావడానికి సోవియెట్ ప్రభుత్వం సుముఖంగా వున్నదని అన్నాడు. బ్రిటన్‌లో అణ్వస్త్ర స్థావరాల ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలను శ్రీ ఖృశ్చేవ్ విమర్శించాడు కూడా.

శ్రీ డల్లెస్ తన సమాధానంలో శ్రీ రస్సెల్ ప్రభువు ప్రకటనను విమర్శిస్తూ అమెరికాకు గాని, రష్యాకు గాని తన సిద్ధాంతాల పట్ల విశ్వాసాన్ని వదులుకోవలసిన అవసరంలేదని, అమెరికా దౌర్జన్యాన్ని, బలప్రయోగాన్ని విరమించాలనే కోరుతున్నదని, అయితే, సోవియెట్ కమ్యూనిజం విషయంలో ఆ మాట చెప్పడానికి వీలులేదనీ, ఆ సిద్ధాంతం దౌర్జన్యాన్ని బలప్రయోగాన్ని ప్రోద్బలిస్తుందనీ అన్నాడు.

శ్రీ ఖృశ్చేవ్ లేఖను కూడా చూశానని,అందులో ప్రపంచ యుద్ధాన్ని గురించే ప్రస్తావించబడ్డదనీ, ప్రపంచ యుద్ధమంటే అది అణ్వస్త్ర యుద్ధమే కాగలదనీ, దానిని వారించడానికే అమెరికా మనఃపూర్వకంగా కృషి చేస్తున్నదనీ కూడా శ్రీ డల్లెస్ అన్నాడు.

కేంద్రం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ధారాళంగా ధన సహాయం చేయనిదే మూడేళ్ల డిగ్రీ కోర్సును ప్రారంభించడం సాధ్యం కాదని ఉత్తరప్రదేశ్ విద్యా మంత్రి కమలపతి త్రిపాఠి వారణాసిలో అన్నారు.

## రష్యా, లంకల వాణిజ్యసంధి

### మొదటి ఒడంబడికపై సంతకాలు

కొలంబో, ఫిబ్రవరి 8—సింహళం, రష్యాల మధ్య నేడు వాణిజ్య ఒడంబడికపై సంతకాలు జరిగినవి.

గత డిసెంబర్ నెల నుంచి ఈ ఒడంబడిక అమలులోనికి వచ్చినట్టుగా పరిగణించ బడగలదు.

సింహళం నుంచి తేయాకు, రబ్బరు, కొబ్బరితో తయారుచేయబడిన వస్తువులు, రష్యాకు ఎగుమతి చేసి, అందుకు బదులుగా పెట్రోలియం ఉత్పత్తులు,సిమెంట్, నూలువస్తువులు, రంగులు యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకొనడానికి అవకాశం వుంటుంది.

## జర్మనీకి బ్రిటిష్ ఆయుధాలు

బాన్, ఫిబ్రవరి 8— జర్మనీలోని బ్రిటిష్ ఆక్రమణదళ వ్యయ వివాదంపై పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు పశ్చిమ జర్మనీ రక్షణ మంత్రి హెర్ ఫ్రాంక్—జోసెఫ్ సమాధానమిస్తూ ముమ్మందు బ్రిటన్ నుంచి జర్మనీ కొనగల ఆయుధాల ఖరీదు కింద బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండులో 10 కోట్ల పౌనులను వుంచగలమని జర్మనీ చేసిన ప్రతిపాదన బ్రిటన్ వాదానికి గట్టి సమాధాన మన్నారు.

బ్రిటిష్ ఆక్రమణదళ వ్యయాన్ని ఇక ఇవ్వబోమని పశ్చిమ జర్మనీ ప్రకటించినందువల్ల ఏర్పడిన విదేశ కరెన్సీ సమస్యను బాన్ ప్రతిపాదన పరిష్కరించదు కాబట్టి దానిని బ్రిటన్ ఆమోదించదని అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నవి.

## స్టాస్సెన్ భవిష్యత్తు

వాషింగ్టన్, ఫిబ్రవరి 5— ఆయుధ విసర్జన సమస్యపై అమెరికా విదేశాంగ మంత్రితో తగువులాడుతున్నట్టుగా చెప్పబడుతున్న శ్రీ హెరాల్డ్ స్టాస్సెన్ (ఆయుధ విసర్జన సమస్యపై ఐసెన్‌హోవర్‌కు ప్రత్యేక సహాయకుడు) త్వరలోనే తన పదవి వదలి పెన్సిల్వేనియా గవర్నర్ గిరి వహించడానికి ప్రచారం ప్రారంభించవచ్చునని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ పేర్కొన్నాడు.

## గోవా విప్లవకారుల చర్యలు

గోవా, ఫిబ్రవరి 8— ఇంజనీర్ బ్రిగేడ్‌దళానికి చెందిన ఒక కారు గోవా సావంత్‌వాడి సరిహద్దులో వెళ్లుతూవుండగా విప్లవకారులువాటిని బాంబు ప్రేలి, ఆ కారులో వున్న కొందరికి గాయాలు తగిలినవని ప్రభుత్వం అధికారప్రకటన జారీ చేసింది. ఈ కారుపైన విప్లవకారులు తుపాకులు ప్రేల్చినారని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

## షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు ఉద్యోగాలు

### ఇతోధికంగా సౌకర్యాల కల్పన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులు అర్హతా క్రమంలో తయారుచేయబడిన అభ్యర్థుల జాబితాలో బాగా తక్కువ స్థానాలు వచ్చినా, వారు ఉద్యోగాలలోకి తీసుకోబడతారు. లేక ఉద్యోగాలకు సిఫారసు చేయబడతారు.

అయితే, అభ్యర్థుల నిర యం చేసే అధికారాలు ప్రావీణ్యం విషయంలో కనీస ప్రమాణాలు దెబ్బతిన్నవన్న నమ్మకం కు ద రా లి. అట్టి అభ్యర్థులకు యితర అభ్యర్థుల స్థాయిలోకి తీసుకురావడానికి వారికి ప్రత్యేక శిక్షణ యివ్వబడుతుంది.

సెలెక్షన్‌ద్వారా ఉద్యోగాలకు అభ్యర్థులను నిర్ణయించేటప్పుడు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అభ్యరులకు కనీస విద్యార్హతలు, సాంకేతిక అర్హతలు వుండాలి. ప్రమోషనుల సందర్భంలో,డిపార్టుమెంటల్ పరీక్షలో ఉత్తీర్ణులైతే, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలవారి అర్హతల ప్రమాణం యితర అభ్యర్థులకు నిర్ణయించినంత ఎక్కువ అవసరం లేదు.

సాధారణ నిబంధనల ప్రకారం క్రింది తరగతి ఉద్యోగాల నుంచి పై తరగతికి ప్రమోట్ చేసే విషయంలో షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యర్థులకు, ఇతర అభ్యర్థులకు తేడాలు పాటించబడడంలేదు. డిపార్టుమెంటు యొక్క అభ్యర్థులకు మాత్రమే ప్రవేశం వున్న పోటీ పరీక్షల విషయంలో బయట నుంచి అభ్యర్థులను తీసుకొనే సందర్భాలలో వలెనే షెడ్యూల్డు కులాలు, తెగలవారికికొన్నిస్థానాలుప్రత్యేకించబడుతున్నాయి. ఇంతేగాక ఒక సంవత్సరం షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యర్థులకు ప్రత్యేకించబడిన స్థానాలు, అరువారు లేనందున భర్తీ చేయబడకపోతే, రెండు సంవత్సరాల వరకు ఆ ఖాళీలు వారికోసమే వుంచబడుతున్నాయి.

1956 లో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఐ. ఏ. ఎస్. స్పెషల్ రిక్రూట్‌మెంటుకు పోటీ పరీకను నిర్వహించినప్పుడు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు అర్హతల ప్రమాణాలు తగ్గించవచ్చునని నిర్ణయించబడింది. ఇందువల్ల షెడ్యూల్డు కులాలకు చెందిన 134 మంది అభ్యర్థులు, షెడ్యూలు తెగలకుచెందిన 34మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు పిలెకట్టబేయబడ్డారు. 31 మంది నామూలు ప్రమాణాల దృష్ట్యా అర్హతలను సంపాదించారు.

సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసు లో షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యర్థులకు నాల్గవ గ్రేడ్ అసిస్టెంటు ఉద్యోగాలకు, పై రెండు తరగతుల అభ్యర్థులకు ప్రత్యేక పరీక్ష పెట్టి తీసుకొంటున్నారు. అసిస్టెంటు సూపరింటెండెంటు ఉద్యోగాలకు కూడా ప్రభుత్వ శాఖలు కనీస పరీక్ష పెట్టి షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యర్థు లందర్నీ ప్రమోటు చేస్తున్నారు. 1957వ సంవత్సరం ప్రారంభంలో 2,26000 మంది షెడ్యూల్డు కులాలు, తెగలవారు భారత ప్రభుత్వంలో శాశ్వత, తాత్కాలిక ఉద్యోగాలలో వున్నారు. 1956 లో ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌చేంజీల ద్వారా 14,500 మంది షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వంలోను 9,500 మంది రాష్ట్ర ప్రభుత్వాలలోను, 9,000 మంది ప్రయివేటు యజమానుల వద్ద ఉద్యోగాలు పొందారు.

---

భోపాల్, ఫిబ్రవరి 8—ఆరుగురు స్త్రీలు, ఆయిదుగురు పిల్లలతో సహా మొత్తం 15 మంది గత జనవరి 29 వతేదీన జరిగిన పడవ ప్రమాదంలో మరణించారని తెలుస్తున్నది.

ఇండ్యా జిల్లాలోని పన్‌ఘాట్ సమీపంలో నర్మదా నదిలో ఈ ప్రమాదం సంభవించింది.

హోటుంగాబాద్ జిల్లాలోని బిపాడా గ్రామస్థులు దాదాపు 50 మంది ఉత్సవంలో పాల్గొనడానికిగాను వెళ్లినపుడు ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తున్నది.

# కొరియాలోని విదేశ బలాల ఉపసంహారణకు చైనా అభ్యర్థన

## —తాను వైదొలగడానికి సిద్ధమని స్పష్టీకరణ

పెకింగ్, ఫిబ్రవరి 7—

కొరియాలోవున్న విదేశసైన్యాలన్నీ "ఒక నిర్దిష్టమైన గడువు లోపుగా" ఉపసంహరించబడాలని సూచిస్తూ పెకింగ్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్—లై ఈ మాన మధ్యంలో ఒక ప్రభుత్వ రాయబార వర్గానికి నాయకుడుగా ఉత్తర కొరియా రాజధాని ప్యంగ్యాంగ్‌కు వెళ్లి, ఉత్తర కొరియన్ ప్రభుత్వంతో చైనీస్ బలాల ఉపసంహరణను గురించి చర్చించడానికి సిద్ధంగా వున్నాడని కూడా ప్రకటించబడింది.

మిత్రరాజ్యసమితి సైన్యంలో పాల్గొంటున్న అమెరికాను, యితర దేశాలను దక్షిణ కొరియా నుంచి అమెరికన్ సైన్యాన్ని, యితర దేశాల బలాలను ఉపసంహరించుకోవడానికి తగిన చర్యలను తీసుకోవలసినదిగా చైనీస్ ప్రభుత్వం ఆయా దేశాల ప్రభుత్వాలను కోరుతున్నదని కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఉత్తర, దక్షిణ కొరియా నుంచి ఏక కాలంలో విదేశ బలాన్ని ఉపసంహరించబడాలంటూ ఉత్తర కొరియా బుధవారంనాడు చేసిన ప్రతిపాదనను తాము సమర్థిస్తున్నామనీ, దక్షిణ కొరియాలో అమెరికా యిటీవల అణ్వస్త్రాలను వుంచడం ద్వారా దానిని తనకాలనీగా, అణ్వస్త్ర స్థావరంగా అమెరికా మార్చివేసుకున్నదనీ,నియతు లేకుండా కొరియా ఏకీకరణను కాయిదావేయడం అక్కడ శాంతికి తీవ్ర ప్రమాదం తెచ్చిపెట్టిందనీ కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

ప్యాంగ్యాంగ్‌కు చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్—లై వెళ్లినపుడు ఆయనతో కూడా ఉప ప్రధాని చెన్—యీ, ఉప విదేశాంగ మంత్రి చాంగ్ వెన్‌టీన్, సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడును యు, కొరియాలోని చైనీస్ రాయబారి చియావో, హిసియా, కువాంగ్‌లు కూడా వుంటారు.

ఉత్తర కొరియా ప్రధాని రెండుసార్లు పెకింగ్ దర్శించినప్పటికీ కొరియా యుద్ధం ముగిసిన పిదప యింతవరకు ప్యాంగ్‌యాంగ్‌కు చైనా ప్రధాని వెళ్లక యిప్పుడు దర్శించడానికి ప్రత్యేక ప్రాముఖ్యం కలదని భావింపబడుతూవుంది.

దక్షిణ కొరియాకు అణ్వస్త్రాలను గొనిరావడంలోని ప్రమాదకర పరిణామాలను గురించి అమెరికాకు హెచ్చరించడానికి, ఉత్తర కొరియన్ ప్రభుత్వంలో నైతిక ధైర్య విశ్వాసాలను పెంపొందించడానికి చైనా యిట్లాప్రయత్నిస్తున్నట్లు తోస్తున్నదనీ పరిశీలకులు అంటున్నారు.

ఉత్తర కొరియా ప్రతిపాదనలను దక్షిణ కొరియా యింతకుముందే తిరస్కరించింది.

## మాజీ-సంస్థానాల బ్యాంకుల లీనీకరణ

### హైదరాబాదు బ్యాంకుతోసహా

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— హైదరాబాద్, ఇండోర్, జయపూర్, పాటియాలా, తిరువాన్కూర్, సౌరాష్ట్ర బ్యాంకుల వ్యాపారాన్ని లీనీకరణ చేయడానికి గాను ఒక బిల్లును కేంద్ర ఆర్థికశాఖవారు పార్లమెంటు బడ్జెట్టు సమావేశాలలో ప్రతిపాదించనున్నారు.

ఇలా మాజీ సంస్థానాల బ్యాంకుల లీనీకరణ జరగడంతో, ఆర్థికంగా దేశం సమైక్యంకావడం పూర్తి కాగలదని భావిస్తున్నారు.

రిజర్వు బ్యాంకివారు నియమించిన గ్రామీణ పరపతి సౌకర్యాల దర్యాప్తు సంఘంవారు తమ నివేదికలో, ఇంపీరియల్ బ్యాంకితోపాటు ఈ బ్యాంకుల జాతీయకరణ జరగాలని సిఫారసు చేశారు. ఈ ప్రకారం ఇంపీరియల్ బ్యాంకిని 1955 లో జాతీయం చేసి, స్టేట్‌బ్యాంకిగా మార్చు చేశారు. ఆనాటి నుంచి అది పూర్తిగా ప్రభుత్వం బ్యాంకిగా పని చేస్తున్నది.

## జర్నలిస్టుల ఫెడరేషన్ మహాసభ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— వర్కింగ్ జర్నలిస్టుల ఇండియన్ ఫెడరేషన్ ఆరవ వార్షిక మహాసభ మార్చి 15 నుంచి 17 వ తేదీ వరకు జైపూర్‌లో జరుగుతుంది.

వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేజ్‌బోర్డు నిర్ణయాలపై సుప్రీం కోర్టు ఇవ్వగల తీర్పు దృష్ట్యా వచ్చే సంవత్సరానికి ఫెడరేషన్ కార్యక్రమం కూడా ఈ మహాసభలో నిర్ణయించబడగలదు.

## ఆగ్నేయ రైల్వే

### అమ్మకం నోటీసు

ఇందు మూలమున తెలియపరచున దేమనగా బాలఘాట్ నుంచి విశాఖపట్టణం పోర్టుకు బుక్ చేయబడి, 18—5—55 వ తేదీన 537 గుడ్సులో విశాఖపట్టణం పోర్టుకు చేరి 6—9—55 వ తేదీన ఇ. ఆర్. 14583 నంబరు వాగన్ నుంచి అన్‌లోడ్ చేయబడిన ఒక వాగన్ లోడ్ క్రోం ముడిసరుకు అప్పటి నుంచి క్లెయిము చేయబడక పడివున్నందున అది బహిరంగ వేలములో 16—3—58 వ తేదీ ఉ. 10 గం. లకు విశాఖపట్టణం పోర్టు గుడ్స్‌షెడ్ ఆవరణలో అమ్మబడును.

పాట పెట్టదలచినవారు వేలమునకు సకాలంలో హాజరు కావలసిందిగా కోరబడుతున్నారు. వేలం షరతులు నిబంధనలు విశాఖపట్టణం పోర్టు హెడ్ గుడ్స్ క్లార్కు నుండి తెలుసుకొనవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

---

POCKET WATCH FREE

సరైన రైల్వే టైంకీపర్



షాక్‌ప్రూఫ్ పాకెట్‌వాచి 10 సం. గ్యారంటీ ఆస్ట్రియా (జర్మనీ) లో చేయబడింది. సాదా డయల్ పాకెట్‌వాచి రు. 12/— రేడియం డయల్ పాకెట్‌వాచి రు. 15/— ఒకేసారి 3 పాకెట్ వాచీలు కొంటే ఒక పాకెట్‌వాచి రు. 15/—అది ఉచితం.

H. DAVID & CO. POST BOX NO. 11424. CALCUTTA-6

---

కాల్గేట్ క్లోరోఫిల్ చిగుళ్లను గట్టిపరుస్తుంది!




ఇంతకు మించి సచేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్‌పేస్ట్ లేదు

CTPA/6/7

---

పుబ్బసము మరియు కడుపు నొప్పి రోగములకు 'గ్యాస్టోపిల్' ఉపయోగించండి.

ఉబ్బసం, కడుపులో విషవాయువులు పుట్టడం, అజీర్ణం, అమ్లజని అధికమవడం, నొప్పి, కడుపులో వాతం అధికమవడం, ఉబ్బసంతో వూపిరి పీల్చుకోలేక పోవడం, కడుపు పొంగడం, గుండె నొప్పి, ఆయాసం, భోజనానంతరం కడుపు ఉబ్బడం, ఆకలికాకపోవడం, మలబద్ధం నాశనమై ఇలాంటి అనేక రోగములకు గ్యాస్టోపిల్ ఎంతో ఉపయోగకరమైనది. ఒకసారి సేవించినచో లివర్ మరియు ప్రేగులు ఎంత వికారంగా వున్నా వెంటనే మాయమగును. జీర్ణకోశం స్వచ్ఛమై ఎక్కువ ఆకలి పుట్టించును. 50 మాత్రలు గల చిన్న సీసా రు. 3/—. 100 మాత్రలు గల పెద్ద సీసా రు. 5/— తపాలా ఖర్చులు ప్రత్యేకం.

దయచేసి జాబులు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి.

మధుసూదన అండ్ కంపెనీ, P. B. 91, జాంనగర్, (సౌరాష్ట్ర)

---

1958 లో మీ అదృష్టము

మీ పేరు, అడ్రసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డుమీద వ్రాసి పంపండి. రు. 1—4—0 లకు (పోస్టేజి అదనం.) రాబోవు 12 నెలల మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సుఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్టగ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెల్పుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి. పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్‌జ్యోతిషి,(ఎం-13)జలందర్‌సిటీ,

Pt. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI, (M-13), Jullundur City.

---

నా మొదటి ఎన్నిక స్పెన్సర్స్ గోల్డెన్ టిప్ బి.ఓ.పి. ఫానింగ్స్ టీ




ఎందువల్లననగా అది బాగా మిశ్రమం చేయబడింది. ఫ్యాక్టరీ తాజాసరుకు. ఎస్టేటులో ప్యాకిగు చేయబడింది.

SPENCER & CO. LTD. MADRAS AND BRANCHES

---

పంచబాణకల్ప

సువర్ణ సింధూరము, నిస్సత్తువ, నరముల బలహీనత, దడ, బ్లడ్ ప్రెజర్, వాతరక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని వ్యాధులను హరించును. రక్తపుష్టిని, గుండెకు బలము యిచ్చును. మూత్రదోషములను పోగొట్టును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయంగా తయారు కాబడినది. కేటలాగు ఉచితం.

20 రోజులు మందు 40 పొట్లములు. రు. 15/0. వి. పి. రు. 1/—.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.

ఫోన్: 818.

ఉయ్యాల తొట్టిలో ప్రశాంతము

ఎల్లప్పుడు ఒక సీసా బర్గాయిన్స్ గ్రైప్ మిక్శ్చర్ సిద్ధంగా వుంచుకొనండి. వాయువు, నొప్పి, కడుపు మంట, అజీర్ణాధిక్యత వగైరాలనుండి అది వెంటనే శమనం కలుగజేయును. అది నిరపాయమైనది. అమోఘంగా గుణమిచ్చును.

బర్గాయిన్స్ గ్రైప్ మిక్శ్చర్

బర్గాయిన్ బర్‌బిడ్జెస్ అండ్ కో (ఇండియా)
25, దలాల్ వీధి, బొంబాయి—1.
ఇది
విడిల్‌సాయర్ సంస్థ.

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES
MADRAS-4 BANGALORE-3

లూమ్ మరియు లిమిట్ స్విచ్ లు



# 12 వేల మరకదుళ్లతో చీరాలలో నూలు మిల్లు

## డైరెక్టర్లబోర్డు ప్రథమ సమావేశానికి మంత్రి శ్రీ వెంకటరావుగారిచే ప్రారంభోత్సవం

చీరాల, ఫిబ్రవరి 7—

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నిన్న సాయంకాలం యిక్కడ "చీరాల కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్" నూతన డైరెక్టర్ల బోర్డు ప్రథమ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ సహకార పద్ధతిపై చీరాలలో స్థాపింపబడనున్న నూలు మిల్లులో అందరు వాటాలు కొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

''ధనవంతులు తమ ధనాన్ని కొంత భాగమైనా దేశాభివృద్ధికి, ప్రజాసౌకర్యానికి వినియోగపరచడం చాలా అవసరం. లేకుంటే వారిపై ఆస్తి పన్నులు, మరణ సుంకాలు విధించి ప్రభుత్వం ఆ ధనాన్ని రాబట్టుతుంది. ఆ స్థితి రాకముందే ప్రజోపయోగమైన సహకార సంస్థలలోనైనా వాటాలు కొని దాచుకోవడం మంచిది. సహకార పద్ధతిపై ఇచ్చట యేర్పడనున్న నూలు మిల్లులో అందరూ వాటాలు కొనవలసిందని కోరుతున్నాను. 1960 వ సంవత్సరం డిసెంబర్ నాటికి మిల్లు పని ప్రారంభించగలదని ఆశిస్తున్నాను'' అని నిన్న సాయంత్రం 4 గంటలకు 'యూనిటీ' భవనం ఆవరణలో జరిగిన ''చీరాల కో—ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్'' నూతన డైరెక్టర్ల బోర్డు ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవిన్యూశాఖా మాత్యులు శ్రీ కళా వెంకటరావుగారు చెప్పారు.

ఈ రోజు ఉదయం మంత్రి శ్రీ వెంకటరావుగారు నెల్లూరునుండి యిచ్చటకు వచ్చారు. రైల్వే స్టేషనులో శ్రీ ప్రగడ కోటయ్య (ఎం. ఎల్. ఏ.), శ్రీయుతులు రావుల హరిప్రసాద్‌రావు, వేమవరపు వెంకటేశ్వర్లు, దోగుపర్తి సుబ్బారావుగార్లు మంత్రికి పూలమాలలు వేసి స్వాగతం చెప్పారు.

మొదటగా జరిగిన ఈ మిల్లు ప్రమోటర్ల మహాసభకు సహకార సంఘాల రిజిస్ట్రారు, మిల్లు డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య, డైరెక్టర్లు శ్రీ కుందా రామయ్య (ఎం. ఎల్. ఏ.), నీలి శ్రీనివాసులుశెట్టి, నార్నె రాజవీరయ్య, కాశిన బసవరాజు, అక్కల కోటయ్య గారలు, బాపట్ల సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు, బాపట్ల తహసీల్దార్ పరుచూరు వీరయ్యచౌదరి, స్థానిక డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు, రేపల్లె స్పెషల్ తహసీల్దార్ పి. వి. రాఘవయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యల్. బి. మనోహరరావు, స్థానిక పురప్రముఖులు రావుల హరిప్రసాద్‌రావు, పూటుకూరి రామయ్యశ్రేష్ఠి, గుంటూరు నాగేంద్రుడు, రావుల దేవేంద్రనాథం, యార్లగడ్డ రామనాథబాబు మొదలగు ముఖ్యులందరూ ప్రత్యేకంగా హాజరయ్యారు.

రెండువేలమందికి పైగా హాజరయిన ఈ సమావేశం శ్రీ అక్కల కోటయ్యగారి ప్రార్థన గీతంతో ప్రారంభమయింది. శ్రీ వెంకట్రావు గారు తమ ప్రారంభోపన్యాసాన్ని కొనసాగిస్తూ యిలా అన్నారు: ''ప్రభుత్వం ఉద్దేశించిన విధంగా రాష్ట్ర ప్రాథమిక చేనేత సహకార సంఘాలనుంచి సెస్సు నిధినుండి 20 లక్షల రూపాయిలు వాటా ధనాన్ని సమీకరించడమే కాక వ్యక్తులు, సంస్థలనుండి మరో 10 లక్షల రూపాయలు కూడా వసూలు చేసి మిల్లు త్వరలో పని ప్రారంభించగలదని ఆశిస్తున్నాను. చేనేత ఉద్యమాన్ని గత 15 సంవత్సరాలుగా జయప్రదంగా నిర్వహిస్తూ, ముఖ్యంగా సహకారోద్యమంలో విశేషానుభవం సంపాదించిన శ్రీ ప్రగడ కోటయ్య, తదితర చేనేత పెద్దలంతా ప్రథమ పాలకవర్గం అధ్యక్షులు, సభ్యులుగావడం శుభసూచకం. ఈ సంఘం జయప్రదంగా నిర్వహించబడుతూ, చేనేత పారిశ్రామికులకు ఎంతో ఉపకారిగా వ్యవహరించగలదు. సంస్థలు, వ్యక్తులనుండి వసూలు కావలసిన వాటా ధనం 10 లక్షల రూపాయలు వసూలు. కావడం చాల సులువైన పని. సాధ్యమైనంత మేరకు వాటా ధనంకోసం ధనవంతులపైననే ఆధారపడక, చేనేత పారిశ్రామికులు అతి కష్టంమీదనైనా ఈ ధనం సమకూర్చుకోవడం అవసరం. నూలుకోసం ఇంత కాలం మనం ఇతర రాష్ట్రాలపై ఆధారపడుతున్నాము. మన రాష్ట్రంలో నూలు మిల్లుల సంఖ్య అతి స్వల్పం. అందువల్లనే ఈ నూలు మిల్లు పరిశ్రమలు పెట్టుబడిదారుల యాజమాన్యాన కాక, సహకార ప్రాతిపదికపై అభివృద్ధి చేయాలన్న సంకల్పం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గట్టిగా ఉన్నది. రాయలసీమలో ప్రత్తి ఉత్పత్తిదారుల కొక సహకార నూలు మిల్లు, సర్కారు జిల్లాలలో చేనేత పారిశ్రామికులకు ఒక నూలు మిల్లు నెలకొల్పాలని ప్రభుత్వాభిప్రాయం. రాయలసీమ మిల్లు కొక రూపం ఇంకా రాకపోయినా, ఇచ్చట మిత్రుడు శ్రీ కోటయ్య, చేనేత సహకార సంఘాధ్యక్షులు, సభ్యులు, స్థానిక ప్రముఖులు చేసిన కృషి ఫలించింది. ఈ మిల్లు స్థాపన ఒక్క చీరాలకే గాక ఆంధ్రదేశానికే గర్వకారణం. నేను కూడా 10 షేర్లు కొంటాను.''

శ్రీ ప్రగడ కోటయ్యగారు మంత్రికి, రిజిస్ట్రారుకు, చేనేత ప్రముఖులకు, తదితర పెద్దలకు స్వాగతం చెబుతూ ఈ సంఘం ఇచ్చట స్థాపించబడుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు ముఖ్యంగా శ్రీ కళా వెంకట్రావుగారు ఇచ్చిన సహాయానికితన కృతజ్ఞతను ప్రకటించారు.

''12 వేల మరకదుళ్లతో ప్రారంభింపబడనున్న ఈ మిల్లులో ఈ ప్రాంతానికి వాడుకలో నున్న సన్న నూళ్ల ఉత్పత్తికి పూనుకోవడం జరుగుతుంది. ఫ్యాక్టరీ నిర్మాణానికి, ఇతర భవనాల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా ఉచితంగా పొందగల అవకాశం ఉన్నది. ఇది సముద్రం ప్రాంతంకావటంవల్ల సహజంగా ఇచ్చట ఉండే వాతావరణం సన్న నూలు ఉత్పత్తికి అనుకూలంగా ఉంటుంది. అందరూ ఈ కృషిలో సహకరిస్తే త్వరితగతిని మిల్లు పని ప్రారంభించగలదు'' అని ఆయన అన్నారు.

మిల్లు పురోభివృద్ధికి తమ ప్రోత్సాహం ఉండగలదని శ్రీ హరిప్రసాద్‌రావు, శ్రీ రామయ్యశ్రేష్ఠి, రావుల దేవేంద్రనాథం, పి. తిరుమలరావు, యార్లగడ్డ రామనాథబాబు, శ్రీ పట్టాభిరాములు గుప్తగారలు ఆశీర్వదించారు.

అప్పటి కప్పుడే షేరు 100 రూపాయల చొప్పున 10 షేర్లు శ్రీ కళా వెంకట్రావుగారు, శ్రీ రావుల హరిప్రసాద్‌రావుగారు 5 షేర్లు, రావుల దేవేంద్రనాథంగారు 5 షేర్లు, పూటుకూరిరామయ్యశ్రేష్ఠిగారు 5 షేర్లు, గుంటూరు నాగేంద్రుడుగారు 3 షేర్లు, ఐ. యల్. టి.డి. కంపెనీ గుమాస్తాల సంఘం తరపున 11 షేర్లు కొనుటకు ఆమోదం ప్రకటించారు. శ్రీ అక్కల కోటయ్యగారి వందన సమర్పణతో మహాసభ జయప్రదంగా ముగిసింది.

ఆ తరువాత ఐ. యల్. టి.-డి. కంపెనీ గుమాస్తాల సంఘం తరపున మంత్రికి సంఘ కార్యదర్శి పి. తిరుమలరావుగారు సన్మాన పత్రం సమర్పిస్తూ, తమ సంఘంవారు సహకార పద్ధతులపై నిర్మించుకొనుటకు పోరంబోకు భూమిని త్వరలో యిప్పించవలెనని అర్థించారు. ఆ విషయంలో తప్పక సహాయపడగలనని మంత్రి తమ సమాధానంలో వివరించారు.

ఉదయం నూలు మిల్లు నిర్మించబడనున్న స్థలం పరిశీలించి అచ్చట చేనేత పారిశ్రామికులు యేర్పాటు చేసిన సభలో మంత్రి ఉపన్యసించారు. ఆ తరువాత దగ్గరలో నున్న పందిళ్లపల్లిలో ఇటీవల యేర్పాటు చేయబడిన దంపుడు బియ్యం సహకార సంఘాన్ని ప్రదర్శించి అప్పటి సభలో ఉపన్యసించారు. తిరిగివస్తూ త్రోవలో వేటపాలెంలో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీని దర్శించారు. ఆనంతరం చీరాల కాలేజీకి వెళ్లి విద్యార్థులనుద్దేశించి ఉపన్యసించారు. మంత్రి గౌరవార్థం శ్రీ రావుల హరిప్రసాద్‌రావుగారు విందు చేశారు.

సాయంత్రం రహదారి బంగళాలో రాజకీయ బాధితులు, స్థానిక పెద్దలు, రజకజన వ్యవసాయ సహకార సంఘంవారు చేసుకున్న విన్నపాలు ఆయన విన్నారు. అచ్చటనుండి శ్రీ పూటుకూరు రామయ్యశ్రేష్ఠి, శ్రీ రావుల దేవేంద్రనాథం గారలు చేసిన తేనీటి విందులో కూడా పాల్గొన్నారు. తర్వాత ఇక్కడనుంచి కారులో బయలుదేరి గుంటూరు వెళ్లారు.

# ఇరాక్ రాజు ఇండియా రాక

## వాయిదా పడినదట

బాగ్దాద్, ఫిబ్రవరి 8—ఇరాక్ రాజా ఫైజల్ ఇండియా సందర్శన వాయిదా వెయ్యబడినట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఆయన యెప్పుడు వచ్చేదీ తదనంతరం నిర్ణయించబడగలదు.

లోగడ నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం ఫైజల్ రాజా ఫిబ్రవరి 16 వ తేదీనుంచి 12 రోజులపాటు ఇండియాలో పర్యటించవలసి వున్నది.

# చేనేత పరిశ్రమకు ఆర్థిక సహాయం

## బ్యాంకి ఏర్పాటు విషయమై మంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 8—ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేడిక్కడ ప్రసంగిస్తూ, చేనేత సహకార సంఘాలకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రత్యేకంగా ఒక బ్యాంకిని స్థాపించడానికి అనుమతి నివ్వవలసిందిగా ఇండియా రిజర్వుబ్యాంకిని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని పేర్కొన్నారు.

అట్టి బ్యాంకిని ఏర్పాటు చేసినప్పుడు చేనేత సహకార సంఘాలు ఇబ్బందులు లేకుండా సమర్థంగా పని చేయడానికి అవకాశాలు కలుగగలవని ఆయన అన్నారు.

నేటి ఉదయం ఇక్కడ జరిగిన చేనేతసప్తాహం ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ, హైదరాబాద్‌లో పునరుద్ధరించబడిన నూలు మిల్లులలో త్వరలోనే ఉత్పత్తి ప్రారంభం కాగలదని, గుంటూరు జిల్లాలోని చీరాలలో స్థాపించనున్న నూలు మిల్లులో కూడా త్వరలోనే పనిప్రారంభం కాగలదని తెలిపారు.

చేనేత పారిశ్రామికులకు నూలు సప్లయి విషయంలో పరిస్థితి చాలావరకు చక్కబడగలదని ఆయన అన్నారు.

అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఏ. కాశేశ్వరరావుగారు చేనేత సప్తాహానికి ప్రారంభోత్సవం చేస్తూ, చీరలు, ధోవతుల ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు ప్రత్యేకించడం ఆత్యవసరమన్నారు.

భారీ పరిశ్రమలను ప్రారంభించే విషయంలో విదేశాలతో పోటీ పడాలని అనుకోవడం పొరపాటు అనీ, అట్టి పోటీ భారతదేశంలో కుటీర పరిశ్రమలు క్షీణించిపోవడానికి దారి తీయగలదని ఆయన పేర్కొన్నారు.

చేనేత మగ్గాల డైరెక్టర్ శ్రీ జోసఫ్ రెడ్డి గారు మాట్లాడుతూ, మొత్తం రాష్ట్రంలో గల దాదాపు నాలుగున్నర లక్షల చేనేత మగ్గాలలో సగం వరకు సహకార సంఘాల అధీనంలో పని చేస్తున్నవని, రాష్ట్రంలో ప్రతి నెల సగటున 48 లక్షల గజాల చేనేత వస్త్రాలు ఉత్పత్తి చేయబడుతున్నవని, అందులో అమ్మకాల ద్వారా 45 లక్షల గజాల వస్త్రం విడుదల చేయబడుతున్నదని తెలిపారు.

ప్రారంభంలో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, హైదరాబాద్ చేనేత కేంద్ర సహకార సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ కొండా లక్ష్మణ్ గారు మంత్రికి, స్పీకర్‌కు స్వాగతం చెప్పారు. చేనేతపరిశ్రమాభివృద్ధికి ఇతోధిక ఆర్థిక సహాయంచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

నేటి ఉదయం నగరంలో కొన్ని వందలమంది చేనేత పారిశ్రామికులు గొప్ప వూరేగింపు జరిపారు.

# రేడియో

(ఫిబ్రవరి 11, మంగళవారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6–30 శుభోదయం; 6–35 ప్రసారవిశేషాలు; 6–40 (స్థా. ర.); 7–0 (తె. వా); 7–15 షేక్ చిన్నమౌలాసాహెబ్: నాదస్వరం; 7–45 సంగీత శిక్షణ; 8–0 (ఆం. హిం. వా); 8–30 పంచకావ్య పఠనం — కాళిదాసు కుమారసంభవంనుండి; మధ్యాహ్నం: 12–30 (స్థా. ర); 1–0 మహిళా సమాజం (హైదరాబాద్‌నుండి రిలే); 1–30 (స్థా. ర); 1–40 (హిం. తె. వా); 2–0 ఆకాశవాణి రికార్డులు; 2–10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2–40 ఆకాశవాణి రికార్డులు; 2–50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు — ఆహారం నిచ్చే మొక్కలు, వృక్షలు: బంగాళాదుంప— ప్రసంగం; హిందీపాఠం; సాయంత్రం: 5–50 (స్థా. ర); 6–0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషకార్యక్రమం; కంఠాభరణం—కీ. శే. పానుగంటి లక్ష్మీనరసింహం పంతులు రచనసుండి కొన్నిఘట్టములు— నిర్వహణ: బందా కనకలింగేశ్వరరావు— ఇందు పాల్గొను వారు: జి. జోగినాథం, పులిపాటి వెంకటేశ్వర్లు, పి. రామజోగేశ్వరరావు, మాచిరాజు వెంకటేశ్వరరావు, పువ్వా పూర్ణానందం, బెహరా జానకిరామయ్య; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం — రాజశేఖర చరిత్ర (మూడవభాగం)— కీ. శే. కందుకూరి వీరేశలింగం పంతులు నవలకు రేడియో అనుసరణ ''అమరేంద్ర''; 7–30 మన్నారుదాస విలాసం (తంజావూర్ రంగాజమ్మ విరచితం) సంగీతరూపకం— నిర్వహణ: ఓలేటి వెంకటేశ్వర్లు; 9–0 (ఆం. వా); 9–15 సాహిత్యనందిని—స్వీయకవిత: కల్లూరి వెంకటసుబ్రహ్మణ్య దీక్షితులు; 9–30 మంగళంపల్లి బాలమురళీకృష్ణ: గాత్రం, టి. కేశవులు: వయొలిన్, యెల్లా సోమన్న: మృదంగం; 11–0 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ॥ 6–50 స్వాగతం; 7–10 విరామ సంగీతం; 7–30 ఎస్. ఎ. కళ్యాణకృష్ణభాగవతర్: గాత్రం, టి. ఎస్. వీరరాఘవన్: వయొలిన్, ఉమయాళ్‌పురం శివరామన్: మృదంగం; మధ్యాహ్నం; 1–30 (ర); 1–40 (హిం. వా): 1–50 (ర); 2–40 వయొలిన్: నిలయవిద్వాంసుడు; సాయంత్రం. 5–0 దేవకోట్టై నారాయణ అయ్యంగార్: వీణ, తిరువిళ్వామలై ఎస్. విల్వాద్రి అయ్యర్: ఘటం; 6–15 రాగం, తానం, పల్లవి — ముడికొండాన్ వెంకటరామ అయ్యర్: గాత్రం, లాల్‌గుడి జయరామన్: వయొలిన్, పాలఘాట్ రఘు: మృదంగం, 7–30 ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్: గాత్రం; టి. ఎన్. కృష్ణన్: వయొలిన్, సి. ఎస్. మురుగభూపతి: మృదంగం; 9–0 (ర); 9–15 హిందీలో వార్తలు: పి. వి. చలపతేశ్వరరావు; 9–30 మంగళంపల్లి బాలమురళీకృష్ణ (విజయవాడనుండి రిలే); 11–0 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7–0 (తె. వా); 7–15 (ర); 8–0 (ఆం. వా); మధ్యాహ్నం; 12–0 కార్మికుల కార్యక్రమం; 1–0 (ర); 1–30 (ఆం. వా); 1–40 (ర); 1–50 (తె. వా); 2–0 ఆకాశవాణి రికార్డులు; 2–10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2–40 ఆకాశవాణి రికార్డులు (విజయవాడనుండి రిలే); 2–50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5–30 పాశ్చాత్య సంగీతం, 5–50 స్థానిక ప్రకటనలు, వాతావరణం; వాణిజ్యవార్తలు; 6–0 (ఆం. వా); 6–05

(మిగతా 5 వ కాలంలో)

మీ బట్టలకు మంచి సబ్బు ఆవశ్యకము టాటావారి 501 స్పెషల్ సబ్బును ఉపయోగించండి

మీ బట్టల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోండి. వాటిని టాటావారి 501 స్పెషల్ సబ్బుతో ఉతుకుకోండి! దీనితో ఉతుకుతే బట్టలు ఎక్కువ శుభ్రముగా, కాంతివంతముగా ఉంటాయి మరియు మీ నాజూకైన బట్టలు కూడ పాడయిపోవు. మీ బట్టలకు ఎల్లప్పుడూ టాటావారి 501 స్పెషల్ సబ్బునే వాడండి!

నమూనావచ్చ మరియు ఎర్రని క్రొత్త ప్యాకింగు చూచి కొనండి
టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

# మన లక్ష్యసాధనకు జాతీయైక్యత ప్రాతిపదిక

## అల్ప విభేదాల కతీతంగా నిలిచి, అభివృద్ధికి ప్రజలు కార్యశూరులుగా పని చెయ్యాలని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రబోధం

అనంతపురం, ఫిబ్రవరి 8—

''అల్పమైన విభేదాలకు అతీతంగా నిలబడి, మనమందరం వసుధైక కుటుంబంలోని సభ్యులమని నిగ్రహించి ఐకమత్యంతో వ్యవహరించడం నేర్చుకొనాలి. పంచశీల ప్రాతిపదికగా మనం ప్రపంచంలో నూతన వ్యవస్థను స్థాపించవలసి వున్నది. భారతదేశం లోకానికి శాంతి సందేశమివ్వాలి. ఇతరులకు సందేశమివ్వడానికి ముందు మనం దానిని అనుష్ఠించాలి.'' అని ఇండియా వైస్ ప్రెసిడెంటు డాక్టర్ రాధాకృష్ణన్ యిక్కడ తనకు మునిసిపల్ కౌన్సిల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ పౌరసన్మానం చేసిన సందర్భంలో ఉద్బోధించారు.

ఆయన తన ఉపన్యాసంలో ఇలా వివరించారు: ''మనం ఆచరించకుండా యితరులకు ఉపదేశించడం అర్థంలేని పని. అట్టి పనులు ఫలప్రదం కాజాలవు. మన దృక్పథాలను మార్చుకోవాలి. మన కష్టార్జితమైన స్వాతంత్ర్యాన్ని సంఘీభావంతోను, కృతనిశ్చయంతోను కాపాడుకోవాలి. అవసరమైతే యింకా ఎక్కువ త్యాగం చేసి అయినా సరే, మన దేశం సర్వతోముఖాభివృద్ధికి కృషి చెయ్యాలి. ''వసుధైక కుటుంబం'' అన్న ఆదర్శాన్ని వాస్తవం చెయ్యాలి. ఇది నేటి ముఖ్య కర్తవ్యం. లేకపోతే దేశం భద్రతకే ముప్పు. మారణహోమం జరిగి మానవాభ్యుదయాన్ని నిరోధించే దారుణ దుష్ఫలితాలు కలుగగలవు.

''ఆంధ్రలో మత, కుల కలహాలు లేనందుకు నాకు చాలా సంతోషంగా వుంది. వివిధ వర్గాల మధ్య సామరస్యాన్ని పెంపొందిస్తున్న ఆంధ్రప్రదేశ్ నాయకత్వాన్ని అభినందిస్తున్నారు.''

సభ లలితకళా పరిషత్తు మైదానంలో ఏర్పాటు చెయ్యబడింది. సభకు పదివేలమంది వచ్చారు. డాక్టర్ రాధాకృష్ణన్ ఉపన్యాసం శ్రోతలు నిశ్శబ్దంగా ఆలకించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ తన ఉపన్యాసంలో యింకా ఇలా చెప్పారు:

''వినాశానికి దారితీసే త్రిదోషాలివి: నాయకత్వంలో ధర్మవిశ్వాసం, విజ్ఞానంతి లేకపోవడం, జాతిలో విభేదాలు, ఆర్థిక దుస్థితి. పరిపాలకులు పారమార్థిక చింతతో ప్రజలను పరిపాలించాలి. ఆ విధంగానే భారతజాతి తన నాగరికతను, సంస్కృతిని యింతకాలంగా కాపాడుకొనగలుగుతున్నది. విదేశీయులు మన దేశాన్ని పరిపాలించినప్పటికీ మన నాగరికత, సంస్కృతి నశించలేదు.

''దేశం స్వాతంత్ర్యం సాధించుకున్నది. దేశానికి జవాహర్‌లాల్ సరియైన నాయకులు. ఇక జాతీయైక్యతను, ఆర్థికాభివృద్ధిని సాధించవలసిన బాధ్యత ప్రజలది. మానవునికి శత్రువు లెక్కడో లేరు. అతని లోపలనే వున్నారు. దురాశ, స్వార్థపరత్వం శత్రుత్వానికి కారణాలు.''

చెయిర్మన్ శ్రీ సుబ్బయ్యచెట్టిగారు సన్మానపత్రం చదివారు. కాంగ్రెస్ కమిటీ తరపున శ్రీ చిదంబర రెడ్డిగారు సన్మానపత్రం చదివి సమర్పించారు. మంచి గంధపు పెటికలో సన్మానపత్రాలు పెట్టి యివ్వబడినవి.

సభకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు డాక్టర్ రాధాకృష్ణన్ గురించి చెబుతూ ఆయన ప్రధానికి ప్రభుత్వ జాతీయ, విదేశాంగ విధానాలకు సంబంధించిన విషయాలలో సలహా లిస్తుంటారని, మన దేశానికి గొప్ప కీర్తి గడించారని అన్నారు.

(4 వ కాలం తరువాయి)

ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం; 9–0 (ఆం. వా); 9–15 శే. చి. సుందరరాంబాళ్: 11–0 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 411.0 మీటర్లలో ఉ॥ 6–50 (ర); 7–0 (తె. వా); 7–15 షేక్ చిన్నమౌలా సాహెబ్: నాదస్వరం (విజయవాడనుండి రిలే); 8–0 (ఆం. హిం. వా); 8–30 భవిష్యవ్యాపితి: గోష్ఠి — నిర్వహణ: డి. వి. కృష్ణశాస్త్రి, 'దాశరథి'; మధ్యాహ్నం: 12–30 (ర); 12–30 (స్థా. ర); 1–0 మహిళా సమాజం —పుష్పాంజలి విశేషకార్యక్రమం; 1–30 నాట్యగోష్ఠి; 1–50 (తె. వా); 2–0 (ర); 2–10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు—ప్రబంధకథలు: సంగీతపాఠం: కల్యాణి; పాఠశాల దినచర్య; 2–40 (ర); 2–50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 3–45 పాఠశాలలకు (ఉ); 6–0 స్థానిక ప్రకటనలు; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామసీమ—విజయవాడ రిలే; 7–0 (తె. వా); 7–15 గ్రామసీమ—విజయవాడ రిలే; 7–30 ప్రసంగం (ఉ); 7–45 శ్రోతల ఉత్తరాలకుజవాబులు (హిం. ఉ); 7–50 చేనేత వస్త్రాలు— ప్రసంగం; 8–0 సుగమ సంగీతం — విశేషకార్యక్రమం; 9–0 (ఆం. ఉ. వా); 9–30 నాటిక (ఉ); 10–0 హిందూస్థానీ గానసభ; 11–30 ప్రసార సమాప్తి.




'అనాసిన్'

తలనొప్పులు, జలుబులు, జ్వరము, వొళ్లునొప్పులనుండి
మీకు అతిశీఘ్ర బాధానివారణను గలిగించును
ఎందుచేతనగా దానిలో
నాలుగు మందులున్నవి

'అనాసిన్' ఒక్క డాక్టరు మందువంటిది, అది వైద్యుని సిఫారసుయోగమైన నాలుగు మందులతో గూడియున్న వైజ్ఞానిక కూర్పు. అది తలనొప్పులు, జలుబులు, జ్వరము, పంటి నొప్పి, వొళ్లు నొప్పులనుండి మీకు పూర్తిగా శీఘ్ర బాధావిముక్తిని గలిగించును. ఒక్క మందునే గలిగియుండే ఇంకే బాధానివారిణియైనను అనాసిన్ వలె మీకు పూర్తిగా...సురక్షితమైన... శీఘ్ర బాధావిముక్తిని గలిగింప జాలదు.
'అనాసిన్' ను గృహమందు ఎల్లప్పుడూ ఉంచుకోండి.




Geoffrey Manners & Co. Private Ltd. Registered User.
ఒక ప్యాకెట్ ధర, 12 నయా పైసలు.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 21 — సంచిక : 34
6 పెజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
11-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

### సూర్యరశ్మినుంచి విద్యుచ్ఛక్తి

మాస్కో, ఫిబ్రవరి 9—సూర్యరశ్మినుంచి విద్యుచ్ఛక్తిని తయారు చేయడానికి ఉపకరించగల ఒక బ్యాటరీని సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టినారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది. రేడియో రిసీవర్లు, ఇతర చిన్నకొంతల పరికరాలను ఈ విద్యుచ్ఛక్తితో ఉపయోగించుకోవచ్చు.

# అణు విద్యుత్కేంద్రాల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

## పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రెసిడెంట్ ప్రకటన

## "అధికార భాషా విచారణ సంఘం నివేదికపై పార్లమెంట్‌లో చర్చ అనంతరమే నిర్ణయాలు"

### శిఖరాగ్ర సమావేశం జరిగిన పక్షంలో ఉద్రిక్త వాతావరణం తగ్గిపోగలదని సూచన

### బాగ్దాద్ ఒడంబడిక రాజ్యాల సమావేశంలో పాకిస్తాన్ వెల్లడించిన కోర్కెలపట్ల ఆశ్చర్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు జరగడం పూర్తి అయ్యేలోగానే ఒకటి గాని, అంతకు మించిగాని అణు విద్యుత్కేంద్రాలను స్థాపించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందని పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రెసిడెంట్ ప్రసాద్ ఉద్ఘాటించారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదింపబడనున్న అతి ముఖ్యమైన ఆర్థిక ప్రతిపాదనలను గురించి కూడా ఈ ప్రసంగంలో ప్రెసిడెంట్ వివరించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు ప్రారంభమైనప్పటి నుంచి దేశం ఆర్థికంగా చాలా చిక్కులకు లోనవుతున్నదని వివరించి, అయితే ఇటీవల కొన్ని మాసాలుగా పరిస్థితి మెరుగైనదని ప్రెసిడెంట్ అన్నారు.

ద్వితీయ ప్రణాళికలోని ముఖ్యమైన కార్యక్రమాలను గురించి పరిశీలన జరిపిన ప్లానింగ్ కమిషన్, తన అభిప్రాయాలను పార్లమెంట్‌కు వివరించగలదని కూడా ఆయన అన్నారు.

అధికార భాషా విచారణ సంఘం నివేదికపై ప్రభుత్వం నిర్ణయాలు చేసే ముందు కమిషన్ నివేదికను గురించి చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశ మివ్వబడగలదని, ప్రస్తుతం ఆ నివేదికను పరిశీలిస్తున్న 30 మంది పార్లమెంట్ సభ్యులు గల కమిటీ అభిప్రాయం కూడా నివేదికతో పాటు పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపాదించబడగలదని వెల్లడించారు.

ఇండియా స్టేట్ బ్యాంకుతో పూర్వపు సంస్థానాలకు చెందిన బ్యాంకులను విలీనం చేయడానికి కొన్ని చర్యలు ఉద్దేశించబడిన వని చెప్పారు.

అంతర్జాతీయ వ్యవహారాలను గురించి ప్రస్తావించి, అగ్రరాజ్యాల అధినేతలు, వారు కోరిన ఇతరులు కలిసి సమావేశం కావడం వల్ల ప్రస్తుత ప్రపంచంలో గల ఉద్రిక్త వాతావరణం కొంతవరకు తగ్గగల దన్నారు.

ఇటీవల జరిగిన బాగ్దాద్ ఒడంబడిక రాజ్యాలు తమకుఅణ్వస్త్రాలుకావాలనికోరినందుకు ఆశ్చర్యం వెల్లడిస్తూ, ఇలాంటి కోరికలు కోరుతున్న దేశాలను అగ్రరాజ్యాలు ప్రోత్సహించబోవని ఇండియా ఆశిస్తున్నట్టు ప్రెసిడెంట్ పేర్కొన్నారు. ఈ విధంగా అన్యాపదేశంగా పాకిస్తాన్ కోరిన కోర్కె సంగతి ప్రస్తావించడం తప్ప నరాసరి



తన ప్రసంగంలో ఎక్కడా పాకిస్తాన్ సంగతి కాని, లేదా పాకిస్తాన్‌తో ఇండియాకు గల వివాదాల సంగతిగాని ప్రెసిడెంట్ ప్రస్తావించ లేదు.

ఇప్పుడు తనకు ఉన్న సాధన సంపత్తితోనే అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయగల పరిస్థితిలో ఇండియా వున్నదని, అయితే పరమాణుశక్తిని ఇలాంటి సర్వ నాశనకర సాధనాలకు గాక సర్వ మానవాళి అభ్యున్నతికే వినియోగించుకోవాలని ఇండియా ఉద్దేశిస్తున్నదని ప్రెసిడెంట్ ప్రకటించేసరికి సభ్యు లందరూ హర్షధ్వానాలు చేశారు.

నాగ పర్వత ప్రాంతాలలో పరిస్థితి కొంతవరకు కుదుటపడిందని కూడా ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

పార్లమెంట్ హౌస్‌లోని సెంట్రల్ హాలులో ఉభయ సభల సంయుక్త సమావేశం జరిగింది. గ్యాలరీలు, వివిధ దేశాల రాయబారులకు ప్రత్యేకించబడిన ఛేంబరు పూర్తిగా కిటకిటలాడుతూ నిండిపోయినవి.

రాజోచిత లాంఛనాలతో పూరేగింపుగా పార్లమెంట్ సభ్యుల సంయుక్త సమావేశాన్ని ప్రారంభించడానికి ప్రెసిడెంట్ వచ్చారు. హిందీలో తయారు చేయబడిన ప్రసంగాన్ని కూర్చొని 20 నిముషాలలో ప్రెసిడెంట్ చదివి, ఇంగ్లీషు ప్రసంగాన్ని వైస్—ప్రెసిడెంట్‌ను చదవవలసిందిగా కోరారు.

#### ప్రసంగం పూర్తిపాఠం

ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రసంగం పూర్తి పాఠమిది:—

"పార్లమెంటు కొత్త సమావేశాలలో తగు కృషి చేయడానికి వచ్చిన మీ అందరికి స్వాగతం చెప్పడం నా కెంతో సంతోషాన్ని కలిగిస్తున్నది.

"మన ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని రెండవ సంవత్సరం యిప్పుడు పూర్తి కానున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైన నాటినుంచి మన ప్రణాళిక కొన్ని రకాల సాధక బాధకాలకు లోనైన సంగతి మీకు తెలుసు. గత పర్యాయం పార్లమెంటు మీ ముందు నేను ప్రసంగించినప్పుడు ఆర్థికాభివృద్ధి ప్రణాళికలను ఆపివేయడం ద్వారా, ప్రణాళికకు ఏర్పడిన కొంతలను

(మిగతా 2 వ పేజీలో)

### రాజ్యకూటాలమధ్య లక్ష్యవిభేదాల తగ్గుదల

#### ప్రధాని నెహ్రూ ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—ప్రపంచంలోని రెండు రాజ్య కూటాల మధ్య వివాదగ్రస్తమైన సమస్యలపై పరస్పరం చర్చలు జరుగుతూ, అవి ఆచరణలోకి వస్తున్న కొలదీ ఒకరి అనుభవాలు ఇంకొకరు తెలుసుకొనడం ద్వారాను, ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకొనడం ద్వారాను రెండు కూటాల మధ్య లక్ష్యాలలో గల అంతరం తగ్గిపోగల అవకాశం కలదని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ అన్నారు.

పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, శిథిలింపుల యుద్ధ ప్రమాదాన్ని రోజు రోజుకు ఎక్కువగా గ్రహించగలగడమే అతి ముఖ్యమైన విషయమని కూడా అన్నారు. ఇలా శిథిలింపుల యుద్ధ ప్రమాదాన్ని గ్రహించగలగడం వల్ల విభిన్న రాజ్య కూటాల మధ్య పరస్పరం ఒండొరుల అభిప్రాయాలను తెలుసుకొనడానికి అవకాశం కలుగుతుందని, ఆయుధ విసర్జన సమస్య వంటి వానిని గురించి బహిరంగంగా చర్చలు సాగించడం వల్ల సత్ఫలితం కలుగవచ్చునని ప్రధాని అన్నారు.

ఆయుధ విసర్జన కార్యక్రమం కొంత అభివృద్ధి గాంచి, ప్రపంచంలో పరస్పర భయ సందేహాలు కొంతవరకు తగ్గిననాడు ఒక దేశం నుంచి మరొక దేశం కొన్ని విషయాలు తెలుసుకొనగల అవకాశం లభించగలదని కూడా అన్నారు.

ఆర్థిక రంగంలో సంభవిస్తున్న పరిణామాల సంగతి కూడా ప్రధాని నెహ్రూ వివరిస్తూ, రష్యాలో వికేంద్రీకరణ పట్ల, ముమ్మరంగా కేంద్రీకరణ జరుగుతున్నదని, ఆమెరికాలో విచిత్రంగా దీనికి విరుద్ధంగా జరుగుతున్నదని, దీనిని బట్టి పరస్పర విభేదాలు తగ్గుతున్నవని చెప్పవచ్చునని అన్నారు.

## అదనపు సహాయంతో అధికాహారోత్పత్తి

### ప్లానింగ్ కమిషన్ అడ్వయిజర్‌తో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాధికారుల చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10—

రాష్ట్రానికి తగినంత ఆర్థిక సహాయం లభించిన పక్షంలో దాదాపు రెండు మూడు సంవత్సరాలలోనే ఆహారోత్పత్తిని 2.25 లక్షల టన్నులవరకు హెచ్చించడం సాధ్యం కాగలదని కేంద్రానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలియజేసింది.

ఈ లక్ష్యాన్ని సాధించినప్పుడు బియ్యం దిగుమతులకు ఖర్చు అవుతున్న పన్నెండున్నర కోట్ల రూపాయల మేరకు విదేశమారకం కలిసి రాగలదని పేర్కొనబడింది.

ఈ విషయాలు ఇక్కడి ప్లానింగ్ కమిషన్ అడ్వయిజర్ శ్రీ ఎస్. వి. రామమూర్తి గారు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో అధికాహారోత్పత్తికి తీసుకోదగు చర్యల గురించి చర్చించినప్పుడు తెలియజేయబడినవి.

కడప — కర్నూలు కాల్వ కింద అదనంగా రెండు లక్షల ఎకరాలను, తుంగభద్ర ప్రాజెక్టులో భాగమైన రాజోలిబండ డైవర్షన్ స్కీము కింద ఒక లక్ష ఎకరాలను సాగులోకి తీసుకొని రావడానికి ద్వితీయ ప్రణాళిక పరంగా లభించగల సహాయం కాక అదనంగా 3.75 కోట్ల రూపాయల సొమ్మును సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాధికారులు శ్రీ రామమూర్తిగారికి తెలియజేశారట.

ఆ మేరకు కేంద్రంనుంచి ఆర్థిక సహాయం లభించిన పక్షంలో రెండు సంవత్సరాలలో అదనపు ఆయకట్టును సాగులోకి తీసుకొనిరావడం సాధ్యం కాగలదని పేర్కొనబడిందట.

తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాల్వ కింద ఆంధ్ర ప్రాంతంలో ఆయకట్టు అభివృద్ధి పట్ల శ్రీ రామమూర్తిగారు సంతృప్తి ప్రకటించారు.

మొత్తం 1,48,000 ఎకరాల ఆయకట్టులోను 1,15,000 ఎకరాల ప్రాంతం

(మిగతా 2 వ పేజీలో)

### స్పూత్నిక్ ప్రయోగ విజయానికి కారణం

#### అమెరికనులు రహస్యాలను దొంగిలించడమా?

వాషింగ్టన్, ఫిబ్రవరి 8—"అతి ముఖ్యమైన అమెరికన్ సైనిక, విజ్ఞానశాస్త్ర రహస్యాలను సోవియట్ కుట్రదారులు దొంగిలించడం" విజ్ఞానశాస్త్ర రంగంలో సోవియట్ యూనియన్ అభివృద్ధికి ప్రధాన కారణమని అమెరికా వ్యతిరేక చర్యలు సాగించినవారి గురించి విచారించే ప్రతినిధుల సభ ఉపసంఘం నేడు ప్రకటించింది.

సోవియట్ అభ్యుదయానికి రెండు స్పూత్నిక్‌ల ప్రయోగం కొత్త ఉదాహరణ అని పేర్కొన్నది కాని అమెరికన్ రహస్యాల దొంగిలింపు గురించి వివరాలేమీ చెప్పలేదు.

ప్రతినిధుల సభ సంఘం వార్షిక (1957 వ సంవత్సరపు) నివేదికలోని మొదటి ఏడు భాగాలు నేడు వెల్లడి చెయ్యబడినవి. "క్రెమ్లిన్ మహా విజయాలు సాధించిన సంవత్సరాలలో 1957 ఒకటి" ని నివేదికలో పేర్కొనబడింది.

బొంబాయి, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు 1958—59 సంవత్సరంలో 2 కోట్ల 13 లక్షల రూపాయలను ఖర్చు పెట్టడానికి కార్యక్రమాలను ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు ఆమోదించింది.



కడప సమీపంలోని చెన్నూరువద్ద పెన్నానదిపై నిర్మించబడిన వంతెన. దీనికి సోమవారం నాడు గవర్నర్ శ్రీ నవాబ్ ప్రారంభోత్సవం జరిపారు

## పోటీ కిసాన్ సంఘాలు

### వాటితో కాంగ్రెసువాదుల, కమిటీల సహకారం తగదని ప్రదేశ్ కమిటీ తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 9—

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ గుర్తింపని కిసాన్ సంఘాలతో సహకరించరాదని కాంగ్రెసు వాదులకు, కమిటీలకు ఆదేశిస్తూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం నేడు తీర్మానించింది.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గుర్తించని కిసాన్ సంఘాలలో "కిసాన్ సమ్మేళన్" అను సంఘం ఒకటి. ఈ సంఘానికి మాజీ కృషికర్‌లోక్ పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగాగారు నాయకత్వం వహిస్తున్నారు.

ఆయన అనుచరులు దానిని బలపరుస్తున్నారు. శ్రీ రంగాగారు, ఆయన అనుచరులు గూడా 1955 లో పూర్వపు ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన మధ్య కాలపు ఎన్నికల అనంతరం కృషికర్ లోక్ పార్టీ రద్దు చేయబడిన నాటినుంచి కాంగ్రెసులోనే ఎట్టి షరతులు లేకుండా ప్రవేశించి, అప్పటినుంచి కాంగ్రెసులోనే వుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి అధ్యక్షతను నేటి సాయంకాలం ఇక్కడ "గాంధి భవన్" లో సమావేశమై దిగువ తీర్మానాన్ని ఆమోదించింది:

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ రైతు కాంగ్రెసు కమిటీని నియమించింది. ఈ కమిటీకి శ్రీ తిమ్మారెడ్డిగారు చైర్మన్‌గా వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు గుర్తించిన రైతుసంఘం ఇదొక్కటే. ఈ సంఘం కాక ఇతర కిసాన్‌సంఘాలలో దేనితోను కాంగ్రెసు వాదులు సహకరించరాదు."

ఈ సమావేశానంతరం శ్రీ రాజుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తీర్మానాన్ని గురించి ఇలా వివరించారు:—

"కాంగ్రెసు వాదులు రెండు భిన్న సంఘాల పట్ల భక్తి విశ్వాసాలను కలిగి వుండడం పాసగదు. కిసాన్ సంఘాలైనా, ఇతర వర్గాలకు చెందిన సంఘాలైనా కాంగ్రెసుకు పోటీ సంఘాలుగా ఉన్న వాటిని కాంగ్రెసు వాదులు బలపరచవలె ననడం కాంగ్రెసు సంస్థకు శ్రేయస్కరం కాజాలదు.

"ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నియమించిన ఉపసంఘాలు తమ రంగాలకు సంబంధించిన కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వహించాలి.

ఈ లక్ష్యంతోనే ఆ తీర్మానం ఆమోదింపబడింది."

శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ ఆ కమిటీవారు తీర్మానించారు.

గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోటీచేసిన శ్రీ ఈశ్వర రెడ్డి (అనంతపురం) గారు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి ఎన్నుకోబడినందుకు శ్రీ పి. పుల్లారెడ్డిగారు చెప్పిన ఆక్షేపణపై శ్రీ ఈశ్వరరెడ్డిగారు సమర్పించిన సంజాయిషీని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం పరిశీలించింది.

కాంగ్రెసులో ఎన్నికల ద్వారా పొందగల పదవుల నుంచి రెండు సంవత్సరముల వరకు శ్రీ ఈశ్వరరెడ్డిగారిని తొలగించుటకు కార్యవర్గం నిర్ణయించింది.

అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శిగా నియమితులైన శ్రీ రాజుగారి స్థానే ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కొత్త అధ్యక్షుని ఎన్నిక సమస్య గురించి కార్యవర్గం వారు చర్చించలేదు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం వచ్చే సమావేశం ఫిబ్రవరి 20 వ తేదీన జరుగుతుంది. శ్రీ రాజుగారు ఫిబ్రవరి 11 వ తేదీన ఢిల్లీ వెడతారు. ఆయన తిరిగి 20 వ తేదీన జరుగనున్న కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి ఇక్కడికి వస్తారు.

సోషలిస్టు పదన్నును ఏర్పాటు చేయ గోరుతున్న కాంగ్రెసు సభ్యుల సమావేశం ఫిబ్రవరి 21 వ తేదీన హైదరాబాద్‌లో జరుగుతుంది.

వచ్చే ఏప్రిల్‌నుంచి అక్టోబర్ వరకు బ్రస్సెల్స్‌లో జరగనున్న ప్రపంచ వాణిజ్య వస్తు ప్రదర్శనానికి ప్రెసిడెంట్ ప్రసాద్‌ను బెల్జియం ప్రభుత్వం ఆహ్వానించింది.

### కేంద్ర మంత్రివర్గంలో ముంద్రా వ్యవహారం గురించి చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—ఇండియా మంత్రివర్గం, పార్లమెంటు బడ్జెట్టు సమావేశాల సందర్భంలో నేడు సమావేశమైంది. చాగ్లా కమిషన్ దర్యాప్తును గురించి చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

చాగ్లా కమిషన్ నివేదిక ఇంకా ప్రభుత్వానికి చేరనప్పటికే, ఆ కమిషన్ విచారణ వివరాలు, వానిపట్ల ప్రజల అభిప్రాయాలు, అందులోను ప్రభుత్వం ఆర్థిక విధానాలు, వానికి చెందిన వ్యక్తుల దృష్ట్యా ఇప్పుడు ఏర్పడిన సమస్యలవంటి వానిని మంత్రివర్గం తీవ్రంగా పరిగణించి, పరిశీలిస్తున్నదట.

చాగ్లా కమిషన్ నివేదిక ఇంకా ప్రభుత్వానికి చేరని కారణాన, దానిమీద తుది నిర్ణయమునేది జరుగవలసిన అవసరం లేకపోయిందట.

అయితే, ఈలోగా, కృష్ణమాచారిగారు మంత్రివర్గం నుంచి వైదొలగగల అవకాశాలను గురించి రాజకీయ పరిశీలకులలో వదంతులు హెచ్చుగా వినవస్తున్నాయి. అప్పుడే ఆయన స్థానే ఎవ్వరు రాగలరనే వూహాలు కూడా ప్రారంభమైనాయి. మొత్తంమీద చాగ్లా కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరితేనే గాని, ఇలాంటి వదంతులు, వూహాలు ఆగిపోవని చెప్పుకోవచ్చు.

## విదేశాంగ మంత్రుల సభ పిమ్మట శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు

### —బుల్గానిన్‌కు మాక్మిలన్ సూచన

లండన్, డిసెంబర్ 10—

శిఖరాగ్ర చర్చలకు అంగీకరించవలసిందిగా సోవియట్ యూనియన్‌ను బ్రిటిష్ ప్రధాని శ్రీ హరోల్డ్ మాక్మిలన్ నేడు అభ్యర్థించాడు. రాయబారులతో చర్చలు జరపడంద్వారా ఈ సభను ఏర్పాటు చేయవచ్చునని, విదేశాంగ మంత్రులు ఇట్టి సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఇంతకంటె మంచిదని కూడా ఆయన అన్నాడు.

జనవరి తొమ్మిదవ తేదీన సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ వ్రాసిన రెండవ లేఖకు సమాధానం వ్రాస్తూ శ్రీ మాక్మిలన్ పై విధంగా పేర్కొన్నాడు. డిసెంబర్ 11 వ తేదీన బుల్గానిన్ వ్రాసిన మొదటి లేఖకు బ్రిటిష్ ప్రధాని ఈవరకే జవాబు పంపాడు.

తగు సన్నాహాలతో జరిగే శిఖరాగ్ర చర్చలలో పాల్గొనడం తనకు సమ్మతికరమని శ్రీ మాక్మిలన్ తన లేఖ ప్రారంభంలో పేర్కొన్నాడు. ఇంకా యిలా వివరించాడు:

"ఈవరకే బహిరంగంగా చెప్పినట్లు, ముందుగానే తగు ప్రాతిపదికలు ఏర్పాటు చేయ్యనిదే మన మధ్య గల అభిప్రాయభేదాలను తొలగించగలిగే పెద్ద పరిణామం పుట్టడం సాధ్యం కాదేమో. ప్రాతిపదికలు ఏర్పాటుచేసేటప్పుడే ఆ తెలిసి పైస్థాయిలో ఒక సామాన్య అభిప్రాయం వుండాలి. ఒక సమావేశానికి రావాలనే నిజమైన కుతూహలం కూడా చర్చలలో పాల్గొనేవారికి వుండాలి.

"సత్ఫలితాలకు తగు అవకాశం లేకపోయినట్లయితే శిఖరాగ్ర సమావేశం జరిపి అది విఫలం కావడంవల్ల పరిస్థితి మరింత అధ్వాన్నంకాగలదు.

"1955 లో జెనీవా మహాసభ సత్ఫలితాలు సాధించక పోవడానికి ఒక కారణం ముందుగా తగు ప్రాతిపదికలు ఏర్పాటుచేయకపోవడం.

"శిఖరాగ్ర చర్చలకు అజెండాను తయారు చేసే టప్పుడు సోవియట్ ప్రతిపాదనలకు మాత్రమేకాక జనవరి 12 వ తేదీ లేఖలో అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ చేసిన ప్రతిపాదనలు, ఇతర ప్రభుత్వాల ప్రతిపాదనలు కూడా పరిశీలించవలెను. ఒక ప్రతిపాదనలను నేను పూర్తిగా బలపరుస్తున్నాను.

"మనం కొంచెమందుకు [illegible]

(మిగతా 2 వ పేజీలో)

## చాగ్లా కమిషన్ నివేదిక అందిన పిదపనే....

### టి. టి. కె. పంపిన రాజీనామా లేఖ విషయమై ఒక నిర్ణయానికి రావాలని నెహ్రూ అభిప్రాయం

#### పార్లమెంటులో పూర్తి చర్చకు అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు సమర్పించిన రాజీనామా ముంద్రా కంపెనీల షేర్ల బేరానికి పూర్తి బాధ్యత ఆర్థికమంత్రిదే కాగలదని చాగ్లా కమిషన్ నిర్ణయిస్తేనే ఆమోదించబడగలదని, కేవలం రాజ్యాంగ సంబంధమైన లాంఛనాల దృష్ట్యా దాన్ని ఆమోదించడం జరగదని ఇక్కడి అభిజ్ఞవర్గాలలో భావించడుతున్నది.

కనుకనే ఈ సమస్య యావత్తూ శ్రీ చాగ్లా నివేదిక వచ్చే వరకు ఇలా "రగులుతూ" వుండిపోగలదని తలంచబడుతున్నది.

చాగ్లా కమిషన్ నివేదిక నేడు ప్రచురించగలరని, దానిమీద చర్చించే అవకాశం కాంగ్రెసు పార్టీకి నేటి సాయంకాలమే లభించగలదని ఆదిలో భావించారు. అయితే మూడు నాలుగు రోజులవరకు చాగ్లా నివేదిక ప్రభుత్వానికి చేరదని యిప్పుడు తెలుస్తున్నది.

నేటి సాయంకాలం జరిగిన పార్లమెంటు కాంగ్రెసు పార్టీ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పాటించవలసిన సాంప్రదాయాలను గురించి చేసిన ప్రస్తావనలదృష్ట్యా, ఆర్థిక మంత్రి రాజీనామా మాకు సంబంధించిన తాజా పరిస్థితులను గురించి ఇక్కడి పరిశీలకులు పైన వివరించిన అభిప్రాయానికి వచ్చారు.

ఇండియాలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బ్రిటిష్ నమూనాలో రూపొందినప్పటికీ, బ్రిటిష్ పార్లమెంటరీ సాంప్రదాయాల నన్నింటిని తు.చ. తప్పకుండా ఇండియా అనుసరించి తీరాలనేమీ లేదని ప్రధాని తన ప్రసంగంలో అన్నారు.

రాజ్యాంగరీత్యా తనకు గల బాధ్యత దృష్ట్యా ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిగారు రాజీనామా యిచ్చారనే వదంతులను బహుశా మనస్సులో వుంచుకొని, ప్రధాని ఈ ప్రకటన చేసివుండవచ్చునని భావిస్తున్నారు.

చాగ్లా కమిషన్ దర్యాప్తు పట్ల దేశ ప్రజలందరూ శ్రద్ధచూపడాన్నిబట్టి, ఈ సమస్య మీదనే ఆర్థిక మంత్రి రాజీనామా చేశారన్న వదంతుల వల్లను, నేడు జరిగిన కాంగ్రెసుపార్టీ సమావేశానికి మామూలుకంటె హెచ్చుప్రాధాన్యం వచ్చింది. సభ్యులు చాలా మంది, మంత్రివర్గ సభ్యులందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

చాగ్లా కమిషన్ దర్యాప్తుపట్ల దేశ ప్రజలు చూపిన శ్రద్ధదృష్ట్యా, ప్రధాని నెహ్రూ కూడా తన ప్రసంగం ప్రారంభంలోనే ఆ విషయాన్ని ప్రస్తావించారు. చాగ్లా కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరగానే, దానిమీద పార్లమెంటు ఉభయ సభలలోను, కాంగ్రెసుపార్టీలోను సమగ్రంగా చర్చించడానికి అవకాశం వుండగలదని ప్రకటించారు.

#### విదేశ ఆర్థిక సహాయ సాధనలో టి. టి. కె. కృషి ప్రశంస

రేపటినుంచి మూడు నెలపాటు జరిగే పార్లమెంటు బడ్జెట్టు సమావేశం ప్రారంభానికి ముందు నేటి సాయంకాలం జరిగిన కాంగ్రెసు పార్టీ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, ఈ వారంలోనే చాగ్లా కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరగలదని, ఏ విషయాన్నీ దాచిపెట్టాలనే యోచన ప్రభుత్వానికి లేదని అన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు విదేశాలనుంచి అప్పులు, పరపతి సౌకర్యాలు పొందడానికి చేసిన కృషిని ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో ఘనంగా ప్రశంసించారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని కీలకమైన భాగాలు యథాతథంగా అమలు జరగడానికి సహాయపడే విధంగా దేశం ఆర్థిక పరిస్థితులు మెరుగుపడడానికి కృషిచేసిన ఆర్థిక శాఖను, వాణిజ్య శాఖలను అభినందించవలసి వుంటుందని కూడా ప్రధాని అన్నారు.

ఆహార ధాన్యాల ధరలు స్థిరపడడం మాత్రమే కాక, కొన్ని ప్రాంతాలలో తగ్గుముఖం చూపుతూ వుండడాన్ని గురించి కూడా ప్రధాని నెహ్రూ ప్రస్తావిస్తూ, ఆహార పరిస్థితుల పట్ల రాష్ట్రాలకు గుర్తింపు కలిగించబడిందని, తమ శక్తి సంపదలు మాత్రమేకాక, దేశం మొత్తంగా ఆర్థికాభ్యున్నతికిగాను ఆహార ధాన్యాల అధికోత్పత్తి జరిగేటట్టు చూచుకోవలసిన బాధ్యత తమ మీద కలదని కూడా రాష్ట్రాలు గుర్తించిన వన్నారు.

ప్రధాని నెహ్రూ ముందుగా హిందీలోను, ఆ తరువాత ఇంగ్లీషులోను ప్రసంగిస్తూ ఈ పార్లమెంటు సమావేశాలు అత్యంత ప్రధానమైనవని చెప్పారు. భీమా కార్పొరేషన్ వ్యవహారాలను గురించి లోక సభలో జరిగిన చర్చ, ఆ తరువాత దానిని చాగ్లా కమిషన్ దర్యాప్తుకు పంపించడాన్ని ఉదాహరించి, ఆ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరగానే, పార్లమెంటు ఉభయ సభలలోను, పార్టీ సమావేశంలోను సభ్యుల అభిమతం ప్రకారం సమగ్రమైన చర్చకు అవకాశం వుండగలదని అన్నారు. ఏవో కొన్ని విషయాలను దాచిపెట్టి వుండాలనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదన్నారు. అయితే చాగ్లా కమిషన్ నివేదిక వచ్చే వరకు పార్లమెంటులో గాని, మరొక చోటగాని తాను చెప్పగలిగిన దేమీ దలేదన్నారు.

#### ప్రభుత్వ విధానాలు

ఇండియా ప్రభుత్వం ప్రాతిపదిక విధానాన్ని గురించి కొంత తికమక వున్నట్టు కానవస్తున్నదని కూడా ప్రధాని అంటూ, ఈ ప్రాతిపదిక విధానాన్ని పార్లమెంటు రూపొందిస్తున్నదని, దానిని అమలు జరపడమనేది ప్రభుత్వ ప్రధాన కర్తవ్యంగా వుందన్నారు. ఈ ప్రాతిపదిక విధానంతో చాగ్లా కమిషన్‌కు ఎలాంటి సంబంధంలేదన్నారు.

దాదాపు ఒక సంవత్సరంనుంచి విదేశ కరెన్సీ నిల్వల విషయంలోను, పంచవర్ష ప్రణాళికను

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమువారి హామీగల రూరల్ డిబెంచర్లు

**ఆంధ్రా కో-ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్ట్‌గేజి బ్యాంక్ లిమిటెడ్,**

టెలిగ్రామ్స్: ANMORBANK పోస్టు బాక్సు నెం. 257,

హైదరాబాద్ (ద.)-1.

ప్రెసిడెంట్: శ్రీ భోగరాజు వెంకటరత్నం

చెల్లించిన వాటా ధనము, రిజర్వులు రు. 54 లక్షలు.

ఈ దిగువ డిబెంచర్లకు చందాలు తీసుకొనబడును.

వడ్డీరేటు 4½% గల 7 సం॥ల రూరల్ డిబెంచర్లు (1964-65)
జారీ పరిమితి రు. 20 లక్షలు జారీ ధర 100%

ఇవి ముఖ్యముగా గ్రామసీమల ప్రజానీకము తమ నిల్వ ధనమును హాయిగా పెట్టుబడి చేసుకొనుటకై ఉద్దేశించబడినవి గాన ఈ శ్రేణి డిబెంచర్లకు వ్యక్తులుమాత్రమే దరఖాస్తు చేయవచ్చును; సంస్థలు చేయరాదు. దరఖాస్తులు 30—3—1958 వరకూ తీసుకొనబడును. సుమారు 20 లక్షలకు దరఖాస్తులు చేరినచో ఆలోగానే వసూళ్లు ముగింపబడును.

ఈ డిబెంచర్లకు దరఖాస్తు చేయదలచినవారు దరఖాస్తు ఫారములను, ఇతర వివరములను ఈ బ్యాంకు [illegible] సెంట్రల్ బ్యాంకు నుండిగాని, ప్రాథమిక బ్యాంకు నుండి గాని, లేక [illegible] బ్యాంకునుండి గాని పొందవచ్చును.

హా. వల్ల దత్తాత్రేయ యు, కార్యదర్శి.

## తప్పిపోయినాడు

కొలనువాడ రామరాజు వయస్సు 25 సం. లు చామనచాయ. పొడుగుగా పుష్టిగా వుండును. ఎత్తు 5 అ. 9 అం. ఎడమచేతి చిటికినవేలు ప్రక్కనున్న వేలు పూర్తిగా లేదు. మాట ముద్దగా మాట్లాడును. పాదములు వెడల్పుగా నుండును. ప్రస్తుతం మతి స్థిమితంలేక తిరుగుచున్నాడు. ఆచూకీ తెలిపినవారికి, తీసుకొనివచ్చి అప్పగించినా, ఖర్చులు యిచ్చి మంచి బహుమతి యివ్వగలను.

(తండ్రి) కొలనువాడ రామరాజు,
తేతలి—తణుకు తాలూకా, 7—2—58.

హిండ్ సైకిల్. ఆర్డరుతో రు. 40/— లున్ను తరువాత 10 నెలల వరకు నెలకు రు. 11/— లున్ను చెల్లించి ఒక హిండ్ సైకిల్ కొనుక్కోండి. సమీపమున గల రైల్వే స్టేషన్ పేరు తెలుపుతూ ఇంగ్లీషులో ఆర్డరు పంపండి.

BOMBAY MERCANTILE CO.,
'C' Bombay-23.

## ఆగ్నేయ రైల్వే-టెండర్లు

దిగువ సామగ్రి సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

Tender No. CON|GM|3|F2|440|58 for supply of (a) 8 Nos. lifting barrier for level crossing interlocked for 18' ft. gate as per Drg. No. CSO|C 1433A-36B; (b) 2 Nos. lifting barrier for level crossing non-interlocked for 18' ft. gate as per Drg. No. CSO|C 1433A-36B.

టెండర్లు 12—3—58 తేదీ మ. 12 గం.లకు తెరవబడును. టెండరు ఫారములు (ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు) ఫారం సెట్టు 1 కి రు. 5/— లు చెల్లించి (ఈసొమ్ము వాపసు చేయబడదు) కలకత్తా—23, గార్డెన్ రీచ్, స్టోర్స్ కంట్రోలరు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) నుండి పొందవచ్చును.

ఈ రైల్వే కంట్రాక్టర్ల అప్రూవ్డ్ జాబితాలోలేని వారలు రైల్వే చీఫ్ కాషియరునుండి రు. 1,000/— లకు ధరావతు సొమ్ముక్రింద నగదు రశీదున్ను, సరైన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టున్ను టెండరుతో జతపరిచి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరింపబడవచ్చును.

జనరల్ మేనేజరు.

## సి.పి.డబ్ల్యు.డి. మద్రాసు

భారతాధ్యక్షుని తరపున మద్రాసు సెంట్రల్ డివిజన్ (వార్తు) సి. పి. డబ్ల్యు. డి. ఎక్జిక్యూటివు ఇంజనీరుగారు 1958 ఫిబ్రవరి 25 వ తేదీ మధ్యాహ్నం 3 గం.లోపున కీల్పాకు, మద్రాసు—10 నుండి నెల్లూరులో పి. అండ్ టి. శాఖ వారికోసం I వ టైపు 8 గృహాలు, II (5) టైపు 8 గృహాలు, నీటి సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లతో నిర్మించడానికి సి. పి. డబ్ల్యు. డి. స్టేట్ పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. యస్. రైల్వేల అప్రూవ్డ్ కంట్రాక్టరుల నుండి సీలువేసిన టెండర్లు ఆహ్వానిస్తున్నారు. ఖర్చు అంచనా: రు. 71,407/— ధరావతు సొమ్ము: రు. 1,785/—. నగదుగా గాని, ట్రెజరీ చలానుగా గాని ధరావతు సొమ్ము పంపని టెండర్లు అంగీకరింపబడవు. టెండరు ఫారాలు, కంట్రాక్టు షరతులు కావలసినవారు ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటున్నూ, జాబితాలో తమ పేరు చేర్చినదాని ఋజువున్నూ జతపరచి రు. 5/— (వాపసు రాదు) పంపుతూ 1958 ఫిబ్రవరి 21 వ తేదీ లోగా వ్రాసుకోవాలి.

DA-104 (25)

## బడుల నుంచి అల్లరిపిల్లల బర్తరఫ్

### న్యూయార్క్ నగరంలో

న్యూయార్క్, ఫిబ్రవరి 8—న్యూయార్క్ పాఠశాలల నుంచి అల్లరి పిల్లలను, నేరస్థులను తొలగించివేసే ఉద్దేశంతో, 900 మంది హెడ్ మాస్టర్లు, అల్లరులకు ప్రధాన కారకులయిన 544 మందిని బర్తరఫ్ చేశారు.

న్యూయార్క్ స్కూళ్లలో దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు కలరు. వీరిలో నేరస్థుల సంఖ్య ఇప్పుడు చర్య తీసుకోబడిన వారి సంఖ్య కంటె నూరింతల కంటె అధికమని చెప్పబడుతున్నది.

నేరాలకు అలవాటు పడిన వారిని, ఈవరకే నేరారోపణ జరిగిన వారిని స్కూళ్లనుంచి పంపివేయవలసిందని స్కూల్స్ సూపరింటెండెంట్ శ్రీ విలియమ్ జాన్సెన్ ఉత్తరువు చేసినాడట.

గత 15 రోజులలో ఇద్దరు బాలికల మానభంగం జరిగింది; మరి ఇద్దరిపై దౌర్జన్యం జరిగింది.

అల్లరులు విపరీతంగా వున్న పాఠశాలలలో పోలీసులు కాపలా వుంచబడినారు.

## 4 అడ్జర్నమెంట్ తీర్మానాలు

### లోకసభలో స్పీకర్ నిరాకృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—నేడు పార్లమెంట్ బడ్జెట్ సమావేశం ప్రారంభం కాగానే ప్రెసిడెంట్ ప్రసంగం అనంతరం కొంచెంసేపు లోకసభ సమావేశమైనపుడు నాలుగు అడ్జర్నమెంట్ తీర్మానాలు ప్రతిపాదించబడగా వాటిని స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ త్రోసిపుచ్చారు.

ఢిల్లీ ఎలెక్ట్రిసిటీ బోర్డు వర్కర్ల సమ్మెకు, ఢిల్లీ ఉపాధ్యాయులు సమ్మె చేయడానికి నోటీసు ఇచ్చివుండడానికి, భీమా కార్పొరేషన్ ఫీల్డు వర్కర్ల సహాయ నిరాకరణోద్యమాన్ని తలపెట్టడానికి ఇవి సంబంధించినవి.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 11, మంగళవారం

## ఆత్మ రక్షణమా?

అల్జీరియా సమస్యవల్ల ఉత్తర ఆఫ్రికాలో చెలరేగుతున్న అశాంతికి తోడు, టునీసియాలోని సరిహద్దు గ్రామంపై ఫ్రెంచి విమానాలు హఠాత్తుగా జరిపిన దాడి కారణంగా ఫ్రాన్సు, టునీసియాల మధ్య మరొక తీవ్ర వివాదం మొలకెత్తడం శోచనీయం.

టునీసియా-అల్జీరియా సరిహద్దులలో టునీసియాకు చెందిన సకియత్-సిది-యూసఫ్ అనే గ్రామంపై ఫ్రెంచివారి బాంబర్ ఫైటర్ విమానాలు దాడి చెయ్యడంవల్ల స్త్రీలు, శిశువులతో సహా దాదాపు నూరుమంది మరణించారనీ, 90 మంది క్షతగాత్రులైనారనీ తెలుస్తున్నది.

ఫ్రెంచి విమానాలు నిరాయుధులైన ప్రజలపై మృత్యువును కురిపించడమే కాక, రెడ్‌క్రాస్ దళానికి చెందిన శకటాలను సయితం ధ్వంసం చేశాయని ఆరోపించబడింది. ఫ్రెంచి వైమానికులు ప్రయోగించిన బాంబులలో నొకటి స్కూలు భవనంపై పడగా చాలా మంది బడిపిల్లలు ప్రాణాలు కోల్పోయారని టునీసియన్ అధికారులు ప్రకటించారు.

ఈ దుర్ఘటన ఫలితంగా టునీసియా అప్పుడే ఫ్రాన్సులోని తన రాయబారిని స్వదేశానికి పిలిపించివేసింది. లోగడ ఫ్రాన్సు, టునీసియాల మధ్య జరిగిన ఒడంబడిక ననుసరించి టునీసియాలో ఉంచబడిన ఫ్రెంచి సైన్యాలను వెంటనే ఉపసంహరించుకోవలసిందని టునీసియా ఫ్రాన్సును హెచ్చరించింది. అంతేకాదు; ఫ్రాన్సు, టునీసియాలమధ్య ఇటుపై మామూలు సంబంధాలు ఉండజాలవని, ఫ్రెంచిదళాల ఉపసంహరణకు యుద్ధం ప్రారంభమైందని కూడా టునీసియా ప్రెసిడెంట్ బోర్గిబా మొన్న రేడియో ద్వారా వెల్లడించాడు.

అల్జీరియాకు, ఫ్రాన్సుకు జరుగుతున్న పోరాటంలో టునీసియా రహస్యంగా అల్జీరియాకు తోడ్పడుతున్నదనీ, అట్టి తోడ్పాటు లేనిపక్షంలో అల్జీరియాలో ఫ్రాన్సు అమలు జరుపుతున్న సైనిక చర్యలు ఇదివరకెన్నడో ముగిసి ఉండవలసినవనీ ఫ్రెంచి రక్షణ శాఖా మంత్రి ప్రకటించాడు.

టునీసియన్ గ్రామంపై ఫ్రెంచి విమానాలు సల్పిన దాడికి కారణాలను వివరిస్తూ, టునీసియా సరిహద్దు సమీపంలో సంచరిస్తున్న ఫ్రెంచి విమానం సకియత్ గ్రామంలోని విమాన విధ్వంసక శతఘ్ని కాల్పులవల్లనే కూలిపోయిందనీ, న్యాయమైన ఆత్మరక్షణ చర్యగా ఫ్రెంచి విమానాలు సకియత్ గ్రామంపై దాడి చేశాయనీ ఫ్రెంచి రక్షణ శాఖ మంత్రి ప్రకటించాడు.

టునీసియన్ గ్రామంనుంచి విమాన విధ్వంసక శతఘ్నిని ప్రేల్చడంచేత తమ విమానం కూలిపోయిందని ఫ్రెంచి అధికారులు చేసే ఆరోపణ ఒకవేళ నిజమే అనుకున్నా, 25 బాంబర్ ఫైటర్ విమానాలతో ఫ్రాన్సు మూకఉమ్మడిగా టునీసియన్ గ్రామాన్ని ముట్టడించడ మేమి, 1,200 మంది జనాభాగల ఒక కుగ్రామంపై గంటం బావువరకు తెరిపిలేకుండా అగ్నివర్షం కురిపించడ మేమి, ఫ్రెంచి అధికారులు ప్రకటించినట్టు "న్యాయమైన ఆత్మరక్షణ చర్య" కాగలదా?

ముందు హెచ్చరిక లేకుండానే ఫ్రెంచి విమానాలు టునీసియన్ గ్రామంపై దాడి చేశాయంటే, స్త్రీలు, శిశువులతో సహా నిరపరాధులైన టునీసియన్‌లు అనేకులు విమాన దాడులకు ఆహుతి అయినారంటే ఫ్రెంచి అధికారుల చర్య ఎంత క్రౌర్యంతో అమలు జరపబడిందో విదితం కాగలదు. ఇంతకూ, ఫ్రెంచి విమానాలను పడగొట్టగల ఆయుధాలు టునీసియా భూభాగంపై లేనేలేవని మిత్రరాజ్యసమితిలోని టునీసియా ప్రతినిధి శ్రీ స్లిమ్ పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించడంచేత ఫ్రెంచివారి ఆరోపణ నిర్వివాదం కాదని కూడా తేలింది.

అల్జీరియాకు స్వాతంత్ర్యాన్ని నిరాకరించి, అల్జీరియన్‌లపై ఫ్రాన్సు అమలు జరుపుతున్న కఠిన నిర్బంధ విధానంవల్లనే ఆసియా, ఆఫ్రికా జాతులలో ఇదివరకే ఫ్రెంచి ప్రభుత్వ విధానాలు ఏవగింపును కల్గించాయి. ఇటీవల స్వాతంత్ర్యాన్ని పొందిన టునీసియాతో సఖ్యతను బలపరచుకోడానికి బదులు ఫ్రాన్సు దానిపై ఇట్టి దుందుడుకు చర్యను పుచ్చుకొనడంవల్ల అల్జీరియా, టునీసియాలలోనే కాకుండా చుట్టుప్రక్కల అరబ్ జాతులలో, ఆసియా ఖండంలో సయితం ఫ్రాన్సు పట్ల అసహనం మరింత అధికం కాకతప్పదు.

ఫ్రాన్సుతో మామూలు సంబంధాలను విడగొట్టుకొనడమే కాకుండా ఫ్రాన్సు చర్యను గురించి టునీసియా భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యడానికి నిశ్చయించింది. ఈజిప్టు, సిరియా, మొరాకో దేశాలలో ఫ్రెంచి ప్రభుత్వ చర్యపట్ల తీవ్ర సంచలనం బయలుదేరింది.

ఉత్తర ఆఫ్రికా, పశ్చిమ ఆసియా దేశాలలో వ్యాపించివుండే అశాంతి పరిస్థితులకు కొత్తగా ఎట్టి సంఘర్షణతోడైనా అగ్నికి వాయువు సహాయమైనట్టే. అందుచేత, ఫ్రాన్సు-టునీసియా వివాదంవల్ల ఉత్తర ఆఫ్రికా పరిస్థితి మరింత విషమించకుండా వెంటనే తగు చర్య పుచ్చుకొనవలసిన బాధ్యతను మిత్రరాజ్యసమితి, భద్రతా సంఘాలు వహించవలసివుంటుంది.

## శ్రీ సాంబమూర్తిగారికి మద్రాసు అసెంబ్లీ జోహార్లు

మద్రాసు, ఫిబ్రవరి 10—మద్రాసు అసెంబ్లీ నేడు శ్రీ బులుసు సాంబమూర్తిగారికి జోహారు లర్పించింది.

నేడు ప్రారంభమైన మద్రాసు అసెంబ్లీ బడ్జెట్టు సమావేశానికి స్పీకర్ డాక్టర్ యు. కృష్ణారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు 1937 లో మద్రాసు అసెంబ్లీ తొలి స్పీకర్‌గా వున్నారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ, సభా నాయకుడు ప్రతిపాదించిన తీర్మానాన్ని మద్రాసు అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. కాలధర్మం చెందిన నాయకుడు శ్రీ బులుసు సాంబమూర్తిగారి పట్ల గౌరవ ప్రపత్తులకు చిహ్నంగా అసెంబ్లీ ఒక నిమిషంసేపు మౌనం వహించింది. తర్వాత అసెంబ్లీ సమావేశం ఒక అరగంటసేపు వాయిదా వేయబడింది.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, శ్రీ బులుసు సాంబమూర్తిగారి రాజకీయ జీవితాన్ని గురించి క్లుప్తంగా పేర్కొన్నారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు తమ ధైర్య సాహసాలతోను, కర్తవ్య నిష్ఠతోను దేశంలోని యువకులకు మహోత్తేజాన్ని కలిగించేవారని ఆయన అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. కె. రామస్వామి ముదలియార్, శ్రీ ఎం. సి. సుబ్రహ్మణ్యం (డి. ఎం. కె.), శ్రీ ఎం. కల్యాణసుందరం (కమ్యూనిస్టు), శ్రీ ఎస్. సక్కిరిస్వామి పిళ్లై (సోషలిస్టు), శ్రీ పి. ఎస్. చిన్నదురై (పి. ఎస్. పి.) గార్లు తీర్మానాన్ని బలపరచారు.

సభవారు వ్యక్తపరచిన అభిప్రాయాలతో స్పీకర్ డాక్టర్ కృష్ణారావుగారు ఏకీభవిస్తూ, శ్రీ సాంబమూర్తిగారు స్పీకర్‌గా అందరికీ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు.

రాజస్థాన్‌లోని చాసె జాతీయ విస్తరణ బ్లాక్ సమీపంలో మహిళా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చే నిమిత్తమై ఏర్పాటు చేయబడిన బాస్కో శిబిరానికి శనివారంనాడు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ప్రారంభోత్సవం జరిపారు.

## హట్టా ప్రధానిగా కొత్త ప్రభుత్వం

### పడంగ్ సభ తీర్మానం

సింగపూర్, ఫిబ్రవరి 9—జకార్తాలోని ఫెడరల్ కొయిలిషన్ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలని సుమత్రా మధ్యలో ఉన్న పడంగులో జరిగిన ఒక పెద్ద సభలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

సభలో చెయ్యబడిన ప్రసంగాలను పడంగు రేడియో బ్రాడ్‌కాస్టు చేసింది.

ఇండొనేసియా మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ మహమ్మద్ హట్టా, జోగ్జాకార్తా సుల్తాన్ కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఇప్పటి ఇండొనేసియా ప్రెసిడెంట్ సుకర్నో కోరవలెననే మరొక తీర్మానం కూడా ఈ సభలో ఏకగ్రీవంగా ఆమోదించబడినట్లు పడంగ్ రేడియో ప్రకటించింది.

హింసా మార్గంలో చర్య తీసుకోరాదని మరొక తీర్మానం చెయ్యబడిందట.

మధ్య సుమత్రా రాష్ట్రం కమాండర్ కర్నల్ మాలుద్దీన్ సింబోలన్ పడంగ్ సభలో ప్రధాన వక్త. పశ్చిమ న్యూగినీ సమస్యపట్ల కేంద్ర ప్రభుత్వం వైఖరిని మధ్య సుమత్రా బలపరుస్తున్నది కాని డచ్ నౌకలను స్వాధీనం చేసుకొనడం వంటి కేంద్ర ప్రభుత్వం చర్యలు పూర్తిగా తప్పు అని ఆయన తన ప్రసంగంలో నొక్కి చెప్పాడు.

## విప్లవకారుల షరతులపై చర్చలు

### జకార్తా వెళ్ళగానే సుకర్నో ఏర్పాటు చెయ్యనున్నాడట

క్యోటో (పశ్చిమ జపాన్), ఫిబ్రవరి 10—నిన్న పడంగులో (సుమత్రా) జరిగిన విన్యాసం గురించి, బుకిట్‌టింగి విప్లవకారుల రేడియో ఇటీవల చేసిన ప్రకటనలు గురించి ఇండొనేసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నో తనకు ఆత్మీయులైన సలహాదారులతో నేటి ఉదయం చర్చించాడు.

"విప్లవకారులు తుదకు కొంత వివేకం చూపుతున్నా" రని డాక్టర్ సుకర్నో అభిప్రాయ పడుతున్నట్లు సలహాదారులకు సంబంధించిన ఒకరన్నారు.

శాంతి అవకాశాలు ఇప్పటి అంతగా మున్నెన్నడూ కన్పించలేదని తలంచబడుతున్నదట.

డాక్టర్ సుకర్నో జకార్తాకు తిరిగి వెళ్లగానే విప్లవకారుల కోర్కెలపై చర్చకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నాడని ఇండొనేసియా ప్రెసిడెంట్ సలహాదారులకు చెందిన వ్యక్తి అన్నాడు.

## ఆంధ్ర ప్రదేశ్‌లో ఆహారోత్పత్తి

(1 వ పేజీ తరువాయి)

నిర్ణయింపబడిందని 36,000 ఎకరాల భూమి సాగులోకి వచ్చిందని తెలియజేయబడిందట.

వచ్చే సంవత్సరానికి సాగు ప్రాంతం రెట్టింపు కాగలదని, ఆ తర్వాత సంవత్సరం లోగా పూర్తి ఆయకట్టు సాగులోకి తీసుకొని రాబడగలదని వివరించబడిందట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్ నాయకత్వాన రాష్ట్ర ప్రభుత్వాధికారులు ప్లానింగ్ కమిషన్ అడ్వయిజర్‌తో చర్చలు జరిపారు.

రాజోలిబండ ఆనకట్టలో మిగిలిన భాగాన్ని మైసూరు ప్రభుత్వం ఆలస్యం లేకుండా పూర్తి చేయవలసిన అవసరాన్ని గురించి వారు స్పష్టీకరించారట.

శ్రీ రామమూర్తిగారు సమాధాన మిస్తూ ఆ పనిని వెంటనే ప్రారంభించగలమని మైసూరు ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అంతా సక్రమంగా కొనసాగితే, రెండు సంవత్సరాలలోనే ఆనకట్టు పూర్తి కావచ్చునని, అప్పటికి ఆంధ్రప్రాంతంలో కాల్వల నిర్మాణం కూడా పూర్తి కాగలదని తెలియజేశారట.

రాజోలిబండ ప్రాజెక్టు కింద ప్రధాన కాల్వలను, పంట కాల్వలను నిర్మించడానికి 1.72 కోట్ల రూపాయల సొమ్ము అవసరం కాగలదని శ్రీ రామమూర్తి గారికి తెలియజేయబడిందట.

ఈ స్కీముకు ప్రణాళికలో 45 లక్షలు మాత్రమే కేటాయించబడింది. ఈ ప్రాజెక్టు ఆయకట్టు 107000 ఎకరాలు.

కడప — కర్నూలు కాల్వ కింద అధికాహారోత్పత్తి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కోట్ల రూపాయల సొమ్ము అవసరం కాగలదని తెలియజేయబడింది. ఈ ప్రాజెక్టుకు ద్వితీయ ప్రణాళికలో 45 లక్షలు మాత్రమే కేటాయించబడింది. అదనపు సహాయంతో దాదాపు రెండు లక్షల టన్నుల వరకు ఆహారోత్పత్తిని హెచ్చించడం సాధ్యం కాగలదు.

వివిధ ప్రాజెక్టులకు వినియోగించడానికి ఉక్కును త్వరితంగా సప్లయి చేయవలసిన అగత్యాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు స్పష్టీకరించారట.

రాష్ట్రానికి 2,500 టన్నుల ఉక్కు కావాలని కోరగా 500 టన్నులకు లోపుగా మాత్రమే సప్లయి చేయబడిందట.

కృష్ణా బ్యారేజి ఒక్కదానికే 1600 టన్నులు అవసరమని తెలియజేయబడింది.

మూడు సంవత్సరాలలో కావలసిన ఉక్కు సప్లయి చేయబడితే అదనంగా ఒక లక్ష టన్నుల ఆహార ధాన్యాలను పండించ వచ్చునని కూడా వివరించబడిందట.

ఉక్కు సప్లయిలు తగినంతగా లేకపోవడం వల్లనే కృష్ణా బ్యారేజి పనులు కుంటుపడుతున్నవని తెలియజేయబడిందట.

మొత్తం 70 తలుపులలో ఇప్పుడు 36 తలుపులు తయారు చేయబడుతున్నవి. ఉక్కు కనక సప్లయి చేయబడితే ఆరు మాసాల లోపలనే తక్కిన 34 తలుపులను కూడా తయారు చేయవచ్చునని వివరించబడింది.

మిత్రరాజ్యసమితికంటె ప్రపంచ ప్రభుత్వాల ఫెడరేషన్ చాలా శక్తిమంతంగా పని చేయగలదని ఇండియా ప్రభుత్వం విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ కొల్హాపూర్‌లో శనివారంనాడు అన్నారు.

# "ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం కొంత మెరుగు": ప్రెసిడెంట్ ప్రసాద్

(1 వ పేజీ తరువాయి)

భర్తీచేయడం సులభమే కాని, అలా చేయడం నిర్మాణాత్మకం, లాభదాయకం కాదని, యిలా చేయడంవల్ల నిజమైన పరిష్కారం కుదరదని నేను చెప్పి వున్నాను. అభివృద్ధిని మెరుగు పరచుకొనడానికి, పెంపొందజేసుకొనడానికి అనువుగా మనకు గల శక్తి సంపదలన్నింటినీ సమీకరించుకొని వినియోగించుకోవాలన్నారు. అందుకు సంబంధించిన సమస్యలు, చేయవలసిన కృషి నా ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునన్నారు. తాత్కాలికమైన చిక్కులు కారణంగా అభివృద్ధిని అభ్యున్నతిని కుంటుపరచగల మార్గంలో వ్యవహరించరాదని, అవసరమైన సందర్భాలలో ప్రణాళికను, ప్రణాళికాపద్ధతులను పునఃపరిశీలించుకొని, మార్పుచేసుకొని, సంపదలన్నీ సమకూర్చుకొని, లభించిన అభ్యున్నతికి భంగం కలగకుండా ముందుకు పోవాలనే గుర్తింపుకూడా దానికి కలదని వివరించి వున్నాను.

"ప్రణాళికాబద్ధంగా మనం సాగిస్తున్న కృషికి అవరోధంగా ఆర్థిక వ్యవస్థలో వచ్చిన చిక్కులను ఎదుర్కొన గలగడానికి, తద్వారా చాలా వరకు ఇన్‌ఫ్లేషన్ ప్రమాదాలను నివారింపజేయడానికి విదేశ కరెన్సీ నిల్వలలో వచ్చిన కొరతతో ఏర్పడిన పరిస్థితుల నివారణకు, ఇలా ప్రణాళిక కింద ఉద్దేశించిన పథకాలను పూర్తిచేయడానికిగాను, నా ప్రభుత్వం, ఆర్థిక,సాంఘిక రంగాలలో తీవ్రమైన పెక్కు చర్యలను తీసుకున్నది. ఈ విధంగా నా ప్రభుత్వం తీసుకున్న చర్యలు తగిన ఫలితాలను యిచ్చాయి. ఈ మధ్య కొన్ని నెలలుగా పరిస్థితి మెరుగు పడినదని కూడా సంతోషంగా నేనిప్పుడు చెప్పగలుగుతున్నాను. దిగుమతుల పరిమితంచేస్తూ విదేశ కరెన్సీని సంపాదించడానికిగాను నా ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల మన దేశ నిల్వలు తగ్గి పోవడం ఆగిపోయింది.

"విదేశాలనుంచి అప్పుల రూపంలోను, నిర్ణీతమైన ప్రాజెక్టులకు సహాయంగాను, వాయిదా చెల్లింపు పద్ధతిలోను, విదేశాలనుంచి దిగుమతులకు చేసే కేటాయింపులను తీవ్రంగా కత్తిరించడంద్వారాను నా ప్రభుత్వం కొంత కృషి చేసింది. అది కొంతవరకు ఫలించింది కూడా. ఈ విధంగా ఆర్థిక సహాయం చేసిన దేశాలకు నా అభివందనాలను తెలియజేయదలుస్తున్నాను. ఈ సందర్భంలోనే సోవియట్ యూనియన్, కెనడా, జర్మనీ, జపాన్, ముఖ్యంగా అమెరికా దేశాల పేర్లను నేను ఉదాహరించదలుస్తున్నాను.

"విదేశ కరెన్సీలో ఖర్చులు తగ్గడమే కాక, విదేశ కరెన్సీ నిల్వలను పెంచడానికి ఉపయోగపడగల అధికోత్పత్తి, దేశంలో ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టి, ప్రణాళికకు అవసరమైన పెట్టుబడులను సమకూర్చగల విధంగా పొదుపరితనాన్ని పెంచుకోవడం ఈనాడు అత్యవసరంగా కావాలి. ఇలా జరగడానికి సంబంధించిన సమస్యలను ప్రజలు అర్థం చేసుకోవాలి. అవసరమైన త్యాగాలు చేయాలి. ప్రజాభిప్రాయం నిరంతర జాగరూకతతో వుండాలి.

### విదేశ కరెన్సీ చిక్కులు

"నా ప్రభుత్వం డబ్బుకు సంబంధించిన వ్యవహారాలలోను, విదేశ కరెన్సీ నిల్వల విషయంలోను వరుసగా తీసుకున్న చర్యలు మన ఆర్థిక వ్యవస్థను సుస్థిరంగా వుంచడానికి సహాయపడినవి. 1956 నుంచి ధరలు పెరుగుతూ వచ్చాయి. 1957 ఆరంభంలో ధరలు స్థిరంగా వుండిపోవడమాత్రమేకాక, గత ఏడాది చివరకు తగ్గుముఖం చూపినవి. ఇంకా తగ్గుతూనే వున్నాయి. విదేశాలకు చెల్లించవలసిన మొత్తాల లోటు కూడా చాలవరకు తగ్గింది. పరపతి సౌకర్యాలు గతఏడాది కంటె మెరుగు పడినవి. బ్యాంకుల నిల్వలు పెరిగినవి. అవి యిచ్చే అడ్వాన్సులు కూడా తగినంత గానే వున్నవి. స్పెక్యులేషన్ ధోరణులను అరికట్టే దృష్టితో రిజర్వు బ్యాంకివారు ఈ పరిస్థితులను శ్రద్ధగా గమనిస్తున్నారు.

### ఆహారధాన్యాలు

"దేశంలో ఆహార ధాన్యాల ధరలు వాని అందుబాటు అనేది చాలవరకు దేశంలో ధరల స్థితిగతులను, విదేశాలకు చెల్లించవలసి వచ్చే మొత్తాలను నిర్ణయిస్తుంది. దేశంలోని కొన్ని ప్రాంతాలలో వర్షాభావం వల్ల పంటలు దెబ్బతిని పోవడం విచారకరమైన విషయంగా వుంది. నా ప్రభుత్వం దగ్గర, పరిస్థితులను తట్టుకొనడానికి తగిన ఆహార ధాన్యాల నిల్వలున్నాయి. ఈ నిల్వలు పెంచడానికి మరింకా దిగుమతులు జరుగుతవి. అదీకాక దేశంలో ఆహార ధాన్యాల రవాణా మీద పరిమితమైన కంట్రోల్సును అవసరమైన మేరకు విధించింది. దొంగ నిల్వలను నివారించడానికిగాను ఆహార ధాన్యాల మీదబ్యాంకులు యిచ్చే పరపతులను నా ప్రభుత్వం అదుపులో వుంచి, చౌక డిపోల ద్వారా ప్రభుత్వం నిల్వలనుంచి విరివిగా ఆహార ధాన్యాల సప్లయికి ఏర్పాటు చేసింది. ఈ ఏర్పాట్లవల్ల ధరలు పైముఖం చూడకుండా నిరోధించడానికి వీలుకలిగింది.

"1956-57 లో పంటల పరిస్థితి సంతృప్తికరంగా లేనప్పటికీ, ఆహార ధాన్యాల ఉత్పత్తి మాత్రం 1953-54 లో జరిగిన అత్యధికోత్పత్తి స్థాయిని అందుకున్నది. 1956-57 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 687 లక్షల టన్నులు. అంటె 1955-56 లో కంటె నూటికి అయిదు వంతులు అదనమన్నమాట. వ్యవసాయపు పంటలకు సంబంధించిన అఖిల భారతసూచి చూడా, నూటికి ఆరు వంతుల అభివృద్ధిని సూచిస్తున్నవి.

"వాణిజ్యపు పంటలు, గత ఏడాదితో పోల్చి చూచినప్పుడు ఉత్పత్తి పెరిగింది. పత్తి నూటికి 18 వంతులు, చెరకు నూటికి 13 వంతులు, నూనెగింజలు నూటికి ఆరు వంతులు, పెరిగాయి. ఇక ఆహార ధాన్యాల ఉత్పత్తిని, ఇప్పటికంటె ఇంకా పెంచడానికి శక్తివంచన లేని కృషి జరుగుతున్నది.

### పారిశ్రామికాభివృద్ధి

"పారిశ్రామికోత్పత్తి, క్రమక్రమంగా పెరుగుతున్నది. విదేశ కరెన్సీ లోటువల్ల దిగుమతులను పూర్తిగా తగ్గించిన ఉత్తమ ఫలితాలలో దేశంలో అందుబాటులో వున్న శక్తి సామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకొని, అభివృద్ధి చేసుకొనడమనేది చెప్పుకోతగినదిగా వుంది. ఇలా హెచ్చుగా జరగడమనేది, ఇలా జరగడాన్ని ప్రోత్సహించడమనేది నా ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా వుంది. మన ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి దాని ఉత్పాదక శక్తి కుంటుపడకుండా వుండాలన్నా, మన ప్రభుత్వం అవసరాలు, పరిశ్రమల అవసరాల దృష్ట్యా ఇలా జరగడం అత్యవసరం. అవసరపరిస్థితుల దృష్ట్యా ఈ పరిణామాలు ఏర్పడినప్పటికీ, ఈ పరిణామాలు జయంపొందడం వల్ల మన పరిశ్రమలు విదేశాల మీద ఆధారపడి అభివృద్ధి చెందడమనే దశ తొలగిపోతుంది.

"1957 లో బొగ్గు ఉత్పత్తి కొత్తస్థాయికి వచ్చింది. 1956లో 390 లక్షలు టన్నులు ఉత్పత్తి కాగా 1957 లో 430 లక్షలు టన్నులు ఉత్పత్తి జరిగింది. కొత్త ప్రాంతాలలో గనుల త్రవ్వకానికికే సంబంధించిన ప్రారంభ సన్నాహాలు దాదాపు పూర్తి కావచ్చాయి. కొన్ని నెలలలోనే పెక్కుచోట్ల కొత్త బొగ్గు గనులు పనిచేయడం ప్రారంభించ గలవని ఆశిస్తున్నాము.

"ఒక్క రూపాయ వాటా కంపెనీ నెలకొల్పడం విషయమై అస్సాం ఆయిల్ కంపెనీతో ఇటీవలనే ఒడంబడిక కుదిరింది. భారత ప్రభుత్వం ఈ కంపెనీలో నూటికి 33⅓ వంతుల వాటాలు కొంటుంది. నాహర్‌కటియా పెట్రోలు గనులనుంచి పెట్రోలు తీయడానికి, అక్కడినుంచి పెట్రోలును తరలించడానికి, అస్సాం, బిహారులలో చెరి ఒక పెట్రోలు శుద్ధి కర్మాగారం నెలకొల్పబడుతాయి. దేశంలోని ఇతర ప్రాంతాలలోను పెట్రోలు కోసం త్రవ్వకాలు మున్నగు కార్యక్రమం కొనసాగుతున్నది.

"భారతీయ నౌకా పరిశ్రమ త్వరితగతిని అభివృద్ధి కావడానికి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం రద్దు కాని నిరవధికమైన నిధి నెలకొల్పబడింది.

"బహుళార్థ సాధక నదీలోయ ప్రాజెక్టులు చాల అభివృద్ధి చెందాయి. దామోదరవ్యాలీలో గడచిన సెప్టెంబర్ నెలలో మైథన్ డాముకు ప్రారంభోత్సవం జరిగింది. బాక్రా ప్రాజెక్టు పనులు అనుకున్నదానికంటె వేగంగా కొనసాగుతున్నాయి. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఆనకట్ట నిర్మాణం గడచిన జులై నెలలో ప్రారంభమైంది. ఇతర బహుళార్థ సాధక ప్రాజెక్టుల కార్యక్రమం కూడా సంతృప్తికరంగా సాగుతున్నది.

"భారీపరిశ్రమల రంగంలో చాల అభ్యుదయం సాధించబడింది. ప్రభుత్వం నిర్వహించే పరిశ్రమ రంగంలో యంత్రాలను తయారు చేసే భారీ కర్మాగారానికి, ఇతర ప్రాజెక్టులకు సోవియట్ రష్యా అరువిచ్చిన డబ్బునుంచి పెట్టుబడి పెట్టబడుతుంది. జెకొస్లొవాకియా కంపెనీ సహకారంతో ఇంజనులను పోతపోసే భారీ యంత్రాగారం నెలకొల్పబడుతుంది. బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీలనుంచి పొందే ఋణ సహాయంతో నంగల్‌లో రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించబడుతున్నది. నెయ్‌వేలీలో మరొక రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పాలనే ఆలోచనవున్నది. భోపాల్‌లో ఎలెక్ట్రిక్ పరికరాల భారీ కార్ఖానా బ్రిటిష్ కంపెనీ సహాయంతో ప్రారంభించబడనున్నది. రూర్‌కేలా, భిలాయ్, దుర్గాపూర్‌లలో నిర్మించబడుతున్న పెద్ద ఉక్కు కర్మాగారాల నిర్మాణం చాల బాగా కొనసాగుతున్నది.

"ప్లానింగ్ కమిషన్ దేశంలో లభ్యమైన సాధన సంపత్తినిబట్టి, దేశాభివృద్ధికి భంగకరం కాని రీతిగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వార్షిక ప్రణాళికలను సిద్ధపరుస్తున్నది. యావద్భారత దృష్టితో వాటిలోతగుసర్దుబాట్లుకూడా చేస్తున్నది. పంచవర్ష ప్రణాళికలో ప్రధానాంశమని చెప్పదగిన దానిని గురించి జరిగిన పరిశీలనల ఫలితాలను నా ప్రభుత్వం ఈ సమావేశంలో మీకు తెలియజేసుంది.

"కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ పథకాలు గణనీయమైన అభివృద్ధి సాధించాయి. ప్రస్తుతం ఈ పథకాలకు చెందిన 2152 బ్లాకుల కింద 15 కోట్ల జనాభా గల 2,76,000 గ్రామాలున్నాయి. ప్లానింగుకు, అభివృద్ధికి ఈ బ్లాకునే కేంద్రంగా గ్రహించి, అన్ని అభివృద్ధి కార్యక్రమాలూ తద్వారానే జరగాలని జాతీయాభివృద్ధి సంఘం (నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) నిర్ణయించింది గనుక, తదనుగుణంగా చర్య తీసుకోబడ్డాయి.

"బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌కు ఈ బడ్జెటుకు అనుగుణంగా పనిచేసే అధికారం యివ్వబడుతుంది. పరిపాలనాధికారాల వికేంద్రీకరణ ఇతోధికంగా జరిగి, గ్రామాల బ్లాకులలోను, జిల్లా స్థాయిలోను ప్రజల సంస్థలకు విశేషాధికారాలను అప్పగించాలని కూడా అభివృద్ధి సంఘం నిర్ణయించింది గనుక, అలాటి వికేంద్రీకరణ పథకాన్ని స్థానిక పరిస్థితులను అనువరించి, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపరుస్తాయి. ఉత్తమ వ్యవసాయ పద్ధతులను అమలు పరచడం, ప్రోత్సాహించడం నిమిత్తం గ్రామక్షేత్ర నాయకుల శిక్షణ పథకం ప్రారంభించబడింది."

## మజ్లిస్ పునరుద్ధరణ

### హైదరాబాద్ ముస్లిం నాయకుల నిరసన

హైదరాబాద్, ఫిబ్రవరి 9—హైదరాబాద్ మజ్లిస్—ఇత్తెహాదుల్—ముస్లిమీన్ కార్యక్రమాలను క్రమంగా ప్రముఖ ముస్లిం నాయకులు అందరు నిరసిస్తున్నారు.

మతం ప్రాతిపదికగా రాజకీయ కార్యక్రమాలను పునరుద్ధరింపడం పట్ల స్థానిక ఉర్దూ పత్రికలలో మజ్లిస్‌కు చెందిన పత్రికగా పరిగణింపబడుతున్న ఒకటి మినహా అన్నీ భయాందోళనలను ప్రకటించాయి.

మజ్లిస్—ఇ—మషూరా (కార్యవర్గం) ఇంతవరకు సమావేశం కాలేదు. ఆ కార్యవర్గంలో మొత్తం 13 మంది సభ్యు లుండేవారు. వారిలో కొందరు మరణించారు. మరికొందరు ఇతర రాజకీయ పక్షాలలో ప్రవేశించారు! వేరే పాకిస్తాన్‌కు వెళ్లిపోయారు. మెజారిటీ సభ్యులు పూర్వపు హైదరాబాద్ రాష్ట్రానికి చెందిన కర్ణాటక, మరాఠ్వాడా ప్రాంతాలలో వున్నారు.

## ఆర్థిక మంత్రి రాజీనామా ఆమోద సమస్య

(1 వ పేజీ తరువాయి)

అమలు జరపడంలో అవరోధంగా వచ్చిన ఇతర సమస్యలను సభ్యులకు ప్రధాని ఈ సందర్భంలో గుర్తుచేస్తూ, ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యల వల్ల ఈ క్లిష్ట పరిస్థితులనుంచి పూర్తిగా బయటపడగలిగామని చెప్పారు. అమెరికా, బ్రిటన్, జపాన్, జర్మనీలనుంచి పొందిన అప్పులు, పరపతి సౌకర్యాల ఫలితంగా, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని కీలకమైన భాగాన్ని యథాతథంగా అమలు జరుపుకొనగలుగుతున్నా మన్నారు.

దేశంలో ఆదాయానికి, ఖర్చులకు మధ్య వ్యత్యాసం వుండడం, ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గినందున దిగుమతుల అవసరం, సూయజ్ ప్రతిష్టంభనతో ప్రపంచం మొత్తంమీద ధరలు పెరుగుదల, రక్షణ ఏర్పాట్లకుగాను విదేశాలకు హెచ్చుగాసొమ్ము చెల్లించవలసి రావడం, ప్రయివేటు రంగం విస్తరణకు త్వరితంగా అమలు జరిగిన కార్యక్రమాల కారణంగా దేశానికి ఆర్థికంగా చిక్కులు ఏర్పడిన వన్నారు.

దేశంలో నేడున్న ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా వున్నాయని ప్రధాని తన ప్రసంగంలో చెబుతూ అమెరికానుంచి వచ్చిన అప్పులవల్లను, జపాన్, పశ్చిమ జర్మనీలతో చేసుకున్న పరపతి ఏర్పాట్లవల్లను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని కీలకమైన భాగాలు యథాతథంగా అమలు జరుపుకొనడానికి వీలు కలిగిం దన్నారు. ఈ అప్పులను తిరిగి చెల్లించడానికి ఏర్పాట్లు చెయ్యవలసివున్న మాట నిజమే నని ప్రధాని అంగీకరిస్తూ, ఈ నాడు విదేశ కరెన్సీ నిల్వలలో ఏర్పడిన చిక్కుల నివారణకు ఈ సహాయం పూర్తిగా ఉపయోగపడిం దన్నారు. ఈ సందర్భంలోనే ఆర్థికమంత్రి అమెరికాలో, పశ్చిమ యూరప్‌లో చేసిన పర్యటనలను ఉదహరించి, విదేశ ఆర్థిక సహాయాన్ని పొందడానికి ఆయన చేసిన కృషిని ప్రశంసించారు.

గత ఏడాది విదేశ కరెన్సీ నిల్వలలో ఏర్పడిన చిక్కులకు మూలకారణాలను పరిశీలించమని ప్లానింగ్ కమిషన్‌ను కోరివున్న సంగతిని ప్రధాని ఉదహరిస్తూ, వా రిప్పుడు తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారని చెప్పారు.

### పార్టీలో క్రమశిక్షణ

కాంగ్రెసు పార్టీలో క్రమశిక్షణను కాపాడుకొనడాన్ని గురించి ప్రధాని తన ప్రసంగం చివరి భాగంలో ప్రస్తావించారని తెలుస్తున్నది. తన క్రమశిక్షణను కాపాడుకొనడంలో, పార్టీ నిత్యం జాగరూకతతో వ్యవహరించాలని అన్నారట. అయితే, ఏ విషయాన్ని మనస్సులో వుంచుకొని ప్రధాని ఇలా చెప్పారో ఎవరూ వివరించలేదు. అంతకుపూర్వం చాగ్లా కమిషన్ దర్యాప్తును గురించి, దేశంలోని ఆర్థిక పరిస్థితిని గురించి, అంతర్జాతీయ పరిస్థితులను గురించి ప్రధాని వరవగా ప్రస్తావించి, పార్టీలో క్రమశిక్షణావశ్యకతను గురించి కూడా చెప్పిన తరువాతపార్లమెంటరీ సంప్రదాయాలను గురించి చెప్పి ఉపన్యాసాన్ని ముగింపు చేశారట.

ఆ పిమ్మట శ్రీ రాంసుభాగ్ సింగ్ మాట్లాడుతూ గత సెప్టెంబరులో లోకసభలో భీమా కార్పొరేషన్ నిధులను గురించి సభ్యుల ప్రశ్నలకు ఆర్థిక మంత్రిఅసమగ్రమైన సమాధానాలు, సమాచారం యిచ్చారని అన్నారు.

దీనికి ప్రధాని సమాధానం చెబుతూ, అడిగిన ప్రశ్నలనుబట్టి స్పష్టంగాను, క్లుప్తంగాను సమాధానం చెప్పడం అవసరం కావచ్చు నన్నారు. సెక్రటేరియెట్‌లో ఈ సమాధానాలను తయారుచేసేవారు, అడిగిన ప్రశ్నలకు అనువైన రూపంలో సమాధానాల ముసాయిదాను సిద్ధపరుస్తారన్నారు.

శ్రీమతి రేణుకా రే చాగ్లా కమిషన్ నివేదిక ప్రచురించబడిన తరువాత, దానిని ముందుగా కాంగ్రెసుపార్టీలో చర్చకు పెట్టాలని సూచించగా అందుకు ప్రధాని అంగీకరించారట కూడా.

ఇప్పటి సూచనలనుబట్టి కాంగ్రెసు పార్టీ ఈ వారం చివరలోనే చాగ్లా కమిషన్ నివేదికపై చర్చకు సమావేశం కాగలదని తెలుస్తున్నది.

కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ వికాస కార్యక్రమాలను గురించి కూడా ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో ప్రస్తావించారట. ఆ కార్యక్రమాలు జయప్రదం కావడానికి పరిపాలనా వికేంద్రీకరణ అవసరమని, ప్రస్తుతం అది జరుగుతున్నదని కూడా ఆయన అన్నారు. ఈ సందర్భంలోనే బల్వంతరాయ్ మెహతా కమిటీ వారు చక్కని సూచనలు చేశారని చెప్పారు కూడా.

## సుప్రీం సోవియట్ ఎన్నికలు

### క్రుశ్చేవ్‌కు చాలా హెచ్చు నియోజకవర్గాలనుంచి ఆహ్వానం

మాస్కో, ఫిబ్రవరి 9—సుప్రీం సోవియట్‌కు మార్చి 15 వ తేదీ నుంచి జరుగనున్న ఎన్నికలకు ఇప్పటివరకు చేరిన నామినేషన్‌లు బట్టి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నికిటా క్రుశ్చేవ్ అందరికంటె ఎక్కువగా ప్రజాదరణను చూరగొన్నట్లు కన్పిస్తున్నది.

వారం రోజుల క్రితం నామినేషన్‌లు ప్రారంభమైనప్పటి నుంచి మాస్కోలోని 120 నియోజక వర్గాలలోనే కాక ఇంకా అనేక రాష్ట్రాలలో శ్రీ క్రుశ్చేవ్ "పార్లమెంటు" ప్రతినిధిగా పోటీ చెయ్యడానికి ఎన్నుకోబడినాడు. అయితే మాస్కోలోని కాలినిన్ నియోజకవర్గం నుంచి పోటీ చెయ్యడానికి ఆయన సమ్మతించాడు.

మరికొందరు ప్రముఖులకు ఆహ్వానం లభించిన నియోజకవర్గాల సంఖ్య దిగువ తెల్పబడింది: ప్రెసిడెంట్ వొరొషిలోవ్ (దాదాపు 50), డిప్యూటీ ప్రధాని మికోయన్ (దాదాపు 40), కిరిఛెంకో (30), సుస్లోవ్ (25), ష్వెర్నిక్ (20); మరి ఆరుగురు తర్వాత—ప్రధాని బుల్గానిన్ వీటిలో ఒక్కటే మాస్కో నియోజకవర్గం కాదు.)

నామినేషన్‌లకు యింకా గడువు వున్నది.

ఖట్మండూ, ఫిబ్రవరి 10—నేపాల్ రాజు మహేంద్రను, రాణి రత్న రాజ్యలక్ష్మీదేవిని సోవియట్ యూనియన్ పర్యటనకు ఆహ్వానించింది.

## గవర్నర్‌తో ఘర్షణ వార్త

### నిరాధారమని కేరళ ముఖ్య మంత్రి స్పష్టీకరణ

తిరువేంద్రం, ఫిబ్రవరి 9— కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు, కమ్యూనిస్టు మంత్రివర్గం పరస్పరం ఘర్షణ పడుతున్నారనే వదంతికి ఆధారమేమీ లేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రీ పాద్ నేడు "ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరితో ముచ్చటిస్తున్న సందర్భంలో అన్నారు.

"గవర్నర్ డాక్టర్ రామకృష్ణరావుకు కాంగ్రెస్ వాదిగా కేరళ వ్యవహారాల విషయమై కొన్ని వ్యక్తిగతమైన అభిప్రాయా లుండవచ్చు. కాని, వాటి ప్రభావం ప్రభుత్వ నిర్వహణలో ఎంతవరకు పడుతున్న దనేదే ప్రశ్న. అలాటి ప్రభావమేమీలేదు" అని ఆయన నొక్కి వక్కాణించారు,

యూనియన్ హోంశాఖా మంత్రి తను పరస్పర ప్రతికూలాభిప్రాయాలు కలవారైనా, ఒడుదుడుకు లేమీలేవని ఆయన అన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు:

"14 మంది గవర్నర్లు, హోంశాఖా మంత్రి మాత్రం పాల్గొన్న గవర్నర్ల మహాసభలో డాక్టర్ రామకృష్ణరావుగారు ఏమి అన్నారో వెలుపలివారి కెవరికీ తెలియదు. కొన్ని పత్రికలు ఆయన కేరళాన్ని గురించి ప్రతికూలాభిప్రాయాలు ప్రకటించారనే కట్టుకథ అల్లి, దానిపై మొదటి నుంచి చివరవరకు అబద్ధాల వార్తలు కట్టాయి.

"మీ మంత్రివర్గం ఏర్పడి సంవత్సరం కావచ్చింది కదా? మీ మంత్రివర్గం విజయాలకు సంతోషిస్తున్నారా? విచారిస్తున్నారా?—అని కొందరు ప్రశ్నించారు. నాకు సంతృప్తి లేదు. కాని, విచారము కూడా లేదు. చిత్తశుద్ధిగల ఎవ్వడూ తను చేసిన పనికి ఏ దశలోను సంతృప్తి ప్రకటించడు. కాని ప్రజలు మాత్రం తాము ఉత్తమ పరిపాలన పొందగలిగామని సంతృప్తితో వున్నారు.

"కమ్యూనిస్టులు అధికారానికి వచ్చిన పిదప ఇప్పుడున్నంత తక్కువ ఉద్రిక్త పరిస్థితి మరెప్పుడూ లేదు."

ప్రభుత్వ నిర్వహణలోవున్న కొన్ని సంస్థలలో నష్టాన్ని నిరసిస్తూ, ఇటీవల కాలికట్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ మహాసభ తీర్మానాన్ని శ్రీ నంబూద్రీపాద్ దృష్టికి తేగా, ఆయన సమాధానం చెబుతూ, కొందరు మంత్రులే ఆ తీర్మానం సిద్ధపరచడంలో శ్రద్ధ తీసుకున్నారని, ఆ తీర్మానానికి విశేషార్థాలేమీ లేవని, కాని, ఇతరులు దానినుంచి విపరీతార్థాలు లాగినప్పుడే చిక్కులు ఏర్పడుతాయని అన్నారు.

తమ లోపాలను గురించి బాహాటంగా తెలుపుకొనడానికి యితర పార్టీలకు గుండెలు వుండవు గాని, కమ్యూనిస్టులు మాత్రం అలా చెప్పుకొనడానికి జంకరు అని అన్నారు.

### కాంగ్రెస్ మహాసభకు ప్రతిపాదన

వచ్చే కాంగ్రెస్ మహాసభ కేరళంలో జరపడానికి చేసిన ప్రతిపాదనను గురించి మీ అభిప్రాయ మేమిటని ప్రశ్నించగా, ఏ అఖిల భారత సంస్థ అయినా కేరళంలో మహాసభ ఏర్పాటు చేయడాన్ని తాను హర్షిస్తానని, కాంగ్రెస్ మహాసభవల్ల కమ్యూనిస్టు పరిపాలనకు దెబ్బ తగిలేదేమీలేదని అన్నారు. "ఒక్క కాంగ్రెస్ మహాసభతోనే మా మంత్రివర్గం కూలిపోయేటట్టయితే అది వుండడానికి తగిందికాదు" అని ఆయన నొక్కి చెప్పారు.

కేరళప్రదేశ్ కాంగ్రెస్, పి. యస్. పి.ఏవో ఒడంబడికలకు రానున్నవనే విషయమైతా నేమీ పట్టించుకోదలచలేదని అన్నారు.

కేరళ ప్రభుత్వం రెండవ బడ్జెట్టు ఏ వర్గంవారికైనా ఆశ్చర్యం కలిగించేదిగా వుంటుందా?— అని ప్రశ్నించగా, ఆ సంగతిని నేను చెబితే అది ఆశ్చర్యకరంగా వుండదుగదా—అని ఛలోక్తిగా అన్నాడు.

అగ్రేరియన్ రిలేషన్ బిల్లు బడ్జెట్టు సమావేశంలో సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపబడగలదని, మేలో చట్టంకాగలదని అన్నారు. చిన్న భూస్వాములకు ఎలాటి దెబ్బ తగులకుండా ఏర్పాట్లు జరుపుతున్నామని, చిన్న భూస్వాములు రైతులే అయితే, ఈ బిల్లు వల్ల ఎలాటి హాని వుండదని అన్నారు.

వేతన పునర్నిర్ణాయక సంఘం కృషి పూర్తి కావచ్చిందని, మార్చి నెలలో దీని సిఫార్సులు ప్రభుత్వానికి అందగలవని అన్నారు. దీని అమలు రాష్ట్ర ఆర్థిక స్తోమతను బట్టి వుండగలదన్నారు.

కేరళంలో పర్యటించవలసిందిగా తన ఆహ్వానాన్ని ప్రధాని నెహ్రూ మూలంగా అంగీకరించారని, పర్యటన తేదీ నిర్ణయ మింకా కాలే దన్నారు.

## బుల్గానిన్‌కు మాక్మిలన్ లేఖ

(1 వ పేజీ తరువాయి)

అనతికాలంలో విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలని నేను ప్రతిపాదిస్తున్నాను."

1955 లో జెనీవాలో జరిగినట్లుగానే అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్సుల విదేశాంగ మంత్రుల సమావేశం జరుగగలదని, అయితే ఈ సమావేశానికి, ప్రభుత్వాధినేతల చర్చలలో ఏ దేశాలు పాల్గొనగలవనే విషయానికి ఎట్టి సంబంధంలేదని శ్రీ మాక్మిలన్ విశదపరిచాడు.

విదేశాంగ మంత్రుల సమావేశానికి ప్రత్యామ్నాయపు ఏర్పాటు వున్నదంటూ రాయబారుల ద్వారా రహస్య మంతనాలు జరిపి శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు చేయదగునని బ్రిటన్ ప్రధాని చెప్పాడు.

శాంతి రక్షణలో అమితాసక్తి గల బ్రిటన్, రష్యాలు ఉపయోగకరమైన, సత్ఫలితాల నివ్వగల సమావేశం ఏర్పాటు చేయగలవనే ఆశాభావాన్ని శ్రీ మాక్మిలన్ వ్యక్తపరిచాడు.

కచ్ రాష్ట్రంలోని భుజ్‌కు 35 మైళ్ల దూరంలో రామకృష్ణ మిషన్ నిర్మించిన కొత్త కాలనీ వివేకానంద నగర్‌ను బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ శనివారంనాడు ప్రారంభోత్సవం జరిపారు.

**"...కాని డాక్టరుగారూ హార్లిక్సు అంత సులభంగా దొరకడం లేదండీ!"**

జబ్బుగానున్న వారికి, జబ్బునుండి కోలుకొన్నవారికి హార్లిక్సు మంచిదని డాక్టర్లు సిఫార్సు చేస్తారు. ఏంవలన అది అటువంటి వారికి ముఖ్యంగా కావలసిన పోషణనిచ్చుటేగాక సులభంగా జీర్ణమవును. పూర్తి మీగడ గల అవసరైన ఆవుపాలను కోడు, పిండి చేయబడిన గోధుమ మరియు మాల్టెడ్ బార్లీల పారములు గల హార్లిక్సు పరిమైన పాళ్లలో పుష్టి పోషణ నిచ్చును. అంతే కాదు, హార్లిక్సు సులభంగా జీర్ణమవుతుంది. కావట్టే జీర్ణశక్తిలేనివారు కూడ దాని లోని పోషణ విచ్చు పారములను అరిగించుకోగలరు.

హార్లిక్సు ఎందుచేత యింత తక్కువగా లభిస్తోంది? హార్లిక్సు దిగుమతి అవుతుందని, దాని ధరను విదేశ నాణాలలో చెల్లించాలని మీకు తెలుసు కదా. కాని దురదృష్టవశాత్తు మన భారతదేశపు విదేశ నాణాల నిల్వలు బాలాతక్కువగా వున్నాయి ...ఉన్న వాటిని రెండవ పంచవర్ష ప్రణాళిక అమలుకు ముఖ్యంగా కావలసిన వరుకులకు యంత్రాలకు చెల్లించాలి. యీ కారణంవల్లనే హార్లిక్సు దిగుమతులు తీవ్రంగా తగ్గింపబడ్డాయి.

హార్లిక్సు చాల మందికి అతి ముఖ్యమైన ఆహారమని ప్రభుత్వానికి తెలుసును అందుచేతనే కొద్దిపాటి హార్లిక్సును దిగుమతి చేయనిస్తున్నారు. ఉన్న కొద్దిపాటి హార్లిక్సును జాగ్రత్తగా సరఫరా చేస్తున్నాము. హార్లిక్సు దొరకని యీ విపరీత పరిస్థితిలో, అది లేనిదే మీకు జరగదు, విధి లేదన్నప్పుడే కొంటూ మాతో సహకరించవలని కోరుతున్నాము. కొంతమందికి హార్లిక్సు అతి ముఖ్యమైనహారమని గుర్తుంచుకోండి.

హార్లిక్స్ లిమిటెడ్

HL 1733


# ఫ్రెంచి విమానం దాడిపై భద్రతా సంఘానికి టునీసియా ఫిర్యాదు

## —త్వరలో నే సంభవం

మిత్రరాజ్యసమితి కార్యాలయం, ఫిబ్రవరి 9—

అల్జీరియా సరిహద్దు ప్రాంతంలోని టునీసియన్ గ్రామంపై నిన్న ఫ్రెంచి విమానం బాంబులు వేసిన విషయమై భద్రతా సంఘానికి ఫిర్యాదు చేయాలని టునీసియన్ ప్రభుత్వం నిర్ణయించింది.

మిత్రరాజ్య సమితిలో టునీసియా శాశ్వత ప్రతినిధి మొంగి స్లిమ్ నేడు పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, భద్రతా సంఘానికి ఈ విషయం తెలియపరచడానికి గల మార్గాలను గురించి తన ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అన్నాడు.

ఈ వారం ప్రారంభంలో భద్రతా సంఘం సమావేశం కావాలని కోరనున్నారా అని ప్రశ్నించగా, ఆ ప్రశ్నకు ఇప్పుడే సమాధానం తను చెప్పలేనన్నాడు.

మిత్రరాజ్యసమితి కార్యదర్శి హామర్ షెల్డ్ తో 45 నిముషాలు మాట్లాడిన తరువాత పత్రికా విలేకరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ తను సమితి కార్యదర్శికి ఒక నోటీసు అందజేసినానని, బహుశా అది ప్రకటించబడ గలదని తను అనుకుంటున్నానని శ్రీ స్లిమ్ అన్నాడు. ఎప్పుడు ప్రకటించబడ గలదో తను చెప్పలేనని విలేకరుల ప్రశ్నలకు ఆయన జవాబు చెప్పాడు.

ఇక్కడికి అధికారపూర్వకంగా వచ్చిన వార్తను బట్టి, టునీసియా ప్రెసిడెంట్ ప్రసంగాన్ని బట్టి భద్రతా సంఘానికి ఫిర్యాదు చేయాలన్నది సూత్రప్రాయంగా అంగీకరించబడిందని, దాని నెలా భద్రతా సంఘానికి ప్రతిపాదించాలా అన్న విషయమై మాత్రమే ప్రస్తుతం పరిశీలన జరుగుతున్నదని కూడా శ్రీ స్లిమ్ అన్నాడు.

ఈ సంగతి హామర్ షెల్డ్ కు చెప్పారా అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఇక్కడే తను ఆ విషయాన్ని చెబుతూవుండడంవల్ల సమితి కార్యదర్శికి కూడా తను చెప్పేవుంటానని అనుకోవచ్చునని అన్నాడు.

భద్రతా సంఘానికి వెళ్లకుండానే ఈ సమస్యను పరిష్కరించుకొనడానికి గల మార్గాలను వివరిస్తూ శ్రీ స్లిమ్ ఇలా అన్నాడు:

"ఈ సమస్యను అంతర్జాతీయ సంస్థ పరిశీలనకు ప్రతిపాదించడానికి ఏడాది నుంచి అన్నివిధాలా ప్రయత్నించి, హతాశుడనైనాను. కాని, ఇక గత్యంతరం లేదనుకుంటున్నాను."

భద్రతా సంఘంలో సభ్యత్వం కలిగివున్న ఒక దేశంపై సంఘానికి ఫిర్యాదు వచ్చినప్పుడు ఆ సమస్యపై వోటింగ్ చేసే అధికారం ఆ దేశానికి వుండబోదని తాను అనుకుంటున్నానని కూడా శ్రీ స్లిమ్ అన్నాడు.

భద్రతా సంఘంలో వీటోను ప్రయోగించే అధికారం ఫ్రాన్స్ కు లేదని చెప్పడమే ఆయన అభిప్రాయమై వుండవచ్చు.

తను అందజేసిన నివేదికపై హామర్ షెల్డ్ ఏమి చేసేది తను చెప్పలేనని కొన్ని ప్రశ్నలకు శ్రీ స్లిమ్ జవాబు చెప్పాడు.

ఈ వారంలో మిత్రరాజ్య సమితిలోని ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల సమావేశం జరుగ నున్నదని, ఆ సమావేశంలో టునీసియా ప్రభుత్వం వైఖరిని తను వివరించగలనని కూడా ఆయన వెల్లడించాడు.

ఫ్రెంచి చర్య ఆకస్మాత్తుగా జరిగినట్టిదని, ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల ప్రతినిధులను సంప్రదించడానికి తనకు వ్యవధి లభించలేదని కూడా ఆయన అన్నాడు.

దీనికి కారణ మేమై వుంటుందో చెప్పగలరా అని ప్రశ్నించగా, అల్జీరియాలో యుద్ధం జరుగుతూ వుందని చెప్పడం తప్ప వేరొక కారణమేమీ తనకు కన్పించడం లేదని అన్నాడు.

అల్జీరియాలో యుద్ధం సాగినంత కాలం ఇలాంటి సంఘటనలు జరుగుతూ వుండక తప్పదని కూడా ఆయన వ్యాఖ్యానించాడు.

టునీసియా గ్రామం సాకియత్—సిదీ—యూసఫ్ పై ఫ్రెంచి విమానం బాంబులు వేసినప్పుడు ఎంతమంది మరణించిందీ తను వెల్లడించ జాలనని, ఇంకా వివరాలు సేకరించబడుతున్నవని మాత్రమే ఆయన అన్నాడు.

ఈ టునీసియన్ గ్రామంనుంచి ఒక విమానం శతఘ్ని కాల్పులు సాగించి ఒక ఫ్రెంచి విమానాన్ని కూల్చివేసినందున, ఈ గ్రామంపై ఫ్రెంచి విమానం దాడి చేయబడుతున్నట్లు ముందుగానే టునీసియా ప్రభుత్వానికి ఫ్రెంచి ప్రభుత్వం తెలియజేసిందన్న మాట నిజమేనా అని ప్రశ్నించగా శ్రీ స్లిమ్ ఇలా అన్నాడు:—

"నే నీ సంగతి ఖచ్చితంగా చెప్ప దలిచాను. ఫ్రెంచి విమానాలను పడగొట్టగల ఆయుధాలు టునీసియా భూభాగంపై లేనే లేవు. ఈ గ్రామంపైన ఫ్రెంచి విమానం దాడి చేయడానికి పూర్వం ఎలాంటి హెచ్చరిక జరిగివుండలేదు కూడా."

ఈ నెలలో భద్రతా సంఘానికి అధ్యక్షత వహిస్తున్న సోబొలెవ్ను తను కలుసుకొనలేదని కూడా శ్రీ స్లిమ్ అన్నాడు.

# "బలం చూచుకొని బెదిరించే రోజులు పోయినవి"

## "ఇంపీరియలిస్టు"లపై క్రుశ్చెవ్ విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 8— తమ బలం చూచుకొని వ్యవహరించే ఇంపీరియలిస్టు విధానానికి గట్టి దెబ్బ కొట్టబడిందని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ నికిటా క్రుశ్చెవ్ నేటి రాత్రి ఒక విందులో చెప్పినట్లు సోవియట్ వార్తాసంస్థ "టాస్" ప్రకటించింది.

సోవియట్ మేధావుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ "అంతర్జాతీయ రంగంలో సోవియట్ యూనియన్ స్థానం సంతృప్తికరంగా వున్నదని గట్టిగా చెప్పవచ్చు. సోవియట్ యూనియన్కు ఖ్యాతి ఇప్పుడు వున్నంతగా మున్నెన్నడూ లేదు" అని నొక్కి చెప్పాడు.

సోవియట్ యూనియన్ కృత్రిమ ఉపగ్రహాన్ని జయప్రదంగా ప్రయోగించడం శాస్త్ర, విద్యా, సాంస్కృతిక రంగాలలో రష్యా అత్యున్నత శక్తికి నిదర్శనమని శ్రీ క్రుశ్చెవ్ అన్నాడు. శాస్త్ర, సాంకేతిక విషయాలలో రష్యా వెనుకబడి వున్నదన్న మిథ్య ఉపగ్రహ ప్రయోగంతో పటాపంచలై పోయిందని చెప్పాడు.

# పాక్ ముస్లిం తెగలలో తీవ్ర సంఘర్షణలు

లాహోర్, ఫిబ్రవరి 8—

పాకిస్తాన్ లో ముస్లింలలోని వివిధ శాఖల మధ్య పరస్పరం అభిప్రాయ భేదాలు నానాటికీ హెచ్చుతున్నవనీ, ఈ విధంగా ఎక్కువ విమర్శకు గురిఅయిన శాఖ "ఖాదియానీల"ని తెలుస్తున్నది. మహమ్మద్ పైగంబర్ తర్వాత మరొక పైగంబర్ జన్మించడని ఇతర ముస్లిం శాఖలు విశ్వసిస్తుండగా, ఖాదియానీలు మహమ్మద్ నబీతోనే పైగంబర్లు అంతం కాలేదని విశ్వసించే వారు.

ఖాదియానీలను పత్రికలు విమర్శించని రోజు లేదు. ఖాదియానీలు ప్రభుత్వ ప్రతికూల చర్యలు జరుపుతున్నారని ఈ పత్రికలు ఆరోపిస్తూ, వీరిని ముస్లిమేతర మైనారిటీల కింద పరిగణించి ప్రభుత్వంలో బాధ్యతగల పదవుల నుంచి వీరిని తొలగించాలని గోల చేస్తున్నవి.

ముస్లిం మతనాయకుడు మౌలానా అబ్దుల్ సయీద్ సర్బంథీ ఇటీవల ఒక చోట ప్రసంగిస్తూ, ఖాదియానీలు పాకిస్తాన్ కు, ఇస్లాముకు హానికరమైన వర్గమని, ఖాదియానీ వుద్యమానికి లోగడ కేంద్రంగావున్న గుర్దాస్పూర్ జిల్లాను "ఖాదియాన్"గా నెలకొల్పడానికి ఇండియాతో ఒడంబడిక చేసుకొనడానికి వీరు ఎప్పుడూ సిద్ధంగా వుంటారని ఆరోపించాడు.

గడచిన నెల ఇక్కడ జరిగిన అంతర్జాతీయ ఇస్లాం విద్వద్గోష్ఠిలో పాల్గొన్న పాకిస్తాన్ ప్రతినిధి వర్గంలో ఖాదియానీ తెగకు చెందిన సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ను (ప్రపంచ న్యాయస్థానం జడ్జి) చేర్చనందుకు ఈ విద్వద్గోష్ఠి నిర్వాహకులు తీవ్ర పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చింది. జఫ్రుల్లా పాల్గొంటే తాము గోష్ఠికి రామని పలువురు అన్నందున ఆయన హాజరు కాలేదు.

## షియా - సున్నీ వివాదం

ఇది ఇలా వుండగా అప్పుడప్పుడు మొహరం పండుగలలో జరిగే బహుకాలపు షియా, సున్నీ తగాదా ఈ సంవత్సరం పెద్ద ఎత్తున తీవ్రరూపం దాల్చింది.

ఇటీవల షియాలు జరిపిన మహాసభలో తాము మైనారిటీలుగా పరిగణించబడి, ప్రత్యేక హక్కు లివ్వాలని కోరారు. ఈ ప్రతిపాదనను ముస్లింలీగ్ నాయకుడు రాజా ఘజన్ఫర్ ఆలీఖాన్ తీవ్రంగా ఖండిస్తూ, షియా, సున్నీ అనే భేదాలు రెచ్చగొట్టేవారు దేశానికి ఘోర శత్రువులన్నారు. ఈ రెండు తెగలు కలిసి ఒక జాతిగా ఏర్పడిందని, వీరిలో మైనారిటీ, మెజారిటీ ప్రశ్నేలేదని అన్నాడు.

# మిత్రరాజ్య సమితిలో శాశ్వత పాక్ ప్రతినిధి

## ప్రిన్స్ ఆలీఖాన్ నియామకానికి లాహోర్ పత్రిక విమర్శ

లాహోర్, ఫిబ్రవరి 7—ఆగాఖాన్ కుమారుడు ప్రిన్స్ ఆలీఖాన్ను మిత్రరాజ్యసమితిలో పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధిగా నియమించడానికి పాక్ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని "పాకిస్తాన్ టైమ్స్" నేడు తీవ్రంగా విమర్శిస్తూ సంపాదకీయం వ్రాసింది.

"ప్రభుత్వం తాజాగా చేసిన నిర్ణయంకంటె విడ్డూరమైనది మరొకటి వుంటుందని అనుకోలేము. ప్రిన్స్ ఆలీఖానుకు కేవలం గుర్రాల పట్ల మమత కాక తండ్రికి గల తక్కిన గుణాలు వున్నట్టయితే, ఆయన గుర్రపు శాలల విషయంలోనే కాక తండ్రిలోని ఇతర గుణాలను కూడా అలవరచుకొని వుంటే, ప్రభుత్వం చేసిన నిర్ణయం సహేతుకమని ప్రజలు అనుకునేవారు. ప్రిన్స్ ఆలీఖాన్ పాకిస్తాన్ పౌరుడు కూడా కాదు. ఈ దేశంలో ఆయనకు ఆస్తిపాస్తులు గాని, ప్రజలతో సన్నిహితత్వంగాని లేదు. కనుక ప్రజల భావాలు గాని, ఆశలు గాని ఆయనకు తెలీవు." అని "పాకిస్తాన్ టైమ్స్" వ్రాసింది.

## మిత్రరాజ్యసమితిలో ఆశ్చర్యం

మిత్రరాజ్యసమితిలో "పాకిస్తాన్ టైమ్స్" ప్రత్యేక విలేకరి కింద పేర్కొన్న విధంగా తెలుపుతున్నాడు:

"ప్రిన్స్ ఆలీఖాన్ను మిత్రరాజ్యసమితిలో పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధిగా నియమించడంపట్ల పాకిస్తాన్ మిత్రులుగావున్న మిత్రరాజ్యసమితి వర్గాలలో కలిగినభావం 'ఆశ్చర్యం' అని అనడం సబబు. ఈ ప్రపంచసంస్థలో పాకిస్తాన్ గౌరవ ప్రతిష్ఠలకు ఆఘాతం ఏర్పడింది. ప్రిన్స్ ఆలీఖాన్ గుణగణాలసంగతి ఎలావున్నా, ఆయన రాజనీతిజ్ఞత, రాజకీయ వైఖరి ఇంతవరకూ ఎవరికీ తెలియవు. పాకిస్తాన్ గౌరవ ప్రతిష్ఠలకు ఆఘాతకరంగా ఇలాటి ప్రయోగాలు చేయడం ఇక్కడి వారికి అర్థంకావడం లేదు."

# సిరియన్ కమ్యూనిస్టుపార్టీ

## అజ్ఞాతవాసం ప్రారంభించిందా?

బీరట్, ఫిబ్రవరి 9—సిరియా, లెబనాన్ల కమ్యూనిస్టు పార్టీలు అజ్ఞాతవాసంలోకి వెళ్లినవని డమాస్కస్ పత్రిక "అల్నాసా" నేడు ప్రకటించింది.

సిరియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి, ఆయన డిప్యూటీ ఖాలెద్ బాక్ దాషలు గత బుధవారం నాడు మాస్కో వెళ్లడానికి ఇదే కారణమని కూడా అది వివరించింది.

బాక్ దాష, ఆయన సహచరులు, ఆయన కుటుంబీకులు కలుసుకొని పార్టీ కాగితా లన్నింటినీ, సభ్యత్వపు జాబితాలను తగులబెట్టిన తర్వాతనే ఆయన మాస్కో వెళ్లినాడని కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

పార్టీ రద్దు చేయబడకుండాతప్పించుకొనడానికే ఆయన మాస్కో వెళ్లినాడని కూడా వివరించింది. ఈజిప్ట్ లో వలె యునైటెడ్ అరబ్ రిపబ్లిక్లో అఖిల రాజకీయ పక్షాల యూనియన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన వున్నదని, కమ్యూనిస్టు పార్టీ రద్దు చేయకుండా తప్పించుకొనడానికిగాను ఆయన మాస్కో వెళ్లినాడని ఈ పత్రిక విమర్శించింది.

# అమెరికాలో పదిలక్షలమంది రష్యా సానుభూతి పరులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 9—అమెరికాను రాజకీయంగా రష్యా దాస్యంలోనికిదించడానికి ప్రచారం చేసేందుకై పదిలక్షలకు పైగా అమెరికన్లు నియోగించబడినారని అమెరికాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిని గురించి దర్యాప్తు చేయడానికి ప్రతినిధుల సభచే నియమించబడిన కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం నుంచి, కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన దరఖాస్తులపై సంతకాలు పెట్టేవరకు వీరు వున్నారని, వారు చేస్తున్న పనులు అమెరికాకు ఎంతటి విద్రోహకరములో వారికి బాగా తెలిస్తే వారిలో చాలామంది దీనినుంచి తప్పుకోగలరని కూడా ఈ నివేదికలో కమిటీ పేర్కొన్నది.

# హైడ్రోజన్ పరమాణువుల చేర్పు

## జాపనీస్ శాస్త్రజ్ఞుల కృషి ఫలించిందట

ఒసాకా, ఫిబ్రవరి 8— థర్మోన్యూక్లియర్ ఫ్యూజన్ తాము చెయ్యగలిగినట్లు జాపనీస్ శాస్త్రజ్ఞుల బృందమొకటి నేడు ప్రకటించింది బ్రిటిష్ శాస్త్రజ్ఞులు క్రిందటి నెలలోనే ఇట్టి విజయాన్ని సాధించారు.

హైడ్రోజన్ బాంబు శక్తి అంతా థర్మోన్యూక్లియర్ ఫ్యూజన్ వల్లనే వస్తుంది. హైడ్రోజన్ పరమాణువులను కలపడమే థర్మోన్యూక్లియర్ ఫ్యూజన్.

ఒసాకా యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ యొషికి అంటా నాయకత్వాన గల బృందం పై విజయాన్ని సాధించింది.

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఫిబ్రవరి 15వ తేదిన న్యూఢిల్లీలో భారతీయ వన్య జీవజాల సంరక్షణ సంఘం తృతీయ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

# టునీసియాకు ఈజిప్ట్, సిరియాల సర్వ సహాయం

## ఫ్రాన్సు జరిపిన దాడికి అమెరికా విచారం

కైరో, ఫిబ్రవరి 9—

"ప్రస్తుత విషమ పరిస్థితిలో టునీసియాకు ఎట్టి సహాయం చెయ్యడానికైనా తాము సిద్ధంగా వున్నా"మని ఈజిప్షియన్ మంత్రివర్గం తెలియపరచినట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

ఈ ప్రకటన వెలువడిన పిమ్మట ప్రెసిడెన్సియల్ వ్యవహారాల మంత్రి వింగ్ కమాండర్ అలీ సబ్రీ గోష్ఠి జరుపుతూ, ఈ సందర్భంలో టునీసియా, ఈజిప్టుల మధ్య రాయబారాలు జరుగుతున్నట్లు వెల్లడించాడు.

"ఈజిప్టు టునీసియాను సంపూర్ణంగా బలపరుస్తున్నది. టునీసియాపై జరిగిన క్రూరమైన దాడిని ఈజిప్టు ఖండిస్తున్నది. టునీసియా కోరగల ఏ సహాయా న్నయినా సమకూర్చడానికి ఈజిప్షియన్ ప్రభుత్వం సర్వ సిద్ధంగా వున్నది" అని కూడా ఆయన అన్నాడు.

ఇందును గురించి తన విచారం తెలియజేయడానికై ఫ్రెంచి రాయబారి ఆదివారం సాయంత్రం తనను కలుసుకొనవలసిందిగా విదేశాంగ శాఖా మంత్రి కోరినట్లు కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

## హామర్ షెల్డ్ కు అరబ్ లీగ్ విజ్ఞప్తి

### వెంటనే జోక్యం కల్పించుకోవలసిందని

కైరో, ఫిబ్రవరి 9— టునీసియాపై ఫ్రెంచి దురాక్రమణను నిలిపివేయడానికి వెంటనే జోక్యం కలుగజేసుకోవలసిందని మిత్రరాజ్య సమితి సెక్రటరీ — జనరల్ శ్రీ హామర్ షెల్డ్ ను అరబ్ లీగ్ జనరల్ సెక్రటరీ శ్రీ అబ్దుల్ కలెక్ హస్సూనా నిన్న కేబుల్ ద్వారా అభ్యర్థించాడు.

టునీసియాతో శాంతికి ప్రమాదం వాటిల్లకుండా తగు కృషి జరుపవలసిందని లీగ్ లో సభ్యత్వం గల రాజ్యాలను తను కోరినట్లు అరబ్ లీగ్ ప్రతినిధి చెప్పాడు.

టునీసియాకు నైతిక, రాజకీయ సహాయం సంపాదించడం నిమిత్తం తాదాపు 20 మిత్రరాజ్యాలతో తాను రాయబారాలు జరుపుతున్నానని ఈజిప్టులోని టునీసియా రాయబారి శ్రీ ఎల్ తాయబ్ ఎల్ సహబాని ప్రకటించాడు.

## టునీసియాకు సిరియా సహాయం

### ప్రధాని హామీ

డమాస్కస్, ఫిబ్రవరి 10—సకియత్ సిది యూసఫ్ అనే టునీసియన్ గ్రామంపై ఫ్రెంచి విమానాలు దాడి చెయ్యడం క్రూర చర్య అని సిరియా ప్రధాని శ్రీ సబ్రి ఎల్ అస్సాలి నిన్న నిక్కడ ప్రకటించాడు.

పత్రికా ప్రతినిధులతో సిరియా ప్రధాని ముచ్చటిస్తూ, "టునీసియాపై ఫ్రెంచి దురాక్రమణ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ను కలోలపరుస్తున్నది. ప్రపంచానికి టునీసియా ఫిర్యాదు చేసినప్పుడు టునీసియాను సిరియా సంపూర్ణంగా బలపరచగలదు" అని అన్నాడు.

## "ఫ్రాన్సు, టునీసియాల మధ్య సంబంధాలు బాగుపడవు"

లండన్, ఫిబ్రవరి 9—ఫ్రాన్సు, టునీసియాల మధ్య తిరిగి సత్సంబంధాలు నెలకొనే అవకాశం కనిపించడం లేదని ఇక్కడి టునీసియన్ రాయబారి కార్యాలయం ప్రకటించింది.

అల్జీరియా సోదరుల పట్ల టునీసియా వైఖరిని మార్చడానికి ఫ్రెంచి ప్రభుత్వం ఎంతో వొత్తిడిచేసి, విఫలమై తురకు హింసకు, దురాక్రమణకు దిగినదని కూడా విమర్శించింది.

## అమెరికా విచారం

వాషింగ్టన్, ఫిబ్రవరి 9—తమ గ్రామంపై ఫ్రెంచి విమానాల దాడిపట్ల తాము తీవ్ర వైఖరిని అవలంబిస్తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖకు ఇక్కడి టునీసియన్ రాయబారి శ్రీ మొంగిస్లిమ్ తెలియజేశాడు.

టునీసియాపై అట్టి చర్య జరిగినందుకు అమెరికా ప్రభుత్వం విచారిస్తున్నట్లు అమెరికన్ అధికారులు ఇష్టాగోష్ఠిలో తెలియజేశారు.

### విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 9—గత శనివారంనాడు టునీసియా గ్రామంపై ఫ్రెంచి విమానం దాడి చేసినట్టు వచ్చిన వార్తలపట్ల అమెరికా విదేశాంగ శాఖ చాలా కలవరం చెందినట్లు నేడు ప్రకటించబడింది.

అమెరికాతో స్నేహంగా వున్న ఫ్రాన్స్, టునీసియాల మధ్య సంబంధాలలో ఎలాంటి పరిణామం సంభవించగలదో నని కూడా తను కలవరం చెందుతున్నట్టు అమెరికా విదేశాంగశాఖ చేసిన ప్రకటనలో వివరించబడింది.

## మొరాకో కలవరం

రాబట్, ఫిబ్రవరి 9—టునీసియా సరిహద్దు గ్రామాలపై ఫ్రెంచి విమానాల దాడి మొరాకన్ ప్రభుత్వాన్ని కలవర పరచినట్లు విదేశాంగ శాఖ గత రాత్రి ప్రకటించింది.

టునీసియాను ఎప్పటివలె బలపరచగలమని హామీ యిస్తూ మొరాకో తాత్కాలిక విదేశాంగ మంత్రి శ్రీ బెంజెమన్ టునీసియాకు టెలిగ్రాం పంపాడు.

# రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ అవార్డులు

## తూర్పు దేశాలకు 5 లక్షల డాలర్లకు పైగా

న్యూయార్క్, ఫిబ్రవరి 9— రాక్ ఫెల్లర్ సంస్థవారు ఇండియా, పాకిస్తాన్, బర్మా, లంక, హాంగ్ కాంగ్, ఇండొనీసియాలలోని వివిధ వ్యక్తులకు, సంస్థలకు 5 లక్షల డాలర్లకు పైగా అవార్డులు మంజూరు చేశారు.

వీటిలో పెద్ద మొత్తం—లక్ష డాలర్లు మైసూరులోని క్యాసనూరు అడవి ప్రాంతంలో పచ్చ జ్వరం అనే అంటువ్యాధివల్ల పెద్ద ఎత్తున కలుగుతున్న మరణాలను నిరోధించడంకోసం 50 వేల యూనిట్ల టీకా మందును కొనడానికి ఇవ్వబడింది.

విశ్వవిద్యాలయ ప్రమురణల పరిస్థితిని సర్వే చేయడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంగ్లీషు రీడరు శ్రీ వి. ముత్తుస్వామిగారికి 1,090 డాలర్లు మంజూరు చేయబడ్డాయి.

లూధియానాలోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీకి 6,235 డాలర్లు, బొంబాయిలోని ఇండియన్ కాన్సర్ రీసెర్చి కేంద్రంలో డాక్టర్ పద్మాకర వలేల్కు 2,850 డాలర్లు, బరోడా విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ ప్రెస్ మేనేజర్ శ్రీ ఆర్. జె. పటేల్కు 1,090 డాలర్లు, పాట్నా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ జగత్ నందన్ సహాయ్కు 1,098 డాలర్లు, న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సర్జికల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎరిక్ జోసెఫ్ టాజకోకు 1,000 డాలర్లు ఇవ్వబడ్డాయి.

# పండిట్ నెహ్రూతో శ్రీ సాదిక్ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— కాశ్మీర్ డెమొక్రాటిక్ జాతీయ మహాసభ చెయిర్మన్ శ్రీ జి. ఎం. సయ్యద్ నేడు భారత ప్రధాని నెహ్రూను కలుసుకొని, షేక్ అబ్దుల్లా విడుదల తర్వాత కాశ్మీర్లో ఏర్పడిన రాజకీయ పరిస్థితిని వివరించాడు.

## ఇండియా అధికారులతో గ్రాహం సలహాదార్ల చర్చ

మిత్రరాజ్యసమితి ప్రతినిధి కాశ్మీర్ ప్రతినిధి డాక్టర్ గ్రాహం సలహాదార్లు శ్రీ జె. ఎస్. ఎస్జర్స్, శ్రీ ఎల్మినోర్ జాన్సన్ నేడు మధ్యాహ్నం ఇండియా ప్రభుత్వం కామన్వెల్త్ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయితో చర్చలు జరిపారు.

డాక్టర్ గ్రాహం తన సలహాదార్లతో సహా నిన్నరాత్రి కరాచీ నుంచి న్యూఢిల్లీకి వచ్చాడు.

పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన కాందిశీక విద్యార్థులకు విద్యా సౌకర్యాలను కల్పించిన విద్యా సంస్థలకు 1957–58 వ సంవత్సరంలో 22 లక్షల 4 వేల రూపాయల మొత్తం గ్రాంటులుగా మంజూరుచేయబడినదని కేంద్ర పునరావాస కల్పన మంత్రిత్వశాఖ ఒక అధికార ప్రకటన చేసింది.






కుటుంబ మంతా వాడుకొనదగిన సబ్బు

మార్గో సబ్బును క్రమం తప్పకుండా వాడడంవల్ల చర్మం మృదువుగాను, సాఫీగాను కాంతులీనుతూ తేలుతుంది. మార్గో సబ్బు నురుగు బాగా వస్తుంది కనుక అది చర్మ రంధ్రాలలోనికి పోయి, బాగా పరిశుభ్రపరుస్తుంది. ఘాటుగా వుండని మోతాదైన వాసనతో కుటుంబం మొత్తానికి వాడుకొనదగిన సబ్బు. పిల్లలకు లేత చర్మానికి కూడా హాని చేకూర్చదు, వాతావరణం వేడిగా వున్నప్పుడుకూడా అది హాయి నివ్వగలదు.

మార్గో సబ్బు

పరిశుభ్రం చేయబడిన వేప నూనెతో తయారుచేయబడింది

కలకత్తా కెమికల్ కం. లి. కలకత్తా 29

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.



# అజీర్తి బాధితులకు విముక్తి

భోజనానంతరము బాధపెట్టు అనేకమైన కడుపు పుల్లత్రేపులు - గుండెమంట, వాయువు మరియు కష్టతరమైన అనుభవం - కడుపులోని అత్యధిక వాయువును హరింపజేయుటవల్ల సామాన్యంగా త్వరలోను సులభంగాను అంతరింపబడగలవు అని తరచుగా తలంపబడును.

## సేవించుట సులభము

'బిస్మాగ్' (Bismag) ఈ పనిని సురక్షితముగాను శీఘ్రముగాను జరుపును, మరియు భోజనానంతరము సేవించినయెడల నొప్పినుండి విముక్తిని కలిగించి స్థిరమైన నివారణ నొందింపును. 'బిస్మాగ్' (Bismag) శీఘ్రముగా అత్యధికవాయువును హరింపజేసి, కడుపులోని ఉప్పెడు జీర్ణకోశ పొరలను శమనపర్చి, మీ జీర్ణమును తిరిగి సక్రమమయిన స్థితికి తెచ్చును.

'బిస్మాగ్' (Bismag) అజీర్తినుండి శీఘ్ర విముక్తికి, మాత్రము లేక మాత్రలు.

రిజిస్టర్డు ఉపయోగకులు

బూట్స్ మెన్నర్స్ అండ్ కంపెనీ ప్రైవేట లిమిటెడ్.



ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

మద్రాసు—నాగపట్టణం / స్ట్రెయిట్స్



టి. ఎస్. ఎస్. "స్టేట్ ఆఫ్ మద్రాసు"

పై స్టీమరు ప్రయాణీకులతో మద్రాసు నుండి 3-3-1958 న నాగపట్టణం నుండి 4-3-1958 న బయలుదేరును.

ఇతర వివరములకు మమ్ము సంప్రదించండి.

ఏజంటు:

కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీ,

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1. | పండగ శాలై, నాగపటణం.

టెలిఫోన్ నెం. 4972/3. | టెలిఫోన్: నెం. 72.

Telegrams: "EASTSHIPCO" | Telegrams: "EASTSHIPCO"






ఎల్లప్పుడు ఆదర్శమైన టానిక్

సనటోజన్ నిరసమును, వ్యసనమును, నిద్రలేమిని, అలసటను, ఆకలిలేమిని, నరముల బలహీనతను, మానసికంగా కృంగుటను మరియు దౌర్బల్యమును పోగొట్టును. 25,000 డాక్టర్లచే పరీక్షించబడి సిఫారసు చేయబడినది.

క్రొత్త రుచి-క్రొత్త ప్యాకింగ్-ఇప్పుడు విటమినులు గలది

ఎల్లప్పుడు ఆదర్శమైన టానిక్

సనటోజన్

జర్మన్ రెమిడీస్ అండ్ ట్రేడింగ్ కం ప్రైవేట్ లిమిటెడ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

## ఆగ్నేయ రైల్వే

టెండరు తెరచు గడువు తేదీ పొడిగింపు

1-4-58 నాటికి 31-3-59 వరకు ఆగ్నేయ రైల్వే సిబ్బందికి మందుల ... [illegible] ... టెండరు తేదీ 11-2-58 నుంచి 17-2-58 తేదీకి పొడిగించబడింది.

జనరల్ మేనేజరు.



ఎప్పుడు

దేనితోను

ఫలితం కనబడవో



మేనర్స్ గ్రైప్ మిక్చర్ యిచ్చి



దానికి బదులు వచ్చే చిరునవ్వు చూడండి

మంచి రకాలలో శ్రేష్ఠమైన యీ చిహ్నం చూడండి.

ఇది మేనర్సు ఉత్పత్తి

Geoffrey Manners & Co. Private Ltd.
Bombay • Delhi • Calcutta • Madras


## నాణ్యమైన చేనేత వస్త్రాల ఉత్పత్తి

### వాణిజ్య మంత్రి పండిట్ పంత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—కేంద్ర వాణిజ్య మంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ నేడిక్కడ అఖిల భారత చేనేత బోర్డు సమావేశాన్ని ప్రారంభిస్తూ చేనేత వస్త్రాల ఉత్పత్తిని, నాణ్యాన్ని కూడా పెంచి విదేశాలకు ఎగుమతి చేయుటకు హెచ్చుగా కృషి చేయాలని చెప్పారు.

చేనేత పరిశ్రమ దేశంలో లక్షలాదికి పని చూపుతూ, విదేశాలనుంచి విశేషంగా ఆదాయాన్ని తెస్తూ జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ స్థానము వహిస్తున్నదని కూడా పండిట్ పంత్ అన్నారు. ఇండియా చేనేత వస్త్రాలకు విదేశ మార్కెట్టులలో హెచ్చు గిరాకీ కలదని, అందుకు అనువుగా మేలురకం వస్త్రాలను నాణ్యమైన వానిని అధికంగా ఉత్పత్తి చేయుటకు కృషి జరగాలని కూడా పండిట్ పంత్ విజ్ఞప్తి చేశారు.

గత మూడు నాలుగు సంవత్సరాలలోను అమెరికాకు ఇండియా చేనేత వస్త్రాలు ఎగుమతి పదిరెట్లు పెరిగిందని ఇంకా పెరుగగల అవకాశాలు కలవని కూడా భావిస్తున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో లక్ష్యించిన 22 కోట్ల గజాల చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేయడానికి పట్టుదలతో కృషి చేయడం మాత్రమే కాక, చేనేత పరిశ్రమ వ్యవస్థను, మార్కెటింగ్ విధానాలను కూడా మెరుగుపరుచుకోవాలన్నారు.

## దేశంలో ముడి ఇనుము సప్లయి

### ఈ సంవత్సరాంతానికి పుష్కలంగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—దేశంలో ముడి ఇనుము సప్లయి కొరత అనేది ఈ సంవత్సరాంతానికి పరిష్కారం కాగలదని తలంచబడుతున్నదని కేంద్ర పరిశ్రమల, వాణిజ్య శాఖలో ప్రత్యేక కార్యదర్శి శ్రీ యల్. కె. ఝా నేటి మధ్యాహ్నం దిగుమతుల సలహా సంఘ సమావేశంలో సూచించారు.

ఇండియా ఇనుము, ఉక్కు కంపెనీ ఉత్పత్తి హెచ్చింది. టాటా కంపెనీ ఉత్పత్తి జూన్‌నుంచి హెచ్చుతున్నది. ప్రభుత్వం స్థాపిస్తున్న కొత్త ఉక్కు ఫ్యాక్టరీలలో ఒకటి ఉత్పత్తి ఆరంభించనున్నది. ముడి ఇనుము ఉత్పత్తి పెరుగగల అవకాశాలు కనిపిస్తున్నప్పటికీ, ఉక్కు సప్లయి పరిస్థితి మరి కొంతకాలం క్లిష్టంగా వుండగలదని కూడా శ్రీ ఝా సూచించారు.

కొన్ని ఇంజనీరింగ్ కంపెనీలు తమ ఉత్పాదక శక్తిని వినియోగించుకోలేకుండా వున్నవని శ్రీ ఎస్. కె. తర్వార్ చేసిన ఫిర్యాదుకు శ్రీ ఝా సమాధానం చెబుతూ, వచ్చే ఏడాదినుంచి భారీ ఎలక్ట్రిక్ యంత్రాల పరిశ్రమ కోసం హెచ్చుగా ఉక్కు రాగలదని చెప్పారు.

### ఆరోపణల నిరాకరణ

విదేశాలనుంచి స్క్రాప్ (ఇనుప) దిగుమతి చేసే వినియోగదారులు మాత్రమే దిగుమతి చేసుకోవాలనే నిబంధన వున్నప్పటికీ, ఆ రకంగా ఉపయోగానికి కావలసినంత స్క్రాప్ (ఇనుప) మార్కెట్లో లభ్యమౌతున్నదని శ్రీ మహేశ్వర్ దయాల్ చేసిన ఆరోపణను పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిరాకరించారు. ఫార్వర్డ్ మార్కెట్‌నుంచి, అయిదు టన్నుల స్క్రాప్ కొని సూచించవచ్చు... [illegible] ... ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.

కొన్ని రకాల రేజరు బ్లేడుల దిగుమతికి లైసెన్సు ఇవ్వాలనే సూచనను పరిశ్రమల మంత్రి నిరాకరిస్తూ, [illegible] ఇండియా బ్లేడుల వినియోగానికి ప్రయత్నించాలని సలహా ఇచ్చారు. [illegible] (ప్ర. ఐ.)

### శ్రీ అశోక్ మెహతా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—ప్రజా సోషలిస్టు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడుగా శ్రీ అశోక్‌మెహతా నేడు జరిగిన పార్టీ సమావేశంలో ఎన్నుకొనబడినారు. ఆచార్య కృపలానీ పార్టీ నాయకుడు.

### ఆటోమొబైల్ అసోసియేషన్ శీఘ్రాభివృద్ధి

ఆటో మొబైల్ అసోసియేషన్ ఆఫ్ సదరన్ ఇండియా దక్షిణభారత దేశంలో (ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, కేరళ, పుదుచ్చేరి,) మోటారు బండ్లనుపయోగించేవారి సంరక్షణ సంస్థగా 1904 లో స్థాపించబడి ఇటీవలి సంవత్సరాలలో శీఘ్రంగా అభివృద్ధి పొందింది.

ఈ సంస్థకు 1948 లో 1,800 సభ్యులు ఉండిరి. 1957 అంతంలో ఈ సంఖ్య 10,800 కు పెరిగింది. సభ్యత్వపు సంఖ్య నేడు 11,000 ను దాటింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆటో మొబైల్ అసోసియేషన్స్‌కు ఇది దక్షిణ ప్రాంత సంస్థ. ఈ ప్రాంతంలోని అన్ని సిటీలలోను, టౌన్‌లలోను ఈ సంస్థ బ్రాంచీలను, ప్రతినిధులను కలిగి అనేక విధములైన సర్వీసులు చేస్తున్నది.

సభ్యత్వము అయిదు [illegible] మధ్య నిర్ణయించంగా [illegible]. ఇతర ప్రాంతాలకు వెళ్ళే సభ్యులకు ఉచితంగా సర్వీసు ఇవ్వబడుతుంది. కామన్వెల్తు దేశాలకు సంబంధించిన సభ్యులకు అరు నెలలవరకు ఉచిత సర్వీసు ఇచ్చేందుకు ఈ అసోసియేషన్ ఏర్పాటు చేసి వుంది. ఈ అసోసియేషన్ వసంత విస్తృతంగా సంబంధాలు కలిగి వుండటం చేత విదేశాలకు వెళ్ళే సభ్యులకు ఇతర దేశాలలో వున్న ఆటో మొబైల్ అసోసియేషన్ల వల్లను, క్లబ్బుల వల్లను మర్యాదాపూర్వకమైన సర్వీసు లభించగలదు.

# వ్యవసాయదారులకు పూర్తి ఋణ సహాయం

## సహకార సంఘాల ద్వారా జరిపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 9—వ్యవసాయదారులకు పూర్తి ఋణ సహాయాన్ని ఒకే సంస్థ ద్వారా (అంటే సహకార సంఘాల ద్వారానే) జరిపించే ప్రతిపాదన గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ కొత్త విధానం ప్రారంభంలో కొన్ని ఆరు సమాజాభ్యుదయ కేంద్రాలలో, లేదా, జాతీయ విస్తరణ కేంద్రాలలో అమలులోకి తీసుకొని రాబడగలదు.

వ్యవసాయదారులకు ఋణాలు మంజూరు చేయడానికి ప్రస్తుత విధానాన్ని అనుసరించడం వల్ల చాలా ఆలస్యం జరుగుతున్నదని విమర్శించబడింది.

ప్రభుత్వం, సహకార సంఘాలు ఏ అవసరాల నిమిత్తం అప్పులను మంజూరు చేస్తే అట్టి అవసరాలకే పూర్తిగా వినియోగించేటట్లు చూడాలని ప్రభుత్వం కోరుతున్నది.

వ్యవసాయదారులకు అప్పులను సులభ పద్ధతులను అనుసరించడం ద్వారా సకాలంలో మంజూరు చేసి, వాటిని సక్రమంగా వినియోగించేటట్లు చూడాలని వివిధ శాఖలకు ఆదేశించబడింది.

వ్యవసాయదారులు మొత్తం ఋణ సహాయంలో దాదాపు నూటికి 94 వంతుల వరకు ప్రయివేటు వ్యక్తుల నుంచి, వర్తక వ్యాపారుల నుంచి పొందుతున్నారు. సహకార సంఘాల ద్వారా నూటికి ఆరు వంతుల మేరకు మాత్రమే వ్యవసాయదారులకు ఋణసహాయం లభిస్తున్నది.

ఈ పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయదారులకు తక్కువ ఋణాలను, సహకార సంఘాలద్వారా హెచ్చుగా అప్పులను కావలసినంత మేరకు మంజూరు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం అవసరమని భావించబడుతున్నది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వ్యవసాయదారుల అవసరాల గురించి పూర్తిగా తెలుసుకోడం అవసరమని తెలియజేయబడింది. వ్యవసాయదారులకు పూర్తి ఋణ సహాయాన్ని ఒకే సంస్థ ద్వారా, అంటే సహకార సంఘాలద్వారా జరిపించడానికి పరిశీలించబడుతున్నది.

### చిన్నరకం నీటి వనరుల అభివృద్ధి

అధికాహారోత్పత్తి సాధించడానికి మైనర్ ఇరిగేషన్ వర్కుల అభివృద్ధి పరచే నిమిత్తం పోస్టు—ఇంటెన్సివ్ బ్లాకులకు సంబంధించిన బడ్జెట్టులో ఒక లక్ష రూపాయల మేరకు ఋణ సహాయంగా కేటాయించవలసినదని ఇండియా ప్రభుత్వం సమాజాభ్యుదయ మంత్రిత్వ శాఖ వారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.

పోస్టు—ఇంటెన్సివ్ బ్లాకులలో వ్యవసాయం, పశుపోషణ, ఇరిగేషన్, భూమి అభివృద్ధి అవసరాలకు ప్రత్యేకంగా సొమ్మును కేటాయించకపోవడం వల్ల వ్యవసాయోత్పత్తులకు హాని కలిగే తీవ్రమైన ప్రతిబంధకాలు కలుగుతున్నవని ప్రకటించబడింది. మేలిరకం విత్తనాలు, ఎరువులు, ఆధునిక వ్యవసాయ పరికరాలను అప్పుల పద్ధతిపై సప్లయి చేయడానికి బ్లాకు నిధుల వాడకం కూడా తెలియజేయబడింది.

అధికాహారోత్పత్తిని సాధించడానికి ఇరిగేషన్ అవసరాలకు భూములను సాగుకు లాయకీగా చేసే నిమిత్తం అప్పులను మంజూరు చేయడం అవసరమని సూచించబడింది. పోస్టు—ఇంటెన్సివ్ బ్లాకులలో మైనర్ ఇరిగేషన్ వర్కుల అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి రెవిన్యూ, పబ్లిక్ వర్కుల శాఖల నిధులు కూడా వాడవచ్చని ప్రకటించబడింది.

జాతీయవిస్తరణ కేంద్రాలలోను, సమాజాభ్యుదయ కేంద్రాలలోను ఇరిగేషన్ సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి ఋణ సహాయం చేసే నిమిత్తం కేటాయించబడిన నిధులు మొత్తం ఖర్చులో మూడింట ఒక వంతు ఖర్చును భరించడానికి స్థానిక ప్రజలు సంసిద్ధమైనప్పుడు ప్రభుత్వానికి చెందిన ఇరిగేషన్ వర్కులను పునరుద్ధరించడానికి వినియోగించబడుతున్నవని కూడా ప్రకటించబడింది. అయితే, పోస్టు—ఇంటెన్సివ్ బ్లాకులకు సంబంధించిన బడ్జెట్టులో ఋణ సహాయానికి తగు కేటాయింపులు జరపనందున ఇరిగేషన్ అవసరాలకు నిధులను వినియోగించడానికి అవకాశం లేదని తెలియజేయబడింది.

### అధికాహారోత్పత్తి పథకం

రాష్ట్రంలో హెచ్చుగా భూమిని సాగులోకి తీసుకొని రావడానికి వీలుగా ప్రయివేటు మైనర్ ఇరిగేషన్ వర్కులను ప్రారంభించడానికి వ్యవసాయదారులకు ప్రోత్సాహమివ్వడానికి అధికాహారోత్పత్తి పథకాన్ని అమలు జరిపే బ్లాకు ప్రాంతాలలో ప్రయివేటు మైనర్ ఇరిగేషన్ పథకాలను అమలు పరచడానికి మంజూరు చేయబడిన అప్పులలో నూటికి 25 వంతుల వరకు సబ్సిడీలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇరిగేషన్ పద్దు క్రింద కేటాయించబడిన నిధులను సక్రమంగా, పూర్తిగా వినియోగించబడేటట్లు చూడాలని బ్లాకు అధికారులకు సూచనలు చేయబడినవి.

### స్థానికపు ఎరువుల వినియోగం

స్థానికపు ఎరువుల ఉత్పత్తికి, వినియోగానికి సంబంధించిన బాధ్యతలను పంచాయతీలకు అప్పగించడానికి నిర్ణయించబడింది.

డెవలప్‌మెంటు బ్లాకులలో పచ్చి ఎరువులను వినియోగించే భూమి విస్తీర్ణాన్ని క్రమంగా హెచ్చించడానికి కార్యక్రమాన్ని నిర్ణయించడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఎకరానికి దాదాపు 4,000 రాతుల పచ్చి ఎరువులను వినియోగించేటట్లు చూడడం ఈ కార్యక్రమ లక్ష్యం.

పచ్చి ఎరువు విత్తనాల ఉత్పత్తి కూడా బ్లాకు ప్రాంతాలలోనే జరపడానికి కార్యక్రమాన్ని నిర్ణయించాలని సూచించబడింది.

### వ్యవసాయ పరిశోధన కేంద్రాలు

రాష్ట్రంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రాలకు చెందిన ప్రాంతాలను హెచ్చించడానికి నిశ్చయించబడింది. విత్తనాల ఉత్పత్తిని హెచ్చించడానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది.

మేలిరకం విత్తనాల ఉత్పత్తిలో రెండవ దశకు చెందిన కార్యక్రమాలు ప్రస్తుతం అమలుజరుపబడుతున్నవి.

రాష్ట్రం నలుమూలల గల ప్రాంతాలలో రైతులకు మేలిరకం విత్తనాలను సప్లయి చేయడానికి ప్రభుత్వం తగు చర్యలను తీసుకుంటున్నది.

### పైరుల రక్షణ

పైరుల రక్షణ కార్యక్రమాన్ని పంచాయతీలకు, లేదా సహకార సంఘాలకు అప్పగించాలని చేయబడిన సూచన గురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ సూచన ముస్సోరిలో జరిగిన డెవలప్‌మెంటు కమీషనర్ల ఆరవ సమావేశంలో చేయబడింది.

గ్రామ సేవకులకు అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లకు సాంకేతిక సహాయం చేస్తే వారు పైరుల రక్షణ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించగలరని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

### జపాను పద్ధతి వరిసాగు

1960—61 వ సంవత్సరం నాటికి రాష్ట్రంలో జపాను పద్ధతి వరిసాగు క్రిందకు 13 లక్షల ఎకరాల భూమిని తీసుకొని రావడానికి అనుసరించవలసిన విధానాల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ లక్ష్యాన్ని సాధించినప్పుడు జపాను పద్ధతి వరి సాగు క్రింద గల ప్రాంతం ప్రథమ ప్రణాళిక పూర్తి అయినప్పుడు వున్న ప్రాంతం కంటె రెట్టింపు కాగలదని ప్రకటించబడింది.

తెలంగాణా ప్రాంతంలో 1960—61 వ సంవత్సరం నాటికి 9.79 లక్షల ఎకరాల భూమిని జపాను పద్ధతి వరిసాగు క్రిందకు తీసుకొని రావడానికి కార్యక్రమం నిర్ణయించబడింది.

ఈ కార్యక్రమం ప్రకారం బ్లాకు ప్రాంతాలలో హెచ్చుగా భూమిని జపాను పద్ధతి వరిసాగు క్రిందకు తీసుకొని రావడానికి కృషి జరపబడగలదు.

## లఘు పరిశ్రమల అభివృద్ధికి ఫోర్డు ఫౌండేషన్ సహాయం

### 20 లక్షల డాలర్లకు పైగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—చిన్న తరహా గ్రామ పరిశ్రమల అభివృద్ధికిగాను అమెరికా ఫోర్డు ఫౌండేషను సంస్థ భారత ప్రభుత్వానికి 21,63,000 డాలర్ల మొత్తాన్ని గ్రాంటుగా ఇచ్చింది.

దేశ వ్యాప్తంగా లఘు పారిశ్రామిక సహాయ సంస్థలను నెలకొల్పడానికి, పారిశ్రామిక విస్తరణ కేంద్రాలను స్థాపించడానికి యీ మొత్తంలో చాలాభాగం వినియోగించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది.

లఘు పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమ ఫలితాల సమీక్ష కూడా యీ సొమ్ముతో ఏర్పాటు చేయబడుతుంది.

దేశ వ్యాప్తంగా లఘు పరిశ్రమలను నెలకొల్పడం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఒక భాగం.

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలో ఇదివరకే నెలకొల్పబడిన ప్రాంతీయ లఘు పారిశ్రామిక సహాయ సంస్థలకూ, దేశంలో వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న పారిశ్రామిక సహాయ సంస్థలకూ, పారిశ్రామిక విస్తరణ శిక్షణ కేంద్రాలకు యీ కార్యక్రమం క్రింద 12,80,000 డాలర్ల విలువైన యంత్రాలూ, ఇతర సాధన సామగ్రులూ సరఫరా చేయబడుతాయి.

ఈ కార్యక్రమాలు ఎంతవరకు సత్ఫలితాలనిస్తున్నదీ తెలుసుకునేందుకుగాను ఒక సమీక్షక వ్యవస్థను నెలకొల్పుతారు. ఈ వ్యవస్థకు 90 వేల డాలర్లు కేటాయించబడింది.

చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పడంలో సంప్రదించి, సహాయంచేసే విదేశ సాంకేతిక నిపుణుల ఖర్చులకుగాను యీ గ్రాంటులో 7,67,000 డాలర్లు ప్రత్యేకించబడింది.

## ఢిల్లీకి నేడు ఆఫ్ఘన్ రాజు రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—ఆఫ్ఘనిస్థాన్ రాజు జహీర్‌షా ఈనెల 11 వ తేదీన ఢిల్లీకి వస్తారు. ఆయన భారతదేశంలో 15 రోజులపాటు పర్యటన జరుపుతారు.

ఆఫ్ఘన్ రాజుకు విమానాశ్రయంలో ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ, మంత్రులు, రాయబారులు స్వాగత మిస్తారు. ఆయన గౌరవార్థం ఫిరంగులు ప్రేల్చబడుతాయి.

ఆయన ఢిల్లీలో వుండగా నాలుగు రోజుల లోను రాజ్‌ఘాట్, నేషనల్ ఫిజికల్ లేబరేటరీ, అగ్రికల్చరల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, హజరత్ ఖ్వాజా నిజాముద్దీన్ ఔలియాదర్గాను చూస్తారు.

ఆయన భాక్రా—నాంగల్, భరత్ పూర్, అలీఘర్, ఆగ్రా, డోల్‌పూర్, బెంగళూర్, పూనా, బొంబాయి, సహరాన్‌పూర్, డెహరాడూన్‌లను చూస్తారు.

అలీఘర్ విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ బిరుదు నిస్తుంది.

కేరళ రాష్ట్రంలో [illegible] వరి [illegible] పరిశోధన [illegible] భారత వ్యవసాయ పరిశోధన సంస్థ మూడేళ్ళ పథకాన్ని మంజూరుచేసింది.

## భారత సమైక్యానికి సంస్కృతం పునాది

### ఎగ్మూర్ వేదసభలో గవర్నర్ బూర్గుల ప్రసంగం

మద్రాసు, ఫిబ్రవరి 9—కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారు నిన్న సాయంకాలం మ్యూజియం థియేటరులో ఎగ్మూర్ శ్రీ వేదసభ షష్ఠ్యబ్ది వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం జరుపుతూ, ఉత్తర భారతంలో దక్షిణాది భాషలలో ఒకదానిని నిర్బంధ పఠనీయంగా చేయాలని, అలాగే హిందీని కూడ దక్షిణాదిని నిర్బంధ పఠనీయంగా చేయాలని, అప్పుడు దేశంలో భాషా సమస్య పరిష్కరించబడుతుందని అన్నారు.

మనకు అనాదిగా సంక్రమించిన విజ్ఞాన భండారాలను గాలిస్తే, ఘటిల్లే అతి క్లిష్ట సమస్యలకు కూడా పరిష్కార మార్గం లభించ గలదని ఆయన అన్నారు.

తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ సాహిత్యాలు ఉత్తర భారత భాషలలోకి అనువదింపబడాలి, దానివల్ల దక్షిణాది భాషల అధ్యయనానికి ఉత్తరాది వారిలో ఆసక్తి కలుగగలదని అన్నారు. అప్పుడు హిందీ బలవంతంగా రుద్దబడుతున్నదనే ఆరోపణ దక్షిణాదిని లేకపోతుందని అన్నారు. ఆయన యింకా ఇలా అన్నారు:

"అన్ని సాహిత్యాలు—దేశంలోని ఏ భాషకు సంబంధించినవైనా దేవనాగరి లిపిలో ముద్రించాలి. ఈ విధంగా భారత ప్రభుత్వం అధికార భాషను అందరూ తెలుసుకోవడానికి సులువు ఏర్పడుతుంది.

### దేశ సమైక్యం

"నేడు దేశసమైక్య రక్షణకు అందరు ఆదుర్దా పడుతున్నారు. దీనికి ఆదర్శ వేదంలోని భూసూక్తం చాల సహాయకారి కాగలదు. ఆ సూక్తంలో మన భూమి, వివిధ భాషలు, వివిధ ధర్మాలు, వివిధ ఆచార వ్యవహారాలు అనుసరిస్తున్న ఈ సంతానాన్ని సమానంగా పోషించి పోషించే కామదేనువుగా వర్ణించబడింది. వావాత్వంలో ఏకత్వానికి మన ఋషులు ఆ విధంగా భావించారు. అది మన సమస్యల పరిష్కారానికి కీలకం కాగలదు. మన సంస్కృతిలో ఇదివరకే ప్రధానమైన సమైక్యం వుంది. దీనిని మనం సంస్కృతం ద్వారా దృఢతరం చేసుకోవచ్చు. ఎందుకంటే సంస్కృతం మన సంస్కృతికి మూలాధారం. స్వాతంత్ర్య సంపాదన తర్వాత సంస్కృత భాషాభివృద్ధికి విశేషావకాశాలేర్పడ్డాయి. సంస్కృతాభివృద్ధికి అనధికార సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఇటీవలనే కురుక్షేత్ర విశ్వవిద్యాలయం నెలకొల్పబడింది. సంస్కృత కమీషన్ నియమించబడింది."

### వేదాల ప్రాధాన్యం

వేదాల ప్రాధాన్యాన్ని, వేద ఋషులు లోకాన్ని తరింప జేసుకున్న జ్ఞానజ్యోతిని ఉజ్వలంగా చేయవలసిన అవసరాన్ని ఆయన పేర్కొంటూ, మన సంస్కృతికి మూలాధారం వేదాలన్నారు.

వేద విద్యా పరిరక్షణావశ్యకతను ఆయన వొక్కి చెబుతూ, వేదం అవారి అని, అపారు షేయమని నమ్మనివారు కూడా వేదాలు మనజాతికి లభించిన అతి ప్రాచీన ఆధ్యాత్మిక సాహిత్యమని అంగీకరిస్తున్నారని అన్నారు. వేదాధ్యయనం చిన్నతనం నుంచే ప్రారంభించడం మేలని, దీనివల్ల పుత్రపౌత్రాదుల మత సామరస్యానికి పునాదులు పడగలవని అన్నారు.

వేద సభ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసిస్తూ, ఈ సభ నగరంలోని వివిధ ప్రాంతాలలో శాఖలను నెలకొల్పవచ్చునని సలహాయిచ్చారు.

ప్రారంభంలో వేదసభ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. రామస్వామిశాస్త్రిగారు గవర్నరుకు, ఇతరులకు స్వాగతం చెబుతూ, వేద, సంస్కృత వ్యాప్తికి పాటుపడే కేంద్రాన్ని సమర్థించాలని కోరారు.

శ్రీ ఎన్. విశ్వనాథన్ (ఉపాధ్యక్షుడు) స్వాగత పత్రం అందజేశారు. శ్రీ టి. టి. బాలకృష్ణన్ వందన వాక్యాలు చదివి వినిపించారు.

## కుమారి శకుంతలాదేవి విదేశయాత్ర

### సుప్రసిద్ధ గణిత శాస్త్రజ్ఞురాలు

బెంగుళూరు, ఫిబ్రవరి 8—కొంతకాలం క్రితం తన విచిత్ర గణితశాస్త్ర పాండిత్యంతో ప్రపంచాన్ని ఆశ్చర్యచకితం చేసిన కుమారి శకుంతలాదేవి జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటన నిమిత్తం వచ్చే వారం బయలుదేరుతున్నది.

పొట్టిగా, లావుగా వున్న ఈమె వయస్సు 27 సంవత్సరాలు. గణితశాస్త్రజ్ఞుల ఎన్నో గంటలు లెక్కకట్టి తేల్చవలసిన లెక్కలను ఒక్క నిముషాన్ని పాటులోగా పరిష్కరించడంలో ఈమెకు గల అసదృశ శక్తి ఏమిటో అనే చిక్కుప్రశ్న లేపింది.

తన శక్తిని కేవలం ఇతరులకు ఆశ్చర్యం కలిగించడం కోసమే కాక భారతదేశ సంక్షేమానికి వినియోగించదలచానని ఆమె అన్నది.

రాబోయే ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికలలో పోటీకిపోయే అభ్యర్థులు ఎంచుకునే నిమిత్తం కార్పొరేషన్ కమీషనర్ 25 గుర్తులను ప్రకటించారు.

## రేడియో

(ఫిబ్రవరి 12, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 ఉదయం; 6-35 ప్రాతస్మరణీయులు; 6-40 (న్యూ. లి.); 7-0 (త. వా); 7-15 వాద్య వజాగుబ్బ (గా); 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); 8-30 సంచనాన్య పఠనం: మేఘసందేశం (కాళిదాస); 8-45 విశ్వవిద్యాలయ చర్చవేది (హైదరాబాద్ నుండి రిలే); మధ్యాహ్నం 12-30 ఎస్. వి. రమణమూర్తి పి. ఐ. ఆర్ వాద్యబృందం వహాయాన; 1-0 (న్యూ. లి); 1-30 (లి); 1-40 (హిం. త. వా); 2-0 వినయ విద్యాలయాల (గ్రా); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వినయ విద్యాలయాల (గ్రా); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు—ఇంగ్లీషుపాఠం, చరిత్రలో ప్రఖ్యాతి కాంచిన రాజులు: సుల్తానా రజియా—ప్రసంగం; పాఠశాల విద్యార్థి సాయంత్రం: 4-0 (ఆం. ఢి) (ఢిల్లీనుండి రిలే); 5-50 (లి); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—రేడియోగ్రామ విశేష కార్యక్రమం, విద్యావాణి: త్రిపురనేని గోపీచంద్, గ్రామీణ కార్యక్రమాల నిర్వాహకులు, హైదరాబాద్ ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (త. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-రాజశేఖర చరిత్ర (నాల్గవ భాగం)—కీ. శే. కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి రేడియో అనువాదం "అమృత కేంద్ర"; 7-30 సాహిత్యంలో మధుర మూర్తులు, రామలింగని హాస్యచతురత—ప్రసంగం (మద్రాసునుండి రిలే); 7-40 (లి); 8-0 టీకాల నాటక ఉర్వీ మాత్రలు: రేవతీపరిణయం; 8-30 ఢిల్లీనుండి రిలే; 8-50 (లి); 9-0 (ఆం. వా); 9-15 ద్వారం వెంకటస్వామినాయుడు (వ), ద్వారం మంగతాయారు (వ), డి. రామమోహనరావు (మృ): 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ: 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 నాగర్‌కోయిల్ కె. స్వామినాథ్ (వే: (తిరుచ్చినుండి రిలే): 8-45 విశ్వవిద్యాలయ చర్చవేది (హైదరాబాద్‌నుండి రిలే); మధ్యాహ్నం: 1-30 (లి); 1-40 (హిం. వా); 1-0 (లి); 2-40 గోటువాద్యం: వినయ విద్యాలయాలకు; సాయంత్రం: 4-0 (ఆం. ఢి) (ఢిల్లీనుండి రిలే); 5-30 (న్యూ. లి); 6-15 టి. జ్ఞానశేఖర్ (గా), బిట్నూర్ గోపాలకృష్ణన్ (వ), తంజావూర్ ఆర్. నారాయణస్వామిశర్మ (మృ); 7-30 సాహిత్యంలో మధుర మూర్తులు: రామలింగని హాస్య చతురత (ప్రసంగం); తిరువాయిర్కులం కోదండరామయ్య; 7-40 కె. పి. అరుణాచలం (తిరుచ్చినుండి రిలే); 9-0 (న్యూ. లి); 9-15 ద్వారం వెంకటస్వామినాయుడు (వ) (విజయవాడనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ: 7-0 (త. వా); 7-15 (న్యూ. లి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (లి); 1-30 (ఆం. వా); 1-40 (లి); 1-50 (త. వా); 2-0 (లి); 2-10 ఉన్నత పాఠశాలలు; 2-40 వినయ విద్యాలయాల (గ్రా) (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 సాక్సాఫోన్ సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం; నాగస్వరం; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (త. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా); 10-45 ప్రసార సమాప్తి.

(మిగతా 6 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ: 6-50 (లి); 7-0 (త. వా); 7-15 నాళం వనజాగుప్త (విజయవాడనుండి రిలే): 8-0 (ఆం. హిం. వా); 8-30 శంకర్ (వి); 8-45 విశ్వవిద్యాలయ చర్చవేది, మధ్యాహ్నం: 12-30 (లి); 1-30 లి); 1-50 (త. వా); 2-0 (లి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు—వృత్తులు, ఉద్యోగాలు: శబ్దగ్రహణ నిపుణుడు ప్రసంగం హిందీపాఠం; 2-40 (లి); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు: సాయంత్రం 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు 6-0 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ-విజయవాడ రిలే; 7-0 (ఆం. వా); 7-15 గ్రామసీమ-విజయవాడ రిలే; 7-40 స్త్రీల 'విర దారరి'; 7-45 శే శే దాన్‌మేఖసిక్ (ఉ); 7-50 (లి); 8-50 చేనేత వస్త్రాలు—ప్రసంగం: (ఉ) 9-0 (ఆం. ఉ. వా); 9-30 ద్వారం వెంకటస్వామినాయుడు (వ) (విజయవాడనుండి రిలే); 11-30 ప్రసార సమాప్తి.


ధరలు బాగా తగ్గింపబడినవి




ది బ్రిటిష్ మెషినరీ సప్లైస్ కంపెనీ,

ఢిల్లీ మద్రాసు బొంబాయి



వసంతోదయంలో ఉల్లాసం
మీకు నేడు, ప్రతిరోజు కూడా!

కాష్మీర బొకే టాల్కమ్ పౌడర్ మహోల్లాసాన్ని కలిగిస్తుంది! అతి మనోహరమైన దీని వెంటనుండే వల్లుకుంటే ఉదయపు ఉల్లాసం కలుగుతుంది... మరులుగొలిపే సువాసన, చల్లదనం గంటల తరబడి వుంటుంది. చెమటను పీల్చివేస్తుంది... చర్మం పొట్టురేగకుండా, పెట్లకుండా కాపాడుతుంది. మీ అందాన్ని అనుమదింపజేసి, ఆకర్షణశక్తి పెంచుతరం చేస్తుంది.




కాష్మీర్ బొకే టాల్కమ్ పౌడర్

పురుషులు ప్రేమించే పరిమళం

కాల్గేట్—పామాలివ్ వారి వస్తువు

1806 మంది శ్రేష్ఠతకు కాల్గేట్ ప్రశస్తిగాంచినది



స్టాక్ కారు
మన్నికగా పనిచేసే సటక రికార్డులు




ఈ టైరు అతి సురక్షితమైన మోటారు నడకకు తగినట్టిదని ధృవపర్చినవి

అమెరికాయందలి స్టాక్ కారు మన్నికగా పనిచేసే అత్యుత్తమమైన రికార్డు—గంటకు 108 మైళ్ళ సగటు వేగముతో 50,000 మైళ్ళు — ఫైర్‌స్టోన్ టైర్లనుపయోగించి ఒక్క టైరు కూడా ప్రేలకుండా జరుపబడినది. ఆ టైర్లను అంత మన్నికగా పనిచేయునట్లు నిర్మించినట్టి నిర్మాణ నైపుణ్యము, శ్రమతోనే నిర్మించబడినట్టి ఫైర్‌స్టోన్ టైర్లు మీ కారుకు అత్యధిక భద్రతను, మన్నికను సమకూర్చును.




Firestone

ఫైర్‌స్టోన్ న్యూ డి-లక్స్ ఛాంపియన్-ట్యూబ్ రహితము లేక ట్యూబ్ సహితము.
కావున నడుపువారికి మనశ్శాంతి కలుగునట్లుగా నిర్మించబడినట్టి టైరు.

## "దేశసేవకు మీ శక్తి వినియోగించండి"

### విద్యార్థులకు ముఖ్యమంత్రి సలహా

అనంతపురం, ఫిబ్రవరి 7—ప్రాంతీయ అంతర్ జిల్లా పాఠశాలల ఆటల పోటీల ఏడవ వార్షికోత్సవ సభకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహిస్తూ విద్యార్థుల అవసరాలన్నింటిని ప్రభుత్వం తీర్చలేకపోతున్నందుకు వివారం ప్రకటించారు.

సభ ధర్మవరంలో నిన్న సాయంకాలం జరిగింది. ఆటల పోటీల ఫైనల్స్ నిన్న సాయంకాలం జరిగినవి. శ్రీ సంజీవరెడ్డిగారు తన ప్రసంగంలో ఇలా చెప్పారు :—

"విద్యా సంస్థల అవసరాలు నానాటికి పెరిగిపోతున్నవి. ఇటీవల ప్రభుత్వ ఆదాయం 43 కోట్ల నుంచి 60 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇంకా పన్నులు వేద్దామంటే కొంతకాలం వరకు ప్రజలు భరించలేరు.

"పెట్టుబడి ఖర్చులు భరించడానికి ప్రజలు సిద్ధపడే పక్షంలో ప్రభుత్వం ఈ రాష్ట్రంలో కొన్ని స్కూళ్ళు, కాలేజీలు, పాలిటెక్నిక్ సంస్థలు స్థాపించడానికి ప్రభుత్వం ఉత్సాహపడుతూనే వుంది.

"ప్రజలు సహాయం చేసి, తోడ్పడకపోతే ప్రభుత్వం ధన సహాయం ఎంత చేసినా సంస్థలు సంతృప్తికరంగా పని చెయ్యజాలవు. ఆరోగ్యాభివృద్ధికి, విద్యార్థులకు సరసత అలవరచడానికి ప్రభుత్వం సకల సౌకర్యాలు కలుగజేసింది. విద్యార్థులలో సంఘీభావం, ఉదారమైన జీవిత దృక్పథం పెంపొందింప జెయ్యాలి. మన ప్రాచీన ఔన్నత్యం తెలుసుకొని ఉత్తేజం పొందుతూ విద్యార్థులు భవిష్యత్తుకు కృషి చెయ్యాలి. విద్యార్థులు సాంకేతిక నిపుణులుగా తర్ఫీతు పొందుతూ దేశం అవసరాలు తీర్చాలి."

శ్రీ సంజీవరెడ్డిగారు ఆటగాండ్రను అభినందించారు.

స్కూలు స్పోర్ట్సు కమిటీ అధ్యక్షుడు శ్రీ నాగేశ్వరరావుగారు అతిథులకు స్వాగతం చెప్పారు.

## మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 8—ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు ఫిబ్రవరి 13 వ తేదీన ఇక్కడి నుంచి బయలుదేరివెళ్లి, సూర్యాపేట సందర్శించి తిరిగి ఆ రోజు రాత్రికి హైదరాబాద్ వస్తారు.

## "ఆంధ్రలో ధాన్యం ధరలు హెచ్చించే అవకాశంలేదు"

### జాయింట్ డైరెక్టర్ ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 8—ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ జాయింటు డైరెక్టర్ ఇలా ప్రకటిస్తున్నారు:—

"ధాన్యానికి, బియ్యానికి 1957 డిసెంబర్ 30 వ తేదీన చట్టబద్ధంగా నిర్ణయింపబడిన గరిష్ఠపు కంట్రోల్ ధరలను హెచ్చించే విషయమై ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని వ్యవసాయదారులు,వర్తకులు అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది. అయితే, ఇట్టి అభిప్రాయానికి ఏమాత్రం తావులేదు. ఇప్పటి కంట్రోల్ ధరలను హెచ్చించవలసిన అవసరం ఏమాత్రం లేదని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది. ధరలు హెచ్చింపబడగలవనే అభిప్రాయం వున్నందున ఆహార ధాన్యాలు విల్వ చేయబడుతున్నవి. అందుచేతధాన్యం ధరలను హెచ్చించే సమస్య కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో లేదని ఈ ప్రకటన ద్వారా తెలియ పరుస్తున్నాము."

## గంగవరం హరిజనవాడలో అగ్నిప్రమాదం

కమలాపురం, ఫిబ్రవరి 5— కమలాపురానికి రెండున్నర మైళ్ల దూరంలో వున్న గంగివరం గ్రామం హరిజనవాడలో నిన్న సాయంత్రం ప్రమాదవశాత్తు నిప్పంటుకొనగా, 27 పూరి ఇళ్లు, ఆరువాముల పశువుల మేత, నాలుగుపుట్ల ధాన్యం, 175 రూపాయల రొఖ్ఖం దగ్ధమైపోయింది.

సుమారు అయిదువేల రూపాయలు పైబడి నష్టం జరిగింది. ఈ వార్త తెలిసిన వెంటనే స్థానిక రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణయ్యగారు అన్ని నష్టాల అంచనాలు దర్యాప్తు చేసుకొని సాధ్యమైనంత సహాయం చేయుటకు ప్రభుత్వం వారికి తెలియజేస్తానని హరిజనులను ఓదార్చారు.

రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అంచనాల ప్రకారం నష్టం వివరాలివి. 27 పూరిళ్లు విలువ రు. 2,500 లు, ఆరు వాముల పశువుల మేత రు 1,425 లు, నగదు రు 175 లు, వడ్లు రు 800 లు, నాలుగు పుట్లు. మొత్తం నష్టము వాటిల్లినది. రు 4,900 లు.

# ఆంధ్రలో నీరు, విద్యుచ్ఛక్తి సరఫరాకు 76 కోట్లు

## రెండవ ప్రణాళికలో జరుగదగు కృషికి కేంద్రం మంజూరు చేసిందని శ్రీ జైసుఖ్‌లాల్ ప్రకటన

### 10-15 సంవత్సరాలలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కాగలవని గండికోట-సిద్ధేశ్వరం ప్రాజెక్టు మహాసభలో వివరణ

కడప, ఫిబ్రవరి 6—"భారత దేశమంతా ఒక్కటే. ప్రజలు, నాయకులు విశాల హృదయంతో ఈ ప్రదేశం, ఆ ప్రదేశం అనే భేద భావాలు లేక, ద్వేషాలకు చోటివ్వక, భారత దేశంలో అన్ని ప్రదేశాలు, ప్రాంతాలు సర్వతో ముఖాభివృద్ధి గాంచడానికి సమైక్యంతో పాటుపడాలి. దేశంలో ఏ ప్రాంతం అభివృద్ధి గాంచినా దాని సహాయంతో తక్కిన ప్రాంతాలు కూడా అభివృద్ధి గాంచగలవు. కేంద్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంపట్ల నిర్లక్ష్యం వహించడం లేదు. అన్ని ప్రాంతాలను కేంద్రం సమానదృష్టితోనే గమనిస్తుంది. దేశ ప్రజల సర్వతోముఖాభి వృద్ధియే కేంద్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యం" అని – కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జై శుసుఖ్‌లాల్ నిన్న సాయంకాలం కడప పట్టణంలో ఏర్పాటు చెయ్యబడిన గండికోట సిద్ధేశ్వరం ప్రాజెక్టుల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ వచించారు.

సభకు ఆంధ్ర ప్రదేశ్ ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు అధ్యక్షత వహించారు. వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ప్రత్యేక ఆహ్వానంపై మహాసభలో పాల్గొన్నారు.

మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పి. బసిరెడ్డిగారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులకు, ప్రత్యేక ఆహ్వానంపైన సభలో పాల్గొన్న యితర పెద్దలకు, సభికులకు ఆహ్వానం చెబుతూ, ధాతనారు సంవత్సరం నుంచి—అనగా సుమారు 60 సంవత్సరాలకు పైగా ఆందోళన జరుపుతూ వచ్చిన సిద్ధేశ్వరం గండికోట ప్రాజెక్టును వెనుకకు నెట్టి, నిరంతరం క్షామ బాధలకు గురి అవుతున్న రాయలసీమ ప్రాంతపు మాటే వరచిపోయి, నిన్న మొన్న ఆరంభించిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్న దన్నారు.

కర్నూలు, కడప జిల్లాలకు ఒక్క కడప కర్నూలు కెనాల్ తప్ప చెప్పుకో తగిన పెద్ద నీటి వసరులు లేవని, గండికోట సిద్ధేశ్వరం ప్రాజెక్టులు నిర్మింప బడితే తద్వారా మరొక నాలుగు లక్షల యకరాల భూమి అదనంగా నీటి వసతిలో సాగు అయ్యే అవకాశం వున్నదని, రాయలసీమ జిల్లాల, క్షామ నివారణకు సహాయ పడక పోవడం సబబుగా లేదన్నారు.

కొంతకాలం క్రిందట ఆంధ్రదేశంలో చెలరేగిన రాజకీయ వాతావరణ కల్లోలంలో అకస్మాత్తుగా ఒక తుపాను చెలరేగి, రాజకీయ వాదులు చాలామంది నాగార్జున సాగర్ ప్రాజెక్టును నిర్మించే విషయం బలపరుచుటచే గండికోట సిద్ధేశ్వరం ప్రాజెక్టులు రూపనామ క్రియలు లేక తుంగభద్ర ఎగువ కాల్వనిర్మాణం కూడా వెనుకకు నెట్టబడినదని, కార్యశూరుడు అయిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి పట్టుదల వల్ల తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణం కొంతవరకు మాత్రం రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్పించ బడిందని తెలిపారు. నందికొండ ప్రాజెక్టు నిర్మాణ సందర్భంగా తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాధాన్యం తగ్గించినందుకు శ్రీ బసిరెడ్డిగారు అసంతృప్తి ప్రకటించారు.

ఇటువంటి సందర్భాలలో కడప, కర్నూలు జిల్లాలు నిరంతర క్షామ బాధనుంచి బయటపడుటకు సిద్ధేశ్వరం, గండికోట ప్రాజెక్టులు మినహా ఇతర మార్గం లేనందున ఎటు తిరిగి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి, బతిమాలి సాధించి తీరాలనే పట్టుదలతో ఈమహాసభ ఏర్పాటుచెయ్యబడిందని, ఈ మహాసభకు కేంద్రప్రభుత్వ ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జై సుఖ్‌లాల్ హాథీ ఈ మహాసభ ప్రారంభించడం మనం చేసే మంచి కార్యానికి ఆశాజనకంగా వుంటున్నదని, ఆయన సహాయంతో మన కోరిక నెరవేర్చుకొన వచ్చునని ఆయన కూడా మన క్షామ ప్రాంతం పట్ల దయ గలిగి, మన కోరిక నెరవేరడానికి తగు సహాయం చేస్తారని ఆశిస్తున్నానన్నారు.

తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణ విషయంలో కూడా సత్వర చర్యలు గైకొంటారనిఎంతో ఆశతో వున్నామని కూడా తెలియజేశారు.

శ్రీ జై సుఖ్‌లాల్ హాథీ సభను ప్రారంభిస్తూ, తాను ఈ ప్రాంతానికి రావడం ప్రథమ మయినా, తన స్వస్థలానికి, ఇక్కడికి పెద్ద భేదం కన్పించడం లేదని, అయితే, మూడు విషయాలు తనను పూర్తిగా ఆకర్షించాయని అన్నారు. మొదటిది. ప్రజలు, వారి నాయకులు ఇరిగేషన్, వ్యవసాయం పట్ల ఎక్కువ ఆసక్తి, ఉత్సాహం, పట్టుదలచూపడమని,రెండవది మధురమైన సంగీతం, మూడవది కమ్మని తెనుగు భాషయని ఈ మూడు తనను పూర్తిగా ఆకర్షించాయని, తాను తెనుగులో ప్రసంగించలేక పోయినను, ఇంగ్లీషు భాష ద్వారా తన అభిప్రాయములను వెల్లడించి ఇక్కడి వారి భావాలను, అభిప్రాయాలను, మనో వేదనలను, తెలుసుకొంటానని చెప్పారు.

ఇక్కడి ప్రజలు తమ పురోభివృద్ధి కొరకు, స్వయం సమృద్ధి కొరకు పాటుపడడం అందు కొరకు ప్రయత్నించడం పట్టుదల చూపడం ఇవి ముఖ్యముగా గమనించవలసిన వన్నారు. అయితే, దేశం అభివృద్ధి, పురోభివృద్ధి ఎక్కడ జరిగినా,అది దేశం అంతకు సంబంధించినదేనని, ప్రాంతీయ భేదాలకు అసూయాకు తావివ్వరాదని, దేశంలో ఏ ఒక్క ప్రాంతం అభివృద్ధి చెందినా, ఆ అభివృద్ధి ప్రభావం ఇతర ప్రాంతాలకు సహాయకారి కాగలదని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలను, అన్ని ప్రాంతాలను సరిసమాన దృష్టితోనే చూస్తూ సహాయ పడుతున్నదని కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాంతాన్ని గాని నిర్లక్ష్యం చేయడం లేదని, నిర్దాక్షిణ్యంగా కూడా వుండడం లేదని తెలిపారు. అయితే, ఏ ప్రాంతానికైనా కేంద్ర ప్రభుత్వ సహాయము ఆనుకున్నంత అందలేదని గాని, జరగలేదని గాని చెప్పినచో అందుకు కారణం ధన లోపమేనని తెలిపారు.

ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌కు చేసిన సహాయం గురించి తెలుపుతూ రెండవ పంచవర్ష ప్రణాళికలో నీరు, విద్యుచ్ఛక్తి సరసరాకు గాను 76 కోట్ల రూపాయలు యిచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు గాను పెడుతుండే పెట్టుబడి తల సరి 52 లు అగుతున్నదని అందులో రు 11 లు వ్యవసాయమునకు గాను, రు 22 లు నీటి పారుదల, విద్యుచ్ఛక్తికిగాను, మిగిలినది ఇతర పనులకు గాను వెచ్చించబడుతున్నదని తెలిపారు.

ఇంతకన్న ఇంకా హెచ్చుగా ఖర్చు పెట్టడానికి ముఖ్యంగా ధన లోపమే కారణమని. పరాయి దేశాల వద్దమితిమీరి ఋణం చెయ్యడం, ఖావ్యం కాదని, గౌరవ లోపమని, మన ఖర్చులకు కావలసిన ధనని మనమే మన దేశంలోనే సేకరించవలెనని, అధికోత్పత్తి వల్ల, పాడు పరిశనంపల్ల అది సాధ్యమని అందుకు దేశంలో ప్రతి ఒక్కరు కష్టపడి, పాటుపడాలని కోరారు.

తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణంలోని ఆలస్యం గురించి ముచ్చటిస్తూ అది మైసూరు ప్రభుత్వానికి, ఆంధ్ర ప్రభుత్వానికి సంబంధించిన దగుటచే కొన్ని చిక్కులు పరిష్కరించడంలో అనివార్యంగా ఆలస్యం జరిగిందని, త్వరలోనే ఎగువ కాల్వ పని జరుగగలదని, అందుకు 48 లక్షల రూపాయలు కూడా కేటాయింపు జరిగినదని తెలిపారు. ఈ విషయంలో కూడా కేంద్రం జాగుచెయ్యలేదని, రాయలసీమయందు కేంద్రానికి అభిమానం కలదని తెలిపారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల కొన్ని లక్షల యకరాల భూమి నీటి పారుదలతో సాగుదల కాబడునని,తద్వారా లభించే అధికోత్పత్తి దేశమున కంతటికి సహాయకారిగా నుంటుందని 'విశాలమైన' అనే అభిప్రాయాలు కలిగి వుండడం సరిగాదని తెలిపారు.

రెండవ పంచవర్ష ప్రణాళికలో 195మైనర్, మధ్యరకం ప్రాజెక్టులు చేర్చబడినవని, అందులో 143 ప్రాజెక్టుల పనులు జరుగుతున్నవని తెలిపారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత చెయ్యబడిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆహారం, ఇతర వస్తువుల ఉత్పత్తి, అంతకు ముందు జరిగిన ఉత్పత్తిని తెలుపుతూ మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలోనే 1½ కోట్ల యకరాల భూమి అదనంగా సాగులోకి తేబడినదని, రెండవ పంచవర్ష ప్రణాళిక ముగిసేలోపుగా మరి 2½ కోట్ల యకరాల భూమి అదనంగా సాగుకు తెచ్చే ప్రణాళికలు, ఏర్పాట్లు కూడా చెయ్యబడినవని తెలిపారు. ఇంక 10—15 సంవత్సరాల కాలంలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయిన వెంటనే దేశం అన్ని విషయాలలోను స్వయం సమృద్ధి పొందుతుందని తెలిపారు. ప్రజలు ఓర్పు సహనం అలవరుచుకోవాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలు అన్ని విధాల సహాయం చెయ్యాలని, సహకరించాలని కోరారు. సాధ్యమైనంత త్వరలో మీ కోర్కెలు కూడా సఫలమగుటకు తన శాయశక్తులా పోరాడుతానని, ఓర్పు వహించాలని తెలిపారు.

పిమ్మట శ్రీ జె. వి. నరసింగరావుగారు ప్రసంగిస్తూ రాయలసీమ జిల్లాలకన్న తన స్వంత జిల్లా అదిలాబాద్ జిల్లా మరి వెనుకబడినదని, అక్కడివారు అన్ని సహాయాలు రాయలసీమవారికే చేస్తున్నారని గోల పెట్టుతూ వున్నారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం రాయలసీమను నిర్లక్ష్యం తోను, నిరాదరణగాను చూడడం లేదని ఏ కొన్ని ప్రదేశాలకో సహాయం లభించకపోతే అందుకు ధనలోపమేనని, ముందు వెనుకలు వుండవచ్చునని తెలిపారు. ఆ విషయంలో రాయలసీమవారు నిరుత్సాహం, నిస్పృహ చెందనవసరం లేదని తెలిపారు.

కడప జిల్లాలో రెండు మధ్యరకం ప్రాజెక్టులు తయారు కాబడినవని, వచ్చే జూలైనాటికి నీరు కూడా వదలబడునని, తద్వారా 6,000 యకరములు సాగు అగునని తెలిపారు.

ప్రజల సహకార, సద్భావాలతోను, సహాయంతోను అన్ని అభివృద్ధి కార్యక్రమాలు సాధించ వీలున్నదని, అయితే తగు ఆందోళన కూడా అవసరమని తెలిపారు.

పిమ్మట మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ప్రసంగిస్తూ దేశం స్వతంత్రమైన తరువాత సాధారణ బీద ప్రజలకు చెప్పుకోతగ్గ, ప్రయోజనం తేటతెల్లం కాగలదన్నారు. లాభాలు గాని, మేలుగాని లేదని చెప్పబడుతున్నదని, ప్రస్తుతం నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తి అయినంతనే వాటి లాభాలు గోచరమగునని తెలిపారు. రైతులు తమకు కావలసిన పనులను, కోర్కెలను నెరవేర్చుకొనుటకు సంఘాలు ఏర్పరచుకోవాలని, సంఘీ భావంతో అన్ని కార్యములు నెరవేర్చుకొనే అవకాశం వున్నదని తెలిపారు.

శ్రీ డి. సంజీవయ్యగారు ప్రసంగిస్తూ, వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా సహాయం చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ మంత్రి శ్రీ హాథీపట్ల ఆ సహాయం మన రాయలసీమకు లభించగలదని తాను ఆశిస్తున్నానని తెలిపారు.

పిమ్మట శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు గండికోట, సిద్ధేశ్వరం ప్రాజెక్టులకు, విద్యుచ్ఛక్తికి సంబంధించిన తీర్మానాలను సభలో ప్రతిపాదించారు. అన్నీ ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

శ్రీ వి. రామరెడ్డి, (ఎం. పి. గారు) వందన సమర్పణ చేశారు. (మ. వి.)

## సోషలిస్టు వ్యవస్థ స్థాపనకు కృషి

### శ్రీ అల్లూరి ప్రబోధం

విజయవాడ, ఫిబ్రవరి 5—అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి గౌరవార్థం అసెంబ్లీ సభ్యులు శ్రీ మరుపిళ్ల చిట్టి గారు గత రాత్రితమ భవనంలో విందు చేశారు.

పలువురు పురప్రముఖులు ఈ విందుకు వచ్చారు. ఈ సందర్భంలో జరిగిన సత్కార సభలో శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు శ్రీ సత్యనారాయణరాజుగారు శక్తి సామర్థ్యములను, ఆంధ్రైక్యతకు చేసినకృషినిఆయన ప్రశంసించారు.

శ్రీ సత్యనారాయణరాజుగారు కృతజ్ఞత తెలుపుతూ ఇలా అన్నారు:

"సామాన్య కాంగ్రెసు సైనికుడనుగా కాంగ్రెసులో చేరి, సేవచేసి, కాంగ్రెసు సేవకుల కార్యకర్తల ఆదరాభిమానాలను సంపాదించి, రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షుడుగా ఎన్నుకోబడి, శక్తి వంచన లేని కృషిచేశాను. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి రెండుసార్లు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డాను.

"ఇప్పుడు పెద్దల ఆదేశం ప్రకారం అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి పదవి వహిస్తించాను. సామాన్య కాంగ్రెసు సేవకుడు తన నిర్విరామ కృషివల యిట్టి ఉన్నత పదవి నందగలడని నా చరిత్ర చెబుతున్నది. భూ సంస్కరణల వంటి సమస్యలు పరిష్కారమగుటయేగాక, సామ్యవాద రాజ్యము ఏర్పడవలసి వున్నది. అట్టి కృషికి మీ అందరి ఆదరాభిమానాలతో పనిచేసి, పెద్దలు ప్రజల మన్ననల నందుకొనుటకు కృషిచేస్తాను. అనేకమంది మిత్రులు నన్ను అభినందిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞత తెలుపుతున్నాను.

"విమర్శలు ఎప్పుడూ వుంటాయి. ఆంధ్ర కాంగ్రెసు వాదులు, ప్రజలు నా యందు ఉంచిన గురుతర బాధ్యతలను గుర్తుంచుకొని సేవ చేయగలను"

తొలుత శ్రీ మరుపిళ్ల చిట్టి, చెన్నుపాటి రామకోటయ్య ప్రభృతులు శ్రీ రాజుకు పూలమాలలు వేశారు. శ్రీ రాజుగారి వెంట ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డిగారు కూడా వున్నారు.

## డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటావిష్కరణ

### ఆంధ్ర విశ్వవిద్యాలయంలో

వాల్తేర్, ఫిబ్రవరి 7–సుప్రసిద్ధ తత్వవేత్త, ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ వర్ణచిత్రాన్ని గతవారంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిలాసఫీ డిపార్ట్‌మెంటు భవనంలో ఆవిష్కరించారు. స్పాల్డింగ్ ట్రస్ట్ కార్యదర్శి శ్రీ కె. డి. డి. హెండర్‌సన్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు మెర్బర్న్ యూనివర్శిటీ మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. జె. ఎల్బింగన్ అధ్యక్షత వహించారు.

కేంబ్రిడ్జి యూనివర్శిటీకి చెందిన శ్రీ ఎ. సి. బెక్కెట్ తత్వశాస్త్రానికి డాక్టర్ రాధాకృష్ణన్ చేసిన సేవను గురించి ప్రసంగించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ స్పాల్డింగ్ ట్రస్ట్ తరపున ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో కొంత కాలం ఆచార్యుడుగా పనిచేశారు.

## అన్నదేవరపేట హైస్కూలు భవన నిర్మాణానికి పది వేలు విరాళం

అన్నదేవరపేట, ఫిబ్రవరి 6—రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో అన్నదేవరపేట హైస్కూలు ఆవరణలో సభ జరుపబడినది. శ్రీ అల్లూరి సర్వారాయుడు (హైస్కూలు బిల్డింగు కమిటీ అధ్యక్షుడు) గారు పతాకావిష్కరణ గావించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణ (రూరల్ బ్యాంకు అధ్యక్షుడు) సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీపాద వెంకటసుబ్బారావు (హెడ్మాస్టర్) పాఠశాల భవన ఆవశ్యకత గూర్చి చెబుతూ పాఠశాల భవన నిర్మాణానికి లోగడ చేసిన కృషిని సమీక్షించారు. అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో పాఠశాల భవన నిర్మాణావశ్యకతను గుర్తించి, గ్రామస్థులంతా సమష్టిగా కృషిచేసినచో పని జరుగుతుం దన్నారు. దానికి తాను సంపూర్ణ చేయూత నిస్తానన్నాడు. పాఠశాల భవన నిర్మాణానికి 10,000 —రూపాయలు దానమిస్తానని ప్రకటించారు. అంతట "హర్ష" ధ్వానాలు మిన్ను ముట్టినవి. పాఠశాలలో చదువుచున్న బీద విద్యార్థులకు రెండు వందల రూపాయలవిరాళం ప్రకటించారు.

శ్రీ శ్రీపాద వెంకటసుబ్బారావుగారు వందన సమర్పణ గావించారు. అనంతరం బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టబడింది.

## ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్

హైదరాబాద్, ఫిబ్రవరి 7—ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్‌కౌన్సిల్‌కు జనవరిలో జరిగిన ఎన్నికలలో ఈ దిగువ పేర్కొనబడినవారు ఎన్నుకోబడినట్లు ప్రకటించబడింది: శ్రీయుతులు జి. బాలపరమేశ్వరిరావు, హమీద్ ఆలీ ఉస్మానీ, కె. బి. కృష్ణమూర్తి, కె. మాధవరెడ్డి, పోలిశెట్టి రామచంద్రరావు, వి. రమేశ్చంద్ర, శ్రీమతి జె. సీతామహాలక్ష్మి, సి. శ్రీరాములు, ఆర్. వెంకటసుబ్బారావు, ఇ. వెంకటేశంగారు.

## యం. డి. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేర్, ఫిబ్రవరి 7—ఆంధ్ర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1957 వ సంవత్సరం నవంబర్—డిసెంబర్, 1958 వ సంవత్సరం జనవరి నెలలలో జరిగిన యం. డి. డిగ్రీపరీక్ష (పాథాలజీ బ్రాంచి 2—ఎ బాక్టీరియాలజీతో సహా)—లో దిగువ పేర్కొన్న రిజిస్టర్ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు:

914 915 916 మరియు 917.

## దేశ సమైక్య సాధనలో రేడియో ప్రముఖ పాత్ర

### రేడియో వారోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 9—ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు నేటి ఉదయం ఇక్కడ రేడియో సప్తాహానికి ప్రారంభోత్సవం చేస్తూ, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశ సమైక్యాన్ని సాధించడంలో ఆల్ ఇండియా రేడియో సంస్థ నిర్వహించిన పాత్రను ప్రశంసించారు. ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ప్రజలలో పరస్పర అవగాహనాన్ని పెంపొందించి, అన్యోన్య స్నేహ, సద్భావాలను కలిగించడానికి ఆల్ ఇండియా రేడియో గొప్ప సాధనంగా తోడ్పడింది. ప్రజలు అందరు తాము ఒకే కుటుంబంలోని సభ్యులుగా భావించేటట్లు ఆ సంస్థ చేయగలిగింది.

"కోట్లాది ప్రజలలో ప్రజాస్వామ్య విధానానికి గట్టి పునాదులు వేయడానికి ఆల్ ఇండియా రేడియో శక్తివంతమైన సాధనం. ఈ సంస్థను పూర్తిగా సద్వినియోగపరచడం అత్యవసరం. రేడియో ప్రజాదరణ పొందేటట్లు చేయడానికి సర్వవిధాలా కృషి చేయవలసి వుంటుంది.

"జాతీయ, అంతర్జాతీయ రంగాలలో గొప్ప సంఘటనలు జరుగుతున్నవి. ఒక వైపున వైజ్ఞానిక రంగంలో విజయాలు సాధింపబడుతున్నవి. పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశ పురోభివృద్ధి సాధింపబడుతున్నది. ప్రజలకు త్వరితంగా, సులభంగా వార్తలను ప్రకటించడానికి రేడియో గొప్ప సాధనం. వివిధ సమస్యలను సక్రమంగా పరిశీలించడం ద్వారా, సమైక్యంగా కృషి చేయడం ద్వారా శాంతి, సౌభాగ్యాలను సాధించగలము.

"విశ్రాంతి, వినోదాలకు కూడా రేడియో సాధనం. లలిత కళల ద్వారా వ్యక్తిత్వాన్ని పెంపొందించడానికి అది తోడ్పడగలదు."

రేడియో వారోత్సవాల సందర్భంలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కార్యక్రమాలను కూడా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రశంసించారు.

రేడియో వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సహాయ నిరాకరణ ఉద్యమానికి భీమా పనివారల నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 8—భీమా పనివారల నేషనల్ ఫెడరేషన్‌వారు సోమవారం నుంచి సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించడానికి నిశ్చయించారు. ఈ విషయాన్ని నేడిక్కడ నేషనల్ ఫెడరేషన్‌కు చెందిన ఉన్నతాధికార సంఘంలో దక్షిణ ప్రాంతీయ ప్రతినిధి శ్రీ ఎం. ఎ. దేశాయ్ వెల్లడించారు.

ఈ ఫెడరేషన్ ఇన్సూరెన్స్ ఇన్‌స్పెక్టర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. అందులో ఆరువేల మంది సభ్యులు వున్నారట. వారిలో దక్షిణ ప్రాంతానికి చెందినవారు పన్నెండువందలమంది సభ్యులు వున్నారు.

సైనికాశ్వ ప్రదర్శనంలో పాల్గొనేనిమిత్తం యీ ఏడాది మొత్తం 575 దరఖాస్తులు వచ్చినవి. నిరుటి కంటే ఏడాది ఈ దరఖాస్తుల సంఖ్య నూటికి 15 వంతులు హెచ్చు. ఈ నెల 14 వ తేదీనుంచి 16 వ తేదీవరకు ఉదయం 9–30 గంటలమంచి సాయంత్రం 5–30 గంటలవరకూ యీ ప్రదర్శనం సాగుతుంది.

# సంగ్రహ ప్రకటనలు

### కావలెను

సెంట్రల్ ఇండియాలో కట్టడపు పనియందు రెండు సంవత్సరముల కంట్రాక్టు మీద దిగువ తెలిపిన కేటగిరీలలో అనుభవము, నేర్పు గల పనివారు కావలెను.

1. వెల్డర్లు, 2. ఫిట్టర్లు, 3. ఎలెక్ట్రీషియన్లు, 4. పైప్ ఫిట్టర్లు, 5. క్రేన్ డ్రయివర్లు. వర్తైన పనివారికి మంచి జీతాలు యివ్వబడును. వివరములకు: బాక్సు నం. 310, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు.

### ప్రకటన

ఎస్. ఐ. పి. అండ్ ఏ. టి. ఏ. బులెటిన్ 2. మెంబర్‌షిప్ గడువు 28—2—58 వరకు పొడిగించబడిందని కేరళ, కర్నాటక, ఆంధ్ర, మద్రాసు, స్టేట్స్‌లోని ఫొటోగ్రఫిక్ అండ్ గ్రాఫిక్ వ్యాపారస్థులందరు దయచేసి గమనించండి. సౌత్ ఇండియన్ ఫొటోగ్రఫిక్ అండ్ అలయిడ్ ట్రేడ్స్ అసోసియేషన్, మద్రాసు-2.

వివిధ బ్రాండుల మేలురకం ఇంటికప్పు పెంకులు, పెన్నులు,సీలింగ్స్ వగైరాలకు మమ్మున్సంప్రదించండి, T. J. AUGUSTINE, Angamally, P.O., (Kerala State).

### కొటేషన్ నోటీసు

విజయవాడ మునిసిపాలిటీ

మునిసిపల్ ఆఫీసు ఉపయోగం నిమిత్తం అగ్ని మాపకములు (Fire extinguishers) బొక్కెనలు దిగువ స్పెసిఫికేషన్ల ప్రకారం సప్లయి చేయడానికి 18–2–58 లోగా దిగువ సంతకం దారుకు అందులాగున కొటేషనులు కోరబడుతున్నవి.

స్పెసిఫికేషనులు:

1. అగ్నిమాపకములు: కావలసిన సంఖ్య 4. అగ్నిమాపకములు "కార్బన్—డయాక్సైడ్" టైప్ 4 పౌ. ల పోర్టబుల్, మాంగనీస్ స్టీల్ తయారీ—హేండ్ కాప్ కలిగివుండి—పిస్టన్ పని చేసినప్పుడు నోజిల్ ద్వారా "కార్బన్—టెట్రా క్లోరైడ్" ద్రవం వెలువడే జెట్ వుండవలెను. నోజిల్ హార్డ్ ఆబోనైట్‌తో చేయబడి వుండాలి. యాదృచ్ఛికంగా పొరపాటున అగ్నిమాపకండిశ్చార్జి కాకుండ వుండేట్లు సేఫ్టీక్లిప్ ఒకటి వుండవలెను. సదరు సామగ్రి, అవసరమైన పనిముట్లు వగైరాలతో, ఇనిషియల్ చార్జితోను, వాల్ మౌంటింగ్ బ్రాకెట్‌తోను సప్లయి చేయవలెను.

2. నిప్పు ఆర్పే బొక్కెనలు: కావలసిన సంఖ్య 19. నిప్పు బొక్కెనలు (కలకత్తా తయారి) 18" సైజు, రెండుసార్లు పోస్ట్‌ఫీస్ ఎరుపు ఎనామెల్ పెయింటు బయటను, తెలుపు ఎనామెల్ పెయింటు లోపలను వేయబడి వుండవలెను. "Fire" అనే అక్షరాలు 2" సైజులో పెయింటింగ్ చేయబడి వుండవలెను.

### కావలెను

కడప జిల్లా, టి. సుండుపల్లిలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వార పత్రికలకు అన్నువాని ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, మద్రాసు.

### నోటిఫికేషన్

తాడిపత్రి మునిసిపాలిటీ

లైసెన్సుడు బిల్డింగ్ సర్వేయర్సు ఉద్యోగమునకు 1—3—58 లోపల కమీషనరుకు చేరులాగున దరఖాస్తులు కోరబడుతున్నవి.అభ్యర్థులు డ్రాఫ్ట్స్‌మన్‌కు, సర్వేయర్‌కు, ఓవరుకు లేదా ఎస్టిమేటరుకు గవర్నమెంటువారు విధించిన అర్హతలు కలిగి వుండవలెను. ఇంగ్లీషు, తెలుగు భాషా తెలిసి వుండవలెను. దరఖాస్తులతో లైసెన్స్ రుసుము రు. 10/— లున్ను (వాపసు చేయబడదు) సెక్యూరిటీ డిపాజిటు రు. 50/— లున్ను చెల్లించవలెను. ఇతర వివరములకు స్వంత అడ్రెసు వ్రాసిన కవరు పంపుతూ దిగువ సంతకం దారుకు వ్రాయండి.

(సం) ఎం. ఎస్. వరప్రసాదరావు, కమీషనరు, తాడిపత్రి, 6–2–58.

### టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా దొమ్మేరు గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారివలన ఈ క్రింద వివరించిన పనుల నెరవేర్చుటకు ది 28-2–1958 తేదీ సాయంకాలం 4 గంటలవరకు సీల్డు వేసిన టెండర్లు తీసికొనబడును. వివరములు పంచాయతీ ఆఫీసునకు వ్రాసి పొందవచ్చును.

1. జంగందేవరవారి మూతి రోడ్డునకు తారు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 5,000/—
   డిపాజిట్టు మొత్తం రు. 250/—
2. పెండ్యాలవారి మూతి రోడ్డునకు తారు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 2,750/—
   డిపాజిట్టు మొత్తం రు. 138/—
3. కోమట్ల రోడ్డునకు తారు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 900/—
   డిపాజిట్టు మొత్తం రు. 45/—
4. శివాలయం రోడ్డునకు తారు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1,470/—
   డిపాజిట్టు మొత్తం రు. 74/—
5. వెంకన్నకుంట నుంచి సి.హెచ్. సుబ్బన్న ఇంటి వరకు మెటలు రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 750/—
   డిపాజిట్టు మొత్తం రు. 38/—
6. గా. సుబ్బన్న ఇల్లు లగాయతు పెండ్యాలవారి చెరువు రోడ్డు వరకు మెటలు రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1,300/—
   డిపాజిట్టు మొత్తం రు. 65/—
7. పెండ్యాలవారి చెరువు రోడ్డునకు మెటలు రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 750/—
   డిపాజిట్టు మొత్తం రు. 38/—
8. స్కూలురోడ్డునకు రబ్బిష్ రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 960/—
   డిపాజిట్టు మొత్తం రు. 48/—
9. మాసిడిపల్లివారి వీధికి రబ్బిష్ రోడ్డు వేయుట. ఎస్టిమేటు మొత్తం రు. 360/—
   డిపాజిట్టు మొత్తం రు. 18/—

కె. ఎ. ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, దొమ్మేరు పంచాయతీ, 7–2–58.


గోద్రెజ్ లంగర్ గుర్తు టంబ్లర్ కప్పతాళము

సీలులేని నిర్మాణము. తుప్పు పట్టకుండుటకు "కాడ్మియమ్ ప్లేటింగ్"తో తీర్చి దిద్దిన ఉక్కు గొళ్లెము అమర్చబడింది.

ఆర్థకమువాటిలోనూ, ధరలలోనూ మిక్కిలి ప్రశస్తమైనది. దృఢత్వము, భద్రత, పరిమితము.



రు. 3.25 నయా పైసలు మాత్రమే (పన్నులు అదనము)

చిన్న సైజు: రు. 2.75 నయా పైసలు (పన్నులు అదనము)

ఎక్కువ భద్రతకు గోద్రెజ్

ఇత్తడి లివర్ కప్పతాళమును వాడుట జ్ఞాపకముంచుకోండి

గోద్రెజ్ & బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కం. ప్రైవేట్ లి., స్థాపితము. 1897

శ్వరలు సామగ్రి — గృహమునకు, ఆఫీసునకు, ఆసుపత్రికి, కాంటీనుకు, లైబ్రరీకి ... ఉక్కు బీరువాలు — ఉక్కు కిటికీలు — టైప్‌రైటర్ ...

## మూలవ్యాధికి ఆపరేషన్ అవసరంలేదు

"హరసోమా" (HARSOMA) ఇది శుద్ధ ఆయుర్వేద వనస్పతి జన్య మలాముగావుండును. దీన్ని వుపయోగించినందువల్ల వేలమంది ప్రజల మూలవ్యాధి ఆపరేషన్ లేకుండానే నయమయింది. మూలవ్యాధి మూలంగా దుస్సహమైన బాధ ననుభవించు రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అనేక కష్టాలననుభవిస్తున్నారు. అందువల్ల జీర్ణకోశం సరిగా పని చేయక వచ్చేబాధలు, సంచివలె సాగడం, ఉబ్బడం, రక్తస్రావం, దురద మొదలగునవి లేకుండా నిలిచిపోవును. మరియు చల్లబరచును. దీన్ని సేవించిన కొన్ని రోజులకే ఆపరేషన్ లేక వెంటనే గుణం కనిపించును.

వెల: 5 రూపాయలు. తపాలా ఖర్చు ప్రత్యేకం. ఉత్తర ప్రత్యుత్తరములు హిందీ లేక ఇంగ్లీషులో జరపండి.

వి.పి. లకు: మధుసూదన & కంపెనీ, పి.బి. 91, జామ్‌నగర్, సౌరాష్ట్ర.

ఫార్గో డీసిల్సు







డీలర్లు: టి.వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, వెస్ట్ వెలి స్ట్రీట్, మదుర. సుందరం మోటార్స్ ప్రైవేట్ లి., మౌంట్ రోడ్డు, మద్రాసు.

వారిచే క్రమాభివృద్ధిలో తయారుచేయబడినవి.) ది ప్రీమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్ బొంబాయి

# క్రీడాలోకం

## శ్రీ డి. ఆర్. గోపాల్ కు ద్వితీయ స్థానం

### ఆదివారంనాడు సమాప్తమైన జాతీయ క్రీడోత్సవంలో వెయిట్ లిఫ్టింగ్, మరికొన్ని పోటీలఫలితాలు

కటక్, ఫిబ్రవరి 9—దాదాపు పుష్కరంగా ఇండియా వెయిట్ లిఫ్టింగ్ రంగంలో హెవి వెయిట్ తరగతిలో అగ్రస్థానం వహిస్తూ వచ్చిన శ్రీ డి. ఆర్. గోపాల్ ను రైల్వేస్ ప్రతినిధి శ్రీ సి. ఆర్. షెట్టి నేడిక్కడజాతీయ క్రీడోత్సవంలో వెయిట్ లిఫ్టింగ్ హెవి వెయిట్ తరగతిలో వెనుకబడవేసి వెయిట్ లిఫ్టింగ్ వర్గాలలో సంచలనం కలిగించాడు.

ప్రథమస్థానం వహించిన శ్రీ షెట్టి మూడు తరగతులలోను కలిపి 805 పౌనులు ఎత్తగా పూర్వాంధ్రరాష్ట్రం క్రీడా ప్రతినిధివర్గం నాయకుడు, మూడుసార్లు ప్రపంచ- ఒలింపిక్స్ ప్రతినిధి శ్రీ దండమూడి రాజగోపాల్ మూడు పద్ధతులలోను కలిపి 800 పౌనులు ఎత్తి ద్వితీయ స్థానం వహించారు. కొలది వేలుగా వెన్నుపోటుతోను, మోకాలిగుడు సరిగా లేనందు వల్లనూ వెనుకపడిపోతున్న 42 సంవత్సరాల వయస్సుకల శ్రీ గోపాల్ ఐదు పౌనుల తోడాతో మాత్రమే ప్రథమ స్థానం పోగొట్టుకొవడం విచారణీయం. హెవి వెయిట్ తరగతిలో ప్రథమ స్థానం వహించిన శ్రీ షెట్టి 805 పౌనులు మొత్తగా అంతకంటె తక్కువ తరగతికి చెందిన ఆంధ్రయోధుడు శ్రీ కామినేని ఈశ్వరరావు మొత్తం 880 పౌనులు ఎత్తి నాలుగు రికార్డు లను పతనం చేసివేయడం గమనార్హం.

హెవివెయిట్ తరగతి పోటీఫలితముల వివర మిది: (ప్రెస్, స్నాచ్, జెర్క్, మొత్తం వరుసగా తెల్పబడినవి)

(1) శ్రీ సి. ఆర్. షెట్టి (రైల్వేస్)— 250+240+315=805 పౌనులు, (2) శ్రీ డి. ఆర్. గోపాల్ (ఆంధ్ర) 275+230+295=800, (3) శ్రీ పి. దాస్ (బెంగాల్)— మొత్తం 645 పౌనులు.

వెయిట్ లిఫ్టింగ్ టీమ్ ఛాంపియన్ షిప్పును రైల్వేస్ నిలబెట్టుకొన్నది.

నేటితో జాతీయ క్రీడోత్సవం సమాప్తమైనది. బొంబాయి ప్రతినిధురాలు, ఆంధ్రి శ్రీ లీలారావు 100 మీటర్ల దూరాన్ని 12.4 సెకండులలో పరుగిడి ప్రథమ స్థానం వహించారు.

వాలీబాల్ ఛాంపియన్ షిప్పును ఢిల్లీ, "భారత్ శ్రీ" శరీర సౌష్ఠవ బిరుదును పశ్చిమ బెంగాల్ ప్రతినిధి శ్రీ కమల్ భండారీ, కబడీ ఛాంపియన్ షిప్ లను బెంగాల్ (పురుషులకు జరిగినపోటీలు) బొంబాయి (స్త్రీలకు జరిగిన పోటీలు) గెలుచుకొన్నవి.

## జాతీయ ఫుట్ బాల్ పోటీలు

### బెంగాల్ చే ఆంధ్ర ఓటమి

హైదరాబాద్, ఫిబ్రవరి 9—నేడిక్కడ గోషామహల్ పోలీసు స్టేడియమ్ లో పూర్వాంధ్ర రాష్ట్రం జట్టును బెంగాల్ 3—0 గోలులతో ఓడించి సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్ బాల్ క్వార్టర్ ఫైనల్సుకు చేరుకున్నది.

ఏనిమిదిమంది ఒలింపిక్ ఆటగాళ్లు కల బెంగాల్ నుంచి మూడు గోలుల వష్టంతో మాత్రమే ఆంధ్ర బైటపడడం విజానికి విశేషమే. ఆంధ్ర డిఫెండర్లు నేర్పుగా ఆడినారు. ఆంధ్ర గోల్ కీపర్ శ్రీ కేటన్ అద్భుత ప్రజ్ఞా ప్రదర్శనం చేసికనీసం మూడు విశేష సందర్భాలలో నైనా గోలులు తప్పించారు.

రెండు జట్ల ఆటగాళ్ల పేర్లివి:

బెంగాల్: శేఠ్; రహ్మాన్, అలాం; కెంపయ్య, అహమ్మద్ హుస్సేన్, వంది; పి. కె. బెనర్జీ, రహంతుల్లా, కె. పాల్, పి. గోస్వామి, రామన్.

ఆంధ్ర: డి. ఎస్. కేటన్; శంకరం, సీతారాం; తాతారావు, పుల్లయ్య, వరహాలు; అప్పలరాజు, దామోదరం, శ్రీరామమూర్తి, ఎస్. ఎ. రమణారావు, పుల్లయ్య.

రిఫరీ: మొయినుద్దీన్ హుస్సేన్ (మైసూరు)

నిన్న ఢిల్లీ, రాజస్థాన్ పై 2—0 గోలులతో గెలుపొంది క్వార్టర్ ఫైనల్సు చేసుకున్నది.

## ఆసియా క్రీడోత్సవం

కటక్, ఫిబ్రవరి 9—టోకియోలో జరుగనున్న ఆసియా క్రీడోత్సవానికి భారత ఎథ్లెటిక్ టీమును పంపే సందర్భంలో ఢిల్లీలో మార్చి 15 వ తేదీనుంచి ఉన్నత శిక్షణ నివ్వడానికి కొందరు ఎథ్లెట్లు ఎన్నుకోబడినారు. వీరిలో కుమారి మేరీ లీలారావు (బొంబాయి) కలరు. ఆంధ్ర, హైదరాబాద్ ప్రతినిధులు ఎవ్వరూ లేరు.

## బొంబాయి, కలకత్తా, ఢిల్లీ విమానాశ్రయాలు

### జెట్ విమానాల రాకపోకలకు అనుకూలంగా పునర్నిర్మాణం

బొంబాయి, ఫిబ్రవరి 6— అంతర్జాతీయ విమానాశ్రయాలైన బొంబాయి, ఢిల్లీ, కలకత్తా విమానాశ్రయాలలోని ఇప్పటి విమానాలు దిగి వెళ్లే దారులను (ఇన్ స్ట్రుమెంటల్ రన్ వేస్ లను) వచ్చే సంవత్సరం ఆఖరుకు పొడిగించి బలపరచడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

దీనివల్ల 1960 నుంచి సక్రమంగా నడపడానికి నిర్ణయించబడిన "707—బోయింగ్" జెట్ విమానాలు సురక్షితంగా వచ్చిపోవడానికి అవకాశం కలుగగలదని విమానయానశాఖ వర్గాలవారు అంటున్నారు.

శాంతాక్రుజు విమానాశ్రయంలోని 8,200 అడుగుల ఇన్ స్ట్రుమెంటల్ రన్ వేను 10,500 అడుగులకు పొడిగించే కార్యక్రమం ప్రారంభమైంది. దీని పరిసరాలలో వున్న చిన్న చిన్న గుట్టలు రన్ వేకు విమానాలు భద్రంగా చేరడానికి

(మిగతా 4 వ కాలంలో)

## ఆంధ్రనుంచి ఉల్లి, మిర్చి ఎగుమతిపట్ల ప్రత్యేక శ్రద్ధ

### కేంద్ర ఎగుమతుల సలహా సంఘంలో సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—

ఆంధ్రనుంచి ఉల్లిపాయలు, మిర్చి ఎగుమతిపట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపి తగు సౌకర్యాలు కలిగించాలని నే డిచ్చట జరిగిన కేంద్ర ఎగుమతుల సలహా సంఘంలో సూచన జరిగింది.

శ్రీ మద్ది సుదర్శనం గారు ఈ సూచన చేయగానే పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ జోక్యం కలిగించుకొని ఆంధ్ర ప్రాంతం వారు తమ పంటలను కొని, ఆంధ్ర ప్రాంతపు పంటలుగా ఎగుమతి చేస్తున్నట్టు మద్రాసు నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు.

వేరుశనగ పప్పు, వేరుశనగ నూనె ఎగుమతికి కొన్ని కోటాలు ఇవ్వాలని శ్రీ సుదర్శనంగారు, శ్రీ రతీలాల్ గాంధి సూచించారు. వారికి పరిశ్రమల మంత్రి సూటిగా సమాధానం చెబుతూ వేరుశనగ నూనె ఎగుమతికి అవకాశం ఎంత మాత్రం లేదన్నారు.

నిర్ణీతమైన ఎగుమతుల విధానాన్ని అనుసరిస్తున్న గడువులో ఎగుమతి సుంకాలను ప్రభుత్వం పెంచరాదని, అలా పెంచినప్పుడు ఎగుమతి వ్యాపారానికి దెబ్బ తగులుతుందని శ్రీ రతీలాల్ గాంధి సూచించారు.

శ్రీ అబ్దుల్ మజీద్, వస్త్రాలకు సంబంధించిన నిర్ణయంలో చేనేత పరిశ్రమను ఎనస్సులో వుంచుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేత పరిశ్రమకు ఇచ్చిన రిజర్వేషనులు యథాతథంగా వుండిపోవాలని కూడా సూచించారు.

దానికి పరిశ్రమల మంత్రి సమాధానం చెబుతూ, ఆ రిజర్వేషనులు యథాతథంగా వుండగలవని, చేనేత పరిశ్రమ శ్రేయస్సును అత్యంత ప్రధానమైనదిగా పరిగణిస్తున్నామని చెప్పారు.

శ్రీమతి పుపుల్ జయకర్, వచ్చే కొన్ని సంవత్సరాలలోను చేనేత సిల్కు వస్త్రాలకు గిరాకీ హెచ్చుతుంది కనుక, అందుకు సంబంధించిన ముగ్గాల సంఖ్యను పెంచాలన్నారు. చేనేత వస్త్రాల వ్యాపారానికి ప్రస్తుతం వున్న ఏర్పాట్లు చాలవన్నారు.

భారత వాణిజ్య మండలుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ బాబూభాయ్ చినాయ్ గత ఏడాదితో పోల్చి చూచినప్పుడు దేశంనుంచి ఎగుమతులు పూర్తిగా హెచ్చినవని అన్నారు. రవాణా ఏర్పాట్ల లోను, సుంకాల విషయంలోను ప్రభుత్వం తగిన సహాయం చేస్తే ఎగుమతులు ఇంకా పెరిగిపోగలవన్నారు. విదేశాలలోని మార్కెట్ పరిస్థితులను తెలుసుకొనడానికి ప్రతినిధివర్గాలను పంపించాలన్నారు.

శ్రీ డబ్ల్యు. హెచ్. ఎస్. మికిల్మోర్, విదేశ మార్కెట్లలో పోటీకి తట్టుకొనడానికి గాను ఎగుమతి సుంకాలన్నింటిని రద్దుచేయాలన్నారు. తేయాకు, జనపనారమీద స్థానికంగా విధిస్తున్న మునిసిపల్ సుంకాలను గురించి ఫిర్యాదు చేశారు.

దీనికి మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ సమాధానం చెబుతూ విదేశాలలో, డాలర్లు సంపాదించడానికి, దేశంలో ఆదాయం తీయడానికి కొన్ని రకాల పన్నులు తప్పనిసరి అన్నారు.

శ్రీ నెవిల్లీవాడియా యూరోపులోని ఉమ్మడి మార్కెట్ వలెనే ఆసియాలో కూడా ఉమ్మడి మార్కెట్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ రామదాస్ కిలాచంద్, శ్రీ యం. ఆర్. రుయా, శ్రీ జె. పి. పటేల్ ప్రభృతులు ఇండియాలోని మిల్లులకు అవసరంలేని కొన్ని రకాల పత్తిని విదేశాలకు ఎగుమతి చేయనివ్వాలన్నారు. ఈ సూచనను కేంద్ర పరిశ్రమల మంత్రి హర్షించలేదు.

శ్రీ డి. పి. గోయంకా, జనపనార ఉత్పత్తికిగాను ఎరువుల సప్లయి హెచ్చుగా కావాలన్నారు. శ్రీ డంకన్ స్మిత్, జనపనారలో స్పెక్యులేషన్ వ్యాపారంవల్ల మార్కెట్ దెబ్బతింటున్నదన్నారు.

మద్రాసులో తోళ్ల వ్యాపారానికి గల చిక్కులను శ్రీ అబ్దుల్ వహీద్ వివరించారు. తూర్పు పాకిస్తాన్ నుంచి చర్మాల దిగుమతి కష్టంగా వుందన్నారు.

శ్రీ ఎస్. ఎల్. కిర్లోస్కర్, శ్రీ జి. డి. కోటక్ గార్లు ఇంజనీరింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న చిక్కులను వివరించారు. శ్రీ జె. టి. థాకర్, ప్రభుత్వ వాణిజ్య సంస్థ వారు రవాణా సౌకర్యాలు హెచ్చుగా పొందుతున్నారని ఫిర్యాదు చేశారు. ఆ విషయాన్ని తెలుసుకోగలవని పరిశ్రమల మంత్రి వాగ్దానం చేశారు.

శ్రీ ఎం. బి. బిల్మోరియా ఫిల్ముల ఎగుమతి అవకాశాలను భరించాలన్నారు. ఫిల్ముల వల్ల సాలీనా కోటిన్నర రూపాయల ఆదాయం వస్తున్నదన్నారు.

శ్రీ పి. జి. వర్గీస్ జీడిపప్పు ఎగుమతికి శ్రద్ధ చూపాలన్నారు. డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ విదేశాలలో అమ్ముడు పోగల వస్తువులను గురించి సమాచారం సేకరించి విరివిగా ప్రచురించాలని కోరారు.

## వర్జీనియా పొగాకు మార్కెట్టు

### పశ్చిమ గోదావరి జిల్లాలో

కొవ్వూరు, ఫిబ్రవరి 8—పశ్చిమ గోదావరి జిల్లాలో వర్జీనియా పొగాకు మార్కెట్ గత మాసం 22 వ తేదీన కొవ్వూరులోను, ములకపల్లిలోను వున్న ఐ. ఎల్. టి. డి. కంపెనీ డిపోల వారు కొనడంలో ప్రారంభమైనది.

ఐ. ఎల్. టి. డి కంపెనీ పోలవరం, నిడదవోలు, కానూరు డిపోలు, నేషనల్ టొబాకో కంపెనీ కాపవరం, పెద్దేవం, కాపవరం డిపోలు, బి. ఐ. టి. కార్పొరేషన్, దొమ్మేరు, కానూరు డిపోలవారు వర్జీనియా పొగాకు గత మాసం 24 వ తేదీ నుంచి కొనడం ప్రారంభించారు.

దిగువ పేర్కొన్న రేట్ల ప్రకారం ఆయా కంపెనీలు కొన్నట్టు కొవ్వూరులోని పశ్చిమ గోదావరి మార్కెట్ కమిటీద్వారా తెలిసింది:

**ఐ. ఎల్. టి. డి. కంపెనీ**

| గ్రేడ్ | పుట్టికి హెచ్చు ధర | పుట్టికి కనీసపు ధర |
|---|---|---|
| 1 వి. గ్రేడ్ | రు. 800 లు | రు. 620 |
| 2 వి. గ్రేడ్ | రు. 600 లు | రు. 225 |
| 3 వి. గ్రేడ్ | రు. 550 లు | రు. 200 |
| 4 వి. గ్రేడ్ | లేదు | లేదు |
| 5 వి. గ్రేడ్ | రు. 200 లు | రు. 75 |
| 6 వి. గ్రేడ్ | రు. 150 లు | రు. 50 |

**నేషనల్ టొబాకో కంపెనీ**

| | | |
|---|---|---|
| 1 వి. గ్రేడ్ | రు. 800 | రు. 625 |
| 2 వి. గ్రేడ్ | రు. 625 | రు. 200 |
| 3 వి. గ్రేడ్ | రు. 300 | రు. 200 |
| 4 వి. గ్రేడ్ | | లేదు |
| 5 వి. గ్రేడ్ | రు. 200 | రు. 80 |
| 6 వి. గ్రేడ్ | రు. 60 | రు. 50 |
| 7 డి. జి. | రు. 50 | రు. 50 |
| 8 గుల్ల | రు. 60 | రు. 40 |

**బి. ఐ. టి. కార్పొరేషన్ కంపెనీ**

| | | |
|---|---|---|
| 1. వి. గ్రేడ్ | రు. 800 | రు. 600 |

అయిదు డిపోలు కలిపి ఐ. ఎల్. టి. డి. కంపెనీ పౌనులు 7,33,519; రెండు డిపోలు కలిపి నేషనల్ టొబాకో కంపెనీ పౌనులు 2,06,765; రెండు డిపోలు కలిపి బి. ఐ. టి. కార్పొరేషన్ కంపెనీ పౌనులు 39,084. మొత్తం పౌనులు 9,79,368 వర్జీనియా పొగాకు కొన్నారని కూడా తెలియవచ్చింది.

క్రిందటి సంవత్సరంకంటె ఈ సంవత్సరం తక్కువ ఎకరాలలో వర్జీనియా పొగాకు పండింపబడిందని, మరియు క్రిందటి సంవత్సరం రేట్లకంటె ఈ సంవత్సరంరేటు బాగా వున్నాయని చెప్పబడుతోంది. (మ. వి.)

హిందీలో సాంఘిక విద్యాసాహిత్య ప్రచురణ అభివృద్ధికి కృషిచేసే ప్రచురణ కర్తలను ప్రోత్సహించేందుకు కేంద్రవిద్యా మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని రూపొందించిందని ప్రకటన వెలువడింది.

ప్రభుత్వోద్యోగుల సర్వీసు నిబంధనలకు ప్రభుత్వం ప్రకటించిన సవరణలను ప్రతిఘటిస్తూ ఇటీవల కలకత్తాలో జరిగిన దేశరక్షణశాఖ ఉద్యోగుల సమావేశంలో తీర్మానించబడింది.

(2 వ కాలం తరువాయి)

మీలుగా కొట్టివేయబడుతాయి. కేంద్ర ప్రభుత్వం దీనికోసం నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసింది.

ఇండియా —ఆస్ట్రేలియా విమాన మార్గములో అంతర్జాతీయ విమానాశ్రయమైన మద్రాసు విమానాశ్రయం అభివృద్ధి కూడా ప్రారంభమైంది.

### రెండు సలహాసంఘాల నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—భారత ప్రభుత్వం ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్, ఎయిర్ ఇండియా ఇంటర్ నేషనల్ కార్పొరేషన్ కు చెరి ఒక సలహా సంఘాన్ని 1958 ఎయిర్ కార్పొరేషన్ చట్టం 41 వ సెక్షన్ క్రింద నియమించింది.

మొదటి కార్పొరేషన్ సలహా సంఘానికి కార్పొరేషన్ చైర్మన్ యే చైర్మన్ గా వుంటాడు. ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సలహా సంఘానికి దాని జనరల్ మేనేజర్ చైర్మన్ గా వుంటాడు.

## బిరుదానికి తగనని హార్డీకర్ అభిప్రాయం

### "పద్మభూషణ్" తిరిగి యిచ్చివేయడానికి నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 9— కాంగ్రెస్ సేవాదళ్ స్థాపకుడు డాక్టర్ ఎన్. ఎస్. హార్డీకర్ (ఎం. పి.) తనకు ఇండియా ప్రెసిడెంట్ ఇటీవల ఇచ్చిన "పద్మభూషణ్" బిరుదును తిరిగి ఇచ్చివేయడానికి నిర్ణయించాడు.

తన గౌరవార్థం ఏర్పాటు చేయబడిన సభలో డాక్టర్ హార్డీకర్ ప్రసంగిస్తూ, "అలాటి బిరుదంతో గౌరవించదగిన పనేమీ నేను చేయలేదు. నేను ఢిల్లీ చేరగానే, ఆ బిరుదాన్ని ప్రెసిడెంట్ కు ధన్యవాద పురస్సరంగా తిప్పి ఇచ్చివేస్తాను" అని అన్నాడు.

ఈ సన్మానసభ నేడు సాయంకాలం కాంగ్రెస్ భవనంలో బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జరిపింది.

డాక్టర్ హార్డీకర్ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ వారు, ముఖ్యంగా సేవాదళ్ కార్యకర్తలు, గౌరవాలకోసం అంగలార్చ వక్కరలేదని, నిరాడంబరంగా దేశ క్షేమంకోసం సేవ కొనసాగించాలని సలహా యిచ్చారు. "నేను చేసినపని నాకేమీ సంతృప్తి కలిగించలేదు. అలాటి గౌరవానికి తగిన దేదీ నేను చేయలేదని నా అంతరాత్మ చెబుతున్నది. కనుక దానిని నేను అంగీకరించగూడదని నిర్ణయించుకున్నాను" అని ఆయన అన్నాడు.

## తక్కువ వ్యయంతో విద్యా పథకం

### ఇతర రాష్ట్రాల పరిశీలనకు కేంద్ర సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—మద్రాసు ప్రభుత్వం సూచించిన "తక్కువ ఖర్చు విద్యా పథకం" లోని సిద్ధాంతాలను కేంద్ర విద్యా సలహా సంఘం నేడు ఆమోదించి, ఇతర రాష్ట్రాలు కూడా దీనిని పరిశీలించవలసిందిగా సిఫార్సు చేసింది.

సలహా సంఘం సమావేశం రెండు రోజుల పాటు జరిగింది.

ఆరునుంచి 11 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఉచిత, సార్వజనీన నిర్బంధ విద్య గరపాలనే లక్ష్యాన్ని తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకైనా సాధించాలని ఈ సమావేశంలో తీర్మానించబడింది.

దేశంలో సమైక్యాన్ని, విద్యా రంగంలో ప్రమాణాభివృద్ధికి సెంట్రల్ ఎడ్యుకేషన్ సర్వీసును ఏర్పాటు చేయవలసిందిగా యూనియన్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

విశ్వవిద్యాలయం విద్యవిషయంలో దేశ్ ముఖ్ కమిటీ సిఫార్సు చేసిన మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు అమలుకు తగు ఆర్థిక సహాయం చేయవలసిందని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది.

బేసిక్, సెకండరీ, ఉన్నత, సాంఘిక విద్యలకు, విద్యా బోధనకు సంబంధించిన పెక్కు సిఫార్సులు చేయబడ్డాయి.

1958 ఫిబ్రవరి 11, మంగళవారం

**హేమలంబనామ సంవత్సర**

మాఘ బహుళ అష్టమి

అష్టమి సా॥ 4-30 గంటలవరకు

విశాఖ ప॥ 1-40 గంటలవరకు

వర్జ్యం: సా॥ 5-38 నుంచి 7-15 గం॥కు

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 10—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 189-11-0 |
| పాట్నా బంగారం | 113-14-0 |
| సవరను | 71-8-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 10—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 185.75 |
| మైసూరు బంగారం రేకి | 115.50 |
| సవరను | 72.50 |

న్యూఢిల్లీలోని జైపూర్ పోలో గ్రౌండులో ఫిబ్రవరి 8 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రాధామోహన్ ఛాలెంజి కప్పు టోర్నమెంట్సులో ఏడుగురు అంతర్జాతీయ పోలో ఆటగాండ్రు పాల్గొననున్నారు.

## విపణి వీథి

### సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 10—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 71-4-0 |
| పాట్నా బంగారం | 115-8-0 |
| మూసా బంగారం | 113-8-0 |
| వెండి 100 తులాలు | 192-4-0 |
| వెండి తులం 1-కి | 1-15-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 141 142-0-0

మొత్తం వెల రేడి భేరం 1కి

ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎన్. ఎస్. ఎ. రేడి (పన్నుతోసహా) 286.00

ఆముదం 500 తిరుపతూరు 310.00

పేలం "తామరపాంద" (37½) 27.00

కొబ్బరినూనె 37½ పౌండ

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రెండ్ | 38.50 |
| రాజా బ్రెండ్ | 37.50 |
| ఆరోప్స్ బ్రేకడ్ | 37.00 |

పంచదార

(సేల్సుటాక్సు అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

నెల్లికుప్పం 109.50, 110.00





తప్పు!

అన్యత్రా కాదు. కాని ఇట్టి సమయంలో

దగ్గు వచ్చుట రూఢిగా తప్పే!

బాధించే దగ్గును నిలుపుటకు కాస్ఫో సేవించుట యుక్తము. దగ్గు, జలుబు వల్ల గొంతు మరియు గుండెల్లో బాధ నంతయు నివారించుకొను నిమిత్తం ఒక కాస్ఫో ఎల్లప్పుడూ మీ వద్ద నుంచుకొనుడు!

కాస్ఫో

దగ్గును నివారించు మాత్రలు

తయారు చేయువారు:— ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ, లిమిటెడ్, అహమద్ నగర్.

APK.56.5 T8

స్టాకిస్టులు:

గోపాల్ మెడికల్ స్టోర్స్, శ్రీకాకుళం; గుప్తా ఆయుర్వేద నిలయం, అనకాపల్లి; శ్రీ దుర్గా డ్రగ్ స్టోర్స్, గాంధినగర్, బెజవాడ-2.





రస్టన్ ఆయిల్ ఇంజన్లు

పనిచేయుటలో మిక్కిలి శ్రేష్ఠమైనవి

అవి చాలకాలము తృప్తికరముగ పనిచేయుటచేత వాడుకదార్ల నమ్మకమును బడసినవి.

తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు

గ్రీవ్స్ కాటన్ అండ్ కో., లిమిటెడ్ వారి అప్రూవ్డ్ డీలర్లు:

ది అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కో

ఫోన్: 176. మిల్లు స్టోర్సు, మెయిన్ రోడ్, కాకినాడ. (గ్రాం: మిల్లు స్టోర్సు.

ప్రత్యేక డిస్కౌంట్లు కొలదికాలం వరకు మాత్రమే.





"మా కుమార్తె ..ఆ.. చాలా సుందరి గాక పోవచ్చు ... కాని, ఆమె నా కుమారునికి తగిన భార్య అని నాకు తెలుసు. ఎంతో వివేక మైన కన్యగా, నేను గ్రహించాను... ఆమె తనచీరె టినోపాల్ తో అతితెల్లగా జేసుకొన్నది."

"టినోపాల్" జె. ఆర్. గెయిగి ఎస్. ఎ. బాల్, స్విట్జర్లాండ్ వారి రిజిష్టర్ట్ ట్రేడ్ మార్కు

నిర్మించిన వారు: సుహృద్ గెయిగి ప్రైవేట్ లిమిటెడ్, వాడి వాడీ, బరోడా.

హోల్ డిస్ట్రిబ్యూటర్లు: సుహృద్ గెయిగి ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, పి.ఓ. బాక్సు నం 965 బొంబాయి.

కొద్దిగా టినోపాల్ తెల్ల బట్టలను అన్నిటికన్నా అతితెల్లగా జేయును

SISTA'S-SG-42-TEL

దక్షిణపు గాలి వీచినప్పుడు అది జేగ అయింది, నారాయణభక్తి అయిందీ హామ్లెట్ చెప్పగలిగేవాడట. విమానాశ్రయంలో వున్న పెంపుడుకుక్క ప్లూటో అంత కంటె తెలివైనదే. ఏ విమానమైందీ తెలుసుకొనడంలో శిక్షణ పొందటంవల్ల అది వైకింగ్ ఏదో, డకోటా ఏదో, స్కైమాస్టర్ ఏదో, హెరాన్ ఏదో బాగాచెప్ప గలుగుతుంది. అయితే ఇప్పుడు ప్లూటో తికమకపడ్డది. అది ఇదివర కెప్పుడూ వైకౌంట్ విమాన శబ్దం వినివుండలేదు.

వైకౌంట్ శబ్దం చెవుల కింపుగా వుంటుంది. ఇదివరకు మనం అలవాటుపడివున్న విమానాల పిస్టన్ ఇంజన్లు చేసే శబ్దం పెద్ద రొదగావుండేది. వైకౌంట్ వల్ల విమాన ప్రయాణంలో విప్లవకరమైన అభివృద్ధి ప్రవేశపెట్టబడింది. ఇండియాలో జెట్ యుగానికి ఇదే ప్రారంభం. అది గాలికి పైన కదలిక గాని, శబ్దం గాని లేకుండా వేగంగా పోతున్నా ప్రయాణీకులకు బడలిక ఏమాత్రం కలగదు. దీనికి కారణం మంచి శక్తివంతమైన నాలుగు "టర్బో—ప్రాప్" ఇంజన్లు అమర్చబడడమే. జెట్లకు వలెనే దీనికిగూడ గ్యాస్ టర్బైన్ సూత్రాలు వర్తింపజేయబడ్డవి. దీనికితోడు ప్రయాణీకుల సౌకర్యార్థం వైకౌంట్ కాబిన్ పూర్తిగా ప్రెజరైజ్ అండ్ ఎయిర్ కండిషన్ చేయబడింది. శబ్దం లోపలికి రాదు. క్రింద దృశ్యాలు కనబడడానికి పెద్ద బొమ్మల కిటికీలు ఏర్పాటు చేయబడినవి. వైకౌంట్ లో ప్రయాణం చేయడమంటే తృటికాలంలో ఒకచోటనుండి మరొక చోటికి చేరగలగడమేకాదు. ప్రయాణం ఆహ్లాదకరంగా కూడా వుంటుంది.

ఢిల్లీ-కలకత్తా, కలకత్తా-రంగూన్, ఢిల్లీ-బొంబాయి, బొంబాయి-కరాచీ, బొంబాయి-మద్రాసు-కొలంబోల మధ్య, ఈ కొత్త రెక్కల అనుభవంతో ఇప్పుడు మీరు ప్రయాణం చేయవచ్చును.

త్వరలోనే వైకౌంట్ సర్వీసులు ఇతర ఐ. ఏ. సి. ట్రంకు మార్గాల అన్నిటిలో ప్రవేశపెట్టబడును.

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్.


Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

801271

Regd. No. M. 3938.
DHRA PRABHA. MADRAS.
21 — సంచిక: 36
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
13-2-1958

### దక్షిణ ధ్రువ ప్రాంతంలో ఫాసిల్స్

మాస్కో, ఫిబ్రవరి 12—దక్షిణ ధ్రువ ప్రాంత పరిశీలనకు వెళ్ళిన సోవియెట్ పరిశోధకదళం దక్షిణ ధ్రువ ప్రాంతంలో కోట్లకొలది సంవత్సరాలక్రితం నివసించిన జంతువుల ఎముకలవంటి వస్తువులను (ఫాసిల్స్‌ను) కనుగొన్నది. ఇవన్నీ నేడు రాయిబారి పోయాయి. (ప్రస్తుతం దక్షిణ ధ్రువ ప్రాంతంలో వున్న జంతువులు—పక్షులు కాక— పెంగ్విన్‌లు, సీల్ అనే చేపలు, తిమింగలాలూను) బొగ్గుపొరలున్న కలపను, ఇసుక రాతిపై అతుక్కుపోయి రాయిబారిపోయిన ఆకుల గుర్తులను ఈ దళం చూచింది. ఇవి 25 కోట్ల సంవత్సరాలక్రితంవి కావచ్చునని సోవియెట్ శాస్త్రజ్ఞులు వూహిస్తున్నారు. రాస్ సముద్రానికి తూర్పున వున్న ఐదవ కింగ్ జార్జ్‌ల్యాండ్‌లో హారన్‌బ్లఫ్ అనే చోట దిగిన విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఈ విషయాలను కనుగొన్నారు.

# చాగ్లా కమిషన్ నివేదిక శుక్రవారంనాడు లోకసభకు సమర్పణ

## వెంటనే దానిపై చర్చ జరగగలదని కూడా ప్రధాని నెహ్రూ ప్రకటన

### కేంద్ర మంత్రివర్గంచే నివేదిక పరిశీలన

### ముంద్రా షేర్ల బేరానికి బాధ్యత ఆర్థిక మంత్రిదే కాగలదని శ్రీ చాగ్లా నిర్ణయించినట్టు వార్తలు

(మన విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—

ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో మాట్లాడుతూ, చాగ్లా కమిషన్ నివేదికను వచ్చే రెండు రోజులలోను- బహుశా శుక్రవారం నాడు- సభవారికి అందజేయదలుస్తున్నట్టు ప్రకటించారు.

చాగ్లా కమిషన్ నివేదికను సాధ్యమైనంత త్వరగా సభ వారు చర్చించాలని ప్రభుత్వం కోరుతున్నదని కూడా ప్రధాని వివరించారు. పార్లమెంట్ ప్రారంభ సమావేశంలో ప్రెసిడెంట్ ప్రసంగంపై సభవారి చర్చ పూర్తి కాగానే, చాగ్లా కమిషన్ నివేదికను చర్చించవచ్చునన్నారు.

ప్రెసిడెంట్ ప్రసంగంపై రేపటి నుంచి ప్రారంభం కాగల చర్చ మూడు రోజులు జరుగుతుంది. (17 వ తేదీకి పూర్తి కాగలదు.)

కమ్యూనిస్టు పక్షానికి చెందిన ప్రొఫెసర్ ముఖర్జీ మాట్లాడుతూ చాగ్లా కమిషన్ నివేదికతోపాటు ఆ కమిషన్ ముందు రికార్డు చేయబడిన సాక్ష్యాల రికార్డులు కూడా సభ వారికి అందజేయాలన్నారు. అవి కూడా అందుబాటు అయినప్పుడు, సభ్యులు ఇందుకు సంబంధించిన చర్చలో పూర్తిగా పాల్గొనగలరన్నారు.

దీనికి ప్రధాని శ్రీ నెహ్రూ సమాధానం [illegible] రికార్డును అచ్చువేయడానికి [illegible] వ్యవధి కావాలని, ఆ వరి [illegible] వ్యవధిలో సాక్ష్యాల రికార్డు వారికి అందజేయడం వెంటనే సాధ్యపడ[illegible] అన్నారు. చాగ్లా కమిషన్ విచారణ విచారణ సమగ్రంగానే వార్తాపత్రికలలో [illegible] అన్నారు.

[illegible] సభ్యులు [illegible] సాధారణంగా [illegible]

వాటిని అవసరమైనప్పుడు సభ్యులు చూసుకోవడానికి అవకాశం కలిగించాలని పదే పదే [illegible].

డిప్యూటీ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రసంగిస్తూ, అలా అయితే ఈ విషయంపై కొన్ని వారాలు వాయిదా వేయడానికి సభ్యులు అంగీకరిస్తే, సాక్ష్యం రికార్డులన్నీ ముద్రించడానికి వీలు కలుగుతుందన్నారు.

ఈ చర్చను రెండు రోజులకు మించిన వాయిదా వేయడానికి సభ్యులు అంగీకరించలేదు. [illegible] స్పీకర్ మాట్లాడుతూ, అనుకున్న చర్చ జరుగుతుందని, సాక్ష్యం రికార్డుల [illegible] కొన్ని సాధ్యపడితే సిద్ధంచేసి అందజేయ[illegible] అన్నారు.

#### ప్రతిపక్షం వాదన

[illegible] పూర్వం కమ్యూనిస్టు సభ్యులు, [illegible] షేర్ల బేరాన్ని గురించి ఆర్థిక మంత్రి సభ్యులు అడిగిన ప్రశ్నలకు చెప్పిన సమా[illegible] చాగ్లా కమిషన్ ముందు చెప్పిన సాక్ష్య[illegible] వున్న విరుద్ధాలను గురించి సభలో [illegible] అవకాశమివ్వాలని కోరడంతో, [illegible] కొంత వుద్రేకం బయలుదేరింది. దానిని [illegible] పరిశీలించగలనని స్పీకర్ శ్రీ అనంత[illegible] అయ్యంగార్ హామీ ఇచ్చారు.

[illegible] పార్లమెంటరీ పద్ధతుల సభలో [illegible] ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. [illegible] సభకు హాజరు కాలేదు. [illegible] సభవారికి అందజేయవలసివున్న కొన్ని [illegible] వద్దిరాలను డిప్యూటీ ఆర్థిక మంత్రి [illegible] ఆర్. భగత్ సభవారికి సమర్పించారు.

ఆర్థిక మంత్రి ప్రకటనలలో విరుద్ధాలు [illegible] కమ్యూనిస్టు సభ్యులు ఏ రూపంలో [illegible] చర్చించదలుస్తున్నారో తెలియడం [illegible] కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయ [illegible] ఈ సందర్భం పత్రికా విలేకరుల సమా[illegible] మాట్లాడుతూ ఈ విషయంలో తన [illegible] హక్కుల తీర్మానాన్ని తీసుకురాగల [illegible]. ప్రొఫెసర్ ముఖర్జీ నేడు లోకసభలో [illegible] ''పార్లమెంట్ ధిక్కరణ'' ను [illegible] తమ పార్టీ భావిస్తున్నదన్నారు.

[illegible] శ్రీ అనంతశయనం అయ్యంగార్ [illegible] కమ్యూనిస్టు పక్షం డిప్యూ[illegible] శ్రీ ఎ. కె. గోపాలన్ విన్నవి, [illegible] నోటీసును పంపినట్టు, ''ఒక [illegible] అప్పుచేశారో, సభలో అర్థ సమాధా[illegible] పూరించారో'' నోటీసును ఈ [illegible] పంపారని ఈ విషయం సభలో [illegible] అవకాశమివ్వమని కోరినట్టు [illegible].

[illegible] ఈ సమస్యను సభలో ప్రస్తావించ[illegible], శ్రీ గోపాలన్ తనను విడిగా ఆఫీ[illegible], ఈ విషయం చర్చించవలసిన [illegible], సందర్భాలను వివరించి, సంతృప్తి [illegible] వుంటుందన్నారు. సభ ఇక కొన్ని [illegible] ప్రారంభం కాగలదనగా నోటీసు పంపించి, ఈ రోజే ఈ విషయం [illegible] సెలవు కాదన్నారు.

[illegible] గోపాలన్:—ఈ విషయాన్ని నేనిక్కడ [illegible]చదలుస్తున్నాను. స్పీకర్‌గా మీరు ఆ విషయాన్ని పరిశీలించి, కొంత వ్యవధి తరువాత నాకు సమాధానాన్ని చెప్పే హక్కు మీకు వుంది. నేనే ఈ తప్పును, లేదా పొరపాటును పరిశీలించాను. ఇది తప్పు కాదు. పొరపాటూ కాదు. కేవలం తప్పు అయితే ఆ తరువాత కొన్ని సర్దుబాట్లు చేయవచ్చు. కనక ఇది సభవారికి చెప్పిన విషయాలను తల్లక్రిందులు చేయడంవంటిది. ఇక్కడ ఇందుకు సంబంధించిన నిబంధనలలో ఆచారంగా పాటించదగిన పూర్వం జరిగిన సంఘటనవంటిది లేదు. కాని కామన్స్ సంప్రదాయాల ప్రకారం మనం వ్యవహరించవచ్చునని మన రాజ్యాంగం చెబుతున్నది.

శ్రీ అయ్యంగార్:—ఇక్కడ స్పీకర్ చెప్పింది చెల్లిపోతుంది (నవ్వు) ఆవి ఇక్కడ వున్న నిబంధనలు. నేనీ విషయాన్ని పరిశీలించగలనని చెప్పాను కదా? ఇంకా ఈ రోజునే దానిని ప్రస్తావించడంలో అర్థమేమిటి?

శ్రీ గోపాలన్:—రాజ్యాంగంలో కొన్ని ఆదేశాలు వున్నాయి. స్పీకర్ రాజ్యాంగానికి అతీతులని నాకెన్నడూ తెలియదు.

ప్రొఫెసర్ ముఖర్జీ:—మంచిగావో, చెడ్డగావో పార్లమెంట్ ధిక్కారమనేది ఒకటి వుంది. ఆర్థిక మంత్రి ప్రవర్తన అందుకు సంబంధించినదిగా వుంది.

శ్రీ నెహ్రూ:—సభా కార్యక్రమాన్ని గురించి [illegible] అసలు సమస్యను చర్చకు తెస్తున్నారు. తీవ్రమైన సమస్యను పరిశీలించవలసిన పద్ధతి ఇది కాదు. ఆ విషయాన్ని పరిశీలించగలమని స్పీకర్ చెప్పారు. అక్కడితోనే ఆఖరైంది. ఇంకా దాని నుంచి ఇతర ప్రశ్నలు ఎలా రాగలవో నాకు బోధపడడం లేదు.

శ్రీ స్పీకర్:—కమ్యూనిస్టు పక్షం నాయకుని, డిప్యూటీ నాయకుని ధోరణినాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. వారు కొన్ని విషయాలు స్పీకర్ ముందు వుంచారు. ఆయన వాటిని పరిశీలించగలనని చెప్పారు. శ్రీ గోపాలన్ ఒక వైపున స్పీకర్ సలహా కావాలంటూ, మరొక వైపున అనేక సంగతులు మాట్లాడుతున్నారు. అందుకు నాకు విచారంగా వుంది.

డాక్టర్ సుశీలా నయ్యర్:—స్పీకరు రాజ్యాంగానికి అతీతుడా అని కమ్యూనిస్టు పక్షం డిప్యూటీ నాయకుడు అనడానికి నా ఆక్షేపణను తెలియజేస్తున్నాను. ఇక్కడ రాజ్యాంగానికి వ్యాఖ్యానం చెప్పేది స్పీకరు. ఆయన చెప్పిన దానికి తిరుగు లేదు. కనకసభ్యులు, తమ రిమార్కులను ఉపసంహరించుకోవాలి. స్పీకరు రూలింగ్‌మీద వ్యాఖ్యానించడానికి వారికి హక్కు లేదు.

స్పీకరు:—జరిగిన పార్లమెంటు ధిక్కరణను సరిచేయాలనే ధోరణిలో సభ్యులు తాము కూడా ధిక్కరించే ధోరణిలో వుంటున్నారని నేను భావిస్తున్నాను. ఈ విషయాలకు గురించి ఉద్రేకపడి లాభం లేదు.

#### చాగ్లా నివేదిక

శ్రీ నెహ్రూ:—చాగ్లా కమిషన్ నివేదిక నిన్ననే తేలింది. దాని ప్రతులు తీసుకురావడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటున్నది. బహుశా ఎల్లుండికి అవి సిద్ధం కావచ్చు.

ప్రొఫెసర్ ముఖర్జీ:—ఆ నివేదికతోపాటు, చాగ్లా కమిషన్ ముందుకుతెచ్చిన సాక్ష్యం రికార్డు కూడా మా ముందు ఉండాలి.

ఆ సాక్ష్యం రికార్డులు కూడా చూచిన తర్వాత సభవారు దానిపై సంతృప్తి కరమైన చర్చ జరపగలరు.

శ్రీ నెహ్రూ:—ఈ సాక్ష్యానికి సంబంధించిన రహస్యమేదీ లేదు. అది యావత్తూ పత్రికలలో వచ్చింది. ఒకటి రెండు రోజులలో ఆ రికార్డుల ప్రతులు సభవారికి అందజేయడం అసంభవం. దానిని అచ్చు వేయించడానికి రెండు మూడు వారాలు పడుతుంది. అసలు ఈ కమిషన్ సాక్ష్యం పత్రికలలో సమగ్రంగా ప్రచురించబడింది.

శ్రీమతి రేణుక చక్రవర్తి:—కొన్ని భాగాలు వార్తాపత్రికలలో రాలేదు. కనక సాక్ష్యం రికార్డుల ప్రతులు కొన్ని అయినా లోకసభ గ్రంథాలయంలో వుంచాలి.

స్పీకర్:—సాక్ష్యం రికార్డులు కూడా సిద్ధం కావడానికిగాను ఈ చర్చను పక్షం రోజులు వాయిదా వేయడానికి సభ్యులు సిద్ధపడుతున్నారా?

ప్రతిపక్ష సభ్యులు:—లేదు. లేదు.

స్పీకర్:—కనీసం ఒకటి రెండు ప్రతులైనా రైబ్రరీలో వుంచడం సాధ్యపడదా?

శ్రీ నెహ్రూ:—అవి మన కింకా చేరినవో లేదో కూడా నాకు నిజంగా తెలియదు.

స్పీకరు:—సాధ్యపడితే ఒక ప్రతిని లైబ[illegible]

### ఆర్థిక మంత్రిపై నేరారోపణ ప్రతిపాదన

#### కమ్యూనిస్టు పార్టీ ఆలోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—ముంద్రా కంపెనీల వాటాలను జీవిత భీమా కార్పొరేషన్ ఖరీదు చేయడంలో అన్ని విషయాలను పార్లమెంటుకు ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి తెలియజేయకుండా పార్లమెంటు హక్కులకు విరుద్ధంగా వ్యవహరించాడని, అందుచేత ఆయన పై పార్లమెంటు హక్కుల ధిక్కరణ నేరం మోపాలని సూచిస్తున్న తీర్మానాన్ని లోకసభలో ప్రతిపాదించడానికి పార్లమెంటులోని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఆలోచిస్తున్నారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ నేడు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ ఈ సంగతి చెప్పారు. చాగ్లా కమిషన్ విచారణలో వెల్లడి అయిన అంశాలనుబట్టి ఆత్మాభిమానం వుండివుంటే, ఆర్థిక మంత్రి తన పదవికి రాజీనామా ఇచ్చి వుండవలసింది, ఇప్పటికే ఆయన ఆ పనిచేసి వుండకపోతే, ఆయనచేత పార్లమెంట్ ఈ పని చేయించి తీరాలని శ్రీ ఘోష్ అన్నాడు.

ముంద్రా ఏమిచేశాడన్న విషయంతో కమ్యూనిస్టు పార్టీకి సంబంధంలేదని, ఆర్థిక మంత్రి కృష్ణమాచారి నడవడియే ముఖ్యమని కూడా ఆయన అన్నాడు.

[illegible] ఇలా చేయడమెప్పటికీ, పత్రికలలో వచ్చిన సాక్ష్యం ఆధారంతో మనం చర్చ కొనసాగిద్దాం.

### చాగ్లా నివేదిక

#### మంత్రివర్గంచే సమగ్రంగా పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—నిన్నను బొంబాయి నుంచి ఇక్కడికి విమానంమీద చేరిన చాగ్లా కమిషన్ నివేదికలో, జీవిత భీమా కార్పొరేషన్ వారు ముంద్రా కంపెనీలలో షేర్లు కొనడంలో ఆర్థిక మంత్రి అనుమతి కూడా ఉన్నందున, ఆ వ్యవహారానికి బాధ్యత శ్రీ టి. టి. కృష్ణమాచారి గారిదేకాగలదని స్పష్టం చేసి వున్నట్టు తెలియ వచ్చింది.

ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు నేడు ప్రధాని నెహ్రూగారు కలుసుకొని తన రాజీనామాను ఆమోదించవలసిందని గట్టిగా కోరినట్టు తెలుస్తున్నది. అయితే ప్రభుత్వం తీసుకోగల చర్యలను నిర్ణయించడానికి ముందు, చాగ్లా కమిషన్ నివేదిక నుంచి తెల్పులు గురించి ప్రధాని, ఆయన మంత్రివర్గ సహచరులు పూర్తిగా పరిశీలనలు, చర్చలు జరపవలసి వుంటుందని భావిస్తున్నారు.

రాజీనామా ఆమోదించబడే పక్షంలో, శ్రీ కృష్ణమాచారిగారు, ఈ వ్యవహారంలో తన పాత్ర, దేశం మొత్తంమీద ఆర్థికంగా ఉన్న స్థితి గతులను వివరిస్తూ లోకసభలో బహుశా ప్రకటన చేయగలరట.

కేంద్ర మంత్రివర్గం సాధారణంగా ప్రతి బుధవారం సమావేశ మవుతూ వుంటున్నందున అందులోనూ రేపటి సమావేశానికి అత్యధిక ప్రాధాన్యం కలదని పరిశీలకులు భావిస్తున్నారు.

ముంద్రా కంపెనీల షేర్ల బేరాన్ని గురించి దర్యాప్తు చేసిన చాగ్లా కమిషన్ నివేదిక 75 లేదా 80 పేజీలు ఉంటాయి. ఆ కమిషన్ కార్యదర్శి శ్రీ [illegible] నిన్న ఉదయం విమానంలో బొంబాయినుంచి ఇక్కడికి వచ్చి ఆ నివేదికను ఆర్థిక శాఖకు సమర్పించారు. ఆ వెంటనే అది ప్రధాని నెహ్రూగారికి చేరింది.

ఈ నివేదికలోని అంశాలు కాని, ఈ పక్షంలో అభిప్రాయమేమీ శ్రీ చాగ్లా చేసిన వ్యాఖ్యానాలు కాని వివరంగా తెలియడం లేదు. కాని రిజర్వు బ్యాంకి గవర్నరు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ మాత్రం, ఎలాంటి విమర్శలకు గురి కాకుండా బయటపడ గలిగారని చెప్పుకుంటున్నారు.

ఏక సభ్యునితో ముంద్రా కంపెనీల షేర్ల బేరం వ్యవహారాన్ని దర్యాప్తు చేస్తున్నట్టు జనవరి 7 వ తేదీన అధికార ప్రకటనను ఇండియా ప్రభుత్వం చేసింది. మార్చి 8 వ తేదీలోగా నివేదిక సమర్పించాలని ఈ కమిషన్‌ను కోరినప్పటికీ, నెల రోజుల వ్యవధిలోనే బొంబాయి ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లా తన దర్యాప్తును, నివేదికను పూర్తి చేశారు.

ఈ కమిషన్ పరిశీలన నాంశాలు ఇవి: (1) ముంద్రా కంపెనీల షేర్లను మామూలు వ్యాపార సూత్రాలు, అలవాట్లు ప్రకారం కొనడం జరిగిందా (2) ఈ షేర్లబేరం మంచి చెడ్డలు, అధికారం (3) ఇవి కొనడానికి బాధ్యు[illegible]

ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ ఫిబ్రవరి 10 వ తేదీని పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో ప్రసంగించడానికి ముందు సంప్రదాయ సిద్ధమైన పద్ధతిలో వెడుతున్నప్పటి చిత్రం. ఆయనకు ముందు రాజ్యసభ అధ్యక్షులు రాధాకృష్ణన్ గారిని, లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనంగారిని చిత్రంలో చూడవచ్చు

## రాష్ట్ర ప్రభుత్వంలో సాలుకు పది లక్షల వ్యయకర్తనానికి చర్య

### సెక్రటేరియట్ తాత్కాలికపు సిబ్బందిలో సుమారు 150 మంది వరకు తగింపు

#### జిల్లాలకు నలుగురి డిప్యూటీ సెక్రటరీల బదిలీ

హైదరాబాద్, ఫిబ్రవరి 12—

రాష్ట్ర ప్రభుత్వం వ్యయంలు సంవత్సరానికి పది లక్షల రూపాయల సొమ్ము పొదుపు కావడానికి వీలుగా సెక్రటేరియట్‌లోని తాత్కాలికపు సిబ్బందిలో కొందరిని తగ్గించడానికి, కొందరు సీనియర్ ఆఫీసర్లను జిల్లాలకు బదిలీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం ఉపసంఘం నేడు నిశ్చయించింది.

ఈ సమావేశానికి ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు. స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు చైర్మన్‌గా ఏర్పాటు చేయబడిన కమిటీ వారు చేసిన సిఫారసుల ననుసరించి ఈ నిర్ణయం తీసుకోబడింది.

నేడిక్కడ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆ నిర్ణయాన్ని గురించి ఇలా వివరించారు:

''ఈ నిర్ణయం సెక్రటేరియట్‌కు మాత్రమే పరిమితం చేయబడింది. దీని ఫలితంగా నాలుగవ తరగతి వుద్యోగుల సమేతంగా తాత్కాలికపు సిబ్బందిలోని దాదాపు 150 మంది సభ్యులు తగ్గించబడగలరు. డిప్యూటీ సెక్రటరీ లుగా వున్న నలుగురు ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లు జిల్లాలకు బదిలీ చేయబడగలరు. ఈ డిప్యూటీ సెక్రటరీ పదవులు రద్దు చేయబడగలవు.

ప్రభుత్వం వ్యయంలో సంవత్సరానికి 14.5 లక్షల రూపాయలను తగ్గించడానికి వీలైన చర్యలను ఏకాదశీ కమిటీ వారు సూచించారు. కాని, మంత్రివర్గం ఉపసంఘం వారు కొంత సానుభూతితో వ్యవహరించి, సాలుకు పది లక్షల రూపాయల సొమ్ము పొదుపు కావడానికి వీలైన చర్యను తీసుకోడానికి నిశ్చయించారు.

''రవిన్యూ బోర్డు నిర్వహణకు అయ్యే ఖర్చును తగ్గించే విషయమై ఏకాదశీ కమిటీ వారు చేసిన సిఫారసులను మంత్రివర్గం ఉపసంఘం నేటి సమావేశంలో పరిశీలించలేదు.

''వివిధ శాఖల డైరెక్టర్ల కార్యాలయాలలో జిల్లా పరిపాలన నిర్వహణలో జరుపబడుతున్న ఖర్చులను తగ్గించడానికి తగు చర్యలను ఏకాదశీ కమిటీ వారు ఇంకా సూచించవలసి వున్నది.''

నేడు జరిగిన మంత్రివర్గం ఉపసంఘం సమా[illegible]వేశానికి వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, సాంఘిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ కె. వి. నరసింగరావుగార్లు హాజరైనారు.

ఈ వుద్యోగులు వెళ్ళిపోయినందువల్ల (4) కమిషన్‌కు పరిశీలనకు నుబట్టి అవసరమనితోచిన ఇతరవిషయాలు.

#### విపరీతంగా వూహాగానాలు

చాగ్లా కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరిందని, ప్రధాని దానిని పరిశీలిస్తున్నారని తెలియడంతోనే నేటి ఉదయం లాబీవర్గాలలో హడావుడి హెచ్చింది. రకరకాలుగా వూహాగానాలు ప్రారంభమైనాయి. ముంద్రా కంపెనీలలో భీమా కార్పొరేషన్‌వారు షేర్లు కొనడానికి చివరి బాధ్యత ఆర్థిక మంత్రిదే కాగలదనే నిర్ణయానికి చాగ్లా కమిషన్ వచ్చిందనే వార్తలు, వివరించి చూడగా, ధృవపడినవి కూడా.

చాగ్లా కమిషన్ నివేదిక దృష్ట్యా శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగడం తప్పనిసరి కాగలదని లాబీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే నేటి సాయంకాలం వరకు ఇందుకు సంబంధించిన పరిణామాలు ఏ విధంను, ఎక్కడా కానరాలేదు. పోతే,

(మిగతా 2 వ పేజీలో)

### న్యూజిలెండ్ ప్రధాని వాల్టర్ నాష్

#### మార్చిలో ఇండియాకు రాక

సింగపూర్, ఫిబ్రవరి 11— న్యూజిలెండ్ ప్రధాని శ్రీ వాల్టర్ నాష్ ఇండియా సందర్శించనున్నాడు. మార్చి 17 వ తేదీనుంచి 20 వ తేదీ వరకు ఆయన ఇండియాలో వుండగలడు.

## విప్లవానికి సిద్ధపడిన సుమత్రా సేనానుల బర్తరఫ్-వారి అల్టిమేటమ్ తిరస్కృతి

జకార్తా, ఫిబ్రవరి 11—

కేంద్ర ప్రభుత్వం రాజీనామాను కోరుతూ, మధ్య సుమత్రాలోని సైనిక, ప్రభుత్వ నాయకులు కొందరు నిన్న అయిదు రోజుల గడువుతో అందజేసిన 'అల్టిమేటమ్‌ను' ఇండొనీసియన్ ప్రభుత్వం తిరస్కరించడమే గాక, అక్కడి విప్లవ నాయకుని, మరి ముగ్గురిని అగౌరవ కరంగా సైన్యంనుంచి బర్తరఫ్ చేసింది కూడా.

మధ్య సుమత్రాలో ఇండొనీసియన్ బలాలకు నాయకత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ కర్నల్ అహ్మద్ హుస్సేన్ క్రింది బలాలన్నిటికీ కేంద్ర సైనిక యుద్ధ తంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ నసుటియన్ అధికారం క్రిందనే కొత్త మండల సేనాని నియామకం జరిగేవరకు వుండాలని ఇండొనీసియన్ ప్రభుత్వం వుత్తరువు చేసింది.

ఇదే సమయంలో 3,000 మంది సైనికులు సుమత్రాలో కలకలిగి మెలగవలసిందిగా జనరల్ నసుటియన్ హెచ్చరిక చేశాడు.

అహ్మద్ హుస్సేన్, కర్నల్ జుల్కిఫ్లి లుబిస్, కర్నల్ డాల్లన్ జాంబెక్, కర్నల్ సుమిట్రోన సింబొలోన్‌లు సైన్యం నుంచి బర్తరఫ్ చెయ్యబడినట్లు ఇండొనీసియన్ మంత్రివర్గం ప్రకటించింది.

వీరు సాయుధబలాల కట్టుబాటుకు భంగకరంగా వర్తించడమేగాక, దేశం శాంతి, భద్రతలకు ప్రమాదం తెచ్చిపెట్టారని ఈ ప్రకటనలో ఇండొనీసియన్ మంత్రివర్గం పేర్కొన్నది.

నేడు జరిగిన ప్రత్యేక సమావేశంలో మధ్య సుమత్రాలోని విప్లవ నాయకులు అందజేసిన 'అల్టిమేటమ్‌ను' తిరస్కరించింది.

మధ్య సుమత్రాలోని పడాంగ్‌లో జరిగిన ఒక బహిరంగ సభ ఆమోదించిన తీర్మానం ప్రెసిడెంట్ సుకర్నోను, ప్రధాని డాక్టర్ ద్జి జువాండాను తమ ప్రభుత్వాన్ని మాజీ వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ హట్టాకు, జోగ్జకార్తా సుల్తాన్‌కు అప్పగించి పెట్టవలసినదిగా కోరింది. ఈ సభా వేళలో కర్నల్ హుస్సేన్ ప్రసంగించాడు.

జనరల్ నసుటియన్ ఒక ప్రకటన చేస్తూ మధ్య సుమత్రా అల్టిమేటమ్‌లో పాల్గొన్న సేనానులు, వుద్యోగులు, సైన్యం కట్టుబాటును ప్రమాణాన్ని అతిక్రమించి వర్తించారని అన్నాడు.

ప్రెసిడెంట్ సుకర్నో వచ్చే ఆదివారంనాడు అనుకొన్న నాటికంటె ఒక రోజు ముందుగా టోకియోనుంచి జకార్తాకు విమానంలో తిరిగి వస్తున్నాడని ఇండొనీసియన్ ప్రభుత్వం ప్రకటించింది.

విప్లవ నాయకులు బర్తరఫ్‌ను అలక్ష్యం చేస్తే కేంద్ర ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోగలదని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా ఇండొనీసియన్ సమాచార శాఖా మంత్రి శ్రీ సుడిబ్జో జవాబీయ నిరాకరించాడు.

ఇండొనీసియన్ విమానదళం నేడు పరిసరాల్లలో గస్తీ చర్యలను తీవ్రం చేసింది. ఇది దొంగ రవాణాను అరికట్టడానికి జరిగిన ప్రయత్నమేనని ఒక వుద్యోగి అన్నాడు.

మధ్య సుమత్రాలోని పడాంగ్ రేడియో నేడు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకమైన ప్రకటనలను బ్రాడ్‌కాస్ట్ చెయ్యసాగింది.

మధ్య దక్షిణ సుమత్రాలు రెండూ కేంద్ర ప్రభుత్వం అధికారాన్ని ధిక్కరిస్తున్నాయి.

ఈ తిరుగుబాటుదారుల విషయంలో తన ప్రభుత్వం ఓర్పుతో వ్యవహరించగలదని ప్రధాని డాక్టర్ ద్జి జువాండా అన్నాడు.

## స్థిరాస్తుల స్వాధీనం చట్టం మరి ఆరేళ్లపాటు అమలు

### —బిల్లుకు లోకసభ ఆమోదం

(''ఆంధ్రప్రభ'' ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—

స్థిరాస్తుల స్వాధీనపు చట్టాన్ని శాశ్వతంగా కాక మరి ఆరు సంవత్సరాలపాటు అమలులో వుంచడానికి అంగీకరించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నేడు లోకసభలో ప్రజాభిప్రాయాన్ని శిరసావహించింది.

చట్టం అమలు కాలాన్ని ఆరు సంవత్సరాలకు పొడిగిస్తూ శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ సవరణను ప్రతిపాదించారు. వర్క్స్, గృహ నిర్మాణం, సరఫరా శాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి అందుకు అంగీకరించారు.

పూర్వపు, ప్రస్తుతపు భూముల మధ్య విచక్షణ చూపినారని, రక్షణ కార్యక్రమాలకు గాని భూములను తీసుకున్న వారికి తగినంతగా నష్ట పరిహార మివ్వలేదని చట్ట వ్యతిరేకులు విమర్శించారు.

కొన్ని లోపాలు జరిగి వుండవచ్చునని, వాటి విషయమై ప్రభుత్వం పరిశీలన జరిపి, తొలగించగలదని డిప్యూటీ మంత్రి శ్రీ పి. కె. చందా హామీ నిచ్చారు.

ఇంతలోనే శ్రీ కె. సి. రెడ్డి జోక్యం కలిగించుకొని ఢిల్లీనుంచి కొన్ని కార్యాలయాలను ఇతర స్థలాలకు మార్చబోతున్నట్లు త్వరలో గలతుని ఆశిస్తున్నామని చెప్పారు.

చట్టాన్ని అమలులో వుంచ[illegible] శ్రీ కె. సి. రెడ్డి, శ్రీ [illegible] కేంద్రప్రభుత్వం [illegible]'' భవనాలు అవసరమైన [illegible] వసతి గృహాలు అవసర[illegible] 34 మాత్రమే లభ్యమౌతా[illegible] [illegible] ఇవం [illegible] బడినది. గోపాలరావుగారు, [illegible] చేశారు. [illegible] లేదు.

ప్రజాక్షేమం ఆశించి ఈ బిల్లును ప్రభుత్వం రూపొందించిందన్నారు.

చట్టాలను శాశ్వతం చెయ్యడానికి ఉద్దేశించబడిన బిల్లులను సభ వారు ఆమోదించిన సంఘటనలు వున్నవని కూడా ఆయన అన్నారు బిల్లును సిద్ధాంతరీత్యా సభ్యులు ఆమోదించి వున్నారని చెప్పారు.

గత రెండేళ్లలో నిర్మాణ కార్యక్రమం చాలా సంతృప్తి కరంగా వుందనీ, అయితే ప్రభుత్వపు వసతి అవసరాలు చాలా హెచ్చుయిపోతున్నందువలన నిర్మాణ కార్యక్రమం ఇప్పటికంటె రెండింతలు, మూడింతల త్వరితంగా అమలు పరచినప్పటికీ వచ్చే అయిదేళ్లలోను సమస్య పరిష్కారం కాదని చెప్పారు. నిర్మించబడే భవనాలు వసతి, ఆఫీసు అవసరాలను తీర్చగలవని వివరించారు.

భవనాల కొరతను అధిగమించడానికి కొన్ని కార్యాలయాలను మరొక వూర్లకు తరలించవచ్చు కదా అన్న సూచన గురించి ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం [illegible] రోజులలోనే ఒక నిర్ణయం చెయ్యగలదని [illegible] యిచ్చారు. చట్టాన్ని శాశ్వత[illegible] చట్టం యివ్వరా[illegible] వుండగలదని[illegible] తంకర

చట్టాన్ని శాశ్వతం చెయ్యడానికి ప్రభుత్వం తలపెట్టడం ప్రభుత్వపు నిష్పాయతకు, అనుద్ధతకు నిదర్శన మన్నారు.

స్థిరాస్తుల స్వాధీనపు బిల్లును ప్రతిపాదించిన సందర్భంలో శ్రీ పి. కె. చాందా మాట్లాడుతూ, యుద్ధం ముగిసినప్పటికీ కేంద్ర ప్రభుత్వపు కార్యభారం ఇనుమడించిందని, దీని నిర్వహణకు వసతి చూపవలసిన బాధ్యత కూడా ప్రభుత్వంపై పడిందని అన్నారు.

పండిట్ భార్గావా (కాంగ్రెస్—పంజాబ్) మాట్లాడుతూ, ప్రజలకు ఉద్దేశించబడిన వసతులలో ప్రభుత్వోద్యోగులకు వసతి చూపడం ప్రజాహిత కార్యక్రమంగా పరిగణించ వీలులేదన్నారు.

ఈ బిల్లు చిన్న భూస్వాములకు చాలా అన్యాయం కలుగజేస్తుందని శ్రీ సి. హెచ్. ప్రతాప్‌సింగ్ దౌలాటా (కమ్యూనిస్టు—పంజాబ్) విమర్శించారు.

దేశంలో ఒక నిర్దిష్టమైన పద్ధతిలో నిర్మాణ కార్యక్రమం కొనసాగించడానికే బిల్లు ఉద్దేశించబడిందనీ, అయితే కొందరు సభ్యులు అనేక చట్టాన్ని శాశ్వతంగా వుంచడానికి ఆక్షేపణ తెల్పుతున్నారు కాబట్టి చట్టం అమలు కాలాన్ని ఆరు సంవత్సరాలకు పొడిగిస్తే ఇట్టి విమర్శకు తావుండదని శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ (కాంగ్రెస్—మద్రాసు) వక్కాణించారు.

మంత్రి శ్రీ కె. సి. రెడ్డి తర్వాత జోక్యం కల్పించుకొని తప్పనిసరి అయిన పరిస్థితిలో, తమ అనుమతిని అతిక్రమించవలసివారు నష్టపరిహారాన్ని కోరడం పొరబాటు సహజం చెల్లటన్నారు.

మార్చి పదవ తేదీ లోగా ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికిగాను బిల్లును పంపవలెనని భార్గావా ప్రతిపాదించిన సవరణ 33—80 వోట్లతో వీగిపోయింది.

బిల్లులు శాశ్వతం చెయ్యరాదని చాలామంది సభ్యులు భావిస్తూ వున్నందువ, చట్టాన్ని మరి ఆరు సంవత్సరాలపాటు అమలులో వుంచాలని శ్రీ పట్టాభిరామన్ ప్రతిపాదించిన సవరణకు మంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారు సమ్మతించారు.

అంతట శ్రీ పట్టాభిరామన్ సవరణను, సవరించబడిన విధంగా బిలును ఆమోదించారు.

### కలకత్తాకు డాక్టర్ హోచిమిన్ పయనం

బెంగుళూరు, ఫిబ్రవరి 12—ఉత్తర వియత్నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హోచిమిన్ నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో కలకత్తాకు బయలుదేరివెళ్లారు.

బొంబాయి, ఫిబ్రవరి 11— శ్రీమతి ఇందిరాగాంధి నేడు వార్లీ జాంబూరి మైదానంలో బొంబాయి కార్మిక సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన చేతిపనుల వస్తు ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రప్రభ 19-2-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

జంట స్వరాలు—కవిత

అనుబంధాలు—సీరియల్: రాంబాబు—పెద్ద కథ

''ఆనాటి రాత్రి డబ్బు బాగానే వచ్చింది. వెయ్యి రూపాయలు పెట్టెలో దాచి పడుకొన్నాను. తెల్లవారి లేచి చూస్తే డబ్బు కన్పించదు'' అన్నాడు సింహాచలం. కళను సహితం దొంగతనానికి ఉపయోగించిన ఒక నటుని విచిత్ర కథనం...

వెతకబోయిన తీగె

మరో మూడు మంచి కథలు:

ప్రేమించిన మానవుడు; వాపస్; అంతేపెట్టి పుట్టింది

వ్యాసాలు—చిత్రాలు:

శ్రీశైలం శిల్ప విశేషాలు; రమణాశ్రమ రేఖలు

ప్రకృతివాదం:

కుషన్ కవర్లకు—వ్యాసం; కెనడా లేఖ

బాలప్రభ:

వెన్నెల బొమ్మలు—గేయం; అసహాయ శూరులు—పెద్ద కథ; టకటకబండి; గంగపాలయిన గ్రంథం; కాల పీడుడు—కథలు

చిత్రప్రభ:

న్యూ థియేటర్సు హిందీ చిత్ర నిర్మాణం—వ్యాసం

మామూలు శీర్షికలతో పాటు చిత్రాలు, ఫోటోలు

64 పేజీలు వెల: 25 నయాపైసలు

ఫోన్: 4788 గ్రాం: "DIGNITY"

ఇండస్ట్రియల్ ఇంజనీర్స్

325, తంబుచెట్టి వీధి, మద్రాసు.

ఆంధ్ర ప్రదేశ్ లో నెల్లూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు రస్టన్ ఇంజన్లకు సేలు [illegible] అండ్ కో., [illegible] వారి [illegible] నియమింపబడిరి [illegible].

[illegible]

ఆంధ్ర ప్రదేశ్

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

[illegible]

4—3—58 [illegible] 4 గంటలవరకు [illegible]

[illegible] 26—2—58.

[illegible] రు. 3,000

[illegible]

[illegible] "మృత్యు రహస్యం" 88 [illegible]

"డా డి - 2" 50 [illegible]

[illegible] 25% [illegible]

[illegible] (వయా) [illegible]

మద్రాసు కార్పొరేషన్

రెవిన్యూ డిపార్టుమెంటు

నోటీసు

1958—59 [illegible]

1958—59 [illegible]

14—3—58 [illegible]

[illegible] 25% [illegible]

[illegible]

టి. [illegible]సుందరం,

[illegible], 11—2—58.

## ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసులో స్టేట్ లెజిస్లేచర్ సెక్రటేరియట్ యందు తెలుగు రిపోర్టర్ల నియామకములు

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసులో స్టేట్ లెజిస్లేచర్ సెక్రటేరియట్ యందు డిపార్టుమెంటుగా ఆరుగురు తెలుగు రిపోర్టర్ల నియామకములకు 13—3—58 తేది సా. 5 గంటల వరకు దరఖాస్తులు కోరబడు చున్నవి. వీటిలో తెలంగాణా ఏరియాలో 15 సంవత్సరములకు తక్కువ కాకుండా అర్హత కలిగివున్న అభ్యర్థులకు రెండు ఖాళీలు రిజర్వు చేయబడినవి.

అర్హతలు: దిగువ అర్హతలు గాని, వాటికి సమానమైన (ఇండియన్ లేదా విదేశపు) అర్హతలు గాని కలిగి వుండవలెను.

(1) ఎస్. ఎస్. ఎల్. సి. లేదా హెచ్. ఎస్. ఎల్. సి. లేదా హెచ్. ఎస్. సి. పరీక్షకు హాజరై వుండవలెను.

(2) తెలుగు షార్టుహాండులో హైయ్యర్ గ్రేడునందు గవర్నమెంటు టెక్నికల్ పరీక్ష ప్యాసుకావలెను.

తెలుగులో టైపురైటింగ్ అర్హత కలిగి వున్న అభ్యర్థులకు, తరువాత ఇంగ్లీషులో షార్టుహాండ్ అండ్ టైపురైటింగ్ అర్హత కలిగి వున్న వారికి ప్రాముఖ్య మివ్వబడును.

(3) తెలుగు గానీ, ఉర్దూ గానీ బాగా తెలిసి వుండవలెను.

వయసు: 1—7—58 నాటికి 30 సం. లోపు వయస్సు కలిగి వుండాలి.

తెలుగు షార్టుహాండులో నిమిషానికి 80 మాటల వంతున ప్రాక్టికల్ పరీక్ష పెట్టి, దాని ఫలితములనుబట్టి రిక్రూటుమెంటు చేయబడును.

జీతము: వెలకు రు. 200—10—400లు.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జాంబాగ్, హైదరాబాద్ దక్కన్‌కు ఉద్యోగం పేరు తెలుపుతూ లిఖితపూర్వకమైన దరఖాస్తును స్వంత అడ్రెసు వ్రాసి తగినంత పోస్టేజి స్టాంపు అంటించిన కవరుతో పంపి తెప్పించుకొనవచ్చును. ఆ విధంగా కవరు పంపనియెడల అట్టి దరఖాస్తు గమనింపబడదు.

షరా: స్వంత అడ్రెసు వ్రాసిన కవరు కనీసము 9" పొడవు వుండి దానిమీద 15 న. పై. పోస్టేజి స్టాంపు అంటించవలెను.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

1958 ఫిబ్రవరి 13, గురువారం

## జహీర్ షా

"ఇండియా అతి ప్రాచీనదేశం. సుదీర్ఘమైంది దాని చరిత్ర; మహోజ్వలమైంది దాని సంస్కృతి. ఆఫ్ఘనిస్తాన్ కూడా ఇట్టి దేశమే. నిజానికి మన రెండుదేశాలు ఆ ప్రాచీన చరిత్రను, ఆ మహా వైభవాన్ని పంచుకొంటున్నాయని చెప్పవచ్చు"—జహీర్‌షాకు స్వాగతాన్ని పలుకుతూ న్యూఢిల్లీలో నిన్న ప్రెసిడెంట్ ప్రసాద్ చెప్పిన ఈ మాటలు కేవలం లాంఛనప్రాయమైనవి కావు. యుగయుగాలుగా ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌ల చరిత్ర, వాటి సంస్కృతి—మావిగున్న, మాదబీలతలవలె—పెనవైచుకొని వున్నాయి.

ఈనాటి ఆఫ్ఘనిస్తాన్ ఒకనాటి గాంధార దేశం. కాబూల్ లోయకంటె ఖాండ హార్ నగరం, దాని పరిసర ప్రాంతాలు ప్రాచీన కాలంలో ఎక్కువ సిరిసంపత్తులతో తులతూగుతూ, రాజకీయంగా అధిక ప్రాధాన్యాన్ని కలిగివుండబట్టి, అప్పటిలో మొత్తం ఆఫ్ఘనిస్తాన్ గాంధార దేశంగా ప్రసిద్ధి కెక్కిన దని అనుకోవచ్చు. ఏమైనా మన పురాణేతిహాసాలలో గాంధార దేశం ప్రసక్తి తరచు కానవస్తుంది.

మధ్య ఆసియానుంచి ఆర్యులు దేశానికి చేరింది గాంధారమే. ఆర్యుల ఈ [illegible]ంధు లోయలో [illegible] గాంధారానికి [illegible] గాంధార [illegible] కొంత[illegible] వరకు సింధు నాగరికతలో భాగ మచ్చేది కూడా. బాహ్లిక ప్రాంతం నుంచి తక్షశిలకు వచ్చే రాజమార్గం గాంధారదేశం పైగానే వచ్చేది కాబట్టి, అది కేవలమొక భారతీయ నగరంగా కాక, బాహ్లిక, గాంధార, భారతీయ సంస్కృతులకు త్రివేణి సంగమంలా విలసిల్లుతూ వుండేది. గాంధార దేశాధిపతి సుబలుని పుత్రికే ధృతరాష్ట్రుని సతీమణి గాంధారి.

కొంత అస్పష్టతవున్న ఈ ప్రాచీన యుగాలనుంచి చారిత్రక కాలానికివస్తే, క్రీస్తుశకానికి పూర్వం నాల్గవ శతాబ్దంలో అలెగ్జాండర్ భారతదేశంపై దండెత్తి వచ్చింది గాంధార దేశంపై గానే. క్రీస్తు శకం పదహారవ శతాబ్దంలో బాబర్ కూడా ముందు కాబూల్‌ను జయించి, అటు పిమ్మటనే ఇండియా పైకి యెత్తివచ్చాడు. తర్వాత చాలా కాలంపాటు మొగల్ సామ్రాజ్యానికి కాబూల్ ఒక కీలక నగరంగా వున్నది.

గాంధారం పైగా భారత దేశానికి చేరింది విదేశీయ సామ్రాజ్య నిర్మాతలే కారు; ఈ మార్గం వెంటనే విజాతీయ కళలు, సంస్కృతి మొదలైనవి వచ్చినవి; విదేశీయ యాత్రికులు వచ్చారు. మధుర, సారనాథ్, సాంచి, అమరావతి, నాగార్జున కొండ మొదలగు బౌద్ధకళాక్షేత్రాలలో మహోన్నత శిఖరాలను అందుకొన్న బౌద్ధశిల్ప చరిత్ర తొలి ప్రకరణం రచించబడింది గాంధార దేశంలోనే. బాహ్లిక ప్రాంతంలోని యవన శిల్పుల ప్రభావం కారణంగా, యవన, భారతీయ శిల్పకళారీతుల సమ్మేళనం కోసం జరిగిన కృషికి ప్రత్యక్ష ఫలితమే గాంధార శిల్పం. ఈ శిల్పంలో లాలిత్యం తక్కువ కావచ్చు; ప్రౌఢిమ కొరవడవచ్చు; సాహిత్య పరిభాషలో వ్యంగ్యమైన దానికంటె వాచ్యమైనదే అధికం కావచ్చు. అయినా, గాంధార శిల్ప విశిష్ట పరిమాణమే ఆటు తర్వాత మల్లెలను, మొల్లలను కొల్లలుగా పూచిన బౌద్ధశిల్పమని చెప్పడానికి సంకోచించనక్కర లేదు.

ఇన్ని విధాల—ఇంతగా—ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌ల చరిత్రలు పెనవైచుకొని వున్నందునే నిన్న జహీర్ షాకు మన ప్రెసిడెంట్ స్వాగత వచనాలు కేవలం లాంఛనప్రాయమైనవి కావని మే మనడం. గడచిన రెండు, మూడు శతాబ్దాలలో ఈ రెండు దేశాలకు సన్నిహితత్వం కొంత తగ్గినా, ప్రస్తుతం ఈ రెండింటికీ మధ్య మరొక రాజ్యం (పశ్చిమ పాకిస్తాన్) వున్నా, స్వతంత్ర భారత దేశావతరణంనాటినుంచీ న్యూఢిల్లీ, కాబూల్ నగరాలమధ్య స్నేహ, సుహృద్భావాలు సమృద్ధిగానే కానవస్తున్నాయి. ఈ మైత్రిని మరింతగా పెంపొందించడానికే జహీర్‌షాకు మనం ఆహ్వానించడం, మన దేశంలో పర్యటనకు సమ్మతించి, నిన్న న్యూఢిల్లీకి ఆయన రావడం జరిగింది.

నూరు గు మీ షా పదయస్సులో జహీర్ షా రాజ్యానికి వచ్చాడు. ఆ రావడంకూడా కల్లోల పరిస్థితులలో. 1933 లో ఆయన తండ్రి నాదిర్ షా హత్య జరిగింది. అప్పటికి జహీర్‌షా వయస్సు పందొమ్మిది సంవత్సరాలు మాత్రం. కల్లోలిత రాజ్యానికి అధిపతి కావడం ఆ లేత వయస్సుకు చాలా పెద్ద బాధ్యత. అయినా, దాన్ని ఆయన జయప్రదంగా నిర్వహించడమే కాక, బహుముఖాలుగా తనదేశ పురోభివృద్ధిని సాధించాడు. ఎంతటి అంతటి దూరదృష్టి గలవాడు. అందువల్లనే ఏ అగ్ర రాజ్య కూటంలోను చేరకుండా, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నాడు.

జహీర్ షా రాకవల్ల ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌ల మైత్రి దృఢతరం కాగలదు. ఆయనకు ప్రెసిడెంట్ ప్రసాద్ తోపాటు యావద్భారత ప్రజానీకం స్వాగతం చెబుతున్నది.

# విదేశాలలో చేనేత వస్త్రాల విక్రయశాలల స్థాపనకు కృషి

## కోటి రూపాయలు వెచ్చించి, వాణిజ్య రాయబార సంఘాలు కృషి చెయ్యడం లాభదాయకమని మంత్రి శ్రీ నవాజ్ జంగ్ సూచన

### ఆంధ్రప్రదేశ్ లో పెక్కుచోట్ల సప్తాహం సభలు

విజయవాడ, ఫిబ్రవరి 12—చేనేత పరిశ్రమాభివృద్ధికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కేటాయించబడిన 66 కోట్ల రూపాయలలో నుంచి ఒక కోటి రూపాయలు వివిధ దేశాలలో చేనేత వస్త్రాల విక్రయశాలలు ఏర్పాటు చెయ్యడానికి వెచ్చించినచో విశేష లాభం కలుగగలదని సహకార శాఖామంత్రి శ్రీ మెహిదీ నవాజ్‌జంగ్ యిక్కడ చేనేత సప్తాహం సభలో సూచించారు.

చేనేత వస్త్రాల విక్రయాన్ని అభివృద్ధి చెయ్యడానికి వాణిజ్య రాయబార వర్గాలను విదేశాలకు పంపడం బాగా ఉపయోగకరమని మంత్రి శ్రీ నవాజ్ జంగ్ చెప్పారు.

వాణిజ్య రాయబార వర్గాలు విదేశాలకు వెళ్లడంవల్ల వివిధ దేశాల ప్రజల అభిరుచులు, అవసరాలు స్వయంగా తెలుసుకోవడానికి వీలు కలుగుతుందని మంత్రి అన్నారు. ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం అఖిల భారత చేనేత బోర్డు ప్రత్యేక అవసరమైన చర్యలు తీసుకొనవలసి వున్నారు. చేనేత పరిశ్రమ ముందు ముందు ఇతరుల సహాయం అవసరం లేకుండానే స్వశక్తిపై ఆధారపడ గలదన్న ఆశాభావం ప్రకటించారు.

ఇటీవల కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్‌గా రిటైర్ అయిన శ్రీ కె. సుబ్రహ్మణ్యం గారి చిత్రపటాన్ని శ్రీ నవాజ్ జంగ్ ఆవిష్కరించారు. శ్రీ సుబ్రహ్మణ్యం గారు సహకారోద్యమంలో ఉత్సాహంతో పనిచేశారని, చేనేత పరిశ్రమాభివృద్ధికి గొప్ప సేవ చేశారని మంత్రి ప్రశంసించారు.

శ్రీ జి. వీరభద్రరావుగారు మంత్రులు శ్రీ నవాజ్‌జంగ్, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ ఎన్. బి. పి. పట్టాభి రామారావు, శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగార్లను, ఇతర అతిథులను, అభిమానులను స్వాగతం చెప్పారు.

సభకు శ్రీ కె. అప్పయ్యగారు అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ ఎన్. బి. పి. పట్టాభి రామారావుగారు తమ ఉపన్యాసంలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు చేనేత పరిశ్రమకు చేసిన సేవను ప్రస్తుతించారు.

సిరిపురి [illegible] శ్రీ నందం [illegible] [illegible] స్వాగతం జరిగింది. మంత్రి [illegible] కాసు బ్రహ్మానంద రెడ్డిగారు ప్రసంగిస్తూ ప్రజలు చేనేత వస్త్రాలనే ధరించవలసిందిగా ప్రబోధించారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారు మాట్లాడుతూ సింహళం, బర్మా, మలయా, మరి కొన్ని దేశాలలో చేనేత వస్త్రాలపై నిబంధనలు వున్నవని చెప్పారు.

పెక్కుట ఆనాటి [illegible] నృత్య ప్రదర్శనం జరిగింది.

శ్రీ జి. పున్నయ్యగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

వచరు నంగ్లాలు వెలకోల్పాలని, ఆదే చేనేత పరిశ్రమకు శ్రీరామరక్షయని శ్రీ టి. టి. కె. పట్టుపట్టి కూర్చున్నప్పుడు, పవరు మగ్గాలు పెట్టటంవలన చేనేత పరిశ్రమ పతనమై కోట్లాది చేనేత పారిశ్రామికులు నిరుద్యోగులయ్యే ప్రమాదం వున్నందున దేశం మొత్తంలో ముందుగా ఆంధ్ర ప్రభుత్వమే పవర్ మగ్గాలు కూడదని సాహసించి నిర్ణయం తీసుకొని, దేశానికి ఆదర్శప్రాయమైంది. అట్టి నిర్ణయానికి బాధ్యత వహించిన శ్రీ గోపాలరెడ్డిగారికి చేనేత పారిశ్రామికులు ఋణపడి వున్నారు.

"చేనేత పరిశ్రమపట్ల ప్రభుత్వానికి సాను భూతి వుంది. కాని చేనేతపరిశ్రమ తన కాళ్లపై తాను నిలబడటానికి అవసరమైన చేయూత ప్రభుత్వం నుండి రాలేదు. అట్టి చేయూతకు రాబట్టటానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దీక్షతో కృషి చేయాలి. అందుకు శ్రీ గోపాలరెడ్డిగారు సహాయం చేయాలని కోరుతున్నాను."

శ్రీ గోపాలరెడ్డిగారు తన ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు:

"నిజానికి చేనేత పారిశ్రామికులు గత పది సంవత్సరాలలో చాల కష్టాలను ఎదుర్కొన్నారు. చిలపలు గంజి మగ్గాలకు ఎగ్గాటిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అలాంటి కష్టాలు రావటంవలననే, చేనేత పారిశ్రామికులు కష్టాలను ఎదుర్కొని, అవసరాలు తీర్చుకోటం నేర్చుకున్నారు. ఈనాడు మన రాష్ట్రంలో చేనేత సంస్థకు మించిన సహకార సంస్థ లేదు. సమస్యలను పరిష్కరింపుకోటంలో చేనేత పారిశ్రామికులున్న శాక్తి చక్యం ఇతరులకు లేదు. కాని, ప్రభుత్వాన్ని విసిగించక, కావలసిన కోర్కెలు సాధించుకోవటానికి చేనేతవారు "టెక్నిక్" ను ఇంకా బాగా అలవరచుకోవాలి. చేనేత పారిశ్రామికుల కోర్కెలు న్యాయమైనవే. చీరెలు, ధోవతులు వుత్పత్తిని కేటాయించబడవలసినదే. కాని, ప్రభుత్వం ఆ విధంగా చేయగలిగిన సహాయం స్వల్పం. ప్రజలు అభిమానంతో చేనేతబట్టను వాడాలి. 'చౌక' యని మిల్లుబట్ట వాడితే, ఇటు నేసేవారు, అటు కట్టేవారు వుభయత్రా నష్టాన్ని అనుభవించక తప్పదు. మన లక్ష్యం 'చౌక' మాత్రమే కాక, పొరుగువానికి వృత్తిని చూపాలి. కూడా వుండాలి. దీనిని ఎవరు మరిచినా దేశంలో శాంతి సౌఖ్యాలు వుండవు. ఈ దృష్టితో మనం చేనేత, చేతివృత్తులను ఆదరించి పోషించాలి. ఇది ప్రజల కర్తవ్యంగా వుండాలి."

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల సంఘ ప్రధాన-కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు, ఎ. పి. పి. సి. సభ్యులు శ్రీ రావుల హరిప్రసాద్ రావు, శ్రీ పూటుకూరి రామయ్యశ్రేష్ఠి గారలు కూడా వుపన్యసించిన తరువాత శ్రీ అక్కల కోటయ్యగారు వందనసమర్పణ చేశారు. 'జనగణమణ' గీతంతో సభ జయప్రదంగా సమాప్తమైంది.

చీరాల తాలూకాకు ఏర్పాటుచేసిన సబ్ ట్రెజరీని ఏర్పాటు చేయాలని, రెండవ తరగతి జ్యుడిషియల్ కోర్టును ఇచ్చట నెలకొల్పాలని చీరాల మండల కాంగ్రెస్ సంఘం, ఆరు గృహముల నిర్మాణమునకు అవసరమైన స్థలమును మంజూరు చేయుంచాలని జి. ఎల్. టి. డి. కంపెనీ గుమాస్తాల సంఘం వారు సమర్పించిన సన్మానపత్రాలకు మంత్రిగారు వుచితరీతిని సమాధానం చెప్పారు.

మంత్రి తన గౌరవార్థం శ్రీ పూటుకూరి రామయ్యశ్రేష్ఠిగారు చేసిన విందులో పాల్గొని, ఆ తరువాత కాలేజీని దర్శించారు. బాపట్ల వెళ్లేముందు శ్రీ రావుల హరిప్రసాద్‌రావుగారు చేసిన ఫలహార విందులో కూడా మంత్రిగారు పాల్గొన్నారు.

# కోటి 60 లక్షల మేరకు రైస్ మిల్లర్లు పన్నుల ఎగవేత

(స్వకీయ విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 12—ఒక కోటి 60 లక్షల రూపాయల మేరకు మిల్లర్లు కొనుగోలు పన్ను ఎగవేసినట్లు ధాన్యం వ్యాపారానికి సంబంధించిన ఖాతా లెక్కలను పరిశీలించగా తేలినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రలో 800 మిల్లులున్నవి. కనుక సగటున మిల్లు ఒకటికి 20 వేల రూపాయల వరకు ఎగవేయబడినట్లు లెక్క తేలిందట.

ధాన్యం వ్యాపారానికి సంబంధించిన లెక్కల వివరాలు సరిగా తెలుసుకొనే నిమిత్తం గత ఆగష్టు నెలలో ప్రభుత్వం కమర్షియల్ డిపార్టుమెంటును మిల్లులలో పనిచేసే కార్మికుల హాజరు పట్టీలను తనిఖీ చెయ్యవలసిందిగా ఉత్తరువు చేసింది. సరైన లెక్కలు తేల్చడానికి ఆవిధంగా ఉత్తరువు చెయ్యబడింది.

ప్రభుత్వం ఉత్తరువు ప్రకారం కమర్షియల్ డిపార్టుమెంటు లెక్కలు తయారు చేసింది. ఆ లెక్కలను బట్టి మిల్లులు కొన్న ధాన్యంలో దాదాపు మూడవవంతుకు పన్ను చెల్లించలేదన్న నమ్మకం కలిగింది. ఎంత ధాన్యం ఆడించడానికి ఎంతమంది పనివారు కావలసి వుంటారో లెక్క కట్టబడింది.

ప్రభుత్వం "మీ విషయమై ఎందుకు చర్య తీసుకొనరాదో సంజాయిషీ చెప్పవలసింది." అని మిల్లర్లకు నోటీసులు జారీ చేస్తూ వచ్చింది.

కాని, మిల్లర్లు ప్రభుత్వంవద్దకు వెళ్లి, కార్మికుల హాజరుపట్టికి, ధాన్యం కొనుగోలుకు సంబంధ మేమీలేదని, కార్మికులు అనేక పనులకోసం నియమింపబడుతున్నారని, కనుక ఈ విధంగా పన్నులు విధించడం చట్టవిరుద్ధమని విజ్ఞప్తి చేస్తూ వచ్చారు.

ఈ విషయమై "ఆంధ్రప్రభ" విలేకరి మిల్లర్ల ప్రతినిధి యొకరిని ఇంటర్వ్యూచెయ్యగా ఆయన యిలా అన్నారు:

'మిల్లర్ల ప్రతినిధులు [illegible] ప్రభుత్వం లక్ష్యపెట్టడంలేదు. ఈ పరిస్థితిలో 800 మిల్లులను మూసివెయ్యడం తప్ప గత్యంతరంలేదు. ఒక నెలలోజులపాటు సమ్మె చెయ్యబోతున్నాము. మార్చి 1 వ తేదీనుంచి సమ్మె జరుగగలదు. ఇక్కడ ఈ నెల 21 వ తేదీని ఆంధ్ర రైస్‌మిల్లర్ల అసోసియేషన్ సమావేశమవుతుంది. ఈ పరిస్థితులలో అనుసరించవలసిన విధానం నిర్ణయించబడగలదు.''

# ఆయుధ విసర్జనపై నెహ్రూతో లాడ్జి చర్చ

ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రత్యేక రాయబారిగా ఆరురోజులపాటు ఇండియా సందర్శనకై నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన శ్రీ హెన్రీ కాబట్‌లాడ్జి ప్రధాని పండిట్ నెహ్రూతో ఆయుధ విసర్జన సమస్యను గురించి, యితర అంతర్జాతీయ సమస్యలను గురించి చర్చించగలరని తెలుస్తున్నది.

శ్రీ లాడ్జి—ప్రెసిడెంట్ ప్రసాద్, డాక్టర్ రాధాకృష్ణన్, శ్రీ వి. కె. కృష్ణమీనన్‌లతో కూడా సంభాషిస్తారు. ఈ చర్చలు ప్రపంచ రాజ్యాల మధ్య శిఖరాగ్రసమావేశానికి దారి సుగమం చెయ్యగలవని భావించబడుతూవుంది.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌నుంచి ప్రధాని నెహ్రూకు శ్రీ లాడ్జి ఒక ప్రత్యేక సందేశం గొనివచ్చారు.

మద్రాసు, ఫిబ్రవరి 11—కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన క్రింద వివరించిన గవర్నమెంటు ప్రామిసరీ నోట్లు 1958 మార్చి, ఏప్రిల్ నెలలో చెల్లించవలసిన వడ్డీలను 1958 ఫిబ్రవరి 15 నుంచి మద్రాసులోని రిజర్వు బ్యాంకి వారు చెల్లిస్తారు.

ఇందులో కేంద్రానికి చెందినవి 1960–67 నాటికి నాలుగు రూపాయల నోట్లు, 1946 కు చెందిన కన్వర్షన్ నోట్లు, 1976 కు చెందిన రెండు పావలా వడ్డీ నోట్లు, 1970–75కు చెందిన తొలి అభివృద్ధి ప్రణాళికల నోట్లు, 1964 కు చెందిన జాతీయ ప్రణాళిక నోట్లు వున్నాయి. రాష్ట్రీ ప్రభుత్వాలలో 1960, 1961, 1962, 1967 సంవత్సరాలకు చెందిన మద్రాసు ప్రభుత్వం నోట్లు, మైసూరుకు చెందిన 1967 నోట్లు, ఆంధ్రకు చెందిన 1967 నోట్లు వున్నాయి.

# వాంఛూ కమిషన్ నివేదిక రేపే

(1 వ పేజీ తరువాయి)

వాంఛూ కమిషన్ నివేదికను ఉన్నత స్థాయిలో పరిశీలించే వరకు ఇందుకు సంబంధించిన తుది నిర్ణయానికి రాకూడదనే భావం అందరిలోనూ కానవస్తుంది.

కృష్ణమాచారిగారు ఆర్థిక శాఖలో గత కొన్ని సంవత్సరాలుగా చేసిన ఉత్తమ కృషి ఫలితంగా, విదేశీ కరెన్సీ నిల్వల కొరతవల్ల దేశం ఎదుర్కొన్న చిక్కులు పరిష్కారమైనాయని, అందుకు సంబంధించిన కృషికి భంగం కలిగినా ఇలాటి పరిణామాలు సంభవించడం శోచనీయమని, లాబీ వర్గాలలోని అభిజ్ఞ వర్గాలవారందరూ విచారిస్తున్నారు.

భీమా కార్పొరేషన్ నిధులను వినియోగించడానికి సంబంధించిన వ్యవహారం ఆర్థిక మంత్రి రాజీనామాతో ముగిసిపోదని, ఇంకా మరి కొన్ని దర్యాప్తులు అవసరం కాగలవని పరిశీలకులు భావిస్తున్నారు. భీమా కార్పొరేషన్ ఏర్పడిన నాటినుంచి దానికి సంబంధించిన వ్యవహారాలను, బేరాలను సమగ్రంగా విచారించ వలసిన అవసరం కాగలదని కూడా ఈ సందర్భంలో లాబీ వర్గాలు భావిస్తున్నాయి.

## మద్రాసుకు టి. టి. కె. ప్రయాణ సన్నాహాలు

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి ఇంకా క్రింది విధంగా వ్రాస్తున్నారు:—

వాంఛూ కమిషన్ నివేదిక ఒకవైపున ఉన్నతాధికార వర్గాలలో పరిశీలనలో ఉండగా, మరొకవైపున లాబీ వర్గాలలో శ్రీ కృష్ణమాచారిగారు కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగడం తథ్యమనే భావం ధ్రువపడిపోతున్నది.

వాంఛూ నివేదిక ఇంకా అత్యంత రహస్యంగా వుంచబడుతున్నప్పటికీ, ఆ నివేదిక పరిణామాలు ఆ తరువాత ఎలాంటివైనా ఉన్నప్పటికీ, ఆ నివేదికలోని అంశాలు మాత్రం శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఆర్థిక మంత్రిగా వుండిపోవడానికి ఏమాత్రం సహాయపడవని భావిస్తున్నారు.

ఈ నివేదిక ఫలితంగా, కేవలం వ్యక్తిగతంగా మంత్రుల బాధ్యతకు సంబంధించిన విషయాలు మాత్రమేగాక, తదితర విషయాలకు చెందిన సమస్యలను కూడా తెచ్చిపెట్టిందని లాబీ వర్గాలు భావిస్తున్నవి. శ్రీ కృష్ణమాచారిగారి దృష్ట్యా ఇందులో బాధ్యత ఎవ్వరిది అనేది ప్రధానాంశంగా లేదట. కొన్ని విషయాలు చెప్పడం, చేయడం జరిగి వున్నందున ఆత్మగౌరవం దృష్ట్యా తాను రాజీనామా చేసి తీరాలనే తిరుగులేని నిర్ణయానికి వచ్చారట.

శ్రీ కృష్ణమాచారిగారు గత ఏడు సంవత్సరాలుగా కేంద్ర మంత్రివర్గ [illegible] సభ్యులుగా వుంటున్నారు. ఆయన తప్పనిసరిగా మంత్రివర్గం నుంచి వైదొలగవలసివస్తుందని లాబీ వర్గాలు విచారిస్తున్నాయి. 11—57

శ్రీ కృష్ణమాచారిగారు, జవహర్‌లాల్ తనను ఆర్థిక మంత్రి బాధ్యత వదలనిని కోరినారట.

దృష్ట్యా ఆర్థిక మంత్రి రాజీనామాను ఆమోదించవలసి వుంటుంది. ఆ విధానాల దృష్ట్యాను, వ్యక్తిగతమైన దృష్ట్యాను మంత్రివర్గం నుంచి వైదొలగ నిర్ణయించుకున్నారని చెప్పుకుంటున్నారు.

శనివారంనాడు ఢిల్లీనుంచి మద్రాసు బయలుదేరడానికి కృష్ణమాచారిగారు ప్రయాణ సన్నాహాలు చేసుకున్నట్లు తెలుస్తున్నది. సభనుంచి, కాంగ్రెసు పార్టీ నుంచి కూడా రాజీనామా చేసి, రాజకీయాలకు దూరంగా వుండిపోవాలనే సంకల్పం కూడా ఆయన కలదని వదంతిగా ఉంది.

కేంద్ర మంత్రివర్గం రేపటి సమావేశంలో వాంఛూ నివేదికకు సంబంధించిన రాజ్యాంగ ధర్మమైన న్యాయశాస్త్ర సంబంధమైన వ్యవలను సమగ్రంగా పరిశీలించగలదని వ్యక్తి స్తున్నారు.

# మన కాలువలలోకి సింధు జలాల మళ్లింపు

## 1962 నుంచి ప్రారంభం కాగలదని లోకసభలో మంత్రి శ్రీ పాటిల్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—నేడు లోకసభ ప్రశ్న సమయంలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ శ్రీ జగదీశ్ అవస్థీ ప్రశ్నకు సమాధానం చెబుతూ, భారత ప్రభుత్వం పంజాబ్ నదులనుంచి నీటిని తన కాలువలలోనికి ఎట్టి పరిస్థితులు ఏర్పడినా 1962 నుంచి మళ్లించడానికి పూనుకుంటుందని స్పష్టపరిచారు.

సింధునదీ జలాల వినియోగ వివాదం తాజా పరిస్థితిని గురించి శ్రీ జగదీశ్ అవస్థీ, మరి 15 మంది సభ్యులు వేసిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాల మధ్య లోగడ జరిగిన తాత్కాలికపు ఒడంబడిక 1957 మార్చి 31 వ తేదీతో ముగిసిందని, అటుతర్వాత ఈ విషయమై ఎలాటి ఒడంబడికా జరుగలేదని ఆయన అన్నారు. ఉభయ దేశాల మధ్య నీటి పంపిణీ విషయమై ప్రపంచ బ్యాంకి అధికారరీత్యా చేయడానికి అంగీకరించిన సహకార విధానం కూడా 1957 డిసెంబర్ 31 వ తేదీతో అంతమైందని అన్నారు. కాని, ప్రపంచ బ్యాంకి ఉభయ పక్షాలకూ ఆమోదయోగ్యమైన ప్రతిపాదనలను చేయడానికి అనధికారరీత్యా సహకరించగలదని తెలుస్తుందని అన్నారు.

ప్రపంచం బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ ఇల్లిఫ్ ఇండియా, పాకిస్తాన్‌లకు వచ్చినప్పుడు, ఈ వివాద పరిష్కారానికి సంభావ్యమైన పెక్కు ప్రతిపాదనలు చర్చించబడ్డాయని, కాని ఫలితమేమీ జరుగలేదని అన్నారు.

ప్రశ్న: ఈ విషయాన్ని మధ్యవర్తి పరిష్కారానికి వదలడానికి పాకిస్తాన్ ఇష్టపడుతున్నట్లు పత్రికలలో పడిన వార్తలను మీరు చూచారా?

శ్రీ పాటిల్: ఆ వార్తలను చూచాను. కాని, ఈ విషయమై భారత ప్రభుత్వానికి పాకిస్తాన్ నుంచి సరాసరిగా ఎలాటి వర్తమానమూ చేరలేదు. ఈ విషయమై 1954 లో ఉభయ దేశాల మధ్య జరిగిన ఒడంబడికలో రెండు సర్వసత్తాక దేశాల మధ్య నీటి వనరులు మున్నగు వాటిని గురించి ఏర్పడిన వివాదం సంప్రతింపులు, ఒడంబడికలు ద్వారా పరిష్కరించుకోవాలనే నిబంధన కలదు. 1954 ఫిబ్రవరినాటి ప్రపంచ బ్యాంకి ప్రతిపాదనలకు అనుగుణంగా మధ్యవర్తి పరిష్కారం విషయమై సమాలోచిస్తామని భారత ప్రభుత్వం తెలియజేసింది.

ప్రశ్న: ప్రపంచం బ్యాంకి మధ్యవర్తిత్వం ద్వారా ఒడంబడిక కుదరకపోతే మన ప్రభుత్వం ఈ విషయంలో ఏం చేస్తుందండీ?

శ్రీ పాటిల్: ఈ ప్రశ్నకు పెక్కుసార్లు జవాబు చెప్పబడింది. ప్రపంచం బ్యాంకి కేవలం మధ్యవర్తిత్వం చేస్తున్నదే కాని, పరిష్కారం ఈ సమస్యకు సంబంధించిన ప్రభుత్వాల చేతుల్లో వుంది. పరిస్థితులు ఏమైనా, 1962 కు మనం పంజాబు నదుల నీటిని మన కాలువలకు మళ్లించే పరిస్థితిలో వుండగలము.

శ్రీ త్యాగి: ఇప్పుడు తాత్కాలికమైన ఒడంబడికల గడువంతా పూర్తయింది గనుక, ఆ కాలువలలో ప్రస్తుతం నీరు పారుతున్నదా?

శ్రీ పాటిల్: ఆ ఒడంబడిక లింకా అమలులో వున్నప్పటిలాగే ఆ కాలువలలో ఇంకా నీరు పారుతూనే వున్నదండీ.

## రాయబారులకు కొత్త ఉద్యోగాలు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 11—ఇంతవరకు కయిరోలో ఇండియా రాయబారిగా వున్న శ్రీ ఆలీయావర్‌జంగ్ యూగోస్లావియాలో ఇండియా రాయబారిగా నియమించబడగలరని, కయిరోలో శ్రీ ఆర్. కె. నెహ్రూ (పెకింగ్‌లో ఇండియా రాయబారి) రాయబారి పదవి స్వీకరిస్తారని, ప్రస్తుతం బెల్జియంలో ఇండియా రాయబారిగావున్న శ్రీ రాజేశ్వరదయాళ్ పాకిస్తాన్‌లో ఇండియా హైకమిషనర్‌గా నియమించబడగలరని తెలియవస్తున్నది.

# ఆంధ్రప్రదేశ్‌నుంచి దక్షిణ మండలందాటి బియ్యం తరలింపు

## లోకసభలో ప్రశ్న పరంపర

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—ఆహార శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడు లోకసభలో శ్రీ ఎన్. ఆర్. ఎం. స్వామి ప్రశ్నకు సమాధానం చెబుతూ, భారత ప్రభుత్వం వుత్తరువులకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్‌నుంచి దక్షిణ మండలానికి వెలుపల బియ్యం తరలించబడుతున్న సంగతి భారత ప్రభుత్వానికి తెలుసునని, ఇలా తరలించడం జరుగకపోతే, ఆంధ్ర ప్రదేశ్‌లోను, దక్షిణ మండలంలోని ఇతర రాష్ట్రాలలోను బియ్యం ధరలు ఇప్పుడున్నదానికన్నా తగ్గడం సంభవమేనని అన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు:

"ఆంధ్ర ప్రదేశ్‌లోని డెల్టా జిల్లాల నుంచి బొంబాయి, గోవా సరిహద్దులలోవున్న దక్షిణ మండలంలోని కొన్ని స్థలాలకు రైలుమీద బియ్యం తరలించడాన్ని భారత ప్రభుత్వం నిషేధించింది. మైసూరు ప్రభుత్వం గోవా చుట్టూ "బియ్యం రవాణా నిషేధం" ప్రాంతాన్ని కల్పించి, గోవాకుగాని, బొంబాయి రాష్ట్రానికి గాని దొంగతనంగా బియ్యం రవాణా కాకుండా చర్యలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి దక్షిణ మండలానికి ఆవల బియ్యం దొంగ రవాణాను అరికట్టడానికి అవసరమైన కట్టుదిట్టం చేయవలసిందిగా 1957 డిసెంబర్ మొదట్లోను, 1958 జనవరి మొదట్లోను కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సలహా యిచ్చింది. ఎలాటి చర్యలు తీసుకున్నదీ ఆంధ్ర ప్రభుత్వం ఇంకా తెలియజేయలేదు."

## మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు

హైదరాబాద్, ఫిబ్రవరి 12—ఆర్థిక మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డిగారు ఫిబ్రవరి 13 వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో నాగర్ కర్నూల్ తాలూకాలోని బాజినపల్లి జాతీయ వికాస కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఆయన ఫిబ్రవరి 16, 17 తేదీలలో కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తారు.

ఫిబ్రవరి 16 వ తేదీన కరీంనగర్‌లో ఆయన జిల్లా విద్యార్థి మహాసభలో ప్రసంగిస్తారు.

# 'చేనేత పరిశ్రమకు కొన్ని రకాల బట్టలు కేటాయించాలి'

## చీరాల సభలో మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి ప్రసంగం

చీరాల, ఫిబ్రవరి 9—"చేనేత బట్టల వాడకాన్ని ప్రోత్సహించటానికై ఇకముందు మనం మనం పెళ్లిళ్లకు, పండుగ శుభవేళలపై పెండ్లికి వచ్చేవారంతా చేనేత బట్టలను ధరించిరావాలన్న షరా చేర్చటం అవసరం. అంతే కాదు, రాజాజీ సూచించిన విధంగా చేనేత పరిశ్రమ రక్షణకు చీరెలు, ధోవతుల వుత్పత్తి కేటాయించాలి. అప్పుడే గత నూరేళ్లుగా మిల్లు పోటీకి తట్టుకోలేక చితికిపోతున్న చేనేత పరిశ్రమకు శాశ్వత రక్షణ సమకూరగలదు" అని నిన్న చీరాల 'యూనిటీ' భవన ఆవరణలో ప్రత్యేకాలంకరణలతో నిర్మించబడిన పందిరిలో జరిగిన అఖిలభారత చేనేత పంచమ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు చేనేత పరిశ్రమ యెడల తమ గాఢ అభిమానాన్ని ప్రకటించారు.

చీరాల, పేరాల చేనేత సహకార సంఘాలు, చేనేత కాంగ్రెస్ యాజమాన్యమున జరిగిన ఈ సభకు స్థానిక శాసన సభ్యులు, ఆంధ్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు అధ్యక్షత వహించారు. చీరాల బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల 'వందేమాతరం' గీతాలాపంతో సభ ప్రారంభమైంది. జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అక్కల కోటయ్యగారు మంత్రిగారికి, తదితర పెద్దలకు స్వాగతం చెబుతూ, దేశంలో నానాటికీ పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని తొలగించటానికి సర్వవిధాల సహాయపడగల చేనేత చేతివృత్తులకు రక్షణ అవసరమని, చిన్న చిన్న సహాయాలు చేసి చేతివృత్తుల వారిని సంతృప్తిపరచాలని ప్రభుత్వం యత్నించక, గ్రామాలలోని అశేష ప్రజానీకం సుఖంగా మనగలుగునట్లుగా ప్రభుత్వం సహాయపడాలని ఆర్థిక మంత్రిని అర్థించారు.

సభాధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్యగారు, చేనేత పరిశ్రమాభివృద్ధికి ఆంధ్ర ముఖ్యమంత్రిగా శ్రీ గోపాలరెడ్డిగారు సాహసించి తీసికొన్న చారిత్రాత్మక నిర్ణయాన్నిగూర్చి వివరిస్తూ ఇలా అన్నారు: "చేనేతకు చీరెలు, ధోవతులు ఉత్పత్తిని కేటాయించాలని మద్రాసు శాసనసభ, దేశంలోని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతూ వుండగా, దానిని వెనక్కునెట్టి, వేమగ్గాల స్థానే

# తెలంగాణాలో తక్కావీ ఋణం పుచ్చుకొన్నవారికి కొన్ని ప్రత్యేక సౌకర్యాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణాలో తక్కావీ బకాయిల పరిస్థితి గురించి పరిశీలన జరిపి, కొన్ని ప్రత్యేక సౌకర్యాలను కల్పించడానికి నిశ్చయించింది.

ఈ నిర్ణయం ప్రకారం దిగువ సౌకర్యాలు కల్పింపబడగలవు:—

(1) 1952 ఏప్రిల్ 1 వ తేదీవరకుగల మొత్తం వడ్డీ బకాయిలు రద్దుచేయబడగలవు. అయితే, వడ్డీ క్రింద ఇదివరకు చెల్లించబడిన సొమ్మును తిరిగి యిచ్చివేయడానికి అనుమతి యివ్వబడదు.

(2) 1952 ఏప్రిల్ 1 వ తేదీకి పూర్వం అప్పులు తీసుకున్న వారిలో 1366 వ ఫసలీలో పంద రూపాయలకు లోపుగా భూమి శిస్తు చెల్లించినవారి అందరి విషయంలోను పూర్తి అప్పు మొత్తాలు రద్దు చేయబడగలవు.

(3) 1957 జులై 1 వ తేదీవరకు గల తక్కావీ బకాయిలను ఆరు సాంవత్సరిక వాయిదాలలో చెల్లించవచ్చు. అయితే, అప్పటికి గల తక్కావీ బకాయీలను ఆరు వాయిదాలు, లేదా, అంత కంటె ఎక్కువ వాయిదాలలో చెల్లించడానికి వీలువున్న పక్షంలో ఆ ఏర్పాట్లలో మార్పులు ఏమీ చేయబడవు.

అవసరమైతే లోన్ ఆర్డర్లను సవరించాలని, ఈ కొత్త సౌకర్యాల ప్రాతిపదికపై 1958 మార్చి ఆఖరులోగా అప్పుల కేసులకు సంబంధించిన తాజా జాబితాను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

అప్పులు తీసుకున్నవారిలో ఋణపత్రాలను వ్రాసియివ్వని వారు ఎవరైనావుంటే వారి విషయంలో ఋణపత్రాలను 1958 మార్చి ఆఖరులోగా పూర్తి చేయించడానికి తగు ఏర్పాట్లు చేయాలని కూడా ఆదేశింపబడింది.

## పొగరాని పొయ్యిలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12—ఉత్తర ప్రదేశ్‌లో నమూనాగా తయారు చేయబడిన పొగరాని పొయ్యిలు కొన్నింటిని తయారుచేసి వాడి చూపిన తర్వాత నివేదిక సమర్పించవలసిందిగా హైదరాబాద్ ఇంజనీరింగ్ పరిశోధన శాఖవారిని, రాష్ట్రంలోని ఎక్స్‌టెన్షన్ క్షేత్ర కేంద్రాల ప్రధానాధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.

సమాజాభ్యుదయ, జాతీయ వికాస కేంద్రాలలో తయారు చేయబడిన పొగరాని పొయ్యిలలో కొన్ని బాగా పనిచేయడం లేదట. [illegible] ప్రమాదాలు జరిగిన కేసులు కూడా కొన్ని కలవట. పొగరాని పొయ్యిలను సక్రమంగా తయారుచేసి, వాటిని నిర్వహించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ ఉత్తరువులు జారీ చేశారు.

## సినిమా ఆపరేటర్ల పరీక్షఫలితాలు

మద్రాసు, ఫిబ్రవరి 12—1958 జనవరి 27 వ తేదీనుంచి, ఫిబ్రవరి 3 వ తేదీవరకు మద్రాసులో జరిగిన సినిమా ఆపరేటర్ల 19 వ పరీక్షలో ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని ఎగ్జామినర్ల గవర్నమెంట్ బోర్డువారు ప్రకటిస్తున్నారు.—

డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణులైనవారు:—33 37 43 50 61 67 72.

ఉత్తీర్ణులైనవారు:—2 3 4 5 6 7 8 9 10 11 12 14 16 18 19 20 22 24 25 26 27 28 29 30 32 34 35 38 39 40 41 42 44 45 46 47 48 49 52 54 55 56 57 58 59 60 62 63 70 73 74 76 77 78 79 82 83 86 87 88 89 94 99 100 01 03 06 11 13 15 18 19 22 23 28 30 32 33 34 35 38 39 40 43 45 46 48 49 50 51 52 53 54 59 60 61 62 65 66 71 73 74 175

# విదేశాంగ మంత్రి పదవికి చౌ ఎన్-లై రాజీనామా

## తన స్థానే మార్షల్ చెన్‌యీని నియమించవచ్చునని సూచన

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 11—చైనా ప్రభుత్వంలో తలపెట్టబడిన పెద్దమార్పు వరంగా చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్-లై తాను స్వయంగా కోరి విదేశాంగమంత్రి పదవినుంచి తప్పుకొన్నట్లు పెకింగ్‌లో నేడు ప్రకటించబడింది.

60 ఏళ్ల వయస్సు గల శ్రీ చౌ ఎన్-లై 1949లో కమ్యూనిస్టులు అధికారానికి వచ్చినప్పటినుంచి ప్రధాన మంత్రిగాను, విదేశాంగ మంత్రిగాను కూడా వున్నారు.

1954 లో అక్టోబర్ నెలలో స్టేట్ కౌన్సిల్ ఏర్పాటుచేసినప్పుడు మంత్రివర్గం సభ్యుల సంఖ్య 35 నుంచి 48 కి పెరిగింది.

1958 ఫిబ్రవరి ... 26 ...

# శిఖరాగ్ర సమావేశానికి నాందిగా మంత్రుల సభ

## జరగనవసరంలేదని డల్లెస్ ప్రకటన

### అగ్రనాయకుల సమావేశం జరుగగలదని ఐసెన్‌హోవర్, మెన్షికోవ్‌ల ఆశాభావం

వాషింగ్టన్, ఫిబ్రవరి 11—శిఖరాగ్ర సమావేశానికి నాందిగా విదేశాంగ మంత్రుల సమావేశం జరగవలసిన అవసరం లేదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫోస్టర్ డల్లెస్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

### చైనా సమస్య

### "పంచశీల"

### ఆర్థిక పరిస్థితిపై ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 11—అమెరికా ఆర్థిక పరిస్థితిపై ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఫిబ్రవరి 12 వ తేదీన ఒక ప్రకటన చెయ్యనున్నట్లు నేటి రాత్రి వైట్ హౌస్ ప్రకటించింది.

### ఈజిప్షియన్-సిరియా యూనియన్ ఫలితాలు

### శిఖరాగ్ర సమావేశం

#### ఐసెన్ హోవర్, మెన్షికోవ్‌ల చర్చ

వాషింగ్టన్, ఫిబ్రవరి 11—నేడిక్కడ వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు తన నియామక పత్రాలు అందజేసిన సోవియట్ రాయబారి శ్రీ మిఖైల్ మెన్షికోవ్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ...

# దక్షిణాఫ్రికా పరిశ్రమలలో జాతి విచక్షణ

## భారతీయులకు అనర్థదాయకమని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—

# అల్జీరియాకు సమితి పరిశీలకులు

## అమెరికా యోచన

లండన్, ఫిబ్రవరి 11—టునీసియన్, అల్జీరియన్ సరిహద్దు పొడుగున మిత్రరాజ్య సమితి పరిశీలకుల జట్టులను వుంచడానికి అమెరికా యోచిస్తున్నదనే వాషింగ్టన్ పత్రికా వార్తలు ఇక్కడ అధికార వర్గాల ద్వారా ఆసక్తి రేకెత్తించింది.

1949 లో పాలస్తీనా సంధి జరిగినప్పటి నుంచి ఇజ్రాయెల్‌కు, అరబ్ రాజ్యాలకు మధ్య సరిహద్దుల్లో సమితి పరిశీలకులు వున్నారు.

# ఫ్రెంచి యుద్ధ నౌకలపై టునీసియా నిషేధాజ్ఞ

## సదీ యూసఫ్ గ్రామంపై దాడిని గురించి భద్రతా సంఘానికి ఫిర్యాదు

టునిస్, ఫిబ్రవరి 11—బిజర్టా రేవులో ఫ్రెంచి యుద్ధ నౌకల ప్రవేశాన్ని టునీసియన్ ప్రభుత్వం నేటిరాత్రి నిషేధిస్తూ, ఒకవేళ అవి రేవులో ప్రవేశించడానికి యత్నిస్తే, వాటిపై కాల్పులు జరగగలవని హెచ్చరించింది.

ఇదే సమయంలో టునిసియన్ గ్రామంపై ఫ్రెంచి విమానాలు బాంబులు వేయడంపై భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యడానికి కూడా టునీసియన్ ప్రభుత్వం నిర్ణయించుకొంది.

### భద్రతా సంఘానికి ఫిర్యాదు

టునిస్, ఫిబ్రవరి 11—సాకీట్ సిదీ యూసెఫ్ గ్రామంపై ఫ్రెంచి విమానాలు జరిపిన దాడివిషయమై టునీసియన్ ప్రభుత్వం భద్రతా సంఘానికి ...

టునీసియాలో ఇంచుమించు 15,000 మంది ఫ్రెంచి సైనికులు ...

అల్జీరియా సరిహద్దుకు సుమారు 25 మైళ్ళ దూరంలో టునిస్‌కు పశ్చిమంగా 100 మైళ్ళ దూరంలోని లెక్ ఎల్ అర్బాల్ ...

### శ్రీ పినోతో ఇంటర్వ్యూ

పారిస్, ఫిబ్రవరి 11—న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ ప్రతినిధి శ్రీ జోసెఫ్ అల్సాప్‌కు తాను ఇంటర్వ్యూ ఇవ్వలేదని ...

### డల్లెస్ వ్యాఖ్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 11—పశ్చిమాఫ్రికాలో, ఉత్తరాఫ్రికాల స్నేహపూర్వక సంబంధాలకు ...

డల్లెస్ నేడు టునీసియన్ గ్రామంపై జరిగిన ఫ్రెంచి విమానాలదాడిని గురించి వ్యాఖ్యానించారు.

### బాధితులకు పరిహారం

# ఢిల్లీకి ఆఫ్‌గన్ రాజు ఆగమనం

## పాలం విమానాశ్రయంలో ప్రెసిడెంట్ ముస్సగు వారిచే ఘన స్వాగతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—ఆఫ్ఘనిస్థాన్ రాజు జహీర్ షా నేడు మధ్యాహ్నం కాబూల్ నుంచి ఇక్కడికి వచ్చారు. ఆయన 15 రోజులపాటు భారతదేశంలో పర్యటన జరుపుతారు.

... "ఆఫ్ఘనిస్థాన్ జిందాబాద్" అనే నినాదాలు చేశారు.

"భారత దేశాన్ని సందర్శించే అవకాశం నాకు కలిగినందుకు చాలా సంతోషిస్తున్నాను ..." అని అన్నారు.

# "నియంతృత్వంనుంచి ముక్తికి సమష్టి కృషి"

## బెంగుళూరులో డాక్టర్ హోచి-మిన్ సూచన

బెంగుళూరు, ఫిబ్రవరి 11—ఉత్తర వియత్నాం రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ హో-చి-మిన్ నేడు ఇక్కడ జరిగిన పౌర సన్మాన సభలో ...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—పశ్చిమ పాకిస్థాన్ ...

# పశ్చిమ పాక్‌లో లంచగొండితనం

## 1,000 ఉద్యోగుల నడవడిపై దర్యాప్తు

లాహోర్, ఫిబ్రవరి 10—పశ్చిమ పాకిస్థాన్ అవినీతి నిర్మూలన శాఖ 1,000 మందికి పైగా ప్రభుత్వోద్యోగుల నడవడిని గురించి దర్యాప్తు చేస్తున్నది.

# పేరుకోసం పైజు చెల్లింపు

లండన్, ఫిబ్రవరి 9—డబ్బు కోసం కీర్తి కోసం ఆకలివిందులలో పాల్గొనడానికి సిద్ధపడే యువతుల జాబితాను తయారుచేయడంలో లండన్ విదేశీ రాయబారి కార్యాలయాలవారు సహకరిస్తున్నారు.

# బెంగాల్ ప్రభుత్వ ఉద్యోగుల వాంఛలు

## నిర్దిష్ట ప్రతిపాదనలు చేయడానికి వచ్చేవారం ప్రతినిధుల సమావేశం

కలకత్తా, ఫిబ్రవరి 11—ఈ నెల 22, 23 వ తేదీలలో ...

22 ప్రభుత్వోద్యోగుల సంస్థల జాయింట్ కమిటీ ...

"ప్రభుత్వోద్యోగులలో నూటికి 50 మంది నెలకు 75 రూపాయలలోపు జీతాలు పుచ్చుకుంటున్నారు. వీరిలో నూటికి 44వంతు మంది ..."

... ముఖ్యమంత్రిని 30 వేల మంది ప్రభుత్వోద్యోగులు తమ సంతకాలతో అభ్యర్థన పంపారని ఆయన తెలిపారు.

### ఏమెన్ పట్టణంపై బ్రిటిష్ విమానాల దాడి

లండన్, ఫిబ్రవరి 11—బ్రిటిష్ ...

# వేతన నిర్ణాయక సంఘం ప్రశ్నావళి

## సమాధానాలకు గడువు పొడుగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—కేంద్ర ప్రభుత్వం నియమించిన వేతన నిర్ణాయక సంఘం వారు తమ ప్రశ్నావళికి సమాధానాలు పంపడానికి ఇదివరకు 20 రోజులు, అంటే ఫిబ్రవరి 20 నుంచి మార్చి 10 వ తేదీ వరకు పొడిగించారు.

# నిర్మాణ కార్యక్రమ సంఘాల ఏర్పాటు

## జిల్లా కాంగ్రెస్ సంఘాలకు ఏ. ఐ. సి. సి ఆదేశం

...

ఢిల్లీ, ఫిబ్రవరి 11—టునీసియా నుంచి ... 60 మంది అల్జీరియన్ ...

# నిరశన దీక్షలకు నెహ్రూ నిరసన

## ఢిల్లీ విద్యార్థి ఆత్మహత్యపై లోకసభలో చర్చ సందర్భంగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—ప్రతిపక్ష వర్గాల ...

"ఒకరిని తప్పు చేస్తే, మరొకరిని తప్పు చేయాలని వుందా?" అని అడిగారు.

# కలకత్తా, మద్రాసు పోర్టు ట్రస్టులకు ఋణం

## ప్రపంచం బ్యాంకి సంసిద్ధత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—కలకత్తా పోర్టు కమిషనర్లకు, మద్రాసు పోర్టుట్రస్ట్‌కు ... 17 కోట్ల రూపాయల ...

మద్రాసు పోర్టుట్రస్టు వారు 1958 మార్చి మూడవ తేదీనుంచి, కలకత్తా పోర్టు ట్రస్టు మార్చి 17 వ తేదీనుంచి ...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—రైల్వే శాఖ ... 'విశ్రాంతి గృహాలు' ...






# చిట్ టెండరు నోటీసు

## హైవేసు డిపార్టుమెంటు

దిగువ పనులకు నిర్ణీత ఫారములో ఎ. ఎ. ప్రాతిపదికను సీల్డు టెండర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి., మెదక్ సర్కిల్‌వారిచే హైదరాబాద్‌లో ఆయన ఆఫీసు 12—3—58 సా. 3 గం. ల (ఐ. ఎస్. టి.) వరకు స్వీకరించబడును ... సా. 3—15 గం. (ఐ. ఎస్. టి.) తెరువబడును.

ధరావతు సొమ్ము డిపాజిట్టు, టెండరు ...

ప్లాన్లు, స్పెసిఫికేషన్, ... 17—2—58 లగాయతు 11—3—58 వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. మెదక్ సర్కిల్, హైదరాబాద్ నుంచి పొందవచ్చును. ... "హైవేస్ నెంబర్ III ..." ... సంగారెడ్డి" అనుకు చెల్లించవలెను. ...

| | పేరు | టెండరు దాఖ్యా మెంట్ల ఖరీదు | ధరావతు సొమ్ము డిపాజిట్టు | పని పూర్తికావలసిన పరిమితి |
|---|---|---|---|---|
| 1. | ప్రెగ్నపూర్ నుంచి మెదక్ జిల్లా జగదేవ్‌పూర్‌వరకు రోడ్డు నిర్మాణం | రు. 18·36 | రు. 7,475 | 12 నెలలు |
| 2. | హైదరాబాద్ నాందేడ్, అకోలా రోడ్ 37/4 నుంచి 89/0 మైళ్ల వరకు ... | 30.60 | 17,595 | 12 నెలలు |

ఎస్. ముర్తాని,
చీఫ్ ఇంజనీర్ (హైవేస్).


ఉబ్బసము ప్రాణ నివారిణి

నో ఆస్తమా రేడికో సిరప్, రేడికో పిల్సు

ఇవి పూర్తి నివారణకు మందులు

నో ఆస్తమా శిరప్పు, పిల్సు, సిగరెట్సు అండ్ పొడరు (Smoking) ఇవి ఉబ్బసము నివారణ మందులు. ... 10,15, 20 సంవత్సరముల నుండి బాధపడుచు ... ఈ మందులు వాడి అపరిమిత ఆనంద సంతోషములు వెలిబుచ్చుచున్నారు. ...

REGD

కల్పతరు ఫార్మసీ... రాజమండ్రి

## టెండరు నోటీసు

**ఆంధ్ర ప్రదేశ్ పశు సంరక్షణ, మత్స్య శాఖకు పశువుల సప్లయి**

గొర్రెలు, మేకలు, ఒంగోలు ఎద్దులు, హల్లికార్ ఎద్దులు, ఆయా తరగతుల పశువులు తెలిపిన సంఖ్యలో సప్లయి చేసే నిమిత్తం, 24-2-58 సా. 4 గం. మించకుండా చేరునట్లు, సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అన్ని అంశములకు కలిపిగాని, విడివిడి అంశములకు గాని టెండర్లు పెట్టుకోవచ్చును. గొర్రెలకు, మేకలకు రు. 100/- లు, ఒంగోలు, హల్లికార్ ఎద్దులకు రు. 500/- లు, ముర్రా అండ్ సింధి పశువులకు రు. 1,000/- టెండరు డిపాజిట్ క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గానీ, ట్రెజరీలో గానీ "డిపాజిట్సు, రివిన్యూ డిపాజిట్లు, ధరావతు సొమ్ము డిపాజిట్లు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్" అకౌంటు హెడ్ క్రింద డిపాజిటుచేసి, సదరు చలాను టెండరుతో జతపరిచి పంపవలెను. టెండర్లు తెరచిన తరువాత గెలుపొందని టెండరుదారులకు సదరు మొత్తం వాపసు చేయబడును. టెండర్లు 25-2-58 ఉ. 11 గం. కు అనిమల్ హస్బెండ్రి అండ్ ఫిషరీస్ డైరెక్టరుగారి ఆఫీసులో తెరవబడును. టెండరుదారులు ఇష్టమైనచో ఆ సమయమున హాజరు కావచ్చును. గెలుపొందిన టెండరుదార్లు గొర్రెలు, మేకలకు రు. 500/- ఒంగోలు, హల్లికార్ ఎద్దులకు రు. 1,000/- ముర్రా అండ్ సింధి పశువులకు రు. 3,000/- లు డిపాజిటు చేయవలెను. కంట్రాక్టు పూర్తి చేయుటానికి గెలుపొందిన టెండరుదార్లు అగ్రిమెంటు వ్రాసి ఇవ్వవలెను.

సప్లయి స్థానమున పశువులకు డెలివరీ చేసే నాగున ధరలు తెలుపవలెను. పాడి పశువులకు ఒక పూట పాలు ఇచ్చే ప్రాతిపదికమీద ధరలు తెలుపవలెను. సప్లయిస్థానము వద్ద ఈ డిపార్టుమెంటు ఆఫీసర్లచే పశువులు పరీక్ష చేయబడును. 20-3-58 లోగా సప్లయిలు పూర్తి కావలెను.

సరిపడ్డ కొమ్ములు కాళ్ళుండు, ఫీడింగు పశువుల మేత, మేపేదిమెంటు వగైరాల బాధ్యత టెండరుదార్లే వహించవలెను. నిరాకరింపబడిన పశువులను ఫారం ఆవరణనుండి 48 గంటలలో తీసుకుపోవలెను.

### షెడ్యూలు నం. 1

గొర్రెలు 59 బల్లారి గొర్రెలు. (తెలుపు రంగువి) 37 గొర్రె పోతులు, 139 ఆడు గొర్రెలు కావలెను.

స్పెసిఫికేషన్లు: (ఏ) పుట్టుకతో కాని, రూపములో గాని, హైజాల్ గాని, సాధారణ విషయములో గాని జాతికి అనుగుణమైనవిగా వుండవలెను.

(బి) అవి 2 నుండి 4 దంతాల వయసు కలవై వుండ[illegible]

(డి) అవి ఏలాటి జబ్బులు గాని, అంగవైకల్యంగాని, అశక్తత గాని కలిగి వుండగూడదు.

సప్లయిస్థానము: నెల్లూరు గొర్రెలు నెల్లూరు జిల్లా, కావలి రైల్వే స్టేషనుకు 36 మైళ్ళలో వున్న చింతలదేవి, గవర్నమెంటు లైవ్ స్టాకు ఫారమువద్ద డెలివరీ చేయవలెను. బల్లారి గొర్రెలు, కర్నూలు జిల్లా, ఆదోని రైల్వేస్టేషనుకు 12 మైళ్ళలో వున్న బనవాశి గవర్నమెంటు లైవ్ స్టాక్ ఫారం వద్ద డెలివరీ చేయవలెను.

### షెడ్యూలు నం. 2

మేకలు: 56 జమునాపారి మేకలు, 38 ఆడవి, 18 మగవి, 54 బీటాల్ మేకలు, 37 ఆడవి, 17 మగవి కావలెను.

స్పెసిఫికేషన్లు: పైన తెలిపిన ఏ. బి. డి. షరాలు. ఇ. ఆడమేకలు రోజుకు 3 సా. లకు తక్కువ కాకుండ పాలు పితకగలిగి వుండాలి. ఈ డిపార్టుమెంటు అధికారుల సమక్షములో క్రిందటి రోజు సాయంత్రం పూర్తిగా పాలు పితికిన తరువాత 24 గంటలలో రెండుసార్లు వరుసగా పాలు పితికి పాల కొలత నిర్ణయింపబడును.

సప్లయిస్థానము: అన్ని మేకలకు గుంటూరు రైలు స్టేషనుకు 6 మైళ్ళలో వున్న లాం, గవర్నమెంటు లైవ్‌స్టాక్ ఫారం వద్ద డెలివరీ చేయవలెను.

### షెడ్యూలు నం. 3

ఒంగోలు ఎద్దులు: 90. హల్లికార్ ఎద్దులు 12

స్పెసిఫికేషన్లు: (ఏ) పుట్టుకతోను, రూపములోను, హైజాల్‌ను, సాధారణ విషయములలోను జాతికి అనుగుణమైనవిగా వుండవలెను.

(బి) అవి 2 నుండి 6 దంతాల వయసు గలవై వుండవలెను.

(సి) వాటికి క్షయరోగం గాని, జాన్ జబ్బు గాని, బ్రూసెల్లోసిస్ గాని వుండగూడదు. సదరు అంశములలో ఈ డిపార్టుమెంటు అధికారులచే పరీక్ష చేసి చూడబడును. వాటికి ఎట్టి అంగవైకల్యం గాని, అశక్తత గాని వుండగూడదు.

(డి) దాటులకు అవి తురుకుదనం కలిగి వుండి వెంటనే ఉపయోగమునకు తగినవై వుండవలెను.

సప్లయిస్థానము: ఒంగోలు ఎద్దులు: గుంటూరు రైలు స్టేషనుకు 6 మైళ్ళలో వున్న లాం గవర్నమెంటు లైవ్‌స్టాక్ ఫారంవద్ద డెలివరీ చేయవలెను.

హల్లికార్ ఎద్దులు: కర్నూలు జిల్లా, ఆదోని రైలు స్టేషనుకు 14 మైళ్ళలో వున్న బనవాశి గవర్నమెంటు లైవ్‌స్టాక్ ఫారంవద్ద డెలివరీ చేయవలెను.

డైరెక్టర్, అనిమల్ హస్బెండ్రి అండ్ ఫిషరీస్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ దక్కన్.
8-2-58.


## "శ్రీ మోటూరి సత్యనారాయణగారు బహుముఖ ప్రజ్ఞానిధి"

### హైదరాబాద్‌లో సన్మాన సభలో ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 8—శ్రీ మోటూరి సత్యనారాయణగారికి ఇండియా ప్రభుత్వం "పద్మశ్రీ" బిరుదు బహూకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయనను సన్మానించే నిమిత్తం దక్షిణ భారత హిందీ ప్రచారసభ—ఆంధ్ర కార్యాలయ భవనంలో 6 వ తేదీని సభ జరుపబడింది. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు.

స్వామి శ్రీ రామానందతీర్థ, శ్రీ కురుగంటి సీతారామయ్య, శ్రీ సి. నారాయణరెడ్డిగార్లు, మరి కొందరు ప్రసంగించారు. శ్రీ సత్యనారాయణగారి భాషాసేవ, దేశ సేవలను ప్రశంసించారు.

శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు తమ ప్రసంగంలో ఇలా అన్నారు:—"శ్రీ సత్యనారాయణగారు బహు సమర్థులు. వారిలో అనేక గుణములు ఉన్నప్పటికిని వారిని ఒక గొప్ప సంస్థ నిర్మాతగా ఎంచి వారిని అభినందిస్తున్నాను. వారు ఏపని చేపట్టినా, దానిని మిక్కిలి జయప్రదంగా నిర్వర్తిస్తారు. ప్రతి విషయమును కూలంకషంగా గ్రహిస్తారు. దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆయన సమర్థతకు ప్రమాణం. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయనవల్ల మనకు లభించినది. ఇటువంటి మహనీయులు మన దేశమునకు గర్వకారణం."

అనంతరం శ్రీ సత్యనారాయణగారు ఇలా ప్రసంగించారు:—"మీ అందరు నాయెడల చూపిన ప్రేమకు నేను కృతజ్ఞుడను. నేను భాషా కమిషన్‌లో ఒక సభ్యుడను. క్రమంగా భారత దేశంలోని మన విద్యాశాఖ, పరిపాలనా శాఖలు విజ్ఞాన వికాసం మొదలైనవాటిలో భారతీయ భాషల ద్వారా అభివృద్ధిని కలిగేటట్లు చేయుటయే భాషా కమిషన్ ఉద్దేశ్యం. రాజ్యాంగంలోని పదిహేడవ ప్రకరణం అభిప్రాయం సరిగా యుంది. 343 మొదలు 347 సూత్రములను గురించి చర్చ జరిగినప్పుడు కూడా ఎనిమిదవ సూచిలో ఉదహరింపబడిన భాషల నన్నింటిని వృద్ధి చేయుటయే ముఖ్య ఉద్దేశ్యంగా ఏర్పడింది. ఆ సూచిలో ఉదహరింపబడిన పదునాలుగు భాషలలో సంస్కృతం, ఉర్దూ కూడ వున్నవి. ఈ భాషల అవతరణ ఏదో నిర్ణయింపబడవలసియున్నది. హిందీ ప్రాంతీయ భాషగా కూడ వున్నది. కాని, అధికారభాషగా నిర్ణయింపబడిన హిందీ సర్వవిధాల అభివృద్ధి చేయబడవలసి వున్నది.

"ప్రస్తుతం ఇంగ్లీషు ఆక్రమించిన స్థానమును హిందీ ఆక్రమించి ప్రాంతీయ భాషలను అణచివేయగలదని పెద్ద భయం కొందరను పట్టుకొన్నది. అది కేవలం నిరాధారం. అట్టి భయం మేధైనా ఉన్నయెడల అది భాషలకు సంబంధించినది కాదు, [illegible] ప్రాంతీయ ప్రభుత్వములకు [illegible]

[illegible] అణచివేయుచున్నదో హిందీ కూడా అట్లే చేయగలదని అనేకమంది బాధ్యత గలిగిన పెద్దలే ఈ భ్రాంతిలో పడుచున్నారు. వారు తమకు కలిగిన ప్రాచీన వాసనలను విడిచిపెట్టలేక, క్రొత్త విషయములను ఉత్సాహంతో చూడలేక అట్లు భ్రమలో పడుచున్నారు.

"ఈనాటి యువజనులు ఈ విషయం తప్పుగా ఆలోచించ కూడదు. ఈనాటి యువకులు కేవలం సేవా దృష్టినే ప్రధానంగా పెట్టుకొని వివిధ ప్రాంతములలో మన్ను ప్రజలను [illegible] రాజకీయంగా వివిధ ప్రాంతీయ భాషల ద్వారా ఏక సూత్రంతో బంధించుటకు ప్రయత్నం చేయాలి. మన దేశంలో అనేక భాషలు ఉన్నప్పటికి ఏ ఒక్క సామ్యతకు భంగం కూడా కలిగి జరుగలేదు. మన ప్రాచీనులు అన్ని విభేదాలు ఉన్నప్పటికి ఒక్కటే విజ్ఞానమును వృద్ధిచేసి యున్నారు. అవిచ్ఛిన్నంగానున్న విజ్ఞానసౌధమును నిర్మింపగలిగాము.

"దక్షిణభారత హిందీ ప్రచారసభ ఈ విజ్ఞాన సమైక్యతకును, సమన్వయమునకును పాటుబడుచున్నది. దాని శాఖలును ఆ పనినే చేస్తున్నవి. ప్రాంతీయ భాషలు వృద్ధి పొందుటకే మొట్టమొదట ప్రయత్నం చేయతగునని ఈ సభ ప్రచారమై వున్నది. ఇతర ప్రాంతములలోని భాషలు కూడా అక్కడక్కడ వృద్ధి పొందవలెనని బోధ చేయుచున్నది.

"ప్రాంతీయ భాషలు ఇంగ్లీషు నుండి తమ ఆధిపత్యమును సంపాదించుకొన్నవి.

ఆ భాష సహాయంతో మన ప్రాంతీయ భాషలను వికసింపజేసుకొన్నవారు ఇంగ్లీషు భాష నిజముగా మనకు ఉపకారియే కాగలదు.

"ఏ భాషలకు ఏ స్థానమేర్పడి వుండవలెనో స్పష్టంగా నిర్దేశింపబడనందువల్ల చిక్కులు కలుగుచున్నవి. ప్రాంతీయ భాషలు న్యాయంగా తాము వుండవలసిన చోటున అధిష్ఠింపబడియున్నప్పుడు ఇంగ్లీషుకు బదులుగా అందరకు అర్థమయ్యే జాతీయభాష, ఒకటి ఇంగ్లీషు స్థానమును ఆక్రమింపగలదు. హిందీ తన ప్రాంతములలో విశేష వ్యాప్తిలో నుండగలదు. ఆ హిందీ ప్రాంతములలో దాని అవసరం మిక్కిలి పరిమితం చేయబడగలదు. కాని, చాలకాలం వరకు ఇంగ్లీషు కూడా మనకు ముఖ్యమైన రిజర్వాయరుగా వుండగలదు. ఆ రిజర్వాయరు నుండి మన ప్రాంతీయ భాషలు గొప్ప శక్తిని, ఔన్నత్యమును, వికాసమును పొందగలవు. హిందీ ప్రచారసభ యీ సిద్ధాంతం కొరకే పాటుపడుచున్నది. ఇందుకొరకే ప్రచారం చేయుచున్నది. ఈ విషయమును గురించి మీరందరు ఏకాభిప్రాయంతో వుందురని నేను ఆశించుచున్నాను."

అధ్యక్షులు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు శ్రీ సత్యనారాయణగారి భాషా సేవను గురించి ముచ్చటించారు.

అనంతరం శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు సభకు వచ్చిన పెద్ద లందరకు కృతజ్ఞత తెలిపినవెనుక సభ ముగింపబడింది.

---

హైదరాబాద్, ఫిబ్రవరి 11—ఏటి కొప్పాక సహకార వ్యవసాయ పారిశ్రామిక సంఘం యజమానులకు, కార్మికులకు మధ్య బోనస్ విషయమై ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కరించవలసిందిగా హైదరాబాద్‌లోని ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.



లఘు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు యిటీవల చల్లపల్లి వచ్చినప్పుడు తీయబడిన ఫొటో. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య. శ్రీ మండలి వెంకటకృష్ణ రావుగార్లను కూడా ఫొటోలో చూడవచ్చు

# సహకార వ్యవసాయంలోని సాధక బాధకాలు

## ముందుగా కొల్లేటి భూములలో ప్రభుత్వం పరిశోధనలు జరిపించాలని శ్రీ రంగా సూచన

### పశ్చిమ గోదావరిజిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ భవనానికి ప్రారంభోత్సవం

ఏలూరు, ఫిబ్రవరి 6— "సహకార వ్యవసాయ క్షేత్రాల స్థాపన ద్వారా అధికోత్పత్తిని సాధించగలమని, ఆ విధంగా రైతుల ఆర్థిక, సాంఘిక, నైతిక, స్వతంత్ర జీవిత ప్రమాణాన్ని వృద్ధిపరచగలమని చెప్పడం కంటె, [illegible] యూనియన్, ప్రభుత్వాలు కొల్లేరు భూములలో సహకార వ్యవసాయ పద్ధతులను అనుసరించి, వాటి సత్ఫలితాలను నిరూపించడం మంచిది. అప్పుడు ఈ డెల్టా జిల్లాలలోని రైతులు సహకార వ్యవసాయాన్ని అంగీకరించగలుగుతారు" అని అఖిల భారత సహకార యూనియన్ ఉపాధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు, శ్రీ ఎన్. జి. రంగాగారు నిన్న సాయంకాలం ఇక్కడ, పశ్చిమ గోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ భవనా[illegible] చేస్తూ అన్నారు.

[illegible] కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు అధ్యక్షత వహించారు. సభకు జిల్లా నలుమూలలనుండి చాలా మంది రైతులు, భూస్వాములు హాజరైనారు.

పార్లమెంటు సభ్యురాలు కుమారి [illegible] వేదకుమారి ప్రార్థనతో సభా కార్యక్రమం ప్రారంభింపబడింది. రాజ్యసభ సభ్యులు, ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు సభికులకు స్వాగతమిచ్చారు. ఫెడరేషన్ తరఫున స్వాగతపత్రం చదివి రంగాగారికి సమర్పించారు.

ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు డాక్టర్ మూల్పూరి రంగయ్యగారు జాతీయ జెండా ఎగురవేసి, అధికోత్పత్తికిగాను దేశంలో నేడు జరుగుతున్న ఆందోళనను గురించి ముచ్చటిస్తూ, వ్యవసాయాన్ని గురించి ఏమీ తెలియనివారందరు ఆహారధాన్యాల అధికోత్పత్తినిగురించి, అతిశయంగా ఉపన్యసించడం నిజంగా దురదృష్టమన్నారు. అధికోత్పత్తి పేరుతో సహకార వ్యవసాయ క్షేత్రాలు ఏర్పాటు చేయాలని వుంటున్నారన్నారు. సహకారం మానవుని కోసం పుట్టిందిగాని, మానవుడు సహకారం కోసం పుట్టలేదన్నారు. నిజంగా సహకార వ్యవసాయం వలన అధికోత్పత్తి జరుగగలదనే నమ్మకం ఉంటే ప్రభుత్వం కొల్లేరులోగల 48 వేల ఎకరాలలో ఈ సహకార వ్యవసాయాన్ని అమలుపరచి చూపడం మంచిదన్నారు. తమ అభిప్రాయంతో రైతు లేకీభవించడం లేదని, రైతు అధికంగా పండించడం లేదని నేరం వారిమీద వేయడం తగదన్నారు. రైతులకు అవసరమైన సహాయం ప్రభుత్వం చేస్తే తప్పకుండా హెచ్చు పంటలను పండించగలరని, లేనిపోని మార్పులను చేసి నందువలన లాభం కంటె నష్టమే ఎక్కువగ కలుగగలదని అన్నారు.

### గాంధీ చిత్ర పటావిష్కరణ

అసెంబ్లీ సభ్యులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడుగారు గాంధీ మహాత్ముని ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు.

శ్రీ ఎన్. జి. రంగాగారు తమ కిచ్చిన స్వాగతపత్రానికి కృతజ్ఞతాభివందనము లర్పించి ఇలా ఉపన్యసించారు:

"మీ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ భవనం మొదటి అంతస్తు ప్రారంభోత్సవం చేసే భాగ్యం కలుగజేసినందుకు నాకు చాలా ఆనందంగా వుంది. ఇలాంటి మార్కెటింగ్ ఫెడరేషన్‌లు దేశమంతటా జిల్లా కొకటిచొప్పున స్థాపించాలని నేను 1923వ సంవత్సరంనుండి చెబుతున్నాను. నా అభిప్రాయం ప్రభుత్వం కూడా అప్పట్లో అంగీకరించింది. అయితే ఈ మార్కెటింగ్ ఫెడరేషన్‌లు ఎందుకు? మరే ఇతర సంస్థలు, వ్యాపారస్థులకు లేనిది ఒక్క రైతులకోసం ఇవి ఎందు కేర్పాటుచెయ్యాలి?

"సాధారణంగా రైతులకు శక్తి తక్కువ. ఆర్థిక శక్తి మరీ తక్కువ. రైతు పండించిన పంట [illegible] ధరలు వచ్చేవరకు నిలవవుంచుకోవ[illegible] లేక నష్టాలపాలు అవడం జరుగుతూ ఉంటుంది. ఈ నష్టాలవల్ల రైతుల ఉత్సాహం పోతుంది. వ్యవసాయానికి నష్టం జరుగుతుంది. పంటలు తగ్గుతాయి. అందుచేత కష్టపడి పండించిన పంటకు సరియైన ధర, మార్కెట్టు అభిరుచి [illegible] చెందవలెను. ఈ మార్కెటింగ్ ఫెడరేషన్‌లు రైతులకు రక్షణ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో యివి స్థాపించబడ్డా యన్నాను. ఇది ప్రపంచమంతటా అంగీకరించి ఆచరిస్తున్న సిద్ధాంతమే. డెన్మార్కులో ఇలాంటి ఫెడరేషన్‌ల ద్వారా రైతులు తమ తమ పంటలకు తగిన ధరలు వచ్చేవరకు నిలవ జేసుకుని లాభాలను పొందుతున్నారు. ఉత్సాహంతో అధికపంటలను పండిస్తున్నారు. ఇకాక అధికోత్పత్తితో ప్రపంచంతో పోటీ చేస్తుంటున్నారు. దీనికి కారణం ఈ సహకార మార్కెటింగ్ విక్రయ విధానంవల్ల కలుగగల లాభాలను వారు గుర్తించారు. అందుచేత లాభాలను పొందుతూ పంటల అధిక ఉత్పత్తికి కృషి చేస్తారు. అందుచేత యిలాంటి మార్కెటింగ్ ఫెడరేషన్‌ల స్థాపన దేశంలో ఎంతయినా అవసరం ఉంది. అంతేకాకుండా రైతులకు కావలసిన ఎరువులు, మందులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, పంపులు, ట్రాక్టర్లు మొదలగునవన్నీ సహకార సంఘాల సంస్థద్వారా రైతులకు అందించడానికి ఏర్పాటు చేయాలి. వీటన్నింటికి డబ్బు కావాలి. మా రెండవ పంచవర్ష ప్రణాళికకు కావలసిన అంచనా మొత్తం రు. 4,800 కోట్లు కంటె ఇంకా ఎక్కువగా కావాలి. రైతులకు సదుపాయాలను ప్రభుత్వం కల్పించిన నాడు దేశం సుభిక్షం అవడానికి ఏ మాత్రం సందేహం లేదు.

"దేశంలో నేడు వ్యవసాయాన్ని గురించి ఏమీ తెలియని వారంతా ఉపన్యాసాలు దంచేస్తున్నారు. అధికోత్పత్తికి సలహాలను చేస్తున్నారు. భూ సంస్కరణలలో ఆరోక భాగమంటున్నారు. అధికోత్పత్తి పేరుతో సహకార వ్యవసాయ క్షేత్రాలను స్థాపించి, సహకార వ్యవసాయం చేయించాలని అంటున్నారు. ఇలా చెప్పడంకంటె ప్రభుత్వాలు కొల్లేటిలో తమకున్న భూములలో సహకార వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టి ఆచరించి చూపించరాదూ? దాని వలన సత్ఫలితాలు కలిగితే ఈ డెల్టా జిల్లాలలోని రైతులంతా మీ సలహాను అంగీకరించి వ్యవసాయం చేస్తారని నాకు గట్టి నమ్మకం ఉంది. అలా ఎందుకు చెయ్యరో నా కర్థం కాదు.

"ఇంతవరకు ఈ దేశంలో పరిశోధనక్రింద చేసిన సహకార వ్యవసాయ ఫలితాల వలన ఎన్నో నష్టాలుకలిగాయని అనుభవపూర్వకంగా తెలుసుకున్నప్పటికీ, సహకార వ్యవసాయానికి మించినది లేదు. అందుచేత ఈ వ్యవసాయాన్ని అన్ని విధాల ప్రోత్సహించాలి. ప్రభుత్వం దీనిని అమలు పరచడానికి అర్థబలం, అంగబలం ఉపయోగించాలంటూ ఎందుకు పట్టుపడుతున్నదో నా కర్థం కావడం లేదు. ఇతర దేశాల్లో సహకార వ్యవసాయమే తమ జాతీయ అభిమతమని చెప్పుకొని ఈ వ్యవసాయాన్ని అమలులోపెట్టి అనేక నష్టాలు పొంది, ఉత్పత్తి తగ్గిపోవడమేకాక, రైతులలోగల దీక్ష, వ్యవసాయంపట్ల ప్రకృతిసిద్ధంగా వున్న ఆకాంక్ష తగ్గిపోయి చేతులు కాల్చుకున్నాయి. అలాంటప్పుడు సహకార వ్యవసాయమే మన అధికోత్పత్తికి శరణ్యమంటూ ప్రాకులాడ్డం దేనికో నాకు తెలియటం లేదు. డెన్మార్కు, జపాన్, ఐర్లండ్, స్కాండినేవియా దేశాలలో, కొద్ది కొద్ది భూవసతులుగల రైతులు సామూహిక వ్యవసాయం ద్వారా అమోఘమైన ఫలితాలను పొందిన[illegible] పరిస్థితులను పెంపొందించ జేసుకొని అధిక పంటలను పండించుకొంటూ సుఖంగా జీవితాలను గడుపుకొంటున్నారు.

### ఇతోధికంగా ప్రభుత్వ సహాయం

"రైతులు ఉత్సాహాన్ని, విశ్వాసాన్ని పొందు చేయకండి అని మనవి చేస్తున్నాను. రైతులో ధైర్యం లేదని, అధిక పంటలను పండించటం లేదని [illegible] అన్యాయం. భారత రైతాంగానికి భూమి మీద వున్న ప్రేమ, [illegible] జగత్ప్రసిద్ధం. రైతులకు కుటుంబాలమీద కంటె తమ పొలంమీద ప్రేమ హెచ్చుగా వుంటుంది. రైతులకు తగినంతగా ప్రభుత్వం సహాయం సడితే, రైతాంగం కష్టపడి పని చేస్తుంది. వారికి శాస్త్ర జ్ఞానం వుంది. మీకు కావలసినంత ధాన్యం పండించి యివ్వగలరు. ధర్మానికి, చరిత్రకు, అనుభవానికి విరుద్ధంగా చేయకండి."

"యుగోస్లేవాకియా మొదలగు విదేశాలలో సహకార వ్యవసాయం అమలులో పెట్టి అనేక నష్టాలకు గురియై, తిక్క తిరిగి [illegible] ఇవాళనాటికి 80 మంది సహకార వ్యవసాయంలోనుంచి బయటకు వచ్చి సుఖంగా వ్యవసాయం సామూహిక పద్ధతుల మీద చేసుకుంటున్నారు. ఆ లాగే పోలెండులో కూడా జరిగింది. ఈనాదేశంలో ఏదో జరుగుతోంది. కనుక ఆ సిద్ధాంతాన్ని ఇక్కడ అమలులో పెట్టాలడం సౌమ్యమే కాగలదు."

### "గ్రామదానోద్యమం హానికరం"

"గ్రామదానమంటూ మరొకటి బయలు దేరింది. దీనినే పంచాయితీ రాజ్యం, పంచాయితీ భూస్వామ్య రాజ్యం అని కూడా అంటున్నారు. తీర్మానాలు జోరుగా జరిగిపోతున్నాయి. ప్రాగ్జ్యోతిపురం అంటూ ఒకటి బయలుదేరింది. గ్రామ భూమి అంతా పంచాయితీకిస్తే ఏమవుతుందో ఆలోచించుకోండి. ఏమున్నా చెబితే ఈ రంగా కేమీ తెలియదంటారు. మీరు సినిమాలు చూస్తూనే ఉంటారు. ఈ మధ్య "పెద్ద మనుష్యులు", "ఎత్తుకు పైఎత్తు" సినిమాలు వచ్చాయి. వాటిని చూస్తుంటే ఈ పంచాయితీ రాజ్యాల సంగతి నే చెప్పేదానికంటే మీకే బాగా తెలుస్తుంది. ఇలాంటి వాటికి ప్రభుత్వం ప్రజలసొమ్మును ఖర్చుపెడుతూ, తన సిబ్బందిని ఉపయోగిస్తున్నది. ఈ రెండింటికి నా అసమ్మతిని వ్యక్తపరచడం జరుగుతోంది. అందుచేత ప్రజలు ముఖ్యంగా రైతాంగము ఇందులోవుండే వాస్తవాన్ని కనుగొని నాకు చేయూతనిచ్చి తద్వారా తమ్ము తాము రక్షించుకొంటారని ఆశిస్తూ, యీ అవకాశం నాకు లభింపజేసిన మంత్రులందరికి మరొక మారు నా కృతజ్ఞతను తెలియజేస్తున్నాను."

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారి వందన సమర్పణతో సమావేశం పూర్తి అయింది. శ్రీ రంగాగారి గౌరవార్థం విందు చేయబడింది. పెద్దలు చాలా మంది పాల్గొన్నారు.

## లోక సభలో కోరంలేని పరిస్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—నేడు లోక సభలో బడ్జెటు సమావేశం ప్రారంభంనుంచే కోరంలేని పరిస్థితి ఏర్పడింది.

భోజన సమయంలో (మధ్యాహ్నం 1-0 నుంచి 2-30 వరకు) లోక సభలో కోరం సట్లు పట్టుదల చూపక పోవడం పరిపాటి. కాని, నేడు భోజన సమయం తర్వాత ఒక గంట దాటినప్పటికీ కోరం లేకపోయింది. ఈ విషయాన్ని జనసంఘ్ సభ్యుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి స్పీకరు దృష్టికి తెచ్చారు.

## లాలాగూడా రైల్వేవర్క్‌షాప్ పనివారలకు వైద్యసౌకర్యాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10— రైల్వే వర్క్‌షాపులలో పని చేసే కార్మికులకు వైద్య సౌకర్యాలను కల్పించడానికి రెండు అంబ్యులెన్స్ కేంద్రాలు ప్రారంభింపబడినవి. అందులో ఒకటి లాలాగూడాలోని రైల్వే వర్క్‌షాపులోను, రెండవది మెట్టుగూడాలోని రైల్వే వర్క్‌షాపులోను ఏర్పాటు చేయబడినవి. ప్రతి కేంద్రంలోను ఒక డాక్టర్, ఒక డిస్పెన్సరీ, ఒక మేల్ నర్స్ వుంటారు. రైల్వే వర్క్‌షాపులలో పని చేసే కార్మికులకు ప్రమాదాలలో గాయాలు తగిలినప్పుడు వైద్యసహాయం చేయుటానికి ఈకేంద్రాలు [illegible]

## 'ధాన్యం ధరలను పెంచాలనడం సబబు కాదు'

### పేదసాదల క్షేమం కోరాలని శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి వివరణ

శృంగవృక్షం, ఫిబ్రవరి 7—"ప్రస్తుతం ధాన్యం ధరలను పెంచవలసిందని చెప్పే స్థితిలో నేను లేను. ఇప్పటి ధరలు అందరికి అందుబాటులో వున్నవి. ధాన్యం కొనుక్కోవలసిన వారు చాలామంది వున్నారు. సన్నకారు రైతులు నూటికి 70 మంది పెద్ద భూస్వాముల వద్ద కొనుక్కొని తినవలసినవారే." అని అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు శృంగవృక్షం గ్రామంలో తనకు సన్మానం జరిగిన సందర్భంలో సభలో చెప్పారు.

శ్రీ రాజుగారు తన ఉపన్యాసంలో యింకా ఇలా చెప్పారు:—

"ఒక మంత్రి, కొందరు కాంగ్రెస్ పెద్దలు ధాన్యం ధరలను పెంచవలసిందిగా అశోకమెహతా కమిటీకి సూచించారు. దానికి కూడదన్నాను. పేదవార్లను దృష్టిలో పెట్టుకొనని దరాజ్యాంగం ప్రజాస్వామిక మైనది కానేరదు. భూస్వాములు చిన్న రైతుల వద్ద నుంచి ధాన్యం లాగేస్తున్నారు. ఈ పద్ధతి మంచిది కాదు అని కాంగ్రెస్ తరపున చెప్తున్నాను. మాకు సంబంధం లేదంటే ప్రభుత్వాన్ని కలుగజేసుకో[illegible] కోరగలను. మనం తినాలి, మన ప్రక్కన వున్నవారి బాగు చూడాలి. సంఘం నష్టపడకుండా చూడాలి. కాంగ్రెస్ ఏమి చేసినా రైతు క్షేమం కొరకే చేస్తుంది. ప్రజాస్వామ్య విధానం అంగీకరించి ఓటింగ్ హక్కు నిచ్చింది. భూస్వామ్య సంస్కరణలు ప్రవేశపెట్టబోతున్నది.

"122 కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టి కృష్ణా నదిపైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించి 40 లక్షల ఎకరాలు సాగు లోనికి తీసుకొనిరాబోతుంది. గోదావరి నదిపై ప్రాజెక్టు నిర్మించి మన ఆహారం కొరత 45 లక్షల టన్నుల కొరత తీర్చి, "ఆంధ్రదేశం అన్నపూర్ణ" అనే నామం సార్థకం చేసుకుంటుంది. గోదావరి మీద ప్రాజెక్టు తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడగలదు."

రాయలసీమ పరిస్థితులను గురించి మాట్లాడుతూ శ్రీ రాజుగారు ఇలా చెప్పారు:—

"రాయలసీమ వెనుకబడిన ప్రాంతం. తాలూకా కేంద్రంలో రోడ్లు లేవు. జిల్లా కేంద్రములో దీపాలు లేవు. 1 కోటి 7 లక్షల మంది ప్రజలను బాగు చేయాలి. శ్రీ సంజీవరెడ్డిగారు వీరిని బాగు చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. మనతో వాళ్ళ చేరడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది? 3 కోట్ల 12 లక్షల జనాభా సమస్యలు ఒక సంవత్సరంలో తీరేవి కావు. ఆహార సమస్య ఇకమీదట వుండకుండా చూసుకోవాలి. రష్యాలో ఆహార సమస్య తీర్చలేదని ఒక మంత్రిని పదవి నుండి తొలగించారు.

"భూస్వామ్య సంస్కరణలు నా వివాదం కాదు. అది కాంగ్రెస్‌వారి వివాదం. ఈ వివాదం చేసే అనేక లక్షల మందిలో నేనొకడను. మంత్రిత్వాలు శాశ్వతం కావు. ఈ వివాదం అమలు జరుపుతాము. వేల ఎకరాలు కలిగి ఆర్. యస్. నెంబర్లు తెలియని వారు కూడా రైతులేనా? జమీందారులను, చిన్న చిన్న జాగీర్దారులను, ఈనాందారులను రద్దు పరచినప్పుడు సెహబాస్ అన్నారు.

అప్పుడు సెహబాస్ అన్నవారే ఇప్పుడు అడ్డు తిరిగారు. ఈ భూములను ఏ విధంగా పంచిపెడతారు అని విమర్శిస్తున్నారు. ఈ సంస్కరణలు ఒక్కరాత్రిలో కక్షతో చేసేవి కావు. భూసంస్కరణలు అధికోత్పత్తిని ఉద్దేశించి చేయబడుచున్నవి. సామాన్య రైతులకు కష్టం కలిగించే సంస్కరణలు కాంగ్రెస్ ఎన్నడూ చెయ్యదు. ఈ సంస్కరణల వలన నాటికి పదిమందికి కోపం రావచ్చు. ఈ విషయం గురించి అనేకమంది స్వలాభపరులు అనేక రకములుగా దుష్ప్రచారం చేస్తున్నారు. మంచి కార్యం చెయ్యలేరు. చేస్తే దుష్ప్రచారం. అన్ని పరిశీలన చేసుకోవాలి. మంచి కార్యం చేయుటకు వీరత్వం, కృషి కావాలి. రైతులకు నష్టం వచ్చే పనిని కాంగ్రెస్ చెయ్యదు. రక్తపాతం లేకుండా శాసనరీత్యా కాంగ్రెస్ తన శాసనాలను అమలు జరుపుతుంది."

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలియపరుస్తూ ఇలా ప్రసంగించారు:

"మీరు ఇన్ని పూలమాలలు వేసి నా బాధ్యతలను యినుమడింప జేశారు. మీరు చేసిన సన్మానానికి నా హృదయపూర్వక అభివందనలు. బాధ్యతలను సక్రమ మార్గంలో నిర్వహించినప్పుడే మీ ప్రేమకు యోగ్యుడనుకాగలను. బాధ్యతలను శిరసావహించి, వాటికి యావత్తు కృషిచేసి నా వలన మీకు చెడ్డ పేరు లేకుండా చూస్తాను. నేటి రాజకీయాలు, కాంగ్రెస్ అవలంబించవలసిన పద్ధతులు వేరు. స్వాతంత్ర్యోద్యమనాటి రాజకీయాలు వేరు. నేటి రాజకీయాలు చాలా క్లిష్ట పరిస్థితులతో కూడి వున్నది. నిజానికి ప్రజల సమస్యా పరిష్కార విషయాలలో నేను మొండిగానే ప్రవర్తిస్తాను. మీరు ఇచ్చే పన్నులు సిబ్బంది జీతాలకు సరిపోదు. అయితే ఈ ప్రాజెక్టులకు కావలసిన రూపాయలు ఎచ్చటనుంచి వస్తున్నవి? ఇతర దేశములవారు మన [illegible] పట్ల నమ్మకముంచి అప్పులు ఇస్తున్నారు."

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు శ్రీ నాను వెంకట్రామయ్య, శ్రీ గాదిరాజు జగన్నాథరాజు, శ్రీ మూర్తిరాజు, శ్రీ నంబూరి శ్రీనివాసరావు (రాష్ట్ర శాసన సభ్యులు), శ్రీ మాగంటి బాపినీడు, శ్రీ అల్లూరి బాపినీడు, యస్. రామచంద్రారెడ్డి (రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి) గార్లతో కలసి నిన్న సాయంకాలం ఇచ్చటకు వచ్చారు. శ్రీ రాజుగారు యిచ్చటకు రాగానే శ్రీ కలిదిండి విజయనరసింహరాజు, శ్రీ యస్. తిరుపతిరాజు, శ్రీ కొప్పర్తి సత్యనారాయణ, శ్రీ గుద్దటి నరసింహమూర్తి స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు.

శృంగవృక్షం హైస్కూల్ ఆవరణనుంచి మంగళ వాయిద్యములతో, బాణసంచా కాల్పులతో శ్రీ అల్లూరి దంపతులను, శ్రీ రామచంద్రారెడ్డిని, 63 జతల ఎడ్లను కట్టిన శకటం మీద ఆసీనులను చేసి బ్రహ్మాండమైన ఊరేగింపును శృంగవర పురవీధుల వెంట ఊరేగించారు. ఇంటింటా హారతు లిచ్చి పూలమాలలు వేశారు. ఊరేగింపు అనంతరం స్కౌటు దళం ఇచ్చిన

(మిగతా 6 వ పేజీలో)

# రేడియో

**(ఫిబ్రవరి 14, శుక్రవారం)**

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రారంభకీర్తనలు; 6-40 భక్తిరంజని: వెంకటాద్రిస్వామి కీర్తనలు; 7-0 (తె. వా); 7-15 దర్శాక పాండురంగరావు: గాత్రం; 7-40 గాంధీకర్యాభవాని; 8-0 (ఆం. హిం. వా); 8-30 సంగీతాన్ని వరకం: ఆకాశవాణి (మూడు), మధ్యాహ్నం: 12-30 (న్యూ. వా); 1-30 (వా); 1-40 (హిం. వా); 2-0 వేణువు: విలయ విద్యాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వేణువు: విలయ విద్యాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు—బడిలో నాటకకోలు: తిమ్మరుసు—నాటిక: సంగీతపాఠం; సాయంత్రం: 5-30 (వా); 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—'ఊరిజాదివిద్య' [illegible] రూపకం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — టముటమాలబండి: శిల్పం విశేష కార్యక్రమం; 7-30 టి. బృంద, టి. ముక్త (హైదరాబాద్‌నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 (వా), 9-30 మనదేశం: రంగస్థల నాటకం—రచన: బండా కనకలింగేశ్వరరావు—నిర్వహణ: 'రచన సమూహ్య,' విజయవాడ; 11-0 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ: 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 గోష్ఠిగానం: జి. సారంగపాణిచెట్టియార్, బృందం (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 1-30 (వా); 1-40 (హిం. వా): 1-50 (వా); 2-40 వయొలిన్: విలయ విద్యాంసుడు; సాయంత్రం: 5-30 (న్యూ. వా); 6-0 (వా); 6-15 శీర్కాళి గోవిందరాజన్: గాత్రం, తిరుచ్చి బాలసుబ్బరాయలు: వయొలిన్, మద్రాసు ఎ. కణ్ణన్: మృదంగం; 7-30 టి. బృంద, టి. ముక్త (హైదరాబాద్‌నుండి రిలే); 9-0 (న్యూ. వా); 9-15 టి. కె. రాధాకృష్ణన్: వేణువు, ఎస్. చంద్రశేఖరన్: వయొలిన్, పాల్‌ఘాట్ మహాదేవన్: మృదంగం; 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ: 7-0 (తె. వా); 7-15 (న్యూ. వా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (వా); 1-30 (ఆం. వా); 1-40 (వా); 1 50 (తె. వా); 2-0 (వా); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు: 2-40 వేణువు: విలయ విద్యాంసుడు (విజయవాడ నుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 (వా); 5-50 స్థానిక ప్రకటనలు; వాతావరణం; వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 8-30 రాధ, జయలక్ష్మి (తిరుచ్చినుండి రిలే):

(మిగతా 3 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

9-0 (ఆం. వా); 10-30 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 411.0 మీటర్లలో ఉ: 6-50 (వా); 7-0 (తె. వా); 7-15 మాలతీ పద్మనాభరావు; 8-0 (ఆం. హిం. వా); 8-30 ఎస్. జి. రావు: వీణ; మధ్యాహ్నం: 12-30 (న్యూ. వా); 1-0 ఫ్రీసంసార్ (హిం. ఉ); 1-45 (వా); 1-50 (తె. వా); 2-0 (వా); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు — సంస్కృత నాటక కథలు: నాగానందం; జరుగుతూవున్న వ్యవహారాలు; 2-40 (వా); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే); సాయంత్రం: 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ—విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—విజయవాడ వలె; 7-30 టి. బృంద, టి. ముక్త: గాత్రం, టి. అభిరామసుందరి: వయొలిన్, గురువాయూర్ దురై: మృదంగం; 9-0 (ఆం. ఉ. వా). 9-30 మనదేశం—రంగస్థల నాటకం (విజయవాడనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.


రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు మీ[illegible] రాజమండ్రి తేదీ, సేల మార్పులు గమని[illegible] క్లిష్టమైన [illegible] వ్యాధులకు దిగువన వీరిని సంప్రదించండి.

జలంధర్ పండిట్ దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రశంసాపత్రికగాంచిన
నవరత్న కల్ప
కనిపెట్టినవారు

రాజమండ్రి: ప్రతినెల 13 తేది (ఉ. 7-[illegible] గం. నుండి సా. 4 గం. వరకు) కాంతి షాప్: 22-[illegible]

నెల్లూరు: ప్రతినెల 14 తేది (ఉ. 7-[illegible] నుండి మ. 12-30 గం. వరకు) [illegible] హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100.

మద్రాసు: ప్రతినెల 14 తేది (సా. 4 నుండి 7-30 గం. వరకు), 15 (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 వరకు సా. 4 గం. నుండి 7-30 గం. [illegible]) 26 తేది (ఉ. 9-30 నుండి మ. 12- వరకు సా. 4 గం. నుండి 7-30 గం. [illegible]) ఆంబాసిడర్ హోటల్, 151, మౌంట్[illegible] ఫోన్: 84291.

బెంగుళూరు: ప్రతినెల 16 తేది (ఉ. 7-3[illegible] గం. నుండి మ. 12-30, సా. 4 గం. [illegible] 7-30 గం. వరకు), 25 తేది (సా. 4 గం. నుండి 7-30 గం. వరకు) మద్రాసు ఫుడ్ లాండ్స్ హోటల్, 5, సబ్బంగి టాంకు రోడ్డు ఫోన్: 2161.

మైసూరు: ప్రతినెల 17 తేది (ఉ. 7-30 గం. నుండి సా. 5 గం. వరకు) ఇంద్రాభవన్ హోటల్, ధన్వంతరి రోడ్డు, ఫోన్: 590.

యందు వీరిని కలుసుకొని ఆరోగ్య [illegible] సలహా పొందండి.

వారు వేళకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

**నవరత్న-కల్ప**

వాడి చూడండి.

ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఫిస్టులా, జోకాలు, రక్తం విరేచనములు, మూలవ్యాధి, దగ్గు, ఉబ్బసం వగైరాలకు, తదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘ నివారిణి.

తిరిగి ఆరోగ్యమును చేకూర్చు అద్భుతమైన ఔషధం ఇది యొక్కటే.

ఉచిత కరపత్రాలకు వ్రాయండి:

NAVRATNA KALPA
[illegible]dur City.





**జెనిత్**

అన్ని సేఫ్టీ రేజర్లకు సరిపోయే, సరిగా వరకు ఎప్పుడూ చేసుకోవచ్చునంతగా, త్వరితంగా, సాఫీగా మెత్తని గడ్డాన్ని చేసుకోగలరు: 10 బ్లేడ్లు ఒక రూపాయి.

ఇండియాలో తయారు చేసేవారు: ది హిందూ రేజర్ అండ్ బ్లేడ్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా - 15.

ఏకైక ఏజంట్లు: జెఫ్రీ మేనర్స్ అండ్ కం. ప్రైవేట్ లి., బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, అండ్ మద్రాసు.

GF.57.9 EVEREST



## 1958లో మీ అదృష్టము



మీ పేరు, అడ్రసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డు మీద వ్రాసి పంపండి. రు. 1-4-0 లకు (పోస్టేజి అదనం.) రాబోవు 12 నెలలకు మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్స్‌ఫర్, పుత్రిక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్ట గ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్‌జ్యోతిషి, (ఎం-13) జలంధర్‌సిటీ,

**Pt. DEV DUTT SHASTRI,**
RAJ JYOTISHI, (M-13), Jullundur City.



మద్రాసు సిటీ మధ్యలో

# హోటల్ ఎయిర్‌లైన్స్

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

- మద్రాసునగరం మధ్యలో స్థాపించబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినస్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాకిలి వద్దనే రవాణా సాధనములు లభ్యం.
- హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—ఎయిర్ కండిషన్ రూములు—ప్రశస్తమైన భోజన సదుపాయములు లభ్యం.

టెలిఫోన్: 84170

# ...ష ప్రకటనలు

**హోమియోపతి**

...R. H. S. పోస్టల్ కోర్స్ ...ంది డాక్టరు కావచ్చు. ఇంగ్లీషు తెలిసిన ... విలాసం గల పోస్టు కవరుతో వివరాలు... ...oyal Health Service, MADRAS-1.

## సెంటర్ల మెషినరీ, చిల్లరపనిముట్లు

...ండ్ అండ్ పవర్‌తో పనిచేసే కటింగ్ మెషిన్లు ...కునుండి సప్లయి చేయబడును. మద్రాసు ...ంట్స్ సప్లయి కంపెనీ, ఎగ్మూరు, మద్రాసు—8.

## ఫౌంటెన్ కలాలు

...ముల మరమ్మతుకు మద్రాసు—3, రిప్పన్ బిల్డింగ్సు ఎదురుగా వున్న ఆనెస్ట్ పెన్ హాస్పిటల్‌కు రండి. పార్కర్, షీఫర్స్, ఖరీదుగల తదితర ...లాల మరమ్మతు చేయబడును.

## కావలెను

పోస్టు అండ్ టెలిగ్రాఫ్, రైల్వే, టెలిఫోను ఎక్స్‌చేంజి మొదలగు ఆఫీసులలో వైర్‌లెస్ ఆపరేటర్స్, సిగ్నలర్స్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్స్, వైర్‌లెస్ ఇన్‌స్పెక్టర్స్, రేడియో ఇంజనీర్స్ మరియు మెకానిక్ వుద్యోగములకొరకు ట్రెయినింగ్ పొందుటకు స్త్రీ, పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు—ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాస్ లేక ఫెయిల్డ్. మీ పూర్తి వివరములతో త్వరగా 15 న. పై. పంపవలెను. Principal, INSTITUTE OF RADIO CRAFTS, Trunk Road, Guntur-1.

గుంటూరునందు ఒక పొగాకు కంపెనీలో పని చేయుటకు ఐదు సంవత్సరముల అనుభవము కలిగిన ఛార్టర్డు అక్కౌంటెంటు కావలెను. కనీస జీత మెంతకావలయునో తెలుపుతూ కేరాఫ్ బాక్సు నం. 312, C/o ఆంధ్రప్రభ, మద్రాసు—2 అని వ్రాయవలెను.

సెంట్రల్ ఇండియాలో కట్టడపు పనియందు రెండు సంవత్సరముల కంట్రాక్టు మీద దిగువ తెలిపిన కేటగిరీలలో అనుభవము, నేర్పు గల పని వారు కావలెను.

1. వెల్డర్లు, 2. ఫిట్టర్లు, 3. ఎలక్ట్రీషియన్లు, 4. పైప్ ఫిట్టర్లు, 5. క్రేన్ డ్రయివర్లు. పైకైన పనివారికి మంచి జీతాలు యివ్వబడును. వివరములకు: బాక్సు నం. 310, C/o ఆంధ్రప్రభ, మద్రాసు.

## అమ్మకము

...క్స్‌మెంటు కండిషనులో సిద్ధముగా వున్నది. రాన్... క్టరు—ఆక్సిక్ అంప్లిఫయర్, ట్రాన్స్‌... కు సిస్టం, ఆడిటోరియం స్పీకర్సు—అన్నీ ...గ్ కండిషనులో వున్నవి. వివరములకు: ..., కోటయ్య నన్ను, పెదన, కృష్ణా జిల్లా.

## ప్రకటన

**...డోలు పంచాయతీ (ప. గో. జిల్లా)**

...58—59 సం. నకు పశ్చిమ గోదావరి జిల్లా ...డోలు పంచాయతీ తాలూకు మార్కెట్లు, ...లలో ఫీజు వసూలు చేసుకొనే హక్కు ...పాటలు 22—2—58 తేదీ శనివారం 2 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జి...టివ్ ఆఫీసరుగారిచే వేలం వేయబడునని ...డు మూలముగా ప్రచురణ చేయడమైనది.

(సం) మూదిరెడ్డి సుబ్రహ్మణ్యం, కార్యనిర్వాహకాధికారి, భీమడోలు పంచాయతీ.

...నివర్సిటీ రైల్వేస్టేషన్ అడిగ్‌మెట్, హైదరా... వద్ద నున్న ఒక బంగళాను కొంత నగదు ...పుతో కృష్ణా జిల్లాలోని మంచి మాగాణి ...ములకు మార్చుకొనబడును. వివరములకు: Hye-C. Block No. 1, Osmania University—Hyderabad-7.

...గం లేకపోతే పరిశ్రమలు ప్రారంభిం... 100 జపనీస్ చిన్న రకం కుటీర ...ముల పుస్తకం చదవండి. రు. 8/— Manubhai & Co., Anand (Kd.)

...958—59 సం. కు రేపల్లె పురపాలక ...పు మార్కెటు బండ్లదొడ్డి, కబేళా, బస్సు ...డులలో రుసుము వసూలు చేసుకొనుహక్కు ...—3—58 తేదీ ఉ. 8—30 గంటల లగా ...తు రేపల్లె పురపాలక సంఘ కార్యాలయము ... కమీషనరుగారిచే బహిరంగముగా వేలము ...బడును. మరియు యీ క్రింది పనులు ...టుటకు, ట్రాక్టరు వగైరా సప్లయి చేయు... సీల్డు టెండర్లు 24—2—58 తేదీ 4 గంటల వరకు పురపాలక సంఘ కార్యాల...లో కమీషనరుగారిచే తీసికొనబడును. వేలం ...లు, టెండరు షరతులు యీ ఆఫీసునుండి ...వచ్చును.

రైల్వేస్టేషను రోడ్డుకు లింకు వేయుట. ఎస్. నం. 187/10 పేటేరు కలుపు రోడ్డు వేయుట.

మార్కెటు మరామతులు.

3 పాకీదొడ్లు నిర్మించుట (10 సీట్లవి.)

ట్రాక్టరు, దానికి సంబంధించిన రోడ్డు రోలరు, టాంకరు, ట్రయిలరు సప్లయి చేయుట.

8 సింగిల్‌బుల్ డ్రాన్ రబ్బీషు కార్టు... సప్లయి చేయుట.

కమీషనరు, మునిసిపల్ ఆఫీసు, రేపల్లె.

## వేలం నోటీసు

...మునిసిపాలిటీ

...లిటీ ఆరోగ్యశాఖకు చెందిన ...బడిన లారి 28—2—58 ... మునిసిపల్ ఆఫీసునందు ... పాడిచే యందులకై అది ... ఆఫీసాని బహిరంగముగా ... షరతులు మునిసిపల్ ... కాబడినది. ... బడిన బాకీ. (సం) ... ...మీషనరు, ...58.

...ఇందుమూలముగా ...మేమనగా, కడపజి... ఏరియాలో 195...యందు ... పేట, బస్సుస్టాండు ...యతీ కొలలు రుసుము వసూలిడ్ల బస్‌స్టాండులో బ్రాహ్మణ... పెట్టుకొను హక్కును ... సాయంకాలము బహిరంగము... బడును. ఆఫీసు పనిచేయు షరతులు తెలుసుకొనవచ్చును.

(సం) సి. భాస్కరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, రాయచోటి.

## నోటీసు

1958—59 సం.కు యీ మునిసిపాలిటీ తాలూకు కార్టు మరియు బస్సు స్టాండ్లు, మార్కెట్లు, కబేలాలలో ఫీజు వసూలు చేయు హక్కు మరియు చెట్ల ఫలసాయము మరియు మార్కెట్టు కొట్లు, భూములు అద్దెకు యిచ్చుట మొదలగు సిత్తుల వేలం 28—2—58 తేదీ శుక్రవారం మ. 2 గంటలకు, అవుసరమైన యెడల ఆ తరువాత దినముల యందును మునిసిపల్ ఆఫీసులో వేలం నోటీసులో వివరించిన షరతులు నిబంధనలకు లోబడి బహిరంగముగా వేలం వేయబడును. వేలం నోటీసు కాపీలు దరఖాస్తుపైని పంపబడును.

కె. నరసయ్యలు(?), కమీషనరు, మునిసిపల్ ఆఫీసు, అనకాపల్లి, 7—2—58.

## వేలం ప్రకటన

నెల్లూరు జిల్లా వెంకటగిరి టౌన్ మేజరు పంచాయతీ ఏరియాలో పంచాయతీ (1) కూరగాయల దినమార్కెట్టు (2) మత్స్య, మాంసపు దిన మార్కెట్టు (3) జీవవధశాల (4) బస్సుస్టాండు (5) రోడ్డు మార్జిన్‌లలో 1958—59 సం. నకు ఫీజు వసూలు చేసుకొను హక్కు వెంకటగిరి పంచాయతీ ఆఫీసులో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని, లేక వారిచే అధికారము పొందిన వారిచేగాని 25—2—58 ... 3 గంటలకు బహిరంగముగా వేలం వేయ...డు. పాట పాడువారు ప్రతి అంశమునకు ...లు ధరావతు చెల్లించి పాట పాడ...

కర్నూలు జిల్లా కోసిగి పంచాయతీకి ...దించిన వారపు సంత మార్కెట్టు, బండ్లవేలం షరతులు ఆఫీసు పనిచేయు కాల కబేళాల పద్దులందు రుసుములను 19...కొనవచ్చును. ...59 వ సం. నకు వసూలు చేసుకొను హక్కు ... పంచాయతీ ఆఫీసునందు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే 20—2—58 వ తేదీ గురువారం సా. 3—30 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. వేలంలో పాల్గొనువారు వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును. అదే రోజున ఉ. 10 గంటల వరకు క్రింద కనపరచిన వాటికి సీలువేసిన టెండర్లు తీసుకొనబడి అదే రోజున 11 గంటలకు తెరువబడును. వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. ఇనుము, స్టీలు బండ్లకు రెండు ఎద్దులు, రెండు దున్నపోతులు 1958—59 సం.కు సప్లయి చేయుట.
2. 1958—59 సం.కు వీధులలో పెట్రోమాక్సు లైట్లు వెలిగించుట.

(సం) బి. తావరాయనాయక్, బి.ఎ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, గ్రామపంచాయతీ ఆఫీసు.

(సం) జి. సాంబశివరావు, బి. ఏ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ...క్ పంచాయతీ, 10—2—58.

## కోర్టు నోటీసు

(ముఖతః మేకీ సైనలేకి నోటీసు) సివిల్ జడ్జి స్మాల్‌కాజ్, జగదల్‌పూరు (బస్టరు) కోర్టులో

సివిలు సూట్ నం. 3 ఆఫ్ 1957.

వాది:—మామిడి వెంకన్న, జగదల్‌పూరు (బస్టర్)

ప్రతివాది:—కరాణి తాతరావుపురాజ తండ్రి (పేరు) కరాని వీరరాజు.

వృత్తి: మెకానిక్.

ప్రతివాదికి యిందుమూలముగ తెలియపరచున దేమనగా, నీమీద బుణము బాకీ రు. 700/— (ఏడువందల రూపాయలు) రాబట్టుకొనేనిమిత్తం నీమీద పైకోర్టులో వాదితెచ్చిన దావా విచారణకు 1—3—58 ఉ. 11 గంటలకు వాయిదా వేయబడినది. ఆ రోజున నీవు స్వయంగాకాని, ప్లీడరు ద్వారా కాని హాజరై సంజాయిషీ చెప్పుకొనని యెడల నీ పరోక్షమున దావా విచారింపబడి తీర్మానింపబడును.

17—1—58 గల కోర్టు మొహరు క్రింద యీ నోటీసు జారీచేయడమైనది.

జి. సి. సెక్సానా, సివిలు జడ్జి స్మాల్‌కాజ్ కోర్టు జగదల్‌పూరు (బస్టరు.)

## టెండరు నోటీసు

"రవుతులపూడి పంచాయతీ ఏరియాలో వీజీజి రోడ్డు ఎస్టిమేషను రు. 1,600/— లు. పని చేయుటకు సీలువేసిన టెండర్లు 28—2—58 తేదీ ఉ. 10 గంటల వరకు తీసికొనబడి మ. 3 గంటలకు తెరువబడును. వివరములు ఆఫీసులో తెలుసుకొనవలెను. డిపాజిట్టు రు. 80/—

ఇటంశెట్టి చినరాములు, ప్రెసిడెంటు, పంచాయతీ బోర్డు, రవుతులపూడి.

## కావలి పంచాయతీ ఆఫీసు

కావలి పంచాయతీకి సంబంధించిన యీ క్రింద కనపరచిన పనులకుగాను, కావలి పంచాయతీ ఆఫీసులో 17—2—58 తేదీ సా. 3 గంటల వరకు సీలువేసిన టెండర్లు యీ క్రింద కనపరచబడినవారిచే తీసికొనబడును. టెండరు కవరుపైన పనిపేరు తెలుపవలెను. టెండర్లు 3—15 గంటలకు తెరువబడును. టెండరు దారుడు రు. 100/— కు రు. 5/— లు వంతున ధరావతు చెల్లించి ధరావతు చెల్లించిన రశీదును పై టెండరుతో జతపరచి పంపవలెను. ఇతర విషయములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. ఏ కారణము చూపించకనే టెండరు నిరాకరించుటకు పంచాయతీకి అధికారము గలదు.

1. రైల్వే ఫీడరు రోడ్డునుండి ఉదయగిరి రోడ్డు వరకు తారు రోడ్డు వేయుట. ఎస్టిమేటు మొత్తం రు. 4,400/—
2. బోర్డు హైస్కూలు కల్వర్టునుండి శ్రీ దొడ్లవారి ఇంటివరకు తారు రోడ్డువేయుట. ఎస్టిమేటు మొత్తం రు. 7,400/—
3. కావలి, పెద్దపదని రోడ్డు రిపేరుచేయుట. ఎస్టిమేటు మొత్తం రు. 2,270/—

(సం) వి. సెరుమాళ్ నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కావలి పంచాయతీ.

## రైల్వే

**అసిస్టెంట్ నోటీసు**

అసిస్టెంట్ గ్రేడ్ II ఒక ఉద్యోగమునకు దరఖాస్తులు... రు. 100—స్వి. జీతం స్కేలు ఇవి—10—ఇవి—10—170— ఉద్యోగులకు, కేంద్రప్రభుత్వ డియర్‌నెస్ మామూలు ... యివ్వబడును. షెడ్యూల్డు కుల ప్రాముఖ్య మివ్వబడు అభ్యర్థికి...

షెడ్యూల్డు కుల నదరు అభ్యర్థిని/లేదా అభ్యర్థిని, నివసించే ప్రదేశంలోని ... నుండి కాని, డిప్యూటీ కలెక్టర్, సబ్—డివిజనల్ ఆఫీసరునుండి కాని, వేయబడిన ఒక సర్టిఫికెట్టు ... వలెను. లేదా, అభ్యర్థిని కులీయు చేసెట్టుగా, ఒరిజినల్‌లో కానీ, ...బడిన కాపీ కానీ, అభ్యర్థిని కులస్థలము తెలియజేసే స్కూలు సర్టిఫి... దాఖలు చేయవలెను.

అభ్యర్థిని 1916 ఇండియన్ ఆక్టు VII షెడ్యూలులో తెలిపిన అధికా... (యూనివర్సిటీలు తప్ప) మంజూరు చేయు... ఎల్. ఎం. పి. పొందినగాని లేదా లైసెన్షియేట్ గాని అయివుండవలెను. స్టేట్ మెడికల్ రిజిస్టర్లో ఒకదానియందు నదరు అభ్యర్థిని పేరు నమోదై వుండవలెను. మెడికల్ గ్రాడ్యుయేట్లకు రు. 200/— ప్రారంభ జీతంతో స్కేలు ఇవ్వబడును.

అభ్యర్థిని 1—3—58 నాటికి 20 మరియు 30 సంవత్సరముల మధ్య వయస్సు కలిగి వుండవలెను. షెడ్యూల్డు కులానికి చెందిన అభ్యర్థినులకు వయోపరిమితి 35 సంవత్సరముల వరకు సడలింపబడును.

ఇదివరకు సజీవంగా ఒక భార్య వున్న భర్తను వివాహము చేసుకొన్న అభ్యర్థిని సర్వీసుకు అర్హురాలు కాదు.

సెలెక్టు చేసికొనబడిన అభ్యర్థినులు స్టేట్ రైల్వే రూల్సు ప్రకారం, రైల్వే డాక్టర్లచే జరుపబడు వైద్య పరీక్షయందు ఉత్తీర్ణులు కావలెను. ఈ రైల్వేమీద ఎక్కడైనను వారు ఉద్యోగమునకు నియమింపబడవచ్చును.

షెడ్యూల్డు కులానికి చెందిన అభ్యర్థినులకు తప్ప, తదితరులకు ఇంటర్వ్యూ నిమిత్తం ప్రయాణ ... యివ్వబడదు.

స్వంత అడ్రెసు వ్రాసిన కవరు పంపుతూ దరఖాస్తు మీద, దిగువ సంతకందారునుండి దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

10—3—58 లోగా కలకత్తా—23, నం. 11, గార్డెన్‌రీచ్ రోడ్డు నందలి ఆయన ఆఫీసుకు చేరేలాగున దరఖాస్తులు, అక్నాలెడ్జిమెంటుతో రిజిస్టర్డు పోస్టులో దిగువ సంతకందారుకు పంపవలెను. కవర్లమీద "ఆడ డాక్టరు ఉద్యోగమునకు దరఖాస్తు" అని సూపర్ స్క్రయిబ్ చేయవలెను. దరఖాస్తులను ... యివ్వకూడదు.

ఏవిధంగా కన్వాసింగు చేసినను అది అభ్యర్థుల అనర్హులుగా జేయును.

చీఫ్ మెడికల్ ఆఫీసరు.

## ప్రకటన

శ్రీ తుమ్మల శేషయ్య, జనరల్ మర్చంట్, ఆరవపల్లి, నెందలూరు తన బాధ్యతమీద కడప జిల్లా నందలూరులో 7—2—58 లగాయితు శ్రీ వి. ఎం. ఇస్మాయిల్ బదులు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఏజంటుగా నియమింపబడ్డారు.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, మద్రాసు.



ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి జిల్లా, తాలూకా కార్యకర్తల సమావేశం విజయవాడలో ఫిబ్రవరి 1 వ తేదీని జరిగిన సందర్భంలో తీయబడిన ఛాయాచిత్రం

# సాంబమూర్తిగారి పేరిట మందిర నిర్మాణం

## —శ్రీకాకుళం సభ సూచన

శ్రీకాకుళం, ఫిబ్రవరి 4—4 వ తేదీ శ్రీకాకుళం లలిత కళాసమితి ఆధ్వర్యాన శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపం ప్రకటించే నిమిత్తం సభ జరుపబడింది.

శ్రీ వప్పు సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు. డాక్టర్ శ్రీ బరిజేపల్లి లక్ష్మీకాంత శాస్త్రిగారు శ్రీ సాంబమూర్తిగారి దేశసేవా పరాయణత్వం, త్యాగాన్ని గూర్చి మాట్లాడారు.

రెండు వేల మంది హాజరైన సంతాప సభలో మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారి ఆత్మశాంతికై మూడు నిముషాలపాటు మౌనంగా ప్రార్థన జరుపబడింది.

దిగువ క్రింది తీర్మానము అంగీకరింపబడింది.

"దేశ స్వాతంత్ర్య సమరంలో సైనికుడుగా పోరాడి తన సర్వస్వాన్ని త్యాగంచేసిన త్యాగధనుడు. ఆంధ్రరాష్ట్ర సంపాదనకై అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారికి, ఆశ్రయాన్ని, ఆశీర్వాదాన్ని యిచ్చిన తపస్వి మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారు అస్తమించినందులకు ఈ సభవారు తమ సంతాపాన్ని ప్రకటిస్తున్నారు. వారి ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నారు. శ్రీ సాంబమూర్తి గారి జ్ఞాపక చిహ్నంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లా కేంద్రంలోను 'మహర్షి మందిరం' అను పేరున భవనాన్ని నిర్మించడం సముచితమని ఈ సభ వారు భావిస్తున్నారు."

తీర్మానాన్ని శ్రీ సాంబమూర్తి గారి కుటుంబానికి అందజేయుటకై శ్రీ టి. వి. శివగారిని కోరుతూ తీర్మానించారు.

### పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

పెద్దాపురం, ఫిబ్రవరి 7—ప్రముఖ ఆంధ్ర...లు, మద్రాసు అసెంబ్లీ మాజీ స్పీకరు బులుసు సాంబమూర్తిగారి నిర్యాణమునకు ... తెలుపుతూ పెద్దాపురం మునిసిపల్ ... ఒక తీర్మానం ఆమోదించారు:

త్యాగధన దేశభక్తులు, నిరుపమాన దేశ... మద్రాస ప్రముఖ ఆంధ్రనాయకులు, ... శాసన సభ మాజీ అధ్యక్షులు ... 2—2—58 శ్రీ బులుసు సాంబమూర్తిగారు ... ఉదయం మరణించిన సంద... వెలిబుచ్చు... వారు తమ సంతాపమును ... వారి ఆత్మ శాంతికై భగవంతుని ప్రా... నకు తమ సానుభూతి తెలియజేయుచున్నారు. ... వారి కుటుంబమునకు, ప్రముఖ ... వలసినదిగా కమీషనర్ ... కు అందజేయ...నిని కోరుతూ తీర్మానించడమైనది.

### కాకినాడ వర్తక దుఃఖం

కాకినాడ, ఫిబ్రవరి ...—మహర్షి బులుసు సాంబమూర్తిగారు ఆదివారం ఉదయం పరమపదించారన్నవార్త కాకినాడ ప్రజా...ముఖ్యంగా వర్తకులలో గొప్ప సంచలనం కలిగించింది. సోమవారంనాడు తమ విచార సూచకంగా వారు దుకాణాలను మూసివేశారు. నాటి సాయంకాల బహిరంగ సభ జరిపారు.

క్లాత్, స్టేషనరీ, కిరాణా, రైస్, గోల్డు మర్చంట్సు అసోసియేషన్ల, వాణిజ్య మండలి తరపున క్లాత్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ గుల్లపూడి బ్రహ్మాజీ రావుగారు సాంబమూర్తిగారి ఆత్మ శాంతికై ప్రార్థన చేశారు. శ్రీ బచ్చు సన్యాసిరావు, శ్రీ మర్ల అప్పయ్య... మొదలైన పలువురు ప్రసంగించారు.

సభకు శ్రీ పైండా వెంకటనారాయణ(ఎం.పి.) గారు అధ్యక్షత వహించారు. శ్రీ సాంబమూర్తిగారి దేశసేవకు జోహారు అర్పించారు.

### నగరి గ్రామస్థుల సంతాప తీర్మానం

నగరి, ఫిబ్రవరి 4—శ్రీ బులుసు సాంబమూర్తిగారు చనిపోయినారన్న వార్త విని నేడిచ్చట సంతాపసభ జరిగింది. పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ పి. ఎం. పొన్నుస్వామి నాయుడుగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ సాంబమూర్తిగారి దేశ సేవను కొనియాడుతూ, ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక అని దేవుని ప్రార్థిస్తూ పలువురు మాట్లాడారు.

### రాజోలు తాలూకా ప్రజల సంతాపం

రాజోలు, ఫిబ్రవరి 3—మహర్షి బులుసు సాంబమూర్తిగారు మృతి చెందారన్న విషాద వార్త రాజోలు తాలూకాలోని ప్రజలను దద్దరిల్ల...

...సేసింది. ఇదివరలో ... తాలూకాలో సాగించబడిన స్వాతంత్ర్యోద్యమాలకు మహర్షి నాయకత్వం వహించారు.

"ఆంధ్రావనిలో ప్రజోద్యమాల ప్రజ్వలనకు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారికి తోడునీడై ప్రకాశించిన సాహసుడు శ్రీ సాంబమూర్తి. ఆయనకు ఆయనే సాటి" అని 1928 నుండి సాంబమూర్తిగారితో సహోద్యాయులుగా వున్న అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైయిర్మన్ శ్రీ ముప్పర్తి వెంకటరత్నంగారు "ఆంధ్రప్రభ" విలేకరితో అన్నారు.

సెంట్రల్ డెల్టా ఇరిగేషన్ బోర్డు సభాసంఘాధ్యక్షుడు, ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజుగారు "రెండు మాసాల క్రిందట తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక సమయంలో రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ప్రసంగిస్తూ మహర్షి సాంబమూర్తిగారి పరిస్థితిని తెలియజేశారు, అక్కడకు హాజరైన వందలాది కార్యకర్తలకు నాడే నవనాడులు క్రుంగిపోయాయి. శ్రీ మహర్షి సాంబమూర్తిగారు స్వర్గస్థులు కావడం ... లోటు ఆంధ్రప్రదేశ్‌కే ఎంతో ... తూర్పుగోదావరి జిల్లాకు ... ...న్నారు.

మరొక ప్రముఖుడు శ్రీ సాంబమూర్తిగారి మరణాన్నిగురించి ప్రస్తావిస్తూ "మహాత్మా గాంధీనాయకత్వంక్రింద జరిగిన ప్రతి ఒక్క పోరాటమున్నూ దక్షిణాపథంలో విజయోత్సాహంతో అడుగుపెట్టడానికి కారకులు సాంబమూర్తిగారు. ప్రకాశం పంతులుగారి అంతరంగిక మిత్రులుగా శ్రీ సాంబమూర్తిగారు అమితమైన త్యాగం చేశారు. రాజకీయరంగంమహర్షి అస్తమించడంవల్ల చీకటైనారింది(?)" అన్నారు.

### పాలకొల్లులో హర్తాళ్

పాలకొల్లు, ఫిబ్రవరి 5—నిన్న పాలకొల్లులో మహర్షి బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాప సూచకంగా బట్టల, మాలు వర్తకులు, నగల వర్తకులు, ధాన్యం, బియ్యం వర్తకులు, యితర వర్తకులు తమ దుకాణాలు కట్టివేసి పూర్తి హర్తాళ్ జరిపారు. (మ.వి.)

### కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

కాకినాడ, ఫిబ్రవరి 8—శ్రీ బులుసు సాంబమూర్తి గారి మృతికి కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ సంతాపం ప్రకటిస్తూ దిగువ తీర్మానం చేసింది:

"నిర్విరామ సేవాతత్పరత, ఆకుంఠిత కార్యదీక్ష, కార్యాసాఫల్యతయందు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంకలిగి స్వాతంత్ర్య వీరసమరమందు త్యాగనిరతి, ధైర్య స్థైర్యములు ప్రదర్శించి యావద్భారత ప్రజల భక్త్యనురాగముల చూరగొని, తన జీవిత ప్రతిభా విశేషములచే ప్రజా బాహుళ్యం—ముఖ్యంగా యువకులకు మార్గదర్శియై విలసిల్లిన ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, ఆకుంఠిత దేశభక్తుడు అగు మహర్షి బులుసు సాంబమూర్తి నిర్యాణమునకు ఈ సభవారు ప్రగాఢ సంతాపమును ప్రకటిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరుగాకయని భగవంతుని ప్రార్థిస్తూ, దుఃఖసాగరమున మునిగియున్న వారి కుటుంబమునకు తమ మనఃపూర్వకమైన సానుభూతి తెలియజేయుచూ తీర్మానించడమైనది."

### రేపల్లెలో సానుభూతి సభ

రేపల్లె, ఫిబ్రవరి 7—మహర్షి బులుసు సాంబమూర్తిగారి మరణవార్త విని యిచ్చటి కాంగ్రెసువాదులు, తదితరులుచాలా విచారించారు. ... చౌకు వద్ద శ్రీ వడ్లమూడి కామేశ్వరరావుగారి అధ్యక్షతను శ్రీ యార్లగడ్డ శివయ్య, శ్రీ వడ్లమూడి వాసుదేవ జనార్దనరావు (మండల కాంగ్రెసు అధ్యక్షులు), శ్రీ కాండూరి సీతారామయ్యగార్లు శ్రీ సాంబమూర్తిగారు జాతీయోద్యమంలో చూపిన ధైర్య సాహసాలు, కార్యదక్షత, ...త్మక భావాలు, త్యాగనిరతి పరిపాలనా చతురత, వారి జీవితంలో జరిగిన ఘట్టాలను తెలియజేసి అర్పించారు.

పిదప తీర్మానం చేశారు. తీర్మానాన్ని ఆయన కుటుంబానికి తెలియజేయవలసిందిగా పట్టణ కాంగ్రెసు అధ్యక్షుని సమావేశం కోరింది.

### రాజమహేంద్రవరం పౌరుల జోహార్లు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 3—"త్యాగానికి ఉదాహరణ చెప్పకునేటప్పుడు ముందుగా మహర్షి బులుసు సాంబమూర్తిగారిపేరు స్మరించుకోవాలి. తాము కష్టపడుతున్నా తోటివారు, ముఖ్యంగా తన అనుయాయులు ... సహించలేక ఆయన తమ శక్తి కొద్దీ సహాయపడేవారు. అటువంటి నాయకుడు అస్తమించడం మనకు తీరని లోటు" అని మాజీ మంత్రి డాక్టర్ సి. వి. హనుమంతరావుగారు నిన్న సాయంత్రం రాజమండ్రి కోటగుమ్మం వద్ద జరిగిన బహిరంగ సభలో జోహార్లర్పించారు.

నిన్న ఉదయం కాకినాడలో ...లైన సాంబమూర్తిగారికి శ్రద్ధాంజలి ఘటించే నిమిత్తం ఏర్పాటు చేయబడిన ఈ సభకు శ్రీ వలమూరి పోతరాజుగారు అధ్యక్షత వహించారు. మహర్షి జీవిత విశేషాలను గురించి, స్వరాజ్య సమరంలో ఆయన వహించిన ప్రముఖ పాత్రను గురించి, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి, ఆంధ్రాభ్యుదయానికి ఆయన గావించిన అమోఘ కృషిని గురించి శ్రీయుతులు ముట్నూరి సోమసుందరం, వాకా అప్పలస్వామి, బుద్ధవరపు సూర్యనారాయణ, ... పంకజ పార్వతీశం, ఆర్. బి. పెండ్యాల, దూడ వీరాస్వామిరెడ్డి, గొల్ల సదాశివరావు, కొర్రిపి వెంకటనరసయ్య, చాముకూర శ్రీనివాసరావు, కనకం అప్పలస్వామి, రామేన ఆదినారాయణ ప్రభృతులు కూడా మాట్లాడారు.

బజారులో దుకాణా లన్నీ మూసివేశారు.

### విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం విచారం

విజయవాడ, ఫిబ్రవరి 2—విజయవాడ పత్రికా సంపాదకుల అధ్యక్షులు శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావుగారు ఇలా వ్రాస్తున్నారు:—

"మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారి అస్తమయంతో ఆంధ్రదేశం మరొక వీరుని, దేశభక్తుని, త్యాగమూర్తిని కోల్పోయింది.

"ఏకైక పుత్రుని మృత్యువు కబళించినా, చలింపకుండా 1923 లో కాంగ్రెస్ మహాసభను కాకినాడలో దిగ్విజయంగా నడిపిన కర్తవ్య పరాయణుడు శ్రీ సాంబమూర్తిగారు. సత్యాగ్రహికి కష్ట సుఖాలు సమానమేనని నమ్మి, నిరూపించిన స్థితప్రజ్ఞుడాయన. జాతీయ నాయకత్వం అధినివేశ ప్రతిపత్తిని మాత్రమే కోరుతున్నప్పుడు, జవహర్‌లాల్‌కు బాసటగా నిలబడి, సంపూర్ణ స్వాతంత్ర్యంకావాలని వాదించిన ధీరుడు ఆయన 1928 కలకత్తా కాంగ్రెస్‌లో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని ఆయన చేసిన కృషి, వాదనలు జాతీయ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో కలకాలం నిలిచిపోతాయి. 1939 లో మద్రాసు అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ సాంబమూర్తిగారువున్నప్పుడు, ఆనాటి ముఖ్యమంత్రి జమీందారీ విచారణ సంఘం నివేదికను అసెంబ్లీలో చర్చకు పెట్టడానికి ప్రాతికూల్యం చూపినప్పుడు, శ్రీ సాంబమూర్తిగారు ఆయన ప్రతిఘటనను త్రోసిపుచ్చి, ధైర్యంగా ఆ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టించి, స్వర్గీయ శ్రీ విఠల్‌భాయ్ పటేల్ వలెనే "స్వతంత్రుడైన సభాపతి" అనే ప్రశంసను పొందారు. కలకత్తా కాంగ్రెస్‌లో సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన వాదనా నైపుణికి, ఆయన చూపిన పట్టుదలకు అచ్చెరువొంది, అలరిన గాంధీజీ సయితం ఆ మహాసభ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ కార్యవర్గంలో శ్రీ సాంబమూర్తిగారిని సభ్యునిగా వేయాలని పట్టుదల చూపారంటే, ఆ రోజులలో జాతీయ పోరాటంలో ఆయనకుగల ప్రాధాన్యం విదితమవుతుంది.

"మొత్తంమీద శివరాత్రి నాడు జన్మించినందుకు, సాంబమూర్తి అని పేరు పెట్టినందుకు సాంబశివునిలోని లక్షణాలన్నీ ఆయనలో మూర్తీభవించాయి.

"ఎన్ని కష్టాలు వచ్చినా మేరునగ సన్నిభమైన ధీరత్వంతో భరించిన ఆయన ధైర్యం, త్యాగనిరతి, మొక్కవోని దేశభక్తి, కార్యదక్షత, పట్టుదల యువకులకు కలకాలానికీ ఆదర్శప్రాయమైనవి.

"ఆయన కుటుంబానికీ, బంధుమిత్రులకు విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం తరపున హృదయ పూర్వకమైన సానుభూతిని తెలుపుతున్నాను."

## శ్రీ సాంబమూర్తిగారి బహుముఖ దేశసేవ

### మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ జోహార్లు

మద్రాసు, ఫిబ్రవరి 10—మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నేటి సాయంకాలం సమావేశమైనప్పుడు శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించింది.

కౌన్సిల్ చైయిర్మన్ శ్రీ పి. వి. చెరియన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, దేశానికి, హరిజనుల స్త్రీల సముద్ధరణకు శ్రీ సాంబమూర్తిగారు చేసిన సేవను ప్రస్తుతించారు. స్పీకర్‌గా శ్రీ సాంబమూర్తిగారు ఉత్తమ సంప్రదాయాలను స్థాపించారని ఆయన అన్నారు.

మద్రాసు పరిశ్రమలు, కార్మికశాఖ మంత్రి, సభా నాయకుడు అయిన శ్రీ ఆర్. వెంకటరామన్ చైయిర్మన్ వ్యక్తపరచిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, దేశ స్వాతంత్ర్యాన్ని సాధించడానికి సర్వస్వాన్ని త్యాగం చేసిన గొప్ప దేశభక్తులలో శ్రీ సాంబమూర్తిగారు ఒకరని పేర్కొన్నారు.

ప్రతిపక్షం ఉపనాయకుడు డాక్టర్ పి. కె. జాన్ ప్రసంగిస్తూ, చైయిర్మన్, సభా నాయకుడు వ్యక్తపరచిన అభిప్రాయాలతో తాను, ప్రతిపక్షంవారు ఏకీభవిస్తున్నారన్నారు. దేశభక్తాగ్రేసరులు కొందరిలో శ్రీ సాంబమూర్తిగారు ఒకరని ఆయన అన్నారు.

అనంతరం 15 నిముషాలసేపు సభ వాయిదా వేయబడింది.

### శ్రీ హరి సర్వోత్తమరావుగారి ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 4—శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు క్రింది ప్రకటనచేస్తున్నారు:

"మృత్యువు సాంబమూర్తిని గూడ తనవాతబెట్టుకొన్నది. కాని, అంత సులభంగా ... చేసికొనలేదు. అతడు తనవట్టుకే తాను సాహసియనిపించుకొన్నవాడుగాడు. ప్రాణార్పణం చేయుటకు తా వెంతటి సాహసించేయునో అంతటి సాహసము ఇతరులయందును ప్రోత్సహించి కలిగించగల మేధావి. అమరజీవి పొట్టి శ్రీరాముల సాహసమునందు చెంత భాగము సాంబమూర్తి సంకల్పమునకు చెందదగినదని సన్నిహితులకు మాత్రమే తెలియును. ఎవ్వరు ముందడుగు వేయదలచినను సాంబమూర్తి ప్రోత్సాహం కలిగించువాడు. ... ఆంధ్రదేశమున ముందంజవేయువారు బులుసు సాంబమూర్తిని ... ఈ విధంగా సాంబమూర్తి ..."

### భయమెరుగని ధీరుడు

గోశెట్ల వెంకటేశ్వర్లుగారు ఇలా వ్రాస్తున్నారు:

"మహర్షి బులుసు సాంబమూర్తిగారు పిరికితనం ... ఎరుగనివారు.

"కాంగ్రెస్ మహాసభ ఆదేశములను, ప్రజానీకమున కందజేయుటకు రాత్రింబవళ్లు విశ్రమించక ఆంధ్రావని యందంతటను సంచారం సల్పి సభలు జరిపి, ఆంధ్రప్రజానీక హృదయ... ...గారు ...కు ... కల్పించిన ... సిద్ధ సాక్ష్యులు.

"స్వాతంత్ర్య పిపాసా ప్రభువులైన పెక్కుమంది యువకులను జాతీయ సైనికులుగా తీర్చిదిద్దిచేసి దేశసేవ కర్పించారు.

"వారి ఆత్మకు శాంతి కలిగించమని భగవంతుని కోరుచున్నాను."

## మోటారుబండి ఢీకొనగా ఒకని మృతి: మరొకనికి గాయాలు

### కర్నూలులో దుర్ఘటన

కర్నూలు, ఫిబ్రవరి 11—మోటారుబండి ఒకటి ఢీకొన్న కారణంగా సయ్యద్ వాదా సాహెబ్ అనే అతను (వయస్సు 55 సంవత్సరాలు) వెంటనే చనిపోయినాడు. అబ్బాస్మియా అనే మరొకనికి తీవ్రమైన గాయాలు తగిలినవి. అతడు స్పృహ తప్పిన స్థితిలో జనరల్ హాస్పిటల్‌లో చేర్చబడ్డాడు.

వీరిద్దరు నేటి తెల్లవారుజామున హైదరాబాద్ రైలు దిగి బస్సు స్టాండుకు నడిచివెడుతుండగా వెనుకనుంచి మోటారు బండి ఒకటి వీరిని ఢీకొన్నట్లు చెప్పబడుతున్నది. మోటారు బండి ఎవరిదో, ఎక్కడనుంచి ఎక్కడికి వెడుతున్నదో తెలియదు. దాని జాడ తెలియలేదు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. వరదరాజులుగారు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యోగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 11—అటవీ శాఖ డిప్యూటీ కన్సర్వేటర్ శ్రీ ముసనవాజ్ హుస్సేన్ సెలవు అనంతరం అసిస్టెంట్ సిల్వికల్చరిస్టుగా నియమింపబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ వి. ఎస్. జనార్దనరావు ఖమ్మంలో అటవీశాఖ అసిస్టెంట్ కన్సర్వేటర్‌గా, డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్‌గా నియమింపబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ వి. ఎస్. శాస్త్రి వరంగల్లు బదిలీ చేయబడ్డారు. ఈ స్థానంలోవున్న శ్రీ గులామ్ జౌక్ వరంగల్లు సబ్—డివిజన్ ఫారెస్టు ఆఫీసర్‌గా నియమింపబడ్డారు.

వరంగల్లు అటవీశాఖ అసిస్టెంట్ కన్సర్వేటర్, సబ్—డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ శ్రీ డి. ఎ. చౌదరి నిర్మల్ బదిలీ చేయబడ్డారు.

ఈ దిగువ పేర్కొనబడిన పబ్లిక్ వర్క్సు శాఖ సూపర్‌వైజర్లు టెంపరరీ అసిస్టెంట్ ఇంజనీర్లుగా నియమింపబడ్డారు. శ్రీయుతులు కె. వెంకట రెడ్డి, ఇ. సత్యనారాయణ, డి. సీతారామ శర్మ, టి. భాస్కర్, పి. నారాయణరావు, సయ్యద్ మోయినుద్దీన్, ఎం. వెంకటరావు, కె. రఘునందనరావు, డి. శ్రీరాములు.

వైద్యశాఖ డైరెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ శ్రీ జి. వి. జగన్నాథం తాత్కాలికంగా డె సెక్రటరీగా, ట్రెజరర్‌గా (గ్రేడ్ 2) కర్నూలులోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో నియమింపబడ్డారు.

అమలాపురం సబ్—జడ్జి శ్రీ ఎం. ఎస్. నారాయణాచార్యులు తూర్పు గోదావరి సెషన్స్ డివిజన్‌లో అసిస్టెంట్ సెషన్స్ జడ్జిగా నియమింపబడ్డారు.

## ఉస్మానియా యూనివర్సిటీ ఓవర్‌సీర్స్ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11—1958 జూన్ రెండవ వారంలో జరగనున్న ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఓవర్‌సీర్స్ తుది పరీక్షకు హాజరు కావడానికి పబ్లిక్ వర్క్సు శాఖకు చెందిన ఉద్యోగులకు ఉస్మానియా యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ అనుమతి నిచ్చినట్లు పరీక్షల నిర్వహణ కంట్రోలర్ పబ్లిక్ వర్క్సు శాఖవారికి తెలియజేశారు.

జరగబోయే పరీక్ష తుది పరీక్ష కాగలదని, తప్పిన అభ్యర్థులకు గాని, కొత్త అభ్యర్థులకు గాని భవిష్యత్తులో ఈ పరీక్షలు జరుపబడబోవని ప్రకటించబడింది.

## అజ్ఞాత యువకుని శవం

పత్తికొండ, ఫిబ్రవరి 8—... ఎద్దులదొడ్డి గ్రామాల మధ్య గల బండిదారిప్రక్కలో 20 సంవత్సరాల వయస్సుకలిగిన యువకుని శవం బలమైన కత్తి గాయాలతో నిన్న కనుగొనబడినది. స్థానిక గవర్నమెంటు డాక్టర్ శ్రీ పి. గోపాలరావుగారు నిన్న సాయంత్రం శవపరీక్ష చేశారు. చనిపోయిన వ్యక్తి ఎవరో తెలియదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# నిర్భయ ప్రయాణానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క రూపాయల ప్రయాణీకుల చెక్కులు

పెద్ద సొమ్ము మొత్తములను వెంబగొనిపోవ నక్కరలేకుండను దొంగలిగాని దస్సు అయిపోవునను భయముగాని లేకుండను, మీరు భారతదేశంలోను విదేశాలందును నిస్సంకోచముగా ప్రయాణం చేయవచ్చును.

100/-, 50/-, రూపాయలవిగా ఇవ్వబడే స్టేట్ బ్యాంకు యొక్క ప్రయాణీకుల చెక్కులు దివ్యమైన ప్రయాణ ఖర్చులుగా ఉపకరించును. అవి బ్యాంకు డ్రాఫ్టువలె భద్రమైనవిన్ని ఎక్కడైనను, ఏవేళయందైనను, రొక్కపు సొమ్మును పొందగలవిన్ని.




బ్యాంకు గిలగించుచున్న సేవానదుపాయాలలో 1958 జనవరి నుండి ఇది మరొకటి. పూర్తివివరముల కొరకు, మీ సమీపమునగల బ్రాంచి ఆఫీసులో మా పవిత్ర పుస్తకము ఒకటిని అడగండి లేదా మీ ప్రయాణపు ఏజెంటుతో సంప్రదించండి.

SISTA'S-58-15

# క్రీడాలోకం

## ఢిల్లీపై బెంగాల్ విజయం

**జాతీయ ఫుట్‌బాల్ పోటీ ఫలితం**

హైదరాబాద్, ఫిబ్రవరి 11—నేడిక్కడ గోషామహల్ స్టేడియంలో సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బెంగాల్ ఢిల్లీని సునాయాసంగా 3—0 గోలుతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకొన్నది.

బెంగాల్ తను శక్తియుక్తులన్నింటిని ప్రదర్శించినట్లయితే ఇంకా ఘనమైన విజయం సంపాదించి వుండేదట. వంగ దేశపు ఆటగాళ్లు తమ ఆధిక్యతను తెలుసుకోగానే, ముఖ్యంగా ఆట రెండవ భాగంలో వేళాకోళంగా ఆడినారు.

## హైదరాబాద్-బెంగాల్ రంజీ క్రికెట్ పోటీ

**బెంగాల్ జట్టుకు పి. రాయ్ నాయకత్వం**

కలకత్తా, ఫిబ్రవరి 11—హైదరాబాద్‌లో జరుగనున్న రంజీట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ క్వార్టర్‌ఫైనల్‌లో హైదరాబాద్‌తో పోటీచెయ్యడానికి క్రింది బెంగాల్ జట్టు ఎన్నుకోబడింది.

పి. రాయ్ (కెప్టెన్), ఎం. ఎల్. ఆప్టే, కె. మిత్తర్, డి. జి. ఫడ్కర్, పి. శేన్, జి. గిల్‌క్రైస్ట్, మణిలోస్, ఆర్. సన్యాల్, ఎన్. ఘోషల్, బాలాగుప్తే, సుభాస్ గుప్తె, ఎస్. కె. అన్నా, బి. చాందా, కె. బిశ్వాస్, ఏ. భట్టాచార్య.

## శ్రీ సి. కె. నాయుడు

మద్రాసు, ఫిబ్రవరి 12—భారత శిశు సంక్షేమ సమితి సహాయార్థం ఫిబ్రవరి 15, 16, 17 తేదీలలో న్యూఢిల్లీలో జరుగనున్న వెటరన్స్, నిన్నటి క్రికెట్ ఆటగాళ్ల క్రికెట్ పోటీలో పాల్గొనడం నిమిత్తం లెఫ్టినెంట్ కర్నల్ సి. కె. నాయుడుగారు తిరుచిరపల్లిలో గత రాత్రి బయలుదేరి నేటి వుదయం ఇక్కడ నుంచి ఢిల్లీ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లారు. మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో రాష్ట్ర క్రికెట్ సంఘం వారు వెంకటగిరి కుమారరాజా, ఇంకా క్రీడాసంఘాల ప్రతినిధులు, క్రీడాభిమానులు పలువురు వీడ్కోలు ఇచ్చారు.

శ్రీ సి. కె. నాయుడుగారు తిరుచిరపల్లిలో జిల్లా ఆటగాళ్లకు క్రికెట్‌లో వున్నత శిక్షణ నిస్తున్న విషయం పాఠకులకు విదితమే. ప్రస్తుత కార్యక్రమం ప్రకారం 20 వ తేదీ మధ్యాహ్నానికి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుకు శ్రీ సి. కె. తిరిగి రాగలరు.

## మద్రాసు రాష్ట్రంలో ఒకేదఫా అమ్మకం పన్ను

**87 సరుకులమీద విధించాలని విపుణుల సిఫారసు**

మద్రాసు, ఫిబ్రవరి 10—డాక్టర్ పి. ఎస్. లోకనాథన్, న్యూఢిల్లీలోని ఆర్థిక పరిశోధక సంస్థ డైరెక్టర్ జనరల్ అమ్మకం పన్నుల మీద మద్రాసు ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తూ సరుకులమీద నిర్ణీతమైన రేట్లలో ఆరంభ దశలోనే ఒకే దఫా అమ్మకం పన్ను విధించాలి, మిగిలిన వానిమీద ఎన్నిదఫాలు అమ్మ జాపితే అన్ని దఫాలు పన్ను విధించాలని సిఫారసు చేశారు.

చిన్న డీలర్లు, అంటే 25,000 రూపాయలకు తక్కువ టర్నోవరు కలిగిన వారు, నిర్ణీతమైన రేట్లలో అంచెల వారీగాను, లేదా అసలు పన్నును చెల్లించే ఏర్పాట్లు చేయాలన్నారు. వీరు కొనుగోలు చేసిన సరుకుల ఖాతాను మాత్రమే వివరంగా వుంచాలన్నారు.

ఒకే దఫా అమ్మకం పన్ను విధింపువల్ల ఆదాయం సంతృప్తికరంగా ఉన్నప్పుడు, (1) అమ్మకం జరిగిన ప్రతి దఫా పన్ను విధించడానికి ప్రస్తుతం ఉన్న 25,000 రూపాయల మినహాయింపు పరిమితిని పెంచాలని. (2) నిత్య జీవితావసర వస్తువులను పన్నునుంచి మినహాయించాలని (3) అమ్మకం జరిగిన ప్రతిదఫా అమ్మకం పన్ను విధించే పద్ధతిని క్రమ క్రమంగా విరమించాలని సూచించారు.

మద్రాసు రాష్ట్రంలో అమ్మకం పన్నును మెరుగుపరచడానికి, సులభ సాధ్యం చేయడానికిగాను తగిన సూచనలు చేయమని కోరిన డాక్టర్ లోకనాథన్ సమర్పించిన నివేదిక నేడు అసెంబ్లీకి సమర్పించబడింది.

డాక్టర్ లోకనాథన్ ఈ నివేదికలో సహకార సంఘాలకు, చేనేత పరిశ్రమకు అమ్మకం పన్నుల మినహాయింపు ఇవ్వడం, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా అవాంఛనీయమని కూడా వివరించారు.

## నెహ్రూ-పంత్ సమాలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—ప్రధాని శ్రీ నెహ్రూ, ఆందోళన చెందుతున్న ... విషయం ... వ్యక్తం చేస్తూ నేటి రాత్రి ... మంత్రి పండిట్ పంత్ భవనానికి కారులో ... వెళ్లారు. వారి మధ్య దాదాపు ఇరవై నిముషాల సేపు సమాలోచనలు జరిగాయి. వీరు, బహుశా, ... కమిషన్ నివేదిక పరిణామాలను చర్చించుకొని వుంటారని భావిస్తున్నారు.

Printed and Published by Ramaswami Iyer, B.A., B.L., at "Indian Express" Press, ... Estates, Mount Road, Madr... Editor: Narla Venkateswara R...

# అవినీతికి పాల్పడిన ఉద్యోగులకు కఠిన శిక్షలు

## చట్టంలోగల లోపాలను తొలగించడానికి లోకసభలో క్రొత్త బిల్లు ప్రతిపాదన

(మన విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—అవినీతికి పాల్పడిన ప్రభుత్వోద్యోగులకు శిక్షలు విధించడంలో కొంత కనికరం చూపడంపట్ల ఇండియా ప్రభుత్వం అసంతృప్తిని హోం శాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దతార్ నేడు లోకసభలో వ్యక్తం చేశారు.

అవినీతిని మరింత నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికి ఉద్దేశించిన క్రిమినల్ లా చట్టం బిల్లును మంత్రి శ్రీ దతార్ నేడు లోకసభలో ప్రతిపాదిస్తూ అవినీతికి పాల్పడిన నేరానికి కనీసం ఒక సంవత్సరం జైలు శిక్ష విధించాలనే నిబంధనను చేర్చామని వివరించారు. అంతకు తక్కువ శిక్ష విధించడం జరిగితే, అందుకు తగిన కారణాలను ఆ కేసు విచారించిన జడ్జీ, లేదా, మేజిస్ట్రేటు వివరించవలసి వుంటుం దన్నారు.

అవినీతికి పాల్పడిన ఉద్యోగులమీద విధిస్తున్న జరిమానాలు, వారి ఆస్తిమతకుగాని, ఆస్తులకుగాని సంబంధం లేకుండా వుంటున్నవని, ఈ పరిస్థితిని కూడా పరిష్కరించవలసి వుటుందని, అందుకు కూడా ఈ బిల్లును ఉద్దేశించామన్నారు.

"ప్రభుత్వోద్యోగి" అనే పద నిర్వచనాన్ని విస్తృతం చేసి స్థానిక సంస్థల ఉద్యోగులు, చట్టరీత్యా ఏర్పడిన కార్పొరేషనులు, రాష్ట్ర ప్రభుత్వాల పారిశ్రామిక సంస్థల ఉద్యోగులు కూడా ఈ చట్టం కిందకు వచ్చేటట్టు చేయదలుస్తున్నామన్నారు.

ఈ బిల్లుపై చర్చ రేపు కూడా జరుగుతుంది.

హోం శాఖలో మంత్రి శ్రీ దతార్ ఈ బిల్లును చర్చకు ప్రతిపాదిస్తూ ఇప్పటి బిల్లులోని కొన్ని లోపాల కారణంగా అవినీతికి పాల్పడిన ఉద్యోగులు కొన్ని విధాలుగా తప్పించుకొనగలుగుతున్నారని వివరించారు. అందువల్ల ఇండియన్ పీనల్ కోడ్‌ను, అవినీతి నిర్మూలన చట్టాన్ని, క్రిమినల్ లా చట్టాన్ని సవరించడం ద్వారా తగిన కట్టుదిట్టాలు చేయాలని ఈ బిల్లును ఉద్దేశిస్తున్నామన్నారు.

ఇప్పటి చట్టం ప్రకారం కేవలం లంచం తీసుకున్న వారు మాత్రమే కాక, లంచ మిచ్చిన వారు కూడా శిక్షకు గురి కావలసి వున్నందున, లంచ మిచ్చిన వారు సాక్ష్యం చెప్పడానికి జంకుతున్నారని శ్రీ దతార్ వివరించారు. కనక సాక్షులకు రక్షణ కలిగిస్తూ, వారు చెప్పిన సాక్ష్యాన్ని అవినీతికి పాల్పడిన ఉద్యోగులను శిక్షించడానికి మాత్రమే ఉపయోగించడానికి ఈ బిల్లులో తగిన ఏర్పాటు జరిగిం దన్నారు. ఈ విధంగా పరిపాలన నీతిగా జరిగేటట్టు చేయడానికిగాను ఈ బిల్లును ప్రభుత్వం ఉద్దేశించిం దన్నారు.

... చర్చల ... శ్రీ సి. పి. నాయర్ (... కేరళ) బిల్లుకు, అందులో శిక్షను పెంచుతున్న భాగాలకు చెందిన ఏర్పాట్లను ప్రశంసించారు. అయితే బిల్లులో ఎన్ని కట్టుదిట్టాలు జరిగినా ఆచరణలో అవి నిరుపయోగం కాగలవని, చట్టాలన్నీ, ఆఫీసర్ల పట్ల అందులోను పెద్దవారి పట్ల చాలా ఉదారంగా వుంటున్న వన్నారు.

శ్రీ రఘుబీర్ సహాయ్ (కాంగ్రెసు యు. పి.) బిల్లు లక్ష్యాలు ప్రశంసనీయంగా వున్నాయన్నారు. అయితే ప్రభుత్వానికి ఎంతగా పట్టుదల వున్నా, ఉద్యోగులలో అవినీతి హెచ్చుగా వుంటున్న దన్నారు. శ్రీ ఏ. ఎస్. సర్హాడీ (కాంగ్రెసు, పంజాబు) బిల్లును సమర్థిస్తూ ప్రసంగిస్తూ వుండగా లోకసభ సమావేశం రేపటికి వాయిదా పడింది.

## వస్త్రాలపై ఎక్సైజు పన్ను

**తగ్గించే ఉద్దేశం లేదని శ్రీ కనుంగో స్పష్టీకరణ**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11— నేడు లోకసభ ప్రశ్న సమయంలో వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, వస్త్రాలపై విధించబడే ఎక్సయిజ్ డ్యూటీలో తగ్గింపుకు ప్రస్తుతం ప్రభుత్వం తలపెట్టడం లేదని అన్నారు.

నిలవయి పోయిన వస్త్రాలపై అమ్మకం పన్నుకు బదులు అదనంగా ఎక్సయిజ్ డ్యూటీ విధించడంతో వుద్దేశం వస్త్రాలు ఉత్పత్తి కేంద్రం నుంచి కొనుగోలు కేంద్రాలకు సులభంగా అందాలనేదేనని, 1958 జనవరిలో బట్టల మిల్లుల నుంచి వస్త్రాల నిలవలు విడుదల కావడాన్ని బట్టి ప్రభుత్వం వుద్దేశం నెరవేరినట్టేనని అన్నాడు.

అదనపు ఎక్సయిజ్ డ్యూటీ విధించినమీదట బట్టల నిలవలు నాలుగు లక్షల 96 వేల బేళ్లకు తగ్గిందని, అంటే 50 వేల బేళ్లు మేర తగ్గిందని శ్రీ కనుంగో అన్నాడు.

ముతక గుడ్డల నిలవలు కొద్దిగా విడుదల అయినవని, కాని, దీని ఫలితం కొద్దికాలం తర్వాత గాని తెలియదని అన్నాడు.

ఎగుమతికి ఉద్దేశించిన వస్త్రాలపై ఎక్సయిజ్ డ్యూటీ లేదని అన్నాడు.

గడచిన జనవరి 25 వతేదీకి అమ్మకం కాని బట్టల నిలవ మిల్లులవద్ద ఆరు లక్షల 16 వేల బేళ్లని అన్నాడు.

## గ్రామీణ పరిశ్రమల పథకాలు

**నిధులలో పెద్దగా కత్తిరింపులు**

బొంబాయి, ఫిబ్రవరి 10—గ్రామీణ పరిశ్రమలు, ఖాదీ కమిషన్ చెయిర్మన్ శ్రీ వి. యల్. మెహతా నే డిచ్చట మాట్లాడుతూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద గ్రామీణ పరిశ్రమలకు చేసిన కేటాయింపులు, ప్రణాళికలో ప్రస్తుతం జరుగుతున్నకత్తిరింపుల దృష్ట్యా 16 కోట్ల రూపాయల నుంచి నాలుగు లేదా నాలుగున్నర కోట్ల రూపాయలకు తగ్గిపోవచ్చునని వెల్లడించారు.

రాష్ట్రాల ఖాదీల బోర్డుల, ఆంధ్రప్రదేశ్ మద్రాస్ ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, తీవ్రంగా జరుగుతున్న ఈ కోతదృష్ట్యా, రాష్ట్రాలలోని, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల పథకాలు కూడా కత్తిరించవలసి వస్తుందని అన్నారు.

అభివృద్ధి ప్రణాళికల పురోగతిని పరిశీలించడానికిగాను ఖాదీ కమిషన్ వారు రాష్ట్రాలతో జరుపుతున్న చర్చలలో ఇది మూడవ సమావేశంగా ఉంది. డబ్బుకు గల కొరత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికలకు తక్కువ పెట్టుబడితో, హెచ్చు ఫలితాలు వచ్చేవిగా మార్చుకోవలసి వుంటుందని కూడా శ్రీ మెహతా స్పష్టం చేశారు.

## భారత భూగర్భ శాస్త్రజ్ఞుల కాంగ్రెస్

కలకత్తా, ఫిబ్రవరి 10— వచ్చే అక్టోబర్ 31 వ తేదీన భారతదేశ భూగర్భ శాస్త్రజ్ఞుల కాంగ్రెస్ మొట్టమొదటి సారిగా సమావేశమౌతుంది.

వారం రోజులపాటు జరిగే ఈ కాంగ్రెస్ సమావేశంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 1,000 కి పైగా భూగర్భశాస్త్రజ్ఞులు పాల్గొంటారు. విదేశాల నుంచి కూడా భూగర్భ శాస్త్రజ్ఞులు వచ్చి పాల్గొంటారని ఈ కాంగ్రెస్ కార్యదర్శి డాక్టర్ వి. ఎస్. చౌహాన్ తెలిపాడు.

# వార్తా పత్రికలకు ధర-పుటల పద్ధతి

**లోకసభలో ప్రశ్నలు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—వార్తా పత్రికలకు ధర—పుటల షెడ్యూలును ప్రభుత్వం స్థిరపరచడానికి మరి కొంత వ్యవధి పట్టగలదని సమాచార శాఖా మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ ఖత్తర్షన్, శ్రీ ఎస్. సి. సామంత, శ్రీ డి. సి. శర్మ ప్రభృతుల ప్రశ్నలకు మంత్రి శ్రీ కేస్కర్ సమాధానం చెబుతూ, ఇది చాలా ప్రధానమైన సమస్య కనుక వార్తా పత్రికలకు చెందిన వివిధ వర్గాల సూచనలను పూర్తిగా పరిశీలించవలసి వుంటుందన్నారు. ఈ విషయంలో వార్తా పత్రికల మధ్య విభేదాలు చాలా హెచ్చుగా కలవన్నారు.

ఏదో ఒక ఒడంబడికకు రావడానికి నిదర్శక యత్నం ఎప్పుడు జరిగిందని శ్రీ డి. సి. శర్మ అడిగిన ప్రశ్నకు డాక్టర్ కేస్కర్ సమాధానం చెబుతూ, మొత్తం మూడు దఫాలు ప్రయత్నించామన్నారు. అయితే ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదన్నారని ఆయినా ఈ విషయంలో ప్రభుత్వం యింకా ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుతూనే వుందన్నారు. సమాధానం కుదరదనే భావం ప్రభుత్వానికి లేదని, కాగా, కొంత వ్యవధి మాత్రం తప్పనిసరిగా కావాలని అన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల చట్టం వల్ల తమకు ఖర్చులు పెరిగినవని పత్రికల యజమానులు ధర—పుటల షెడ్యూలును ప్రధానంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రస్తుతం ఈ చట్టం సుప్రీంకోర్టు పరిశీలనలో కలదని, దీనితో సంబంధం లేకుండానే ప్రభుత్వం ఈ విషయాలను విడిగా పరిశీలిస్తున్న దన్నారు.

విదేశ కరెన్సీ నిల్వల చిక్కులు హెచ్చుగా వున్నందున, న్యూస్—ప్రింట్ దిగుమతి కష్టంగా వున్నందున ధర—పుటల షెడ్యూల్‌ను వెంటనే ప్రవేశపెట్టడం వాంఛనీయం కాదా అని శ్రీ టి. ఎస్. సింగ్ అడిగిన ప్రశ్నకు డాక్టర్ కేస్కర్ సమాధానం చెబుతూ, ఇది విడి సమస్యగా వుందన్నారు. ఈ ధోరణిలో వ్యవహరించడం వాంఛనీయమే అయినప్పటికీ, న్యూస్ ప్రింట్‌నే పొదుపుగా వాడుకోవాలనే దృష్టితో చేసుకొనే ఏర్పాట్లకు, పత్రికల మధ్య అవాంఛనీయమైన పోటీని తప్పించడానికి చేసే ఏర్పాట్లకు వ్యత్యాసం వుంటుందని అన్నారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—1958–59 వ సంవత్సరంలో ఢిల్లీ పాలిటెక్నిక్‌లో ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో నేషనల్ డిప్లొమా పార్ట్‌టైము తరగతులను ప్రారంభించడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది. నేషనల్ సర్టిఫికెట్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈ తరగతులలో ప్రవేశ మివ్వబడుతుంది.

# సొంత సాగుమీద ఆదాయం ప్రాతిపదికగా భూసంస్కరణలు

## రాజస్థాన కమిటీ సిఫారసులు

జయపూర్, ఫిబ్రవరి 11—రాజస్థాన్‌లో భూవసతులకు గరిష్ఠ ప్రమాణ నిర్ణయానికి నియమించబడిన ప్రభుత్వం కమిటీవారు సాగు చేసుకుంటున్న కుటుంబం స్వాధీనంలో వున్న భూమి నుంచి వచ్చే ఆదాయాన్ని బట్టి గరిష్ఠ ప్రమాణాలను నిర్ణయించడం రాజస్థాన్‌లో ఉత్తమం కాగలదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఇందుకుగాను ప్రాతిపదికగా తీసుకోవలసిన రాబడిగా, సాలుకు 2,400 రూపాయలు వుండాలన్నారు. ఇందులో కౌలుదారు, ఆయన కుటుంబం చేసిన శ్రమకు మూల్యం చేరలేదు. కాని పొలంమీద వచ్చే అన్ని రకాల అనుబంధపు ఆదాయాలు కూడా చేరివుండగలవని వివరించారు.

ఇలా రాబడిని మదింపు వేయడానికిగాను, గోధుమలకు సగటు ధరగా మణుగు పన్నెండు రూపాయల చొప్పున పరిగణించి, ఆ ప్రకారం ముతక ధాన్యాలకు తగిన ధరలను లెక్కించవేయాలని కూడా ఈ సంఘం వారు సిఫారసు చేశారు.

ఇలా వున్న ఈ సంఘం సిఫారసులతో ఏకీభవించకుండా, అనధికార సభ్యులు తమ విభిన్నాభిప్రాయాలను విడిగా ఉదాహరించారు కూడా.

ఈ సంఘంవారు ఇరిగేషన్ సౌకర్యాలు లేని ప్రాంతాలకు విడిగా కొన్ని సూచనలు చేశారు. భూసారాన్ని బట్టి, వారు సూచించిన గరిష్ఠ ప్రమాణాలు జిల్లా కొక రకంగాను, జిల్లాలో ప్రాంతాని కొక రకంగాను వున్నాయి. అవి 40 ఎకరాల నుంచి 250 ఎకరాల వరకు రక రకాలుగా ఉన్నాయి.

భూ వసతి గరిష్ఠ ప్రమాణాలకు చెందిన మినహాయింపులకు ప్లానింగ్ కమిషన్‌వారు చేసిన సూచనలను ఈ సంఘం స్థూలంగా ఆమోదించింది. యంత్రాలతో సమర్థంగా నిర్వహించబడుతున్న క్షేత్రాల జోలికి పోరాదన్నది. పరిస్థితులను బట్టి సహకార వ్యవసాయ క్షేత్రాలకు కూడా మినహాయింపులు యివ్వాలన్నారు.

ఇలా గరిష్ఠ ప్రమాణానికి మించిన భూవసతి ఒక చెక్కగా, ముఖ్యంగా ఒక ఆసామీకి వున్నప్పటికీ, దానిని ఆ ఆసామీకి వుంచాలి. అయితే, దానికి పొరుగున గరిష్ఠ ప్రమాణం కంటె తక్కువగా చిన్న కమతం ఉన్నప్పుడు దానితో చేర్చడానికి అభ్యంతరం వుండరాదన్నారు.

ఇలా గరిష్ఠ భూ వసతికి మించివున్న భూములను స్వాధీనపరచుకున్నప్పుడు, రాజస్థాన్ కౌలుదారీ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు.

భూ వసతికి గరిష్ఠ ప్రమాణ నిర్ణయానికిగాను కుటుంబం అనే దానికి (1) అయిదుగురి నుంచి ఏడుగురు వరకు సభ్యులు వున్న సామాన్య కుటుంబం,(2) ఎనిమిది నుంచి 14 మంది వరకు సభ్యులు వున్నప్పుడు రెండు కుటుంబాలకు సమానంగాను (3) 14 మందికి మించినసభ్యులు వున్నప్పుడు మూడు కుటుంబాలతో సమానంగాను పరిగణించాలని నిర్వచనం చెప్పారు.

కాల్వకింద సాగులో వున్న ఒక బీఘా భూమిని ఇరిగేషన్ సౌకర్యాలు లేని మూడు బీఘాల భూమితో సమానంగా పరిగణించా అన్నారు. ఇదే నిష్పత్తి ప్రకారం బావుల కింద సాగు అవుతున్న భూములను కూడా పరిగణించా అన్నారు. కొత్తగా త్రవ్విన బావులకింద సాగు అవుతున్న వానిని 25 సంవత్సరాల వరకు సాగు సౌకర్యాలు లేని భూములతో సమానంగా పరిగణించాలన్నారు.

ఈ చట్టానికి పూర్వం తవ్విన బావుల విషయంలో ప్రభుత్వం ఒక సంవత్సరాన్ని నిర్ణయించి,అప్పటి నుంచి ఈ మినహాయింపు యివ్వాలన్నారు.

భూ వసతి లేని వారికి భూముల పంపిణీ గురించి ఈ సంఘంవారు ఎలాంటి సూచనలు చేయడం లేకపోతున్నామన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని సిఫారసుల దృష్ట్యా రెవిన్యూ శాఖ వారు అనువైన పథకాలను సిద్ధపరచి, అమలు జరిపించాలని మాత్రం కోరారు.

## జ్వాలాముఖివద్ద పెట్రోలుకోసం త్రవ్వకాలు

**త్వరలో మరల ప్రారంభం కాగలవని రాజ్యసభలో మంత్రి ప్రకటన**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11— పంజాబులో జ్వాలాముఖి వద్ద పెట్రోల్ కోసం జరుగుతున్న త్రవ్వకాలు జనవరి 23 వ తేదీన అక్కడ జరిగిన ఒక దుర్ఘటన వల్ల ఆపివేయబడ్డాయని, త్వరలో ప్రారంభింప బడుతాయని నేడు రాజ్యసభలో గనులు, పెట్రోల్ శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ తెలియజేశారు.

త్రవ్వకాలకు వినియోగించబడుతున్న డ్రిల్ పైప్ 2,745 అడుగుల లోతున ఇరుక్కుపోయినదని, దానిని పైకి లాగడానికి ప్రత్యేకమైన పరికరాలు సంపాదించబడినవని ఆయన తెలిపాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు.

"త్రవ్వకాలు ఇంతవరకు 6,050 అడుగుల లోతు వరకు సాగాయి. అక్కడి మట్టిని బట్టి పెట్రోల్ గాని, గ్యాసు గాని లభించగలదని తెలుస్తున్నది. వీటిలో ఏది కచ్చితంగా దొరుకుతుందో ఎలెక్ట్రికల్ సర్వే, ఇతర పరీక్షలు జరుపబడుతాయి. అటుతర్వాతనే ఈ మట్టితో వ్యాపార దృష్ట్యా ఎంతమేరకు పెట్రోల్ లభ్యమయ్యేదీ తెలియవస్తుంది. వాటిలో పెట్రల్ గాని, గ్యాసు గాని దొరకవచ్చంలో పది వేల అడుగుల లోతుకు త్రవ్వకాలు సాగుతాయి. మొదట పెట్రోల్ లభించే ప్రాంతం 10, 11 వేల అడుగుల త్రవ్వకం తర్వాతనే వుండగలదని అంచనా వేయబడింది. కాని, అంతకు పై పొరలలోనే— అంటే 4,000 అడుగుల లోనే పెట్రోలు సూచనలు కనిపించాయి. ఇది ఎలా జరిగిందో పరిశీలన చేయవలసివుంది. ఈ లోతున పెట్రోల్ దొరుకుతుందో లేదో చెప్పలేము.

## శ్రీ దేబర్ అస్వస్థత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్, ఇన్‌ఫ్లుయెంజా జ్వరంనుంచి కాస్త కోలుకున్నారు. గత రెండు వారాలుగా ఆయన ఈ జ్వరంతో బాధ పడుతున్నారు.

# హైదరాబాద్‌కు హెచ్చు నీటి సప్లయి

## మంజీర నదినుంచి నీటి సరఫరాకు గల అవకాశాల గురించి పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 11—

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలకు జరుగుతున్న నీటి సప్లయిను హెచ్చించడానికి మంజీర నదినుంచి నీటి సప్లయికి గల అవకాశాల గురించి చురుకుగా దర్యాప్తు జరుపబడుతున్నది.

ఈ విషయమై ప్రభుత్వానికి 1958 జూలై నాటికి నివేదిక సమర్పించబడగలదని భావింపబడు తున్నది.

ఈ జంట నగరాలలో ఆరున్నర లక్షల జనాభాకు కావలసిన నీటి సప్లయికి ఆదిలో స్కీము తయారుచేయబడింది. 1951 జనాభా లెక్కల ప్రకారం ఈ జంట నగరాల జనాభా పదకొండు లక్షలు. గ్రామ ప్రాంతాలనుంచి హెచ్చుగా ప్రజలు ఈ నగరాలకు రావడంవల్ల, కొత్త పరిశ్రమలు స్థాపించబడుతున్నందువల్ల గత ఏడు సంవత్సరాలలోను జనాభా పెరిగింది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం కొత్త రాష్ట్రం రాజధానిగా హైదరాబాద్ నగర ప్రాధాన్యం పెరిగింది. ఇందువల్ల ఈ జంట నగరాలు బాగా పెరిగిపోగలవు. ప్రస్తుతం రోజుకు 36 మిలియన్ గ్యాలన్‌ల నీరు సప్లయి చేయబడుతున్నది. ఇక ముందు ఆ నీటి సప్లయిలు చాలవు కూడా.

ఈ పరిస్థితుల దృష్ట్యా అదనపు నీటిని సప్లయి చేయడానికి గల అవకాశాలు గురించి దర్యాప్తు జరపడం తక్షణ అవసరంగా భావింపబడింది. నీటి సప్లయిలను రోజుకు 80 మిలియన్ గ్యాలన్‌ల వరకు హెచ్చించడానికి కార్యక్రమం నిశ్చయించబడింది. ఈ కార్యక్రమం ప్రకారం జనాభా 20 లక్షల వరకు పెరిగినా రోజుకు తలకు 40 గ్యాలన్‌ల చొప్పున నీరు సప్లయి కాగలదు.

హైదరాబాద్, సికిందరాబాద్ మునిసిపల్ సరిహద్దులు అన్నివైపుల విస్తరించినవి. భవిష్యత్తులో ఈ జంటనగరాలు ఇంకా విస్తరించడానికి కూడా విశేషమైన అవకాశాలు వున్నవి. ఇప్పటి మాదిరిగానే నీటి సప్లయిలు జరిగిన పక్షంలో ఆ జంటనగరాల పరిసర ప్రాంతాలకు నీరు సప్లయి కాగల అవకాశాలు లేవు. మంజీర నది నుంచి నీటిని సప్లయి చేసుకుంటే జంట నగరాలకే కాక వాటి పరిసర ప్రాంతాలకు కూడా నీటిని సప్లయి చేయవచ్చునని భావింపబడుతున్నది.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలకు, వాటి పరిసర ప్రాంతాలకు నీటి సప్లయిని అభివృద్ధిపరచడానికి 5.45 లక్షల రూపాయల సొమ్మును ఇండియా ప్రభుత్వం మంజూరు చేసింది.

## మైనారిటీ వర్గాల సంక్షేమానికి సక్రమ పద్ధతులలో కృషి

**విచ్ఛిన్నకర పోకడలు తగవని డాక్టర్ పట్టాభిగారి హితవు**

హైదరాబాద్, ఫిబ్రవరి 10—మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నిన్న యిక్కడ ప్రసంగిస్తూ, దేశంలోని వివిధ మైనారిటీ వర్గాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఒకే విధానాన్ని అనుసరించాలని ఈ విషయంలో విచ్ఛిన్నకర పోకడలు తగవని, వివిధ వర్గాల నాయకులు అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతులలో కృషి జరపడానికి తగు ఏర్పాట్లు జరపాలని తెలిపారు.

డాక్టర్ సీతారామయ్యగారు యిక్కడ జరిగిన మహమ్మద్ ఆలీ సంస్మరణ దినోత్సవానికి అధ్యక్షత వహిస్తూ విచ్ఛిన్న కర పోకడలు దేశ విభజనకు దారితీసినవని, రాష్ట్రాలలో ముస్లింలు అల్పసంఖ్యాక వర్గం గా వున్నారని, ముస్లింలు స్థితిగతుల గురించి విచారణ జరపడానికి ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని, దేశంలో ముస్లింలు కాక సిక్కులు, క్రైస్తవులు వంటి ఇతర అల్ప సంఖ్యాక వర్గాలు కూడా వున్నవని, ఆ వర్గాలకు సంబంధించిన సమస్యలు వుంటే వాటిని శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకో వచ్చునని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో కలరా నివారణ

**ప్రభుత్వ ప్రకటన**

హైదరాబాద్, ఫిబ్రవరి 11—రాష్ట్రంలో నాలుగు వారాలలోనే కలరా వ్యాధి పూర్తిగా అదుపులోకి తీసుకొని రాబడినట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది. ప్రస్తుతం కలరా కేసులు అక్కడక్కడ తక్కువ సంఖ్యలో మాత్రమే వున్నవి. కలరా నివారణకు తీవ్రతర చర్యలు ఇంకా తీసుకొనబడుతున్నవి.

గత నవంబర్ మూడవ వారంలో కృష్ణా జిల్లాలో కలరా హెచ్చుగా ప్రబలింది. ఆ వ్యాధి తర్వాత పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలకు వ్యాపించింది.

ఆ మూడు జిల్లాలలోను డిసెంబర్ 18 వ తేదీ నుంచి జనవరి 11 వతేదీ లోగా కలరా వల్ల 239 మంది మరణించారు. కృష్ణా జిల్లాలో 76,120 మందికి, పశ్చిమ గోదావరి జిల్లాలో 75,066 మందికి గుంటూరు జిల్లాలో 91,803 మంది వ్యక్తులకు కలరా ఇంజక్షన్‌లు ఇవ్వబడినవి.

శ్రీ తిరుపతి వేంకటకవుల వర్ధంతి వరంగల్లులోని మట్వాడ ప్రభుత్వోన్నత పాఠశాలలో ఈ నెల 16 వ తేదీని జరుగుతుంది. సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ చెరుకు కాంతయ్యగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు మరికొందరు ప్రముఖులు ప్రసంగిస్తారు.

(4 వ పేజీ తరువాయి)

వందనసం స్వీకరించిన తరువాత శ్రీ అల్లూరి దంపతులను నివేదికమీదకు తీసుకొని వచ్చారు.

ఆ నంతరం మంగళ హారతులతో, వేద పఠనతో పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భములో జరిగిన సభకు శ్రీ నూకల రామచంద్ర రెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ పొట్టి శ్రీరాములుగారి చిత్రపటాన్ని శ్రీ అల్లూరి బాసినీడుగారు ఆవిష్కరించారు. శృంగవృక్షం మండలి కాంగ్రెస్ తరఫున శ్రీ తిరుపతిరాజు, పంచాయితీ బోర్డు తరఫున ప్రెసిడెంట్ సాగిరాజు, హైస్కూల్ ఉపాధ్యాయ సంఘం వారు, రైతు సంఘంవారు, భీమవరం తాలూకా కాంగ్రెస్ సంఘం తరఫున శ్రీ దివి వెంకటరెడ్డి స్వాగత సన్మాన పత్రాలు శ్రీ అల్లూరి దంపతులకు సమర్పించారు. శ్రీ ఇర్రింకి నరసింహమూర్తి, శ్రీ గంధం శ్రీరామమూర్తి గార్లచే రచించబడిన శ్రీమదాంధ్ర భాగవత కృతిని శ్రీ రాజుగారికి శ్రీ ఇర్రింకి నరసింహమూర్తిగారు బహూకరించారు.

శ్రీయుతులు అల్లూరి బాసినీడు, మాగంటి బాపినీడు, జంబూరి శ్రీనివాసరావు, రామచంద్రా రెడ్డిగార్లు అల్లూరిలోని ప్రతిభా విశేషముల గురించి ముచ్చటించి, నేడు ఎదుర్కొన్న హిందీలాంటి అఖిల భారత సమస్యలను పరిష్కరించుటలో అల్లూరి తగినవారని ఎంచి ఈ కార్యదర్శి పదవి ఇచ్చారన్నారు.

రాత్రి 8 సంవత్సరముల వయస్సు బాలికలచే బుర్రకథ చెప్పబడింది. విందు జరిగింది.

ఈ కార్యక్రమమునకు ముందుగా భీమవరం పురపాలక సంఘంవారు పౌరసన్మానం చేశారు. పురపాలక సంఘం తరఫున శ్రీ కురిశేటి నాగభూషణంగారు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ రాజుగారు సన్మాన పత్రంలో వారు కోరిన కోరికకు ఉచిత రీతిని సమాధానం చెప్పి, ప్రస్తుత కాంగ్రెస్ విధానాలకు, స్వాతంత్ర్య సముపార్జన ధర్మ తులకు, గల తేడాలను తెలియజేశారు. దేశంలోని రైతుల కష్టాలను బీదల దారిద్ర్యాన్ని పోగొట్టగల శక్తి ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కలదన్నారు. (స. వి.)

## వరద బాధితులకు రామకృష్ణ మిషన్ సేవలు

**లోగడ సహాయం అందని కొన్ని గ్రామాలలో కృషి**

మద్రాసు, ఫిబ్రవరి 10—శ్రీ రామకృష్ణ మిషన్ వారు ఇలా ప్రకటిస్తున్నారు :—

"నెల్లూరు, చెంగల్పట్టు జిల్లాలలో వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలలో బాధితులకు సహాయం చేసే కార్యక్రమాన్ని రామకృష్ణ మిషన్ జనవరి 1 వ తేదీన ముగించింది. కాని, నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోట, ఇరకం, లంక గ్రామాలకు సహాయం అందలేదు. ఆ లంకలు రెండూ వరదలకు హెచ్చుగా దెబ్బతిన్నవి. ఈ రెండు లంక గ్రామాల ప్రజల నుంచి సహాయాన్ని కోరుతూ పెక్కు విజ్ఞప్తులు వచ్చినవి. అప్పుడు రామకృష్ణ మిషన్ తిరిగి సహాయ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆ లంక గ్రామాల ప్రజలకు సహాయాన్ని అందించింది.

"అదృష్టవశాత్తు నెల్లూరులోని "జమీన్ రైతు" ఎడిటర్ కొంత సొమ్మునంపారు. శ్రీ వార్ల వెంకటేశ్వరరావుగారి ద్వారా మరికొంత సొమ్ము మాకు చేరింది. హైదరాబాద్‌లోని ఆంధ్ర కో—ఆపరేటివ్ కేంద్ర భూమి తనఖా బ్యాంకు వారు కూడా 1,000 రూపాయలను పంపడానికి వాగ్దానం చేశారు. ఈ సొమ్ముతో తిరిగి వరద బాధితులకు సహాయం చేయగలిగాము. శ్రీహరికోట, ఇరకం, లంకలలోను, చెంగల్పట్టు జిల్లాలోని కాయారు, తంగేలు, మందవాడ గ్రామాలలోని 268 కుటుంబాలకు సహాయం చేయబడింది. మిషన్ కార్యకర్తలు ఆ లంకలకు, గ్రామాలకు వెళ్లి సందర్శించారు. 250 దోవతులు, 250 చీరలు, 250 దుప్పట్లు, 250 తువ్వాళ్లు పంచిపెట్టబడినవి. ఈ సహాయ కార్యక్రమం జనవరి 27 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జరుపబడింది. ఆ వస్త్రాల విలువ 2,400 రూపాయలు."

## చీరాలలో ఇళ్ల పన్నుల నిర్ణయం

**పౌరుల అసంతృప్తి**

చీరాల, ఫిబ్రవరి 8—చీరాల వెల్ఫేర్ అసోసియేషన్ వారి సమావేశం నిన్న జరిగింది. సమావేశానికి శ్రీ వారం సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. మహర్షి బులుసు సాంబమూర్తిగారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ, ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానం చేశారు.

చీరాల మునిసిపల్ ఏరియాలో గల యిండ్లకు అద్దెలను ఇండ్ల విలువను అనుసరించి పన్నులు నిర్ణయించక, హెచ్చుగా పన్నులు విధిస్తూ నోటీసులు జారీచేసినారని, సామాన్య ప్రజానీకం ఈ పన్నుల భారంతో కుంగిపోవుట తథ్యమని చెప్పి, ప్రభుత్వం తిరిగి విచారించి పన్నులు సక్రమ పద్ధతిలో నిర్ణయించి, వసూలు చేయవలసిందిగా అధికారులను కోరుతూ తీర్మానించారు.

# న్యాయశాస్త్ర రీత్యా పుదుచ్చేరి బదిలీ

**ఫ్రెంచి ప్రభుత్వం ప్రతిఘటించడం లేదని లోకసభలో నెహ్రూ జవాబు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు లోకసభ ప్రశ్న సమయంలో శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఇండియన్ యూనియన్‌లో న్యాయశాస్త్రరీత్యా పుదుచ్చేరి విలీనీకరణకు ఫ్రాన్స్‌లో ప్రతిఘటన నేమీ లేదనీ, కాని, ఎప్పటికప్పుడు కొన్ని పరిస్థితుల వల్ల ఈ విషయంలో విలంబన జరుగుతున్నదని అన్నారు.

పుదుచ్చేరి విలీనీకరణ న్యాయశాస్త్ర రీత్యా జరగడంలో విలంబన వల్ల దాని (పుదుచ్చేరి) పరిపాలనకు సంబంధించిన పెక్కు సమస్యలు అపరిష్కృతంగా వుండిపోతున్నమాట వాస్తవమేనా?—అని శ్రీ ముఖర్జీ ప్రశ్నించాడు. ఆయన ఇంకా ఇలా ప్రశ్నించాడు: "అల్జీరియా, టునీసియా వంటి సమస్యలలో మునిగివున్న ఫ్రెంచి ప్రభుత్వం దయా ధర్మ భిక్షకోసం మనం వేచి వుండవలసిందేనా?"

ప్రధాని :— ఈ విషయంలో నాకు కూడా విచారంగానే వుంది. కాని, మనం ఎప్పటికప్పుడు వుప్పుతిప్పల్లో చిక్కులను ఎదుర్కోవాలి కదా? నిజానికి గడచిన సంవత్సరంనుంచి ప్రతి నెలా ఈ విలీనీకరణ జరుగుతుందని మనకు హామీలు ఇవ్వబడుతూనే వున్నాయి.

శ్రీమతి రేణు చక్రవర్తి:— న్యాయశాస్త్ర రీత్యా పుదుచ్చేరి విలీనీకరణ ప్రశ్న ఫ్రెంచి పార్లమెంటు ప్రస్తుతసమావేశంలోచర్చకువస్తుందా?

ప్రధాని:— ఫ్రెంచి పార్లమెంటు టైమ్ టేబిల్‌ను నిర్ణయించడం సాధ్యంకాదండి!

అంతకుముందు శ్రీ ముఖర్జీ, శ్రీ ఎం. పలియాఫ్ ఎప్పుడు పుదుచ్చేరి విలీనీకరణను తాను ధ్రువపరచేదీ ఫ్రెంచి ప్రభుత్వం తెలియజేసిందా అని ప్రశ్నించగా, విదేశాంగశాఖ పార్లమెంటరీ సెక్రటరీ శ్రీ సాదత్‌ఆలీఖాన్ సమాధానం చెబుతూ, ఫ్రెంచి పార్లమెంటులో ఎప్పు డీ విషయం చర్చకు వచ్చేదీ ఫ్రెంచి ప్రభుత్వం నుంచి వర్తమానమేమీ రాలేదన్నాడు. నిర్ణయం జరిగిన వెంటనే ఫ్రెంచి ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేస్తుం దనడంలో సందేహం లేదని అన్నాడు.

## అనుమానంపై అరెస్టు

కాళహస్తి, ఫిబ్రవరి 8—చిత్తూరుజిల్లా సదుం గ్రామం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. వెంకయ్యగారు చింతమాకులపల్లి గ్రామస్థుడు ఒకనిని అరెస్టు చేశారు. ఇతడు నాలుగైదుసార్లు శిక్ష అనుభవించాడట. ఏర్పేడు స్టేషన్‌లో ఒక చోరీ నేరంలో కావలసి వున్నాడట.

# విపణివీథి

**సవరన్**

మద్రాసు, ఫిబ్రవరి 12—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం విల్లరధర | 72-0-0 |
| పెట్లా బంగారం | 115-6-0 |
| మూసి బంగారం | 113-6-0 |
| వెండి 100 తులాలు | 192-0-0 |
| వెండి తులం 1-కి | 1-15-0 |

**వేరుసెనగ గింజలు**

| | |
|---|---|
| (531 కాసులు) కొత్త పంట | 142 143-0-0 |
| మొత్తం పెల రెడీ తేలం 1కి | |
| ఎక్సయిజు డ్యూటీ రు 25/- | |
| వేరుసెనగనూనె బజారు ధర— | |
| 3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (క్యాండీకి) | 280-00 |
| ఆముదం 500 తిరుపతూ రు | 310-00 |
| సేలం "తామరపూంశ" (37½) | 27-00 |
| కొబ్బరినూనె 37½ కొంక్ | |
| ఎం. ఎస్. బెండ్ | 38.50 |
| రాజా బెండ్ | 37.50 |
| ఆరోన్ బ్రేక్ | 37.00 |

**పంచదార**

| | |
|---|---|
| (సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా) నెల్లికుప్పం | 110.00 |

**బొంబాయి మార్కెట్**

బొంబాయి, ఫిబ్రవరి 12—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 189-0-0 |
| పెట్లా బంగారం | 113-10-0 |
| సవరను | 71-6-0 |

**కలకత్తా మార్కెట్**

కలకత్తా, ఫిబ్రవరి 12—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 185.62 |
| మైసూరు బంగారం రెడీ | 115.50 |
| సవరను | 73.00 |

**న్యూయార్క్ ప్రత్తి (మార్చి)**

న్యూయార్క్, ఫిబ్రవరి 11—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ ... | 35.20 |
| నేటి క్లోజింగ్ ... | 35.02 |

1958 ఫిబ్రవరి 13, గురువారం

**హేమలంబనామ సంవత్సర మాఘ బహుళ దశమి**

దశమి సా॥ 3-42 గంటలవరకు
జ్యేష్ఠ వ॥ 1-48 గంటలవరకు
వర్జ్యం. రా॥ 10-15నుంచి 11-57 గం




Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 37
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శుక్రవారం
14-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

801272

**రాజీనామా చేసిన తర్వాత....**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—నేటి ఉదయం లోకసభలో చాగ్లాకమిషన్ నివేదికను ప్రధాని నెహ్రూ ప్రతిపాదించక పూర్వం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చాలా హుషారుగా వున్నారు. బహు చలాకీగా ఆయన ప్రశ్నలకు, అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. లోకసభ సమావేశం కావడానికి ముందు ఆయన సభలో అటు ఇటు తిరుగుతూ అన్ని పార్టీలకు చెందిన తన స్నేహితులతో కరస్పర్శ చేస్తూ సరసోక్తు లాడారు.

# ఇండియా ఆర్థికమంత్రి పదవికి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామా

## ఆమోదించవలసిందిగా ప్రెసిడెంట్ ప్రసాద్‌కు ప్రధాని జవాహర్ లాల్ నెహ్రూ సిఫారసు

### ప్రస్తుతానికి తానే ఆర్థికమంత్రిగా వ్యవహరించడానికి ప్రధాని నిర్ణయం

### క్లిష్ట పరిస్థితులలో దేశానికి టి. టి. కె. చేసిన సేవ ప్రశంస

### ప్రధాని, ఆర్థికమంత్రి ఉత్తర ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

ప్రధాని శ్రీ నెహ్రూ, ఆర్థిక మంత్రిగా శ్రీ టి. టి. కృష్ణమాచారి గారు చేసిన రాజీనామాను ఆమోదించవలసిందిగా ఇండియా ప్రెసిడెంటుకు తాను సిఫారసు చేస్తున్నట్టు శ్రీ టి. టి. కృష్ణమాచారి గారికి తెలియజేశారు. ఫిబ్రవరి 14 వ తేదీ శుక్రవారం నుంచి ఆర్థిక మంత్రిపదవిని విరమించవచ్చునని కూడా శ్రీ నెహ్రూ సూచించారు.

ప్రస్తుతానికి ఆర్థిక శాఖ బాధ్యతలను తానే స్వీకరించ దలుచుకున్నట్టుగా కూడా శ్రీ కృష్ణమాచారి గారికి ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

జీవిత భీమా కార్పొరేషన్ నిధుల వినియోగాన్ని దర్యాప్తు చేసిన చాగ్లా కమిషన్ నివేదికను నేడు పార్లమెంటుకు సమర్పించారు. లోకసభలో శ్రీ నెహ్రూ, రాజ్య సభలో శ్రీ జగ్‌జీవన్‌రావ్ గార్లు ఈ నివేదిక సభవారికి అందజేశారు.

[ఆ నివేదికవివరాలు విడిగా ప్రచురిస్తున్నాం ఎడిటర్.]

శ్రీ కృష్ణమాచారి గారి రాజీనామా లేఖను, దానికి తాను వ్రాసిన సమాధానాన్ని కూడా ప్రధాని నెహ్రూ నేడు పత్రికలకు విడుదల చేశారు.

ఆర్థిక మంత్రి రాజీనామా లేఖకు ప్రధాని శ్రీ నెహ్రూ సమాధానం వ్రాస్తూ, చాగ్లా [illegible] వచ్చిన సాక్ష్యాలలోను కమిషన్ ముందు లాయర్ల వాదనలలోను కొన్ని సంఘటనలను పేర్కొనడం, తిరిగి సాధువు మాట అనడం, ఆ తరువాత వానికి సంజాయిషీ చెప్పుకునే అవకాశం లేకపోయినందుకు తన విచారాన్ని వ్యక్తం చేశారు. ఇలా ఆచరణలో కేవలం ఒక పక్షానికి చెందిన వాస్తవిక విషయాలు మాత్రమే చెప్పడం జరిగింది అంటూ, "ప్రజలకు సహజంగా హెచ్చు శ్రద్ధ వుండే ఇలాంటి ముఖ్య విషయంలో" ఇలా జరగడం దురదృష్టమే నని కూడా అన్నారు.

"మీకు సంబంధించినంత వరకు ఈ విషయంలో మీ పాలు చాలా స్వల్పమని, జరిగిన దానిలో చాలా భాగం మీకు తెలియనే తెలియదని వాస్తవానికి నాకు స్పష్టమైంది" అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

"ఈ వ్యవహారం యావత్తు మీకు వలెనే నాకు కూడా చాలా బాధ కలిగించింది" అని తన లేఖలో ప్రధాన మంత్రి పేర్కొంటూ, ఆర్థిక మంత్రిని అభినందించారు. శ్రీ కృష్ణమాచారిగారికిగల కార్యదీక్షను, విశాల దృష్టిని విశిష్ట బుద్ధిని ప్రశంసించారు.

"నానాటికీ చిక్కులు పెరిగిపోతున్న సమయంలో మన ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు, దానిని ఏ దేశం అభివృద్ధికి లక్షించారో ఆ దేశానికి మీరు మహత్తర సేవ చేశారు. అందుకు మీకు నేను చాలా కృతజ్ఞుణ్ణి. నాతో పాటు మన పార్టీలోను, దేశంలోను పెక్కు మంది మీకు కృతజ్ఞులు" అని కూడా ఫిబ్రవరి 12 వ తేదీన ఆర్థిక మంత్రి వ్రాసిన లేఖలో ప్రధాని ఉదాహరించారు.

శ్రీ కృష్ణమాచారిగారు ఫిబ్రవరి 5 వ తేదీన ప్రధానికి వ్రాసిన లేఖలో చాగ్లా కమిషన్ నిర్ణయాల సంగతి ఎలా వున్నప్పటికీ, "ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి (శ్రీ హెచ్. ఎం. పటేల్) తీసుకున్న చర్య ఫలితం, ప్రధానికి, పార్లమెంటుకు మంత్రిద్వారా వున్న బాధ్యతకు కూడా భంగం ఉన్నది నాకు సహేతుకంగా కనిపిస్తున్నది" అన్నారు.

శ్రీ కృష్ణమాచారిగారు తన రాజీనామా లేఖలో ఇంకా ఇలా అన్నారు :—

"ఈ దర్యాప్తు అనేదానికి, ప్రభుత్వానికి చెందిన ప్రధానమైన విధానాలతో సంబంధం లేనప్పటికీ, ఆ విధానాలతో ఏకీభవించని వారు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కొనసాగించే ప్రచారంలో ఈ భీమా కార్పొరేషన్ దర్యాప్తును తగు విధంగా వినియోగించుకొనడానికి వినియోగించవచ్చు. ఈ ప్రచారం వల్ల ఇండియాలోను, విదేశాలలోను కూడా ప్రజాభిప్రాయానికి భంగం కలిగించవచ్చు. నేటి క్లిష్ట పరిస్థితులలో ఆర్థిక మంత్రిగా వుండేవారు దుర్భేద్యమైన ప్రతిపత్తితో కాక, ప్రతిష్ఠమైన హోదాలో వ్యవహరించడం అత్యవసరం.

"ఈ పరిస్థితులలో ఆర్థిక మంత్రిగా నావల్ల మీకు గల ఉపయోగం, గత కొన్ని వారాలుగా జరిగిన దురదృష్టకరమైన పరిణామాలు సంభవించకుండా వుంటే, వుండేదాని కన్న తక్కువగా వుంది. అత్యంత ప్రధానమైన ఈ కారణమే ఆర్థిక మంత్రి బాధ్యతలనుంచి తప్పించవలసినదని నేను మిమ్ములను గట్టిగా కోరేటట్టు చేస్తున్నది."

#### ఆర్థికమంత్రి లేఖ

ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గారు ఫిబ్రవరి 5 వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖ పూర్తి పాఠ మిది :—

"చాగ్లా కమిషన్ నియామకం జరిగిన నాటినుంచి నా రాజీనామాను ఆమోదించాలని, ఆర్థిక మంత్రిగా నాకు ప్రస్తుతం ఉన్న బాధ్యతలను తొలగించవని పదే పదే నేను కోరుతూ వున్న సంగతి మీకు గుర్తుండవచ్చు. ఇంతవరకు మీరు ఈ సూచనకు సమ్మతించడానికి ఇష్టపడడం లేదు. గత రెండు వారాలుగా జరిగిన సంఘటనలు, పరిస్థితులను ఒక కొనకు తెచ్చాయి. ఆర్థిక మంత్రిగా వుండడం నాకు నానాటికీ కష్టమై పోతున్నది.

"ఈ దర్యాప్తు సందర్భంలో నన్ను గురించి, ఇతరులను గురించి, చివరకు ప్రభుత్వం విధానాలను గురించి కొన్ని రకాల విమర్శలు, ప్రకటనలు జరిగాయి. అయితే ఈ దర్యాప్తు

స్వభావాన్ని బట్టి, ఇలాటి ప్రకటనలకు, విమర్శలకు విషయ వివరణకోసం ఆ తరువాత సమాధానం చెప్పడానికి కూడా వీలులేదు. ఈ పరిస్థితు లన్నీ చేరి, తిరిగి మీ కిప్పుడు లేఖ వ్రాయడానికి, నా రాజీనామాను ఆమోదించమని విజ్ఞప్తి చేయడానికి కారణ మైనాయి.

"చాగ్లా కమిషన్ నివేదిక వచ్చే వరకు మనం వేచి వుండాలని మీరు సహజంగానే చెప్పవచ్చు. కాని నా రాజీనామాను ఆమోదించడానికి కమిషన్ నిర్ణయాలు ఆధారం కాదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ కమిషన్ నిర్ణయాలు ఏవిధంగా ఉన్నప్పటికీ, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి తీసుకున్న చర్యలో పార్లమెంటుకు, ప్రధానికి కూడా మంత్రికి వున్న బాధ్యత చేరి వుంది.

#### కమిషన్ ముందు చెప్పని విషయాలు

"చాగ్లా కమిషన్ ముందు సాక్ష్యం చెబుతూ, ఈ వ్యవహారంలో నాకు తెలిసిన వాస్తవిక విషయాలు మాత్రం చెప్పాను. నేను చెప్పింది వ్రాత మూలకమైన సాక్ష్యం కాదు. నిర్దిష్టమైన ప్రశ్నలకు సమాధానాలు మాత్రమే. వ్రాత మూలకమైన సాక్ష్యంలో అయితే చెప్ప గలిగి వుండే ఒకటి రెండు విషయాలు, ఈ దర్యాప్తుకు సంబంధించినవి, ఈ సాక్ష్యంలో నేను చెప్పివుండకపోవచ్చు. నా తరువాత సాక్ష్యం చెప్పిన వారి ద్వారా ఇందుకు సంబంధించినవి కొన్ని వెల్లడైనాయి. అప్పుడు వానికి నేను వివరించే అవకాశం లేకపోయింది.

"ఈ సందర్భంలో ఒక ముఖ్య విషయం వుంది. అదేమంటే 1957 మే 15 వ తేదీన బడ్జెట్టును ప్రతిపాదించే వరకు భీమా కార్పొరేషన్ పెట్టుబడులలోగాని, ఆ పెట్టుబడుల

(మిగతా 2 వ పేజీలో)

మన దేశంలో 15 రోజులపాటు పర్యటించడానికి గత మంగళవారంనాడు ఢిల్లీ చేరిన అఫ్ఘనిస్తాన్ రాజు జహీర్ షాకు విమానాశ్రయంవద్ద స్వాగతమిచ్చిన పిమ్మట, ప్రెసిడెంట్ ప్రసాద్ తన కారులో అఫ్ఘన్‌రాజును రాష్ట్రపతి భవన్‌కు తీసుకొని వెళ్ళారు

## అవినీతికి పాల్పడితే జైలు శిక్ష విధింపు

### —కొత్త బిల్లులో ఏర్పాటు

(మన విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—

ప్రభుత్వోద్యోగి అవినీతికి పాల్పడినట్టు ధృవపడినప్పుడు కనీసం ఒక రోజు అయినా జైలు శిక్ష అనుభవించకుండా తప్పించుకొనడమనేది ఇకనుంచి జరగదు. అవినీతి నిర్మూలన చట్టంలో ఇందుకు సంబంధించిన తీవ్రమైన మార్పులను లోకసభవారు నేడు చేశారు.

రాజస్థాన్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎన్. సి. కాస్లీవాలా తెచ్చిన యిందుకు సంబంధించిన సవరణలతో క్రిమినల్ లా చట్టం సవరణబిల్లును లోక సభ నేడు ఆమోదించింది.

దీని ప్రకారం అవినీతికి పాల్పడిన వారికి కనీసపు శిక్ష ఒక సంవత్సరంగా నిర్ణయించారు.

ఈ బిల్లులో కఠినమైన ఏర్పాట్లు చేయాలని సభ్యులలో పెక్కుమంది సభ్యులు గట్టిగా కోరి, కొన్ని సవరణలు ప్రతిపాదించారు. సభవారి అభిప్రాయాన్ని గమనించి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, కాంగ్రెస్‌పార్టీ చీఫ్ విప్ శ్రీ సత్యనారాయణ సిన్హా బిల్లును ప్రతిపాదిస్తున్న హోం శాఖలో మంత్రి శ్రీ దతార్‌కు నచ్చజెప్పి, ఆయనతో ఆయా సవరణలను ఆమోదింపజేశారు.

బిల్లులోని ఏర్పాట్ల ప్రకారం అవినీతికి పాల్పడిన ఉద్యోగికి కనీసం ఒక సంవత్సరం శిక్ష విధించవచ్చు, లేదా కోర్టు వారు తగిన కారణాలను రికార్డుచేస్తూ శిక్షను విధించకుండా వుండవచ్చు.

(మిగతా 2 వ పేజీలో)

## ఈతిబాధలలో పాక్ ప్రజలకు సాయం

### ఇండియా చేయగలదని రాజ్యసభలో నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—"ఇటీవల భారత ప్రభుత్వం లంకలో ఈతిబాధలకు గురిఅయిన ప్రజలను ఆదుకున్నట్టే, పాకిస్తాన్‌లో ఈతిబాధలు ఏర్పడినా ఆదుకుంటుందా?" అని నేడు రాజ్య సభలో శ్రీ పృథ్వీరాజ్ కపూర్ వేసిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ "ఆదుకుంటుందనే అనుకుంటాను" అని సమాధానం చెప్పారు.

శ్రీ పృథ్వీరాజ్ కపూర్:—అయితే పాకిస్తాన్ ప్రభుత్వపు ఈతిబాధలకు గురి అయిన పాకిస్తానీలను కూడా భారత ప్రభుత్వం ఆదుకుంటుందనవచ్చు. జవాబు లేదు.

ఇటీవల లంకలో వరద బాధితులను రక్షించడానికి భారత వైమానిక దళం చేసిన సహాయ కార్యక్రమాన్ని గురించిన ప్రశ్నపై శ్రీ కపూర్ అనుబంధ ప్రశ్నలు వేశాడు.

---

మద్రాసు, ఫిబ్రవరి 12—దక్షిణ ఆర్కాటు జిల్లాలోని అరకంద నల్లూరులో ఇటీవల టెలిఫోను ఎక్స్ఛేంజీ ఏర్పాటు చేయబడింది.

# "కార్యదర్శి చేసిన పనికి బాధ్యత మంత్రిదే"

## చాగ్లా కమిషన్ నివేదిక సారాంశం

### "వాటాల కొనుగోలులో శ్రీ పటేల్ వహించిన పాత్ర అత్యంత ముఖ్యమైనది; దానిని ఆర్థికమంత్రి ఆమోదించాడు కూడా"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ జరిపిన బేరానికి ఆర్థిక మంత్రి పూర్తి బాధ్యత వహించాలని, ఈ బేరం అక్రమంగాను, అధర్మంగాను జరిగినపుడు దానికి వాస్తవానికి బాధ్యత ఆర్థికశాఖ కార్యదర్శిదే అయినా రాజ్యాంగ చట్టం ప్రకారం దీని పూర్తి బాధ్యత ఆర్థిక మంత్రిదే నని ముంద్రా కంపెనీల వాటాలను భీమా కార్పొరేషన్ ఖరీదు చేయడం గురించి విచారణ జరిపిన జస్టిస్ చాగ్లా తన నివేదికలో పేర్కొన్నారు.

చాగ్లా కమిషన్ నివేదికను లోక సభ వారికి ప్రధాని నెహ్రూ సమర్పించారు. ప్రధాని నెహ్రూ తరవున ఈ నివేదిక నకలును రాజ్యసభలో ప్రశ్నోత్తరాల అనంతరం రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం సభవారికి సమర్పించారు.

చాగ్లా కమిషన్ నివేదికలోని ముఖ్యాంశాలు యివి:—

(1) ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. పటేల్ చేసిన పనికి పూర్తి బాధ్యతను ఆర్థికమంత్రియే వహించాలి. శ్రీ పటేల్ జరిపిన బేరం అక్రమంగాను, అధర్మంగాను జరిగినపుడు వాస్తవానికి దానికి బాధ్యత వహించవలసింది కార్యదర్శియే అయినా రాజ్యాంగచట్టం రీత్యా బాధ్యత మంత్రిదే.

(2) ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ పటేల్ చర్యలను ఆర్థిక మంత్రి నిరసించలేదు.

(3) జూన్ 24 వ తేదీన ముంద్రా కంపెనీల వాటాలను జీవిత భీమా కార్పొరేషన్ ఖరీదు చేయడంతో శ్రీ పటేల్ వహించిన పాత్రను ఆర్థిక మంత్రి కూడా ఆమోదించారు.

(4) సెప్టెంబరు 4 వ తేదీన లోకసభలో జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడులను గురించి అడగబడిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి సమాధాన మిచ్చిన సందర్భంలో "ఆయన అన్ని విషయాలను స్పష్టంగానూ, పూర్తిగానూ వివరించి వుండలేదు. ఆయన యిచ్చిన సమాధానం స్పష్టంగా లేదు."

(5) సెప్టెంబరు4వ తేదీకి పూర్వమే ఆర్థిక మంత్రికి అన్ని విషయాలు పూర్తిగా తెలిసి వుండాలి.

(6) ఎంతమాత్రం మంచిపేరు లేని వ్యక్తి (ముంద్రా)తో జీవితభీమా కార్పొరేషన్ బేరానికి దిగడం, అందులోనూ ఆ వ్యక్తి (ముంద్రా)ని గురించి ఆర్థిక శాఖకు పూర్తిగా వివరాలు తెలిసి వుండడంచేత, అందులోను ఆ వ్యక్తి అప్పుడున్న ఆర్థిక చిక్కులనుంచి తప్పించడానికే ఈ బేరం జరిగి వుండడంచేత, బేరం జరిగిన విధానమే లోపభూయిష్టం.

(7) ఈ బేరం జరిగిన పద్ధతులు, అమిత వేగంగాఅదిపూర్తి చేయబడడంచేత పూర్తిగా అనుమానాలకు తావిస్తున్నది. దీనినిబట్టి ఏదో బలవత్తరమైన కారణం, ఏదోముఖ్యమైన ఉద్దేశ్యం వుండి వుండాలని, ఈ చర్యకు వెనుక ఏదోవుండి వుండాలని, అదే ఇంత త్వరితంగా బేరంపూర్తిగా చేయడానికి కారణమై వుంటుందని స్పష్టపడింది.

(8) స్టాక్ ఎక్స్ఛేంజీలో విషమ పరిస్థితి ఏర్పడి వున్నదని చెప్పబడుతున్నట్టే విషమ పరిస్థితిలో స్టాక్ ఎక్స్ఛేంజి పడలేదు.

(9) జూన్ 24 వ తేదీన జరిగిన సమావేశం పూర్తి అయ్యేలోగా వాటాలకు ఏమి ధరలు చెల్లించాలన్న విషయమై ఒక నిర్ణయం గైకొనబడలేదని, అధికారులు ముగ్గురు పటేల్,కామత్ వైద్యనాధన్‌ల సాక్ష్యాలవల్ల స్పష్టపడింది. అంతే కాదు. ఆమోదించబడిన వాటిని వ్రాతపూర్వకంగా వుంచుకోవాలన్న ప్రాథమిక సూత్రాన్ని కూడా వారు పాటించలేదు. దీని ఫలితంగా ధరలు ఏమి నిర్ణయించబడినవన్న విషయమై శ్రీ వైద్యనాధన్, శ్రీ కామత్‌లు పడిన అభిప్రాయాలు కార్పొరేషన్ ప్రయోజనాలకు పూర్తిగా నష్టదాయకం కాగల ఫలితాలకు దారితీసినవి.

(10) మంచివి, చెడ్డవి, ఎందుకూ కొరగానివి కూడా—వాటాలు అన్నీ కార్పొరేషన్‌కు ఏలాంటి లాభం లేకుండాను, మంచివనుకొన్న వాటాలకు ఎంతెంత ధరలు చెల్లిస్తున్నామన్న అంచనా లేకుండాను కొనడం జరిగింది.

(11) జీవిత భీమా కార్పొరేషన్ చట్టం ప్రకారం, దానికి గల అధికారాలను పూర్తిగా వినియోగించుకొనడం ద్వారాను పూర్తి చేయబడిన బేరం కాదు కనుక ఈ బేరాన్ని సవాలు చేయడానికి వీలుంది. ప్రభుత్వం జోక్యం కలిగించుకొనడంవల్లనే ఈ బేరం జరిగిందని, ప్రభుత్వం శాసించి ఈ బేరాన్ని చేయించిందని అనుకోడానికి తగినంత ప్రబలమైన సాక్ష్యం వుంది.

(12) ఈ బేరంలో ప్రధానమైన భూమిక పటేల్ (ఆర్థికశాఖ కార్యదర్శి) ది అనడానికి సందేహం లేదు. తన కంపెనీల వాటాలను అమ్మగల నని వివరిస్తూ వున్న లేఖలను, ఇతర ప్రతిపాదనలు గల లేఖలను శ్రీ ముంద్రా సరాసరి శ్రీ పటేల్‌కే వ్రాశారు. భీమా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కామత్‌కు ఈ లేఖలను వ్రాయవలసిందిగా ముంద్రాకు చెప్పడానికి మారుగా, వీటిని తనకే వ్రాయవలసిందిగా కూడా శ్రీ ముంద్రాకు పటేల్ చెప్పివున్నాడు. ముంద్రా రిజర్వు బ్యాంకిలోజరపబడినసమావేశంలో ప్రధాన పాత్ర వహించింది. ఆయన (పటేల్)యే అనడానికి స్పష్టమైన సాక్ష్యం వుంది. జూన్ 23 తేదీన శ్రీ ముంద్రా కొని ప్రతిపాదనలతో వ్రాసిన లేఖలో తర్వాత చేయబడిన సవరణలు కూడా శ్రీ పటేల్ స్వహస్తంతో వ్రాసినట్టివే.

(13) వైద్యనాధన్ యిచ్చిన సాక్ష్యం స్పష్టంగాను, నిస్సంకోచంగాను వుంది. ఆర్థిక శాఖ కార్యదర్శి తనను ఒక పని చేయవలసిందిగా చెప్పినపుడు, అది ప్రభుత్వం వద్దనుంచి ఆదేశమనే తాను భావిస్తానని ఆయన చెప్పాడు.

పటేల్‌నే తను ప్రభుత్వంగా పరిగణించానని, భీమా కార్పొరేషన్ పెట్టుబడుల సంఘాన్ని రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి వున్నదని కూడా శ్రీ వైద్యనాధన్ చెప్పాడు. ముంద్రా కంపెనీల వాటాలను ఖరీదు చేయాలన్న నిర్ణయం పటేల్ నిర్ణయమే నని ఆయన దాపరికం లేకుండా చెప్పాడు. ఈ నిర్ణయంలో కార్పొరేషన్‌కు ఏమీ సంబంధం లేదని కూడా ఆయన స్పష్టంగా చెప్పాడు.

కాగా, ప్రభుత్వానికి చెందిన కార్యదర్శి ఎదుట పూర్తిగా తన విధ్యుక్త ధర్మాన్ని విస్మరించిన కార్పొరేషన్ ప్రధానాధికారిని చూడగలిగాము. ఆయన పూర్తిగా తన విద్యుక్త ధర్మాన్ని విస్మరించడమే గాక పటేల్ పలికిన ప్రతి పలుకు ప్రభుత్వాదేశంగా భావించి, అక్షరలా దానిని ఆయన (వైద్యనాధన్) అమలు జరిపాడు.

(14) ఇక కామత్ విషయం పరిశీలిస్తే, ఆయన అనేక వివరాలను గురించి పటేల్, ముంద్రాలతో చర్చించినట్టు సాక్ష్యం వుంది. కాని అయనకూడా తెలిసో, తెలియకుండానో ఈ వాటాలనుకొనాలని ఉన్నత ప్రభుత్వోద్యోగి, ఐ. సి. యస్. అధికారి చెబుతున్నాడన్న భ్రమలో పడిపోయాడు. ఆయన ఇలాంటి భ్రమలో పడి వుండకపోయినట్టయితే, ఈ పెట్టుబడి ఎంత వరకు గిట్టేదో ఆలోచించకుండానే ఆయన ఇంత పెట్టుబడి పెట్టడానికి సమ్మతించి వుండేవాడుకాడు. ఇప్పుడు ముంద్రాను గురించి తనకు తెలిసిన విషయాలు అన్నీ అప్పటికే తనకు తెలుసునని, ఇట్టి బేరానికి తనైతే సమ్మతించి వుండేవాడను కానని ఆయన వప్పుకున్నాడు కూడా.

(15) పెట్టుబడుల సంఘంతో సంప్రతించకుండానే బేరం జరిగిందన్నలోపంకూడా ఈ బేరానికి వుంది.

(16) ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి, శ్రీ పటేల్ యిచ్చిన సాక్ష్యాలు పరస్పర విరుద్ధంగా వున్నవి.

ముంద్రా సంస్థలలో పెట్టుబడులు పెట్టడం గురించి మంత్రితో చర్చించి ఆయన ఆమోదం పిమ్మటనే చర్య తీసుకోబడిందని శ్రీ పటేల్ చెప్పగా, జూన్ 24 వ తేదీని జరిగిన ఈ బేరానికి తాను అనుమతి యిచ్చినట్లు మంత్రి చెప్పి వుండలేదు.

(17) ఈ వైరుధ్యాన్ని పరిష్కరించడానికి మరి రెండు సాక్ష్యాలు కలవు. ఇందులో ఒకటి ఇండియా స్టేట్ బ్యాంక్ చైర్మన్ శ్రీ భట్టాచార్య యిచ్చినది. రెండవది రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ ఇచ్చినది.

శ్రీ ముంద్రా నుంచి ఒక ఉత్తరం వచ్చిందని,

(మిగతా 2 వ పేజీలో)

## ఇండియాకు ఇంకా ఎక్కువ సహాయం చెయ్యడానికి పశ్చిమ జర్మనీ నిర్ణయం

బాన్, ఫిబ్రవరి 12—

ద్వితీయ ప్రణాళిక నిర్వహణకు పెట్టుబడి అవసరమైన సందర్భంలో విదేశ మారక ద్రవ్యానిచ్చి తోడ్పడడానికి పశ్చిమ జర్మనీ నేడు సూత్రప్రాయంగా నిర్ణయించు కొన్నట్లు యిక్కడ ప్రకటించబడింది.

పశ్చిమ జర్మనీ మంత్రివర్గం సమావేశానికి పిమ్మటనే ఈ ప్రకటన చెయ్యబడింది.

పశ్చిమ జర్మనీ ప్రయోజనాలకు అనుగుణంగానే ఈ సహాయం సమకూర్చబడగలదని, అది యిప్పుడు నిర్విర్తించబడుతున్న ప్రాజెక్టులను మించే జరగవచ్చునని అధికారపూర్వకంగా నేడు యిక్కడ చెయ్యబడిన ప్రకటన తెలుపుతున్నది.

## ప్రధానితో ఆర్థిక శాఖ కార్యదర్శి

### చాగ్లా కమిషన్ నివేదిక దృష్ట్యా ఇంటర్‌వ్యూకు విజ్ఞప్తి

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. పటేల్, ప్రధానితో ఇంటర్వ్యూకు విజ్ఞప్తి చేశారని, ఇక్కడ వినవస్తున్న వార్తలను బట్టి తెలుస్తున్నది.

భీమా కార్పొరేషన్ — ముంద్రా వ్యవహారంలో శ్రీ హెచ్. యం. పటేల్ "సూత్రధారుడని" చాగ్లా కమిషన్ నివేదికలో వివరణ జరిగిందని తెలియవస్తుండగా, శ్రీ పటేల్ సంగతి ఏమిటన్న ప్రశ్న ఇప్పుడు పార్లమెంటు లాబీలలో తరచుగా వినవస్తున్నది.

## ఫ్రెంచివారిచే అమెరికా ఆయుధాల దుర్వినియోగం

### పారిస్‌కు సహాయం నిలపాలని ఆందోళన

లండన్, ఫిబ్రవరి 12—

ట్యునీసియా గ్రామంపై ఫ్రెంచివారు అమెరికన్ బాంబర్ విమానాలతో అమెరికా బాంబులను ప్రయోగించినారని "ప్రావ్దా" ప్రకటించింది.

ట్యునీసియా గ్రామంపై ఫ్రెంచివారి దారుణమైన దాడి పట్ల పార్లమెంటు ఉభయ సభల సభ్యులకు చాలా అసంతృప్తి కలిగిందని "ఆంధ్రప్రభ" ప్రతినిధి తెలియజేస్తున్నాడు.

అల్జీరియాలోని ఫ్రెంచి దళం వారు ప్రయోగించిన ఆయుధాలు ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ సభ్యులుగా ఫ్రాన్సుకు అమెరికా సమకూర్చిన సైనిక సామాగ్రికి చెందినవని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

#### మరొక దుశ్చర్య

అల్జీరియాలోని ఫ్రెంచి సైనికులు రెండు రోజుల క్రితం టునీసియా సరిహద్దులో ఇద్దరు టునీసియనులను వధించి, ఒకరిని అపహరించినట్లు ట్యూనిస్‌లో ప్రభుత్వం గత రాత్రి ప్రకటించింది.

హెంచిర్ జర్బాద్ ప్రాంతంలో ఫ్రెంచి సైనికులు మూడు మైళ్ళ వరకు చొచ్చుకువచ్చి, ఇళ్ళను, దుకాణాలను సోదాచేసినట్లు కూడా తెలియజేసింది.

#### అమెరికాకు హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 11— ఫ్రాన్సుకు సైనిక, తదితర సహాయాన్ని అమెరికా ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని మియామీ బీచ్‌లోని (ఫ్లోరిడా) ఏ. ఎఫ్. ఎల్.—సి.ఐ. ఓ కౌన్సిల్ నేడు హెచ్చరించింది. ఈ సమితి 150 లక్షల మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థకు చెందినది.

#### ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల నిరసన

కయిరో, ఫిబ్రవరి 12—టునీసియాపై "ఫ్రెంచి దురాక్రమణకు" నిరసన తెల్పుతూ ఆసియా, ఆఫ్రికా రాజ్యాల సమైక్యతా సాధన సంఘం కార్యాలయం నేడు సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌కు కేబుల్ పంపింది.

టునీసియా సర్వసత్తాక ప్రతిపత్తిని పరిరక్షించవలసిందిగా మిత్రరాజ్య సమితిని ఈ సంఘం వారు అభ్యర్థించారు కూడా.

#### ఫ్రెంచి సాయుధ దళం చర్య

ట్యూనిస్, ఫిబ్రవరి 12—టునీసియాకు నైరుతి దిశగా దాదాపు 12 మైళ్ళ దూరంలో వున్న సిలియానా, కలత్ ఎస్ సినాయ్ అనే గ్రామాలపై ఫ్రెంచి విమానాలు నేడు విహరించినట్లు టునీసియా సమాచారశాఖ ప్రకటించింది.

అల్జీర్స్—ట్యూనిస్ రైల్వే టునీసియాలో ప్రవేశించే మార్గంపై కూడా ఫ్రెంచి విమానాలు ఎప్పుడూ కన్పిస్తున్నవని పల్లీయులు చెబుతున్నారు.

**డిస్ట్రిబ్యూటర్లు కావలెను**

పేరొందిన మా పనామా సిగరెట్లకు మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు స్టేట్సులో, మెయిన్ టౌన్ డిస్ట్రిక్టులలో ప్రాతినిధ్యములేని ఏరియాల యందు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

తమతమ ఏరియాలలో మంచి ఆర్గనైజేషన్, పలుకుబడి, ప్రాతినిధ్యము గలవారే దరఖాస్తు పెట్టుకొనవలెను.

గోల్డన్ టుబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి — 24

For Iris INKS
CONTACT
M/S. RESEARCH CHEMICAL LABORATORIES
MADRAS-4 BANGALORE-3

జి ఓ ఎం ఎస్ నం. 105 ఎస్ డబ్ల్యు అండ్ ఎల్—23-1-58

ఆర్డరు:

దిగువ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ గజెట్టులో ప్రచురింపబడును.

## నోటిఫికేషన్

కృష్ణా జిల్లా విజయవాడ టౌన్ అండ్ తాలూకాలో "అరండేల్ సత్రం" అని పిలువబడే ధర్మాదాయం నిర్వాహణలో దిగువ షెడ్యూలులో వివరించిన ప్రకారము, అవకతవకలు ఉన్నవని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు విజ్ఞప్తి చేయబడినందువల్లనున్ను,

సదరు ధర్మాదాయం సరిగా నిర్వహింపబడడం లేదని గవర్నమెంటు వారు నమ్మడానికి ఆధారం వుండడం వల్లనూ,

సదరు ధర్మాదాయ నిర్వాహణ శ్రేయస్సు దృష్ట్యా, 1951 మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టం (మద్రాసు ఆక్టు 19 ఆఫ్ 1951) నియమ నిబంధన లన్నియున్ను, దాని క్రింద చేయబడిన రూల్సున్ను, సదరు ధర్మాదాయమునకు వర్తింపచేయడం అవసరమని గవర్నమెంటువారు తృప్తిపడడం వల్లనూ,

సదరు ఆక్టు 3 వ సెక్షన్ (1) సబ్ సెక్షన్ క్రింద సంక్రమింపబడిన అధికారమును ననుసరించి పైన తెలిపిన ధర్మాదాయమునకు సదరు ఆక్టు నియమ నిబంధనలన్నియున్ను, దాని క్రింద చేయబడిన రూల్సున్ను ఆంధ్ర గవర్నరు వర్తింపజేయ ఉద్దేశించియున్నందు వల్లనున్నూ,

సదరు సబ్ సెక్షన్ (1) నిబంధనల క్రింద ఇందుమూలమున తెలియపరచున దేమనగా, సదరు ధర్మాదాయములో ఆసక్తి గలవారు సదరు ధర్మాదాయమునకు సదరు ఆక్టు నియమ నిబంధన లన్నియున్ను, దాని క్రింద చేయబడిన రూల్సున్ను ఏల వర్తింపచేయకూడదో కారణ ములను 25—4—58 తేదీ లోగా తెలియ జేయవచ్చును.

సదరు తేదీలోగా ఏదైనా విజ్ఞప్తి హైదరాబాద్, సోషల్ వెల్‌ఫేర్ అండ్ లేబర్ డిపార్టుమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు సెక్రటరీకి చేరేయెడల, అది ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే క్రమముగా విచారించబడును.

మీర్జా నజాఫ్ అలిఖాన్,
గవర్నమెంట్ సెక్రటరీ.

షెడ్యూలు

వాస్‌లో 1940 సం. వులలో నాలుగు వర్ణముల ఏర్పాటుచేసే నిమిత్తం సదరు అరండేల్ సత్రం నిర్వాహిటీ వారు మానివేశారు. అందువల్ల ధర్మాదాయపుద్దేశం విఫలమైనది.

2. అందుకు సంబంధించిన కోర్టు వారి అనుమతిని కూడ పొందకుండా, మునిసిపాలిటీ అధికార రహితంగా తమ హైస్కూలును సదరు సత్రం బిల్డింగులో పెంకొల్పినారు.

3. తూర్పు వైపువ సత్రం దాబా బ్లాకును మునిసిపాలిటీ వారు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు ఫ్యూజ్ కాల్ ఆఫీసు, వార్డ్ శానిటరీ ఇన్‌స్పెక్టరు ఆఫీసు, ఎలెక్ట్రిసిటీ బిల్సు కలెక్షన్ సెంటర్ ఆఫీసు వగైరాలకున్ను, వాయవ్య మూల కర్మలకు ఉద్దేశింపబడిన దాబా బిల్డింగును లాంఛనప్రాయంగా నెలకు రు. 38/—అద్దెమీద మునిసిపల్ హెల్తు ఆఫీసరు నివాస గృహమునకును వాడుతున్నారు.

4. సత్రం ఆవరణకు పశ్చిమభాగాన కమీష వరు నివాసగృహ నిర్మాణానికి కంట్రాక్టు పద్ధతి మీద మునిసిపాలిటీవారు అధికారం లేకుండా 1955 లో శాంక్షన్ చేసిఉన్నారు, అది యింకను ప్రారంభింపబడలేదు.

5. సత్రంలో మొదట ఉన్న బావి పాడు పడేట్టు మునిసిపాలిటీ వారు చేశారు. వంట పాత్రలు విశేష భాగం పోయినవి.

6. సత్రం దక్షిణ వైపు గేటు ఇరువైపుల ఉన్న రెండు షెడ్లు ట్రస్టు శ్రేయస్సుకు భంగకరంగా ప్రయివేటు ఏర్పాట్ల ద్వారా అద్దె హక్కులు వేలం వేయబడుతున్నవి.

7. తక్కువ అద్దెలమీద సత్రంలో ప్రయివేట్ వ్యక్తులు బిల్డింగులను నిర్మించుకొనడానికి అనుమతించి మునిసిపాలిటీ వారు నేరం చేశారు.

8. మునిసిపాలిటీ వారు ఇంకను దురుద్దేశ పూర్వకంగా చేసిన నేరము లేమనగా, 1893 అండ్ 1895 సం. లకు, 1949 సెప్టెంబరు పూర్వముకు మునిసిపల్ కౌన్సిల్ మినిట్స్ పుస్తకాన్ని మునిసిపాలిటీ వారు చూపించలేదు. ఒరిజినల్ సత్రం కమిటీ సెక్రటరీ, 7—11—1890 తేదిన సత్రం మేనేజిమెంటు ప్రెసిడెంట్ షిప్ అంగీకరించడం గురించి అప్పటి మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్‌కు వ్రాసిన ఉత్తరం కూడ చూపలేదు. మొట్టమొదట అప్పటి సత్రం గుమాస్తాచే నిర్వహింపబడిన సత్రం లెక్కలను కూడ స్పెషల్ ఆఫీసరు ఎదుట పెట్టలేదు.

9. సత్రం వంట పాత్రలకు స్టాకు రిజిస్టరు గాని, ధర్మాదాయం జమలు ఖర్చులు తెలిపే ఏ విధమైన ప్రత్యేక లెక్కలుగాని ఏమాత్రం నిర్వహింపబడడం లేదు.

## ప్రకటన

శ్రీ తుమ్మల శేషయ్య, జనరల్ మర్చంట్, అరవపల్లి, నందలూరు తన బాధ్యతమీద కడప జిల్లా నందలూరులో 7—2—58 లగాయితు శ్రీ వి. ఎం. ఇస్మాయిల్ బదులు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఏజంటుగా నియమింపబడ్డారు.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

ఆంధ్రప్రభ
— ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 14, శుక్రవారం

## శిఖరాగ్ర చర్చలు

ప్రాక్పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశానికి ముందుగా విదేశాంగ మంత్రుల సమావేశం జరగవలసిన అవసరం లేదని మొన్న వాషింగ్టన్‌లో అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ చేసిన ప్రకటన ఒక విధంగా ఆశ్చర్య కారణమైనా, ప్రపంచంలోని శాంతి కాముకులకు అత్యంత హర్ష దాయకం కాగలదు.

శిఖరాగ్ర చర్చల ద్వారా ప్రపంచ సమస్యల పరిష్కారానికై సోవియెట్ నాయకులు కొన్ని నెలలనుంచి ప్రతిపాదనలు చేస్తున్నా, అట్టి చర్చలకు ముందుగా విదేశాంగ మంత్రులు సమావేశమై కార్యక్రమం నిర్ణయించడం అవసరమని పశ్చిమ రాజ్యాల తరపున అమెరికా పట్టుదల వహించింది.

గత వారం బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ మార్షల్ బుల్గానిన్‌కు పంపిన ప్రత్యుత్తరంలో నయితం అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు దేశాల విదేశాంగ మంత్రులు ముందుగా సమావేశమై శిఖరాగ్ర సమావేశంలో చర్చించదగు కార్యక్రమాన్ని నిర్ణయించడమే వాంఛనీయమని సూచించబడడంచేత అమెరికన్ వైఖరి హఠాత్తుగా మారడం కొంతవరకు ఆశ్చర్య కారణమే.

అయితే, ఇటీవల అమెరికా కూడా కృత్రిమ ఉపగ్రహాన్ని సృష్టించి రోదసిలోకి ప్రయోగించడం ఫలితంగా అమెరికా, రష్యాల మధ్య శిఖరాగ్రచర్చలకు అనుకూల వాతావరణం ఏర్పడగలదని విశ్వసించినవారు లేక పోలేదు.

అమెరికా నిర్మించిన కృత్రిమ ఉపగ్రహం రష్యా సృష్టించిన వానికంటె పరిమాణంలో చిన్నదే కావచ్చు. అయినా, వైజ్ఞానిక పరిశోధనలలో రష్యా కంటె అమెరికా వెనుక పడ్డదన్న అప్రతిష్ఠ తొలిగింది. అమెరికన్ ప్రజలలో నూతనోత్సాహం జనించింది. శిఖరాగ్ర చర్చలపట్ల అమెరికా వైఖరిలో కల్గిన ఆకస్మిక మార్పుకు కృత్రిమ ఉపగ్రహ నిర్మాణంవల్ల అమెరికన్ ప్రజలలో, ప్రభుత్వంలో కూడా జనించిన ఆత్మవిశ్వాసం ముఖ్య కారణం.

వైజ్ఞానిక రంగంలో రష్యాకు తాము తీసిపోలేదన్న ధైర్యంతో పాటు, శిఖరాగ్ర చర్చలపట్ల ప్రపంచం మొత్తంమీద వివిధ దేశాలలో వ్యక్తమవుతున్న సుముఖతను నయితం అమెరికా గ్రహించకపోలేదు. విదేశాంగ మంత్రుల సమావేశం జరగవలె నన్న షరతుపై బ్రిటిష్ ప్రభుత్వం అమెరికావలె పట్టుదల వహించలేదు సరి కదా! ఉభయ కక్షలకు చెందని ఇండియావంటి పెక్కు రాజ్యాలు శిఖరాగ్ర చర్చలు జరగడం అత్యవసరమని భావించాయి. అన్యోన్య సంప్రతింపుల ద్వారా అగ్రరాజ్యాధిపతులు ప్రపంచ సమస్యలను పరిష్కరించుకొనడంపట్ల ఇండియా ప్రధాని నెహ్రూకుగల శ్రద్ధ లోకానికి నూతనం కాదు. నేడు మన వాషింగ్టన్ విలేకరి సైమన్ మాలే పంపిన వార్త ననుసరించి శిఖరాగ్ర చర్చల విషయంలో ప్రధాని నెహ్రూ, ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్‌లకు కొంత కాలంగా ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయనీ, ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ వహించిన వైఖరికి అమెరికా ప్రెసిడెంట్ తన సంతృప్తిని వెలిబుచ్చాడనీ విదితమైంది.

ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య శిఖరాగ్ర సమావేశాన్ని సమకూర్చడం విషయమై తోడ్పడవలసిందిగా సోవియెట్ నాయకులు ఇదివరకే ఇండియా ప్రధానిని కోరివుండడం చేతనేమి, లోగడ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో పండిట్ నెహ్రూ న్యూఢిల్లీలో పై విషయాలను చర్చించడంవల్లనేమి, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, ప్రధాని నెహ్రూల మధ్య నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలు విస్మయ కారణం కాజాలవు. శిఖరాగ్ర చర్చలపట్ల అమెరికా వైఖరిలో క్రొత్తగా కన్పించిన మార్పుదలకు భారత ప్రధాని ప్రయత్నం తోడు కావడం భారతీయులకు ప్రత్యేక హర్షకారణం.

శిఖరాగ్ర చర్చలద్వారా ప్రధాన సమస్యలు పరిష్కారమై ప్రపంచంలో శాంతి, సౌమనస్యాలు నెలకొనడం ప్రధానమే కాని, అమెరికా వైఖరి మారడానికి కారకులెవరైనది నేడంత ముఖ్యవిషయం కాదు. శిఖరాగ్ర సమావేశంలో ప్రాక్పశ్చిమ రాజ్యాలకు గల వివాదాంశాలు అన్నీ ఒకే తూరి పరిష్కారం కావలసిన అవసరం కూడా లేదు.

పరస్పర అవిశ్వాసంతో ప్రచ్ఛన్నయుద్ధం సాగిస్తూ, సర్వనాశనానికి దారితీసే మారణాస్త్రాలను సృష్టించి మానవకోటికి భయోత్పాతాన్ని జనింపజేసే అగ్రరాజ్యాల అధిపతులు ఒకేచోట సమావేశమై, ముఖాముఖి సంప్రతింపులు జరుపుకొనడమే ప్రస్తుత పరిస్థితులలో గొప్ప విశేషం.

ఆయుధ విసర్జనపై, చైనా, జర్మనీ మొదలైన అనేక సమస్యలపై వెంటనే పరిష్కారం సాధ్యం కాకపోయినా, అణ్వాయుధాల పాటవ పరీక్షల విరమణం, అణ్వాయు నిషేధం, ఉత్తర అట్లాంటిక్, వార్సా ఒడంబడిక రాజ్యాల మధ్య నిరాక్రమణ సంధి, ప్రచ్ఛన్న యుద్ధ నిషేధం మొదలైన వానిపై పరిమిత సమాధానం కుదిరిన పక్షంలో ఇతర ప్రధాన సమస్యల పరిష్కారానికి అది నాంది కాగలదు.

## ఈ తరుణంలో శ్రీ టి. టి. కె. రాజీనామా విచారకరం

### శ్రీ గోపాలరెడ్డిగారి అభిప్రాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 13—యూనియన్ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు చేసిన రాజీనామాపై ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఇలాఅన్నారు:

"నా చిరకాల మిత్రుడు శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఈ తరుణంలో తన పదవికి రాజీనామా చేసినందుకు నేను విచారిస్తున్నాను. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో దేశంలో సాధన సంపత్తిని సమీకరించడంలో విదేశాల నుంచి వీలైనంత వరకు సహాయాన్ని పొందడానికి కృషి చేయడంలో ఆయన చాలా విషయాలను సాధించగలరని మేము ఆశించాము. కాని, విషయాలు అనుకొని విధంగా జరుగుతున్నవి. ఆయన పదవినుంచి తప్పుకుంటున్నారు. మన ప్రధాని నెహ్రూ చెప్పిన విధంగానే శ్రీ కృష్ణమాచారిగారు తన పదవి గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగేటట్లుగా చేసిన దేమీ లేదు. తన శాఖాధికారుల కార్యాలకు ఆయన త్యాగం చేస్తున్నారు."

(6 వ కాలం తరువాయి)

హర్షిస్తున్నారు. ఆయనను అభినందిస్తున్నారు.

చివరకు ప్రతిపక్షాలలో కూడా ఆయనతో ఆదినుంచి నిరంతరం ప్రతిఘటనకు సిద్ధపడుతున్న కమ్యూనిస్టులు మినహా మిగిలిన వర్గాలన్నీ ఆర్థిక మంత్రి రాజీనామాకు రకరకాల అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాయి. ప్రజా-సోషలిస్టు పార్టీ అభిప్రాయం యింకా ఒక కొలికిరాలేదు. కాని అందులోని ఒక వర్గం వారు మాత్రం భీమా కార్పొరేషన్ వ్యవహారాన్ని కేవలం ఆర్థిక మంత్రికి సంబంధించిన విషయంగా కాక, మొత్తం మంత్రివర్గానికి సంబంధించిన విషయంగా పరిగణించాలంటున్నారు.

పార్లమెంటు సభ్యులలో కొందరు ఈ వ్యవహారాన్ని ఆర్థికమంత్రి రాజీనామాతో సమాప్తమైనట్టుగా పరిగణించరాదని, దాని పరిణామాలను జాగ్రత్తగా గమనించవలసివుంటుందని భావిస్తున్నారు కూడా.

చాగ్లా కమిషన్ నివేదికపై లోకసభలో చర్చ జరిగేటప్పుడు, తాను సభలో వుండదలచడంలేదని శ్రీ కృష్ణమాచారిగారు ప్రధాని నెహ్రూకు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

# టి. టి. కె. రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

వినియోగ విధానాలలో గాని నేను ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని శ్రద్ధ తీసుకోలేదు. అయితే భీమా కార్పొరేషన్ నిధుల వినియోగానికి జరిగిన ఏర్పాటు నాకు సంతృప్తికరంగా లేవన్న మాట మాత్రం నిజం. అందువలనే కార్పొరేషన్ నిధులను కంట్రోలు చేయడానికి ఒక కొత్త సంస ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోనే నాక చిత్తు బిలును కూడా సిద్ధపరచాను. కాని 1957 మే చివరి వారం వరకు ఒకే విధాన నిర్ణయ మనేది కాని, ఒక సలహా రూపంలో ప్రధాన కార్యదర్శి ద్వారా భీమా కార్పొరేషన్‌కు చెప్పడం గాని జరగలేదు. కాని మే నెల చివరి వారంలో మాత్రం, తగ్గు ముఖం చూపుతున్న మార్కెట్‌కు సహాయంచేయడానికి భీమా కార్పొరేషన్ వారు కొన్ని ఉక్కు, సిమెంటు షేరు కొనవచ్చునని మాత్రం నేను సూచించి వున్నాను. కార్పొరేషన్ నిధుల వినియోగ సంఘానికి చెందిన శ్రీ పరిక్, రికార్డు చేసిన విభిన్నాభిప్రాయంలో ఈ సంగతి ఉదాహరించబడి వుంది. పోతే 1957 జూన్‌లో సందర్భవశాత్తుగా చెప్పివున్న సంగతి మినహా, భీమా కార్పొరేషన్ నిధుల వినియోగ పరిస్థితిని వివరిమూ దాని చెయిర్మన్ జూలై 12 వ తేదీన నాకు వ్రాసిన లేఖ మినహా, ఇందుకు సంబంధించిన మరితర విషయాలు నాకు తెలియవు. చివరకు కార్పొరేషన్ చెయిర్మన్ వ్రాసిన లేఖలో ఇచ్చిన జాబితాలో కూడా, చాగ్లా కమిషన్ విచారించిన ఆరు కంపెనీల షేరు బడులలోను, రెండు మాత్రమే ఉదాహరించబడి వున్నాయి కూడా. కొన్ని కంపెనీలు, బహుశా సెప్టెంబరులో ప్రారంభించి, నవంబరులో ఒక దశకు వచ్చిన కొన్ని కంపెనీలలో భీమా కార్పొరేషన్ శ్రేయస్సును కాపాడవలసిన అవసరం వున్నందునే ఈ మధ్యనే భీమా కార్పొరేషన్ పట శ్రద్ధ చూపుతూవుండడం జరిగింది.

### పార్లమెంటులో ప్రకటనలు

"పార్లమెంటులో నేను చేసిన ప్రకటనలకు, చాగ్లా కమిషన్ ముందు నేను చెప్పిన విషయాలకు మధ్య కానవచ్చే స్వల్పమైన వ్యత్యాసాలు అనేవి, వ్యక్తిగతంగా తెలిసివున్న సంగతుల వల్ల ఏర్పడలేదు. కాగా భీమా కార్పొరేషన్ నుంచి ఆర్థిక శాఖ పొందిన సమాచారం నాకు అందజేసిన పత్రాలవల్ల ఏర్పడినవి. లోకసభలో నాలవ తేదీన, 1957 డిశంబరు 16 వ తేదీన నేను మాట్లాడిన సమయంలో ప్రధాన కార్యదర్శి ఇండియాలో లేరనే విషయం గుర్తుంచుకోవలసి వుంది. 1957 నవంబర్ 22 నుంచి ఆయన విదేశాలలో వున్నాడు.

"ఈ విషయా లన్నింటిని ఇక్కడ వివరించడం, మంత్రిగా నా బాధ్యతలను తప్పించుకోవాలనే ఉద్దేశంతో కాక, మొత్తం సంగతుల మీకు తెలియజేయడానికి ఇలా చేస్తున్నాను. వీనిని మీరు తెలుసుకోవాలని నేను భావిస్తున్నాను. చివరికి బాధ్యు లెవ్వరైనప్పటికీ, అసలు బాధ్యత మంత్రిదే కాగలదు కూడా.

### ఆర్థిక పరిస్థితులు

"1956 సెప్టెంబరు 1 వ తేదీన నేను ఆర్థిక మంత్రి బాధ్యతలను స్వీకరించిన నాటి నుండి నేటి వరకు మన ఆర్థిక వ్యవస్థ పెక్కు రకాల చిక్కులలో వుంటూ వచ్చింది. ఈ చిక్కులే పెక్కు రకాలుగా బహుశా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరి సంవత్సరం వరకు వుంటూ వుండవచ్చు. ఆదనపు నిధులను సమకూర్చడానికి 1956—57 లో ప్రభుత్వం చేసిన కృషి ఏ ప్రభుత్వ చరిత్రలోను కానరాదు. అంతగా కృషి జరిగినందునే పరిస్థితులు కొంతవరకు చక్కబడినవి. విదేశాల నుంచి మనం పొందుతున్న సహాయం, 1958—59లో బహుశా పొందనున్న సహాయంవల్ల, ఎనిమిది నెలల కిందట కంటె ఈనాడు పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయి. ఇతర పరిస్థితులు కూడా కలిసివస్తే ఇక ముందు కూడా ఇలాగే వుండవచ్చు.

"ఈ పరిస్థితులలో ప్రభుత్వం అనుసరించిన విధానానికి, అది తీసుకున్న చర్యలకు దేశంలోని కొన్ని వర్గాలు తీవ్రంగా తమ విముఖత్వాన్ని వ్యక్తం చేశా యనడం నిస్సందేహం.

"భవిష్యత్తు ఆశాజనకంగా వున్నా, అది పూర్తిగా సుఖమయమని నేను చెప్పబోవడం లేదు. మామూలు పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థలోను, పరిపాలనా యంత్రంలోను ఆర్థికంగా మరింత క్రమశిక్షణను ప్రవేశపెట్టడాన్ని మనం తప్పించుకొనలేము. మనకు తెలియని కారణాల వల్ల అనుకున్న ప్రకారం జరగనప్పుడు, మనం మరింతగా ఖర్చులు తగ్గించుకోవాలి. మనం విదేశాల నుంచి అప్పులు కోరుతున్నందున, ఆర్థిక వ్యవస్థ అదుపులో వున్నదని పించడానికి గాను సంప్రదాయ బద్ధమైన రక్షణలను కొనసాగిస్తూ వుండాలి. బహుశా ప్రయివేటు రంగంలో కొన్ని విధాల విస్తరణను, ప్రభుత్వపరంగా కొన్ని ఖర్చులను తగ్గించుకోవలసి వుంటుంది. ఇందుకు అనువైన చర్యలను, రాజకీయంగాను, నైతికంగాను ఉన్నతమైన ప్రతిష్ఠను కలిగివున్న ఆర్థిక మంత్రి మాత్రమే తీసుకొనగలడు.

### ఆర్థికమంత్రి ప్రతిష్ఠ

"ఈ ప్రతిష్ఠ ఆర్థిక మంత్రికి, ప్రధాని నుంచి, తదితర సహచరుల నుంచి, పార్టీనుంచి లభించవలసిందే. అయితే ఈ ప్రతిష్ఠ విలువను నిర్ణయించడం మన చేతిలో పని కాదు. అది ప్రజల చేతులలో పని. చివరకు విదేశాలు కూడా ఇండియాలో ఎప్పటి కప్పుడు వ్యక్తమౌతూ వుండే ప్రజాభిప్రాయాన్ని బట్టి తగు నిర్ణయాలకు వస్తూవుంటాయి కూడా.

"కనకనే చాగ్లా కమిషన్ దర్యాప్తు ప్రభుత్వం ప్రధానమైన విధానాలకు సంబంధించినది కాకపోయినప్పటికీ, ప్రభుత్వ విధానాలతో ఏకీభవించని వర్గాలు ఈ కమిషన్ దర్యాప్తును ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కొనసాగించే ప్రచారానికి వినియోగించుకొనగలరని నేను భావిస్తున్నాను. ఈ వ్యతిరేక ప్రచారం ఫలితాలు ఇండియాలోని, విదేశాలలోని ప్రజాభిప్రాయం మీద కొంతవరకు కానరాగలవు. అదికాక నేటి క్లిష్ట పరిస్థితులలో ఆర్థిక మంత్రిగా ఉన్నవారు ఉన్నతమైన ప్రతిపత్తితో వ్యవహరించగలడే కాని, బలహీనమైన ప్రతిపత్తితో వ్యవహరించలేడు.

"ఈ కారణాల వల్లనే, గత కొన్ని వారాలుగా జరిగిన దురదృష్టకరమైన సంఘటనలు జరగకుండా ఉంటే, ఆర్థిక మంత్రిగా నావల్ల మీకు గల ఉపయోగం, ఇప్పుడు మీకు చాలవరకు తగ్గిపోయింది. ప్రధానమైన ఈ కారణంతోనే, నాకే బాధ్యత తప్పించమని మిమ్ముల్లను గట్టిగా కోరుతున్నాను.

"బడ్జెట్టు ప్రతిపాదించవలసిన సమయంలో బడ్జెట్టు ప్రతిపాదనలు చర్చలలో వుండగా, పదవినుంచి వైదొలగడ మనేది ఆర్థిక మంత్రికైనా అనువైన సమయం కాదని నేను గుర్తించాను. అయితే ఇందుకు కావలసిన సన్నాహాలన్నీ దాదాపు పూర్తి కావచ్చాయి. పార్లమెంటు ముందు వుంచవలసిన ప్రతిపాదన లన్నింటికి, నేను తుది మెరుగులు దిద్దాను కూడా. ఆర్థిక విధానాలలోను, మార్గాలలోను తీవ్రమైన మార్పులు వుంటే మినహా, నా తరువాత ఈ బాధ్యతను స్వీకరించేవా రెవ్వరైనా ఈ ప్రతిపాదనలు చేయడంలోను, వానిని సమర్థించడంలోను పెద్దగా చిక్కులు వుండవు. పోతే ఈ ప్రతిపాదనలను కార్య రూపంలో పెట్టడం, ప్రణాళికను అమలు జరిపించడం అనేవి ప్రభుత్వానికనే నేమీ చేయలేని విషయాలుగా ఉన్నాయి. కాని బాధ్యత నా తరువాత వచ్చే వారికి చెందుతుంది. కనక ఇప్పటి పరిస్థితులలో కూడా నేనీ పదవిలో వుండవలసిన అవసరం లేదని కూడా మీ రిప్పుడు గ్రహించగలరు. ఈ విషయాలన్నింటిని బట్టి చూచినప్పుడు, ఈ వారం లోగానే నేను పదవిని విరమించడం నాకు, ప్రభుత్వానికి, పార్టీకి శ్రేయస్కరమని నేను భావిస్తున్నాను. ఇది వాంఛనీయమని మీరు నాతో ఏకీభవించగలరనే ఆశిస్తున్నాను."

"సంప్రదాయబద్ధంగా, లాంఛన పూర్వకంగా ఏవో కొన్ని విషయాలు వ్రాయడం నాకు చాలా కష్టంగా వుంది. ఆరు సంవత్సరాలు మీతో నాకు వ్యక్తిగతంగా వుంటున్న సంబంధం, అందులోనూ గత మూడు సంవత్సరాలుగా వుంటున్న అనుబంధంతో, ఇలాంటి పుత్తరంలో నేను లాంఛనప్రాయమైన పదజాలాన్ని ప్రయోగించలేను. నే నొకందుకు మాత్రమే విచారపడుతున్నాను. ఈ నిర్ణయం తీసుకొనడంతో, మీతో కలిసి కృషి చేసే మహదవకాశాన్ని నేను కోల్పోతున్నాను."

### నెహ్రూ సమాధానం

ఆర్థిక మంత్రి లేఖకు ప్రధాని పండిట్ నెహ్రూ ఫిబ్రవరి 12 వ తేదీన వ్రాసిన లేఖ పూర్తి పాఠమిది:

"ఒక వారం క్రితం ఫిబ్రవరి అయిదవ తేదీన మీరు నాకు లేఖ వ్రాస్తూ మీరాజీనామానంగీకరించమని కోరారు. దీనికి పూర్వం మీరు పెక్కుసార్లు ఈ విషయం ప్రస్తావించి రాజీనామా యివ్వడానికి అనుమతించవలసిందిగా కోరారు. మీరు చెప్పిన కారణాలను, మీరు వ్రాసిన సంగతులను నేను గ్రహించానని మీతో చెప్పివున్నాను. ఈ సంగతి కమిషన్ నివేదిక అందిన తర్వాతనే యోచించవలసి వుంటుందని నేను అభిప్రాయపడ్డాను.

"ఈ నివేదిక నిన్ననే అందింది. మీరు నాకు మీ ఉత్తరాన్ని గురించి జ్ఞాపకం చేశారు. ఈ పరిస్థితులలో నేను మీ రాజీనామాను విచారపూర్వకంగా అంగీకరించవలసి వచ్చింది.

"ఈ విషయం ఆదిలో పార్లమెంటులో పేర్కొనబడినప్పుడు నాకు, మీకు కూడా దర్యాప్తు జరిపించడం అవసరమనే స్పష్టమైంది. మీరు తదనుగుణంగానే ఒక ప్రముఖ సీనియర్ న్యాయమూర్తిని ఈ వ్యవహారంలో దర్యాప్తుకు నియమించారు. పార్లమెంటులో ఈ సంగతి ప్రస్తావించబడే వరకు జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడులకు సంబంధించిన వేర్వేరు అంశాల విషయం నాకేమీ తెలియదు. దురదృష్టవశాత్తు నేను ఆ రోజున ఢిల్లీలో లేను కూడా. ఆ తర్వాత నిజం తెలుసుకోవాలని నేను ప్రయత్నించాను. కమిషన్ విచారణను గురించి చదివినపుడు విస్మయం పొందాను. సాధారణంగా అనుసరించవలసిన నియమాలకు, పద్ధతులకూ భిన్నంగా ఈ విషయంలో చాలా జరిగిందని నాకు స్పష్టపడింది.

"ఇటువంటి విషయాలలో మనం అత్యున్నత ప్రమాణాలను, ఉత్కృష్ట సంప్రదాయాలను అనుసరించడం అవసరం. ఆ తర్వాత పరిణామం ఏమైనా గాని బహిరంగ విచారణ జరిపించడమే యుక్తమైన పని.

"కమిషన్ విచారణ సాగిన కొలదీ ఇతరులకు తోచినట్లే నాకు కూడా కిష్టమైన ఈ సమస్య పట్ల అనుసరించబడిన కార్యక్రమం ఏ మాత్రం తృప్తికరంగా లేదనే నాకుతట్టింది. ఇది ఎవరి తప్పూ కాదు. ఆటువంటి విచారణ తరహాయే అది. అన్ని సంగతులు బయటబడి నిజం తేలాలనే ప్రభుత్వం వాంఛించడం సహజం. ఈ వివాదంలో ప్రభుత్వంఒక పార్టీ కాదు. కాని విచిత్రమేమంటే ప్రభుత్వవిధానాలు కొన్ని—వాటిని ప్రభుత్వం వివరించే అవసరం లేకుండానే పేర్కొనబడ్డాయి.

"నాకు వ్రాసిన లేఖలో మీరు పేర్కొన్నట్లు సాక్ష్యాలివ్వబడిన సందర్భాన కొన్ని సంగతులు పేర్కొనబడ్డాయి. కొన్ని ఆరోపణలూ జరిగాయి. ఆ తర్వాత వాటిని గురించి వివరించడానికి వీలులేకపోయిన సంగతు లివి. నిజానికి అన్ని విషయాలు ఒకే కోణంనుంచే వివరించబడ్డాయి.

"ఇటువంటి ముఖ్యమైన దర్యాప్తులో యిది దురదృష్టాత్మకమైనది. ప్రజలకు ఈ విషయంలో ఆసక్తి కలగడం సహేతుకం. ఈ పద్ధతిని గురించి నేను ఫిర్యాదువతుగా చెప్పబోవడంలేదు. ఈ ప్రయత్నం నాకు తృప్తికరంగా కనిపించలేదనే సూచించగోరుతున్నాను. ఇప్పటికీ నేను ఈ విచారణలో అన్ని సంగతులు వెల్లడికాలేదనే అభిప్రాయపడుతున్నాను.

"ఈ పెట్టుబడుల విషయంలో తీసుకున్న పెక్కు చర్యలు సక్రమంగా లేవని, అవసరమైన హామీలు కాని, జాగ్రతలు కాని గైకొనబడలేదని స్పష్టపడుతున్నదని. దీనికి ఎవరు బాధ్యులైనప్పటికీ, యితరులు ఏమి చేస్తున్నదీ తనకు తెలియకపోయినా, యితరులు తీసుకున్న చర్యలకు తాను ప్రత్యక్షంగా జవాబుదారీ కాకపోయినా మన సంప్రదాయాలనుబట్టి మంత్రే బాధ్యత వహించవలసి వుంటుందన్న మీమాటలు సమంజసమైనది.

"ఈ వ్యవహారమంతా మనం మీకు కలిగించినట్లే నాకు కూడా మనఃక్లేశం కలిగించింది. నేను ఈ విషయంలో చాలా ఆదుర్దా చెందాను. అనుసరించే గొరే సంప్రదాయాల ఫలితంగా అమాయకులే బాధపడవలసి వచ్చినప్పటికీ మనం నాటికి కట్టుబడక తీరదు. మీకు సంబంధించినంతవరకు ఈ వ్యవహారంలో మీ బాధ్యత చాలా తక్కువని, జరిగిన సంగతులు చాల మట్టుకు మీకు తెలియవని నాకు నమ్మకం కలిగింది.

"ప్రభుత్వంలో మన మధ్య నెలకొని వున్న సన్నిహిత సంబంధాలు తెగిపోవడమనేది ఎప్పుడు జరిగినా నాకు అత్యధిక సంతాపం కలిగి వుండేది. అయితే మీరు అన్నట్లు ముఖ్యంగా ఈ సమయంలో ఆంతరంగిక కారణాలవల్ల, బహిరంగ కారణాల వల్ల అది మరింత బాధాకరమౌతున్నది. గత కొలది సంవత్సరాలలోను దేశానికి ముఖ్యమైన పెక్కు విషయాలలో మనం సన్నిహితులంగా పనిచేశాము. కొన్ని సమయాలలో మనం ఏకీభవించలేక పోయాము. కొన్ని సమయాలలో వాదించుకొన్నాము. కొన్ని సందర్భాలలో మన విభేదాలు తీవ్రరూపం ధరించడం కూడా కద్దు. అయినప్పటికీ మనం ముఖ్యమైన విషయాలను గురించి చర్చిస్తున్నప్పుడు భిన్నాభిప్రాయాలు కలగడంలో ఆశ్చర్యమేమీ లేదు. మనం అవలంబించదగు ప్రధాన విధానాల విషయంలో ఏకాభిప్రాయం కుదిరినందున యితర విభేదాలు అంతగా పాటించదగ్గవి కావు. మీరు మీ కార్య నిర్వాహణపట్ల చూపిన శ్రద్ధాసక్తులు, మీ దూరదృష్టి, యోచనాపటిమా నాకు హర్షం కలిగించాయి. ఆర్థిక మంత్రి పదవి స్వీకరించిన పిదప మీరు కొన్ని పాత పద్ధతులు తొలగించారు. ద్వితీయ ప్రణాళిక నిర్వాహణకు మీరు అపార కృషి చేశారు. దీనికి నేను మీకు కృతజ్ఞుడను. నావలెనే మా పార్టీలోను, దేశంలోని ప్రజలలోను అనేకమంది అభిప్రాయపడుతున్నారని రూఢిగా చెప్పగలను.

"ప్రభుత్వానికి సంబంధించినంతవరకు మనం విడిపోయినప్పటికీ దీనిని నిజమైన ఎడబాటుగా నేను భావించాను. మనం తలపెట్టిన మహత్తర కార్యభారాన్ని వదిలిపోలేము. భావికాలంలో మనం ఈ కార్యభారం నిర్వహణలో పరస్పరం సహకరించుకొనే మార్గాలు అనేకం వుండగలవనడానికి సందేహంలేదు.

కాగా మీ రాజీనామాను ఆమోదించవలసిందిగా ప్రెసిడెంట్‌కు సిఫారసు చేస్తున్నాను. మీరు ఎల్లుండి అంటే ఫిబ్రవరి 14 వ తేదీ శుక్రవారం నాడు మీ ఉద్యోగంనుంచి విరమించుకోవచ్చునని సూచించగోరుతున్నాను. కనీసంలో ప్రస్తుతానికి ఆర్థిక శాఖను నేనే నిర్వహించదలచుకున్నాను. 14 వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు మా కార్యాలయానికి వచ్చి మమ్ము, అక్కడియితర సీనియర్ ఉద్యోగులను కలుసుకో గోరుతున్నాను. ఇది మీకు అనువుగా వుండగలదనే భావిస్తున్నాను.

—భవదీయుడు,
(సం) జవహర్‌లాల్ నెహ్రూ.

## కొత్త ఆర్థిక మంత్రి ఎవరు?

### తొలి వార్తలు

(మన ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు కేంద్ర, ఆర్థిక మంత్రి పదవికి వారం రోజుల కిందట సమర్పించిన రాజీనామాను ఆమోదించిన ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, తాత్కాలికంగా ఆర్థిక శాఖ బాధ్యతలను స్వీకరించి, ఫిబ్రవరి 28 వ తేదీన లోకసభలో 1958-59 బడ్జెట్టును ప్రతిపాదించనున్నారు.

శ్రీ కృష్ణమాచారిగారు నేడు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకున్నప్పుడు, సాధ్యమైనంత త్వరగా తనను ఆర్థిక మంత్రి బాధ్యతల నుంచి తొలగించవలసిందిగా విజ్ఞప్తి చేశారట.

శ్రీ కృష్ణమాచారిగారు బహుశా వచ్చే మంగళవారంనాడు ఈ వ్యవహారంలో తన అభిప్రాయాలను, ఆర్థిక శాఖ బాధ్యతలను స్వీకరించిన తరువాత తాను అనుసరిస్తూ వచ్చిన విధానాలను స్వీకరిస్తూ లోక సభలో ఒక ప్రకటన చేయగలరని తలంచబడుతున్నది.

శ్రీ కృష్ణమాచారిగారు శనివారం ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి మద్రాసు వెళ్లిపోదామని ఆదిలో అనుకున్నారు. కాని తనకు సంబంధించిన లోకసభ కార్యక్రమాన్నిబట్టి, వచ్చే వారం బుధవారం ఉదయానికి తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు.

లోక సభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలన్న వాంఛ కృష్ణమాచారిగారికి కలదని ఇంతవరకు చెప్పుకుంటూ వచ్చారు. కాని కొంత కాలం వరకు ఈ నిర్ణయాలు వాయిదా వేసుకున్నారని యిప్పుడు తెలియవచ్చింది.

ఆర్థిక శాఖ బాధ్యతలను తాత్కాలికంగా తాను స్వీకరించాలని ప్రధాని నిర్ణయించుకున్నందున ఆర్థిక మంత్రిగా కృష్ణమాచారి గారిస్థానే ఎవ్వరు రాగలరనే వదంతులకు వూహాగానాలకు అవకాశం లేకుండా పోయింది. అయితే ప్రధాని మాత్రం ఈ సమస్యను ఆతురతగా పరిశీలనలు జరుపుతున్నారు. బహుశా ఆర్థిక మంత్రిగా శ్రీ కృష్ణమాచారిగారు సిద్ధపరచిన బడ్జెట్టు ప్రతిపాదన జరిగిన తరువాత, కేంద్ర మంత్రివర్గంలో తగిన మార్పులు సంభవం కావచ్చునని కూడా భావిస్తున్నారు.

ఆర్థికమంత్రులు కాగలవారి పేర్లలో పండిట్ పంత్, శ్రీ మొరార్జిదేశాయ్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం (మద్రాసు ఆర్థిక మంత్రి) గార్ల పేర్లు లాబీలలో వినవస్తున్నప్పటికీ, ఇంతవరకు ఎలాంటి తుది నిర్ణయం జరిగిలేదు.

కేంద్ర మంత్రివర్గం నేటి సాయంకాలం సమావేశమైనప్పుడు చాగ్లా కమిషన్ నివేదికపై చర్చ జరిగిందని తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం రేపు సాయంకాలం సమావేశమై, చాగ్లా కమిషన్ నివేదికను పరిశీలిస్తుంది. ఆ తరువాత 16 వ తేదీన కాంగ్రెసు పార్టీ సమావేశమై ఈ విషయాన్నే చర్చిస్తుంది.

శ్రీ కృష్ణమాచారిగారి రాజీనామా ఫలితాలను గురించి పార్లమెంటు కాంగ్రెసు పార్టీలోని వర్గాలు క్రమక్రమంగా గుర్తిస్తున్నవి. భీమా కార్పొరేషన్ వ్యవహారాల నిర్వాహణ సమస్యపై విభిన్నాభిప్రాయాలు వున్నప్పటికీ, ప్రభుత్వం ఆర్థిక విధానాలలో శ్రీ కృష్ణమాచారిగారు ప్రవేశపెట్టిన నూతన చైతన్యాన్ని గురించి, విదేశ ఆర్థిక సహాయం కోసం ఆయన కొనసాగించిన విదేశ పర్యటన జయప్రదమైన కారణంగా దేశంలో కానవస్తున్న కొత్త ఉత్సాహాన్ని అందరూ

(మిగతా 3 వ కాలంలో)

# చాగ్లా కమిషన్ నివేదిక

(1 వ పేజీ తరువాయి)

కాని, షేర్లను జీవిత భీమా కార్పొరేషన్‌కు అమ్మదలచానని అందులో ఆయన పేర్కొన్నాడని శ్రీ పటేల్ మంత్రికి చెప్పగా, "అయితే ఆ విషయం మీరు చూడవచ్చు" అని మంత్రి చెప్పినట్లు శ్రీ పటేల్ పేర్కొన్నాడని శ్రీ భట్టాచార్య తెలియజేశారు.

ఇక రెండవ సమావేశం గురించి శ్రీ భట్టాచార్య చెప్పింది కూడా గమనార్హం. ఒక ప్రిన్సిపాల్ షేర్లు అమ్మదలవాడని, జీవిత భీమా కార్పొరేషన్ వాటిని కొనడానికి సమ్మతిస్తున్నదని మంత్రికి శ్రీ పటేల్ చెప్పగా, కార్పొరేషన్ కొనదలచినప్పుడు కీడులేదని, అయితే షేర్లలో మోసానికి అస్కారం లేకుండా శ్రీ పటేల్ జాగ్రత్త వహించాలని మంత్రి హెచ్చరించినాడని శ్రీ భట్టాచార్య తెలియపరిచారు.

అయ్యంగార్ సాక్ష్యం భిన్నంగా వున్నది.

(18) ముంధ్రా షేర్లను కొనడానికి చేసిన నిర్ణయం కొంత ముఖ్యమైనదని, ఈ పంధర్భంగా తనకు తాను అంతిమ నిర్ణయం దుస్సాధ్యమని శ్రీ పటేల్ చెప్పింది సత్యమైనదని జస్టిస్ చాగ్లా పేర్కొన్నాడు.

ఆర్థిక శాఖ కార్యదర్శి హోదాలో తాను వ్యవహరిస్తున్నానని, తన అభిప్రాయం మంత్రికి రుచించడంలేదని అనుకొంటే కార్పొరేషన్ కార్యరంగంలోకి దిగవలెనని సలహా యిచ్చి వుండేవాడిని కాదనిగూడా శ్రీ పటేల్ చెప్పివున్నాడని ఆటువంటి సందర్భంలో ఇంతపెద్ద బేరాన్ని పటేల్ మంత్రి ఆమోదం లేనిదే స్వంత బాధ్యతపై చేసివుంటాడని విశ్వసించ వీలులేదని శ్రీ చాగ్లా చెప్పారు. ఈ వ్యవహారం అనుదినం జరిగేది కాదంటూ, ముంధ్రా సంగతి శ్రీ పటేల్‌కు తెలుసునంటూ ఇంతటి అసాధారణమైన, సందేహాలకు ఆస్కారంకల బేరాన్ని శ్రీ పటేల్ స్వంత బాధ్యతపై ఎందుకు చేస్తాడని ప్రశ్నించారు కూడా.

ఈ బేరం గురించి కొంత సంభాషణ జరిగిందని ఆర్థిక మంత్రి ఒప్పుకొన్నాడంటూ శ్రీ పటేల్ సంప్రదాయాలపై చర్చలతోటే ఎందుకు ఆపవలసివచ్చిందని, మంత్రి ప్రత్యేక ఆమోదాన్ని ఎందుకు పొందివుండలేదని ఈ చాగ్లా అన్నారు. ఈ బేరం హుటాహుటిగా సాగించడానికి ఒక కారణం బొంబాయిలో ఆర్థిక మంత్రి వున్న అవకాశాన్ని వినియోగించుకోవాలని చేసిన అవసరం ఏర్పడి వుండడమేనని శ్రీ పటేల్ చెప్పినట్లు పేర్కొన్నారు కూడా.

(19) 1957 డిసెంబర్ 16 వ తేదీన లోకసభలో చర్చ జరిగింది. మంచి కంపెనీలలో వాటాలు కొనే పద్ధతిని అనుసరించవలసిందిగా కార్పొరేషన్‌ను కోరినట్టు మంత్రి ప్రకటించారు. అంతకు మినహాగా తను కార్పొరేషన్‌కు ఎట్టి విధానాన్ని నిర్దేశించలేదని కూడ ఆయన చెప్పిన విషయాన్నిబట్టి కార్పొరేషన్‌వారు ఈ షేర్లను మరేదో ఇతర విధానాన్ని అనుసరించికొన్నారంటే వారి బాధ్యతపైనే కొన్నారన్నమాట. వారు ప్రభుత్వంచేసిన ఆదేశాలను అనుసరించి వాటాలను కొనలేదన్నమాట. ఇప్పుడు శ్రీ పటేల్ తన సాక్ష్యంలో ఒక విషయాన్ని స్పష్టంగా తెలియజేశారు. ప్రభుత్వ విధానం గురించి మంత్రికి ఎట్టి అభిప్రాయమున్నదో తనకుగల అభిప్రాయం ఆదేవిధమైనదికాదని ఆయన తెలిపారు."

(20) శ్రీ చాగ్లా ఇలా తన అభిప్రాయాన్ని వివరించారు:

"ఏమైనప్పటికీ బేరం విషయంలో కార్యదర్శి గైకొన్న చర్యకు రాజ్యాంగ చట్ట రీత్యా బాధ్యత మంత్రిదే నన్న విషయం స్పష్టం. తన కింది వుద్యోగులు చేసిన పనికి బాధ్యతను మంత్రి వహించాలన్నది సుస్పష్టం. తన ఉద్యోగులపైకి ఆ బాధ్యతను నెట్టి మంత్రి తప్పించుకొనలేడు. అంతే కాక వారి చర్యల సంగతి తన కేమీ తెలియదని చెప్పికూడా తప్పించుకొనలేడు.

"మంత్రి బాధ్యతకు సంబంధించిన రెండు విషయాలున్నవి. తన కప్పగించబడిన శాఖ విషయంలో పూర్తి అధికారం మంత్రిదే కావడం ఇందులో ఒకటి. దీనికి అనివార్యమైన ఫలితం ఏమంటే, తన కింది ఉద్యోగులు చేసిన ప్రతి పనికి బాధ్యత వహించవలసినది కూడా మంత్రియే. మనం పరిపాలనా నిర్వాహణకు అనుసరిస్తున్న విధానం అతి విస్తృతమైనదే. సంగతి, అలాంటి సందర్భంలో తన కింది ఉద్యోగులు చేసిన వాటికి పూర్తి బాధ్యత మంత్రి వహించాలంటే, మంత్రిపై అమిత భారం పడగలదన్నది యదార్థమే. తన కింది ఉద్యోగులు తీసుకొనగల ప్రతి చర్యను మంత్రి ఆమోదించే సంగతి అలా వుంచి, వారు తీసుకొనగల ప్రతి చర్య సంగతి మంత్రికి తెలియకనే పోవచ్చు కూడా.

"కాని, ఒకసారి మంత్రి విధానాన్ని నిర్ణయించిన తర్వాత, ఆయన కింది ఉద్యోగులు ఆ విధానానికి అనుగుణంగానే చర్యలు గైకొనవలసి వుంటుంది. మంత్రి రూపొందించిన విధానాన్ని త్రికరణశుద్ధిగా వారు అమలు జరిపితీరాలి.

"ఇలా ఏ ఉద్యోగి అయినా వ్యవహరించకలేక పోతే అతనికి శిక్షించవచ్చు; లేదా బర్తరఫ్ చేయవచ్చు. అయినప్పటికీ ఆ ఉద్యోగి చేసిన పనికి గల బాధ్యతను మంత్రి స్వీకరించవలసిందే.

"మంత్రి ప్రభుత్వంలో ఒకభాగం మాత్రమే అని, మంత్రి రూపొందించిన విధానం ప్రభుత్వం మొత్తంగా నిర్ణయించిన విధానంలో ఒకభాగం మాత్రమేనని, తన కింది ఉద్యోగి చేసిన పనికి గల బాధ్యతను మంత్రి స్వీకరించవలసివచ్చినపుడు మొత్తం మంత్రివర్గమే ఆ బాధ్యతను స్వీకరించాలనికూడా చెప్పవచ్చు.

"కాని మంత్రి కమకమంత్రివర్గానికి తను రూపొందించిన విధానాన్ని తెలియజేసి, మంత్రివర్గం ఆమోదంపైనే ఆ విధానాన్ని అనుసరిస్తే అప్పుడు ఆ మంత్రిపై పడగల బాధ్యతను మంత్రివర్గం మొత్తం స్వీకరించాలన్నది స్థిరపడిన ఆచారం. మంత్రి రూపొందించిన విధానాన్ని మంత్రివర్గం ఆమోదించినప్పుడు అది మొత్తం మంత్రివర్గం విధానమౌతుందిగాని ఒక మంత్రిదే గాజాలదు. అందువేతనే అట్టి విధానాన్ని అమలు జరపడంలో కింది ఉద్యోగులు చేసిన పనికి గల బాధ్యతను మంత్రివర్గం మొత్తంగా స్వీకరించవలసివస్తుంది.

"ఈ కేసులో ఆర్థిక మంత్రి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న పటేల్ తన కార్యదర్శి హోదాలోనే ఈ నిర్ణయాన్ని చేశాడనడానికి వీలులేదు. పటేల్ చేసినదానికి పూర్తిగాను, నిస్సంశయంగాను బాధ్యతను మంత్రి స్వీకరించవలసిందే; ఈ బేరం అక్రమంగాను, అధర్మంగాను జరిగినదైనపుడు దానికి వాస్తవంగా పటేలే బాధ్యుడైనా రాజ్యాంగచట్టం రీత్యా బాధ్యత మంత్రిదే."

## సంస్థల విషయంలో పాటించదగు సూత్రాలు

### జస్టిస్ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడుల విషయంలో తన ముందుంచబడిన సాక్ష్యాన్నంతనూ జాగ్రత్తగా పరిశీలించిన పిదప ఈ క్రింది సూత్రాలు పాటించబడవలసినట్లు కనిపిస్తున్నదని జస్టిస్ చాగ్లా తన నివేదికలో పేర్కొన్నాడు.

లోక సభలో ప్రవేశపెట్టబడిన నివేదికలో ఆయన ఆ సూత్రాలను ఈ విధంగా వివరించాడు:

మొదటిది స్వతంత్రంగా వ్యవహరించే అధికార మీయబడిన సంస్థల కార్య నిర్వాహణలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోరాదు. ఒకవేళ జోక్యం పెట్టుకో దలుచుకుంటే ఏ ఆదేశమైనా వ్రాత మూలకంగా తెలియజేసే బాధ్యత వహించడానికి వెనుతీయరాదు.

రెండవది : "పెద్ద మొత్తాల పెట్టుబడులతో సంబంధించిన లావాదేవీలు కల జీవిత భీమా కార్పొరేషన్ వంటి సంస్థలకు అధ్యక్షులను వ్యాపారంలోను, ఆర్థిక పెట్టుబడుల లోను అనుభవం కలిగి, స్టాక్ ఎక్స్చేంజీ పరిస్థితి బాగా తెలిసిన వారి నుంచే ఎన్నుకోవాలి.

మూడవది : సివిల్ సర్వీస్‌లోని ఉద్యోగులనే కార్పొరేషన్‌కు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా నియమించేటప్పుడు తాము కార్పొరేషన్ పట్ల విశ్వాసంతో మెలగవలసి వుంటుందనీ, సీనియర్ ఉద్యోగుల మాటకు లోబడరాదనీ, తాము చేయవలసిన నిర్ణయాల బాధ్యతలను వారికి వదలరాదనీ ఆ ఉద్యోగులకు స్పష్టంగా తెలియజేయాలి. ఒకవేళ ఆ ఉద్యోగం ఉత్తరువులను తాము శిరసావహించాలని భావించినప్పుడు ఆ ఉత్తరువులను వ్రాత మూలకంగా అందజేయాలనే వీరు పట్టు పట్టాలి.

నాలుగోది : జీవిత భీమా కార్పొరేషన్ నిధులు పట్టాదారుల లాభానికి వినియోగించబడాలి కాని అన్య ప్రయోజనాలకు వినియోగించబడరాదు. ఒకవేళ తద్భిన్న ప్రయోజనాలకు వినియోగించవలసిన ఎడ్తంలో అది దేశ క్షేమానికి సంబంధించిన ప్రయోజనమై వుండాలి. ఈ ప్రయోజనాన్ని గుర్తించి ప్రభుత్వం నుంచి హామీ కోరదగు అధికారం ప్రజలకు గలదు.

అయిదవది : దేశంలో పార్లమెంటరీ ప్రభుత్వం వున్నప్పుడు మంత్రులు ముందే పార్లమెంటుకు ఇటువంటి సంగతు లన్నీ తెలియజేయాలి. కీనివల్ల ఆ సంస్థ ... ఇతర ... ద్వారా ... చిక్కులను, విశాసులు ఎదుర్కొనవలసి అంతగా వుండదు.

ఆరవది : తమ కింది ఉద్యోగులు చేసే పనులకు మంత్రులే పూర్తిగా బాధ్యత వహించాలి. తన కింది ఉద్యోగులు తన విధానానికి అనుగుణంగా వ్యవహరించలేదని, లేక తన ఆదేశాలకు, కోరికలకు అనుగుణంగా నడుచుకోలేదని అనడానికి వారికి అవకాశ మీయరాదు.

ఏడవది : ప్రభుత్వం వెంటనే 1938 సంవత్సరపు జీవిత భీమా కార్పొరేషన్ శాసనం 27 వ సెక్షన్ పరంగా ఆ శాసనంలో ఇవ్వబడిన హామీని అమలు జరపడానికై దానిననుసరించే అధికారం కలదన్న సూత్రాన్ని అనుసరింప చేయాలి.

మొఘల్‌సరాయ్ స్టేషన్‌వద్ద జరిగిన ప్రమాదం గురించి దర్యాప్తు జరుపుతున్న కమిషన్ ఎదుట నార్తరన్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్‌గ అప్పుడు పనిచేస్తున్న యం. ఎ. రావు సాక్ష్యమిస్తూ రైల్వే అధికారులు జరిపిన దర్యాప్తునుబట్టి జనతా ఎక్స్‌ప్రెస్ ఇంజన్ డ్రైవర్‌దే తప్పిదమని తేలిందన్నారు.

(1 వ పేజీ తరువాయి)

ఇందులో శిక్ష విధించకుండా వుండడానికి సంబంధించిన భాగాలను తొలగించాలని శ్రీ కాస్లీవాల్ సవరణ ప్రతిపాదించారు. దీనిని ఆమోదించడంవల్ల కనీసం ఒక సంవత్సరం శిక్ష విధించడానికి వుండడానికి కోర్టు వారికి తగిన కారణాలు కనిపించినప్పటికీ, ఆ రోజున కోర్టు సమావేశం వాయిదా వరకైనా అవినీతికి పాల్పడిన ఉద్యోగికి శిక్షవిధించే ఏర్పాటు జరిగింది.

అంతకుముందు బిల్లుపైన జరిగినచర్చలో పాల్గొన్న సర్దార్ అజిత్‌సింగ్ సర్హాదీ (కాంగ్రెస్—పంజాబు) లంచాలు యిచ్చిన వారిని కూడా శిక్షించాలని, లేకపోతే కోర్టులలో ఆఫీసర్లపై చిత్తం వచ్చినట్లు సాక్ష్యం చెప్పే అవకాశాలు కలవని అన్నారు. శ్రీ జె. ఎం. మహమ్మద్ ఇమామ్ (పి. ఎస్. పి.) మైసూరు అవినీతికి మూలకారణాలను ప్రభుత్వం పరిశీలించి తెలుసుకోవాలన్నారు.

పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ (కాంగ్రెసు—పంజాబు) జిల్లాలవారీగా ఏర్పాటువల్ల ఆస్తిపాస్తులు కలిగివున్న అమాయకులైన ఆఫీసర్లు చిక్కుల పాలు కావలసి వస్తున్నదన్నారు. శ్రీ మహావీర్ త్యాగి (కాంగ్రెసు—యు. పి.) అవినీతినిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, వీనివల్ల ఉద్యోగులలో నిరుత్సాహం కలగకుండా చూచుకోవాలని అన్నారు. ఇందుకుగాను ఆయా శాఖలలోనే ఆంతరంగికంగా దర్యాప్తులు జరిగే ఏర్పాట్లు కావాలన్నారు.

శ్రీ ఎన్. జి. రంగా (కాంగ్రెసు—ఆంధ్ర) ఆఫీసర్ల ప్రవర్తనను గురించి దర్యాప్తు చేయించడానికి ఒక కమిషన్ కావాలన్నారు. అవినీతి ఎంతగా వున్నదో వివిధ శాఖలలో శాంపిల్ సర్వే జరిపించాలన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి పది సంవత్సరాలు జరిగినా అవినీతి పిశాచం తొలగిపోలేదని విమర్శించారు. శ్రీ ఎస్. సి. బరూచా (స్వతంత్ర—బొంబాయి) ఆఫీసర్లపైన సాక్ష్యం చెప్పినవారికి పూర్తి రక్షణం యివ్వాలన్నారు.

చివరకు బిల్లును సభవారు ఆమోదించారు.

# అమెరికాతో సద్భావవృద్ధికి ఈజిప్టు ప్రయత్నం వైఫల్యం

## డల్లెస్‌చే కయిరో ఆహ్వానం తిరిగి త్రోసివేత

(సిమన్ మాళీ) వాషింగ్టన్, ఫిబ్రవరి 12—

బాగ్దాద్ రాజ్యాల మంత్రుల సమావేశంలో పాల్గొని అంకారానుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళేటప్పుడు కయిరో రావలసిందిగా ఈజిప్టు ప్రెసిడెంట్ కర్నల్ నాజర్ లోగడ పంపిన ఆహ్వానాన్ని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ త్రోసిపుచ్చినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

నాజర్ ఆహ్వానాన్ని ఆమోదించవలసిందని కయిరోలోని అమెరికా రాయబారి శ్రీ రేమండ్ హేర్, సవూదీ అరేబియా రాకుమారుడు ఫైజల్ చెప్పినప్పటికీ డల్లెస్ సమ్మతించలేదట.

శ్రీ డల్లెస్ వాషింగ్టన్ నుంచి అంకారాకు బయలుదేరడానికి కొద్ది రోజుల ముందు నాజర్ తన ఆహ్వానాన్ని పంపినాడట.

బాగ్దాద్ రాజ్యాల సమావేశం ముగిసిన పిమ్మట ఈ ఆహ్వానం గురించి ఆలోచించగలనని శ్రీ డల్లెస్ శ్రీ హేర్‌కు తెలియజేసినాడట. అయితే ఆయన బాగ్దాద్ రాజ్యాల వారితో సంప్రదించగా తమ ఒడంబడికను యింకా ఎదిరిస్తూ వున్న రాజ్యాన్ని సందర్శించినట్లయితే దాని పట్ల సుహృద్భావం చూపినట్లుగా వ్యాఖ్యానించబడవచ్చునని, తత్ఫలితంగా బాగ్దాద్ ఒడంబడికకు సంబంధించినంతవరకు అమెరికా పట్ల బాగ్దాద్ రాజ్యాల ప్రజల విశ్వాసం తగ్గిపోవచ్చునని వారు చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈజిప్టు, సిరియాల విలీనంపై చర్చ జరుగుతున్న సమయంలో డల్లెస్ కయిరో వెడితే అట్టి విలీనాన్ని ఆయన బలపరచడానికి కది సూచన కావచ్చునని బాగ్దాద్ రక్షణ వ్యవస్థలోని కొందరు సభ్యులు చెప్పినారట.

చివరకు తనకు వ్యవధి లేనందున కయిరో రాజాలక పోతున్నానని శ్రీ హేర్‌కు శ్రీ డల్లెస్ కేబుల్ పంపినాడట.

అమెరికాతో సత్సంబంధాలను అభివృద్ధి పరచడానికి ఈజిప్టు చేసిన కృషిని అమెరికా విఫలం చెయ్యడం కొంతి వారాలలో యిది రెండవసారి.

ఈజిప్టు విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ ఫాజీ ఆహ్వానాన్ని పురస్కరించుకొని కయిరో వెళ్లవలసిందిగా సమితిలోని అమెరికా రాయబారి శ్రీ హెన్రీ కాబట్‌లాడ్జ్ చేసిన అభ్యర్థనను శ్రీ డల్లెస్ ఇంతకు ముందు "వీటో" చేసిన విషయం పాఠకులకు విదితమే.

## అరబ్ రిపబ్లిక్‌తో యెమన్ చేరిక

కయిరో, ఫిబ్రవరి 12—యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌తో యెమన్‌ను విలీనం చెయ్యడం విషయమై ఫిబ్రవరి 21 వ తేదీన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో ప్లెబిసైట్ ముగిసిన మీదట ప్రకటన వెలువడగలదని ఈజిప్షియన్ మంత్రి శ్రీ అలీ సబ్రీ గత రాత్రి ప్రకటించాడు.

యెమన్, ఈజిప్టు, సిరియాల ఫెడరేషన్ నియమావళిని తయారు చెయ్యడానికి నియమింపబడిన యెమన్—ఈజిప్షియన్ జాయింట్ సబ్‌కమిటీతో మూడు గంటల సేపు సమావేశం జరిపిన పిమ్మట ఆయన పై ప్రకటన చేశాడు.

ఫెడరేషన్ నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాలపైన ఈజిప్షియన్, యెమనీస్ ప్రతినిధి వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

ఫెడరేషన్‌లో చేరవద్దని సవూదీ అరేబియా రాజు యెమన్ నాయకునకు గట్టిగా చెప్పినా వారు అంగీకరించలేదని కూడా తెలియవచ్చింది.

## అమ్మాన్‌కు ఇరాక్ రాజు ఫైజల్ రాక

### యూనియన్‌పై హుస్సేన్ రాజుతో చర్చ

అమ్మాన్ ఫిబ్రవరి 11—ఇరాక్ రాజు ఫైజల్ జోర్డాన్ రాజు హుస్సేన్‌తో తమ రెండు హాషిమైట్ దేశాలను యూనియన్‌గా రూపొందించుకొనడానికి గల అవకాశాలను గురించి చర్చించే నిమిత్తం నేటి సాయంకాలం యిక్కడకువచ్చాడు.

రెండు దేశాల జనాభా 70,00,000

ఈజిప్టు సిరియాల రిపబ్లికన్ అవతరణ ప్రకటన క్రిందటి వారంలో జరిగిన పిమ్మట హుస్సేన్ రాజే స్వయంగా ఫైజల్ రాజును ఆహ్వానించాడు.

ఇంచుమించుగా ఏడాది నుంచి జోర్డాన్‌లో సైన్యాన్ని అట్టే పెట్టిన సవూదీ అరేబియా ఈ చర్చలలో పరిశీలకుని హోదాలో పాల్గొంటుంది.

పెట్రోల్ సంపదకు సంబంధించిన విషయంలోనేమి, ఇజ్రాయల్ పట్ల ప్రాతికూల్య విషయంలోనేమి, కమ్యూనిస్టులు రహస్యంగా తమ దేశాలలో చొరబడే ప్రమాదం పట్ల గల భయ సందేహాల విషయంలో నేమి మూడు దేశాల నాయకులు ఏకాభిప్రాయాన్నే కలిగి వున్నారు.

ఇరాక్ సవూదీ అరేబియాలలోని పెట్రోల్ పైప్‌లైన్లు జోర్డాన్, సిరియాల మీదుగానే వ్యాపించివున్నందున ఇరాక్ సవూదీ అరేబియాలు జోర్డాన్‌లోని పైప్‌లైన్లను స్నేహపూర్వకంగా తమ కంట్రోల్‌లోనే వుంచుకొనడానికి ఆదుర్దాపడుతున్నవి.

విదేశ సైనిక ఒడంబడిక అని సవూదీ అరేబియా, జోర్డాన్‌లు నిరసించిన బాగ్దాద్ రక్షణ సంధిలో ఇరాక్ సభ్యత్వం ఈ చర్చలను క్లిష్టం చెయ్యడం తప్పనిసరి అని భావించబడుతూ వుంది.

ఫైజల్ రాజు నేటి మధ్యాహ్నానికే ఇక్కడకు రాగలడని భావించబడింది. కాని తర్వాత సాయంకాలం వరకు రాడని ప్రకటించబడింది. ఈ విలంబనకు కారణం వివరించబడలేదు.

# షేక్ అబ్దుల్లాపై అవసరమైతే చర్య

## కాశ్మీర్ ప్రభుత్వం తప్పక గైకొనగలదని సదర్-ఇ-రియాసత్ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 12—

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని నిరసిస్తూ షేక్ అబ్దుల్లా, అతని అనుచరులు సాగిస్తున్న విషప్రచారం ఫలితంగా కాశ్మీర్‌లో శాంతి భద్రతలకు భంగం కలిగి, భద్రతా దృష్ట్యా వారిపై చర్యలు తీసుకొనవలసిన పరిస్థితి ఏర్పడితే, కాశ్మీర్ ప్రభుత్వం తప్పక వారిపై చర్య తీసుకొనగలదని కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ యువరాజా కరణ్‌సింగ్ నేడు ఇక్కడ ప్రకటించారు.

బొంబాయిలో కొత్తగా ఏర్పడిన కాశ్మీర్ కమిటీ తొలి సమావేశంలో ప్రసంగిస్తూ పై విధంగా కాశ్మీర్ సదర్—ఇ—రియాసత్ అన్నాడు.

ఇండియా సరిహద్దు రాష్ట్రమైన కాశ్మీర్ శాంతి భద్రతలకు షేక్ అబ్దుల్లా, అతని అనుచరుల ప్రసంగాలవల్ల భంగం ఏర్పడనంత కాలం, వారు స్వచ్ఛంగా తమ అభిప్రాయాలను వెల్లడించుకోవచ్చునని చెబుతూ ఆయన ఇలా అన్నాడు :—

"మాది స్వతంత్ర రాష్ట్రం. తమ అభిప్రాయాలను ప్రకటించుకోడానికి ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ వుంది).

షేక్ అబ్దుల్లా చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాన్ని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ స్పష్టంగా వివరించి ఉన్నారని కూడా యువరాజా కరణ్‌సింగ్ అన్నాడు.

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశ నియమావళిపై సంతకం చేసిన నాటినుంచి ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ లీనమైపోయి నట్టే, దానిని మార్చడానికి ఎవ్వరికీ అధికారం లేనే లేదని ఆయన అన్నాడు.

దురదృష్టవశాత్తు కాశ్మీర్‌లో కొంత భాగం మాత్రమే ఇండియన్ యూనియన్‌లో లీనమైపోయి వుందని, న్యాయశాస్త్ర రీత్యా కాశ్మీర్ సంస్థానం మొత్తం ఇండియాలో లీనమైనప్పటికీ, వాస్తవ పరిస్థితి దృష్ట్యా సంస్థానంలో అత్యధిక భాగం పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్నదని ఆయన అన్నాడు. కాశ్మీర్ ప్రజలలో నాలుగింట ఒక వంతుమందికి భారత పౌరసత్వం నిరాకరించబడ్డమే గాక, కాశ్మీర్‌లోని తదితర ప్రాంతం ఇండియాతోపాటు అభివృద్ధిగాంచుతూ, ఇండియాతోపాటు అనుభవిస్తున్న సౌఖ్యాలను, ప్రజాస్వామిక స్వాతంత్ర్యాన్ని అనుభవించ లేకుండా వున్నదని అన్నాడు.

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని ఆమోదిస్తూ ఇండియా మొదటి గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటెన్ వ్రాసిన లేఖలో కాశ్మీర్‌లో పరిస్థితులు చక్కబడిన తర్వాత ప్లెబిసైట్ నిర్వహించబడవచ్చునని పేర్కొంటున్న మాట నిజమేనని అయితే, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడానికి వీలైనట్టి ప్రశాంత పరిస్థితులు ఇంకా ఏర్పడలేదని వివరిస్తూ ఇలా అన్నారు :

"కాశ్మీర్‌లో దురాక్రమణ జరిపి, కాశ్మీర్ భూభాగంలో తిష్ట వేసుకుని కూర్చున్న పాకిస్తాన్ ముందు వైదొలగితే గాని, [illegible] పరిస్థితులు ఏర్పడజాలవు. అంతేగాదు, కాశ్మీర్‌లో రెండుసార్లు జనరల్ ఎన్నికలు జరిగాయి. సర్వవిధాలా జనరల్ ఎన్నికలు ప్రజాభిప్రాయానికి ప్రతిబింబాలు. ఈ ఎన్నికల ఫలితాలను బట్టి కాశ్మీర్ ప్రజలు ఇండియాతో రాజ్యాంగ బద్ధమైన ఏకీకరణను వాంఛిస్తున్నారని స్పష్టపడింది."

కాశ్మీర్ ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదని వివరిస్తూ, కాశ్మీర్ సమస్యను అత్యంత జాగరూకతగా పరిశీలించి, ఇండియాలోను, విదేశాలలోను దానిని చక్కగా విశదపరచవలసిందని కాశ్మీర్ కమిటీ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. కె. షాలేనందన ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన యం. హెచ్. హాయత్ ప్రెసిడెంట్ యువరాజా కరణ్‌సింగ్‌కు స్వాగతం చెబుతూ, కాశ్మీర్ విషయంలో ఇండియా ప్రభుత్వ విధానాన్ని కాశ్మీర్ కమిటీ పూర్తిగా సమర్థించగలదని, కాశ్మీర్ ప్రజా సమస్యలను గురించి సరియైన సమాచారాన్ని సేకరించి, ప్రచారం చేయగలదని అన్నారు.

ఫిబ్రవరి 16 వ తేదీన బొంబాయిలో కాశ్మీర్ కమిటీ ఆధ్వర్యాన బహిరంగ సభ జరుగగలదని, దానిలో ఇండియా రక్షణ శాఖా మంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రసంగించగలడని ఈ సమావేశంలో వెల్లడించబడింది.

### అబ్దుల్లా ప్రకటనపై పార్లమెంటు సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—పార్లమెంట్ సభ్యులు 21 మంది నేడు సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూ, డెటెన్షన్ నుంచి విడుదలైనప్పటినుంచి షేక్ అబ్దుల్లా చేస్తున్న ప్రకటనలు, ఆయన ఏ విధంగా ఆలోచిస్తున్నాడో తెలుసుకొనడానికిదర్పణం వలె వున్నవని పేర్కొన్నారు.

వెనుక ఆయన స్థిరపరిచిన సూత్రాలను, చేసిన ప్రకటనలను, అవలంబించిన వైఖరి పూర్తిగా ఖండించుకొంటూ వున్నాడని, వెనుక కాశ్మీర్ ప్రజలకు పూర్తిగా హానికరమని తను చెప్పిన వాటినే, ఇప్పుడు ఆయన కోరుతున్నాడని కూడా వారు పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో అన్వార్ హిర్వానీ, గులాం మోహి—ఉద్—దీన్, ఉస్మాన్ ఆలీఖాన్, ఎ. యం తరిక్, జ్ఞాని గురుముఖ్ సింగ్‌ముసాఫిర్, అబ్దుల్ రహమాన్, అబ్దుల్ లతీఫ్ షేక్ మహమ్మద్, అక్బర్ టి. ఎన్. సింగ్, డి. సి. శర్మ, యం. యల్. ద్వివేది, అజిత్‌సింగ్ సర్హాదీలు వున్నారు.

ఈ ప్రకటనలో వారు ఇంకా ఇలా పేర్కొన్నారు :—

"షేక్ అబ్దుల్లాను డిటెన్షన్ నుంచి విడుదల చేయడానికి కాశ్మీర్ ప్రభుత్వం నిర్ణయించినందుకు మేము సంతోషిస్తున్నాము.

1953 లో షేక్ అబ్దుల్లాపై కాశ్మీర్ ప్రభుత్వంగైకొన్న చర్యను గురించి ఎవరికైనా ఏమైనా అనుమానం వుండి వుంటే ఆయన విడుదల అయినప్పటినుంచి చేస్తున్న ప్రకటనలు కాశ్మీర్ ప్రభుత్వ చర్యను ధ్రువపరుస్తున్నవి. కాశ్మీర్‌లో రిపబ్లిక్ వార్షికోత్సవాలలో పాల్గొన్న లక్షలాది ప్రజలు కాశ్మీర్ జాతీయ మహాసభ, బక్షీ గులాం మహమ్మద్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ప్రజలలో అధిక సంఖ్యాకులు పూర్తిగా సమర్థిస్తున్నారని బుజువుపరిచారు. ఢిల్లీలో ఉన్న షేక్ అబ్దుల్లా స్నేహితులు కొందరు ఆయన వద్ద నుంచి ఫీజ్ పుచ్చుకొనకుండానే ఆయన తరఫున వాదించే ప్లీడర్ల లాగా వ్యవహరిస్తున్నారని, వారు ఢిల్లీ వచ్చి వారి ఇష్టం వచ్చిన వారిని కలుసుకొని, వారిలో కొట్టడానికి ఎలాంటి అభ్యంతరం లేకపోయినా, ఇండియాలో కాశ్మీర్ ఒక భాగం కాదని వాదించే వారితో ఈ దేశంలోని వారు ఒక్కరు కూడా చేరరాదు. వారికి స్పష్టంగా తెలియజేయవలసి వున్నదని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

షేక్ అబ్దుల్లా స్నేహితులమని చెప్పుకుంటూ ఆయన తరఫున ప్రచారం సాగించడానికి యత్నిస్తున్న వారు, కాశ్మీర్ ప్రవేశ సమస్యపై తమ వైఖరి ఏమిటో ముందు స్పష్టంగా ప్రకటించవలసిన అవసరం కలదని కూడా పార్లమెంట్ సభ్యులు ఈ ప్రకటనలో హెచ్చరించారు. అంతేకాక, అబ్దుల్లా ఇటీవల చేస్తున్న ప్రకటనల పైన కూడా తమ అభిప్రాయమేమిటో అబ్దుల్లా స్నేహితులు వివరించాలని వీరు కోరుతూ ఇంకా ఇలా పేర్కొన్నారు:

"షేక్ అబ్దుల్లా స్నేహితులు కూడా అబ్దుల్లా వలెనే కాశ్మీర్‌కు ఇండియా శత్రు రాజ్యమని, ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ తాత్కాలికంగా మాత్రమే ప్రవేశించిందని, భావిస్తున్నారా? ఈ సమస్యలపై అబ్దుల్లా స్నేహితుల మని చెప్పుకొంటున్న వారు తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించనిదే, అలాంటి వారు చెప్పిన దానిని ఈ దేశంలో ఎవ్వరూ సానుభూతితో వినజాలరు."

## "అబ్దుల్లా వాదం ఎవరికీ నచ్చలేదు"

### కాశ్మీర్ ప్రధాని ప్రకటన

శ్రీనగర్, ఫిబ్రవరి 12—షేక్ అబ్దుల్లా ప్రస్తుతం ప్రారంభించిన ప్లెబిసైట్ వివాదం ప్రజల ఆదరాభిమానాలను పొందలేదని, ఇండియాతో విలీనమై ఇండియాతోపాటు అభివృద్ధి గాంచవలెనని కోరుతున్న కాశ్మీర్ ప్రజలను ఈ వివాదంలో ఎవ్వరైనా మభ్యపెట్టడం అసాధ్యమని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు అన్నాడు.

ఇక్కడికి 30 మైళ్ల దూరంలో ఉన్న ఖాన్‌బాల్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ పై విధంగా కాశ్మీర్ ప్రధాని అన్నాడు.

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశం గురించి లోగడ అబ్దుల్లా చేసిన ప్రకటనలన్నింటినీ ఆయన నేడు ఖండించుకొంటున్నాడని, ఇప్పుడు తనకు వీలైనట్టు ఆయన మాట్లాడుతున్నాడని అన్నాడు.

కాశ్మీర్ ప్రజలకు కాశ్మీర్ సమస్య అనేది ఎన్నడూ లేదని, కాశ్మీర్‌ను అభివృద్ధి పరచడమన్నది ఒక్కటే వారి నెదుర్కొన్న సమస్య అని కూడా కాశ్మీర్ ప్రధాని అన్నాడు.

కాశ్మీర్ ప్రజలకు సంబంధించినంత వరకు ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశం స్థిరపడినట్టే అని ఇక్కడగాని, మరెక్కడైనా గాని ప్లెబిసైట్‌ని గురించి మాట్లాడే వారు వాస్తవ పరిస్థితులను గమనించడం లేదని చెప్పవలసి వుంటుందని కూడా అన్నాడు.

పాకిస్తాన్ పాలకులే కాశ్మీర్ సమస్య అనే దానిని సృష్టించి, అది సమసిపోకుండా చూస్తున్నారని, పాకిస్తాన్ ప్రజల దృష్టిని దానిమీదకు మరల్చడానికి నానా రకాల తంటాలు పడుతున్నారని అన్నాడు.

పాకిస్తాన్ నాయకులలోని భూయిష్టమైన చర్యలవలనే పాకిస్తాన్ రాజకీయ పరిస్థితి కూడా చాలా అస్థిమితంగా ఉన్నందున పాకిస్తాన్ ప్రజల దృష్టిని మరల్చడానికి పాకిస్తాన్ నాయకులు ఇలా చేస్తున్నారని కూడా కాశ్మీర్ ప్రధాని అన్నాడు.

# శిఖరాగ్ర సమావేశంపై ఐసెన్‌హోవర్, నెహ్రూల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు

(సైమన్ మాళీ) వాషింగ్టన్, ఫిబ్రవరి—12

ప్రాక్పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర చర్చలపట్ల ప్రధాని పండిట్ నెహ్రూ అనుసరించిన వైఖరిపట్ల ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ తన ఆంతరంగిక సలహా దారులకు తన సంతృప్తిని వెలిబుచ్చినట్లు వైట్ హౌస్ అభిజ్ఞ వర్గాలవారు వెల్లడించారు.

ఇదే సమయంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, పండిట్ నెహ్రూల మధ్య నేటి ప్రపంచ సమస్యలలో పెక్కింటిపై ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచిన మాట నిజమని వీరు ధ్రువపరిచారు.

మాస్కో, వాషింగ్టన్‌ల మధ్య వాదోపవాదాలు సందేశాలు కొనసాగుతున్న సమయంలో శిఖరాగ్ర చర్చల పట్ల ఇండియా అనుసరించదగు వైఖరి ప్రభావం, ఆసియా, పశ్చిమాసియాలలో విశేషంగా ప్రసరించగలదని మొత్తంమీద అనేక మంది తలపోస్తు వుండడంవల్లనే ఈ సందర్భంలో ఇండియా అభిప్రాయం తెలుసుకొనడానికి అమెరికన్ విదేశాంగ శాఖ ఆత్రంగా నిరీక్షిస్తూ వచ్చినదని తెలుస్తున్నది.

ప్రపంచంలోని విశిష్ట ప్రజాస్వామిక రాజ్యాలలో ఒకటి అని పండిట్ నెహ్రూ అమెరికాకు జోహారులర్పించడం, శిఖరాగ్ర సమావేశానికి ముందు అందుకు దోహదమీయగల విధంగా అంతకంటే తక్కువ స్థాయిని చర్చలు జరగడం పట్ల సుముఖత్వం చూపడం వల్ల రెండు ప్రత్యర్థి కూటాల ప్రాబల్యంలో హెచ్చు తగ్గులులేకుండా సమాన పరిస్థితిని నెలకొనేటట్లు చెయ్యడానికి ప్రధాని పండిట్ నెహ్రూ మనఃపూర్వకంగా యత్నిస్తున్నారనే భావించబడుతూ వుంది.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, ప్రధానిపండిట్ నెహ్రూల మధ్య కొన్ని రోజులుగా ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగుతున్న సంగతి యిక్కడతెలుసు. ఈ ఉత్తర ప్రత్యుత్తరాలలో కడపటి వాటిలో శిఖరాగ్ర సమావేశాన్ని గురించి, అట్టి సమావేశం పరిష్కరించదగు వివిధ సమస్యలను గురించికూడా చర్చించబడి వుండవచ్చునని అమెరికన్ రాజకీయ వర్గాల వారు యిప్పుడు విశ్వసిస్తున్నారు.

ప్రధాని పండిట్ నెహ్రూ ముఖ్యంగా మూడు విషయాలను గురించి నొక్కిచెప్పి వుండాలని తెలియవస్తున్నది.

మొదటిది: ప్రచ్ఛన్న యుద్ధం ముగిసి, వేర్వేరు రాజ్యాల మధ్య సామరస్య సాధనకు హృదయపూర్వకమైన ప్రయత్నం జరగాలని ఆశిస్తున్న ప్రపంచంపై శిఖరాగ్ర చర్చల ప్రభావం ఏవిధంగా ప్రసరించగలదో గమనించాలి.

రెండవది: పరిమితంగానైనా ఆయుధవిసర్జన సమస్యపై ఒడంబడిక కుదుర్చుకోవడం ముఖ్యం. ఈ ఒడంబడిక అణ్వస్త్ర పాటవ పరీక్ష విరమణతో ప్రారంభం కావాలి.

మూడవది: సమాధానపూర్వకమైన వైఖరి ప్రాతిపదికగా, ఒకరి హక్కులు మరొకరికి శరతుగా లొంగుబాటువేయు నగత్యంలేకుండా అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలనే హృదయపూర్వకమైన అభిలాషతో ప్రాక్పశ్చిమ రాజ్యాలు సంభాషణలు జరుపుకోవాలి.

## పాశ్చాత్య రాజ్యాల కొత్త వైఖరి

### చర్చలకు అవకాశాలను హెచ్చించిన సూచన

లండన్, ఫిబ్రవరి 12—శిఖరాగ్ర సమావేశానికి ముందుగా విదేశాంగ మంత్రుల చర్చ జరిగి తీరవలసిన అవసరం లేదని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ ప్రకటించడంతో ఆ సమావేశం జరిగే అవకాశాలు హెచ్చినట్లు కనిపిస్తున్నదని యిక్కడి రాజకీయ పరిశీలకులు నేటి రాత్రి అన్నారు.

శిఖరాగ్ర చర్చలకు ముందు జరగవలసిన ఏర్పాట్ల విధానంపై పాశ్చాత్య మిత్రరాజ్యాల మధ్య యిప్పుడు ఏకాభిప్రాయం కుదిరి వున్నందున అది సోవియట్ యూనియన్‌చే ఆమోదింపజేయబడే అవకాశం కలదని యిక్కడ భావించబడుతున్నది.

జెనీవాలో 1955 మేనెలలో శిఖరాగ్ర సమావేశానికి పిమ్మట యిప్పుడు తిరిగి అట్టి సమావేశం జరగడం అవసరమని అనేక మంది భావిస్తున్నందున, యింతవరకు పాశ్చాత్య రాజ్యాలు ముందు విశేషంగా సన్నాహాలు జరగాలనే పట్టు పట్టుతూ వచ్చాయి.

"అయితే. డిసెంబర్‌లో ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల కౌన్సిల్ సమావేశం ఆయుధ విసర్జన సమస్యనుగురించే ముఖ్యంగా విదేశాంగ మంత్రుల సమావేశం కావాలని ప్రకటించడంతో పాశ్చాత్య రాజ్యాలు తమ వైఖరిని కొంత మార్చుకొన్నవని అనుకున్నారు. జనవరి మాసాంతంలో శిఖరాగ్ర చర్చలకు ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరిగితీరాలన్న అమెరికా వైఖరినుంచి బ్రిటన్ తొలగిపోయినట్లు కనిపిస్తున్నది.

### బ్రిటన్ వైఖరి

బ్రిటన్ ప్రధాని శ్రీ మాక్మిలన్ ఈ వారం తాను సోవియట్ ప్రధానికి వ్రాసిన లేఖలో శిఖరాగ్ర సమాలోచనలకు ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరగడం యుక్తమనే తాను తలపోస్తున్నప్పటికీ, రాయబారులస్థాయిలో సన్నాహాలు జరగడానికి కూడా తాను సమ్మతించగల నని తెలియజేశాడు.

ఇప్పుడు శ్రీ డల్లెస్ ప్రకటన అమెరికా, బ్రిటన్‌ల మధ్య శిఖరాగ్ర సమావేశం విషయంలో అనుసరించదగు విధానంపైన, దాని లక్ష్యాలపైన ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సూచిస్తున్నది.

మార్షల్ బుల్గానిన్ పాశ్చాత్య రాజ్యాల నాయకులతో ఉత్తరాలు ప్రారంభించినది మొదలు శిఖరాగ్ర సమావేశపూర్వం విదేశాంగ మంత్రుల సమావేశం జరగడానికి తాము వ్యతిరేకుల మని రష్యనులు స్పష్టంగా చెబుతూనే వున్నారు.

శ్రీ మాక్మిలన్ ఈ వారాంతాన వ్రాసిన లేఖలో జెనీవా సమావేశంలో పాల్గొన్న అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సుల విదేశాంగ మంత్రులే తొలి ఏర్పాట్లు చెయ్యదగునని సూచించాడు.

కనీసంలో దూరప్రాచ్యాన్ని గురించి చర్చించవచ్చును ఎర్ర చైనా చర్చలలో పాల్గొనాలని సోవియట్ యూనియన్ అంటున్నది. అయితే ఫార్మోజానే అమెరికా గుర్తించి వున్నందున అమెరికా ఈ సూచనకు సమ్మతించడం కష్టసాధ్యంకావచ్చు.

## దక్షిణ రైల్వే

### టెండరు నోటీసు

దిగువ పట్టికలో 1 నుంచి 15 ఐటమ్‌ల వరకు, 10—3—58 మ. 12 గం. లోపలను, 16 వ ఐటమ్‌కు 1—3—58 లోపలకు అందేటాగున సీల్డు [illegible], ఈ పత్రంలోని మరియు రేటు టెండర్లు, బెజవాడలోని దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంటు గారిచే కోరబడుతున్నవి.

| వరుస సం. | పని వివరణ | సుమారు ఖరీదు | డిపాజిట్ చేయునటుల ధరావతు సొమ్ము |
|---|---|---|---|
| | | రు. | రు. |
| 1. | చిట్టగుంట—I క్లాస్ సిబ్బంది నివాస గృహములు—51 యూనిట్లు—కడప జంకం కప్పులతో. | 82,030 | 2,461 |
| 2. | నిడదవోలు—నరసాపూర్ బ్రాంచి—373/18—19 మరియు 378/18—19 మైళ్ల మధ్య 5 మైళ్ల లిర్లైటింగ్ సందర్భమున 2" సైజులో 2,16,000 ఘ. అ. ఉ; 1" సైజులో [illegible] ఘ. నిడదవోలు యార్డులో కంకర రాయి సప్లయి | 1,25 300 | 3,759 |
| | కాకినాడ పోర్టు—బెజవాడ డివిజన్—లైట్‌హౌస్ స్పేరింగ్ నిమిత్తం అదనపు సైడింగులు. | 31,985 | 960 |
| 4. | చిట్టగుంట సెక్షన్ — బెజవాడ డివిజన్ — 118/6 మైళ్ళు 155/6 మైళ్ళ మధ్య 22.9 మైళ్ల కంకరరాయి కొరత తీర్చుటకు గాను 8,48,000 ఘ. అ. ఉ. 1½" సైజ్ హార్డు స్టోన్ బాలస్ట్, రైల్వే మార్గం పొడుగునా సప్లయి చేయుట. | 1,99,000 | 5,970 |
| 5. | బెజవాడ — డివిజన్ పేరవల్లలో ఉద్దేశించిన బాలస్ట్ సైడింగ్ నిమిత్తం రైల్వే వెలుపలి భూములలోనుంచి మట్టి సప్లయి 1,51,000 ఘ. అ. ఉ. | 11,000 | 330 |
| 6. | కొల్లకొండ స్టేషన్ యార్డునుంచి 2" రింగ్ హార్డు స్టోన్ బాలస్ట్ ప్రోగుచేసి బ్రెయినులో వేసి పంపుట—3 లక్షల ఘ. అ. ఉ. | 72,000 | 2,160 |
| 7. | సామర్లకోట—కాకినాడ 395/19—20 నుంచి 400/13 మైళ్ల వరకు లిర్లైటింగ్ సందర్భంలో రైల్వే లైన్ పొడుగూనా కంకర (2" గ్రానైట్ స్టోన్) సప్లయి 3,21,000 ఘ. అ. ఉ. | 1,67,089 | 5,012 |
| 8. | మద్రాసు—బెజవాడ, 97/17 నుంచి 117/20 మైళ్లవరకు లిర్లైటింగ్ సందర్భమున రైల్వేలైన్ పొడుగూనా 1½" మరియు 2" సైజు బాలస్ట్ (హార్డు స్టోన్) సప్లయి. 1½" సైజు -2,25,000 ఘ. అ. ఉ 2" సైజు 2,55,000 ఘ. అ. ఉ. | 1,47,552 | 4,426 |
| 9. | బెజవాడ— II క్లాస్ సిబ్బంది నివాస గృహముల నిర్మాణం 20 యూనిట్లు—అర్థనికి టైప్, టైప్ III క్వార్టర్స్, 2 యూనిట్లు(మేడటైప్.) | 1,00,326 | 3,009 |
| 10. | బెజవాడ— I క్లాస్ సిబ్బంది నివాస గృహముల నిర్మాణం. 24 యూనిట్లు (మేడ టైప్) బెజవాడ ఏరియా వద్ద. | 59,417 | 1,782 |
| 11. | బెజవాడ— I క్లాస్ సిబ్బంది నివాస గృహముల నిర్మాణం. 42 యూనిట్లు మేడ టైప్) సత్యనారాయణపురం ఏరియా వద్ద. | 1,04,482 | 3,134 |
| 12. | గుడివాడ్ హాల్టు ప్లాట్ ఫారం మరమ్మతుల నిమిత్తం రైల్వే వెలుపలి భూములనుంచి మట్టి సప్లయి—76,720 ఘ. అ. ఉ. | 7,672 | 230 |
| 13. | 425/0 నుంచి 430/0 మైలు వరకు రైల్వే మార్గం పొడుగునా 2" సైజు హార్డు మెటల్ సప్లయి—250 లక్షల ఘ. అ. ఉ. | 50,000 | 1,500 |
| 14. | 395/0 నుంచి 398/0 మైలు వరకు రైల్వే మార్గం పొడుగునా 1½" సైజు హార్డు మెటల్ స్టోన్ బాలస్ట్ సప్లయి. 1.50 లక్షల ఘ. అ. ఉ. | 36,300 | 1,089 |
| 15. | 401/0 నుంచి 404/16 మైలు వరకు రైలు మార్గం పొడుగునా 1½" సైజు హార్డు మెటల్ స్టోన్ బాలస్ట్ సప్లయి. 1.50 లక్షల ఘ. అ. ఉ. | 36,300 | 1,089 |
| 16. | బెజవాడ డివిజన్-ఆఫీసర్ల బంగళాలకు బెజవాడ —వాటరింగ్ అండ్ ఫ్లష్ బౌట్ ఏర్పాట్లు. | 21,411 | 642 |

(1) 1 నుంచి 15 ఐటమ్‌లకు టెండరు ఫారములు 5—3—58 మ. 3 గం. వరకున్ను, 16 వ ఐటమ్‌కు 24—2—58 తేదీ మ. 3 గం. వరకున్ను అమ్మబడును.

(2) 1 నుంచి 15 ఐటమ్‌ల వరకు మద్రాసు, చీఫ్ కాషియర్‌చే గాని, బెజవాడ, డివిజనల్ పే మాస్టరుచే గాని ధరావతు సొమ్ము 7—3—58 మ. 12 గం. వరకు, 16 వ ఐటమ్‌కు 26—2—58 మ. 12 గం. వరకు తీసుకొనబడును.

(3) ఒక్కొక్క టెండరు ఫారము ఖరీదు రు. 10/— (ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు).

(4) మిగతా వివరములు బెజవాడ, "వర్క్సు బ్రాంచి" డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.




అర్జంటుగా కావలసినపుడు మీ దుస్తులను 24 గంటలలో కుట్టించుకోగలరు

మీరు 24 గంటలలో పొక్కా కుట్టించుకోవాలంటే 'సాన్ఫొరైజ్డ్' లేబిలుగల బట్ట కొనండి. 'సాన్ఫొరైజ్డ్' ట్రేడు మార్కుగల బట్టను కుట్టే ముందు తడపనక్కరలేదు కనుక మామూలుగా అయే 48 గంటల ఆలస్యము తగ్గును. ప్రొద్దున్న 'సాన్ఫొరైజ్డ్' ట్రేడు మార్కుగల బట్ట కొని, ముంగకుండా సరిపోయేలా ఉండే దుస్తులను మర్నాడు ధరించండి!

లేబిలుమీద 'సాన్ఫొరైజ్డ్' గుర్తు ఉన్నదా అని గమనించండి

అలావేస్తే మీ దుస్తుల దాలనట్లుగా ఎప్పటికీ ముంగవు!

తనిఖీలు చేయబడిన 'సాన్ఫొరైజ్డ్' అనే ట్రేడు మార్కునకు అధికారమైన హక్కుదారులు. క్లూయెట్ పీబాడీ అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఏ. లో సంస్థాపితమైనది) వారిచే ప్రమాణించబడినది. ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణాలకు తగినట్లు ఉండే బట్టలమీదనే 'సాన్ఫొరైజ్డ్' ట్రేడు మార్కు వాడుటకు అంగీకారము ఇవ్వడం.

వివరములకు: 'సాన్ఫొరైజ్డ్' సర్వీస్, 9కె, మెరిన్ డ్రైవ్, బొంబాయి 2

ACP. 4369

ఉక్కు శక్తికి చిహ్నం

దేశాభివృద్ధికి ఉక్కు ముఖ్యావసరం. మూల, భారీపరిశ్రమలకు, విత్యజీవితావసర వస్తువుల తయారుచేసే యంత్రాలను ఉత్పత్తిచేసే యంత్రాలకు, ఉక్కు చాలా అవసరం. భిలాయ్, రూర్కేలా, దుర్గాపూరులలో స్థాపింపబడుతున్న ఉక్కు ఉత్పత్తి కర్మాగారాలు దేశావసరాలకు సరిపోయిన ఉక్కు సరఫరా చేస్తాయి.

ఎన్నో మిలియన్ టన్నుల బొగ్గు. ఎన్నో వాట్ల విద్యుచ్ఛక్తి పరిశ్రమలు నడవడానికి కీలకాలు.

మూల శక్తి

ముడి సరుకులను అధికంగా అందించడానికి, తయారైన వస్తువులను బయటకు చేరవేయడానికి రవాణా సౌకర్యాలు విస్తరింపబడుతున్నాయి.

ఉక్కు, బొగ్గు, రైల్వేలు, రేవులు, విద్యుత్తు మొదలైన ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆర్థిక వికాసానికి మూలకందాలు కనుకనే, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక వీటి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూపొందింపబడింది.



ప్రణాళిక పురోగతి

సంపదలకూ. సర్వతోముఖాభివృద్ధికి—

DA-57/296

# మీరు అజీర్ణికి గురియై యున్నారా?

అజీర్ణ జాడ్య దరువు అత్యధిక వాయువు వల్ల కలుగును. ఈ అత్యధిక వాయువు శక్తిని అంతరింప జేయును, కడుపు నొప్పిని ఈ మరియు దోషకరమైన అదనపు అయాసమును కలిగించును. ఈ యుక్తి వలన ఉపశమనం కలుగజేయును.

## విముక్తి సులభం

సురక్షితమును-మాధ్యమైన విరోచకము 'బిస్‌మాగ్' (Bismag) లో ఉపయోగించినా పొందిన యొక్క 'బిస్‌మాగ్' (Bismag) కడుపులోని అధిక వాయువును తొలగించి జీర్ణశక్తిని పెంచును. శమనము వంటి నానా విముక్తినందించు మీ కడుపు అప్పుడు మరల తగిన క్రమము ప్రారంభించును అందువల్ల మరోమారు మీరు సంతృప్తిగా భుజింతురు. 'బిస్‌మాగ్' (Bismag) అజీర్ణమునుండి శీఘ్ర విముక్తికి, దుర్లభము లేక మాత్రలు.

రిజిస్టర్డ్ ఉపయోగకులు
జాన్ మెన్నర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.


## టెండరు

1—3—58 లగాయితు ఒక సంవత్సరం పాటు, రెండేళ్ల వరకు పొడిగించే అవకాశం మీద, ఒక పండ్ల దుకాణం, ఒక పాన్ షాపు నడపడానికి టెండర్లకు తాంబరం, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, నం. 2, జి. టి. ఎస్. కమాండింగ్ ఆఫీసర్ గారిచే దరఖాస్తులు కోరబడుతున్నవి.

2. టెండరు ఫారములకు దరఖాస్తులు ఒక్కొక్కదానికి రు. 5/— వంతున 19—2—58 మ. 12 గం. వరకు తీసుకొన బడును. టెండరు ఫారములు 22—2—58 మ. 12 గం. వరకు జారీ చేయబడును. పూర్తి చేసిన టెండరు ఫారములు 24—2—58 మ. 12 గం. వరకు సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు గారిచే ఆయన ఆఫీసువద్ద తీసుకొన బడును.

## చిట్ టెండరు నోటీసు

కృష్ణా హైవేస్ డివిజన్, చిలకలపూడి

1958—59 గవర్నమెంటు తీస్తీకు ఫోర్మ్ ఫోర్మ్ మెయింటెనెన్సు పనులకు.

(1) సీలువేసిన వర్ణంపేటి టెండర్లు నిర్ణీత ఫారములలో గవర్నమెంటు, డిస్ట్రిక్టు ఫోర్మ్ మెయింటెనెన్సు పనులకు 11—3—58 వరకు కృష్ణా డివిజన్ ఇంజనీరువే తెరవనే మ. 1—30 గం.లకు

విధానికి టెండరు ఫారములు సెట్టు ఒకటికి సెల్సు టాక్సుతో సహా ప్రతి అంచనాకు ఎదురుగా లిస్టులో చేసిన ఖరీదు చెల్లించి ఆఫీసు పనివేయు కాలమున 1—3—58 నుండి 8—3—58 వరకు టెండరు డాక్యుమెంట్సు డివిజనలు ఇంజనీరు వారి ఆఫీసు నుండి దరఖాస్తు మీద పొందవచ్చును.

(3) ప్రథమ ధరావత్తు సొమ్ము, పనులు పూర్తి చేయవలసిన కాలము మొదలగు వివరములు అన్ని పబ్లిక్ ఆఫీసు నోటీసు బోర్డులో ప్రకటించిన పనుల జాబితాలో ఉల్లేఖింపబడినది. డిస్ట్రిక్టు బోర్డు పనులకు ప్రథమ ధరావత్తు సొమ్ము నేషనల్ ప్లానింగ్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ ఇంజనీరుగారిపేర కొని దాఖలు చేయవలెను.

ఏ. నరసింహారెడ్డి,
డివిజనల్ ఇంజనీరు, హైవేసు, కృష్ణా జిల్లా, చిలకలపూడి, 4—2—58.


# తరచుగా మూత్ర విసర్జన

చక్కెరతో కానీ, చక్కెర లేకుండా కానీ తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకవస్తుంటుంది. ఆరంభంలో, శారీరకంగా కానీ, మానసికంగా కానీ శ్రమపడడానికి అయిష్టత, వడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడల వద్ద తిమ్మిరి, సర్వసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనపడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంతోనే తగిన చికిత్స చేయకపోతే, పుత్ర రోగం అమిత దాహం, ఆకలి, నోరు గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్లలో వంకటం, బరువు తగ్గడం, శరీరమంతా పొక్కులు, కీళ్లవాతం, కళ్లపాం, టి. బి., కురుపులు, రాచ పుండు తదితర తీవ్ర వ్యాధులకుగురి కావలసి వస్తుంది. ''వీనస్ చారం'' బిళ్లలు వాడి, వేలాది మంది శమనంపొంది మృత్యువాత పడకుండా తప్పించుకొన్నారు. ''వీనస్ చారం'' బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా, అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారు చేయబడ్డవి. ఈ చికిత్స మొదలుపెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే మూత్రంలో చక్కెర తగ్గిపోతుంది. తరచుగా మూత్ర విసర్జన చేయడం నిలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు నగానికి పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. ''వీనస్ చారం'' ఖర్చు తక్కువ. నిరపాయమైనది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠిన పథ్యాలు కానీ, పువవాసాలు చేయవలసిన అవసరం కానీ వుండవు. రోగులు పుష్టికోసం బలప్రవర్ధకమైన వివిధ పదార్థములను భుజించవచ్చును. కోరినవారికి పూర్తి వివరాలుకల సారస్వతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు రు. 6.75 న. పై. మాత్రమే. ప్యాకింగ్, పోస్టేజిఉచితం. దొరకుచోటు

వీనస్ రీసర్చి లేబరేటరి. (A. H.)

పో. బా. నం. 587, కలకత్తా.


## ఉద్యోగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 8—శ్రీ డి. భవానీ సెంట్రల్ ఫుడ్ లేబొరేటరీ డిప్యూటీ డైరెక్టరుగా నియమింపబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ టి. వి. సత్యనారాయణ హైదరాబాద్ లోని ఆల్విన్ మెటల్ వర్క్సు జనరల్ మేనేజర్‌గా నియమింపబడ్డారు. ఈయన ఆగ్నేయ ప్రాంతాల బాధ్యత వహిస్తారు.

శ్రీ కె. పి. అల్లాడి 38 రోజులపాటు సెలవు పొడిగించబడింది.

టెండరెడ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ ఎం. కేకర్ రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది.

మహబూబ్‌నగర్ సబ్ — డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎస్. కె. శ్రీహరి వర్కింగ్ స్కాలర్షిప్‌లో హిందూస్థాన్ ఉక్కు కంపెనీకి అప్పగింపబడినవి. ఈయన భిలాయి ఉక్కు ఫ్యాక్టరీ స్కీములో కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్‌గా ఒక సంవత్సరం పనిచేస్తారు.

ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్ బ్యూరోలో ఎకనామిక్ రిసెర్చి అసిస్టెంట్ శ్రీ ఎం. మాధవరావు తాత్కాలికంగా అసిస్టెంట్ డైరెక్టర్‌గా ప్రమోట్ చేయబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ వి. రామానందం రిటర్న్ అయ్యారు.

శ్రీ ఇ. సంపత్‌రావు సెలవు అనంతరంనిజామాబాద్‌లో డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు.

అప్పర్ సబార్డినేట్ శ్రీ పి. వి. సూర్యప్రకాశరావు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ సర్వీసులో బదిలీపైనబ్బుగా నియమింపబడ్డారు.

ఈ దిగువ పేర్కొనబడిన పిఎస్సీ కల్పరిస్టులు, సెక్షన్ ఇన్‌స్పెక్టర్లు తాత్కాలికంగా మత్స్యశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లుగా ప్రమోట్ చేయబడ్డారు. శ్రీ ఎం. ఐ. రియాజ్ అహమ్మద్, ఖమ్మం, శ్రీ ఎం. ఎం. షిహాన్, హైదరాబాద్, శ్రీ సయ్యద్‌షా అబ్దుల్ లతీఫ్ నల్లగొండ, శ్రీ బి. ఆర్. వి. చలపతి, ఆదిలాబాద్, శ్రీ సి. నరసింగరావు రాజమండ్రి, శ్రీటి. పి. సారథి, హైదరాబాద్, శ్రీ ఎం. నరసింహారావు, విశాఖపట్నం.

కాకినాడలోని పి. ఆర్. గవర్నమెంట్ కాలేజీలో మాథమాటిక్స్ అసిస్టెంట్ లెక్చరర్ శ్రీ డి. శేషగిరిరావు అదే కాలేజీలో మాథమాటిక్స్ లెక్చరర్‌గా నియమించబడ్డారు.

## అశ్వారావుపాలెంలో స్కూలు భవన ప్రారంభోత్సవం

### మంత్రి శ్రీ ఎ. భగవంతరావుగారిచే

అవనిగడ్డ, ఫిబ్రవరి 8— ''స్థానిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామాల అవసరాలను తీర్చుకోవడానికి ప్రయత్నించడం చాలాసంతోషం. గ్రామస్థుల సహకారంతో ఈ స్కూలు భవనం కట్టుకొనడం సముచితంగా వున్నది.'' అని ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు దివి తాలూకా అశ్వారావుపాలెం గ్రామంలో 7 వేల రూపాయల ఖర్చుతో స్థానిక అభివృద్ధి స్కీము క్రింద నిర్మించిన స్కూలు భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ కె. జి. నరసింహంగారు మంత్రికి స్వాగతం చెప్పారు. పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు సభకు అధ్యక్షత వహించారు. ఆయన బ్లాక్ డెవలప్‌మెంటు కార్యక్రమాలలో ప్రజలు పుత్సాహంగా పాల్గొనవలసిందిగా కోరారు.

మంత్రి శ్రీ భగవంతరావుగారు రెండురోజులపాటు దివి తాలూకాలో పర్యటించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, దివి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సిద్ధినేని వెంకటసుబ్బారావుగారు, డిప్యూటీ కలెక్టర్ శ్రీ లాల్, శ్రీ దివి తాలూకా తహసీల్దార్ శ్రీ వనుకూరు వెంకటేశ్వరరావుగారు, తూర్పు కృష్ణా జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మత్తి హనుమంతరావుగారు వెంట రాగా 6 వ తేదీ పుదయం మాజేరు గ్రామానికి వచ్చారు. మంగళ వాయిద్యాలతో, జయ జయ నాదాలతో మంత్రికి స్వాగత మిచ్చారు.

గుండేరుపై వంతెన నిర్మాణం చేయించవలసిందిగా మంత్రినికోరారు. తరువాత లక్ష్మీపురంలో చల్లపల్లి షుగర్‌ఫ్యాక్టరీ దగ్గర రహదారుల ఇబ్బంది గుర్చి ప్రజల కోర్కెపై పరిశీలించారు.

చల్లపల్లి మండలి కాంగ్రెసు సంఘంవారు ఏర్పాటు చేసిన సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు. చేతి పరిశ్రమల సహకార సంఘానికి మంత్రి శ్రీ భగవంతరావుగారు ప్రారంభోత్సవం చేశారు. పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు మండలి కాంగ్రెస్ సంఘం కృషిని శ్లాఘించారు.

తరువాత కస్తూరుపాలెంలో శ్రీ క్షీరసాటి శ్రీనివాసరావుగారి ఇంటి వద్ద విందులో పాల్గొని, పెదప్రోలు, వలందపాలెము, అశ్వారావుపాలెం, అవనిగడ్డ, నాగాయలంక, గణపేశ్వరము గ్రామాలలో జరిగిన సభలలో పాల్గొని, రాత్రికి సంగేగడ్డ వచ్చారు. అప్పట జరిగిన బహిరంగ సభలలో కమ్యూనిస్టుల చర్యలను మంత్రి శ్రీ భగవంతరావుగారు నిశితంగా విమర్శించారు.

7 వతేదీ ఉదయం కొక్కిలిగడ్డ, కొక్కిలిగడ్డ శివారు కొత్తపాలెము, కొడాలి సభలలో పాల్గొని కూచిపూడి విచ్చేశారు. మండలి కాంగ్రెస్ సంఘమువారు, నాట్యకళాసమితివారు సన్మాన పత్రాలు ఇచ్చారు.

సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు మాట్లాడుతూ కూచిపూడి నాట్యకళను ఆంధ్ర ప్రభుత్వంవారు పోషించాలని కోరారు. మంత్రి శ్రీ భగవంతరావుగారు మాట్లాడుతూ కూచిపూడి నాట్యకళ పోషణకు తగు సహాయము చేయడానికి కృషి చేయగలనన్నారు.

తరువాత పెదముత్తేవి, కోసూరు, కాజ బహిరంగ సభలలో పుపన్యసించారు. ప్రతి గ్రామములోను ప్రజలు అమితోత్సాహముగా మేళ తాళాలతో జయజయ నినాదాలతో మంత్రికి స్వాగతమిచ్చారు. కాజ నుంచి సపరివారంగా మంత్రి బందరు తాలూకా పర్యటనకు వెళ్లారు.

# భారతీయ భాషల అకాడెమీ సంస్థాపన

## హైదరాబాద్‌లో త్వరలోనే జరగగలదని

### శ్రీ మోటూరి సత్యనారాయణగారి అభిభాషణ

మద్రాసు, ఫిబ్రవరి 10—ఏనిమిదవ రిపబ్లిక్ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ మోటూరి సత్యనారాయణ గారికి ఇవ్వబడిన ''పద్మశ్రీ'' బిరుదును పురస్కరించుకొని ఆయనను అభినందించడానికి తెలుగు భాషా సమితి కార్యకర్తలు ఈ నెల 8 వ తేదీ సాయంకాలం మద్రాసు విశ్వవిద్యాలయం ఆవరణలో సభ ఏర్పాటుచేశారు. సభా ప్రారంభంలో అల్పాహార విందు జరిగింది. సభకు డాక్టర్ ఎ. నరసింగరావు (రిజిస్ట్రార్ ఎం. ఐ. టి., గణితశాస్త్రాచార్యులు) గారు అధ్యక్షత వహించారు. మద్రాసు విశ్వ విద్యాలయ వివిధ శాఖల అధ్యక్షులు, ఇంకా పలువురు పండితులు సభకు హాజరయ్యారు. సమితి వ్యవహర్త శ్రీ ఓరుగంటి నరసింహమూర్తిగారు సభ్యులను ఆహ్వానించారు. శ్రీ సత్యనారాయణగారు విజ్ఞాన సర్వస్వ ప్రచురణకు కారకులుకుని, తెలుగు భాషాసమితి, హిందీ ప్రచారసభల వ్యవహారాల్లో అద్వితీయమైన సంపాల నిచ్చి నడిపిస్తున్నారని, ఆయన ఆధ్వర్యంలో నాలుగైదు సంవత్సరాల్లో సమితి తలపెట్టిన విజ్ఞాన సర్వస్వ ప్రచురణ పూర్తి కాగలదని నరసింహమూర్తిగా రన్నారు.

శ్రీ తాపీ ధర్మారావుగారు మాట్లాడుతూ, ''సత్యనారాయణ గారికి 'పద్మశ్రీ' కంటె ఇంకా పెద్ద బిరుదులు రావాలి. హిందీ ప్రచార సభ అంటె సత్యనారాయణరాజాగా రన్నమాట. హిందీ ప్రచార సభ ఒక చిన్న పాకగా ప్రారంభమై ఈ రోజు మహోన్నతమైన అనేక భవనాలుగా వృద్ధి పొందింది. సత్యనారాయణగారు చిరస్థాయి అన పేరు సంపాదించుకున్నారు'' అన్నారు.

శ్రీ నిడదవోలు వెంకటరావుగారు ''సత్యనారాయణ గారికి 'పద్మశ్రీ' బిరుదు విశ్వేశ్వరపూజవంటిది. ముందు రాబోయే గౌరవాలకు నాంది. వారు చాలాకాలంగా అనేక సంస్థలకు కారకులు. వారు వాక్‌శూరులు కారు. కార్యవాది. సత్యనారాయణగారే ఒక సంస్థ'' అని అన్నారు. తర్వాత సంస్కృతంలోను, తెలుగులోను ''పంచరత్నాలు'' చదివారు.

తర్వాత శ్రీమతి ఎం. ఆదిలక్ష్మి గారు మాట్లాడుతూ, సత్యనారాయణగారు తమ గురువులకు గురువులని, భారతసాంస్కృతికసమన్వయం సాధించారని, ఉత్తర దక్షిణ హిందూదేశాల మధ్య సత్యనారాయణగారు సాధించిన ఈ సాంస్కృతిక సమన్వయం ఆచంద్రార్కం ఉండిపోయేదని అన్నారు. సత్యనారాయణగారు చేసిన సేవకు భారత దేశీయులందరూ కృతజ్ఞులై వుండగలరని అన్నారు.

మద్రాసు విశ్వవిద్యాలయ హిందీ శాఖాధ్యక్షులు శ్రీ శంకరరాజులనాయుడు గారు ఇంగ్లీషులో మాట్లాడుతూ, ప్రఖ్యాత హిందీ కవి భారతేందు సుడి వి వ ''అభ్యుదయానికి స్వభాషాభివృద్ధి మూలకందం'', ''హిందీ జాతీయ భాషగా భారతీయుల ఏకం అవుదురుగాక!'' అన్న ఉక్తులకు నరిపడిన వారు భారతదేశంలో ముగ్గురే వున్నారనీ, అందులో ఒకరు శ్రీ సత్యనారాయణగారనీ అన్నారు. ''1942 సంవత్సరంలో నాకు వారితో ప్రథమ పరిచయమైనప్పుడే నాకు దక్షిణ దేశానికి సరియైనది ''ఖడీబోలీ'' (అనగా హిందీలో బహు ప్రచారముగల భాషా విభాగము) అన్నారు. ఆ విషయం నా జీవితానికి కనువిప్పు. తర్వాత నా జీవితానుభవాలు ఆ విషయాన్ని రూఢి పరిచాయి'' అని హాయిడుగా రన్నారు.

కాలేజీ లెక్చరర్ దువ్వూరి రామలింగారెడ్డిగారు మాట్లాడుతూ, ''కూపస్థిలో నీళ్లు త్రాగుదానంటే ఎవరేం చేస్తారు? భారతదేశానికి అంతకు ఏకైక భాష ఒకటి కావాలి. అది ఏదైనా సరే. పెద్దల నిర్ణయాన్ని మేము అనుసరిస్తాం. తెలుగువాళ్లు తెలుగుదేశంలో ఏమీ చేయలేదు. అంతా తమిళదేశంలోనే చేశారు. తెలుగువాళ్లు ఏమి చేశారో చూడాలంటే దక్షిణదేశానికి యాత్ర వెళ్లాలి. త్యాగయ్య స్వహస్తంతో వ్రాసిన పోతన భాగవతాన్ని తిరిగి ముద్రింపు చేయించాలని కోరుతున్నాను. ఎన్నో గొప్ప గొప్ప గ్రంథాలు మూలబడివున్నాయి. వాటిని బయటికి తేవాలని కోరుతున్నాను. కుప్పుస్వామి శాస్త్రిగారికి 'మహామహోపాధ్యాయ' బిరుదు వచ్చినప్పుడు కలిగినంత సంతోషం ఈనాడు నాకు కలుగుతోంది'' అని అన్నారు.

పిదప శ్రీ వల్లూరి రంగారావుగారు శ్రీ సత్యనారాయణ గారి గుణగణాలను ప్రశంసిస్తూ పద్యాలు చదివారు.

శ్రీ మోటూరి సత్యనారాయణగారు మాట్లాడుతూ ''నేను ఏమి సేవ చేశానని ఈ బిరుదు నాకు యిచ్చారో బోధపడలేదు. నాకంటె ఎన్నివేల రెట్లు, లక్షల రెట్లు సేవచేసిన వారుండగా నాకు ఈబిరుదు ఎందుకు యిచ్చారో నాకు అర్థం కావటం లేదు. నాకు ఈ బిరుదు తెలుగుకు గాని, హిందీకి గాని యివ్వలేదు. నేను దేశానికి ఏమైనా చేశానంటే తెలుగుకు చేయలేదు హిందీకి చేయలేదు. జనసామాన్యంలో విద్యా ప్రబోధం కలగాలంటే, ప్రజల స్థితిగతులు బాగుపడాలంటే వారి వారి భాషలకు ప్రోత్సాహం ఉండాలి. అప్పుడుగాని దేశం వృద్ధికి రాదని నా నమ్మకం. ఐతే నేను మాతృభాషని విడిచి హిందీని ఎందుకు తీసుకున్నానంటారు. నా స్పష్టమైన అభిప్రాయం ఏమంటే హిందీ భారత ప్రజానీకానికి సంబంధించింది. పాత భాషలపట్ల విద్రోహము, కొత్త భాషలపట్ల ఉత్సాహము ఈ హిందీ యున్నదని నేను హిందీ భాష ప్రక్కకి వెళ్లాను. ఖడీబోలీ దక్షిణ భారతదేశానికే కాదు యావద్భారతానికి ఉపయుక్తమైన భాష. అది కొన్ని లక్షలమందికి తెలుస్తుంది. ఈ భాష ఒక్కటే ప్రామాణికమైనటువంటి భాషలలో ముఖ్యమైనది. ఈ భాష నేర్చుకున్నవాడు మిగతా అన్నిహిందీవాడవికాలుఅర్థం చేసుకోగలరు. అందుకనే ఖడీబోలీని భారతదేశంలో బీహారు రాజస్థాన్, పంజాబులలో (కొంత భాగంలో) సాహిత్య భాషగా కూడా ఉపయోగిస్తారు. ఏ రోజుకైనా ఈ భాష ప్రజల భాష కాగలదు'' అన్నారు.

మన భావాలను, మన సాంస్కృతిని మన చదువుని మన ప్రభుత్వ వ్యవహారాలను దేశీయం (ఇండియనైజ్) చేయడం అవసరమని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

''ప్రత్యేకంగా నేను హిందీ భాషకు చేసిన సేవను బట్టి ఈ బిరుదు ఇచ్చారని నేను అనుకోను,'' అంటూ రాజ్యాంగ సభలో ఉన్నప్పుడు దేశభాషలన్నింటికీ సమానమైన ప్రాబల్యం ఉండాలని, దేశ భాషల అభివృద్ధి మీదనే ప్రభుత్వ భాష అభివృద్ధి ఆధారపడుతుందని వాదించి ప్రాంతీయ భాషలకు సంబంధించిన 17 వ ప్రకరణ చేర్పడానికి, ప్రాంతీయ భాషల పేర్లను ఎనిమిదవ షెడ్యూలులో సమాదు చేయడానికి తాను ప్రయత్నం చేశాను. ఇప్పుడు చాలా మంది 35 వ క్లాజు తీసివేయాలంటున్నారు. అలా వాదించే వారు నిజంగా హిందీ వస్తుందని కాదు. ఇంగ్లీషు పోతుందని బాధపడుతున్నారు. ప్రాంతీయ భాషలు వస్తే ఇంగ్లీషు పోతుంది. 35 వ ఆర్టికిలులో హిందీ ఎట్లా అభివృద్ధి చేయాలన్న విషయాన్ని గురించి ఉంది. ప్రాంతీయ భాషల సహకారంతో హిందీ అభివృద్ధి చేయాలని ఆ క్లాజు. ఈ రోజు ఆ దాన్ని కూడా తీసివేయాలంటున్నారు. కనుక కావలసిందేదో మనం ఆలోచించాలి. నాకు కావలసింది నా భాష. ఇదే విషయాన్ని 'లాంగ్వేజ్ కమిషన్' రిపోర్టులో కూడా చేర్పడానికి ఎంతో ప్రయత్నం చేయవలసి వచ్చింది. ఆ విధంగా అవకాశం వచ్చినప్పుడల్లా స్పష్టంగా నిర్మొగమాటంగా పోట్లాడి మొట్టమొదటినుంచి ప్రయత్నంచేస్తూ వచ్చాను.

''నేను హిందీకి విరోధిని హిందీ భాషావాదుల్లో కొందరనుకుంటున్నారు. నా వాదాన్ని సరిగా అర్థంచేసుకున్న వాళ్ళు చాలా తక్కువ. నేను అనుకున్న సిద్ధాంతాల ప్రకారం భారతీయ భాష లన్నింటినీ ఏకోన్ముఖం చేసి వాటిలో ఉన్న ప్రాశస్త్యాన్ని వెల్లడిచేయడానికి ''అకాడమీ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజస్'' ఏర్పాటు చేయడానికి భారతప్రభుత్వం నిశ్చయించింది. ఈకార్యాలయం హిందీ ప్రాంతీయ భాష కాని ప్రాంతంలో ఉండడానికి ప్రయత్నం చేశాను. చివరికి హైదరాబాద్‌లో పెట్టడానికి నిశ్చయించారు.''

డాక్టర్ నరసింగరావుగారు సత్యనారాయణగారిని అభినందిస్తూ సభను ముగించారు.

## సంస్కృతాభ్యసనం ఆవశ్యకత

### కొవ్వూరు సభలో విరూపాక్ష పీఠాధిపతి ప్రబోధ

కొవ్వూరు, ఫిబ్రవరి 8— ఆర్ష విద్యాపరిషత్తు ఆధ్వర్యాన శ్రీమదభినవ విరూపాక్ష పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ మద్విద్యానంద భారతీ స్వాములవారి సన్నిధిన యుక్తవేద మూడురోజులపాటు యిచ్చట జరిగిన విద్వత్సభలు పూర్తి అయినవి.

శ్రీ స్వాములవారు ఆధ్యాత్మిక చింతనను గురించి ఉపన్యసిస్తూ, వేదము ది ఈ ఆ సు విధంగా ఈ రోజున ఆదరింప బడవలసినది చెప్పారు.

''సంస్కృతం అన్ని భాషలకు తల్లి వంటిది. అందుచే సంస్కృత పఠనం చాలా ముఖ్యం. సంస్కృతం క్షుణ్ణంగా చదివినవారు ప్రపంచ భాషలు చాలా సులువుగా నేర్చుకొనవచ్చు'' అన్నారు.

పరస్పర ద్వేష, భాష, కుల, బ్రాహ్మణ, అబ్రాహ్మణ మొదలగు దురభిప్రాయాలను పోగొట్టుకొని వేదోద్ధారణ చేసి,దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనుటయే గాక, దేశాభివృద్ధికి కూడా తద్వారా పాటుపడవలెనని అన్నారు.

సృష్టి స్థితిలయములను గురించి, ధర్మ శాస్త్రములను గురించి కూడా శ్రీ స్వాములవారు సోదాహరణంగా చెప్పారు. (మ. వి.)

## మదనపల్లిలో మంత్రి

### శ్రీ ఎం. నరసింగరావుగారు

మదనపల్లి, ఫిబ్రవరి 8—ఆంధ్రప్రదేశ్ రహదార్లశాఖా మంత్రి శ్రీ ఎం. నరసింగరావుగారు నేటి సాయంకాలం ఇక్కడికి వచ్చారు. ఆయనకు శ్రీ విశ్వనాథరెడ్డి (ఎం. పి.), శ్రీ వెంకటసుబ్బారెడ్డి (ఎం. ఎల్. ఏ.), శ్రీ గోపాలకృష్ణయ్య గుప్త (ఎం. ఎల్. ఏ.), మదనపల్లి మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. దాసు, కార్యదర్శి శ్రీ మురాద్‌షా, సబ్—కలెక్టర్ శ్రీ బాలసుబ్రహ్మణ్యం, నేషనలిస్టు ముస్లిం శ్రీ అజాంతుల్లా, భారత్ సేవక్ సమాజ్‌కు చెందిన ప్రభాకర్‌జీ, శ్రీ దొంతి కృష్ణయ్య ప్రభృతులు మంత్రికి పూలమాలలు వేసి స్వాగతం చెపారు.

శ్రీ పి. శివరామరెడ్డిగారు మంత్రికి ఒక మెమొరాండం సమర్పిస్తూ, మైసూరు రాష్ట్రంతో కందుకూరును కలుపుతూ నాలుగున్నర మైళ్ల పొడవునగల రోడ్డును తారు వేయించాలని, జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు రివిజన్ మంజూరు చేయాలని, పెద్ద తిప్పసముద్రంలో తాలూకా ఆస్పత్రిని స్థాపించాలని కోరారు.

ఈ విజ్ఞప్తి సానుభూతితో పరిశీలింపబడగలదని మంత్రి బదులు చెప్పారు.

## బందరు రేవు అభివృద్ధికి కృషి

### శ్రీ సత్యనారాయణ రాజా, శ్రీ ఎ. భగవంతరావు గార్లకు అభ్యర్థన

బందరు, ఫిబ్రవరి 10—ఇటీవల తమ్ముడు జారికి వచ్చిన అఖిలభారత కాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజాగారికి, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల, దేవాదాయ శాఖా మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారికి బందరు పురపాలకసంఘంవారు పౌరసన్మానంచేశారు. వైస్ చెయిర్మన్ శ్రీ నిమ్మగడ్డ గురుమూర్తిగారు నా రుభయులకును స్వాగతమిచ్చి సన్మానపత్రాలు సమర్పించారు.

శ్రీ అల్లూరి కిచ్చిన సన్మానపత్రంలో, శ్రీ ద్వారక సుబ్బారావు, శ్రీ కళా వెంకటరావు అధిష్ఠించిన అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవిలో ఆంధ్రులు పేరు ప్రతిష్ఠలు తీసుకురావలసిందిగాను, తమ కంకుబడిన వినియోగించి బందరు రేవు అభివృద్ధికి సహాయపడ విజ్ఞప్తించవలసిందిగాను కోరారు.

శ్రీ భగవంతరావుగారిని స్థానిక గృహ వసతులకు దోహదమియవలసిందిగాను, మైనర్ పోర్టుగా బందరు రేవు అభివృద్ధిపరిచవలసిందిగాను కోరారు.

శ్రీ భగవంతరావుగారు తమ సమాధానంలో కేంద్ర ప్రభుత్వం, ఆడుగున స్థానిక వ్యవహారాల శాఖ బరియుంగా నడిచేస్తే రాష్ట్ర ప్రభుత్వాలకు మిగిలే పను అంతంత మాత్రమేనన్నారు. ఆయా పరిశ్రమలకు కావలసిన ప్రభుత్వ తోడ్పాటు విషయమై సానుభూతితో ఆలోచించగల నన్నారు.

శ్రీ సత్యనారాయణ రాజాగారు మాట్లాడుతూ, శ్రీయోరాజ్య స్థాపనకై దేశంలో జరుగుతున్న పథకాలకు ప్రజల పూర్తి తోడ్పాటు అవసరమునివక్కాణించారు.నేటిరాష్ట్రప్రభుత్వం అధికారాలలో పడిపోగలదనుకునేవారి వగటికలలు అబద్ధముల్లై రోజు రోజుకూ సంజీవరెడ్డిగారి ప్రభుత్వం బలపడగలదంటూ, 1962 ఎన్నికల నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత బలియంగా ఏర్పడగల దన్నారు.

అంతకు పూర్వం కృష్ణాజిల్లా వాణిజ్య మండలి పట్టాభి రోడ్డులోని తమ కార్యాలయములో శ్రీ అల్లూరి, శ్రీ అనగానిగార్లకు సన్మాన పత్రాలు సమర్పించారు. శ్రీ ఎ. ఎస్. రావుగారు వారికి స్వాగతమిచ్చి పత్రాలు చదివారు. శ్రీ సత్యనారాయణరాజాగారు తమ కిచ్చిన సన్మానమునకు కృతజ్ఞత తెల్పుతూ ఆంధ్రులకు స్వాగత మిచ్చేటప్పుడు అంధ్రభాషకే వాడితే బాగుంటుందని సలహా నిచ్చారు. శ్రీ భగవంతరావుగారు రేవు అభివృద్ధితో, పరిశ్రమల ప్రోత్సాహంలో ప్రభుత్వ పరంగా వీలైన సాయం చేస్తామన్నారు.

కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. ఎన్. గుప్తగారు వందనాలర్పించారు.

తూర్పు కృష్ణలో నాలుగు రోజుల సంచార కార్యక్రమానికిగాను ఈ పుదయం బందరు వచ్చిన ఆంధ్ర పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు బందరు రేవును, బల్యాల గూడెం కో—ఆపరేటివ్ సంఘంలోని కలంకారి పరిశ్రమను, ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీని, నేషనల్ కెమికల్స్‌ను దర్శించారు. చివర పేర్కొనిన సంస్థ చరమదశలో నున్నది. దాని పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వ సాయం కోరారు.

మంత్రి వెంట శ్రీ కొడాలి వెంకటకృష్ణారావు (ఎం. పి.), శ్రీ ఎ. ఎస్. రావు (కృష్ణాజిల్లా వాణిజ్యసంఘ అధ్యక్షులు) వున్నారు.

### సత్యనారాయణరాజుగారి చిత్రపటావిష్కరణం

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యాలయమైన పట్టాభి భవనంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజాగారి చిత్రపటాన్ని శ్రీ అనగాని భగవంతరావుగారు ఆవిష్కరించారు.

చిరుతప్రాయం నుంచి శ్రీ రాజాగారు వివిధ రంగాలలో కాంగ్రెస్ ద్వారా ఏ విధంగా ప్రజాసేవ చేస్తున్నదీ, అది గుర్తింపబడి నేడు వారేవిధంగా అఖిలభారత కాంగ్రెస్‌కు ప్రధాన కార్యదర్శిగా నియమింపబడినదీ వివరించారు.

అదే సమయమున మచిలీపట్నం శాసన సభ్యుడు, తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడునైన శ్రీ పిన్నెంటి పమిడేశ్వరరావుగారి చిత్రపటాన్ని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఆవిష్కరిస్తూ వారిగుణగణాలను ప్రస్తుతించారు.

శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు వందనాలర్పించారు.

## శ్రీ అల్లూరికి సన్మానం

### విస్సాకోడేరులో

భీమవరం, ఫిబ్రవరి 7—అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజాగారికి విస్సాకోడేరులో సుప్రాత్ పరిషత్‌వారు సన్మానం చేశారు.

శోభాయుతమైన సభావేదికపై ఆంధ్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డిని, శ్రీ అల్లూరి దంపతులను ఆసీనులు చేశారు. సంగీతంతో, సాహిత్యంతో, బాలబాలికలనృత్యంతో స్వాగత సత్కారం చేశారు. వేదాశీర్వచనం జరిగిన తదుపరి సన్మాన పత్రాన్ని శ్రీ చెరుకువాడ వెంకటసుబ్బారావుగారు సమర్పించారు.

సభకు శ్రీ గాదిరాజు జగన్నాధరాజు (ఎం. ఎల్. ఏ.), శ్రీ దంతులూరి రామరాజు, శ్రీ గోకరాజు రంగరాజు, శ్రీ వేగేశ్న కనకరాజు, శ్రీ వేగేశ్న నర్సరాజు, శ్రీకమమూర్తి కృష్ణంరాజు, శ్రీ మూర్తి రాజు (ఎం.ఎల్.ఏ.), శ్రీ నాదు వెంకటరామయ్య (ఎం. ఎల్. ఏ.), శ్రీ ముదుండి సత్యనారాయణ రాజు, శ్రీ పెన్మెత్స లక్ష్మీపతిరాజు, శ్రీ కురికేటి నాగభూషణం, శ్రీ దాట సత్యనారాయణరాజు, శ్రీ దండు వెంకట్రాజు, శ్రీ ఎస్. వి. యన్. రాజు, మంతు పి, వెంకటకృష్ణంరాజు, శ్రీయుతులు ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, అనసూయమ్మగార్లు మొదలగు తాలూకా ప్రముఖులు చాల మంది సభ నలంకరించారు.

సముచిత రీతిని శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజాగారు తమ కృతజ్ఞత తెలియజేశారు. వరేటి సంపూర్ణ సొది చెప్పింది. శ్రీ బిక్కు తాతయ్యగారి కృతజ్ఞతతో సభ ముగిసింది.

# రేడియో

(ఫిబ్రవరి 15, శనివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం, 6–30 శుభోదయం; 6–35 ప్రభాతభేరి; 6–40 భక్తిరంజని: వెంకటేశ్వర సుప్రభాతమ్; 7–0 (తె.వా); 7–15 కొమ్మరిల్లు—నిర్వాహి: వై. కామేశ్వరరావు; 8–0 (ఆం. హిం. వా); 8–30 భగవద్గీతాపఠనం; 8–30 'మనము, మనప్రజ, గోష్ఠి' (హైదరాబాద్‌నుండి రిలే); మధ్యాహ్నం: 12–30 (న్యూ. రి); 1–0 వనితావాణి — విశేష కార్యక్రమం; పిల్లలపాట; 'ప్రియమణి' హిందీ ప్రోగ్రాం సంగతులమారికేదే; నాటకాలు: శకారిక — వచన: కమఠర్ని, చరంకృష్ణ; మధ్యాటలు: మూలకము—రచన: 'ఆట'; మంగళం; 1–30 మ్యూజిక్ సంగీత్; 1–40 (హిం. తె. వా); 2–0 జిల్లా వేదిక; సాయంత్రం: 5–30 'తెనుగుతనము'—అధ్యాత్మిక ప్రత్యేక నమస్కారము—ప్రసంగం; 6–0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం — మూర్తి గ్రామమునుండి రేడియోవారి విశేషకార్యక్రమం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం — చేనేత పరిశ్రమ-ఆర్థికశాఖాలు పరిచయ ప్రసంగం; 7–30 (న్యూ. రి); 8–30 రేడియో న్యూస్ రీల్; 8–40 వార్తాప్రదర్శిని—విజయవాడలో జరుగుతున్న అఖిలభారత చేనేత పత్రిక సందప వార్షికోత్సవ విశేషకార్యక్రమం; 8–50 (రి); 9–0 (ఆం. వా); 9–15 'ఆనందభైరవి' రూపకం; 9–30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11–0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ: 6–50 స్వాగతం; 7–10 విరామ సంగీతం; 7–30 ఎస్. శ్రీనివాసరావు: గాత్రం, ఆర్. కె. వెంకటరామశాస్త్రి: వయొలిన్, నాగర్‌కోయిల్ గణేశన్: మృదంగం; మధ్యాహ్నం: 1–0 (రి); 1–40 (హిం. వా): 1–50 (రి); 2–10 (న్యూ. రి); సాయంత్రం: 5–30 (న్యూ. రి); 6–15 ఎస్. డి. రామనాథ అయ్యర్: గాత్రం, వి. గోవిందస్వామి నాయకర్: వయొలిన్, రామనాథపురం రఘువన్: మృదంగం; 7–30 విద్వాన్ సుబ్రహ్మణ్యపిళ్లై: గాత్రం, టి. ఆర్. పాప: వయొలిన్, పి. ఇ. శ్యామసుందర్: మృదంగం, మన్నార్‌గుడి వైద్యలింగంపిళ్లై: కొన్నక్కోల్; 9–0 (రి); 10–30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ: 7–0 (తె. వా); 7–15 (రి); 8–0 (ఆం. వా); 9–15 'మనము, మనప్రజ' గోష్ఠి (హైదరాబాద్‌నుండి రిలే); మధ్యాహ్నం: 1–0 పిల్లల కార్యక్రమం (ఆం); 1–30 (ఆం. వా); 1–40 (రి); 1–50 (తె. వా); 2–0 వీణ: వినయ విద్వాంసుడు; సాయంత్రం: 5–30 (రి); 5–50 స్థానిక ప్రకటనలు; వాతావరణం; వాణిజ్యవార్తలు; 6–0 (ఆం. వా); 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం; 8–30 రేడియో న్యూస్ రీల్; 8–40 విరామ సంగీతం; 9–0 (ఆం. వా); 9–15 ప్రసంగం (ఆం); 8–30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11–0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ: 6–50 (రి); 7–0 (తె. వా); 7–15 వీణావంచకం: కర్ణాటక సంగీతం; 8–0 (ఆం. హిం. వా); 8–30 లలితసంగీతం; 9–0 'వేదపఠనము'; 9–15 మనము—మనప్రజ గోష్ఠి—అధ్యక్షులు: అయ్యదేవర కాళేశ్వరరావు, ప్రారంభకులు, భీమ్‌సేన్ సచార్, గవర్నర్, ఆంధ్రప్రదేశ్; మధ్యాహ్నం:

(మిగతా 4 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

12–30 (రి); 1–0 వనితావాణి (విజయవాడ నుండి రిలే): 1–30 (రి); 1–50 (తె. వా); సాయంత్రం: 4–0 'బాలానందం' నారాయణ్ గూడా పాఠశాల— బాలికల రేడియో వార విశేష కార్యక్రమం; 5–50 'తెనుగుతనము' ప్రసంగం (విజయవాడనుండి రిలే); 6–0 స్థానిక ప్రకటనలు; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామసీమ – విజయవాడ వలె; 7–0 (తె. వా); 7–15 గ్రామసీమ–విజయవాడ వలె; 7–30 ప్రకటింపబడును; 7–45 ఋగ్వేదకీ ఉపమాయే: భారతత్ కీ సమాజ్ వ్యవస్థా ప్రసంగం (హిం): రామమూర్తి ఆంగ్ల మూలము: తెన్నేటి విశ్వనాథం; 8–0 ప్రసంగం (ఆం); 8–15 ప్రకటించబడును; 8–30 రేడియో న్యూస్ రీల్; 8–40 వీణాపంచకం; 9–0 (ఆం. ఉ. వా). 9–30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11–0 ప్రసార సమాప్తి.




# మాజ్డ దీపములు

ఎక్కువ కాలము ప్రకాశవంతమైన వెలుగును

నియమితులైన డీలర్లు:
మాడ్‌ఖండ్ ఎలెక్ట్రికల్ స్టోర్స్,
సిమెంట్ రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ-2.
ప్రభాత్ ఎలెక్ట్రికల్ స్టోర్స్,
మెయిన్ రోడ్డు, తెనాలి.
ఓ. కె. ఎలెక్ట్రికల్స్,
మెయిన్ రోడ్డు, కాకినాడ.

## భూత-భవిష్యత్తు-వర్తమానం



లో మీ జీవిత రహస్యములు గురించి తెలుసుకొన గోరితే మీ పేరు, పుట్టిన తేదీ వయస్సు, కార్డు వ్రాసి పంపండి. మీ విద్య, ఉద్యోగం, వ్యాపారం, లాభనష్టములు, స్త్రీ సుఖసౌఖ్యములు, బంధుమిత్రులు, మంచి చెడ్డలు, గ్రహయోగ ఫలితములు, కోర్టు వ్యవహారము, యాత్రలు వగైరాలు గురించి పుట్టిన లగాయితు మీ ఆయుష్షు వరకు శాస్త్రయుక్తంగా గ్రహయుతి ఎక్కరుస్తే మెయిలులో వ్రాసి పంపగలము. ఫీజు రు. 5/—, కృష్ణంగా క్రిందింగ పూర్తి వ్రాసి పంపుటకు రు. 15/— (వి. పి. ఫీజు వేరు.)

NOOR AHMAD SHERIFF
MODERN LODGE—GUNTUR.1


## టెండరు నోటీసు-నాగార్జునసాగర్

దిగువ పనులకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎడమగట్టు వారిచే 17–2–58 సా. 4 గం. వరకు ఆంధ్ర ప్రదేశ్, నల్లగొండజిల్లా విజయపురి నార్త్, పి. ఓ. ఎడమగట్టుమీద డాం వద్దనున్న వున్న ఆయన ఆ. ఆ రోజుననే సా. 4–30 గంటలకు తెరవబడును.

2. టెండరు ఫారములు, ఇతర డాక్యుమెంట్లు ఆయనయొద్ద 10–2–58 ఒ 16–2–58 వరకు సెట్టు 1 కి రు. 2–04 న. పై.లకు పొందవచ్చును.

| వరుస నం. | పని పేరు | ధరావతు సొమ్ము | పని ముగింపు కాలము |
|---|---|---|---|
| 1. | విజయపురి నార్త్, హిల్‌కాలనీ వద్ద, మూర్తి వాహరాలి అందలు 1½'' నుంచి 2'' నుండం గంది (వలుపు రకము) ఖరీదు. చేర్పడం వద్దు చాల కలుపుకొని పూర్తిగా వన్నయి చేయుట. | రు. 460/— | ఆర్డరు యిచ్చిన మొదలు 8 నెలలో. |

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎడమగట్టు కాంప్ డివిజన్, నాగార్జునసాగర్ డాం


పండిత డి. గోపాలాచార్యులవారి

# జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

Diamond 1898 1958 Jubilee

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-17.


## రేవుల వేలం పాట ప్రకటన

రాజమండ్రి హైవేసు ఏజెన్సీ డివిజనులో వున్న (1) రాజమండ్రి బొబ్బర్లంక వగైరా స్టీములాంచి సర్వీసు (2) దేవీపట్నం సర్వీసు (3) కూనవరం శబరి లాంచి సర్వీసు (4) తాళిపేరు లాంచి సర్వీసులను 1—4—58 నుంచి 31—3—59 తో అంతమయే సంవత్సరమునకు రేవు పాటల తాలూకు షరతుల ననుసరించి వాటికి ఎదురుగా గుర్తింపబడిన ఆయా తేదీలతో 11 గంటల లగాయితు వేలము వేయబడును. సదరు రేవు తాలూకు పూర్తి షరతులు ఆఫీసు పనివేయు కాలంలో రాజమండ్రి డివిజనల్ ఇంజనీరువారి నందు (2) భద్రాచలం అసిస్టెంట్ ఇంజనీరు వారి ఆఫీసునందు చూచుకొనవచ్చును. పాట కాలమునందు కట్టవలసిన ధరావత్తు సొ ఎంత సొమ్ముకు మోతుబరి సర్టిఫికెట్టు దాఖలు చేయవలసిన తేదీయున్ను, ప్రభుత్వమువారి ప్రారంభ పాట మొత్తమున్ను ఈ దిగువ రేవులకు ఎదురుగా గుర్తింపబడి యున్నది.

| వరుస నం. | రేవు పేరు | మోతుబరి సర్టిఫికెట్టు విలువ. | వేలం తేది | ధరావత్తు | ప్రభుత్వము వారి పాట | వేలంవేయు ప్రదేశము, వివరములు వేలము వేయు ప్రదేశం |
|---|---|---|---|---|---|---|
| | | రు. | | రు. | రు. | |
| 1. | రాజమండ్రి, బొబ్బర్లంక వగైరా స్టీములాంచి సర్వీసు | 1,00,000/- | 25-2-58 | 6,500/- | 65,000/- | గోదావరి స్టేషన్ ప్రక్కనున్న డి ఇంజనీరు (హైవేసు) వారి ఆఫీసులో |
| 2. | దేవీపట్నం లాంచి సర్వీసు | 10,000/- | 28-2-58 | 125/- | 1,250/- | దేవీపట్నం పి.డబ్ల్యు.డి. విశ్రాంతి భ భద్రాచలం హైవేసు అసిస్టెంట్ ఇ వారు. |
| 3. | కూనవరం శబరిలాంచి సర్వీసు | 15,000/- | 22-2-58 | 320/- | 3,200/- | కూనవరం అటవీశాఖ విశ్రాంతి భ భద్రాచలం అసిస్టెంట్ ఇంజనీరు వా |
| 4. | తాళిపేరు లాంచి సర్వీసు | 500/- | 20-2-58 | 20/- | 200/- | దండుపేట విశ్రాంతి భవనము. భ హైవేసు అసిస్టెంట్ ఇంజనీరువారు. |

డి. నారాయణ రాజు,
డివిజనల్ ఇంజనీరు (హైవేసు), రాజమండ్రి.

## సంగ్రహ ప్రకటనలు

### అమ్మకము

జనరల్ మోటార్స్ (ఫ్రిజిడేర్) డివరెట్ కూలర్, 1/3 ... టూనాట్, పొందికగలది మంచి స్థితిలో వున్నది అమ్మబడును. ధర రు. 3.000/- దాదాపు. వివరములకు: బాక్సు నం. 311, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

### BUSINESS OFFERS.

మీకు కావలసిన ఎలక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, స్విచ్చీలు, వైర్లు, కేబిల్సు, డబ్ల్యు. జే. బుష్ ఎసెన్సులు, సింథెటిక్ ఆయిల్, యు. కే. అండ్ యు. ఎస్. ఏ. తయారీ టేప్ రికార్డర్లు మావద్ద దొరకును. వివరములకు:
H. Nemichand Electric Stores, P. B. 734. Bangalore.

### కావలెను

ఎస్. ఎస్. ఎల్. సి. & ఇంటర్ విద్యార్థులు—స్త్రీ పురుషులు — టెలిగ్రాఫ్, టెలిఫోన్ ఆపరేటింగ్, వైర్లెస్ టెలిగ్రాఫ్, రేడియో సర్వీసింగ్ కోర్సులలో శిక్షణయివ్వబడి, గవర్నమెంటుచే రికగ్నైజు కాబడిన సర్టిఫికెట్లు, డిప్లమోలు ప్రసాదింపబడుదురు. తంతి తపాలాశాఖలోను, రైల్వే డిపార్టుమెంటులలోను సులభంగా ఉద్యోగములు సంపాదింపవచ్చును. పూర్తి వివరములకు 30 న. పై. స్టాంపులు పంపుతూ ప్రిన్సిపాల్, ఎస్. ఎం. టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ (గవర్నమెంటుచే రికగ్నైజు కాబడినది) 86, వెస్ట్ పెరుమాళ్ మేస్త్రీ వీధి, మధురై గాని, బ్రాంచి: 15/17, వి. హెచ్. రోడ్డు, కోయంబత్తూరుకు గాని వ్రాయండి.

### మెషినరి

ఎలెక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, కన్‌డెన్సర్లు, పెట్రోల్ ఇంజన్లు మావద్ద దొరకును.
వివరములకు: కుందాలియా బ్రదర్స్, 298, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

### నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్శిటీ వాల్తేరు

ఇందు మూలమున తెలియపరచున దేమనగా, శ్రీబేరియన్ షిప్‌లో సర్టిఫికేట్ పరీక్ష సందర్భమున 2—6—58 లగాయతు ప్రారంభించి 1958 జూన్‌లో ఒక సప్లిమెంటల్ పరీక్ష జరుపబడును. పై పరీక్షకు దరఖాస్తు ఫారములు వాల్తేరు, యూనివర్శిటీ కాలేజీల ప్రిన్సిపాలు నుండి పొందవచ్చును. పరీక్షా రుసుము చలానుతో దరఖాస్తులు 20—2—58 వరకు [illegible]కొనబడును. (అనుమతిని)

కే. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు, యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు, 7—2—58.

### నోటీసు

స్మాల్‌కాజ్ సూట్ నెం. 86/1 ఆఫ్ 1957
వాది: శృతి నారాయణయ్య
ప్రతివాది: షేనం పెద్ద సంజీవయ్య

షేనం నరసయ్య కుమారుడు పెద్దసంజీవయ్యకు, హిందూ, సుమారు 55 సం. వయస్సు, నివాసం కోతలపల్లి గ్రామం, నాగిరెడ్డి పల్లి పోస్టు, కనిగిరి తాలూకా, నెల్లూరు జిల్లా.

ఎ. జి. రు. 997/—లకు పైన తెలిపిన వాది నీమీద-దావా తెచ్చినందువల్లనున్ను, పై ఆర్డను నీ పేర పంపిన సమనులు నీవు కనపడనందున సర్వు కాక తిప్పివేయబడినందువల్లనున్ను, నీవు ఈ కోర్టులో 20—2—58 ఉ. 11 గం. లకు స్వయంగా గానీ, నీ అధికారము పొందిన లాయరు ద్వారాగానీ హాజరు కావలసి యున్నది. లేనియెడల దావా నీ పరోక్షమున విచారింపబడి తీర్మానింపబడును. తరువాత నీ ఆక్షేపణలు చెల్లవు.

నా చేతిలో కోర్టు ముద్రతో ఈ 5-2-58 తేదీన జారీ చేయుబడింది. (అనుమతిని)

డిన్‌కర్ రావు, సూపరింటెండెంట్, డిస్ట్రిక్టు అండ్ సెషన్సుకోర్టు, సికింద్రాబాద్.

### ప్రకటన

ఆధునిక పద్ధతు లో యంత్రపు నావలతో సముద్రపు వేట సాగించే నిమిత్తం 1-4-58 నుండి శిక్షణ పొందుటకు మత్స్య పరిశ్రమ వృత్తిగా గల అభ్యర్థులు కావలెను.

విద్య:—తెలుగు వ్రాయుటకును, చదువుటకును నేర్చియుంటే మంచిది. సముద్రములో చేపలు వేటాడు నిపుణులకు విద్య అవసరము లేదు.

అనుభవము: సముద్రపు చేపలు వేటాడుట యందు కనీసము ఐదు సంవత్సరములు అనుభవము కలిగి యుండవలెను. (ఈ విషయమును ధ్రువపరచుటకై వారి గ్రామాధికారి నుండి ఒక ధ్రువ పత్రము పొందవలెను.

వయస్సు: 18 సం. నుండి 35 సం. వరకు గల అభ్యర్థులనే తీసుకొనబడును. (ఈ విషయమును ధ్రువపరచుటకై వారి గ్రామాధికారి నుండి ఒక ధ్రువ పత్రమును పొందవలెను.)

ఆరోగ్యము: మంచి ఆరోగ్యవంతులై ఉండవలెను.

శిక్షణా కేంద్రము—కాకినాడ.

ఈ శిక్షణ కాలములో ఒక్కొక్క అభ్యర్థికి నెలకు 1 కి రు. 50—వేతనము ఇవ్వబడును.

ఈ శిక్షణానంతరము సముద్రపు చేపల వేటనే వృత్తిగా అవలంబించవలెను. అవసరమయినప్పుడు ప్రభుత్వము వారి యంత్ర నావలపై ఉద్యోగము చేయుదుమని ప్రతి అభ్యర్థి లిఖిత పూర్వకముగా పత్రము వ్రాసి ఇవ్వవలెను.

ఈ దిగువ చిరునామాకు అభ్యర్థులు తమ దరఖాస్తులను 28—2—1958 లోగా పంపుకొనవలెను.

"అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్" జగన్నాథపురం, కాకినాడ.

## భీమవరం తనఖా బ్యాంకి 25 ఏళ్ల కృషి

### రజతోత్సవ సభలో మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ ప్రశంస

భీమవరం, ఫిబ్రవరి 3—"భీమవరం తనఖా బ్యాంకి చేస్తున్న సేవను గురించి వివరించి చెప్పడం అనవసరం. దీని పాలకవర్గం రాజకీయాల జోలికి పోకుండా చేస్తున్న అద్భుతమైన కృషిని నేను అభినందిస్తున్నాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో మీరు చేయవలసిన కృషి చాలా వున్నది. ఆంధ్ర కోస్తా జిల్లాలు చాలా అభివృద్ధి గాంచినవి. వెనుకబడివున్న జిల్లాల అభివృద్ధి విషయమై ఇక ఆలోచించాలి." అని సహకార శాఖా మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ భీమవరం సహకార భూమి తనఖా బ్యాంకి రజతోత్సవాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

ఇంతకుముందుగా బ్యాంకి ప్రెసిడెంట్ శ్రీ పెన్మత్స సత్యనారాయణరాజుగారు తన స్వాగతోపన్యాసంలో బ్యాంకి చరిత్ర సమీక్షిస్తూ ఇలా తెలియజేశారు.

"ఈ బ్యాంకి శ్రీ మోచెర్ల రామచంద్రరావు పంతులుగారి అవిరళకృషి ఫలితంగా 1929 వ సంవత్సరంలో స్థాపించబడింది. దీని ప్రథమ కార్యదర్శి శ్రీ శ్రీపాద భగవన్నారాయణ పంతులుగారు గట్టి పునాది వేసి అతి త్వరలో పురోభివృద్ధిని జరగడానికి తోడ్పడ్డారు. ప్రథమంలో 298 మంది సభ్యులతోను, 3,640 వేల రూపాయల షేరు ధనంతో ప్రారంభించబడి, ఇప్పుడు 1,623 మంది సభ్యులు, 1,47,866 రూపాయల షేరు ధనం కలిగి వున్నది. 53,186 రూపాయలు క్షామ నిధి వున్నది. ఈ రజతోత్సవ సందర్భంలో సిబ్బందికి ఒక నెల స్పెషల్ బోనస్ ఇచ్చేట్లు సిఫార్సు చేశారు."

ఆంధ్రా కో—ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్టిగేజి బ్యాంకి ప్రెసిడెంట్ శ్రీ భోగరాజు వెంకటరత్నంగారు తన అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు.

"రెండవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమల అభివృద్ధికి ప్రముఖమైన స్థానమివ్వబడింది. భూమి తనఖా బ్యాంకులు, భూములు అభివృద్ధికి అప్పులిచ్చి, అధికాహారోత్పత్తికి తోడ్పడుతున్నాయి. ఈ అప్పులు 1960-61 వ సంవత్సరంలో 155 లక్షల రూపాయలు గరిష్ఠ పరిమితిగా నిర్ణయించబడింది. రూరల్ డిబెంచర్ల ద్వారా గ్రామసీమల నుండి డబ్బును సేకరించాలి.

"కొన్ని భూమి తనఖా బ్యాంకులు సక్రమంగా వ్యవహరించుట లేదు. ఈ అక్రమ ప్రవర్తనలకు తావు లేకుండా చేయాలంటే సిబ్బందికి బదిలీ అవసరం. ఈ అధికారం కేంద్రీకరింపబడాలి. భూమి తనఖా బ్యాంకులలో మాత్రమే కాకుండా సహకోద్యం మొత్తంమీద ఈ కేంద్రీకరణ జరగాలని నా అభిప్రాయం."

తరువాత ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ జి. విశ్వనాథం చెట్టిగారు ఇలా ఉపన్యసించారు:

"ఆంధ్రప్రదేశ్‌మందలి బ్యాంకులలోనేగాక అవిభక్త చెన్నరాష్ట్రమందలి అన్ని బ్యాంకులకు మీ సంస్థ శిరోభూషణమై వెలసినది. మీకు చక్కని సొంత భవనం చేకూరింది. మీ తాలూకాలోని 90 గ్రామాలలోను 84 గ్రామాలలోని రైతులకు మీ బ్యాంకు సాయపడినది.

"భూమి తనఖా సంస్థలు వ్యవసాయదారులకు ఇంతవరకు చేసిన సేవ అభివందనయమే. ఇంకా జరుగవలసిన కృషి చాలా వున్నదన్న విషయం మరచిపోకూడదు. అప్పు దరఖాస్తులు శాంక్షన్ కావడంలో విలంబన జరుగుతున్నందున చాలా మంది రైతులు నిస్పృహ చెందుతున్నారు. స్వల్పకాలంలో అప్పులు మంజూరయ్యే విధానం చూడాలి. భూములను బాగా అభివృద్ధిలోనికి తీసుకొని రావాలి. అంటే విశేషంగా పెట్టుబడి కావాలి. ఈ డబ్బును సేకరించుటకు "రూరల్ డిబెంచర్లను" జారీ చెయ్యవలసినదిగా రిజర్వు బ్యాంకు వారు సలహా చెప్పారు. ఆంధ్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు వారు ఈ డిబెంచర్ల ద్వారా ప్రస్తుతం 20 లక్షల రూపాయలు సేకరించటానికి నిశ్చయించారు. ఈ డిబెంచర్లను రైతుల ఆకర్షణ కోసం వడ్డీరేటు పెంచి కాలపరిమితిని ఏడు సంవత్సరాలకు తగ్గించారు. మనం పనులు చేస్తున్న మొత్తమునకు రెండింతలు రిజర్వు బ్యాంకు ఈ డిబెంచర్లలో వస్తుంది. ఈ సదవకాశాన్ని పురస్కరించుకొని సమగ్రమైన కృషి చేయాలి. ఈ డిబెంచెర్లకు తనఖాభూముల హామీయేగాక ఆంధ్ర ప్రభుత్వం వారి హామీ వుండుటవలన ఎట్టి భయమూ లేదు. భూమితనఖా బ్యాంకులు పంటల అభివృద్ధి నిమిత్తం వచ్చిన దరఖాస్తులకు మాత్రం ప్రాధాన్యమివ్వాలి."

ఈ బ్యాంకి ప్రెసిడెంట్ శ్రీ పెన్మత్స సత్యనారాయణరాజుగారు ఈ బ్యాంకి పురోభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసించుచూ ఒక వెండి కప్పును, మాజీ పాలకవర్గమునకు పూలమాలలను వేసి సత్కరించారు. శ్రీరామ ఫైన్ ఆర్ట్స్ స్టూడియో వారిచే చిత్రించబడిన శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి చిత్రపటాన్ని, శ్రీ పెన్మత్స సత్యనారాయణరాజుగారి చిత్రపటాన్ని వరుసగా సహకారశాఖామంత్రిగారు, వెంకటరత్నం పంతులుగారు ఆవిష్కరించారు. మాజీ పాలకవర్గం చిత్రపటాలు కూడా ఆవిష్కరించబడినవి.

శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణమునకు విచారమును సూచిస్తూ సభ్యులులేచి నిలబడ్డారు.

మంత్రి ప్రభృతులు ఇప్పటుకు శనివారంనాడు వచ్చారు. ఆ రోజున భీమవరం మార్కెటింగ్ సొసైటీ వారు తేనీటివిందు చేశారు. మార్కెటింగ్ సొసైటీ తరఫున శ్రీ వి. వి. సోమరాజు గారు మెమొరాండం సమర్పించారు. మార్కెటింగ్ సొసైటీకి ధాన్యపు మిల్లు ఆవశ్యకత గురించి మంత్రిగారికి వివరించారు. నిన్న వుదయం మంత్రి బృందం పాలకోడేరు, మిగల్లు కో—ఆపరేటివ్ సంఘాల ఆఫీసులకు వెళ్లి వాటిని పరిశీలించింది.

### హైద్రాబాద్‌లో షియామహాసభ

హైదరాబాద్, ఫిబ్రవరి 12—అఖిలభారత షియామహాసభ 42 వ సమావేశం మార్చి 5, 6 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుంది. ఈ సమావేశానికి కావలసిన ఏర్పాట్లు చేయుడానికి నవాబ్ తహర్ అలీఖాన్ చెయిర్మన్‌గా ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది.

## సాంస్కృతిక ఉత్సవాలలో విద్వత్కవికి సత్కారం

### ఏలూరులో శ్రీ నందిరాజు చలపతిరావుగారికి

ఏలూరు, ఫిబ్రవరి 9—ఏలూరు సర్ సి. ఆర్. రెడ్డి కళాశాలలో సాంస్కృతికోత్సవాలు యుటీవల వైభవంగా జరిగినవి. నూతనంగా నిర్మింపబడిన 'ఆడిటోరియమ్' నందు కనుల పండువుగా అలంకరించిన వేదికపై శ్రీ నందిరాజు చలపతిరావుగారిని సన్మానించడంతో సభ ఆరంభమైనది.

ఎనుబదేండ్లు నిండిన శ్రీ చలపతిరావుగారు పండితుడుగా, కవిగా, నవలాకారుడుగా, రచయితగా బహుముఖ ప్రావీణ్యం సంపాదించారు. నాటి సభకు శ్రీ ఇల్లింద్ర రంగనాయకులుగారు, (నరసారావుపేట కాలేజీ ప్రిన్సిపాలు) అధ్యక్షత వహించారు. శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు, శ్రీ చెరుకువాడ నరసింహంగారు సభావేదికపై ఆసీనులైనారు. కళాశాల విద్యార్థినులు మంగళతూర్యముల నడుమ శ్రీ చలపతిరావుగారి నుదుట తిలకముంచి, పన్నీరు చల్లారు. పెక్కుమందికవులు శ్రీ చలపతిరావుగారి గుణగణాలను ప్రశంసిస్తూ తాము రచించిన పద్య రత్నాలను స్వయంగా చదివారు. వారిలో శ్రీ గరికిపాటి మల్లావధాని, శ్రీ సామవేదం జానకిరామ శర్మ, శ్రీ నిడదవోలు వెంకటరావు, శ్రీ అద్దేపల్లి నాగగోపాలరావు, శ్రీ సి. వి. సోమయాజులు, శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి, శ్రీ కొనకోళ వెంకటరత్నం, శ్రీ శంకర శ్రీరామారావు, శ్రీ వి. నారాయణరావు, శ్రీ పోడూరి భోగరాజుగార్లు కలరు. సభకు రాలేకపోయిన కవుల పద్యాలను మృదు మధురంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చదివారు. ఈ పద్యాలన్నీ 'అంజలి' పుస్తక రూపకంగా ముద్రించి పంచిపెట్టారు. సభాసదులకైన పెద్దల కందరకూ తాంబూలములు యిచ్చారు. భాషా విషయంలో వాదాలు జరుగుతున్న రోజులలో శ్రీ చలపతిరావుగారు ఎట్లు సాహసించి తరువాత వారికి ఎటు మార్గదర్శకులుగా నయినదీ, స్త్రీజన బాహుళ్యమునకు తన స్త్రీల పాటల ద్వారా ఎంత ఉత్సాహ మిచ్చినదీ, సవివరంగా చెప్పారు. వారి శతాధిక గ్రంథ రచనాశక్తికి కృతజ్ఞత తెలియజేస్తూ శ్రీ చలపతిరావుగారికి ఆయురారోగ్య సంపదల నొసంగుగాక యని భగవంతుని ప్రార్థిస్తూ కవు లందరూ తమ భక్తిని వ్యక్తపరిచారు.

శ్రీ చలపతిరావుగారు మాట్లాడుతూ తను ఎటు స్త్రీల పాటలు వ్రాయవలసి వచ్చినదీ చెప్పారు. గత శతాబ్దమునుంచి ఐహిక చింతన వదిలి దైవ చింతన చేస్తూ వున్నాననీ, తమ "శివపురాణము" ప్రతిదినముగానే వున్నదని చెప్పారు. శ్రీ పాకాల వెంకటసుబ్బారావుగారు శ్రీ చలపతిరావుగారిని సన్మానించే భాగ్యము కలిగినందుకు తమ సంతోషమును తెలిపారు.

సన్మానానంతరం శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు మన సంస్కృతి, కళలు అనే విషయంపై నుపన్యసించారు. శ్రీ వెంకటేశ్వరరావుగారు తమ ఉపన్యాసము ప్రారంభిస్తూ తాము అనేక సన్మానములు నిత్యమూ చూస్తున్నామని, కాని శ్రీ చలపతిరావుగారికి చేసిన సన్మానమంత విలక్షణమైనది చూడలేదని చెప్పి, వయస్సు వచ్చినా లోకం కవులను, పండితులను ఘురుపదనే విషయం ఈసన్మానముద్వారాతెలుస్తున్నదన్నారు. తర్వాత మన సంస్కృతి పూర్వాపరాల దాని ఉత్పత్తిగూర్చి సోదాహరణముగా నుపన్యసించారు.

తదనంతరం శ్రీ చెరకువాడ వెంకట నరసింహంగారుపన్యసిస్తూ, నేటి విద్యా విధానాన్ని విమర్శించారు. విద్యార్థులకు సరియైన శీల మబ్బలేదన్నారు విద్యా విధానంలో ఎన్నో మార్పులావశ్యకములని, మన పాశ్చాత్య పద్ధతులకు దాసులయి పోతున్నామని చెప్పారు. రాత్రి "విధివశం" "కళోద్ధారకులు" నాటికలు ప్రదర్శింప బడినవి.

రెండవనాడు శ్రీ బులుసు వెంకటరామమూర్తిగారి అష్టావధానంతో సభ ఆరంభమైంది. శ్రీ రామమూర్తిగారు ఎంతో ప్రజ్ఞతో తమ అవధానమును జయప్రదంగా చేశారు. ఈ సభకు శ్రీ శిష్ట్లా పేరయ్య శాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

సాయంకాలం జరిగిన సభలకు కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ పండితారాధ్యుల చినవీరేశలింగంగారు అధ్యక్షత వహించారు. తర్క వేదాంత సార్వభౌమ శ్రీ మండలీక వెంకట శాస్త్రిగారు "సౌందర్యలహరి" అను విషయముపై నుపన్యసించారు. శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారిని తర్వాత సభకు పరిచయం చేస్తూ అధ్యక్షులు శ్రీ శాస్త్రిగారు చిన్నయసూరిని కొన్ని విషయాలలో జ్ఞప్తికి తెస్తా రన్నారు. శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారు తాము వ్రాసిన "శంకర విజయ"మను కావ్యము నుండి చక్కని ఉదాహరణములు చూపుతూ అనర్గళంగా నుపన్యసించి సభ్యులను నానందపర్చారు. శ్రీ చెరుకుపల్లి జమదగ్నిశర్మగారు తమ "మహోదయం" కావ్యపఠనం చేశారు.

రాత్రి "సద్యస్స్ఫూర్తి", "దగా" నాటికలు, "హేమ్లెట్" ఏకపాత్రాభినయము, "వెంకన్న కాపురం" పూర్వ విద్యార్థులచేత ప్రదర్శింపబడినవి.

మూడవనాడు మధ్యాహ్నం వివిధ కళాశాలల విద్యార్థులమధ్య వక్తృత్వ పోటీజరిగినది. "సాత్య గ్రంథ ప్రచురణ జాతీయకరణ నిరంకుశాధికారమునకు తొలి మెట్టు" అన్న విషయము పోటీ కివ్వబడినది. ఈ పోటీయందు రాజమండ్రి కళాశాల టీము బహుమతి వ్యక్తిగతముగు ప్రథమ ద్వితీయ బహుమతులనుకున్నది.

సాయంకాలం జరిగిన సభకు కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దేశిరాజు సత్య సుబ్రహ్మణ్యం గారు అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ డాక్టర్ శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు "పోతన, శ్రీనాథుడు" అన్న విషయంపై సోదాహరణంగా ఆధునికానికవ్యంచి ఎంతో హృద్యంగమముగా సభ్యుల నానందపర్చారు. తదనంతరం ప్రొఫెసర్ డాక్టర్ సి. కున్హన్ రాజాగారు "విదేశవ్యాప్త ప్రాచీన భారతీయ సంస్కృతి" అన్న విషయంపై నుపన్యసించారు. తర్వాత శ్రీ సుబ్రహ్మణ్యంగారు వందన సమర్పణలో సభ సమాప్తమైంది.

రాత్రి "ఢాకినీ" నాటిక కళాశాల అధ్యాపకులూ, "తెలుగు కోపం" నాటిక కళాశాల విద్యార్థులూ ప్రదర్శించారు.

## "చేనేత వస్త్రాలను ప్రజలు ఇతోధికంగా వాడాలి"

### రాష్ట్రప్రభుత్వం కూడా విధిగా పరిశ్రమాభివృద్ధికి ధన సహాయం చెయ్యగలదని మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారి అభిభాషణ

(మనవిలేకరి)

పొన్నూరు, ఫిబ్రవరి 8—అఖిలభారత ఐదవ చేనేత సప్తాహం గుంటూరు జిల్లాలో ప్రథమంగా ఈ రోజు ఉదయం పొన్నూరులో ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సప్తాహానికి ప్రారంభోత్సవం చేశారు.

సప్తాహం పొన్నూరు, నిడుబ్రోలు చేనేత పారిశ్రామిక సంఘాల ఆధ్వర్యాన జరిగినది.

శ్రీ గోపాలరెడ్డి, రాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య (యం. ఎల్. ఏ.), గోవాడ పరంధామయ్య (యం. ఎల్. ఏ.), బాపట్ల తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాదరావు, పొన్నూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఆధరాపురపు శేషగిరి రావుగార్లు మున్నగువారు రహదారీ బంగళా నుండి పూరేగింపులో పాల్గొని సభలో వేదిక వద్దకు వచ్చారు.

మంత్రికి శ్రీయుతులుశేషగిరిరావు, కోటయ్య, అబ్దుల్ రవూఫ్ గార్లు పూలదండలు వేసి గౌరవించారు.

సభకు శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాదరావుగారు అధ్యక్షత వహించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి చేనేతవారు, రైతులు బహు సంఖ్యాకులుగా వచ్చి పాల్గొన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారు స్వాగతం చెబుతూ, చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను, చేనేత పారిశ్రామికుల ఇక్కట్లను తెలియజేశారు. దేశంలో చేనేత పెద్ద పరిశ్రమ అనీ, భారత ప్రభుత్వంనుంచి అప్పుఈ పరిశ్రమకు తగినంతగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయం లభ్యం కావడం లేదనీ చెప్పారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు :—

"ఈ పరిశ్రమాభివృద్ధికి సాంకేతిక నిపుణులను తయారు చేసేందుకు కోట్లాది ధనం వ్యయంచెయ్య నవసరం లేదు. పెట్టుబడి నిమిత్తం వెచ్చింత నవసరం లేదు. కుటీర పరిశ్రమలే దేశ సంపదకు మూలం. చేనేత పారిశ్రామికులను సహకార సంఘాలలో చేర్చి తగు పని కల్పించి భుక్తి సంపాదించుకునేందుకు ఈ పారిశ్రామికులకు ఒక ప్రత్యేక ఆర్థిక సంస్థ అవసరమని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినది. రిజర్వు బ్యాంకి వారు మాత్రం సుముఖత్వం చూపడం లేదు. ఇది విచారకరం. ఈ పరిశ్రమకు ప్రజల సహకారం ఉన్నది, మన్నన వున్నది. జీవంగల ఈ పరిశ్రమను ఇతోధికంగా చేయూత నివ్వాలని కోరుతున్నాను."

అనంతరం మంత్రి శ్రీ (ప్రారంభోత్సవం) చేస్తూ ఇలా చెప్పారు :—

"మీ రందరూ ఈ వారోత్సవాలను ఎంతో ఉత్సాహంతో చేస్తున్నారు. ఇలాగే అన్ని రాష్ట్రాలలోను ఐదు సంవత్సరాల నుంచి చేస్తున్నారు. కనుకనే పూర్వం కంటే ఎంతో అభివృద్ధి కనపడుతున్నది. కాని, ఇది చాలదు. సమధికోత్సాహంతో ఇంకెంతగానో చేయాలి. అలా చేయగలిగితేనే కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందుతవి.

"చేనేత సమస్య విషయమై శ్రీకోటయ్యగారు ఎంతగానో కృషి చేస్తున్నారు. ఆయన వున్నది వున్నట్లుగానే చెప్పే మనిషి. అలాగే ఫలితాలు కూడా ఒకటి తర్వాత ఒకటి కనబడుచున్నవి. ప్రభుత్వం ఆయన చెప్పే వాస్తవాలనుకాదనలేక సహాయం చేస్తున్నది. చేనేత పరిశ్రమకు ప్రత్యేకంగా డైరెక్టర్‌ను కూడా ప్రభుత్వం నియమించింది. చేనేతవారికి ఇండ్లు కట్టించే ప్రణాళికలకు ప్రభుత్వం చేయూత నిస్తున్నది. చేనేత సహకార సంఘాలకు రిబేటు కింద కొంత సహాయం యిస్తున్నది.

"ఈ పరిశ్రమ మిల్లు పోటీకి నిలబడాలంటే సహాయం ఇంకా ఎక్కువగా కావాలి. పూర్వపు రాజులు రాట్నంమీద తయారైన బట్టలే వాడారు. అనేక రకాలైనవి — నాణ్యం— సున్నితం — అతి సున్నితం — బహు నాజూకు అయిన వలువలు వాడారు. అలాంటి నైపుణ్యం గల వస్తువులను తయారు చేయగల జాతి మనది. ఆ రోజులలో మిల్లు గుడ్డలు లేవు. కళా నైపుణ్యం గల వారు మనవారు. దానిని పునరుద్ధరించుకోవలసిన అగత్యం మనమీద గట్టిగా వున్నది.

"20 లక్షల చేనేత వారు ఇంకా అభివృద్ధి గాంచవలసినవా రున్నారు. సంవత్సరం పొడుపునా పని కల్పించుకునేందుకు ప్రత్యేక ఆర్థిక సంస్థ కావాలని మీరు అడుగుతున్నారు. అట్టి సంస్థ త్వరలోనే నెలకొల్పబడగలదని నేను ఆశిస్తున్నాను. ఇతర ప్రభుత్వాలు ఎలా వున్నా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సహాయం చేస్తున్నది. ఆ సహాయం మీకు తృప్తిని కలిగించలేక పోవచ్చు. క్రమేణా మీకు అన్ని సదుపాయాలు కలుగుతవి. ఏమీ జరుగలేదని నిరుత్సాహ పడవద్దు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలానికి అన్ని వసతులు సమకూడుతవి. ఈ ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యకలాపాలు చూచుకుంటే మీకే అవగాహన అవుతుంది.

"విదేశ మార్కెట్టు చేనేత వస్త్రాలకు ఎక్కువగా కలుగుతుందని ఆశిస్తున్నాను. 1956 సంవత్సరంలో పది కోట్ల రూపాయల విదేశీ మార్కెట్టు మీ గుడ్డకు లభ్య మయింది. అమెరికాలో చేనేత బట్టల అమ్మకం ప్రాముఖ్యం వహించింది. బట్టల విడుదలకు దేశంలోని ప్రజలందరూ సహకరించాలని కోరుచున్నాను. జపాన్, ఇతర దేశాల మిల్లు గుడ్డల పోటీలకు ప్రజలు తల ఒగ్గరాదు. చేనేతకు ప్రోత్సాహ మిచ్చిననాడే దేశ సంపద పెంపొందుతుంది. నాగరిక దేశాలలోనే చేనేతకు ప్రాముఖ్యత, గిరాకీ వుండడం గమనించ దగిన విషయం. దేశంలోని అభివృద్ధి ప్రణాళికలలో ఆత్మగౌరవం గల చేనేత పరిశ్రమకు ఎక్కువ ప్రాధాన్యం వున్నదనే విషయం ముఖ్యం. చేనేత మున్ముందు ఎక్కువగా ప్రకాశిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వ సహాయంతో పాటు ప్రజల సహకారం చాలా అవసరం. మీ అందరికీ నా ధన్యవాదాలు."

అధ్యక్షుడు శ్రీ ప్రసాదరావుగారు మాట్లాడుతూ "ఆహార ధాన్యాలు పండించే రైతు మన కెంత అవసరమో సోదరులుగా చేనేత గుడ్డను తయారుచేసే పారిశ్రామికులు కూడా మనకు అంత అవసరం. వారికి ప్రోత్సాహమివ్వాలని కోరుచున్నాను" అన్నారు.

శాసన సభ్యులు శ్రీ గోవాడ పరంధామయ్యగారు మాట్లాడుతూ గాంధీగారు చూపిన స్వయం పోషకత్వంలోని ఒక భాగమే ఈ చేనేత పరిశ్రమ అని అన్నారు.

శ్రీ ఆధరాపురపు శేషగిరిరావుగారు మాట్లాడుతూ కోట్లాది గజాల గుడ్డ నిల్వ వుండిపోయి విడుదల కాకుండా అనేక బాధలకు గురి అవుతున్న చేనేత పారిశ్రామికులకు ప్రజలు చేయూత నిచ్చి విరివిగా బట్టలు కొనాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం పొన్నూరు పంచాయతీ ఆఫీసుకు మంత్రిగారు వెళ్లి తేనీటి విందు ఆరగించారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ శేషగిరిరావుగారు మంత్రికి పుష్ప మాలలు వేసి ఆఫీసు భవనంశ్రుకుగా ఉన్నదనీ, ఈ భవన నిర్మాణానికి సహాయపడవలసినదనీ మంత్రికి విన్నవించారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారు వందన సమర్పణ చేశారు.

### తెనాలిలో

తెనాలి, ఫిబ్రవరి 10—తెనాలి పద్మశాలి నేత పారిశ్రామికుల సహకార విక్రయ సంఘం లిమిటెడ్ వారి ఆధ్వర్యాన 9 వ తేదీన తెనాలి గ్రామంలో ఉదయం 8 గంటలకు శ్రీ జి. వి. శ్రీనివాసులు నాయుడు, శ్రీ బిట్రా వెంకటరత్నం గార్ల ఆధ్వర్యాన పూరేగింపు జరుపబడినది.

సాయంత్రం రణరంగ చౌకులో బహిరంగ సభ శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి గారి అధ్యక్షతన జరిగింది. శ్రీ ప్రగడ కోటయ్య (యం. ఎల్. ఏ.), శ్రీ యల్. వి. వి. ఆర్. విశ్వేశ్వర శర్మ, శ్రీ జి. వి. శ్రీనివాసులు నాయుడుగారు (డిప్యూటీ రిజిస్ట్రారు), శ్రీ నందిపాటి వెంకట నారాయణ, శ్రీ అక్కల కోటయ్య గార్లు చేనేత పరిశ్రమ ప్రాముఖ్యం గురించి ఉపన్యసించారు.

ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘం వారు చేనేత వస్త్రాల ప్రదర్శనం ఏర్పాటు చేశారు.

### రాజమండ్రిలో

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 10—చేనేత సప్తాహ ప్రారంభోత్సవ సందర్భంలో 8 వ తేదీన రాజమండ్రి జాంపేటలోస్థానిక సహకార డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ వి. సత్యనారాయణ చౌదరిగారి అధ్యక్షతకు బహిరంగ సభ జరిగింది.

అధ్యక్షులు తమ పసంగంలో దేశంలో నేడు చేనేత పరిశ్రమ ప్రాముఖ్యం వహించినదని చేనేతవారికి ప్రభుత్వం అన్ని సదుపాయాలు చేస్తున్నదని చెప్పి చేనేతవారాన్ని జయప్రదం చేయాలని కోరారు.

చేనేత పరిశ్రమ ప్రాధాన్యాన్ని గురించి, ఈ సప్తాహ ఆశ్యాన్ని గురించి శ్రీయుతులు కే. వి. వి. ఆర్. చౌదరి, దొంతంసెట్టి చంద్రయ్య, యం. రత్నాజీరావు, జి. కృష్ణారావు, వై. వెంకటేశ్వరరావు, గొల్ల సదాశివరావుగార్లు ప్రసంగించారు.

శ్రీ జి. ఆర్. నాయర్‌గారు ఉపన్యసిస్తూ చేనేత పరిశ్రమవల్ల నిరుద్యోగం తొలగిపోవడం, దేశ ప్రతిష్ఠ ఇనుమడించడం మాత్రమే గాక మన ప్రాచీన కౌశల్యం కూడా విశద మవుతుందనీ అందువల్ల ప్రభుత్వం దీని నెప్పుడూ నిర్లక్ష్యంగా చెయ్యదనీ చెప్పి ప్రజలంతా ఈ పరిశ్రమను ప్రోత్సహించాలని కోరారు.

శ్రీ యక్కల వీర్రాజుగారి అభివందనాలతో సభ ముగిసిన తరువాత పెద్ద పూరేగింపు జరిగింది.

## హంపి పవర్ హౌస్

### తొలి జనరేటర్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 12—తుంగభద్ర హైడ్రో — ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుకు చెందిన హంపీ పవర్ హౌస్‌లో 9,000 కిలోవాట్ల శక్తి గల తొలి జనరేటర్ గత సోమవారం రాత్రి కొన్ని ప్రయోగాలు జరిపిన తర్వాత ప్రారంభింపబడింది.

హంపి పవర్ హౌస్‌లో 9,000 కిలోవాట్ల శక్తి గల రెండవ జనరేటర్ రెండు మాసాలలో ప్రారంభింపబడగలదు. ఈ రెండు జనరేటర్లను ప్రారంభించినప్పుడు హంపి పవర్ హౌస్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంబంధించిన ప్రథమ ఘట్టం కార్యక్రమం పూర్తి కాగలదు.

తుంగభద్ర హైడ్రో — ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుకు చెందిన ఆనకట్ట పవర్ హౌస్‌లో రెండు జనరేటర్లు ఇదివరకే ప్రారంభింపబడినవి.

### గద్వాలలో డీసెల్ స్టేషన్

మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాలలో డీసెల్ స్టేషన్‌కు విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

నల్లగొండ జిల్లాలోని సూర్యాపేటలో డీసెల్ స్టేషన్‌కు రేపు ప్రారంభోత్సవం జరుగుతుంది.

మెదక్ జిల్లాలోని సదాశివపేట, జహీరాబాద్‌లలో శుక్రవారం నాడు డీసెల్ సెట్లు ప్రారంభింపబడ గలవు.

ఈ డీసెల్ సెట్లు స్థానిక పట్టణ అవసరాలకు వినియోగపడగలవు. హైడల్ పవర్ సప్లయి అయ్యే వరకు ఈఏర్పాట్లు అమలులో వుండగలవు.

### బార్ కౌన్సిల్ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12—ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పరీక్షలు హైదరాబాద్‌లో హైకోర్టును ఆనుకునివున్న సిటీ 'కాలేజీలో 1958 మార్చి 8, 9 తేదీలలో జరుగగలవని బార్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పి. వి. రమణరావుగారు ప్రకటిస్తున్నారు.

## నెల్లూరు జిల్లాలో క్షామపీడిత ప్రాంతాలు

### సత్వర సహాయానికి కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తి

నెల్లూరు, ఫిబ్రవరి 11—నెల్లూరు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం గత వారంలో యిచ్చట శ్రీ మన్నేపల్లి హనుమంతరావుగారి అధ్యక్షతన సమావేశమై న జిల్లాలోని వాన్—జిల్లా తాలూకాలైన దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, ఆత్మకూరు తాలూకాలోని చిరకున ఫిర్కా, కావలి తాలూకా ప్రాంతాలను క్షామ పీడిత ప్రాంతాలుగా ప్రకటిస్తూ, అచ్చటి ప్రజలకు తగు సహాయములు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైంది.

సమావేశం ప్రారంభంలో ఆంధ్ర కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు శ్రీ బులుసు సాంబమూర్తి, గూడూరు వాస్తవ్యులు కాంగ్రెసు వాది అగు శ్రీమతి నక్కా రంగనాయకమ్మగారుల మృతికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబములకు సానుభూతి తెలియజేస్తూ తీర్మానాలు చేశారు.

ఆంధ్రరాష్ట్రంలోని ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అధికాహారోత్పత్తికి దోహద మివ్వజాలవని అభిప్రాయపడుతూ, 1957 వ సంవత్సరం అక్టోబర్ నాటి ధరలను నిర్ణయించవలసినదిగాను, జోనల్ పద్ధతివల్ల ధాన్యం నిల్వలు అవసరమైన ప్రాంతాలకు పంపడానికి నిలిచిపోయినందున ఆ ఏర్పాట్లను రద్దు చేయవలసిందిగాను కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

వెల్లువలు, అనావృష్టివల్ల మాత్రమే పంటలు దెబ్బతిన్న సమయంలో రైతులకు శిస్తు రెమిషన్ యివ్వవచ్చునని పేర్కొంటున్న స్టాండింగ్ ఆర్డర్లను ప్రభుత్వం సవరించి, తెగుళ్ళు మొదలగు నష్టాలు వాటిల్లినప్పుడు కూడా శిస్తు రెమిషన్ ఇవ్వడానికి వీలు కలిగించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా కాంగ్రెసు భవన నిర్మాణం త్వరలో పూర్తి చేయుటకు శ్రీయుతులు ఎ. సి. సుబ్బారెడ్డి, పి. సిద్ధయ్య నాయుడు, పి. గోపాలకృష్ణారెడ్డి, ఎ. సంజీవరెడ్డి, ఎం. హనుమంతరావు గార్లతో, ఒక కమిటీ నియమిస్తూ, జిల్లా కాంగ్రెసు తరఫున ఒక 'బులిటెన్' ప్రచురించుటకు కూడా నిర్ణయించారు. జిల్లా కకాంగ్రెసు సభ్యులు అందరూ చిన్న మొత్తముల పొదుపు ఉద్యమమునకు తోడ్పడవలెనని విజ్ఞప్తి చేశారు.

దిగువ పేర్కొన్న వారిని జిల్లా సంఘమునకు కో—ఆప్టు చేసుకున్నారు. శ్రీమతి కోటాకు రుక్మణమ్మ, శ్రీమతి సర్వతరెడ్డి శ్రీదేవమ్మ, శ్రీ వడియారం చాయప్ప, శ్రీ డి. కామాక్షయ్య, శ్రీ గో. లక్ష్మయ్య, మహమ్మద్ రజాక్ ఆలీ, శ్రీ వెలంపల్లి పెంచలయ్య, శ్రీ యం. రామిరెడ్డి గారలు.

నూజాలుపేట వరద బాధితులకు సర్వవిధముల సహాయపడిన దాతలకు కృతజ్ఞత తెలియపరుస్తూ మరొక తీర్మానం చేయబడింది.

జగ్గంపేట, ఫిబ్రవరి 10—పెద్దాపురం తాలూకా జగ్గంపేటలో స్థానిక హరిజన హాస్టల్ ఆవరణలో మండల కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ సి. జె. భూపతిగారి అధ్యక్షతను హాస్టల్ విద్యార్థుల సమావేశం జరిగింది.

శ్రీ మిరియాల అచ్యుతరావుగారు శ్రీ బులుసు సాంబమూర్తి గారి అకుంఠిత దేశసేవా తత్పరతను గురించి ప్రసంగించారు.

అధ్యక్షులు శ్రీ సాంబమూర్తిగారి శౌర్య సాహసాలను గురించి ముచ్చటించారు. అనంతరం సంతాప తీర్మానం చెయ్యబడింది.





మీరు నాకు చెప్పుతున్నారా!

సాతేవారి చాకొలేట్లలో పూర్తి మీగడ పాలు వుండగలవన్నది తెలిసిందే. అందుకనే నేను ఎన్ని చాకొలేట్లు తిన్నా, అమ్మ వూరు కుంటుంది. వాటిలో చెరుకుగడల పంచదార, పప్పునెయ్యి కోకో మున్నగునవి కలవని, అవి బలవర్థ కాలని, ఆరోగ్య ప్రదమైనవని కూడా అమెకు తెలుసు. అవి ఎంతో రుచికరమైనవి, బహు చౌక కూడా. ఆ చాకొలేట్లంటే నాకు ప్రాణం.
సాతే వారి చాకొలెట్లు
"ప్రపంచంలో ఉత్తమమైన వాటికి సాటిరాగలవు"
సాతె బిస్కట్ అండ్ చాకొలెట్ కంపెనీ, లిమిటెడ్, పూనా-2

మూలవ్యాధికి ఆపరేషన్ అవసరంలేదు

"హరసోమా" (HARSOMA) అది ఒక్క ఆయుర్వేద వనస్పతి ఔషధం మహామూల్యమైనది. దీన్ని వుపయోగించినందువల్ల వేలమంది ప్రజలు మూలవ్యాధి ఆపరేషన్ లేకుండానే ... మైన బాధ పడుతున్నారు. అనేక కష్టాలనుభవిస్తున్నారు. అందువల్ల జీర్ణకోశం సరిగా పని చేయక వచ్చేబాధలు, నంచివలె పొగడం, ఉబ్బడం, రక్తస్రావం, దురద మొదలగునవి లేకుండా నిలిచిపోవును. మరియు తగ్గిపోవును. దీన్ని సేవించిన కొన్ని రోజులకే ఆపరేషన్ లేక వెంటనే గుణం కనిపించును.
వెల: 5 రూపాయలు. తపాలా ఖర్చు ప్రత్యేకం.
ఉత్తర ప్రత్యుత్తరములు హిందీ లేక ఇంగ్లీషులో జరపండి.
వి.పి. లకు: మధుసూదన & కంపెనీ, పి.బి. 91, జామ్‌నగర్, సౌరాష్ట్ర.

మేన్నర్స్ కాఫ్ సిరప్
దగ్గుల, జలుబుల తక్షణ నివారణకు
ఈ శ్రేష్ఠతా గుర్తును చూడండి
అది మేన్నర్స్ ఉత్పత్తి
ఇండియా మేన్నర్స్ అండ్ కో. ప్రైవేట్ లిమిటెడ్.
బొంబాయి . కలకత్తా . ఢిల్లీ . మద్రాసు

చల్లనైన, తెల్లని
బ్రిల్‌క్రీమ్ BRYLCREEM
బ్రిల్‌క్రీమ్ వాడి మీ కేశములను ఎక్కువ నిగనిగలాడుచు నలుపుగా ఉంచుకోనండి
★ బ్రిల్‌క్రీమ్‌లోనున్న పరిశుభ్రమైన పేరుకున్న నూనెలు మీ కేశముల సహజ నల్లదనమును, తళతళ మెరుపు కనపడేలాగ చేయును.
★ శుభ్రమైన, తెల్లని బ్రిల్‌క్రీమ్‌ను ప్రతిరోజు మీ శిరమ్మునకు వాడండి. అది చుండ్రు రాకుండా మీ కేశములను శుభ్రముగ మరియు ఆరోగ్యకరముగా నుంచును.
★ బ్రిల్‌క్రీమ్ కొద్దిగా రాచేకుంటేనే చాలును! అందువలన పొదుపు చేకూరును. నేడే ఒక సీసాను కొని మీకు మీరే నిర్ధారణ పరచుకోండి.

సుభాష్ గుప్తే—ఈ ప్రఖ్యాతిగాంచిన భారతీయ స్పిన్ బౌలర్. ఎక్కువ మెరుగైన, నల్లని కేశములకు ఉన్నతి పొందేవారు వాడే బ్రిల్‌క్రీమ్ వాడును.


'అహా ఉన్నతి పొందిన వారు వాడేది
బ్రిల్‌క్రీమ్
(గూప్ లేబోరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.

# క్రీడా లోకం

## భారత ఖొ-ఖొ ఫెడరేషన్

### అధ్యక్షునిగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి ఎన్నిక

విజయవాడ, ఫిబ్రవరి 11—ఆంధ్ర ఖొ-ఖొ ఎసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

భారత ఖొ-ఖొ ఫెడరేషన్ గత సుమారు సంవత్సరాలుగా పనిచేయుచున్నది. ఆ సంఘం కౌన్సిల్ సమావేశం 7 వ తేదీ రాత్రి కటక్, బారబత్తి స్టేడియంలో జరిగింది. ఆ సమావేశంలో ఎన్నికలు జరిగినవి. అధ్యక్ష పదవికి శ్రీ గోపాలరెడ్డి గారి పేరును ఆంధ్ర ప్రతినిధి ప్రతిపాదించగా మైసూరు, మద్రాసు ప్రతినిధులు బలపరచారు. ఏకగ్రీవంగా అధ్యక్షుని ఎన్నిక జరిగింది.

## వాల్తేరులో క్రీడా వినోద కేంద్రం

వాల్తేరు, ఫిబ్రవరి 10— ఐదవ తేదీ సాయంకాలం చిన వాల్తేరు క్రీడా వినోద కేంద్ర మునకు ప్రారంభోత్సవం ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు, శ్రీ బి. బి. ఎం. ఏ. నరసింగరావుగారిచే జరుపబడినది.

ఈ కేంద్రము విశ్వవిద్యాలయంలో సాంఘిక సేవా శాస్త్రాన్ని అధ్యయనం చేస్తున్న విద్యార్థి, విద్యార్థినీ బృందముచే నిర్వహింపబడుచున్నది.

బాల బాలికల ఆటల పోటీల అనంతరం పిల్లలకు పాలు బిస్కత్తులు పంచిపెట్టబడినవి. ఈ సందర్భంలో స్థానిక మునిసిపల్ స్కూల్‌లో జరిగిన బహిరంగ సభకు శ్రీ బి. జి. ఎం. ఏ. నరసింగరావుగారు అధ్యక్షత వహించారు. సభలో ఆంధ్ర విశ్వవిద్యాలయ సైకాలజీ లెక్చరర్ శ్రీ కె. రామకృష్ణరావుగారు, ఆంధ్ర విశ్వవిద్యాలయ సోషల్‌వర్కు లెక్చరర్ శ్రీ బి. వి. యస్. ప్రాతుడు, సాంఘిక సేవా కార్యకర్త శ్రీ డి. రామకృష్ణరావు పిల్లల మనస్తత్వమునుగురించి, బాల బాలికలసంపూర్ణ శరీర వికాసమునకు అవసరమగు కార్యక్రమాదులను రూపొందించుకోవలయునని వక్కాణించారు.

తరువాత బాలబాలికలచే వినోద ప్రదర్శనములు జరుపబడినవి. ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టబడినవి. సభలో సాంఘిక సేవా కార్యకర్తలు కుమారి బి. వి. ఎస్. తిమ్మాయమ్మ, బి. బి. హెచ్. వి. శర్మ, బి. పి. వి. యస్. రాయుడు మృదు మధురంగా గానం చేశారు.

కేంద్ర నిర్వాహకులు శ్రీ గూడూరు కోటేశ్వరావు వందన సమర్పణ గావించారు.

## ఒరిస్సాపై మద్రాసు సోకర్ జట్టు గెలుపు

### సంతోష్‌ట్రోఫీ పోటీ ఫలితం

హైదరాబాద్, ఫిబ్రవరి 12—సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ క్వార్టర్ ఫైనలుకు మద్రాసు చేరుకొన్నది.

నేడిక్కడ గోషా మహల్ స్టేడియంలో జరిగిన పోటీలో మద్రాసు ఒరిస్సాను 2—0 గోలులతో మాత్రమే ఓడించింది.

ఇక క్వార్టర్ ఫైనల్సులో మద్రాసు బొంబాయితో పోటీ చెయ్యవలసి వుంది.

## భారత కబడి పోటీలు

### ఆంధ్ర జట్టు అనుభవాలు గురించి మరికొన్ని వివరాలు

విజయవాడ, ఫిబ్రవరి 11—కటక్‌లో కొద్ది రోజుల క్రితం జరిగిన భారత కబడి పోటీలలో మొత్తము 13 టీములు పాల్గొన్నవి. మొత్తం టీములను నాలుగు జోనులుగా విడదీసిరి. ఆంధ్ర టీము మూడవ జోనులోపడినది. ఈ జోన్‌లో ఒరిస్సా, పంజాబ్, ఆంధ్ర ఆడినవి. ఒరిస్సాపై 59-7 పాయింటు తోను పంజాబుపై 32-7 పాయింట్లతోను ఆంధ్ర టీము గెలుపొంది జోన్ విన్నర్సుగా వచ్చిరి. బొంబాయి, మధ్యప్రదేశ్, ఆంధ్ర, బెంగాలు టీములు నాల్గు జోన్ల నుండి వచ్చినవి. బొంబాయిపై మధ్యప్రదేశ్ గెలుపొందింది. ఆంధ్రపై బెంగాలు 37—15 పాయింట్లతో గెలుపొందిన విషయం పాఠకులకు విదితమే.

పూర్వ ఆంధ్రరాష్ట్ర జట్టు పంజాబ్‌పై ఆడుచుండగా శ్రీ జి. జయరామయ్య గారికి కుడికాలు ఎముక ఆట ప్రారంభించిన 5 నిముషముల కల్లా దెబ్బ తీస్పది. అందువల్ల వారిని ఆస్పత్రిలో చేర్పించారు. వారు మరల ఆడుటకు డాక్టర్లు అనుమతి ఇవ్వలేదు. శ్రీ జయరామయ్య గారు టీములోలేని కారణముగాను, బెంగాల్ టీము అమోఘంగా ఆడినందువల్ల ఆంధ్రటీము ఓడిపోయినది. ఫైనల్ పోటీలో బెంగాల్ టీము గెలిచి ఛాంపియన్ షిప్పును నిలబెట్టుకొన్న విషయం పాఠకులకు విదితమే.

దేశము అన్ని ప్రాంతములనుండి వచ్చిన టీములను చూస్తే, కబడి క్రీడా కౌశలము చాల అభివృద్ధి గాంచిందని చెప్పవచ్చు. ఆంధ్రటీము ఆ స్టాండర్డుకు రావలె నన్న కనీసము రెండు సంవత్సరములైనా తీవ్రకృషి చేయవలసివున్నది. శిక్షణ శిబిరములద్వారాను, స్పోర్ట్స్ సినిమాల ద్వారాను, ఎగ్జిబిషన్ మ్యాచిల ద్వారాను, అంతర్రాష్ట్ర పోటీల ద్వారాను కబడి అభివృద్ధికి ఆంధ్ర కృషి చేయవలసి వున్నది.

ఆంధ్ర ఆటగాండ్రెల్లరు చాల క్రమశిక్షణతో ఆడినారు. మంచిపేరు సంపాదించారు. (ఒ. వి)

రాజమండ్రి, ఫిబ్రవరి 10—రాజమండ్రి టోని పోలీసువారు ఇటీవల ఇన్నీసు పేటవద్ద ఇసుక తిప్పలో 19 డబ్బాల కాపు సారా (సుమారు 76 గాలన్లు) ను స్వాధీనం చేసుకొని కేసు రిజిష్టర్ చేశారు.

# 'ఇండస్ట్రియల్ ఎస్టేట్స్'

## సనత్‌నగర్, విశాఖపట్నం, విజయవాడ, సామర్లకోటలలో సంస్థాపనకు ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 12—రాష్ట్రంలో పరిశ్రమల కేంద్రాలను (ఇండస్ట్రియల్ ఎస్టేట్స్) ప్రారంభించడానికి సంబంధించిన కార్యక్రమం 1958-59 లో దాదాపు 53 లక్షల రూపాయల ఖర్చుతో చురుకుగా కొనసాగింపబడగలదని భావించబడుతున్నది.

సనత్‌నగర్ (హైదరాబాద్), విశాఖపట్నం, విజయవాడ, సామర్లకోట పట్నాలలో ఈ పరిశ్రమ కేంద్రాలు ప్రారంభింపబడగలవు.

కర్నూలుజిల్లాలోని నంద్యాలలో పరిశ్రమ కేంద్రం ప్రారంభించే ప్రతిపాదన ఇండియా ప్రభుత్వం ఆమోదం పొందగలదని భావింపబడుతున్నది.

పరిశ్రమ కేంద్రానికి సంబంధించిన స్కీము ప్రకారం ఒక్కొక్క కేంద్రానికి దాదాపు 50 ఎకరాల స్థలం సేకరింపబడగలదు. అందులో వివిధ రకాల ఫ్యాక్టరీలకు భవనాలు నిర్మింపబడగలవు. నీటి సప్లయి, విద్యుచ్ఛక్తి, రైల్వే సౌకర్యాలు కల్పింపబడగలవు. ఈ కేంద్రాలలో లఘు పరిశ్రమలను స్థాపించడానికి పారిశ్రామిక వేత్తలకు అవకాశాలు కల్పింపబడగలవు.

ఈ పరిశ్రమ కేంద్రాలలో భవనాల నిర్మాణానికి ప్రత్యేకంగా సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్ ఏర్పాటు చేయబడగలదు. ఈ సంవత్సరం ఆఖరు లోగానే ప్రాథమిక కార్యక్రమాలు చాలావరకు పూర్తి చేయబడగలవు. పరిశ్రమ కేంద్రాలకు అగు ఏర్పాట్లు జరపడానికి ఈ సంవత్సరంలో 24. 24 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడగలదు. ఈ ఏర్పాట్ల ఫలితంగా వచ్చే సంవత్సరంలో నిర్మాణ కార్యక్రమాలు చురుకుగా కొనసాగగలవని భావింపబడుతున్నది.

సనత్ నగర్ విశాఖపట్నం పరిశ్రమ కేంద్రాలు 1956–57 లో మంజూరు చేయబడినవి. ఆ సంవత్సరంలో ఆ కేంద్రాలపై ఖర్చు ఏమీ జరగలేదు. కాని, ప్లానులు తయారు చేయడం వంటి ప్రాథమిక కార్యక్రమాలన్నీ ఆ సంవత్సరం లోనే పూర్తి చేయబడినవి. ఈ కేంద్రాలకు ఎన్నుకోబడిన భూములను కూడా పరిశ్రమల శాఖవారు స్వాధీనం చేసుకున్నారు. నిర్మాణ కార్యక్రమాలు ప్రభుత్వంలో దానికి సంబంధించిన శాఖకు అప్పగింపబడినవి.

విజయవాడ, సామర్లకోట పరిశ్రమకేంద్రాల విషయంలో కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ పొందక ముందే అనువైన స్థలాలను నిర్ణయించడం, వాటిని సేకరించడం, ప్లానులు తయారు చేయడం వంటి ప్రాథమిక కార్యక్రమాలు చాలావరకు పూర్తిచేయబడినవి.

### సాంకేతిక పరీక్షలు

కర్నూలు, ఫిబ్రవరి 12—సెప్టెంబర్ టెంగ్‌లో 1957 అక్టోబర్‌లో జరిగిన పరీక్షలకు సంబంధించిన ఓరల్, ప్రాక్టికల్ పరీక్షలు లోగడ ప్రకటింపబడిన విధంగా ఫిబ్రవరి 24 వ తేదీనుంచి 28 వ తేదీవరకు నిర్వహింపబడగలవని, ఆ పరీక్షలు కాకినాడ కేంద్రంలో మాత్రం మార్చి 1 వ తేదీన కూడా జరగగలవని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పరీక్షల నిర్వహణ శాఖవారు ప్రకటిస్తున్నారు.

కలకత్తా, ఫిబ్రవరి 11—బ్రిటన్ తూర్పు ఇండీస్ నౌకా దళాధిపతి వైస్-అడ్మిరల్ హెచ్. డబ్ల్యు. యు. చిగ్స్ నేడు "గాంధియా" పత్రికా నౌకపై పత్రికా ప్రతినిధులతో (పేసంగినా, బ్రిటన్ మాల్దీవులలో నౌకాశ్రయం నిర్మించు కొనబోవడం లేదని అన్నాడు.

## భాషా సమస్యపై కాంగ్రెసు విధానం

### ద్రవిడ కజగానికి బాగా తోడ్పడుతున్నదని రాజాజీ అభిప్రాయం

ఇండోర్, ఫిబ్రవరి 11—భాషా సమస్యపట్ల ఇండియా ప్రభుత్వం, కాంగ్రెసు అనుసరిస్తున్న విధానం ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీలకు బలం ఇస్తున్న దనే అభిప్రాయాన్ని శ్రీ సి. రాజగోపాలాచారి వ్యక్తపరిచారు.

శ్రీ ఎస్. సి. జమీందార్ (ఇండోర్) కు ఫిబ్రవరి 8 వ తేదీన ఒక లేఖ వ్రాస్తూ శ్రీ రాజగోపాలాచారి ఇంకా ఇలా పేర్కొన్నారు :—

"ద్రవిడ మున్నేట్ర కజగం, ద్రవిడ కజగం పార్టీలపై, వారి రాజకీయాలపై నాకు గల ప్రాభవం ఏమీ లేదు. భాషా సమస్యపై వారి అభిప్రాయాలు, నా అభిప్రాయాలు ఒకటిగా వున్నవి. వారికీ, నాకు మధ్య గల సంబంధం అదొక్కటే. కాని, భాషా సమస్య పట్ల ఇండియా ప్రభుత్వం, కాంగ్రెసు అనుసరిస్తున్న విధానం వారికి బలం ఇస్తున్నది."

## 17 వ తేదీన రైల్వే బడ్జెట్ ప్రతిపాదన

### లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—ప్రధాని పండిట్ నెహ్రూ నేడు లోకసభలో పార్లమెంటు బడ్జెట్ సమావేశం కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రకటన చేశారు.

ఈ సమావేశంలో హెచ్చు భాగం ఆయా శాఖల పద్దులపై చర్చలకు, వోటింగుకు వినియోగించబడుతుందని, రైల్వే బడ్జెట్టు ఈ నెల 17 వ తేదీన, జనరల్ బడ్జెట్టు 28 వ తేదీన ప్రతిపాదించబడుతాయని అన్నారు.

నౌకా వాణిజ్యపు బిల్లు, వ్యాపారపు గుర్తుల బిల్లు, బోగొట్టా సంస్థ బిల్లు, బ్యాంకింగ్ కంపెనీల (సవరణ) బిల్లు ఇతర బిల్లులు ప్రవేశపెట్టబడుతాయి. నౌకా వాణిజ్యం బిల్లు జాయింట్ కమిటీ పరిశీలనకు పంపబడుతుంది. తక్కినవి చర్చించబడుతాయి.

మామూలుపద్ధతి ప్రకారంపార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రతి వారాంతంలోను మరుసటి వారం కార్యక్రమం ప్రకటిస్తున్నాడు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—నౌకా వాణిజ్య శాఖామంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు లోకసభలో శ్రీ ఎస్.సి. సామంత్ ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఇండియా, అమెరికాల మధ్య సరకులు రవాణా చేసే వాడలకంపెనీకి అనుమతించాలనే అభ్యర్థనపై తుది నిర్ణయం ఎప్పుడు జరిగేదీ చెప్పలేనని అన్నారు.

శ్రీ ఎన్. జి. రంగా: ఈ అభ్యర్థన చేసినవారెవరండీ?

మంత్రి: ఒక ప్రైవేటు వ్యాపారి అండీ.

శ్రీ రామనాథన్ చెట్టియార్: ఈలాటివాడి విషయంలో విదేశీయులను ప్రోత్సహించరాదనే విధానం మంచి ప్రభుత్వం వైదొలగిందా?

మంత్రి: అలాటి విధానం వుందని అనుకోనండీ.

# విపణి వీథి

### సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 13—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం విల్లరధర | 72-0-0 |
| పెట్నా బంగారం | 115-7-0 |
| మూసా బంగారం | 113-8-0 |
| వెండి 100 తులాలు | 192-4-0 |
| వెండి తులం 1-కి | 1-15-0 |

### వేరుసెనగ గింజలు

| | |
|---|---|
| (531 పౌనులు) కొత్త పంట | 143-0-0 |

మొత్తం వెల రెడీ బేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

| | |
|---|---|
| 3% ఎస్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) | 290·00 |
| ఆముదం 500 తిరువత్తూరు | 310·00 |
| సేలం "తామరహంస" (37½) | 27·00 |

కొబ్బరినూనె 37½ హిండ

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 38·50 |
| రాజా బేండ్ | 37 50 |
| ఆరోస్ బ్రేకడ్ | 37·00 |

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైస్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| నెల్లికుప్పం | 110.00 |

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 13—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 189 10 0 |
| పెట్నా బంగారం | 113 12-0 |
| సవరను | 71 6-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 13—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 185.87 |
| మైసూరు బంగారం రెడీ | 115.50 |
| సవరను | 73.00 |

### ఆదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 13—

పత్తి గింజలు: ముంగారి—9 ¼.
లక్ష్మి—11 1/4 పౌనులు.
ఫారన్—9 3/4 పౌనులు.

| | |
|---|---|
| వేరుశెనగ:—కాయలు: పుట్టి | 143.50 |
| పీనట్ (గుల్లి)— | 6-6-0 |
| కోరమాండల్ | 5-15-9 |

వేరుసెనగ గింజలు పుట్టి 148.50 రూ.
వేరుసెనగనూనె: 24-5/8 పౌనులు ఫిబ్రవరి 14.10; మార్చి 14.16; ఏప్రిల్ 14.32.
వేరుసెనగ పిండి: టన్ను రు. 206·8

### న్యూయార్కు ప్రత్తి (మార్చి)

న్యూయార్కు, ఫిబ్రవరి 12—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.00 |
| నేటి క్లోజింగ్ .... | 34.99 |

# గిరిజన సంక్షేమం

## మంత్రి శ్రీ సంజీవయ్యగారు చెయిర్మన్‌గా 20 మంది సభ్యులతో సలహాసంఘం ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 12—గిరిజన సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై సలహా లివ్వడానికి సాంఘిక సంక్షేమ, కార్మిక శాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు చెయిర్మన్‌గా 20 మంది సభ్యులతో సలహా సంఘాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఈ సలహా సంఘంలో చెయిర్మన్ కాక మరి ముగ్గురు అధికార సభ్యులు, ఒక పార్లమెంటు సభ్యుడు, ఏడుగురు అసెంబ్లీ సభ్యులు, షెడ్యూల్డు జాతులకు చెందిన ఎనిమండుగురు ప్రముఖులు వున్నారు.

ఈ సంఘంలో సాంఘిక సంక్షేమ శాఖా డైరెక్టర్, సహకార సంఘాల రిజిస్ట్రార్, అటవీ శాఖ చీఫ్‌కన్సర్వేటర్ ముగ్గురూ అధికార సభ్యులు.

అనధికార సభ్యుల పేర్లు ఇవి: శ్రీ కె. వీరన్న పడాల్ (ఎం.పి.), శ్రీ ఏ. లక్ష్మనాయుడు, శ్రీ బోయిన రాజయ్య, శ్రీ యం. మాచిరాజు, శ్రీ జి. రాము, శ్రీ కె. కాశీరామ్, శ్రీ దొడ్డ నరసయ్య, శ్రీమతి వాణీరమణరావుగార్లు (అసెంబ్లీ సభ్యులు), శ్రీయుతులు కె. ముత్యాలు జి. ఇ. బహదూర్, సి హెచ్. నరసరెడ్డి, కాకా సామయ్య, బి. లక్ష్మణ్‌నాయక్, సుగాలీ, పి. రాఘవులు, డి. హనుమంతరావుగార్లు.

ఈ సంఘ సమావేశాలకు సాంఘిక సంక్షేమ, కార్మిక శాఖల కార్యదర్శి, మహిళా సంక్షేమ శాఖా డైరెక్టర్, షెడ్యూల్డు జాతుల, షెడ్యూల్డు తరగతుల రీజియనల్ అసిస్టెంట్ కమిషనర్, సాంఘిక సంక్షేమ శాఖా డైరెక్టర్ శ్రీ ఎస్. నాగప్పగారు ప్రత్యేకంగా ఆహ్వానింపబడగలరు.

ఈ సలహా సంఘం మూడు మాసాలకు ఒకసారి సమావేశం కాగలదు.

## 600 మంది చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

### 144 వ సెక్షన్ అమలు

యలమంచిలి, ఫిబ్రవరి 12—ఏటికొప్పాక చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు సుమారు 600 మంది 8 వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు. కొందరు సత్యాగ్రహం చేస్తున్నారు. పికెటింగ్ శాంతియుతంగా జరుగుతున్నది. ఈరోజున 20 మంది కార్మికుల ఫ్యాక్టరీ గేటుదగ్గర పికెటింగ్ చేస్తున్నారు. మూడు రోజుల క్రితమే ఈ ప్రాంతంలో 144 వ సెక్షన్ అమలు పరచబడింది. ఇంతవరకు అరెస్టులు జరగలేదు.

ఫ్యాక్టరీ లేబర్ యూనియన్‌వారు సదరు సంఘం సభ్యులు నలుగురిని ఫ్యాక్టరీ యజమానులు అక్రమంగా పనిలోనుంచి తొలగించారని, పనివారికి అన్ని ఫ్యాక్టరీలలో వలె బోనస్ యివ్వబడలేదని, ఫ్యాక్టరీలోని ఖాళీ స్థానాలలో సమర్థతతో పనిచేసేవారికి ప్రమోషన్లు యిస్తూ, ఫిట్టర్ల సమస్యను పరిష్కరించవలసినదని, సీజన్ కాని కాలంలో నిరుద్యోగులుగా వున్న పనివారికి పనులు కల్పించాలని, కళాసీ పనులు కూలీలచే గాక, కళాశీలచేతనే చేయించాలని కోరారు.

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు జిల్లా లేబర్ ఆఫీసర్ మొదలగు ఉద్యోగులు ఫ్యాక్టరీ వద్దనే వుండి, ప్రభుత్వానికి కార్మికుల కనీస కోర్కెలు తెలియపర్చగలమని, సమ్మె విరమించుకొనవలసినదని విజ్ఞప్తి చేశారు.

కాని, ఆంధ్ర సహకార ఫ్యాక్టరీ కనుకనాటాదారులు తాము స్వయంగా పూనుకొని ఫ్యాక్టరీ పనికి ఎట్టి విఘ్నాలు జరుగకుండా పనులు జరిపిస్తున్నారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12— విమాన ప్రయాణపు ఛార్జీలను హెచ్చించడానికై ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ చేసిన ప్రతిపాదనలను ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోకసభలో వివరించబడింది.

## అస్సాంలో పాకిస్తానీల అక్రమ ప్రవేశం

### రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—పాకిస్తాన్ సైనికులు గడచిన అస్సాం సరిహద్దులో ఇండియా ప్రాంతంలో అక్రమంగా ప్రవేశించి, కొందరు భారతీయులపై కాల్పులు సాగించి, ఫోగ్‌నంగ్ ఘాట్‌నుంచి భారతీయులకు సంబంధించిన ఒక్క పడవను తీసుకువెళ్లినందుకు పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన తెలుపవలసిందిగా భారత ప్రభుత్వం కరాచీలోని తన హైకమిషన్‌కు ఆదేశమిచ్చిందని, విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మి మీనన్ నేడు రాజ్యసభలో శ్రీ ఎన్. ఎస్. చౌహాన్ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. జిల్లా అధికారుల స్థాయిలోను, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలోను నిరసనలు పంపబడ్డాయని ఆమె అన్నది.

శ్రీమతి లక్ష్మిమీనన్ ఈ దుర్ఘటన వివరాలు తెలిపినమీదట, ఇలాటివాటి ఆందోళన తెలియజేస్తూ, వాటిని ప్రభుత్వం అరికట్ట లేకపోవడంలో గల అసమర్థతను విమర్శిస్తూ పలువురు అనుబంధ ప్రశ్నలు వేశారు.

ఆ మీదట ప్రధాని నెహ్రూ సమాధానం చెబుతూ, అలాటి దుర్ఘటనల ముఖ్యమే అయినప్పటికీ సైన్యం యుద్ధానికి తలపడవలసినంత ముఖ్యమైనవి కావని, ఇలాటివి దొంగ రవాణా అరికట్టే సందర్భాలలో జరుగుతాయని వివరించారు.

## రాజమండ్రిలో స్టేడియం నిర్మాణం

### త్వరలో జరగగలదట

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 10—స్థానిక ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల వ్యాయామ సంఘవార్షికోత్సవ సభ 8 వ తేదీన రాజమండ్రి చెయిర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావుగారి అధ్యక్షతను జరిగింది. ఆటల పోటీలలో గెలిచినవారికి వీరభద్రరావుగారు బహుమతులు పంచిపెట్టారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏ. యస్. త్యాగరాజగారు మాటాడుతూ కళాశాలకు తగిన క్రీడా స్థలంలేని లోటును గురించి చెప్పారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో ప్రతి విద్యార్థి శారీరక, మానసిక వికాసాలకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ క్రీడాభివృద్ధికై స్టేడియం నిర్మించే నిమిత్తం మునిసిపల్ బడ్జెట్‌లో 50 వేల రూపాయలు కేటాయించబడిందనీ, కేంద్ర ప్రభుత్వం కూడా యిచ్చే డబ్బుతో త్వరలోనే మంచి స్టేడియం తయారుకాగలదనీ కూడా ఆయన అన్నారు.

ఫిజికల్ డైరెక్టర్ శ్రీ హెచ్. డి. రెడ్డిగారి వందనాలతో కార్యక్రమం ముగిసింది.

1958 ఫిబ్రవరి 14, శుక్రవారం
హేమలంబనామ సంవత్సర
మాఘ బహుళ ఏకాదశి
ఏకాదశి సా॥ 4-2 గంటలవరకు
మూల ప॥ 2-50 గంటలవరకు
వర్జ్యం: ప॥ 1-10 నుంచి 2-50 గంటలవరకు
రా॥ 12-57 నుంచి 2-38 గంటలవరకు





విజయవాడ - లీలామహల్ | హైదరాబాద్ - దీపక్ మహల్
కర్నూలు - విక్టరీ టాకీస్ | సికింద్రాబాద్ - ప్లాజా
ఆంధ్ర ప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్, విజయవాడ, సికింద్రాబాద్, గుంటకల్.

మద్రాసు శ్రీ పద్మనాభ థియేటరులో
14-2-58 శుక్రవారంనుంచి | రోజూ 3 ఆటలు
"జనం జనం కే ఫేరే" నిర్మించిన ఎస్.ఎన్. త్రిపాఠీచే తయారుచేయబడిన మరొక మహత్తర పౌరాణిక సంగీతమయ నాటకము. ఆర్యావర్తపు స్వర్ణయుగం నాటి సంఘటన.
శ్రీరాముడికి, ఆయన భక్తాగ్రేసరుడు హనుమంతుడికి సాగిన మహా యుద్ధం.
రవికళా చిత్రవారి రాం హనుమాన్ యుద్ధ (హిందీ)
తమిళ సమీక్షతో తారాగణం :—
నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, ప్రేం అదీబ్, షాలిని, దుర్గాఖోటే, ఎస్.ఎన్. త్రిపాఠీ.
కథ: విశ్వనాథ పాండే | పాటలు: శైలేంద్ర.
ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్

తెల్లని దుస్తులను తెల్లగాను,
రంగుదుస్తులను ప్రకాశవంతంగాను ఉతుకును.
కావేరి
బార్ సబ్బు

మెట్టూర్ కెమికల్‌వారి ఉత్పత్తి
MC.457.TE

లక్షలాది ప్రజలు వాడునది!
గుణమునకు-సరసతకు
జామా ఆయిల్
అమర్‌కోస్
అసలు గ్లూకోస్ పౌడర్
ఉత్సాహమునకు బలమునకు


జామా ఇన్‌హేలర్
జామా రబ్


జామా
ఆయిల్ & రబ్
జలుబుకు, దగ్గుకు
తలనొప్పులకు
అమీర్‌చంద్ కోబాచంద్
కన్నడులు మదరాసు-1

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును వాడుచున్నట్టి కోట్లకొలదీ జనులలో మీరున్నూ చేరవలసి యుండుటకు ముఖ్య కారణములు

1 మీ పను చిగుళ్లు: ఫోర్‌హన్స్ పను చిగుళ్ల వ్యాధుల దారుణ విధ్వంసమునుండి మిమ్ములను రక్షించును. నెత్తురు కారే పనుచిగుళ్లు, చిల్లులతో మెత్తబడిన పనుచిగుళ్లు, మందే మృదువైన పనుచిగుళ్లు ఫోర్‌హన్స్ టూత్‌పేస్టుతో మెల్లగా తోమబడవలెను త్వరితంగా అవి తిరిగి ఆరోగ్యవంతంగా గట్టిపడును. ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు ఒక్కటే డాక్టర్ ఆర్. జె. ఫోర్‌హన్స్ గారి ప్రత్యేక పైయోరియా-విరోధక ఔషధమును గలిగియున్న పండ్లుతోముకొనే పేస్టు.

2 మీ ఆరోగ్యము: పనుచిగుళ్ల వ్యాధుల సామాన్య ఆరోగ్యమునకు హానికలిగించునని మీరు గుర్తింతురా? ఉపేక్షించకండి—ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును వాడి మీ పనుచిగుళ్లను ఈ భయంకర వ్యాధులనుండి కాపాడుకోండి. మీ ఆరోగ్యము కాపాడబడును కూడ.

3 మీ ఊపిరి : మీ ఊపిరి దుర్వాసనవల్ల మిత్రులచేత వర్జింపబడకండి. "ఫోర్‌హన్స్" టూత్‌పేస్టు మీ నోటిని పరిశుభ్రంగా నుంచును—మీ ఊపిరి దుర్వాసన లేకుండా వుండును. ఊపిరి పరిశుభ్రంగా వుండాలంటే నాలుకయున్న అంగిలికూడా పరిశుభ్రంగా నుండవలెను. కొంచెం ఫోర్‌హన్స్‌ను మీ నాలుకమీదవేసి టూత్ బ్రష్‌తో లేదా వ్రేలితో మెల్లగా దానిని తోమండి; ఆహార అణువులన్నియును క్రిములన్ను ఫోర్‌హన్స్ టూత్‌పేస్టువల్ల త్వరితంగా తొలగింపబడును.

4 మీ చిరునవ్వు : ఆరోగ్యవంతంగా మెరిసే తెల్లని పలు వరుస గొప్ప సొత్తు ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు పండ్లను గట్టిగాను ఆరోగ్యవంతంగాను వుంచును దానిలో క్రిమి విధ్వంసకమైనట్టిన్ని దంతక్షయమును అరికట్టునట్టిన్ని ఒక ప్రత్యేక ఔషధమున్నది. ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు మీగడవంటి టూత్‌పేస్టు, అది పండ్లను, ప్రకృతి మెరుగు చెడనీయకుండా, పుంత దలంచిన రీతిగా మెరుగు పెట్టును.

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు


ఒక దంతవైద్యునిచేత సృష్టించబడిన టూత్‌పేస్టు
GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.
H-112

మీ ఇంటికొక

రేడియో అవసరం


మీ డ్రై బ్యాటరీ రేడియోకి దీర్ఘకాలం పనిచేసే
EVEREADY
TRADE-MARK


"ఎవరెడి" రేడియో బ్యాటరీలు అవసరం
రేడియో వారం—ఫిబ్రవరి 9 నుంచి ఫిబ్రవరి 15, 1958 వరకు
నేషనల్ కార్బన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
NCA 1070


Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938,
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 38
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శనివారం
15-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

801144

**దక్షిణ ధ్రువం దాటి సోవియెట్ దళం పురోగతి**

లండన్, ఫిబ్రవరి 15—దక్షిణ ధ్రువ ప్రాంతంలో పరిశోధనలు జరుపుతున్న సోవియట్ యూనియన్ విజ్ఞాన శాస్త్రజ్ఞుల దళం ఇంతవరకు ఏ మానవుడు మెట్టని ప్రాంతాన్ని చేరిందని మాస్కో రేడియో నేడు ప్రకటించింది. సోవియట్ ట్రాక్టర్, స్లెడ్జ్ దళం అంటార్కిటిక్ తీరానికి 2000 కిలో మీటర్ల లోపలి ప్రాంతాన్ని ఈ నెల 10 వ తేదీనచేరి స్థావరాన్ని నెలకొల్పిందనికూడ ఈ రేడియో తెలిపింది. ఈ స్థావరం అంటార్కిటిక్ తీరంనుంచి ఇదివరకు ఎవరూ వెళ్లనట్టి దూరంలోవుంది. సముద్రమట్టానికి 3,700 మీటర్ల ఎత్తువున్న ఈ స్థావరం ఇకమీద "సోవియెట్ ప్లేటో" అని వ్యవహరించబడుతుందట. శ్రీ విటల్ బాబరికిన్ నాయకత్వంలో బయలుదేరిన సోవియట్ వైజ్ఞానికులు ఈ స్థావరంలో శీతకాలం గడుపుతారు. ఇక్కడ ఉష్ణోగ్రత జీరో సెంటిగ్రేడుకు 85 డిగ్రీలు తక్కువగా వుంటుంది.

# రాజకీయ పక్షాల ప్రభావంనుంచి విశ్వ విద్యాలయాలకు రక్షణ

## కొన్ని అఖిల భారత సంస్థలకుకూడ మితిమీరిన ఆధిపత్యం తగదని డాక్టర్ లక్ష్మణస్వామి ముదలియార్ ఉద్బోధ

## "ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తర్ఫీతు చేయడమే యూనివర్శిటీల ముఖ్య కర్తవ్యం"

### శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ప్రథమ స్నాతకోత్సవ సభలో ప్రసంగం

తిరుపతి, ఫిబ్రవరి 14—

సుశిక్షితులైన ఉత్తమ పౌరులనుగా విద్యార్థులను తర్ఫీతు చెయ్యడం విశ్వ విద్యాలయాలు సాధించవలసిన ఘన కార్యాలన్నిటిలో మిక్కిలి ముఖ్యమైనది. అయితే, యిందుకు ప్రతికూలమైన శక్తుల ప్రభావం నేడు దేశంలో బలీయంగా వుంది. విద్యార్థులను తమతమ పార్టీలలోకి రాజకీయ పక్షాలు లాగడం మిక్కిలి దురదృష్టం." అని మద్రాసు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ నేడు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రథమ పట్టప్రదానోత్సవంలో స్నాతకోపన్యాసంచేస్తూ హెచ్చరిక చేశారు.

కొన్ని అఖిల భారత సంస్థలు యూనివర్శిటీల విద్యా విధానాన్ని అన్ని విషయాలలో తమతమ భావాల కనుగుణంగా నిర్ణయించడానికి, యూనివర్శిటీలపై పెత్తనం చెయ్యడానికి సిద్ధపడ్డం చాలా శోచనీయమని, యిందువల్ల వృత్తులకు సంబంధించిన యూనివర్శిటీ విద్యాభివృద్ధికి భంగం కలుగగలదనికూడా ఆయన పక్కాణించారు.

డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ తన ఉపన్యాసంలో యింకా ఇలా చెప్పారు:

"ఆలిండియా డెంటల్ కౌన్సిల్, ఆలిండియా ఫార్మస్యూటికల్ కౌన్సిల్, ఆలిండియా నర్సింగ్ కౌన్సిల్ వంటి అఖిల భారత సంఘాలు కొన్ని యూనివర్శిటీల విద్యా విధానాన్ని అన్ని విషయాలలో తమకు తోచిన విధంగా మార్పులు చేయించడానికి యూనివర్శిటీ విద్యపై పెత్తనం వహించడానికి ప్రయత్నించడం శోచనీయం. యూనివర్శిటీలకు ప్రవీణుల సలహాలు అవసరం లేదని, అవి కుక్క గొడుగుల వంటివని భావించ తగదు.

"ఇట్టి అఖిల భారత సంఘాలకు మితిమీరిన అధికారా లివ్వరాదు. మితిమీరిన అధికారాలివ్వడంవల్ల వృత్తి విద్యల అభివృద్ధికి భంగం కలుగ గలదు. ఈ విషయం అంతర్విశ్వ విద్యాలయ సలహా సంఘం తీవ్రంగా ఆలోచించడం అవసరం. యూనివర్శిటీల విషయంలో ఈ అఖిల భారత సంఘాలు అనుసరించ దగు విధానమేదో స్పష్టీకరించడం మంచిది."

యూనివర్శిటీలు పరిష్కరించవలసిన వివిధ సమస్యలను గురించి ఆయన ముచ్చటిస్తూ ఇలా తెలియజేశారు.

"విద్యార్థులను సుశిక్షితులైన ఉత్తమ పౌరులనుగా తర్ఫీదు చెయ్యడం యూనివర్శిటీలు నిర్వహించ వలసిన విధులలో మిక్కిలి ముఖ్యమైన వి. అయితే, యిందుకు ప్రతికూలంగా పనిచేస్తున్న శక్తుల ప్రభావం బలీయంగా వున్నది. విద్యార్థులను తమ తమ పార్టీలలోకి లాగడానికి వివిధ రాజకీయ పక్షాలు సిద్ధపడడం మిక్కిలి దురదృష్టం. విద్యార్థి సంఘాలకు—ఏ రాజకీయ పక్షాలకు అనుబంధం చెయ్యబడినవో వాటి పేరు పెట్ట బడుతున్నవి. విద్యార్థులకు రాజకీయాలను గురించిన పరిజ్ఞానం లేని వుండరాదని కాదు. విద్యార్థి సంస్థలతో రాజకీయపార్టీల నాయకులు విశేషంగా సంబంధం పెట్టుకొనడం వల్ల విద్యార్థులలో విభేదాలు ప్రబలిపోతున్నవి. విద్యార్థులలో వర్గాలేర్పడుతున్నవి. పరస్పరం విముఖత్వం ఎక్కువవుతున్నది. తతఫలితంగా యూనివర్శిటీ విద్యార్థులలో క్రమ శిక్షణ తగ్గిపోతున్నది. అవిధేయత పెచ్చుపెరిగి పోతున్నది

"విద్యార్థులలో క్రమ శిక్షణ, విధేయత చాలా ముఖ్యం. విద్యార్థుల శ్రేయస్సు కొరకే వాటిని వారికి అలవరచాలి. విద్యార్థులు విధేయత, క్రమ శిక్షణ అలవరచుకుంటే తరువాత వారు పై శిక్షణవల్ల విశేష ప్రయోజనం పొంద గలుగుతారు.

"యూనివర్శిటీ విద్య ముగించిన విద్యార్థి సర్వతోముఖ విద్యాంసుడని అనుకొనడం తగదు. అతడు యావజ్జీవం విద్యార్థిగా జ్ఞానార్జన చెయ్యడానికి ప్రయత్నించే వాడు కాగలగాలి. తనివి తీరని జ్ఞాన తృష్ణతో జీవితానికి, సమాజ క్షేమానికి సంబంధించిన, ఉత్తమ పౌర ధర్మ నిర్వహణకు సంబంధించిన అన్ని విషయాలు సరిగా అవగాహన చేసుకొన గలగాలి.

"శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ఇప్పుడు దేశంలో వున్న యూనివర్శిటీ లన్నిటిలో మిక్కిలి చిన్నది కాదు. ఈ యూనివర్శిటీ స్థాపించిన తరువాత దేశంలో వివిధ ప్రాంతాలలో అనేక యూనివర్శిటీలు స్థాపించబడినవి. ఈ యూనివర్శిటీ ఆదర్శప్రాయమైనది కాగలదని మన మాశించవచ్చు. పరాపర విద్యల కిది ఆట పట్టు కాగలదు. పారమార్థికతను ప్రబోధించడంతో పాటు, ఆధునిక యుగ ధర్మాని కనుగుణంగా ఐహిక విషయాల పట్ల ఆసక్తిని, ఉత్కృష్టమైన దెక్కడ వున్నా గ్రహించి, స్వీకరించే ఔదార్యాన్ని ఈ విశ్వవిద్యాలయం ప్రబోధించ గలదు.

#### విశ్వవిద్యాలయాలకు స్వాతంత్ర్యం

"విద్యా విధానంలో విషమ పరిస్థితి ఏర్పడిందని అనేకమంది చెబుతుండడం పరిపాటి అయింది. యూనివర్శిటీలకు జాతీయ జీవితానికి సన్నిహిత సంబంధం వుండాలని అంటున్నారు. ఈ కాలాని కనుగుణంగా నిత్య జీవిత సమస్యలతో సంబంధించి వుండాలని చెబుతున్నారు. ఈ మాటలను కాదనక్కరలేదు. యూనివర్శిటీలు ఈ కాలంలోని విశిష్ట పరిస్థితులను, ప్రత్యేక సమస్యలను గుర్తించి తదనుగుణంగా తమ పాత్రను నిర్వర్తించాలి అన్న మాట న్యాయమే. ఈ విషయంతోపాటు యూనివర్శిటీలకు కొంత స్వాతంత్ర్యం కూడా అవసరమన్న విషయం గుర్తించాలి. తమ పాత్రను

(మిగతా 2 వ పేజీలో)

### కృపలానీ పొరబాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—ప్రజా-సోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ నేడు లోకసభలో ప్రెసిడెంట్ ప్రసంగంపై ఉపన్యసించినపుడు మాటలు తడబడిపడి కాంగ్రెస్‌తో తనకు కల దీర్ఘ సాంగత్యాన్ని వెల్లడించాడు.

ఎల్. ఐ. సి (జీవితభీమా కార్పొరేషన్) విచారణ గురించి ఆయన ప్రస్తావించి నప్పుడల్లా తనకు తెలియకుండానే, తలవని తలంపుగా "ఏ. ఐ. సి. సి. విచారణ" అనే పదాలు పొర్లినవి.

అంత సభ్యులు నవ్వగా శ్రీ కృపలాని యిలా అన్నాడు:

"విశిష్టమైన సంస్థకు (ఏ. ఐ. సి. సి.) పన్నెండేళ్లు కార్యదర్శిగా పనిచేసినందువల్ల ఎల్. ఐ. సి కి బదులు ఏ. ఐ. సి. సి అనడం అలవాటుతో పొరబాటు. ఇప్పుడు ఆ సంస్థకు (ఏ. ఐ. సి. సి.) చెడ్డ రోజులు వచ్చినవి."

### సిమెంట్ ఉత్పత్తికి చిన్న సంస్థలు

#### ప్రతి రాష్ట్రంలోను స్థాపించే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—సాలీనా 66,000 టన్నుల సిమెంట్ నుత్పత్తి చేయగల ఫ్యాక్టరీని రాజస్థాన్‌లో నిర్మించడానికి ఒక ప్రణాళిక ఆమోదించబడిందని శ్రీ దామసీ ప్రశ్నకు లోకసభలో నేడు పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా సమాధానం చెప్పారు ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాంటి చిన్న ఫ్యాక్టరీల సంస్థాపన విషయమై పరిశీలన జరుగుతున్నదని ఆయన అన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌ను స్వపరిపాలనాధికా రంగల భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విభజించాలని కోరుతున్న నేషనల్ అవామీ పార్టీ త్వరితంగా ఎన్నికలు జరగడానికి వీలుగా తన వాదనను కొంత కాలం నిలిపివేయగలదట.

## ముంద్రాతో జీవితభీమా కార్పొరేషన్ బేరం గురించి పోలీసు విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—ముంద్రా కంపెనీల వాటాలను జీవిత భీమా కార్పొరేషన్ ఖరీదు చేయడం గురించి పోలీసు దర్యాప్తుతో సహా సమగ్రమైన విచారణకు ఉత్తరువులు జారీ చేయబడినవి.

హరిదాస్ ముంద్రాకు ఢిల్లీలో ప్రతినిధిగా వ్యవహరిస్తున్నాడని చెప్పబడుతున్న యల్. సోధనీ ఇల్లును నిన్న ఉదయం నాలుగు గంటల సేపు పోలీసులు సోదాచేసి, ముంద్రా కంపెనీల వాటాల బేరానికి సంబంధించినవని చెప్పబడుతున్న కొన్ని కాగితాలను స్వాధీనపరచుకున్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామాను ఆమోదిస్తూ ప్రధాని నెహ్రూ వ్రాసిన సమాధానంలో దురదృష్టకరమైన ఈ ఉదంతానికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడి కాలేదని పేర్కొన్న సంగతి గమనించడం మంచిది.

ప్రస్తుతం ఈ విషయాన్ని గురించి ఇండియా ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని, సత్యాన్ని వెల్లడించడానికి అన్ని విధాలా కృషి జరుపబడగలదని తెలుస్తున్నది.

#### ముంద్రాకు జరిమానా

కలకత్తా, ఫిబ్రవరి 13—హరిదాస్ ముంద్రాకు చెందిన జెస్సప్స్ కంపెనీ డైరెక్టర్లు అయిదుగురిపై ఇటీవల దాఖలు చేయబడిన మూడు క్రిమినల్ కేసులను విచారించిన కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు నేడు తీర్పు చెప్పారు.

కంపెనీల చట్టంలోని 168 వ సెక్షన్ కింద జెస్సప్స్ కంపెనీకి 100 రూపాయలు, డైరెక్టర్లు అయిదుగురికి తల కొక 125 రూపాయలు, జరిమానాలు విధించబడినవి. వెంటనే జరిమానాలు చెల్లించబడినవి.

ఈ కంపెనీ డైరెక్టర్లు అయిదుగురు హరిదాస్ ముంద్రా, సెటిల్వెల్, గ్రాహం, మిచెల్, తాపూరియాలపై కంపెనీ వాటాదార్ల వార్షిక సమావేశాన్ని జరపనందుకు వారిపై క్రిమినల్ కేసులు పెట్టబడిన సంగతి, ఈ కేసులు విచారించబడిన సంగతి పాఠకులకు విదితమే.

#### మరొక కేసు

బొంబాయి, ఫిబ్రవరి 13—హరిదాస్ ముంద్రా ఆయన ఆయన సోదరుడు తులసీదాస్ ముంద్రాలపై విదేశ ద్రవ్య మారకం నిబంధనలను ఉల్లంఘించినారని బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ కోర్టులో దాఖలు చేయబడిన కేసు నేడు విచారణకు రాగా, మార్చి 18 వ తేదీకి వాయిదా వేయబడింది.

శ్రీ కె. వి. సోమ్‌జీతోపాటుగా, ముంద్రా తరపున వాదిస్తున్న శ్రీ ఎస్. కె. అంబేకర్ తను నేడు కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుకావలసి వున్నందున ఇక్కడ వాయిదా నిప్పించవలసిందిగా కోరుతూ శ్రీ ముంద్రా తనకు టెలిగ్రాం పంపించినటు చెప్పాడు.

ఇండర్ మహరాజా వద్ద ముద్దాయి లిద్దరు 12500 పౌనులు అప్పుచేసి, దానిని ఇంగ్లండులో తమ ఖాతాలో జమ కట్టించుకొనడానికి తగిన మొత్తాన్ని భారతీయ నాణ్యాలలో వారు చెల్లించినారని ప్రాసిక్యూషన్ వారి వాదం.

## కృష్ణా జిల్లాలో బస్సు మార్గాల జాతీయకరణ

### ముందుగా నాలుగురూట్లు స్వాధీనం చేసుకోగలమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు ఫిబ్రవరి 13—ఆంధ్రప్రాంతానికి రోడ్డు రవాణా జాతీయకరణ విధానాన్ని విస్తరింపజేసే కార్యక్రమంలో ప్రథమఘట్టంగా కృష్ణాజిల్లాలో ప్రయివేట్‌రంగంలోని నాలుగు రూట్లను స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నే డిక్కడ వెల్లడించారు.

ఈ నాలుగు రూట్లను ఏప్రిల్ 1 వ తేదీ నుంచి రోడ్డు రవాణా కార్పొరేషన్ నడుపగలదని, కార్పొరేషన్ వచ్చే సమావేశంలో తుది సారిగా రూట్లు ఎన్నుకోబడగలవని ఆయన ప్రకటించారు.

### చేనేత పరిశ్రమ అభివృద్ధికి పథకాలు

#### 21 లక్షలు మంజూరు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13—వివిధ రాష్ట్రాలలో పత్తి, పట్టు, ఉన్నిచేనేత పరిశ్రమను అభివృద్ధి చేయడానికి అనేక పథకాలను ఇండియా ప్రభుత్వం ఆమోదించింది. ఈ పథకాలను అమలు జరిపే నిమిత్తం వివిధ ప్రాంతాలకు మొత్తం 21 లక్షల రూపాయలకు పైగా మంజూరు చేయబడింది.

ఈ పథకాల క్రింద సహకార సంఘాలలోని చేనేత పనివారికి నిర్వహణ పెట్టుబడి సమకూర్చడం, పరికరాలు, సామగ్రి సరఫరా చేయడం, అదనపు విక్రయశాలలను ప్రారంభించడం, అంతర్రాష్ట్రీయ డిపోలను, అద్దకపు కార్ఖానాలను నెలకొల్పడం, చేనేతపనివారి వసతి వాడల పునరుద్ధరణ, కొత్త వాడల స్థాపన జరుగుతుంది. మంజూరు చేసిన మొత్తంలో 8.8 లక్షలు పత్తి చేనేత పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం వినియోగించబడుతుంది. సహకార సంఘాలలో చేరే 5000 మగ్గాలకు పెట్టుబడి వ్యయాన్ని సమకూర్చే నిమిత్తం పశ్చిమ బెంగాల్‌కు సుమారు 5 లక్షల రూపాయలు ఋణం మంజూరు చేయబడింది. లోగడ ఇందు నిమిత్తం 10 లక్షల రూపాయలు మంజూరు చేయబడింది.

### లఘు పరిశ్రమలకు 38 లక్షలు

#### 1958-59 సంవత్సరానికి ఆంధ్ర ప్రభుత్వంచే మంజూరు

తిరుపతి, ఫిబ్రవరి 12—లఘు పరిశ్రమల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1958—59 సంవత్సరానికి 38 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడానికి నిశ్చయించుకున్నట్టు తెలుస్తున్నది. ఈ సొమ్ములో ఒక్క పైసా కూడా వచ్చే సంవత్సరం ఖర్చు కాకుండా మిగిలిపోరాదని ప్రభుత్వం సంకల్పించింది.

ఇదివరలో కొన్ని పద్ధతుల క్రింద ఖర్చు కాకుండా మురిగిపోయిన డబ్బు తక్కువగా వున్న పరిశ్రమలకు వినియోగించడానికి అనుమతించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నది.

గత సంవత్సరం ఆంధ్రలో చేతితో తయారుచేసే కాగితపు పరిశ్రమకు లక్ష రూపాయలు కేటాయించబడినట్టు చెప్పబడుతున్నది. ఆ పరిశ్రమకు ఎవ్వరూ ముందుకు రానందున ఆ సొమ్ము మురిగిపోయింది. చర్మ పరిశ్రమకు 7,600 రూపాయలు కేటాయించబడినవి. ఆ సొమ్ము త్వరలోనే ఖర్చు అయిపోయింది. మరి కొంత సొమ్ము కావలసి వచ్చింది. కాగితపు పరిశ్రమకు లోగడ కేటాయించబడి, మురిగిపోయిన సొమ్మును తిరిగి యిప్పుడు చర్మ పరిశ్రమకు మంజూరు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంటే, ఆ సొమ్ము చర్మ పరిశ్రమ కివ్వబడేది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—భోపాల్‌లో నిర్మించబడుతున్న భారీ ఎలక్ట్రికల్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలో 1960–61 సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని ఇండియా ప్రభుత్వం పరిశ్రమల శాఖామంత్రి శ్రీ మనుభాయ్‌షా నేడు లోకసభలో శ్రీ వి. పి. శుక్ల ప్రశ్నకు జవాబు చెప్పారు.

### సర్దార్ అబ్దుల్ రాబ్ నిష్టర్ కాలధర్మం

#### పాకిస్తాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు

కరాచీ, ఫిబ్రవరి 14—పాకిస్తాన్ అగ్ర రాజనీతిజ్ఞుడు సర్దార్ అబ్దుల్ రాబ్ నిష్టర్ నేడు గుండెజబ్బుతో ఆకస్మాత్తుగా మరణించాడు.

ఈయన వయస్సు 59 సంవత్సరాలు.

పాకిస్తాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడుగా వున్న నిష్టర్ చాల శక్తిమంతుడైన రాజనీతిజ్ఞుడని ప్రతీతి. ఈయన కొంత కాలంగా రక్తపు పోటులోను, గుండెజబ్బులోను బాధపడుతున్నాడు. గుండెపోటుతో నేడు వుదయం మరణించాడు.

ఈయనకు భార్య, ఇద్దరు కుమారులూ వున్నారు.

ఈయన అవిభక్త భారతం తాత్కాలిక ప్రభుత్వం ముస్లింలీగ్ ప్రతినిధిగా నియమించబడ్డాడు. ఈయన జన్మస్థానం సరిహద్దు రాష్ట్రం. ఈయన చాలా చిన్నవయస్సులోనే న్యాయవాది వృత్తిద్వారా రాజకీయాలలో ప్రవేశించాడు. పెషావరులో న్యాయవాది వృత్తిలో వుంటూ 1929 లో పెషావర్ మునిసిపాలిటీ కమిషనర్ అయ్యాడు. అటుతర్వాత 10 సంవత్సరాలపాటు వరుసగా ఆ పదవికి ఎన్నుకోబడ్డాడు. 1943 నుంచి 45 వరకు సరిహద్దు రాష్ట్రం ఆర్థిక మంత్రిగా వున్నాడు.

1946 లో జనాబ్ జిన్నా నియమించిన ముస్లింలీగ్ డైరెక్టరేట్ యాక్షన్ కమిటీలో సభ్యుడుగా వున్నాడు. భారత విభజనకు ముందు 1946—47 లో భారత ప్రభుత్వం స్టేట్ కౌన్సిల్ సభ్యుడుగా వున్నాడు.

అవిభక్త భారతం రహదారిశాఖ మంత్రిగా వున్నప్పుడు ఫ్రాన్స్, నెదర్లాండ్స్, అమెరికాలలో విమానయానం ఒడంబడికలో సంతకాలు చేశాడు. పాకిస్తాన్ ప్రథమ మంత్రివర్గంలోను రహదారి శాఖామంత్రిగావున్నాడు. 1949 వరకు మంత్రిగావుండి. తర్వాత పంజాబు గవర్నర్‌గా నియమితుడయ్యాడు.

రెండు సంవత్సరాల తర్వాత నిజాముద్దీన్ ప్రధానిగా ఏర్పడిన మంత్రివర్గంలో చేరాడు. ఈ మంత్రివర్గం సంవత్సరం తర్వాత గవర్నర్—జనరల్ ఘులాం మహమ్మద్‌చే బర్తరఫ్ చేయబడింది.

అప్పటినుంచి ఈయన పాకిస్తాన్ ముస్లింలీగ్‌కు మార్గదర్శకుడుగా సర్వవర్గ మోదం పొందిన నాయకుడుగా వున్నాడు.



మిత్రరాజ్య సమితిలోని అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ హెన్రీ కాబట్‌లాడ్జి సతీసమేతంగా గత 12 వ తేదీన ఢిల్లీ వచ్చినపుడు శ్రీ కృష్ణమీనన్ వారికి స్వాగతమిచ్చారు

## "కాశ్మీర్ ఇండియాలో పూర్తిగా అంతర్భాగం"

### ప్రెసిడెంట్ హొ చి-మిన్ ఉద్ఘాటన

కలకత్తా, ఫిబ్రవరి 14—

కాశ్మీర్ పూర్తిగా ఇండియాకు చెందినట్టి భూభాగమని ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హో-చి-మిన్ నిన్నరాత్రి ఇక్కడ వక్కాణించారు.

ఇండియాలో అధికారరీత్యా తన పదిరోజుల పరటన పరిసమాప్తమైన పిదప నిన్న రాత్రి రాజభవన్‌లో జరిపిన పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఇంతవరకు తాను కాశ్మీర్ సమస్యను గురించి ఎందుకు ప్రస్తావించలేదని అడుగుతున్నారని తెల్పి డాక్టర్ హొ ఇలా అన్నారు:

"కాశ్మీర్‌కు సంబంధించిన సమస్య అంటూ ఏమీలేదని నా అభిప్రాయం. కాశ్మీర్ మీదే. నేను కాశ్మీర్‌ను గురించి ఏమైనా చెప్పవలసి వుంటే బెంగుళూరు, బొంబాయి, కలకత్తాలను గురించి కూడా ఏమైనా చెప్పవలసి వుంటుంది. ఈ నగరాలన్నింటివలెనే కాశ్మీర్ కూడా ఇండియాలో అంతర్భాగమే.

"కాశ్మీర్‌కు ఒకసారి రావలసిందిగా సదర్—ఇ—రియాసత్, ఆయన సతీమణి ఆహ్వానించారు. నేను కాశ్మీర్‌కు అధికారరీత్యా కాక, సామాన్య వ్యక్తి హోదాలో రావడానికి ప్రయత్నిస్తానని వారికి తెలియపరచాను."

### డాక్టర్ గ్రాహం

#### ఢిల్లీలో పని పూర్తి చేసుకొని కరాచీకి పయనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—మిత్రరాజ్య సమితి ప్రతినిధి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం ఢిల్లీలో తాను వచ్చిన పని పూర్తి చేసుకొని నేటి రాత్రి విమానంలో కరాచీకి బయలుదేరి వెళ్లాడు.

"కరాచీలో కొద్ది రోజులు గడిపిన పిమ్మట నేను జెనీవాకు వెళ్లి అక్కడ నా నివేదికను ప్రస్తావిస్తానని డాక్టర్ గ్రాహం విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ విశదం చేశాడు.

"ఢిల్లీలో మీరు జరిపిన సంభాషణలు మీకు సంతృప్తిని కలిగించాయా, అసంతృప్తిని కలిగించాయా ?" అని ప్రశ్నించగా, ఆయన ఆ ప్రశ్నను వారించాడు. "మీరు జరిపిన చర్చల ఫలితంగా కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఒక క్రొత్త మార్గాన్ని కనుగొనడానికి ఉపకరించగలదనే భావం మీకు కలిగిందా ?" అనే ప్రశ్నకు కూడా ఆయన సమాధానం చెప్పలేదు.

డాక్టర్ గ్రాహం వెంట ఆయన సహోదార్లు శ్రీ జె. జి. ఇన్‌జర్స్, శ్రీ ఎల్మోర్ జాక్సన్ కూడా వున్నారు.

విమానాశ్రయంలో డాక్టర్ గ్రాహంకు ఇండియా కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, పాకిస్తాన్ హై కమిషనర్ శ్రీ జియాఉద్దీన్ ప్రభృతులు వీడ్కోలిచ్చారు.

### "గిల్గిత్‌ను కలుపుకొనే హక్కు కరాచీకిలేదు"

#### "ఆజాద్ కాశ్మీర్" మాజీ అధ్యక్షుని ప్రకటన

శ్రీనగర్, ఫిబ్రవరి —గిల్గిత్, బాల్టిస్తాన్ ప్రాంతాలను తనలో కలిపివేసుకొనే హక్కు పాకిస్తాన్‌కు ఎంతమాత్రం లేదని, పాకిస్తాన్ ఆక్రమణ క్రింద వున్న 'ఆజాద్ కాశ్మీర్' మాజీ అధ్యక్షుడు కర్నల్ సయ్యద్ అహమ్మద్ షా నేడు ప్రకటించాడు.

ఈ భూభాగాలు 'ఆజాద్ కాశ్మీర్'లోని అంతర్భాగాలని, వీటిని కలిపివేసుకొనడం ద్వారా పాకిస్తాన్ అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విఘాతం కలిగిస్తున్నదని ఆయన స్పష్టం చేశాడు.

పాకిస్తాన్ ఆక్రమణ క్రింద వున్న కాశ్మీర్ ప్రాంతంలోని మీర్పూర్‌లో, పాకిస్తాన్ మంగ్లా ప్రాంతంలోని మీర్పూర్‌లో, పాకిస్తాన్ మంగ్లా వద్ద ఆనకట్టను నిర్మిస్తున్నందుకు నిరసన తెల్పడానికి ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ కర్నల్ షా పై విధంగా పేర్కొన్నాడు.

న్యాయశాస్త్ర దృష్ట్యా చూస్తే ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమణ క్రింద వున్న ప్రాంతం పాకిస్తాన్‌కు చెందిన భాగం కాదని, కనుక ఆ ప్రాంతంలో పెద్ద పెట్టున మార్పులు తీసుకు వచ్చే హక్కు పాకిస్తాన్‌కు ఎంతమాత్రం లేదని, అక్కడ ఆనకట్టలను అది నిర్మించరాదని ఆయన వివరించారు.

## ఇరాక్-జోర్డాన్‌ల యూనియన్‌కు ఏర్పాటు

### రాజ్యం ఒక్కటైనా యిద్దరు రాజులు

అమ్మాన్ (జోర్డాన్), ఫిబ్రవరి 14—ఇరాక్, జోర్డాన్‌ల ఫెడరల్ యూనియన్ ఉద్దేశించబడిన ఒడంబడికపై ఇరాక్ రాజు ఫైజల్, జోర్డాన్ రాజు హుస్సేన్ నే డిక్కడ సంతకాలు చేశారు.

ఇద్దరు రాజులు, ఇరాక్ రాకుమారుడు అబ్దుల్ ఇల్లా, మంత్రులు రాత్రల్లా సంప్రతింపులు జరిపి ఒడంబడికలోని పాఠం రూపొందించారు.

ఒడంబడిక వివరాలు వెల్లడి చెయ్యబడలేదు. అయితే, ఇరాక్ జోర్డాన్ యూనియన్‌కు ఒకే ప్రభుత్వం, ఒకే సైన్యం, ఒకే ఆర్థిక వ్యవస్థ, ఒకే విదేశాంగ విధానం వుంటుందట. కాని రాజులు మాత్రం ఇద్దరు వుంటారట.

రేడియో వార్తోత్సవాల సందర్భంగా ఢిల్లీలోని బ్రాడ్‌కాస్టింగ్ హౌస్‌లో ఇంగ్లీషు ప్రసంగాలలో వివిధ యూనివర్శిటీల మధ్య నిర్వహించబడిన పోటీలో ఢిల్లీ యూనివర్శిటీకి ప్రథమ బహుమతి లభించింది.

### భద్రతా సంఘంలో సోమవారంనాడు చర్చ

#### టునీసియా ఫిర్యాదులపై

న్యూయార్క్, ఫిబ్రవరి 13—"టునీసియాపై ఫ్రెంచి దురాక్రమణ" భద్రతాసంఘం ఎజెండాలో చేర్చవలెనని టునీసియా నేటి రాత్రి అధికార పూర్వకంగా అభ్యర్థించింది.

ఈ విషయంపై చర్చకు సోమవారంనాడు భద్రతాసంఘం సమావేశం జరుగవచ్చునని అభిజ్ఞ వర్గాలు పేర్కొన్నవి.

ఈ విషయంపై చర్చకు సోమవారంనాడు భద్రతాసంఘం సమావేశం జరుగవచ్చునని అభిజ్ఞ వర్గాలు పేర్కొన్నవి.

#### టునీసియా హెచ్చరిక

న్యూయార్క్, ఫిబ్రవరి 13—టునీసియాలోని ఫ్రెంచి దళాలు తమ రాకపోకలపై గల నిర్బంధాలను ఉల్లంఘించ ప్రయత్నించినట్లయితే టునీసియా ప్రభుత్వం న్యాయమైన రక్షణ చర్యలు తీసుకొనవలసి వుంటుందని టునీసియా రాయబారి శ్రీ మొంగిస్లిమ్ నేడు భద్రతా సంఘానికి అధికారపూర్వకంగా తెలియపరిచాడు.

### "టునీసియా యుద్ధానికి సిద్ధమే"

#### ఫ్రాన్సుకు బొర్గీబా హెచ్చరిక

టునీసియా, ఫిబ్రవరి 13—రక్తపాతం తప్ప టునీసియానుంచి ఫ్రెంచి దళాలు వైదొలగ రాదని ఫ్రాన్సు భావించే పక్షంలో అందుకు తాము భయపడేది లేదని టునీసియా ప్రెసిడెంట్ శ్రీ హబీబ్ బొర్గీబా నే డిక్కడ ప్రకటించాడు.

టునీసియానుంచి ఫ్రెంచి దళాలు పూర్తిగా వైదొలగాలని ఆయన పునరుద్ఘాటించి, ఇది జరిగిన మీదటనే ఫ్రాన్సుతో టునీసియాకు సహకారం వుండగలదని విశదం చేశాడు.

#### సమితి చర్యతీసుకోవాలని అమెరికా అభిప్రాయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 13—సకియత్ గ్రామంపై ఫ్రెంచి విమానాలు దాడిచేసినందువల్ల ఫ్రాన్సు, టునీసియాల మధ్య ఉత్పన్నమైన వివాదాన్ని పరిష్కరించడానికి మిత్రరాజ్య సమితి మాత్రమే చర్యతీసుకోవాలనే తాను అభిప్రాయపడుతున్నానని అమెరికా విదేశాంగ మంత్రిశాఖ ప్రధాన ప్రతినిధి శ్రీ లింకాలిన్ వైట్ నే డిక్కడ పేర్కొన్నాడు.

### "అవివేక చర్య"

#### ఫ్రాన్సుపై డాక్టర్ హో నిశిత విమర్శ

కలకత్తా, ఫిబ్రవరి 13—టునీసియా గ్రామంపై ఫ్రెంచి విమానాలు దాడిచెయ్యడం "అవివేక చర్య" అని వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హొచి—మిన్ నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ విమర్శించాడు.

"ఫ్రెంచి వారు మంచి చెడ్డలు తెలియని అంధులు" అని కూడా ఆయన పేర్కొన్నాడు.

#### "సకియత్ డే"

ట్యూనిస్, ఫిబ్రవరి 13— 14వ తేదీన "సకియత్ డే" (సకియట్ గ్రామంపై ఫ్రెంచి దాడికి ఒక రోజు నిరసన ప్రదర్శనం) జరుపనున్న సందర్భంలో టునీసియా అంతటా ఐదు గంటలసేపు సమ్మె చెయ్య వలెనని నేటి రాత్రి ప్రకటించబడింది.

#### టునీసియాకు ఫ్రాన్సు సూచన

పారిస్, ఫిబ్రవరి 13— ఫ్రాన్సు, టునీసియాల మధ్య ఉద్రిక్తత తగ్గించడానికి దోహదమివ్వగల ఇదమిత్థమైన ప్రతిపాదనలు ఫ్రెంచి ప్రభుత్వం చేసి వున్నదని ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ క్రిస్టియన్ పినో నే డిక్కడ అన్నాడు.

అయితే టునీసియాలోని ఫ్రెంచి దళాలపై టునీసియా ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నంత కాలమూ టునీసియా ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించడం సాధ్యంకాదని ఆయన అన్నాడు.

#### అమెరికా మధ్యవర్తిత్వానికి కృషి

వాషింగ్టన్, ఫిబ్రవరి 13—అమెరికా విదేశాంగ శాఖ ఉప మంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టరుతో 50 నిముషాలసేపు తాను జరిపిన చర్చలో ఫ్రాంకో—టునీసియన్ వివాద పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహించడానికి గల అవకాశాలు ప్రస్తావించబడినవని ఫ్రెంచి రాయబారి శ్రీ హెర్వి అల్ఫాండ్ తెలియజేశాడు. అమెరికా తాను మధ్యవర్తిత్వం వహించగలనని అధికారపూర్వకంగా ప్రతిపాదించి వుండలేదని ఆయన చెప్పాడు. అట్టి ప్రతిపాదన లేనంత కాలం అమెరికా మధ్యవర్తిత్వం పట్ల తన ప్రభుత్వం వైఖరిని చెప్పజాలనని మాత్రం శ్రీ అల్ఫాండ్ అన్నాడు.

## గొప్ప వేలం అమ్మకం

జాల్నా, హైదరాబాద్ జిల్లాలలోను, మహబూబ్ నగర్ జిల్లాలోను, 20—2—58 లగాయితు 24-2-58 వరకు దిగువ సంతకం దారు బహిరంగ వేలములో కాందిశీకుల ఆస్తులను అమ్మెదరు.

M/s. GURDITSINGH BEANTSINGH,
Government Auctioneers,
251/1, Nana Peth, Poona-2.
Phone No. 3710.



## వేలం నోటీసు

ఫైర్ సర్వీసుకు చెందిన ఎ. డి. క. 270 డాడ్జి 1942 మాడల్ వరదలలో చెడిపోయిన మోటారుబండి 26—2—58 ఉ. 10 గంటలకు విజయవాడ గవర్నరుపేటలోని ఫైర్ సర్వీసు వర్కుషాపులో వేలం వేయుబడును. కొనగోరువారు ఆ బండిని ఎప్పుడైనను వర్కుషాపులో చూచి వేలం షరతులను తెలుసుకొనవచ్చును.

జిల్లా ఫైర్ ఆఫీసరు.





నేటనుండి నీమ్ వాడండి

క్రమంతప్పకుండా నీమ్ టూత్ పేస్ట్ చిన్నతనంనుంచి వాడితే, పళ్లు, చిగుళ్లు గట్టిపడి జీవితాంతం బాగా వుంటాయి.
వేపలోవున్న గుణాలు, దానివల్ల లభించగల ప్రయోజనాలు అన్నీ మాత్రమే గాక, ఆధునిక దంత వైద్యంలో ప్రశస్తిగాంచిన క్లోరోఫిల్‌లోని గుణాలు కుడా దీనిలో కలవు. దంత క్షయం నిరోధించి, నోటిలోని దుర్గంధాన్ని తొలగించి, ఉశ్వాస, నిశ్వాసలలో దుర్వాసన లేకుండా చేస్తుంది.

*నీమ్ టూత్ పేస్ట్ అన్నివిధాల శ్రేష్ఠమైనది; ఇన్ని గుణగణాలు గల మరొక టూత్ పేస్ట్ లేదు.*




ది కలకత్తా కెమికల్ కం., లిడ్.,
కలకత్తా - 29
దక్షిణ ఇండియా కార్యాలయం
5/149, బ్రాడ్వే, మద్రాసు—1.
Telugu


## డిసెంబర్‌లో జనన మరణాలు

### హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 13—హైదరాబాద్‌లో 1957 డిసెంబర్‌లో 1,382 జననాలు (692 మంది బాలురు, 690 మంది బాలికలు), మరణాలు 579 (306 పురుషులు, 273 స్త్రీలు) రిజిస్టర్ జరపబడినవని మునిసిపల్ కార్పొరేషన్ వారు ప్రకటించారు.

పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ ఎం. నరసింగరావుగారు ప్రకటించిన ఆరోగ్య కరపత్రంలో ఇంకా ఇలా పేర్కొనబడింది.—

కార్మిక సంక్షేమ కేంద్రాలకు హాజరయ్యే పిల్లలకు మంచి భోజన సదుపాయాలు చేయబడినవి. హెల్త్ విజిటర్లు 1,376 సార్లు కార్మిక గృహాలను సందర్శించి వైద్య సహాయం చేశారు.

మునిసిపల్ కుష్ఠు వైద్యశాలలో 75 మంది వ్యక్తులు చికిత్స పొందారు. మరి 64 మంది రోగులు కూడా వైద్య సహాయాన్ని పొందారు. మునిసిపల్ డిస్పెన్సరీలో 6,456 మంది రోగులు చికిత్స పొందారు. విచ్చలవిడిగా తిరిగే 1,358 కుక్కలు వధించబడినవి.

మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారులు 439 హోటల్సును, 312 పాల దుకాణాలను, 344 పశువుల దొడ్లను తనిఖీచేసి ఆరోగ్య రక్షణకు తగు చర్యలను తీసుకున్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి చెయిర్మెన్ పీర్ జాకోబ్‌సన్ బేసస్ ఢిల్లీనుంచి బుధవారంనాడు బొంబాయి చేరాడు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 15, శనివారం

# అరబ్ జాతుల సమాఖ్య

ఈజిప్టు - సిరియా లీనీకరణతో పశ్చిమ ఆసియాలోని అరబ్ జాతుల చిరకాల వాంఛితం కొంతవరకు నెరవేరింది. అందుచేతనే భారతదేశం పక్షన ప్రధాని నెహ్రూ ప్రెసిడెంట్ నాజర్‌కు అభినందనలను అందజేస్తూ ఈజిప్టు - సిరియాల లీనీకరణ "అత్యంత ప్రాముఖ్యంగల చారిత్రక సంఘటన"గా పేర్కొన్నారు.

"సంయుక్త అరబ్ రిపబ్లిక్" అని వ్యవహరించబడుతున్న ఈజిప్టు-సిరియాల ఏకీకరణపై ప్రపంచంలోని తక్కిన ప్రధాన రాజ్యాల అభిప్రాయాలు తేటపడకున్నా, అమెరికన్ విదేశాంగమంత్రి జాన్‌ఫాస్టర్ డల్లెస్ మాత్రం ఇటీవల పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ అరబ్ ప్రజల ఏకీకరణపట్ల అమెరికాకు సంపూర్ణ సానుభూతి కలదని ప్రకటించడం గమనించదగింది.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అవతరణతో పశ్చిమ ఆసియాలో ఒక ప్రధాన రాజ్యం రూపొందిన మాట వాస్తవమే. అయినా, అరబ్ జాతుల ఏకీకరణ కార్యక్రమానికి ఈజిప్టు-సిరియా లీనీకరణను నాందిగా మాత్రమే దాని నాయకులు పరిగణిస్తున్నారు. ఈజిప్టు, సిరియాలతోపాటు సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో చేరవలసిందని సిరియా ప్రెసిడెంట్ శ్రీ కువాట్లీ లెబనాన్‌లోని ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించడమే ఇందుకు నిదర్శనం.

లెబనీస్ ప్రజాభిప్రాయం ఇంకా వ్యక్తం కాకున్నా, యెమెన్ మాత్రం సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో చేరదానికే నిశ్చయించుకున్నది. యెమెన్ లీనీకరణ సందర్భంలో యెమెనీస్, ఈజిప్షియన్ రాయబారవర్గాలకు అన్ని విషయాలలో సమాధానం కుదిరిందనీ, రిపబ్లికతో ఒడంబడిక త్వరలోనే పూర్తి కాగలదనీ అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

40 లక్షల జనాభాగల యెమెన్‌తోసహా సంయుక్త అరబ్ రిపబ్లిక్ జనసంఖ్య మూడు కోట్లకు మించడమే కాకుండా, మొత్తం పశ్చిమ ఆసియాలో అన్ని విషయాలలోనూ సంయుక్త అరబ్ రిపబ్లిక్ బలవత్తరమైన రాజ్యం కాగలదు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో యెమెన్ చేరిక సవూదీ అరేబియా రాజకీయాలలో నూతన పరిణామాలను ప్రేరేపించక తప్పదని విషయజ్ఞులు భావిస్తున్నారు. అరబ్ రిపబ్లిక్ ఫెడరేషన్‌లో యెమెన్ చేరడానికి సవూదీ అరేబియా రాజు ఇష్టపడలేదనీ, చివరవరకు కూడా యెమెన్ నాయకులను వారించడానికే ఆయన ప్రయత్నించినాడనీ వెలువడిన వార్తలకు ఇదే కారణమై ఉండవచ్చు.

అయితే, యెమెన్ ప్రజలు సుల్తాన్ పరిపాలనకు లోనై వున్నా, సుల్తాన్ పదవిని రద్దు చేయవలసిన అవసరం లేకుండానే యెమెన్‌ను ఫెడరేషన్‌లో అంతర్భాగంగా చేర్చుకోడానికి ఈజిప్టు, సిరియా నాయకులు అంగీకరించారు. దేశరక్షణ, విదేశాంగ వ్యవహారాలలో రిపబ్లిక్ యావత్తు ఒకే విధానాన్ని అవలంబించాలనీ, ఇప్పటివలెనే యెమెన్ ఇకముందుకూడా తనకు ఇష్టమైన ఆంతరంగిక పరిపాలనా విధానాన్ని అనుసరించవచ్చుననీ ఈజిప్టు, యెమెన్ రాయబార వర్గాలమధ్య ఒడంబడిక కుదిరినట్టు తెలుస్తున్నది. అందుచేత, సవూదీ అరేబియా కూడా రాజరికాన్ని రద్దు చేసుకోవలసిన అవసరం లేకుండానే మున్ముందు సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో చేరవచ్చు.

అగ్రరాజ్య వైరివర్గాలతో నేమి, అవి సృష్టించిన రక్షణ వ్యవస్థలతో నేమి సంబంధం లేకుండా అంతర్జాతీయ వ్యవహారాలలో స్వతంత్ర విధానాన్ని అవలంబించడమే సంయుక్త అరబ్ రిపబ్లిక్ లక్ష్యమని ఈజిప్టు, సిరియా నాయకులు స్పష్టం చేశారు. పై విధానం వల్ల పశ్చిమ ఆసియా ప్రజల అంతరంగిక వ్యవహారాలలో అగ్ర రాజ్యాల జోక్యం అంతరించగలదు. అరబ్ జాతులలో అంతఃకలహాలు నశించి, ఐక్యత సిద్ధించే అవకాశమేర్పడ గలదు. బాగ్దాద్ ఒడంబడికవంటి రక్షణ వ్యవస్థలలో చిక్కుకొని బలవద్రాజ్యాల చదరంగపు పెత్తులకు అరబ్ జాతులు పావికలు కావడం నివారణ కాగలదు.

## చాగ్లా కమిషన్ నివేదికపై ముంద్రా అభిప్రాయం

కలకత్తా, ఫిబ్రవరి 11—చాగ్లా కమిషన్ నివేదికపై శ్రీ హరిదాస్ ముంద్రా నేడొక ప్రకటన చేస్తూ, ఆ నివేదికతో తనకు సరాసరి సంబంధం లేకపోయినప్పటికీ, అసమగ్రమైన విలువలు పలువలు కల్పించబడిన విషయాలను ఆధారంగా తీసుకుని, చిత్తశుద్ధి గల వ్యక్తులను నిందించడం సంభవించింది. కనుక, ఇందుకు తను చాలా చింతిస్తున్నానని పేర్కొన్నాడు.

ఇందుతో ఎంత మాత్రం సంబంధం లేని విషయాలు, అసంబద్ధమైన విషయాలు చాలా సాక్ష్యంలోనికి జొప్పబడినవని, అందువల కమిషన్ ఎదుట అసలు విషయం తికమకలుగా వివరించబడలేదని కూడా ఈ ప్రకటనలో శ్రీ ముంద్రా అన్నాడు.

కమిషన్ నివేదిక ఫలితంగా పరిపాలనా నిర్వాహకుల స్థైర్యంతగ్గి, అందువల దేశానికి సంభవించగల నష్టం విశేషంగా వుండగలదని, సర్వ సమర్థుడైన ఆర్థిక మంత్రి బలవంతంగా రిటైరు చేయబడడం కూడా అప్పుడే జరిగిందని ఆయన అన్నాడు.

ఒక పక్షాన్ని మాత్రమే స్వీకరించబడిన విషయాలు. ఈ విషయమై నిర్ణయం చేయుడానికి ఎంతమాత్రం అధికారం కావాలవని, ఈ విషయాన్ని గురించి వాస్తవిక దృక్పథంలో విస్పష్టంగా నిర్ణయం చేయడానికి అవి ఎంతమాత్రం వుపకరించజాలవని కూడా ఈ ప్రకటనలో శ్రీ ముంద్రా పేర్కొన్నాడు.

(1 వ పేజీ తరువాయి)

నిర్దిష్టంగా, పూర్తిగా నిర్వర్తించాలంటే స్వాతంత్ర్యం ముమ్మాటికీ అవసరం.

"విశ్వవిద్యాలయాల స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనడానికి అందుకు సంబంధించిన వారు అప్రమత్తతతో వ్యవహరించాలి. ఇట్టి స్వాతంత్ర్యానికి భంగం కలిగించే శక్తులను, ప్రభావాలను ప్రతిఘటించాలి. ప్రతికూల శక్తులు అనేక రూపాలు దాల్చవచ్చు. రాజకీయ జోక్యం గావచ్చు. మరేదైనా కావచ్చు, వైద్యం, ఇంజనీరింగ్, ఫార్మసీ వగైరా విద్యలతో సలహా సంస్థ ఏర్పాటుశేయబడినవి. వీటి పెత్తనం నేడు మితి మీరిపోయింది. వైద్య వ్యాప్తి యూనివర్సిటీ కంటె కూడా ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఎక్కువ ఆధిపత్యం వహిస్తున్నది. పాఠ్య ప్రణాళికలు, పరీక్షల ప్రమాణం, అధ్యాపకుల యోగ్యతలు, పరీక్షలు నిర్ణయించేది మెడికల్ కౌన్సిల్. యూనివర్సిటీకి గల అధికారం బహు స్వల్పం. అఖిల భారత సంఘాలు యూనివర్సిటీకి సంబంధించిన అన్ని విద్యలపైన మితిమీరిన ఆధిపత్యం వహించడం నాకు ఆందోళనగా ఉన్నది. అసలు ఈ సలహాకు సంఘాల పని సూత్రంగా సలహా లివ్వడం వరకే. వాటిని మన్నించి, నిర్వహించే బాధ్యత యూనివర్సిటీలకే విడిచిపెట్టాలి. ఇందుకు సంబంధించిన శాసనాలు చేసినప్పుడు, ఇందుకు బాధ్యులైన వారు యూనివర్సిటీలతో సంప్రతించలేదు. పైగా, ఈ సలహా సంఘాలకు మితి మీరిన అధికార మివ్వబడినది.

"ఏడుగు బోర్డుగు లేక నిర్జీవంగా ఒకే మోస్తరుగా వుండడం ప్రమాదకరమే. తనిఖీ చేసే సలహా సంఘాలకు సంబంధించిన కొందరు వ్యక్తుల చిత్త వృత్తుల కనుగుణంగా ఏడాది కొక తీరుగా మార్పులు చేసుకొనడం అంతకంటే హానికరం. ఈ పద్ధతివల్ల వృత్తి విద్యలకు ముందు ముందు పెద్ద ప్రమాదం కలుగగలదు. దీనినిబట్టి విద్యా ప్రమాణాన్ని కుంటు పరచడానికి, తక్కువ పద్ధతిని ఇచ్చే శిక్షణతో తృప్తిపడడానికి యూనివర్సిటీలకు సంపూర్ణ స్వాతంత్ర్యం వుండాలని నా అభిప్రాయం కాదు.

"యూనివర్సిటీలు పాఠ్య ప్రణాళికలతో సంతృప్తిపడక విజ్ఞాన కార్యక్రమాలలో విద్యార్థులను తర్ఫీదు చెయ్యాలని మన మందరం కోరేవారమే. వివిధ యూనివర్సిటీల విద్యార్థులు పరస్పరం కల్సుకొనడానికి కూడా మనం అవకాశాలు కల్పించాలి. విద్యార్థులలో భ్రాతృభావం దేశభక్తి ప్రేరేపించడానికి అనేక విధాల అవకాశాలు కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రికి మనం కృతజ్ఞులం. ఐతే, విద్యార్థులలో క్రమ శిక్షణకు, విద్యార్థులు నిర్వహించవలసిన ఇతర విధులకు అవరోధం కలిగించేటంతగా ఈ విజ్ఞాన కార్యక్రమాలు ప్రాధాన్య మివ్వరాదని నా అభిప్రాయం.



ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య శిఖరాగ్ర చర్చల విషయంలో అమెరికా ప్రెసిడెంట్‌కు, ఇండియా ప్రధానికి ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయని వార్త

## సొబొలెవ్, హామర్ షెల్డ్‌లతో టునీసియా రాయబారి చర్చ

### భద్రతా సంఘానికి చెయ్యదగు ఫిర్యాదు సందర్భంలో

న్యూయార్క్, ఫిబ్రవరి 12—సకియత్ గ్రామంపై ఫ్రెంచి విమానాలు దాడి చెయ్యడం పట్ల టునీసియా తెల్పిన నిరసన గురించి చర్చించడం నిమిత్తం భద్రతా సంఘ సమావేశం జరిపించవలెనని అతి త్వరలో తాను కోరబోతున్నట్లు ఇక్కడ టునీసియా రాయబారి శ్రీ మోంగిస్లిమ్ నేడు భద్రతా సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్కాడీ సొబొలెవ్‌ను (సోవియట్ రష్యా) కలుసుకొన్నప్పుడు తెలియజేశారు.

ఇంతకు ముందు శ్రీ స్లిమ్ సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌ను కలుసుకొన్నాడు. భద్రతా సంఘ సమావేశాన్ని కోరుతూ లేఖ పూర్వకంగా పంపదగు లేఖ షరతులపై చర్చించడం నిమిత్తం శ్రీ స్లిమ్ శ్రీ హామర్‌షెల్డ్‌ను కలుసుకొని వుంటాడని భావించబడుతున్నది.

భద్రతా సంఘం ఎజెండాలో సకియత్ సంఘటన చేర్చును ఫ్రెంచి ప్రభుత్వం వ్యతిరేకించదని తెలియవచ్చింది.

## ఫ్రెంచివారి బహిష్కరణ

ట్యూనిస్, ఫిబ్రవరి 12—టునీసియా సరిహద్దు రాష్ట్రాలనుంచి బహిష్కరించబడిన 366 మంది ఫ్రెంచి వారు నేడిక్కడ ట్యూనిస్ రాయబారి కార్యాలయం వద్దకు వచ్చి తమకు సంబంధించిన వివరాలను తెల్పుకొన్నారు.

వీరిలో రైతులు, దుకాణాదారులు, అధికారులు, ఇతర వృత్తుల వారు కలరు.

## అమెరికాలో నిరుద్యోగం హెచ్చుతున్నదట

### 50 లక్షల మందికి పనులు లేవట

వాషింగ్టన్, ఫిబ్రవరి 12—అమెరికాలో నిరుద్యోగం నానాటికి హెచ్చుతున్నందుకు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు ఆందోళన వ్యక్తపరిచాడు. కాని ఇక ఈ సమస్య ఇప్పటికంటె తీవ్ర రూపం దాల్చదనే ఆశాభావాన్ని ప్రకటించాడు.

అమెరికా ఆర్థిక పరిస్థితిపై ఆయన ప్రత్యేక ప్రకటనచేస్తూ ఉద్యోగావకాశాలు పెరిగే సూచనలు కానవస్తున్న వన్నాడు. "దృఢవిశ్వాసంతో మనం మన కార్యక్రమాలను నిర్వహించుకు పోయినట్టయితే మన ఆర్థిక దుస్థితి తొలగిపోవడానికి కిదే ప్రారంభం కాగలదు" అని కూడా ఆయన నొక్కి వక్కాణించాడు.

జనవరి మధ్యకు అమెరికాలో 44,90,000 మంది నిరుద్యోగులు వున్నట్లు నిన్ననే అధికార ప్రకటన వెలువడింది. 1950 నుంచి ఇంత ఎక్కువ నిరుద్యోగం ఎన్నడూ లేదు. డిసెంబర్ మధ్యలో పోల్చిచూస్తే నిరుద్యోగుల సంఖ్యలో 11,20,000 పెరిగింది. అమెరికాకు మున్నెన్నడూ ఇట్టి అనుభవం లేదు.

శ్రీ ఐసెన్‌హోవర్ తన ప్రకటనలో అమెరికా ప్రభుత్వం నిర్వహిస్తున్న నిర్మాణ కార్యక్రమాన్ని వివరించాడు. పరపతి సౌకర్యాలు, గృహ నిర్మాణ కార్యక్రమాలు వృద్ధిచెయ్యబడుతున్నవని ఆయన తెలియజేశాడు.

## "ఎక్స్‌ప్లోరర్"లోని ఒక ట్రాన్స్‌మిటర్ అప్పుడే చెడినదట

హేగ్, ఫిబ్రవరి 12—అమెరికా కృత్రిమ ఉపగ్రహంలోని ఒక ట్రాన్స్‌మిటర్ పని చేయడంలేదని ఇక్కడి భూపదార్థ విజ్ఞానశాస్త్రం పరిశోధకులు తెలియజేశారు.

ఉపగ్రహంలోని రెండు ట్రాన్స్‌మిటర్‌లలోను గట్టిగా సంకేత ధ్వనులు వినవచ్చే ట్రాన్స్‌మిటర్ నుంచి సంకేతాలు రావడం లేదని వారు చెప్పారు. "ఎక్స్‌ప్లోరర్" ను ప్రయోగించినప్పుడు ఈ గట్టి ట్రాన్స్‌మిటర్ మూడు నెలలపాటు పని చెయ్యగలదని చెప్పబడింది.

## విదేశ పెట్టుబడులకు ప్రోత్సాహం

### ప్రభుత్వ విధానంలో మార్పు వుండబోదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—ఇండియాలో విదేశీయులు పెట్టుబడులు పెట్టడాన్ని ప్రోత్సహించే ప్రభుత్వపు ప్రస్తుత విధానంలో మార్పు ఏర్పే అవకాశ మెట్టిదీ తనకు కన్పించడంలేదని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో ప్రకటించారు.

విదేశ పెట్టుబడులను ప్రోత్సహించడానికి సంబంధించిన నియమ నిబంధనలు గురించి వెలువడిన ప్రకటన సభవారికి విదితమేనని, అందులో ఏదైనా మార్పు వుంటే దానిపై చర్చించేందుకు సభవారికి అవకాశ మివ్వబడగలదని శ్రీ కృష్ణమాచారి చెబుతూ అనలఎట్టి మార్పుకు అవకాశం కన్పించడం లేదని అన్నారు.

క్రితం సంవత్సరంలో విదేశాలలో పర్యటించిన భారత పారిశ్రామిక ప్రతినిధివర్గం అందజేసిన నివేదిక కాపీని భారత వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రభుత్వానికి అందజేసినట్టు ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఇంతకుముందు తెలియజేశారు

వ్యక్తులు, సంస్థలు తమ ఆదాను వృద్ధి చేసుకోడానికి వీలుగా, ఇప్పటి పన్నుల విధానాన్ని సవరించాలని, పారిశ్రామికాభ్యుదయం అవసరాలకు అనుగుణంగా ఆర్థిక విషయాలలో ఉదారంగా వ్యవహరించి పారిశ్రామిక, ఆర్థిక సహాయ సంస్థలను పునర్నిర్మించాలని ఆ నివేదికలో కోరబడింది

సభ్యుల ప్రశ్నలకు శ్రీ కృష్ణమాచారి సమాధానమిస్తూ విదేశ పెట్టుబడిదారుల భయ సందేహాలను తొలగించడానికి భారత పారిశ్రామిక ప్రతినిధి వర్గం కొంత కృషి చేసిందన్నారు.

### టి. టి. కె. సువార్త

1958—59 సంవత్సరంలో ఇండియా తన బాధ్యతలను నిర్వర్తించడంలో ఎట్టి విషమ పరిస్థితి రాదని గట్టిగా చెప్పగలనని శ్రీ కృష్ణమాచారి నేడు లోకసభలో సభ్యుల అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ తెలియజేశారు. ఒకవేళ ఏదైనా ప్రతిష్టంభన ఏర్పడితే దానిని అధిగమించడానికి తగు ఏర్పాటు చెయ్యబడివున్నదని ఆయన అన్నారు

విదేశాలలో ఇండియా చెల్లింపులు ఎంత వున్నదీ ఆయన ఇదమిత్థంగా చెప్పకపోయి నప్పటికీ 1958—59 లో చెల్లింపులకు యిబ్బందేమీ లేదని ఆయన అన్నారు. నిరుడు 990 కోట్ల రూపాయలు చెల్లించవలసి వచ్చింది.

## ఇండియాకు చైనా, రష్యాలనుంచి ప్రమాదం

### డాక్టర్ హాలింగ్టన్ విపరీతధోరణి

వాషింగ్టన్, ఫిబ్రవరి 10—చైనా, సోవియెట్ యూనియన్‌ల నుంచి ఇండియా మహా ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నదని నేషనలిస్టు చైనా రాయబారి డాక్టర్ హాలింగ్టన్ నే డిక్కడ వక్కాణించాడు. ఆసియాలో అశాంతిని రెచ్చగొట్టుతున్నది చైనా అన్నాడు.

బర్మా, మలయా, సింగపూర్, లావోస్, కంబోడియా, దక్షిణ వియత్‌నామ్, ఇండొనేసియాలలో రాజకీయ కల్లోలానికి కారణం అక్కడ కమ్యూనిస్టులు సాగిస్తున్న విద్రోహకర చర్యేనని చెప్పాడు.

## శిఖరాగ్ర చర్చలపై డేనిష్ ప్రధాని అభిప్రాయం

కోపెన్‌హేగన్, ఫిబ్రవరి 10—డెన్మార్క్ ప్రధాని శ్రీ హాన్స్ క్రిస్టియన్ హాన్సెన్ మార్షల్ బుల్గానిన్ యిటీవల శిఖరాగ్ర చర్చల విషయమై యిటీవల వ్రాసిన లేఖకు జవాబిస్తూ ఉత్తర యూరప్ అణ్వస్త్ర నిషిద్ధ మండలం విషయమై రష్యా చేసిన ప్రతిపాదన పరిశీలన యోగ్యమైనదని పేర్కొన్నాడు.

శిఖరాగ్ర సమావేశానికి డెన్మార్క్ సుముఖంగానే వున్నదనీ, అయితే దీనికిముందు జాగ్రత్తగా సన్నాహాలు చెయ్యవలసి వుంటుందని శ్రీ హాన్సెన్ సూచించాడు.

ఉత్తర ప్రదేశ్ అమ్మకం పన్ను సవరణ బిల్లును బుధవారంనాడు విధాన సభ ఆమోదించింది.

## డాల్మియా-జైన్ కంపెనీలు

### సుప్రీంకోర్టులో అప్పీల్స్‌పై విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—బొంబాయి హైకోర్టు తీర్పుపై శ్రీ శేట్ రామకృష్ణ డాల్మియా ప్రభృతులు దాఖలు చేసిన అప్పీల్ పిటీషన్‌లను సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచి వారు విచారణ జరపడం నేడు ప్రారంభమైంది.

తమకు చెందిన కొన్ని కంపెనీల వ్యవహారాల గురించి దర్యాప్తు జరపడానికి కమిషన్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ప్రకటన చట్టసమ్మతమైనదని (10 వ క్లాజులో చివరి భాగం మినహాగా) బొంబాయి హైకోర్టు చెప్పిన తీర్పుపై వారు అప్పీల్ పిటీషన్‌లను దాఖలు చేశారు.

శ్రీయుతులు రామకృష్ణ డాల్మియా, జమదయాళ్ డాల్మియా, శ్రీయాన్స్ ప్రసాద్‌జైన్, సాహితల్ ప్రసాద్‌జైన్, శాంతి ప్రసాద్‌జైన్‌లు మూడు అప్పీల్ పిటీషన్‌లను దాఖలు చేశారు. ఈ అప్పీల్ పిటీషన్‌లలో విచారణ కమిషన్‌ల చట్టం (1952) లోని మూడవ నిబంధన కింద జారీచేయబడిన ప్రకటన ఆచట్టానికి అనుగుణంగా వున్నదా? అన లు చట్టం నిర్మించడానికి పార్లమెంటుకు అధికారాలు వున్నవా? అన్న అంశాలు ప్రధానమైనవి.

శ్రీ రామకృష్ణ డాల్మియా తరఫున న్యాయవాది శ్రీ జి. ఎస్. పాఠక్ నేడు తన వాదనలను ప్రారంభించారు.

ఆయన విచారణ కమిషన్‌ల చట్టంలోని వివి నిబంధనలను, ఆ చట్టంలోని మూడవ నిబంధన ప్రకారం జారీ చేయబడిన ప్రకటనను చదివి వినిపించి, ప్రభుత్వం విచారణ జరపడానికి ఉత్తరువును జారీచేయడం నిరంకుశంగా వుందన్నారు.

ఈ కేసులో వాదనలు రేపు కూడా జరుగగలవు.

### లోకసభలో డిప్యూటీ మంత్రి వివరణ

భారత్ ఇన్సూరెన్స్ కంపెనీ నిధులు దుర్వినియోగ పరచబడినవని చేయబడిన ఆరోపణల సందర్భంలో శ్రీ రామకృష్ణ డాల్మియాపై కోర్టులో ప్రారంభింపబడిన కార్యక్రమాలు ఏ దశలో వున్నవని నేడు లోకసభలో శ్రీ టి. బి. విఠలరావుగారు ప్రశ్నించగా ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. భగత్ ఇలా బదులు చెప్పారు:

"ఈ కేసులో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ జారీచేసిన ఉత్తరువులపై దాఖలు చేయబడిన పెక్కు రివిజన్ పిటిషన్‌లు, ప్రాథమిక ఆక్షేపణలు నిరాకరింపబడినవి. కోర్టులో ప్రాసిక్యూషన్ వాదం పూర్తి అయింది. డిఫెన్స్ పక్షం న్యాయవాది వాదనలు జరుగుతున్నవి."

ఈ కేసులో ప్రజలు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా దానిని త్వరితంగా విచారించడానికి తీసుకోదలచిన చర్యల గురించి తెలియజేయాలని శ్రీ విఠల్‌రావుగారు కోరగా, ఈ కేసు కోర్టు ముందు వున్నదని డిప్యూటీ మంత్రి సమాధాన మిచ్చారు.

## జువాన్ పెరాన్‌కు ఉద్వాసన

### డొమినికన్ రిపబ్లిక్ ఉత్తరువు

క్యుయిడాడ్ ట్రుజిల్లో (డొమినికన్ రిపబ్లిక్) ఫిబ్రవరి 11—అర్జెంటీనా మాజీ ప్రెసిడెంట్ జువాన్‌పెరాన్‌ను డొమినికన్ రిపబ్లిక్ 'ఆలస్యం చెయ్యకుండా' వెంటనే దేశంనుంచి వెళ్లిపోవలసిందని కోరింది.

ఆయన తనకు ఆశ్రయ మివ్వబడిన సందర్భంలో పాటించవలసిన నియమాలను అర్జెంటీనాలోని తన అనుయాయులకు లేఖలను, ఆదేశాలను అందజేయడానికి యత్నించడం ద్వారా ఉల్లంఘించారని డొమినికన్ రిపబ్లిక్ దేశీయ వ్యవహారాల మంత్రి డాన్ వర్జిలియో ఆల్వరెజ్ పినా అన్నాడు.

ఈ విషయం అంతర్జాతీయ వార్తా సంస్థల ద్వారా వెల్లడి అయినదట.

## కలకత్తాకు మాక్మిలన్ పయనం

సింగపూర్, ఫిబ్రవరి 13—బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేడు యిక్కడనుంచి కలకత్తాకు బయలుదేరి వెళ్లాడు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—న్యూఢిల్లీలోని కాఫీహౌసు ఆఫీసు తంతి విలాసం కాఫీహౌసు అనే సాంకేతిక అక్షరాలతో రిజిస్టరు చేయబడింది.

## ఆంధ్రప్రదేశ్‌కు కొత్త గిడ్డంగులు

### వరంగల్లులో మొదటి వేర్‌హౌస్‌కు ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 13—కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్‌వారు ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించనున్న గిడ్డంగులలో మొదటి దానికి వరంగల్లులో గత మంగళవారంనాడు ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రంలో సెంట్రల్ కార్పొరేషన్‌వారు మరి పది గిడ్డంగులను నిర్మిస్తారు.

వరంగల్లులో జరిగిన గిడ్డంగి ప్రారంభోత్సవానికి వ్యవసాయదారులు, వర్తకులు, కొనుగోలుదారులు పెక్కుమంది వచ్చారు.

మంత్రి శ్రీ రాజుగారు మాట్లాడుతూ, ప్రస్తుతం కొన్ని ముఖ్యమైన సంస్థలు లేనందువల్ల ఉత్పత్తిదారులకు ప్రభుత్వం అనుకున్న మేరకు సహాయం చేయడం సాధ్యం కావడం లేదని, భూసంస్కరణల వల్ల మధ్య దళారీలను తొలగించడం జరిగినప్పటికీ, వాటివల్లనే ఉత్పత్తిదారులకు వెంటనే ప్రయోజనాలు కలుగబోవని, సహకార పద్ధతులపై సంఘ పునర్నిర్మాణానికి ఇతర చర్యలను కూడా తీసుకోవడం అత్యవసరమని, గిడ్డంగి సౌకర్యాలతో ఉత్పత్తిదారులకు, కొనుగోలుదారులకు మధ్య గల దళారీలను తొలగించడం సాధ్యం కాగలదని తెలిపారు.

గిడ్డంగి సౌకర్యాలు ఏర్పడినప్పుడు ఉత్పత్తిదారులు తమ ధాన్యాదులను గిట్టుబాటు ధరలకు విక్రయించడానికి అవకాశాలు కలుగగలవని, వ్యవసాయోత్పత్తులు వ్యక్తుల చేతులలో నిల్వ వుండడం వాంఛనీయం కాదని, అట్టి నిల్వలు సహకార సంఘాలకు అప్పగింపబడడం అవసరమని, ఉత్పత్తిదారులకు, కొనుగోలుదారులకు కూడా ఎట్టి ఇబ్బందులు కలుగకుండా చూడడానికి ఈవిధమైన ఏర్పాట్లు తోడ్పడగలవని ఆయన పేర్కొన్నారు.

ప్రారంభంలో కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎల్. జి. రాజ్ వాడే గిడ్డంగుల నిర్మాణ పథకాన్ని వివరించారు.

వరంగల్లు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. బి. షాబిర్ మంత్రికి యితరులకు స్వాగతం చెబుతూ, వరంగల్లు జిల్లా ప్రధానంగా వ్యవసాయ ప్రాంతమని, అయినప్పటికీ ఇది ఆహారం విషయంలో లోటు ప్రాంతమే నని, స్థానిక రైతులకు గిడ్డంగి సౌకర్యాలను కల్పించడం చాలా అవసరమని తెలిపారు.

## షెడ్యూల్డు జాతులకు ఇళ్ళ స్థలాలు

### పొలుపల గ్రామంలో 19 ఎకరాల సేకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 14—కర్నూలు తాలూకాలోని పొలుపల గ్రామంలో వెనుకబడిన తరగతులకు నివేశన స్థలాలను మంజూరు చేయడానికి 19 ఎకరాలను సేకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

హరిజనులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయడానికి కర్నూలు జిల్లాలో నందికొట్కూరు తాలూకాలోని మద్దెలం గ్రామంలో రెండు ఎకరాల భూమి సేకరించబడగలదు.

కడప జిల్లాలో రాజంపేట తాలూకాలోని రామ సముద్రం గ్రామంలో సాంఘిక సంక్షేమ పాఠశాల భవన నిర్మాణానికి తగు ఏర్పాట్లు చేయబడుతున్నవి.

## ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు

మద్రాసు, ఫిబ్రవరి 13—ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు గార్లు నేడు హైదరాబాద్‌నుంచి విమానంలో మద్రాసు వచ్చారు. వారు వెంటనే ఇక్కడ నుంచి కారులో బయలుదేరి తిరుపతి వెళ్లారు. తిరుపతిలో వారు రేపు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొంటారు.

ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు రేపు రాత్రికి మద్రాసు వచ్చి, ఫిబ్రవరి 15 తేదీ ఉదయం హైదరాబాద్ వెడతారు.

పారిస్, ఫిబ్రవరి 11—టునీసియా గ్రామంపై దాడిని గురించిన చర్చలో ఫ్రెంచి ప్రభుత్వం పట్ల పార్లమెంటు నేడు వోటు ద్వారా విశ్వాసం ప్రకటించింది. ప్రభుత్వానికి అనుకూలంగా 339 వోట్లు, వ్యతిరేకంగా 129 వోట్లు వచ్చాయి.

## ఇతర ప్రైవేటు పరిశ్రమల విస్తరణ

### దర్యాప్తు అవసరమని ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చలో కృపలానీ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—నేడు లోకసభలో ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చ సందర్భంలో ప్రజా—సోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య జె. బి. కృపలానీ ప్రసంగిస్తూ, జీవిత బీమా కార్పొరేషన్ వ్యవహారాలలో చాగ్లా కమిషన్ జరిపిన విచారణ తక్కిన పెద్ద పెద్ద కంపెనీల విస్తరణ విషయమై దర్యాప్తుకు నాంది కావాలని కోరారు.

ఇటీవల కొన్ని సంవత్సరాలుగా విపరీతంగా పెరిగిన పెద్ద పెద్ద పరిశ్రమల వ్యవహారాలు కూడా దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు. అప్పుడు పారిశ్రామిక సామ్రాజ్య స్థాపనకు ఎలాటి పద్ధతులు అనుసరించబడ్డాయో ప్రజలకు తెలుస్తాయని ఆయన అన్నారు.

"ప్రభుత్వ రంగంలోని సర్వ స్వతంత్రాధికారాలు గల కార్పొరేషన్‌లు ఎలా పనిచేస్తాయో జీవితభీమా కార్పొరేషన్ విచారణ స్పష్టపరచింది. ప్రభుత్వం తాలూకు 35 కార్పొరేషన్‌లు, కంపెనీలు ఉన్నాయి. వాటి పరిస్థితి ఏమిటి? అవి ఎలా నడుస్తున్నాయి. ఆ విషయంస్పష్టంగా సంతృప్తికరంగా తెలియజేయకపోతే ప్రభుత్వ పారిశ్రామికరంగం తన బరువుతోనే కుంగిపోతుంది" అని అన్నారు.

కమ్యూనిస్టు వర్గ నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్ ప్రసంగిస్తూ, ఆర్థిక మంత్రి ఇంతకన్నా ముందుగానే రాజీనామా యివ్వవలసిందని అన్నాడు.

చాగ్లా కమిషన్ నివేదిక పట్ల, ప్రధానికి, ఆర్థిక మంత్రికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల పట్ల సభ్యులు చూపిన ఆసక్తి ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చను కప్పివేసింది. చాగ్లా కమిషన్ నివేదిక ప్రతులు లాబీ వార్గాలకు అందజేయబడ్డాయి. ప్రధానికి ఆర్థిక మంత్రికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల పాఠాలు సెంట్రల్‌హాల్ న్యూస్ బోర్డులో అతికించబడ్డాయి.

ఈ చర్చలలో హిందీ సమస్య ప్రాధాన్యం వహించింది. స్వతంత్ర సభ్యుడు శ్రీ ఆర్. ధర్మలింగం మద్రాసు, తమిళంలో ప్రసంగిస్తూ కత్తితోగాని, కలంతోకాని, హిందీని తమపై బలవంతంగా రుద్దడానికి అవకాశం లేదన్నాడు. శ్రీ రాజగోపాలాచారిగారలన్నట్లు దేశం జనాభాలో నూటికి 42 మంది మాట్లాడుతున్నంత మాత్రాన హిందీని ఇతర భాషలపై రుద్దడానికి వీలులేదని ఆయన అన్నాడు. ఇంగ్లీషు, ఎప్పటిలాగే కొనసాగాలని ఆయన అన్నాడు.

స్వామీ రామానంద తీర్థ (బొంబాయి—కాంగ్రెస్) సమాధానం చెబుతూ, రాజాజీవంటి పూజ్య నాయకుడు హిందీని ప్రతిఘటించడం బాధాకరమన్నాడు. ఇంగ్లీషు భారతదేశం అధికార భాషగా వుండదు. వుండజాలదనే సంగతిని మనం మరొకసారి పూర్తిగా గ్రహించాలని ఆయన కోరాడు.

సోషలిస్టు సభ్యుడు శ్రీ జగదీశ్‌అవస్థి ప్రసంగిస్తూ, ఇంగ్లీషు స్థానంలో హిందీ అమలుకు కచ్చితమైన తేదీని నిర్ణయించవలసిందని అన్నాడు. హిందీ అధికార భాషగా చేయడం వల్ల హిందీ మాతృభాష కాని ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు తగ్గిపోతాయనే భయం తొలగించడానికి పది సంవత్సరాలవరకు హిందీ ప్రాంతాలనుంచి ఉద్యోగుల నియామకం ఆపివేయాలని ఆయన అన్నాడు.

శ్రీ ఏ. కె. గోపాలన్ బొంబాయిని మహారాష్ట్ర, మహాగుజరాత్ రాష్ట్రాలుగా విడగొట్టాలని కోరాడు. ప్రభుత్వంతమకు అన్యాయంచేసినటు మహారాష్ట్రులు భావిస్తున్నారని ఎన్నికల వల్ల స్పష్టమైందన్నాడు.

మైసూర్ సభ్యుడు శ్రీ కె. ఆర్. ఆచార్ శ్రీ గోపాలన్‌ను సమర్థించాడు.

## మంగ్లా ఆనకట్ట నిర్మాణం

### బ్రిటన్, అమెరికాలకు నిరసన తెలుపని కారణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—పాకిస్తాన్ ఆక్రమణ కింద వున్న కాశ్మీర్ భూభాగంలో మంగ్లా ఆనకట్ట నిర్మాణంలో పాల్గొంటున్న కంపెనీల గురించి, ఆ కంపెనీల దేశాలు అయిన బ్రిటన్, అమెరికాలకు ఇండియా ఎలాంటి ఆక్షేపణా తెలియజేయులేదని నేడు లోకసభలో ఒక ప్రశ్నకు ప్రధాని నెహ్రూ జవాబు చెప్పారు.

ఈవిషయంలో పాకిస్తాన్‌కు కూడా ఇండియా నిరసన తెలుపలేదని, భద్రతాసంఘానికి మాత్రమే నిరసన తెలియజేసిందని ప్రధాని వివరించారు.

శ్రీ ఎన్. జి. రంగా, తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా పై విషయాలను ప్రధాని నెహ్రూ వివరించారు.

బ్రిటిష్, అమెరికా ప్రభుత్వాలకు ఇండియా ఎందుచేత నిరసన తెలుపలేదో వివరిస్తూ ప్రధాని ఇలా అన్నారు :—

"ప్రయివేట్ వ్యక్తుల వ్యాపారాలను గురించి మనం జోక్యం కల్పించుకోవడం సబబని నేననుకోను.

ఇది ప్రధానమైన సూత్రానికి సంబంధించిన సమస్య. అసలు ప్రధానమైన సూత్ర మేమంటే తన ఆక్రమణలో వున్న కాశ్మీర్ భూభాగంలో భద్రతా సంఘం తీర్మానాల ప్రకారం పాకిస్తాన్‌కు ఇలాంటి నిర్మాణాలు సాగించడానికి ఎంత అధికార మున్నదన్నదే.

ఆ భూభాగం, మనదని మనం వాదిస్తున్నాము. ఏమైనప్పటికీ దానిలో పెద్ద మార్పు చేసేందుకు పాకిస్తాన్‌కు అధికారం లేదు. ఈ సూత్రంతో అమెరికా, బ్రిటన్‌లలోని వ్యాపార సంస్థలకు ఎలాంటి సంబంధం లేదు. అందుచేతనే ఇందువు గురించి భద్రతా సంఘానికే మనం ఫిర్యాదు చేశాము."

అలహాబాద్, ఫిబ్రవరి 12— విప్లవ నాయకుడు శ్రీ చంద్రశేఖరఆజాద్ సంస్మృతిచిహ్నంగా అలహాబాద్ ఫిబ్రవరి 27 వతేదీన ఆయనబ్రిటిష్ వారితో పోరి నేలకొరిగిన చోటనే ఒక 'సహీద్ మేళా' జరుగుతుంది.

నంజన్‌గూడు పండితవాడివారి
జ్వరేగ్
...కల జ్వరములను అద్భుతముగా నివారించును
క్యాటలాగ్ ఉచితము
సోల్ ఏజంట్లు: యునైటెడ్ ఏజన్సీస్, మదరాసు-1.
బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.

ఉబ్బసం కఫం మొదటి రోజే కరుగుతుంది
ఉబ్బసము, దొమ్ము తదితరము. ఇటువంటి భారవదే వేలాది మెండాకో (Mendaco) సేవించడంవల్ల పెంపదే శ్వాసకోశరోగం. దగ్గు, శ్వాసకోశ చిక్కబట్టడం. మీరును కొని ఉండిపం ముక్కున్నవారి నుంచి విముక్తి పొందుతున్నారు. ఈ క్రొత్త శాస్త్రీయ అమెరికన్ ఔషధం రక్తద్వారా ఊపిరితిత్తులలోనికి. అక్కడి నుంచి శ్వాస నాళాల ద్వారా ముక్కులోనికిపోయి కఫాన్ని సడలవిరిచి. తర్వాత క్రమేపీ కరిగించివేస్తుంది. అప్పుడు హాయిగా ఊపిరి ఆడుతుంది. కసిపిల్లవానివలె నిద్రపోతారు. మందుల దుకాణం నుంచి మెండాకో (Mendaco) తెచ్చుకోండి. తృప్తి లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడగలదన్న హామీ వుంది.

35 సం॥ వయస్సు దాటిన స్త్రీ, పురుషులకు వుపయోగ పడును
వీసటీక్స్, సైంటిఫిక్ వంటి పౌష్టిక మాత్ర పిండము దుగ్గతవే 35 సం॥ వయస్సు దాటిన స్త్రీ, పురుషుల శక్తిని, ధాతుపుష్టిని కోల్పోవుదురు. ఇట్టి మూత్ర పిండముల వ్యాధి అపాదించినవుడు తెన్నుకోట. కీళ్లు, కండరములలోని నొప్పి, కుదరు నొప్పి, మంట, దురదతో మూత్రము పెడుట, రాత్రిగాని పగలుగాని తరచు మూత్ర విసర్జన, కాళ్ల నొప్పియుండి కుదరు నిద్రలేమిని, శక్తి హీనతను కలిగించును. తరచు తలి, జ్వర అజీర్ణములు కనుపించును. ఇట్టి మూత్ర పిండ వ్యాధులను ఎదుర్కొనుటకు మరియు మూత్ర పిండములను ఒకే జవరతులకు 35 సం॥ నుండి అశ్చాది జనులు దీనిని ఉపయోగించుచున్నారు. ఈ రోజే మందుల షాపునుండి సిస్టెక్స్ (CYSTEX) తెచ్చుకొనండి. అది ఎంత త్వరగా గుణమిచ్చునో మీకే తెలియును.

గజ్జి క్రిములను 7 నిమిషాల్లో చంపును
నిక్సోడెరం (NIXODERM) వాడిన మొదటి తూతాదుకే మొటిమలు అద్భుతముగా మాయమగుచుండును. ఈ రాత్రి నిక్సోడెరం (NIXODERM) వాడండి త్వరలోనే మీ చర్మము శుభ్రముగను మృదువుగను మారుట కనిపెట్టగలరు. నిక్సోడెరం (NIXODERM) నూతన పరిశోధన. మొటిమలు, కురుపులు, దుర్దుమ్ములు, ఎగ్జిమా, తామర, పుండ్లు మున్నగు వాటికి కారణమైన క్రిములను చంపును. మీ చర్మ పురోమ కూపములలో దాగియున్న క్రిములను సంహరించినగాని మీరు చర్మ వ్యాధులనుండి విముక్తి పొందరు. నిక్సోడెరం (NIXODERM) మీ మొటిమలను మాన్పి చర్మమును శుభ్రపరచునని గ్యారంటీ మీదనే పేడు మీ సొమ్మునుకుండి నిక్సోడెరం (NIXODERM) కొనండి. అది పనిచేయనిచో ఖాళీ ప్యాకేజి వాపిస మీ సొమ్ము వాపసు చేయబడును.
Nixoderm
నిక్సోడెర్మ్
చర్మవ్యాధులకు.

ఇంక్ అనకండి-క్వింక్ అని అడగండి



2 విన్నులు, 20 విన్నులు సీసాలలో దొరకును.
పార్కీ అండ్ కంపెనీ లిమిటెడ్
దేర్ హౌస్ మద్రాసు-1.
K. 2

# ఆసియా, ఆఫ్రికాలలోని కలోనియలిజం ఛాయలు

## స్వాతంత్ర్యజ్యోతి త్వరలోనే పారద్రోలగలదని ప్రెసిడెంట్ హొచిమిన్ ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 13—

ఆసియా, ఆఫ్రికాలలో యిప్పటికీ మిగిలివున్న కలోనియలిజం ఛాయలను స్వాతంత్ర్యజ్యోతి త్వరలోనే పారద్రోలగలవనడానికి ఎంతమాత్రం సందేహం లేదని ఉత్తర వియత్‌నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హోచి-మిన్ నేడు యిక్కడ పునరుద్ఘాటించాడు.

''తమ స్వాతంత్ర్యాన్ని సాధించడానికి, లేదా పరిరక్షించుకొనడానికై ఆసియా, ఆఫ్రికాలలో కలోనియలిజాన్ని యిప్పటికీ ప్రతిఘటిస్తున్న మా సోదరీ సోదరుల పట్ల మాకు పూర్తి సానుభూతి కలదు'' అని ప్రెసిడెంట్ హొచి మిన్ అన్నాడు.

కలకత్తా మేయర్ జరిపిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ ప్రెసిడెంట్ హొ ఇంకా ఈ విధంగా అన్నాడు:

''తమ దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో కలోనియలిస్టుల జోక్యాన్ని ప్రతిఘటిస్తున్న పశ్చిమ, మధ్య ప్రాచ్యాలలోని మా సోదర ప్రజలందరిని మేము సమర్థిస్తున్నాము. ఆసియా, ఆఫ్రికాలలోని పెక్కు దేశాల భూభాగాలను చీలదీయడానికి ఇంపీరియలిస్టులు వేస్తున్న ఎత్తులను మేము మనస్ఫూర్తిగా వ్యతిరేకిస్తాము.

''గోవా ఇండియాకే చెందుతుంది. అది ఇండియాకు, పశ్చిమ ఇరియన్ ఇండొనేసియాకు అప్పగింత పెట్టబడాలి. ఇంపీరియలిస్టులు వియత్‌నామ్‌ను కూడా రెండు మండలాలుగా చీలదీయడానికి కుట్ర చేస్తున్నారు. అయితే వియత్‌నమీస్ ప్రజలు జెనీవా ఒడంబడికలో సూచించబడిన విధంగా శాంతియుత మార్గాల ద్వారా తమ దేశాన్ని సమైక్యం చేసుకొని తీరుతారు.

''మా ప్రతిఘటనోద్యమాన్ని సమర్థించినందుకు, వియత్‌నామ్‌లో శాంతిస్థాపన కృషికి, జెనీవా ఒడంబడిక అమలు జరగడంలో ఇండియా నిర్వహించిన పాత్రకు భారత ప్రజలను నేను మరొకసారి అభినందిస్తున్నాను.''

కలకత్తా మేయరు డాక్టర్ త్రిగుణసేన్ సన్మానపత్రం సమర్పిస్తూ, ''స్వాతంత్ర్యపథంలో మీరు సాగిస్తున్న యాత్రలో మేము మీ సహచరులము. ఆసియాలో నికోటానుకొట్టి ప్రజల విమోచనోద్యమంలో కూడా మేము మీకు సహచరులము'' అని పేర్కొన్నాడు.

డాక్టర్ హొచి మిన్ గాంధీజీ, నెహ్రూల చిత్రాలను కలకత్తా కార్పొరేషన్‌కు కానుకగా యివ్వగా డాక్టర్ సేన్ బుద్ధుని కాంస్య విగ్రహాన్ని బహూకరించారు.

దీనికి ముందు ప్రెసిడెంట్ హొచి మిన్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్, బోస్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లను దర్శించారు. జోరాశంకోలోని డాక్టర్ రవీంద్రనాథ టాగూర్ బసకు వెళ్లారు. అక్కడ వున్నవారు టాగోరు రచనలను ఆయన కిచ్చారు. ఆ తర్వాత ఇండియన్‌స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌ను దర్శించారు. తదుపరి మహాబోధి సొసైటీ జరిపిన సన్మానంలో ప్రసంగిస్తూ, శతాబ్దాలుగతమైన ఇండియా, వియత్‌నామ్‌ల సంబంధాలు దినదిన ప్రవర్ధమానం కాగల వన్నారు.

''పంచశీల సూత్రాలు ప్రాచీన బౌద్ధ ధర్మాలలోనే మనం కనుగొంటాం. ప్రేమ, శాంతి, మానవత బుద్ధ భగవానుని నుంచి గాంధీజీ వరకు అనుశ్రుతంగా వచ్చిన మహత్తర సంప్రదాయాలని మీ నాయకుడు శ్రీ నెహ్రూ గుర్తించినారు. శ్రీ నెహ్రూను నేను నా సోదరునిగా పరిగణిస్తున్నాను'' అని డాక్టర్ హొ అన్నాడు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజ నాయుడు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. మహాబోధి సొసైటీ డాక్టర్ హొ నని స్వారు డైన బౌద్ధోపాసకుడని ప్రశంసించింది.

### భారత ప్రజల పునర్నిర్మాణ కృషి

ప్రెసిడెంట్ హొచిమిన్ పదిరోజుల పర్యటనానంతరం కలకత్తా నుంచి రంగూన్‌కు బయలుదేరడానికి ముందు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, తాను ఇండియాలో ప్రతిచోట ప్రజలు తమ దేశాన్ని పునర్నిర్మించుకొనడానికి, పరిశ్రమలను ఆధునికం చెయ్యడానికి, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను రూపొందించుకొనడానికి చేస్తున్న కృషి తనకు అమితమైన సంతృప్తిని, సంతోషాన్ని కలిగించినదన్నాడు.

తాను, ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన సంయుక్త ప్రకటన పెక్కు అంతర్జాతీయ సమస్యల పట్ల నేమి, ఇండియా, వియత్‌నామ్ సంబంధాల అభివృద్ధి విషయంలో నేమి రెండు దేశాలు ఏకాభిప్రాయాన్నే కలిగివున్నట్లు సూచించిందని అన్నాడు.

తాను దర్శించిన కర్మాగారాలు, జాతీయ వికాస కార్యక్రమాలు, ఇతర పరిశోధనాలయాలు ఇండియా సాధించిన సత్వర పురోభివృద్ధిని సూచించిందనీ, స్వాతంత్ర్యం పొందిన ఏ దేశమైనా జయప్రదంగా పునర్నిర్మాణాన్ని కొనసాగించుకొనడానికి ఇండియాయే తార్కాణమని డాక్టర్ హొ వక్కాణించాడు.

### వియత్‌నామ్ సమైక్యత

జనరల్ ఎన్నికల ద్వారా వియత్‌నామ్ సమైక్యత సాధ్యపడకుండా దక్షిణ వియత్‌నామ్ ప్రెసిడెంట్ అడ్డపడుతున్నాడనీ, కనుకనే ఈ విషయంలో విలంబన జరుగుతున్నదనీ కూడా ప్రెసిడెంట్ హొచి-మిన్ అన్నాడు.

గోడిన్ డిమ్‌గారికి మరొకరికి కూడా వియత్‌నామ్ ఏకీకరణ యిష్టంలేదనీ, అదెవరో మీరే ఊహించుకోగలరనీ ఆయన అన్నాడు.

దక్షిణ వియత్‌నామ్‌లో క్రిందటి సంవత్సరం పది వార్తాపత్రికలుఅణచివేయబడినవనీ,ముగ్గురు పత్రికా సంపాదకులు జైలులో పెట్టబడి, వారి ఆఫీసులపై దాడులు కొనసాగిస్తున్నవనీ డాక్టర్ హొ వెల్లడిస్తూ, పత్రికా ప్రతినిధులు అడిగినందువల్లనే ఈ సంగతి చెప్పాననీ, లేకుంటే తన దేశానికి చెందిన ఒకరిని గురించి చెడుగా మాట్లాడడం తన తలంపు కాదని కూడా ఆయన అన్నాడు.

ఇండియా తలపెట్టిన పంచవర్ష ప్రణాళికల విజయాన్ని తమ విజయంగానే భావిస్తున్నామని ఆయన అన్నాడు.

వచ్చే వారంలో రానున్న ఉగాదినాడు వియత్‌నామ్‌లో పాతిపెట్టడానికి ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ యిచ్చిన బోధివృక్షం మొక్కను తాను గొనిపోతున్నానని కూడా ఆయన అన్నాడు.

### రంగూన్‌కు పయనం

కలకత్తా, ఫిబ్రవరి 14—ప్రెసిడెంట్ హొచి మిన్ సపరివారంగా నేటి ఉదయం విమానంలో కలకత్తా నుంచి రంగూన్‌కు బయలుదేరి వెళ్లారు. రాజభవన్ నుంచి ఆయన పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజనాయుడు, ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌లతో కలిసి కారులో వెడుతూ వుండగా ఎనిమిది మైళ్ల మార్గానికి యిరుప్రక్కల నిలిచివున్న పౌరులు హర్షధ్వానాలు చేశారు.

విమానాశ్రయంలో జమ్ము—కాశ్మీర్ పదాతి దళం సమర్పించిన సైనిక వందనం స్వీకరించారు.

కుమారి పద్మజనాయుడు ప్రెసిడెంట్ హొ మెడలో పూలదండ వేశారు. ఆయనను వీడ్కొలుప వచ్చిన మంత్రులను, షరీఫ్‌ను, విదేశ రాయబారి కార్యాలయాల ప్రతినిధులను ముఖ్యమంత్రి పరిచయం చేశారు.

గవర్నర్‌తోను, ముఖ్య మంత్రితోను కరచాలన చేసి, ప్రెసిడెంట్ హొ విమానం ఎక్కారు.

దీనికి ముందు పత్రికా ప్రతినిధులతో కలిసి ఆయన ఫొటో తీయించుకొన్నారు కూడా.

# తూర్పు నైజీరియాలో ప్రదర్శనలు

## రాజధానినుంచి అదనపు పోలీసు దళాల పయనం

లాగోస్ (నైజీరియా), ఫిబ్రవరి 11—తూర్పు నైజీరియాలో బడులలో రుసుము చెల్లింపును పునః ప్రవేశ పెట్టడం ఫలితంగా జరుగుతున్న అసమ్మతి ప్రదర్శనల నెదుర్కొనడానికి 500 మంది పోలీసులు లాగోస్ నుంచి విమానాలలో పంపబడ్డారని తెలుస్తున్నది.

తూర్పు నైజీరియా ప్రధాని డాక్టర్ నమ్‌దీ అసికివే నిన్న రేడియోలో ఒక ప్రకటన చేస్తూ, ''ప్రజా దౌర్జన్యానికి లొంగిపోబోము'' అని అన్నాడు.

ప్రజలు సరియైన పద్ధతిలో చెబితే వినడానికి ప్రభుత్వం ఇప్పటికీ సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నాడు.

ఆ ప్రాంతంలో పాఠశాలలు నిర్నియుతంగా మూసివేయబడ్డాయి. ప్రదర్శనలు చెదరగొట్టడానికి పోలీసులు రెండుసార్లు బాష్ప వాయువు ప్రయోగించారు.

# సర్వతోముఖ అభివృద్ధికి కృషి

## సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక

మాస్కో, ఫిబ్రవరి 12—శాంతి వ్యాప్తికి నిరంతరం కృషి చెయ్యగలమని సోవియెట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం తన ఎన్నికల ప్రణాళికలో ఓటర్లకు హామీ యిచ్చింది.

మార్చి 16 వ తేదీన సుప్రీం సోవియెట్‌కు ఎన్నికలు జరుగనున్నవి.

ఎన్నికల ప్రణాళికలో ఇంకా యిలా వుంది: ''సోవియెట్ యూనియన్ ఎవ్వరిపైనా యుద్ధానికి దిగలేదు. తన సిద్ధాంతాలను ఇతరులపై రుద్దడానికి ఇక ముందు కూడా ఎవ్వరిపైనా యుద్ధానికి దిగదు.

''సమస్త ప్రజలతో సద్భావంతో జీవించాలని, పృథ్విపై శాంతి వర్ధిల్లాలని మేము కోరుతున్నటు గట్టిగా చెబుతున్నాము.

''ఆయుధ నిర్మాణంలో కాక జీవన వ్యయ ప్రమాణం పెంచడంలో, విద్యావ్యాప్తి, కార్యక్రమంలో పోటీ పడవలసిందని, సైనిక, రాకెట్ కేంద్రాలను నిర్మించడంలో కాక, ప్రచ్ఛన్న యుద్ధం వ్యాపింప చేయడంలో కాక ఉభయులకు శ్రేయోదాయకమైన వాణిజ్య, సాంస్కృతిక ఒడంబడికలను ఏర్పాటు చేసుకొనడంలో పోటీ పడవలసిందని కేపిటలిస్టు రాజ్యాలకు మేము ప్రతిపాదిస్తున్నాము.

ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో అద్భుత విజయాలు సాధించడానికి కమ్యూనిస్టు పార్టీ ఇక ముందు కూడా కృషి చెయ్యగలదంటూ మరి 15 సంవత్సరాలలో ముఖ్యమైన పరిశ్రమలలో సోవియెట్ యూనియన్ తన ఉత్పత్తిని రెండింతలు, మూడింతలు చేయడం తమ లక్ష్యమని వెల్లడించింది.

# ఆయుధ నిర్మాణంలో పోటీ నివారణకు తగిన చర్యలు

## —ఆఫ్ఘన్ రాజు ప్రకటన

(''ఆంధ్రప్రభ'' ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—

తన గౌరవార్థం నేటి రాత్రి యిక్కడ ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ చేసిన విందులో ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్ షా ప్రసంగిస్తూ పూర్తి వినాశానికే దారితీయగల ఆయుధ నిర్మాణంలో పోటీనివారణకు సర్వయత్నాలు జరుగగలవనే తాను ఆశిస్తున్నానని పేర్కొన్నాడు.

ఈ విందు సమావేశంలో తొలుత ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ ప్రసంగిస్తూ ఆఫ్ఘనిస్తాన్, ఇండియాలు రెండుకూడా ఏ అగ్రరాజ్య కూటంతోను చేరక శాంతియుత సహజీవన విధానానికి కట్టుబడి వున్నవని అన్నారు.

ఆఫ్ఘన్‌రాజు రాకవల్ల ఉభయ దేశాల మధ్య యిప్పుడున్న స్నేహపూర్వక సంబంధాలు యింకా దృఢతరం కాగలవనే తాను ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ ఇంకా ఈ విధంగా అన్నారు:

''ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్ షా మా ఆహ్వానాన్ని అంగీకరించి యిక్కడకు రావడం మాకు అమిత సంతోషం కలిగిస్తున్నది. ఇక్కడ సమావేశమైన వారి తరపున, భారత ప్రజల తరపున ఆయనకు నేను మనఃపూర్వకమైన స్వాగత మిస్తున్నాను. ఆఫ్ఘనిస్తాన్, ఇండియాల మధ్య గల స్నేహ, సుహృద్భావ పూర్వక సంబంధాలు అతి ప్రాచీన మైనవి. ఉభయ దేశాల ప్రజలు మధ్య శతాబ్దానుక్రుతంగా సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నవనే సంగతి చరిత్రను పఠించిన విద్యార్థులు గ్రహించగలరు.

''ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌ల సంబంధాలు తమ సంస్కృతిని అనేక విధాల సంపన్నం కావించినవి. ప్రపంచ వ్యవహారాల విషయంలో ఉభయ దేశాల దృక్పథాలు ఒకే విధంగా వుండడం ముదావహం. మీరు మా దేశంలో వున్న కొలది రోజులలోను మేము తలపెట్టిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాల నైనా చూడగలరనే ఆశిస్తున్నాను.

### ఆఫ్ఘన్ రాజు సమాధానం

ఆఫ్ఘన్ రాజు సమాధానమిస్తూ ఇలా అన్నాడు: ''మీ ఆదరణకు మీ మర్యాదకు నేను అభినందిస్తున్నాను. మన ఉభయదేశాల ప్రజల మైత్రి ఈనాటిది కాదు. కొన్ని శతాబ్దాలనాటిది. కలోనియలిజం ప్రాబల్యానికి ఈ దేశం లోబడినపుడు ఆఫ్ఘన్ ప్రజలు ఎంతో బాధపడ్డారు. తమ చారిత్రక సమరంలో భారత ప్రజలనుంచి తమకు లభించిన నైతిక, ధైర్య ప్రోత్సాహాలను వారు ఎన్నటికీ మరువ జాలరు.

''తమ జాతీయ, అంతర్జాతీయ ఆశ్యాల సాధనకై ఆఫ్ఘన్ ప్రజలు తాటస్థ్య విధానాన్నే అనుసరిస్తున్నారు. ప్రపంచంలో ఉద్రిక్తస్థితి ఏర్పడివున్నది. ఇది మానవుని మన శ్శాంతిని భంగపుచ్చ గలదు. ప్రతి దేశానికీ గల ఆహార సంపదలకు విధ్వంసనకు గాక, అభివృద్ధికి వినియోగించుకోవడం అవసరం. సంపూర్ణ వినాశానికి దారితీయ గల ఆయుధ నిర్మాణంలో పోటీని వారించడానికి సర్వ ప్రయత్నాలు జరగగలవనే ఆశిస్తున్నాను. ఆసియాలోని పెక్కు దేశాలు ఆర్థికంగా, సాంఘికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చందవలసివున్నవి. దీనికై అవి సమిష్టిగా, పరస్పరం సహకరించుకొంటూ కృషిచెయ్యడం అవసరం.

''మీరు నాయెడల చూపిన ఆదరాభిమానాలకు మరొకసారి అభినందిస్తూ మీ దేశం అభ్యుదయానికి, ప్రపంచరాజ్యాలలోని ప్రజల సౌఖ్యానికి ప్రార్థిస్తున్నాను.''

# ఆశ్యాలకు అవిరోధంగా అభ్యుదయ సాధన

## తమ లక్ష్యమని జహీర్ షా జరిపిన విందులో ప్రెసిడెంట్ ప్రసాద్ స్పష్టీకరణ

### భారత పురోగతికి ఆఫ్ఘన్ రాజు హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ గౌరవార్థం తను జరిపిన విందులో ఆఫ్ఘన్ రాజు జహీర్‌షా, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ, ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధికి శాంతి అవశ్యకతను నొక్కి వక్కాణించారు. నవ ఆసియా ప్రపంచ ప్రజల సౌఖ్య సంక్షేమాలకు కృషి చేయగలదని అన్నారు.

జహీర్‌షా ప్రసంగిస్తూ, తను భారతదేశంలో చూచిన అభివృద్ధి నిజంగా ప్రశంసార్హమైందని అన్నాడు. ''విశ్వ శాంతి వాతావరణంలో భారత ప్రజలు ఇతోధిక విజయాలు సాధించగలరని నా ప్రజల తరపున, వ్యక్తిగతంగాను శుభాకాంక్షలనందిస్తూ, ఆసియా దేశాలలో ఉద్భవించిన నవజీవన చైతన్యం మరింత ఉజ్వలమై ఆసియా ప్రజలకు సుఖ శాంతులను ప్రసాదించ గలదని ఆశిస్తున్నాను.'' అని అన్నాడు.

తమ దేశ పునర్నిర్మాణంలో నిమగ్నులైన ఆఫ్ఘన్ ప్రజలు భారత ప్రజల కృషి విలువను గ్రహించగలరని, ఆసియా దేశాల అవసరాలు గూడ సమానమేనని, వాటి సంతృప్తికి సమానమైన కృషి అవసరమని అన్నాడు.

ప్రెసిడెంట్ ప్రసాద్ పర్షియన్ భాషలో ప్రసంగిస్తూ, భారత దేశం ఆర్థికాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించినందుకు జహీర్‌షాకు ధన్యవాదాలర్పించారు. ''మేము ఇతర దేశాలకు నష్టకరంగా మా అభివృద్ధిని కోరడంలేదు. ప్రతి దేశమూ తన శక్తిసామర్థ్యాలను విజ్ఞానశాస్త్ర సాంకేతిక శాస్త్రజ్ఞానంతో త్వరితగతిని అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నాము'' అని అన్నారు.

### ఢిల్లీ పరిసర గ్రామాల సందర్శనం

జహీర్‌షా నేడు ఢిల్లీకి ఉత్తరంగా పదకొండు మైళ్ల దూరంలో వున్న మకమల్‌పూర్ గ్రామానికి వెళ్లి అక్కడి రైతులు చేస్తున్న కృషిని పరిశీలించాడు.

ఈ పరిశీలన గంటకు పైగా జరిగింది. ఆయన గ్రామంలో మేలురకం వ్యవసాయపద్ధతులను, విద్య ఆరోగ్యాది పద్ధతులను చూచారు. ఈ గ్రామంలోని వేయిమంది ప్రజలు 400 యకరాలకు పైగా సాగుచేసు నారు.

తర్వాత ఆయన గ్రామ కమ్యూనిటీ కేంద్రంలో గ్రామీణుల సమావేశంలో ప్రసంగిస్తూ, కమ్యూనిటీ అభివృద్ధి విషయంలో జరుగుతున్న కృషిని, ప్రభుత్వానికి ప్రజలు తోడ్పడుతున్న తీరును ప్రశంసించారు.

అంతకుముందు జహీర్‌షాఅలీపూర్ కమ్యూనిటీ బ్లాకులో ప్రాథమికారోగ్య కేంద్రం నూతన భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ బ్లాకు కింద 102 గ్రామాలున్నాయి. రిబ్బనును వెండి కత్తెరతో కత్తిరించడంద్వారా ఈ ప్రారంభోత్సవం జరుపబడింది.

ఈ భవనానికి ప్రారంభోత్సవం జరిపే అవకాశం తనకు కలిగించినందుకు ఆయన సంతోషం ప్రకటించాడు. ఈ కేంద్రం ఈ బ్లాకులోని కమ్యూనిటీ జీవితానికి అమూల్యమైన సేవచేయ గలదని ఆశిస్తున్నానన్నాడు.

తర్వాత ఆఫ్ఘన్ రాజు టీ సిటీ విందులో మాట్లాడుతూ, భారత దేశం పూనుకున్న కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం ఒక్క భారత దేశానికే కాక ఆసియా ప్రాంతానికంతా ముఖ్యమన్నాడు. ఆఫ్ఘనిస్తాన్ కూడా భారత దేశమంతా పెద్ద ఎత్తున కాకపోయినా కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించిందని అన్నాడు, భారత ప్రభుత్వం నిపుణులు ఈ విషయంలో ఆఫ్ఘనిస్తాన్‌కు తోడ్పడుతున్నారని, వారి సహాయానికి తన దేశం కృతజ్ఞతమై వుంటుందని అన్నాడు.

# లాల్ ఖిల్లాలో పౌర సన్మానం

ఆఫ్ఘన్‌రాజు జహీర్ షాకు నేడు లాల్ ఖిల్లాలో జరిగిన పౌర సన్మానంలో జహీర్‌షా, ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌లకు గల చిరకాల స్నేహానుబంధాన్ని ప్రస్తావించి, ఈ స్నేహానుబంధం ఇక మీద ఇంకా దృఢతరం కాగలదన్నారు.

లాల్ ఖిల్లా ఈ సందర్భంలో విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించబడింది.

ఆఫ్ఘన్ రాజును లాల్‌ఖిల్లాకు తీసుకువెళ్లిన దారి పొడవునా వేలాది జనం బారులుతీరి నిలబడి జయ జయ ధ్వానాలు చేశారు.

ఢిల్లీ మునిసిపాలిటీవారు అందజేసిన సన్మాన పత్రానికి జాహీర్‌షా సమాధానంచెబుతూ, వేయి సంవత్సరాలకుపైగా ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్యగల స్నేహం ముఖ్యంగా ఆర్థికాభివృద్ధి రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని ఇనుమడింప జేయగలదన్నా .

తను భారత దేశానికి రావడంవల్ల ఉభయ దేశాలమధ్య మైత్రి ఘనిష్ఠం కాగలదని ఆశిస్తున్నానన్నాడు.

భారత ప్రధాని ఈ సందర్భంలో ముక్తసరిగా ప్రసంగిస్తూ, ఉభయదేశాల సాంస్కృతిక సంబంధాలు వేయి సంవత్సరాలకు ముందు నుంచి వున్నవని, ఈ రెండు దేశాల సంస్కృతిక మూలం ఒక్కటేననడం ఎవరూ కాదనజాలరని అన్నారు.

# రెడ్‌స్టోన్ ప్రయోగ విజయం

## అమెరికా కొత్త రాకెట్

కేప్ కనవెరల్ (ఫ్లారిడా), ఫిబ్రవరి 11—మొట్టమొదటి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం ''ఎక్స్‌ప్లోరర్''ను రోదసిలోనికి పంపిన జూపిటర్ ''సి''తరగతి రాకెట్‌లోని ప్రధానమైన రాకెట్ ''రెడ్‌స్టోన్''ను అమెరికా నేడిక్కడ జయప్రదంగా ప్రయోగించింది.

ఖండాంతరాలకు వెళ్లే రాకెట్ మంటలు కక్కుతూ మేఘావృతమైన ఆకాశాన్ని చీల్చుకుపోయింది. 25 సెకండులు తర్వాత అది కనుపించలేదు. జూపిటర్ ''సి'' తరగతి రాకెట్‌లో ''రెడ్‌స్టోన్'' మొదటి భాగం. అమెరికా అత్యంత జయప్రదంగా ప్రయోగించిన రాకెట్‌లలో ఇది ఒకటి. వచ్చే వేసవినుంచి ఇది సాధారణ వినియోగంలోకి రాగలదట.

# బ్రిటన్‌లో అమెరికా రాకెట్ కేంద్రాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 11—బ్రిటన్‌లో అమెరికా రాకెట్ కేంద్రాలను నెలకొల్పడానికి వీలుగా బ్రిటన్, అమెరికాల మధ్య ఒడంబడిక గురించి కొలది రోజులలో యిక్కడ ప్రకటన వెలువడగలదని నేటి రాత్రి రాజకీయ వర్గాలు పేర్కొన్నవి.

ఒడంబడిక వివరాలు యింకా రహస్యంగా వుంచబడినవి. ఈ సంవత్సరాంతంలోగా, ఒక ఖండంనుంచి మరొక ఖండానికి వెళ్లగల మధ్య తరగతి రాకెట్‌లను ప్రయోగించగల కేంద్రాలను బ్రిటన్‌లో నెలకొల్పాలని అమెరికా తలపోస్తున్న దట.

పొదుపు ఉద్యమ పక్ష మహోత్సవములు
ఆంధ్ర ప్రదేశ్‌లో
(15-2-58 లగాయతు 1-3-58 వరకు)
కొద్ది మొత్తాల పొదుపుకు గొప్ప ప్రతిఫలం.
వడ్డీ రేట్లు పెంచబడినవి.
సొమ్ము ఆదాచేసే స్మాల్ - సేవింగ్స్ శెక్యూరిటీలలో
పెట్టుబడి పెట్టండి.
అది మీకూ, జాతికి లాభదాయకం.

| | |
|---|---|
| 1. 12 సంవత్సరాల నేషనల్ ప్లాన్ సేవింగ్స్ సర్టిఫికెట్లు. | పరిపక్వ కాలమునకు సాలుకు 5.41% వడ్డీ. |
| 2. 10 సంవత్సరాల ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్ సర్టిఫికెట్లు. | సాలీనా చెల్లింపబడునట్లు సాలుకు 4% వడ్డీ. |
| 3. 15 సంవత్సరాల అన్యూటీ సర్టిఫికెట్లు. | సాలుకు సుమారు 4% వడ్డీతో మూల ధనం క్రమక్రమంగా తీరును. 15 సంవత్సరాల వరకు క్రమం తప్పకుండ నెలసరి చెల్లింపులు. |

అన్ని సందర్భములలోను వడ్డీమీద
ఆదాయం పన్ను లేదు.
పూర్తి వివరములకు వ్రాయండి:
రీజనల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్, ఆంధ్ర ప్రదేశ్, 10–2–2 ఏ. సి., గార్డ్సురోడ్డు, హైదరాబాద్-4.
లేదా
అసిస్టెంట్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్, హైదరాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్టణం, కడప;
లేదా
మీ జిల్లాలోని జిల్లా ఆర్గనైజర్.

మధుబాల యొక్క సౌందర్య రహస్యము
గోద్రెజ్ వత్ని
'తాళపుచెవి' గుర్తు
100% స్వదేశీ
* ''వతన్'' నుండి అనగా ''మాతృభూమి''

వర్తింగ్‌టన్ - సింప్సన్
అధిక కార్య నైపుణ్యం కల్గిన ''DM'' మోనోబ్లాక్ పంపుసెట్లు
వ్యవసాయ మరియు ఇతర పారిశ్రామిక ఉపయోగములకు
3, 5 & 7.5 B.H.P.



ఏజంట్లు:
బెస్ట్ & కో. ప్రైవేట్ లిమిటెడ్
పోస్టు బాక్సు బీచ్, మద్రాసు-1
BB-48-T6

పుష్ బటన్ ఆపరేటెడ్ స్టార్టర్స్
ఎర్. బ్రేక్ లేక ఆయిల్-ఇమ్మర్స్డు
1/3 హెచ్.పి. నుంచి 7.5 హెచ్.పి. వరకు



HKS Mark of Reliability Quality Switchgear
నిర్మాతలు:
హిందుస్థాన్ బ్లాక్‌వర్ స్విచ్‌గేర్ ప్రైవేట్ లి. బొంబాయి
ఆర్మ్‌స్ట్రాంగ స్మిత్ ప్రైవేట్ లి.
గ్రేషామ్ ఎష్యురెన్స్ హవుస్, సర్ పి.ఎమ్. రోడ్డు, బొంబాయి-1.
పోస్టు బాక్సు నం. 737, కలకత్తా. పోస్టు బాక్సు నం. 1618, మద్రాసు. పోస్టు బాక్సు నం. 676, న్యూ ఢిల్లీ.

ఆల్విన్, ఉక్కు వనితవానికి భారతదేశమందంతటా మిన్నయై, దాని ఉత్పత్తులు దేశమంతటా కీర్తి గాంచినవి. దేశంలోని అమ్మకాలు, స్వభావ సిద్ధంగా ధరలను తగ్గించి వేస్తాయి.
ఆల్విన్ డిజైన్లు, సంవత్సరాల తరబడి కొనేవారి సంతృప్తికి, అవిరామమైన అభివృద్ధికి, ఫలితం.
ఆఫీసు ఉక్కు ఉపకరణములు
ఆల్విన్ ప్రత్యేక శ్రమ పద్ధతిలో, శ్రేష్ఠమైన మొదటి తరగతి ఉక్కుతో చేయబడి, ఎక్కువ కాలం మన్నిక గల్గి గొప్ప సేవ నిస్తాయి.
ఆఫీసు పరికరాలలో ఆల్విన్ ప్రత్యేకత వహించినది. కాబట్టి యీ ఆధునిక పద్ధతుల్లో గమనించవలసినది సరియైన డిజైను, తక్కువ స్థలంలో వాడకం, మొదలైన ప్రయోజనాలుండడమే.
ఎక్కువ సమర్థత, తగిన అందం—
ఆల్విన్ వల్లనే



కొన్ని త్వరితంగా అమ్ముడుపోయే ఆల్విన్ ఉత్పత్తులు: డెస్కు, సైడ్ స్టాండు. గోడ స్టాండు స్టేషనరీ కాబినెట్. ట్రాన్స్‌ఫర్ పెట్టె. ఉత్తరాల సొరుగు. ఉక్కు కాగితాల బుట్టలోన ఉంచబడిన పైపు సొరుగులు, తెరచి వుంచబడి, తాళంగావున్న సొరుగు. (యూనిట్ నిర్మాణం)
మీకు దగ్గరలోనున్న డీలర్‌ను కలుసుకొని విశదమైన సాహిత్యం కొరకు వ్రాయండి.
డిజైన్‌లకు, మన్నికకు—
ఆల్విన్
ఫర్నిచర్ ఖ్యాతిపొందినది
హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిడ్., సనత్‌నగర్, హైదరాబాద్-18.
TL HAM-57-S
దక్షిణ ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
రోనియో లిమిటెడ్, 35, మౌంట్ రోడ్డు, మద్రాసు - 2.
డీలర్లు: గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, శ్రీకాకుళం, తంజావూరు.

## టెండరు నోటీసు

**ఆంధ్ర ప్రదేశ్ పశు సంరక్షణ, మత్స్య శాఖకు పశువుల సప్లయి**

గొర్రెలు, మేకలు, ఒంగోలు ఎద్దులు, హల్లికార్ ఎద్దులు, ఆయా తరగతుల వివరాలు తెలిపిన షెడ్యూల్లో సప్లయి చేసే నిమిత్తం, 24-2-58 మ. 4 గం. వరకుండా సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. అన్ని అయిటములు ఒక సరికిగాని, విడివిడి అయిటములకు గాని టెండర్లు పెట్టుకోవచ్చును. గొర్రెలకు, మేకలకు రు. 100/- లు, ఒంగోలు, హల్లికార్ ఎద్దులకు రు. 500/- లు, ముర్రా అండ్ సింధి పశువులకు రు. 1,000/- టెండరు డిపాజిట్ క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని, ట్రెజరీలో గాని "డిపాజిట్లు, రివిన్యూ డిపాజిట్లు, ధరావతు సొమ్ము డిపాజిట్లు, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్" అకౌంటు హెడ్ క్రింద డిపాజిటుచేసి, సదరు చలాను టెండరుతో జత పరిచి పంపవలెను. టెండర్లు తెరచిన తరువాత గెలుపొందని టెండరుదారులకు సదరు మొత్తం వాపసు చేయబడును. టెండర్లు 25-2-58 ఉ. 11 గం. కు అనిమల్ హస్బెండ్రీ అండ్ ఫిషరీస్ డైరెక్టరుగారి ఆఫీసులో తెరవబడును. టెండరుదారులు ఇష్టమైనచో ఆ సమయమున హాజరు కావచ్చును. గెలుపొందిన టెండరుదార్లు గొర్రెలు, మేకలకు రు. 500/- ఒంగోలు, హల్లికార్ ఎద్దులకు రు. 1,000/- ముర్రా అండ్ సింధి పశువులకు రు. 3,000/- లు డిపాజిటు చేయవలెను. కంట్రాక్టు పూర్తి చేయుటకై గెలుపొందిన టెండరుదార్లు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

గమ్య స్థానముల పశువులను డెలివరీ చేసే లాగున ధరలు తెలుపవలెను. పాడి పశువులకు ఒక శీసా పాలు ఇచ్చే ప్రాతిపదికపైన ధరలు తెలుపవలెను. గమ్యస్థానము వద్ద ఈ డిపార్టుమెంటు ఆఫీసర్లచే పశువులు పరీక్ష చేయబడును. 20-3-58 లోగా సప్లయిలు పూర్తి కావలెను.

సరిగ్గా కొనుగోలు కాకముందు, ఫారముల వద్ద పశువుల మేత, మేనేజిమెంటు వగైరాల బాధ్యత టెండరుదార్లే వహించవలెను. నిరాకరింపబడిన పశువులను ఫారం ఆవరణనుండి 48 గంటలలో తీసుకుపోవలెను.

### షెడ్యూలు నం. 1

గొర్రెలు 59 బళ్లారి గొర్రెలు. (తెలుపు రంగువి) 37 గొర్రె పోతులు, 139 ఆడు గొర్రెలు కావలెను.

స్పెసిఫికేషన్లు: (ఏ) పుట్టకలో కానీ, రూపములో గాని, వైజాతిగాని, సాధారణ విషయము లలో గానీ జాతికి అనుగుణమైనవిగా వుండవలెను.

(బి) అవి 2 నుంచి 4 దంతాల వయసు కలవై వుండవలెను.

(సి) బళ్లారి గొర్రెల ఉన్ని బిరుసుగాను, మృదువుగాను, చప్పిదిగాను వుండకూడదు.

(డి) అవి ఏవిధ జబ్బులు గాని, అంగవైకల్యంగాని, అశక్తత గాని కలిగి వుండకూడదు.

గమ్యస్థానము: నెల్లూరు గొర్రెలు నెల్లూరు జిల్లా, కావలి రైల్వే స్టేషనుకు 36 మైళ్లలో వున్న చింతలదేవి, గవర్నమెంటు లైవ్ స్టాకు ఫారమువద్ద డెలివరీ చేయవలెను. బళ్లారి గొర్రెలు, కర్నూలు జిల్లా, ఆదోని రైల్వేస్టేషనుకు 12 మైళ్లలో వున్న బనవాసి గవర్నమెంటు లైవ్స్టాక్ ఫారం వద్ద డెలివరీ చేయవలెను.

### షెడ్యూలు నం. 2

మేకలు: 56 జమ్నాపారి మేకలు, 38 ఆడవి, 18 మగవి, 54 బీటాల్ మేకలు, 37 ఆడవి, 17 మగవి కావలెను.

స్పెసిఫికేషన్లు: పైన తెలిపిన ఎ. బి. డి. షరాలు.

ఇ. ఆడమేకలు రోజుకు 3 పౌ. లకు తక్కువ కాకుండ పాలు పితకగలిగి వుండాలి. ఈ డిపార్టుమెంటు అధికారుల సమక్షములో క్రిందటి రోజు సాయంత్రం పూర్తిగా పాలు పితికిన తరువాత 24 గంటలలో రెండు సార్లు వరుసగా పాలు పితికి పాల కొలత నిర్ణయింపబడును.

గమ్యస్థానము: అన్ని మేకలను గుంటూరు రైలు స్టేషనుకు 6 మైళ్లలో వున్న లాం, గవర్నమెంటు లైవ్స్టాక్ ఫారం వద్ద డెలివరీ చేయవలెను.

### షెడ్యూలు నం. 3

ఒంగోలు ఎద్దులు: 90. హల్లికార్ ఎద్దులు 12

స్పెసిఫికేషన్లు: (ఏ) పుట్టకలోను, రూపములోను, వైజాతిలోను, సాధారణ విషయములలోను జాతికి అనుగుణమైనవిగా వుండవలెను.

(బి) అవి 2 నుంచి 6 దంతాల వయసు గలవై వుండవలెను.

(సి) వాటికి క్షయరోగం గానీ, జానీ జబ్బు గానీ, బ్రూసిలోసిస్ గాని వుండగూడదు. సదరు అంశములలో ఈ డిపార్టుమెంటు అధికారులచే పరీక్ష చేసి చూడబడును. వాటికి ఎట్టి అంగవైకల్యం గాని, అశక్తత గాని వుండగూడదు.

(డి) దాటులకు అవి దురుకుదనం కలిగి వుండి వెంటనే ఉపయోగమునకు తగినవై వుండవలెను.

గమ్యస్థానము: ఒంగోలు ఎద్దులు: గుంటూరు రైలు స్టేషనుకు 6 మైళ్లలో వున్న లాం గవర్నమెంటు లైవ్స్టాక్ ఫారంవద్ద డెలివరీ చేయవలెను.

హల్లికార్ ఎద్దులు: కర్నూలు జిల్లా, ఆదోని రైలు స్టేషనుకు 14 మైళ్లలో వున్న బనవాసి గవర్నమెంటు లైవ్స్టాక్ ఫారంవద్ద డెలివరీ చేయవలెను.

డైరెక్టర్, అనిమల్ హస్బెండ్రీ అండ్ ఫిషరీస్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ దక్కన్.
8-2-58.

# క్రీడాలోకం

## గుడివాడలో బాడ్మింటన్ పోటీల సమాప్తి

### గుడివాడ క్లబ్, జయశ్రీ క్లబ్ల విజయం

(గుడివాడ, ఫిబ్రవరి 13— స్థానికంగా గుడివాడ క్లబ్ ఆధ్వర్యాన జరుగుతున్న 5 వ ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్ టోర్నమెంటు 10 వ తేదీతో సమాప్తమైనది. ఈ సంవత్సరం గుడివాడ క్లబ్ సీనియర్ ఫైనల్లో గెలిచి రోలింగు కప్పును చేపట్టారు.

గుడివాడ క్లబ్: (విన్నర్సు)—ఎ. రామమోహనరావు (కెప్టెన్) యస్. వేణుగోపాలరావు, ఉంకా లక్ష్మీనారాయణ, ఆర్. వి. అప్పారావు, ఎ. కరీమ్.

చిన్నా మెమోరియల్ (బందరు): రన్నర్సు— సైయద్ మెహమ్మద్, ఎ. వి. సుబ్బారావు, డి. సత్యనారాయణ, కె. రాజారావు, అన్నా బత్తుల సత్య నారాయణ.

5 కి మూడు గేములలో గుడివాడ క్లబ్, చిన్నా మెమోరియల్ను ఓడించింది. గుడివాడ క్లబ్ అధ్యక్షులు, స్థానిక రివిన్యూ డివిజనల్ ఆఫీసరు అయిన యమ్. మధుసూదనరావుగారు గుడివాడ క్లబ్ తరఫున ఎ. రామమోహనరావు గారికి రోలింగు కప్పును, తదితర వారికి విడి విడిగా కప్పులు బహూకరించారు.

### జూనియర్ల పోటీ ఫలితం

జూనియర్ ఫైనల్లో కాకినాడ జయశ్రీ క్లబ్ ఏలూరు డి. యస్. యస్. మూర్తి పార్టీ నర్సును. 29-27, 29-23, 28-29, 29-26 పాయింట్లతో ఓడించారు.

జయశ్రీ క్లబ్:—యస్. ఎ. రామారావు, పి. చిట్టిఅబ్బాయి, యస్. ఎ. రాజ, డి. నాగేశ్వరరావు, బి. సింగ్.

డి. యస్. యస్. మూర్తి పార్టీ నర్సు:— ఉ. సత్యనారాయణమూర్తి, సి. హెచ్. ఈశ్వరరావు, బాబులు, జి. రా ను కృష్ణ మూర్తి, వి. రాజా.

ఏలూరు డి. యస్. యస్. మూర్తి పార్టీ నర్సులో శ్రీ సత్యనారాయణమూర్తి మంచి ఆటను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పొందారు.

శ్రీ బాబు, "ఆంధ్రబాల్ బాడ్మింటన్ విజర్డ్" శ్రీ పి. శ్రీ రామారావుగారి కుమారుడు. ఏలూరులో బి.ఎస్.సి. సీనియర్ తరగతి విద్యార్థి. అంతర్ కళాశాల పోటీలలో రెండు సార్లు గెలుపొందిన జట్టులో సభ్యుడు. నటల్ బాడ్మింటన్లో మూడు సంవత్సరాలు అంతర్ కళాశాల పోటీలలో గెలుపొందారు. ఈ సంవత్సరం బరోడాలో జరిగిన అంతర్విశ్వ విద్యాలయ పోటీలలో ఆంధ్ర జట్టు సభ్యుడు.

## సంతోష్ట్రోఫీ కడపటి పోటీ

### 18 వ తేదీన జరుగుతుందట

హైదరాబాద్, ఫిబ్రవరి 13—సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్బాల్ పోటీలలో ఫైనల్సు ఫిబ్రవరి 18 వ తేదీన జరుగుతుంది.

మొదటి సెమిఫైనలు—హైదరాబాద్ సర్వీసెస్లకు 15 వ తేదీన జరుగుతుందనీ, ఫిబ్రవరి 16 వ తేదీన మద్రాసు బొంబాయి పోటీ జరుగుతుందనీ, ఆ పోటీలో గెలుపొందిన జట్టుతో బెంగాల్ రెండవ సెమి ఫైనలులో పోటీ చేస్తుందని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

## ఖమ్మంలో ఆటల పోటీలు

### మార్చి 10 నుంచి

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి 6—స్థానిక కల్చరల్ క్లబ్బు కార్యవర్గ సమావేశము డాక్టర్ ఎస్. వి. సీతారాంరావుగారి అధ్యక్షతను జరిగింది. ఈ సంవత్సరం ఆల్ ఇండియా రిపబ్లిక్ టోర్నమెంట్స్ మార్చి 10 నుండి జరుపుటకు తీర్మానించారు.

ఖమ్మం పౌరులను, టోర్నమెంట్సు జరపడానికి శాయశక్తులా సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ కార్యవర్గం తీర్మానించింది. (మ.వి.)

## అభివృద్ధి పథకాలకు ప్రజా సహకారం

### తెలంగాణాలోని బ్లాకులలో డిసెంబర్లో 42 వేల వసూలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13—తెలంగాణా ప్రాంతంలో 1957 డిసెంబర్లో జాతీయ వికాస కేంద్రాలు అన్నింటిలోను అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ప్రజల నుంచి విరాళ రూపంలో మొత్తం 42,477 రూపాయల సొమ్ము వసూలు చేయబడింది.

దాదాపు 980 ఎకరాల భూమి సాగులోకి తీసుకొని రాబడింది. 288 ఎకరాలు సాగుకు లాయకీగా చేయబడినవి.

దాదాపు 4,152 ఎకరాల భూమి జపాన్ పద్ధతి వరిసాగు కిందకు తీసుకొని రాబడింది. 2,063 ఎరువుల గోతులు, 1,536 కంపోస్ట్ గోతులు త్రవ్వబడినవి. 63 మంచినీటి బావులు నిర్మింపబడినవి. 102 బావులు బాగు చేయబడినవి.

28 కొత్త సహకార సంఘాలు ప్రారంభింపబడినవి. కొత్తగా సహకార సంఘాలలో 3,522 మంది సభ్యులుగా చేరారు.

గాంధిమహాత్ముని అస్థి నిమజ్జనం దశమ వర్ధంతి అలహాబాద్లో బుధవారం నాడు జరుపబడింది.

# ముంద్రా కంపెనీల వాటాల కొనుగోలులో ప్రముఖ పాత్రధారుల బాధ్యతలు

## చాగ్లా కమిషన్ నివేదిక వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

కొన్ని ముంద్రా కంపెనీలలో జీవిత భీమా కార్పొరేషన్చేత ఒక కోటి ఇరవై ఆరు లక్షల రూపాయలకు పైగా విలువగల వాటాలను కొనిపిస్తూ బేరాన్ని ఫైసలు చేయడంలో ప్రముఖ పాత్రలు వహించినవారి బాధ్యతలను గురించి జస్టిస్ చాగ్లా తన నివేదికలో చర్చించారు.

[ఈ నివేదికలోని ముఖ్యాంశాలను "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రచురించింది. నివేదిక సంగ్రహంగా ఈ క్రింద పొందుపరచబడుతున్నది. —ఎడిటర్]

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎమ్. సి. చాగ్లా విచారణ జరిపి సమర్పించిన ఇరవై వేల పదాలతో కూడిన నివేదికను ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో సభ్యులకు అందజేశారు.

ఈ చాగ్లా కమిషన్ నివేదికలో ఈ క్రింది విధంగా పేర్కొనబడింది:—

"తన ప్రధాన కార్యదర్శి తీసుకున్న చర్యను ఆర్థిక మంత్రి ఆమోదించారనడం స్పష్టమే. కమిషన్ ఎదుట తాను యిచ్చిన సాక్ష్యంలో ఆర్థిక మంత్రి ఈ చర్యతో తనకు నిమిత్తం లేదని ఖండించక పోవడం, ఈ బేరాన్ని శ్రీ కృష్ణమాచారి ఆమోదించారనే ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి కథనాన్ని బలపరుస్తున్నది.

"ఈ బేరానికి వాస్తవానికి శ్రీ పటేల్ బాధ్యుడైనప్పటికీ, రాజ్యాంగ చట్ట రీత్యా ఈ బాధ్యత ఆర్థిక మంత్రిది కూడా అయివున్నది.

"ఈ బేరాన్ని ఫైసలు చేయడంలో శ్రీ పటేల్ ప్రముఖ పాత్రను నిర్వహించారనడం నిస్సందేహమే కాగా, దీనికి న్యాయశాస్త్ర రీత్యా బాధ్యత జీవిత భీమా కార్పొరేషన్పైన, దాని తరఫున ఈ వాటాలను మామూలుగా ఖరీదుచేసిన ఆ కార్పొరేషన్ అధికారులు చైర్మన్ శ్రీ జి. ఆర్. కామత్పైన, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎల్. ఎస్. వైద్యనాథన్పైన కూడా వున్నది.

"శ్రీ పటేల్ మాటలను విని శ్రీ కామత్, శ్రీ వైద్యనాథన్ ఈ వ్యవహారం పూర్తి చేయడం పెద్ద పొరపాటే. కాని, వారు తమ విధులను నిర్వర్తించడంలో తమ పై అధికారి శ్రీ పటేల్ పట్ల, ఆయన అనుభవంపట్ల నమ్మకం వుంచి ఈ చర్య తీసుకొన్నారని చెప్పవలసివున్నది."

కలకత్తా స్టాక్ ఎక్స్చేంజిలో క్లిష్ట పరిస్థితి ఏర్పడిందనీ, దానిని తొలగించడానికి ఈ వాటాలను కొనవలసి వచ్చిందనీ శ్రీ పటేల్ చేసిన వాదాన్ని చాగ్లా కమిషన్ త్రోసిపుచ్చింది.

"శ్రీ ముంద్రాకు చెడ్డపేరు వున్న సంగతి, అతడు ఆర్థిక క్లిష్ట పరిస్థితులలో వున్న సంగతి ఆర్థిక మంత్రిత్వ శాఖకు పూర్తిగా తెలుసు. వంచన ద్వారా అనేక కంపెనీలను తన ఆధీనంలోనికి తెచ్చుకొన్న ఇట్టి వ్యక్తికి ఆర్థిక సంబంధమైన చిక్కులను తొలగించడానికే ఈ బేరం ఫైసలు చేయబడిందనడం సుస్పష్టమే" అని ఈ నివేదికలో వక్కాణించబడింది.

శ్రీ చాగ్లా ఈ నివేదికలో ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు:

"స్టాక్ ఎక్స్చేంజిలో ఏర్పడినట్టు చెప్పబడుతున్న క్లిష్ట పరిస్థితిని తొలగించడానికంటూ ముంద్రా కంపెనీలలో వాటాల ధరలను పెంచడం వల్ల జీవిత భీమా కార్పొరేషన్ తన పాలసీదార్లకు గాని, మార్కెట్టుకు వచ్చిన క్లిష్ట పరిస్థితి తొలగింపుకుగాని ఏ విధంగాను తోడ్పడివుండలేదు.

"నిజానికి ఈ బేరం ఫైసలు కావడంవల్ల కలిగిన ఫలితం, తన బ్రోకర్లను చిక్కు పరిస్థితుల నుంచి తప్పించడానికి, కలకత్తా స్టాక్ ఎక్స్చేంజిలోగల కొన్ని షేర్ల ధరలను పెంచడానికి శ్రీ ముంద్రాకు తగు వ్యవధి సమకూరడం ఒక్కటే.

"కార్పొరేషన్కు ఏ విధమైన లాభంలేకుండావే, అది మంచి వాటాలకు పెట్టే హెచ్చు ధరలతో మంచి వాటాలు, చెడ్డ వాటాలు, ఒక మాదిరి వాటాలు కూడా కొని వేయబడ్డాయి.

"వాటాలకు ధర నిర్ణయించబడిన పద్ధతి చాలా విడ్డూరంగా వున్నది. ఇంత పెద్ద ఎత్తున బేరం జరిగే టప్పుడు కాంట్రాక్టులో అన్నింటికంటె ఎక్కువ ప్రాధాన్యం యివ్వవలసిన విషయం వాటాల ధర అనడం సహజం. అయినప్పటికీ, ఈ బేరంతో సంబంధంవున్న వారందరు కూడా ఈ విషయానికి అన్నింటి కంటే ఎంతో తక్కువ ప్రాముఖ్యమిచ్చినట్టు తోస్తున్నది.

"నిజానికి కార్పొరేషన్ నియమ నిబంధనావళికి లోబడి జరిగినది కాదనే కారణంతో ఈ బేరాన్ని సవాల్ చేయవచ్చు. ప్రభుత్వపు జోక్యం ఫలితంగా ఈ బేరం ఫైసలు చేయబడినట్లు సాక్ష్యం స్పష్టంగా, నిర్ద్వంద్వంగా చెబుతున్నది. పై వారు చెప్పిచేయించిన బేరమని దీనిని అనవచ్చు.

"పైగా, ఈ బేరంలో మరొక పెద్ద లోపం వున్నది. ఇది కార్పొరేషన్కు చెందిన పెట్టుబడుల కమిటీతో సంప్రతించకుండానే ఫైసలు చేయబడింది. పెట్టుబడుల కమిటీతో సంప్రతించకుండా దానిసలహాలను పాటించకుండా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు తమ చిత్తం వచ్చినట్టు వ్యవహరించదలుచుకున్నప్పుడు, ఆకమిటీ చట్టరీత్యా నియమించబడిన దైనప్పటికి దాని వల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదు.

"ఈ బేరం అంత హడావుడిగా ఫైసల్ చేసి వేయబడడాన్నిబట్టి ఇది సవ్యమైనదీ, సముచితమైనదీ కాగలదా అనే అనుమానం కలగకమానదు. ఈ నాటకంలోని ముఖ్య పాత్రధారులైన శ్రీ పటేల్, శ్రీ కామత్, శ్రీ వైద్యనాథన్లను ఆడించినవారు అంత తొందరపడి ఇట్టి చర్యను తీసుకొనేటట్టు చేసిన పెద్ద కారణమేదో, ప్రధాన శక్తి ఏదో వుండివుండాలనడం సుస్పష్టమే.

"ఈ బేరాన్ని సత్వరంగా ఫైసలు చేయకపోతే మార్కెట్టులో ధరలు పెరిగిపోగల ప్రమాదం కలదనీ, పైగా ఆర్థికమంత్రి బొంబాయిలో వున్నప్పుడు తాను ఈ నిర్ణయం చేయవలసి వచ్చిందనీ శ్రీ పటేల్ చేసిన వాదంతో కమిషన్ ఏకీభవించజాలదు.

"సాక్ష్యాన్ని బట్టి చూడగా ముంద్రా కంపెనీల వాటాల ధరలు పడిపోకుండా అంత అత్యంగా ఆదుకోవలసిన అగత్యమేమీ ఏర్పడినట్టు కావరాదు. ఈ బేరాన్ని అంతతొందరపడి ఫైసలు చేయవలసిరావడానికి కారణం స్టాక్ ఎక్స్చేంజిలో క్లిష్ట పరిస్థితి ఏర్పడడంకాదు, వాటాల ధరలు పెరిగి పోగల ప్రమాదం ఏర్పడడం కాదు, ఆర్థిక మంత్రి బొంబాయిలో కొద్ది రోజులపాటు వుండవలసి రావడమూ కాదు. ఆర్థిక విషమ పరిస్థితులలో చిక్కుకొనివున్న ముంద్రాను వాటినుంచి విముక్తిని కలిగించదలచడమే దీనికంతటికి మూల కారణం. తాను ఆర్థికంగా విషమ పరిస్థితులలో వున్న సంగతిని అతడు ఎట్టి దాపరికంలేకుండా ఒప్పుకున్నాడు కూడా."

జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడులు పెట్టిన ముంద్రా తాలూకు కొన్ని కంపెనీల శక్తిసామర్థ్యాలను గురించి తను చాలా విన్నానని, బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్, ఆస్లర్— ఈ రెండు కంపెనీల రాబడి చాల తక్కువ, లేక నాస్తిప్రాయమే అయినా, భవిష్యత్తులో మంచి రాబడి వుండగలదనే హామీ వుందని శ్రీ చాగ్లా అన్నాడు.

జీవిత భీమా కార్పొరేషన్ ఈ కంపెనీలపై ఆదుపు సంపాదించి, వాటి విధానాలను రూపొందించి, ఆ కంపెనీలను సక్రమంగా నడిపించే ఏర్పాటు చేసివుంటే, కార్పొరేషన్ వాదం తనకు అర్థమయివుండేదని, కాని కంపెనీలను ముంద్రా చేతుల్లోనే పెట్టి, ముందు ముందు లాభాలు ఆశించడం వివేకవంతమైనపని కాదని ఆయన అన్నాడు.

"ముంద్రా కంపెనీలు తనకు నకిలీ వాటా సర్టిఫికెట్లు జారీచేసి వుండే ప్రమాదం వుండవచ్చునని కార్పొరేషన్కు తెలిసినప్పటికీ, అది తీసుకున్న "అసాధారణమైన" ముందు జాగ్రత్త ఏమిటంటే ముంద్రానుంచే వ్యక్తిగతమైన గ్యారంటీ తీసుకోవడం. ఈ చర్యవల్ల కార్పొరేషన్కు వ్యక్తిగతంగా ముంద్రాపై గల "శోచనీయమైన విశ్వాసం తెలుస్తున్నది" అని కమిషన్ అన్నది.

గడిచిన సెప్టెంబర్ 4 వ తేదీనాడు లోకసభలో ఒక ప్రశ్నకు ఆర్థిక మంత్రి యిచ్చిన జవాబును చాగ్లా ప్రస్తావించి, ఈ లావాదేవికి సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకోవలసిన ఆర్థిక మంత్రి ఆ విషయాలను లోకసభకు పూర్తిగా నిర్మొగమాటంగా తెలియజేయాలని భావించకపోవడం చాల విచారకరమని అన్నాడు.

తర్వాత చాగ్లా ప్రయివేటు సంస్థలలో ప్రభుత్వం పెట్టుబడులు పెట్టదలుచుకుంటే అనుసరించదగు సూత్రాలను పేర్కొని తన నివేదికను ముగించాడు.

### నివేదిక సంగ్రహం

శ్రీ చాగ్లా తన నివేదిక ప్రారంభంలో బహిరంగంగా ఈ విచారణ జరపడానికి తాను చేసుకున్న నిర్ణయాన్ని, ప్రజలు దీనిపట్లచూపిన విశేష శ్రద్ధని ప్రస్తావించి, ఈ విచారణకు కలిగిన విస్తృత ప్రచార ప్రభావం తను విచారణచేయవలసిన నాటకంలోని పాత్రలపై బాగా పడిందని అన్నాడు.

ఉన్నత స్థానాలలో వున్న వారు అవకాశం వచ్చినప్పుడు ఎలా ప్రవర్తిస్తారో, విచారణ అవసరమైన అంశాల విషయంలో వారు ఎలాటి సంజాయిషీలు ఇస్తారో తెలుసుకొనే హక్కు ప్రజలకు గలదని అన్నాడు.

తర్వాత ఆయన జూన్ 24 వ తేదీనాటి లావాదేవి మంచిచెడ్డలు చర్చిస్తూ, ఇలా అన్నాడు:

"ఒక్క వ్యక్తిని ఆదుకొనడానికి గాని, ఒక వ్యక్తికి సంబంధించిన కంపెనీలను ఆదుకొనడానికి గాని జీవితభీమా కార్పొరేషన్ తన నిధులను వినియోగించడం పొరపాటనడం స్పష్టం. చట్టాన్ని వుల్లంఘించే వాడని, ఆర్థికంగా అనుమానాస్పదమైన పేరు ప్రఖ్యాతులు గలవాడని, సందేహాస్పదమైన గత చరిత్ర గల వాడని తెలిసిన ఒక వ్యక్తితో కార్పొరేషన్ లావాదేవీలు జరపడం ఇంకా పొరపాటు.

"జీవిత భీమా కార్పొరేషన్ జూన్ 24 వ తేదీన షేర్లు కొన్న ముంద్రా తాలూకు అన్ని కంపెనీలలోను ముంద్రాకే యాజమాన్యం వుందనే విషయం ఎవరూ కాదనలేదు. కార్పొరేషన్ బ్రోకర్లద్వారా కాకుండా సరాసరి కంపెనీల యజమానితోనే సంప్రతించి, షేర్లు కొన్న మొదటి వ్యవహారం యిదేనని కూడా ఆమోదించబడింది. ముంద్రాకు, పటేల్కు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలోను ముంద్రా తన ఆర్థిక దుస్థితిని తొలగించవలసినదిగా కార్పొరేషన్ను కోరడనడం కూడా విస్పష్టం.

"కార్పొరేషన్ ఖరీదుచేసిన షేర్లకు, ముంద్రా పేరు ప్రతిష్ఠలకు కమిషన్ ముడి పెట్టరాదని శ్రీ కృష్ణమాచారి, శ్రీ పటేల్ బలంగా వాదించారు. ఏ కంపెనీల షేర్లు నయితే ముంద్రా అమ్మివేశాడో ఆ కంపెనీలతో ముంద్రాకు సంబంధంలేక, ఆయన ఈ షేర్ల మామూలు స్వంతదారు అయివుంటే వారిద్దరి వాదం బలంగా వుండేది. కాని ఈ విచారణలో అపరిహార్యమైన విషయమేమిటంటే ముంద్రాకు ఈ కంపెనీలపై యాజమాన్యం ఉందనడం. అంతేకాక కార్పొరేషన్ పెద్ద ఎత్తున ఆయన షేర్లన్నిటినీ కొంటున్న కార్పొరేషన్ ఆ కంపెనీలలో ముంద్రా యాజమాన్యం విషయమై ఏమీ జాగ్రత్త తీసుకోక పోవడం కూడా అపరిహార్యమైన మరొక విషయం. కనుక ముంద్రా ఈ కంపెనీలలో యాజమాన్యంతో తన ఆర్థికంగా సట్టా వ్యాపారం కొనసాగిస్తుండగా కార్పొరేషన్ షేర్ల ధనం మునిగి పోవడానికి కూడా సిద్ధమైందనేసన్న మాట.

"ఈ లావాదేవి ఉద్దేశ్యం కలకత్తా స్టాక్ ఎక్స్చేంజిలో విషమపరిస్థితిని తొలగించడమనే చెప్పబడుతున్నప్పటికీ, ఈ కార్పొరేషన్ బ్రోకర్ల ద్వారా షేర్లు కొనడానికి ముందుజాగ్రత్తలు తీసుకోలేదు. చెల్లింపుకోసం సెంట్రల్ బ్యాంకుకు పంపిన షేర్ల సర్టిఫికేట్లు ముంద్రా వద్దవల్ల పొందింది రికార్డులో లేదు.

"ముంద్రా కంపెనీల షేర్ల ధరలను పెంచడానికి ఇంత పెద్ద ఎత్తున వాటాలను ముంద్రా నుంచి సరాసరిగా కొనవలసిన అవసరమేమిటో కూడ నాకు అర్థంకావడంలేదు. ఈ షేర్లను బహిరంగంగా మార్కెట్టులో బ్రోకర్ల ద్వారా కొనివుంటే, కార్పొరేషన్ ఉద్దేశ్యం మరింత చక్కగా నెరవేరేది. ఈ విషయం బ్రోకర్లకు అప్పగిస్తే, కార్పొరేషన్ షేర్లను కొంటున్నదని మార్కెట్టుకుతెలిస్తే, షేర్లధర పెరిగిపోయివుండేదని వింత జవాబు చెప్పబడింది. నిజానికి కార్పొరేషన్ చేయదలచుకుంది అదే. అందువల్ల ఈ షేర్లు కొనడానికి నిజమైన కారణం మార్కెటును స్థిరపరచడంగాని, కల్లోలాన్ని తొలగించడం గాని, షేర్ల ధరలు హెచ్చించడం కాని కాక, ఆమోదించబడిన ధరల మేరకు షేర్లను పెద్ద ఎత్తున సంపాదించడమనే స్పష్టమవుతున్నది. షేర్లను ఖరీదుచేయడం ద్వారా ఒకటింబావు కోటి రూపాయల వరకు ముంద్రాకు తోడ్పడడమనేదేనన్న మాట.

"ముంద్రా తన షేర్లలో కొన్నిటిని అప్పగించే పరిస్థితిలో లేనప్పుడు కార్పొరేషన్ అంత వరకే డబ్బు చెల్లించవలసింది. అలా కాక కార్పొరేషన్ కోటింబావు వరకు మొత్తం రావడంకోసం ముంద్రా కంపెనీలలోని ఇతర షేర్లను కూడా కొన్నది. కనుక ఈ లావాదేవీని జరపడంలో కార్పొరేషన్ ఉద్దేశ్యం ఆర్థికంగా ముంద్రాను ఆదుకోవడమేననే నా నిర్ణయాన్ని బలపరుస్తున్నది.

"ఇంతేకాక కార్పొరేషన్, బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్, జెస్సప్స్ జారీచేయగల ప్రిఫరెన్స్ షేర్లను తీసుకొనడానికి అంగీకరిస్తూ ముంద్రాతో ఒడంబడిక చేసుకొనడం చూడగా ఈ లావాదేవీతో మార్కెటు విషమ పరిస్థితులతో మాంద్యమో తొలగించడమో కాదనడం స్పష్టం.

"ఈ ఒడంబడిక ముంద్రానో లేక ముంద్రా కంపెనీలనో ఇబ్బందులనుంచి తొలగించడమే కార్పొరేషన్ వాంఛితమనడాన్ని చెప్పకనే చెబుతున్నది."

### తొందరపాటు

సాక్ష్యాన్ని విన్న కొలదీ ఈ వ్యవహారం అంతా తొందరగా పూర్తి చెయ్యాలనే అభిప్రాయం అందరిలోనూ వున్నట్టు తోచిందనీ, శ్రీ పటేల్ కొన్ని అతి ముఖ్యమైన పనులలో నిమగ్నుడై వున్న సమయంలో ఈ వ్యవహారం రిజర్వు బ్యాంకులో "సత్వర సమావేశాలు" సంభాషణలు జరిపి పూర్తి చెయ్యబడ్డదనీ శ్రీ చాగ్లా అన్నారు. ఈ వ్యవహారంలో పాల్గొన్నవారిలో ఎవరికీ, అంత పెద్ద మొత్తం ఆర్థికంగా సుస్థిరత కలదో లేదో అని అనుమానించదగ్గ కంపెనీలలో పెట్టుబడి పెట్టడానికి ముందు చట్టబద్ధంగా ఏర్పడ్డ పెట్టుబడుల సలహా సంఘంతో సంప్రతించాలనే సంగతి తట్టినట్లు కనిపించదు అని కూడా శ్రీ చాగ్లా తన నివేదికలో పేర్కొన్నారు.

శ్రీ ముంద్రా నుంచి కొన్ని షేర్లకు భీమా కార్పొరేషన్ చెల్లించిన రేటు నిర్ణయం విషయం పేర్కొని ఈ సందర్భంలో యిద్దరు ఉద్యోగులు అనుకున్నది భిన్నంగా వుండడం కార్పొరేషన్ ప్రయోజనాలకు గట్టి దెబ్బగా పరిణమించిందని శ్రీ చాగ్లా అన్నారు.

"వ్యాపార సరళికి ఏవిధంగాను అనుగుణంగాని సూత్రం ప్రాతిపదికగా నిర్ణయించబడిన రేటుకు చాలా షేర్లు ఖరీదు చెయ్యబడడమే గాక, ఆ ప్రాతిపదికకు కూడా కట్టుబడక కొన్ని సందర్భాలలో అంతకుమించిన రేటు చెల్లించబడిన పరిస్థితి యిది" అని శ్రీ చాగ్లా వక్కాణించారు.

### శ్రీ పటేల్ పాత్ర

ఈ వ్యవహార నిర్వహణలో శ్రీ పటేల్ వహించిన 'ప్రముఖ పాత్ర'ను వివరిస్తూ తన షేర్ల అమ్మకాన్ని గురించి, యితర ఆఫర్లను గురించి ముంద్రా శ్రీ పటేల్కే లేఖలు వ్రాశాడనీ, ఆవైనమంతా శ్రీ కామత్కు గాక తనకే వ్రాయవలసినదిగా శ్రీ పటేల్ ముంద్రాకు సూచించారనీ చాగ్లా కమిషన్ అన్నది.

శ్రీ పటేల్ యిచ్చిన సలహా ఏవిధంగా గ్రహించబడినదో వివరిస్తూ—శ్రీ వైద్యనాథన్ సాక్ష్యం ఈ సంగతిని స్పష్టీకరిస్తున్నదని శ్రీ చాగ్లా అన్నారు.

శ్రీ చాగ్లా ఇంకా ఈవిధంగా పేర్కొన్నారు:

"ఈవిధంగా చెయ్యవలసిందని ఆర్థికశాఖ కార్యదర్శి చెప్పినప్పుడు తాము దానిని ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశంగానే పరిగణించామని శ్రీ వైద్యనాథన్ అన్నారు. శ్రీ పటేలే ప్రభుత్వమైనట్లు తాను భావించాననీ, ప్రభుత్వానికి పెట్టుబడుల సంఘం మాటను కూడా త్రోసిరాజని వ్యవహరించే అధికారం కలదనీ శ్రీ వైద్యనాథన్ అన్నారు. షేర్లను కొనడానికి నిర్ణయం చేసినది శ్రీ పటేలే అని, కార్పొరేషన్కు అందులో జవాబుదారీ ఏమీలేదనే సంగతిని ఆయన దాపరికం లేకుండా చెప్పారు.

"ఈవిధంగా కార్పొరేషన్ ప్రధానాధికారి ప్రభుత్వ కార్యదర్శి సమక్షంలో తన యిచ్చకు వ్యతిరేకంగా వర్తించవలసిన పరిస్థితిలో పడ్డాడు. అటువంటి పరిస్థితిలో తన విధులను, బాధ్యతలను విస్మరించి, శ్రీ పటేల్ ఆదేశాలను ప్రభుత్వం ఉత్తరువుగా గ్రహించి వాటిని నెరవేర్చారు.

"శ్రీ కామత్ విషయం—ఆయన శ్రీ పటేల్తోను, ముంద్రాతోను వేర్వేరు వివరాలను గురించి చర్చించినట్లు సాక్ష్యం వెల్లడిస్తూ వుంది. అయితే ఈ షేర్లను కొనాలనే సూచన ఒక సీనియర్ ఐ. సి. ఎస్. ఉద్యోగి— ప్రభుత్వ కార్యదర్శి నుంచి జరిగిందన్న మాట ప్రభావం ఆయనపై తెలిసో, తెలియకో బాగా ప్రసరించింది. ఆ మాట ప్రభావానికి, పలుకుబడికి ఆయన అంతగా లోబడిపోయి వుండనట్లయితే పెట్టుబడి మంచిదా చెడ్డదా అని ఆలోచించుకొని తృప్తిపడకుండా ఈ లావాదేవీలో ప్రవేశించి వుండేవాడు కాదు.

"ఈ వ్యవహారం జరిపినది ముంద్రాను చిక్కుల నుంచి తప్పించడానికి గాక మార్కెట్ నిలకడను సాధించడానికి, భారం తొలగింపడానికిమాత్రమే అనుకొన్నా, పెట్టుబడి పెట్టాదారుల శ్రేయస్సుకు సంబంధించని విషయంతో వినియోగించబడింది.

"ప్రతి పెట్టుబడి మంచిదా కాదా, యుక్తమైనదా కాదా అని ఆలోచించి నిర్ణయించుకోవలసినబాధ్యత కార్పొరేషన్పైన వుంది. భీమా చట్టం 21 వ సెక్షన్ ఏ క్రింద ప్రభుత్వం ఆదేశం యిచ్చినప్పుడే పెట్టుబడిపైన కిట్టే లాభం దృష్ట్యా గాని, మూలధనం భద్రత దృష్ట్యాగాని మంచిది కాదని తనకు తోచినప్పటికీ ప్రభుత్వాదేశాన్ని మన్నించడమే కార్పొరేషన్ బాధ్యత అవుతుంది.

"సెక్షన్ 21 వ ఏ ప్రకారం ప్రభుత్వానికి ఫలానా సంస్థ షేర్లు గాని, ఫలానా వ్యక్తి షేర్లు గాని కొనవలసినదిగా ఆదేశించే అవకాశం లేదు. కనుక ప్రభుత్వం ముంద్రా కంపెనీల షేర్లు కొనవలసినదిగా భీమా కార్పొరేషన్కు ఆదేశించజాలదు.

### పెట్టుబడి యోగ్యత

"వ్యాపార దృష్ట్యా యిది విజ్ఞతతో కూడిన పెట్టుబడి ఔనా కాదా అనే సమస్యను పరిశీలించవలసినపుడు బొంబాయి షేర్ హోల్డర్స్ అసోసియేషన్ అందజేసిన మెమోరాండాన్ని మనం గమనించవలసి వుంది. దీనిలో పెట్టుబడుల విషయంలో గమనించవలసిన కొన్ని అంశాలున్నవి. సంస్థల ఆడిట్ చెయ్యబడిన లెక్కలు, ఆర్థిక పటిష్ఠత భావికాలంలో కంపెనీ అభివృద్ధికి గల అవకాశాలు, కంపెనీలను నిర్వహిస్తున్న వారి ప్రతిష్ఠ, పరపతి, వాటి షేర్లను మార్కెట్లో అమ్మడానికి గల అవకాశాలు గమనించాలని ఈ మెమోరాండం తెలుపుతూ వుంది. ఇవి నిజంగా పరిశీలన యోగ్యమైన నియమాలనే నాకు తోస్తుంది.

"అయినపుడు వీటిలో ముఖ్యమైన విషయం—కంపెనీ నిర్వాహకుల పరపతి, గౌరవ ప్రతిష్ఠలు విస్మరించబడినట్లు వెంటనే తట్టుతుంది. సాక్ష్యాన్ని పరిశీలించినపుడు జెస్సప్స్, ఏంజెలో (బదర్స్), స్మిత్ స్టానిస్ట్రీట్ సంస్థల షేర్ల మాట ఎలా వున్నా, రిచర్డ్సన్ అండ్ క్రుడాస్, బి. ఐ. సి. ఆస్లర్ షేర్ల కొనుగోలు విజ్ఞతా పూర్వకమైనది కాదని స్పష్టపడుతుంది.

"న్యాయరీత్యా యేమి, సాంకేతికంగా నేమి ఈ వ్యవహారానికి బాధ్యత కార్పొరేషన్ది, కార్పొరేషన్ ఉద్యోగులు శ్రీ కామత్, వైద్యనాథన్లదీని. వ్రాతమూలకమైన ఆదేశాలు ఏమీ లేని సమయంలో తమ నిధుల పెట్టుబడి బాధ్యత కార్పొరేషన్దే కాగలదు. ఆ నిధులు అవివేకంగా పెట్టుబడి పెట్టబడినపుడు కార్పొరేషన్, దీనిని నిర్వహించే ఉద్యోగులు మాత్రమే అందుకు బాధ్యతను వహించవలసి వుంటుంది.

"నిజానికి శ్రీ వైద్యనాథన్, శ్రీ కామత్ లిరువురూ కూడా తమ బాధ్యతను నెరవేర్చలేక పోయారు. శ్రీ వైద్యనాథన్ తన అధికారాన్ని పూర్తిగా శ్రీ పటేల్కే లోబరచే వర్తించాడు. శ్రీ కామత్ తన సీనియర్ ఉద్యోగుల ముందు ఏమీ మాట్లాడలేక, వ్యవహారం స్వభావాన్ని సరిగా గ్రహించి వ్యవహరించలేకపోయాడు. ఆయన పెట్టుబడి సలహా సంఘంతో సంప్రతించలేదు. అవసరమనే నియమం వుందని కూడా తనకు తెలియదన్నాడు. అధికారరీత్యా ఈ చర్య జరిపినది శ్రీ కామత్, ఈ పని అయినే చేజేతుల చేసినా, అలా చెయ్యమని ప్రేరేపించిన వాణి మాత్రం శ్రీ పటేల్దే.

### తుది బాధ్యత

"శ్రీ పటేల్, ఆర్థిక మంత్రుల బాధ్యత మాట చెప్పవలసి వచ్చినప్పుడు వ్యవహారంలో ప్రధాన బాధ్యత శ్రీ పటేల్దే అవుతున్నది. అయితే శ్రీ పటేల్ తన సొంత బాధ్యతమీదే వ్యవహరిస్తున్నాడా లేక మంత్రి విధానాన్ని గాని, మంత్రి ఆదేశాలను గాని అమలు జరుపుతున్నాడా అనే ప్రశ్న మిగిలివుంది.

"జూన్ 18 వ తేదిని మంత్రి, శ్రీ పటేల్ కలకత్తాలో వున్నప్పుడు ముందుగా ఏ చర్య జరగకుండానే ముంద్రా బొంబాయిలో జూన్ 21 వ తేదిని శ్రీ పటేల్ను కలుసుకొని కార్పొరేషన్ తనకు సాయం చెయ్యగల విధానాన్ని సూచించే ప్రతిపాదనలను సవివరంగా ఒక లేఖలో తెలియజేయడం విరుద్ధంగా కనిపిస్తుంది.

"శ్రీ పటేల్, ఆర్థిక మంత్రి, రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ అయ్యంగార్, యింకా యితరులు జూన్ 24 వ తేదికి పూర్వం బొంబాయిలో జరిపిన సమావేశాలను గురించిన సాక్ష్యాన్ని పరిశీలించగా ఆర్థిక మంత్రి చెప్పిన దానికి శ్రీ పటేల్ సాక్ష్యానికి తేడా కనిపిస్తున్నది. ముంద్రా కంపెనీలలో పెట్టుబడి మాట మంత్రితో చర్చించబడ్డదని, బేరం పూర్తి చెయ్యడానికి ముందు ఆయన ఆమోదం మొత్తంమీద పొందామని శ్రీ పటేల్ చెప్పగా, మంత్రి తాను జూన్ 24 వ ఈ బేరానికి తన ఆమోదాన్ని తెలియజేయలేదంటున్నారు.

"ఈ సమస్యను పరిష్కరించడానికి సహాయపడిన సాక్షులు మరి యిద్దరు వున్నారు. వీరిలో ఒకరు ఇండియా స్టేట్ బ్యాంకి చైర్మన్ శ్రీ భట్టాచార్య, రెండవవారు రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్.

"శ్రీ ముంద్రా నుంచి ఒక ఉత్తరం వచ్చినదని, తన కంపెనీ షేర్లు కొన్నిటిని జీవిత భీమా కార్పొరేషన్కు అమ్మదలచానని అందులో ఆయన పేర్కొన్నాడని శ్రీ పటేల్ మంత్రికి చెప్పగా "ఆ విషయం మీరు చూడవచ్చు" అని మంత్రి జవాబిచ్చినట్లు శ్రీ పటేల్ పేర్కొన్నాడని శ్రీ భట్టాచార్య తెలియజేశారు.

"ఇక రెండవ సమావేశం గురించి శ్రీ భట్టాచార్య చెప్పిందికూడా గమనార్హం. ఒక ప్రిన్సిపాల్ షేర్లు అమ్మదలచాడని, జీవిత భీమా కార్పొరేషన్ వాటిని కొనడానికి సమ్మతిస్తున్నదని మంత్రికి శ్రీ పటేల్ చెప్పగా, కార్పొరేషన్ కొనదలచినప్పుడు హానిలేదని, అయితే కొన్ని మంచి వాటాలలో మోసం వున్నట్లు వదంతులు వ్యాపించినవని, అందుచేత శ్రీ పటేల్ జాగ్రత్త వహించాలని మంత్రి హెచ్చరించినాడని శ్రీ భట్టాచార్య తెలియపరిచారు. అయితే శ్రీ అయ్యంగార్ సాక్ష్యం భిన్నంగా వున్నది.

ముంద్రా షేర్లను కొనడానికి చేసిన నిర్ణయం కొంత ముఖ్యమైనదనీ, ఈ సందర్భంగా తనకు తాను అంతిమ నిర్ణయం చెయ్యడం దుస్సాధ్యమని శ్రీ పటేల్ చెప్పింది సవ్యమైనదని శ్రీ చాగ్లా పేర్కొన్నాడు. ఆర్థిక శాఖా కార్యదర్శి హోదాలో తాను వ్యవహరిస్తున్నానని, తన అభిప్రాయం మంత్రికి రుచించడంలేదని అనుకొంటే కార్పొరేషన్ కార్యరంగంలోకి దిగవలెనని సలహా యిచ్చి వుండేవాడిని కాదని కూడా శ్రీ పటేల్ చెప్పి వున్నాడని, అటువంటి సందర్భంలో ఇంత పెద్ద బేరాన్ని మంత్రి ఆమోదం లేనిదే స్వంత బాధ్యతపైన పటేల్ చేసి వుంటాడని విశ్వసించవీలు లేదని శ్రీ చాగ్లా చెప్పారు. ఈ వ్యవహారం అనుదినం జరిగే సాధారణ వ్యవహారం కాదని, ముంద్రా సంగతి శ్రీ పటేల్కు తెలుసునని, అటువంటి సమయంలో ఇంతటి అసాధారణమైన, సందేహాలకు ఆస్కారంగల బేరాన్ని శ్రీ పటేల్ స్వంత బాధ్యతపై ఎందుకు చేస్తాడని ప్రశ్నించారు కూడా.

ఈ బేరం గురించి కొంత సంభాషణ జరిగిందని ఆర్థిక మంత్రి ఒప్పుకొన్నాడంటూ శ్రీ పటేల్ సంప్రదాయాలపై చర్చించేటప్పుడు ఎందుకు అవసరమొచ్చిందని, మంత్రి ప్రత్యేక ఆమోదాన్ని ఎందుకు పొందివుండలేదని శ్రీ చాగ్లా అన్నారు. ఈ బేరం హుటా హుటిగా సాగించడానికి ఒక కారణం బొంబాయిలో ఆర్థిక మంత్రి వున్న అవకాశాన్ని వినియోగించుకోవలసిన అవసరం ఏర్పడివుండడమేనని శ్రీ పటేల్ చెప్పినట్టు పేర్కొన్నారు కూడా.

శ్రీ చాగ్లా ఇంకా యిలా పేర్కొన్నారు:

"ఈ వ్యవహారంలో కార్యదర్శి తీసుకొనే చర్యకు మంత్రి బాధ్యుడని రాజ్యాంగ రీత్యా స్పష్టంగా వున్నదని నేను అభిప్రాయపడుతున్నాను. తన క్రిందివారు తీసుకొనే చర్యలకు బాధ్యుడు మంత్రి అని కూడా సుస్పష్టంగా వున్నది. మంత్రి వారి నీడన వుండజాలడు. వారి చర్యలకు బాధ్యత తప్పించుకోలేడు.

"మంత్రి బాధ్యతను రెండు దృక్పథాలతో చూడవలసి వుంటుంది. మంత్రికి తనకు సంబంధించిన వ్యవహారాలలో సంపూర్ణమైన స్వయం నిర్ణయాధికారం వున్నది. తన క్రింది వారి పనులకు కూడా ఆయన బాధ్యత వహించవలసివుంటుంది. ఇంత బాధ్యత వహించడమనేది దుస్సాధ్యమే అయినప్పటికీ మంత్రి ఒక విధానాన్ని నిర్ణయించినప్పుడు దానిని చిత్తశుద్ధితో క్రిందివారు అమలు పరచాలి. క్రింది ఉద్యోగి అలా చెయ్యక పోతే ఆయనను శిక్షించవచ్చు; లేదా బర్తరఫ్ చెయ్యవచ్చు. అయితే క్రింది ఉద్యోగి చర్యకు బాధ్యత మాత్రం మంత్రిపైనే వుంటుంది.

### మంత్రివర్గ బాధ్యత సమస్య

మంత్రి ప్రభుత్వంలో ఒక భాగమని, ఆయన విధానం మొత్తంమీద ప్రభుత్వ విధానమని, క్రింది ఉద్యోగుల చర్యకు మంత్రి బాధ్యత వహిస్తే మంత్రివర్గం కూడా మంత్రి చర్యలకు బాధ్యత వహించాలని వాదించవచ్చు.

అయితే మంత్రి తన విధానాన్ని ముందు మంత్రివర్గం పరిశీలనకు పెట్టి, మంత్రివర్గం ఆమోదం పొందిన తర్వాత చర్య తీసుకొన్నట్లయితే అప్పుడు దాని ఫలితాల బాధ్యతను మంత్రివర్గం వహించాలని స్పష్టం చెయ్యబడివుంది. అప్పుడు ఆ విధానం ప్రభుత్వం విధానమౌతుంది. ఆ సందర్భంలో క్రిందివారు ఏమిచేసినా దాని బాధ్యత మంత్రివర్గంపై పడుతుంది.

అందుచేత ఈ సందర్భంలో మంత్రి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శ్రీ పటేల్ స్వంత బాధ్యతపై వ్యవహరించాడని చెప్ప వీలులేదు.

"శ్రీ పటేల్ చేసినదానికి మంత్రి సంపూర్ణంగా బాధ్యత వహించాలి. ఆయన జరిపిన వ్యవహారం అసమంజసంగా, అనమర్థనీయంగావుంటే అందుకు బాధ్యుడు వాస్తవంగా శ్రీ పటేలే అయినప్పటికీ రాజ్యాంగరీత్యా మంత్రియే అందుకు బాధ్యుడు."

---

శ్రీ బి. ఆర్. పటేల్ నాయకత్వాన ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ప్రతినిధివర్గం బుధవారం నాడు మాస్కో చేరింది.




దగ్గు తక్షణం ఆగిపోయింది

నా దగ్గు చాలా ఎక్కువైంది. మరణించెద ననుకొన్నాను. సరియైన పనిచేశాను. గొంతు మరియు గుండె వికారైన పెప్స్ పెట్టెకోసం నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించు చుండగా, నా దగ్గు మాయమై పోయింది. 24 గంటలలో అందరి శమనకర అవిరులు క్రిములన్నిటిని ధ్వంసం పరిచినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె వికారైన పెప్స్ను ఎల్లప్పుడూ దగ్గిరుంచుకుంటున్నాను

పెప్స్

గొంతు మరియు గుండె వికారు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, ఆయాసలకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

సి. ఇ. ఫుల్ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కో., 86, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు—3.

కూటికూర సోప్
CUTICURA SOAP

దీనిలో ఇప్పుడు శక్తివంతమైన కొత్త విషనివారక ద్రవ్యము—"ఆక్టామర్" చేర్చబడింది. ఇది

చెమటకాయల

మంటను, దురదను పోగొట్టి నివారించును.

దురద, చిమచిమలాడుట, మంట, వాపులు మొదలైనవి పరిమళయుతమై, శక్తివంతమగు విషనివారక గుణముగల కూటికూర నురుగుతో వెంటనే శమించును. ఈ సబ్బుతో తోముకున్న ప్రతిసారి నురుగు గుణము తరువాత గంటలకొలది నిలిచి వుంటుంది. నేడే ఒక బిళ్ల కొనండి.




కూటికూర సబ్బు విషనివారక శక్తి కలది— అయినా మంచి వాసనగా వుంటుంది.

పాత్రుడుగారి

బాల సంజీవిని (Regd.)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు

19, దక్షిణవాడ వీధి, మైలాపూరు, మదరాసు-4. ఫోన్ నెం: 71354.

బ్రాంచి: సారంగపాణి కోవిల తూర్పు వీధి, కుంభకోణం.

అన్ని మందుల షాపులలోను దొరకును.

పొడుగాటి నిగనిగలాడు వెంట్రుకలకు

రామతీర్థ బ్రాహ్మీ ఆయిల్

స్పెషల్ నం. 1 (రిజిష్టర్డు) (ఆయుర్వేదౌషధము) వాడండి.

వెంట్రుకలకు, మెదడుకు అమూల్యమైన టానిక్కు.

వెంట్రుకలు రాలడం ఆపి కొత్తగా ఆరోగ్యవంతమైన వెంట్రుకలనుపెంచి సహజమైన నలుపు రంగుకు మార్చును.

బట్టతలను పోగొట్టును. జ్ఞాపకశక్తిని పెంపొందించును. హాయిగా నిద్ర పట్టించును. అన్నిరుతువు లలోను ప్రతివారికి ప్రయోజనకరమైనది.

రు. 4/- పెద్దసీసా; రు. 2/- చిన్న సీసా. పోస్టేజి అదనం. వి.పి.పి.గా పంపబడదు.

ఆరోగ్యంగాను, దృఢంగాను వుండడానికి ఆకర్షణీయమైన మా ఆసన చార్ట్ (పటము)కు వ్రాయండి. ఇందులో యోగాసనములు చూపబడినవి. పోస్టేజి కలుపుకొని రు. 2/- మనీఆర్డరుద్వారా చెల్లించిన వారికి పంపబడును. ఈ ఆసనములను ఇంటివద్ద సులభంగా చేసుకొనవచ్చును.

శ్రీ రామతీర్థ యోగాశ్రమం

దాదర్ (సెంట్రల్ రైల్వే), బొంబాయి—14.

Phone: 62899. Grams: 'PRANAYAM' Dadar, Bombay.

# సంగ్రహ ప్రకటనలు

## నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్సిటీ వాల్తేరు

ఇందు మూలమున తెలియపరచున దేమనగా, లైబ్రేరియన్ షిప్‌లో సర్టిఫికెట్ పరీక్ష సందర్భమున 2—6—58 లగాయితు ప్రారంభించి 1958 జూన్‌లో ఒక సప్లిమెంటల్ పరీక్ష జరుపబడును. పై పరీక్షకు దరఖాస్తు ఫారములు వాల్తేరు, యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాలు నుండి పొందవచ్చును. పరీక్షా రుసుముకు చలానుతో దరఖాస్తులు 20—2—58 వరకు తీసుకొనబడును. (అనుమతిని)

కె. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 7—2—58.

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

1957 సెప్టెంబరులో జరిగిన మెట్రిక్యులేషన్, ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్యాసైన అభ్యర్థుల ప్యాస్ సర్టిఫికెట్లకు దరఖాస్తులు 18—4—58 వరకు తీసుకొనబడును. ప్యాసు సర్టిఫికెట్లకు దరఖాస్తులతో పాటు ఒక్కొక్క దానికి రు. 3/— ల చలాను, సరైన ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్టు పంపవలెను. సరాసరి అభ్యర్థులచే పంపబడు దరఖాస్తులు అంగీకరింపబడవు. సదరు తేదీ తరువాత తను ప్యాస్ సర్టిఫికెట్ల నిమిత్తం దరఖాస్తులు పెట్టుకొను అభ్యర్థులు ఒక్కొక్క దానికి రు. 10/— రుసుము చెల్లించవలెను. సర్టిఫికెట్లను ఐడెంటిఫై చేసిన వ్యక్తికి గాని వ్యక్తులకు గాని రాబోవు జూన్ 15 వ తేదీ తరువాత సర్టిఫికెట్లు జారీ చేయబడును. (అనుమతిని)

కె. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 10-2-58.

## టెండరు నోటీసు

గుడివాడ తాలూకా చౌటపల్లి శ్రీరామాలయం దేవాలయమునకు ప్రహరీ గోడలు కట్టుట, బరంతు చేయుట, రబ్బీషు పోయుట మున్నగు పనులు చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు 22—2—58 వ తేదీ సా. 4 గంటలలోగా ఆలయము ట్రస్టీగారిచే తీసికొనబడును. పని విలువ సుమారు రు. 4,400/— ఇతర వివరములు ట్రస్టీగారినుండి పొందవచ్చును.

ఆట్లూరి వెంకటేశ్వరరావు, ట్రస్టీ,
(శ్రీరామాలయం, చౌటపల్లి, (కృష్ణా)

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి పంచాయతీ ఏరియా రామన్నపేటలో ఆరు పైపు కల్వర్టులు కట్టుటకు రు. 2,400/—లు ఎస్టిమేట్లు మొత్తం గల ఆరు పనులకు సీల్డు టెండర్లు 18—2—58 తేదీ సా. 4 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు లేక వారివల్ల అధికారము పొందిన వారివల్లగాని తీసుకొనబడును. 5% డిపాజిట్లు టెండరుతోపాటు చెల్లించవలెను. వివరములు ఈ ఆఫీసునుంచి తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పంచాయతీ ఆఫీసు,

బోడసకుర్రు పంచాయతీ, తూర్పుగోదావరిజిల్లా ఈ దిగువ రోడ్డుపని చేయుటకు సీలు వేయబడిన టెండర్లు 21—2—58 సా. 4-30 గం. వరకు బోడసకుర్రు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొబడి అదే రోజు సా. 5 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరు పెట్టుటకు ముందుగా సదరు పనికి ఎదురుగా చూపబడిన ధరావతు పైకమును పంచాయతీ ఆఫీసులో చెల్లించవలెను. ధరావతు చెల్లించని టెండర్లు గాని, నియమిత కాలము దాటిన టెండర్లు గాని అంగీకరించబడవు. టెండరు రేటు ఎస్టిమేటు రేట్లకు "నూటికి యింత తక్కువ లేక యెక్కువ" అనునది విస్పష్టముగా తెలుపవలెను. ఏ టెండరునైనా ఖాయపరుచుటకుగాని, కారణములేకయే నిరాకరించుటకు గాని బోడసకుర్రు పంచాయతీకి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

1. బోడసకుర్రు పంచాయతీ మెయిన్ రోడ్డుకు లాటరైట్ మెటల్‌తో ప్యాచీల రిపేరు.

ఎస్టిమేటు రు. 2,400/—
ధరావతు రు. 120/—

(సం) ఎ. యస్. వెంకట్రావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
బోడసకుర్రు పంచాయతీ ఆఫీసు, తూ.గో.జిల్లా.

## డ్రైవరు కావలెను

డోను పంచాయతీ (కర్నూలు జిల్లా)

డోను పంచాయతీలో ట్రాక్టరు నడుపుటకు ఒక డ్రైవరు కావలసియున్నది. ఇది పర్మనెంటు ఉద్యోగము. నెలకు జీతము స్కేలు రు. 35—1—55 మిగత అలవెన్సులుకాక. రెండు సంవత్సరములకు ఒక పర్యాయము ఉచితముగా ఒక జత యూనిఫారము యివ్వబడును. అప్లికేషనులు పంపువారు తెలుగు వ్రాయను, చదువను తెలిసియుండవలెను. 1—4—58 తేదీకి 35 సం॥లకు లోబడి వుండవలెను. ట్రాక్టర్లు, లారీలు, మిగత బరువు బండ్లను తోలుటకై డ్రైవరు లైసెన్సు పొంది వుండవలెను. పిలిపించిన యీ దిగువ సంతకము చేసినవారి ఎదుట స్వంత ఖర్చులతోను, సర్టిఫికెట్లతోను హాజరు కావలెను. అప్లికేషనులు దిగువ కనుపరచిన అడ్రసుకు 15—3—58 తేదీలోగా చేరునట్లు పంపుకొనవలెను.

(సం) ఎల్. సి. తిమ్మప్ప,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
డోను పంచాయతీ, (కర్నూలు జిల్లా)

## ప్రకటన

1958—59 సం. నకు కశింకోట పంచాయతీ మార్కెట్టు, కార్టుస్టాండు, కమేలాలలో ఫీజులు వసూలు చేసుకునే హక్కు పంచాయతీ ఆఫీసు వద్ద యీ దిగువ సంతకము చేసినవారిచే 22—2—58 తేదీని వేలం వేయబడును. వేలం షరతులు, వివరములు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కశింకోట.

## టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

ఆంధ్ర యూనివర్సిటీ కాంపస్‌లో టెక్నాలజీ లేబరేటరీ డాబామీద రెండు స్టీల్ టాంకుల నిర్మాణమునకు సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ - రిజిస్ట్రారుగారిచే 22—2—58 శనివారము సా. 4 గం.వరకు) తీసుకొనబడును. షెడ్యూళ్లు, స్పెసిఫికేషన్లు వాటి ఖరీదు క్రింద రు. 2/— చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు).

## ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా ద్వారపూడి పంచాయతీ పశువుల సంత, కార్టుస్టాండు, పశువుల సంత దుకాణములు, పశువుల సంత బండ్లపాట, పేడ, చెత్త, మేకల కమేళా 1958—59 సం. నకు రుసుములు వసూలు వగైరా వసూలు చేసుకొను హక్కు 20—2—58 తేదీని పంచాయతీ ఆఫీసులో వేలము వేయబడును. పంచాయతీ 22—1—58 తేదీ నోటిఫికేషన్ షరతులకు లోబడి పాటలు పాడుకొనవలయును. ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వి. సత్యన్నారాయణరెడ్డి, బి. ఎ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

## మిలిటరీ ఎస్టేట్సు ఆఫీసరు కార్యాలయం

కాకినాడలో వున్న టి. ఎస్. నం. 343 గల ఒక ఎకరం, 4068 చ. అ. మిలిటరీ భూమి, అందున్న భవనాలతో సహా 10—4—58 తేదీ ఉ. 11 గంటలకు స్థలంవద్దనే బహిరంగ వేలం ద్వారా అమ్మబడును. మిలిటరీ ఎస్టేట్సు ఆఫీసరు, మద్రాసు సర్కిలు, మద్రాసు—9 వారినుండి వేలం షరతులు ఉచితంగాను, భూమి ప్లాను రు. 1/— చెల్లించిన్ని పొందవచ్చును. రాష్ట్ర ప్రభుత్వము, స్థానిక సంస్థలు, విద్యా, ధార్మిక సంస్థలు, మాజీ సైనికులు ఎవరైనా ఈ ఆస్తి కొనదలిస్తే వేలం అమ్మకం రద్దు చేయబడుతుంది. ప్రయివేటు ట్రీటీ ద్వారా వారికి అమ్మబడుతుంది. అయితే పై ఆఫీసరుగారిచే నిర్ధారణ చేయబడు మార్కెట్టు ధరకు భూమి, భవనాలు, ఉన్న యెడల చెట్లు, బావులతో సహా కొంటామని బేషరతుగా వ్రాతమూలకంగా, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ఆస్తి కొనే ఉద్దేశం లేని సందర్భంలో మాత్రం వేలం తేదీకి కనీసం వారం రోజులు ముందుగా మొత్తం ధరలో 10% ధరావతుగా చెల్లించి వారు తమ ఆఫరును పై ఆఫీసరుగారికి తెలియజేసుకోవాలి. DA-673(13)

## చిట్ టెండరు నోటీసు

### హైవేసు డిపార్టుమెంటు

దిగువ పనులకు నిర్ణీత ఫారములలో ఎల్.ఎస్. ప్రాతిపదికమీద సీల్డు టెండర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్ వారిచే వరంగల్‌లో ఆయన ఆఫీసువద్ద 12—3—58 బుధవారము మ. 3 గం. (ఐ. ఎస్. టి.) వరకు తీసుకొనబడి ఆ రోజునసే సా. 3—15 గం. కు (ఐ. ఎస్. టి.) నుండి తెరవబడును.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు, డిపాజిట్ చేయవలసిన ధరావతు సొమ్ము, కంట్రాక్టు కాలపరిమితి ఒక్కొక్క పని క్రింద తెలుపబడినవి.

టెండర్లు పెట్టదలచినవారు నగదుగాగాని చలాను ద్వారాగాని సెట్టు 1 కి అమ్మకం పన్నుతో సహా టెండరు డాక్యుమెంట్ల ఖరీదు చెల్లించినచో షెడ్యూళ్లు, స్పెసిఫికేషన్లు, డ్రాయింగులు వగైరాలతో టెండరు ఫారములు, దరఖాస్తు మీద 20—2—58 లగాయితు 10-3-58 సోమవారం వరకు వరంగల్‌లో వరంగల్ సర్కిల్, పి. డబ్ల్యు. డి., సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే జారీ చేయబడును. సదరు సొమ్ము "హైవేస్ సస్పెన్స్—III ఇతర రెమిటెన్సులు" అకౌంటు హెడ్ క్రింద, ఖమ్మం, డివిజనల్ ఇంజనీర్ (రోడ్లు, బిల్డింగులు) పేర జమకట్టవలెను. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. ఖమ్మంనుంచి యెల్లందుకు 0/0 మైలు నుంచి 10/0 మైలు వరకు రోడ్డు నిర్మాణము.
   టెండరు డాక్యుమెంట్ల ఖరీదు అమ్మకం పన్నుతో సహా రు. 20.40.
   డిపాజిట్ చేయవలసిన ధరావతు సొమ్ము రు. 9,750/—
   కంట్రాక్టు కాలపరిమితి 2 సం. లు.
2. ఖమ్మంనుంచి యెల్లందుకు 10/0 మైలు నుంచి 28/0 మైలు వరకు రోడ్డు నిర్మాణము.
   టెండరు డాక్యుమెంట్ల ఖరీదు అమ్మకం పన్నుతో సహా రు. 30.60.
   డిపాజిట్ చేయవలసిన ధరావతు సొమ్ము రు. 17,700/—
   కంట్రాక్టు కాలపరిమితి 2 సం. లు.

ఎస్. దుర్రాని, చీఫ్ ఇంజనీర్ (హైవేస్)

## ప్రకటన

శ్రీ కే. వి. ఎస్. గుప్త, బేస్తవారపు పేట, కంబం తాలూకా, 1—12—57 లగాయితు శ్రీ ఇ. పట్టాభిరామయ్య బదులు, కర్నూలు జిల్లా కంబంలో తన బాధ్యతమీద ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వార పత్రికలను అమ్మడానికి ఏజంటుగా నియమింపబడెను.

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ, మద్రాసు.

# సరిహద్దు లేకుండా గోవాకు బియ్యం రవాణా ఎలా సాధ్యం?

## ఆ విషయమై నిరాధారమైన ఆరోపణల గురించి విచారణ జరపబోమని శ్రీ సంజీవరెడ్డిగారి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 13—

"ఆంధ్రప్రదేశ్ నుంచి గోవాకు బియ్యం దొంగతనంగా రవాణా చేయబడుతున్నదని చెబుతున్నారు. కాని, ఆంధ్రప్రదేశ్‌కు, గోవాకు సరిహద్దు ఎక్కడాలేదు. అందువల్ల ఇప్పుడు ఆ విషయమై విచారణ జరపదలచుకోలేదు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ అన్నారు.

నేడు యిక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో గోవాకు బియ్యం దొంగ తనంగా రవాణా కాకుండా చూడడానికి ఆంధ్ర ప్రదేశ్ తగు చర్యలను తీసుకోడం లేదని నిన్న లోకసభలో యూనియన్ మంత్రి శ్రీ ఏ. పి. జైన్ ధ్వనియుక్తంగా చేసిన ఆరోపణ గురించి ప్రశ్నించగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఇలా బదులు చెప్పారు:—

"శ్రీ జైన్ విశ్వసిస్తున్నట్టుగా గోవాతో సరిహద్దుగల మైసూరు రాష్ట్రమే తనక "రవాణా రహిత మండలా"న్ని సృష్టించి వున్నట్టయితే గోవాకుగాని, పాకిస్తాన్‌కుగాని ఎక్కడ సరిహద్దులేని ఆంధ్రప్రదేశ్ నుంచి బియ్యం ఏ విధంగా రవాణా చేయబడుతున్నదో నాకు అర్థం కావడంలేదు. మైసూరు దక్షిణ ఆహార మండలంలో వున్నది. మైసూరుకు బియ్యం రవాణా కాకుండా ఆంధ్రప్రదేశ్ నివారించజాలదు. ఆంధ్ర ప్రదేశ్‌కు గోవాతో ఎక్కడా సరిహద్దులేదు. కాబట్టి, ఆ దొంగ రవాణాను రాష్ట్ర (ప్రభుత్వం ఏ విధంగా అరికట్ట గలదో, లేక, రాష్ట్ర) ప్రభుత్వం దానికి ఏ విధంగా బాధ్యత వహించగలదో నాకు అర్థం కావడం లేదు.

"ఈ దొంగ రవాణా గురించి స్పష్టమైన ఆధారాలు వుంటే తప్ప వాటిని నివారించడానికి ప్రత్యేక చర్యలను తీసుకొన జాలము. ఒట్టి ఆరోపణలు చేయడంవల్ల ప్రయోజనంలేదు. ఎట్టి ఆధారాలు లేకుండా చెయ్యబడిన ఆరోపణల గురించి నేను పరిశీలించబోను."

### తెలంగాణా ప్రాంతీయ సంఘం

తెలంగాణాకు ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ ప్రెసిడెంట్ జారీ చేసిన ఉత్తరువు తమ అభిప్రాయాలకు అనుగుణంగానే వున్నదని, తాము చేసిన సూచనలలో దేనినీ కేంద్రం నిరాకరించ లేదని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ ప్రకటించారు.

లోగడ అసెంబ్లీ ఆమోదించిన మసీదిల్స్ విషయంలో ఎట్టి చిక్కు వుండబోదని, ఇక ముందు ఆమోదించగల బిల్లుల విషయంలోను, తెలంగాణాకు సంబంధించిన ఇతర విషయాలలోను మాత్రమే ప్రెసిడెంట్ ఉత్తరువు అమలు పరచబడగలదని ఆయన అన్నారు.

తెలంగాణాకు సంబంధించిన విషయాలలో ప్రాంతీయ సంఘాన్ని సంప్రతించి, దాని ఆమోదాన్ని పొందడంలో ఎట్టి చిక్కు వుండబోదని తను భావిస్తున్నానని ఆయన తెలిపారు.

### పరిపాలన విధానంలో సంస్కరణలు

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సెక్రటేరియట్ పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించ డానికి సమస్త చర్యలు తీసుకొనబడగలవని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పేర్కొన్నారు.

సెక్రటేరియట్ తాత్కాలికపు సిబ్బందిలో కొందరిని తగ్గించడానికి, కొన్ని గెజెటెడ్ పదవులను రద్దు చేయడానికి మంత్రివర్గం ఉపసంఘం చేసిన నిర్ణయం పరిపాలనలో కాలహరణ జరగకుండా చూడడానికి, పరిపాలన విధానంలో తగు మార్పులు జరపడానికి, ఉద్దేశిస్తున్న కార్యక్రమంలో తొలి భాగమని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం సెక్రటేరియట్‌లో ఇప్పుడు 130 మంది గజెటెడ్ ఆఫీసర్లు 1750 మంది నాన్—గజెటెడ్ ఆఫీసర్లు, 250 మంది నాలుగవ తరగతి ఉద్యోగులు పని చేస్తున్నారు.

కార్యదర్శుల పదవులలో రెండింటిని రద్దు చేసి, ఇప్పుడున్న 13 పదవులలో 11 పదవులను మాత్రమే వుంచడానికి ప్రతిపాదన జరపబడిందని, ఈ ప్రతిపాదన ప్రకారం కార్యదర్శులు నిర్వహించే శాఖలలో సర్దుబాట్లు త్వరలోనే జరపబడగలవని, ఆ తర్వాత ఈ కొత్త ఏర్పాట్లు పరిశీలింపబడగలవని ఆయన అన్నారు.

### మరికొన్ని పదవుల రద్దు

రెండు సెక్రటరీలు, నాలుగు డిప్యూటీ సెక్రటరీల పదవులను మాత్రమే కాక, పదిహేను అసిస్టెంట్ సెక్రటరీల పదవులను, రిజిస్ట్రార్ల పదవులను కూడా రద్దుచేయడానికి నిశ్చయింపబడిందని ఆయన వెల్లడించారు.

అవసరమైతే రిజిస్ట్రార్లు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోట్ చేయబడగలరని, కాని, అనవసరమైన రిజిస్ట్రార్ పదవులను వుంచడం సముచితం కాదని ఆయన పేర్కొన్నారు.

రిట్రెంచిమెంట్ హెచ్చుగా జరగగలదన్న భయాందోళనలకు తావు లేదని పేర్కొంటూ పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం క్రమంగా తీసుకోదలచిన చర్యలలో ఇవి ఒక భాగమని శ్రీ సంజీవరెడ్డిగారు తెలిపారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, పదవీ విరమణకు గడువుపూర్తి కాకముందే పదవీ విరమణ గోరేవారికి అనుమతి యిచ్చిన పక్షంలో ఖర్చులో చాలా కలిసిరాగల దని శ్రీ సంజీవరెడ్డిగారు పేర్కొన్నారు.

ప్రారంభంలో జనరల్ అడ్మినిస్ట్రేషన్, పబ్లిక్ వర్క్సు శాఖల విషయంలోనే చర్యలు తీసుకోబడగలవు. ఆరోగ్య, స్థానిక స్వపరిపాలన శాఖల విషయంలో ఇప్పుడే చర్యలు గైకొనబడవు.

### ముఖ్యమంత్రిచే తాత్కాలికంగా కొన్ని శాఖల బదిలీ

అధికార హోదాతోను, ప్రయివేట్ హోదా తోను పెక్కు కార్యక్రమాలలోను పాల్గొన వలసి వున్నందున ఈ నెల ఆఖరు వరకు తన శాఖలలో కొన్నింటిని ఇతర మంత్రులకు అప్పగించినట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రకటించారు.

ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి భారీ పరిశ్రమల శాఖను, కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు, ఆరోగ్య రవాణా శాఖలనుకూడా నిర్వహించగలరని ఆయన వెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారి కుమార్తె వివాహ మహోత్సవం ఫిబ్రవరి 21 వ తేదీన జరుగనున్నది.

## ప్రతి తాలూకాకు ఒక పశువైద్యశాల

### హైదరాబాద్ సభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 12— ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ ప్రసంగిస్తూ, గ్రామ ప్రాంతాలలో పశు వైద్యానికి ప్రస్తుతం సౌకర్యాలు చాలా తక్కువగా వున్నవని, ఇప్పుడు కేవలం నాటు మందులపై ఆధారపడవలసివున్నదని ప్రతి తాలూకాకు కనీసం ఒక పశువైద్యశాలను ఏర్పాటు చేయడం సాధ్యం కాగలదని ఆశిస్తున్నానని తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ జరిగిన వెటర్నరీ కాలేజీ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ, విద్యార్థులందరి పట్ల సమదృష్టిని పెంపొందించుకొనడానికి వీలుగా ప్రతి రాష్ట్రంలోను కల కాలేజీలలో ఇతర రాష్ట్రాలకు చెందిన కొంతమంది విద్యార్థులను చేర్చుకోవడం అవసరమని పేర్కొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రానికిగల ఆర్థికపు చిక్కులు తొలగినప్పుడు పశువైద్య శాఖలోని ఉద్యోగుల స్థితిగతులు అభివృద్ధి పరచబడగలవని ఆయన అన్నారు.

## పి. డబ్ల్యు. డి. అసిస్టెంటు ఇంజనీర్ మృతి

కొవ్వూరు, ఫిబ్రవరి 10—ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖ (గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన) అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ కొండూరి కామేశ్వరరావుగారు (55) ఇచ్చటకు స్వంతపనిమీద వచ్చి, (స్ట్రో—ఎన్ట్రిటిక్ వ్యాధికి గురి అయినారు. ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలో నిన్న చనిపోయినారు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలుగలరు. (మ.వి.)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—కేంద్ర సమాజాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారు ఫిబ్రవరి 22 నుంచి 25 వరకూ కోయంబత్తూరులో ఒక అఖిల భారత చర్చా గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు.

## రేడియో

(ఫిబ్రవరి 16, ఆదివారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6—30 (స్వా, రి): 6—35 ప్రసారవిశేషాలు; 6—40 భక్తిరంజని: శివ సంకీర్తనలు: నిలయ విద్వాంసులు; 7—0 (తె. వా); 7—15 (స్వా. రి); 7—15 సంగీత శిక్షణ; 8—0 (ఆం. హిం. వా); 8—30 సుప్రభాతమ్—సంస్కృత కార్యక్రమం (మద్రాసునుండి రిలే); మధ్యాహ్నం: 1—0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి (మద్రాసునుండి రిలే); 1—30 (రి); 1—40 (హిం. తె. వా); 2—0 ఆకాశవాణి రికార్డులు; 2—15 బాలవినోదం (హైదరాబాద్‌నుండి రిలే); 3—0 సెలవుల్లో: హాస్యనాటిక (మద్రాసునుంచి రిలే); సాయంత్రం: 6—0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6—05 ప్రాంతీయ వార్తలు; 6—15 గ్రామస్థుల కార్యక్రమం — కన్నప్ప: శివరాత్రి విశేష రూపకం—రచన: వింజమూరి శివరామరావు; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7—0 (తె.వా); 7—15 గ్రామస్థుల కార్యక్రమం — కన్నప్ప: రూపకం (తరువాయి); 7—30 వార్తాచిత్రాల సమీక్ష: ఎస్. సత్యవంతరావు; 7—40 సుగమ్ సంగీత్: ఉ. బాబూరావు; 8—0 చిత్రపు సత్యాదేవి: గాత్రం; 8—30 (రి); 9—0 (ఆం. వా); 9—15 సుగమ్ సంగీత్: జి. బాబూరావు; 9—30 రసమయి (హైదరాబాద్ నుండి రిలే); 9—45 (రి); 10—0 చిత్రపు సత్యాదేవి: గాత్రం; 10—30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ॥ 6—50 స్వాగతం; 7—10 విరామ సంగీతం; 7—30 ఎస్. రాజం: గోపాలకృష్ణ భారతి కృతులు, ఎ. సుబ్బయ్య: వయొలిన్, ఎస్. వి. ఎస్. నారాయణన్: మృదంగం; మధ్యాహ్నం: 1—0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి; 1—30 (రి); 1—40 (హిం. వా): 1—50 (రి); 2—10 ఆకాశవాణి రికార్డులు; 2—30 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం; పి. ముత్యాల్ నాయుడు: మృదంగం; సాయంత్రం: 5—30 ఎస్. ఎస్. సుందర వరదన్: గాత్రం; 6—15 (రి); 8—30 వరహూర్ ఎస్. ముత్తుస్వామి అయ్యర్: వయొలిన్; 9—0 (స్వా. రి); 9—30 (రి); 10—30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7—0 (తె. వా); 8—0 (ఆం. వా); 8—30 సుప్రభాతమ్ — సంస్కృత కార్యక్రమం: శివస్తవం; మధ్యాహ్నం: 1—30 (ఆం. వా); 1—40 (రి); 1—50 (తె. వా); 2—0 వేణువు: నిలయ విద్వాంసుడు; 2—15 బాలవినోదం (హైదరాబాద్‌నుండి రిలే); 3—0 సెలవుల్లో: హాస్యనాటిక—రచన: గోరాశాస్త్రి; నటీనటవర్గం: పి. పద్మావతీదేవి, జి. వరలక్ష్మి, ఎ. కమలా చంద్రబాబు, మద్దాలి కృష్ణమూర్తి; సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం; 5—50 స్థానిక ప్రకటనలు, వాతావరణం; వాణిజ్యవార్తలు; 6—0 (ఆం. వా); 6—05 ప్రాంతీయ వార్తలు; 6—15 గ్రామస్థుల కార్యక్రమం; 7—0 (తె. వా); 7—15 గ్రామస్థుల కార్యక్రమం; 7—30 (రి); 7—45 సౌందరవల్లి శ్రీనివాసన్; 9—0 (ఆం. వా); 9—15 (స్వా. రి. ఆం); 9—30 రసమయి (హైదరాబాద్‌నుండి రిలే); 9—45 మహారాజపురం సంతానం; 10—30 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 411.0 మీటర్లలో ఉ॥ 6—50 (రి); 7—0 (తె. వా); 7—15 కర్ణాటక సంగీతపాఠం; 7—30 హిందూస్థానీ సంగీతపాఠం; 8—0 (ఆం. హిం. వా); 8—30 సుప్రభాతమ్—సంస్కృత కార్యక్రమం (మద్రాసునుండి రిలే); 8—45 (రి); 9—0 పిల్లల కార్యక్రమం (హిం); 9—45 (స్వా.రి); 10—15 ప్రబాలిక ప్రగతి: నివేదిక; 10—20 (రి); 10—30 (స్వా. రి); 11—0 లీలా కయూమ్ ఖానే: రాగ్ దేశ్—విలంబిత్ (ఏక్‌తాళ్), ద్రుత్ (తీన్‌తాళ్); మధ్యాహ్నం: 12—30 (రి); 1—45 (రి); 1—50 (తె. వా); 2—0 (రి); 2—15 బాలవినోదం కార్యక్రమం; 3—0 సెలవుల్లో: హాస్యనాటిక (మద్రాసు నుండి రిలే): సాయంత్రం: 6—0 స్థానిక ప్రకటనలు; 6—05 ప్రాంతీయ వార్తలు; 6—15 గ్రామసీమ — విజయవాడ వలె; 7—0

(మిగతా 4 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

(తె. వా); 7—15 గ్రామసీమ-విజయవాడ వలె; 7—30 లీలా కయూమ్ ఖానే: రాగ్ లలిత్ గౌరి విలంబిత్, ద్రుత్ (ఏక్‌తాళ్); 8—30 అంథోనీ మాత్యూస్: వయొలిన్; 9—0 (ఆం. ఉ. వా). 9—30 రసమయి; 9—45 (రి); 10—0 డి. సరోజ: గాత్రం; 10—30 ప్రసార సమాప్తి.


"అమ్మా మీ రొక
ఉషా
కుట్టు యంత్రము కొంటారని చెప్పగలను
దాని ఖరీదు ఒకేసారి చెల్లించి గాని మాసవారీ వాయిదాల పద్ధతిని గాని కొంటారు."
ఏవిధమైనా, మీకు లాభమే.
నేడే ఒక ఉషాను కొనండి.
గ్యారంటీగా కుట్టుపనిలో ఆనందాన్ని కలిగిస్తుంది.
అమూల్యమైనది.






వాయిదాల పద్ధతిని సౌత్ ఇండియా సోల్ ఏజెంట్ల వద్ద ఇప్పుడు లభిస్తుంది
ఇప్పుడు ధరలు తగ్గించబడినవి

సోల్ ఏజెంట్లు:
పి. ఎల్. మల్‌హోత్రా
3/127, వాంటు రోడ్డు, కౌజండ్ లైట్సు, మద్రాసు—6.
Telephone: 35959
వివరములకు, విషయములకు మాకు వ్రాయండి.




శ్రేష్ఠమైన ఉక్కుతో చేయబడినవి.
ఆధునిక యంత్రములమీద ప్రాసెసింగ్ చేయబడ్డవి. స్టాటిస్టికల్ క్వాలిటీ కంట్రోలు పద్ధతులలో కంట్రోలు చేయబడినవి. మీరు బైసికిల్ కొనేప్పుడు అది "జూబిలీ" రిమ్ములతో అమర్చబడిందిగా దృఢపరచుకొనండి.
తయారుచేసినవారు: ది వీల్ & రిమ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లి., సెంబియం, మద్రాసు-11.

మెక్లీన్సు యింతకు ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును!

దృష్టికగపడుటకంటె ఎక్కువ



అద్భుతముగా ప్రకాశించు రేడియో సెట్లలో, అపరిమితమైన రేడియో తయారింపు అనుభవమును, దేశమంతటను నమ్మకత్వముగలిగిన డీలర్ సర్వీసును ఇమిడి యున్నవి. మీరొక ఫిలిప్స్ రేడియో వ్యాపారి యొక్క అంగడిలో ప్రవేశించిన చాల ఆశ్చర్యకరమైన విషయములను జూతురు. ఫిలిప్స్ వ్యాపారి చాల స్నేహభావముగ వర్తించు వ్యక్తి. అతనితో వ్యాపారము చేయుట మీకు సంతోషము నిచ్చును. అతడు తాను విక్రయించు వస్తువుల గురించి గర్వముగల వాడు. మీకు అన్ని విధముల సహాయము చేయుటకు తగిన సర్వీసు డిపార్టుమెంటును గలవాడు కనుక మీ రేడియో విషయములను ...

... మీ రేడియో డీలరుకే వదలివేయుడు

మీకు సమీపమునసుండు ఫిలిప్స్ డీలరు ఈ విషయముల మీకు విరివిగా చూపును.
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్.

కాలములోనే ఒక నూతన ప్రపంచము
ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
'ఫిలిప్స్ కొత్త సెట్లలోని ప్రత్యేక నోవో సోనిక్' అంశములు, ఎక్కువ ఆకర్షణ శక్తి, స్పష్టమైన నాదము మరియు ప్రయోగించుటకు సులభత్వము యిచ్చుచున్నవి.

## గొంతు నొప్పి?

త్వరగా విముక్తి పొందడానికి వాక్స్

50 నయా పైసలు

పారీస్ కంపెనీ, మద్రాసు-1



### మెషినరి అమ్మకం

రైసు పాలిషింగ్-కోన్లు, షెల్లర్లు, సెంట్రిఫ్యూగల్ పంపులు, క్రషర్లు (పవర్ అండ్ బులక్ డ్రివెన్) అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి.

చౌడె అప్పారావు ఇంజనీరింగ్ వర్క్సు,
పోస్టు బాక్సు సం. 8, కాకినాడ.



## 35 సంవత్సరాలు పైబడిన స్త్రీపురుషులకు శక్తినిచ్చును

వయోవృద్ధులుగా, అలసటగా నిస్సత్తువగా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతోకూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అటులైనచో యిప్పుడే, యీ రోజే మీ మందుల షాపునకు వెళ్లి వైటాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ ఆధునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా చలనము గలిగించి, మిమ్ములను యవ్వనులుగాను, శక్తివంతులుగాను మరియు శరీర కష్టముతోకూడిన పనులన్నియు ఉత్సాహముతో చేయునట్లుగా చేయును. దీనిని విసర్జించి, అకాల వృద్ధాప్యము పొందకండి. యీ రోజే మీ మందుల షాపునుంచి వైటాబ్స్ (Vi-Tabs) తెప్పించి సేవించి త్వరగా యౌవనులుకండి. సంపూర్ణ తృప్తికి హామీ యిచ్చుచున్నాము.


## రాజ్యసభకు ఆంధ్రనుంచి ఆరుగురి అభ్యర్థుల ఎన్నిక

### ఏకగ్రీవంగా జరగగలదని ముఖ్యమంత్రి ఆశాభావం

హైదరాబాద్, ఫిబ్రవరి 13—రాజ్య సభకు ఆరుగురు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో అసెంబ్లీలోని ప్రతిపక్షం సభ్యులు తనతో సహకరించగలరని ఆశిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు నేడిక్కడ తెలిపారు.

కాంగ్రెసు నలుగురు అభ్యర్థులను నిలబెట్టగలదని, అయిదవ అభ్యర్థి విషయంలో కాంగ్రెసుకు, నేషనలిస్టు పార్టీకి మధ్య సర్దుబాటు అవకాశం వుండవచ్చునని, ఆరవ అభ్యర్థిని ప్రతిపక్షంనుంచి ఎన్నుకోవచ్చునని ఆయన సూచించారు.

టోకియో, ఫిబ్రవరి 11— జపాన్ తలపెట్టిన ఆగ్నేయ ఆసియా అభివృద్ధి నిధి పథకాన్ని ఒక కార్యక్రమం వెంబడి మరొక కార్యక్రమం వంతున అమెరికా బలపరచగలదని అంతర్జాతీయ సహకార సంస్థ అధికారి ఒకరు నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

### నెల్లూరు మార్కెట్ ధరలు

నెల్లూరు, ఫిబ్రవరి 14—

| | |
|---|---|
| మొలకొలుకులు కొత్తవి పుట్టి | రు. 260; |
| మొలకొలుకులు పాతవి పుట్టి | రు. 315; |
| జి. బి. 24 ధాన్యం పుట్టి | రు. 290; |
| కేసరి మొలకొలుకులు పుట్టి | రు. 250; |
| 160 పౌనుల బస్తా మొలకొలుకులు బియ్యం పాతవి | రు. 42; |
| 160 పౌనుల బస్తా కేసరి బియ్యం కొత్తవి | రు. 36 |
| జి. బి. 24 బియ్యం | రు. 40 |

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 14—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 190-14-0 |
| స్టాండర్డు బంగారం | 114-3-0 |
| నవరసు | 71-8-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 14—

| | రు. న.పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 186.75 |
| మైసూరు బంగారం రెడీ | 115.62 |
| నవరసు | 73.00 |

### న్యూయార్కు ప్రత్తి (మార్చి)

న్యూయార్కు, ఫిబ్రవరి 13—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 34.95 |
| నేటి క్లోజింగ్ .... | 35.15 |


Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.


# ప్రధాని నెహ్రూచే ఆర్థికశాఖ నిర్వహణ

## వేరొక ఉద్యోగి ప్రధాన కార్యదర్శిగా నియమించబడగల సూచన

## టి. టి. కె. రాజీనామాకు ప్రెసిడెంట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి రాజీనామాను ప్రెసిడెంట్ ప్రసాద్ నేడు ఆమోదించారు.

రాష్ట్రపతి భవన్ నుంచి నేడు వెలువడిన ప్రకటనలో ప్రెసిడెంట్ ప్రసాద్ అత్యంత విచారంతో ఆర్థిక మంత్రి రాజీనామాను ఆమోదించినట్లు పేర్కొనబడింది.

14 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆర్థిక శాఖను ప్రధాని నెహ్రూ నిర్వహించగలరని వివరిస్తూ మరొక ప్రకటన కూడా వెలువడింది.

ఆర్థిక శాఖలో తన ప్రధాన కార్యదర్శిగా ఆర్థిక శాఖలోని ఒక ఉన్నతోద్యోగిని ప్రధాని నెహ్రూ నియమించుకొనవచ్చు.

### చాగ్లా కమిషన్ నివేదికను పూర్తిగా ప్రభుత్వం ఆమోదించదా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—చాగ్లా కమిషన్ నివేదికను పూర్తిగా ఇండియా ప్రభుత్వం ఆమోదించక పోవచ్చునని లాబీ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

లోక సభలో చాగ్లా కమిషన్ నివేదికను చర్చకు ప్రధాని నెహ్రూ ప్రతిపాదించినప్పుడు కమిషన్ నివేదికపై ప్రభుత్వం అభిప్రాయం ఏమిటో స్పష్టం కావచ్చు.

ముంద్రా కంపెనీల వాటాలను జీవిత భీమా కార్పొరేషన్ ఖరీదుచేయడంపై చాగ్లా కమిషన్ నివేదికను మొత్తంమీద అందరూ సమర్థిస్తున్నప్పటికీ, ఈ బేరాన్ని ఫైనలు చేయడంలో శ్రీ పటేల్ తప్పక శ్రీ టి. టి. కె. ఆమోదాన్ని పొంది వుంటాడని శ్రీ చాగ్లా వచ్చిన నిర్ణయాన్ని కొందరు విమర్శిస్తున్నారు. ఎలాగైనా వాటాలను ఖరీదు చేయడానికి నిర్ణయించుకొనివున్న శ్రీ పటేల్ అన్ని వివరాలను ఆర్థిక మంత్రికి చెప్పివుండక పోవచ్చునని వీరు సూచిస్తున్నారు.

ఆర్థిక మంత్రి చాలా విషయాలను తనశాఖ అధికారులకు, భీమా కార్పొరేషన్‌కు వదలివేయడం దురదృష్టకరమని, ఈ విధంగా ఆ అధికారులు చేసిన పనులను తను ఆమోదించినట్లు అభిప్రాయాన్ని ఆర్థిక మంత్రి కలిగించినాడని కొందరు పార్లమెంటు సభ్యులు అన్నారు.

కార్పొరేషన్ పెట్టుబడులను గురించి అన్ని వివరాలు పూర్తిగా పార్లమెంటు వివరించబడకు లేదన్న వాఖ్యాన్ని కూడా లాబీ వర్గాల వారు విమర్శిస్తున్నారు.

పార్లమెంటు సభ్యులను విశ్వసించి, అన్ని విషయాలను పార్లమెంటుకు ఆర్థిక మంత్రి వివరించలేదని కమ్యూనిస్టు సభ్యులు చేస్తున్న విమర్శ తగినంత ఆధారం కలిగి వున్నదని చాగ్లా కమిషన్ నివేదిక సూచిస్తున్నదని కొందరు అంటున్నారు. వచ్చే వారం పార్లమెంటు దానిపై చర్చజరిపినప్పుడు ఈ విషయాలన్నీ వివరంగా చర్చకు రావచ్చు.

ప్రధాని నెహ్రూకు, కాంగ్రెసు మంత్రి వర్గానికి కొంత చిక్కు కలిగి నప్పటికీ కాంగ్రెసు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఇది ఘన విజయమని కాంగ్రెసు పార్టీలోని ఒక వర్గం వారు భావిస్తున్నారు. దీనిని ప్రాతిపదికగా తీసికొని, జాతీయం చేయబడిన పరిశ్రమలలో కానవస్తున్న అవకతవకలను గురించి బహిరంగంగా విమర్శించడానికి కాంగ్రెసు పార్టీ సభ్యులకు బాగా ధైర్యం చేకూరగలదని కూడా వీరు చెబుతున్నారు. ప్రజా సోషలిస్టు పార్టీ వారి అభిప్రాయాలు భిన్న భిన్నంగా వున్నవి.

ఒక కమ్యూనిస్టు సభ్యురాలు చాగ్లా కమిషన్ విచారణ జరిగిన తీరును గురించి ప్రధాని నెహ్రూ చేసిన విమర్శలపట్ల ఆశ్చర్యాన్ని ప్రకటించారు. న్యాయమూర్తి విచారణ జరిపి, వెల్లడించిన అభిప్రాయాన్ని పూర్తిగా తు.చ తప్పకుండా ఆమోదించాలని ఆమె అన్నారు.

ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ పెద్ద సమస్యను తెచ్చారు. జీవిత భీమా కార్పొరేషన్ వ్యవహారాలు నడుస్తున్న తీరును గురించి ఇప్పుడు వెలువడిన వివరాలనుబట్టి దేశం మొత్తానికి అత్యంత ప్రధానమైన జీవిత భీమా కార్పొరేషన్ విషయమై ఇండియా ప్రభుత్వంలోని వివిధ శాఖలు అనుసరిస్తున్న విధానాల మధ్య సమన్వయమేమీ లేదని తేలుతున్నదని ఆయన అన్నారు.

### పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—నేడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామాను గురించి, ప్రధాని నెహ్రూ వివరించినారని తెలుస్తున్నది.

ఆర్థిక మంత్రి రాజీనామాను ఆమోదిస్తూ ఆయనకు తను వ్రాసిన లేఖను గురించి కార్యవర్గానికి ప్రధాని నెహ్రూ వివరించారు. తమిళనాడులోని కాంగ్రెసు కమిటీలనుంచి, స్థానిక సంస్థలనుంచి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామాను ఆమోదించవలదని తనను అర్థిస్తూ అనేక టెలిగ్రాములు తనకు వస్తున్నవని, ఈ రాజీనామాను ఆమోదించితే తమిళనాడులో అసంతృప్తి బయలుదేరవచ్చునని కూడా ప్రధాని నెహ్రూ పేర్కొన్నారట.

నేడు పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ కార్యవర్గం చేసిన నిర్ణయం ప్రకారం 17 వ తేదీ సోమవారం నాడు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సమావేశమై చాగ్లా కమిషన్ నివేదికను చర్చించగలదు. ఈ నివేదికను ఆదివారం ఉదయం పార్టీ కార్యవర్గం చర్చించగలదు. ఆదివారం సాయంత్రమే కార్యవర్గ సభ్యులతోపాటు మరి కొందరు ఆహ్వానితులు కూడా సమావేశమై కమిషన్ నివేదికను గురించి చర్చించి, సోమవారం నాడు పార్టీ చర్చించడానికి తగు ఏర్పాట్లు చేయగలదు.

బడ్జెట్టు సమావేశంలో చర్చించడానికి ప్రయివేట్ సభ్యులు నోటీసులు యిచ్చిన తీర్మానాలను గురించి చర్చించడానికి లోగడ మామూలుగా ఈ కార్యవర్గ సమావేశం ఏర్పాటుచేయబడింది.

షెడ్యూల్డ్ బ్యాంకులను జాతీయం చేయడం గురించి చర్చించడానికై ఆర్థిక నిపుణులను కూడా కోఆప్ట్ చేసుకొనడానికి వీలుగా పార్లమెంట్ సభ్యులతో ఒక కమిటీని నియమించాలని ఈ తీర్మానంలో ఆ సభ్యుడు వివరించాడు. ఈ తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదించక పోవచ్చు.

ప్రయివేట్ సభ్యులు ప్రతిపాదించ దలచిన బిల్లులను పరిశీలించడానికి నేడు కార్యవర్గం ఒక కమిటీని నియమించింది. ఇక నుంచి ప్రతి గురువారం నాడు పార్టీ కార్యవర్గం సమావేశమౌతుంది.

### మంగళవారంనాడు శ్రీ టి. టి. కె. ప్రకటన

వచ్చే మంగళవారం నాడు (18 వ తేదీ) పార్లమెంటులో శ్రీ టి. టి. కృష్ణమాచారి ఒక ప్రకటన చేయుగలరని, ఆ సందర్భంలో చాగ్లా కమిషన్ నివేదికలో పేర్కొనబడిన కొన్ని అంశాలను గురించి ఆయన వివరించగలరని తెలుస్తున్నది.

19 వ తేదీ బుధవారం నాడు శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇక్కడనుంచి బయలుదేరిమద్రాసునకు వెళ్లిపోనున్నారు.

లోక సభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి, రాజకీయాల నుంచే విరమించాలని ఆయన ఒకప్పుడు అనుకున్నట్లు చెప్పబడింది. కాని, ప్రధాని నెహ్రూ కోర్కె ప్రకారం ఇప్పుడుఆయన లోక సభ సభ్యత్వానికి ఆయన రాజీనామా చేయడని ఇప్పుడు తెలిసింది.

సోమవారం నాడు జరుగనున్న కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశానికి శ్రీ టి. టి. కె హాజరు కాగలడో లేదో యింకా స్పష్టంగా తెలియలేదు.

### లోకసభలో చర్చ

లోక సభలో చాగ్లా కమిషన్ నివేదికపై 19 వ తేదీన చర్చ ప్రారంభం కాగలదని తెలుస్తున్నది. ఆదిలో అనుకున్నప్రకారం మంగళవారం నాడే ప్రారంభం కావాలని వుంది. కాని, మంగళవారం నాడు కాని ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చ పూర్తి కాదు కనుక బుధవారం నాడు కాని చాగ్లా కమిషన్ నివేదికపై లోకసభలో చర్చ ప్రారంభం కాజాలదు.

### రాజ్యసభలో చర్చ

వచ్చే వారం ప్రారంభంలో చాగ్లా కమిషన్ నివేదికపై రాజ్య సభలో చర్చ జరుగవచ్చును. సోమవారం నాడు ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చ పూర్తి కాగలదని, ఆ అర్వాత చాగ్లా కమిషన్ నివేదికపై చర్చను ప్రారంభించవచ్చునని నేడు రాజ్యసభలో చెయిర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

అయితే ఖచ్చితంగా ఎప్పటినుంచి చర్చ ప్రారంభమయ్యేది ఇంకా నిర్ణయించబడలేదు. లోకసభతోపాటుగానే రాజ్యసభ కూడా చాగ్లా కమిషన్ నివేదికను గురించి చర్చించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేశ్‌గుప్త కోరినమీదట పై విధంగా చెయిర్మన్ ప్రకటించారు.

## విపణివీధి

### నవరను రేటు

మద్రాసు ఫిబ్రవరి 14—

| | రు. అ. పై. |
|---|---|
| నవరం విల్లరధర | 72-4-0 |
| స్టాండర్డు బంగారం | 115-14-0 |
| మూసా బంగారం | 113-12-0 |
| వెండి 100 తులాలు | 191-12-0 |
| వెండి తులం 1-కి | 1-15-6 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 144-0-0

మొత్తం వెల రెడీ బేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 295.00

ఆముదం 500 తిరుపత్తూరు 310.00

సేలం "తామరహంస" (37½) 27.00

కొబ్బరినూనె 37½ పౌండ్

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 38.50 |
| రాజా బేండ్ | 37 50 |
| ఆరోస్ బ్రేకెడ్ | 37.00 |

పంచదార

(సేల్సుటాక్సు అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

నెల్లికుప్పం 110.00

### ఆదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 14—

పత్తి గింజలు: ముంగారి—9 ¼.

లక్ష్మి—11 1/4 పౌనులు.

ఫారమ్—9 3/4 పౌనులు.

వేరుశెనగ:—కాయలు: పుట్టి 143.50

| | |
|---|---|
| పీనట్ (గుత్తి)- | 6-6-0 |
| కోరమాండల్ | 5-15-9 |

వేరుసెనగ గింజలు పుట్టి 148.50 రూ.

వేరుసెనగనూనె: 24-5/8 పౌనులు ఫిబ్రవరి 14.10; మార్చి 14.16; ఏప్రిల్ 14.32.

వేరుసెనగ పిండి: టన్ను రు. 206-8

1958 ఫిబ్రవరి 15, శనివారం

హేమలంబనామ సంవత్సర

మాఘ బహుళ ద్వాదశి

ద్వాదశి సా॥ 4-5 గంటలవరకు

పూర్వాషాఢ సా॥ 4-7 గంటలవరకు

వర్జ్యం: రా॥ 12-40 నుంచి 2-22 గం॥కు




ఇది రేడియో సప్తాహం - ఒక నేషనల్-ఎక్కో కొనండి.



## సాటిలేని శ్రేష్ఠతకు అద్భుతమైన పనితనమునకు

రెండు దివ్యమైన **నేషనల్-ఎక్కో** మోడలులు!

ఇదిగో, మీరు రేడియో ప్రసారములను దివ్యముగా విని ఆనందించుటకు తక్కగా పనిచేసే అత్యంత శ్రేష్ఠమైన రెండు నేషనల్-ఎక్కో మోడలులు! అవి 'మాన్‌సూనైజ్' చేయబడినవి మరియు వాటికి ఒక సంవత్సరము గ్యారంటీ యివ్వబడుతుంది. మీ దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో వ్యాపారిని వాటిని పెట్టమని నేడే వినండి!



మోడలు 717: ఆకర్షణీయమైన రంగు చౌకముతో, మరూన్ రంగు ప్లాస్టిక్ క్యాబినెట్. మోడలు యు-717: 5 వాల్వులు, 3 బ్యాండులు; 230 వోల్టుల కరెంటు మీద పనిచేసే ఏసి/డిసి సెట్. మోడలు బి.717: 4 వాల్వులు. 3 బ్యాండులు: డ్రై బ్యాటరీ సెట్. రు. 250/-



మోడలు 187: 8 వాల్వులు, 5 బ్యాండులు, అందమైన కఱ్ఱ క్యాబినెట్. మోడలు ఎ-187 ఏసి సెట్; మోడలు యు-187 ఏసి/డిసి సెట్ రు. 475/-

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి - అవి మాన్‌సూనైజ్ చేయబడినవి

జనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్





ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు 801145

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 7
8 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
16-2-1958

## మిక్కిలి ఎత్తైన నక్షత్ర వేధశాల

మాస్కో, ఫిబ్రవరి 15—నేడు ప్రపంచంలో వున్న వాటన్నింటి కంటె మిక్కిలి ఎత్తుగా వుండగల ఒక నక్షత్ర వేధశాలను రష్యా కిర్గిజ్ సోవియట్ రిపబ్లిక్‌లోని టియాన్ చాన్ పర్వతాలలో నిర్మిస్తున్నదనీ, ఇది సముద్రపు మట్టానికి సుమారు 11,820 అడుగుల ఎత్తున వుండగలదనీ నిన్న "టాస్" వార్తాసంస్థ ప్రకటించింది. ఇక్కడ కాస్మిక్ కిరణాలు, వాతావరణ వివరాలు, రేడియో విధానాలు మున్నగువాటిలో పరిశోధనలు జరగగలవట.

# తూర్పు భారతంలోని ఇనుప గనుల అభివృద్ధికి పెట్టుబడులు

## ఆసియా అభివృద్ధి నిధినుంచి కేటాయించాలని అమెరికాకు ఇండియా, జపాన్‌ల అభ్యర్థన

మిత్రరాజ్య సమితిలోని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కాబట్‌లాడ్జి 13 వ తేదీన ఢిల్లీలో ప్రధాని నెహ్రూతో మాట్లాడారు

## విశాఖ రేవు అభివృద్ధికి, అక్కడివరకు రైలు మార్గాల పెంపుకు కూడా అవకాశం

వాషింగ్టన్, ఫిబ్రవరి 14—

తూర్పు ఇండియాలోని ఇనుప గనుల ఉత్పాదక శక్తిని పెంపొందించడానికి, కొన్ని రైల్వేలలోను, రేవులలోను సరుకు రవాణాకు ప్రస్తుతం వున్న సౌకర్యాలను మెరుగుపరచడానికి తాము సంయుక్తంగా తలపెట్టిన కార్యక్రమాల నిర్వహణ జయప్రదంగా సాగేటట్టు ధనసహాయం చేయవలసిందిగా ఇండియా, జపాన్‌లు వచ్చేనెలలో అమెరికాను అధికారపూర్వకంగా కోరగలవని తెలుస్తున్నది.

ఈ అభివృద్ధి కార్యక్రమాలను గురించి ఈ వారంలో వాషింగ్టన్‌లో అమెరికన్ అధికారులతో ఇండియా వాణిజ్య పారిశ్రామిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ చర్చలు జరిపాడు.

నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఇట్టి కార్యక్రమాలకు పెట్టుబడులు పెట్టడానికి అమెరికాలో లభ్యం కాగల నిధులు పరిమితంగా మాత్రమే వున్నవని తనకు తెల్పబడినట్టు శ్రీ లాల్ విశదం చేశాడు.

అయితే, ఈ కార్యక్రమాలకు పెట్టుబడులు సంపాదించడానికి గల అవకాశాలను గురించి సౌకర్యంగా చర్చించడానికి మార్చి మాసారంభంలో ఒక జపనీస్ ప్రతినిధి వర్గం న్యూఢిల్లీకి రాబోతున్నదనీ, ఆ చర్చలు పూర్తి అయిన పిమ్మట మార్చి 31వ తేదీ ప్రాంతాన ఇండియా, జపాన్‌లు కలిసి ఆర్థిక సహాయానికై అమెరికాకు సంయుక్తంగా ఒక అభ్యర్థనను సమర్పించగలవని ఆశించబడుతున్నదనీ శ్రీ లాల్ వివరించాడు కూడా.

ఇండియా జపాన్‌లు కలిసి తలపెట్టిన ప్రాజెక్టు తూర్పు ఇండియాలోని రూర్కెలాలో ఒక ఇనుప గని ఉత్పాదకశక్తిని పెంపొందించడానికి, అక్కడనుంచి విశాఖపట్నం వరకు రైల్వేపై రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి, విశాఖపట్టణం రేవును అభివృద్ధి పరచడానికి ఉద్దేశించబడింది.

తన ఉక్కు పరిశ్రమను విస్తృతం గావించుకోడానికి ఉవ్విళ్లూరుతున్న జపాన్‌కు ఈ క్రొత్త గని నుంచి 1962 ప్రాంతంనాటికి అదనంగా 20 లక్షల టన్నుల ముడి యినుము సప్లయి కాగలదు. దీనితో అప్పటికి ఇండియానుంచి జపాన్ దిగుమతి చేసుకొనే ముడి యినుము రెట్టింపు కాగలదు.

రూర్కెలా ఇనుప గని ఉత్పాదక శక్తిని పెంపొందించడానికి సుమారు ఒక కోటి డాలర్లు, రైల్వే అభివృద్ధికి, రేవులభివృద్ధికి నాలుగుకోట్ల డాలర్లు వ్యయం కాగలదని అంచనావేయబడినట్టు శ్రీ లాల్ తెలియజేశాడు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయే పెట్టుబడులలో అత్యధికభాగం అమెరికా నుంచి ఋణం రూపంలో లభించవచ్చునని ఇండియా, జపాన్‌లు ఆశిస్తున్నవని ఆయన అన్నాడు.

ఈ ఋణం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఏర్పాటు చేసిన ఆసియా ఆర్థికాభివృద్ధి నిధినుంచి కేటాయించబడవచ్చునని ఈ రెండు ఆసియా దేశాలు (ఇండియా, జపాన్) నమ్ముతున్నవని ఆయన వివరించాడు.

అనేక దేశాలు కలిసి తలపెట్టే ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేయడానికి ఈ నిధి వినియోగించబడాలని దానికి 1955—56 లో ధనాన్ని మంజూరుచేస్తూ అమెరికన్ కాంగ్రెస్ విధించింది.

ఈ నిధిలో మిగిలివున్న దాదాపు 10 కోట్ల డాలర్లను వ్యయపరచడానికి ప్రెసిడెంట్‌కు అధికారం వుండే గడువు ఈ యేడు జూన్ 30 వ తేదీతో పూర్తి అయిపోతుంది. ఏ ప్రాజెక్టులకైనా దీనినుంచి సహాయానికై దరఖాస్తులను మార్చి 31 వ తేదీలోగా అందజేయవలసి వున్నది.

ఈ వారంలో తాను వాషింగ్టన్‌లో అమెరికన్ అధికారులతో జరిపిన చర్చలలో ఇండియా తనకు గల మిగులు గోధుమను యిచ్చి అమెరికాకు అదనంగా మిగిలే గోధుమను వినిమయంగా తెచ్చుకోడానికి సూత్రప్రాయంగా అంగీకారం కుదిరిందనీ, ఈ నెలాఖరున మళ్లీ సంభాషణలు కొనసాగించబడగలవనీ శ్రీ లాల్ తెలియజేశాడు.

మహాత్మా గాంధి జీవితంలోని ప్రముఖ సంఘటనలను వివరించే దృశ్యాలు ఫిబ్రవరి 14 వ తేదీన భారత దేశ మంతటా విడుదలైన వార్తా చిత్రంలో చూడవచ్చు.

ఢిల్లీలో డాక్టర్ హోచిమిన్‌కు ఇవ్వబడిన స్వాగత విశేషాల దృశ్యాలు ఫిబ్రవరి 14 వ విడుదల చేయబడిన వార్తా చిత్రంలో పొందుపరచబడ్డాయి.

## సర్వజన సులభుడు శర్వుడు....

వారణాసి, ఫిబ్రవరి 14—నేటి ఉదయం జరిగిన ఏర్పాటు ఎంగా హిందువు లందరు యిప్పుడు కాశీ విశ్వనాథుని పూజించడానికి, తాకడానికి కూడా అవకాశం కలిగింది.

శివలింగం చుట్టూ వుండే కటకటాలు యిప్పుడు పూర్తిగా తొలగించి వేయబడినవి. హరిజనులు గర్భగుడిలో ప్రవేశించడానికి వీలు లేకుండా ఈ కటకటాలు మూడేళ్ల క్రితం ఏర్పాటు చెయ్యబడినవి.

హరిజనులు విశ్వనాథాలయంలో క్రిందటి సంవత్సరం డిసెంబరులోనే ప్రవేశించి లింగాన్ని తాకి పూజిస్తున్నందున ఆలయ ధర్మకర్తలు యిప్పుడు ఆ కటకటాలను తొలగించివేయడానికే నిర్ణయించుకున్నారు.

జకార్తా, ఫిబ్రవరి 13—మధ్య సుమత్రా సైనిక నాయక సంఘం నేడు ఇండోనేసియా ప్రభుత్వాన్ని ధిక్కరించి, మధ్య సుమత్రాలో యుద్ధ పరిస్థితి ఏర్పడినట్టు ప్రకటించిందని నేటి రాత్రి రేడియో పడాంగ్ పేర్కొన్నది.

తిరుగుబాటు నాయకుడు కల్నల్ అహమ్మద్ హుస్సేన్‌ను పూర్తిగా బలపరచడానికి ఈ సైనిక నాయక సంఘం నేడు ప్రతిజ్ఞ స్వీకరించింది.

కల్నల్ హుస్సేన్ అరెస్టుకు జకార్తాలోని ఇండోనేసియన్ కేంద్రప్రభుత్వం నిన్న వారంటును జారీ చేసింది.

## లిపి సంస్కరణ: దాని మూల్యం

లక్నో, ఫిబ్రవరి 14—ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం దేవనాగరి లిపిలో కొన్ని సంస్కరణలు జరిపినందువల్ల ఆ రాష్ట్రంలో 15 లక్షల పాఠ్య పుస్తకాల ప్రతులు పాడుచేయవలసి వచ్చిందని నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్న సమయంలో విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కైలాస్ ప్రకాశ్ తెలియజేశాడు.

దీనివల్ల ప్రచురణకర్తలకు కలిగిన నష్టానికి ఏ విధంగా పరిహారమివ్వాలో ప్రస్తుతం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన అన్నారు.

## సిరియాలో కల్లోల ప్రజ్వలనకు కుట్ర

### పెక్కుమంది అరెస్టు

డమాస్కస్, ఫిబ్రవరి 13—ఫిబ్రవరి 21 వ తేదీని సిరియాలో ప్లెబిసైట్ జరగనున్న సందర్భాన దౌర్జన్య చర్యల ద్వారా కల్లోలాన్ని రేపడానికి గాను రహస్యంగా "చొరబడ్డ" వారిని పెక్కుమందిని సిరియన్ అధికారులు నేటి ఉదయం అరెస్టు చేశారని ఒక సిరియన్ సైనిక ప్రతినిధి నేడు అన్నాడు.

ఇంపీరియలిజం, జియోనిజంలకు బాగ్దాద్ సంధి రాజ్యాలకు వారి ఏజెంట్లకు సిరియా, ఈజిప్టుల యూనియన్ యిష్టంలేదనీ, కనుకనే సిరియాకు వ్యతిరేకంగా వారు కుట్రలు సాగిస్తున్నారని కూడా ఆయన అన్నాడు.

అరెస్టయిన వారి వద్ద ద్రవ్యం, ఆయుధాలు, పత్రాలు దొరికినవనీ పెక్కుమంది తమ నేరం ఒప్పుకున్నారనీ, జోర్డాన్, లెబనాన్, టర్కీలలో జరిగిన ఈ కుట్రకు అనేకలక్షలాదిగా డాలర్లు వెచ్చించిందనీ స్వతంత్ర పత్రిక 'అల్-రేలల్ అమ్' నేడు అన్నది.

## ప్రపంచం బ్యాంకి నమూనాపై "ఏషియన్ బ్యాంకి"

### జాపనీస్ ప్రణాళిక

టోకియో, ఫిబ్రవరి 14—ఆసియాలోని వెనుకబడ్డ దేశాల ఆర్థికాభివృద్ధి సాధనకై ఒక "ఏషియన్ బ్యాంకి" స్థాపించబడాలని జాపనీస్ ఆర్థిక మంత్రి శ్రీ హిసాటో ఇచిమాడా ఇక్కడకు వచ్చిన ఒక అమెరికన్ అధికారికి సూచించినట్టు జాప్ ఆర్థిక మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

అమెరికన్ అంతర్జాతీయ పరస్పర సహకార సంస్థ అధికారి శ్రీ డి. ఏ. ఫిట్జ్‌గెరాల్డ్‌తో మాట్లాడుతూ జాప్ ఆర్థిక మంత్రి దీనిని తన వ్యక్తిగతాభిప్రాయంగా తెలిపినట్టు ఈ ప్రకటనలో వివరించబడింది.

ఈ ప్రణాళిక ప్రకారం ఈ "ఏషియన్ బ్యాంకి" ప్రపంచ బ్యాంకి నమూనాపై ఆసియా దేశాల వారిచేతనే స్థాపించబడుతుంది. జపాన్ దీనికి తన వంతు చందాను చెల్లించడమే కాక, మరి కొన్ని దేశాల చందాలను కూడా కొన్ని షరతులపై కట్టడానికి అంగీకరించగలదట.

అమ్మకం పన్ను విధింపు నుంచి చేనేత వస్త్రాలను మినహాయించాలని బీహార్ ప్రభుత్వం నిర్ణయించింది.

## ఈజిప్టు-సిరియాల యూనియన్ ఏర్పాటుకు నెహ్రూ, జహీర్‌షాల హర్షం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—

ఆఫ్ఘన్ రాజు జహీర్ షా, ప్రధాని పండిట్ నెహ్రూ పరస్పరంగా తమ అభిప్రాయాలను తెలుపుకొన్న పిమ్మట నేడు చేసిన సంయుక్త ప్రకటనలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అవతరణ పట్ల హర్షం వెలిబుచ్చుతూ, ఇది శాంతి విధానాన్ని తప్పక అనుసరించగలదనే తాము విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు.

అల్జీరియాలోని విషమ పరిస్థితి పట్ల తీవ్ర సంతాపం వెలిబుచ్చుతూ యితర పక్షాల శ్రేయస్సు దృష్ట్యా అల్జీరియన్ ప్రజలకు స్వాతంత్ర్యం లభించడానికి నిలిచే పరిష్కార మార్గం త్వరలో కుదరగలదనే తాము ఆశిస్తున్నామని ఉభయ దేశాల నాయకులు అన్నారు.

ఇతర సంయుక్త ప్రకటనలలో వలెనే అణ్వస్త్ర ప్రయోగ పరీక్షల తక్షణ విరమణ, శాంతియుత ప్రయోజనాలకే రోదసిలో పరిశోధనలు జరిపించవలసిన ఆవశ్యకత నొక్కి వక్కాణించబడినవి.

ముందుగా ఏర్పాట్లు జరగడం ప్రయోజనకరమే అని ఒప్పుకొంటూ యుద్ధానికి, శాంతికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించే నిమిత్తం 'ఉన్నత స్థాయిని' సమావేశం సాధ్యమైనంత త్వరలో జరగగలదని ఉభయ నాయకులు పేర్కొన్నారు.

ఇండియా, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య యిప్పుడున్న సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలకు భంగం కలిగించదగు విభేదా లేవీ లేవని, రెండు దేశాలు ప్రపంచ శాంతిస్థాపనకు కృషి చెయ్యాలన్న సుదృఢ సంకల్పం ప్రాతిపదికగానే తమ విదేశాంగ విధానాలను ఏర్పాటు చేసుకున్నవనీ కూడా ఈ ప్రకటన ఓం ప్రథమంగా పేర్కొన్నది.

### ప్రకటన పూర్తి పాఠం

ప్రధాని పండిట్ నెహ్రూ, ఆఫ్ఘన్ రాజు జహీర్ షాల సంయుక్త ప్రకటన పూర్తి పాఠం ఇది:

ఇండియా ప్రెసిడెంట్ ఆహ్వానంపై ఆఫ్ఘనిస్థాన్ రాజు తన విదేశాంగ మంత్రి సర్దార్ మహమ్మద్ నయీంతోను, ఉపప్రధానితోను, ఇతరులతోను ఇండియాను సందర్శించడానికి వచ్చివున్నారు. ఢిల్లీలో వుండగా వీరు ఇండియా ప్రెసిడెంట్‌తోను, ప్రధానితోను తమ ఉభయ దేశాలకు ప్రయోజనకరమైన సమస్యలపైన, అంతర్జాతీయ పరిస్థితిపైన సంభాషణలు జరిపారు.

ఉభయ దేశాల మధ్య ప్రస్తుతం వున్న స్నేహపూర్వక, సన్నిహిత సంబంధాల పట్ల ఆఫ్ఘనిస్థాన్ రాజు, ఇండియా ప్రధాని తమ సంతృప్తిని వెలిబుచ్చారు. ఇరుగు పొరుగు సుహృద్భావ సంబంధాలు, పరస్పర సహన గౌరవాలు, ప్రపంచ శాంతి స్థాపనాభిలాష, సహకారం ప్రాతిపదికగానే రెండు దేశాల విదేశాంగ విధానాలు రూపొందినవి. ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలు కోరుతున్న విధంగా ప్రస్తుతం ప్రపంచంలో ఏర్పడివున్న ఉద్రిక్తతను తగ్గించే మార్గాలను కనిపెట్టాలని ఆఫ్ఘన్ రాజు, ఇండియా ప్రధాని కూడా అభిప్రాయపడ్డారు.

ఆయుధ నిషేధంపై చర్చలలో ఏర్పడివున్న ప్రతిష్టంభన యింక నిలిచిన లేకుండా తొలగించవలసి వున్నదనే తాము విశ్వసిస్తున్నామన్నారు. ప్రపంచంలో ఏర్పడివున్న ఉద్రిక్తతను గురించి, యుద్ధానికి, శాంతికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించే నిమిత్తం ఉన్నత స్థాయిని ప్రపంచంలోని అగ్ర రాజ్యాల మధ్య సాధ్యమైనంత త్వరలో సంభాషణలు జరగాలని, ఈ చర్చలలో ముఖ్యంగా అమెరికా, రష్యాలు పాల్గొనాలని వీరు భావిస్తున్నారు. ఇటువంటి సమావేశం జరగడానికి ముందుగా ఏర్పాట్లు జరగడం ఆ సమావేశానికి దోహదకారి కాగలదని కూడా వీరు అభిప్రాయపడుతున్నారు.

అటువంటి సమావేశంలో పాల్గొనగల రాజ్యాలు సమావేశానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడడంతో తోడ్పడగలరనే ఆఫ్ఘనిస్థాన్ రాజు, ప్రధాని పండిట్ నెహ్రూ ఆశిస్తున్నారు. అణ్వస్త్ర పరీక్షల తక్షణ విరమణకు, శాంతియుత ప్రయోజనాలకే రోదసిలో పరిశోధనలు జరపడానికి నిర్ణయించుకోవడం ఈ ఉపక్రమణకు తోడ్పడగలదని వీరు తలపోస్తున్నారు. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అవతరణపట్ల హర్షం వెలిబుచ్చుతూ, అది శాంతి విధానాన్ని దీక్షతో అనుసరించగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

## ఏడాది బిడ్డతో సహా కుటుంబం మొత్తం చిత్రవధ

### మైసూరులో దారుణ సంఘటన

బెంగుళూరు, ఫిబ్రవరి 15—షిమోగా జిల్లాలోని శృంగేరి గ్రామం సమీపంలో ఒక కుటుంబం మొత్తం గత 12 వ తేదీ రాత్రి హత్య గావించబడినట్టు ఇక్కడి పోలీసు అధికారులకు వర్తమానం చేరింది.

మరియప్ప గౌడ అనే వ్యవసాయదారుడు, అతని భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక ఏడాది బాలునితో సహా ఆరుగురు కుమారులు తమపొలంలో కట్టుకున్న ఇంట్లో నివసిస్తున్నారని, ఈ ఎనిమిది మంది 12 వ తేదీ హత్య గావించబడినారని పోలీసులకు వచ్చిన వర్తమానంలో వుంది.

ఈ కేసును గురించి దర్యాప్తు జరుపుతున్న శృంగేరి పోలీసులు అప్పుడే అనేకమందిని అరెస్టు చేశారు.

## ఉత్తర కొరియాకు చైనీస్ ప్రధాని రాక

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 14—కొరియా సమస్య శాంతియుత పరిష్కారానికై తీవ్రంగా ప్రయత్నించడానికి చైనీస్ ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని చైనీస్ ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై నేడు ప్యాంగ్‌యాంగ్ (ఉత్తర కొరియా) లో విమానాశ్రయంలో ప్రసంగిస్తూ పేర్కొన్నట్టు "న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ" ప్రకటించింది.

చైనీస్ పెద్దాన ప్రతినిధివర్గ నాయకుడుగా ప్రధాని నేడు ఉత్తర కొరియాకు వెళ్లాడు.

## రాష్ట్రంలో కొత్తగా ఏడు సిమెంటు ఫ్యాక్టరీలు: లైసెన్సుల మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 14—

ఆంధ్రప్రదేశ్‌లో మరి ఏడు సిమెంటు ఫ్యాక్టరీలు కొత్తగా నెలకొల్పడానికి లైసెన్సులు మంజూరు చేయబడ్డాయి. ఈ కొత్త ఫ్యాక్టరీలలో సాలుకు మొత్తం 17 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి కాగలదని అంచనా వేస్తున్నారు.

ఈ ఏడు కొత్త ఫ్యాక్టరీలలోను రెండు కడప జిల్లాలోను, రెండు గుంటూరు జిల్లాలోను, ఒకటి విశాఖపట్టణంలోను, ఒకటి కర్నూలులోను, ఒకటి ఆదిలాబాద్ జిల్లాలోను నెలకొల్పబడనున్నాయి.

కరీంనగర్ జిల్లాలో ఒక సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి లైసెన్సుకోసం రాజధాని నగరంలోని ఒక కంపెనీవారు అర్జీ దాఖలు చేసివున్నారు కూడా.

మెరుగైన సున్నపురాయి, బొగ్గు, జిప్సం వగైరాలు, సిమెంటు ఉత్పత్తికి అవసరమైన పదార్థాలు ఆంధ్రప్రదేశ్‌లో పుష్కలంగా లభిస్తున్నందున కొత్తగా ఉద్దేశిస్తున్న ఈ ఏడు ఫ్యాక్టరీలు మాత్రమేకాక మరి కొన్నింటి స్థాపనకు కూడా అవకాశం కలదని చెప్పబడుతున్నది.

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రస్తుతానికి రెండు సిమెంటు ఫ్యాక్టరీలు వున్నాయి. అందులో ఒకటి విజయవాడలోను, రెండవది మంగళగిరిలోను వున్నాయి. ఈ రెండింటి ఉత్పాదకశక్తి సాలుకు మొత్తం 266 వేల టన్నులు.

ఇవి రెండూ కాక, ఆంధ్రప్రదేశ్ రాజధానిలో మరి రెండు ఫ్యాక్టరీలు వున్నాయి. అందులో ఒకటి సాలీనా పన్నెండు లక్షల కప్పులు వేసే సిమెంటు కాంక్రీటు గూనలు తయారుచేస్తున్నది. రెండవది రోజుకు 70 టన్నుల యాజ్‌బెస్టాస్ షీటులు, సిమెంటుతో తయారయ్యే ఇతర వస్తువుల్ని తయారు చేస్తున్నది.

ఏజన్సీలు ఇవ్వబడును

గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో తాలూకా ముఖ్య పట్టణములలో మా ఫార్మసీ పేటెంటు ఔషధములు, శాస్త్రీయ ఔషధములు విక్రయించుటకు ఏజెన్సీలు ఇవ్వబడును. దరఖాస్తులకు 28-2-58 తేదీ లోపుగా వ్రాయవలెను.

మోడల్ ఫార్మసీ
విజయవాడ-1.

మీకు ఎక్కువ లాభాలు లభించేందుకు

ఆర్. సి. ఏ.

పబ్లిక్ అడ్రెస్ సిస్టములు

ఆర్‌సిఏ ఆంప్లిఫయర్స్ ఏసి/బ్యాటరీకిని ఏసి ఆపరేషన్ 20, 25, 30, 50, 70, 120 వాట్సు మోడల్సుకును, దొరకును. ఆర్‌సిఏ ఏరో డైన మిక్ అండ్ వెలాసిటీ మైక్రోఫోన్స్ కనీసము 20' అ. కేబిల్ లభించును. ఆర్ సి ఏ హారన్స్ అండ్ స్పీకర్ యూనిట్లు.



నేటి ఉత్తమమైన కొనుగోలు ఆర్-సి ఏ

డీలర్లు ఎంక్వయరీలు కోరబడుతున్నవి.

ఇండియా రేడియో హౌస్, 9, మౌంట్ రోడ్డు, మద్రాసు.



శ్రీ రామ గాన సభ

16-2-58 ఆదివారం సా. 6 గం.కు

ఎస్. కే. టి. కళామండపం (ట్రిప్లికేన్ ఎద్ద)



ఘంటసాల ఆర్కెస్ట్రాతో పాడుదురు.

అసిస్టెంట్ రీజనల్ టూరిస్టు ఆఫీసరు కుమారి కే. సి. అన్నపూర్ణ అధ్యక్షత వహింతురు.

టిక్కెట్లు: రు. 10, 5, 3, 2, 1



శ్రీ దుర్గా జ్యోతిషాలయము

మెయిన్ రోడ్డు, తణుకు



ప్రశ్నలు, జాతక భావములు, వాస్తు గ్రహ దోషములకు మమ్ము సంప్రదించండి.

ఆంధ్రదేశమంతటా పలువురిచే ప్రశంసాపత్రములు పొందిరి.

పండిట్ శ్రీ సీతారాం నేపాక్ శర్మ.


## సంగ్రహ ప్రకటనలు


**ఏజంట్లు కావలెను**

ప్రపంచ ఖ్యాతిచెందిన మా జంపకానాలకు, దుప్పట్లకు ఆర్డర్లు బుక్ చేయడానికి ఆంధ్రప్రదేశమంతటా ఏజంట్లు కావలెను.

Balan Textiles, Jambai P.O. (Via) Bhavani, S.I

**టెండరు నోటీసు**

1650 టన్నులు కాల్చిన సున్నం సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. వివరములు గల స్పెసిఫికేషన్లు వగైరాలున్ను, టెండరు ఫారములున్ను నగదుగాగాని, పణి ఆర్డరు ద్వారాగాని రు. 1/— చెల్లించి దిగువ సంతకందారునుండి పొందవచ్చును.

రు. 1,000/— ధరావతు సొమ్ముతో మా షరతులు నిబంధనల ననుసరించి 1—3—58 లోగా అందునట్లు టెండర్లు దాఖలు చేయవలెను. ఫ్యాక్టరీ ఆఫీసరు,

నైజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, అబిడ్ రోడ్డు, హైదరాబాద్-దక్కన్.

**కోర్టు నోటీసు**

ధర్మవరం డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో ఓ. ఎస్. 198/57

చేపూరి గంగప్ప—వాది

1. దర్మా శివరామయ్య
2. గారుడాల రామాంజలప్ప } ప్రతివాదులు

పైవాది దావా షెడ్యూలు ప్రదేశమును 1వ ప్రతివాది ఆయన ఆస్తినుండి విడదీయుటకు దావా దాఖలు చేసియున్నాడు. 17-2-58 తేదీ వాయిదా వేయబడినది. అక్షేపణలు ఉన్న యెడల పై తేదీలు హాజరై తెలుపుకోవలెను. లేనంతట దావా ఏకపక్షముగా తీర్మానించబడును.

మురూరు నరసింహమూర్తి, వాది అడ్వకేటు, ధర్మవరం.


## అమరావతి బ్లాక్ ప్రధాన కేంద్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 14—గుంటూరు జిల్లా అమరావతి జాతీయ విస్తరణ కేంద్రానికి తాళ్ళూరును శాశ్వతమైన ప్రధాన కేంద్రంగా నిర్ణయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

విశాఖపట్నంలోని సర్వార్థ సాధకమైన బ్లాక్ ప్రధాన కేంద్రంగా పాడేరును నిర్ణయిస్తూ, ఈ బ్లాకును పాడేరు బ్లాక్‌గా వ్యవహరించాలని కూడా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

సుహృద్భావ యాత్రకై భారతదేశం వచ్చిన చైనా ప్రజా రిపబ్లిక్ సాయుధ దళాల ప్రతినిధి వర్గం ఫిబ్రవరి 16 వ తేదీ మధ్యాహ్నం 2—30 గంటలకు కొచ్చిన్‌కు రాగలదు.


ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

1958 ఫిబ్రవరి 16, ఆదివారం


# వెంకటేశ్వర విశ్వ విద్యాలయం

ప్రత్యేకాంధ్రరాష్ట్రం సిద్ధించిన సంవత్సరం లోపలనే ఆంధ్ర రాష్ట్రానికి రెండవ యూనివర్శిటీగా తిరుపతిలో నెలకొల్పబడిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిన్న టిదినం నిండు వైభవంతో ప్రథమ పట్టప్రదానోత్సవాన్ని జరుపుకొనడమేమి, విద్యారంగంలో అంతర్జాతీయ ప్రఖ్యాతి గల మద్రాసు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి ముదలియార్ స్నాతకోపన్యాసం చెయ్యడమేమి ఆంధ్రావనికి మోదకారణం.

1953 లో అవతరించిన ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం పూర్తిగా కాలు నిలవదొక్కు కొనక పూర్వమే, తరుగు బడ్జెటులతో ఆర్థిక సంబంధమైన అనేక ప్రతిబంధకాలను ఎదుర్కొంటూనే, ఏడాది లోపల తిరుపతిలో పశ్చిమ మండలాల ప్రజల సౌకర్యానికిగాను మరొక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం ఆనాటి పరిస్థితులలో సాహసంతో కూడుకున్న పనే. అయినా, నిన్న పట్టప్రదానోత్సవ సందర్భంలో వైస్-ఛాన్సలర్ శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడుగారు పేర్కొన్నట్టు కీర్తిశేషులైన శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి పట్టుదల, అప్పటి ఉప ముఖ్యమంత్రి, నేటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యామాత్యుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభృతుల కార్యోత్సాహాలే శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థాపనకు, మూడేళ్ళ లోపల దాని అభ్యున్నతికి ముఖ్యహేతువులు.

స్వాశ్రమ విశ్వవిద్యాలయంగా ప్రారంభమైనా, రెండు సంవత్సరాలలోపల, 1956 లో అనుబంధ విశ్వవిద్యాలయంగా రూపొంది అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలోని కళాశాల లన్నిటినీ శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ తన యాజమాన్యం కిందికి తెచ్చుకున్నది. దేశంలోని ఇతర యూనివర్శిటీ లన్నిటితోపాటు ప్రీ-యూనివర్శిటీ తరగతులను, మూడేళ్ళ డిగ్రీ కోర్సును కూడా నేడు అమలుజరుపుతున్నది.

శ్రీ గోవిందరాజులు నాయుడు గారు చెప్పినట్టు కొత్త కోర్సులను ప్రవేశపెట్టి, విస్తరణకు పూనుకొనడం కంటె ప్రస్తుతం అమలులోవున్న వానిని స్థిరపరచుకొనడం, వానికి కావలసిన పరికరాలను, భవనాలు మొదలైన వానిని సమకూర్చుకొనడం, సమర్థులైన అధ్యాపకులను రప్పించుకొనడం చాలా ముఖ్యం. భూరి విరాళాల రూపంలో నేమి, భవనాల రూపంగానేమి తిరుపతి దేవస్థానం, రాష్ట్రప్రభుత్వం, యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్‌లు మూడు సంస్థలు కూడా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాభివృద్ధికి తరణరకారణమైన మాట నిజమే. అయినా, సుమారు మూడేళ్ళక్రితం పుట్టిన బాల్చిన ఈ విశ్వవిద్యాలయం దేశంలోని తక్కిన విద్యా సంస్థలతో తులదూగడమే కాక, తన ప్రత్యేక మనుగడను సార్థకం చేసుకోవలసిన పక్షంలో విశ్వ విద్యాలయాధికారుల సూచనలను యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్‌వారు సానుభూతితో పరిశీలించి, వానికి అవసరమైన ద్రవ్యాన్ని మంజూరు చేయవలసి వుంటుంది.

పై సందర్భంలో ప్రాచ్య పరిశోధక సంస్థకు సంబంధించి శ్రీ గోవిందరాజులు నాయుడు గారు తెల్పిన సూచన చాలా ప్రధానమైనది. శాస్త్ర విషయాలనే కాకుండా, ప్రాచ్య భాషలను, ప్రాచ్య విజ్ఞానాన్ని, లలితకళలు మొదలైన వానిని ప్రోత్సహించడం చేతనే శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తన వ్యక్తిత్వాన్ని స్థాపించుకొనగలదని ఆదినుంచి ఆశించబడిన విషయమే. అందుచేతనే లోగడ తిరుపతి దేవస్థానం యాజమాన్యం కింద వుంటూ వచ్చిన ప్రాచ్యభాషల పరిశోధక సంస్థను యూనివర్శిటీ తన నిర్వహణ కిందికి తీసుకొనడం జరిగింది.

ప్రస్తుతం పై సంస్థను ఇంకా అభివృద్ధిచేసి, భారత విజ్ఞాన పరిశోధక శాఖగా దానిని మార్చడానికి విశ్వవిద్యాలయాధికారులు సంకల్పించారు. ప్రాచ్య విజ్ఞాన పరిశోధనలో అశేష భారత దేశానికే ప్రధాన కేంద్రంగా దానిని రూపొందించడానికి, ఇతర రాష్ట్రాలనుంచే కాక, పరదేశాలనుంచి కూడా పరిశోధకులను ఆకర్షించేట్టు చెయ్యడానికి ఎన్నో అవకాశా లున్నాయి. అయితే, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌వారి ఔదార్యంపైనా, విద్యాభిమానం గల దాతల వితరణపైనా అది ఆధారపడగలదు.

విశ్వ విద్యాలయాల నిర్వహణకు విశేషంగా ప్రభుత్వాదరణమే కారణమైనా, ప్రజల తోడ్పాటు కూడా ముఖ్యం. ఇప్పటివరకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ప్రజల నుంచి విరాళాల రూపంలో లభ్యమైన మొత్తం 40 వేల రూపాయలకు మించలేదని వైస్-ఛాన్సలర్ వెల్లడించారు. అందుచేత, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మొదలైన సౌకర్యాలను కల్పించే నిమిత్తం ఆంధ్రదేశంలోని లక్ష్మీ పుత్రులు ఇతోధికంగా సాయపడి, వెంకటేశ్వర విశ్వ విద్యాలయాభివృద్ధికి గాను శ్రీ గోవిందరాజులు నాయుడుగారు అవిశ్రాంతంగా సల్పుతున్న కృషిని ఫలప్రదం చెయ్యాలని కోరుతున్నాము.

వైస్-ఛాన్సలర్ శ్రీ గోవిందరాజులు నాయుడుగారు వక్కాణించిన విధంగా శ్రీ ప్రకాశం గారితోపాటు వేంకటేశ్వర విద్యాపీఠ స్థాపనకు ప్రధాన కారకులై, నాటినుంచి నేటివరకు దాని అభివృద్ధికి అనేక విధాల తోడ్పడుతున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని విశ్వవిద్యాలయ ప్రథమ పట్టప్రదానోత్సవ సందర్భంలో "డాక్టర్ ఆఫ్ లాస్" పట్టంతో సత్కరించడం సముచితం.

## ప్రధాని నెహ్రూచే ఆర్థిక శాఖ స్వీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—ప్రధాని నెహ్రూ నేటి సాయంత్రం మూడు గంటలకు ఆర్థిక శాఖను కూడా స్వీకరించారు.

ప్రధాని నెహ్రూ ఆర్థిక శాఖా మంత్రిగదికి సాయంత్రం మూడు గంటలకు వచ్చారు. అక్కడ వున్న శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఆయనకు స్వాగత మిచ్చి ఆర్థిక శాఖ ఉద్యోగులకు ప్రధానిని పరిచయం చేశారు. తర్వాత తన కింది ఉద్యోగులతో కరస్పర్శ చేసి, వారి వద్ద సెలవు పుచ్చుకొని శ్రీ కృష్ణమాచారిగారు వెళ్ళిపోయారు.

శ్రీ హెచ్. ఎమ్. పటేల్ తర్వాత ఆర్థిక శాఖలో సీనియర్ ఉద్యోగి అయినా రెవిన్యూ కార్యదర్శి శ్రీ ఎ. కె. రాయ్ సెక్రటరీ హోదాలో సమన్వయాధికారిగా వ్యవహరిస్తారని తెలుస్తున్నది. శ్రీ బి. కె. నేర్ ప్రధానికి ఆర్థిక శాఖకు మధ్య లియజాన్ ఆఫీసర్‌గా పనిచేస్తారు.

మద్రాసు, ఫిబ్రవరి 15—శ్రీ రామ గాన సభ (ట్రిప్లికేన్) ఆధ్వర్యాన ఫిబ్రవరి 16 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు ట్రిప్లికేన్ హైస్కూల్ ఎస్. కె. టి. కళా మండపంలో శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు బృందం సంగీత సభ జరుపుతారు. అసిస్టెంట్ రీజియనల్ టూరిస్టు ఆఫీసర్ శ్రీమతి కె. సి. అన్నపూర్ణ అధ్యక్షత వహిస్తారు.

# టునీసియాపై భద్రతా సంఘానికి ఫ్రాన్సు ఫిర్యాదు

## అల్జీరియా "విప్లవకారులకు" తోడ్పడిందని

### సకియత్ పౌరులపై దాడి జరిగినందుకు ఫ్రాన్సు విచారం; అది నష్టపరిహారం ఇస్తుందట

న్యూయార్క్, ఫిబ్రవరి 14—టునీసియాపై ఫ్రాన్సు నేడొక ఫిర్యాదును భద్రతా సంఘానికి అందజేస్తూ విప్లవకారులకు టునీసియా సహాయపడుతున్నందువల్ల ఏర్పడిన పరిస్థితి గురించి చర్చించవలెనని కోరింది.

"టునీసియా భూభాగం నుంచి విప్లవకారులు ఫ్రాన్సుకు చెందిన ప్రాంతాలపైన, ఆ ప్రాంతాల ప్రజలపైన దెబ్బతీయడానికి టునీసియా అనుమతించి సహాయపడుతున్నందువల్ల ఏర్పడిన పరిస్థితి" భద్రతా సంఘం ఎజెండాలో చేర్చవలసిందని ఫ్రెంచి ప్రతినిధివర్గం కోరింది.

భద్రతా సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్కాడి సోబొలెవ్‌కు (రష్యా) ఫ్రాన్సు పంపిన ఫిర్యాదు, దానికి అనుబంధంగా వుంచబడిన మెమొరాండం పాఠం వెంటచే వెల్లడి చెయ్యబడడం లేదు.

"టునీసియాపై ఫ్రెంచి దురాక్రమణ" అన్న అంశాన్ని భద్రతా సంఘం ఎజెండాలో చేర్చవలెనని టునీసియా గత రాత్రి చేసిన అభ్యర్థనకు ఫ్రాన్సు ఈ విధంగా సమాధాన మిచ్చింది.

ఫ్రెంచి మెమొరాండంలో అనధికార తర్జుమా మాత్రం తదనంతరం విడుదల చెయ్యబడింది.

అల్జీరియన్ "విప్లవకారులకు" టునీసియా సహాయం చెయ్యడాన్ని, ఖండించవలసిందిగా భద్రతా సంఘం అందులో కోరబడింది. సమితిలో సభ్యత్వం ద్వారా వచ్చిన బాధ్యతలను టునీసియా నిర్వర్తించలేదని కూడా ఆరోపించబడింది.

### బాధితులకు నష్ట పరిహారం

టునీసియనులు చాలాసార్లు రెచ్చగొట్టిన కారణంగా సకియట్‌పై ఫ్రెంచి విమానాలు దాడి చేసినవని, అందువల్ల పౌరులకు నష్టం కలిగినందుకు ఫ్రెంచి ప్రభుత్వం చింతిస్తున్నదని, బాధితులకు నష్టపరిహారమివ్వ వలెనని కూడా అది ఆలోచిస్తున్నదని మెమొరాండంలో పేర్కొనబడింది.

### భద్రతాసంఘంలో మంగళవారంనాడు చర్చ

న్యూయార్క్, ఫిబ్రవరి 14—టునీసియాపై ఫ్రాన్సు దురాక్రమణ జరిపిందని టునీసియా చేసిన ఫిర్యాదును పరిశీలించడానికై భద్రతా సంఘం మంగళవారంనాడు సమావేశం కానున్నట్లు నేటి రాత్రి యిక్కడ ప్రకటించబడింది.

## తూర్పు జర్మనీ ప్రధాని గ్రోట్వాల్ అరెస్టు

బెర్లిన్, ఫిబ్రవరి 13—తూర్పు జర్మనీ ప్రధాని ఆటో గ్రోట్వాల్ "పదవీ భ్రష్టుగాడు" చేయబడినట్టు పశ్చిమ బెర్లిన్ నుంచి వెలువడే "నాక్ట్—డిపెస్క్" నేడు ప్రకటించింది.

తూర్పు జర్మన్ సోషలిస్టు, కమ్యూనిస్టు యునైటెడ్‌పార్టీ నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్, పార్టీ నుంచి విద్రోహుల ఏరివేతకు చేసిన ఉత్తరువుల క్రింద శ్రీ గ్రోట్వాల్ క్రిందటి శుక్రవారం నాడు అరెస్టు చేయబడ్డాడనీ, శ్రీ గ్రోట్వాల్‌ను అరెస్టు చేయించి కొన్ని వారాలపాటు ఒక విశ్రాంతి కేంద్రానికి పంపించివేయడం ద్వారా ఉల్‌బ్రిక్ట్ తన మార్గాన్ని నిష్కంటకం చేసుకోడానికి నిర్ణయించుకున్నాడనీ ఈ పత్రిక వివరించింది.

ప్రధాని గ్రోట్వాల్ కొన్ని వారాలపాటు గడుపుడానికి ఒక ప్రదేశానికి బయలుదేరి వెళ్ళాడనీ, ఆ ప్రదేశం పేరు మాత్రం బహిర్గతం చేయబడలేదనీ తూర్పు జర్మనీ ప్రెస్ సర్వీస్ నిన్న ప్రకటించింది.

కొంతకాలం వరకు తాను మరింత స్వేచ్ఛగా వ్యవహరించడానికి అనువుగా ఉల్‌బ్రిక్ట్ ప్రధాని గ్రోట్వాల్‌ను సెలవుమీద పంపించివేసి వుంటాడని పశ్చిమ జర్మనీలోని రాజకీయ పరిశీలనకులు అభిప్రాయ పడుతున్నారు. అయితే, గ్రోట్వాల్ పదవీ భ్రష్టుగా చేసివేయబడ్డాడనే వార్త మాత్రం నిరాధారమైనదని వీరు అంటున్నారు. తూర్పు జర్మనీ జాతీయ, అంతర్జాతీయ విధానాల దృష్ట్యా ఉల్‌బ్రిక్ట్ అట్టి చర్యను తీసుకొని వుండడని వీరు వివరిస్తున్నారు.

# కాన్పూర్‌లో ముంద్రా కొన్న వాటాలు

## యు. పి. అసెంబ్లీలో తీవ్ర చర్చ

లక్నో, ఫిబ్రవరి 14—కాన్పూర్‌లోని బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌కు చెందిన వాటాలలో అత్యధిక భాగాన్ని శ్రీ హరిదాస్ ముంద్రా ఖరీదు చేయడం గురించి నేడు ఉత్తర ప్రదేశ్ విధాన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో దీర్ఘంగా చర్చ జరిగింది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి తరఫున డిప్యూటీ మంత్రి రఫూస్ జాఫ్రీ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ బేరం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి నమ్మకమైన సమాచారమేమీ అందలేదన్నారు.

రాజ్ నారాయణ్: బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌కు చెందిన కంపెనీలకు అప్పులివ్వడానికి స్టేట్ బ్యాంకి నిరాకరించిందనీ, ఆ కార్పొరేషన్ తమ ఐడప్పులో లేనందువలన, కంపెనీల నిధులు ఇతరత్రా బదిలీ చేయబడినందున అప్పు నివ్వజాలమని స్టేట్ బ్యాంకి తెలియజేసిందని రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసా?

డిప్యూటీ మంత్రి:ముందే చెప్పానుగా. విధాన సభ వారికి నివేదించడానికి అనువుగా నమ్మకమైన సమాచారమేమీ రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదు. అల్ప వ్యవధి ప్రశ్న అడిగినపుడు ఒకటి, రెండు రోజులలోనే దానికి సంబంధించిన సమాచారమంతా సేకరించడం సాధ్యం కాదు.

జార్ఖండేరాయ్: ముంద్రా కొన్న వాటాలెన్ని? ఈ మిల్లులలో పెట్టుబడి గరిష్ఠ ప్రమాణం ఎంత?

స్పీకర్: నమ్మకమైన సమాచారమేమీ లేదన్నారుగా. ఇది కూడా దాని కిందకే వస్తుందిగా!

ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ అడ్డు తగిలి బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ కార్యదర్శి వాసిన లేఖ తనకు నేడే చేరిందని, కార్పొరేషన్ రిజర్వులనుంచి డబ్బు ఇతరత్రా వినియోగించబడలేదని ఆ లేఖలో ఆయన వ్రాసినాడనివివరిస్తూ ఆ కార్పొరేషన్ కార్యదర్శి వ్రాసింది మాత్రమే తను చెబుతున్నానని, దీనికి తన బాధ్యత ఏమీ లేదని అన్నారు.

ఉగ్రసేన్: కాన్పూర్‌లోని సుతి మిల్లు మజ్దూర్ సభ కార్యదర్శి ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాస్తూ బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌కు చెందిన కంపెనీల రిజర్వు నిధులను ముంద్రా ఇతరత్రా వినియోగించినాడని వ్రాసిన సంగతి మంత్రికి తెలుసా?

డిప్యూటీ మంత్రి: నాకేమీ తెలియదు.

నారాయణదత్ తివారీ: బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ వాటాలను ముంద్రా కొని, గత సెప్టెంబరు 24 వ తేదీన వాటిలో కొన్నింటిని జీవితభీమా కార్పొరేషన్‌కు అమ్మినాడన్నది తెలుసా?

డిప్యూటీ మంత్రి: దీనికి సమాధానం చెప్పడానికి కొంత వ్యవధి కావాలి.

# గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి: ఆంధ్ర, మద్రాసులకు కేంద్ర సంస్థచే 170 లక్షలు మంజూరు

బొంబాయి, ఫిబ్రవరి 12—ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికిగాను 1958-59 లో మొత్తం 170 లక్షల రూపాయలు ఖర్చు కాగల పథకాలను ఖాదీ కుటీర పరిశ్రమల కమిషన్‌వారు నేడిచ్చట సమావేశమై సిఫారసు చేశారు.

రాష్ట్రాలలో గుర్తించబడిన సంస్థలకు చేస్తున్న సహాయం మొత్తంలో చేరడంలేదు. వానికి ఆమోదించబడిన పథకాలుగాను విడిగా కేటాయింపులు జరుగుతాయి.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల ఖాదీబోర్డు ప్రతినిధులతో గత మూడు రోజులుగా ఖాదీ కమిషన్ చర్చలు జరిపిన అనంతరం చేసిన ఈ నిర్ణయాలు నేడొక ప్రకటన రూపంలో వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్దేశిస్తున్న అంబర్ చరఖా కార్యక్రమం కింద నూలు వడకడంలో శిక్షణ పొందిన వారికి 3,000 సెట్లు అంబర్ చరఖాలు సప్లయి చేస్తారు ఈ కార్యక్రమానికి 27 లక్షల రూపాయలు ఖర్చు జరుగుతుంది. 1958—59 లో 4,000 కుటుంబాలకు పని లభిస్తుంది. గత నవంబరు నెలాఖరుకు ఆంధ్రప్రదేశ్‌లో 9,000 సెట్లు అంబర్ చరఖాలు పంచిపెట్టారు.

ఇలాగే మద్రాసురాష్ట్రంలో 49 లక్షల ఖర్చుతో 13,000 అంబర్ చరఖా సెట్లు పంచిపెడతారు.

గ్రామాలలో చర్మకారుల పరిశ్రమను అభివృద్ధిచేయడానికి గాను మద్రాసులో కేంద్ర మార్కెటింగ్ డిపోను ఏర్పాటుచేస్తారు. మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్ర, బొంబాయి రాష్ట్రాలలోని చర్మకారులకు ఈ డిపో ద్వారా తగిన సహాయం చేస్తారు.

## భీమా కార్పొరేషన్ ఫీల్డు వర్కర్ల సహాయ నిరాకరణోద్యమం

### పెక్కు ప్రాంతాలలో ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 14—జీవిత భీమా కార్పొరేషన్ ఫీల్డు వర్కర్లు ఉద్దేశించిన సహాయ నిరాకరణోద్యమం పెక్కు ప్రాంతాలలో జయప్రదంగా ప్రారంభమైనట్లు ఇక్కడ వున్నవారి ప్రతినిధులు చెబుతున్నారు.

ఇన్సూరెన్సు ఫీల్డు వర్కర్ల జాతీయ ఫెడరేషన్‌కు చెందిన దక్షిణ మండలంలోని ఉన్నతాధికార సంఘం సభ్యుడు శ్రీ ఎం. ఏ. దేశాయ్ నేడిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బెంగుళూరు, నెర్నాకుళం, ఖడ్గవాసల్, బొంబాయి, కలకత్తా, గ్వాలియర్, కాన్పూర్, నాగపూర్ వగైరా ప్రాంతాలనుంచి వచ్చిన వార్తలనుబట్టి ఉద్యమం జయప్రదంగా ప్రారంభమైనదన్నారు. విజయవాడ, గుంటూరు, మచిలీపట్టణంలోని ఫీల్డు వర్కర్లు తమ సహకారాన్ని యివ్వడానికి సిద్ధపడినారన్నారు.

తమ సహాయ నిరాకరణోద్యమాన్ని ఏమ్మాగా పరిష్కరిస్తూ హైదరాబాద్ డివిజనల్ మేనేజరు చేసిన ప్రకటనను శ్రీ దేశాయ్ ఖండించారు. ఫీల్డు వర్కర్లు ఆఫీసులకు హాజరవుతూ మామూలు పనులు చేస్తున్నారని, కాగా కొత్తగా భీమా వ్యాపారాన్ని సంపాదించి, కొత్త ఏజెంట్లను మాత్రం ఏర్పాటుచేయడంలేదన్నారు. ఈ ఉద్యమంతో సంబంధంలేదని వ్రాసి యివ్వకపోతే ఉద్యోగాలనుంచి తొలగించబడగలరని క్రమశిక్షణ చర్య తీసుకోగలమని, హాజరుపట్టీలో సంతకం చేయనివ్వమని, బెదిరింపులతో కార్పొరేషన్ ఇన్‌స్పెక్టర్లు వ్యవహరిస్తున్నారని శ్రీ దేశాయ్ ఆరోపించారు. ఇలా చేయడం భీమా కార్పొరేషన్ వారు ఆచరణలో లాకౌట్ చేసినట్టు కాగలదన్నారు. ఇలా అవాంఛనీయమైన చర్యకు కార్పొరేషన్ దిగితే, చట్టరీత్యా కొన్ని ఫలితాలను అనుభవించవలసి వస్తుందని హెచ్చరించారు.

## రహదారుల మంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 14—రహదారుల శాఖామంత్రి శ్రీ యం. నరసింగరావుగారు 16 వ తేదీన కారులో బయలుదేరి వరంగల్, గాంధీనగర్, వర్ధన్నపేటలు పర్యటించి, సూర్యాపేట సాయంత్రానికి తిరిగి వస్తారు.

## బస్సు ప్రమాదంలో ఒకని మరణం, 9 మందికి గాయాలు

### కడప-చెన్నూరు మధ్య

కడప, ఫిబ్రవరి 14—నిన్న సాయంకాలం కడప నుంచి చెన్నూరుకు వెళ్ళిన ప్రయాణీకుల బస్సు దారిలో ప్రమాదానికి గురి అయింది. ఈ సందర్భంలో పదిమంది ప్రయాణీకులు గాయపడ్డారు. వారిని కడప హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. వారిలో ఒకడు (వయస్సు 60 ఏళ్ళు) ఆస్పత్రిలో మరణించాడు. మిగిలిన తొమ్మిది మంది ఆసుపత్రిలో చేర్పబడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా వున్నదని మెడికల్ సూపరింటెండెంటు చెబుతున్నారు.

పోలీసులు ఈ విషయం తెలియజేయడమైనది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులలో క్రమ శిక్షణా రాహిత్యం నివారణ

## హైపవర్ కమిషన్ నియమించాలని లోకసభలో అనధికార తీర్మానం ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—విద్యార్థులలో క్రమశిక్షణ రాహిత్యం, దౌర్జన్యచర్యలు, రౌడీతనం మున్నగు వాటికి కారణమైన నిరాశాభావానికి గల కారణాలను పరిశీలించడానికి ఉన్నతాధికారాలు గల కమిషన్‌ను నియమించాలని శ్రీమతి ఇలాపాల్ చౌధురీ ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై లోకసభ నేడు సమగ్రంగా చర్చలు జరిపింది.

శ్రీమతి ఇలాపాల్ చౌధురీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, విద్యార్థులలో అశాంతికి కారణం ఇళ్లలో అసంతృప్తికరమైన ఆర్థిక పరిస్థితులు, చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాలకు అవకాశం లేకపోవడం, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య వ్యక్తిగతమైన అనుబంధం లేకపోవడం, ఉపాధ్యాయులకు తక్కువ వేతనాలు, విద్యలలో రాజకీయపక్షాల జోక్యం మున్నగునవి అని అన్నారు.

ఈ పరిస్థితిని చక్కబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్వహించాలని, గ్రామీణ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలని, విద్యార్థులలో రాజకీయ చర్యలను అరికట్టడానికి పాఠశాలల కళాశాలల అధికారులకు ఇతోధికంగా అధికారా లివ్వాలని సూచించబడింది.

శ్రీ ఆర్. ఖాదిల్‌కర్ (స్వతంత్ర-బొంబాయి) ప్రసంగిస్తూ, కమిషన్‌ను నియమించడం ఈ సమస్య పరిష్కారానికి వ్యతిరేక దృక్పథమని, క్రమశిక్షణలేదని, రౌడీతనం ప్రబలిందని విద్యార్థులను నిందించి లాభంలేదని, యుద్ధానంతర ప్రపంచంలో క్రమశిక్షణ రాహిత్యమనేది విద్యార్థులలో ప్రధాన లక్షణమని, రాజకీయ పక్షాలను ఆక్షేపించికూడా ప్రయోజనంలేదని, ఎందుకంటే పాలక పక్షం వాటాకూడా దీనిలో చాలా కలదని అన్నాడు.

ఒక ప్రముఖ కాంగ్రెస్‌కార్యకర్త ఒక విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సలర్‌గాను, మరొక సందర్భంలో కాంగ్రెస్ కార్యకర్త ప్రిన్సిపాలుగాను నియమించబడ్డారని ఆయన అనగా సభ్యులు "సిగ్గు, సిగ్గు" అని కేకలు వేశారు.

శ్రీ ఖాదిల్‌కర్ యూనియన్ ప్రభుత్వం విద్యాశాఖను విమర్శిస్తూ, విద్యాసంస్థలలోని ప్రస్తుత పరిస్థితుల సుదూర పరిణామాలను విద్యాశాఖ గ్రహించలేకపోతున్నదన్నాడు. "ఆకర్షణీయమైన కరపత్రాలు పుస్తకాలు ప్రచురించడం వల్ల విద్యారంగంలో ఘనంగా ఏదో సాధిస్తున్నామని విద్యాశాఖ భావిస్తున్నట్టు తోస్తుంది." అని ఆయన తీవ్రంగా అన్నాడు. విద్యా కేంద్రాలలో విద్యార్థి వసతి గృహాల ఏర్పాట్లు చేయాలని, ట్యుటోరియల్ పద్ధతిని నిర్బంధంగా అమలుపరచాలని కాలేజీలలో విద్యార్థుల సంఖ్యను పరిమితం చేయాలని, పరీక్షా పద్ధతి మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ దివాన్‌చంద్ శర్మ (కాంగ్రెస్-పంజాబ్) ప్రసంగిస్తూ, గొప్ప ఆదర్శం లేకపోవడమే విద్యార్థులలో నిరాశకు, క్రమశిక్షణ రాహిత్యానికి కారణమన్నారు.

డాక్టర్ కె. బి. మీనన్ (పి. ఎస్. పి. కేరళ) ప్రసంగిస్తూ క్రమశిక్షణరాహిత్యం నిరాశాభావ లక్షణమన్నాడు. "పసిపిల్లలు సుఖమైన ఇళ్ళు, మంచి పాఠశాలలువుంటే బాగా అభివృద్ధి చెందుతారు. దురదృష్టవశాత్తు ఈ దేశంలో నూటికి 90 యిళ్ళు దరిద్రంతో వుంటాయి. తగిన సౌకర్యాలు కల్పించలేవు. అలాగే తండ్రులలో నూటికి 99 మంది ఆధునిక ప్రపంచంలోని పరిస్థితులను ఎదుర్కొనడానికి అనుగుణంగా తమ పిల్లలకు శిక్షణ యివ్వలేనివారు." అన్నాడు.

డాక్టర్ మీనన్ యింకా తన ప్రసంగం ముగించక ముందే లోక సభ చర్చలు సోమవారానికి వాయిదా పడ్డాయి.

## స్వదేశానికి మాక్మిలన్ పునరాగమనం

### కామన్‌వెల్త్ పర్యటన పరిసమాప్తి

లండన్, ఫిబ్రవరి 14—రష్యాతో 'శిఖరాగ్ర' చర్చలను జరపడం విషయంపై తాను అనుసరిస్తున్న వైఖరి పట్ల తాను పర్యటించి వచ్చిన కామన్‌వెల్త్ దేశాలన్నీ కూడా సంపూర్ణమైన ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశాయని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేడిక్కడ వివరం చేశారు.

ప్రధాని మాక్మిలన్ సుమారు 30 వేల మైళ్ళ దూరం ప్రయాణించి ఆసియాలోని కామన్‌వెల్త్ దేశాలలో పర్యటించి స్వదేశానికి తిరిగి వచ్చారు. గత ఆరు వారాలలోను ఆయన ఇండియా, పాకిస్తాన్, లంక, న్యూజిలెండ్, ఆస్ట్రేలియాలలో పర్యటించారు.

'శిఖరాగ్ర' సమావేశం జరగడానికి ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలన్నది తన అభిమతమని, అయితే 'శిఖరాగ్ర' సమావేశానికి తగు ఏర్పాట్లు రాయబారి కార్యాలయాల ద్వారా పూర్తి చేయబడినప్పటికీ తన కేమీ అభ్యంతరం లేదని ప్రధాని మాక్మిలన్ ఆదినుంచి స్పష్టం చేస్తున్నాడు.

కమ్యూనిజం పట్ల ఇండియా ఎట్టి వైఖరిని అనుసరిస్తున్నదని ప్రశ్నించగా, "మనవలెనే భారతీయులుకూడా పూర్తిగా కమ్యూనిస్టు వ్యతిరేకు" లని ఆయన బదులు చెప్పాడు.

ఇండియా కమ్యూనిస్టు సిద్ధాంతానికి పూర్తిగా వ్యతిరేకమైన విధానాలను అనుసరిస్తున్నదనీ, ఇండియా సైనిక సంధులను నిరసిస్తున్నదనీ మాట నిజమే అయినప్పటికీ, అది దాని అభిప్రాయాలను మనం గౌరవించడానికి ప్రతిబంధకం కారాదనీ ఆయన వివరించాడు.

ఫాక్‌లెండ్ దీవులకు దక్షిణంగా వున్న అంటార్కిటిక్ ప్రాంతంపై 400 ఏళ్లుగా తనకు వున్న హక్కులను వదులుకొనజాలనని చిలీ అధికార పూర్వకంగా ప్రకటించింది.

## బ్యాంకుల కార్యక్రమ పరిశీలన బిల్లు

### లోకసభలో ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—షెడ్యూల్డ్ బ్యాంకులను జాతీయం చేయడం నిమిత్తం వాటి కార్యకలాపాలను పరిశీలించడానికి లోకసభ సభ్యులు, ఆర్థిక నిపుణులుగల ఒక సంఘాన్ని నియమించాలని కోరుతూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామేశ్వర్ తాంతియా లోకసభలో ప్రతిపాదించ దలచుకున్న అనధికార తీర్మానం కార్యక్రమానికి సంబంధించిన కొంత చర్చ తర్వాత ఆయన అభ్యర్థన మేరకు ఉపసంహరించుకోబడింది.

ప్రతిపక్ష సభ్యులు "వద్దు వద్దు" అని కేకలు వేయగా, కాంగ్రెస్ సభ్యులు "ఉపసంహరించుకోవచ్చు" అని కేకలు వేశారు. స్పీకరు స్థానంలో వున్న డిప్యూటీ స్పీకరు సర్దార్ హుకుంసింగ్ "శ్రీ తాంతియా తన తీర్మానం వుపసంహరించుకొనడానికి సభ వారు అనుమతించారా?" అని ప్రశ్నించాడు.

"ఆయన తీర్మానాన్ని అసలు ప్రతిపాదించకనే పోయినప్పుడు ఉపసంహరణకు అనుమతి ఎందుకు?" అని కొందరు వాదించగా, తను కూడ ఆ విధంగానే అభిప్రాయ పడుతున్నానని, అయినా జాగ్రత్తకోసం సభవారిని ఆ ప్రశ్న అడిగానని హుకుంసింగ్ అన్నాడు.

ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ప్రసంగిస్తూ, తీర్మానం ఇది వరకే సభవారి వద్దవుంది గనుక చర్చ జరగడం మంచిదన్నాడు. శ్రీ జై పాల్‌సింగ్ (స్వతంత్ర), శ్రీ బ్రజ్‌రాజ్ సింగ్ (సోష) శ్రీ ముఖర్జీని సమర్థించారు.

## శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారికి సుస్తి

### వారిని చూడ్డానికై ముఖ్యమంత్రి ప్రయాణం

హైదరాబాద్, ఫిబ్రవరి 15—అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి ఢిల్లీలో అకస్మాత్తుగా సుస్తి చేసిందని, వెల్లింగ్టన్ నర్సింగు హోమ్‌లో చేర్చబడినారని, ఇప్పుడు కొంచెం సుమారుగానే వుందని తెలిసింది.

తిరుపతి నుంచి మద్రాసు మీదుగా నేటి ఉదయం ఇక్కడికి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఢిల్లీకి టెలిఫోన్‌చేసి శ్రీ సత్యనారాయణరాజుగారి ఆరోగ్యం సంగతి విచారించి తెలుసుకున్నారు. ఆయనను చూడ్డానికై రేపు ఉదయం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఇక్కడి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లనున్నారు.

## నెహ్రూ, జహీర్‌షాల ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కలోనియలిజం పట్ల రెండు దేశాల అభిప్రాయాలను, విధానాలను పునరుద్ఘాటిస్తూ లక్షలాది ప్రజల కడగండ్లకు కారణమై, శాంతి, స్వాతంత్ర్యాలకు ప్రమాదం తెచ్చి పెడుతున్న అల్జీరియాలోని ప్రకృత పరిస్థితి పట్ల ఆఫ్ఘనిస్తాన్ రాజు, ఇండియా ప్రధాని తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. ఇతర వర్గాల న్యాయసమ్మతమైన ప్రయోజనాల దృష్ట్యా అల్జీరియన్ ప్రజలకు స్వాతంత్ర్యం లభించదగు విధంగా ఈ సమస్య త్వరలో పరిష్కారం కాగలదనే ఆశను వీరు వెలిబుచ్చారు.

ఉభయ దేశాల మధ్య ఇప్పుడు వున్న సంబంధాలను మరింతగా దృఢతరం చేయాలన్న సంకల్పాన్ని ఆఫ్ఘన్ రాజు జహీర్‌షా, ప్రధాని పండిట్ నెహ్రూలు ఈ ప్రకటనలో వెలిబుచ్చారు కూడా.

### జుమ్మామసీద్ సందర్శన

ఆఫ్ఘన్ రాజు జహీర్‌షా నేటి మధ్యాహ్నం భారత సైన్యం ఇటపించిన అశ్వ ప్రదర్శనను చూసి తిరిగి వస్తూ జుమ్మా మసీదును సందర్శించారు. అశ్వ ప్రదర్శనలో ప్రతి ఏటా ఉత్తమాశ్వానికి బహుమతి ఇస్తూ వుండడానికి ఒక కప్పును ఇచ్చారు.

ఉదయం ఆయన 3,000 మంది ఢిల్లీ బాల బాలికల విన్యాసాన్ని తిలకించారు. భారత సంస్కృతి సంబంధాల సంఘం అధ్యక్షుని హోదాలో ఇండియా విద్యా మంత్రి శ్రీ ఆజాద్ చేసిన విందులో పాల్గొన్నారు. ఈ విందుకు ఆహ్వానించబడిన వారిలో ప్రధాని పండిట్ నెహ్రూ కూడా ఉన్నారు.

జహీర్‌షా పార్లమెంటు ఉభయ సభలను కొన్ని నిమిషాలపాటు దర్శించారు. రాజ్య సభ అధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణన్ గారు, లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు తన గౌరవార్థం చేసిన విందులో పాల్గొన్నారు.

సాయంకాలం తన గౌరవార్థం జమీయత్ ఉలెమా హింద్ సంస్థ చేసిన విందులో కూడా ఆయన పాల్గొన్నారు.

ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్‌కు నేటి మధ్యాహ్నం ప్రధాని పండిట్ నెహ్రూతో కూడా వెళ్ళినపుడు తొలిసారిగా ఆయన గ్లైడర్‌ను ఆరోహించారు.

## రంగూన్‌కు హోచిమిన్ ఆగమనం

### ప్రెసిడెంట్ విన్‌మాంగ్, ప్రధాని ఉనుల స్వాగతం

రంగూన్, ఫిబ్రవరి 5—నాలుగు రోజుల సుహృద్భావ సందర్శన నిమిత్తం ఉత్తర వియత్నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హో చి—మిన్ నేడు కలకత్తా నుంచి ఒక ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానంలో రాగానే 21 ఫిరంగులు ఆయన గౌరవార్థం ప్రేల్చబడినాయి.

బర్మా ప్రెసిడెంట్ ఉ విన్‌మాంగ్, ప్రధాని ఉను, మంత్రులు, విదేశ రాయబారులు ఆయనకు స్వాగత మిచ్చారు. బర్మీస్ విమాన దళానికి చెందిన నాలుగు జెట్ విమానాలు ప్రెసిడెంట్ హో వస్తున్న విమానానికి రక్షణగా వెళ్ళి, రంగూన్ విమానాశ్రయానికి గొనివచ్చినవి.

బర్మీస్ సైనిక పటాలం నుంచి ఆయన సైనిక వందనం స్వీకరించారు. విమానాశ్రయం నుంచి ప్రెసిడెంట్ విన్‌మాంగ్ భవనం వరకు గల నాలుగు మైళ్ల దూరం ఆయన వెడుతూ వుండే రోడ్డు కిరువైపుల నిలిచిన ప్రజల హర్షధ్వానాలు చేశారు.

బర్మా ప్రెసిడెంట్ విన్‌మాంగ్ డాక్టర్ హోకు స్వాగత మిస్తూ, కలోనియల్ ప్రజల స్వాతంత్ర్య సంసిద్ధికి చేసిన కృషి వల్లను పునరుజ్జీవనం పొందిన ఆగ్నేయ ఆసియా నాయకుడుగాను బర్మీస్ ప్రజల ఆదరాభిమానాలను మీరు చూరగొన గలిగారని అన్నాడు.

డాక్టర్ హో సమాధాన మిస్తూ, బర్మీస్, వియత్నమీస్ ప్రజలు తమ దేశాలకు స్వాతంత్ర్యం సాధించడంలో ఎమ్మెల్యంగా పర్తించారని అన్నాడు.

వియత్నమీస్ ప్రజల ప్రతిఘటనోద్యమం లోను, ఆ తర్వాత శాంతి స్థాపనలోను వియత్నామ్‌కు బర్మీస్ ప్రజలు చేసిన సహాయం, సమకూర్చిన అండదండలు లగణ్యమైనవని ఆయన ప్రసంగించాడు.

సాయంకాలం రంగూన్ పుర మందిరంలో డాక్టర్ హోకు పౌర సన్మానం జరిగింది.

### ప్రెసిడెంట్ ప్రసాద్‌కు, నెహ్రూ సందేశం

ఉత్తర వియత్నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హోచిమిన్ ఇండియా నుంచి రంగూన్‌కు బయలుదేరడానికి ముందు ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్‌కు, ప్రధాని పండిట్ నెహ్రూకు ఒక సందేశాన్ని అందజేస్తూ అందులో ఈ విధంగా పేర్కొన్నాడు :—

"మీ దేశంలో నాకు లభించిన ఆదరణకు నేను అమిత సంతోషం పొందాను నా రాకవల్ల మన ఉభయదేశాల స్నేహం బలపడడమే గాక, ఆసియాలోను, ప్రపంచంలోను శాంతి స్థాపన కృషికి దోహదం చేయగలదు. ఉదార దృష్టి గల మీ నాయకత్వంలో ఇండియా ఇతోధికంగా అభ్యున్నతి సాధించగలదనే నేను విశ్వసిస్తున్నాను."

## వివిధవ్యాసానుబంధం

# గుణనిధి పాత్ర చిత్రణలో శ్రీనాథుని శిల్ప చాతురి

మరా పురాణాల్లోను ప్రబంధాల్లోను ఉపాఖ్యానా లనేకం ఉన్నాయి. పాండురంగ మాహాత్మ్యంలోని 'నిగశర్మో పాఖ్యానం' తెనాలి రామకృష్ణుని ప్రతిభా సంపన్నతకు తార్కాణం:

శ్రీనాథుని 'కాశీ ఖండం' లయోపిండం. ఈ లయోపిండం లోనిదే 'గుణనిధ్యుపాఖ్యానం' ఇందరి కథ శివరాత్రినాడు గుణనిధి శివకైవల్య పదం పొందిన చరిత్ర.

శ్రీనాథుడు శైవారాధకుడు. భీమఖండం, శివరాత్రి మాహాత్మ్యం ఈతని శైవ మతాభిమానం చాటుతున్నవి ఇతడు గొప్ప పండితుడు. విశుద్ధమైన శబ్దజాలము కలవాడు. అందుచేతనే అనేక యుగకర్తయై ప్రకాశించినాడు. కవి సార్వభౌముని ధారాశుద్ధి అస్ఖలితమును, గంభీరము నైనది. స్వభావ రమణీయత ఈతని కావ్యాల్లో గోచరిస్తుంది.

ఇట్టి మహనీయుని గూర్చి వేమభూపాలుడు 'కాశీ ఖండంలో' ''ఈ క్షోణి న్నిను బోలు

శ్రీ
వేదం రామశాస్త్రి

సత్కవులు లే రీనాటి కాలంబునన్'' అని నుడివిన మాట సాహిత్యారాధకులు ప్రశంసించుట యుక్తం ఇక ప్రకృత కథను ప్రారంభిద్దాం:

కాంపిల్య పురమునందు యజ్ఞదత్తు డనే బ్రాహ్మణు డుండేవాడు. అతడు వేద వేదాంగములతో నిష్ణాతుడు. ఇంతేకాదు; యజన యాజన కోవిదుడు! ఇతని కుమారుడే గుణనిధి.

గుణనిధి గొప్ప సౌందర్యరాశి. ఈతనికి అష్ట వర్ష ప్రాయమునందే ఉపనయనము గావించి, 'ఆచార్యు' నొద్ద చదువవేసిరి. ఇతడు చదువక, ద్యూతక్రీడారతుడై ఆచార నియమాలను వదలి జూదరులతో రాత్రిం బవళ్ళూరి వెంట సోమరి వలె తిరుగుచుండెను. అంతేకాక బ్రాహ్మణాచారమంటే పరిహాసం చేసేవాడు గుణనిధి. అగ్నిహోత్ర విధానమంటే అలుక. సంధ్యావందన మన్న వక్రశ్రద్ధ. గీత, వాద్య, వినోదము లన్నచో ఇనుమిక్కిలి ప్రీతి. పరమ నాస్తికుల చెలిమి, విటులతో విహారము పెద్దరికం కొంచెం కూడా లేకుండా చేసింది గుణనిధిని!

ఈ విధంగా కొంతకాలం గడచింది. జూదములలో తల్లి ఆభరణాలను అమ్మి 'పందెం' పెట్టుతూండేవాడు. దురభ్యాసములలో నిమగ్నుడైన కుమారునితో తల్లి 'దుర్మార్గుల చెలిమి వద్దు, సాధు సాంగత్యం చేయు' అని ప్రతిరోజూ స్వాభిమానంతో బోధిస్తూండేది.

యజ్ఞదత్తుడు గృహ కృత్యాల లోనూ, రాచ కార్యముల లోనూ నిమగ్నుడగుటచేతే కొమరుని వర్తన పరామర్శింప లేకయుండెను.

ఒక్కగా నొక్క కుమారుడు. అందుచే యజ్ఞదత్తుని భార్య ధూర్తుడైన తన కుమారుని దుశ్చేష్టలను భర్త నెరుగనీయక దాచుచుండెడిది. 'గుణనిధి ఏడీ' అని ఆమెను ప్రశ్నించినప్పుడు 'ఇంత దనుక నా యొద్దనే యుండి, ఇప్పుడే చదువుటకు పోయినాడు', అని సమాధాన మొసగెడి దామె.

ఈ ప్రకారం గుణనిధి వయః కావ్య సంపుటిలో షోడశ వర్షములు 'గాలికి' గడచినవి. 'గృహ్యోక్త' ప్రకారం గృహస్తుని చేశాడు కుమారుని యజ్ఞదత్తుడు.

ఒకనాడు గుణనిధి తల్లి మిక్కిలిస్నేహార్ద్ర హృదయయై కుమారుని సాహస కృత్యాలను తలంచి దుఃఖించి ఎలా కర్తవ్య బోధన చేస్తుందో పరికించండి.

'అన్నా! మీ తండ్రి కోపగా డౌనొ కాడొ
యీవు పొనరించు దుర్వృత్త మెరిగెనేని
గల్ల తనములు పలుమారు గప్పివచ్చు
నట్టి నా మీద జంపగ నలుగకున్నె?

మన పెద్ద లెటువంటివారో చూడు—సచ్ఛ్రోత్రియులు— సోమపీథులు. నీ తండ్రి రాజ మాన్యుడు. సత్యరతుడు. వినిర్మలాచార్యుడు. నీ స్నేహితు లన్ననో వేదశాస్త్ర పురాణ విదానిరూధులు. నీ భార్య పదునా ర్వత్సరముల చిన్నది. వీరిని తలచి నీ దుశ్చేష్టలు మానుము.

ఆ మాతృ హృదయం పరివేదన చెంది చెంది మరీ మరీ హెచ్చరిక చేస్తూంది ఏమని!

''విడువక నీవు పట్టణపు
వీధుల వీధుల వెర్రివాడవై
చెడుగుల గూడి దౌర్త్యములు
చేయ మహీశ మణుం డెరింగెనే
విడుచును సోమయాజి మును
వృత్తులు చేకొను వెల్ల భంగులన్
జెడుదువు నీ కతంబునను
జేరయు గూడును లేక పుత్రకా!''

ఇవన్నీ పెడచెవిని పెట్టాడు గుణనిధి. యథాలాపంగా దుర్వ్యసనాలతో సంచరిస్తూనే ఉన్నాడు.

ఒకనాడు యజ్ఞదత్తుడు నవరత్నఖచితమైన తన 'అంగుళీయ'కాన్ని ఒక జూదరి ప్రేల చూచాడు. ఆ యంగుళీయకం ఒక వర్తకుడు ఆ దేశాన్నేలే రాజు కిచ్చాడు. దానిని ఒకనాటి పుణ్యకాలంలో రాజు యజ్ఞదత్తునికి దానం చేశాడు. దానిని సోమిదమ్మకు బహుమాన మిచ్చాడు సోమయాజి. అట్టి అంగుళీయకం తన సామ్మొటను తెలుసుకొని కోపోద్రేకుడై ''ఈ యంగుళీయకం నీకెట్లు కలిగింది? ఉన్న రూపు చెప్పు. తప్పు జెప్పితేని భూపాలు సన్నిధిం బెట్టి నిజంబు దెలిపి దండింతు'అని బెదరించాడు. అజూదరి ''నీకుమారుడు గుణనిధి అంగుళీయకాన్ని జూదంలోవోడి నా కిచ్చినాడు,'' అని సమాధాన మిచ్చాడు.

దీనితో తన కుమారుని దుర్వృత్త వృత్తాంతం విని లజ్జాక్రోధాలు మనస్సులో ముప్పిరి వేసుకొనగా యజ్ఞదత్తునికి. సమయమా మిట్టమధ్యాహ్నం. ఇంటి వద్ద అతిథులు కాచుకూర్చొన్నా రాతిథ్యానికి. వెంటనే యింటికొచ్చాడు; సోమిదమ్మను పిల్చాడు. సోమిదమ్మ వచ్చింది.

శా. 'అంగోద్వర్తన వేళ నీవు దరహా
సాంకూరముల్ లోచనా
పాంగ ప్రాంతము లందిగుర్ప నొక నీ
యాటంబు గల్పించినా
యంగుళ్యాభరణంబు పుచ్చుకొనవా,
యా యుగరం బిప్పుడే
శృంగారింపనిచేత బావకునకున్
జేయన్ హవిర్దానమున్''.

అని ప్రతిన పూని నాడా దీక్షితుడు.

అపుడా దీక్షితాయని ఎన్నో విధాల అనునయించింది. ఫలితం మాత్రం శూన్యం. ఆమె కుమారుని యందుగల మమతచే దాచిన రహస్యాలన్నీ తెలుసుకున్నాడు. కోపమూ ద్విగుణీకృతమైనది. గృహిణితో ఆమె దాచిన కుమారుని దుర్వృత్తాన్ని ఏకరువు పెట్టున్నాడు:—

సీ॥ స్వాధ్యాయ మెన్నండు జదువంగబోకుండ
బోలునే చదువంగ బోయెననుట?
తెల్లవారగనేట దీర్థమాడక యుండ
నను రూపమే తీర్థ మాడెననుట?
సమయామకూలత సంధ్యవార్పక యుండ
వైదగ్ని యే సంధ్య వార్చెననుట?
అరితోడ నగ్నిహోత్రము వేల్వకుండగ
విజ్ఞాన సరణియే వేల్చెననుట
తే. కల్లలాడంగ ఫలమేమి కలిగె నీకు
మాటిమాటికి నేను నీ మాట నమ్మి
యరసి రక్షింపనేరక యునుగు గొడుకు
భ్రష్టు జేసితినేమి చెప్పంగగలదు?

కుమారుని, భార్యను వదలి యజ్ఞవర్మ కొన్ని దినాలకు ఒక శ్రోత్రియుని కుమార్తెను మరల వివాహమాడి సుఖముగ గృహస్థ ధర్మాన్ని చక్కగా నెరవేరుస్తున్నాడు.

గుణనిధి ముందే తండ్రి కోపాన్ని గ్రహించాడు. ఏమి చేయుటకు తోచలేదు. ధనమూ లేదు. విద్యా శూన్యం. కోరిన భోజనం పెట్టే తల్లిని యెడబాసినాడు. తాను పూర్వం చేసిన తప్పిదాల్ని పరసగా నెమరువేసుకుంటూ యోచిస్తున్నాడు.

ఆ రోజు శివరాత్రి. మధ్యాహ్నం దాటింది. సాయంత్రం అయింది. గుణనిధికి ఆకలి మండిపోతూంది. ఇంతవరకూ ఎన్నడూ ఉపవాసం చేసినవాడు కాడు.. అన్నం ఎక్కడ దొరుకునా యని చింతాక్రాంతుడై యున్నాడు.

ఆనాడు శైవు డొక్కడు నగర బాహ్య ప్రదేశంలోని 'శివాలయం'లో జాగారంచేసి నాల్గు జాములకు ఉపహారాన్ని సమర్పింప తలచాడు. భక్తితో అనేక భక్ష్యములతో కూడిన వంటకాల్ని స్వామి నైవేద్యానికి సమకూర్చాడు.

ఇంతలో ఆ త్రోవనే పడిపోతున్న గుణనిధి నాసిక కా వంటకాల వాసన తగిలింది. ఇచ్చ ప్రేరేపించింది. శివాలయాన్ని చేరుకున్నాడు. ఆలయం నృత్య గీత వాద్యాలతో కోలాహలంగా వుంది. ఆకలి గొన్న గుణనిధి ప్రొద్దుపోయే దాకా అక్కడే కాచుకు కూర్చొన్నాడు.

దేవాలయంలోని కోలాహలం తగ్గింది. ఎక్కడివాళ్ళక్కడ నిద్ర పోతున్నారు. తగిన సమయమని తెల్సుకున్నాడు గుణనిధి.

గర్భగుడి ద్వారం ఓరగిలవేసియున్నది. తలుపు గిరనకుండా శరీరాన్ని చల్లగా ప్రవేశపెట్టాడు గుణనిధి గర్భగుడిలోనికి. అక్కడ పక్వాన్నాల్లోవి అపూపసూపాలన్నీ చూచాడు. గుడిలోని దీపిక మిణుకు మిణుకు మంటోంది. ఆ మందకాంతిలో అన్ని పదార్థాల్లూ స్పష్టంగా గాపటంలేదు. కళ్ళు చికిలించి చూచాడు. అన్నపు ఖాండం కన్పించింది. గుటకలు మ్రింగుతూ దానిపైపు చూచాడు. తన వస్త్రాన్ని చించి వత్తివేసి కొంత నేతిని ఆ ప్రమిదలో పోశాడు. కాంతి ఇనుమడించింది.

పక్వాన్నపాత్రాన్ని గైకొని, బాహ్య ప్రదేశంలో భుజించాలనే కోరికతో కావలసినవన్నీ తీసుకుని బయల్దేరాడు గుణనిధి! హఠాత్తుగా వాని కాలి వ్రేలు ఆలయ ప్రాంగణంలో నిద్రించేవాని శరీరానికి తగిలింది.

వాడు వెంటనే ''దొంగ! దొంగ! అని అరచాడు. ఆ కేకలు విని శివాలయంలోని 'తలారులు' వెంబడించారు గుణనిధిని. కొంతదూరం మాత్రమే నరుగెత్తె శక్తి లేనివాడై, నిలబడిపోయాడు. క్రరతో రెండు మోదా రాతనిని. శివ శివ అంటూ అక్కడే ప్రాణం వదిలాడా గుణనిధి.

గుణనిధి మహాపాపి. ఈ పాపిని తీసుకొనిపోవటానికి 'వరుణపాశం'తో యమభటులు ప్రవేశించారు గుణనిధి కళేబరం దగ్గరకు.

త్ర్యంబకుని భటులేమో 'విమానం' తెచ్చారీ తాత్కాలిక భక్తుని కొనిపోవటానికి.

శివ కింకరుల చూచి యమ కింకరులు భయపడి చేతులు జోడించి ''వీడు కులహీనుడు, పితృవాక్య పరాఙ్ముఖుడు, సంధ్యాస్నాన వివర్జితుడు, శివ నిర్మాల్యాపహర్త'' వీనిదగ్గర లేశమాత్ర ధర్మం ఏమైనా ఉన్నదో తెల్పండి. అని కోరారు యమభటులు.

దానికి శివ కింకరులు ఎలా యుక్తియుక్తంగా గుణనిధి భక్తుడని నిరూపిస్తున్నారో పరిశీలించండి!

సీ. అశన మబ్బక యున్ననైనను శివరాత్రి
యోరంత ప్రొద్దులను పనసించె
నోగిరం బుహరింప నొనవెట్టుకొనియైన
వేగు నంతకుం జేసె జాగరంబు
పాత్రావలోకనో పాయంబునకునైన
వెలయించె దీపంబు వెలుగంబార
జూడ నొల్లకయైన జూచె నీశ్వరపూజ
బరులు చేసినయట్టి ప్రసవపూజ
తే. జచ్చె విధి మూడియైనను జంద్రధరుని
నగరి మోసాల బెంద్రోవ నట్టనడుమ
సూక్ష్మ దృష్టి విచారించి చూచినప్పు
డింతకంటెను ధర్మంబు లెవ్విగలవు?

అని వాదించి వివరించి త్ర్యంబక దూతలు యమభటుల వీడ్కొల్పి, దివ్య విమానంలో గుణనిధిని కూర్చొండబెట్టుకొని కైలాసానికి కొనిపోయారు.

ఈ విధంగా 'శివ సాయుజ్యం' పొందాడు గుణనిధి.



ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్ షా మన దేశంలో 15 రోజులు పర్యటించడానికిగాను గత 11 వ తేదీన ఢిల్లీ వచ్చినపుడు, విమానాశ్రయంలో భారత వైమానికదళం ఆయనకు సైనిక వందనం సమర్పించింది

# ఆంధ్రావనికి అందాలు దిద్దిన ఆది కళాస్వరూపాలు

### భామాకలాపం, గొల్లసుద్దులు, యక్షగానాలు, తోలుబొమ్మలు

ఆంధ్ర దేశాన్ని సుభిక్షముగ పరిపాలించిన ఆంధ్ర రాజ వంశాలలో శాతవాహనులు మొదటివారు. వీరు క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దిలో ఆంధ్ర దేశాన్ని పరిపాలించినట్లు చరిత్ర నిరూపణ.!

అప్పటికే ఆంధ్రదేశంలో—సంగీత, నాట్య, వినోద కళలు ప్రచారంలో వున్నట్లు కనిపిస్తుంది.

హాలుడు రచించిన ''గాథా సప్తశతి''లో కూడా నృత్య, సంగీత, వినోదాల ప్రసక్తి మెండుగా కనిపిస్తుంది.

శాతవాహనుల అనంతరం—పల్లవులు, చాళుక్యులు, కాకతీయులూ, విజయనగర రాజులూ, తంజావూరు రాజులూ—ఈ కళలను పోషించారనుటలో సందేహం లేదు—నాటినుంచి నేటి దాకా ప్రజాదరణ, రాజాదరణ అందుతూ, సజీవ కళగా నిలచినవి మూడు కనిపిస్తున్నాయి. అవి: ఒకటి: యక్షగానాలు, రెండు: కూచిపూడి భరత నాట్యం, మూడు: తోలుబొమ్మల ప్రదర్శనాలు.

ఈ తోలు బొమ్మల ప్రదర్శనాలు పండిత పామరులలో వినోదాన్ని అందిస్తూమన్ననల నందుకొంది. అలాగే కురవంజి, యక్షగాన, కూచిపూడి ప్రదర్శనాలు కూడా.

ఈ కళలు 12 వ శతాబ్దంలో చాలా ప్రచారంలో వున్నట్లు కూడా మనం వూహించవచ్చును. పన్నెండవ శతాబ్దివాడైన పాల్కురికి సోమనాథుడు ''పండితారాధ్య చరిత్ర''లో

''భ్రమరులు జాళెముల్ బయనముల్ మెరసి
రమణ బంచాంగ పేరణి యాడువారు
ప్రమధ పురాతన పటు చరిత్రములు
క్రమమొంద బహు నాటకము లాడువారు
లలితాంగ రస కళాలంకార రేఖ
లలవడ బహురూప మాడెడువారు
అమరాంగనలు దివి నాడెడు మాడ్కి
సమరంగ గడలపై నాడెడువారు
అనిరుద్ధగతి యక్కు లాడెడు నట్టి
భావన నొకులపై నాడువారు
భారతాది కథలు చీరల మరగు
నారంగ బొమ్మల నాడించువారు
కడు నద్భుతంబుగ గంధ సూత్రంబు
లడరంగ బొమ్మల నాడించువారు
నారట గంధర్వ యక్ష విద్యాధ
రాదులై పాత్రల నాడించువారు''—

అని కళ్ళకు కట్టినట్లుగా, సవివరంగా వర్ణించినాడు.

ఈ ప్రాచీన కళా ఖండాలు—కూచిపూడి నృత్య భారతికి నిలయమైతే బొమ్మలాట పల్లిలాటి ప్రదేశాలు తోలుబొమ్మలకు నిలయమైంది. యక్షగాన కళకు తంజావూరు నిలయమైతే—కురవంజికి వాడు దక్షిణ భారతంలోని ప్రసిద్ధ యాత్రాకేంద్రాలైన శ్రీశైలం, తిరుపతి నిలయమయింది.

కూచిపూడి భరత విద్యకు మూల పురుషులు బ్రాహ్మలయితే—తోలు బొమ్మల ప్రదర్శనానికి మూల పురుషులు బొందిలీ క్షత్రియులు.

కూచిపూడి గొల్లకలాపానికి మూల పురుషులు తెలుగువారైతే—తోలుబొమ్మల ప్రదర్శనాలకు మూలపురుషులు మహారాష్ట్రులు! యక్షగాన కళాలక్ష్మికి నివాళు లెత్తింది తంజావూరు రాజులు!!

తోలుబొమ్మల ప్రదర్శనాలు తెలుగునాటనే ప్రారంభమని, రాను రాను కారణాంతరముల చేత వారు మలబారు ప్రాంతాలకు వలస వెళ్ళారని చెబుతారు—ఒక పద్దతిని!

ఇక రెండవది: అసలు ఈ తోలుబొమ్మల పుట్టుక మహారాష్ట్ర దేశంలో అని! వారే మహారాష్ట్ర దేశం వదలి తెలుగు భూమిని స్థిరపడ్డారని బలమయిన తార్కాణంగా చెబుతారు—అందుకు ఎన్నో ఉదాహరణలు చూపుతారు—అందులో ముఖ్యంగా—వారు మాట్లాడే భాష మరాఠీ. వారి

''ఎల్లోరా''

నామదేయాలు మహారాష్ట్ర సరిహద్దు వనీ, వారి రూపురేఖా విలాసాలూ అందుకు దగ్గరగానే వుంటాయనీ—చెబుతారు. మొత్తం మీద వీరు మహారాష్ట్రులే అని అనుమానం కలుగక పోదు. ఈ నాటికీ తెలుగునాడున తోలుబొమ్మల ప్రదర్శకులు మాట్లాడే భాష మరాఠీయే—కాని పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతంలో ఒక తోలుబొమ్మల దళం తెలుగు మాట్లాడడం కద్దు!

కూచిపూడి భామకలాపం చెప్పేవారికి సంస్కృతం కొద్దోగొప్పోవచ్చివుంటుంది—అవసరం కూడా! అలాగే ఈ తోలుబొమ్మలవారికీ కొంచం డొక్క శుద్ధీ, వాక్ శుద్ధీ కావాలి—వుంటుంది కూడా! ప్రదర్శనం మధ్యలో అమరకోశంలాంటి వాటినుంచి కొన్ని సంస్కృత శ్లోకాలను ''ఇత్యమరః'' అంటూ వర్ణిస్తూంటారు.

నేటి సినిమాలకు దారి చూపింది నాటి ఈ తోలుబొమ్మల ప్రదర్శనాలే! నేడంటే సినిమాలు వచ్చాయి కాని—నాడు తోలుబొమ్మల ప్రదర్శనమే ఒక సినిమా! ఒక్క మాటలో చెప్పాలంటే ''ఒకనాటి సినిమా— నేటి తోలుబొమ్మలు'' అంటే సరిపోతుం దనుకుంటాను!

## నృత్యభారతి నిలయం-కూచిపూడి

మణిపురి, కథకళి నృత్యాలకు వలెనే కూచిపూడి నృత్యానికి ఒక ప్రత్యేకత వుంది.

కథకళి అక్కడి జాతీయతని ప్రతిబింబించినట్లే—మణిపురి అక్కడి జాతీయతని నిరూపించినట్లే—తంజావూరు నృత్యం వారి జాతీయతను నిరూపించినట్లే—కూచిపూడి భరత నాట్యం, వారి భామకలాపం, దశావతార నృత్యాలు—తెలుగు నృత్య భారతి ప్రతిభను చాటుతాయి—తెలుగు జాతీయతకు ప్రతిబింబా లవుతాయి!!

అన్ని జాతులకువలెనే తెలుగు జాతికి ఒక ప్రత్యేకత వుంది. అన్ని భాషలకు వలెనే తెలుగు భాషకు ఒక ప్రత్యేకత వుంది. ('దేశ భాషలందు తెలుగు లెస్స'అన్నా రనుకోండి) ఇతర కళల కున్నట్లే మన కళలకూ పూర్వ చరిత్ర, విలువ, గౌరవం వుంది!

తెలుగువారి ప్రాచీన చరిత్ర చాలా విలువయినది. భారతీయ నాగరికతకే తెలుగువారు మూల పురుషు లన్నారు ఒకరు. తెలుగువారు రాజ్యాలు ఏలారు, రాజ్యాలు సాధించారు, యుద్ధాలు సల్పారు, దేశాంతర వ్యక్తం చేశారు, చరిత్రను సృష్టించారు.

తెలుగు కుంచె, తెలుగు కలం, కాడి, గొంతు—అన్నీ ప్రత్యేక స్థానాన్ని అందుకున్నాయి.

తెలుగు అన్నలు చెక్కిన స్థూపారామాలకు ఏం లోటు లేదు; తెలుగు కవి కలం చిందించిన కవితాస్రవంతి, అందు వికసించిన కలువలూ ఏం తక్కువవి కావు; తెలుగు నేలను సుక్షేత్రాలుగా చేసిన తెలుగు రైతుచేతి కాడిని ఏం తక్కువ అంచనా వెయ్యనక్కరలేదు. నాడు కవికి ఎంత గౌరవ ముందో రైతుకూ సంఘంలో అంతే గౌరవం వుందన్న సత్యం పోతన్నగారే చెప్పారు.

''.......యప్పుడవు కూడు
భుజించుటకంటె సత్కవుల్
హాలికులైన నేమి?.....'' అన్నారు!

తెలుగువారి కంఠం—సంగీతం దృష్ట్యా—సప్తస్వరాలూ హొయలుగా పలికించి—కిత కితల వాకిట వసంత లక్ష్మిని నిలిపి— వీణానిక్వణాలకు ముక్కు త్రాళ్ళు పోసిన లయబ్రహ్మలు—అంతటి ప్రాచీన చరిత్ర, అంతటి స్వర్ణ చరిత్ర తెలుగు జాతికి వుంది.

దానంలో—ధర్మంలో; శౌర్యంలో—శాంతి వాంఛలో; జాతీయతలో — స్వాతంత్ర్యేచ్ఛలో, కట్టులో—బొట్టులో; బాటలో—మాటలో; పాటలో— ఆటలో; తెలుగువారికి ఒక ప్రత్యేకత వుంది.

తెలుగువాడు ఈయన అనగలిగిన బట్టకట్టు మనకు వుంది. ఈమె తెలుగు ఆడబడుచు అనగలిగిన అలంకారాలు తెలుగు స్త్రీకి వున్నాయి. అలాగే ఈ కళ మాది, ఈ నృత్యం మాది—అని చెప్పగలిగిన నృత్య సంప్రదాయం తెలుగుజాతికి వుంది.

ఎన్నో నూతన సంప్రదాయాలూ, మార్పులూ వచ్చినా, కాలం మారినా, అనుకరణలకు లొంగక, తన ప్రాచీన ఆచారాలనుకట్టుబాట్లను నిలుపుకుంటూ నిలచిన కళలు మూడు—ఒకటి: తోలు బొమ్మల ప్రదర్శనం; రెండు: యక్షగాన రూప నాటకాలు; మూడు: కూచిపూడి భరతనాట్యం!

ఈ కూచిపూడి ఈనాటికీ తెలుగు నృత్య భారతికి నిలయం! అదే కాదు—కూచిపూడి ఆంధ్రుల నృత్య విశ్వ విద్యాలయం!!

నేటివరకూ యువి నిల్తొక్కుకుని నిలచా యంటే గర్వించదగ్గ విషయమే! ఏదైతే ప్రజాదరణ పొందుతుందో అది యుగ యుగాలూ సజీవ చైతన్యంతో విలుస్తుందని మనం అనుకోవాలి!

క్రీస్తుపూర్వం—1500—1000 ల మధ్య మహా భారత యుద్ధం జరిగింది— ఆ మహా సమరంలో కూడా ఆంధ్రుల పాత్ర వుంది—ఆంధ్రులవలెనే నాగులూ, యక్షులూ కూడా చాలా పురాతన జాతివారే.

యక్షుల ప్రాచీన గీతాలే యక్షగానా లనుకుంటాను—అలాగే కురవంజి నృత్యం కూడా చాలా ప్రాచీనమయింది—చాలా ప్రాచీన నృత్యం క్రిందకే వస్తుంది నాగ నృత్యం కూడా.

బెంగాలీలలో లాగా తెలుగువారికి—అందరూ కలిసి (స్త్రీలూ— పురుషులూ) పండుగలకు నృత్యంచేసే ఆచారం లేదు. బెంగాలులో ''గర్బ'' నృత్యం అని అందరూ కలిసి చేస్తారు—ఇది చక్కని ఆనందపూరితమయిన జానపద నృత్యం.

నాగజాతివారు మొదటినుంచీ విన్నవ భావాలను కలిగుండి వారి ప్రత్యేకతలను నిలుపుకోచూసినట్లు కనిపిస్తుంది. ఆంధ్రులు కూడా రకరకాలుగా—ప్రస్థానయాత్రసాగిస్తూ—ప్రత్యేకతలను నిలుపుకొంటూ—నిరంకుశ పరిపాలకులను ఎదిరిస్తూ—చివరకు పోరాటాలు సల్పి—రాజ్యాలు జయించి, పాలితులు అయ్యారు. తెలుగు భాషనీ, సంస్కృతినీ, కళలనీ పెంపొందించుకున్నారు. తెలుగు దేశాన్ని—సంగీత, నృత్య, చిత్ర లేఖన కళలతో ఆపాదమస్తకమూ తీర్చి దిద్దుకున్నారు. నాటినుంచి నేటిదాకా ఆంధ్రులు తమ ప్రత్యేకతలను నిలుపుకుంటూ—జాతీయ గౌరవాన్ని అందుకుంటూనే వున్నారు.

మొత్తంమీద చూస్తే—భారతదేశంలో తెలుగు సంస్కృతికి వున్నంత విలువ, గౌరవం మరెవరికీ లేదనే చెప్పవలసి వుంటుంది—ఈ విషయంలో ఒక ప్రముఖ వినిమాటలను యిక్కడ ప్రస్తావిస్తాను:

సుప్రసిద్ధ పురాతత్త్వ శాస్త్రజ్ఞులు, (జాయింట్ డైరెక్టర్, ఆర్కియాలజీ, భారత ప్రభుత్వం) టి. ఎన్. రామచంద్రన్‌గా రన్నట్లు ''భారతీయ నాగరికతకే మెరుగులు దిద్దింది తెలుగు సంస్కృతి''—దీనికి అనువాదం అనవసరం—దీనికి తార్కాణంగా అమరావతి స్థూపారామాలను చూపిస్తే చాలు అనుకొంటాను!

అమరావతి స్థూపారామాల చిత్రకళల దృష్ట్యా ప్రపంచ విఖ్యాతి బడసిన ఆంధ్రుల చరిత్ర, కూచిపూడి నృత్యకళాలక్ష్మి ద్వారా చరిత్ర సృష్టించుకున్న ఆంధ్రజాతి, తోలుబొమ్మలూ మొదలగు ప్రాచీన కళల ద్వారా ఖండాంతరాలలో కూడా ఆంధ్ర సంస్కృతికి లభించిన గౌరవ ప్రతిష్ఠలూ ఈనాటికీ ఆంధ్రులు గర్వించదగ్గ స్వర్ణ చరిత్రగా—చరిత్ర పుటలలో అరుణారుణమై ప్రకాశిస్తుంది!

సరే! ఇదంతా గర్వించదగ్గ విషయమే! కాని నేడు ఈ కళలు ఎంతవరకూ ఆదరించబడుతున్నా యనేదే నేటి ప్రశ్న? ఈ ప్రశ్నకు సమాధానం ఒక్కటే—అది—మాటల్లోనే కాని, చేతల్లో ఈ కళలకు నేడు ఆదరణ, పోషణ లేదు!

అయితే మన ప్రాచీన కళా ఖండాలు యిలా నిరాదరణతో రాను రాను కనుమరుగై పోవలసిందేనా? అనుకరణ కళారూపాలు మననెత్తిన ఎక్కి తాండవం సలుపవలసిందేనా?

దీనికి ఎవరికి వారు—సమాధానం చెప్పుకోవాలి! ఇది ఏ ఒక్కరి విషయం కాదు. జాతి ఉమ్మడి సమస్య! జాతి చరిత్రకు వెన్నెముక! దేముడి పెళ్ళికి అందరూ పెద్దలే—కర్తలే!

దేవుడూ, అర్చకులూ, భక్తులూ—మధ్య ఎలాటి సంబంధం, బాంధవ్యం వుందో—అలాటి సంబంధమే యిక్కడా వర్తిస్తుంది.

ఈ కళలు దేవతా స్వరూపాలు అనుకుందాము, వాటి అర్చకులు నృత్య కళా చక్రవర్తులు అవుతారు—చూసే మనం ఆరాధకుల మన్నమాట!

ఈ ఆశయంతో, ఆరాధనాభావనతో, విశ్వభావనా పురోగమన పథాల వెంట మనం యాత్ర సాగించాలి. విజ్ఞాన,వైజ్ఞానిక యాత్రకు అవధి మైలురాయి అంటూ లేదు! వీటి పునరుద్ధరణకు ప్రతి తెలుగు హృదయం కంకణం కట్టాలి—తెలుగు కళావాణి చేతులలోని వీణాక్వణం ప్రపంచ హృదయంలో ప్రతిధ్వనింపజేయాలి!

## కూచిపూడి ప్రాచీన గాథ

''కృష్ణా ముకుందా మురారే''
జయ
కృష్ణా ముకుందా మురారే''

అన్న కృష్ణపరమాత్మ ధ్యానపరమైన కీర్తన విననీ తెలుగు హృదయం వుండదు. ఆ కీర్తన మధురిమకు పరవళ్ళు తొక్కని తెలుగు గుండె అరుదు !

ఆ కీర్తనని గానం చేసుకుంటూ కృష్ణానదీ తీరం వెంట ఒక మహానుభావుడు, యోగిపుంగవుడు — ఎచటికో వెడుతున్నాడు!

ఆ కీర్తన లాలిత్యానికి, అందలి భక్తి పారవశ్యతకు కృష్ణవేణమ్మ తన ఆనందాన్ని చూపడానికా అన్నట్లు చిరు కెరటాల ద్వారా చిందులాడుతూంది. పచ్చిక చిరు గాలితో తన్మయత్వంలో మునిగిందా అన్నట్లు — అటూ ఇటూ వూగిసలాడుతూంది; ఆకాశాన పక్షి సమూహం రెక్కలు విప్పుకొని విహరిస్తూ మహానుభావుని భక్తిపూరిత సంగీత గాన మాధురికి నీరాజనాలు అర్పిస్తూందా అన్నట్లు కిలకిలా రవాలతో విహంగ మార్గాన విహరిస్తున్నాయి. ఆలమందలు ఒక్కసారిగా తలలు పైకెత్తి తన రాధా మాధవునికి పరమైన గానం చెవిని పడగానే ఆనందంతో ఉప్పొంగి హృదయాంజలులు ఘటిస్తున్నాయా అన్నట్లు గంగడోళ్ల గంటలు గణగణ నినాదాలతో ప్రతిధ్వనిస్తున్నాయి.

కుహు కుహూ రాగాల తేలియాడే మత్తు కోకిల గాన రాగ డోలికలలో వూయల లూగే సంగీత మధుహృదయుడా అన్నట్లు రొగేవ ఒక బాలుడు గోగణాన్ని తోలుకుంటూ, పచ్చికను చిల్చుకుంటూ — ఏదో తన్మయత్వంతో — ఎక్కడికో చూపులనూ — చెవులనూ సారించి ముందుకు వెడుతున్నాడు.

రాను రాను దగ్గరగా — ఇంకా దగ్గరగా— చెవులలో గింగురు మంటూ — వసంత ఋతువును హృదయ సీమలో జ్ఞాపకం చేస్తూంది—

''కృష్ణా ముకుందా మురారే
జయ
కృష్ణా ముకుందా మురారే''
అంటూ!

ఎదురుగుండా ఓ పరబ్రహ్మ స్వరూపుడు వాణీకరవీణాక్వణంలాగ ప్రతిధ్వనించే కంఠధ్వనితో, కళాభారతి విజయమూ అన్నట్లు నిగనిగ మెరుస్తూ మురిపిస్తూన్న నేత్రద్వయంతో ప్రత్యక్షమయారు. చూశాడు ఆ బాలుడ ప్రత్యక్ష దేవ దర్శనంలాగా తన్మయుడై పోయాడు ఆ సమయంలో ఆ బాలుడు!

''నమస్కారం — మహానుభావా'' అంటూ ఆ మహానుభావుని పాదాలను తాకి — ఆశీస్సు లన్నాడు!

ఈ కుర్రవాని రూపురేఖావిలాసాలూ, నమ్రతా చూచిన ఈ యోగిపుంగవునికి ఆ సమయంలో — ఆ ప్రదేశంలో — ఏదో కళాజ్యోతి తళుక్కుమంది. ఈ గడ్డ నృత్య కళా నిలయానికి తగిన దనుకున్నాడు. తను ఆశించిన కళా సరస్వతికి యిదే తగిన చోటు అని నిర్ధారణ చేసుకున్నాడు.

తన పవిత్ర హస్తద్వయంతో, నిండు పున్నమ లాంటి కళా హృదయంతో — ''నృత్య కళారాధనకు పూనుకొమ్మని, ఈ ప్రదేశమే నృత్య భారతి నిలయమని'' ఆశీర్వదించాడు ఆయన!

ఆయనే జగత్ ప్రఖ్యాతి గాంచిన, ఆంధ్ర నృత్య సంప్రదాయానికి మూలపురుషుడు—సిద్ధేంద్రయోగి!

ఆ ప్రదేశమే — దక్షిణాపథంలో భరత శాస్త్ర ప్రమాణంగా వికసించిన — నృత్య కళారాధనకు ఆదర్శ కళా తపస్వులను అర్పించిన నృత్య భారతి కళా క్షేత్రం కూచిపూడి — ఆదే ఆంధ్రుల నృత్య విశ్వవిద్యాలయ ప్రధాన కేంద్రం అయిన కూచిపూడి !

ఈ సమయమే — మొగల్ సామ్రాజ్యం మూడు పూవులూ, ఆరు కాయలూ కలిగి—మహోన్నత స్థితిలో వున్న సమయం. మన సంగీత, సాహిత్య, నృత్య కళా భారతి చైతన్యంతో, నవ నవోన్మేషంగా పెంపొందుతున్న సమయం అది. అదే మొగల్ సామ్రాజ్య లక్ష్మికి ఢిల్లీ రాజ్య రమను అధిష్ఠించి పరిపాలిస్తూన్న పవిత్ర సమయం! నాటిదే ఈ కూచిపూడి బృహత్కథ! ఆ సిద్ధేంద్ర యోగి రచించినదే పారిజాతాపహరణం!

భరత ముని చెప్పిన శాస్త్ర పద్ధతులలో—భావ, రాగ, తాళయుక్తమైన శాస్త్రపు కట్టుబాటులో — చక్కగా అభివృద్ధిపరచిన నృత్య కళకు — ఆంధ్రలోనే కాదు.—తమిళ, మళయాళ దేశము అందే కాదు సరికదా దేశాంతరము లయిన జావా, బోర్నియో, సుమత్ర, సయాం, కంబోడియా మొదలగు దేశాలలో కళాభిరుచిని కలిగించి ఆ దేశాలను కళామయం చేశారు మన తెలుగు నర్తకులు!

కూచిపూడి సంప్రదాయసిద్ధమైన భామకలాపం, గొల్ల కలాపం, దశావతార నృత్యం లలో తర్ఫీదు నందిన వారు తెలుగు దేశంలో చాలామంది కనిపిస్తారు.

ఈ కూచిపూడి భాగోతులు మొదట ఒక్క భామ కలాపాన్నే చెబుతూ వచ్చినా, తదుపరి—ప్రహ్లాద నాటకం, ఆ తర్వాత తర్వాత—ఉషా పరిణయం, హరిశ్చంద్ర—మొదలగునవి ప్రదర్శించసాగారు.

ఈ కూచిపూడి భరత నాట్యానికి ప్రధానులుగా ఈ శతాబ్దంలో పేర్కొనవలసిన వారు ముగ్గురు — శ్రీయుతులు వేదాంతం లక్ష్మీ నారాయణ, వెంపటి వెంకటనారాయణ, చింతా వెంకట్రామయ్య గారలు!

అలాగే తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో కళావంతు లయిన స్త్రీలు ఎందరో కూచిపూడి భామకలాపాన్ని — చక్కని శాస్త్ర పద్ధతిలో ప్రదర్శించ కలిగిన వారు వున్నారు—అన్నాబత్తుల చిట్టి మొదలగువారు!

(మిగతా 6 వ పేజీలో)






ఇండియా ప్రభుత్వం రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు ఇటీవల గుంటూరు వచ్చినపుడు అసెంబ్లీ సభ్యులు శ్రీ బి. వి. శి. య్యాగారితో కలిసి, ఇండియా ప్రభుత్వం ఇరిగేషన్ శాఖలో మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హథీ. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగార్లతో గుంటూరు కాల్వ స్కీమును గురించి చర్చించారు

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితం. 1908)
మా విజయవాడ బ్రాంచి
గవర్నరుపేట, బిసెంట్ రోడ్డునందు
ఈ నెల 21 వ తేదీ శుక్రవారంనాడు
తెరువబడునని ప్రకటింప సంతసించుచున్నాము.
ఎస్. ఎం. చోక్షీ,
జనరల్ మేనేజరు.

ఆంధ్రప్రదేశ్ అంతటా మా అభిమాను లందరికీ
శివరాత్రి అభినందనలు
ఎల్లప్పుడూ
గుడ్‌లక్
బనియన్లనే
వాడండి
GOOD LUCK BANIANS
* నాణ్యతకు * అందానికి * మన్నికకు
అవి పేరుపొందినవి
ఆంధ్ర ప్రదేశ్‌లో అన్నిచోట్లా అవి లభించును.
గౌండర్ నిట్టింగ్ కంపెనీ
తిరుపూర్.
★
మా సోల్ ఏజెంట్లకు వ్రాయుడి.
ఓరియంటల్ టెక్స్‌టైల్ ఏజన్సీస్,
దానవాయి పేట, రాజమండ్రి.

## గ్రహస్థితి:

మేషంలో కేతువు; తులలో గురు రాహువులు; ధనుస్సులో కుజ, శనులు; మకరంలో శుక్రుడు; బుధుడు 21 వ తేదీ ఉదయం వరకు మకరంలో తర్వాత కుంభంలో; కుంభంలో సూర్యుడు; చంద్రుడు మకర, కుంభ, మీనాలలో.

* * * *

బంగారం ధర 20, 21 తేదీలలో మందీనా ఉంటుంది.

వేరు శనగ వప్పు నూనె ధరలు 18, 19 తేదీలలో మండి వచ్చే సూచనలున్నవి.

# తారాబలం-చంద్రబలం

1958 ఫిబ్రవరి 16 వ తేదీ ఆదివారంనుంచి ఫిబ్రవరి 22 వ తేదీ శనివారంవరకు

**మేషం:** [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

వ్యవహార సంబంధమైన అశాంతి కలిగే సూచనలు కనబడుతున్నవి. ఈ చిక్కులు ఆటాలున తీవ్ర రూపం పొందక పోయినా, మనస్సుకు ఆవేదన మాత్రం కానవే కలిగిస్తవి. ఈ వారం డబ్బు ఇబ్బంది కూడా ఎక్కువగానే ఉంటుంది. పెద్ద మొత్తాలు ఏవో చేతికి వచ్చేటట్లు కనబడటము, అనుకొన్న మొత్తము రాకపోవటము, కాస్తో కూస్తో వచ్చే, అది ఎందుకు సహాయ పడకుండానే హరించి పోవటము జరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో కొద్ది అభివృద్ధి కనబడుతుంది. అయినా, మీ మనస్సు మార్పుల వివాదానికి లాగుతుంది. ఈ సంబంధంలో ప్రయాణాలు చెయ్యడం కూడా జరుగుతుంది. 16, 17 తేదీలలో శుభ కార్యాల విషయమై అనుకూల వార్తలు; వస్త్ర, వాహన లాభ.

**వృషభం:** [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వేళ అన్ని పరిస్థితులు బాగానే ఉంటవి. డబ్బు ఖర్చు పెట్టడంలో, స్నేహితులను బంధువులను ఆదరించడంలో, శుభ కార్యాల విషయంలో ప్రయత్నాలు చెయ్యటంలో ఏ లోటూ ఈ వారం కనబడదు. ముందే ఎప్పుడో రావటానికి అవకాశం ఉన్నట్లు కనిపించే కొన్ని చిక్కులను గురించి ఆందోళన మనస్సులో ప్రవేశిస్తుంది. వివేచన చేస్తే ఇదమిత్థమని ఒక రూపం లేని విషయాన్ని గురించి యిప్పుడే తల వేడెక్కేటట్లు యోచించటం యుక్తం కాదు. స్థిరాస్తిని పెంపు చేసుకోటానికి అవకాశం వస్తుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా పరిష్కారం అవుతవి. వృత్తిలో హోదా, గౌరవాలు పెరుగుతవి. 21, 22 తేదీలలో ప్రయాణాలు-పుణ్య కార్యాలు; దేహ అస్వస్థత.

**మిథునం:** [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం డబ్బు యిబ్బంది ఏర్పడుతుంది. రావటానికి అవకాశం ఉండి, చేతిలోకి రాని మొత్తాలను లెక్క వేసుకొని, చేసిన ఆలోచనలు, వాగ్దానాలు, పైన పెట్టుకొన్న పనులు చిక్కున పడుతవి. అప్పులకు పిల్లలకు అనారోగ్యం వంటి చిక్కులు కొన్ని కలగడం వల్ల మీరు, ఇంకా యెక్కువగా ఆందోళన పడటం జరుగుతుంది. శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని పూజించండి. మహోత్కర్ష్యం ఏర్పడుతుంది. ఉద్యోగ వ్యాపారాలలో వృద్ధిని సూచించే మార్పులు కొన్ని వస్తవి. ఇంతకు ముందు ఆందోళన కలిగించిన కొన్ని వ్యవహారాలు, తిరిగి, సరి అయిన తీరుకు వస్తవి. ఇతరుల నోటి చికాకువు మాటలలో కనపడనీయవద్దు. ఇందువల్ల స్వజనంలోనే నిరాదరణ ఎక్కువ కావచ్చు. 18, 19, 20 తేదీలలో ఎత్తు రుచు సహవాసం; ధనాగమం.

**కర్కాటకం:** [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

ఈ వారం యెక్కువ యోగదాయకంగా ఉంటుంది. చేసిన ఆలోచనలు ప్రయత్నాలు ఫలితానికి వస్తవి. అనుకోకుండా దూరపు ప్రయాణాలు చెయ్యటం జరుగుతుంది. ఈ ప్రయాణాలు విజయ వంతంగా పూర్తి అవుతవి. శుభ కార్యాలు ఒక నిర్ణయానికి వస్తవి. విలువగల స్థిరాస్తి, వస్త్ర వాహనాలు కొనగలుగుతారు. ఈ వారంలో బంధు మిత్రుల రాకపోకల తాకిడి యెక్కువ, ఈ సంబంధంలో పైకి తెలియకుండా, చాలా డబ్బు ఖర్చు అయి పోతుంది. సంఘంలో మంచి పేరు ప్రతిష్ఠలు వస్తవి. ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా ఉండాలి. వృత్తి, ఉద్యోగాలలో ప్రయత్నంతో పైకి రావాల సూచనలున్నవి. 18, 19 తేదీలలో కొన్ని వ్యవహారాలలో ఆందోళన, పుణ్యకార్యాలు.

**సింహం:** [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

గతవారం కన్నా, యీ వారం యెక్కువ ప్రతికూలంగా నడిచే అవకాశాలు ఉన్నవి. మీరు ఏ పని తలపెట్టినా అంది రాదు. అందుకు కావలసిన పరిస్థితులు సమకూడవు. కొన్ని సమయాలలో గౌరవానికి భంగం వచ్చే టట్లుగా కూడా కనబడుతుంది. చెప్పిన మాటను చెల్లించుకోడానికి చేతకాదు. అనవసరంగా ప్రయాణాలు చెయ్యటం జరుగుతుంది. ఈ నిమిత్తంలో డబ్బు యెక్కువగా వ్యయం అవుతుంది. కుటుంబంలోని స్వజనంతో సామరస్యం కుదరదు. వృత్తి, ఉద్యోగాలలో యింతకుముందు కనబడిన ఆశలకు ఆటంకాలు వస్తవి. కోర్టు వ్యవహారాలలో అనుకూలతకు సూచనలు కనబడుతవి. డబ్బు చిక్కు ఎక్కువ అవుతుంది. 16, 17 తేదీలలో విద్యా వివాదాలలో విజయం, దేహ అసౌఖ్యం, త్రిప్పట.

**కన్య:** [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారం అనుకూలంగా కనబడుతుంది. ప్రబల విరోధులుగా ఉన్న వారితో తిరిగి, సామరస్యం ఏర్పడుతుంది. ఇందువల్ల వ్యవహారాలలో అనుకూలత జరుగుతుంది. డబ్బు, ఆస్తి మొదలయినవి లాభిస్తవి. గౌరవం పెరుగుతుంది. లోకంలో కీర్తి, గౌరవాలు వృద్ధి అవుతవి. గ్రహబలం బాగున్నందువల్ల నిన్న మొన్నటి దాకా, మీకు సందేహ స్థితిలో ఉన్న శుభకార్యాలు, సుళువుగా నెరవేరుతవి. వ్యాపారం విషయంలో యీ వారం అనుకూలమైన మార్పులు వస్తవి. కొత్త మనుష్యుల అండ ఏర్పడుతుంది. ఉద్యోగంలో అనుకూలత ఏర్పడుతుంది. 18, 19 తేదీలలో పెద్ద ఖర్చులు; ప్రయాణాలు.

**తుల:** [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహబలం ఎక్కువ ఉత్సాహవంతంగా ఉంటుంది. మీరు పైన వేసుకొన్న బాధ్యతలు తృప్తికరంగా నెరవేరుతవి. ఇతరులకు యిచ్చిన మాటను చెల్లించుకొనగలుగుతారు. కుటుంబంలో, శుభ, సంతోషకార్యాలు నెరవేరుతవి. ఈ వారం బంధువుల రాకపోకలు ఎక్కువగా జరుగుతవి. ఈ వారం చేతిలోకి ఎంతో డబ్బు వస్తుంది. కాని, ఖర్చులు కూడా ఎక్కువగానే జరుగుతవి. అధికారుల సహాయంతో వ్యవహారాలలో—విజయం సాధించ గలుగుతారు. దూరపు ప్రయాణాలు చెయ్యవలసి వస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలలో ప్రోత్సాహ వంతమైన పరిణామాలు వస్తవి. 18, 19 తేదీలలో పుణ్య కార్యాలు, అనారోగ్యం, పట్టుదల వివాదాలు.

**వృశ్చికం:** [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

అశాంతికరమైన కాలం. పూర్తి అయ్యే టట్లు కనబడిన పనులు యింకా అసంపూర్తిగానే ఉండిపోతవి. డబ్బు యిబ్బంది ఎక్కువ అవుతుంది. చేతిలోకి వస్తుంది అనుకొన్న డబ్బు చేతిలోకి రాదు. నిత కర్తురి వంటి ఖర్చులు, పెద్దబాట్లు తప్పనిసరి అయి వచ్చి పడుతవి. ఈ సందర్భంలో స్నేహితులు కొందరు కొంతవరకు సహాయం చేస్తారు. కాని, మీరు యిబ్బందులలోనుంచి పూర్తిగా బయటపడలేరు. వృత్తి, ఉద్యోగాలలో శ్రమ ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యం బాగుండదు. యోగ్యత లేని మనుష్యులతో చిన్న తగాదాలు వస్తవి. 21, 25 తేదీలలో పుణ్య కార్యాలు; ప్రయాణాలు; డబ్బు చిక్కు.

**ధనుస్సు:** [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం అనుకూల కాలంగా కనబడుతుంది. డబ్బు యిబ్బందులు తగ్గుతవి. మీ ప్రయత్నాలు ఫలించి, వస్తుంది అని నమ్మిన డబ్బు అడ్డు లేకుండా చేతికి వస్తుంది. విలువగల స్థిరాస్తి వస్తువులు, యంత్రాలు మొదలయినవి కొనటం జరుగుతుంది. ప్రోత్సాహకరమైన శుభ వార్తలు వింటారు. బంధువులు, మిత్రులు మీకు అవసరమైన రీతులలో సహాయం చేస్తారు. ఆరోగ్యం అంతగా తృప్తిగా ఉండదు. కుటుంబంలో సంతోష సంఘటనలు జరుగుతవి. వివాదాలు పరిష్కారానికి వస్తవి. ఉద్యోగ, వ్యాపారాలలో గతవారం కన్నా ఈ వారం ప్రోత్సాహకరంగా కనబడుతుంది. 18, 19, 20 తేదీలలో దూరపు ప్రయాణాలు డబ్బు లాభం; శైవ, పుణ్య కార్యాలు.

**మకరం:** [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

చుట్టాలు, స్నేహితులు మీరు తలపెట్టిన శుభ, పుణ్య కార్యాల విషయంలో విశేషంగా సహాయం చేస్తారు. అయితే, మీ శ్రమ మీకు తప్పదు. ప్రతి విషయంలోను మనస్సుకు యాతన ఎక్కువ. డబ్బు ఖర్చు కూడా ఎక్కువే. అయితే, ఎప్పటి కప్పుడు ఎట్లాగో కావలసిన మొత్తం చేతిలోకి వస్తూ ఉండడం వల్ల ఏ పనీ నిలిచిపోదు. లౌకిక వ్యవహార సందర్భాలలో ఈ వారం బాగా అనుకూలంగా వుంటుంది. ఉద్యోగ, వ్యాపారాలలో ఈ వారం ప్రశాంతత ఏర్పడుతుంది. విందు దనం, తృప్తి కుదురుతవి. 21, 22 తేదీలలో గాయాలు; త్రిప్పట; మోసపోవటం.

**కుంభం:** [ధనిష్ఠ 3, 4, పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

సుఖం తగ్గుతుంది. భారం, బాధ్యత ఎక్కువ అవుతుంది. గౌరవ మర్యాదలను కాపాడుకోవలసిన భారం యిదివరకటికన్నా యిప్పుడు యింకా పెరుగుతుంది. ఈ సంబంధంలో డబ్బు విశేషంగా ఖర్చు పెట్టవలసి వస్తుంది. చుట్టాల, స్నేహితుల నిమిత్తం కూడా ధనం వ్యయం అవుతుంది. ఈ బాధ్యతలు అన్నీ చాలాకాలం విడవకుండా మిమ్ములను చుట్టుకొని కలవర పెడుతూ ఉంటవి. వ్యాపార, వృత్తి సంబంధంలో ప్రయాణాలు, స్థానం మార్పులు వచ్చే సూచనలు ఉన్నవి. ఈ వారం మొదటి సగంకన్నా, రెండవ సగం మేలుగా వుంటుంది. 16, 17 తేదీలలో అసౌఖ్య ; అశాంతి; పెద్ద ఖర్చులు.

**మీనం:** [పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి.]

పైకి తెలియని అశాంతి యెక్కువగా ఉంటుంది. విరోధులు పెరుగుతారు. దేహారోగ్యం బాగుండదు. లేనిపోని వ్యవహారాలు కలుగుతవి. వ్యవహార సందర్భాలలో కోర్టులకు పోవటం వల్ల నష్ట పడుతారు. స్నేహితుల కోసం వృథాగా ప్రయాణాలు చెయ్యడం జరుగుతుంది. సాహసపు పనులలో—లాటరీ స్పెక్యులేషన్ వంటి వాట్లలో దిగవద్దు. పిల్లల శుభ సంతోష కార్యాల విషయంలో మొదట కొంత అనుకూలత కనబడి, తరువాత వికల్పాలు వస్తవి. గతవారం కన్నా ఈ వారం డబ్బు యిబ్బంది తగ్గుతుంది. వృత్తి, ఉద్యోగాలలో ఆదాయం కన్నా ఆడంబరం, హోదా పెరుగుతవి. 20, 21 తేదీలలో విందులు; వస్త్ర లాభం; వాహన సౌఖ్యం.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147/11 ఉ, బాలాజీ నగర్, మద్రాసు-14.



అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి ఇటీవల పాలకొల్లు మునిసిపల్ కౌన్సిల్ పౌరసన్మానం చేసింది

పదహారవ వ్యాసం:

# "నా స్మృతి పథంలో...."

శ్రీ

**ఆచంట జానకిరామ్**

గంగా సంగమ విన్యాసంగించు వదిన్ గావేరి దేవేరిగా
సంగీకార మొనర్చునే యమునతో నానందమును పొందునే
రంగ త్తుంగ తరంగ హస్తముల నా రత్నాకరేంద్రుడు నీ
యంగం బంటి సుఖించునేని గుణభద్రా తుంగభద్రా నదీ!

స్నేహితుడూ, నేనూ తుంగభద్రా నదిలో స్నానం చేస్తున్నాము. రాళ్ళ గుట్టలపై తుళ్ళింత లాడుతూ నది ప్రవహిస్తోంది. మన గోదావరిది ఒక అందము; శ్రీరంగం వద్ద కావేరిది మరి ఒక అందము; ఇక్కడ హంపీవద్ద ఈ నది మరి ఒక అందమూ. మూడూ, మూడు విధాల ఉంటాయి. చుట్టూ కొండలు, నదిగర్భానవే పెద్ద పెద్ద రాతి బండలు. రాతిమీదనుంచి పార్లి క్రిందకు ప్రవహిస్తూ ఆ అయగానికి కాటేల, మరలు గిక్కుతూన్నట్లు ఉంటుంది ప్రవాహము. పైగా, ఇది చరిత్ర ప్రసిద్ధమైన స్థలము. ఎటువంటి విచిత్ర సన్నివేశాలను చూచిందో ఈ నదీమతల్లి! ఎటువంటి అమృతతుల్య కావ్య రసానికి ప్రాణ మిచ్చిందో ఈ నదీ జలము.

తెనాలి రామకృష్ణుని కవిత గురించి చాలా చెప్పాడు కృష్ణశాస్త్రి ఆ రోజున నాతో. ప్రబంధ కవులగురించి మంచి అవగాహన ఉన్నది అతనికి. సాధారణంగా పండితు లెవ్వరికీ గోచరింపనివి ఎన్నో అందాలను అతను గుర్తింప గలడు, పూర్వ కవుల రచనలలో. వానిని గురించి అతను చెపుతూ ఉంటే, ఇంకా ఇంకా వినాలని ఉంటుంది.

ఇంతగా పూర్వ కవి పరిచయ మున్నవాడు, ఇంతగా ప్రబంధ కవిత్వపు లోతులు తెలిసిన వాడు క్షణంలో ఆధునాతనుడై పోతాడు. ఇది వరకు ఎవ్వరూ ఊహించనైనా ఊహించలేని ఒక క్రొత్త అందం సృష్టిస్తాడు తన కవితలో. కాని ఒకప్పుడు అతని అనుభవ పరంపరలలో నిస్పృహ ఎక్కువ. అంతమాత్రంచేత అతను ఆశాజీవి కాడు అనలేము. కన్నీటి కెరటాలలో వెన్నెలను చూచేవాడూ, నిట్టూర్పు గాడ్పులో వెత్తావిని ఆఘ్రాణించే వాడు, ఆశాజీవి కాకేమి? ఆశాజీవి కాబట్టే, నిబిడ హేమంత రాత్రి కుంతలంలో నక్షత్రాన్ని చూడగలుగుతాడు. కవి కాబట్టే, శిథిల శిశిరమ్ములో చివురూ, పాషాణ పాళిపై ప్రసవమూ కనిపిస్తాయి అతనికి.

అప్పు డతనికి చెప్పలేదు కాని, అలా అతను మాట్లాడుతూ ఉండగా నే నా మనస్సులో అతని అందమైన రచనలో ఒకటి ఇంగ్లీష్ చేసుకున్నాను. ఎప్పుడో ఒకనాడు, చలపు ఆరణ్య ప్రాంతంలో సంచరిస్తూ అతను అల్లిన చక్కని గేయము. నా ఇంగ్లీష్ అనుసరణ త్రివేణిలో ప్రచురించారు:

A leaf within a leaf,
A flower within a flower,
A branch within a branch
Into the downiest stemlet turned,
Shall I hide myself within this forest deep,
Shall I, here, forever stop!

అంటూ ఎడిచింది నా రచన తెలుగు భాషలోని అతని సంపద లేకపోయినా, అతని మాటల భావము కొంత స్ఫురింపవచ్చు:

High over tall tree-tops climbing,
Far above purple peaks ascending,
Into the blue wonder of a rain-cloud turned,
Shall I hide myself within this forest deep,
Shall I, here, forever stop!

Of hunger and thirst no more;
Sadness and vain regrets, no more;
Thus, lonelily, like a madman to wander,
Shall I hide myself within this forest deep,
Shall I, here, forever stop!

సాహిత్య రీత్యా, - నా జీవితంలో ఎక్కువ మార్పు తెచ్చిన దెవరి ప్రభావము అని ఎవరైనా అడిగితే, తడుముకోకుండా చెప్పగలను: కృష్ణశాస్త్రి కవిత్వమని. నన్నేకాదు; ఒక తరం వారిని వింతగా ఆవహించింది అతని ప్రభావము.

హంపీ కరణంగారి అబ్బాయి వచ్చి, వంట పూర్తి అయిందట భోజనానికి రమ్మంటున్నారు అని చెప్పాడు. పండు ముత్తైదువ, అన్నపూర్ణ పేదరాశి పెద్దమ్మ, ఆమె భర్త, మాకు ఆ పూట అన్నము పెట్టారు! కమ్మని వెన్న కరగించిన నెయ్యి, ముండిపెసలతో కాచిన ఘుమ ఘుమ లాడే పులుసు, ఉసిరికాయ ఊరుపిండి, గట్టి పెరుగుతో, అప్పుడే చెట్టునుంచి కోసి తెచ్చిన నిగనిగలాడే మర్రి ఆకుల విస్తళ్ళతో భోజనము. అన్నిటికంటే ఎక్కువ ఆ పురాదంపతులు మాపై చూపిన వినీతమైన ఆప్యాయము, మా హంపీ యాత్రను చిరస్మరణీయం చేశాయి. అప్పటివారు "అప్పా!" అని సంబోధిస్తారు. మాటమధ్య, ఏదే, వదే, అప్పా! అప్పా! అంటారు మనలను. ఇది ఎంతో స్నేహ పూర్వకంగా ఉంటుంది.

సాయంత్రం పంపా సరోవరానికి వెళ్ళాము. గుండ్రటి తొట్టె పడవలలో నదిని దాటి అవతలి ఒడ్డుకు వెళ్ళాలి. తమాషాగానే ఉంటుంది ఈ ప్రయాణము. వీటిని నడపటానికి ప్రత్యేకమైన నావకప్యం కావాలి. ఈ మాటా, ఆ మాటా చెప్పుకుంటూ నది అంచునే ఒక క్రోసెడు దూరం కాబోలు నడచాము. ఆ నడకలో రామాయణ కావ్య విశేషాలు చాలా విన్నాను నా స్నేహితుని మాటలలో. అగాధమైన ఎంతటి కావ్య సముద్ర ముందో ఆ గాథలలో అనుకున్నాను ఇప్పటికీ నాకు మహాభారతంకంటే రామాయణమే ఎక్కువ నచ్చుతుంది. భాగవతంలో కొన్ని భాగాలు చాలా బాగుంటాయి. రామాయణంలో అన్నీ భాగాలూ చాలా బాగుంటాయి, నాకు. ఎంతో ఆర్ద్రత ఉన్నది రామాయణ గాథలో.

ఇంకా ఎంతదూరం నడవాలో అనుకుంటూ ఉండగా, కాలి బాట ఒక మలుపు తిరిగేసరికి ఎట్టెదుట ప్రత్యక్షమైంది: [illegible] పంపాసరోవరము. ఎదుపువచ్చైన పంపా సరోవరము! కన్నుల పండువైన తెల్ల తామర కొలను. కొలను కొలనంతా తామర పువ్వులే!

"ఇదే పంప పడలు!" అన్నాడు కృష్ణశాస్త్రి.

మెత్తని ఆ పచ్చికపైన విశ్రమించాము. ఎంతో ప్రశాంతంగా ఉన్నది. రక రకాల పక్షుల కలకలారావం తప్ప వేరు శబ్దం లేదు. ఒక్క అంత పెద్ద కొలను గాదు. చూడడానికి మాత్రం ఎంతో అందంగా ఉంది. మే మక్కడ విశ్రమించి ఉండగా, అయోధ్య ప్రాంతాలనుంచి యాత్ర వచ్చిన ఇద్దరు ముసలి దంపతులు కొలనిలో దిగి కాళ్ళు చేతులు కడుక్కొని, శ్రీరామ పాద స్పర్శచేత పవిత్రమైన దివ్య సలిలమును నెత్తిన చల్లుకున్నారు. రామనామ స్మరణ చేస్తూ తమ యాత్ర తిరిగి సాగించారు. మా ఎదుటనే దండ కారణ్యము.

ఒళ్ళు పులకరించే చల్లని గాలి వీచింది. ఎంత చల్లగా ఉంది! ఈ చల్లటి గాలే భగవంతునికి ఎంతో బాధ కలిగించింది! అన్నాను నేను. "ఎచటి సాకేతపురవరం బెచటి కాన!" అన్నాడు కృష్ణశాస్త్రి.

* * * *

బళ్ళారినుంచి బెంగుళూరు తిరిగివస్తూండగా కృష్ణశాస్త్రి నాతోకూడా అనంతపురంవరకూ వచ్చాడు. అసలు నాతో బెంగుళూరువరకూ కూడా రావలసినవాడే. కాని అనంతపురం స్టేషన్లో అతనినీ, నన్నూ చూడడానికి వచ్చిన గుడిపాటి వెంకటచలం అతనిని బలవంతంచేసి దింపి వేశాడు. "రేపు వెళుదువు గాని, ఉండిపో!" అని. ఆ రేపు, రేపై, అతను ఓ వారం రోజులు కాబోలు ఉండిపోయాడు అనంతపురంలో.

"నువ్వు వస్తున్నావు కాబట్టి స్టేషన్కి వచ్చాను ఈ అర్ధరాత్రిని, ఈ వూళ్ళో ఎవరూ దీపాలు పెట్టాక ఇల్లు కదలరు" అన్నారు వెంకటచలం.

"అదేమిటి! ఎంచేత—కాశీమజిలీ కథలలో లాగ బ్రహ్మరాక్షసి వస్తుందా రాత్రివేళ" అన్నాను.

"అబ్బే! అది కాదు. తేళ్ళు! ఈ వూరు తేళ్ళమయం. అడుగు పెటితే చాలు పుట్టుక్కున కుడుతాయి" అని గట్టిగా నవ్వారు వెంకటచలం. ఆయన చక్కగా నవ్వుతారు. బిగ్గరగా మనః పూర్తిగా.

"అయ్యో! మీరు చాలా శ్రమ పడ్డారే, ఈ రాత్రివేళ రావడం" అన్నాను.

"అబ్బే! ఇతనికోసం వస్తున్నాను కాబట్టి తేళ్ళు నన్నేమీ చెయ్యవు—కాళ్ళకు చెప్పులు కూడా లేకుండా వచ్చాను" అన్నారు వెంకటచలం.

నిజమే! ఆయన కాళ్ళకు చెప్పులు లేవు.

ఆ అర్ధరాత్రివేళ, మిణుకు మిణుకు మనే హరికేన్ లాంతరు చేతబుచ్చుకుని మ్యూల్ బండ్లోకు ముందు నడువగా, వారిద్దరూ ఒకరి భుజముపై ఒకరు చెయివేసుకుని, నడచి పోయారు ఆ చీకటిలోకి. ఆ దీపం అలా అలా దూరమై చీకటిలో కలిసిపోవడం చూస్తూ ఉండిపోయాను. వారిద్దరికీ చాలా స్నేహం. "ఇద్దరూ చెరో విధంగానూ జీవితంలోని మాధుర్యాన్ని రుచిచూచారు-చేదునూ రుచి చూచారు. వా రనుభవించిన బాధే వారి నింత సన్నిహితులనుగా జేసింది. ఆ స్నేహమే వారి మనుగడకు తీయదనా న్నిస్తోంది" అనుకున్నాను.

రైలు కదలి కొంత దూరం పోయాక, ఇటు తిరిగి చూచాను. నా ఎదుట ఒక క్రొత్త వ్యక్తి కూర్చుని ఉన్నారు. ఆ స్నేహితులు వెళ్ళిపోతూన్న సందడిలో నేను చూడలేదు ఈయన నా ఎదురుగా కూర్చోడము. సుప్రసన్నరూపి. తెల్లనికోటూ తెల్లని తలపాగా—సరిగంచు తలపాగా అనుకుంటా. అర్ధరాత్రి ఐనా, ఆ తలపాగా తీయలేదు ఆయన. ముఖాన, మధ్యాహ్నం తీర్చిదిద్దిన శ్రీ చూర్ణపు నిలువు బొట్టు ఇంకా అల్లాగే ఉంది ఒక అర గంట ముందే దిద్దినట్టు. ఆ కళ్ళలో ఒక అనిర్వచనీయమైన శోభ కనిపించింది. సకల విద్యాపారంగతుడైన ప్రవరుని ముఖంలోని బ్రహ్మ వర్చస్సు ఇలాగే ఉండేదేమో అనిపించింది. ఆయన ఏమను కుంటారో అని సందేహించకుండా, ఆయనకేసి అలాగనే చూస్తూ ఉండిపోయాను. ఆ బండిలో మిగతావారంతా నిద్రపోతున్నారు. రాత్రి రెండు ఝాములుదాటింది. రైలువడివడిగాసాగిపోతోంది.

కొంతసేపటికి, ఆయనే నన్ను పలుకరించారు అందమైన చిరునవ్వుతో. "ఆ వెళ్ళినవారు గుడిపాటి వెంకటచలం, దేవులపల్లి కృష్ణశాస్త్రిగారా" అన్నారు ఆయన.

"అవును, కృష్ణశాస్త్రి, నేనూ బళ్ళారినుండి కలిసి వస్తున్నాము. అతను ఇక్కడ ఉండి పోయాడు" అన్నాను నేను.

ఆయన నన్ను గురించి అడుగుతారని తెలుసు నాకు. ఆయన అడుగకముందే చెప్పాను నేను ఫలానా వారి అబ్బాయిని అని. అలా చెప్పుకోవడము నాకు ఒక గర్వకారణము. నాన్నగారి పేరు తెలియనివారు లేరు. ఏదో ఒక సందర్భంలో మన వారు చాలామంది నాన్నగారిని కలుసుకొంటూ ఉంటారు కూడా. ఫలానా వారి అబ్బాయిని అని తెలిసాక నన్ను మరింత అప్యాయంతో ఆదరిస్తారు అందరూ. అప్పుడప్పుడు చాలా దగ్గర స్నేహితులు ఆక్షేపిస్తూ ఉంటారు కూడా: "ఇన్నేళ్ళు వచ్చాయి, తండ్రి పేరె నీ కింకా ఎన్నాళ్ళు?" అని. "అవును, నిజమే అది ఇప్పుడే గాదు, జీవితాంతంవరకూ అంతే" అంటాను నేను.

ఒక్కసారి మాత్రం గుడివాడలో కాబోలు, నాన్నగారు ఒక సభకు అగ్రాసనాధిపత్యం వహించి, ఆ సభ సాగిశాక ఇంటికి వెళ్ళిపోతూండగా ఒక ఉత్సాహవంతుడైన కుర్రవాడు, నాన్నగారివైపు వచ్చి నమస్కరించి [illegible]. ఎలాంటి కొత్తవారినీ పెద్ద చిరునవ్వుతో ఆదరిస్తారు నాన్నగారు. అతను వచ్చి నమస్కరించి, అన్నాడట "మీరు ఫలానా వారి తండ్రిగారా!" అని. నాన్నగారు పకపక నవ్వుతూ, "అవును, అతను నా అబ్బాయి! అతని స్నేహితుడవా నీవు" అని భుజం మీద చెయివేసి అతని కుల గోత్రాలు, యోగ క్షేమం విచారించారట. "ఆయనను నే నెరుగుదు. చాలా ఇష్టమండి. నాకు ఎన్నో మంచి విషయాలు చెప్పేవారు. ఆయన మూలానే నేను పెద్ద చదువు చదివి ఈ వూళ్ళో యువజన సంఘానికి కార్యదర్శినై ఉన్నాను. ఆయనను చాలా చాలా అడిగానని చెప్పండి" అని నమస్కరించి, సెలవు తీసుకున్నాడట ఆ అబ్బాయి.

ఇంటికి వచ్చాక, నాన్నగారు నాతో, ఎంతో గర్వంతో చెప్పారు. "గుడివాడలో ఎవరో అడిగారు నన్ను 'మీరు ఫలానావారి తండ్రా' అని. నేను చాలా సంతోషించాను" అంటూ, ఆ అబ్బాయి మాట చెప్పారు. "నీ ఉద్బోధనవల్లనే అతను వృద్ధిలోకి వచ్చాడట. ఆ వూరు యువజన సంఘానికి కార్యదర్శిగా ఉన్నాడట" అన్నారు. నాకు జ్ఞాపకం వచ్చింది. పన్నెండేళ్ళ పిల్లవాడు బలరామ్ తండ్రితో పోట్లాడి ఇంట్లో చెప్పకుండా బెజవాడ వచ్చేసి మా యింటికి రావడము, నేను అతనిని మా ఇంట ఉంచుకుని, అతని తండ్రికి కబురుచేసి, వారిద్దరికీ రాజీ చెయ్యడము. తరువాత ప్రతి వారం నన్ను చూచి వెళుతూ ఉండేవాడు బలరామ్. క్రమంగా కలకత్తా మెట్రిక్ ప్యాసై వాళ్ళ తండ్రి పని అంతా తనే చూచుకోవడం మొదలుపెట్టి, చాలా ప్రయోజకుడయ్యాడు. ఆ తర్వాత నేను ఆ ప్రాంతాలనుంచి వచ్చివేశాను. ఇన్నాళ్ళకు అతను నాన్నగారికి కనబడడమూ నాన్నగారిని అలా వింతగా ప్రశ్నించడమూ నన్ను చాలా కదిలించింది. సిగ్గుతో తల వంచుకున్నాను.

ఇక్కడ ఈ రైలులో, ఫలానా వారి అబ్బాయిని నేను అనేసరికి ఆయన ముఖం ఇంతైంది. "అలాగా! నేనే అండా మనుకున్నాను. నేను మీ చిన్నతనంలో శ్రీ కట్టమంచి రామలింగా రెడ్డిగారితో కలిసి మీ నాన్నగారిని చూడడానికి వచ్చాను. అప్పుడు మీరంతా చాలా చిన్నపిల్లలు" అన్నారు.

ఇలా మాటలు కలిసినాక, మేము తెల్లవార్లూ అలాగే, మాట్లాడుకుంటూ ఉండిపోయాము. ఎన్నో విషయాలు చెప్పారు ఆయన. ఆట్టే అంత ఎక్కువ వయసు కూడా లేదు వారికి. అపారమైన ఇంత జ్ఞాన సంపద ఎట్లా పొందకలిగారా అని ఆశ్చర్యపోయాను.

"వెంకటచలం మీకు స్నేహితుడా" అన్నారు.

"ఆ! ఆయన రచనలు నాకు చాలా ఇష్టం!" అన్నాను. "ఆయన చిత్రాంగి, సావిత్రి చూచి ఉంటారు మీరు" అన్నాను.

"చిత్రాంగి చూచాను; సావిత్రి చూచాను. చిత్రాంగి చాలా బాగా వ్రాశారు, కృష్ణమాచార్యులవారి నాటకానికి చాలా విరుద్ధమైనా. కాని, పూర్వగాథలకు కొత్త పోకడలు కల్పింపవలసిన అగత్యం నాకు కనుపించదు. అంతకంటే వారు ఊహించి కొత్త కథలు కల్పించవచ్చు కదా" అన్నారు. "చిరపరిచితమైన పౌరాణిక వ్యక్తులను మరో రీతిని చిత్రించడానికి మా వంటివా రింకా అలవాటు పడలేము. ఆయన శైలిమాత్రం అద్భుతంగా ఉంటుంది కొంత ప్రాంతీయ భాషయినా. పటే, కొన్ని సాంఘిక సమస్యలను అంత కటువుగా చిత్రించడము ఏదోలా ఉంటుంది. పైగా ఆయన రచనలో పాశ్చాత్య రీతి చాలా ఉన్నది" అన్నారు.

కృష్ణశాస్త్రి మాట వచ్చింది. "ఆయనను 'భావ కవి' అంటారు కదా మీ రందరూ" అన్నారు నవ్వుతో. నే నేమీ అనలేదు.

"భావ కవిత్వం అంటే ఏమిటి? అసలు భావము లేని కవిత్వము ఉంటుందా" అన్నా రాయన.

"అది నిజమే, భావం లేనిది కవిత్వం కాదు. పూర్వపు ధోరణిలో ఉన్న కవిత్వం రూప ప్రధానమైన దనుకుంటా. కృష్ణశాస్త్రి వంటివారి రచన భావ ప్రధానమైనది" అన్నాను.

"అల్లాగా. ఈ పద్యం విన్నారా?" అంటూ, ఆయన చక్కని కంఠస్వరంతో ఎంతో భావ యుక్తంగా చదివారు:

కలగవు కమలంబులు, హం
సలు కదలవు, చూడమ్మ చక్కగ నెవరో
తల క్రిందుగ నాకాశము
నిలిపినవా రత్త! చెరువు నీరులలోపల్

ఎంతో బాగుంది పద్యం. నా ముఖంలో కనుపించిన పొగడ్త చూచి, అందమైన ఆ చిరునవ్వుతో ఆయన అన్నారు: "ఇందులో ఏది ప్రధానము: భావమా, రూపమా" అని.

ఒక్క క్షణం ఆలోచించి, "భావమే కదా!" అన్నాను.

"ఇది, ఎప్పుడు వ్రాసిందో తెలుసా, ఈకకర్త కాళిదాసునికి ముందు. అనగా దాదాపు రెండు వేల ఏళ్ళకు ముందు. ప్రాకృతంలో ఉన్నాయి ఇటువంటివి వందలకొలది రచనలు" అన్నారు.

నేను చాలా ఆశ్చర్యపోయాను. నాకు ఏవీ

(మిగతా 6 వ పేజీలో)

# రూపవాణి

## ఫిలిం పరిశ్రమ-కార్మిక సంఘాలు

ఇతర పరిశ్రమ అన్నింటిలో వలెనే చలన చిత్ర పరిశ్రమలోని పని వారు కూడా పెక్కు యూనియన్లు, అసోసియేషన్లు ఏర్పాటు చేసుకొంటున్నారు. ఇది ముదావహమైన విషయం అయితే అవి ఎంతవరకు కృషిచేసి, సత్ఫలితాన్ని సాధించిన వన్న ప్రశ్నకు సంతృప్తికరమైన జవాబు రావడం లేదు. దీనికి ఒక కారణం పెక్కు యూనియన్లకు సమగ్ర ప్రాతినిధ్యం లేకపోవడం. తమ పరిస్థితిని చక్కబరచుకొనే శక్తి ఆ యూనియన్లకు, అసోసియేషన్లకు లేకపోవడం మరొక కారణం.

ఇటీవలనే వెస్టర్న్ ఇండియా సినీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఫిలిం పరిశ్రమలోని పని వారి తొలి సమావేశం బొంబాయిలో జరిగింది. పని వారి పరిస్థితిని చక్కబరచడం, సంఘం పట్ల తమ వృత్తి పట్ల పనివారిలో ఇతోధికంగా చైతన్యం ఉద్దీప్తంచేసి, సమష్టిగా యజమానులతో బేరమాడి తగిన పద్ధతిలో సంస్థను వినియోగించుకోవడం తమ లక్ష్యాలని సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కృష్ణగోపాల్ అన్నారు.

సమావేశంలో పని వారికి సంబంధించిన సమస్యలు—కనీసపు వేతనాల చట్టం ఫిలిం పరిశ్రమలోని పనివారికి కూడా వర్తింపజేయాలని, ప్రావిడెంట్‌ఫండ్ చట్టం కూడా వర్తింపజేయాలని ప్రతిపాదనలు చెయ్యబడ్డాయి. ఇవి న్యాయసమ్మతములైన కోర్కెలు కావని ఎవరూ అనరు. కాని తమ ఉద్యమాన్ని ఏ విధంగా పటిష్ఠం చేసుకోవడమనే సంగతిని గురించి కూడా సమావేశం చర్చించి వుండవలసి వుంది.

ఫిలిం పరిశ్రమలోని వారిలో చాలా మంది "ఫ్రీలాన్సింగ్" పద్ధతి నవలంబించడం యిటు వంటి సంస్థల అభివృద్ధికి నిరోధంగా వుందనే సంగతి కూడా వీరు గమనించ వలసివుంది. ఒకటి రెండు చిత్రాలకు ఒకే సమయంలో కొన్ని కాంట్రాక్టులను చేపట్టడంవల్ల యితరులకు పనిదొరికే అవకాశం వుండకపోతున్నది. అంతేకాక కంట్రాక్టులు—ఉద్యోగ పరిస్థితి మున్నగు వాటి విషయంలో ఒక ప్రమాణాన్ని నిర్ణయించే అవకాశం కూడా దీనివల్ల లోపిస్తున్నది.

ప్రాతికోటలు లేని కాంట్రాక్టులు కొందరు అంగీకరించడం వల్ల చాలామంది నిరుద్యోగులుగా వుండిపోతున్నారని—పనివారికి సంబంధించి నంత వరకు ప్రస్తుతం పరిస్థితి సంతృప్తికరంగా లేదంటే దానికి సగం బాధ్యత తమదే అని వారు గుర్తించాలని శ్రీ కృష్ణగోపాల్ చెప్పింది సమంజసమైన సంగతి.

ఫిలిం నిర్మాతలు ట్రేడ్ యూనియన్లతో [illegible] అవసరం. నిర్మాతల సంఘాలకు, పనివారి సంఘాలకు మధ్య తాము అనుసరించదగిన [illegible] మౌలికమైన ఒడంబడికలు జరగడం కూడా అవశ్యకం. దీనివల్ల పనివారిలో క్రమశిక్షణ, కట్టుబాటు పెంపొందగలవు. వెస్టర్న్ ఇండియా సినీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఈ సందర్భంలో పనివారి సంస్థలు కట్టుబడి వుండవలసిన నియమావళిని రూపొందించడానికి వీలుగా ఒక పథకాన్ని తయారుచెయ్యాలి—

ఉద్యోగ పరిస్థితులకు సంబంధించి కొన్ని ప్రమాణాలు నిర్ణయిస్తూ ఫిలిం ఫెడరేషన్ వంటి సంస్థలతో ఒడంబడికలు చేసుకొనడం మూలంగా ప్రభుత్వానికి ప్రత్యేక శాసనం చెయ్యడం సులభమవుతుంది. ప్రభుత్వం కూడా నిర్మాతలకు ప్రాతినిధ్యమిచ్చినట్లే సలహా సంఘాలలో పనివారి ప్రతినిధులకు కూడా ప్రాతినిధ్యమీయడం యుక్తం కాగలదు.

ఫిలిం పరిశ్రమ కొనసాగుతున్న యితర రాష్ట్రాలలోని పనివారు కూడా యిదే విధంగా చెయ్యవచ్చు. ('స్క్రీన్' నుంచి)

## చిత్రజగతి

పొన్నలూరి వారి 'శోభ' చిత్రం త్వరలోనే విడుదల కానుంది. ఈ చిత్రానికి శ్రీ కమలాకర కామేశ్వరరావుగారు దర్శకులు. శ్రీ యన్. టి. రామారావు, శ్రీమతి అంజలీదేవి, రాజసులోచన ప్రముఖ పాత్రలు నిర్వహించారు.

* * * *

రాజ్యం పిక్చర్స్ వారి 'శ్రీకృష్ణలీలలు' చిత్రం శ్రీ జంపన చంద్రశేఖరరావుగారి దర్శకత్వంలో చాలామటుకు పూర్తి అయింది.

* * * *

సంగీతా ప్రొడక్షన్స్ వారి 'ఇంటిగుట్టు' చిత్రం శ్రీ వేదాంతం రాఘవయ్యగారి దర్శకత్వంలో తయారవుతూ వుంది. శ్రీ ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, కె. వి. ఎస్. శర్మ, రాజసులోచన, పుష్పవల్లి, సూర్యకాంతం మున్నగు వారు నటిస్తున్న చిత్రమిది.

## సినీ డైరెక్టరీ 1958

శ్రీ బి. బలరామిరెడ్డి సంపాదకత్వాన వెలువడిన ఈ డైరెక్టరీలో ఫిల్ము పరిశ్రమకు సంబంధించిన పెక్కు విషయాలు—డైరెక్టర్లు, కంపెనీలు, రికార్డిస్టులు, నటీనటులు, స్టిల్ ఫోటోగ్రాఫర్లు, పబ్లిసిటీ ఆఫీసర్లు, అసోసియేట్ డైరెక్టర్లు, చిరునామాలు, 1952 సంవత్సరపు సినిమాటోగ్రాఫ్ ఆక్టు, డిస్ట్రిబ్యూటర్ల చిరునామాలు వున్నవి.

1/12 డమ్మీ సైజు. 72 పేజీలు. మూల్యం 50 నయాపైసలు. ప్రచురణ వి. ఎస్. బ్రదర్స్, త్యాగరాయనగర్, మద్రాసు-17.

HEWLETT'S MIXTURE

హ్యూలెట్స్ మిక్చర్

కడుపులోని సంకటములను క్రమపరచడానికి ప్రపంచ మంతటా పేరొందినది. వైద్యులచే సిఫారసు చేయబడింది.

C. J. HEWLETT & Son (India) Private Ltd., MADRAS-5

ఎమ్మకవైై కెమిస్టు లందరివద్దా దొరుకును.

సి. జె. హ్యూలెట్ అండ్ సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-3.



ఆంధ్ర ప్రదేశ్

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

పనిపేరు:—[illegible] ఉదయగిరి తాలూకా, నెల్లూరు జిల్లా.

సూపరింటెండింగ్ ఇంజనీరుగారి ఆఫీసులో 4-3-58 సా. 4 గంటలవరకు సైను వేసిన "కె. యు" కాంట్రాక్టు ఫారములలో టెండర్లు తీసుకొనబడును.

టెండరు ఫారములు ఇవ్వబడు ఆఖరు తేది 26-2-58.

టెండరు ధరావతు రుసుము రు. 3,000

సూపరింటెండింగ్ ఇంజనీరు,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.








GRAND Reduction

1958 MODELS WRIST WATCHES
ALSO ONE WATCH FREE
Each Watch Guaranteed 3 Years
FREE One Radium watch on order for 3 One plain dial on order for 2 and One gold cap fountainpen on order for one watch.




PIONEER WATCH CO. POST BOX NO. 11428 CALCUTTA-6.



దేవుని చూడ గోరుచున్నావా?

"హృదయ శుద్ధి గలవారు ధన్యులు; వారు దేవునిచూచెదరు"

యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా జేయును.

దుష్ట హృదయము — శుద్ధ హృదయము

ఎట్లో క్రింది అడ్రెసుకు వ్రాసి తెలిసికొనుడు.

జీవిత ప్రకాశ్ పాఠశాల
రామాయపట్నం, నెల్లూరు జిల్లా.





హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్‌బజార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఎదురుగా (దక్కన్)

## చిన్నకథ

పాపాయి తప్పటడుగులు వేసుకుంటూ దగ్గర కొచ్చింది. రెండు బుగ్గలూ పున్నమినాటి చంద్రబింబాలలా వున్నాయి. కళ్లు రెండూ ఏవో చెప్పరాని భాషతో మాట్లాడాయి. పాపాయిని ఆకర్షించిన వస్తువేదో నాకు బాగా తెలుసు. పావు గంట క్రితం కొన్న ప్లాస్టిక్ బొమ్మ. దాన్ని చేత పుచ్చుకుని వెనక వున్న మీటను అటూ యిటూ తిప్పుతుంటే చిన్నలిటి కళ్లు, చేతులు విచిత్రంగా కదులుతున్నాయి. ఆ వింతను చూద్దామనికే పాపాయి నా ముందర వచ్చి కూర్చుంది. దూరంగా హోటల్ రేడియో నుంచి తియ్యటి సంగీతం వినిపిస్తోంది.

"బొమ్మ కావాలా?" అడిగాను.

అవునన్నట్టు తల వూపింది. తలపై టోపీ అసహాయంగా కదిలింది. ఫ్రాకు గాలికి రెపరెపలాడింది.

ఎందుకో నవ్వొచ్చింది. ఎంతోసేపు ఆ ముఖం చూస్తుంటే ఇదివరకు ఎక్కడో చూసిన గుర్తులు కనిపించాయి. బొమ్మ అందుకుని కాస్సేపు వింతగా చూసి నవ్వింది. చివరకు బొమ్మ కళ్లూ, చేతులూ కదిలించే విధానం చూపించాను.

ఆలోచనలకు వర్షం పడుతుంటే పాపాని చూశాను. ఏదారంగా చూస్తూ ఉన్నాను. రాత్రి పగలూ ఒకట్నైపోయి గగనమంతా వెలిగిపోయింది. మేఘాల్ని చీల్చుకొని వస్తున్న సూర్యకాంతి ఆకాశ చిత్రాల్ని సృష్టించింది. ఏమిటిలా ఆశ్చర్యంతో చూస్తున్న దేవతలా ఏదో పక్షిలా ఎగురుతూ—

చటుక్కున వెనక్కి తిరిగాను. పాపాయి కనపడలేదు. అవును—ఆ బొమ్మకోసం ఎన్ని రోజులు చేసి వుంటుంది. పాపాయి ఆ బొమ్మకోసం ఎక్కడ వెతకను?

'ఈ బొమ్మనీదా?' అన్న మాట విని తలెత్తి చూశాను. ఎదురుగా అమ్మాయి—పాపాయి—కాదు—శకుంతల నిలబడి వుంది. ఆశ్చర్యంతో కనురెప్పలు కదిలాయి.

'అరే!...మీరా?...బాగున్నారా?' అని కుశల ప్రశ్న వేసింది.

'ఆ...మీరు కూడా యిక్కడే వుంటున్నట్టు మాట! మీకు తెలుసుగా! నేను స్టేట్ బ్యాంక్‌లో వుంటున్నా—ఈ పాపాయి....'

శకుంతల మందహాసం విసిరింది. చిన్న గాలి వీస్తే ఆమె కళ్లు సగం మూతపడి ఎంత సొగసుగన్ని ప్రసాదించాయి. అవును! ఈ సౌందర్య సముద్రంలోనేగా నేను మునిగి మానసిక వ్యథతో బాధ పడింది!

'అవును మా అమ్మాయి తెలియక మీ బొమ్మ తీసుకు వచ్చేసింది. ఎక్కడిదేనని గద్దించి అడిగేసరికి ఏడుపు లంకించుకుని మీ వైపు వేలు చూపెట్టింది. మీరేమీ అనుకోకండి.'

'అమ్మ దొంగా! నాకే టోపీ వేశావా?'

'హో! నువ్వే దొంగ!' అంటూ సమాధానం యిచ్చింది పాపాయి.

'అమ్మో! మీ యమ్మాయి దబాయింపులో మిమ్మల్ని మించేట్టుగా వుంది. అవును! మీ ప్రజ్ఞ రాకపోతుందా?' అంటూ నవ్వాను. ఆమె కూడా పకపక నవ్వింది. ఆ మాటల్లో అంత హాస్యం వుందని కాదు. మా యిద్దరి హృదయాల్లోను గడచిన కాలపు సంఘటనలు తళుక్కుమని వుండాయి.

మా నవ్వు చూసి దూరంగా కూర్చున్న శంకరం ఏమీ అర్థంకాక దగ్గర కొచ్చాడు.

'ఓ! మువ్వా! ఏమిట్రా శకుంతల యిలా విరగబడి నవ్వుతూందనుకున్నాను' అతను కూడా క్షేమం విచారించాడు.

అయిదు నిమిషాలు నిశ్శబ్దంలో కలిసిపోయాయి. మాట్లాడుకోటానికి ఏమున్నాయి కనక?

'ఓనాడు మా యింటికి రావోయ్! మనం కలుసుకుని నాలుగేళ్లు కావస్తుంది కదా! మన స్నేహితుల్ని గురించి అడగాలని వుంది. ఇప్పుడే మాట్లాడుకోవాలి కూర్చోవ్వండును. కాని అర్జంటు పని వుంది.' అంటూ పాకెట్ డైరీలోంచి కాగితం చింపి అడ్రసు రాసిచ్చాడు. 'అప్పట్లు పిల్లలిడి అమ్మాయి పుట్టిన రోజు—భోజనానికి వచ్చేయండి. ఏదో మాటవరస కంటున్నాననుకోకండి. తప్పకుండా రండి' అంది.

సరేనని తలవూపాను.

'మామయ్యకు టా—టా చెప్పు' అనగానే పాపాయి చేతులు వూపింది. అంతే. ముగ్గురూ కదిలిపోయారు. నేనీవీధికి జారుతున్న చీకటిలో క్రమంగా అణువంతైనా కనుచూపుమేర దూరం దాటిపోయారు.

శకుంతలను ఆ ప్రశ్నకు సమాధానం చెప్పి నాని సందేహం నివృత్తి చేసుకుందామనుకున్నాను—కాని అవకాశం చిక్కిందికాదు.

అయిదేళ్ల క్రిందటి శకుంతల మనఃఫలకం మీద నిలిచింది.

* * * *

మ్యాట్రిక్ పరీక్షా ఫలితాలు వెలువడిన రోజు మా యింటి కెదురుగా వున్న వాటాలో సీతాపతిగారు సకుటుంబంగా దిగారు. ఆయన కుమార్తె శకుంతల.

వచ్చిన మర్నాడే నాన్నగారితో తన్ను తాను పరిచయం చేసుకున్నారు. ఆయన పూర్వం మద్రాసులో ఈ కంపెనీలో మంచి స్థితిలో వుండేవారు. కాని ఆ కంపెనీ హఠాత్తుగా దివాలాతీసి జీవనాధారం లేకుండా చేసింది. చివరకు తప్పనిసరై చిన్నవుద్యోగంలో చేరారు. ఆర్థికపు ఇబ్బందులు దావాగ్నిలా ఆయన్ని చుట్టుముట్టాయి. ఆయన్నెదుర్కున్న ప్రధాన సమస్య అదే! అదిలా వుండగా మా అమ్మాయి సంగతి చూడండి! అసలు ఆడదానికి చదువు వచ్చి దండగ! పోనీకదాని శకుంతలను స్కూలుఫైనలు దాకా చదివించాను. ఇప్పుడు కాలేజీలో చేరాలంటోంది. కుటుంబ పరిస్థితులన్నీ తెలిసివుండి కూడా వయస్సొచ్చిన పిల్ల—ఇలా మొండి పట్టు పడితే ఎలాగ చెప్పండి! చదువు స్కాలర్‌షిప్పుతో వస్తుందట. నేను చిల్లి పైసాయినా ఖర్చు పెట్టనక్కర్లేదట—తన స్వంత కాళ్లమీద నిలబడి చదువు వెలగబెడుతుందట.'

శ్రీ

ఆర్. యం. చిదంబరం

'పీకేమయ్యా! పొలంమీద వంట వస్తోంది. కాలుమీద కాలు వేసుకుని పీకలదాకా తిని కూర్చుంటావు. ఏమైనా చేస్తావు' అని సీతాపతిగారు అనకపోయినా మనసులో అనుకుని వుంటారని నా విశ్వాసం.

ఎలాగైతేనేం శకుంతల పంతం నెగ్గింది. ఆర్నెల్లవరకే ఆయన కూతురు చదువు తాలూకు బాధ్యత వహించగలనని, ఈలోగా ఆమె తన దారి తను వెదుక్కోవాలని ఖచ్చితంగా చెప్పేశారు. శకుంతల అంత ధైర్యంగా ఎలా ఒప్పుకుందన్నదే ఈనాటికీ నాకు అర్థంకాని మనస్తత్వపు సమస్య.

మాది సంప్రదాయ సిద్ధమైన కుటుంబం. అందరూ నాన్నగారి చండశాసనానికి లోబడి వుండవలసిందే. ఆయన్ని ఎదిరించి మాట్లాడటం వంటే వీధిలోకి ఇల్లూ వాకిలీ వదిలేసి బికారిగా నడవడమన్నమాట. ఆ కట్టుబాట్లలో పెరిగిన నేను ఓ అమ్మాయితో మాట్లాడి స్నేహితం చేసుకోటం అంత సులభతరమేమీ కాదని వూహించవచ్చు. అందుచేత సహజంగా వున్న బిడియంతో ఆమెతో నేనెప్పుడూ చొరవచేసి మాట్లాడలేదు. అధవా, అలాంటిది తప్పనిసరైనప్పుడు ఎలాగో వొంకలాగ తప్పించుకోటం అలవాటు. ఎదురెదురు ఇళ్లవాళ్లం. ఎన్నో అవసరాలు—రాకపోకలు వుంటాయి. శకుంతల చాలా సార్లు కాఫీ పొడుం కావాలని, పాలు కావాలని వచ్చింది. ఒకటి రెండు సార్లు తన కర్థంకాని పాఠం విశదీకరించమంది కూడా.

వియత్‌నామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హో-చి-మిన్—ఆగ్రా వెళ్ళి తాజ్‌మహల్‌ను చూచినప్పటి ఫోటో

# మిథ్యా బింబం

'ఏమిటో! ప్రేమ—ప్రేమని అఘోరిస్తారు కుర్రకుంకలు—అందులో ఏ ముంది? అది వట్టి నేతి బీరకాయ' అని చిరకాలంలో తల నెరిసిన పెద్దలు ఇచ్చే సలహా ఏంతవరకు పాటించాలి, దాని నిగూఢార్థ వైశాల్యం ఎంతని వాళ్లుచెప్పరు నాలో నేను తర్కించుకున్నాను. కాని యౌవ్వనంలో సహజంగా కలిగే భావాలు ఈ వాడ్కా అంగీకరించవు దానికి అంతం ఏమిటి? ప్రేమకు వాంఛ తప్పింది మరో ఆశయం వుందా? ఇవన్నీ క్యూలో నిలబడి ప్రశ్నిస్తాయి ఎలా?

శకుంతల అందంగా వుంటుంది! చూటుక పెట్టుకుంటే కళ్లల్లో విద్యుద్దీపాలు వెలుగుతాయి. భుజంమీదుగా ముందుకు పడుతున్న జడ ఓ ప్రత్యేకాకర్షణ. సుందరమైన వస్తువును ప్రేమించి, తనదానిగా చేసుకోవాలన్న వాంఛ చాలామందికి వుంటుంది. కాని దాన్ని బహిర్గతం చెయ్యరు.

ఇలా అనుకుంటూనే దాదాపు రెండేళ్లు గడిచిపోయాయి. ఆనాడు సరైన సందర్భం పలకరించింది.

ప్రతిం వాలం చేయవలసిన ప్రయోగంతో కలుపుకుని మొత్తం రెండు ఫిజిక్సు ప్రయోగాలు చేయవలసి వుంది. అరుగంటలు దాటినా లేబరేటరీలో వుండవలసి వచ్చింది. శకుంతల నా కెదురుగా వాల్టామీటర్ ప్రయోగం చేస్తోంది. డెమాన్‌స్ట్రేటరు కూడా విసుక్కున్నాడు.

'శకుంతలగారూ! మీకు సరైన రిజల్ట్సు రాకపోతే మరోనాడు చూసుకోవచ్చు. అయినా ఇంతటి సింపిల్ ఎక్స్‌పెరిమెంటు మీరు పూర్తి చేయలేకపోవటం నాకు ఆశ్చర్యంగా వుంది'

'కాదండీ—ఇదుగో అయిపోయింది' అంది నాకేసి చూస్తూ.

నేను అరగంటనుంచి చూస్తున్నా. శకుంతల వృథాగా కాలయాపన చేస్తోంది.

రెండు ప్రయోగాలు ముగించుకుని కాంపౌండులోకి వచ్చేసరికి చీకటి జారుతూవుంది. దూరంగా మిణుకు మిణుకుమంటూ దీపాలు వెలుగుతున్నాయి. నా వెనకాల జోళ్ల చప్పుడు నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ వచ్చింది.

వెనక్కి తిరిగి చూశాను.

శకుంతల నా వెనకాలే త్వరగా అడుగులు వేసుకుంటూ వచ్చింది. ఆమె తొందరపాటు నన్ను కలుసుకోటానికని తేలిపోయింది.

'చాలా ఆలస్యమైపోయిందండీ!' అంది. అదే మొదటిసారిగా శకుంతల మాట్లాడటం.

'మరే! ఇంతకూ మీకు సరైన రిజల్ట్సు వచ్చాయా?'

నా కంఠంలో వణకును ఆమె గమనించకుండా దాటటానికి విఫలప్రయత్నం చేశాను.

'రాలేదండీ—నేను ఎక్కడ తప్పుచేశానో గురునాథుడు కూడా కనుక్కోలేకపోయాడు' ఆ తరువాత కాలేజీ విషయాలమీద చిన్న చర్చ. కాంపౌండు వదలి రోడ్డుమీద కొచ్చాం.

'చూడండి! మిమ్మల్ని ఓసాయం అడుగుతున్నాను. మీరు మరోవిధంగా మాత్రం భావించకండి. నిర్మలత్వంతో అర్థం చేసుకోండి. మా నాన్నగారి కిష్టంలేకపోయినా నేను కాలేజీలో చేరి చదువు తున్నానన్న సంగతి మీకు బాగా తెలుసు. అందుచేత ఎన్నో ఆర్థికపు ఇబ్బందుల్ని ఎదుర్కోవలసి వచ్చింది. ఎలాగోలాగ ఫిబ్రవరి నెల వచ్చింది. సరిగ్గా ఈ సమయానికి ఇబ్బందుల్లో పడ్డాను. మీరు దయుంచి కొంత సాయం చేస్తే..!' అంటూ సాగదీసింది.

నాకు పరిస్థితులు బాగా అర్థమయ్యాయి. శకుంతల కాలేజీలో వున్న ఇంతమంది విద్యార్థుల్ని వదిలేసి నన్నే సాయంకోసం అర్థించటం ఏంటే నాలో ఏదో ప్రత్యేకతను గుర్తించి వుండాలి. అది ప్రేమో—గౌరవమో—ఎటువంటి వాడినైన్నా భావనో—ఏదైనాసరే—అది మాత్రం ఆశాజ్యోతిని వెలిగించింది. ఆ సాయంత్రం ఎంపోరియంకు వెళ్లి కొంత సైరం తీసుకొచ్చాను.

'తప్పకుండా' అంటూ ఆమె క్కావలసిన సైరం యిచ్చాను.

ఈ ఒక్క సంఘటన మూలంగా యెన్నెన్ని పరివర్తనలు రాసాగాయి. శకుంతల నన్ను మిత్ర దృక్పథంతో చూడాలి. ఆమెకు సాయం చేయటం కేవలం 'ప్రేమ'కు నాంది వాక్యం అనవచ్చు. శకుంతలతో అవకాశం చిక్కినప్పుడల్లా సంభాషణ పెంచాను. తరచు నా దగ్గరకు వచ్చి ఫిజిక్సు పాఠం చెప్పమనేది.

ఓనాడు సీతాపతిగారు శకుంతలతో సినిమాకు సిద్ధమై నన్ను కూడా రమ్మని ఆహ్వానించటమే తరువాయి—వెంటనే బయలుదేరాను. ఆయన వద్దని వారించినా బాల్కనీ టిక్కట్లు తీసుకున్నాను. ఇంక రెండే నిమిషాల్లో హాల్లోవుంటాం.

'సీతాపతిగారూ!' అంటూ ఓ లావుపాటి వ్యక్తి ఆయన భుజంమీద చెయ్యివేసి పలకరించాడు.

'ఓ!...మీరా!.. ఇలా సినిమాకని బయలుదేరాను. మీరు చూడటం తటస్థించలేదనుకుంటా—ఇది మా అమ్మాయి.'

'చాలా సంతోషం. మీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలి. అలా వస్తారా?'

ఇద్దరూ దూరంగా వెళ్లి ఏవో గుసగుసలాడుకున్నారు. సీతాపతిగారి మొహంలో ఎక్కడా జీవకళ లేదు. ఏదో ప్రమాదభరితమైన వర్తమానం అంది వుండాలని నిర్ణయించుకున్నాను.

'చూడు నాయనా!...నేను సినిమాకు రావటం వీలుపడదు. అర్జంటుగా ఈయనతో వెళ్లాలి. నువ్వూ అమ్మాయీ కలిసి చూడండి. తిరిగి వెళ్లేటప్పుడు మాత్రం టాక్సీలో జాగ్రత్తగా వెళ్లండి. లోకం మంచిదికాదు. అర్థమైందా?' అనేసి చకచకా వెళ్లిపోయారు.

రాబోయే తుఫాను ఎదుర్కోక తప్పదు. మేం యిద్దరం కలిసి సినిమా చూడటం ఏ కాలేజీ విద్యార్థయినా చూసి గోడలు ఖరాబు చేయవచ్చు. ఆ బాల్కనీ టిక్కట్లు అమ్మేసి హాల్లోకి వెళ్లాం.

సినిమా ముగిసింది. సీతాపతిగారి సలహా ప్రకారం టాక్సీ చేసుకుని బయలుదేరాం. ఆయన హెచ్చరికలో బోలెడు అర్థం యిమిడివుంది. నడిచివెడితే నలువైపులనుండి బ్రహ్మాస్త్రాల వరం ఎదుర్కోవలసి వుంటుంది. కుటుంబానికి మచ్చ—టాక్సీ తిన్నగా వచ్చి లెవల్ క్రాసింగు దగ్గర ఆగింది. మెయిలు రావలసి వుండటంవలన గేటు వేసేశారు. టాక్సీ దగ్గరగా వున్న విద్యుద్దీపకాంతి మొహాన పడుతోంది. నే నేదో హత్య చేసినట్టు, నన్ను పోలీసులు తరుముకొస్తున్నట్టు ఫీలయ్యాను.

మెయిలు నెమ్మదిగా వెడుతుంటే ఓహిస్తున్నా.

'ఏమోయ్! కులాసాగా వున్నావా' అంటూ శంకరం పలకరించి తన పొడుగాటి మెడను టాక్సీ లోనికి పోనిచ్చి చూసేసరికి వులిక్కిపడ్డాను. కాలేజీ కంతకూ బాకాలాంటివాడు. గరల్సు హాస్టల్లో ఏ అమ్మాయి ఎప్పుడు నిద్రలేచింది, ఎప్పుడు ఏ పాఠం చదివింది, ఏ సినిమా చూసింది, ఏనాడు ఏ చీర కట్టింది ఇత్యాది వార్తామాత్రమైనా వివరాలు బహిరంగంగా ప్రచారం చేసే బాపతు. ఏమన్నమాత్రం వదులుతాడా?

'ఒరే! శకుంతల కూడా వుందే! హాయ్! మిస్ శకుంతలా! ఏమిటి కబుర్లు? బాగున్నారా?'

అంటూ పలకరించాడు చిరునవ్వుతో. న్యాయం నా వైపువున్నా పరిస్థితులకు దాసుణ్ణి. ఎదిరించి పోరాడలేను. శంకరానికి జరిగినదంతా వివరించాను. అతను నా గురించి ఎలాంటి ప్రచారమూ చెయ్యనని మాట యివ్వకుండా 'చీరియో!' అంటూ కదిలిపోయాడు.

పీకకు పుత్రికాదులా మెయిలు వెనక ఓ పొడుగాటి గూడ్సు, ఆ వెనక పాసింజరు, మరో స్పెషలు ట్రెయిను వరుసగా వెళ్లాయి.

ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. శంకరం వెయ్యి రాక్షసుల కింద మారినా మూట్నా నృత్యం చేస్తూ వికటంగా నవ్వుతున్నట్టనిపించింది. ఇది ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య.

మర్నాడుఉదయం శంకరం రూముకు వెళ్ళాను. అతను నా ప్రవర్తన, మనస్తత్వం బాగా తెలిసినవాడు కనక అపోహ తొలగించాలని సంకల్పం.

'రావోయ్!' అంటూ ఎప్పటిలాగే ఆహ్వానించాడు. లపును మరి—కార్యశూరులు అధిక ప్రసంగం చేయరు. నిన్న జరిగినదంతా వివరించబోయాను.

'నాన్సెన్స్—అదంతా సిల్లీ—దీంట్లో తప్పేముంది? నిన్ను నే నెరగనట్రా! ఒకవేళ నిజంగా నువ్వు శకుంతలకోసం పాకులాడితే మాత్రం నాకేంపోయింది? ఇంక ఆ విషయం ఎత్తకు. నేనింకా స్నానకాండ ముగించలేదు. ఇక్కడే కూర్చో—పావు గంటలో వచ్చేస్తాను. తరువాత ఇద్దరం కలిసి కాంటీన్‌కి పోదాం. మా అమ్మ మూడు రోజులు కాజువల్ లీవు పెట్టింది. నాన్నగారు క్యాంపు వెళ్లారు' అంటూ బాత్‌రూమ్‌కి పోయాడు.

శంకరం మాటలు ఎంతవరకూ నమ్మతగ్గవిగా వున్నాయని ఆలోచిస్తూ టేబిలుమీదున్న ఫోటోగ్రాఫిక్ ఆల్బం తిరగేశాను. అందులోంచి ఓ ఉత్తరం జారిపడింది. కవరుమీద ఎర్ర సిరాతో 'రిజిస్టర్డు—ఎ.డి.' అని వుంది. ఎడ్రసు చూశాను. సీతాపతిగారికని తేలింది. ముందుగానే నాకు తెలుసు. ఏ విషయాన్నైనా అంత సులువుగా పోనివ్వడు. నెమ్మదిగా కవరులోంచి ఉత్తరంతీసి చదువుకున్నాను.

అందులో సీతాపతిగారమ్మాయి శకుంతల ప్రవర్తన సరళ మార్గాన్ని వదలి ముళ్లపొదలో పడిందని, ఎదురింటబ్బాయితో ఆమె చిత్తం వచ్చినట్టు షికారు చేస్తూందని, ఆమెను వెంటనే అదుపులో వుంచకపోతే తను సీతాపతిగారి పరువు మర్యాదలు గాలిపటంలా ఎగురవేయటానికి కించిత్తూ వెనుకాడేది లేదని శంకరం ఘాటుగా రాశాడు. చివరమాత్రం 'శ్రేయోభిలాషి' అని సంతకం పెట్టాడు.

నే ననుకున్నంతా అయింది. మొదట్లో ఆ ఉత్తరాన్ని నా వెంట తీసుకుపోదామనుకున్నాను. కాని దానివలన జరిగే ప్రయోజనం వుండదు సరికదా, కోరి కొరివితో నెత్తి గోక్కున్నట్టవుతుంది. గప్‌చిప్‌గా ఉత్తరం యధాస్థానంలో వుంచేశాను. ఆ తరువాత శంకరంతో కాంటీన్‌కి వెళ్లి తిన్నగా సీతాపతి గారింటికి వెళ్లాను. ఆయన అరుగుమీద పడక్కుర్చీలో పడుకుని వున్నాడు.

'సీతాపతిగారూ! మీతో ఓ చిన్న సంగతి చెప్పాలనుకుంటున్నాను. మీరు రేపు టపాలో బహుశా ఓ ఉత్తరం రావచ్చు. అందులో చిన్న తుఫాను వర్ణింపబడివుంది. ఆ ఉత్తరం శంకరం అనే కాలేజీ విద్యార్థి వ్రాసిందని మాత్రం తెలుసుకోండి' అన్నాను.

'అందులో సంగతు లేమైనా నీకు తెలుసా?'

'నా నోటంట చెప్పలేను. ఎలాగూ మీకది రేపు అందుతుందిగా.'

ఆ మర్నాడు సీతాపతిగారు సంతకం పెట్టి రిజిస్టర్డు ఉత్తరం అందుకోటం కళ్లారా చూశాను.

నేను వ్యధాగా భయపడ్డాను కాని ఏమీ జరగలేదు. సీతాపతిగారు, శంకరం, శకుంతల అందరూ ఇదివరకటిమల్లే ఎలాంటి మార్పూ లేకుండ సముఖంగానే ప్రవర్తించారు. పరీక్షలు పూర్తికాగానే శకుంతలకూ శంకరానికీ వివాహం వైభవంగా జరిగింది. ఇందులో ఏదో నాకర్థంకాని రహస్యం వుందని మాత్రం గ్రహించుకున్నా. శకుంతల నడిగి తెలుసుకోవాలని కుతూహలంగా వున్నా అవకాశం చిక్కిందికాదు. పెళ్లికాగానే ఆమె శంకరంతో వెళ్లిపోయింది.

* * * *

ఆ సందేహం నన్ను పీడిస్తూనే వుంది. శకుంతల నడిగి వివరాలన్నీ తెలుసుకుందామనుకుని ఎడ్రసు ప్రకారం ఆమె యింటికి వెళ్లాను. శకుంతల ఇంట్లో లేదు. నేవెళ్లేసరికి శంకరంమాత్రం పాపాయితో ఆడుకుంటున్నాడు.

నన్ను చూడగానే 'రావోయ్!' అంటూ ఆహ్వానించాడు. ఏవో తినుబండారాలు నాముందు వుంచాడు.

'శకుంతల దగ్గర్లో వున్న ఓ స్నేహితురాలింటికి వెళ్లింది. గంటసేపటిదాకా రాదు.' అన్నాడు.

కొంతసేపు అవీ—యివీ మాట్లాడుకున్నాం.

'శంకరం! నన్ను చాలాకాలంనుంచి ఓ సందేహం పీడిస్తోంది. అడగమంటావా?' అన్నాను సంకోచంతో.

'తప్పకుండా' అన్నాడు చెంప తడుముకుంటూ. పాపాయి గట్టిగానే కొట్టి వుంటుంది.

'నువ్వేమీ అనుకోవనే భావిస్తాను. నేను కొంత




# రాజస్థాన్‌లోని కోటా చిత్రవస్తు ప్రదర్శనాలయం

రాజస్థాన్‌లోని కోటా చిత్రవస్తు ప్రదర్శనాలయం ముఖ్యంగా ప్రాంతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. హాడోటీ సంస్కృతిలో ఆసక్తులైనవారిని ఇది విశేషంగా ఆకర్షిస్తుంది. ఈ చిత్రవస్తు ప్రదర్శనాలయం బ్రజ్ విలాస్ ఉద్యానవనంనుండి 1951 లో హవా మహలుకు బదిలీ చేయబడింది. చిత్రవస్తు ప్రదర్శనాలయం బ్రజ్ విలాస్ ఉద్యానవనంలో ఉండగా, అందులో ఎక్కువగా స్థాపత్య కళా ఖండాలు మాత్రమే ఉండేవి. ఇటీవల లిఖిత-గ్రంథాలు, వర్ణచిత్రాలు, ఆయుధాలు, దుస్తులు కూడా మ్యూజియంలో ప్రదర్శనకు పెట్టబడ్డాయి. చిత్రవస్తు ప్రదర్శనాలయం ఇప్పుడు అయిదు విభాగాలుగా విభజించబడింది. పురాశిల్ప వస్తువులు, స్థాపత్య కళాఖండాలు, పురాతన లోహ శిలాద్యుపరి శాసనాలు, నాణాలు ఒక విభాగంలో ఉన్నాయి. లిఖిత గ్రంథాలన్నీ ఒక విభాగంలో ఏర్పాటు చేయబడ్డాయి. రాజస్థానీ చిత్రకళ తాలూకు హాడోటీ, జైపూర్, ఉదయపూర్ శైలులకు చెందిన వర్ణచిత్రాలు వేరొక విభాగంలో ఉన్నాయి. పురాతన కోటా సంస్థానాధిపతులు ఉపయోగించిన ఆయుధాలు, దుస్తులు, ముద్రలు యితర చిల్లర మల్లర వస్తువులు మరొక రెండు విభాగాల కింద విభజించబడ్డాయి.

చిత్రవస్తు ప్రదర్శనాలయంలోని మొదటి అంతస్థులో పురాశిల్ప వస్తువులు—ముఖ్యంగా స్థాపత్య కళాఖండాలు ప్రదర్శించబడ్డాయి. ఒక గది రెండు వరండాలు వీటికోసం ప్రత్యేకించబడ్డాయి. వీటి కానుకుని ఉన్న ఒక చిన్న గదిలో నాణాలు, శాసనాలు అమర్చబడ్డాయి. ఒక పెద్ద హాలులో వర్ణచిత్రాలు, దుస్తులు, ఆయుధాలు, ఇతర వస్తువులు ప్రదర్శించబడి వున్నాయి.

రెండవ అంతస్థులో లిఖిత గ్రంథాలు ఉన్నాయి. పుస్తకాలకు చెదలుపడితే సాగవేసే గది కూడా యిక్కడే ఉంది. చిత్రవస్తు ప్రదర్శనాలయంలోని పురావస్తు విభాగంలో బాదో నుంచి తెచ్చిన శేషశాయి విష్ణు విగ్రహం, బద్వానుంచి తెచ్చిన నాలుగు యజ్ఞ స్తంభాలు, సూర్య, విష్ణ్వాది దేవతలకు సంబంధించిన డజన్ల కొద్ది విగ్రహాలు ఉన్నాయి. ఈ స్థాపత్య కళాఖండాలలో అధికభాగం క్రీ. శ. 8 వ శతాబ్ది, క్రీ. శ. 10 వ శతాబ్ది మధ్యకాలంనాటివి. శాసన విభాగంలో లోహ శిలాది ఫలకాలు లేవుగాని కొన్ని ముఖ్యశాసనాల అనువాదాలుమాత్రం సేకరించబడి ఉన్నాయి. నాణాల విభాగంలో మొగల్ కాలంనాటి నాణాలు కొన్ని ఒక ప్లేట్లో అమర్చబడి ఉన్నాయి. రాజస్థాన్‌లో అంతర్భాగమైన మాజీ సంస్థానాల తాలూకు నాణాలు, కొన్ని యిరుగు పొరుగు ప్రాంతాల నాణాలు యిక్కడ సేకరించబడి ఉన్నాయి.

## వర్ణచిత్రాలు, లిఖిత గ్రంథాలు

వర్ణచిత్రాల మందిరంలో ఉదయపూర్, హాడోటీ శైలులకు చెందిన అరుదైన వర్ణచిత్రాలు కొన్ని ప్రదర్శించబడి ఉన్నాయి. హాడోటీ శైలికి చెందిన వర్ణచిత్రాలు, లిఖిత గ్రంథాలు, స్థాపత్య కళాఖండాలు ఈ మ్యూజియంలో అసంఖ్యాకంగా ఉన్నాయి. భాగవత కథలోని దృశ్యాలకు సంబంధించిన వర్ణచిత్రాలు మొగల్ శకం ప్రారంభకాలంనాటివి. పనితనం దృష్ట్యా చూస్తే, అవి జహంగీరు కాలంనాటివని చెప్పవచ్చును. కోటా, జయపూర్ శైలులకు చెందిన వర్ణచిత్రాలు కూడా అనేక ప్రదర్శింపబడి ఉన్నాయి. వర్ణచిత్రాలు కాక, ఈ విభాగంలో రకరకాల స్త్రీ, పురుషుల దుస్తులు ఉన్నాయి. కోటా సంస్థానాధిపతుల సాంప్రదాయకమైన దుస్తులు ఇవి. చిత్రవస్తు ప్రదర్శనాలయంలోని ఆయుధాల సంకలనంలో కత్తులు, ఒక వింతరకం తుపాకీ, మధ్యయుగాలనాటి యోధులు ధరించిన కవచాలు మొదలైనవి ఉన్నాయి.

కోటా మ్యూజియంలో అనేక వేల లిఖిత గ్రంథాలు ప్రదర్శించబడి ఉన్నాయి. పేము తలకాయంతోసి అక్షరాలతో వ్రాసిన వ్రాతప్రతులు, చక్కని బొమ్మలతో కూడిన వ్రాతప్రతులు ఎన్నో ఉన్నాయి. ఈ వ్రాత ప్రతులలో కొన్ని సంస్కృతంలో వ్రాసినవి, మరికొన్ని హిందీలో వ్రాసినవి. మతంనుంచి సంగీత శాస్త్రం వరకు గల వివిధానేక విషయాలను గూర్చిన పీ గ్రంథాలు, భూగోళ శాస్త్రం, యంత్రాలకు సంబంధించిన గ్రంథాలు కూడా కొన్ని ఉన్నాయి.

ఈ లిఖిత గ్రంథాలలో రెండు అరుదైన భాగవత ప్రతులున్నాయి. ఈ ప్రతిలో ఒక దానిలో ప్రతి పుటలోను మనోజ్ఞమైన వర్ణచిత్రాలు ఉన్నాయి. రెండవ ప్రతిలో బంగారు నగిషీపని చేయబడింది. ఇది చాలా చిన్న చిన్న అక్షరాలలో వ్రాయబడి వుంది.

## "రక్తాక్షి" కావ్యం ఆవిష్కరణోత్సవం

పీఠాపురం, ఫిబ్రవరి 8—శ్రీ సోమసుందర్ రచిత "రక్తాక్షి" కావ్య ఆవిష్కరణోత్సవం విశ్వ కోసల్లె శివకామేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది.

సభ ప్రారంభంలో శ్రీయుతులు కోసల్లె శివకామేశ్వరరావు, మొక్కపాటి నరసింహశాస్త్రి, సోమసుందర్, పి. నారాయణరెడ్డి, రాంషా, శశాంక గార్లను దుశ్శాలువలతోను, చందనతాంబూలాదులతోను సత్కరించారు.

"రక్తాక్షి" కావ్యంపై శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు, డాక్టర్ యస్. వి. జోగారావు, పిల్లలమర్రి హనుమంతరావు, నండూరి రామకృష్ణమాచార్య, కె. వి. రమణారెడ్డి ప్రభృతులు పంపిన ప్రశంసాపత్రాలను చదివి వినిపించారు.

శ్రీ పి. నారాయణరెడ్డి కావ్యాన్ని ఆవిష్కరించారు.

శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి, శ్రీ శశాంక, శ్రీ రాంషాగార్లు ఉపన్యసించారు.

అనంతరం శ్రీ దోసపర్తి వెంకటరమణ (రమణశ్రీ) 'రక్తాక్షి' పై తాము వ్రాసిన ప్రత్యేక సమీక్ష చదివారు. శ్రీ ఉప్పులూరి వీరరాజుగారి ఉపన్యాసానంతరం అధ్యక్షులు ప్రసంగిస్తూ, ఋగ్వేదం నుండి నేటి వీధి గాయకుని వరకూ ప్రతి ఒకరు పరిసరాల ప్రభావంచే చలించి, తన భావములతో పరిసరాలను చలింప చేయగలిగి కవులైనారన్నారు.

శ్రీ సోమసుందర్ కృతజ్ఞతాభి వందనాలను అర్పించారు.

సభానంతరం శ్రీ వేణు మాధవగారు తన బహు పాత్రాభినయం, ధ్వన్యనుకరణాది ప్రజ్ఞల్ని ప్రదర్శించి సభికుల ప్రశంసలను పొందారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—ఇండియాలో ప్రస్తుతం యురేనియమ్ నిల్వలు దాదాపు 30,000 టన్నులు, థోరియమ్ నిల్వలు దాదాపు 5,00,000 టన్నులు వున్నట్లు అంచనా వేయబడింది.

వీటిలో దాదాపు సగం బీహార్‌లోనే వున్నట్లు ఇటీవల జరిపిన పరిశోధనల వల్ల తేలింది.

నేడు రాజ్య సభలో ప్రధాని నెహ్రూ పై విషయాలను వెల్లడిస్తూ యురేనియమ్, థోరియమ్‌లతో సహా అణుశక్తి ద్రవ్యాల నిల్వల గురించి అంచనాలు వేయడం 1950 నుంచి జరుగుతున్నదని, ఇక ముందు కూడా జరుగగలదని తెలియజేశారు.




K. 67

# ఆంధ్రలో ఆది కళాస్వరూపాలు

(3 వ పేజీ తరువాయి)

ఆదే కాదు — ఢిల్లీ సింహాసనాన్ని షాజహాను అధిష్ఠించిన రోజులు అవి — నాటి కథ :

భారత సారస్వతాకాశంలో ధ్రువతారగా పేరొందిన జగన్నాథ పండితరాయలు కోనసీమ బ్రాహ్మణుడు. ఆయన తండ్రి వేద పండితుడైన పేరిభట్టు! పేరిభట్టు తండ్రి — అంటే పండితరాయని తాత — కేశవభట్టు! ఆయన కూచిపూడి సంప్రదాయానికి చెందిన భరత నాట్య విద్యలో ఆరి తేరిన వారని చెప్తారు.

ఈ కేశవభట్టుగారే కూచిపూడి భరత విద్యను — కృష్ణదేవరాయని ఆస్థానంలో ప్రదర్శించి — ముంగండను అగ్రహారంగా పొందినట్లు చారిత్రక గాథ!

ఆ రోజులలో కూచిపూడి నృత్యం నేర్చిన హరిని వెలివేయడం పరిపాటే నన్న సంగతి ఇంతరకూ తెలిసిందే — అలాగే కేశవభట్టు కుటుంబాన్ని వెలివేసి నానా అగచాట్లు పాలు చేశారని చెప్తారు!

ఇంతకూ అసలు చెప్పొచ్చేది. రాజాధి రాజులను పుద్దులను చేసి — అగ్రహారాలు అందుకున్న కళ ఈ కూచిపూడి నృత్య కళ అనే!

ఒకప్పుడు మహారాజులచేత, ప్రజలచేత నీరాజనాలు పట్టించుకున్న ఈ కళ రాను రాను ఈనాడు కనుమరుగైపోయే పరిస్థితికి రావడం చాలా విచారించదగ్గ విషయం!

## ఏకపాత్రాభినయంనుంచి బహుపాత్రాభినయం వరకు

ఏ చరిత్ర నయినా పరిశీలించాలన్నా, పరిశోధించాలన్నా వెనుకకు ఒకసారి చూడక తప్పదు. అలా మనం మన ప్రాచీన కళా స్వరూపాలు ఏవిటా అని వెనుకకు చూసినప్పుడు, కూచిపూడి భరతనాట్యం, తోలు బొమ్మల ప్రదర్శనాలు, యక్షగాన నాటకాలూ మనకు కనిపిస్తాయి. క్రీస్తు పూర్వమే ఈ కళలు నిత్య కళ్యాణం; పచ్చ తోరణంగా — సజీవ చైతన్యంతో—తేజోవంతమయి — తెలుగునాట మూడు పూవులూ, ఆరు కాయలూ చిగురించి విజయ యాత్ర సల్పిందని మనకు అర్థ మౌతుంది.

మన దేశీయ నాటక కళగా పేర్కొనదగిన యక్షగానాలలాగే, కూచిపూడి నృత్య కళకూ తోలు బొమ్మల కళకూ చాలా వయస్సున్నది.




హైయర్-ఆండ్ కంపెని,

ఇప్పుడే వెలువడినది!
మీరు ఎదురుచూచిన గొప్ప గ్రంథము
శ్రీ రామకృష్ణ సూక్తి సుధ
ఇంగ్లీషున ప్రచురింపబడు 'గాస్పెల్ ఆఫ్ శ్రీ రామకృష్ణ' (సంగ్రహము - ఎడిషన్) యొక్క ఆంధ్రీకరణ మిది. ఆంధ్రీకర్త ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారు, ఎం.ఏ.,బి.ఓ.ఎల్. భాష సరళమై, గంభీరముగ నుండును. 740 పుటల గ్రంథరాజము. ఈ గ్రంథమున ఆధ్యాత్మిక జీవితమునకు ఏలసిన పెక్కు ఉపదేశములు గలవు! నేడే తెప్పించుకొనుడు! ధర: రూ. 7.50

ఇప్పుడే వెలువడినది!
మహా పురుషు లెర్రాప్రెగడవారు
పారాయణ గీత
శ్రీమద్ గీతయందలి ముఖ్య శ్లోకములు. ప్రతిపదార్థము, తాత్పర్యములు గలవు. అనువాదకులు, పండితులు గుంటూరు వల్లీకార్జునంగారు, బి. ఏ.
162 పుటలు ధర: రూ. 1.25

అందాలు ఎరుగండు! చదివి ఆనందించుడు!!
శ్రీ రామకృష్ణ ప్రభ
(ప్రారంభము: 1944)
నైతిక, ధార్మిక, సాంఘిక, వైజ్ఞానిక విషయముల ప్రకటించు ఆధ్యాత్మిక మాస పత్రిక.
సంవత్సరం చందా: రూ. 4 మాత్రమే!
వివరములకు:
మేనేజరు,
శ్రీ రామకృష్ణ మఠము,
మైలాపూరు, మద్రాసు-4

సువర్ణా రహట్



యెడ్లకు నేలివగా తిరుగుటకును సరిపోను ఎత్తులతో బాల్‌బేరింగ్సు అమర్చి సామాను లన్నియు కావలసినదానికంటె రెట్టింపు బలంగా చేయబడినవి. అతి తక్కువ ఖర్చుతో యెడ్లకు తక్కువ కష్టముతో ఎక్కువ నీరు తోడును.

విడి సామానులు కూడ రెడీ స్టాకునుంచి సప్లయి చేయబడును.

తయారుచేయువారు:
సువర్ణా ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
ఎన్నికేపాడు, రామవరప్పాడు పోస్టు, కృష్ణా జిల్లా.

యక్షగాన మనగా ఏమిటి? అన్న చర్చ ఇక్కడ మనకు అనవసరం. కాని, కొంచెం పరికిద్దాము!

యక్షగాన మనగా యక్షులకు సంబంధించిన గానం గాబట్టి యక్షగానం అయిందనేదిగా పూహించవచ్చును. వీటినే యక్షగానా లంటున్నారు. నాటకాలని కూడా వాడుకలో వుంది.

ఈ యక్షగాన ప్రాచీన ప్రదర్శన కళలో మొదటిదిగా — ఓబయ మంత్రి రచించిన "గరుడాచలం" ను తీసుకోవచ్చును. తరువాత కందుకూరి రుద్రయగారి "సుగ్రీవ విజయం"గా పేర్కొనవచ్చును.

ఈ యక్షగానాలకు ఎక్కువగా పోషణ, ఆదరణ, ప్రాముఖ్యం తంజావూరు నాయక రాజుల కాలంలో లభించింది. ఈ యక్షగానాలు కూడా తోలుబొమ్మల లాగా దేశీయ కళలుగానే ప్రచార మయినాయి!

చూడగా చూడగా యక్షగానాల పరిణామ క్రమమే వీధి నాటకాలుగా మారింది అనుకుంటాను!

ఒక పాత్రతో ప్రారంభమయి నడిచే యక్షగాన ప్రదర్శనే బహుపాత్రాభినయంగా రూపొంది వీధి నాటకాల రూపం ధరించి వుండవచ్చును!

ఈ యక్షగాన దశనుంచి వీధి నాటకాలు ప్రారంభమయి 13 వ శతాబ్దం నాటికే అటు యక్షగానాలూ, సరసనే వీధి నాటకాలూ బహుళ ప్రచారంలో వున్నట్లు మనకు పాల్కురికి సోమనాథుడు రచించిన "పండితారాధ్య చరిత్ర" ద్వారా అర్థ మౌతుంది!

"ప్రమథ పురాతన పటు చరిత్రములు
క్రమమొంద బహు నాటకములు లాడువారు
లలితాంగరస కళాలంకార రేఖ
లలవడ బహురూప మాడెడు వారు"

అని పేర్కొన్నాడు.

అదే కాదు ఈ యక్షగాన ప్రదర్శనలలో వేషాలు వేసుకోడం, నాటక రూపంలో ప్రదర్శించడం జరిగేదని కూడా తెలుస్తుంది. అయ్యగారి వీరకవి రచించిన "చిత్రాంగద విలాసము" అను యక్షగాన రచనలో:

"......చిత్రాంగద విలాసమనగ యక్షగాన మొనరింతు వేషము ల్గట్టి జనులు-పాడి వినిపింప........"

అని పేర్కొన్నాడు. దీనిని బట్టి యక్షగాన ప్రదర్శన రూపంలో వీధి నాటకమని బోధపడుతూంది.

యక్షగాన, వీధి-నాటకములలో వాడే భాష, పదజాలం రాను రాను చాలా చౌకబారి అసభ్యతకు తావిచ్చేదిగా మారిందనీ, ఈ మార్పును చూసే, శాస్త్రీయ పద్ధతిని ఈ ప్రదర్శన పద్ధతులు కొనసాగించాలని తలచి, "భామ కలాపం" అనబడు పారిజాతాపహరణ నాటకాన్ని రచించి కూచిపూడి వారికి నేర్పించి ప్రదర్శింప జేశారుట సిద్ధేంద్రయోగి!

నాటినుంచే కూచిపూడి బ్రాహ్మణులకు కూచిపూడి భాగోతులని పేరు వచ్చిందని చెబుతారు.

కళాపూరితమయిన తెలుగు కోటనులో అందరి చూపులనూ, హృదయాలనూ ఆకర్షించేవిగా వికసించిన కలువలు మూడు:—

ఒకటి:—యక్షగాన ప్రదర్శనం.
రెండు:—తోలుబొమ్మలు.
మూడు:—కూచిపూడి నృత్యం.

ఈ మూడు కలసటి వేయి రేకులు విచ్చి—వేయి భావాలతో, వేయి వాసనలను విరజిమ్ముతూ తెలుగు కళా స్రవంతినుంచి పెలయేరులలో ప్రాకి ప్రపంచ కళారంగానికే ఎన్నో తెచ్చి మిన్నగా ప్రఖ్యాతి బడసింది.

## కురవంజి

తెలుగు దేశంలో తొలి నాటక రూపం కురవంజిగా పేర్కొంటారు. కురవలు అనే ఆటవిక జాతికి సంబంధించినదే ఈ కురవంజి! ఈ కురవలూ అనే ప్రాచీన జాతివారు జానపద నృత్యంగా ఈ కురవంజి నృత్యం చేస్తూ వుండేవారు.

వీరు దక్షిణ భారతంలో—ముఖ్యంగా శ్రీశైలం ప్రాంతాలలోనూ, ఏడు కొండలవాని సన్నిధి అయిన తిరుపతి కొండల పరిసరాలలోనూ, యాత్రికుల గుంపుల ముందు కురవంజి నృత్యాన్ని ప్రదర్శిస్తూ వుండేవారు.

ఈ కురవంజిలో ఒకటే నృత్యం చేయడం, కథను చెప్పడం జరిగేదని తెలుస్తూంది. కాని రానురాను వీరూ బహు పాత్రలను ప్రవేశ పెట్టారని మనకు బోధపడుతూంది. అందుకు తార్కాణగా కురవంజిలో మనకు కనుపించే "సింగి, సింగడో"—! తదుపరి కోణంగి వచ్చింది అనుకోండి.

ఈ కొరవంజి పాత్ర వినోదార్థమే కాకుండా కథా నిర్వహణకు కూడా ఎంతగానో తోడ్పడుతుంది. సంస్కృత నాటకాలలో వచ్చే విదూషకుడి లాటిదే తెలుగు యక్షగాన నాటకాలలో వచ్చే కురవంజి పాత్ర! తోలుబొమ్మలలో బంగారక్క, జుట్టుపోలిగాడూ పాత్రలు ఎలాంటివో యక్షగాన నాటకాలలో కురవంజి పాత్ర అటువంటిది!

కథా గమనంలో హాస్యంతో పాటు, విజ్ఞాన ప్రబోధం కూడా ఈ పాత్రలకు ప్రత్యేకించి వుండడం గమనార్హం!

కురవంజి అనగా ఎరుకల సానియని అర్థం! ఈ ఎరుకల సాని పూర్వకాలంలో చాలా నమ్మిక కలిగిన జ్యోతిష్కురాలు, గౌరవం కలిగిన స్త్రీ!

## యక్షగానాలు

జక్కులు పాట పాడుతూ ప్రదర్శించే ప్రదర్శనానికి యక్షగానం అని అంటారు. జక్కుల పదమే యక్షగా మారింది.

క్రీస్తుశకం 1400 సంవత్సరకాలం నాటి కవి అయిన శ్రీనాథుడు తాను రచించిన కాశీ ఖండంలో—యక్షగానాలను గురించి కూడా పేర్కొన్నాడు.

యక్షగానాల గురించి చరిత్ర పరిశోధకులు ఒకరు ఒక పాటగా పేర్కొన్నారు.

అప్పకవీయంలో కూడా యక్షగాన ప్రసక్తి కనిపిస్తుంది.

శ్రీనాథ కవి దక్షవాటి పురవర్ణనంలో: "కీర్తింతు రెద్దాని కీర్తి గంధర్వులు గాంధర్వమున యక్షగాన సరణి" అని భీమఖండంలో పేర్కొన్నాడు.

కాశీఖండంలో యక్షగాన ప్రదర్శనాలు ఏ విధంగా వుంటాయో కూడా సూచించాడు.

"........ఢక్క హుడుక్క జర్ఝరుల్ ఝల్లరి యాదిగా గిలుగు తద్ద
పరంపరతాళ బద్ధమై
యుల్లసిలం ప్రబంధముల
కొప్పగ నాడుదు రగ్గ వేదిపై...."

అని పేర్కొన్నాడు. ఈ యక్షగానాలలో తాళాలూ, ఢక్కలూ వుపయోగించే వారనీ, ఒకరు పాడిన పాట ప్రక్కవారు ఢక్కలతో, తాళాలతో వాయించే వారనీ మనకు విదితమౌతూంది.

పాల్కురికి - సోమనాథుడు వ్రాసిన బసవపురాణంలో "సిరియాళు చరిత్ర" నాటక రూపంలో ప్రదర్శన యిచ్చే వారని,

"గంటుద్దిం నారూర సిరియాళుచరిత ఫేటయై చను భక్త కూటువలంద
పాటలుగా గట్టి పాడెడువారు
బసవ తోక్తుల గద్య పద్య కావ్యముల
విస్తరముగ జేసి వినిపించువారు
నటుగాక సాంగ భాషాంగ క్రియాంగ
పటు నాటకంబుల నటియించువారు"

1,400 సంవత్సర ప్రాంతంలో యక్షగానాలు పాటల ద్వారా, నటన ద్వారా ప్రదర్శించే వారని మన మూహించవచ్చును.

ఈ యక్షగాన రూప పరివర్తనమే నేటి కూచిపూడి భామాకలాప ప్రదర్శనం అనుకుంటాను.

కథకళి, మణిపురి, తంజావూరు నాట్యం, దక్షిణాది భరత నాట్యంలలోలాగా తెలుగువారి కూచిపూడి నృత్యంలో కూడా చాలా చక్కని చిన్న వేశాలు వున్నాయి—కాని కథకళినీ, మణిపురినీ చాలామంది అనుకరించారు.

మన "వీధి నాటకాలే" కన్నడంలో "బయలాటములు" మన గొల్లకలాపమే తమిళదేశంలో "తెరుక్కూత్తు"లు!

కూచిపూడి వారి అన్ని ప్రదర్శనాలలోకీ దశావతార ప్రదర్శనం చాలా కష్టమయినదీ వ్యాయామ పూరితమైనదీను!

"మత్స్య కూర్మ వరాహశ్చ
నరసింహశ్చ వామనః,
రామో రామశ్చ కృష్ణశ్చ
బుద్ధః కల్కిరేవచ"

అని దశావతార వర్ణన! ఈ దశావతార ప్రదర్శనం చాలా శ్రమతో కూడిన, శాస్త్ర కట్టుబాటులతో కూడిన రాగ, తాళ, భావ పూరిత మైన విద్య!

"అంటు పుట్టిన చిగురుకొమ్మైన చేవ" అన్నట్లు కూచిపూడి నృత్యారాధకులకు యిది వెన్నతో పెట్టిన విద్య! సిద్ధేంద్ర యోగి ఆశీర్వాద ఫలితం!

ఈ దశావతార నృత్యం ఒక చిన్న పీట మీద చేయడం నేను చూశాను. నా చిన్నతనంలో కూచిపూడి వాస్తవ్యులైన భరత విద్యా నిపుణులు శ్రీ జగన్నాథ్ మా గ్రామంలో మా యింటనే ఈ ప్రదర్శనల్ని ప్రత్యేకంగా కనబరచారు. ఒంటి పీటమీద దశావతారాలూ— రాగంతోపాటు ముక్తాయి — తద్ధిత్తోం తదిగిణత....." అంటూ శబ్దం "తకధిం తక తాహత కిటతక...." అంటూ గెంతుతూ, సాహిత్యం "మత్స్యరమున మది యుంబుధిలో .....నీనిచ్చితివో. మత్స్యావతారా" అని మత్స్యావతారాన్నిచూపిస్తూంటే చాలా ఆశ్చర్యం వేసింది. అంతటి అపూర్వ విద్య ఈ కూచిపూడి నృత్యం!

## మన ప్రాచీనకళలు-మనకర్తవ్యం

పూర్వం ఏ పెళ్లి వాకిట చూసినా, ఏ తీర్థ సమయంలో చూసినా, దేవుని ఉత్సవాలలో చూసినా తోలు బొమ్మల ప్రదర్శనాలో, శేక గొల్ల కలాపమో, భామా కలాపమో, ఏర్పాటు చేస్తూ వుండేవారు. కాని రానురాను నవీన నాగరికతల పేరున, పాశ్చాత్య అనుకరణల వ్యామోహం క్రింద ఘన అభిరుచులూ, అభిప్రాయాలూ కూడా మారి పోయాయి మారి పోతున్నాయి.

తోలు బొమ్మలంటే ఛా! అంటున్నాం, భామ కలాపం అంటే ఒద్దుగోల! అంటున్నాము.

పోనీ ఆ గొల్ల కలాపంలో కానీ, ఇదితర వీధి నాటక పద్ధతులలో కాని, నాట్య సంప్రదాయాలలో నేటి మనో భావాలకు, అభిరుచులకు, కాలానుగుణమైన మార్పులూ, కూర్పులూ చేసి ఆచరణలో పెట్టడంకోసం శ్రీ నటరాజ రామకృష్ణ గారన్నట్లు కృషి జరగవలసియుంది. అందుకు నడుం బిగించవలసి యుంది.

పూర్వకాలంలో తెలుగు పడుచులు ధరించే ఆభరణాలు ఈ నాడు మనకు వింతగా కనిపిస్తాయి చూడండి సుచ్చుకు:

"ఏతు గొలుసులు
ముకు పుసకలు
నగుజోడూ
నతుకాడా
కొనకమ్మలు
పెడకొప్పు
జడబిళ్ల,
సెంద్రవంక
నాగరాలూ
రాగిడీలూ
ముడిబిళ్లలు
నాగరాజా
సరపెలూ
సెవుజోడులు
సిరికమ్మలు
సెవితమ్మెకు
దుద్దుళ్లు!
మెడమీదను
నానుపేరు!
కంటె కాసులపేర్లు
కొత్త రకపు
జగిణీలూ!
పాతరకపు
పగడాలూ!
సివరను
ముత్తేల పేర్లు!
వేళ్లకు రాళ్లుంగరాలు
నడుముకు వడ్డాణాలు,
సిగసివరను
జడ కొప్పులు!
కాళ్లకు కడియాలు
క్రింద సిరిమువ్వలు
అందెళ్లూ!
ముద్దేళ్లకు మట్టెళ్లు
కొత రకపు పట్టాలు. ......"

ఈ వస్తువు లన్నీ పూర్వ కాలంలో మన స్త్రీలు ధరించినవే; చూసుకు మురిసినవే. హుందాకు, అందానికి, అలంకరణకు వీటిని గౌరవించుకున్నవే. అయితే, ఈ నాడూ వాటిని ధరిస్తే లంబాడీదానిలాగ ఈ ఆలంకారా లేమిటే అంటాము. కారణం కాలంతో అలంకారాలూ, ఆచార వ్యవహారాలూ మార్పు చెందాయి కనుక! అలాగే కళల విషయంలో కూడా!

అటువంటి మార్పులు జాతీయతకు, అసలు రూపాలకు దెబ్బ లేకుండా మన ప్రాచీన కళలలో కూడా తీసుకు రావడానికి ప్రయత్నించడంలో తప్పు లేదు.

నృత్య ప్రదర్శనాలలో మధ్య మధ్య నేటి ప్రజల అభిరుచులకు తగినట్టుగా నండూరి వారి యెంకిపాటలూ, శ్రీ శ్రీ కొన్ని గేయాలూ, కృష్ణ శాస్త్రి, వేదుల, రాయప్రోలు మొదలగు వారి గేయాలను నృత్య రూపంలో ప్రదర్శించ బూనితే ప్రజలు బాగా ఆకర్షించ బూనతారు.

ఈ ప్రయత్నాలు శ్రీ బి. వి. నరసింహారావు గారు మొదలగువారు మొదలుపెట్టి దారి చూపారు కూడా!

ప్రాచీనంగా పేర్కొంటూన్న బుర్ర కథలూ, సుద్దులూ, భాగోతం మొదలగు జానపద ప్రచారక కళలు తిరిగి తలయెత్తాయి. అలాగే నృత్య కళా రంగంలో కూడా ఎసి. అభిరుచులకు దగ్గరగా పనరించి ప్రదర్శించ బూనడం చాలా అభిలషణీయం; మెచ్చుకోదగ్గ విషయం!

అందుకు ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి, శక్తికొలదీ కృషి చేయాలి. ప్రభుత్వం, దేవాలయ సంస్థలు నడుం బిగించాలి. ఇక్కడ చేయవలసింది ఒక్కటే! అది,—ఏ యింట పెళ్లి జరిగినా, లేదా మరో విందో, వినోదమో జరిగినా, ఒకనాటి రాత్రి తోలుబొమ్మల ప్రదర్శనమో, లేదా భాగోత ప్రదర్శనమో, లేక బుర్ర కథో ఏర్పాటు చేయించడం! అలాగే ప్రతి గుడిలోనూ దేముడి కళ్యాణాలప్పుడూ, తదితరములయిన పండుగల దిన ముఖలోనూ దేవాలయ ధర్మకర్తలు విధిగా ఈ దేశీయ ప్రదర్శనాలను ఏర్పాటు చేయించడం; చేయాలని ఒత్తిడి తీసుకురావడం! అలాగే ప్రభుత్వం బాధ్యతలు కూడా—కూచిపూడి నృత్య కేంద్రాలను స్థాపించడం, తోలుబొమ్మల ప్రదర్శనాలు చక్కని కట్టుబాట్లతో నడవడానికి సెంటర్‌లు ఏర్పాటు చేయడం, అందుకు గ్రాంట్లు ఏర్పాటుచేయడం.

అలానే రాజకీయ పక్షాలూ, సాంస్కృతిక సంఘాలూ, సంగీత, నాటక, సాహిత్య అకాడెమీలు కూడా పూనుకోవడం.

ఈ పనులు—యిన్ని విధాల ప్రయత్నాలు—అన్ని వైపులనుంచి జరిగిన నాడు తప్పక మన ఆంధ్ర సీమను ఆరామసీమగా వెలార్చి తెలుగు వాకిట వసంతలక్ష్మి చిరునవ్వుల శోభను చూడగలమనడంలో సందేహం లేదు. అందుకు అన్ని రంగాలనుంచి ఆదరణ, పోషణ, ప్రోత్సాహ ప్రోద్బలాలూ కావాలి—రావాలి!

పెట్టుబడిదారీ వ్యవస్థలో అణచిపెట్టబడిన మనం, అణగి మణగి యున్న మన భావాలు, ఇంపీరియలిజం క్రింద ఎన్నో సంవత్సరాలు నలిగి నలిగి మూల్గులు విడిచిన మనం స్వాతంత్ర్యం, భారతజాతి యావత్తు ఒక్కుమ్మడిగా నవోత్సాహంతో కదలడం ద్వారా సాధించుకున్నాం.

స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న మనం, స్వరాజ్యం నుంచి స్వరాష్ట్రం సాధించుకుని—అందుతో విశాలాంధ్రను కూడా సాధించుకున్నాం; స్వర్ణ చరిత్రను సృష్టించుకున్నాం. భారత దేశంలోనే స్వరాష్ట్ర నినాదం యివ్వడం ద్వారా యావత్ భారతాభివందనాలకు పాత్రులమయాము. ఇక మన రాజకీయ పోరాటాలు సమాప్తి నందాయి. ఇక మనం యివ్వవలసిన నినాదం, సల్పవలసిన పోరాటం ఒక్కటే. అది మన ప్రాచీన నృత్య భారతులను చైతన్య వంతం చేయడం అందుకు అందరం ఏకంగా ఏక కంఠంతో నినదించాలి.

"ఆకులందున అణగి మణగి కవిత కోయిలతో పాటు, కళా కోయిల కూడా కుహూకుహూ రాగాలతో తెలుగు వసంత లక్ష్మికి మేలుకొలుపులు పాడించాలి."

# 'నా స్మృతి పథంలో....'

(5 వ పేజీ తరువాయి)

మాటే తెలియదు. రెండువేల ఏళ్ళక్రితం ఇంత సరళంగా ఇంతటి లాలిత్యంతో పద్యం చెప్పేవారా, అనుకున్నాను. ఆయన మళ్ళా చదివారు.

వేళ్ళు సడలించి తిన్నగా నీళ్ళు త్రాగు
చున్నవా డదె తెరువరి కన్ను లెత్తి
లక్ష్య పలపందిరిని గాచు నతివ గాఢ
పన్ననో ధార నింకను సన్నగించు.

"చాలా చమత్కారంగా ఉన్నదండీ. ఒంటే గాక, ఆ దృశ్యం చాలా స్వాభావికంగా కూడా ఉన్నది కన్నులకు కట్టినట్టుగా" అన్నాను.

"దీనిలో చాలా భాగం జర్మన్ భాషలోకి అనువదించారు జర్మన్ విద్వాంసులు. కొన్నిటిని నేను తెలుగు చేస్తున్నాను. ఇవి వినండి."

చిలువల వాలదె కనుగొం
టే! లలిత రీతి దిగియెడిని నేలకు, ని
మ్ముల గగన లక్ష్మి మెడ బ
చ్చల కెంపుల కంటె తప్పి జారెడు ననగన్
కొండ పెలయేటి సుడికి జిక్కుకొని తలగి
తిరుగుచును గేసరంబులు విరిగిపోవ
కొంత మునుగుచు, తేలుచు గొడవు తేటి
వెంట నంట, గడిమి పూవు వెళ్లిపోయె!

ఒక్క కవిత్వం గురించే కాదు, ఆ తెల్లవారు నామున మేము మాట్లాడుకున్నది. సంగీతమును గురించి, నృత్యం గురించి, నాటక రచన గురించి, ధర్మశాస్త్రం గురించి, సాధన గురించి ఎన్నో విషయాలు చెప్పారు నాకు ఆయన. సంగీతము మనకు శ్రవణానందకరమైన ఒక అద్భుత లలితకళేగాక, ఆత్మ వికాసము కలిగించే మహా సాధన అన్నారు. ప్రతిమనిషికీ ఒక ఉన్నత లక్ష్యము ఉండాలనీ, ఆ లక్ష్యాన్ని సాధించడానికి నిరంతర యత్నముండాలనీ అన్నారు. ఈ సందర్భంలో భర్తృహరి సుభాషితాలు కొన్ని చదివారు కూడా. మన మనస్సు అతి సున్నితమైన త్రాసులా ఉండాలి. ప్రతి విషయాన్ని యుక్తాయుక్త విచక్షణకొరకు ఈ త్రాసులో తూచాలి అన్నారు. జీవితం ఒక తోక తెగిన గాలి పటము గాలిలో కొట్టుకుపోయినట్టు ఉండరాదు. ఆకాశంలోకి ఎంత దూరం వెళ్ళినా సూత్రపు పట్టు వదలరాదు అన్నాడు.

నా తరువాతి జీవితంలో ఈ క్షణంలో పరిచయం గురించీ, తెల్లవార్లూ జరిగిన మా సంభాషణ గురించీ చాలాసార్లు అనుకున్నాను. ఏదైనా ముఖ్య విషయం గురించి నిర్ణయించవలసి వచ్చినప్పుడు ఆయన మాటలు మరీ మరీ జ్ఞాపకం వస్తూంటాయి. ఇంతటి మానసిక ప్రగతి ఉన్న వారు చాలా అరుదు. వారు మన సంఘానికి దీపకళిక లంటివారు.

తెలతెలవార్తూండగా బెంగుళూర్ సమీపించింది. నేను మనసార నమస్కరించి విశ్వంత పూర్ వద్ద వారివద్ద సెలవు దీసుకొన్నాను. మైసూర్ వస్తే తప్పకుండా, మా ఇంటికి రావలె మీరు—అన్నారు ఆయన, రైలు కదలుతూ ఉంటే. ఆ శ్రీ చూర్ణపు నిలువు బొట్టు చెక్కుచెదరకుండా అలాగే ఉన్నది ఆయన ముఖాన, ఆ తెల్లని, జరీ తలపాగా, ఆ తెల్లని కోటూ. రాత్రంతా నిద్రలేనివానిలా లేరు ఆయన—నేనంటే తములపాకులా వాడిపోయానేమో గాని.

విశ్వంతపూర్‌కి మా ఇన్‌స్టిట్యూట్ చాలా సమీపం. కాలినడకనే నా బస చేరాను. స్నానంచేసి, నా పుస్తకాల అలమారవద్దకు వెళ్ళి అంతకు మూడేళ్ళక్రితం కాబోలు, వచ్చిన ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో "కుసుమ గుచ్ఛము" చదివాను. పెనుగొండకొండ, మొదలైన వని నాలుగు నవరస భరితమైన పద్యాలు, రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ రచించినవి. 'పెనుగొండ కొండ' పాటగా జగత్ప్రసిద్ధమైనది ఈనాడు. 'పరిహాస లీల' 'మునలి పీన', 'సంధ్యా వందనము' కూడా వున్నాయి. ఆ కుసుమ గుచ్ఛములో 'పరిహాస లీల' చాలా ఆర్ద్రత కలిగిస్తుంది.

పూల బూజింపుమని నిద్ర మేలుకొలిపి,
తట్టలో గాయ మొగ్గలు పెట్టినావు!
నిశ్చలంబుగ మదిని ధ్యానింపు మనుచు
కుంటి ముక్కాలి పీట జేకూర్చినావు!
పరవశంబుగ గొంతెత్తి పాడు మనుచు
తెగిన తంబుర జేతి కందిచ్చినావు!!

రెండువేల ఏళ్ళక్రితం ఉన్నవారు వ్రాసిన పద్యాలకు తన ఆంధ్రీకరణ గురించి చెప్పారే కాని, రైలులో రాత్రంతా నాతో మాట్లాడుతూ ఉన్నా, అనంతకృష్ణశర్మ తాము స్వయంగా రచించిన ఈ కుసుమ గుచ్ఛము మాట చెప్పనే లేదు. అది వారి నిగర్వమునకు సాక్ష్యము.

## ఇండో-పాకిస్తాన్ కన్ఫెడరేషన్

### శ్రీ హెచ్. వి. కామత్ సూచన

కటక్, ఫిబ్రవరి 14—ఇండో—పాకిస్తాన్ సమస్యల అంతిమ పరిష్కారమార్గం రెండుదేశాలు తిరిగి ఏకంకావడంలోనే వున్నదని ప్రజా-సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ నిన్న సాయంకాలం యిక్కడ ఎక్కాణించాడు. ఒకటి రెండు దశాబ్దాలలో ఒక విధమైన ఇండో-పాకిస్తాన్ కన్ఫెడరేషన్-అవతరించవచ్చు ననే ఆశాభావాన్ని ఆయన ప్రకటించాడు.

కన్ఫెడరేషన్ ఏర్పడేపక్షంలో ఉభయ దేశాల మధ్య సంబంధాలు అభివృద్ధి చెంది, మైత్రి పెంపొంది, మరి కొన్ని సంవత్సరాలకు లేదా దశాబ్దాలకు రెండు రాజ్యాలు పూర్తిగా ఏకమయ్యే అవకాశం వుండగలదని కూడా ఆయన అన్నాడు.

## కాల్వనీటి వివాదం

### ఇండియా ప్రభుత్వ వైఖరి వివరణ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 12—పంజాబ్ నదుల నుంచి ఇండియా తన కాల్వలకు నీటిని మళ్ళించడం 1962 నుంచి ప్రారంభించగలదని, ఏ పరిస్థితులు వున్నప్పటికీ ఇండియా ఈ పని చేసి తీరుతుందని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోక సభలో పునరుద్ఘాటించారు.

శ్రీ జగదీశ్ అవస్తి, మరి 15 మంది సభ్యులు పాకిస్తాన్‌తో కాల్వనీటి వివాద పరిస్థితి ఎలా వున్నదని ప్రశ్నించగా, ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కల ఆడ్‌హాక్ ఒడంబడిక 1957 మార్చి 31 వ తేదీతో అంతమైందనీ, అటు పిమ్మట ఎట్టి ఒడంబడిక జరిగి వుండలేదని శ్రీ పాటిల్ జవాబిచ్చాడు.

ఇండియా, పాకిస్తాన్, ప్రపంచ బ్యాంకి సహకరించడానికై జరిగిన ఏర్పాట్లు కూడా 1957 డిసెంబర్ 31 వ తేదీతో అంతమైనవనీ, అయితే ఉభయ పక్షాలకు ఆమోద యోగ్యం కాగల ప్రతిపాదనలను రూపొందించడానికి ప్రపంచం బ్యాంకి కృషి సాగించవచ్చునని ఆయన తెలియజేశారు.

ప్రపంచం బ్యాంకి వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఇల్లిఫ్ ఇండియా, పాకిస్తాన్‌లకు వచ్చినప్పుడు పరిష్కార మార్గాలపై చర్చ జరిగిందనీ, అయితే ఫలితమేమీ లేకపోయిందనీ శ్రీ పాటిల్ చెప్పారు.

ప్రపంచం బ్యాంకి తన పలుకుబడిని వినియోగించినప్పటికీ లాభం లేకపోతే భారత ప్రభుత్వం ఏమి చేయగలదు? అని ప్రశ్నించగా ప్రపంచం బ్యాంకి ఏమి చేసినప్పటికీ రాజీకి రావలసిందని ప్రభుత్వాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రి జవాబిచ్చాడు. "ఏ పరిస్థితులు వున్నా సరే 1962 కల్లా పంజాబ్ నదుల నీటిని మనం మన కాల్వకు తరలించగల స్థితిలో వున్నాము. ఈ పని మనం చేసి తీరుతాము" అని శ్రీ పాటిల్ వక్కాణించారు.

## నిజామాబాద్ జిల్లాలో మశూచి

హైదరాబాద్, ఫిబ్రవరి 14—నిజామాబాద్ జిల్లాను మశూచి వ్యాపించిన ప్రాంతంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంలో తగు రక్షణ చర్యలను తీసుకోడానికి నిజామాబాద్ జిల్లా హెల్త్ ఆఫీసర్‌కు అధికారాలు ఇవ్వబడినవి.

ఇండియా, పువాల మధ్యవర్తక, వాణిజ్యాల నభివృద్ధి పరచడానికి చర్యలు గైకొనబడు తున్నవని లోకసభలో గురువారం నాడు ఒక ప్రశ్నకు వాణిజ్య శాఖ డిప్యూటి మంత్రి శ్రీ సతీశ చంద్ర ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

# రేడియో

(ఫిబ్రవరి 17, సోమవారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం: 6-35 ప్రసార విశేషాలు 6-40 (న్యూ, ఠి): 7-0 (తె. వా); 7-15 పెరిచి సుబ్బారావు: వేణువు; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం 1-0 (ఠి); 1-40 (హిం.తె.వా); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం-విశేషమేమిటి? జానపదగేయం, జానపదకళలు: నాటకము—ప్రసంగం: గ్రామీణ జీవితము, మన రచయితలు: బహుళార్థసాధక సంఘాలు—ప్రసంగం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — కాశీకావడి: కథానిక—రచన: తుపాకుల దుర్గాదాస్; 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధనా సమీక్ష (హైదరాబాద్ నుండి రిలే); 7-40 (న్యూ. ఠి); 7-45 భక్త కబీర్: సంగీతనాటిక; 8-55 నేటి పార్లమెంటు కార్యక్రమం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 (ఠి); 9-45 (న్యూ.ఠి); 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 తిరువేళై కల్యాణసుందరం సోదరులు: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 1-30 (ఠి); 1-40 (హిం. వా): 1-50 (ఠి); సాయంత్రం: 5-30 (న్యూ.ఠి); 6-15 కీవళూర్ సుబ్రహ్మణ్య అయ్యర్; 6-45 రాజం రామకృష్ణన్; 7-30 ప్రసంగం (ఆం); 7-50 (ఠి); 8-30 పాలయూర్ కె. వెంకటరామన్: గాత్రం; 9-15 మమతా: కథానిక (హిం)—రచన: పి. రామచంద్రన్; 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 (ఠి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (ఠి); 1-30 (ఆం. వా); 1-40 (ఠి); 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 (ఠి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం; వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధనా సమీక్ష (హైదరాబాద్‌నుండి రిలే); 7-40 (న్యూ. ఠి); 9-0 (ఆం. వా); 9-15 తదేవగ్రుహం: రూపకం—రచన: ఆర్ద్ర; 9-30 విద్య: వీణ, తిరునిల్వామలై ఎస్. విశ్వాత్రి అయ్యర్: మృదంగం; 10-30 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (ఠి); 7-0 (తె. వా); 7-15 జమీద్ లతీఫ్: సితార్; 8-0 (ఆం. హిం. వా); 8-30 కర్ణాటక సంగీతపాఠం; 8-45 శంకర్ రావ్ మంగళ్ వేదేకర్: పఖ్‌వాజ్; మధ్యాహ్నం: 12-30 (ఠి); 1-0 (ఠి); 1-50 (తె. వా); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామసీమ -విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ - విజయవాడ వలె; 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధనా సమీక్ష; 7-40 (ఠి); 7-45 పి. పి. సోమేశ్వరరావు: వీణ; 8-45 (ఠి); 9-0 (ఆం. ఉ. వా). 9-30 (ఠి); 9-45 శంకర్ రావ్ మంగళ్ వేదేకర్: పఖ్‌వాజ్; 10-0 జమీద్ లతీఫ్: సితార్; 10-30 ప్రసార సమాప్తి.

## పంటల తెగుళ్ల నివారణ

### వ్యవసాయ ప్రవీణుల చర్చ

బాపట్ల, ఫిబ్రవరి 11—వ్యవసాయ నిపుణుల సదస్సు యిక్కడ 9, 10 తేదీలలో వ్యవసాయ కళా శాలలో జరిగినది. డైరెక్టరు శ్రీ ఐ. జె. నాయుడుగారు సభకు అధ్యక్షత వహించారు.

వివిధ శాఖలలోని ప్రముఖ పరిశోధకులు వారివారి శాఖలకు సంబంధించిన వ్యాసాలు చదివి చర్చలు చేశారు. పైరుల అభివృద్ధి, తెగుళ్ల నివారణ గురించి ముఖ్యముగ చర్చ జరిగింది.

ఎరువులపై డాక్టర్ రాయ్, యల్. డొనాహు, (హైదరాబాద్) ప్రసంగించారు. ఆముదపు ఎరువు ఉత్పత్తి విషయము ఎక్కువ చర్చ జరుప బడినది. భూమిలోని సారాని నిల్వ కట్టి, ఎరువు వాడకం సరిగా జరిగితే అన్ని దవపంట అభివృద్ధి చెందగలదని సూచించారు.

సదస్సు ఆఖరు రోజున పైరుల విషయము నిపుణులైన శాస్త్రజ్ఞులు, వ్యవసాయ, రసాయనిక వేత్త, ఆంధ్ర ప్రదేశ్‌లో ఉత్పత్తి నెక్కువ చేయుటకు వారు తయారు చేసిన సలహాలను సూచించారు.

వ్యవసాయ డైరెక్టరు శ్రీ ఐ. జె. నాయుడు గారు మాటలాడుచూ వ్యవసాయ శాఖ నిపుణుల చర్చలు పెద్ద ఎత్తున వున్నవన, ఇట్టి సదస్సులు ఒక వారంపాటు జరిగినచో బాగుండునని అన్నారు. (మ. వి.)

## బాపట్లలో పొదుపు ఉద్యమ ప్రచారం

బాపట్ల, ఫిబ్రవరి 9— కేంద్రీయ పొదుపు బోర్డు సభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యంగారు జిల్లా కలెక్టర్ శ్రీ పాయ్‌గారితో కలసి ఈ రోజు ఇక్కడకు వచ్చారు. ఎ. బి. ఎం. ట్రెయినింగ్ స్కూల్‌లో సభ ఏర్పాటు చేయబడింది. సభకు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ శిరం రాధాకృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు. శ్రీ పాయ్‌గారు మాట్లాడుతూ పొదుపు వుద్యమంగూర్చి చెప్పి, ప్రజలు ప్రభుత్వానికి తోడ్పడి యీ ఉద్యమం విజయవంతం చెయ్యవలసిందిగ కోరారు.

శ్రీ సుందెన వెంకటరాజు (యం. యల్. ఏ) గారు మాటలాడుతూ, గుంటూరు జిల్లాలో ఆంధ్ర ప్రభుత్వం చేసిన ప్రజాహితమైన కార్యములను వివరించి, పొదుపు ఉద్యమానికి విరివిగా ధన మివ్వగలందులకు కోరారు.



తయారు చేసినవారు:
గవర్నమెంట్ మాచ్‌వర్క్సు, పెరంబూర్, మద్రాసు
మద్రాసు, వాణిజ్య పరిశ్రమశాఖలో ఒకభాగము.
మద్రాసు సిటీ, ఆంధ్రప్రదేశ్‌కు సోల్ సెల్లింగు ఏజంట్లు:
నేషనల్ ప్రొడక్ట్సు సిండికేట్, 292, టి.హెచ్. రోడ్డు, మద్రాసు—21. ఫోన్: 3189.

రేడియోలో విన్న కార్యక్రమాలు
ఇప్పుడు మీరు చదువుకొని ఆనందించవచ్చు!
ఆకాశవాణి ప్రసారిక
తెలుగులో ప్రచురింపబడుతూన్నది
ఆల్ ఇండియా రేడియో వారి వివిధ కేంద్రాలనుండి ప్రసారమయ్యే ప్రముఖుల ప్రసంగాలు, నాటికలు, ఇతర విశేష కార్యక్రమాలు మొ॥ విజ్ఞాన, వినోదప్రదమైన రచనలు ప్రతి సంచికలోను ముద్రించబడతాయి.
విడి ప్రతి వెల: 50 నయాపైసాలు.
ప్రతులకు:
స్టేషన్ డైరెక్టర్, ఆల్ ఇండియా రేడియో, మద్రాసు
వారికి వ్రాయండి.
పబ్లికేషన్స్ డివిజన్ (ఢిల్లీ-8) వారి ప్రచురణ
PRASARIKA-Telugu DA57|3.2

ఏ వయస్సువారికైనా
బలప్రవర్ధకౌషధం
రుచిగా ఉండును.
అడ్‌కో కాంపౌండ్ ఆరోగ్యానికి మంచి టానిక్కని నిరూపింపబడింది. మంచి జవ సత్వాలకు, దార్ఢ్యతకు అది ఆధారంగా శక్తి చేకూర్చును. అలసట, దగ్గులు, జలుబులు నిరోధించడానికి బలమిచ్చును. బాలింతలకు, జబ్బుపడి లేచినవారికి అడ్‌కో కాంపౌండు మంచి ఆరోగ్యమిచ్చును.
Start taking
ADCCO'S COMPOUND
each spoonful leads to health
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు: రావ్ & కో., 32, మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్
స్థాపితం: 1895
హెడ్ ఆఫీసు: ఢిల్లీ
మీకు లాభప్రదమైన క్యాష్ సర్టిఫికేట్ల స్కీముతో లాభం పొందండి

| 3-ఏళ్ల క్యాష్ (సర్టిఫికెట్లు) | 5-ఏళ్ల క్యాష్ (సర్టిఫికెట్లు) |
| --- | --- |
| వడ్డీ 4.23% | వడ్డీ 4.39% |
| పెట్టుబడి పెట్టండి రు. 88:75 | పెట్టుబడి పెట్టండి రు. 82.00 |
| పుచ్చుకోండి రు. 100.00 | పుచ్చుకోండి రు. 100.00 |

స్వల్పకాలిక డిపాజిట్లు కూడా మీకు లాభప్రదమైన షరతులపైన తీసికొనబడగలవు.
మీ సమీపంలో వున్న బ్రాంచిలో సలహా చేయండి
చెయిర్మన్ ఎస్. పి. జైన్
జనరల్ మేనేజర్ ఏ. యం. వాకర్

ఆంధ్రప్రభ 19-2-58
సచిత్ర వార పత్రిక
ఇందులో
జంట స్వరాలు—కవిత
అనుబంధాలు—సీరియల్; రాం బాబు—పెద్ద కథ
"డావా నాటి రాత్రి డబ్బు బాగానే వచ్చింది. వెయ్యి రూపాయలు పెట్టెలో ఉంచి పడుకొన్నాను. తెల్లవారి లేచి చూస్తే డబ్బు కన్పించదు" అన్నాడు నీలకంఠం. కళను సహితం దొంగతనానికి ఉపయోగించిన ఒక నటుని విచిత్ర కథనం...
వెతకబోయిన తీగె
మరో మూడు మంచి కథలు:
ప్రేమించిన మానవుడు; వాపస్; అంతేపెట్టి పుట్టించి
వ్యాసాలు—చిత్రాలు:
శ్రీశైలం శిల్ప విశేషాలు; రమణాశ్రమ లేఖలు
ప్రమదావనం:
కుషన్ కవర్లకు—వ్యాసం; కెనడా లేఖ
బాలప్రభ:
వెన్నెల బొమ్మలు—గేయం; అసహాయ శూరుడు పెద్ద కథ
టకటకబండి; గంగపాలయిన గ్రంథం; [illegible]
చిత్రప్రభ:
న్యూ థియేటర్సు హిందీ చిత్ర నిర్మాణం వ్యాసం
మామూలు శీర్షికలతో పాటు [illegible]
64 పేజీలు వెల: 25 నయాపైసలు

R.S.
DAYAL
INK REGD
దయాళ్ ఇంక్
BEST FOR ALL PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA

బొల్లి
మేహ మచ్చలు
వగైరా చర్మ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
వివరములకు కీటలాగు ఉచితము
జయరామ్ & కో (రిజిష్టర్డు)
పసలపూడి (వయా) రామచంద్రపురం తూ.గో. జిల్లా.

## ప్రకటన

శ్రీ కె. వి. ఎస్. గుప్త, జేస్తవారపు పేట, కంబం తాలూకా, 1—12—57 లగాయితు శ్రీ ఇ. పట్టాభిరామయ్య బదులు, కర్నూలు జిల్లా కంబంలో తన బాధ్యతమీద ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వార పత్రికలను అమ్మడానికి ఏజంటుగా నియమింపబడెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

# శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీకి ఇతోధికంగా ధన సహాయం

## దాతలకు వైస్-ఛాన్సలర్ గోవిందరాజులు నాయుడుగారి విజ్ఞప్తి

## ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారికి డాక్టరేట్-గౌరవ పట్ట ప్రదానం

తిరుపతి, ఫిబ్రవరి 15—

ధనికులు ఉదారంగా ముందుకు వచ్చి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్కాలర్‌షిప్‌లు ఏర్పాటు చెయ్యడానికి విరాళా లివ్వవలసిందిగా శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ యస్. గోవిందరాజులు నాయుడుగారు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ పట్టప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి "డాక్టర్ అఫ్‌లాస్" గౌరవ పట్ట మివ్వబడింది.

ఉత్సవ సభ యూనివర్శిటీ కాలేజీకి ఎదురుగా, ఏడుకొండలకు అభిముఖంగా ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యబడిన పందిరి కింద జరుపబడింది. వేంకటేశ్వర విద్యాలయం ఛాన్సలర్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ సభకు అధ్యక్షత వహించారు.

యూనివర్శిటీ ప్రో ఛాన్సలర్, విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు కూడా సభకు హాజరైనవారిలో కలరు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంవారు "డాక్టర్ ఆఫ్ లాస్" గౌరవ పట్టం యిచ్చారు.

యూనివర్శిటీ ఆవరణలోకి గవర్నర్ రాగానే ఆయనకు ప్రో ఛాన్సలర్, వైస్-ఛాన్సలర్ శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడుగారు, యూనివర్శిటీ రిజిస్ట్రార్ శ్రీ ఎం. రామానుజరావు నాయుడుగారు స్వాగత మిచ్చారు. యూనివర్శిటీ కాలేజీ, శ్రీ వేంకటేశ్వర కాలేజీ నేషనల్ కేడెట్ కోర్ విద్యార్థులు గార్డ్ ఆఫ్ ఆనర్ యిచ్చారు.

వైస్ ఛాన్సలర్ అతిథులకు, ఆహూతులకు స్వాగతం చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి "డాక్టర్ ఆఫ్ లాస్" గౌరవ పట్టం ఛాన్సలర్ ప్రసాదించారు. తరువాత విద్యార్థులకు డిగ్రీ లివ్వబడినవి.

డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్ స్నాతకోపన్యాసం చేశారు. (ఈ ఉపన్యాసం "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది.)

శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడుగారు వందన సమర్పణ చేశారు.

స్వయంగా హాజరై డిగ్రీలు తీసుకున్నవారు: బి. ఇ. 30 మంది, బి. ఇడి. 64 మంది వీరిలో 10 మంది స్త్రీలు, బి. కాం. 13 మంది. బి. ఎస్. సి. (ఆనర్స్) 23 మంది, వీరిలో ఇద్దరు స్త్రీలు. బి. ఎస్. సి. 69 మంది. వీరిలో ఏడుగురు స్త్రీలు. బి. ఏ. (ఆనర్స్) 16 మంది. వీరిలో ముగ్గురు స్త్రీలు. బి. ఏ. 193 మంది వీరిలో 13 మంది స్త్రీలు. ఓరియంటల్ టైటిల్. 24 మంది. వీరిలో నలుగురు స్త్రీలు. స్వయంగా హాజరు కాకుండా డిగ్రీలు తీసుకున్నవారు: బి. ఇ: 21 మంది. బి. ఇడి 13 మంది, వీరిలో ఒకరు స్త్రీ. బి. కాం: ఇద్దరు. బి. ఎస్. సి. (ఆనర్స్) ఇద్దరు. బి. ఎస్. సి. 18 మంది, వీరిలో అయిదుగురు స్త్రీలు. బి. ఏ. (ఆనర్స్): ముగ్గురు, బి. ఏ. 51 మంది. వీరిలో ఇద్దరు స్త్రీలు. ఓరియంటల్ టైటిల్స్: 8 మంది, వీరిలో ఇద్దరు స్త్రీలు.

స్వాగతోపన్యాసంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడుగారు ముందుగా ప్రోఛాన్సలర్ శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారిని ప్రశంసించి ఇలా చెప్పారు :—

"రెండు సంవత్సరాలు ఇంటర్మీడియేట్, రెండు సంవత్సరాలు బి. ఏ. డిగ్రీ కోర్సు స్థానంలో ప్రీ—యూనివర్శిటీ, మూడేళ్ల డిగ్రీ కోర్సు ప్రవేశపెట్టిన యూనివర్శిటీ లన్నిటితోపాటుగా ఈ యూనివర్శిటీలో గూడా ప్రీ—యూనివర్శిటీ మూడేళ్ల డిగ్రీ కోర్సు అమలుపరచబడింది. ఈ యేడు ప్రీ—యూనివర్శిటీ కోర్సు ప్రారంభించబడింది. వచ్చే సంవత్సరం మూడేళ్ల డిగ్రీ కోర్సులో బోధన ప్రారంభించబడుతుంది. ఆనర్స్ కోర్సులు తీసివేసి, వాటి స్థానే రెండు సంవత్సరాల పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభించబడగలదు.

"ఇంకా పెద్ద మార్పులు, అభివృద్ధి తలపెట్టడానికి ముందు ఈ కోర్సులను స్థిరీకరించు కోవాలి. ఇందుకు కావలసిన భవనాలు, పరికరాలు, సిబ్బంది సమకూర్చుకొనవలసి వున్నది. రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్శిటీ గ్రాంటు కమిషన్, తిరుపతి దేవస్థానం బోర్డు ఈ యూనివర్శిటీకి ఉదారంగా సహాయం చేస్తున్నది. ప్రాచ్య పరిశోధక సంస్థనుచాలా అభివృద్ధి చేయవలసి వున్నదని, దానిని భారత విజ్ఞాన పరిశోధక శాఖగా మార్చవలసివున్నదని గ్రాంట్స్ కమిషన్‌కు సిఫారసు చేశాము.

"విశ్వ విద్యాయాల భవిష్యత్తు చాలావరకు వాటిని నిర్వహించే అధికారులపై ఆధారపడి వుంటుంది. చిన్న చిన్న స్కాలర్‌షిప్పులు వగైరా ఏర్పాటు చేయడం కోసం యింతవరకు ప్రజల వద్ద నుంచి దాదాపు 40 వేల రూపాయలు లభించింది. వీటితో రు. 500 —ల నుంచి రు. 15,000 —ల వరకు వున్నవి. కంవారు ఉదారంగా ముందుసకు వచ్చి స్కాలర్‌షిప్పులు ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను."

ఆయన ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని గురించి ముచ్చటిస్తూ ఆయన వినమ్ర స్వభావాన్ని, ఆయన కాంగ్రెస్‌వాదిగా, మంత్రిగా చేస్తున్న సేవను ప్రస్తుతించారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ స్థాపనకు ప్రధాన పురుషులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు, శ్రీ నీలం సంజీవరెడ్డిగార్లు అన్నారు. ఈ సమయంలో శ్రీ ప్రకాశంగారు లేకపోయినందుకు విచారం ప్రకటించారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ స్థాపనకు, దాని అభివృద్ధికి తోడ్పడుతున్న శ్రీ సంజీవరెడ్డిగారిని ఈ సమయంలో గౌరవించ గలుగుతున్నందుకు సంతృప్తి ప్రకటించారు. ఆనరరీ డిగ్రీలు యివ్వబడిన వారిలో శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కూడా వుండడం మనందరికీ గర్వకారణ మన్నారు. శ్రీ సంజీవరెడ్డిగారు ధైర్య సాహసాలు గల వీరు డన్నారు. ఆయన ధర్మ యోధుడని, విశ్వాసపాత్రుడయిన మంత్రి అని, పార్టీ నాయకుడని, యూనివర్శిటీకి ఆప్తుడని ప్రశంసించారు.

## అలంపురం అసెంబ్లీ ఎన్నిక

### హైకోర్టుకు శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ అప్పీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 14—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి మహబూబ్‌నగర్ జిల్లా అలంపురం నియోజక వర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి జయలక్ష్మి దేవమ్మ ఎన్నిక చెల్లనేరదని ఎలెక్షన్ ట్రిబ్యునల్ చెప్పిన తీర్పుపై వచ్చిన అప్పీలు అర్జీని నిన్నను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిగారు, న్యాయమూర్తి శ్రీ ఎ. ఆర్. శ్రీనివాసాచారి గార్లు దాఖలు చేసుకున్నారు.

అప్పీలులో వున్నందున ఎలెక్షన్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలుపుచేస్తూ కూడా హైకోర్టు వారు ఉత్తరువులు జారీ చేశారు.

అర్జీదారు శ్రీమతి జయలక్ష్మి దేవమ్మగారు గత ఫిబ్రవరి—మార్చిలో జరిగిన ఎన్నికలలో అలంపూర్ నియోజక వర్గం నుంచి ఎన్నికైనట్టు ప్రకటన జరిగింది. ఇక్కడ వోడిపోయిన అభ్యర్థి శ్రీ జనార్దన రెడ్డిగారు ఎన్నికల అర్జీని దాఖలు చేయగా, దానిని ఎలక్షన్ ట్రిబ్యునల్ విచారణకు పెట్టారు. ఎన్నికల అవినీతికి సంబంధించిన ఆరోపణలు, పోలింగు రోజున వోటర్లను చేరవేయడానికి జీపుకార్లను వినియోగించారనే ఆరోపణ ఆమె మీద జరిగాయి. ఈ ఆరోపణ ఎన్నికలు చట్టం రీత్యా రుజువు అయినందున ఎలక్షన్ ట్రిబ్యునల్ వారు శ్రీమతి జయలక్ష్మి దేవమ్మ ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పారు. ఇలా ఎలక్షన్ ట్రిబ్యునల్ వారు వచ్చిన నిర్ణయం మీద శ్రీమతి జయలక్ష్మి దేవమ్మగారు హైకోర్టుకు అప్పీలు చేశారు.

అర్జీదారు తరపున శ్రీయుతులు యం. ఎస్. రాఘవన్, శ్రీ సి. శ్రీరాములు గార్లు హాజరైనారు.

## రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘం

### ఒక్కటే నెలకొల్పడానికి సుముఖత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 14—కలకత్తాలో ఫిబ్రవరి 8 నుంచి 9 వరకు జరిగిన అఖిల భారత ప్రాథమికోపాధ్యాయ సభలో పాల్గొన్న ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ఒకే ఉపాధ్యాయ సంఘం ఉండడానికి సుముఖత్వాన్ని వ్యక్తం చేశారు.

కలకత్తా సభలో పాల్గొన్న హైదరాబాద్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ కె. రామచంద్రా రెడ్డిగారు నేడిచ్చట మాట్లాడుతూ, అఖిలభారత స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్యం వుండడానికి రాష్ట్రానికి ఒకే సంఘం ఏర్పాటు చేయడం అత్యవసర మన్నారు.

ప్రతినిధివర్గ నాయకుడుగా ఈ సభలో పాల్గొన్న శ్రీ రామచంద్రారెడ్డిగారు ఆ సభా విశేషాలను వివరిస్తూ, దేశం మొత్తంమీద ప్రాథమికోపాధ్యాయులు రకరకాలుగా బాధలు అనుభవిస్తున్నారని, మాజీ—హైదరాబాద్ ప్రభుత్వం కొంతవరకైనా ఉపాధ్యాయుల వేతనాలను, సర్వీసు నిబంధనలను మెరుగుపరచడానికి కృషి చేసిం దన్నారు. కేంద్రప్రభుత్వం సూచించిన విధంగా దేశం మొత్తంమీద ప్రాథమికోపాధ్యాయుల వేతనాలు ఒక రకంగా వుండాలని, అయితే తెలంగాణా వంటి చోట్ల ఉపాధ్యాయులకు గల హెచ్చు వేతనాలను తగ్గించరాదని కలకత్తా సభలో తీర్మానం జరిగిం దన్నారు. అఖిలభారత ప్రాథమిక విద్యా సంఘాన్ని నియమించాలని, లేదా రాష్ట్రాలలో ప్రాథమిక విద్యా బోర్డులను స్థాపించాలని, ఉపాధ్యాయుల పిల్లలకు అన్ని తరగతులలోను ఉచిత విద్యాబోధన, ఉపాధ్యాయులకు ఉచితంగా వైద్య సౌకర్యం, గృహ వసతి, భీమా సౌకర్యం వంటివి కావాలని కూడా కలకత్తా సభవారు విజ్ఞప్తి చేశా రన్నారు.

## శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి కుమారుని వివాహ మహోత్సవం

నెల్లూరు, ఫిబ్రవరి 10—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పుపాధ్యక్షులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి (ఎం. ఎల్. ఏ.) గారి ద్వితీయ పుత్రుడు శ్రీ బక్తవత్సలరెడ్డికి నెల్లపాడు వాస్తవ్యులు శ్రీ దువ్వూరు బలరామిరెడ్డిగారి జ్యేష్ఠ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి శైలజకు ఇచ్చటి వి. ఆర్. కాలేజీలో 6 వ తేదీ వుదయం వివాహ మహోత్సవం జరిగింది.

మంత్రులు శ్రీ కళా వెంకటరావు, శ్రీ ఎం. నరసింగరావు, శ్రీ పి. తిమ్మారెడ్డిగారలు, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు, మాజీ మంత్రులు శ్రీ హెచ్. సీతారామిరెడ్డి, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ కందుల ఓబుల రెడ్డి గారలు, పలువురు పార్లమెంట్, శాసన సభ్యులు, ప్రభుత్వోద్యోగులు వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

## టెక్స్‌టైల్ వేజ్ బోర్డు

బొంబాయి, ఫిబ్రవరి 13—దేశంలోని టెక్స్‌టైల్ పరిశ్రమకు వేతనాల పద్ధతిని నిర్ణయించడానికి ఇండియా ప్రభుత్వం నియమించిన సెంట్రల్ వేజ్‌బోర్డు వారు యిక్కడ నేడు రెండవ రోజు విచారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘం కార్యదర్శి శ్రీ జి. డి. అంబేకర్ తన సాక్ష్యాన్ని కొనసాగించారు.

మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రి డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ నేత్ర వైద్యం సభలో ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వున్న లక్షలాది ప్రజలకు సేవ చేయవలసిందిగా వారినుద్బోధించినారని ఇండోర్ వార్త.

ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాకు చెందిన ఒక గ్రామంలో ఉధాన్తివన్న ఒక స్త్రీ మరణించిందనిజరిగిన ఆరోపణపై ఉత్తరప్రదేశ్ విధానసభ శుక్రవారంనాడు మామూలుకంటే ఒక గంటసేపు ఎక్కువగా చర్చించింది.

## దక్షిణ రైల్వే

### టెండరు నోటీసు

దిగువ పనులలో 1 నుంచి 15 అయిటములవరకు, 10—3—58 మ. 12 గం. లోపలను, 16 వ అయిటముకు 1—3—58 లోపలను అందేలాగున సీల్డు లంప్సం, కం పర్సెంటేజి మరియు రేటు టెండర్లు, బెజవాడలోని దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంటు గారిచే కోరబడుతున్నవి.

| వరుస నం. | పని వివరణ | సుమారు ఖరీదు | డిపాజిట్ చేయవలసిన ధరావతు సొమ్ము |
|---|---|---|---|
| | | రు. | రు. |
| 1. | బిట్రగుంట—I క్లాస్ సిబ్బంది నివాస గృహములు—51 యూనిట్లు—కడప బండల కప్పులతో. | 82,030 | 2,461 |
| 2. | నిడదవోలు—నరసాపూర్ బ్రాంచి—373/18—19 మరియు 378/18—19 మైళ్ల మధ్య 5 మైళ్ల రిరైలింగ్ సందర్భమున 2" సైజులో 2,16,000 ఘ. అ. లు; 1" సైజులో 9,000 ఘ. అ. నిడదవోలు యార్డులో కంకర రాయి సప్లయి. | 1,25,300 | 3,759 |
| 3. | కాకినాడ పోర్టు—బెజవాడ డివిజన్—రైల్‌కార్స్ స్టేబిలింగ్ నిమిత్తం అదనపు సైడింగులు. | 31,985 | 960 |
| 4. | బిట్రగుంట సెక్షన్ — బెజవాడ డివిజన్ — 118/6 మైళ్లు 155/6 మైళ్ల మధ్య 22.9 మైళ్ల కంకరరాయి కొరత తీర్చుటకుగాను 8,48,000 ఘ. అ. లు. 1½" సైజ్ హార్డ్ స్టోన్ బాలస్ట్, రైల్వే మార్గం పొడుగునా సప్లయి చేయుట. | 1,99,000 | 5,970 |
| 5. | బెజవాడ — డివిజన్ పేరేచర్లలో ఉద్దేశించిన బాలస్ట్ సైడింగ్ నిమిత్తం రైల్వే వెలుపలి భూములలోనుంచి మట్టి సప్లయి 1,51,000 ఘ. అ. లు. | 11,000 | 330 |
| 6. | వెలంకొండ స్టేషన్ యార్డునుంచి 2" రింగ్ హార్డ్ స్టోన్ బాలస్ట్ ప్రోగుచేసి ట్రెయినులో వేసి పంపుట—3 లక్షల ఘ. అ. లు. | 72,000 | 2,160 |
| 7. | సామర్లకోట—కాకినాడ 395/19—20 నుంచి 400/13 మైళ్ల వరకు రిరైలింగ్ సందర్భంలో రైల్వే లైన్ పొడుగూనా కంకర (2" గ్రానైట్ స్టోన్) సప్లయి 3,21,000 ఘ. అ. లు. | 1,67,089 | 5,012 |
| 8. | మద్రాసు-బెజవాడ, 97/17 నుంచి 117/20 మైళ్ల వరకు రిరైలింగ్ సందర్భమున రైల్వేలైన్ పొడుగూనా 1½" మరియు 2" సైజు బాలస్ట్ (హార్డ్ స్టోన్) సప్లయి. 1½" సైజు 2,25,000 ఘ. అ. లు 2" సైజు 2,55,000 ఘ. అ. లు. | 1,47,552 | 4,426 |
| 9. | బెజవాడ— ii క్లాస్ సిబ్బంది నివాస గృహముల నిర్మాణం 20 యూనిట్లు—ఆర్డినరీ క్లాస్, క్లాస్ iii క్వార్టర్స్, 2 యూనిట్లు (మేడక్లాస్.) | 1,00,326 | 3,009 |
| 10. | బెజవాడ— i క్లాస్ సిబ్బంది నివాస గృహముల నిర్మాణం. 24 యూనిట్లు (మేడ క్లాస్) బెజవాడ ఏరియా వద్ద. | 59,417 | 1,782 |
| 11. | బెజవాడ— i క్లాస్ సిబ్బంది నివాస గృహముల నిర్మాణం. 42 యూనిట్లు మేడ క్లాస్) సత్యనారాయణపురం ఏరియా వద్ద. | 1,04,482 | 3,134 |
| 12. | గుడపర్తి హాల్టు ప్లాట్ ఫారం మరమ్మతుల నిమిత్తం రైల్వే వెలుపలి భూములనుండి మట్టి సప్లయి—76,720 ఘ. అ. లు. | 7,672 | 230 |
| 13. | 425/0 నుంచి 430/0 మైలు వరకు రైల్వే మార్గం పొడుగునా 2" సైజు హార్డు మెటల్ సప్లయి—250 లక్షల ఘ. అ. లు. | 50,000 | 1,500 |
| 14. | 395/0 నుంచి 398/0 మైలు వరకు రైల్వే మార్గం పొడుగునా 1½" సైజు హార్డు మెటల్ స్టోన్ బాలస్ట్ సప్లయి. 1.50 లక్షల ఘ. అ.లు. | 36,300 | 1,089 |
| 15. | 401/0 నుంచి 404/16 మైలు వరకు రైలు మార్గం పొడుగునా 1½" సైజు హార్డు మెటల్ స్టోన్ బాలస్ట్ సప్లయి. 1.50 లక్షల ఘ. అ. లు. | 36,300 | 1,089 |
| 16. | బెజవాడ డివిజన్-ఆఫీసర్ల బంగళాలకు బెజవాడ —వాటరింగ్ అండ్ ఫ్లష్ ఔట్ ఏర్పాట్లు. | 21,411 | 642 |

(1) 1 నుంచి 15 అయిటములకు టెండరు ఫారములు 5—3—58 మ. 3 గం. వరకున్ను, 16 వ అయిటముకు 24—2—58 తేదీ మ. 3 గం. వరకున్ను అమ్మబడును.

(2) 1 నుంచి 15 అయిటముల వరకు మద్రాసు, చీఫ్ కాషియర్‌చే గాని, బెజవాడ, డివిజనల్ పేమాస్టరుచే గాని ధరావతు సొమ్ము 7—3—58 మ. 12 గం. వరకు, 16 వ అయిటముకు 26—2—58 మ. 12 గం. వరకు తీసుకొనబడును.

(3) ఒక్కొక్క టెండరు ఫారము ఖరీదు రు. 10/— (ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు).

(4) మిగతా వివరములు బెజవాడ, "వర్క్స్ బ్రాంచి" డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

## కృష్ణాపట్నం ఓడరేవు అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### మంత్రి శ్రీ యం. నరసింగరావుగారి వివరణ

గూడూరు, ఫిబ్రవరి 12—ఆంధ్ర ప్రభుత్వ రహదార్ల శాఖామంత్రి శ్రీ ఎం. నరసింగరావు గారు నెల్లూరు జిల్లాలో పర్యటిస్తూ, కృష్ణాపట్నంవద్ద నిర్మించబడనున్న నౌకాశ్రయం సూళ్లూరుపేట తాలూకాలో వరదలవల్ల ఏర్పడిన రోడ్ల మరమ్మత్తు పనులు చూచుకొని సూళ్లూరుపేటకు యిటీవల వచ్చారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ అరవభూమి, రామచంద్రారెడ్డి గారు, శ్రీశేశ్వరవాక వేణుగోపాలరెడ్డి గారు, శ్రీ ఎం. మునుస్వామి (ఎం. ఎల్. ఏ) గారు, హైవేస్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఆర్. రామమోహనరావు, డివిజనల్ ఇంజనీరు మహమ్మద్ హనీఫ్‌గార్లు తదితర అధికార్లు రహదారిబంగళా వద్ద మంత్రికి ఘనస్వాగత మిచ్చారు.

పిదప ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సభాస్థలికి మంత్రి రాగానే పంచాయతీ అధ్యక్షులు శ్రీ అరవభూమి రామచంద్రారెడ్డిగారు మంత్రికి వినతిపత్రం అందజేస్తూ యిలా చెప్పారు :—

"సూళ్లూరుపేట తాలూకా జమీందారీ పాలనలో వుండి కడు దుస్థితిలో వున్న ప్రాంతం. ఇటీవల వరదలవల్ల నీటి వనరులు పాడుపడినవి. మాగాణి భూములు బీడులైనవి. గ్రామాలన్నీ ధ్వంసమైనవి. మార్గములన్నీ గండ్లు పడినవి. ఇంకా ఈ ప్రాంతానికి సహాయం ఎంతో కావలసి వున్నది. సూళ్లూరుపేట ఇసుక ప్రాంతం గనుక రాకపోకలను అభివృద్ధిపరచుటకు యితోధిక సహాయం చేయ వలసిందిగా కోరుతున్నాను."

నెల్లూరుజిల్లా "ఫార్మర్స్ ఫోరమ్" కార్యదర్శి శ్రీశేశ్వరవాక వేణుగోపాలరెడ్డిగారు రైతుల తరఫున మెమొరాండము సమర్పిస్తూ, సూళ్లూరుపేట తాలూకా వెనుకబడిన ప్రాంతమని పేర్కొన్నారు. ఇరిగేషన్, జాతీయ రహదారి, గ్రామాల రోడ్ల కేర్పడిన నష్టములు భోగట్టా వివరించి, ఈ తాలూకాలోని ప్రజలు వరదలవల్ల ఎక్కువ నష్టానికి గురిఅయినా రన్నారు. లోకల్ డెవలప్‌మెంటు పనుల క్రింద 50% యివ్వజాలరని, నామమాత్రంగా 50% విరాళాలు ప్రభుత్వం రైతులవద్ద తీసికొనవలసినదిగా వినతి చేశారు. గ్రాండ్ ట్రంక్ రోడ్డులో 33 వ మైలు నుండి ప్రారంభమయ్యే మన రోడ్డు వెడల్పులేక చిన్నదిగా వున్నందున ఎక్కువ ప్రమాదాలు జరుగుచున్నవని, అటు మద్రాసు ప్రభుత్వ నిర్వహణలో వున్న జాతీయ రహదారి రోడ్డు చాలా విశాలంగా తారువేయబడి వుందని, అలాగే మన ప్రభుత్వంవారు సదరు రోడ్డు వెడల్పును హెచ్చించి, తారు వేయించాలని కోరారు. చాలా వెనుకబడిన సూళ్లూరుపేట ప్రాంతాన్ని నేషనల్ ఎక్స్‌టెన్షన్, కమ్యూనిటీ డెవలప్‌మెంటు స్కీముల క్రింద చేర్పించమని అభ్యర్థించారు. సంటలు పూర్తిగా దెబ్బతిన్నవి గనుక సాగి రిమిషన్ యిప్పించమని అర్థించారు.

ఆంధ్రరాష్ట్ర హైవేస్ మేస్త్రీల సంఘం తరఫున శ్రీ వేణుగోపాలరెడ్డిగారు, మేస్త్రీల జీతాల హెచ్చింపు, సర్వీసు, తదితర విషయాలతో తమ దీనావస్థను తెలుపుతూ మెమొరాండం అందజేశారు.

మంత్రి శ్రీ నరసింగరావు గారు మాట్లాడుతూ "వరద ప్రాంతానికి రావడం యిదే ప్రథమం. ముఖ్యమంత్రితదితర మంత్రులు పర్యటించారు. సహాయ కార్యక్రమాలు ప్రారంభించబడినవి. ఇచ్చట సంభవించిన కష్టనష్టాలను గూర్చి మంత్రివర్గ సమావేశంలో తెలుసుకున్నాను. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం సహకారాలతో త్వరితగతిని ఇరిగేషన్ మరమ్మతు పనులు జరుగుచున్నవి.

"కేంద్ర ప్రభుత్వం యిచ్చిన డబ్బుతో జాతీయ రహదారులను నిర్వహిస్తున్నాము. బాగా వున్నవని మేము చెప్పడంలేదు కాని, ఎలా అభివృద్ధి పరచాలో ఆలోచించి తగు కృషి చేస్తున్నాము. నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో నేషనల్ హైవేస్ పూర్తిగా దెబ్బతిన్నవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రోడ్ల రిపేర్లు చేస్తున్నాము. తాలూకాలోని రహదారి సౌకర్యాల అభివృద్ధికై తగు కృషి చేయగలను.

"నేషనల్ ఎక్స్‌టెన్షన్ స్కీము క్రింద మీ తాలూకాను చేర్చమని కోరారు. అప్పుకుండా ప్లానింగ్ మంత్రితో ఆ విషయం మాట్లాడుతాను.

"లోకల్ డెవలప్‌మెంటు పనుల క్రింద కేంద్ర ప్రభుత్వంవారు 50%; ప్రజలు—25%; జిల్లాబోర్డు లేక స్థానిక సంస్థలు—25%; పద్ధతిపై పనులు జరుగుచున్నవి గనుక ప్రజలను సంఘటితపరచి శ్రమదానంపై కార్యాలు జరుగునట్లు ప్రతిఒక్కరు కృషి చేయండి. వూరిలోని పెద్దవారు పార, తట్టలు ఎత్తుకొని ముందుకు రావాలి. అప్పుడు మీ పనులన్నీ వాటంతటవే పరిష్కారం కాగలవు. మన రాష్ట్రం ఎంత పెద్దదో సమస్యలు కూడా అన్ని వున్నవి. సమస్యలులేని ప్రదేశమే లేదు. ఒక ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం పని జరుపుతున్నది. ప్రభుత్వంతో ప్రజలు కలసి ఒకరి కొకరు సహాయపడుతూ వున్నచో సులభంగా మీ సమస్యలన్నీ పరిష్కారం కాగలవు.

"కృష్ణా పట్నం" ఓడరేవును అభివృద్ధి చేయ్యడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ సందర్భంలో భారత ప్రభుత్వం తరఫున ఒక నావికాదళం త్వరలో హెచ్. ఎం. ఎస్. సట్లజ్‌పై కాకినాడ నుంచి అచ్చటికి వచ్చి రెండు మాసాలు మకాంచేసి "హైడ్రోగ్రాఫిక్ సర్వే చేయనున్నది. కృష్ణా పట్నంవద్ద నున్న బకింగ్‌హాం కెనాల్‌పై రోడ్డు రవాణా సౌకర్యమునకై బ్రిడ్జిని కట్టించనున్నాము. సదరు స్కీము ప్రకారం అభివృద్ధి పనులు అచిరకాలంలో జరుగనున్నవి. భారతదేశ నౌకాశ్రయ చిత్రపటంలో "కృష్ణా పట్నం" ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుటే గాక, మైకా, ఐరన్—వోర్, ఖనిజములు మద్రాసుకు పంపబడి ఎగుమతి కాబడుటకు ఎక్కువ ఖర్చులు అగుచున్న పెక్కునుండి గని యజమానులకు, ఎక్స్‌పోర్టర్లకు ఈ నౌకాశ్రయం చాలా అనుకూలంగా వుండగలదు."

శ్రీహరికోట దీవి, అందుకు సంబంధించిన గ్రామాల తరఫున శ్రీ అరవభూమి రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ "అరకోటి లింగాలకు నిలయమై పౌరాణికంగా ప్రసిద్ధి గాంచినది శ్రీహరికోట అని, సూళ్లూరుపేట నుండి, అటకానితిప్ప గ్రామం మీదుగా క్రొత్త చేను గ్రామానికి 14 మైళ్ల దూరం రోడ్డు నిర్మాణం అత్యావశ్యకమని మధ్యలో 1, 2, ఉప్పుకయ్యల వద్ద చేపలు దొరుకులాగున గండ్లు పెట్టి బ్రిడ్జిలు కట్టించిన యెడల ఆ బ్రిడ్జిల కగు ఖర్చు సునాయాసంగా మత్స్య విక్రయం ద్వారా రెవిన్యూ ప్రభుత్వానికి రాగలదని చెప్పారు. సదరు దీవియందలి ఆదాయం రెవిన్యూ వల్ల, చపుక కర్రలవల్ల, జీడిపప్పువల్ల ప్రభుత్వానికి ఎనిమిది లక్షల వరకు రెవిన్యూ వస్తుందని, మంత్రిగారి దృష్టికి తెచ్చారు. సదరు రోడ్డు నిర్మాణం మంత్రిగారి కృషితో జరగాలని వినతి చేశారు.

మంత్రి సావధానంగా విని టురదృష్టవశాత్తు ప్రత్యేకంగా పున్న సదరు దీవిని తప్పక రాబోవు జూన్ నెలలో చూచి, అచ్చటి పరిస్థితులు క్షుణ్ణంగా తెలుసుకొని ప్రభుత్వం చేయగల సహాయం చేయుగలదని వివరించారు.

(స్వ. వి)

## విపణి వీధి

### సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 15—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 72-8-0 |
| పాట్లా బంగారం | 115-9-0 |
| సూసా బంగారం | 113-12-0 |
| వెండి 100 తులాలు | 191-10-0 |
| వెండి తులం 1-కి | 61-5-6 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట
144 145-0-0

మొత్తం వెల రెడీ బేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/—

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎన్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 294·00

ఆముదం 500 తిరువత్తూరు 310·00

సేలం "తామరహంస" (37½) 27·00

కొబ్బరినూనె 37½ పౌండ్

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 38·50 |
| రాజా బేండ్ | 37 50 |
| ఆరోస్ బ్రేకడ్ | 37·00 |

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

నెల్లికుప్పం 110.00

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 15—

| | రు. అ.పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 190 12-0 |
| పాట్లా బంగారం | 113-14-0 |
| సవరను | 71-6-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 15—

| | రు. న.పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 186.81 |
| మైసూరు బంగారం రెడీ | 115.50 |
| సవరను | 73.00 |

### న్యూయార్కు ప్రత్తి (మార్చి)

న్యూయార్కు, ఫిబ్రవరి 14—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.16 |
| నేటి క్లోజింగ్ .... | 35.15 |

1958 ఫిబ్రవరి 16. ఆదివారం

హేమలంబనామ సంవత్సర

మాఘ బహుళ త్రయోదశి

త్రయోదశి సా॥ 5-52 గంటలవరకు

ఉత్తరాషాఢ సా॥ 5-45 గంటలవరకు

వర్జ్యం రా॥ 10-5 నుంచి 11-50 గం॥కు

## శిక్షణ పొందుతున్న వైమానికుని మృతి

### హైదరాబాద్ సమీపంలో విమానం కూలిపోగా

హైదరాబాద్, ఫిబ్రవరి 14—నిన్న సాయంకాలం ఇక్కడికి సుమారు 75 మైళ్ల దూరంలో ఐ. ఎ. ఎఫ్. కు చెందిన ఒక విమానం ప్రమాదానికి గురికాగా అందులో వున్న ఒకే ఒక వ్యక్తి ఫ్లైయిట్‌క్యాడెట్ బెనర్జీ మరణించాడు. ఆ వైమానికుడు శిక్షణ పొందుతూ వుండగా ఈ ప్రమాదం జరిగింది.

నిన్న ఆ విమానం ప్రమాదం సంభవించక పోతే హకీంపేట విమానాశ్రయానికి ఒంటి గంటకల్లా వచ్చేది. ఆ సమయముకు రాకపోవడంతో దానిని గురించి సమాచారం తెలుసుకోడానికి వెంటనే తగు చర్యలు తీసుకోబడినాయి.

ఈ విమానం మెదక్ జిల్లాలోని వెంకారెడ్డి పల్లి గ్రామం వద్ద కూలిపోయిందట. అది పూర్తిగా విధ్వంసమైనదట.

ఐ. ఎ. ఎఫ్. ఆఫీసర్ల బృందం వారు ఈ ప్రమాదం జరిగిన చోటును సందర్శించారు. ఈ ప్రమాదంలో మరణించిన వైమానికుని భౌతిక దేహం ఇక్కడికి తీసుకొని రాబడింది.

## 18 వ తేదీన ప్రార్లమెంటరీ హిందీ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—హిందీ కమిషన్ నివేదిక పరిశీలనకు నియమించబడిన పార్లమెంట్ కమిటీ మరునాటి సమావేశం ఈనెల 18 వ తేదీన హోంశాఖా మంత్రి పండిట్ పంత్ అధ్యక్షతను జరుగుతుంది.

30 మంది సభ్యులు గల ఈ కమిటీ ఇంత వరకు ఐదు సమావేశాలు జరిపింది.

ఢిల్లీలోని నజాఫ్‌ఘర్ రోడ్‌లో రెండు రోజులు అమిత దుర్గంధం వస్తూ వుండగా, అనేక మంది ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తుచేసి, అది ఫ్యాక్టరీనుంచి వస్తున్నట్టు కనిపెట్టారు.

## సంగ్రహ ప్రకటనలు

### కావలెను

వాచీ మేకరు కావలెను. అనుభవమును బట్టి నెల 1 కి రు. 75/—లు జీతం యివ్వబడును. వివరములకు తమ్మిన రామారావు, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా.

ఒక్కొక్క నగరంలో టౌన్ సోల్ ఏజంటుగా వుండడానికి వ్యాపార వాంఛ, గౌరవం గలవారు కావలెను. మంచిరాబడి వివరములకు షరతులకు వ్రాయండి. ఉచితము.

Organisation of Sales & Commercial Service, Private Limited, 10A|32, East Patel Nagar, New Delhi-12.

ఆంధ్రదేశములో స్త్రీ పురుషు లెవరైనా సినిమా రంగంలో చేరి నటించదలచిన వారు వెంటనే ఈ దిగువ అడ్రసుకు 2 అణాల స్టాంపులతో దరఖాస్తు ఫారమునకు వ్రాయండి.

పూర్ణ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో,
పూర్ణ బిల్డింగ్సు, విశాఖపట్నం—2.

ఎస్. ఎస్. ఎల్. సి. & ఇంటర్ విద్యార్థులు—స్త్రీ పురుషులు — టెలిగ్రఫీ, టెలిఫోన్ ఆపరేటింగ్, వైర్లెస్ టెలిగ్రఫీ, రేడియో సర్వీసింగ్ కోర్సులలో శిక్షణయివ్వబడి, గవర్నమెంటుచే రికగ్నైజు కాబడిన సర్టిఫికెట్లు, డిప్లమోలు ప్రసాదించబడుదురు. తంతి తపాలాశాఖలోను, రైల్వే డిపార్టుమెంటులలోను సులభంగా ఉద్యోగములు సంపాదించవచ్చును. పూర్తి వివరములకు 30 న. పై. స్టాంపులు పంపుతూ ప్రిన్సిపాల్, ఎస్. ఎం. టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ (గవర్నమెంటుచే రికగ్నైజు కాబడినది) 86, వెస్ట్ పెరుమాళ్ మేస్త్రీ వీధి, మధురై గాని, బ్రాంచి: 15/17, వి. హెచ్. రోడ్డు, కోయంబత్తూరుకు గాని వ్రాయండి.

జంపకానాలకు, దుప్పట్లకు కమీషన్ మీద ఏజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

"PACHAIAPPA TEXTILES,"
BHAVANI (P.O.), (Via) Erode."

### జ్యోతిష్యం

ఐదు ప్రశ్నలు వ్రాసి కవరులోవేసి మీ సీలు వేసి పంపిన కవరు విప్పకనే సరియైన ఫలితములు వ్రాసి మీ కవరుతో సహా చేర్చి వి. పి. చేయుటకు రు. 2/—

శ్రీ దేవీ ప్రసన్న, బెంగుళూరు—2.

### ఏజంట్లు కావలెను

సినిమాతారల కేలండర్లు అమ్ముటకు అన్నిగ్రామములలోను ఏజంట్లు కావలెను. కేలండర్లు, నమూనాలు ఉచితం. 8 న. పై. స్టాంపు పంపండి. భవాని కేలండరు డిస్ట్రిబ్యూటర్సు, తణుకు.

### మెషినరి

రెడీస్టాకులనుండి 4½', 6', 7 అండ్ 10 కేతులు డి/మెషిన్లు మరియు చెక్స్ మావద్ద దొరకును. రామన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, 5, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

### అమ్మకము

Hercules Diesel Engine, 14.4 h.p., connected as one unit with a dynamo, 110 volts, 5 KVA, D.C. Used for three years. In good working order and constant use. May be seen at Baptist Mission, Ramapatnam, Nellore District. Price Rs. 2,500/— Offers invited after inspection.

చేతితో నిర్వహింపబడే అన్ని విధములైన ప్లాస్టిక్ ఇన్‌జెక్షన్ అండ్ బ్లోమౌల్డింగ్ మెషిన్లు సప్లయి చేయబడును. శిక్షణకు ఏర్పాట్లు చేయబడినవి. పూర్తి వివరములకు 50 న. పై. స్టాంపులు పంపుతూ వ్రాయండి. ప్లాస్టిక్ ట్రేడర్స్, 20, వెంకటాచల మొదలి వీధి, మద్రాసు—3.

### టెండరు వేలం నోటీసు

రాజోలు పంచాయతీ, తూ.గో.జిల్లా.

1958—59 సం.నకు రాజోలు పంచాయతీ ఏరియాలోని రోజువారి మార్కెట్టు, వారపు మార్కెట్టు, కార్టుస్టాండు మరియు గడ్డి, పుల్లల మార్కెట్టులలోని రుసుములు వసూలు చేసుకొనే హక్కు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గానివారి అనుమతి పొందిన మరియొకరిచేగాని 25—2—58 తేదీ మంగళవారం మ. 2 గంటల నుండి పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగముగా వేలము వేయబడును. అదే రోజున పూడ్పుచెత్త, మురికినీరు, పాకీబండ్లు లాగుటకుగాను ఎద్దులను సప్లయి చేయుటకు, మట్టి రోడ్డు వేయుటకున్ను టెండర్లు సా. 4 గం. వరకు తీసుకొనబడి 4—30 గం.లకు తెరువబడును. వేలంపాట, టెండర్ల షరతులు, ధరావతులు వగైరా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

(సం) కె. వెంకటప్పా రెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

### ప్రకటన

నా వయస్సు 70 సం. లు. పుత్ర సంతానం లేదు. తే. 13—1—58 మధ్యాహ్నము 12 గం. లకు కర్జాడనుండి లక్ష్మీపురం వెళ్లుచుండగా చూర్జి చెట్టు వద్ద ఎవరో ఇద్దరు వెనుక నుండి వచ్చి నా కండ్లు మూసి ఏవో కాగితముల మీద నా ఎడమ బొటని వ్రేలు నిషాని తీసుకున్నారు. కాని వారిని గుర్తించలేదు. నా ఆస్తి కాజేయుటకు దురభిప్రాయం పడినట్లు కనబడుచున్నది. ఇందు విషయమై పై అధికారులకు తెలియపర్చడమైనది. అటువంటి పత్రములు చెల్లవని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

శిగలపిల్లి నారాయణ, గుడ్డిభద్ర పలాసాదరి.

### ఉంగరాల జుట్టు

తల జుట్టును వుంగరాలవలె వంకీలుగా చేయును. తెలుపు, చుండ్రు, పేను కొరుకు పోగొట్టును. కర్లింగ్ హైరాయిలు సీసా రు. 5/— లు. ప్రా. Md. గౌసు, కర్లింగ్ ప్రోడక్ట్స్, తణుకు.

### టెండరు నోటీసు

గ్రామ పంచాయతీ కార్యాలయము, చెరువు జమ్ములపాలెం, గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, చెరువు జమ్ములపాలెం గ్రామ పంచాయతీ ఏరియాలోని యీ క్రింది పనులు చేయుటకున్ను మరియు వస్తువులు సప్లయి చేయుటకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని లేక వారిచే అధికారము పొందిన వారిచే గాని 22—2—58 సా. 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. మరియు టెండర్లు 4—30 గంటలకు తెరువబడును. టెండరు వివరములు వగైరా ఒక్కొక్క అయిటమునకు రు. 1/— చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

1. విలేజి రోడ్డు అనగా 4/5 బి. పి. రోడ్డు నుండి గుడి వరకు మెటలు వేయుట.
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 225/—
2. సత్రం బజారుకు మెటలు వేయుట.
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 430/—
3. గార్డుస్టోన్సు సప్లయి చేయుట.
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 25/—
4. స్టేషనరీ సామానులు సప్లయి చేయుట. (58—59 సం.నకు.)
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 10/—
5. 1958—59 సం.కు కావలసిన లైటింగు సామానులు సప్లయి చేయుట.
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 50/—
6. 1958—59 సం.కు లైటింగుకు కావలసిన తెల్ల కిరసనాయిలు నెలవారిగ సప్లయి చేయుట.
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 60/—

(సం) వి. పున్నయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సీలువేసిన టెండరులు 25-2-58 సా. 4 గంటల వరకు యస్. ఆర్. అండ్ పి. మునిసిపల్ హైస్కూలు హెడ్‌మాస్టరుగారిచే ఈ దిగువ కనపరచిన మువీ కెమేరా కొరకు కోరడమైనది. టెండరర్లు వందరూపాయలు ధరావత్తు చెల్లించవలెను. టెండరుషరతులు, ఫారములు ఒక రూపాయి మనిఆర్డరు ద్వారా పంపినవారికి పంపబడును.

కె. మునలయ్య, హెడ్‌మాస్టరు,
యస్. ఆర్. అండ్ పి. యం. హైస్కూలు,
చీరాల, 12—2—58.

### వేలం నోటీసు

1958—1959

మచిలీపట్నం మునిసిపాలిటీ

24—2—58 వ తేదీ మ. 2 గంటల లగాయతు కమిషనరుగారిచే గాని, లేక వారిచే అధికారంపొందిన వారిచేగాని 1958-1959 సం.కు యీ క్రింది అంశములపై ఫీజు వసూలు చేసుకొను హక్కున్నూ, మాంసపు దుకాణములు, పార్కులోని అల్పాహార విక్రయశాల, పార్కు ప్రక్క ఖాళీ స్థలముల ఆక్రమణ హక్కు లోగడ షరతులతో 1—4—58 వ తేదీనుండి 31—3—59 వరకు ఒక సంవత్సరం కాలము గుత్తకు యిచ్చుటకు మునిసిపల్ కౌన్సిలు హాలులో బహిరంగముగా వేలం వేయబడును. వివరములకు మునిసిపల్ ఆఫీసులో రు. 0.25 చెల్లించి అచ్చు వేలం నోటీసు ప్రతిని పొందవచ్చును.

1. మునిసిపల్ మార్కెట్లు, 2. కబేళాలు, 3. బండ్ల దొడ్లు, 4. బస్సు స్టాండు, 5. ఇతర అంశములు.

షరా:—ఆ తేదీన వేలం పూర్తికాని ఎడల తరువాత ఎప్పటి కప్పుడు నిర్ణయింపబడు తేదీలలో మిగతా అంశములు వేలము వేయబడును.

(సం) జె. మోహనరావు, కమిషనరు.

### భీమునిపట్నం మునిసిపాలిటీ

బస్సు, కార్టుస్టాండ్లు, స్లాటరు హౌసులు, రోడ్డు మార్జినులలో ఫీజు వసూలు చేయు హక్కులున్నూ, మునిసిపలు బంకులు అద్దె అనుభవించు హక్కున్నూ 1958—59 సం.కు మునిసిపల్ ఆఫీసులో కమిషనరుగారిచే 28—2—58 తేదీ మ. 3 గంటలు మొదలు బహిరంగ వేలం వేయబడును. కావలసిన వివరములు ఆఫీసునుండి పొందవచ్చును.

పి. వి. శర్మ, కమిషనరు.

నెల్లూరు జిల్లా, పాదిరి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారి వలన 1958—59 సంవత్సరమునకు ఈ క్రింద పేర్కొనబడిన హక్కులను, వస్తువులను 25—2—1958 తేదీ సాయంకాలము రెండు గంటల నుండి పాదిరి పంచాయతీ ఆఫీసు వద్ద 1957 ఫిబ్రవరి నెల జిల్లా గెజెట్టులోని షరతులకు (ప్రకటన) లోబడి బహిరంగముగా వేలము వేయబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు సమయములో తెలుసుకొనవచ్చును.

1. బస్సు స్టాండు రుసుము వసూలు చేయు హక్కు ధరావతు రు. 250/—
2. బండ్ల గేటు వసూలు చేయు హక్కు ధరావతు రు. 25/—
3. జంతు వధశాల ఫీజు వసూలు చేయు హక్కు ధరావతు రు. 25/—
4. కూరగాయల మార్కెట్టు ధరావతు రు. 30/—
5. పంది ఎరువు ప్రోగు చేయు హక్కు ధరావతు రు. 50/—
6. మురుగునీటి బండి ధరావతు రు. 10/—

(సం.) పి. వెంకటరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
పాదిరి పంచాయతీ ఆఫీసు, 11—2—58.

# క్రీడాలోకం

## మద్రాసుపై బొంబాయి విజయం

జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో

అర్ధాంతిమ ఘట్టానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 14—నేడిక్కడ గోషా మహల్ పోలీసు స్టేడియమ్‌లో జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్ - షిప్ - పాదాంతిమ (క్వార్టర్ ఫైనల్సు) పోటీలో బొంబాయి మద్రాసును 3—0 గోలులతో ఓడించి, అర్ధాంతిమ ఘట్టం చేరుకుంది.

15 వ తేదీన హైదరాబాద్ — సర్వీసెస్ జట్లకు జరుగగల పోటీలో హైదరాబాద్ టీములో క్రింది వారు వుండగలరని ప్రకటించబడింది.

నబి; అజీజ్ (కెప్టెన్), కలీం, లతీఫ్; హైటిక్, నూర్ మహమ్మద్; మొయినుద్దీన్, లాయిక్, కన్నన్, జుల్ఫికర్, మహమ్మద్ యూసఫ్.

## మద్రాసులో హాకీ శిక్షణ కేంద్రం

22 న ధ్యాన్‌చంద్ రాక

మద్రాసు, ఫిబ్రవరి 14—మద్రాసులో హాకీలో ఉన్నత శిక్షణ నివ్వడానికై రావలసి వున్న "హాకీ విజర్డ్" శ్రీ ధ్యాన్‌చంద్ తన సోదరుడు రూప్‌సింగ్‌కు జబ్బు చేసిన కారణంగా లోగడ నిర్ణయించబడిన తేదీన కాక ఫిబ్రవరి 22 వ తేదీన మద్రాసు రానున్నారు.

లోగడ నిర్ణయించబడిన ప్రకారం ఫిబ్రవరి 16 వ తేదీనుంచి మద్రాసు కార్పొరేషన్ స్టేడియమ్‌లో శిక్షణ కేంద్రం ప్రారంభించబడుతుంది. శ్రీ ధ్యాన్‌చంద్ వచ్చే వరకు శ్రీ ఆర్. ఎఫ్. జెంటిల్, శ్రీ ఆర్. ఫ్రాన్సిస్ శిక్షకులుగా వ్యవహరిస్తారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆటల పోటీలు

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారిచే బహుమతుల పంపకం

బాపట్ల, ఫిబ్రవరి 12—

ఇక్కడ నిన్న సాయంకాలం ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు వ్యవసాయ కళాశాల విద్యార్థుల 400 మీటర్ల పరుగుపాటకు ప్రారంభోత్సవం చేశారు. ఈ పోటీలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి. వి. రెడ్డిగారు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఆటలలో గెలుపొందిన వారికి మంత్రి బహుమతులు పంచిపెట్టారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసంతోపాటు ఆటలలో కూడ శ్రద్ధ చూపవలెనని కోరారు. కళాశాలనుంచి

(మిగతా 3 వ కాలంలో)


## చిట్ టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు

దిగువ పనులకు నిర్ణీత ఫారములలో ఎల్.ఎస్. ప్రాతిపదికమీద సీల్డు టెండర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్ వారిచే వరంగల్‌లో ఆయన ఆఫీసువద్ద 12—3—58 బుధవారము మ. 3 గం. (ఐ. ఎస్. టి.) వరకు తీసుకొనబడి ఆ రోజుననే సా. 3—15 గం. కు (ఐ. ఎస్. టి.) నుండి తెరవబడును.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు, డిపాజిట్ చేయవలసిన ధరావతు సొమ్ము, కంట్రాక్టు కాలపరిమితి ఒక్కొక్క పని క్రింద తెలుపబడినవి.

టెండర్లు పెట్టదలచినవారు నగదుగాగాని చలాను ద్వారాగాని సెట్టు 1 కి అమ్మకం పన్నుతో సహా టెండరు డాక్యుమెంట్ల ఖరీదు చెల్లించినచో షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లు, డ్రాయింగులు వగైరాలతో టెండరు ఫారములు, దరఖాస్తుమీద 20—2—58 లగాయితు 10—3—58 సోమవారం వరకు వరంగల్‌లో వరంగల్ సర్కిల్, పి. డబ్ల్యు. డి., సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే జారీ చేయబడును. సదరు సొమ్ము "హైవేస్ సస్పెన్స్—iii ఇతర రెమిటెన్సులు" లెక్కింటు హెడ్ క్రింద, ఖమ్మం, డివిజనల్ ఇంజనీర్ (రోడ్లు, బ్రిడ్జీలు) పేర జమకట్టవలెను. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. ఖమ్మంనుంచి యెల్లందుకు 0/0 మైలు నుంచి 10/0 మైలు వరకు రోడ్డు నిర్మాణము.
   టెండరు డాక్యుమెంట్ల ఖరీదు అమ్మకం పన్నుతో సహా రు. 20.40.
   డిపాజిట్ చేయవలసిన ధరావతు సొమ్ము రు. 9,750/—
   కంట్రాక్టు కాలపరిమితి 2 సం. లు.
2. ఖమ్మంనుంచి యెల్లందుకు 10/0 మైలు నుంచి 28/0 మైలు వరకు రోడ్డు నిర్మాణము.
   టెండరు డాక్యుమెంట్ల ఖరీదు అమ్మకం పన్నుతో సహా రు. 30.60.
   డిపాజిట్ చేయవలసిన ధరావతు సొమ్ము రు. 17,700/—
   కంట్రాక్టు కాలపరిమితి 2 సం. లు.

ఎస్. దురాని, చీఫ్ ఇంజనీర్ (హైవేస్)


Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

# ఇరాక్, జోర్డాన్‌ల విలీనీకరణతో అరబ్‌ల మధ్య చీలికలు

## - పెరిగినట్లు ఈజిప్షియన్ వర్గాల అభిప్రాయం

కైరో, ఫిబ్రవరి 14—

ఇరాక్, జోర్డాన్‌లు "అరబ్ ఫెడరల్ రాజ్యం"గా అవతరించినట్లు ఫైజల్ రాజు, హుస్సేన్ రాజు నేడు చేసిన ప్రకటన అరబ్ రాజ్యాల మధ్యవున్న విభేదాలను తీవ్రతరం చెయ్యడమే కాక, వాటిని నిర్దిష్టమైన ప్రత్యర్థి శిబిరాలుగా చీలదీసిందని, ఇందులో ఒకటి జాతీయవాదుల శిబిరం, ఇంకొకటి విదేశీయుల పెత్తనంలో వున్న శిబిరమని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

అరబ్ రాజ్యాల యూనియన్‌కు జాతీయ అరబ్ రాజకీయ వాదులు హర్షించినప్పటికీ పాశ్చాత్యులను బాహాటంగా బలపరిచే అరబ్ రాజ్యాల యూనియన్ అరబ్ జాతీయ ప్రయోజనాలపై దెబ్బ తీయగలదని కూడా పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఈజిప్టు, సిరియాల విలీనం జరిగిన పదిహేను రోజులలోనే ఇరాక్—జోర్డాన్‌లు హుటాహుటిగా కలిసి పోవడంలో ఉద్దేశం యునైటెడ్ అరబ్ రాజ్యంపై దెబ్బ కొట్టడమే నని బాధ్యత కల వర్గాలలో భావించబడుతున్నది.

### సవూదీ అరేబియా భవిష్యత్తు

ఇరాక్, జోర్డాన్‌లు, ఈజిప్టు, సిరియాలు విడి విడి యూనియన్‌లు ఏర్పాటు చేసుకోవడంతో సవూదీ అరేబియా రాజు సవూద్ వాటి మధ్య నలిగిపోతున్నాడు. ఇరాక్ జోర్డాన్ యూనియన్‌లో సవూదీ అరేబియా చేరక పోవచ్చునని కొందరు పరిశీలకులు చెబుతున్నారు.

ఇరాక్ జోర్డాన్ విలీనం ప్రభావం పాశ్చాత్య రాజ్యాల మద్దత్తుతో ఏర్పడిన బాగ్దాద్ రక్షణ వ్యవస్థపై పడగల దని విశ్వసించబడుతున్నది. ఈ రక్షణ ఒడంబడికలో ఇరాక్ సభ్యురాలే కాని జోర్డాన్ చేరి వుండలేదు.

కొత్త యూనియన్ ఫలితంగా జోర్డాన్ బాగ్దాద్ రక్షణ వ్యవస్థకు మరింతగా సన్నిహితం కాగలదని అనుకొంటున్నారు. ఇరాక్‌లోని కొందరు ప్రజా నాయకులతో సహా పశ్చిమ ఆసియాలోని జాతీయ వర్గాలవారు ఈ ఒడంబడికను వ్యతిరేకిస్తూ వున్నారు. పశ్చిమ ఆసియాలో బాగ్దాద్ ఒడంబడిక మరింత ఆమోద యోగ్యం కావడానికిగాను ఇరాక్ ఆ ఒడంబడికతో సంబంధాలు తగ్గించుకోవచ్చునని కూడా అంటున్నారు. పాలస్తీనా సమస్యకు ఈ ఒడంబడికను వర్తింపజేయక పోయినట్లయితే దీనినుంచి ఇరాక్ వైదొలగవచ్చుననే అభిప్రాయం కూడా ప్రచారంలో ఉంది.

## అరబ్ ఫెడరల్ రాజ్యం అధినేత

ఇరాక్ రాజుకు పదవి

అమ్మాన్, ఫిబ్రవరి 14—ఇరాక్, జోర్డాన్‌లు అరబ్ ఫెడరల్ రాజ్యాంగం అవతరించడానికై జరిగిన ఒడంబడికలో విదేశ రక్షణ వ్యవస్థలలో వేటి కవి వుండడానికి అనుమతించే ఒక నిబంధన కలదని తెలుస్తున్నది. బాగ్దాద్ రక్షణ వ్యవస్థలో ఇరాక్‌కు సభ్యత్వం వుండడం, జోర్డాన్‌కు సభ్యత్వం లేకపోవడం ఈ సందర్భంలో గమనార్హం.

కొత్త అరబ్ ఫెడరల్ రాజ్యం జనాభా 65,00,000 పైగా కాగా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ జనాభా 2,70,00,000.

అరబ్ ఫెడరల్ రాజ్యం అధినేతగా ఇరాక్ రాజు ఫైజల్ వ్యవహరించడానికి జోర్డాన్ రాజు హుస్సేన్ ఆయనకు డిప్యూటీగా వుండడానికి ఉభయులకు తమ తమ ప్రాంతాలపై రాజరికం వుంచుకోడానికి పై ఒడంబడిక అవకాశ మిచ్చింది.

"అరబ్ ఫెడరల్ రాజ్యం" అవతరించినట్లుగా వెలువడిన ప్రకటనలోని సూత్రాలివి :—

(1) ఫిబ్రవరి 14 వ తేదీ శుక్రవారం నుంచి జోర్డాన్ ఇరాక్‌ల విలీనంతో అరబ్ ఫెడరల్ రాజ్యం అవతరించింది. ఇందులో మరే ఇతర అరబ్ రాజ్యమైనా చేరవచ్చు.

(2) రెండు రాజ్యాలు తమ స్వతంత్ర ప్రతిపత్తిని, తమ తమ ప్రాంతాలపై సర్వసత్తాక ప్రతిపత్తిని, ప్రస్తుతపు పరిపాలనను నిలుపుకొంటవి.

(3) ఫెడరేషన్ అవతరణకు పూర్వం జరిగిన అంతర్జాతీయ ఒడంబడికలు, రక్షణ వ్యవస్థలు పాటించబడుతవి. అయితే ఫెడరేషన్ అవతరణ పిమ్మట జరిగే ఒడంబడికలు మున్నగునవి ఫెడరల్ ప్రభుత్వం ద్వారా ఉభయ రాజ్యాలకు వర్తిస్తవి.

(4) ఉభయ దేశాల విదేశాంగ విధానాన్ని ఏకం చెయ్యడానికి, విదేశాలలో ఒకే రాయబారిని నియమించడానికి, ఉభయ దేశాలకు ఒకే సైన్యం ఏర్పాటు చేయడానికి కృషి జరుగగలదు.

(5) ఒకే కరెన్సీ అమలుకు, ఒకే ఆర్థిక విధానానుసరణకు వీలైనంత త్వరగా ఉభయ దేశాలు అంగీకరించగలవు.

(6) నాల్గవ సూత్రంలో పేర్కొనబడిన అంశాలలో ఐక్యతను ఫెడరల్ ప్రభుత్వం సాధించగలదు.

(7) అరబ్ విప్లవ పతాక ఫెడరేషన్‌కు, విడిగా రాజ్యానికి పతాకగా గుర్తించబడగలదు.

(8) ఫెడరల్ ప్రభుత్వానికి కార్య నిర్వాహక, శాసన నిర్మాణ సంస్థలు వుంటవి. పార్లమెంటుకు ఇప్పటి రెండు పార్లమెంటుల నుంచి సభ్యులు సమానంగా తీసుకోబడుతారు. ఫెడరల్ రాజ్యాంగం ప్రకారం, కార్య నిర్వాహక మండలి నియమించబడుతుంది.

(9) ఫెడరేషన్‌కు రాజ్యాధినేత ఇరాక్ రాజు ఫైజల్. ఆయన లేనప్పుడు ఆ పదవిని జోర్డాన్ రాజు వహిస్తాడు. రెండు దేశాల రాజులు తమ దేశంపై రాజ్యాంగ రీత్యా అధికారాన్ని నిలుపుకొంటారు. ఇంకా ఏ రాజ్యమైనా ఫెడరేషన్‌లో చేరితే అప్పుడు రాజ్యాధినేత గురించి పరిశీలించబడుతుంది.

(10) ఫెడరేషన్ రాజధాని ఆరు నెలలు బాగ్దాద్‌లోను, మరి ఆరు నెలలు అమ్మాన్‌లోనూ వుంటుంది.

(11) ఈ ఒడంబడిక సూత్రాల ననుసరించి ఫెడరల్ రాజ్యాంగం రూపొందించబడుతుంది. దాని అవసరాల దృష్ట్యా ఇప్పటి ఇరాక్, జోర్డాన్‌ల రాజ్యాంగాలు సవరించబడుతవి.

(12) ఒడంబడికపై రాజ్యాంగరీత్యా సంతకాలు చేయబడినవి.

## బ్రిటన్ హర్షం

లండన్, ఫిబ్రవరి 14—"జోర్డాన్, ఇరాక్‌ల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడిన వనే వార్త మాకు ఆనందం కలిగించింది. వాటిని మేము అభినందిస్తున్నాము" అని బ్రిటిష్ విదేశాంగ శాఖ కార్యాలయ ప్రతినిధి ఒకడు నేడిక్కడ వ్యాఖ్యానించాడు.

జోర్డాన్, ఇరాక్‌ల ఫెడరేషన్ ఉభయ దేశాల సుస్థిరతను పెంపొందించగలదని, రెండు దేశాల ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చెయ్యగలదని తాము అభిప్రాయపడుతున్నామని కూడా ఆయన చెప్పాడు.

ఇరాక్, జోర్డాన్‌ల ఒడంబడిక ఈజిప్టు సిరియాల యూనియన్‌కు ప్రత్యక్ష సమాధానమని ఇక్కడ భావించబడుతున్నది.

ఇరాక్—జోర్డాన్ ఫెడరేషన్ అవతరణతో జోర్డాన్ ఆర్థిక సమస్యలు తీరిపోగలవని అంటున్నారు. ఇరాక్‌లోని పెట్రోలు గనులపై వచ్చే ఆదాయం ఆధారంగా ఉభయదేశాల ఆర్థిక విధానాలు ఏకం చెయ్యబడగలవని పరిశీలకులు అంటున్నారు.

## అరబ్ రిపబ్లిక్ విధానాలు

నెహ్రూకు ఐసెన్‌హోవర్ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—మితవాదులను చెయ్యడంలో పండిట్ నెహ్రూ తనకు కల పలుకుబడిని వినియోగించి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సోవియెట్ శిబిరంలో పడకుండా చెయ్యవలెనని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కోరినట్లు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ చేరిన శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి ద్వారా పండిట్ నెహ్రూకు అమెరికా ప్రెసిడెంట్ అందజేసిన లేఖలో పై అభ్యర్థన కలదని భావించబడుతున్నది.

అంతర్జాతీయ రంగంలో ముఖ్యంగా పశ్చిమ ఆసియాలో ఇటీవల ఏర్పడిన కొన్ని పరిణామాలపై ఐసెన్‌హోవర్ తన అభిప్రాయాలను ఆ లేఖలో వ్యక్తం చేసినాడని కూడా అంటున్నారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ మీర్జాను కూడా శ్రీ లాడ్జి ఐసెన్‌హోవర్ నుంచి ఒక లేఖను పట్టుకు వచ్చినాడని, ఇండియా రిపబ్లిక్ అధినేత డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు కాక పండిట్ నెహ్రూకు శ్రీ ఐసెన్‌హోవర్ లేఖ పంపడం గమనార్హమని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

### ఫ్రాన్సుచే రాకెట్ల నిర్మాణం

పారిస్, ఫిబ్రవరి 12—ఒక ఖండంనుంచి మరొకఖండానికి వెళ్ళగల మధ్య తరగతి రాకెట్లను స్వయం వినియోగార్థం ఫ్రాన్సు నిర్మించదలచిందని ఫ్రెంచి రక్షణ శాఖ నిన్న ప్రకటించింది.

---

గురువారం నాడు బొంబాయి లోంతా క్రుక్‌స్టేషన్‌లో ఎలెక్ట్రిక్ రైలు ఆగినప్పుడు పై నున్న ఎలెక్ట్రిక్ తీగె తెగి పడినందున ముగ్గురు ప్రయాణికులు గాయపడినారు.

---

(1 వ కాలం తరువాయి)

700 మంది పట్టభద్రులైనందుకు ఆయన సంతోషం ప్రకటించారు.

శ్రీ డి. నారాయణరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది. రాత్రి విద్యార్థుల నాటక ప్రదర్శనాలు జరిగినవి.

### మంత్రికి సన్మాన పత్రం

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి గౌరవార్థం బాపట్ల మునిసిపాలిటీ వారు సన్మాన సభను మునిసిపల్ పార్కులో నిన్న సాయంకాలం ఏర్పాటు చేశారు. సభకు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ శిరం రాధాకృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు. శ్రీ గోపాలరెడ్డిగారికి సన్మాన పత్రమును సమర్పించారు.

మంత్రి సన్మానపత్రానికి సమాధానం చెబుతూ కోరికలు లేని సన్మాన పత్రాన్ని సమర్పించినందుకు మునిసిపాలిటీ వారిని అభినందించారు. దేశంలోని దారిద్ర్యం పోలేదని, యింక ఎంతో చేసిన గాని పరిపూర్తి కాదని, పంచవర్ష ప్రణాళికల ద్వారా అది సాధింపబడగలదనియు, ప్రణాళికల విజయానికి ధనం కావలెనని, దానిని పన్నుల ద్వారా, అప్పుల ద్వారా, పొదుపు ఉద్యమాల ద్వారా సాధించవలెనని, ప్రజలు వెనుకాడక ప్రభుత్వంతో సహకరింపవలెనని, ఉన్నవారినుండి వసూలుచేయుట తప్పదని తెలిపారు. ప్రజలు ముందుకువచ్చి ప్రభుత్వానికి సహాయం చేయగోరారు.

అధ్యక్షుని వందన సమర్పణతో సభముగిసినది.



రాజస్థాన్‌లోని కోటా చిత్ర వస్తు ప్రదర్శనాలయంలో అనేక శతాబ్దాలనాటి కళా ఖండాలు వున్నవి. పై చిత్రంలో గల నెమలివాహనారూఢుడైన "కార్తికేయ" శిలా విగ్రహం దీనిలో విశిష్టమైంది. (ఇందుకు సంబంధించిన వ్యాసం 6 వ పేజీలో ప్రచురించబడింది)

## పంచశీల ద్వారానే శాంతి స్థాపన

నెహ్రూ, హో చి-మిన్‌ల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—ప్రెసిడెంట్ హోచిమిన్, ప్రధాని పండిట్ నెహ్రూలు నేడిక్కడ వెలువరించబడిన సంయుక్త ప్రకటనలో పంచశీల పట్ల తమ విశ్వాసం వెలిబుచ్చుతూ అంతర్జాతీయ సంబంధాలకు దీనిని అనువర్తింపజేసే పక్షంలో ఉద్రిక్తతతగ్గి, శాంతి స్థాపనకు ప్రాతిపదిక ఏర్పడగలదని అన్నారు.

అంతరిక్షయానం, అణుశక్తి రంగాలలో కొత్త విజయాలు సాధించబడిన యీ తరుణంలో ప్రపంచ శాంతి సాధనకు మరింత ప్రాముఖ్యం ఏర్పడిందనీ, అణుశక్తి ప్రయోగాలను నిలిపివేయడానికి, ఆయుధాల తగ్గింపును సాధించడానికి ప్రపంచంలోని ఉద్రిక్త వాతావరణాన్ని తొలగించడానికి ఉన్నత స్థాయిలో సమావేశం జరగాలని ఉభయులు వాంఛిస్తున్నారు.

సైనిక కూటాలు అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్త పరిస్థితులను ఎక్కువ చేయడానికే తోడ్పడగలవనీ, వివిధ దేశాల మధ్య సామరస్యాన్ని పెంపొందించి, ప్రపంచశాంతికి తమ శాయశక్తులా కృషి చేయగలవని ఇరువురూ ప్రకటించారు.

వలస విధానం, జాతీయ సరిహద్దుల అతిక్రమణలకు ఆధునిక ప్రపంచంలో తావులేదన్నీ చెబుతూ స్వాతంత్ర్యం కోసం పాటుపడుతున్న అందరిపట్ల సానుభూతిని ప్రకటించారు. పరాయి దేశాలచే ఆయుధ సహాయంవల్ల, సైనిక కూటాల వల్ల కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన దేశాల ఆర్థిక సాంఘిక అభివృద్ధి కుంటుపడుతుంది.

జెనీవా ఒడంబడికలోని షరతులను వియత్నాంలో సఫలీకృతం చేయడానికి పర్యవేక్షక సంఘం, ఆ సంఘం అధ్యక్షులుగా భారతదేశం చేసిన సేవలను డాక్టర్ హో ప్రశంసించారు. అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం ఆజ్మాయిషీ క్రింద వియత్నామ్‌ను తిరిగి ఏకం చేయడానికి దేశ వ్యాప్తంగా స్వేచ్ఛా ఎన్నికలను నిర్వహించి, సుస్థిర శాంతిని నెలకొల్పడానికి ఆ సంఘం శక్తి వంచనలేకుండా కృషి చేయగలదని 1956 సంవత్సరంపు జెనీవా సమావేశంలో వెల్లడించిన ఆశాభావాన్ని ఉభయులూ పునరుద్ఘాటించారని, జెనీవా ఒప్పందాల మేరకు వియత్నాంలో రెండు మండలాల మధ్య సామరస్యాన్ని పెంపొందించవలసిన అవసరాన్ని వీరిద్దరూ నొక్కి వక్కాణించారు.

కంబోడియాలో జెనీవా ఒడంబడిక నిబంధనలను అమలు జరిపి సాధించిన సత్ఫలితాలను, యీ సందర్భంలో లావోస్‌లో జరిగిన కృషిని ఉభయులు ప్రశంసించారు. వియత్నామ్ అధ్యక్షుని రాకవల్ల పరస్పర వ్యక్తిగత చర్చలకు అవకాశం కలిగినందున, యీ అవకాశం ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక ఆర్థిక వాణిజ్య సంబంధాలను పటిష్ఠంచేయగలదని ఉభయులూ ప్రకటించారు కూడా.

## ప్రధాని నెహ్రూకు ఐసెన్‌హోవర్ లేఖ

శ్రీ కాబట్ లాడ్జి అందజేశాడట

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13—మిత్రరాజ్య సమితిలోని అమెరికన్ ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి నేటి ఉదయం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌నుంచి తాను తెచ్చిన లేఖను ప్రధాని పండిట్ నెహ్రూకు అందజేశాడు.

ఆ తర్వాత శ్రీ లాడ్జి ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను కలుసుకున్నాడు. అక్కడ ఆయన భారత నౌకా దళాధికారి వైస్ అడ్మిరల్ సర్ స్టీఫెన్‌కార్లిల్, వైమానిక యుద్ధ తంత్ర కార్యాలయాధ్యక్షుడు శ్రీ మార్షల్ ఎస్. ముఖర్జీ, రక్షణశాఖా కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డిగార్లు పరిచయం చెయ్యబడ్డారు.

శ్రీ పుల్లారెడ్డిగారు శ్రీ లాడ్జికి డేరాడూన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో తయారైన ఒక జత బైనోక్యులర్సును కానుకగా యిచ్చారు.

మిత్రరాజ్య సమితి సంఘం అశోక హోటల్లో నేటి మధ్యాహ్నం చేసిన విందులో శ్రీ లాడ్జి పాల్గొన్నారు. రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రసంగిస్తూ శ్రీ లాడ్జి అమెరికాకు తిరిగి వెళ్లగానే నేటి ప్రధాన సమస్య ఆయుధ విసర్జనపై ఏర్పడివున్న ప్రతిష్టంభనను తొలగించడానికి యత్నించగలరనే తాను ఆశిస్తున్నా నన్నాడు.

సమితి దాని సంస్థాపకులు ఆశించిన మేరకు వ్యవహరించకపోయినా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని తీర్చి దిద్దగల మహత్తర సాధనంగా పరిణమించిన మాట వాస్తవమని, రెండు సంవత్సరాలక్రితం కల్లోలితంగా వున్న ఈజిప్టులో పరిస్థితి నేడు స్థిమిత పడడానికి సమితి కృషే కారణమని శ్రీ లాడ్జి అన్నాడు.

---

మొహీ హైలు ప్రమాదం గురించి విచారణ జరుపుతున్న కమిషన్ విచారణ గురువారం నాడు పూర్తి అయింది.

# కుల మత తత్వాల నిర్మూలనకు జరపదగు కృషిపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—దేశంలో కుల, మత తత్వాలను సాధ్యమైనంత త్వరితంగా నిర్మూలించాలని రాజ్య సభ నేటి చర్చలలో పాల్గొన్న పెక్కుమంది సభ్యులు సూచించారు. ఈ మధ్యను దక్షిణాదివి సంభవించిన సంఘటనలను ప్రమాద సూచనలుగా పరిగణించాలని కొందరు సభ్యులు హెచ్చరించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ జస్వంత్‌రాయ్ కపూర్, కుల మత తత్వాలను నివారించడానికి, నిరుత్సాహ పరచడానికి తీసుకొనదగు చర్యలు సూచించడానికి గాను పార్లమెంటు సభ్యులతో ఒక కమిషన్‌ను నియమించాలని కోరుతున్న తీర్మానాన్ని ప్రతిపాదించిన సందర్భంలో ఈ సూచనలు జరిగాయి.

ఈ తీర్మానంపై జరిగిన చర్చలలో పాల్గొన్న సభ్యులు పెక్కుమంది ఈ తీర్మానంలోని సూచనలను బలపరిచారు. అయితే కమిటీల నియామకం వల్లను, ప్రభుత్వం తీసుకొనే చర్యలవల్లను లాభం లేదని, కాగా, ప్రజలు తమ దృక్పథాన్ని మార్చుకోవడం అత్యవసరమని కొందరు సభ్యులు నొక్కి వక్కాణించారు.

హోం మంత్రి పండిట్ పంత్ చర్చలో జోక్యం కలిగించుకొని ఈ సమస్యా పరిష్కారం అత్యవసరమనే సంగతి ప్రభుత్వం గుర్తించక పోలేదన్నారు. అయితే అనేక తరాలుగా వున్న సంప్రదాయాలమీద ఆధారపడివున్న సాంఘిక, ఆర్థిక సమస్యలు కేవలం కమిటీలనియామకంతోనే పరిష్కారం కావన్నారు. అయినప్పటికీ ఈ కుల మత తత్వ పిశాచాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.

హోం మంత్రి ప్రసంగించిన తరువాత తీర్మానాన్ని ఉపసంహరించుకొనడానికి సభవారి అనుమతిని శ్రీ జస్వత్‌రాయ్ కపూర్ కోరారు. కాని అందుకు కమ్యూనిస్టులు వ్యతిరేకించడంతో తీర్మానాన్ని వోటుకు పెట్ట వీగిపోయినట్టు ప్రకటించారు.

ఈ తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ టి. ఎస్. పట్టాభిరామన్ (కాంగ్రెసు—మద్రాసు) కమిటీల నియామకం వల్ల పని జరగదన్నారు. శ్రీ కృష్ణచంద్ (పి.ఎస్. పి.—ఆంధ్ర) భాషాభిమానమనేది అసలు సమస్యగా వుందన్నారు. డాక్టర్ సీతాపరమానంద్ (కాంగ్రెసు—ఎం. పి.) తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడానికి కృషిచేయాలన్నారు. ప్రొసెసర్ వాడియా నామినేటెడ్ తీర్మానాన్ని బలపరుస్తూ దేశంలోకులతత్వాలు ఇంకా వున్నందుకు విచారాన్ని ప్రకటించారు. శ్రీ పి. ఎస్. రాజభోజ (కాంగ్రెసు—బొంబాయి) సర్వపక్ష సభ ద్వారా తగిన కృషి జరగాలన్నారు.

శ్రీ భూపేష్‌గుప్త (కమ్యూనిస్టు—బెంగాల్) ఆర్థిక, సాంఘిక వ్యవస్థలను సంస్కరించనప్పుడు కులమత పిశాచాలను నిర్మూలించడం సాధ్యపడదన్నారు. శ్రీ ఆర్. పి. సామంత (కాంగ్రెసు—యు.పి.) తీర్మానాన్ని బలపరచగా, డాక్టర్ పి. సి. మిత్రా (కాంగ్రెసు—బీహారు) తీర్మానాన్ని వ్యతిరేకించారు. శ్రీ దావూద్‌అలీమీర్జా (కాంగ్రెసు—మద్రాసు) కుల మత తత్వాలను గురించి ఎంత హెచ్చుగా మాట్లాడితే అది అంత హెచ్చుగా బలపడుతున్నదని అన్నారు.

చివరకు శ్రీ జస్వత్‌రాయ్ కపూర్ తీర్మానం వోటింగులో వీగిపోయింది.

ఆ పిమ్మట షెడ్యూల్ తరగతులకు, జాతులకు, శాసన సభలలో సీట్ల రిజర్వేషన్‌కు రాజ్యాంగంలో వున్న ఏర్పాట్లు మరి 20 సంవత్సరాల వరకు వుండాలని కోరుతూ శ్రీ రాజభోజ తెచ్చిన తీర్మానంపై చర్చ జరుగుతూవుండగా సభ రేపటికి వాయిదా పడింది.

### శ్రీ కాంతిరాజ్‌గారి చిత్రపటావిష్కరణ

బాపట్ల, ఫిబ్రవరి 11—వ్యవసాయ కళాశాల ప్రథమ వార్షికోత్సవం వ్యవసాయ నిపుణుల సదస్సు సందర్భంలో యిక్కడకు వచ్చిన వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయ డైరెక్టరు శ్రీ యం. కాంతిరాజ్‌గారి చిత్ర పటాన్ని ఆవిష్కరించారు.

శ్రీ టి. వి. రెడ్డి (ప్రిన్సిపాల్)గారు మాట్లాడుతూ కాంతిరాజ్ గారి విషయము ప్రశంసిస్తూ అగ్రికల్చరల్ యూనివర్సిటీ సంస్థాపించుటలో ఆయన చేసిన సేవను తెలియ జేశారు.

మంత్రి మాటలాడుతూ, రాష్ట్రంలో వివిధ ప్రాంతములలో గల వ్యవసాయక సమస్యలను సాధ్యముగ సీనియరు ఆఫీసర్లు అవగాహన చేసికొని జూనియర్ ఉద్యోగులకు ఆ సమస్యల విషయము బోధించడం చాలా అవసరమని సూచించారు. ఈ శాఖలో పనిచేసే పరిశోధన, అభివృద్ధి శాఖ ఉద్యోగుల మధ్య, అటవీపశు శాఖల ఉద్యోగుల మధ్యనెక్కువ దగ్గర సంబంధం ఏర్పడ వలెనని సూచించారు.

ఈ శాఖలో పనిచేసే ఉద్యోగులు వ్యవసాయ సంబంధ లెక్కల సేకరణతో పాటు శ్రద్ధ వహింప వలెనని, వివిధ పరిస్థితులతో ఉత్పత్తియగు పంటల ఉత్పత్తి ఖర్చు సేకరింప వలెనని, అట్టి లెక్కలు అందు బాటులో వున్నచో సరిగా రాబడి నాధారముచేసి భూమి గిరిస్తు ప్రమాణముల నిర్ణయానికి ఉపకరించునని నుడివారు.

## చాగ్లా నివేదికపై లోకసభ చర్చ

వచ్చే బుధవారంనాడు జరగవచ్చునట

'ఆంధ్రప్రభ' ప్రత్యేక ప్రతినిధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—వచ్చే బుధవారం నాడు చాగ్లా కమిషన్ నివేదికకు సంబంధించి ప్రధాని పండిట్ నెహ్రూ ప్రతిపాదించనున్న తీర్మానంపై చర్చ జరగగలదని తెలుస్తున్నది. కమిషన్ నివేదికను చర్చించాలని సూచించే ఈ తీర్మానానికి కాంగ్రెస్‌పార్టీ సభ్యులు ఎట్టి సవరణలను ప్రతిపాదించవలదనే సూచన జరగగలదని అనుకొంటున్నారు. ఇతర పార్టీలు ఏవైనా సవరణలను ప్రతిపాదించ బూనితే ప్రభుత్వం తప్పక వ్యతిరేకించగలదని, ఒకవేళ వోటుకు పెట్టవలసిందని పట్టుపట్టితే అవి ఓడించబడగలవనీ తెలియవస్తున్నది.

చాగ్లా కమిషన్ నివేదికపై రాజ్యసభ ఫిబ్రవరి 21వ తేదీని చర్చ జరపగల దనుకొంటున్నారు. నివేదికను పరిశీలించే నిమిత్తం పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ సోమవారంనాడు సమావేశమౌతూవుంది. అయితే కాంగ్రెసుపార్టీ సభ్యులు ఏ సవరణను ప్రతిపాదించడానికి అనుమతించబడదనే ప్రస్తుతాభిప్రాయమైనట్లు విదితమౌతున్నది.

కాంగ్రెస్‌పార్టీ సభ్యుడు శ్రీ ఫిరోజ్ గాంధి వద్ద, మరికొందరు సభ్యులవద్ద కమిషన్‌కు తెలియజేయబడని అంశాలు కలవనీ, యీ వివరాలు వెల్లడించబడినప్పుడు ముంద్రా కంపెనీలలో జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడులను గురించి కొత్త దర్యాప్తుకు ప్రతిపాదన జరగగలదనీ లాబీ వార్తలు సూచిస్తున్నవి. వచ్చేవారంలో ఆరు గంటలపాటు జరుగగలగు చర్చ సందర్భంగానే ఈ సూచన జరగవచ్చుననీ, అయితే అధికార రీత్యా ఎట్టి ప్రతిపాదనలు చెయ్యబడవనీ విదితమౌతున్నది.

### "ఇది దేశానికే నష్టం:"

శ్రీ సి. సుబ్రహ్మణ్య వ్యాఖ్య

మద్రాసు, ఫిబ్రవరి 14—

మద్రాసు ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామాను గురించి నిన్న యిక్కడ వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు :

"ముఖ్యమైన వాణిజ్యం, పరిశ్రమలు, ఆ తర్వాత ఆర్థిక శాఖలు జయప్రదంగా నిర్వహించిన మంత్రులలో ఆయన ఒకరు. ముఖ్యంగా ద్వితీయ ప్రణాళికకు సంబంధించి, విదేశ మారక ద్రవ్యానికి సంబంధించినంతవరకు ఆయన చేసిన కృషి అగణ్యమైనది. ఆయన రాజీనామా యివ్వడం దేశానికే నష్టమని నా అభిప్రాయం."

దక్షిణభారత వాణిజ్య సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. జి. హాజీషరీఫ్ ఇలా అన్నారు :

"దేశానికి అవసరమైన విదేశ మారక ద్రవ్యాన్ని వేర్వేరు దేశాల నుంచి సమకూర్చిన శ్రీ టి. టి. కృష్ణమాచారి ముఖ్యంగా గడ్డు పరిస్థితిని దాటుతున్న ప్రస్తుత సమయంలో తన పదవి నుంచి విరమించుకొనడం దేశానికి తగని నష్టం."

### శ్రీ కామత్ వ్యాఖ్య

ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ కటక్‌లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, చాగ్లా కమిషన్ దర్యాప్తు వంటివి ప్రజాహిత జీవనానికి ముఖ్యమని, ప్రభుత్వం కనుగొలిగి మెలగడానికి, మంత్రులు, ఉద్యోగులు, బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి యివి తోడ్పడగలదని, ప్రభుత్వం విశిష్టంగా చిత్తశుద్ధితో వ్యవహరించడం ప్రజాస్వామికానికి అవసరమని అన్నారు.

---

యుఎస్. యస్. "రాజులా" నౌక ఫిబ్రవరి 18 వ తేదీన మద్రాసు నుంచి సింగపూర్ వెడుతుంది.

ఎల్లప్పుడు చాంపియన్ ఈజిప్షన్ అండ్ ఇంటర్‌లాక్ బనియన్లనే వాడండి.

* అవి నాజూకైనవి * హాయిగా వుండును * మన్నికగలవి.

చాంపియన్ నిట్టింగ్ కంపెనీ తిరుపూర్.

స్టాకిస్టులు : మోహన్‌లాల్ గోకుల్‌దాస్ అండ్ కో., సికింద్రాబాద్. పటకల కృష్ణయ్య చెట్టి అండ్ సన్స్, చిత్తూరు. తమ్మిన గురుమూర్తి అండ్ సన్స్, విజయవాడ.

మద్రాసు సిటీ ఏజంట్లు : జోతి బనియన్ స్టోర్స్, 94, గొడౌన్ స్ట్రీట్ - మద్రాసు.



రస్టన్ ఆయిల్ ఇంజన్లు పనిచేయుటలో మిక్కిలి శ్రేష్ఠమైనవి

అవి చాలకాలము తృప్తికరముగ పనిచేయుటచేత వాడుకదార్ల నమ్మకమును బడసినవి.

తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు గ్రీవ్స్ కాటన్ అండ్ కో, లిమిటెడ్ వారి అప్రూవ్డ్ డీలర్లు :

ది అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కో

ఫోన్: 176. మిల్లు స్టోర్సు, మెయిన్ రోడ్, కాకినాడ. గ్రాం: మిల్లుస్టోర్సు

ప్రత్యేక డిస్కౌంట్లు కొలదికాలం వరకు మాత్రమే.

కలకత్తా ముఖ్యభాగంలో ఉన్నది

ఇందిరా మహల్

మద్రాస్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్

మీకు మంచి సౌకర్యములు కలవు. ఆదరణ జరుగును

35, తారాచంద్ దత్ స్ట్రీట్, కలకత్తా-1.

6000 మైళ్లు (కాశ్మీర్-బదరీలతో సహా) 67 రోజులు




విజయ ట్రావెల్ సర్వీసు, గాంధీనగరం ::: విజయవాడ-2.

కాశీ 9 రోజులు బదరి 12 రోజులు కాశ్మీర్ 7 రోజులు

ప్రత్యేక సౌకర్యములతో — ప్రత్యేక ఏర్పాట్లు.

పూర్తి స్పెషలు రైలుబండి (11 పెట్టెలు) 9—5—58 శుక్రవారం సాయంత్రం 4—30 గంటలకు తెనాలి నుండి బయలుదేరి విజయవాడ చేరి, విజయవాడ నుండి 10—5—58 శనివారం రాత్రి 9—30 గంటలకు బయలుదేరును.

మున్నెప్పుడూ లేని, మరెన్నటికో గాని లభించని ఈ మహదవకాశాన్ని వినియోగించుకొండి.

1. పగలు విశ్రమించి రాత్రులందు హాయిగా నిద్రించి ఏమాత్రం బడలికలేకుండా యాత్రా స్థలాలను సేవించుటకు ప్రతియాత్రికునకు ప్రత్యేకంగా ఒక 'బెర్తు' (పడక సౌకర్యం).
2. ఒకే కుటుంబం 8 టిక్కెట్లు లేదా 2 కుటుంబాలు 14 టిక్కెట్లు ఉన్న వారికి పూర్తి కంపార్టుమెంటు కేటాయింపు.
3. బొంబాయి, ఢిల్లీ, కలకత్తా పట్టణములలో ఒక్కొక్క రోజు వింతలు విశేషాలు చూడ్డానికిన్నీ, భద్రాచలం, హైదరాబాద్, సికింద్రాబాద్, నాసిక్, పకోరి, షిర్డీ, ఆగ్రా, మధుర, అలహాబాద్, గయ మొదలగు నగరములలోని పుణ్య స్థలాలను, విశేషాలను చూడ్డానికి మా స్వంత ఖర్చులతో ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు.
   కాశ్మీర్ పటాన్‌కోట నుండి శ్రీనగర్‌కు బదరి (హృషికేష్ నుండి పిప్పల్ కోట వరకు) రాను పోను కూడ మా స్వంత ఖర్చులతో బస్సు ఏర్పాట్లు.
4. పోస్టు, బ్యాంకు, వైద్య సౌకర్యములు ఏర్పాటు.
5. స్త్రీలు బుతు దినాలు గడపడానికి ప్రత్యేక వసతులు.
6. రెండు పూటలా కాఫీ, భోజనం రుచిగాను, శుచిగాను తయారు చేయటానికి ఆంధ్ర బ్రాహ్మణులను ఏర్పాటు చేశాం.
7. నాంగల్ డామ్ నుండి భాక్రా డామ్‌వరకు హోం రా... ఏర్పాటు.

ఇన్ని సౌకర్యములతో, ఇన్ని సదుపాయములతో, ఇన్ని ఏర్పాట్లతో 'సంపూర్ణ ఉత్తర దేశ యాత్ర' ను మీరు అతి స్వల్ప వ్యయముతో చూడగలుగుతారు.

టిక్కెట్టు (పై అన్ని సౌకర్యములతో సహా) రు. 475/-లు

అడ్వాన్సు రు. 75/—లు 25—4—58 తేదీ లోగానూ, మిగతా సొమ్ము 1—5—58 తేదీ లోగా ఆర్గనైజరు గారికి స్వయంగా గాని, బ్యాంకి (డ్రాఫ్టు) ద్వారాగాని, ఎం.ఓ. ద్వారాగాని పంపి రశీదు పొందవలెను.

పూర్తి వివరములకు నేడే వ్రాయండి.

పి. రాజగోపాల్, ఆర్గనైజర్, విజయ ట్రావెల్ సర్వీస్ గాంధీనగరం, విజయవాడ-2.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 21 — సంచిక : 39
8 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
17-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

80146

### వాయుమండలపు టంచులకు వెళ్ళిరాగల విమానం

న్యూయార్క్, ఫిబ్రవరి 15—మనుష్యులను వాయుమండలపు టంచుల వరకు గొనిపోయి తిరిగి భూమికి తీసుకొని రాగల క్రొత్త అమెరికన్ విమానం వచ్చే సంవత్సరంలో రోదసిలోనికి పంపబడగలదని అమెరికన్ విమాన నిర్మాణ ప్రవీణుడు జనరల్ కుక్ నేడిక్కడ జోస్యంగా ప్రకటించాడు. ఇది గంటకు 4,000 మైళ్ళవరకు వేగంతో నూరుమైళ్ళ ఎత్తువరకు వెళ్లగలదన్నాడు.

# ఇండొనేసియాలో తిరుగుబాటుదార్లచే నూతన ప్రభుత్వస్థాపన

## పూర్తి అధికారాన్ని స్వీకరించవలసిందిగా మాజీ వైస్-ప్రెసిడెంట్ హట్టాకు ఆహ్వానం

### హుటాహుటిని జకార్తాకు సుకర్నో ఆగమనం

సింగపూర్, ఫిబ్రవరి 16—మధ్యసుమత్రాలోని తిరుగుబాటుదార్లు ఇండొనేసియాకు "విప్లవ ప్రభుత్వాన్ని," స్థాపించినట్లుగా నిన్న రాత్రి జరిగిన ప్రకటన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రెసిడెంట్ సుకర్నో జపాన్‌లో తన పర్యటనను ఆపివేసుకొని నేడు హుటాహుటిని విమానంలో జకార్తాకు తిరిగి వచ్చాడు.

ప్రెసిడెంట్ సుకర్నో పశ్చిమ, తూర్పు ఆసియాలలో పర్యటించి తిరిగి వచ్చాడు.

నేడు జకార్తా చేరగానే రేడియోద్వారా చేసిన ప్రసంగంలో, మధ్య సుమత్రాలో నూతన ప్రభుత్వ స్థాపన జరిగినట్టు నిన్న రాత్రి పడాంగ్ నుంచి చేయబడిన ప్రకటనను గురించి డాక్టర్ సుకర్నో ఏమీ ప్రస్తావించలేదు.

నలభై రోజులపాటు వివిధ దేశాల్లో పర్యటించి వచ్చిన డాక్టర్ సుకర్నో నేడు జకార్తాలో తన ప్రాసాదం ముందు చేరిన వేలాది ప్రజలను ఉద్దేశించి ఏ విధంగా ఉపన్యసించినదీ జకార్తా రేడియో వర్ణించింది.

ప్రజల హర్షధ్వానాలమధ్య ఆయన ఇలా అన్నాడు:

"నేను మళ్లీ పరిపూర్ణ ఆరోగ్యం పొందాను. ఇప్పుడు మీతో కలిసి పనిచేయడానికి స్వదేశానికి తిరిగి వచ్చినందుకు నా కెంతో సంతోషంగా వున్నది.

"నే నిప్పుడు వెళ్లి వచ్చిన దేశాలన్నీ కూడా ఇండొనేసియా, అపూర్వంగా సమైక్యమై పటిష్టతను సమకూర్చుకోవాలని కోరుతున్నాయి.

"ఇదివరలోవలెనే ఇప్పుడు మనం అన్యోన్యంగా కలిసి మెలిసి కృషిచేయాలి."

ప్రెసిడెంట్ సుకర్నో టోకియోనుంచి ప్రయాణం చేసివచ్చిన ప్రత్యేకవిమానాన్ని నాలుగు జెట్ ఫైటర్ విమానాలు తోడుగావుండి జకార్తా విమానాశ్రయానికి సగౌరవంగా తోడ్కొని వచ్చినవనీ, విమానాశ్రయంలో ఆయనకు ఇండొనేసియన్ సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు, లెఫ్టినెంట్ జనరల్ హారిస్ నసూతియన్, ప్రధాని జువాండా, తక్కిన మంత్రులు, విదేశాల రాయబారులు స్వాగత మిచ్చారనీ, నాలుగు ఇండొనేసియన్ విమానదళాలు ఆయనకు సైనిక వందనం సమర్పించాయనీ జకార్తా రేడియో వివరించింది.

ప్రెసిడెంట్ సుకర్నో కారు ఆయన ప్యాలెస్‌ను సమీపించినప్పుడు ఇండొనేసియన్ యువజన సంఘ సభ్యులు దానిముందు దారిలో పువ్వులను వెదజల్లారట. అక్కడ గుమిగూడిన ప్రజలు మిన్నుముట్టేలాగ "మెర్డెకా" అంటూ నినాదాలు చేశారట.

## దీనిని ప్రజలు బలపరచడంలేదని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి విమర్శ

### పర్యటనను ఆపివేసుకొని టోకియోనుంచి జకార్తాకు హుటాహుటిని సుకర్నో ఆగమనం

జకార్తా, ఫిబ్రవరి 15—

మధ్య సుమత్రాలోని తిరుగుబాటు ఉద్యమం నాయకుడు లెఫ్టినెంట్-కర్నల్ అహమ్మద్ హుస్సేన్ ఇండొనేసియన్ రిపబ్లిక్‌కు ఒక కొత్త "విప్లవ ప్రభుత్వం" స్థాపించబడినట్టు నేటి రాత్రి ప్రకటించాడు. ఈ ప్రకటనను రేడియో పడాంగ్ (సుమత్రా) బ్రాడ్‌కాస్ట్ చేసింది.

సుమత్రాలో నూతన ప్రభుత్వం స్థాపించబడినట్టు పడాంగ్ నుంచి చేయబడిన ఈ ప్రకటన "రాజకీయపు ఎత్తు" తప్ప వేరేమీ కాదనీ, దానిని తక్కిన ఇండొనేసియా అణుమాత్రం బలపరచడం లేదనీ, ఈ బెదిరింపులకు హడలిపోయి ప్రధాని జువాండా మాత్రం రాజీనామా చేయబోడనీ ఇక్కడ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి పడాంగ్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ స్పష్టం చేశాడు.

ఇండొనేసియన్ రిపబ్లిక్‌లోని ద్వీపాలన్నింటిలోనికి సుమత్రా మిక్కిలి పెద్దది; భాగ్యవంతమైనది కూడా.

ప్రెసిడెంట్ సుకర్నో జపాన్ నుంచి స్వదేశానికి రేపు తిరిగి రావడానికి ముందుగానే తన మంత్రివర్గంతో సహా రాజీనామా నివ్వవలసిందిగా ప్రధాని జువాండాకు సుమత్రాలోని తిరుగుబాటు ఉద్యమం అల్టిమేటం నిచ్చింది. ఆ అల్టిమేటంలో పేర్కొనబడిన గడువు అయిదు రోజులు పూర్తి అయిపోయిన కొద్ది గంటలకు నేటి రాత్రి సుమత్రాలో ఈ నూతన ప్రభుత్వం స్థాపించబడినట్టు ప్రకటించబడింది.

మధ్య సుమత్రాలో స్థాపించబడిన ఈ నూతన సర్వసత్తాక ప్రభుత్వానికి బ్యాంక్ ఆఫ్ ఇండొనేసియా మాజీ గవర్నర్ డాక్టర్ షఫ్రుద్దీన్ ప్రధానిగా వుండగలడని రేడియో పడాంగ్ ప్రకటనలో తెల్పబడింది.

కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ హట్టాకు, జోగ్జకార్తా సుల్తాన్‌కు వెంటనే అప్పగించి పెట్టవలసిందిగా అల్టిమేటంలో ప్రధాని జువాండా, ప్రెసిడెంట్ సుకర్నో కోరబడ్డారు.

ఇండొనేసియాలోని ఆరు ప్రధాన రాజకీయపక్షాలు కలిసి తుది క్షణాలలో చేసిన విజ్ఞప్తి పడాంగ్ ప్రకటనలో తృణీకరించబడింది.

జువాండా ప్రభుత్వపు ఆర్థిక విధానాన్ని, ఇండొనేసియాలోని డచ్‌వారి ప్రయోజనాలకు వ్యతిరేకంగా అది తీసుకుంటున్న చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చిన డాక్టర్ షఫ్రుద్దీన్ (నూతన ప్రధానమంత్రి) రేడియో ద్వారా ఒక ప్రకటన చేస్తూ, సుమత్రాలోని విదేశీయ సంస్థల ఉనికికి ఏవిధంగాను భంగం కలుగనివ్వబోమని హామీ నిచ్చాడు. అయితే, ఇండొనేసియా వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకొన వలదని ప్రపంచానికి విజ్ఞప్తి చేశాడు.

డచ్ పశ్చిమ న్యూగినీని తిరిగి ఇండొనేసియాలో విలీనం గావించుకోడానికి సాగుతున్న ఉద్యమాన్ని తాను కొనసాగించగలనని కూడా ఆయన ప్రకటించాడు.

న్యూగినీపై ఇండొనేసియాకు గల హక్కును గురించి చర్చించడానికి మిత్రరాజ్యసమితి నిరాకరించి నప్పటినుంచి జువాండా ప్రభుత్వం హాలెండ్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడం ప్రారంభించింది.

### జకార్తా ప్రభుత్వ వైఖరి

పడాంగు ప్రకటన జకార్తాలో ఎవరికీ ఆశ్చర్యం కలిగించక పోయినప్పటికీ, దాని ఫలితంగా ఇక్కడ ఉన్నత స్థాయిని ప్రభుత్వ నాయకులు మధ్య అత్యవసర సంభాషణలు ప్రారంభమైనాయి.

ఇట్టి పరిస్థితి ఏర్పడవచ్చునని ప్రభుత్వం ఇదివరకే ఊహించిందనీ, దానిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను అప్పుడే సిద్ధపరచుకొని వున్నదని అభిజ్ఞ వర్గాలవారు వివరం చేస్తున్నారు.

ప్రభుత్వ వర్గాలలో విపరీతమైన సంచలనమేమీ కానరావడం లేదు. ఇక్కడ పరిస్థితి ప్రశాంతంగా వున్నది. మంత్రివర్గ సమావేశ మేమీ జరగలేదని ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశాడు.

సుమత్రాలో నూతన ప్రభుత్వం స్థాపించబడినట్టు జరిగిన ప్రకటన ఒక 'రాజకీయపు ఎత్తు' తప్ప వేరేమీ కాదనీ, తిరుగుబాటుదారులు ప్రకటన అయితే చేశారేగాని తరవాత ఏమి చేయ్యాలనేది వారికి పెద్ద సమస్యగా పరిణమించగలదనీ, ప్రస్తుత పరిస్థితిపై ప్రధాని జువాండా బహుశా రేపటి వరకు అధికారరీత్యా ఎట్టి ప్రకటన చేయకపోవచ్చుననీ ఇతడు తెలియజేశాడు. జువాండా మంత్రివర్గం రాజీనామా చేయడం మాత్రం కల్ల అని ఇతడు ఉద్ఘాటించాడు.

తిరుగుబాటుదారులకు వ్యతిరేకంగా బలప్రయోగం చేయబడు తుందా? అని ప్రశ్నించగా, తా నేమీ చెప్పజాలనని పేర్కొన్నాడు.

కొన్ని రాజకీయ వర్గాలవారు, పెట్రోల్ విస్తారంగా ఉత్పత్తి జరిగే దక్షిణ సుమత్రా నాయకులు బలప్రయోగానికి పూనుకొనవలదని ప్రభుత్వాన్ని గట్టిగా ఒత్తిడి చేస్తున్నట్టు పరిశీలకులు సూచిస్తున్నారు.

ఉత్తర సెలిబీస్‌లో, పదవిచ్యుతుడుగా చేయబడిన తూర్పు ఇండొనేసియా సేనాని కర్నల్ సమువాల్ నాయకత్వం క్రింద స్థాపించబడిన ద్వంద్వ ప్రభుత్వం ఇప్పుడు సుమత్రాలో స్థాపించబడిన నూతన ప్రభుత్వం పట్ల సానుభూతిని ప్రదర్శించవచ్చునని కూడా వీరు అంటున్నారు.

అయితే, ఉత్తర సెలిబీస్, ఉత్తర, దక్షిణ సుమత్రాలు మున్నగునవన్నీ కూడా జావాలోని కేంద్ర ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరుస్తున్నవని ఇండొనేసియన్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ప్రతినిధి ప్రకటించాడు.

పడాంగ్ ప్రకటనను బట్టి నిజంగా నూతన ప్రభుత్వ స్థాపన జరిగినట్టు భావించరాదనీ, జువాండా ప్రభుత్వంచే రాజీనామా చేయించే నిమిత్తం ఒత్తిడిపెట్టడానికి అది ఉద్దేశించబడిందనీ, పడాంగ్‌లో సయితం ఈ ప్రకటనను అందరు బలపరుస్తున్నట్టు లేదనీ ఇతడు వివరించాడు.

ఇండొనేసియన్ కేంద్ర ప్రభుత్వానికి, సుమత్రాలోని తిరుగుబాటుదార్లకు మధ్య ఇండొనేసియన్ పార్లమెంటు మధ్యవర్తిత్వం జరిపడానికి అనుమతించవలసిందనిగా మధ్య సుమత్రాను కోరడానికి ప్రధాన రాజకీయ పక్షాలు

(మిగతా 2 వ పేజీలో)

## ఇరాక్, జోర్డాన్‌ల విలీనంతో బాగ్దాద్ ఒడంబడికకు స్వస్తి

### కయిరో, వాషింగ్టన్ వర్గాల అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 15—

ఇరాక్, జోర్డాన్‌లు విలీనం కావడం బాగ్దాద్ రక్షణ వ్యవస్థకు స్వస్తి చెప్పడమే కాగలదని వాషింగ్టన్, కయిరో, తదితర పశ్చిమ ఆసియా రాజ్యాల రాజధానులనుంచి చేరిన వార్తలబట్టి తెలుస్తున్నది.

ఇరాక్, జోర్డాన్ యువరాజులు ఎవరికి వారు ఉరి తీసుకునే బదులు ఇప్పుడు కలిసి ఉరితీసుకొనడానికి ఒడంబడికలు చేసుకున్నారని రాజకీయ వర్గాలు ఒక చెంప వ్యాఖ్యానిస్తుండగా వేరొక చెంప ఈ ఒడంబడికల వల్ల సత్ఫలితం కలదా అన్న సందేహం బ్రిటన్‌కు కలిగినట్లు తోస్తున్నది.

శ్రీ రిఛర్డ్ బోస్టన్ "న్యూస్ క్రానికల్"కు యిలా వ్రాశాడు:

ఇరాక్—జోర్డాన్ ఒడంబడిక వల్ల క్రింది ఫలితాలు కలుగ గలవు:

(1) బాగ్దాద్ ఒడంబడికనుంచి ఇరాక్ వైదొలగడం వల్ల, పాకిస్తాన్‌లనుంచి టర్కీని వేరుచేయడమే కాగలదు.

(2) అరబ్ ఇజ్రాయిల్‌కు తిరిగి యుద్ధం ప్రారంభం కాగలదు. ఇజ్రాయల్ తో కలిసిన సరిహద్దుల ఇరాక్ దళాలను ఎదుర్కొంటుంది.

(3) పదేళ్లుగా వున్న పాలస్తీనా శరణార్థుల సమస్య పరిష్కారమై పోతుంది. సిరియా—ఈజిప్టు రిపబ్లిక్ నుంచి ప్రమాదాన్ని ప్రతిఘటించగల పాశ్చాత్య రాజ్యాల ... అరబ్ రాజ్యకూటమి ఏర్పడింది.

### ఫైజల్‌కు నాజర్ అభినందనలు

కయిరో, ఫిబ్రవరి 14—నాజర్ ఇరాక్ విలీనమైనందుకు ఇరాక్ రాజు ఫైజల్‌కు ప్రెసిడెంట్ నాజర్ అభినందన సందేశం పంపినట్లు నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

అందులో ప్రెసిడెంట్ నాజర్ యిలా పేర్కొన్నాడు.

"ఇరాక్, జోర్డాన్‌లను నేడు కలిపిన అరబ్ ఫెడరేషన్ ఉత్తమమైనది. మొత్తం అరబ్‌జాతి దీనికోసం ఎదురుచూస్తూ వున్నది. ఈ యూనియన్ అందరి అరబ్బులకు శత్రు విధ్వంసక ఆయుధం కాగలదని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము. ఇంకా విస్తృతమైన ఐక్యతకు యిది దారితీయగలదని కూడా మా నమ్మిక."

### అమెరికా హర్షం

వాషింగ్టన్, ఫిబ్రవరి 14—అరబ్ ప్రజల ఆశయాలకు, అనుగుణంగా, మొత్తం అరబ్ ప్రాంతం సుస్థిరతకు దోహద మిచ్చేవిధంగా ఏకం కానడానికి జరిగే ఏ ప్రయత్నాన్నయినా అమెరికా హర్షిస్తుందని విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది.

విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకడు, పై విషయాన్ని విలేకరులకు తెలియజేశాడు. అరబ్ ఫెడరేషన్‌కాని, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ కాని ఈ ఆశయాన్ని నెరవేర్చిందా? అని ప్రశ్నించగా ఆయన ఏమీ జవాబు చెప్పలేదు.

అసెంబ్లీలో స్పీకర్ ప్రవర్తన గురించి బహిరంగ సభలలో ప్రస్తావించరాదని మద్రాసు అసెంబ్లీ సభ్యులకు స్పీకర్ శ్రీ కృష్ణారావుగారు విజ్ఞప్తి చేశారు.

## సెలవుపై వెళ్లవలసిందిగా శ్రీ హెచ్. యం. పటేల్‌కు ప్రధాని శ్రీ నెహ్రూ సలహా

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—

ప్రధాని శ్రీ నెహ్రూ తనతో ఇంటర్వ్యూకు వచ్చిన ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్‌కు దీర్ఘ కాలపు సెలవు తీసుకోవలసిందిగా సూచించినట్టు తెలుస్తున్నది.

భీమా కార్పొరేషన్‌వారు కొన్ని కంపెనీల షేర్లు కొనడానికి సంబంధించిన నిజా నిజాలు పూర్తిగా తెలుసుకొనడానికిగాను కార్పొరేషన్ వ్యవహారాలను ఇంకా దర్యాప్తు చేయించాలని శ్రీ పటేల్ ప్రధాని నెహ్రూకు చెప్పివున్నట్టు తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ, ఆర్థికశాఖ బాధ్యతలను స్వీకరించడానికి ఒకరోజు ముందుగా, అంటే గురువారంనాడు ఆయనను శ్రీ పటేల్ కలుసుకున్నట్టు చెప్పబడుతున్నది.

భీమా కార్పొరేషన్‌వారు ముంద్రా కంపెనీలలో షేర్లు కొనడాన్ని గురించి దర్యాప్తు చేసిన చాగ్లా కమిషన్ నివేదికపై మరికొంత చర్చకుగాను కేంద్ర మంత్రివర్గం తిరిగి రేపు సమావేశ మౌతున్నది కూడా.

ఏకపక్షపు విషయాలమీద ఆధారపడి, అటార్నీ-జనరల్ ముందు ఈ ప్రధాన సమస్యపై ఇలాంటి నిర్ణయానికి వచ్చారని దీని భావమా? దేశానికి గర్వకారణంగా వున్న ఒక న్యాయశాస్త్రజ్ఞుని మీద ఇలాంటి వ్యాఖ్యానాలు జరిగినందుకు న్యాయశాస్త్రంతో సంబంధం కలవా రందరూ విచారపడవలసి వుంటుంది.

"కమిషన్ నిర్ణయాలతో ప్రధాని ఏకీభవించకుండా వుండడాన్ని ఎవ్వరూ కాదనరు. వానిని ఆమోదించకుండా వుండడానికి ఆయనకు హక్కు కలదు కూడా. అయితే ఆ కమిషన్ నిర్ణయాలను ప్రధాని ఆమోదిస్తున్నారు. ఆర్థిక మంత్రిని బాధ్యతల నుంచి తప్పిస్తున్నారు. ఇలా ఒకవైపున చేస్తూనే, మరొక వైపున కమిషన్‌నిర్ణయాలకు వచ్చిన తీరుపై గట్టిగా వ్యాఖ్యానాలు చేయడమే విచిత్రంగా వుంది. ఈ దేశంలో అనుభవజ్ఞుడైన న్యాయమూర్తిని ఈ కమిషన్‌గా నియమించడానికి ప్రభుత్వంలోని తాను, తన సోదర సభ్యులు ఆయత్తపడి వుండి కూడా ప్రధాని ఇలాంటి వ్యాఖ్యానాలు చేయడం నిజంగా విచారకరం. ఈ ధోరణిని సరిదిద్దనిదే ఆశిస్తున్నాను. అలా జరగకపోతే, భవిష్యత్తులో ఇలాంటి దర్యాప్తుకు సంబంధించిన బాధ్యతలను స్వీకరించడం అసంభవం కాగలదు. దాని పరిణామాలు ఉన్నత పదవులను ఆక్రమించి వున్నవారి మీద హెచ్చుగా వుండగలవు కూడా.

### ముంద్రా ఇల్లు సోదా

#### భీమా కార్పొరేషన్ చేసిన ఫిర్యాదు ఫలితంగా

కలకత్తా, ఫిబ్రవరి 15—కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పోలీసు శాఖవారు, ఈ వారంలో ఇక్కడ శ్రీ హరిదాస్ ముంద్రా ఇల్లును, ఆయనకు చెందిన అస్లర్ ఎలెక్ట్రిక్ లాంప్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ఆఫీసును సోదాచేసి, కొన్ని రికార్డులను పట్టుకున్నారు.

జీవిత భీమా కార్పొరేషన్‌వారు గత ఏడాది ఈ కంపెనీకి చెందిన కొన్ని షేర్లను కొన్న సందర్భంతో చేసిన ఫిర్యాదును పురస్కరించుకొని పోలీసులు ఈ సోదాలు చేసినట్టు కనిపిస్తున్నది.

జాయింట్ స్టాక్ కంపెనీల రిజిస్ట్రారు చేసిన ఫిర్యాదుపై శ్రీ ముంద్రాకు చెందిన మెస్సర్స్ ఎస్. సి. అస్లర్ కంపెనీలో కూడా పోలీసులు ఈ వారంలో సోదాలు చేశారు.

### ఇంకా పూర్తి దర్యాప్తు జరగాలని డాక్టర్ లోహియా ప్రకటన

డాల్టన్‌గంజ్, ఫిబ్రవరి 15—డాక్టర్ రామమనోహర లోహియా, సోషలిస్టు నాయకుడు నిన్నను యిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, ముంద్రా వ్యవహారంపై చాగ్లా నివేదిక అసలు సమస్యను పైపైగా మాత్రమే చర్చించిందన్నారు. ఈ వ్యవహారాన్ని ఇంకా లోతుగా దర్యాప్తు జరిపించాలని అన్నారు.

### చాగ్లా దర్యాప్తుపై ప్రధాని రిమార్కులు

#### శ్రీ ఎన్. సి. ఛటర్జీ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వైస్-ప్రెసిడెంట్ శ్రీ ఎన్. సి. ఛటర్జీ నేడొక ప్రకటన చేస్తూ, చాగ్లా కమిషన్ దర్యాప్తు జరిగిన తీరును గురించి ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ కృష్ణమాచారిగారికి వ్రాసిన లేఖలో చేసిన వ్యాఖ్యానాలకు, విమర్శలకు దేశంలోని న్యాయవాదు లందరూ తమ నిరసన తెలియజేయవలసి వుంటుందన్నారు.

ప్రధాని నెహ్రూ శ్రీ కృష్ణమాచారిగారికి వ్రాసిన లేఖలో "దర్యాప్తు జరుగుతున్న కొలదీ, అనేక మంది వలెనే నాకు కూడా క్లిష్టమైన ఈ సమస్యపట్ల ఇలాంటి దృక్పథం వుండడం సంతృప్తికరంగా లేదన్న భావం నాకు కలిగింది ఇందుకు లోపం ఏ ఒక్క వ్యక్తిదీ కాదు. కాగా ఇలాంటి దర్యాప్తు స్వభావంలోను—పద్ధతిలోను లోపం వుంది" అని అన్నారు.

ఇలాంటి వ్యాఖ్యానం శ్రీ నెహ్రూ నుంచి, అందులోను లోక సభ్యుడుగా అనుభవం వున్నవారి నుంచి, న్యాయస్థానాలు, న్యాయవాదులు కూడా ఉత్తమ సాంప్రదాయాలు కాపాడడానికి చేస్తున్న కృషిని గురించి తెలిసివున్నవారి నుంచి రావడం విచారకరమని శ్రీ ఛటర్జీ తన ప్రకటనలో అన్నారు. ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు :—

"ఇది న్యాయ విచారణ కాదని ప్రధాని చెబుతున్నారు. అంటే ఈ కమిషన్‌గా నియమించబడిన బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తిగా వ్యవహరించేదని దీని అర్థం కాగలదా? కమిషన్‌ముందుకు వచ్చిన విషయాలు ఏకపక్షంగా వున్నాయని కూడా ప్రధాని చెబుతున్నారు. అంటే ప్రధాన న్యాయమూర్తి

### కేంద్ర మంత్రివర్గం రాజీనామా

#### అవసరమని సోషలిస్టు పార్టీ సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 14—ముంద్రా వ్యవహారంలో నిజంగా ఏమి జరిగినదీ తెలుసుకునే నిమిత్తం విస్తృతమైన దర్యాప్తుకు, పోలీసు పరిశోధనకు అనువుగా కేంద్ర మంత్రివర్గం రాజీనామా యివ్వాలని ఇండియా సోషలిస్టు పార్టీ కోరింది.

మంత్రివర్గం తనకు తానై రాజీనామా యివ్వకపోతే దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ అభివృద్ధి దృష్ట్యా పార్లమెంటు మంత్రివర్గాన్ని రద్దుచేయాలని సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం నేటి సాయంకాలం వెలువరించిన ప్రకటనలో పేర్కొన్నది.

ఈ ప్రకటన యింకా ఈ విధంగా తెలుపుతూ వుంది:—

"శ్రీ కృష్ణమాచారి రాజీనామాకు సంబంధించి ప్రధాని పండిట్ నెహ్రూ ప్రకటించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆశ్చర్యం కలిగిస్తున్నవి. తాను ముందు చెప్పిన మాటకే కనక ప్రధాని నిలబడి వుండేవారైతే ఈ రాజీనామాను ఆమోదించడానికి ఆయన నిరాకరించి వుండాలి. జరిగిన బాధ్యత ఆరోపించిన సమయంలోనే, ప్రధాని ఆర్థిక మంత్రిని పదవినుంచి విముక్తుని చెయ్యడానికి యత్నించారు.

"పైగా చాగ్లా కమిషన్ విషయంలోను, అటార్నీ-జనరల్ విషయంలోను, వారి కృషిని ప్రశంసించడానికి బదులు విమర్శించారు. కమిషన్ నివేదిక వెలువరించబడడానికి ముందు బొంబాయిలో ప్రసంగిస్తూ ప్రజలు ఈ సందర్భంలో చూపిన శ్రద్ధాసక్తులను కూడా ఆయన విమర్శించారు. ప్రజాస్వామికం పట్ల ప్రభుత్వం అనుసరించదగ్గ వైఖరి యిది కాదు.

"ఆర్థిక మంత్రితో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలనుబట్టి తన కళ్ళెదుటనే జరిగిన బ్రహ్మాండమైన మోసాన్ని బయటపెట్టడంలో తోడ్పడడానికి బదులు ప్రభుత్వం ప్రతిష్ఠను కాపాడుకొనడానికే ఆయన ఎక్కువ తాపత్రయ పడినట్లు కనిపిస్తుంది.

"చాగ్లా కమిషన్ నివేదిక పట్ల ప్రభుత్వం వైఖరిని నిరసించడమే గాక జరిగిన యథార్థాన్ని తెలుసుకొనడానికి పోలీసు దర్యాప్తు జరిపించడం కూడా అవసరం. ఇటువంటి దర్యాప్తు సక్రమంగా జరగడానికి వీలుగా పండిట్ నెహ్రూ ప్రభుత్వం వెన్వెంటనే రాజీనామా యివ్వాలని మేము కోరుతున్నాము. ఈ బాధ్యతను నిర్వహించడానికి ప్రధాని సిద్ధపడని పక్షాన పార్లమెంటు ప్రజాస్వామిక వ్యవస్థ (శీఘ్రాభివృద్ధుల దృష్ట్యా) ప్రభుత్వాన్ని వెంటనే తప్పించాలి."

## కరాచీలో గ్రాహం చర్చల సమాప్తి

### జెనీవాలో నివేదిక సిద్ధపరుస్తాడట

కరాచీ, ఫిబ్రవరి 15—మిత్రరాజ్యసమితి కాశ్మీర్ ప్రతినిధి డాక్టర్ గ్రాహం నిన్న పాక్ ప్రధాని మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్‌తో 50 నిమిషాలపాటు చర్చలు జరపడంతో తన కరాచీ చర్చలు ముగించాడు.

డాక్టర్ గ్రాహం నేడు రాత్రి జెనీవాకు బయలుదేరుతున్నాడని, అక్కడ తాను ఇండియా, పాకిస్తాన్‌లతో జరిపిన చర్చలపై నివేదిక సిద్ధపరుస్తాడని అధికార వర్గాలవారు తెలుపుతున్నారు.

డాక్టర్ గ్రాహం మూడుసార్లు కరాచీలోను, రెండుసార్లు ఢిల్లీలోనుచర్చలు జరిపాడు. ఆయన జనవరి రెండవ వారంలో మొదట ఇక్కడికి వచ్చాడు. ఆయన చర్చల సరళిని తెలుపడానికి అధికార వర్గాలవారు నిరాకరించారు.

డాక్టర్ గ్రాహం జెనీవాకు విమానంలో వెళ్ళేముందు ఆయన సలహాదార్లు పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎ. బేగ్‌ను ఒక్కసారి కలుసుకుంటారు.

నేడు డాక్టర్ గ్రాహం పాక్ ప్రధానితో చర్చలు జరిపినప్పుడు శ్రీ ఎ. బేగ్, పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ సలహాదారు జస్టిస్ దీన్ మహమ్మద్, పాక్ విదేశాంగ శాఖ సీనియర్ జాయింట్ సెక్రటరీ శ్రీ ఇక్బాల్ హుసేన్ మున్నగు వా రున్నారు.

### మార్చిలోనే నివేదిక

డాక్టర్ గ్రాహం జెనీవాకు వెళ్లబోయే ముందు విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తన నివేదికను మార్చి నెలలో భద్రతా సంఘానికి అందజేస్తానని అన్నాడు.

తన నివేదిక తాత్కాలిక నివేదికగా వుండగలదేమో చెప్పలేనని అన్నాడు.

"మేము భద్రతా సంఘం డిసెంబర్ 2 వ తేదీనాటి తీర్మానం ప్రకారం పని చేస్తున్నాము" అని గ్రాహం సలహాదారుడార్డ్ ఎన్‌కెర్స్ అన్నాడు.

పాకిస్తాన్ విదేశాంగశాఖ అధికారులు, ఇండియా డిప్యూటీ హైకమిషనర్ శ్రీ డి. ఎన్. చటర్జీ మున్నగువారు ఆయనకు విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు.

## "ఇంగ్లీషును జాతీయభాషగా ఎలా పరిగణించగలం?"

### ఢిల్లీలో ఉరుదూ మహాసభను ప్రారంభిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ సూటి ప్రశ్న

"ఇంగ్లీషును నేర్వడం వేరు, దానిని జాతీయభాషగా చేయడం వేరు"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—

"ఇంగ్లీషును జాతీయభాషగా నే నెలా ఒప్పుకోను?" అని ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు అఖిలభారత ఉరుదూ మహాసభను ప్రారంభిస్తూ ప్రశ్నించారు.

"నాకు ఇంగ్లీషంటే ద్వేషమేమీలేదు. మీదు మిక్కిలి అదంటే నా కెంతో ప్రేమ. నేను చదువు నేర్చింది ఇంగ్లీషు భాష ద్వారానే. ఇంగ్లీషు ప్రపంచంలోని గొప్ప భాషలలో ఒక్కటి. ఇంగ్లీషు మన దేశంలో వుండాలనే నా వాంఛ. ఇంగ్లీషును ప్రజలు ప్రేమించి నేర్చుకోవాలని కూడా నా కోరిక. అయితే ఇంగ్లీషును నేర్చుకోవాలనడం వేరు; దానిని జాతీయ భాషగా చేయాలనడం వేరు." అని ప్రధాని అన్నారు.

వివిధ భాషాభిమానులు తమ భాషను ఇతర భాషలకు నష్టకరంగా అభివృద్ధి చేయాలని భావించకూడదని ఆయన కోరారు.

"ఒక భాషాభివృద్ధికి ఈ విధమైన దృక్పథం తప్పు. ఒక భాషాభివృద్ధి మరొక భాషాభివృద్ధిని కుంటుపడజేస్తుందనడం కూడా తప్పు. ఏ భాషను ప్రతిఘటించడమూ మన దృక్పథం కాకూడదు. ప్రత్యుత, తమకు తెలియని భాషలను నేర్చుకోవాలని నిర్ణయించేదిగా వుండాలి." అని ఆయన అన్నారు.

"ఉరుదూ భాషాభివృద్ధికి సంబంధించినంత వరకు వ్యక్తిగతంగా నాకేమీ ఆట్టే విచారం లేదు. అది క్రమంగా అభివృద్ధి పొందుతుందనడం నిస్సందేహం. జవం, జీవంకల ఏ భాష అయినా—ఉరుదుకు అవిరెండు వున్నాయనడం నిస్సందేహం గనుక—తప్పక అభివృద్ధి పొందుతుంది. అది అణగారి పోవడానికి అవకాశం లేదు." అని ఆయన నొక్కి వక్కాణించారు.

ఉరుదూ రక్షణాభివృద్ధులకు తగు మార్గాలను గురించి చర్చించడంకోసం ఈ మహాసభ ఏర్పాటు చేయబడింది. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి 600 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ప్రారంభ సమావేశానికి ఈరాక్‌లో మాజీ ఇండియా రాయబారి డాక్టర్ తారాచంద్ (ఎం. పి.) అధ్యక్షత వహించారు. యూనియన్ విద్యాశాఖా మంత్రి మౌలానా ఆజాద్‌కూడా నేటి సమావేశంలో ప్రసంగించారు.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో ఇలా అన్నారు:—

"లోగడ భాషపేరుతో ఉద్రేకాలు రెచ్చగొట్టేవారు. ప్రభుత్వం భాషను అభివృద్ధి చేయడానికి తోడ్పడగలదు. లేక భాషను అణచివేయగలదు—అని లోగడ కొందరు భావించారు. అది సరికాదు. కొన్ని సమయాలలో ప్రభుత్వం ఒక భాషను అణచడానికి ప్రయత్నిస్తే, దాని ఫలితాలు విపరీతంగా పరిణమిస్తాయి. ఏ భాష అభివృద్ధి కూడా వెలుపలి సహాయంతో ఆధారపడదు. ప్రభుత్వ సహాయం అభివృద్ధి మార్గాన్ని నిష్కంటకం చేస్తున్నదన్నమాట నిజమే. భాషలు వాటిలోని జీవంతోను, చివరితోను అభివృద్ధి చెందుతాయి. ఉరుదూ కూడా సుగుణాలు కలిగివుంటే—ఈ గుణాలు దీనిలో హెచ్చుగావున్నవనే భావిస్తున్నాను—తన స్థానాన్ని సంపాదించుకుంటుంది. భారత రాజ్యాంగం వర్గీకరించిన 14 భాషలలో ఇదొకటి. ఈ భాషగాని, ఇతర భాషలుగాని అణగారి పోవు.

"ఉరుదూ అణచివేయబడుతున్నదని కొన్ని వర్గాలవారు ఫిర్యాదు చేస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత ప్రచురింపబడిన దాదాపు 3,500 ఉరుదూ పుస్తకాలు ఈ సందర్భంలో ప్రదర్శించబడడం మీరు చూశారు. ఉరుదూ అణచివేయబడలేదనడానికి యిదే నిదర్శనం, మరే భాషలోను ఇంత స్వల్పవ్యవధిలో ఇన్ని గ్రంథాలు ప్రచురింపబడలేదనుకుంటాను.

"ఉరుదూకు, ఇతర భాషలకు రాజ్యాంగరీత్యా రక్షణ కల్పించడం మాత్రమేకాక, విద్యార్థుల మాతృభాషలో విద్యాబోధన జరగాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈశాన్య సరిహద్దు ఏజన్సీలో పెక్కు భాషలున్నాయి. ఆ భాషల్లోనే బాలురకు విద్యాబోధనకు ఏర్పాట్లు చేయబడ్డాయి. ఉరుదూ మాతృభాషగా గలవారికి ఉరుదూలోనే విద్యాబోధన జరగాలి. స్థానిక ప్రజలకు వారి మాతృభాషల్లో విద్యాబోధన సౌకర్యాలు కలిగించడం స్థానిక సంస్థల పని.

"ఒక భాషాభివృద్ధికి ప్రయత్నిస్తున్నప్పుడు భాషల మధ్య పోటీవున్నట్టు భావించరాదని భాషాసేవకులను కోరుతున్నాను. దేశంలోని ప్రతి భాష దేశసాహిత్య, సంస్కృతులకు సేవ చేసినదే గనుక అలాటి భాషలలో ఏదో ఒకటి రూపుమాసిపోవడం విచారకరం. కనుక ఒక భాషాభివృద్ధి ఇతర భాషల అభివృద్ధికి కూడా తోడ్పడగలదని గుర్తుంచుకోవాలి.

"దక్షిణాదిన, ముఖ్యంగా మద్రాసు రాష్ట్రంలో కొందరు అధికార భాషా విషయమై ఆందోళన చేస్తున్నారు. తమిళ భాష—దేశంలోని ప్రాచీన భాషలలో ఒక్కటి. ఇతర భాషలతోపాటు అభివృద్ధి చెందాలని నేను కోరుతున్నట్టే దీని—మాట్లాడే వీరు శాశ్వతంగా ఇంగ్లీషే అధికార భాష కావాలంటున్నారు.

"ఇతర భాషలతో పాటు ఉరుదూలోను ప్రభుత్వం డాక్యుమెంట్లు మొదలగునవి ప్రకటించాలని కొందరు కోరుతున్నారు. ప్రభుత్వ పత్రాలు, నోటీసులు, వోటర్ల జాబితాలు మున్నగునవి ప్రజలకు తెలిసే భాషలో ప్రచురించడం అవసరం. ఒక రాష్ట్రంలో రెండు, మూడు భాషలు మాట్లాడేట్టయితే, అన్ని భాషలలోను ప్రచురించాలి. కాని, రాజ్యాంగం అంగీకరించిన 14 భాషలలోను వీటన్నిటిని ప్రచురించ నక్కరలేదు. అది అసంభవమూ, వ్యయసాధ్యమూను."

మౌలానా ఆజాద్ అత్యుదాత్తమైన వాడి వాక్పు ఉరుదూలో ప్రసంగిస్తూ, దేశంలోని భాషా వివాద చరిత్రను సంగ్రహంగాతెలిపి, లోగడ జరిగిన నిర్ణయానికి కట్టుబడి వుండడం ప్రతి దేశభక్తుడైన పౌరుని కర్తవ్యమన్నారు.

డాక్టర్ తారాచంద్ తన అధ్యక్షోపన్యాసంలో భారత రాజ్యాంగం ఉరుదూకిచ్చిన ప్రతిపత్తిని రక్షించడానికి ఉరుదూను రాష్ట్ర భాషగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరాడు.

## చిన్నరకం పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర సహాయం

### ఆంధ్ర ప్రదేశ్‌కు 11.23 లక్షలు మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—

ఆంధ్రప్రదేశ్ మైసూరు, మద్రాసు, పుదుచ్చేరీలలో చిన్నరకం పరిశ్రమల అభివృద్ధికి భారత ప్రభుత్వం పథకాలను మంజూరుచేసింది. చేనేత పరిశ్రమకు సహాయ పరికరాలను ఉత్పత్తి చేయడానికి ఒక కేంద్ర కర్మాగారం స్థాపన పల్లె కార్మికులకు సహకార సంఘాలు, నమూనా కమ్మరం, వడ్రంగిం కేంద్రాల స్థాపనకు యీ పథకాలు రూపొందించబడ్డాయి.

ఈ పథకాలను అమలు జరపడానికి కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వ శాఖ 37 లక్షల రూపాయలను ఋణాలు, గ్రాంటుల రూపంలో మంజూరు చేసింది. ఇందులో 11.23 లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు లభించగలవు. ఈ మొత్తంలో 5 లక్షల రూపాయలు కేంద్ర కర్మాగార స్థాపనకు కేటాయించబడింది. పార్వతీపురంలో కత్తులు, చాకులు, కోత పరిశ్రమను అభివృద్ధి చేయడానికి మరొక పథకం మంజూరు చేయబడింది.

హైదరాబాద్‌లోని 10 పారిశ్రామిక సహకార కేంద్రాలను, 20 సహకార కృషి కేంద్రాలను, రెండు నమూనా కేంద్రాలను, ములుగు, ఖమ్మంలో రెండు కమ్మరం కేంద్రాలను, గుంటకల్, వరంగల్‌లలో రెండు తోళ్లను పదును చేసే కేంద్రాలను, రాజమండ్రిలోని కలప కోత కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి పై మొత్తంలో ఎక్కువ భాగం వినియోగించబడుతుంది.

తోళ్లను పదును చేయడానికి, పాదరక్షల తయారీకి ఏలూరులోగల ఉత్పత్తి శిక్షణ కేంద్రాన్ని ముషీరాబాదులోని పాదరక్షల కేంద్రాన్ని ద్రోణాచలంలోని పింగాణి ఎస్ట్రోపుల కేంద్రాన్ని వెంపుర్తిలోని సెంకుల ఉత్పత్తి కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి యీ సంవత్సరంలో కృషి జరుగుతుంది.

సిద్దిపేటలోని ఇత్తడి పరిశ్రమ సహకార కేంద్రాన్ని, గాజుల పేటలోని గాజుల పరిశ్రమను అభివృద్ధి చేయడానికి మరో రెండు పథకాలు అమలు జరుపబడుతాయి. పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వానికి మంజూరు చేయబడి, వినియోగించకుండా మిగిలివున్న ధనాన్ని యిప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినియోగించడానికి అనుమతించబడింది.

### చైనీస్ నేషనలిస్టు ప్రధాని రాజీనామా

తైపే, ఫిబ్రవరి 15—చైనీస్ నేషనలిస్టు ప్రధాని శ్రీ ఓ. కె. యుయాయి నేడు తన పదవికి రాజీనామా యిచ్చాడు.

ఈయన ఫార్మోజాలోని చాంగ్ కై—షేక్ ప్రభుత్వంలో గడచిన మూడున్నర యేండ్లుగ ప్రధాన మంత్రిగా వుంటున్నాడు.

### 'అట్లాస్' రాకెట్ ప్రయోగ వైఫల్యం

కేప్ కనవెరల్ (ఫ్లారిడా), ఫిబ్రవరి 15—నేడిచ్చట రాకెట్ ప్రయోగ స్థానంలో 'అట్లాస్' తరతికి చెందిన ఖండాంతరాలకు వెళ్లే రాకెట్‌ను ప్రయోగించగా, అది దానిని అమర్చివుంచిన చట్రంనుంచి పైకి లేవనేలేదు.

అది మీట నొక్కడంతోనే వున్నచోటనే పేలిపోయినట్టు కొన్ని అధికారవార్తలు తెల్పుతున్నవి.

### శ్రీ స్టాసెన్ రాజీనామా

థామస్‌విల్ (జార్జియా), ఫిబ్రవరి 15—ఆయుధ విసర్జన సమస్యలపై ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సలహాదారు శ్రీ హెరాల్డ్ స్టాసెన్ నేడు తన పదవికి రాజీనామా యిచ్చాడు.

వచ్చే మేనెలలో పెన్సిల్వేనియాలో జరగనున్న ప్రయిమరీ ఎన్నికలలో గవర్నర్ పదవికి అభ్యర్థిగా రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీచేయడానికి వీలుగా శ్రీ స్టాసెన్ రాజీనామా చేశాడనీ, ఆయనను రాజీనామా చేయవలసిందిగా ఎవరూ కోరలేదని ప్రెసిడెంట్ ప్రెస్ సెక్రటరీ తెలియజేశాడు.

వాషింగ్టన్, ఫిబ్రవరి 15—అమెరికా నౌకాదళం కొత్తగా నౌకలు 20, ఎటామిక్ సబ్‌మెరీన్‌లు ఐదు నిర్మించవలెనని ఇలట్టి నట్లు నౌకాదళానికి చెందిన అడ్మిరల్ ఆర్లీబర్క్ నేడు వెల్లడించాడు.

Iris INKS
M/s. RESEARCH CHEMICAL LABORATORIES, MADRAS-4 BANGALORE-3

## టెండరు నోటీసు

దిగువ తెల్పిన పనికి సీలువేసిన టెండర్లు 25—2—58 సా. 3 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, స్టోర్సు డివిజన్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డామ్), ఎడమ గట్టు, విజయపురి నార్తు పోస్టు, నల్లగొండజిల్లావారే తీసుకొనబడి అదేరోజు సా. 4 గం. లకు తెరువబడును.

''5000 టన్నుల సిమెంటును బస్తా 1 కి 1 cwt బరువుగల గోనె సంచులలో తాడేపల్లి కృష్ణా సిమెంటు వర్క్సు నుండి డామ్‌సైట్ (ఎడమగట్టు)కు రోడ్డుమీదుగా చేరవేయుట.''

టెండరు షెడ్యూళ్లు రు. 2/— లు, అమ్మకపు పన్ను చెల్లించి దిగువ సంతకముదారు వద్ద నుంచి పొందవచ్చును.

డిపాజిట్టు చేయవలసిన బయానా సొమ్ము రు. 2,500/—.

(సం) డి. సీతారామారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్టోర్స్ డివిజన్,
నాగార్జునసాగర్ డామ్, ఎడమగట్టు.

## సంగ్రహ ప్రకటనలు

### టెండరు నోటీసు

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా కాకుమాను పంచాయతీ ఏరియాలో ఈ దిగువ పనులు చేయుటకు 24—2—58 తేదీ సాయంత్రం 4 గంటలవరకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని లేక వారిచే వుత్తర్వు పొందిన వారిచే గాని సీలువేసిన టెండర్లు తీసుకొని అదే దినము సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును. డిపాజిట్ లేని టెండర్లు అంగీకరింపబడవు. ఇతర విషయములు యీ ఆఫీసు పని చేయు కాలములలో తెలుసుకొనవచ్చును.

(1) పునుగులూరు డొంకలో మట్టి రోడ్డు వేయుటకు ఎస్టిమేటు రు. 1,910/— కట్టవలసిన డిపాజిట్ రు. 95/—
(2) నండూరు డొంక రిపేరు చేయుటకు ఎస్టిమేటు రు. 1,300/— కట్టవలసిన డిపాజిట్ రు. 65/—
(3) వల్లూరు డొంకలో మట్టి రోడ్డు వేయుటకు ఎస్టిమేటు రు. 500/— కట్టవలసిన డిపాజిట్ రు. 25/—
(4) గార్లపాటి డొంక రిపేరు చేయుటకు ఎస్టిమేటు రు. 500/— కట్టవలసిన డిపాజిట్ రు. 25/—

(సం) తాటిపర్తి సుబ్బన్న,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కాకుమాను పంచాయతీ.

### కావలెను

టాటానగర్‌లో మా ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ, మద్రాసు.

1958 ఫిబ్రవరి 17, సోమవారం
**హేమలంబనామ సంవత్సర**
మాఘ బహుళ చతుర్దశి
చతుర్దశి రా॥ 7–20 గంటలవరకు
శ్రవణ రా॥ 7–45 గంటలవరకు
వర్జ్యం: రా॥ 12–8 నుంచి 1–53 గం॥కు

(8 వ పేజీ తరువాయి)

1959 నాటికి 20 యూనిట్లనరకు హెచ్చింపబడగలదు. ద్వితీయ ప్రణాళికా కాలంలో 800 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరింపజేయబడగలదు. పెక్కు మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మింపబడుతున్నవి. అవి పూర్తి అయినప్పుడు దాదాపు 62 లక్షల ఎకరాలు సాగులోకి రాగలవు. రాష్ట్రంలోని దాదాపు 59,000 మైనర్ ఇరిగేషన్ చెరువులు, బావులు పునరుద్ధరింపబడగలవు.''

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ యిలా అన్నారు:—

''వ్యవసాయదారులను అలక్ష్యం చేయడం శోచనీయం. ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోయినవి. ఉత్పత్తిదారులు తమ పంటలకు సరియైన ధరలను పొందలేక పోతున్నారు. వ్యవసాయదారుల పట్ల ఉదార విధానాన్ని అనుసరించడం అవసరం.''

విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు గారు న్యాయశాఖామంత్రి శ్రీ జి. వి. రెడ్డి నాయుడుగారు, ఇతరులు ప్రసంగిస్తూ దేశాభ్యుదయ సాధనకు ప్రజల సహకార ఆవశ్యకతను గురించి స్పష్టీకరించారు.

స్పీకర్ శ్రీ కాశీశ్వరరావుగారు చర్చను ముగిస్తూ అభివృద్ధి పథకాలవల్ల పూర్తి ప్రయోజనాలను పొందాలంటే ప్రభుత్వంతో ప్రజలు పూర్తిగా సహకరించాలని తెలిపారు.

ఈ గోష్ఠిలో 14 మంది మంత్రులలో పన్నెండుగురు పాల్గొన్నారు. స్పీకర్ శ్రీ కాశీశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

ఢిల్లీలో కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారికి అస్వస్థతగా వున్నట్లు తెలిసి ఆయనను చూడడానికి స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నేడు ఢిల్లీ వెళ్లారు. లఘు పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. భగవంతరావుగారు అస్వస్థతగా వున్నందున ఈ గోష్ఠిలో పాల్గొనలేక పోయారు.

# క్రీడాలోకం

## సర్వీసెస్‌పై హైదరాబాద్ విజయం

### ఫుట్‌బాల్ పోటీలో

హైదరాబాద్, ఫిబ్రవరి 15—నిజాము సంతోష్ ట్రోఫీని గెలుచుకున్న హైదరాబాద్ జట్టు నేడిక్కడ అదే-ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో అర్ధాంతిమ ఘట్టంలో సర్వీసెస్‌ను ఒకే ఒక గోలుతో ఓడించి ఫైనలుకు వచ్చింది.

16 వ తేదీ సాయంకాలం బొంబాయి—బెంగాల్‌లకు రెండవ అర్ధాంతిమ పోటీ జరుగుతుంది. అందులో నెగ్గిన టీముకు, హైదరాబాద్‌కు అంతిమ పోటీ మంగళవారం నాడు జరుగుతుంది.

పోటీ ప్రథమ భాగంలో ఇరు పక్షాలు సమ ప్రతిభ చూపినవి. పోటీ తీక్షణంగా సాగింది. గెలుపు, ఓటమి ఎవరికైనా వుండవచ్చునని పించింది. రెండవభాగం 12 వ నిమిషంలో సర్వీసెస్‌కు గోలు అయినంతవరకు కూడా రెండు జట్లు ''మాది గెలుపు'' అంటే ''మాది గెలుపు'' అన్నట్లుగా పురోగమించినవి.

గోలు అయిన మీదట సర్వీసెస్ రక్షణ శ్రేణిలోని వారు, పురోగామి శ్రేణిలోని తమ తమ స్థానాలను వదలి ఏదో ఒకవిధంగా బంతి సంపాదించే తలంపుతో వెర్రెత్తినట్టు ఆడినారు. ఫలితం లేకపోయింది.

హైదరాబాద్ ఆటగాళ్లలో, ముఖ్యంగా ఆట ద్వితీయ భాగంలో లాయక్ అత్యంత ప్రతిభాపూర్వకంగా ఆడినారు. మొయిన్‌నుంచి ఆయన ఉత్తమమైన సహకారాన్ని పొందగలిగాడుకూడా. రక్షణశ్రేణిలో హాట్రిక్ ఆట మెచ్చతగింది.

రెండు జట్ల ఆటగాళ్ల పేర్లివి:

హైదరాబాద్:—నబీ; ఆజాద్, కలీం, లతీఫ్; ప్రాటిక్, నూర్; మొయిన్, లాయక్, కన్నన్, జుల్ఫికర్, యూసఫ్.

సర్వీసెస్:—తంగరాజు; వి. పాల్, టి. సింగ్; పెరల్, ఎమ్. హుస్సేన్, లింగ్డో, నాకో, పురన్ బహదూర్, జనార్దన్, రాయ్, ఆరోగ్యస్వామి, రిఫరీ:—జె. సి. పింటో (బొంబాయి).

## నేటి, నిన్నటి ఆటగాళ్ల క్రికెట్ పోటీ

### సి. ఎస్. నాయుడుగారిచే ఐదు వికెట్ల నష్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15— నేటి, నిన్నటి ఆటగాళ్లకు యిక్కడ ప్రారంభమైన క్రికెట్ పోటీలో నేడు క్రికెట్‌లో ఉన్నత ప్రావీణ్యం కన్పించింది.

ఇప్పటి ఆటగాళ్ల టీము మొదటి ఇన్నింగ్స్‌ను 483 పరుగులకు పూర్తి చేసింది. అప్పటికి ఆట కాలం—నేటికి—ఐదు నిమిషాలు మాత్రమే వున్నది. ఈ స్వల్పవ్యవధిలోను నిన్నటి ఆటగాళ్ల జట్టు ఎట్టి నష్టం లేకుండా రెండు పరుగులు చేసింది.

ఈ రోజు పోటీ ప్రముఖునిగా గూగ్లీ బౌలర్ శ్రీ సి. ఎస్. నాయుడు గారిని పేర్కొనవచ్చు. ఈయన146 పరుగులకు ఐదు వికెట్లు నష్టపరిచారు. లెఫ్టినెంట్ కర్నల్ సి. కె. నాయుడు గారు ఐదు ఓవర్‌లు చేశారు. ఆ సమయంలో జరిగిన పరుగులు 34. ఏ వికెట్టూ నష్టంకాలేదు. భండారీకొట్టిన బంతిని సి. కె. పట్టుకొనడం ద్వారా ఆయనను ఔట్ చేశారు. వీరి టీము నాయకుడు పాటియాలా మహారాజాకూడా ఐదు వికెట్లు నష్ట పరిచి వున్నారు.

ప్రస్తుతపు ఆటగాళ్ల జట్టులో శ్రీ పి. రాయ్ 59, శ్రీ ఎన్. కంట్రాక్టర్ —71, శ్రీ వై. ఎం. చౌదరి— 128, శ్రీ సి. వి. ఘడ్కరీ—65, శ్రీ పి. భండారి, 62 పరుగులు చేసి వున్నారు. వీరి జట్టుకు శ్రీ ఘులాం అహమ్మద్ నాయకుడు.

16 వ తేదీ ''టీ'' స్కోరు—నిన్నటి ఆటగాళ్ళ టీము—ఎనిమిది వికెట్లకు 297 పరుగులు.

## టేబుల్ టెన్నిస్‌లో ఇండియా ప్రమాణం

### అభివృద్ధి చెందిందని బొర్నా అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 13—గత పదేళ్లలో ఇండియాలో టేబుల్ టెన్నిస్‌లో ఆటగాళ్ల ప్రావీణ్యం బాగా అభివృద్ధి చెందిందని ప్రపంచ టేబుల్ టెన్నిస్ మాజీ ఛాంపియన్ శ్రీ బొర్నా ఇంగ్లీష్ టేబుల్ టెన్నిస్ ఎసోసియేషన్ అధికార పత్రిక ''టేబుల్ టెన్నిస్''లో ఒక వ్యాసం వ్రాస్తూ పేర్కొన్నాడు.

గత నాలుగేళ్లలో మూడుసార్లు శ్రీ విక్టర్ బొర్నా ఇండియాలో శిక్షణ తరగతులు నిర్వహించి వున్నాడు.

టేబుల్ టెన్నిస్‌లో ప్రపంచంలో ప్రముఖ స్థానం వహిస్తున్న 12 రాజ్యాలలో ఇండియా ఒకటని, బ్రిటన్ కంటె అది ఎక్కువగా వెనుకబడి వుండలేదని, యుద్ధాత్పూర్వం టేబుల్ టెన్నిస్ జాతీయ క్రీడగా స్థిరపడి వున్న దేశాలు పైఁ డజనులో వున్నవని శ్రీ బొర్నా చెప్పాడు.

1956 ప్రపంచ పోటీలలో శ్రీ నాగరాజ్ ప్రపంచ మాజీ ఛాంపియన్ శ్రీ జానిలీచ్‌ను ఓడించి దాదాపు సెమిఫైనల్సు చేరుకొనడం (అప్పుడు నాగరాజ్ చివరి ఐదవ గేములో 20—22 పాయింట్లతో ఓడిపోయాడు) టోకియోలోనే శ్రీధాకర్సే మరొక ప్రపంచ మాజీ చాంపియను శ్రీ రిఛార్డ్ బెర్గ్మన్‌ను ఓడించి నిరుడు స్టాక్‌హోమ్‌లో శ్రీ టనాకాకు (అంతిమ ఛాంపియన్) గట్టి పోటీ ఇవ్వడం (వీ రుభయులకు పోటీ జరిగినప్పుడు చివరి ఐదవ గేములో ధాకర్సే18—17పాయింట్లలో ఆధిపత్యం వహించాడు) ఇండియా పురోభివృద్ధికి నిదర్శనాలుగా శ్రీ బొర్నా పేర్కొన్నాడు.

వోహ్రా, దీపక్ సోమ్, దివాన్‌లకు ఉజ్వల భవిష్యత్తు కలదని చెప్పాడు. శ్రీ దివాన్ బ్యాక్‌హాండ్, ఫోర్ హ్యాండ్ దెబ్బల రెండింటిలోను నేటి అని, ఆండ్రియుడేవ్ అంత నేర్పుగా ఆయనకు బాల్ కంట్రోలు వున్నదని, డిఫెన్సివ్ ఆటలో కూడా ఆయన ప్రజ్ఞావంతుడని శ్రీ బొర్నా ప్రశంసించాడు.

ఇండియాలో కొద్దిమంది స్త్రీలు మాత్రమే టేబుల్ టెన్నిస్ ఆడుతారని, వారి ప్రావీణ్యం పురుషులతో పోల్చి చూస్తే చాలా తక్కువని శ్రీ బొర్నా చెప్పారు.

# భూసంస్కరణలవల్ల తీవ్రమైన పరిణామాలు

## దక్షిణ భారత వ్యవసాయదారులసభ హెచ్చరిక

### కేంద్రంతో చర్చలకు శ్రీయుతులు ఎన్. జి. రంగా, బెజవాడ రామచంద్రారెడ్డి, లక్కరాజు సుబ్బారావు, హాలహర్వి సీతారామరెడ్డి ప్రభృతులతో కమిటీ నియామకం

(మన విలేకరి) బెంగుళూరు, ఫిబ్రవరి 15—

నేడిచ్చట జరిగిన దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయదారుల సభలో, భూసంస్కరణలపట్ల సభవారి అభిప్రాయాలు వివరిస్తూ ఒక మెమొరాండాన్ని తయారుచేసి ప్రధానికి, ప్లానింగ్ కమిషన్‌కు సమర్పించి, రాష్ట్ర ప్రభుత్వాల యోచనలలో వున్న సంస్కరణల ప్రతిపాదనలవల్ల ఏర్పడగల తీవ్ర సమస్యలను గురించి వారితో చర్చించడానికి ఒక కమిటీని నియమించారు.

ఈ కమిటీలోని సభ్యులపేర్లు యివి:— శ్రీయుతులు బెజవాడ రామచంద్రారెడ్డిగారు, లక్కరాజు సుబ్బారావుగారు, హాలహర్వి సీతారామరెడ్డిగారు, ఎన్. జి. రంగాగారు (ఆంధ్ర)

శ్రీయుతులు కె. బి. జీనారజహెడ్జి, బి. ఎల్. పాటిల్, జి. కె. గోవిందభట్, సి. యం. మనుజనాథయ్య, గణపయ్య, సుబ్బారావు, సి. భీమసేన్‌రావు, బి. ఎన్. భాస్కరరాజ్, ఎన్. పి. రామయ్య, వి. ఎ. లక్ష్మణగౌడ్ (కర్నాటక).

శ్రీయుతులు కె. సి. థామస్, ఇ. కె. కె. రాజా, కె. వి. థామస్, ఆర్. రాఘవ మీనన్, ఎం. కె. నంబియార్, టి. పి. వేలాయుధపిళ్ళె (కేరళ)

శ్రీయుతులు వి. సి. సుబ్బయ్యగౌండర్, ఆర్. కృష్ణమూర్తి, ఏ. ఎస్. నారాయణస్వామి అయ్యర్, యం. డి. కుమారప్ప, పి. ఆర్. రామస్వామి నాయుడు, చొక్కలింగం, టి. కె. కృష్ణమూర్తి గార్లు.

రాజకీయవాదులు కేవలం రాజకీయ దృక్పథంతోను, సిద్ధాంతకారులు, భావవాదులు అనుభవం లేని దృక్పథంతోను ఇప్పటివలెనే యికముందు కూడా భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తే ''తీవ్రమైన ఫలితాలు సంభవించగలవు'' అని ఈ సభవారు కేంద్రానికి హెచ్చరించారు.

వెంటనే నిపుణుల సమావేశాన్ని జరపాలని, వీరు కేంద్రానికి విజ్ఞప్తిచేస్తూ, వీరినుంచి నివేదిక వచ్చేవరకు వేచి వుండమని రాష్ట్ర ప్రభుత్వాలను కోరవలసిందిగా ప్రధాని నెహ్రూను వీరు కోరారు.

ప్రస్తుతం ఉద్దేశిస్తున్న భూ సంస్కరణలవల్ల తెలివితేటలు, పెట్టుబడి, శక్తి సామర్థ్యాలు, అభిలాష కలవారు వ్యవసాయానికి దూరంకాగలరని, ఇలా జరిగినప్పుడు వ్యవసాయమనే వృత్తి నిరక్షరాస్యులకు, అమాయకులకు, పేదరికంలో బాధలు అనుభవించే వారికి నిలయమై పోగలదని, అపరిస్థితిలో వ్యావసాయిక పరిశ్రమ అనేది అభివృద్ధి చెందాలని కోరడం హాస్యాస్పదం కాగలదనే అభిప్రాయాన్ని ఈ సభవారు వ్యక్తం చేశారు.

ఆహార ధాన్యాల ఉత్పత్తిని పూర్తిగా పెంచాలని దేశభక్తి కలిగిన వ్యవసాయదారులందరికీ విజ్ఞప్తిచేస్తూ వీరు మరొక తీర్మానం చేశారు.

అఖిల భారత వ్యవసాయదారుల ఫెడరేషన్ స్థాపనకు ఈ సమావేశంలో నిర్ణయం జరిగింది. రాష్ట్రానికి ముగ్గురు చొప్పున 14 మంది సభ్యులతో అడ్-హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి సర్దార్ లాల్‌సింగు అధ్యక్షులు. త్వరలో దీని నియమావళిని, నిబంధనలను తయారుచేసి, సర్వసభ్య సమావేశానికి కూడా జరిపించదలచారు.

ప్రపంచంలోని పెక్కు దేశాలలో వ్యవసాయాభివృద్ధి అనేది, అందుకు సంబంధించిన విధానాలను నిర్ణయించే అగ్రనాయకులు వ్యవసాయానికి సంబంధించిన అన్ని విషయాలు తెలిసినవారుగా వున్నందునే జరిగిందన్నారు. ఇండియా మంత్రివర్గంలో వ్యవసాయశాఖకు తగిన విలువలేకుండా వుందని, కనకనే, ఆ శాఖను వ్యవసాయ సమస్యలన్నింటిని సమగ్రంగా తెలిసిన వారికి అప్పగింతపెట్టాలని కూడా ఈ సభవారు విజ్ఞప్తిచేశారు.

కొత్తగా స్థాపించదలుస్తున్న వ్యవసాయదారుల ఫెడరేషన్, వ్యవసాయశాఖ పరిశ్రమను, దానిలోని వారిని రక్షించడానికి, భూ సంస్కరణలలోను, ఆహార ధాన్యాల అధికోత్పత్తిలోను ప్రభుత్వానికి తగిన సలహాలు చెప్పడానికి ఉద్దేశించా మన్నారు.

మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్యగారు నిన్నటినుంచి జరుగుతున్న ఈ సభలో నేడు ప్రసంగిస్తూ, ప్లానింగ్ కమిషన్ ఉద్దేశించిన భూ సంస్కరణలవల్ల దేశంలో ఆహార ధాన్యాల అధికోత్పత్తికి సహాయం జరగదని అన్నారు.

తొలి పంచవర్ష ప్రణాళిక కింద 2,500 కోట్లు, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద 1,500 కోట్లు ఖర్చుచేసి రిజర్వాయర్లు పెక్కు, పెక్కు స్కీములు అమలు జరిపినా దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి హెచ్చులేదన్నారు. విదేశాలనుంచి ఆహార ధాన్యాలు యింకా దిగుమతి చేసుకొనడాన్ని బట్టి, ఇంతవరకూ అనుసరిస్తూ వచ్చిన విధానాలు విఫలమైనవని ధ్రువపడుతున్నదన్నారు. ఇక భూవసతి గరిష్ఠ ప్రమాణ నిర్ణయం అంటే భూములను ముక్కలుగా చెక్కలుగా విభజించడం కాగలదని, ఇలా జరిగినప్పుడు, కొత్తగా ఉత్పత్తి జరుగకపోగా, యిప్పటి ఉత్పత్తిని కొనసాగించడం కూడా కష్టం కాగలదన్నారు.

సోషలిజాన్ని గురించి ప్రస్తావిస్తూ, సోషలిజం వల్ల దేశంలో బస్తీలు అభివృద్ధి చెందగలవని, దేశ పాలన క్రమంగా క్రమంగా ఉద్యోగ బృందాల పాలు కాగలదని తాను కాంగ్రెసు వేదికలనుంచి కూడా చిరకాలంగా చెబుతున్నానన్నారు. ఈ ధోరణులను అరికట్టినప్పుడు సోషలిజం అనేది అనవసరంగా నెలకొనగల దన్నారు.

సోషలిజంలో పెక్కు రకాలు కలవని, ఇందులో ఏ ఒక్కదానికి కట్టుబడి వుండవలసిన అవసరం లేదని, అందరూ కలిసి ఉమ్మడిగా దేశీయమైన సోషలిజాన్ని పెంపొందింపజేసుకోవాలని శ్రీ నెహ్రూ కూడా చెబుతున్నారు. ధనికులకు, పేదలకు మధ్య వ్యత్యాసాలు తొలగించడానికి పెక్కు మార్గాలు కలవని, పన్నుల విధానం, పరిశ్రమల జాతీయ కరణవంటివి అందుకు సంబంధించినవే నన్నారు. అయితే సోషలిజం అంటే పేదరికాన్ని పంచుకొనడం కాదని గుర్తించినప్పుడు ఆచరణలో యిందుకు సంబంధించిన మార్గాలు అవగాహనం కాగలదన్నారు.

ప్రధాని నెహ్రూ నిజమైన ప్రజాస్వామ్యవాది అని జోహార్లు చెబుతూ సోషలిజంపట్ల మూఢమైన నమ్మకం వుంటే ఆయన ఏనాడో కాంగ్రెసును వదలి సోషలిస్టు పార్టీలో చేరేవారని, ప్రజాస్వామ్య దృక్పథం వున్నందునే ఆయన కాంగ్రెసులోనే వుండిపోయి, 26 సంవత్సరాలు వేచివుండి సర్దార్ పటేల్ మరణానంతరం తన సోషలిస్టు ఆశయాల ప్రకారం సంస్థను, దేశాన్ని నడిపిస్తున్నారన్నారు.

ఇండియాలో అక్బరు కనిపెట్టిన కొత్త మతం ''దీన్ ఇలాహి'' ఆయన మరణానంతరం నామరూపాలు లేకుండా పోయిందని హనుమంతయ్య గారు ఉదాహరిస్తూ, ప్రజాస్వామ్యానికి, సోషలిజానికి ముడిపెడుతూ శ్రీ నెహ్రూ కొత్త సోషలిజం కూడా అదే మార్గాన పోగలదని జోస్యం చెప్పారు. సోషలిజం అనే భావం 200 లేక 300 సంవత్సరాల నాటిదే నని, కాగా ఇండియాలో కొన్ని వేల సంవత్సరాలనుంచి వున్న భావాలతో కరుడుకట్టిన సమాజాన్ని పునర్నిర్మాణం చేయుడం సులభం కాదన్నారు. కనక మన పరిస్థితులను బట్టి, మానసిక దృక్పథాన్నిబట్టే కొత్త యోచనలు చేయాలన్నారు.

## ముంద్రాపై మరొక క్రిమినల్ కేసు

### కాన్పూర్‌లో

కాన్పూర్, ఫిబ్రవరి 15—కాన్పూర్ జుడిషియల్ ఆఫీసర్ కోర్టులో బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్, యఫ్ అండ్ సి. ఆస్లర్ కంపెనీల చెయిర్మన్ శ్రీ హరిదాస్ ముంద్రాపై క్రిమినల్ కేసు పెట్టబడింది. ఆయనపై నమ్మకద్రోహం ఆరోపించబడింది.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ (బ్రాంచీలు అయిన విల్జిన్‌మిల్స్, కాన్పూర్ టెక్స్‌టైల్స్ కంపెనీలకు సెల్లింగ్ ఏజెంట్లు అయిన రూప్ నారాయణ్ రామచందర్ కంపెనీ, యం. కె. బదర్స్ కంపెనీల డైరెక్టర్ శ్రీ కైలాష్‌నాథ్ ఈ ఫిర్యాదు చేశాడు.

మార్చి 8 వ తేదీకి కేసును వాయిదావేస్తూ, ఆనాటికి హాజరు కావలసిందిగా ముద్దాయి ద్వారా ముంద్రాకు సమనులు జారీ చేయబడినవి.

యఫ్. అండ్ సి. ఆస్లర్ కంపెనీ డైరెక్టర్ అయిన ముద్దాయి గత ఏప్రిల్‌లో తన వద్దకు వచ్చి ఆ కంపెనీకి కొంత డబ్బు అవసరమైందని, ఆ కంపెనీ తరఫున అప్పుచేసే అధికారం తనకు లేనిదే అట్టి అధికారం తనకు ఉన్నదని చెప్పి, తనను మోసగించి, కోరినప్పుడు తిరిగి ఇచ్చే షరతుపై 2,80,000 రూపాయలు తీసుకుని వెళ్లినాడని, తరువాత మళ్లీ ఇంకొక నెలకు అయన 50 వేలు తీసుకుని వెళ్లాడని, ఈ డబ్బు సంగతి తనకు తెలియదని ఆ కంపెనీ తనకు వ్రాసిందని, అందుచేత ముద్దాయి నమ్మకద్రోహంగా వ్యవహరించాడని ఫిర్యాదుల వాదం.

## కొచ్చిన్‌లో చైనా సాయుధబలాల ప్రతినిధివర్గం

బొంబాయి, ఫిబ్రవరి 16—ఇండియాలో సుహృద్భావ పర్యటనకు వచ్చి ప్రస్తుతం యిక్కడ వున్న చైనా సాయుధబలాల ప్రతినిధివర్గంవారు నేటి ఉదయం యిక్కడ నుంచి విమానంలో బయలుదేరి కొచ్చిన్ వెళ్లారు. ఈ ప్రతినిధివర్గం నాయకుడు మార్షల్ యీ—చెన్—యింగ్‌కు ఐ. ఎన్. ఎస్. కుంజలికి చెందిన ఆఫీసర్లు నావికులు గార్డ్ ఆఫ్ ఆనర్ యిచ్చారు. బొంబాయి ప్రాంతం సైన్యాధికారులు విమానాశ్రయం వద్ద వీడ్కోలు యిచ్చారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీకి గాను, గంటకు 200 టన్నుల ఉత్పాదక శక్తి కలిగిన బ్రహ్మాండమైన రోలింగ్ మిల్లు ఒకటి మాస్కోకు సమీపంలోని ఎలిక్ట్రోస్టాల్ అనే నగరంలోని భారీ ఇంజనీరింగ్ వర్క్సు నుంచి పంపబడ కానున్నదని మాస్కో నుంచి వచ్చిన టాస్ వార్త ప్రకారం తెలుస్తున్నది.

ఈ రోలింగ్ మిల్లు బరువు ఏడున్నర టన్నులు. పొడవు 1800 అడుగులు. దీనికి గాను భిలాయ్‌లో తగిన ఏర్పాట్లు చేసివుంచారు.

# సుమత్రాలో విప్లవ ప్రభుత్వం

(1 వ పేజీ తరువాయి)

ఆరు నేడిక్కడ సమావేశమై నిర్ణయించుకున్నవి.

### కర్నల్ హుస్సేన్ ప్రకటన

మధ్య సుమత్రాలోని తిరుగుబాటు ఉద్యమం నాయకుడు కర్నల్ హుస్సేన్ నేటి రాత్రి చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నాడు;

''ఉచితమని తోచిన చర్యను తీసుకోనడానికి మాకిప్పుడు సంపూర్ణమైన స్వేచ్ఛ వున్నది.

''జువాండా ప్రభుత్వాన్ని పదవి నుంచి తొలగించి, సుకర్నో కొత్త ప్రజాస్వామిక సిద్ధాంతం నుంచి దేశానికి విమోచనం కలిగించవలసిందిగా ఇప్పుడు మేము డాక్టర్ హట్టాకు, జోగ్జకర్తా సుల్తాన్‌కు విజ్ఞప్తి చేస్తున్నాము.

''డాక్టర్ సఫ్రుద్దీన్ ప్రధానిగా ఇప్పుడు ఇక్కడ ఏర్పడిన నూతన ప్రభుత్వం అతిత్వరలో తన బాధ్యతలను నిర్వర్తించబోతున్నది.

''మా విప్లవ నాయక సంఘం తెల్పిన కోరికలను మన్నించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించడంతో ఈ నూతన ప్రభుత్వాన్ని స్థాపించడానికి నిర్ణయించబడింది. మేము కోరిన కోరికలు ఇవి : జువాండా మంత్రివర్గం రాజీనామా చేయాలి, ఈ మంత్రివర్గానికి తాను యిచ్చిన మాండేట్‌ను ప్రెసిడెంట్ సుకర్నో ఉపసంహరించుకోవాలి; మాజీ వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ హట్టా, జోగ్జకార్తా సుల్తాన్ రాజ్యాంగ పద్ధతి బద్ధంగా జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలి.

''ప్రస్తుత ప్రభుత్వం రాజీనామా చేయాలనీ, మొత్తం ఇండొనీసియాలోని ప్రజలందరి పూర్తి విశ్వాసాన్ని చూరగొనగల రాజ్యాంగ బద్ధమైన కొత్త ప్రభుత్వం స్థాపించబడాలనీ, అవినీతి నిర్మూలించబడాలనీ విప్లవనాయక సంఘం కోరిన కోరికలను కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు నిరాకరించింది.

''విప్లవ నాయక సంఘం చేసిన విజ్ఞప్తిలో పొందుపరచబడిన ప్రజా వాంఛలను జువాండా ప్రభుత్వం పూర్తిగా తృణీకరించింది. శాంతి భద్రతలు సుస్థిరంగా వుండేటట్లు సంప్రతింపుల ద్వారా ఒక సమాధానానికి రావడానికి తగు మార్గాన్ని గురించి అది ఆలోచించనైనా లేదు. కేంద్ర ప్రభుత్వం నన్ను, నా సహచరులను అమర్యాదగా పదవులనుంచి తొలగించి మధ్య సుమత్రాలోని సైన్యాన్ని యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుని అధీనంలో వుంచి, ఇక్కడకు రాకపోకలకు, వార్తా ప్రసారానికి గల సౌకర్యాలను ఛేదించడమే ఇందుకు తార్కాణం.

''మధ్య సుమత్రా ఉద్యమాన్ని యావత్తు ఇండొనీసియా, ముఖ్యంగా మధ్య సుమత్రాలోను ఇతర రాష్ట్రాలలోను గల సాయుధబలాలు, ప్రజలు పూర్తిగా బలపరుస్తున్నారనే సంగతిని ప్రధాని జువాండా ఇప్పటికైనా గ్రహించడం మంచిది. వీరు మధ్య సుమత్రా ఉద్యమాన్ని, జువాండా మంత్రివర్గం పట్ల ప్రాతికూల్యాన్ని పూర్తిగా బలపరుస్తూ, తమ ఈ వైఖరి సాధక బాధకాలను ఎదుర్కొనడానికి సంసిద్ధంగా వున్నారు.

''నేడిక్కడ స్థాపించబడిన నూతన ప్రభుత్వంలో ప్రధానిగాను, ఆర్థిక మంత్రిగాను శ్రీ సఫ్రుద్దీన్, విదేశాంగ మంత్రిగా కర్నల్ సింబోలన్, దేశీయ వ్యవహారాల శాఖా మంత్రిగా కర్నల్ జంబెక్, రక్షణమంత్రిగా మాజీ ప్రధాని శ్రీ బరహ నుద్దీన్ హరహప్ పనిచేయగలరు.''

మధ్య సుమత్రాలో ఏర్పడిన నూతన ప్రభుత్వం నేటి రాత్రి పడాంగ్ రేడియో ద్వారా తన తొలి ఉత్తరువులను జారీచేసింది. కొత్త ప్రభుత్వం నుంచి ఉత్తరువులను స్వీకరిస్తూ దానితో మాత్రమే వ్యవహరించవలసిందిగా అది ఇండొనీసియన్ ఉద్యోగులను, విదేశాలలోని దౌత్య ప్రతినిధులను, సైనికులను ఈ ఉత్తరువుల ద్వారా ఆదేశించింది.

సుకర్నో కొత్త ప్రజాస్వామ్య సిద్ధాంతం వల్ల కలుగుతున్న అనర్థాలకు గురియై బాధపడుతున్న ఇండొనీసియా ప్రజల హృదయైక వాంఛకు తమ ఉద్యమం పూర్తిగా ప్రాతినిధ్యం వహిస్తు వున్నదనే విశ్వాసంతో తాము ఈ గురుతర బాధ్యతలను స్వీకరిస్తున్నామని నేడు కొత్త ప్రధానిగా ప్రమాణ స్వీకారంచేసిన పిమ్మట అక్కడ చేరిన ప్రజలను ఉద్దేశించి ఉపన్యసిస్తూ డాక్టర్ సఫ్రుద్దీన్ పేర్కొన్నాడు.

ప్రెసిడెంట్ సుకర్నో ఇండొనీసియా స్వాతంత్ర్య వ్యవస్థ వ్యవస్థాపకులలో ఒకరు కాకపోతే ఆయనతో తమ సంబంధాలను తెగత్రెంపులు చేసుకొని వుండేవారమని కూడా ఆయన అన్నాడు.

కొన్ని మాసాలుగా దేశం రాజకీయ సంఘర్షణలతో సంక్షుభితమైన సన్నివేశానంతరం నేడీ నూతన ప్రభుత్వ స్థాపన ప్రకటన జరిగింది. ఈ సంఘర్షణలలో ఇండొనీసియా ద్వీపాలలోని కమ్యూనిస్టు వ్యతిరేక సైనిక నాయకులు, ప్రభుత్వంలో కమ్యూనిస్టులు కూడా పాల్గొనడానికి వీలుగా ప్రెసిడెంట్ సుకర్నో అమలు జరుపుతున్న కొత్త ప్రజాస్వామిక సిద్ధాంతానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపారు.

ఇండొనీసియా ద్వీపావళిలో ముఖ్యంగా వున్న జావా జువాండా ప్రభుత్వానికి కంచుకోటవంటిది. దీనిలో 560 లక్షల మంది ప్రజలు వున్నారు. అయితే, దీనిలో సహజ సంపదలు చెప్పుకోదగినంత ఎక్కువగా లేవు. కాగా, జావా చుట్టూ వున్న ద్వీపాలలో మొత్తం ఇండొనీసియన్ రిపబ్లిక్‌లో గల సహజ సంపదలలో నూటికి 70 వంతులు ఉన్నవి. వాటి జనాభా 270 లక్షలు. వాటిలో సుమత్రా పెద్దదైన సుమత్రాలో పెట్రోల్ విస్తారంగా ఉత్పత్తి అవుతున్నది.

### డచ్ ప్రభుత్వం ఆసక్తి

హేగ్, ఫిబ్రవరి 15—హిల్వర్సంలోని నెదర్లాండ్స్ బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్ నేటిరాత్రి తన మామూలు కార్యక్రమాన్ని మధ్యగా నిలిపివేసి, పడాంగ్ (ఉత్తర సుమత్రా)లో 'విప్లవ ప్రభుత్వం' స్థాపించబడినట్టు ప్రకటించింది.

ఈ ప్రకటనను విని చాలామంది డచ్‌వారు ఆశ్చర్య చకితులైనారు.

ఈ ప్రకటనపై ఇక్కడ అధికార రీత్యా నేడెట్టి వ్యాఖ్యానం చేయబడలేదు. అయితే ఇండొనీసియాలో వస్తున్న పరిణామాలను డచ్ ప్రభుత్వం అమిత శ్రద్ధాసక్తులతో గమనిస్తున్నదని అభిజ్ఞ వర్గాలవారు తెలియజేశారు.

# దేశంలో శాంతి భద్రతల రక్షణకు మాత్రమే సైన్యం

### సాయుధదళాలను రద్దు చెయ్యడం రష్యా అభిమతమని క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 15—సైన్యాలను రద్దు చెయ్యడమే సోవియెట్ యూనియన్ అభిమతమని రష్యన్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ నికిటా క్రుశ్చేవ్ నొక్కి చెప్పాడు.

దేశంలో శాంతి భద్రతలను కాపాడడానికి మాత్రమే సాయుధ దళాలను వుంచడం చివరకు చెయ్యవలసిన పనిఅని కూడా రష్యా లక్షిస్తున్నట్లు ఆయన తెలియజేశాడు.

శ్రీ క్రుశ్చేవ్ జనవరి 31 వ తేదీన ''స్పైక్స్'' విలేకరితో జరిపిన గోష్ఠిని ''టాస్'' నేడు వెల్లడి చేసింది. శ్రీ క్రుశ్చేవ్ ఇంకా యిలా అన్నాడు: –

మేము అంతర్జాతీయ వాదులం. సమస్త ప్రజలతోను మైత్రీపూర్వకమైన సహజీవనం నెరపడం మా లక్ష్యం. మేము శాంతికోసం కృషి చేస్తాము; యుద్ధంకోసంకాదు. సైన్యంపట్ల మేము మిక్కిలి శ్రద్ధవహిస్తున్నామంటే అందుకు కారణం కేపిటలిస్టు రాజ్యాలు సైన్యాలు లేకుండా బ్రతకదలచక పోవడమే.

ప్రచ్ఛన్న యుద్ధ విధానం అమలులో వున్నప్పటికీ ఆర్థికాభివృద్ధి కార్యక్రమంలో కాపిటలిస్టు రాజ్యాల కంటె రష్యా ముందడుగు వేస్తున్నది; ఇక ముందు కూడా ముందడుగు వేస్తుంది. తలసరి ఉత్పత్తిలో కూడా పెద్ద కాపిటలిస్టు రాజ్యాలను రష్యా మించే రోజులు రానున్నవి. ఆయుధ నిర్మాణంలో కాని, ప్రచ్ఛన్న యుద్ధవిధానాన్ని బలపరచడంలో కాని రష్యాకు ఆసక్తి లేదు. ఈ విధానాన్ని తుదముట్టించి, సమస్త రాజ్యాలతోను స్నేహ సుహృద్భావాలను పెంపొందించడం మా లక్ష్యం. ఆయుధ విసర్జన పూర్తిగా జరగాలని, సాయుధ దళాలను రద్దు చెయ్యాలని మేము కోరుతున్నాము.''

శాంతంగా వుండే బ్రిటిష్ పట్టణాలపై హైడ్రోజన్ బాంబులు కల విమానాలు గస్తీతిరగడం శుద్ధ అవివేకమని శ్రీ క్రుశ్చేవ్ విమర్శించి ఇంకా యిలా అన్నాడు:

''అణ్వస్త్రాలపై పూర్తినిషేధం, సంపూర్ణంగా ఆయుధ విసర్జన, విదేశ స్థావరాలరద్దు, విదేశాలనుంచి సాయుధ దళాల ఉపసంహరణ—ఈ కార్యక్రమాల నిర్వహించడానికి మేము సిద్ధం. ఇట్టి నిర్ణయానికి పాశ్చాత్య రాజ్యాలు అంగీకరించవని మాకు తెలుసు. అందుకనే ఈ సమస్యలను క్రమక్రమంగా పరిష్కరించాలని మేము సూచించాము.''

పశ్చిమ ఆసియా సమస్యల గురించి శ్రీ క్రుశ్చేవ్ ప్రస్తావించి, ఆ ఆయుధాల రవాణాపై ఆంక్ష విధించడమేకాక ఆరబ్‌రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకొనక పోవడం, నాటి స్వాతంత్ర్యాన్ని, సర్వసత్తాక ప్రతిపత్తిని గుర్తించడంపై ఒడంబడిక జరగడం కూడా అవసరమని నొక్కి చెప్పాడు.

## ఆసియా-ఆఫ్రికా రాజ్యవర్గం ఆందోళన

న్యూయార్క్, ఫిబ్రవరి 14—క్రిందటి శనివారంనాడు సకియత్ సిదియూసఫ్ గ్రామంపై ఫ్రెంచి విమానాలు దాడి చెయ్యడం పట్ల మిత్రరాజ్యసమితిలోని ఆసియా—ఆఫ్రికా రాజ్యవర్గం ప్రతినిధి వర్గాలు భయాందోళనలను నేడు ప్రకటించినవి.

వీరు రెండున్నర గంటలసేపు నేడిక్కడ సమావేశం జరిపి సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్ షెల్డ్‌తో ఆల్జీరియా సమస్య గురించి చర్చించడానికి ఏడుగురు సభ్యులు కల కమిటీని నియమించారు.

సకియత్ ప్రజలకు, టునీసియా ప్రభుత్వానికి ఆసియా, ఆఫ్రికా రాజ్యవర్గం తన సానుభూతిని ప్రకటించింది.

### డల్లెస్ ఆలోచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 14—ఫ్రాన్సు, టునీసియాల మధ్య ఏర్పడిన విషమ పరిస్థితిని ఎదుర్కొనడానికై వాషింగ్టన్‌కు త్వరగా తిరిగి రావడం విషయమై అమెరికా విదేశాంగ మంత్రి ప్రతినిధి శ్రీలింకాలిన్‌వైట్ పత్రికా ప్రతినిధులకు తెలియజేశాడు. శ్రీ డల్లెస్ న్యూజెర్సీలో 10 రోజులు విశ్రాంతి తీసుకోడానికై వెళ్లి వున్నాడు.

## టునీసియాలో సమ్మె, ప్రార్థనలు

ఇక్కడ నేడు సామూహిక ప్రార్థనలు జరిగినప్పుడు ట్యూనిస్ గ్రాండ్‌ముఫ్టీ మాట్లాడుతూ, ఉద్రేకాలకు దిగవలదని అభ్యర్థించాడు.

ఫ్రెంచి రాయబారి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనాలు జరపడానికై బయలుదేరిన దాదాపు 400 మందిని పోలీసులు చెదరగొట్టారు.

టెలిఫోన్ ఆపరేటర్లు నేటి మధ్యాహ్నం పని నిలిపివేశారు. అయితే విదేశాలకు వార్తలు పంపడానికి జర్నలిస్టులు వచ్చినప్పుడు వారిని గుర్తించి వారి పని నిర్విఘ్నంగా సాగేందుకు తోడ్పడ్డారు.

## రామిరెడ్డిపల్లి సంఘర్షణ కేసు

హైదరాబాద్, ఫిబ్రవరి 14—కడపజిల్లా పులివెందుల తాలూకా రామిరెడ్డిపల్లిలో 1955 ఏప్రిల్‌లో జరిగిన సంఘర్షణలో ఏడుగురు మరణించడం, పెక్కుమంది గాయపడడానికి సంబంధించిన కేసు నేడు ఆంధ్రప్రదేశ్ కోర్టులో విచారణకు వచ్చింది. న్యాయమూర్తులు శ్రీ పి. సత్యనారాయణ రాజు, శ్రీ ఎన్. కూర్మయ్య గార్లతో కూడిన డివిజన్ బెంచివారు ఈ సంఘర్షణలో పాల్గొన్నట్లుగా ఆరోపణలు జరిగిన 47 మందిని విడుదలచేయరాదంటూ వచ్చిన [illegible] అప్పీలును కొట్టివేశారు.

దేశంలో కోళ్లపోషణను ప్రోత్సహించి, కోళ్ల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు గాను భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ఆరు పథకాలను ఆమోదించింది. ఈ పథకాలు 1958 ఏప్రిల్ 1 వ తేదీన ప్రారంభించబడతాయి. మూడేళ్లపాటు నిర్వహించబడుతాయి.

# క్రయ, విక్రయాలకు మేనేజింగ్ ఏజెంట్ల నియామకం

### కంపెనీ శాసనంలోని నిబంధనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—ఒక కంపెనీ మేనేజింగు ఏజంటు లేక ఆయన సహచరుడు ఆ కంపెనీ క్రయ విక్రయాల ఏజెంటుగా నియమించే విషయంలోను, వస్తువుల క్రయ విక్రయాల విషయంలో, ఆ మేనేజింగు ఏజెంట్ లేక ఆయన సహచరుడు ఆ కంపెనీతో చేసుకొనే కంట్రాక్టుల విషయంలోను కొన్ని పరిమితులను విధించే 1956 వ సంవత్సరపు కంపెనీల శాసనంలోని 356, 357, 358, 359 360 సెక్షనులను అన్ని కంపెనీలు దృష్టికి తెస్తూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

పై సెక్షనులలో పుదహరించబడిన అంశాల మేరకు ఏదైనా ఒక కంట్రాక్టు 1956 ఏప్రిల్ ఒకటవ తేదీన అమలులో వుంటే 1958 మార్చి 1 వ తేదీకి (అంతకు ముందే రద్దు కాకపోతే) రద్దు కాగలదని 361 వ సెక్షను నిర్దేశిస్తున్నది. 1958 ఫిబ్రవరి 28, వ తేదీ తర్వాత కూడా అట్టి కంట్రాక్టును పొడిగించాలంటే, దానిని 356 —360 సెక్షన్ల మేరకు మార్పు చేయడంగాని లేక కొత్తగా కంట్రాక్టు చేసుకోడం గాని జరగాలని యీ ప్రకటనలో వెల్లడించబడింది.

## ప్రాచీన వ్రాతప్రతుల ప్రచురణ

### భారతీయ శాస్త్ర వ్యవహారాల సంఘం సిఫారసులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి14—భారతీయ శాస్త్ర వ్యవహారాల సంఘం ఆరవ సమావేశం నిన్న యిక్కడ జరిగింది. కేంద్ర విద్యామంత్రిత్వ శాఖకుచెందిన సాంస్కృతిక కలాపాలు వ్యాయామ విద్యాశాఖల అధిపతి, శ్రీ పి యస్. కిర్పాల్ అధ్యక్షత వహించారు.

ప్రాచీన వ్రాత ప్రతులను ప్రచురించే విషయం యీ సమావేశంలో చర్చించబడింది. ఈ సందర్భంలో20 మూల్యమైన వ్రాత ప్రతులు ప్రచురణకు ఎన్నిక చేయబడ్డాయి. ఈ వ్రాత ప్రతులలో ఎక్కువ భాగం సంస్కృతం, పర్షియన్ భాషల లోనివి.

మద్రాసు విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ రాఘవన్ సేకరించిన వ్రాత ప్రతుల కేటలాగును ప్రచురించవలసిందిగా మద్రాసు విశ్వవిద్యాలయానికి యీ సంఘం సిఫారసు చేసింది.

ఇద్దరు ఉద్యోగులను, వారిలో సంస్కృతం బాగా వచ్చినవారు ఒకరు వుండాలి.అమెరికా పంపి భారత దేశానికి వుపయోగకరమైన వాటిని సేకరించాలని నిర్ణయించబడింది. ఈ సమావేశానికి యీ క్రింది వారు హాజరైనారు: డాక్టర్ సునీతి కుమార్ ఛటర్జీ, డాక్టర్ పి. వి. కేన్, డాక్టర్ కె. వి. నీలకంఠ శాస్త్రి, డాక్టర్ యం. నిజాముద్దీన్, శ్రీ విశ్వబంధు శాస్త్రి, శ్రీ ఆర్. యన్. దండేకర్, డాక్టర్ వి. రాఘవన్.

## తాజ్‌మహల్

### 'అన్ని కాలాలకు మంచి పెట్టుబడి'

బొంబాయి, ఫిబ్రవరి 15—ఆగ్రాలో తాజ్‌మహల్ నిర్మాణానికిగాను ఖర్చుపెట్టబడిన సొమ్ము సద్వినియోగం చేయబడినట్టేనని,దీనిని అన్ని కాలాలకు మంచి పెట్టుబడిగా పరిగణించవచ్చునని అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పెర్ జాకోబ్సన్ అభిప్రాయం.

లోగడ మధ్య యుగాలలో తాజ్‌మహల్‌వంటి నిర్మాణాలకు ఖర్చుపెట్టబడిన సొమ్ము ఆర్థికంగా చూస్తే దుబారా చేయబడినట్టు దానినిగానే పరిగణించవచ్చునన్న సూచనను ఖండిస్తూ పత్రికా విలేకరుల గోష్ఠిలో శ్రీ జాకోబ్సన్ ఇలా అన్నాడు.

''నిజానికి మన కళ్లముందే, మన తరంలోనే రెండు ప్రపంచయుద్ధాలకు విపరీతంగా డబ్బు ఖర్చుపెట్టబడింది. తన ప్రియురాలిపట్ల తనకు గల ప్రేమకు చిహ్నంగా ఒక వ్యక్తి నిర్మించిన స్మారక చిహ్నం, చరిత్రలో అత్యంత విజయవంతమైన ఒకయుద్ధంకంటే విశేషంగా మానవజాతికి ప్రయోజనకారి అయింది.

''ఇక డబ్బుదృష్టిలో చూస్తే, దానిని చూడ్డానికి అనేక దేశాలనుంచి యాత్రికులు వస్తారు. దీనిని అమూల్యమైన ఆస్తిగా పరిగణించవచ్చు''

పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగించబోతూ, తను, తన భార్య తాజ్‌మహల్‌ను చూసినమని, అది తన కెంతో ఆనందం కలిగించిందని అనేసరికి, దానిపై చర్చ పై విధంగా జరిగింది.

## పాత హైదరాబాద్ నూలుమిల్లు కార్మికులకు నష్టపరిహారం

హైదరాబాద్, ఫిబ్రవరి 14—1954 లో రద్దుచేయబడిన పాత హైదరాబాద్ నూలు మిల్లులో పనిచేసిన దాదాపు 1,673 మంది కార్మికులకు నష్టపరిహారం చెల్లించబడుతున్నది. వారికి నష్టపరిహారంగా మొత్తం 37,000 రూపాయల సొమ్ము చెల్లించబడగలదని తెలుస్తున్నది.

లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో కార్మికులకు నష్టపరిహారం చెల్లించబడుతున్నది.

## పోస్టుకార్డులు: మనియార్డర్ ఫారాలు

మద్రాసు, ఫిబ్రవరి 14—ప్రధాని నెహ్రూగారు నిన్న ఢిల్లీలో తను కలుసుకున్నప్పుడు పోస్టు కార్డులను, మనియార్డర్ ఫారాలను ఇంగ్లీషు, హిందీ భాషలలో ముద్రించవలసిందిగా తను ఉత్తరువు చేసినట్లు ప్రధాని తనకు చెప్పినారని శ్రీ ఎన్. వెల్లస్వామి ఎం.పి. నేడొక ప్రకటన చేశారు.

# ఆసియా రాజకీయ వేత్తలు

### శ్రీ లాడ్జ్ జోహారులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—మిత్రరాజ్య సమితిలో అమెరికా శాశ్వత ప్రతినిధి శ్రీ హెన్రీ కాబెట్ లాడ్జ్ నేటి సాయంత్రం విజ్ఞాన భవన్‌లో జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఆసియా రాజ్యాల నాయకుల రాజకీయ చతురతకు, విజ్ఞానానికి జోహారు లర్పించారు.

ఆసియా రాజ్యాల ప్రాబల్యం వృద్ధిగాంచుతున్నందున మిత్రరాజ్యసమితి భవితవ్యం గురించి మీ అభిప్రాయమేమిటని ప్రశ్నించగా, ఆసియా రాజ్యాల నాయకులు రాజకీయ చతురతతోను, విజ్ఞతతోను వ్యవహరిస్తున్నారని, ప్రతి సమస్యను దాని మంచి చెడ్డల దృష్టితోనే ఆసియా రాజ్యాలు పరిశీలిస్తున్నవని, అందుచేత మిత్రరాజ్యసమితివిజ్ఞతతో వ్యవహరించడానికి ఆసియా రాజ్యాలు దోహదమిస్తున్నవని శ్రీ లాడ్జి అన్నాడు.

శ్రీ హెన్రీ కాబెట్ లాడ్జి అమెరికా మంత్రివర్గ సభ్యుడు. అమెరికా ప్రభుత్వానికి ఆసియా దేశాల ప్రభుత్వాలకు పరస్పరం సుహృద్భావ సంబంధాలను నెలకొల్పడంతో తన పర్యటన జయప్రదమైనదని వివరిస్తూ, ఇండియాలో తయారు చేయబడిన కార్యక్రమాలు, అవి అమలు జరుపబడుతున్న విధానం, అభ్యున్నతి పొందుతున్నట్టు ఇండియాలో అందరికీ కలిగివున్న అభిప్రాయం చూచి తను చాలా హర్షిస్తున్నానని ఆయన అన్నాడు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ వద్ద నుంచి ప్రధాని పండిట్ నెహ్రూకు తను తెచ్చిన లేఖను గురించిగాని, శ్రీ ప్రధాని నెహ్రూతో తను జరిపిన చర్చలను గురించిగాని తానేమీ చెప్పబోవడం లేదని కూడా శ్రీ లాడ్జి అన్నాడు.

శిఖరాగ్ర సమావేశం గురించి అమెరికా వైఖరిపై అనేక ప్రశ్నలు అడగబడినవి. శిఖరాగ్ర సమావేశానికి ముందుగా ఏర్పాట్లు జరుగవలసివున్నవని, ఇలాంటి సమావేశంలో చర్చించబడవలసిన విషయాలను గురించి ముందుగా రాయబారులు సమావేశమై అంగీకారానికిరావల్సివుంటుందని శ్రీ లాడ్జి అన్నాడు. అగ్ర నాయకులు సమావేశమై, చర్చించి వారు ఒడంబడికకు రావలసిన అంశాలకు ప్రాతిపదికలను ముందుగా వివిధ దేశాల ప్రతినిధులు తయారు చేయవలసివుంటుందని కూడా ఆయన అన్నాడు.

ఇలాంటి చర్చలు ముందుగా జరగడం ఎలా అవసరమవునో వివరిస్తూ, సూయజ్ వివాదం సందర్భంలో శ్రీ కృష్ణమీనన్‌తో ముందుగా తను చర్చలు తను చర్చలు జరిపి ఒక ఒడంబడికకు రాగలిగినందుకే, ఆ సమస్యపై మిత్రరాజ్యసమితిలో సమాధానాన్నిసాధించగలిగామని, అదే విధంగా గాజాకు సమితి సైనిక దళాన్ని పంపే విషయంలో కూడా ఒడంబడికను సాధించగలిగినామని శ్రీ లాడ్జి అన్నాడు.

రష్యాతో సన్నిహిత సంబంధాలు వృద్ధిపొందడానికి తను సుముఖుడనని వివరిస్తూ, అమెరికా, రష్యాలు కలిసి ఆస్ట్రియాను శాంతి సంధిని రూపొందించి, ఆస్ట్రియా నుంచి తమ సేనలను ఉపసంహరించగలిగినవని అన్నాడు.

గత మూడు మాసాలలో అమెరికా, రష్యాల సాంస్కృతిక సంబంధ బాంధవ్యాలనునెలకొల్పగొనగలిగినవని కూడా వివరిస్తూ, ముందు ప్రాతిపదికలు తయారు చేయబడినప్పుడు ఒడంబడికకు రావడం సాధ్యం కాగలదని నిరూపించడానికి తానీ సంగతి ఉదహరించినట్టు పేర్కొన్నాడు.

మిత్రరాజ్యసమితిలో చైనా సభ్యత్వ సమస్యను గురించి మాటాడుతూ, దానికి తానే ప్రతికూలుడనని స్పష్టపరిచాడు. కొరియాలో చైనా దురాక్రమణ జరిపినట్టుగా జనరల్ అసెంబ్లీ తీర్మానించినందున మిత్రరాజ్యసమితి శాసనం ప్రకారం శాంతికాంక్షిస్తున్నరాజ్యంగా చైనాను పరిగణించడానికి వీలులేదనిచెబుతూ, టిబెట్‌ను చైనా ఆక్రమించుకొనడం కూడా దాని దురాక్రమణ వాంఛకు మరొక నిదర్శనమని శ్రీ లాడ్జి అన్నాడు.

ఈజిప్టుపై బ్రిటన్, ఫ్రాన్సుల దురాక్రమణ సంగతి ఆయన దృష్టికి తేగా ఈజిప్టు నుంచి తమ సేనలను బ్రిటన్, ఫ్రాన్సులు ఉపసంహరించుకున్నవని పేర్కొని, నాటిని దురాక్రమణ సరులుగా సమితి నిర్ణయించలేదని కూడా ఆయన అన్నాడు.

ఈజిప్టు, సిరియాల సంకీర్ణంతో ఏర్పాటు చేయబడుతున్న యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్‌ను గురించి మీ అభిప్రాయమేమిటని ప్రశ్నించగా, ఆ సంగతిని గురించిటా ఇప్పుడే ఏమీ చెప్పజాలనని, పరిస్థితులను గమనించవలసివున్నదని అన్నాడు.

ఇన్న ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ ఎఫైర్స్ ఆధ్వర్యాన జరిగినసభలో శ్రీ లాడ్జి ప్రసంగిస్తూ, అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదల దానంతట అదే ప్రారంభం కాగలదని, ఆయుధ విసర్జన సమస్యపై ఒడంబడిక కుదిరితే అని అట్టి ఒడంబడిక కుదిరినానాడు [illegible] నిర్ధారించడానికి ఎవరు చేయగలిగే సంగతి ఏమీ వుండదని కూడా అన్నాడు.

అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం తప్పించడానికి అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదల ఎంత ఎక్కువ ముఖ్యమో అంతగానూ ఆయుధ విసర్జన సమస్యపై ఒడంబడిక జరగడం కూడా ముఖ్యమైందని తన దేశం భావిస్తున్నదని ఆయన అన్నాడు.

అమెరికా ప్రతిపాదన అమోదించబడిననాడు ముందు నిలిపివేయబడేవి అణ్వస్త్ర పాటవ పరీక్షలేనని, ఆయుధ విసర్జన కార్యక్రమంలో [illegible] అంశాలు అన్నీ తరువాత క్రమక్రమంగా అమలు జరుగగలవని అన్నాడు.

### కాశ్మీర్ సమస్య

కాశ్మీర్, టునీసియా సమస్యలపై మాట్లాడనప్పుడు [illegible] శ్రీ లాడ్జి నవ్వుతూ తన రాజకీయ చతురతను ప్రదర్శించాడు.

కాశ్మీర్ సమస్యను గురించి ఇలా అన్నాడు:—

''డాక్టర్ గ్రాహం ఇప్పుడు ఈ ప్రాంతంలో వుండగా కాశ్మీర్ సమస్యను గురించి ప్రస్తావించడం నాకు తగదు.''

శ్రీ కృష్ణమీనన్‌కు జోహారు లర్పిస్తూ అనేకసార్లు ప్రపంచ శాంతి సాధనకు ఆయన విజ్ఞతతో వ్యవహరించినాడని, శ్రీ లాడ్జి అన్నాడు.

చైనాలో నిర్బంధించబడివున్న అమెరికన్ వైమానికుల విడుదల జరగడానికి కారణం సమితిలో ఇండియా చేసిన కృషియేనని శ్రీ లాడ్జి అన్నాడు.

# ఇండియా, పాకిస్తాన్‌ల ఏక సంస్కృతి

## మౌలానా అజాద్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—రాజకీయ కారణాల వల్ల ఇండియా, పాకిస్తాన్‌లు ఒకదాని నుంచి ఒకటి వేరు చేయబడి వున్నప్పటికీ, నిజానికి ఈ రెండు దేశాల ప్రజలు ఒకే కుటుంబానికి చెందినట్టి వారని, వారి సాంస్కృతిక జీవనాన్ని విభజించడానికి ప్రయత్నించడం ఉభయ వర్గాలకు కూడా నష్టదాయకమే కాగలదనీ ఇండియా విద్యా మంత్రి మౌలానా అబుల్‌కలాం అజాద్ నేడిక్కడ అభిభాషించారు.

ఇండియా సాంస్కృతిక సంబంధాల సంఘం వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ ఆయన పై విధంగా పేర్కొన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధులుగా ఈ సమావేశానికి ఇప్పటి పాక్ హైకమిషనర్ ప్రెస్ అటాచీ శ్రీ ఎస్. ఎమ్. కుతుబ్, ఎల్చరల్ అటాచీ శ్రీ ఖలీద్ ఆలీ హాజరైనారు.

ఇండియాకు, విదేశాలకు మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందింపజేసే నిమిత్తం 1950 లో ఈ సంఘం స్థాపించబడింది.

ఈ సంఘ సమావేశానికి తొలిసారిగా హాజరైన పాకిస్తాన్ ప్రతినిధులకు స్వాగతం చెబుతూ "మన ఉభయ దేశాల మధ్య స్నేహబంధం దృఢతరం కాగలదనడానికి ఇది మరొక తార్కాణమని అనుకుంటున్నా"నని మౌలానా ఆజాద్ పేర్కొన్నారు.

ఈ సంఘ స్థాపనోద్దేశాలను గురించి సంగ్రహంగా పరీక్షిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ఈ సంఘం స్థాపించబడిన పిమ్మట, ఇండియాకు వ్యతిరేకంగా పాకిస్తాన్ సాగిస్తున్న ప్రచారం ఫలితంగా ఇండియాను గురించి తాము ఎంతటి అపోహలను కలిగి వున్నదీ పశ్చిమ ఆసియా దేశాలు గ్రహించాయి. పాకిస్తాన్ ఇండియాకు వ్యతిరేకంగా సాగించిన ఈ దుష్ప్రచారం ఫలితంగా, భరత ఖండం మతం ప్రాతిపదికపై ఇండియా, పాకిస్తాన్‌లుగా విభజించబడిందనే అపోహ ముస్లిం దేశాలలో ఏర్పడింది. ఇండియా అంటే హిందూ మతస్థుల దేశమని ఆ దేశాలు భావిస్తూ వచ్చాయి.

"ఈ సందర్భంలో వెనుకజరిగిన ఒక ఉదంతం తెల్పగోరుతున్నాను. శ్రీ సయ్యద్ హుస్సేన్ ఇండియా రాయబారిగా ఈజిప్టుకు వెళ్లినప్పుడు ఇండియాకు రాయబారిగా ముస్లిం నియమించబడవచ్చుననే విషయాన్ని ఈజిప్షియన్‌లు నమ్మలేక పోయారు. ఈజిప్షియన్ పత్రికలన్నీకూడా సయ్యద్ హుస్సేన్ ఈజిప్టుకు నియమించబడిన తొలి పాకిస్తాన్ రాయబారిఅని ప్రకటించాయి. ఈసంగతి తెలియవచ్చిన పిమ్మట, ప్రజలలో ఈ అపోహను తొలగించవలసిందిగా శ్రీ హుస్సేన్ ఈజిప్షియన్ ప్రభుత్వానికి వ్రాయవలసివచ్చింది. అప్పుడు, వాస్తవాన్ని వివరిస్తూ ఈజిప్షియన్ ప్రభుత్వం ఒక అధికార ప్రకటన చేసింది.

"ఈ సంఘం స్థాపించబడి దాదాపు రెండేళ్లు గడిచేలోపున ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అంతవరకు ఇండియాపట్ల విశ్వాసం వుంచజాలనివారే యిప్పుడు దానికి ఆప్త మిత్రులైనారు.

"ఈ సంఘానికి చెందిన పశ్చిమ ఆసియా టర్కీ, ఈజిప్టు వ్యవహారాలశాఖ అరబిక్ భాషలో మూడేసి మాసాలకొకసారి "తకఫత్—ఉల్—హింద్" అనే పత్రికను ప్రచురిస్తున్నది. ఈ పత్రికలో ప్రచురించబడుతున్న వ్యాసాలు ముస్లిం ప్రపంచంలో అమిత శ్రద్ధాశక్తులను, ఉత్తేజాన్ని కలిగిస్తున్నవి. ఇండియాను ఇప్పుడవి ఒక నూతన నావబోధంతో దర్శిస్తున్నవి. ఇలాగే, ఈ సంఘం తరఫున కలకత్తాలోని ఇండో—ఇరాన్ సొసైటీ పర్షియన్ భాషలో "హింద్—వా—ఇరాన్" అనే త్రైమాసిక పత్రికను ప్రచురిస్తున్నది.

"తరవాత, ఈ సంఘంలో ఆగ్నేయ ఆసియా వ్యవహారాల శాఖ ఒకటి కూడా ఏర్పాటు చేయబడింది. ఇది "ఇండో—ఏషియన్ కల్చర్" అనే పత్రికను ప్రచురిస్తున్నది. ఈ పత్రిక బౌద్ధ చరిత్రను, తత్వాన్ని, సంస్కృతిని గురించి అధ్యయనం చేసే విద్యార్థుల ఆదరాన్ని విశేషంగా చూరగొంటున్నది."

పిమ్మట, మౌలానా అజాద్ ఇతర దేశాలలో భారతీయ ఉపాధ్యాయులు, విద్వాంసులు అమలు జరుపుతున్న కార్యకలాపాలను గురించి, విదేశీయ విద్యార్థులకు ఇండియాలో కల్పించబడుతున్న సౌకర్యాలను గురించి సంగ్రహంగా ముచ్చటించారు.

పెద్ద పెద్ద నగరాలలో అంతర్జాతీయ వసతి గృహాల నిర్మాణానికి యోచన జరుగుతున్నదనీ, కలకత్తాలోయిందు నిమిత్తం స్థలం కూడా సంపాదించబడిందనీ ఆయన అన్నారు.

అనంతరం ఈ సంఘం ఉపాధ్యక్షుడు ఆచార్య కలేల్కార్ ప్రసంగిస్తూ సాంస్కృతిక సమన్వయ సాధనకై తమ సంఘం కృషి చేస్తున్నదనీ, ఇది ప్రపంచంలో రాజకీయ సంఘర్షణలు తగ్గేటట్టు చేయడానికి విశేషంగా దోహదం చేయగలదనీ పేర్కొన్నారు.

కార్యదర్శి శ్రీ ఇమాం రహ్మాన్ సంఘం కృషిని వివరిస్తున్న నివేదికను చదివి వినిపించారు.


ఇవి కవిరాజ్ ఎన్. ఎన్. సేన్
వారివి కాబట్టి
నూటికి నూరుపాళ్లు నమ్మకమైనవి.

**వాసకారిష్ట:** దగ్గు, జలుబు, రొమ్ము పడిశం, శ్వాసకోశపుజబ్బులు, ఉబ్బసం తదితర రొమ్ము పుపిరితిత్తుల వ్యాధులకు రామబాణము.

**కస్తూరి కల్ప రసాయన:** ఇది కస్తూరితో తయారుచేయబడిన సుప్రసిద్ధ ఔషధరాజము. గుండెకు బాగా బలం కలిగించే టానిక్కు.

**అమృతవల్లి కషాయ:** ఇది శ్రేష్ఠమైన రక్తపు టానిక్కు. పాండు రోగము, వాతం, చర్మవ్యాధులు, బలహీనత వగైరాలకు అమోఘంగా పని చేయును.

**బృహత్ అమృతవల్లి కషాయ:** రక్తమును శుద్ధి చేయును. రక్తం విషమెక్కిన సందర్భంలోను, మొండి కురుపులు, వ్రణములు వగైరాలకు రసపాక్కులకు బాగా గుణమిచ్చును.

ఆంధ్రలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: సి. ఆర్. గోపాల్ బ్రదర్స్, ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఉచిత సలహాకు, మందులు వ్రాసి ఇచ్చేందుకు దయచేసి మాకు వ్రాయండి:
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కొ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19, లోయర్ చిట్‌పూర్ రోడ్డు, కలకత్తా-1.


# పాకిస్తాన్ ముస్లింలీగ్ అధ్యక్ష పదవికై కీచులాట

## నిష్తార్ మృతి ఫలితంగా సంభవమట

కరాచీ, ఫిబ్రవరి 15—

సర్దార్ అబ్దుర్ రాబ్ నిష్తార్ కాలధర్మం చెందడం కారణంగా పాకిస్తాన్ ముస్లింలీగ్ అధ్యక్ష పదవికి తీవ్రమైన పోరాటం చెలరేగనున్నదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

లీగ్ అధ్యక్షపదవి లీగ్‌లో కీలకమైనదిగా పరిగణించబడుతున్నది. దేశ రాజకీయగతిలో పెద్ద పలుకుబడిగల అసంఖ్యాకులైన నిర్వాసితులు లీగ్‌ను సమర్థిస్తున్నారు.

పార్టీ నియమనిబంధనల ప్రకారం లీగ్ అధ్యక్షుడినికి నియంతృత్వాధికారాలు ఉన్నాయి. వీటికి తోడు నిష్తార్ వ్యక్తిత్వం అధ్యక్షపదవికి మరింత విలువనిచ్చింది.

లీగ్ అధ్యక్ష పదవికి ప్రస్తుతం పోటీ పడుతున్న అభ్యర్థులు వీరు: పాకిస్తాన్ మాజీ ప్రధాని ఖ్వాజా నజీముద్దీన్, అవిభక్త భారతంలో ప్రముఖ లీగ్ నాయకుడు మహమ్మదాబాద్ రాజాసాహెబ్, తూర్పు పాకిస్తాన్ లీగ్ నాయకుడు మౌల్వీ తమీజుద్దీన్. వీరుకాక మరొక మాజీ ప్రధాని శ్రీ ఐ. ఐ. చుంద్రీగర్, జనాబ్ జిన్నా సోదరి మిస్ ఫాతిమా జిన్నా, పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీ ముస్లింలీగ్ పార్టీ నాయకుడు సర్దార్ బహదూర్‌ఖాన్ కూడా అధ్యక్ష పదవికి సూచించబడుతారని వదంతులు వ్యాపించాయి.

నూతనాధ్యక్షుడు పార్టీవారిని కలుపుకుని రాగల వర్తిత్వం కలవాడేగాక, ఎదురు తిరిగి వెళ్లిపోయిన వారిని తిరిగి లీగ్‌లో చేర్పించగల సమర్థుడుగా వుండాలని పార్టీలోని తంత్రజ్ఞులు విశ్వసిస్తున్నారు. ప్రస్తుతం పశ్చిమ పాకిస్తాన్‌లోను, కేంద్రంలోను అధికారం చిక్కబట్టుకున్న రిపబ్లికనులు ఈలాటి ఎదురు తిరిగిన వారేననీ—ఎందుకంటే రిపబ్లికన్‌లలో అధిక సంఖ్యాకులు మూడు సంవత్సరాల క్రితం లీగ్‌లో వున్న వారేనని వీరంటున్నారు. వీరు గనుక తిరిగి లీగులోకి వస్తే, ముస్లింలీగ్ మరల అధికారానికి రాగలదని వీరి ఊహ.

ఈ అంచనాలలో అలాటి వ్యక్తిపట్ల ప్రెసిడెంట్ మీర్జా అవలంబించే వైఖరి కూడా ముఖ్యమని, మీర్జా అనుమానితుడుగా వుంటే రిపబ్లికన్ సహకారంతోగాని, సహకారం లేకగాని మరల లీగ్ అధికారానికి రావడం సులభమని వీరు భావిస్తున్నారు.

ఈ దృష్టితో ఆలోచిస్తే, "ప్రెసిడెంటుకు సన్నిహితులైనట్టు" తాము భావిస్తున్న నజీముద్దీన్ కాని, ముహమ్మదాబాద్ రాజాసాహిబ్ గాని లీగ్ అధ్యక్షులు కావచ్చునని ఈ పరిశీలకులు అంటున్నారు.

పార్టీ అధ్యక్షునికి, పాకిస్తాన్ అధ్యక్షునికి—ప్రెసిడెంట్ మీర్జాకు, సర్దార్ నిష్తార్‌కు కలిగినట్టే ఘర్షణ కరగే అవకాశ ముందనే విషయంకూడా ఈ సందర్భంలో అనుకుంటున్నారు.

రాబ్ నిష్తార్ పట్ల లీగ్ సభ్యులకు, ప్రజాసామాన్యానికి ఎంత గౌరవాదారా లుండేదీ నిన్న స్పష్టమైంది. నిష్తార్ భౌతికకాయం ఎక్కడ ఖననం చేయాలనే విషయమై ప్రధాని మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్‌కు, ముస్లింలీగ్ నాయకులకు మధ్య వాద వాదాలు జరిగాయి. మాజీ ప్రధాని చుంద్రీగర్‌తో సహా లీగర్లు ఆయన భౌతికకాయం ఖననం జనాబ్ జిన్నా సమాధి ప్రక్కనే జరగాలని వాదించారు.

జనాబ్ జిన్నా మజార్‌ను (సమాధిని) జాతీయమైన సమాధిగా అభివృద్ధి చేయదలచింది. జనాబ్ జిన్నా మజార్‌ను జాతీయ స్థలంగా భావిస్తామే గాని, ఇతరులది కాదని లీగ్ వారికి నూన్ ఎంత నచ్చజెప్పినా ప్రయోజనం లేనందున ఈ విషయం నిర్ణయించడానికి నేషనల్ అసెంబ్లీలోని ముస్లిం సభ్యులందరినీ సమావేశ పరిచాడు. ఈ సమావేశంలో ముస్లింలీగర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు అతిక్రమించి ప్రవర్తించడానికి పుద్యమించారని నూన్ తెలిపాడు. కాని, తుదకు ప్రభుత్వం లీగర్ల మాటకు లొంగవలసివచ్చింది. నిష్తార్ భౌతిక కాయం జనాబ్ జిన్నా, లియాకత్ అలీఖాన్‌ల మజార్ల పక్కనే ఖననం చేయడానికి అంగీకరించవలసి వచ్చింది. ఈ వాద వివాదం పరిణామాలు నిన్న రాత్రి శ్మశానభూమిలోను కనిపించాయని వార్తలు వచ్చాయి. అక్కడ నూన్, తదితర ప్రభుత్వ నాయకుల మీద రాళ్లు రువ్వబడ్డాయి. ముస్లింలీగు వారు మాత్రం ఈ రాళ్లు విసరడం, నూన్, తదితరులను వెక్కిరించడం ముందు అనుకున్న ప్రకారం చేసినవి కావని అంటున్నారు. అసంఖ్యాక జనసమూదాయంలో ఎవరో అల్లరి చిల్లరివారు కొందరు నూన్ ప్రతికూల నినాదాలుచేసి, రాళ్లు విసిరి వుండవచ్చునని వా రన్నారు. ప్రత్యక్ష సాక్షులు మాత్రం లీగ్ వలంటీర్లు, లీగ్ సానుభూతిపరులు నూన్ ప్రభుత్వ ప్రతికూల నినాదాలు చేసి రాళ్లు రువ్వారని అంటున్నారు.

ఈ రాళ్లు కొందరు ముస్లింలీగ్ నాయకులపైన కూడా పడ్డాయి.

ఈ దుర్ఘటన సంగతి ఏమైనా, నిష్తార్ పాకిస్తాన్ ప్రజాదరం పొందిన నాయకుడని, ఆయన స్థానంలో అలాటివాడు మరొకడు దొరకడం కష్టమని మాత్రం నిన్నటి అంత్యక్రియల సందర్భంలో రుజువైంది.

# షేక్ అబ్దుల్లా ప్రసంగాలు

## మతప్రసక్తి రాహిత్య దృష్టికి భంగకరమని లోకసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—నేడు లోకసభలో ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చలు జరిగినప్పుడు షేక్ అబ్దుల్లా ప్రసంగాలను, కాశ్మీర్ ప్రభుత్వం మతప్రసక్తి రహితత్వ దృష్టిని ధ్వంసం చేయడానికి అబ్దుల్లా తన రాజకీయ ప్రసంగాలకు మసీదులనే ఎన్నుకునే తీరును పలువురు విమర్శించారు.

శ్రీమతి రేణుకారాయ్, డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్, చాగ్లా కమిషన్ విచారణ దృష్టితో సర్వస్వతంత్రాధికారాలుగల కార్పొరేషన్‌లను గురించి ప్రసంగించారు. ఆమె ఇలాటి సర్వస్వతంత్రాధికారాలు, అర్ధస్వతంత్రాధికారాలుగల కార్పొరేషన్‌ల కార్యకలాపాలను గురించి ప్రభుత్వం చాల జాగ్రత్తగా వుండాలని అనగా, డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ ఇలాటి సర్వస్వ తంత్రాధికారాలు గల కార్పొరేషన్‌లనుంచి ప్రభుత్వోద్యోగులను తొలగించి, ప్రత్యేక శిక్షణ పొందిన వారిని నియమించాలన్నాడు.

నేటి చర్చలలో తొలిసారిగా ప్రసంగించిన శ్రీ డి. ఎ. కట్టి (రిపబ్లికన్—మైసూర్) బౌద్ధమతం స్వీకరించిన నిమ్నజాతులకు, అనాది జాతులకు ఉద్యోగాలలో మునుపటిలాగే ప్రత్యేకించడం వుండాలన్నారు. అవసరమైతే దీనికోసం రాజ్యాంగంలో తగు సవరణలు కూడ జరుపాలని అన్నాడు. డాక్టర్ అంబేద్కర్ మరణానికి గల కారణాల దర్యాప్తు నివేదికను లోక సభకు అందజేయాలని ఆయన అన్నాడు.

శ్రీమతి రేణుకారాయ్ (కాంగ్రెస్—పశ్చిమ బెంగాల్) పరిపాలన వ్యవస్థ కాలానుగుణంగా వుండడానికి రెడ్ టేపిజం తొలగించాలన్నారు.

డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ (కాంగ్రెస్—బీహార్) ప్రసంగిస్తూ, ఇండియాలోని పోర్చుగీస్ స్థావరాల విముక్తికి ఆయుధాలను వినియోగించాలని, పరిస్థితి మారడంవల్ల అహింసా విధానంకూడా మారాలని, దురాక్రమదారులు ఏ పద్ధతినైనా తొలగించబడాలని అన్నాడు. బాంగలా డాము విషయంలో బ్రిటిష్, అమెరికన్ కంపెనీలు పాకిస్తాన్‌కు యిచ్చిన హామీని డాక్టర్ గ్రాహం దృష్టికి తేవాలని, షేక్ అబ్దుల్లా కోసం ఢిల్లీలో పనిచేసే వారిపై నిఘా వుంచాలని కోరాడు.

శ్రీ రఘునాథ్‌సింగ్ (కాంగ్రెస్—యు. పి.) సంయుక్త నౌకా బల విధానంకోసం భారత ప్రభుత్వం హిందూ మహాసముద్రం విషయమై బర్మా, లంక మున్నగు దేశాలతో సంప్రతింపులు జరుపాలన్నాడు.

### ప్రపంచ సమాఖ్య

రాజా మహేంద్ర ప్రతాప్ (స్వతంత్ర—యు. పి.) ప్రసంగిస్తూ, ప్రపంచ శాంతి సైనిక బలాన్ని పెంచుకోడం వల్ల ఏర్పడదని, ప్రపంచ జాతుల సమాఖ్య ఏర్పడడం వల్లనే శాంతి నెలకొనగలదని అన్నాడు. అలాటి ప్రపంచ సమాఖ్యకు హానోలులూ రాజధాని కావాలని, ఆసియా, యూరోప్, ఆఫ్రికా, ఉత్తర దక్షిణ అమెరికాలు సర్వస్వతంత్రాధికారంగల రాష్ట్రాలుగా వుండాలని, యూరోప్ మూడు జిల్లాలుగా—ఓరియంటల్, నార్డిగ్, లాటిన్ అని విభజించబడాలని అన్నాడు.

శ్రీ ఏ. బి. వాజ్‌పేయీ (జనసంఘ్—యు. పి.) ప్రసంగిస్తూ, అంతర్జాతీయ సైన్యం జోక్యం కలిగించడంకోసం పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యలో ఏదో దొంక తిరుగుడు తెచ్చిపెట్ట గలదని పాకిస్తాన్ ఇదివరకే పరమాణ్వాయుధాలను సరఫరా చేయవలసిందని కనుక భారత రక్షణ సైన్యాన్ని బలపరచి, ప్రజలు మనస్సులలో విశ్వాసం పాదుకొల్పాలని కోరాడు.

షేక్ అబ్దుల్లా చర్యలను ఆయన విమర్శిస్తూ, షేక్ అబ్దుల్లా జాతీయ వాదికాదు, మతపక్షపాతి అని జనసంఘ్ ప్రభుత్వానికెప్పుడో హెచ్చరించిందని. ఇటీవల అబ్దుల్లా చేసిన ప్రసంగాలు జనసంఘ్ అభిప్రాయం సరైందని నిరూపించాయని అన్నాడు.

పంజాబులో ఆత్యయిక పరిస్థితి ఏర్పడింది గనుక ప్రెసిడెంట్ పరిపాలన అమలుపరచాలని అన్నాడు.

శ్రీ వినాయక్‌రావ్ విద్యాలంకార్ (కాంగ్రెస్—ఆంధ్ర ప్రదేశ్) ప్రసంగిస్తూ, భారతదేశం అణ్వస్త్రాలను తయారుచేయగలిగితే, చేసి చూపాలని, ఎవరిపైనా ప్రయోగించ నక్కర లేదని అన్నారు.

ఇకమీద నెలకొల్పబోయే ఉక్కు కార్ఖానా ఇనుము, బొగ్గు విరివిగా దొరుకుతున్న ఆంధ్ర ప్రదేశ్‌లోని రామగుండంలోనే నెలకొల్పాలని అన్నారు.

తర్వాత లోకసభ అవధివార కార్యక్రమం ప్రారంభమైంది.

# ప్రెసిడెంట్ ప్రసాద్‌కు జహీర్‌షా ఆహ్వానం

## ఆఫ్ఘనిస్తాన్‌కు రావలసిందిగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—ఆఫ్ఘన్ రాజు జాహిర్ షా ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను తన దేశానికి ఆహ్వానించాడు.

జహీర్ షా ఆహ్వానానికి డాక్టర్ ప్రసాద్ ధన్యవాదాలర్పిస్తూ, తగిన అవకాశం వచ్చినప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌కు సంతోషంతో వస్తానని అన్నారని నేడు అధికార ప్రకటన వెలువడింది.

### జహీర్ షాచే రోజా షరీఫ్ సందర్శనం

చండీఘర్, ఫిబ్రవరి 15—ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్ షా భాక్రా—నంగల్ ప్రాజెక్టు నుంచి న్యూఢిల్లీకి తిరిగివస్తూ సర్‌హింద్‌లోని షేక్ అహమద్ ఫరూక్ సర్‌హిందీ సమాధిని దర్శించాడు. ఫరూక్ సర్‌హింద్ గొప్ప యోగి.

సందర్శనం తర్వాత ఆయన పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, "భారత దేశంలోని పుణ్యక్షేత్రాలను దర్శించాలని చిరకాలంగా నాకున్న వాంఛితం నేడు పూర్తయింది. సర్‌హింద్‌లోని రోజా షరీఫ్‌పట్ల భారత ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధ చాల ప్రశంసనీయం. నా దేశ ప్రజలకు, భారత దేశానికి మధ్య గల ఆధ్యాత్మిక సంబంధం ముందు లాగే దృఢతరంగా వుంటుంది.

### భాక్రా ప్రాజెక్టు మహాద్భుత కార్యమని ప్రశంస

నంగల్, ఫిబ్రవరి 15—జహీర్ నేడు మధ్యాహ్నం భాక్రా, నంగల్ ప్రాజెక్టును చూచిన మీదట పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, "నేను ఈ ప్రాజెక్టులో జరిగే పనులకు ముగ్ధుణ్ణయి పోయాను. ఇక్కడి ఇంజనీరింగ్ సాంకేతిక విషయాలు తెలుసుకొనడానికి మా దేశంనుంచి కొందరు ఇంజనీర్లను పంపుతాను" అని అన్నాడు.

"భారత దేశంలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, సౌకర్యాల విస్తరణకు సంబంధించినంతవరకు ఈ ప్రాజెక్టు అతి ప్రధానమనడం నిస్సందేహం. ఇది అత్యున్నత ఇంజనీరింగ్ కౌశలానికి చెందిన అద్భుతకార్యం" అని అన్నాడు.

తను ఈ ప్రాజెక్టును సగమే చూచానని, ఇది పూర్తి అయిన తర్వాత చూడగలనని అన్నాడు.

జహీర్‌షా నేడు ఉదయం ఢిల్లీ నుంచి స్పెషల్ రైలులో నంగల్‌డాం రైల్వేస్టేషనులో దిగగానే పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి సర్దార్ జ్ఞాన్‌సింగ్ రారేవాలా మున్నగు వారు ఘనస్వాగత మిచ్చారు.

# "టి. టి. కె. వంటి సమర్థుడు మరి వుండబోడు"

## మాంచెస్టర్ గార్డియన్ వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 14—ఇండియా ఆర్థిక మంత్రిగా శ్రీ కృష్ణమాచారిగారు రాజీనామా చేయడం, లండన్‌లోని పారిశ్రామిక, ఆర్థిక వర్గాలలో విపరీతమైన విచారాన్ని కలిగించిందని మాంచెస్టర్ గార్డియన్ పత్రిక, ఫైనాన్షియల్ ఎడిటర్ నేడు వ్రాశాడు.

క్లిష్ట సమయంలో అమోఘమైన ప్రజాసేవ చేయగలిగిన పదవి నుంచి శ్రీ కృష్ణమాచారిగారు విచారాన్ని కలిగించే విధంగా వైదొలగడం వల్ల, గత కొన్ని సంవత్సరాలుగా ఇండియా విధానాలవల్ల కలిగిన విసుగు, వ్యతిరేక భావాలు తొలగిపోయాయని, టి. టి. కె. వంటి సమర్థుడు మరొకరు వుండబోరని కూడా ఆ ఎడిటర్ వ్రాశాడు.

శ్రీ కృష్ణమాచారి రాజీనామా మీద బ్రిటిష్ పత్రికలలో నేడు సంపాదకీయ వ్యాఖ్యానాలు జరగలేదు. కాగా పెక్కు పత్రికలు ఈ వార్తకు హెచ్చు ప్రాధాన్యమిచ్చి ప్రకటించాయి.

# రాజకీయ ప్రవర్తనకు గుణపాఠాలు

## లంక పత్రికల వ్యాఖ్యానం

కొలంబో, ఫిబ్రవరి 15—లంకలోని రెండు ఇంగ్లీషు పత్రికలు, శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఆర్థికమంత్రి పదవికి రాజీనామా చేయడం లంకలో రాజకీయ ప్రవర్తనకు చక్కని గుణపాఠం నేర్పుతున్నదనే అభిప్రాయాలను ప్రకటించాయి.

"సిలోన్ డైలీ న్యూస్", "మార్నింగ్ టైమ్సు" పత్రికలు నేడు తమ సంపాదకీయాలలో చాగ్లా కమిషన్ నివేదికను చర్చించాయి.

ప్రజలలో ప్రతిష్ఠకు ఎంతమాత్రం భంగం కలిగినా మంత్రి తన పదవిలో వుండడం తగదనేది ప్రజాసేవకు ప్రధాన మాత్రం కావాలన్నది శ్రీ కృష్ణమాచారి రాజీనామా సూచిస్తున్న దన్నారు. లంకలో ఇలాంటి సంప్రదాయాలను పాటించాలని కూడా ఇది హెచ్చరించాయి.

# కాశ్మీర్‌లో అయిదుగురు పాకిస్తానీల అరెస్టు

శ్రీనగర్, ఫిబ్రవరి 12—ఉరి సమీపంలో యుద్ధ విరమణ రేఖను దాటి అక్రమంగా కాశ్మీర్‌లో ప్రవేశించిన అయిదుగురు పాకిస్తానీలను కాశ్మీర్ పోలీసులు అరెస్టు ఆరా తీయగా, కాశ్మీర్ వెళ్లి దేవాలయాలను, మసీదులను తగులబెట్టి మత కలహాలను ప్రేరేపించవలసిందిగా తమకు చెప్పి, పాకిస్తాన్ సైనిక దళాధికారులు తమను పంపించినారని వారు చెప్పారు.

కాశ్మీర్‌లో శాంతి భద్రతలను భంగపరిచి, మత కలహాలు ప్రేరేపించడానికి పాకిస్తాన్ పన్నిన మరొక ఎత్తుగడ ఇదొకటి కూడా అని వారు చెప్పారు.

వంతెనలను విధ్వంసం చేయడంతోను, భవనాలను తగులబెట్టడంతోను తమకు శిక్షణ ఇవ్వబడిందని కూడా వారు చెప్పారు.

# రాష్ట్రాల హరిజన సంక్షేమ పథకాలకు కేంద్రంనుంచి ముందుగా సొమ్ము అందుబాటు

## —హోం మంత్రి పంత్ ప్రకటన

(మన విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—

దేశంలో హరిజనులు, షెడ్యూల్ తరగతుల సంక్షేమానికి ఉద్దేశించిన వార్షిక పథకాలు పూర్తిగా అమలు జరపడానికి వుంటున్న ఒక అవరోధాన్ని తొలగించడానికిగాను, ఇండియా ప్రభుత్వంవారు ప్రతి రాష్ట్రానికి కేటాయిస్తున్న సొమ్ములో సగభాగం ముందుగానే అందుబాటు చేయదలుస్తున్నారు.

ఇలా చేసినప్పుడు ఆయా పథకాలను అమలు జరపడానికి ప్రాథమిక దశలో ఎలాంటి అవరోధాలు వుండవని కూడా హోం మంత్రి పండిట్ పంత్, నేటి ఉదయం రాష్ట్రాల వెనకబడిన తరగతుల మంత్రుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఈ కొత్త ఏర్పాటు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభం కాగలదని కూడా ఆయన ప్రకటించారు.

బడ్జెట్టులో కేటాయిస్తున్న గ్రాంటులు ఆలస్యంగా మంజూరు అవుతున్నందున, సరిగా చాలా మొత్తాలు ఖర్చు కాకుండా మిగిలిపోతున్నాయనే రిపోర్టులు వస్తున్నాయని కూడా హోం మంత్రి అన్నారు. పోతే మంజూరు చేయబడిన పథకాలు అమలు జరగడంలో కూడా కొన్ని అవరోధాలు కానవస్తున్నా యన్నారు. కనుకనే ఇందును గురించి ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా కాలాన్ని వృథా పుచ్చడం కంటె ఇలాంటి సమావేశంలో అన్ని విషయాలు చర్చించుకొనడం సముచితం కాగలదన్నారు.

తొలి పంచవర్ష ప్రణాళికలో షెడ్యూల్ తరగతుల, షెడ్యూల్ జాతుల సంక్షేమానికి 39 కోట్లు కేటాయించగా, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆ మొత్తాన్ని 91 కోట్లుగా పెంచిన సంగతి కూడా హోం మంత్రి ఈ సందర్భంలో ఉదాహరించారు.

ఈ మొత్తంతో సంక్షేమ పథకాలు అమలు జరపడానికిగాను కేంద్రంలో విడిగా వున్న బోర్డులకు, రాష్ట్రాలలోవున్న అలాంటిబోర్డులకు మధ్య సన్నిహితమైన సంబంధాన్ని, సమన్వయాన్ని కలిగించాలని కూడా హోం మంత్రి సూచించారు. ఈ సందర్భంలో కేంద్రం కొన్ని ప్రణాళికలను సిద్ధపరచి, వానికి తుదిరూపమిస్తున్న దన్నారు.

వ్యవసాయ కూలీలుగా వుంటున్న హరిజనులకు సాగు చేసుకొనడానికి భూములు కేటాయించడాన్ని గురించి హోం మంత్రి ప్రస్తావిస్తూ ఈ విషయంలో ఆచార్య భావే ఉత్తమమైన కృషి చేశారని, రాష్ట్రాలు కూడా పెక్కు చర్యలు తీసుకున్నవని చెప్పారు. పోతే ప్రతి హరిజన కుటుంబానికి, ఇల్లు కట్టుకొనడానికి కొంత స్థలం వుండాలని ఆ మేరకైనా వారు స్వతంత్రంగా వుండాలని తాను కోరుతున్నట్టు చెప్పారు.

విద్యా సౌకర్యాల విషయంలో, జీవితంలో సహాయపడగల సెకండరీ విద్యను, వృత్తి విద్యను మాత్రమే నేర్పడంతో సరిపోదని, వారికి కూడా డిగ్రీలు, డిప్లమాలు పొందడానికి అవకాశం వుండాలని, తద్వారా వారు ఇతరులతో సమానస్థాయిలో వ్యవహరించడానికి వీలు కలుగుతుందన్నారు.

ఆ తరువాత వివిధ రాష్ట్రాల హరిజన సంక్షేమ శాఖల మంత్రులు ప్రసంగించారు.

### ఆంధ్రప్రదేశ్‌లో

శ్రీ డి. సంజీవయ్యగారు (ఆంధ్రప్రదేశ్) మాట్లాడుతూ తన రాష్ట్రంలో ఆరు లక్షల హరిజన కుటుంబాలు కలవని, ఇంకా అయిదున్నర లక్షల మందికి గృహ వసతులు సమకూర్చవలసి వుందని, ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించవచ్చునన్నారు. కాలేజీలో ప్రతి హరిజన విద్యార్థి స్కాలర్‌షిప్పు పొందగల ఏర్పాటుకు అభినందనలు తెలియజేస్తూ, ఈ సౌకర్యం ఇతర వెనకబడిన తరగతులవారికి కూడా కలిగించాలన్నారు.

సవర్ణ హిందువులను కూడా సహపంక్తి భోజనానికి ఆహ్వానిస్తూ, నిర్ణీతమైన రోజున హరిజన దినోత్సవం జరపాలని మంత్రి శ్రీ సంజీవయ్యగారు చేసిన సూచనను మైసూరు మంత్రి శ్రీ ఆర్. పి. రామయ్యగారు నిరాకరించారు. ఇలా చేసే ఖర్చు వృథా కాగల దన్నారు. ఆ రోజున సహపంక్తి భోజనానికి సిద్ధపడినవారు, ఎల్లప్పుడూ సిద్ధపడగలరని, కాగా విడిగా వుంటున్నవారు మాత్రం అప్పుడు, ఇప్పుడు విడిగానే వుండిపోగలరన్నారు. అందువల్ల ఇలా సహపంక్తి భోజనాలకు చేసే ఖర్చులు ఇతరత్రా వినియోగించాలన్నారు. హరిజనుల గృహాల నిర్మాణమనేది పంటల మాసూలు తరువాతనే జరుగుతుంది కనుక హరిజనుల గ్రాంటులకు ఆర్థిక సంవత్సరం మార్చి నెలాఖరుతో పూర్తి అయ్యేటట్టు చూడాలన్నారు. హరిజనులతో ఇరుగు పొరుగుగా నివసించడానికి సిద్ధపడుతున్న సవర్ణ హిందువులకు కూడా తగిన సహాయం చేయాలన్నారు.

మద్రాసు మంత్రి శ్రీ పి. కక్కన్, ఈ విషయాలలో విరివిగా ప్రచారం జరగాలన్నారు. ఇంటికి 750 రూపాయలు తొప్పున యిస్తే చాలునని, ఆ మొత్తాన్ని 1,500 రూపాయల వరకు పెంచాలని కోరారు. అలా చేసినప్పుడే మంచి స్థలాలు దొరకగల వన్నారు. స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడంలో జరుగుతున్న ఆలస్యాల దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వాలు సరాసరిని వానిని మంజూరు చేయడానికి అవకాశమివ్వా లన్నారు. హరిజన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలిగించడానికి కూడా కేంద్రం హెచ్చు సహాయం చేయాలన్నారు.

బొంబాయి మంత్రి శ్రీ ఎన్. కె. త్రిపుడే, వివిధ ప్రణాళికలు అమలు జరపడంలో కేంద్రం నుంచి మంజూరుపొందడానికి జరుగుతున్న ఆలస్యాలను, అందువల్ల ఏర్పడుతున్న చిక్కులను వివరించారు. మంజూరు రాగలదనే నమ్మకంతో ఇలాంటి పథకాలను ప్రారంభించవచ్చునా అని ఆయన అడిగిన ప్రశ్నకు ప్రారంభించవచ్చుననే సమాధానాన్ని హోం మంత్రి చెప్పారు.

బీహారు మంత్రి శ్రీ భోలా పాశ్వాన్ సాలీనా ఇలాంటి సమావేశాలు జరగడం వాంఛనీయమన్నారు. అస్పృశ్యత అనేది ఇంకా వున్నప్పటికీ, హోటల్సు, సినిమాలు, నాటకాలలో హరిజనులు వుండడాన్ని అందరూ ఆమోదిస్తున్న వాతావరణం ఏర్పడిన దన్నారు.

ముద్రణ యంత్రాల దిగుమతిని నిషేధించడంచేత ముద్రణ పరిశ్రమకు చాలా చిక్కులు కలిగి, ఆ పరిశ్రమ అంతరించే దుర్గతి పట్టిందని దిగుమతుల కంట్రోలర్‌కు, విద్య, వాణిజ్యం, ఆర్థిక శాఖల కార్యదర్శులకు మద్రాసులోని గ్రాఫిక్ మెషినరీ వర్తకుల సంఘం సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నది.

(5వ పేజీ తరువాయి)

స్త్రీలకు, పసిపిల్లలకు పాలు సప్లయి మొదలైన కలాపాలు నిర్వహించబడుతున్నాయి.

ఈ సంవత్సరంలో అదనంగా 8 ఆరోగ్య దళాలు, 153 పడకలు, 3 సంచార ఆస్పత్రులు, ఆస్పత్రులకు దూరంగావుండే రైల్వే సిబ్బంది కోసం ఏర్పాటు చేయబడ్డాయి.

### కార్మిక సామరస్యం

కార్మికులకు, రైల్వేశాఖకు గల సంబంధాలు సంతృప్తికరంగా వున్నాయి. రైల్వే పాలక శాఖకు సిబ్బందికి వచ్చే విభేదాలను వివాదాలను పరిష్కరించడానికి 1955 లో నెలకొల్పబడిన సంప్రతింపులసంఘం ఈ సంవత్సరం కూడా సంతృప్తికరంగా పని చేసింది.

జాతీయ రైల్వే వినియోగదార్ల సలహాసంఘం ఈ సంవత్సరంలో రెండుసార్లు సమావేశమై అనేక విషయాలను గురించి శిఫారసులు చేసింది. స్థానిక విషయాలలో ఆసక్తి గల ప్రతినిధులు గల రైల్వే వినియోగదార్ల సలహాసంఘం మొత్తం 103 సమావేశాలను జరిపాయి.

# "లోపాలున్నప్పటికీ స్టాలిన్ గొప్ప వ్యక్తి"

## సోవియెట్ విజ్ఞాన సర్వస్వం కథనం

మాస్కో, ఫిబ్రవరి 15—రెండు సంవత్సరాలుగా నిరీక్షించబడుతూ ప్రస్తుతం ప్రచురించబడిన సోవియట్ విజ్ఞాన సర్వస్వం నూతన సంపుటిలో "స్టాలిన్ అభిప్రాయాలలోను, నిర్ణయాలలోను లోపాలున్నప్పటికీ గొప్ప వ్యక్తి" అని వర్ణించబడింది.

నిన్నరాత్రి ప్రచురించబడిన ఈ సంపుటిలో అధికారరీత్యా స్టాలిన్ జీవిత చరిత్ర ఆరు పుటలు మాత్రమేవుంది. పూర్తి పుట స్టాలిన్ చిత్రంకూడా వున్నది.

స్టాలిన్ జీవితకాలంలో ప్రచురించబడిన విజ్ఞాన సర్వస్వం ప్రతిలో స్టాలిన్ జీవిత చరిత్ర 46 పుటలుంది.

"స్టాలిన్ తన ఆఖరు రోజుల కార్యకలాపాలలో చేసిన లోపాలను దృఢంగా ఖండించినందుకు" విజ్ఞాన సర్వస్వం కమ్యూనిస్టు పార్టీని ప్రశంసిస్తూ, 1953 లో స్టాలిన్ కాలధర్మం చెందిన తర్వాత "స్టాలినిజం" అనే మాటను సృష్టించిన "ఇంపీరియలిస్టు, రెవిజనిస్టు"లను విమర్శించింది.

"స్టాలిన్ మోటువాడు చపలచిత్తుడు, తన సహచరుల ఎడ చిత్తశుద్ధి అంతగా లేనివాడు" అని లెనిన్ వ్రాసిన సుప్రసిద్ధమైన లేఖను కూడా విజ్ఞాన సర్వస్వం ప్రచురించింది.

# సుప్రీం సోవియెట్ ప్రతినిధివర్గం

## ఇండియాలో పర్యటన

మాస్కో, ఫిబ్రవరి 14—ఇండియా పార్లమెంటు ఆహ్వానంపై సుప్రీం సోవియెట్ (పార్లమెంటు) ప్రతినిధివర్గ మొకటి నేడిక్కడ నుంచి ఇండియాకు బయలుదేరినట్లు "టాస్" ప్రకటించింది.

### పశ్చిమ జర్మనీ ప్రెసిడెంట్ అమెరికా ప్రయాణం

బాన్, ఫిబ్రవరి 14—పశ్చిమ జర్మనీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ థియోడోర్ హెవ్ జూన్ 4 వ తేదీని వాషింగ్టన్‌కు వెళ్లగలడనీ, ఆయన అమెరికాలో రెండు రోజులు గడపగలడనీ నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

# "ప్లెబిసైట్‌వాదం చప్పగా చల్లారింది"

## బక్షి పునరుద్ఘాటన

శ్రీనగర్, ఫిబ్రవరి 14—కాశ్మీర్ ముఖ్యమంత్రి బక్షీ ఘులాం మహమ్మద్ నేడిక్కడ కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, కాశ్మీర్ సమస్యను మరల రేకెత్తించడానికి భారత ప్రభుత్వం అవకాశమివ్వదన్నాడు.

ప్లెబిసైట్ ప్రసక్తి నేడు చప్పగా చల్లారిపోయిందని అన్నాడు. ఆయన షేక్ అబ్దుల్లా ప్రసంగాలను విమర్శిస్తూ, అబ్దుల్లా కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ ప్రారంభోపన్యాసంలో ఇండియన్ యూనియన్‌లో ప్రవేశించడమొక్కటే కాశ్మీర్‌కు మార్గమని, అక్కడే కాశ్మీర్ అభ్యుదయం చెందగలదని అన్నాడని, నేడు అబ్దుల్లా తన పాత హామీలన్నిటినీ మరచి, రాజ్యాంగ నిర్మాణసభ నిర్ణయాలనే చేస్తున్నాడని అన్నాడు. అబ్దుల్లా ప్రసంగాలవల్ల రాజకీయ అస్థిరత్వం నుంచి కాశ్మీర్‌ను విముక్తం చేయడానికి దాని భవితవ్యం నిర్ణయించిన ప్రజల తీర్పును విడిచి పెట్టజాలవని అన్నాడు. ఒక్క వ్యక్తి ప్రజాభ్యుదయాన్ని అరికట్టలేడనే సంగతిని ప్రపంచ చరిత్రనుంచి, విప్లవ చరిత్రనుంచి అబ్దుల్లా గ్రహించాలని అన్నాడు.

ప్లెబిసైట్ అనే మాటలతో ఆటలాడేవారు తమ వ్యతిరేక రాజకీయ ప్రయోజనాలకోసం కాశ్మీర్ అభ్యుదయాన్ని అరికట్టేవారని అన్నాడు. వీరికి ప్రజాదరణ మేమీ లేదని అన్నాడు.

# నాగీకి అనారోగ్యం

బుడాపెస్టు, ఫిబ్రవరి 13—1956 లో హంగరీలో "విప్లవం" అనంతరం అచ్చటినుంచి రుమేనియాకు తరలించబడిన హంగరీ మాజీ ప్రధాని శ్రీ ఇమ్రీ నాగీకి ఆరోగ్యం సరిగాలేదని యిక్కడకు చేరిన వార్తలుబట్టి తెలుస్తున్నది.

61 సంవత్సరాల వయస్సుకల శ్రీ నాగీ గుండె, కాలేయం సరిగా పనిచేయడం లేదని ఆయన బంధువులకు వార్త చేరిందట.

బియ్యానికి, వడ్లకు మద్రాసు రాష్ట్రంలో గరిష్ఠపు ధరలను నిర్ణయించే విషయమై మద్రాస్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అసెంబ్లీలో ఒక ప్రశ్నకు వ్యవసాయశాఖా మంత్రి శ్రీ భక్తవత్సలంగారు సమాధానం చెప్పారు.


మంచి పెన్సిళ్లతో
వ్రాయడం ఎంత
ఆనందంగా ఉంటుంది!

మెర్క్యురి పెన్సిళ్లు
అన్ని విధాలా పరీక్షచేయబడి ఉత్తమమైనవిగా రుజువు చేయబడినవి.
COLOURED RED & BLUE
నలుపులోను, రంగులలోను
కాపీయింగులోను లభించును
MERCURY
The name for good Pencils
తయారుచేసేవారు:
మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరి
3, స్ట్రింగర్స్ వీధి, మద్రాసు-1.
MERCURY SPECIAL HB
ARUNA



తంబూర సాయి తీగెలలో వుండే ఈ వాద్య విశేషం అతి ప్రాచీనమైనది.
గాత్ర పాటలకు, వాద్యసమ్మేళనాలకు శ్రుతి పాదవంగా
దీనిని వినియోగిస్తారు. అన్ని వర్గాలకు
చెందిన ప్రజలు దీనినుపయోగిస్తారు.
సంగీత మాధుర్యాన్ని
జీవితంలో ఒక భాగంగా భావించి, హర్షించేవారు మేట్టూరు
మల్లుల & లాంగ్‌క్లాత్‌ల రకరకాల రాయను హర్షించగలరు. వీటి శ్రేష్ఠత
అందరికీ అందుబాటులో వుండగలట్టు అతి చౌకగా నిర్ణయించబడినవి,
చిరకాలం మన్నికగా వుండగలవు. ప్రమాణీకరించబడినవి. అవి
మన జీవితంలో ఒక భాగం మాత్రమే గాక
శ్రేష్టతకు వాణ్యమైనవి
Mettur Mulls Long Cloth
METTUR MULL
METTUR INDUSTRIES LTD.

మేట్టూరు మల్లులు & లాంగ్‌క్లాతులు
ఉత్పత్తిదారులు:
మేట్టూరు ఇండస్ట్రీస్ లిమిటెడ్
మిల్లులు: మేట్టూరు డామ్, ఆర్. ఎస్. సేలం జిల్లా
మేనేజింగ్ ఏజెంట్సు:
W. A. బియర్డ్‌సెల్ & కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-1

గత 8 వ తేదీన చీరాలలో చేనేత సప్తాహానికి ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు



గత 6 వ తేదీన చీరాలలో సహకార నూలు మిల్లు సంస్థాపకుల ప్రథమ సమావేశానికి రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రారంభోత్సవం జరిపారు

## ఉద్యోగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 13—శ్రీ కె. సుబ్బారావు, శ్రీ జి. వెంకటరత్నం, శ్రీ సి. హనుమంతరావు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ సర్వీసులో రీజియనల్ డిప్యూటీ డైరెక్టర్లుగా నియమింపబడ్డారు.

గుంటూరులో పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కొవ్వుల సుబ్బారావు హైదరాబాద్ స్థానిక స్వపరిపాలన, ప్రజారోగ్యశాఖలో సూపరింటెండింగ్ ఇంజనీరుగా నియమింపబడ్డారు.

* * * *

హైదరాబాద్, ఫిబ్రవరి 12—డాక్టర్ హైదర్ ఆలీ రజ్వీ అయిదు సంవత్సరాల వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో ఆనరరీ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ (మెడిసన్) గా నియమింపబడ్డారు.

డాక్టర్ (కుమారి) ఇ. సరోజిని ఇకెస్‌వెర్ తాత్కాలిక పద్ధతిపై ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసులో అసిస్టెంట్ సర్జన్‌గా నియమింపబడ్డారు.

విజయవాడలో జాతీయ మలేరియా నివారణ దళంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బి. రామమూర్తి విశాఖపట్నం బదిలీ చేయబడ్డారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ పి. సుబ్బరాజు విజయవాడ బదిలీ చేయబడ్డారు.

## హరిజన ప్రచారకులకు వినయాశ్రమంలో శిక్షణ

### సలహా సంఘం నిర్ణయం

వినయాశ్రమం, ఫిబ్రవరి 12—''హరిజన ప్రచారకులు నిస్స్వార్థంగా ప్రచారం చేస్తే ప్రభుత్వ శాసనాలు ఎందుకు ?'' అని ఆంధ్ర ప్రదేశ్ హరిజనసేవక సంఘం అధ్యక్షులు శ్రీ స్వామి సీతారాంగారు యిక్కడ జరిగిన హరిజన సేవక సంఘ సమావేశంలో అన్నారు.

హరిజన ప్రచారకులు హరిజనుల దేవాలయాల ప్రవేశం కోసం సరిగా ప్రచారం చేస్తే, ఎక్కడైనా సవర్ణులు అల్లరి చేసేవారు. కాబట్టి అలాంటి సంచలనం ఆంధ్రలో రాలేదంటే ప్రచారం సరిగా జరగడం లేదనిపిస్తున్నది. ప్రచారకులకు ఏమి ప్రచారం చేయవలసినదీ తెలియదు. కాబట్టి హరిజన ప్రచారకులకు కనీసం 15 రోజులు వినయాశ్రమంలో శిక్షణ యివ్వాలి'' అని సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశంలో శ్రీ కనూ గాంధిజీ, శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ ఊటుకూరు నరసింహారావు, శ్రీ వి. వీరబ్రహ్మంగార్లు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీజీ నిర్మాణ కార్యక్రమం ప్రకారం ప్రచారకులు ప్రతి నూలు వడుకుటయే గాక, భంగీ కాలనీలో పరిశుభ్రం చేయుట, రామ భజనల ద్వారా దేవాలయాల ప్రవేశం జరుపుట, వీటే స్వయంగా చేసి ఆదర్శవంతులుగా వుండే అస్పృశ్యతా నివారణ ప్రచారం సాగుతుందని శ్రీ కనూ గాంధీజీ సూచించారు.

శ్రీ కనూ గాంధీజీ నెల్లూరు నుండి రాగానే శ్రీ జి. వెంకటసుబ్బయ్యశాస్త్రి, శ్రీ బసవయ్య, శ్రీమతి దుర్గాంబ, శ్రీ మురహరిరావు, శ్రీ విఠల్ ప్రసాద్, శ్రీ త్రిలోకనాథ స్వామి, బేసిక్ శిక్షణా విద్యార్థులు యింకా తదితరులు స్వాగత మిచ్చారు.

తరువాత శ్రీ కనూ గాంధీజీ ఆశ్రమంలో తెల్ల కాగితాల పరిశ్రమల భవనానికి హిందూ సాంప్రదాయాల ప్రకారం శంకుస్థాపన చేశారు. అనంతరం వైద్యశాల, పాఠశాల యింకా తదితర కుటీర పరిశ్రమలను పరిశీలించారు.

## రాజకీయ నాయకుల సంపదలు

### దర్యాప్తు జరగాలని శ్రీ గోరే సూచన

ఔరంగాబాద్, ఫిబ్రవరి 15—మహారాష్ట్ర ప్రజా సోషలిస్టు నాయకుడు యన్. జి. గోరే నేడొక ప్రకటన చేస్తూ రాజకీయ నాయకుల సంపదలను గురించి విచారణ జరిపించడం అత్యవసరమని అన్నారు.

ప్రయివేట్ కంపెనీల సంపదలను గురించి దర్యాప్తు జరపాలని ఆచార్య కృపలానీ చేసిన హెచ్చరికను సమర్థిస్తూ, సోషలిస్టు పద్ధతిపై స్వచ్ఛమైన, మాలిన్యరహితమైన సమాజాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయదలచుకుంటే, ఈ రాజకీయ నాయకుల సంపదలను గురించి దర్యాప్తు జరగడం అత్యవసర మన్నారు.

అమిత ధైర్యంతో కాంగ్రెసు ఈ చర్యకు గడంగని నాడు, కాంగ్రెసుపైన, కాంగ్రెసు ప్రభుత్వంపైన ప్రజలకు త్వరలోనే విశ్వాసం నడలిపోగలదని, తుదకు పంచవర్ష ప్రణాళిక విఫలం కాగలదని కూడా ఆయన అన్నారు.

## ప్రభుత్వంలో ఆఫీసర్ల నియామకాలు

### సర్వీసు నిబంధనలలో కొత్త ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 14—ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, వివిధ శాఖల అధికారుల ఆఫీసులలో గెజెటెడ్, నాన్ గెజెటెడ్ పదవులలో వచ్చే ఖాళీలలో ప్రతి మూడింటిలోను రెండింటిని, ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రొబేషనర్ల పునర్నియామకంతో భర్తీ చేయాలని, మిగిలిన ఒకటి తెలంగాణా ప్రాంతానికి చెందిన వారిని ప్రమోషన్ చేయడం, లేదా, ట్రాన్స్‌ఫర్ చేయడం ద్వారాగాని, భర్తీ చేయాలని ఆదేశించింది.

ఈ ఏర్పాటు 1956 నవంబరు 1 వ తేదీ నుంచి అమలులోకి వచ్చినట్లు, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం సర్వీసు నిబంధనలలో ఇందుకు తగిన సవరణలు జరిగినట్లుగా పరిగణిస్తారు.

1956 నవంబరు 1 వ తేదీకి వున్న ప్రొబేషనర్ల పేర్లజాబితాలోను వారి నియామకాలు పూర్తి అగువరకు ఈ కింద వివరించిన ప్రకారం పైన వివరించిన ఉత్తరువు అమలు జరుగుతుంది.

తొలి కాళీ ఆంధ్ర ప్రొబేషనర్ల నుంచి, రెండవ కాళీ తెలంగాణా ఆఫీసర్ల నుంచి, మూడవ కాళీ ఆంధ్ర ప్రొబేషనర్ల నుంచి.

తెలంగాణా నుంచి ప్రమోషన్ చేయడం ఆఫీసర్ల శక్తి సామర్థ్యాలను బట్టి, తెలివితేటలను బట్టి జరుగుతుంది. ఇవి సమానంగా వున్నప్పుడు సీనియారిటీని పరిగణించడం జరుగుతుంది.

## ప్రొద్దుటూరులో దీపాల పన్ను పెంపు

### మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12—ఈ పట్టణంలో అదనంగా ఏర్పాటు చెయ్యబడనున్న విద్యుద్దీపాలకు అంచనా వేయబడిన ఖర్చు భర్తీ చేసే నిమిత్తం 1958—59 సంవత్సరం నుంచి దీపం పన్ను నూటికి రు. 2½ నుంచి రు. 4½ లకు హెచ్చించడానికి స్థానిక మునిసిపల్ కౌన్సిల్ యిటీవల జరిగిన సమావేశంలో తీర్మానించింది.

చెయిర్మన్ శ్రీ పాణ్యం ఎర్రమునిరెడ్డి గారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

లోగడ జరిగిన కౌన్సిల్ సమావేశం తీర్మానం చేసిన మేరకు మునిసిపల్ ఇంజనీరు ఆయా వార్డుల కౌన్సిలర్ల సలహాల మేరకు ప్రస్తుతమున్న 391 దీపాలు కాక మరి 300 దీపాలు అదనంగా నెలకొల్పవలెనని సూచించారు.

సాధారణంగా ఇందు నిమిత్తం సాలుకు సుమారు రు. 20,000 లు ఖర్చుగుచుండ దీపముల పన్ను మూలంగా రు. 19,000 లు మాత్రమే వసూలుచెయ్యబడుచున్నదని,అదనంగా దీపాలు వేయడం వల్ల కలుగగల రు. 13,500 లోటును భర్తీ చేసే నిమిత్తం దీపం పన్ను నూటికి రు. 2½ నుంచి రు. 4½ లకు హెచ్చించాలని సూచించారు.

పన్ను హెచ్చు చెయ్యడాన్ని కొందరు సభ్యులు విమర్శించారు. కాని, 40 సంవత్సరాలుగా ఏలాటి వసతులు అనుభవించకయే మునిసిపాలిటీకి పన్నులు చెల్లించు నట్టి వారికి దీపం సౌకర్యం కలిగించుట సమంజసమని చెయిర్మన్ శ్రీ పాణ్యం ఎర్రమునిరెడ్డిగారు సభ్యుల విమర్శలకు సమాధానం చెప్పారు.

## ఆంధ్ర ప్రదేశ్ నర్సుల సభ

హైదరాబాద్, ఫిబ్రవరి 15—ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్నను యిక్కడ ప్రారంభమైన ట్రెయినింగ్ పొందిన ఇండియా నర్సుల సంఘం రెండు రోజుల సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి వచ్చిన 152 మంది నర్సులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు తమ ప్రసంగంలో నర్సింగ్ సైన్సు అభివృద్ధి చెందుతున్న కొలదీ, సంఘ సేవకు సంబంధించిన పెక్కు విషయాలలో నర్సులు ప్రత్యేక శ్రద్ధ చూపడానికి అవకాశాలు కలిగాయన్నారు. నర్సులు సేవాభావంతో సర్వీసుచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రశాఖ కార్యదర్శి మిస్. బి. ఆనందమ్మగారు, ఈ సంఘంలో సభ్యుల సంఖ్య 213 నుంచి 550 వరకు హెచ్చిందన్నారు. మెడికల్ సర్వీసుల డైరెక్టరు మేజరు కె. ఎస్. రావుగారు కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

సోడాయాష్, కాస్టిక్ సోడా, క్లోరిన్‌లవంటి మూల రసాయనికాల ఉత్పత్తి 1957 వ సంవత్సరంలో నూటికి 10 వంతులు పెరిగింది.

## ఆర్థిక, సాంఘిక, విద్యారంగాలలో హరిజనుల అభివృద్ధి

### శీఘ్రంగా సాధించాలని చెరుకుపల్లి సభ తీర్మానం

చెరుకుపల్లి (తెనాలి), ఫిబ్రవరి 9—''నోరు లేని జంతువులు కులమతాభిప్రాయాలు లేకుండా ఐకమత్యంతో ప్రేమానురాగాలతో జీవిస్తుండగా మానవులు తమతోటి సోదర హరిజనులను అంటరానివారుగా అసహ్యంగా చూడడం శోచనీయం'' అని నిన్న చెరుకుపల్లిలో జరిగిన హరిజన సేవక సంఘ రజతోత్సవాలను, జిల్లా అస్పృశ్యతా నివారణ మహాసభను ప్రారంభిస్తూ శ్రీ కనూ గాంధిజీ వక్కాణించారు.

సభకు మాజీమంత్రి, శాసన సభ్యులు శ్రీ వేముల కూర్మయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ కనూగాంధిజీ ఆంధ్రప్రదేశ్ అస్పృశ్యతా నివారణా యాత్ర సందర్భంలో ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘంవారు ఆహ్వానించారు. ఆయన రాగానే స్థానిక పంచాయతీ బోర్డువారు శాసన సభ్యులు శ్రీ యడం చన్నయ్యగారు, శ్రీ తాళ్ళూరి జియ్యరుదాసుగారు యింకా తదితరులు ఘనమైన స్వాగత మిచ్చారు.

ఆయనవెంట ఆంధ్రప్రదేశ్ భూదాన ప్రచారకులు శ్రీ ప్రభాకరజీ, ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి శ్రీయుతులు డి. గోవిందదాస్, వూటుకూరు నరసింహారావు, శ్రీ చరుకువాడ నరసింహం, వి. వీరబ్రహ్మం, డాక్టర్ శ్యామ్ (మద్రాసు), ఆర్. వి. శేషాద్రి, కుమారి దోస ఝాన్సీగార్లు వున్నారు.

తర్వాత ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ మంగళగిరి సరవస్తుదాసుగారు స్వాగతమిస్తూ యిలా అన్నారు:

''హరిజనోద్యమం 1932 లో ఎర్రవాడ జైలు మహాత్మాగాంధిజీ అస్పృశ్యతా నివారణను గురించి ఉద్యమాన్ని ''పూనా ఒడంబడిక'' క్రింద లేవదీసారు. కాన ఇప్పటికి 25 సంవత్సరములు పూర్తి అయినది. ఈ సందర్భంలో మహాత్మ గాంధీజీ వారసులే ఈ రజతోత్సవమును ప్రారంభించడం మన ఆంధ్రుల అదృష్టం.''

శ్రీ కనూగాంధిజీ రామభజనతో మహాసభను ప్రారంభిస్తూ యిలా అన్నారు:

''సవర్ణులు హరిజనులపై సహకారం, సానుభూతి చూపితే అంటరానితనం పోతుంది. దేశంలో జమీందారు కుక్కకు చూపిన ప్రేమను తోటి మానవుడైన హరిజనునికి చూపించలేక పోతున్నారు. మహాత్మజీ ప్రత్యేకంగా హరిజనుల కోసమై ఎలా త్యాగం చేశారో మీకంతా తెలుసును. కాబట్టి ప్రతిరోజు నూలు వడుకుతూ, రామభజన చేస్తూ, నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొంటూ, హృదయాలు పవిత్రంగా వుంచుకుంటే అంటరానితనం నశించిపోగలదు.''

తర్వాత శ్రీ ప్రభాకర్‌జీగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

''ప్రభుత్వ చట్టాలవల్ల అంటరానితనం అడుగంటదు. ముఖ్యంగా సవర్ణులు సానుభూతితో సహకరిస్తే, ఈ సమస్య సులభంగా తీరగలదు. కాని, ప్రభుత్వం శాసిస్తే 1955 లో బీహారు రాష్ట్రంలో పూజ్య వినోభాజీగారు దేవాలయం ప్రవేశం జరిపిస్తే హిందువులు హింసించారు. ఇట్టి ఉద్యమాలకు ప్రజల సహకారం అవసరం.'' అని చెప్పారు.

శ్రీ తాళ్ళూరి జియ్యరుదాసు (ఎం. ఎల్.ఎ.) గారు మాట్లాడుతూ హరిజన సేవక సంఘాలు ఏనాడైతే హరిజనులకు అప్పగిస్తారో ఆనాటి నుండి అస్పృశ్యతా నివారణ పోతుందన్నారు.

తరువాత శాసన సభ్యులు శ్రీయుతులు యడం చన్నయ్య, పుతుంబాక శ్రీరాములు, చెరుకువాడ నరసింహం పంతులు, డి. గోవిందదాస్ యింకా తదితరులు మాట్లాడారు.

అనంతరం మహాసభాధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్యగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

''పూజ్య బాపూజీగారి నిర్మాణ కార్యక్రమాల ప్రకారం కాంగ్రెసు ప్రభుత్వాలు అమలు పరిస్తే దేశంలో అంటరానితనం, పేదతనం అనే రాక్షసత్వం నశిస్తుంది. కాని, ఈనాడు ప్రతివారు స్వార్థపరులుగాను, వర్గాలలోను బాధపడుతూ, పేదలైన హరిజనులను దూరం చేస్తున్నారు.

''భూ సంస్కరణలను అమలుపెట్టే యీ ప్రభుత్వంవారు బంజరు భూములను పేదలైన హరిజనులకు ఎందుకు పంచిపెట్టరాదు? ఎన్ని రోజులు ఈ ప్రభుత్వం భూస్వాముల చేతుల్లో వుంటే పేదవారికి ఏ విధంగాను ప్రధాని శ్రీ నెహ్రూగారి సైతం ఏమీ చేయలేరు. కాబట్టి హరిజనులు ఈనాటికైనా ఐకమత్యంతో వుంటే మనకు కావలసిన సౌకర్యములను మనమే కలిగించుకోవచ్చు''నని చెప్పారు.

తర్వాత క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ రజతోత్సవాలు ప్రతి గ్రామ, తాలూకా, జిల్లా హరిజన సేవక సంఘాలు జరపాలి.

హరిజనులకు కేవలం ఆర్థిక సమానత్వమేగాక, సాంఘికంగాను, విద్యాభివృద్ధి కూడా అభివృద్ధి జరగాలి.

మహాసభను జయప్రదంగా జరగాలని శ్రీయుతులు గోవిందవల్లభ్‌పంత్, అయ్యదేవర కాళేశ్వరరావు (స్పీకరు), మద్రాసు, ఆంధ్రప్రదేశ్ గవర్నర్లు, మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగార్లు యింకా తదితరులు తమ శుభసందేశాలను పంపారు.

పెద్దపూడి గ్రామంలో మహిళా సమాజంవారు, పంచాయతీ బోర్డువారు ఘనమైన స్వాగత మిచ్చారు. అక్కడ దేవాలయాల ప్రవేశం జరిగింది. శ్రీ కనూ గాంధీజీగారు హిందీ పరీక్షలో ఉత్తీర్ణులైన బాలికలకు సర్టిఫికెటులను బహూకరించి, అస్పృశ్యతా నివారణను గురించి బహిరంగ సమావేశంలో ఉపన్యసించారు.

## ''కుటీర పరిశ్రమల అవశ్యకతను ప్రజలు గుర్తించాలి''

### తిరుపతిలో విక్రయశాలకు ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి శ్రీ ఎ. భగవంతరావుగారి హితవు

తిరుపతి, ఫిబ్రవరి 12—లోకసభ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగారి గృహంలో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల వాణిజ్య శాఖవారు ఏర్పాటు చేసిన గ్రామీణ కుటీర పరిశ్రమల విక్రయశాలకు ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ ఎ. భగవంతరావుగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు స్థానిక శాసన సభ్యులు శ్రీ నాథమునిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సభకు అనేకమంది పురప్రముఖులు వచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల డైరెక్టర్ శ్రీ అనిల్ డేగారు మంత్రికి స్వాగతమిస్తూ, తిరుపతి క్షేత్రంలో విక్రయశాలను, ప్రదర్శనశాలను ఏర్పాటు చెయ్యాలని చాలకాలంగా అనుకొంటున్నామని అదృష్టవశాత్తు శ్రీ అనంతశయనం అయ్యంగార్ తమ భవనాన్ని యిందు కివ్వడానికి అంగీకరించారని అన్నారు. తిరుపతిలోని కార్డుబోర్డుల మిల్లు ప్రభుత్వం త్వరలో చక్కపరచి పని చేయించవలసిందిగా కోరారు.

మంత్రి శ్రీ భగవంతరావుగారు తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:

''మన భవిష్యత్తులో పరిశ్రమలకు చాల ప్రాముఖ్యం వుంటుంది. కేంద్ర ప్రభుత్వం భారీ పరిశ్రమముల కిస్తున్న ప్రాముఖ్యం చిన్న చిన్న పరిశ్రమలకూడా యిస్తున్నది. ఈ విషయంలో కేంద్ర మంత్రులు మొరార్జీదేశాయ్ ప్రభృతులు చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది.

''చిన్న చిన్న పరిశ్రమలకు మన సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధం వున్నది. హిందూ సంస్కృతి క్షేత్రమైన తిరుపతిలో ఈ విక్రయాలను ఏర్పాటు చెయ్యడం చాలా మంచిది. రానున్న కాలంలో చిన్న చిన్న పరిశ్రమలలో కూడా పోటీలు అధికంగా జరుగగలవని తోస్తుంది. దీనికి కారణం భూసంస్కరణ వచ్చిన పిమ్మట భూమిపై మోజు ప్రజలకు తగ్గిపోగలదు. కుటుంబపోషణ నిమిత్తం ప్రతివారు ఏదో ఒక వృత్తిని అవలంబించడం అవసరం. భూసంస్కరణలు జరుగక తప్పదు. దానిని ఎవ్వరు అడ్డగించలేరు. డబ్బున్నవారు భూమిపై సాగు విషయమై శ్రద్ధ వహించకపోతే, పరిశ్రమల విషయమై శ్రద్ధ వహించగలరు.

''ఇంతవరకు గ్రామీణ, కుటీర పరిశ్రమలకు తగినంత ప్రోత్సాహంలేకపోయింది. గ్రామీణ కుటీర వస్తువులకు మార్కెటింగ్ ఏర్పాటు చెయ్యడం ఒక ముఖ్య సమస్యగా వుంది. వస్తువులకు ప్రజలకు అందుబాటులోని ఖరీదు ఏర్పాటు చెయ్యవలసివుంది.

''శ్రీ అనంతశయనం అయ్యంగారి కృషివల్ల చిత్తూరు జిల్లాలో చిన్న పరిశ్రమలను గూర్చి సర్వే జరిగింది. ప్రజల సహకారంవుంటే ప్రభుత్వం కూడా తోడ్పడగలదు.''

శ్రీ నాథమునిరెడ్డిగారు మాట్లాడుతూ తిరుపతిలో కార్డుబోర్డుల మిల్లును పని చేయించవలసిందిగా కోరారు. తిరుపతిలో ఒక మెటల్ షీట్ రోలింగు మిల్లు ఏర్పాటు చెయ్యవలసినదిగా కూడ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ షణ్ముగం వందన సమర్పణ చేశారు.

## కలరావల్ల 12 మంది మృతి

### బొండాడలంక గ్రామాలలో

భీమవరం, ఫిబ్రవరి 12—భీమవరంతాలూకా బొండాడ, బొండాడలంక గ్రామాలలో కలరా వ్యాపించినది. ఈ వ్యాధివల్ల 12 మంది చనిపోయినట్లు, మొత్తం 30 మందికి ఈ వ్యాధి సోకినట్లు తెలుస్తున్నది.

## 7,000 యకరాలకు ఉపయోగపడగల పాలేరు ప్రాజెక్టు

### వెంటనే నిర్మించాలని విజ్ఞప్తి

నెల్లూరు, ఫిబ్రవరి 11—నెల్లూరు జిల్లా సోషలిస్టు పార్టీ కార్యవర్గం 9 వ తేదీన కావలిలో శ్రీ పి. శ్రీధరరావుగారి అధ్యక్షతన సమావేశమై ఆహారధాన్యాల ధరలను గూర్చి క్రింది తీర్మానం చేసింది.

''రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ఆహార ధాన్యాల పంటలకు యింకా ఎక్కువ ధరలు నిర్ణయించవలెనంటున్నారు. నేటి పరిస్థితులలో ఆహార ధాన్యాల ధరలు పెంచడం కన్నా, రైతులకు అవసరమైన పారిశ్రామిక వస్తువుల ధరలను ఆహార ధాన్యాల ధరలకు తగ్గించవలసిందని, పట్టణాలలోను, క్షామ, వరద పీడిత ప్రాంతాలలోను చౌక డిపోలు ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుచున్నారు.''

జిల్లాలోని మెట్ట తాలూకాలలో అనావృష్టి వల్ల ఏర్పడిన దుర్భర క్షామ పరిస్థితుల దృష్ట్యా అచ్చట శిస్తు రెమిషన్లు యిస్తూ క్షామ నివారణ కార్యక్రమం అమలు జరుపవలసిందిగా మరొక తీర్మానంలో కోరారు.

వెనుకబడిన ప్రాంతమైన కందుకూరు తాలూకాలో 7,000 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలు కలిగించగల పాలేరు ప్రాజెక్టును వెంటనే నిర్మించవలసిందిగా కోరారు.

నెల్లూరులోని కొన్ని విద్యా సంస్థలను శుభకార్యాలు వసతికొరకు మూసివేసే పద్ధతికి నిరసన తెలుపుతూ, ప్రభుత్వం, యూనివర్శిటీలు యిట్టి అవాంఛనీయ పద్ధతిని అరికట్టి, విద్యాసంస్థల పవిత్రతను కాపాడుటకు తగు ఉత్తర్వులు యివ్వవలసిందిగా కోరారు.

సమావేశం ప్రారంభంలో మహారాష్ట్ర సోషలిస్టు నాయకుడు శ్రీ కేశవ్ గోరే అకాలమరణమునకు సంతాపం ప్రకటించారు.

## గూడూరులో మరొక ప్రసూతి కేంద్రం

గూడూరు, ఫిబ్రవరి 12—గూడూరు సబ్ కలెక్టర్ సతీమణి శ్రీమతి బిందు లాథరు గారు పశ్చిమ గూడూరులోని నరసింగరావు పేటలో గూడూరు మునిసిపల్ కౌన్సిల్‌చే ఏర్పాటు చేయబడిన రెండవ ప్రసూతి కేంద్రాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సభకు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పసుపులేటి సిద్దయ్య నాయుడుగారు అధ్యక్షత వహించారు. సబ్ కలెక్టర్ శ్రీ నరేంద్ర లాథరు గారు పతాకోత్సవం జరిపారు. కమీషనర్ శ్రీ బి. జయరాం నాయుడు గారు సదస్యులకు స్వాగత మిచ్చారు.

అధ్యక్షులు శ్రీ సిద్దయ్య నాయుడు గారు మునిసిపల్ కౌన్సిల్‌చే ఏర్పాటుచేయబడుచున్న వివిధ సౌకర్యాలను గురించి చెప్పారు. ఈ రెండవ ప్రసూతి కేంద్రాలయం పడమటి గూడూరు వాస్తవ్యులకు ఎక్కువ ఉపయోగకారిగా వుండగలదన్నారు.

సబ్ కలెక్టర్ లాథరు గారు ప్రజలకు ఉపయోగపడు ఈలాంటి కార్యాలు స్థానిక సంస్థలు చేయడం అత్యవసరమని, అందులో మునిసిపల్ కౌన్సిల్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

సబ్ కలెక్టర్ సతీమణి శ్రీమతి బిందూ లాథరు గారు ప్రసూతి కేంద్రాలయాన్ని ప్రారంభిస్తూ యిలా అన్నారు:

''జాతీయాభివృద్ధికి పిల్లలు స్తంభాలు యిలు.'' వారి ఆరోగ్యాభివృద్ధి తల్లులపై ఆధారపడి వుంది. మునిసిపల్ కౌన్సిల్ వారు అవసరమైన ఈ ముఖ్య కేంద్రస్థలంలో స్థాపించుట ప్రశంసనీయం. పట్టణాభివృద్ధి కార్యక్రమాల్లో తల్లిదండ్రులు మునిసిపాలిటీ వారికి సహాయకారులుగా వుంటూ కృషిచేయాలి.''

శ్రీయుతులు బి. వై. నారాయణయ్య, బి. కె. రాయ్, కె. రంగనాథం (కౌన్సిలర్), ఏ. పద్మనాభన్ గార్లు మాట్లాడారు.

పురప్రముఖులు శ్రీయుతులు వొగ్గు శేషయ్యశ్రేష్ఠి, ఏ. పద్మనాభన్‌గార్లు చెరివొంబెడ్ ప్రసూతి కేంద్రాలయానికి వాగ్దానం చేశారు.

## చేనేత పరిశ్రమలో వెంకటగిరిప్రాముఖ్యం

### సప్తాహం సభలో ప్రశంస

వెంకటగిరి టవున్, ఫిబ్రవరి 11—అఖిల భారత పంచమ చేనేత వారోత్సవ సందర్భంలో వెంగటగిరిలో 12 వ తేదీ సాయంకాలం 4 గంటలకు చేనేత సహకార సంఘ ఆవరణలో ఉభయ భాషా ప్రవీణ శ్రీ మంగపతిగారి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది.

వెంకటగిరి చేనేత సహకార సంఘ కార్యదర్శి శ్రీ తిరుమలసెట్టి ఈశ్వరదాసు మాట్లాడుచూ, నాలుగు సంవత్సరాల క్రితం ఈ సంఘం రు. 31,000 —లతో వుండినదని, ఈ సంవత్సరం లోటు పూడ్చి ఒక వెయ్యి రూపాయలు లాభము ఆర్జించగల్గినామని, పోయిన సంవత్సరం ఈ సంఘంలో ఒక లక్ష రూపాయలకు పైగా బేరం జరిగినదని, ఈ సంవత్సరం రెండు లక్షలకు పైగా వ్యాపారం జరిగిందని చెప్పారు.

అఖిల భారత స్థాయిలో వెంకటగిరి మగ్గమునకు ప్రాముఖ్యమిచ్చి మద్రాసు, కంజీవరంలోని డిజైను సెంటర్‌కు ''ఎక్స్‌పర్ట్ వీవరు'' నొకరిని రు. 300 లు జీతంతోటి, వెంకటగిరినుండి తీసికొన్నారనిన్ని, బొంబాయిలోని డిజైను సెంటరుకు మరొకరిని త్వరలో తీసికొనబోతున్నారన్నారు.

మార్కెటింగ్ సెస్సు సబ్సిడీనుండి, ఎమ్మిగనూరు చేనేత సహకార సంస్థకు స్పెషల్‌గా యిచ్చినట్లు ఆర్థిక సహాయం, సకాలంలో ఈ సంస్థకు కూడా ప్రభుత్వం వారు యిచ్చే యెడల వెంకటగిరిలోని చేనేత సహకార సంఘమును యిప్పటి కంటె ఎన్నోరెట్లు అభివృద్ధి చెందునట్లు చేయుగలవని అందుకుగాను అందరు శ్రద్ధ వహించి కృషిచేసి ఈ సప్తాహంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిబేటును సద్వినియోగం చేసికొని విరివిగా చేనేత వస్త్రాలు కొనవలసినదిగా కోరారు.

తర్వాత శ్రీ అల్లం కృష్ణయ్యగారు (శ్రీ బోగా బాలాజీ, శ్రీ విశ్వనాథం చంగల్ రాయులుగారు, వెంగటగిరి చేనేత సహకార సంఘ కార్యదర్శిగారి కృషిని ప్రశంసించారు. వెంకటగిరి డిజైన్లు పాశ్చాత్య దేశాలలో కూడా ప్రసిద్ధి కెక్కినందున ఈ సంఘానికి కావలసిన ఆర్థిక సహాయం ప్రభుత్వ మీయగలవని సూచించారట.

కార్యదర్శి వందనసమర్పణతో సభ ముగిసింది.

తర్వాత సభకు వచ్చిన అతిథులకు అల్పాహార తేనీటి విందు జరిగింది.

సాయంకాలం వూరితోని చేనేత సహకార సంఘ సభ్యులందరు ముఖ్య వీధుల గుండా వూరేగింపు జరిపారు.

కేరళలో హోమియోపతి వైద్యాభివృద్ధికి ప్రభుత్వం సర్వసహాయాన్ని చేయగలదని, తిరువేంద్రంలోనే ఒక హోమియోపతి వైద్యశాఖను ప్రభుత్వమే ప్రారంభించగలదని కేరళ ఆరోగ్య శాఖా మంత్రి కొట్టాయంలో చెప్పారు.

## రేడియో

(ఫిబ్రవరి 18, మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 ఎ. వీరభద్రయ్య: నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళా సమాజం (హైదరాబాద్‌నుండి రి); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు; యంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం-విశేషాలేమిటి? నీసాటతో: ఆధునికగేయం; స్వరక్షణ; వి. వెంకటరామయ్య; ఫిల్‌గీతం; వీరిపోరు ఇంతింతకారు: పొరుగింటి పేరీకోరు — ప్రసంగం: సి. హెచ్. సుదక్షిణాదేవి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — భీష్మపర్వము (మహాభారతము) పురాణకాలక్షేపం: పెండ్యాల నాగభూషణం; 7-30 రాగరసము: కేదారగౌళ; 8-0 ఎస్. అణ్ణామలై నాయకర్; 3-30 8-55 నేటి పార్లమెంటు కార్యక్రమం, 9-0 (ఆం. వా); 9-15 సాహిత్యనందిని— సరసభూపాలీయ కర్తృత్వము — ప్రసంగం: వడ్లమూడి గోపాలకృష్ణయ్య; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము; 10-0 ఎ. వీరభద్రయ్య: నాదస్వరం; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 పి. రంగస్వామి; మధ్యాహ్నం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 సి. ఎస్. బాలసుబ్రహ్మణ్య అయ్యర్: వయొలిన్; 6-15 పి. స్వామి; 6-45 తిరుపత్తూర్ భాగ్యలక్ష్మి; 7-30 (రి); 7-45 మైలం పి. వజ్రవేలు మొదలియార్ (తిరుచ్చినుండి రిలే); 9-0 (స్థా. రి); 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (విజయవాడనుండి రిలే); 10-0 (స్థా. రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 (స్థా. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (స్థా. రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం 2-40 వయొలిన్; నిలయ విద్వాంసుడు (విజయవాడ నుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 (స్థా. రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 ఎ. వీరభద్రయ్య: నాదస్వరం (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; 8-45 (రి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళా సమాజం—కిన్నెరసాని: సంగీతరూపకం—నిర్వాహణ: పాలగుమ్మి విశ్వనాథం; ఫ్లీలిపాటలు, మాటామంతీ, 'అమ్మ పిలుస్తుంది'; 1-30 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు—విశేషాలు,ప్రబంధ కథలు: సిరియాళుడు; పాఠశాల దినచర్య; బృందగానం: 2-40 (రి): 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ—విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-విజయవాడ వలె; 7-30 ప్రసంగం (ఉ); 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిం. ఉ); 7-50 నారాయణతీర్థుల తరంగాలు; 8-0 ఎస్. ఎస్. బాలముకుంద్: రాగ్ గోరఖ్ కల్యాణ్—విలంబిత్ (ఏక్‌తాళ్), ద్రుత్ (తీన్‌తాళ్): 8-30 (రి); 9-0 (ఆం. ఉ. వా); 9-30 నాటిక (ఉ); 10-0 ఎస్. ఎస్. బాలముకుంద్: విలంబిత్ (ఏక్‌తాళ్), ద్రుత్ (తీన్‌తాళ్); 10-30 ప్రసార సమాప్తి.

## తిరుపతి పంచాయితీ కోర్టు

తిరుపతి, ఫిబ్రవరి 9—తిరుపతి పంచాయితీ కోర్టుకు శ్రీయుతులు యన్. రామాచారి, యం. మునిరత్నమ్మయ్య, నేలపల్లి సీనయ్య, గంగిరెడ్డి, పి. మునిరత్నం, పి. నరసింహులు నియమింపబడ్డారు.

ఉయ్యాల తొట్టిలో ప్రశాంతము

ఎల్లప్పుడు ఒక సీసా బర్గాయిన్స్ గ్రైప్ మిక్స్చర్ సిద్ధంగా వుంచుకొనండి. వాయువు, నొప్పి, కడుపు మంట, అహ్లాదిక్యత వగైరాలనుండి అది వెంటనే శమనం కలుగజేయును. అది నిరపాయమైనది. అమోఘంగా గుణమిచ్చును.

బర్గాయిన్స్ గ్రైప్ మిక్స్చర్

ఇండియాలో తయారుచేయువారు:

బర్గాయిన్ బర్‌బిడ్జెస్ అండ్ కో (ఇండియా)

25, దలాల్ వీధి, బొంబాయి—1.

ఇది బిడిల్‌సాయర్ సంస్థ.

లాటరి

16 వ బారాబటి రాఫిల్

(ఒరిస్సా ప్రభుత్వంచే అధికారం పొందబడ్డది)

అమ్మకం ముగింపు తేదీ: 8-3-58

డ్రాయింగు: 13-4-58.

ఒక్క రూపాయికే గొప్ప ఐశ్వర్యం పొంది జాతీయ పుద్యమానికి తోడ్పడండి. 865 బహుమతులలో రు. 1,25,000 లు గ్యారంటీ. వీటిలో మొదటి బహుమతి రు. 45,000/- మూడు సమపాళ్ళుగా విభజింపబడును. 1 నుంచి 5 బహుమతులు గెల్చిన టిక్కెట్లు అమ్మిన వారికి బోనస్సు. పోస్టేజికి 15న.పై. అదనంగా పంపి చిల్లరగా టిక్కెట్లు తెప్పించుకొనవచ్చును. వివరములకు:

R. ROY, ORGANISER
131, Lower Circular Road,
CALCUTTA-14.

జామ్-బక్ తో

త్వరితంగా శమనమగును

కాలి వాపులు, వ్రణములు, పుండ్లు, కాల్పులు మరియు విషపు గాయములు, ఏడు రోజులలో శమనమగును. కోతగాయములు, పగుళ్లు, కీటక కాట్లు మూడు రోజులలో మానిపోవును. ఎగ్జిమా మరియు తలగజ్జి తక్షణం రహితమగును... మీరు జామ్-బక్ తో నివారించుకోగలరు — చర్మ వ్యాధులకు సకలగుణకరమైన ఔషధము. ఇందు జంతు క్రొవ్వులుగాని నూనెలుగాని లేవని గ్యారంటీ చేయబడినది

Zam-Buk



జామ్-బక్ మూలికా బామ్

జామ్-బక్ జిడ్డుగా లేని ఔషధ క్రీము వాడి చూడుడు... ఒక్కదానియందే చర్మ చికిత్స సౌందర్యము-గలిగించు గుణములు గలది

మందుల వ్యాపారులందరివద్దను దొరకును.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కో., 86, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు—3.




ఎల్లప్పుడు ఆదర్శమైన టానిక్

సనటోజన్ నీరసమును, వ్యసనమును, వికారమును, అలసటను, అకలిలేమిని, నరముల బలహీనతను, మానసికంగా కృంగుటను మరియు దౌర్బల్యమును పోగొట్టును. 25,000 డాక్టర్లచే పరీక్షించబడి సిఫారసు చేయబడినది.

క్రొత్త రుచి-క్రొత్త ప్యాకింగ్-ఇప్పుడు విటమినులు గలది

ఎల్లప్పుడు ఆదర్శమైన టానిక్

సనటోజన్

జర్మన్ రెమిడీస్ అండ్ ట్రేడింగ్ కం. ప్రైవేట్ లిమిటెడ్. బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1

# సంగ్రహ ప్రకటనలు

## అమ్మకమునకు

ఆధునిక వసతులుగల అందమైన 2 అంతస్థుల బంగళా సికింద్రాబాదుకు సమీపంలో బీగంపేటకు పోయే మెయిన్‌రోడ్డు మీద ఉన్నది. తక్షణమే ఆక్రమించుకొనవచ్చును. అన్ని విధముల ఆకర్షణీయమైనది.

వివరములకు బాక్సు నం. 313, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

Hercules Diesel Engine, 14.4 h.p., connected as one unit with a dynamo, 110 volts, 5 KVA, D.C. Used for three years. In good working order and constant use. May be seen at Baptist Mission, Ramapatnam, Nellore District. Price Rs. 2,500/— Offers invited after inspection.

## నోటీసు

రాజంపేట పంచాయతీకి సంబంధించిన సంత మార్కెటు, దినపు మార్కెటు, బండ్ల మెట్ట మరియు కమేలాలలో 1958—59 సం. నకు గుత్త రుసుములు వసూలు చేసికొనే హక్కులు 4-3-58 మంగళవారము సా. 3 గం. నుండి పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలమువేయబడును. మరియు యీ పంచాయతీ కసువు బండ్లు తోలుటకు సీలు వేసిన టెండర్లు 7—3—58 తేదీ శుక్రవారము సా. 4 గంటల వరకు పైవారిచే తీసికొనబడి ఆదే రోజున 4—30 గంటలకు తెరువబడును. వివరములకు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమున తెలిసికొనవచ్చును.

(సం) పి. వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

## వేలం నోటీసు

తూ. గో. జిల్లా రామచంద్రపురం తా. సోమేశ్వరం పంచాయతీ

1—3—58 తేదీ ఉ. 11 గంటలనుండి పంచాయతీ ఆఫీసు ఆవరణలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే 1958—59 సం.నకు శనివారం, లక్ష్మీవారం సంతలలోని దుకాణముల నుండి, ప్రతిరోజు గ్రామములో అమ్మబడు దుకాణములనుండి సుంకమువసూలు చేసుకొను హక్కు బహిరంగముగా వేలము వేయబడును. మిగిలిన విషయములు పంచాయతీ ఆఫీసునుండి తెలిసికొనవచ్చును.

(సం) ఎస్. అప్పారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

## టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన ఫర్నిచరు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 20-2-58 తేదీ సా. 4 గంటలలోగా తీసికొనబడును. సదరు టెండర్లు సదరు తేది 5 గంటలకు తెరువబడును.

1. కుర్చీలు 16.
2. బెంచీలు 4.
3. డ్రాయర్లు 5.
4. స్టూల్సు 2.
5. రికార్డ్ రేక్ 1.
6. పేపర్సు ట్రే 1.
7. గోడ గడియారము 1.
8. ఇనుప ఆల్మైరా 1.
9. ఇనుప చిన్న క్యాష్ పెట్టె 1.
10. ఆఫీసుకు నేమ్‌బోర్డు, నోటీసుబోర్డు 2
11. రేడియోకు నేమ్‌బోర్డు, బ్లాంక్‌బోర్డు 2
12. పెట్రొమాక్సు లైటు 1.
13. హరికెన్ లాంతర్స్ 3.
14. గాంధి,నెహ్రూ, రాజేంద్రప్రసాద్, పొట్టి శ్రీరాములు ఫోటోలు 4.

ఫర్నిచరు రు. 50/–, ఇనుప పెట్టె వగైరా రు. 20/–, గడియారము, ఫోటోలు, లైటు వగైరా రు. 15/–. పై మొత్తములు విడి విడిగా డిపాజిట్లు చెల్లించవలెను.

(సం) చుంచు చినగోపయ్య, ప్రెసిడెంటు, పెనుగంచిప్రోలు, నందిగామ తాలూకా, కృష్ణా.

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా కొలకలూరు గ్రామ పంచాయతీ శివారు హోప్‌పేట గ్రామములో సాధారణ వీధి దీపములు ఏర్పాటు చేయుటకు యీ దిగువ సంతకము చేసినవారిచే 28-2-58 సా. 4 గం. వరకు సీలు వేయబడిన టెండర్లు అందుకోబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసు కోవచ్చును.

(1) 16 సాధారణ వీధి దీపములు, స్తంభములు, ఫ్రేములు, షేరువుడ్ నెం 3 రు తో కంప్లీటు సెట్లు.

చెల్లించవలసిన ధరావతు రు. 25/—

(2) విడి సామాన్లు.

(3) కిర్సనాయిలు, అగ్గిపెట్టెలు.

చెల్లించవలసిన ధరావతు రు. 5/—

(సం) కె. వెంకటసుబ్బయ్య, కార్యనిర్వాహకోద్యోగి. కొలకలూరు, 12–2–58.

## పెనుగొండ పంచాయతీ, ప.గో.జిల్లా.

ఈ దిగువ నోటు చేయబడిన పనికి ఈ పంచాయతీలో రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్ల వద్ద నుండి ఈ ఆఫీసునుండి సప్లయి చేయబడు టెండరు ఫారములో సీల్డువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే పెనుగొండ పంచాయతీ ఆఫీసులో 28—2—58 తేదీ శుక్రవారం సా. 3 గం.ల వరకు పుచ్చుకొనబడును. టెండరుఫారము ఖరీదు రు. 10/—. టెండరుతో డిపాజిట్టు కట్టిన రశీదు కూడ జతపరచవలెను. పని వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

పెనుగొండ పంచాయతీ ఆఫీసులో అదనపు భవనము కట్టుట

ఎస్టిమేటు రు. 18,000/—

ధరావత్తు రు. 900/—

పి. బి. వి. కృష్ణంరాజు, కార్యనిర్వాహకోద్యోగి, పంచాయతీ ఆఫీసు.

## టెండరు నోటీసు

చిత్తూరుజిల్లా, రేణిగుంట పంచాయతీ

రేణిగుంట పంచాయతీ ఏరియాలో యీ క్రింద వివరించిన పనులు చేయుటకుగాను ఎస్టిమేట్లు తయారు చేయబడి యున్నవి. సదరు పనులను పూర్తి చేయుటకుగాను కంట్రాక్టర్ల వద్ద నుండి 1—3—58 తేదీ సా. 4 గంటల వరకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే తీసికొనబడును. ఎస్టిమేటు మొత్తములో 5% టెండరు డిపాజిట్టు కట్టవలసి యున్నది. ఎస్టిమేట్లు వివరములు పంచాయతీ ఆఫీసు పని చేయు కాలములో తెలిసికొనవచ్చును.

1. వారపు సంత మార్కెట్టులో 2 పక్కా షెడ్లు కట్టుట.

ఎస్టిమేటు మొత్తం రు. 2,000 ప్రతిఒక్కటి. డిపాజిట్టు రు. 100 ప్రతి ఒక్క షెడ్డుకు.

2. రైల్వే బుకింగ్ ఆఫీసు అప్రోచ్ రోడ్డుకు కాలువలు కట్టుట.

ఎస్టిమేటు మొత్తం రు. 1,000

కట్టవలసిన డిపాజిట్టు రు. 50

(సం) పి. పరశురామమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

1650 టన్నులు కాల్చిన సున్నం సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. వివరములు గల స్పెసిఫికేషన్లు వగైరాలున్ను, టెండరు ఫారములున్ను నగదుగాగానీ, మణిఆర్డరు ద్వారాగాని రు. 1/— చెల్లించి దిగువ సంతకందారునుండి పొందవచ్చును.

రు. 1,000/— ధరావతు సొమ్ముతో మా షరతులు నిబంధనల ననుసరించి 1—3—58 లోగా అందునట్లు టెండర్లు దాఖలు చేయవలెను. పర్చేజి ఆఫీసరు,

నైజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, ఆబిడ్ రోడ్డు, హైదరాబాద్ దక్కన్.

## చిట్ టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్

హైవేసు డిపార్టుమెంటు

28—2—58 తేదీ శుక్రవారం సాయంకాలం 3—30 గం. వరకు సూపరింటెండింగు ఇంజనీరు (హైవేసు) కాకినాడ వారి ఆఫీసులో సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ఆ రోజు సాయంకాలము 3—45 గంటలకు సదరు టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు స్పెసిఫికేషన్నుతోసహా 15—2—58 నుండి 26—2—58 వరకు ఈ క్రింద నుదహరించబడిన టెండరు ఖరీదులు, ఆయా డివిజనల్ ఇంజనీర్ల పేర III other remittences చలానా కట్టి ఆ భాసు పంపిన వారలకు ఇవ్వబడును.

ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. పాలకొండనుండి పార్వతీపురము రోడ్డు మైళ్లు 3/0 నుండి 13/0 వరకు బ్లాక్ టాప్ సర్‌ఫేస్ చేయుటకు

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.20 ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: శ్రీకాకుళం. ప్రథమ ధరావతు సొమ్ము రు. 3,360. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.

2. రాజమండ్రి నుండి కాలువ గట్టుమీదుగా కాకినాడకు వచ్చు రోడ్డు మై. 16/0 నుండి 30/0 వరకు ప్రొటెక్టివ్ వర్క్ చేయుటకు

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.20. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: కాకినాడ. ప్రథమ ధరావతు సొమ్ము రు. 1,200. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.

3. కొత్తగూడెం నుండి కైకారము మై. 2/4 నుండి 7/0 అఫ్ భీమడోలు—చేబ్రోలు రోడ్డు వెడల్పుచేసి మెటలు వేయుటకు.

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.20. ఆయాడివిజనల్ ఇంజనీరుపేరు:తాడేపల్లిగూడెం. ప్రథమ ధరావతు సొమ్ము రు. 2,650. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.

4. హుకుంపేట కీచుమండ మీదుగా ఒరిస్సా బార్డరు నుండి పాడేరు మై. 18/0 నుండి 23/6 వరకు మెటలు చేయుటకు.

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.20. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: చోడవరం. ప్రథమ ధరావతు సొమ్ము రు. 2,280. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.

5. పామర్రు—చల్లపల్లి—గుడివాడ రోడ్డుమీద మై. 16/7 వద్ద వంతెన వెడల్పు చేసి బలము చేయుటకు.

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 25.50. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: కృష్ణా. ప్రథమ ధరావతు సొమ్ము రు. 3,000. పని పూర్తిచేయు కాలం 3 మాసములు.

6. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్. హెచ్. 5 డయువర్షన్ గోస్తనది కాలువమీద వంతెన కట్టుటకు.

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 25.50. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: ఏలూరు. ప్రథమ ధరావతు సొమ్ము రు. 2,500. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.

7. పాడేరు నుండి సుజనకోట మైళ్లు 23/0 నుండి 27/7–340' వరకు మట్టి రోడ్డు వేయుటకు.

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 15.30. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: చోడవరం. ప్రథమ ధరావతు సొమ్ము రు. 4,425. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.

హెచ్. ఆర్. నాయోజిరావు, సూపరింటెండింగ్ ఇంజనీయర్ (II). I సర్కిల్, కాకినాడ.



శ్రీ కనూ గాంధి నాయకత్వాన లేపాక్షి దేవాలయంలో హరిజనులు ప్రవేశించిన సందర్భంలో తీసిన ఫొటో శ్రీ కల్లూరు సుబ్బారావు, శ్రీ చెరుకువాడ నరసింహం పంతులు, శ్రీ ఊటుకూరు నరసింహారావు, శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ కనూ గాంధి, డాక్టర్ శ్యామ్, కుమారి దోస రూన్సీగార్లు ఫొటోలో వున్నారు

# 1956-57 లో రైల్వేలు సాధించిన అభివృద్ధి

## ద్వితీయ ప్రణాళిక లక్ష్యాల సాధనకు అనువుగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13— ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలోని తొలి సంవత్సరంలో (1956—57) భారత రైల్వేలు సరుకుల రవాణా ప్రయాణీకుల సంఖ్య పెరుగుదలలో మరికొంత అభివృద్ధిని సాధించాయని రైల్వే మంత్రిత్వశాఖ 1956—57 వ సంవత్సరపు వార్షిక నివేదికలో వెల్లడించబడింది.

1956—57 వ సంవత్సరంలో సరుకుల రవాణా నూటికి 3.77 వంతులు, ప్రయాణికుల సంఖ్య నూటికి 6.57 వంతులు పెరిగాయి. నిర్వహణ సామర్థ్యం సూచిలు; టన్ను—మైళ్ళు, ప్రయాణీకుల—మైళ్ళు మొత్తం కూడా పెంపొదాయని ఈ నివేదిక తెలుపుతున్నది.

దేశీయ వాణిజ్యం, ఉత్పత్తుల పెరుగుదల దృష్ట్యా ఏర్పడిన సరుకుల రవాణా రద్దీని రైల్వేలు సమర్థంగా తట్టుకోగలిగాయనీ, అతివృష్టి, వరదలు, యితర వైపరీత్యాలు ఏర్పడి, రైళ్ల రాకపోకలకు అవరోధాలు ఏర్పడినా, భారత రైల్వేలు వివిధ విషయాలలో అభివృద్ధిని సాధించగలిగాయని ఈ నివేదికను బట్టి తెలుస్తున్నది.

### ద్వితీయ ప్రణాళికా కాలంలోని తొలి సంవత్సరం

ఈ వార్షిక (1956—57) నివేదిక ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని తొలి సంవత్సరానిది. ఈ సంవత్సరపు అభివృద్ధిని 1955—56 వ సంవత్సరం, తొలి ప్రణాళికా కాలంలోని ఆఖరు సంవత్సర అభివృద్ధితో పోల్చి చూస్తే భారత ప్రభుత్వరైల్వేలు 1956—57 లో రవాణా చేసిన సరుకుల మొత్తం, క్రిందటి సంవత్సరపు మొత్తం కంటె నూటికి 10 వంతులు ఎక్కువ. 1955—56 సంవత్సరంలో 11 కోట్ల 40 లక్షల టన్నుల సరుకులు రవాణా కాగా, 1956—57 లో ఈ సంఖ్య 12 కోట్ల 40 లక్షల టన్నులకు పెరిగింది.

1956—57 వ సంవత్సరం లోని నికర వ్యయం 179.09 కోట్ల రూపాయలు. ప్రణాళికలో కేటాయించబడిన 1125 కోట్ల రూపాయలలోను, రైల్వేలు 225 కోట్ల రూపాయలు రైల్వేల తరుగు నిధి నుంచి, 150 కోట్ల రూపాయలు, రైల్వేల వర్తమాన ఆదాయాలను నుంచి సేకరించ వలసివున్నది. మిగిలిన 750 కోట్ల రూపాయలు సాధారణ రెవిన్యూ ఖాతానుంచి సేకరించవలసివున్నది.

### సరుకుల రవాణా, ప్రయాణీకుల సంఖ్యల పెరుగుదల

ఈ సంవత్సరంలో రవాణా అయిన సరుకులు 12½ కోట్ల టన్నులు. ఈ సంవత్సరంలో 4022½ కోట్ల టన్ను—మైళ్లు సాధించబడ్డాయి. గత సంవత్సరం రవాణా అయిన సరుకుల మొత్తం 11½ కోట్ల టన్నులు. సాధించబడిన టన్ను—మైళ్లు 36,47 కోట్ల 20 లక్షలు. ప్రయాణీకుల సంఖ్య 1955—55లో 129 కోట్ల 70 లక్షలు కాగా, 1856—57 లో 138 కోట్ల 30 లక్షలు. ప్రయాణీకులమైళ్లు 3908 కోట్ల 30 లక్షల నుంచి 4219 కోట్ల 40 లక్షలకు పెరిగింది.

రైల్వేల స్వంత అవసరాలకు గాక, యితరత్రా సరుకుల ఎగుమతులకు బ్రాడుగేజిమీద రోజుకు 42,168 వాగనులు, మీటర్‌గేజి మీద 7,819 వేగనులలో సరుకులు ఎక్కించబడ్డాయి. 1955—56 లో సరుకులు ఎక్కించబడిన వాగనుల రోజువారీ సంఖ్య బ్రాడుగేజిపైన 11,374 అంటే సరుకులు ఎక్కించబడిన వాగనుల సంఖ్య బ్రాడుగేజి మీటర్‌గేజ్‌పైన 7.263 వంతులు, మీటరుగేజి మీద నూటికి 7.36 వంతులు పెరిగాయి.

ఆదాయం రాని సరుకుల ఎగుమతుల విషయంలో ప్రతిరోజూ బ్రాడుగేజి మీద 14,275 వాగనులు, మీటరు గేజి మీద 8,670 వాగనులలోకి సరుకు ఎక్కించబడింది. 1955—56 లో వీటి సంఖ్య బ్రాడుగేజి మార్గం పైన 17,407 మీటరుగేజి మార్గంపైన 8,026.

### నిర్వహణ సామర్థ్యం

రోజువారీ వాగను యొక్క టన్ను—మైళ్ల సంఖ్య బ్రాడుగేజి మార్గం పైన 541 నుంచి 570 కి, మీటరుగేజి మార్గం పైన 203 నుంచి 210 కి పెరిగాయి. ప్రయాణీకుల రైళ్ల మైళ్ల సంఖ్య ఈ సంవత్సరం నూటికి 2.70 వంతులు పెరిగి, 11 కోట్ల 87½ లక్షలు అయింది. ప్రయాణీకుల సంఖ్య నూటికి 8.01 వంతులు పెరిగింది. సరుకుల రైళ్ల మైళ్లసంఖ్య 8 కోట్ల 66 లక్షల 40 వేలు. ఈ మొత్తం గత సంవత్సరపు మొత్తం కంటె నూటికి 4.85 వంతులు ఎక్కువ. టన్ను—మైళ్ల పెరుగుదల నూటికి 10.4 వంతులు.

ఒక్కొక్క వాగను రోజుకు సగటున బ్రాడుగేజి మార్గం పైన 47.7 మైళ్లు, మీటరుగేజి పైన 28.7 మైళ్లు ప్రయాణం చేసింది.

### జమా ఖర్చులు

భారత ప్రభుత్వం రైల్వేలకు 1956—57లో ప్రయాణీకులు, సరుకుల రవాణా వల్ల వచ్చిన మొత్తం ఆదాయం 347.57 కోట్ల రూపాయలు. ఇందులో 116.33 కోట్ల రూపాయలు ప్రయాణీకుల వల్ల 203.96 కోట్ల రూపాయలు స్వతంత్ర రవాణా వల్ల వచ్చాయి. మిగిలిన 27.28 కోట్ల రూపాయలు పార్సెళ్లు, లగేజి, మొదలైన వాటివల్ల వచ్చాయి.

1956—57 వసంవత్సరంలోని మామూలు ఖర్చులు 233.94 కోట్ల రూపాయలు. ఈ మొత్తం గత సంవత్సరపు ఖర్చులకంటె 20.99 కోట్ల రూపాయలు ఎక్కువ. తరుగు రిజర్వు నిధికి కేటాయింపు 45.63 కోట్ల రూపాయలు చిత్తరంజన్ రైలుఇంజన్ల కర్మాగారం, ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలలోని యంత్ర పరికరాల అరుగుదల ఛార్జీలైన 63 లక్షల రూపాయలు తరుగు రిజర్వు నిధి మొత్తంలో చేరివున్నాయి.

నిర్వహణ వ్యయాన్ని (తరుగు రిజర్వునిధికి కేటాయింపుతో సహా పై 63 లక్షల రూపాయలు మినహా) మొత్తం ఆదాయాలకు గల నిష్పత్తి ఈ సంవత్సరం నూటికి 79.90 వంతులు. గత సంవత్సరం 81.95 వంతులు.

అన్ని ఖర్చులు పోను, తరుగు రిజర్వు నిధికి కేటాయింపు 45 కోట్ల రూపాయలుతో సహా నికర ఆదాయం. 58 కోట్ల 38 లక్షలరూపాయలు. ఇందులో 38.16 కోట్ల రూపాయలు జనరల్ రెవెన్యూ ఖాతాకు ఇవ్వబడింది. నికరపు మిగులు అయిన 20.22 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధికి కేటాయించబడ్డాయి.

సరుకులరవాణా ఆదాయం (వార్ఫేజి, డెమరేజి వసూళ్లు మినహాగా), 1955—56 లో 177.92 కోట్ల రూపాయలు కాగా, 1956—57 లో 201.09 కోట్ల రూపాయలు. టన్ను—మైలుకు రవాణా రేపు ఈ సంవత్సరం 11.3 పైసలు. 1956—57 లో 11.1 పైసలు. మైలుకు ప్రయాణీకుల వల్ల వచ్చిన ఆదాయం 5.34 కిందటి పైసలు. సంవత్సరం కూడా యిది యింతేవున్నది.

రైల్వేల ఆదాయం పెరుగుదల, రైల్వేల నిర్వహణ సామర్థ్యం భారతదేశ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పరిశీలించాలి. వ్యవసాయ ఉత్పత్తులు ఈ సంవత్సరం కొద్దిగా పెరిగాయి. ఈ సంవత్సరపు ఆహారపు ఉత్పత్తులు 6 కోట్ల 87 లక్షల టనులు. ఈ మొత్తం క్రిందటి సంవత్సరపు మొత్తం కంటె 34 లక్షలటన్నులు ఎక్కువ. వాణిజ్య పంటలలో నూనె గింజలు, ప్రత్తి, చెరకు, జనపనార పంటలు పెరిగాయి.

పారిశ్రామిక ఉత్పత్తులు కూడా ఈ సంవత్సరం చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించాయి. చెరుకు, సిమెంటు, ఇంజనీరింగు, మోటారు కార్లు, సైకిళ్లు పరిశ్రమలు ఉత్పత్తులను ఎక్కువ చేశాయి. బొగ్గు ఉత్పత్తి 3 కోట్ల 85 లక్షల టన్నుల నుంచి 4 కోట్ల 3 లక్షలకు పెరిగింది.

### ప్రయాణీకులకు సౌకర్యాలు

రైళ్లలోను, స్టేషనుల లోను, ప్రయాణికులకు సౌకర్యాలను కల్పించడాని ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడింది. ఢిల్లీ, హౌరా, ఢిల్లీ,బొంబాయి ఢిల్లీ—మద్రాసుల మధ్య డీలక్సు రైళ్లు ఈ సంవత్సరంలో ప్రవేశపెట్టాయి. దూరప్రయాణాలు చేసే రైళ్లలో ఎక్కు క్రింది తరగతుల ప్రయాణికులకు ఇతోధికంగా సౌకర్యాలు గల రైలు పెట్టెలు తగిలించబడ్డాయి.

ఈ సంవత్సరంలో 1306 మూడవ తరగతి పెట్టెలలో పంకాలు ఏర్పాటు చేయబడ్డాయి ప్రయాణీకులకు చల్లనినీరు త్రాగడానికి సప్లయి చేయడానికి, స్టేషనులలో నీటిని చల్లబరచే యంత్రాలను నెలకొల్పడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడింది.

అన్ని రైల్వే మండలాలలోను, భోజన, ఫలహార సౌకర్యాలు లేనిచోట్ల భోజన, ఫహార శాలలను రైల్వేశాఖ స్వయంగా నిర్వహించడానికి ఈ సంవత్సరమే తలపెట్టింది. రైల్వేశాఖ ఫలహార, భోజనశాలలోని ఆహార పదార్థాలనాణ్యం, అక్కడి సిబ్బంది సేవాపరత్వాన్ని ప్రయాణికులు ప్రశంసించారు.

ఈ సంవత్సరంలో మూడవ తరగతి ప్రయాణికులకు పడక సౌకర్యాలు ఏడు జతల రైళ్లలోను నాలుగు జతల జనతా రైళ్లలోను కల్పించబడ్డాయి. మూడవ తరగతి ప్రయాణీకులు బ్రాడుగేజి మార్గంలో 200 మైళ్ళ ప్రయాణానికి మీటరుగేజి మార్గంలలో 150 మైళ్ళ ప్రయాణానికి తక్కువ గాని సందర్భంలో ఒక వారం ముందే తమ సీట్లను రిజర్వు చేసుకోడానికి ఏర్పాట్లు చేయబడాయి.

### పెట్టుబడి మొత్తం

1957 మార్చి 31 వతేదీనాటికి భారత రైల్వేల పెట్టుబడి 1246.40 కోట్ల రూపాయలు. నిర్మాణంలో ఉన్న మార్గాలతో సహా) ఇందులో 1239.88 కోట్ల రూపాయలు (ప్రభుత్వరైల్వేలకు పెట్టిన మొత్తం పెట్టుబడి ఇందులో 1071.71 కోట్ల రూపాయలుపెట్టుబడిబుణాల కాతా), 49.42 కోట్ల రూపాయలు తరుగు రిజర్వు నిధి. 75.54 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధి. 43.21 కోట్ల రూపాయలు రైల్వేలవల్లఆదాయం.మిగిలిన 6.52 కోట్లరూపాయలు కంపెనీలు, జిల్లా బోర్డులు సమకూర్చినవి.

భారత రైలు మార్గాల మొత్తం పొడవు 34,744 మైళ్లు. ఇందులో 34,291 మైళ్ల మార్గం ప్రభుత్వనిర్వహణ క్రిందవున్నది. మిగిలిన 453 మైళ్లదూరం ప్రభుత్వేతర సంస్థల నిర్వహణ క్రిందవున్నది.

ఈ సంవత్సరంలో మొత్తం 115.80 మైళ్ల పొడవు మార్గాలు నిర్మించబడ్డాయి. ఇందులో 95.82 మైళ్లు క్రొత్త మార్గాలు. 20.07 మైళ్లు పునరుద్ధరించబడిన పాత మార్గాలు.

రెండవ సంవత్సరం చివరకు 569.45 మైళ్ల మొత్తం పొడవు గల మార్గాలు నిర్మాణంలో వున్నాయి. అవి ఇవి: భాండ్వా—హింగోలీ మార్గం (187.23 మైళ్లు.) క్విలన్—ఎర్నాకులం మార్గం (59.32 మైళ్లు) దేవాస్—ఉజ్జయినీ మార్గం (43.61 మైళ్లు) రేనివారా భిల్డీ మార్గం (49.23 మైళ్లు. ఇటా) బార్‌హాన్ మార్గం (36.27 మైళ్లు.) ఉక్కు ఫ్యాక్టరీల ప్రాంతాలలోని మరికొన్ని మార్గాలు.

### స్టోర్సు కొనుగోళ్లు

1956—57 వ సంవత్సరంలోని రైల్వేల స్టోర్సు కొనుగోళ్లు లోగడ సంవత్సరాల కంటె ఎక్కువ. ద్వితీయ ప్రణాళికాకాలంలో ప్రయాణికుల సంఖ్య సరుకుల రవాణా పెరుగనున్నందున స్టోర్సు కొనుగోళ్లు కూడా పెరిగాయి. ఈ సంవత్సరం 171.37 కోట్ల రూపాయల విలువ స్టోర్సు ఖరీదు చేయబడింది. ఈ మొత్తం క్రిందటి సంవత్సరపు మొత్తంకంటె నూటికి 30 వంతులు ఎక్కువ. ఇందులో 125.82 కోట్ల రూపాయల విలువ గల స్టోర్సు భారత దేశంలో ఉత్పత్తి అయినవే. 19.85 కోట్లర రూపాయలవిలువ గల స్టోర్సు విదేశాలనుంచి నరసరి దిగుమతి చేసుకోబడింది. పోతే 25.70 కోట్ల రూపాయల విలువ గల విదేశ స్టోర్సు భారత దేశంలోని విదేశ కంపెనీల ఏజంట్ల ద్వారా ఖరీదు చేయబడింది. ఈ సందర్భంలో దిగుమతులను తగ్గించడానికి వీలులేకపోయింది. వర్క్‌షాపు యంత్రాలు, రైలు మార్గం నిర్మాణ పరికరాలు, ప్రత్యేకమైన రైలు పెట్టెలు, విద్యుచ్ఛక్తి ఇనుప సామగ్రి ఈ దేశంలో లభ్యం కానందున, వాటిని విదేశాల నుంచి దిగుమతి చేయవలసి వచ్చింది.

ఖద్దరు కొనుగోలు కూడా పెంపొందింది. ఈ సంవత్సరంలో 53.99 లక్షల రూపాయల విలువ గల ఖద్దరు ఖరీదు చేయబడింది. గత సంవత్సరపు మొత్తం 34.50 లక్షల రూపాయలు ఇదేవిధంగా కుటీర, చిన్నరకం పరిశ్రమల ద్వారా ఉత్పత్తి అయిన వస్తువుల కొనుగోలు గత సంవత్సరపు మొత్తంకంటె నూటికి 18 వంతులు పెరిగింది. ఈ సంవత్సరపు మొత్తం గత సంవత్సరపు మొత్తం కంటె 3.78 కోట్ల రూపాయలు ఎక్కువ.

ఈ సంవత్సరం ఆర్డర్లు యివ్వబడిన రైల్వే పరికరాలు, స్టోరు యొక్క మొత్తం ఖరీదు 948.25 కోట్ల రూపాయలు.

కలప సప్లయి పరిస్థితి ఇంటా, బయటా కూడా ఆందోళనకరంగా వుప్పందున దేశంలో లభ్యమైన పలురకాల కలపను సక్రమంగా వినియోగించడానికి కడు శ్రద్ధ వహించబడింది.

సిమెంటు సప్లయి పరిస్థితి కూడా సంతృప్తికరంగా లేదు. సిమెంటు కేటాయింపులు భారత రైల్వేల మొత్తం అవసరాలలో నూటికి 60 వంతులు మాత్రం సరిపడేటట్లు వున్నాయి. ఉక్కు సప్లయి పరిస్థితి కూడా క్లిష్టంగానే వుంటూవచ్చింది. ప్రణాళికా లక్ష్యాలను సాధించడానికి రైలు మార్గాలకు అవసరమైన పరికరాలను 1957 ఏప్రిల్ ఒకటవ తేదీ దిగుమతి చేయడానికి రైల్వేబోర్డు నిర్ణయించింది.

### క్లెయిముల పరిష్కారం

భారత రైల్వేలు ఈ సంవత్సరంలో ౬,92,962 క్లెయిములను పరిష్కరించాయి. గత సంవత్సరంలో 4,35,694 క్లెయిములు నరిష్కరిలచబడ్డాయి. ఈ సంవత్సరం ఆఖరుకు 56,891 క్లెయిములు అపరిష్కృతంగా మిగిలివున్నాయి.

### సిబ్బంది విషయాలు

భారత రైల్వేల లోని శాశ్వత తాత్కాలిక సిబ్బంది మొత్తం 1957 మార్చి 31 వతేదీకి 1,054,343 మంది వున్నారు. 1956 మార్చి 31 వతేదీనాటికి వీరి సంఖ్య 1,02,48,248. రైల్వేల ద్వితీయ ప్రణాళిక సిబ్బందికి ప్రణాళిక సందర్భంలో అభివృద్ధి కృషిని తట్టుకోడానికి సిబ్బంది ఎక్కువ చేయబడింది. 1957–57 వ సంవత్సరంలో సిబ్బందికి జీతాలు, అలవెన్సులు, ప్రావిడెంటు ఫండుల క్రింద చెల్లించబడిన మొత్తం 155.76 కోట్ల రూపాయలు. గత సంవత్సర జీతాలు, అలవెన్సులు, ప్రావిడెంటు ఫండుల క్రింద చెల్లించబడిన మొత్తం 141.22 కోట్ల రూపాయలు. ఈ సంవత్సరం పెరుగుదల సిబ్బంది సంఖ్య పెరుగుదల పాలుసరి ఇంక్రిమెంట్లు, ప్రావిడెంటు ఫండు నిధికి చెల్లింపులు, గ్రాట్యుయిటీలు మొదలైన వాటివల్ల ఏర్పడింది.

ఈ సంవత్సరంలో రైల్వే సిబ్బంది లోని సవిధ తరగతులవారికి 9,645 ఇండ్లు నిర్మించబడ్డాయి. సిబ్బందికి కాంటీనులను నెలకొల్పడంలోను, సహకార సంఘాల కార్యకలాపాలను విస్తృతము చేయడంలోను, సహకార గృహ నిర్మాణ పథకాలను పెంపొందించడంలోను రైల్వే శాఖలు ముందడుగు వేసిందనే చెప్పాలి.

రైల్వే సిబ్బందికి, వారి కుటుంబాలకురైల్వేం వైద్యశాఖవారు వైద్య సౌకర్యాలను చేస్తూ వున్నారు. మొత్తం 81 పెద్ద ఆసుపత్రులు, 435 చిన్న ఆసుపత్రులు రైల్వే సిబ్బందికి వున్నాయి. వాటిలో 3,543 పథకాలు ఉన్నాయి. ఇవిగాక మాతా శిశు సంరక్షణ కేంద్రాలు, గర్భిణీ

(మిగతా 3 వ పేజీలో)

## టిక్కెట్టు లేని ప్రయాణీకుని నిజాయితీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—ఒక ప్రయాణీకుడు కలకత్తానుంచి బొంబాయికి రైలులో టిక్కెట్టు లేకుండా ప్రయాణంచేసి, ఆ టిక్కెట్టు ఖరీదు మొత్తాన్ని పోస్టల్ ఆర్డర్ల రూపంలో రైల్వే బోర్డు ఆఫీసుకు పంపిన ఉదంతం నేడు తెలియవచ్చింది. అయితే, ఆ పోస్టల్ ఆర్డర్లతోబాటు ఆ వ్యక్తి వ్రాసిన ఉత్తరంలో తన పేరు గాని, చిరునామా గాని ఉదహరించలేదు. నలభై రూపాయలు 50 నయా పైసల విలువగల పోస్టల్ ఆర్డర్లతో సంతకం, చిరునామా లేని ఒక ఉత్తరం నేడు న్యూఢిల్లీలోని రైల్వేబోర్డు కార్యాలయానికి పోస్టుద్వారా వచ్చింది.

ఆ ఉత్తరంలో ఇలా ఉంది:— "దగ్గర డబ్బు లేనందున ఒకసారి నేను కలకత్తానుంచి బొంబాయికి టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేశాను. ఆ చార్జీ మొత్తాన్నిస్వీకరించండి, మీకు యిబ్బంది కలిగినందుకు క్షమించండి." ఈ ఉత్తరం రైల్వే మంత్రికి వ్రాయబడింది.

## ఇండియాకు అమెరికా గోధుమ

### కోటా హెచ్చింపు

వాషింగ్టన్, ఫిబ్రవరి 14—ఇండియాలో ఆహార పదార్థాల కొరతను తగ్గించేందుకై అదనంగా గోధుమ దిగుమతి చెయడానికి 1956 వ సంవత్సరపు అమెరికన్ వ్యవసాయోత్పత్తుల సిల్వల ఒడంబడిక సవరించబడగలదని అమెరికా విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది.

ఈ ఒడంబడిక సరంగా పంపే పత్తినితగ్గించి గోధుమను హెచ్చించడానికి నిర్ణయం జరిగిందట. ఇంతవరకు వున్న ఏర్పాట్లను బట్టి 20 కోట్ల డాలర్ల విలువకల గోధుమను ఇండియాకు అమెరికా దిగుమతి చేస్తున్నది. 22½ కోట్ల డాలర్ల విలువగల గోధుమను దిగుమతి చేయడానికి ఇప్పుడు నిర్ణయం జరిగింది.




అందరు ప్రశంసించడానికి!

అందరు ఆనందించడానికి!




- 5–వాల్వు
- ఆల్–వేవ్
- 3–బ్యాండ్
- ఏసి/డిసి
- రు. 215/– స్థానికపన్నులు అదనము

murphy radio

ఏండ్ల పర్యంతం మీ స్వంతంగా వుంటుంది

మర్ఫీ రేడియో ఆఫ్ ఇండియా లిమిటెడ్, బొంబాయి–12

MR/37

మద్రాసులో అధికారంపొందిన డీలర్లు:

1. గ్రామోఫోన్ హౌస్, మర్ఫీ సేల్స్ అండ్ సర్వీస్, 26/27, రత్తన్ బజార్, మద్రాసు–3.
2. హొపాట్ జమాల్ అండ్ సన్స్, బ్రాడ్వే, మద్రాసు.

అమ్మకమునకు సిద్ధముగ నున్నది

ఆంధ్రప్రభ

విళంబినామ సంవత్సర పంచాంగము

1958–'59

సుప్రసిద్ధ సిద్ధాంతి శ్రీ కె. ఎస్. రామమూర్తి గారిచే గుణింపబడినది.

వెల నాలుగు అణాలు

కాపీలు మా ఏజంట్లవద్ద లభించగలవు

BEST WEDDING GIFT



మంచి ఏడైనా ఒక పెండ్లి బహుమతి ఇస్తే అది ఎన్నటికీ విలువకలిగి వుండాలి. అందుకనే చిరకాలం ఇబ్బంది పెట్టకుండా ప్రయోజనకారిగా ఉండే వస్తువు యివ్వాలను కుంటాము. ఈ రోజుల్లో ఉషా, ఉత్తమమైన బహుమతి. ఏ పెండ్లికూతురైనా ఆ బహుమతిని కోరి కావాలనుకుంటుంది.

ఉషా కుట్టు మెషిన్

COUNTRY-WIDE SALES & SERVICE

ఉషావారి దేశవ్యాప్తమైన అమ్మకములు, సర్వీసు ఏర్పాటుగా లభించే సౌకర్యం, పెండ్లికూతురు ఎక్కడికి వెళ్లినా, కోరినప్పుడల్లా నిపుణుల తోడ్పాటు లభిస్తుంది.

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా

ఏజంట్లు: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1. పి. ఎస్. మల్‌హోత్రా, 1, మౌలానీ రోడ్డు, మద్రాసు–17.

'అనాసిన్'

తలనొప్పులు, జలుబులు, జ్వరం, ఒళ్లు నొప్పుల నుండి

శీఘ్ర విముక్తిని గలిగించును

ఎందుచేతననగా దానిలో

నాలుగు మందులున్నవి




ప్యాకెట్ ధర 12 నయాపైసలు

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

K. 42

# నెల్లికాల్వ వంతెన ప్రారంభోత్సవం

మంత్రి

శ్రీ యం. నరసింగరావుగారిచే

గూడూరు, ఫిబ్రవరి 12—ఆంధ్ర ప్రభుత్వ రహదార్ల శాఖామంత్రి శ్రీ యం. నరసింగరావు గారు యిటీవల కాళహస్తి నుండి నాయుడు పేట పంచాయతీ కార్యాలయానికి రాగానే అధ్యక్షులు శ్రీ పి. శంకరయ్యగారు, ఉపాధ్యక్షులు, సభ్యులు ఆయనకు ఘన స్వాగతమిచ్చారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ పి. శంకరయ్య గారు యిచ్చిన సన్మాన పత్రానికి మంత్రి సమాధాన మిస్తూ, నాయుడుపేట పంచాయతీ వారు పట్టణాభ్యుదయానికి—ముఖ్యంగా పంచాయతీ ఏరియాలోని హైవే రోడ్డు మార్జినులపై దురాక్రమణలు తీసివేసేందుకు చర్యతీసుకుంటు వచ్చినందులకు అభినందించారు.

తాను హైదరాబాదునుంచి రోడ్డు ప్రయాణం చేశాననీ, నిడుబ్రోలు సమీపంలో హైవే రోడ్డు మార్జినులపై కప్పెలషాపులు, మంగలిషాపులు పెట్టి వ్యాపారం జేస్తూ వుండడం చింతాకర మన్నారు.

అంతకుపూర్వం పంచాయతీ అధ్యక్షులు శ్రీ పి. శంకరయ్య గారు యిచ్చిన వినతి పత్రంలో యిలా పేర్కొన్నారు:

"రోజారోజుకు అభివృద్ధి అగుచున్న నాయుడు పేట వ్యాపార కేంద్రమే గాకుండా బస్సుల ప్రయాణానికి జంక్షన్. యిచ్చటనుంచే చాలా ప్రాంతాలకు బస్సులు నడుపబడుచున్నవి. ట్రంకు రోడ్డునుండి చీలి కాళహస్తికి పోవు ముఖ్యమైన ఈ రోడ్డు నాయుడుపేట ముఖ్య వీధులగుండా వెళ్లుచున్నది. సదరు రోడ్డు ప్రారంభమున బస్సుస్టాండు, హోటళ్లు వగైరా వుండటంచే ప్రతిదినం ఎల్లవేళలందు జనసమూహం ఎక్కువ ఆకర్షణీయంగా దినదినాభివృద్ధి తోటి కళకళలాడుతున్నది. దానికి దక్షిణమున రోడ్డు దగ్గర 'దానంరాజా చెర్వు' కలదు. నీటి కోతవలన రోడ్డు హరించి పోకుండా నల్లరాయితో రివిట్మెంటు కట్టించవలసింది. సదరు కాళహస్తి—ట్రంకురోడ్లకిరుపక్కలా రోడ్డు మార్జిన్లపై పంచాయతీ వారికి పూర్తి కంట్రోలుతోటి స్వాధీనం చేసినచో దురాక్రమణలు, దుర్గంధ పూరితములగు ఇండ్లలోని వాడుకనీటిని విచ్చలవిడిగా రోడ్డుమీదకు వదలుట మున్నగు నేరములు అరికట్టుటకు వీలగునని తెల్పారు. బస్ స్టాండు పరిసరముల రోడ్డు మార్జిన్ కొంత భాగం పంచాయతీ వారికి స్వాధీనం చేసినచో కక్కుసులు కట్టించుటకు ఇటు బస్సు ప్రయాణికులకు, అటు రైల్వే ప్రయాణికులకు ఉపయోగించగల వసతి గృహములు కట్టించుటకు అనువుగా వుండగలదు అందుకు ఉత్తర్వులివ్వాలి."

మంత్రి స్వయంగా రోడ్డు కిరుప్రక్కలా దురాక్రమణలు గల స్థలాన్ని చూచారు. పిదప కక్కుసుల నిర్మాణ స్థలం, నల్లరాయితో రివిట్మెంటు కట్టించబలన స్థలం కూడా చూచారు.

పిదప మద్రాసు—కలకత్తా రహదారి 54/6 మైలు వద్ద "నెల్లికాల్వ బ్రిడ్జి" ప్రారంభోత్సవంలో పాల్గొని తిరుపతికి పయనమైనారు.

# పెద్దాపురం మునిసిపాలిటీ

3.11 లక్షల మేరకు ఋణసహాయానికి అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 14—తూర్పు గోదావరి జిల్లాలోని పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్కు నీటి సప్లయి స్కీమును అమలుపరచే నిమిత్తం 3.11 లక్షల రూపాయలను అప్పుగా మంజూరుచేసే ప్రతిపాదన గురించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఆ స్కీముకు మొత్తం 16.90 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. పెద్దాపురం మునిసిపాలిటీవారు అప్పును కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తు ప్రకటింపబడింది. ఈ దరఖాస్తుపై అప్పు మంజూరు చేయడానికి ఏమైనా అభ్యంతరా లుంటే తెలుపుకోడానికి ఒక నెల వ్యవధి ఇవ్వబడింది.

# పంబలేరురోడ్డు బ్రిడ్జి నిర్మాణం

మంత్రి శ్రీ ఎం. నరసింగరావుగారి పరిశీలన

గూడూరు, ఫిబ్రవరి 8—ఆంధ్ర ప్రదేశ్ రహదార్ల శాఖా మంత్రి శ్రీ ఎం. నరసింగరావు గారు 5 వ తేదీ మధ్యాహ్నం నెల్లూరు నుంచి గూడూరు రహదారి బంగళాకు వచ్చారు.

మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పి. సిద్దయ్య నాయుడు, శ్రీ పాదులేటి వెంకటస్వామిరెడ్డి (ఎం. ఎల్. ఏ.) శ్రీ ఆల్లి కృష్ణయ్య (చెన్నూరు పంచాయతీ అధ్యక్షులు) గార్లు, అధికార్లు మంత్రికి ఘన స్వాగత మిచ్చారు.

పిమ్మట మంత్రి గూడూరుకు సమీపంలో మేజర్ హైవేస్ట్రక్చర్ రోడ్డుపై పంబలేరు, చల్లకాలువ ఏరులు రెండు కలసి ప్రవహించే కూడలిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పరిశీలించారు.

పంబలేరు బ్రిడ్జి 1953 లో కూలిపోయినందున రహదారి సౌకర్యంకొరకు 15 లక్షల వ్యయంతో తిరిగి నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక సంవత్సరం నుంచి పనులు జరుగుతున్నవి. ఈ రోడ్డు బ్రిడ్జి పనులు పూర్తిగా ఈ సంవత్సరం సెప్టెంబరు మాసాంతంలో పూర్తి కాగలవని తెలుస్తున్నది. (స్వ. వి.)

హైదరాబాద్, ఫిబ్రవరి 15—సమాజాభివృద్ధి కార్యక్రమాలను గురించి రెండవ అంతరాష్ట్రీయ గోష్ఠి ఫిబ్రవరి 22, 23 తేదీలలో హైదరాబాద్లోని పబ్లిక్ గార్డెన్స్ లో గల జూబిలీహాలులో జరుగుతుంది.

22 వ తేదీ ఉదయం 10 గంటలకు గవర్నర్ శ్రీ సచార్ ఈ గోష్ఠికి ప్రారంభోత్సవం జరుపుతారు. ఇండియా ప్రభుత్వ సమాజాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే అధ్యక్షత వహిస్తారు.

# దద్దనాల, జ్వాలాపురం ప్రాజెక్టుల నిర్మాణం

వచ్చే సంవత్సరం ప్రారంభింపబడగలదు.

శ్రీ జైసుఖ్లాల్ హాథీ వివరణ

కోయిలకుంట్ల, ఫిబ్రవరి 10—"గ్రామాలలోని ప్రజలు ఉత్సాహంతో మా గ్రామాభివృద్ధి మేమే స్వయంగా శ్రమదానంతో చేసుకొనగలమని ముందుకు వచ్చినచో ప్రభుత్వం ఎంత ఖర్చు అయినప్పటికీ లెక్కచెయ్యక ప్రజలకు సహాయం చెయ్యడానికి సిద్ధంగా వుంది." అని కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్లాల్ హాథీ బనగానపల్లి తాలూకా కాంగ్రెసు ఆధ్వర్యాన 6 వతేదీన జరిగిన బనగానపల్లి తాలూకా ఇరిగేషన్ మహాసభకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో చెప్పారు.

మంత్రి తమ ఉపన్యాసంలో యింకా ఇలా చెప్పారు:

"మీ ఆహ్వానపత్రంలో ముఖ్యంగా రెండు ప్రాజెక్టులు—దద్దనాల ప్రాజెక్టు, జ్వాలాపురం చెరువు ప్రాజెక్టులు కావాలని కోరారు. ఈ రెండు నిర్మించినచో కరువులకు ఆలవాలమైన ఈ బనగానపల్లి తాలూకా సస్యశ్యామలమై ప్రజలు ఆర్థికంగా బాగుపడ గలదన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజావసరాలు తీర్చడానికి సిద్ధంగా వున్నది. ఈ రెండు చిన్న ప్రాజెక్టులను రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చినట్లు తెలిసినది. వచ్చే సంవత్సరం నిర్మాణానికి వుత్తరువులు చేసే విషయం ఆలోచనలో వున్నది. ప్రభుత్వం ఇతర దేశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలిసికొనుటకు సాంకేతిక నిపుణులను పంపినది. చైనా అభివృద్ధి కార్యకలాపాల రిపోర్టు చేరినది. అక్కడ ఒకనది వరదలవల్ల ప్రజల కెంతో నష్టం కలుగుతుంటే ప్రజలందరు కష్టించి గట్టులు పోశారు. ఆవిధంగా మన దేశంలో ఎందుకు జరుగదు? ఆ పద్ధతి ముందు మా బీహారులో మొదట పెట్టాము.

"బీహారులో 'కోసి' నది వరదల వల్ల పలు ప్రాంతాల భూములకు నష్టం కలుగుతున్నది. ప్రజలు హృదయపూర్వకంగా శ్రమదానం చేసి, ప్రభుత్వంతో సహకరించుటచే ఆరు సంవత్సరాలలో నిర్మించవలసిన పని మూడు సంవత్సరాలలోనే అయింది. అవిధంగా మీరు యిక్కడ పనిచేసుకోగలిగితే తప్పక ప్రారంభించగలము. గ్రామాలు ఆర్థికంగా బాగుపడిననాడే దేశం అభివృద్ధి యగును. మీ అభివృద్ధికినాను ప్రభుత్వము కంకణం కట్టుకొని పనిచేస్తున్నది. విరివిగా నీటి వసతులకే ఖర్చు పెట్టుచున్నది. మన దేశం వ్యావసాయక దేశంగాన రైతు బాగుపడిన నాడే దేశం బాగుపడగలదు."

సభకు సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు అధ్యక్షత వహించారు:

ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు ఇలా ప్రసంగించారు.

"మీరు కోరిన రెండు ప్రాజెక్టులు రెండవ ప్రణాళికలో చేర్చబడినవి. రెండవ పంచవర్ష ప్రణాళికలో నీటిపారుదలకు, పెద్ద పెద్ద ప్రాజెక్టులకు ఢిల్లీ ప్రభుత్వం 900 కోట్ల రూపాయలు ప్రత్యేకించింది. నాటికి 48 వంతులపై ఎక్కువ వ్యవసాయాభివృద్ధికే కేటాయించింది. ఈ మీరు కోరిన రెండు ప్రాజెక్టులు చిన్నవి. వీటి నిర్మాణంతో మీకు కరువు కాటకాలు రాకుండా చేయగలము. ఈ పని చేసుకొనగలమని మీరు ముందుకు రావాలి. పని మొదలుపెట్టిన తరువాత యిదిలేదు, ఆదిలేదు అని కుంటిసాకులు చెప్పక ప్రభుత్వం సహకారం కావలసినంతగా పొందవలసినది. ఈ ప్రాజెక్టులు కట్టడానికి ప్రభుత్వానికి డబ్బు కావలసివున్నది. ధనికులు తమ ధనం బీరువాలో పెట్టుకొనక ప్రజావసరాలకుగాను పొదుపు వుద్యమానికి సహాయం చేయాలని కోరుతున్నాను."

తరువాత శ్రీ సి.పి. తిమ్మారెడ్డి (ఎం. ఎల్. ఏ—ఆళ్లగడ్డ), శ్రీ జి. రామిరెడ్డి (యం.ఎల్.ఏ—బనగానపల్లి) గారలు మాట్లాడినారు.

సభాధ్యక్షత వహించిన శ్రీ డి. సంజీవయ్యగారు నీటిపారుదల కేంద్ర, రాష్ట్ర మంత్రులు తెలిపిన సంగతులు జ్ఞాపకము పెట్టుకొనవలసినదని సభికులకు చెప్పారు. రెండు ప్రాజెక్టులు తప్పక అమలు పరచబడగలవన్న ఆశాభావం ప్రకటించారు.

మొదట శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (యం. పి.) గారు సభవారికి మంత్రులను ఎరుకపరచారు.

బనగానపల్లి పంచాయతీబోర్డు తరఫునబోర్డు అధ్యక్షులు శ్రీ ఆఖ్తర్హుసేన్గారు, బనగనపల్లి తాలూకా కాంగ్రెసు తరఫున శ్రీయుతులు నాగయ్య, రామసుబ్బారెడ్డిగార్లు స్వాగత పత్రాలు చదివారు. ఈ ఇరిగేషన్ మహాసభకు పలు ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి పాల్గొన్నారు.

## భూమి తనఖా బ్యాంకి ప్రారంభోత్సవం

సాయంత్రం బనగానపల్లి, కోయిలకుంట్ల తాలూకాల భూమి తనఖా బాంకికి శ్రీ జైసుఖ్లాల్ హాథీగారు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు.

మంత్రుల వెంట అధికార, అనధికార ప్రముఖులు వున్నారు.

మంత్రులు సాయంత్రం ఇల్లూరు కొత్తపేట వెళ్లారు. అక్కడ పురజనులు, పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ నూకల సుబ్రహ్మణ్యం గార్లు పూలమాలలు వేసి సన్మానించారు. సభా మంటపం వద్దకు బ్యాండు వాయిద్యములతోను, జయజయ నినాదములతోను ఉత్సవంతో తీసుకవచ్చారు.

సభా మంటపం వద్ద శ్రీ జైసుఖ్లాల్ హాథీగారు మీటనొక్కి విద్యుద్దీపాలు వెలిగించారు. మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు సభకు అధ్యక్షత వహించారు.

# హైదరాబాద్లో కొత్త వర్తక సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 13—హైదరాబాద్లోని ప్రముఖ వర్తకులు త్వరలో సమావేశమై "లయన్స్ క్లబ్" అనే కొత్త సంఘాన్ని స్థాపించగలరని తెలుస్తున్నది. అమెరికాలో 1917 లో లయన్స్ క్లబ్బ్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ స్థాపించబడింది. ఈ సంఘానికి 80 దేశాలలో శాఖలున్నవి. దాదాపు 13000 క్లబ్బులలో ఆరు లక్షలం మంది సభ్యు లున్నారు.



మంత్రి శ్రీ మెహిదీ నవాజ్జంగ్ శ్రీకాకుళం సమీపంలోగల ఆదర్శగ్రామం రామకృష్ణాపురం సందర్శించారు. అచ్చట కో-అపరేటివ్ సొసైటీవారు ప్రథమ చికిత్సకు కొన్న మందులను మంత్రి పరిశీలిస్తున్న దృశ్యం

# వివిధ రంగాలలో ఆంధ్రప్రదేశ్ పురోగతి

## చెన్నూరువద్ద పెన్నానదిపై వంతెనకు ప్రారంభోత్సవంచేస్తూ గవర్నర్ సచార్ వివరణ

కడప, ఫిబ్రవరి 11—నిన్న ఉదయం కడపకు సమీపాన చెన్నూరు గ్రామం వద్ద పెన్నానదిపై 17 లక్షల 40 వేల రూపాయల ఖర్చుతో కట్టబడిన వంతెనకు గవర్నర్ శ్రీ భీమ్సేన్ సచార్ ప్రారంభోత్సవం చేశారు. సభకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు అధ్యక్షత వహించారు. సభకు 10 వేల మందికి పైగా చుట్టుపట్ల గ్రామాలనుంచి వచ్చారు.

గవర్నర్ వంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ కడపజిల్లా ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా తెలియజేస్తున్నకోరిక ఈనాటికి నెరవేరిందని, ఈవంతెన ద్వారా సంవత్సరం పొడుగునా ఏలాటి ఆటంకాలు లేకుండా రవాణా, ప్రయాణ సౌకర్యాలు కలుగగలవని అన్నారు. ఆయన తమ ప్రసంగంలో యింకా ఇలా చెప్పారు.

"ఈ వంతెనను నిర్మించే విషయంలో చీఫ్ ఇంజనీర్ శ్రీ దురానిగారు చాలా ముఖ్యమైన విషయాలు నాకు ఎన్నో తెలిపారు. ఇంతవరకు ఈ ప్రాంతం రవాణా రహదారీ సౌకర్యాలలో చాలా వెనుకబడి వున్నది. వర్షాకాలాలలో నది పైన దాటడానికి వీలులేక ప్రజలు చాలా యిబ్బందులు పడుతూ వచ్చారు. ఇప్పుడు సరాసరి రహదారి సౌకర్యాలు ఏర్పడ్డం వల్ల వ్యాపార సౌకర్యాలు అభివృద్ధి చేసుకొనుటకు వీలుకలుగుతున్నది.

"చీఫ్ ఇంజనీర్ తన స్వాగతోపన్యాసంలో నన్ను గురించి మాట్లాడారు. వారికి నా కృతజ్ఞత. ముఖ్యమంత్రి ఈ రాష్ట్రం అభివృద్ధికి చేస్తున్నపనులను గురించి, గొప్పగా చెప్పారు. శ్రీ సంజీవరెడ్డిగారు తొలుత ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడును, తరువాత తను చేసిన ఘన కార్యాలు, ఆయన కార్యదీక్ష, అకుంఠిత ప్రజ్ఞ మీ కందరికీ తెలిసిన విషయమే. ఆయనకు ప్రజలు సర్వదా కృతజ్ఞులుగా వుండగలరు.

"ఆంధ్ర దేశం దక్షిణ భారతానికి ధాన్యాగారం అనే విషయం అందరికీ తెలిసినదే. ఈ రాష్ట్రంలో వున్న 673 లక్షల యకరాల భూమిలో 43% వంతు మాత్రమే సాగు అవుతున్నది. ఇంకా అధికంగా భూమి సాగులోకి తీసుకొని రాబడుతున్నది. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో నాలుగు మధ్యరకం ప్రాజెక్టులు కట్టడం పూర్తి అయినవి. రెండవ పంచవర్ష ప్రణాళికలో రు. 25 కోట్ల 35 లక్షల రూపాయల ఖర్చుతో తుంగభద్ర ఎగువ కాల్వపని, కృష్ణా నదిపైన రెగ్యులేటర్ బ్రిడ్జి, ఎగువ పెన్నార్ ప్రాజెక్టు, రాంపేరు ప్రాజెక్టు, భైరవానితిప్ప ప్రాజెక్టు—ఇవి చేర్చబడినవి. వీటి ద్వారా 2,90,675 యకరాల భూమి కృష్ణా, గుంటూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాలలో సాగుదలకు రాగలదు. ఇదిగాక బ్రహ్మాండమైన నాగార్జున ప్రాజెక్టు పని కూడా ప్రారంభింపబడినది. దానిని నేను ఇటీవలనే వెళ్లిచూచాను. తృప్తికరంగా పనులు నెరవేర్చ బడుచున్నవి.

"వ్యవసాయ సౌకర్యాలకు అధిక ప్రాధాన్యం గల పల్లె సీమలలో సామాన్య ప్రజానీకం జీవనోపాధికి పనులు కల్పించుట కూడా అవసరం. ఈ అవసరాన్ని గుర్తించి విద్యుచ్ఛక్తి సరఫరా తలసరి 2.5 యూనిట్లు నుంచి 8 యూనిట్లకు హెచ్చించబడినది. రెండవ పంచవర్ష ప్రణాళిక ముగిసేటప్పుగా తలసరి వాడకం 20 యూనిట్లకు కూడా పెంచబడుతుంది. ఆంధ్ర ప్రదేశ్లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, 2,22,875 కిలోవాట్లు పెంచబడుతుంది. క్రొత్తగా 417 గ్రామాలు, పట్టణాలకు సరఫరా చెయ్యబడుతుంది. ముఖ్యంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలు మాచ్ఖండ్ ప్రాజెక్టు, తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, రామగుండం థర్మల్ స్టేషన్, నైజాం సాగర్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు—యివి చెప్పుకో తగినవిగా వుంటున్నవి. ఇవిగాక బ్రహ్మాండమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు మరొకటి వుండనే వున్నది.

"రహదారుల విషయంలో కూడా అభివృద్ధి జరుగుతున్నది. రు. 429.49 లక్షల రూపాయలు క్రొత్తగా రోడ్లను వేయడానికిగాను ఖర్చు పెట్టబడి వుంటున్నది. ముఖ్యంగా గమనించవలసిన విషయం రాష్ట్రంలో వెనుకబడిన ప్రదేశాల అభివృద్ధికిగాను హెచ్చుగా సొమ్ము వెచ్చించబడుతున్నది.

"మన రాష్ట్రం వ్యవసాయ ప్రధానమైనదైనా పరిశ్రమల విషయంలో అశ్రద్ధ చూపబడలేదు. చిన్న, పెద్ద కుటీర పరిశ్రమల విషయంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం చేస్తూ ప్రోత్సహిస్తున్నవి. రాజమండ్రిలోని కాగితాల మిల్లు, గూడూరులోని సిరమిక్ ఫ్యాక్టరీ, తిరుపతిలోని అట్టల మిల్లు; ఇవిగాక చక్కెర ఫ్యాక్టరీలు, మరెన్నో వున్నవి.

సహకార, స్థానిక సంస్థల పంచాయతీ, ప్రజారోగ్య, గృహ నిర్మాణ విషయాలను, వెనుకబడిన, హరిజన, గిరిజనుల విషయములలోను శ్రద్ధ చూపించబడి, పనులు తృప్తికరంగా జరుగుతున్నవి. ఇంతేగాక విద్య విషయంలో కూడా చాలా అభివృద్ధి సాధింపబడినది. తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, కర్నూలులో మెడికల్ కాలేజి స్థాపించబడినవి. హైస్కూళ్లు, కాలేజీలు పాలిటెక్నిక్ పాఠశాలలు అనేకం స్థాపించబడినవి.

"ఇన్ని జరిగినా, ఇంత అభివృద్ధి పథకాలు నెరవేర్చినా, దేశంలో జరుగవలసిన వాటితో ఇది ఏ కొద్ది వంతుగానో వుంటున్నది. ముక్కోటి ఆంధ్రుల అవసరాలు చాలా వుంటున్నవి. వాటిని తీర్చడానికి ప్రజలు, వారి నాయకులు నిరంతరం ఇంకా ఎక్కువగా పాటు పడవలసి వున్నది. ప్రజల అభిప్రాయం ప్రభుత్వం అభిప్రాయం కూడా ఒకటి కావడం గమనార్హం. ఇది ప్రజా ప్రభుత్వం. ప్రభుత్వానికి అండ దండగా వుండవలసి వున్నది. సుస్థిరమైన ప్రభుత్వం లేనిదే ప్రజాహిత కార్యాలు గాని, అభివృద్ధి కార్యక్రమాలు గాని నెరవేరజాలవు. ప్రజాహితకార్యములు బహుజన ప్రయోజనకారియగు చట్టములు చేసే సందర్భంలో ఏ కొద్ది మందికో కొంచెం ఇబ్బంది కలుగవచ్చును. దీనిని అన్యథా భావించ కూడదు. తమ సౌకర్యాలలో కొంతవరకు త్యాగం చేస్తారని, ప్రభుత్వానికి తోడుపడ గలరని ఆశిస్తున్నాను.

"దేశాన్ని సౌభాగ్యవంతం చేయుటకు కొంతకాలం, ధనం అవసరమనే విషయం కూడా మరువరాదు. ఇంతకు ప్రభుత్వము బొక్కసం పరిమిత మైనది. ప్రజల కోర్కెలు అన్నీ కొద్ది కాలముతో నెరవేర్చ బడుట వీలు కాని పని. కనుక ప్రజలు కష్టపడి అధికోత్పత్తి సాగించి, ఆదాయాన్ని అభివృద్ధి చేసుకొనవలసి వుంటున్నది. కాల వ్యవధిలో వచ్చే కష్టాలను, ఆటంకాలను ప్రజలు ధైర్యంతో, పట్టుదలతో ఎదుర్కొనాలి.

"ప్రజలు తమతమ విధ్యుక్త ధర్మాలను, బాధ్యతలను గుర్తిస్తారని ప్రజా బలము, ప్రభుత్వం పూర్తిగా కలిగి యుంటుందని నేను నమ్ముతున్నాను."

పిమ్మట సభకు అధ్యక్షత వహించిన ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు ప్రసంగిస్తూ పెన్నానది, ఈ బ్రిడ్జికి రెండున్నర సంవత్సరాల క్రిందట తానే పునాది రాయి వేశానని, రెండు సంవత్సరాల కాలంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావలసి వుండినా, అనివార్య కారణాంవల్ల ఆరు నెలల ఆలస్యం జరిగిందని అయినను ఏలాటి ఒడుదుడుకులు ఆటంకాలు లేక పూర్తిగావటము చాలా సంతోషించ తగిన విషయమని తెలిపారు. ఈ బ్రిడ్జి మూలంగా ఇంతవరకు ఈ జిల్లాల వారికి వుండిన రాకపోకల యిబ్బందు లన్నీ తొలగి పోయినవి. నదులపైన బ్రిడ్జిలు ఈ జిల్లాలో యింతవరకు ఏమీ లేవు. అనంతపురం జిల్లాలో ఈ నదికి నాల్గు చోట్ల వంతెనలు కట్టబడినవని అన్నారు.

"ఆంధ్ర దేశం, మద్రాసు రాష్ట్రంతో కలిసి వున్న కాలములో మనము చెప్పుకోతగ్గ ఏ ఒక్క బ్రిడ్జినీ కట్టుకోలేక పోయినాము."

తరువాత గవర్నర్ను గురించి ప్రస్తావిస్తూ, ఆయన అనుభవజ్ఞులని, దీర్ఘాలోచన కలవారిని కాంగ్రెసు సంస్థలో ఒక యోధుడుగా పని చేశారని అన్నారు. తరువాత మంత్రిగాను, ముఖ్య మంత్రిగాను పనిచేసి, గొప్ప అనుభవం సంపాదించిన వారని, అట్టివారిని మనము మన రాష్ట్రానికి గవర్నర్గా వారి సేవను పొందడం మన అదృష్టమని అన్నారు. ఆయన స్నేహిత పాత్రు డన్నారు.

ఇంతకు పూర్వము, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ యస్. దురాని గారు గవర్నర్కు, ముఖ్య మంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డిగారికి స్వాగతం చెబుతూ బ్రిడ్జి చరిత్ర పూర్తిగా వివరించారు.

సూపరింటెండింగు ఇంజనీర్ శ్రీ ఆర్. రామమోహన్ రావుగారు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

# కడపజిల్లాలో మద్యనిషేధం

గవర్నర్ ప్రశంస

కడప, ఫిబ్రవరి 9—కడప జిల్లా పర్యటనలో గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేటి ఉదయం 10 గంటలకు పులివెందుల తాలూకా వేముల గ్రామంలో ఏర్పాటు చేసిన గొప్ప బహిరంగసభలో ప్రసంగిస్తూ, కడప జిల్లాలో జయప్రదంగా మద్యపాన నిషేధాన్ని అమలుపరచ గలిగినందుకు, కడప పోలీసువారిని అభినందించారు. మద్యపానం వల్ల, ప్రజలకు ధన, మాన, ప్రాణ హాని కలుగగలవని ఒక్క ప్రయోజనం కూడా కలుగదని, అట్టి దుర్వ్యసనాన్ని మాన్పడంలో ప్రజలెల్లరు పోలీసు సహాయపడాలని, మద్యపాన నిషేధానికి అనుగుణంగా ప్రజాభిప్రాయం బలంగా సమీకరించాలని ఆయన చెప్పారు.

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ కడప నుంచి వేముల గ్రామానికి రాగానే, శాసన సభ్యుడు శ్రీ పి. బసిరెడ్డిగారు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఏ. రామిరెడ్డిగారు, వేముల గ్రామం పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్ శ్రీ ఆరవేటి నరసయ్యగారు ఆహ్వానించి పూలమాలలు వేశారు.

శ్రీ ఆరవేటి నరసయ్యగారు ఒక మెమోరాండం గవర్నర్కు సమర్పించారు. వేములఫిర్కా చాలా వెనుకబడిన ప్రాంతమని, నీటిపారుదల వసతులు బొత్తిగా లేవని, ముగ్గురాళ్ల గనులు ప్రాంతంలో జాస్తిగా వున్నవని, వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సత్వరమే సరఫరా చేయించాలని, వేముల ఫిర్కాకు జాతీయ అభివృద్ధి ప్రణాళిక క్రింద ఒక డెవలప్మెంటు బ్లాకు ఏర్పాటు చేయించాలని, ఒక పోలీస్ స్టేషన్ను ఖాయంగా ఏర్పాటు చేయించాలని, రూరల్ డిస్పెన్సరీకి వార్డ్ సౌకర్యం మంజూరు చేయించాలని కోరారు.

శ్రీ భీమసేన్ సచార్ ప్రసంగిస్తూ, పులివెందుల తాలూకా ముఖ్యంగా వేముల ఫిర్కాలో సారా త్రాగుడు, సారావంట విపరీతంగా వున్నవని విని చాలా చింతిస్తున్నానని, మద్యపానాన్ని కడప పోలీసువారు అదుపులో పెట్టగలిగినందుకు తాను వారిని అభినందిస్తున్నానని, మద్యపానము వల్ల ప్రజలకు ధన, మాన, ప్రాణ హాని తప్ప మరేమీ లేదని, ఇటువంటి దురలవాట్లను ప్రజలు తప్పక గర్హిస్తూ, దానిని రూపుమాపుటకు ప్రజలు, పోలీసువారికి సహకార మివ్వాలని కోరారు. ప్రజా సహకారం లేనిదే ఏ కార్యమూ నెరవేరదని, ప్రజలే ప్రభుత్వమని, ప్రభుత్వం పనులు సక్రమంగా జరగాలన్నా, ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి ప్రణాళికల ద్వారా సహాయం చెయ్యాలన్నా, ప్రజలు ప్రభుత్వానికి అండదండలుగా వుంటూ, సహకార సద్భావాలు కలుగజెయ్యాలని తెలియజేశారు. మద్యనిషేధాన్ని అదుపులో నుంచినందుకు కడప పోలీసువారిని అభినందిస్తున్నానని అన్నారు.

తరువాత క్షామ పరిస్థితులు, ప్రజల కష్టాలను గురించి ప్రసంగిస్తూ, వర్షాలు రావడం రాకుండా పోవడము దైవాధీనమని, ఇందుకు ప్రభుత్వ బాధ్యత లేదని, క్షామ ప్రాంతాలలోని ప్రజలఇబ్బందులను కష్టాలను తీర్చుటకు ప్రభుత్వము అన్ని విధాల పాటుపడుతున్నదని అన్నారు. ప్రజలు కష్టాలను ధైర్యసాహసాలతో, సంతోషంగా ఎదుర్కొంటూ, కష్టాల నుంచి బయటపడాలని, నిరుత్సాహంతో కృంగిపోతూ, చేతులు ముడుచుకొని కూర్చోవడం పురుష లక్షణం గాదని, కష్టాలవల్ల మనం ఎంతో నేర్చుకుంటున్నామని, కష్టసుఖాలు ఎప్పటికీ చిరస్థాయిగా వుండవని, కష్టాల సమయాలలో ప్రజలు వారి నాయకులు ధైర్యసాహసంతో ఎదురొడ్డి నిలబడి, వాటిని అధిగమించి, ఫలాలను సాధించాలని, అందుకు గాను కష్టపడిపని చేయాలని ప్రబోధించారు.

తరువాత పంచాయతీల విషయం గవర్నర్ ప్రస్తావిస్తూ, ఇప్పుడువుండే అధికారాలతో ఇకనైనా ప్రజలకు సహాయం, అభివృద్ధి చేసే అవకాశం వుందని, పంచాయతీలకు ఎన్నుకోబడ్డం ప్రజల సేవ కొరకు ఎన్నుకోబడి నామనే విషయం మరువరాదని, పంచాయతీలలో కక్షలు, దురభిమానాలు, భేదాభిప్రాయాలు వుంచుకోరాదని, అందరిని సమాన దృష్టిలో చూడాలని ఒక పెద్ద కుటుంబం లోని కుటుంబ పెద్దవలె పంచాయతీ అనే కుటుంబాన్ని చూస్తూరావాలని తద్వారా ప్రజల ఆదరాభిమానాలు చూరగొనుటకు అవకాశం వుంటుందని, తాము ప్రజలకు చేసే మంచి పనులే శాశ్వతముగా, చిరస్థాయిగా వుంటున్నవని తెలుపుతూ ఆ దృష్టిని పనులలో నుంచుకొని పనులు చెయ్యాలని కోరారు. దేవునిదృష్టిలో ప్రజలు అందరు సమానులని, దేవునియందు మనకు నమ్మకము, ప్రేమ, భక్తిగల మనము ప్రజలను సమాన దృష్టితో చూడాలని, తెలిపారు. (మ. వి.)

## హిందూదేవాదాయ చట్టం

హైదరాబాద్, ఫిబ్రవరి 14—విజయనగరం తాలూకాలో గల శ్రీ పసుపాటి రేగడరుప్ అన్నం రాజా రేగపత్రం నిర్వహణలో అవకతవకలు జరిగిన కారణంగా ఆ సంస్థకు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణ చట్టాన్ని వర్తింపజేయడానికి ప్రతిపాదన జరుపబడింది.

# "మత్స్య పరిశ్రమను ప్రోత్సహించడం లాభదాయకం"

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి సలహా

బాపట్ల, ఫిబ్రవరి 9—మునిసిపాలిటీ యాజమాన్యాన మంత్రి తిమ్మారెడ్డిగారికి సన్మానపత్రం సమర్పించడానికి మునిసిపల్ పార్క్లో బహిరంగసభ జరుపబడింది.

సభకు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ కీరం రాధాకృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు. సన్మానపత్రం చెయిర్మన్ చదివారు.

మంత్రి సన్మానానికి సమాధానం చెబుతూ కోరికలు తెలియజెయ్యడం సన్మానపత్రం సమర్పించినందుకు మునిసిపాలిటీ వారిని అభినందించారు. ఆంధ్ర సముద్ర కోస్తాలో వెళ్ళలతో తోతువరకు పెద్ద ఎత్తున చేపలు దొరకునని, ఆ చేపలను పట్టి ఆహారం కొరత తీర్చవలెనని, ధనార్జన చేసుకోవలసిందని ప్రజలను కోరారు. సముద్ర ప్రాంతాలలో చేపలు పట్టుటకు రవాణా చేయుటకు, చిన్న చిన్న రేవుల నభివృద్ధి చేయవలసి వున్నదని చెప్పారు.

సముద్రంలో చేపలవల్ల, భూమిమీద పైరుల మీదకంటె ఎక్కువ ఆదాయం వచ్చుటకు వీలగునని, ప్రజలు ఈ విషయంలో శ్రద్ధ చూపవలెనని కోరారు. ఇసుకపర్రలలో బీదజనులకు, అటవి శాఖకు పనికిరాని భూములను ఇచ్చుటకు వీలగు నేమోనని యోచిస్తున్నామని తెలిపారు.

బాపట్ల నుండి పశు వైద్య కళాశాల ఎందుకు తీసికొనిపోబడినదని వేసిన ప్రశ్నకు సమాధానం స్థానిక శాసనసభ్యులు శ్రీ మంతెన వెంకటరాజు గారు చెబుతూ, ఎట్టి పరిస్థితులలో కళాశాల తరలించుట జరిగినదీ తెలియజేశారు.

చెయిర్మన్ వందన సమర్పణతో సభ ముగిసినది.

## కాంగ్రెసు సేవకుల సమావేశం

బాపట్ల గ్రామీణ, పట్టణ కాంగ్రెస్ వర్కర్ల సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యడవల్లి సూర్యనారాయణగారి ఇంటిముందు జరుపబడింది.

సభకు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎల్. బి. మనోహరరావు అధ్యక్షత వహించారు. మంత్రి తిమ్మారెడ్డిగారికి వర్కర్ల తరఫున మెమొరాండం సమర్పింపబడింది. శ్రీ తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ వర్కర్లు ప్రజలతో సన్నిహిత సంబంధం కలిగించుకొనుటకు సబ్ కమిటీలుగను, జట్లుగను ఏర్పడి ప్రజల కష్టసుఖముల తెలిసికొనవలెనని ప్రబోధించారు.

శ్రీ మనోహరరావుగారు మాట్లాడుతూ, కాంగ్రెస్ కార్యకర్తలు, పొదుపు వుద్యమం జయప్రదం కాగలందులకు ముందుకువచ్చి ధనం సమకూర్చి ప్రభుత్వానికి అందజేయవలెనని కోరారు.

మంత్రి గౌరవార్థం అల్పాహార విందు చెయ్యబడింది.

# "శాంతి సాధనకు సమష్టి జీవన విధానం అవసరం"

శ్రీ గోపరాజు రామచంద్రరావుగారి వివరణ

చిత్తపూరు, ఫిబ్రవరి 10—కృష్ణాజిల్లా చిత్తపూరు గ్రామంలో యిటీవల భూదానోద్యమ ప్రచార సందర్భంలో బహిరంగ సభ జరుపబడింది. భూదానోద్యమ నాయకులు శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు ఉపన్యాసకులుగా సభకు ఆహ్వానించబడ్డారు.

సాయంత్రం ఇష్టాగోష్ఠి జరిగింది. ఇందులో పెక్కు మంది విద్యావంతులు, కార్యకర్తలు పాల్గొని ప్రపంచ సమస్యలను గురించి చర్చించారు. గోరాజీ గ్రామరాజ్యం, జనశక్తి నిర్మాణం, నాస్తికత్వం, నాగరికతలను గురించి అనేక ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

రాత్రి బహిరంగ సభ శ్రీ వాట్రాతి సీతారామయ్యగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ మళ్ల నాగయ్యగారు గోరాజీని సభవారికి పరిచయం చేశారు.

గోరాజీ తమ వుపన్యాసంలో గ్రామ దానాలను జనశక్తి నిర్మాణం ద్వారా సాధించవలెనని, సమత్వ సాధనకు అడ్డువచ్చునదేదైనా తొలగించుకొని ముందుకు పోవలెనని వక్కాణించారు. గ్రామ దానోద్యమంలో గ్రామ దానం, గ్రామ స్వయం పోషకం, గ్రామ స్వపరిపాలన అనే మూడు సోపానాలు కలవని, అవి సాధించినప్పుడు గ్రామ రాజ్యం నిర్మాణమగునని, చెప్పారు.

ప్రజలు చెల్లించే పన్నులతో కొద్దిగా మాత్రమే ప్రజలకు వుపయోగపడుచున్నదని, ఎక్కువ భాగం ప్రభుత్వ జీతాలకు, ఆడంబరములకు ఖర్చగుచున్నదని, మరొక ప్రక్క ప్రభుత్వ వ్యవస్థపై ఎక్కువగా ఆధారపడటం జరుగుతున్నదని ఇవి రెండూను గ్రామ రాజ్య స్థాపనకు అవరోధాలేనని వక్కాణించారు.

అన్ని సమస్యలకు ప్రధాన కారణం వ్యక్తిగత యాజమాన్యమని, దానిని తొలగించి సమష్టి జీవన విధానం నెలకొల్పినప్పుడు సమస్యలన్నీ నశించిపోయి మానవత్వంతో కూడిన సమతా సమాజం ఏర్పడుతుందని, అందుకు వికేంద్రీకరణతో కూడిన గ్రామ రాజ్య వ్యవస్థ సరియైనదని వివరించారు.

సమాజాన్ని ధనిక, పేద వర్గాలుగా విభజించుట తప్పని, అందరిలోను ధనికతత్వమున్నదని సమాజంలో ధనికతత్వం కోరేవారు, సమానత్వం కోరేవారు అన్నారు.

గ్రామ దానోద్యమం చాలా ముఖ్యమైనదని, ప్రస్తుతం దానంగా వచ్చిన గ్రామాలలో సమతా సమాజం నెలకొల్పుటకు అవిరళ కృషి జరుగుతున్నదని అందరూ గ్రామదానాలకొరకు ప్రయత్నించవలెనని కోరారు.

గోరాజీ హరిజనవాడలలో సహపంక్తి భోజనములో పాల్గొన్నారు.

దాదాపు 50 మంది నాగ విప్లవకారులు దొంగతనంగా మణిపూర్ ప్రాంతంలో గత ఆరవ తేదీన ప్రవేశించి చింగ్ మెఖానే అనే గ్రామాన్ని కొల్లగొట్టినారని ఇంఫాల్ వార్త.


పుష్పమువలె మనోహరముగాను హాయిగా నుండుడు

టాటావారి హమామ్ టాయిలెట్ సబ్బును వాడుడు

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్

SISTA'S-TOM-37-TEL

దృశ్య సాధనముల ద్వారా విజ్ఞాన ప్రబోధము



ఉన్నత ప్రమాణం ప్రెసిషన్తో ప్రొజెక్షన్ లాంతర్లు, లాంతర్ల స్లయిడ్లు వివిధ అంశములమీద లభించును.

వివరములకు:

CALCUTTA PURE DRUG CO.,
2, Cooper Lane, (Mission Row Extn.),
CALCUTTA-1.

1958 లో మీ అదృష్టము

మీ పేరు, అడ్రసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డు మీద వ్రాసి పంపండి. రు. 1-4-0 లకు (పోస్టేజి అదనం.) రాబోవు 12 నెలల మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సుఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదను. దుష్టగ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెలుపుతాను. ఒకసారి తెప్పించుకొని చూడండి.
పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్జ్యోతిషి, (ఎం-13) జలంధర్సిటీ,

Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.


## ఆంధ్రప్రభ దినపత్రిక చందా వివరాలు

| | లోకల్ రు. | న. పై. | పోస్టుద్వారా రు. | న. పై. |
|---|---|---|---|---|
| నెలకు | 2 | 40 | 2 | 65 |
| 3 నెలలకు | 7 | 00 | 7 | 90 |
| 6 నెలలకు | 14 | 00 | 15 | 50 |
| సాలుకు | 28 | 00 | 31 | 00 |

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.





సూపర్ ఇండియా టయర్లు మీకు ఎక్కువ రక్షణ యిస్తాయి

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

## 'కవిత్వానికి రసపుష్టి ముఖ్యం'

### శ్రీ కోనసీమా భానోజీరామర్సు కళాశాల వార్షికోత్సవంలో శ్రీ కాటూరివారి ప్రసంగం

అమలాపురం, ఫిబ్రవరి 10— అమలాపురంలో శ్రీ కోనసీమా భానోజీ రామర్సు కళాశాలలో సాంస్కృతిక వారోత్సవాలు యిటీవల వైభవంగా జరిగాయి.

విద్యార్థి సంఘం కవి పండితులను చాలా మందిని ఆహ్వానించింది. శ్రీ జె. బి. వి. రామర్సు గారు సతాకోత్సవం జరిపారు. పిమ్మట కవిపండిత సమ్మేళనం జరిగింది. మహాసభకు శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ డాక్టర్ యస్. వి. జోగారావు, పి. హెచ్. గార్లు, శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తిగారు, శ్రీ చెళ్లపిళ్ల వెంకటేశ్వర కవిగారు సభలో ప్రసంగించారు.

సభా వేదికకు పోయే దారిలో వివిధ పూర్వ కవుల పేర్లతో ద్వారాలు కట్టబడినవి. వాటిపై ఆయా కవుల పద్యపాదాలు వ్రాయబడినవి.

మధు పర్కములతోను, చందన, కర్పూరాక్షతలతోను, ఉచిత రీతిని కవులను సత్కరించారు. కవి సన్మానము అయిన తరువాత అధ్యక్షులు శ్రీ కాటూరివారు ఇలా చెప్పారు: "విద్యార్థులలో సాహిత్యాన్ని గురించి మాట్లాడడం ఒక్కొక్కప్పుడు నాకు చాలా భయంగానే వుంటుంది. పెద్దపెద్ద ఇంగ్లీషు పుస్తకాలు చదివినమీదట మన తెలుగు పుస్తకాలు చదవటమంటే కొంత విషమంగానే ఉంటుంది. గత నలభై, ఏభై సంవత్సరాల కాలంలో అనేక ప్రక్రియలలో సాహిత్యోద్యమాలు ఎచ్చినవి. అందులో "మాత్సర్యం ఒకటి" రాజుల కాలంలో అనేక ప్రక్రియలలో సాహిత్యం వెలువడింది. మా కాలంలో కూడా అభ్యుదయ సాహిత్యం, అతివాస్తవ కవిత, భావ కవిత్వం, అనేవి రకరకాల కవిత్వం వచ్చింది. కవిత్వం లో రసం ఉండాలి. మా కాలంలో కూడా అభ్యుదయ సాహిత్యం, అతివాస్తవ కవిత, భావ కవిత్వం, అనేవి రకరకాల కవిత్వం వచ్చింది. కవిత్వం లో రసం ఉండాలి. రసం లేకపోతే అది కవిత్వం అనిపించుకోదు. ఎవరు ఏ విధంగా కావ్యాలు వ్రాసినప్పటికి రసం అనేదాన్ని సాధించాలి.

సాహిత్యంలో, కావ్యాలు, పురాణాలు, ఇతిహాసాలు, నాటకాలు, శతకాలు ఈవిధంగాలనేకం వున్నాయి. వీటన్నిటిలోను "శబ్దం" తప్ప మరేమీ ఉండదు. శబ్దం వుంటేనే అర్థం వుంటుంది. ఈ శబ్దార్థాల ద్వారా కవి మనకు ఒక విధమైన ఆనందాన్ని కలిగిస్తాడు. పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు తీసుకుందాము పురాణాలలో ఇతిహాసాలు కలిసి వున్నాయి. కాని పురాణాలలో ప్రత్యేకత వుంది. లేనిదానికి రూపం కల్పిస్తాయి. పరమాత్మునికి లేని నామరూపాలు కల్పిస్తవి. పురాణాలు, సైన్స్ ప్రకారం, గాలి, నీరు వీటిలన్నిటికి ఒక విధమైన శక్తి వుంది. పురాణాలు ఆ శక్తి అనే దానికి రూపం కల్పిస్తాయి. ఏదైనా ఒక రూప కల్పన ఏర్పడిందంటే దానికి పూర్వ పూహ జనింపాలి. దానినే కవి గంధస్త చేస్తాడు. శిల్పి రూప కల్పన చేస్తాడు."

శ్రీ యస్. వి. జోగారావుగారు మాటాడుతూ, "మన సంప్రదాయాలను కాదనలేము. అందుకని కొత్త పోకడలు త్రొక్కవద్దని చెప్పడము లేదు. సందర్భాన్ని బట్టి సాహిత్య అభివృద్ధి తోడ్పడేలా రచనలు సాగిస్తే ఉపకరిస్తాయి" అని అన్నారు.

సాహిత్య పరిశోధకులైన శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తి గారు మాట్లాడుతూ, "ఆంధ్రుల సాహిత్యం 6వశతాబ్దములో ప్రారంభమయింది. భాష ప్రాకృతం అయినప్పటికి కవులు ఆంధ్రులే. దానినే శాలివాహన సప్తశతి అంటారు. ఆది శ్రీనాథుడు తెలిగించాడు. కాని, మనకది లభించలేదు." అన్నారు.

శ్రీ చెళ్లపిళ్ల వేంకటేశ్వర కవిగారు తాము రచించిన స్త్రీ స్వాతంత్ర్య కావ్యగానం చేశారు. ఆ రోజు "ఆడవాళ్ల తెలివి" అనే నాటకంతో ముగియబడినది.

రెండవ రోజు శ్రీ బి. యస్. పాత్రుడుగారు అధ్యక్షులుగాను, శ్రీ బి. వి. నరసింహారావుగారు, శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు వక్తలుగా లలిత కళాగోష్ఠి జరిగింది.

వక్తలు శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు, "రామాయణం ఒరవడిగా మన కవిత్వం వచ్చింది. కవిత్వం మూడు భాగాలుగా విభజింపవచ్చు. సాహిత్యం, రాజసం, తామసమైనది. తాము రచించిన ఆంధ్ర పురాణంలో ఘట్టాల లోని కొన్ని పద్యాలను శ్రావ్యంగా వినిపించారు.

శ్రీ బి. వి. నరసింహారావుగారు ఉపాధ్యాయుల దుస్థితిని గురించి చెప్పారు.

మూడవ రోజు శ్రీ నడింపల్లి రామభద్రరాజాగారు అధ్యక్షులుగాను, నిజామాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ గారైన శ్రీ పి. యల్. యస్. శర్మగారు ప్రధాన వక్తలుగాను ప్రారంభమైంది ప్రిన్సిపాల్ శ్రీ పెద్దాడ రామచంద్ర రావుగారు కాలేజీ వార్షిక నివేదిక సమర్పించారు.

శ్రీ పి. యల్. యస్. శర్మగారు ఆంగ్లములో ఉపన్యసిస్తూ, ఇంకా కొంతకాలంపాటు ఇంగ్లీషు భాషలోనే ఉన్నత విద్యను గరపాలి, హిందీ భాషాభివృద్ధికి ప్రతి కాలేజీలోను లైబ్రరీ ఒక ఉపాధ్యాయుని నియమించాలని సహజ ఆంగ్ల పాండితీ పోకడలతో ఉపన్యసించారు.

అధ్యక్షులు శ్రీ రామభద్రరాజాగారు కాలేజీ అభివృద్ధిని గురించి తమ అభిప్రాయాలను విశదీకరించారు. శ్రీ రామర్సుగారు బహుమతులు పంచిపెట్టారు.

కాలేజీ యూనియన్ కార్యదర్శి శ్రీ యన్. వెంకన్న యూనియన్ వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ కె. కృష్ణమూర్తి వందన సమర్పణలతో సభలు దిగ్విజయంగా ముగిసినవి. మూడు రోజులు వినోద కార్యక్రమాలు జరిగాయి.

## ఎర్రగుంట్ల స్టేషన్‌కు విద్యుద్దీపాలు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12—ఎర్రగుంట్ల స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చెయ్యబడిన విద్యుద్దీపాలకు పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ పేర్ల నాగిరెడ్డిగారు నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు.

## కాఫీ, తేయాకు పండ్ల తోటల అభివృద్ధి

### అవకాశాలను పరిశీలించాలని వ్యవసాయ విద్యార్థులకు మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సలహా

బాపట్ల, ఫిబ్రవరి 8—బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రథమ వార్షికోత్సవం నేడు వైభవోపేతంగా జరుపబడింది. ఆంధ్ర వ్యవసాయ యూనియన్ యాజమాన్యాన ఉత్సవాలు ఏర్పాటు చెయ్యబడినవి. వ్యవసాయ పరికరాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయబడినది.

ఉత్సవానికి వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి గారు అధ్యక్షత వహించారు. కాలేజి రిపోర్టును ప్రిన్సిపాల్ శ్రీ టి. వి. రెడ్డిగారు చదివారు. వ్యవసాయ యూనియన్ నివేదిక కార్యదర్శి శ్రీ ఐ. సాంబశివరావుగారు చదివారు.

ఆంధ్రప్రదేశ్‌లో గల అన్ని జిల్లాల నుంచి వ్యవసాయశాఖ ఆఫీసర్లు, పరిశోధనలో పనిచేసే ఆఫీసర్లు యితర ఉద్యోగులు, బాపట్ల కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, పుర ప్రముఖులు ఉత్సవంలో పాల్గొన్నారు.

పెద్దలు పంపిన శుభాకాంక్షలు ప్రిన్సిపాల్ చదివారు. శుభాశీస్సులు పంపినవారు:—ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్, శ్రీ వి. వి. గిరి (ఉత్తరప్రదేశ్ గవర్నరు) పి. ఎస్. దేశముఖ్ (కేంద్రమంత్రి) ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, శ్రీయుతులు గోపాలరెడ్డి, కళా వెంకటరావు, కె. వి. రంగారెడ్డి, ఎ. భగవంతరావు, జి. వెంకటరెడ్డినాయుడు గార్లు, ఆంధ్ర, ఉస్మానియా, తిరుపతి యూనివర్సిటీల వైస్—ఛాన్సలర్లు యింకా అనేకమంది గలరు

శ్రీ తిమ్మారెడ్డిగారు చదువులో ప్రథములు ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారుఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఇట్టి ప్రదర్శనాలలో వ్యవసాయ విషయాలకు ప్రాధాన్య మివ్వబడవలెనని, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వము ఎక్కువ ధనాన్ని కేటాయించాలెనని, వ్యవసాయశాస్త్ర పట్టభద్రులు గ్రామాలలో ప్రజాసేవ చేయవలెనని ఆయన ప్రబోధించారు. శ్రీ ఐ. సాంబశివరావుగారి వందన సమర్పణతోసభ ముగిసింది.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు తన ఉపన్యాసంలో వ్యవసాయ కళాశాలలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు రైతుల సమస్యలను శ్రద్ధతో పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చెయ్యవలసిందిగా ప్రబోధించారు. గ్రామ జీవిత విధానాల పునర్నిర్మాణానికి తోడ్పడవలసిందిగా కోరారు.

వ్యవసాయ శాస్త్రాభ్యాసం ప్రాముఖ్యం గురించి మంత్రి నొక్కి చెప్పి, వ్యవసాయ కళాశాలకు సరైన యోగ్యతలు గల విద్యార్థులను తీసుకొనటం వల్లనే వ్యవసాయ శాఖ వల్ల దేశానికి, రైతులకు విశేష ప్రయోజనం కలుగగలదని వాక్రుచ్చారు. వ్యవసాయపరిశోధన, వ్యవసాయ విస్తరణ శాఖలకు సన్నిహిత సంబంధం వుండాలన్నారు. తరచు ఈ రెండు శాఖలవారు కలుసుకొని చర్చలు చేసుకొనడం ఉభయులకు ఉపయోగమన్నారు.

ఉత్పత్తి చేసిన పంటను విక్రయించడానికి సదుపాయాలు కలిగించడం కూడా చాలా ముఖ్యమని మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు చెప్పారు. పంటలకు లాభదాయకమైన ధరలు రాకపోతే, రైతులు పడే శ్రమ అంతా వృథా కాగలదన్నారు.

అందరు కలిసి శ్రద్ధ వహించి పని చేస్తే ఈ విషయంలో ప్రయోజనం కలుగగలదన్న ఆశాభావాన్ని మంత్రి ప్రకటించారు.

వ్యవసాయ పనిముట్లు తయారుచేసే పరిశ్రమలను నెలకొల్పడం కూడా వ్యవసాయానికి చాలా అవసరమన్నారు. కాఫీ, తేయాకు వంటి తోటలను కొండలమీద పెరిగే పండ్ల తోటలను వేయడానికి అవకాశాలు ఎంతవరకు కలవో పరిశోధించవలసిందని సూచించారు.

ఈ కాలేజీ 1945 సంవత్సరంలో స్థాపించబడింది. దీనిలో ఏటా 144 మంది విద్యార్థులను చేర్చుకుంటున్నారు. వచ్చే సంవత్సరం 192 మందిని చేర్చుకోవాలన్న విషయం ఆలోచించ బడుతున్నది.

మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి గారికి, మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి, సభికులకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ ఐ. జె. నాయుడుగారు స్వాగతం చెబుతూ, త్వరలోనే హైదరాబాద్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపించబడగలదన్న ఆశాభావం ప్రకటించారు.

అవసరాల కనుగుణంగా వ్యవసాయంలో పరిశోధనలు జరుగుతున్నవని కూడా శ్రీ ఐ. జె. నాయుడుగారు చెప్పారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల వ్యవసాయ పరిశోధన కేంద్రం అభివృద్ధి చెయ్యబడుతున్న దన్నారు. రెండవ ప్రణాళికలో, అభివృద్ధి పరిశోధనలలో 92 స్కీములు (ఆంధ్రలో 45, తెలంగాణాలో 38) అమలుజరప బడుతున్నవన్నారు.

పత్తి, నూనె గింజలు, కొబ్బరి, పొక, చక్కెర, జనుము, పొగాకు, బియ్యం, జొన్నలు, పండ్లు, జీడిమామిడి మున్నగు పంటలలో జరుగుతున్న అభివృద్ధి, పరిశోధన స్కీములు 92 స్కీములలో చేర్చబడినవని వ్యవసాయశాఖ డైరెక్టర్ తెలియజేశారు.

## ప్రొద్దుటూరు హైస్కూలు

### బహుళార్థ సాధక పాఠశాలగా మార్చడానికి మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 6— స్థానిక మునిసిపల్ హైస్కూలులో 1958-59 వ సంవత్సరంనుంచి బహుళార్థ సాధక పాఠశాలగా మార్చడానికి కమిషనర్ సలహాలను మునిసిపల్ కౌన్సిల్ యిటీవల జరిగిన సమావేశంలో ఆమోదించింది.

## ప్రొద్దుటూరులో చక్కెర కరువు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 11—ఈ పట్టణంలో చక్కెర నిల్వలు అయిపోయినందున ధర పెరిగెను. 1-8-0 నుంచి రు. 1-11-0 లకు పెరిగిపోయింది. ఈ ధరకు సయితం ఎరుకు దొరకడం లేదు.

ఇటీవల జరిగిన కర్నూలు జిల్లా ఇరిగేషన్ మహాసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రసంగించారు

## 'ధాన్యంపై అన్ని పన్నులు తొలగించాలి'

### రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పాలకొల్లు వాణిజ్యమండలి అభ్యర్థన

పాలకొల్లు, ఫిబ్రవరి 8—పాలకొల్లు వాణిజ్య మండలి మూడవ వార్షికోత్సవం యిటీవల ఇచ్చట "లీలామహల్" లో కుమారి మోతే వేదకుమారి (ఎం. పి.), ఎం. పి.) గారి అధ్యక్షతను కడువైభవంగా జరిగింది.

శాసనసభ్యులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగారు జండా ప్రతిష్ఠించారు.

కుమారి వేదకుమారిగారు మాట్లాడుతూ, వర్తకులు, సరకుల ఉత్పత్తిదార్లకు, వినియోగదార్లకు మధ్యవర్తులని వారు తమ వర్తక నిజాయితీగా చేసుకుంటూ, ఉత్పత్తిదార్లకు వినియోగదార్లకు అన్యాయం చేయకుండా న్యాయమైన లాభం పొందుచూ, ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు సక్రమంగా చెల్లిస్తూ ప్రభుత్వానికి తోడ్పడాలని కోరారు.

సభను శాసనసభ్యులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు ప్రారంభిస్తూ, వర్తకులు తమ సంఘాలను చక్కగా నడువుకుంటూ, తమ వర్తకంతో పాటు పన్నులను కూడా సక్రమంగా ప్రభుత్వానికి చెల్లిస్తూ పంచవర్ష ప్రణాళికలు జయప్రదంగా నడుపుటకు తోడ్పడుట చాలా అవసరమని సూచించారు.

మండలి కార్యదర్శి శ్రీ వంకాయల పురుషోత్తంగారు వార్షిక నివేదిక చదివారు. శ్రీ రేపాక నాగేశ్వరరావు (సంయుక్త కార్యదర్శి) ప్రముఖుల వద్ద నుండి వచ్చిన సందేశాలను చదివారు.

మండలి అధ్యక్షులు శ్రీ బొండాడ వెంకటరాజా గుప్తగారు ఉపన్యసిస్తూ, ఈ మండలి స్థాపించిన తరువాత అనేక కార్యములు సాధించినదని, ఈ మండలికి అన్నివేళల సహాయపడుచున్న శ్రీ అల్లూరి సత్యనారాయణరాజా (ఎం. పి. కార్యదర్శి, అఖిలభారత కాంగ్రెసు), శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (ఎం. ఎల్. ఏ.) గార్లకు తమ కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ వెంకటరాజ గుప్తగారు కుమారి మోతే వేదకుమారి గారికి ఛేంబర్ తరపున సన్మానపత్రం సమర్పించి పేటిక బహూకరించి సన్మానించారు.

మండలి ఉపాధ్యక్షులు, పాలకొల్లు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ చోడిసెట్టి సూర్యారావుగారు, పాలకొల్లులో శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి సన్మాన సందర్భమున ఫిల్మ్ తీసిన చిరంజీవి ఓనూరి మహేశ్వర్ (నర్సాపురం) గారికి సన్మానపత్రం సమర్పించి పేటిక బహూకరించారు.

ఓనూరి మహేశ్వర్ తన సన్మానానికి జవాబు చెప్పుచూ, నా కృషికి సహకారం యిచ్చి ఉత్సాహపరుచుచున్న గంగాధరరావు నాయుడుగారికి, అజిత్‌కుమార్ గారికి ప్రత్యేక కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ బోళ్ల వెంకటసుబ్బారావుగారు స్వర్గీయ జాన మూలాయ్యగారి చిత్రపటం ఆవిష్కరించారు. శ్రీమూలాయ్యగారు దానదాత, విద్యాదాత, వర్తక ప్రముఖులని, వారు లేనిలోటు చాలా కనుపించుచున్నదని ప్రశంసించారు.

వర్తకుల యిబ్బందులను గూర్చి దిగువ తీర్మానాలు గావించారు:

పాలకొల్లులో స్థాపించబోవు పంచదార ఫ్యాక్టరీకి వర్తకు లందరూ తోడ్పడాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం ప్రధాన పంట అని, ధాన్యంపైన అన్ని పన్నులు తొలగించవలసిందని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను అర్థించారు.

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో వర్తకులకు తగు ప్రాతినిధ్య మిప్పించాలని ప్రభుత్వం వారిని అభ్యర్థించారు.

సేల్సుటాక్సు అడ్వయిజరీ బోర్డు వెంటనే స్థాపించి ఆ బోర్డులో వర్తకులకు ప్రాతినిధ్యం యిప్పించమని కోరారు.

శ్రీ బొండా వెంకటరాజా గుప్త వందన సమర్పణ చేశారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు పాలకొల్లు వచ్చినప్పుడు చిరంజీవి మహేశ్వర్ తీసిన ఫిల్ము, శ్రీ నాగేశ్వరరావుగారి రజితోత్సవ ఫిల్ము ప్రేక్షకులకు చూపారు.

### కొత్త కార్యవర్గం

నూతన సంవత్సరానికి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది:

శ్రీ బొండా వెంకటరాజా గుప్తగారు అధ్యక్షులు; శ్రీ గాదెవెంకటరామయ్య, శ్రీ చోడిశెట్టి సూర్యారావు, శ్రీ అత్యం మామిళ్లయ్యగార్లు ఉపాధ్యక్షులు; శ్రీ రేపాక వెంకయ్యగారు కార్యదర్శి; శ్రీ రేపాక నాగేశ్వరరావు, శ్రీ వంకాయల పురుషోత్తంగార్లు సహాయ కార్యదర్శులు; శ్రీ ఆబోతుల రామన్నగారు కోశాధిపతి.

---

తణుకు, ఫిబ్రవరి 7—అఖిలభారత చేనేత సప్తాహ సందర్భంలో 8 వ తేదీన తణుకులోని స్టేట్ చేనేత సహకార సంఘం వారు మంచి అలంకరణలో చేనేత బట్టలను కొని ప్రోత్సహించవలసినదిగా ప్రచారంచేస్తూ తణుకు తహసీల్దార్ శ్రీ వెంకయ్య నాయుడుగారి ఆధ్వర్యాన ఊరేగింపు జరిపారు.

## ఆయుర్వేదం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### తగు సలహాలలో సహకరించాలని మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారి విజ్ఞప్తి

పత్తికొండ, ఫిబ్రవరి 9—పత్తికొండ తాలూకా ఆయుర్వేద మండలి వార్షిక మహాసభ యిటీవల స్థానిక ముసాఫిర్ బంగళా ఆవరణలో శాసనసభ్యుడు శ్రీ ఎం. లక్ష్మీనారాయణ రెడ్డి గారి అధ్యక్షత క్రింద జరిగింది.

సభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంక్షేమ కార్మిక శాఖామాత్యులు శ్రీ డి. సంజీవయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్‌గారు కూడా మహాసభకు హాజరయ్యారు.

సభకు అరుదెంచిన వారికి డాక్టర్ డి. నారాయణరావుగారు స్వాగతం చెప్పారు.

సభను ప్రారంభిస్తూ మంత్రి శ్రీ సంజీవయ్యగారు యిలా ఉపన్యసించారు:

"ఆయుర్వేదం ఎన్నో శతాబ్దాలుగా మన దేశంలో వ్యాపించిన వైద్య విధానం. విదేశీయుల పరిపాలనలో నిజంగా ఆయుర్వేద వైద్య విధానానికి పోషణ లేకపోయింది. కాని, మన దేశంలో ప్రభుత్వ ఆదరణ లోపించినంత మాత్రాన ఆయుర్వేదమును ప్రజలు మరచిపోలేదు వంశ పారంపర్యంగా, సంప్రదాయానుగుణంగా కొందరు దేశీయ వైద్యమునే అనుసరిస్తూ, శాస్త్ర విజ్ఞానమును దేశంలో వెదజల్లుతున్నారు.

"మన దేశంలో పరాయి పాలన దాదాపు రెండు శతాబ్దము లున్నందున ప్రజల దృష్టి విదేశీయ వైద్యం పట్ల కూడా చాల వున్నది. విదేశీయ వైద్యంతోపాటు, అనాదిగా మన దేశములో వున్న ఆయుర్వేద, యునాని వైద్యములను ప్రభుత్వం ప్రోత్సహించవలెనని ఉద్దేశించినది. నాలుగైదేళ్లుగా ఆయుర్వేదోద్యమమును గమనిస్తూనే వున్నాము. దేశీయ వైద్యుల కోరికలు సమంజసంగా వున్నాయి. గ్రామ ప్రాంతాలలో ఈనాటి వరకు కూడా గ్రామ వైద్యుల సేవల వల్లనే రోగ నిర్మూలన జరుగుచున్నది. ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సంకల్పించింది. దేశీయ వైద్యాభివృద్ధికై ప్రభుత్వం ఆయుర్వేద వైద్యమును నియమించింది. దేశీయ వైద్యం వృత్తిగా గల వారు బోర్డు ద్వారా అవసరమైన అభివృద్ధికి సలహాలనిచ్చి ప్రభుత్వం తలపెట్టిన ఆయుర్వేదాభివృద్ధి ఉద్యమానికి పూత నివ్వాలి."

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మండలి కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ తమ ఉపన్యాసంలో యిలా చెప్పారు :—

"ఆయుర్వేద మండలి శాఖలు ఎన్ని వ్యాపించినా ఆశయములను స్పష్టంగా నిరూపించలేక పోతున్నాము. నిర్ణయంలేని పథకాలతో పూరేగుతూ మనం అభివృద్ధి పొందే అవకాశం లేకపోతుందని, ఆర్థిక దుస్థితియే దీనికి కారణమని నిరుత్సాహపడుతూ ఉదాసీన భావంతో నలిగిపోతున్నాం. ఆయుర్వేదమును ప్రభుత్వం గుర్తించడమంటే నేటివరకు దేశంలో గల వైద్యుల నందరిని గుర్తించమని ప్రభుత్వాన్ని కోరాము. ఈ కోరిక రెండు దశాబ్దాలుగా ఆందోళనలో వున్నది.

"నేడు ప్రభుత్వం చేసిన ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్ చట్టంలో ప్రభుత్వామోదం లేనిదే వైద్యంచేయరాదని వున్నది ఆ శాసనం అమలులోకి వచ్చి సంవత్సరం దాటింది. ఇంకా రిజిస్ట్రేషన్ ప్రారంభం కాలేదు. ఇంకా 3, 4 మాసాల వరకు రిజిస్ట్రేషన్ జరిగే సూచనలు లేవు. రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఆలస్యం కాకుండా త్వరితంగా అమలుకు రావడమునకు అధికారులతో సంప్రతింపులు జరపాలి. నేటివరకు వైద్య వృత్తి వల్ల జీవిస్తున్న ప్రతి వైద్యుడు రిజిస్టరు అగునట్లు చూడ్డం మన విధి. ఆయుర్వేద చికిత్సా పద్ధతులు క్రమంగా జరుగుటకు మన విధానమును వివరించుకొనుట కర్తవ్యం. వైద్యులంతా ఒక తెగకు చెందినవారని ఐక్యతతో ముందుకు సాగాలి."

మహాసభలో శ్రీయుతులు వనం శంకరశర్మ, డాక్టర్ వై. సి. కేశవప్ప, డాక్టర్ వి. నారాయణప్ప, శ్రీ కె. సి. రంగప్ప, శ్రీ హెచ్. కృష్ణమూర్తి, శ్రీ ఆర్. సోమయ్య ప్రభృతులు ఆయుర్వేదాభివృద్ధికి తీసికోవలసిన చర్యలపై మాట్లాడారు. మహాసభ కధ్యక్షత వహించిన శ్రీ యం. లక్ష్మీనారాయణరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో గ్రామాలలో గల వైద్య సహాయ లోపాలు పేర్కొన్నారు. దేశీయ వైద్యులు తమకు ఆర్థికంగా ఎన్ని యిబ్బందు లున్నా ఓర్మితో ఎలా వైద్యసేవ చేస్తున్నదీ చెప్పారు. శాసనసభ్యుడుగా తాను ఆయుర్వేదాభివృద్ధికై తప్పక చర్య తీసుకొందునని, ఆయుర్వేద వైద్యులు, శాసనసభ్యుల దృష్టికి వారి సమస్యలను తెచ్చుటతోపాటు, ఆయుర్వేద బోర్డు దృష్టికి కూడా తెచ్చి, ఆయుర్వేద సంఘాల ద్వారా ఉద్యమం తెచ్చి ప్రభుత్వాన్ని ఆయుర్వేదాభివృద్ధికి కదలించాలి."

## కుటీర పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం

### చల్లపల్లిలో మంత్రి శ్రీ భగవంతరావుగారి వివరణ

చల్లపల్లి, ఫిబ్రవరి 10— లఘు పరిశ్రమల శాఖామాత్యులు శ్రీ అనగాని భగవంతరావుగారు దివి తాలూకా పర్యటన సందర్భంలో యిక్కడికి రాగా చల్లపల్లి మండలి కాంగ్రెస్ కమిటీవారు ఆయనకు స్వాగతం ఇచ్చారు. మేళతాళాలతో మంత్రిని పూరేగిస్తూ సభావేదిక దగ్గరకు తీసుకువచ్చారు.

సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు.

చల్లపల్లి మండలి కాంగ్రెస్ తరపున శ్రీ మాగంటి రాధాకృష్ణ శర్మగారు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. చల్లపల్లి కాంగ్రెసు తరపున శ్రీ ఎస్. ఎస్. కె. సూరిగారు సన్మానపత్రం సమర్పించారు.

చల్లపల్లి దంపుడు బియ్యం పరిశ్రమకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఆయన దంపుడు బియ్యం తయారుచేసే తిరుగలితో ప్రథమంగా బియ్యం తయారుచేశారు. తేనె పరిశ్రమకు అవసరమైన యంత్రం "సూపర్" నుంచి రెండు వైపుల నొకే పర్యాయం తేనె తీయడానికి వీలుగా చల్లపల్లి వాస్తవ్యులు శ్రీ దండమూడి వెంకటసుబ్బయ్యగారిచే తయారు చేయబడిన యంత్రంపై మంత్రి తీశారు.

చల్లపల్లి మండలి కాంగ్రెస్ సభ్యులు శ్రీ కనుమూరి సోమేశ్వరరావుగారు,కొడాలి ఆశీర్వాదంగారు తయారుచేసిన చర్మకారక వస్తువులను పరిశీలించారు. తదుపరి అంబరు చరఖా కేంద్రాన్ని సందర్శించి మహిళలు తయారుచేసిన నూలు బిలవలను చూచి చాలాసంతసించారు. పరిశ్రమలను ఏర్పాటుచేయుటకు, అంబర్ చర్కా కేంద్రమును చల్లపల్లిలో ఏర్పాటు చేయించుటకు శ్రద్ధతో కృషి చేసిన డాక్టర్ మాగంటి రాధాకృష్ణ శర్మగారిని మంత్రి అభినందించారు.

బహిరంగ సభలో అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు మధ్యమ తరగతి ప్రజలు తమ తమ వృత్తులతోపాటు తీరిక సమయాలలో కుటీర పరిశ్రమల ద్వారా ఆదాయం పెంపొందించుకొనడానికి గల అవకాశాలను తెలియజేశారు. ఈ కుటీర పరిశ్రమను ఏర్పాటు చేసిన కార్యకర్తల నభినందిస్తూ, యికముందు గూడా ఇతోధిక పుత్సాహంతో ఈ పరిశ్రమలను నడిపి, ఎక్కువమంది ప్రజానీకమునకు ఈ పరిశ్రమల ద్వారాపనికల్పించి వారిఆర్థిక పరిస్థితికి సహాయపడవలసిందిగా కోరారు.

మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు తమకు సమర్పించిన సన్మాన పత్రాలకు సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"భారీ పరిశ్రమల దాడి నుంచి రక్షించడానికి ఈ కుటీర పరిశ్రమలకు ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ సంస్థ సర్వతోముఖంగా అభివృద్ధి చెందడానికి శాయశక్తులా సహాయం చేస్తాను. ప్రభుత్వం వర్గ తారతమ్యాలను తొలగించడానికి అనేక సంస్కరణలు ప్రారంభించింది. అందులో భాగంగానే బస్సు సర్వీసు జాతీయం చెయ్యబడుతున్నది. ప్రభుత్వం అమలుజరుపుతున్న ద్వితీయ పంచవర్ష ప్రణాళిక జయప్రదంగా నెరవేరుటకు ప్రజలందరు పొదుపు పుద్యమం ద్వారా చిన్న చిన్న మొత్తములను గవర్నమెంటు వారివద్ద కూడబెట్టి తోడ్పడాలి."

శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు (యం. పి.) మాట్లాడుతూ కృష్ణాజిల్లాలోని బస్సులనే ముందుగా జాతీయం చేయుటకు గల కారణాను పేర్కొన్నారు.

చల్లపల్లి మండలికాంగ్రెస్ ఉపాధ్యక్షులయిన డాక్టర్ మాగంటి రాధాకృష్ణయ్య శర్మగారు ఉపన్యసిస్తూ, దివి తాలూకాలో మురుగునీటితో ప్రతి సంవత్సరం విపరీత నష్టం కలుగజేస్తున్న గుండేరు ముంపును గురించి చెప్పారు. ప్రభుత్వం ఇందు నిమిత్తం తగు శ్రద్ధ తీసుకొని ముంపు నివారణకు అధికారులచే తయారుచేయబడి ప్రభుత్వం వద్ద నున్న 22 లక్షల రూపాయల స్కీమును తక్షణమే మంజూరు చేయవలసిన అవశ్యకతను గురించి చెప్పారు. ప్రతి సంవత్సరం చెల్లించే శిస్తురిమిషన్ కొన్నిలక్షల రూపాయవల్ల కలిసివవ్చునని, ముంపుచే నష్టం కలుగుచున్న ప్రాంతాల భూములలో ఎక్కువ పంట పండి, రైతులకు ఆదాయ మెక్కువ చేకూరునని నుడివారు. దీనికి శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు గుండేరు ముంపు నివారణ స్కీము అమలుజరుగుటకు తను కూడా తోడ్పడగలనని నుడివారు.

డాక్టర్ రాధాకృష్ణ శర్మగారి వందన సమర్పణలతో సభ ముగింపబడినది.

కప్తానుపాలెం గ్రామంలో చల్లపల్లి మండలి కాంగ్రెసు అధ్యక్షులయిన శ్రీ కొర్రపాటి శ్రీనివాసరావుగారు తమ భవనంలో మంత్రి ప్రభృతులకు విందుచేశారు..

చల్లపల్లి మండలి మహిళా కాంగ్రెసు సంఘానికి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ప్రారంభోత్సవం చేశారు.

---

కాన్‌బెరా, ఫిబ్రవరి 12— బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ కామన్వెల్త్ దేశాలలో పర్యటనను ముగించుకొని నిన్న యిక్కడనుంచి సింగపూర్ మీదుగా స్వదేశానికి బయలుదేరి వెళ్లారు.

## త్వరితగతిని ప్రణాళికలనిర్వహణకు ప్రజల తోడ్పాటు

### అనంతపురం సభలో మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారి విజ్ఞప్తి

అనంతపురం, ఫిబ్రవరి 8—"ప్రజాస్వామ్య విధానంలో ప్రభుత్వం చేసే తప్పులు సరి దిద్దే బాధ్యత ప్రజలది. కాన ప్రభుత్వంచే నిర్వహింపబడుతున్న ప్రణాళికల జయాపజయాలు తమవేనని ప్రజలు గ్రహించడం అవసరం" అని ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా శాఖా మాత్యుడు శ్రీ వల్లూరి బసవ రాజుగారు 4 వ తేదీ సాయంకాలం యిచట జరిగిన జిల్లా ప్రణాళికాధికారుల సమావేశం ముగింపు సందర్భంలో చెప్పారు.

జిల్లా కలెక్టర్, జిల్లా ప్లానింగ్ కమిటీ అధ్యక్షుడు నగు శ్రీ బి. యన్. జయసింహా గారు అధ్యక్షత వహించారు.

మంత్రి తన ప్రసంగంలో యింకా ఇలా చెప్పారు:

"అధికారులచే ప్రస్తుతం నిర్వహింపబడుచున్న అభివృద్ధి ప్రణాళికలన్నీ ఇకముందు ప్రజా ప్రతినిధులే నిర్వహించ వలెనని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది. కావలసిన ధనం సాంకేతిక సలహాలు యిచ్చి, ప్రణాళికలు దిద్ది తీర్చుటయే ప్రభుత్వ కర్తవ్యంగా వుంటుంది. కార్యక్రమ నిర్వహణ బాధ్యత అంతా ప్రతినిధులే సమ్మేళనములలో చర్చించి నిర్దేశించుకొనవలసి వుంటుంది.

వివిధ శాఖలలో అన్యోన్య సహకారం లోపనగుటచేతను, ప్రజా సహకార మపేక్షించుటలో సరియైన మార్గ మవలంబించ నందునను అభివృద్ధి కార్యక్రమములు కొన్ని కేంద్రములలో చాల మందముగ సాగుచుండుట విచార కరం. అందుకు నిదర్శనముగ పాఠశాలా భవన నిర్మాణానికి ఈ సంవత్సరం బడ్జెట్టులో 60 లక్షలు కేటాయించగా కొన్ని సందర్భాలలో పబ్లిక్ వర్క్స్ శాఖవారు ప్లానులు అంచనాలు సకాలమునకు తయారు చేసి యివ్వకను, మరి కొన్నిటిలో మంజూరు కాకను ఇంతవరకు అందులో ఒక పైసగూడ వ్యయ పర్చ లేదన్నపుడు అన్యోన్య సహకార లోపము ఎంత ఆటంకానికి నగుబాట్లకు కారణ మగుచున్నదో వ్యక్తమగుచున్నది. తత్ఫలితముగా పాఠశాలలు వసతిలేక బాధ పడుట ఏర్పడినది. ఆదే విధముగా కొత్తగా నిర్మింపబడిన జలా ధారముల క్రింద ఎక్కువ భూమి సాగుకు తీసుకొని వచ్చు శక్తి సామర్థ్యములు లేక రైతులు అవస్థపడుతూ, నీరు వృథాయగుచున్నవి. అట్టి సందర్భములలో జిల్లా కలెక్టరు డెవలప్‌మెంటు కమిషనరుగా వ్యవహరించి వివిధ శాఖల సహకారమును పొంది అనుకూలమును వెన్వెంటనే కలిగించుట అవసరము. ఈ విధముగా అధికారులందరు ఉమ్మడిగా బాధ్యత వహించివర్తించి పనేగాని ప్రణాళికల ఫలితము సర్వతో ముఖాభివృద్ధిగా గోచరింపదు.

ముఖ్యంగా బ్లాకు ఉద్యోగుల తమ సర్వశక్తి యుక్తులు కేంద్రీకరించి ఆహార ధాన్యోత్పత్తి అధికాధికమగునట్లు చేయవలెనని పరిశ్రమలు పెంపొందించి ప్రజలో విద్యా జ్ఞానము లలవరచి, సాంఘికాభివృద్ధికి దోహదమివ్వ వలెనని తమ స్వాధీన మొనర్చిన ద్రవ్యము గ్రామములలో నీటి వసతి, రహదారులు, విద్యా, వైద్య వసతులు కల్పించుటకు సద్వినియోగ మొనర్చుటకు పూనుకొనవలెనని అన్నారు.

జిల్లా ప్లానింగ్ ఆఫీసరు శ్రీ సి. చెన్నకేశవులు నాయుడు సమ్మేళనములో జరిగిన కార్యక్రమమును సమీక్షించారు.

మంత్రి సలహాలకు జిల్లా కలెక్టరు కృతజ్ఞతా వందనము లర్పించి, అధికారులు వారి సలహాలు మనస్సు నందుంచుకొని ప్రవర్తింతురని తెలియ చెప్పారు.

### విద్యార్థులకు సలహా

శ్రీ బసవరాజుగారు ప్రభుత్వ కళాశాలకు వెళ్లి విద్యార్థులు సుశిక్షితులై వినయ విధేయత లలవరచుకొని దేశాభివృద్ధి మనసును నుంచుకొని పంచవర్ష ప్రణాళికా విజయమ్మునకు తద్వారా సమ సమాజ వ్యవస్థ స్థాపించ టకును తోడ్పడవలెనని సలహా యిచ్చారు.

ప్రిన్సిపాల్ శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు అధ్యక్షత వహించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో సంఘ సంక్షేమ సలహా బోర్డు అధ్యక్షుల పర్యటన

విజయవాడ, ఫిబ్రవరి 8—భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో కేంద్ర సంఘ సంక్షేమ శాఖ బోర్డు ఆధ్వర్యాన నెలకొల్పబడిన మాతా శిశు సంక్షేమ కేంద్రాల కార్యక్రమాన్ని పరిశీలించి ఒకే విధముగు ప్రణాళికల నన్ని తావుల లోనూ అమలు పరచడానికిగాను వివిధ రాష్ట్రాలలోని సంక్షేమ సలహా బోర్డు అధ్యక్షులు అన్ని రాష్ట్రాలలో ప్రస్తుతం పర్యటిస్తున్నారు.

ఈ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్‌లో పర్యటిస్తున్న అస్సాం, త్రిపుర, మణిపూర్ ఒరిస్సా బోర్డుల అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు శ్రీమతి మసుమాబేగం హైదరాబాద్ నుంచి విజయవాడకు 7 వ తేదీన వుదయం 6 గంటలకు వచ్చారు. వారికి రైల్వేస్టేషన్‌లో కృష్ణా, గుంటూరు మండలాల సంఘ సంక్షేమ సమితి సభ్యులు, బోర్డు సభ్యులు, ముఖ్య ప్రాజెక్టు ఆర్గనైజర్లు స్వాగతమిచ్చారు. అల్పాహారం అనంతరం సదరు అధ్యక్షులు గుంటూరు జిల్లాకు వెళ్లి పర్యటించి సాయంత్రం 5 గంటలకు తిరిగి విజయవాడకు చేరారు. ఈ పట్టణంలో నున్న కృష్ణాబారేజిని, అగ్గిపెట్టెల ఫ్యాక్టరీని చూచి, శ్రీ కనకదుర్గామల్లేశ్వర క్షేత్రమును దర్శించారు.

వీరి గౌరవార్థం రాత్రి 9 గంటలకు డాక్టర్ కనకరాజుగారి బంగళాలో కృష్ణాజిల్లా సంఘ సంక్షేమ సమితి పక్షమున నొసంగబడిన విందునకు సమితి స్టేట్ బోర్డుల మెంబరు, ఇతర ప్రముఖ స్త్రీ పురుషులు, సంఘ సేవానాదయులు వచ్చి పాల్గొన్నారు. ఈ సందర్భమున కృష్ణాజిల్లా సమితి వారు తమ నివేదికను సమర్పించారు. 8 వ తేదీన వుదయం 6 గంటలకు కలకత్తా మెయిల్‌లో తిరిగి వారి వారి తావులకు పయనమైనారు.

## ఇళ్లు కట్టుకొనడానికి సహాయం

### ఆదర్శగ్రామంలో మంత్రి శ్రీ నవాజ్‌జంగ్‌కు విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 8—ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామంత్రి శ్రీ మెహ్దీనవాజ్ జంగ్ ఇక్కడికి సమీపంలో గల ఆదర్శ గ్రామాలు అయిన రామకృష్ణాపురం, సిమ్మపేట సందర్శించారు.

రామకృష్ణాపురంలో శ్రీ బి. యస్. శాస్త్రి మంత్రిగారికి స్వాగతమిచ్చారు. మంత్రికి గ్రామంలోని వివిధ ప్రాంతాలుచూపారు. అచ్చట రైతులకు మంత్రి పాల డబ్బాలు పంచిపెట్టారు.

సిమ్మపేటలో శ్రీ సిమ్మ ఆదినారాయణగారు మంత్రికి పూలమాలలు వేసి, సహకార సంఘం నుంచి విరివిగా అప్పులు మంజూరు చేయించి నచో నిర్మాణం పూర్తి కాకుండా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణం పూర్తి కాగలదన్నారు. ఈ విషయమై శ్రద్ధ వహించవలసినదిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ నవాజ్ జంగ్‌గారు, డిప్యూటీ రిజిస్ట్రార్‌సుళ్ల ఎస్టిమేట్ల వివరాలు తనకు సవివరంగా తెలియజేయ్యవలసిందని చెప్పారు.

మంత్రి రాగానే ఆయనకు కోఆపరేటివ్ సొసైటీల జాయింట్ రిజిస్ట్రార్, శ్రీ చంద్రశేఖరం శ్రీ బి. రాజగోపాలరావు (యం. ఏ.) శ్రీ లక్ష్మీనారాయణగార్లు స్వాగత మిచ్చారు.

మంత్రి శ్రీకాకుళం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు వెళ్లగా, శ్రీ తమ్మినేని పాపారావు (యం. యల్. ఏ.) స్వాగతమిచ్చి పూలమాలలు వేశారు. తర్వాత మంత్రి శ్రీకాకుళం జిల్లా మార్కెటింగ్ సొసైటీకి వెళ్లగా డిప్యూటీ రిజిస్ట్రార్ అప్పయ్య పంతులు, ఎల్. ఎల్. దాసు (ఎం. ఎల్. ఏ.), జనాబ్ షా బుద్దీన్ గారు మంత్రికిస్వాగత మిచ్చారు.

జిల్లా మార్కెటింగ్ సొసైటీ తరపున ఎల్. ఎల్.దాసుగారుఇచ్ఛాపురంమార్కెటింగ్ సొసైటీ తరపున శ్రీ షాబుద్దీన్ మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు. మంత్రి ఉచిత రీతిని సమాధానమిచ్చారు.

మంత్రి అనాధ నిలయం సందర్శించారు. గిల్డు ఆఫ్ సర్వీస్ ,కార్యదర్శులు శ్రీ బి. ఎస్. శాస్త్రి, శ్రీ టి. వి. శివరావుగారు మంత్రికి కెనడా పోస్టర్ పేరెంట్స్ విరాళము ఏ విధంగా అందుతుందో వారు పంపుతున్న బహుమతులు చూపారు. మంత్రి అనాధ నిలయం పిల్లలకు మిఠాయి పంచారు. పిల్లలకు పండ్లు నిమిత్తం పది రూపాయలు విరాళ మిచ్చారు.

కార్యదర్శి శ్రీ బి. ఎస్. శాస్త్రి మంత్రిగారికి మెమోరాండం సమర్పిస్తూ, బ్యాంకుల కామన్ గుడ్ ఫండ్‌లోంచి కొంత విరాళము యివ్వాలని కోరారు.

శ్రీయుతులు తమ్మినేని, ఎల్. ఎల్. దాసు ఏర్పాటు చేసిన విందుకు మంత్రి హాజరు అయ్యారు.

## గ్రామ ప్రాంతాల అభివృద్ధికి కృషి

### సంగం బ్లాకును ప్రారంభిస్తూ మంత్రి శ్రీ రాజుగారి ఉద్బోధ

హైదరాబాద్, ఫిబ్రవరి 12— ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు, గత శనివారం నాడు వరంగల్లుజిల్లా లోని సంగంలో జాతీయ వికాస కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ కొత్త బ్లాకులో దాదాపు 66 వేల జనాభాతో 130 చదరపు మైళ్ల విస్తీర్ణంగల 43 గ్రామా లున్నవి. మొత్తం వాటిల్లో పంచాయతీలు పనిచేస్తున్నవి.

సంఘ పునర్నిర్మాణానికి మానవతా దృష్టిని పెంపొందించుకోవడం అవసరమని. కుల, మతముల వర్గ విభేదాలు లేకుండా గ్రామం అంతా ఒకే కుటుంబంగా భావించాలని, ప్రతివ్యక్తి స్వయంకృషికి ప్రాధాన్య మివ్వాలని, ప్రతి గ్రామము స్వయం సమృద్ధిని పొందడానికి కృషి జరపాలని, ఈ లక్ష్యాలను సాధించడానికి సమాజాభ్యుదయ కార్యక్రమం ఉద్దేశింపబడిందని మంత్రి శ్రీ రాజుగారు వివరించారు.

మంత్రి శ్రీ వి. బి. రాజుగారు పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించిన తర్వాతసంగంవచ్చారు. వరంగల్లు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎతిరాజారావుగారు మంత్రికి స్వాగతమిచ్చారు. స్థానిక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావుగారు స్వాగత పత్రాన్ని సమర్పించారు.

వరంగల్లు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. ఏ. షబీర్ సంగం బ్లాకు గురించి, స్థానిక ప్రజల అవసరాల గురించి తెలియజేశారు.

మంత్రి శ్రీ రాజుగారు తర్వాత కొమ్మాలలో గ్రామాన్ని సందర్శించి, స్థానిక విద్యా సంఘం వారు నిర్మించిన పాఠశాల భవనానికి ప్రారంభోత్సవంచేశారు. నరసంపేటలో విత్తనాల ఉత్పత్తి క్షేత్రానికి చెందిన ఉద్యోగుల ఇళ్లను ఆయన పరిశీలించారు. ప్రారంభంలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావుగారు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీమతి కనకరత్నమ్మ (ఎం. ఎల్. ఏ.) గారు సభలో ప్రసంగించారు,

ప్రాజెక్టు సలహాసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రాజెక్టు పనులను కంట్రాక్టర్‌కు బదులుగా పంచాయతీకి అప్పగించాలని ఆయన సూచించారు.

---

—1958-59 సంవత్సరంలో ఆంధ్రాతో మద్రాసు రాష్ట్రంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి 1,70,00,000 రూపాయలను ఖర్చు చేయాలని ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు నిర్ణయించింది.

బాగా ఆడా! ఒకే ఒకసారి తోముకుంటే
కాల్గేట్ డెంటల్ క్రీమ్
85% వంతుల వరకు
దంతక్షయం దుర్గంధం కలిగించేక్రిములను తొలిగేస్తుంది!




సత్ఫలితాలకు సర్వదా వాడండి
కాల్గేట్ టూత్ బ్రష్

నాణ్యతకు
నమ్మకమైన స్థలము
వజ్రములు, వెండి, బంగారు
నాజూకు వస్తువులు
బాపాలాల్ & కో
ఫోన్ 2696 స్థాపితము 1910 మద్రాసు-3 GRAM NECKLACE



దిగువ తెలిపినవి స్టాకునుండి దొరకును.
రస్టన్ ఆయిల్ ఇంజన్లు
1 ZHR 11 B.H.P.
2 XHR 14 B.H.P.
ఇంకను రస్టన్ పంపులు.
రస్టన్ ఇంజనుకు విడి భాగములుకూడా దొరకును.
ఇవేకాకుండ, పెట్టర్, పెట్టర్—ఫిల్లింగ్, యున్మార్, లిస్టర్, రసెల్—న్యూటెర్రీ అరం స్ట్రాంగ్ సిడ్లీ, నేషనల్ ఆయిల్ యింజన్ల విడిభాగములు మా వద్ద లభించును.
అప్రూవుడు డీలర్లు:— సిగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లి.,
26, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు—1.

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్సు బుకింగ్ ఆఫీసు ఎదురుగా
• ఎయిర్ కండిషన్ గదులు • దివ్యమైన పాకములు • సరసమైన చార్జీలు
ఫోన్: 84170 లేదా 84173

# మద్రాసులో భూసంస్కరణలు

## ప్రాతిపదికలపై ఇంకా తుది నిర్ణయాలు జరగలేదట

మద్రాసు, ఫిబ్రవరి 14—రెవిన్యూ మంత్రి శ్రీ యం. ఎ. మాణిక్యవేలు నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ భూ వసతులకు గరిష్ఠ ప్రమాణ నిర్ణయానికి ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలా, లేక భూమి విస్తీర్ణాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలా అనేది మద్రాసు ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదన్నారు.

అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో రకరకాల భూములలో రాగల ఆదాయాల వివరాలు ప్రత్యేకంగా ప్రభుత్వం దగ్గర లేనప్పటికి, మొత్తంమీద భూమిమీదవచ్చే ఆదాయానికి సంబంధించిన అంచనాలు కొన్ని ప్రభుత్వం దగ్గర కలవన్నారు.

భూ సంస్కరణలు రాగలవని తెలిసిన భూస్వాములు తమ భూములను విక్రయించి వేస్తున్నందున, అలాంటి దానిని నివారించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఒక సభ్యుడు చేసిన సూచనకు మంత్రి సమాధానం చెబుతూ, శాసనం రాకముందే భూవసతులు యిలా తగ్గించుకొనడం జరిగితే మంచిదేనన్నారు.

భూస్వాములు అమ్మజూపిన భూములు కొనడానికి ఎవ్వరూ సిద్ధపడడం లేదన్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా, ఈ విషయాన్ని కూడా గుర్తించి బిల్లు తయారుచేస్తారా అని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, ఆ బిల్లు సిద్ధమైన తరువాతనే ప్రభుత్వ విధానం అందరికీ తెలియగలదన్నారు.

## బెంగుళూరు సభలో విమర్శలు

బెంగుళూరు, ఫిబ్రవరి 14—ప్లానింగు కమిషన్‌లోని ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి నిపుణుల సంఘంలో సభ్యుడు సర్దార్ లాల్‌సింగ్ దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయదారుల రెండురోజుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ దేశంలోని వివిధ ప్రాంతాలలో భూములకు గల సారంలోను, ధరలలోను, సౌకర్యాలలోను విపరీతమైన వ్యత్యాసాలు వున్నప్పుడు కేవలం విస్తీర్ణాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని భూవసతికి గరిష్ఠ ప్రమాణ నిర్ణయం తగదన్నారు.

సహకార వ్యవసాయం మాత్రమే సమాజానికి పూర్తిగా లాభించగలదని, కనక చివరకు నియంతృత్వ దేశాలలో కూడా విఫలమైన సమష్టి వ్యవసాయ క్షేత్రాల ప్రయోగానికిగాను విపరీతంగా సొమ్ము ఖర్చుచేయడం తగదని సర్దార్ లాల్ సింగ్ సూచించారు.

వ్యవసాయ సమస్యలకు సులభమైన పరిష్కారమంటూ ఆయనవొక సూచన చేశారు. కేవలం భూ వసతిని అనుభవించే వర్గాలకు తావులేకుండా చేసి, భూ స్వాములు తమకు గల భూములను సొంతంగా సాగుచేసుకునేటట్టు చేయాలి లేదా నిర్ణీతమైన షరతులకు కౌలు యిచ్చేటట్టయినా చేయాలని కోరారు.

ఇతర రంగాలలో వలెనే, వ్యవసాయ రంగంలో కూడా ప్రధాని శ్రీ నెహ్రూ నిపుణుల సలహాలను పొందాలన్నారు. వ్యవసాయశాఖ డైరెక్టర్ల నిపుణుల, రెవెన్యూ అధికారుల సమావేశాన్ని ప్రధాని ఏర్పాటుచేసి, భూ సంస్కరణలను గురించి, వ్యవసాయాభివృద్ధి సమస్యలను గురించి వారి సలహాలు, సూచనలు పొందాలని కోరారు.

మండపంపల్లిలో సమాజాభివృద్ధి కార్యక్రమాలను గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ పరిశీలించారు

మండపంపల్లిలో స్కూలు భవనానికి గవర్నర్ సతి శ్రీమతి లలితా సచార్ శంకుస్థాపనోత్సవం జరిపారు

# మంటపంపల్లిలో సమాజాభివృద్ధి కార్యక్రమాలు

## గవర్నర్‌కు సర్వోదయ సమాజం నివేదిక

మంటపంపల్లి, ఫిబ్రవరి 15— గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ తన సతీమణి శ్రీమతి లలితా సచార్‌తో కలిసి 8 వ తేదీని కడప జిల్లా మంటపంపల్లి గ్రామం వచ్చినప్పుడు ఆయనకు సర్వోదయ సమాజం వారు అక్కడ నిర్వహిస్తున్న కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమం గురించి తెలియజేస్తూ ఒక నివేదిక సమర్పించారు. నివేదికలో దిగువ పేర్కొన్న అంశాలు పేర్కొనబడినవి:

"మంటపంపల్లి సుమారు 30 గ్రామాలకు కేంద్రం. వీటిలో పెద్ద గ్రామాలు నాలుగు. ఈ గ్రామాలన్నీ ఇక్కడికి ఐదు మైళ్ళ దూరంలో వుంది. వీటి మొత్తం జనాభా నాలుగు వేలు. ఈ గ్రామం కొండ లోయలో వున్నది. ఇచ్చటి భూమి సారవంతమైనదే. ఈ గ్రామానికి చేరువలో అడవు లున్నవి. ఇచ్చటి వారి ప్రధాన వృత్తి సేద్యం, పూలు, పళ్ల తోటల పెంపకం. వీటికి జలాధారం బావులు, చెరువులు. వ్యవసాయ పనులు లేనప్పుడు అడవులలో వ్యవసాయదారులు పని చేసుకుంటారు. సాగుకు లాయకు అయిన భూమి స్వల్పంగానే వున్నందున, నీటి సమృద్ధి లేకపోవడంచేత ఈ గ్రామం స్వయంపోషకంగా లేదు. ఇచ్చటి ముఖ్యమైన పంట జొన్న.

"వడ్రంగం, కమ్మరం మొదలైన కుటీర పరిశ్రమలు ఈ గ్రామంలో చాలినన్ని కలవు.

"1947 వ సంవత్సరంలో ఈ గ్రామాభివృద్ధి నిమిత్తం సర్వోదయ సమాజం స్థాపించబడింది. గ్రామస్థులలో సాంఘిక, ఆర్థిక, నైతిక, రాజకీయ అభివృద్ధి కలిగించడం ఈ సమాజ లక్ష్యం. ఇచ్చట స్కూలు భవనం నిర్మించడం నిమిత్తం కృషి జరుగుతున్నది. భవనానికి 20 వేలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. ఇందులో ప్రభుత్వం పది వేలు మంజూరు చేసింది. గ్రామస్థులు పది వేలు సేకరించారు. స్థానిక అభివృద్ధి పథకం క్రింద ఈ భవనం నిర్మించబడుతున్నది. ఈ పని భారత్ సేవక్ సమాజ్ నిర్వహిస్తున్నది.

"ఈ స్కూలు భవనానికి గవర్నర్ సతి శంకుస్థాపన చేశారు.

"పంచాయతీ ఏరియాలోని అన్ని గ్రామాలలోను ప్రాథమిక పాఠశాలలు కలవు. మిడిల్ స్కూలుకు చేరి హరిజన బాలుర వసతి గృహం కూడా వుంది. కేంద్రసంఘ సంక్షేమ బోర్డు సహాయంతో గిల్డ్ ఆఫ్ సర్వీస్ వారు "బాలికల గృహం" నడుపుతున్నారు. ఇక్కడ గ్రంథాలయం, పఠన మందిరం కలవు.

"ఆరోగ్య, పారిశుద్ధ్యాలను గురించి ఫిల్ముల సహాయంతో ప్రజలలో బాగా ప్రచారం చెయ్యబడింది. గ్రామస్థులలో శుచి జ్ఞానం వృద్ధి అయినది. 1954 వ సంవత్సరం సెప్టెంబర్ 11 వ తేదీని రూరల్ డిస్పెన్సరీ స్థాపించబడింది. స్త్రీ సంక్షేమ శాఖవారు ప్రసూతి కేంద్రం స్థాపించి నడుపుతున్నారు. 1953 వ సంవత్సరం సెప్టెంబర్ 29 వ తేదీ నుంచి పశువులకు ప్రథమ చికిత్స చేసే నిమిత్తం ఒక కేంద్రం నిర్వహించబడుతున్నది.

"1950 వ సంవత్సరమే 19 వ తేదీని చేనేత సహకార సంఘం స్థాపించబడింది. చేనేత పారిశ్రామికులకు గృహ వసతి కల్పించే ఆలోచన కూడా కలదు. 1950 వ సంవత్సరం ఏప్రిల్ 18 వ తేదీని బహుళార్థ సాధక సహకార సంఘం నెలకొల్పబడింది. పశుగణాభివృద్ధికి ఒక సహకార సంఘం, 1949 వ సంవత్సరం జులై 17 వ తేదీని, లేబర్ కంట్రాక్టు సహకార సంఘం 1950 వ సంవత్సరం డిసెంబర్ 6 వ తేదీని, చర్మకార సహకార సంఘం 1955వ సంవత్సరంలో, కుటీర పరిశ్రమల సహకార సంఘం 1956 వ సంవత్సరంలో స్థాపించబడినవి.

"మంటపల్లి పంచాయితీబోర్డు 1950 వ సంవత్సరం ఏప్రిల్ 29 వ తేదీని స్థాపించబడింది. కాని, యీ పంచాయతీకి గల ఆర్థిక స్తోమత మిక్కిలి తక్కువ. ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్లే రోడ్లను కలుపుతున్న రోడ్లు నిర్మించాము. ఇందుకు సగం గ్రాంటు స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ దగ్గర నుంచి లభించింది. బావులు త్రవ్వి గ్రామాల వారికి మంచినీటి వసతి కలుగజేశాము. లోకల్ డెవలప్‌మెంటు స్కీము క్రింద 3,500 రూపాయలు ఖరీదుచేసే వాటర్‌వర్క్సు ఏర్పాటు చేశాము. ఇందులో సగం స్థానికంగా విరాళాల రూపంలో లభించింది. వీధులలో విద్యుద్దీపాల వసతి కల్పించడానికి ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఎప్పుడు సరఫరా చేస్తుందా అని ఎదురు చూస్తున్నాము.

"పంచాయతీవారు 1951 వ సంవత్సరం ఫిబ్రవరి 6 వ తేదీని రేడియో ఏర్పాటు చేశారు? 1954 వ సంవత్సరం అక్టోబర్ 2 వ తేదీని స్త్రీ సంక్షేమ కేంద్రం నెలకొల్పబడింది. ఇక్కడ నాటక సంఘం స్థాపించబడింది. గ్రామస్థులలో నైతిక, పారమార్థిక చింతన వృద్ధి చెయ్యడానికి కూడా సర్వోదయ సమాజం కృషి చేస్తున్నది."

# జపాన్ సాగుబడి పద్ధతిలో సేద్యం

## డిసెంబర్‌లో 329 యకరాల మేరలో ప్రారంభించబడిందట

హైదరాబాద్, ఫిబ్రవరి 14— క్రిందటి సంవత్సరం డిసెంబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్‌లోని 16 కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో 329 ఎకరాల భూమి జపనీస్ పద్ధతిలో సాగుబడికి గొనిరాబడ్డదని, 3558 మణుగుల మేలు విత్తనాలు, 12,582 మణుగుల ఎరువులు పంపిణీ చెయ్యబడినవని తెలుస్తున్నది.

ఈ ప్రాంతాలలో 20 మంచినీటి బావులు కొత్తగా త్రవ్వబడ్డాయి. 90 బావులు మరమ్మత్తు చెయ్యబడ్డాయి. అయిదు సహకార పరపతి సంఘాలు ప్రారంభించబడ్డాయి. మొత్తం అంతకు ముందున్న పరపతి సంఘాలలోను కొత్త సంఘాలలోను 1652 మంది సభ్యులు చేరారు.

# దేశాభ్యుదయ సాధన

## ప్రజల పూర్తి సహకారానికి హైదరాబాద్ రేడియో గోష్ఠిలో నాయకుల ఉద్బోధ

హైదరాబాద్, ఫిబ్రవరి 15—

"భారతదేశంవంటి శ్రేయోరాజ్యంలో ప్రజల హక్కులకన్నా బాధ్యతలు గురుతరమైనవి. మన దేశంలో జనాభా చాలా అధికం. ఆహారోత్పత్తిని, దానితోపాటు పారిశ్రామికోత్పత్తులను హెచ్చించడం మన తక్షణ అవసరం" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ జరిగిన "నేను-మన ప్రజ" అనే గోష్ఠిలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

రేడియో సప్తాహం సందర్భంలో హైదరాబాద్ కేంద్రం వారు "నేను—మన ప్రజ" అను గోష్ఠిని ఏర్పాటు చేశారు. ఈ గోష్ఠికి అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఏ. కాశీశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

ఇందులో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, ఇతర మంత్రులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ప్రసంగిస్తూ ఇంకా యిలా అన్నారు:

"భారతదేశం అంతా ఒక్కటే. దానిలో ఆంధ్రప్రదేశ్ ఒక అంతర్భాగం. ఈ విషయాన్ని ప్రజలు విస్మరించరాదు.

"ప్రపంచంలోని వివిధ జాతులలో భారతదేశం నేడు గొప్ప కీర్తి ప్రతిష్ఠలను కలిగివున్నది. అందుకు మనం వివేకంతో అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం.

"ఈ సమయంలో దేశ సమైక్యాన్ని దృఢతరం చేయడానికి ప్రజలు నిరంతరం కృషి చేయాలి. జాతి పునర్నిర్మాణ కార్యక్రమాలలో ప్రజలు సముత్సాహంతో పాల్గొనాలి. దేశ పురోభివృద్ధి సాధించడానికి ప్రజల హృదయపూర్వక సహకారం అత్యవసరం."

హోం శాఖామంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"స్వతంత్ర భారతంలో ప్రజలు నిర్వహించవలసిన పాత్ర విదేశ పరిపాలనకాలంలో నిర్వహించిన దానికి భిన్నమైనది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత పోలీసుల దృక్పథంలో మార్పు వచ్చింది. వారిపై ఒత్తిడి, లేదా అన్య ప్రభావం ఏదైనా వుంటే పోలీసులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించజాలరు. అట్టి పరిస్థితులు ఏర్పడిన పక్షంలో ప్రజల జీవన పరిస్థితి అధోగతిపాలు కాగలదు"

ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం శ్రేయోరాజ్యం లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి సహజంగా హెచ్చు ధనం అవసరం. ఆ ధనాన్ని సమకూర్చుకోడానికి పన్నులు విధించడం ప్రధాన మార్గం. పన్నులను ఎంతగా చెల్లిస్తే అంతగా ప్రజలకు సౌకర్యాలు కల్పించబడగలవు. కాబట్టి, ప్రభుత్వం విధించిన పన్నులను చెల్లించడానికి సంశయించడంవల్ల ప్రయోజనం లేదు."

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"రాష్ట్రం అన్ని రంగాలలోను అభ్యుదయ పథాన పురోగమిస్తున్నది. దానిద్వారా జాతి పునర్నిర్మాణం కొనసాగుతున్నది. జాతి స్వయం సమృద్ధిని సాధించడానికి కృషి జరుపుతున్నాము. ఈ లక్ష్యం సాధించడం ప్రజలు హృదయపూర్వకంగా సహకరించినప్పుడే సాధ్యం."

కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య గారు మాట్లాడుతూ ఇలా అన్నారు:—

'దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి, నిరుద్యోగాన్ని [illegible]ంచడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. ప్రజలలో నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి లఘు పరిశ్రమలు, గ్రామ పరిశ్రమలు అభివృద్ధి పరచబడుతున్నవి. వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు జాతుల సముద్ధరణకు వివిధ సాంఘిక సంక్షేమ పథకాలు కూడా అమలు పరచబడుతున్నవి.''

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"దేశ పురోభివృద్ధికి ప్రజలు సమైక్యంగా కృషి జరపడం అత్యవసరం. వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచడంలో ప్రజలు హృదయపూర్వకంగా సహకరించాలని నేను కోరుతున్నాను."

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"రాష్ట్రంలో తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం

(మిగతా 2 వ పేజీలో)

# 19 వేల ఖర్చుతో డ్రైయినేజ్ స్కీము

## హైదరాబాద్ కార్పొరేషన్ కమిటీ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 15—హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన వర్క్సు కమిటీ వారు జుబిలీహిల్స్, చంచలగూడా, మొఘల్‌పురా, పురాణీ హవేలీ ప్రాంతాలలో అమలు పరచ దలచిన డ్రెయినేజీ స్కీమును ఆమోదించారు. ఈ స్కీమును అమలు పరచడానికి దాదాపు 19,000 రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

మొఘల్‌పురా, పురాణీహవేలీ, జహీస్థాన్‌పూర్ ప్రాంతాలలో కొత్త రోడ్లను నిర్మించడానికి, పాత రోడ్లకు మరమ్మత్తులు జరపడానికి దాదాపు 11,000 రూపాయల ఖర్చును కూడా ఆ కమిటీవారు మంజూరు చేశారు.

మొఘల్‌పురా, ముషీరాబాద్‌లలోని పార్కులు కూడా 2,500 రూపాయల ఖర్చుతో అభివృద్ధి పరచబడగలవు.


# వాని జబ్బు త్వరగా నయమవుతుందా, డాక్టరుగారూ?

రోగము ప్రమాదమైనదిగా ఉండి కుటుంబములోని వారందరూ ఆందోళన పడుతున్నప్పుడు బ్రహ్మ సాక్షాత్కరించినట్లు కనబడి మీకు ధైర్యము యివ్వగలిగేవారు మీ డాక్టరుగారే. ఆ సమయములో ఆయన చెప్పేది వేదాక్షరముగా, ఆయన యిచ్చేది సంజీవిగా మీరు భావిస్తారు.

అటువంటి సమయాల్లో డాక్టరు యిచ్చేది డ్యూమెక్స్ కంపెనీ వారి మందైతే అది ఆయనన్నంత బాగా పనిచేస్తుందని మీరు నమ్మగలరు. ఎందుకంటే డ్యూమెక్స్ మందులన్నీ అవి తయారగు ప్రతి దశలోను నిపుణులచే పరీక్షింపబడుతున్నాయి. అందువలన ఆ మందులన్నియు ఏకరీతిగా శ్రేష్ఠమైనవిగా మరియు గుణము కలిగించేవిగా ఉంటాయి.

## మొదటినుండి చివర వరకు నిపుణమైన పెత్తనము

డ్యూమెక్స్ మందులు వారి నిపుణుల సంఘం ప్రకారము నియమించిన కఠినమైన ప్రమాణములకు తగినట్లు, పూర్తి ఉపకరణములుగల అత్యంత ఆధునికమైన లేబొరేటరీలలో భారతదేశములో తయారుచేయబడుతున్నాయి. ముడి పదార్థములను తెచ్చిన దగ్గరనుండి తయారైన మందులను పంపేవరకు యీ మందులను ప్రతి దశలోను నిపుణులు పరీక్ష చేస్తారు. లేబొరేటరీలలోను, ఆస్పత్రులలోను ప్రత్యేకముగా పరీక్షలు జరిపి పూర్తిగా [illegible] ... పద్ధతులలో అభివృద్ధి తెచ్చుటకు పరిశోధనలు ఎడతెగక జరపబడుతూనే ఉన్నాయి.

## అందరి అందుబాటులో ఉండే తక్కువ ధరలు

మందులను తయారుచేయుటలో ప్రత్యేకమైన జాగ్రతలు తీసుకొనుటకు ఖర్చు ఎంతో హెచ్చు అయినా, డ్యూమెక్స్ కంపెనీవారు శ్రేష్ఠమైన వారి మందులను ప్రజలందరికి తక్కువ ధరలలో అందచేయడమునకు పాటు పడుతున్నారు. అందుకనే డ్యూమెక్స్ కంపెనీ మందుల ధరలు కావాలనే చాల తక్కువగా పెడ్తారు. అందువలన డ్యూమెక్స్ కంపెనీ మందుల ధరలు దేశమంతటా కెమిస్టు షాపులలో దొరకే అనే రకపునైన యితర మందుల ధరలకంటె చాల సార్లు తక్కువగా ఉండుట మీరు చూస్తారు.

డ్యూమెక్స్ కంపెనీవారి తయారులలో కొన్ని:

- ఆంటిబయోటిక్స్
- హార్మోన్స్
- క్షయ నివారణ మందులు
- విటమిన్ తయారులు
- లివర్ ఎక్స్‌ట్రాక్ట్ తయారీలు
- హై ప్రోటీన్ ఆహారములు
- పసిపిల్లల ఆహారము

# డ్యూమెక్స్

జనబాహుళ్యము కొనగలిగే మందులు

డ్యూమెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, వేవెర్లీ హౌస్, బ్యాలార్డ్ ఎస్టేట్, బొంబాయి




Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 40
6 పెజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
18-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

801276

## క్రొత్త స్పూత్నిక్‌లో పయనించి రావడానికి 'ఆల్ఫా'కు శిక్షణ

మాస్కో, ఫిబ్రవరి 16—రెండవ సోవియట్ కృత్రిమ ఉపగ్రహంలో వుండి రోదసిలో భూప్రదక్షిణాలు చేసిన తొలి జీవజంతువు "లైకా"కు శిక్షణ ఇచ్చిన రష్యన్ శాస్త్రజ్ఞులు ఇప్పుడు మూడవ ఉపగ్రహంలో అంతరిక్షంలోనికి పంపడానికి "ఆల్ఫా"అనే మరొక కుక్కకి శిక్షణ ఇస్తున్నట్లు "టాస్" నేడు ప్రకటించింది. ఈసారి ఈ క్రొత్త "స్పూత్నిక్"లో "ఆల్ఫా" భూమండలానికి తిరిగి రావచ్చునట.

# 27 కోట్ల 34 లక్షల మిగులుతో 1958-59 రైల్వే బడ్జెట్టు

## ప్రయాణీకుల చార్జీలలో మార్పులు లేకుండా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాంచే ప్రతిపాదన

### సరుకులమీద చార్జీల రేట్లు మార్పు విషయంలో త్వరలోనే తుది నిర్ణయం జరగగలదట

### విజయనగరం-గోపాలపట్నం సెక్షన్‌లో జంట మార్గం

### గుడివాడ-భీమవరం సెక్షన్ బ్రాడ్‌గేజీగా మార్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

సవరించబడిన అంచనాల ప్రకారం వర్తమాన సంవత్సరంలో రైల్వేలవల్ల మొత్తం ఆదాయం 384.40 కోట్లు రాగలదనీ, బడ్జెటు సంవత్సరంలో మొత్తం ఆదాయం 407.48 కోట్లుగా అంచనా వేయబడిందనీ రైల్వే శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ లోకసభలో ఈ వేళ 1958-58 వ సంవత్సరపు బడ్జెటును సమర్పిస్తూ వెల్లడించారు.

వర్తమాన సంవత్సరంలో మరి అంచనాల ప్రకారం నికరపు మిగులు 21.66 కోట్లు కాగా, వచ్చే సంవత్సరంలో ఇప్పటి రైల్వే చార్జీలలో మార్పులు లేకుండా నికరపు మిగులు 27.34 కోట్లు ఉండగలదని అంచనా వేయబడింది.

రవాణా రేట్ల విచారణ సంఘం సిఫార్సుల పరిశీలన పూర్తి కావస్తోందనీ, అనతికాలంలోనే వాటిపై నిర్ణయాలు జరిపి వాటిని అమలు జరపడం అవుతుందనీ మంత్రి వ్యక్తం చేశారు. వచ్చే సంవత్సరంలో రైల్వేలు అదనంగా 1 కోటి 20 లక్షల టన్నుల సరుకును (అనగా మొత్తం 14 కోట్ల 50 లక్షల టన్నుల సరుకును) రవాణా చేయవలసి వుంటుందనీ, ద్వితీయ ప్రణాళికలో 16కోట్ల 20లక్షల టన్నుల సరుకు రవాణాకు ఏర్పాట్లు చేయబడ్డాయనీ రైల్వేశాఖ మంత్రి వివరించారు.

వర్తమాన సంవత్సరంలో పని పాటవం అపూర్వమైన ఉన్నత ప్రమాణాలను అందుకున్నట్లు తెలియజేశారు.

ప్రస్తుతం దేశంలో పెద్ద ఎత్తున అమలు జరుగుతున్న రైల్వే అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి ప్రస్తావిస్తూ, వివిధ ప్రాంతాలలో అనేక రైల్వే ప్రాజెక్టులలో మొత్తం 1,50,000 కార్మికులు పని చేస్తున్నారని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వెల్లడించారు.

#### 1956-57 లో ఆర్థిక పరిస్థితి

1956—57 వ సంవత్సరంలో మరి అంచనాల ప్రకారం మొత్తం ఆదాయం 350.00 కోట్లు రావలసి ఉండగా 347.57 కోట్లు మాత్రమే వచ్చినవనీ, మరి అంచనాకంటె 2.43 కోట్ల రూపాయలు తక్కువ రావడానికి ప్రధాన కారణం సరుకు రవాణా తగ్గడమే నని మంత్రి తెలియజేశారు.

ఇక, సాధారణ నిర్వహణ వ్యయం సవరించబడిన అంచనాకంటె 4.91 కోట్ల రూపాయలు అధికమైంది. సవరించబడిన అంచనా ప్రకారం సాధారణ నిర్వహణ వ్యయం 229.03 కోట్ల రూపాయలు అవుతుందని అనుకున్నారు.

1956—57వ సంవత్సరానికి సవరించబడిన అంచనా ప్రకారం నికరపు మిగులు 26.95 కోట్ల రూపాయలు. కాని అసలు నికరంగా మిగిలిన మొత్తం 20.22 కోట్లు మాత్రమే. ఈ మిగులు యావత్తు అభివృద్ధి నిధికి జమకట్టబడింది.

1956—57 లో అనగా ద్వితీయ ప్రణాళిక తొలి సంవత్సరంలో రైల్వేలు రవాణా చేసిన సరుకు 12 కోట్ల 40 లక్షల టన్నులకు పెరిగింది. అంతకుముందు సంవత్సరంలో రవాణా చేసిన సరుకు 11 కోట్ల 40 లక్షల టన్నులు. అంటే 8.8 శాతం అభివృద్ధి సాధించబడింది.

1957 డిసెంబరు మాసాంతంవరకు వాగన్లపై సరుకు ఎక్కించు నిరుటికన్నా బ్రాడ్‌గేజిలో నూటికి 5.3 వంతులు, మీటరుగేజిలో నూటికి 9.5 వంతులు అధికమైంది. వర్తమాన సంవత్సరంలో బొగ్గు రవాణా నిరుటికన్నా నూటికి 6 వంతులు అధికమైంది. క్లిష్టమైన మార్గాలలో సరుకు రవాణా అధికమైంది.

పని పాటవాన్ని అభివృద్ధి చేయడానికి, వాగన్లను రైలు పెట్టెలను, రైలింజన్లను సద్వినియోగ పరుచుకోడానికి తుదా ప్రకారంగా శీఘ్రమైన చర్యలు తీసుకోబడ్డాయి.

వాగను రోజుకు నికరపు టన్ను మైళ్ళ సంఖ్యను పని పాటవానికి సూచికగా గ్రహించడం పరిపాటి. ఈ సంఖ్య 1956—57 లో బ్రాడ్‌గేజిలో సగటున 570 మైళ్ళు. మీటరుగేజిలో సగటున 210 మైళ్ళు ఉండేది. అట్టిది 1957 ఏప్రిల్, 1957 నవంబరు మధ్య కాలంలో ఈ సంఖ్యలు వరుసగా 630 మైళ్ళకు, 228 మైళ్ళకు పెరిగాయి.

#### 1957-58 కొత్త అంచనాలు

రైల్వేలలో సరుకు రవాణా పెరిగిన ఫలితంగా వర్తమాన సంవత్సరంలో సరుకు రవాణావల్ల ఆదాయం బడ్జెటులో వేసిన అంచనాకంటె 4.5 కోట్లు అధికంగా—అంటే మొత్తం 231 కోట్లు ఉండగలదని ఇప్పుడు భావించబడుతున్నది. ప్రయాణీకులవల్ల ఆదాయం సుమారు 119 కోట్లనుండి 120.90 కోట్లకు పెరిగింది. ఇతర చిల్లర పద్దులకింద ఆదాయం 35 కోట్లు అధికంగా ఉండగలదని భావించబడు తున్నది. ఇప్పటి అంచనాల ప్రకారం వర్తమాన సంవత్సరంలో మొత్తం ఆదాయం 384.40 కోట్లు ఉండగలదు.

ఒక వంక ఆదాయం 9.50 కోట్లు అధికమైతే మరొకవంక సాధారణ నిర్వహణ వ్యయం కూడా 15.31 కోట్లు అధికమైంది. ఈ నిర్వహణ వ్యయం పెరుగుదలలో నూటికి 29 వంతులు—అనగా 4.5 కోట్ల రూపాయలు వేతన నిర్ణాయక సంఘం సిఫార్సు ప్రకారం జూలై 1 నుంచి 5 రూపాయల అదనపు కరువు బత్తెం మంజూరు చేయడంవల్ల అవుతోంది. ఇది కాక 1957 జూలై నుంచి బొగ్గు ధరలు పెరగడంవల్ల నిర్వహణ వ్యయం సుమారు మరో $1\frac{1}{2}$ కోట్లు అధికమైంది రైల్వేల మరమ్మతులు, సంరక్షణకింద మిగతాది అయింది.

బడ్జెటులో ఈ ఏడు 30.53 కోట్ల నికరపు మిగులు తేలుతుందని అంచనా వేయగా, ఇప్పటి అంచనా ప్రకారం 21.66 కోట్లు మాత్రమే నికరంగా మిగులుతోందని భావించబడుతోంది.

#### 1958-59 బడ్జెటు అంచనాలు

ప్రస్తుతం కన్పిస్తున్న ధోరణినిబట్టి ప్రయాణీకుల చార్జీలవల్ల 1958-59 వ సంవత్సరంలో వర్తమాన సంవత్సరపు మరి అంచనాకంటె 3.83 కోట్ల రూపాయలు అధికంగా—అంటే, మొత్తం 124.73 కోట్ల రూపాయలు రాగలవని ఆశించబడింది. ఇదికాక ఇతర ఆదాయం 24.65 కోట్ల రూపాయలవరకు ఉంటుంది. అంటే ఈ పద్దుకింద వర్తమాన సంవత్సరపు మరి అంచనాకంటే 60 లక్షల రూపాయలు తక్కువ వస్తుంది.

$12\frac{1}{2}$ శాతం సర్‌చార్జీ వసూలు చేస్తూ ఉండడంవల్ల నేమి, సరుకు రవాణా పెరుగగలదన్న కారణంచేత నేమి సరుకు రవాణావల్ల మొత్తం 250.50 కోట్లు రాగలదని అంచనా వేయబడింది.

వచ్చే సంవత్సరంలో రైల్వేలు అదనంగా 1కోటి20లక్షల టన్నుల సరుకును రవాణా చేయవలసి ఉంటుంది ఉక్కు పరిశ్రమ బొగ్గు ఉత్పత్తి అభివృద్ధి చెందడమే ఈ సరుకు రవాణా పెరుగుదలకు ప్రధాన హేతువులు.

వచ్చే సంవత్సరంలో రైల్వేలవల్ల మొత్తం ఆదాయం 407.48 కోట్లు ఉండగలదని అంచనా వేయబడింది.

బడ్జెటు సంవత్సరంలో సాధారణ నిర్వహణ వ్యయం 268.35 కోట్లు ఉండగలదని అంచనా వేయబడింది. అంటే ఈ వ్యయం వర్తమాన సంవత్సరపు మరి అంచనాకంటె 9.19 కోట్ల రూపాయలు అధికం. వర్తమాన సంవత్సరంలో అదనపు కరువుబత్తెం 9 నెలలు మాత్రమే చెల్లించడం అవుతుంది. కాని, వచ్చే సంవత్సరంలో ఏడాది పొడుగునా అదనపు కరువు బత్తెం చెల్లించవలసి ఉంటుంది. అంతేకాక సిబ్బందికి వార్షికంగా ఇచ్చే ఇంక్రిమెంట్లు ఉంటాయి. రవాణా పెరుగుదల ఫలితంగా అదనపు సిబ్బందిని నియమించుకోవలసి ఉంటుంది. ఈ అన్ని కారణాలవల్ల బడ్జెటు సంవత్సరంలో వర్తమాన సంవత్సరంలో కంటె నిర్వహణ వ్యయం 4.4 కోట్లు పెరుగుతుంది. పాత మరమ్మతుల ఖర్చుకింద అదనంగా 2.5 కోట్లు, బొగ్గు, ఇతర ఇంధనాల పద్దుకింద మిగతాది ఖర్చు అవుతుంది.

#### రెవిన్యూ మిగులు

ఓపెన్ లైను వర్క్సుకింద అదనంగా $3\frac{1}{4}$ కోట్ల రూపాయలు వెచ్చించాలని సంకల్పించబడింది. నిర్మాణ కార్యక్రమాలపై అదనపు పెట్టుబడి వ్యయం పెట్టడంవల్ల, జనరల్ ఫైనాన్స్‌కు అదనంగా 5 కోట్ల రూపాయలు డివిడెండు చెల్లించవలసి ఉంటుంది.

ఈ అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని చూస్తే, బడ్జెట్టు సంవత్సరంలో అభివృద్ధి నిధికి జమకట్టబడే రెవిన్యూ మిగులు 27.34 కోట్లవరకు ఉండవచ్చునని తేలుతుంది.

ఇనుము, ఉక్కు వంటి కీలకమైన వస్తువుల ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు సంతృప్తికరమైన ఫలితాలనివ్వగలవని మంత్రి వెల్లడించారు.

బడ్జెటు సంవత్సరంలో రైలు మార్గాలకు అవసరమైన ఉక్కు పరికరాల సప్లయి పరిస్థితి వర్తమాన సంవత్సరం పరిస్థితి కంటె మెరుగుగా వుంటుందని ఆశించబడింది. పంటాల నిర్మాణానికి అవసరమైన గర్డర్లు, సిగ్నలింగ్ పరికరాల సప్లయి పరిస్థితి యిప్పటికీ సంతృప్తికరంగా లేదు. ఈ పరికరాల సప్లయి పరిస్థితిని చక్కబరచడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

పరికరాల సప్లయి పరిస్థితి చక్కబడుతున్నదనడానికి వర్తమాన సంవత్సరంలో నిర్మాణాలకయిన వ్యయం పెరగడమే నిదర్శనం. ఈ సంవత్సరపు కార్యక్రమంలో చేర్చబడిన పనులన్నీ వేగంగా కొనసాగుతున్నాయి. సుమారు $1\frac{1}{2}$ లక్షల మంది కార్మికులు ఈ సంవత్సరపు కార్యక్రమాల క్రింద పని చేస్తున్నారు.

భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీకి ముడి ఖనిజాన్ని చేరవేయడానికి తలపెట్టబడిన భిలాయ్ ధార్లీ—రాజహారా రైలుమార్గం (52 మైళ్లు) ఒక ఋతువులో పూర్తి చేయబడింది. ఈ మార్గం నిర్మాణానికి 11 కోట్ల ఖర్చు అడుగుల మట్టిపని జరిగింది. 140 మైళ్ళ పొడుగు క్రొత్తమార్గం, 13 మైళ్ల జంటమార్గం ఈ సంవత్సరంలో రాకపోకలకు తెరవబడ్డాయి. ఆగ్నేయ రైల్వేలో 385 మైళ్లు, పశ్చిమరైల్వేలో 135 మైళ్లు, దక్షిణ రైల్వేలో 115 మైళ్ళు, ఉత్తర రైల్వేలో 100 మైళ్లు, సెంట్రల్ రైల్వేలో 45 మైళ్లు జంట మార్గాలు నిర్మించ

(మిగతా 2 వ పేజీలో)

### రైల్వే బడ్జెటు సంగ్రహ చిత్రం

| | 1956—57 లోని అసలు మొత్తం (కోట్ల రూపాయలలో) | 1957—58 లోని సవరించబడిన అంచనా | 1958—59 వ సంవత్సరానికి బడ్జెటు అంచనా |
|---|---|---|---|
| రైల్వేల మొత్తం ఆదాయం | 347 57 | 384 40 | 407.48 |
| నిర్వహణ వ్యయం | 233.94 | 259.16 | 268.35 |
| చిల్లర వ్యయం | 9.92 | 14.01 | 16.99 |
| తరుగుదల రిజర్వు నిధికి | 45.00 | 45.00 | 45 00 |
| కొత్త మార్గాలకు | .33 | .33 | .22 |
| వెరశి | 289 19 | 318 50 | 330.56 |
| నికరపు ఆదాయం | 58.38 | 65.90 | 76.92 |
| రెవిన్యూకు డివిడెండు | 38.16 | 44.24 | 49.58 |
| నికరపు మిగులు | 20.22 | 21.66 | 27.34 |

## పశ్చిమ పాకిస్తాన్ విచ్ఛిత్తి జరగకపోతే ఉద్యమం

### నూన్ ప్రభుత్వానికి గఫ్ఫార్‌ఖాన్ హెచ్చరిక

కరాచీ, ఫిబ్రవరి 16—

పాకిస్తాన్ నేషనల్ అవామీపార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, భాషా ప్రయుక్తంగా పశ్చిమ పాకిస్తాన్ విభజనకు రాజ్యాంగ సమ్మతమైన విధానాలన్నీ విఫలమైనప్పుడు, ఉద్యమం ప్రారంభిస్తామని కేంద్ర పాకిస్తాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.

పశ్చిమ పాకిస్తాన్ విచ్ఛిత్తి ఎన్నికలకన్నా కూడా అతి ముఖ్యమన్నారు.

పశ్చిమ పాకిస్తాన్ విచ్ఛిత్తి కార్యక్రమం వల్ల ఎన్నికల కార్యక్రమానికేమీ ఆలస్యం కలుగదని, నేషనల్ అవామీ పార్టీ ఏకీకృత పశ్చిమ పాకిస్తాన్ వియోజక వర్గాలను అంగీకరించడానికి సిద్ధంగా వుందని అన్నాడు.

మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్ భసానీ కూడా జనరల్ ఎన్నికలకు ముందే పశ్చిమ పాకిస్తాన్ విభజన జరగాలనే వాదానికి ముముక్షుడుగా వున్నాడని అన్నాడు.

ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్ ప్రశ్నలకు సమాధానమివ్వడానికి ముందు "పాకిస్తాన్ మన దేశం. ఇది మన రక్తంతో నిర్మించబడింది. ఈ దేశం పట్ల మనం చిత్తశుద్ధితో వుంటున్నాము. మన దేశానికి మనం ద్రోహులు కాదు" అని అన్నాడు.

దేశ విభజనకు ముందు తను పాకిస్తాన్‌కు ప్రతికూలంగా వున్నందుకు గల కారణాలను ఆయన వివరిస్తూ, తను పాకిస్తాన్‌ను ఎప్పుడూ ప్రతిఘటించలేదని, పాకిస్తాన్‌ను కోరిన వారిని—వారు పాకిస్తాన్ ముస్లిం ల క్షేమంకోసం కోరుతున్నారనే నమ్మకం లేనందున—ప్రతిఘటించానని అన్నాడు.

గఫ్ఫార్‌ఖాన్ తన ప్రసంగం ప్రారంభంలో ఇంతవరకు వచ్చిన ఏ ప్రభుత్వాలూ పాకిస్తాన్ ప్రజలకు చేసిందేమీలేదని అన్నాడు. రాజకీయంగాను, సాంస్కృతికంగాను, సాంఘికంగాను, ఆర్థికంగాను, ప్రజలు ఆశించినంతగా దేశం అభివృద్ధి చెందలేదని అన్నాడు.

దేశవిభజన సమయంలో పాకిస్తాన్ ప్రజాస్వామ్య దేశం కాగలదని తను భావించానని, ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛ వుండగలదని కూడా భావించానని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చాడు.

పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణను ఆయన ప్రస్తావించి, మైనారిటీ రాష్ట్రాలకు అది ప్రయోజనకరం కాదని తను రాజ్యాంగ నిర్మాణ సమయంలోనే స్పష్టపరిచానని, దీనివల్ల దేశం ఆర్థికంగా గాని, పరిపాలనరీత్యాగాని ప్రయోజనం పొందదని నిరూపితమైందని అన్నాడు. ఆయన యింకా ఇలా అన్నాడు:

"నాజీ ప్రధాని సుహ్రావర్ది ఆ సందర్భంలో నాతో మాట్లాడుతూ, బెంగాలీలు, పంజాబీలు పరస్పరం కొట్టుకొనడానికోసమే పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణ జరుగుతున్నదనేవాడు.

"నిరుడు ఆగస్టు నెలలో నేషనల్ అవామీ పార్టీ ముస్లింలీగ్‌తోను, రిపబ్లికన్ పార్టీతోను సంప్రతింపులు జరిపినప్పుడు రాష్ట్ర మంత్రివర్గంలో హెచ్చు స్థానాలు ముస్లిగు సౌకర్యాలు కలిగిస్తామన్నారు, కాని, రిపబ్లికన్‌లు అధికారంలో వున్నారు గనుక వారు ప్రజా వాంఛితాలను నెరవేర్చలరనే వుద్దేశంతో రిపబ్లికన్ పార్టీతోనే ఒడంబడిక చేసుకొనడానికి నిశ్చయించాము."

నిన్న ప్రధాని ఫిరోజ్‌ఖాన్ నూన్‌తో జరిపిన సంభాషణను గురించి ప్రశ్నించగా, ఆయన సమాధానంచెబుతూ, రిపబ్లికన్‌లు ప్రస్తుతం పశ్చిమ పాకిస్తాన్ విచ్ఛిత్తి విషయంలో ముఖాముఖంతోవున్నట్టు తోస్తుందని, ఆ పార్టీ నాయకులమాటలకు, పార్టీ సభ్యులమాటలకు పొంతన, పొందికా లేదని అన్నాడు. కాని, పశ్చిమపాకిస్తాన్ విచ్ఛిత్తి మైనారిటీ రాష్ట్రాలకుజీవన్మరణ సమస్య అనిఅన్నాడు.

నేషనల్ అవామీపార్టీ జనరల్ ఎన్నికలవరకు ఎందుకు ఆగివుండకూడదని ప్రశ్నించగా, ఆయన "రిపబ్లికనులు తమ వాగ్దానాలను పూరించడానికి ఎన్నికల తర్వాత వుంటారా?" అని ఎదురు ప్రశ్న వేశాడు. ఈ సంవత్సరం నవంబర్ నెలలో ఎన్నికలు జరుగుతాయనడం అనుమానాస్పదమని, కాని, రిపబ్లికన్ పార్టీ తలుచుకుంటే తన వాగ్దానాలను నిలబెట్టుకోగలదని ఆయన అన్నాడు.

#### పఖ్తూనిస్తాన్

పఖ్తూనిస్తాన్‌ను గురించిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, డ్యూరాండ్ రేఖకు ఇవతలవున్న ప్రాంతా లన్నింటినీ కలిపి ఒక్క రాష్ట్రంగా నిర్మించి పఖ్తూనిస్తాన్ అనే పేరు పెట్టాలని, పంజాబీ భాష మాట్లాడే ప్రజలున్న ప్రాంతం పంజాబ్ అయినట్లు పఖ్తూనులున్న ప్రాంతం పఖ్తూనిస్తాన్ కాగలదని అన్నాడు. పఖ్తూనిస్తాన్ అనే పేరు ఇష్టం లేకపోతే మరొక పేరు పెట్టవచ్చునని అన్నాడు.

ఈ పఖ్తూనిస్తాన్‌లో ఆఫ్ఘనిస్తాన్‌లోని ప్రాంతాలను చేర్చే ప్రశ్నే లేదని ఆయన స్పష్టపరిచాడు.

గఫ్ఫార్‌ఖాన్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తున్నప్పుడు షేక్ అబ్దుల్ మజీద్ సింధి, ఖాన్ అబ్దుస్సమద్‌ఖాన్ అచక్‌జాయి, పీర్ ఇలాహి బక్ష్ ఆయన పక్కన కూర్చున్నారు.

#### మిస్ ఫాతిమా జిన్నాతో సమావేశం

ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్ నేడు జనాబ్ జిన్నా సోదరి మిస్ ఫాతిమా జిన్నాను కలుసుకొని ఆమెతో సంభాషించడం గమనార్హ విషయంగా యిక్కడి రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

## కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో చాగ్లా కమిషన్ నివేదికపై చర్చ

(మన విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేటి ఉదయం సమావేశంలో ముంద్రా కంపెనీల షేర్లలో జీవిత భీమా కార్పొరేషన్‌వారు పెట్టుబడులు పెట్టడాన్ని గురించి చాగ్లా కమిషన్ సమర్పించిన నివేదికను దాదాపు గంటన్నరసేపు చర్చించింది. ప్రత్యేకాహ్వానంమీద శ్రీ కృష్ణమాచారిగారు ఈ సమావేశానికి హాజరైనారు కూడా.

ప్రధాని నెహ్రూ చాగ్లా కమిషన్ నివేదికలోని అంశాలను గురించి, అటార్నీ జనరల్ ఆ కమిషన్ ముందు చేసిన కొన్ని రిమార్కులను గురించి, ఆ కమిషన్ దర్యాప్తును గురించి తన అభిప్రాయాలను ఈ సమావేశంలో వివరించారట.

ఆర్థికమంత్రిగా శ్రీ కృష్ణమాచారిగారి రాజీనామాను ఆమోదిస్తూ వ్రాసిన లేఖలో ప్రధాన వ్యక్తం చేసిన భావాలను మరింత వివరంగా ఈ సమావేశంలో శ్రీ నెహ్రూ స్పష్టం చేశారని భావించబడుతున్నది.

నేటి ఉదయం సమావేశపు చర్చల వివరాలను కాంగ్రెసు పార్టీ కార్యవర్గ సభ్యులు అత్యంత రహస్యంగా వుంచుతున్నారు.

బుధవారంనాడు లోకసభలో చాగ్లా కమిషన్ నివేదికపై చర్చను ప్రధాని ప్రారంభించగలరని, ఆ పిమ్మట సామాన్య చర్చ మాత్రమే కొనసాగగలదని, కాంగ్రెసుపార్టీ సభ్యులు ఎలాంటి సవరణలను ప్రతిపాదించరని యిప్పుడు ధ్రువపడింది. ఇక ప్రతిపక్షాలవారు, చాగ్లా కమిషన్ నివేదికపై చర్చకు సంబంధించిన అధికార తీర్మానానికి సవరణలను గాని, నిర్దిష్టమైన ప్రతిపాదనలను గాని తెచ్చినప్పుడు, వాటిని కాంగ్రెసు పార్టీ వ్యతిరేకించి, వోటింగ్‌లో వోడించగలదట. లోకసభ చర్చకు హోం మంత్రి పండిట్ పంత్ సమాధానం చెప్పగలరట.

బహుశా, చాగ్లా కమిషన్ నివేదికమీద ప్రధాని తెచ్చే ప్రతిపాదనపై స్వల్పంగా చర్చ మాత్రం జరగవచ్చునని భావిస్తున్నారు.

చాగ్లా కమిషన్ నివేదికను ప్రభుత్వం పూర్తిగా ఆమోదించకపోవచ్చునని వినవస్తున్నది.

కేంద్ర మంత్రివర్గం నేటి సమావేశంలో చాగ్లా కమిషన్ నివేదికపై మరి కొంత చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

చాగ్లా నివేదికపై చర్చకుగాను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశం సోమవారం సాయంకాలం జరుగుతున్నది. ఈ సమావేశంలో శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు కూడా పాల్గొనగలరని భావిస్తున్నారు.

పార్టీ కార్యవర్గం నేటి ఉదయం సమావేశంలో పాల్గొన్న సభ్యు లందరూ, పార్టీలో ఈ సమస్యపై స్వేచ్ఛగా చర్చజరగాలనే అభిప్రాయానికి వచ్చినట్టు చెప్పబడుతున్నదని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

ఇక లోకసభలో జరగనున్న చర్చల ధోరణి, ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించగల ప్రధానాంశాల మీద హెచ్చుగా ఆధారపడి వుండగలదని భావిస్తున్నారు. కనుకనే కాంగ్రెసు పార్టీ సర్వసభ్య సమావేశంలో యిందుకు సంబంధించిన అధికార నిర్ణయం ఏదీ జరిగిపోవచ్చునట కూడా.

నేటి సాయంకాలం అదనంగా ఆహ్వానించిన పెక్కుమంది సభ్యులతో జరగవలసిన కాంగ్రెసు పార్టీ కార్యవర్గ సమావేశాన్ని రద్దు చేశారుటా.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశం

### 18 వ తేదీన ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 16—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఇక్కడ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కాగలవు.

మొదటిరోజున ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఆంధ్ర నాయకుడు శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ సభానాయకుడు తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశం ఒక అరగంటసేపు వాయిదా వేయబడగలదు. పిమ్మట ఎజెండాలోని అధికార కార్యక్రమాలు ప్రారంభింపబడగలవు.

## నవభారతంలో ఆదర్శ గ్రామం

బొంబాయి, ఫిబ్రవరి 16—నవభారతంలోని ఆదర్శ గ్రామాలలో కెవ్డా ఒకటి. జనాభా సుమారు రెండువేలు.

అన్యోన్య సహకార జీవనానికి ఆ గ్రామం సుప్రసిద్ధం. అస్పృశ్యత, మద్యపాన దురాచారాల నుంచి ఆ గ్రామస్థులు విముక్తులైనారు.

ఆ గ్రామ ప్రజలు స్వేచ్ఛాపూర్వకంగా పంచాయతీ ఆఫీసులో పన్నులను చెల్లిస్తారు. బడ్జెట్టులను వారే రూపొందిస్తారు: న్యాయ పంచాయతీని నడుపుతున్నారు.

సౌరాష్ట్రంలోని సూరత్ జిల్లాలోగల జునాగఢ్‌కు 30 మైళ్ళ దూరంలో ఈ గ్రామం వున్నది. కమ్యూనిటీ ప్రాజెక్టు స్కీము అమలులో ఆ గ్రామవసరాలన్నీ సిద్ధించినవి. రోడ్లు, బావులు, ఆస్పత్రులు నిర్మింపబడినవి. ప్రజలు స్వయంగా 37,000 రూపాయల ఖర్చును భరించారు. సహకార పద్ధతులలో సిమెంటు పనుల ఫ్యాక్టరీలు, పిండిమర, నూనెమిల్లు, స్టోర్సు మున్నగునవి నడుపబడుతున్నవి.

గ్రామపరిపాలనకు ఏకగ్రీవంగా పంచాయతీ అధ్యక్షుని ఎన్నుకుంటారు. పంచాయతీలో ఒక సభ్యురాలు వైద్య సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ప్రభుత్వ సహాయంతో ఆదర్శ వ్యవసాయ క్షేత్రం నిర్వహింపబడుతున్నది. మొత్తం 3500 ఎకరాలలో దాదాపు 500 ఎకరాల భూమి మేలిరకం విత్తనాలు వినియోగించి, ఆధునిక పద్ధతులలో సాగుచేయబడుతున్నది. విందులు మున్నగు వాటిపై దుబారా ఖర్చు చేయడం ఆ గ్రామస్థులు మానుకున్నారు. గత అయిదేళ్లలో ఎనిమిదివేల రూపాయల సొమ్మును పొదుపు చేశారు. ఈ సొమ్ముతో ఏటా నాలుగు మాసాలపాటు 300 సతువులకు మేతసౌకర్యాలు ఉచితంగా కల్పింపబడినవి.

అమెరికాలోని ప్రొటెస్టెంట్ క్రిస్టియన్ సంస్థలు ఇండియాకు అమెరికా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నవని నాగపూర్‌లో డాక్టర్ రొనాల్డ్ స్కాట్ వెల్లడించారు.

## పశ్చిమ పాక్ విభజనలో విలంబం

### గఫ్ఫార్‌ఖాన్‌కు నూన్ వివరణ

కరాచీ, ఫిబ్రవరి 15—పశ్చిమ పాకిస్తాన్‌ను భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజిస్తానని గడచిన ఆగస్టు నెలలో నేషనల్ అవామీ పార్టీకి హామీ యిచ్చిన ప్రధాని మాలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్ దానికి తగు చర్యలు వెంటనే ఎందుకు తీసుకొనజాలకపోయింది. నేడు ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్, మరి ముగ్గురు నేషనల్ అవామీ పార్టీ నాయకులకు వివరించవలసి వచ్చింది. నేడు మధ్యాహ్నం ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్, ఖాన్ అబ్దుస్సమద్ ఖాన్, షేక్ అబ్దుల్ మజీద్ సింధి, మహమ్మదుల్ హక్ ఉస్మానీ ప్రధాని నూన్‌తో గంటకు పైగా చర్చ జరిపారు.

పశ్చిమ పాకిస్తాన్‌ను భాషాప్రయుక్తంగా

(మిగతా 6 వ పేజీలో)

## ఆసియా, ఆఫ్రికాల సంఘ సేవికల సభనుంచి చైనా ప్రతినిధుల 'వాకౌట్'

కొలంబో, ఫిబ్రవరి 16—

ఆసియా, ఆఫ్రికా దేశాల సంఘసేవికలు నేడు యిక్కడ జరిపిన తొలి బహిరంగ సమావేశంనుంచి చైనీస్ ప్రతినిధివర్గం 'వాకౌట్' జరిపింది. సమావేశం ఏర్పాటు చేసిన అయిదు కొలంబో ప్రణాళిక రాజ్యాలు చర్చలలో రాజకీయాలకు తావుండరాదని, ఆ రాజకీయాలను పురుషులకే వదలివేయడం తమ సంకల్పమని ప్రకటించినప్పటికీ రాజకీయాలు రేకెత్తాయి.

'మహిళలకు విద్యాభ్యాసానికి గల అవకాశాలు' అన్న అంశంపై చర్చకు నిర్దేశించబడిన తొలి సర్వసభ్య సమావేశంలో వేర్వేరు ప్రతినిధివర్గాల నాయకులు రాజకీయ ధోరణిగల సమస్యల ప్రస్తావన తెచ్చినపుడే ఈ సూచనలు కనుపించాయి.

సమావేశం ముగియడానికి ముందు చైనీస్ న్యాయశాఖ మంత్రి షిహ్ లియాంగ్ తన ప్రతినిధివర్గంతో ప్రపంచ విజ్ఞాన సమితి పరిశీలకుడు ఆసియా, ఆఫ్రికాలలో తమ సంస్థ జరిపిన కృషికి సంబంధించిన నివేదికను చదువుమండగా, ఆ నివేదికను వినడానికి నిరాకరిస్తూ వెళ్ళిపోయింది.

మిత్రరాజ్యసమితి, దాని ఉపసంఘాలు, ప్రత్యేక సంఘాలు చైనీస్ రిపబ్లిక్‌కు న్యాయసమ్మతమైన ప్రాతినిధ్యం యివ్వనందువల్ల తాము ఆ నివేదికలు వినే పరిస్థితిలో లేమని ఆమెఅన్నారు ఈ సందర్భంలో ఆమె ఇంకా ఇలా అన్నది:

"భావికాలం అనుకూలంగా వుండడానికి శాంతియుతమైన అంతర్జాతీయ వాతావరణం అవసరం. యుద్ధ ప్రేరేపకులు శాంతియుతమైన మన జీవితాలను, మన కుటుంబాలను, బిడ్డలను ధ్వంసం చెయ్యడానికి అనుమతించరాదు. అణుశాస్త్రాల ఉత్పత్తిని, పరీక్షలను, ఆయుధ నిర్మాణంలో పోటీని, యుద్ధ సన్నాహాలను మేము ఖండిస్తున్నాము. శిఖరాగ్ర చర్చలు జరపాలి— హిరుదనను, ప్రపంచ సౌభ్రాతృత్వ తగ్గించేది దారితీయగల యితర ప్రతిపాదనలను మేము సమర్థిస్తున్నాము. అన్ని దేశాల ప్రజలు శాంతిస్థాపననే అభిలషించి అందుకు కృషిచేస్తే ఎక్కడైనా మనం శాంతిని తప్పక సాధించగలం."

సమావేశంలో మిత్రరాజ్యసమితి పరిశీలకులు పాల్గొనడం పట్ల తమ ప్రతినిధివర్గం వైఖరిని షిహ్ లియాంగ్ ఈ విధంగా వివరించింది:

"మిత్రరాజ్యసమితి, దాని ప్రత్యేక సంఘాలు కొన్ని దేశాల ఆదేశాలకు అనుగుణంగా సమితి ప్రణాళిక సూత్రాలకు వ్యతిరేకంగా చైనీస్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, చైనీస్ ప్రజలు ఏనాడో త్రోసివేసిన చాంగ్‌కై—షేక్ ముఠాకే సమితిలో ప్రాతినిధ్యమిచ్చి, చైనీస్ రిపబ్లిక్‌కు సర్వవిధాల అర్హమైన సభ్యత్వాన్ని నిరాకరించిన సంగతి జగద్విదితం.

"తన ప్రణాళికను ఉల్లంఘించే యిట్టి చర్యలను మిత్రరాజ్యసమితి దిద్దుకొనంతవరకు చైనీస్ మహిళలు మిత్రరాజ్యసమితితో ఎట్టి సంబంధాలను పెట్టుకొనజాలరు.

"ఆసియా, ఆఫ్రికాల ప్రజలు సమితిలో చైనా సభ్యత్వాన్ని సమర్థిస్తున్న సంగతి మాకు తెలుసు. చైనీస్ ప్రతినిధివర్గం ఈ సమావేశంలో చైనీస్ మహిళా ప్రతినిధివర్గం అనుసరించిన వైఖరి న్యాయసమ్మతమైనదని గ్రహించడం కష్టసాధ్యంకాదు.

"మిత్రరాజ్యసమితి పరిశీలకులు పాల్గొన్న సమయంలో తమ ప్రతినిధివర్గం ఉపసంహరణవల్ల సమావేశం విజయానికి కృషి చెయ్యాలనే సంకల్పం ఎంతమాత్రం సడలబోదు. ఆసియా, ఆఫ్రికాల మహిళల మధ్య సహకారం పెంపొందడంపైనే సమావేశం విజయం ఆధారపడి వుంది. సమావేశం జయప్రదం కాగలదనే నేను విశ్వసిస్తున్నాను."

ప్రపంచ విజ్ఞానసమితి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. ఎస్. ఆదిశేషయ్యగారు ఆసియా, ఆఫ్రికాలలో తమ సంస్థ కృషికి సంబంధించిన నివేదికను చదవబూనినపుడే చైనీస్ ప్రతినిధివర్గం ఆక్షేపణగా 'వాకౌట్' జరిపింది.

ఈజిప్షియన్ ప్రతినిధివర్గం నాయకురాలు అతియా ఎల్‌షనస్తరెలి ప్రసంగిస్తూ ఈజిప్షియన్ మహిళలు స్వయంకృషి ఫలితంగా తమ రాజకీయ హక్కులను సంపాదించుకొన్నారని, ఈజిప్ట్ సిరియాల ఏకీకరణ వారి పురోభివృద్ధికి మరింత దోహద మీయగలదనీ అన్నది.

ఇండొనేసియన్ ప్రతినిధివర్గం నాయకురాలు శ్రీమతి మారియా ఉల్ఫా సంతోషో ప్రసంగిస్తూ అణుశక్తిని పరిశ్రమాభివృద్ధికి, ప్రజారోగ్యానికి వినియోగించవలసిందనీ, అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించవలసినదనీ సమావేశం కోరాలనీ ప్రతిపాదించింది.

కలోనియలిజం అనర్థాన్ని గురించి చర్చిస్తూ పలుగురు ఆఫ్రికన్ మహిళలకు తమ దేశ స్వాతంత్ర్యానికై పోరుసలిపినందుకు మరణ దండన విధించబడిన వైనం పేర్కొని, దీనిని స్వాతంత్ర్యోద్యమాలకు జరిగిన ఘోరమైన అన్యాయంగా పేర్కొనవచ్చునని ఆమె అన్నది.

పాకిస్తాన్ ప్రతినిధి వర్గ నాయకురాలు బేగం అజీజ అహమ్మద్, థాయ్‌లెండ్ ప్రతినిధి వర్గ నాయకురాలు శ్రీమతి క్రోగ్‌తాంగ్ సువనవేద తమ దేశాలలోని మహిళా ఉద్యమాల కృషిని గురించి వివరించారు. బాలబాలికలు కలిసి చదువుకోవచ్చుననే సూత్రం పాకిస్తాన్‌లో ఆమోదించబడడంతో అక్కడి స్త్రీలు పురుషులతో సమాన ప్రతిపత్తి సంధుకొనడానికి సత్వరగతిని పురోగమిస్తున్నారని బేగం అహమ్మద్ అన్నది.

టోకియో క్రైస్తవ కళాశాలలో అధ్యాపకురాలుగావున్న శ్రీమతి కోకి కిటమురా ప్రసంగిస్తూ జపాన్‌లో మహిళలకు సమకూర్చబడుతున్న సాంకేతిక, గృహ నిర్వాహక విద్యా కృషిని గురించి వివరించారు.

### విజ్ఞాన సమితి పరిశీలకుని నివేదిక

ప్రపంచ విజ్ఞాన సమితి అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శ్రీ ఎం. ఎస్. ఆదిశేషయ్యగారు మాట్లాడుతూ ఆసియా, ఆఫ్రికాలలో మహిళల పురోభివృద్ధికి తమ సంస్థ ఏ విధంగా సహాయపడగలదో సూచించవలసిందని సమావేశాన్ని కోరారు.

భారత ప్రతినిధివర్గం నాయకురాలు, విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ మాట్లాడుతూ రాజకీయాలతోను, సిద్ధాంతాలలోని విభేదాలతోను నిమిత్తం లేకుండా ఈ మహాసభ తన కార్యక్రమాన్ని నిర్వహించగలదని, మహిళలుగానే కాక ప్రపంచ పౌరులుగా వివిధ జాతీయ సంఘసేవ సంస్థల మధ్య ఐక్యత, సద్భావం పెంపొందించడం తమ లక్ష్యమన్నది.

శ్రీమతి లక్ష్మీమీనన్ సూచనపై ప్రపంచ విజ్ఞానసమితి కార్యవర్గంలో కాళీలను భర్తీ చేసే సందర్భాన మహిళల నియామకానికి ప్రాధాన్యమీయవలసినదిగా సిఫారసు చెయ్యడానికి డాక్టర్ ఆదిశేషయ్యగారు అంగీకరించారు.

ఆదిశేషయ్యగారు అరగంటపాటు నివేదిక చదివిన పిమ్మట ప్రధానాంశంపై చర్చకు రహస్య సమావేశం జరిపింది.

ఘనానుంచి ముగ్గురు ప్రతినిధులు వచ్చారు. టర్కీనుంచి నేటి రాత్రి రానున్నారు.

రేపటి సర్వసభ్య సమావేశంలో స్త్రీలకు బిడ్డలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలను గురించి చర్చించబడుతుంది.

### శ్రీ భండారనాయకే ప్రారంభోపన్యాసం

ప్రథమ ఆసియా, ఆఫ్రికా రాజ్యాల సంఘ సేవికల మహాసభకుసింహళ ప్రధాని శ్రీ సాలమన్ భండారనాయకే నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

"కొలంబో రాజ్యాల"లోని ప్రభుత్వేతరమహిళా సంస్థల ఆధ్వర్యాన ఎనిమిది రోజులపాటు జరుగనున్న ఈ మహాసభలో 1955 లో జరిగిన ఆసియా, ఆఫ్రికారాజ్యాల మహాసభ సాధించిన ఐకమత్యతా భావంతో ఆసియా, ఆఫ్రికాల స్త్రీల పిల్లల సమస్యలు చర్చించబడుతవి.

క్రింది రాజ్యాల నుంచి 120 మందికి పైగా ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటున్నారు.

ఆఫ్ఘనిస్తాన్, బర్మా, సింహళం, చైనా, ఈజిప్టు, ఇండియా, ఇండొనేసియా, పర్షియా, జపాన్, మంగోలియా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లెండ్, ట్యునీసియా, ఉగాండా, వియత్నామ్.

శ్రీ భండారనాయకే ప్రారంభోత్సవం జరుపుతూ జనాభా పెరిగిపోతూ వుండడంవల్ల అభివృద్ధి కార్యక్రమాల అమలు కుంటుపడుతున్నదని చెబుతూ ఈ సమస్యను పరిష్కరించడంలో మహిళల పాత్ర గురించి ప్రస్తావించాడు.

గయలో శనివారంనాడు జరిగిన మూడవ అఖిల భారత తత్వవేత్తల మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ బలదేవ ఉపాధ్యాయ ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచాన్ని అరాజకత్వంనుంచి రక్షించగలిగింది భారతీయ తాత్విక సిద్ధాంతమే నన్నారు.

నమ్మకమైన నంజన్‌గూడు
బాలురకు నిత్యావశ్యకములు
కాస్మస్ కస్తూరిమాత్రలు.
జంజిప్ జీర్ణవృద్ధికి, పిత్తశాంతికి.
కర్మన్ గోరోజనమాత్రలు.
జ్వరగ్ సకల జ్వరములకు.
బాలక్స్ విరేచనమాత్రలు.
కాలరెక్స్ కలరా, అజీర్ణభేదులకు.
తదితర మందులకై మాకు వ్రాయండి.
నంజన్‌గూడు-పళపాడి
యునైటెడ్ కన్సర్న్స్, మద్రాసు—1
బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.

గ్రంథాలయములకు
వలయు వివిధ గ్రంథములు మావద్ద లభించును. క్యాటలాగుకు నేడే వ్రాయండి.
కాళహస్తి తమ్మారావు & సన్సు,
రాజమండ్రి.

## ఆగ్నేయ రైల్వే టెండర్లు

దిగువ తెల్పిన సామగ్రి సప్లయికి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి :—

**Tender No. CON|GM|4|Gb5|225|P|58 for supply of 5,000 gallons Paint Red Oxide ready mixed primer brushing I. S. shade No. 446 to specification I. S. 105-1950.**

టెండరు ఫారములు (ఇవి ఒకరివి మరొకరికి మార్చుకొనకూడదు.) స్టోర్సు కంట్రోలరు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్), ఆగ్నేయరైల్వే, గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి ఫారము సెట్టు కాపీ 1 కి రు. 5/— చొప్పున (ఇది వాపసు చేయబడదు) చెల్లించి పొందవచ్చును.

ఈ రైల్వే అప్రూవుడు కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు ధరావతు సొమ్ము క్రింద ఈ రైల్వే చీఫ్ కాషియరు నుండి రు. 1000/—కు వసూలు రశీదును, సరైన ఇన్‌కం టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టును టెండరుతో జతపర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరింప బడవచ్చును.

జనరల్ మేనేజరు.

ఆంధ్రప్రదేశ్
ఇగ్రకల్చరల్ డిపార్టుమెంటు
సాయిల్ కన్సర్వేషన్ స్కీం

## టెండరు నోటీసు

అనంతపురంతాలూకా ఇటికలపల్లి బ్లాకులో మరియు కళ్యాణదుర్గం తాలూకా ముదిగల్లు బ్లాకులో సాయిల్ కన్సర్వేషన్ భూసారరక్షణ పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లను 12—3—58 తేదీ సా. 3 గంటలలోపుగ అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరు, సాయిల్ కన్సర్వేషన్ స్కీము, ఆలూరు, కర్నూలు జిల్లా వారికి చేరునట్లు పంపవలెను. అట్లు చేరిన టెండర్లు 13—3—58 తేదీ సా. 4 గంటలకు తెరువబడును. టెండరు ప్రతి బ్లాకుకు వేరువేరుగా పంపవలయును.

మట్టి త్రవ్వి గట్లు వేయుట మరియు రబుల్ మేజనిరిలో వేస్టు వియర్లు చెక్ డాము నిర్మించుట సాయిల్ కన్సర్వేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన పనులు.

ఆలూరు, కర్నూలు సాయిల్ కన్సర్వేషన్ స్కీము అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరుగారినుండి దరఖాస్తువెంట టెండరు డాక్యుమెంట్లకుగాను ఒక బ్లాకుకు రు. 10/—, సేల్సుటాక్సుకుగాను 20 న. పై. లు క్రింద వివరించిన హెడ్ ఆఫ్ అకౌంట్స్‌కు దగ్గరగానున్న గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించి పొందిన చలానా పంపి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు హెడ్ ఆఫ్ అకౌంట్స్ XXIX అగ్రికల్చరల్—అగ్రికల్చర్ రిసీట్సు — మిసిలేనియస్ — ఆంధ్ర ప్రదేశ్— సేల్సుటాక్సు హెడ్ ఆఫ్ అకౌంట్ XIII అదర్ టాక్సును అండ్ డ్యూటీసు—జనరల్ సేల్సు టాక్సు,—ఆంధ్రప్రదేశ్.

టెండరువేయు నిమిత్తమై ప్లానులు పొంద పంపిన అవసరము లేదు. ఆలూరు, కర్నూలు సాయిల్ కన్సర్వేషన్ స్కీము అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరుగారి ఆఫీసులో ఆఫీసు పని చేయు కాలములో ఉ. 10—30 గం. నుండి సా. 5 గం. వరకు ప్లానులు చూడవచ్చును. ప్లానులు కావలసినవారు బ్లూప్రింట్లు ప్లానులకుగాను ఒక బ్లాకుకు రు. 10/—, సేల్సుటాక్సుకు 20 న. పైసలు పై సుదహరించిన హెడ్ ఆఫ్ అకౌంట్సుకు గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించి పొందిన చలానా దరఖాస్తుతో ఆలూరు, కర్నూలు సాయిల్ కన్సర్వేషన్ స్కీము అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరుగారికి పంపి బ్లూప్రింటు ప్లానులను పొందవచ్చును.

సాయిల్ కన్సర్వేషన్ పనులకు అగు ఖర్చు అంచె టెండరుతో డిపాజిటు చేయవలసిన సొమ్ము క్రింద సుదహరింపబడినవి.

బ్లాకు పేరు : ఇటికలపల్లి.
పనియొక్క మొత్తం విలువ రు. 3,13,600
ధరావత్తు రు. 7,840
ముదిగల్లు.
పనియొక్క మొత్తం విలువ రు. 2,35,000
ధరావత్తు రు. 5,875

కె. రామలింగారెడ్డి,
అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరు,
సాయిల్ కన్సర్వేషన్, ఆలూరు (కర్నూలు జిల్లా)

ఆంధ్రప్రభ
శ్రీ ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 18, మంగళవారం

## ఇండొనీసియా పరిస్థితులు

ఉద్రిక్త పరిస్థితు లున్నప్పుడే కంటినిండా నిద్రపోగల కొందరు వ్యక్తులవలె ఉద్రిక్తత కొన్ని దేశాలకు స్వభావసిద్ధమేమో!

ఇండొనీసియాలో ఎప్పటి కప్పుడు పరిస్థితి విషమించినట్టే, ఏదో ఒక ప్రమాదం నెట్టుక వచ్చినట్టే కనిపిస్తుంది. అయినా, ఆ దేశం వాటి నన్నిటినీ తట్టుకు పోతుంటుంది.

ఇండొనీసియా స్వాతంత్ర్యం పొందిన తరవాత అధికారంలోకి వచ్చిన మంత్రివర్గాలలో శ్రీ జువాండా కార్తవిడజయా ప్రధాని గాగల ప్రస్తుత మంత్రి వర్గం పదిహేడవది. స్వల్ప కాలంలో 16 మంత్రివర్గాలు చేతులు మారినా ప్రభుత్వం సాగిపోతూ వుండడమే ఇందుకు నిదర్శనం.

అయితే, ప్రస్తుతం ఇండొనీసియాలో ఉదయించిన పరిస్థితులు కేవలం మంత్రివర్గం మార్పులకే పరిమితం కాక, మరికొంత తీవ్ర రూపం దాల్చాయి. మధ్య సుమత్రాలోని విప్లవోద్యమ నాయకుడు లెఫ్టినెంట్ - కర్నల్ అహమద్ హుస్సేన్ ఇండొనీసియా రిపబ్లికకు ప్రతిగా "విప్లవ ప్రభుత్వాన్ని" స్థాపించినట్టు నిన్నటి రాత్రి ప్రకటించాడు. ఇండొనీసియా మాజీ వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ హట్టా, జోగ్జకర్తా సుల్తాన్‌లకు కేంద్ర ప్రభుత్వాన్ని అప్పజెప్పి, అధికారంనుంచి తప్పుకోవలసిందిగా ప్రెసిడెంట్ సుకర్ణో, ప్రధాని జువాండాలకు విప్లవోద్యమ నాయకుడు అల్టిమేటం అందజేశాడు. పై ప్రకటన ఫలితంగా దేశంలో ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రెసిడెంట్ సుకర్ణో జపాన్‌లో తన పర్యటన ముంగిపు చేసుకుని హుటాహుటిని ఇండొనీసియా రాజధాని జకార్తాకు తిరిగి వచ్చాడు.

దేశంలో ఏర్పడిన నూతన పరిణామాల దృష్ట్యా ప్రెసిడెంట్ సుకర్ణో తన పర్యటన పూర్తి కాక మునుపే స్వదేశానికి తిరిగి రావడం జరిగినా, విప్లవోద్యమ నాయకులు చేసిన ప్రకటన పట్ల జకార్తా ప్రభుత్వం ఏమాత్రం ఆందోళన చెందడంలేదు జకార్తా చేరిన వెంటనే ప్రెసిడెంట్ సుకర్ణో రేడియో ద్వారా చేసిన ఉపన్యాసంలో నూతన ప్రభుత్వ స్థాపనను గురించి మాటవరసకైనా ప్రస్తావించలేదు.

"విప్లవ ప్రభుత్వం" స్థాపించబడినట్టు తిరుగుబాటుదార్లు సుమత్రానుంచి చేసిన ప్రకటన కేవలం "రాజకీయపు ఎత్తు" తప్ప మరేమీ కాదనీ, దానికి జడిసి జువాండా మంత్రివర్గం రాజీనామా చెయ్యడం కలలో వార్త అనీ, సుమత్రాలో కొన్ని వర్గాలు మాత్రం తప్ప ఉత్తర సెలిబీస్, ఉత్తర, దక్షిణ సుమత్రాలు మొదలైనవన్నీ కేంద్ర ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరుస్తున్నాయనీ జకార్తా ప్రభుత్వ ప్రతినిధి తెలియచేశాడు.

అంతేకాదు; దేశద్రోహం చేసిన నేరానికి "విప్లవ ప్రభుత్వం" ప్రధాని డాక్టర్ సప్రుద్దీన్‌ను, తదితర నాయకులను అరెస్టు చెయ్యవలసిందిగా ఇండొనీసియా ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. నూతన ప్రభుత్వంతో ఎటి సంబంధం పెట్టుకొనరాదని కూడా జకార్తా ప్రజలను హెచ్చరించింది.

పై పరిస్థితులను బట్టి "విప్లవ ప్రభుత్వ" స్థాపనవల్ల కేంద్ర ప్రభుత్వం ఆందోళన చెందడం లేదనీ, తిరుగుబాటుదారుల చర్యలు అణచివేయబడేవరకు దేశంలో కొంత అశాంతి తప్పని సరి అయినా, ప్రస్తుత ప్రభుత్వం తల్లకిందులు కావడానికి కానీ, పెద్దపెట్టున దేశంలో అంతర్యుద్ధం చెలరేగడానికి కానీ అవకాశం లేదని ఊహించవచ్చు.

అయితే, తరుచు ఇట్టి అస్థిమిత పరిస్థితులు తలయెత్తడానికేమి, చీటికి మాటికి మంత్రి వర్గాలు చేతులు మారడానికేమి ఇండొనీసియాలో ప్రజా ప్రభుత్వం సువ్యవస్థితం కాకపోవడమే. సౌష్ఠవ రాజకీయ సిద్ధాంతాలు లేని పెక్కు రాజకీయ పార్టీలు ప్రజలను చీల దియ్యడమే ముఖ్య కారణం.

ఇండొనీసియాలోని రాజకీయ పార్టీల మొత్తం సంఖ్య 35. వానిలో 27 పార్టీలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం వున్నది. ఈ పార్టీలలో కొన్ని కేవలం మతపరమైనవి. మరికొన్ని మార్క్సిస్ట్ పంథాను అనుసరించేవి. మిగిలినవి మత ప్రసక్తి లేని జాతీయ పక్షాలు. మతపరమైన ముస్లిం మస్జూమి, జరికత్ ఇస్లాం, నహ్దతుల్ ఉలేమా మొదలైన పార్టీలకు చెందిన వారే ప్రస్తుతం తిరుగుబాటు దారులలో చేరినవారు. కమ్యూనిస్టు పార్టీ, కార్మిక పార్టీ, సోషలిస్టు పార్టీ మొదలైనవి మార్క్సిస్ట్ మార్గాన్ని అనుసరిస్తున్నాయి.

ఇండొనీసియా పార్లమెంటులో జాతీయ పక్షానికి, మస్జూమి పార్టీకి చెరి 57 మంది సభ్యులు, నహ్దతుల్ ఉలేమాకు 45 మంది, కమ్యూనిస్టులకు 39 మంది సభ్యు లున్నారు. మిగిలిన 87 స్థానాలు తక్కిన చిల్లర పార్టీల మధ్య విభజించబడివున్నాయి.

ప్రస్తుతం అధికారంలోవున్న జువాండా మంత్రివర్గంతో కమ్యూనిస్ట్ పార్టీ సహకరిస్తున్నది. ఇస్లామిక్ రాజ్యాంగాన్ని నెలకొల్పడం ప్రధాన లక్ష్యమైన మస్జూమి పార్టీకి, డాక్టర్ హట్టాకు కూడా ప్రభుత్వంలో కమ్యూనిస్టులు పాల్గొనడం ఎంతమాత్రం ఇష్టం లేదు. అందుచేతనే ప్రస్తుత మంత్రి వర్గం అధికారం త్యజించాలని విప్లవకారులు హెచ్చరించారు.

మంత్రివర్గాలు, వాటి విధానాలు ఎంత మారినా ప్రభుత్వోద్యోగులేమి, దేశరక్షక దళాలేమి రాజకీయాలలో జోక్యం కలగజేసుకొనకపోవడం, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా దాని ఆజ్ఞలను పాలించడం ప్రజా ప్రభుత్వ విధానంలో ఉత్తమ సంప్రదాయం. ఇండొనీసియాలో అట్టి సంప్రదాయం లోపించడమే అక్కడి రాజకీయాలలో తరుచు విపరిణామాలు జనించడానికి మరొక ప్రబల కారణం.

ప్రస్తుత పరిసితికి కారణమేదైనా, ఇండొనీసియా ఆంతరంగిక వ్యవహారాలలో ఇతర దేశాలవారు జోక్యం కలగజేసుకొనని పక్షంలో పుట్టినంత త్వరలో ప్రస్తుత విషమ స్థితి గిట్టవచ్చు.

జకార్తా ప్రభుత్వం, విప్లవోద్యమ నాయకులు ఉభయులు కూడా తమ వివాదాలలో విదేశీయుల జోక్యం కూడదని హెచ్చరించడం శుభసూచకం.

## టర్కీ మాజీ విదేశాంగ మంత్రి మృతి

అంకారా, ఫిబ్రవరి 15— ప్రముఖ టర్కిష్ రాజకీయవేత్త, రాయబారి అయిన శ్రీ నిమన్ మెనెమెంకోగ్లూ హఠాత్తుగా జబ్బుపడి నేడు యిక్కడ మరణించాడు. ఆయన గ్రాండ్ నేషనల్ ఎసెంబ్లీకి పార్లమెంటరీ డెమొక్రాటిక్ సభ్యుడుగా వున్నాడు. 1942 నుంచి 1944 వరకు విదేశాంగ మంత్రిగాను, 1944 నుంచి 1956 వరకు పారిస్‌లో టర్కిష్ రాయబారి గాను పని చేశాడు.

# 500 మైళ్లలో కొత్త మార్గాలు; 780 మైళ్లలో జంటదారులు

(1 వ పేజీ తరువాయి)

...యుతున్నాయి. గంగా వంతెన ప్రాజెక్టుపై ముకామాహసిద్ధి పని అనుకున్న ప్రకారం సాగుతున్నది. కొన్ని రైలు పెట్టెలు, కొంత యంత్రసామగ్రి అనుకున్న కాలానికంటె ముందుగానే విడుదల కాగలవు. ఇందువల్ల నిర్మాణాల వ్యయానికి సంబంధించి సవరించబడిన అంచనాల మొత్తం యిప్పుడు 235 కోట్ల రూపాయలు అంటే బడ్జెటులో ఆశించిన మొత్తంకంటె 17 కోట్ల రూపాయలు ఎక్కువ.

## కొత్త కార్యక్రమాలు

నిర్మాణాలు, యంత్ర పరికరాలు, రైలు పెట్టెల కార్యక్రమానికి ఈ సంవత్సరంలో 260 కోట్ల రూపాయలని బడ్జెటు అంచనా. బడ్జెటు సంవత్సరంలో రెండు ముఖ్యమైన క్రొత్త రైలు మార్గాలు చేర్చబడ్డాయి. ఉత్తర రైల్వేలోని రాబర్ట్సుగంజ్—గార్వా రోడ్డు రైలుమార్గం ఒకటి. దీని పొడుగు 100మైళ్లు. వ్యయం 17 కోట్ల రూపాయలు. రెండవది తూర్పు రైల్వేలోని మూరి—రాంచీ రైలు మార్గం. దీని పొడుగు 40 మైళ్లు. వ్యయం 5.9 కోట్ల రూపాయలు.

రూర్కేలా ప్రాజెక్టుకుగాను బారాబిర్—పాంపోష్ గార్జి సైడింగ్ నిర్మాణం 1.17 కోట్ల రూపాయలతో కొనసాగించడానికి యిప్పుడే మంజూరయింది.

బడ్జెటులో తలపెట్టబడిన క్రొత్త రైలు మార్గ నిర్మాణాలు: డుగ్—కాన్స్టీల మధ్య 68 మైళ్ల పొడవు జంటమార్గం నిర్మాణం. దీని వ్యయం 7.80 కోట్ల రూపాయలు. విజయనగరం—గోపాలపట్నం సెక్షన్‌లో జంట మార్గం నిర్మాణం. దీని వ్యయం 3.80 కోట్ల రూపాయలు. అనుప్పూర్—కట్నీ సెక్షనులో జంటమార్గం నిర్మాణం. దీని వ్యయం 6.7 కోట్ల రూపాయలు. ఈ క్రొత్త మార్గాలన్నీ ఆగ్నేయ రైల్వేకు చెంది వున్నాయి.

దక్షిణ రైల్వేలోని గుడివాడ—భీమవరం మార్గాన్ని మీటర్‌గేజ్‌నుంచి బ్రాడ్‌గేజ్‌కి మార్చుకొనడానికి బడ్జెటులో ఏర్పాటు చేయబడింది. దీని వ్యయంం 2.25 కోట్ల రూపాయలు. ఖగారియా—కటారి సెక్షన్‌లో కాటిహార్, బాలావుసీల మధ్య జంటమార్గం 1.88 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించడానికి తలపెట్టబడింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలం చివరలోను, తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలం మొదట్లోను పెరగనున్న సరకుల రవాణా, ప్రయాణికుల సంఖ్యల దృష్ట్యా యివి తలపెట్టబడ్డాయి.

రైలుదారుల పునరుద్ధరణ కార్యక్రమం పెంపొందించబడింది. దీని వ్యయం వర్తమాన సంవత్సరంలో సవరించబడిన అంచనాల ప్రకారం 28 కోట్ల రూపాయలు కాగా బడ్జెటు సంవత్సరంలో యీ మొత్తం 33 కోట్ల రూపాయలకు పెంచబడింది.

రైల్వే వినియోగదార్ల సౌకర్యాలకోసం మామూలు ప్రకారం 3 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి. రైల్వే సిబ్బందికి గృహాలకు యితర సౌకర్యాలకు 11 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి.

## ఎలెక్ట్రిక్ రైలు మార్గాలు

తూర్పు ఆగ్నేయ రైల్వేలోని మెయిన్ లైన్ సెక్షన్‌లకోసేగాక, కలకత్తా చుట్టుప్రక్కల మార్గాలలో విద్యుచ్ఛక్తి రైళ్లకుగాను 25 కె. వి. ఎ. సి. 50 సైకిల్ సింగిల్ ఫేజ్ సిస్టమును అవలంబించడానికి నిర్ణయించబడింది.

పై పద్ధతి ప్రకారం విద్యుచ్ఛక్తి మార్గాలను 1062 మైళ్ల మొత్తం పొడవుగల మార్గాలలో ఏర్పాటు చేయడానికి బడ్జెటులో చేర్చబడింది. వీటి వ్యయం 75 కోట్ల రూపాయలు. ప్రణాళికలో లక్షించిన ప్రకారం ఉక్కు, బొగ్గు ఉత్పత్తులు లక్ష్యస్థాయిని చేరుకొన్న తర్వాత పెరిగే రవాణా అవసరాల దృష్ట్యా విద్యుచ్ఛక్తి రైలు మార్గాల నిర్మాణానికి ఆయా సెక్షన్‌లకు ప్రాధాన్యం యివ్వబడుతుంది. తూర్పు రైల్వేలోని హౌరా—మొగల్‌సరాయ్ సెక్షన్, ఆగ్నేయ రైల్వేలోని అసన్‌సోల్—తాతానగర్, రూర్కేలా, రాజఖర్స్వాన్—బారాజమ్దా సెక్షన్ ముఖ్యమైనవి.

మొదటి జట్టు 110 ఎ. సి. ఇంజన్లకు ఆర్డరు యివ్వబడ్డాయి. ఈ సెక్షన్‌లకు అవసరమైన యితర పరికరాల సప్లయికి టెండర్లు పిలువబడ్డాయి. ద్వితీయ ప్రణాళికా కాలం ముగిసేలోగా ఈ ముఖ్యమైన రైలుమార్గాల నిర్మాణం పూర్తి కాగలదు. విద్యుచ్ఛక్తి రైలు మార్గాల ప్రాజెక్టుకు 1958—59 వ సంవత్సరంలో 16.29 కోట్ల రూపాయలు వ్యయంకాగలవని అంచనా వేయబడింది. ఈ సంవత్సరం మొదట 2500 మైళ్ల పొడవు మార్గాలకు సర్వేలు జరుపబడుతున్నాయి. ఇందులో 1600 మైళ్ల మేరకు సర్వే పూర్తి అయింది. ఈ సంవత్సరం 90 మైళ్ల పొడుగు మార్గానికి సర్వే చేయబడింది. ధనాభావంవల్ల ప్లానింగ్ కమిషన్ లోగడ ఆమోదించిన సర్వేలు తప్ప కొత్తవాటిని తలపెట్టడానికి సావకాశం లేకపోయింది. అందువల్ల క్రొత్త సర్వేలకు బడ్జెటులో ఏర్పాట్లులేవు.

## స్వయంపోషకత్వం

రైలుపెట్టెలను భారతదేశంలో ఉత్పత్తి చేయడానికి, ఉత్పత్తి సామర్థ్యం యీ సంవత్సరం బాగా పెంపొందినదని చెప్పడానికి సంతసిస్తున్నాను. గూడ్సు వాగనుల దిగుమతి ఎప్పుడో నిలిపివేయబడింది. నారోగేజి మార్గాలకు స్వల్పంగా ఆవిరి ఇంజన్ల దిగుమతి కూడా యిప్పుడు నిలిపివేయబడింది.

రైలు పెట్టెలకుగాను 1958—59 వ సంవత్సరానికి కేటాయించబడిన 87.95 కోట్ల రూపాయలలో 60.17 కోట్ల రూపాయలు భారతదేశంలోనే వినియోగించబడతాయి. మిగిలిన మొత్తం యితర దేశాలనుంచి దిగుమతులు, కస్టమ్సు సుంకాలకు, రవాణా చార్జీలకు వినియోగించబడుతుంది.

చిత్తరంజన్ కర్మాగారం 1956—57లో 156 రైలు ఇంజన్లను ఉత్పత్తి చేసింది. వర్తమాన సంవత్సరంలో 168 రైలు ఇంజన్లను, వచ్చే సంవత్సరంతో మరో 168 రైలు ఇంజన్లను ఉత్పత్తి చేయగలదు. "టెల్కో" సంస్థ గత సంవత్సరం 78 రైలు ఇంజన్లను ఉత్పత్తి చేసింది. ఈ సంవత్సరం 90 వచ్చే సంవత్సరం 100 ఇంజన్లను ఉత్పత్తి చేయగలదు.

ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ గత సంవత్సరం 88 రైలు పెట్టెలు తయారుచేసింది. ఈ సంవత్సరం 180, వచ్చే సంవత్సరం 295 రైలు పెట్టెలను తయారు చేయగలదు. 1959—60 నాటికి ఒక షిఫ్ట్ పనిచేస్తూ 350 రైలు పెట్టెలను ఈ ఫ్యాక్టరీ తయారు చేయగలదు. 1959 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి రెండవ షిఫ్ట్‌ను ప్రవేశపెట్టి ద్వితీయ ప్రణాళికా కాలం ఆఖరుకు 180 రైలు పెట్టెలను అదనంగా ఉత్పత్తి చేయాలని తలపెట్టబడింది. ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో రైలుపెట్టెల లోపల సీట్లు మొదలైన అన్ని ఏర్పాట్లు చేయడానికి ఒక ప్రత్యేక శాఖను 3.69 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడానికి పని సాగుతున్నది.

## ప్రయాణీకులకు సౌకర్యాలు

ఇతర అవసరాలు ఎక్కువగా వున్నా ప్రయాణికులకు సౌకర్యాల కల్పన కార్యక్రమాన్ని కొనసాగించడానికి నిర్ణయించబడింది. రైళ్లలో ప్రయాణికుల రద్దీ, యింకా సమస్యగానే వున్నది. ధనాభావం, రైలు పెట్టెల తయారీలో పరిమిత ఉత్పత్తి సామర్థ్యం, ఇందుకు కొన్ని కారణాలు. ఈ యిబ్బందులు యథాప్రకారంగానే వుండేటట్లు కన్పిస్తున్నాయి. భోజన ఫలహార శాలల నిర్వహణను రైల్వేశాఖ స్వీకరించడాన్ని ప్రజలు హర్షించారనే చెప్పాలి.

రైల్వే వినియోగదార్ల సంప్రతింపుల సంఘాలు, రైలు ప్రయాణపు కాలపట్టికల సహాయ సంఘాలు, ఫలహార శాలలు, పుస్తక విక్రయశాలల సలహా సంఘాలు అనేకసార్లు సమావేశమై రైల్వే పాలక సంస్థలకు ఎంతో విలువైన సహాయాన్ని చేస్తున్నాయి. రెండు మూడు విభాగాలకు ఒకటిగా కాకుండా, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్కటి చొప్పున రైల్వే వినియోగదార్ల సంప్రతింపుల సంఘాలను నెలకొల్పాలని యీ మధ్యనే నిర్ణయించబడింది.

## అలారంగొలుసుల దుర్వినియోగం

అలారం గొలుసులను దుర్వినియోగం చేసిన సందర్భాలు ఇంకా ఎక్కువగానే ఉండడం విచారకరమైన విషయమని మంత్రి అన్నారు. గత 12 నెలలలోను రైలు ప్రయాణికులు 40 వేల సార్లు అలారం గొలుసులను లాగారు. వాటిలో పదవ వంతు మాత్రమే సకారణమైనవి. ఇలా చేయడంవల్ల ఇతర రైలు ప్రయాణికులకు ఎంతో అసౌకర్యం కలుగుతోంది. రైల్వే పాలక సంఘాలకు కూడా అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ దురలవాటును తప్పించడానికి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని యీ విషయంలో సభవారు సహకరించాలని రైల్వేమంత్రి విజ్ఞప్తి చేశారు.

టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయడం మరొక దురలవాటు. ప్రజా సహకారం ఇతోధికంగా లభించనిదే యీ దురలవాటును కూడా మాన్పడం కష్టం.

రైల్వేలలో అవినీతి నిర్మూలన ఎంతో సమర్థవంతంగా సాగుతోంది. ముఖ్యమైన రైలు స్టేషన్లలో ప్రత్యేక సిబ్బందిని నియమిస్తున్నాము అవినీతి జరిగినప్పుడు పట్టుకోడానికీ, వ్యాపారులకు వాగనులు సరఫరా చేయడంలో దుర్నడతలు లేకుండా చూడడానికీ ఆయా స్టేషన్లలో అకస్మాత్తుగా ఆజమాయిషీ చేయడం జరుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి కూడా రైల్వే వినియోగదార్లలోను, రైల్వే సిబ్బందిలోను సాంఘిక చైతన్యం ప్రబలాలని, అప్పుడే అవినీతిని నిర్మూలించడం సుసాధ్య మవుతుందని మంత్రి అన్నారు.

గత కొద్ది సంవత్సరాలలోను, రైల్వేవారికి నష్ట పరిహారాన్ని కోరుతూ దరఖాస్తులెక్కువగా వచ్చేవి. అయితే ఈ మధ్య యీ దరఖాస్తుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అంటే 1957లో ఏర్పాటు చేయబడిన క్లెయిముల నివారణ వ్యవస్థ, రైల్వే రక్షణవిభాగపు పునర్వ్యవస్థీకరణకార్యక్రమాలు సత్ఫలితాలు నిస్తున్నాయన్నమాట.

రైల్వేలలో రవాణా చార్జీల విచారణ సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం పరిశీలించిందని, తదనుగుణంగా భారత రైల్వేల చట్టాన్ని సవరించడానికి శాసనం ఆమోదించబడినదని కూడా మంత్రి అన్నారు.

రవాణాదార్లుగా రైల్వేల బాధ్యతలను వివరించే చట్టబద్ధమైన నిబంధనలను సవరించడానికిగాను పై సంఘం చేసిన సిఫారసు ప్రస్తుతం ఇంకా పరిశీలింపబడుతోంది. ఆ పరిశీలన ఇంకా కొంతకాలం సాగుతుంది. కొత్త రవాణా చార్జీలను ప్రవేశపెట్టిన ఒక సంవత్సరం అనంతరమే పై మార్పులను అమలులో పెట్టాలని కూడా ఆ సంఘమే సిఫార్సు చేసింది.

సరుకు రవాణా చార్జీల మార్పులకు సంబంధించిన సంఘం సిఫార్సుల పరిశీలన తుది దశలో వుంది. వీటిపై నిర్ణయాలు త్వరలోనే తీసుకొని వాటిని అద్యతన భావిలోనే అమలుజరుపుతాము.

## రైలు ప్రమాదాలు

రైలు ప్రమాదాలను గూర్చి ప్రస్తావిస్తూ, ఒకదాని తర్వాత ఒకటి చొప్పున ప్రమాదాలు సంభవించడం అందరకూ ఆందోళనకరంగా ఉందని మంత్రి అన్నారు. ఈ సమస్యను కూలంకషంగా చర్చించి ప్రమాదాలు కలుగకుండా పరిస్థితిని చక్కబరచడానికి తగు చర్యలను తీసుకొనే ఉద్దేశ్యంతో రైల్వే జనరల్ మేనేజర్ల ప్రత్యేక సమావేశాన్ని తాను ఏర్పాటు చేశానని కూడా మంత్రి అన్నారు. మనుష్య సహజమైన లోపాలే చాలావరకు ఈ ప్రమాదాలకు కారణమని ఆ చర్చలలో తేలింది. ప్రమాదాలను నివారించడానికి అవసరమైన సాంకేతికాభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నా, రైలుబండ్లను నడిపే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్త వహించాలి, బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడే పరిస్థితి చక్కబడుతుందని మంత్రి అన్నారు.

రైల్వేమంత్రి ఇంకా ఇలా అన్నారు: రైలు ప్రమాదాలను నివారించే ఈ కృషిలో రైల్వే పాలక సంస్థలు తమ పూర్తి సహకారాన్ని ఇవ్వవలసిందని కార్మిక సంఘాలను నేను ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నాను.

## సిబ్బంది సంక్షేమం

సిబ్బంది సంక్షేమ కార్యకలాపాలను గూర్చి ప్రస్తావిస్తూ 1956—57 వ సంవత్సరాంతానికి 81 ఆసుపత్రులు, 434 డిస్పెన్సరీలు, వుండగా ఇప్పుడు మరో 3 ఆసుపత్రులు, 11 డిస్పెన్సరీలు స్థాపించడం జరిగిందనీ, వచ్చే మూడేళ్ల కాలంలోనూ మరో 9 ఆసుపత్రులూ, 59 డిస్పెన్సరీలు నెలకొల్పబడగలవని మంత్రి అన్నారు. ఆసుపత్రులలో మంచాల సంఖ్య కూడా 3543 నుంచి 3936 వరకూ పెరిగింది. ఆ సంఖ్య యింకా 5230 వరకూ పెరుగుతుంది. 1956—57 వ సంవత్సరాంతానికి క్షయ ఆసుపత్రులలో రైల్వేసిబ్బందికి 646 పడకలు ప్రత్యేకించగా ఇప్పుడు మరో 273 పడకలు అదనంగా ప్రత్యేకించడం జరిగింది. ఆ ప్రత్యేకించబడిన మంచాల సంఖ్యను మొత్తం 1350 కు పెంచాలని ఉద్దేశ్యం. వైద్య సహాయ నిబంధనలను కూడా సమీక్షించి నాలుగో తరగతి సిబ్బందికి గల కొన్ని అసౌకర్యాలను తొలగించడం జరిగింది. ఇతర తరగతుల సిబ్బందికి వలె నాలుగవ తరగతి సిబ్బందికి కూడా వైద్య సౌకర్యాలు లభిస్తున్నాయి.

రైల్వే ఉద్యోగుల పిల్లలకు రైల్వే పాలక సంస్థవారు కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను గురించి కూడా రైల్వే మంత్రి సమగ్రంగా ప్రస్తావించారు.

నాలుగవ తరగతి సిబ్బందికి ప్రమోషనులుగల అవకాశాలను గురించి పరిశీలించడానికి శ్రీ తాపసే అధ్యక్షత క్రింద నియమించబడిన సంఘం, ఇటీవల కొన్ని తాత్కాలిక సిఫార్సులను ప్రభుత్వానికి అందజేసింది. ఆ సంఘం తుది నివేదిక ఈ నెలాఖరు నాటికి ప్రభుత్వానికి అందుతుంది.

రైల్వేసిబ్బందికి నిరుడు 10 వేల వసతులు నిర్మించబడ్డాయి. మరో 16 వేల వసతులు, 1957—58 వ సంవత్సర కాలంలో నిర్మించబడ్డాయి. వచ్చే ఏడాది మరో 15 వేల వసతులను నిర్మించడానికి సొమ్ము కేటాయించబడింది. ద్వితీయ ప్రణాళిక కాలంలో రైల్వే సిబ్బందికి మొత్తంమీద 64,500 కొత్త ఇళ్లు నిర్మించబడ్డాయి. కొత్త వసతుల నిర్మాణానికి తోడు పాత వసతులను మరమ్మత్తు చేసే కార్యక్రమం కూడా భారీ ఎత్తున సాగుతోంది. వచ్చే ఏడాది కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

కొత్తగా ఉద్యోగంలో చేరినవారికి శిక్షణ సౌకర్యాలు, ఇప్పుడు పని చేస్తున్న సిబ్బందికి ప్రమోషనులు యిచ్చేందుకుగాను పునశ్చరణ శిక్షణ సౌకర్యాలు యితోధికంగా వృద్ధి చేయబడుతున్నాయి. పెద్దపెద్ద రైల్వే కార్ఖానాలలో ప్రాతిపదిక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. వాటిని విస్తరించే కార్యక్రమం ప్రస్తుతం పరిశీలించ బడుతోంది. రైల్వేసిబ్బందికీ, ఆఫీసర్లకూ తర్ఫీదు యివ్వడానికి సికింద్రాబాదులో ఒక టెలి కమ్యూనికేషన్స్, సిగ్నల్ పాఠశాల స్థాపించబడింది.

కార్మికులకు యజమానులకు మధ్య నెలకొనిన ఉత్తమ సహకారానికి 1957—58 వ సంవత్సరం మంచి తార్కాణం. రైల్వే బోర్డు, భారత రైల్వేల జాతీయ ఫెడరేషన్ ప్రతినిధుల మధ్య అప్పుడప్పుడు సమావేశాలు జరిగే ఏర్పాటు 1957 జూలై నెలలో తిరిగి ప్రారంభించబడింది. ఆ జాతీయ ఫెడరేషన్ సూచించిన అనేక విషయాలపై ఉభయ వర్గాల ప్రతినిధుల మధ్య అంగీకారం కుదిరింది. తాత్కాలిక ప్రత్యేక తీర్పు సంఘం తనపనిని పునఃప్రారంభించింది. త్వరలోనే తన పనిని పూర్తి చేసుకోగలదని ఆశించుతోంది.

భారత రైల్వే సిబ్బంది జాతీయ ఫెడరేషన్‌లో వివిధ వర్గాల మధ్య అభిప్రాయ భేదాలు, మరింత ఎక్కువైనట్లు కన్పిస్తోంది. అఖిల భారత రైల్వే సిబ్బంది సంఘం సమీక్షాకాలంలో తిరిగి ఏర్పడింది. ఐక్యత అవసరమనీ, రైల్వే సిబ్బందికంతకూ ఒకేఒక ఫెడరేషన్‌ఉండడం వాంఛనీయమనీ, ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేస్తూనే ఉంది. 1956 మార్చిలో ఆ వర్గాల మధ్య కుదిరిన ఐక్యతా ఒప్పందాన్ని 1958 జూలై 31 వ తేదీలోగా అమలు జరిపేందుకు వారు గత నవంబరులో అంగీకరించడం ముదావహం. ఈ విషయమై ఇంతవరకూ సాగిన కృషి సంతృప్తికరంగా ఉన్నదని తనకు తెలియవచ్చిందని కూడా మంత్రి వెల్లడించారు.

తన ప్రసంగాన్ని ముగిస్తూ రైల్వే మంత్రి తనకు సహాయ సహకారాలను అందజేసిన అన్ని వర్గాల రైల్వే సిబ్బందికి తన ధన్యవాదాలను అర్పించారు. ఆయన ఇలా అన్నారు: "జాతీయ పునర్నిర్మాణ మహా యజ్ఞంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఒక ప్రధాన దశ. ద్వితీయ పంచప్రణాళికను జయప్రదంగా నిర్వహించడంలో రైల్వేలు ఒక ప్రముఖ పాత్రను వహించవలసి వున్నది. ఇక్కడా అక్కడా ఏవో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, రైల్వే సిబ్బంది మొత్తంమీద దేశానికి తగు సేవ చేస్తున్నారు. రైల్వేల నిర్వహణలో వారు ఎంతో అభివృద్ధిని సాధించారు. ఈ విషయంలో ప్రమత్తతకు తావులేకపోయినా, రైల్వే సిబ్బంది దేశసేవకే జీవితాలను అంకితం చేయాలన్న ఉన్నతాదర్శం కోసం పాటుపడగలరనే నా విశ్వాసం."

## రైల్వే బడ్జెట్టులోని కొన్ని విశేషాలు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—1958—59 రైల్వే బడ్జెట్టులో కొత్త కోచీలకు, వ్యాగనులకు కేటాయించిన 87 కోట్ల 95 లక్షల రూపాయలలోను 60 కోట్ల 17 లక్షల రూపాయలు ఇండియాలోనే ఖర్చు చేస్తారు. 27 కోట్ల 78 లక్షల రూపాయలు మాత్రమే విదేశాలలో ఖర్చు చేస్తారు. విదేశాలలో ఖర్చు చేసే మొత్తంలో కస్టమ్సు సుంకాలు, రవాణా చార్జీలు ఇత్యాదులు చేరివున్నాయి.

విదేశాలనుంచి దిగుమతి చేసే వాటిలో 118 కోచీలు, 27 స్టీము ఇంజనులు, రెండు డీజిల్ రైల్ కార్లు వున్నాయి.

రైల్వేలకు కావలసిన వ్యాగనులు, కోచీల [illegible] గత ఏడాది 234 ఇంజనులు, 1,236 కోచీలు, 1,598 [illegible] ఉత్పత్తి కాగా, ఇప్పుడు 258 ఇంజనులు, 1,500 కోచీలు, 16,800 వ్యాగనులు తయారు కాగలవని అంచనా వేస్తున్నారు. రైల్వేలలో ఇండియా స్వయంపోషకత్వానికి ఇది నిదర్శనంగా వుంది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రైల్వేలకు కేటాయించిన మొత్తం 1,135 కోట్లు. అందులో 179 కోట్లు తొలి సంవత్సరంలో ఖర్చు చేశారు. ఈ ఏడాది 235 కోట్లు ఖర్చు జరిగి వుంటుందని భావిస్తున్నారు. 1958-59 కి 260 కోట్లు ఖర్చుకు అంచనా వేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో రైల్వే పునర్నిర్మాణ కార్యక్రమాలలో 150,000 మంది కార్మికులు పాల్గొంటున్నారు. 500 మైళ్లలో కొత్త మార్గాల నిర్మాణం జరుగుతున్నది. 780 మైళ్లలో జంట మార్గాలు వేస్తున్నారు. అందులో 115 మైళ్లు దక్షిణాదిని వున్నాయి.

దక్షిణాదిని గుడివాడ-భీమవరం సెక్షన్‌ను బ్రాడ్‌గేజ్‌గా మార్చు చేయడానికి 225 లక్షలు కేటాయించారు.

విజయనగరం— గోపాలపట్నం సెక్షన్‌ను జంటమార్గంగా చేయడానికి 380లక్షలు కేటాయించారు.

రైల్వేల అభివృద్ధికి అవసరమైన ముడి ఇనుము, రైలుపట్టాలకు అవసరమైన సామానులు, వ్యాగనుల ప్లేట్లు 34 కోట్ల రూపాయలు కిమ్మతు చేసేవి విదేశాలనుంచి సప్లయికి ఆర్డరు చేశారు. అవి 1957 సెప్టెంబరు నుంచి దేశానికి దిగుమతి అవుతున్నవి. కనక రైల్వేల అభివృద్ధికి అవసరమైన సప్లయిల పరిస్థితి సంతృప్తికరంగానే వుంది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద రైల్వేల సరుకుల రవాణా శక్తిని 16 కోట్ల 20 లక్షల టన్నులకు పెంచాలని లక్షించారు. ఈ ఏడాది 14½ కోట్ల టన్నుల వరకు ఈ శక్తి పెరగగలదని అంచనా వేస్తున్నారు. ఇది గత ఏడాది కంటె 120 లక్షల టన్నులు అధికంగా వుంది.

రైలుమార్గాల మరమ్మతులకు గత ఏడాది 28 కోట్లు కేటాయించినా 33 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారు.

రైల్వే ప్రయాణికుల సౌకర్యాలకు మూడు కోట్లు, రైల్వే సిబ్బందికి గృహవసతికి, ఇతర సౌకర్యాలకు 11 కోట్లు ఈ ఏడాది బడ్జెట్‌లో కేటాయించారు.

రైల్వేలలో ప్రయాణికుల రద్దీ అనేది గతంలోనే కాక యిప్పుడు కూడా వుంది.

గత పన్నెండు నెలలలోను ఇండియా రైల్వేలలో 40,000 దఫాలు గొలుసులు లాగి రైళ్లను నిలిపివేశారు. ఇందులో పదవవంతు సందర్భాలలో మాత్రమే ఈ పని చేయడం సమర్థనీయంగా వుంది.

అన్ని రైల్వేలలోను అవినీతి నిర్మూలన శాఖవారు గత పన్నెండు నెలలలోను 3,518 అవినీతి కేసులు పట్టుకున్నారు. తగిన దర్యాప్తు అనంతరం, ఈ అవినీతికి కారకులైన సిబ్బందిమీద క్రమశిక్షణ చర్య తీసుకున్నారు.

---

పశ్చిమ ఏడెన్ ప్రొటెక్టరేట్‌లోని సెనాపై ఏమెన్ సైనికదళాలు దాడులు చేసినవి.

## కేరళ విద్యాసంస్థల బిల్లుకు ప్రెసిడెంట్ ఆమోదంలో విలంబన

### రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—కేరళ విద్యాసంస్థల బిల్లును ప్రెసిడెంట్ ఇంకా ఆమోదించలేదని నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ హోంశాఖలో మంత్రి శ్రీ బి. యన్. దాతార్ చెప్పారు.

న్యాయ చట్టం రీత్యాను, రాజ్యాంగ చట్టం రీత్యాను, పరిశీలించవలసిన అంశాలు ఇంకా కలవని, ప్రెసిడెంట్ దానిని ఆమోదించకపోవడానికి ఇదే కారణమని కూడా శ్రీ దాతార్ అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ అవలోక్ చంద్ ఈ ప్రశ్న అడిగారు.

ఆరు మాసాల క్రితం ఈ బిల్లు ప్రెసిడెంట్‌కు పంపించబడిందని వివరిస్తూ, రాజ్యాంగ చట్టం రీత్యాగల అంశాలను పరిశీలించడానికి ప్రభుత్వం ఇంతగా విలంబన ఎందుకు చేయవలసి వచ్చిందని శ్రీ పి. నారాయణ నాయర్ (కమ్యూనిస్టు) అడిగారు.

ఈ బిల్లు అధికార ప్రతి గత అక్టోబర్ 4 వ తేదీన మాత్రమే అందిందని, ఆ తర్వాత కొన్ని అంశాలపై కేరళ ప్రభుత్వాభిప్రాయాలు కోరబడినవని, ఆ సంగతి ఇప్పుడే బాగా పరిశీలించబడుతున్నదని శ్రీ దాతార్ సమాధానం చెప్పాడు.

శ్రీ నాయర్: ఇది ప్రాథమికంగా రాష్ట్రానికి సంబంధించిన విషయం కనుక, ఇలాంటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును ఆమోదించడానికి ప్రెసిడెంట్ కేంద్ర ప్రభుత్వం సలహాపై ఎందుకు ఆధారపడవలసి వచ్చింది?

శ్రీ దాతార్: ఇండియా ప్రభుత్వం సలహా ప్రకారం ప్రెసిడెంట్ వ్యవహరించడం సహజం.

## రుమేనియ ప్రధాని ఇండియా సందర్శన

ప్రాగ్, ఫిబ్రవరి 15— రుమేనియా ప్రధాని శ్రీ స్టోయికా వచ్చే మార్చినెలలో ఇండియాను అధికార పూర్వకంగా సందర్శించగలరని యిక్కడ ఇండియా రాయబారి కార్యాలయోద్యోగులు నేడు అన్నారు.

శ్రీ స్టోయికా యితర ఆసియా రాజ్యాలను కూడా సందర్శిస్తారు.

ఇక్కడి ఇండియా రాయబారి శ్రీ జె. ఎన్. ఖోస్లా రేపు బుఖారెస్టుకు వెళ్లి రుమేనియాలో ఇండియా ప్రథమ రాయబారిగా తన అధికార పత్రాలను సమర్పిస్తాడు.

శ్రీ ఖోస్లా ప్రాగులో కూడా ఇండియా రాయబారి పదవిని నిర్వహిస్తూనే వుంటారు.

---

ఫ్రో కోవియస్ [illegible] భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలు నిర్ణయించి ప్రకటించింది.

---

సర్ ఎడ్గార్ వైట్ హెడ్ దక్షిణ రొడీషియాలో [illegible] మంత్రివర్గం ఏర్పడింది.

# పెక్కు అరబ్ రాజ్యాలతో పెద్ద ఫెడరేషన్ ఏర్పాటు

## ఇరాక్, లిబియా, సవూదీ అరేబియా, టునీసియా, అల్జీరియాలు చేరిపోవచ్చునట

కయిరో, ఫిబ్రవరి 16—

**ఇరాక్, సవూదీ అరేబియా, లిబియా, టునీసియా, అల్జీరియాలు త్వరలోనే యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఫెడరేషన్‌లో చేరగలవని సిరియా ప్రెసిడెంట్ షుక్రీఎల్ కువాట్లీ నిన్న "అల్ అక్బర్" అనే ఈజిప్షియన్ వార్తా పత్రిక ప్రతినిధితో జరిపిన గోష్ఠిలో పేర్కొన్నాడు.**

ఇరాక్—జోర్డాన్‌లు విలీనమైనట్లు చెయ్యబడిన ప్రకటనపై శ్రీ కువాట్లీ వ్యాఖ్యానిస్తూ "ఇదేమీ జోస్యం కాదు, రేపటి వార్తను చెబుతున్నాను. రాజులను సింహాసనాలపై వుంచడమే ఫెడరేషన్ ఉత్తమ మార్గం" అని కూడా ఆయన అన్నాడు.

## శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి ఆరోగ్య పరిస్థితి చాలా మెరుగు

హైదరాబాద్, ఫిబ్రవరి 17—ఆల్ ఇండియా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు చాలా మెరుగుగా వున్నదని, గతరాత్రి ఆయన ఆస్పత్రిలో లేచి తిరగ గలిగినారని తెలుస్తున్నది.

శ్రీ సత్యనారాయణరాజుగారు ఫిబ్రవరి 24 వ తేదీన విశ్రాంతి తీసుకొనడం నిమిత్తం హైదరాబాద్‌కు పయనమై వెళ్ళగలరని ఆయన మిత్రులు అన్నారు.

## ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఫిబ్రవరి 16— ఢిల్లీలో అస్వస్థగావున్న కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారిని చూసి రావడానికి ముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ నుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఫిబ్రవరి 18 వ తేదీన తిరిగి హైదరాబాద్ వస్తారు.

---

అమెరికా నేపాల్‌కు కానుకగా యిచ్చిన గోధుమను ఇండియానుంచి రవాణా చేయడానికి తగిన వ్యాగనులను సరఫరా చేయగలమని ఇండియా హామీ యిచ్చింది.

---

చైనాలో 29,000 మంది మధ్య తరగతి ప్రజలు నగరాలు విడనాడి వ్యవసాయ క్షేత్రాలలోను, ఫ్యాక్టరీలలోను కార్మికులుగా చేరడానికి వెళ్ళారని హాంగ్‌కాంగ్ వార్త.

## కేంద్ర గిడ్డంగుల సంస్థ వాటాలు

### బీమా కార్పొరేషన్ ఖరీదు చేయని కారణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—జీవిత బీమా కార్పొరేషన్ కేంద్ర గిడ్డంగుల సంస్థ వాటాలను ఖరీదు చేయలేదని రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ చెప్పారు.

ఈ ప్రశ్నను శ్రీ పి. యస్. రాజగోపాల్ నాయుడుగారు అడిగారు.

కేంద్ర గిడ్డంగుల సంస్థ వాటాలను ఖరీదు చేయడానికి జీవిత బీమా కార్పొరేషన్ పెట్టుబడుల కమిటీ ఆమోదించలేదని, ఆ పెట్టుబడిమీద నూటికి మూడున్నర వంతులకు మించి వరుమానం వచ్చే అవకాశం లేనందువల్ల జీవిత బీమా కార్పొరేషన్ పెట్టుబడులకు వడ్డీ నూటికి నాలుగు వంతులకు తగ్గకుండా చూడాలని కార్పొరేషన్ చట్టంలో పేర్కొనబడినందున, ఈ వాటాలను ఖరీదు చేయడానికి పెట్టుబడుల కమిటీ ఆమోదించలేదని శ్రీ భగత్ వివరించారు.

జస్వంత్‌సింగ్: ఇలాంటి ప్రతిపాదన లన్నిటిపైన పెట్టుబడుల కమిటీ అభిప్రాయాలు ముందుగా తెలుసుకొనబడుతున్నవా?

ఇంతలో చెయిర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ అడ్డుతగిలి, ఈ సంగతి అందరికీ తెలిసిందేనని, అలాంటి సందర్భంలో ఇంకా ఆ సంగతి ఎందుకు అడుగుతున్నారని అనగా సభ్యులు నవ్వారు.

---

సూరత్, ఫిబ్రవరి 14—గోవా—లిస్బన్‌ల మధ్య వారానికొక దఫా విమాన సర్వీసు కిందటి బుధవారంనుంచి ప్రారంభమైనట్టు నేడు గోవా రేడియో ప్రకటించింది. గోవా—డామన్ —డయ్యూ—కరాచీల మధ్య వారానికి రెండు దఫాల సర్వీసును పోర్చుగీసు అధికారులు యిదివరకే ప్రారంభించారు.

## రేడియో ధార్మికశక్తి దీర్ఘకాలిక ఫలితాలు

### విపుల పరిశోధనలు జరగకపోవడానికి హాల్డేన్ నిరసన

కలకత్తా, ఫిబ్రవరి 15—ప్రముఖ బ్రిటిష్ వైజ్ఞానిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ జె. బి. ఎస్. హాల్డేన్ ఇక్కడ రెండవ మేఘనాద్ సాహా స్మారకోపన్యాసం యిస్తూ, యాటంబాంబు పరీక్షలకు బాధ్యత గల రాజ్యాలు మానవ జాతి ఆరోగ్యంపై రేడియో ధార్మిక శక్తిమూలంగా కలుగగల దీర్ఘకాలిక ఫలితాలను గురించి పరిశోధనకు తగినంత ప్రోత్సాహమివ్వడం లేదనే తాను బాధపడుతున్నానని అన్నాడు.

ప్రొఫెసర్ హాల్డేన్ ఇప్పుడు ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌లో పని చేస్తున్నాడు. కలకత్తా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్. కె. సిద్ధాంత అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి పెక్కుమంది వైజ్ఞానికశాస్త్రజ్ఞులు హాజరైనారు.

సంతానోత్పత్తిపై రేడియో ధార్మికశక్తి ప్రభావం ఫలితాలను గురించి చర్చిస్తూ ఈ ఫలితాలు జీవకణాలలోని (క్రోమోసోమ్స్)పై గొప్ప మార్పుపైనే ఆధారపడి వుండగలవని, జీవకణాలలో జరిగే ఈ మార్పు ఫలితం ఆ తర్వాతి తరాల వారిపై కూడా ప్రసరిస్తూ వుండగలదని ఆయన అన్నారు.

ప్రసిద్ధుడైన ప్రొఫెసర్ మేఘనాద్‌సాహాకు నివాళులర్పిస్తూ ఇండియాకు రావాలన్న కోర్కె తనకు కలగడానికి గల కారణాలలో ఒకటి ఆయనతో ఇంకా ఎక్కువగా పరిచయం కలిగించుకోవాలన్న అభిలాషేనని, ఆయన-ప్రముఖ వైజ్ఞానికుడేగాక పరిశోధకుడు కూడానని, భగోళపదార్థ విజ్ఞాన శాస్త్ర, జ్యోతిష శాస్త్రాల విషయంలో ఆయన చేసిన కృషి అద్వితీయమైనదని ప్రొఫెసర్ హాల్డేన్ ప్రశంసించారు.

## సర్జన్ నైపుణ్యంతో పునర్జన్మ

నార్తాంప్టన్ (ఇంగ్లండ్), ఫిబ్రవరి 15—ఇక్కడ శస్త్ర చికిత్స జరుగుతున్న సందర్భంలో శ్రీ బేకరీ (వయస్సు 77 ఏళ్ళు) గుండె 20 నిమిషాలసేపు ఆగిపోయినట్లు నేడు వెల్లడించబడింది.

అయితే, ఒక సర్జన్ వెంటనే కత్తితో కోసి అతని గుండెకు మృదువుగా "మసాజ్" చేసి అది తిరిగి పని చేయడం ప్రారంభించేటట్టు చేసినందువ అతడు ఇప్పటికీ జీవించివున్నాడు.

...పాఠశాలలకు హాజరయ్యే బాలబాలికలకు పోలియో వ్యాధి సోకడం ఎక్కువైన మాస్కో నగరం సమీపంలో ఒక క్యాంప్లో ... పై పరిశోధన జరపడానికి ఏర్పాట్లు

# సుమత్రా తిరుగుబాటు నాయకుల అరెస్టుకు జకార్తా ఉత్తరువులు

జకార్తా, ఫిబ్రవరి 16—

మధ్య సుమత్రాలో నిన్న రాత్రి ప్రకటించబడిన "విప్లవ మంత్రివర్గ" ప్రధాని డాక్టర్ నత్సుద్దీన్ ప్రవీరనేగారాను దేశద్రోహం చేసిన నేరానికి అరెస్టు చేయవలసిందిగా ఇండొనేసియా కేంద్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసినట్టు సైనిక శాఖకు చెందిన ఒక ప్రతినిధి నేడిక్కడ ప్రకటించాడు.

ఇండొనేసియా సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు మేజర్—జనరల్ అబ్దుల్ హారిస్ నసూతియాన్ సంతకంగల ఈ ఉత్తరువులలో "విప్లవ మంత్రివర్గానికి" చెందిన మరి అయిదుగురు సభ్యులను, ప్రస్తుతం సంక్షుభితంగా వున్న మధ్య సుమత్రా ముఖ్య పట్టణం పడాంగ్‌లో బర్తరఫ్ చేయబడిన నలుగురు కర్నల్ హోదాగల సైనికోద్యోగులను కూడా దేశ ద్రోహ నేరానికి అరెస్టు చేయవలసిందిగా ఆదేశించబడినట్టు ఈ ప్రతినిధి తెలియజేశాడు.

సుమత్రాలోని నూతన ప్రభుత్వంతో ఎట్టి సంబంధం పెట్టుకోవలదని మరొక ఉత్తరువు ద్వారా జనరల్ నసూతియాన్ ఇండొనేసియన్ ప్రజలను హెచ్చరించాడు.

"విప్లవ ప్రభుత్వం" స్థాపించబడినట్లు ప్రకటన చేయడం ద్వారా రిపబ్లిక్‌ను కూలద్రోయడానికి, చట్టబద్ధంగా సంస్థాపించబడిన ఇండొనేసియన్ రిపబ్లిక్‌ను బలప్రయోగంద్వారా కూలద్రోయడానికి ఉద్దేశించి దేశ ద్రోహకర చర్యలను తీసుకున్నట్టు ఈ ఉత్తరువులలో తిరుగుబాటు నాయకులపై నేరారోపణ చేయబడింది.

పడాంగ్ (మధ్య సుమత్రా)లో ఇటీవల బర్తరఫ్ చేయబడిన నలుగురు సైనికోద్యోగులు వీరు: మధ్య సుమత్రా మాజీ కమాండర్ కర్నల్ అహమ్మద్ హుస్సేన్, ఇప్పుడు తిరుగుబాటు ప్రభుత్వంలో దేశీయ వ్యవహారాల శాఖామంత్రిగా నియమితుడైన కర్నల్ డి. జంబెక్, ఉత్తర సుమత్రా కమాండర్ పదవినుంచి బర్తరఫ్ చేయబడిన కర్నల్ మాలుద్దీన్ సింబోలన్ (ఈయన ఇప్పుడు తిరుగుబాటు ప్రభుత్వంలో విదేశాంగ మంత్రి), తూర్పు ఇండొనేసియా కమాండర్ పదవినుంచి బర్తరఫ్ చేయబడిన కర్నల్ జుల్కిఫ్లీ లూబిస్.

"విప్లవ ప్రభుత్వానికి" చెందిన మరి ముగ్గురు సభ్యులకు—వీరు ప్రస్తుతం విదేశాలలో వున్నారు— తిరుగుబాటుదారులతో చేరదల్చుకున్నారో, కేంద్ర ప్రభుత్వంపట్ల భక్తి గౌరవాలతో పని చేయదల్చుకున్నారో తెల్పవలసిందిగా కోరుతూ మూడు రోజుల గడువుతో అల్టిమేటంలు కేబుల్ చేయబడినట్టు నేడు జకార్తా రేడియో ప్రకటించింది.

ఈ అల్టిమేటం పంపబడినవారిలో ఒకరు తిరుగుబాటు ప్రభుత్వంలో మత వ్యవహారాలశాఖా మంత్రిగా నియమితులైన మొఖ్తార్ లింటాంగ్. రెండవవారు, తిరుగుబాటు ప్రభుత్వంలో సమాచారశాఖా మంత్రిగా నియమితుడైన కర్నల్ సాలే ముఫాహిర్. (వీ రిద్దరు ప్రస్తుతం సెలిబీస్‌లో వున్నారు) మూడవవారు, తిరుగుబాటు ప్రభుత్వం పబ్లిక్‌వర్క్స్ శాఖామంత్రిగా నియమితుడైన కర్నల్ వి. రుస్. (ఈయన ప్రస్తుతం పెకింగ్‌లో మిలిటరీ అటాచీగా వున్నాడు).

## తూర్పు జర్మనీ ఉపప్రధాని బర్తరఫ్

బెర్లిన్, ఫిబ్రవరి 15— తూర్పు జర్మనీ ప్రభుత్వం నేటిరాత్రి ఉపప్రధాని ప్రొఫెసర్ ఫ్రెడ్ ఓయల్‌సెనర్‌ను పదవి నుంచి బర్తరఫ్ చేసినట్లు ప్రకటించింది. ప్రభుత్వాన్ని ప్రజాస్వామిక సిద్ధాంతానుగుణంగా నడిపించడానికి తూర్పు జర్మనీలో 1953 జూన్‌లో జరిగిన తిరుగు బాటు సందర్భంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకు ఈయన బర్తరఫ్ చెయ్యబడ్డాడు.

కమ్యూనిస్టు పార్టీ ప్రధాన విధాన నిర్ణేతయైన ప్రొఫెసర్ ఫ్రెడ్ ఓయల్‌సెనర్ క్రిందటివారంలో పార్టీ కార్యదర్శి వాల్టర్ ఉల్‌బ్రెక్ట్‌ను విమర్శించిన నేరానికి క్రిందటివారం పార్టీ పొలిట్‌బ్యూరో నుంచి బర్తరఫ్ చెయ్యబడ్డాడు.

పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించినందుకు పార్టీ కేంద్ర సంఘం నుంచి బర్తరఫ్ చెయ్యబడిన హెర్ జెండ్కిటే దేశీయ వ్యవహారాల ఉపమంత్రిగా పని చేస్తాడు.

ప్రొఫెసర్ ఓయల్‌సెనర్ వైజ్ఞానిక రంగంలో కృషి చెయ్యవచ్చునని ప్రధాని కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటన తెలుపుతోంది.

కలకత్తాలో వేతనాల పెంపును కోరుతూ నిరశనవ్రతం సాగిస్తున్న 28 మంది ఉపాధ్యాయులు ఆదివారంనాటికి 15 రోజుల వ్రత దీక్షను పూర్తి చేశారు.

## మాతృదేశాభివృద్ధికి భారత పౌరుల దృఢ సంకల్పం

### వియత్‌నామ్ రిపబ్లిక్ అధ్యక్షుని హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—వియత్‌నామ్ ప్రజాస్వామిక రిపబ్లిక్ అధ్యక్షుడు, డాక్టర్ హో చి—మిన్ ఈనాటి రాత్రి ఆకాశవాణి ద్వారా భారత ప్రజలకు క్రింది వీడ్కోలు సందేశమిచ్చాడు: –

"మా భారత మిత్రులతో సంతోషించడం ఎంతో గౌరవప్రదమైన విషయం. ఎంతో ప్రసిద్ధిని సముపార్జించుకొన్న భారత దేశంలో మేము జరిపిన సౌహార్ద పర్యటన సత్ఫలితాలనిచ్చి సఫలమయింది. మేము రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకున్నాము. భారత దేశానికే కాక, వియత్‌నామ్ ప్రజలకుకూడా నాయకుడైన ప్రధాని నెహ్రూతో సంభాషించాము. ప్రధానమైన అంతర్జాతీయ సమస్యల విషయమై మాకు ఏకాభిప్రాయాలు కుదిరాయి. ఉభయ దేశాల మధ్య మైత్రీ సంబంధాలను పెంపొందించుకొనే విషయమై కూడా మాకు ఎట్టి అభిప్రాయభేదములూ లేదు.

"మా పర్యటన సందర్భంలో మేము భారత ప్రజలలో అనేక వర్గాల వారిని కలుసుకునే అవకాశం మాకు లభించింది. కర్మాగారాలలో పని చేస్తున్న కార్మికులను, సమాజ వికాస కార్యక్రమ ప్రాంతాలలో పని చేస్తున్న కర్షకులను, విజ్ఞానులను, కళాకారులను ఇంకా ఎంతో మందిని కలుసుకొనే భాగ్యం మాకు కలిగింది. ప్రతి ఒక్కరూ దేశభక్తి ప్రపూరితులై నవ ఉత్సాహంతో సర్వ సౌభాగ్యాల కాలవాలమైన నవ భారతావనిని నిర్మించుకొనేందుకుతహతహలాడడం మేము గమనించాము. మేము ఎక్కడకు వెళ్ళినా స్నేహం శాంతి—అనే మాటలేమాకువినవచ్చాయి. చాలామంది స్నేహితులు వియత్‌నామ్ పట్ల తమ సానుభూతిని వ్యక్తపరిచారు. వియత్‌నామ్ ఏకీకరణ శీఘ్రంగా పూర్తి కావాలన్న ఆశను వెల్లడించారు.

"మీ దేశంలో పర్యటించడం వల్ల మీ ప్రాచీన సంస్కృతీ సంపదను గురించి మేము విశేషంగా తెలుసుకోగలిగాము. భౌతికాభ్యుదయ కృషిలో మీరు సాధించిన విజయాలను గురించి కూడా తెలుసుకోగలిగాము. మీ విజయాలకు మేమెంతో ఆనందిస్తున్నాము. వాటిని మా విజయాలుగానే పరిగణిస్తున్నాము. 40 కోట్లమంది భారతీయులు తమ సృజనాత్మక శక్తితోను, నైపుణ్యంతోను నవభారతావనిని నిర్మించుకో గలరనీ, ఇతర దేశాల సోదర ప్రజలతో కలిసి ప్రపంచంలో శాంతిని సుస్థిరం చేయడానికి కృషి చేయగలరని మాకు విశ్వాసం ఉంది.

"భారత దేశంలో రోజులన్నీ చాలా త్వరగా గడిచిపోయాయి.

"వినోదంగా వున్నప్పుడు కాలం నత్తనడకతో మెల్లిగా సాగుతుందని, ఆనందంగా ఉన్నప్పుడు కాలం వేగంగా పరిగెడుతుందని ఒక వియత్‌నామ్ సామెత ఉంది. భారత ప్రభుత్వమూ, ప్రజలూ మా కిచ్చిన హృదయపూర్వకఆతిథ్యంవల్ల, మా ఎడల చూపిన ఆగార్వ ఆదరాభిమానాలవల వారి సౌజన్యం వల్ల, ఇక్కడ రోజులు త్వరగా గడిచిపోయాయి. మాకు సోదరతుల్యులైన భారత ప్రజల మధురస్మృతులను మేమెప్పుడూ స్మరించుకుంటూ ఉంటాము. భారత మిత్రులు, యువజనులు, బాలలు చూపిన మైత్రీభావాన్ని మేమెన్నడూ మరువలేము.

"మా దేశానికి మరలగానే, భారత దేశంలో మేము కాంచినవీ, విన్నవీ, మా ప్రజలకు విన్నవిస్తాము. భారత మిత్రుల మనః పూర్వకాభివందనను వియత్‌నామ్ ప్రజలకు అందజేస్తాము.

'మీ దేశాన్ని వదలి వెళ్ళిపోతున్నాము. అయితే, మిమ్మల్ని వదలిపెట్టి వెళ్ళడం బాధాకరంగానే ఉంది.

"మా కిచ్చిన హృదయ పూర్వక స్వాగతానికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కూ, ప్రధాని శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూకూ, భారత ప్రభుత్వంలోని ఇతర ప్రముఖులకూ మా మనః పూర్వకధన్యవాదాలు అర్పిస్తున్నాము. మా పర్యటనలో మాకు ఆతిథి సత్కారాలిచ్చి, మా పట్ల ఎంతో శ్రద్ధాసక్తులు ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల గవర్నరకూ, ముఖ్య మంత్రులకూ, ఇతర మంత్రులకూ, మేయర్లకూ, ఉద్యోగులకూ కూడా మా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

"మీకు మా వీడ్కోలు. భారత రిపబ్లిక్ కోసి మా ప్రియమైన సోదరీ, సోదరులకు మా వీడ్కోలు. భారత బాలికలకు చాచా హో ముద్దులు.

"వియత్‌నామ్, భారత ప్రజల మైత్రీ కలకాలం వర్ధిల్లాలి.

"ఆసియా, ఆఫ్రికా దేశాల సమైక్యత [illegible] వర్ధిల్లాలి."

## 17 వ శతాబ్దిలో రష్యా, ఇండియాల సంబంధాలు

మాస్కో, ఫిబ్రవరి 15—17 వ శతాబ్దిలో రష్యా—భారతీయుల సంబంధబాంధవ్యాలకు సంబంధించిన ఇదివరకు తెలియని పత్రాలను సోవియెట్ సైన్సెస్ అకాడెమీ తాలూకు ప్రాచ్య పరిశోధన సంస్థ ప్రచురణకు సిద్ధపరచిందని టాస్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

ఈ పత్రాలలో ఇండియాకు పంపిన రాయబారులకు, పెద్ద వ్యాపారస్థులకు జార్ చక్రవర్తి అలెక్సే మైకేలోవిచ్ ఇచ్చిన అధికారపత్రాలు, వోల్గా దిగువ తీరంలోని అస్త్రాఖాన్‌లో స్థిరపడిన భారతీయ వ్యాపారస్థుల తాలూకు పత్రాలు భారతదేశానికి వచ్చిన రష్యనులు వ్రాసిన లేఖలు వుంటాయి.

17 వ శతాబ్దిలో రష్యా—ఇండియాల మధ్య స్నేహ సంబంధాలు, దౌత్య సంబంధాలు నెలకొల్పడానికి ప్రయత్నాలు జరిగాయని ఈ పత్రాలు చాటుతున్నాయి.

ఈ ప్రాచ్య పరిశోధన సంస్థ 1857 లో జరిగిన ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన పత్రాల సంపుటాన్ని కూడా ప్రచురించింది.

## ఫ్రాన్సుకు రష్యా వివరణ

### ట్యునీసియా గ్రామంపై దాడి గురించి ఆందోళన చెందుతున్నామని

మాస్కో, ఫిబ్రవరి 16—ట్యునీసియా గ్రామం సకియత్‌పై ఫ్రెంచి విమానాలు దాడి చేసినందుకు తాము చాలా కలత చెందినామని రష్యా నేడు ఫ్రాన్సుకు తెలియజేసినట్లు "టాస్" ప్రకటించింది.

ఫ్రాన్సులోని రష్యను రాయబారి శ్రీ సెర్జి వినాగ్రడోవ్ ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ పినోను నిన్న కలుసుకొని సోవియెట్ ప్రభుత్వపు ఆందోళనను ఫ్రాన్సు సరిగా గ్రహించగలదని రష్యా ఆశిస్తున్నట్లు తెలియచేసినాడని కూడా సోవియెట్ వార్తాసంస్థ తెలియజేసింది.

## ఫ్రాంకో-ట్యునీసియన్ సంభాషణలు

### అమెరికా ఏర్పాటుచేసే సూచన

పారిస్, ఫిబ్రవరి 16—ఫ్రాన్సు, ట్యునీసియాల మధ్య తిరిగి సంప్రతింపులు ఏర్పాటు చేయడంలో అమెరికా తన పలుకుబడిని వినియోగించడానికి ఫ్రాన్సు అంగీకరించినందువల్ల ఇప్పుడు ఉద్రిక్తత చాలా తగ్గినదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

మంగళవారంనాడు భద్రతా సంఘంలో ఫ్రాంకో—ట్యునీసియన్ వివాదం చర్చకు వచ్చేలోగా ఉభయ ప్రభుత్వాలమధ్య ప్రత్యక్ష సంభాషణలను ఏర్పాటు చేయడానికి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది.

సకియత్ పౌరులకు నష్టపరిహార మివ్వడానికి సిద్ధాంతరీత్యా ఫ్రెంచి ప్రభుత్వం అంగీకరించడం ఉద్రిక్తత తగ్గుదలకు ఒక కారణంగా పేర్కొనబడుతున్నది.

ట్యునీసియా—అల్జీరియా సరిహద్దులో శాంతి రక్షణ బాధ్యతను ఫ్రెంచి, ట్యునీసియన్, మరొక దేశపు దళాల ప్రతినిధులు కల కమిషన్‌పై పెట్టడానికి ఫ్రాన్సు అంగీకరించవచ్చునని తెలుస్తున్నది.

# త్వరలో ఈజిప్టు, సిరియా యెమన్‌ల ఫెడరేషన్

## 22 వ తేదీన ప్రకటన వెలువడగలదట

కైరో, ఫిబ్రవరి—16

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌తో (ఈజిప్టు, సిరియాలు) యెమన్ చేరి ఫెడరేషన్‌గా రూపొందడానికి ఒడంబడిక పాఠం తయారు చేయబడిందని, ఇమాం సంతకాలకోసం యెమన్ రాకుమారుడు ఎల్ బద్ర్ నేటిరాత్రి విమానంలో యిక్కడినుంచి యెమన్‌కు బయలుదేరి వెళ్ళినాడని అధికారరీత్యా ప్రకటించబడింది.

యెమన్, సిరియా, ఈజిప్టుల ఫెడరేషన్ ఫిబ్రవరి 22 వ తేదీని అవతరించినట్లు ప్రకటన వెలువడగలదని యెమన్ వర్గ మొకటి పేర్కొన్నది.

యెమన్ రాకుమారుడు యిక్కడనుంచి బయలు దేరేముందు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, అరబ్ సమైక్యత పూర్తి కావాలని తన తండ్రి చాల ఆతురతపడుతున్నాడని, అరబ్ ప్రయోజనాలను సంరక్షించడానికి అందరు కృషి చెయ్యవలెనని వాక్కొ చెప్పాడు.

ఈయన ప్రెసిడెంట్ నాజర్‌తోను, విదేశాంగ మంత్రి డాక్టర్ మహమ్మద్ ఫాజీతోను చర్చలు జరుపుతున్నాడు. కొత్తగా అనేక రాయబార కార్యాలయాలు ఏర్పాటు చేయబడగలవని, కయిరోలోని విదేశ ప్రతినిధులు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు కొత్త నియామక పత్రాలను అందజేయవలసి వుంటుందని, డమాస్కస్‌లో కాన్సలేట్‌లు మాత్రం వుండవని శ్రీ బిటార్ తెలియజేశాడు.

### సమితిలో ఒకే స్థానం

సిరియా విదేశాంగ మంత్రి శ్రీ సాలాబిటార్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు మిత్రరాజ్య సమితిలో ఒకే స్థానం వుండగల దన్నాడు.

కేరళ ప్రభుత్వం ప్రయివేట్ విద్యాలయాలలోని ఉపాధ్యాయుల జీతాలను నిర్ణయిస్తూ అక్టోబర్ 12 వ తేదీన జారీచేసిన ఉత్తరువును రద్దు చేయాలని కోరుతూ కేరళ హైకోర్టులో కొన్ని విద్యాసంస్థలు దాఖలు చేసిన పిటిషన్‌లు త్రోసివేయబడినవి.

## ట్యునీసియా సరిహద్దులో కాల్పులు

### 60 మంది అల్జీరియన్ జాతీయ వాదుల మృతి

అల్జీర్స్, ఫిబ్రవరి 16—ట్యునీసియా సరిహద్దువద్ద నిన్న మధ్యాహ్నం ఇరుపక్షాల మధ్య కాల్పులు జరిగినట్లు ఫ్రెంచి సైనికాధికారులు నేడు ప్రకటించారు.

అల్జీరియా—ట్యునీసియా సరిహద్దువద్ద మ్యూనీల్‌కు ఆగ్నేయంగా నాలుగు మైళ్ళ దూరంలో మర తుపాకులతో కాల్పులు జరుగగా ఫ్రెంచి గస్తీ దళంవారు ఎదురు కాల్పులు జరిపినట్లు తెలియజేశాడు.

అల్జీరియాలో వేరువేర్వేరు ప్రాంతాలలో జాతీయవాదులకు, ఫ్రెంచి దళాలకు మధ్య జరిగిన పోరులో 60 మంది జాతీయవాదులు మరణించినట్లు వెల్లడి చెయ్యబడింది.

సిదిబెల్ ఎబ్బెస్ ప్రాంతంలో వారం రోజుల క్రితం అపహరించబడిన యూరోపియన్ రైతు శ్రీ మెగుల్ డికారా శవం, ఆయన యిద్దరి పిల్లల శవాలు ఫ్రెంచి దళాలకు దొరికినవి. వారి కుత్తుకలు తెగగొట్టబడి వున్నవట.

## భద్రతా సంఘంలో చర్చ వాయిదా?

ట్యూనిస్, ఫిబ్రవరి 16—ఫ్రాంకో ట్యునీసియన్ వివాద పరిష్కారానికి తన పలుకుబడిని వినియోగించగలనని అమెరికా చేసిన ప్రతిపాదనను ఫ్రాన్సు ఆమోదించే పక్షంలో భద్రతాసంఘంలో

(మిగతా 8 వ కాలంలో)

# ట్యునీసియా సరిహద్దులో ఫ్రెంచి దళాల సమీకరణ

## అల్జీరియా జాతీయ వాదులతో పెద్ద పోరు

ట్యూనిస్, ఫిబ్రవరి 15—

తూర్పు అల్జీరియాలోని ఫ్రెంచి దళాలు ట్యునీసియా సరిహద్దు పొడుగునా సమీకరించబడినట్లు తెలుస్తున్నది. అల్జీరియా జాతీయ వాదులకు, ఫ్రెంచి దళాలకు పెద్ద పెట్టున పోరు జరుగుతున్న ప్రదేశం సమీపంలో పై కార్యక్రమం నిర్వహించబడుతున్నదట.

ట్యునీసియా సరిహద్దువద్ద కొత్తగా దళాలు, ట్యాంకులు చేర్చబడుతున్నట్టుగా వెలువడిన వార్తలు నిజం కావని అల్జీరియాలోని ఫ్రెంచి అధికారులు ప్రకటించారు. అక్కడ మామూలుగా వుండేవి తప్ప అదనంగా ఏమీ లేవని తెలియజేశారు కూడా. సరిహద్దులో పటాలాల రాకపోకలు వారం రోజుల క్రితం నిర్ణయించబడిన కార్యక్రమం ప్రకారం జరుగుతున్నవని ఫ్రెంచి అధికారి ఒకడు తెలియపరిచాడు.

### ట్యునీసియా ప్రభుత్వ ప్రకటన

అల్జీరియన్—ట్యునీసియన్ రైల్వేలు ట్యునీసియాలో ప్రవేశించే పట్టణంవద్ద ఫ్రెంచిదళాలు సమీకరించబడుతున్నట్లు ట్యునీసియన్ ప్రభుత్వం నేటి రాత్రి ప్రకటించింది.

### 102 మంది జాతీయవాదుల మృతి

ట్యూనిస్, ఫిబ్రవరి 15—తూర్పు అల్జీరియాలో జాతీయవాదులకు, ఫ్రెంచి దళాలకు నేడు జరిగిన పెద్దపోరులో 102 మంది జాతీయవాదులు, 11 మంది ఫ్రెంచి సైనికులు నిహతులైనారని, 42 మంది క్షతగాత్రులైనారని అల్జీర్స్‌లోని ఫ్రెంచి అధికారులు ప్రకటించారు. ట్యునీసియా సరిహద్దుకు 35 మైళ్ల దూరంలో ఈ సంఘర్షణ జరిగిందట.

### బోర్గిబా వైఖరి

రోమ్‌నుంచి వెలువడే "ఇల్ టెంపో" పత్రిక ప్రతినిధితో ట్యునీసియా ప్రెసిడెంట్ శ్రీ బోర్గిబా ముచ్చటిస్తూ ఫ్రాంకో ట్యునీసియన్ వివాద పరిష్కారానికి ముఖ్యమైన షరతు ట్యునీసియానుంచి ఫ్రెంచి దళాలు పూర్తిగా వైదొలగడమని అన్నాడు.

బిజెర్టావద్ద గల నౌకా స్థావరంనుంచి కూడా ఫ్రెంచి వారు వైదొలగడం గురించి సంప్రతింపులు జరుగవలెనని ఆయన సూచించాడు.

## ముందు ఉత్తర ఆఫ్రికాకు సంపూర్ణ స్వాతంత్ర్యం

### అటుపిమ్మట అట్లాంటిక్ వ్యవస్థలో ట్యునీసియా చేరిక

రోమ్, ఫిబ్రవరి 15—అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో ట్యునీసియా చేరడానికి అవరోధం కల్పించడం లేదని, అయితే ఉత్తర ఆఫ్రికాకు సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించిన మీదట ఈ సమస్యను పరిష్కరించడం తన అభిమతమని ట్యునీసియా ప్రెసిడెంట్ శ్రీ హబీబ్ బోర్గిబా "ఇల్ టెంపో" అనే పత్రిక ట్యునీసియా విలేకరితో గోష్ఠి జరుపుతూ పేర్కొన్నాడు.

"స్వాతంత్ర్య ప్రియ పాశ్చాత్య ప్రపంచం పక్షాన ట్యునీసియావున్నది. మా దేశం వైఖరి మార్చే తలంపు నాకు లేదు" అని కూడా ఆయన అన్నాడట.

### అమెరికా మధ్యవర్తిత్వం

పారిస్, ఫిబ్రవరి 15—ఫ్రాన్సు—ట్యునీసియాల మధ్య తిరిగి సుహృద్భావం నెలకొనడానికి అమెరికా తన పలుకుబడిని వినియోగించడానికి ఫ్రాన్సుకు సమ్మతిగావున్నప్పటికీ, అమెరికా మధ్యవర్తిత్వానికి మాత్రం అంగీకరించేది లేదని ఫ్రెంచి సమాచార శాఖకు చెందిన ఒక ప్రముఖుడు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ అన్నాడు.

ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ పినో నేషనల్ అసెంబ్లీ విదేశ వ్యవహారాల సంఘంలో మాట్లాడుతూ అల్జీరియాలోని సైనికాధికారులు సకియత్‌పై బాంబులతో దాడిచేసినప్పుడు ఫ్రెంచి ప్రభుత్వంతోకాని, రక్షణశాఖతోకాని సంప్రతించకుండా తమకు తామే నిర్ణయం చేసినారని చెప్పినాడు.

ఇటువంటి విషయాలలో సాధారణంగా ఫ్రెంచి ప్రభుత్వమే చర్య తీసుకుంటుందనీ, ఇకమీదట ఆటువంటి సంఘటనలను నివారించగలదనికూడా ఆయన పేర్కొన్నాడు.

### బ్రిటిష్ ప్రజల ఆగ్రహం

లండన్, ఫిబ్రవరి 14—ట్యునీసియా గ్రామంపై ఫ్రెంచి విమానాలు దాడిచెయ్యడం బ్రిటిష్ ప్రజలను యింకా కలవర పరుస్తున్నది.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ ఒడంబడిక వరంగా ఫ్రాన్సుకు అమెరికా యిచ్చిన ఆయుధాలను ట్యునీసియాపై ఫ్రాన్సు వినియోగించడం బ్రిటిష్‌వారిని ఆగ్రహపరుస్తున్నవి.

పార్లమెంటులో లేబర్‌పార్టీ సభ్యుడు శ్రీ వెడ్జ్‌వుడ్‌బెన్ "ఆంధ్రప్రభ" ప్రతినిధితో నేటి ఉదయం మాట్లాడుతూ ఫ్రాన్సుపై యిప్పుడు చర్య తీసుకొనకపోతే ఉత్తరఅట్లాంటిక్ బాగ్దాద్ ఆగ్నేయాసియా రక్షణ ఒడంబడికలక్రింద సైనిక సహాయంపొందిన దేశాలు ఆ సహాయాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం వుండగలదన్నారు.

కాశ్మీర్ సమస్యను గురించి ఆయన ప్రస్తావించి కాశ్మీర్ సరిహద్దు గురించి అనుక్షణం ఇండియా అప్రమత్తతతో వుండవలెనని, కాశ్మీరులో అంతా ప్రశాంతంగా వున్నదనే భ్రమలో వుండరాదని హెచ్చరించాడు.

పార్లమెంటు సభ్యుడు, ఇండో—బ్రిటిష్ పార్లమెంటరీ గ్రూప్ కార్యదర్శి రెవరెండ్ రెజినాల్డ్ సొరెన్సన్ మాట్లాడుతూ వివిధ దేశాలు చాలా పెద్ద కోటాలలో ఆయుధాలు పొందివుండడం మహాక్రూరమని అన్నాడు.

శిఖరాగ్ర సమావేశంలో హైడ్రోజన్ బాంబుల పాటవం పరీక్షల నిలుపుదలతోపాటు ఆయుధ విసర్జన సమస్యకుకూడా ప్రాధాన్యమివ్వవలెననే ఇండియా ప్రభుత్వపు అభిప్రాయంతో తను ఏకీభవిస్తున్నానని కూడా ఆయన చెప్పాడు.

(8 వ కాలం తరువాయి)

ఫ్రాన్సుపై తమ ఫిర్యాదు చర్చను వాయిదా వేయవలసిందని తాము బహుశా కోరగలమని ట్యునీసియా విదేశాంగమంత్రి శ్రీ సాదిక్ మొక్కాదెమ్ నేడు తెలియజేశాడు.

## ప్రాచ్య ఖండంవైపు ట్యునీసియా మొగ్గు

ట్యూనిస్, ఫిబ్రవరి 16—బ్రిటన్, అమెరికాలు మరింత ఆర్థికసహాయం సమకూర్చవలెనని ట్యునీసియా ప్రెసిడెంట్ శ్రీ బోర్గిబా ఒక గోష్ఠిలో అభ్యర్థించాడు.

ఫ్రాంకో ట్యునీసియన్ వివాదం పరిష్కరించబడకపోతే ట్యునీసియా ప్రాచ్య ఖండంవైపు తిరగవలసి వుంటుందని కూడా ఆయ అన్నాడు. ఫ్రాన్సు ఆమోదించే ఎట్టి [illegible] ఈ వివాదంలో అమెరికా మధ్యవర్తిత్వానికి తాను అంగీకరించ గల వన్నాడు.

## దక్షిణ రైల్వే

### టెండరు నోటీసు

1. 1—4—58 లగాయితు 31—3—59 వరకు బెజవాడ రైల్వే ఆస్పత్రికి ఆహార పదార్థములు సప్లయి చేసే నిమిత్తం 1, 2, 3, 4 గ్రూపులలో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

2. గ్రూపులలో టెండరు షరతులు, సామానుల షెడ్యూల్సు, కంట్రాక్టు షరతులు వగైరాలుకల టెండరు ఫారముల కాపీలు ఒక్కొక్క టెండరుకు రు. 2/— చెల్లించి, బెజవాడ రైల్వే ఆస్పత్రి విషయములో బెజవాడ, రైల్వే ఆస్పత్రి, డివిజనల్ మెడికల్ ఆఫీసరు ఆఫీసునుండి పొందవచ్చును. 25—2—58 సా. 4 గం. వరకు టెండరు ఫారములు అమ్మబడును. సదరు తేదీ తరువాత టెండరు ఫారములు జారీ చేయబడవు.

3. సీల్డు కవర్లపైన "1, 2, 3, 4 అంటుటుముల గ్రూపు—బెజవాడ రైల్వే ఆస్పత్రికి ఆహార పదార్థముల సప్లయికి టెండరు" అని సూపర్‌స్క్రైబ్ చేసి 4—3—58 సా. 4 గం. మించకుండా చేరునట్లు పంపవలెను.

4. దిగువ గ్రూపులకు విడివిడిగా టెండర్లు పరిశీలింపబడును. రూపాయలు నయాపైసలలో మాత్రమే రేట్లు తెలుపవలెను.

గ్రూపు 1: పాలు, వెన్న.

గ్రూపు 2: మాంసాహార పదార్థములు, గొర్రెమాంసం, చేపలు, కోడిగ్రుడ్లు, కోడి పిల్లలు, లివర్.

గ్రూపు 3: రొట్టె.

గ్రూపు 4: వంటచెరకు, బొగ్గు.

5. ఒక్కొక్క గ్రూపులో ప్రతి టెండరుతో టెండరు ధరావతు సొమ్ము డిపాజిట్టు నిమిత్తం రు. 200/— లకు బెజవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరునుండి అఫీషియల్ రశీదును జతపరిచి పంపవలెను. సదరు సొమ్ము దిగువ తెలిపిన విధంగా చెల్లించవలెను.

1. బెజవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకు నగదు చెల్లించవలెను.
2. బెజవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకు మనీ ఆర్డరు చేయవలెను.

నోటు: ధరావతు సొమ్ము క్రింద చెక్కులు అంగీకరింపబడవు.

అట్టి డిపాజిట్లమీద వడ్డీ యివ్వబడదు.

గెలుపొందిన టెండరుదారుల విషయములో ఈ సొమ్ము సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద జమ కట్టుకొనబడును. గెలుపొందని టెండరుదారులకు వాపసు చేయబడును.

బెజవాడ, డివిజనల్ పే మాస్టరుకు 28—2—58 సా. 4 గం. వరకు ధరావతు సొమ్ము చెల్లించవచ్చును. అఫీషియల్ రశీదును జతపరచకుండా పంపే టెండర్లు పరిశీలింపబడవు.

6. టెండర్లు 5—3—58 ఉ. 11 గం.కు బెజవాడ, రైల్వే ఆస్పత్రి, డివిజనల్ మెడికల్ ఆఫీసరుగారి ఆఫీసులో తెరవబడును. టెండరుదార్లుగాని వారి ఏజంట్లుగానీ, కావలసినచో ఆ సమయమున హాజరు కావచ్చును.

7. తక్కువ టెండరును అంగీకరించవలసిన బాధ్యత బెజవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ (మెడికల్) గారికి లేదు. పై కంట్రాక్టుకు ఏ టెండరుదారుని లేదా అందరు టెండరుదార్ల టెండరునుగానీ, టెండర్లనుగానీ అంగీకరించుటకు, నిరాకరించుటకు ఆయనకు అధికారం కలదు.

వి. శ్రీనివాసన్,
డివిజనల్ మెడికల్ ఆఫీసరు, దక్షిణ రైల్వే, బెజవాడ.
డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు, మెడికల్ బ్రాంచి, బెజవాడ, 15-2-58.


ఎక్కువ అందంగా,
పడుచుతనంగా కనిపించండి

కేరళ చందనసబ్బును నిత్యం వాడటం వల్ల మీరు నిశ్చయంగా ఎక్కువ అందంగాను, పడుచుతనంగాను, కళాకాంతులతోను కనిపించ గలరు. ఇందులోని మేలైన చందనపుతైలము, వట్టివేళ్ళ తైలములతో కలిసిన దీని గొప్ప నురగ, మీ చర్మమును మృదువుగ, మనోహరముగ చేయును.

రక్ష
చందన సబ్బు
పరిశుద్ధమైన తైలమూలము
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్,
కోజికోడ్

కేరళ ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ.
SISTAS—KS-46



ASP/GM-8

...మేనర్స్ గ్రైప్ మిక్చర్ యిచ్చి
దానికి బదులు వచ్చే చిరునవ్వు చూడండి

ఎప్పుడు దేనితోను ఫలితం కనబడదో...

మంచి రకాలలో శ్రేష్ఠమైన యీ చిహ్నం చూడండి.

"మదర్‌క్రాఫ్ట్ అండ్ చైల్డ్ కేర్" అను మా 48 పేజీల పుస్తకానికి వ్రాయండి. ప్రతి సీసాతోను వుండే కూపన్‌తో పాటు, మీ చిరునామా, 40 నయాపైసల స్టాంపులతో సహా పోస్ట్ ఆఫీస్ బాక్స్ 976, బొంబాయి. 1. కి వ్రాయండి.




ఇది మేనర్స్ ఉత్పత్తి

FFREY MANNERS & CO. PRIVATE LTD., BOMBAY · DELHI · CALCUTTA · MADRAS.

## టెండరు నోటీసు

దిగువ తెల్పిన పనికి సీలువేసిన టెండర్లు 25—2—58 సా. 3 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, స్టోర్సు డివిజన్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డామ్), ఎడమ గట్టు, విజయపురి వారు పోస్టు, నల్లగొండజిల్లావే తీసుకొనబడి అదేరోజు సా. 4 గం. లకు తెరువబడును.

"5000 టన్నుల సిమెంటును బస్తా 1 కి 1 cwt బరువుగల గోనె సంచులలో తాడేపల్లి, కృష్ణా సిమెంటు వర్క్సు నుండి డామ్‌సైట్ (ఎడమగట్టు)కు రోడ్డుమీదుగా చేరవేయుట."

టెండరు షెడ్యూళ్లు రు. 2/— లు, అమ్మకపు పన్ను చెల్లించి దిగువ సంతకముదారు వద్ద నుండి పొందవచ్చును.

డిపాజిట్టు చేయవలసిన బయానా సొమ్ము రు. 2,500/—.

(సం) డి. సీతారామారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్టోర్స్ డివిజన్,
నాగార్జునసాగర్ డామ్, ఎడమగట్టు.

## చిట్ టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్

హైవేసు డిపార్టుమెంటు

28—2—58 తేదీ శుక్రవారం సాయంకాలం 3—30 గం. వరకు సూపరింటెండింగు ఇంజనీరు (హైవేసు) కాకినాడ వారి ఆఫీసులో సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ఆ రోజు సాయంకాలము 3—45 గంటలకు సదరు టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు స్పెసిఫికేషన్సుతోసహా 15—2—58 నుండి 26—2—58 వరకు ఈ క్రింద నుదహరించబడిన టెండరు ఖరీదులు, ఆయా డివిజనల్ ఇంజనీర్ల పేర III other remittances) చలా నాకట్టి దరఖాస్తు పంపిన వారలకు ఇవ్వబడును.

ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. పాలకొండనుండి పార్వతీపురము రోడ్డు మైళ్లు 3/0 నుండి 13/0 వరకు బ్లాక్ టాప్ సర్ఫేస్ చేయుటకు
టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.20 ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: శ్రీకాకుళం. ప్రథమ ధరావతు సొమ్ము రు. 3,360. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.
2. రాజమండ్రి నుండి కాలువ గట్టుమీదుగా కాకినాడకు వచ్చు రోడ్డు మై. 16/0 నుండి 30/0 వరకు ప్రొటెక్టివ్ వర్క్ చేయుటకు
టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.20. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: కాకినాడ. ప్రథమ ధరావతు సొమ్ము రు. 1,200. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.
3. కొరంగూడెం నుండి కైకారము మై. 2/4 నుండి 7/0 ఆఫ్ భీమడోలు—చేబ్రోలు రోడ్డు వెడల్పుచేసి మెటలు వేయుటకు.
టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.20. ఆయాడివిజనల్ ఇంజనీరు పేరు: తాడేపల్లిగూడెం. ప్రథమ ధరావతు సొమ్ము రు. 2,650. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.
4. హుక్కుంపేట కేతుముండ మీదుగా ఒరిస్సా బార్డరు నుండి పాడేరు మై. 18/0 నుండి 23/6 వరకు మెటలు చేయుటకు.
టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.20. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: చోడవరం. ప్రథమ ధరావతు సొమ్ము రు. 2,280. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.
5. పామర్రు—చల్లపల్లి—గుడివాడ రోడ్డుమీద మై. 16/7 వద్ద వంతెన వెడల్పు చేయుటకు.
టెండరు షెడ్యూలు ఖరీదు రు. 25.50. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: కృష్ణా. ప్రథమ ధరావతు సొమ్ము రు. 3,000. పని పూర్తిచేయు కాలం 3 మాసములు.
6. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎమ్. హెచ్. 5 డయువర్షన్ గొన్నపది కాలువమీద వంతెన కట్టుటకు.
టెండరు షెడ్యూలు ఖరీదు రు. 25.50. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: ఏలూరు. ప్రథమ ధరావతు సొమ్ము రు. 2,500. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.
7. పాడేరు నుండి ముజసకోట మైళ్లు 23/0 నుండి 27/7—340' వరకు మట్టి రోడ్డు వేయుటకు.
టెండరు షెడ్యూలు ఖరీదు రు. 15.30. ఆయా డివిజనల్ ఇంజనీరు పేరు: చోడవరం. ప్రథమ ధరావతు సొమ్ము రు. 4,425. పని పూర్తిచేయు కాలం 1 సంవత్సరం.

హెచ్. ఆర్. సాయోజిరావు,
సూపరింటెండింగ్ ఇంజనీయర్ (II).
I సర్కిల్, కాకినాడ.

## భారత ప్రభుత్వము

ఆహార, వ్యవసాయ మంత్రివర్గము

టెండరు నెం. ఎస్. టి. 1/4932/57—జి. బొబ్బిలి వద్దనున్న సెంట్రల్ స్ట్రాటెజి గొడవున్న దగ్గర ఆహార ధాన్యాలు, పిండి, ఎరువులు, చక్కెర మొదలగు దినుసులు, గన్నీ, ట్వయిను బేళ్లు నిర్ణయించబడే తేదీనుండి ఒక సంవత్సరం హేండిలింగు కొరకై, లేబరు, ట్రాన్సుపోర్టు కంట్రాక్టర్లనుండి భారతాధ్యక్షుని తరపున సీలువేసిన టెండర్లు ఆహ్వానిస్తున్నారు. 4—3—58 తేదీ మ. 1 గం.లోపున టెండర్లు రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), సదరన్ రీజన్, మంగళవిలాస్, 20, లజ్ అవెన్యూ, మైలాపూరు, మద్రాసు—4. వారికి చేరాలి. టెండరు ఫారాలు (ట్రాన్స్‌ఫరబుల్ కావు) పై వారి ఆఫీసునుండి ఒక్కొక్కటి రు. 5/— చొప్పున ధరకు (వాపసు రాదు) పొందవచ్చును. ఈ పైకము చెల్లించినట్లు పొందిన రశీదు జతపరచి పంపని టెండర్లు స్వీకరింపబడవు. DA-476 (36)


## ఉద్యోగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 14—జనరల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖలో రిజిస్ట్రార్ శ్రీ మహమ్మద్ అబ్దుల్ జలీల్ తాత్కాలికంగా పబ్లిక్ వర్క్సు శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా నియమించబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ కె. ప్రసాద్‌కు అసిస్టెంట్ సెక్రటరీగా శ్రీ ఎస్. ఎమ్. కిర్మాణి చార్జి తీసుకొనేవరకు సెలవు మంజూరు చేయబడింది.

రాజమండ్రిలో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్‌గా నియమించబడిన శ్రీ వి. సత్యనారాయణ అమలాపురంలో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ పదవిని పుల్ అడిషనల్ చార్జిగా నిర్వహిస్తారు. ఈ పదవిని శ్రీ జి. వి. వి. నారాయణరావు, కాకినాడ డిప్యూటీ రిజిస్ట్రార్ అదనపు చార్జిగా నిర్వహిస్తున్నారు.

హైదరాబాద్‌లోని నిసామియాటిబ్బీ కాలేజీలో హకీమ్ (యునాని) గా రెండవతరగతి హకీమ్ సయ్యద్ అబ్దుల్ సత్తార్ తాత్కాలిక నియామకపు గడువు జనవరి 1 వ తేదీనుంచి మార్చి 31 వ తేదీ వరకు పొడిగించబడింది.

టెంపరరీ హెల్తు ఆఫీసర్ డాక్టర్ షేర్ మహమ్మద్‌ఖాన్ మునేరులో [illegible] ఆఫీసరుగా నియమింపబడారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ భాస్కర్ మాతేకర్ రాజీనామా చేశారు.

టెంపరరీ హెల్తు ఆఫీసర్ డాక్టర్ ఎస్. పి. ఎమ్. కె. జానకిరామరాజు రాజమండ్రి మునిసిపల్ హెల్తు ఆఫీసరుగా నియమించబడ్డారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ బి. స్వరాజ్యలక్ష్మి బదిలీ చేయబడ్డారు.

టెంపరరీ హెల్తు ఆఫీసర్ డాక్టర్ వి. వి రాఘవులు నెల్లూరు మునిసిపల్ హెల్తు ఆఫీసరుగా నియమించబడ్డారు ఈ స్థానంలో వున్న డాక్టర్ కృష్ణమూర్తి తాడికొండలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో హెల్తు ఆఫీసరుగా బదిలీచేయబడ్డారు

దుమ్ముగూడెంలో జాతీయ ఫైలేరియా నివారణ దళంలో హెల్తు ఆఫీసరు డాక్టర్ కె. మోహనరావు నెల్లూరు బదిలీ చేయబడ్డారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ సి. హెచ్. కోటేశ్వరరావు దుమ్ముగూడెం బదిలీ చేయబడ్డారు.

కర్నూలు మునిసిపల్ హెల్తు ఆఫీసర్ డాక్టర్ టి. లక్ష్మణాచార్యులు కర్నూలు జిల్లా హెల్తు ఆఫీసరుగా బదిలీ చేయబడ్డారు ఈ స్థానంలో వున్న డాక్టర్ ఎం. నరసింహం కర్నూలు మునిసిపల్ హెల్తు ఆఫీసరుగా నియమించబడ్డారు.

ఈ దిగువ పేర్కొనబడిన అభ్యర్థులు ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసులో తాత్కాలిక పద్ధతిపై అసిస్టెంట్ సర్జన్సుగా నియమించబడ్డారు. డాక్టర్ యు. బ్రహ్మాజీరావు, డాక్టర్ పి. శ్రీమన్నారాయణమూర్తి, డాక్టర్ (కుమారి) షెమీమ్ అన్సారీ, డాక్టర్ వినాయక్ పాండురంగ బోపార్డికర్, డాక్టర్ కె. బి. శర్మ, డాక్టర్ మహమ్మద్ నియామతుల్లా, డాక్టర్ డి. మారుతీరావు.

గుంటూరు జిల్లాలో ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. రామమూర్తి అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమించబడ్డారు.

సబ్—జడ్జి శ్రీ ఎల్. జగదీశ్వరరావు వరంగల్లులో జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమింపబడ్డారు.

వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీ బి. వి. వెంకటరత్నం తాత్కాలికంగా గుంటూరుజిల్లా వెటర్నరీ ఆఫీసర్‌గా నియమించబడ్డారు.

ఆంధ్ర వెటర్నరీ కాలేజీలో ఈ దిగువ తాత్కాలిక నియామకాలు జరపబడినవి. శ్రీ బి. హరిప్రసాద శర్మ ఫార్మకాలజీ లెక్చరర్‌గా నియమింప బడ్డారు. అసిస్టెంట్ లెక్చరర్ శ్రీ ఏ. వెంకటరత్నం పారసైటాలజీ లెక్చరర్‌గా నియమించబడ్డారు.

అసిస్టెంట్ లెక్చరర్ శ్రీ జె. వెంకట నారాయణ పెథాలజీ లెక్చరర్‌గా నియమింపబడ్డారు.

అసిస్టెంట్ లెక్చరర్ శ్రీ టి. దాను యానిమల్ న్యూట్రిషన్, డెయిరీ సైన్సులో లెక్చరర్‌గా నియమింపబడ్డారు.

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీ ఎం. కృష్ణారావు క్లినికల్ మెడిసిన్‌లో లెక్చరర్‌గా నియమింపబడ్డారు.

శ్రీకాకుళంలో అసిస్టెంట్ సెటిల్మెంట్ ఆఫీసర్ శ్రీ డి. నాగేశ్వరరావుకు 45 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

## మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి

### కొత్త జాతీయ వికాస కేంద్రానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 15—మహబూబ్‌నగర్ జిల్లాలోని బిజినేపల్లిలో జాతీయ వికాస కేంద్రానికి గత గురువారంనాడు ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, దేశంలో సమాజాభ్యుదయ కార్యక్రమం ప్రజోద్యమంగా నిర్వహింపబడుతున్నదని, ప్రాచీన ఔన్నత్య దశకు దేశాన్ని పునరుద్ధరించడానికి ఈ కార్యక్రమం ఉద్దేశింపబడిందని, ప్రజలు ఈ కార్యక్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి, దానిని జయప్రదం చేయడానికి కృతనిశ్చయులు కావాలని ఉద్బోధించారు.

శ్రీ రాజుగారు మాట్లాడుతూ, ప్రజలు ఉత్సాహంతో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని, వ్యవసాయాభివృద్ధికి ఆధునిక పద్ధతులను అనుసరించడం అత్యవసరమని తెలిపారు.

ప్రారంభంలో జిల్లా కలెక్టర్ శ్రీ బి. వెంకటరత్నంగారు బ్లాకు వివరాలను తెలియజేశారు. ఈ బ్లాకులో దాదాపు 70,000 జనాభాతో 71 గ్రామాలున్నవి.

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అచ్యుత రెడ్డి, శ్రీ కె. జనార్దన రెడ్డి (ఎం. ఎల్. ఏ.) గార్లు జిల్లా అవసరాల గురించి తెలియజేశారు.

మంత్రి శ్రీ రాజుగారు [illegible]పేటలో మిడిల్ స్కూల్ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

గ్వాలియర్ మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకే మెజారిటీ లభించింది.

## గోవా నుంచి ముడి ఇనుము దిగుమతులు

### నిలుపుదలకు జపాన్ నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 15—గోవా నుంచి మాంగనీస్, ముడి ఇనుము దిగుమతులను ఇటీవలదిగుమతులను పూర్తిగా నిలిపివేసిందని జపాన్ ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

గోవాతో జపాన్ ఈ వ్యాపారంచేస్తూ వుండడంవల్ల ఇండియాతో జపాన్ వాణిజ్య ఒడంబడిక చేసుకోవడానికి అవరోధం కలిగిందని దానిని తొలగించడానికై గోవాతో వ్యాపారాన్ని జపాన్ విరమించుకున్నదని కూడాఆయన అన్నాడు.

ఇటీవల జపాన్ నిపుణులు ఇండియాలో పర్యటించిన జపానుకు కావలసిన మాంగనీసును, ముడి ఇనుమును ఇండియా సరఫరా చేయగలదని చెప్పినారని, దానితో జపాన్ సంతృప్తి నొందిందని ఆయన వెల్లడించాడు.

కొన్ని సంవత్సరాల క్రితంజపాన్ పెట్టుబడిదారులు గోవా వర్తకులతో ముడి ఇనుము, మాంగనీసుల సరఫరాకు ఒక ఒడంబడికచేసు [illegible] జపాన్ పెట్టుబడి [illegible] వాలా పెట్టిందని, ఈ ఒడంబడిక ప్రకారం త్రవ్వబడిన రెండు మూడు గనులు ఇటీవల గోవా దేశభక్తులు జరిపిన బాంబు దాడులవల్ల నష్టపడినవని తెలుస్తున్నది.

అయితే గోవాతో వ్యాపారాన్నివిరమించుకొనాలని జపాన్ నిర్ణయించడానికి గోవాలోని గనులకు జరిగిన నష్టానికి సంబంధంమేమీ లేదని జపాన్ ప్రతినిధి అన్నాడు. సాలీనా 8 కోట్ల రూపాయల కిమ్మతు చేయగల ముడి ఇనుము, మాంగనీసులనుజపాన్‌కు గోవా ఎగుమతి చేస్తున్నది. ఈ సొమ్ము వస్త్రాలు ప్రజల నిత్యజీవితావసర వస్తువులు దిగుమతి చేసుకొనడానికిగోవాకు సరిపోతున్నది.గోవా ముడి పదార్థాలను ఖరీదు చేస్తున్న దేశాలలో జపాన్ పెద్దది. గోవాతో జపాన్ ఇంత పెద్ద వ్యాపారాన్ని చేస్తూన్నందుకుజపాన్ అధికారులకు ఇండియా రెండు సంవత్సరాల క్రితం నిరసన తెలిపింది. ఈ వ్యాపారంకొనసాగితే, గోవాపై ఇండియా విధించిన ఆర్థిక ఆంక్షలవల్ల ప్రయోజనం వుండదని జపాన్‌కు తెలియజేయబడింది.

ఇటీవల జపాన్‌లో ప్రధాని నెహ్రూ పర్యటించినప్పుడు, ఇండియాలో జపాన్ ప్రధాని పర్యటించినపుడు వారిద్దరు ఈసంగతి మాట్లాడి వుండవచ్చునని జపాన్ ప్రతినిధి సూచించాడు.

ఇటీవల ఇండియాలో పర్యటించినజపాన్ నిపుణులు రూర్కేలా, ఒరిస్సాలలో విశేషంగా ముడి ఇనుము, మాంగనీసు లభించగలదని చెప్పినాడన్నాడు.ఈ రెండు చోట్ల దాదాపు 100 కోట్ల టన్నులు ముడి ఇనుము దొరకగలదని వారు అంచనా వేసినారని, ఈ అంచనా ఇండియా ప్రభుత్వంవేసిన అంచనా కంటే ఎక్కువని ఆయన అన్నాడు. గోవా నుంచి జపాన్‌కు ముడి ఇనుము, మాంగనీసులనురవాణా చేయడానికి అయ్యే ఖర్చుకంటే ఒరిస్సా,రూర్కేలాలనుంచి దానిని రవాణా చేయడానికయ్యే ఖర్చు చాలా తక్కువ. ఇంతవరకు సాలీనా పది లక్షల టన్నులముడి ఇనుముమాత్రమేఇండియా నుంచి జపాన్‌కు ఎగుమతి అవుతున్నది.

## గోవా సమస్య

### డాక్టర్ హో ప్రకటన

రంగూన్, ఫిబ్రవరి 15—గోవాను తనకు అప్పగించవలసిందిగా ఇండియా ప్రభుత్వం, పశ్చిమఇరియన్‌ను తన కప్పగించవలసిందిగా ఇండొనేసియా ప్రభుత్వం కోరుతున్న కోర్కెలనుతన దేశం పూర్తిగా సమర్థిస్తున్నదనివియత్నామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హోచి-మిన్ నేడు ఇక్కడ అన్నాడు.

నేడు రంగూన్‌లో తనకు జరిగిన పౌర సన్మానంలో డాక్టర్ హోచి—మిన్ ప్రసంగిస్తూ పై విధంగా అన్నాడు.

## ఖాదీ కమిషన్ ఆర్థిక సహాయం

### మూడు కోట్ల 27 లక్షలు

బొంబాయి, ఫిబ్రవరి 15—1958—59 లో మైసూరు, బీహార్, బెంగాల్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఖద్దరు, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి పథకాల నిమిత్తం 3,26,92,080 రూపాయలు వరకు ఆర్థిక సహాయం చేయుడానికి ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ తాత్కాలికంగా అంగీకరించింది.

కమిషన్ సరాసరిగా రిజిష్టర్‌చేయబడిన సంస్థలకు చేసే ఆర్థిక సహాయం పైన పేర్కొన్న ఖర్చులో లేదు.

రాష్ట్ర ప్రభుత్వాల, రాష్ట్ర ఖాదీబోర్డుల ప్రతినిధులతో మూడు రోజులపాటు సంయుక్త చర్చలు జరిపిన పిదప చేసిన ప్రకటనలో క్రింది విధంగా కేటాయింపులు జరిగినట్లు తెలుపబడింది.

పంజాబ్: రు. 1,66,94,595. ఉత్తరప్రదేశ్: 58,65,185, మైసూరు: 52,72,030, బీహార్: 26,57,495, బెంగాల్: 22,01,775.

పంజాబ్‌కు ఆమోదించబడిన పథకంలో 1958—50 లో 1,800 కుటుంబాలకు వృత్తి కల్పించడం నిమిత్తం 1,000 అంబర్ చరఖాలు పంచిపెట్టడం కూడా చేర్చబడింది. 40 వేల రూపాయల వ్యయంతో పీచు పరిశ్రమ నిమిత్తం రెండు నమూనా కేంద్రాలు నెలకొల్పాలని కూడా ప్రతిపాదించబడింది.

మైసూరు రాష్ట్రంలో 4,000 అంబర్ చర్కాలు పంచిపెట్టబడుతాయి. 12 వేలమందికి నేటిలో శిక్షణ ఇవ్వబడుతుంది. దీనివల్ల 10 వేల కుటుంబాలకు వృత్తి కల్పించబడుతుంది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—బ్రిటిష్ దూర ప్రాచ్య కాల్బలాల సైన్యాధికారి జనరల్ సర్ ఫ్రాన్సిస్ ఫెస్టింగ్, సింగపూర్ కేంద్రానికి చెందిన మేజర్—జనరల్ కాలింగ్ వుడ్‌తో కలిసి నేటి మధ్యాహ్నం యిక్కడకు వచ్చారు. భారత సైన్యాధికారులు ఆయనకు పాలం విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు. వీరు పదిరోజులు ఇండియాలో వుంటారు.

బాపట్ల వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం గత 8 వ తేదీన జరిగినప్పుడు వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ఉపన్యసించారు

# "ప్రత్యేకంగా హరిజన వాడల ఏర్పాటు తగదు"

## విడిగా హాస్టల్సు స్థాపన కూడా వాంఛనీయం కాదని రాష్ట్రాల మంత్రుల సభలో నిర్ణయం

### వాటిలో ఇతరులకు సయితం వసతి కల్పించాలని తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—

దేశంలో హరిజనులకు విడిగా హాస్టల్సు, నివాస ప్రాంతాలు (కాలనీలు). ప్రత్యేకంగా తదితర సంస్థలు ఏర్పడరాదని, ఇక్కడ సమావేశమైన రాష్ట్రాల వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రులు నేడు నిర్ణయించారు.

ప్రభుత్వ సహాయం పొందుతున్న లేదా ప్రభుత్వం ఆజమాయిషీలోవున్న అన్ని రకాల హాస్టల్సులోను, కనీసంగా నూటికి పది సీట్లు హరిజనులకు రిజర్వు చేయాలని కూడా ఈ సభవారు సూచించారు.

అలాగే మామూలు గృహ నిర్మాణ సహకార సంఘాలలో నూటికి పదిమంది సభ్యులు షెడ్యూల్ తరగతులకు చెందినవారుగా వున్నప్పుడే, వానికి ప్రభుత్వం సహాయంగాని, అప్పుగాని యివ్వాలని కూడా ఈ సభవారు నిర్ణయించారు.

ఈ సభవారు తీవ్రంగా ఆమోదించిన తీర్మానంలో ప్రస్తుతంవున్న హరిజన హాస్టల్సులోను, కాలనీలలోను, తదితర సంస్థలలోను కూడా, వానిలో మిశ్రమ వాతావరణాన్ని కలిగించడానికి అనువుగా నూటికి పదిమంది చొప్పున హరిజనేతరులను చేర్చుకోవాలని నిర్ణయించారు. ఈ నివృత్తి ప్రకారం చేరగల హరిజనేతరులు అందరూ, ఇలాగ వారిని అన్ని ఇతర కాలనీలలోకి, హాస్టల్సులోకి ఆహ్వానించడానికిగాను, షెడ్యూల్ తరగతుల వారందరితోను సమానంగా సౌకర్యాలు పొందగలరన్నారు.

"షెడ్యూల్ తరగతులు" అనే పదానికి "హరిజనులు" అనే పదాన్ని కూడా జతచేసి వినియోగించడాన్ని ఇకనుంచి విరమించా అన్నారు.

షెడ్యూల్ తరగతుల, షెడ్యూల్ జాతుల కేంద్ర సలహా సంఘం చేసిన కొన్ని సిఫారసులను ఈ సభవారు ఆమోదించారు. ఈ సిఫారసులలో (1) హరిజనులకు, షెడ్యూల్ జాతులవారికిప్రతి రాష్ట్రంలోను ఉచితంగా న్యాయవాదుల సహాయం యివ్వడానికి ఏర్పాట్లు జరగాలి; (2) హరిజనులకు ఇళ్ళ స్థలాలను రాష్ట్ర ప్రభుత్వాలు యివ్వాలి. బంజరు భూములు అందుబాటులో వున్నప్పుడు వానిని భూవసతిలేని పేదలకు కేటాయింపు చేయడంలో హరిజనులకు ముందు ప్రాధాన్య మివ్వాలి.

ఇలా ఈ సభవారు దేశంలో అస్పృశ్యతా నివారణకుగాను సూచించిన కార్యక్రమం, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక గడువు అనంతరం, యిందుకు సంబంధించిన ప్రచారం అనేది అవసరం లేకుండా చేయడానికి ఉద్దేశించారని చెప్పబడుతున్నది.

### సభ్యుల సూచనలు

ఈ తీర్మానాలు జరగడానికి ముందు జరిగిన రెండవ రోజు చర్చలలో త్వరితంగా అస్పృశ్యతా నివారణకు తగు చర్యలు, హరిజన సంక్షేమ పథకాలు చురుకుగా అమలు జరిగే మార్గాలను గురించి ప్రధానంగా పరిశీలనలు జరిగాయి:

సాంఘిక సేవకులు, పార్లమెంటు సభ్యులు దాదాపు 40 మంది ఉదయం సమావేశపు చర్చలలో పాల్గొన్నారు. శాసనాలు జరిగినా, డబ్బు ఖర్చు చేసినా, విడిగా పరిగణించడ మనేది ఇంకా కొనసాగుతూనే వుందన్నారు. దీనికి కులతత్వం, ఆర్థికంగా బడుగుతనం అనేది ప్రధానమైన కారణంగా వుందన్నారు. ఇది చాలా ప్రధాన సమస్య కనక ఇందుకు సంబంధించిన సమస్యల పరిశీలనకు, చర్చలకుగాను రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరగాలని కూడా వీరు సూచించారు. హరిజనులకు రిజర్వు చేసిన కాలనీలనే దానికి స్వస్తి చెప్పాలని, కాగా ప్రతిచోట మామూలు రేట్లకు వారికి ఇళ్ళ స్థలాలను కేటాయించా లన్నారు.

నిధుల వినియోగ సమస్యలను గురించి కొందరు సభ్యులు ప్రస్తావిస్తూ అదనంగా మరికొన్ని నిధులు మాత్రమే కాక, అందుకు సంబంధించిన పథకాలు సకాలంలో అమలుజరగడానికి త్వరితంగా వానిని మంజూరు చేయడంకూడా అవసరం కాగలదన్నారు. పథకాల వారీగా కాక, ఒకే మొత్తంగా నిధులను మంజూరు చేయించా లన్నారు.

రాష్ట్ర ప్రణాళికలలో చేర్చిన కార్యక్రమాలను, రాష్ట్ర ప్రభుత్వాలు తమవంతు సగం వాటా సొమ్ముతో అమలు జరపడం ప్రారంభించి, మిగతాసగం కేంద్రంనుంచి రాగలదనే నమ్మకంతో జరిపించాలని ఈ మధ్యను కేంద్రం చేసిన నిర్ణయానికి చర్చలో పాల్గొన్న సభ్యులు తమ హర్షాన్ని ప్రకటించారు.

శ్రీమతి రామేశ్వరి నెహ్రూ ప్రసంగిస్తూ, అస్పృశ్యతా నివారణకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలను స్వచ్ఛంద సేవా సంస్థలకుఅప్పగించపెట్టాలని సూచించారు. శ్రీ కె. ఎస్. వాల్మీకి (యం. పి.) హరిజనులను విచక్షణతో చూడడానికి అలవాటుపడిన ప్రజల మనస్తత్వాన్ని మార్చడానికిగాను పట్టుదలతో కృషి జరగాలన్నారు. హరిజన సంక్షేమ పథకాలను చురుకుగాను, సంతృప్తికరంగాను రాష్ట్రాలు అమలు జరపడం లేదని, ఈ విషయంలో కేంద్రం తగు శ్రద్ధ చూపాలన్నారు. హరిజనులకు హెచ్చు వేతనాలను కూడా యిప్పించా లన్నారు. శ్రీ యం. ఆర్. కృష్ణ (యం. పి., ఆంధ్ర) అస్పృశ్యతా నివారణకు కావలసిన నిధులను హరిజన సంక్షేమ పథకాలకు కేటాయించిన మొత్తంనుంచి ఖర్చు చేయరాదన్నారు. శ్రీ టి. హెచ్. సోనావనే (యం. పి., బొంబాయి) పబ్లిక్ సర్వీసు కమిషన్ లలో హరిజనులకు ప్రాతినిధ్యం వుండాలన్నారు. షెడ్యూల్ తరగతుల కమిషనర్‌కు తగినన్ని అధికారాలు లేవన్నారు. శ్రీ షికర్ (యం. పి, కేరళ) సాంఘిక వ్యవస్థవల్లను, ఆర్థికమైన కారణాలవల్లను హరిజనులు పేదవారుగా వున్నా రన్నారు. యూనివర్శిటీ విద్య, సాంకేతిక విద్య కూడా హరిజనులకు ఉచితంగా బోధింపజేయా లన్నారు.

## సవర్ణుల ఇళ్లమధ్య హరిజనులకు గృహవసతి

### తిరుపతి సభలో శ్రీ కనూగాంధీ సూచన

తిరుపతి, ఫిబ్రవరి 10—గాంధీజీ మనుమడు శ్రీ కనూ గాంధీజీ శ్రీ చెరుకువాడ నరసింహం పంతులు, శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ హరిజన సేవాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ డి. గోవిందదాసు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూటుకూరి నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ భూదానోద్యమ నాయకులు శ్రీ ప్రభాకర్‌జీ, చిత్తూరు జిల్లా హరిజన సేవాసంఘాధ్యక్షులు శ్రీ కె. రామస్వామి అయ్యంగారు శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు (ఎం. ఎల్. ఏ.) గార్లతో కలిసి తిరుపతికి వచ్చారు.

తిరుపతికి రాగానే తిరుమల తిరుపతి దేవస్థాన నిర్వాహకోద్యోగి శ్రీ చెలికాని అన్నారావు, హరిజన సేవాసంఘ కార్యదర్శి శ్రీ ఆర్. పార్థసారథి నాయుడు, పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. మునిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ ఏ మునుస్వామి, సభ్యులు శ్రీ వెంకటరత్నం, శ్రీ శంకర, రయ్యగార్లు, తదితరులు ఘనస్వాగత మిచ్చారు.

తరువాత బహిరంగ సభ ఏర్పాటు చెయ్యబడింది. సభకు శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. రామస్వామి అయ్యంగార్, ఆర్ పార్థసారధి నాయుడుగార్లు ప్రసంగించిన తరువాత శ్రీ ప్రభాకర్‌జీ ఇలా చెప్పారు:—

"రాయలసీమ అంటే వానరదేశం. ఈ ప్రదేశంలో రాళ్లు, కొండలు అధికంగా వున్నవి. రామాయణ కాలంలో సేతు బంధనమునకు గాను కోతులన్నీ ఇండియా లోని కొండలు, గుట్టలు రాళ్లను యెత్తుకొనివచ్చినవి కావలసినవాటికన్న అధికంగా రాళ్లు, గుట్టలు కొండలు యెత్తుకొనివచ్చినవి. కోతులను వాటిచేతిలో వున్నవాటిని అచ్చటనే వేయవలసిందని ఆజ్ఞాపించారు. అట్లే అవి చేతులో వున్న రాళ్లను ఇచ్చటనే వేసిపోయినవి. అందువల్లయిక్కడ రాళ్లు అధికంగా వున్నవి. అందువల్ల రాళ్లతో కూడా వానరాలు కూడా ఈ ప్రదేశంలో అధికంగా వున్నవి.

"తిరుపతిలో మాకు, ఆనందంగా వున్నది. ఇచ్చటి ప్రజలు చాలా శ్రద్ధ, భక్తి కలవారు. తిరుపతి అంటేనే తృప్తి. దేవుని చూసిన పిమ్మటనే తృప్తి కలుగుతుంది. అందువల్లనే తృప్తి తిరుపతి య్యైనది. చిత్తము కలవారు చిత్తూరుకులవారు, అస్పృశ్యత వుండకూడదని చెబుతుండరాదు. అట్లు చేసినచో అది వున్నదని అర్థమవుతుంది.వున్నదని భ్రమపడనక్కరలేదు. లేదనే అందరు ప్రవర్తించాలి. ప్రతి సవర్ణ హిందువు ఒక హరిజన బాలుని తన యింటిలో వుంచుకొని తన బిడ్డవలె చూచుకొనవలసినది. ప్రతి గ్రామ పంచాయతీవారు కూడా దశవర్ష ప్రణాళిక ఏర్పాటు చేసిహరిజనులకు ఇళ్లు సవర్ణ హిందువులున్నచోట కట్టించవలసినది. పది సంవత్సరాలైన పిమ్మట అత్యావశ్యకంగా ఎప్పుడు కూడా హరిజన వాడ లుండకూడదు."

పిమ్మట అచ్చట నున్న విద్యార్థులకు కాన్పూర్ స్వదేశీ కాటన్ మిల్సువారిచ్చిన వస్త్రాలను శ్రీ కనూ గాంధీ పంచిపెట్టారు.

శ్రీ కనూ గాంధీ చుట్టువున్న మూడు హరిజన వాడలను సందర్శించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల అభివృద్ధి

### అధికారుల సమావేశంలో మంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 16—ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. భగవంతరావుగారు నిన్న ఇక్కడ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ, ముడి వస్తువులు, నైపుణ్యంతో కూడిన పనులను చేయగల కార్మికులు లభ్యమై మార్కెటింగ్ సౌకర్యాలు గల ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్య మివ్వబడగలదని తెలిపారు.

పరిశ్రమలు, వాణిజ్య శాఖలలోని అసిస్టెంట్ డైరెక్టర్ల సమావేశంలో మంత్రి శ్రీ భగవంతరావుగారు మాట్లాడుతూ, లఘు పరిశ్రమలు, కుటీర పరిశ్రమల అభివృద్ధికి పూర్తి ప్రోత్సాహ మివ్వాలని తెలిపారు.

పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ అనిల్ డే ప్రారంభంలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో లఘు పరిశ్రమలకు సమగ్రమైన ప్రాంతీయ సంస్థను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని వివరించారు.

లఘు పరిశ్రమలు, కుటీర పరిశ్రమల అభివృద్ధి పథకాలను అమలుపరచడానికి భవనాలను త్వరితంగా నిర్మించడానికి ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అసిస్టెంట్ డైరెక్టర్ల సమావేశంలో సూచించబడింది.

## ఇంజనీర్ల ప్రాధాన్యం

### గవర్నరు శ్రీ గిరి వివరణ

లక్నో, ఫిబ్రవరి 15—యు. పి. గవర్నరు శ్రీ వి. వి. గిరిగారు, నేడిచ్చట అఖిల భారత ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ 38 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుతం మానవుడునిరంతరం భయప్రమాదాలకు చెందిన భీతితో జీవిస్తున్నాడని, ఇలాంటి దానిని తొలగించి ఆరోగ్యంగా జీవించడానికి అనువుగా, సాంఘిక జీవితానికి సంబంధించిన కొత్త విషయాలను కనుగొనాలని విజ్ఞప్తి చేశారు.

సాంకేతిక (టెక్నాలజీ) విషయాలకు ప్రాధాన్యం వుంటున్న ఈ రోజుల్లో అందులో ఇండియా వంటి దేశంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి జరుగుతున్నప్పుడు, ఇంజనీర్ల ప్రాధాన్యం వేరుగా చెప్పవలసిన అవసరం లేదని కూడా శ్రీ గిరిగారు అన్నారు. ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుంచి ప్రజల ఆర్థికాభ్యుతికి కృషి జరుగుతున్నదని, ఇందుకు సాంకేతిక శాస్త్రీయ విజ్ఞాన రంగాలలోని పరిణామాలను సహాయంగా తీసుకోవలసివుంటుందని, ఈ విషయంలో పాశ్చాత్య దేశాలు గమనీయమైన సహాయం చేస్తున్నవని అన్నారు.

తొలి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో లక్షించిన పెట్టుబడులలో రెండింట మూడు వంతులు, వివిధ రకాల ఇంజనీర్లద్వారా ఖర్చు జరిగివుండడం గమనీయమని అలాంటప్పుడు ఇంజనీర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సంస్థ సలహాలు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి అవసరంగా కావాలన్నారు.

బొంబాయి, ఫిబ్రవరి 18—ఇండియా ప్రభుత్వంవారు త్వరలోనే చౌక రేట్లతో ఎక్కువ సీట్లు వుండే విమానాల సర్వీసులను ప్రవేశపెట్టనున్నారని పౌర విమాన శాఖలో మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడిచ్చట వెల్లడించారు.

ఈ విమాన సర్వీసులలో ప్రయాణాల చార్జీలు తక్కువగా వుంటాయి. అయితే విమానాలలో ఆహారం గాని, పానీయాలుగాని వుండవట.

ముందుగా ఈ సర్వీసులను అస్సాంలో ప్రవేశపెట్టి చూడగలరని శ్రీ కబీర్ వివరించారు.

బొంబాయిలోని శాంతాక్రుజు విమానాశ్రయాభివృద్ధికి నాలుగు లక్షలు ఖర్చు చేయ దలుస్తున్నారని కూడా ఆయన అన్నారు.

## స్వల్పకాలిక ఋణాలు

### ఇండియా కోరనేరాదని జాకోబ్‌సన్ సూచన

బొంబాయి, ఫిబ్రవరి 15—ఇండియా దిగుమతి చేసుకొంటున్న వస్తువులకు చెల్లించవలసినధనాన్ని సేకరించడానికై రూపాయి విలువను తగ్గించడం పరిష్కారమార్గం కాజాలదని, అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ జాకోబ్‌సన్ నేడు ఇక్కడ అన్నాడు.

అప్పులు సేకరించే సమస్యను, విదేశాలలో కొనుగోళ్లకు అదుపుచేసే సమస్యను సవ్యంగా పరిష్కరించాలిగాని దీనికి ఇతరమార్గమేమీ లేదని కూడా ఆయన అన్నాడు.

రూపాయి విలువ తగ్గించడం గురించి మీ అభిప్రాయమేమిటని సూటిగా ప్రశ్నించగా రూపాయి విలువ తగ్గించకుండా చూడాలన్నదే తన అభిప్రాయమని ఆయన సమాధాన మిచ్చాడు.అప్పుపెట్టడానికి తగిన దేశంగా ఇండియాను భావిస్తున్నారా అని ప్రశ్నించగా శ్రీ జాకోబ్‌సన్ ఇలా అన్నాడు:—

"ఇండియాలో [illegible]మైన బ్యాంకింగ్ విధానం వుంది. సుస్థిరమైన ప్రభుత్వం వుంది. ప్రపంచంలోని ఏ ప్రాంతంలోను అంత మాత్రంతీసిపోని సమర్థమంతమైన సివిల్ సర్వీస్ వుంది. అప్పు పెట్టడానికి తగినది అవునా కాదా అని పరిశీలించేటప్పుడు చర్చించేది ఈ సమస్యలే."

"ఇండియాకు వున్న మరొక ముఖ్యమైన విశిష్టమేమంటే, దాని రాజకీయ విధానం అప్పు పుచ్చుకొనడానికి., దానికి తిరిగి చెల్లించడానికి తగినంత సుస్థిరమైనది కావడమే."

తను ఢిల్లీలో వుండగా అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి ఇండియాను స్వల్పకాలిక ఋణాల ప్రస్తావన రాలేదని, ప్రస్తుతం ఇండియాకు కావలసింది దీర్ఘకాలిక ఋణాలుకావడమే దీనికి కారణమని శ్రీ జాకోబ్‌సన్ అన్నాడు.

"ఇండియా ప్రభుత్వం సరియైన విధానాన్ని అనుసరిస్తున్నదని నేను అనుకుంటున్నాను. అమెరికా వంటి దేశాల నుంచి దీర్ఘకాలిక ఋణాలను ఇండియా పొందగలుగుతున్నప్పుడు త్వరలోనే తిరిగి చెల్లించే పద్ధతిపై ఇండియా అప్పులు తీసుకోనరాదు."

## అస్సాం ఖడ్గ మృగాలకు రెండవ నివాస భూమి

### కల్పించడానికి ఆలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—సౌరాష్ట్రంలోని గిర్ ప్రాంతాలలోవున్న సింహాలకు మరొక నివాస భూమిని ఉత్తర ప్రదేశ్‌లోని చకియా పర్వత ప్రాంతంలో ఏర్పాటు చేసినట్లే, అస్సాంలోని ఖడ్గ మృగాలకు, కారు దున్నపోతులకు మరొక నివాసస్థలం ఏర్పాటు చేయబడుతుంది.

భారత ప్రభుత్వ వన్యమృగ రక్షణ బోర్డు చెయిర్మన్ మైసూరు మహారాజా నేడు బోర్డు మూడవ సమావేశంలో ప్రసంగిస్తూ, జీవ ఆవరణ సంబంధ శాస్త్రపు సర్వే జరిగినమీదట త్వరగా నశించిపోతున్న ఖడ్గమృగం, కారెను బోతులు వంటి కొన్ని పెద్ద వేటమృగాలకు కొత్త నివాసస్థలాలు కల్పించడానికి కొన్ని ప్రాంతాలు ఎన్నుకోబడుతాయన్నారు.

వన్య మృగాలకు జీవితం ప్రత్యేకముగా విజ్ఞాన శాస్త్ర దృష్టితో పరిశీలించవలసిన అవసరం వుందన్నారు. అస్సాంలోని పెక్కు విచిత్ర మృగాలపట్ల శ్రద్ధ అత్యవసరమన్నారు.

## రేడియో

(ఫిబ్రవరి 19, బుధవారం)

విజయవాడ: 3[illegible].1 మీటర్లలో ఉదయం 6-30 శుభోదయం; 6-35 ప్రారంభికీర్తన; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 ఆకాశవాణి రికార్డింగ్; 7-4[illegible] సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-30 (న్యూ. [illegible]); 1-40 (హిం. తె. వా); 2-0 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం విశేషాలేమిటి? అభ్యుదయగేయం; రైతు ఉపవృత్తులు: నబ్బులుచేయడం — ప్రసంగం 'మాకు ఉన్నాయి స్వాగతాలు'; [illegible] విషయాలు—ప్రసంగం; ప్రకటనలు, [illegible] వాతావరణం; 7-0 (తె. వా); 7-[illegible] గ్రామస్థుల కార్యక్రమం — భీష్మ[illegible] (మహాభారతము) పురాణకాలక్షేపం: [illegible] నాగభూషణం; 7-30 'స్వీయకవిత' (మద్రాసు నుండి రిలే); 7-40 (రి); 8-0 రూపక నాటిక (హైదరాబాద్‌నుండి రిలే); 8-[illegible] ఢిల్లీనుండి రిలే; 8-50 (రి); 8-55 పార్లమెంటు కార్యక్రమం; 9-0 (ఆం. [illegible]); 9-15 (న్యూ. రి); 9-30 ధ్వని: [illegible] సంచిక (మద్రాసునుండి రిలే); 10-[illegible] (న్యూ. రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో 6-50 స్వాగతం; 7-10 [illegible]; 7-30 వారాడి ఎస్. రుక్మిణి: [illegible] (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 1-30 1-40 (హిం. వా): 1-50 2-40 గోటువాద్యం: నిలయ విద్వాం[illegible] సాయంత్రం: 5-30 (న్యూ. రి); 6-[illegible] (న్యూ. రి); 6-35 (రి); 7-30 ఎ. ఇ. వాద్యగోష్ఠి; 8-0 మదురై ఎస్. వైద్యనా[illegible]; 8-30 తిరువయ్యూర్ చెల్లమ్మాళ్; అఖత్తూర్ జి. నాగరాజన్: వేణువు 9 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో 7-0 (తె. వా); 7-15 (న్యూ. రి); (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 [illegible] కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. [illegible]); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 [illegible] 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థు[illegible] 2-40 క్లారినెట్: నిలయ విద్వాం[illegible] (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: [illegible] (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం; వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-[illegible] ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామ[illegible] కార్యక్రమం; 7-0 (తె. వా); [illegible] గ్రామస్థుల కార్యక్రమం; 7-30 'స్వీయ[illegible]' [illegible] 8-0 రూపవాణి — నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 8-30 ఢిల్లీనుండి రిలే, 8-[illegible] 9-0 (ఆం వా); 9-[illegible] ప్రసంగం (ఆం), 9-30 ధ్వని: [illegible] సంచిక సికరాలు, 10 0 (న్యూ. రి) 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో 6-50 (రి); 7-0 (తె. వా); 7-1[illegible] ఆకాశవాణి రికార్డింగ్ (విజయవాడనుండి రిలే) 8-0 (ఆం. హిం. వా); 8-30 కర్ణా[illegible] సంగీతపాఠం; 8-45 షేక్ దావూద్: తబ[illegible] మధ్యాహ్నం: 12-30 (రి); 1-30 (రి) 1-50 (తె. వా); 2-0 (రి); 2-[illegible] ఉన్నత పాఠశాల విద్యార్థులకు — అణుశక్తి మానవాభ్యుదయం: ఐసోటోప్స్, రోగనివారణ—ప్రసంగం; హిందీపాఠము; 2-40 (రి) 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు సాయంత్రం: 3-45 పాఠశాలలకు [illegible] 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ—విజయవాడ [illegible] 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ - విజయ[illegible]

(మిగతా 7 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

వాడ పజె; 7-30 'స్వీయకవిత' (మద్రాసు నుండి రిలే); 7-40 (రి); 7-45 క్రీడారంగం: ఏమిత్; 7-55 (రి); 8-0 రూపరాగం: నాటిక—రచన: ఎ సూర్యనారాయణమూర్తి; 8-30 ఢిల్లీనుండి రిలే; 8-50 (రి); 9-0 (ఆం. ఉ. వా); 9-30 వయొలిన్ యుగళం: నిలయ విద్వాంసులు; 10-0 బొంబాయినుండి రిలే; 11-0 ప్రసారసమాప్తి.


మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్స్

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

- మద్రాసునగరం మధ్యలో స్థాపించబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినస్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాకిలి వద్దనే రవాణా వసతులు కలవు.
- హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రశస్తమైన భోజన వసతులు కలవు.

టెలిఫోన్: 84170

అమ్మకమునకు సిద్ధముగ నున్నది

ఆంధ్రప్రభ

విళంబినామ సంవత్సర పంచాంగము

1958-'59

సుప్రసిద్ధ సిద్ధాంతి శ్రీ కె. ఎస్. రామమూర్తి గారిచే గుణింపబడినది.

వెల నాలుగు అణాలు

కాపీలు మా ఏజంట్లవద్ద లభించగలవు

# సంగ్రహ ప్రకటనలు

## కావలెను

జంపకానాలు, దుప్పట్లకు కమీషన్ మీద ఏజంట్లు కావలెను. రాజులు ఇంగ్లీషులో వ్రాయండి.

"PACHAIAPPA TEXTILES," BHAVANI (P.O.), (Via) Erode.

## అమ్మకమునకు

Hercules Diesel Engine, 14.4 h.p., connected as one unit with a dynamo, 110 volts, 5 KVA, D.C. Used for three years. In good working order and constant use. May be seen at Baptist Mission, Ramapatnam, Nellore District. Price Rs. 2,500/— Offers invited after inspection.

రోల్డుగోల్డు మెడ గొలుసు రు. 10/— గాజుల జత రు. 5/—లు, మైనర్ చైన్ రు. 6/—, పొడుగు చైన్ రు. 8/—. కేటలాగు లేదు. Paradise Agency, 10, Choolai, Madras.

## మెషినరీ & పనిముట్లు

ఎలెక్ట్రిక్ మోటారు 2 హెచ్. పి. నుండి 35 హెచ్.పి. వరకు, 3 కె. డబ్ల్యు. 18 కెడబ్ల్యు, 22 కెడబ్ల్యు, 110 అండ్ 220 వోల్టులు డి. సి. జనరేటర్లు, 1.5 కెడబ్ల్యు ఎ.సి. ఆల్టర్నేటర్లు వగైరా మావద్ద హాజరు స్టాకు నుండి లభించును. వివరములకు : DEELIPKUMAR & CO., 32|33, Linghi Chetty Street, Madras-1. Phone: 4178.

## టెండరు నోటీసు

1650 టన్నులు కాల్చిన సున్నం సప్లయి చేయుటానికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వివరములు గల స్పెసిఫికేషన్లు వగైరాలున్న టెండరు ఫారములున్ను వగదుగాగాని, మనీ ఆర్డరుద్వారాగాని రు. 1/— చెల్లించి దిగువ సంతకందారునుండి పొందవచ్చును.

రు. 1,000/— ధరావతు సొమ్ముతో మా షరతులు నిబంధనల ననుసరించి 1—3—58 లోగా అందునట్లు టెండర్లు దాఖలు చేయవలెను. పర్చేజ్ ఆఫీసరు,

నైజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, ఆబిడ్ రోడ్డు, హైదరాబాద్ దక్కన్.

## నోటిఫికేషన్

చీరాల మునిసిపాలిటీ

1958—59 సం. నకు చీరాల మునిసిపల్ రెంట్లు, స్టాండు ఫీజు, బండ్ల టోల్లు వాక్యాలను ... మంగళవారం మ. ... గంటలనుండి బహిరంగంగా వేలము వేయబడును. వివరములు మునిసిపల్ ఆఫీసులో పనివేయు కాలం పొందవచ్చును.

(సం) యస్. పి. రంగనాయకులు, కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు, చీరాల మునిసిపాలిటీ, 13—2—58.

# దక్షిణ రైల్వే

## టెండరు నోటీసు

గుంతకల్లులోని వెజిటేరియన్ రిఫ్రెష్‌మెంటు రూమ్‌లో 1—4—1958 మొదలు 3 సంవత్సరాల కాలము క్లీనింగ్ పని కంట్రాక్టుకు సీలు వేసిన టెండర్లు మద్రాసు, దక్షిణ రైల్వే, చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగ్ బ్రాంచి)చే 7—3—58 సా. 3 గం. ల వరకు కోరబడుచున్నవి.

పై స్టేషనుకు టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. ఈ ఫారములు దిగువ సంతకముదారు ఆఫీసులో లభించగలవు. టెండరు ఫారము 1 కి ఖరీదు రు. 5/— (అయిదు రూపాయలు మాత్రమే). ఈ సొమ్మును ఏ నిమిత్తము పంపినది తెల్పుచు మద్రాసు, పార్కుటౌన్‌లోని ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు పంపవలెను.

టెండరు ఫారములు ఒకరివి మరొకరికి మార్చుకొన కూడదు. వీటి ఖరీదు వాపసు చేయబడదు. 28—2—58 తేదీ సా. 3 గం.ల పైన టెండరు ఫారములు అమ్మబడవు. టెండరును టెండరు ఫారముతో పాటు రైల్వేవారు సప్లయి చేయు కవరులో సీలువేసి, కవరుమీద "గుంటకల్లులో వెజిటేరియన్ రిఫ్రెష్‌మెంట్ రూం వద్ద క్లీనింగ్ కంట్రాక్టుకు టెండరు" అని వ్రాసి ఈ ఆఫీసుకు 7—3—58 సా. 3 గం.ల లోపున చేరునట్లు పంపవలెను. టెండర్లు 10—3—58 సా. 3 గం. లకు తెరువబడును.

ప్రతి టెండరుకును బయానా సొమ్ము రు. 100/-(నూరు రూపాయలు మాత్రమే) మద్రాసు, దక్షిణ రైల్వే చీఫ్ కాషియర్‌కు 3—3—58 సా. 3 గం. ల లోపున చెల్లించవలెను.

టెండరు ఫారము ఖరీదు గాని, బయానా గాని మరేవిధముగ చెల్లించినను అంగీకరించబడదు. డబ్బు చేరవలసిన తేదీ లోపున చేరకపోయినగాని, చీఫ్ క్యాషియర్‌కు నేరుగా పంపబడకపోయినగాని నిరాకరింపబడును.

చెల్లించిన బయానా సొమ్ముకు నగదు రసీదును, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటును ప్రతి టెండరుతోను చేర్చి పంపవలెను.

కనీసపు టెండరునుగాని, ఏ ఇతర టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత రైల్వేవారికి లేదు. ఏ టెండరు గాని ఎట్టి కారణమును తెలుపకయే నిరాకరింపబడవచ్చును. ఇంకను కావలసిన ఇతర వివరము లేవైనను దిగువ సంతకముదారు ఆఫీసు నుండి పొందవచ్చును.

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంటు, మద్రాసు—3, 13—2—58.

# "నైతిక ప్రమాణం కుంటుపడితే జాతికి పతనం తథ్యం"

## అందరి క్షేమంకోసం కృషి చెయ్యాలని గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ హితవు

కడప, ఫిబ్రవరి 11—నిన్న సాయంకాలం బస్సు స్టాండు మైదానంలో ఏర్పాటుచెయ్యబడిన బహిరంగ సభలో గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ ప్రసంగిస్తూ, భారతదేశ స్వాతంత్ర్యం అనేకమంది త్యాగాల ఫలితమని, పొందిన స్వాతంత్ర్యాన్ని చక్కని పునాదులపైన దృఢపరచుకొని దేశాన్ని సౌభాగ్యవంతంగా చేసుకోవలసిందని ప్రబోధించారు.

స్వలాభాపేక్ష కొరకు దేశాన్ని ఛిన్నాభిన్నంచేస్తూ, పతనానికి దోహదం చేసే ద్రోహులను చూచించి దేశ స్వాతంత్ర్యం కొరకు ప్రాణా లర్పించినవారు దుఃఖిస్తున్నారన్నారు. భారత దేశంలోని ప్రతి పౌరుడు తన విధ్యుక్త ధర్మమును గుర్తెరిగి, దేశ కళ్యాణానికి తోడ్పడవలసిందిగా కోరారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"నీతి నియమాలు పాటించండి, న్యాయం, ధర్మం మీ సొత్తుగా చేసుకోండి. భూతదయతో ప్రవర్తించండి. ఏనాడు నీతి నియమాలు తప్పి ప్రవర్తిస్తారో ఆ నాడు మనకు మన దేశ స్వాతంత్ర్యానికి పతనం తప్పదు. మెలకువ కలిగి ప్రవర్తించండి.

"మనది దైవ చింతగల దేశం. ప్రతి దినం దేవుని ప్రార్థిస్తూనే వున్నాము. ప్రహ్లాదుడు చెప్పిన మాదిరిగా భగవంతుడు సర్వాంతర్యామి. ఆతడు అన్ని స్థలాలలో వున్నాడు. ప్రతి మానవుని హృదయంలో కూడా వున్నాడు. సర్వాంతర్యామి అయిన భగవంతునికి ప్రజలెల్లా బిడ్డలే. వారికి కులమత భేదాలు లేవు. కుల మత భేదాల నెల్ల మానవులు సృష్టించినవే. కుల మతాల పేరుతో గాని, వాటి కొరకు గాని పోరాడటం అంత వట్టి పిచ్చితనం, మూఢత్వం. హిందువులను, మహమ్మదీయులను, ఇతర అన్ని మతాల వారిని సృష్టించిన ఆ ఒక్క భగవంతుడే. అందురు అన్ని మతాల వారు దేవుని సంతతి వారే. కనుక మనలో మనకు భేద భావమెందుకు? అందరము భారత మాత పుత్రులమే. మనలో మనకు కష్టాలు పెట్టుకోవడం, కుల మతాలకు పోరాటం, అధికారం కొరకు పేరు ప్రతిష్ఠల కొరకు పోరాటం మన భారత మాతను, మన అనుంగు తల్లిని కత్తితో పొడవటమే కాగలదు. ఇదివరలో మన దాస్యానికికారణం మనలో మనం పోరాడుకొనడమే."

"దేశం ఎంత గొప్పదైనా, ఎంత ధనవంతమైనదైనా, ఎంత సంపత్తి వుండినా భూతదయ లేకపోతే, నీతి నియమాలు పాటించక పోతే పతనం తప్పదు.

"తమ స్వలాభానికి పరపీడనం తమ క్రింది వారిని, తమ పైన ఆధారపడిన వారిని, బీదవారిని పీడించడం, హింసించడం ప్రజల హితస్థితిపైన ... చెందగోరడం దేశ కళ్యాణానికి గాని అభ్యుదయమునకు గాని తగదు. అధికోత్పత్తి సాగించి, అధిక లాభాలను సాగించాలి. ఫ్యాక్టరీలు మిల్లులు మున్నగునవి దేశ సౌభాగ్యానికి, అధికోత్పత్తికిగాను వుంటున్నవే గాని బీద ప్రజానీకం రక్తం పిండుటకు గాదు. బ్లాక్ మార్కెట్ వ్యాపారం సాగించడం, బీద ప్రజల కష్టాలపైన, పాపాలపైన తమ అభివృద్ధిని కోరడం, నిరపరాధుల, అనాధల గొంతు కోయటంవంటిది. నీతి కలిగి, బీద ప్రజలపైన జాలితో ప్రవర్తించాలి."

తాను కడప జిల్లాలో నాలుగు రోజులు పర్యటించానని, అధికారులను, అనధికారులను, సాధారణ ప్రజానీకాన్ని కలుసుకొన వీలు కలిగిందని గవర్నర్ చెప్పారు. గవర్నర్ గారి హిందీ ఉపన్యాసాన్ని జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ యు. రామ్‌సింగు గారు తెలుగులో అనువదించారు.

### వివిధ సంస్థల సందర్శనం

గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ కడప జిల్లా రెండవరోజు పర్యటనలో తొలుత ఒంటిమిట్ట గ్రామానికి వెళ్లారు. అక్కడ శ్రీ కోదండ రామస్వామి దర్శనం చేసుకున్నారు. దేవస్థానం వద్ద దేవస్థానం ట్రస్టీ శ్రీ టి. ఎం. శేషాద్రి గారు స్వాగత మిచ్చారు. దేవస్థాన మర్యాదలు, పూర్ణకుంభంతో దేవస్థానంలోకి తీసుకొనివెళ్లి పూజ చేయించారు.

తరువాత ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఒంటిమిట్ట గ్రామ పంచాయతీ వారు ఒక విన్నపమును సమర్పించారు.

గవర్నర్ ప్రసంగిస్తూ, పంచాయతీదారులు తమ తమ గ్రామాలలో కావలసిన సౌకర్యాలను స్వయం కృషితో సాధించుకోవాలని, కక్షలు మానుకోవాలని సలహా యిచ్చారు.

గవర్నర్ ఒంటిమిట్టనుంచి మంటపంపల్లె గ్రామానికి వెళ్లారు. అక్కడ శ్రీ పి. రమణారెడ్డి గారు గవర్నర్‌కు స్వాగతమిచ్చి, ఆ గ్రామంలో వుండే సర్వోదయ ఔషధాలయం శాఖ కేంద్రం చూపారు. పిమ్మట గవర్నర్ కోడూరు గ్రామానికి వెళ్లారు. అక్కడ పంచాయతీ బోర్డు అధ్యక్షులు పంచాయతీబోర్డు తరపున కడప జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుడు శ్రీ జి. వెంకటరామానాయుడు గారు, జిల్లా వెనుకబడిన తరగతి వారి సంఘ అధ్యక్షులు శ్రీ పి. రామన్ గారు మెమొరాండం సమర్పించారు. అక్కడనుంచి అనంతరాజుపేట పండ్ల పరిశోధన కేంద్రానికి వెళ్లారు. శ్రీ భుజంగరావుగారు గవర్నర్‌కు, ఆయన సతీమణికి స్వాగతమిచ్చి పరిశోధన వివరాలు తెలియజేశారు.

సాయంకాలం కొంత విశ్రాంతి తీసుకున్న తరువాత గవర్నర్ దంపతులు తిరిగి కడపకు వచ్చారు. గవర్నర్ న్యాయవాదుల సంఘ సభలో ఉపన్యసించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ పి. బసిరెడ్డిగారు గవర్నర్‌కు స్వాగతం చెప్పారు.

పిమ్మట గవర్నర్ కడప ప్రభుత్వ కళాశాల వెళ్లి అక్కడ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ యస్. రామారావుగారిని, ఇతర అధ్యాపకులను కలుసుకున్నారు.

సంగీత కళానిధి శ్రీ రాజమాణిక్యం పిళ్లె అన్నామలై యూనివర్సిటీలో సంగీతంలో అదనపు ప్రొఫెసర్‌గా నియమించబడగా, 14 వ తేదీన ఆ పదవిని స్వీకరించారు.

# ఆయుర్వేదానికి ప్రభుత్వ ప్రోత్సాహం

## హైదరాబాద్ కాలేజీ ఉత్సవంలో మంత్రి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 15—స్థానికస్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు నిన్న నిన్నిక్కడ ప్రసంగిస్తూ, ఆయుర్వేద వైద్య శాస్త్రంలో పరిశోధనలు జరపడం అత్యవసరమని, వైద్య విధానంగా ఆయుర్వేదం కేవలం పూర్వచరిత్రపై ఆధారపడి మనజాలదని తెలిపారు.

ప్రాచీన ఆయుర్వేద వైద్య విధాన వ్యాప్తికి ప్రభుత్వం తగు ప్రోత్సాహమివ్వాలని ఆయన అన్నారు.

నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల వార్షికోత్సవానికి మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జునరావు గారు మంత్రికి, ఇతరులకు స్వాగతం చెబుతూ, దేశం ఇప్పుడు ద్వితీయ ప్రణాళిక సగంలో వున్నప్పటికీ వైద్య సౌకర్యాలను కల్పించే సమస్య ఇంకా పరిష్కారం కాలేదని, ఆయుర్వేదానికి తగినంత ప్రోత్సాహమిస్తే దేశంలోవీలైనంత ఎక్కువ మంది ప్రజలకు వైద్య సౌకర్యాలను కల్పించవచ్చునని, ఆయుర్వేదం, అలోపతి వైద్య విధానాలు రెండు సహజీవన పద్ధతిలో ఉపయోగపడగలవని, ఆ రెండు విధానాలలోనిఉత్తమ భాగాలవల్ల ప్రయోజనాలు పొందడానికి కృషి జరపాలని, ఈ కాలేజీలో రెండు వైద్యవిధానాలలోనువిద్యార్థులకు శిక్షణ యివ్వబడుతున్నదని తెలిపారు.

ప్రస్తుతం ఈ కళాశాలలో 50 మంది అభ్యర్థులకు తగిన సౌకర్యాలు మాత్రమే వున్నవని, విద్యార్థుల సంఖ్యను 100 వరకు హెచ్చించడానికి ప్రభుత్వం అనుమతి యివ్వగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలోవైద్య సౌకర్యాలు చాలా తక్కువగా వున్నవని చెబుతూ, ఇటీవల 100 రూరల్ డిస్‌పెన్సరీలను ప్రారంభించే స్కీమును ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు వెల్లడించారు.



పశ్చిమ గోదావరిజిల్లా యువజన కాంగ్రెస్ మహాసభలు తణుకులో జరిగిన సందర్భంలో మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారితో స్థానిక శాసన సభ్యులు శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్, తదితర కార్యకర్తలు

# భూసంస్కరణలు

## లక్కరాజు సుబ్బారావుగారి కమిటీ సిఫారసుల ప్రకారం జరగాలని సూచన

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి11—"భూవసతి గరిష్ఠపరిమితి నిర్ణయించే సందర్భంలో ఆంధ్ర భూసంస్కరణల కమిటీవారు చేసిన సిఫారసులు ఆధారం చేసుకొని భూసంస్కరణలను ప్రవేశపెట్టాలి గాని ఆ నివేదికకు భిన్నంగా సంస్కరణలు చేయరాదు" అంటూ 8, 9 తేదీలలో రాజమండ్రి విక్టోరియాహాలులో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల రైతుల సభలో తీర్మానించారు.

సభకు శ్రీయుతులు ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్, పెండ్యాల రంగారావు, పైడా సత్యనారాయణమూర్తి, బులుసు సాంబయ్యశాస్త్రి, బోడా వెంకటరత్నం, అల్లూరి బాపినీడు, లక్కరాజు సుబ్బారావు, గుమ్మడిదల వెంకట సుబ్బారావు, దురిశేటి గోపాలరావు, మారిన వరసన్న మొదలైన ప్రముఖులతో సహా పెక్కుమంది ప్రతినిధులు హాజరయ్యారు.

సభకు అధ్యక్షత వహించిన బాలకర్ణ నాగవరపు శేషగిరిరావుగారు శ్రీ అల్లూరి సూర్యనారాయణ రాజుగారిని మహాసభకు అధ్యక్షత వహించవలసిందిగాను, శ్రీ అవసరాల రామారావుగారిని ప్రారంభోత్సవం జరపవలసిందిగాను కోరారు.

శ్రీ రామారావుగారు తమ ప్రారంభోపన్యాసంలో రైతులకూ, భూస్వాములకూ గల సన్నిహితత్వం, గురించి, సహకార పద్ధతి, వ్యవసాయ రంగంలోని కష్టనష్టాలనుగురించిముచ్చటించారు.

ఈ విషయాలపై శ్రీయుతులు పైడా సత్యనారాయణమూర్తి, పుణ్యమూర్తుల తమ్మిరాజు ప్రభృతులు కూడా మాట్లాడారు.

9 వ తేదీ ఉదయం జరిగిన విషయ నిర్ణయ సభకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు. సాయంత్రం సభకు శ్రీ అవసరాల రామారావుగారు అధ్యక్షత వహించారు. ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్‌గారు తమ పరిచయ వాక్యాలలో రైతుల సమస్యలను పేర్కొన్నారు. శ్రీ పుణ్యమూర్తుల తమ్మిరాజుగారు ప్రసంగించిన తర్వాత, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు వుపన్యసిస్తూ, ప్రభుత్వం సమాజ శ్రేయస్సును గాక రాజకీయ ప్రభావానికిలోనై భూసంస్కరణల పేరుతో సంస్కరణలను జరపబోతున్నదని చెప్పి, రైతులకు గల హక్కుల సంరక్షణకోసం సంఘీభావంతో సక్రమంగా ఆందోళన సాగించాలని విజ్ఞప్తి చేశారు. సభలో క్రింది తీర్మానాలు కూడా ఆమోదించబడ్డాయి:

ప్రస్తుతం వ్యక్తులకూ, జాయింటు కుటుంబాలకూ వున్న భూములను యథాప్రకారం వుంచాలనీ, వారు ఇకముందు సంపాదించే భూములపైనే గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడం న్యాయమనీ తీర్మానించారు. ముందు సహకార పద్ధతిని వ్యవసాయం జరపడం లాభదాయకం కాదని యీ సభవారు అభిప్రాయపడుతున్నారు. ఒక వ్యక్తి అనేక గృహాలు, కంపెనీలలో షేర్లు కలిగివుండగా కూడా యింకా వాటిని సంపాదించడానికి హక్కు కలిగి వున్నాడనీ, అలాంటప్పుడు ఒక్క భూస్వామికిగల హక్కుకుమాత్రం భంగం కలిగించడం రాజ్యాంగానికి వ్యతిరేకమనీ, అటువంటి చట్టాన్ని ప్యాసుచేయరాదనీ ఈ సభవారు కోరారు. ఎటువంటి సందర్భంలో అయినా ఒకని భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే అందుకు యిచ్చే పరిహారం న్యాయంగావుండాలని కోరారు.

### దంపుడు బియ్యం పరిశ్రమ

పాట్నా, ఫిబ్రవరి 15— ఆస్పత్రులు, జైళ్లు, కాంటీన్‌లు, హాస్టళ్లు, మున్నగు వాటిలో యికముందు దంపుడు బియ్యం వాడడానికి బీహార్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఇండియా ప్రభుత్వం నియమించిన రైస్ మిల్లు కమిటీవారు ప్రభుత్వం ఆసుపత్రులకు దంపుడు బియ్యం సరఫరాచేయాలని సలహా చేశారు. ఈ సూచనను బీహారు ప్రభుత్వం ఆమోదించింది.

# "చెప్పినదాన్ని కాంగ్రెసు చేసి చూపిస్తుంది"

## జిన్నూరు సన్మాన సభలో శ్రీ అల్లూరి ఉద్ఘాటన

పాలకొల్లు, ఫిబ్రవరి 10—శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులైన తరువాత మొదటిసారిగా స్వగ్రామమైన జిన్నూరుకు సతీ సమేతంగా వచ్చిన సందర్భంలో వారికి గ్రామస్థులు ఘనస్వాగత మిచ్చారు.

శ్రీ రాజుగారి వెంట శ్రీ నూకల రామచంద్రారెడ్డి (ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి), శ్రీ గంధి వెంకటరెడ్డి నాయుడు (ఆంధ్రప్రదేశ్ న్యాయ శాఖామంత్రి), శాసన సభ్యులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీ దాసరి పెరుమాళ్లు, శ్రీ గాదిరాజు జగన్నాథరాజు, శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు, మాగంటి బాపినీడుగార్లు, అనేకమంది జిల్లా కాంగ్రెస్ నాయకులు వున్నారు.

వంతెనవద్ద శ్రీ రాజుగారికి స్వాగతమిచ్చిన వారిలో శ్రీ భూపతిరాజు గోపరాజు, శ్రీ దేవళ్ల చిన వుల్లయ్య (పి. సి. సి. మెంబరు), శ్రీ పెన్మత్స వెంకటరామరాజు, శ్రీ పెన్మత్స చిన సుబ్బరాజు, శ్రీ యిటాకుల సుబ్బారావు, పంచాయతీ అధ్యక్షులు, శ్రీ భూపతిరాజు నర్సరాజు, అద్దేపల్లి బదర్సు, గ్రామ పెద్దలు వందలాది గలరు.

వంతెన వద్దనుంచి ... దగ్గరకు వారు వస్తుండగా "అల్లూరి జిందాబాద్"—"కాంగ్రెసుకు జై" అనే నినాదాలు చేశారు. బొట్లు పెట్టారు. వంతెన వద్దనుంచి బహిరంగ సభ జరిగే చోటునుంచి బాలానందం పార్కు వరకు రంగు రంగు కాగితాలతో అలంకరించారు.

అల్లూరి దంపతులకు బాలానందం బాలికలచే హారతి యిప్పించి, వారిని సభా వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు. న్యాయ శాఖా మంత్రి శ్రీ గంధి వెంకటరెడ్డి నాయుడుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

గ్రామ ప్రజల తరఫున శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు సన్మాన పత్రం చదివి, నూతన వస్త్రాలతో అల్లూరి దంపతులను సన్మానించారు. వేదఘోషతో సభా కార్యక్రమం ప్రారంభించబడింది.

బాలానందం తరఫున, హైస్కూలు ఉపాధ్యాయుల తరఫున శ్రీ సత్యనారాయణరాజుగారికి స్వాగత పత్రములు సమర్పించబడినవి.

జిన్నూరు గ్రామ పంచాయతీ తరఫున అధ్యక్షులు శ్రీ భూపతిరాజు నర్సరాజు (కమ్యూనిస్టు) స్వాగత పత్రం సమర్పించారు. మనం స్వరాజ్యం సంపాదించి పది సంవత్సరాలైనా యింకా దేశంలో బీదతనం పోలేదని అందులో పేర్కొన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు తనకు, తన సతీమణికి జిన్నూరు గ్రామ ప్రజలు చేసిన సన్మానం చాలా ఉత్సాహం కలిగించిన దన్నారు. తాను గత 30 సంవత్సరాల నుంచి రాజకీయ జీవితం గడుపుతున్నానని, తా నెక్కడవున్నా జిన్నూరును మరువనని అన్నారు. "రాజకీయ భేదాభిప్రాయా లెన్ని వున్నా, నా పేరుతో గ్రామ వాసులు నిర్మించిన హైస్కూలు కమిటీ వారికి ప్రత్యేక వందనములు" అన్నారు. ఇంకా యిలా చెప్పారు:

"పంచాయతీ అధ్యక్షులు కమ్యూనిస్టు నర్సరాజుగారి స్వాగత పత్రం నాకు అమితానందం గొలిపింది. నర్సరాజుగారికి శ్రీరాముడు, శ్రీకృష్ణుడు అంటే చాలా గౌరవం. ఆ గౌరవభావం మార్చుకోవలదని కోరుతున్నాను. కాంగ్రెసు చెప్పినది చేసి చూపినది. ప్రపంచం అంతా మన దేశ అభివృద్ధిని ప్రశంసిస్తున్నది."

శ్రీ పి. వి. కృష్ణంరాజు వందన సమర్పణ చేశారు. తేనీటి విందు జరిగింది.

జిన్నూరులో శ్రీ రాజుగారికి ఆంధ్ర కాటేజీ ఇండస్ట్రీస్ వారు స్వాగత మిచ్చారు.

# హైదరాబాద్‌లో ద్రాక్ష తోటలు

హైదరాబాద్, ఫిబ్రవరి 16— హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో దాదాపు 50 ఎకరాలలో "అనాబ్—ఇ—షాహి" అనే కొత్తరకం ద్రాక్షపండ్ల తోటలు పెంచబడుతున్నవి. ఈ తోటలలో సాలుకు రెండున్నర లక్షల పౌనుల ద్రాక్షపండ్లు ఉత్పత్తి అవుతున్నవి.

ఈ క్రొత్తరకం ద్రాక్షపండ్ల తోటల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖవారు కూడా శ్రద్ధ వహిస్తున్నారు. ద్రాక్షపండ్ల తోటల అభివృద్ధి సంఘం కార్యదర్శి శ్రీ శంకర పిళ్లెగారు నేడు పత్రికా విలేకరులను జంట నగరాలలోని ద్రాక్షపండ్ల తోటలలో కొన్నిటిని చూపించారు.

# ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ అధ్యక్షుల సంఘం ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 16—నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన వివిధ జిల్లాల పంచాయతీ అధ్యక్షుల సంఘాల అధ్యక్షుల, కార్యదర్శుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ అధ్యక్షుల సంఘాన్ని ఏర్పాటు చేయుడానికితీర్మానించబడింది.

తూర్పు గోదావరి జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సుబ్బారావుగారు రాష్ట్ర సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. ఆ సంఘానికి ఉపాధ్యక్షుడుగా శ్రీ పి. రామచంద్రారెడ్డి, కార్యదర్శిగా శ్రీ ఆర్. గురప్ప నాయుడు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ పి. యం. రెడ్డి, కోశాధికారిగా శ్రీ సి. హెచ్. రామకోటయ్యగార్లు ఎన్నుకోబడ్డారు.

రాష్ట్ర సంఘ కార్యవర్గానికి ఎన్నుకోబడిన వారి పేర్లు ఇవి: శ్రీయుతులు పెండ్యాల సత్యనారాయణరావు (ఖమ్మం), బి. హనుమంత రెడ్డి (కర్నూలు), ధర్మలింగేశ్వరరావు (గుంటూరు) ఎన్. రామారావు (పశ్చిమ గోదావరి), పి. వి. రమణ (విశాఖపట్నం), జి. నరసింగరావు (శ్రీకాకుళం.)

## "మన వూరు" నాటక ప్రదర్శనం

తిరుపతి, ఫిబ్రవరి 8— తిరుపతి అమెచ్యూర్స్ అసోసియేషన్‌వారు మొన్న రేణిగుంటలో "మన వూరు" నాటకాన్ని ప్రదర్శించారు. లోకసభ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ రేణిగుంటకు రాగానే ఆయనకు ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ డి. కృష్ణారావు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ యస్. కృష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీ ఆర్. యం. రత్నంగార్లు స్వాగత మిచ్చారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇలా అన్నారు:

"1947 వ సంవత్సరం నుంచి అనేక కార్యక్రమాలను మన ప్రభుత్వం నిర్వహిస్తున్నది. కాని, అవి ప్రజలకు గుర్తుకు యింకా రాలేదు. అందరికి కడుపు నిండా ఆహారం లేదు. అందువల్ల ప్రభుత్వం చేసే కార్యక్రమాలను గుర్తించే మనస్సు లేదు.

"లంకకు రాజైన రావణాసురుని చంపిన రాముని ప్రతిరోజు పూజిస్తున్నాము. కాని, ప్రపంచం లోనే బలిశాలులైన బ్రిటిష్‌వారి వద్దనుండి యుద్ధం చెయ్యకుండా స్వరాజ్యం తెచ్చిన గాంధీజీని యెందుకు మనం పూజించ కూడదో చెప్పండి. మన రాజ్యం బీదవాళ్ల రాజ్యం. నూటికి 90 బీదవాళ్లే. వారి వోట్ల వల్లనే ప్రభుత్వం ఏర్పడింది. అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తున్నాము. ప్రజలు తోడ్పడితే గొప్ప అభివృద్ధి చెందగలము."

నాటకం చక్కగా వున్నదని శ్రీ అయ్యంగార్ ప్రశంసించారు. రాముడుగా శ్రీ యం. రామచంద్రారెడ్డి, రవీంద్రుడుగా శ్రీ డి. రామకృష్ణారెడ్డి, రత్నమ్మగా కుమారి సుమిత్ర, వీరమ్మగా కుమారి సుగుణ, ఆరెమ్మగా కుమారి లీలావతి తమతమ పాత్రలను చక్కగా నిర్వహించారన్నారు.

* * * *

మొన్న తిరుపతిలో ఎన్నుకొనబడిన కొత్త కాంగ్రెసుకమిటీ కార్యక్రమానికి శ్రీ యం.అనంతశయనం అయ్యంగార్ ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రప్రదేశ్ హైవేస్ మంత్రి శ్రీ యం. నరసింగరావుగారు మాట్లాడుతూ ప్రాంతీయ యాభిమానాన్ని అతిక్రమించవలసిందిగా చెప్పారు.

* * * *

చిత్తూరు జిల్లా హరిజన అభ్యుదయ సంఘం ఏర్పాటు గావించబడింది. దానికి శ్రీ శృంగారం అధ్యక్షులుగా, శ్రీ యస్. వెంకటస్వామి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. మొన్న ఈ సంఘంవారు తిరుపతిలో నున్న కొంత ఖాళీ స్థలాలను హరిజన యస్. జి. వోలకు యిండ్లు కట్టుకొనుటకుగాను యివ్వవలసినదిగా అధికారులను కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

## జంషెడ్‌పూర్ కార్మికుల ఆందోళన

జంషెడ్‌పూర్, ఫిబ్రవరి 16— నేడు ఇక్కడ వివిధ పరిశ్రమలకు చెందిన కార్మికులు పెద్ద వూరేగింపు జరిపారు. వేతనాలను హెచ్చించాలని, సర్వీస్ పరిస్థితులను అభివృద్ధి పరచాలని వారు కోరుతున్నారు.

అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నాయకత్వాన గల జంషెడ్‌పూర్ మజ్దూర్ యూనియన్‌వారు కార్మికుల వూరేగింపును ఏర్పాటు చేశారు. ఉక్కు పరిశ్రమ కేంద్రాలైన జంషెడ్‌పూర్, బరన్‌పూర్, కుల్‌టీలలో కార్మికుల కోర్కెల గురించి ఆందోళన జరిపే నిమిత్తం వూరేగింపులు, సభలు జరపాలని చేయబడిన విజ్ఞప్తి ననుసరించి ఇక్కడ ఆ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి.

జంషెడ్‌పూర్ మజ్దూర్ యూనియన్ లో దాదాపు 25 వేలమంది సభ్యులు వున్నారు. తాతా వర్కర్స్ యూనియన్ అను మరొక కార్మిక సంఘం కూడా వున్నది. ఈ సంఘం అఖిల భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అనుబంధం చేయబడింది.

# ఆంధ్ర-మద్రాసు ఆర్థిక సమస్యలు

## నాలుగు రాష్ట్రాలకు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదట

మద్రాసు, ఫిబ్రవరి 15—మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో శ్రీ టి. పురుషోత్తం అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, ఆంధ్రరాష్ట్రం అవతరణ ఫలితంగా మద్రాసు, ఆంధ్రల మధ్య జరగవలసిన ఆర్థిక సంబంధమైన సర్దుబాట్లు ఇంకా పూర్తిగా పరిష్కారంకాలేదన్నారు. ఆయన ఇంకా ఇలా తెలిపారు:—

"1953 సెప్టెంబర్ 30 వ తేదీనాటికి గల పబ్లిక్ అప్పును చెల్లించే సందర్భంలో చార్జీలను తాత్కాలికంగా జనాభా ప్రాతిపదికపై మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకుంటున్నవి. ఈ అప్పును ఆంధ్రరాష్ట్రం చట్టం (1953) లోని 7 వ షెడ్యూల్ ప్రకారం ప్రతి ప్రాంతంలోను పెట్టుబడి పెట్టబడిన సొమ్ములనుబట్టి విభజించవలసి వున్నది. తుంగభద్ర ప్రాజెక్టుపై పెట్టుబడి పెట్టిన సొమ్ము విషయమై ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవి. ఈ విషయమై కొన్ని అంశాలపై ఆంధ్రరాష్ట్రం చట్టంలోని 51 వ నిబంధన ప్రకారం ప్రెసిడెంట్ ఉత్తరువును ఆంధ్రప్రభుత్వం కోరింది. సివిల్ డిపాజిట్లు, ఇతర డిపాజిట్ అక్కౌంట్‌మీద మిగతా అప్పుల విభజన విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నాము."

## కుల్లూరు గ్రామంలో ఏనాదుల కాలనీకి భూమివిరాళం

నెల్లూరు, ఫిబ్రవరి 11—ఆత్మకూరు తాలూకా కుల్లూరు గ్రామంలో గత ఆదివారం ఏనాదుల కాలనీకి జిల్లా ప్లానింగ్ ఆఫీసరు శ్రీ పి. మల్లికార్జునంగారు శంకుస్థాపన చేశారు. ఈ కాలనీ స్థాపన నిమిత్తం శ్రీ అందే చెన్నప్ప శెట్టిగారు ఏడు ఎకరాలభూమి దానం చేశారు. ప్రస్తుతం 40 కుటుంబాలతో ఈ కాలనీ ప్రారంభించబడినది. గాంధీ స్మారక నిధి ద్రవ్య సహాయంతో ఈ కుటుంబాల జీవనోపాధికొరకు చాపల అల్లకం పరిశ్రమ కూడా ప్రారంభించబడింది.

* * * *

గత ఆదివారం సాయంత్రం యిచ్చట తిప్పరాజువారి సత్రంవద్ద శ్రీ బులుసు సాంబమూర్తిగారి నిర్యాణానికి సంతాపం ప్రకటించే నిమిత్తం బహిరంగ సభ జరిగినది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మన్నేపల్లి హనుమంతరావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గండవరపు హనుమారెడ్డి, ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం, చిరతానూరు సుబ్రహ్మణ్యం, సుందరరాజం అయ్యంగార్ (చిత్తూరు) గారలు కీర్తిశేషుల సేవా త్యాగాలను, జీవిత విశేషాలను గూర్చి మాట్లాడారు. సభాంతమున శ్రీ సాంబమూర్తిగారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి తమ సానుభూతి తెలియచేస్తూ తీర్మానం చేశారు.

# 'నిరుపయోగమైన భూములపై నీటి తీరువ పెంచవలదు'

## నెల్లూరుజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తల విజ్ఞప్తి

నెల్లూరు, ఫిబ్రవరి 11—నెల్లూరుజిల్లా ప్రజా సోషలిస్టు పార్టీ కార్యకర్తల సమావేశం గత ఆదివారం నెల్లూరులో శ్రీ టి. చంద్రశేఖర రెడ్డిగారి అధ్యక్షతను జరిగింది.

జిల్లాలోని మెట్ట తాలూకాలలో పంటలు దెబ్బతిని కాటక పరిస్థితులు ఏర్పడినవని, కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ పరిస్థితులను గుర్తించి ఈ ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటిస్తూ, శిస్తు రెమిషన్ యివ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

మరొక తీర్మానంలో జిల్లాలోని నాన్—డెల్టా, మెట్ట తాలూకాలలోని నిరుపయోగమైన భూములపైన, వాణిజ్య పంటల మీద శిస్తులు నీటి తీరువ పెంచడానికి నిరసిస్తూ ఈ హెచ్చింపు కేవలం అన్యాయమని, కాబట్టి కనీసం సోమశిల ప్రాజెక్టు నిర్మించే వరకు యిట్టి పన్నులు రద్దుచేయవలెనని కోరారు.

మార్చి మూడవ వారంలో జిల్లా పార్టీ మహాసభ జరుపుటకు ఆ సందర్భంలో జిల్లా రైతుల సమావేశం, ప్రదర్శనం ఏర్పాటు చేసి అధిక పన్నులు, సోమశిల ప్రాజెక్టు వంటి సమస్యలపై ఆందోళన చేయుటకు కార్యక్రమాన్ని రూపొందించవలెనని ఈలోగా మెమొరాండములపై జిల్లా వ్యాపితంగా సంతకములు సేకరించవలెనని నిర్ణయించారు.

స్వాతంత్ర్య సమర యోధుడు, త్యాగమూర్తి శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణము పట్ల సంతాపం వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేశారు.

# గిరిజనుల సంక్షేమం

## సలహా సంఘం నియామకం

కొవ్వూరు, ఫిబ్రవరి 12—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిగువ పేర్కొన్న సభ్యులతో గిరిజన సలహా సంఘాన్ని ఈ నెల 6 వ తేదీన నియమించినది. మూడేళ్ల పాటు వీరు ఈ సంఘంలో సభ్యులుగా పనిచేయగలరట.

చెయిర్మన్ సంక్షేమ, కార్మిక శాఖా మంత్రి. ప్రస్తుతం సంక్షేమ శాఖా డైరెక్టరుగా మార్చబడిన గిరిజన సంక్షేమ శాఖా డైరెక్టరు హైదరాబాద్, సహకార సంఘాల రిజిస్ట్రార్ హైదరాబాద్ మరి చీఫ్ కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (హైదరాబాద్ (అధికారులు). అనధికారులు (శ్రీయుతులు కె. వీరన్న పడాల్) ఎం. పి. పెదవలస, విశాఖ పట్నం జిల్లా) అద్దాకుల లక్ష్మి నాయుడు (ఎం. ఎల్. ఎ. నాగూరు (శ్రీకాకుళం జిల్లా) బోయిన రాజయ్య (ఎం. ఎల్. సి. (శ్రీకాకుళం జిల్లా), మాచరన మాచిరాజు (ఎం. ఎల్. ఎ.) గంగరాజు మాడుగుల విశాఖపట్నం జిల్లా, గొజ్జల రాము నాయుడు (ఎం. ఎల్. ఎ. శృంగవరపుకోట, విశాఖ పట్నం జిల్లా) కాశీరామ్ (ఎం. ఎల్. ఎ. ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లా), దొడ్డ నర్సయ్య (ఎం. ఎల్. ఎ., ఎల్లందు, ఖమ్మం జిల్లా) శ్రీమతి వాణి రామారావు (ఎం. ఎల్. ఎ., భద్రాచలం, తూర్పు గోదావరి జిల్లా) గార్లు.

కొండజాతుల ప్రతినిధులు : (శ్రీయుతులు కొర్రు ముత్యాలు (పులి రాముడుగూడెం, పోలవరం తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా), జి.ఇ. బహదూర్ (ఆత్మకూరు నందికొట్కూరు తాలూకా, కూర్నులు జిల్లా), మిర్‌శావ్ చందర్ (కేశలాపూర్, ఉట్నూర్ తాలూకా, ఆదిలాబాద్ జిల్లా). చెదల సారపరెడ్డి (కొయిడ, పాల్వంచ తాలూకా, ఖమ్మం జిల్లా), కాక సామయ్య (కన్నాయుల పల్లి, ములుగు వరంగల్ జిల్లా), బుచ్చి లక్ష్మణ్ నాయు సుగాలి (సుగాలి మెట్ట, పుంగనూరు తాలూకా, చిత్తూరు జిల్లా), పొట్లూరి రాఘవులు, రాష్ట్ర యానాది సంఘ సంయుక్త కార్యదర్శి (కొవ్వూరు —కొవ్వూరు తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా) డి. హనుమంత రావు (స్టూవర్టు పురం సెటిల్‌మెంట్, గుంటూరు జిల్లా) గార్లు.

ఈ సంఘసమావేశం మూడు మాసముల కొకపర్యాయం జరుగుతుండట. ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ యస్. నాగప్ప మాజీ శాసన సభ్యులు—కర్నూలు, సంక్షేమ, కార్మిక శాఖా కార్యదర్శి, ప్రీ సంక్షేమ శాఖా డైరెక్టరు హైదరాబాద్, షెడ్యూల్ తరగతుల షెడ్యూల్ ట్రైబ్స్ రీజియనల్ అసిస్టెంట్ కమిషనర్ విశాఖపట్నం, సంక్షేమ శాఖ (డైరెక్టరు, విశాఖ పట్నం)గార్లు సమావేశానికి ఆహ్వానించబడగలరు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయం సిబ్బంది కోర్కెలు

## నిర్ణయాల ప్రకటనల విలంబనకు మజ్దూర్ సంఘం ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 14—పనివారి కోర్కెల విషయంలోను, యిటీవల పనివారు జరిపిన సమ్మె ఫలితంగా ఉత్పన్నమైన సమస్యల విషయంలోను ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు తమ నిర్ణయాలను ప్రకటించడంలో మితిమీరిన విలంబన చెయ్యడం పట్ల సోషలిస్టుల నాయకత్వం లోని ఉస్మానియా విశ్వ విద్యాలయ మజ్దూర్ సంఘం తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చింది.

సంఘం కార్యవర్గం నేడు శ్రీ టి. గోవింద సింగ్ అధ్యక్షతను నేటి సాయంకాలం సమావేశమైనపుడు డిసెంబర్ 27 వ తేదీనాటి వైస్—ఛాన్సలర్ విజ్ఞాపన ఫలితంగానే 44 రోజుల సమ్మె ఉపసంహరించబడ్డదనీ వైస్—ఛాన్సలర్ ఆలోచన చెప్పిన దానికి భిన్నంగా వున్న తమ వైఖరిని విశ్వవిద్యాలయాధికారులు మార్చుకోవాలని సూచిస్తూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

విశ్వవిద్యాలయం కౌన్సిల్‌లో మజ్దూర్ సంఘానికి ప్రాతినిధ్యం వుండాలని కోరుతూ మరొక తీర్మానం ఆమోదించింది.

శ్రీ సింగ్ నేడు వైస్- ఛాన్సలర్‌ను కలుసుకొని సంభాషించిన తర్వాత ఆయన వైఖరి ఎంతమాత్రం అనుకూలంగా లేదని అన్నాడు.

# ప్రభుత్వోద్యోగులకు గృహవసతి

## హైదరాబాద్‌లో ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 16—హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని పోలీసులకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని పబ్లిక్ వర్క్సు శాఖవారు ప్రారంభించారు. ఈ స్కీము ప్రకారం ఇళ్లు నిర్మించడానికి 6,93,800 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

సికిందరాబాద్‌లోని యాకుత్పురా, గోపాలపురంలలో, బేగంపేటలో ప్రభుత్వోద్యోగులకు ఇళ్లు నిర్మించడానికి స్థలాలు నిర్ణయించ బడినవి.

యాకుత్పురాలో 1,62,650 రూపాయలు, గోపాలపురంలో 96,850 రూపాయలు, బేగంపేటలో 4,34,300 రూపాయల ఖర్చుతో ఇళ్లు నిర్మింపబడగలవు. కంట్రాక్టర్లకు స్థలం అప్పగింపబడిన తేదీ నుంచి 15 మాసాలలో ఇళ్ల నిర్మాణం పూర్తి కాగలదని భావింపబడుతున్నది.

కాశీ, బదరీ, కాశ్మీరులు 75 రోజుల యాత్ర.
మద్రాసు సెంట్రల్ నుండి 6—4—58న బయలుదేరును.
1వ తరగతి టిక్కెట్లు 2 భోజనములు, ఉ. టిఫన్, బదరీకి రాను పోను బస్సు ఛార్జీలు రు. 750/—; 3 వ తరగతి రు. 400/—.
స్పెషల్ ప్రోగ్రాం 30-4-58 తేదీ నుండి బదరీ, కాశ్మీరు
35 రోజులలో జరుపబడును. III క్లాసు టిక్కెట్టు 2 వేళల భోజనం, ఉదయం కాఫీ, బదరీ, కాశ్మీరుకు బస్సు రాను పోను చార్జీలు రు. 290/—.
వివరములకు: శ్రీ బాలాజీ యాత్రా స్పెషల్
ప్రొప్రయిటరు, కె. మునిరెడ్డి, ల్యాండ్ లార్డ్.
ఫోన్ నెం. 4 తిరుపతి టెలిగ్రాం "BALAJI"



మీ బిడ్డకు

చంటి పిల్లల జబ్బులు లేకుండా ఉన్నదా?

వాతముచేత కాళ్లు చేతులు కొట్టు కొనుట, పిత్తము, కడుపు ఉబ్బరము, నొప్పివంటివి ఏమీ లేవుకదా? పెరీరావారి గ్రైపెండ్ బిడ్డం ఆరోగ్యాన్ని క్రమపరచును. చంటి పిల్లల జబ్బులు లేకుండా మీ బిడ్డను దీర్ఘాయువుతో ఆరోగ్యవంతంగా చేయగలదని పరిశోధింపబడి కనుగొన్న నివారిణి.

Gripend

గ్రైపెండ్

బిడ్డం ఆరోగ్యాన్ని క్రమపరచును.

ఎల్ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-7

భారత దేశమంతటా స్టాకిస్టులు కావలెను WPZ-I TG



జంకార్ మోడల్ "ప్రిన్స్"

అందమైన ఆకారంలో మధురమైన స్వరము గల రేడియో

6 వాల్వులు 3 బ్యాండ్స్ ఏ సి మెయిన్సుకు ఖరీదు రు. 250/- నికరం.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: జే.ఓ.ఫోన్ కంపెనీ 13, మింట్ స్ట్రీట్, మద్రాసు—3.



ఇటాలియన్ తయారీ




JAYEMS ENGINEERING CO.

26, Erabalu Chetty Street, MADRAS.

Phone: 55137. Gram: "JAYEMS"

— also at —

AHMEDABAD BANGALORE COIMBATORE CALCUTTA NEW DELHI KANPUR BOMBAY NAGPUR SECUNDERABAD LUDHIANA BATALA

R.C.Advt.

LOHAR CHAWL, BOMBAY-2.

ఎల్లోరా ఆర్ట్ ఇండస్ట్రీస్, లోహార్ చాల్, బొంబాయి-2.


## కావలెను

టాటానగర్‌లో మా ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, మద్రాసు.

# క్రీడాలోకం

## తిరిగి బొంబాయి హైదరాబాద్‌ల పోటీ

### జాతీయ ఫుట్‌బాల్ పోటీలో బెంగాల్ ఓటమి

హైదరాబాద్, ఫిబ్రవరి 16—నేడిక్కడ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల అర్ధాంతిమ ఘట్టంలో బొంబాయి బెంగాల్‌ను 2—1 గోలులతో ఓడించి మంగళవారంనాడు అంతిమ ఘట్టంలో హైదరాబాద్‌తో పోటీ చేసే అర్హతను సంపాదించింది.

నిన్నడు కూడా ఈ సంతోష్ ట్రోఫీ పోటీ ఫైనల్సులోనే హైదరాబాద్, బొంబాయి ఆడినవి. హైదరాబాద్ గెలుపొందింది.

నేటి బొంబాయి—బెంగాల్ పోటీలో బెంగాల్ రక్షణ శ్రేణి పటిష్ఠంగా లేదు.

## గడ్డివున్న మార్గంలో 4 నిమిషాల లోపుగా మైలు పరుగు

### ఆస్ట్రేలియనుల అద్భుత ప్రజ్ఞ

పెర్త్, ఫిబ్రవరి 15—గడ్డివున్న మార్గంలో మైలు దూరాన్ని నాలుగు నిమిషాలలోపుగా ఇద్దరు ఆస్ట్రేలియన్ యువకులు పరుగిడి మైలు పరుగు చరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించారు.

హెర్బ్ ఇలియట్ (199), మెర్విలింకాలిన్ (23) మైలు దూరా మూడునిమిషాల 59.6 సెకండులలో గడ్డి మార్గంలోపరుగిడారు. వీరుభయులు లోగడ సిండర్ ట్రాకుపై మైలును నాలుగు నిమిషాలలోపుగా పూర్తిచేసి వున్నారు.

## నిన్నటి ఆటగాళ్ళపై నేటివారి ఆధిపత్యం

### ఢిల్లీ క్రికెట్ పోటీ మొదటి ఇన్నింగ్సులో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—నేటి, నిన్నటి క్రికెట్ ఆటగాళ్ల మధ్య నిన్నటినుంచి జరుగుతున్న క్రికెట్ పోటీ మొదటి ఇన్నింగ్సులో నేటి ఆటగాళ్లు ఎక్కువ పరుగులు చేసి వున్నారు.

నేటి జట్టు 483 పరుగులకు మొదటి ఇన్నింగ్సు పూర్తి చెయ్యగా నిన్నటి జట్టు 350 పరుగులకు ఆల్‌ఔట్ అయినది.

### కతారి సోదరులు చేసిన పరుగులు

నేటి సాయంకాలం ఆట అపుచేసేసరికి స్కోరు యిలా వుంది:

నేటి జట్టు: మొదటి ఇన్నింగ్సు 483.

నిన్నటి జట్టు: మొదటి ఇన్నింగ్సు 350.

(ఏ. ఎస్. హజారి 167, సి. కె. నాయుడు 19, సి. ఎస్. నాయుడు 16, పాటియాలా మహరాజా 28; మదన్ మెహ్రా 121 పరుగులను ఐదు వికెట్లు నష్టపరిచాడు.)

## శ్రీ ఈశ్వరరావుకు సత్కారం

విజయవాడ, ఫిబ్రవరి 15—ఇటీవల కటక్‌లో జాతీయ క్రీడోత్సవంలో వెయిట్ లిఫింగు పోటీలు జరిగినప్పుడు మిడిల్ హెవి వెయిట్ తరగతిలో పాల్గొని నాలుగు కొత్త జాతీయ ప్రమాణాలను (ప్రెస్—280, స్నాచ్—260, క్లీన్ అండ్ జెర్క్—340, మొత్తం 880 పౌనులు) స్థాపించిన శ్రీకామినేని ఈశ్వరరావుగారిని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ప్రత్యేకంగా అభినందించారు. వెయిట్ లిఫింగు ఫెడరేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ హెచ్. ఎస్. కవాసి, ఒక్కరే నాలుగురికార్డులు స్థాపించడంలో గల విశిష్టతను వివరించినమీదట శ్రీ మెహతాబ్ శ్రీ ఈశ్వరరావు గారికి బంగారు పతకమును బహూకరించారు. (ఎ. వి.)

## రాజంపేట పంచాయతీ మాజీ అధ్యక్షుని మృతి

రాజంపేట, ఫిబ్రవరి 12— రాజంపేట పంచాయతీ బోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ యర్రా చెంగల్‌రెడ్డిగారు గుండె జబ్బు వల్ల ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతికి సంతాప సూచకముగా రాజంపేట కోఆపరేటివ్ బ్యాంకి ఒకపూట మూసివేశారు. చేనేతసప్తాహం సందర్భంలో ఈ రోజ జరుగవలసిన వుత్సవాలు, సభ వాయిదా వేశారు.

శ్రీ చెంగల్ రెడ్డియగారు చాలాకాలం రాజంపేట తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులుగా, రాజంపేట కోఆపరేటివ్ టౌన్ బ్యాంకి అధ్యక్షులుగా పనిచేశారు. 12 సంవత్సరాలు స్థానికపంచాయతీ బోర్డు అధ్యక్షులుగా పని చేశారు.

ఈయనకు ఇద్దరు కుమార్తెలు, మనుమలు మనుమరాండ్రు వున్నారు.

కేప్‌టౌన్, ఫిబ్రవరి 15—హింసించి లేదా హింసించగలమని బెదరించి, దోపిడీ చేసినట్లు, ఇళ్లలో కన్నంచేసినట్లు బుజువైనవారికి మరణ శిక్ష విధించడానికై ఉద్దేశించబడిన బిల్లును దక్షిణాఫ్రికా ప్రభుత్వం నేడు ఆమోదించింది.

నేరాలకు దారితీసే దారిద్ర్యంవంటి పరిస్థితులను ఈ బిల్లు తొలగించినందున దీనిని తలపెట్టరాదని ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ కోరింది.

మద్రాసులో ఆదివారం రాత్రి 7-15 గంటలకు తూర్పునుంచి పడమరగా ప్రయాణిస్తున్న అత్యంత ప్రకాశ వంతమైన ఒక వస్తువు కనిపించింది. ఇలా మూడు నిమిషాల సేపు ఈ వస్తువు కనుపించింది. రష్యన్ బాలచంద్రుడై వుండవచ్చునని అనుకుంటున్నారు.



ఇటీవల కటక్‌లో జరిగిన జాతీయ క్రీడోత్సవంలో "మార్చి పాస్ట్"లో ఆంధ్ర ప్రతినిధివర్గం పాల్గొన్నప్పటి చిత్రం. జట్టు నాయకుడు శ్రీ డి. ఆర్. గోపాల్ (ధ్వజం పట్టుకొన్న వ్యక్తి). వెయిట్ లిఫ్టింగ్‌లో నాలుగు రికార్డులు స్థాపించిన శ్రీ కె. ఈశ్వరరావు (నల్ల కళ్ళజోడు వున్న వ్యక్తి)గార్లను కూడా చిత్రంలో చూడవచ్చు

## కాశ్మీర్ ప్రజల దృఢసంకల్పం

### పాకిస్తాన్ ప్రచారంవల్ల మారబోదని శ్రీ కృష్ణమీనన్ వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 16—మతప్రసక్తిరహితమైన రాజ్యాంగాన్ని అనుసరిస్తున్న కాశ్మీర్ ప్రకటించివున్నదని, ఇండియన్ యూనియన్‌లో ప్రవేశించిన కాశ్మీర్ తుదివరకు దానికి కట్టుబడి వుండడానికే స్థిరసంకల్పం కలిగివున్నదని దేశరక్షణ శాఖామంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఇక్కడ అన్నారు.

మతవిద్వేష ప్రచారంద్వారా కాశ్మీర్‌లో శాంతిని భంగపరచడానికి పాకిస్తాన్ ఎంతగా ప్రయత్నిస్తున్నప్పటికీ, కాశ్మీర్ ప్రజలు తమ వైఖరిని మార్చుకొనలేదని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

పాకిస్తాన్ చేస్తున్న ప్రచారం, కాశ్మీర్‌లో బాంబులు ప్రేల్చి, అనేక విధ్వంసక చర్యలను జరిపి శాంతిని భంగపరచడానికి అది చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా నిరర్థకములైనవని కూడా అన్నాడు.

కొత్తగా ఏర్పాటు చేయబడిన కాశ్మీర్ కమిటీ ఆధ్వర్యాన జరుపబడిన బహిరంగసభలో శ్రీ కృష్ణమీనన్ ఉపన్యసించారు. మిత్రరాజ్య సమితిలోని అమెరికా శాశ్వత ప్రతినిధి, భద్రతా సంఘంలోని అమెరికా ప్రతినిధి అయిన శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ ఇక్కడికి వచ్చిన కొద్ది గంటల లోనే ఈ సభ జరిగింది.

కాశ్మీర్ ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు ముస్లిములు అని, అందుచేత కాశ్మీర్ తమకు చెందాలని పాకిస్తాన్ వాదిస్తున్నదని, మన పాత స్నేహితులలో కొందరు కూడా ఈ భ్రమలోపడిపోయినారని, అయితే ఈ ప్రచారం వల్ల కాశ్మీర్ ప్రజలు ఎంతమాత్రం తమ మనస్సులు మార్చుకొనరని కూడా శ్రీ మీనన్ అన్నారు.

ఇండియాలో కాశ్మీర్ పూర్తిగా సంలీనం కాని నాడు కాశ్మీర్ పూర్తిగా అభివృద్ధి గాంచలేదని కాశ్మీర్ ప్రధాని ఇటీవల స్పష్టంగా ప్రకటించి వున్నాడని కూడా ఈ సందర్భంలో శ్రీ మీనన్ వివరించారు.

మిత్రరాజ్యసమితి పెట్టిన షరతులన్నింటినీ పూర్తిగా ఇండియా అమలుజరిపి వున్నందున కాశ్మీర్ సమస్య పరిష్కార బాధ్యత ఇక పూర్తిగా పాకిస్తాన్ పైనే కలదని, ఈ సమస్యా పరిష్కారాన్ని సుగమం చేయడానికై అభివృద్ధి ప్రణాళికల అమలును అయిదేళ్ల వరకు ఇండియా వాయిదా వేసుకున్నదని కూడా ఆయన అన్నారు. ఈ సమస్యా పరిష్కారంలో ఎక్కువ బాధ్యత మిత్రరాజ్యసమితి పైన కూడా కలదని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో దురాక్రమణ జరిపిన పాకిస్తాన్ అక్కడినుంచి లేచిపోవలసిందిగా హెచ్చరించి, దానిని తొలగించవలసిన బాధ్యత మిత్రరాజ్య సమితిదే నని కూడా శ్రీ మీనన్ అన్నారు.

శాంతియుత మార్గాలను అనుసరించడం ద్వారా ప్రత్యర్థులు కూడా సత్యాన్ని గమనించేటట్టు చూడవచ్చునని ఇండియా విశ్వసిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో తన సైన్యాలను వుంచుకొనడానికి తనకు హక్కులు కలదని ఇండియా పట్టుపట్టడం ద్వారా రష్యా, చైనా, టిబెట్‌లతో వాయవ్యాన తనకుగల సరిహద్దు ననురక్షించుకొనడానికి ప్రయత్నిస్తున్నదని, కాశ్మీర్ నుంచి పాకిస్తాన్ సైన్యం తొలగిననాడు, మన సరిహద్దుల మీదుగా చైనా, రష్యా, టిబెట్‌లకు ఒంటెలు వెళ్లే మార్గాలలో తన రక్షణ బలాలను ఇండియా నిలుపుకొనడానికి అవకాశం లభిస్తుందని, అప్పుడు అన్ని సమస్యలను గురించి చర్చించుకొని, శాంతియుతంగా వాటిని పరిష్కరించుకోవచ్చునని ఆయన అన్నారు.

ఇండియా సమైక్యంగా వుండకపోతే, అది ఎంతోకాలం మనజాలదని, భారత ప్రజలు ఎంతోకాలం స్వతంత్రంగా వుండజాలరని దేశంలో మాత్రమే గాకుండా విదేశ ప్రజలకు కూడా ఇండియా నచ్చజెప్పవలసి వున్నదని అన్నారు.

## ఇండియాలో 50 లక్షల మంది పాకిస్తానీలు

తూర్పు పాకిస్తాన్‌లో గల రెండు లక్షల మంది హిందువులను నిర్బంధ సైనిక శిబిరాలలో పెట్టి, అక్కడనుంచి ఇండియాకు బలవంతానపెట్టివేయగలమని ఇటీవల పాకిస్తాన్ ప్రధాని బెదరించిన సంగతిని ప్రస్తావించి, ఇది సవ్యంగా ఆలోచించివేయబడినట్టు ప్రకటన యేనని అనుకున్నప్పటికీ, ఇండియా వచ్చిన పాకిస్తానీలను నిర్బంధ శిబిరాలలో పెట్టాలని ఇండియా ఎన్నడూ అనుకుకొనజాలదన్నారు. దేశ విభజన నాటి నుంచి ఇండియాకు 50 లక్షల మంది పాకిస్తానీలు వలస వచ్చినారని, ఇందులో బహుశా కొందరు వ్యాపారం నిమిత్తం వచ్చితిరిగి వెళ్లడం మరచిపోయి వుండవచ్చునని, వారిని కూడా భారతీయ పౌరుల వలెనే ఇండియా చూడవలెచిందని శ్రీ మీనన్ అన్నారు.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

# ప్రజారోగ్య కార్యక్రమంలో వ్యాధి నివారణ దృక్పథం ప్రాధాన్యం - శ్రీ కర్మార్కర్ వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 16— యూనియన్ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడు అఖిల భారత హైజీన్, ప్రజారోగ్య సంస్థ రజతోత్సవంలో ప్రసంగిస్తూ, ప్రజారోగ్య విషయంలో మన దృక్పథం రోగ నివారణాత్మకంగా వుండాలన్నాడు.

పరిశుద్ధమైన పరిసరాలు, నీటి సరఫరా భద్రంగా జరగడం, ఆరోగ్య కార్యక్రమాలలో ప్రజలు చురుకుగా పాల్గొనడం, ప్రజారోగ్య విధానాలను అవసరమైన సాధన సంపత్తితో అమలు పరచడానికి తగినంత మంది ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ—ఇవి ప్రజారోగ్య పరిస్థితి చక్కబడడానికి సూత్రాలని అన్నాడు.

ఈసంస్థను నెలకొల్పడంలో ఈ సూత్రాలను—ముఖ్యంగా ప్రజారోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం ప్రత్యేకావసరం గమనము—గుర్తించి నట్టేనని ఆయన అన్నాడు. ఈ సంస్థ తర్వాతి అభివృద్ధి చరిత్రకూడా ఈ సంస్థకు ఒక్క భారతదేశంలోనేగాక, ఆగ్నేయాసియా ప్రాంతంలోనే ప్రథమ ప్రజారోగ్య శిక్షణ కేంద్రంగా ఖ్యాతి తెచ్చిందని అన్నాడు. ఆయన యింకా యిలా అన్నాడు:

"ఈ అఖిల భారత హైజీన్, ప్రజారోగ్య సంస్థ ఇతరులకు ఆదర్శప్రాయమైన ఉన్నత ప్రమాణాలను నెలకొల్పక పోయివుంటే, ప్రథమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో ప్రజారోగ్య కార్యక్రమం ఇంత త్వరితగతిని కొనసాగి వుండేదికాదనడం అతిశయోక్తి కాదు.

"రాష్ట్రప్రభుత్వం, కలకత్తా విశ్వవిద్యాలయం, ట్రాపికల్ మెడిసిన్ స్కూలు, కలకత్తా కార్పొరేషన్—వీటి సహకారంతో ఈ సంస్థ కార్యక్రమం అభివృద్ధి కావడం ఈ సంస్థలోని ఉత్తమ లక్షణం. ఆ సంస్థలు ఈ సంస్థకు అండగా నిలిచాయి.

"కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థ స్థాపనను సుసాధ్యం చేసిన రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ వారి దూరదృష్టి, ఔదార్యం కొనియాడవలసినవే. రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ ఈ సంస్థను భారత దేశంలో స్థాపించడం మినహాగా ఇంకేమీ చేయక పోయినప్పటికీ ఆది కృతజ్ఞతా సాత్రమైందే.

"ఈ సంస్థ అభివృద్ధికి ముఖ్యంగా ప్రసూతి, ఆరోగ్యశాఖల అభివృద్ధికి మిత్రరాజ్య సమితి శిశు సహాయ నిధివారు, ప్రపంచారోగ్య సంస్థవారూ చేసిన సహాయం ప్రశంసించదగింది. ఈ సంస్థల నుంచి జరిగిన సహాయం ధన రూపంలోను, వస్తు రూపంలోను కాక ఈ సంస్థ స్థాయిని అభివృద్ధి చేయడానికి నిపుణుల సేవ రూపంలోను జరిగింది.

"ఈ సంస్థ పాఠ్యక్రమంలో దంతవైద్యం, కార్యనిర్వాహక ఆరోగ్యాధికారులకు రిఫ్రెషర్ కోర్సు, ఆరోగ్య విద్యాశిక్షణ కార్యక్రమం విస్తరణ చేర్చదలచాము. ఈ శిక్షణవల్ల రాష్ట్రాలలో ఆరోగ్య విద్యా సమాచార కేంద్రాలు నిర్వహించడం సులువవుతుంది."

## ప్రాంతీయ భాషగా ఉరుదూ పరిగణన

### ఢిల్లీ యు. పి., బీహార్, పంజాబులలో జరగాలని ఉరుదు మహాసభ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—తగినంత మంది ప్రజలు ఉరుదూ మాట్లాడుతున్న ప్రాంతాలలో ఉరుదును భారత రాజ్యాంగం 347 సూత్రం ప్రకారం ప్రాంతీయ భాషగా అధికారరీత్యా ప్రకటించాలని ఇండియా ప్రెసిడెంట్‌ను కోరుతూ అఖిలభారత ఉరుదూ మహాసభ నేడు తీర్మానించింది.

ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, రాష్ట్రాలలో హిందీతోపాటు ఉరుదూ కూడా రాష్ట్ర ప్రభుత్వ భాషగాగాని, ప్రాంతీయ భాషగాగాని ప్రకటించాలని ఈ మహాసభ కోరింది.

తొమ్మిది రాష్ట్రాలలోనూ, యూనియన్ ప్రాంతమైన ఢిల్లీలోను ఉరుదూకు ఇతోధికమైన ప్రతిపత్తి కలిగించాలని ఈ తీర్మానంలో కోరబడింది.

మౌలానా హఫీజురహమాన్ (ఎం. పి.) ఈ తీర్మానం ప్రతిపాదించారు.

యు. పి. నుంచి 25 లక్షల మంది సంతకాలతోను, బీహార్ నుంచి 10 లక్షల సంతకాలతోను నాలుగు సంవత్సరాల క్రితం ప్రెసిడెంటుకు పంపిన మెమొరాండంను ఈ మహాసభ ఈ సందర్భంలో జ్ఞాపక పరచింది. ఆ తీర్మానం కోరింది.

ఉరుదు అభివృద్ధికి పంజాబ్ ప్రధాన పాత్ర వహించింది. నేడు కూడా పంజాబులో ఎక్కువ మంది ప్రజలు ఉరుదును సులువుగా వ్రాయగలరు. ఉరుదు అక్కడ సాహిత్య భాష, ప్రజల భాషగావున్నది. కనుక దీనికి పంజాబులో అధికార పూర్వకమైన పరిగణనకావాలి.

### (1 వ పేజీ తరువాయి)

విభజించాలని పశ్చిమపాకిస్తాన్ శాసనసభచే ఇదివరకే ఆమోదించబడిన తీర్మానాన్ని నేషనల్ అసెంబ్లీలో ఇంతవరకు ప్రతిపాదించనైనా ప్రతిపాదించకపోవడానికి గల కారణాలను నూన్ వివరిస్తూ, ఈ విషయమై తన పార్టీలోనే తీవ్రమైన అభిప్రాయభేదా లేర్పడ్డా యన్నాడు. పశ్చిమ పాకిస్తాన్‌ను ముందున్నట్టే విభజించాలా, వద్దా అన్న విషయమై పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీలోను, నేషనల్ అసెంబ్లీలోను వున్న రిపబ్లికన్ పార్టీ వారు ఏకాభిప్రాయంతో లేరని ఆయన అన్నాడు. ఈ విషయమై ఇప్పట్లో తను తన పార్టీలో చీలికలు కలిగించలేనని, అలా కలిగిస్తే, తను ప్రధాని పదవి నుంచి వైదొలగవలసి వస్తుందని అన్నాడు.

ముస్లింలీగ్‌వారు వేస్తున్న రాజకీయపు ఎత్తులు నూన్‌కు తెలియకపోలేదు. పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీలో 33 మంది రిపబ్లికనులను తమవైపు త్రిప్పుకున్నామని, కనుక సర్దార్ రషీద్ మంత్రివర్గం కూలిపోక మానదని ముస్లింలీగ్ నాయకు లంటున్నారు. వీరిమాటలు నిజమో, అబద్ధమో కాలమే నిర్ణయించాలి. కాని ముస్లింలీగ్ నాయకులు మాత్రం ఒక్క రిపబ్లికనుల పైనేగాక, నేషనల్ అవామీ పార్టీవారిపై గూడా ఎత్తులు పారిస్తున్నారు. ఇటీవల మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్‌భషానీ, లీగ్ నాయకుడు చుంద్రీగర్‌ల మధ్య జరిగిన చర్చలు పూర్తిగా విఫలమైనవని అనడానికి వీలులేదు. కొన్ని నెలల క్రితమే పాకిస్తాన్ పౌరుడై ఇంకా ముస్లింలీగ్ సభ్యుడు కాని ముహమ్మదాబాద్ రాజాసాహెబ్ ఈ సందర్భంలో నిర్వహిస్తున్న పాత్ర కూడా రాజకీయవర్గాలలోవిస్తృతవ్యాఖ్యకుగురిఅయింది.

మౌలానా భషాని ఇటీవల కరాచీకి వచ్చినప్పుడు ప్రధాని నూన్‌తో చర్చించలేదు. కాని, తూర్పు పాకిస్తాన్‌లో అవామీలీగ్ ప్రభుత్వం సూత్రం వుండడానికి వీలులే దంటున్నాడు. ఆ ప్రభుత్వంలో స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరిగే అవకాశం లేదని అంటున్నాడు. తూర్పు పాకిస్తాన్‌లో అవామీలీగ్‌కు ప్రతికూలంగా అన్ని పక్షాల యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గఫ్ఫార్‌ఖాన్ నేడు మాలిక్ నూన్‌తో సంభాషించడం తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌లలో నేషనల్ అవామీ పార్టీ కొత్త పొత్తులకు సూచన కాగలదని రాజకీయ పండితు లంటున్నారు.

నూన్ గ్రహించవలసిన మరొక ముఖ్య విషయమేమిటంటే, ముస్లింలీగు నూతనాధ్యక్షు డెవరు, ఆయన పాత్ర ఏమిటి—అనేది. రిపబ్లికన్ పార్టీలోని కొందరు చుంద్రీగర్‌ను మరల ప్రధానిగా చేయడానికి ప్రయత్నిస్తున్నా రనడం నిజం. వీరు ముహమ్మదాబాద్ రాజాసాహెబ్ ముస్లింలీగు నూతనాధ్యక్షుడు కావాలని ఇష్టపడుతున్నారు. ఈ రాజాసాహెబ్ తను లీగు సభ్యుణ్ణి కానని బహిరంగంగా అంటున్నప్పటికీ, లీగు అధ్యక్ష పదవిని వాంఛించే మౌలానా తమీజుద్దీన్ ఖాన్, మౌలానా అక్రంఖాన్, చౌధురీ ఖలీఖుజ్జమా వంటి వారితో పోటీ చేయవలసి వుంది. ఇంతేకాక మియా దౌలతానాకు లీగులోను, వెలపలను వున్న పలుకుబడి కూడా రాజాసాహెబ్ మనసులో పెట్టుకోవాలి.

వచ్చే లీగు అధ్యక్షుడు నేషనల్ అవామీలీగుతో పొత్తు పెట్టుకుంటాడని కూడా ఇక్కడ చాల వదంతిగా వుంది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను వారు నూతన ప్రభుత్వాలు నెలకొల్పడం కూడ సంభవం. ఖాన్‌అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్ రేపు పత్రికా ప్రతినిధులతో ముచ్చటించిన తర్వాత పెషవర్ వెళ్లుతున్నాడు.

## విపణి వీధి

### నవరసు రేటు

మద్రాసు ఫిబ్రవరి 17—

| | రు. అ. పై. |
|---|---|
| నవరం చిల్లరధం | 72 4-0 |
| హిట్లా బంగారం | 115 8-0 |
| నవాసా బంగారం | 113- 8-0 |
| వెండి 100 తులాలు | 194 0-0 |
| వెండి తులం 1-కి | 1-15-6 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 143-0-0

మొత్తం వెల రెడీ జేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) 290·00

ఆముదం 500 తులుపత్రాల్కు 310·00

సేలం "తామరపూవు" (37½) 27·00

కొబ్బరినూనె 37½ పౌండ్

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 38·00 |
| రాజా బేండ్ | 37 25 |
| ఆరోస్ బ్రేకడ్ | 37·00 |

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

నెల్లికుప్పం 109.00 109.50

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 17—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 191-0-0 |
| పాట్లా బంగారం | 113- 8-0 |
| నవరసు | 71 6-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 17—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 187.12 |
| మైసూరు బంగారం రెడీ | 115.25 |
| నవరసు | 73.00 |

1958 ఫిబ్రవరి 18, మంగళవారం

హేమలంబనామ సంవత్సర మాఘ బహుళ అమావాస్య

అమావాస్య రా॥ 9-9 గంటలవరకు

ధనిష్ఠ రా॥ 10-5 గంటలవరకు

వర్జ్యం: తె॥ 6-3 గంటలనుంచి


ఒకటి కాదు 17 రకాల సువాసనలు మిమ్ము ఉత్తేజపరచి ఆనందపరచగలవు!

17 ఉత్తేజ పరిచే సువాసనలు కలిపి అద్భుతముగా తయారు చేయబడిన పామొలీవ్ నిజంగా మంచి టాల్కం.....ఇది కుటుంబములో వారికందరికి.... మరియు పిల్లలకు కూడ చాలా మంచిది!




పామొలీవ్ టాల్కమ్ డీలక్స్

PTD/G/3



అధికంగా ఉత్పత్తి చేసి ద్వివిధ ప్రయోజనములను సాధించండి.

అధికంగా ఉత్పత్తి చేసి ఇప్పుడు మన ఆహార కొరతను విదేశాల నుంచి దిగుమతిచేయడంద్వారా మనం ఖర్చుపెడుతున్న వ్యయాన్ని ఆదాచేయండి.

ఉత్పత్తి సామగ్రిని అధికంగా తయారుచేసి, పంచవర్ష ప్రణాళికలో ముఖ్యాంశంగా వున్న పరిశ్రమల సంస్థాపనా పథకం సత్వరంగా నెరవేరడానికి తోడ్పడండి.

వాణిజ్యంలోగాని, పరిశ్రమలోగాని అన్ని విషయాలమీద మీకు సలహా ఇవ్వడానికీ, సహాయం చేయడానికీ బ్యాంకులో మేము పూర్తిగా సుసంపన్నులమై వున్నాము.

THE INDIAN BANK LTD. 1907 GOLDEN JUBILEE 1957

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు: నార్త్ బీచి రోడ్డు, మద్రాసు—1.

సెక్రటరి డి. పి. పార్థసారథి

ప్రపంచం అన్ని చోట్లను కరస్పాండెంట్లు కలరు.






జాతీయ ఆర్థిక రక్షణకొరకు మీ చర్మరక్షణకు, త్వరితమైన షేవింగుకు మీకు జెనిత్ బ్లేడ్లు అవసరం

జెనిత్ ట్రాఫిక్ కిన్ బ్లేడ్లు.

ఇండియాలో తయారు చేయువారు: ది హిందు రేజర్ అండ్ బ్లేడ్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 18.

సోల్‌డిస్ట్రిబ్యూటర్లు: జెఫ్రీ మేనర్స్ అండ్ కం. ప్రైవేట్ లి.,

EVEREST GF. 57.12



plato

ప్లాటో పెన్నుతో ఆనందం పొందండి




లక్షలాది ప్రజలు వాడి చూసిన పరీక్షలకు నిలిచింది. విదేశాలలో తయారుచేయబడిన మేలి రకం పెన్నులతో పోటి తాగలదు. ఆకారంలోను, వ్రాయడంలోను కూడా దీటైనది.

లభించేవి:

* అనేక అందమైన రంగులలో
* సిరా పోసుకొనడానికి అనేక విధమైన వసతులలో
* బంగారు పూత పూసిన 14 సిట్. పాళీలు
* రు. 4/- నుంచి రు. 18/- వరకు అనేక ధరలలో లభ్యం కాగలవు

PLATO REGD.

మాత్రేవారి ఉత్పత్తి

వరకువంపంరమైన ఈ వర్తక ప్రత్యేకతలన్నీ ఈ కింది మా డిస్ట్రిబ్యూటర్లతో జరపాలి:

సోల్ డిస్ట్రిబ్యూటర్లు బెస్ట్ ఫౌంటెన్ పెన్ డిపో 79 దేవకరన్ మేన్షన్, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి-2.

Shilpi MP. 533 Tel.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 41
6 పెజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: బుధవారం
19-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటరు: నార్ల వెంకటేశ్వర రావు

801147

### "పులి వుంది సుమీ! జాగ్రత్త!!"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—నేడు లోకసభలో తన రాజీనామా గురించి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటన చేస్తూ, బహు శక్తివంతులైన స్వప్రయోజకులు కలరని, వారికి తను ముందు బలి అయినానని చెబుతూ, జాగ్రత్తగా వ్యవహరించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని ఇలా హెచ్చరించాడు:—

''ఒకసారి నరమాంసాన్ని రుచిచూచిన పులి, తర్వాత మనుష్యులను తప్ప వేరొక జీవిని వేటాడదు. అందుచేత ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించదలచినవారికి ఇదే నా హెచ్చరిక. ఆ పులి విశృంఖలంగా తిరుగుతున్నది. జాగ్రత్త!!''

# "సాక్ష్యాన్ని బట్టి కాక, వూహలను బట్టే చాగ్లా కమిషన్ తీర్పు"

## తిరిగి తనను సాక్ష్యానికి పిలిచివుంటే బాగుండేదని లోకసభలో శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటన

### అయినప్పటికి తన బాధ్యతను కాదనడంలేదని వివరణ

### ప్రభుత్వ విధానాల ప్రకారం ఆఫీసర్లు ప్రవర్తించారేమో సభవారు నిర్ణయించి తీర్పు చెప్పాలని సూచన

(మన విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి—18

ఆర్థిక మంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ టి. టి. కృష్ణమాచారి గారు, నేడు లోకసభలో ప్రకటన చేస్తూ, చాగ్లా కమిషన్ తన ముందుకు వచ్చిన అసలు సాక్ష్యంపై ఆధారపడి కాక, వరసగా కొన్ని వూహల మీద ఆధారపడి, తనను గురించిన నిర్ణయాలకు వచ్చినట్టుగా తాను భావిస్తున్నట్టు చెప్పారు.

చాగ్లా కమిషన్ మరొక రకంగా దర్యాప్తు జరిపివుంటే, మరొక రకమైన నిర్ణయాలకు అది వచ్చివుండేదని కూడా ఆయన అన్నారు. ఉదాహరణకు, తాను చెప్పినదానికి, ఇతర సాక్షులు చెప్పినదానికి మధ్య కానవచ్చిన వ్యత్యాసాల వివరణకుగాను తన వాఙ్మూలాన్ని తిరిగి తీసుకొని వుండవలసిం దన్నారు.

ఆఫీసర్లు ఆమోదించబడిన, లేదా నెలకొల్పబడిన విధానాల ప్రకారం వ్యవహరించారా, లేదా? జీవితభీమా కార్పొరేషన్‌చేత ఇలా షేర్లు కొనిపించడానికి అవసరమైన అనుమతి ముందుగాపొందడం జరిగిందా లేదా'' వంటి విషయాలపై సభవారే తగిన నిర్ణయాలకు రావలసి వుంటుందని అన్నారు.

శ్రీ కృష్ణమాచారిగారు ప్రకటన చేయగలరని తెలిసి వున్నందున, లోకసభ సభ్యులందరూ సభకు హాజరైనారు. ప్రేక్షకుల గ్యాలరీలన్నీ క్రిక్కిరిసి పోయాయి. లోపల కాళీలేక చాలా మంది బయట ఎరసగా నిలబడిపోయారు.

ముంద్రా కంపెనీల షేర్లను జీవితభీమా కార్పొరేషన్ కొనడానికి సంబంధించిన అనేక సంగతులు తనకు తెలియవని రాజీనామా చేసిన ఆర్థిక మంత్రి చెబుతూ వుండగా, సభవారు నిశ్శబ్దంగా వుండి, శ్రద్ధగా శ్రీ కృష్ణమాచారి గారు చెప్పిన విషయాలను విన్నారు.

ఈ వ్యవహారంలో మంత్రిగా తనకు బాధ్యతను రాజ్యాంగరీత్యాను, తదితరంగాను వున్నదానిని తప్పించుకొనడానికి తన ప్రధాన కార్యదర్శిని సాకుగా ఆయన చూపించదలచలేదు. అయితే ఆ బాధ్యతను అంగీకరిస్తూ అందుకు సంబంధించిన మంత్రి రాజీనామా చేయదలచడంగాని లేదా ఆ రాజీనామాను ఆమోదించడంగాని తప్పని సరిగా జరగ నవసరం లేదన్నారు. ఈ విషయాన్ని వివరించడానికి గాను శ్రీ కృష్ణమాచారిగారు ఒక ఉదాహరణను చెప్పగానే సభవారు గొల్లున నవ్వారు.

''ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వ పటేల్ తరఫున చాగ్లా కమిషన్ ముందు వాదించిన శ్రీ కె. యం. మున్షీ మంత్రిగా వున్నప్పుడు, ఆయనకు చెందిన ఆఫీసర్లు కొందరు ప్రాసిక్యూషన్ చేయబడ్డారు. కాని అప్పటి ఆ మంత్రికి రాజ్యాంగరీత్యా వున్న బాధ్యత ఆచరణలో ఏ విధంగాను కానరాలేదు'' అని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

ఈ వ్యవహారంలో తనకుగల వ్యక్తిగతమైన బాధ్యతకు మూడు కారణాలు చెప్పారన్నారు. (1) ఇలాంటి బేరాన్ని మంత్రి సమ్మతిపొందకుండా ఒక కార్యదర్శి జరిపించడమనేది జరగడానికి అవకాశంలేదు. (2) కలకత్తాలోనే మంత్రి వుండగా ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చి వుండవచ్చు. (3) ఆ తరువాత మంత్రి దీనిని కాదనక పోవడాన్నిబట్టి ముందుగా మంత్రి సమ్మతి లేదా ఆమోదం పొందనుకోవడం. కాని ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ పటేల్‌గాని స్టేట్ బ్యాంకి గవర్నరు శ్రీ భట్టాచార్యగాని, తనను నుంచి నిర్దిష్టమైన అనుమతిని కోరడంగాని, యివ్వడంగాని జరిగినదని వారి సాక్ష్యంలో చెప్పలేదన్నారు. చివరకు ఎన్ని షేర్లు, ఏ ధరకు కొనాలని మంత్రికి చెప్పారో కూడా ఈ సాక్షులు వెల్లడించ లేదన్నారు.

#### "బలం కలిగిన ఒకవర్గం"

చాగ్లా కమిషన్ దర్యాప్తు ఫలితంగా, ప్రభుత్వ రంగంలోని సంస్థల నిర్వహణను గురించి బయలుదేరిన వివాదాన్ని శ్రీ కృష్ణమాచారి ప్రస్తావించి ఇలా అన్నారు:—

''పబ్లిక్ రంగానికి కొంత చెడుపేరు కలగలేదని నేను చెప్పబోవడంలేదు. అది కూడా ఈ మధ్యనే రప్పించబడింది. కాని నే నిప్పుడు హెచ్చరికగా ఒక విషయం చెప్పదలుస్తున్నాను. ఆ చెడు పేరును తొలగించడానికి ప్రయత్నించండి కాని, మొత్తంగా ఆ రంగాన్ని ఆవలకు నెట్టివేయడానికి ప్రయత్నించకండి.''

గత రెండుమూడు సంవత్సరాలుగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు నచ్చని వర్గం, ప్రజలలో చాలా పలుకుబడి కలిగిన వర్గం వున్నదనేది కూడా ఈ సభవారు గుర్తించాలని అంటూ శ్రీ కృష్ణమాచారిగారు ఇలా అన్నారు:

''బలం కలిగిన ఈ వర్గం ప్రభుత్వంతో తలపట్టు పట్టడానికి సిద్ధపడడం మాత్రమే కాక, ప్రభుత్వం తన విధానాలను తానే తిరగదోడేటట్టు చేయాలనే అవకాశంకోసం ఎదురు చూస్తున్నది. ఇందుకు జరిగిన సంఘర్షణలో, నాకు కనిపిస్తున్నంతవరకు పలుకుబడి కలిగిన స్వప్రయోజనపరులకు ప్రాతినిధ్యం వహించే ఈ వర్గం, తొలి విజయాన్ని సంపాదించింది. మానవ మాంసభక్షణకు అలవాటుపడిన పెద్దపులి, నిరంతరం మానవ మాంసభక్షణనే కోరుతుంది. అందుకోసమే గాలిస్తూ వుంటుంది. ఇందులో ముందుగా బలిఅయిన నేను, ప్రభుత్వం ఆర్థిక విధానాల పట్ల శ్రద్ధకలవారికి ఒకే ఒక హెచ్చరిక చేస్తున్నాను. ''జాగ్రత్తగా వుండండి. ఈ పులి విశృంఖలంగా వ్యవహరిస్తున్నది.''

ఈ హెచ్చరికతో వున్న తన ప్రకటనను శ్రీ కృష్ణమాచారిగారు 30 నిముషాలలో చదవడాన్ని పూర్తి చేయడంతో సభవారు హర్షధ్వానాలు చేశారు. తన పార్లమెంటరీ జీవితంలో అమోఘమైన 15 సంవత్సరాల మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ శ్రీ కృష్ణమాచారి గారు ఇలా అన్నారు:

''నా జీవితంలో ప్రధాన భాగమైపోయిన, ఇన్ని సంవత్సరాలుగా నా జీవితాని కొక వ్యాపృత్తిగా వుండిపోయిన ఈ రంగంనుంచి నేను విచారం లేకుండా వైదొలగుతున్నానని చెబితే, నేను మానవుణ్ణి అనిపించుకోను. అయితే, నిరుత్సాహంతో వెళ్లిపోతున్నాన మాత్రం నేను చెప్పబోవడం లేదు. ఏదో సాధించాననే సంతృప్తితో, ఈ సభలోను, దాని చుట్టుపట్లను నాతో కలిసి ఉత్సాహంగా, గౌరవంగా పనిచేసిన వారందరి పట్ల కృతజ్ఞభావంతోను నే నిక్కడనుంచి వెళ్లిపోతున్నాను.''

శ్రీ కృష్ణమాచారిగారు ఆర్థిక మంత్రిగా మామూలుగా తొలి వరుస సీట్లలో కూర్చునేవారు. కాని, ఈ రోజున మూడవ వరుసలో కూర్చుని అక్కడినుంచి ప్రసంగించారు. ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్‌కు వెనకగా డిప్యూటీ మంత్రి శ్రీమతి వైలెట్ అల్వాకు ప్రక్కను కూర్చున్నారు.

మామూలుగా ప్రశ్నోత్తరాలు పూర్తికాగానే శ్రీ కృష్ణమాచారిగారు ప్రసంగించగలరనేఅందరూ భావించారు. కాని, సభా కార్యక్రమం మరికొంత వున్నందున అనుకున్న దానికంటె ఇరవై నిముషాలు ఆలస్యంగా శ్రీ కృష్ణమాచారిగారు తమ ప్రకటనను ప్రారంభించారు.

ప్రసంగం పూర్తి అయిన తరువాత శ్రీ కృష్ణమాచారిగారు లాబీలోకి వెళ్లిపోయారు. పెక్కుమంది సభ్యులు ఆయనతో కరస్పర్శ చేశారు. ఆ తరువాత ఆయన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఆఫీసుకు వెళ్లిపోయారు.

#### ప్రకటన పూర్తిపాఠం

మాజీ ఆర్థికశాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి లోక సభలో ప్రకటన చేయడానికి తనకు అవకాశ మిచ్చినందుకు మొదట స్పీకర్‌కు కృతజ్ఞత తెలుపుతూ ఇలా అన్నారు:

''చాల సందర్భాలలో తన తోటి మంత్రులతో అభిప్రాయ భేదాలవల్లగాని, ప్రభుత్వ విధానాలతో ఏకీభవించకగాని రాజీనామా యిస్తున్న మంత్రి తన రాజీనామాను సమర్థించుకుంటూ ఇలా ప్రకటన చేయడం అలవాటైపోయింది. కాని, నా రాజీనామా [illegible] నాకు నా ప్రధాన మంత్రితో గాని, నా తోటి మంత్రులతో గాని అభిప్రాయ భేదం లేదు. అభిప్రాయ భేదం లేదన్న సంగతిని నా రాజీనామాను ఆమోదిస్తూ నాకు వ్రాసిన లేఖలో ప్రధాని స్పష్ట పరచినందుకు కృతజ్ఞుణ్ణి. అయితే, నే నెందుకు రాజీనామా యిస్తున్నాను—అన్న ప్రశ్న ఉదయిస్తుంది.

''జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడులను గురించి చాగ్లా కమిషన్ జరిపిన విచారణ తాలూకు నివేదిక నా ప్రతిపత్తికి, నా కీర్తి ప్రతిష్ఠలకు, నా శీలానికి ఎంతవరకు భంగకరమన్న సంగతిని మొదట చూద్దాం. నన్ను గురించి నాకేమీ బాధ లేదు; ఎందుకంటే నా శీలంపై నివేదికలో చేసిన ఆరోపణలు నా భవిష్యత్తులో ఏమీ మార్పు కలిగించలేవు గనుక. కాని నేను నిర్వహించవలసిన కర్తవ్య మొక్కటుంది. అదేమిటంటే, నేను కూడా సభ్యుడుగా వున్న భారత ప్రభుత్వపు కీర్తి ప్రతిష్ఠలను నిలబెట్టవలసి వుండడం. ఈ దృష్టితో నేను చాగ్లా కమిషన్ నివేదికలోని నాకు సంబంధించిన నిర్ణయాలను గురించి నా అభిప్రాయాలు కొన్ని తెలుపదలచాను.

''చాగ్లా కమిషనును నేను 1958 జనవరి 17 వ తేదీన జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడుల విషయం దర్యాప్తుకోసం నియమించాను. దర్యాప్తులో కమిషన్‌కు అటార్నీ—జనరల్ తోడ్పడాలనే ప్రతిపాదనను కూడా నేను అంగీకరించాను. ఈ కమిషన్ పరిశీలనాంశాలను ప్రారంభంలో నేనే సిద్ధపరచాను. తర్వాత కమిషనర్, అటార్నీ జనరల్ సూచించిన మార్పులతో ఆమోదించాను.

'జీవిత భీమా కార్పొరేషన్ అధికారుల ప్రవర్తనను, ఇండియన్ యూనియన్ ప్రభుత్వం ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవర్తనను గురించి కమిషన్ చేసిన నిర్ణయాలను నేను చర్చించను. కమిషన్ తన నివేదిక ఆఖరులో ప్రభుత్వం అనుసరించవలసిందని సూచించిన సూత్రాలను గురించి కూడా ఏమీ అనను. కాని, తన కింది ఉద్యోగులు తన విధానానికి అనుగుణంగా ప్రవర్తించడం లేదనిగాని, తన ఇష్టానికి, వుత్తరువులకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారనిగాని—మంత్రిత్వ బాధ్యత స్వరూప స్వభావాలు నిర్వచించబడలేదు గనుక—చెప్పుకొనడానికి గూడ మంత్రికి అవకాశ మివ్వక కింది ఉద్యోగుల చర్యలకు మంత్రే పూర్తిగా బాధ్యత వహించాలని కమిషన్ చేసిన వుత్తరువును ఏ మంత్రైనా అంగీకరించడం అసంభవం. ఇంతకూ నేను నాకు సంబంధించిన కమిషన్ నిర్ణయాలను గురించి మాత్రమే ప్రస్తావిస్తాను. ఆ నిర్ణయాలు రెండు భాగాలు: (ఏ) ఈ విషయంలోనా ప్రత్యక్ష బాధ్యత; (బి) రాజ్యాంగరీత్యా నా బాధ్యత.

''ఈ విషయంలో నా వ్యక్తిగతమైన బాధ్యత వుంటుందనడానికి కమిషన్ మూడు కారణాలు చూపింది.

(1) ఈలాటి అసాధారణమైన లావాదేవీని మంత్రి సమ్మతి లేకుండా ఏ సెక్రటరీగాని కొనసాగించడం సంభావ్యంకాదు. (2) మొదట్లోనే కలకత్తాలో ఏదో ఒడంబడిక జరిగివుంటుంది. దీనిలో మంత్రికి కూడా రహస్యంగా కొంత భాగం వుంటుంది. (3) సెక్రటరీ చేసిన పనిని తర్వాత మంత్రి కాదనలేదు గనుక, ఆ పనికి మొదటే మంత్రి సమ్మతించి వుంటారు. మొదటి కారణం సంగతి చూద్దాం. ప్రిన్సిపల్ సెక్రటరీ గాని, శ్రీ భట్టాచార్యగాని—ఏ రిద్దరే ఈ విషయంలో నాకు ఈ సంగతిని తెలిపినట్టు చెబుతున్నవారు—నిర్దిష్టంగా నన్ను అనుమతి

(మిగతా 2 వ పేజీలో)

### దేశ విస్తృతంగా ప్రజోద్యమం

#### కేప్‌టౌన్‌లో శ్వేతేతర జాతి కార్మికుల నిర్ణయం

కేప్‌టౌన్, ఫిబ్రవరి 16—దక్షిణాఫ్రికాలోని శ్వేతేతర జాతి కార్మికులు నేడు కేప్‌టౌన్‌లో సమావేశమై ఇప్పటినుంచి జనరల్ ఎన్నికలు జరిగే ఏప్రిల్ 16 వ తేదీలోపుగా విస్తృత ప్రజోద్యమాన్ని జరిపించాలని సూచిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఇదేవిధంగా దక్షిణాఫ్రికా అంతటా సమావేశాలు జరిగాయి. మార్చి 16 వ తేదీని జోహాన్స్‌బర్గ్‌లో జరుగదగు మహాసభకు యివి తొలి సమావేశాలు. మార్చి 16 వ తేదీ సమావేశంలో ప్రజోద్యమంపై తుది నిర్ణయం తీసుకొనబడగలదు.

జాతి వివక్షణ చట్టాలన్నీ రద్దుచెయ్యబడాలని, కార్మికులను క్షుధార్తి నుంచి కాపాడడానికి రోజుకు ఒక పౌండు కనీసపు వేతనం యివ్వబడాలనీ ఈ తీర్మానం సూచించింది.

ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జోహాన్స్‌బర్గ్ సమావేశం దేశ విస్తృతంగా సమ్మెకు ఆదేశించవచ్చునన్న వార్తలకు జవాబిస్తూ, జోహాన్స్‌బర్గ్ సమావేశమే అటువంటి నిర్ణయాన్ని దేనినైనా చెయ్యగలదని అన్నాడు.

ప్రజోద్యమాల పట్లనే ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌కు విశ్వాసం కలదని కూడా ఆయన అన్నాడు.

## ప్రచారాట్టహాసం లేకుండా శిఖరాగ్ర సభ ఏర్పాటుకు చర్చలు

### —బుల్గానిన్‌కు ఐసెన్‌హోవర్ లేఖ

వాషింగ్టన్, ఫిబ్రవరి 17

ప్రచారాట్టహాసంలేకుండా గోప్యంగా చర్చలు సాగించి, శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు గురించి ప్రస్తుతమేర్పడివున్న ప్రతిష్టంభనను తొలగించవలసిందని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్‌కు వ్రాసిన ఒక లేఖలో అభ్యర్థించాడు.

ఈ లేఖ నేడు మాస్కోలో ప్రభుత్వంవారికి అందజేయబడింది. మరి కొలది గంటలకు వైట్ హౌస్‌లో లేఖ పాఠం వెల్లడి చెయ్యబడింది.

సోవియెట్ ప్రధానికి తనకు మధ్య నడచిన అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు గురించి ఐసెన్‌హోవర్ ప్రస్తావించి ఒకరికొకరు ప్రసంగాలు చేసుకొంటూ వుండడంవల్ల సమస్యను పరిష్కరించగలమా అని తాను ఆశ్చర్యపోతున్నానని శ్రీ ఐసెన్‌హోవర్ చెప్పాడు.

రాయబారులద్వారా, లేదా విదేశాంగ మంత్రుల ద్వారా అభిప్రాయాలు వెల్లడి చేసుకొనడంవల్ల మరింత ప్రయోజనం వుండగలదనే అభిప్రాయాన్ని అమెరికా ప్రెసిడెంట్ వ్యక్తం చేశాడు. ఈ లక్ష్యంతోటే ఈ సమస్యలో ఆసక్తి కల ఇతర దేశాలతో అమెరికా సంప్రతింపులు జరిపి శిఖరాగ్ర సమావేశావకాశాలను అన్వేషిస్తున్నట్లు తెలియజేశాడు.

ప్రాథమికపు ఏర్పాట్లు చెయ్యడంలో తన విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ పాల్గొనగలరని అమెరికా ఆశిస్తున్నట్లు తెలియజేశాడు.

జనవరి 12 వ తేదీ లేఖలో తాను చేసిన ప్రతిపాదనలు, వాటిపై సోవియెట్ ప్రధాని వెలిబుచ్చిన అభిప్రాయాలు గురించి అమెరికా ప్రెసిడెంట్ ప్రస్తావించి, రోదసిపై విజయ సాధన కార్యక్రమాలు శాంతియుత విధానంలో జరగవలెననే తన ప్రతిపాదనను పునఃపరిశీలించవలసిందిగా కోరాడు. రోదసిపై విజయ సాధన యుద్ధ కార్యక్రమాలకు వినియోగించడం ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న కొత్త ప్రమాదంగా వర్ణించాడు.

దురాక్రమణ వాంఛకల యుద్ధోన్మత్తులైన ఇంపీరియలిస్టులచే అమెరికా పరిపాలించబడుతున్నట్లు రష్యా అదే పనిగా ప్రచారం చెయ్యడాన్ని ఆయన నిరసించారు.

#### తొలి వార్తలు

శిఖరాగ్ర చర్చలలో దేనిని గురించి చర్చించడానికి తాము సిద్ధంగా వున్నదీ రాయబారులు ముఖతా తెలియజేయవలసినదిగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఈ వారంలో రష్యాను కోరవచ్చునని అనుకొంటున్నారు. ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సోవియెట్ ప్రధాని మార్షల్ నికోలై బుల్గానిన్‌కు వ్రాసిన లేఖ బహుశా రేపు మాస్కోలో అందజేయబడవచ్చు.

శిఖరాగ్ర చర్చలకు ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరగడం ముఖ్యమని అమెరికా భావించడం లేదని కూడా ఆయన అన్నాడు.

శిఖరాగ్ర సమావేశం ఎజెండాను గురించి రాయబారుల ద్వారా చర్చించుకొనడానికి తాను యిష్టపడుతున్నానని సోవియట్ ప్రధాని యింతకు ముందు సూచించాడు.

ఇక ఉత్తరాలతో పని లేకుండా రాయబారుల ద్వారా ఎజెండా విషయమై ఒడంబడిక కుదురు కోడానికి తగు చర్యలను వెంటనే తీసుకోవలసినదిగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సూచించవచ్చు.

సోవియెట్ ప్రధాని గత డిసెంబరునుంచి ప్రారంభించిన లేఖల మూలంగా శిఖరాగ్ర చర్చలకు అవకాశాలు హెచ్చడానికి కాని, అమెరికా, రష్యాల సంబంధాలు చక్కబడడానికి గాని తోడ్పడలేదనే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అభిప్రాయపడు తున్నాడట.

#### ఇటలీ వైఖరి

రోమ్, ఫిబ్రవరి 15—ఇటలీ ప్రధాని సినార్ అడోనీ-జోలీ సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్‌కు లేఖ వ్రాస్తూ, ముందుగా విదేశాంగ మంత్రుల సమావేశం జరగకుండా శిఖరాగ్ర చర్చలు జరగాలన్న సూచనకు ఇటలీ అంగీకరించగలదని, అయితే అటువంటి చర్చ ఒడంబడికకు దారి తీయగల దనడానికి తగిన సన్నాహాలకు పిదపనే జరగాలని అన్నాడు.

శిఖరాగ్ర చర్చలకు ముందుగా జరిగే రాయబారాలలో ఇటలీ కృషి చెయ్య గోరుతున్నదని కూడా సినార్ జోలీ అన్నాడు.

#### ఫ్రాన్సు పట్టుదల

పారిస్, ఫిబ్రవరి 16—ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ పినో సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోకు ఒక లేఖ వ్రాస్తూ, శిఖరాగ్ర చర్చలకు ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలన్న ఫ్రాన్సు వైఖరిని పునరుద్ఘాటించాడు.

#### హామర్‌షెల్డ్ మధ్యవర్తిత్వం

వాషింగ్టన్, ఫిబ్రవరి 17—శిఖరాగ్ర సమావేశంలో మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్

(మిగతా 8 వ కాలంలో)

## తిరుగుబాటుదారులకు జకార్తా హెచ్చరిక

### —తగిన చర్య గైకొనబడగలదని

జకార్తా, ఫిబ్రవరి 17—

మధ్య సుమత్రాలో శనివారం నాడు "విప్లవ ప్రభుత్వం" స్థాపించిన వర్గాలపై తాము తగిన చర్య తీసుకోగలమని ఇండొనీసియన్ కేంద్ర ప్రభుత్వాధికారులు నేడు యిక్కడ ప్రకటించారు.

అయితే ఈ చర్య ఏదో నిర్దిష్టంగా పేర్కొనబడలేదు. ఆ చర్య విజ్ఞతాపూర్వకమైన ప్రభుత్వ విధానానికి అనుగుణంగానేవుండగలదని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపైనే చర్య తీసుకొనబడగలదనీ ఉద్యోగులు అన్నారు.

ఇదే సమయంలో యుద్ధ తంత్రరీత్యా నేమి, పెట్రోలు గనుల సంపద దృష్ట్యా నేమి ముఖ్యమైన దక్షిణ సుమత్రా విప్లవకారులు కేంద్ర ప్రభుత్వం సంఘర్షణకు తలపడే పక్షాన తాము ఎవరి తరఫున జోక్యం పెట్టుకోబోమని సూచించింది.

దక్షిణ సుమత్రాలోని ఇండొనీసియన్ సేనాని లెఫ్టినెంట్ కర్నల్ బార్లియన్ తన సైన్యాలకు, పౌరులకు కూడా ఒక ఉత్తరువు చేస్తూ ఆ ప్రాంతాన్ని చీలదీయదగు చర్యను దేనినీ తీసుకోవలదని సూచించాడు.

నేడు యిక్కడ వినిపించిన పాలెంబాంగ్ రేడియో వార్తనుబట్టి పొరుగు రాష్ట్రంపై దాడికి స్థావరంగా దక్షిణ సుమత్రా ఉపయోగించుకొనడానికి వారు అంగీకరించబోరని తెలుస్తున్నది.

#### విప్లవ ప్రభుత్వం "లక్ష్యం"

జెనీవా, ఫిబ్రవరి 17—ఇటీవల ఏర్పడ్డ ఇండొనీసియన్ విప్లవ మంత్రివర్గంలోని వాణిజ్య మంత్రి డాక్టర్ డి. సుమిత్రో నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో సమావేశం జరుపుతూ కొత్త ప్రభుత్వం లక్ష్యం ఇండొనీసియన్ వ్యవహారాలలో కమ్యూనిస్టులకు ఎంతమాత్రం జోక్యం లేకుండా చూడడమేనని అన్నాడు.

కమ్యూనిస్టు పార్టీని దీనికోసం బహిష్కరించవలసిన పని లేదనీ, అయితే ఇండొనీసియన్ రాజకీయ వ్యవహారాలలో కమ్యూనిస్టుల పలుకుబడి లేకుండా చెయ్యబడగలదని ఆయన అన్నాడు.

కొత్త ప్రభుత్వం యుద్ధాన్ని అభిలషించడం లేదనీ, ఇండొనీసియన్ ప్రజల శ్రేయస్సుకు అనుగుణమైన రాజకీయ వ్యవస్థను అమలు జరపడానికే తాము కృత నిశ్చయులమై వున్నామనీ, విప్లవ ప్రభుత్వానికి సుమత్రా ఉత్తర, దక్షిణ సెలిబిస్, బోర్నియోలతోడ్పాటు, సాయుధ బలాలలో కొందరి సానుభూతి కలదనీ డాక్టర్ సుమిత్రో అన్నాడు.

లండన్‌లోని షెల్ పెట్రోల్ కంపెనీకి ప్రతినిధి ఒకరు నేడు సుమత్రాలోని విప్లవ ప్రభుత్వ ప్రధాని కేంద్ర ప్రభుత్వానికి డబ్బు చెల్లించవలదని విదేశీ పెట్రోల్ కంపెనీలకు ఉత్తరువు చేసినట్లు వెలువడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ తమకు అట్టి ఆదేశ మేదీ యింకా అందలేదని అన్నాడు.

(8 వ కాలం తరువాయి)

శ్రీ హామర్ షెల్డ్ ఉభయ పక్షాలను సమాధానపరచే ''మధ్యవర్తి''గా వ్యవహరించాలని శ్రీ హెరాల్డ్ స్టాసెన్ నిన్న ఇక్కడ టెలివిజన్‌లో గోష్ఠి జరుపుతూ పేర్కొన్నాడు.

ఈ సమావేశం న్యూయార్క్‌లోని మిత్రరాజ్య సమితి కార్యాలయంలో జరుగవలెనని అటు [illegible], ఇటు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, సోవియెట్ యూనియన్‌లు పాల్గొంటె [illegible] సమ ప్రాతినిధ్య మిచ్చినట్లవుతుందని కూడా ఆయన సూచించాడు.

## ముంద్రా అరెస్టు

### ఢిల్లీలో హోటల్‌లో వుండగా

### మోసం, ఫోర్జరీ నేరారోపణలు: మేజిస్ట్రేటుచే బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

హరిదాస్ ముంద్రాను స్పెషల్ బ్రాంచి పోలీసులు నేటి ఉదయం అరెస్టుచేశారు. జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడుల గురించి చాగ్లా కమిషన్ జరిపిన విచారణలో ముంద్రా సంగతులు అందరికీ తెలిసినవే.

ఢిల్లీలో ఆయన బస చేస్తున్న హోటల్‌కు ఉదయం 6—30 గంటలకు వెళ్లి, పోలీసులు అక్కడే ఆయనను అరెస్టు చేశారు.

మోసం చేసినాడని, నకలు షేర్లు అమ్మినాడని, షేర్ సర్టిఫికెట్లపై ఫోర్జరీలు చేసినాడని ముంద్రాపై నేరారోపణలు జరిగినవి. ఈ ఆరోపణల సందర్భంలోనే ఆయన అరెస్టు చేయబడినట్లు తెలుస్తున్నది.

ఇటీవల కలకత్తా, కాన్పూర్‌లలో గల ముంద్రా ఇళ్లను పోలీసులు సోదా చేసిన సంగతి పాఠకులకు విదితమే. ఢిల్లీలోని ముంద్రా ఏజెంట్ శ్రీ సోధాని ఇల్లును కూడా పోలీసులు నాలుగు రోజుల క్రితం సోదా చేశారు.

#### ముంద్రాకు బెయిల్ నిరాకృతి

నేటి ఉదయం అరెస్టు చేయబడిన ముంద్రాను ఢిల్లీ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో స్పెషల్ పోలీసులు హాజరు పరచగా ఆయనకు బెయిలు ఇవ్వడానికి మేజిస్ట్రేటు నిరాకరించి, పది రోజుల వరకు రిమాండ్‌లో వుంచడానికి ఉత్తరువు జారీ చేశారు.

### కలకత్తా, కాన్పూరు సోదాలు

#### పండిట్ పంత్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— [illegible] కాన్పూరులలో శ్రీ హరిదాస్ ముంద్రా [illegible] స్పెషల్ పోలీసుశాఖ గత డిసెంబర్ 30 వ తేదీన సోదా చేసిందని, ముంద్రా పైన, తదితరులపైన స్పెషల్ పోలీసు దళం కేసులు దాఖలు చేసిందని నేడు లోకసభలో ఒక ప్రశ్నకు హోంశాఖామంత్రి పండిట్ గోవింద వల్లభ పంత్ సమాధానం చెప్పారు.

మోహన స్వరూప్ అడిగిన ప్రశ్నకు హోంశాఖామంత్రి సమాధానం చెబుతూ, తనకు చెందిన కొన్ని కంపెనీల వాటాలకు నకలు వాటాలను ముంద్రా తయారు చేసినాడని ఫోర్జరీలు చేసినాడని, మోసం చేసినాడని ఆయనపై నేరారోపణలు జరిగినవని కూడా వెల్లడించారు.

కలకత్తాలోని ముంద్రా ఆఫీసు, పరికొన్ని కంపెనీలు కూడా సోదా చేయబడినవని, మేజిస్ట్రేటు [illegible] ఈ సోదాలు అన్నీ జరుపబడినవని, [illegible] హోంశాఖామంత్రి అన్నారు.

పోలీసు దర్యాప్తు పూర్తి కాగానే కోర్టులో కేసు దాఖలు చేయబడగలదని, ఇప్పుడు సోదాలో దొరికిన పత్రాల సంగతి వెల్లడించడం దర్యాప్తుకు అవరోధం కాగలదని కూడా ఆయన అన్నాడు.

1946 ఏప్రిల్ 1 నుంచి 1950 మార్చి 31 వ తేదీ వరకూ [illegible] 1958 మార్చి 31 వ తేదీ వరకు [illegible] మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.







డిస్ట్రిబ్యూటర్లు కావలెను

పేరొందిన మా పనామా సిగరెట్లకు మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు స్టేట్సులో, మెయిన్ టౌన్ డిస్ట్రిక్టులలో ప్రాతినిధ్యములేని ఏరియాల యందు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

తమతమ ఏరియాలలో మంచి ఆర్గనైజేషన్, పలుకుబడి, ప్రాతినిధ్యము గలవారే దరఖాస్తు పెట్టుకొనవలెను.

గోల్డన్ టుబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి — 24


"ఉషా"
½" బెంచి డ్రైపు
డ్రిల్లింగ్ మిషను
అన్ని ముఖ్యకేంద్రాలలో
ఏజంట్లు కావలెను.
ఇతర వివరములకు:
ఎస్. ఎస్. ఇంజనీరింగ్ వర్క్సు,
301, తిరువత్తియూర్ హైరోడ్డు,
మద్రాసు—21.
మద్రాసు ఏజంట్లు: లక్ష్మీ ట్రేడర్సు,
15, స్ట్రింగర్ వీధి, మద్రాసు—1.

లూమ్ మరియు
లిమిట్
స్విచ్ లు
నిర్మాతలు:
హిందుస్థాన్ క్లాక్నర్ స్విచ్‌గేర్ ప్రైవేట్
లిమిటెడ్ బొంబాయి


సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
ఆర్మ్ స్ట్రాంగ్ స్మిత్ ప్రైవేట్ లి.,


ఇంగ్లీష్
స్లిప్రింగ్
మోటార్లు
205 హా. ప. వరకు
CHAMPION TRADERS
9, Dalal St, Bombay 1.

ఉత్తమ సిద్ధౌషధ చికిత్సచే
ఉబ్బసము ఆస్త్మా
కడుపునొప్పులకు (నెం.4-6-55)
బహుపాత ఉబ్బసము, దగ్గులు, కడుపులో పుండ్లతోసహా సమస్త శూలలు— 4 వారములలో శాశ్వతముగా నిర్మూలించబడును.
కవరుతో: డా. పి. భీమారావు,
హిమాయత్‌గంజ్ వెన్కా, సుల్తాన్ బజార్,
హైదరాబాద్.


(7 వ కాలం తరువాయి)

ఉద్యోగులకు మధ్యగల సంబంధాలు గురించి 1954 జులై 20 వ తేదీన కామన్సు సభలో జరిగిన చర్చను చదవడం మనందరికీ మంచిది. మంత్రి తన రాజ్యాంగ బాధ్యతలనుంచి తప్పించుకొనేందుకు నా ప్రధాన కార్యదర్శిని అడ్డుగా పెట్టుకొన్నాననే ఆరోపణ నాపై రాకపోతే సంతృప్తికరంగా వుంటుంది.

కొన్ని సంవత్సరాల క్రితం శ్రీ పటేల్ న్యాయవాది శ్రీ మున్షీ ఆధిపత్యంలో వున్న శాఖలో కొందరు ఉద్యోగులపై చర్య తీసుకోబడిందని, కాని అప్పుడు మంత్రిపై కల రాజ్యాంగబాధ్యత ఎట్టి ఫలితాన్ని తేలేదన్న విషయం సభ్యులకు జ్ఞాపకం వుండి వుంటుంది. నేను ప్రధానికి వ్రాసిన లేఖలో నా రాజీనామాను తప్పక ఆమోదించవలసిందని ఒత్తిడి చేయడానికి కారణమిదే. ఈ కారణాలు గురించి ఏవిరాలకుపోను. నావద్దగల సమాచారాన్ని కావాలని నేను లోకసభ సభ్యులకు చెప్పలేదని ఆరోపించబడింది. అప్పుడు నాకీ సంగతులు తెలిసి వున్నప్పటికీ, లేదా లోకసభలో ప్రశ్నలకు సమాధానమిచ్చే నాటికి ఆర్థికశాఖ కార్యదర్శితో చర్చించడానికి నాకు అవకాశం దొరికి వున్నా నేను తప్పక అవి షయాలు చెప్పివుండేవాడిని. అప్పుడు తాత్కాలికంగా ప్రభుత్వ విధానాన్ని ఆర్థిక శాఖ కార్యదర్శి అర్థంచేసుకోవడంలోను, బొంబాయిలో జూన్ 21 నుంచి 25 వ తేదీ లోపల బేరం జరిగిన విధానంలోను ఎక్కడో ఏదో లోపం జరిగి వుంటుంది."

"ఈ సభలోని ఒక స్నేహితుడు నా వద్దకు వచ్చి ప్రభుత్వం ఆర్థిక విధానాలను గురించి నేను చెప్పాలని సూచించాడు. ఆర్థికమంత్రిగా ఆ విధానాలను గురించి నాపై ప్రత్యేక బాధ్యత వుంది. ఇప్పుడు ఆ సంగతి మాట్లాడడం సవ్యంగా వుంటుందని నేను అనుకోను. ఏమైనప్పటికీ చాగ్లా కమిషన్ విచారణ ఫలితంగా దేశంలో ప్రభుత్వం ఆర్థిక విధానాలపై చాలా ఉద్రేకం బయలుదేరింది. ప్రభుత్వం దొడ్డిదోవన జాతీయకరణను అమలు జరపడానికి ప్రయత్నిస్తున్నదని కూడా ఆరోపణ జరిగింది. పరిశ్రమలను ప్రభుత్వం నడుపుతున్న తీరు విమర్శించబడింది. ఇలాంటి ప్రచారంవల్ల ఎట్టి దుష్ఫలితాలు సంభవించజాలవని అనుకోరాదు. అందుచేత పబ్లిక్ రంగాన్ని ప్రభుత్వం విస్తృత పరచదలుచుకున్నపుడు ఇట్టి దుష్ప్రచారం ఫలితం వుండక తప్పదు.

"ఇటీవలనే అవతరించిన పబ్లిక్ రంగం పూర్తిగా మాలిన్య రహితంగా వున్నదని నేను అనను. అయితే, ఈ మాలిన్యాన్ని స్వచ్ఛమైన జలంతో కడిగివేయాలని ఆలా చేయడంలో దీనినే విసర్జించరాదని నేను హెచ్చరిస్తున్నాను.

"మన ఆర్థిక విధానాలలో కొత్తగా తలెత్తిన మరొక విషయం గమనించాలి. రెండు మూడు సంవత్సరాలుగా ప్రభుత్వంఅనుసరిస్తున్నవిధానాలు ఒక వర్గానికి, శక్తిమంతమైన ఒక వర్గానికి తీవ్రంగా ఆశాభంగం కలిగించినవి. ఈ సంగతి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు ననుకుంటాను ఈ వర్గం ప్రభుత్వంచేత తన ఇష్టం వచ్చినటు ఆడించే సమయం ఎప్పుడు వస్తుందా అని మాత్రమేగాక, ఇందుకు ప్రతిఫలంగా ప్రభుత్వం చేత దాని విధానాలన్నింటినీ విసర్జింప జేయుగల తరుణం ఎప్పుడు వస్తుందా అని కూడా ఈ వర్గం ఎదురు చూస్తూ కూర్చుంటుంది. ఈ "యుద్ధంలో" అత్యంత శక్తిమంతమైన ఈ వర్గం మొదటి విజయం పొందినట్టు నాకు తోస్తున్నది. అందుచేత దీని విషయం అతి జాగ్రత్తగా వుండాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 19, బుధవారం

## రైల్వేల అభివృద్ధి

సరుకుల రవాణా మూలంగా రానీ ప్రయాణీకులవల్ల వసూలు కానీ దేశం మొత్తంమీద రైల్వేల రాబడి ఇటీవల కొన్ని సంవత్సరాలనుంచి క్రమంగా పెరుగుతుండడం గమనించదగిన విషయం. ఇట్టి పెరుగుదల దేశ సంపదకు సూచకం. అంతేకాదు; ప్రభుత్వాదాయాన్ని పెంపొందించడంలో రైల్వేలు ఇతోధికంగా సహాయపడడంచేత కూడా రైల్వేల రాబడి పెరగడం సంతోషకారణం.

తరుగుదల రిజర్వు నిధికి 45 కోట్ల రూపాయలను మినహాయించిన తరవాత 1954-55 లో రైల్వేలవల్ల వచ్చిన నికరాదాయం 9 కోట్ల 10 లక్షల రూపాయలు. 1956-57 లో అది 20 కోట్ల 22 లక్షలకు పెరిగింది. వర్తమాన సంవత్సరంలో నికరాదాయం 27 కోట్ల రూపాయలకు మించవచ్చునని అంచనా వేయబడింది. డివిడెండు రూపంగా రైల్వేలు ప్రభుత్వం బొక్కసానికి చెల్లించగల మొత్తం ప్రస్తుతం జరుగుతున్న సంవత్సరంలో 44 కోట్ల రూపాయలనుంచి రాగల సంవత్సరానికి 50 కోట్లకు పెరగగలదు.

రైల్వేలు రవాణాచేయజాలిన సరుకుల ప్రమాణం కూడా క్రమంగా వృద్ధిచెందుతున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక తొలి సంవత్సరంలో మొత్తం 12 కోట్ల 40 లక్షల టన్నుల సరుకును రైల్వేలు రవాణా చేశాయి. రెండవ సంవత్సరంలో అది నూటికి 8 వంతులు పెరిగింది. విశేషించి, ఉక్కు పరిశ్రమ వృద్ధి చెందడంవల్లనేమి, బొగ్గు రవాణా పెరుగుదలచేనేమి పై సంవత్సరం 14 కోట్ల 60 లక్షల టన్నుల సరుకులు రైల్వేల ద్వారా రవాణా కావలసి వుంటాయని అంచనా వేస్తున్నారు.

పోతే, ఇండియాలోని రైల్వేలు చాలావరకు స్వయం పోషకత్వాన్ని సాధించుకొనడం కూడా ముదావహం. రైల్వేలకు కావలసిన వ్యాగనులు, కోచీల నిర్మాణం అంతా మన దేశంలోనే జరుగుతున్నది. ఏవో కొన్ని రకాల ఇంజనులు తప్పితే, మొత్తంమీద విదేశాల నుంచి ఇంజనుల దిగుమతి కూడా ఆపివేయబడింది. గత సంవత్సరం 234 ఇంజనులు, 1,236 కోచీలు, 15,985 వ్యాగనులు నిర్మించబడగా, ఈ సంవత్సరం 258 ఇంజనులు, 1,500 కోచీలు, 16,800 వ్యాగనులు దేశంలో తయారు కాగలవని అంచనా వేస్తున్నారు.

ఇవికాక, ఇండియా స్వాతంత్ర్యం పొందిన పిదప గత పదేళ్లలో కొత్తగా నిర్మాణం చేసిన రైలుమార్గాలైతేనేమి, యుద్ధకాలంలో రద్దు చేయబడిన మార్గాల పునరుద్ధరణ మైతేనేమి మొత్తం 1,630 మైళ్ళ దూరం కొత్త రైలుమార్గం నిర్మించబడింది. కాగా, ఈ సంవత్సరం 500 మైళ్ళలో కొత్తగా రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు. 780 మైళ్ళలో జంట మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు.

దక్షిణ రైల్వేలో ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంత వరకు ఎక్కడెక్కడ జంట మార్గాలు నిర్మించబడుతున్నాయో, ఎక్కడ బ్రాడ్ గేజిని ఏర్పాటు చేస్తున్నారో, ఇతర అభివృద్ధి పథకాలేవో స్థలాంతరంలో వివరంగా ప్రచురిస్తున్నాము.

మీటర్ గేజిని బ్రాడ్ గేజ్‌గా మార్చడం, జంట రైలు మార్గాలను నిర్మించడం, రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చెయ్యడం మొదలైన విషయాలలో ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలన్నీ అత్యవసరమైనవే. అయితే, ఇండియాలో ఉత్తర, దక్షిణ ప్రాంతాలను ఏకం చేసే ముఖ్యమైన రైలు మార్గాలకు కూడలిగా, ఇతర రాష్ట్రాలకు ధాన్యాన్ని సరఫరా చెయ్యవలసిన రాష్ట్రంగా, రైల్వేల అభివృద్ధి విషయంలో ఇదివరకు ఉపేక్షించబడిన ప్రాంతమైన ఆంధ్రదేశం అవసరాలను గమనించిన పక్షంలో ఇంతకంటె విస్తృతంగా అభివృద్ధి ప్రణాళికలను ప్రవేశపెట్టి రాష్ట్రం మొత్తంలో మీటర్ గేజిని బ్రాడ్ గేజిగా మార్చడం, మద్రాసునుంచి వాల్తేర్ వరకు జంట రైలుమార్గం నిర్మించడం అత్యవసరమని విదితం కాక మానదు.

ప్రయాణీకుల సౌకర్యాల నిమిత్తం ఈ సంవత్సరం బడ్జెట్టులో మూడు కోట్ల రూపాయలను ప్రత్యేకించడమేమి, భోజన, ఫలాహార శాలలను రైల్వే శాఖవారే నిర్వహించడమేమి, ప్రయాణీకుల ఛార్జీలలో మార్పులు తలపెట్టక పోవడమేమి సంతృప్తికరమే. అయినా, రైళ్ళలో రద్దీ తగ్గించ లేనంత వరకు, ఎన్ని వసతులు కల్పించినా తక్కువ తరగతి ప్రయాణీకులకు నిజమైన సౌకర్యం చేకూరదు.

రైల్వే శాఖలో లంచగొండితనాన్ని నివారించడానికి గత సంవత్సరం తగు చర్యలు పుచ్చుకొనబడినవనీ, అవినీతికి కారకులైన ఉద్యోగులు దాదాపు 3,500 మందిపై క్రమశిక్షణ చర్య పుచ్చుకొనబడిందనీ రైల్వే మంత్రి వెల్లడించాడు. కాని, ప్రజల సహకారం లేనిది రైల్వేలలో అవినీతి పూర్తిగా నశించడం అసంభవం.

అదేవిధంగా, టిక్కెట్టు లేకుండా రైళ్ళలో ప్రయాణం చేయడాన్ని నివారించడంలో, తగిన కారణం లేకుండా గొలుసు లాగి రైళ్ళు ఆపడాన్ని నిషేధించడంలో రైల్వే శాఖ వారికి రైలు ప్రయాణీకుల తోడ్పాటు అత్యవసరం.

రైల్వేలు ప్రజల సొత్తేకాని, పరాయివారివి కావు. అక్రమంగా రైల్వేలకు నష్టం కలగజేసే వ్యక్తులు ప్రజల సానుభూతికేమి, ఉపేక్షకేమి పాత్రులు కారాదు. ప్రజలు తమ పౌర ధర్మాలను గుర్తించి అక్రమ ప్రవర్తనను అరికట్టడంలో, నేర స్థులను పట్టి ఇవ్వడంలో రైల్వే అధికారులకు తోడ్పడాలి.

## విడుదలకు గోపాల్ గోడ్సే పిటిషన్

### బొంబాయి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తాఖీదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— గోపాల్ వినాయక్ గోడ్సేను ఎందుకు విడుదల చేయరాదో కారణాలు తెలుపవలసిందిగా సుప్రీం కోర్టు కాన్‌స్టిట్యూషనల్ బెంచి నేడు బొంబాయి ప్రభుత్వానికి తాఖీదు పంపింది. ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షత వహించాడు.

బొంబాయి ప్రభుత్వం గోపాల్ గోడ్సేకు గ్రాంటు చేసిన రెమిషన్ల ప్రకారం ఆయనను 1957 జులై 22 వ తేదీన విడుదల కావలసిందని, అధికారులు అలా విడుదల చేయనందున ఆయన తన ఆస్తిని కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడిందని, ఇలా జరగడం రాజ్యాంగం 3 వ సూత్రానికి భంగకరమని ఆయన పెట్టుకున్న దరఖాస్తుపై ఈ తాఖీదు పంపబడింది.

గాంధీ హత్య కేసు నిందితులలో ఒక్కడైన గోపాల్ గోడ్సేకు 1949 ఫిబ్రవరి 10 వ తేదీన యావజ్జీవ కారాగార శిక్ష విధించబడింది. బొంబాయిలోని చట్టాన్ని అనుసరించి యావజ్జీవ కారాగారవాస శిక్ష గడువు 15 సంవత్సరాల శిక్షా కాలం తర్వాత పూర్తయిందని గోడ్సే స్వయంగా కోర్టులో హాజరై తెలిపాడు.

బొంబాయి ప్రభుత్వం గోడ్సేకు 78 నెలల 18 రోజుల రెమిషన్ యిచ్చింది. దీనివల్ల గోడ్సే 1957 జులై 22 వ తేదీకి విడుదల కావలసింది. కాని, బొంబాయి ప్రభుత్వం విడుదల చేయలేదు. కనుకనే బొంబాయి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తాఖీదు పంపింది.



'పోలెండ్‌కు రెండవ దఫాగా అమెరికా ఆర్థిక సహాయం చేస్తున్నది"—వార్త

# శ్రీ టి. టి. కె. ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కోరినట్టుగాని, నేను అనుమతి యిచ్చినట్టుగాని తెలుపలేదు. ఈ యిద్దరు సాకులూ రెండు మంచికంపెనీ వాటాలషేర్లు—అంటే జెస్సప్స్—రిచర్డ్‌సన్, క్రుడ్డాస్ కంపెనీ లవి—నాకు తెలియ జేశామని మాత్రమే అన్నారు. నిజానికి తర్వాత తెలిసినట్టు ఆరు మంచి కంపెనీల వాటాల వరకు సాగిన ఈ లావాదేవీలో కొన్ని షేర్లు నాకు తెలిసినట్టి మేలురకం షేర్లు వంటివికావు. ఈ వాటాల సంగతి నాకు తెలిపినప్పుడు నేను అన్నదల్లా "ఏమీ ఫరవా లేదనే అనుకుంటున్నాను," అని కాని, "జీవిత భీమా కార్పొరేషన్ కొనదలచుకుంటే నా కేమీ అభ్యంతరం లేదు. కాని జాగ్రతగా 'వుండాలి" అని, ప్రిన్సిపల్ సెక్రటరీ సాక్ష్యం వల్ల, భట్టాచార్య సాక్ష్యం వల్ల స్పష్టమైంది. షేర్ల సంఖ్యగాని, వాటి ధరలుగాని వారు నాకు తెలుపలేదని కూడా వారి సాక్ష్యం వల్ల స్పష్టమౌతున్నది. ఈ పరిస్థితిలో జరిగిన లావాదేవీకంతా నా సమ్మతిని తను పొందానని ప్రిన్సిపల్ సెక్రటరీ ఎలా ఊహించగలిగాడో నాకు అర్థం కావడంలేదు. జెస్సప్స్, క్రుడ్డాస్ కంపెనీలు తమ షేర్లను జీవిత భీమా కార్పొరేషన్‌కు అమ్మజూపుతున్నాయని నాకు తెలిసినప్పుడు, వాటాలు కొనడంలో మామూలు పద్ధతి—(ఎ) మార్కెట్టు ధరలకు వాటాలు కొనడం (బి) పెట్టుబడుల పరిశీలక సంఘంతో సంప్రతించడం (సి) భీమాచట్టం 27 (ఎ) సెక్షన్‌లోని నియమ నిబంధనలు అనుసరించడం—అన్న మామూలు పద్ధతి అనుసరించబడకపోవడానికి నాకు కారణాలు కనిపించలేదు. నేను ప్రత్యేకంగా హెచ్చరిక చేసినప్పుడు ఈ మామూలు పద్ధతులు అనుసరించక పోవడానికి కూడా నాకు కారణాలు కనిపించలేదు. ఆ సత్యం అంతర్యమేమిటో నాకు అర్థం కావడంలేదు.

"బొంబాయిలో ప్రధాన కార్యదర్శిని కలుసుకొనడానికి ముందు శ్రీ ముంధ్రా కలకత్తాలో ఏదో ఒక ఏర్పాటుకు వచ్చివుండాలన్న వూహను గురించి చెప్పవలసి వచ్చినప్పుడు నేను రిజర్వు బ్యాంకి గవర్నర్‌తో గాని, ప్రధాన కార్యదర్శితో గాని, స్టేట్ బ్యాంకి చెయిర్మన్‌తో గాని, సమిష్టిగా గాని, వ్యష్టిగా గాని చర్చ జరిపినట్లు కమిషన్ ముందు సూచన చేసిన సాక్షి ఎవరూ లేరు. నిజానికి ప్రధాన కార్యదర్శి మాత్రమేగాక తుదకు శ్రీ ముంధ్రా కూడా ముందుగా సంభాషణలు ఏవీ జరిపివుండలేదని చెప్పివున్నారు.

"ఇక ఆ తర్వాత దీనిని ఖండించలేదన్న మూడవ సంగతి. నేను అలా ఖండించివుంటే ప్రభుత్వానికి, ప్రజాహిత జీవనానికి మహా ప్రమాదకరమైన సంప్రదాయాన్ని ప్రవేశపెట్టినట్లయివుండేది.

"జీవిత భీమా కార్పొరేషన్ ఈ షేర్లు కొనడం, అది జరిగిన కొన్ని మాసాలకు పిమ్మట ఆయుక్తమైన చర్య కావచ్చుననే సంగతి నాకు తెలియని పరిస్థితిలో దానిని నేను ఎలా ఖండించగలనో నాకు బోధ పడడంలేదు. ఏ విషయంలోనైనా ఒక అధికారి చర్యను నిరసించడమనేది దర్యాప్తుకు పిమ్మటనే సాధ్యపడుతుంది. ఈ విషయంలో కమిషన్ నివేదిక అందిన పిమ్మటనే అవసరమైతే అది సంభవమౌతుంది. ఏమైనప్పటికీ ముందుగా నేను యిది కూడదని నివారించలేదు కనక అంగీకరించినట్లు అర్థం కాదనే సంగతిని గురించి సభవారి కాలాన్ని వ్యయపుచ్చదలచుకోలేదు.

"1957 సెప్టెంబర్ నాలుగవ తేదీని, నవంబర్ 29 వ తేదీని, డిసెంబర్ 16 వ తేదీని సభలో చర్చ సందర్భాన ఈ విషయంలో అడిగిన ప్రశ్నలను గురించి నేను సమాధానాలు చెప్పినపుడు ఈ బేరాన్ని గురించిన భోగట్టానాకుతెలుసునని ఒప్పుకోలేదంటున్నారు. నాకు తెలిసినంతవరకు ఆ వైనం అంతా వివరిస్తాను.

"1957 మే మూడవ వారం అంటే 1957—58 బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెట్టిన తర్వాత గాని కార్పొరేషన్ ద్రవ్యం పెట్టుబడులను గురించి నేనుస్వయంగా ఎట్టి శ్రద్ధాసక్తులను వహించి వుండలేదు. అప్పటి మార్కెట్ పరిస్థితిని గురించి విన్న మీదట నేను ప్రధాన కార్యదర్శితో జీవిత భీమా కార్పొరేషన్ ఇండియన్ ఐరన్, తాతా ఐరన్ అండ్ స్టీల్ ఏ. సి. సి. లలో ఈక్విటీ షేర్లను కొనవచ్చునని చెప్పాను. ఈ సంగతి ప్రధాన కార్యదర్శి 1957 మే 21 వ తేదీని భీమా కార్పొరేషన్ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ కామత్‌కు వ్రాసిన లేఖలో సూచించబడింది.

"1957 జూన్‌లో బొంబాయిలో జరిగిన సంఘటనలకు సంబంధించి చాగ్లా కమిషన్ ముందు యివ్వబడిన సాక్ష్యాన్ని గురించి నేను యింతకుముందే సంగ్రహంగా పేర్కొనివున్నాను.

"అప్పటికే కార్పొరేషన్‌కు, స్టేట్ బ్యాంకికి పెట్టుబడులుగల శ్రీ ముంధ్రా కంపెనీలు క్లిష్ట పరిస్థితులలో పడిపోయినవి. ఈ విషయంలో

ఆ సంఘటనలను బట్టి నేను ఏకీభవించానన్న సూచన మొత్తంమీద ఈ బేర మంతటికీ వర్తించజాలదు.

"ఆ తర్వాత 1957 జులై 12 వ తేదీని భీమా కార్పొరేషన్ పెట్టుబడుల జాబితాను తెలుపుతూ ఒక లేఖ వచ్చింది. భీమా కార్పొరేషన్ పెట్టుబడి పెటిన మంచి షేర్లకు సంబంధించిన భోగట్టా నాకు తెలియజేయవలసినదిగా ప్రధాన కార్యదర్శి సూచించిన మీదటనే శ్రీ కామత్ ఈ లేఖ వ్రాశారు. జూన్‌లో కార్పొరేషన్ ముంధ్రా కు చెందిన వేర్వేరు కంపెనీల షేర్లు కొన్న వైనం ఈ జాబితాలో వుండకపోవడం సహజం. ఇది చాలా ముఖ్యమైన లేఖ. ఆ లేఖలోని సంగతులు మాత్రమే నాకు తెలుసు.

### లోకసభలో ప్రశ్న

"1957 సెప్టెంబర్ నాలుగవ తేదీని లోకసభలో అడిగిన ప్రశ్నలను గురించి ఇప్పుడు చెబుతాను. ప్రధాన కార్యదర్శి తరవున వాదించిన శ్రీ మున్షీ ప్రశ్నల విషయంలో అనుసరించబడే సంప్రదాయాన్ని గురించి చెప్పిన దానికి, నాకు తెలిసినంతవరకు ఆచరణలో వున్నదానికి వ్యత్యాసము వుంది.

'వారానికి పార్లమెంటు రెండు సభల లోను నూరు ప్రశ్నలకు పైగా మంత్రి సమాధాన మీయవలసి వుంటాడు. ఇవిగాక తన యితర పనులు చూచుకొవలసివుంటాడు. శ్రీ మున్షీ వర్ణించిన విధంగా ప్రశ్నల పరిశీలన జరగజాలదు. తను చెప్పదలచిన జవాబులు తృప్తికరంగా వుండకపోవచ్చునని తోచినవుడే మంత్రి ప్రశ్నల తాను వ్రాసుకొన్న జవాబుల నోట్సు పరిశీలిస్తాడు. ఆ నోట్సు సరిగా లేకపోతే ఆ ప్రత్యేక ప్రశ్నకు సంబంధించిన ఫైల్ చూస్తాడు. నేను మంత్రిగా వున్నప్పుడు కొన్ని వేల ప్రశ్నలకు జవాబులు చెప్పినపుడు ఫైళ్లు తిరగవేయడం వరకు వెళ్లిన సందర్భాలు చాలా తక్కువ.

"ఈ ప్రత్యేక సందర్భంలో 1957 సెప్టెంబర్ నాలుగో తేదీని ఒక చుక్క పెట్టబడిన గుర్తు నోటీసుగా సమాధానానికి నిర్దేశించబడింది. అనుబంధ ప్రశ్నలు అడిగే అవకాశం కూడా వుంది. కాని యిది ప్రశ్నలకు నియమితమైన కాలంలో అందనందున అనుబంధ ప్రశ్నలేవీ అడగలేదు. ఈ సంగతి కమిషన్‌కు తెలియజేయబడలేదు. కనకనే సమాధానం ప్రశ్నలోని మాటలకు సరిగా అనుగుణంగావున్నప్పటికీ సందిగ్ధంగా వుందని అనడానికి కారణమై వుండవచ్చు.

### లోకసభలో రెండవ ప్రశ్న

"నవంబర్ 29 వ తేదీని అడిగిన రెండవ ప్రశ్నకు నేను పూర్తిగా జవాబు లు యిచ్చాను. వీటిని గురించి కమిషన్ ఈ విధంగా పేర్కొన్నది: "జులై 16 వ తేదీనాటి ఉత్తరం ఆర్థిక మంత్రిత్వ శాఖ దగ్గర వున్నపుడు భీమా కార్పొరేషన్ పెట్టుబడి విధానం నిర్ణయించే బాధ్యత పెట్టుబడి సంఘానిదే అనడం దురదృష్టం. జులై 16 వ తేదీని శ్రీకామత్ వ్రాసిన లేఖలో ఈ సంగతి పెట్టుబడి సంఘానికి తెలియజేయబడినట్లు కనిపించదు."

"జులై 10 వ తేదీ గల లేఖను మీరు చూశారా అన్న ప్రశ్నకు నేను లేదని జవాబిచ్చాను. ఇది జరిగినది జనవరి 22 వ తేదీని. నిజానికి కమిషన్ ముందు ఫైల్ చెయ్యబడిన ఎగ్జిబిట్లు ఫిబ్రవరిలో తిరిగి పంపివేయబడినపుడే నేను ఈ లేఖను తొలిసారిగా చదివాను.

"జాయింట్ సెక్రటరీకి శ్రీ కామత్ లేఖ వ్రాసినంత మాత్రాన సభలో ఆ లేఖలోని అంశాలను అనుసరించి ప్రభుత్వ విధానంపై ప్రకటన చేయవలసిన అవసరం లేదని కమిషన్‌కు చెప్పే అవకాశం నాకు కలగలేదు. ప్రభుత్వ విధానాలను రూపొందించేవారు కార్పొరేషన్ చెయిర్మన్ కాదు. జులై 16 వ తేదీన వ్రాయబడిన లేఖను గురించి నాకు తెలియదు. పెట్టుబడుల కమిటీతో సంప్రతింపులు జరపలేదని నేను బుద్ధిపూర్వకంగా సభకు తెలియజేయలేదని చెప్పడం సబబు కాదు.

"కాని, లోక సభలో రెండవ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ముందు రిచర్డ్‌సన్, క్రుడ్డాస్, జెస్సప్స్ కంపెనీలు ఏవో చిక్కులలో పడినట్టు కలకత్తానుంచి వచ్చిన రిపోర్టును నేను చూశాను. ఈ విషయంలో ఏమి చేయవచ్చునో నేను ప్రధాన కార్యదర్శిని అడిగాను. సెప్టెంబర్ 17 వ తేదీన న్యూఢిల్లీనుంచి విదేశాలకు వెళ్ళాను. నేను అక్టోబర్ ఆఖరులో ఢిల్లీకి తిరిగి వచ్చాను. ప్రభుత్వానికి నివేదిక అందజేసిన తర్వాత నేను నా నియోజకవర్గానికి వెళ్ళాను. తిరిగి నవంబర్ మొదటి వారంలో ఢిల్లీ వచ్చాను.

నేను చర్య తీసుకోవాలనుకున్నాను. అందుకు సంబంధించిన వ్యక్తుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్పొరేషన్ స్టేట్ బ్యాంకీల పెట్టుబడుల రక్షణకు చర్యలు తీసుకున్నాను. కాని, అవి జూన్ 21, 25 వ తేదీల మధ్య జరిగిన వాటాల కొనుగోలుకు దారితీసినవనే విషయాల గురించి నాకు తెలియదు. నవంబర్ 22 వ తేదీనుంచి డిసెంబర్ ఆఖరు వారంవరకు నేను ఢిల్లీలో లేను. అందుచేత ప్రధాన కార్యదర్శినుంచి వివరాలను తెప్పించి, వాటిని అంత బాగా తనిఖీ చేయలేకపోయాను. డిసెంబర్ 15 వ తేదీన పార్లమెంట్‌లో చర్చ వచ్చినప్పుడు ఆ విషయమై వివరాలను సంగ్రహంగా తెలియజేయాలని నేను ఆఫీసర్లను కోరాను. ఆఫీసర్లు అందజేసిన కాగితాలను చదివిన తర్వాత ఆ పెట్టుబడుల గురించి నేను తెలుసుకున్నాను.

"శ్రీ ముంధ్రా కంపెనీలలో వాటాల విషయమై జీవిత భీమా కార్పొరేషన్ జరిపిన బేరాల గురించి నాకు తెలిసిన విషయాలను కూడా ప్రకటిస్తే ప్రయోజనకరంగా ఉండగలదని భావిస్తున్నాను. శ్రీ ముంధ్రా కంపెనీలలో కార్పొరేషన్‌వారు మార్చిలోను, ఏప్రిల్ 5 వ తేదీన, 25 వ తేదీన వాటాలు కొన్న విషయం కమిషన్ తన కార్యక్రమాన్ని ప్రారంభించేవరకు నాకు తెలియదు. అప్పుడు నేను కంపెనీల శాఖలో జాయింట్ సెక్రటరీ, కార్పొరేషన్ పెట్టుబడుల కమిటీ సభ్యుడు అయిన శ్రీ అయ్యంగార్‌ను పెట్టుబడుల కమిటీలో ఎప్పుడెప్పుడు ఏమి జరిగిందో అడిగి తెలుసుకున్నాను. కార్పొరేషన్ జరిపిన బేరాలలో అనుసరించబడిన విధానం విషయమై శ్రీ పారక్ వ్రాసిన "నోట్" గురించి కూడా అప్పుడే తెలుసుకున్నాను. 1957 ఏప్రిల్ 25 వ తేదీన పెట్టుబడుల కమిటీ సలహా లేకుండా జెస్సాప్స్ కంపెనీ వాటాలు కార్పొరేషన్ కొన్న విషయాన్ని కూడా నేనప్పుడు తెలుసుకున్నది అప్పుడే.

"అప్పుడు కూడా శ్రీ ముంధ్రానుంచి సరాసరిగా జెస్సాప్స్ కంపెనీలో 50,000 షేర్లు కొనడానికి సంబంధించిన బేరం జరిగినట్టు నాకు తెలియదు. ఏప్రిల్ 25 వ తేదీన శ్రీ ముంధ్రా నుంచి జెస్సాప్స్‌లో 50,000 వాటాలు కొనడానికి సంబంధించిన బేరం ఢిల్లీనుంచి టెలిఫోన్ ద్వారా యివ్వబడిన ఆదేశాన్ని అనుసరించి, అంటే అప్పుడు కార్పొరేషన్ చెయిర్మన్‌గా కూడా వున్న ప్రధాన కార్యదర్శినుంచి టెలిఫోన్ ద్వారా మేనేజింగు డైరెక్టర్ శ్రీ వైద్యనాథన్‌కు ఆదేశం యివ్వబడిన ఫలితంగా బేరం పైసలైన విషయం కూడా నాకు అప్పుడు తెలియదు. ఈ విషయాలన్నీ నాకు తెలిసివుంటే నా సమాధానాలు వేరుగా వుండేవి.

"అంతే కాదు. జూన్ 21 వ తేదీనుంచి 25 వ తేదీకి మధ్య అంత త్వరగా బేరం జరిగిపోవడం గురించి గాని, శ్రీ ముంధ్రా అప్పును అడగడం గురించి గాని, డిబెంచర్లను కార్పొరేషన్ ఆమోదించడం గురించి గాని, ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోడానికి ఆయన వాగ్దానం చేయడం గురించి గాని కమిషన్ తన కార్యక్రమాన్ని ప్రారంభించే వరకు నాకు తెలియదు."

"1957 సెప్టెంబర్ నాలుగవ తేదీనాటి ప్రశ్నలకు, నవంబర్ 29 వ తేదీనాటి చర్చలోను నేను జవాబు లిచ్చిన సందర్భంలో నాకు తెలిసిన దీనిని కొంతవరకు వివరంగా చెప్పాను. శ్రీ కామత్ నుంచి జులై 16 వ తేదీన శ్రీ కౌల్‌కు వ్రాయబడిన లేఖలోని సంగతులు నాకు తెలిసి వుండాలనే అంచనాపై కట్టబడిన కట్టడం ఈ పరిస్థితులలో కూలిపోవలసి వుంది.

బేరాల వివరాలన్నీ పూర్తిగా తెలిసిన ప్రధాన కార్యదర్శి ఇండియాలో లేడు. 1957 డిసెంబర్ 22 వ తేదీవరకు ఆయన తిరిగి రాలేదు. దీనివల్ల జూన్ బేరంలో మామూలు పద్ధతులకు భిన్నంగా ఏదీ జరిగివుండదని మాత్రమే నేను అభిప్రాయపడుతున్నందున నేను చెప్పిన దానినిమించి కొత్తగా ఏమీ చెప్పడానికి అవకాశం లేదు.

"నేనూ, యితర సాక్షులూ చెప్పిన దానిలో వ్యత్యాసాలు వున్నపుడు స్పష్టీకరించడం నిమిత్తం నన్ను తిరిగి సాక్ష్యానికి పిలిపించివుంటే ఈ నిర్ణయాలు నాకు సంబంధించినంతవరకు యిప్పుడు జరిగిన విధంగా జరిగి వుండేవి కావు. ముందు ఈ దర్యాప్తుకు పార్టీలు ఎవరూ లేరని అన్న కమిషన్ ఆ తర్వాత ముగ్గురు పార్టీ లున్నారనీ, శ్రీ సచిన్ చౌదరి వాదించిన కార్పొరేషన్, శ్రీ మున్షీ వాదించిన ప్రధాన కార్యదర్శి, ఎవరూ ప్రాతినిధ్యం వహించని మంత్రి కలరని కమిషన్ అన్నాడు.

అటార్నీ జనరల్ మొత్తం ప్రభుత్వం తరఫున వాదించినాడని కమిషన్ భావించి, ఆర్థిక మంత్రి తరఫున యింకా ఏమైనా వాదించవలసి వున్నదా? అని విచారించగా ఇంక తాను చెప్పే దేమీ లేదని అడ్వొకేట్ జనరల్ అన్నాడు. ఈ పరిస్థితులలో నాకు వ్యతిరేకంగా చెయబడిన్య నిర్ణయాలకు ఆధారం సాక్ష్యాలు కాక వూహాలని నేను భావించవలసి వస్తున్నది. నేను వెల్లడించిన వాస్తవమైన విషయాలు నా బాధ్యత యెంత

వరకు వున్నదో నిర్ణయించగలవు. ఇవి నాపై బాధ్యత పెట్టవని చెప్పక తప్పదు.

"ఈ ప్రకటన చెయ్యడం నాకేమీ ఆనందదాయకం కాదు. నే నింతవరకు నాతో పనిచేసిన అధికారులను నట్టేట ముంచినట్లు కాని, అందుకు ప్రయత్నించినట్లుకాని నాపై ఆరోపణ లేదని సగర్వంగా చెబుతున్నాను. సివిల్ ఉద్యోగులు సాధారణంగా పని చెయ్యవలసిన పరిస్థితులు, మంత్రులు కీర్తినేకాక అప్పుడప్పుడు అపకీర్తిని పంచుకోవలసి వుండడం నాకు తెలిసిన విషయాలే. ప్రభుత్వపు చర్యలవల్ల నేమి సివిల్ ఉద్యోగులవల్ల నేమి ఇటువంటి అపకీర్తికి పాల్పడవలసి వుంటుంది.

సివిల్ సర్వీస్ సంతటినీ మొత్తంగా తీసుకున్నట్లయితే చాలా సమర్థులైన, దేశభక్తి పూరితులైన ఉద్యోగులు కల నేను వేరే చెప్పనక్కర లేదు.

ఏమిజరిగినా మంత్రి నిస్సందేహంగా బాధ్యత వహించాలనే సిద్ధాంతం ఎప్పుడూ లేదు. మంత్రి బాధ్యత గురించి, మంత్రులకు ఛాయమైన

[మిగతా 1 వ కాలంలో]

## రైలు మార్గాల అభివృద్ధి

### ఆంధ్రలో పథకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—1958—59 రైల్వే బడ్జెట్టులో ఆంధ్ర ప్రాంతంలో 20 లక్షలకు మించి ఖర్చు కాగల కింది కొత్త పథకాలకు తగిన మొత్తాలు కేటాయింపు జరిగాయి. ఇందుకు సంబంధించిన అంకెలు రూపాయలలో వున్నాయి. బ్రాకెట్లలోని అంకెలు మొత్తం ఖర్చును, విడిగా వున్నవి ఈ ఏడాది కేటాయింపులను సూచిస్తున్నవి:

గూడూరునుంచి మనుబోలుకు జంటమార్గం (88) 20.

తలమంచినుంచి మనుబోలుకు జంటమార్గం (143) 53.

తెట్టునుంచి ఉలవపాడుకు జంట మార్గం (60) 20.

ఉప్పుగుండూరునుంచి చినగంజాంకు జంట మార్గం (43) 26.

వేపగుంటనుంచి పుత్తూరుకు జంటమార్గం (47) 33.

పూడినుంచి రేణిగుంటకు జంటమార్గం (69)-48.

రాజమండ్రి—సామర్లకోట, రాజమండ్రి—ద్వారపూడి సెక్షన్‌లు జంటమార్గం (తొలి దశ) (79) 26.

గుడివాడ—భీమవరం, విజయవాడ—మచిలీపట్టణం సెక్షన్, గుడివాడ—భీమవరం సెక్షన్ మీటర్‌గేజ్‌నుంచి బ్రాడ్‌గేజ్‌గా మార్పు (తొలి దశ (200) 26.

విజయనగరం—గోపాలపట్నం జంటమార్గం (వాల్తేరులో స్టోర్ డిపో, యార్డుతోసహా) (380) 70.

ప్రస్తుతం పనులు జరుగుతున్న వానిల 1958—59 బడ్జెట్టులో కేటాయించిన కొత్త మొత్తాలు:

విజయవాడ జంక్షన్ యార్డ్ రిమోడలింగ్—20, రేణిగుంట—గూడూరు సెక్షన్ బ్రాడ్‌గేజిగా మార్పు—27, హంసవరం బ్యాంక్‌వద్ద ప్రక్క మార్గానికి—40.

నరసాపట్నం రోడ్డు—గుళ్లిపాడు—17.

తెనాలి—గూడూరు సెక్షన్‌లో ఉలవపాడు, సూరారెడ్డిపాలెం మధ్య జంట మార్గానికి—15. కడవకుదురు—బాపట్ల—తెనాలి మధ్య జంట మార్గానికి—15, బాపట్ల—తెనాలి మధ్య జంట మార్గానికి—77.

గుంతకల్లు యార్డ్ రీమోడలింగు—4. సిబ్బందికి గృహ వసతికి బెజవాడలో—8, గుంతకల్లులో—2,

## టునీసియాలో ఫ్రెంచి దళాలు

### ప్రపంచ శాంతికి ముప్పు తేగలవని భద్రతా సంఘానికి టునీసియా కొత్త విజ్ఞప్తి

న్యూయార్క్, ఫిబ్రవరి 17—తమ దేశంలో ఫ్రెంచి దళాలు వుండడం తమ దేశ భద్రతకు, ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా వున్నదని టునీసియా నేటి రాత్రి ఆరోపించింది.

ఫ్రాన్సుపై భద్రతా సంఘానికి చేసిన ఫిర్యాదును పొడిగిస్తూ టునీసియన్ ప్రతినిధి వర్గం భద్రతా సంఘానికి ఇంకొక వుత్తరం వ్రాసింది. "అల్జీరియా యుద్ధం" గురించి టునీసియాలో ఫ్రెంచి దళాలు వుండడం గురించి చర్చించవలెనని అందులో కోరింది.

తమ వివాదాన్ని పరిష్కరించడంలో అమెరికా తన పలుకుబడిని వినియోగించడానికి టునీసియా, ఫ్రాన్సులు అంగీకరించినమీదట ఈ లేఖ వ్రాయబడింది.

టునీసియా ఫిర్యాదు పరిశీలనకు భద్రతా సంఘం రేపు సమావేశం కానున్నది.

### బ్రిటన్ మధ్యవర్తిత్వం

టునీసియా ప్రతినిధి క్రింది ప్రకటన చేశాడు: "నేటి వుదయం రాయబారి శ్రీ మోంగ్లి స్లిమ్ శ్రీ వాడ్స్‌వర్త్, సర్ పియర్సన్ డిక్సన్‌లను కలుసుకొని టునీసియన్—ఫ్రెంచి వివాద పరిష్కారానికి అమెరికన్, బ్రిటిష్ ప్రభుత్వాలు తమ పలుకుబడిని వినియోగించడానికై చేసిన ప్రతిపాదనల గురించి చర్చించాడు.

"మధ్యాహ్నం శ్రీ స్లిమ్ భద్రతా సంఘం అధ్యక్షునికి ఫిబ్రవరి 13 వ తేదీన అందజేసిన మెమొరాండంకు వివరణగా కొత్త లేఖను అందజేశాడు"

### ఫ్రాన్సుకు టునీసియా హెచ్చరిక

పారిస్, ఫిబ్రవరి 17—టునీసియాలోని ఫ్రెంచి దళాలు తమ బారకాసులను దాటి తోసుకురావడానికి ప్రయత్నించే పక్షంలో బల ప్రయోగంతో దాని నెదుర్కొనవలసి వుంటుందని టునీసియా ప్రెసిడెంట్ బోర్గీబా నేడు హెచ్చరించాడు.

అమెరికా మధ్యవర్తిత్వ ప్రతిపాదన గురించి ఆయన ప్రస్తావించి యిలా అన్నాడు:

"అమెరికా మధ్యవర్తిత్వ ప్రతిపాదనను ఫ్రాన్సు ఆమోదించే పక్షంలో భద్రతా సంఘానికి చేసిన ఫిర్యాదును టునీసియా ఉపసంహరించుకోగలదు. బైజెర్టా స్థావరాన్ని ఫ్రెంచివారికి ప్రాతినిధ్యం లేని ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ దళాలు నిర్వహించడం విషయమై కూడా చర్చించడానికి నేను సిద్ధమే."

టునీసియాలోని ఫ్రెంచి దళాలను ఉపసంహరించుకోడానికి ఫ్రాన్సు అంగీకరించవచ్చుకాని బైజెర్టాను వదులుకోడానికి గాని, ఇతర ఉత్తర అట్లాంటిక్ దళాలు దానిని నిర్వహించడానికి గాని అది అంగీకరించకపోవచ్చునని తలంచబడుతున్నది.

జమ్ము—కాశ్మీర్ రాష్ట్రంలోకి సరుకులను దిగుమతి చేసుకునే వ్యాపారుల వద్ద నుంచీ, వాణిజ్య మండలుల నుంచీ వచ్చిన అభ్యర్థనలను పురస్కరించుకొని వారు దిగుమతి లైసెన్సుల కోసం పెట్టుకునే దరఖాస్తులను స్వీకరించడానికి గడువును 1958 ఫిబ్రవరి 15 వ తేదీ నుంచి మార్చి 15 వ తేదీ వరకూ పొడిగించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

## ఉత్తమ చిత్రాలకు నగదు బహుమతులు

### నిర్మాతలను ప్రోత్సహించే నిమిత్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—ఉన్నత సాంకేతిక ప్రమాణాలు, విద్యా, సాంస్కృతిక విలువలు గిగిన ఉత్తమ చలన చిత్రాలను తయారు చేయడానికి నిర్మాతలను ప్రోత్సహించే నిమిత్తం కథా చిత్రాలు, బాలల చిత్రాలు, వార్తా చిత్రాలు అనే మూడు వర్గాలలోను ప్రథమ ద్వితీయ స్థానాలను గెల్చుకున్న రెండు చిత్రాలకు ప్రతి సంవత్సరం నగదు బహుమతులు యివ్వడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ బహుమతుల కేంద్ర సంఘంవారు 1957 ఏప్రిల్‌లో చేసిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం జరిగింది. డాక్టర్ శ్రీ డి. దేశముఖ్ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్రపతి సువర్ణ పతకాన్ని గెల్చుకున్న ఉత్తమ కథా చిత్రానికి, ప్రధాని సువర్ణ పతకాన్ని గెల్చుకున్న ఉత్తమ బాలల చిత్రానికి చెరి 25,000 రూపాయలు నగదు బహుమతి యివ్వబడుతుంది. అఖిలభారత ప్రశంసాపత్రాన్ని పొందిన ఉత్తమ కథా చిత్రానికి, ఉత్తమ బాలల చిత్రానికి చెరి 12,500 రూపాయలు నగదు బహుమతి యివ్వబడుతుంది. రాష్ట్రపతి సువర్ణ పతకాన్ని పొందిన ఉత్తమ వార్తా చిత్రానికి 5,000 రూపాయలు. అఖిలభారత ప్రశంసాపత్రాన్ని పొందిన వార్తా చిత్రానికి 2,500 రూపాయలు నగదు బహుమతులు యివ్వబడుతాయి. 1958 ఏప్రిల్‌లో చలన చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు యివ్వబడనున్నాయి. అప్పటినుంచి నగదు బహుమతులు ప్రవేశపెట్టబడగలవు.

## గాంధీజీ పేర శాంతి సంస్థ

### స్థాపనకు ప్రత్యేక సంఘం నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—నేడిక్కడ జరిగిన గాంధీ జాతీయ స్మారక నిధి ట్రస్టీల వార్షిక సమావేశంలో గాంధి శాంతి సంస్థను (గాంధి పీస్ ఫౌండేషన్) ను నెలకొల్పడంకోసం ఉన్నతాధికార సంఘాన్ని నియమించడానికి నిశ్చయించబడింది.

ఈ సమావేశానికి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షత వహించాడు. ప్రధాని నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్, యూనియన్ మంత్రులు పండిట్ పంత్, శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ జగజీవన్‌రామ్ పాల్గొన్నారు.

# ఆలిండియా సర్వీసులతో కాశ్మీర్ ప్రాంతానికి చెందినవాటి లీనీకరణ

## -రాజ్య సభలో పండిట్ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

ఇతర రాష్ట్రాల లెక్కలపై సంపూర్ణాధిపత్యాన్ని కలిగి వున్నట్టుగానే ఇక మీదట కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన లెక్కలపై కంప్ట్రోలర్, ఆడిటర్-జనరల్ సర్వాధిపత్యాన్ని కలిగి వుండగలరని నేడు రాజ్య సభలో హోంశాఖామంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ ప్రకటించారు.

కాశ్మీర్‌లోని ఉద్యోగులను కూడా ఇతర రాష్ట్రాలలోని ఉద్యోగులతో పాటు చేర్చి, దేశం మొత్తానికి ఒకే సర్వీసును ఏర్పాటు చేయడానికి కూడా నిర్ణయించబడిందని పండిట్ పంత్ వెల్లడించారు.

పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రెసిడెంట్ చేసిన ప్రసంగంపై జరిగిన చర్చకు హోంశాఖా మంత్రి సమాధానమిస్తూ కాశ్మీర్‌కు చెందిన పరిస్థితి తొందరపాటుతో తెచ్చిపెట్టినట్టిది కాదని, ఇండియాలో కాశ్మీర్ అవిచ్ఛిన్నమైన భాగమని, ఎప్పటికీ అది ఇండియా అంతర్భాగంగానే వుండగలదని అన్నారు.

ఇదే కాశ్మీర్ ప్రజల కృతనిశ్చయమని, దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలవలెనే వారితో బాటుగా అభివృద్ధినందడానికి వారు కృతనిశ్చయులై వున్నారని పండిట్ పంత్ అనగానే సభ్యులందరు హర్షధ్వానాలు చేశారు. కాశ్మీర్‌లో జరిగిన సంఘటనలు అన్నీ లోగడ జరిగిన సంఘటనల ద్వారా పొడసూపిన అనుమానాలను తొలగించుతున్నవని, ఇండియాలో పాటియాలా విలీనమైనట్టుగానే కాశ్మీర్ కూడా విలీనమైనదని అన్నారు.

ఒకప్పుడు జాతీయతను ఉద్బోధిస్తూ జాతిద్వయ సిద్ధాంతాన్ని తీవ్రంగా ఖండిస్తూ వచ్చిన షేక్ అబ్దుల్లావంటి వ్యక్తి ఇప్పుడు ఆ సూత్రాల ప్రాతిపదికలకే విరుద్ధంగా మాట్లాడడం విచారకరమన్నారు. అబ్దుల్లా లోగడ కోరిన కోర్కెనే కాశ్మీర్ ప్రజలు అమలు జరిపినారని, అంతకుమించి వారేమీ చేయలేదని కూడా పండిట్ పంత్ అన్నారు.

డిటెన్షన్‌నుంచి విడుదలైనప్పటినుంచి అబ్దుల్లా చేస్తున్న ప్రసంగాలపై అధికారవైఖరిని వెల్లడించింది ఇప్పుడే.

పార్లమెంట్ అభిప్రాయం ప్రకారమే డిటెన్షన్‌నుంచి షేక్ అబ్దుల్లా విడుదల గావించబడినాడని వివరించి, ఒకప్పుడు జాతీయతావాదాన్ని ఎంతో గట్టిగా సమర్థించిన అబ్దుల్లా వెనుక తను వాదించిన సూత్రా లన్నింటినీ దిగమ్రింగడం విచారకరమని పండిట్ పంత్ అన్నారు.

అబ్దుల్లా కోరికపైనే కాశ్మీర్ ప్రజలు ఇండియన్ యూనియన్‌లో—కాశ్మీర్ ప్రవేశానికి సమ్మతించినారని వివరిస్తూ, ప్రభుత్వంపైన ఆయనా అబ్దుల్లాకు ఎలాంటి మనస్తాపం వున్నా, ఇంతవరకు తను వాదిస్తూ వచ్చిన సిద్ధాంతాలను విడనాడడానికి అది తగిన కారణం కాజాలదని హోంశాఖా మంత్రి అన్నారు.

షేక్ అబ్దుల్లా సలహా కావాలని అడిగితే తప్ప ఆయనకు సలహా నివ్వాలన్న అభిప్రాయం తమకులేదని, ఆయన అడగనిదే సలహానిస్తే దానిని ఆయన పాటించగలడని అనుకోడానికి వీలులేదని, అందుచేత నిర్ణయించుకోవలసింది షేక్ అబ్దుల్లాయేనని కూడా పండిట్ గోవిందవల్లభ పంత్ అన్నారు.

### పంజాబ్ పరిస్థితి

పంజాబ్ పరిస్థితిని గురించి హోంశాఖా మంత్రి మాట్లాడుతూ పరస్పర సౌభ్రాతృత్వం, స్నేహభావం వృద్ధిగాంచగల వాతావరణాన్ని సృష్టించవలసిందిగా ఇందుకు సంబంధించిన వర్గాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

మద్రాసు రాష్ట్రంలోని రామనాథపురం జిల్లాలో జరిగిన సంఘటనలను గురించి ప్రస్తావించి, ఏ కులంవారినైనా హింసనుంచి రక్షించడం ప్రభుత్వం కనీస ధర్మమని, ఈ ధర్మాన్ని నిర్వర్తించలేనపుడు అది ప్రభుత్వం కాజాలదని అన్నారు.

ప్రెసిడెంట్ ప్రసంగంపై జరిగిన చర్చకు హోంశాఖా మంత్రి పండిట్ పంత్ రాజ్యసభలో సమాధానమిస్తూ వుండగా స్వతంత్ర సభ్యుడు శ్రీ హెచ్. డి. రాజా అడ్డు తగిలి, ఇండియాలో కాశ్మీర్ విలీనం గురించి స్పష్టమైన ప్రకటన చేయాలని, ఐక్యరాజ్యసమితికి ఇండియా చేసిన ఫిర్యాదు ఉపసంహరించుకోవాలని అన్నారు.

ఇండియా ఫిర్యాదు నుపసంహరించుకోనవలసిన అగత్యం లేదని, కాలక్రమేణా ఆ ఫిర్యాదు చచ్చుబడిపోగలదని హోం శాఖా మంత్రి అన్నారు.

ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమణలో వున్న కాశ్మీర్ భూభాగాన్ని బలవంతాన స్వాధీనపరుచుకొనే అవకాశం కలదా అని శ్రీ జస్వంత్‌సింగ్ (డెమొక్రాట్) ప్రశ్నించారు.

ఇందుకు సమాధానం చెబుతూ పండిట్ పంత్ ఇలా అన్నారు:—

"శాంతియుత మార్గాలనే మనం విశ్వసిస్తున్నాము. సైనిక చర్యలకు తలపడాలని ఎన్నడూ మనం అనుకొనలేము, అనుకోబోము. సైనిక చర్యలకు దిగడమే మన విధానమై వుంటే అనేక పర్యాయాలు క్రితమే ఆరగంటలో గోవాను ఆక్రమించుకొని వుండేవాళ్లము. కాని, శాంతిపైన, శాంతియుత మార్గాలపైన మనకు పూర్తి విశ్వాసం వుంది. ఇతర దేశాలు కూడా వీటిని అనుసరించాలని మనం చెబుతున్నాము. కొన్ని దేశాలు మన పంచశీలను ఆమోదించినవి కూడా. మనమే అందుకు విరుద్ధంగా వ్యవహరించడం ఎంత అపచారమో చూడండి."

మిత్రరాజ్యసమితి ప్రతినిధి డాక్టర్ గ్రాహంకు ఇండియా ప్రభుత్వ మేమి సమాధాన మిచ్చిందని [illegible] హోంశాఖా [illegible]

[illegible] వార్తా ఖరలు

[illegible] పెట్టినవని, విదేశ ద్రవ్యమారక [illegible]

పాలధ్యం కొరతగా వున్నప్పటికీ, మనీ మార్కెట్ పరిస్థితి కొంత సుగమంగా వున్నదని అన్నారు.

అయితే, ఇంతమాత్రంచేతనే మనం సంతృప్తి చెందడానికి వీలులేదని, ఉత్పత్తిని అత్యధికం చేయడానికి మనకు శక్తి వున్నంతవరకు కృషి చేయవలసి వున్నదని అన్నారు. ప్రయివేట్, పబ్లిక్ పరిశ్రమలు రెండూ పరస్పర సహకారంతో అధికోత్పత్తి సాధనకు కృషి చేయాలని, ఇవి ఒకదానికొకటి విరుద్ధమైన ప్రయోజనాలు కలిగి వున్నట్టివి కావని కూడా అన్నారు.

అధికంగా ఆహారోత్పత్తికి ప్రాధాన్యం కావాలని సూచిస్తూ, ద్వితీయ ప్రణాళిక విజయం, దేశ భవిష్యత్తు కూడా అధికాహారోత్పత్తిపైనే ఆధారపడి వున్నవని అన్నారు.

ధరలను స్థిరీకరింపజేయడానికి ప్రభుత్వం అనేక చర్యలను తీసుకున్నదని, దేశంలోని ప్రతి ప్రాంతానికి తగినంత ఆహార పదార్థాలను సరఫరా చేయడానికి కూడా అది చర్యలను తీసికొన్నదని చెబుతూ 1957 ఆగస్టులో 106 వరకు వున్న ధరల ప్రమాణం గత మాసంలో 97వరకు తగ్గిందని, ఇంకా ధరలు తగ్గే సూచనలు కలవని అన్నారు.

చర్చకు సమాధానాన్ని ప్రారంభిస్తూ కామన్‌వెల్త్‌తో సభ్యత్వాన్ని సమర్థించాడు.

## షేక్ అబ్దుల్లా స్వవచనవ్యాఘాతాలు

### సాదిక్ నిశిత విమర్శ

శ్రీనగర్, ఫిబ్రవరి 16—కాశ్మీర్ నేషనల్ డెమొక్రాటిక్ కాన్ఫరెన్స్ నాయకుడు శ్రీ జి. ఎం. సాదిక్ నేడు అనంతనాగ్‌లో కాశ్మీర్ పార్టీ వర్కర్ల సభలో మాట్లాడుతూ, ప్లెబిసైట్ నినాదంతో కాశ్మీర్ సమస్యను తిరగతోడడానికి ప్రయత్నిస్తూ, కాశ్మీర్ ప్రజలను తిరిగి మధ్యయుగం నాటి ఫ్యూడల్ వ్యవస్థకు నెట్టాలని షేక్ అబ్దుల్లా ఉద్దేశిస్తున్నాడని విమర్శించి, ఈ వ్యవస్థను నిర్మూలించడానికి అశేష త్యాగాలను చేసిన ప్రజలు ఎన్నడూ దీనికి సమ్మతించబోరని అన్నాడు.

అనంతనాగ్ ఇక్కడికి 34 మైళ్ల దూరంలో వుంది. కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారాన్ని వినియోగించుకునే అవకాశ మివ్వాలని అబ్దుల్లా చేస్తున్న ప్రచారం సంగతి ప్రస్తావించి, 1951లో రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసుకున్నప్పుడు ఈ హక్కులను కాశ్మీర్ ప్రజలు వినియోగించుకున్నారని, దీనిలో అబ్దుల్లా కూడా ముఖ్య పాత్రధారియేనని శ్రీ సాదిక్ అన్నాడు. రాజ్యాంగ పరిషత్తుకు ప్రారంభోత్సవం జరుపుతూ ఆనాడు షేక్ అబ్దుల్లా చేసిన ప్రసంగభాగాలను ఉదహరిస్తూ కాశ్మీర్ స్వతంత్రంగా మనగల అవకాశం గాని, పాకిస్తాన్‌లో ప్రవేశించే అవకాశం గాని ఎంతమాత్రం లేదని, ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని ధ్రువపరచడం ఒక్కటే మార్గమని ఆనాడు అన్న అబ్దుల్లా ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఎందుకు మాట్లాడుతున్నాడని సాదిక్ ప్రశ్నించాడు.

ఇండియన్ యూనియన్ కాశ్మీర్ ప్రవేశాన్ని సర్వవిధాలా సంపూర్ణం చేసుకొని న్యాయ స్వాతంత్ర్యం, ఉచిత విద్య మున్నగు ప్రయోజనాలను కాశ్మీర్ ప్రజలు పొందవలసి వున్నదని, ఇంతకు తప్ప వారు అనుసరించగల మార్గం వేరొకటి లేదని ఆయన అన్నాడు.

## పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు

### లిడ్డర్ లోయలో త్వరలో ప్రారంభం

శ్రీనగర్, ఫిబ్రవరి 16— రెండున్నరకోట్ల రూపాయల ఖర్చుతో కాశ్మీర్ ఆగ్నేయ ప్రాంతంలోని లిడ్డర్ లోయలో పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు ఒకటి త్వరలోనే ప్రారంభించ బడగలదని, ఈ ప్రాజెక్టు నుంచి విద్యుచ్ఛక్తి కూడా సంభరా కాగలదని కాశ్మీర్ ప్రధాని బక్షి ఘులాం మహమ్మద్ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించాడు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి ఈ ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తి కాగలదని, అప్పుడు పదివేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావడమేగాక లిడ్డర్ లోయ ప్రాంతంలో 7 వేల ఎకరాలను సాగు చేయడానికి నీటి వసరు ఏర్పడగలదని ఆయన అన్నాడు.

జమ్మూలోని సలాల్ ప్రాజెక్టును గురించి కూడా పరిశీలన జరుగుతున్నదని కాశ్మీర్ ప్రధాని అన్నాడు.

## ఇంఫాల్ బస్సు ప్రమాదంలో నలుగురి మరణం

ఇంఫాల్, ఫిబ్రవరి 16— గత శుక్రవారం నాడు ఉఖ్రుల్ రోడ్డు మీద వెళ్లుతున్న బస్సు ఒకటి ఒక వంతెన దాటుతూ కింద వున్న నదిలో పడిపోగా ఒక వనితతో సహా నలుగురు ప్రయాణికులు మరణించారు. గాయపడిన ప్రయాణికులను నిన్న సాయంత్రానికి ఇక్కడికి తీసుకొనివచ్చి ఆసుపత్రిలో చేర్చారు.

[illegible] బొంబాయి [illegible] సంయుక్త సమావేశానికి ప్రారంభోత్సవ [illegible] డానికై గవర్నర్ రానా ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు.

## బ్రిటిష్ పాలకుల విగ్రహాలు

### రాజ్యసభలో విమర్శలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—డాక్టర్ కె. యల్. శ్రీమాలి (కేంద్ర విద్యా శాఖలో మంత్రి) నేడు రాజ్య సభలో ప్రసంగిస్తూ "మన జాతీయ భావాలకు భంగం కలిగించగల, బ్రిటిష్ పాలకు సంబంధించిన విగ్రహాల నన్నింటినీ తొలగించడం" ప్రభుత్వ ధానంగా వుందని ప్రకటించారు.

అయితే, బ్రిటిష్ పాలనకు సంబంధించివున్న చరిత్రను పూర్తిగా చెరిపివేయడానికి, లేదా లేకుండా చేయడానికి, ప్రభుత్వం ఎవ్వరికీ ఎలాంటి సహాయం చేయలేదని అన్నారు.

చారిత్రక ప్రాంతాలు, పురావస్తువుల రక్షణను సంబంధించిన బిల్లుపై సభవారి చర్చలో బ్రిటిష్ పాలకుల విగ్రహాలు ఇంకా వుండనివ్వడాన్ని గురించి సభ్యులు చేసిన విమర్శలకు సమాధానం చెబుతూ డాక్టర్ శ్రీమాలి పై విధంగా అన్నారు.

ప్రభుత్వం అప్పుడే కొన్ని విగ్రహాలను తొలగించిందని, క్రమక్రమంగా మిగిలిన వానిని, జాతీయ భావాలకు భంగం కలిగిస్తున్న వానిని తొలగించగల రన్నారు. అయితే వీనిని గురించి అనవసరమైన హడావిడిచేసి, ఇతరులకు దురభిప్రాయాన్ని కలిగించ దలచడం లేదన్నారు. ఆఫీసర్లకు పురావస్తు శాస్త్రంలో శిక్షణ యిప్పించడానికి గాను ఒక కేంద్ర పాఠశాలను నెలకొల్పాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్న దన్నారు.

శ్రీ హెచ్. డి. రాజా (స్వతంత్ర) శ్రీ భూపేష్ గుప్త (కమ్యూనిస్టు) గార్లు విదేశీయుల విగ్రహాలు తొలగించాలని కోరారు. శ్రీయుతులు డాక్టర్ రఘువీర్‌సింగు (కాంగ్రెస్—మధ్యప్రదేశ్) డాక్టర్ ఆర్. కె. ముఖర్జీ (నామినేటెడ్) శ్రీ కిషన్‌చంద్ (పి. ఎస్. పి. ఆంధ్ర) ప్రొఫెసర్ రఘువీర్ (కాంగ్రెసు—బొంబాయి) గార్లు ఈ బిల్లుపై చర్చలో పాల్గొన్నారు.

కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి గోవిందన్ నాయర్ భోపాల్ సోమవారం రాత్రి జరిగిన సభలో ప్రసంగిస్తూ కేరళ విద్యాసంస్థల బిల్లును సుప్రీం కోర్టుకు పంపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు విమర్శించాడు.

# సూడాన్ ఉత్తర ప్రాంతంపై ఈజిప్టు ప్రభుత్వం హక్కు

## అక్కడకు పటాలాలు తరలించబడినట్లు సూడానీస్ విదేశాంగ మంత్రి ప్రకటన

ఖార్టూమ్, ఫిబ్రవరి 17—

ఉత్తర సూడాన్‌లోని ఒక ప్రాంతం తమకు చెందగలదని ఈజిప్టు ప్రకటించిందనీ, ఈజిప్షియన్. సిరియన్ యూనియన్‌పై ప్లెబిసైట్ నిర్వహణకు యాజమాన్యం వహించేందుకై అక్కడకు పటాలాలను కూడా పంపిందనీ సూడానీస్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ మహ్గూబ్ నేటిరాత్రి ప్రకటించాడు.

ఈజిప్టు—సిరియాలు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌గా అవతరించడంపై శుక్రవారంనాడు ప్లెబిసైట్ జరుగనున్న విషయం పాఠకులకు విదితమే.

ఈజిప్టు కోరుతున్న ప్రాంతం రెడ్ సీని ఆనుకొని వున్నది. దాని విస్తీర్ణం దాదాపు 600 చదరపు మైళ్ళు.

శ్రీ మహమ్మద్ మహ్గూబ్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ సూడానీస్ మంత్రివర్గం నేడు సమావేశమై ఈజిప్టు కోరుతున్న ప్రాంతంపై తన సర్వసత్తాక ప్రతిపత్తిని ధ్రువపరచుకోడానికి నిర్ణయించిందని చెప్పాడు.

ఫిబ్రవరి 13 వ తేదీన ఈజిప్షియన్ రాయబారి ఒక సందేశాన్ని సూడాన్ ప్రభుత్వానికి అందజేశాడు. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్‌ను నిర్ణయించడం గురించి ఆ ప్రాంతంలో ప్లెబిసైట్ జరుపవలెనని ఈజిప్షియన్ ప్రభుత్వం ఉద్దేశించిందనీ, సాయుధ రక్షణతో ఒక కమిషన్‌ను అక్కడకు పంపుతున్నదనీ ఆ సందేశంలో వున్నది.

ఉత్తర ప్రాంతంలోని ఒక భాగాన్ని ఈజిప్టు తీసుకొని దక్షిణ ప్రాంతంలోని ఒక చిన్న ప్రదేశాన్ని సుడాన్‌కు యివ్వదలచిందని కూడా సుడాన్ విదేశాంగ మంత్రి చెప్పాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"ఇప్పుడు వివాదగ్రస్తమైన ప్రాంతం సరిహద్దులు 56 సంవత్సరాల క్రితం నిర్ణయించబడినవి. అప్పటినుంచి అది ఖర్టూమ్‌నుంచి పరిపాలించబడుతున్నది. సూడాన్ స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తూ ఈజిప్టు ప్రకటన చేసినప్పుడు సూడాన్ ఇప్పటి సరిహద్దులను గుర్తిస్తున్నట్లు తెలియజేసింది.

"జనవరి 22 వ తేదీన ఈజిప్షియన్ రాయబారి విదేశాంగ శాఖకు ఒక మెమొరాండం అందజేస్తూ ఈజిప్షియనులు నివసిస్తున్న ఈజిప్షియన్ ప్రాంతంలో సూడాన్ ఎన్నికలు జరుపుతున్న విషయాన్ని విదేశాంగ శాఖ దృష్టికి తెచ్చాడు.

"మా ప్రభుత్వం సమాధాన మివ్వకముందే ఈజిప్షియన్ దళాలు ఆ ప్రాంతానికి బయలుదేరినట్లు వార్తలు చేరినవి కాని అవి నిజం కావని ఈజిప్షియన్ రాయబారి ప్రకటించాడు. ఫిబ్రవరి 27 వ తేదీన ఆ ప్రాంతంలో ఎన్నికలు జరిగే వరకు ఈ సమస్యను అపరిష్కృతంగా వుంచడం మంచిది."

# గురుత్వాకర్షణశక్తి స్థిరంగా వుండదట

## —సోవియెట్ శాస్త్రజ్ఞుని సిద్ధాంతం

మాస్కో, ఫిబ్రవరి 14—గురుత్వాకర్షణ శక్తి ప్రభావానికి లోబడ నవసరం లేకుండా పయనించే విమానాలు, రాకెట్‌లు వంటి ఎగిరే యంత్రాలను నిర్మించడం సాధ్యమే కావచ్చునని సోవియెట్ పదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞుడు, గ్రహాంతరయాన నిపుణుడు ప్రొఫెసర్ కిరిల్ శ్టాన్యుకోవిచ్ సూచించినట్లు నేడు "టాస్" ప్రకటించింది.

సోవియెట్ ఏరోక్లబ్‌కు చెందిన గ్రహాంతర యాన సమస్యలశాఖ సమావేశంలో చదివి వినిపించిన ఒక వ్యాసంలో, ఉష్ణోగ్రత హెచ్చినకొద్దీ గురుత్వాకర్షణ శక్తి హెచ్చుతున్నట్టు తోస్తున్నదనీ, ఏ వస్తువు ఉష్ణోగ్రతనైనా "అబ్సల్యూట్ జీరో" (మంచు నీరుగా కరిగేటప్పుడు వుండే ఉష్ణోగ్రతం డిగ్రీలకంటె 273 సెంటిగ్రేడ్ డిగ్రీలు తక్కువ)కు తగ్గించడం ద్వారా ఆ వస్తువు గురుత్వాకర్షణ శక్తి ప్రభావానికి గురికాకుండా చేయవచ్చునని ప్రొఫెసర్ శ్టాన్యుకోవిచ్ విశదం చేశాడు.

ఆయన ఇంకా యిలా వివరించాడు:

"ఇంతవరకు భావించబడుతున్నట్టు గురుత్వాకర్షణశక్తి సర్వకాల సర్వావస్థలలోనూ ఒకే తీరుగా లేదు. అది వస్తువులోని ప్రాథమిక కణాల పరిస్థితిపైన, ముఖ్యంగా ఉష్ణోగ్రతపైన ఆధారపడి వుంటుంది. (తెల్ల మరుగుజ్జు) లనబడే సూర్యునివంటి నక్షత్రాలలో సాంద్రత విపరీతంగా ఎందుకు ఎక్కువగా వుంటుందో దీనినిబట్టి బోధపడగలదు.

"ఈ తరగతికి చెందిన నక్షత్రాలలో సాంద్రత, వాటి ఘన పరిమాణంతో పోల్చి చూసినప్పుడు, ఉండవలసిన దానికంటె విపరీతంగా ఎక్కువగా వుండడానికి కారణం వాటిలోని పదార్థం విపరీతమైన ఒత్తిడివల్ల కుదించివేయబడి వుండడమేనని మనం నమ్ముతున్నాము. అయితే, విజానికి వీటిలో వుండే బ్రహ్మాండమైన ఉష్ణోగ్రతవల్ల విశేషంగా పెరిగివుండడం ఇందుకు ఒక కారణమై వుండగల అవకాశం లేకపోలేదు.

"ఒక ద్రవ్యం ఉష్ణోగ్రతను "అబ్సల్యూట్ జీరో"కు తగ్గించివేయడంవల్ల గురుత్వాకర్షణ శక్తులు విపరీతంగా తగ్గిపోయి, అవి అసలు లేకుండా పోయే పరిస్థితి సంయుతం ఏర్పడవచ్చు.

"పూర్తిగా కాకపోయినా చాలావరకు బరువు అనేది లేకుండా వుండే (గురుత్వాకర్షణశక్తి ప్రభావం కనరాని (పరిస్థితిని కల్పించడం ద్వారా సెకండుకు దాదాపు అయిదు ఫర్లాంగుల (3,300 అడుగుల వేగంతో ప్రయాణించే రాకెట్‌తో భూమ్యాకర్షణ శక్తిని అధిగమించవచ్చునని ప్రాథమికంగా కట్టబడిన లెక్కలనుబట్టి స్పష్టమౌతున్నది. బరువు అనేది లేకుండా చేయకుండా విడిచిపెట్టే రాకెట్ అయితే ఈ భూమ్యాకర్షణ శక్తిని అధిగమించడానికి ఇంతకంటె 12 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించవలసి వుంటుంది. ఈ విధానాన్ని అనుసరించడంవల్ల రాకెట్ ప్రయాణానికి అవసరమయే ఇంధన ద్రవ్యం ఖర్చు తగ్గుతుంది."

గురుత్వాకర్షణశక్తి యంత్రాలను వివరించడానికి తాను గణితశాస్త్రంలో కొత్త పద్ధతులను కనుగొన్నట్టు ప్రొఫెసర్ శ్టాన్యుకోవిచ్ వెల్లడించాడు కూడా.

### రోదసీయానం

న్యూయార్క్, ఫిబ్రవరి 15— తాను అమెరికన్ కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి పంపిన "జూపిటర్-సి" రాకెట్టు అభివృద్ధి చేసిన "కంట్రోల్ సిస్టం"ను రాడార్ వంటి యంత్రాలతో అభివృద్ధి పొందించినట్టయితే, దాని సహాయంతో "రోదసీ నౌక"ను చంద్ర మండలానికి దారి తప్పకుండా పంపించవచ్చునని ఇప్పటి రాకెట్ నిర్మాణ నిపుణులు విశ్వసిస్తున్నారు.

జర్మనీలో జన్మించిన రాకెట్ నిపుణుడు డాక్టర్ వాల్టర్ హెస్సర్మన్ రాకెట్‌లో చంద్రమండలాన్ని చేరడానికి దాదాపు నాలుగు రోజులు పట్టగలదని తెలియజేశాడు.

రెండవ అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం అమర్చబడిన మరొక "జూపిటర్—సి" రాకెట్ ఏప్రిల్ ఒకటవ తేదీలోపున రోదసిలోనికి పంపబడగలదనీ, ఇప్పుడు భూప్రదక్షిణాలు చేస్తున్న తొలి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం రోదసిలో నాలుగేళ్లవరకు వుండగలదని తాజాగా కట్టిన లెక్కలు తెల్పుతున్నవనీ ఆయన తెలియజేశాడు కూడా.

తొలి అమెరికన్ కృత్రిమ ఉపగ్రహం రేడియో ద్వారా పంపిన సమాచారాన్నిబట్టి రోదసిలో ఇంతవరకు భావించబడుతూ వచ్చినంతటి "ధూళి" లేదని అమెరికన్ శాస్త్రజ్ఞులు తాత్కాలికంగా నిర్ణయించారు.

### భూమండలానికి రోదసీ యాత్రికుని పునరాగమనం

శాన్‌ఆంటోనియో (టెక్సాస్) ఫిబ్రవరి16—చంద్ర మండలానికి రాకెట్‌లో యాత్ర చేసేటప్పుడు రోదసిలో ఎదుర్కొనవలసివచ్చే బరువు అనేది లేకపోవడం మున్నగు విపరీత పరిస్థితులను మానవుడు తట్టుకోగలడా, అతడి మానసిక, శారీరక పరిస్థితులలో ఎట్టి మార్పులు వస్తాయి? మున్నగు విషయాలను తెలుసుకొనే నిమిత్తం నిర్మించబడిన ఒక క్యాబిన్‌లో వారం రోజులు జయప్రదంగా ఎట్టి ఒడుదుడుకులు లేకుండా గడిపిన పిమ్మట డోనాల్డ్ ఫెరల్ (వయస్సు 23 ఏళ్ళు) అనే అమెరికన్ వైమానికుడు నేడు సురక్షితంగా బయటికి వచ్చాడు.

బయటినుంచి గాలి మున్నగునవి లోపలికి చొరడానికి వీలులేకుండా సీలుచేసి వేయబడిన ఈ క్యాబిన్ పొడవు అయిదుగులఅడుగులు, వెడల్పు మూడు అడుగులు వున్నది. దీనిలో రోదసీ యానంలో ఎదుర్కొనవలసి వచ్చే పరిస్థితులు కృత్రిమంగా కల్పించబడ్డాయి. దీనిలో ఎప్పుడూ ఒకే యంత్రాలు కళ్ళకు కనబడుతూ వుంటాయి. వేరేమీ కనబడదు. దీనిలో వున్న వ్యక్తి గొంతు సవ్వడి తప్ప వేరే ధ్వని వినబడదు.

వారం రోజులపాటు ఈ కఠోర పరీక్షకు నిలిచి చిరునవ్వుతో బయటికి వచ్చిన ఫెరల్‌ను చూసి డాక్టర్లు ఆశ్చర్య చకితులైనారు. రాకెట్‌లో చంద్ర మండలానికి వెళ్ళి తిరిగి రావడానికి ఏడు రోజులుకంటె ఎక్కువ పట్టదని శాస్త్రజ్ఞులు అంచనావేసి చెబుతున్నారు.

## చాగ్లా కమిషన్ నివేదికపై చర్చ

### లోక సభలో నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—లోకసభలో బుధవారంనుంచి ప్రారంభం కాగల చాగ్లా కమిషన్ నివేదికపై చర్చకు మొత్తం ఎనిమిది గంటలు కేటాయించబడినట్టు తెలుస్తున్నది. ఈ చర్చ గురువారంతో సమాప్తమౌతుంది.

### గురువారంనుంచి రాజ్యసభలో చర్చ

రాజ్యసభలో, చాగ్లా కమిషన్ నివేదికపై చర్చ

(మిగతా 6 వ కాలంలో)

## ఇజ్రాయల్, జోర్డాన్‌ల మధ్య కాల్పులు

### మౌంట్ స్కోపస్ ప్రాంతంలో

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 16—మౌంట్ స్కోపస్ నిస్సైన్య మండలం ప్రాంతంలో జోర్డానియనులకు, ఇజ్రాయలీలకు మధ్య నేటి రాత్రి భీషణమైన కాల్పులు జరిగినవని ఇజ్రాయలీ సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

ముగ్గురు ఇజ్రాయలీ పోలీసులు తీవ్రంగా గాయపడ్డారని, అందులో ఒకరు మరీ తీవ్రంగా గాయపడ్డారని తొలివార్తలు తెలుపుతున్నవి.

ఇజ్రాయల్ ఈ విషయంలో మిత్రరాజ్య సమితి యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘానికి ఫిర్యాదు చేసిందని ఒక ఇజ్రాయలీ ప్రతినిధి అన్నాడు.

ఇజ్రాయలీ భూభాగంలోని పర్వత ప్రాంతానికి కొందరు అరబ్‌లు చొరబడడం గమనించిన పిదప పర్వత శిఖరం మీదవున్న ఇజ్రాయలీ పోలీసులు కొందరు వారివైపు వెళ్లగా అరబ్‌లు దగ్గరనే వున్న ఆసుపత్రిలోని స్థావరాల నుంచి తీవ్రమైన కాల్పులు జరిపారని, దెబ్బ తిన్న నలుగురు పోలీసులను కాపాడే నిమిత్తం ఇజ్రాయలీ పోలీసు దళం కాల్పులు జరిపిందనీ ఇజ్రాయలీ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటన తెలుపుతున్నది.

1949 లో యుద్ధ విరమణ సంధిపై సంతకాలు జరిగిన పిమ్మట యింత తీవ్రమైన సంఘర్షణ ఈ ప్రాంతంలో జరిగివుండలేదని పరిశీలకులు అన్నారు.

రబ్బరు యొక్క నాణ్యాన్ని నిర్ణయించడానికి రబ్బరు పరిశ్రమలో ఉపయోగించబడే మెగ్నీషియం కార్బొనేటు తయారీకి భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను నిర్ణయించింది.

# అణ్వస్త్ర నిషేధమండలం ఏర్పాటుకు పోలెండ్ కృషి

## —ఢిల్లీలోని రాయబారి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

మధ్య యూరప్‌లో అణ్వస్త్ర నిషిద్ధ మండలం ఏర్పాటు చెయ్యబడాలన్న తన ప్రతిపాదనకు ఇతర రాజ్యాల తోడ్పాటును సమకూర్చు కొనే నిమిత్తం పోలెండు అగ్రరాజ్యాలతోను, ఇండియా సహా 20 రాజ్యాలతోను, తన రాయబారుల ద్వారా తిరిగి తీవ్రతర కృషి ప్రారంభించిందని న్యూఢిల్లీలోని పోలిష్ రాయబారి డాక్టర్ కాట్‌-సుచీ నేడు పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

పోలెండ్ ప్రతిపాదనను సవివరంగా వర్ణించే మెమోరాండం వార్సాలోని అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి, రష్యన్ రాయబారులకు ఇండియా సహా మరి 20 రాజ్యాల రాయబారులకు అందజేయబడ్డదని డాక్టర్ కాట్జ్—సుచీ అన్నాడు.

మెమోరాండం ప్రతులను పోలిష్ ప్రధాని పత్రికా ప్రతినిధులకు అందచేస్తూ, మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో పోలెండ్ గత అక్టోబర్ నెలలో ప్రథమంగా ఈ ప్రతిపాదన చేసినపుడు వేర్వేరు దేశాలు వెలిబుచ్చిన అభిప్రాయాలను గమనించిన పిదపను వార్సాలోని బ్రిటిష్, సోవియెట్ రాయబారులతో గత అక్టోబర్ నుంచి చర్చించిన మీదటను ఇవి రూపొందించబడినవని ఆయన పేర్కొన్నాడు.

ఆయుధ విసర్జన సాధక సంఘంచర్చలలో ప్రతిష్టంభనకు దారి తీసిన అణ్వస్త్ర విరమణ, ఆయుధ విసర్జన సమస్యల పరిష్కారానికి తమ ప్రతిపాదన కొత్త చర్య కాగలదని ఆయన అన్నాడు.

పోలెండు ప్రతిపాదన చెయ్యబడినది మొదలు పెక్కు దేశాలలో దానిపై సుముఖాభిప్రాయం వెలిబుచ్చబడిందనీ, అగ్రరాజ్యాలు, అణ్వస్త్ర నిషిద్ధ మండలంలోని దేశాలు పోలెండు ప్రణాళికకు చర్చలలో 'ప్రాధాన్యం' యివ్వడానికి వీలుగా తమ దేశం శాయశక్తులా కృషి చేస్తుందనీ పోలిష్ రాయబారి విశదం చేశాడు.

గత అక్టోబర్‌లో పోలెండ్ తన సూచనను తొలిసారిగా చేసినపుడు ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక రాజ్యాలు అనుకూలాభిప్రాయం వెలిబుచ్చినవని, ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాల కౌన్సిల్ యిటీవల సమావేశమైనపుడు ఆ ప్రతిపాదనను దాని గుణదోషాల దృష్ట్యానే చర్చించాలని డెన్మార్క్ అనటంవల్ల ఈ ప్రతిపాదనను తిరస్కరించే ప్రయత్నం విరమించబడిందనీ, డేనిష్ విదేశాంగ మంత్రి ఆ తర్వాత ఈ ప్రతిపాదన పట్ల హర్షం వెలిబుచ్చాడని, బ్రిటన్‌లోని లేబర్ వర్గాలవారు కూడా సుముఖాభిప్రాయాలు వెలిబుచ్చారనీ ఆయన పేర్కొన్నాడు.

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్ తిరస్కరించినప్పటికీ పశ్చిమ జర్మనీ సోషల్ డెమొక్రాట్లు ఈ ప్రతిపాదనను సమర్థించారని, ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, యుగోస్లావియా, కెనడా, ఇటలీ, బెల్జియంల లోని పెక్కుమంది సెనెటర్లు ఈ ప్రతిపాదన పట్ల అనుకూలమైన అభిప్రాయం వెలిబుచ్చారని, అమెరికాలో కొన్ని విరుద్ధాభిప్రాయాంతో పాటు, వెలిబుచ్చబడిన సుముఖాభిప్రాయాలు పరిశీలించబడుతున్నవనీ డాక్టర్ కాట్జ్—సుచీ అన్నాడు.

### బ్రిటన్ పరిశీలన

అణ్వస్త్ర నిషిద్ధమండలం ఏర్పాటుకు సంబంధించి పోలెండ్ పంపిన సందేశం మెమొరాండం బ్రిటన్‌కు చేరినవనీ, బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంవాటిని పరిశీలిస్తున్నదనీ తెలుస్తున్నది.

యూరప్‌లోని ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సర్వసేనాని జనరల్ లారిస్ నోర్‌స్టడ్ నేడు పారిస్‌లో ఒక ప్రకటనచేస్తూ యూరప్‌లో అణ్వస్త్ర నిషిద్ధ మండలం ఏర్పాటుకు సంబంధించి పాశ్చాత్య రాజ్యాల రక్షణ బాధ్యతను గాని, పాటవాన్ని గాని పరిమితం చెయ్యడానికి నిర్దేశించబడిన ఏ ప్రతిపాదనైనా తిరస్కరించవలెనని అన్నాడు. తూర్పు యూరప్ నుంచి వచ్చిన ఈ ప్రతిపాదన లోని సైనిక సాధక బాధకాలు పరిశీలించ బడుతున్నవని కూడా జనరల్ లారిస్ అన్నాడు.

## అల్యూమినియం ఫ్యాక్టరీ

### కొల్హాపూర్‌వద్ద స్థాపనకు ఢిల్లీ యోచన

బొంబాయి, ఫిబ్రవరి 16—బాక్సయిట్ (ముడి అల్యూమినియం) హెచ్చుగా దొరుకుతున్న కొల్హాపూర్ సమీపంలో అల్యూమినియం ఫ్యాక్టరీని నెలకొల్పే అవకాశాలను బొంబాయి ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్లానింగు కమిషన్ ఈ పథకానికి సుముఖత కనబరచిందని, కాని, తుది నిర్ణయ మేమీ చేయలేదని అభిజ్ఞ వర్గాలవా రంటున్నారు.

ఆర్థికాది పరిమితులు కారణంగా ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని నెలకొల్పలేకపోతే, ప్రైవేటు వ్యాపారులు ఈ ఫ్యాక్టరీని స్థాపించడం విషయమై కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో ముడి అల్యూమినియం నిల్వలను పరిశీలించి వాటిని పరిమిత వ్యయంతో గనుల నుంచి తీయడానికి తగు సూచనలు చేయడం నిమిత్తం భారత ప్రభుత్వ ఆహ్వానంపై భారతదేశ మంతటా పర్యటన జరిపిన ఫ్రెంచి భూగర్భశాస్త్ర నిపుణుడు శ్రీ జీన్ పాబట్ కొల్హాపూర్‌వద్ద ముడిఅల్యూమినియంను తవ్వి తీయడం అన్నిటికన్న సులువు గనుక అగ్రప్రాధాన్యం దీని కివ్వాలని తన నివేదికలో సూచించాడట.

తమ రాష్ట్రాలలో అల్యూమినియం ఫ్యాక్టరీలు స్థాపించవలసిందిగా మద్రాసు, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు తెలుస్తున్నది.

మధ్య ప్రదేశ్‌లోని అమర్‌కంటక్ ప్రాంతంలోని ముడి అల్యూమినియం దొరికే ప్రాంతాలు దేశం మొత్తంమీద పెద్దవని భూగర్భశాస్త్రజ్ఞులంటున్నారు. కాని, రహదారి సౌకర్యాలు లేకపోవడం ఈ గనులను త్రవ్వడంలో వున్న పెద్ద చిక్కు.

మెట్టూరు సమీపంలోని షెవరీ కొండలలో దొరికే ముడి అల్యూమినియం విషయంలో ఫ్రెంచి భూగర్భ శాస్త్రజ్ఞుని అభిప్రాయ మేమిటంటే, అక్కడ దొరికే ముడి అల్యూమినియం పరిమాణంలో హెచ్చు కాదు. నాణ్యమూ తక్కువ గనుక అక్కడ పెద్ద ఫ్యాక్టరీ నెలకొల్పడం అనవసరమని.

షెవరీ కొండలలో దొరికే ముడిఅల్యూమినియంను ఇతర ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకున్న మేలిరకం ముడి అల్యూమినియం కలిపి చిన్న ఫ్యాక్టరీ నెలకొల్పవచ్చునని ఒక భారతీయ భూగర్భశాస్త్రజ్ఞుడు తెలిపాడు.

(4 వ కాలం తరువాయి)

గురువారం జరుగుతుందని, చైర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ప్రకటించారు.

నేడు ప్రశ్నోత్తరాల అనంతరం, ఈ విషయాన్ని గురించి ఇదివరలో తాను చేసిన విజ్ఞప్తిని గురించి కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ భూపేష్ గుప్త ప్రస్తావించగా, డాక్టర్ రాధాకృష్ణన్ పై సమాధానం చెప్పారు. డాక్టర్ రాఘవాచార్ (కమ్యూనిస్టు) లోక సభతోపాటుగా ఇక్కడ కూడా వెంటనే చర్చ జరగాలని కోరారు.

డాక్టర్ రాధాకృష్ణన్: మంత్రివర్గ సభ్యులందరూ ఆ సభలో హాజరై వుండాలి. అదీకాక ఇక్కడ మినహాయింపులు ఏమైనా వుంటే ఇక్కడ సర్దుబాటు చేయాలి కదా (నవ్వు)

## రాజ్యసభకు అభ్యర్థులు

### కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డుచే నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 రాజ్యసభలో ఏర్పడనున్న ఖాళీలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా ఆయా రాష్ట్రాలనుంచి కింద పేర్కొన్న వారిని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్: శ్రీయుతులు వార్ల వెంకటేశ్వరరావు (ఎడిటర్ - ఆంధ్రప్రభ), హెచ్. ఎం. శామ్యూల్, ఎస్. చెన్నారెడ్డి, శ్రీమతి సీతాయుధ్‌వీర్ గార్లు.

హిమాచల్ ప్రదేశ్: శ్రీ సి. ఎల్. వర్మ.

పశ్చిమబెంగాల్: శ్రీమతి మాయాదేవి ఛెత్రి, శ్రీ అన్వారుద్దీన్ అహమద్, శ్రీ సంతోష్ కుమార్‌బసు.

బీహార్: శ్రీయుతులు అవధేశ్వర్ ప్రసాద్ సిన్హా, కాజీ అహమద్ హుసేన్, బి. కె. పి. సిన్హా, రామ్‌బహదూర్ సిన్హా, శీల్‌భద్రయాజీ.

రాష్ట్ర శాసన సభల బై—ఎలెక్షన్‌లకు క్రింద పేర్కొన్నవారిని అభ్యర్థులుగా కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

ఒరిస్సా అసెంబ్లీ: శ్రీయుతులు అక్షయ నారాయణ్ ప్రహరాజ్—బస్తర్ నియోజకవర్గం. నృసింహనారాయణ్ భంజ—ఆనందపూర్ జనరల్ నియోజకవర్గం.

బొంబాయి అసెంబ్లీ: శ్రీ మోహన్‌భాయి సోమాభాయి పటేల్—ఆనంద్ ఉత్తర నియోజకవర్గం.

### ఆరుసీట్లలో అయిదింటికే కాంగ్రెసు పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 17— ఆంధ్రప్రదేశ్‌నుంచి రాజ్యసభకు ఈ దఫా ఎన్నిక కావలసిన ఆరు సీట్లలోను అయిదింటికి మాత్రమే కాంగ్రెసు పార్టీ పోటీ చేయదలుస్తున్నది. ఇందులోను ఒకదానికి మాజీ—కాంగ్రెసు సభ్యులతో ఏర్పాటైవున్న నేషనలిస్టు పార్టీతో సంప్రతించి పోటీ చేస్తారట కూడా.

## రాజ్యసభకు ఎన్నికలు

### తెలంగాణానుంచి హరిజన అభ్యర్థి నిర్ణయానికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 17— తెలంగాణాలో రిజర్వుడు స్థానాలకు ఎన్నుకోబడ్డ శాసన సభ్యుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మయ్య (ఎం. ఎల్. ఏ.) గారు నేడొక ప్రకటన చేస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు జరుగనున్న ఎన్నికలలో కనీసం ఒక హరిజనుని అభ్యర్థిని నిర్ణయించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారికి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రాంతంలో హరిజనులకు ప్రాతినిధ్య మివ్వబడిందని, కాని, తెలంగాణా ప్రాంతానికి సంబంధించి సంతవరకు అసెంబ్లీ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో హైదరాబాద్ రాష్ట్ర విభజనకు పూర్వం కూడా అభ్యర్థిగా ఒక హరిజనుని కూడా నిర్ణయించలేదని, తెలంగాణా ప్రాంతంలో దాదాపు 20 లక్షల మంది హరిజనులు వున్నారని, అసెంబ్లీ సభ్యులలో కూడా నాలుగింట ఒక వంతుమంది హరిజనులని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంతంలోని హరిజనులకు తగు ప్రాతినిధ్య మివ్వడం న్యాయం, సహేతుకం కాగలదని, ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు జరుగనున్న ఎన్నికలలో తెలంగాణా ప్రాంతంనుంచి కనీసం ఒక హరిజన సభ్యుని అభ్యర్థిగా నిర్ణయించగలరని ఆశిస్తున్నానని శ్రీ లక్ష్మయ్య గారు తెలిపారు.

### మద్రాసులో ఎన్నికల తేదీలు

మద్రాసు, ఫిబ్రవరి 17— మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఏడుగురిని, రాజ్యసభకు ఆరుగురు సభ్యులను ఎన్నుకోడానికి మద్రాసు అసెంబ్లీ సభ్యులు సమావేశమౌతారు. ఇప్పటి కౌన్సిల్ సభ్యులలో ఏడుగురి పదవీ కాలపరిమితి 1958 ఏప్రిల్ 20 తేదీతోను, రాజ్యసభ సభ్యులలో ఆరుగురి పదవీకాలం 1958 ఏప్రిల్ 2 వ తేదీకి పూర్తవుతుంది.

ఈ ఎన్నికల పోటీకి నామినేషన్ పత్రాల గడువు ఫిబ్రవరి 27 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలు. నామినేషన్ పత్రాల పరిశీలన మార్చి 4 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు 1958 మార్చి 4 వ తేదీ సాయంకాలం 3గంటలు.

పోలింగ్ జరిగే పక్షంలో మార్చి 24 వ తేదీ ఉదయం 9 మధ్యాహ్నం 12 మధ్య జరుగుతుంది.

రాజ్యసభ సభ్యత్వకాలం పూర్తవుతున్న మద్రాసు సభ్యులు వీరు: శ్రీయుతులు మహమ్మద్ ఇస్మాయిల్, కె. ఎల్. నరసింహన్, జి. రాజగోపాలన్, హెచ్. డి. రాజా, వి. ఎం. సురేంద్రరావ్, సత్యవాదకరయాళర్.

### నెల్లూరులో కార్మిక వివాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 17—నెల్లూరులో ఎం. జె. నేలు మొదలియార్ బస్సు సర్వీస్ యజమానులకు, నెల్లూరు జిల్లా మోటార్ లేబర్ యూనియన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక డ్రయివర్‌కు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కరించ వలసిందిగా గుంటూరులోని లేబర్ కోర్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. ఒక డ్రయివర్‌ను తొలగించిన సందర్భంలో ఈ వివాదం ఏర్పడింది.

చిప్పలోని పరిశుద్ధత



అలాగే భద్రపరచబడింది.

తుషార్

విటమిన్‌లుగల వనస్పతి
కాయలో వున్నట్టే
పరిశుద్ధంగా సీలువేసిన
డబ్బాలలో
వుంటుంది.




2, 5, 10 పౌనుల డబ్బాలలో దొరుకుతుంది

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్., కర్నూలు



## ఆగ్నేయ రైల్వే టెండర్లు

దిగువ తెల్పిన సామగ్రి సప్లయికి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి:—

Tender No. CON|GM|4|Gb5|225|P|58 for supply of 5,000 gallons Paint Red Oxide ready mixed primer brushing I. S. shade No. 446 to specification I. S. 105-1950.

టెండరు ఫారములు (ఇవి ఒకరిని మరొకరికి మార్చుకొనకూడదు.) స్టోర్సు కంట్రోలరు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్), ఆగ్నేయరైల్వే, గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి ఫారము సెట్టు కాపీ 1 కి రు. 5/— చొప్పున (ఇది వాపసు చేయబడదు) చెల్లించి పొందవచ్చును.

ఈ రైల్వే ఆమోదించిన కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు ధరావతు సొమ్ము క్రింద ఈ రైల్వే చీఫ్ కాషియరు నుండి రు. 1000/—కు నగదు రశీదును, సరైన ఇన్‌కం టాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్టును టెండరుతో జతపర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరింప బడవచ్చును.

జనరల్ మేనేజరు.

## సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు

1950 ఎం. సి. ఐ. టి. ఆక్టు 51 (3) సెక్షన్ క్రింద నోటీసు

ఇందుమూలమున తెలియసరచున దేమనగా, దిగువ షెడ్యూలులో వివరింపబడిన స్కీము 24—1—58 తేదీన జరిగిన సమావేశములో ట్రస్టీల బోర్డువారిచే తుదిసారి ఆమోదింపబడినది. సదరు స్కీము ఆమోదింపబడిన ప్రకారము, 1950 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు ఆక్టు 51 (1) సెక్షన్ క్రింద గవర్నమెంటుకు పంపబడింది.

షెడ్యూలు:

ఆస్పిరన్ గార్డెన్ ఇంప్రూవ్‌మెంటు స్కీం

ఏరియా హద్దులు:
ఉత్తరం: ఆర్. ఎస్. నం. 63/2 ఎగ్మూరు.
తూర్పు: ఆర్. ఎస్. నం. 63/2 ఎగ్మూరు.
దక్షిణం: ఆర్. ఎస్. నం. 66 ఓస్టేరివల్లా.
పడమర: ఆర్. ఎస్. నం. 63/3 ఎగ్మూరు.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటుకు ట్రస్టీల బోర్డు తరపున ప్రకటింపబడింది.

(Capt.) D. GNANAOLIVU,
Chairman.

సి. ఐ. టి. ఆఫీసు, 33, మౌంట్ రోడ్డు, మద్రాసు—15, 6—2—58.

ఆంధ్రప్రదేశ్
అగ్రికల్చరల్ డిపార్టుమెంటు
సాయిల్ కన్‌సర్వేషన్ స్కీం

## టెండరు నోటీసు

అనంతపురంతాలూకా యిటికలపల్లి బ్లాకులో మరియు కళ్యాణదుర్గం తాలూకా ముదిగల్లు బ్లాకులో సాయిల్ కన్సర్వేషన్ భూసారరక్షణ పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లను 12—3—58 తేదీ సా. 3 గంటలలోపుగ అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరు, సాయిల్ కన్సర్వేషన్ స్కీము, ఆలూరు, కర్నూలు జిల్లా గారికి చేరునట్లు పంపవలెను. అట్లు చేరిన టెండర్లు 13—3—58 తేదీ సా. 4 గంటలకు తెరువబడును. టెండరు ప్రతి బ్లాకుకు వేరువేరుగా పంపవలయును.

మట్టి త్రవ్వి గట్లు వేయుట మరియు రబుల్ మేజనిరిలో వేస్టు వియర్లు చెక్ డాము నిర్మించుట సాయిల్ కన్సర్వేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన పనులు.

ఆలూరు, కర్నూలు సాయిల్ కన్సర్వేషన్ స్కీము అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరుగారినుండి దరఖాస్తువెంట టెండరు డాక్యుమెంట్లకుగాను ఒక బ్లాకుకు రు. 10/—, సేల్సుటాక్సుకుగాను 20 న. పై. లు క్రింద వివరించిన హెడ్ ఆఫ్ అకౌంట్సుకు దగ్గరగానున్న గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించి పొందిన చలానా పంపి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు హెడ్ ఆఫ్ అకౌంట్స్ XXIX అగ్రికల్చరల్—అగ్రికల్చర్ రిసీట్సు — మిసిలేనియస్ — ఆంధ్ర ప్రదేశ్— సేల్సుటాక్సు హెడ్ ఆఫ్ అకౌంట్ XIII అదర్ టాక్సును అండ్ డ్యూటీసు—జనరల్ సేల్సు టాక్సు,—ఆంధ్రప్రదేశ్.

టెండరువేయు నిమిత్తమై ప్లానులు పొందవలసిన అవసరము లేదు. ఆలూరు, కర్నూలు సాయిల్ కన్సర్వేషన్ స్కీము అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరుగారి ఆఫీసులో ఆఫీసు పనిచేయు కాలములో ఉ. 10—30 గం. నుండి సా. 5 గం. వరకు ప్లానులు చూడవచ్చును. ప్లానులు కావలసినవారు బ్లూప్రింట్లు ప్లానులకుగాను ఒక బ్లాకుకు రు. 10/—, సేల్సుటాక్సుకు 20 న. పైసలు పై నుదహరించిన హెడ్ ఆఫ్ అకౌంట్సుకు గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించి పొందిన చలానా దరఖాస్తుతో ఆలూరు, కర్నూలు సాయిల్ కన్సర్వేషన్ స్కీము అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరుగారికి పంపి బ్లూప్రింటు ప్లానులను పొందవచ్చును.

సాయిల్ కన్సర్వేషన్ పనులకు అగు ఖర్చు అండ్ టెండరుతో డిపాజిటు చేయవలసిన సొమ్ము క్రింద నుదహరింపబడినవి.

బ్లాకు పేరు: ఇటికలపల్లి.
పనియొక్క మొత్తం విలువ రు. 3,13,600
ధరావతు రు. 7,840

ముదిగల్లు.
పనియొక్క మొత్తం విలువ రు. 2,35,000
ధరావతు రు. 5,875

కె. రామలింగారెడ్డి,
అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరు, సాయిల్ కన్సర్వేషన్, ఆలూరు (కర్నూలు జిల్లా)

## దేశంలో శాంతి, సదాచార ప్రచారానికి శాంతి రక్షాదళ్ స్థాపన

### భారత్ సాధుసమాజ్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—దేశంలో శాంతి, సదాచారాల వ్యాప్తికి శాంతి రక్షాదళ్ ఏర్పాటు చేయడానికి భారత సాధుసమాజ్ కేంద్ర కార్యవర్గం తీర్మానించింది. కార్యవర్గం నిన్న నేడు ఇక్కడ సమావేశాలు జరిపింది.

దేశ సమైక్య, సుస్థిరత్వాల విషయంలోను, ప్రజల ఆధ్యాత్మిక సముద్ధరణలోను సాధువులు నిర్వహించవలసిన పాత్ర గొప్పగా కలదని, రక్షాదళ్ ప్రజల, ప్రభుత్వపు సహకారంతో జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం కొనసాగించాలని తీర్మానించబడింది.

భారత్ సేవక్ సమాజ్ ఉపాధ్యక్షుడు స్వామి సుఖదేవానంద్‌జీ ఈ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించాడు, సమాజ్ తాలూకు కేంద్ర సలహా సంఘ సభ్యులు కూడా పాల్గొన్నారు.

దేవాదాయ, ధర్మాదాయ సంస్థలను ఆశించిన సమర్థతతో నిర్వహించడానికి దేశం మొత్తానికి ఒకే విధమైన శాసనం చేయాలని అహమదాబాద్ సభలో సమాజ్ సూచించినట్లు శాసనం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది. కొన్ని రాష్ట్రాలలో ప్రస్తుత దేవాదాయ, ధర్మాదాయ నిర్వహణకుగల శాసనాలు అవర్యాప్తమైనవని ఈ తీర్మానంలో తెలుపబడింది. ఈ విషయమై తగు పరిశీలనలు జరుపడానికి ఒక ఉపసంఘం నియమించబడింది.

భారత్ సాధు సమాజ్ కార్యకలాపాలను తెలుపడానికి ఇంగ్లీషు, హిందీలలో వేరి ఒక పత్రికను "మెసేజ్ ఆఫ్ ఇండియా", "భారత్ సందేశ్" అనే పేరుతో ప్రచురించడానికి నిర్ణయించబడింది.

భారత్ సాధు సమాజ్ కేంద్ర సలహా సంఘం చెయిర్మన్, యూనియన్ కార్మిక మంత్రి శ్రీ జి. ఎల్. నందా ప్రసంగిస్తూ, దేశంలో కుల, కుత తత్వాలను, విచ్ఛిన్నకర విధానాలను రూపుమాపడానికి ప్రతివారూ, ముఖ్యంగా సాధువులు కృషిచేయాలని కోరాడు. సంఘంలో తమకుగల ప్రత్యేక స్థానాన్ని బట్టి సాధువులు ప్రజల సాంఘిక, నైతిక, ఆధ్యాత్మికోన్నతికి పాటు పడాలని, ఈ పనిని మరొకరు సాధువులు చేసినంత సమర్థంగా చేయలేరని అన్నారు.

దేవాదాయ, ధర్మాదాయాల నిర్వహణను ఆయన ప్రస్తావించి, వాటిని తగు రీతిగా నిర్వహించడం, వినియోగించడం అవసరమని ఆ సాధువులు నిష్ప్రయోజనం కాకుండా, ధ్వంసం కాకుండా, వుండడంలో సాధువులు తోడ్పడాలని కోరారు.

## నాటక సంఘాలకు కేంద్ర సంస్థ

### అవసరమని కేరళ గవర్నర్ ఉద్బోధ

తిరుచూరు, ఫిబ్రవరి 16— ప్రముఖమైన నాటక సంఘాలన్నీ కలిసి ఒక కేంద్ర సంస్థను ఏర్పాటు చేసుకుంటే, వాటికి ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేసి, వాటి స్థితిగతులను చక్కబరచడానికి అవసరమైన ఇతర సహాయాన్ని కూడా చేసి, నాటక కళాభ్యున్నతికి కృషి చేయడానికి అవకాశం వుండగలదని కేరళ గవర్నర్ డాక్టర్ రామకృష్ణరావుగారు నేడు ఇక్కడ సూచించారు.

అఖిల కేరళ నాటక కళోత్సవానికి ప్రారంభోత్సవం జరుపుతూ, నాటక రచయితలు, నటకులు కూడా రాజకీయ ప్రయోజనాలకు అతీతులై వ్యవహరించాలని, రాజకీయవేత్తలు ఒక రకమైన ప్రేక్షకులను మాత్రమే ఆకర్షించగలరని, కళాకారులు అలా కాక అన్ని రకాల ప్రేక్షకులను ఆహ్వానించగలరని, ఈ సంగతి గ్రహించి వారు వ్యవహరించాలని కేరళ గవర్నర్ హెచ్చరించారు.

## పంచదార ఎగుమతి

### గరిష్ఠ ప్రమాణ నిర్ణయం ప్రస్తుతం అసంభవమట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— పంచదార ఎగుమతికై గత సంవత్సరం జరిగిన ఏర్పాట్లను సవరించడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు లోకసభలో ఆహార, వ్యవసాయ శాఖ డిప్యూటీమంత్రి శ్రీ వి. వి. థామస్ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

శ్రీమతి ఇలాపాల్ చౌధరి అడిగిన ప్రశ్నకు ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ సమాధానమిస్తూ, ఇప్పటి ఏర్పాట్ల ప్రకారం పంచదార ఎగుమతులు పూర్తిగా పంచదార మిల్లుల చేతిలోనే వుంటున్నవని అన్నాడు.

అనుబంధ ప్రశ్నలకు ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ థామస్ సమాధానాలు చెబుతూ, పంచదార ఎగుమతికి పంచదార మిల్లుల అసోసియేషన్ రెండు మార్గాలను సూచించిందని, ఇందులో ఒకటి పంచదార మార్కెటింగు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం, మరొకటి ప్రతి ఫ్యాక్టరీకి విడివిడిగా ఎగుమతి కోటాలు నిర్ణయించడమని, ఈ మార్గాలను గురించి ప్రస్తుతం ఆలోచిస్తున్నదని అన్నారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ సమాధానమిస్తూ, పంచదారను స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ ద్వారా ఎగుమతి చేసే సంగతి ఆలోచించలేదని చెప్ప రాదని, ఇందుకు అనేక మార్గాలను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఇంకా నిర్ణయం గైకొనబడలేదని అన్నారు.

ప్రపంచ మార్కెట్ పరిస్థితులపై పంచదార ఎగుమతి ఆధారపడి వుండగలదని, ఇప్పుడు అన్నిచోట్ల ధరలు మందగించి వున్నవని, అందుచేత ఎగుమతులకు గరిష్ఠ ప్రమాణాన్ని ఇప్పుడు నిర్ణయించడం సాధ్యపడదని కూడా ఆయన అన్నాడు. అయితే సాధ్యమైనంత ఎక్కువగా ఎగుమతి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని కూడా ఆయన అన్నాడు.

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్" బొంబాయి ఎడిషన్ సంపాదక వర్గంలో గత 13 సంవత్సరాలుగా పని చేస్తున్న శ్రీ సుశీల్ ఘోష్ కలకత్తాలో సోమవారంనాడు మరణించాడు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ బిరుదం ప్రదానం చేయబడిన అనంతరపు ఫొటో



శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం గత శుక్రవారంనాడు జరిగినప్పుడు మద్రాసు యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ఉపన్యసించారు. వెనుక కుర్చీలో కూర్చొని వున్నవారు శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ గోవిందరాజులునాయుడుగారు

## భీమా కార్పొరేషన్ నిధుల వ్యవహారంలో మరి కొంత దర్యాప్తు సంభవం కాదట

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

చాగ్లా కమిషన్ నివేదికను సమగ్రంగా పరిశీలించడానికి నియమించబడిన కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నేటి మధ్యాహ్నం యిక్కడ సమావేశమైనట్లు తెలుస్తున్నది. ఈ నివేదికపై తుది నిర్ణయాలు త్వరలోనే జరగగలవని భావిస్తున్నారు.

జీవిత భీమా కార్పొరేషన్ నిధులను పెట్టుబడిగా వినియోగించడాన్ని గురించి ఇంకా దర్యాప్తు జరగాలనే సూచనకు అధికార వర్గాలు విముఖంగా వున్నాయని లాబీవర్గాల చర్చలవల్ల తెలుస్తున్నది.

చాగ్లా కమిషన్ నివేదికను చర్చించాలని కోరుతూ ప్రధాని శ్రీ నెహ్రూ బుధవారంనాడు లోకసభలో తీర్మాన ప్రతిపాదనకు ముందుగానే కేంద్ర మంత్రివర్గం కొన్ని నిర్ణయాలకు రాగలదని భావిస్తున్నారు.

ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్, మరొక దఫా ప్రధాని శ్రీ నెహ్రూను, హోం మంత్రి పండిట్ పంత్‌ను కూడా కలుసుకున్నారని తెలుస్తున్నది.

ప్రధాని శ్రీ నెహ్రూ బుధవారంనాడు లోకసభలో ప్రసంగిస్తూ, ఆర్థిక మంత్రి రాజీనామాను అంగీకరిస్తున్న లేఖలో చేసిన రిమార్కులను మరింతగా వివరించగలరని తలపోస్తున్నారు.

### పార్టీలో చర్చలు

రేపు మంత్రివర్గ సమావేశం జరుగుతుంది. ఆ తరువాత కాంగ్రెసుపార్టీ సమావేశమైనప్పుడు చాగ్లా కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాల ధోరణి బహుశా వెల్లడి కాగలదని అనుకుంటున్నారు.

నేటి సాయంకాలం కాంగ్రెసుపార్టీ సర్వసభ్య సమావేశం అసమగ్రంగా జరిగింది. ప్రధాని శ్రీ నెహ్రూతోపాటు మరి ముగ్గురు సభ్యులు మాత్రమే చాగ్లా కమిషన్ నివేదికపై తమ అభిప్రాయాలను వెల్లడించారట. చాగ్లా కమిషన్ నివేదిక ద్వారా ఏర్పడిన సమస్యలు, దాని సిఫారసులు అది నిర్ణయించిన కొన్ని సూత్రాలను గురించి శ్రీ నెహ్రూ వివరించారు. ఈ దర్యాప్తు పట్ల ప్రజలు చూపిన శ్రద్ధనుబట్టి, శ్రీ చాగ్లా ప్రముఖ జడ్జీగా వుండడాన్నిబట్టి, ఈ కమిషన్ నివేదికను ప్రధానమైనదిగా పరిగణించవలసి వుంటుందని ప్రధాని చెప్పారట. అయితే యిందుకు సంబంధించిన అన్ని వాస్తవిక విషయాలను తెలుసుకోవలసి వుంటుందని అన్నారట.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు, ఎంతో దక్షతతో, అందులోను క్లిష్ట పరిస్థితులలో దేశ ఆర్థిక వ్యవహారాలను ఉత్తమంగా నిర్వహించి, చక్కని పునాదులు వేయడం ద్వారా దేశానికి చేసిన సేవను ప్రధాని శ్రీ నెహ్రూ పార్టీ సమావేశంలో ఉగ్గడించారట. లోకసభలో చాగ్లా కమిషన్ నివేదికపై జరుగుతున్న చర్చలలో పాల్గొనే సభ్యులు ఓర్మితోను, నిగ్రహంతోను వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారట.

డాక్టర్ సుశీల నాయర్, చేసిన కొన్ని వ్యాఖ్యాలు సభ్యులలో పెక్కుమందికి నచ్చలేదని, చివరకు ఆమె ఉద్రేకంతో సమావేశంనుంచి బయటికి వెళ్ళిపోయారని తెలుస్తున్నది.

శ్రీ టి. ఎస్. పట్టాభిరామన్, దర్యాప్తుకు సంబంధించిన వివరాలను చెప్పి, ఏ విధంగా, ఏ విషయాలలో కమిషన్ ముందుకు వచ్చిన విషయాలు ఏక పక్షానికి చెందినవో ఉదాహరించారట.

శ్రీ ఫిరోజ్ గాంధి, ఈ వ్యవహారాన్ని ఇలా జరిపించిన పరిపాలనా వ్యవస్థను విమర్శించారు. చాగ్లా కమిషన్ నివేదికను యథాతథంగా అంగీకరించాలని కోరినారట.

నేటి సాయంకాలం జరిగిన పార్టీ సమావేశాన్ని గురించి పి. టి. ఐ. విలేకరికింది విధంగా వ్రాస్తున్నాడు:

### ప్రధాని విజ్ఞప్తి

ప్రధాని శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో మంత్రులు, అధికారులు ఏ విధంగా వ్యవహరిస్తూ వుంటారో పార్టీ సభ్యులకు వివరించినట్లు తెలుస్తున్నది. కనుక అధికారులు సదుద్దేశ్యంతో తగిన నిర్ణయాలు సొంతంగా తీసుకొనడానికి భంగం కలిగించే విధంగా ప్రసంగించరాదని పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారట. చివరకు చాగ్లా కమిషన్ కూడా ఈ వ్యవహారం దురుద్దేశ్యంతో జరిగినట్టు చెప్పి వుండలేదన్న విషయాన్ని సభ్యులకు గుర్తు చేశారట.

శ్రీ కృష్ణమాచారిగారి రాజీనామాను అంగీకరిస్తూ తాను వ్రాసిన లేఖలో, ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లాను మనస్సులో వుంచుకొని చేసిన రిమార్కులు ఏవీ లేవని కూడా ప్రధాని అన్నారట. అయితే, ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారం కొనసాగించబడిన దర్యాప్తుకు అన్ని విషయాలను వెల్లడింపజేయగలిగిన అవకాశం లేదని మాత్రమే తాను అభిప్రాయపడి, ఆ సంగతి వ్రాసినట్టు వివరించారట.

నేటి చర్చలో పాల్గొన్న ఒక సభ్యుడు ముంద్రా కంపెనీల షేర్ల బేరాన్ని గురించి అన్ని విషయాలు చాగ్లా కమిషన్ ముందు వెల్లడికాలే దనడానికి నిదర్శనంగా గత ఏడాది జూన్ నెలలో ఢిల్లీనుంచి పంపించబడినట్టుగా వున్న ఒక టెలిగ్రాంలోని వివరాలను సభ్యులకు చదివి వినిపించారట.

అందువల్లనే ఈ వ్యవహారాన్ని ఇంకా దర్యాప్తు జరిపించాలని కొందరు సభ్యులు నేటి సమావేశంలో కోరినారట.

కాంగ్రెసు వర్కింగు కమిటీ ఫిబ్రవరి 22 వ తేదీన యిక్కడ సమావేశమైనప్పుడు ఇతర విషయాలతోపాటు చాగ్లా కమిషన్ నివేదికపట్ల ప్రజాభిప్రాయానికి సంబంధించిన సమస్యలను చర్చించగలదని తెలుస్తున్నది.

## హైదరాబాద్ కార్మికుల ఆందోళన

### మార్చి 18 వ తేదీన సమ్మెకు మజ్దూర్ సంఘం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 17—హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో ఎలెక్ట్రిసిటీ, వాటర్ వర్క్సు శాఖలకు చెందిన దాదాపు 17 వేల మంది కార్మికులు తమ కోరికల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి నిరసనగా మార్చి 18 వ తేదీన సమ్మె జరపడానికి నిశ్చయింపబడింది.

సోషలిస్టుల నాయకత్వాన గల హైదరాబాద్ మజ్దూర్ సంఘం వారు కార్మిక సమస్యల గురించి పరిశీలించడానికి ప్రత్యేకంగా నియమించిన కౌన్సిల్ సమావేశమై ఈ పై మేరకు నిర్ణయించింది.

1956 లో ఇద్దరు సభ్యులతో ఏర్పాటు చేయబడిన కమిటీవారు సమర్పించిన నివేదికపై తగు చర్యలను తీసుకొనడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నందువల్ల, ఏర్పడిన కార్మిక సమస్యల గురించి పరిశీలించిన తర్వాత ఆ కౌన్సిల్‌వారు సమ్మె నిర్ణయం చేశారు.

ఈ కౌన్సిల్‌లో మజ్దూర్ సంఘానికి అనుబంధం చేయబడిన ఎనిమిది సిటీ వర్కర్స్ యూనియన్‌ల ప్రతినిధు లున్నారు. ఈ సంఘం నిన్న ఇక్కడ శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగు అధ్యక్షతను సమావేశమై మార్చి 18 వ తేదీన సమ్మె జరుపడంలో రాజకీయ విభేదాలు లేకుండా అన్ని ట్రేడ్ యూనియన్‌లు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

శ్రీ మహదేవ్‌సింగు నేటి ఉదయం ఇక్కడ మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి, వాటర్‌వర్క్సు శాఖలకు చెందిన కార్మికుల యూనియన్‌లు తమ మేనేజిమెంటుకు ముందుగానే సమ్మె నోటీసులను అందజేయగలవన్నారు.

1956 సెప్టెంబర్‌లో వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వం నియమించిన కమిటీవారు తమ నివేదికను తొమ్మిది మాసాల క్రితం ప్రభుత్వానికి సమర్పించారని, ఈ నివేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి చర్యలను తీసుకోకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం నాన్—గజెటెడ్ ఆఫీసర్ల జీత బత్తెములను రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు హెచ్చించిందని, కాని, పరిశ్రమలలోని కార్మికులకు ఎట్టి సహాయం చేయబడలేదని ఆయన పేర్కొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ చేనేత సలహా బోర్డు

### సహకార సంఘాల రిజిస్ట్రార్ చెయిర్మన్‌గా ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 17— ఆంధ్రప్రదేశ్ చేనేత సలహా బోర్డు ఎక్స్—అఫీషియో చెయిర్మన్‌గా పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టర్ స్థానే సహకార సంఘాల రిజిస్ట్రారును నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టర్, చేనేత మగ్గాల డైరెక్టర్ ఆ బోర్డు ఎక్స్—అఫీషియో సభ్యులుగా నామినేట్ చేయబడ్డారు. ఈ బోర్డు కార్యదర్శిగా పరిశ్రమలు, వాణిజ్యశాఖ జాయింట్ డైరెక్టర్ స్థానే చేనేత మగ్గాల డైరెక్టర్ పని చేస్తారు.

## నిమ్న జాతులకు విద్యా సౌకర్యాలు

### మద్రాసు ప్రభుత్వంచే అదనంగా గ్రాంటు మంజూరు

మద్రాసు, ఫిబ్రవరి 17—మద్రాసు ప్రభుత్వం 1957—58 లో నిమ్నజాతి విద్యార్థుల స్కాలర్‌షిప్పులు, పాఠశాలల ఖర్చుల నిమిత్తం అదనంగా 1,17,000 రూపాయల గ్రాంటు మంజూరు చేసింది.

ఈ సంవత్సరం యిదివరకే నిమ్నజాతుల నిమిత్తం 2,29,500 రూపాయలు మంజూరు చేయబడ్డాయి. ఈ ఖర్చులో సగం కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా యిస్తుంది.

### ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ సలహా

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్ నిన్న సాయంకాలం పూనమల్లి హైరోడ్డులోని ఎం. సి. రాజా గవర్నమెంట్ హాస్టల్ లో జరిగిన నిమ్నజాతి విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, నిమ్నజాతి విద్యార్థులు తమ తెగవారి అవసరాలను గురించి వారి అభివృద్ధికై పాటుపడాలని కోరారు. ఈ సంవత్సరం పరీక్షలు ముగిసిన తర్వాత వారి [illegible] గురించి [illegible] అన్నాడు.

## గ్రామీణ పరపతి సౌకర్యాలు

### పౌమపరి సంఘాలు అవసరమని నిపుణుని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—సర్ మాల్కొమ్ డార్లింగ్, ప్లానింగ్ కమిషన్‌కు కొలంబో ప్రణాళిక కింద వచ్చిన సలహాదారు, ఇండియాలో సహకారోద్యమానికి చెందిన కొన్ని సమస్యలపై సమర్పించిన నివేదికలో, పెద్ద తరహా సహకార సంఘాలను ప్రారంభించి అభివృద్ధి చేయాలని సూచిస్తూ, అందుకు సంబంధించిన కృషితో పాటు చిన్న తరహా సంఘాలను కూడా సమర్థతతో నిర్వహింపజేయడానికి చేదోడు వాదోడుగా కృషి జరగాలన్నారు.

"కొత్తరకాల సహకార సంఘాలు అనేకం అభివృద్ధి చేయవలసి వున్నందున, కొత్త సంఘాల పట్ల హెచ్చు శ్రద్ధ చూపడం, పాతవాని పట్ల నిర్లక్ష్యం వుండడం సహజం కనక, ప్రత్యేకమైన శ్రద్ధ, కృషి అవసరమనే దానిని నేను నొక్కి వక్కాణించదలచాను. కొత్త సంఘాలు ఎంత ప్రధానమైనవిగా వున్నప్పటికీ, అనేకంగా వున్న పొదుపు సంఘాలను, పరపతి సంఘాలను బలపరచుకొనడం అవసరం. పెక్కు సంవత్సరాల వరకు వానిమీదనే సహకారోద్యమం బలం ఆధారపడి వుంటున్నది." అని కూడా ఆయన తన నివేదికలో వ్రాశారు.

చిన్న సంఘాలను బలపరచడానికిగాను సర్ మాల్కొమ్ అనేక సూచనలతోపాటు, సంఘాల సభ్యత్వం పెంచాలని, పనిచేయకుండా వున్న వానిని పునరుద్ధరించాలని, నిరుపయోగంగా వున్న వానిని రద్దు చేయాలని, అభివృద్ధికి అవకాశాలు లేని సంఘాలను, వాని సమ్మతితోనే పొరుగున వున్న వానితో విలీనీకరణ చేయాలని కూడా సూచించాడు.

పెద్ద తరహా సంఘాలకు మూడు రకాల పద్ధతులను కూడా సర్ మాల్కొమ్ సూచించాడు. (1) వాటాలలోను, సభ్యత్వంలోను ప్రభుత్వం పాల్గొనడం (2) వాటాలలోను మాత్రమే ప్రభుత్వం భాగస్వామ్యం (3) సభ్యత్వంలోను, వాటాలలోను కూడా ప్రభుత్వం పాల్గొనకుండా వుండడం. ఇలా ఏర్పడే అన్ని రకాల సంఘాలకు సమానంగా సహాయం జరగాలని మూడు, నాలుగు సంవత్సరాలమీద ఫలితాలను పరిశీలించి చూడాలని అన్నారు.

ఈ సొసైటీలు పనిచేసే ప్రాంతం కేంద్ర కార్యాలయంవున్న గ్రామానికి రెండు మైళ్లకు మించి వుండరాదన్నారు. 300 నుంచి 500 లకు మించిన సభ్యత్వం వుండరాదన్నారు. ఈ సంఘాలను మూడు నెలల కొక దఫా ఆడిట్ చేయించాలన్నారు.

ఈ సంఘాలు బ్యాంకింగ్ వ్యాపారం చేస్తూ, సరుకుల వ్యాపారం చేయకుండా వున్నప్పుడు, చిన్న సంఘాలను, వాని సభ్యులలో హెచ్చుమంది సమ్మతిలేకుండా విలీనీకరణ జరిపించరాదని, వానిమీద శ్రద్ధ చూపని ఏ ఒక్కరిని ప్రభుత్వ ప్రతినిధిగా వాని బోర్డులలో నియమించరాదని కూడా ఆయన సిఫారసు చేశారు.

ఈ సంఘాల మంచి చెడ్డలను పర్యాలోకన చేసేటప్పుడు, వాని విస్తీర్ణం, సభ్యత్వం, పనితనం, ప్రభుత్వం భాగస్వామ్యం, అప్పు లివ్వడం, రుణాలు తీసుకొనడం, లాభ నష్టాలు, కార్యక్రమాలు వగైరాలను పరిశీలించి తెలుసుకోవాలన్నారు.

సర్ మాల్కొమ్ డార్లింగ్, ఇండియన్ మాజీ—సివిల్ ఉద్యోగి. ఇండియా గ్రామీణ సమస్యల పట్ల ఆయనకు శ్రద్ధ హెచ్చు. కొలంబో ప్రణాళిక కార్యక్రమాల కింద ఆయన గత ఏడాది ఇండియాకు వచ్చి 14 వారాలు వున్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని పథకాల దృష్ట్యా ఇండియాలో సహకారోద్యమ వ్యాప్తిని పరిశీలించి రాష్ట్రాలలోని సహకార శాఖలను బలపరచడానికి, సహకారోద్యోగుల శిక్షణ కార్యక్రమాలను మెరుగు పరచడానికి, జిల్లాలకు దిగువ స్థాయిలో సహకారోద్యమాన్ని బలపరచడానికి తగిన సూచనలు చేయమని సర్ మాల్కొమ్‌ను ప్రభుత్వం కోరింది.

నేషనలిస్టు చైనా ప్రధాని ఒ. కె. యు సమర్పించిన రాజీనామాను ప్రెసిడెంట్ చాంగ్ కై—షేక్ నిరాకరించారు.

## రేడియో

(ఫిబ్రవరి 20, గురువారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసారవిశేషాలు; 6-40 భక్తిరంజని: 7-0 (తె. వా); 7-15 కంభంపాటి అక్కాజీరావు: వీణ; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళామండలి (మద్రాసు నుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వయొలిన్: నిలయవిద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషాలేమిటి? వెంకటాద్రిస్వామి కీర్తన; వ్యవసాయగోష్ఠి: అరకులోయలో కూరగాయల పెంపకము, దాని ప్రత్యేకత; వాద్యసంగీతం; మర్రిచెట్టుక్రింద లోకాభిరామాయణం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — సుగమ్ సంగీత్: కె. ప్రియంవద; 7-30 పుస్తక సమీక్ష (హైదరాబాద్ నుండి రిలే); 7-45 రాగం, తానం, పల్లవి— కె. ఎస్. రామనారాయణ అయ్యర్ (మద్రాసు నుండి రిలే); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 విరామ సంగీతం; 8-45 (రి); 8-55 నేటి పార్లమెంటు కార్యక్రమం; 9-0 (ఆం. వా); 9-15 సుగమ్ సంగీత్: కె. ప్రియంవద; 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం — నీపా కాగితపు కర్మాగారము (మద్రాసునుండి రిలే); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ: 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 ఎస్. ఎస్. బాలకుచాంబాళ్: గాత్రం; మధ్యాహ్నం: 1-0 మహిళామండలి: ప్రశ్నోత్తరి కార్యక్రమం — నిర్వహణ: టి. వసంతలక్ష్మి; 1-30 (రి); 1-40 (హిం. వా): 1-50 (రి); 2-40 వేణువు: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 కె. ఎల్. జగన్నాథన్: నాదస్వరం; 6-15 ఎస్. ఎస్. బాలకుచాంబాళ్: గాత్రం; 6-45 కాళిదాస్ ఎన్. నీలకంఠ అయ్యర్; 7-40 విరామ సంగీతం; 8-30 (రి); 9-0 (రి); 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ: 7-0 (తె. వా); 7-15 (న్యూ. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశ

(మిగతా 8 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

వాణి రికార్డులు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 (రి): 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం; వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ఆకాశవాణి రికార్డులు; 7-45 రాగం, తానం, పల్లవి— కె. ఎస్. రామనారాయణ అయ్యర్: గాత్రం; ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, మద్రాసు ఎ. కన్నన్: మృదంగం; 8-30 రేడియో న్యూస్ రీల్; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం—నీపాకాగితపు కర్మాగారము; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 405.4 మీటర్లలో ఉ: 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 గాత్రసంగీతం; 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; 8-45 (రి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళా మండలి (మద్రాసునుండి రిలే); 1-30 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నతపాఠశాల విద్యార్థులకు—[illegible]: సతార్‌వేణువు; 2-40 (రి); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ—విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—విజయవాడ వలె; 7-30 పుస్తకసమీక్ష; 7-45 రాగం, తానం, పల్లవి — కె. ఎస్. రామనారాయణ అయ్యర్; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 విరామ సంగీతం; 8-45 ప్రకటింపబడును; 9-0 (ఆం. ఉ. వా); 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం—నీపాకాగితపు కర్మాగారం (మద్రాసు నుండి రిలే); 10-30 ప్రసార సమాప్తి.


Italian make
STAR
ELECTRIC DRILLS
for
all types of jobs
1/4" 1/2" 5/8" & 3/4"
Early delivery



JAYEMS
ENGINEERING CO.
26, Erabalu Chetty Street,
MADRAS.
Phone: 55137. Gram: "JAYEMS"
—: also at :—
AHMEDABAD BANGALORE COIMBATORE CALCUTTA NEW DELHI KANPUR BOMBAY NAGPUR SECUNDERABAD LUDHIANA BATALA
R.C.Adve.



POCKET WATCH FREE
సరైన రైల్వే టైంకీపర్



షాక్‌ప్రూఫ్ పాకెట్‌వాచి 10 సం. గ్యారంటీ ఆస్ట్రియా (జర్మనీ) లో చేయబడింది. సాదా డయల్ పాకెట్‌వాచి రు. 12/— రేడియం డయల్ పాకెట్‌వాచి రు. 15/— ఒకేసారి 3 పాకెట్ వాచీలు కొన్నవారికి ... రు. 15/ ... ఉచితం.
H. DAVID & CO
POST BOX NO. 11424 CALCUTTA 6




దక్షిణ ఇండియాకు ఏజంట్లు: వసేచంద్ అండ్ కో., 4, బందర్ వీధి, మద్రాసు—1.


## దక్షిణ రైల్వే

### టెండరు నోటీసు

1. 1—4—58 లగాయితు 31—3—59 వరకు బెజవాడ రైల్వే ఆస్పత్రికి ఆహార పదార్థములు సప్లయి చేసే నిమిత్తం 1, 2, 3, 4 గ్రూపులలో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

2. గ్రూపులలో టెండరు షరతులు, సామానుల షెడ్యూలు, కంట్రాక్టు షరతులు వగైరాలుకల టెండరు ఫారముల కాపీలు ఒక్కొక్క టెండరుకు రు. 2/— చెల్లించి, బెజవాడ రైల్వే ఆస్పత్రి విషయములో బెజవాడ, రైల్వే ఆస్పత్రి, డివిజనల్ మెడికల్ ఆఫీసరు ఆఫీసు నుండి పొందవచ్చును. 25—2—58 సా. 4 గం. వరకు టెండరు ఫారములు అమ్మబడును. సదరు తేదీ తరువాత టెండరు ఫారములు జారీ చేయబడవు.

3. సీల్డు కవర్లమీద "1, 2, 3, 4 అయిటముల గ్రూపు—బెజవాడ రైల్వే ఆస్పత్రికి ఆహార పదార్థముల సప్లయికి టెండరు" అని సూపర్‌స్క్రైబ్ చేసి 4—3—58 సా. 4 గం. మించకుండా చేరునట్లు పంపవలెను.

4. దిగువ గ్రూపులకు విడివిడిగా టెండరు పరిశీలింపబడును. రూపాయలు నయాపైసలలో మాత్రమే రేట్లు తెలుపవలెను.

గ్రూపు 1: పాలు, వెన్న.
గ్రూపు 2: మాంసాహార పదార్థములు, గొర్రెమాంసం, చేపలు, కోడిగ్రుడ్లు, కోడి పిల్లలు, లివర్.
గ్రూపు 3: రొట్టె.
గ్రూపు 4: వంటచెరుకు, బొగ్గు.

5. ఒక్కొక్క గ్రూపుకు ప్రతి టెండరుతో టెండరు ధరావతు సొమ్ము డిపాజిట్టు నిమిత్తం రు. 200/— లకు బెజవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరునుండి ఆఫీషియల్ రశీదును జతపరచి పంపవలెను. సదరు సొమ్ము దిగువ తెలిపిన విధంగా చెల్లించవలెను.

1. బెజవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకు నగదు చెల్లించవలెను.
2. బెజవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ పే మాస్టరుకు మనీ ఆర్డరు చేయవలెను.

నోటు: ధరావతు సొమ్ము క్రింద చెక్కులు అంగీకరింపబడవు.

అట్టి డిపాజిట్లమీద వడ్డీ యివ్వబడదు.

గెలుపొందిన టెండరుదారుల విషయములో ఈ సొమ్ము శెక్యూరిటీ డిపాజిట్టు క్రింద జమ కట్టుకొనబడును. గెలుపొందని టెండరుదారులకు వాపసు చేయబడును.

బెజవాడ, డివిజనల్ పే మాస్టరుకు 28—2—58 సా. 4 గం. వరకు ధరావతు సొమ్ము చెల్లించవచ్చును. ఆఫీషియల్ రశీదును జతపరచకుండా పంపే టెండర్లు పరిశీలింపబడవు.

6. టెండర్లు 5—3—58 ఉ. 11 గం.కు బెజవాడ, రైల్వే ఆస్పత్రి, డివిజనల్ మెడికల్ ఆఫీసరుగారి ఆఫీసులో తెరవబడును. టెండరుదార్లుగాని వారి ఏజంట్లుగాని, కావలసినచో ఆ సమయమున హాజరు కావచ్చును.

7. తక్కువ టెండరును అంగీకరింపవలసిన బాధ్యత బెజవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ (మెడికల్) గారికి లేదు. ఏ కంట్రాక్టునకు ఏ టెండరుదారుని లేదా అందరు టెండరుదార్ల టెండరునుగాని, టెండర్లనుగాని అంగీకరించుటకు, నిరాకరించుటకు ఆయనకు అధికారం కలదు.

వి. శ్రీనివాసన్,
డివిజనల్ మెడికల్ ఆఫీసరు, దక్షిణ రైల్వే, బెజవాడ.
డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు, మెడికల్ బ్రాంచి, బెజవాడ, 15-2-58.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ

## కలప వేలం నోటీసు

సుమారు 15,000 ఘన అడుగుల టేకు, మద్ది, ఏగిశ వగైరా జాతుల కలప, మరియు టేకు ధ్వజ స్తంభములు 26—2—58 తేదీ ఉ 11 గంటలకు అవసరమైనచో మరుసటి దినములలో రాజమండ్రి గవర్నమెంటు టింబరు డిపోలో బహిరంగంగా వేలం వేయబడును. వేలం షరతులకు శ్రీ జిల్లా ఫారస్టు ఆఫీసరు, తూర్పు గోదావరి, రాజమండ్రి అని వ్రాయవలయును.

(సం) ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారస్టు ఆఫీసరు, తూర్పు గోదావరి, రాజమండ్రి, 14—2—58.

## టాన్సిల్‌పెయింటు

ఈ మందు రెండు పూటల రాయుచుండిన గొంతులోని ఉండలను (Tonsils) వాపును, పెరుగుదలను తగ్గించి స్వస్తతకు తెచ్చును వెల. సీసా రు. 2. అన్ని మందులషాపులలో దొరుకును. ఉపధి ఫార్మస్యూటికల్స్, గుడివాడ.

## సంగ్రహ ప్రకటనలు

### అమ్మకము

డాడ్జ్ 1947 స్పెషల్ డీలక్స్ సెడాన్—నలుపు. 25 హా. ప. మంచి స్థితిలో వున్నది. అమ్మబడును. ఏ. డాఫ్, ఫోన్: 61111— కేరాఫ్ హోటల్ దాసప్రకాశ్, మద్రాసు—7.

### ఏజంట్లు కావలెను

సినీతారలు, దైవములు గల కేలండర్లు అమ్ముటకు ఏజంట్లు కావలెను. కేలండర్ల నమూనాలు ఉచితం. 8 న. పై. స్టాంపు పంపండి. పరాశక్తి కేలండరు డిస్ట్రిబ్యూటర్సు, తణుకు.

పేరొందిన కాటన్ అండ్ సిల్కు, జంపకానాలు, దుప్పట్లు ఆర్డర్లమీద అమ్మడానికి సెల్లింగ్ కమీషన్ ఏజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషు, హిందీ, తమిళ భాషలలో వ్రాయవలెను.

**SOMU TEXTILES,**
**Bhavani P. O., (Via) Erode.**

### ప్ర క ట న

శ్రీ వశిష్ఠ్ వాడి ఆస్ట్రాలాజికల్ బ్యూరో, పాత తాటాకులలోనుంచి ఫలితములు చెప్పబడును. ఒకసారి స్వయంగా వస్తే మీకే తెలుస్తుంది. పుట్టిన వేళ లేదా జాబు వ్రాసేకాలం తెలియజేస్తే పోస్టుద్వారా ఫలితములు 3 ప్రశ్నలు రు. 2 లకు, 5 ప్రశ్నలు రు. 3 లకు వి.పి. పంపబడును. 1 సం. ఫలితములకు రు. 5. సొమ్ము ముందుగా పంపవలెను. పోస్టేజి అదనం. వివరములకు స్వంత అడ్రసు వ్రాసిన కవరు పంపండి. ప్రొఫెసర్ ఎస్. పి. కల్యాణసుందరం, 19, ఇబరామన్ వీధి, ట్రిప్లికేన్, మద్రాసు—5.

ఉద్యోగం లేకపోతే పరిశ్రమలు ప్రారంభించండి. 100 జపనీస్ చిన్న రకం కుటీర పరిశ్రమల పుస్తకం చదవండి. రు. 8/—
**K. Manubhai & Co., Anand (Kd.)**

### కోర్టు నోటీసు

పెద్దాపురం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
ఓ. ఎస్. 215/1957

వాది: పంతం సూర్యనారాయణమూర్తి.
ప్రతివాద్లు: 1. నాగవరపు చిన నాగయ్య,
2. పంతం చిన్నారావు, మద్రాసు.

ఈ నెంబరు వాది, ప్రతివాదుల పైన ఇ. ఏ. 1143/1956 లో ఓ.ఎస్. 68 ఆఫ్ 1955 బాపట్ల డిస్ట్రిక్టు మునసబుకోర్టులో 31-12-56 తేదీగల Summary order set aside చేయించుమని దావా చేసినాడు. 2 వ ప్రతివాదికి దావా సమను చేయించమని 24-2-58 వాయిదా వేయబడినది. ఇందుకు ఆక్షేపణ యున్న యెడల సదరు తేదీ ఉ. 10 గంటలకు సదరు కోర్టువారి యెదుట హాజరై మనవి చేసుకొనవలెను.
శలపాక వెంకటశివుడు,
వాది అడ్వకేటు.

### టెండరు నోటీసు

ఆదవాని తాలూకా ఎమ్మిగనూరు సహకార గృహ నిర్మాణ సంఘపు ప్రెసిడెంటు గారిచే 3-3-58 తేదీ సా. 4 గంటల వరకు సుమారు రు. 1,54,800/—లు విలువచేయు 15 "బి" తరగతి మరియు 6 "సి" తరగతి ఇండ్లను కట్టుటకు సీల్డు టెండర్లు పుచ్చుకొనబడి అదే దినం సా. 4—30 గంటలకు సదరు టెండర్లు తెరవబడును.

టెండరు షెడ్యూలు నకలు ప్రతి 1 కి రు. 2/- ప్రకారం చెల్లించి క్రింద సంతకము చేయబడిన వారి ఆఫీసునుండి పొందవచ్చును. ఈ డబ్బు వాపసు యివ్వబడదు. టెండరుదారుడు మదింపు విలువయందు రు. 100 కి 5 వంతులు డిపాజిటు చేయవలయును. లేనియెడల టెండరు నిరాకరింపబడును.

(సం) యం. సోమప్ప, ప్రెసిడెంటు.

## కా వ లె ను

టాటానగర్‌లో మా ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.

చిత్తూరు జిల్లా, రేణిగుంటలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, ఆంధ్రప్రభ, దినమణి కదిర్, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

## భూవసతికి గరిష్ఠ పరిమితి

### రు 5,600/- లు నికరాదాయంగా నిర్ణయింప బడవచ్చునని శ్రీ అల్లూరి వివరణ

బందరు, ఫిబ్రవరి 14—అఖిలభారత కాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారికి బందరు మ్యునిసిపల్ పార్కులో యిటీవలం గొప్ప సన్మానం జరిగింది.

తూర్పు కృష్ణా, జిల్లా కాంగ్రెసు, జిల్లా రైతు కాంగ్రెసు, జిల్లా యువజన కాంగ్రెసు, జిల్లా వ్యవసాయ కూలి కాంగ్రెసు, బందరు పట్టణ, మండలాల కాంగ్రెసు సంఘాలు, బందరు యువజన కాంగ్రెసు సంయుక్తంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు.

సభకు ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల, దేవాదాయ శాఖల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు అధ్యక్షత వహించారు.

సభకు పూర్వం చక్కగ అలంకరింపబడి దాదాపు 25 జతల ఎడ్లు పూన్చిన రథంపై మంత్రి భగవంతరావుగారిని, సత్యనారాయణ రాజుగారిని ఆసీనులను జేసి వూరేగించారు. వారితోపాటు రథంపై శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ నూకల రామచంద్రారెడ్డి (ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కాంగ్రెసు సంఘం) గార్లు ఆసీనులైనారు. మేళ తాళాలతో, బాణసంచా కాల్పులతో వూరేగింపు జరిపారు.

పైని పేర్కొన్న సంఘాలే కాక, కృష్ణాజిల్లా మోటారు ఆపరేటర్ల సంఘం, కృష్ణారాయ నాట్య మండలి, మద్దుమన్నాడు మండల కాంగ్రెసు సంఘం కూడ వేరు వేరుగా సన్మాన పత్రాలను సత్యనారాయణ రాజుగారికి సమర్పించినవి.

అధ్యక్షులు శ్రీ భగవంతరావుగారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ మూల సూత్రం సోషలిస్టు సమాజ స్థాపన అని ప్రజలకు మహత్తరమైన వోటింగు హక్కు ద్వారా నవ సమాజ స్థాపన యత్నంలో ఎంతవరకు కృతకృత్యులైనదీ పరిశీలించడానికి ప్రతి ఐదేండ్లకూ అవకాశం కలదనీ, రాష్ట్ర ప్రభుత్వం సుస్థిరంగా ఏర్పడి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి గాను సక్రమ కృషి సాగిస్తున్నదని, వ్యక్తిగత ద్వేషాలకు తావీయక ప్రజలు ప్రభుత్వానికి చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు ప్రసంగిస్తూ, నూతన రాష్ట్ర సుస్థిరతకు, ప్రభుత్వ కార్యక్రమాలు చురుకుగా నడవటానికి శ్రీ సంజీవరెడ్డి, శ్రీ అల్లూరి వంటినాయకత్వం అనువుగా నున్నదన్నారు. వా రుభయులూ అటు తెలంగాణాను ఇటు ఆంధ్రను కూడకట్టుకు వచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను సాధిస్తున్నారనీ, వారి నాయకత్వాన, వెనుకపడియున్న తెలంగాణా అత్యంత వేగంతో రూపాంతరం పొందుతున్న దంటే అతిశయోక్తి లేదన్నారు.

భూస్వామ్య సంస్కరణలను గూర్చి ప్రస్తావిస్తూ, తెలంగాణాలో అమలుజరిగిన పద్ధతినే ఇక్కడ కూడా సంస్కరణలు రాగలవనీ మధ్యతరగతి రైతాంగ మెవ్వరూ వాని విషయమై జడియ వలసింది లేదనీ, విస్తారమైన భూఖండాలుగల పెద్ద రైతుల విషయంలో పరిమితి నిర్ణయం తప్పదనీ అన్నారు.

శ్రీ సంబారి శ్రీనివాసరావుగారు (ఎం. ఎల్. ఎ) తన ప్రసంగంలో శ్రీ అల్లూరి గుణ గణాలనూ, సతీ సమేతంగా ఆయనచేసిన త్యాగాలనూ ప్రశంసించారు.

తరువాత శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ప్రసంగించారు. శ్రీ సత్యనారాయణ రాజుగారు ఆంధ్రులకు పేరు ప్రతిష్ఠలు వచ్చే విధంగా అచ్చట కాంగ్రెసు సేవచేయగలరని ఆశిస్తున్నా నన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు ప్రసంగిస్తూ తనకు ఇందరు చేసిన సన్మానాలకు కృతజ్ఞత తెలిపారు. నిందాస్తుతులకు తబ్బిబ్బు గాక అంతరాత్మ సాక్షిగా పని చేసుకుపోవడం ఉత్తమ ప్రజాసేవకుని లక్ష్యమనీ, కాసే చెట్టుకే దెబ్బలనీ అన్నారు. ఇంత కాలానికి రాష్ట్ర కాంగ్రెసు, రాష్ట్ర ప్రభుత్వమూ ఒక్క త్రాటిమీద నడిచే అవకాశం కలిగి రాష్ట్ర పరిపాలన సాఫీగాను, చురుకుగాను సాగటానికి శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వం ఎంతైనా దోహద మిచ్చిందనీ, ప్రజ లీ ప్రభుత్వానికి అండగా నిలిస్తే నారింకా ఎన్ని అయినా ఘన కార్యాలు సాగించగలరనీ, కొందరు ఈ ప్రభుత్వాన్ని పడకొట్టగల మనుకునే పగటి కలలు వమ్మైపోయినవనీ, వచ్చే ఎన్నికలలో కూడ కాంగ్రెసు యీ రాష్ట్రంలో దిగ్విజయం గాంచగలదనీ పేర్కొన్నారు. ఆయన యింకా ఇలా చెప్పారు:

"ఇది ప్లానింగు యుగం, వివిధ ప్రణాళికలు దేశములో అంచెలమీద సాగుతున్నవి. వానికై కోట్లకొలది ధనం వెచ్చించడ మగుచున్నది. గ్రామసీమల అభివృద్ధికై బ్లాకు డెవలప్‌మెంటు సాగుచున్నది. ప్రజల సహకార మెంతైనా అవసరం. పేద ప్రజానీకం సాంఘికంగా పై స్థాయికి రావడానికి భూసంస్కరణలు అమలు జరుపబోవుచున్నారు. వాటికి గరిష్ఠ ప్రమాణం రు. 5600 నికరాదాయంగా నిర్ణయింపబడబోవు చున్నది. మధ్య తరగతి ప్రజ లెవ్వరూ, రైతు లెవ్వరూ భయపడవలసిన పని లేదు. పెద్ద భూస్వాముల భూఖండాలలో కోత తప్పదు. కొందరు శాసన సభ్యులు కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు ఆమోదించి, 'ఎన్నుకోబడికూడ నేడు భూసంస్కరణలను తీవ్ర భాషలో విమర్శించడం, అడ్డు తగలడం శోచనీయం. వారు తా మెక్కిన కొమ్మనే నరుక్కున్న ట్లవుతుంది. అట్టివారి ప్రజలు తగిన గాడిని చూపడం అవసరం"

శ్రీ పెండలి వెంకట కృష్ణారావుగారు వందన సమర్పించారు.

## శివరాత్రినాడు కృష్ణానదిలో బాలుని మరణం

విజయవాడ, ఫిబ్రవరి 16— నేటి ఉదయ మిక్కడ శివరాత్రి సందర్భంలో తండ్రి, కొడుకు కృష్ణా నదిలో స్నానం చేస్తుండగా ప్రవాహ తాకిడికి కుమారుడు కొట్టుకొనిపోయినాడు.

బాలుని వయస్సు ఏడెనిమిదేళ్లు. అతడు లోతు నీళ్లలోకి వెళ్లగా, అక్కడ సుడిలో దిగబడి పోయినట్లు భావించబడుతున్నది. మధ్యాహ్నానికి బాలుని శవం నీటిపైకి తేలింది.

నేడిక్కడ కృష్ణానదిలో లక్ష మందికిపైగా స్నానాలు చేశారు.



అనంతపురం ఆసుపత్రి భవనాలకు ఇటీవల శంకుస్థాపనోత్సవం జరిపిన అనంతరం ఆసుపత్రి భవనం ప్లానును పరిశీలిస్తున్న వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు. ఆయన ప్రక్కనే ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు వున్నారు

# 'ప్రజలు పనులు ప్రారంభిస్తే ప్రభుత్వం సహాయపడగలదు'

## పరాధీనతను విడనాడి, ప్రజలు స్వశక్తిని వృద్ధిచేసుకొనాలని శ్రీ కె. వి. రంగారెడ్డి హితవు

### ప్రొద్దుటూరు పౌర సన్మాన సభలో ప్రసంగం

(మన విలేకరి)

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 15—"విదేశ ప్రభుత్వ పరిపాలన ఫలితంగా దాస్య భావం, యాచన భావం మనలో కరుడు కట్టుకొని పోయినవి. నేటి పరిస్థితులను గుర్తించి, ప్రజలు ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి తోడ్పడితే ప్రభుత్వం తప్పక తన సహాయం చెయ్యగలదు." అని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ హోం శాఖామాత్యులు శ్రీ కె. వి. రంగారెడ్డిగారు 12 వ తేదీ సాయంకాలం స్థానిక మునిసిపల్ కౌన్సిల్ తనకు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ తెలియజేశారు.

మంత్రి కడపజిల్లా కలెక్టర్ శ్రీ ఎ రామచంద్రారెడ్డి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ సత్యనారాయణ, జిల్లా ప్లానింగ్ ఆఫీసరు శ్రీ ఎం. రాంసింగ్, జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కష్ణమూర్తి, శ్రీమతి కె. రామసుబ్బమ్మగార్లు, తదితర ఆధికార అనధికార ప్రముఖులతో మునిసిపల్ ఆఫీసు వద్దకు రాగానే, స్థానిక మునిసిపల్ చైర్మన్ శ్రీ పాణ్యం ఎర్రమునిరెడ్డిగారు, మునిసిపల్ కమీషనరు శ్రీ బి. షేక్‌షరీఫ్‌గారు, మునిసిపల్ కౌన్సిలర్లు తదితర ప్రముఖులు ఘనస్వాగత మిచ్చారు.

కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎన్. శంభురెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎన్. శంభురెడ్డిగారు ప్రసంగిస్తూ మంత్రి తెలంగాణ రాజకీయరంగం గావించిన కృషిని తెలియజేశారు.

తదుపరి స్థానిక పురపాలక సంఘం తరఫున చైర్మన్ శ్రీ పాణ్యం ఎర్రమునిరెడ్డిగారు మంత్రికిసన్మానపత్రం సమర్పించారు. మార్కెటు నిర్మాణమునకై నాలుగు లక్షల రూపాయలు అప్పుగా యిచ్చే విషయం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్పించి ప్రభుత్వం పునరాలోచించునట్లు సహాయము చేయాలని, మురికినీటి కాల్వల స్కీమును మంజూరు చేయించుటకు తోడ్పడవలెనని అభ్యర్థించారు.

సన్మాన పత్రానికి సమాధానంగా మంత్రి ఈవిధంగా చెప్పారు :—

"నేను రాయలసీమకు రాక మునుపు హైదరాబాదు కంటే రాయలసీమ అభివృద్ధి చెందిన దనుకునేవాణ్ణి. నేను మూడు రోజులుగా రాయలసీమలో పర్యటిస్తున్నాను. సభలలో స్త్రీలు కానరావడం లేదు. ఒక్క శ్రీమతి కె. రామసుబ్బమ్మ గారు మినహా ఎవ్వరు హాజరగుటలేదు హైదరాబాదులో సభ జరిగితే సాధారణంగా ప్రేక్షకులలో సగం మంది స్త్రీలు వుంటారు స్త్రీలు సభలకు రాకపోవడానికి కారణం మీకే తెలియాలి. కారణం ఏమైనా కావచ్చును గాని, యిది అభివృద్ధికి ఎంత మాత్రం తోడ్పడదు. అన్ని రంగాలలో పురుషుల వలె స్త్రీలకు సంయుతము సమానమైన హక్కు కలిగించాలి. అభ్యుదయ మున్నది స్త్రీ పురుషులు యిద్దరిపై ఆధారపడి వున్నది. కాబట్టి మీ రీ లోటును తీర్చుటకు కృషి చేస్తారని అభ్యర్థిస్తున్నాను.

"మీరు సన్మాన పత్రంలో కొన్ని కోర్కెలు పేర్కొన్నారు. అవి సామాన్యమైనవే. వాటికి ప్రభుత్వం సహాయం చేయవలసిందే. మనం అనేక సంవత్సరములుగ విదేశీ ప్రభుత్వములో జీవితమును గడిపి వున్నాము. దానివల్ల ఒక విధమైన దాస్య భావం మనకు అలవడింది. మన అవసరాలను తీర్చుకొనుటకు యితరులను యాచించే స్వభావం మనలో కరుడుగట్టుకొని పోయింది. నేటి రాజకీయ పరిస్థితులలో గొప్ప మార్పులు కలిగినవి. ప్రజలు ప్రభుత్వం కలిసి కట్టుగా పనిచేయవలసిన సమయ మిది. ప్రజలు ప్రభుత్వయంత్రాన్ని నడుపవలసిన యుగం. అధికారులు వున్నది బాధ్యతలను నిర్వహించడానికే గాని అధికారమును చెలాయించడానికి కాదు. మనకు కావలసిన వసతులు కల్పించుకొనడానికి యితరుల సహాయం అవసరం లేదు. మనమే కల్పించుకొనవలసి వున్నది. స్థానిక సంస్థల అభివృద్ధి ప్రణాళిక అమలులో నున్న విషయం మీ కందరకును విదితమే. మనం కొంత త్యాగం చేసి ధనమును సేకరించి చేసుకొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తే, ప్రభుత్వం తప్పక మనకు సహాయం చేయూత నొసంగగలదు.

"ఉదాహరణకు : హైదరాబాదులో పార్లమెంటు సభ్యులు శ్రీ అప్పరావుగారు పాలిటెక్నిక్ పాఠశాల నిమిత్తం 50 వేల రూపాయలు విరాళ మిచ్చారు. దీనిని పురస్కరించుకొని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, తదితర దాతలు ధన సహాయం చేయడం మూలంగా వారి ఆశయము నెరవేరడానికి అవకాశము కలిగింది.

"పట్టణానికి ఆదాయం చేకూరడంలో మార్కెట్టు చాల ప్రముఖపాత్ర వహిస్తుందన్న విషయం ప్రత్యేకంగా చెప్ప నవసరం లేదు. మీరు ముందంజ వేస్తే ప్రభుత్వంతప్పక మీకు సహాయం చేయగలదు. నేను సర్వవిధముల తోడ్పడుటకు సంసిద్ధంగా వున్నాను.

"40వేల జనాభా గల పట్టణంలో వ్యాపారం చక్కగ జరుగుతున్నదని ఆశిస్తున్నాను. దీని మూలంగా ఆదాయం నంయుతం చక్కగనే వుండవచ్చును. మీ ఆదాయంతో మీ అవసరాలు తీర్చుకొనగలరని నేను ఆశిస్తున్నాను. మీరు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తే ప్రభుత్వం తప్పక మీకు సాయమును చేయగలదు."

### బహిరంగసభ

బహిరంగ సభలో మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు ఈవిధంగా ఉపన్యసించారు:—

"మనం స్వరాజ్యం సంపాదించిన పిమ్మట మన కర్తవ్యం తీరినదని పెక్కుమంది భావిస్తున్నారు. ఇంతవరకు చేసిన దేదీ లేదు. మనం చేయవలసింది ఎక్కువగా వున్నది. మనం నిద్రావస్థనుండి మేల్కొని భావి భారత శ్రేయోరాజ్య స్థాపనకు కృషి చేయాలి.

"మనం స్వరాజ్యం సంపాదించిన దెందుకు? ముఖ్యంగా మన దేశంలో కరుడు కట్టుకొని పోయిన దారిద్ర్యాన్ని పారద్రోలుటకే. అందరి జీవితం సుఖప్రదంగా చేసుకోడానికే. సమానత్వం సంపాదించుకొనడానికి మనం పోరాటం సాగించాము. మనకు ఆయుధం లభించినదే కాని, ఆయుధమును వుపయోగించుకొనుప్రయత్నమును మాత్రము చేయకున్నాము.

"మనకు దేశములో నాలుగు విధములైన శత్రువులు కలరు. మొదటది దారిద్ర్యం, రెండవది అస్పృశ్యత, మూడవది కులతత్వం, మరి నాల్గవది దోపిడీ విధానం. వీటిని ఎంత శీఘ్రంగా మనం దేశం నుంచి పారద్రోలిన మన కంత శీఘ్రంగా కల్యాణము చేకూరగలదు. వట్టి మాటలచే గాక మనము కార్యశూరులమై ఈ శత్రువులను నాశనం చేయాలి. మానవుని కెన్ని సద్గుణము లున్నప్పటికీ, ఈ శత్రువులను జయించనంతట జన్మ సార్థకం కాదు. సోషలిస్టు సమాజ స్థాపనకు వీటిని అధిగమించుట అత్యవసరం.

"ప్రభుత్వము సమానత్వాన్ని సాధించడానికి అనేక ప్రయత్నాలను సాగిస్తున్నది. ఈ పని కేవలం ప్రభుత్వమే చేయగలదనుకొనడం పొరబాటు. ఇందులకు ప్రజా సహకారము అవసరం. మనం ఆశించుచున్న సమానత్వమును కొంతవరకు పొదుపు ఉద్యమం ద్వారా సాధించగలం. జిల్లా పరిస్థితులను గమనించి కోటాల నిర్ణయం చేయబడినది. ఈ ఉద్యమానికి అందరును చేయూత నొసంగి జయప్రదం చేయాలి. ధనముస్సంత మాత్రమున ధనికుడు కాజాలడు. విశాలహృదయం కలవాడే ధనికుడు.

"ఈ పొదుపు ఉద్యమానికి ప్రజలు సహకరించకపోతే నిర్బంధంగా నయినా సరే ధనం పోగుచేయాలని నేను ఆలోచిస్తున్నాను. ఎందుకంటే మన కృషి ఎవరినో ఉద్ధరించే నిమిత్తం కాదు. ప్రణం కోయడం బాధకరమైనా, అది రోగికి మేలు చేకూర్చగలదు. కాబట్టి, మనం అవలంబించే విధానం బాధాకరమైనా, భావిలో ప్రజలకు చాల ఉపయోగకరమైనట్టిది. నిర్బంధంగా వసూలు చేయుటవల్ల ఆదాయమునకు మించిన ఖర్చును చేయక, ధనం దాచి వుంచుకొనడం జరుగుతుంది.

### ఖూనీలను అరికట్టడానికి కృషి

"చాల విచారకరమైన సంగతి ఒకటివున్నది. అది ఖూనీలను గురించి. ఆంధ్రలో కడపజిల్లా ఈ విషయమై కీర్తి గడించినది. నేరం తప్పించుకోడానికి లక్షలు వెచ్చించే నిపుణులు కలరని విన్నాను. ఇలాటివారు మనుష్యులు కారు. వారిని పశువు లనాలి. ఎంతకాలానికి యిలాంటివారు సమానత్వాన్ని సాధించగలరు ? మనం ప్రపంచంలో కీర్తి గడించవలెనని మనలో సమానత్వం సాధించవలెనన్న ఆశయము పెట్టుకున్న ఈ సమయమున, ఖూనీలు జరుగుతుంచే మీటిని ఏమనవలెనో తెలియడంలేదు. ఇలాంటి ప్రాంతాలలో వున్న శాసన సభ్యులున్నారు. కార్యకర్తలున్నారు ఒకరి తప్పు నడకవల్ల

## నత్తా రామేశ్వరంలో దేవాలయ గోపుర ప్రారంభోత్సవం

### శ్రీ పైడి లక్ష్మయ్యగారిచే

మార్టేరు, ఫిబ్రవరి 14—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధర్మాదాయ దేవాలయాల కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యగారు యిచ్చటికి ఏడు మైళ్ల దూరంలో "దక్షిణ కాశి" అని పిలువబడే నత్తా రామేశ్వరంలో వేంచేసివున్న శ్రీ రామేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మింపబడిన గోపురానికి యిటీవల జయజయ ధ్వనాల మధ్య ప్రారంభోత్సవం చేశారు.

దేవాలయాల కమిషనర్ గౌరవార్థం బాణ సంచాను కాల్చారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సమావేశానికి ఏరియా కమిటీ సభ్యులు శ్రీ మన్నే బులి తిరుపతిరాయుడుగారు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ మల్లిడి సూర్యారెడ్డి, పత్రికా సంపాదకులు శ్రీ పాలా వెంకన్న, సహకార ప్రముఖులు శ్రీ వి. వీరారెడ్డిగార్లు ప్రసంగించారు.

శ్రీ లక్ష్మయ్యగారు మాట్లాడుతూ హిందూ మతం గొప్పతనం, వివిధ మతాల మధ్య పెంపొందించవలసిన సామరస్యావశ్యకతలను గురించి చెప్పారు. ఆయన విదేశాలకు ప్రభుత్వ రాయబారవర్గ సభ్యునిగా వెళ్లి చూచిన మత సంబంధమైన విశేషాలు తెలియజేశారు.

## గ్రామసేవకులకు శిక్షణ

### శివరామపల్లిలో కేంద్రం ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 17— గాంధి స్మారక నిధి ఆంధ్ర శాఖవారు శివరామపల్లిలో గ్రామ సేవకులకు శిక్షణ యివ్వడానికి ఏర్పాటు చేసిన కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఏ. కాశ్వేరరావుగారు గత శనివారం నాడు ప్రారంభోత్సవం చేశారు. ఈ శిక్షణ కేంద్రం పది మాసాల వరకు నిర్వహింపబడగలదు. గ్రామ సేవకులకు మహాత్మా గాంధి సూచించిన నిర్మాణ కార్యక్రమాలలో శిక్షణ యివ్వబడగలదు.

ఆ ప్రాంతంవారి కందరకును కళంకము రాగలదు. రాష్ట్రంలో ఖూనీల విషయమై ప్రథమ స్థానమును కర్నూలు జిల్లా అందు కొనగా, కడప జిల్లా రెండవ స్థానమును అందుకొన్నది. కడప జిల్లాకు ఏ స్థానము సంయుతము లేకపోవాలని నా ఆశయం. ఈ దుర్మార్గానికి స్వస్తి చెప్పే నా ఆశయమును పూరించుటకు మీరు శాయ శక్తుల కృషిచేయ ప్రత్యేకముగి మనవి చేస్తున్నాను.

"కె. సి కెనాల్ విషయమై ప్రజలు కొన్ని అభ్యర్థనలను తెలియజేశారు. శిస్తు రెమిషన్ కావాలంటారు. కాని, డబ్బుతో కూడిన పనులు సహా కావాలంటారు. అది ఏలాగున సాధ్యమౌతుంది ? పట్టి కోరికలను కోరితే మేలు లేదు. బాధ్యతను గుర్తించక, కోరటం మన పని యనుకుంటే లాభంలేదు.

"భూసంస్కరణలు, భారతదేశంలో ఎప్పటను జరుగనంతటి పెద్ద పెట్టున తెలంగాణాలో జరిగినవి దారిద్ర్యనిర్మూలనకు, సమానత్వాన్ని సాధించడానికి భూ సంస్కరణ అవసరం, దోపిడీ విధానం రూపుమాపుటకు, దేశము ఆర్థిక స్తోమతను పెంపొందించుటకు భూమిపై దున్నేవాడికే హక్కు కలిగించాలి. మంత్రివర్గం ఈ విషయమై పరిమితిని నిర్ణయం చేయాలని భావిస్తున్నది. దీనివలన కొన్ని లోపములకు స్థానం లేకపోలేదు. ఏది ఎట్లున్నప్పటికిన్నీ త్వరలోనే భూసంస్కరణ ఆంధ్రదేశంలో జరుగనున్నది. మీ రందరును సంపూర్ణముగ సహకరించాలని అభ్యర్థిస్తున్నాను."

తదుపరి చైర్మన్ శ్రీ పాణ్యం ఎర్రమునిరెడ్డిగారి అభినందనలతో సభ ముగిసింది.

మంత్రి గౌరవార్థం శ్రీ పాణ్యం ఎర్రమునిరెడ్డిగారు విందు చేశారు. ప్రముఖులు పెక్కుమంది హాజరయ్యారు.

భోజనానంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు గావించబడినవి.

మంత్రి 13 వ తేదీ ఉదయం కర్నూలునకు వెళ్లారు.

మంత్రి కడప నుంచి ప్రొద్దుటూరునకు వచ్చే మార్గ మధ్యంలో చాపాడు ఛాపెల్ వద్ద శ్రీ నారాయణ సుబ్రహ్మణ్యంగారు, శ్రీ జాపూరు రామసుబ్బయ్యగారు, శ్రీ ఎన్. సి. నాగిరెడ్డిగారు తదితర ప్రముఖులు, రైతులు, భూస్వాములు, ఆయనకు పుష్పమాలలు వేసి గౌరవించారు. కె. సి. కెనాల్‌లో చాలినంత నీరు రానందున వారి యిబ్బందులను తెలియజేయుచూ, శిస్తు రెమిషన్ యివ్వాలని,అప్పుల వసూళ్లను వాయిదా వెయ్యాలని అభ్యర్థించారు.

## "సమష్టి శ్రేయస్సుకు కార్యక్రమాలు నిర్వహించాలి"

### పలమనేరు సభలో గవర్నర్ హితవు

మదనపల్లె, ఫిబ్రవరి 16—గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ సతీ సమేతంగా చిత్తూరు నుంచి పలమనేరుకు 13 వ తేదీన వచ్చారు. వారిరాకకై వేలాది ప్రజలు వేచివున్నారు. పట్టణం అలంకరించబడింది. గవర్నర్ రాగానే సీరుగా పశు గణాభివృద్ధి కేంద్రం వద్దకు వెళ్లి చూచి వచ్చారు. గవర్నర్ రాగా ప్రజలు జయ జయ నినాదాలతో స్వాగత మిచ్చారు. గవర్నర్ సతీమణిని చూడ్డానికి స్త్రీలు, పురుషులు దాదాపు 200 వేలమంది చుట్టుపట్ల గ్రామాలనుంచి వచ్చారు.

చిత్తూరు జిల్లా భూదాన నివేదిక శ్రీ బి.కె. రామారావుగారు స్థానిక కాంగ్రెసు కార్యకర్తలు యం. యం. రత్నంగారు, పంచాయతీ అధ్యక్షులు ఇంటి నారాయణస్వామిగారు,పంచాయతీ సభ్యులు చంద్రయ్యగారు, స్థానిక తహసీల్దార్ శ్రీనివాసమూర్తిగారు, సబ్ కలెక్టర్ యస్. బి. బాలసుబ్రహ్మణ్యంగారు, డాక్టరు రామారావుగారు, స్థానిక క్రైస్తవ ప్రబోధకులు పాస్టరు, స్థానిక పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు బలరామిరెడ్డిగారు, తదితరులు స్వాగత మిచ్చారు. పూలమాలలతో గవర్నర్‌ను, గవర్నర్ సతీమణిని గౌరవించారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ పి. వి. రత్నంగారు జిల్లా పోలీసు అధికారి పి. గోపాలరెడ్డిగారు, జిల్లా ఆరోగ్యశాఖాధికారి రామచంద్రరావుగారు గవర్నర్ అంతరంగిక కార్యదర్శి చాబిల్‌దాసుగారు, జిల్లా కాంగ్రెసుప్రముఖులు డి. శ్రీనివాస అయ్యంగారు వచ్చారు.

గవర్నర్‌ను మంగళ వాయిద్యములతో వేదిక వద్దకు తీసుకొని వచ్చారు.

పంచాయతీ అధ్యక్షులు తమ పంచాయతీకి మంచినీటి వసతిలేక ప్రజలు చాల కష్టపడుచున్నారని, ఈ పంచాయతీలో దాదాపు 2000 కుటుంబాలు, 10 వేలు జనాభాకుపైన వున్నవని, ఈ పూరు ఆరోగ్యానికి, వ్యాపారాని చాలా ప్రసిద్ధి చెందినదని, గ్రామ ప్రజల సౌకర్యానికి బయటినుంచి వచ్చేవారికి నీటి యిబ్బంది ఎక్కువగా వున్నదని చెప్పి ప్రభుత్వం ఔదార్యంతో నీటివసతి కల్పించవలసిందని ప్రభుత్వం యింతకు క్రితమే మూడు లక్షల రూపాయలు మదింపుతో ఒక ప్రణాళిక తయారు చేసిందని, ప్రణాళిక పూర్తి అయిన తరువాత నిర్వహణకు ప్రభుత్వ ఆదేశం మేరకు 9000 రూపాయలు భరించుటకు పంచాయతీ అంగీకరించినదని నుడివారు.

ఆటుతరువాత కాంగ్రెసు సభ్యుడు యస్. యం. రత్నంగారు స్వాగతపత్ర మిచ్చి ఈ ప్రాంతం క్షామ ప్రాంతంగా మారినదని ప్రభుత్వం రెస్క్యూ పనులు యిప్పించాలని, ప్రభుత్వ ఋణాల వసూల వాయిదా వేయించాలని కోరారు. ఈ తాలూకాలోని నదులకు ఆనకట్టలుకట్టి నీటి వనరులు కలిగించవలసిందని కోరారు.

గవర్నర్ తన సమాధానంలో ప్రభుత్వం మీ కోరికలను తీర్చడానికి శాయశక్తుల కృషి చేస్తుందని, హామి యిచ్చారు. మనదేశ పూర్వ ప్రస్తుత పరిస్థితులను గురించి ఆయన చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:—

"నేను మీ రాష్ట్రానికి గవర్నర్ కావడం చాలా అదృష్టం. సుమారు 3 కోట్ల 20 లక్షలమంది కల రాష్ట్రమునకు యజమాని అయినాను నాపైన మీరు వుంచిన బాధ్యతను నా శక్తి సామర్థ్యములు ఒడ్డి నిర్వహించగలను. మీ సుఖ సంపదలకు, మీ రక్షణలకు నేను కృషి చేస్తాను. ఈ ప్రభుత్వం ఎట్లు ఏర్పడుచున్నదో ప్రభుత్వం ఎవరిదో, ఎట్లు పాలన జరుగుచున్నదో మీ కందరికి తెలుసు. ఇదంతా మీ ప్రాతినిధ్యమే. ప్రజల సుఖశాంతులను రక్షించడమే ప్రభుత్వం ధర్మం. నిర్బంధం, దౌర్జన్యం లేకుండా ప్రజల సుఖసాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నది.వారికి మీ శాయశక్తుల సహాయం చేసి, పరిపాలనా కార్యక్రమం చక్కగా నెరవేరుటకు తోడ్పడాలి. సమాజంలో సర్వులు సుఖశాంతులు ఆశిస్తారు. అయితే, సోమరులు మాత్రం దీనిని వ్యతిరేకిస్తారు. సమాజంలో అందరు సుఖించడానికి మనం కృషి చేయాలి. అప్పుడే మనం భగవంతుని ప్రేమకు పాత్రులమౌతాము. ఈ ఉత్తమ సంప్రదాయమును మనము అనుసరించాలి. ప్రభుత్వం ప్రజలందరికి తిండి, వస్త్రం, ఆరోగ్యం, విద్య యివన్ని త్వరలో సిద్ధించుటకు కృషి చేస్తున్నది. దీనికిగాను కోటాన కోట్లు రూపాయలు ప్రభుత్వం వ్యయం చేయుచున్నది. ధనం, సంపత్తి అభివృద్ధి చేస్తే దేశంలోని బీదరికం పోతుంది. ఇట్టివి సాధించడానికి మీ సహకారం అత్యవసరం. ప్రజలు ప్రభుత్వమునకు అండగా వుండాలి. ప్రజలుతోటి ప్రజలు కష్టములు తీర్చడానికి త్యాగనిరతి అలవరచుకోవాలి.

"ఇకమీదట పంచాయతీలకు ఇట్టి కార్యక్రమాలు ఎక్కువగా అప్పజెప్పుతున్నాము. శ్రేయోరాజ్యం స్థాపించడానికి ఆదర్శ పంచాయతీ పాలన కావాలి. దానికిగాను సమైక్యంగా మన మందరం కలిసి కృషిచేసిన, నవభారతం నిర్మించగలము."

తరువాత స్థానిక కాంగ్రెసు కార్యకర్త శ్రీ యం. యం. రత్నంగారు అందరితరఫున గవర్నర్‌కు అభివందనములు సమర్పించారు.

శ్రీమతి కె. యల్. తులసి. మరియు కమల గార్లు మాట్లాడారు.

గార్లచే సంగీత కచేరి జరుపబడినది. గవర్నరు సతీమణితో చిత్తూరు వెళ్లారు.

## వైద్య కేంద్రానికి రు. 6,000 లు విరాళం

### వరిగుంటపాడులో భవన ప్రారంభోత్సవం

నెల్లూరు, ఫిబ్రవరి 13—ఉదయగిరి తాలూకా వరిగుంటపాడు గ్రామంలో జిల్లా బోర్డు వారిచే క్రొత్తగా నెలకొల్పబడిన శ్రీ సుంకరి వెంకటనరస య్యగారి వైద్య కేంద్రానికి గత సోమవారం పార్లమెంటు సభ్యుడు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. గూడూరు మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడుగారు యీ సందర్భమున జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

గ్రామ ప్రజల తరఫున శ్రీ లక్ష్మీనరసారెడ్డి, శ్రీ సిద్దయ్యనాయుడుగార్లకు, అధికార ప్రముఖులకు స్వాగతపత్రం సమర్పించబడింది. త్వరలో ఈ వైద్య కేంద్రాన్ని ఆధునిక చికిత్సాలయంగా మార్చుటకు అధికార, అనధికార ప్రముఖులు తోడ్పడగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీ లక్ష్మీనరసారెడ్డి, శ్రీ సిద్దయ్యనాయుడు గారలు ఈ కేంద్రానికి ఉదార హృదయంతో 6,000 రూపాయలు ఖర్చుపెట్టి భవనం కట్టించి యిచ్చిన శ్రీ సుంకరి వెంకటనరసయ్య గారిని అభినందించారు.

ముఖ్యంగా మెట్ట తాలూకా వాస్తవ్యులు ఈవిధంగా ప్రజోపయోగ కార్యములకు విరాళ మిచ్చుట ప్రశంసనీయమని కొనియాడారు.

శ్రీ ధనెంకుల నరసింహంగారు వందనసమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరుకు పర్సనల్ అసిస్టెంట్ శ్రీ వెంకయ్య నాయుడుగారు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భమున 500 మందికి శ్రీ వెంకట నరసయ్యగారిచే అన్నదానం చేయబడినది.

గత మాసం 30 వ తేదీన వెంకటగిరి తాలూకా పెట్లూరు గ్రామంలో హరిజన దినోత్సవం జరుపబడినది. జిల్లా అధికారులు, శాసన సభ్యులు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి, శ్రీ అల్లం కృష్ణయ్యగారలు, శ్రీమతి కోబాక రుక్మిణమ్మ గార్లు మాట్లాడారు.

## నెల్లూరు జిల్లాలో అస్పృశ్యతా నివారణ

### శ్రీ కనూ గాంధి ప్రభృతుల ప్రచారం

నెల్లూరు, ఫిబ్రవరి 13—అస్పృశ్యతా నివారణోద్యమం సందర్భంలో ఆంధ్ర దేశంలో పర్యటిస్తున్న శ్రీ కనూ గాంధి తమ అనుచరులతో గత వారంలో ఈ జిల్లాకు వచ్చారు.

గురువారం సాయంత్రం శ్రీ గాంధి శ్రీయుతులు చెరుకువాడ నరసింహం పంతులు, ప్రభాకర్‌జీ, ఊటుకూరు నరసింహం, డి. గోవిందదాసు గారలు, జిల్లా హరిజన సేవక్ సభ్యులు, అస్పృశ్యతా నివారణ ప్రచార కమిటీ సభ్యులతో కలిసి కోవూరు, నారుతురాజపాలెం, గండవరం హరిజనపాలెం, క్రొత్త పెంగల్లు, తాటాకుల దిన్నె గ్రామాలలో బహిరంగసభలు జరిపారు. రాత్రి ఎల్లాయపాలెం గ్రామంలో హరిజన దేవాలయ ప్రవేశ మహోత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ పందిపాటి సుబ్బరామరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన గొప్ప బహిరంగ సభలో శ్రీ గాంధి, తదితరులు అస్పృశ్యతా నివారణ ఆవశ్యకత, కార్యక్రమాలను గూర్చి మాట్లాడారు. శ్రీ ఏనుగ పట్టాభిరామరెడ్డిగారు వందన సమర్పణ చేశారు. పిమ్మట జరిగిన సహపంక్తి విందులో దాదాపు వేయి మంది పాల్గొన్నారు.

మరురోజు శ్రీ కనూగాంధి బృందంవారు నెల్లూరు టౌన్‌లోని హాస్టళ్లు సందర్శించి, గూడూరు, సూళ్లూరుపేట మొదలగు ప్రదేశాలకు వెళ్లారు.

## మిలిటరీ కాంటీన్‌లు:

### అమ్మకం పన్ను మినహాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 17—మిలిటరీ ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేయబడిన డిపోలలో, కాంటీన్‌లలో జరిగే అమ్మకాలపై పన్నును మినహాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఇండియా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు వస్తువులు విక్రయింపబడినప్పుడు మాత్రమే పన్ను మినహాయింపబడగలదు.

మనోహరమైన కేశములకు సులభమైన కిటుకు

తాతావారి
సుగంధిత కొబ్బరి తలనూనె
మరియు షాంపూ

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

ఎల్లప్పుడు సూపర్ పవర్ బ్యాటరీలనే
కోరి కొనండి



వేలకొలది మోటారు కార్లకు, ట్రాక్టర్లకు మా సూపర్ పవర్ బ్యాటరీలు ఉపయోగింపబడుచున్నవి. సాధారణంగా దానినే అందరూ కోరుచున్నారు.
మీరుకూడా దానినిఉపయోగించుకోవచ్చు
త్వరలో స్టార్టు చేయుటకు. ప్రకాశమైన దీపములకు ఉత్తరవాదిముగా పనిచేయును ఇప్పుడు నవీనముగా ద్రావకములచేత చెడనటువంటి "సెపరేటర్ గ్లాస్" ప్రత్యేకముగా అమర్చబడి యున్నది. తయారు చేయువారు :
SUPER POWER BATTERIES INDIA, PRIVATE LTD.,
Krishna Nivas, Charni Road Corner,
New Queen's Road, BOMBAY - 4.
హెడ్డాఫీసు: బొంబాయి
డిస్ట్రిబ్యూటరు :
రహీం & బ్రదర్స్, నార్తుబ్లాక్ నం. 21, కాశేశ్వరరావు మార్కెట్, విజయవాడ.

'అనాసిన్'
తలనొప్పులు, జలుబులు, జ్వరం, వొళ్లు నొప్పుల నుండి
శీఘ్ర విముక్తిని గలిగించును
ఎందుచేతననగా దానిలో
నాలుగు మందులున్నవి




ప్యాకెట్ ధర 12 నయాపైసలు
Registered User : GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.
K. 42

# క్రీడాలోకం

## సర్వీసెస్‌కు సంపంగి కప్పు

### జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో బెంగాల్‌పై గెలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 17—జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో అర్థాంతిమ (సెమి ఫైనల్సు) ఘట్టాలలో వోడిపోయినవారికి సంపంగి కప్పు కోసం నేటి సాయంకాలం యిక్కడ పోటీ జరగగా సర్వీసెస్ బెంగాల్‌ను ఒకే ఒక గోలుతో ఓడించింది.

ఈ ఏడు, పిరుడు బెంగాల్ తృతీయ స్థానమైనా వహించకపోవడం గమనార్హం.

### శ్రీ వరహాలు కృషి

నేటి పోటీ ఏమీ రక్తి కట్టకపోయినా ఆట రెండవ భాగంలో ఆంధ్రుడు, బెంగాల్ ఫార్వర్డ్ శ్రీ వరహాలు గోలు కొట్టడానికై చేసిన కృషి ప్రశంసనీయమైనది. మొదటి భాగం 29వ నిమిషంలో సర్వీసెస్ ఇన్‌సైడ్ రైట్ శ్రీ స్వామి కన్నన్ గోలు చేశాడు. ఆ తర్వాత కొద్దిసేపటిలో బెంగాల్ ఫార్వర్డ్‌లు గోలు కొట్టే సదవకాశాలు రెండింటిని పోగొట్టుకొన్నారు.

రెండవ భాగంలో ఆట స్థల మధ్య భాగ ప్రాంతాలలో బంతి ఎక్కువ సేపు వున్నది. పోటీ ముగియనున్న సమయంలో శ్రీ వరహాలు గారు, శ్రీ దామోదరన్ సర్వీసెస్ గోలుపై మూడుసార్లు దాడి చేసినారు కాని, సర్వీసెస్ రక్షణ శ్రేణిలోనివారు చాలా నేర్పుగా గోలులు నివారించారు.

రెండు జట్ల ఆటగాళ్ళ పేర్లివి:

సర్వీసెస్: తంగరాజ్, త్రిలోక్‌సింగ్, డి. పెర్న్; విన్సెంట్ పాల్, ముంతాజ్ హుస్సేన్, రింగ్లో; చెరియన్, స్వామి కన్నన్, జనార్దన్, పురణ్ బహదూర్ (కెప్టెన్), దేవాగ్రం.

బెంగాల్: ఆర్. గుహా; రెహ్మాన్, ఎస్. గుహా (కెప్టెన్) కెంపయ్య, అహమ్మద్ హుస్సేన్, మహమ్మదాలీ; కన్నయన్, వరహాలు, దామోదరన్, యామని, రామన్.

### విజయవాడలో క్రికెట్ పోటీ

విజయవాడ, ఫిబ్రవరి 14— వెల్‌కం టోర్నమెంట్ సెమి ఫైనల్స్ నందు "ఫ్రెండ్స్ యూనియన్" క్రికెట్ క్లబ్, విజయవాడ "విజయా" క్రికెట్ క్లబ్ తాడేపల్లిని 6 వికెట్లతో వోడించింది.

స్కోరు వివరములు: విజయా క్రికెట్ క్లబ్: 116 (పి. గోపాలకృష్ణ 23. అవధాని 21, బి. ఆర్. పటేల్ 36 పరుగులకు 4 వికెట్లు, పి. ఆర్ చామరాజేంద్ర 45 పరుగులకు 4 వికెట్లు పడగొట్టారు.) ఫ్రెండ్స్ యూనియన్ జట్టు: 4 వికెట్లకు 131. (బి. ఆర్. పటేల్ 69 ఔట్ కాలేదు. జి. సూర్యారావు 43 ఔట్ కాలేదు. కృష్ణారావు 38 పరుగులకు 2 వికెట్లు, పి. గోపాలకృష్ణ 24 పరుగులకు 2 వికెట్లు నష్టపరిచారు.)

## సి. కె. ప్రతిభవల్ల ఢిల్లీ క్రికెట్ పోటీ "డ్రా"గా సమాప్తి

### మూడు సిక్సెర్, మూడు బౌండరీలు సాధించిన వైనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—మూడు రోజులుగా యిక్కడ జరిగిన నేటి, నిన్నటి క్రికెట్ ఆటగాళ్ళ క్రికెట్ పోటీ నేడు "డ్రా"గా సమాప్తమైనది.

నిన్నటి ఆటగాళ్ళ జట్టులో హజారీతోసహా నలుగురు బ్యాట్స్‌మన్ 115 పరుగులకే ఔట్ అయి తన జట్టు విషమ పరిస్థితిలో పడినప్పుడు "క్రికెట్ కింగ్" శ్రీ సి. కె. నాయుడుగారు వచ్చి, శ్రీ అధికారితోచేరి—ఆరవ వికెట్ జంటగా 92 పరుగుచేసి తమ జట్టు స్కోరును 216 పరుగులకు తీసుకొనివెళ్ళారు.

లెఫ్టినెంట్ కల్నల్ కొఠారి కనకయ్య నాయుడుగారు మొత్తం 100 నిమిషాలసేపు బ్యాట్‌చేసి అద్భుత రీతిలో మూడు సిక్సెర్ (ఆట స్థల సరిహద్దు దాటి బంతి బౌండు పడగా తదుపకు ఆరు పరుగులు) మూడు బౌండరీలు (ఆట స్థల సరిహద్దులో బంతి పడి ఎవ్వరూ ఆపలేకపోయిన కారణంగా సరిహద్దు దాటిపోగా తదుపకు నాలుగు పరుగులు) సాధించి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. రెండవ ఇన్నింగ్స్‌లో స్వయంగా 60 పరుగులు చేసినమీదట ఘుద్కారీ కొట్టిన బంతిని త్రిప్పి పంపగా శ్రీ టాన్‌హానే దానిని పట్టుకొనడంతో సి. కె. నాయుడుగారు ఔట్ అయినారు.

ఈ పోటీ స్కోరు వివర మిది:

నేటి ఆటగాళ్ళ జట్టు: మొదటి ఇన్నింగ్స్—483.

నిన్నటి ఆటగాళ్ళ జట్టు: మొదటి ఇన్నింగ్స్—350.

నేటి ఆటగాళ్ళ జట్టు: రెండవ ఇన్నింగ్స్—239 (పి. రాయ్ 42, పాటియాలా మహారాజా 52 పరుగులకు నాలుగు వికెట్లు నష్టపరిచారు)

నిన్నటి ఆటగాళ్ళ జట్టు: రెండవ ఇన్నింగ్స్—ఏడు వికెట్లకు 217 (సి. కె. నాయుడు—60 ఎస్. డబ్ల్యు. సోహోని 46; ఉమ్రిగర్ 45 పరుగులకు నాలుగు వికెట్లు నష్టపరిచారు)



ఇటీవల భారత వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు జాతీయ రికార్డులను స్థాపించిన శ్రీ కామినేని ఈశ్వరరావుగారికి ఒరిస్సా గవర్నర్ శ్రీ హరేకృష్ణ మెహతాబ్ బంగారు పతకం సమర్పించినప్పటి ఫోటో. శ్రీ మెహతాబ్, శ్రీ పెండార్కర్ (ద్వితీయ స్థానం), శ్రీ ఈశ్వరరావు (ప్రథమ స్థానం), శ్రీ బజాజ్ (తృతీయ స్థానం) చిత్రంలో కలరు

## గుడ్లవల్లేరులో ఆటల పోటీలు

### 350 మంది విద్యార్థులు పాల్గొన్న వైనం

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 14—ఈనెల 7, 8 తేదీలలో శ్రీ ఈడ్పుగంటి రాఘవేంద్రరావు మెమోరియల్ హైస్కూల్ 13వ వార్షిక ఆటల పోటీలు జరిగినవి. ఈ ఆటల పోటీలలో స్కూలు నందలి 850 మంది విద్యార్థులలో 350 మంది పాల్గొనిరి. ఆటల పోటీలలో ప్రథమములుగను, ద్వితీయులుగను వచ్చిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడినవి. బహుమతి ప్రదానోత్సవమునకు అంగలూరు గవర్నమెంటు గరల్స్ హైస్కూల్ ఉపాధ్యాయినులగు శ్రీమతి పి. విమలగారు అధ్యక్షత వహించారు. శ్రీమతి వి. దుర్గాంకుమారిగారు బహుమతులొసంగిరి. కార్యదర్శి శ్రీ వి. వెంకటాద్రిగారు నివేదిక చదివారు. జిల్లా గిగ్ మెమోరియల్ ఆటల పోటీలలో ఈ స్కూల్ ఖోఖో టీము ప్రథమ స్థానమును పొందెను. అందు నైపుణ్యముతో ఆడి ప్రజలను మెప్పిం

(మిగతా 5 వ కాలంలో)

# ఖాదీ, గ్రామ పరిశ్రమలు

## వచ్చే సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర సంస్థచే ఒక కోటి సహాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 17—

ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి రూపాయల మేరకు ఆర్థిక సహాయం చేయడానికి అఖిల భారత ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డువారు హామీ యిచ్చారు.

హైదరాబాద్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు ప్రతినిధులు బొంబాయిలో అఖిల భారత బోర్డుతో తెలంగాణా ప్రాంతంలో అమలు పరచదలచిన పథకాల గురించి చర్చలు జరిపారు.

హైదరాబాద్ బోర్డు కార్యక్రమాలు తెలంగాణా ప్రాంతానికి మాత్రమే పరిమితమై వున్న సంగతి పాఠకులకు విదితమే. ఆ బోర్డు కార్యక్రమాలను ఆంధ్ర ప్రాంతానికి విస్తరింపజేయడానికి వీలుగా తగు చర్యలు తీసుకొనే విషయమై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది కూడా.

ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే సంవత్సరం కేంద్ర సంస్థనుంచి లభించగల నిధులలోనుంచి 80 లక్షల రూపాయల సొమ్ము ఖాదీ పరిశ్రమాభివృద్ధికి వినియోగింపబడగలదు. అందులో సబ్సిడీలు, గ్రాంటులు ఇవ్వడానికి ఐదు లక్షలు, పత్తి కొనుగోలు నిమిత్తం అప్పులు ఇవ్వడానికి మూడు లక్షలు, ఖాదీ ఉత్పత్తికి 50 లక్షలు వినియోగింపబడగలవు.

తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలోను మొత్తం 2.25 లక్షల రూపాయల ఖర్చుతో 21 ఖాదీ విక్రయ శాలలు ప్రారంభింపబడగలవు. ఉన్ని పరిశ్రమాభివృద్ధికి సెంట్రల్ బోర్డునుంచి మరొక అయిదు లక్షల రూపాయల సొమ్ము లభించగలదని భావింపబడుతున్నది.

అంబర్ ఖాదీ ఉత్పత్తికి దాదాపు 21 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడగలదు. అందులో పత్తి కొనుగోలు నిమిత్తం 11 లక్షల రూపాయల మేరకు అప్పులు మంజూరు చేయబడగలవు. తొలిదశగా మరి మూడువేల అంబర్ చరఖాలను సప్లయి చేయడానికి నిశ్చయింపబడింది. క్రమేణా అంబర్ చరఖాల సంఖ్య అయిదువేలవరకు హెచ్చింపబడగలదు. ఈస్కీము ప్రకారం అయిదువందల మంది నేత పనివారలకు శిక్షణ యివ్వబడగలదు. దాదాపు 60 మంది సూపర్‌వైజర్లు నియమింపబడగలరు కూడా.

వచ్చే సంవత్సరంలో నాలుగు లక్షల గజాల అంబర్ ఖాదీని ఉత్పత్తి చేయడానికి కార్యక్రమం నిశ్చయింపబడింది. మరమ్మతుల నిమిత్తం పది కేంద్రాలు ప్రారంభింపబడగలవు. దాదాపు 50 వేల రూపాయల ఖర్చుతో అయిదు గిడ్డంగులు కూడా నిర్మింపబడగలవు.

గ్రామ పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన స్కీములలో నూనె గానుగ పరిశ్రమాభివృద్ధికి గ్రాంటులు, అప్పులు ఇవ్వడానికి 3.66 లక్షల రూపాయల సొమ్ము వినియోగింపబడగలదు. నూనె గానుగ పరిశ్రమాభివృద్ధికి బోర్డువారు అదనంగా 70 వేల రూపాయల సొమ్మును మంజూరు చేశారు. నూనె విత్తనాలను కొని నిల్వ చేయడానికి, గానుగ నూనె అమ్మకంపై రిబేట్ చెల్లించడానికి ఆ సొమ్ము ఖర్చు చేయబడగలదు.

తాటిబెల్లం పరిశ్రమకు 99,360 రూపాయలు, సబ్బు పరిశ్రమకు 90,300 రూపాయలు, చర్మ పరిశ్రమకు 92 వేల రూపాయలు, దంపుడు బియ్యం పరిశ్రమకు 69 వేల రూపాయల మేరకు నిధులు మంజూరు చేయబడగలవు.

గ్రామ పరిశ్రమల గురించి ప్రచారం జరపడానికి జిల్లా స్థాయిలో ప్రదర్శనాలను నిర్వహించడానికి నిశ్చయింపబడింది. మూడు కేంద్రాలలో ప్రదర్శనాలను నిర్వహించడానికి సెంట్రల్ బోర్డువారు 15 వేల రూపాయల సొమ్మును మంజూరు చేస్తారు.

## న్యాయమూర్తి శ్రీ కుమరయ్యగారికి సతీవియోగం

హైదరాబాద్, ఫిబ్రవరి 17— ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎన్. కుమరయ్యగారి సతీమణి శ్రీమతి ఎన్. ఒనులమ్మగారు కొన్ని రోజులు జబ్బుగా వున్న తర్వాత నేటి తెల్లవారుజామున మరణించారు.

శ్రీమతి ఒనులమ్మగారి వయస్సు 42 ఏళ్ళు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ఇతర అధికారులు సమేతంగా పెక్కుమంది ప్రముఖులు శ్రీ కుమరయ్యగారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.

## రూర్కేలా వద్ద మోటారు ట్రక్కుకు ప్రమాదం

### 12 మంది మృతి

రూర్కేలా, ఫిబ్రవరి 7—ఇక్కడికి 8 మైళ్ల దూరంలో ఒక గుంటలో గత రాత్రి మోటారు ట్రక్కు పడిపోగా 12 మంది మరణించారు. అయిదుగురికి గాయాలు తగిలినవి. శివరాత్రి యాత్రికులు ఇందులో వున్నారని, ట్రక్కు డ్రైవర్ అరెస్టు గావించబడినాడని తెలుస్తున్నది.

గత ఆదివారం నాడు అమెరికా ఈశాన్య, పశ్చిమ రాష్ట్రాలలో విపరీతంగా మంచు తుపాను కొట్టినందువల్ల కనీసం 36 మంది అయినా మరణించి వుంటారని న్యూయార్క్ వార్త.

(3 వ కాలం తరువాయి)

చిన యం. వి. తాతయ్యకు ఈ హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీ చావలి సత్యనారాయణరావు చౌదరిగారు ప్రత్యేక బహుమతి యిచ్చారు. ఈ స్కూల్ నందు చదువుచున్న ఫస్టు ఫారం విద్యార్థిని "శాంతి" అను బాలిక భరత నాట్యమును ప్రదర్శించెను. ఆమెకు శ్రీ ఆర్. నాగేశ్వరరావుగారు ఒక మెడల్‌ను, హెడ్మాస్టర్‌గారు ఒక మెడల్‌ను బహూకరించారు. ఆటల యనంతరం పాండవోద్యోగాలు, కచటతపలు, పరువు కొరకు, అను తెలుగు నాటకములను "కింగ్స్ ఎనిమీవ్" అను ఇంగ్లీషు నాటకమును విద్యార్థులు ప్రదర్శించారు. ఈ క్రింది విద్యార్థులు ఆటలలో పాల్గొని విజయమును గాంచారు.

కె. పట్టాభి: సీనియర్ చాంపియన్. (హర్డిల్స్; జావలిన్; హైజంపు, 800 మీటర్ల పరుగులో ప్రథముడుగాను, గుండు విసురుటలో ద్వితీయుడుగాను వచ్చెను. ఇతడు జావలిన్ 112 అడుగుల ఐదు అంగుళములు విసరెను.)

వి. సత్యనారాయణ, యం. వి. తాతయ్య వీరిద్దరు సమానముగా పాయింట్లు తెచ్చుకొనుటచే ఇద్దరు జూనియర్స్ చాంపియన్లుగా నిర్ణయింపబడిరి.

టి. బాబారావు:— సబ్ జూనియర్స్ చాంపియన్.

యస్. యం. లలితకుమారి:— గరల్స్ సీనియర్స్ చాంపియన్.

పి. కనక దుర్గకుమారి:— గరల్స్ జూనియర్స్ చాంపియన్.

(ఈమె స్పూన్ రేసు, 50 మీటర్ల పరుగు, స్కిప్ పికింగ్‌లలో ప్రథమ స్థానమును పొందెను.)

## ధర్మవరంలో ఆటల పోటీలు

ధర్మవరం, ఫిబ్రవరి 14— ఈ సంవత్సరం అనంతపురం మండల క్రీడా సంఘము వారిచే ధర్మవరము (అనంతపురము జిల్లా) లో జరుపబడిన ప్రాంతీయ ఆటల పోటీలలో ఈ సంవత్సరమే నూతనముగా నేర్పాటైన నర్సారావుపేట జిల్లా, అంతర్ పాఠశాలల వాలీబాల్ ఆటగాండ్రు కర్నూలు జిల్లావారిని ఫైనల్సులో వోడించి యచటి పురజనుల మన్ననలకు పాత్రులై రజిత పాత్ర బహూకరణ పొందారు.

### నీలివాలీబాల్ క్లబ్

నర్సారావుపేట, ఫిబ్రవరి 14—1958 వ సంవత్సరమునకు నర్సారావుపేట "నీలి వాలీబాల్ క్లబ్"కు క్రింది నూతన కార్యవర్గము ఎన్నుకోబడినది. ఈ క్లబ్ ఆంధ్ర స్టేట్ వాలీబాల్ ఎసోసియేషన్‌కు ఎఫిలియేట్ చేయబడినది.

అధ్యక్షుడు: శ్రీ వాసువెంగళ రెడ్డిగారు కార్యదర్శి, కెప్టెన్: శ్రీ యస్. ఏ. బొల్లా రావుగారు, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు జనాబ్ మహమ్మద్ మొహిద్దీన్ సాహెబ్, జనాబ్ షేక్ మహబూబ్ సుభాని సాహెబ్, పూసాపాటి సోమయ్య, పాతకమూరి సుందరరాజ్, యం. జోసెప్పుగార్లు.

## గ్రామాలకు బహుమతులు

### కేంద్ర కమ్యూనిటీ ప్రాజెక్టు శాఖవారి కొత్త ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాలలో వ్యవసాయం, అందుకు సంబంధించిన ఇతర కార్యక్రమాలలో గణనీయంగా కృషి చేసిన గ్రామాలకు బహుమతుల ఏర్పాటును కమ్యూనిటీ ప్రాజెక్టుల శాఖవారు చేశారు.

ఇంతకు పూర్వం గ్రామ సేవకులకు ప్రోత్సాహ మివ్వడానికిగాను ఒక పథకాన్ని ప్రకటించారు. దీని ప్రకారం ఉత్తమ గ్రామ సేవకుడు మోటారు సైకిల్ బహుమతిని పొందుతాడు. అది ప్రధాని ద్వారా కమ్యూనిటీ ప్రాజెక్టుల శాఖామంత్రినుంచి గ్రామసేవకునికిబహూకరిస్తారు. ఇలా బహుమతిని పొందిన గ్రామ సేవకునికి చెందిన గ్రామానికి కూడా 5,000 రూపాయల నగదు బహుమతి యిస్తారు. ఇది అఖిల భారత స్థాయిలో జరుగుతుంది.

ఇక రాష్ట్రాలు, జిల్లాల స్థాయిలో జరిగే ఈ పోటీలో 1,000 రూపాయలు, 250 రూపాయల బహుమతులు యిస్తారు.

ఇలా బహుమతులు యివ్వడం ద్వారా, గ్రామ సేవకులు, గ్రామీణులు సహకరించుకొని కృషి చేయడానికి ప్రోత్సహించవచ్చునని భావిస్తున్నారు. ఇలా బహుమతిగా యిచ్చే సొమ్మును పంచాయతీకి, లేదా గ్రామసభకు యిచ్చి, వ్యవసాయ కార్యక్రమాలకు ఆ మొత్తాన్ని వినియోగింపజేస్తారు. 1958—59 లో గ్రామ సేవకులు బహుమతి పొందిన రంగాలలో జరిగిన కృషినిబట్టి బహుమతి పొందే గ్రామాలను నిర్ణయిస్తారు.

## నిద్రా విద్యుద్యంత్రం

లండన్, ఫిబ్రవరి 17—మనిషికి రోజూ అవసరమయ్యే నిద్రను రెండు గంటలకు తగ్గించివేయగల ఒక విద్యుద్యంత్రాన్ని సోవియట్ శాస్త్రజ్ఞులు రూపొందిస్తున్నారు.

ఈ విషయాన్ని విశదం చేస్తూ ఇటీవల మాస్కో రేడియో చేసిన ఒక బ్రాడ్‌కాస్ట్‌లో ఇలా వివరించబడింది:

"ఈ విధంగా నిద్ర పోవలసిన కాలాన్ని తగ్గించివేసుకొనడంవల్ల మనం ఇప్పటికంటె ఎక్కువ కాలం ఎరుక కలిగి జీవిస్తూ వున్నమాట.

"ఈ క్రొత్తయంత్రం అల్ట్రా—షార్ట్ తరంగాలను ప్రసరిస్తుంది. వీటి 'తరచుదనం', మెలుకువతో వున్నప్పుడు మన శరీరంలో బడలికను పుట్టించే విషద్రవకణాలు (పూరిక్యూల్స్) ఉత్పత్తి అయి పని చేసే 'తరచుదనం'తో తుల్యంగా వుంటుంది. ఈ రెండింటి 'తరచుదనం' ఒకే తీరుగా వుండగలదు గనక, ఈ యంత్రం బడలికను పుట్టించే విషద్రవాలను నిర్మూలిస్తుంది."

## యు. పి. బడ్జెట్టులో 454 లక్షల లోటు

### కొత్త పన్నులు విధించకుండా రిజర్వు నిధినుంచి భర్తీ

లక్నో, ఫిబ్రవరి 17—ఉత్తరప్రదేశ్‌కు 1958—59 బడ్జెట్టు రెవెన్యూ ఖాతాను 454 లక్షల రూపాయల లోటుతో ఆర్థిక మంత్రి ఆఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ప్రతిపాదించారు. ఈ లోటును భర్తీ చేయడానికి కొత్త పన్నులను ప్రతిపాదించలేదు.

రిజర్వు నిధినుంచి ఈ మొత్తాన్ని తీసుకొని లోటును భర్తీ చేయగలమని ప్రకటించారు.

1958—59 లో యు. పి. ప్రభుత్వం ఆదాయం 108 కోట్ల 23 లక్షలు. వ్యయం 112 కోట్ల 77 లక్షలు. రెవెన్యూ ఖాతాను లోటు 454 లక్షలు. పెట్టుబడుల ఖాతాను వ్యయం 32 కోట్ల 75 లక్షలు.

ఈ బడ్జెట్టులోని విశేషాంశాలు యివి:—

(1) ప్రభుత్వోద్యోగులకు నెలకు 40 రూపాయల వరకు కరువు భత్యంలో సగం మొత్తం అసలు వేతనంతో కలిపివేత (2) ఎయిడెడ్ హరిజన పాఠశాలలోని ఉపాధ్యాయులకు లోకల్ బోర్డు స్కూల్సులోని ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు (3) ఎయిడెడ్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు టీచర్లకు ఇతర ఉద్యోగులతో పాటువైద్య సౌకర్యాలు (4) కార్మికులకు కోటి రూపాయల ఖర్చుతో గృహ వసతులు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—ప్రపంచ వాతావరణ శాస్త్ర వ్యవస్థ సంఘపు ద్వితీయ సమావేశం సుమారు పంద తీర్మానాలను, సిఫార్సులను చేసి నిన్న పూర్తి అయింది.

1958 జనవరి 21 వ తేదీన యీ సంఘ సమావేశం ప్రారంభమయింది.

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 18—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 191-10-0 |
| పాట్నా బంగారం | 113-4-0 |
| సవరను | 71 6-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 18—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 187.37 |
| మైసూరు బంగారం రెడీ | 115.50 |
| సవరను | 73.25 |

### న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 18—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.10 |
| నేటి క్లోజింగ్ .... | 34.97 |

# విపణివీథి

### సవరను రేటు

మద్రాసు ఫిబ్రవరి 18—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 72 4-0 |
| హాల్మా బంగారం | 115-8-0 |
| మూసా బంగారం | 113-8-0 |
| వెండి 100 తులాలు | 194 12-0 |
| వెండి కులం 1-కి | 2-0-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 143, 144-0-0

మొత్తం వెల రెడీ బేరం 1కి ఎక్సైజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (పన్నుతోసహా) 293, 294.00

ఆముదం 500 తిరుపతూరు 310.00

సేలం "తామరహంస" (37½) 27.00

కొబ్బరినూనె 37½ వీసెడి

| | |
|---|---|
| ఎం. ఎ. బ్రేండ్ | 38.00 |
| రాజా బేండ్ | 37 25 |
| ఆరోస్ బ్రేండ్ | 37.00 |

పంచదార

(సేల్సుటాక్ ఆండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా) సామర్లకోట (2 కట్స్), రు. 108 50 / 109.00

ఉయ్యూరు రు. 108.06

### ఆదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 18—

పత్తి గింజలు: ముంగారి—9.

లక్ష్మి—11 పౌనులు.

ఫారమ్—9¼ పౌనులు.

వేరుశెనగ:—కాయలు: పుట్టి 147.00

పీనట్ (గుత్తి)— 5-15-9

కోరమాండల్ 5-15-9

వేరుసెనగ గింజలు పుట్టి 147.00 రూ.

వేరుసెనగనూనె: 24-5/8 పౌనులు ఫిబ్రవరి 13.95; మార్చి 14.01; ఏప్రిల్ 14.32.

వేరుసెనగ పిండి: టన్ను రు. 205.50

1958 ఫిబ్రవరి 19, బుధవారం

హేవలంబినామ సంవత్సర

ఫాల్గుణ శుద్ధ పాడ్యమి

పాడ్యమి రా॥ 11-15 గంటలవరకు

శతభిష రా॥ 12-10 గంటలవరకు

శేష వర్జ్యం: ఉ॥ 7-50 గంటలవరకు


బ్రిటానియా విమానంలో లండన్‌కు ప్రయాణించేసి



రూ. 766 లను మిగుల్చుకోండి

ప్రత్యేకమైన సీజన్‌లో కొనట్టి టూరిస్టు రేట్లు

| | | |
|---|---|---|
| మద్రాసుకు | ఒక వేపు రేటు | రు. 1,484/- |
| లండన్‌కు | రాను పోను రేటు | రు. 2,687/- |

బి.ఓ.ఎ.సి. సీజన్‌లో కొనట్టి టూరిస్టు సర్వీసులు గలవు

అవును, మీరు ఇప్పుడు బొంబాయినుంచి లండన్‌కు బి.ఓ.ఎ.సి. బ్రిటానియా విమానంలో విపరీతమైన తగ్గింపు ఖర్చుతో ప్రయాణం చేయవచ్చును, ఇంకనూ మధ్యలో మీ యిష్టమైన చోట మీరు ఆగవచ్చును.

బి.ఓ.ఎ.సి. ఐరోపాయందలి ఇతర పెద్ద పట్టణములకు, సీజన్‌లో కొనట్టి టూరిస్టు సర్వీసులను కూడ నమకూర్చు చున్నది.

ఇప్పుడే, బి.ఓ.ఎ.సి. విమానంలో ప్రయాణం చేయుటకు ఈ అతి దివ్యమైన అవకాశమును పొందండి!

వివరముల మరియు బుకింగుల కోసం బి.ఓ.ఎ.సి. చేత నియమింపబడిన మీ స్థానిక ట్రావెల్ ఏజెంటుతోగాని లేదా బి. ఓ. ఎ. సి. ఆఫీసు 35/4, మౌంట్ రోడ్డు, మద్రాసు – 2. టెలిఫోన్ నం.: 85394 తో గాని సంప్రతించండి.



విమాన ప్రయాణమందు లోక ప్రసిద్ధయిన

B·O·A·C

బి.ఓ.ఎ.సి. మీ యెడల మంచి శ్రద్ధ వహించును

బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్‌వేస్ కార్పొరేషన్





Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 42
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
20-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

## నెహ్రూ ఆత్మకథ చౌక ప్రతి

న్యూయార్క్, ఫిబ్రవరి 17—ప్రధాని పండిట్ నెహ్రూ ఆత్మకథ "టువర్డ్స్ ఫ్రీడం" చౌక ప్రతి పాకెట్‌సైజులో పేపర్ బైండింగ్‌తో త్వరలోనే అమెరికాలో ప్రచురించబడనుంది. ఇది యింతకుముందు యిక్కడ క్యాలికో బైండుతో మేలుప్రతిగా ఎక్కువ ఖరీదుకు విక్రయించబడుతూ వుంది.

# ముంద్రా షేర్ల బేరానికి బాధ్యులైన ఆఫీసర్లపై తగు చర్యలు

## చాగ్లా కమిషన్ నివేదికపై చర్చను ప్రారంభిస్తూ లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

### వెల్లడి కావలసిన విషయాలు ఇంకా కొన్ని కలవని వివరణ

### పబ్లిక్ రంగానికి చెందిన ప్రభుత్వ విధానాలు మారబోవని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—

ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో చాగ్లా కమిషన్ నివేదికపై చర్చను ప్రారంభిస్తూ ముంద్రా కంపెనీలలో షేర్లు కొనడానికి బాధ్యులైన ఆఫీసర్లపై, చాగ్లా కమిషన్ నిర్ణయాలు ప్రాతిపదికగా, తగిన చర్యలు ప్రభుత్వం తీసుకొనగలదని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ఆరు ముంద్రా కంపెనీలలోను జీవిత భీమాకార్పొరేషన్‌వారు షేర్లు కొనడం మామూలు వ్యాపార సూత్రాల ప్రకారం జరగలేదని, ఏ విధంగా చూచినప్పటికి ఈ బేరం ఉచితంగాను, న్యాయంగాను లేదని కూడా ప్రభుత్వం విశ్వసిస్తున్నదని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఈ విషయంలో సరైన నిర్ణయాలకు రావడానికి సహాయపడగల అన్ని విషయాలు ఈ దర్యాప్తులో వెల్లడి కాలేదనే విషయంలో చాగ్లా కమిషన్ చేసిన నిర్ణయంతో ప్రభుత్వం ఏకీభవిస్తున్నదని కూడా ప్రధాని ప్రకటించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పెక్కు సంబంధాలను, మూలాధారాలను తెలుసుకొనడం సాధ్యపడగలదో లేదో తనకు తెలియదని, అయినప్పటికి వీనిని తెలుసుకొనడానికి తప్పనిసరిగా ప్రయత్నం జరగవలసి వుంటుందని, అప్పుడు కాని విచిత్రకరమైన ఈ పరిణామాలను గురించి మరింత వివరంగా తెలుసుకొనడం సాధ్యపడదని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

"భీమా కార్పొరేషన్‌ను గురించి జరిగిన ఈ దర్యాప్తు మాలో కొందరికి చాలా బాధ కలిగించిందని" కూడా శ్రీ నెహ్రూ ఉదాహరిస్తూ యిలా అన్నారు:—

"గత రెండు నెలలు మమ్ములను విచారంతో ముంచివేసినవి. మరింత ముసలివాళ్లను చేసినవి. బహుశా మరింత విజ్ఞతను కలిగించినవేమో కూడా. ఈ అనుభవాన్ని కూడా చాలా అమూల్యమైన త్యాగంతో, మాకు అత్యంత అవసరమైన సమయంలో దక్షత కలిగిన, ప్రముఖ ఆర్థిక మంత్రి సేవను కోల్పోవడం ద్వారా గడించాము."

స్వతంత్రంగా వుండే సంస్థలకు, ప్రభుత్వానికి మధ్య వుండవలసిన సంబంధాలను గురించి చాగ్లా కమిషన్ చేసిన సూచనలను జాగ్రత్తగా పరిశీలించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదన్నారు.

చాగ్లా కమిషన్ నివేదికపై ఎనిమిది గంటల చర్చను ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ప్రారంభిస్తూ (1) ముంద్రా కంపెనీలలో షేర్లు కొనడం వ్యాపార సూత్రాల ప్రకారం జరగలేదని, ఏవిధంగా చూచినా ఆ బేరం యుక్తంగా లేదని, (2) ఇందుకు సంబంధించిన ఆఫీసర్లపై ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని, (3) స్వతంత్ర సంస్థల విషయంలో పాటించవలసిన సూత్రాలను గురించి చాగ్లా కమిషన్ చేసిన సిఫారసులను ప్రభుత్వం పరిశీలింపజేయాలని పేర్కొంటూ సభవారి ఆమోదానికి ఒక తీర్మానాన్ని కూడా శ్రీ నెహ్రూ చివరకు ప్రతిపాదించారు.

సభలో వాతావరణం చాలా ఉద్రిక్తంగా వుంది. ప్రతిపక్ష సభ్యులు ప్రధాని ప్రసంగానికి అడ్డు రావడాన్ని నివారించడానికి స్పీకరు పెక్కు దఫాలు జోక్యం కలిగించుకొనవలసి వచ్చింది. ప్రేక్షకుల గ్యాలరీలన్నీ క్రిక్కిరిసి పోయాయి. లోపలకు వెళ్లాలని కోరుతూ, ఎన్నడూ లేనంతగా పెక్కుమంది ప్రేక్షకులు పార్లమెంట భవనముందు బారులు తీర్చి నిలబడ్డారు.

ప్రధాని శ్రీ నెహ్రూ దాదాపు 45 నిముషాల సేపు ప్రసంగిస్తూ చాగ్లా కమిషన్ దర్యాప్తుపట్ల తాను విమర్శించడంలో బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లాను తానెంతమాత్రం విమర్శించలేదని కూడా ఈ సందర్భంలోనే ప్రధాని స్పష్టం చేశారు. తాను విమర్శించినది ఈ వ్యవహారానికి సంబంధించిన మొత్తం దృక్పథాన్ని మాత్రమేనని, అందుకు ప్రధాన బాధ్యత తనమీదనే పూర్తిగా కలదని కూడా ఆయన అన్నారు. ఈ వ్యవహారాన్ని ఏ విధంగా జరిపిస్తే ఉత్తమంగా వుంటుందో ప్రభుత్వానికి స్పష్టం కానివ్వకుండా ఈ దర్యాప్తు జరిపించేటట్లుగా "పార్లమెంటు ప్రభుత్వాన్ని త్వరపెట్టింది" అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

"మంత్రివర్గం బాధ్యతను మేము పూర్తిగా అమోదిస్తాము" అని కూడా ప్రధాని అంటూ ఒక మంత్రి తనకింద పనిచేసే ఆఫీసర్లందరి చర్యలకు పూర్తిగా బాధ్యుడనడం మాత్రం, మంత్రివర్గం బాధ్యత అనే దానిని "అతిగ చేయడం" మాత్రమే కాగలదన్నారు. మంత్రివర్గం బాధ్యతకు సంబంధించిన విషయాలు అసలు చాగ్లా కమిషన్ దర్యాప్తులోకి రానే రావని అంటూ "అవి నిజంగా పార్లమెంట నిర్ణయించవలసిన విషయాలు. సామాన్యంగా ఇలాంటి సమస్యలు సంప్రదాయానికి సంబంధించినవిగా వుంటాయి" అని కూడా ప్రధాని అన్నారు.

చాగ్లా కమిషన్ దర్యాప్తుకు, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన మూల సూత్రాలకు ఎలాంటి సంబంధంలేదని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు. అయితే పత్రికలలోను, తదితరంగాను ఇందుకు సంబంధించిన ప్రస్తావన హెచ్చుగా జరిగి వున్నందువల్ల "పబ్లిక్ రంగాన్ని విస్తృతం చేయడానికి చెందిన ప్రభుత్వ విధానాలకు సంబంధించినంతవరకు, పూర్వపు విధానాలు పూర్తిగా కొనసాగగలవని నే నిప్పుడు స్పష్టంగాను, గట్టిగాను చెప్పదలుస్తున్నాను" అని శ్రీ నెహ్రూ అన్నారు. ఈ విధానాలు సక్రమమైనవని, వీనినే కొనసాగించాలనే విషయంలో ప్రభుత్వం మనస్సులో ఎలాంటి సందేహం లేదని కూడా శ్రీ నెహ్రూ నొక్కి వక్కాణించారు.

ఇక భవిష్యత్తులో నెలకొల్పగల కమిషన్‌లు అనుసరించగల పద్ధతులను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ, మరింతగా జరగవలసిన పరిశీలనకు లోబడి తనకుగల కొన్ని అభిప్రాయాలను శ్రీ నెహ్రూ వివరించారు. ముందుగా కొంత ప్రాథమిక పరిశీలన జరగాలని, ఆ విధంగా సేకరించిన సమాచారాన్ని, తగు సహాయం పెట్టాలని అన్నారు. పోతే ఈ కమిషన్ విచారణ కూడా హుందాతనంగాను, మర్యాదతోను, ప్రజల జోక్యంలేకుండా జరగవలసి వుంటుందని కూడా తాను అభిప్రాయపడుతున్నట్లుగా ప్రధాని చివరకు సూచించారు.

భీమా కార్పొరేషన్ వ్యవహారంతో సంబంధంలేని కొందరు వ్యక్తులను గురించి కూడా ఈ దర్యాప్తులో ప్రస్తావన వచ్చిందని శ్రీ నెహ్రూ చెబుతూ, అందుకు రిజర్వు బ్యాంకి గవర్నరును

( మిగతా 2 వ పేజీలో )

ఆఫ్ఘన్ రాజు జహీర్ షా గత 13 వ తేదీన అలీపూర్ డెవలప్‌మెంట్ బ్లాక్‌ను సందర్శించాడు

## ఆంధ్ర ప్రదేశ్ నుంచి బియ్యం రవాణా

### జోనల్ పద్ధతిని రద్దు చేయాలని కేంద్రాన్ని కోరినట్టు మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 18—

బియ్యం రవాణాకు గల జోనల్ పద్ధతిని రద్దు చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని, జోనల్ పద్ధతిని రద్దు చేయడానికి అంగీకరించకపోతే, ఆంధ్రనుంచి దక్షిణ ఆహారమండలం వెలుపలి ప్రాంతాలకు సన్నబియ్యం ఎగుమతి చేయడానికి అనుమతి నివ్వాలని అభ్యర్థించిందని వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

ఆంధ్రలో ఉత్పత్తి చేయబడుతున్న సన్న బియ్యానికి ఉత్తర భారతంలో హెచ్చు మార్కెట్ వున్నదని, కాని, జోనల్ పద్ధతివల్ల నిర్బంధాలు ప్రవేశపెట్ట బడడంతో ఆంధ్రనుంచి సన్న బియ్యాన్ని స్వేచ్ఛగా రవాణా చేయడానికి వీలు లేకుండా వున్నదని ఆయన పేర్కొన్నారు.

దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటుచేసి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో ధాన్యానికి, బియ్యానికి గరిష్ఠ ధరలను నిర్ణయించడంవల్ల ధరలలో తగ్గుదల కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో చౌక ధాన్యం డిపోలను ప్రారంభించాలని కోరుతూ పెక్కు విజ్ఞప్తులు వచ్చినందున ఈ సంవత్సరంలో ముందు రాగల మాసాలలో పంచిపెట్టడానికి గాను 15,000 టన్నులను సప్లయి చేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని ఆయన వెల్లడించారు.

హైదరాబాద్‌లోని కేంద్ర గిడ్డంగులనుంచి గోధుమ విడుదల చేయబడడంతో వినియోగదారులకు సరసమైన ధరలకు సరకు లభించగలదని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో అధిక ధరలు వుండడానికి గల కారణాలు గురించి ప్రశ్నించగా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ఇలా బయలు చెప్పారు:

"అందుకు అయిదు ప్రత్యేక కారణా లున్నవి. (1) 1955 లో మామూలు అయిపోయిన తర్వాత ధరలు చాలా తక్కువ స్థాయిలోకి పడిపోయినవి. అందుకు ఉత్పత్తి హెచ్చుగా వుండడం ప్రధాన కారణం; (2) 1955—56 లో మొత్తంమీద ఉత్పత్తి తగ్గుదల: (3) ఆంధ్ర ప్రాంతంనుంచి హెచ్చు ప్రమాణంలో బియ్యం ఎగుమతులు; (4) జనాభా హెచ్చడంవల్ల గిరాకీ పెరగడం; (5) ఉత్పత్తి ఖర్చులలో పెరుగుదల. మరికొన్ని కారణాలు కూడా వున్నవి. ప్రథమ, ద్వితీయ ప్రణాళికల క్రింద అభివృద్ధి కార్యక్రమాలకు హెచ్చుగా ఖర్చు చేయడంవల్ల కలిగిన పరిణామాలు ఆ కారణాలలో ఒకటి. రిజర్వు బ్యాంకివారు వర్తకులకు, ఉత్పత్తిదారులకు ఇతోధికంగా పరపతి సౌకర్యాలను కల్పించడం రెండవది. వ్యవసాయోత్పత్తుల ధరలకంటె సాధారణంగా హెచ్చు ధరలు వుండే వ్యవసాయేతర వస్తువుల ధరలలో పెరుగుదల మూడవది."

బియ్యం రవాణా చేయడానికి జోనల్ పద్ధతి వల్ల కలుగగల ప్రయోజనాల గురించి, నష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాలను కేంద్రానికి తెలియజేసిందని శ్రీ బస్వా మానయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలిపారు.

బియ్యానికి బొంబాయి, బెంగాల్‌లలో గల ధరలకంటె ఆంధ్రప్రదేశ్‌లో వున్న ధరలు తక్కువగా వున్నవని కూడా ఆయన అన్నారు.

మిత్రరాజ్యసమితిలోని అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి ఆగ్రానుంచి విమానంలో ఆదివారంనాడు బొంబాయి చేరాడు.

## టి. టి. కె. సేవకు కాంగ్రెసు పార్టీ అభినందన

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—పార్లమెంటు కాంగ్రెసు పార్టీ నేటి సాయంకాలం సమావేశంలో ఆర్థికమంత్రిగా శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు చేసిన సేవను ఉగ్గడిస్తూ, ఆయన ఆ పదవిని విరమించవలసి వచ్చినందుకు తన విచారాన్ని వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

కాంగ్రెసు పార్టీ నేడు దాదాపు రెండు గంటలసేపు రహస్యంగా సమావేశమై చాగ్లా కమిషన్ నివేదికపై చర్చలు జరిపిన పిమ్మట ఈ తీర్మానం చేసింది.

రెండు కోట్ల రూపాయల ఖర్చుపై 41 వేల యకరాల భూమిని సాగుబడి చెయ్యడానికి ఉపకరించే 11 ఇరిగేషన్ ప్రాజెక్టులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసినట్లు భోపాల్ వార్త.

## సరిహద్దు ప్రాంతంపై ఈజిప్టు-సూడాన్ వివాదం

### — ఖార్టూంకు కయిరో 'అల్టిమేటం'

కయిరో, ఫిబ్రవరి 18—

ఎర్రసముద్రతీరంలో హదర్బా సమీపంలోగల సరిహద్దు జాతుల మండలాన్ని వచ్చే శుక్రవారం లోపున తనకు అప్పగింత పెట్టవలసిందిగా కోరుతూ ఈజిప్టు సూడానీస్ ప్రభుత్వానికి నేడు "అల్టిమేటమ్"ను అందజేసింది. తమకు చెందాలంటే తమకు చెందాలంటూ ఉభయదేశాలు వాదులాడుకుంటున్న ఈ మండలంలోనికి సూడాన్ నిన్న తన సేనలను తరలించింది.

ఈజిప్టు, సిరియాలు కలిసి స్థాపించుకొన్న యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌పై తుది నిర్ణయం చేసే నిమిత్తం ఫిబ్రవరి 21 వ తేదీ శుక్రవారం నాడు తన భూభాగంలో ప్లెబిసైట్ జరపడానికి ఈజిప్టు ముహూర్తం పెట్టుకున్నది. అనాడే సిరియా కూడా తన భూభాగంలో ఈ విషయంపై ప్లెబిసైట్ జరుపుతున్నది.

పైన పేర్కొనబడిన వివాదగ్రస్త ప్రాంతంలో ప్లెబిసైట్‌ను జరిపించడానికి నియమించబడిన ఎన్నికల సంఘం, ఈజిప్టు హక్కును భుక్త పరచుకోడానికి నేడు ఆ మండలానికి బయలుదేరి వెళ్ళినట్టు నే డిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

### కయిరోలో సూడాన్ మంత్రి

ఈ వివాదగ్రస్త ప్రాంతాన్ని గురించి ప్రెసిడెంట్ నాజర్‌తోను, ఈజిప్షియన్ ఉద్యోగులతోను చర్చించడానికి సూడానీస్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ మహగౌబ్ విమానంలో కయిరోకు వచ్చిన సమయంలోనే ఈజిప్టు సూడాన్‌కు అల్టిమేటం నిచ్చిన వార్త ప్రకటించబడింది.

నిన్న సూడాన్ ప్రధాని టెలిఫోన్‌లో ప్రెసిడెంట్ నాజర్‌తో మాట్లాడడానికి చేసిన ప్రయత్నం విఫలం కావడంతో సూడాన్ విదేశాంగ మంత్రి నేడు హుటాహుటిని విమానంలో కయిరోకు బయలుదేరి వచ్చాడు.

దాదాపు త్రిభుజాకారంగావున్న ఈ వివాదగ్రస్త ప్రాంతం విస్తీర్ణం 600 చదరపు మైళ్ళు వుంటుంది. సూడాన్ సరిహద్దు ఎర్రసముద్ర తీరం పొడుగున 22 వ అక్షాంశరేఖ గుండా దాదాపు 150 మైళ్ళవరకు వెళ్ళిన పిమ్మట ఉత్తరంగా తిరిగి 23 వ అక్షాంశరేఖ పైవునకు పోతున్నది. 22 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా వున్న ప్రాంతం తనకు చెందాలని ఈజిప్టు వాదిస్తూ వుండగా, ఎర్రసముద్ర ప్రాంతం పొడుగునవున్న ఆ ప్రాంతంపై తనకుగల హక్కును భుక్త పరచుకొనగలనని సూడానీస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మండలంలో సంచార జాతులవారు నివసిస్తున్నారు.

### ఈజిప్టు హక్కులు

తన హక్కును భుక్తపరచుకోడానికి ఈజిప్టు అప్పుడే ఈ ప్రాంతానికి ఒక సరిహద్దు పోలీసు దళాన్ని తరలించినట్టు ఇక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది. అయితే, ఈ పోలీసు దళానికి సహాయంగా ఈజిప్షియన్ సాయుధ బలాలు కూడా తరలించబడినట్టు వెలువడిన వార్తలను ఇచ్చటి అధికార వర్గాలవారు ధ్రువపరచలేదు.

సూడాన్ సరిహద్దుపై ఈజిప్షియన్ సైనిక దళాలు దాడి జరిపినట్టు వెలువడిన వార్తలు కేవలం సత్య విదూరమైనవని ఖండిస్తూ ప్రెసిడెంట్ నాజర్ సూడాన్‌లోని రాజకీయ పక్షాలలో మిక్కిలి ప్రబలమైన ఉమ్మాపార్టీ నాయకుడు మహదీకి ఒక కేబుల్ పంపినట్టు నే డిక్కడ తెలుస్తున్నది.

వివాదగ్రస్త మండలానికి ఈజిప్షియన్ ఎన్నికల నిర్వహణ సంఘం పంపబడినట్టు ప్రకటించిన ఈజిప్షియన్ దేశీయ వ్యవహారాలశాఖ ప్రతినిధి, ఆ సంఘం వెంట తోడుగా ప్రత్యేకమైన పోలీసు దళా లేవీ పంపబడలేదని తెలియజేశాడు.

ఖార్టూంనుంచి కయిరోకు రావడంతోనే సూడానీస్ విదేశాంగమంత్రి శ్రీ మహగౌబ్ ఈజిప్షియన్ విదేశాంగ కార్యాలయానికి వెళ్ళి అక్కడ ఈజిప్షియన్ విదేశాంగ మంత్రి డాక్టర్ ఫాజీతోను, దేశీయ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ జకరయ్య మొహిదీన్‌తోను చర్చలు ప్రారంభించాడు.

(మిగతా 2 వ పేజీలో)

## పది రోజుల వరకు శ్రీ ముంద్రాకు రిమాండ్

### —కేసు దర్యాప్తుకు అవరోధంలేకుండా

(మన ఢిల్లీ కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

శ్రీ హరిదాస్ ముంద్రా (చాగ్లా కమిషన్ దర్యాప్తుతో నలుగురి నోటిలోను పడిన కోటీశ్వరుడు) స్థానిక మేజిస్ట్రేటు బెయిల్ యివ్వడానికి నిరాకరించినందున నేటిరాత్రి జైలులో గడిపాడు. ఫిబ్రవరి 28 వ తేదీవరకు శ్రీ ముంద్రాను పోలీసు కస్టడీలో వుంచాలని స్థానిక మేజిస్ట్రేట్ ఉత్తరువులు జారీచేశాడు కూడా.

బొంబాయి ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లా ఈ మధ్యను కొనసాగించిన దర్యాప్తుకు, నిన్న తెల్లవారుజామున జరిగిన ఈ అరెస్టుకు ఎలాంటి సంబంధంలేదు. కాన్పూర్‌లోని బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన మేనేజింగ్ డైరెక్టరు చేసిన ఫిర్యాదుమీద కేంద్ర హోంశాఖలోని స్పెషల్ పోలీసులు ఈ అరెస్టు చేశారు. మోసం చేశాడని, నకలు షేర్లు అమ్మినాడని, షేరు సర్టిఫికేట్లపై ఫోర్జరీలు చేశాడని ఆరోపణలు జరిగాయి.

తాను చాలా ఆశలు వున్న వ్యక్తినని చాగ్లా కమిషన్‌ముందు చెప్పుకున్న శ్రీ హరిదాస్ ముంద్రా వ్యాపారపు పనులమీద రెండు రోజుల కిందట రాజధానీనగరం చేరారు. పెద్ద హోటలులో మకాం చేశారు.

స్పెషల్ పోలీసుల అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ యం. పి. సింగ్ నాయకత్వాన ఒక పోలీసుదళం శ్రీ ముంద్రా ఇంకా నిద్రలో వుండగానే ఆయన గదిమీద దాడి చేశారు. విరివిగా సోదాలు జరిపి, పెక్కు పత్రాలను 19,611 రూపాయల నగదును స్వాధీన పరుచుకున్నట్టు తెలుస్తున్నది.

ఆ తరువాత నీలపు రంగు సూటువేసుకొని వున్న శ్రీ హరిదాస్ ముంద్రాను, పోలీసులు స్థానిక మేజిస్ట్రేటు శ్రీ హరిప్రకాశ్ ముందు హాజరుపెట్టగా ఫిబ్రవరి 28 వ తేదీవరకు శ్రీ ముంద్రాను పోలీసు కస్టడీలో వుంచాలని ఉత్తరువు జారీ చేశారు.

చాలా విచారంగా కనిపిస్తున్న శ్రీ ముంద్రా పోలీసు వ్యానునుంచి బయటికి వచ్చి కోర్టులో చేరగానే, వందలకొలది మంది ప్రేక్షకులు, ఛాయరు ఆ జిల్లా కోర్టు చుట్టూ మూగారు.

శ్రీ ముంద్రాను బెయిలుమీద విడిపించడానికి గాను, ఆయన తరపున లాయర్లు రోజంతా ప్రయత్నిస్తూ వచ్చారు. దాదాపు అరడజను మంది లాయర్లు ఆయన తరపున కోర్టులో హాజరైనారు. ఈ లాయర్లలో ఒకరైన శ్రీ రా లాల్ ఆనంద్ దాఖలు చేసిన బెయిల్ అర్జీని కోర్టువారు నిరాకరించిన వెంటనే, ఆపై కోర్టులో ఈ ఉత్తరువును రద్దు చేయించడాని కూడా ప్రయత్నించారు. మేజిస్ట్రేటు ఆర్డరు మీద రివిజన్ పిటిషన్‌ను సెషన్సు కోర్టులో దాఖలు చేశారు. బెయిల్‌కు నిరాకరిస్తున్న ఉత్తరువు సరైనది కాదని ఈ అర్జీలో వాదన జరిగింది. ఈ అర్జీ ప్రకారం "శ్రీ ముంద్రాకు బెయిల్ యివ్వకపోవడానికి గల కారణాలు చూపాలని" అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ రామేశ్వర దయాల్, బుధవారంలోగా సమాధాన మివ్వాలని నోటీసు జారీ చేశారు.

### బి. ఐ. సి. నుంచి ఫిర్యాదు

కాన్పూర్‌లోని బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ డబ్ల్యు. హెచ్. జె. క్రిస్టీ 1957 డిశంబరు 21 తేదీన చేసిన ఫిర్యాదుపై హోంశాఖకు చెందిన స్పెషల్ పోలీసు శాఖవారు శ్రీ ముంద్రాను అరెస్టు చేశారు.

"పారిశ్రామిక సామ్రాజ్యాన్ని" నిర్మించుకొనడానికిగాను శ్రీ ముంద్రా గత కొన్ని సంవత్సరాలుగా చేబట్టిన పెక్కు బ్రిటిష్ కంపెనీలలో ఈ బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ లిమిటెడ్ ఒకటిగా వుంది. శ్రీ క్రిస్టీ ఫిర్యాదు సారాంశ మిది:—

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ హరిదాస్ ముంద్రా 1957 అక్టోబరు 5 వ తేదీన, కాన్పూర్‌లో 1957 అక్టోబరు 2 వ తేదీన వేసివున్న ఒక లేఖను శ్రీ క్రిస్టీకి యిచ్చాడు. దానిమీద శ్రీ యం. సి. బాగ్రి సంతకం వుంది. బి. ఇ. సి. (బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్) కి చెందిన కాన్పూర్ కాటన్ మిల్లు నుంచి 20 లక్షల రూపాయల కిమ్మతు చేసే వస్త్రాలు కొనగలమనే ప్రతిపాదన ఆ లేఖలో వున్నట్టు చెప్పబడింది. ఈ వస్త్రాలను జట్టిగా తీసుకొనగలరని, అందుకింద దానిని కొనేవారు ముందరగా సగం ఖరీదును నగదుగా చెల్లించగలరని, మిగిలినది పరపతిగా వుంటుందని దీనిలో వుందట. ఈ పరపతికి పూచీగా, ముంద్రాకు చెందిన మరొక కంపెనీ, రిచర్డ్సన్ అండ్ క్రూడాస్‌కు చెందిన 95,000 మామూలు షేర్లు ఒక్కొక్కటి పది రూపాయల కిమ్మతు చేసేవి డిపాజిట్ చేయగలరని వుందటకూడా. శ్రీ క్రిస్టీ ఈ ఏర్పాటుకు అంగీకరించారు. 95,000 షేర్లను పూచీగా తీసుకొని బి. ఇ. సి. వారు 3,39,481 రూపాయలను అడ్వాన్సుగా యిచ్చారు. ఆ తరువాత శ్రీ క్రిస్టీ ఈ షేర్ల సర్టిఫికేట్లు ట్రాన్స్‌ఫర్ జరిపించిన కలకత్తాలోని పంజాబు నేషనల్ బ్యాంకిలో దర్యాప్తు చేయగా, తాము ఆ షేర్ల ట్రాన్స్‌ఫర్‌ను ధ్రువపరచలేదని, అది ఫోర్జరీ చేయబడిందని చెప్పారట. ఆ తరువాత ఇంకా విచారించగా బి. ఇ. సి. తో డిపాజిట్ చేసిన షేరు పత్రాలు కూడా ఫోర్జరీ చేసినవేనని తెలియవచ్చిందట.

ఈ విషయాలను శ్రీ క్రిస్టీ కేంద్ర పోలీసు శాఖకు ఫిర్యాదు చేయగా, శ్రీ ముంద్రాపై కేసులో అది తొలి సమాచారపు రిపోర్టుగా వుంది. ఆ తరువాత దీని ఆధారంతో పోలీసులు కలకత్తాలోను, కాన్పూర్‌లోను వున్న ముంద్రా కంపెనీలను గత డిశంబరు 30 వ తేదీన సోదాచేసి పెక్కు పత్రాలను పట్టుకున్నారట. శ్రీ ముంద్రా ప్రతినిధిగా న్యూఢిల్లీలో వుంటున్న శ్రీ యం. యల్. సోధని బసను కూడా గత వారంలో పోలీసులు సోదా చేశారు. కాన్పూర్‌లోని శ్రీ ముంద్రా భవనాన్ని సోదా చేయడానికి కొందరు పోలీసులు అక్కడికివెళ్లారు. కాని వివాదం వచ్చినందున ఆయన భవనం ముందు పోలీసు కాపలా వుంచారు. మేజిస్ట్రేట్ల నుంచి పొందిన వారంట్లతో ఈ సోదాలు జరిపించారు.

ఆ పిమ్మట శ్రీ ముంద్రామీద ఇండియన్ పీనల్‌కోడ్‌లోని 120, బి. 420, 425, 467, 471 సెక్షన్ల ప్రకారం నేరారోపణలు జరిగాయి. కేసు దర్యాప్తు జరిగేవరకు క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 167 కింద శ్రీ హరిదాస్ ముంద్రాను పోలీసు కస్టడీలో వుంచాలని ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేటు శ్రీ హరిప్రకాశ్ ముందు హాజరుపెట్టారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు జరుగుతున్నదని, త్వరలోనే అది పూర్తి కాగలదు కనక వానికి అడ్డురాకుండా శ్రీ ముంద్రాను పక్షం రోజులు పోలీసు కస్టడీలో వుంచాలన్నారు.

### కోర్టులో వాదనలు

ఆ వెంటనే ఒక జట్టుగా కొందరు లాయర్లు ఈ విచారణ జరిగేలోగానే శ్రీ ముంద్రాను బెయిల్‌మీద విడుదల చేయాలని కోరుతూ కోర్టులో అర్జీ తెచ్చారు. శ్రీ ముంద్రాకు అందజేసిన తొలి సమాచారపు రిపోర్టు ప్రకారం, అందులో శ్రీ ముంద్రాపైన వున్న ఆరోపణల సారాంశం ఇండియన్ పీనల్‌కోడ్‌లోని 420 వ సెక్షన్‌కిందకు మాత్రమే రాగలదు. కనక, బెయిల్ యివ్వదగిన నేరంగా వుందని వీరు వాదించారు.

ఈ బెయిల్ అర్జీని పోలీసుల తరపున న్యాయవాది శ్రీ హెచ్. ఆర్. ఖన్నా వ్యతిరేకిస్తూ, ఈ ఆరోపణకు చెందిన మొత్తం చాలా పెద్దదని, శ్రీ ముంద్రా చాలా పలుకుబడి కలిగిన వ్యక్తి కనక, ఆయన స్వేచ్ఛగా వుంటే దర్యాప్తుకు భంగం కలిగే విధంగా తన పలుకుబడిని వినియోగించగలడని వాదించారు.

చివరకు మేజిస్ట్రేటు బెయిల్ అర్జీని నిరాకరిస్తూ, శ్రీ ముంద్రా ఫోర్జరీ షేరు పత్రాలని తెలిసివుండి కూడా వానిని వినియోగించినట్టు రిపోర్టులో వున్నందున 471 వ సెక్షన్ కింద బెయిల్ యివ్వడానికి అవకాశం వున్నా 467, 468 సెక్షన్ల ప్రకారం బెయిల్ యివ్వడానికి వీలులేదని అన్నారు. కొన్ని కేసులలో న్యాయం జరగడం దృష్ట్యా బెయిల్ యివ్వకుండా వుండడం సమర్థనీయమేనని చెప్పి, పోలీసువారు కోరినట్టుగా 14 రోజులుగాక, కేసు దర్యాప్తు త్వరితంగా పూర్తి చేయాలనే ఉత్తరువుతో 10 రోజులు మాత్రమే శ్రీ ముంద్రాను పోలీసు కస్టడీలో వుంచి, ఫిబ్రవరి 28 వ తేదీన తనముందు హాజరు పెట్టవలసిందని చివరకు ఉత్తరువు చేశారు.

ఈ ఉత్తరువు జరిగిన వెంటనే శ్రీ ముంద్రా తరపు ప్లీడర్లు దీనిపై అప్పీలుకుగాను సెషన్సు కోర్టుకు హుటాహుటిని వెళ్లారు. మేజిస్ట్రేటు ఉత్తరువులు నిలవవని, వానిని త్రోసివేయవలసి వుంటుందని వీరు తమ రివిజన్ పిటీషన్‌లో వాదించారు. శ్రీ ముంద్రా ప్రతిపత్తి కలవాడని, ఆయనకు పెక్కు ఆస్తులు కలవు కనక ఆయన తప్పించుకుపోగల అవకాశాలు లేవన్నారు.

సెషన్సు జడ్జి శ్రీ హర్బాన్‌సింగు ముందు ఈ అర్జీ దాఖలు కాగా, ఆయన దానిని విచారణ కోసం అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ రామేశ్వర దయాళ్‌కు పంపించారు. శ్రీ దయాళ్ కోర్టు పని ముగింపు చేసుకొని వెళ్లిపోతూ వుండగా అర్జీ చేతికి వచ్చింది. అర్జీదారు వాదనను విన్న పిమ్మట బుధవారంనాటికి రావలసిందిగా నోటీసు జారీ చేశారు.

ఈ విధంగా కోర్టులలో వాదనలు జరుగుతున్నంతసేపు శ్రీ ముంద్రా బెయిల్ రాగలదనే ఆశతో పోలీసు వ్యానులో కూర్చుని వున్నారు. కాని ఆయనను పోలీసు కస్టడీలో వుంచాలనే ఉత్తరువు రావడంతో ఆయనను జిల్లా జైలుకు తీసుకొని వెళ్లడానికి పోలీసుల కార్లలో పంపించడానికి ఆయన మిత్రులు, లాయర్లు తటపటాయించారు. చివరకు ఒక పోలీసు స్టేషన్ వ్యానులో ఆయనను తీసుకొని వెళ్లారు.

### కలకత్తా హైకోర్టులో కేసు

కలకత్తా, ఫిబ్రవరి 17—శ్రీ ముంద్రాకు చెందిన రిచర్డ్సన్ క్రూడాస్ కంపెనీల విషయంలో భీమా కార్పొరేషన్‌వారు తెచ్చిన అర్జీపై తిరిగి విచారణను వచ్చే బుధవారం వరకు కలకత్తా హైకోర్టువారు నేడు వాయిదా వేశారు.

రిచర్డ్సన్ క్రూడాస్ కంపెనీల నిర్వహణకు హైకోర్టుచే నియమించబడిన శ్రీధరన్ మిత్ర, భీమా కార్పొరేషన్‌వారు కలిసి తెచ్చిన ఈ అర్జీలో ఈ కంపెనీల నిర్వహణకుగా శ్రీ మిత్రా స్టేట్ బ్యాంకిలో 30 లక్షల రూపాయలతో రోజువారీ ఖర్చుల ఖాతాను ప్రారంభింపజేయుడానికి ఉత్తరువులు యివ్వాలన్నారు. అయితే ఆ కంపెనీ డైరెక్టరు రాయ్‌బహదూర్ మూలాంగిల్ లాల్‌తపూరియా, మరిద్దరు డైరెక్టర్లతో కలిసి ఈ అర్జీని వ్యతిరేకించారు. వీరు ఈ కంపెనీలకు కోటి రూపాయల అప్పు యివ్వడానికిగాను ఇదివరలో స్టేట్‌బ్యాంకికి గ్యారంటీ యిచ్చివున్నారట.

ఇంతకుపూర్వం జరిగిన విచారణలో కంపెనీ ఆస్తులను రెండవ దఫా తనఖా పెట్టి స్టేట్ బ్యాంకినుంచి అయిదు లక్షలు అప్పు తీసుకొనడానికి కోర్టువారు తాత్కాలికంగా ఉత్తరువు చేసి వున్నారు.

## మద్రాసుకు టి. టి. కె. ప్రయాణం

### ఢిల్లీలో ఘనంగా వీడ్కోలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—ఆర్థిక మంత్రి పదవికి రాజీనామాచేసి మద్రాసు వెళ్లిపోతున్న శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి నేటి ఉదయం పాలం విమానాశ్రయంవద్ద ప్రధాని నెహ్రూ, మంత్రివర్గంలోని ఆయన సహచరులు, పార్లమెంటు సభ్యులు, సీనియర్ ఉద్యోగులు, మిత్రులు ఆత్మీయతను వ్యక్తీకరిస్తూ వీడ్కోలు చెప్పారు.

శ్రీ కృష్ణమాచారిగారు, విమాన దళానికి చెందిన స్పెషల్ విమానంలో మద్రాసు బయలుదేరారు.

శ్రీ కృష్ణమాచారిగారు విమానాశ్రయానికి చేరేటప్పటికే పెక్కుమంది మంత్రులు, సీనియర్ ఉద్యోగులు అక్కడ వున్నారు. అక్కడ చేరినవారితో మాట్లాడుతూ, వారినుంచి సెలవు తీసుకుంటూ శ్రీ కృష్ణమాచారిగారు దాదాపు అరగంటసేపు గడిపారు. విమానం ఇక పదిహేను నిముషాలకు బయలుదేరుతుందనగా ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధి అక్కడకు వచ్చారు.

విమానాశ్రయం దగ్గరకు వచ్చినవారిలో శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, జి. యల్. నందా, లాల్‌బహదూర్ శాస్త్రి, ఎ. పి. జెయిన్, వి. కె. కృష్ణమీనన్, ఎస్. కె. పాటిల్, వి. కె. కృష్ణమాచారి, ఆడిటర్ జనరల్ అశోక్ చాందా, విదేశాంగ శాఖ కార్యదర్శి ఎన్. ఆర్. పిళ్లె, కేంద్ర రెవెన్యూబోర్డు చెయిర్మన్ ఎ. కె. రాయ్ ప్రభృతులు వున్నారు.







అన్ని మందుల షాపులలోను లభించును.

ఏజెన్సీలు ఇవ్వబడును

గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో తాలూకా ముఖ్య పట్టణములలో మా ఫార్మసీ పేటెంటు ఔషధములు, శాస్త్రీయ ఔషధములు విక్రయించుటకు ఏజెన్సీలు ఇవ్వబడును. వివరములకు 28-2-58 తేదీ లోపుగా వ్రాయవలెను.

మోడల్ ఫార్మసీ
విజయవాడ-1.

మధురమైన మీ ఆనందానికి

నూట్రైన్ మేలిరకం మిఠాయిలు

ది నూట్రైన్
కన్‌ఫెక్షనరీ కంపెనీ లిమిటెడ్
చిత్తూరు — ఆంధ్ర.

## అగ్నేయ రైల్వే

**కన్‌సైన్‌మెంటుకు రు. 50/—లు అంతకు తక్కువ మొత్తముల పరిహారపు క్లెయిముల పరిష్కారము.**

ప్రజలకు తెలియగలందులకు ఇందుమూలమున తెలియపరచున దేమనగా, (1) కన్‌సైన్‌మెంట్లు యావత్తు డెలివరీ కాని సందర్భముల క్లెయిములు,(2) గవర్నమెంటు డిపార్టుమెంటు నుండి క్లెయిములు, (3) ఏ పాకిస్తాన్ రైల్వే నుంచి గానీ, దాని మీదుగాగాని బుక్ చెయ్యబడ్డ కన్‌సైన్‌మెంటు గురించిన క్లెయిములు తప్ప, ఈ రైల్వే ఇన్‌వర్డ్ ట్రాఫిక్ విషయంలో గూడ్సు ఇన్‌వాయిసులు గానీ, పార్సెల్స్ వే బిల్లుగా గానీ, లగేజి టికెట్లు ద్వారా గానీ బుకింగ్ చేయబడిన సరుకులు పోయినను, నశించిపోయినను, చెడిపోయినను అట్టి క్లెయిములు ఒక్కొక్క కన్‌సైన్‌మెంటుకు రు. 50/—ల వరకు పరిష్కరించడానికి దిగువ అధికారులకు అధికారమివ్వబడినదిః

(1) స్టేషన్ సూపరింటెండెంట్, షాలిమార్, ఖర్గపూర్, టాటానగర్, రాయపూరు; (2) సూపర్‌వైజరు, ఎక్స్‌ప్లనేడ్ బుకింగ్ ఆఫీసు; (3) గూడ్సు సూపర్‌వైజర్, టాటానగర్; (4) స్టేషన్‌మాస్టర్లు, మిడ్నపూరు, ఆద్రా, బంకూరా, పురులియా, రాంచి, భాగ, చక్రధర్‌పూర్, రౌర్‌కెలా, జార్సుగూడ, సంబాల్‌పూర్, రాయపూర్, అకల్‌తారా, చైబాసా, గోండియా, కంప్టీ, ఇత్వారి,నాగపూర్, సాడోల్, మనేంద్రగర్, బిలాస్‌పూర్, చింద్వారా, నైన్‌పూర్, బలాసోర్, భద్రక్, కటక్, ఖుర్దారోడ్, పూరి, బర్హంపూర్, విజయనగరం, వాల్తేరు, విశాఖపట్నం టౌన్, పలాస, శ్రీకాకుళం రోడ్డు, కాంటాబన్‌జి, రాయగడ, బొబ్బిలి, టిటిలాఘర్.

(5) ఇందుకుగాను హౌరాలో నియమింపబడ్డ అగ్నేయ రైల్వే ఇన్‌స్పెక్టర్లు సహా అందరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, క్లెయిముల ఇన్‌స్పెక్టర్లు అసిస్టెంట్ క్లెయిముల ఇన్‌స్పెక్టర్లు.

అందువల్ల, 1 వ పేరాలో తెలిపిన 3 సందర్భములలో తప్ప, పై స్టేషనుల గమ్యస్థానములు సంబంధించి ఒక్కొక్క కన్‌సైన్‌మెంటుకు రు. 50/— అంతకు తక్కువ మొత్తముల పరిహారపు క్లెయిము నోటీసు అన్నియు సామాన్యంగా, అగ్నేయ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు అడ్రెసుకు పంపబడవలసి ఉన్నప్పటికీ, ఇప్పటి నుండి పై 1 వ పేరాలోని ఆయా స్టేషన్ అధికారులకు డెలివరీ చేయవలెను. హౌరా వద్ద, అగ్నేయ రైల్వే ఇన్‌వర్డ్ పార్సెల్సు లేదా లగేజి (ట్రాఫిక్ విషయములో మాత్రము), అటువంటి నోటీసులు ఇందుకుగాను నియమింపబడిన అగ్నేయ రైల్వే ఇన్‌స్పెక్టర్లకు డెలివరీ చేయవలెను.

పై 1 వ పేరాలో నిర్దేశింపబడిన స్టేషనులు కాక ఇతర స్టేషనుల సందర్భంలో విలువతో నిమిత్తంలేకుండా పరిహారపు క్లెయిములన్నియు సాధారణంగా కలకత్తా, నం.1 రాయల్ ఎక్స్‌చేంజి ప్లేస్, అగ్నేయ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు గారిచే తీసుకొనబడి పరిష్కరింపబడుచుండును. అయితే రు. 50లు గాని, అంతకు తక్కువ కాని విలువగల క్లెయిముకు సంబంధించి ఏ ఇన్‌స్పెక్టరయినా ఓపెన్ లేదా అసెస్‌మెంటు డెలివరీ చేయవలసి వచ్చినచో, సదరు క్లెయిము నోటీసు ఆయా స్టేషన్‌మాస్టరుకు డెలివరీ చేయవలెను.

పై 1 వ పేరాలో 1 నుంచి 3 అయిటములు సహా, విలువతో నిమిత్తం లేకుండా ఇతర పరిహారపు క్లెయిములు అన్నీ కలకత్తా, నం. 1 రాయల్ ఎక్స్‌చేంజి ప్లేస్, అగ్నేయ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ గారిచే తీసుకొనబడి పరిష్కరింపబడుచుండును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

## సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

**కమలాపురం పంచాయతీ**
**కడప (జిల్లా)**

1958 వ సంవత్సరం మార్చి నెల 1 వ తేదీ ఉ. 9 గం.కు పంచాయతీ ఆఫీసు వద్ద ప్రస్తుతం పంచాయతీకి పనికిరాని లైటింగు సామానులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును.

మరియు 1958—59 సం.నకు ఈ పంచాయతీలో మాంసము మార్కెట్టునందు రుసుము వసూలు చేసుకొనే హక్కులు అదేరోజు వేలం వేయబడును. 1958-59 వ సంవత్సరమునకు పంచాయతీ కసువుబండ్లు లోలుటకు గిత్తలు లేక దున్నలు సప్లయి చేయుటకు టెండర్లు పై వారిచే 4—3—58 తేదీ సా. 4 గం. వరకు అందుకొనబడును. అదేరోజు సా. 4—30 గం. టెండర్లు పరిశీలించబడును. మిగత వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) కె. సుబ్బారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, 18-2-58.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 20, గురువారం

## ముంద్రా షేర్ల బేరం

ముంద్రా షేర్ల బేరం దేశం మొత్తంమీద లేపినంతటి గాలిదుమారాన్ని ఇటీవల మరొక సంఘటన ఏదీ లేపలేదనడం అత్యుక్తి కాబోదు. షేర్ల తోను, షేర్ మార్కెట్టుతోను ఏమీ సంబంధం లేనందువల్ల, వాటిని గురించి అంతగా తెలియని సామాన్య పౌరులుకూడా ఈ బేరాన్ని గురించే చర్చిస్తున్నారు.

ఇంతగా ఈ షేర్ల బేరం ప్రజా దృష్టిని ఆకర్షించడానికి కారణం కొందరు ఉన్నతోద్యోగుల పేర్లు, ఇండియా ప్రభుత్వం ఆర్థికమంత్రి పేరు ఈ సందర్భంలో వినరావడం మాత్రమే కాదు. సోషలిస్టు సమాజ నిర్మాణాన్ని భారత ప్రభుత్వం తన లక్ష్యంగా చేసుకొన్నది. ఆ లక్ష్యసాధనకే కొన్ని కీలక పరిశ్రమలు, కొన్ని కీలక సంస్థలు జాతీయం చేయబడుతున్నాయి. ఆ విధంగా జాతీయం చేయబడిన వాటిలో జీవిత భీమా వ్యాపార మొకటి. ఆ వ్యాపార సంస్థ తరఫున ముంద్రా షేర్ల బేరం జరగడమే ఇంత హెచ్చుగా ఈ గాలి దుమారం రేగడానికి మరింత ముఖ్యకారణం.

సోషలిజం లక్ష్యాన్ని హర్షించేవా రున్నారు; దాన్ని ప్రతిఘటిస్తున్నవా రున్నారు. ఆ లక్ష్యాన్ని హర్షిస్తున్నా, దాన్ని సాధించడానికి అనుసరించబడుతున్న పద్ధతులను సమర్థిస్తున్నవా రున్నారు; విమర్శిస్తున్నవా రున్నారు. భావి భారత సామాజిక వ్యవస్థ ప్రాతిపదికను గురించిన ఈ అభిప్రాయ భేదాల తీవ్రత వల్లనే ముంద్రా షేర్ల బేరానికి సంబంధించిన చర్చలు అతి తీవ్రధోరణిలో జరుగుతున్నాయి.

ఈ బేరాన్ని గురించి విచారించిన చాగ్లా కమిషన్ నివేదిక పట్ల ప్రభుత్వ వైఖరిని వెల్లడిస్తూ ప్రధాని నెహ్రూ నిన్న లోకసభలో చేసిన ప్రకటన తర్వాత ఈ బేరం ఉచితానుచితాలను గురించి మరి ఎవ్వరికీ ఏవిధమైన సందేహాలు మిగల నక్కరలేదు. వ్యాపార సూత్రాల ప్రకారం ఈ షేర్ల కొనుగోలు జరగలేదని నెహ్రూ తన ప్రకటనలో స్పష్టపరిచాడు. ఇంతే కాక, పెక్కు ఇతర విధాల కూడా ఈ బేరం అనుచితమైన పద్ధతులలో జరిగిందని ఆయన వివరించాడు.

ముంద్రా షేర్ల బేరం అనుచితమైన పద్ధతులలో, జీవిత భీమా సంస్థకు కష్టం కలిగించగల విధంగా జరిగినదన్న విషయమై అభిప్రాయ భేదానికి మరి తావులేదని అంగీకరిస్తే, ఇక మిగిలింది ఈ చర్యకు ఎవరు బాధ్యులనే సమస్య మాత్రం. చాగ్లా కమిషన్ నివేదిక ప్రకారం ఈ బాధ్యత ప్రధానంగా ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శిది కాగా, కొంతవరకు ప్రత్యక్షంగాను, విశేషించి రాజ్యాంగ బద్ధంగాను ఆర్థిక మంత్రిది. తన ప్రత్యక్ష బాధ్యత ఏదీలేదని తాను విశ్వసిస్తున్నా, రాజ్యాంగ బద్ధంగా తన బాధ్యతను గుర్తించబట్టే ఆర్థికమంత్రి పదవికి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు రాజీనామా పెట్టారు. ఆయన వివరించినట్టు, తమకింద పనిచేసే ఉద్యోగులు తప్పు చేసిన ప్రతిసారీ మంత్రులైనవారు తమ పదవులనుంచి తప్పుకో నక్కరలేదు. కాని, ఆ తప్పును మంత్రివర్గానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలవారు వినియోగించు కొనడానికి అవకాశం వుంటే, అందువల్ల ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం వాటిల్లగల ప్రమాదం లవలేశంగానైనా వుంటే, ఉద్యోగులు చేసిన తప్పుకైనా మంత్రులు రాజీనామా చేయక తప్పదు. శ్రీ కృష్ణమాచారిగారు రాజీనామా పెట్టడమేమి, సమర్థుడైన ఆర్థికమంత్రిని ఆయన సేవ దేశానికి అత్యవసరమైన సమయంలో కోల్పోతున్నామన్న బాధవున్నా, ఆ రాజీనామాను ప్రధాని నెహ్రూ ఆమోదించడమేమి సరిగా ఈ సూత్రానుసారంగానే జరిగింది.

ప్రభుత్వ కార్య కలాపాల సందర్భంలో మంత్రి బాధ్యత ఎంతవరకు? ఉద్యోగి బాధ్యత ఎంతవరకు? ఈ బాధ్యతల పరస్పర సంబంధం ఎట్టిది? ఏ పరిస్థితులలో ఉద్యోగి చేసిన తప్పుకు మంత్రి ఉత్తరవాది? ఏ పరిస్థితులలో కాదు? ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇవి అతి ముఖ్యమైన ప్రశ్నలు. వీటి విషయంలో ఉత్తమ సంప్రదాయాలను నెలకొల్పు కొనకపోతే ప్రజాస్వామ్య ప్రభుత్వం సక్రమంగా నడవదు.

మంత్రుల, ఉద్యోగుల పరస్పర బాధ్యతల చర్చ నాలుగేళ్లనాడు బ్రిటన్‌లో వచ్చింది. ఈ చర్చను పురస్కరించుకొని అప్పటి హోంసెక్రటరీ సర్ డేవిడ్ మాక్స్‌వెల్ ఫైఫ్ ఈ కింది నాలుగు సూత్రాలను కామన్స్‌సభలో పేర్కొన్నాడు:—

(1) మంత్రి స్పష్టంగా ఉత్తరువు జారీచేసివుంటే, దాన్ని అమలు పరచిన ఉద్యోగిని మంత్రి పూర్తిగా సమర్థించాలి.

(2) ప్రత్యేకమైన ఉత్తరువు లేకపోయినా, అసందిగ్ధంగా తాను నిర్ణయించిన విధానాన్ని అనుసరించి ఉద్యోగి వ్యవహరిస్తే, అప్పుడుకూడా అతనిని మంత్రి సమర్థించాలి.

(3) ప్రభుత్వ విధానానికి సంబంధించిన ముఖ్య విషయం కానప్పుడు, లేదా, ఒక వ్యక్తి హక్కులకు తీవ్రాఘాతంకలిగించగలపరిస్థితి కానప్పుడు, ఉద్యోగి ఏదైనా పొరపాటు చేసివుంటే, లేదా, తగు చర్య గైకొనకుండా కాలయాపన చేసివుంటే, ఆ తప్పుతో తనకు ప్రత్యక్షంగా ఏమి నిమిత్తం లేకపోయినా, తప్పిదం జరిగినట్టు మంత్రి అంగీకరించి, దాని బాధ్యతను తానే స్వీకరించాలి.

(4) మంత్రి ఆక్షేపించిన చర్యనే ఉద్యోగి తీసుకొంటే, ఆ చర్య తీసుకొనబడుతున్నట్టు మంత్రికి ముందుగానే తెలిసివుండకపోతే, నిరసించదగు రీతిని ఉద్యోగి వ్యవహరించివుంటే, అప్పుడు తప్పిదమని తాను భావించినదాన్ని ధ్రువపరచవలసిన బాధ్యత కాని, సమర్థించవలసిన బాధ్యత కాని మంత్రికి లేదు.

ఈ నాలుగు సూత్రాలు మన దేశానికి కూడా అనుసరణీయమైనవని భావించబట్టే, ముంద్రా షేర్ల బేరానికి ప్రత్యక్షంగా బాధ్యులైన ఉద్యోగులపై చర్య గైకొనడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఈ చర్య గైకొనడానికి ముందు మరి కొంత దర్యాప్తు జరగడం అవసరం. చాగ్లా కమిషన్ విచారణ ద్వారా ముంద్రా షేర్ల బేరానికి సంబంధించిన వివరాలన్నీ వెల్లడికాలేదు. ఆ బేరంతో ఏ విధంగాను సంబంధంలేని కొందరు ప్రభుత్వోద్యోగుల పేర్లు—ఉదాహరణకు రిజర్వు బ్యాంకి గవర్నర్ పేరు—ఆ విచారణ సందర్భంలో పదే పదే వినరావడం కూడా శోచనీయం. ఏమైనా, మరికొంత దర్యాప్తు తర్వాత ప్రభుత్వం ఈ కింది ప్రయోజనాలను సాధించగల విధంగా వ్యవహరించాలి:—

(1) భీమా సంస్థను నష్టపరచిన వారిపై తగు చర్య గైకొనడం.

(2) ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ప్రవర్తించినప్పుడే ప్రభుత్వం చర్యగైకొంటుంది కాని, చిత్తశుద్ధితో తమ విధులను పాటించే ఉద్యోగులను పూర్తిగా సమర్థించడమే కాక, వారిని సర్వవిధాల ప్రోత్సహిస్తుందని మొత్తం ఉద్యోగ బృందానికే పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగించడం.

(3) జాతీయం చేయబడిన సంస్థల పరిపాలన జాతీయ శ్రేయస్సును సాధించడానికి అనుగుణంగానే కొనసాగించబడగలదన్న సమ్మకాన్ని ఎల్లరికీ కలిగించడం.

## ఈజిప్ట్, సూడాన్‌ల వివాదం

(1 వ పేజీ తరువాయి)

ఈ వివాదగ్రస్త మండలంలోనే ఫిబ్రవరి 27 వ తేదీని ఎన్నికలు జరపడానికి సూడాన్ సన్నాహాలు చేస్తున్నది. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ స్థాపన సమస్యపై తాను ప్లెబిసైట్ జరప గోరుతున్నందున ఈ మండలాన్ని ఖాళీ చేయవలసిందిగా కోరుతూ ఈజిప్షియన్ ప్రభుత్వం సూడానీస్ ప్రభుత్వానికి ఇంతకుముందు మూడు లేఖలను పంపింది. రెండవ లేఖ అందిన తరవాత సమాధానమిస్తూ ఆ మండలం తనదనీ, దానిపై తన సర్వాధిపత్యాన్ని సాయుధ బలాల తోడ్పాటుతో సంరక్షించుకొన దలిచాననీ సూడానీస్ ప్రభుత్వం స్పష్టం చేసినట్టు కయిరోలోని అధికార వర్గాలవారు విశదం చేస్తున్నారు. ఈ వివాదగ్రస్త ప్రాంతం 1902 నుంచి—సూడాన్ సరిహద్దులను నిర్ణయించిన కండామినియం ఒడంబడిక జరిగిన మూడేళ్ళ అనంతరం నుంచి—ఖార్టూం పరిపాలన క్రింద వున్నదనీ, అది తనకు చెందాలని ఇంతకుముందు ఈజిప్టు ఎన్నడూ ప్రకటించి వుండలేదనీ, కనుక అక్కడ ఫిబ్రవరి 27 న తాను జరపనున్న ఎన్నికల ఫలితం తెలిసేవరకు ఈ సమస్యను గురించి చర్చించడానికి వలనుపడదనీ సూడానీస్ ప్రభుత్వం తెలియపరచిందట.

కాగా, 1899 నాటి ఛార్టర్‌లో 22 వ అక్షాంశరేఖ ఈజిప్టు, సూడాన్‌లకు సరిహద్దుగా నిర్ణయించబడిందనీ, కండామినియం ఒడంబడిక ప్రకారం 22 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా వున్న కొన్ని ప్రాంతాలు బ్రిటిష్ పరిపాలకులచే సౌలభ్యంకొరకు ఖార్టూంనుంచి పరిపాలించబడిన మాట నిజమే అయినప్పటికీ, 1956 లో సూడాన్ స్వాతంత్ర్యం పొందడంతో ఆ ఒడంబడిక రద్దు అయిపోయినందున ఛార్టర్‌లో పేర్కొనబడివున్న సరిహద్దులు తిరిగి అమలులోనికి రావాలనీ ఈజిప్టు వాదిస్తున్నది.

నైలునదీ జలాల పంపకం విషయంలో ఈజిప్టు, సూడాన్‌ల మధ్య సంబంధాలు కొంత చెడ్డాయి. కాని, ఈ సరిహద్దు మండలం విషయంలో వచ్చినంత పెద్ద వివాదం సూడాన్ స్వాతంత్ర్యం పొందిన పిమ్మట రాలేదు.

వివాదగ్రస్త మండలంలోనికి సూడాన్ తన సేనలను తరలించడంతో పరిస్థితి క్లిష్ట రూపం ధరించి వున్నదనీ, అయితే ప్రెసిడెంట్ నాజర్ ఈ పరిస్థితిని విషమించ నివ్వడనీ ఇచ్చటి రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు. సూడాన్‌కు స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి దానిపట్ల సానుభూతితో కూడిన విధానాన్ని అనుసరిస్తున్న కర్నల్ నాజర్ సూడాన్‌తో సాయుధ సంఘర్షణ ఏర్పడకుండా చేయడానికి యావచ్ఛక్తిని వినియోగించి ప్రయత్నించగలడని వీరు వివరిస్తున్నారు.

## ఈజిప్టు, సూడాన్‌ల మంత్రుల చర్చలు

### ఇంకా పూర్తి కాలేదట

కయిరో, ఫిబ్రవరి 19—సరిహద్దు వివాదంపై సూడాన్ విదేశాంగ మంత్రి శ్రీ మహాబ్‌కు, ఈజిప్షియన్ విదేశాంగ మంత్రి డాక్టర్ ఫౌజీకి మధ్య నిన్న ఇక్కడ ప్రారంభమైన చర్చలు ఇంకా పూర్తి కాలేదని నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఎర్ర సముద్ర తీరంలో 32 వ అక్షాంశ రేఖకు ఉత్తరంగా 600 చదరపు మైళ్ళ విస్తీర్ణం గల ఈ సరిహద్దు మండలంపై సర్వాధిపత్యం తమదంటే తమదని ఇంకా రెండు పక్షాలవారు వాదిస్తున్నారట.

శ్రీ మహాబ్ రేపు ప్రెసిడెంట్ నాజర్‌తోసహా ఈజిప్షియన్ అధికారులతో ఈ చర్చలను ఇంకా సాగించగలడని తెలుస్తున్నది.

ఈలోగా ఉత్తర సూడాన్‌పై ఈజిప్షియన్ సేనలు దాడి జరిపినవంటూ పత్రికలలో వెలువడిన వార్తలు పూర్తిగా సత్యవిదూరమైనవని ఈజిప్టు చేసిన ప్రకటనను సూడానీస్ అధికారులు ఆమోదించినట్టు నేడు న్యూయార్క్‌లో మిత్ర రాజ్య సమితిలోని ఈజిప్షియన్ ప్రతినిధి ఒకరు విశదం చేశారు.

### ఈజిప్షియన్ రాయబారి ఆక్షేపణ

ఖార్టూం, ఫిబ్రవరి 18—తన భూభాగంలో సూడానీస్ సేనలు ప్రవేశించినట్టు ఈజిప్టు చేసిన ఆరోపణను గురించి చర్చించడానికి నేడిక్కడ సూడానీస్ మంత్రివర్గం సమావేశమైంది.

తన సరిహద్దు మండలంలోనికి సేనలను తరలించినందుకు ఈజిప్షియన్ రాయబారి నేడిక్కడ సూడానీస్ ప్రధానిని కలుసుకొని ఆక్షేపణ తెలియజేశాడు.

ఈజిప్షియన్ భూభాగంలో సూడానీస్ సేన లేనే లేదనీ, కాని, 22 వ అక్షాంశ రేఖకు ఉత్తరంగా వున్న హలైబ్ ప్రాంతంలో కొన్ని సరిహద్దు గస్తీ దళాలు మాత్రం వున్నవనీ సూడానీస్ ప్రధాని శ్రీ అబ్దుల్లా ఖలీల్ తన మంత్రులకు విశదం చేశాడు.

# పాలేరుపై, పెదయేరుపై వంతెనల నిర్మాణం

## అసెంబ్లీలో రహదార్ల శాఖామంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 18—

విశాఖపట్నం జిల్లాలోని నర్సీపట్నం-వడ్డాది రోడ్డుమీద వడ్డాదివద్ద పెదయేరుపై వంతెన నిర్మాణానికి సంబంధించిన స్కీము ఆమోదింపబడిందని రహదార్ల శాఖామంత్రి శ్రీ యం. నరసింగరావుగారు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

నేడు అసెంబ్లీలో శ్రీ ఎం. పోతరాజుగారు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ నరసింగరావుగారు సమాధానమిస్తూ, ఆ వంతెన నిర్మాణానికి రెండు లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని, ఈ మేరకు సొమ్ము సెంట్రల్ రోడ్ ఫండునుంచి కేటాయింపబడగలదని తెలియజేశారు.

ఈ వంతెనకు సంబంధించిన ప్లానులను, ఎస్టిమేట్లను రహదార్ల శాఖ చీఫ్ ఇంజనీర్ తుదిసారిగా రూపొందిస్తున్నారని, ఈ స్కీము త్వరలోనే ప్రారంభింపబడగలదని ఆయన వివరించారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు, శ్రీ ఎస్. కాశిరెడ్డిగార్లు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ ఎం. నరసింగరావుగారు జవాబు చెబుతూ, విజయవాడ—షోలాపూర్ జాతీయ రహదారిమీద పాలేరుపై వంతెన నిర్మింపబడుతున్నదని, వచ్చే జూన్‌నాటికి అది పూర్తి కాగలదని, ఈ వంతెన నిర్మించడానికి ఇండియా ప్రభుత్వం 4.50 లక్షల రూపాయల సొమ్మును మంజూరు చేసిందని ప్రకటించారు.

### ఆంధ్ర మెట్రిక్ పరీక్షా కేంద్రాలు

విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ పి. నరసింగరావుగారు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ హైదరాబాద్‌లోను, తెలంగాణాలోని ఇతర ముఖ్య కేంద్రాలలోను ఆంధ్ర మెట్రిక్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసే సమస్య ఆంధ్ర యూనివర్సిటీకి సంబంధించిన విషయమని తెలిపారు.

ఆంధ్ర యూనివర్సిటీ తన ఆధీనంలోలేని ప్రదేశాలలో పరీక్షా కేంద్రాలను ప్రారంభించడానికి అధికారాలు లేవని అభిప్రాయపడుతున్నట్టు ఆయన వివరించారు.

### గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి

విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, మునగాల పరగణాలోగల 24 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి ప్రతిపాదన జరపబడిందని, ఈ ప్రాంతానికి మాచ్‌ఖండ్ హైడల్ పవర్ సప్లయి చేయబడగలదని, ఈ స్కీముకు రెండు లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని, పెట్టుబడి సమకూడిన వెంటనే ఈ స్కీము ప్రారంభింపబడగలదని పేర్కొన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో బొబ్బిలి తాలూకాలోగల ఉత్తరవల్లి పంచాయతీకి విద్యుచ్ఛక్తి సప్లయిచేసే స్కీము లాభదాయకం కాదనే కారణంపై విరమింపబడిందని, విద్యుచ్ఛక్తి సప్లయి హెచ్చుగా కోరబడితే ఆ స్కీము తిరిగి పరిశీలింపబడగలదని శ్రీ కె. సీతారామస్వామిగారు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు.

### శ్రీకాకుళం జిల్లాలో చిన్నరకం నీటివనర్ల అభివృద్ధి

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎం. సత్యనారాయణరాజుగారు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ, శ్రీకాకుళం జిల్లాలో చిన్నరకం నీటివనర్లను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం అదనంగా అయిదు లక్షల రూపాయల సొమ్మును మంజూరు చేసిందని వెల్లడించారు.

శ్రీకాకుళం జిల్లాలో ఆరు రోజులు పర్యటించి, దుర్భిక్ష పరిస్థితుల గురించి పరిశీలించినానని, ఈ విషయంలో కొన్ని సహాయ చర్యలు ఇదివరకే తీసుకొనబడినవని, ఆ జిల్లాలోని పరిస్థితుల విషయమై సమగ్రమైన నివేదికను సమర్పించవలసిందిగా కలెక్టర్‌ను ప్రభుత్వం కోరిందని ఆయన పేర్కొన్నారు.

### చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం

ఆర్థికమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో పెక్కు అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో గ్రామస్థులనుంచి నిర్బంధంగా వసూళ్ళు జరుపబడినవన్న ఆరోపణలను ఖండించారు. నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్ల అమ్మకాలపై గ్రామోద్యోగులకు నూటికి $1\frac{1}{4}$ వంతుల చొప్పున కమిషన్ యివ్వబడుతున్నదని ఆయన తెలిపారు.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో నిర్బంధంగా వసూళ్ళు జరుపకపోతే అనుకున్న మొత్తం వసూలు కావడం సాధ్యం కాదా అని శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజుగారు ప్రశ్నించగా మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు బదులు చెబుతూ నిర్బంధంగా 'కనక వసూళ్ళు జరిపివుంటే అనుకున్న మొత్తానికి మించి వసూలు జరిగివుండే దన్నారు.

## 260 మంది కార్మికుల అరెస్టు

### ఏటికొప్పాక చక్కెర ఫ్యాక్టరీ దగ్గర

ఏటికొప్పాక, ఫిబ్రవరి 19— ఏటికొప్పాక చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు 12 రోజుల క్రితం ప్రారంభించిన సమ్మె సాగిస్తూనే వున్నారు.

నిన్న రాత్రి 12 గంటల వేళ 260 మంది కార్మికులు అరెస్టు చెయ్యబడ్డారు. ప్రశాంతంగా ఫ్యాక్టరీ గేటువద్ద పికెటింగ్ చేస్తుంటే వారు అరెస్టు చెయ్యబడ్డారట.

పికెటింగ్ జరుగుతున్న కారణంగా చెరకు లారీలు నిన్న మధ్యాహ్నంనుంచి అర్ధరాత్రివరకు ఫ్యాక్టరీ వెలుపలనే వుండవలసివచ్చింది.

కార్మికులు వారి సానుభూతి పరులు సమ్మె, పికెటింగ్ సాగించడానికే నిశ్చయించుకున్నారు.

కార్మికుల సమ్మెవల్ల మిల్లుపని సరిగా జరగడంలేదట. అందువల్ల మేనేజిమెంటుకు నష్టం వస్తున్నదట.

అరెస్టు చెయ్యబడ్డ కార్మికులకు రాత్రిగానీ, నేటి ఉదయంగానీ ఆహారమివ్వలేదట.

## కృష్ణాజిల్లాలో బస్సు మార్గాల జాతీయకరణ

### చెల్లనేరదని హైకోర్టులో ఎనిమిది రిట్ పిటీషన్‌లు

హైదరాబాద్, ఫిబ్రవరి 19—బస్సు రవాణా జాతీయకరణ విధానాన్ని కృష్ణాజిల్లాకు విస్తరింపజేయడం చెల్లనేరదని పేర్కొంటూ దాఖలు చేయబడిన ఎనిమిది రిట్ పిటీషన్‌లను విచారణ నిమిత్తం (అడ్మిషన్) డివిజన్ బెంచికి పంపిస్తూ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నేడు న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజుగారు ఉత్తరువు చేశారు.

ఈ రిట్ పిటీషన్‌లను 31 మంది బస్సు యజమానులు దాఖలు చేశారు. వారు మొత్తం 95 బస్సులను నడుపుతున్నారు. వారిలో శ్రీ కె. గోపాలకృష్ణయ్యగారు, విజయవాడకు చెందిన మరి 30 మంది బస్సు యజమానులు వున్నారు.

# ఆఫీసర్లపై తగు చర్యలు

(1 వ పేజీ తరువాయి)

ఉదాహరించారు. ఇలాంటి ప్రస్తావనలవల్ల వీరికి, వీరు ఆక్రమించివున్న పదవులకు వున్న ప్రతిష్ఠ కొంతవరకు దెబ్బ తినగలదన్నారు. ఈ షేర్ల బేరంతో రిజర్వు బ్యాంకి గవర్నరుకు ఏ విధమైన సంబంధంలేదని, ఎంతో బాధ్యత కలిగిన పదవును నిర్వహిస్తూ ఎంతో దక్షతను, శక్తిసామర్థ్యాన్ని కలిగి వున్న రిజర్వు బ్యాంకి గవర్నరు శ్రీ హెచ్. వి. అయ్యంగార్‌ను ప్రశంసిస్తూ ఆయనను గురించి ఈ దర్యాప్తులో ఏమైనా చెప్పివుంటే అందుకు తన విచారాన్ని వ్యక్తంచేశారు.

జాతీయం చేయబడిన సంస్థల నిర్వహణకు అనుభవం కలిగిన వ్యాపారులను నియమించడం సముచితం కాగలదన్న సూచనలకు ప్రధాని సమాధానం చెబుతూ ఇలా అన్నారు:—

''బాధ్యత కలిగిన ఇలాంటి పదవుల నిర్వహణకు తగిన అనుభవం, దక్షత వున్న వ్యాపారులకు, తదితర అనధికారులకు నేను తప్పక స్వాగతం చెబుతాను. అయితే ఈ సందర్భంలోనే మరొక విషయాన్ని, జాతీయ కరణకు, ప్రభుత్వం కంట్రోలుకు సంబంధించిన లక్ష్యాలను స్థూలంగా అంగీకరించేవారుగా వుండాలనే విషయాన్ని కూడా మనస్సులో వుంచుకొనడం అవసరం కాగలదు. ఈ లక్ష్యాలను వ్యతిరేకించేవారు ఈ పదవులకు అనువైనవారుగా వుండరు.''

స్వతంత్రంగా కొన్ని సంస్థలను నిర్వహింపజేయడంలో ప్రభుత్వం పాటించవలసిన కొన్ని సూత్రాలను గురించి ప్రధాని ప్రస్తావిస్తూ వీనిని తీవ్రంగా పరిశీలించవలసిన అవసరంవుందని, వానిని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలింపజేయగలదని చెప్పారు. స్థూలంగా చెప్పాలంటే, చట్టరీత్యా ఏర్పడే కార్పొరేషన్‌లకు స్వతంత్రం వుండాలనేదానికి ప్రభుత్వం అంగీకరిస్తున్నదని, అయితే నిర్దిష్టమైన పరిస్థితులనుబట్టి అవసరమైన పరిమితులకు లోబడి అవి పనిచేయవలసి వుంటుందని కూడా అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తయినవెంటనే ప్రధాని నెహ్రూ ఉభయ సభలలోను చాగ్లా కమిషన్ నివేదికను చర్చకు ప్రతిపాదించారు. ఉభయ శాసన సభలూ జనంతో కిటకిటలాడాయి.

చర్చకు ప్రతిపాదిస్తూ ఆయన యిలా అన్నారు:

''జీవిత భీమా కార్పొరేషన్ లావాదేవీ సంగతి నాకు రెండు నెలల క్రితం తెలిసింది. ఈ విషయం మొట్టమొదట లోకసభలో ప్రస్తావించబడినప్పుడు నేను సభలోను, ఢిల్లీలోను లేను. అప్పటి నుంచి ప్రతివారు ఈ విషయమై ఎంతో ఆందోళనతో వున్నాము. ఎప్పటి కప్పుడు జరిగే పరిణామాలను చూస్తున్నాము.

''ఇది మనలో కొందరికి విషాదకరమైన కఠిన పరీక్ష అయింది. ఈ రెండు నెలలూ మనకు ఎక్కువ దుఃఖాన్ని కొంత క్రమపద్ధతి జ్ఞానాన్ని, బహుశా కొంత వివేకాన్ని కలిగించాయి. కాని, ఈ అనుభవానికి, లేక కొద్దిపాటి వివేకానికి పెద్ద మూల్యం చెల్లించవలసి వచ్చింది. ఆ మూల్య మేమిటంటే, మన కెంతో అవసరమైన సమయంలో అత్యంత సమర్థుడైన ఆర్థికమంత్రి సేవను కోల్పోవడం. (సభలో కరతాళ ధ్వనులు)

''కాని ప్రారంభంలో ఒక్క సంగతిమాత్రం కచ్చితంగా తెలుపదలచాను. చాగ్లా కమిషన్ విచారణవల్ల మనంగాని, ఇతరులుగాని ఏ జరిమానా చెల్లించవలసి వచ్చినా, ఏ కష్టాలు పడవలసి వచ్చినా, ఆ విచారణ మనం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య విధానం భారత దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పిందనిమాత్రం నొక్కి చెబుతున్నాను. (హర్షధ్వనులు)

''ఈ విచారణవల్ల ఈ పార్లమెంటు గౌరవ ప్రతిష్ఠలను, ప్రజాజీవితపు, పరిపాలనయొక్క ఉన్నత ప్రమాణాలను రక్షించడానికి మనం అనుసరిస్తున్న కార్యక్రమం సుస్థిరమైనవి. ఈ తార్కాణను మనం భారత దేశంలోని మన మందరం జ్ఞాపకముంచుకోవాలి. (మరల మరింతగా కరతాళ ధ్వనులు, హర్షధ్వనులు)

''నిన్న సభవారు శ్రీ టి. టి. కృష్ణమాచారి తన రాజీనామాపై చేసిన ప్రకటనను విన్నారు. ఆయన (శ్రీ కృష్ణమాచారి) జరిగినదానికి దండుగ చెల్లించాడు. ఈ సభవారికి సంబంధించినంతవరకు ఈ విషయమై చెప్పవలసిందేమీలేదు. చాగ్లా కమిషన్ విచారణలో ప్రయివేటు యాజమాన్యం మంచిదా, ప్రభుత్వ యాజమాన్యం మంచిదా అన్న విషయాన్ని గురించి, జాతీయం చేయబడిన జీవిత భీమా కార్పొరేషన్, ప్రయివేటు భీమా కంపెనీలు, పెద్ద సంస్థలను నిర్వహిస్తున్న సివిల్ ఉద్యోగులు వ్యాపారస్థులు మొదలగు వాటిని గురించి కూడా చాలా చెప్పడం జరిగింది. కొందరు సాక్షులు మాత్రమే కాక ప్రజలు, పత్రికలవారు ఈ విషయాన్ని చర్చించారు. కొందరు జాతీయకరణం నిష్ఫలమైందని విమర్శించారు కూడా. జాతీయకరణం కమిషన్ విచారణాంశం కాదనుకొండి. ఏమైనా, ఈ నాస్తిపై విషయాలన్నీ ప్రజలకు తెలియడం మంచిదనుకుంటాను. కాని, పెక్కు ప్రయివేటు జీవిత భీమా కంపెనీలలోని ఇలాటి పెద్ద లోపాలను ఇతరులు చూపబట్టడం నాకు జ్ఞాపకంలేదు. అంటే ప్రయివేటు కంపెనీలలో అలాటి లోపాలు జరగడం మామూలనే అభిప్రాయంతో ప్రత్యేకంగా విమర్శించడం వుండదని తోస్తుంది. జీవిత భీమా కంపెనీలను జాతీయం చేయడానికిగల ప్రధాన కారణాలలో ఒక్కటి ప్రైవేటు భీమా కంపెనీల లోపాలు నిర్వహణలోపం అన్న సంగతిని గుర్తు పెట్టుకోవాలి. నాటిని సివిల్ ఉద్యోగులు నిర్వహించడం లేదు; వ్యాపారస్థులే నిర్వహిస్తున్నారు.

''ఈ విషయాలన్నీ ఇక్కడ చెప్పడం ఎందుకంటే, విచారణకు పాత్రమైన జీవిత భీమా కార్పొరేషన్‌వారి వాటాల కొనుగోలు సందర్భంగా జరిగిన సంఘటనలు తక్కువగా చూడక సవ్యమైన దృక్పథంతో చూడాలనడంకోసమే. జీవిత భీమా కార్పొరేషన్ ఇటీవల చాలా చక్కగా వ్యాపారం చేస్తున్నది. ముందుకన్న హెచ్చు వ్యాపారం కూడా చేసిందని ఈ సందర్భంలో తెలుపుతున్నాను. ప్రారంభంలో కొన్ని నెలలు పునర్నిర్మాణంలో కొంత వ్యాపారంతగ్గింది. కాని, తర్వాత అభివృద్ధి చెందింది. 1955 లో 258 కోట్ల మేర జీవిత భీమా వ్యాపారం జరిగింది. జాతీయం చేయబడిన తర్వాత పునర్నిర్మాణం ప్రారంభ దశలో 200 కోట్లకు దిగింది; 1957 లో 273 కోట్లకు హెచ్చింది. అంటే త్వరలో నష్టాన్ని భర్తీ చేసుకోవడమే కాక, ముందుకన్న చాలా పెద్ద సంఖ్యనే అందుకుందన్న మాట. దీనినిబట్టి జీవిత భీమా కార్పొరేషన్ ప్రశంశాపాత్రంగా వ్యవహరించిందని, దానిని నిర్వహించే ఆఫీసర్లు దానిని నిర్వహిస్తున్న పద్ధతికి సభవారి కృతజ్ఞతకు పాత్రులని తెలుస్తుంది. ఇంతమాత్రాన సభవారు జరిగిన లోపంపట్ల తగు శ్రద్ధ వహించరాదని కాని, చేసిన మంచి పనితో తప్పు కప్పిపుచ్చాలని నా అభిమతంకాదు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

''ఆరు (ముంద్రా) కంపెనీల షేర్లను కొనడానికి దారితీసిన ఈ బేరం వ్యాపారానికి అవసరమైన సంప్రదాయాలకు అనుగుణంగా జరగలేదనే మేము అభిప్రాయపడుతున్నట్టు ప్రభుత్వం తరపున నేను చెప్పగోరుతున్నాను. పెక్కు కారణాలను పురస్కరించుకుని దీని ఔచితిని కూడా మేము వ్యతిరేకిస్తున్నాము. కనుకనే ఈ బేరానికి సంబంధించి కమిషన్ నిర్ణయాలను మేము అంగీకరిస్తున్నాము. కమిషన్ నివేదికలో చాలభాగం దీనికి సంబంధించినదే.

''కమిషన్ చైర్మన్ తన దర్యాప్తులో పేర్కొన్నట్లు ఈ వ్యవహారంలో పెక్కు అంశాలున్నవి. వీటికి తగిన సమాధానం నాకు కనిపించడం లేదు. ఈ షేర్లను ఖరీదు చెయ్యడంలో గాని, ధరలను నిర్ణయించడంలో గాని మామూలు జాగ్రతలు గైకొనబడని కారణం తెలుసుకొనడానికి అవకాశమీయగల అంశాలన్నీ దర్యాప్తులో లేంలేదు. పెట్టుబడి సంఘాలతో ఎందుకు సంప్రతించలేదు. ఈ బేరం సంగతి తెలిసిన తర్వాత కూడా అది ఎందుకు ఆక్షేపణ చెప్పలేదు. ఇవి నాకు ఏమీ బోధ పడడంలేదు. ఇప్పటికీ కొన్ని విషయాలు అగమ్యంగా వున్నవి. ఇప్పుడు గాని, యిక ముందైన గాని ఈ విషయంలో యింకా ఎక్కువ భోగట్టా తెలుసుకోవడం సాధ్యమో కాదో తెలియకుండా వుంది. అయితే అటువంటి కొత్త భోగట్టా ఏదైనా తెలుసుకొనడానికి తప్పక ప్రయత్నం చెయ్యబడగలదు. అప్పుడు మనకు విపరీతములైన ఈ పరిణామాల ఆంతర్యం కొంతవరకు తెలియగలదు.

''బహుశా ఈ లావాదేవీలతో ప్రభుత్వోద్యోగులకు గాని, భీమా కార్పొరేషన్ ఉద్యోగులకు గాని ఏదో ఒక విధంగా సంబంధం వుండవచ్చు. ఈ లావాదేవీలకు సంబంధించినంతవరకు వాటికిబాధ్యులైనవారిపై కమిషన్ నిర్ణయాలు ప్రాతిపదికగా చర్య తీసుకొనబడవలసి వున్నదనే మేము భావిస్తున్నాము (హర్షధ్వానాలు) అయితే యిది అవసరమైనప్పటికీ, తమ వాదం వినిపించి, నంజాయిషీ యివ్వవలసినవారు యిక్కడ లేనపుడు మనం తుది నిర్ణయాలు చెయ్యడం సబబు కాదు. (హర్షధ్వానాలు) ఇది ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులకు వర్తిస్తుంది.

''ఒక ఉద్యోగి వ్యక్తిగతంగా బాధ్యుడైనపుడు మొత్తం ఆ సర్వీస్‌కు చెందిన ఉద్యోగు లందరినీ తప్పు పట్టడం, నిరసించడం తగదని కూడా మనం గుర్తించాలి.

''ఇండియాలోను యితర చోట్ల పెక్కుమంది సీనియర్‌సివిల్ ఉద్యోగులు—పురుషులు—స్త్రీలు కూడా—అత్యధిక సామర్థ్యం కలవారు పని చేస్తున్నారు. వీరు దేశానికి ఎక్కువగా కృషి చేశారు. (హర్షధ్వానాలు) ప్రభుత్వం బాధ్యత నాపై పడినది మొదలు వారిలో అనేకమందితో నాకు స్వయంగా పరిచయం వున్నది. అయితే అందులో అందరూ ఎక్కువ సమర్థులని, ఎక్కువ నిజాయితీపరులనీ నేను చెప్పలేను కాని, మొత్తంమీద ప్రపంచంలో యిటువంటి సర్వీసులలో దేనితో నైనా వారు పోల్చదగువారు. వారి కృషికి నేను కృతజ్ఞుడను.

''నాకు కొత్త తరహా పనులను, కొత్త పరిస్థితులను ఎదుర్కొనవలసి వుంటుంది. కొత్త పరిస్థితులకు అలవాటు పడడంలో వారు తరుచుగా విజయం పొందుతునే వుంటారు. అయితే అన్ని చోట్ల యిది సంభవమని నేను చెప్పలేను.

ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు:—

''నివేదికలో నాకపోయినా విచారణలోమాత్రం ఈ వ్యవహారాలతో సంబంధంలేని కొందరిని ప్రస్తావించడం జరిగింది. వారికి, వారు అధిష్ఠించిన పదవులకు అననుకూలమైన విధంగా ప్రస్తావన జరిగింది. రిజర్వు బ్యాంకి గవర్నర్ సంగతి ఈవిధంగా ప్రస్తావించబడింది. షేర్ల కొనడంతో ఆయన కేమీ సంబంధంలేదు. నిజాయితీ, సామర్థ్యం కలిగి, బాధ్యతతో కూడిన పదవులలో వున్నవారికి వ్యతిరేకంగా మాట్లాడ్డం విచారకరమనే నా అభిప్రాయం.''

జాతీయం చెయ్యబడిన సంస్థలకు సంబంధించిన సివిల్ సర్వీసులలో ఉద్యోగులను నియమించడం విషయమై ఆయన ఇలా అన్నారు:—

''అనుభవం గలిగిన వ్యాపారస్థులు ఎక్కువగా ఉపయోగపడగలరని సూచించబడింది. వ్యాపారస్థులుగాని, తదితర అనధికారులు గాని—బాధ్యతతో కూడిన అట్టి పదవులకు కావలసిన సామర్థ్యం, నిజాయితీ వున్నవారయితే నాకు సమ్మతమే. ఇక్కడ మరొక విషయం కూడా ఆలోచించవలసి వుంది. జాతీయం చెయ్యబడిన సంస్థలలో పనిచేసేవారు జాతీయం చెయ్యడంలోని లక్ష్యంతో, ప్రభుత్వం కంట్రోలుతో స్థూలంగా ఏకీభవించిన వారయి వుండాలి. అందుకు వ్యతిరేకాభిప్రాయం గలవారికి అందులో యిముడడం కష్టమవుతుంది.

''రిటైర్ అయిన ఉద్యోగులు, రిటైరు కానున్న ఉద్యోగులు అనేకమందికి ప్రయివేటు వ్యాపారాలలో పెద్ద ఉద్యోగా లివ్వబడుతున్న సంగతి గమనార్హం. వారు అనుభవజ్ఞులైన వ్యాపారస్థులుగానే పరిగణింపబడతారు. ప్రభుత్వోద్యోగులుగా వారికి వచ్చే జీతంకంటె హెచ్చుగా వేతనా లివ్వబడుతవి.

ప్రతిపక్షంనుంచి.— ప్రభుత్వంలో వున్నప్పుడు చేసిన సహాయానికే వారికి ప్రయివేటు రంగంలో ఉద్యోగా లివ్వబడుతున్నవి.

ప్రధాని:— వాస్తవిక సంఘటనలతో సంబంధంలేని సమాచారం ప్రతిపక్షంలోని కొందరు సభ్యుల కెక్కడనుంచో ప్రత్యేకంగా వస్తున్నట్లున్నది. వారు భావనా ప్రపంచంలో విహరిస్తుంటారు. ఆధారం బొత్తిగా లేని విమర్శలు చేస్తుంటారు. యిరోపాలో, అమెరికాలో గల అంతర్జాతీయ సంస్థలలో కొందరు ఉద్యోగులకు పెద్ద పదవు లెందు కివ్వబడినవో నేను తెలుసుకొనవచ్చునా? వా రందుకు తగినవారని భావించడమే కారణం.

ప్రతిపక్ష సభ్యుడు:—వారు గొప్ప సామర్థ్యం కలవారనే మాట కాదనము.

ప్రధాని:—ఈ విషయమై నేను వివాదంలోకి దిగదలచుకోలేదు. ఇవన్నీ చిల్లర విషయాలు అసలు విషయానికి సంబంధించినవి కావు. లాబీ వర్గాలలో పత్రికలలో అన్ని విధాలైన విమర్శలు, ఆరోపణలు చెయ్యడంచేత యివి ప్రాముఖ్యం వహించినవి.

ఎస్. ఎన్. ద్వివేది:—ఒక్కొక్కప్పుడు నిజమే కూడా.

ప్రధాని:—అభాండాలు వెయ్యడం నిజమే. దురదృష్టవశాత్తు ప్రతిపక్షంలోని కొంతమంది చేసేపని సరిగా అదే. అందరు కాదను కుంటాను. ప్రతిపక్ష సభ్యుల పట్ల నాకు చాలా గౌరవం.

శ్రీ జైపాల్‌సింగ్ :—లాబీ వర్గాలలో ఏమి జరుగుతున్నదో మా కిక్కడ సభా నాయకుడు చెప్పడం తగునా?

నెహ్రూ :—ఇతరులంతే నేను లాబీ వర్గాలకు వెడుతుండను. నాకు వార్తలు వస్తున్నవని మాత్రమే నేను అన్నాను. ఇక్కడ ఈ విధమైన అభాండాలు వేస్తుండడం నాకు ఆశ్చర్యం కలిగించింది. వాటిని బహిరంగంగా చెప్పడానికి నాకేమీ అభ్యంతరంలేదు: వాటిని మనం ఎదుర్కొనవచ్చు, దురారోపణలు చెయ్యడం, అని కర్ణాకర్ణిగా వ్యాపించడం దురదృష్టం.

లాబీవర్గాలలో వినని విషయాలు లాబీవర్గాల నుంచి తమ ప్రత్యేక విలేకరివల్ల తెలిసినట్టు ఒక్కొక్కప్పుడు వార్తా పత్రికలు ప్రచురిస్తుంటాయని స్పీకర్ అనగా సభికులు హర్షధ్వానాలు చేశారు.

## ''సదరన్ రైస్‌జోన్ రద్దు చేయబోము''

### రాజ్యసభలో డిప్యూటీ మంత్రి శ్రీ థామస్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—ఇప్పుడు వున్నట్టుగానే దక్షిణ ఆహార మండలాన్ని ఇకముందు కూడా కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిందని ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

మద్రాసు, మైసూరులనుంచి ఇతర ప్రాంతాలకు బియ్యం సప్లయిలు జరగకుండా నిర్బంధాలు ప్రవేశపెట్టడానికి గాని, దక్షిణ ఆహార మండలం వెలుపలి ప్రాంతాలకు ఆంధ్ర బియ్యం ఎగుమతులకు అనుమతి నివ్వడానికి గాని తాము అంగీకరించబోమని కూడా ఆయన ప్రకటించారు.

దక్షిణ ఆహార మండలాన్ని రద్దు చేయాలని మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలు కోరినవా? అని శ్రీ పి. రాజగోపాల నాయుడుగారు అడిగిన ప్రశ్నకు శ్రీ థామస్ సమాధాన మిస్తూ ఇలా అన్నారు:

''మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ ప్రభుత్వాలతో సంప్రతింపులు జరిపి, వాటి ఆమోదాన్ని పొందిన తర్వాతనే దక్షిణ ఆహార మండలం ఏర్పాటు చేయబడింది. మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు ఇటీవల తమ అభిప్రాయాలను ప్రకటిస్తూ తమ ప్రాంతాలనుంచి లోటు ప్రాంతంగావున్న కేరళకు సప్లయిలు జరగకుండా నివారించడానికి వీలుగా ప్రత్యేకమైన ఏర్పాట్లు జరపాలని సూచించినవి. దక్షిణ ఆహార మండలం వెలుపలి ప్రాంతాలకు బియ్యం ఎగుమతిచేసి అధిక ధరలను పొందడానికి వీలులేకుండా ఎగుమతులు నిషేధింపబడినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసంతృప్తి ప్రకటించింది.''

## మౌలానా ఆజాద్‌కు హఠాత్తుగా సుస్తీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి — మౌలానా ఆజాద్‌కు (కేంద్ర విద్యామంత్రి) నేటి ఉదయం ఆయన భవనంలోనే హఠాత్తుగా సుస్తీచేసింది. కొన్ని రోజుల వరకు ఆయన పూర్తి విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా చెప్పారు.

డాక్టర్ బి. సి. రాయ్‌ని వెంటనే ఢిల్లీకి రావలసిందిగా కబురు పంపాలని, బహుశా ఆయన ఈ సాయంకాలానికే కలకత్తా నుంచి యిక్కడకు చేరగలడని భావిస్తున్నారు.

ప్రధాని నెహ్రూ, వైస్ —ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌గార్లు నేటి ఉదయమే వచ్చి మౌలానాను పరామర్శించారు.

# ఉత్తర కొరియాలోని చైనీస్ వలంటీర్లు

## 1958 డిసెంబర్ లోపుగా ఉపసంహరించబడగలరని చైనా, కొరియాల ప్రకటన

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 19— ఉత్తర కొరియాలోని చైనీస్ వలంటీర్ సైనికులు 1958 సంవత్సరాంతంలోపుగా ఉపసంహరించబడగలరని న్యూ చైనా న్యూస్ ఏజన్సీ నేడు ప్రకటించింది.

ప్యాంగ్‌యాంగ్‌లో నేడు వెలువరించబడిన చైనా—కొరియాల సంయుక్త ప్రకటనను పేర్కొంటూ ఉత్తర కొరియాలోని చైనీస్ వలంటీర్ దళాలు క్రమఘట్టాలలో ఉపసంహరించబడగలరని న్యూచైనా న్యూస్ ఏజెన్సీ అన్నది.

చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్—లై నాయకత్వంలో వచ్చిన ప్రతినిధులకు, ఉత్తర కొరియన్ ప్రభుత్వం ప్రతినిధి వర్గానికి మధ్య జరిగిన సంభాషణలకు పిమ్మటనే ఈ ప్రకటన జారీ చెయ్యబడింది.

ఉభయ ప్రతినిధి వర్గాలు చర్చించిన అన్ని సమస్యల విషయంలోను ఏకాభిప్రాయాలు కుదిరినవని ఈ ప్రకటన తెలుపుతున్నది.

చర్చించబడిన విషయాలలో ప్రస్తుతపు అంతర్జాతీయ పరిస్థితి, కొరియా సమస్య శాంతియుత పరిష్కారం కూడా కలవని, సోషలిజం ప్రాబల్యం ఇంపీరియలిస్టు శక్తులను, శాంతి శక్తుల ప్రాబల్యం యుద్ధశక్తుల ప్రాబల్యాన్ని మించి వున్నందున అంతర్జాతీయ పరిస్థితిలో శాంతికి, ప్రజాస్వామికానికి, సోషలిజానికి అనుకూలమైన కొత్త పరిస్థితి ఏర్పడి వున్నదని కూడా ఈ ప్రకటన తెలియ జేస్తున్నది.

### అంటార్కిటాపై అంతర్జాతీయ కంట్రోల్

వెల్లింగ్టన్, (న్యూజిలెండ్), ఫిబ్రవరి 18 అంటార్కిటాపై అంతర్జాతీయ కంట్రోల్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలను మిత్రరాజ్యసమితిలో ప్రవేశపెట్టడానికి న్యూజిలెండ్ సిద్ధంగా వుందని న్యూజిలెండ్ ప్రధాని శ్రీ వాల్టర్ నాష్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు. ఒకవేళ మరేదేశమైనా ఈ ప్రతిపాదన చేస్తే న్యూజిలెండ్ దానిని సమర్థించగలదని కూడా ఆయన అన్నాడు.

### హంగరీ కొత్త విదేశాంగ మంత్రి

వియన్నా, ఫిబ్రవరి 15—హంగరీ విదేశాంగ మంత్రిగా డాక్టర్ ఎండ్రిసిక్ నియమించబడినట్లు బుడాపెస్ట్ రేడియో నేడు ప్రకటించింది.

72 సంవత్సరాల వయస్సు కల డాక్టర్ సిక్, ఫిబ్రవరి మూడవ తేదీన మృతి చెందిన శ్రీ ఇమ్రి హోర్వాత్ స్థానంలో పని చేస్తాడు.

యుద్ధానికి పూర్వం ఈయన సోవియెట్ యూనియన్‌లో నివసించాడు. మాస్కో యూనివర్శిటీలో లెక్చరర్‌గా పని చేశాడు. 1944 లో హంగరీకి తిరిగివచ్చాడు. 1948—49లో వాషింగ్టన్‌లో హంగరీ ప్రతినిధిగా వున్నాడు.

చైనా సాయుధ దళాల ప్రతినిధివర్గం గత 14 వ తేదీన బొంబాయిలో "ఆశ్వని" యుద్ధనౌకను సందర్శించింది.

# రైల్వేల అభివృద్ధికి అమెరికా ఋణంలో కొంత వినియోగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—ఇండియాకు అమెరికా యివ్వదలచిన 22½ కోట్ల డాలర్ల ఋణంలో కొంత ఇండియన్ రైల్వేల అభివృద్ధికి వినియోగించబడగలదని రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. సి. ముఖర్జీ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ వెల్లడించాడు.

నేడు పార్లమెంటులో ప్రతిపాదించబడిన కొత్త రైల్వే బడ్జెట్‌లోని ముఖ్యమైన అంశాలను ఆయన వివరిస్తూ ప్రపంచ బ్యాంకి లోగడ యిచ్చిన ఋణంలో మిగిలిన భాగాన్ని వినియోగించిన మీదట, రైల్వేల వినియోగార్థం కొత్త ఋణ మివ్వవలసిందిగా ప్రపంచ బ్యాంకి కోరబడగలదన్నాడు.

అమెరికా ఋణంలో సరిగా ఎంత మొత్తం రైల్వేల అభివృద్ధికి వినియోగించబడవలెననే విషయంపై యిప్పుడు వాషింగ్టన్‌లో శ్రీ బి. కె. నెహ్రూ నాయకత్వాన గల భారత ప్రతినిధి వర్గం చర్చిస్తున్నట్లు శ్రీ ముఖర్జీ వెల్లడించారు.

రైల్వేబోర్డు సభ్యులు కూడా ఈ గోష్ఠికి హాజరైనారు.

## అమెరికా వాణిజ్యంలో మాంద్యం

### వచ్చే నెలలో తొలగిపోవచ్చునని ఐసెన్‌హోవర్ ఆశాభావం

(న్యూస్ క్రానికల్ ఏర్పాటుద్వారా)

న్యూయార్క్, ఫిబ్రవరి 17—అమెరికన్ వ్యాపారంలో ఏర్పడివున్న మాంద్యాన్ని గురించి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ క్రిందటి వారం వైట్ హౌస్‌నుంచి ప్రత్యేక ప్రకటన చేయుటం ద్వారా అసాధారణమైన చర్య తీసుకున్నాడు.

ఈ ప్రకటనలలో ఆయన ప్రస్తుతం ఏర్పడిన మాంద్యం అట్టే రోజులు వుండదని, వచ్చే మాసారంభంనుంచి పరిస్థితి చక్కబడ వచ్చునని ఆయన అన్నాడు.

ప్రజలలో ధైర్య విశ్వాసాలు రేకెత్తించడమే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ లక్ష్యం.

ఈ మాంద్యాన్ని తొలగించడానికి అమెరికన్ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ ఆయన మరొక ప్రకటన చేశాడు కూడా.

### అల్జీర్స్‌లో ముగ్గురు ముస్లిముల ఉరితీత

అల్జీర్, ఫిబ్రవరి 18— 1956 సంవత్సర ఉత్తరార్థంలో అల్జీర్స్ లోని యూరోపియనులపై దాడులు జరిపారనే ఆరోపణపై అల్జీర్స్ లోని ముగ్గురు ముస్లిములు నేడు ఉరితీయబడారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— విమానాలు, గ్లయిడర్ల యొక్క భాగాల తయారీలోపు ఉపయోగించబడే ప్లయివుడ్‌కు భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను నిర్ణయించింది. ప్రమాణాల ప్రతులకు భారత ప్రమాణీకరణ సంస్థ, న్యూఢిల్లీకి గాని, మద్రాసు, బొంబాయి, కలకత్తాలలోని దాని ఉపకార్యాలయాలకు గాని వ్రాయాలి.

# లంకతో సహా స్వతంత్ర తమిళనాడు నిర్మాణం

## "అసంబద్ధమైన మధ్య యుగంనాటి ఆలోచన" అని ప్రధాని నెహ్రూ తీవ్ర విమర్శ

("ఆంధ్రప్రభ" పార్లమెంటరి విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— ఇండియాలోని తమిళ ప్రాంతాన్ని దేశంలోని మిగత భాగంతో సంబంధం లేకుండా వేరుచేసి, 'లంకను విలీనం' చేసుకొంటూ ప్రత్యేక స్వతంత్ర తమిళనాడు నిర్మించాలంటూ మద్రాసులోని కొందరు చేసిన ప్రతిపాదన 'మధ్యయుగంనాటి ఆలోచన' గాక వేరు కాదని, అంతకంటె అసందర్భం, అసంబద్ధం అయిన ప్రతిపాదన మరొకటిలేదని ప్రధాని పండిట్ నెహ్రూ నేడు తీవ్రంగావిమర్శించారు.

బాధ్యతా రహితమైన యిట్టి ప్రసంగాలు ఆశ్చర్యం కలిగిస్తున్నవని ప్రధాని అన్నారు. ఈ ప్రతిపాదన జరిగిన వెంబడినే లంక పత్రికలలో ఆగ్రహ పూరితములైన విమర్శలు, భయసందేహ జనితములైన వ్యాఖ్యలు చెల రేగాయి.

తాను క్రిందటిసారి లంకను దర్శించినపుడు ఇండియా లంకను మింగివేయడానికి యోచిస్తున్నదని కొందరు భయపడడం పూర్తిగా అసమంజసమని స్పష్టీకరించి వున్నానని పండిట్ నెహ్రూ అన్నారు.

"అటువంటి చర్యను ఇండియా తలపెట్టడం అసంభవం. లంక స్వతంత్ర, మిత్రరాజ్యంగా వుండడమే ఇండియాకు శ్రేయోదాయకం.

"భూభాగం విషయంలో అది లంక అయినా, పాకిస్థాన్ అయినా ఇండియా ఎటువంటి మార్పును కోరడంలేదు. మాకు సహజంగా చెందవలసినది—గోవా వంటిది మాత్రమే కావాలి" అని ఆయన అన్నారు.

"భూభాగంలో ఏమార్పును ఇండియా కోరడంలేదనే విధానం చిటగాంగ్ కొండల జిల్లాకు కూడా వర్తింపగలదా" అని శ్రీ జైపాల్‌సింగ్ ప్రశ్నించగా ఒడంబడిక ద్వారా తప్పితే అక్కడ కూడా మార్పేమీ రాబోదని ఆయన అన్నారు. ఆ ప్రాంతం పాకిస్థాన్‌కు చెందాలనే అభిప్రాయం తప్పు అభిప్రాయమని, అక్కడ నివసిస్తున్న వారిలో అధిక సంఖ్యాకులు బౌద్ధులని ప్రధాని పండిట్ నెహ్రూ అన్నారు.

లోకసభలో రాష్ట్రపతికి ధన్యవాద తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ అంతర్జాతీయ వ్యవహారాల పట్ల యూరోపియన్ దేశాల దృక్పథాన్ని గురించి, అమెరికా దృక్పథాన్ని గురించి, మాస్కో దృక్పథాన్ని గురించి చర్చిస్తూ, పెక్కు దేశాలకు స్వాతంత్ర్యం లభించిన పిదప రూపొందించిన ఆసియా దృక్పథాన్ని కూడా గమనించవలసి వుందని ఆయన అన్నారు.

### పశ్చిమాసియాలో సంఘటనలు

పశ్చిమ ఆసియాలో యిటీవల సంభవించిన సంఘటనలను గురించి పేర్కొని ఈజిప్టు, సిరియాలయూనియన్‌పట్ల హర్షం వెలిబుచ్చారు. ఆ దేశాల ప్రజలు యూనియన్‌ను అభిలషించారని, ఈ యూనియన్ ఫలితంగానే ఇరాక్, జోర్డాన్ యూనియన్ జరిగిందో లేక రాజకీయ ప్రతిచర్యగానే రూపొందిందో తాను చెప్పజాలనని అన్నారు.

ఇస్రాయెల్ నుంచి అశుభ సూచనలు కనిపిస్తున్నవని, అది తొందరపాటున చర్యకు దిగవచ్చునని తాను భయపడుతున్నానని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు.

ఆయుధ విసర్జనను గురించి పేర్కొంటూ శిఖరాగ్ర చర్చల ప్రభావం ప్రపంచ విస్తృతంగా ప్రసరించగలదనే తాను భావిస్తున్నానని, శిఖరాగ్ర చర్చలకు పూర్వం విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలనే ప్రతిపాదన నేటి పరిస్థితుల దృష్ట్యా ఆశించినంత ఫలిత మీయక పోవచ్చునని అన్నారు.

టునీసియాలో ఫ్రెంచి విమాన దాడులను నిరసిస్తూ అది భారత ప్రజానీకాన్ని కలవరపరచిన జలియన్ వాలాబాగ్ కాల్పులతో పోల్చదగినదిగా వున్నదని, ఈ విధానమే కనక యింకా అక్కడ కొనసాగే పక్షంలో ఆఫ్రికాలో అనర్థకర పరిణామాలు ఏర్పడవచ్చునని ప్రధాని నెహ్రూ హెచ్చరించారు.

### ప్రణాళిక పరిస్థితి

పార్లమెంటు ప్రస్తుత సమావేశాలలోనే— బహుశా మార్చి నెలలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక తుదిస్వరూపాన్ని దానిలోని లోటు పరిమితిని దానిని భర్తీ చేసే పద్ధతిని వివరిస్తూ ఒక మెమొరాండంను ప్రవేశపెట్టగలమనే ఆశిస్తున్నానని పండిట్ నెహ్రూ వక్కాణించారు. నేటి ఆర్థిక పరిస్థితి ఏదాది క్రితం పరిస్థితి కంటె ఎక్కువ ఆశావహంగా వుందని ఆయన అన్నారు.

ఆహార పరిస్థితి తాము ఆశించిన మేరకగాకున్నా కొంతవరకుతృప్తికరంగానే వుందన్నారు. అద్యతన భావిలో స్వయంసమృద్ధి లక్ష్యాని చేరుకోగలమనే తాము ఆశిస్తున్నా మన్నారు. ఆహార విషయంలో స్వయంసమృద్ధి సాధనకు చాలాకాలం పట్టవచ్చునన్న కొందరు సభ్యుల అభిప్రాయంతో తాను ఏకీభవించలేనని అన్నారు.

ధర పెరుగుదలను గురించి చర్చిస్తూ ప్రభుత్వం అనుసరించిన వేర్వేరు విధానాలఫలితంగా ప్రస్తుత సమయంలో పరిస్థితి మెరుగానే వున్నదన్నారు.

"మనం కొంతవరకు ఆశాభావంతో వున్నప్పటికీ పరిస్థితి చేయిదాటిపోకుండా చూచుకోవడం అవసరమన్నారు.

### అధికార భాషా సమస్య

అధికార భాషా సమస్యను గురించి చర్చిస్తూ, ఈ విషయం [illegible] లో చర్చకు వచ్చినప్పుడు అందరికి ఆమోదయోగ్యం కాని కొన్ని ప్రతిపాదనలు జరుగగలవనే తాను [illegible] పండిట్ నెహ్రూ అన్నారు.

వేర్వేరు [illegible] కేంద్రాలు సత్వరంగా ఏర్పాటు [illegible] పండిట్ నెహ్రూ అన్నారు.

[illegible] కేంద్రాలను [illegible] అయితే నాటి [illegible] దారకని పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, మద్రాసు, బొంబాయిలోని కొన్ని ప్రాంతాలలో కాని, హైడ్రో ఎలెక్ట్రిక్ పవర్ తక్కువ ఖర్చుకు లభించే చోట్లలో గాని వాటిని ఏర్పాటు చెయ్యడం ఉపయుక్తం కాగలదన్నారు.

### ప్రత్యేక తమిళనాడు

దక్షిణ భారత దేశంలో కొందరు ప్రజలు ఇండియాలోని మిగిలిన భాగంతో నిమిత్తం లేకుండా ప్రత్యేక స్వతంత్ర తమిళనాడు స్థాపనకు ప్రతిపాదిస్తున్నారని, వీరు యిటీవల ఒక పార్టీగా ఏర్పడి లంక లోని కొంత భాగాన్ని ఈ ప్రత్యేక తమిళనాడు రాష్ట్రంలో కలుపుకోవచ్చునని కూడా సూచించారని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు. (నవ్వు.)

ఒకరు: అంత చెడు సూచన కాదు.

"ఈ వార్తపై లంకలోని ఒక పత్రిక ఆగ్రహం వెళ్ళగక్కింది. ఇండియాలో అధికారాన వున్న ప్రస్తుత ప్రభుత్వం అటువంటివి జరగనీయరాదని అనుకొనేవారు పెక్కుమందివున్నారు. ఏమో ఎవరు చెప్పగలరు? అని భావించేవారు కూడా కొందరున్నారు. వారు తమ దృష్టిని మనపైనే సారిస్తున్నారు" అని ఆయన అన్నారు.

ద్వితీయ ప్రణాళికలోని లోటు భర్తీ చెయ్యడానికి సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ప్రభుత్వం చెప్పకుండా దాపరికం పెడుతున్నదనే శ్రీ నౌషర్ బరూచా ఆరోపణను తిరస్కరిస్తూ ఈ సందర్భంలో ఎట్టి దాపరికం లేదన్నారు.

విదేశాలతో రాయబారాలు జరుగుతున్నప్పటికీ ఎంత ద్రవ్యం లభిస్తుందో తాము నిర్దిష్టంగా చెప్పలేకుండా వున్నామని, ఈ విషయంలో పెక్కుసంగతులు సభ ముందు ప్రవేశపెట్టబడినవని, ఏమైనప్పటికీ ప్రణాళిక పరిస్థితిని వివరించే మెమొరాండం త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టబడగలదనీ, ప్రణాళికకు సంబంధించి,ప్రస్తుతపరిస్థితి ఏదాదిక్రితం కంటె ఇప్పుడు ఎక్కువ ఆశావహంగా వున్నదనీ, భావికాలం మాట ఎలా వున్నా ఈ ఏడు, వచ్చే ఏడు ప్రణాళిక నిర్వహణలో విలంబన జరగక కొనసాగగలదనే తాను విశ్వసిస్తున్నానని పండిట్ నెహ్రూ ఉద్ఘాటించారు.

### అవినీతి నిర్మూలన

ప్రభుత్వంలో అవినీతి పెచ్చుపెరిగిందనే విమర్శలకు సమాధానమిస్తూ, క్రిందటి సంవత్సరంలో ఏర్పాటు చెయ్యబడ్డ ప్రత్యేక పోలీసు శాఖ ఇతర శాఖలు ఆ రోజు కారోజు సత్ఫలితాల నిస్తున్నవని ఆయన అన్నారు. ఇది లేనిచోటే లేదని, బహుశా విదేశాలలో కంటె ఇండియాలో తక్కువగా వుందని చెప్పవచ్చునని ప్రధాని పేర్కొన్నారు. చాగ్లా కమిషన్ దర్యాప్తు చేసినది అవినీతికి సంబంధించిన చర్య అనే కొందరు అన్నారని, తాను ఆ నివేదికను పూర్తిగా చదివానని, అందులో అక్కడక్కడ కొన్ని ముఖ్యమైన సందేహాలు వెలిబుచ్చడం తప్పితే, అట్టి ఆరోపణ ఏదీ దానిలో లేదని ఆయన విశదీకరించారు.

ఆహారం విషయంలో స్వయం సమృద్ధి సాధన అనేక విషయాలపై ఆధారపడి వుందనీ, ఈ విషయంలో నిరాశపడవలసిన పని లేదనీ, స్వయం సమృద్ధి లక్ష్యాన్ని తాము తప్పక చేరుకోగలమనే తాను గట్టిగా నమ్ముతున్నానని పండిట్ నెహ్రూ అన్నారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"ప్రభుత్వం నిర్వహించే వాణిజ్య రంగం పరిస్థితి సరిగా లేదనే విమర్శలు వినవస్తున్నవి. వీటి అర్థం నాకు బోధపడడంలేదు. దేశంలో అనేక ప్రధాన పరిశ్రమలు తలపెట్టబడినవి. ఉక్కు ఫ్యాక్టరీలు, యితర పరిశ్రమలు ప్రభుత్వం నిర్వహిస్తున్న రంగానికి చెందినవి. వీటికోసం విదేశాల నుంచి బ్రహ్మాండంగా దిగుమతులు రప్పించబడుతున్నవి. ప్రయివేటు రంగం కృషి కూడా స్వల్పంగా లేకపోలేదు."

### విదేశాంగ వ్యవహారాలు

మొత్తంమీద విదేశాంగ వ్యవహారాలను గురించి చెబుతూ విదేశ వ్యవహారాలంటే కొన్ని వందల సంవత్సరాలుగా యూరప్ దృక్పథమనే భావించబడుతున్నదనీ, దీనికి కారణం అప్పట్లో ప్రపంచ వ్యవహారాలలో యూరపే ఎక్కువగా ప్రాబల్యం వహించి వుండడం కారణమనీ, ఈనాడు అమెరికా, మాస్కోల దృక్పథం వలెనే ఆసియా దృక్పథం కూడా రూపొందివుందని పండిట్ నెహ్రూ అన్నారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు: "అమెరికా విధానాన్నిగాని మాస్కో విధానాన్నిగాని ఇండియా అనుసరించనంత మాత్రాన ఇండియా వాటికివ్యతిరేకంగావున్నదని అర్థంకాదు. మన దృక్పథం వేరు. కొన్ని సమయాలలో అది వారి విధానానికి అనుకూలంగా వుండవచ్చు; కొన్ని సందర్భాలలో ప్రతికూలంగా [illegible].

"యూరప్ దృక్పథాన్ని గురించి [illegible] చైనా విషయంలో [illegible] నాకు [illegible] విడదీయ [illegible].

"గత యుద్ధానంతరం ఆసియాలో ఆనేక నూతన శక్తులు [illegible] ప్రజాభిప్రాయాన్ని ప్రతిఫలించే శక్తులు [illegible].

### పుదుచ్చేరి సమస్య

"ఆసియాలోని పెక్కు దేశాలలో వలసనియంత [illegible] మేము అందరము హర్షిస్తున్నాము. అయితే, ఇప్పటికీ కొన్ని కలోనియల్ దేశాలు తమకాలనీలకు అంటిపెట్టుకొనివున్నాయి. ప్రస్తుతం అల్జీరియాలోను, ఇంకా మరికొన్ని చోట్లలోను జరుగుతున్న సంఘటనలు దీనికి తార్కాణంగాపేర్కొనవచ్చు. ఫ్రాన్సుపట్ల ఇండియాకున్నదిస్నేహపూర్వకమైన భావనే. పుదుచ్చేరి విషయంలో రెండు దేశాలు సమరసభావంతో వర్తించినవి. అయితే చట్ట రీత్యా ఇండియాకు పుదుచ్చేరి అప్పగింత ఇంకా జరగలేదు. ఈ విషయంలో ఫ్రాన్సుకు పదేపదే జ్ఞాపకం చెయ్యడం తప్పితే ఏమి చెయ్యాలో నాకు తోచలేదు.

"ఇండియా, ఫ్రాన్సుల మధ్య స్నేహ సామరస్యాలు పెంపొంది వున్నప్పటికీ అల్జీరియాలో జరుగుతున్నది ఇండియాకు విభ్రాంతి కలిగిస్తున్నది.

"కొన్ని రోజుల క్రితమే అక్కడ ఒక సంఘటన జరిగింది. ప్రజల హృదయాలలో చిచ్చు ముట్టించగల ఇట్టి సంఘటన ఇండియాలో కూడా జరిగింది. అది మన చరిత్ర గతినే మార్చిన జలియన్‌వాలాబాగ్ సంఘటన.

"టునీసియా లోని సాకిత్ అనే గ్రామంపై ఫ్రెంచి విమానాలు బాంబులు వేసినవి. ఈదాడికి ఆ గ్రామమంతా తుడిచిపెట్టుకుపోయింది. ఈ దుస్సంఘటన ఫలిత ప్రభావం ఆసియా, ఆఫ్రికా దేశాలలో పెక్కింటి పైన ప్రసరించగలదు. ఆసియా, ఆఫ్రికా దేశాల పైనే గాక దీని ఫలితం అమెరికా, యూరప్‌ల పైనకూడా ప్రసరించగలదు.

"ఇటువంటి విధానమే గాకకనక ఆమోదించబడితే, ఆఫ్రికాలో మహాసర్వం వాటిల్లగలదనే నేను చెప్పగలను.

### ఆయుధవిసర్జన సంఘం

"ఆయుధ విసర్జనపై మిత్రరాజ్యసమితిలో పదేపదే చర్చలు జరుగుతున్నవి. ఆ చర్చలు పూర్తి అయినవనే ప్రస్తుత పరిస్థితి సూచిస్తున్నది. 25 మంది సభ్యులతో కొత్త ఆయుధ విసర్జన సాధక సంఘం రూపొందింది. అణ్వస్త్రాలు గల రెండు శక్తివంతమైన రాజ్యాలు అందులో లేనిదే ప్రయోజనం ఏమీ వుండదు. కనక ఈ కొత్త ఆయుధ విసర్జన సాధక సంఘం ఎంతవరకు పని చేస్తుందో తెలియదు. అమెరికా, రష్యాల-మధ్య ముఖ్యంగా అంగీకారం కుదరవలసివుంది. అలా అని మిగిలిన రాజ్యాలు నటలివేయబడాలని అర్థం కాదు. ఆ రెండు దేశాలు అంగీకరించనిదే ఆయుధవిసర్జన సంభవం కాజాలదు.

"శిఖరాగ్ర చర్చలకు ముందు విదేశాంగ మంత్రుల సభ జరగాలన్న సూచనకు మేము వ్యతిరేకులము కాము కాని, దీనివల్ల అంత ఫలితం వుండకపోవచ్చు. పైగా కొత్త పట్టుదలలు పొడచూపి, శిఖరాగ్ర సమావేశావకాశాలే సన్నగిల్లవచ్చు.

"అమెరికాలో నేమి, యూరప్‌లో నేమి, రష్యాలో నేమి, ఆసియాలోని పెక్కు దేశాలలో నేమి ప్రజల హృదయాలలో పరివర్తనం జరుగుతున్నది. వాటి దృక్పథంలో జరుగుతున్న మార్పుకు తార్కాణంగా పోలెండు అణ్వస్త్ర నిషిద్ధ మండలంపై చేసిన ప్రతిపాదనను పేర్కొనవచ్చు. ఈ కొత్త చర్యలకు దారి తీయగల వాతావరణం ఏర్పడుతూ వుంది. ఇవి అన్నీ శుభసూచనలు. ఏ విధంగానైనా పరిష్కారానికి గాని, సమావేశానికి గాని [illegible] తోడ్పడడానికి ఇండియా సిద్ధం [illegible] ఇండియా [illegible] ఆధారపడివుంది."

ప్రధాని నెహ్రూ సమాధానానికి పిమ్మట శ్రీ థిరూవా సవరణకు వ్యతిరేకంగా 200 వోట్లు, అనుకూలంగా 62 వోట్లు రావడంతో తిరస్కరించబడింది. ఈ సమాధానం [illegible] పేర్కొన్నది.

మిగిలిన సవరణలు [illegible] పిదప ప్రభుత్వ [illegible] ధన్యవాద తీర్మానం ఆమోదించబడింది.

# భద్రతా సంఘానికి ఫ్రాన్సు, టునీసియాల ఫిర్యాదులు

## —ఎజెండా విషయమై ఆమోదం

న్యూయార్క్, ఫిబ్రవరి 19— ఫ్రాన్సు తమపై దురాక్రమణ జరిపిందని టునీసియా, అల్జీరియన్ విప్లవకారులకు టునీసియా సాయం చేస్తున్నదని ఫ్రాన్సు చేసిన ఫిర్యాదులు సహా టునీసియా సమస్యపై ఎజెండాను భద్రతా సంఘం నేడు ఆమోదించింది.

వాషింగ్టన్‌లోని ఫ్రెంచి రాయబారి శ్రీ గ్యిలామే జార్జెస్ పికాట్ ఎజెండా ఆమోదానికి ఫ్రాన్సు అంగీకరించినంతమాత్రాన టునీసియా ఫిర్యాదులోని సదభిలాషానికి అంగీకరించినట్లు అర్థం కాబోదని అన్నారు.

ఇది దురాక్రమణ చర్య కానేరదనీ, ఈ సంఘటన పట్ల ఫ్రాన్సు—చారం వెలిబుచ్చడమే గాక పరిహారం చెల్లింపునకు తగు చర్యలు గైకొన్నదని, బ్రిటన్, అమెరికాల మధ్యవర్తిత్వ ప్రతిపాదనలకు తాము అంతకుముందే సమ్మతించి వున్నందున కొత్తగా ప్రస్తుతం చెప్పవలసి దేమీలేదనీ కూడా ఆయన అన్నాడు.

బ్రిటిష్ ప్రతినిధి సర్—పియర్సన్ డిక్సన్ ప్రసంగిస్తూ సమితి ప్రణాళిక 27 వ సూత్రాన్ని బట్టి సభ్యత్వం గల దేశం ఆంతరంగిక వ్యవహారాలను గురించి చర్చించే అధికారం భద్రతా సంఘానికిలేదనే బ్రిటన్ భావిస్తున్న దన్నాడు. అల్జీరియా సమస్యను పూర్తిగా ఫిర్యాదులో చేర్చించడానికి టునీసియా ప్రయత్నాన్ని గురించే బ్రిటిష్ ప్రతినిధి ఈ విధంగా అంటున్నాడని పరిశీలకులు భావించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన సోవియెట్ ప్రతినిధి శ్రీ సోబొలెవ్ టునీసియన్ ప్రతినిధి శ్రీ మోంగీ స్లిమ్‌ను సమావేశంలో పాల్గొనవలసినదిగా ఆహ్వానించాడు.

ఫ్రాన్సు, టునీసియాలు బ్రిటన్, అమెరికాల మధ్యవర్తిత్వ ప్రతిపాదనలను ఆమోదించడం తమ విభేదాల పరిష్కారం పట్ల వాటికి గల మనః పూర్వకమైన అభిలాషకు, చిత్తశుద్ధికి తార్కాణంగా అమెరికన్ ప్రభుత్వం భావిస్తున్నదని అమెరికన్ ప్రతినిధి శ్రీ జేమ్స్ వాడ్స్‌వర్త్ అన్నాడు.

ఈ మధ్యవర్తిత్వం ఏ విధంగా అమలుజరిగేది నాలుగు రాజ్యాలు నిర్ణయించుకోవలసి వున్నదని కూడా శ్రీ వాడ్స్‌వర్త్ అన్నాడు.

మధ్యవర్తిత్వ ప్రతిపాదనలు ఆమోదించబడినందున ఫ్రాన్సు గాని, టునీసియా గాని, పరిస్థితిని క్లిష్టం చెయ్యగల చర్యలను చేటిసీ తీసుకొనబోదనే బ్రిటన్ విశ్వసిస్తున్నదని బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్ అన్నాడు.

సాకిత్ — సిద్ధి — యూసుఫ్‌పై ఫ్రెంచి సాయుధ బలాలు జరిపిన దాడిని తమ ప్రతినిధివర్గం నిరసిస్తున్నదని, టునీసియన్ ప్రజల పట్ల ప్రగాఢ సానుభూతి వెలిబుచ్చు తున్నదని, ఫ్రెంచి ప్రజలకే తమ ప్రభుత్వంచర్య అక్రమంగా కనిపించిందని ఇరాక్ ప్రతినిధి శ్రీ హాస్సి—అల్—షబందర్ అన్నాడు.

టునీసియన్ ప్రతినిధి శ్రీ మోంగీ స్లిమ్ మాట్లాడుతూ భద్రతా సంఘానికి తాము సూచించిన అంశాలన్నీ సమగ్రంగా పరిశీలించబడాలని కోరాడు.

ఫ్రాన్సు జరిపినది దురాక్రమణ చర్య గానే గమనించి, టునీసియాలో ఫ్రెంచి సేనల ఉనికి మూలంగా ఏర్పడ్డ ప్రమాదకరమైన పరిస్థితిని తొలగించడానికి వీలుగా భద్రతా సంఘం తగు చర్యలు నిర్ణయించాలని సూచించాడు.

అమెరికా, బ్రిటన్‌ల మధ్యవర్తిత్వ ప్రతిపాదనను పనామా ప్రతినిధి ప్రశంసించాడు.

సోవియెట్ ప్రతినిధి హోదాలో శ్రీ సోబొలెవ్ ప్రసంగిస్తూ, ఫ్రాన్సు, టునీసియాల ప్రతినిధుల ప్రసంగాలను బట్టి ఆంగ్లో—అమెరికన్ మధ్యవర్తిత్వాన్ని అవి అంగీకరించినట్లే తేటపడుతున్నదని అన్నాడు. అయితే మధ్యవర్తిత్వం వెరపడంలో అనుసరించే కార్యక్రమం ఏ దేశంపైన ఒత్తిడి గొనిరావడానికి వినియోగించబడరాదన్నాడు.

ఆంగ్లో — అమెరికన్ మధ్యవర్తిత్వ ప్రతిపాదనను జపాన్ ప్రతినిధి డాక్టర్ [illegible] ద్వారా కూడా ఆమోదించారు.

మధ్యవర్తిత్వ ప్రతిపాదనలు చేసిన బ్రిటన్, అమెరికాల ప్రయత్నాలకు అవకాశ మీయడానికై భద్రతా సంఘం ఏర్పను వాయిదా వేసింది.

చర్చ వాయిదా పడ్డ తర్వాత టునీసియన్ ప్రతినిధి శ్రీ మోంగీ స్లిమ్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తాము మూడు నాలుగు రోజులు మాత్రమే సభ వాయిదా [illegible] అయితే, యిప్పుడు కొంత వ్యవధి యివ్వడమే సముచితమైనట్లు తోస్తున్నదని అన్నాడు.

# "జకార్తా ప్రభుత్వంతో తుదివరకు పోరాటం"

## తిరుగుబాటు ప్రభుత్వం ప్రకటన

సింగపూర్, ఫిబ్రవరి 18— జకార్తాలోని కేంద్ర ప్రభుత్వంతో తుదివరకు పోరాడడానికి తమ ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదని సుమత్రాలోని ఇండొనీసియన్ తిరుగుబాటు వారుల రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

ఇండొనీసియాలోని ఇతర ప్రాంతాలు కూడా తమ ప్రభుత్వాన్ని బలపరుస్తూ, ముందుగా వాగ్దానాలు చేస్తున్నవని కూడా ఈ రేడియో పేర్కొన్నది.

# చాగ్లా కమిషన్ దర్యాప్తు ధోరణి

## శ్రీ హరిదాస్ ముంధ్రా వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—చాగ్లా కమిషన్ దర్యాప్తులో ప్రముఖుడుగా వున్న శ్రీ హరిదాస్ ముంధ్రా నిన్నను ఇక్కడ మాట్లాడుతూ కాంగ్రెసు ఎన్నికల నిధికి తాను లక్ష రూపాయలు యిచ్చి వున్నట్లు వెల్లడించారు.

అయితే తాను యిచ్చిన ఈ మొత్తం చాలా స్వల్పమని యితరులు యిచ్చివున్న దానితో పోల్చినప్పుడు తాను యిచ్చినది యివ్వనట్టుగా పరిగణించవచ్చు నన్నారు. ఏమైనప్పటికీ దీనికీ, ఆ తరువాత తన కంపెనీలలో భీమా కార్పొరేషన్ నిధుల పెట్టుబడికి ఏలాంటి సంబంధం లేదన్నారు.

చాగ్లా కమిషన్ దర్యాప్తు పట్ల శ్రీ ముంధ్రా తన విచారాన్ని వెల్లడించారు. ఆ విచారణలో ఉద్రిక్తపూరితమైన వాతావరణం ఏర్పడిందని, అందువల్ల సాక్షులు నిర్మొహమాటంగా మాట్లాడలేక పోయారని, న్యాయం జరగడానికి వీలు లేకుండా పోయిందని అన్నారు. ఇందుకు దబ్బుకు సంబంధించిన ప్రేరేపణ అనేదేమీ లేదని అయినప్పటికీ మంత్రి, సీనియర్ ఉద్యోగులు అవమానాలపాలైనా రన్నారు. చాగ్లా కమిషన్ నివేదిక ప్రజలలోను, పరిపాలనా వ్యవస్థలోను వ్యతిరేక పరిణామాలను తెచ్చిపెట్టగల దన్నారు.

ప్రపంచ వాతావరణ పరిశోధనా సంస్థ ఉపాధ్యక్షుడుగా ఇండియా ప్రతినిధి డాక్టర్ యస్. యస్. సేన్ ఎన్నుకొనబడినాడు.

# ఇండొనీసియన్ తిరుగుబాటు ప్రభుత్వ విధానం

## డాక్టర్ సుమిత్రో వివరణ

జెనీవా, ఫిబ్రవరి 17—తన క్రొత్త ప్రభుత్వం ఇండొనీసియన్ వ్యవహారాలలో స్థానం లేకుండా కమ్యూనిస్టు పార్టీని పూర్తిగా దూరంగా వుంచడానికి ప్రయత్నించగలదని ఇటీవల మధ్య సుమత్రాలో ప్రకటించబడిన ఇండొనీసియన్ తిరుగుబాటు ప్రభుత్వంలో వాణిజ్య శాఖామంత్రిగా నియమితుడైన డాక్టర్ డి. సుమిత్రో నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రకటించాడు.

తన నూతన ప్రభుత్వ విధానాన్ని ఆయన ఇలా వివరించాడు:

(1) ప్రజాస్వామ్య సూత్రబద్ధంగా ఆర్థిక, సాంఘికాభ్యుదయ సాధనకు తగు పరిస్థితులను కల్పించడం;

(2) ప్రాంతీయ వ్యవస్థలకు ఇతోధిక స్వయం నిర్ణయాధికారం అలవడేలాగ కేంద్ర ప్రభుత్వాన్ని వికేంద్రీకృతంగా చేయడం;

(3) ప్రభుత్వ పాలనా వ్యవహారాలనుంచి కమ్యూనిస్టు ప్రభావాన్ని పూర్తిగా తొలగించడం;

(4) సమస్త దేశాలతోను స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకోవడం. ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థవంటి రాజ్య కూటాలలో చేరకుండా దూరంగా వుండడం;

(5) పశ్చిమ న్యూగినీపై ఇండొనీసియాకుగల హక్కును భుక్తపరచుకోడానికి పోరాటాన్ని కొనసాగించడం;

(6) ఇండొనీసియాకు విదేశాలనుంచి పెట్టుబడులు, సాంకేతిక సహాయం లభించేటట్లు ప్రోత్సహించడం.

### ఇద్దరు కమాండర్ల బర్తరఫ్

జకార్తా, ఫిబ్రవరి 17—ఉత్తర, మధ్య సెలిబిస్ కమాండర్ లెఫ్టినెంట్—కర్నల్ డి. జె. సొంబా, ఆ ప్రాంతపు యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు మేజర్ డి. రంతురాటీ బర్తరఫ్ చేయబడినట్టు ఇండొనీసియన్ సైనిక ప్రధాన కార్యాలయం నేటి రాత్రి ఇక్కడ ప్రకటించింది.

ఉత్తర, మధ్య సెలిబిస్‌లోని సైనిక ప్రధాన కార్యాలయం రద్దుపరచబడినట్లు ఒక సైనిక ప్రతినిధి విశదం చేశాడు.

నేటి రాత్రి ఇక్కడ అత్యవసరంగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో చేయబడిన నిర్ణయాలను పురస్కరించుకొని ఇండొనీసియన్ సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ నసూతియాన్ సెలిబిస్ సేనానుల బర్తరఫ్‌కు ఉత్తరువులు జారీ చేశాడు.

సెలిబిస్ సేనానుల బర్తరఫ్‌కు సైనిక కార్యాలయ ప్రకటనలో కారణం తెల్పబడలేదు.

మధ్య, దక్షిణ సుమత్రా రాష్ట్రాలతోపాటు దాదాపు ఒక సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వాన్ని ధిక్కరిస్తున్న ఉత్తర సెలిబిస్‌లో తిరిగి సంక్షుభిత పరిస్థితి ఏర్పడిందని నేడు సైనిక ప్రధాన కార్యాలయం జారీచేసిన ఉత్తరువులు సూచిస్తున్నవని జకార్తాలోని పరిశీలక వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

కర్నల్ సొంబా కేంద్ర ప్రభుత్వంపట్ల భక్తిగౌరవాలు కలిగి ప్రవర్తించగలనని వాగ్దానం చేసినట్లు సైనిక ప్రధాన కార్యాలయం కొద్దిరోజుల క్రిందట ప్రకటించింది.


ట్యూబులలో ఎందుకు

సీసాలలో కొంటుండాను ?

★ దినుసులుపరిశుద్ధము గాను చురుకుగాను ఉండును.

★ మలినము కాజాలవు.

★ వలసినంత తీసికొన వీలగుటచే ఆటి వచ్చుట రూడి.




నోవేయిన్ బామ్

శుభ్రముగా సీలు వేయబడిన ట్యూబులలో

తలనెప్పి, కండరముల నెప్పులు, గుండె జలుబులకు

కలకత్తా కెమికల్ వారి వస్తువు

CF-ITL-58

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.



1958లో మీ అదృష్టము



మీ పేరు ఆడ్రెసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డు మీద వ్రాసి పంపండి. రు. 1-4-0 లకు (పోస్టేజి అదనం.) రాబోవు 12 నెలలక మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సుఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్ట గ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానం కూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి. పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి,(ఎం-13)జులంధర్‌సిటీ.

Pt. DEV DUTT SHASTRI,

RAJ JYOTISHI, (M-13), Jullundur City.

ఈమె సౌందర్యవతి—ఈమెతో కాలక్షేపము ఆనందముగా ఉంటుంది

...దీని రహస్యము



టాటావారి

జై

మోహక పరిమళముగల సౌమ్యమైన టాయిలెట్ సబ్బు!

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

TJ. 5635



TRADE MARK CAUTION NOTICE



మా క్లయింట్లు మహావీర్ పెన్ & ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇచట చూపబడిన "WRITER" ట్రేడ్‌మార్కు గల ఫౌంటెన్ కలాలు, ఫౌంటెన్‌పెన్ పాళీలు తయారుచేయు సుప్రసిద్ధ మాన్యుఫ్యాక్చరర్లు. ఈ "WRITER" ఫౌంటెన్ కలాలు, పాళీలు, ఇండియా అంతటా మంచి పేరు ప్రఖ్యాతులు పొందినవి.

మా క్లయింట్లు తయారుచేయని "WRITER" పేరు గల మోసపు ఫౌంటెన్ కలాలు, పాళీలు మార్కెట్టులో అమ్మబడుతున్నట్లు మా క్లయింట్లకు ఇటీవల తెలియవచ్చింది. కొంతమంది మాన్యుఫాక్చరర్లు ఆటువంటి కృత్రిమ సరుకులను వర్తకులకు సప్లయి చేస్తున్నారనీ, వర్తకులు సదరు విషయం తెలిసీ కూడ వాటితో వ్యాపారం చేస్తున్నారనీ మా క్లయింట్లకు రూఢిగ తెలిసింది. దీనిని బట్టి మాన్యుఫాక్చరర్లు, వర్తకులు ఉభయులు శరీకై కొనుగోలుదారులను మోసం చేస్తూ, మా క్లయింట్ల వ్యాపారానికి, పేరు ప్రతిష్ఠలకు నష్టం కలిగిస్తూ, అక్రమ లాభం పొందుతున్నట్లు కనపడుతున్నది.

అట్టి నేరస్తులను కనిపెట్టడానికి మా క్లయింట్లు ప్రయత్నం చేస్తున్నారు. అయినా ఇట్టి అవినీతి పనులను కనిపెట్టే నిమిత్తం అభిమానులు కూడా తోడ్పడవలసిందని మా క్లయింట్లు కోరుతున్నారు. ఈ విషయంలో అభిమానులు చేసే సహకారానికి వారు సముచితంగా బహూకరించబడుదురు.

(సం) ఎం. పి. షిఖేర్,
ట్రేడ్‌మార్కు అటార్నీ,
పేటెంట్స్ ఆఫ్ ఇండియా హౌస్,
[illegible], బొంబాయి - 4.

writer

Shilpi W. 548

# నిర్వాసులకు పునరావాస కల్పనలో అందరి సహకారం

## బెంగాల్ శాసన సభను ప్రారంభిస్తూ గవర్నర్ అభ్యర్థన

కలకత్తా, ఫిబ్రవరి 17—పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజానాయుడు నేడు పశ్చిమ బెంగాల్ ఉభయ శాసన సభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ, అన్ని రాజకీయ పక్షాలు తమ రాజకీయ సిద్ధాంతాల ప్రసక్తి లేకుండా నిర్వాసితుల పునరావాస సమస్యకు సంతృప్తికరమైన పరిష్కారం వెదకడంలో ప్రభుత్వంతో సహకరించాలని కోరారు.

నిర్వాసులకు మానసికంగాను, భౌతికం గాను పునరావాసం కల్పించడం అతి క్లిష్ట సమస్యలని, దీనిని సముచితమైన రాజకీయ దృక్పథంతో చూడరాదని ఆమె అన్నారు.

తూర్పు బెంగాల్ నుంచి పశ్చిమ–బెంగాల్‌కు నిర్వాసుల వలస 1957 లో కొంత తగ్గిందని, 9,000 మందికి పైగా మాత్రమే వలస వచ్చారని, 1956లో దాదాపు రెండున్నర లక్షల మదికిపైగా వలస వచ్చారని ఆమె అన్నారు. వీరు కాక శిబిరాలలో 2,65,000 మంది నిర్వాసులున్నారని, 5,000 మంది పునరావాసం నిమిత్తం వివిధ రాష్ట్రాలకు పంపబడ్డారని అన్నారు.

ఆర్థికంగా పునరావాసం పునరావాస పథకంలో మాత్రమేనని, మానసికమైన పునరావాసం చాలా కష్టమని, వారిలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, ఆశాభావం కలిగించి వారిని దేశానికి ఉపయోగ్య పడే పౌరులుగా చేయడం—ఆమానసిక పునరావాసం అత్యంత కష్టమని, కార్యక్రమంలో అన్ని పార్టీలవారు సహకరించాలని ఆమె కోరారు.


## నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
ఆంధ్ర ప్రదేశ్

ఈ దిగువ ఉదహరించిన పనికిగాను సీలు వేసిన టెండర్లు శ్రీనాగార్జున సాగర్ కుడి కాలువ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే 12—3—58 సా. 4 గంటల వరకు తీసుకొనబడును.

"నాగార్జున సాగర్ కుడికాలువ రిచి 9371 అడుగులనుండి 10361 అడుగుల వరకు త్రవ్వుటకు" (టన్నెలు డివిజన్ లిమిట్‌లో.)

2. టెండరు ఫారం ఖరీదు సేల్సు టాక్సుతో సహా రు. 8.16 (ఎనిమిది రూపాయల పదునారు నయా పైసలు.)
3. టెండరు ఫారములకుగాను దరఖాస్తు 28—2—58 లోగా పంపవలయును.
4. టెండరు ఫారములు 1—3—58 తరువాత అమ్మబడును. టెండరు ఫారములు కావలసినవారు సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసునుండి తెప్పించుకొనే ఏర్పాట్లు వారే చేసుకొనవలయును.
5. కంట్రాక్టు ఫారము—లంప్‌సం.
6. టెండరు డిపాజిట్ రు. 22,900/— సెక్యూరిటీ డిపాజిట్ రు. 22,900/— కంట్రాక్టు పరిమితి 9 మాసములు.

(సం) యం. ఎ. రహమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
నాగార్జున సాగర్ కుడికాలువ సర్కిల్.

## కాఫీ బోర్డు
బెంగుళూరు

### 1958 మార్చి—పూల్ అండ్ లోకల్ కాఫీ అమ్మకములు

పూల్ కాఫీ అమ్మకములు, లోకల్ కాఫీ అమ్మకములు దిగువ తెలిపినచోట్ల తేదీలలో జరుపబడును.

పూల్ అమ్మకములు

మంగళూరు — 11–3–58 మంగళవారం
మైసూరు — 25–3–58 మంగళవారం

పై పూల్ అమ్మకముల ఫలితములు మంగళూరు విషయంలో ఆచటనే 13-3-58 సా. 3 గం.ల లోగా, మైసూరు విషయంలో 27-3-58 సా. 3 గం. లోగా ప్రకటింపబడును. హండ్రడ్ వెయిట్ 1 కి రు. 20/- డిపాజిట్లు చెల్లించేనిమిత్తం 48 గంటల కాలం మంగళూరు పూల్ అమ్మకముల విషయములో 13-3-58 సా. 3 గం. నుంచి, మైసూరు పూల్ అమ్మకముల విషయంలో 27-3-58 తేదీ సా. 3 గంటల నుంచి ప్రారంభమగును. అమ్మకం షరతుల ప్రకారం సొమ్ము చెల్లించే నిమిత్తం గడువు తేదీ నిర్ణయించడానికి అమ్మకం తేదీ మంగళూరు పూల్ అమ్మకము విషయంలో 15-3-58 మైసూరు పూల్ అమ్మకముల విషయంలో 31-3-58 అవుతుంది.

లోకల్ అమ్మకములు

1. తంజావూరు, 2. మైసూరు, 3. కొట్టాయం — 11–3–58 మంగళవారం
4. తిరుచిరాపల్లి — 13–3–58 గురువారం
5. మధురం, 6. మద్రాసు, 7. బెంగుళూరు, 8. బళ్ళారి — 18–3–58 మంగళవారం
9. వాలంకోట, 10. గుంటూరు — 20–3–58 గురువారం

లోకల్ కాఫీ అమ్మకముల ఫలితములు మర్నాడే అదేరోజున గాని, మరునాడు గాని అమ్మకం కేంద్రంవద్ద ప్రకటింపబడును.

ఎం. ఆర్ పార్థసారథి,
పీప్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్.
బెంగుళూరు, 15-2-1958.


# వివిధ రంగాలలో శ్రీ కాళేశ్వరరావుగారి సేవ

## విజయవాడలో జన్మదినోత్సవ సభలో డాక్టర్ పట్టాభి ప్రభృతుల ప్రశంస

విజయవాడ, ఫిబ్రవరి 14—శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి 78 వ జన్మదినోత్సవం నిన్న వైభవంగా జరిగింది. మధ్యాహ్నం కొత్తపేటలోని నెహ్రూ చౌక్ నుంచి ఊరేగింపు ప్రారంభమైంది. డాక్టర్ పట్టాభి, కాళేశ్వరరావుగారలను ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దు బండి మీద ఆసీనులను చేశారు. 78 జతల ఎడ్లు ఊరేగింపుకు ముందు నడిచాయి. వాటిని మూడు రంగుల జెండాలతో పసుపు, కుంకుమతో చూడ ముచ్చటగా అలంకరించారు. వీటికి ముందు రోశయ్య హరిజన కోలాట సమాజ బృందం నడిచింది. ఊరేగింపు సాగిన ప్రధాన రాజ వీధులన్నీ తోరణాలతో చూడ ముచ్చటగా ఉన్నాయి.

ఊరేగింపు రాజవీధు లగుండా సాగుతూ ఉన్నంతసేపు రోడ్లు కిరువైపులా ప్రజలు వేలాదిగా నిలబడి నాయకులపట్ల తమ భక్తి ప్రపత్తులను వెల్లడి చేశారు. మేడలమీదనుండి, మిద్దెల మీదనుండి ప్రజలు పుష్ప వర్షం కురిపించారు. అనేకమంది వ్యక్తులు, సంస్థలు గౌరవపురస్సరంగా శాసన సభాపతి కాళేశ్వరరావు సభాధ్యక్షులు డాక్టర్ పట్టాభిగారలకు పూలమాలలు, ఖద్దరునూలుదండలువేసి, నూతన వస్త్రాలు ఇచ్చి సత్కరించారు. ఊరేగింపు పొడుగునా పండితుల ఆశీర్వచన చేస్తూనే ఉన్నారు. విజయవాడ ఎడ్ల బండ్ల సంఘంవారు ఎడ్ల జతలను ఏర్పాటు చేశారు. అనేకమంది ప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు.

నెహ్రూ చౌక్‌నుంచి బయలుదేరిన ఊరేగింపుకు వర్తకులు, వ్యాపార సంస్థలు ప్రజలు అఖండ స్వాగత మిచ్చారు. ఊరేగింపు 7 గంటలకు గాంధీజీ మునిసిపల్ హైస్కూలుకు చేరింది. హైస్కూలు ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యబడిన వేదికపై అయ్యదేవర కాళేశ్వరరావు, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య ఉన్నవ లక్ష్మీనారాయణ, చెరుకువాడ వెంకటనరసింహం, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రభృతులు ఆసీనులైనారు.

నాయకులు వేదిక మీదకు రాకపూర్వం అరుణోదయ సంగీత నాట్య మండలి సభ్యులు పాటలు పాడారు. వేద పఠనంతో సభా కార్యక్రమం ప్రారంభమైంది. సభకు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. వేదపఠనం తర్వాత బైబిల్, ఖొరాన్ పఠనం జరిగినవి.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ ఉపాధ్యక్షులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు తాము ప్రత్యేకంగా రచించిన ఆశీర్వచన పద్యాలు చదివారు. ప్రధాన అతిథులను జన్మదినోత్సవ ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ మల్లాది ఫణి భూషణరావు సదస్యులకు ఎరుకపరిచారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు 78 వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రముఖులు పలువురు శుభాకాంక్షలను అందజేశారు:

అనంతరం దాదాపు 200 సంస్థలు సన్మాన పత్రాలు, పూలమాలలు వేసి, కాళేశ్వరరావుగారి పట్ల తమకు గల భక్తి ప్రపత్తులను వ్యక్తం చేసుకున్నవి.

చాట్రాతి లక్ష్మీకాంతరావు (పోలవరం) రజత పేటిక సమర్పించారు.

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు "శ్రీ కాళేశ్వరరావు సంస్కర్త, రచయిత, పండితుడు, త్యాగమూర్తి. ఆంధ్రదేశానికి ఒక పెద్ద వెలుగు. యావత్ దేశానికి వెలుగును అందజేశారు. ఉపనిషత్తులు చదివారు. ఆదర్శప్రాయంగా జీవితాన్ని గడిపారు" అని శ్లాఘించారు.

శ్రీ చెరుకువాడ వెంకటనరసింహం ఇలా అన్నారు:

"జాతీయోద్యమంలో పనిచేసి, డెబ్బై ఏళ్ళు పడి దాటిన పెద్దలు నాకు ఏడుగురు దొరికారు—ఉన్నవ లక్ష్మీనారాయణ, డాక్టరు పట్టాభి, అయ్యదేవర కాళేశ్వరరావు, ఉన్నవ రామలింగం మాస్టార్, స్వామి సీతారామ్, (బి. సాంబమూర్తి వెళ్ళిపోయారు) గాడిచర్ల హరిసర్వోత్తమరావు. శ్రీ కాళేశ్వరరావు జాతీయోద్యమానికి కల్పవృక్షం.

"జాతీయోద్యమంలో నేను శ్రీ కాళేశ్వరరావు శిష్యుణ్ణి. ఆయన పుట్టిన రోజు పండుగకు భోగి పళ్ళు పోసుకుంటుంటే అన్నగారి పుట్టిన రోజు పండుగకు తమ్ముడు హాజరైనట్లు వచ్చాను."

కర్నూల్ తాడేపల్లి శంకరశాస్త్రి ఇలా అన్నాడు:

"శ్రీ కాళేశ్వరరావు దేశసేవచేసి, దేశ సౌభాగ్యానికి తోడ్పడిన వారిలో ముఖ్యుడు బెజవాడ అంటే శ్రీ కాళేశ్వరరావు. శ్రీ కాళేశ్వరరావు అంటే బెజవాడ. విశాలాంధ్ర మహోద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల స్నేహం, ఏకత్వం సాధించారు. మంచి ఫలితాన్ని సాధించి, దాన్ని అనుభవిస్తున్నారు."

### "జయభారతి" అంకితం

శ్రీ పైడిపాటి సుబ్బరాయ శాస్త్రి గారు రచించిన "జయ భారతి" అనే గ్రంథాన్ని శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారికి అంకితం ఇచ్చారు. కృతిని స్వీకరిస్తూ, కవిని నూతన వస్త్రాలతో సత్కరిస్తూ సభాపతి "తమిళనాడుకు సుబ్రహ్మణ్య భారతి ఎలాగో ఆంధ్రకు సుబ్బరాయ శాస్త్రి అంతటివారు" అన్నారు.

శ్రీ జ్ఞానానంద కవి పంతులుగారిమీద వ్రాసిన పద్యాలు చదివి వినిపించారు. వారు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరింపజేశారు. పంతులుగారు కవిని నూతన వస్త్రాలతో సత్కరించారు.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కె. రాఘవేంద్రరెడ్డిగారు ప్రజలలో ఉత్సాహాన్ని సమీకరించి, ఈ సభను జరపడానికి తీవ్ర కృషి సల్పిన యువజన కాంగ్రెసువారిని ప్రశంసించారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుగారు "సభలు, మహాసభలు ఎన్నో జరిగాయి. వృద్ధ నాయకు లందరూ సమావేశమైనారు. ప్రజలు పుష్ప వర్షం కురిపించారు. ఇట్టి సమావేశాన్ని ఏర్పాటుచేసిన యువజన కాంగ్రెసుకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. దానికి మంచి భవిష్యత్తు ఉందనిపిస్తోంది. దివ్యమైన కార్యక్రమం తలపెట్టారు. వృద్ధనాయకులకు మాతృక్యాంజలి" అన్నారు.

"ప్రజా సేవ" సంపాదకులు శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావుగారు డాక్టర్ పట్టాభిగారిని కేంద్ర ఆర్థిక మంత్రిగా నియమించాలని సూచన చేశారు.

సభాధ్యక్షులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఇలా ప్రసంగించారు:

"నేను బందరులో ఎఫ్. ఏ. చదివే రోజులలో శ్రీ కాళేశ్వరరావు 5 వ ఫారంలో వచ్చిచేరారు. అప్పటినుంచి అనేకసార్లు కలిసి మెలిసి ఉండడం జరిగింది. మామూలుగా లెక్కలలో, ఆంగ్లంలో ప్రావీణ్యం ఉండడం అరుదు. రెండింటిలో ప్రావీణ్యం సంపాదించారు. రెంటికీ పరస్పర మైత్రి ఏర్పడింది.

"ప్లీడరుగా బాగా సంపాదించారు. డబ్బు చూస్తే, ఖర్చు చేస్తేనే గాని అతనికి తోచదు. అతనిలో ప్రజ్ఞా విశేషం, తెలివి తేటలు గంగా, యమునా, సంగమంగా ఉన్నాయి.

"కాంగ్రెసు మాట ఎప్పుడూ తు. చ. తప్పకుండా పాటించేవారు.

"నేనంటే భక్తికన్నా, భయంహెచ్చు. నేను ప్రేమించి ఒకపార్టీ నిక్కలేదు. అదినాచేత కాదు. నేను చెయ్యలేను. అతనికి ఆ శక్తి ఉంది. ఆయన తన డబ్బును ఖర్చు పెట్టుకోవటం తప్ప, సంపాదించటం ఎరగడు.

"నేను కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉన్నప్పుడు మంత్రిగా శ్రీ కాళేశ్వరరావు పేరును సూచించాను. కాని, అన్యథా వ్యవహారం జరిగింది. ఇప్పుడు మంత్రి పదవి రావలసిందే. కాని, ఇప్పుడు సభాపతి ఇవ్వటానికి ఆయనకు శ్రేష్ఠమైనది సభాపతి పదవే.

"చైనా చరిత్ర, టర్కీ చరిత్ర వ్రాశారు. ఆ పుస్తకాలు నేను చదివాను. ఆయనకు ఎంత దూరదృష్టి వుందో అనిపించింది. ఉపనిషత్తుల మీద గ్రంథం వ్రాశారు. పరిపూర్ణమైన దైవ చింత ఉంది. ఏ పుస్తకం వ్రాసినా, సమయోచితంగా, కాలోచితంగా, వ్యవహారోచితంగా వ్రాశారు.

"వెనక చూపు లేదు. ఎందరు వస్తే, అందరినీ భోజనానికి రమ్మంటారు. తగిన భార్య లభించింది. ఎంతమంది రానీయండి. ఆమె స్వయంగా వంటచేసి, వడ్డిస్తుంది. డబ్బు విషయంలో చిల్లి కానీ కూడా ముట్టడనే అఖండ కీర్తి ఉంది. అటువంటి ప్రవర్తన కలవాళ్ళు బహు అరుదు."

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు సన్మానానికి సమాధానమిస్తూ ఇలా ప్రసంగించారు: "యువజన కాంగ్రెసు సంస్థ ఏర్పడింది. ఉత్సాహంతో జన్మదినోత్సవం చేస్తామన్నారు. చేసుకోం డన్నాను. అనటంతోటే పెద్ద బ్రహ్మాండంగా ఏర్పాటు చేశారు—నా జీవితం ధన్యమైంది. కృతజ్ఞతను తెలియజేస్తున్నాను. విజయవాడ అనన్య సాధారణమైన ప్రేమ చూపింది. నేను విజయవాడను చేశాను. నన్ను విజయవాడ చేసింది. విజయవాడ ఆంధ్రకు కేంద్రం కావటమే మహాదృష్టం. అందుకే ఆంధ్ర అంటే విజయవాడ. విజయవాడ అంటే ఆంధ్రదేశం. గాంధీ 1919 లో స్వయంగా తనంతట తానే మా ఇంటికి వచ్చాడు. మహా నాయకులు వచ్చారు. "చైనా చరిత్ర" డాక్టరు రాజేంద్రప్రసాద్‌కు అంకితం చేశారు.

"నేను ఎప్పుడూ విజయవాడ తరపునే నిలిచాను. నేను ఎప్పుడూ గెలిచాను. అన్ని సమయాలలో విజయవాడ సాయం చేసింది. 1926, 1937, 1946, 1955, లలో గెలిపించాం. కాని, మంచి పదవి తెచ్చుకోలేదని కోపం. స్పీకరు పదవి వచ్చింది. స్వతంత్రం, ఆత్మ గౌరవంగల పని. మంత్రులకు లోబడి ఉండనవసరం లేదు. కొంచెం స్వారీ కూడా చేయవచ్చు. ఈనాడు మీరంతా ఏకగ్రీవంగా నా మీద మీకుగల ప్రేమ చూపారు.

"డాక్టరు పట్టాభి అధ్యక్షత వహించటం నా అదృష్టం. ఆంధ్రలో బ్రతికిఉన్న అగ్ర నాయకుడు ఆయన. అన్ని జాతీయోద్యమాలలో పాల్గొన్నారు. ఇంక ఉన్నవ, నాగురువు. సేవచేసిన మహానుభావుడు ఆయన. సంఘ సంస్కర్త. ఆయన వచ్చారు నేను రఘుపతి వెంకటరత్నం నాయుడు గారి శిష్యుణ్ణి. శ్రీ కందుకూరి వీరేశలింగంతో, నాకూ పరిచయం ఉంది. కొమర్రాజు లక్ష్మణరావు ఆదర్శప్రాయమైన ప్రవర్తనగల వ్యక్తి, విజ్ఞాన గ్రంథ మండలిని స్థాపించి, ఆంధ్రంలో అనేక గ్రంథాలు ప్రచురించారు.

"సమగ్రమైన జీవితాన్ని కోరలేను. జీవితం ఒక చెట్టు. కొమ్మలన్నీ రసవత్తరమై ఉండాలి. ఆ చెట్టు మొగ్గలతో, పూలతో, ఫల భరితమై ఉండాలి.

"నేను చావు కోరటం లేదు. నూరేళ్ళు బ్రతకాలని కోరుతున్నాను. నేను మరణానికి సిద్ధమే. చచ్చేవరకూ సేవ చేద్దామనే నా కోరిక. నేను కొత్త ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నాను.

"ఈనాడు బహుముఖమైన విజ్ఞానం ఉండాలి. సుందరమైన, సువిశాలమైన ఈ ఆంధ్రదేశాన్ని తేజోపేతం చేయాలి. యువకులు ఉత్సాహవంతంగా తమ యందూ, తమ దేశం యందూ విశ్వాసం కలిగి వ్యవహరించాలి. భారత ఐక్యతను, స్వతంత్రాన్ని కాపాడుకోవాలి.

"తెలుగులో పరిపాలన జరగాలి. గ్రంథాలు వ్రాసుకోవాలి. నాలుగైదేళ్ళలో శాసన సభా వ్యవహారాలూ, న్యాయశాఖా వ్యవహారాలూ, విశ్వ విద్యాలయ విద్యా బోధనా తెలుగులో జరగాలి. తెలుగులో రాజ్యం చేద్దాం. అందుకు మీ రందరు సిద్ధం కావాలి. పార్లమెంటరీ పదాలను తెలుగులో వ్రాయిస్తున్నాము. ఈ ఉద్యమం సాగుతోంది."

ఉత్సవానంతరం రోశయ్య హరిజన కోలాట సమాజానికి ఒక వెండి కప్పు బహూకరించారు. అరుణోదయ సంగీత నాట్య మండలి సభ్యులు శ్రీ వెంకటేశ్వరరావు, కుమారి సక్కుబాయి భరత నాట్య ప్రదర్శనాలు ఇచ్చారు.

మహోత్సవాన్ని ముగిస్తూ జన్మదినోత్సవ ఆహ్వాన సంఘ కార్యదర్శి బుద్ధా రాములు గారు వందన సమర్పణ చేశారు. డాక్టరు పట్టాభి, అయ్యదేవర కాళేశ్వరరావుగారల గౌరవార్థం శ్రీ సుంకర కనకారావు తమ నూతన గృహంలో రాత్రి విందు చేశారు.

# మంగళగిరిలో హైస్కూలుకు కొత్త భవనం

## మంత్రి శ్రీ యస్. బి. పి పట్టాభిరామారావుగారిచే ప్రారంభోత్సవం

మంగళగిరి, ఫిబ్రవరి 15—స్థానిక సి. కె. హైస్కూలు నూతన భవనానికి విద్యాశాఖా మాత్యులు శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు గారు ప్రారంభోత్సవం చేశారు.

మంత్రివెంట శ్రీ మంతెన వెంకటరాజు, శ్రీ ప్రగడ కోటయ్య, జిల్లా కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు, శ్రీ పుష్పవ చింపయ్య, శ్రీ యల్. వి. మనోహరరావు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సుబ్రహ్మణ్యం, గుంటూరు కాలేజి ప్రిన్సిపాల్ వి. యన్. పాలస్, తాడిపర్తి శ్రీకంఠం, కాశీన బసవరాజు, ఇనుమర్తి వీరభద్రరావుగార్లు మరి కొందరు ప్రముఖులు వున్నారు.

మంత్రి హైస్కూలు వద్దకు రాగానే హైస్కూలు బాల బాలికలు, స్కౌటు వారు సైనికవందనం చేశారు.

సభకు శ్రీ ప్రగడ కోటయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ డి. రమాకాంతరావు హైస్కూలు కమిటీ కార్యదర్శిగారు మంత్రికి పుష్పమాలలు వేసి స్వాగతం చెప్పారు.

హైస్కూలు కమిటీ అధ్యక్షులు శ్రీ పుడతా వీరాస్వామిగారు మంత్రికి స్వాగతపత్రం సమర్పిస్తూ, ఈ హైస్కూలు 1944 లో స్థాపింపబడి, దినదినాభివృద్ధిచెంది 712 మంది విద్యార్థులతో యిప్పుడు పనిచేస్తున్నదని, పిల్లలకు ఆటస్థలం, లేబొరేటరీలకు ప్రభుత్వం ధన సహాయం చేసి స్కూలు అభివృద్ధికి సహాయపడవలసిందని, యిప్పటికే కమిటీవారు లక్ష రూపాయలతో భవనాలు కట్టించినారు గాన భవనాలు లేవన్న టెంపరవరీ రికగ్నిషన్ రద్దుచేసి పర్మనెంటు రికగ్నిషన్ యిప్పించవలసిందని కోరారు.

విద్యార్థుల తరపున వినతిపత్రం సమర్పిస్తూ ఈ సంవత్సరం యస్. యస్. ఎల్. సి. పరీక్షలలో హిందీని నిర్బంధం చెయ్యరాదని కోరారు.

హైస్కూలు ప్రధానోపాధ్యాయులు హైస్కూలు స్థాపన మొదలు యిప్పటివరకు జరిగిన అభివృద్ధిని గూర్చి నివేదిక చదివారు.

మంత్రి భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ ఈ విధంగా ముచ్చటించారు:—

"చేనేత పారిశ్రామికులు కమిటీగా ఏర్పడి యితర దాతల సహాయంతో స్కూలు బాగా నడుపుతూ యింత అభివృద్ధికి తెచ్చినందుకు చాలా సంతోషం. మంత్రులు ఎవరికి ఏ సహాయం చేసినా ప్రభుత్వం చేసినట్లుగా భావించాలి గాని ఆయా వ్యక్తులు చేసినట్లు భావించరాదు. చాలాచోట్ల కమిటీలు ఏర్పడి స్కూళ్ళు నడుపుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నవి. కమిటీలు ఏదైనా పొరపాటుచేస్తే అధికారులు గొడవ చేయుటకంటె పొరపాటు యిక ముందు జరగకుండా చేయుట మంచిది. విద్యార్థులు, క్రమశిక్షణ అలవరుచుకొని యస్. యస్. యల్. సి. చదివి, వృత్తి విద్యలు అభ్యసిస్తే నిరుద్యోగ సమస్య కొంత నివారణ కాగలదు. విద్యార్థులు యిప్పటినుంచే క్రమశిక్షణ, విజ్ఞానం, న్యాయమార్గం, త్యాగం అలవరుచుకొని భావి ముందు ముందు నాయకులై దేశసేవ, ప్రజాసేవ చేయడానికి జ్ఞానం అలవరుచుకోవలెను గాని యితర గొడవలు, రాజకీయాలలోకి పోరాదు. విద్యార్థుల కోరిక ప్రకారం ఈ యేటికి స్కూలు ఫైనల్ పరీక్షలో హిందీని నిర్బంధం లేకుండా చేస్తున్నాను. ఉపాధ్యాయ బృందంవారు విద్యార్థులను తమ బిడ్డలుగా భావించి తగు శిక్షణ యిచ్చి భావిపౌరులుగా తయారుచేయుట మీ విధి అని తలంచవలెను. హైస్కూలు కమిటీ వారు తగు శ్రద్ధతో విద్యాభివృద్ధికే పాటుబడాలి."

శ్రీ తాటిపర్తి శ్రీకంఠంగారు వందన సమర్పణ చేశారు. మంత్రిగారు హైస్కూలు కమిటీవారు చేసిన విందులో పాల్గొని విజయవాడ వెళ్ళారు.

## లంకల కలవగుంట పంచాయతీ బోర్డు అధ్యక్షుని ఎన్నిక

గుడివాడ, ఫిబ్రవరి 17—లంకల కలవగుంట గ్రామ పంచాయతీ అధ్యక్ష ఎన్నికలు స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎ. జె. రావు గారి ఆధ్వర్యాన జరిగినవి.

శ్రీ కలవగుంట వెంకటసత్యసుబ్బకేశవరావు గారు పంచాయతీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

## పెద్ద శ్రీరాంపురం పంచాయతీ బోర్డు అధ్యక్షుని ఎన్నిక

పెద్ద శ్రీరాంపురం, ఫిబ్రవరి 16—సోంపేట తాలూకా పెద్ద శ్రీరాంపురం పంచాయతీకి శ్రీ మాదిన రామారావుగారు అధ్యక్షుడుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.



ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో తణుకులో జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా యువజన కాంగ్రెస్ మహాసభల సందర్భంలో తీసిన ఫొటో. మహాసభకు అధ్యక్షత వహించిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రారంభోత్సవం జరిపిన మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు, ఉపన్యసించిన శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మగారలు ఫొటోలో వున్నారు

# రాష్ట్రంలో మరి కొన్ని ఆయుర్వేద ఔషధశాలలు

## వచ్చే సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే రెండున్నర లక్షల మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 17—

రాష్ట్రంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆయుర్వేదం అభివృద్ధికి డిస్‌పెన్సరీలను ప్రారంభించడానికి రెండున్నర లక్షల రూపాయల సొమ్మును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో సీట్ల సంఖ్యను 50 నుంచి 100 వరకు హెచ్చించే స్కీమును కూడా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

చార్మినార్‌లోని ఆస్పత్రిలో అదనంగా 60 మంచాలను ఏర్పాటు చేయడానికి, ఆయుర్వేదం కళాశాలలోను, దానికి సంబంధించిన ఆస్పత్రిలోను అదనపు సిబ్బందిని నియమించడానికి సూచించబడిన ప్రతిపాదనలు కూడా మంజూరు చేయబడినవి.

1956 లో హైదరాబాద్‌లో ఏది ఎకరాలలో ఆయుర్వేదం మందులకు ఉపయోగపడే మొక్కల పెంపక కేంద్రం ప్రారంభింపబడింది. ఈ కేంద్రానికి సాలీనా 11,938 రూపాయల సొమ్ము ఖర్చు అవుతున్నది. పెట్టుబడి వ్యయం 10,245 రూపాయలు.

ఈ కేంద్రాన్ని అభివృద్ధి పరచడానికి ద్వితీయ ప్రణాళికకింద సాలీనా సబ్సిడీగా 10,000 రూపాయలను ఇండియా ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసింది. ఆయుర్వేదం మందులకు ఉపయోగ పడే మొక్కల గురించి పరిశోధనలు జరపడానికి ఒక సూపరింటెండెంట్‌ను, ఒక అగ్రికల్చరల్ అసిస్టెంట్‌ను నియమించే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కేంద్రానికి మరికొంత భూమి సేకరింప బడింది.

కర్నూలుజిల్లాలోని బనగానపల్లిలో ప్రస్తుతం యూనానీ డిస్‌పెన్సరీ మాత్రమే నిర్వహింపబడుతున్నది.

మచిలీపట్నంలో ఆయుర్వేదం డిస్‌పెన్సరీని ప్రారంభించే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

మెదక్ జిల్లాలో ఆయుర్వేదం డిస్‌పెన్సరీ స్థాపించబడగలదు.

ఈ పథకాలను అమలు పరచడానికి 1958-59 వ సంవత్సరానికి రెండున్నర లక్షల రూపాయల సొమ్మును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఆయుర్వేదం డిస్‌పెన్సరీలను అభివృద్ధిపరచడానికి ద్వితీయ ప్రణాళికలో 3.54 లక్షల రూపాయల సొమ్ము కేటాయింపబడింది.

## ఆంధ్ర సమితి ప్రారంభోత్సవం

### గ్రంథాలయం ఏర్పాటుకు ప్రయత్నాలు

మద్రాసు, ఫిబ్రవరి 16— నిన్న సాయంకాలం, మైలాపూర్ యం. ఐ. ఎ. భవనంలోని సంజీవ కామత్ హాలులో ఆంధ్ర సమితి ప్రారంభోత్సవం జరిగింది. "ఆంధ్రప్రభ" ఎడిటర్ శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ తాపీ ధర్మారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ ముదిగొండ లింగమూర్తిగారు ఉపన్యసించారు.

చెన్నపట్నంలోని ఆంధ్రు లందరు, ప్రతినెలా ఒకసారైనా ఒక నిర్ణీత ప్రదేశంలో కలుసుకొని, సాంస్కృతిక వైజ్ఞానిక కార్యక్రమాలను జరుపుకొనాలనే ముఖ్య ఉద్దేశ్యంతో, కొందరు యువకులు పెద్దలు ప్రోత్సాహంతో ఈ సమితిని ఏర్పాటు చేశారు. చక్కని తెలుగు పుస్తకాలతో ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పి, ఆ పుస్తకాలను సభ్యుల ఇండ్లకు అందించే ఏర్పాట్లు కూడాజరుగుతున్నవని కార్యదర్శి నివేదికలో తెలియజేశారు.

సభానంతరం శ్రీ రావి కొండలరావుగారు రచించిన "కుక్కపిల్ల దొరికింది" అనే నాటికను సమితి సభ్యులు ప్రదర్శించారు.

"శ్రీ రఘు" గారు తమ బృందములో లలిత సంగీతం కచేరీ చేశారు.

ఈ ఉత్సవ సందర్భంలో శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు 200 పుస్తకాలను సమితి గ్రంథాలయానికి బహూకరించారు.

## స్థానిక సంస్థల నియోజక వర్గం

### రెండవ తరగతి పంచాయతీలను చేర్చాలని అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 17— ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పంచాయతీ సంఘాల అధ్యక్షుల, కార్యదర్శుల సమావేశం గతరాత్రి ఇక్కడ సమాప్తమైంది.

ఆ సమావేశంలో లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జరగగల ఎన్నికలకు స్థానిక సంస్థల నియోజక వర్గంలో రెండవ తరగతి పంచాయతీలను కూడా చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

ఆ సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు వచ్చారు.

ప్రణాళికకు సంబంధించిన సమస్యలపై రాష్ట్ర స్థాయిని జరిగే గోష్ఠిలో పాల్గొనడానికి జిల్లా పంచాయతీ సంఘాల అధ్యక్షులను, కార్యదర్శులను ఆహ్వానించాలని ప్రభుత్వానికి ఆ సమావేశం సూచించింది.

జిల్లా ప్లానింగ్ కమిటీల సభ్యులుగా పంచాయతీల నుంచి నలుగురు ప్రతినిధులను తీసుకోవాలని కూడా ప్రభుత్వం కోరబడింది.

పంచాయతీ పరిపాలనకు సంబంధించిన సమస్యల గురించి చర్చించడానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, పంచాయతీ సభ్యులు హాజరు కాగల పంచాయతీ గోష్ఠిని నిర్వహించాలని కూడా ఆ సమావేశం సూచించింది.

విషయాలను నిష్పాక్షికంగా చర్చించడానికి, సమగ్రమైన పరిశీలన లేకుండా శాసనాల నిర్మాణాన్ని నివారించడానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉద్దేశింపబడినందున వాటికి జరిగే ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై జరగకుండా వుండడం వాంఛనీయమని ఆ సమావేశం ప్రకటించింది.

ఇప్పటి స్థానిక స్వపరిపాలన శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్‌పదవీ కాలాన్ని మరికొంతకాలంవరకు పొడిగించాలని కూడా కోరబడింది.

## యలమంచిలి న్యాయవాది మృతి

యలమంచిలి, ఫిబ్రవరి 16—ఈ గ్రామంలో సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ గుంటూరు లక్ష్మణ సోమయాజులుగారు హఠాత్తుగా వచ్చిన గుండె జబ్బువలన 10 వ తేదీ మధ్యాహ్నం విశాఖపట్నం హాస్పిటల్‌లో చనిపోయినారు. న్యాయవాదులు, ఉద్యోగస్థులు, ప్లీడరు గుమాస్తాలు శ్రీ సోమయాజులుగారి మృతికి సంతాపం ప్రకటించారు.

ఈయన వయస్సు 48 సంవత్సరాలు. ఈయనకు తల్లిదండ్రులు, ఆయిదుగురు కుమార్తెలు, ఒక కుమారుడు గలరు.

## లారీకిందపడి యువకుని మరణం

మంగళగిరి, ఫిబ్రవరి 16—కృష్ణా సిమెంటు కమిటీసమీపమున ట్రంకురోడ్డుమీద ఒక లారీ క్రింద 25 సంవత్సరాల వయస్సుగల యువకుడు పడి చనిపోయినాడు.

మంగళగిరి లోకల్ ఫండు హాస్పిటల్ డాక్టరు శవ పరీక్ష చేశారు.

తాడేపల్లి పోలీసువారు లారీ డ్రైవరును అరెస్టు చేశారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు

ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలో పంచదార మిల్లు కార్మికులపై జరిగిన లాఠీ చార్జి, తుపాకి కాల్పులను గురించి విధాన సభ సోమవారంనాడు అరగంటసేపు చర్చించింది.

## ఉప్పు పరిశ్రమ

### విచారణ సంఘం ప్రశ్నావళి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—ఉప్పు పరిశ్రమ నిర్వహణకు సంబంధించి విషయాలను పరిశీలించి, దానిని అభివృద్ధి చేయడానికి సిఫారసులు చేసే నిమిత్తం భారత ప్రభుత్వం నెలకొల్పిన ఉప్పు పరిశ్రమ విచారణ సంఘం ఒక ప్రశ్నావళిని జారీ చేసింది.

ఈ ప్రశ్నావళి మూడు భాగాల క్రింద విభజించబడింది.

ఉప్పు ఉత్పత్తి, సెస్సు విధింపు, చిన్నరకం ఉత్పత్తిదార్లకు సౌకర్యాలు, సరుకు నాణ్యం, ఉప్పు ఉత్పత్తి దార్ల సమస్యలకు సంబంధించిన సమాచారం ఈ పరిశ్రమకు చెందిన ఉత్పత్తిదార్లు, వ్యాపారులు, కార్మికుల నుంచి సేకరించడానికి తలపెట్టబడింది. ఇది మొదటిభాగం. సెస్సును సక్రమంగా వినియోగించి, పరిశ్రమ సక్రమాభివృద్ధికి సూచనలు కూడా స్వీకరించబడతాయి.

ఉప్పును ప్రాతిపదిక ముడి పదార్థంగా తీసుకొని రసాయనికాలను తయారుచేసేవారి దగ్గర నుంచి ఉప్పు ఏవిధంగా ఎందుకు ఉపయోగించబడుతున్నదీ, ఉప్పు ఖరీదు మొదలైనవాటికి సంబంధించిన సమాచార సేకరణ రెండవ భాగం.

మూడవ భాగం క్రింద సమాధానాలు సాల్టు డిపార్టుమెంటువారు పంపాలి. ఉప్పు ఉత్పత్తి, వాడకం, ఉప్పు సహకార సంఘాలు, కార్మిక వేతనాలు, సరుకు నాణ్యం, మొదలైన వాటిని గురించి సమాచారం అందచేయాలి.

కేంద్ర వాణిజ్య పారిశ్రామిక శాఖ ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర ఈ విచారణ సంఘానికి అధ్యక్షులు. ఈ సంఘం క్రిందటి నెలలో నెలకొల్పబడింది. ఆరు నెలల్లోగా విచారణ పూర్తికావలసి వున్నది.


ఆంధ్రప్రదేశ్
అగ్రికల్చరల్ డిపార్టుమెంటు
సాయిల్ కన్సర్వేషన్ స్కీం

## టెండరు నోటీసు

అనంతపురంతాలూకా యిటికలపల్లి బ్లాకులో మరియు కల్యాణదుర్గం తాలూకా ముదిగల్లు బ్లాకులో సాయిల్ కన్సర్వేషన్ భూసారరక్షణ పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లను 12—3—58 తేదీ సా. 3 గంటలలోపుగ అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరు, సాయిల్ కన్సర్వేషన్ స్కీము, ఆలూరు, కర్నూలు జిల్లా గారికి చేరునట్లు పంపవలెను. అట్లు చేరిన టెండర్లు 13—3—58 తేదీ సా. 4 గంటలకు తెరువబడును. టెండరు ప్రతి బ్లాకుకు వేరువేరుగా పంపవలయును.

మట్టి త్రవ్వి గట్లు వేయుట మరియు రబుల్ మేజనరిలో వేస్టు వియర్లు చెక్ డాము నిర్మించుట సాయిల్ కన్సర్వేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన పనులు.

ఆలూరు, కర్నూలు సాయిల్ కన్సర్వేషన్ స్కీము అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరుగారినుండి దరఖాస్తువెంట టెండరు డాక్యుమెంట్లకుగాను ఒక బ్లాకుకు రు. 10/–, సేల్సుటాక్సుకుగాను 20 న. పై. లు క్రింద వివరించిన హెడ్ ఆఫ్ అకౌంట్సుకు దగ్గరగానున్న గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించి పొందిన చలానా పంపి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు హెడ్ ఆఫ్ అకౌంట్స్ XXIX అగ్రికల్చరల్—అగ్రికల్చర్ రిసీట్సు — మిసిలేనియస్ — ఆంధ్ర ప్రదేశ్— సేల్సుటాక్సు హెడ్ ఆఫ్ అకౌంట్ XIII ఆదర్ టాక్సను అండ్ డ్యూటీసు—జనరల్ సేల్సు టాక్సు,—ఆంధ్రప్రదేశ్.

టెండరువేయు నిమిత్తమై ప్లానులు పొందవలసిన అవసరము లేదు. ఆలూరు, కర్నూలు సాయిల్ కన్సర్వేషన్ స్కీము అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరుగారి ఆఫీసులో ఆఫీసు పని చేయు కాలములో ఉ. 10—30 గం. నుండి సా. 5 గం. వరకు ప్లానులు చూడవచ్చును. ప్లానులు కావలసినవారు బ్లూప్రింట్లు ప్లానులకుగాను ఒక బ్లాకుకు రు. 10/—, సేల్సుటాక్సుకు 20 న. పైసలు పై నుదహరించిన హెడ్ ఆఫ్ అకౌంట్సుకు గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించి పొందిన చలానా దరఖాస్తుతో ఆలూరు, కర్నూలు సాయిల్ కన్సర్వేషన్ స్కీము అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీరుగారికి పంపి బ్లూప్రింటు ప్లానులను పొందవచ్చును.

సాయిల్ కన్సర్వేషన్ పనులకు అగు ఖర్చు అండ్ టెండరుతో డిపాజిటు చేయవలసిన సొమ్ము క్రింద నుదహరింపబడినవి.

బ్లాకు పేరు: ఇటికలపల్లి.
పనియొక్క మొత్తం విలువ రు. 3,13,600
ధరావత్తు రు. 7,840
ముదిగల్లు.
పనియొక్క మొత్తం విలువ రు. 2,35,000
ధరావత్తు రు. 5,875

కె. రామలింగారెడ్డి,
అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీర్సు,
సాయిల్ కన్సర్వేషన్, ఆలూరు (కర్నూలు జిల్లా).

## చ్యవనప్రాశం

బలహీనులకు వృద్ధులకు పునర్యౌవనం కలిగించి శుష్కించుట, ఉబ్బసము వగైరాలను తొలగించును.

తయారుచేసినవారు:

ఆర్య వైద్యశాల, కొట్టకాల్ (కేరళ స్టేట్)
(స్థాపితము: 1902)

బ్రాంచీలు: కాలికట (ఫోన్: 155), తిరూర్ (ఫోన్: 31), పాలఘాట్ (ఫోన్: 104) ఈరోడ్ అండ్ ఎర్నాకులం సేల్స్ డిపో: పాలఘాట్, (వెల్లికలం రోడ్డుమీద).

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను 600 పైగా శాస్త్రీయంగా తయారుచేయబడిన ప్రామాణికమగు ఆయుర్వేద ఔషధములు నిపుణులైన ఆయుర్వేద వైద్యులచే చికిత్సలు లభించును. నవరకిజి, ధార, పిజిచిల్ మొదలైన కేరళ ప్రత్యేక ఔషధములు మావద్ద దొరకును. ఇవి పక్షవాతం, వాత రోగము, కీళ్ళ నొప్పి, రక్తపోటు మొదలైన జబ్బులకు రామబాణం వంటివి. నరసమైన ధరలు. కొట్టకాల్‌లోని మా గోల్డన్ జూబిలీ నర్సింగ్ హోంలో లభించును.

సంప్రదింపులకు, చికిత్సలకు మా బ్రాంచీలలో యోగ్యతలు పొందిన అనుభవముకల వైద్యులు కలరు. స్వయంగా మందులు శిఫార్సు చేయబడును. లేదా కొట్టకాల్‌లోని మా చీఫ్ ఫిజిషియన్‌కు వ్రాసి తెప్పించుకోవచ్చును.

మిగతా వివరములకు మేనేజింగ్ ట్రస్టీకి వ్రాయండి.

## పంచబాణకల్ప

సువర్ణ సింధూరము, నిస్సత్తువ, నరముల బలహీనత, దడ, బ్లడ్ ప్రెజర్, వాత రక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని వ్యాధులను హరించును. రక్త పుష్టిని, గుండెకు బలము యిచ్చును. మూత్రదోషములను పోగొట్టును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయంగా తయారు కాబడినది. కేటలాగు ఉచితం.

20 రోజులు కుండు 40 పొట్లములు. రు. 15/0 వి. పి. రు. 1/–.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.
ఫోన్: 818.

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో

## హోటల్ ఎయిర్‌లైన్సు

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

* ఎయిర్ కండిషన్ గదులు * దివ్యమైన పాకములు * సరసమైన చార్జీలు

ఫోన్ 84170 లేదా 84173

## సంగ్రహ ప్రకటనలు

### మెషినరీ & పనిముట్లు

ఎలెక్ట్రిక్ మోటారు 2 హెచ్. పి. నుండి 35 హెచ్.పి. వరకు, 3 కె. డబ్ల్యు. 18 కెడబ్ల్యు, 22 కెడబ్ల్యు, 110 అండ్ 220 వోల్టులు డి. సి. జనరేటర్లు, 1.5 కెడబ్ల్యు ఎ.సి. ఆల్టర్నేటర్లు వగైరా మావద్ద హాజరు స్టాకు నుండి లభించును. వివరములకు :
**DEELIPKUMAR & CO, 32/33, Linghi Chetty Street, Madras-1. Phone: 4178.**

### కావలెను

పోస్టు అండ్ టెలిగ్రాఫ్, రైల్వే, టెలిఫోను ఎక్స్చేంజి మొదలగు ఆఫీసులలో వైర్లెస్ ఆపరేటర్స్, సిగ్నలర్స్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్స్, వైర్లెస్ ఇన్స్పెక్టర్స్, రేడియో ఇంజనీర్స్ మరియు మెకానిక్ ఉద్యోగములకొరకు ట్రెయినింగ్ పొందుటకు స్త్రీ, పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు:—ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాస్ లేక ఫెయిల్డ్. మీ పూర్తి వివరములతో త్వరగా 15 న. పై. పంపవలెను. Principal, **INSTITUTE OF RADIO CRAFTS, Trunk Road, Guntur-1.**

ఎస్. ఎస్. ఎల్. సి. & ఇంటర్ విద్యార్థులు—స్త్రీ పురుషులు — టెలిగ్రఫీ, టెలిఫోన్ ఆపరేటింగ్, వైర్లెస్ టెలిగ్రఫీ, రేడియో సర్వీసింగ్ కోర్సులలో శిక్షణయివ్వబడి, గవర్నమెంటుచే రికగ్నైజు కాబడిన సర్టిఫికెట్లు, డిప్లమోలు ప్రసాదింపబడుదురు. తంతి తపాలాశాఖలోను, రైల్వే డిపార్టుమెంటులలోను సులభంగా ఉద్యోగములు సంపాదింపవచ్చును. పూర్తి వివరములకు 30 న. పై. స్టాంపులు పంపుతూ ప్రిన్సిపాల్, ఎస్. ఎం. టెక్నికల్ ఇన్స్టిట్యూట్ (గవర్నమెంటుచే రికగ్నైజు కాబడినది) 86, వెస్ట్ పెరుమాళ్ మేస్త్రీ వీధి, మధురై గాని, బ్రాంచి: 16/17, వి. హెచ్. రోడ్డు, కోయంబత్తూరుకు గాని వ్రాయండి

### టెండరు నోటీసు

కృష్ణా జిల్లాబోర్డు ఎలిమెంటరీ పాఠశాలలకు 1957—58 సం. లో ఫర్నిచరు, బోర్డుల సప్లై కరణములకుగాను సీలు వేయబడిన టెండర్లను చిలకలపూడి కృష్ణా జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు గారిచేగాని, వారిచేత అనుమతిపొందిన వారిచేగాని 25—2—58 తేదీ సా. 4 గంటల వరకు జిల్లాబోర్డు ఆఫీసులో తీసికొనబడును. టెండరు ఫారం వగైరాలను రు. 3.06 కట్టి ఆఫీసులో తీసుకొనవచ్చును. ఇతర సమాచారములు జిల్లా ఆఫీసులో పనిచేయు కాలమునందు తెలిసికొనవచ్చును. (సం)వి. ఎ. ఆదినారాయణరెడ్డి, ప్రెసిడెంటు ఆఫీసరు, కృష్ణా జిల్లాబోర్డు ఆఫీసు, చిలకలపూడి, 15—2—58.

### వాటాదార్లకు నోటీసు

**ది ఆంధ్ర షుగర్సు లిమిటెడ్,**
వెంకటరాయపురం, పోస్టు బాక్సు నెం. 2.
తణుకు, దక్షిణరైల్వే, ఆంధ్రప్రదేశ్

ఈ దిగువ విషయములను పరిశీలించి తగు నిర్ణయాలు చేసేందుకు ది ఆంధ్రా షుగర్సు లిమిటెడ్ కంపెనీ దశమ సంవత్సర సాధారణ సమావేశం వెంకట్రాయపురం, మండపాక, తణుకులో ఉన్న కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో 1958 వ సం.రం మార్చి 15 వ తేదీ శనివారం మ. 3 గంటలకు జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

1. 1957 సెప్టెంబరు 30 తో అంతమైన సంవత్సరం తాలూకు ఆడిట్ అయిన పద్దులను, డైరెక్టర్ల నివేదికలను పరిశీలించి అవసరమైన నిర్ణయం తీసికొనడం.
2. డివిడెండ్లను తెలియజేయడం.
3. ఉద్యోగులకు ఇచ్చిన బోనస్లను అంగీకరించడం.
4. 1957—58 సం. కి ఆడిటర్లును నియమించి వారి కీయదగు మొత్తాన్ని నిర్ణయించడం.
5. 129 వ కంపెనీ నిబంధన ప్రకారం రిటైర్ అయ్యే శ్రీ వి. రామకృష్ణ గారి స్థానంలో మరొక డైరెక్టరును ఎన్నుకొనడం.
6. 129 వ కంపెనీ నిబంధన ప్రకారం రిటైర్ అయ్యే శ్రీ యమ్. ఎ. కృష్ణమాచారిగారి స్థానంలో మరొక డైరెక్టరును ఎన్నుకొనడం.

ఈ దిగువ సుదహరించిన ప్రత్యేక తీర్మానాలను చర్చించేందుకు.

7. ఫ్యాక్టరీ చెరకు సరఫరాకు కంపెనీ మేనేజింగు ఏజెంటువారి అసోసియేట్సు చేసుకొన్న కాంట్రాక్టులను అంగీకరించడం.

1958 మార్చి 1 నుండి 15 తేదీ వరకూ (రెండు రోజులతో సహా) కంపెనీ మెంబర్సు రిజిష్టర్ మూసివేయబడునని తెలియబరపడమైనది. ఈ వ్యవధిలో వాటాల ట్రాన్సుఫర్ కూడా రిజిస్టరు కాబడదు.

ఈ మీటింగులో పాల్గొని, ఓటు హక్కు ఉన్న ఏ సభ్యుడైనా తనకు ప్రత్యామ్నాయంగా మీటింగుకు హాజరై ఓటు చేయుడానికి మరొకరిని నియమించుకోవచ్చు. ఇలా నియమిత మయే వ్యక్తి కంపెనీ సభ్యుడు కావలసిన అవసరం లేదు.

గమనిక:—చట్టం ప్రకారం అవసరమైన వివరాలతో కూడిన నోటీసు, ప్రత్యేక తీర్మానాలను, మీటింగు సమావేశం నోటీసుతో సహా సభ్యుల కందరికీ పంపించడమైనది.

(బోర్డు అనుమతితో)
ఫర్ ది ఆంధ్రా షుగర్సు లిమిటెడ్,
ఫర్ రంగారావు అండ్ కంపెనీ
ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్,
మేనేజింగ్ పార్ట్నర్, మేనేజింగ్ ఏజంట్లు,
వెంకటరాయపురం, తణుకు, 6—2—58

# పంచాయతీల ఆదాయం అభివృద్ధికి సహాయం

## రిజిష్ట్రేషన్, స్టాంపు ఫీజులలో వాటా యివ్వాలని ఖమ్మంజిల్లా సభ విజ్ఞప్తి

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి 17—పంచాయతీ బోర్డుల ఆయుష్కాలం మూడేళ్లనుంచి అయిదేళ్లకు పొడిగించాలని, పంచాయతీల ఆదాయం అభివృద్ధికి రిజిస్ట్రేషన్, స్టాంపు ఫీజులలో వాటా యివ్వాలని యిక్కడ 10, 11 తేదీలలో జరిగిన ఖమ్మంజిల్లా ప్రథమ పంచాయతీ మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సభకు శ్రీ జలగం వెంగళరావుగారు అధ్యక్షత వహించారు. ఆయన తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు:—

"చట్టాన్ని అనుసరించి యెన్నుకోబడిన గ్రామ పంచాయతీ సంఘాల అధ్యక్షుల సమావేశాలను ఆయా ముఖ్య ప్రదేశాలలో సంవత్సరానికి ఒకటి రెండుసార్లు యేర్పాటుచేసి, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన చర్చలను కూలంకషంగా జరిగేలాగ చూడాలనీ, పంచాయతీల సభ్యులు శాస్త్రీయ పద్ధతిలోనూ నిర్మాణయుతంగానూ అభివృద్ధిని గురించి పాటుబడే నిమిత్తం వైజ్ఞానికంగా ఇతోధిక పరిచయం కలిగించుకునే నిమిత్తం జిల్లా ముఖ్య ప్రదేశాలలో గ్రామ పరిపాలనా శిక్షణా తరగతుల శిబిరాలను నిర్వహించే యేర్పాటు కూడా జరపాలనీ ప్రభుత్వాన్ని యీ సందర్భంగా అభ్యర్థిస్తున్నాము. ఈ శిక్షణ శిబిరాలవల్ల జిల్లాలోని వివిధ గ్రామాల సభ్యులకూ, సమస్యలకూ పరస్పర అవగాహన సిద్ధిస్తుంది. అంతేగాక యే పద్ధతిలో సత్వర గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందో ఒకే దృష్టితో అభ్యసించడానికి ఆలోచించడానికి యీ శిక్షణ తరగతులు ఉత్తమ సాధనాలుగా వుంటాయి.

"గ్రామానికి సంబంధించిన ప్రాథమిక దశలోని పరిపాలనాధికారాన్ని గ్రామ పంచాయతీల వశం చేయడానికి మన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా అభినందించదగిన విషయం. ఇది చాలా ధైర్యంతో జరిగిన అభ్యుదయ చర్య. యీ నిర్ణయం అమలుతో, గ్రామ ప్రజల రాజకీయ విజ్ఞానం ఇతోధికాభివృద్ధినంది తద్వారా పటిష్టమైన పరిపాలనా వ్యవస్థ గ్రామాలలో యేర్పడి బాధ్యతాయుతంగా నిర్వహించబడగలదని నిస్సందేహంగా విశ్వసించడం జరుగుతున్నది. సమాజ వికాస, అభివృద్ధి కేంద్రాలూ, జాతీయ విస్తరణ కేంద్రాలలోని కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు కూడా అతి త్వరలోనే గ్రామ పంచాయతీ సంఘాల ప్రతినిధులకు తగిన అధికారాలతో సహా అప్పజెప్పడం జరుగుతుందన్న విషయం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. ఈ సందర్భంగా ప్రభుత్వం గమనించి చేయవలసిన మరికొన్ని ముఖ్యమైన సూచనలుకూడా వున్నాయి.

"గ్రామ పంచాయతీ సంఘాల ఆయుష్కాల పరిమితిని ఐదు సంవత్సరాలవరకూ పెంచడం అన్నివిధాలా అవసరమూ, సమంజసమూనన్న అభిప్రాయం ప్రప్రథమంగా కలుగుతున్నది. గౌరవనీయులైన మన అమాత్యవర్యులీ విషయాన్ని పరిశీలించగలరని ఆశిస్తున్నాము.

"పార్లమెంటు సభ్యులూ, శాసన సభ్యులూ మొదలైన ప్రతినిధులు ఆయా ప్రాంతాలలో పర్యటించడానికి కల్పించినటువంటి సదుపాయ సౌకర్యాలను, పంచాయతీ సంఘాల సభ్యులకు కూడా కల్పించి, తమ పరిసరాలలో యేమి జరుగుతున్నదీ అవగాహన చేసుకొని, పరిశీలించే అవకాశం చేకూర్చాలని అభ్యర్థన. ఈ పరిశీలన అవగాహనలతో సభ్యులకి స్వతస్సిద్ధంగా, వైజ్ఞానిక స్థితి పెంపొందడమే గాక, ప్రణాళిక నిర్మాణ కార్యక్రమాల సహజత్వం బోధపడుతుంది కూడాను.

"నూతనంగా ఏర్పడే గ్రామ పంచాయతీ సంఘాలు అప్పటి కప్పుడే స్వయంపోషకం కాలేవు గనుక, ప్రభుత్వం ఆయా నూతన సంఘాలకు ఎక్కువగా సహాయం జరిపి ఆదుకోవలసివుంటుంది "పంచాయతీ కమిటీల అవతరణ, పన్నులు వసూలు చేయడానికి తప్ప మరెందుకూ కాదు" అన్నభావం ప్రజలలో యేర్పడకుండా సర్వవిధాలా గ్రామాభివృద్ధికీ, నిర్మాణ కార్యక్రమాచరణకు యివి అవతరించాయన్న ఊహా, సద్భావం విశ్వాసం కలగడానికి ప్రభుత్వం సహాయపడాలి.

"గ్రామాలలోని ప్రభుత్వోద్యోగులు, పటేల్ పట్వారీలు మొదలైనవారు సరియైన వేతనాలను పొందుతూ గ్రామ పంచాయతీ సంఘాల అధికారానికి లోబడి పనిచేసే యేర్పాట్లను ప్రభుత్వం జరపడం శ్రేయస్కరంగా వుంటుంది. ప్రజల అభిప్రాయంతో చట్టబద్ధంగా యెన్నికైన గ్రామ పంచాయతీ సంఘం గౌరవ ప్రతిష్ఠలకు అనుగుణంగా గ్రామ పరిపాలనలోని ప్రతి అంశమూ సంఘాధికారానికి లోబడి వుండడం అవసరం అన్న విషయం ప్రభుత్వం గమనించాలి.

"తెలంగాణాలో ప్రస్తుతం గ్రామ పంచాయతీ సంఘాలకు భూమి శిస్తులో నూటికి పదిహేను వంతుల వాటా సమర్పించడం జరుగుతున్నది. దీనిని ప్రభుత్వం శాశ్వతంగా అమలులో వుంచాలి. ఆంధ్రప్రాంతంలోని గ్రామ పంచాయతీలకు కూడా యిదే స్థాయిలో భూమి శిస్తులో వాటా ముట్టజెప్పాలి. అభివృద్ధికి తోడ్పడాలి. ప్రభుత్వం ఈ సూచనను సానుభూతితో ఆలోచించాలి.

"గ్రామాలలో చిన్న నీటివసతుల నిర్మాణం, మరమ్మతులు, నిత్య నిర్వహణ పనులు అన్నిటినీ గ్రామ పంచాయతీల యాజమాన్యానికి వదలడం చాలా ప్రోత్సాహకరంగా వుంటుంది. సాంకేతిక నిపుణుల సలహా, పర్యవేక్షణ క్రింద యీ బాధ్యతలను పంచాయతీలు నిర్వహించేలాగ చూడవలసి వుంది. పౌరులు తమ తమ గ్రామాల పంచాయతీల గురుతర బాధ్యతలను, అధికారాలను సక్రమంగా అర్థం చేసుకొని సహకారభావం ప్రదర్శించడానికి యిది చాలా అవకాశం కల్పిస్తుంది. సాంకేతిక నిపుణుల సలహా క్రింద యీ కార్యక్రమం యెలా పురోగమించ గలుగుతున్నదీ ప్రభుత్వం ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చు.

"ప్రస్తుతం గ్రామ ప్రాంతాలలో నెలకొంటున్న సహకార పరపతి సంఘాల కార్యక్రమాలు క్రమబద్ధంగా జరిగే నిమిత్తం గ్రామ పంచాయతీ సంఘాలకు తగిన విధంగా వీటిలో ప్రాతినిధ్యం కల్పించాలి. ఇది చాలా ఉత్తమంగా తోడ్పడ కలిపిస్తోంది. సహకార పరపతి సంఘాల రైతులకు అప్పులు యివ్వడానికి ప్రస్తుతం వున్న నిబంధనలలో అవసరమైన ఆలస్యానికి ఆస్కారంగా వున్నవాటిని తొలగించాలి. గ్రామ పంచాయతీ సంఘాల ధ్రువీకరణపైన రైతులు ఆలస్యం లేకుండా సత్వరంగా అప్పులను పొందేలా నిబంధనలను సవరించాలనీ, వడ్డీ వ్యాపారుల చేతుల్లో పేద రైతులు నలుగకుండా వుండటానికీ, అనవసర కాలహరణంతో ఆఫీసుల చుట్టూ రైతులు శ్రమించి తిరగకుండా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడానికి యిది చాలా తోడ్పడుతుంది.

"పంచాయతీ సంఘాల పరిపాలనలో నివసించే పౌరులు తమ సంఘాలతో హృదయపూర్వకంగా సహకరించి భవిష్యత్తును ఉజ్జ్వలంగా నిర్మించుకోవాలని ప్రార్థన. తమ అభివృద్ధి గ్రామ సమష్టి అభివృద్ధితో ముడిపడి వుంటుందన్న విషయం ప్రతి పౌరుడు గమనించాలి. సంయుక్తంగా, సమైక్యంగా నిలబడి సమస్యలు పరిష్కరించుకోవలసిన కాలం యిది. ఈ సహకార దృష్టి మన గ్రామాల జాతీయ జీవితంలో అనాదినుండి వుంది. కాని, సహకార జీవనాన్ని విచ్ఛిన్నం చేయడానికి, తద్వారా అక్రమ లాభాలు కొల్లగొట్టాలని పొందడానికి గ్రామాలలో అక్కడక్కడా కొందరు స్వార్థపరులుంటూ వుండటం విశేషమేమీ కాదు. గ్రామ ప్రజలంతా ఏకోన్ముఖులు కావడం, గ్రామ పంచాయతీ సంఘాలు తమ బాధ్యతలను క్రమశిక్షణతో సంతృప్తికరంగా నిర్వహించడం జరిగితే యీ స్వార్థపరుల ఆటలు వాటంతటవే కట్టుబడిపోతాయి. ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించాలని ప్రార్థన. పంచాయతీ సంఘాలు బాధ్యతలను గుర్తించి సంతృప్తికరంగా పనిచేస్తే నూతన జీవితం ఏర్పడుతుందని మొదటే విజ్ఞప్తి చేశాను. ప్రథమ పంచవర్ష ప్రణాళికలోకన్నా ద్వితీయ ప్రణాళికలో గ్రామీణ పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు గ్రామాభివృద్ధికి అధిక ప్రాధాన్యమివ్వబడింది. ఈ దృష్ట్యా గ్రామ పంచాయతీల బాధ్యతలు చాలా పెరిగినవన్న విషయం మరిచిపోరాదు. మన ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీ సంఘాలు పనిచేస్తున్న తీరుతెన్నులు చాలా బాధ్యతాయుతంగాను, సంతృప్తికరంగాను వున్నాయనీ, ఇకముందు యింకా వీటి సమర్థత అభివృద్ధి కాగలదని చెప్పడానికి సంతోషంగా వుంది.

"తెలంగాణాలోకెల్లా ప్రథమంగా జరుగుతున్న పంచాయతీ సంఘ సభ్యుల మహాసభకు అధ్యక్షత వహించే మహదవకాశాన్ని కల్పించినా సేవలను గైకొన్నందుకు, గ్రామ పంచాయతీ సంఘ సభ్యులందరికీ ప్రార్థించిన వెంటనే మహాసభా ప్రారంభానికి అంగీకరించి శ్రమకోర్చి విచ్చేసిన గౌరవనీయులైన స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలర్పిస్తున్నాను. గ్రామ పంచాయతీ సంఘాల అభివృద్ధి కార్యక్రమాలలో ప్రభుత్వం శ్రద్ధగా చేయూత నిచ్చే పక్షంలో యీ జిల్లాలో గల వందలాది గ్రామాలన్నిటినీ ఆదర్శ గ్రామాలుగా సిద్ధపరచి తీరగలమని యిక్కడ సమావేశమైన వారందరి పక్షాన ప్రభుత్వానికి హామీ యిస్తున్నాను."

ఖమ్మం జిల్లా వివిధ గ్రామాల నుంచి 60 మంది పంచాయతీ కమిటీల ప్రతినిధులు వచ్చిమహాసభలో పాల్గొన్నారు. పంచాయతీ శాసనముతో పొందుపరచవలసిన విషయాలుగురించి, పంచాయతీలకు ఆర్థిక స్వామ్యత పెంపును గురించి, గ్రామ పునర్నిర్మాణం, గ్రామరాజ్యం గురించి చర్చించారు.

### తీర్మానాలు

ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించిన అనంతరం దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి:—

పంచాయతీ కమిటీల కాలపరిమితి మూడు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాలకు పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ఆంధ్రప్రదేశ్ ఎగువ సభలో స్థానికసంస్థల నియోజకవర్గం నుంచి ప్రతినిధుల నెన్నుకొనే హక్కు పంచాయతీ కమిటీ సభ్యులకు కూడా ఇవ్వవలెనని కోరారు.

నిర్మాణములు, కట్టడాలు మొదలగు విషయాలలో పంచాయతీ కమిటీ నిర్ణయాలపై అప్పీలు అధికారం రెవిన్యూ డిపార్టుమెంటు తహసీల్దారుకు గాక, జిల్లా పంచాయతీ ఆఫీసరుకు మాత్రమే ఇవ్వవలెనని సూచించారు.

పంచాయతీ కమిటీల ఆదాయం పెంచుటకుగాను తెలంగాణా ప్రాంతంలో సహితం ఆంధ్ర ప్రాంతంలో వలె రిజిస్ట్రేషన్, స్టాంపు ఫీజుల భాగం కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ కమిటీల కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రత్యేక ఇంజనీరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయవలెనని తీర్మానించారు.

రెవిన్యూ నుంచి పంచాయతీ కమిటీలకు రావలసిన షేరును పంచాయతీలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

పంచాయతీ గ్రామ హద్దులలో గల ఏరులు, నదులు మొదలగువానిని దాటడానికి పడవలను ఏర్పాటు చేసి తద్వారా వచ్చే ఆదాయం పంచాయతీలకు చెందవలెనని కోరారు.

పంచాయతీ కమిటీల ఆదాయం పెంచుట కనువగు సూచనలు చేస్తూ, పంచాయతీ సభ్యులకు, అధ్యక్షులకు నిత్యనిర్వహణలో అడ్డంకులు లేనివిధంగా కొన్ని అధికారాలు కోరుతూ, మరికొన్ని తీర్మానాలు చేశారు.

### తణుకు

పశ్చిమ గోదావరిజిల్లా యువజన కాంగ్రెసు మహాసభ సందర్భంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు రాయల్ టాకీసులో శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారి అధ్యక్షతను జరిగినది. జిల్లా సంఘానికి నిడదవోలు మృత్యుంజయరావు గారు అధ్యక్షులుగాను, ముళ్లపూడి సత్యప్రకాశరావు గారు ప్రధాన కార్యదర్శిగాను, కలిదిండి సత్యనారాయణ రాజు సహాయ కార్యదర్శిగాను, మరి 20 మంది సభ్యులు ఎన్నుకోబడ్డారు.

ఇటీవల తణుకులో జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయ, చెఱకు, పశు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపి ఉపన్యసిస్తున్న వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు. అధ్యక్షులు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్, శ్రీ వెంకట్రామయ్యగారలు ఫొటోలో వున్నారు

## మిల్లుల పోటీనుంచి చేనేత పరిశ్రమకు రక్షణ

### గట్టి చర్య తీసుకోవాలని మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి సలహా

మంగళగిరి, ఫిబ్రవరి 15—అఖిల భారత చేనేత సప్తాహ సందర్భంలో సహకార సంఘం వారు బ్యాండుమేళముతో పట్టణమంతా వూరేగింపు జరిపారు. చేనేత సప్తాహ ప్రారంభోత్సవ సభ శ్రీ యినుమర్తి వీరభద్రరావు (రాష్ట్ర సహకార సంఘాధ్యక్షులు) గారి అధ్యక్షతను శ్రీ విజయలక్ష్మి టాకీసులో జరుపబడింది.

సభకు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ బి. వి. శివయ్య (శాసన సభ్యులు) శ్రీ కాశిన బసవరాజుగార్లతో కలిసి వచ్చారు.

మంత్రి సభకు రాగానే సహకార సంఘం మాష్టరు వీవర్ల సంఘం, చేనేత కాంగ్రెస్ మండలి కాంగ్రెసువారు పుష్పమాలలు సమర్పించారు. ఇప్పటువున్న లోకల్ ఫండు ఆసుపత్రిని ప్రభుత్వం తీసుకొని ప్రసూతి సౌకర్యాలతో నడుపవలెనని, మంగళగిరిలో సబ్ ట్రెజరీని స్థాపించమని మంగళగిరి పట్టణ మంచినీటి సరఫరా స్కీము ఆమోదించి నీటి కరువు బాధ తొలగించమని, పెద నందిపాడు హైలెవల్ ఛానల్ స్కీము మంజూరు చేయించమని, చేనేత పరిశ్రమాభివృద్ధికి తోడ్పడమని కోరుచూ మండలి కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ శిరందాసు సాంబయ్యగారు మరికొందరు మెమోరాండంలు సమర్పించారు.

శ్రీ డి. రమాకాంతరావుగారు సభికులకు స్వాగతం చెబుతూ చేనేత సప్తాహ ప్రాముఖ్యం గురించి తెలియజేశారు.

శ్రీ ఇనుమర్తి వీరభద్రరావుగారు చేనేత పరిశ్రమాభివృద్ధికిగల ఆటంకాలు పచేనేత సహకార సంఘాలకు ఆర్థిక లోటువల్ల కలుగుచున్న యిబ్బందులు మిల్లులు పోటీని గూర్చి చెబుతూ చేనేత పరిశ్రమాభివృద్ధికి 5 కోట్ల రూపాయలు కావలసి వున్నది గాని ఒక కోటి యిచ్చిన లాభం లేదని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం వారు ఆర్థిక సహాయం చేసి పరిశ్రమాభివృద్ధికి తోడ్పడవలెనని కోరారు.

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మిల్లులు అనే పెనుభూతాల పోటీకి చేనేత పరిశ్రమ తట్టుకొనడం దుస్తర మన్నాడు. చేనేత నాయకులు ప్రజలు, ప్రభుత్వం కలిసి దేశాభిమానంతో దేశీయ గృహ పరిశ్రమను ప్రోత్సహించాలన్నారు. చేనేత బట్టలు ప్రజలకు ఆకర్షించే విధంగా తయారు చేయవలసిందిగా సూచించారు. పారిశ్రామికులంతా సహకార సంఘాలలో చేరవలసిందిగా హితవు పలికారు.

శ్రీ వి. గోపాలరావుగారు చేనేత పరిశ్రమాభివృద్ధికి చేనేతకు చీరలు, ధోవతులు కేటాయించమని అది జరుగనినాడు ఆంధ్రరాష్ట్ర సిద్ధికి శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆత్మార్పణ చేసినట్లు చేనేత పరిశ్రమాభివృద్ధికి ఎవరో మహానుభావులు ఆత్మార్పణ చేయవలసిన పనిలేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములవారు చేనేతకు చీరలు, తులు కేటాయించమని కోరుచూ సందన సమర్పణ చేశారు.

మంత్రి సి. కె. హైస్కూలు స్కౌటువారి సైనికవందనం స్వీకరించివిజయవాడ వెళ్ళారు.

తిరువేంద్రం, ఫిబ్రవరి 18— కేరళలో సర్కసులలో పనిచేసే వారికి కూడా వర్క్మెన్స్ కాంపెన్సేషన్ చట్టం లాభాలు అనుభవించ గలవని కేరళ ప్రభుత్వం నేడు ప్రకటించిన ఒక ప్రతిపాదన సూచిస్తున్నది.

# కడప పట్టణాభివృద్ధికి కావలసిన సౌకర్యాలు

## గవర్నర్ సచార్కు పురజనుల విజ్ఞప్తులు

కడప, ఫిబ్రవరి 16—ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్సేన్సచార్ కడప జిల్లాలో పర్యటన చేసిన సందర్భంలో ఆయనకు కడప మునిసిపాలిటీ తరపున చైర్మన్ మహమ్మద్ రహంతుల్లా సాహెబ్గారు ఒక మెమొరాండం సమర్పించారు. మెమొరాండంలో పేర్కొనబడిన ముఖ్య విషయా లివి :

"కడప పట్టణములో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. మంచినీటి సరఫరాకు కొళాయిలు ఏర్పాటు చేయడంలో రోడ్లు త్రవ్వుటచే పాడయిపోయినవి. పట్టణంలో మురుగునీరు సరిగాపోనందున చాలా యిబ్బందిగా వున్నది. ఈ పట్టణానికి డ్రైనేజీస్కీము ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించినదే గాని అందుకు కావలసిన ధన సహాయము మాత్రము చెయ్యలేదు. పట్టణంలోని రోడ్ల మరమ్మత్తుకు, డ్రెయినేజీ స్కీము అమలు పరుచుటకు కావలసినధనసహాయము చెయ్యాలి.

"రాయలసీమజిల్లాలలో అన్ని పట్టణాలు అభివృద్ధి చెందినవి. కడప పట్టణానికి మాత్రం ఏవిధమైన సౌకర్యాలు లేవు. ప్రభుత్వం తలపెట్టిన ఇంజనీరింగ్ కాలేజిని లేదా పాలిటెక్నిక్ పాఠశాలనైనా కడప పట్టణములో స్థాపించి కడప పట్టణ అభివృద్ధిని జిల్లా ప్రజలకు సదుపాయం కలుగజేయాలి."

కడప జిల్లా యువజన కాంగ్రెసు తరఫున అధ్యక్షులు శ్రీ బి. బాలయ్యసెట్టిగారు గవర్నర్కు ఒక మెమొరాండం అందజేస్తూ కడపలో ఆంధ్ర ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ అంబర్ చరఖా శిక్షణ కేంద్రం స్థాపించారని, శిక్షణకాలంలో యివ్వబడే నెలకు రు. 20 లు స్టైపెండు ట్రెయినింగ్ పొందేవారికి యివ్వక చరఖా ఖరీదు. రు. 95 లు లోకి జమకట్టుకొనబడుతున్నదని శిక్షణ పొందేవారి వద్ద జామీను బాండును తీసుకొని వారికి యివ్వబడవలసిన స్టైపెండ్ మొత్తం యిప్పించాలని కోరారు.

### పంచాయతీ అధ్యక్షుల సంఘం అభ్యర్థన

కడప జిల్లా పంచాయతీ అధ్యక్షుల అసోసియేషన్ తరపున అధ్యక్షులు శ్రీ పి. రఘునాథరెడ్డిగారు ఒక మెమొరాండంను గవర్నరుకు అందజేశారు. అందులో యిలా పేర్కొన్నారు :—

"కడప 5,929 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగి 11,61,731 జనాభాతో 929 గ్రామాలు కలిగి వున్నది. జిల్లాలో మొదటి తరగతి పంచాయతీలు తొమ్మిది మాత్రం వున్నవి. మిగిలిన 450 రెండవ తరగతి పంచాయతీలు. పంచాయతీల ఆదాయం అంతా నాలుగు లక్షల రూపాయలే అయినా, అందులో ఒక లక్ష 85 వేల రూపాయలు మాత్రమే పన్నుల రూపంగా వసూలు చెయ్యబడుతున్నది అందువల్ల పంచాయతీలు ధన లోపంతో ఏలాటి పనులు నెరవేర్చలేక పోతున్నవి. జాతీయ విస్తరణ ప్రణాళికల బ్లాకు ఏరియాలో బ్లాకు బోర్డులను నాటిన ఏర్పరచి పంచాయతీ బోర్డులకు సహాయకారిగా వుండేట్లుగా చేయాలి.

"లోకల్ అథారిటీ కాన్స్టిట్యూఎన్సీకి, లెజిస్లేటివ్ కౌన్సిలుకు రెండవ తరగతి పంచాయతీబోర్డు అధ్యక్షులు కూడా వోటింగులో పాల్గొనుటకు అవకాశ మివ్వవలెను."

కడప జిల్లా పసుపు వ్యాపారస్థుల అసోసియేషన్ వారు గవర్నర్కు వినతిపత్రం సమర్పించారు పసుపు పంట నేసేది మొదలు బజారులోకి వచ్చి అమ్ముడుపోయేవరకు అనేకవిధాలైన పన్నులు విధించబడుతున్నవని, పసుపు ధరలు పడిపోయినను వ్యాపారస్థులు ప్రభుత్వము నుంచి ఏలాటి పూరటు పొందలేదని, కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటువారు తాము సక్రమంగాను నిపుణతతోను పనులు నెరవేర్చినామని ప్రభుత్వానికి చూపుటలో పసుపు వ్యాపారస్థులు చాలా నష్టపోతున్నారని, వ్యాపారం చెయ్యుటకే మర్యాదగా ఉండుటలేదని పసుపు వ్యాపారస్థులతో కలుగుతున్నవని, ప్రాసిక్యూషన్లకు అంతు లేకుండా పోతున్నవని, ఇంతేగాకుండా వ్యాపారస్థుల కష్టాలు రోజుకు రోజుకు మించి పోతున్నవని, గవర్నరుగారు కరుణతో యావత్తు విషయాలు పరిశీలించి వర్తకులకు సహాయం చేయవలెనని విన్నవించారు.

### ఉపాధ్యాయుల విజ్ఞాపన

కడప జిల్లా ఉపాధ్యాయుల సంఘం తరఫున మెమోరాండం గవర్నరుకు సమర్పించబడింది. దానితో క్రింది విషయాలు తెలియజేశారు.

"చిన్న వయస్సు గల పిల్లలను పాఠశాలలకు పంపుటకు దోహద మిచ్చే విద్యా విషయక పిల్లలను ప్రభుత్వం ప్రదర్శిస్తూ, కనీసం హరిజన, గిరిజన బాలురకైనా మధ్యాహ్నంపూట పాఠశాలలో భోజనవసతి కలుగజేయ్యాలి. జనసంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి గ్రామము కోసు ఒక పాఠశాలను స్థాపించాలి. పాఠశాలలో సరాసరి పిల్లల హాజరు 20 నుంచి 40 కి పెంచుటచే, ఉపాధ్యాయులలో నిరుద్యోగము ఎక్కువై పిల్లల విద్యా ప్రమాణము క్షీణించిపోయింది. ఉపాధ్యాయ వృత్తికి రాగోరేవారికి నిస్పృహ, నిరుత్సాహం కలిగిస్తున్నది. ప్రయివేటు మేనేజిమెంటులోవుండే యావత్తు ఎలిమెంటరీ పాఠశాలలను ప్రభుత్వమే తమ మేనేజిమెంటు క్రింద తీసుకొని నడపాలి. ఉపాధ్యాయులకు యివ్వబడుతుండే జీతాల గ్రాంటులు ప్రతి నెల 15 వ తేదీలోగా అందేలాగున చెయ్యాలి, హెచ్చు చేయబడిన రు. 6—లు డియర్నెస్ అలవెన్సు ఎయిడెడ్ సెకండరీ పాఠశాలల కూడా ఏర్పాటు చెయ్యాలని, లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులను ఎన్నుకోటంలో ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా వోటింగు హక్కు కలుగజెయ్యాలి, రహస్యపు పద్ధతిపైన ఎన్నికలలో వోటింగు జరిగేలాగున చెయ్యాలి."

కడపజిల్లా చేనేత కాంగ్రెసువారు గవర్నర్కు ఒక మెమొరాండం అందజేస్తూ చేనేత పరిశ్రమకు చేయూత నివ్వాలని, చేనేతకు కావలసిన నూలును, గవర్నమెంటు ఏజెన్సీల ద్వారా మిల్లులవారి ధరలకే యిప్పించాలని, చేనేత వారి సహకార సంఘములో కడప జిల్లాకు ప్రాతినిధ్యమివ్వాలని, దినదినప్రవర్ధమానంగా వృద్ధి చెందుతుండే ఆహార ధాన్యాదులను బీద ప్రజానీకము క్రయం చేసుకొనే శక్తి తగ్గిపోతూ వుండుటచే ప్రభుత్వము ధాన్యపు డిపోలను ఏర్పాటు చేయించాలని, ప్రొద్దుటూరు చేనేతకు ముఖ్య కేంద్రంగా వుంటూ వున్నదని, యిదివరకు 3500 మగ్గాల వరకు వుంటున్నవని, ప్రస్తుతం వుండే చేనేత కోఆపరేటివ్ సొసైటీ లిక్విడేషన్ పరిస్థితిలో నాల్గు సంవత్సరాలుగా వుంటూవున్నదని, దానిని ప్రభుత్వంవారు పునరుద్ధరించటం గాని, లేదా మరియొకదానిని ఏర్పాటు చేయించటము గాని చెయ్యాలని, జిల్లా చేనేత కాంగ్రెసు సెక్రటరి శ్రీ జింకా వెంకటసుబ్బయ్యగారు తెలియజేశారు.

కడపజిల్లా కమ్యూనిస్టు కమిటీ తరపున కార్యదర్శి శ్రీ ఎన్. శివరామరెడ్డిగారు, శ్రీయుతులు వై. ఈశ్వరరెడ్డి, గజ్జల మల్లారెడ్డి, పి. వెంకటరెడ్డి, జె. వెంకటరామ రెడ్డిగార్లు గవర్నరును ముసాఫిర్ బంగళాలో కలుసుకొని జిల్లా పరిస్థితులపై మెమోరాండం సమర్పించి అందులోని ప్రధానాంశములపై చాలాసేపు చర్చించారు.

కరువు నివారణ చర్యలకు భూమి పన్ను రెమిషన్ వగైరా సమస్యలపై నిర్ణయాలు తీసుకొనుటకు జిల్లా కలెక్టర్లకే అధికారా లిచ్చినామని ముఖ్యమంత్రి చెప్పుతు న్నప్పటికి చుట్టు వున్న జిల్లాలలో పన్నుల రెమిషన్లను గురించి జిల్లా కలెక్టర్లు ప్రకటనలు చేస్తున్నప్పటికీ, ఈ జిల్లాలో అటువంటి దేమి జరుగకుండా పోవడమునకు కారణ మేమిటని అడిగారు.

వ్యాపార పంటలైన ప్రత్తి, వేరుసెనగ, పసుపు పంటలపై అధనపు పన్నుల విధింపు ఈ సంవత్సరం రద్దు చెయ్యాలని, చెప్పారు. విద్యుచ్ఛక్తి సరఫరా పులివెందుల, బద్వేలి తాలూకాలకు కూడా చెయ్యాలని, రాయలసీమను క్షామ బారి నుండి తప్పించడానికి సిద్ధేశ్వరం, గండికోట ప్రాజెక్టులను రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్పించాలని, కడప టౌన్లో ఇంజినీరింగ్ కళాశాలను, పాలిటెక్నిక్ పాఠశాలను నెలకొల్పాలని, జిల్లా ప్లానింగ్ డెవలప్మెంటు కమిటీలలో జాతీయ ప్రణాళికలు జయప్రదంగా నెరవేరుటకు పార్టీ భేదాలు విభిన్న అభిప్రాయాలకు చోటివ్వక అన్ని పార్టీల వారికి స్థానా లివ్వాలని, వారి సలహాలు అభిప్రాయాలు తీసుకోవాలని, దేశ నాయకులు చెప్పే మాటలు ఆచరణలో వుంచాలని కోరారు.

గవర్నర్ తన వద్దకు రాయబారం వచ్చిన వారు చెప్పినదెల్లా ప్రశ్నలడిగి తెలుసుకొని, చేయవలసినదెల్లా తప్పక చేయబడగలదని చెప్పారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—న్యూఢిల్లీలో జరుగుతున్న సైనిక అశ్విక ప్రదర్శనంలో 26 సంవత్సరాల వయస్సు గల 'పృథ్వీరాజ్' అనే గుర్రం నాల్గవ సంవత్సరం కూడా ఛాంపియన్ షిప్పును గెల్చుకున్నది. 1955 నుంచీ ఛాంపియన్ షిప్పు ఈ గుర్రానికే దక్కుతున్నది.

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి ప్రదర్శనానికి హాజరైనారు. సైనిక ప్రధాని జనరలు కె. ఎస్. తిమ్మయ్య, బ్రిగేడియర్ హెచ్. ఎం. భండారే రక్షణ మంత్రికి స్వాగతమిచ్చారు.

# రేడియో

(ఫిబ్రవరి 21, శుక్రవారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6–30 శుభోదయం: 6–35 ప్రసారవిశేషాలు; 6–40 భక్తిరంజని: 7–0 (తె. వా); 7–15 డి. రమణకుమారి: వయొలిన్; 7–45 గాంధీచర్చ—భజనావళి; 8–0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1–0 (స్వ్యా. రి); 1–30 (రి); 1–40 (హిం. తె. వా); 2–0 వేణువు: నిలయ విద్వాంసుడు; 2–10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2–40 వేణువు: నిలయ విద్వాంసుడు; 2–50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 6–0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం—నీలాటిరేవు; ముచ్చటలు; విజ్ఞానశాస్త్రవినోదాలు: గ్రామఫోన్—ప్రసంగం; విజయవాడ సమీప గ్రామమునుండి కార్యక్రమం; పిచ్చాపాటి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం — రంగులరాట్నం; 7–30 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ (మద్రాసు నుండి రిలే); 9–0 (ఆం. వా); 9–15 పెళ్ళికి వెళ్తూ: నాటిక—రచన: పాలంకి వెంకటరామచంద్రమూర్తి; 9–30 సుగమ్ సంగీత్: ఎన్. గోపాలరత్నం. 9–50 (రి); 10–0 డి.రమణకుమారి: వయొలిన్; 10–30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ॥ 6–50 స్వాగతం; 7–10 విరామ సంగీతం; 7–30 (స్వ్యా. రి); మధ్యాహ్నం: 1–30 (రి); 1–40 (హిం. వా): 1–50 (రి); 2–40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; సాయంత్రం. 5–30 (స్వ్యా. రి); 6–0 (రి); 6–15 లక్ష్మీకాంతా నటరాజన్: వీణ; 6–45 జి. లక్ష్మి; 7–30 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్; 9–0 ఆంధ్రసమ్మేళనం; 9–15 ఆకాశవాణి రికార్డులు; 9–30 (స్వ్యా. రి); 9–50 (రి); 10–30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7–0 (తె. వా); 7–15 ఆకాశవాణి రికార్డులు; 8–0 (ఆం. వా); మధ్యాహ్నం: 12–0 కార్మికుల కార్యక్రమం; 1–0 (రి); 1–30 (ఆం. వా); 1–40 (రి); 1–50 (తె. వా); 2–0 (రి); 2–10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2–40 వేణువు: నిలయ విద్వాంసుడు (విజయవాడనుండి రిలే); 2–50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5–30 (రి); 5–50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6–0 (ఆం. వా); 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం; 9–0 (ఆం. వా); 9–15 ప్రసంగం (ఆం); 9–45 (స్వ్యా. రి); 10–30 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 405 4 మీటర్లలో ఉ॥ 6–50 (రి); 7–0 (తె. వా); 7–15 (స్వ్యా. రి); 8–0 (ఆం. హిం. వా); 8–30

(మిగతా 4 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

హిందూస్థానీ సంగీతపాఠం; 8–45 (స్వ్యా. రి); మధ్యాహ్నం: 12–30 (రి); 1–0 శ్రీసంసార్ (ఉ); 1–45 (రి); 1–50 (తె. వా); 2–0 (రి); 2–10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు – ప్రపంచమంతా ఒక్కటే: కొనుటకు, అమ్ముటకు పరస్పర సహాయం – ప్రసంగం; సంస్కృతపాఠం; 2–40 (రి); 2–50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం 3–45 పాఠశాలలకు (ఉ); 6–0 స్థానిక ప్రకటనలు; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామసీమ—విజయవాడ వలె; 7–0 (తె. వా); 7–15 గ్రామసీమ-విజయవాడ వలె; 7–30 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ (మద్రాసునుండి రిలే); 9–0 (ఆం. ఉ. వా); 9–30 సుగమ్ సంగీత్ (విజయవాడనుండి రిలే); 9 50 నాంధీచర్చ (హిం); 10–0 బాలకృష్ణారావ్ తుర్బీ: రాగ్ ఛాయానాట్—విలంబిత్ (ఏక్తాళ్), ద్రుత్ (తీన్తాళ్); 10–30 ప్రసార సమాప్తి.





కొండయ్య తన వయస్సుకి తాను తెలివైనవాడే. తన తండ్రి అంత మోతుబరి కాకపోయినా ఏదో వున్నవాడే ఆయనగారి డబ్బంతా ఇంట్లో దాచిపెట్టాడని తనకు తెలుసు. ఎలాగ? బల్లో మూస్తాడు చూడొస్తే అలమార్లో మూటకట్టుకున్న డబ్బువల్ల ఏమీ ప్రయోజనం లేదని పదేపదిగా చెప్పాడయ్యె. అంతేకాదు, దొంగలు దోచుకుపోయినా పోవచ్చునట. ఎవరయినా అడ్డుపడతారనుకున్నా దొంగలు పీకే పిసుకుతారనే భయమో? ఈ విషయాలు తండ్రితో చెబుదామనుకున్నా అయ్యనగారికి కోపం ముక్కుననే ఉంటుంది గద!

సరే, అనుకున్నంతా అయింది. అవతల వీధి పెద్దింటి కామందుగారింట్లో దొంగలు పడి, ఇంట్లోవాళ్ల గొంతులో గుడ్డలు కుక్కి ఇల్లంతా దోచుకుపోయారని మర్నాడు ఊరంతా ఒకటే ఘోరు! తాను తండ్రితో చెప్పడానికి ఇదే తగిన సమయం. "డబ్బు తెలివిగా పెట్టుబడి పెట్టడమంటే బంగారు గుడ్లు పెట్టే బాతును పెంచుకోడం లాంటిది. మూట కట్టుకున్న డబ్బు ఎప్పుడూ పెరగదు నాన్నా." ఎలాగయితేనేం తెగించి తండ్రితో చెప్పేశాడు కొండయ్య. తండ్రికి కూడా తను చెప్పింది సబబుగానే తోచింది. ప్రాణమన్నా, డబ్బన్నా ఎవరికైనా తీపేకదా!

మీ పొదుపు ధనం జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లలో గాని, ఇతర పొదుపు ఉద్యమ సెక్యూరిటీలలో గాని పెట్టుబడి పెడితే ప్రభుత్వం హామీ ఉంటుంది. పన్నులు లేకుండా వడ్డీ కిట్టుతుంది. అంతేకాకుండా జాతీయాభివృద్ధి కార్యక్రమాలు సత్వరంగా అమలుజరగడానికి అవసరమయ్యే సహాయం చేస్తున్న సంతృప్తి కూడ మీకు లభిస్తుంది

**12-ఏళ్ల జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లు**
* పన్నులు లేకుండా సాలీనా 5.41% వడ్డీ
* రూ 5 మొదలు రు 5,000 వరకు వివిధ విలువల్లో ప్రతి పోస్టాఫీసులోనూ లభ్యమవుతాయి,
* ప్రభుత్వం హామీ ఇచ్చినవి.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం తాలూకు ఇతర ప్రభుత్వ సెక్యూరిటీలు ,
10-ఏళ్ల ట్రెజరీ సేవింగ్సు డిపాజిట్ సర్టిఫికెట్లు
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లు




DA-57/307 TG

**జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ**

ఇతర వివరాలకు: నాగపూరులోని నేషనల్ సేవింగ్సు కమీషనరుకు గాని, మీ రాష్ట్రానికి సంబంధించిన రీజినల్ సేవింగ్సు ఆఫీసరుకు గాని వ్రాయండి.

# క్రీడాలోకం

## బందరులో విద్యార్థుల ఆటల పోటీలు

### శ్రీ శోభనాచలంకు ఛాంపియన్ షిప్

బందరు, ఫిబ్రవరి 14— స్థానిక హిందూ కళాశాల ఆటల పోటీలు, కళాశాల ఆట మైదానంలో నిన్న జరిగినవి. ప్రిన్సిపాల్ శ్రీ యం. గౌరీనాధశాస్త్రిగారు జండా ప్రతిష్ఠాపన చేసి గౌరవవందనము స్వీకరించారు.

బహుమతి ప్రదానోత్సవమునకు డాక్టర్ సి. యస్. ఎతిరాజులు (జిల్లా వైద్య శాఖాధికారి) అధ్యక్షతవహించి, విద్యార్థుల శారీరక మానసిక దార్ఢ్యము సంపాదించుటకుగాను ఆటలలో విస్తారముగా పాల్గొనాలని కోరారు. ఫిజికల్ డైరెక్టర్ శ్రీ కె. వెంకటాచార్యులు కాలేజీ ఆటల సంఘం వార్షిక నివేదికను చదివారు. శ్రీమతి సుదునూరి అన్నపూర్ణా శేషగిరిరావుగారు విద్యార్థులకు బహుమతులందజేశారు. లెక్చరర్ శ్రీ కె. మధుసూదనరావుగారు వందనా లర్పించారు.

ఈ సంవత్సరం 1, 2 స్థానములలో-కాలేజీ ఛాంపియనులుగా శ్రీ చిలంకుర్తి శోభనాచలం, శ్రీ వ్యాసం రామమోహనరావుగార్లు వచ్చారు, వారికి వెండి కప్పులు బహూకరించబడినవి.

గెలుపొందిన విద్యార్థినిలు: క్యారంసు సింగిల్సు ఓ. సీతా మహాలక్ష్మి, డబుల్సు: టి. సజ్జన కుమారి అండ్ ఉషాదేవి, రింగు టెన్నీసు డబుల్సు: టి. తన్యా, త్రో బాల్: (అర్గురు) వై. విశాలాక్షి బృందం, 75 గజాల పరుగు: కిషోర్ కుమారి మ్యూజికల్ చైర్,డి. ఉషాదేవి. బంతి విసురుట కె. లలిత.

### కుందురువారిపాలెంలో చెడుగుడు, బాడ్మింటన్ పోటీలు

కుందురువారిపాలెం, ఫిబ్రవరి 11— సత్తెనపల్లితాలూకా కుందురువారిపాలెంలో యీ నెల 8, 9, 10 తేదీలలో యువజన సమితివారిచే క్రీడోత్సవములు ఆర్గనైజర్ కె. హనిమిరెడ్డిగారిచే జరుపబడినవి.

చెడుగుడు:— నర్సారావుపేట, సత్తెనపల్లి, పెదవలకలూరు, కుందురువారిపాలెం, రావిపాడు, గణపవరం, పమిడిపాడు, మొదలుగాగల టీములు పాల్గొన్నవి. అందు నర్సారావుపేట "రైజింగ్ స్టార్స్" ప్రథములు, నర్సారావుపేట, "విజయా టీమ్" ద్వితీయులుగా వచ్చారు. శ్రీ తిరుమలరెడ్డి రామిరెడ్డిగారు రెఫరీగా వ్యవహరించిరి.

బాడ్మింటన్ డబుల్సు:—మొత్తం 10 టీములు పాల్గొన్నవి. అందు ప్రథమ ద్వితీయులుగా కూడా నర్సారావుపేటలోని స్పోర్ట్స్ యూనియన్ వారు వచ్చారు. ఉత్తమ ఆటగాడిగా జొన్నలగడ్డ మధుసూదనరావు గారు నిర్ణయించబడినారు. గుంటూరు "రికీ" (బదర్) చక్కని ఆట ప్రదర్శించారు.

10 వ తారీఖు రాత్రి శ్రీ బి. ఫ్రాంక్లిన్ గారి దర్శకత్వమున పెదవలకలూరి యువజన నాట్యమండలి వారిచే సాంఘిక నాటక ప్రదర్శనం జరిగిన మీదట కార్యక్రమం ముగిసినది.

## దక్షిణాదిని ఆహార పరిస్థితి

### లోకసభలో డిప్యూటీమంత్రి శ్రీ థామస్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—యూనియన్ ప్రభుత్వం ఆహార వ్యవసాయశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ థామస్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటుచేయుడం వల్ల, ఆంధ్రప్రదేశ్‌లోని, మిగులు జిల్లాలలో ధాన్యానికి గరిష్ఠ ధరలు నిర్ణయించడం వల్ల మంచి ఫలితాలు కలిగినవని తెలిపారు.

దక్షిణ ఆహార మండలంలో ఈ సంవత్సరం గరిష్ఠ ధరలను నిర్ణయించడంవల్ల ఆహార పరిస్థితి మెరుగుపడినదా అని శ్రీ ఎస్.ఆర్. మునుస్వామి ప్రశ్నించారు.

దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటుచేసి, అందులో గల మిగులును సప్లయిచేయుడం ద్వారా మద్రాసు, కేరళ రాష్ట్రాలకు కావలసినంత బియ్యం సప్లయి చేయుబడుతున్నా లేక దిగుమతులు కూడా అవసరమవుతున్నాయా అని కూడా ఆయన ప్రశ్నించారు.

శ్రీ థామస్ సమాధానమిస్తూ, ఆ రెండు రాష్ట్రాలలో ఉత్పత్తి అయ్యే ధాన్యంకాక ఆంధ్ర నుంచి మిగులుబియ్యం సప్లయికావడంవల్ల ఆ రెండు రాష్ట్రాల అవసరాలు నెరవేరగలవని భావింపబడుతున్నదన్నారు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఆంధ్రనుంచి మద్రాసుకు పర్మిట్లపు ఖాతాను బియ్యం కొంతవరకు రవాణా అవుతున్నదని, 1957 అక్టోబర్ నుంచి 1958 జనవరి వరకు మద్రాసురాష్ట్రానికి దాదాపు 16,000 టన్నుల బియ్యం సప్లయి చేయుబడిందని, ఈ నెలలో మరొక నాలుగు వేల టన్నులు రవాణా చేయబడుతున్నవని ఆయన ప్రకటించారు.

### ఆరుగురు ఈజిప్షియన్ విద్యార్థులకు శిక్ష

కయిరో, ఫిబ్రవరి 18— ప్రభుత్వంచే బహిష్కరించబడిన కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా వున్న నేరానికి ఆరుగురు ఈజిప్షియన్ విద్యార్థులకు, కార్మికులకు సుప్రీం మిలిటరీ కోర్టు ఏడాది నుంచి మూడేళ్ల వరకు ఖైదు శిక్షలు విధించింది.



గుడివాడ క్లబ్ ఆధ్వర్యాన ఇటీవల ఐదుగ్గురైదుగురికి జరిగిన ఐదవ భారత బాల్ బాడ్మింటన్ పోటీలో అంతిమ విజయం చేబట్టిన టీము. కూర్చున్నవారు (ఎడమనుంచి కుడికి) శ్రీయుతులు ఏ. కరీం, అడ్డుమిల్లి రామమోహనరావు (కెప్టెన్), ఎమ్. మధుసూధనరావు (ఆర్.డి.ఓ.), ఎల్. లక్ష్మీ నారాయణ, (నిలుచున్నవారు), ఆర్. వి. అప్పారావు, ఎస్. వేణుగోపాలరావు

# అకలంక ధైర్య త్యాగాలు మూర్తీభవించిన వ్యక్తి

## శ్రీ బులుసు సాంబమూర్తిగారికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వివిధపక్ష నాయకుల జోహార్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 18— నేడిక్కడ బడ్జెటు సమావేశం ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఉమ్మడి మద్రాసు అసెంబ్లీ మాజీ స్పీకరు శ్రీ బులుసు సాంబమూర్తిగారి సేవా, త్యాగాలను ప్రశంసిస్తూ జోహార్లర్పించింది.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు 72 వ ఏట కాకినాడలో కాలధర్మంచెందడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

శ్రీ సాంబమూర్తిగారి కాలధర్మానికి సంతాపం తెలుపుతూ, ఆయన కుటుంబానికి హృదయపూర్వకమైన సానుభూతి తెలుపుతూ సభా నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది.

సభ్యులందరూలేచి రెండు నిమిషాలపాటు మౌనం అవలంబించారు. తర్వాత స్పీకరు శ్రీ ఏ. కాశేశ్వరరావుగారు అసెంబ్లీ సమావేశాన్ని 'మహర్షి' స్మృతిపట్ల గౌరవ చిహ్నంగా రేపు మధ్యాహ్నం 2 గంటలకు వాయిదావేశారు.

ప్రశ్న సమయం తర్వాత స్పీకరు శ్రీ కాశేశ్వరరావుగారు శ్రీసాంబమూర్తిగారి కాలధర్మాన్ని ప్రస్తావించి, ఆయనొక గొప్ప దేశభక్తుడని, దేశంకోసం సర్వస్వం త్యాగంచేశాడని అన్నారు.

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు "ఈ శాసనసభ ఉమ్మడి మద్రాసు అసెంబ్లీ మాజీ స్పీకర్, తన సర్వస్వం దేశానికి అర్పించిన మహాదేశభక్తుడు అయిన శ్రీ బులుసు సాంబమూర్తిగారి కాల ధర్మానికి గాఢ సంతాపం తెలుపుతున్నది." అనే తీర్మానాని ప్రతిపాదిస్తూ ఇలా అన్నారు:

"ఆంధ్ర దేశంలోని అగ్రనాయకులలో ఒక్కరైన శ్రీ సాంబమూర్తిగారి అనుయాయిగావుండే భాగ్యం నాకు కలిగింది. గడచిన 10 సంవత్సరాలుగా సాంబమూర్తిగారికి ఆరోగ్యం సరిగాలేదు. కనుక కాకినాడలో వుంటున్నారు. మేము ఆయనను కలుసుకున్నప్పుడల్లా మమ్మల్ని ఆయన ఆశీర్వదించేవారు.

"శ్రీ సాంబమూర్తిగారి జీవిత చరిత్ర ఆంధ్రుల చరిత్రే. ఆయన పాల్గొనని ఉద్యమం ఒక్కటి కూడా ఆంధ్రలోలేదు. ప్రతిస్వాతంత్ర్యోద్యమంలోను ఆయన అగ్రశేణిలో వుండేవారు. దేనిని త్యాగం చేయడానికి కూడా ఆయన వెనుకాడేవారుకారు. ఆయనలోని ఉత్తమ లక్షణాలలో ఒక్కటి తన అనుయాయులపట్ల మహాప్రేమ.

"రాష్ట్రీయ స్వయం పరిపాలనాధికారం ఏర్పడి ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రం తొలి స్పీకరు అయినప్పుడు, ఆయన తన విధ్యుక్త ధర్మాలను అసదృశంగా నిర్వర్తించారు.

"సంతాప తీర్మానం ఆమోదించబడిన తర్వాత "మహర్షి"పట్ల గౌరవ చిహ్నంగా అసెంబ్లీ సమావేశం వాయిదా వేయాలని కోరుతున్నాను."

### శ్రీ కళా వెంకటరావుగారి ఆవేదన

తర్వాత రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు శ్రీ సాంబమూర్తిగారికి జోహార్లర్పించారు. దుఃఖంతో కంఠం గద్గదంకాగా, ఆయన కొంత సేపటివరకు మాట్లాడలేకపోయారు. తర్వాత ఆయన ఇలా అన్నారు:

"42 సంవత్సరాల క్రితం కాకినాడలో ఏ. ఐ. సి. సి. సమావేశం జరిగినప్పుడు మొట్టమొదటిసారిగా శ్రీ సాంబమూర్తిగారిని దర్శించాను. ఆయన ఏకైక పుత్రుడు అప్పుడు మరణించాడు. ఆ దుఃఖాన్ని ఆయన దిగమింగి ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని విజయవంతంగా జరిగేటట్లు చేశారు.

"శ్రీ సాంబమూర్తిగారు అప్పట్లో తూర్పుగోదావరి జిల్లాలో ప్రముఖ న్యాయవాది. కాని, ఆయన తన వృత్తిని, సర్వస్వాన్ని త్యజించి 1921 లో జాతీయోద్యమంలో చేరారు. అప్పటి నుంచి అంత్యకాలంవరకు దేశస్వాతంత్ర్యంకోసం కాంగ్రెస్ ప్రారంభించిన అన్ని వుద్యమాలలోను ఆయన అగ్రశేణిలోవున్నారు.

ఆయన త్యాగదీక్షతో ప్రోత్సాహితులైన నావంటి పలువురు యువకులు తమ చదువుసంధ్యలు మాని జాతీయోద్యమంలో ప్రవేశించారు. నేను, ప్రస్తుతం పదవులలో వున్న పలువురు శ్రీసాంబమూర్తిగారి వెంటలో బయలుపడినవాళ్ళము.

"తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వున్నప్పుడు నేను ఆయనకు కార్యదర్శిగా పనిచేశాను. 1937 లో మొదటి ఎన్నికలు జరిగినప్పుడు శ్రీ సాంబమూర్తిగారు రాష్ట్రమంతటా తిరిగి కాంగ్రెసుకు విజయం చేకూర్చారు.

"దేశానికి అధినివేశ స్వాతంత్ర్యం అవసరమా, సంపూర్ణ స్వాతంత్ర్యం అవసరమా అన్న వాదవివాదం చెలరేగినప్పుడు ఆయన సంపూర్ణ స్వాతంత్ర్యాన్నే సమర్థించాడు. సహాయ నిరాకరణోద్యమం రోజులలో ఆయన ధైర్య సాహసాలు తెలియనివా రుండరు. పోలీసుల లాఠీలకు ఆయన పెక్కుసార్లు గురిఅయారు. కనుకనే కీర్తిశేషులు శ్రీమతి సరోజినీ నాయుడుగారు ఆయనను ముక్తకంఠంతో ప్రశంసించింది. ఆయన ధైర్యం, త్యాగం, దేశభక్తి అందరికీ ఆదర్శం కావాలి.

"40 రోజుల క్రితం జబ్బుగా వున్న ఆయనను నేను చూశాను. ఆయన రెండు ప్రశ్నలు మాత్రమే వేశారు: 'ఆంధ్రప్రదేశ్‌లో పాలన ఎలా వుంది? రాజాజీ మరల ఎందుకీ ఉద్యమం (హిందీ ప్రతికూలోద్యమం) ప్రారంభించారు?" అని.

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణం, తదనంతరం ఆంధ్రప్రదేశ్ నిర్మాణం చూడడం ఆయన భాగ్యం. చెన్నపురి ఆంధ్రులదే అన్న విషయంలో ఆయన ఆఖరువరకు పట్టుదలగానే వున్నారు."

### సామ్రాజ్యవాద విద్వేషి

తర్వాత కమ్యూనిస్ట్—పి. డి. ఎఫ్. వర్గం డిప్యూటీ నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డిగారు ప్రసంగిస్తూ, దేశ స్వాతంత్ర్యానికి శ్రీ సాంబమూర్తిగారు చేసిన మహాసేవను కొనియాడారు. "సత్యాగ్రహ సమయంలో నేను శ్రీ సాంబమూర్తిగారి ఆధ్వర్యంలో నడుస్తున్న సత్యాగ్రహ శిబిరంలో చేరడానికి వెళ్లాను. ఆయన తీవ్ర సామ్రాజ్యవాద విద్వేషి. స్వాతంత్ర్యోద్యమంలో సర్వస్వం అర్పించిన త్యాగధనుడు. నా పార్టీ పక్షాన ఆయన కాలధర్మానికి సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబానికి హృదయపూర్వకమైన సానుభూతి తెలుపుతున్నాను" అని అన్నారు.

### "నాయకుల చరిత్రలు ప్రచురించాలి"

నేషనలిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు ప్రసంగిస్తూ, శ్రీ సాంబమూర్తిగారు ధైర్య సాహసాలు కలవారని, మద్రాసు అసెంబ్లీ తొలి స్పీకర్‌గా ఆయన అందరూ ఆదర్శ స్పీకరని భావించేవిధంగా తన విధ్యుక్త ధర్మాలను నిర్వహించారని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సాంబమూర్తి, ప్రకాశంగార్ల వంటి ప్రముఖ ఆంధ్ర నాయకుల చరిత్రలను ప్రచురించడానికి చర్యలు తీసుకోవాలని శ్రీ రామకృష్ణరాజుగా రన్నారు.

సోషలిస్ట్‌పార్టీ నాయకుడు శ్రీ బి. రత్నసభాపతిగారు ప్రసంగిస్తూ, శ్రీ సాంబమూర్తిగారిని వ్యక్తిగతంగా తెలుసుకునే మహాభాగ్యం తనకు కలుగకపోయినప్పటికీ ఆయన మరణానికి రాష్ట్రమంతా దుఃఖించడాన్నిబట్టే ప్రజల గౌరవాదరాలను ఆయన ఎంతగా చూరగొన్నదీ స్పష్టమౌతుందని, శ్రీసాంబమూర్తిగారి త్యాగం యువకులకు ఉదాహరణప్రాయం కావాలని అన్నాడు.

స్వతంత్ర వర్గం నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రసంగిస్తూ తనకుకూడా శ్రీ సాంబమూర్తిగారి అనుయాయులుగా పనిచేసే భాగ్యం కలిగిందన్నారు. ఆంధ్రుల ప్రత్యేక లక్షణాలన్నీ శ్రీ బులుసు సాంబమూర్తిగారిలో మూర్తీభవించా యన్నారు.

నాగపూర్ సత్యాగ్రహంలో పాల్గొనడం, మద్రాసులో నీల్ సత్యాగ్రహం వంటి ఆయన పాల్గొన్న పెక్కు ఉద్యమాలను, సాహసకృత్యాలను శ్రీ గోపాలకృష్ణయ్యగారు పేర్కొని, ఏ పరిస్థితులు ఏర్పడినా లక్ష్యసాధన విషయంలో కృతనిశ్చయంతో వుండేవాడని ఆయన అన్నారు.

ఆయన హిందూస్థాన్ సేవాదళ్ స్థాపకులలో ఒక్కరని, యువకులను పునరుజ్జీవం చేయడానికి అపూర్వ కృషి జరిపారని అన్నారు. ఉమ్మడి మద్రాసు అసెంబ్లీ స్పీకరుగా ఆయన స్వతంత్ర భావన చిరస్థాయిగా ఉండగలదన్నారు.

శ్రీ బసవ పున్నయ్యగారు ప్రసంగిస్తూ, ఆయన త్యాగ, సేవాదీక్షలను అనుసరించడమే ఆయన స్మృతికి పుత్తమ విధానమన్నారు.

శ్రీమతి శ్రీ అమ్మన్నరాజాగారు ప్రసంగిస్తూ, ...

## హైదరాబాద్‌కు శ్రీ అల్లూరి ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు పూర్తిగా కోలుకున్నారని, నేడు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్సులో హైదరాబాదుకు బయులుదేరుతున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావుగారు తెలుపుతున్నారు.

శ్రీ సత్యనారాయణ రాజుగారు హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటారు. చికిత్సకూడా పొందుతారు. శ్రీ రాజుగారు ఈ నెల 13 వ తేదీన ఇక్కడి విల్లింగ్డన్ ఆస్పత్రి తాలూకు నర్సింగ్ హోంలో చికిత్స నిమిత్తం చేర్పబడిన సంగతి 'ఆంధ్రప్రభ' పాఠకులకు విదితమే.

శ్రీ సత్యనారాయణరాజుగారు తన క్షేమ సమాచారాన్ని గురించి వినుక్కొంటున్న మిత్రులకు, ఇతరులకు ధన్యవాదా లర్పించారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు మద్రాసు అసెంబ్లీ స్పీకరుగా వున్నప్పుడు తను అసెంబ్లీ సభ్యురాలుగా వుండే అవకాశం కలిగిందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు, అడ్డంకులువచ్చినా క్రుంగిపోకపోవడమనేది ఆయన విశిష్టత అని అన్నారు.

శ్రీ పునుజారి కోదండరామయ్యగారు ప్రసంగిస్తూ, తను 40 ఏండ్లపాటు శ్రీ సాంబమూర్తిగారి అనుయాయినని, కాలకంఠవిషమే శ్రీ సాంబమూర్తిగారు స్వాతంత్ర్యోద్యమంలో హాలాహలం మింగారని, శ్రీ ప్రకాశం, శ్రీ బులుసు సాంబమూర్తిగార్లు గోల్కొండ తానీషా నాటి అక్కన్న మాదన్నలని అన్నారు.

### సేవా, ధైర్య సాహసమూర్తి

తర్వాత స్పీకరు శ్రీ కాశేశ్వరరావుగారు, సభా నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, వివిధ పక్షాల నాయకులు తెలిపిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, శ్రీ సాంబమూర్తిగారు తనకన్నా ఐదేండ్లు చిన్నవారని, హోంరూలు పుద్యమం మొదలు తను, సాంబమూర్తిగారు కలిసి పనిజేస్తున్నామని, 1920 లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభ చరిత్రాత్మకమైందని, దానిలో గాంధీజీ నాయకత్వం అవసరమా, కాదా అనే ప్రశ్న వచ్చిందని, శ్రీ బులుసు, శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, తను గాంధీజీ నాయకత్వానికి వోటు చేశామని అన్నారు.

సాంబమూర్తిగారి జీవితంలో జ్ఞాపకముంచుకోవలసిన విషయాలు రెండు—ధైర్యం, త్యాగం—అని, తన దేశం కోసం, ప్రజల కోసం ఆయన తన ఐశ్వర్యాన్ని త్యాగంచేసి దారిద్ర్యాన్ని వరించారని అన్నారు.

తర్వాత శాసనసభ ఏకగ్రీవంగా సంతాప తీర్మానాన్ని ఆమోదించింది. స్పీకర్ సమావేశాన్ని రేపు 2-0 గంటలకు వాయిదా వేశారు.

### శ్రీ సాంబమూర్తిగారి దేశసేవ

#### పొట్టి శ్రీరాములు మిషన్‌వారి సభలో జోహార్లు

మద్రాసు, ఫిబ్రవరి 17—శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపం ప్రకటించడానికి పొట్టి శ్రీరాములు మిషన్ యాజమాన్యాన నిన్న యిక్కడ బహిరంగ సభ జరిగింది.

శ్రీ డి. ఎస్. శాస్త్రిగారు సభకు అధ్యక్షత వహిస్తూ, స్వాతంత్ర్య సమరంలో శ్రీ సాంబమూర్తిగారు చేసిన గొప్ప సేవలు, త్యాగాల గురించి, ఆ రోజులలో ఆంధ్రులకు మార్గదర్శకుడుగా ఆయన నిర్వహించిన ప్రముఖ పాత్ర గురించి పేర్కొన్నారు.

శ్రీ జలగం సుబ్రహ్మణ్యం నాయుడుగారు మాట్లాడుతూ శ్రీ సాంబమూర్తిగారి ధైర్య సాహసాలను ప్రస్తుతించారు.

శ్రీ వై. ఎస్. శాస్త్రిగారు మాట్లాడుతూ, సంస్థలను నెలకొల్పి ప్రజాసేవకు శక్తియుక్తులను కేంద్రీకరించడంలో శ్రీ సాంబమూర్తిగారి అనన్య శక్తిసామర్థ్యాల గురించి సోదాహరణంగా పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన నిర్వహించిన ప్రముఖ పాత్ర గురించి ఆయన వివరించారు.

శ్రీ బి. ఎస్. శర్మగారు మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో ఆయన నిర్వహించిన పాత్రను గురించి ప్రస్తావించారు.

శ్రీ పి. మల్లికార్జునరావుగారు వందన సమర్పణ చేస్తూ శ్రీ సాంబమూర్తిగారు సాంస్కృతిక కార్యక్రమాలలో గొప్ప శ్రద్ధాసక్తులు వహించేవారని, సేద ప్రజల, స్త్రీల సముద్ధరణకు ఆయన గొప్ప కృషి చేశారని తెలిపారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు దేశానికి చేసిన గొప్ప సేవలను ప్రస్తుతించి, ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించబడింది.

# విపణివీధి

### సవరను రేటు

మద్రాసు ఫిబ్రవరి 19— రు. అ. పై.

| | |
|---|---|
| సవరం చిల్లరధర | 72-4-0 |
| పాట్నా బంగారం | 114-8-0 |
| మూసా బంగారం | 113-0-0 |
| వెండి 100 తులాలు | 194-12-0 |
| వెండి తులం 1-కి | 2-0-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 143, 144-0-0

మొత్తం వెల రెడీ భేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఏ. రెడీ (పన్నుతోసహా) 293, 296·00

ఆముదం 500 తులమూలు రు 310·00

వేలం "తామరహంస" (37½) 27·00

కొబ్బరినూనె 37½ పౌండ్

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రాండ్ | 38·00 |
| రాజా బ్రాండ్ | 37·25 |
| ఆరోస్ బ్రాండ్ | 37·00 |

పంచదార

(సేల్సుటాక్స్ అండ్ ఎక్సైస్ డ్యూటీతోసహా) సామర్లకోట (2 కట్స్), రు. 108.50

ఉయ్యూరు రు. 108·00

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 19— రు. అ.పై.

| | |
|---|---|
| వెండి 100 తులాలు | 191-12-0 |
| పాట్నా బంగారం | 112-6-0 |
| సవరను | 71-4-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 19— రు. న.పై.

| | |
|---|---|
| వెండి 100 తులాలు | 187.25 |
| మైసూరు బంగారం రెడీ | 115.12 |
| సవరను | 73.25 |

### న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 19—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.07 |
| నేటి క్లోజింగ్ .... | 35.17 |

1958 ఫిబ్రవరి 20 గురువారం

**హేమలంబనామసంవత్సర ఫాల్గుణ శుద్ధ విదియ**

విదియ రా॥ 1-45 గంటలవరకు

పూర్వాభాద్ర రా॥ 3-35 గంటలవరకు

వర్జ్యం ఉ॥ 7-0 నుంచి 9-38 గంటలవరకు

## బెంగాల్ బడ్జెట్టు 383 లక్షల లోటు

### కొత్త పన్నులు లేకుండా

కలకత్తా, ఫిబ్రవరి 18—పశ్చిమ బెంగాల్‌కు 1958—59 బడ్జెట్టును రెవిన్యూ ఖాతాను 383 లక్షల రూపాయల లోటుతో ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

ఈ లోటును భర్తీ చేయడానికి కొత్త పన్నుల ప్రతిపాదనలు ఆయన చేయలేదు. గత నవంబరులో ఆమోదించిన కొన్ని పన్నుల ప్రతిపాదనలు ఈ ఏడాదినుంచి పూర్తిగా అమలులోకి రావడంతో కొంత సహాయం జరగగల దన్నారు.

## బళ్లారిలో ఇద్దరి దుర్మరణం

### కాటన్ జైన్ బాయిలర్ పగిలిపోగా

బళ్లారి, ఫిబ్రవరి 18—బ్రూస్‌పేటలోని బళ్లారి కాటన్ ప్రెస్‌లోని బాయిలర్ నిన్న పగలడంవల్ల ఇద్దరు మరణించారు; ఒకరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

బాయిలర్ పగిలి గాయాలు తగులగానే ముగ్గురిని జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. వారిలో ఇద్దరు మరణించారు; ఒకరు ప్రమాదావస్థలో వున్నారు.

లాహోర్, ఫిబ్రవరి 18 —లాహోర్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది ఆరు రోజులుగా సాగిస్తున్న సమ్మె నేడు ముగిసింది.


GEETHA HANDLOOM CLOTHS




GEETHA 6000 CLOTHS GEETHA 51 MULLS

మా గీతా బ్రాండ్ "6000" బట్టలు, "నం. 51", "నం. 1001" మల్లులు, ధోవతులు, షర్టింగులు, కోటింగులు, నాణ్యమునకు గ్యారంటీ యివ్వబడినవి. ప్రజాదరణ పొందుటలో సాటిలేనివి.

★

వర్తకులు, ప్రజలు ఇంతవరకు మాయందు చూపిన ఆదరాభిమానములకు మా కృతజ్ఞతను తెలుపుతూ ఇక ముందుగూడ మాకు ప్రోత్సాహం కలిగింపగలందులకు కోరుచున్నాము.

గీతా అండ్ కంపెనీ

చేనేత వస్త్రముల వ్యాపారస్తులు, ఫోర్ట్, ఈరోడ్.

Meet the murphy family!

ALL PRICES ARE NETT. LOCAL TAXES EXTRA.

AC

MODEL 222 • All-wave • 3-band • 5-valve • Rs. 300.00

MODEL 254 • All-wave • 4-band • 6-valve • Rs. 390.00

MODEL 324 • All-wave • 8-band, fully bandspread • 6-valve • Rs. 450.00

MODEL 220 • All-wave • 8-band, fully bandspread • 7-valve • Rs. 575.00

AC/DC

MODEL 298 • All-wave • 3-band • 5-valve • Rs. 215.00

MODEL 254 • All-wave • 4-band • 6-valve • Rs. 390.00

MODEL 222 • All-wave • 3-band • 5-valve • Rs. 300.00

MODEL 324 • All-wave • 8-band, fully bandspread • 6-valve • Rs. 450.00

MODEL 226 • All-wave • 8-band, fully bandspread 7-valve • Rs. 575.00

DRY BATTERY (EXCLUSIVE OF BATTERIES)

MODEL 299 • All-wave • 3-band • 4-valve • Rs. 215.00

MODEL 243 • All-wave • 4-band • 5-valve • Rs. 325.00

MODEL 228 (Portable) • All-wave • 6-band, bandspread • 6-valve • Rs. 575.00

MODEL 327 • All-wave • 8-band, fully bandspread • 7-valve • Rs. 475.00

murphy radio

Delights the home!

MR/40

దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు: మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు — బెంగుళూరు — హైదరాబాదు.

అధికారం పొందిన డీలర్లు: పొప్పట్ జమాల్ & సన్సు, బ్రాడ్వే, మద్రాసు. గ్రామఫోన్ హౌస్, మర్ఫీ సేల్సు అండ్ సర్వీస్, 26/27, రత్తన్ బజార్, మద్రాసు-౩.











లక్షలాది స్త్రీలను 58 సంవత్సరాల నుంచి లోధ్ర అనారోగ్యంనుంచి కాపాడింది. మీ బాధలను తొలగించి, మీరు తిరిగి ఆరోగ్యం కోలుకొనడానికి ప్రత్యేకంగా తయారుచేయబడిన టానిక్ ఇది. మీరు ఆరోగ్యంగా, హుషారుగా, శక్తివంతంగా వుండడానికి సర్వదా లోధ్రను నమ్మకోవచ్చు.

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14.

Sista's-KK-16


Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 43
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శుక్రవారం
21-2-1958

DEPT. OF ... GOVT. OF ANDHRA PRADESH ... NEWS PAPER RECORDS FILE COPY
801149

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

### డాంగే సూచనకు నెహ్రూ హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—నేడు లోక సభలో చాగ్లా కమిషన్ నివేదికపై జరిగిన చర్చలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, జెస్సప్స్ కంపెనీని జాతీయం చేయాలని కమ్యూనిస్ట్ పక్ష నాయకుడు శ్రీ డాంగే చేసిన సూచనపట్ల హర్షం వెల్లడించారు. దానిని ప్రభుత్వం ఇప్పుడే వశపరచుకొంటుందా, తర్వాత వశపరచుకొంటుందా, లేక ఏమి చేస్తుందనేది మరొక సమస్యయని, దాని విషయమై తానేమీ చెప్పబోవడం లేదని, ఇది మాత్రం మంచి సలహా అని ప్రధాని అన్నారు.

# అసన్‌సోల్ బొగ్గుగనుల్లో ఘోర ప్రమాదం

## 200 మంది మరణించి వుండవచ్చునని లోకసభలో మంత్రి శ్రీ నందా ప్రకటన

### చిమకూర్ గనిలో ప్రేలుడు ఫలితంగా 180 మంది దాకా గల్లంతు

ప్రక్కనే వున్న భోరాగనిల్లోనికి నీరు రాగా మరొక 20 మంది మునిగిపోయివుండవచ్చునట

### ప్రమాదం గురించి దర్యాప్తుకై హైకోర్టు జడ్జి అధ్యక్షతన కమిటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—

అసన్‌సోల్‌కు పదిమైళ్ల దూరంలోని చిమకురి బొగ్గు గనిలో నిన్నరాత్రి తొమ్మిది గంటలకు సంభవించిన ప్రేలుడు ఫలితంగా 180 మంది జాడ తెలియడం లేదని కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా నేడు లోకసభలో ప్రకటించారు.

ఈ ప్రేలుడు ఫలితంగా ప్రక్కనే వున్న భౌరాగని జలమయమై పోయిందనీ, తత్ఫలితంగా 20 మంది మృతినొంది వుండవచ్చుననీ శ్రీ నందా అన్నారు.

వైద్య సహాయం, తదితర సహాయం చెయ్యడానికి సహాయక దళాలు హుటాహుటిగా పంపబడినవని, ప్రమాదం జరిగిన పరిస్థితిని గురించి, కారణాలను గురించి దర్యాప్తు చేసే నిమిత్తం ఒక హైకోర్టు జడ్జి అధ్యక్షతను వెంటనే ఒక దర్యాప్తు సంఘం ఏర్పాటు చెయ్యబడగలదనీ శ్రీ నందా ప్రకటించారు.

గనుల చీఫ్ ఇన్‌స్పెక్టర్, ఆయన సిబ్బంది అక్కడే వున్నారనీ, చిమకురి గనిలోని కందకాలకు సీళ్ళువేసి, భౌరా గనినుంచి నీళ్ళు తోడివేయడానికి పంపులు పెట్టే ఏర్పాట్లు జరిగాయనీ శ్రీ నందా అన్నారు.

తాను స్వయంగా ప్రమాదం జరిగిన చోటుకు వెడుతున్నాననీ, తిరిగి రాగానే వివరాలను తెలియజేయగలననీ కూడా శ్రీ నందా వక్కాణించారు.

ఈ గనులను నిర్వహించే ఆంగ్లోయాల్ కంపెనీ ఉద్యోగి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ప్రసంగిస్తూ, సహాయక చర్యల ఫలితంగా బయటకు గొనిరాబడినవారిలో ఏడుగురు జీవించివున్నారనీ, నలుగురి మృతకళేబరాలు కూడా గొనిరాబడినవనీ అన్నాడు.

#### రాజ్యసభలో కార్మిక ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అబిద్ అలీ నేడు రాజ్య సభలో ఒక ప్రకటన చేస్తూ అసన్‌సోల్ దగ్గర నిన్న రాత్రి సంభవించిన ప్రేలుడుకు దారితీసిన పరిస్థితిని గురించి విచారణ జరిపే నిమిత్తం ఒక హైకోర్టు జడ్జి అధ్యక్షతను విచారణ సంఘాన్ని ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని అన్నారు.

ఒక గనిలో ప్రేలుడు మూలంగాను, మరొక గనిలో వరదల మూలంగాను సుమారు 180 మంది జాడ తెలియడం లేదని ఆయన అన్నారు.

డాక్టర్ శ్రీ ఆర్. బి. గౌరే (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ కార్మిక మంత్రి ప్రమాదం జరిగిన చోటును దర్శించి తిరిగి వచ్చిన పిదప రాజ్య సభలో ఈ విషయమై చర్చకు అవకాశ మివ్వాలన్నాడు.

రాజ్యసభ ఉపాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ సభ్యుల తరఫున తీవ్ర సంతాపం వెలిబుచ్చుతూ, మరణించినవారి కుటుంబాలకు గాఢమైన సానుభూతిని వెలిబుచ్చారు.

#### తొలి వార్తలు

అసన్‌సోల్, ఫిబ్రవరి 20—ఇక్కడికి పదిమైళ్ళ దూరంలో వున్న చినమరి బొగ్గుగనిలో గత రాత్రి 9—30 గంటలకు ప్రేలుడు ప్రమాదం సంభవించగా, 200 కార్మికులు ఆ గనిలో చిక్కుపడినారని, వారిని రక్షించడానికై వెంటనే రక్షణ చర్యలు ప్రారంభించబడగా, ఇంతవరకు ఏడుగురు కార్మికులు రక్షించబడినారని, ఇతరుల సంగతి తెలియదని, మృతుల సంఖ్య విశేషంగా వుండవచ్చునని భయపడుతున్నారని ప్రకటించబడింది.

ప్రమాదానికి లోనైన నూతిలో దట్టంగా పొగ చుట్టివేసి, మంటలు కూడా క్రమ్మివున్నందున చిక్కుకొని పోయివున్నవారిని రక్షించడానికి జరుగుతున్న పనులకు అవరోధం కలుగుతున్నదని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

చిక్కుకొనిపోయిన కార్మికులను రక్షించడానికి సాగించబడుతున్న పనులన్నీ సబ్ డివిజనల్ ఆఫీసరు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ కిందనే సాగుతున్నవి.

ఇంతకు ముందు వచ్చిన వార్తలలో కనీసం 19 మంది కార్మికులు మరణించివుంటారని, 160 మంది దాకా ఆగాతిలో చిక్కుకొనిపోయివుంటారని పేర్కొనబడింది.

### ఆహారధాన్యాల ధరలు

#### రాష్ట్ర ప్రభుత్వాలపై శ్రీ జైన్ ఆరోపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—వ్యవసాయోత్పత్తులకు నిర్ణయించిన ధరలను కట్టుదిట్టంగా అమలు జరుపవలసింది రాష్ట్ర ప్రభుత్వాలేనని, చట్టబద్ధంగా నిర్ణయించబడిన ధరలను రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టంగా అమలు జరపడం లేదని తనకు తోస్తున్నదని నేడు లోకసభలో ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలను రాష్ట్ర ప్రభుత్వాలు సరిగా అమలు జరపడంలేదు కనుక కేంద్రం నిర్ణయించిన ధరలు సరిగా అమలు జరిగేటట్లు చూడ్డానికి మార్గ మేమిటని అహమ్మద్ మొహిద్దీన్ ప్రశ్నించగా అందుకు సమాధాన మిస్తూ పై విధంగా ఆహార శాఖ మంత్రి అన్నారు.

అంతకు ముందు కొన్ని ప్రశ్నలకు ఆహారశాఖ డిప్యూటీ మంత్రి సమాధాన మిస్తూ, దేశంలో ఆహార పదార్థాల పెరుగుదలను అరికట్టడానికై ధరల స్థిరీకరణ బోర్డును నియమించాలని అశోక మెహతా కమిటీ చేసిన సిఫారసును ప్రభుత్వం పరిశీలిస్తున్న దన్నారు.

### మౌలానా ఆజాద్‌కు పక్షవాతం

#### పరిస్థితి ఆందోళనకరమని వైద్యుల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—

నిన్న ఉదయం ఆకస్మికంగా పక్షవాతం వచ్చిన ఇండియా విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ పరిస్థితి నేటి మధ్యాహ్నం ఆందోళన కరంగా పరిణమించింది.

మౌలానా ఆజాద్‌ను నేటి మధ్యాహ్నం ఒంటి గంటకు పరీక్షించి ఆయన డాక్టర్లు ఈ క్రింది ప్రకటన చేశారు: "మౌలానా ఆజాద్ పరిస్థితి ఇంకా ప్రమాదకరంగానే వున్నది. ఆందోళన కలిగిస్తున్నది. ఆయన వైద్యులు సంతతం ఆయన చెంతనే వుండి తగు చికిత్స చేస్తున్నారు."

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, హోంమంత్రి పండిట్ పంత్ నేటి ఉదయం మౌలానా ఆజాద్‌ను చూసివెళ్ళారు. చాలామంది పార్లమెంటు సభ్యులు, ఢిల్లీలోని సిరియన్ రాయబారి కూడా ఆయనను చూశారు.

నేటి ఉదయం 11—15 గంటలకు వేయబడిన వైద్యుల ప్రకటనలో ఇలా వున్నది:

"నేటి ఉదయం 7 గంటలకు వైద్యులు ప్రకటన చేసిన తరవాత మౌలానా ఆజాద్ పరిస్థితి కొంత ఆందోళనకరంగా పరిణమించింది.

#### తొలివార్తలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—మౌలానా ఆజాద్‌ను నిన్న రాత్రి డాక్టర్ బి. సి. రాయ్ పరీక్షించారు. ఆయన ఆరోగ్యాన్ని గురించి ఆందోళన చెందవలసిన కారణ మేమీ లేదని డాక్టర్ రాయ్ విశదం చేశారు.

డాక్టర్ రాయ్ నిన్నరాత్రి 11 గంటలకు కలకత్తా నుంచి విమానంలో వచ్చారు.

నేటి ఉదయం కలకత్తాకు తిరిగి వెళ్ళడానికి ముందు డాక్టర్ రాయ్ మౌలానా ఆజాద్‌ను మరొకసారి పరీక్షచేసి, ఈ క్రింది ప్రకటన చేశారు:

"నిన్న రాత్రి ప్రకటించినట్టు, ఆందోళన పడవలసిన అవసరం లేకపోయినప్పటికీ, మౌలానా ఆజాద్ పరిస్థితి ఇంకా ప్రమాదకరంగానే వున్నది. నిన్న రాత్రి ఆయనకు నిద్ర బాగానే పట్టింది. కాని, అప్పుడప్పుడు ఆవేదన పడుతూ వచ్చారు."

నిన్న సాయంత్రం చేయబడిన ప్రకటనలో మౌలానా ఆజాద్ దార్ఢ్యం పూర్తిగా కోల్పోలేదనీ, డాక్టర్లు, నర్సులు సంతతం ఆయన చెంతవుండి సేవిస్తున్నారనీ తెల్పబడింది.

నిన్న ఉదయం ఆరు గంటలకు మౌలానా ఆజాద్ స్నానాల గదిలోనికి వెళ్ళారు. అప్పుడు ఆయనకు ఒంట్లో ఏమిటో బాగుండలేదని తోచింది. అంతట, ఆయన కేకవేసి పిలువగా, ఆయన మేనల్లుడు, ఒక సేవకుడు కలిసి ఆయనను జాగ్రత్తగా పడకగదిలోనికి తీసుకువెళ్ళి పరుండబెట్టారు.

నిన్న సాయంత్రం ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ మౌలానా ఆజాద్ గృహానికి వెళ్లి ఆయనను చూసివచ్చారు.

వైస్—ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ నిన్న ఉదయం, నిన్న రాత్రి కూడా మౌలానా ఆజాద్‌ను చూశారు. ప్రధాని నెహ్రూ నిన్నరాత్రి 10-45 నుంచి 12—30 గంటల వరకు మౌలానా ఆజాద్ గృహంలోనే వున్నారు.

### అనంతపురం, ఏలూరు మునిసిపాలిటీలు

#### రాష్ట్ర ప్రభుత్వం అప్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20—అనంతపురం మునిసిపాలిటీకి నీటి సరఫరా కార్యక్రమాన్ని అమలుజరపడానికిగాను 2 లక్షల 88 వేలు, డ్రెయినేజీస్కీముకు ఏలూరు మునిసిపాలిటీకి 6 లక్షల 80 వేలు అప్పు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మంచు మనిషిని శోధించడానికై నేపాల్ వెళ్లదలచిన అమెరికా దళం కస్టమ్స్, వీసాల పరిశీలనకై కలకత్తాలోనే ఒక వారం రోజుల నుంచి ఆగిపోయివుంది.

### బాహ్రేన్‌వద్ద బ్రిటిష్ నౌకలో ప్రేలుడు

#### 50 మంది మృతి

మనామా,(బాహ్రేన్) ఫిబ్రవరి20—బ్రిటిష్ సరకు నౌక సీస్టార్ నిన్న రాత్రి యిక్కడ ప్రేలిపోయి మునిగిపోయిన సందర్భంలో 50 మంది మరణించారని నేడు తెలియవస్తున్నది. 31 మంది ఆసియనులు, 14 మంది బ్రిటిష్ ఉద్యోగులు కూడా దీనిలో వున్నారు. నౌకలోని ప్రేలుడు పదార్థాలు 160 టన్నులలోను సగం రేవులోకి దించబడినదనీ, ఈ ప్రేలుడుకు అయిదు మైళ్ల దూరంలోని యిళ్లు అదిరిపోయినవని తెలుస్తున్నది.

రాజ్యసభలో గురువారం నాడు ఒక ప్రశ్నకు హోంశాఖలో మంత్రి శ్రీ బి. యన్. దాతర్ సమాధానమిస్తూ రాజ్యాంగ చట్టంలోని 143వ సూత్రం ప్రకారం ఇంతవరకు ఏ బిల్లును సుప్రీం కోర్టుకు ప్రెసిడెంట్ పంపలేదన్నారు.

సోవియెట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఫిబ్రవరి 12 వ తేదీని ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొన్నప్పటి చిత్రం. సుప్రీం సోవియెట్ ప్రెసిడెంట్, వ్యవసాయ వైజ్ఞానిక పరిషత్తు అధ్యక్షుడు అయిన శ్రీ లొబొనోవ్ (ప్రధాని ఎడమవైపున వున్నవారు) నాయకత్వంలో వచ్చిన ఈ ప్రతినిధివర్గం ఇండియాలో మూడు వారాలపాటు పర్యటిస్తారు

### అదనపు కరవు బత్తెం

#### ఉద్యోగులలో మరి కొందరికి చెల్లించడానికి రాష్ట్రప్రభుత్వం సూచనకు ఢిల్లీ సుముఖత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 19—

ప్రభుత్వోద్యోగులలో ... తరగతులకు చెందినవారు కాక అత్యవసర సిబ్బందిగా పనిచేసే వారికి కూడా నెలకు ఆరు రూపాయల చొప్పున అదనపు కరువుబత్తెము సౌకర్యాన్ని కల్పించే విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను ఇండియా ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నదని ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"ఇండియా ప్రభుత్వం ఆదిలో రాష్ట్ర ప్రభుత్వంలో మామూలు తరగతులకు చెందిన ఉద్యోగులకు నెలకు ఆరు రూపాయల చొప్పున అదనపు కరువు బత్తెము చెల్లించడానికి కాగల ఖర్చును మాత్రమే పంచుకోడానికి అంగీకరించింది కాని, దినవేతనం ప్రాతిపదికపైన లేదా మాస వేతనం ప్రాతిపదికపైన పని చేసే అత్యవసర ఉద్యోగులకు (కంటిన్‌జెన్సీ స్టాఫ్) అదనపు కరువు బత్తెం చెల్లించడానికి కాగల ఖర్చును పంచుకోడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదు. అయితే ఆ విషయమై కేంద్రానికి పెక్కు విజ్ఞప్తులు చేయబడినవి. ఇప్పుడు ఇండియా ప్రభుత్వం ఈ సమస్యను సానుభూతితో పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

"అదనపు కరువు బత్తెం పొందడానికి అర్హులైన వివిధ తరగతుల ఉద్యోగులకు దానిని చెల్లించడానికి అయ్యే అదనపు ఖర్చులో నెలకు 60 రూపాయల నుంచి వంద రూపాయలకు లోపుగా జీతాలు గల ఉద్యోగుల విషయంలో ఇండియా ప్రభుత్వం మూడింట ఒక వంతు భాగాన్ని భరిస్తున్నది. నెలకు 60 రూపాయలకు లోపుగా జీతాలు గల ఉద్యోగుల విషయంలో మూడింట రెండు వంతుల అదనపు ఖర్చును ఇండియా ప్రభుత్వం చెల్లిస్తున్నది. తక్కిన ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది.

"గ్రామోద్యోగులకు కూడా అదనపు కరవు బత్తెం సౌకర్యాన్ని కల్పించడానికి కాగల ఖర్చులో కొంత భాగాన్ని చెల్లించడానికి అంగీకరించాలని కూడా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

#### పొగాకు ఎగుమతులు

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ పొగాకు ఎగుమతులకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించడానికి పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘాలకు సౌకర్యాలను కల్పించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించిందని వెల్లడించారు.

శ్రీ శివయ్యగారు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ ఇండియా ప్రభుత్వం యొక్క మార్కెటింగు ఆఫీసర్ గుంటూరు జిల్లాలో పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి సుముఖత్వాన్ని ప్రకటించారని, ముడి పొగాకు ప్రాసెసింగు, రీడ్రయింగు, క్యూరింగు మున్నగు అవసరాలకై సహకార సంఘాలకు ఆర్థిక సహాయం చేయడం అవసరమని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు పేర్కొన్నారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు బదులు చెబుతూ, గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మార్కెటింగు సొసైటీ ఇటీవల రిజిస్టరు చేయబడిందనీ, ఈ సొసైటీ సమర్థంగా పని చేయడానికి ప్రభుత్వం సహాయం చేస్తున్నదని ఆయన తెలిపారు.

#### భాషా సమస్య

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల సమయంతో భాషా సమస్య గురించి ప్రస్తావించబడింది.

సోషలిస్టు పార్టీ డిప్యూటీ లీడర్ శ్రీ పి. నరసింగరావుగారు నేడు అసెంబ్లీలో ఉర్దూలో కొన్ని అనుబంధ ప్రశ్నలు అడిగారు. వాటికి మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ ఉర్దూలోనే సమాధాన మిచ్చారు.

అప్పుడు ఉర్దూ భాష తెలియని సభ్యుల సౌకర్యార్థం ఉర్దూలో చెప్పబడిన సమాధానాలను ఇంగ్లీషులోకి అనువదించే ఏర్పాటు చేయాలని శ్రీ ఎస్. రంగనాథ ముదలియార్‌గారు స్పీకర్‌ను కోరారు.

స్పీకర్ శ్రీ కాశేశ్వర రావుగారు అనువాదాలకు తాను అనుమతించబోనని, సభ్యులలో అత్యధిక సంఖ్యాకులకు తెలియని ఇంగ్లీషు భాషలో సమాధానాలు ఇవ్వబడినప్పుడు తెలుగులోకి వాటిని అనువదించే ఏర్పాటు వుండేది కాదని, ఇంగ్లీషు కన్నా ఉర్దూనే తాను కోరగలనని తెలిపారు.

అంతట ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు జోక్యం కలిగించుకొని ఉర్దూలో సమాధానాలు ఇవ్వబడినప్పుడు వాటిని తెలుగులో అనువదించే ఏర్పాటును చేయవచ్చునని స్పీకర్‌కు సూచించారు.

స్పీకర్‌కు కూడా ఉర్దూ తెలియదని శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు అన్నారు.

సభ్యులకు సాధారణంగా అర్థం కాని భాషలో మాట్లాడడంవల్ల ప్రయోజన మేమిటని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజుగా రన్నారు.

తర్వాత స్పీకర్ శ్రీ కాశేశ్వర రావుగారు ఇక ముందు ఏ ప్రశ్నకైనా ఇంగ్లీషులో ప్రధానంగా సమాధాన మివ్వబడినప్పుడు తెలుగులో అనువాదాన్ని కోరడానికి ఏ సభ్యునికైనా తాను అనుమతి నివ్వగలనని, అయితే, అనుబంధ ప్రశ్నల విషయంలో ఈ సౌకర్యం కల్పించబడబోదని, అనుబంధ ప్రశ్నల విషయంలో కూడా అట్టి ఏర్పాటుకు అంగీకరిస్తే కాలహరణం జరుగగలదని తెలిపారు.

#### అసెంబ్లీ నియమావళి

నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయం అనంతరం శ్రీ బి. శంకరయ్య (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, అసెంబ్లీ వ్యవహారాలను తెలుగులో జరుపుకోడానికి వీలుగా అసెంబ్లీ నియమావళి ఎప్పటికి సవరించబడగలదని అడిగారు.

అసెంబ్లీ నియమావళిని సవరించడానికి తగు సిఫారసులు చేసే నిమిత్తం నియమింపబడిన కమిటీవారు తను కార్యక్రమాన్ని పూర్తి చేయడం అవసరం కాదా? అని ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు స్పీకర్‌ను ప్రశ్నించారు.

స్పీకర్:— "అడ్‌హాక్ కమిటీవారు నియమావళిని సిద్ధం చేశారు. సవరించబడిన నియమావళి ప్రకారం అసెంబ్లీ వ్యవహారాలను ఇంగ్లీషుతో పాటు తెలుగులో కూడా జరుపుకోవచ్చు. అలా కాకుండా అసెంబ్లీ వ్యవహారాలను తెలుగులో మాత్రమే జరపాలనుకుంటే తెలుగును రాష్ట్ర అధికార భాషగా నిర్ణయిస్తూ ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించవలసి వుంటుంది.

"తెలంగాణా ప్రాంతీయ సంఘం కూడా ఇప్పుడు ఏర్పాటు చేయబడింది. సదరు అడ్‌హాక్ కమిటీ కార్యక్రమంలో పాల్గొనడానికి తెలంగాణాకు చెందిన ఇద్దరు, ముగ్గురు సభ్యులను నియమించ గోరుతున్నాను. చిత్తు నియమావళిని తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలించడానికి ఏర్పాటు చేయబడుతుంది."

### ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

#### శ్రీ బి. కె. నెహ్రూ ఆశాభావం

వాషింగ్టన్, ఫిబ్రవరి 19—అమెరికా ఇండియాకు చేయదలచిన 2,250 లక్షల డాలర్ల ఆర్థిక సహాయానికి సంబంధించిన షరతులను గురించి ఇక్కడ సంప్రతింపులు జరుపుతున్న ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బి. కె. నెహ్రూ ఈ ఋణం ప్రస్తుతానికి ఇండియా విదేశీ కరెన్సీ లోటువల్ల ఎదుర్కొంటున్న చిక్కులు తొలగించడానికి ఉపకరించగలదని తాను భావిస్తున్నానని నేడిక్కడ విశదం చేశాడు.

ఇక్కడ తాము జరుపుతున్న సంప్రతింపుల సరళిని గురించి వివరించడానికిమాత్రం ఆయన నిరాకరించాడు.

ఈ ఋణాన్ని తీర్చడానికి గడువును అమెరికా పేర్కొన్నదానికి మరికొన్ని సంవత్సరాలవరకు పెంచవలసిందిగా ఇండియా కోరుతున్నట్టు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇక్కడ 'ఓవర్‌సీస్ రైటర్స్ క్లబ్'తో జరిగిన విందులో ప్రసంగిస్తూ, ఇండియా ఆర్థికమంత్రి పదవికి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామా నిచ్చిన ఫలితంగా తాము ఇక్కడ అమెరికన్ అధికారులతో జరుపుతున్న సంప్రతింపులలో ఎట్టి మార్పులు రాలేదని శ్రీ బి. కె. నెహ్రూ తెలియజేశాడు.

ఆఫ్ఘనిస్తాన్ రాజా జహీర్ షా సపరివారంగా తాజ్‌మహల్‌ను చూడ్డానికి గురువారం నాడు ఆగ్రా చేరాడు.

### సుకర్నో-హట్టా చర్చలు

#### ఇండొనీసియాను చీలదీసే విభేదాల పరిష్కార మార్గం గురించి యోచన

జకార్తా, ఫిబ్రవరి —19

ప్రెసిడెంట్ సుకర్నో మాజీవైస్-ప్రెసిడెంట్ డాక్టర్ హట్టాలు రేపు సమావేశమై ఇండొనీసియాను చీలదీస్తున్న విభేదాలను గురించి చర్చించి పరిష్కారానికి ప్రయత్నించగలరని పిఏ న్యూస్ ఏజెన్సీ తెలుపుతున్నది.

అధికార వర్గాలు చెబుతున్న దానినిపేర్కొంటూ ప్రెసిడెంట్ సుకర్నో డాక్టర్ హట్టాతో సమావేశానికై ఆయన ఇంటికు వెళ్ళవచ్చునని ఇండొనీసియన్ న్యూస్ ఏజెన్సీ తెలుపుతూవుంది.

ఇండొనీసియాలో కమ్యూనిజాన్ని తీవ్రంగా వ్యతిరేకించే వారిలో ఒకరైన డాక్టర్ హట్టా 1956కు డిసెంబర్‌లో మంత్రివర్గంలో ప్రభుత్వ విధానంపై విభేదాలు ఏర్పడడం ఫలితంగా తన వైస్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా యిచ్చిన పిదప ఆయన, ప్రెసిడెంట్ సుకర్నో అరుదుగానే కలుసుకొంటున్నారు.

#### వైమానికులకు హెచ్చరిక

జకార్తాలోని ఇండొనీసియన్ వైమానికశాఖ ప్రధాన కార్యాలయం నేడు రేడియోలో ఒక ప్రకటన చేస్తూ వైమానిక దళం సిబ్బందిని పడాంగ్ విమానాశ్రయానికి దూరంగా వుండవలసిందని హెచ్చరించింది.

మధ్య సుమత్రాకు నౌకా, విమాన మార్గాలను మూసివేసినట్లు కేంద్ర ఇండొనీసియన్ ప్రభుత్వం నిన్న చేసినఉత్తరువును తాము రద్దు చేశామని విప్లవ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఉత్తర సెలిబస్‌లోని మెనాడో, బిటుంగ్, కామా రేవులను, మధ్య సుమత్రాలోని పడాంగ్, తెలుకు బజార్ రేవులను మూసివేసినట్లు ఇండొనీసియన్ నౌకాశాఖ నిన్న ప్రకటించగా ఇండొనీసియన్ విమానాలకు, నౌకలకు తప్ప మిగిలిన అన్ని నౌకలకు విమానాలకు సుమత్రా రేవులు, ఆకాశం లభ్యం కాగలవని, తమ లక్ష్యాలను వివరించే నిమిత్తం అమెరికాకు, యితర దేశాలకు ప్రత్యేక ప్రతినిధులను పంపుతున్నామనీ విప్లవ ప్రభుత్వం అన్నది.

### ఆర్థిక మంత్రి ఉత్తరువును ఖాతరు చేయని కార్యదర్శి

#### లోక సభలో శ్రీ ఫిరోజ్ గాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—

మాజీఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు పెట్టిన "ఆఫీసు నోట్"ను ఆర్థిక ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ కాదని వ్యవహరించడం, విస్మరించడం జరిగిందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఫిరోజ్ గాంధి నేడు లోకసభలో చాగ్లా కమిషన్ నివేదికపై చర్చలో పాల్గొంటూ వెల్లడించారు.

జీవిత భీమా కార్పొరేషన్ నిధులను ముంద్రా కంపెనీలషేర్లలో పెట్టుబడిగా పెట్టిన సంగతి పార్లమెంటు చర్చకు తెచ్చిన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఫిరోజ్‌గాంధి నేడు లోకసభలో మాజీఆర్థిక మంత్రి "ఆఫీసు నోట్సు" నుంచి కొన్ని భాగాలను చదివి వినిపించారు. వాని సారాంశ మిది:—

భీమా కార్పొరేషన్ పని చేస్తున్న తీరు ఆర్థిక మంత్రికి నచ్చనందున దాని వ్యవస్థను పునర్నిర్మాణం చేయాలని కోరారు.

ఈ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వైద్యనాథన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ హోరాగార్ల సర్వీసును రద్దు చేయాలని ఆర్థిక మంత్రి ఆదేశించారు.

కాని, ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ ఈ ఆఫీసు నోట్సును పరిగణించలేదు సరికదా, శ్రీ వైద్యనాథన్ సర్వీసును వ్యవధిని పొడిగించాడని శ్రీ ఫిరోజ్‌గాంధి వెల్లడించాడు.

ఆ మీదట ఆర్థికమంత్రి తాను మొదట వ్రాసిన "ఆఫీసు నోట్" ప్రకారం ఎందువల్ల వ్యవహరించలేదో సంజాయిషీ చెప్పమని మరొక "నోట్" వ్రాశారు. కాని, దానిని కూడా ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ విస్మరించాడు.

కలకత్తాలో వున్న శ్రీ హరిదాస్ ముంద్రాకు, ఆయనకు చెందిన జెస్సప్స్ కంపెనీ ప్రతినిధిగా ఢిల్లీలో వుంటున్న శ్రీ సోధని 1957 జూన్ 13 వ తేదీన ఢిల్లీనుంచి పంపినట్టుగా వున్న కింది టెలిగ్రాంను కూడా శ్రీ ఫిరోజ్‌గాంధి సభవారికి చదివి వినిపించాడు:

"జెస్సప్స్, బి. ఐ. సి. ల ఆర్డినరీ షేర్లను చర్చలలో నిర్ణయించే ధరలకు కొనడానికి జీవిత భీమా కార్పొరేషన్ సిద్ధపడింది. ఇక్కడ నుంచి అవసరమైన ఆదేశాలు వెళినాయి. టెలిఫోన్ చేయండి—సోధని."

దీనినిబట్టి ఈ షేర్ల బేరం ఢిల్లీలోనే ముందుగా పరిష్కారమైనట్లు, జూన్ 21—25 తేదీలలో బొంబాయిలోనే ప్రప్రథమంగా ఈ బేరం జరిగి, పరిష్కారమైనట్లుగా భావించడానికి వీలులేదని శ్రీ ఫిరోజ్‌గాంధి అన్నాడు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లా వచ్చిన నిర్ణయాలను శ్రీ ఫిరోజ్‌గాంధి సమర్థిస్తూ, కమిషన్ ముందుకు వచ్చిన సాక్ష్యాన్నిబట్టి రాగల నిర్ణయాలు అవి మాత్రమే కాగలవన్నారు.

పెద్ద పులులు కలవంటూ శ్రీ కృష్ణమాచారిగారు చేసిన హెచ్చరికను గురించి శ్రీ ఫిరోజ్ గాంధి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:—

"కామాన్ ప్రాంతానికి చెందిన పెద్దపులి హోం శాఖలో వున్నంతవరకు (పండిట్ పంత్ ఉత్తరప్రదేశ్‌లోని కామాన్ ప్రాంతంవారు) మనం ఆయన దగ్గర సురక్షితంగా వుండగలం. ఆయన అక్కడ వున్నంతవరకు, దేశమంతటికీ ఆయన జాగ్రత్తగా కనిపెట్టి వుంటున్నంత వరకు ప్రయివేటు రంగంలోని పెద్ద పులులను గురించి, అందులోను శాకాహారం తినే ఆ పులులను గురించి మనం భయాందోళనలు చెందవలసినదేమీ లేదని నేను భావిస్తున్నాను."

#### హోం మంత్రి జోక్యం

హోంమంత్రి పండిట్ పంత్ చర్చలో జోక్యం కలిగించుకొని చాగ్లా కమిషన్ నివేదికకు సంబంధించినంతవరకు దానిలోని ఆచరణభాగం యావత్తు ప్రధాని ప్రతిపాదించిన అధికార తీర్మానంలో కిందన్నారు. పోతే ఆర్థిక మంత్రి కూడా రాజీనామా చేశారని, ఈ వ్యవహారాన్నిబట్టి ఇంకా జరగవలసినదేమీ లేదనే చెప్పవలసి వుంటుందన్నారు.

ముంద్రా షేర్ల బేరం జరిగిన తీరును,

(మిగతా 2 వ పేజీలో)

### చాగ్లా కమిషన్ నివేదికపై ప్రభుత్వ తీర్మానం

#### లోక సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—లోకసభ నేడు చాగ్లా కమిషన్ నివేదికపట్ల ప్రధాని నెహ్రూ దృక్పథాన్ని పెద్ద మెజారిటీతో ఆమోదించింది. జీవిత భీమా కార్పొరేషన్ ఆరంభ దశనుంచి పెట్టిన పెట్టుబడులన్నింటిని గురించి దర్యాప్తు చేయాలని కోరుతూ, చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వ సంస్థలమీద అజ్మాయిషీ చేయడానికి పార్లమెంటు స్థాయీ సంఘాన్ని నియమించాలని సిఫారసు చేస్తూ ప్రతిపక్షం తెచ్చిన సవరణను సభవారు నిరాకరించారు. ఈ సవరణకు వ్యతిరేకంగా 203 వోట్లు, అనుకూలంగా 60 వోట్లు వచ్చాయి.

చివరకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రతిపాదించిన అధికార తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

మీకు ఎక్కువ లాభాలు లభించేందుకు
ఆర్. సి. ఏ.
పబ్లిక్ అడ్రెస్ సిస్టములు

ఆర్‌సిఏ ఆంప్లిఫయర్స్ ఏసి/బ్యాటరీకిని ఏసి అవరేషన్ 20, 25, 30, 50, 70, 120 వాట్లు మోడల్సుకును, దొరకును. ఆర్‌సిఏ ఏరో డైన మిక్ అండ్ వెలాసిటి మైక్రో ఫోన్స్ కనీసము 20' అ. కేబిల్ లభించును. ఆర్ సి ఏ హారన్స్ అండ్ స్పీకర్ యూనిట్లు.

నేటి ఉత్తమమైన కొనుగోలు
ఆర్ సి ఏ
డీలర్ల ఎంక్వయరీలు కోరబడుతున్నవి.
ఇండియా రేడియో హౌస్,
9, మౌంట్ రోడ్డు, మద్రాసు.


## ఆగ్నేయ రైల్వే - టెండర్లు

దిగువ అంశములు సప్లయికి టెండర్లు కోరబడుచున్నవి:—

Tender No. CON|COS|2|H|C|49|58 for supply of 500 yds cable L.T. underground Pilcdsta 3½ x 0.1 sq. inch 660 volt : Grade : suitable for earthed neutral system.

టెండర్లు 25—3—58 మ. 12 గం.కు తెరవబడును.

టెండరు ఫారములు స్టోర్సు కంట్రోలర్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్), గార్డెన్‌రీచ్, కలకత్తా—24 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 2 (వాపసు చేయబడదు) బయటవూళ్ల వరములకైనచో ఆయువకు సరసరి మణిఆర్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరములకైనచో కలకత్తా, గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే, చీఫ్ కాషియరుకు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనరాదు.

ఈ రైల్వే కంట్రాక్టర్ల అప్రూవుడు జాబితాలో లేని ఫరములు చీఫ్ కాషియర్‌కు రు. 270/— ధరావతు సొమ్ము డిపాజిటు చేసి, సదరు రశీదున్ను, సర్యైన ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్టున్ను టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. స్టోర్స్ కంట్రోలర్ వద్ద ఇదివరకే రు. 1,000 పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవుడు కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరం లేదు.

స్టోర్స్ కంట్రోలర్.

## సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

1958—59 సం. కు వెలుగోడు పంచాయతికి యీ క్రిందివాటిని సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 3—3—58 తేదీ సా. 5 గంటల వరకు ఆఫీసులో తీసుకోబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. కిరసనాయిల్ సప్లయి చేయుటకు.
2. పెట్రొమాక్సు లైట్లు సప్లయి చేసి వెలిగించుటకు. లేదా పెట్రొమాక్సులైట్లు నూనెతో సహా సప్లయి చేసి వెలిగించుటకు.

1958—59 సం. కు సంత మార్కెట్, బస్సుస్టాండు, పశు వధశాలపైన ఫీజు వసూలు చేసుకునే హక్కు 4—3—58 తేదీన వేలం వేయబడును.

ఎ. ఈశ్వరయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
వెలుగోడు పంచాయతి, కర్నూలు జిల్లా.

(3 వ పేజీ తరువాయి)

లను ఎదుర్కొనవలసి వుంటారని వీరు హెచ్చరించారు.

1950 నవంబరులో కొరియా యుద్ధం సందర్భంగా 2,00,000 మంది చైనీస్ వలంటీర్లు ఉత్తర కొరియా మీదుగా చొరబడి దక్షిణ కొరియావరకు వచ్చారు. కాని 1951 ఏప్రిల్ నాటికి 38 వ అక్షాంశ రేఖవరకు వెనుకకు నెట్టివేయబడ్డారు. 1951 జూన్‌లో యుద్ధ విరమణకు ఒప్పందం జరిగింది. 1953 జులైలో సంతకాలు జరిగిన యుద్ధ విరమణ ఒడంబడిక యిప్పటికీ అమలున వుంది.

### ఇండియా వైఖరికి ఆమోదం

యూరప్‌లోను, ఆసియాలోను రేడియో తరంగ చోదితములైన రాకెట్ స్థావరాల ఏర్పాటుకు వ్యతిరేకంగాను, మారణాస్త్ర విముక్తమైన శాంతి మండలం విస్తృతికి ఇండియా చేసిన ప్రతిపాదనలతో చైనా, ఉత్తర కొరియాలు ఏకీభవిస్తున్నవని ఈ ప్రకటన తెలుపుతున్నది. జపాన్ యిప్పటికీ అనుసరిస్తున్న అమిత్ర వైఖరిపట్ల సంతాపం వెలిబుచ్చింది. ఫార్మోజాలో అమెరికా ఆక్రమణను నిరసించింది.

### కొరియాలో అమెరికన్ బలాలు

కొరియా, అమెరికాల మధ్య జరిగిన సమష్టి రక్షణ ఒడంబడికనుబట్టి, మిత్రరాజ్య సమితి ఆదేశంనమైన అమెరికన్ బలాలు యింకా కొరియాలో వున్నవని, యివి తప్పితే సమితి బలాలు యించుమించుగా అక్కడ ఒక టర్కిష్ నివాహం, సయామీస్ నివాహం మాత్రమే వున్నవనీ ఒక అమెరికన్ అధికార వర్గంవారు అన్నారు.

ఆంధ్రప్రభ
1958 ఫిబ్రవరి 21, శుక్రవారం

## "తమిళ రాజ్యం"

ఇరవదో శతాబ్దం ఉత్తరార్థం నడుస్తున్న ఆధునిక ప్రపంచంలో భారత ప్రజలను ఆర్య, ద్రావిడ జాతులుగా పరిగణించి ఇండియాను ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించాలి అనడమే వాస్తవిక పరిజ్ఞాన శూన్యతకు చిహ్నమైతే, కేవలం ఒక ప్రాంతానికి చెందిన భాషను పురస్కరించుకుని తమిళనాడును స్వతంత్ర రాజ్యంగా నిర్మించవలెనన్న చిత్తవృత్తి ఉన్మాద లక్షణమే.

ద్రావిడ కజగం, ద్రావిడ మున్నేట్ర కజగాలు కాక, మద్రాసు రాష్ట్రంలో ఇటీవల కొత్తగా తలయెత్తిన "నం తమిళర్" పార్టీ నాయకుని ప్రకటన ననుసరించి ఆ పార్టీ స్థాపించదలచిన "స్వతంత్ర తమిళరాజ్యం" ఇండియాలోని తమిళ ప్రాంతానికి మాత్రమే పరిమితం కాదు; దక్షిణంగా సింహళ ద్వీపంలో కొంత భాగం వరకు, ఉత్తర దిక్కున ఆంధ్ర ప్రదేశ్‌లోని తిరుపతివరకు కూడా స్వతంత్ర తమిళరాజ్యం విస్తరించాలట!

అనామకుల నోట వెలువడిన ఇట్టి వాదానికి బుద్ధిమాంద్యమో, చిత్తవిభ్రమమో కారణంగా భావించవచ్చు. అయితే, కొత్తగా అవతారం దాల్చిన "నం తమిళర్" పార్టీలో నల్గురైదుగురు శాసన సభ్యులు కూడా చేరి వుండడంచేత ఇట్టి ప్రకటలను ఆకాశరామన్నల అవ్యక్త ప్రలాపాలుగా పాటించడానికి వీలు లేదు.

కుల, మత వైషమ్యాల వల్ల దేశానికి వాటిల్లిన చేటును నేటివరకు అనుభవిస్తూనే వున్నాము. భాషాభిమానమో, ప్రాంతీయాభిమానమో పెచ్చరిల్లి తలలు వెయ్యడంచేత జాతీయతకు జరుగుతున్న హానిని కళ్లారా కాంచుతూనే వున్నాము. భాషా విషయంలో సంకుచిత మనస్తత్వం ప్రతిభావంతులను సయితం ఎట్టి పెడదారులు పట్టించగలదో ప్రత్యక్షంగా చూస్తూనే వున్నాము.

ఆర్థిక, సాంఘికాది బహుముఖ దేశాభ్యుదయానికి రాజకీయ స్వాతంత్ర్యం ఆధారమైతే, స్వాతంత్ర్య పరిరక్షణకు జాతి సమైక్యత ప్రాణప్రదం. పంచవర్ష ప్రణాళికలద్వారా మనం సాధించ దలచిన ఆర్థికాభ్యుదయమేమి, సమతా సిద్ధాంతంపై మనం నెలకొల్పనెంచిన నవ సమాజనిర్మాణమేమి జాతీయైక్యత లేనినాడు ఆకాశ కుసుమాలు కాగలవు. అందుచేత, దేశ సంక్షేమాన్ని కాంక్షించేవారంతా జాతి సమైక్యతకు భంగకరమైన ఉద్యమాలను ఎంతమాత్రం ప్రోత్సహించరాదు.

అంతేకాదు; ప్రాంతీయ భాషలు ప్రాతిపదికగా ఇండియాలో ప్రత్యేక స్వతంత్ర రాజ్యాల నిర్మాణాన్ని గురించి కలలు కాంచే బుద్ధిమంతులు కాలగతిని, వర్తమాన ప్రపంచవైఖరులను గుర్తించడం లేదు. ప్రపంచంలో ఇదివర కెన్నడూ కని విని ఎరగని అపూర్వ వైజ్ఞానిక పరిశోధనల ఫలితంగా మానవుని చంద్రమండల యాత్రకు సన్నాహాలు జరుగుతున్న రోజులలో అశేష భూమండలమే సంకుచితమైపోతున్నది. దేశాలకు, జాతులకు, విజ్ఞానాలకు సంబంధించిన పూర్వయుగపు విలువలు తల్లకిందులౌతున్నవి. చిన్న రాజ్యాల మనుగడ అనుదినగండంగా పరిణమిస్తున్నది. మరికొంతకాలంలో ఏదో ఒక స్వరూపంలో ప్రపంచ రాజ్యమే రూపొందగల సూచనలు పొడకట్టుతున్నవి. ఇట్టి పరిస్థితులలో ప్రాంతీయ భాషలు ఆధారంగా స్వతంత్ర రాజ్యాలను నిర్మించాలనడం హాస్యాస్పదంగా తోచడం సహజమే.

అయితే, హాస్యాస్పద మన్నంత మాత్రాన జాతీయతకు వేరుపురుగులైన విచ్ఛిన్న కర శక్తులపట్ల ఉపేక్ష వహించరాదు. "నం తమిళర్" పార్టీ వారి స్వతంత్ర తమిళరాజ్య నిర్మాణం దేశసమైక్యతకు హానికరమే కాక, సింహళలో కూడా వారు భాగం కోరడంచేత సింహళదేశీయులలో అపోహలకు కారణం కాగలదు. సింహళం వంటి చిన్న దేశాన్ని ఇండియా ఏనాడైనా మింగి వెయ్యవచ్చునని—నిరాధారంగానే కావచ్చు—సింహళీయులలో కొందరికివరకే అపోహాలపాలైన సంగతిని ఈ సందర్భంలో విస్మరించలేము. అందుచేతనే, "నం తమిళర్" పార్టీ లక్ష్యం ఎంత హాస్యాస్పదమైనా, దానిని కేవలం పగటికలగా తోసిపుచ్చక, సింహళంవంటి ఇతర దేశాల భూభాగాలను వేనినీ ఇండియా ఎంతమాత్రం కాంక్షించడం లేదని ప్రధాని నెహ్రూ మొన్న పార్లమెంటులో స్పష్ట పరిచారు.

సింహళంలోని ప్రధాన దినపత్రికలలో నొకటియైన "సిలోన్ డైలీ న్యూస్" తన సంపాదకీయంలో ఇండియా ప్రధాని ప్రకటనకు నేడు సంతోషం వెలిబుచ్చడమే నెహ్రూ ప్రకటన అత్యంత సమయోచిత మనడానికి నిదర్శనం.

పై సింహళ పత్రిక వ్రాసినట్టు మతం, చరిత్ర, సంస్కృతి సంప్రదాయం మొదలైన వానిచే అనేక శతాబ్దాలుగా అన్యోన్య బాంధవ్యాన్ని నెలకొల్పుకున్న ఇండియా, సింహళ దేశాల మైత్రి మరింత బలపడడానికి, ప్రధాని నెహ్రూ ప్రకటన సహాయకారి కాగలదు.

## ఆవడిలో పాలిటెక్నిక్ కేంద్రం

### సర్ ఐవన్ స్టెడ్‌ఫర్డ్‌చే శంకు స్థాపన

మద్రాసు, ఫిబ్రవరి 19—మద్రాసుకు 15 మైళ్ల దూరంలోని ఆవడిలో మురుగప్ప చెట్టియార్ మెమోరియల్ పాలిటెక్నిక్ సంస్థకు బిల్డింగ్‌హోంలోని ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ చైర్మన్ సర్ ఐవన్ ఏ. ఆర్. స్టెడ్‌ఫర్డ్ శంకుస్థాపన చేస్తూ, అధునాతనమైన ఈ కాలంలో సాంకేతిక శిక్షణకు ఎక్కువ ఆవశ్యకత కలదని పేర్కొన్నారు.

బ్రిటిష్ అణుశక్తి పరిశీలక సంఘంలో కూడా సభ్యత్వం కల సర్ ఐవన్ స్టెడ్‌ఫర్డ్ (శ్రీ ఏ. ఎం. ఎం. మురుగప్ప చెట్టియార్ ఈ సంస్థను స్థాపించడంలో చూపిన పూనికను, ఔదార్యాన్ని ప్రశంసించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన మద్రాసు యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ దేశంలో పరిశ్రమల అభివృద్ధికి పాలిటెక్నిక్‌లు అవసరమన్నారు. శ్రీ మురుగప్పచెట్టియార్ ప్రశంసిస్తూ, కీర్తిశేషులైన తన తండ్రి దివాన్ బహదూర్ మురుగప్ప చెట్టియార్ జీవించి వున్నప్పుడే ఏ. ఎం. ఎం. ఛారిటీస్ ట్రస్టు ఏర్పాటు చెయ్యబడినదని, దాని నుంచే ఈ సంస్థ నెలకొల్పబడుతున్నదని, సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్‌లలో శిక్షణ నిచ్చే ఈ సంస్థను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించవలసి అన్నారు. సమావేశం శ్రీ ఎం. వి. అరుణాచలం వందన సమర్పణతో ముగిసింది.

## కర్నూలులో మహిళా కళాశాల

### స్పెషల్ ఆఫీసర్ నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 20—కర్నూల్‌లో మహిళా కళాశాలను స్థాపించడానికి సంబంధించిన వ్యవహారాలను నిర్వహించడానికి ఒక స్పెషల్ ఆఫీసరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.

గుంటూరులోని మహిళా కళాశాలకు చెందిన కుమారి కె. సరోజినీ మూర్తి 1 వ తేదీన స్పెషల్ ఆఫీసర్ పదవిని స్వీకరిస్తారు. కర్నూలులో వచ్చే విద్యా సంవత్సరంనుంచి ఈ మహిళా కళాశాల ప్రారంభింపబడగలదు.



సడలించదగు నిర్బంధాలు

జోనల్ పద్ధతివల్ల ఆంధ్రనుంచి సన్నబియ్యాన్ని స్వేచ్ఛగా రవాణా చెయ్యడానికి వీలుకావడంలేదని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారన్నారు

## ఫిరోజ్ గాంధి వెల్లడించిన రహస్యం

(1 వ పేజీ తరువాయి)

అందుకు అనుసరించిన పద్ధతులను ప్రభుత్వం పూర్తిగా ఖండించిందని ఈ బేరం చెడ్డగా, అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా జరిగిందనే విషయంలో విభిన్నాభిప్రాయానికి ఎంతమాత్రం అవకాశంలేదని కూడా హోంమంత్రి అన్నారు.

అధికారంలో వున్న రాజకీయ పక్షానికి చెందిన సభ్యులు, తాముగా ముందుకు వచ్చి ప్రభుత్వం చేసిన తప్పులను, చర్యలను విమర్శిస్తూ, వెంటనే దర్యాప్తు జరగాలని కోరడమనేది మరే దేశపు రాజకీయ చరిత్రలోను జరిగి వుందని పండిట్ పంత్ అంటూ, కాంగ్రెసు పార్టీ పకడ్బందీగాను, జాగ్రత్తగాను వుంటున్నదనే నమ్మకం ఈ విధంగా ప్రజలకు కలగడానికి వీలు కలిగిందని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ డిప్యూటీ నాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ మాట్లాడుతూ మరింతగా దర్యాప్తులు కొనసాగించడానికి పార్లమెంటరీ కమిటీ, లేదా కమిటీలు శాశ్వతంగా పనిచేస్తూ వుండాలన్నారు. శ్రీ ఫిరోజ్‌గాంధి సభవారికి చెప్పిన విషయాలు విన్న తరువాత, మాజీ ఆర్థిక మంత్రి "తన శాఖలో ఏమి జరుగుతున్నదీ తనకు తెలియదని చెప్పుకొనడానికి అవకాశంలేదు" అని చెప్పారు.

న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్‌కు శ్రీ హరిదాస్ ముంద్రాతో కొన్ని సంబంధాలు కలవని ప్రొఫెసర్ ముఖర్జీ చేసిన రిమార్కులను మంత్రి శ్రీ సేన్ వెంటనే ఖండించారు. ఈ విషయంలో పరిశీలించదగిన కొంత సమాచారం "తమవంటి వారి దగ్గర వుందని" కూడా ప్రొఫెసర్ ముఖర్జీ అన్నారు.

బొంబాయి స్వతంత్ర సభ్యుడు శ్రీ పి. కె. ఖాదిల్కర్, ముంద్రా వ్యవహారంతో పొందిన "కుదుపు"తో ప్రభుత్వం భవిష్యత్తులో అనుసరించే విధానాలలో పైనా మెలుకువ, విజ్ఞత కలిగి వ్యవహరించాలని ఆయన అన్నారు. ఆటార్నీ జనరల్, మొత్తం కేసును ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శినుంచి ఆర్థికమంత్రి మీదకు తిప్పడానికి శ్రద్ధ చూపారని ఆరోపించారు. ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి తరఫున వాదించిన శ్రీ కె. యం. మున్షీ కూడా ఆర్థిక మంత్రిమీదనే నెపం మోపారన్నారు. ప్రభుత్వ విధానాలమీద కమీషన్ చేసిన వ్యాఖ్యానాలను సర్వత్రా ఆమోదించరాదన్నారు. దేశంలోని కొన్ని వర్గాలు ఈ ముంద్రా వ్యవహారాన్ని సాకుగా తీసికొని కేవలం శ్రీ ముంద్రా గుట్టు బయట పెట్టడమేకాక, మొత్తంగా ఆర్థికశాఖను, జాతీయం చేయబడిన జీవిత భీమా కార్పొరేషన్‌ను అల్లరి చేయడానికి ప్రయత్నిస్తున్నవన్నారు. మంత్రివర్గంలోనివారు, కాంగ్రెసువారులు కొందరు జీవిత భీమా జాతీయకరణను బహిరంగంగానే కాదంటున్నారన్నారు.

చాగ్లా కమిషన్ నివేదికపై లోకసభ చర్చలో చివరి సభ్యుడుగా శ్రీ అశోకమెహతా (పి.ఎస్.పి.) పాల్గొంటూ జీవిత భీమా కార్పొరేషన్ నెలకొల్పబడిననాటినుంచి పెట్టిన పెట్టుబడుల నన్నింటిని దర్యాప్తు చేయించడం యిప్పుడు తెలియ వచ్చిన వానినిబట్టి అవసరమవుతున్న దన్నారు. ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేనందునే ఈ విషయంలో ఇంతగా తప్పులు జరిగాయన్నారు. ప్రయివేటు రంగం అనేది కొనసాగనిచ్చినంతవరకు జీవిత భీమా కార్పొరేషన్ ద్వారా దీర్ఘకాలపు నిధులు దానికి సప్లయి కావలసి వుంటుం దన్నారు.

### డెంటల్ పోస్టర్ పోటీలు

బొంబాయి, ఫిబ్రవరి 20—అఖిల భారత డెంటల్ పోస్టర్ పోటీ ఆల్ ఇండియా డెంటల్ ఎసోసియేషన్ యొక్క డెంటల్ హెల్త్ కౌన్సిల్ వారిచే ఏర్పరచబడిన 1958 అఖిల భారత డెంటల్ పోస్టర్ పోటీ డిసెంబరుతో ముగిసింది. నాలుగు సెక్షన్లలోను 157 ఎంట్రీలు చేరినవి. ప్రముఖ వ్యాపారస్థులును, ఆల్ ఇండియా డెంటల్ ఎసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ హెచ్. డి. మర్చంటును, ఈ ఎసోసియేషన్ యొక్క డెంటల్ హెల్త్ శాఖ చైర్మన్ డాక్టర్ ఎఫ్. ఎన్. మెహతాయును జడ్జీలుగా ఉన్నారు. ఈ పోటీకి జియోఫ్రీ మేనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌వారు ఒక ఫౌరాన్స్, ఎనాసిన్, కోలినాస్ ట్రోఫీని వాటి వలె రూపాలతోబాటు బహూకరించారు. కౌన్సిల్ పోషకులచే అనేక ఇతర ప్రైజులు కూడ బహూకరింపబడినవి. నేడు జరుగుచున్న 13 వ అఖిల భారత దంత వైద్య సమావేశమునందు బొంబాయి ప్రభుత్వ ఆరోగ్య ఉపమంత్రి అయిన డాక్టర్ ఎస్. ఎస్. వైలాన్‌గారిచే ఈ బహుమతులు పంచిపెట్టబడునవి.

## ముంద్రాను జామీనుపై విడుదల చేయించడానికి 'అనంతకోటి ఉపాయాలు'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19— హరిదాస్ ముంద్రాను జామీను మీద విడుదల చేయాలని కోరుతున్న పిటిషన్‌పై తీర్పు ఇచ్చే లోగా, తాత్కాలిక జామీను మీద విడుదల చేయాలని అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ రామేశ్వర్ దయాళ్ కోర్టులో నేడొక దరఖాస్తు దాఖలు చేయబడగా బెయిల్ ఇవ్వడానికి వీలు లేనంతగా ముద్దాయిపై గల నేరాలను గురించిన వివరాలను 24 గంటల లోగా తనకు దాఖలు చేయవలసిందిగా అడిషనల్ సెషన్స్ జడ్జి ఉత్తరువు చేశాడు.

ముద్దాయిని జామీను మీద విడుదల చేయడానికి నిరాకరిస్తూ స్థానిక మేజిస్ట్రేటు జారీ చేసిన ఉత్తరువును రద్దు చేయాలని కోరుతూ, ముద్దాయి తరఫున దాఖలు చేయబడిన రివిజన్ పిటిషన్‌పై ఉభయ వర్గాల వాదనలను ఒక గంట [illegible] తరువాత, ఆ పెటిషన్‌పై తన నిర్ణయాన్ని రేపు ప్రకటించగలనని అడిషనల్ సెషన్స్ జడ్జి చెప్పారు.

కోటీశ్వరుడైన హరిదాస్ ముంద్రా నిన్న ఉదయం ఢిల్లీలోని ఒక హోటల్‌లో వుండగా అరెస్టు చేయబడిన సంగతి పాఠకులకు విదితమే.

నేడు అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టులో ముద్దాయి తరఫున వాదించిన న్యాయవాది ముద్దాయి శిష్టాచార సంపన్నుడని, అందుచేత జైలులో ఆయనకు చాలా ఇబ్బందిగా వున్నదని చెబుతూ, ఈ కారణం చేత జామీను పిటిషన్‌పై తుది నిర్ణయం జరిగేలోగా తాత్కాలికంగా జామీను మీద విడుదల చేయాలని కోరాడు. ఈ కోర్కెను జడ్జి నిరాకరిస్తూ, వివరాలన్నీ తనకు నివేదించడానికి ప్రాసిక్యూషన్ వారికి మరొక24 గంటలు గడువు ఇవ్వడం చాలావ్యవధి కాజాలదని, అందుచేత తాత్కాలికంగా జామీను ఇవ్వడం ఎంతమాత్రం వాంఛనీయం కాదని, అందువల్ల అనవసరమైన చిక్కులు రాగలవని చెబుతూ, జామీను నిరాకరిస్తూ మేజిస్ట్రేటు జారీ చేసిన ఉత్తరువును రద్దు చేయాలన్న పిటిషన్ పైనే 24 గంటలలోగా తుది నిర్ణయం చేయవచ్చునని అన్నాడు.

### విరగబడిన జనం

ముంద్రాను చూడాలన్న ఆకాంక్షతోను, వాదనలను వినాలన్న కుతూహలంతోను నేడు అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టుకు విశేషంగా జనం విరగబడ్డారు. అయితే, విచారణకు ముద్దాయి హాజరుపరచబడనందున ప్రేక్షకులు చాలా ఆశాభంగం చెందారు.

ముద్దాయి తరఫున వాదించిన న్యాయవాదుల జట్టుకు రామ్‌లాల్ ఆనంద్ నాయకత్వం వహించాడు.

పోలీసులు దాఖలు చేసిన మొదటి కాగితంలో మోసం, ఫోర్జరీ నేరాలు మాత్రమే ఆరోపించబడినవని, ఈ నేరాలకు బెయిల్ ఇవ్వరాదని ఎక్కడాలేదని ముద్దాయి తరఫున న్యాయవాదుడు వాదించారు. ఇలాంటి నేరాలు ఆరోపించబడిన ముద్దాయిలను జామీనుమీద విడుదలచేయవచ్చునని నిరూపించడానికి అనేక కేసులను వారు ఉదహరించారు.

ముద్దాయి తరఫు న్యాయవాదుల కోర్కెను ప్రతిఘటిస్తూ, పోలీసులకు ఇవ్వబడిన గడువు చాలా తక్కువని, ఇంకా వ్యవధి నివ్వాలని ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాది హెచ్. ఆర్. ఖన్నా అన్నాడు. ఉభయ పక్షాల వాదనలను విన్న తరువాత తన నిర్ణయాన్ని రేపటివరకు అడిషనల్ సెషన్స్ జడ్జి వాయిదా వేశాడు.

### జామీనుపై విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—50 వేల రూపాయలకు రెండు పూచీకత్తులు, లక్ష రూపాయలకు సొంత పూచీకత్తు ఇచ్చినట్టయితే ముద్దాయిని జామీనుమీద విడుదల చేయవచ్చునని నేడు అడిషనల్ సెషన్స్ జడ్జి ఉత్తరువు చేయగా, ఆ ప్రకారం ధరావతులు చెల్లించబడినందున శ్రీ ముంద్రా జామీనుపై విడుదల చేయబడినారు.

ముద్దాయిని ఇప్పుడు విడుదల చేయడంవల్ల కేసు దర్యాప్తుకు ఆయన అవరోధం కలిగించగలడని ఇప్పుడే అనుకోవడానికి వీలులేదనే కారణంతో ఆయన విడుదలకు ఎలాంటి షరతులు అక్కరలేదని సెషన్స్ జడ్జి అన్నారు.

### బి. ఐ. సి. అతిథి గృహం సోదా

కాన్పూర్, ఫిబ్రవరి 19—కాన్పూర్ వచ్చినప్పుడల్లా హరిదాస్ ముంద్రా వుంటూ వుండే బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ అతిథి గృహం తాళాలను పోలీసులు బద్దలు కొట్టి, ఆ గదిని సోదా చేసి అనేక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు చైర్మన్ ముంద్రాయే నన్న సంగతి పాఠకులకు విదితమే.

గత వారమే ఈ సోదాలు జరపడానికి ఢిల్లీ నుంచి ప్రత్యేక పోలీసు దళం ఇక్కడికి వచ్చింది. కాని, అతిథి గృహం తాళపు చెవులు ముంద్రావద్ద వున్నందున, ఇంతవరకు వారు వేచివుండవలసి వచ్చింది. అయితే ఈ గదికి పోలీసు దళం ఇంత వరకు కావలాకాస్తూనే వుంది. బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌కు రిసీవర్‌గా నియమించబడిన హెచ్. సి. ఖన్నా నిన్న దరఖాస్తు పెట్టుకోగా, ఈ గది తాళాలు పగులగొట్టడానికి కాన్పూర్ సివిల్ జడ్జి నిన్న అనుమతి నిచ్చాడు. తాను, కంపెనీ డైరెక్టరు వుండగా తాళాలు బద్దలు కొట్టవచ్చునని ఉత్తరువులో జడ్జి పేర్కొన్నాడు.

ఆ ప్రకారమే నేడు జడ్జి, కంపెనీ డైరెక్టరు హాజరైవుండగా, గది తాళాలు కొట్టబడగా పోలీసులు సోదా జరిపి తమకు కావలసిన పత్రాలు స్వాధీనపరచుకొని, ఆ గదిని కంపెనీ డైరెక్టర్‌కు అప్పగించారు.

## డిటెన్యూల కేసుల పరిశీలన

### సలహాసంఘం నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 20—డిటెన్షన్ చట్టంలోని మూడవ సెక్షన్‌కింద డిటెయిన్ చేయబడినవారి కేసులను పరిశీలించేందుకై ఒక సలహా సంఘాన్ని నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. చంద్రారెడ్డిగారు ఈ బోర్డు చైర్మన్. జస్టిస్ శ్రీ ఎ. శ్రీనివాసాచారి, అడ్వకేట్ శ్రీ ఆర్. వి. రామారావుగార్లు బోర్డు సభ్యులు.

## రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

### పెట్టుబడికింద 7½ లక్షలు కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 20—స్టేట్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు పెట్టుబడికింద కంటింజెన్సీ నిధినుంచి ఏడున్నర లక్షలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. 1958 మార్చి వ తేదీలోగా తన కెప్పుడు ఎంత అవసరమైతే అంత మొత్తాన్ని ఈ నిధినుంచి కార్పొరేషన్ తీసుకొనవచ్చు. సరిగా ఎంత మొత్తాన్ని కార్పొరేషన్ తీసుకుంటే ఆ మొత్తంమీదనే నూటికి 5 వంతులు చొప్పున వడ్డీని కార్పొరేషన్ చెల్లించవలసి వుంటుంది.

ఉత్తర ప్రదేశ్‌లోని కార్మిక సంక్షేమ కేంద్రాలను 55 నుంచి 71 వరకు పెంచడానికి నిర్ణయించబడింది.

## తెలంగాణాలో టోలుగేటు పన్ను రద్దుకు పరిశీలన

### త్వరలోనే కమిటీని నియమించగలమని ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి ప్రకటన

### లారీలపై పన్నుల రేట్లను హెచ్చించే బిల్లుకు ఆంధ్ర అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 20—

మోటారు బండ్ల పన్నుల చట్టం సవరణ బిల్లుపై అసెంబ్లీలో నిన్న జరిగిన చర్చకు ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సమాధాన మిస్తూ, తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలోను టోలుగేటు పన్నులను రద్దుచేసే సమస్య గురించి పరిశీలించడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక కమిటీని నియమించగలదని వెల్లడించారు.

తెలంగాణా ప్రాంతంలో లారీలపై పన్నుల రేటును హెచ్చించే బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నిన్న సాయంకాలం ఆమోదించింది.

మద్రాసు మోటారు బండ్ల పన్నులచట్టాన్ని తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేయడానికి ఈ సవరణ బిల్లు ఉద్దేశింపబడింది. ఈ బిల్లు ఫలితంగా తెలంగాణా ప్రాంతంలో లారీలపై గల పన్నుల రేట్లు హెచ్చింపబడగలవు.

ఈ బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధాన మిచ్చిన తర్వాత ఆ బిల్లును అసెంబ్లీ ఆమోదించింది. ఈ బిల్లుకు ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన సవరణలలో కొన్ని నిరాకరించబడినవి; మరికొన్ని ఉపసంహరించుకొబడినవి.

రెండు సవరణలపై ప్రతిపక్షంవారు వోటింగ్ కోరారు. ఆ సవరణలు రెండింటిపై వోటింగ్ జరుగగా వీగిపోయినవి.

మద్రాసు నుంచి రాజ్యసభ బై—ఎలెక్షన్‌కు కాంగ్రెసు తరఫున పోటీచేయడానికి జి. ఆర్. రాజగోపాలన్, యస్. సి. కరయాలర్, టి. యస్. అవినాశిలింగం చెట్టి, యస్. యమ్. లింగం, ఆర్. వరమేశ్వరన్‌లను కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు నిర్ణయించింది.

## హైదరాబాద్‌కు శ్రీ అల్లూరి ఆగమనం

హైదరాబాద్, ఫిబ్రవరి 20—అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు ఢిల్లీనుంచి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

శ్రీ రాజుగారు ఇక్కడ ఆస్పత్రిలో పరీక్ష నిమిత్తం ప్రవేశించారు. కొన్ని రోజులవరకు పూర్తి విశ్రాంతి తీసుకోవలసిందిగా ఆయనకు సలహా యివ్వబడింది.

నేడు యిక్కడ జరగవలసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం వాయిదా వేయబడింది.

ఆ కమిటీ వచ్చే సమావేశం తేదీలు తర్వాత ప్రకటించబడగలవని సంయుక్త కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావుగారు తెలియజేశారు.

## లోకసభ చర్చ

(4 వ పేజీ తరువాయి)

లనే సూచనను గురించి ప్రస్తావిస్తూ పబ్లిక్ రంగాన్ని ఇలా పెంచి, నిర్వహించడానికి తగిన సిబ్బంది ప్రభుత్వానికి లేదన్నారు. భీమా కార్పొరేషన్ అనుభవం దృష్ట్యా ఈ విషయంలో జాగ్రత్తగా ముందడుగు వేయా లన్నారు. భీమా కార్పొరేషన్ పెట్టుబడుల విధానాన్ని గురించి ప్రభుత్వం యిప్పటికైనా తన నిర్ణయాలను స్పష్టంగా వెల్లడించా లన్నారు.

### జాతీయకరణ సూత్రాలు

శ్రీ యం. ఆర్. మసాని (స్వతంత్ర—బీహారు) భీమా కార్పొరేషన్, ప్రభుత్వం పాటించాలంటూ చాగ్లా కమిషన్ నిర్ణయించిన సూత్రాలను ప్రభుత్వం పాటించనందుకు విచారాన్ని వ్యక్తం చేస్తున్న సవరణను ప్రతిపాదించారు. చట్టబద్ధంగా ఏర్పడిన సంస్థల స్వతంత్రాధికారాలను ప్రభుత్వం తగ్గించి వాని నొక ఫార్సుగా తయారుచేసినదని విమర్శించారు. ఈ కార్పొరేషనులకు ఐ. సి. ఎస్. ఆఫీసర్లను నియమించడాన్ని నిరసించారు. ఆర్థికశాఖ కార్యదర్శినే భీమా కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా కొంతకాలం వుంచినందునే, ఆ తరువాత కొత్తవారిని (శ్రీ కామత్‌ను) విడిగా నియమించినా చివరకు ఆయన ఆర్థిక శాఖకు డిప్యూటీగా వ్యవహరించాడన్నారు. మంత్రులు రాజకీయవేత్తలు తాము చేయవలసిన నిర్ణయాలను పైవారికి వదిలివేసినట్టుగానే ఈ ఆఫీసర్లు కూడా కిందివారు పైవారివేపు చూసే అలవాటు వచ్చిందన్నారు. ఈ విధంగా వ్యక్తి ప్రాబల్యపు వాతావరణం ఏర్పడుతున్నదని, అందువల్లనే ఇలాంటి వ్యవహారాలు జరగడానికి వీలు కలిగిందన్నారు. భీమా వ్యాపారమివ్వగలమనే కంపెనీలలో భీమా కార్పొరేషన్ నిధులు పెట్టుబడి పెట్టడమనేది చట్టవిరుద్ధం, సిద్ధాంత విరుద్ధం కాగలదన్నారు. కనకనే చాగ్లా కమిషన్ నిర్ణయించిన సూత్రాలను ప్రభుత్వం ఆమోదించాలన్నారు.

శ్రీ టి. ఎన్. సింగ్ (కాంగ్రెసు—యు.పి.) జాతీయం చేయబడిన సంస్థలమీద ప్రభుత్వానికి పార్లమెంటుకు కంట్రోలు ఎంతవరకు వుండాలనేది నిర్ణయించాలని ఇంతవరకు పార్లమెంటు ఈ విషయాలను గురించి యోచించలేదని అంటూ క్రమ విరుద్ధంగా పెట్టిన పెట్టుబడులను గురించి సరైన విచారణ జరగలేదని ప్రధాని చేసిన ప్రకటనతో ఏకీభవిస్తున్నామన్నారు. అధికారుల విషయంలో కొన్ని సంప్రదాయాలను పాటించవలసి వుంటుందన్నారు.

డాక్టర్ సుశీలా నయ్యర్ (కాంగ్రెసు—యు.పి.) మంత్రులు రాజీనామా చేయగా ఆఫీసర్లు అలా వుండిపోవడమనేది జరగరాదన్నారు. ఈవ్యవహారానికి కొందరు వ్యక్తులు బాధ్యులని చాగ్లా కమిషన్ చెబుతున్నదని, అయితే ఆ బాధ్యత ఎవ్వరికి ఎంతగా వున్నదో కూడా నిర్ణయించా లన్నారు.

శ్రీ ఉమాచరణ్ పట్నాయక్ (స్వతంత్ర—ఒరిస్సా) దేశ విభజన జరిగిననాటినుంచి ముంద్రా కంపెనీల వ్యవహారాల వంటివి పెక్కులు జరిగాయని, వానిలో ప్రభుత్వానికి కోట్లకొలది రూపాయలు నష్టం వచ్చిందని, వీటన్నింటి వెనక కొందరు ఆఫీసర్లు, వారి ఒప్పందం ప్రధానంగా వుందని, కనక వాటన్నింటిని దర్యాప్తు చేయిస్తే పెక్కు విషయాలు వెల్లడి కాగలవన్నారు. కొన్ని ఉదాహరణలు చెబుతూ ఆర్డినెన్సు స్టోర్సుకు కావలసిన ఎనిమిది—పది లక్షల పౌండుల సామానులను 1952 లో కంపెనీ కోరినట్టు ఒక్కొక్కదానికి ఆరు పౌనుల చొప్పున కాక, రహస్య సమావేశం తరువాత 7 పౌనుల 17 షిల్లింగుల చొప్పున కొన్నారన్నారు. హఠాత్తుగా నుగురు ముగ్గురు రిటైర్ అయిన బ్రిటిష్ ఆఫీసర్లతో 100 లేదా 200 పౌనుల పెట్టుబడిలో ఏర్పడిన ఒక కంపెనీ కూడా అప్పుడు తలెత్తినదన్నారు. చివరకు రక్షణశాఖ కార్యదర్శి ఈ కంపెనీకి ఆర్డరు యివ్వగా, సప్లయి జరిగిన ఆయుధాలు లోప భూయిష్ఠంగా వుండి, శత్రువులకుగాను, వానిని ఉపయోగించే వారికే ప్రమాదం కలిగించేవిగా చేతికి వచ్చాయని చెప్పారు.

డాక్టర్ ఎ. కృష్ణస్వామిగారు (స్వతంత్ర—మద్రాసు) ఆర్థిక మంత్రి, కార్యదర్శిని చాగ్లా కమిషన్ మరొక దఫా పిలిపించి పరీక్షించివుంటే మరికొన్ని విషయాలు తెలియవచ్చేవని అన్నారు. కాని ప్రముఖ న్యాయమూర్తి తన ముందు వున్న సాక్ష్యాన్నిబట్టి రెండు రకాల నిర్ణయాలకు వచ్చారని, అందులో ఒకరకం నిర్ణయాలతో ఎవ్వరికీ అభ్యంతరం లేదన్నారు. పోతే కమిషన్ సూచించిన సూత్రాలుమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. న్యాయమూర్తులు ఎంత గొప్పవారైనప్పటికీ విధానాలలో తుది నిర్ణయం పార్లమెంటుదే కాగలదన్నారు. ప్రయివేటు వ్యక్తులకు చెందిన సొమ్ము భీమా కార్పొరేషన్ ద్వారా ప్రయివేటు రంగంలోని కంపెనీలకు చెందటంలో ఆశ్చర్యం, అభ్యంతరం చెప్పవలసిందేమీ లేదన్నారు.

### మంత్రుల బాధ్యతలు

శ్రీ ఆర్. ఆర్. మొరార్కా (కాంగ్రెసు—రాజస్థాన్) ఏ విధంగా చూచినప్పటికీ భీమా కార్పొరేషన్ పెట్టుబడులు వ్యాపార ధోరణికి విరుద్ధంగా వున్నాయన్నారు. అధికారులంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ పటేల్‌కు శ్రీ ముంద్రా షేర్ల బ్యాంకులు డబ్బుకోసం తన పేరున వత్తిడి చేయకుండా చూడమని, "అనధికార రీత్యాను, అధికార రీత్యాను" పలుకుబడిని వినియోగించాలని కోరుతూ వ్రాసిన ఉత్తరాన్ని ఉదాహరిస్తూ, ఎంతో పరిచయం, సన్నిహితత్వం వుంటేనే కాని ఇలాంటి విజ్ఞప్తులతో కూడిన ఉత్తర ప్రత్యుత్తరాలు జరగవన్నారు.

శ్రీ ఎస్. సి. ఆంథోనీపిళ్లె (సోషలిస్టు—మద్రాసు) చాగ్లా కమిషన్ మంత్రుల బాధ్యతలను గురించి మాత్రమే చెప్పింది కాని ఆఫీసర్ల బాధ్యతలను స్పష్టం చేయలేదన్నారు. శ్రీ పటేల్‌ను బలికాగా వదిలివేశారని, శ్రీ కామత్, శ్రీ వైద్యనాథన్‌ల బాధ్యతలను మదింపువేయలేదని అన్నారు.

శ్రీ పి. టి. థానూపిళ్లె (కాంగ్రెసు—మద్రాసు) ఆర్థిక మంత్రిగా వుండి చురుకైన విధానాలు అనుసరించిన ప్రతి ఒక్కరూ ఆ పదవీభ్రష్టులు కావడం విచిత్రంగా వుందన్నారు. చాగ్లా కమిషన్ ముందు ప్రభుత్వాన్ని సమర్థించడానికి వెళ్లిన అటార్నీ జనరల్ చివరకు ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించి ప్రభుత్వ విధానాలమీద నిశితమైన వ్యాఖ్యానాలు చేశారని అంటూ వుండగా ప్రతిపక్ష సభ్యులు "కాదు—కాదు" అని అడ్డు తగిలారు. కొంతమంది పలుకుబడి జడ్జీమీద పనిచేశారని అంటూ వుండగా, ప్రతిపక్ష సభ్యులు మరింతగా అడ్డు తగిలారు.

## తిండిగింజల కొరత నివారణకు పెద్ద ఎత్తున చర్య

బొంబాయి అసెంబ్లీ బడ్జెట్టు సమావేశం ప్రారంభిస్తూ గవర్నర్ వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 17— బొంబాయి శ్రీ శ్రీప్రకాశ నేడు బొంబాయి శాసన సభ బడ్జెట్టు సమావేశం సందర్భంగా ఉభయ శాసన సభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ, బొంబాయి రాష్ట్రం నుంచి తిండిగింజల కొరతను రూపుమాపడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున పూనుకున్నదని అన్నారు.

ప్రధానమైన ఇరిగేషన్, తదితర పథకాలు నిర్ణీతకాలం కంటె ముందుగానే పూర్తి కావడం కోసం రాష్ట్ర ద్వితీయ ప్రణాళికలో మార్పులు చేయబడ్డాయని, అదనంగా 35 వేల కొత్త బావుల తవ్వకం, 28 వేల బావుల మరమ్మత్తు ద్వితీయ ప్రణాళికలో తక్కిన మూడు సంవత్సరాలలో జరుపబడుతుందని అన్నారు. దీనివల్ల రెండున్నర లక్షల ఎకరాల భూమి సాగు కాగలదని అన్నారు.

గవర్నర్ ప్రసంగించడానికి లేవబోయే ముందు సంయుక్త మహారాష్ట్ర సమితి, మహాగుజరాత్ జనతా పరిషద్‌లకు చెందిన ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. సంయుక్త మహారాష్ట్ర సమితి నిర్ణయం ప్రకారం నిన్న శ్రీ ఎస్. ఎం. జోషీ నుంచి ప్రతిపక్ష నాయకత్వం స్వీకరించిన శ్రీ ఉద్ధవరావ్ పాటిల్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, తమ వాకౌట్ గవర్నర్‌ను అగౌరవించడం కాదని, జనరల్ ఎన్నికల లోను, తర్వాత జరిగిన బై—ఎలెక్షన్‌ల లోను ప్రజలు సంయుక్త మహారాష్ట్ర నిర్మాణానికి అనుకూలంగా తీర్పిచ్చినప్పటికీ, ద్విభాషా రాష్ట్రాన్ని ప్రభుత్వం బలవంతంగా రుద్దుతున్నందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని అన్నాడు.

ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేస్తూ, సంయుక్త మహారాష్ట్ర, మహాగుజరాత్, రాష్ట్రాల నిర్మాణాన్ని కోరుతూ నినాదాలు చేశారు. తర్వాత ఆరుగురు సోషలిస్టు పార్టీ వలంటీర్లు కౌన్సిల్ హాలులో ప్రవేశించి, కౌన్సిల్ హాలు ద్వారం దగ్గర "సోషలిస్టు పార్టీ జిందాబాద్" మున్నగు నినాదాలు చేసినందుకు గవర్నర్ ప్రసంగానికి కొన్ని నిమిషాలపాటు అవరోధం కలిగింది. అసెంబ్లీ సిబ్బంది ఆ వలంటీర్లను తరిమివేశారు. స్పీకర్ శ్రీ ఎస్. ఎల్. శిలంగారు వలంటీర్లు ఎలా లోపలికి రాగలిగారో దర్యాప్తు చేయవలసిందిగా వుత్తరువులు చేశారు.

గవర్నర్ 45 నిమిషాల తన ప్రసంగంలోను రాష్ట్రంలో కౌలుదారీ సంస్కరణలు, సహకారోద్యమాభివృద్ధి, ప్రభుత్వం తలపెట్టిన పారిశ్రామాభివృద్ధిని గురించి వివరించారు.

పరిశ్రమాభివృద్ధి నిరుడు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 125 లైసెన్సు మంజూరు చేసిందని, దీని పెట్టుబడి 25 కోట్లు కాగలదని, దీనివల్ల 12 వేల మందికిపైగా ఉద్యోగాలు కల్పించబడుతాయని అన్నారు.

సహకార పద్ధతిని నెలకొల్పబడుతున్న ఆరు చక్కెర ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయి త్వరలో ఉత్పత్తి ప్రారంభించబడుతుందని అన్నారు. ఇలాటి తొమ్మిది ఫ్యాక్టరీలు ఇదివరకే పని ప్రారంభించాయని అన్నారు.

పరిపాలనలో అవినీతిని రూపుమాపడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు.

ఉభయ శాసన సభలు రేపు గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభిస్తాయి.

## పుటలను బట్టి పత్రికల ధర

ప్రతిపాదన వుపసంహరించుకోలేదని రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—నేడు రాజ్యసభలో పత్రికలకు పుటలను బట్టి ధర (ప్రైస్-పేజ్ షెడ్యూలు) నిర్ణయించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం వుపసంహరించుకోడం ఉచితమని కొందరు చేసిన సూచనకు సమాధానంగా సమాచార, ప్రచారశాఖా మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ అలా జరుగదన్నారు.

ప్రతిపాదించదలచిన ఈ షెడ్యూలు స్వరూప స్వభావాలను గురించి ప్రభుత్వమింకా ఆలోచిస్తూనే వుందని, పత్రికలకు సంబంధించిన వివిధ పక్షాలవారిని ఒక కొలికికి తీసుకురావడానికి ఇంకా ప్రయత్నిస్తూనే వుందని, కాని ఎప్పుడు ఈ షెడ్యూలు ప్రతిపాదించబడేదీ కచ్చితంగా చెప్పలేనని ఆయన అన్నాడు.

శ్రీ అమోలక్‌చంద్: ఈ విషయంలోగల చిక్కులు తొలగించుకుని త్వరలో నిర్ణయం జరగడానికి సభవారి సహాయం కూడా కోరుతారా?

డాక్టర్ కేస్కర్: ఆ చిక్కులు ఇక్కడ చర్చించదగినవి కావండీ. ఆ రంగానికి చెందిన వివిధ వర్గాల అభిప్రాయాలు తెలుసుకుని సమాధానం కలిగించవలసివుంది. పత్రికలకు సంబంధించిన వారిలో ఈ విషయమై తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నాయని ప్రభుత్వం ఎంతో జాగ్రతతో నిర్ణయం చేయవలసివుందని గడచిన సమావేశంలో తెలిపాను.

ప్రశ్న: ప్రస్తుతం సుప్రీం కోర్టులో విచారణలో వున్న వర్కింగ్ జర్నలిస్టు చట్టం, ప్రభుత్వం ఈ విషయంలో నిర్ణయానికి రావడానికి అడ్డుగా వుందా?

మంత్రి: లేదండీ.

శ్రీ కిషన్‌చంద్: పెక్కు ఇంగ్లీషు పత్రికలకు దేశ భాషల పత్రికలకు ప్రస్తుతం ధరలు చాలా తక్కువగా వున్నందున ప్రభుత్వం ఈ షెడ్యూలును ప్రతిపాదించకుండా వుపసంహరించుకోవలెచిందా?

మంత్రి: మీరు పత్రికల వర్గీకరణను గురించి అనుకున్నది సరికాదండీ. ప్రతి పత్రికకూ భిన్నాభిప్రాయం వుంది.

శ్రీ గోపీనాథ్ సింగ్: మీరు కోరినట్టు ఈ విషయంలో గరిష్ఠమైన సమ్మతికి ప్రభుత్వం ఎంతవరకు వేచివుండదలచిందండీ?

డాక్టర్ కేస్కర్: లేదీ చెప్పలేనండీ.

డాక్టర్ రామసుబ్బన్: కాలమే అన్నిటినీ తిరిచేస్తుందనుకుంటానండీ.

# ఈజిప్షియన్, సూడానీస్ చర్చలలో ప్రతిష్టంభన

## ఈ సమస్యను ఇక సమితికో, ప్రపంచ న్యాయస్థానానికో పంపడమే మార్గమని సూడాన్ ప్రధాని ప్రకటన

ఖార్టూమ్, ఫిబ్రవరి 19— తమ సరిహద్దు వివాదం పరిష్కారానికి ఒకరు చేసిన ప్రతిపాదనలను మరొకరు తిరస్కరించడంతో ఈజిప్టు, సూడాన్‌ల చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడ్డది.

ఇక ఈ సమస్యను మిత్రరాజ్యసమితిలోనో, ప్రపంచ న్యాయ స్థానంలోనో ప్రవేశపెట్టడమే సంభవమని సూడానీస్ ప్రధాని శ్రీ అబ్దుల్లా ఖలీల్ అన్నాడు.

సూడాన్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ మహ్జౌబ్, ఈజిప్టు విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ ఫౌజీలమధ్య కయిరోలో తిరిగి సంభాషణలు జరిగిన పిమ్మటనే ఈ పరస్పర తిరస్కృతి కయిరో, ఖార్టూమ్‌లనుంచి ప్రకటించబడింది. శ్రీ మహ్జౌబ్ ఖార్టూమ్‌కు తిరిగి వెళ్ళిపోతున్నందున పిదపమధ్య సంభాషణలు రేపు జరగబోవు. సూడానీస్ విదేశాంగ మంత్రి తిరిగి వెళ్ళిపోవడం ఈ సమస్యా పరిష్కారానికి మార్గం త్వరగా కుదరకపోవచ్చు ననడానికి తార్కాణమని కొన్ని వర్గాలవారు భావిస్తున్నారు.

సూడానీస్ ప్రధాని శ్రీ అబ్దుల్లా ఖలీల్ ఇక యీ విషయం మిత్రరాజ్య సమితిలోనో, ప్రపంచ న్యాయ స్థానంలోనో ప్రవేశపెట్టడమే సంభవించవచ్చునని అన్నాడు.

సంభాషణలకు పిమ్మట వెలువడిన ఈజిప్షియన్ ప్రకటన "ఈజిప్ట్—సూడానీస్ సరిహద్దులోని వివాదగ్రస్త ప్రాంతంలో ఎన్నికలను కొత్త సూడానీస్ ప్రభుత్వం ఏర్పడి, రాయబారాలు జరిగేవరకు వాయిదా వేయవలసిందన్న ఈజిప్టు ప్రతిపాదనను సూడాన్ తిరస్కరించిం"దని పేర్కొన్నది.

సూడాన్ చేసిన రెండు ప్రతిపాదనలను ఈజిప్టు తిరస్కరించిందని ఒక సూడానీస్ ప్రతినిధి ఖార్టూమ్‌లో అన్నాడు.

సూడాన్ ప్రతిపాదనలలో మొదటిది: 22 వ అక్షాంశ రేఖకు వుత్తరంగా వివాదగ్రస్త ప్రాంతం నుంచి ఈజిప్షియన్ ప్లెబిసైట్ ఉద్యోగులను ఉపసంహరించాలి.

రెండవది: ఈజిప్టు హక్కులకు భంగం కలగకుండా ఆ ప్రాంతంలో సూడానీస్ ఎన్నికలు జరగాలి. ఈజిప్టు హక్కులను గురించి కొత్త సూడానీస్ పార్లమెంటు ఏర్పడిన వెనుక రాయబారాలు జరపవచ్చు.

ఈజిప్టు చేసిన ఎదురు ప్రతిపాదనలు రెంటినీ సూడాన్ తిరస్కరించిందని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

ఈజిప్టు చేసిన ప్రతిపాదన లివి:

మొదటిది: వివాదగ్రస్త ప్రాంతంలో ఎన్నికలు జరగరాదు.

22 వ అక్షాంశరేఖకు దిగువనున్న రెండు సూడానీస్ నియోజక వర్గాలను కూడా చేర్చుకోవాలి.

రెండవది: ఈజిప్షియన్ బ్యాలట్ పెట్టెలు అక్షాంశ రేఖకు ఉత్తరంగాను, సూడానీస్ బ్యాలట్ పెట్టెలు అక్షాంశ రేఖకు దక్షిణంగాను ఏర్పాటుచేసి, అక్కడి ప్రజలకు తమ అభిమతాను గుణంగా వర్తించే అవకాశ మివ్వాలి.

ఉభయ దేశాలు కూడా 22 వ అక్షాంశ రేఖకు వుత్తరంగా ఎర్ర సముద్రాన్ని ఆనుకొని వున్న ప్రాంతంలో ఎన్నికలు జరప గోరుతున్నాయి.

కొత్త ఈజిప్షియన్—సిరియన్ యూనియన్ ప్రెసిడెంట్ ఎన్నికపై శుక్రవారం జరిగే ప్లెబిసైట్‌లో ఆ ప్రాంతం ప్రజలను చేర్చాలని ఈజిప్టు కోరిక. ఫిబ్రవరి 27 న జరిగిన సూడానీస్ జనరల్ ఎన్నికలలోనే వారు పాల్గొనాలని సూడాన్ కోరిక.

## జపాన్‌నుంచి మరి అయిదు నౌకలు

ఇండియా తెప్పించుకొనవచ్చునట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—ఇండియాకు జపాన్ సమకూర్చిన 18 కోట్ల ఎన్నుల ఋణం వరంగా ఇండియా జపాన్‌నుంచి మరి అయిదు నౌకలను తెప్పించుకొనవచ్చు.

జపనీస్ నౌకా నిర్మాణ కర్మాగారాలలో నిర్మించబడే మూడు సరకుల నౌకలు సుమారు ఒక ఏడాది లోపుగా ఇండియాకు రవాణా చెయ్యబడవచ్చునని అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

జపానునుంచి ఇండియాకు ఎన్నుల రూపంలో ఋణం విషయమై ఒడంబడికను గురించి రాయబారాలు జరపడానికై ఇండియానుంచి వెళ్ళిన నౌకాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ నగేంద్ర సింగ్ ఈ వారంలోనే తిరిగి వచ్చాడు.

ఇండియా అమెరికానుంచి కొన్ని ఆనువద్రి నౌకలను సమకూర్చుకొనడం విషయం అమెరికన్ కాంగ్రెస్ దీనికి అనుగుణమైన శాసనం ఆమోదించినపుడే తేలుతుంది. ప్రస్తుతం వాషింగ్టన్‌లో వున్న ఇండియా ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ న్యూఢిల్లీకి తిరిగి రావడానికి ముందు ఈ సమస్యను గురించి అమెరికన్ ఉద్యోగులతో సంభాషిస్తాడు.

# చైనాకు అమెరికా సూచన

## ఉత్తర కొరియానుంచి ఉపసంహరణకు, సమితి ఆధ్వర్యాన ఎన్నికలకు సమ్మతించాలని

వాషింగ్టన్, ఫిబ్రవరి 19— ఉత్తర కొరియానుంచి తమ బలాల ఉపసంహరణతోపాటు మిత్ర రాజ్యసమితి పర్యవేక్షణలో మొత్తం కొరియాలో నిర్నిబంధమైన ఎన్నికలు జరిపించడానికి ఒడంబడవలసిందని అమెరికన్ విదేశాంగ శాఖ నేడు చైనాకు సూచించింది.

ఏప్రిల్ 30 ని ప్రారంభించి డిసెంబర్ లోపుగా తమ బలాలను తాము ఉపసంహరించుకొంటున్నట్లే మిత్రరాజ్య సమితిని తన సైన్యాలను ఉపసంహరించుకోవలసినదిగా సవాల్‌చేసూ చైనా, ఉత్తర కొరియాలు నిన్న ఒక ప్రకటన చేశాయి.

కొరియానుంచి ఈ ఏడాది లోపుగా తమ వలంటీర్ సైన్యాన్ని ఉపసంహరించుకొనగలమన్న వాగ్దానంపట్లను, యిదే విధంగా అమెరికాకూడా చెయ్యాలన్న తమ సవాల్‌పట్లను ప్రపంచ రాజ్యాల వైఖరి ఏ విధంగా వుండగలదో తెలుసుకొనడానికి చైనీస్ ప్రభుత్వం నిరీక్షిస్తున్నట్లు పెకింగ్‌నుంచి వచ్చిన వార్త తెలుపుతున్నది.

చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్—లై అయిదు రోజులపాటు ఉత్తర కొరియా సందర్శన పిమ్మటనే ఈ ప్రకటన జరిగింది.

1954 లో దూరప్రాచ్యం పరిస్థితిపై జెనీవాలో సమావేశం జరిగిన పిదప అత్యున్నతమైన ఈ రాజకీయపు ఎత్తును గురించి ప్రకటించడం కోసమే శ్రీ చౌ ఎన్—లై ఉత్తర కొరియాకు వెళ్ళాడు.

ఈ ప్రకటన అమెరికన్, దక్షిణ కొరియన్ ప్రభుత్వాలకు తప్పక ఆందోళన కలిగించగలదని, ఏ కూటంలోను చేరని ఆసియా రాజ్యాలలో చైనా పలుకుబడి, గౌరవం హెచ్చగలవని యిక్కడి పరిశీలకులు తలపోస్తున్నారు.

ఉత్తర కొరియాలో ప్రస్తుతం వున్న చైనీస్ కమ్యూనిస్టు బలాన్ని గురించి తాను వెల్లడించజాలనని, ఏప్రిల్‌లో జరిగే మొదటి ఘట్టం ఉపసంహరణలో ఎంత బలం వైదొలగేదీ లేనిదీ తాను పేర్కొనజాలనని ఒక చైనీస్ ప్రతినిధి యిక్కడ అన్నాడు.

పెకింగ్‌లోని కొరియా రాయబారి ఒక ప్రకటన చేస్తూ, ఉత్తర, దక్షిణ కొరియాలు రెండూ తమ బలాలను లక్షమందికి పరిమితం చెయ్యాలని, తన ప్రభుత్వం యిటీవలనే 80,000 మందిని సైన్యంనుంచి తగ్గించిందని అన్నాడు. అయితే ఉత్తర కొరియన్ బలాల పరిమితిని గురించి ఈ రాయబారి వెల్లడించలేదు.

చైనీస్ కమ్యూనిస్టు వలంటీర్ సైన్యం ఉపసంహరణ నిర్ణయాన్ని ఉత్తర కొరియన్ పార్లమెంటు నేడు ఆమోదించింది.

కొరియా సమస్యను కొరియనులు ప్రశాంతంగా పరిష్కరించుకొనడానికి కొరియా సమైక్య సాధనకు యిది ముఖ్యమైన చర్య అని కూడా ఉత్తర కొరియన్ పార్లమెంటు అన్నది.

చైనా, ఉత్తర కొరియాల ప్రధానులు నిన్న చేసిన ప్రకటనలో చైనీస్ ప్రభుత్వం చేసిన ఉపసంహరణ సూచనకు వలంటీర్లు సమ్మతించారని అన్నారు.

ఈ ఉపసంహరణను దౌర్బల్యానికి సూచనగా దక్షిణ కొరియన్, అమెరికాలు భావించి ఏదైనా చర్య తీసుకొంటే ఉహించనలవికాని పరిణామా

(మిగతా 2 వ పేజీలో)

# 'హైడ్రోజన్ బాంబును నిషేధించినప్పుడే మానవజాతి మనుగడ'

## —రస్సెల్ స్పష్టీకరణ

లండన్, ఫిబ్రవరి 17—ఇక నలభై యేళ్ళు పోతే ఈ ప్రపంచంలో మానవు డనేవాడు ఒక్కడైనా మిగిలి వుంటాడా అనేది సందేహాస్పదమైన విషయమని ప్రఖ్యాత బ్రిటిష్ తత్త్వ శాస్త్రవేత్త ఎర్ల్ బెర్ట్రండ్ రస్సెల్ నేటి రాత్రి ఇక్కడ ఒక పెద్ద సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు.

ప్రముఖ శాస్త్రజ్ఞులు, రచయితలు, లాయర్లు, కళాకారులు సభ్యులుగా గల అణ్వస్త్ర విసర్జన సాధనోద్యమంవారు ఏర్పాటుచేసిన ఈ సభలో ఆయన ఇంకా క్రింది విధంగా వివరించారు:

"మానవ జాతి సురక్షితంగా మన గల్గాలంటే హైడ్రోజన్ బాంబులు నిషేధించబడడం పూర్తిగా అవసరం.

"అవి నిషేధించబడకపోతే, నేడు కాకపోతే రేపైనా ఎక్కడో ఒకచోట హైడ్రోజన్‌బాంబు ప్రేలడం జరుగుతుంది. హైడ్రోజన్ బాంబును చూపి భయపెట్టి యుద్ధం రాకుండా నివారించాలనే ప్రయత్నం వ్యర్థమవుతుంది. దానితో మానవ జాతే తుడిచిపెట్టివేయబడతుంది.

"మహానర్థకరమైన ఈ హైడ్రోజన్ బాంబు పీడను నివారించుకోనకపోతే, ఇక మానవజాతి తామర తంపర కాక నశించిపోక తప్పదని మనం రూఢిపరచుకోవచ్చు.

"ప్రస్తుత పరిస్థితులను, మన రాజకీయ నాయకుల వైఖరులను చూడగా, ఇక నలభై యేళ్ళు పోతే ఈ ప్రపంచంలో మానవుడనేవాడు ఒక్కడైనా మిగిలి వుంటాడా అనే విషయం సందేహాస్పదమే నని నాకు తోస్తున్నది.

"అణ్వస్త్ర విసర్జన సాధన సమస్య మొత్తం మానవ చరిత్రలోనే ఉత్పన్నమైన సమస్యలలో అత్యంత ముఖ్యమైనదని నా అభిప్రాయం.

"పాటవ పరీక్షార్థం జరుగుతున్న హైడ్రోజన్ బాంబు ప్రయోగాలు మానవాళికి ఎంతగానైనా హాని చేస్తున్నవి. దీనిని చాలామంది గ్రహించడం లేదు. ప్రభుత్వాలు అంగీకరిస్తున్న దాని కంటె కూడా ఇవి దుష్పరిణామాన్ని తెచ్చిపెడుతున్నవి.

"బికినీలో జరుపబడిన ప్రయోగాల ఫలితంగా వెలువడిన 'మృత్యు ధూళి' 50 వేల మందికి కేన్సర్ వ్యాధిని తెచ్చిపెట్టి వుంటుందని, బుద్ధి మాంద్య మున్నగు అవలక్షణాలతో కూడిన బిడ్డలు ఎంతమందో పుట్టి వుంటారని బ్రిటిష్ శాస్త్రజ్ఞులు అంచనావేసి చెబుతున్నారు.

"ఒక వ్యక్తికి కేన్సర్ వ్యాధిని కలిగించినా, బుద్ధి మాంద్యంతో కూడిన ఒక్క బిడ్డ జన్మించడానికి కారకులమైనా మనలను పరమ దుర్మార్గులుగా పరిగణిస్తారు. అదే యాభై వేల మందికి కేన్సర్ వ్యాధి రావడానికి కారకులమైతే మహా దేశభక్తులుగా పరిగణించబడుతున్నాము.

"కేన్సర్ వ్యాధిని నివారించడం ఎలాగ అనే విషయమై పరిశోధనలు జరిపించడానికి పెద్ద ఎత్తున ధనాన్ని వ్యయపరుస్తున్న ప్రభుత్వాలే కేన్సర్ వ్యాధిని కలిగించడం ఎలాగ అనే విషయమై (హైడ్రోజన్ బాంబులు మున్నగు అస్త్రాల నిర్మాణానికై) పరిశోధనలు జరిపించడానికి కూడా అపారంగా ధనాన్ని వెచ్చిస్తూ వుండడం చూడగా ఎవరికైనా విడ్డూరంగా కనిపించక మానదు.

"ప్రస్తుత పరిస్థితులలో ఏదో ఒక పొరపాటు ఫలితంగా మహా యుద్ధం రాగల ప్రమాదం ఎంతైనా వున్నది.

"మన మందరం ఇప్పుడు పూర్తిగా ఉద్రేకితులమై వున్నాము. ఇట్టి పరిస్థితిలో ఎవరూ ఉద్దేశించకుండానే యుద్ధం ప్రారంభం కాగల అవకాశం ఎంతైనా వున్నది. కనుక, హైడ్రోజన్ బాంబును చూపి భయపెట్టి యుద్ధం రాకుండా నివారించవచ్చుననే అభిప్రాయం కేవలం అర్థరహితమైనదని వేరే చెప్పనక్కరలేదు.

"హైడ్రోజన్ బాంబును ప్రయోగించినవారు ఎవరైనప్పటికీ అది అందరినీ హతమారుస్తుంది కనుక, ప్రపంచ శాంతి రక్షణకు నిర్దిష్టమైన సాధనమని వాదించడంవల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదు.

"పోతే, రష్యా ఏ విషయమై ఎట్టి ప్రతిపాదనలను చేసినప్పటికీ అది వాటిని చిత్తశుద్ధితో చేయులేదని అంటూ వుండడం మనం వింటున్నాము. నిజానికి ఉభయ పక్షాలలోను ఎవరు కూడా చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదని చెప్పక తప్పదు. రెండు పక్షాల వారు కూడా తమ సూచనలను చిత్తశుద్ధితో చేయడం పూర్తిగా అవసరం. ప్రస్తుతం ఉభయులు చేస్తున్న ప్రతిపాదనలు కూడా ఎదిరి పక్షాన్ని పట్టి కొట్టించడానికి ఎత్తులతోకూడి వుంటున్నవి. ఈ పద్ధతికి స్వస్తి జరిగి ప్రతిపాదనలను ప్రజలు చేసేటట్టు, వాటిని ప్రభుత్వాలు ఆమోదించేటట్టు చేయడానికి తగు మార్గాన్ని అన్వేషించి ఈ ప్రతిష్టంభనను తొలగించవలసి వున్నది.

"రాయబారాలు జరపడంలో ప్రమాదం ఇమిడివున్నదని అంటున్నారు. కాని, రాయబారాలు జరపకుండా వుండడంవల్ల రాగల ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సిద్ధపడుతున్నారు. రాయబారాలు జరపకుండా ఎవరికి వారు మిన్నకుండడంవల్ల కలిగే ప్రమాదం మొత్తం మానవ జాతి తుడిచిపెట్టుకొని పోవడమే. ఉభయ పక్షాలవారు ఒకరినొకరు తూలనాడుకొనడం ముందు మానివేయాలని నా అభిప్రాయం. మనమందరం కూడా పాపులమే. మొదటి రాయిని విసిరే హక్కు ఏ అగ్రరాజ్యానికి కూడా లేదు.

"ఉభయ పక్షాలవారు కూడా మొత్తం మానవజాతి మనుగడను, శ్రేయస్సును లక్ష్యించి కృషి చేయడం అన్నింటికంటె ముఖ్యం. మనం కోరినా, కోరకపోయినా, అందరి శ్రేయస్సును లక్ష్యించి కృషి చేసినప్పుడే ఉభయ పక్షాలకు కూడా శ్రేయస్సు ఒనగూడుతుందనేదే సత్యం"

## లండన్ గృహిణికి క్రుశ్చేవ్ లేఖ

లండన్, ఫిబ్రవరి 18—రష్యాపై ప్రయోగించడానికి వుద్దేశించబడిన రాకెట్ ఆయుధాలకు స్థావరాలను నిర్మించడానికి బ్రిటన్ సమ్మతించగల పక్షంలో సోవియెట్ యూనియన్ కూడా అట్టి స్థావరాలను స్థాపించుకోవలసి వుంటుందని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ నికిటా క్రుశ్చేవ్ లండన్‌లోని ఒక గృహిణికి పంపిన 1597 పదాలతో కూడిన ఒక టెలిగ్రాంలో పేర్కొన్నాడు.

ఆ టెలిగ్రాం పాఠం నేడిక్కడ ప్రచురార్థం విడుదల చేయబడింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను అంతర్జాతీయంగా కంట్రోల్ చేయడం పూర్తిగా ఆచరణ యోగ్యమేననీ, ఈ సందర్భంలో 'శిఖరాగ్ర' సమావేశం జరపడంవల్ల నిర్దిష్ట ఫలితం చేకూరగలదనడానికి కేమీ సందేహం లేదనీ శ్రీ క్రుశ్చేవ్ స్పష్టం చేశాడు కూడా.

లండన్‌లోని రష్యన్ రాయబారి కార్యాలయానికి చెందిన ఇద్దరు వుద్యోగులు ఈ టెలిగ్రాంను నిన్న రాత్రి లండన్ శివారు విట్బాన్‌లో నివసిస్తున్న మిసెస్ హీదర్ జోసెఫ్‌కు అందజేశారు.

## ఢిల్లీనుంచి 12 కేంద్ర కార్యాలయాల తరలింపు

తగు వసతి దొరకగానే జరుగగలదని లోకసభలో మంత్రి శ్రీ కె. సి. రెడ్డి జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—నేడు లోకసభలో వర్క్స్, గృహనిర్మాణ, సరఫరా శాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారు శ్రీ రాధారమణ ప్రశ్నకు సమాధానమిస్తూ, 12 కేంద్రప్రభుత్వ కార్యాలయాలను ఢిల్లీ నుంచి తరలించడానికి ప్రభుత్వం వుద్దేశించిందని అన్నారు.

ఈ కార్యాలయాలకు, కార్యాలయోద్యోగులకు తగు వసతి లభించగానే ఇవి తరలించబడుతాయని ఆయన అన్నారు. ఇక మూడు నాలుగు నెలలలో వీటిని తరలించడం సాధ్యమని ఆయన అన్నారు.

ఈ విషయంలో మరి కొన్ని ప్రతిపాదనలు కూడా పరిశీలించబడుతున్నాయని, నాగపూర్, ముసూరీ, జైపూర్, గ్వాలియర్, ఘజియాబాద్‌లలోని వసతి విషయమై తొలి సర్వే జరుగుతున్నదని ఆయన తెలిపారు. ఇతర నగరాలలో లభించదగు వసతిని గురించి కూడా పరిశీలన జరుగుతున్న దన్నారు.

ఆ కార్యాలయాల తరలింపు విషయంలో ఆయా శాఖలతో విపులంగా చర్చించబడిందని అన్నారు.

తరలించదలచిన కార్యాలయా లివి: చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఆర్కియాలజీ, అగ్రికల్చరల్ మార్కెటింగ్ అండ్ ఇన్‌స్పెక్షన్ డైరెక్టరేట్, కస్టోడియన్ జనరల్ ఆఫ్ ఎవాక్యూ ప్రాపర్టీస్, సెంట్రల్ క్లెయిమ్స్ ఆర్గనైజేషన్, పునరావాసశాఖ అప్పీలేట్ ఆఫీసర్, కేంద్ర జలశక్తి కమిషన్ వరదల నివారణశాఖ, ఉప్పుకమిషనర్, బి. ఏ. ఎస్. (టెయినింగుస్కూలు), ఎక్స్‌ప్లోరేటర్ ట్యూబ్‌వెల్ ఆర్గనైజేషన్, భాక్రా కంట్రోల్ బోర్డు.

## సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు న్యూమోనియా

రాక్యుబ్రూన్ కైప్, ఫిబ్రవరి 19—బ్రిటిష్ మాజీ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ న్యూమోనియాతోను, ప్లూరసీతోను బాధ పడుతున్నట్లు నేటి రాత్రి ఇక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

నేడు మాంటికార్లోనుంచివచ్చి సర్ విన్‌స్టన్‌ను పరీక్షించిన డాక్టర్ డేవిడ్ రాబర్ట్స్ ఆయనకు వ్యాధి నిమ్మళించేవరకు కొన్ని వారాలు పట్టవచ్చునని తెలియజేశాడు.

సర్ విన్‌స్టన్ చర్చిల్ వయస్సు 83 ఏళ్ళు.

తిరువేంద్రం, ఫిబ్రవరి 18— భోజన హోటళ్లు, కాఫీ హోటళ్లు సహా దుకాణాలలో పని చేసేవారి కనీస వేతనాల నిర్ణయం విషయంలో దర్యాప్తు చేసి, ప్రభుత్వానికి సలహా యిచ్చే నిమిత్తం కేరళ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES,
MADRAS-4 BANGALORE-3

## టెండరు నోటీసు

వాణిజ్య పరిశ్రమల శాఖ, ఆంధ్రప్రదేశ్

1958—59 లో రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్స్‌లో కొన్ని చిన్న పనులు చేయడానికి, స్టోర్స్ సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు 17—3—58 మ. 12 గంటలవరకు తీసుకొనబడును. సామగ్రి షెడ్యూల్సు వివరములు, సప్లయి షరతులు, ఇతర వివరములు జనరల్ మేనేజర్, ఆంధ్ర పేపర్ మిల్స్, రాజమండ్రి నుండి ఒక్కొక్క షెడ్యూలుకు అప్లికేషన్‌తో సహా రు. 2.03 న. పై. కు పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. టెండర్లు పంపువారు మనియార్డరు కూపనులో మనియార్డర్లు ఎందుకు పంపబడుతున్నదో సదరు షెడ్యూలు లేదా షెడ్యూల్స్, పేరు నంబరు తమ పేరు, పూర్తి పోస్టల్ అడ్రసు తెలియజేయవలెను. టెండరు షెడ్యూల్సు నిమిత్తం నిర్ణీత రుసుము లేకుండా పంపే దరఖాస్తులు గమనించబడవు. టెండర్లు రాజమండ్రి, ఆంధ్ర పేపర్ మిల్స్, జనరల్ మేనేజరు ఆఫీసులో 20—3—58 సా. 3 గం. లకు అప్పుట హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.

### 1958-59 లో కావలసిన స్టోరులు

షెడ్యూలు: 1. చిత్తు కాగితాలు మొదలైన ముడి సరుకులు, 2 రసాయనములు, 3. రంగులు అద్దకములు, 4. బేరింగులకు, రిపేరింగులకు సామగ్రి, 5. వంటచెరకు, 6. బాల్ అండ్ రోలర్ బేరింగులు, 7. స్టీం పైపులు ఫిట్టింగులు, 8. ఫెల్టులు, 9 కార్డుబోర్డు పెక్కనుకు సామగ్రి, 10. బొగ్గు, కోక్, 11. సోప్‌స్టోన్, ఇటికలు, 12. ఫైర్ బిక్సు, ఫైర్‌క్లే మొదలైన రిఫ్రాక్టరీలు, 13. టేకుకొయ్య, నాటుకొయ్య ముక్కలు, 14. జి. ఐ. పైపులు, ఫిట్టింగులు, 15. గేజీలు, థర్మామీటర్లు, 16. బోల్టులు, నట్లు, బెల్టుఫాజనర్లు, 17. వాల్వులు, 18. ఎలెక్ట్రికల్ సామగ్రి, 19. ప్యాకింగ్ అండ్ జాయింటింగ్ సామగ్రి, 20. బాయిలర్ హోస్ సామగ్రి, పరికరాలు, 21. వి. రోపులు, ఫ్లాట్ బెల్టింగులు, రబ్బరు హోసులు, 22. బిల్డింగ్, డ్రాయింగ్, బ్లూ ప్రింటింగ్ సామగ్రి, 23. మెకానికల్ అండ్ జనరల్ ఇంజనీరింగ్ స్టోరులు, స్టెయిన్‌లెస్ స్టీల్, నాన్‌ఫెరస్ సామగ్రి, 24. ఎలెక్ట్రోడ్స్, వెల్డింగ్ పరికరాలు, 25. వర్క్‌షాపు పనిముట్లు, పరికరాలు, 26. పెయింట్లు, వార్నిషులు.

### 1958-59 లో చేయవలసిన పనుల షెడ్యూలు

షెడ్యూలు: 1. రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి మిల్లుకు బొగ్గు, కోక్ తీసుకువచ్చి మిల్లు కాంపౌండులో కుప్పగా పేర్చుట.

2. బొగ్గు, చిత్తు కాగితాలు, రసాయనములు, స్టోరులు వగైరా రాజమండ్రి గూడ్స్ షెడ్డులో వాగన్లనుండి దించుట.

3. పేపర్‌బేలులను వాగనులలో ఎక్కించుట

4 కాలిన బొగ్గు కణికలు, వెదురు బూడిద కొనుగోలు.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఆంధ్రప్రదేశ్.


# మీకు నాణ్యమే కావాలి మహాశయా!

ప్రతి రోజూ భారతదేశంలో ఎన్ని కప్పుల బ్రూక్ బాండ్ టీని త్రాగుతున్నారో తెలుసా? 5,50,00,000 కప్పులు పైమాటే! ఇంకా ఏమిటంటే ప్రతి కప్పులోనూ ఒకే నాణ్యత గలిగిన తాజా టీకి ప్రతి ఒక్క బ్రూక్ బాండ్ ప్యాకెట్ గ్యారంటీ యిస్తుంది.

ఇందులో ఏమీ ఇంద్రజాలం లేదు. ఒక సక్రమ పద్ధతి ప్రకారం జరుగుతుంది. మీకు నాణ్యమైన టీని యివ్వటయే మా ప్లానుయొక్క ఆశయము.

మా ఆధునిక ఫ్యాక్టరీల సాముదాయకమే ఈ గ్యారంటీని - మీరు త్రాగే ప్రతి కప్పు మొదటి గ్రుక్కనుంచి చివరవరకు ఆనందకరమైన టీని యివ్వగలుగుతుంది.

ఐదు బ్రూక్ బాండ్ ఫ్యాక్టరీల గురించి వివరాలు:

| | |
|---|---|
| వారానికి ఉత్పత్తి అయ్యే ప్యాకెట్లు | .... 2,10,00,000 |
| వారానికి ఉపయోగించే మేకులు | .... 2,50,000 |
| వారానికి వాడే ఇనుపపట్లు - పొడవు | .... 70 మైళ్లు |
| వారానికి వాడే కాగితం పొడవు | .... 22,40,000 గజాలు |

మా గోడౌన్లలోకల్లా పెద్ద దాంట్లో 1,00,00,000 పౌన్ల టీని నిల్వ చేయవచ్చు.

ప్రకటించువారు: బ్రూక్ బాండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ఇది ప్రకటించబోవు 8 అడ్వర్టయిజ్‌మెంట్లలో నాల్గవది

BB 207

ఆంధ్ర ప్రభుత్వ అటవీశాఖ
లోయరు గోదావరి డివిజను
**కలప వేలం నోటీసు**
సుమారు 4,000 ఘన అడుగుల టేకు నారుజాతి కలప చిన్న చిన్న లాట్లలో 25—2—58 తేదీ ఉదయం 11 గంటలకు పోలవరంలో యున్న గవర్నమెంటు "సేలుడిపో" లో బహిరంగంగా వేలం వేయబడును. పాటదారు లాటు 1 కి రు. 300/—లు ధరావత్తు కట్టవలెను.
(సం) టి. సి. శేషరావు,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
లోయరు గోదావరి జిల్లా, కాకినాడ.

**ఆగ్నేయ రైల్వే - టెండర్లు**
20—3—58 లగాయతు 30—11—58 వరకు వాల్తేరు షెడ్డులో కాలిన బొగ్గు, బూడిద హేండ్లింగ్ కంట్రాక్టుకు అనుభవం కల కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.
టెండర్లు 7—3—1958 మధ్యాహ్నం 2—30 గంటలు మించకుండా చేరేట్లు వాల్తేరు ఆగ్నేయ రైల్వే, డిస్ట్రిక్టు మెకానికల్ ఇంజినీరుకు పంపవలెను. అవి అప్పుడు బహిరంగముగా తెరువబడును.
వివిధ పాయింట్లవద్దను, ట్రాఫిక్ యార్డులు మున్నగువాటి వద్దను చేయవలసిన పనులు ఈ కంట్రాక్టులో ఇమిడి వున్నవని టెండరు దారులు గమనించవలెను.
ఈ కంట్రాక్టు కింద వారు చేయవలసిన పనుల అన్ని వివరాలు సమగ్రంగా తెలుసుకొని వుండవలెను. పూర్తి వివరాలు వాల్తేరు, ఆగ్నేయ రైల్వే, డిస్ట్రిక్టు మెకానికల్ ఇంజినీరునుండి తెలుసుకొనవచ్చును. కాలిన బొగ్గు కణికలు, బూడిద యావత్తు రైల్వేవారి ఆస్తియని టెండరుదారులు గ్రహించవలెను.
టెండరు ఫారముతో టెండరు షరతుల వివరములు స్వయంగా డిస్ట్రిక్టు మెకానికల్ ఇంజినీరు, ఆగ్నేయరైల్వే, వాల్తేరునుండి, ఒక్కొక్క కంట్రాక్టుకు ఫారము సెట్టు 1 కి రు. 5/—లు వంతున చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును. గెలుపొందిన టెండరు దారు స్వల్పవ్యవధిలో 20—3—58 తేదీన కంట్రాక్టు నిర్వహణకు పూనుకొనవలసి యుండును.
చీఫ్ మెకానికల్ యింజనీరు.

ఎల్లాది ప్రజలు వాడునది!
గుణమునకు-సరసతకు


జామా ఆయిల్
అమర్‌కోస్ అసలు గ్లూకోస్ పౌడర్ ఉత్సాహమునకు బలమునకు
జామా ఇన్‌హేలర్
జామా రబ్
జామా ఆయిల్ & రబ్ జలుబుకు, దగ్గుకు తలనొప్పులకు
అమీచంద్ శోభాచంద్
కొటుసులు మదరాసు-1

**తరచుగా మూత్ర విసర్జన**
చక్కెరతో కానీ, చక్కెర లేకుండా కానీ తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకవస్తుంటుంది. ఆరంభంలో, శారీరకంగా కానీ, మానసికంగా కానీ శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడల వద్ద తిమ్మిరి, సర్వ సాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనపడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంతోనే తగిన చికిత్స చేయకపోతే, పుత రోత రా అమిత దాహం, ఆకలి, నోరు గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్లలో సంకటం, బరువు తగ్గడం, శరీరమంతా పొక్కులు, కీళ్ల వాతం, కళ్ళ పార, టి. బి., కురుపులు, రాచ పుండు తదితర తీవ్ర వ్యాధులకుగురి కావలసి వస్తుంది. "వీనస్ చారం" బిళ్లలు వాడి, వేలాది మంది శవానందంపొంది మృత్యువాత పడకుండా తప్పించుకొన్నారు. "వీనస్ చారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా, అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారు చేయబడ్డవి. ఈ చికిత్స మొదలుపెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే మూత్రంలో చక్కెర తగ్గిపోతుంది. తరచుగా మూత్ర విసర్జన చేయడం నిలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు పరిపూర్ణ స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ చారం" ఖర్చు తక్కువ. నిరపాయమైనది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠిన పథ్యాలు కానీ, ఉపవాసాలు చేయవలసిన అవసరం కానీ వుండవు. రోగులు పుష్టికోసం బలప్రవర్ధకమైన వివిధ పదార్థములను భుజించవచ్చును. కోరినవారికి పూర్తి వివరాలు కల సారస్వతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్ళల ఖరీదు రు. 6.75 న. పై. మాత్రమే. ప్యాకింగ్, పోస్టేజి ఉచితం. దొరకుచోటు
వీనస్ రీసర్చి లేబరేటరి, (A. H.)
పో. బా. నం. 587, కలకత్తా.

లోక సభ చర్చలు:

# చాగ్లా కమిషన్ నివేదికను ప్రభుత్వం ఆమోదించినందుకు ప్రతిపక్షాల హర్షం

## ఆఫీసర్ల ప్రవర్తనలపై నిశిత విమర్శలు: విషయం ఇంకా పరిశీలించాలని సూచన

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—

చాగ్లా కమిషన్, జీవిత భీమా కార్పొరేషన్ నిధులతో ముంద్రా కంపెనీలలో షేర్లు కొనడాన్ని గురించి చేసిన దర్యాప్తుకు లోకసభ నేడు హర్షామోదాలు తెలియజేసింది. ఇండియా పార్లమెంటు ఇలా చేయడంవల్ల దాని "హుందాతనం, ప్రతిష్ఠ" పెరగడమే కాక, ప్రజాస్వామ్య మార్గంలో దేశం ఎలా నడుస్తున్నదీ ప్రపంచానికి వ్యక్తం చేయబడింది కూడా.

అయితే చాగ్లా కమిషన్ దర్యాప్తు ద్వారా ఏర్పడిన సమస్యలు, అంటే ప్రభుత్వానికి, భీమా కార్పొరేషన్‌వంటి చట్టబద్ధమైన కార్పొరేషన్‌లకు మధ్య వుండవలసిన సంబంధాలవంటి సమస్యలపై సభ్యులలో వున్న విభిన్నాభిప్రాయాలు కూడా ఈ చర్చ ద్వారా వెల్లడైనాయి.

ప్రజా సోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ, చాగ్లా కమిషన్ దర్యాప్తువల్ల ప్రభుత్వానికి, కాంగ్రెసు పార్టీకి, ఇండియా ప్రజాస్వామ్యానికి ప్రతిష్ఠ పెరిగినమాట నిజమేనన్న విషయంలో కాంగ్రెసు సభ్యులతో ఏకీభవించారు కాని ఈ దర్యాప్తులో ప్రజలు చూపిన శ్రద్ధ "అనారోగ్య" లక్షణాలతో కూడినదని ప్రధాని చేసిన విమర్శపై ప్రతి విమర్శ చేశారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఏ. డాంగే, ప్రభుత్వం ఇంకా "గుత్త వ్యాపారుల కోసం, పెట్టుబడిదారులకోసం" పని చేస్తున్నదని ఈ దర్యాప్తువల్ల స్పష్టమైనదని అంటూ బ్యాంకులను, ముంద్రాకు చెందిన జెస్సెప్స్ కంపెనీని జాతీయం చేయాలని కోరారు.

లోకసభలో గ్యాలరీలకు ఈ రోజంతా ప్రేక్షకులు విపరీతంగా వచ్చినందున, జట్టుల వారీగా ప్రేక్షకుల స్థానంలో కొంతసేపు మాత్రమే కూర్చొనడానికి అనువుగా "రేషనింగ్" పద్ధతిని ప్రవేశపెట్టవలసి వచ్చింది. దీనినిబట్టి చూడగా, చాగ్లా కమిషన్ నివేదికపై పార్లమెంటు చర్చ ప్రజల దృష్టిని ఆకర్షించినంతగా మరే పార్లమెంటరీ చర్చ ఆకర్షించలేదని స్పష్టమౌతున్నది.

ఈ చర్చను ప్రారంభిస్తూ ప్రధాని అనుసరించిన పద్ధతి ప్రతిపక్షాలకు పూర్తిగా ఆశ్చర్యాన్ని కలిగించింది. చాగ్లా కమిషన్ నివేదికను సభవారు చర్చించాలనే ప్రతిపాదనను ముందుగా చేసిన ప్రధాని, చివరకు ముంద్రా కంపెనీల షేర్లను భీమా కార్పొరేషన్‌వారు కొనడం వ్యాపార సూత్రాలకు విరుద్ధంగాను, అనుచితంగాను జరిగినట్టు ఆ నివేదికలో జరిగిన నిర్ణయాలను ప్రభుత్వం ఆమోదిస్తున్నట్టుగా చివరకు ప్రకటించడంతో ప్రతిపక్షాల విజృంభణకు అవకాశం లేకుండా పోయింది.

భీమా కార్పొరేషన్ వ్యవహారాలను దర్యాప్తు చేసిన బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చాగ్లాను విమర్శించాలనే యోచన కూడా తనకు లేదని, కాగా ఆ దర్యాప్తు దృక్పథాన్ని గురించి మాత్రమే తాను కొంత విమర్శ చేయడం జరిగిందని ప్రధాని వివరించడంతో సభవారు హర్షధ్వానాలు చేశారు. తద్వారా అందుకు సంబంధించిన ఉద్రిక్త సభలో చాలావరకు తగ్గిపోయింది.

మొత్తంమీద అతి సున్నితమైన, క్లిష్టమైన ఈ సమస్యను ప్రధాని శ్రీ నెహ్రూ సభవారికి చాలా చక్కగాను, గొప్ప ప్రజ్ఞతో వివరించారు. అందువల్లనే ఆ తరువాత జరిగిన చర్చ యావత్తు యింకా ఏవో తెలుసుకోవాలనే ధోరణిలోను, ప్రతిపక్ష సభ్యుల దోషారోపణలతోను సాగింది.

ప్రధాని శ్రీ నెహ్రూ ఈ చర్చ కొనసాగుతున్నంతసేపు సభలోనే వున్నారు. భీమా కార్పొరేషన్ వ్యవహారాలతో సంబంధంలేని వారిపై విమర్శలుజరిగినప్రతి సందర్భంలోనూ అడ్డు తగిలి, పరిస్థితిని వివరిస్తూ వచ్చారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగం ద్వారా మరో తెలుసుకొనదగిన విశేషం తెలియవచ్చింది. భీమా కార్పొరేషన్ 1955 లో 358 కోట్ల రూపాయలజీవిత భీమా వ్యాపారం చేయగా, 1957 లో 273 కోట్ల రూపాయల వ్యాపారం చేసినట్టు ప్రధాని ప్రకటించారు.

చాగ్లా కమిషన్ నివేదికపై లోకసభలో ఎనిమిది గంటలు జరగనున్న చర్చలోను నేడు జరిగిన చర్చలో మొత్తం 12 మంది సభ్యులు పాల్గొన్నారు. ప్రతిపక్ష సభ్యుల విమర్శలకు, కాంగ్రెసు సభ్యులు సమాధానాలు చెప్పే ధోరణిలో చర్చ నడిచింది.

ప్రజా సోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ, ఆర్థిక మంత్రి కనక ముందుగానే రాజీనామా చేసి వున్నట్టయితే ఆఫీసర్లు జంకు లేకుండా ముంద్రా షేర్ల బేరాన్ని గురించి పూర్తి నిజాన్ని తమ సాక్ష్యంలో వెల్లడించి వుండేవారని అన్నారు.

దానికి శ్రీ ఎన్. జి. రంగా (కాంగ్రెసు—ఆంధ్ర) సమాధానం చెబుతూ, ముందుగానే రాజీనామా చేయనందుకు శ్రీ కృష్ణమాచారి గారిని విమర్శించి లాభంలేదన్నారు. మంత్రిగా తనకుగల బాధ్యతలను గురించి తెలుసుకున్న వెంటనే శ్రీ కృష్ణమాచారిగారు తన రాజీనామాను ప్రధానికి అందజేయగా, ఆయన చాగ్లా కమిషన్ నివేదిక వచ్చేవరకు, సహేతుకమైన కారణాలవల్లనే, దానిని ఆమోదించకుండా వేచివున్నారన్నారు.

సోషలిస్టు సభ్యుడు శ్రీ ఎం. థోంసీపిళ్లై, ఈ వ్యవహారంలో ఆర్థికమంత్రి సముఖత్వం చూపానే కారణంవల్ల శ్రీ కృష్ణమాచారిగారు చేసిన రాజీనామాను ఆమోదించడం జరిగితే, సెప్టెంబరు నెలలో శ్రీ కృష్ణమాచారిగారు విదేశ పర్యటనలో వున్నప్పుడు ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ప్రధాని శ్రీ నెహ్రూ కూడా రాజీనామా చేయవలసి వుంటుందన్నారు.

ఇక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలన్నారు. కాని, శ్రీ జైపాల్‌సింగ్ (జార్ఖండ్ పార్టీ) సివిల్ ఉద్యోగులమీద చౌకబారు విమర్శలు, విసురులు చేయడం తగదన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఏమి జరిగినా మంత్రులు తమకుగల ప్రత్యేక బాధ్యతలను అంగీకరించి తీరాలన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ యు. సి. పట్నాయక్, గతంలో అసంతృప్తికరంగా జరిగిన కొన్ని బేరాల జాబితాను, అందుకు శ్రీ ఏ పటేల్ బాధ్యతను వివరిస్తూ, శ్రీ పటేల్ రక్షణ శాఖలో కార్యదర్శిగా వున్నప్పుడు జరిగిన ఈ బేరాలను బట్టి చూడగా ముంద్రా కంపెనీల షేర్ల బేరానికి, వీనికిగల పూర్వ వాసన స్పష్టమౌతున్నదన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. ఆర్. మొరార్కా, శ్రీ పటేల్, భీమా కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వైద్యనాథన్‌తో సహా ఈ వ్యవహారంలో ఎవ్వ రెంతవరకు బాధ్యులనే విషయం స్పష్టంగా దర్యాప్తు జరగాలన్నారు. భీమా కార్పొరేషన్‌తో సంబంధం వుండి, తమ బాధ్యతలను సరిగా నిర్వహించని అనధికారులను వెంటనే రాజీనామా చేయించా లన్నారు.

ప్రభుత్వంలో ఏమి జరుగుతున్నదో ఒకవైపున పార్లమెంటుకు, మరొక వైపున మంత్రులకు కూడా తెలియనివ్వకుండా వ్యవహరిస్తూ సర్వాధికారులుగా వుంటున్న ఈ కార్యదర్శులకు మంత్రులకు మధ్య సంబంధాలను స్పష్టం చేయడానికి ఏదైనా చేయాలని శ్రీ ఎన్. జి. రంగా సూచించారు. మద్రాసు స్వతంత్ర సభ్యుడు డాక్టర్ కృష్ణస్వామిగారు ప్రభుత్వంలో స్పష్టమైన విధానం లేనందునే మంత్రులకు, సివిల్ ఉద్యోగులకు మధ్య అభిప్రాయభేదాలు కానవస్తున్నవని, అందుకు ఆఫీసర్లను నిందించి ప్రయోజనం లేదని అన్నారు.

భీమా కార్పొరేషన్‌వారు శ్రీ ముంద్రా కోరిన దానికంటె హెచ్చు మొత్తాలను కొన్ని షేర్లకు చెల్లించినందుకు ఆచార్య కృపలానీ నిశితంగా విమర్శించగా, డాక్టర్ కృష్ణస్వామిగారు, మార్కెట్‌కు మార్గదర్శిగా భీమా కార్పొరేషన్ కొన్ని సందర్భాలలో మార్కెట్ ధరలు ముందు చూపు చూపేటట్టు చేయవలసిన బాధ్యతను కూడా నిర్వహించవలసి వుంటుందన్నారు.

శ్రీ యం. ఆర్. మసాని, చట్టబద్ధంగా ఏర్పాటైన కార్పొరేషన్‌ల స్వతంత్రాధికారాలను తగ్గించి, వాని నొక ఫార్సుగా ప్రభుత్వం తయారు చేసిందని విమర్శించారు. అయితే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చెయిర్మన్ శ్రీ టి. ఎన్. సింగ్ ఇందుకు వ్యతిరేకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్పొరేషనులమీద హెచ్చుగా కంట్రోలు వుండాలని, అందుకుగాను పేడిగా పార్లమెంటు కమిటీని నియమించాలని కూడా ఆయన సూచించారు.

శ్రీ పి. టి. థానూపిళ్లై (కాంగ్రెసు—మద్రాసు) శ్రీ కృష్ణమాచారిగారు సభ్యుడుగా వున్న ప్రభుత్వంలో అంతర్భాగమైన అటార్నీ జనరల్ కమిషన్ ముందు ప్రభుత్వాన్ని సమర్థించవలసిన బాధ్యతను కలిగివుండి కూడా ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించాడని విమర్శించగా, మరొక కాంగ్రెసు సభ్యుడు ఆ విమర్శను కాదన్నారు. పార్లమెంటు సభ్యులు కొందరు, పారిశ్రామిక వర్గాలు కొన్ని కమిషన్‌గా వ్యవహరించిన జడ్జీని నిందిస్తున్నారని ఆరోపించగా, ప్రతిపక్ష సభ్యులు అడ్డుతగిలి, దానిని కాదన్నారు.

మైసూరు కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్. సి. దాసప్పగారు చాగ్లా కమిషన్ నివేదికవల్ల దేశానికి మేలు జరిగిందని, మంత్రులు, ఆఫీసర్లు యుక్త తమ బాధ్యతలను గుర్తించి వ్యవహరించవలసి వుంటుందని అన్నారు. డాక్టర్ సుశీలా నాయ్యర్, మాజీ మంత్రి, మాజీ గవర్నరు శ్రీ కె. యం. మున్షీ ఈ దర్యాప్తులో శ్రీ పటేల్ తరఫున హాజరై వాదించడంతో వచ్చిన వివాదం దృష్ట్యా మాజీ గవర్నర్లు, మాజీ మంత్రులు విషయంలో కొన్ని నిబంధనలు చేయాలన్నారు.

### చర్చ వివరాలు

చాగ్లా కమిషన్ నివేదికను సభవారు చర్చించాలని కోరుతూ ప్రధాని శ్రీ నెహ్రూ ఒక ప్రతిపాదన చేస్తూ దాదాపు 45 నిముషాలసేపు ప్రసంగించారు. ప్రసంగం పూర్తి అయిన పిమ్మట కింది తీర్మానాన్ని ప్రతిపాదించారు:

"జీవిత భీమా కార్పొరేషన్ వ్యవహారాలను దర్యాప్తు చేసిన కమిషన్ నివేదికను పరిశీలించిన తరువాత, కింది విషయాలతో ప్రభుత్వం చేసిన ప్రకటనను ఈ సభవారు ఆమోదిస్తున్నారు.'

(1) ఆరు కంపెనీలలో షేర్లు కొనడానికి జరిగిన బేరం మామూలు వ్యాపార సూత్రాల ప్రకారం జరగలేదని, ఏవిధంగా చూచినా ఇది అనుచితమైన బేరంగా వుందని కమిషన్ చేసిన నిర్ణయాన్ని ప్రభుత్వం ఆమోదిస్తున్నది.

(2) ఈ బేరం జరగడానికి బాధ్యులైన ఆఫీసర్లమీద, కమిషన్ చేసిన నిర్ణయాలు ప్రాతిపదికగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనదలుస్తున్నది.

(3) ప్రభుత్వం, కార్పొరేషన్ అనుసరించవలసిన సూత్రాలుగా కమిషన్ చేసిన సూచనలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలింపజేయదలుస్తున్నది.

ఇలా ఈ ప్రత్యామ్నాయ తీర్మాన ప్రతిపాదనకు సభ్యులు అభ్యంతరం చెప్పారు. ఆదిలో ప్రతిపాదించిన తీర్మానానికి మాత్రమే తాము సవరణలు ప్రతిపాదించడానికి నోటీసులు యిచ్చివున్నామన్నారు.

దీనికి స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ సమాధానం చెబుతూ బిల్లులు వగైరాలలో ప్రభుత్వం ఇలా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేయడం అసాధారణం కాదన్నారు. అయితే, ఈ సందర్భంలో ముందుగా నోటీసు యివ్వాలనే నిబంధన వుందని, దానిని తాను మినహాయించ దలచినట్టు చెప్పారు. ఈ కొత్త తీర్మానానికి కూడా సవరణలు ప్రతిపాదించడానికి ప్రతిపక్ష సభ్యులకు తాను వ్యవధి నివ్వగలనన్నారు.

ఇంతటితో అధికార తీర్మాన ప్రతిపాదనకు సంబంధించిన, 20 నిముషాలు సాగిన వివాదం సమాప్తమైంది. కేంద్ర మంత్రి వర్గంతోను, దాని ఉప సంఘంలోను దాదాపు ఎనిమిది గంటలసేపు చర్చలు జరిగిన తరువాత ఈ అధికార తీర్మానాన్ని రూపొందించారుట. ఈ తీర్మానం కాంగ్రెసు పార్టీ భావాలకు మాత్రమే కాక, ప్రజలందరి అభిమతానికి అనువుగా వుందని కూడా లాబీవర్గాలు భావిస్తున్నాయి.

### చర్చ వివరాలు

అధికార తీర్మాన ప్రతిపాదన తరువాత కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే చర్చను ప్రారంభిస్తూ ఈ వ్యవహారంలో ప్రభుత్వ వర్గాలలో తికమక, కలవరపాటు కానవస్తున్నదన్నారు. పార్లమెంటు వత్తిడివల్ల ప్రముఖ జడ్జీ ద్వారా ఈ దర్యాప్తును జరిపించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. అయితే ఆ దర్యాప్తు ఫలితంగా వచ్చిన నివేదికలోని నిర్ణయాలను ఆమోదించడంలో ప్రభుత్వం వెనకంజ వేయరాదన్నారు. అనవసరంగా ఎవ్వరినీ దాచిపెట్టడానికి ప్రయత్నించ రాదన్నారు. ఇలాంటి అల్లర్లు ఈ సభవారు వినడం ఇది మొదటి దఫాకాదన్నారు. జీపుకార్ల బేరం, రసాయనిక ఎరువుల బేరంవంటివి అనేకం కలవని, రాను రాను వీనిని లెక్కపెట్టడం కూడా కష్టమైపోతున్నదన్నారు. మంత్రిగా వున్నప్పుడు శ్రీ మున్షీకి చెందిన ఆఫీసర్ల అవినీతి వ్యవహారాలలో మంత్రి పదవికి రాజీనామా చేయనందుకు శ్రీ మున్షీమీద శ్రీ కృష్ణమాచారిగారు "చివరి దెబ్బ" వేసినందుకు ఆయనను అభినందిస్తున్నానని హర్షధ్వానాల మధ్య చెప్పారు.

జీవిత భీమా కంపెనీలు ప్రయివేటు వ్యక్తుల చేతులలో వుంటే వానినిధులు దుర్వినియోగం జరుగుతున్నవని చెప్పి, జాతీయంచేసి, ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, చివరకు దానినిర్వహణను జాతీయకరణను వ్యతిరేకించిన వ్యక్తులకే అప్పగింత పెట్టడంతో "దాల్మియానుంచి తీసుకున్న నిధి ముంద్రాకు" యిచ్చినట్టుగా ఆచరణలో నిరూపించారన్నారు. ప్రణాళికకోసం ప్రజల సొమ్మును సేకరించడానికి జీవిత భీమాను జాతీయంచేస్తూ, ఇలా ముంద్రాలకు అప్పులు పెట్టడమనేది ఎందువల్ల జరుగుతున్నదని ప్రశ్నిస్తూ, ప్రభుత్వయంత్రం, ఉద్యోగబృందం, మంత్రివర్గం పనిచేస్తున్న పద్ధతివల్లనే ఇలాంటివి జరుగుతున్నవన్నారు. 1954 నుంచి శ్రీ ముంద్రా సంగతి ప్రభుత్వానికి తెలుసునని, అయినప్పటికి "సహా శక్తివంతమైన హైకమాండు ఇంతవరకు ఏమి చేస్తున్నట్టు" అని ప్రశ్నిస్తూ ఇలా అన్నారు: "శ్రీ ముంద్రా సంగతి వాణిజ్య మంత్రికి తెలుసు, ప్రధానికి తెలుసు, ఆర్థిక మంత్రికి తెలుసు. అయినా జరిగిందేమిటి? ఈ మంత్రు లందరూ ఏమి చేస్తున్నట్టు? చివరకు టి. టి. కె. మీదపడి 'యోజన మేమిటి. అయితే ఆయన చేసుకున్న దానిని ఆయనే అనుభవించాలి. అనుభవిస్తున్నాడు."

ఆచార్య కృపలానీ:—విచారపడకండి. తిరిగి రాగలరు. (నవ్వులు)

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు విదేశ పర్యటనలో వుండగా ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ప్రధాని, ఆఫీసు ఫైలుమీద శ్రీ ముంద్రాను గురించి మార్కులు వ్రాసిన సంగతి ఉదాహరిస్తూ ప్రధాని కూడా చాగ్లా కమిషన్ ముందు ఎందువల్ల సాక్ష్యం చెప్పలేదని ప్రశ్నించారు.

పార్లమెంటులో ప్రశ్నలు అడిగితే, వానికి ఒక ఉద్యోగి వ్రాసిపెట్టిన సమాధానం వల్లించి ఆ తరువాత ఆ సంగతి తనకు పూర్తిగా తెలియదని మంత్రి చెప్పడం ఏమి ప్రజాస్వామ్యం, ఏమి మంత్రివర్గం బాధ్యత కాగలదని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రానికి ప్రయివేటు పెట్టుబడిమీద బ్రహ్మాండమైన నమ్మకం వున్నందునే, గుత్త వ్యాపారులను చూచినప్పుడు దాని కళ్లు మిరిమిట్లు కొల్పుతున్నందునే ఇలా జరిగిపోతున్నదన్నారు. ఒక తాతా, ఒక బిర్లా మంత్రి గదిలోకో, కార్యదర్శి గదిలోకో వస్తే మొత్తం వాతావరణం మారిపోతున్నదని, గవర్నమెంటు ఆర్డర్లు దూకుతున్నాయని, ఈ వ్యవహారాలకు మూల కారణం యిందులోనే వుందన్నారు.

ఇలాంటి అల్లరులవల్ల పబ్లిక్ రంగం విస్తరణ ఆగిపోరాదని, బ్యాంకులను జాతీయం చేయాలని, శ్రీ ముంద్రాకు చెందిన జెస్సెప్స్ కంపెనీని జాతీయం చేయాలని కోరారు.

ఎ. సి. ఎస్. ఆఫీసర్లు వ్యాపార సంస్థలలో ఉద్యోగులుగా వుండడాన్ని గురించి శ్రీ డాంగే ప్రస్తావిస్తూ, లైసెన్సులు, పర్మిట్లు సంపాదించి పెట్టగలరని, ఉద్యోగులతో పూర్వపు స్నేహితాలు లాభించగలవనీ ఇలా వ్యాపార సంస్థలు చేస్తున్నా యన్నారు. ఇక వ్యాపార సంస్థలతో సంబంధాలు కలవారు కూడా మంత్రులు అవుతున్నారని అంటూ న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సెన్‌కు జెస్సెప్స్ కంపెనీతో వున్న సంబంధాన్ని వివరించారు. అయితే ఈ వ్యవహారంతో ఆయనకు సంబంధం కలదని మాత్రం తాను ఆరోపించడం లేదన్నారు.

ముంద్రా వ్యవహారం మరింతగా దర్యాప్తు జరిపించాలని, శ్రీ పటేల్‌ను బర్తరఫ్ చేయించాలని ప్రభుత్వం యంత్రం ప్రయివేటు పెట్టుబడిదార్లకు అనుకూలంగా వ్యవహరించకుండా జాగ్రత్త పడాలని కోరారు. ముంద్రా వ్యవహారం వలె ప్రభుత్వం ఇక చూస్తూ కూర్చొనరాదని, సభవారు ఆమోదించిన విధంగా దేశంలో సోషలిజం, ప్రజాస్వామ్యం ప్రవర్ధమానం కావడానికి ప్రయివేటు పెట్టుబడిదారుల స్వప్రయోజన తత్వాన్ని తుడిచిపెట్టాలనివిజ్ఞప్తి చేశారు.

ప్రజా—సోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ చాగ్లా కమిషన్ దర్యాప్తువల్ల ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి నిజం వెల్లడి కాలే దన్నారు. కొన్ని వ్యవహారాలు క్రమవిరుద్ధంగా జరిగినవని ప్రధాని చేసిన ప్రకటనను సమర్థించారు. శ్రీ కృష్ణమాచారిగారికి శ్రీ ముంద్రాను గురించి అన్ని విషయాలు పూర్తిగా తెలుసునని, అయితే, ఈ సందర్భంలో ఆయన వాటన్నింటిని విస్మరించారన్నీ, చివరకు రిజర్వు బ్యాంకి యిచ్చిన సమాచారాన్ని, ప్రధాని చేసిన హెచ్చరికను కూడా పాటించలేదని అన్నారు. ఒకరు కోరిన దానికంటె హెచ్చు మొత్తాలను చెల్లించి వున్నప్పుడు ఎవ్వరైనా ఎలా సమర్థత కలవారుగా పరిగణించబడగలరని ప్రశ్నించారు. ప్రయివేటు వ్యక్తిగా వుండి చేయడానికి సిద్ధపడని పనులు పబ్లిక్ వ్యక్తిగా చేయడాన్ని సహించరాదన్నారు. ఈ బేరం జరిగినప్పుడు రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ కూడా వున్నాడని, అయినప్పటికి, ఆర్థికను ప్రధాని ఈ వ్యవహారానికి దూరంగా వుంచ్చుతున్నారని అన్నారు.

ఒక సభ్యుడు:—మద్రాసు మీద కుట్ర జరగలేదని నిరూపించడాని కేమో.

ఆచార్య కృపలానీ:—ఇంకొక కారణం కూడా వుండవచ్చు. కొంతకాలం కిందట ఈ ఆఫీసరు ప్రధానికి ప్రయివేటు సెక్రటరీగా వున్నాడు.

ఈ షేర బేరంలో శ్రీ కృష్ణమాచారిగారికి పార్లమెంటరీ రీత్యాను, రాజ్యాంగరీత్యాను, వ్యక్తిగతంగాను బాధ్యత కలదని శ్రీ కృష్ణమాచారి చెప్పారు. ఈ వ్యవహారంవల్ల వర్తక, వాణిజ్య వర్గాలలో వచ్చిన అల్లరి కారణంగా ఆయన అన్ని విషయాలు తెలుసుకొనకుండా సభలో ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి వచ్చి వుండవలసింది కాదని, చాగ్లా కమిషన్ నివేదిక చేరడానికి ముందుగానే రాజీనామా చేసి వుండవలసిందన్నారు.

ప్రయివేటు రంగంలో ఒక వర్గాన్ని పెద్దపులిగా వర్ణిస్తూ శ్రీ కృష్ణమాచారిగారు చేసిన ప్రకటనను గురించి ఆచార్య కృపలానీ ప్రస్తావిస్తూ ఈయన వాణిజ్యమంత్రిగా వుండి చిత్తం వచ్చినట్టు పర్మిట్లు, లైసెన్సులు యిచ్చి ఈ పెద్ద పులులను పెంచుతూ వచ్చి యిప్పు డిలా అనడం సబబు కాదన్నారు. ఈ పెద్ద పులులకు చెందిన పత్రికలన్నీ ఈ ఆర్థిక మంత్రికి బ్రహ్మరథం పడుతున్నవని, అలాంటప్పుడు ఈయన యిలా వారిని విమర్శించడం కృతజ్ఞత కాబోదన్నారు. ఏమైనప్పటికి చివరకు తన శాఖలోనే వున్న పెద్ద పులి నోటనే ఆయన పడ్డాడు కాని, కేపిటలిస్టు పెద్ద పులుల నోట పడలేదని అన్నారు.

శ్రీ ఎన్. జి. రంగా (కాంగ్రెసు—ఆంధ్ర) ప్రభుత్వంలో కార్యదర్శులను ఒక శాఖనుంచి మరొక శాఖకు ఎలా మారుస్తూ వుంటారో, వీరి నియామకాలలోను, ట్రాన్స్‌ఫర్లలోను ప్రధాని బాధ్యత, పలుకుబడి, అధికారం ఎలా వినియోగించబడుతుందో వివరించాలని కోరారు. రాష్ట్రాలనుంచి తీసుకొనివచ్చిన ఆఫీసర్లు ఢిల్లీలోనే తిష్ఠ వేసి, అధికారసామ్రాజ్యాన్ని సృష్టించుకొని మంత్రులను కాదనగలుగుతున్నందున ఆఫీసర్లను ఎంతకాలం కేంద్రంలోనేవుంచుకుంటారో ప్రభుత్వం వివరించా లన్నారు. ప్రభుత్వోద్యోగులలో నైతిక బలాన్ని కాపాడాలని ప్రధాని చెప్పిన దానితో ఏకీభవిస్తున్నా మన్నారు. అయితే, ఈ ఉద్యోగులను సంతృప్తికరంగాను, దక్షతతోను కంట్రోలు చేయగలిగిన పద్ధతులను కూడా కనుగొనాలన్నారు. ప్రభుత్వ సంస్థల నిర్వహణకు మామూలు సివిల్ ఉద్యోగులను నియమించక, ప్రత్యేకంగా ఇలాంటి బాధ్యతలను నిర్వహించగల "ఏకనమిక్ సర్వీసు"ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. పెద్దపులు లనేవి పార్లమెంటులోను, ప్రయివేటు రంగంలోను, పరిపాలనా వ్యవస్థలోను వుంటున్నాయని, వానిని పసికట్టి పట్టుకొనడానికి పార్లమెంటు నిరంతరం జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు.

శ్రీ హెచ్.సి.దాసప్ప (కాంగ్రెసు,మైసూరు) చాగ్లా కమిషన్ నివేదిక ఆమోదించిన తరువాత కూడా ప్రభుత్వం యింకా ఏమి చేయాలని ప్రతిపక్షం కోరుతున్నదో తెలియడం లేదన్నారు. కాగా, ఈ వ్యవహారాన్ని ప్రజాస్వామ్యం ఎలా అమలు జరుగుతున్నదనే దృష్టితో పరిశీలించాలన్నారు. బ్యాంకులను జాతీయం చేయా

(మిగతా 2 వ పేజీలో)

## మద్రాసుకు శ్రీ టి. టి. కె. రాక

### విమానాశ్రయం వద్ద స్వాగతం

మద్రాసు, ఫిబ్రవరి 19—శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు నేటి మధ్యాహ్నం ఢిల్లీ నుంచి భారత వైమానికదళ విమానంలో తిరిగి ఇక్కడకు వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, ఇతర ఉన్నతోద్యోగులు, వ్యాపారస్థులు తదితరులు విమానాశ్రయంవద్ద ఆయనను కలుసుకొన్నారు.

ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ లిమిటెడ్ డైరక్టర్ శ్రీ భగవాన్‌దాస్ గోయెంకా కూడా విమానాశ్రయం దగ్గరకు వెళ్లిన వారిలో వున్నారు. విమానంనుంచి దిగిన పిమ్మట ఆ విమానం పైలట్ స్క్వాడ్రన్ లీడర్ చౌహాన్‌ను పిడ్కాలిపారు. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ తోను, తన్ను చూడవచ్చిన మిత్రులతోను, అభిమానులతోను మాట్లాడిన పిదప శ్రీ కృష్ణమాచారిగారు మైలాపూర్‌లోని తన స్వగృహానికి వెళ్లారు.

తరువాత తన యింటివద్ద పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, ముంద్రా కంపెనీలు కొన్నింటిలో భీమా కార్పొరేషన్ ద్రవ్యం పెట్టుబడులకు సంబంధించి సంభవించిన పరిణామాలకు సహజ ఫలితమే తన రాజీనామా అని అన్నారు.

"ఇది ఆర్థిక మంత్రి గౌరవానికి సంబంధించిన విషయం కనక ఈ పరిస్థితిలో నేను అవలంబించిన వైఖరే సరియైనదనుకొంటాను" అని ఆయన అన్నారు.

భావి కార్యక్రమాన్ని గురించి తాను యింకా ఏ నిర్ణయమూ తీసుకోలేదని, తాను యిదివరలో వలె అన్ని సమావేశాలకు హాజరు కాకపోయినా కాంగ్రెస్‌నుంచి రాజీనామా యిచ్చే ప్రసక్తి రాలేదని ఆయన అన్నారు.

ప్రస్తుతం లోకసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చే అభిప్రాయం లేకున్నా, శ్రీ కృష్ణమాచారి గారు పార్లమెంట్ బడ్జెట్ సమావేశానికి హాజరు కావడంలేదు. తాను ప్రశాంతమైన చల్లని ప్రదేశంలో స్థిరపడ గోరుతున్నాననీ, ఏమైనప్పటికీ కొంతకాలం మద్రాసులోనే వుండదలిచాననీ ఆయన సూచించారు.

పెక్కుమంది మిత్రులు ఆయనను యింటికి వచ్చి కలుసుకున్నారు.

## రేడియో

(ఫిబ్రవరి 22, శనివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 (న్యూ. రి); 7-0 (తె. వా); 7-15 బొమ్మరిల్లు కార్యక్రమం; 8-0 (ఆం.హిం.వా); మధ్యాహ్నం: 1-0 వనితావాణి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. తె. వా); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషాలేమిటి? ఇంగారు పంటలు; ప్రబోధగేయం; పురోగతి; అటవికుల సంక్షేమము—ప్రసంగం; కె. వి. లక్ష్మీకాంతరావు; ఫిల్మ్‌గీతం; కమ్యూర్భాగాంశ ప్రకటన; పద్యావళి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0(తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — శివసంకీర్తనలు; గోష్ఠిగానం; 7-30 సనాతనవ్యక్తులు: దూర్వాస—ప్రసంగం: నందివాడ చిదంబరం; 7-40 (రి); 7-50 వార్తా ప్రదర్శిని; 8-0 ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే, ఆం); 8-15 నాటిక (హిం); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 (న్యూ. రి); 9-0 (ఆం. వా); 9-15 రాగప్రస్థారము: వయొలిన్—ఎ. బి. ఆర్. వాద్యబృందము సహా; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 సోలగం ఎ. కె. సాంబశివన్: గాత్రం; మధ్యాహ్నం; 1-0 (న్యూ. రి): 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); సాయంత్రం: 5-30 పి. ఎస్. నాగమణి: గాత్రం; 6-15 సోలగం ఎ. కె. సాంబశివన్, 6-45 పి. ఎస్. నాగమణి; 8-30 సేలం జి. వెంకటన్: గాత్రం, టి ఆర్. పాప: వయొలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం; 9-30 ప్రసంగం (ఆం); 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 ఆకాశవాణి రికార్డులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 పిల్లల కార్యక్రమం (ఆం); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 వీణ: సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 సనాతన వ్యక్తులు: దూర్వాస—ప్రసంగం (విజయవాడనుండి రిలే); 7-40 కమలా త్యాగరాజన్: వీణ; 8-0 ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే); 8-15 (న్యూ.రి); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 కమలా త్యాగరాజన్: వీణ; 9-0 (ఆం. వా); 9-25 విరామ సంగీతం; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 405.4 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 ఎమ్. జె. రావు: వీణ; 8-0 (ఆం. హిం. వా); 8-30 కర్ణాటక సంగీతపాఠం; 8-45 (రి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 వనితావాణి (విజయవాడనుండి రిలే): 1-30 (రి); 1-50 (తె. వా); సాయంత్రం: 4-0 బాలానందం కార్యక్రమం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ - విజయవాడ రిలే; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-విజయవాడ రిలే; 7-30 సనాతన వ్యక్తులు: దూర్వాస—ప్రసంగం (విజయవాడనుండి రిలే); 7-40 (రి); 7-45 ప్రసంగం (ఉ); 8-15 సంస్కృత కార్యక్రమం; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 (రి); 8-45 (న్యూ. రి); 9-0 (ఆం. ఉ. వా); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

తూర్పు రామనాథపురంలోని అరుంగులం గ్రామంలో కొత్తగా ప్రాథమిక పాఠశాలను నిర్మించే నిమిత్తం, మార్వా గ్రామంలో ఒక బడి నిర్మించే నిమిత్తం మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాంమేధీ రెండేసివేల రూపాయల విరాళమిచ్చారు.

గాలిచొరకుండా తయారు చేయబడిన అట్టపెట్టెలలోని బిస్కట్లు కొనండి


గాలి చొరకుండా తయారు చేయబడినందమైన అట్టపెట్టెలలో గల బిస్కట్లు కాని, కాగితాలలో గాని, అట్టపెట్టెలలో గాని, పెట్టటానికి వీలులేని వస్తువులు మాత్రమే లేకుండా ఉపయోగించేట్లు సహాయపడతాయి.
సాతే బిస్కట్లు
'కరకరలాడేవి, రుచికరమైనవి'
FBMI
సాతే బిస్కట్ & చాకొలెట్ కం. లిడ్., పూనా-2
HEROS No 81 TEL.



కిర్లోస్కర్ ఇనుప నాగళ్లు
ఇవి గట్టిగాను, సాంకేతిక దృష్ట్యా నిర్దుష్టమైన డిజైనులోను నిర్మింపబడి అనేక సంవత్సరాలు తృప్తిగా పనిచేస్తుండడం వల్ల ఈ దేశంలో విరివిగా అమ్ముడు పోతున్నవి. అనేక రకాల మోడల్సులో దొరకును.
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
కిర్లోస్కర్‌వాడి, డిస్ట్రిక్టు ఎస్ సతారా.
ఆంధ్ర రాజధాని నగరంలో డిపో సేల్సు ఆఫీసు:
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.
ప్యారీ అండ్ కో లిమిటెడ్.
మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు.

మెరయుచు పొంగే ఈనో కడుపులోని అస్వస్థతలను ఎనిమిది సెకెండ్లలో పోగొట్టును!

ఈనో 'ఫ్రూట్ సాల్ట్'
ఆమ్లనిరోధకమైన మెరయుచు పొంగే పానీయము
"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు
గ్రూప్ లేబొరెటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

సులేఖ
ఫౌంటెన్ పెన్ ఇంక్
ఇండియాలో అత్యధికం అమ్ముబడుతున్న ప్రఖ్యాతి పొందినది
సులేఖా వర్క్సు లిమిటెడ్
కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మదరాసు

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond Jubilee 1898 1958
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్,
మదరాసు-17.

# సంగ్రహ ప్రకటనలు

కావలెను

చోడవరం పంచాయతీ
విశాఖపట్నం జిల్లా

చోడవరం వాటర్ వర్క్సులో ఒక ఎలెక్ట్రీషియన్ ఖాయపు ఉద్యోగానికి అర్హతగల అభ్యర్థులనుండి దిగువ సంతకందారుచే 28—2—58 వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. రు. 40—2—65 జీతం స్కేలున్ను, మామూలు డియర్‌నెస్ అలవెన్సున్ను యివ్వబడును. వాటర్‌వర్క్సు వద్ద అద్దెలేకుండ నివాస వసతి యివ్వబడును. అభ్యర్థుల వయస్సు 30 సం. కు మించి వుండ కూడదు. వారు దిగువ అర్హతలు కలిగి వుండవలెను.

(1) IV ఫారమునకు ప్రమోషనుకు ఎలిజిబిలిటీ (2) పంపు, పంపింగ్ మెషినరీలో ఒక సంవత్సరం అనుభవం (3) ఎలెక్ట్రీషియనుగా మూడు సంవత్సరాలుగాని రెండు సంవత్సరాలు గాని అనుభవము. ఏ గవర్నమెంటు ఇన్‌స్టిట్యూటులోగాని, మెకానికల్ ఎక్స్‌పర్టుచే రికగ్నైజు కాబడి శానిటరీ ఇంజనీరుచే ఆమోదింపబడిన ఏ ఇతర ఇన్స్టిట్యూషనులో గానీ తృప్తికరంగా ఎలెక్ట్రికల్ లేదా మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సు పొంది వుండవలెను.

(సం) బి.హెచ్. జానకి రామారావు,
స్పెషల్ ఆఫీసరు, చోడవరం పంచాయతీ.

## ప్రకటన

మునిసిపల్ మార్కెట్లు, గంజి ఖానాలు, బండ్లతొడ్లు, బస్‌స్టాండ్లు, లారీస్టాండ్లు వగైరాలలో 1958–59 సం.లో రుసుము వసూలు చేయు హక్కును మరియు మునిసిపల్ హద్దుల అడ్వర్‌టైజమెంటు బోర్డులు యుంచుకొనుట, మునిసిపల్ కాళీస్థలములలో బంకులు యుంచుకొనుట, మద్రాసు బస్‌స్టాండులోని బిల్డింగునందు 1—4—1958 నుండి 3 సంవత్సరములు కాఫీ హోటలు నడుపుకొను హక్కు, నెల్లూరు మునిసిపల్ ఆఫీసులో 24—2—58 తేదీ సోమవారం ఉదయం 9 గంటలనుండి బహిరంగముగా వేలము వేయబడును. సదరు వేలము షరతులు గుత్త నిబంధనలు వగైరా వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలంలో విచారించి తెలుసుకొనవచ్చును.

జి. నరసింహస్వామి, కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, నెల్లూరు.

## టెండరు నోటీసు

గ్రామ పంచాయతీ కార్యాలయము, అనపర్తి, రామచంద్రపురం తాలూకా పంచాయతీ ఏరియాల్లో యీ క్రింది పనులు చేయుటకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని, లేక వారిచే అధికారమును పొందినవారిచే గాని 4—3—58 తేదీ సాయంకాలం 4 గంటలవరకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. మరియు టెండర్లు 4—30 గం.లకు తెరువబడును. రిజిస్టరు కంట్రాక్టర్లు కానివారు రు. 10/—లు చెల్లించి వారి పేరు రిజిస్టరు చేయించుకొనవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును.

1. 1,900/— మార్కెట్టు రోడ్డు తారు రోడ్డు చేయుట
డిపాజిట్టు సొమ్ము రు. 95/—
2. 5,800/— పడమటి లెవెల్ క్రాసింగు వద్ద నుండి రాజమండ్రి, కాకినాడ రోడ్డు జంక్షను వరకు రోడ్డు తారురోడ్డు చేయుట. డిపాజిట్టు సొమ్ము రు. 240/—
3. 4,500/— ఉచిత పఠనాలయమును చేరియున్న పార్కునకు అభివృద్ధులు
డిపాజిట్టు సొమ్ము రు. 225/—

(సం) ఎస్. సీతారామస్వామి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

## తోలేరు పంచాయతీ

ఈ దిగువ చూపబడిన పనులు పూర్తి చేయుటకు యీ దిగువ సంతకము చేసినవారిచే 3–3–58 తేదీ సా. 4 గంటలువరకు సీలువేసిన టెండర్లు డిపాజిట్టును చెల్లించిన టెండర్లు తీసుకొనబడును. అదే రోజున సా. 5 గంటలకు టెండర్లు తెరువబడును. తక్కిన వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. వీరవల్లి పాలెంలోని చెర్వును త్రవ్వుట.
ఎస్టిమేటు మొత్తం రు. 3,200/—
చెల్లించవలసిన డిపాజిటుమొత్తం రు. 160/—
2. ఉత్తరపాలెంలోని చెర్వును త్రవ్వుట.
ఎస్టిమేటు మొత్తం రు. 2,000/—
చెల్లించవలసిన డిపాజిటుమొత్తం రు. 100/—
3. కొండెభట్ల చెర్వు యందలి చెర్వుల త్రవ్వుట
ఎస్టిమేటు మొత్తం రు. 2,000/—
చెల్లించవలసిన డిపాజిటుమొత్తం రు. 100/—

ఉగ్రరంకి వరదరాజులు, తోలేరు పంచాయతీ,
ఇన్‌ఛార్జి, ప్రెసిడెంట్, తోలేరు.

## వేలం నోటీసు

కొల్లిపర పంచాయతీ (గుంటూరు జిల్లా)

ఈ పంచాయతీ 1957–58 సం.లో తయారు చేసిన కంపోస్టు యెరువు 57—58 వ సం. పు న్యూస్ పేపర్లు మరియు ఒక అయిల్ ఇంజనుల వేలం పాటలు 4—3—58 తేదీన మ. 3 గంటలనుండి కొల్లిపర పంచాయతీ ఆఫీసువద్ద యీ క్రింద సంతకము చేసినవారిచే బహిరంగ వేలం జరుపబడును. కావున పాటలో పాల్గొనదలచినవారు ముందుగా పాట కండిషన్లు మొదలగు విషయములు ఆఫీసు పని చేయు కాలములో తెలిసికొనవచ్చును.

(సం) ఎం. కొండారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కొల్లిపర పంచాయతీ, 17—2—58

## ప్రకటన

గుంటూరు జిల్లా, కారంచేడులో 16–2–58 లగాయితు శ్రీ ఎస్. నారాయణ బదులు శ్రీ నూతి లక్ష్మయ్య, కారంచేడు తన బాధ్యతమీద ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వార పత్రికలను అమ్మడానికి ఏజంటుగా నియమింపబడెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

# హైదరాబాద్ మునిసిపల్ బడ్జెట్టు

1958-59 లో 11.58 లక్షల రూపాయల అదనపు ఆదాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 18— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన 1958—59 వ సంవత్సరపు బడ్జెట్టు అంచనాలలో 1,00,73,140 రూపాయల ఆదాయం రాగలదని, 1,00,67,645 రూపాయలు ఖర్చు కాగలదని, పోతే, 5,495 రూపాయల సొమ్ము మిగులు వుండగలదని ప్రకటింపబడింది.

నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన కార్పొరేషన్ సమావేశంలో స్థాయీ సంఘం చైర్మన్ శ్రీ అజీముద్దీన్ కొత్త బడ్జెట్టును ప్రతిపాదిస్తూ, ఈ కొత్త అంచనాల ప్రకారం కార్పొరేషన్‌కు అదనంగా 11.58 లక్షల రూపాయల మేరకు ఆదాయం రాగలదని తెలిపారు.

ఈ కొత్త బడ్జెట్టు అంచనాల ప్రకారం బండ్ల పన్నులు కొద్దిగా హెచ్చింపబడగలవు. కొన్నిటిపై ఆక్ట్రాయ్ పన్ను తగ్గించబడగలదు. దిగువ మధ్యతరగతి, పేదతరగతి ప్రజలపై భారం హెచ్చకుండా ఆస్తి పన్నుల రేట్లు కూడా కొంచెం హెచ్చింపబడగలవు. అందువల్ల రెండు లక్షల రూపాయల మేరకు అదనపు ఆదాయం రాగలదని అంచనా వేయబడింది.

రెంట్ కంట్రోల్ చట్టంలో సూచింపబడిన విధానాల ప్రకారం పన్నులను సవరించే స్కీము అమలు పరచబడినప్పుడు అయిదు లక్షల రూపాయలమేరకు అదనపు ఆదాయం లభించగలదని భావింపబడుతున్నది.

కొన్ని వస్తువులపై ఆక్ట్రాయ్ పన్ను రద్దు చేయబడినప్పటికీ ఆక్ట్రాయ్ పన్ను విషయంలో కొత్త విధానాన్ని అనుసరిస్తున్నందువల్ల మూడున్నర లక్షల రూపాయల మేరకు అదనపు ఆదాయం రాగలదని అంచనా వేయబడింది. ఈ అదనపు నిధులలో మురికి పేటల నిర్మూలనానికి రెండు లక్షలు, పెట్టుబడి పనులకు 1.50 లక్షల రూపాయలు వినియోగింపబడగలవు.

ఆక్ట్రాయ్ పన్నులు విధించే ప్రాంతంలో కంటోన్మెంట్ ప్రాంతం కూడా చేర్చబడిన ఫలితంగా అదనంగా 1.10 లక్షల రూపాయల ఆదాయం రాగలదని భావింపబడుతున్నది.

ప్రయివేట్ ప్రెమిసెస్ కనెక్షన్లను ఏర్పాటు చేయుడానికి అప్పులు మంజూరు చేయడానికి మూడు లక్షల రూపాయల సొమ్ము కేటాయించబడింది. రెండు సంవత్సరాలలో వాయిదాల పద్ధతిపై ఆ సొమ్ము రాబట్టబడుతుంది.

రోడ్లు, మురుగు కాల్వలు, మురుగుదొడ్లు, క్రీడా స్థలాలు, పార్కులు, లైట్లు మున్నగు సౌకర్యాలను కల్పించడానికి బడ్జెట్టులో 8 లక్షల రూపాయల సొమ్ము కేటాయింపబడింది. తక్కువ రాబడిగల వర్గాలకు సౌకర్యాలను కల్పించడానికి ఉద్దేశింపబడిన స్కీములకు ఆర్థిక సహాయం చేయడానికి 50 వేల రూపాయల సొమ్ము ప్రత్యేకింపబడింది.

నేడు జరిగిన కార్పొరేషన్ సమావేశానికి మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ అధ్యక్షత వహించారు.

# పరిశ్రమలకు ఆర్థిక సహాయం

1956-57 లో ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ కృషి

హైదరాబాద్, ఫిబ్రవరి 18—ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ (ఫైనాన్షియల్ కార్పొరేషన్) వారు 1957 మార్చి 31 వ తేదీనాటికి మొత్తం 33 లక్షల రూపాయలమేరకు అప్పులను మంజూరు చేశారు.

ఈ కార్పొరేషన్‌వారు 1956 ఏప్రిల్‌నుంచి లఘు పరిశ్రమల బోర్డు తరపున అప్పులను మంజూరుచేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ స్కీముక్రింద 1957 మార్చి 31 వ తేదీ నాటికి 2.37 లక్షల రూపాయల సొమ్ము మంజూరు చేయబడింది.

1956—57 వ సంవత్సరానికి సంబంధించిన ఆ కార్పొరేషన్ తొలి వార్షిక నివేదికలో ఇంకా ఇలా పేర్కొనబడింది:

“లఘు పరిశ్రమలకు సంబంధించిన స్కీము హైదరాబాద్, సికిందరాబాద్‌లకు విస్తరింపజేయబడడంతో ఈ సంవత్సరంలో దరఖాస్తులు ఎక్కువగా వచ్చినవి. రాష్ట్రంలో పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయడంలో కార్పొరేషన్ సముచిత పాత్రను నిర్వహించగలదు.

“ఆంధ్రప్రదేశ్ అవతరణతో హెచ్చు అవకాశాలు కలిగినవి. పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి సాధనలో ప్రధాన పారిశ్రామిక పరపతి సంస్థగా కార్పొరేషన్ ప్రముఖ పాత్ర నిర్వహించగలదు.”

## మార్టేరులో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి

మార్టేరు, ఫిబ్రవరి 16—నేడిక్కడ ఆటో టెలిఫోన్–ఎక్స్‌ఛేంజికి, పబ్లిక్ కాల్ ఆఫీసుకు ప్రారంభోత్సవం చెయ్యబడింది.

ప్రక్కనున్న పెనుగొండ పట్టణానికి టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటు చేసినప్పటినుంచి మార్టేరుకు సదరు సౌకర్యం లేనందున యిబ్బంది కలుగుతున్నది. నేడు ఆ సౌకర్యం కలుగజెయ్యబడింది.

ఫోన్ల ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ భీమవరం శ్రీ కె. బాబూరావు, ఫోన్ ఇన్‌స్పెక్టర్ స్థానిక తంతి, తపాలా అధిపతి మున్నగు అధికారులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

స్థానిక తంతి, తపాలా కార్యాలయం శ్రీ వి. వి. జగన్నాధం (పోస్టుమాస్టర్)గారి హయాంలోనే విస్తృతం చెయ్యబడింది.

## లారీ ప్రమాదంలో డ్రైవర్ మరణం

ఒంగోలు, ఫిబ్రవరి 17—విజయవాడనుంచి నెల్లూరు పోతున్న లారీ ఒకటి ఏడుగుండ్లపాడు వద్దకు వచ్చేసరికి రోడ్డుకు అడ్డంగా ఒక బాలిక రాగా, ఆ పిల్లను రక్షించే నిమిత్తం లారీ డ్రయివర్ కె. గోపింటు లారీని ప్రక్కకు త్రిప్పడానికి ప్రయత్నించాడు. ఆ సందర్భంలో లారీ చెట్టుకు గుద్దుకొనగా డ్రయివర్ మరణించాడు. మస్తాన్ అనే క్లీనర్ గాయాలతో ఒంగోలు ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్చబడ్డాడు.

# ‘ఇక రాష్ట్ర పరిపాలన తెలుగులోనే జరగగలదు’

## వచన రచనలో ప్రావీణ్యం సంపాదించాలని విద్యార్థులకు శ్రీ కాళేశ్వరరావుగారి ప్రబోధం

ఏలూరు, ఫిబ్రవరి 16—“ఆంధ్రప్రదేశ్‌లో తెలుగునే అధికార భాషగా వ్యవహరించడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నది. అందుచేత విద్యార్థులంతా తెలుగుభాష పట్ల శ్రద్ధవహించి, ప్రావీణ్యం సంపాదించుకొని, పద్య రచనలకు స్వస్తి చెప్పి గద్య రచనలనే విరివిగా సాధనం చెయ్యవలసింది” అని యిటీవల యిక్కడ సర్. సి. ఆర్. ఆర్. కళాశాల విద్యార్థియూనియన్ వారిచ్చిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఉద్బోధించారు.

పురపాలక సంఘ భవనంవద్ద శ్రీ కాళేశ్వరరావుగారికి చైర్మన్ శ్రీ దామరాజు వెంకటావు, కమీషనర్ శ్రీ టి. కమల విష్ణు గార్లు స్వాగత మిచ్చి, కౌన్సిల్ హాలుకు తీసుకుని వెళ్లి ఆసీనులను చేశారు.

శ్రీ కాళేశ్వరరావుగారిని పుష్పమాలాంకృతులను జేసి పురపాలక సంఘం తరపున చైర్మన్ శ్రీ దామరాజు వెంకటావుగారు సన్మాన పత్రాన్ని చదివి సమర్పించారు.

సన్మాన పత్రంలో శ్రీ కాళేశ్వరరావుగారు దేశ స్వాతంత్ర్యం సంపాదనపట్ల, సంఘ సంస్కరణపట్ల చేసిన బహుముఖ సేవ అభినందించబడినది.

తమకు యిచ్చిన స్వాగతపత్రానికి కృతజ్ఞత తెలియజేస్తూ శ్రీ కాళేశ్వరరావుగారు యిలా ఉపన్యసించారు.

“మీరు చేసిన సన్మానానికి నా వందనాలు. ఆంధ్రదేశం, ఆంధ్రజాతి మంచి స్థితిలోకి వచ్చిందని అందరూ అంటున్నారు. నిజంగా మనకు మంచి రోజులు వచ్చాయని అనుకోవడంలో ఆశ్చర్యం లేదు. ఇతర రాష్ట్రాలతో పోల్చిచూచుకుంటే మనం మంచి స్థితిలోనే వున్నామనుకో వచ్చు.

“దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యం సాంఘిక సమానత్వ వ్యవస్థాపన జరుగవలసి వుంది. మన నాయకులు వీటికోసం అనేక పథకాలు వేసుకుని పనిచేయుచున్నారు. మనమంతా ఐకమత్యం క్రమశిక్షణ ఏర్పాటుచేసుకొని వారికి సహాయం చేయవలసిన అవసరం వుంది. అనేక ప్రాజెక్టులను నిర్మించుకున్నాము. ఇంకా నిర్మించుకో బోతున్నాము. గోదావరీ జలాలను మద్రాసు రాష్ట్రానికి తరలించాలని కోరుతున్నారు. కాని, పోచంపాడు, ఇచ్చంపల్లి ప్రాజెక్టులు పూర్తి అయి మన తెలంగాణా ప్రాంతం సస్యశ్యామలంగా మనతోపాటు తయారయ్యేవరకు గోదావరీ జలాలను మద్రాసు రాష్ట్రానికి తరలించబడం జరగదని నేను చెబుతున్నాను.

“పట్టణానికి చక్కగా సేవచేసి అందరిచేత మంచి అనిపించుకొని వెళ్లిపోవాలేగాని ఆ పదవిని పట్టుకొని ప్రాకులాడుతూ కూర్చో కూడదు. మీరంతా మీ పట్టణాభివృద్ధికి బాగా పాటుపడాలి. జిల్లాబోర్డులు, రద్దు చేయబడ్డాయి. ఇకముందు మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీలు ప్రముఖపాత్ర వహిస్తాయి. కాబట్టి పురపాలక సభ్యులు తమ బాధ్యతలను గుర్తెరింగి పట్టణాభివృద్ధికి పాటుపడవలసినదిగా కోరుచూ మరొక్కసారి మీరు చేసిన సన్మానమునకు వందనములు అర్పిస్తున్నాను.”

పురపాలక సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి వీరమాచినేని విమలాదేవిగారి వందన సమర్పణ చేశారు.

### స్త్రీల కళాశాలలో స్వాగతం

శ్రీ కాళేశ్వరరావుగారు మిత్రులతో కలిసి చింతలపాటి సత్యవతీదేవి, సెంట్ థెరిసా స్త్రీల కళాశాలను తిలకించడానికి వెళ్లారు.

కళాశాలను చేరగానే శ్రీ కాళేశ్వరరావుగారికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డి. సోజాగారు, అధ్యాపకవర్గం వారు తమస్వాగతమిచ్చి సభా వేదికమీదికి తీసుకుని వెళ్లారు. శ్రీ కాళేశ్వరరావుగారిని, పాలకవర్గం సభ్యులు, డాక్టర్ యం. రంగయ్యగారిని పూలమాలలతో సత్కరించారు. కళాశాల ఫిజిక్సు అధ్యాపకురాలు శ్రీమతి మంగతాయారమ్మగారు, కుమారి భోగరాజు శాంతగారు వీణాగానంతో కాళేశ్వరరావుగారికి స్వాగతమిచ్చారు. కళాశాల తరపున సన్మాన పత్రం శ్రీ కాళేశ్వరరావుగారికి సమర్పించబడింది. కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీ సామవేదం జానకిరామశాస్త్రిగారు శ్రీ కాళేశ్వరరావుగారి బహుముఖ దేశసేవను కొనియాడుతూ ప్రత్యేకంగా రచించిన పద్యాలు చదివి సమర్పించారు.

శ్రీ కాళేశ్వరరావుగారు సన్మానానికి వందనములు అర్పించి, శ్రీ మూర్తిరాజుగారి వితరణ వలన స్థాపించిన ఈ కళాశాలను తిలకించే భాగ్యం తనకు కలిగినందుకు చాలా ఆనందముగా నున్నదన్నారు. మిషనరీల యాజమాన్యాన నడుపబడుతున్న కళాశాలలు చక్కగా పనిచేయు గలవని తమకు విశ్వాసమున్నదనీ, దేశం, కాలం మారిపోయిందనీ అన్నారు.

మీ ఆర్జించిన విజ్ఞానమును మీ సంతతి కిచ్చి సుశిక్షిత దేశ పౌరులుగా, నాయకులుగా, తయారు చేయగల బాధ్యత మీయందున్నదన్నారు.

కళాశాలవారిచ్చిన చల్లని పానీయములను సేవించారు.

సాయంకాలం శ్రీ కాళేశ్వరరావుగారు స్థానిక కాంగ్రెస్ భవనంలో కాంగ్రెస్ వర్కర్లకు హితోపదేశం చేశారు. ఆయనకు జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. గంగరాజు గారు పుష్పమాలతో సత్కరించి స్వాగతమిచ్చారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అసెంబ్లీ సభ్యులు శ్రీ అల్లూరి బాపినీడు గారు అధ్యక్షత వహించారు. శ్రీ మాలే వెంకటనారాయణగారు వందనములు అర్పించారు.

కాళేశ్వరరావుగారు శ్రీమతి ముల్పూరి చుక్కమ్మగారి అధ్యక్షత కింద నిర్వహించబడుచున్న మహిళామండలిని, శ్రీ కంచెర్ల కేశవరావుగారి యాజమాన్యమున జరుగుతున్న బాలానంద సంఘాన్ని తిలకించి, తమ ఆనందమును తెలియజేశారు. పిదప సర్. సి. ఆర్. ఆర్. కళాశాల కేగారు.

కళాశాలకు రాగానే శ్రీ కాళేశ్వరరావుగారికి కళాశాల కరస్పాండెంట్ శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, వైస్–ప్రిన్సిపాల్ శ్రీ పి. సుబ్బారావు గార్లు స్వాగతమిచ్చి కళాశాల వివిధ శాఖలను చూపారు. శ్రీ కాళేశ్వరరావుగారి గౌరవార్థం తేనీటి విందు చెయ్యబడింది. శ్రీ కాళేశ్వరరావుగారు విందులో పాల్గొని ప్రత్యేకంగా కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటుచేయబడిన సన్మాన సభకు వచ్చారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కాళేశ్వరరావుగారికి పూలమాలలతో స్వాగత మిచ్చారు. కళాశాల విద్యార్థి యూనియన్ పక్షాన శ్రీఎం. రాజాగారు సన్మాన పత్రాన్ని చదివి శ్రీ కాళేశ్వరరావుగారికి సమర్పించారు.

కళాశాల పాలకవర్గం తరపున కరస్పాండెంట్ శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు కళాశాల నివేదిక చదివి సమర్పించారు.

శ్రీ కాళేశ్వరరావుగారు సన్మాన పత్రానికి సమాధానమిస్తూ యిలా ఉపన్యసించారు.

“మీ కళాశాల చరిత్ర, అభివృద్ధి విని నాకు చాలా సంతోషమైంది. ముఖ్యంగా విజ్ఞాననిధియైన కట్టమంచి రామలింగారెడ్డిగారి పేర ఈ కళాశాల స్థాపించడం చాలా సమంజసంగా ఉంది. శ్రీ రామలింగారెడ్డి నాకు చిరపరిచితుడు. మిత్రుడు. మేమిద్దరం విజ్ఞాన చంద్రికను స్థాపించి సుమారు 50 పుస్తకాలు ప్రచురించాము. అతను అర్థశాస్త్రం వ్రాశాడు. నేనా గ్రంథానికి పీఠిక వ్రాశాను. నేను అమెరికా స్వాతంత్ర్యాన్ని గురించి గ్రంథం వ్రాశాను. అతని కాలంలో నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సెనేట్, సిండికేట్ సభ్యుడనుగా ఉండి పని చేశాను. అలాంటి మేధావి, భాషాకోవిదుడు, విమర్శకాచార్యునిపేర కళాశాల స్థాపించడం, నన్ను నేడు గౌరవించడం నాకెంతో ఆనందంగా వుంది. పోతే, ఇక మీ కళాశాలకు ప్రభుత్వంవల్ల ఆర్థిక సహాయం చేయించాలని నన్ను కోరడం జరిగింది. తప్పకుండా నేను చేయుదగిన దేమన్నా వుంటే చేస్తాను. కాని, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు ప్రస్తుతం బాగా లేవు. మీరు ఆరు లక్షలు ఖర్చుపెట్టుకొని చక్కని కళాశాలను నిర్మించుకొన్నారు. నేటి ఉదయం స్త్రీల కళాశాల చూచాను. పశ్చిమ గోదావరి జిల్లాలో దాతృత్వానికి కొరత లేదు. జిల్లాలోని దాతలే ముందుకొచ్చి మీ అవసరాలను తీర్చగలరని నాకు విశ్వాసం ఉంది.

“దేశంలో ఆర్థికాభివృద్ధి సాధించే బాధ్యత భావి పౌరులు, నాయకులు, అయిన విద్యార్థుల మీద వున్నది. ఈ గురుతర బాధ్యతను విద్యార్థులు గుర్తించుకొని విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుని, పవిత్రమైన సత్ప్రవర్తనను అలవడజేసుకుని, గురువులపట్ల వినయ విధేయతలు కలిగి, గురు శిష్య సంబంధాన్ని పెంచుకోవాలని నేను కోరుతున్నాను. రాజకీయాలలో, అనవసరమైన సమస్యలలో విద్యార్థులు పాల్గొన కూడదు.

“దేశంలో భాషారాష్ట్ర సిద్ధాంతాలమీద రాష్ట్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. మనం విశాల ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేసుకున్నాము. మనది ఆంధ్రభాష. మనరాష్ట్రంలో ఇకముందు అధికార భాషగా, తెలుగు భాషను వ్యవహరించడానికి నిర్ణయించడం జరిగింది. ఆ సంగతి కేంద్రప్రభుత్వానికి తెలియజెయ్యడం, కేంద్రం అంగీకరించడం కూడా జరిగింది. మన వ్యవహారాలన్నీ ఇంతటినుంచి తెలుగులో జరుగుతాయి. ఉర్దూ రెండవ భాషగాను, ఇంగ్లీషు మూడవ భాషగను ఉండబోతాయి. కాబట్టి విద్యార్థులంతా తెలుగుభాషను చక్కగా అభివృద్ధి చేసుకొని తెలుగులో పద్యరచనలకు స్వస్తి చెప్పి, గద్య రచనలను సాగించాలని మిమ్ములను కోరుతున్నాను.”

ప్రిన్సిపాల్ శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం గారు వందన సమర్పణ చేశారు.

# కర్నూలుజిల్లా అభివృద్ధి

## డెవలప్‌మెంట్ బ్లాకులలో జరిగిన కృషి వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18—కర్నూలు జిల్లాలో నాలుగు సమాజాభ్యుదయ, ఆరు జాతీయ వికాస కేంద్రాలలోను, రెండు పోస్ట్—ఇంటెన్సివ్ బ్లాకులలోను అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం ఫలితంగా ఆ జిల్లా జనాభాలో సగంమందికి పైగా ప్రయోజనాలు సిద్ధించినవని ప్రకటించబడింది.

ఆ బ్లాకులలో ప్రజలనుంచి విరాళాల రూపంలో తొమ్మిది లక్షల రూపాయల సొమ్ము వసూలు చేయబడగా, బ్లాకు నిధులనుంచి 17.5 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడింది.

ఆ బ్లాకులలో 360 మైళ్ల పొడవున కొత్త రోడ్లు, 72 చిన్న వంతెనలు నిర్మింపబడినవి. 193 మంచినీటి బావులు త్రవ్వబడినవి.

14 పాఠశాల భవనాలు, 9 ఔషధశాల భవనాలు నిర్మింపబడినవి.

ఈ బ్లాకులలో వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాల సంఖ్య 4827 వరకు హెచ్చింపబడింది. 15 ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలు నిర్వహింపబడినవి.

191 పబ్లిక్ మరుగుదొడ్లు నిర్మింపబడినవి. 11 ప్రసూతి కేంద్రాలు, మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభింపబడినవి. 132 పఠనాలయాలు, 60 బాల క్రీడా స్థలాలు, 123 వయోజన విద్యా కేంద్రాలు, 17 పశు వైద్య కేంద్రాలు, 247 సహకార సంఘాలు ఏర్పాటు చేయబడినవి.

స్థానికాభివృద్ధి కార్యక్రమాలు కూడా అత్యుత్సాహంతో నిర్వహింపబడినవి. 372 స్కీములు పైగా పూర్తి చేయబడినవి. ఈ స్కీములకు అయిన ఖర్చులో సగంవరకు ప్రజలనుంచి విరాళాల రూపంలో వసూలు చేయబడింది. గ్రామ రోడ్ల అభివృద్ధి ప్రణాళిక కింద ఒకటిన్నర లక్షల రూపాయల ఖర్చుతో తొమ్మిది స్కీములు అమలుపరచబడినవి. ప్రజలనుంచి విరాళాల రూపంలో 50 వేల రూపాయల మేరకు సొమ్ము వసూలు చేయబడింది.

# పసుపు పంటకు న్యాయమైన ధర

## ఏర్పాటు చెయ్యాలని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు విజ్ఞప్తి

కడప, ఫిబ్రవరి 17—కడప జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ వై. ఈశ్వరరెడ్డిగారు వ్యవసాయశాఖ డిప్యూటీడైరెక్టర్(మార్కెటింగు) గారిని ముసాఫిర్ బంగళాలో కలుసుకొని పసుపు ధరలు గత రెండు సంవత్సరాలుగా విపరీతంగా పడిపోవడంతో ఆ పంటను పండించే రైతుల దుస్థితిని వివరించి ఆ పంటకు న్యాయమైన ధరను నిలబెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లేమిటో తెలుపవలసినదిగా కోరారు.

డిప్యూటీ డైరెక్టర్ సమాధానమిస్తూ, పసుపు ఇప్పుడు పాకిస్తాన్‌కు ఎగుమతి నిలిచిపోయినందువల్ల ధరలు పడిపోయాయనే అభిప్రాయం పొరబాటని, వాస్తవంలో దేశం మొత్తంమీద ప్రతి సంవత్సరం జరిగే 11,000 టన్నుల ఎగుమతిలో పాకిస్తాన్ తీసుకొంటున్నది 600 టన్నులు మాత్రమేనని, దేశం మొత్తం ఎగుమతిలో ఆంధ్రదేశం భాగం 85% వుంటుంది. అయితే ఎస్టాబ్లిష్డ్ షిప్పర్స్ మనవారు చాలా తక్కువగా వున్నందువల్ల పుల్లిపాయలు, మిరప పంటల ఎగుమతిలో వెనుకబడుతున్న విధంగానే పసుపు పంట ఎగుమతిలో కూడా మన వ్యాపారస్థులు యిందు వేరస్ నిలబడలేకపోతున్నారని, సాంగ్లి వర్తకులే ఈ వ్యాపారంలో దాదాపు గుత్తాధికారం వహిస్తున్నందువల్లనే వారే పసుపు మార్కెట్‌ను తల్క్రిందులు చేస్తున్నారని చెప్పారు. వారి గుత్తాధికారం సడలిస్తే పరిస్థితి కొంతవరకు మెరుగు కావచ్చునని, అందుకుగాను ఫార్వర్డ్ కంట్రాక్టులో ఈ పంటను చేర్చవద్దని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలియజేశారు.

మామూలుగా దిగుమతి చేసుకొంటున్న ఈజిప్టు, ఇరాన్, సింహళం, అమెరికా మున్నగు విదేశాలలో విడుదల అవకాశాలను గూర్చి మన రాయబారుల ద్వారా పరిశీలన కూడా జరుగుతున్నదన్నారు.

స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ వారు ఎగుమతి చేసే సరుకుల జాబితాలో ఈ పసుపు పంటను కూడా చేర్చితే రైతుకు గ్యారంటీగా న్యాయమైన ధర రావడానికి అవకాశం వుంటుందా అని శ్రీ ఈశ్వరరెడ్డిగారు ప్రశ్నించగా ఆ విషయం పరిశీలించి చూడవలసి వుంటుందని డిప్యూటీ డైరెక్టర్‌గారు తెలియజేశారు.

# నెయ్యి నాణ్యం పరిశీలన సంస్థ

## ముద్దనూరులో నెలకొల్పాలని విజ్ఞప్తి

కడప, ఫిబ్రవరి 17—కడప జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వై. ఈశ్వరరెడ్డిగారు ముద్దనూరు నెయ్యి వ్యాపారసుల సంఘ కార్యదర్శి శ్రీ తల్లం సుబ్బరాయుడుగారు నిన్న వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (మార్కెటింగు) గారిని కలుసుకొని ముద్దనూరులో నెయ్యి ప్రమాణీకరణ సంస్థను నెలకొల్పవలయునని కోరుతూ మెమొరాండం అందజేశారు.

ముద్దనూరు తరతరాలుగా నెయ్యి వ్యాపారానికి ప్రసిద్ధి చెందిందని, మద్రాసు—బొంబాయి బ్రాడ్‌గేజి రైల్వేలైన్ మీద కేంద్రంగా వుంటూ జమ్ములమడుగు—పులివెందుల తాలూకాలకు మధ్యగామంటూ అన్ని విధాలైన రవాణా సౌకర్యములు కలిగివుందని, ఈ ముద్దనూరు మంచి ప్రతి సంవత్సరం అయిదు వేల ఇంపీరియల్ మణుగుల నెయ్యి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చెయ్యబడుతూ వుందని, త్వరలోనే ముద్దనూరుకు విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యబడుతున్నదని, రవాణా సౌకర్యం, విస్తారమైన నెయ్యి వ్యాపారం దృష్ట్యా ముద్దనూరులో నెయ్యి ప్రమాణీకరణ లేబరేటరీని స్థాపింపవలసినదని కోరారు.

ఈ విషయమై ఇంకా కొంచెము దర్యాప్తు సాగించి, లెక్కలు, పూర్తి వివరాలు సేకరించి, పరిశీలించి, రెండు మూడు మాసాలలో ఏదో ఒక నిర యానికి రాబడునని తెలిపారు. (మ. వి.)

# తిరుపతి మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

## చైర్మన్ ప్రభృతులు వెళ్ళిపోగా కొందరు సభ్యులతో కార్యక్రమం నిర్వహణ

తిరుపతి, ఫిబ్రవరి 18—నిన్న తిరుపతి పురపాలక సంఘ సాధారణ సమావేశం చైర్మన్ శ్రీ సి. ఎస్. వీరాస్వామి నాయుడుగారి అధ్యక్షత క్రింద జరిగింది.

అజెండాలోని మొదటి విషయం గురించి తర్జనభర్జన జరిగినది. అటుపై చైర్మన్ ఈ సమావేశ కార్యక్రమం కొందరు జరగనివ్వనందున ఈ సమావేశాన్ని ఈ నెల 26 వ తేదీకి వాయిదా వేయుడమైనది. అని మినిట్స్ పుస్తకంలో వ్రాసి వెళ్లిపోయినారు.

ఆయన వెంట ఉపాధ్యక్షులు శ్రీ పి. వెంకటముని చెట్టి, శ్రీ వి. మునుస్వామి, శ్రీ ఎం. ఎస్. కృష్ణారెడ్డి, శ్రీ కె. నరసింహారెడ్డి, శ్రీ ఎం. మునికృష్ణారెడ్డి, శ్రీ కె. సుబ్రహ్మణ్యంగార్లు కూడా వెళ్లిపోయినారు.

సభలో వున్న 11 మంది సభ్యులు శ్రీ పి. ఎఫ్. గురవారెడ్డిగారిని అధ్యక్షులుగా ఎన్నుకొని అజెండాలోని విషయాలను చర్చించి తీర్మానాలు చేశారు.

అజెండాలోని విషయాలను గురించి చర్చించడానికి ముందు చైర్మన్ వైఖరిని విమర్శిస్తూ తీర్మానం చేశారు. దానిని శ్రీ సి. ఎస్. రామయ్యగారు ప్రతిపాదించారు.

# ‘పరిపాలనా వ్యవస్థలో అనధికారుల జోక్యం శ్రేయస్కరం కాదు’

## రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యంగారి అభిభాషణ

పొన్నూరు, ఫిబ్రవరి 14—“అనధికారులు, సామాన్య ప్రజలు పరిపాలనా వ్యవస్థలో చీటికి మాటికి జోక్యం కలుగజేసుకొనడమే పరిపాలనలో అవరోధం కలగడానికి ముఖ్య కారణం.” అని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ బోర్డు ద్వితీయసభ్యుడు వి. వి. సుబ్రహ్మణ్యంగారు పొన్నూరులో జరిగిన బహిరంగ సభలో తనకు సమర్పింపబడిన ఒక మెమోరాండంకు సమాధాన మిస్తూ చెప్పారు.

సభ స్థానికాధికారుల పర్యవేక్షణలో ఆదివారం నాడు శ్రీసుబ్రహ్మణ్యంగారి పర్యటన సందర్భంలో జరుపబడినది. సభకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఆదరాపురపు శేషగిరిరావుగారు అధ్యక్షత వహించారు.

సమీప గ్రామమైన మాచవరం కాపురస్థులు శ్రీ యెండ్లూరి సత్యనారాయణగారు ఒక దీర్ఘమైన మెమోరాండం రెవిన్యూ బోర్డు సభ్యునకుసమర్పించగా, దానిని సభలో చదువవలసినదిగా ఆయన కోరారు. అందులో మాచవరం పొన్నూరుకు సమీపంగావున్నా, ఆగ్రామంలో ప్రభుత్వమే లేదని, ఈ విషయాన్ని స్థానిక డిప్యూటీ తహసీల్దార్ దృష్టికి తీసుకురాగా, పెడచెవిని పెట్టడం జరిగిందని తెలియజేయబడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని శాఖలను గురించి కొన్ని విషయాలు పేర్కొన్నారు.

మెమోరాండంకు సమాధానం చెబుతూ రెవిన్యూ బోర్డు ద్వితీయ సభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యంగారు యిలా చెప్పారు.

“అనధికారులు, సామాన్య ప్రజలు చీటికి మాటికి పరిపాలనా వ్యవస్థలో జోక్యం కలుగజేసుకొంటున్న కారణంగా ప్రశాంతంగాను, త్వరితంగాను సాగిపోయే పరిపాలనకు అవరోధాలు కలుగుతున్నవి. అనధికారులు జోక్యం కలుగజేసుకుంటు ఉన్నంతకాలం ప్రజలు ఈవిధంగా అవస్థ పడవలసిందే.” ఇలాంటి వివాదగ్రస్త విషయాలను విశదీకరించజాలనని అన్నారు. పొదుపు ఉద్యమానికి సహకరించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులు శ్రీ శేషగిరిరావుగారు మాట్లాడుతూ ప్రజలు రాజకీయంగా అభివృద్ధిగాంచాలని, మాచవరం గ్రామంలో రాజకీయ కక్షలు లేవన్న విషయం వాస్తవం కాదని అన్నారు. ఈ పరిస్థితులలో ప్రజలు తమ కష్టనిష్ఠురాలను ఆత్మ విశ్వాసంతోను, పరస్పర సహకారం తోను, నివృత్తి చేసుకోవాలని సలహా యిచ్చారు.

సభలో జిల్లా కలెక్టర్ శ్రీ యం. ఆర్. పాయి, సబ్ కలెక్టర్ శ్రీ వి. పి. రామారావుగార్లు ఉన్నారు. అనంతరం అభివందన సమర్పణతో సభ ముగిసినది.

## చిత్తూరు జిల్లా బస్సు కార్మిక వివాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 18—పుత్తూరులోని చిత్తూరు జిల్లా మోటార్ వర్కర్ల యూనియన్‌కు, పల్లిపట్టులోని కణ్ణభిరాన్ బస్సు సర్వీస్ యజమానులకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కరించవలసిందిగా గుంటూరులోని లేబర్ కోర్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.



## భూత-భవిష్యత్తు-వర్తమానం



రో మీ జీవిత రహస్యములు గురించి తెలుసుకొన గోరితే వెంటనే మీ పేరు, సుమారు వయస్సు, కోర్కు వ్రాసే స్టాంపు పంపితే— మీ విద్య, ఉద్యోగం, వ్యాపారం, లాభనష్టములు, స్త్రీ సంతానం సుఖకష్టములు, బంధుమిత్రులు, మంచి చెడ్డలు, భూస్థితి గృహయోగ ఫలితములు, కోర్టు వ్యవహారము, యాత్రలు, లాటరీ వగైరాలు గురించి పుట్టిన లగాయితు మీ ఆయు తీరుమానం వర్కు శాస్త్రయుక్తంగా గ్రహలుయేత్తి ఎక్కరుసైజ పుస్తకములో వ్రాసి పంపగలను. ఛార్జి రు. 5/—; క్లుప్తంగా శెండింగు పున కస్సులో వ్రాసి పంపుటకు రు. 15/—(వి. పి. ఛార్జి వేరు.)

NOOR AHMAD SHERIFF
MODERN LODGE—GUNTUR.1






# ఆంధ్రలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నా పత్రాలు

## ముందుగా తెలిసిపోకుండా నివారించడానికి చర్యలు గైకొన్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 19—

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, భవిష్యత్తులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష పత్రాలు ముందుగానే తెలిసి పోకుండా నివారించడానికి కొన్ని చర్యలు తీసుకోబడినవని వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు జవాబు చెబుతూ, ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి ఇతర వివరాలను తెలియజేయడం ప్రజా శ్రేయస్సుకు అనుగుణం కాబోదని పేర్కొన్నారు.

### బంజరు భూముల పంపిణీ

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడు అసెంబ్లీలో బంజరు భూముల పంపకం విషయమై కొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్నదని వెల్లడించారు.

కొందరు వ్యక్తులు పది సంవత్సరాలు, అంతకంటె ఎక్కువ సంవత్సరాలు స్వాధీనంలో కలిగి వున్న భూముల విషయంలో ప్రభుత్వ విధానమేమిటి? అని సభ్యుడు ప్రశ్నించగా మంత్రి శ్రీ వెంకటరావుగారు బదులు చెబుతూ, అక్రమంగా స్వాధీనం చేసుకున్న భూములపై ఎవ్వరికీ హక్కులు ఏర్పడబోవని, ఈ విషయంలో కోర్టుల అభిప్రాయం, రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం కూడా అదేనని తెలిపారు.

### రాష్ట్రంలో గిడ్డంగులు

సహకార శాఖామంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ నేడు అసెంబ్లీలో శ్రీ పి. నరసింగరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ద్వితీయ ప్రణాళిక కాలంలో కేంద్ర గిడ్డంగుల నిర్మాణ సంస్థవారు రాష్ట్రంలో గిడ్డంగులను నిర్మించడానికి దిగువ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం సూచించిందని తెలిపారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, తాడేపల్లిగూడెం, ఆదోని, నంద్యాల, తాడిపత్రి, (ఆంధ్ర ప్రాంతంలో) నిజామాబాద్, హైదరాబాద్, జడచర్ల (తెలంగాణా ప్రాంతంలో).

రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 11 కేంద్రాలలోను గిడ్డంగులను నిర్మించడానికి ఇప్పటికి రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, తాడేపల్లిగూడెం, ఆదోని, నంద్యాల కేంద్రాలను సెంట్రల్ కార్పొరేషన్‌వారు ఎన్నుకున్నారని, తెలంగాణా ప్రాంతంలోని నిజామాబాద్, జడచర్ల కేంద్రాలను, ఆంధ్ర ప్రాంతంలోని విశాఖపట్నం కేంద్రాన్ని ఎన్నుకొనే సమస్యను గురించి సెంట్రల్ కార్పొరేషన్‌వారు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి, శ్రీ ఎస్. వేమయ్యగార్లు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆంధ్ర ప్రాంతంలో 1957—58 సంవత్సరారంభంలో వ్యవసాయ పరపతి సహకార సంఘాల ద్వారా నూటికి 20 వంతుల గ్రామాలు నూటికి 67 వంతుల గ్రామీణ కుటుంబాలు ప్రయోజనాలు పొందుతున్నవని, 1957—58 వ సంవత్సరాంతంనాటికి ఆ సహకార సంఘాల ద్వారా ప్రయోజనాలు పొందే గ్రామాల సంఖ్యను నూటికి 70 వంతులవరకు, గ్రామీణ కుటుంబాల సంఖ్యను నూటికి 28 వంతులవరకు హెచ్చించడానికి కార్యక్రమం నిర్ణయింపబడిందని మంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ పేర్కొన్నారు.

### గ్రామీణ విశ్వవిద్యాలయం

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ హయగ్రీవాచారిగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో గ్రామీణ విశ్వ విద్యాలయాన్ని స్థాపించే సమస్య గురించి పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీవారు తమ నివేదికను సమర్పించారని, ఆ కమిటీవారు చేసిన సిఫారసులను, ఆర్థికాంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాత ఆ విశ్వ విద్యాలయాన్ని ఎక్కడ, ఎప్పుడు ప్రారంభించి, ఏ విధంగా నిర్వహించాలనే విషయాలపై నిర్ణయాలు తీసుకోబడగలవని పేర్కొన్నారు.

### మూడవ ఫారంవరకు ఉచిత విద్యా సౌకర్యం

విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ బి. శంకరయ్యగారు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ, ఆంధ్ర ప్రాంతంలో మూడవ ఫారంవరకు కల్పింపబడుతున్న ఉచిత విద్యా సౌకర్యాన్ని తెలంగాణా ప్రాంతంలో కూడా కల్పించే సమస్య గురించి రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని వెల్లడించారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, తెలంగాణా ప్రాంతంలో ఇప్పుడు కొన్ని సౌకర్యాలు కల్పింపబడుతున్నవని, ఈ సందర్భంలో విద్యాశాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించావని, ఈ సంవత్సరంలో సకాలంలోనే ఆ నివేదికపై నిర్ణయం తీసుకోవడం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు పేర్కొన్నారు.

### మెడికల్ ఆఫీసర్లు

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎస్. పి. శేషిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ నవీన వైద్యంలో చికిత్స జరిపే ప్రభుత్వ ఆస్పత్రులలో జి.సి. ఐ. ఎం.లు, ఎల్. ఐ. ఎం. లు మెడికల్ ఆఫీసర్లుగా నియమింపబడలేదని, వారు దేశీయ వైద్యంలో చికిత్స జరిపే ప్రభుత్వ ఆస్పత్రులలో మెడికల్ ఆఫీసర్లుగా నియమింపబడినారని తెలిపారు.

### గంభీరంగెడ్డ ప్రాజెక్టు

ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ కె. వి. నరసింగరావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఇ. నాగయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, విశాఖపట్నం జిల్లాలో గంభీరంగెడ్డ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిందని, ఇరిగేషన్ అవసరాలకు కాల్వలకు నీరు వదలబడిందని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 10.74 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని, ఈ ప్రాజెక్టుకు చెందిన కుడి, ఎడమ కాల్వలకింద మొత్తం 1500 ఎకరాల ఆయకట్టు సాగులోకి రాగలదని ప్రకటించారు.

ఈ ప్రాజెక్టు ఫలితంగా 450 ఎకరాలకు మాత్రమే సౌకర్యాలు ఏర్పడినందున దానిపై వృధాగా సొమ్ము ఖర్చు చేయబడిందని, ప్రభుత్వానికి విజ్ఞప్తులు వచ్చినవా? అని సభ్యుడు ప్రశ్నించారు.

ఆ విషయమై ప్రత్యేకమైన ప్రశ్న అడుగవలసిందిగా మంత్రి కోరారు.

అంతట పోషలిస్టు సభ్యుడు శ్రీ ఎం. సత్యనారాయణరాజుగారు ఆ ప్రాజెక్టును నిర్మించబోయేముందు దానిని కట్టడం లాభదాయకం అవునో, కాదో అన్న అంశాన్ని గురించి పరిశీలన జరపబడినదా? అని ప్రశ్నించారు.

అప్పుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు జోక్యం కలిగించుకొని, ప్రాజెక్టులను ప్రారంభించడానికి అవి లాభదాయకం అవునో కాదో అన్న అంశమే ప్రధానమైతే విశాఖపట్నం జిల్లాలో లేదా, శ్రీకాకుళం జిల్లాలో, లేదా ఇతర వెనుకబడిన ప్రాంతాలలో ఏ స్కీమును ప్రారంభించలేమని తెలిపారు.

శ్రీ ఎం. రాజారాంగారు అడిగిన మరొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, కర్నూలు జిల్లాలోని ద్రోణాచలం తాలూకాలోగల జలదుర్గం గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరింపజేసే స్కీము తగినంతగా లాభదాయకం కాదని తెలిపారు.

అప్పుడు శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతాలలో స్కీములను ప్రారంభించడానికి అవి లాభదాయకం అవునో, కాదో అన్న అంశాన్ని ప్రధానంగా భావించరాదని ఇంతకు ముందే ముఖ్యమంత్రి తెలియజేసిన విషయాన్ని సభాధ్యక్షుని దృష్టికి తీసుకొని వచ్చారు.

అంతట ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, ప్రారంభించే స్కీములవల్ల ప్రభుత్వానికి లాభం లేకపోయినా ప్రజలకైనా మేలు కలిగేటట్టు చూడడం అవసరమని వివరించారు.

### స్థానిక సంస్థలకు సహాయం

స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఏ. ఏరుకు నాయుడుగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వోద్యోగులలో నెలకు వంద రూపాయలకు లోపుగా జీత బత్తెములను పొందే వారికి నెలకు ఆరు రూపాయల చొప్పున మంజూరు చేయబడిన అదనపు కరవు బత్తెము చెల్లించడానికి మునిసిపాలిటీలకు ప్రభుత్వం గ్రాంటులను మంజూరు చేయగలదని తెలిపారు.

# రాజ్యసభకు ఎన్నికలు

## ఆంధ్రప్రదేశ్‌లో ఫిబ్రవరి 27 న నామినేషన్‌లు

హైదరాబాద్, ఫిబ్రవరి 18—రాజ్యసభలో 1958 ఏప్రిల్ 2 వ తేదితో ఖాళీ కానున్న ఆరు స్థానాలకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీనుంచి సభ్యులను ఎన్నుకోడానికి కార్యక్రమం నిర్ణయింపబడింది.

రాజ్యసభ సభ్యులలో శ్రీ టి. జె. ఎ. విల్సన్, శ్రీ పైడా వెంకటనారాయణ, శ్రీ ఎం. హెచ్. శామ్యూల్, శ్రీ కె. సూర్యనారాయణ, శ్రీ ఎస్. చెన్నారెడ్డి, శ్రీ కిషన్‌చంద్‌గార్లు రిటైరు అవుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీనుంచి రాజ్యసభకు జరగనున్న ఎన్నికలలో 1958 ఫిబ్రవరి 27 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలులోగా నామినేషన్‌లను దాఖలు చేయాలని నిర్ణయింపబడింది.

మార్చి 1 వ తేదీ ఉదయం 11 గంటలకు నామినేషన్‌లు పరిశీలింపబడగలవు. మార్చి 4 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలులోగా నామినేషన్‌లను ఉపసంహరించుకోవచ్చు.

పోటీవున్న పక్షంలో మార్చి 24 వ తేదీన ఉదయం 9 గంటలనుంచి ఒంటి గంటవరకు, మధ్యాహ్నం 2 గంటలనుంచి 5 గంటలవరకు హైదరాబాద్‌లో పబ్లిక్ గార్డెన్స్‌లోని అసెంబ్లీ భవనంలో పోలింగ్ జరుగగలదు.

రాజ్యసభకు జరగనున్న ఎన్నికలకు అసెంబ్లీ సెక్రటరీ శ్రీ జి. వి. చౌదరి, జాయింట్ సెక్రటరీ శ్రీ ఎం. సూర్యారావుగార్లు వరుసగా రిటర్నింగ్ ఆఫీసర్‌గా, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా పని చేస్తారు.

# యంత్రాలను పోతపోసే కర్మాగారం

## రాంచీ సమీపంలో నెలకొల్పబడగలదని వివరణ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 19—చెకోస్లొవాకియా సహకారంతో నెలకొల్పదలచిన యంత్రాలను పోతపోసే ఫ్యాక్టరీ పథకానికి 30 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని, ఇది సంవత్సరానికి 30 వేల టన్నుల యంత్రాలను పోతపోయగలదని పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ మనుభాయి షా నేడు లోక సభలో శ్రీమతి ఇలాపాల్ చౌధురీ ప్రశ్నకు సమాధాన మిచ్చాడు.

ఈ యంత్రాగారానికి, యంత్ర సామగ్రికి చెల్లించవలసిన డబ్బును గురించి భారత ప్రభుత్వానికి, చెకోస్లొవాకియాకు ఒడంబడిక కుదిరిందని, ఈ ఒడంబడిక ప్రకారం 1961 ఏప్రిల్ ముందుగా విదేశీ మారకానికి చెల్లించనక్కరలేదని అన్నాడు. ఈ యంత్రాగార నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విషయాలు చెకోస్లొవాకియాలోని టెక్నో ఎక్స్‌పోర్ట్ కంపెనీ ప్రతినిధులు సిద్ధపరుస్తున్నారని అన్నాడు.

ఈ కర్మాగారం రాంచీకిలో నెలకొల్పబడనున్న భారీ యంత్రాల నిర్మాణ కర్మాగారానికి పోత యంత్రాలు సరఫరా చేయవలసి వుంది గనుక దాని సమీపంలో నెలకొల్పదలచామని అన్నాడు.

### వెల్‌కం టోర్నమెంట్స్ ఫైనల్స్

విజయవాడ, ఫిబ్రవరి 18—వెల్‌కం టోర్నమెంట్స్ ఫైనల్స్‌లో ''ఫ్రెండ్స్ యూనియన్'' క్రికెట్ క్లబ్, విజయవాడ ''కాస్మోపాలిటన్'' క్రికెట్ క్లబ్, గుంటూరుపై ఒక్క వికెట్ తేడాతో గెలుపొంది పి. లక్ష్మణరావ్ అండ్ సన్స్ ట్రోఫీని గెలుచుకొన్నది.

స్కోరు వివరాలివి: కాస్మోపాలిటన్ జట్టు: 191 (పి. యల్. యన్. శర్మ 35 జి. కుమార్ 28. గోవిందరావు 30. పరంధామరావు 22. బి. ఆర్. పటేల్ 58 పరుగులకు 4 వికెట్లు, పి. ఆర్. చాము రాజేంద్ర 53 పరుగులకు 3 వికెట్లు నష్టపరిచారు.

(ఫ్రెండ్స్ యూనియన్ జట్టు: 9 వికెట్లకు 196. (జి. రామకృష్ణారావు 52. బి. ఆర్. పటేల్ 39. పి. ఆర్. చామరాజేంద్ర 27. పి. వి. యన్. రెడ్డి 64 పరుగులకు 5 వికెట్లు నష్టపరిచారు.)

# పటేల్, కామత్‌లకు సస్పెన్షన్ నోటీసులు

## వైద్యనాథన్‌కు బర్తరఫ్ ఉత్తరువు కూడా త్వరలోనే జారీ చేయబడగల అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—

ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్‌కు, జీవిత భీమా కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ కామత్‌కు చాగ్లా కమిషన్ నివేదిక దృష్ట్యా వారిపై క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకొనరాదో కారణాలు చూపించవలసిందిగా నోటీసులు జారీ చేయబడవచ్చునని లాబీవర్గాల ద్వారా తెలుస్తున్నది.

జీవిత భీమా కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ యల్. యన్. వైద్యనాథన్‌కు బర్తరఫ్ నోటీసు జారీ చేయబడవచ్చునని కూడా తెలుస్తున్నది.

ముంద్రా కంపెనీల వాటాలను జీవితభీమా కార్పొరేషన్ ఖరీదు చేయటంలో వారికి గల పాత్రల దృష్ట్యా అధికారులపై డిపార్టుమెంటల్ విచారణ జరిగే లోగా, వారు సస్పెండ్ చేయబడవచ్చునని కూడా తెలుస్తున్నది.

ముంద్రా కంపెనీల వాటాల కొనుగోలుతో సంబంధం గల ఆఫీసర్లపై తగు చర్యలు గైకొనబడగలవని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీ దృష్ట్యా పైన పేర్కొనబడిన చర్యలు గైకొనబడవచ్చునని భావించబడుతున్నది.

డిపార్టుమెంటల్ విచారణ ఫలితంగా తేలగల నిర్ణయాలపైనే తదుపరి చర్యలు ఆధారపడి వుండగలవు.

ఆఫీసర్లు చేసిన పనికి రాజ్యాంగ చట్టరీత్యా మంత్రి బాధ్యుడైనప్పుడు, ఆ బాధ్యతను ఆఫీసర్లపైకి నెట్టి మంత్రి ఎలా తప్పించుకొనడానికి వీలులేదో, అలాగే, మంత్రి మొత్తంమీద సమ్మతించినాడని చెప్పి, తాము చేసిన పనికి తమకుగల బాధ్యత నుంచి అధికారులు కూడా తప్పించుకొనలేరని ఇక్కడ సూచించబడుతున్నది.

# టి. టి. కె. కు మున్షీ సమాధానం

బొంబాయి, ఫిబ్రవరి 19—ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ తరఫున చాగ్లా కమిషన్ విచారణలో తాను చేసిన వాదనపై లోక సభలో ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటన చేస్తూ తనపై ఆరోపణలు చేయడం తనకు చాలా విచిత్రంగా వున్నదని వివరిస్తూ శ్రీ కె. యం. మున్షీ నేడొక ప్రకటన చేశాడు.

శ్రీ మున్షీ ఆహార శాఖామంత్రి పదవిని నిర్వహించిన సమయంలో ఆహారశాఖ కార్యదర్శిపై ప్రాసిక్యూషన్ కేసు పెట్టబడి, అది విచారించబడినప్పటికీ, అప్పుడు మంత్రికి రాజ్యాంగ చట్టరీత్యా గల బాధ్యత సంగతి వెల్లడి కాలేదని, ఆ మంత్రి రాజీనామా చేయలేదని ఈ ప్రకటనలో శ్రీ కృష్ణమాచారి పేర్కొన్న సంగతి పాఠకులకు విదితమే.

దీనికి సమాధానంగా శ్రీ కె. యం. మున్షీ ఈ ప్రకటన చేశాడు.

శ్రీ కృష్ణమాచారి ప్రకటనలో పేర్కొన్నట్టి అవినీతికరమైన చర్యలు, తనకుముందు ఆహార శాఖా మంత్రి పదవిని మరొకరు నిర్వహించిన రోజులలో జరిగినట్టివని వివరిస్తూ, ఈ ప్రకటనలో శ్రీ మున్షీ ఒకా ఇలా పేర్కొన్నాడు:—

''ఆరోపించబడిన నేరాలన్నీ ఆఫీసర్లు వ్యక్తిగతంగా చేసినట్టివే గాని, వారు తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించడంలో చేసినట్టివి కానేకావు.

''నేను మంత్రి పదవిని స్వీకరించగానే, ఈ వ్యవహారం చూసి, ఆఫీసర్లలో ఒకరిని డిస్మిస్ చేశాను. ఈ వ్యవహారాన్ని విచారించడానికి రాజాధ్యక్ష కమిటీని నియమించాను. ఆ కమిటీ నివేదిక అందగానే నేరాలు ఆరోపించబడిన ఆఫీసర్లను ప్రాసిక్యూట్ చేయడానికి ఉత్తరువులు జారీ చేశాను.

''ఇక పోతే నేను చాగ్లా కమిషన్ విచారణలో పటేల్ తరఫున వాదించినప్పుడు పార్లమెంట్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇచ్చిన సమాధానాలను గురించి నేను చేసిన వాదమంతా కమిషన్ ఎదుట వున్నటువంటి సాక్ష్యంపై ఆధారపడి వాదించినట్టిదే.

''శ్రీ కృష్ణమాచారి ఎంతటి బాధా పరితప్త హృదయంతో ఈ ప్రకటన చేసినాడో నేను వూహించగలను. అందుచేతనే ఆయన ఎంత మాత్రం సంబంధం లేని, పూర్తిగా సత్యంగాని ప్రకటనలు చేశారు.''

కేంద్ర మంత్రి, గవర్నర్ పదవులను చేపట్టి నిర్వహించిన తాను తిరిగి న్యాయవాద వృత్తి నవలంబించినందుకు పార్లమెంట్ సభ్యులు చేసిన విమర్శలకు సమాధానమిస్తూ, న్యాయవాద వృత్తికంటె గౌరవప్రదమైన వృత్తి మరొకటి కలదన్న సంగతి తన కింకా తెలియనే తెలియదని కూడా ఈ ప్రకటనలో శ్రీ మున్షీ పేర్కొన్నాడు.

### ఆంధ్రప్రదేశ్‌లో ఉల్లిపంట

హైదరాబాద్, ఫిబ్రవరి 18—ఆంధ్రప్రదేశ్‌లో 1957—58 లో 33,100 ఎకరాలలో ఉల్లిపంట పండించబడింది. క్రిందటి సంవత్సరంకంటె ఈ ఏడాదిలో నూటికి ఏడు వంతులుఎక్కువ ప్రాంతంలో ఉల్లిపంట పండించబడింది.

ఉల్లిపంట ప్రాంతం హెచ్చడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా వుండడమే కారణం.

1957 సెప్టెంబర్ ఆఖరునాటికి 4,59,500 ఎకరాలలో రాగి పంట వేయబడింది.

### అదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 20—

పత్తి గింజలు: ముంగారి—0.
లక్ష్మి—11¾ పౌనులు.
ఫారస్—9½ పౌనులు

| | |
|---|---|
| వేరుశెనగ:—కాయలు: పుట్టి | 148.00 |
| పీంట్ (గుత్తి)- | 6-10-9 |
| కోరమాండల్ | 5-15-0 |
| వేరుసెనగ గింజలు పుట్టి | 148.00 రూ. |

వేరుసెనగ నూనె: 24-5/8 పౌనులు ఫిబ్రవరి 14.06; మార్చి 14.12; ఏప్రిల్ 14.27.
వేరుసెనగ పిండి: టన్ను రు. 205·50

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 20—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 192-10-0 |
| పాట్నా బంగారం | 112-0-0 |
| నవరను | 71-2-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 20—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 187.91 |
| మైసూరు బంగారం రెడీ | 114.25 |
| నవరను | 73.25 |

1958 ఫిబ్రవరి 21, శుక్రవారం
హేమలంబనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ తదియ
తదియ తె॥ 4-25 గంటలవరకు
ఉత్తరాభాద్ర పూర్తిగా
వర్జ్యం: ప॥ 2-25 నుంచి 4-15 గం॥వరకు

# విపణి వీధి

### నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 20—

| | రు. అ. పై. |
|---|---|
| నవరం చిల్లరధర | 73-0-0 |
| పాట్నా బంగారం | 114-4-0 |
| నూసా బంగారం | 112-12-0 |
| వెండి 100 తులాలు | 195-8-0 |
| వెండి తులం 1-కి | 2-0-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట
143, 145-0-0
మొత్తం పెల రెడి జేరం 1కి
ఎక్సయిజు డ్యూటీ రు 25/-
వేరుసెనగనూనె బజారు ధర:—
3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (పన్నుతోసహా)
293, 296·00
ఆముదం 500 తిరువత్తూరు 310·00
సేలం "తామరహంస" (37½) 27·00

కొబ్బరినూనె 37½ పౌండ్

| | |
|---|---|
| ఎం.ఎస్. బ్రేండ్ | 38·00 |
| రాజా బ్రేండ్ | 37·25 |
| ఆరోన్స్ బ్రేండ్ | 37·00 |

పంచదార
(సేల్స్‌టాక్స్, అండి ఎక్సైజ్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 108 00 |
| | 108·50 |
| కాన్పూర్ | రు 108 00 |
| ఉయ్యూరు | రు. 107·25 |

### న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 19—

| | | |
|---|---|---|
| నేటి ఓపెనింగ్ | .... | 35.17 |
| నేటి క్లోజింగ్ | .... | 35.04 |


బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితం. 1908)
మా విజయవాడ బ్రాంచిని
గవర్నరుపేట, బిసెంట్ రోడ్డునందు
నేడు తెరచుచున్నామని
ప్రకటింప సంతసించుచున్నాము.
ఎస్. ఎం. చోక్షి,
జనరల్ మేనేజరు.

మద్రాసు - శ్రీ పద్మనాభలో ప్రేక్షకులతో క్రిక్కిరిసిన 2 వ వారం
21-2-58 శుక్రవారం నుంచి — రోజూ 3 ఆటలు.
రాం - హనుమాన్ యుద్ధం (హిందీ)
తమిళం సమీక్షతో.
[illegible] మధ్య జరిగిన ఘోర సంగ్రామము.
తారాగణం: నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, ప్రేం అదిబ్, దుర్గాఖోటె, ఛుక్‌బల్ సింగ్, ఎస్. ఎన్. త్రిపాఠి.
సంగీతం & డైరెక్షన్: ఎస్. ఎన్. త్రిపాఠి.
ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్






# గొంతు నొప్పి?

పారీస్ అండ్ కంపెనీ లి., మద్రాసు-1

# కడుపు ఉబ్బరమువల్ల మీరు బాధపడుచున్నారా?

కడుపులోని కంఠరములు అత్యధిక వాయువును గలిగించే యెడల ఆహారము సక్రమముగా జీర్ణము కాజాలదు. కడుపులోని అత్యధిక వాయువు జీర్ణమును ఆటంకపర్చి గుండె మంటను, వాయువును మరియు ఇతర కష్టతరమైన అజీర్ణపు అవక తవకలను గలిగించును.

## రూఢియగు నివారణ

'బిస్‌మాగ్' (Bismag) లక్షలాది కడుపు బాధితులకు శమనము గలిగించు సురక్షితమైన శీఘ్రనివారిణి, భోజనానంతరము సేవించిన యెడల 'బిస్‌మాగ్' (Bismag) మీ కడుపును శమన పర్చును మరియు అత్యధికవాయువును హరింపజేసి, అజీర్తి నొప్పి యితర అసందర్భపు బాధల నుండి శీఘ్ర విముక్తిని కలిగించి మీ జీర్ణమును సక్రమచర్య నవలంబించు మామూలుస్థితికిదెచ్చును.

'బిస్‌మాగ్' (Bismag) అజీర్తినుండి శీఘ్ర విముక్తికి, చూర్ణము లేక మాత్రలు.

రిజిస్టర్డు ఉపయోగకులు
...మెన్నర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.



Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 44
8 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శనివారం
22-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు

### బీమా కార్పొరేషన్ ఉద్యోగుల సమ్మె
#### —సంప్రతింపులకు ప్రధాని సమ్మతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—జీవిత బీమా కార్పొరేషన్ ఫీల్డ్ ఆఫీసర్లు తమ వాంఛలను సాధించుకొనడంకోసం ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమం సందర్భంగా ఎప్పే వెల ప్రారంభంలో వారి ప్రతినిధులతో సంప్రతించడానికి తను అంగీకరిస్తున్నట్టు ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు. శ్రీ నాథ్ పాయి ఈ నెల 10 వ తేదీ నుంచి ఫీల్డ్ ఆఫీసర్ల ఉద్యమం ప్రారంభించడం ప్రధాని దృష్టికి తెచ్చారు. అంతకు ముందు ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ జీవిత బీమా కార్పొరేషన్ ఇంతవరకు ఉద్యోగుల వాంఛలను పూరించడానికి తీసుకున్న చర్యలను వివరించారు.

# ముంద్రా వ్యవహారానికి సంబంధించిన ఆఫీసర్లపై చర్యలు

## విచారణలు జరగబోతున్నట్టు రాజ్యసభలో హోం మంత్రి ప్రకటన

### టి. టి. కె. కు ప్రధాని వ్రాసిన లేఖలోని అంశాలపై కుంజ్రూ విమర్శ

#### విచారణ తీరుపై కాంగ్రెసు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— ముంద్రా కంపెనీల వాటాలను జీవిత బీమా కార్పొరేషన్ ఖరీదు చేయడంతో సంబంధంకల ఆఫీసర్లు అందరిపైన విచారణ జరిపి, తగు చర్యలు తీసికొనాలని ప్రభుత్వం నిర్ణయించిందని నేడు రాజ్య సభలో చాగ్లా కమిషన్ నివేదికను చర్చకు ప్రతిపాదిస్తూ హోం శాఖా మంత్రి పండిట్ పంత్ వెల్లడించారు.

కమిషన్ నివేదికల్లోని అమలు జరపదగు సూచనలు అప్పుడే అమలులో పెట్టబడినవని కూడా పండిట్ పంత్ అన్నారు.

నివేదికలో ప్రస్తావించబడిన ఇతరవిషయాలు కూడా కలవని, వాటిని గురించి చర్య తీసికొన దలచినపుడు నివేదికలోని సిఫారసులు ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించగలదని హోంమంత్రి అన్నారు.

లభ్యమైన సమాచారం స్వంతంగా జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మట, ముంద్రా కంపెనీల వాటాలను కార్పొరేషన్ చాలా హడావడిగా జరుప బడిందని ఇలాంటి విషయాలలో తీ కొనవలసిన అత్యంత ప్రాథమిక చర్యలు కూడా గైకొనబడ లేదని ప్రభుత్వం భావిస్తున్నదని, ఈ విషయంలో కమిషన్‌తో ప్రభుత్వం ఏకీభవిస్తున్నదని పండిట్ పంత్ అన్నారు.

మన దేశంలో ఇలాంటి విచారణ జరగడం ఇదే ప్రథమమని, పార్లమెంట్‌కు గల ఉన్నతాధికారాన్ని ఇది ధ్రువపరిచిందని చెబుతూ, ఈ విచారణలో పొందిన అనుభవం దృష్ట్యా, ఇకముందు జరిగే ఇలాంటి విచారణలక నిర్ణీతమైన విధానాన్ని నిర్ణయించడం అవసర మన్నారు. ఇంతకుముందు ఇలాంటి విచారణలకు ఒక కార్యక్రమం గాని, నియమావళి గాని లేనందున చెయిర్మన్ స్వయంగా విచారణ విధానాన్ని నిర్ణయించుకొన వలసి వచ్చిందని అన్నారు. ఇకముందు ఇలాంటిది జరగకుండా చూడాలన్నారు.

జీవిత బీమా కార్పొరేషన్ వంటి స్వతంత్రమైన సంస్థల నిర్వహణ గురించి ముచ్చటిస్తూ సరాసరి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థలపట్ల ప్రభుత్వం ప్రదర్శించేటటువంటి శ్రద్ధను ఇలాంటి సంస్థలపట్ల ప్రదర్శించ జాలదని, అయితే ప్రభుత్వంతో సంబంధం కలవా రెవరైనా హెచ్చరిక చేస్తే ఆ హెచ్చరికను గమనించ వలసి వుంటుందని అన్నారు.

సర్వ స్వతంత్రమైన కార్పొరేషన్‌లకు, ప్రభుత్వానికి వుండదగు సంబంధాలను గురించి చాగ్లా కమిషన్ నివేదికలో చేయబడిన సిఫారసులను ప్రభుత్వం హర్షించిందని, ఈ విషయాన్ని ఇంకా బాగా తరచి పరిశీలించడానికి మరికొంత కాలం పరిస్థితిని పరిశీలించవలసి వున్నదని హోం శాఖామంత్రి అన్నారు.

కార్యదర్శులు చేసిన పనులకు మంత్రులు బాధ్యత వహించాలన్న విషయం చర్చిస్తూ, ప్రత్యేకించి మంత్రి బాధ్యత వహించవలసిన అవసరం లేకపోతే తప్ప ఇతరత్రా ప్రభుత్వ పరిపాలన దృష్ట్యా జరిగిన పను లన్నింటిలోను మంత్రి బాధ్యత వహించవలసిందేనని తను అభిప్రాయ పడుతున్నా నన్నారు.

ప్రభుత్వం ఆర్థిక విధానానికి చాగ్లా కమిషన్ విచారణకు ఏమీ సంబంధం లేదని చెబుతూ ఇతర సమస్యలను కూడా తీసికు రావడానికి ప్రయత్నాలు జరిగిన వన్నారు. ఈ విషయంలో విభిన్నాభిప్రాయానికి తావు లేదని ప్రభుత్వం నిర్ణయించిన విధానంలో ఎలాంటి మార్పు వుండదని అన్నారు.

స్వతంత్ర సభ్యుడు డాక్టర్ హృదయనాథ కుంజ్రూ మాట్లాడుతూ చాగ్లా కమిషన్ నివేదికను పూర్తిగాను, అసందిగ్ధంగాను ప్రభుత్వం ఆమోదించా లన్నారు.

చాగ్లా కమిషన్ నివేదికపట్ల ప్రభుత్వం వహించిన వైఖరి ప్రజలలో అనేక సందేహాలు కలిగించిందని, చాగ్లా కమిషన్ నివేదికను ప్రభుత్వం ఆమోదించడానికి కష్ట పడడం లేదని, ఎలాగైనా దానిని దాటించి వేయాలని అది అభిప్రాయ పడుతున్న భావం ప్రజలలో కలిగిందని అన్నారు.

కొంతమంది అధికారుల ప్రవర్తన గురించి విచారణ జరిపేకంటే, వారి బాధ్యతలనుగురించి విచారణ జరపడం మంచిదని, వారు తమ వాదన చెప్పుకొనడానికి అవకాశ మిచ్చి తర్వాతనే వారిపై ఎలాంటి చర్యలనైనా తీసికొనాలని శ్రీ కుంజ్రూ అన్నారు.

కృష్ణమాచారి చేసిన ప్రకటన గురించి ముచ్చటిస్తూ, తన కేదో అన్యాయం జరిగిందని శ్రీ కృష్ణమాచారి బాధపడుతున్నాడని, కమిషన్ తనను తిరిగి విచారించలేదని ఆయన ఫిర్యాదు చేస్తున్నాడని అంటూ, పరిస్థితిని ఇంకా ఎక్కువ నిష్పాక్షకంగా ప్రధాని నెహ్రూవిందుకు పరిశీలించలేకపోయినారో తన కర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం గాని, కృష్ణమాచారి గాని తిరిగి ఆర్థిక మంత్రిని విచారించవలసిందని కోరలేదే, ఆయనను కమిషన్ తిరిగి విచారించగలదని శ్రీ కుంజ్రూ ప్రశ్నించారు.

కృష్ణమాచారికి ప్రధాని వ్రాసిన లేఖలోని రిమార్కులను బట్టి ఆయన వ్యక్తిగత సంబంధాలకే ఎక్కువ ప్రాధాన్య మిచ్చి, అసలు విషయాల సంగతి విస్మరించినట్టుగా కనుపిస్తున్న దన్నారు.

శ్రీ జె. యస్. కేశవ్ (కాంగ్రెస్) మాట్లాడుతూ, చాగ్లా కమిషన్ నివేదిక ప్రకటన అనంతరం జరిగిన సంఘటనలను బట్టి ఎవరినైనా రక్షించాలని ప్రభుత్వం భావించడం లేదన్న సంగతి స్పష్టపరిచిన దన్నారు.

శ్రీ యస్. కె. బాసు (కాంగ్రెస్) మాట్లాడుతూ, చాగ్లా కమిషన్ విచారణ ఒకే పక్షంగా జరిగిన విచారణ అనడంలో సందేహం లేదని, ఇది ఎంతటి బాధకరమైన సంగతి అయినా దానిని చెప్పినందుకు ప్రధానిని అభినందించాలని కూడా ఆయన అన్నారు.

శ్రీ భూపేష్ గుప్తా (కమ్యూనిస్టు—పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ, కృష్ణమాచారి ఆర్థిక మంత్రి పదవినుంచి వైదొలగినందుకు తాను చాలా సంతోషిస్తున్నా నన్నారు.

చాగ్లా కమిషన్ ఎదుట వుంచబడిన సాక్ష్యాన్ని బట్టి, నివేదికను బట్టి కూడా ముంద్రా కంపెనీల వాటాల బేరం సంగతి ముందుగానే కృష్ణమాచారికి తెలుసునని స్పష్టమౌతున్నదని, దీనికి బాధ్యుడు ఆయనేనని శ్రీ గుప్తా అన్నారు.

కృష్ణమాచారి వెళ్ళినందుకు ప్రధాని నెహ్రూ తదితరులు విచారించినందుకు, కృష్ణమాచారికి వారు వీడ్కోలు ఇచ్చినందుకు వారిని శ్రీ గుప్తా విమర్శించాడు.

ఆర్థికశాఖా కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్‌ను వెంటనే డిస్మిస్ చేయాలని రిజర్వు బ్యాంకి గవర్నర్‌తోసహా మిగతా అధికారు లందరిపైన చర్యలు గైకొనబడాలని కూడా ఆయన అన్నాడు.

## కాశ్మీర్‌పై పాక్ దురాక్రమణ తొలగాలి

### రాష్ట్ర శాసన సభ బడ్జెటు సమావేశం ప్రారంభిస్తూ సదర్-ఇ-రియాసత్ హెచ్చరిక

జమ్ము, ఫిబ్రవరి 20—కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ నేడు కాశ్మీర్ ఉభయ శాసన సభలలో బడ్జెట్టు సమావేశం ప్రారంభిస్తూ, పాకిస్తాన్ కాశ్మీర్‌పై చేసిన దురాక్రమణపై భారత ప్రభుత్వం చేసిన ఫిర్యాదును పరిష్కరించడంలో భద్రతా సంఘం చేస్తున్న మితిమీరిన విలంబనవల్ల పాకిస్తాన్‌లోని కొన్ని వర్గాలు జమ్ము, కాశ్మీర్‌లలో దౌర్జన్య చర్యలు జరపడానికి ప్రోత్సాహం కలిగిందన్నాడు.

ఇటీవల పాకిస్తాన్ అధికారులు, ఏజంట్లు కాశ్మీర్‌లో జరిపించిన బుండగాలవల్ల అమాయకులు పలువురు ప్రాణాలు కోల్పోవడమే కాక, ఆస్తి నష్టం కూడా చాల కలిగిందని అన్నాడు. ఈ దౌర్జన్య కాండ రాష్ట్రంలో కల్లోలం, భయోత్పాతం కలిగించినప్పటికీ, ప్రజలు ప్రశాంతిలో వుండడం గమనార్హ మన్నాడు. పరిస్థితిని విశ్వాసంతోను, సమర్థతతోను ఎదుర్కొంటున్నందుకు ప్రజలను, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించాడు.

"కాశ్మీర్ వివాద మనబడే 'విషయాన్ని'" ఆయన ప్రస్తావించి యిలా అన్నాడు:

"మన పరిస్థితిని మన దేశ ప్రతినిధి స్పష్టంగాను, దృఢంగాను తెలిపినప్పటికీ, పాకిస్తాన్ చేసిన దురాక్రమణకు సంబంధించిన సాక్ష్యాన్ని పరిశీలించడంలో ఇంకా జంకు కనిపిస్తున్నది. ఈ దురాక్రమణ ఒక పరాయి దేశపు సాయుధ బలాలు భారత భూభాగాన్ని న్యాయ విరుద్ధంగా ఆక్రమించుకోడం గనుక ఇది మనకు, యావద్ప్రపంచానికి ప్రధానమైన విషయం. భారత రిపబ్లిక్ సర్వసత్తాకతపైన, దాని భూభాగం పైన దురాక్రమణ అంతమైనప్పుడే ఈ ప్రాంతంలో మామూలు పరిస్థితులు ఏర్పడ గలవని మన గాఢ విశ్వాసం. కాని, భద్రతా సంఘం ఈ పరిస్థితిని సరిగా గుర్తించక తన ప్రతినిధి డాక్టర్ గ్రాహంను ప్రస్తుత కాలానికి అనుగుణం కాని షరతులపై మరల సంప్రతింపులకు పంపింది. ఈ సంప్రతింపులు విఫలం కాక తప్పదు."

యువరాజా కరన్‌సింగ్ నిరుడు కాశ్మీర్ అన్ని రంగాలలోను సాధించిన అభివృద్ధిని వివరించిన పిదప, రాష్ట్రం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, కాశ్మీర్‌లోను, జమ్ములోను యాత్రికులకు, టూరిస్టులకు ఇతోధిక సౌకర్యాలు కలిగించబడిన వన్నాడు.

ఆయన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులతో కాశ్మీర్ సర్వీసుల ఏకీకరణను ప్రశంసిస్తూ, దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వ శాఖల ప్రమాణం హెచ్చగలదన్నాడు. సెక్రెటేరియటు, వివిధశాఖల పునర్నిర్మాణం కూడ త్వరలో ప్రారంభం కాగలదన్నాడు.

లంచగొండితనం నిర్మూలనకు కూడా తీవ్రమైన చర్యలు ప్రారంభం కాగలవని అన్నాడు.

## ఇండియాకు కెనడా నుంచి 250 లక్షల డాలర్ల అప్పు

### —అట్టావాలో ఒడంబడికపై సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20— ఇండియాకు కెనడా 250 లక్షల డాలర్లు ఋణంగా యివ్వడానికి ఆ రెండు దేశాలమధ్య కుదిరిన ఒడంబడికపై నేడు అట్టావాలో సంతకాలు జరిగినట్టు నేడిక్కడ కెనడియన్ హైకమిషన్ విడుదల చేసిన పత్రికా ప్రకటన తెల్పుతున్నది. ఈ మొత్తంతో ఇండియా కెనడా నుంచి నాలుగు లక్షల టన్నుల గోధుమను ఖరీదు చేస్తుంది.

ఈ ఒడంబడికపై కెనడియన్ ఆర్థికమంత్రి శ్రీ డొనాల్డ్ ఎమ్. ఫ్లెమింగ్, కెనడాలోని ఇండియన్ హైకమిషనర్ డాక్టర్ ఎస్. ఏ. రవూఫ్ సంతకాలు చేశారు.

ఈ ఒడంబడికలోని షరతుల ప్రకారం, కెనడియన్ ప్రభుత్వం ఇండియాప్రభుత్వపువిజ్ఞప్తిపై, కెనడియన్ గోధుమ ఎగుమతుల సంఘానికి, ఈ ఏటి పంటనుంచి ఇండియా కొనుక్కొనే గోధుమ ఖరీదుక్రింద ధనాన్ని అడ్వాన్సుగా యిస్తుంది. ఈ 250 లక్షల డాలర్ల అప్పును ఇండియా 1961 మార్చి 31 వ తేదీతో ప్రారంభించి ఏడు సరిసమానమైన వాయిదాలపై తీర్చివేయవలసి వుంటుంది. ఈ మొత్తానికి వడ్డీ నూటికి నాలుగున్నర చొప్పున 1959 మార్చి 31 నుంచి ఏటేటా పడుతూ వుండాలి.

ఈ ఋణం, కొలంబో పథకాలలో సభ్యత్వంగల దేశాలకు కెనడానుంచి గోధుమను, పిండిని కొనుక్కోటానికి అప్పులుగా మంజూరుచేసే నిమిత్తం కేటాయించడానికి కెనడియన్ ప్రభుత్వం నిర్ణయించుకున్న 350 లక్షల డాలర్ల మొత్తంలో భాగమని, ఈ 350 లక్షల డాలర్ల మొత్తంకాక, వేరే ఇండియా, పాకిస్తాన్, సింహళాలకు గోధుమను, గోధుమ పిండిని కొని ఉచితార్థంగా యివ్వడానికి తాను 150 లక్షల డాలర్లను కేటాయించ దల్చుకున్నట్టు కెనడియన్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని నేటి కెనడియన్ హైకమిషనర్ ప్రకటనలో వివరించ బడింది.

అలిఘర్ యూనివర్సిటీని ఇటీవల సందర్శించిన ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్ షా అక్కడి చారిత్రక శాఖలోని కొన్ని వ్రాతప్రతులను పరిశీలించారు

## టునిస్‌కు దేశంనుంచి బహిష్కరించబడిన ఫ్రెంచి కాన్సల్స్ రప్పింపు

### —పోలీస్ బందోబస్తులో

టునిస్, ఫిబ్రవరి 20— టునిసియాలోని అయిదు ఫ్రెంచి కాన్సలేట్లను మూసివేయ వలసిందిగా ఉత్తరువు చేసిన పిమ్మట, వాటిని ఆలా తెరిచి వుంచ వలసిందనే ఫ్రెంచి ప్రభుత్వం ఆదేశించడానికి వెంబడినే టునిసియన్ అధికారులు అకాన్సల్స్‌ను పోలీసు రక్షణలో టునిస్‌కు రప్పించడానికి చర్య తీసుకొన్నారు.

ఇదే సమయంలో ఫ్రాన్సు, టునిసియాల మధ్య పరిస్థితి విషమిస్తున్నదని టునిసియన్ ప్రభుత్వం బ్రిటిష్, అమెరికన్ రాయబారులకు తెలియ జేసింది.

అయిదు కాన్సలేట్లను మూసివేయిని కాన్సల్స్‌ను టునిసియాదేశం నుంచి బహిష్కరించింది. ఈ ఉత్తరువును వారు పాటించక పోవడంతో పోలీసులను వారిని టునిస్‌కు గొనిరావలసిందిగా ఉత్తరువు చేసింది.

టునిసియాకు 50 మైళ్ల దూరంలో మెడ్జెజ్ ఎల్‌బాబ్ వద్ద వున్న ఫ్రెంచి కాన్సల్ శ్రీ జార్జెస్ గియురా ముందుగా టునిస్‌కు రప్పించబడ్డాడు. ఈయన తనతో తన వస్తువులను సామగ్రిని తెచ్చుకోలేదు.

ఆయనకు బయటకు వెడలడానికి పది నిమిషాల గడువు యివ్వబడ్డదనీ, కార్యాలయానికి తాళం వేయడానికి కూడా అనుమతించబడలేదని ఫ్రెంచి ఎర్లాలవారు అన్నారు.

ఎల్ ఆర్బా, కెఫ్‌ల లోని కాన్సల్స్ టునిస్‌కు వస్తున్నారని, గాబెజ్, గాఫ్సాల లోని కాన్సల్స్ రేపు యిక్కడకు రాగలరనీ భావించబడుతున్నది.

టునిస్‌లో పెక్కుచోట్ల ప్రభుత్వ పక్షమైన నియో దస్తూర్ పార్టీకి చెందిన యువజన సమితి సభ్యులు మార్గావరోధాలను ఏర్పాటు చేశారు.

మెడ్జెజ్ ఎల్‌బాబ్, సౌక్‌ఎల్ ఆర్బా, కెఫ్, గాఫ్సాలలోని ఫ్రెంచి కాన్సలేట్ల నుంచి ఐదుగురు ఫ్రెంచి కాన్సల్స్ బహిష్కరించ బడ్డారని ఇండో టునిసియా సమాచార శాఖామంత్రివర్గం ప్రకటించింది.

మెడ్జెజ్ ఎల్‌బాబ్ లోని ఫ్రెంచి కాన్సల్ శ్రీ జార్జెస్ గియురా యిక్కడకు రాగానే స్థానికగవర్నర్, యిద్దరు పోలీసులు తన్ను పిలుసుకొని వెంటనే కార్యాలయం నుంచి వెళ్లిపోవలసిందనీ, తమ వుత్తరువును మన్నించకపోతే బలప్రయోగం చెయ్యవలసి వుంటుందనీ చెప్పినట్లు వివరించాడు.

టునిసియా విదేశాంగ మంత్రి శ్రీ సాదిక్ మొక్కాడెం టునిస్ లోని బ్రిటిష్ రాయబారి శ్రీ అన్గస్ మాల్కమ్‌ను, అమెరికన్ రాయబారి శ్రీ లెవిస్ జోన్సును పిలుసుకొని, రెమాడా వద్ద ఫ్రెంచి సైనికులు ఇద్దరు స్థానిక టునిసియన్ ఉద్యోగులను ఎత్తుకుపోయి, ఉదయం వరకు నిర్బంధంలో వుంచడం అంతర్జాతీయ ధర్మ సూత్రాలకు విరుద్ధమని అన్నాడు.

రెమాడాలో సంఘటనపట్ల ఆక్షేపణ అందజేయడానికి ఫ్రెంచి ఛార్జి — డి ఎఫైర్స్ శ్రీ జీపియరి బెనార్డ్ విదేశాంగ కార్యాలయానికి రప్పించబడ్డాడని టునిసియన్ ప్రభుత్వ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

రెమడా విమానాశ్రయం వద్ద ఒక జీపు ప్రేలిపోయి, యిద్దరు ఫ్రెంచి సైనికులు తీవ్రంగా గాయపడిన సందర్భాన వీరు సంజాయిషి నిమిత్తం శిబిరానికి గొనిరాబడ్డారని ఫ్రెంచివారు అన్నారు.

తమ ప్రభుత్వాలతో ఫ్రాన్సు — టునిసియాల సంబంధాలు విషమించినట్లు తెలియజేయవలసిందని టునిసియన్ విదేశాంగమంత్రి బ్రిటిష్, అమెరికన్ రాయబారులను కోరాడు.

## బొంబాయికి దొంగతనంగా బియ్యం రవాణా

### లారీలకు లారీలే జప్తు చేయబడినవట

హైదరాబాద్, ఫిబ్రవరి 21— దక్షిణ ఆహార మండలంలోలేని బొంబాయి నగరానికి హైదరాబాద్ నుంచి దొంగతనంగా బియ్యం రవాణా చేయబడుతున్నట్టు నేడు ధ్రువపడింది.

ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని చివరి పట్టణమైన హైదరాబాద్‌కు అనుమతి లేకుండా లారీలలో విశేషంగా బియ్యంరవాణా చేయబడుతున్నది, జహీరాబాద్ బొంబాయి రాష్ట్రం సరిహద్దును ఆనుకొని వున్నందున, అక్కడి నుంచి బొంబాయికి దొంగతనంగా బియ్యం రవాణా చేయడానికి ఆ పట్టణాన్ని ఎన్నుకొని వుండడం జరిగివుంటుందని తెలుస్తున్నది. షోలాపూర్ వెళ్లే రోడ్డు మీదుగా ఈ రవాణా జరుగుతున్నదట.

ఆంధ్రప్రదేశ్ సరిహద్దులలో తిరుగుతున్న లారీలను అమ్మకం పన్ను అధికారులు అతి జాగ్రత్తగా కనిపెట్టి వుంటూవున్నారని, అనేక లారీల కొలది బియ్యాన్ని వారు జప్తు చేసినారని తెలుస్తున్నది.

ఆహార మండలం సరిహద్దులను దాటించి దొంగతనంగా బియ్యాన్ని రవాణా చేయడమేగాక అంతర్రాష్ట్ర అమ్మకం పన్నును కూడా తప్పించుకొనడానికి ఈ దొంగరవాణా దార్లు ప్రయత్నిస్తున్నారు.

ఇండియా, పశ్చిమ జర్మనీ రేడియో టెలిఫోను సర్వీసుకు నేటి అపరాహ్ణం ఢిల్లీలో ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భాన ఇండియా పౌర విమానయాన మంత్రి, పశ్చిమ జర్మనీ పోస్టు కమ్యూనికేషన్ల మంత్రి రిచర్డ్ స్టుక్లెన్ ఒకరి కొకరు రేడియో టెలిఫోన్ ద్వారా అభినందన సందేశాలు అందజేసుకున్నారు.

## శ్రీ అల్లూరి ఆరోగ్య పరిస్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 21— నిన్న ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేరిన ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఒక పది హేను రోజుల దాకా అక్కడే వుండి, పరీక్షలు చేయించు కుంటారు.

తర్వాత వికారాబాద్ లోని శానటోరియంలో ఒక నెల రోజులు వుండి చికిత్స చేయించు కుంటారు.

## "శిఖరాగ్ర" సభపట్ల బ్రిటన్ వైఖరి

### కామన్సు సభ ఆమోదం

లండన్, ఫిబ్రవరి 20—'శిఖరాగ్ర' సమావేశానికి సంబంధించి బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కామన్సు సభ నేటి రాత్రి 66 వోట్ల మెజారిటీతో ఆమోదించింది.

'శిఖరాగ్ర' సమావేశం తప్పకుండా జరగాలనీ, అయితే అది ఫలప్రదమయే అవకాశం కల్పించడానికి అందుకు ముందుగా తగునన్నాహాలన్నీ పూర్తి చేయబడాలనీ బ్రిటిష్ ప్రభుత్వం కోరుతున్నది.

విదేశాంగ వ్యవహారాలపై రెండు రోజుల పాటు చర్చ జరిగిన పిమ్మట 'శిఖరాగ్ర' సమావేశం వెంటనే ఏర్పాటు చేయబడవలసిన అగత్యాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదని తాను భావిస్తున్నందున, ఆ విషయంపై ప్రభుత్వ విధానంపై వోటింగ్ తప్పక తీసుకోబడాలని నేటిరాత్రి లేబర్ ప్రతికూల పక్షం గట్టిగా పట్టుపట్టింది.

ప్రాచ్యపశ్చిమ రాజ్యాల మధ్య 'శిఖరాగ్ర' సంభాషణలు వెంటనే ఏర్పాటు చేయబడగలవనేహామీని ప్రభుత్వం యివ్వకపోతే ప్రభుత్వ తీర్మానంపై వోటింగు జరిగి తీరాలని తమ ప్రతికూల పక్షం పట్టుపట్టబడగలదని లేబర్ పార్టీ నాయకుడు శ్రీ అన్యూరిన్ బెవన్ స్పష్టం చేశాడు.

తరవాత తీసుకోబడిన వోటింగ్‌లో ప్రభుత్వ విధానానికి అనుకూలంగా 308 వోట్లు, వ్యతిరేకంగా 242 వోట్లు వచ్చాయి.

## కమ్యూనిజంపట్ల ఇండియా వైముఖ్యం

### ప్రధాని మాక్మిలన్ వివరణ

లండన్, ఫిబ్రవరి 20— ఇండియా వ్యక్తి స్వాతంత్ర్యంలో పూర్తి విశ్వాసం గల దేశమనీ, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని వ్యతిరేకించడంలో అది బ్రిటన్‌కు ఏ విధంగాను తీసిపోదనీ బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నిన్న కామన్సు సభలో ఉపన్యసిస్తూ పేర్కొన్నాడు.

విదేశాంగ వ్యవహారాలపై జరిగిన చర్చ సందర్భంలో ఉపన్యసిస్తూ, యథేచ్ఛగా, స్వతంత్రంగా ఆలోచించుకోడానికీ, చట్టానికి లోబడి తన భావాలను యథేచ్ఛగా ప్రకటించి, తన ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడానికి ప్రతి వ్యక్తికి హక్కు కలదనే సూత్రంతో ఇండియాకు ప్రబల విశ్వాసం కలదనీ, నేటి ప్రపంచ సమస్యలలో కమ్యూనిజం పట్ల అనుసరించవలసిన వైఖరి అత్యంత ముఖ్యమైనదనీ, ఈ విషయంలో పాకిస్తాన్, సింహళాల వలెనే ఇండియా కూడా తమతోపాటు కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నదనీ శ్రీ మాక్మిలన్ వివరించాడు.

ఆధ్యాత్మిక దృక్పథం ప్రాతిపదికగాగల దేశాల ప్రజలకు భౌతికవాద దృక్పథంతో కూడిన జీవిత విధానం బొత్తిగా సరిపడకపోవడమే ఇందుకు కారణమని ఆయన అన్నాడు.

శ్రీ మాక్మిలన్ ఇంకా ఇలా అన్నాడు:

"అయితే, ఇండియాకు, బ్రిటన్‌కు మధ్య కొన్ని విషయాలపై తీవ్రమైన అభిప్రాయభేదాలు లేకపోలేదు. ఇండియా ప్రభుత్వం, సింహళ ప్రభుత్వం కూడా సైనిక రక్షణ కూటాలను పూర్తిగా నిరసిస్తున్నవి. పాకిస్తాన్ అలాగా కాదు.

"నేడు ప్రపంచంలో కమ్యూనిస్టు దేశాలకు పాశ్చాత్య దేశాలకు మధ్య తీవ్రవిభేదాలు ఏర్పడి వుండడంగా, క్రిందటి ప్రపంచ మహాయుద్ధం ఫలితంగా ఆసియా, ఆఫ్రికా దేశాలలో పెద్ద అయోమయపరిస్థితి ఏర్పడి అత్యలితంగా అక్కడ

(మిగతా 2 వ పేజీలో)

## ఆహార ధాన్యాలపై కేంద్రం విధించిన అమ్మకం పన్ను

### మినహాయించే సూచనకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించలేదని శ్రీ గోపాలరెడ్డిగారి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 12— కేంద్ర అమ్మకం పన్ను చట్టం ప్రకారం రాష్ట్రాల మధ్య జరిగే వ్యాపారంపై విధించగల అమ్మకం పన్నునుంచి ఆహార ధాన్యాలను మినహాయించడానికి ఇండియా ప్రభుత్వం చేసిన సూచనను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా చిక్కులను ఎదుర్కొంటున్నప్పుడు అమ్మకం పన్నునుంచి ఆహార ధాన్యాలను మినహాయించడం సాధ్యం కాదని కేంద్రానికి తెలియజేయబడిందని, అట్టి మినహాయింపును మంజూరు చేస్తే సాలుకు 1.55 కోట్ల రూపాయల రాబడిని కోల్పోవలసి రాగలదని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు పేర్కొన్నారు.

#### పోలీస్ శాఖ పరిపాలన

హోంశాఖా మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ, పోలీస్‌శాఖ పరిపాలన గురించి విచారణ జరపడానికి అసెంబ్లీ సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నట్టు ప్రభుత్వం భావించడం లేదన్నారు.

శ్రీ టి. గోపాలకృష్ణయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, పోలీస్ శాఖలో అవినీతి ప్రబలిం దనడం నిరాధారమని, కాబట్టి, విచారణ నిమిత్తం కమిటీని నియమించవలసిన అవసరం లేదని హోంశాఖా మంత్రి శ్రీ రంగారెడ్డిగారు పేర్కొన్నారు.

శ్రీ రామకృష్ణరాజు: మద్యనిషేధాన్ని అమలు పరచడంలో కూడా పోలీస్ శాఖలో అవినీతి లేదని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదా?

హోం మంత్రి: ఇతర శాఖలలో ఏమి వుందో పోలీస్ శాఖలో అదే వున్నది. కాని, ప్రత్యేకంగా చెప్పదగిన విషయం ఏమీ లేదు.

## వ్యవసాయ దారుల ఋణ విమోచన

### హైదరాబాద్ చట్టం సవరణ బిల్లుకు అసెంబ్లీ సమ్మతి

హైదరాబాద్, ఫిబ్రవరి 21—హైదరాబాద్ వ్యవసాయదారుల ఋణ విమోచన చట్టం సవరణ బిల్లును నిన్న సాయంకాలం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించింది.

ఈ బిల్లు ప్రకారం అప్పుల సర్దుబాట్ల నిమిత్తం కోర్టుకు దరఖాస్తులు అందజేయడానికి అప్పు తీసుకున్న వ్యక్తులకు మరికొంత వ్యవధి ఇవ్వబడగలదు.

అట్టి దరఖాస్తులను దాఖలు చేయడానికి గల గడువును హెచ్చించడానికి వెనుకటి హైదరాబాద్ రాజప్రముఖ్ జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానే ఈ బిల్లు ప్రతిపాదించబడింది.

ఈ బిల్లు తెలంగాణా ప్రాంతానికి మాత్రమే వర్తించగలదు. ఈ బిల్లును ఆంధ్ర ప్రాంతానికి కూడా వర్తింపజేయాలని కొందరు సభ్యులు కోరారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఋణాలు హెచ్చుగా గల వ్యవసాయదారుల చిక్కులను తొలగించడానికి మొత్తం రాష్ట్రానికి వర్తించగల శాసనాన్ని నిర్మించే సమస్య గురించి ప్రభుత్వం పరిశీలించ గల దన్నారు.

(8 వ కాలం తరువాయి)

ఆజాద్ పరిస్థితి క్రమంగా క్షీణిస్తున్న సంగతిని ఆయనకు తెలియజేశారు.

మౌలానా ఆజాద్ ఆరోగ్య పరిస్థితి ఏవిధంగా వున్నదో తెలుసుకోడానికి రోజంతా వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు ఆత్రంతో టెలిఫోను చేస్తూనే వున్నారు. మౌలానా ఆజాద్ శీఘ్రంగా కోలుకోవాలని నేడు జామా మసీద్‌తో సహా ఢిల్లీలోగల అన్ని మసీదులలోను ప్రత్యేక ప్రార్థనలు చేయబడ్డాయి. శ్రీనగర్‌లోని మసీదులలో కూడా ఇట్టి ప్రార్థనలే చేయబడినట్టు అక్కడనుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నవి.

### ఢిల్లీకి ఆంధ్ర గవర్నర్ పయనం

హైదరాబాద్, ఫిబ్రవరి 21—ఇండియా విద్యామంత్రి మౌలానా ఆజాద్ పరిస్థితి చాలా ప్రమాదకరంగా వున్నదని విని ఆయనను చూడడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమ్‌సేన్ సచార్ నేటి ఉదయం ఇక్కడనుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

గవర్నర్ సచార్ ఫిబ్రవరి 26 వ తేదీకి హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

## ఆజాద్‌కు మళ్లీ ప్రమాద పరిస్థితి

### ఉదయం కొంచెం తగ్గి, తిరిగి ఉధృతమైన వైనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— నేటి ఉదయం కలకత్తా నుంచి స్పెషల్ విమానంలో ఇక్కడికి వచ్చిన డాక్టర్ బి. సి. రాయ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను పరీక్షించి, నేటి ఉదయంనుంచి ఆయన పరిస్థితి కొంచెం మెరుగుగా వున్నదన్నారు. కాని, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మళ్లీ వ్యాధి ఉధృతమైనదని ఆజాద్ పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా వున్నదని సాయంకాలం 3 గంటలకు ప్రకటించబడింది.

నేటి మధ్యాహ్నం ప్రెసిడెంట్ ప్రసాద్, ప్రధాని నెహ్రూ, కాశ్మీర్ ప్రధాని బక్షీఘులాం మహమ్మద్ ఆజాద్ చెంతనే వున్నారు. ఆయన పరిస్థితి విషమించినందున నిరాశ చెంది వారు వెళ్లిపోయారు.

ఉదయం ఆజాద్ వచ్చినవారిని గుర్తుపట్ట కలిగారు. ప్రాణవాయువును తీసివేయవలసిందిగా ఆయన డాక్టర్‌కు చెప్పారు. కాని క్రమేపీ మళ్లీ స్పృహ తప్పిపోయింది.

#### తొలి వార్తలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—ఇండియా విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్థితి నిన్న రాత్రి అంతా ప్రమాదకరంగానే వున్నదనీ, నేటి ఉదయంమాత్రం ఆయన రక్తపు పోటులోను, నాడిలోను, శ్వాసలోను కొంచెం మెరుగు కనిపించిందనీ ఉదయం చేయబడిన వైద్య ప్రకటనలో తెల్పబడింది.

"ఆయన పరిస్థితి ఇంకా ప్రమాదకరంగానే వున్న"దని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

నేటి మధ్యాహ్నం 2—30 గంటలకు ఆయన పరిస్థితిలో ఏమీ మార్పులేదు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేటి మధ్యాహ్నం కలకత్తానుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చి, మౌలానా ఆజాద్‌ను పరీక్షిస్తున్నారు. పరీక్ష పూర్తి కావడంతోనే ఒక ప్రకటన జరుగగలదని తెలుస్తున్నది.

డాక్టర్ రాయ్ విద్యామంత్రి ఆరోగ్య పరిస్థితిని నిన్న ఉదయం పరీక్షచేసి విమానంలో కలకత్తాకు తిరిగి వెళ్లిన సంగతి పాఠకులకు విదితమే.

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ, డాక్టర్ రాధాకృష్ణన్, కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్, పంజాబ్ ముఖ్య మంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నేటి ఉదయం మౌలానా ఆజాద్‌ను చూసి, ఆయన పరిస్థితిని గురించి స్వయంగా తెలుసుకున్నారు.

నిన్న రాత్రి మౌలానా ఆజాద్ పరిస్థితి "అత్యంత ప్రమాదకరం"గా వున్నదని అధికారరీత్యా ప్రకటించబడింది. మొన్నటినుంచి ఆయన ఏమీ ఎరుగకుండా ప్రాణవాయువును యిస్తున్నారు.

మొన్న ఉదయం స్నానాల గదిలో వుండగా పక్షవాతం వచ్చినప్పుడు మౌలానా ఆజాద్‌కు స్మారకం తప్పింది. ఇంతవరకు ఆయనకు తిరిగి పూర్తిగా స్పృహ రాలేదు.

నిన్న రాత్రినుంచి డాక్టర్లు ఆయనకు కొన్ని మైసిన్ ఇంజక్షన్లను యిస్తున్నారని తెలుస్తున్నది. కాని, ఆ ఇంజక్షన్ ప్రభావం ఆరగంట సేపు మాత్రమే వుంటుందట.

సఫ్దర్‌జంగ్ ఆస్పత్రికి చెందిన కర్నల్ ఎస్. ఎస్. రావుగారితో సహా ముగ్గురు డాక్టర్లు సంతతం ఆయన చెంత వుండి చికిత్సలు చేస్తున్నారు.

ప్రధాని నెహ్రూ నిన్న పగలు రెండుసార్లు మౌలానా ఆజాద్ గృహానికి వెళ్లి ఆయనను చూచారు. నిన్న రాత్రి కూడా ఆయన మళ్లీ విద్యామంత్రి గృహానికి వెళ్లి ప్రొద్దుపోయేవరకు ఆయన చెంతనే వున్నారు.

నిన్న రాత్రి 9—30 గంటలకు ప్రధాని నెహ్రూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌కి ట్రంక్ టెలిఫోన్ చేసి, మౌలానా

[మిగతా 7 వ కాలంలో]

కాష్మీర్-కుసుమ్
సాంటలక్స్
ముఖ్య, తెగగడ్డలు, కాటులు, ముఖిమలకు
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కన్సర్న్, మదరాసు-1.
బ్రాంచిలు: హైదరాబాదు, విజయవాడ.

**35 పండ్లకు పైబడిన స్త్రీపురుషులకు శక్తినిచ్చును**

వయోవృద్ధులుగా, అలసటగా నిస్సత్తువగా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతోకూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అటులైనచో యిప్పుడే, యీ రోజే మీ మందుల షాపునకు వెళ్లి వై-టాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ ఆధునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా చలనము గలిగించి, మిమ్ములను యవ్వనులుగాను, శక్తివంతులుగాను మరియు శరీర కష్టముతోకూడిన పనులన్నియు ఉత్సాహముతో చేయునట్లుగా చేయును. దీనిని విసర్జించి, అకాల వృద్ధాప్యము పాల్పడకండి. యీ రోజే మీ మందుల షాపునుంచి వై-టాబ్స్ (Vi-Tabs) తెచ్చుకొని సేవించి త్వరగా యౌవ్వనులుకండి. సంపూర్ణ తృప్తికి హామీ యిచ్చుచున్నాము.

సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంట్

రాళ్లను క్వారీయింగ్ చేసుకునే నిమిత్తం, విశాఖపట్టణం ఏరోడ్రోం హద్దులలో వున్న దాసరి మెట్ట హిల్ క్వారీ కవులుకు తీసుకొనడానికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. 1-4-58 లగాయితు అయిదు సంవత్సరముల వరకు కవులు యివ్వబడును. టెండరు సెట్ల కాపీలు సెట్టు 1 కి రు. 5/—చెల్లించి (వాపసురాదు) టెండర్లు పెట్టదలచినవారు విశాఖపట్టణం ఏరోడ్రోం ఆఫీసరునుండి పొందవచ్చును. టెండర్లమీద "క్వారీయింగ్ హక్కులకు టెండర్లు" అని సూపర్ స్క్రైబ్ చేసి 28—2—58 వరకు విశాఖపట్టణం ఏరోడ్రోం ఆఫీసరుకు పంపవలెను. అవి న్యూ ఢిల్లీ, డి. జి. సి. ఏ. హెడ్ క్వార్టరులో 5—3—58 తేదీ తెరవబడును. ఏ టెండరును కానీ అన్ని టెండర్లను కానీ ఎట్టి కారణములు తెలుపకుండగనే నిరాకరించుటకు డి. జి. సి. ఏ. కు అధికారం కలదు.

DA-822(15)

# హైదరాబాద్ హిందీ ప్రచార సభ

## స్నాతకోత్సవంలో శ్రీ అల్లూరి ప్రసంగం

హైదరాబాద్, ఫిబ్రవరి 21—అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు నిన్న సాయంకాలం ఇక్కడ హైదరాబాద్ హిందీ ప్రచార సభ స్నాతకోత్సవం చేస్తూ, హిందీని జాతీయ భాషగా చేయడానికి నిశ్చయింపబడిందని ఈ నిర్ణయాన్ని హిందీ మాతృభాషగాగల ప్రజలు మాత్రమేకాక, హిందీ మాతృభాష కాని ప్రాంతాల ప్రతినిధులలో అత్యధిక సంఖ్యాకులు కూడా ఆమోదించినారని తెలిపారు.

హైదరాబాద్ హిందీ ప్రచార సభ స్నాతకోత్సవానికి పెక్కుమంది ప్రజలు వచ్చారు. శ్రీ రాజుగారు అస్వస్థత కారణంగా హాజరు కానందున ఆయన ప్రసంగాన్ని శ్రీ వినాయకరావు విద్యాలంకార్‌గారు చదివి వినిపించారు. శ్రీ రాజుగారు తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"హైదరాబాద్ హిందీ ప్రచార సభ గత 23 ఏళ్ళుగా కృషి చేస్తున్నది. దాని కార్యక్రమాలు మరాట్వాడకు, మైసూరు రాష్ట్రానికి కూడా విస్తరించినవి.

"శ్రీ సి. రాజగోపాలాచారిగారు హిందీ ప్రతికూలోద్యమం ప్రారంభించడం శోచనీయం. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో హిందీని నిర్బంధ పఠనీయ భాషగా చేయడంలో రాజాజీ నిర్వహించిన పాత్రను మనం మరువలేదు. వ్యక్తులు ఎంత గొప్పవారైనా తమ భావాలను మార్చుకోవచ్చు. కాని, దేశ నిర్ణయాన్ని మార్చజాలము.

"హిందీ ప్రాంతాలలోని సెకండరీ స్కూల్సులో దక్షిణ భారత భాషలలో ఒకదానిని అభ్యసించడం అవసరం. ఇట్టి ఏర్పాట్లు జరిగితే అధికార భాష విషయంలో దక్షిణ భారతీయుల విభేదాలు తొలగిపోగలవు.

"రాష్ట్రాలలో అధికార భాషలుగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. హిందీ కేంద్రంలో అధికార భాష కాగలదు."

ప్రారంభంలో సభ గౌరవ కార్యదర్శి శ్రీ రాజకిషోర్ పాండే మాట్లాడుతూ, మొత్తం 400 పరీక్ష కేంద్రాలలో సభ నిర్వహించిన వివిధ పరీక్షలకు 25,000 మంది విద్యార్థులు హాజరైనారని, హైదరాబాద్ నగరంలో రెండు హైస్కూళ్ళు, విజయవాడలో ఒక ఓరియంటల్ కాలేజీ నడుపబడుతున్నవని తెలిపారు.

శ్రీ విద్యాలంకార్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు యోగ్యతా పత్రాలను పంచిపెట్టారు.

సభ అధ్యక్షుడు శ్రీ అచ్యుత రెడ్డిగారు జాతీయ భాష వ్యాప్తి ప్రాధాన్యాన్ని వివరించారు.

ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్, యూనియన్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్ ప్రభృతులు శుభ సందేశాలు పంపారు.

---

కరాచీ, ఫిబ్రవరి 10—న్యూస్ ప్రింట్, సిమెంట్, ఇనుము, ఉక్కుకు, ఉక్కు, యంత్ర శకటాలు, వాటి స్పేర్ పార్టులు, టైర్లు, ట్యూబులు మినహా మిగిలిన వస్తువుల ధరలపైన గల కంట్రోల్సును పాకిస్తాన్ ప్రభుత్వం నేడు రద్దు చేసింది.

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్లవెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 22, శనివారం

# సత్వర సహాయం

"దయాధర్మంగా విరాళా లివ్వమని ప్రభుత్వాన్ని మేము కోరడంలేదు. పనులు చూపించి, పస్తుల పాలు కాకుండా మాత్రం కాపాడండి" అని అనంతపురం జిల్లా క్షామపీడిత ప్రాంతాలలోని వేలకొలది గ్రామీణ ప్రజలు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్‌కు విన్నవించుకున్నారు.

గవర్నర్ దంపతులు ఇటీవల అనంతపురం జిల్లాలో సల్పిన పర్యటన సందర్భంగా క్షామ బాధకు లోనైన వేలాది స్త్రీపురుషులు తమ దుస్థితిని ఇంకా ఈ క్రిందివిధంగా వివరించారు: "చిరకాలంనుంచి వుంటున్న అనావృష్టి ఫలితంగా మెట్ట పంటలు బొత్తిగా పండలేదు. నీటి వనరులు లేనందున మాగాణి పంటలు వెయ్యడానికి వీలు కాలేదు. త్వరలో సహాయం లభించకపోతే ఆకలి బాధకు ఓర్చుకోలేక మావద్దవున్న వస్తువులు కాసినీ తెగనమ్ముకోవడం తప్ప మాకు గత్యంతరం లేదు."

రాష్ట్ర గవర్నర్ సమక్షంలో అనంతపురం జిల్లా ప్రజలు కావించుకున్న పై విజ్ఞప్తి హృదయాలను ద్రవింపజేస్తున్నది. విజ్ఞాపనలో తెలియచేయబడిన విధంగా అనంతపురం జిల్లా క్షామ పరిస్థితులు అంత తీవ్ర రూపం దాల్చిన పక్షంలో వానిని వారించడానికి అధికారులు ఇదివరకే తగు చర్యలను పుచ్చుకుని ఉండవలసింది.

కాటక పరిస్థితుల తీవ్రతను గురించి ప్రజలు తమకు తెల్పిన విషయాలు కల్పనా కథలు కావనీ, వాస్తవంగా పరిస్థితులు హృదయ విదారకంగానే కనిపించాయనీ మొన్న అనంతపురంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ రాష్ట్ర గవర్నరే అంగీకరించారు.

అంతే కాదు; జిల్లాలో మొత్తం 380 గ్రామాలు క్షామ పీడిత మైనాయనీ, జిల్లా కలెక్టర్ నివేదిక, సిఫారసులు ప్రాతిపదికగా పైగ్రామా లన్నిటికీ మెట్ట ప్రాంతాలకు ఇచ్చే రెమిషన్ వగైరాలను పూర్తిగా ఇవ్వదగునని కూడా గవర్నర్ సూచించారు.

పై సందర్భంలోనే గవర్నర్ శ్రీ సచార్ వక్కాణించినట్లు కరువు లేనిదే, పరిస్థితులు దుర్భరం కానిదే క్షామబాధకు లోనౌతున్నామని. ప్రభుత్వం తోడ్పడకపోతే బ్రతకలేమనీ ప్రజలు సామాన్యంగా తమ దైన్యతను వెళ్ళబోసుకోరు.

ఇంతకూ, క్షామ ప్రాంతాల ప్రజలు కోరుతున్నదల్లా తమకు పనులు చూపించి అండిగింజలు మొదలైన వానిని సమకూర్చుకోడానికి ప్రభుత్వం సహాయపడమనే కాని, తమకు ధర్మ సత్రాలలో తిండి పెట్టవలసిందని కాదు. అందుచేత, కరువు ప్రాంతంలో రైతులకు రెమిషన్లు, బావుల త్రవ్వకం మొదలైన వానికి ఋణాలు మంజూరు చెయ్యడంతోపాటు, పనులు లేని వారందరికీ వెంటనే పనులు చూపించడం అత్యవసరం.

ఇతర ప్రాంతాలకు ప్రజలు వలసపోవలసిన అవసరం లేకుండా అనంతపురం జిల్లాలోనే రోడ్డు పనులను, ఇరిగేషన్ పనులు మొదలైన సహాయ కార్యక్రమాలను ప్రారంభించి కరువు పరిస్థితులు మరింత తీవ్రం కాకముందే ప్రజలను ఆదుకొనడం వాంఛనీయం.

ప్రభుత్వం ఈ విషయంలో అన్నివిధాలా తోడ్పడగలదని గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ హామీ ఇచ్చినందుకు సంతోషిస్తున్నాము.

# ఘోర ప్రమాదం

అసన్‌సోల్‌కు పదిమైళ్ల దూరంలో, దామోదర నది ఉత్తర తీరానగల చినకురి బొగ్గు గనిలో సంభవించిన ప్రేలుడు ఫలితంగా మొన్నటి రాత్రి 182 మంది కార్మికులు ప్రాణాలను కోల్పోయారన్న దుర్వార్త మొత్తం దేశాన్ని దుఃఖంలో ముంచింది.

గనుల కార్మికులు సాధారణంగా అరచేతులలో ప్రాణాలు పెట్టుకునే పని చేయవలసి వస్తుంది. ఎంత జాగ్రత్త వహించినా, గనులలో అప్పుడప్పుడు ఇట్టి ఆకస్మిక ప్రమాదాలు తటస్థించడం నిజంగా శోచనీయం. ప్రస్తుతం ప్రమాదం జరిగిన తావుకు మైలు దూరం లోపలనే 1935 లో మరొక ప్రమాదం తటస్థించి 208 నిండు ప్రాణాలను బలిగొన్నది. ఇతర దేశాలలో సయితం ఇట్టి ప్రమాదాలను పూర్తిగా నివారించడానికి సాధ్యం కావడంలేదు.

అయినా, మొన్న రాత్రి జరిగిన ఘోర ప్రమాదానికి అధికారుల ప్రమత్తత, లేదా అజాగ్రత్త కారణం కాదన్న విషయం ప్రభుత్వం ఉత్తరువు చేసిన విచారణ అనంతరం కాని రుజువు కాదు.

విచారణ ఫలితమేమైనా, ప్రమాదంలో ప్రాణాలు ఆహుతి అయిన వారి అభాగ్య కుటుంబాలకు మా హృదయ పూర్వకమైన సానుభూతిని అందజేస్తున్నాము.

# పటాస్కర్ నివేదిక

## అమలు జరుగగలదని శ్రీ కామరాజ్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 21—మద్రాసు-ఆంధ్రప్రదేశ్ సరిహద్దులను నిర్ణయిస్తున్న పటాస్కర్ అవార్డు ఎలాంటి వివాదం లేకుండానే అమలు జరుపబడగలదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి కుమార్తె వివాహానికి హాజరు కావడానికై ఇక్కడికి వచ్చిన మద్రాసు ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పటాస్కర్ అవార్డును అమలుజరపడానికి అవసరమైన ప్రాథమిక కార్యక్రమమంతా అనుకున్న ప్రకారమే అమలుజరుగుతున్న దన్నారు.

# శ్రీ సంజీవరెడ్డిగారి కుమార్తె వివాహ మహోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 21—ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీమతి సంజీవరెడ్డిగార్లు తమ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి నిర్మలను కర్నూలు వాస్తవ్యులు శ్రీ చల్లా వెంకటరామరెడ్డిగారి కుమారుడు చిరంజీవి శ్రీ రామభూపాల రెడ్డికి యిచ్చి నేడు యిక్కడ బేగంపేటలోని "గ్రీన్‌ల్యాండ్స్"లో వైభవోపేతంగా వివాహం జరిపారు.

ఉదయం జరిగిన ముహూర్తానికి రెండువేల మంది పైగా పెద్దలు విచ్చేశారు.

ఈ వివాహ మహోత్సవానికి వచ్చిన ప్రముఖులలో గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్, శ్రీమతి లలితా సచార్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్, మద్రాసు హోంశాఖా మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, ఇతర న్యాయమూర్తులు, మంత్రులు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చెయిర్మన్ శ్రీ ఎం. ఏ. వెంకటరమణ నాయుడు, ఇతర సభ్యులు, అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, యూనియన్ రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్‌గార్లు, వివిధ శాఖల అధిపతులు, హైదరాబాద్, సికిందరాబాద్ మేయర్లు, ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు, ఇతర అధికార, అనధికార ప్రముఖు లున్నారు.

నూతన దంపతులను పెద్దలు ఆశీర్వదించారు.

నేడు సాయంకాలం జరిగిన విందుకు కూడా పెక్కుమంది హాజరైనారు.

---

భారత వైద్యశాఖ జనరల్ కార్యాలయాన్నీ ఆరోగ్యశాఖ కమీషను కార్యాలయాన్నీకలిపి ఆరోగ్యశాఖల డైరెక్టరు జనరల్ కార్యాలయంగా సమన్వితం చెయ్యడం జరిగిందనీ 1947 ఆగస్టులోనే యీ పని పూర్తి అయిందనీ కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ లోక్‌సభలో శ్రీ హరిశ్చంద్ర మథుర్ అడిగిన ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.



## కాంగ్రెస్ ప్రతిష్ఠ

చాగ్లా కమిషన్ నివేదికపై పార్లమెంటులో జరిగిన చర్చ ఫలితంగా కాంగ్రెస్ ప్రతిష్ఠ దేశంలో మరింత పెరిగిందని ఢిల్లీ వ్యాఖ్య

# కామన్సు సభ

(1 వ పేజీ తరువాయి)

జాతీయ స్వాతంత్ర్యోద్యమాలు ఒక్కపెట్టున చెల్లివిరిశాయి. అయితే ఈ పరిణామం హర్షించదగినట్టిదే. ఇట్టి ఉద్యమాలను ప్రోత్సహించడమే దాదాపు ఒక శతాబ్దంగా బ్రిటిష్ విధానమై వున్నది.

"ఆసియా, ఆఫ్రికాలలో రేకెత్తిన ఈ జాతీయ చైతన్యం, దుష్ట ప్రయోజనాలకై వినియోగించుకోబడగల అవకాశం వున్నప్పటికీ, వస్తుత ఆరోగ్యప్రదమైనట్టిది. మొత్తంమీద అక్కడ పరిస్థితి క్రమంగా కుదురుపడుతున్నదనే చెప్పవలసివున్నది. అక్కడ కానవస్తున్న సంక్షోభాన్ని ఆభ్యుదయ సూచకంగా పరిగణించాలి.

"ఆ ప్రాంతంలో నేను ఇటీవల చేసిన పర్యటన ఫలితంగా ఒక విషయాన్ని గ్రహించాను. ముఖ్యంగా తూర్పు ఆసియాలోని కొన్ని దేశాలు చిరకాలం సంసుప్తిలో వుండి మేలుకొని మేలుకొనడంతో వాటిని కమ్యూనిజం స్వాధీనం చేసుకొన్నది. డిక్టేటర్‌షిప్ రూపంలో నైతేనేమి, కమ్యూనిస్టు సిద్ధాంత రూపంలో నైతేనేమి అక్కడ నిరంకుశత్వం తలయెత్తి తాండవిస్తున్నది. అయితే, ఆ ప్రాంతంలోని రాజ్యాంగరీత్యా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలలోని ప్రధానంగా ఇట్టి పరిస్థితి ఏర్పడ్డది.

"కాగా, నేడు ప్రపంచ మంతా వ్యాపించిన, సుస్థిరమైన పునాదులపై నిర్మించబడిన ఏకైక వ్యవస్థ ఒకటి వున్నది. అదే కామన్‌వెల్త్ ప్రపంచాభ్యుదయ సాధనలో సుస్థిర శాంతి సాధన కృషిలో ఇది ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నదని నేను ఘంటాపథంగా చెప్పగలను."

తరవాత, ఆయుధ విసర్జనను గురించి ముచ్చటిస్తూ, కేవలం పాశ్చాత్య రాజ్యాలు తాము అణ్వస్త్రాలను నిషేధిస్తే అవి రష్యా దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడగలదనీ, ఒకవేళ ఉభయ పక్షాలు కూడా అణ్వస్త్రాల నిషేధాన్ని అమలుజరిపినప్పటికీ, రెండు పక్షాలు సాధారణ ఆయుధాలను కూడా తగినంతగా తగ్గించుకొనకపోతే పాశ్చాత్య రాజ్యాలు తిరిగి ప్రమాదకర పరిస్థితిలో పడవలసి వుంటుందనీ ప్రధాని మాక్మిలన్ పేర్కొన్నాడు.

అగ్రరాజ్య చతుష్టయ 'శిఖరాగ్ర' సమావేశం జరగాలన్నదే తన అభిమతమనీ, అయితే అది వెనకటి జెనీవా సమావేశంవలె కాక, జయప్రదం కావాలని తాను కోరుతున్నాననీ, అందుకే ఆ సమావేశానికి ముందుగా తగు సన్నాహాలు పూర్తి చేయబడడం అవసరము మంటున్నాననీ ఆయన వక్కాణించాడు.

## గెయిట్‌స్కెల్ ప్రసంగం

ప్రతిపక్ష లేబర్ పార్టీ నాయకుడు శ్రీ హ్యూ గెయిట్‌స్కెల్ మాట్లాడుతూ శ్రీ మాక్మిలన్ కామన్‌వెల్త్ దేశాలలో, ముఖ్యంగా ఇండియాలో పర్యటించి రావడంవల్ల సత్ఫలితం కలిగిందనడానికేమీ సందేహం లేదనీ, కామన్‌వెల్త్‌లో ఇండియా ప్రాముఖ్యాన్ని గురించి నేడు ప్రధాని చెప్పిన విషయాలను తక్కిన కన్సర్వేటివ్ సభ్యులు కూడా గుర్తిస్తారని తాను ఆశిస్తున్నాననీ, కన్సర్వేటివ్ సభ్యులు అప్పుడప్పుడు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు, చేస్తున్న ప్రకటనలు ఇండియాతో బ్రిటన్ సంబంధాలకు హాని కలిగిస్తున్నవనీ తెలియజేశాడు.

బ్రిటన్‌కు, ఇండియాకు మధ్య కొన్ని విషయాలపై అభిప్రాయభేదాలు వున్నమాట నిజమేననీ, ఉదాహరణకు బ్రిటన్ అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో సభ్యత్వం కలిగివుండగా ఇండియా రాజ్యకూటాల ఏర్పాటును తీవ్రంగా నిరసిస్తూ వాటికి దూరంగా వుంటూ స్వతంత్రమైన తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నదనీ, ఇండియా ఇట్టి తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నందునే అది ప్రాచ్యపశ్చిమ రాజ్యాల మధ్య సామరస్య సాధనకు సేతువు వలె పని చేస్తున్నదనీ శ్రీ గెయిట్‌స్కెల్ వివరించాడు.

'శిఖరాగ్ర' సమావేశానికి బ్రిటన్ వెంటనే ఎందుకు సమ్మతించకూడదని ఆయన సూటిగా ప్రశ్నించాడు.

పాశ్చాత్య రాజ్యాల తరఫున బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు అట్టి సమావేశంలో పాల్గొంటున్నప్పుడు తనతోపాటు పోలెండ్, చెకొస్లొవాకియాలు కూడా పాల్గొనాలని రష్యా కోరితే, అందుకు ఎవరికీ ఎట్టి అభ్యంతరం వుండరాదనీ, ఉభయరాజ్య కూటాలకు చెందక తటస్థంగా వుంటున్న దేశానికి ఆ సమావేశంలో ప్రాతినిధ్యం యివ్వబడే మాట వుంటే ఆ స్థానానికి ఇండియాను ఆహ్వానించడం సముచిత మని తాను భావిస్తున్నాననీ శ్రీ గెయిట్‌స్కెల్ విశదం చేశాడు.

# జమ్మూ, కాశ్మీర్‌లలో రైలు మార్గాలు

## రాజ్యసభలో అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—జమ్మూ, కాశ్మీర్‌లలో రైలు మార్గాలు వేయాలని రాజ్యసభలో రైల్వే బడ్జెటుపై చర్చల సందర్భంలో నేడు కాశ్మీర్ సభ్యు లిద్దరు సర్దార్ బుధ్‌సింగ్, పీర్ మహమ్మద్‌ఖాన్ కోరారు.

జమ్మూ, కాశ్మీర్‌లలో రైళ్ళు వేయడంవల్ల కాశ్మీర్ రక్షణ పటిష్ఠం కాగలదనీ, రాజకీయ స్థిరత్వం కూడా బలపడగలదనీ, కొనుగోలు వస్తువులు చౌకగా లభించడానికి అవకాశం ఏర్పడగలదనీ, సరకుల రవాణాలో సైన్యానికి చాల డబ్బు పొదుపు కాగలదనీ అన్నారు.

ఈ వాంఛలను బీహార్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శీలభద్రయాజి సమర్థిస్తూ, రాష్ట్ర భద్రత దృష్ట్యాకూడా రైలు మార్గాలు వేయడం ప్రయోజనకరమన్నారు.

నేటి చర్చల్లో రైల్వే వుద్యోగుల పరిస్థితిని పెక్కు విషయాలలో చక్కబరచవలసిన అవసరం కందని పలువురు సూచించారు.

చర్చల్లు సోమవారంనాడు కొనసాగుతాయి.

## ఉద్యోగులలో అసంతృప్తి

నేడు రాజ్యసభలో చర్చలు ప్రారంభమైనప్పుడు శ్రీ ఎన్. సి. శేఖర్ (కమ్యూనిస్ట్—కేరళ) ప్రసంగిస్తూ, సిబ్బందిపై పని భారం—ముఖ్యంగా డ్రైవర్లు, ఫైర్‌మన్‌ల పని భారం తగ్గించాలని కోరాడు. దీనివల్ల మానవ ప్రయత్నంలో లోపం వల్ల ఏర్పడే రైలు ప్రమాదాలు తగ్గిపోగల వన్నాడు. సౌకర్యాలు తగ్గించి, ప్రమోషన్లకు అధికారాలు కూడా కొరత పడడంవల్ల రైల్వే సిబ్బంది అసంతృప్తిలో వున్నదన్నాడు.

రైల్వే ఉద్యోగుల రోజువారీ బత్తెం చాల కొద్దిఅని, సదరన్ రైల్వేలో హెచ్చుమంది సభ్యులు గల యూనియన్‌ను పరిగణించాలని ఆయన కోరాడు. కేరళ రాష్ట్రంగుండా వెళ్లుతున్న రైళ్లన్నిటినీ ఒకే మండలం కిందికి తేవాలి, దానివల్ల కేరళంలో రైలు మార్గాల అభివృద్ధికి అవకాశ ముంటుందని అన్నాడు.

శ్రీ ఆర్. ఎస్. మాలవీయ (కాంగ్రెస్—మధ్య ప్రదేశ్) రైల్వే ఉద్యోగులకు తాత్కాలికంగా ఇచ్చిన ఐదు రూపాయల సహాయం చాలా కొద్ది అన్నాడు.

ప్రొఫెసర్ ఎ. ఆర్. వాడియా (నామినేటెడ్) రైల్వేలలో సరఫరాచేసే ఆహారం మంచిది కాదని, దీనిని సరఫరా చేసేవారు తగినంత శుచిగా వుండడం లేదని అన్నాడు.

## సికిందరాబాద్ కేంద్రంగా కొత్త మండలం

శ్రీ కిషన్‌చంద్ (పి. ఎస్. పి.—ఆంధ్ర) ప్రసంగిస్తూ, రైల్వేల పెట్టుబడి 1,200 కోట్ల రూపాయలకు పరిమితం చేయాలని, దీనిలో 400 కోట్ల రూపాయలు ప్రభుత్వం వాటా వుండాలని సూచించారు.

విశాఖపట్నం—గోవాల మధ్య, పూనా—నాగపూర్‌ల మధ్య గల ప్రాంతంలో సికిందరాబాద్ ప్రధాన కార్యాలయంగా కొత్త రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయా లన్నారు.

డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్(కమ్యూనిస్టు ఆంధ్ర) శ్రీ కిషన్‌చంద్ సూచనను సమర్థిస్తూ, ఇప్పటి మండల పద్ధతి అంతా పూర్తిగా మారాలన్నాడు. రైల్వే కార్మికుల పట్ల తగు శ్రద్ధ వహించాలని, అది లేకపోతే, కల్లోలం, అసమర్థత ఏర్పడగలవని అన్నారు.

# మంత్రి భగవంతరావుగారికి మాచర్లలో స్వాగతం

మాచర్ల, ఫిబ్రవరి 14—దేవాదాయ శాఖా మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు తిరుపతి నుంచి మాచర్లకు వచ్చారు. ఆయన నాగార్జున సాగర్ ఆనకట్ట ఎడమగట్టుకు రాగా మాచర్ల పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ కర్పూరపు కోటయ్యగారు, శ్రీ బొజ్జా ఆదినారాయణగారు, స్థానిక అధికారులు ఆయనకు స్వాగతమిచ్చారు. మాచర్లలోని మసీదుకు గల ఆక్రమణలను గూర్చి, గౌడ సంఘం వారి కాటమరాజు దేవాలయం అభివృద్ధిని గూర్చి, శిథిలమైన ధ్వజస్తంభం గూర్చి తెలియపరిచి, వీటికి సహాయం చెయ్యవలసిందిగా కోరారు.

మంత్రి సావధానంగా విని ఏప్రిల్‌లో స్వయంగా అన్ని విషయాలు చూచి తగిన సహాయం చేయుటకు ప్రయత్నిస్తానని చెప్పారు.

# మార్కెట్ కమిటీలు

## ఆంధ్రలో ఎన్నికల పద్ధతిని రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 20—

ఆంధ్ర ప్రాంతంలో మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయడానికి ఎన్నికల పద్ధతిని రద్దు చేయడానికి నిశ్చయింపబడిందని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు శ్రీ ఎన్. పి. శేషాద్రిగారు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు బదులు చెబుతూ, తెలంగాణాలో మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయడానికి ఎన్నికల పద్ధతి అమలులో లేదని, మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయడంలో అన్ని వర్గాలకు తగు ప్రాతినిధ్య మివ్వబడగలదని, ఆంధ్రప్రాంతంలో మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం ఎన్నికల పద్ధతిని అనుసరిస్తున్నందువల్ల కమిటీల ఆదాయంలో సగం భాగం ఎన్నికలకు ఖర్చు అవుతున్నదని, మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయడంలో మార్పును ప్రవేశపెట్టడానికి అవసరమైన బిల్లు సిద్ధం చేయబడుతున్నదని తెలిపారు.

### సహకార సంఘాలు

సహకారశాఖా మంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ నేడు అసెంబ్లీలో శ్రీ బి. శ్రీరామమూర్తిగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, పెద్ద రకం సహకార సంఘాలకు వాటా పెట్టుబడిని సమకూర్చడానికి దీర్ఘకాలపు అప్పు నిమిత్తం రిజర్వు బ్యాంకికి దరఖాస్తు పంపే విషయాన్ని గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్న దన్నారు.

### అభివృద్ధి కార్యక్రమాలు

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు నేడు అసెంబ్లీలో శ్రీ పి. గోపాలకృష్ణా రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, ప్రథమ ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో పంట ప్రాంతం 28.33 లక్షల ఎకరాలవరకు హెచ్చింపబడిందని తెలిపారు.

శ్రీ ఎం. సత్యనారాయణ రాజుగారు అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, ఈ దిగువ ప్రాతిపదికల దృష్ట్యా జాతీయ వికాస కార్యక్రమాలు అమలుజరిగే బ్లాకుల ప్రధాన కేంద్రాలు నిర్ణయింపబడినవని మంత్రి అన్నారు:

(1) బ్లాకుకు మధ్య ప్రాంతంలో వుండి ప్రజలు అందరికి అందుబాటులో వుండడం; (2) బ్లాకు ప్రధాన కేంద్రాలను నిర్ణయించడంలో వీలైనంతవరకు జిల్లా కేంద్రాలు లేకుండా చూడడం, (3) భవనాలు నిర్మించడానికి అవకాశాలు, (4) ప్రజాదరణ.

### సర్వీస్ కమిషన్ పరీక్షలు

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎన్. నారాయణప్పగారు అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, ఆంధ్ర ప్రాంతంలో గుమాస్తా పదవులలో నియామకానికి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారు జరిపిన పరీక్షలకు 1955 లో 6,064 మంది అభ్యర్థులు హాజరైనారని, మొత్తం 59,230 రూపాయల మేరకు పరీక్ష రుసుం వసూలు అయిందని, 2,709 మంది అభ్యర్థులు ఎన్నుకోబడినారని తెలిపారు.

అభ్యర్థులను నిరాకరించడానికి గల కారణాలను వివరించవలసిందిగా కమిషన్‌ను ప్రభుత్వంవారు కోరగలరా? అని శ్రీ జి. లచ్చన్నగారు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు సమాధాన మిస్తూ, కొన్నివేలమంది అభ్యర్థులు హాజరైనప్పుడు అది సాధ్యం కాదని, లోపం ఏదైనా జరిగితే జోక్యం కలిగించుకోడానికి అధికారాలు వున్నప్పటికీ పబ్లిక్ సెలెక్షన్లను ప్రభుత్వం సాధారణంగా ఆమోదిస్తున్నదని తెలిపారు.

### వేములూరు ప్రాజెక్టు

ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ డి. నరసయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, నల్లగొండ జిల్లాలోని హుజూరు నగర్ తాలూకాలోగల వేములూరు ప్రాజెక్టు నిర్మాణం 1958 అక్టోబర్ ఆఖరునాటికి పూర్తి కాగలదని భావించబడుతున్నదని, ఈ ప్రాజెక్టుకు 9.98 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని తెలిపారు.

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎన్. కాశిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ, హరిజనులకు ఇళ్ల స్థలాలను కేటాయించడానికై భూమును సేకరించే నిమిత్తం భూమి స్వాధీనం చట్టంలోని అత్యవసర నిబంధనలను అమలు జరపవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఉత్తరువులు చేయబడినవని వెల్లడించారు.

పెక్కు కేసులలో తగు చర్యలను తీసుకోడానికి పై ఉత్తరువులు ఫలించినవని, కాబట్టి, చట్టాన్ని సవరించవలసిన అవసరం లేదని ఆయన వివరించారు.

### మునగాల ఆస్పత్రి

కృష్ణా జిల్లాలోని మునగాలలోగల ప్రభుత్వ ఆస్పత్రి 1957 మే నెలనుంచి డాక్టర్ లేకుండా పని చేస్తున్నదని తెలియవచ్చింది.

అసెంబ్లీలో నేడు శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పై విషయం తెలియజేయబడింది.

సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు సమాధాన మిస్తూ, ఆ ఆస్పత్రికి డాక్టర్‌ను నియమించడం జరిగిందని, త్వరలోనే ఆ డాక్టర్ కొత్త పదవిలో ప్రవేశించగలరని, డాక్టర్లు తక్కువగా వుండడం ఇంతవరకు డాక్టర్ లేకపోవడానికి కారణమని తెలిపారు.

### వంశధార ప్రాజెక్టు

ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ, గుడారిపిద్ద వంశధారపై ప్రాజెక్టు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను ఒరిస్సా ప్రభుత్వం అంగీకరించలేదని, ఈ విషయమై తిరిగి ఒరిస్సా ముఖ్యమంత్రి అభిప్రాయం కోరబడిందని, ఒరిస్సా ముఖ్యమంత్రి, కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్‌వారు ఇవ్వగల సమాధానాలకోసం ఎదురు చూడబడుతున్నదని తెలిపారు.

# అభివృద్ధి కృషి అత్యుత్తమంగా సాగిన గ్రామానికి బహుమతి

## సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ కొత్త పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— వ్యవసాయ రంగంలోనూ, సమాజ వికాస కార్యక్రమానికి సంబంధించిన ఇతర రంగాలలోను అత్యుత్తమంగా కృషి సాగించిన గ్రామాలకు బహుమతులిచ్చే పథకాన్ని సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రవేశపెడుతోంది.

అత్యుత్తమంగా కృషిచేసిన గ్రామ సేవకునకు మోటారు సైకిలును బహూకరించే పథకం యిదివరకే అమలులో ఉంది. ఆ బహుమతిని భారత ప్రధాని సమాజాభివృద్ధి మంత్రిత్వ శాఖకు ఇచ్చారు.

ఈ బహుమతిని పొందిన గ్రామ సేవకుని కార్యక్రమ ప్రాంతంలో బాగా అభివృద్ధిపొందిన గ్రామానికి 5 వేల రూపాయల నగదు బహుమతిని ఇస్తారు.

రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను బహుమతులను పొందిన గ్రామ సేవకుల కార్యక్రమ ప్రాంతాలలో బాగా అభివృద్ధి పొందిన గ్రామాలకు వెయ్యి రూపాయల, 250 రూపాయల బహుమతులు ఇవ్వబడతాయి.

# జామీనుపై ముంద్రా విడుదల

## నవ్వుతూ జెయిలునుంచి వెలుపలికి వచ్చాడట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—జీవితభీమా కార్పొరేషన్ విచారణ ప్రధాన వ్యక్తి హరిదాస్ ముంద్రా 48 గంటలపాటు జిల్లా జెయిలులో గడపిన మీదట జామీనుపై నేడు విడుదలై జెయిలు గేటుదాటి నవ్వుతూ వెలుపలికి వచ్చాడు. ముంద్రాను అరెస్టు చేసి రిమాండులో వుంచడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. నేడు సాయంకాలం 5—15 గంటలకు విడుదల చేయబడ్డాడు.

ఆయన జెయిలుగేటు నుంచి వెలుపలికి అడుగు పెట్టగానే ఫొటోగ్రాఫర్ల గుంపు ఆయనను ఫొటో తీసుకోడంకోసం ఎగబడింది. ఫొటోలు గీటోలు ఎవరు తీసుకోకుండా హుటాహుటిగా ఆయనను తీసుకువెళ్లదామనుకున్న తన మిత్రుల మాటలను ముంద్రా "ఎన్ని ఫోటోలు కావలసి వుంటే అన్ని ఫోటోలు తీసుకోమనండి" అని పెద్ద స్ట్రీమ్‌లైన్ లిమోసైన్ కారును ఎక్కబోయే ముందు జెయిలు ద్వారం వెలుపల కొన్ని నిమిషాలు నిలుచున్నాడు.

జెయిలు ఆవరణను వదలి వెళ్లేటప్పుడు నవ్వుతూ, తన కోసం వేచివున్న జనానికి చేయి వూపాడు. ఆయనను చూడడానికి ఆయన ఆశ్రితులు, ఇతరులూ అసంఖ్యాకంగా మధ్యాహ్నం నుంచే జెయిలు గేటువద్ద మూగారు.

### విడుదలలో విలంబన

ముంద్రా విడుదలకు ముందు జెయిలులో క్షౌరం చేసుకుని రాదలచినందున, విడుదలకు కొంత ఆలస్యమైంది. "ఇంకా ఎందుకు విడుదల చేయలేదు. ఇంకా ఎందుకు చేయలేదు?" అని ఆత్రంతో ఫోనుల ద్వారాను, సముఖానను అడుగుతున్న మిత్రులకు జెయిలు అధికారులు 4-30 గంటలకు "స్వేచ్ఛా ప్రపంచలో మిత్రులను కలుసుకోడానికి ఆయన క్షౌరం చేసుకుంటున్నాడు" అని సమాధాన మిచ్చారు.

పెక్కు పెద్ద బ్రిటిష్ కంపెనీలపై అధికారంగల ముంద్రాకు జెయిలులో ఉన్న రెండు రోజులూ బాగానే సౌకర్యాలు కలిగించబడ్డాయి. ఆయనను స్పెషల్ వార్డులో పెట్టారు. ఆయనతో పాటువున్న మరొక ఖైదీ సెషన్సుకోర్టులో విచారణ నిమిత్తం కస్టడీలో వుంచబడిన ఒక ఖూనీకేసు ఆసామీ.

ముంద్రాను జాతీయ నాయకులను స్వాతంత్ర్యోద్యమ సమయంలో నిర్బంధించిన స్పెషల్ వార్డులోనే పెట్టారా?—అని ఒక విలేకరి ప్రశ్నించగా జెయిలు అధికారులు సమాధానం చెబుతూ, ముంద్రాను నిర్బంధంలో వుంచిన వార్డు స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత నిర్మించినట్టిదని అన్నారు.

ముంద్రా సనాతనాచారాలు పాటించే వాడని, అలాటి సౌకర్యాలు కలిగించాలని ఆయన పక్షం వకీలు నిన్న కోరిన ప్రకారం ఆయనకు బావినీళ్లు, ఇతర సౌకర్యాలు కలిగించబడ్డాయి.

### రెండు పూచీకత్తులు

చాందినీ చౌక్‌లోని పెద్దబ్యాంకరు శ్రీ లక్ష్మీనారాయన్, లాహోరునుంచి నిర్వాసితుడై వచ్చిన పెద్ద జమీందారు శ్రీ దేవ్‌దాస్ కపూర్ ముంద్రా పక్షాన రెండు పూచీకత్తులిచ్చి ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ హరిప్రకాశ్ కోర్టులో జామీను పత్రాలపై సంతకాలు చేశారు. లక్ష రూపాయల స్వంతపూచీకత్తు పత్రంపై ముంద్రా సంతకాలకోసం జెయిలు అధికారులద్వారా జెయిలుకు పంపబడింది.

అంతకు ముందు ఢిల్లీ అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ రామేశ్వర్‌దయాల్ ముంద్రాను లక్ష రూపాయల స్వంత పూచీకత్తు, చెరి 50 వేల రెండు జామీనులపైనా విడుదలకు వుత్తరువు చేశాడు.

### జీవిత భీమా కార్పొరేషన్ పిటిషన్‌పై విచారణ వాయిదా

కలకత్తా, ఫిబ్రవరి 20—జీవిత భీమా కార్పొరేషన్, ముంద్రా కంపెనీలలో ఒక్కటైన రిచర్డ్‌సన్ అండ్ క్రుడ్డాస్ లిమిటెడ్ పెట్టుకున్న పిటిషన్‌పై విచారణను కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. బి. ముఖర్జీ నిన్న ఫిబ్రవరి 28 వ తేదీకి వాయిదావేశాడు.

ఈ దరఖాస్తులో కార్పొరేషన్, రిచర్డ్‌సన్ అండ్ క్రుడ్డాస్ లిమిటెడ్‌కు తాత్కాలికంగా స్పెషల్ ఆఫీసరుగా నియమించబడిన శ్రీ ధీరేన్ మిత్రా ఈ కంపెనీ రోజువారీ నిర్వహణ నిమిత్తం 30 లక్షలకు మించకుండా ఇండియా స్టేట్‌బ్యాంకిలో అరువుఖాతా ప్రారంభించడానికి మిత్రాకు అధికారమిస్తూ వుత్తరువులు జారీచేయాలని కోరారు.

న్యాయమూర్తి ముఖర్జీ శ్రీ మిత్రా ఇండియా స్టేట్ బ్యాంకినుంచి ఐదు లక్షల రూపాయలు అరువుతీసుకొనడానికి అనుమతించి, దరఖాస్తుపై తుది నిర్ణయానికి విచారణ వాయిదా వేశాడు.

రెండు వాయిదాల తర్వాత ఈ దరఖాస్తు గత సోమవారంనాడు విచారణకు వచ్చినప్పుడు కార్పొరేషన్ పక్షం న్యాయవాది మాట్లాడుతూ ఈ విషయం పరిష్కారానికి సంబంధించిన నిబంధనలు ఇతర పార్టీల వారి న్యాయవాదులకు తెలుపబడ్డాయన్నందున నిన్నటికి వాయిదా వేయబడింది.

నిన్నటి విచారణలో కార్పొరేషన్ పక్షాన అడ్వకేట్-జనరల్ శ్రీ ఎస్. ఎం. బోస్ వాదిస్తూ, పరిష్కార నిబంధనలను ఈ విషయానికి చెందిన ఇతర పక్షాలవారు పరిశీలిస్తున్నా రన్నందున మరొక వాయిదా వేయవలసి వచ్చింది.

ఆ మీదట న్యాయమూర్తి దరఖాస్తు విచారణ ఫిబ్రవరి 28 కి వాయిదా వేశాడు. రిచర్డ్‌సన్ అండ్ క్రుడ్డాస్ లిమిటెడ్‌కు స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని కార్పొరేషన్ పెట్టుకున్న దరఖాస్తుపై తుది విచారణ మార్చి 7 వ తేదీకి వాయిదా వేసింది.

---

లండన్, ఫిబ్రవరి 20—సుమారు 20,000 మంది భారతీయులు నివసిస్తున్న బర్మింగ్‌హామ్‌లో ఇండియా ప్రభుత్వం ఒక కాన్సలేట్‌ను ఏర్పాటు చేస్తున్నది.

ఇక్కడి 20,000 మంది భారతీయులు పరిశ్రమికాగారాలలో పని చేస్తున్నారు.

లండన్‌లోని ఇండియా హైకమిషన్ క్రింద వుండే ఈ కార్యాలయానికి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఫిబ్రవరి 28 వ తేదీని ప్రారంభోత్సవం చేస్తారు.

సుఖాంత చలన చిత్రము

**దగ్గు తక్షణం ఆగిపోయింది**

నా దగ్గు చాలా ఎక్కువైంది. మరణించెద ననుకొన్నాను. వరి యైన చికిత్సను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ పెట్టెకోసం నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించు చుండగా, నా దగ్గు మాయమై పోయింది. 24 గంటలలో అంటి శమనకర ఆవిరులు క్రిములన్నిటిని ధ్వంస పర్చినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గిరుంచుకుంటున్నాను

**పెప్స్**

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కో., 86, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

# భద్రతా సంఘానికి ఈజిప్టుపై సూడాన్ ఫిర్యాదు

## ఈజిప్షియన్ సైన్యాలు సూడాన్‌లో ప్రవేశించలేదని కయిరో ఖండన

న్యూయార్క్, ఫిబ్రవరి 21—

ఈజిప్టుపై సూడాన్ చేసిన ఫిర్యాదును విచారణ చేసే నిమిత్తం భద్రతా సంఘం ఇండియా కాలమానం ప్రకారం నేటిరాత్రి 1-30 గంటలకు సమావేశమౌతున్నది.

ఇదే సమయంలో ఈజిప్షియన్ బలాలు ఈజిప్టు దక్షిణ సరిహద్దులో వున్నవని, లేదా సూడాన్‌లో చొరబడినవని సూడాన్ చేస్తున్న ఆరోపణలు నిజంకాదని ఒక ఈజిప్షియన్ ప్రతినిధి నేటి రాత్రి అన్నాడు.

సూడాన్ సరిహద్దులో సరిహద్దు రక్షక దళాలు మాత్రమే వున్నవనీ, అవి అక్కడ పది సంవత్సరాలుగా వున్నవని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

22 వ అక్షాంశ రేఖకు వుత్తరంగా వున్న భూభాగం తమకు చెందాలన్న ఈజిప్టు వాదం మూలంగా ఉత్పన్నమౌతున్న పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం భద్రతా సంఘం వెంటనే సమావేశం జరపాలని సూడాన్ ప్రధాని మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్‌కు పంపిన లేఖలో పేర్కొన్నాడు.

ఈ పరిస్థితి అదుపులో పెట్టని పక్షంలో సాయుధ సంఘర్షణకు దారితీయవచ్చునని ఈ సందేశం హెచ్చరించింది కూడా.

సరిహద్దుకు పెద్ద సైనిక దళాన్ని పంపడమే గాక, తనకు చెందిన భూభాగంలో ప్లెబిసైట్ జరిపించాలని ఈజిప్షియన్ ప్రభుత్వం పట్టు పట్టుతున్నదని, ఈజిప్టు తలపెట్టిన అక్రమ చర్య సూడాన్ ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నదనీ కూడా సూడాన్ ప్రధాని తన సందేశంలో పేర్కొన్నాడు.

మిత్రరాజ్య సమితిలోని సూడాన్ శాశ్వత ప్రతినిధి శ్రీ యాకూబ్ ఉస్మాన్ సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌ను కలుసుకొని భద్రతా సంఘం సమావేశాన్ని వెంటనే జరిపించవలసిందని కోరుతూ ప్రధాని వ్రాసిన లేఖను అందజేశాడు. భద్రతా సంఘం అధ్యక్షుడు శ్రీ సాబోలేవ్‌ను ఆ తర్వాత కలుసుకొనడానికి కూడా అతడు నిర్ణయించుకొన్నాడు.

వివాదగ్రస్త ప్రాంతాలలో ఉభయులు కూడా ఎన్నికలను జరిపించడం మానాలి అని ఇతియోపియా చక్రవర్తి సూచించాడనీ, ఈ సూచనకు ఈజిప్షియన్ ప్రభుత్వం సమ్మతించిందనీ, ఈ ప్రతినిధి అన్నాడు.

వివాద పరిష్కారానికి సముచిత సాధనమైన ఆరబ్ లీగును సూడాన్ వినియోగించుకొనకపోవడం పట్ల యిక్కడి పరిశీలకులు సంతాపం వెలిబుచ్చారు. వివాదాస్పదమైన ప్రాంతంలో ప్లెబిసైట్ నిర్వహించకపోడానికే ఈజిప్టు ఒకవేళ తనకు తానై నిర్ణయించుకోవచ్చునని, ఏమైనప్పటికీ యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ ఎన్నిక విషయమై ప్లెబిసైట్ జరిపించడానికి కయిరో పెద్ద ప్రయత్నాలు, ఏర్పాట్లు చేసుకొని వున్నదనీ కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

### 50 మంది ఈజిప్షియనుల అరెస్టు

ఖార్టూమ్, ఫిబ్రవరి 21—వాడి హాల్ఫా దగ్గర ఒక స్టీమర్‌లో నదిని దాటి వీసాలు లేకుండా సూడానీస్ సరిహద్దు దాటి వచ్చిన 50 మంది ఈజిప్షియనులు నిన్న రాత్రి అరెస్టు చెయ్యబడ్డారని ఈజిప్షియన్ ప్రభుత్వ సాంఘిక వ్యవహారాల మంత్రి నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు.

### మధ్యవర్తిత్వానికి ఇతియోపియా సూచన

కయిరో, ఫిబ్రవరి 20—ఈజిప్టు, సూడాన్‌లు సరిహద్దు వివాద పరిష్కారంలో మధ్యవర్తిత్వం వహించడానికి ఇతియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీ సెలాసీ సిద్ధపడ్డాడని ఒక ఈజిప్షియన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు యిక్కడ వెల్లడించాడు.

# మధ్యయూరప్‌లో అణ్వస్త్ర నిషిద్ధ మండలం

## పాశ్చాత్య రాజ్యాలకు రష్యా విజ్ఞప్తి

మాస్కో, ఫిబ్రవరి 19—మధ్య యూరప్‌లో ఒక అణ్వస్త్ర నిషిద్ధమండలాన్ని ఏర్పాటు చేయడం విషయమై తనతో కలిసి ఒక అంతర్జాతీయ ఒడంబడిక చేసుకోవలసిందిగా సోవియెట్ ప్రభుత్వం నేడు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులకు విజ్ఞప్తి చేసింది.

సోవియెట్ ప్రభుత్వం నేడు చేసిన ఒక ప్రకటనలో ఈ సూచన పొందుపరచబడింది. తూర్పు పశ్చిమ జర్మనీలలోను, పోలెండ్, చెకొస్లొవాకియాలలోను అణ్వస్త్రాలు నిషేధించబడాలని ఆదిలో పోలెండ్ క్రిందటి అక్టోబర్‌లో సూచించింది.

మధ్య యూరప్‌లో ఏర్పాటు చేయబడే అణ్వస్త్ర నిషిద్ధమండలం ప్రతిపత్తిని గౌరవించే బాధ్యతను స్వీకరించడానికి తాను పూర్తిగా సంసిద్ధంగా వున్నట్టు సోవియెట్ ప్రభుత్వం నేటి ప్రకటనలో పేర్కొన్నది.

ఇట్టి మండలాన్ని నెలకొల్పడం, అణ్వస్త్ర యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి, తదితర చర్యలను తీసుకోవడం సుగమం కావడానికి తోడ్పడగలదని వివరించింది.

ఈ పోలిష్ ప్రణాళికలో పెద్ద పెద్ద లోపాలు వున్నట్టు అమెరికన్ విదేశాంగ కార్యాలయం నేడు వాషింగ్టన్‌లో ప్రకటించింది.

# ఆసియా రాజ్యాలకు అణ్వస్త్రాలు

## ఇవ్వడం అవివేకమని ప్రిన్స్‌వాన్ సూచన

కలకత్తా, ఫిబ్రవరి 18—ప్రస్తుతంలో ఆసియాలోని ఏ దేశానికైనా అణ్వస్త్రాలివ్వడం విజ్ఞతాపూర్వకమైన చర్య కానేరదని థాయ్‌లెండ్ విదేశాంగ మంత్రి నేడు పేర్కొన్నాడు.

బాగ్దాద్ సంధి రాజ్యాల సమావేశంలో అణ్వస్త్రాలకై పాకిస్తాన్ వెలిబుచ్చిన కోరికను గురించి ప్రస్తావిస్తూ పాకిస్తాన్ స్వీయరక్షణ కోసమే ఈ కోర్కెను వెలిబుచ్చినప్పటికీ, పాకిస్తాన్‌కు వాటిని సమకూర్చడం తగునా కూడదా అనే సంగతిని అగ్రరాజ్యాలు—ముఖ్యంగా అమెరికా నిర్ణయం చెయ్యాలని ఆయన అన్నాడు.

జెనీవాకు వెడుతూ డమ్ డమ్ విమానాశ్రయం వద్ద పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ థాయ్‌లెండ్‌కు ప్రస్తుతం అట్టి అస్త్రాలు అవసరంలేదనే తాను భావిస్తున్నామని ప్రిన్స్‌వాన్ అన్నాడు.

"మాకు దురాక్రమణ ప్రమాదం లేదు. విద్రోహక శక్తుల నుంచే ప్రమాదం వున్నది. ఆ శక్తులను అణచివేయడమే మా ప్రభుత్వ విధానం. మా పోలీసుదళం ఈ విషయంలో తగు జాగ్రత వహిస్తున్నది" అని ఆయన అన్నాడు.

ఈజిప్టు, సిరియాలు మిత్రరాజ్యసమితిలో ఒక్క స్థానాన్ని మాత్రమే కోరినవన్న వార్త తనకు ఆశ్చర్యం కలిగించిందన్నాడు.

ఇరాక్, జోర్డాన్‌ల యూనియన్ అంత పటిష్టమైనది కాదనే తాను భావిస్తున్నానని కూడా ఆయన అన్నాడు.

# అమెరికాకు రష్యా విజ్ఞప్తి

## దక్షిణ కొరియానుంచి సైన్యాలను ఉపసంహరించుకోవాలని

మాస్కో, ఫిబ్రవరి 20—ఉత్తర కొరియా నుంచి తన సైన్యాలను ఉపసంహరించుకోడానికి చైనా సంసిద్ధతను ప్రకటించిన దృష్ట్యా దక్షిణ కొరియానుంచి అమెరికన్ సైన్యాలను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ సోవియెట్ ప్రభుత్వం నేడు అమెరికాకు విజ్ఞప్తి చేసింది.

ఉత్తర, దక్షిణ కొరియాలమధ్య సమాధానాన్ని కుదిర్చే నిమిత్తం ఈ సమస్యపట్ల ఆసక్తిగల దేశాలన్నింటికీ ప్రాతినిధ్యంతో ఒక సమావేశం ఏర్పాటు చేయబడాలని సోవియెట్ ప్రభుత్వం సూచించినట్టుగాకూడా సోవియెట్ వార్తాసంస్థ "టాస్" నేడు పేర్కొన్నది.

బాన్, ఫిబ్రవరి 19—ఇండియా, పశ్చిమ జర్మనీల మధ్య టెలిఫోన్ వార్తల సౌకర్యం అధికార రీత్యా రేపు ప్రారంభించబడగలదని పశ్చిమ జర్మనీ ప్రభుత్వ తపాలా శాఖ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

బుధవారం రాత్రి కలకత్తా-బొంబాయి మెయిలు గద్వారా, సాలిపాక్ స్టేషన్‌ల మధ్య వున్నపుడు రెండవతరగతి ప్రయాణీకుల పెట్టెలో అగ్ని ప్రమాదం సంభవించి ఏడుగురు స్త్రీలకు, ఆరుగురు పిల్లలకు వొళ్లు కాలింది.

# ఇంతకు ముందెన్నడూ ఎరుగనట్టి ప్రమాదం

## అసన్‌సోల్ గనులలో జరిగిన సంఘటనపై గనుల ఇన్‌స్పెక్టర్ వివరణ

### పరిస్థితి పరిశీలనకై మంత్రి శ్రీ నందా ఆగమనం

అసన్సోల్, ఫిబ్రవరి 20—

అసన్సోల్‌కు నైఋతి దిశన దామోదరనది ఉత్తర తీరంలోని చినకురి బొగ్గు గనిలో నిన్నరాత్రి సంభవించిన ప్రేలుడు ఇండియాలోని గనుల చరిత్రలో కని విని ఎరుగనంతటి ఘోర ప్రమాదంగా భావించబడుతూ వుంది.

గనికి 2,500 అడుగుల లోతున సంభవించిన ఈ ప్రేలుడు ఫలితంగా 182 మంది మరణించారు. కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో యిక్కడకు వచ్చి ప్రమాదం సంభవించిన స్థలాన్ని చూశారు.

శ్రీ నందా నేటి సాయంకాలం యిక్కడకు వచ్చిన వెంటనే ఇండియా ప్రభుత్వపు గనుల చీఫ్ ఇన్‌స్పెక్టర్‌తోను, చినకురి బొగ్గు గని కంపెనీ చీఫ్ మైనింగ్ ఇంజనీర్‌తోను యితర ప్రభుత్వోద్యోగులతోను చర్చలు జరిపారు. తదుపరి ప్రమాదంనుంచి బ్రతికి బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తొమ్మండుగురు క్షతగాత్రులను సందర్శించి వారితో సంభాషించారు.

నిన్న రాత్రి 9-45 గంటలకు ప్రేలుడు సంభవించిన సమయంలో 196 మంది కార్మికులు పని చేస్తున్నారు. సహాయక దళాలు రాత్రంతా కష్టపడి వారిలో సజీవులైవున్న 17 మందిని బయటకు గొనివచ్చారు. కాని నేటి సాయంకాలం ఆసుపత్రిలో వారిలో ముగ్గురు మరణించారు.

179 మందిలోను ఒక అసిస్టెంట్ మేనేజరు, యిద్దరు సూపర్వైజర్లు కూడా గని లోపల మరణించారు. నేటి తెల్లవారుజామున నాలుగు గంటలవరకు కష్టపడి ఒక కార్మికుని మృతదేహాన్ని మాత్రమే సహాయక దళాలు బయటకు తీయగలిగాయి.

సహాయక దళాలకే ముప్పు సంభవించే ప్రమాదం ఏర్పడడంతో చినకురి గనిని యిసుకతో మూసివేయడానికే ఇంజనీర్లు నేటి ఉదయం నిశ్చయించుకొన్నారు. అప్పటి గని పరిస్థితిలో యింకా ప్రాణాలతో వున్నవారు ఎవరూ లోపల వుండబోరనే ఇంజనీర్లు నిశ్చయించుకొన్నారు. అయితే గనిని యిసుకతో మూసివేసిన తర్వాత నేటి ఉదయం 11-30 కు రెండు భీషణమైన ప్రేలుడులు సంభవించడంతో ఆ ప్రాంతం అంతా దద్దరిల్లిపోయింది. తిరిగి ప్రేలుడులు సంభవించకుండా వారించడానికి వీలుగా గనిలో రేగిన మంటలను ఆర్పివేసే నిమిత్తం ముందు దానిని జలమయం కావించి, ఆ తర్వాతనే యిసుకతో కప్పివేయడానికి ఇంజనీర్లు నిర్ణయించుకొన్నారు. ఈ విధంగా గనిని యిసుకతో మూసివేస్తున్నపుడు యింకా కొత్త ప్రేలుడుల ప్రమాదాన్ని సూచిస్తూ నల్లని పొగ పైకి వస్తూనేవుంది.

బ్రతికి బయటపడిన అయిదుగురు ప్రథమ చికిత్సకు పిమ్మట వారి యిళ్లకు పంపివేయబడ్డారు. ఆసుపత్రిలోవున్న మిగిలిన యిద్దరి పరిస్థితి క్లిష్టంగా వుంది.

నిన్న రాత్రి దామోదర్ నది తీరంలో ఈ ప్రమాదం జరిగిన చోటుకు సరిగా ఒక మైలు దూరంలో యిట్టి పరిస్థితులలోనే 1935 లో పాయాడి గనిలో సంభవించిన ప్రేలుడు ఫలితంగా 208 మంది మృతి నొందారు. 1954 లో మధ్యప్రదేశ్‌లోని పరాసియావద్ద సంభవించిన ప్రేలుడులో గని జలమయం కావడంతో 60 మంది ప్రాణాలను కోల్పోయినారు. 1956 లో చినకురికి అయిదు మైళ్ళ దూరంలో బరాదెమో దగ్గర గని జలమయం కాగా 28 మంది కార్మికులు మరణించారు.

### ఇన్‌స్పెక్టర్ కథనం

గనుల ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. ఎస్. గేవల్ ప్రేలుడు సంభవించిన 45 నిమిషాలకే సహాయక దళాల కృషి ప్రారంభించబడ్డదని అన్నాడు. నేటి తెల్లవారుగట్ల నాలుగు గంటలకు 17 మంది గని వెలపలకు సజీవంగా గొనిరాబడ్డారనీ, ఒక మృత దేహం కూడా బయటకు తీయబడ్డదనీ, అయితే అప్పటికే గనిలోని పరిస్థితులు విషమించి సహాయక చర్యలు సాగిస్తున్నవారి ప్రాణాలకే ప్రమాదం సంభవించేటట్లు కనిపించిందనీ ఆయన అన్నాడు. దీనితో ఆ పరిస్థితిలో యిక గనిలో ప్రాణాలతో మిగిలినవారెవరూ వుండజాలరని నిపుణులైన గనుల ఇంజనీర్లు నిర్ణయించి, కొత్త ప్రేలుడులు సంభవించకుండా వారించడానికి గనినుంచి బయటికి వున్న అయిదు మార్గాలను మూసివేయ నారంభించారు.

దట్టమైన పొగ గనినుంచి 200 అడుగుల ఎత్తున పైకి వ్యాపిస్తున్నది. మృతి నొందినవారి బంధువులు కుటుంబాలు గనికి 200 అడుగుల దూరంలోవున్న ఆఫీసు దగ్గర గుమిగూడ సాగారు. గనినుంచి యింకా ప్రేలుడులు సంభవించి ఉపద్రవం సంభవించవచ్చుననే భయంతో కలపెని ఉద్యోగులు వారిని దూరంగా వుంచసాగారు. గని వద్ద శ్మశానవాటిక దగ్గరవుండే నిస్తబ్దత ఏర్పడ్డది. గనిని మూసివేయడానికి యిసుకను గొనివచ్చే ట్రక్కుల సవ్వడి తప్పితే అక్కడ మరే అలుకుడా లేకుండా వుంది.

గనిలోని గ్యాస్‌వల్లను, బొగ్గు మసివల్లను ఈ ప్రేలుడు సంభవించిందనీ, ఇండియాలోని బొగ్గు గను లన్నిటిలోను యిది చాలా శ్రేష్ఠమైనదనీ, గనిలో వెలుతురివ్వడానికై నిమిషానికి 200 ఘనపుటడుగుల గాలిని వీచే ఫాన్ అమర్చబడ్డదనీ, ఆ గనిలో 1900 మంది పనివారు వున్నారనీ, వీరిలో 1300 మంది భూగర్భంలో పనిచేస్తూ వుంటారనీ శ్రీ గేవల్ అన్నాడు.

మృతి నొందిన కార్మికులలో 64 మంది ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌నుంచి వచ్చినవారు. మిగిలినవారు బీహార్, మధ్యప్రదేశ్, పంజాబ్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్‌లోని యితర ప్రాంతాలనుంచి వచ్చినవారు.

సుశిక్షితులైన 200 మంది పనివారు 50 జట్లులుగా విభాగించబడి, సహాయక చర్యలకు నియోగించబడ్డారు. దీనికి ప్రక్కనేవున్న బొగ్గు గనిలో పని నిలిపివేయబడ్డదని కూడా శ్రీ గేవల్ అన్నాడు.

మరణించిన కార్మికుల భార్యలకు నెలకు పది రూపాయల వంతున రెండేళ్ళవరకు, బిడ్డలకు ఒక్కొక్కరికి అయిదు రూపాయల వంతున మూడేళ్ళవరకు ఉపకార వేతన మీయబడగలదని బొగ్గు గని కార్మికుల సంక్షేమశాఖ కమిషనర్ బ్రిగేడియర్ బాగ్‌సింగ్ అన్నాడు.

### 36 గంటల పిమ్మట కూడా గనిలో మంటలు

#### అసన్‌సోల్‌వద్ద చినకురి బొగ్గు గనిలో

అసన్‌సోల్, ఫిబ్రవరి 21—బుధవారంనాటి రాత్రి 182 మంది కార్మికుల దుర్మరణానికి కారణమైన ప్రేలుడు జరిగిన చినకురి బొగ్గు గనిని మూసివేయడానికి గంటకు 50 టన్నుల యిసుక యంత్రాల ద్వారా గనిలో చొప్పించబడుతున్నప్పటికీ, ప్రమాదం జరిగిన 36 గంటలకు పిమ్మట కూడా పొగ వస్తున్నదని, గనిలోపల మంటలు రేగుతున్నవని తెలుస్తున్నది.

గని యజమాన్యం వహించే బెంగాల్ కోల్ కంపెనీ చీఫ్ మైనింగు ఇంజనీరు శ్రీ ఆర్. పి. రొస్సర్ నేటి ఉదయం ఒక ప్రకటన చేస్తూ మంటలు ఆరిపోయే లోపుగా మరొక ప్రేలుడు సంభవించ వచ్చుననే తాను భయపడుతున్నానని అన్నాడు.

పనివారు యిసుకను చొప్పిస్తూ వుండగా అంబ్యులెన్స్ శకటాలు, సహాయక దళాలు సిద్ధంగా వున్నవి.

# భారతీయ దీవిపై పాకిస్తానీల దాడి

## పశ్చిమ బెంగాల్ సరిహద్దులో సంఘటన

కలకత్తా, ఫిబ్రవరి 19—తుపాకులు, బల్లెములు మున్నగు ఆయుధాలను ధరించిన సుమారు 150 మంది పాకిస్తానీ పౌరులు క్రిందటి సోమవారంనాడు తూర్పు పాకిస్తాన్ సరిహద్దును ఆనుకొనివున్న ముర్షిదాబాద్ జిల్లాలో పిరోజిపూర్—బజిత్‌పూర్ ప్రాంతంలోని నది మధ్యగల ఒక లంకపై దాడి జరిపినట్టు నేటి రాత్రి ఇక్కడకు అధికారరీత్యా చేరిన సమాచారం తెల్పుతున్నది.

దాడి జరిపిన పాకిస్తానీలు ఆ లంకపై తమ పశువుల కోసం భారతీయ వ్యవసాయదార్లు వేసుకొన్న పాకలను తగులబెట్టి, ఎనిమిది ఐతల ఎడ్లను తరిమివేసి, అక్కడ నిల్వచేయబడివున్న వరి విత్తనాలను ఎత్తుకొని పారిపోయారు. ఈ దాడి జరిగేటప్పటికి ఆ లంకలో నాలుగింట మూడు వంతుల భూమిలో వరి నాటబడి వున్నది.

# ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ పతనం

## ఏ క్షణంలోనైనా సంభవమట

శ్రీనగర్, ఫిబ్రవరి 18—పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో సర్దార్ ఇబ్రహిం నాయకత్వంలో వున్న ప్రభుత్వం ఏ క్షణంలోనైనా పతనం కావచ్చునని ఈ ప్రాంతం పత్రికలు ప్రకటిస్తున్న వార్తలు తెలియజేస్తున్నవి.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం ప్రజాస్వామిక సూత్రబద్ధమైనది కాదని, ప్రజాప్రతినిధి ప్రభుత్వం కాదని, అక్రమంగా ఏర్పడినట్టిదని విమర్శిస్తూ, సక్రమమైన ప్రజా ప్రతినిధి ప్రభుత్వం స్థాపించబడాలంటూ అనేక సమావేశాలలో తీర్మానించబడుతున్నదని, ప్రదర్శనలు జరుగుతున్నవని 'జెహాద్' పత్రిక తెలుపుతూ వుంది.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం మాజీ అధ్యక్షుడు సర్దార్ అబ్దుల్ కయూం, మాజీ మంత్రి మౌల్వీ నూరుద్దీన్‌లు పాకిస్తాన్‌ను ఆహార సమస్యను పరిష్కరించ లేకపోయిందని, ప్రజలను మల మల మాడ్చివేస్తున్నదని నిందించారు.

# బ్రిటిష్, అమెరికన్ రాయబారులకు బోర్గీబా సందేశాలు

ట్యునీస్, ఫిబ్రవరి 19—బ్రిటిష్, అమెరికన్ రాయబారులకు ట్యునీసియా ప్రెసిడెంట్ శ్రీ హబీబ్ బోర్గీబా నేడు సందేశాల నందజేశాడని ట్యునీసియన్ అధికారులు అన్నారు.

ఈ సందేశాలలోని అంశాలు అధికారరీత్యా వెల్లడించబడకపోయినప్పటికీ ట్యునీసియావట్ల ఫ్రెంచి ప్రభుత్వపు సవాల్‌ను గురించి సూచించినవని ట్యునీసియన్ ప్రభుత్వానికి సన్నిహితులైన వర్గాలవారు అన్నారు.

ట్యునీసియన్ అధికారులు ఫ్రెంచి కాన్సలేట్లు మూసివేయబడాలని ఉత్తరువు చేసినప్పటికీ ఫ్రెంచి ప్రభుత్వం అయిదుగురు కాన్సల్స్‌కు తాము వున్న చోటునుంచి కదలవలదని ఉత్తరువు చెయ్యడమే తమ అధికారాన్ని ఫ్రాన్సు సవాల్ చేస్తున్న దనడానికి తార్కాణమని శ్రీ బోర్గీబా తన సందేశంలో పేర్కొన్నాడట.

### అమెరికన్ ప్రతినిధివర్గం నాయకుడు

వాషింగ్టన్, ఫిబ్రవరి 19—ఫ్రాన్సు—ట్యునీసియాల వివాదంలో మధ్యవర్తిత్వం వహించే అమెరికన్ ప్రతినిధి వర్గానికి అమెరికన్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ రాబర్టు మర్ఫి నాయకత్వం వహిస్తాడని అమెరికన్ విదేశాంగ శాఖ నేటి రాత్రి యిక్కడ ప్రకటించింది.

శ్రీ మర్ఫి త్వరలోనే లండన్, పారిస్, ట్యునీస్‌లకు సంభాషణలకు బయలుదేరి వెడతాడు

**ఆగ్నేయ రైల్వే - టెండర్లు**

దిగువ అంశముల సప్లయికి టెండర్లు కోరబడుతున్నవి:—

Tender No. CON|COS|2|H|C|49|58 for supply of 500 yds cable L.T. underground Pilcdsta 3½ x 0.1 sq. inch 660 volt : Grade : suitable for earthed neutral system.

టెండర్లు 25-3-58 మ. 12 గం.కు తెరవబడును.

టెండరు ఫారములు స్టోర్సు కంట్రోలర్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్), గార్డెన్‌రీచ్, కలకత్తా-23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 2 (వాపసు చేయబడదు) బయటవుళ్ల ఫరములైనచో ఆయనకు సరాసరి మనీఆర్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరములైనచో కలకత్తా, గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే, చీఫ్ కాషియరుకు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనకూడదు.

ఈ రైల్వే కంట్రాక్టర్ల అప్రూవుడు జాబితాలో లేని ఫరములు చీఫ్ కాషియర్‌కు రు. 270/- ధరావతు సొమ్ము డిపాజిటు చేసి, సదరు రశీదున్ను, సరైన ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్టున్ను టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. స్టోర్స్ కంట్రోలర్ వద్ద ఇదివరకే రు. 1,000 పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవు కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరం లేదు.

స్టోర్స్ కంట్రోలర్.

**నోటీసు**

**పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఆంధ్ర ప్రదేశ్**

ఈ దిగువ ఉదహరించిన పనికిగాను సీలు వేసిన టెండర్లు శ్రీనాగార్జున సాగర్ కుడి కాలువ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే 12-3-58 సా. 4 గంటల వరకు తీసుకొన బడును.

"నాగార్జున సాగర్ కుడికాలువ రీచి 9371 అడుగులనుండి 10361 అడుగుల వరకు త్రవ్వుటకు" (టన్నెలు డివిజన్ లిమిట్‌లో.)

2. టెండరు ఫారము ఖరీదు సేల్సు టాక్సుతో సహా రు. 8.16 (ఎనిమిది రూపాయల పదునారు నయా పైసలు.)

3. టెండరు ఫారములకుగాను దరఖాస్తు 28-2-58 లోగా పంపవలయును.

4. టెండరు ఫారములు 1-3-58 తరువాత అమ్మబడును. టెండరు ఫారములు కావలసినవారు సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసునుండి తెప్పించుకొనే ఏర్పాట్లు వారే చేసుకొనవలయును.

5. కంట్రాక్టు ఫారము—లంప్‌సం.

6. టెండరు డిపాజిట్ రు. 22,900/-
సెక్యూరిటీ డిపాజిట్ రు. 22,900/-
కంట్రాక్టు పరిమితి 9 మాసములు.

(సం) యం. ఎ. రహమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
నాగార్జున సాగర్ కుడికాలువ సర్కిల్

**మూత్రపిండములలో నిరుగ్గత స్త్రీ, పురుషులకు హానికరము**

పిచటిలు, సైటెస్ వంటి సాధారణ మూత్ర పిండముల రుగ్మతచే 35 సం॥ వయస్సు దాటిన స్త్రీ, పురుషుల శక్తిని, ధాతుపుష్టిని కోల్పోవుదురు. ఇట్టి మూత్ర పిండముల వ్యాధి అపాదించినపుడు వెన్నుపోటు, కీళ్లు, కండరములలోని నొప్పి, మరుకు నొప్పి, మంట, దురదతో మూత్రము వెడలుట, రాత్రిగాని పగలుగాని తరచు మూత్ర విసర్జన, కాళ్ల నొప్పివుండి తుదకు విద్రలేమిని, శక్తిహీనతను కలిగించును. తరచు చలి, జ్వర లక్షణములు కనుపించును. ఇట్టి మూత్ర పిండ వ్యాధులను ఎదుర్కొనుటకు మరియు మూత్ర పిండములను ఉత్తేజపరచుటకు 30 సం॥ నుండి లక్షలాది జనులు దీనిని ఉపయోగించుచున్నారు. ఈ రోజే మందుల షాపునుండి సిస్‌టెక్స్ (CYSTEX) తెచ్చుకొనండి. అది ఎంత త్వరగా గుణమిచ్చునో మీకే తెలియును.

# విదేశాల సహాయానికై 39421 లక్షల డాలర్లు

## కేటాయించవలసిందిగా అమెరికన్ కాంగ్రెస్‌కు ఐసెన్‌హోవర్ అభ్యర్థన

థామస్‌విల్ (జార్జియా), ఫిబ్రవరి 19—

విదేశాల సహాయార్థం 394,21,00,000 డాలర్ల మొత్తాన్ని కేటాయించవలసిందిగా కోరుతూ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు కాంగ్రెస్‌కు ఒక సందేశం పంపించాడు.

ప్రస్తుతం ఇక్కడ సెలవు దినాలను విశ్రాంతిగా గడుపుతున్న ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ మరొక మహా యుద్ధం రాకుండా నివారించడానికి విదేశాలకు సహాయం అందజేయడం ఒక సమర్థమైన మార్గమని కాంగ్రెసుకు పంపిన ఈ సందేశంలో స్పష్టం చేశాడు.

ఈ మొత్తంలో అమెరికా మిత్రరాజ్యాలకు సైనిక సహాయంగా అందజేయడానికి 263 కోట్ల 50 లక్షల డాలర్లు, ఆర్థిక సహాయం అందజేయడానికి తక్కిన 130 కోట్ల 71 లక్షల డాలర్లు అవసరం కాగలవని ఆయన వివరించాడు.

ప్రస్తుతం అమెరికాయే వర్తక మాంద్యం మున్నగువాటితో కూడిన క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నందున పెద్ద పెద్ద మొత్తాల ధనాన్ని విదేశాలకు పంపడం తగదనే కారణంతో ఈ బిల్లును కాంగ్రెస్‌లో కొందరు సభ్యులు తీవ్రంగా ప్రతిఘటించవచ్చునని భావించబడుతున్నది.

శ్రీ ఐసెన్‌హోవర్ తన సందేశంలో ఇలా పేర్కొన్నాడు:

"మన కుటుంబాలు శ్రేయోభివృద్ధినందుతూ, మన బిడ్డలకు సముజ్జ్వల భవిష్యం కలిగి మనం ఒక జాతిగా కలకాలం మనగల్గాలంటే మనం పరస్పర రక్షణ కార్యక్రమ దీక్షను ఆపంతైనా సడలించుకొనడానికి వీలులేదు.

"ఇటీవల స్వాతంత్ర్యం పొందిన దేశాలకు మనం ఆర్థిక సహాయం అందజేయడం ఎంతైనా అవసరం. వాటికి సోవియెట్ యూనియన్ సహాయాన్ని వాగ్దానం చేయడం ప్రారంభించింది కూడా.

"అవకాశం వచ్చినప్పుడల్లా సోవియెట్ యూనియన్ తన ఇరుగు పొరుగు దేశాలను స్వాహాచేసి వేస్తున్న సంగతిని ఇటీవల చరిత్ర స్పష్టంగా తెల్పుతున్నది. ఆ దేశాలు తన ఆధిపత్యం నుంచి విమోచనం పొందడానికి చేసే ప్రయత్నాలను అణచివేయడానికి టాంకులను వినియోగించడానికి సయితం రష్యా సిద్ధంగా వుంటున్నది.

"కనుక విదేశాలకు సహాయార్థం ప్రత్యేకించవలసిన మొత్తాన్ని తగ్గించడానికి ప్రయత్నించడం ఎంతమాత్రం తగదు."

విదేశాలకు ఈ క్రిందివిధంగా సహాయం కేటాయించబడాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తన సందేశంలో వివరించాడు: (1) ఈ సహాయ కార్యక్రమంలో ముఖ్య భాగమైన సైనిక సహాయం క్రింద అట్లాంటిక్ వ్యవస్థ, బాగ్దాద్ సంధి, ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థ మున్నగువాటిలో సభ్యత్వంగల మిత్రరాజ్యాలకు కేటాయించవలసిన మొత్తం 180 కోట్ల డాలర్లు. దీనిలో మిత్రరాజ్యాలకు "అధునిక ఆయుధాలను" సప్లయి చేయడం కూడా ఇమిడి వుంటుంది. (2) మిత్రరాజ్యాలకు తమ సైన్యాలను పెంపొందించుకోడానికి, ఆయుధాలను నిర్మించుకోడానికి ప్రత్యేకించవలసిన మొత్తం 83 కోట్ల 50 లక్షల డాలర్లు. ఈ మొత్తంలో సగానికి 70 వంతులు దక్షిణ కొరియాకు, శేషనలిస్టు చైనాకు, టర్కీకి, దక్షిణ వియత్‌నామ్‌కు కేటాయించబడాలి. (3) విదేశాలకు ప్రత్యేక సహాయం క్రింద21 కోట్ల 20 లక్షల డాలర్లు. (4) ఆర్థికాభివృద్ధి నిధికి 62 కోట్ల 50 లక్షల డాలర్లు. (5) మిత్రదేశాలకు సాంకేతిక సహాయం క్రింద రెండు కోట్ల డాలర్లు. (6) అత్యవసర నిధి స్థాపనకు సుమారు 20 కోట్ల డాలర్లు. (7) మిత్రరాజ్యసమితి శిశు సంరక్షణ నిధి మున్నగు వాటికి విరాళాలకుగాను 10 కోట్ల 66 లక్షల డాలర్లు.



**పూర్తిగా కడిగివేయబడును!**

**క్వింక్**

కడుగదగినది రాయల్ బ్లు

కడిగి వేయదగిన క్వింక్ బట్టలనుంచి, వ్రేళ్లనుంచి, సులభంగా కడిగివేయబడును. వ్రాత కోసం, కడుగ దగిన క్వింక్‌ను వాడండి. శాశ్వతంగా నిలవుండుటకు, శాశ్వత (పర్మనెంట్) క్వింక్‌తో వ్రాయండి. క్వింక్ ఒక్కటే పెన్నును శుభ్రపరచు సాల్వ్-X ను గలిగియున్న సిరా. 2 ఔన్సులు; 30 ఔన్సులు, సీసాలలో దొరుకును.

పారీ అండ్ కంపెనీ లిమిటెడ్ మద్రాసు-1.



**మీ పనిని సులభము చేసుకోండి...**

ఆమె వేళ్లు సైపు మిషీనుమీద నాట్యము చేస్తున్నాయి. కళ్లు ఆనందముతో మెరుస్తున్నాయి, ముఖముమీద చిరునవ్వు చిందుల త్రొక్కుతోంది. ఇందులో ఆశ్చర్యమేమీ లేదు! ఆమె పనిచేసే ఆఫీసులోని దీపములను ఫిలిప్స్‌వారు ఆలోచించి అమర్చేరు. అందువలన ఆమె సీటుగా, తప్పులు లేకుండా పని చేస్తుంది మరియు ఎప్పుడూ పనిలో వెనుకపడదు. సరిగా ప్లానుచేయక అమర్చిన దీపముల వెలుతురులో పనిచేయుటవలన కలుగు శ్రమ, ఆయాసము లేకుండా చేయవచ్చును—మీ ఆఫీసును ఆధునికము చేసుకోండి. ఫిలిప్స్‌వారిని నేడే ఆహ్వానించి మీ ఆఫీసులోని దీపములను వారిని అమర్చనీయండి.

**ఫిలిప్స్**

'టి ఎల్' ఫ్లోరెసెంట్ దీపాలు మరియు ఫిట్టింగులు మీ ఆఫీసుకు ఆదర్శమైనవి!



ఫిలిప్స్‌వారిచ్చు ఉచిత సాంకేతిక సలహాను పొంది మీ ఆఫీసులో ఫిలిప్స్‌వారి దీపములమర్చు పద్ధతి ప్రకారము దీపములను అమర్చి అధికముగా పని అగుటకు, బాగుగా పనిచేయగలిగే వాతావరణము కలిగించండి. ఫిలిప్స్ 'టి ఎల్' ఫ్లోరెసెంటు దీపాలను వాని స్పెషల్ ఫిట్టింగులతో అమరుస్తే అత్యుత్తమముగా ఉంటుంది.

PHILIPS

దయచేసి ఫిలిప్స్ ధరల పట్టీని చూపమని మీ డీలరును అడగండి

నాణ్యమైన ఫిలిప్స్ తయారులను సరియైన ధరలకే కొనండి

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్.

P. 144





ఎటర్నా

... ఈ పేరే దీర్ఘకాలం మనికను సూచన. ఆకర్షణీయమైన ఈ మోడల్ సం. 9043 స్టెయిన్‌లెస్ స్టీల్ కేసులో అమర్చబడి వివిధ రకాల ఆధునికపు డయల్సులో దొరకును. అది వాటర్ ప్రూఫ్ *దుమ్ము లోపలికి పోదు *షాక్ ప్రొటెక్టెడ్ *అంటిమాగ్నటిక్ - ధర రు. 232/ మాత్రమే.

**FAVRE — LEUBA**

AND COMPANY PRIVATE LIMITED

ఫేవర్-లూబా & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,

పి. ఓ. బాక్స్ 845, బొంబాయి పి. ఓ. 474, కలకత్తా.

D. 55

దిగువచోట్ల దొరకును:

ఏ. ఆర్. ఖలీల్ అండ్ సన్స్, 743, చిక్‌పేట, బెంగుళూరు.
కృష్ణనాయర్ అండ్ సన్స్; కొట్టాయం.
కృష్ణనాయర్స్ వాచ్ కంపెనీ, పి. ఓ. బాక్స్ నం. 93, ఎర్నాకుళం.
కనియంపురం(బ్రదర్స్) వాచ్ కో., పి. ఓ. బాక్స్ నం. 82, ఎర్నాకుళం.
గని అండ్ సన్స్, 55-57, రత్తన్ బజార్, మద్రాసు-3.
ఇ. పి. వాచ్ కంపెనీ, రత్తన్ బజార్ రోడ్, మద్రాసు.
కే. సామి అయ్యర్ (బ్రదర్స్), మడతుమూరి వీధి, కొట్టాయం పి.ఓ.
ఎం. శంకర అయ్యర్ & సన్స్ అలెప్పీ.

కంపెనీ మీటింగు

# సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్

**19-2-58 తేదీ బుధవారము జరిగిన సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్ 38 వ సాధారణ సర్వసభ్య సమావేశము నందు చేర్మన్ శ్రీ ధరంసే ఎం. ఖటావ్ ఇచ్చిన ఉపన్యాసము దిగువ తెలుపబడినవి.**

## లెక్కలు

1956—57 సాలుకు వ్యాపార ఫలితాలు గత సాలు వ్యాపారంతో పోల్చి చూస్తే, చాలా తృప్తికరంగా వుంటాయని నిరుడు నా ఉపన్యాసముతో తెలిపివున్నాను. మన వూహలు పూర్తిగా ఫలించినవని తెలియజేయడానికి సంతోషంగా వున్నది. సరుకుల రవాణా విషయంలో గత సంవత్సరం 19.15 లక్షల టన్నులు మోయగా, సమీక్షపు సాలులో 18.67 లక్షల టన్నులు సరుకు రవాణా చేసినప్పటికీ, నిరుటికన్న మన ఆర్జనల మొత్తం సుమారు 20% పెరిగింది.

వ్యాపార నిర్వహణతో ఖర్చులు పెరిగినను, ఫలితములు తృప్తికరంగా ఉన్నందున షేరు 1 కి రు. 1.25 వంతున డివిడెండు మీ కంపెనీ చెల్లించ డానికి సాధ్యమైంది.

## కోస్తా తదితర పరిసరాల వ్యాపారం

గత సంవత్సరంతో పోల్చిచూస్తే ఈ పనికి నావలు చాలినన్ని లభింపకపోవడంవల్ల ఈ సంవత్సరంలో మనం కొద్దిగా మాత్రమే సరుకులను రవాణా చేయగలిగాము. అయినా, బర్మానుంచి బియ్యం విశేషంగా దిగుమతి చేయడం చేతను, కోస్టల్ — సముద్ర రవాణా సమన్వయ సంఘంవారిచే శిఫారసు చేయబడిన ప్రకారం సాధారణ సరుకులమీదను, బొగ్గు మీదను రవాణా చార్జీలు 15% పెంచబడినందువల్లను రవాణా ఆర్జనలు పెరిగినవి. ఉప్పు రవాణాకు కోస్టల్—సముద్రం రవాణా సమన్వయ సంఘం శిఫారసు చేసిన రేట్ల పెంపుదలను ప్రభుత్వం ఆమోదించి వున్నట్లయితే మన ఆర్జనలు ఇంకా పెరిగేవి. పైన తెలిపిన రవాణా రేట్ల హెచ్చింపు, ఖర్చుల పెరుగుదలను, కొంతమట్టుకు ఎదుర్కొనటానికి తోడ్పడింది. కోస్తా నౌకల యజమానులు కోరిన 28% పెరుగుదల స్థాయిని ఇంకను అందుకొనబడలేదు

## విదేశ వ్యాపారం

త్వరగాపోయే కొత్తనౌకలను ప్రవేశపెట్టడం వల్ల, తదనుగుణంగా మన రవాణా వ్యాపారం కూడ హెచ్చగలదని ఆశింపబడింది. దురదృష్టవశాత్తు, సూయజ్ కాలవ మూసివేయబడడంతో, మరింత ఎక్కువదూరం ప్రయాణం చేయవలసి వచ్చింది. అందుచేత మన రవాణా 5% మాత్రమే పెరిగింది.

గత సంవత్సరం మనం ప్రారంభించిన ఇండియా/రష్యా సర్వీసులో ఇంకను కొన్ని చిక్కులు తొలగిపోలేదు. అందుకు తగినట్లుగా రవాణా చార్జీలను హెచ్చింపవలసిందని ప్రభుత్వం వారిని కోరివున్నాము.

క్రిందటి సంవత్సరం నేను ప్రస్తావించిన ఇండియా/పశ్చిమ ఆఫ్రికా సర్వీసు, తక్కువ రేట్లకు క్రమం తప్పకుండా సరాసరి రవాణాలు జరుగుతుంటవి కనక, అది పశ్చిమ కోస్తాకు చెందిన ఎగుమతిదారుల ఆదరణకు పాత్రమైనది.

## ఆపరేటింగ్ ఖర్చులు

1956—57 లో 8 & 12 సాలీనా సర్వేల వల్ల, మరమ్మతులకు, సర్వేలకు, డ్రైడాకింగుకు చార్జీలు గత సంవత్సరంకంటె పెరిగినవి. కొన్ని ప్రయాణాలు కేప్ మీదుగా చుట్టి రావడం వల్ల ఫ్యూయల్ ఖర్చు కూడ పెరిగింది. దీనికి తోడు సూయజ్ కాలవ మూసివేతతో ఫ్యూయల్ ఆయిల్ ఖరీదు హెచ్చింది. అదీగాక సమీక్ష సాలులో రెండు ప్రయాణాలు అదనంగా చేయవలసి వచ్చింది. బొంబాయిలో పీస్ రేటు స్కీము అమలు జరపడంచేత, కొంతవరకు సరుకులు ఎక్కించడం దించడం వగైరాలకు అయ్యే ఖర్చులు పెరిగినవి.

ఇండియా సీమెన్ నేషనల్ యూనియన్ వారు జీతాలను పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరినందున జీతాలలో 10% పెంచవలసి వచ్చింది. మరికొన్ని సౌకర్యాలు కూడ చేకూర్చేందుకు అంగీకరించాము. ఇందుకుగాను సాలుకు రు. 5 లక్షలు ఖర్చవుతుంది.

## రేవు పరిస్థితులు

వర్షాకాలంవల్లను, రసాయనపు ఎరువులు, ఆహార ధాన్యాలు, ఇనుము, ఉక్కు తదితర ప్రణాళికా సరుకులు వేళాపాళా లేకుండా దిగుమతులు చేయవలసి వచ్చినందువల్లనున్ను కొన్ని ఇండియన్ రేవులలో చాలా ఆలస్యం అవుతూ వచ్చింది. కాని ఇటీవల కొన్ని రేవులలో పరిస్థితులు చక్కబడినవి. ఇకముందు కూడ ఇదేపరిస్థితి కొనసాగగలదని ఆశింపబడుతున్నది.

## టోనేజి ప్రోగ్రాం

లుబెక్ షిప్‌యార్డునుంచి త్వరగా నడిచే ఆరు 17—నాట్ నౌకలు డెలివరీ చేయబడినందున, ఇప్పుడు మనవద్ద 44 నౌకలు వున్నవి. మొత్తం 2,36,532 జి ఆర్ టి. అవుతుంది. విశాఖ షిప్‌యార్డునుండి రెండు నౌకల డెలివరీకి చాలా ఆలస్యమైంది. వీటితో ఒకటి మనకు రాబోవు నెలలోను, మరొకటి జూన్‌లోను డెలివరీ చేయబడగలవు. లుబెక్ యార్డుకు ఆర్డరు ఇచ్చిన, త్వరగా నడిచే రెండు నౌకలు 1959 లోను, 1960 లోను డెలివరీ చేయబడగలవని ఆశింపబడుతున్నది.

మనం ఎనిమిది లిబర్టీ నౌకలను, అయిదు ఇతర పాత నౌకలను మార్చవలసి వస్తుంది. రవాణా మార్కెట్టు చాలా మందంగా వుండడం వల్లను, కొత్త టోనేజికి ఆర్డర్లు ఇచ్చేందుకు పరిస్థితులు తేలిక పడడంవల్లను, ఇప్పటి నౌకలను మార్చటానికిగాని, విస్తరించడానికిగాని ఇది మంచి తరుణమని తోస్తున్నది. మన ట్రాన్స్‌పోర్టు మంత్రి కృషి మూలకంగా, కొత్తగా టోనేజి సేకరించే నిమిత్తం ప్రభుత్వం కొంత విదేశ ద్రవ్య మారకం విడుదల చేయడానికి సాధ్యపడగలదని వూహింపబడుతున్నది.

## ఈ సంవత్సరానికి పురోభివృద్ధి అవకాశాలు

రేవుల పరిస్థితులు కొంతవరకు బాగుపడినందున, త్వరగా నడిచే కొత్త నౌకలను ప్రవేశపెట్టడంతో మనం హెచ్చుగా ప్రయాణాలు చేయవచ్చునని ఆశిస్తున్నాము. 31-12-57 తో అంతమయ్యే ఆరు నెలలకు మన ఆపరేటింగ్ ఫలితాలు తృప్తికరంగా ఉన్నవి. కోస్తా రవాణాల వల్ల ఎక్కువ ఆర్జనలు లభింపగలవని అనుకుంటున్నాము. బర్మానుండి ఇండియాకు బియ్యం రవాణా చేసే విషయంలో, ఈ సంవత్సరం 4 లక్షల టన్నులు రవాణా చేయవలసి వున్నది కనుక, గవర్నమెంటువారు ఒప్పుకొన్న రవాణా రేటు చాలా నష్టదాయకంగా వున్నది.

విదేశ వ్యాపారంలో ట్రాంప్ రేట్లు అతితక్కువస్థాయిలో వుండడంచేత, ముడిలోహాలు, నూనె పిట్టు, నూనె, తుక్కు వగైరా సరుకుల మీది లైనర్ రేట్లు చాలా దెబ్బతిన్నవి. దీని ప్రభావము 1958—59 ఫలితాలమీద ప్రసరింప వచ్చును.

## గవర్నమెంట్ అండ్ షిప్పింగ్

క్రిందటి సం.రం ప్రభుత్వం సంపద తదితర పన్నులు విధించడంతో, భారత నౌకా యజమానులలో ఆలజడి బయలుదేరింది. అయినా శ్రీమతి సుమతి మొరార్జీ కృషివల్లను, ముఖ్యంగా సెలెక్టు కమిటీ యెదుట శ్రీ ఎం. ఏ. మాస్టర్ సమర్థంగా వాదించడంవల్లను, సంపద పన్నునుంచి ఇండియన్ షిప్పింగ్ కంపెనీలు మినహాయింపబడినవని తెలుపడానికి సంతోషిస్తున్నాను. మూలధనం లాభాలు పన్నునుంచి కూడ ఈ మినహాయింపు పొందడానికి ఇప్పుడు శాయశక్తులా కృషి చేస్తున్నాము.

1957 జనవరి 1 వ తేదీనాటికి ఇండియాలో 5,17,300 జి ఆర్ టి. 124 నౌకలు వున్నవి. మొత్తం 69,017 జిఆర్ టి. పది నౌకలు 1957 లో చేర్చబడినవి. 1958 జనవరి 1 వ తేదీనాటికి నిర్మాణంలో కాని, ఆర్డరుమీద కాని ఇండియన్, మరియు విదేశ షిప్‌యార్డులలో 1,38,100 జిఆర్ టి. 23 నౌకలు వున్నవి. 1958 లో డెలివరీకి 9,879 జిఆర్ టి. రెండు సెకండ్‌హాండ్ నౌకలు కొనబడినవి. వీటితో 7,24,296 జిఆర్ టి. మొత్తం 159 నౌకలు ఇండియన్ రిజిస్టర్డు టోనేజిలో వుంటవి. 1960—61 లో 90,000 జిఆర్ టి. వి తీసివేయవలసివచ్చును; లేదా అమ్మవలసి వచ్చును. అందువల్ల ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన 9 లక్షల జిఆర్ టి. నౌకల కనీస లక్ష్యం సాధించడానికి ఇండియాకు ఇంకను 2,55,000 జిఆర్ టి. నౌకలు కావలసి వున్నవి. ఈ సందర్భంలో గత డిసెంబరులో ఇండియన్ నేషనల్ స్టీం షిప్ యజమానుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశమున మన ట్రాన్సుపోర్టు మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వెలిబుచ్చిన అభిప్రాయములు ప్రోత్సాహకరంగా వున్నవి. షిప్పింగ్ డెవలప్‌మెంట్ ఫండ్ గురించి, కోస్తా నౌకల సేకరణ నిమిత్తం షిప్పింగ్ కంపెనీలకు మంజూరు చేయబడ్డ రుణములమీద వడ్డీ రేటులో తగ్గింపును గురించి, డెవలప్‌మెంట్ రిబేట్ అలవెన్సు హెచ్చింపును గురించి, ఆయన చెప్పిన సంగతులు ఆశాజనకంగా వున్నవి. భారతీయ నౌకలలో రవాణాకు లభించే సరుకులు గురించి కూడా ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఆయన కృషి ఫలితంగాను, భారత ప్రభుత్వంలో ఇతర మంత్రుల సహకారంవల్లను, షిప్పింగ్ కో-ఆర్డినేషన్ కమిటీ నిర్మాణమైందని తెలుసుకోడానికి సంతోషిస్తున్నాను. మన కష్టనిష్ఠూరాలు గ్రహించి వాటి పరిష్కారం నిమిత్తం చర్యలు తీసుకొన్నందుకు మనం కృతజ్ఞత తెలుపుతున్నాము. ఇదివరకు చేయబడిన ప్రతిపాదనలలో కొన్ని రాబోవు బడ్జెటునందు అమలు పరచబడగలవని ఆశింపవచ్చును.

## బోనస్ షేర్లు

కాపిటల్ ఇష్యూస్ కంట్రోలరు మంజూరు చేసిన ఫలితంగా బోనస్ షేర్ల అలాట్‌మెంటు పత్రాలు సిద్ధపరచబడినవి, అవి త్వరలోనే షేరుహోల్డర్లకు పంపబడగలవని తెలియజేస్తున్నాను.



గత 14 వ తేదీన విజయవాడ "ప్రజాసాహిత్య కళాపీఠం" శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను శ్రీ జ్ఞానానంద కవికి సన్మానం చేసినప్పటి ఫొటో

# మోటార్ బండ్లపై పన్నులు

## మొత్తం రాష్ట్రంలో ఒకే విధానం ప్రవేశపెట్టడానికి తొలి చర్య

### తెలంగాణాలో పన్నుల రేట్లను హెచ్చించే బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 20—

తెలంగాణా ప్రాంతంలో మోటార్ బండ్లపై పన్నుల రేట్లను హెచ్చించే బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నేడు ఆమోదించింది.

హైదరాబాద్ మోటార్ బండ్ల చట్టం సవరణ బిల్లును అసెంబ్లీలో ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు ప్రతిపాదించారు. ఈ బిల్లుకు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ నాగిరెడ్డి, శ్రీ బి. శంకరయ్యగార్లు ప్రతిపాదించిన ఒక సవరణను మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఆమోదించారు. ఈ సవరణ ప్రకారం కొంత భాగం పి. డబ్ల్యు. డి. రోడ్లలోను, తక్కిన భాగం ఇతర రోడ్లలోను వున్న రూట్లమీద నడుపబడుతున్న బస్సు యజమానులపై పన్నుల భారం తగ్గగలదు.

ఆ సవరణ ప్రకారం కొంతభాగం పి. డబ్ల్యు. డి. రోడ్డులోను, తక్కిన భాగం ఇతర రోడ్డులోను గల రూట్‌మీద స్టేజి క్యారేజి నడపబడినప్పుడు మొత్తం రూట్ పొడవులో సగంకంటె ఏ రోడ్డు ఎక్కువగా వుంటే ఆ రోడ్డుమీదనే పై మోటార్ బండి నడపబడినట్లుగా పరిగణింపబడగలదు.

పన్నుల రేట్లను తగ్గించాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన ఇతర అన్ని సవరణలలో కొన్ని వోటింగ్‌తో వీగిపోయినవి. మరికొన్ని ఉపసంహరించుకోబడినవి.

ఈ బిల్లులో ఒక కొత్త నిబంధనను చేర్చాలని కోరిన శ్రీ పి. వెంకటేశ్వర్లుగారికి మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు హామీయిస్తూ, బస్సు యజమానులు రెట్టింపు పన్ను చెల్లించే పద్ధతి లేకుండా చూడడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోగలదన్నారు.

ప్రస్తుతం మోటార్ బండ్లను కొన్ని ప్రత్యేకమైన జిల్లాలలో నడపడానికి లైసెన్సులు ఇవ్వబడుతున్నవని, ఇతర ప్రాంతాలలో కూడా మోటార్ బండ్లను నడపగోరినప్పుడు అదనపు పన్నులు విధింపబడుతున్నవని, ఒక ప్రాంతంలో మోటార్ బండ్లను నడపడానికి లైసెన్సులు పొందిన ఇతర ప్రాంతాలలో తమ బండ్లను నడపడానికి వీలులేకుండా చూసే నిమిత్తం అట్టి ఏర్పాటు చేయబడిందని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంతంలో టోల్‌గేటు పన్నుల పద్ధతిని రద్దు చేయాలని, స్థానిక సంస్థలు విధించే వివిధ సెస్సులను చెల్లించడంలో బస్సు యజమానులకు ప్రత్యేక సౌకర్యాలను కల్పించాలని ప్రతిపక్ష సభ్యులు చేసిన సూచనలను శ్రద్ధగా పరిశీలించి త్వరలోనే తగు చర్యలను తీసుకోగలమని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు హామీ యిచ్చారు.

### చర్చ వివరాలు

ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నిన్న సాయంకాలం హైదరాబాద్ మోటార్ బండ్ల పన్నుల చట్టం సవరణ బిల్లును చర్చకు ప్రతిపాదించారు. ఈ బిల్లు ప్రకారం తెలంగాణా ప్రాంతంలో కొన్ని రకాల మోటారు బండ్లపై పన్నుల రేట్లు హెచ్చింపబడగలవు.

శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతంలో మోటారు బండ్లపై గల పన్నుల రేట్లు మొత్తం దేశంలో వున్నవాటికంటె తక్కువగా వున్నవని, ఆంధ్రప్రాంతంలో బస్సుపై 5,440 రూపాయల పన్ను చెల్లింపబడుతూ వుండగా, తెలంగాణా ప్రాంతంలో 400 రూపాయలు మాత్రమే చెల్లింపబడుతున్నవని తెలిపారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో మోటార్ బండ్లపై పన్నుల రేట్లు దిగువ విధంగా వున్నవి: లారీలు—ఆంధ్రలో 1,440 రూపాయలు; తెలంగాణాలో 400 రూపాయలు (ఒక్కొక్క లారీపై) మోటారుకారులు—ఆంధ్రలో 120 రూపాయలు; తెలంగాణాలో 40 రూపాయలు; మోటార్ సైకిళ్లు—ఆంధ్రలో 48 రూపాయలు; తెలంగాణాలో 10 రూపాయలు; ఆటోరిక్షాలు—ఆంధ్రలో 120 రూపాయలు; తెలంగాణాలో 40 రూపాయలు; టాక్సీలు—ఆంధ్రలో 300 రూపాయలు, తెలంగాణాలో 50 రూపాయలు; ట్రాక్టర్లు—ఆంధ్రలో 480 రూపాయలు, తెలంగాణాలో 22 రూపాయలు; ట్రెయిలర్లు—ఆంధ్రలో 108 రూపాయలు, తెలంగాణాలో 80 రూపాయలు.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, మొత్తం రాష్ట్రంలో ఒకే విధమైన పన్నుల పద్ధతి అమలులో వుండేటట్లు చూడడం వాంఛనీయమని, అయితే, ఈ లక్ష్యాన్ని క్రమంగా సాధించడం ప్రభుత్వం అభిమతమని, ఈ విషయంలో ప్రభుత్వం క్రమంగా తీసుకోగల చర్యలలో ఈ సవరణ బిల్లు మొదటిదని, ఈ బిల్లు ప్రకారం ప్రస్తుతానికి లారీలపై 400 రూపాయలనుంచి 500 రూపాయలు, మోటార్ కార్లపై 40 రూపాయలనుంచి 60 రూపాయలకు, మోటార్ సైకిళ్లపై 10 రూపాయలనుంచి 15 రూపాయలకు, ఆటోరిక్షాలపై 40 రూపాయలనుంచి 50 రూపాయలకు, టాక్సీలపై 50 రూపాయలనుంచి 66 రూపాయలకు, ప్యాసింజర్ బస్సులపై 400 రూపాయలనుంచి 1,200 రూపాయలకు (పక్కా పి. డబ్ల్యు. డి. రోడ్లమీద నడుపబడే బస్సులకు) కచ్చారోడ్లమీద నడుపబడే బస్సులకు 800 రూపాయల వరకు పన్నుల రేట్లు హెచ్చింపబడగలవు.

శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, ఈ సంవత్సరం మొదటి తొమ్మిది మాసాలలోను మోటార్ బండ్లపై పన్నుల రూపంలో ఆంధ్ర ప్రాంతంలో 153 లక్షల రూపాయల మేరకు ఆదాయం రాగా, తెలంగాణా ప్రాంతంలో 19 లక్షల రూపాయల ఆదాయం మాత్రమే వచ్చిందని ప్రకటించారు.

ఈ బిల్లు ఫలితంగా అదనంగా పది లక్షల రూపాయల మేరకు మాత్రమే ఆదాయం లభించగలదని అంచనా వేయబడిందని ఆయన అన్నారు.

ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం సర్క్యులేట్ చేయాలని కోరుతూ స్వతంత్ర సభ్యుడు శ్రీ బసవమానయ్యగారు తీర్మానాన్ని ప్రతిపాదించారు. తెలంగాణా ప్రాంతంలో ఇతర ప్రాంతాలతో పోల్చిచూస్తే మోటారు బండ్ల పన్ను తక్కువగా వున్నప్పటికీ, టోలుగేటు పన్ను రూపంలో కొన్ని వేల రూపాయల ఆదాయం వస్తున్నదని, ప్రతి మోటార్ బండి యజమాని టోలుగేటు పన్ను రూపంలో దాదాపు 3,500 రూపాయలను చెల్లించవలసి వస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ దొడ్డా నరసయ్య (కమ్యూనిస్టు) గారు ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం సర్క్యులేట్ చేయాలనే ప్రతిపాదనను బలపరచారు.

అంతట సభ మరునాటికి వాయిదా వేయబడింది.

హైదరాబాద్ మోటార్ బండ్ల పన్నుల చట్టం (1955) సవరణ బిల్లుపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేటి మధ్యాహ్నం తిరిగి చర్చ ప్రారంభింపబడింది. ఈ బిల్లు ప్రకారం కొన్ని రకాల మోటార్ బండ్లపై పన్నుల రేట్లు హెచ్చింపబడగలవు.

ఈ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, మొత్తం రాష్ట్రంలో ఒకే విధమైన పన్నుల పద్ధతిని ప్రవేశపెట్టే పేరుతో పన్నుల రేట్లను తగ్గించడానికి బదులు హెచ్చింపబడుతున్నవని శ్రీ ఎం. నాగిరెడ్డిగారు తెలిపారు.

తెలంగాణా ప్రాంతంలో రోడ్లు అధ్వాన్నంగా వున్నవని, రోడ్డు సౌకర్యాలను కల్పించకుండా అదనపు పన్నులను విధించే హక్కు ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర) గారు ఈ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలనే ప్రతిపాదనను బలపరుస్తూ, పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో గ్రామ ప్రాంతాలను అలక్ష్యంచేసి రాజధాని నగరం అభివృద్ధికి మాత్రమే సొమ్ము అంతా ఖర్చు చేయబడిందని, రహదారులు అభివృద్ధి చెందని గ్రామ ప్రాంతాలకు కూడ ఈ బిల్లు వర్తించగలదని తెలిపారు.

ఆంధ్రలోకంటె తెలంగాణాలో మోటార్ బండ్లపై పన్నుల రేట్లు తక్కువగా వున్నప్పటికీ, తెలంగాణా ప్రాంతంలో మునిసిపల్ పన్ను, టోలుగేటు పన్ను వంటి పెక్కు ఇతర పన్నులు వున్నవని ఆయన అన్నారు.

శ్రీ షేక్ మౌలా సాహెబ్ (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, దుర్భిక్ష ప్రాంతాలలో రహదార్ల అభివృద్ధికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీ బి. రామమూర్తి (సోషలిస్టు) గారు మాట్లాడుతూ, రహదార్ల అభివృద్ధికి ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదన్నారు. మొత్తం రాష్ట్రంలో ఒకే విధమైన పన్నుల పద్ధతిని ప్రవేశపెట్టగోరిన పక్షంలో హెచ్చుగా వున్న పన్నుల రేట్లనే తగ్గించాలని ఆయన కోరారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, అదనపు ఆదాయం సమకూర్చుకోడానికి అదనపు పన్నులను విధించడం ఒక్కటే మార్గం కాదని, వివిధ పరిశ్రమలలో ప్రభుత్వానికి 8 కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వున్నవని, ఆ పరిశ్రమలను సక్రమంగా నడిపిన పక్షంలో అదనపు ఆదాయం లభించగలదని తెలిపారు.

తెలంగాణా ప్రాంతంలో ప్రతి మోటార్ బండి యజమాని టోలుగేటు పన్ను రూపంలో పెద్ద సొమ్మును చెల్లించవలసి వున్నదని, మోటార్ బండ్లపై రెండు రూపాలలో పన్నులను చెల్లించవలసిన పద్ధతిని రద్దు చేయడానికి వీలుగా ఈ బిల్లులో ఒక నిబంధనను చేర్చాలని ఆయన కోరారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (పి. డి ఎఫ్.) గారు మాట్లాడుతూ, టోలుగేటు పన్నును రద్దు చేయాలని కోరారు.

శ్రీ బి. శంకరయ్య (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, పెద్ద బస్సులపై రెండువేల రూపాయల వరకు పన్నుల రేట్లను హెచ్చించడం వల్ల ప్రయాణికులే అదనపు పన్నుల భారాన్ని వహించవలసి రాగలదని, ఈ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని కోరారు.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చర్చకు సమాధాన మిస్తూ, ఈ బిల్లు ఫలితంగా సాలుకు తొమ్మిది, పది లక్షల రూపాయల మేరకు మాత్రమే ఆదాయం రాగలదని భావిస్తున్నామని, అందులో ప్రభుత్వం నడుపుతున్న ఆర్. టి. డి. బస్సులపై దాదాపు మూడు లక్షల రూపాయల వరకు పన్నులు చెల్లింపబడగలవని, ప్రయివేట్ యజమానులు ఆరు లక్షల రూపాయల మేరకు మాత్రమే పన్నులు చెల్లించవలసి వుంటుందని తెలిపారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో మోటార్ బండ్లపై గల పన్నుల రేట్లలో చాలా వ్యత్యాసాలు వున్నవని, టోలుగేటు పన్నులను రద్దుచేసే సమస్య గురించి, మోటార్ బండ్లపై రెండు రూపాలలో గల పన్నుల గురించి, మునిసిపల్ పన్నుల గురించి పరిశీలించడానికి ఒక కమిటీని, లేదా ఒక ఆఫీసర్‌ను ప్రభుత్వం త్వరలోనే నియమించగలదని ఆయన తెలిపారు.

ప్రతి మోటార్ బండి కనీసం వంద మైళ్లలో నడపబడడానికి సౌకర్యాలను కల్పించవలసిందిగా స్టేట్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్‌కు ఉత్తరువులు జారీ చేయబడగలవని ఆయన అన్నారు.

ద్వితీయ ప్రణాళిక సాఫల్యానికి పెట్టుబడి హెచ్చుగా అవసరమని, దానిని సమకూర్చుకోడానికి పన్నులను హెచ్చించడం తప్ప, ప్రత్యామ్నాయమైన మార్గం కనిపించడం లేదని ఆయన పేర్కొన్నారు.

మంత్రి సమాధానం చెప్పిన తర్వాత ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం సర్క్యులేట్ చేయాలని కోరుతూ ఒకటి, సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని కోరుతూ మరొకటి ప్రతిపాదించబడిన తీర్మానాలను సభవారు నిరాకరించారు.

తర్వాత క్లాజువారీ చర్చ జరిగింది. ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణలలో కొన్ని నిరాకరింపబడినవి; మరికొన్ని ఉపసంహరించుకోబడినవి.

### మోటార్ బండ్ల పన్నుల చట్టం తొలి సవరణ బిల్లు: చర్చవివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20—మద్రాసు మోటార్ బండ్ల పన్నుల చట్టం సవరణ బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించింది.

(ఈ బిల్లు ఆమోదాన్ని గురించి "ఆంధ్రపత్రిక" నిన్న కొంత భాగాన్ని ప్రకటించింది. బిల్లుపై జరిగిన చర్చ వివరాలు దిగువ పొందుపరచబడినవి. ఎడిటర్]

ఈ బిల్లు ప్రకారం తెలంగాణా ప్రాంతంలో కొన్ని రకాల మోటారు బండ్లపై పన్నుల రేట్లు హెచ్చింపబడగలవు.

తెలంగాణా ప్రాంతంలో లారీలపై పన్నులను హెచ్చించే బిల్లును ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి సర్క్యులేట్ చేయాలని, లేదా, సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నిన్న నిరాకరించింది.

ప్రారంభంలో ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు మద్రాసు మోటార్ బండ్ల పన్నుల చట్టం సవరణ బిల్లును తొలి పఠనానికి ప్రతిపాదిస్తూ, ప్రస్తుతానికి తెలంగాణాలో లారీలపై మాత్రమే పన్నుల రేట్లు హెచ్చింపబడగలవని, బస్సులపై పన్నుల రేట్లు ప్రస్తుతానికి హెచ్చింపబడవని తెలిపారు.

ఈ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని కోరుతూ ప్రతిపక్షం ఉపనాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డిగారు ప్రతిపాదించిన సవరణపై వోటింగ్ జరిగింది. ఈ సవరణపై 36 మంది సభ్యులు అనుకూలంగా వోటు చేసి, 75 మంది సభ్యులు వ్యతిరేకంగా వోటు చేయగా వీగిపోయింది.

ఈ బిల్లును ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనే నిమిత్తం సర్క్యులేట్ చేయాలని కోరుతూ శ్రీ బసవ మానయ్య (స్వతంత్ర) గారు ప్రతిపాదించిన సవరణ నోటిమాట వోటింగులోనే వీగిపోయింది.

మంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రాంతంలో కంటే తెలంగాణా ప్రాంతంలో మోటార్ బండ్లపై పన్నులు చాలా తక్కువగా వున్నవని, తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం లారీలపై పన్ను రేటును మాత్రమే హెచ్చించడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడిందని, సవరించబడిన రేట్ల ప్రకారం పెద్ద లారీలపై 22/8 రూపాయల చొప్పున అదనపు పన్ను విధింపబడగలదని, 50 మైళ్లు, అంతకు లోపుగా గల దూరంలో మాత్రమే తిరిగే బండ్లపై అదనపు పన్ను విధింపబడబోదని తెలిపారు.

ప్రారంభంలో శ్రీ కె. ఎల్. నరసింహారావు (కమ్యూనిస్టు—పి. డి. ఎఫ్.) శ్రీ వాసుదేవ నాయక్ (కాంగ్రెసు) గార్లు మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతీయ సంఘం త్వరలోనే ఏర్పడనున్నదని, తెలంగాణా ప్రాంతంలో పన్నులను హెచ్చించడానికి సంబంధించిన విషయాలను ప్రథమంగా పరిశీలించడానికి ఆ ప్రాంతీయ సంఘమే తగినట్టిదని, కాబట్టి, ప్రస్తుతానికి ఈ బిల్లును వాయిదా వేయాలని కోరారు.

శ్రీ గోపాల రెడ్డిగారు మాట్లాడుతూ, ప్రాంతీయ సంఘం ఇంకా ఏర్పడని కారణంపై ఈ బిల్లును ఆమోదించకుండా ఆగివుండడానికి ఈ సభకు అధికారాలు లేవని, ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ ప్రెసిడెంట్ జారీ చేసిన ఉత్తరువులో కూడా అట్టి అధికారాలు కల్పింపబడలేదని, అంతేకాకుండా, ఈ బిల్లు ఫలితంగా విధింపబడగల పన్ను కొత్తదేమీ కాదని, 1952 లో శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సమగ్రంగా పరిశీలన జరిపిన తర్వాతనే ఈ పన్నును విధించే బిల్లు ఆమోదింపబడిందని, 1958 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి ఈ కొత్త పన్నులను విధించడానికి వీలుగా బిల్లును ఆమోదింప జేయడానికి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నదని, కొత్త బడ్జెట్టులో ఈ పన్ను రూపంలో రాగల అదనపు ఆదాయం కూడా లెక్కలోకి తీసుకొనబడగలదని తెలిపారు.

ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ ప్రెసిడెంట్ జారీచేసిన ఉత్తరువులో ఈ సమస్యకు సంబంధించిన భాగాలను శ్రీ గోపాలరెడ్డిగారు చదివి వినిపించారు. ఈ బిల్లును పరిశీలించడం ఆపివుంచడానికి అధికారాలు లేవని ఆయన అన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు చేసిన సూచనను స్పీకర్ శ్రీ కాశీశ్వరరావుగారు ఆమోదించారు.

ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం సర్క్యులేట్ చేయాలని కోరుతూ శ్రీ మానయ్యగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని శ్రీ బి. శంకరయ్య (కమ్యూనిస్టు) గారు బలపరచారు. పన్నులను విధించడానికి ప్రభుత్వం తనకు అనుకూలంగా వుండేవిధంగా బిల్లు తర్వాత బిల్లును ప్రతిపాదిస్తున్నందుకు ఆయన విమర్శించారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని శాసనాలను, పన్నుల విధానాలను సమన్వయ పరచడమే ప్రభుత్వ లక్ష్యమైతే బిల్లు తర్వాత బిల్లును ప్రతిపాదించే దానికి బదులు సమస్యలను అన్నిటిని పరిశీలించి సమగ్రమైన బిల్లును ఒకేసారి ప్రతిపాదించాలని ఆయన అన్నారు.

శ్రీ విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతంలో టోలుగేటు పన్ను ఇంకా అమలులో వున్నదని, ఆ పన్ను ప్రజలకు చాలా భారంగా వున్నదని, ఆంధ్రప్రాంతంలో వలె తెలంగాణాలో కూడా ఆ పన్నును రద్దు చేయాలని కోరారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు సర్క్యులేట్ చేయాలన్నారు.

శ్రీ కె. ఎస్. రావు (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, ఈ పన్ను కొత్తది కాదని, ఈ బిల్లును వెంటనే పరిశీలించడం అవసరమని కాబట్టి సర్క్యులేట్ చేయవలసిన అవసరంలేదని తెలిపారు. శ్రీ గోపాలరెడ్డిగారు ఈ బిల్లును సర్క్యులేట్ చేయాలనే తీర్మానాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తూ, అసెంబ్లీ గత సమావేశం లోనే ఈ బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించినప్పటికీ ప్రకటితమైందని, 1958 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి ఈ బిల్లును అమలులోకి తీసుకొనిరావడం ప్రభుత్వోద్దేశమని, కాబట్టి, ఇప్పుడు సర్క్యులేట్ చేయడం కూడదని, లారీలు గల ధనికులకు మాత్రమే ఈ బిల్లు వర్తించగలదని తెలిపారు.

ఈ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని కోరుతూ శ్రీ రావి నారాయణ రెడ్డి గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని శ్రీ ఎం. నరసింగరావు (సోషలిస్టు) శ్రీ వి. గోపాలకృష్ణయ్య (స్వతంత్ర), శ్రీ వి. కె. నాయక్ (కాంగ్రెసు) గార్లు బలపరచారు.

శ్రీ నాయక్‌గారు మాట్లాడుతూ, లారీలపై పన్నులు హెచ్చిస్తే, వ్యాపారానికి దెబ్బ తగలగలదన్నారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, ఆంధ్రతో పోల్చిచూస్తే తెలంగాణాలో పన్నుల రేట్లు తక్కువగా వున్నవనడం పొరపాటు కాదని, తెలంగాణా ప్రాంతంలో 2,500 లారీలు కంటే ఎక్కువ లేవని, ఈ బిల్లు ఫలితంగా ప్రభుత్వానికి రాగల ఆదాయం అంత ఎక్కువగా ఏమీ వుండదని ఈ బిల్లులో గల లోపాలను తొలగించడానికి సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపడం అవసరమన్నారు.

### మంత్రి సమాధానం

మంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు చర్చకు సమాధానమిస్తూ, ఈ బిల్లులో కొత్త విషయం ఏమీ లేదని, కాబట్టి సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపవలసిన అవసరం లేదని, మోటారు బండ్ల పన్నుల చట్టాన్ని తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేయడానికి మాత్రమే ఇది ఉద్దేశింపబడిందని, ఇట్టి శాసనాలు పొరుగు రాష్ట్రాలైన బొంబాయి, మైసూరు, మద్రాసు, కేరళ ప్రాంతాలలో అమలులో వున్నవని, ఈ బిల్లు ఫలితంగా వచ్చే రాబడి పది లక్షల రూపాయల కంటె ఎక్కువ వుండదని, ప్రభుత్వానికి చెందిన బండ్లపై కూడా అదనపు పన్ను విధింపబడగలదని తెలిపారు.

ఈ బిల్లు ద్వితీయ పఠనం సందర్భంలో శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, ఇట్టి బిల్లులను తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలనకు పంపడం అత్యవసరమన్నారు.

స్పీకర్ శ్రీ ఏ. కాశీశ్వరరావుగారు జోక్యం కలిగించుకొని ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ ప్రెసిడెంట్ జారీ చేసిన ఉత్తరువును తాను పరిశీలించినానని, మనీ బిల్లులు కాకుండా ఇతర బిల్లులు అన్నిటిని ప్రాంతీయ సంఘానికి పరిశీలన నిమిత్తం పంపాలని స్పష్టంగా ప్రకటింపబడిందని, ప్రాంతీయ సంఘం పరిశీలించదగు విషయాలను సూచించే షెడ్యూలు కూడా వున్నదని, ఈ బిల్లు కచ్చితంగా మనీ బిల్లు అని, కాబట్టి, ప్రాంతీయ సంఘం పరిశీలించేవరకు ఆగవలసిన అవసరం లేదని, అంతే కాకుండా ప్రెసిడెంట్ ఉత్తరువులో పేర్కొనబడిన షెడ్యూలులో మోటారు బండ్ల పన్నుల విషయం ప్రకటింపబడలేదని, ఈ కారణాల వల్ల ఈ బిల్లును సభవారు పరిశీలించవచ్చునని నిర్ణయించారు.

శ్రీ వెంకటేశ్వర్లుగారు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఈ బిల్లుపై తెలంగాణా సభ్యులలో మెజారిటీ అభిప్రాయాన్ని తెలుసుకోడం అవసరమనే తాను భావిస్తున్నాననీ, తెలంగాణా వెనుకబడిన ప్రాంతమనీ, ఆ ప్రాంతంలో పన్నులను ఏ మాత్రం హెచ్చించినా ప్రజలకు భారం కాగలదనీ తెలిపారు.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు జోక్యం కలిగించుకొని, ఈ బిల్లు ఆమోదింపబడిన తర్వాత మరొక బిల్లు ప్రతిపాదింపబడగలదని, అప్పుడు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో గల పన్నుల విధానాలను సమన్వయ పరచడానికి అవకాశాలు కలుగగలవని, పన్నులను రెండు రూపాలలో విధించే పద్ధతి రద్దు కాగలదని తెలిపారు.

శ్రీ ఎం. నాగిరెడ్డిగారు (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతంలోని రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నవని, మోటార్ బండ్లు త్వరలోనే పాతవి కాగలవని, అందుచేత అదనపు పన్నును విధించడం న్యాయం కాదని తెలిపారు.

శ్రీ టి. అంజయ్య (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, వెనుకబడి వున్న తెలంగాణా ప్రజలు అదనపు పన్ను భారాన్ని వహించగల స్థితిలో లేరన్నారు.

శ్రీ ధర్మభిక్షం (పి. డి. ఎఫ్.—కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతంలో వర్తక వాణిజ్యాలు ఇంకా అభివృద్ధి చెందలేదని, కాబట్టి అదనపు పన్నులను విధించడం ప్రజలకు దుర్భరం కాగలదని తెలిపారు.

ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన ఒక సవరణపై మాట్లాడుతూ, బస్సు ప్రయాణికుల రేట్లకు ఈ బిల్లు వర్తించబోదని శ్రీ గోపాలరెడ్డిగా రన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, జాతీయం చేయబడిన రోడ్డు రవాణా నిర్వహణ గురించి విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్కువలాభాలు రావడానికి గల కారణాల గురించి పరిశీలన జరపాలని, మద్రాసు నగరంలో బస్సులపై 30 లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తూవుంటే తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలకు కలిసి ఏడు లక్షల రూపాయల మేరకు మాత్రమే రాబడి వస్తున్నదని, "చాగ్లా కమిషన్" వంటి కమిషన్ నియమించి ఆదాయాలు తక్కువగా వుండడానికి గల కారణాల గురించి విచారణ జరిపించాలని ఆయన తెలిపారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, రోడ్డు రవాణా నిర్వహణ గురించి విచారణ జరిపించాలన్న సూచనను బలపరచారు.

స్థానిక సంస్థల పన్నులకు సంబంధించిన నిబంధనకు శ్రీ వెంకటేశ్వర్లుగారు మరొక సవరణ ప్రతిపాదించారు.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానమిస్తూ, తెలంగాణా ప్రాంతంలో టోలుగేటు పన్నులను రద్దు చేసే సమస్య గురించి పరిశీలించడానికి ఒక కమిటీని ప్రభుత్వం త్వరలోనే నియమించగలదని, టోలుగేటు పన్నుల పద్ధతిని రద్దు చేయడం వాంఛనీయమని తెలిపారు.

పెక్కు ఇతర సవరణలు కూడా నిరాకరింపబడినవి.

ఈ బిల్లు తృతీయ పఠనం సందర్భంలో ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, ఈ బిల్లు 1958 ఏప్రిల్ 1 వ తేదీన అమలులోకి రాగల దన్నారు.

తర్వాత ఈ బిల్లును సభవారు ఆమోదించారు.

## చేనేత పరీక్షల కార్యక్రమం

కర్నూలు, ఫిబ్రవరి 20—చేనేత లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలు ప్రభుత్వం యాజమాన్యాన 1958 వ సంవత్సరం ఏప్రిల్ 17, 18 తేదీలలో దిగువ పేర్కొన్న కేంద్రాలలో జరుగుతవి. పరీక్షలకు దరఖాస్తులు కట్టినవారు త్వరలో ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటింపబడే కార్యక్రమం చూచి తెలుసుకోవచ్చు. అభ్యర్థులు పరీక్షలకు కనీసం నాలుగు రోజులు ముందుగా ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ల దగ్గర నుంచి హాల్ టిక్కెట్లు తీసుకోవాలి.

గుంటూరు—హిందూ కాలేజీ హైస్కూలు ఉదయం 10 నుంచి 1 గంటవరకు.

రాజమండ్రి గవర్నమెంటు బేసిక్ ట్రెయినింగ్ స్కూలు.

పుల్లంపేట ఎస్. వి. వి. డి. సభా హైస్కూలు.

కాకినాడ—ఆంధ్రా పాలిటెక్నిక్ స్కూలు. 17 వ తేదీ ఉదయం 10 నుంచి 1 గంట వరకు రెండు గ్రేడ్‌లకు వ్రాత పరీక్షలు.

18 వ తేదీ వుదయం 10 నుంచి రెండు గ్రేడులకు ప్రాక్టికల్ పరీక్ష.

మూడవ తరగతి ప్రయాణికుల కష్టసుఖాలను తెలుసుకొనడానికై పశ్చిమ రైల్వే మండలానికిచెందిన ఆఫీసర్లు ప్రచ్ఛన్నవేషాలతో ఆ తరగతి పెట్టెలలో ప్రయాణం చేస్తున్నారని లోక సభలో ఒక ప్రశ్నకు శ్రీ షానవాజ్‌ఖాన్ జవాబు చెప్పారు.


ఇదిగో చూడండి! పైలట్ యొక్క అద్భుతమైన పవితనమునకు నిదర్శనం

"నేను బి. ఏ. పరీక్షలో విజయం పొందిన కీర్తి నా పైలట్టుకు చెందినదే" అంటాడు బిశ్వరంజన్ చక్రవర్తి.

"నేను ఎంతో డబ్బుపెట్టి కొన్న పెన్ను, నే వ్రాయవలసియున్న ఆ మూడు కాగితాలపైన వ్రాయనే లేదు. నా అదృష్టవశాత్తు ఆ వనగానికి తోడ్పడవచ్చునని, ఒక పైలట్‌ను కూడ తీసుకు వెళ్లాను. దానితో పేజీ తరువాత పేజీ ఎడతెరపిలేక, అప్రయత్నంగా వ్రాస్తూ పోయాను. మరొకసారి సిరానైన నింపనే లేదు! ఇప్పుడు నా వ్రాతకంతా పైలట్‌నే వాడుతున్నా."

నయమా వ్రాయవచ్చు—గరుకు కాగితంపైన అయినా సరే. దాని పాళీ అతి కఠినమైన ఉక్కుతో చేయబడ్డది. కాని, అది కలం లాగ మెత్తగా వ్రాస్తుంది.

పైలట్ TRADE MARK

పైలటునే కొనండి—అది మీ జీవితకాలమంతా నిరాఘాటంగా వ్రాస్తుంది.

వ్యాపార కార్యాలయం: ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, "కాథలిక్ సెంటర్", ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1

కార్ఖానా మరియు రిజిస్టర్డ్ ఆఫీసు: గ్రామం, పోస్టు, రెడ్ హిల్స్, చెంగల్పట్ జిల్లా.

అమ్మకపుదార్లు మరియు సప్లయిదార్లు: జెం అండ్ కంపెనీ
325-326, నేతాజీ సుభాస్‌చంద్రబోస్ రోడ్డు, మద్రాసు-1.

సమాజ వికాస ప్రణాళికల ప్రత్యేక సంచిక

# గృహ నిర్వహణ శాస్త్రం

గ్రామ జీవనంలో అన్ని రంగాలలోను విప్లవాత్మకమైన పునర్నిర్మాణ కార్యక్రమం మూలంగా గ్రామీణులకు నూతన చైతన్యం కలిగించడమే సమాజ వికాస కార్యక్రమాల ఆదర్శము. ఈ స్థూల దృష్టితో చూచేటట్టయితే భావిజీవన దృశ్యం మన కన్నుల యెదుట కనపడగలదు. ఋణబాధలతోను, నిరుద్యోగాలతోను, సగం ఆకలితోను, ఆర్థిక దుస్థితితోను లక్షలాది మన ప్రజలు బాధపడ నవసరం లేదు. ఆబాల గోపాలానికి భౌతిక అవసరాలు లభ్యమై ఉంటే, జీవితం నిండుగాను, సుఖ, సంతోష భరితంగాను ఉంటుంది. మనస్సుకు సంతృప్తి, శాంతి కలుగుతుంది. సుఖాసుఖాలకి మూలస్థానం కుటుంబ జీవనం. ప్రజలు ఎటువంటి సాంఘిక పద్ధతులలో జీవిస్తున్నప్పటికీ, సంసారం అనే నాలుగు గోడల మధ్య ఆత్మీయమైన సంబంధ బాంధవ్యాల మూలంగా నే జీవిత సౌఖ్యం అనుభవిస్తారు. అన్యోన్యానురాగ బంధంతో స్త్రీ పురుషులు సమాన భాగస్వాములుగా జీవిత ప్రయాణం సాగించినప్పుడే అట్టి ఆదర్శమైన జీవనం సాధ్యమవుతుంది. వ్యక్తి వికాసానికి దోహదంగా స్త్రీలకు కూడా సమానావకాశాలు కల్పిస్తేనే సాంఘిక జీవనం సార్థక మవుతుంది. సోషలిజం ఒక నిర్దిష్ట లక్ష్యసిద్ధికి సాధనం మాత్రమే. అది సార్వజనీన సుఖజీవనానికి కారణ మవుతుంది. సోషలిజంలో ప్రధానమైన అంగం స్త్రీలకు సమానమైన అవకాశాలు ఇవ్వడమే.

మనం సోషలిస్టు పద్ధతి సమాజ నిర్మాణం ఆదర్శంగా పెట్టుకున్నాము. అందువల్ల సహజంగా స్త్రీల పురోగమనం మన జాతీయ పథకంలో ప్రధానాంశంగా ఉంటుంది. తొలి పంచవర్ష ప్రణాళికలోను, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోను స్త్రీలకు సంబంధించిన కొన్ని నిర్దిష్ట సమస్యల పరిష్కారానికి—అనగా పతిత స్త్రీల సముద్ధరణ, సాంఘిక నైతిక పురోగమనం—మొదలైనవాటికి—కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ పరిశీలన క్రింద, ఖర్చుపెట్టేందుకు పెద్ద మొత్తాలు ఏర్పాటు చేయబడ్డవి. ఇందుకుగాను ద్వితీయ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వము, స్టేటు ప్రభుత్వాలు కేటాయించిన సొమ్ము మొత్తం రు. 20 కోట్లు.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మొత్తం మహిళా ప్రపంచ సమస్యలు వారి వల్లనే—అనగా స్త్రీల వల్లనే పరిష్కరింపబడవలసి ఉన్నదని తెలుసుకొనబడింది. అభ్యుదయ స్థాయిలో ఉన్న మహిళలు తమ ఆచరణల వల్లను, సరైన దృక్పథం వల్లను ఉత్తమ జీవనానికి, సాంఘిక సేవకు స్త్రీలలో నూతన చైతన్యాన్ని కలిగించగలరు. అట్టి ఉద్దేశ్యంతో కొంతమంది స్త్రీలకు గ్రామ సేవికలుగా శిక్షణ ఇచ్చే నిమిత్తం సమాజ వికాస శిక్షణ సంస్థవారు ఒక పథకాన్ని రూపొందించారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత, గ్రామ సేవికలు సంఘ సేవకు గ్రామాలలో కృషి చేయవలసి ఉంటుంది. గ్రామాలలోని గృహిణులు ఇల్లు చక్కపెట్టడంలోను, బిడ్డలను పోషించడంలోను, పౌరులుగా తమ ధర్మాలను నిర్వహించడంలోను అన్ని విధాలా తగివుండేలాగున వారికి ఈ గ్రామ సేవికలు సహాయం చేస్తారు. కుటుంబం హాయిగాను, సుఖంగాను వుండేందుకు గృహిణి నిర్వర్తించవలసిన కర్తవ్యం, పుష్టికరమైన ఆహారం తయారు చేయడం, రాబడిని వివేకవంతంగా ఖర్చుపెట్టడం, గృహ నిర్వహణ, ఇంటి అలవాట్లు, ఆరోగ్యం, గుడ్డలు, శిశు సంరక్షణ, సమాజ వికాసం, సంబంధ బాంధవ్యాలు మొదలైన విషయాలలో మహిళలు నేర్చుకొనవలసింది ఎంతో ఉన్నది.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అట్టి శిక్షణ ఇచ్చే నిమిత్తం సామర్లకోటలోను, రాజేంద్ర నగర్‌లోను ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్లలో హోం సైన్స్ వింగ్స్‌గా రెండు కేంద్రాలున్నవి. వీటిలో ఇదివరకే 54 మంది స్త్రీలకు శిక్షణ ఇవ్వబడింది. వారు స్టేట్ అంతటనూ బ్లాకులలో పని చేస్తున్నారు.

## సామర్లకోట

మన స్టేటులో సామర్లకోట ఎక్స్‌టెన్షన్ ట్రెయినింగ్ సెంటరుకు ఒక హోం సైన్స్ వింగ్ చేర్చబడింది. మొదటి జట్టుకు దర్ఖాస్తులతో 28—7—55 తేదీన అభ్యర్థినులు ఎన్నుకొనబడ్డారు. ఇంటర్‌వ్యూకు వచ్చిన 21 మంది బాలికలలోను 20 మంది హోంసైన్స్ వింగ్‌కుఎన్నుకొనబడ్డారు. వింగ్‌కు బిల్డింగులు సిద్ధంగా లేకపోవడం వల్ల ఒక అద్దె యింటిలో శిక్షణ ప్రారంభింపబడింది.

మొదటి రెండు నెలలు ఈ వింగ్‌కు ఎక్కువ పని తగిలింది. సెక్షనుకు సరైన పరికరాలు అమర్చవలెను. చీఫ్ హోం ఎకనమిస్టు సూచించిన విధంగా ప్రదర్శన సాధనాల కొనుగోలు నిమిత్తం కేటాయింపబడిన రు. 5,000 లకు, ఫర్నిచరు వగైరాల కొనుగోలుకు స్టేట్ ప్రభుత్వం రు. 3,150 లు మంజూరు చేసింది. హాస్టల్ ప్రాంతాలకు మరొక రు. 2,000లు మంజూరు చేసింది. శిక్షణ పొందేవారికి భోజనం నిమిత్తం మరొక రు. 600 లు మంజూరు చేయబడింది.

మొదటి సంవత్సరంలో ఆ బాలికలే అన్ని దినాలలు ఏర్పాట్లు నిర్వహించారు. ఇల్లు శుభ్రం చేయడం, భోజనం తయారుచేయడం, వడ్డించడం వంటివి వారేగా బాలికలే పంచుకున్నారు. గ్రామ సేవికల శిక్షణ పూర్తిచేసిన్న కాదు. వారు గ్రామాలలో ఏ పని చేసేటప్పుడు అన్ని బాధ్యతలను వీరి మీద వేసుకొని నిర్వహింప గలిగేటట్లు వారిని తయారుచేయడమే ఈ శిక్షణ ఉద్దేశ్యము.

శిక్షణ కేంద్రంలో కార్యక్రమం సులభంగా జరపడానికి—వారు 5 కమిటీలుగా ఏర్పడ్డారు. భోజన సదుపాయాలకు ఒక కమిటీ, డబ్బు వ్యవహారానికి ఒక కమిటీ, ఆరోగ్యం, పారిశుద్ధ్యానికి ఒక కమిటీ, తోట పనులకు ఒక కమిటీ, వినోద కార్యక్రమానికి ఒక కమిటీ ఈ విధంగా వివిధ రకాలైన కార్యక్రమాలు ఈ 5 కమిటీలు పంచుకొన్నవి.

ఈ 5 కమిటీలు 15 రోజులకు ఒకసారి సమావేశమై వారి తీర్మానాలను పుస్తకంలో వ్రాసేవారు. అనేక విషయాలు చర్చింపబడి, భావి కార్యక్రమం గురించి ఏర్పాట్లు చేయబడుతుండేవి. ఈ విధంగా ప్రజాస్వామ్యతత్వం గ్రామసేవిక లందరు బాగా అనుభవంలోకి తెచ్చుకొనగలిగారు.

గృహనిర్వహణశాస్త్రములో శిక్షణ ఒక సంవత్సరం పడుతుంది. ఈ కాలంలో కుటుంబానికి పుష్టికరమైన ఆహారం, గుడ్డలు, తల్లి బిడ్డల సంరక్షణ, గృహ నిర్వహణ, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, చేతి పనులు, కుటీర పరిశ్రమలు, వ్యవసాయం మొదలైన విషయాలలో వారికి శిక్షణ ఇవ్వబడుతుండేది.

సామర్లకోట హోం సైన్స్ వింగులో ఇంతవరకు 39 మంది గ్రామ సేవికలు శిక్షణ పొందారు. వా రందరు బ్లాకులలో నియమింపబడ్డారు. ఇప్పుడు 20 మంది శిక్షణ పొందుతున్నారు. గత రెండు సంవత్సరాలలోను 7 రోజుల పాటు 42 మంది బాలికలకు శిక్షణ ఇవ్వబడింది. మరొక 25 మంది బాలికల జట్టుకు 10 రోజులు శిక్షణ ఇవ్వబడింది.

## రాజేంద్ర నగర్

ఇది హైదరాబాదుకు పడమరగా పదిమైళ్లలో వుంది. రాజేంద్రనగరులో హోం సైన్స్ వింగ్ 20—10—55 తేదీన ప్రారంభింపబడింది.

శిక్షణకు అభ్యర్థినులు లభించడం దుర్లభమైంది. ప్రయత్నం చేయగా చేయగా రిక్రూటుమెంటుకు తగినవారు 20 మంది అభ్యర్థినులు దొరికారు. వీరిలో 7 మంది గ్రామ ప్రాంతాలలో నుంచి వచ్చారు. రెండవసారి 15 మంది అభ్యర్థినులు సెలెక్టు చేసుకోబడ్డారు. వీరిలో కూడా చాలామంది గ్రామ ప్రాంతాల నుంచే వచ్చారు. ఒక అభ్యర్థిని బి. ఏ. వరకు చదివింది.

చీఫ్ ఇన్‌స్ట్రక్టెస్ కాక, ఇద్దరు అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టెస్ ఉన్నారు. గృహనిర్వహణ, శిశు సంరక్షణ, చేతిపనులు, గుడ్డలు, చాకలి పని, ఆహారం మొదలైన విషయాలమీద శిక్షణ ఇవ్వబడింది. ఇతర విషయాలు—అనగా వ్యవసాయం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, గృహ నిర్వహణ, సహ

(మిగతా 8 వ పేజీలో)

లంబాడీలకు మందులు పంచిపెట్టడం

# జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలు

జాతీయ విస్తరణ సేవా కార్యక్రమానికి స్థానికాభివృద్ధి కార్యక్రమాల పథకం ముఖ్యమైన ప్రాతిపదిక. గ్రామస్థులలో అభ్యుదయ దృక్పథాన్ని జనింపజేసి, ముఖ్యంగా ప్రభుత్వ సహాయంతో, స్వయంకృషి ద్వారా తమ జీవిత పంథాను బాగుపరచుకోవడానికి వలసిన హంగులను కల్పించడమే జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం ప్రధానాశయం. ప్రతి గ్రామంలోను ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించుకొని, జీవన ప్రమాణాలను పెంపొందించుకోడానికి వీలుగా సాంకేతిక సహాయాన్ని, ఉద్యోగబృందాన్ని, డబ్బును ఒనగూర్చి పెట్టడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ప్రయత్నం. గ్రామాలలో ఎక్కువగా పనిపాటులను కల్పించి, శాస్త్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయోత్పత్తిని ఇతోధికం చేయడం, ప్రజల్లో సద్భావ సహకార ప్రయత్నాన్ని వ్యవస్థీకరింప జేయడం, ఉమ్మడి లాభాలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణకు ప్రజలందరు క్రమపద్ధతిపై నడుచుకొట్టే పనిచేసేటట్లు చూడడం—ఈ పద్ధతుల ద్వారా ఆశయ సాధన చేయాలన్నదే ఈ కార్యక్రమంయొక్క లక్ష్యం. ప్రధాని నెహ్రూ భావంలో ఈ జాతీయ విస్తరణోద్యమం ఒక విప్లవ మహోద్యమం.

అట్టి మహోత్కృష్టమైన కార్యసాధనకు పథకము సోపానంగా 1953 లో దేశమంతటా స్థానికాభివృద్ధి కార్యక్రమాల పథకం అమలు జరిగింది. ప్రజల్లో తగిన ఉత్సాహాన్ని జనింపజేసి అందరి వుపయోగానికై గ్రామసీమల్లో శాశ్వతంగా జరుగవలసిన చిన్న చిన్న పనులను చేసుకోడానికి తగిన ఆధారాలను కల్పించడం, ఆ పనుల నిర్వహణలో ప్రజలు విరివిగా ధనరూపంలోగాని, శ్రమ రూపంలోగాని స్వచ్ఛంద సేవారూపంలో గాని పాల్గొనేటట్లు చేయడం ఈ పథకం యొక్క ప్రధానాశయం. గ్రామాల్లో త్రాగడానికి మంచినీటి సదుపాయాలను కల్పించడం, గ్రామపారిశుద్ధ్యాన్ని బాగుపరచడం, వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం, రోడ్లను వేయడం, చిన్న చిన్న వంతెనలను, మోరీలను కట్టడం, ... చికిత్సకేంద్రాలను, ఆసుపత్రులను, పాఠశాల భవనాలను విస్తరింపచేయడం, గ్రామాలను, ఇతర వినిమయ వస్తువులను నిల్వ చేసుకోడానికై గోదాములను నిర్మించడం మొదలైన ప్రజోపయోగకరమైన పనులు, స్థానికాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ప్రథమ స్థానాన్ని వహిస్తున్నవి. ఈ పనుల కయ్యే మొత్తం ఖర్చులో మూడింట యాభై పాళ్ల ఖర్చును ప్రభుత్వం భరిస్తే, మిగిలిన ఖర్చును ప్రజలు భరించవలసియున్నది.

ఆంధ్రలో ప్రజల వాటా ఖర్చులో సగం వరకు స్థానిక సంస్థలు విరాళా లివ్వడానికి అనుమతించడం జరిగింది. పంచాయతీ గ్రామాల్లో స్థానికాభివృద్ధి కార్యక్రమాల ఖర్చు మొత్తంలో ప్రభుత్వం వాటా 50 శాతం గాక, ప్రజలు భరించవలసిన మిగిలిన 50 శాతం ఖర్చులో మూడవ వంతు ఖర్చును ఆ గ్రామ పంచాయతీ విరాళంగా ఇవ్వడానికి వీలుంది. తెలంగాణాలో ఈ పనుల క్రింద జరిగే ఖర్చులో ప్రజల వాటా 50 శాతంలోనూ జిల్లా బోర్డులు 12½ శాతం నుంచి 25 శాతం వరకు విధిగా భరించవలసివున్నది. ఇదిగాక మిగిలిన ప్రజల వాటా ఖర్చు మొత్తంలో మూడవవంతు ఖర్చును పంచాయతీలు, ఇతర స్థానిక సంస్థలు విరాళంగా భరించవచ్చును. ఏది ఎలా అయినా స్థానికాభివృద్ధి కార్యక్రమాల మొత్తం ఖర్చులో ప్రజలు ఆరోవంతు ఖర్చుకు గాని లేక మూడింట 16 1/3 పాళ్లకు గాని తక్కువ గాకుండా భరించాల్సి వున్నది.

ఇదిగాక కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా ఈ కార్యక్రమాల నిర్వహణకు లభిస్తుంది. మామూలుగా రు. 20,000 ఖర్చయ్యే పనులకు, ప్రత్యేక పరిస్థితుల్లో రు. 40,000 ల వరకు ఖర్చయ్యే పనులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ సహాయం లభిస్తుంది. ఏ ఒక్క పని నిమిత్తమైనా కేంద్ర ప్రభుత్వం ఎక్కువెక్కువ రు. 10,000 గ్రాంటు ఇవ్వగలుగుతుంది. అయితే, ఈ గ్రాంటు నిక్కచ్చిగా కొన్ని షరతుల మీద దొరుకుతుంది. వానిలో మొదటిది పని పూర్తి అయిన తరువాత, దాని పోషణ కోసం తగిన కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం. రెండవది ఈ సహాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరుపుతున్న ప్రణాళికల వల్ల

(మిగతా 6 వ పేజీలో)



ప్రథమ రాష్ట్రీయ సమాజ వికాస గోష్ఠిలో సమాజ వికాస శాఖా యూనియన్ మంత్రి శ్రీ ఎస్. కే. దే గారు ఉపన్యసించారు. ప్లానింగ్, డెవలప్‌మెంటుశాఖల మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

# స్వరాజ్యాన్ని సురాజ్యంగా నిర్మించుకోడానికి కృషి

శ్రీ వి. బి. రాజు
(ప్రణాళికాభివృద్ధి శాఖామంత్రి)

మనకు స్వరాజ్యమైతే సిద్ధించింది. కాని అది సు—రాజ్యంగా మనకు ప్రాప్తించలేదు. పరాయి పరిపాలనలో కొన్ని మంచి పనులు జరుగలేదని కాదు. కాని సామ్రాజ్యవాద దోరణిలోనే ఆర్థిక పీడన అనేది వేరుతన్నుకొని వున్నది. రోడ్లు, వంతెనలు, కాల్వలు, స్కూళ్లు, ఆసుపత్రులు, శిక్షణ వగైరాలు ఏర్పడినవి. ఇవన్నీ ముఖ్యంగా స్వదేశాభ్యుదయానికి కాదు. విదేశ సంపదను పెంపొందించడానికి. పారిశ్రామిక దేశమైన ఇంగ్లండుకు మనదేశం ముడి పదార్థాలను సప్లయిచేసే గిడ్డంగిగా వుండేది. దాస్యంలోని మూలతత్వం ఇదే.

కాబట్టి మనకు రాజకీయ స్వాతంత్ర్యం ఒక విధంగా దారిద్ర్యంతో సహా వచ్చింది. దేశం పారిశ్రామికంగా వెనుకబడియుండుటయే గాక, దాని అనాది సొత్తు అయిన వ్యవసాయ రంగం కూడ కృశించిపోయింది. పూర్వపు ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టుగా వున్న గ్రామాలు చాలావరకు క్షీణించి పోయినప్పటికీ గ్రామీణ ప్రజానీకానికి జీవితపు ఉత్తమ ధర్మాలను నిరంతరం ప్రబోధించే సాంస్కృతిక వ్యవస్థ దెబ్బ తిన్నది. ఈ విధంగా భౌతిక, ఆధ్యాత్మిక పటుత్వం కోల్పోయిన వారసత్వం మనకు ప్రాప్తించింది.

## గ్రామీణ వ్యవస్థ

మన గ్రామం అంటే ఏదో కొన్ని సందుల, వేల జనుల సమూహం మాత్రమే కాదు. అవసరాలన్నింటిని అక్కడక్కడ స్థానికంగా తీర్చగలిగిన ఏదో ఒకానొక స్వయంపోషక వ్యవస్థ కాదు. అలాగే, అనాది గ్రామస్థులు కేవలం నిరాడంబరులు మాత్రమే కాదు. పంట చెరువు, మంచినీళ్ల చెరువు, చిన్న చిన్న అంగళ్లు, సాలె మనిషి, వడ్రంగి, పురోహితుడు, పండితుడు, రైతు, వ్యాపారి, పండగలు, పబ్బాలు—ఇవన్నీ కేవలం ఒకానొక చక్కని స్వయంపోషకమైన వ్యవస్థకే కాదు నిదర్శనాలు. వీటి వెనక కొన్ని జీవ సూత్రాలు ఉన్నవి. ఒకానొక జీవిత పరమార్థం వీటన్నిటి వెనక ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే భౌతికాధ్యాత్మిక వినియోగములకు సమన్వయంగా వుండేది గ్రామ జీవితం. పరిపూర్ణం అనికాదు. దాని ఆర్థికతత్వం అట్టి సమన్వయాన్ని ఆధారం చేసుకొని వుండేది. రచ్చ సావిడి సామాజిక కేంద్రంగా ఉంటే, చిన్నదో, పెద్దదో, దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండేది.

ఇందులో లోపాలు లేనేలేవని కాదు. అంతా నిర్దుష్టంగా ఉందని కాదు. కాని విదేశ ప్రభావం ఈ వ్యవస్థలోని మంచిని గుర్తించి లోపాలను నవరించుకోడానికి పూనుకోలేదు. ఆర్థికంగా వ్యవసాయానికి, పరిశ్రమలకు మధ్య ఎంత దూర మున్నదో అలాగే మన గ్రామీణ సంస్కృతికి, విదేశ పారిశ్రామిక సంస్కృతికి అంతటూరం వున్నది. కాని కాల పురుషుని మద్దతు తాత్కాలికంగా విదేశీయుల వైపున ఉండడంలో స్వదేశ సంస్కృతిలోని మంచి, లోపాలతో సహా, మూరు మణిగి పోయింది. ఇక ఉత్తమ ధర్మాల సంగతి ఎవరికి కావాలి? సంఘ దృష్టిపోయి స్వార్థపరత్వం పెరిగింది.

పూర్వపు సాంస్కృతిక తీరులు భగ్నమైపోవడంతో, ప్రజలు మళ్లీ జీవితంలో కొత్తగా ఆత్మలాభ్యాసం చేయవలసినంత దుస్థితికి వచ్చారు. మళ్లీ మనం మన దేశమనే ప్రాచీన భవంతిని ఇంచుమించు పునాదులనుంచి కట్టుకొని రావాలి. చెట్టుతో సారం నశించలేదు. అది సంజీవి. కాని పిల్లవేళ్లనుండి జాగ్రతగా పోషించుకుంటూ రావాలి. మరల అది కల్పవృక్షం కావాలి. ప్రకృతి వనరులు శుష్కించి పోలేదు. కాని నవయుగ రీతుల్లో ఆ ధర్మాలను మళ్లీ మహోజ్వలంగా రూపొందించాలి. "ఆత్మవత్ సర్వభూతాని" నేమా అందరమూ ఒకటే అనే ఆధ్యాత్మిక సత్యం, విశ్వాసం వ్యక్తితో పూర్తిగా నిర్దిష్టమైపోలేదు. కాని ఆ సత్యాన్ని, ఆ విశ్వాసాన్ని, ఆ మహోన్నత స్వప్నాన్ని సంఘంలో నిత్యానుభవం అయేట్టు చేయాలి. "వసుధైక కుటుంబం" జగత్తు అంతా ఒక కుటుంబం అనే విశ్వాదర్శం జాతి మనస్తత్వంలోంచి జారి పోలేదు. కాని దానిని నేటి అంతర్జాతీయ సుస్థిర వ్యాపం ద్వారా అనుభవం చేయాలి.

వ్యక్తి, సంఘం, జాతి, ప్రకృతి వనరులు, ప్రపంచం వీటి నన్నిటినీ సామరస్యంతో, ఐకమత్యంతో పట్టి వుంచగలిగిన లక్ష్యాలు, దృక్పథాలు మనకు లేకపోలేదు. పైన ఉదహరించిన వాటిని నేటి పునాదులుగా తీసుకోవచ్చు.

## విజృంభించిన జాతి మనస్తత్వం

కాబట్టి సు—రాజ్యంగా రాని స్వరాజ్యాన్ని మళ్లీ శ్రేయోరాజ్యంగా నిర్మించుకోటం మన ముఖ్య కర్తవ్యం. వ్యవసాయం, పల్లె పరిశ్రమలు, చేతిపనులు, పెద్ద పరిశ్రమలు, విద్య, వైద్యం, విజ్ఞానం అన్ని రంగాల్లో పునర్నిర్మాణం విజృంభించాలి.

వయస్సుకు ఇంత పెద్దది దేశం కాని కాలపు వజ్రాయుధాలకు మొక్కపోని నిత్య యౌవనం ఉన్న దేశం ఇది. అనేక మతాభిప్రాయాలు పెనవేసుకొని పోయివున్నవి. కాని అజ్ఞానపు గాలి విసురుకు ఆరిపోని జ్ఞానదీపం ఈ దేశం. వైవిధ్యం విభేదాల అడ్డుగోడలు లేకపోలేదు. భిన్నత్వాల సంకుచిత్వంలో విభిన్నంకాని ఏకత్వం, ఐక్యం కలిగివున్న దేశం ఇది. భౌతికంగా, ఆధ్యాత్మికంగా వైరితలలు వేయుట మనేది లేకపోలేదు. కాని అతివాదాలను అదిమిపట్టి వాటి సమన్వయానికి జీవితాన్ని ప్రతిబింబంగా చేసే సమగ్ర సంస్కృతి మనది.

దేశం కేవలం ఒక భూఖండంగా మాత్రమే కాక, సంఘం కేవలం ఒక గుంపుగానే కాక, ఒక మహోన్నత మానవ సంస్కృతికి సజీవ ప్రతినిధి కావాలంటే దేశంలోని అన్ని ప్రాంతాలలోను, సంఘంలోని యావన్మంది ఈ పునర్నిర్మాణంలో పాల్గొనేటట్లు చేయాలి. భుజబలాన్ని, బుద్ధి వివేకాన్ని, ప్రకృతి వనరులను, ఆత్మ శక్తిని, సమస్తాన్ని ఉపయోగించాలి. దేశం పొలం. దాన్ని సరిగా సాగు చేసుకొని దివ్యమైన పంటలను పండించుకోవాలి. అందుకు అన్ని శక్తులను, అందరి శక్తులను వాటికి జోడించాలి. అప్పుడే యావత్తు దేశమూ, యావన్మంది ప్రజలూ, ఒకే శక్తిగా రూపొంది ఎప్పటి కప్పుడు మనుష్యుడు సిద్ధించుకోలేక విఫలుడవుతున్న పరిపూర్ణ సమాజాన్ని, ఉత్తమ సమాజాన్ని, ఉత్తమ సంస్కృతిని ఏర్పరచుకోగలుగుతాడు.

## అందుకే ప్రణాళిక

ఇలా వివిధ శక్తులను ఏక లక్ష్యానికి సమకూర్చేదే మన ప్రణాళిక. పైన వివరించినదంతా మన ప్రణాళిక అర్థం. కేవలం పొలాల్లో ఎక్కువ పంటలు పండించడం, ఎక్కువ కర్మాగారాలు కట్టడం వగైరా భౌతిక నిర్మాణమే కాదు. దేశ భౌతిక వనరుల సాంఘిక వినియోగం ద్వారా దేశం వ్యక్తం చేయవలసిన విశిష్టమైన ఉత్తమ జీవిత దృక్పథమే ప్రణాళిక పరమావధి. పిల్లవాడికి అన్నంపెట్టి, బట్ట కట్టి, ఆరోగ్యం కాపాడి, చదువు చెప్పిస్తాం. ఎందు కిదంతా? వాడు ఆదర్శ మానవుడు కావాలని. పరిణామంలో తండ్రికన్న ఒక మెట్టు పైకి పోవాలని. అదే పరమావధి. అలాగే దేశానికి. ఇదంతా మానవుల నేరి, చైతన్యంలోని లోపాలను తొలగించి, సరిదిద్ది ప్రకృతిలో నుంచి పుట్టుకొస్తున్న కొత్త శక్తులతోపాటు, ఉన్నతోంచి కూడ ఊరట చైతన్య స్థాయిని, లోపరహితమైన స్థాయిని రూపొందించుకొనేటట్టు చేయడానికే. సుఖప్రదమైన శారీరక జీవనంతోపాటు, శాంతి విధానము లభ్య పరిచే ఉన్నత మనస్తత్వాన్ని కూడా సిద్ధించుకోవాలి. అనాదిగా మన దేశ సంప్రదాయం ఇది.

—అందుకే మనం ఏర్పరచుకోవలసిన ఆర్థిక వ్యవస్థను "సోషలిజం" పద్ధతుల ప్రకారం నిర్మించుకోటానికి పూనుకున్నాం. దేశంలో ప్రవహించే సంపద్వాహిని ప్రజలందరకూ అందుబాటులో ఉండేట్టు వారికి సన్నిహితంగా ప్రవహించాలి. దీనికి సోషలిస్టు వ్యవస్థ అనువైనది. ఏ స్థాయి కా స్థాయిలో పెద్ద నదినుంచి కాల్వలు తవ్వి, అందరి జీవన క్షేత్రాల్లోకి ఐశ్వర్య జలాలను ప్రవహింపజేస్తుంది.నిజానికి మానవ దారిద్ర్యానికి కారణం ప్రకృతి సంపద కాదు. సంపకం. పూర్వం కన్న నేడు శాస్త్రీయ విధానాల మూలంగా, ప్రకృతి సంపద ఎంతో హెచ్చింది. ఈ సాంఘిక ఐశ్వర్యం వ్యక్తి జీవికగా పరిణమించక పోతే మానవ జాతి మొత్తంమీద చైతన్య పరిణామంలో కేవల జీవిత స్థాయినుండి మరొక స్థాయికి పైకి పోలేదు. అనగా ఆర్థిక నిర్మాణంలోని లోపాల వలన జాతి శ్రేయస్సుకే, పురోగమనానికే దెబ్బ. సంఘాని కుపయోగపడని ఐశ్వర్యం, కఠోరమైన దారిద్ర్యం—ఈ రెండూ రాహు కేతువుల్లా దేశ తేజస్సుకు అడ్డు రాకూడదు.

రాజకీయంగా మనది ప్రజాస్వామ్యం. దీని ఆర్థిక పర్యవసానం నిజానికి సోషలిజమే. ఇందుకు సాధనం ప్రణాళిక. అయితే, ఇదంతా శాంతి సహకారాలతో జరగాలి. ఈ సందర్భంలోనే అనాదిగా ఉత్తమంగా ఎంచుకున్న సత్యం,అహింస, సహకారం, శాంతి, సమత—ఈ ధర్మాలను మనం మర్చిపోకూడదు.

దేశంలో రెండవ ప్రణాళిక జరుగుతోంది. మన రాష్ట్రంలోను జరుగుతోంది. కాని, నిజానికి ముక్కోటి ఆంధ్రులకు సంబంధించినంతవరకు ఈ రెండవ ప్రణాళికే వారి సమగ్రమైన మొదటి ప్రణాళిక అని చెప్పవచ్చు. మొదటి ప్రణాళిక నాటికి ఆంధ్ర ప్రాంతం మద్రాసు రాష్ట్రంలోను, తెలంగాణా ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రంలోను ఉంది. రెండు ప్రాంతాలు కలసి ఆంధ్ర ప్రదేశ్‌గా ఏర్పడిన తరువాత రెండవ ప్రణాళిక తయారు చేయబడినది. కాబట్టి మన అందరి అవసరాలను, వనరులను ఎంచి కార్యక్రమాలను సమగ్రంగా విశ్లేషించుకొన్న తొలి ప్రణాళిక ఈ రెండవ ప్రణాళిక.

గ్రామాల్లోనే పునర్జన్మ. దేశ జీవితాన్ని వికాసవంతం చేయాలంటే ఇంకా సజీవంగా ఉన్న గ్రామ జీవితాన్ని ఉద్ధరించాలి. సంఖ్య దృష్ట్యా నూటికి ఎనభై మంది గ్రామాల్లోనే నివసిస్తున్నారనే విషయం ఒక్కటే కాదు ఇందుకు కారణం. ప్రపంచంలోని ప్రతి దేశానికీ ఒక వ్యక్తిత్వమనేది ఉన్నది. ఆ వ్యక్తిత్వం ప్రజల్లో పాతుకొనిపోయి వుంటుంది. ఒక దేశం పతనావస్థలోనుంచి మళ్లీ తనను తాను ఉద్ధరించుకొంటున్నప్పుడు, దెబ్బతిని, కొంత భ్రష్టమైన ఈ వ్యక్తిత్వాన్ని మర్చిపోరాదు. వ్యక్తిత్వంలోని మంచి అంశాలను మళ్లీ దోహదం చేయాలి. నవరీతులకు, పూర్వతత్వానికి ఈ విధంగా సమన్వయం ఏర్పడుతుంది. జాతి జీవితం ఏక ప్రవాహంగా ఉంటుంది. ఈ సత్యమును గుర్తుంచుకొని దేశ నిర్మాణానికి గ్రామాల్లోనే పూనుకుంటున్నాం. జీవితానికి పరమార్థ మనేది ఏదో ఉన్నది అనే స్పృహ ఎక్కువగా గ్రామాల్లోనే ఉంటుంది. ఎందుకంటే, పూర్వం మన సంస్కృతి అంతా గ్రామాల్లో అల్లుకుపోయింది. నేటివలె బస్తీ లా నాడు అంత ముఖ్యములు కావు. కాబట్టి జాతి మనస్తత్వాన్ని బూజు దులిపి, మేలుకొలిపి మళ్లీ సర్వసిద్ధి వైపు నడిపించాలంటే పల్లె అనే పట్టె పూసాలి. లక్షలాది నిరక్షరాస్యుల హృదయాలలో గల శాంతి సహకార సమతా ధర్మాల జిజ్ఞాసను రేకెత్తించాలి. నవయుగపు పిలుపుకు పల్లెలు ప్రతిధ్వానం చేయాలి. పల్లెలు ప్రాణంతో ఉంటేనే దేశం సజీవంగా వుంటుందని గాంధీజీ వూరకే అనలేదు. ఆర్థికంగా, సాంస్కృతికంగా విజృంభణం మరల గ్రామాల్లోంచే తలెత్తాలి. పల్లెల్లో పడుకొని ఉన్నది దేశపు ఆత్మ. ఏ ఉద్యమమైనానరే పల్లెల్లోకి చొచ్చుకుపోయినప్పుడే అది జయప్రద మవుతుంది.

## ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత స్థితి

మన ఆంధ్రప్రదేశ్ ఒక విధంగా మిగతా దేశంకన్నా కూడా మరింత గ్రామీణం. కాబట్టి, మన ప్రణాళిక గ్రామసీమవైపు మరింత మొగ్గుతుంది. ఆర్థికంగా కూడ నేటికీ గ్రామాలే దేశాన్ని పోషిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ మొత్తం ఆదాయంలో వ్యవసాయం, చిన్న వృత్తులు. వీటి వంతుల పాళ్లు ఎక్కువ.

కాబట్టి జనాభా దృష్ట్యా, ఆర్థిక దృష్ట్యా కూడా గ్రామసీమకే ఎక్కువ ప్రాముఖ్యం. ఎట్టి అభివృద్ధి అయినప్పటికీ ముందు దాని ప్రభావం గ్రామసీమమీద పడితేనే సమాజమూ ముందుకు పోతుంది; సంపదా పెరుగుతుంది. ప్రణాళికకు పల్లె కీలకం అనడంలో ఆశ్చర్యం లేదు.

## సమాజ వికాస ఉద్యమం

ప్రణాళిక అంతా ఒక ఎత్తు; అందులో మళ్లీ సమాజ వికాస కార్యక్రమం ఒక్కటే ఒక యెత్తు. నిజానికి ప్రణాళికా కార్యక్రమా లన్నిటికీ ఇదే కీలకం. లక్షలాది గ్రామాలను విప్లవాత్మకంగా మార్పు చేసేదైనే సమాజ వికాస ఉద్యమం 1952 అక్టోబరు రెండవ తేదీన ప్రారంభింపబడింది. ఆంధ్రలో కాకినాడ, పెద్దాపురం, కర్నూలు, కడప కాల్వ; తెలంగాణాలో నైజాం సాగర్, ములుగ్ ప్రాంతాల్లో కమ్యూనిటీ ప్రాజెక్టులు ఆరంభింపబడినవి. ఆనాడు వేసిన విత్తు నేటికి మహా వృక్షమై రాష్ట్రమంతటా శాఖోపశాఖలు వ్యాపించినవి. ఇప్పుడు మొత్తం 185 బ్లాకు లున్నవి. అన్ని జిల్లాలలోను కలిపి ఈ ఉద్యమపు సందేశం, దాని తత్వం, లక్ష్యాలు, గ్రామీణ పునర్నిర్మాణంలోని వివిధాంశాలు వేలాది గ్రామాల్లోకి వ్యాపించిపోయినవి. రెండవ పంచవర్ష ప్రణాళిక చివరకు ఈ రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం అమలు జరుపబడుతుంది. ఈ ఉద్యమంలో నేడు పనిచేస్తున్నవారు, అధికారులు, అనధికారులు లక్షలమంది ఉన్నారు. ఈ కార్యక్రమం నిజానికి పెద్ద ఉద్యమంగా పరిణమించింది. మన పంచవర్ష ప్రణాళికకు విజయాన్ని సాధించే బలీయమైన శక్తి ఉన్నది దీనికి.

## ఆర్థిక వనరులు

ఉద్యమపు బలం ప్రధానంగా ప్రజల్లో ఉంది. పల్లెల్లో నివసించే నిరాడంబర ప్రజలు, పేదరికం ఉన్నవారు. వారందరి ఉమ్మడి సొత్తు పేదరికపు ప్రభుత్వం ఆర్థిక సహాయంతో వారికి తోడ్పడాలి. రెండవ పంచవర్ష ప్రణాళికలో మన రాష్ట్ర ప్రభుత్వం సమాజాభివృద్ధి కార్యక్రమాలకు ఒక వెయ్యి పదునందల ముప్పది తొమ్మిది లక్షల రూపాయలను కేటాయించింది. ఇందులో రు. 1044 లక్షలు ఆంధ్రకు; రు. 494 లక్షలు తెలంగాణామునకు. ఎంత పేదరికంలో ఉన్నా తమకు చేతనయినంతవరకు కాయకష్టం రూపంలోను, రొఖ్ఖం రూపంలోను విరాళంగా ఇవ్వటంలో ప్రజలు వెనుకబడి వుండలేదు ఏదయినా ఒక లక్ష్యాన్ని అర్థంచేసుకొని, దాని

(మిగతా 8 వ పేజీలో)

## ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి సందేశం

దేశమంతా ప్రణాళికా కార్యక్రమాలతో కోలాహలంగా ఉన్నది. సమాజాభివృద్ధి కార్యక్రమం క్రమేపి వేగం హెచ్చుతూంది. గ్రామసీమ మేల్కొన్నది. ఉన్నత జీవన ప్రమాణాలను సిద్ధించుకోవాలనే ఉత్సాహం, పట్టుదల అధికమవుతున్నది. కార్యరంగంలో అధికారులు, అనధికారులు శ్రేయోరాజ్య స్థాపనకై పోటీపడుతున్నారు. అందరం కలసి ముందుకు సాగిపోవాలి.

మానవ సంఘ నిర్మాణంలో భారత దేశం సాధిస్తున్న శాంతియుత పరిణామం అటు ప్రజాస్వామిక దేశములనూ, ఇటు సోషలిస్టు దేశాలనూ ఆకర్షిస్తూంది. సమాజాభివృద్ధి అనే పేరులోనే మన సాంఘిక లక్ష్యం సుస్పష్టమవుతూంది. ఏదో ఒక వర్గ శ్రేయస్సుకాదు; వర్గ కలహమూ కాదు. మన లక్ష్యము, విధానము ప్రజలందరి శ్రేయస్సు. మన లక్ష్యం, సహకారం మన విధానం. దేశంలో శాంతియుతంగా ఏర్పడే సోషలిస్టు సమాజం విశ్వమానవ చరిత్రలో సాటిలేనిది. ఇది సఫలం అవటానికి సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలే నిర్వహించుకోవాలి. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముందంజ వేయాలి. అధికారులు, అనధికారులు అరమరలు లేకుండ దేశశ్రేయస్సుకై కార్యరంగంలో పాటుపడాలి; పోటీ పడాలి. ఈ కృషి, క్రియారంగంలోని సమస్యలకు సరైన పరిష్కారాలను సూచించగలదని ఆశిస్తున్నాను.

(సం) నీలం సంజీవరెడ్డి,
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి.

## 1958 ఫిబ్రవరి ద్వితీయ రాష్ట్రీయ గోష్ఠి కార్యక్రమం

### 22-2-58 శనివారం

| | |
|---|---|
| ఉ. 10-00 గం. | గవర్నరు ప్రారంభోపన్యాసం. |
| ,, 10-30 ,, | ముఖ్యమంత్రి ఉపన్యాసం. |
| ,, 11-00 ,, | భారత ప్రభుత్వ, సమాజ వికాసశాఖ యూనియన్ మంత్రి శ్రీ ఎస్. కె. దే ఉపన్యాసం. |
| ,, 11-30 ,, | ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ మంత్రి శ్రీ వి. బి. రాజు ఉపన్యాసం. |
| మ. 12-00 ,, | బహిరంగసభలో కార్యక్రమం అంతిమ నిర్ణయం. |
| ,, 12-15 ,, | ఒక్కొక గ్రూపుకు ఒక నాయకుడు, ఒక కార్యదర్శితో అయిదు పరిశీలన వర్గాల నిర్మాణానికి ప్రకటన (ప్రతినిధులందరు అయిదు గ్రూపులుగా నిర్మాణం). |
| ,, 12-30 ,, | భోజనానికి విరామం. |
| సా. 2-00 ,, నుంచి ,, 5-30 ,, | పరిశీలన వర్గాలచే విడివిడిగా వివిధ విషయాలు గురించి చర్చ. |
| ,, 6-30 ,, నుంచి రా. 9-00 ,, | కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫిల్మ్ సంబంధించిన వినోద ప్రదర్శనం. |

### 23-2-58 ఆదివారము

(ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ మంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షతను)

| | |
|---|---|
| ఉ. 9-30 ,, | పరిశీలన వర్గాల శిఫారసుల గురించి చర్చించడానికి సర్వసభ్య సమావేశం. |
| ,, 12-30 ,, | భోజనానికి విరామం. |
| మ. 2-00 ,, | చర్చల కొనసాగింపు. |
| సా. 5-00 ,, | చీఫ్ సెక్రటరీ - కం - డెవలప్‌మెంట్ కమిషనర్ అండ్ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కం - సెక్రటరీ, గవర్నమెంటు, ప్లానింగ్, డెవలప్‌మెంట్ శాఖ, ముగింపు ఉపన్యాసము. |
| సా. 6-30 ,, నుంచి రా. 9-00 ,, | కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫిల్మ్ సంబంధించిన వినోద ప్రదర్శనం. |

# గృహ నిర్వహణ శాస్త్రం

(5 వ పేజీ తరువాయి)

కాంము మొదలైన ఎక్స్‌టెన్షన్ ట్రెయినింగు సెంటర్ సిబ్బందిచే బోధింపబడ్డవి.

కార్యక్రమం అయిదు శాఖలుగా విభజింప బడింది.

1. సిద్ధాంతముల తరగతులు.
2. ప్రాక్టికల్ తరగతులు.
3. ఫీల్డ్ ప్రాక్టికల్సు.
4. ఫీల్డువర్కు క్యాంపు
5. ఎక్స్‌కర్షన్స్, వైజ్ఞానిక యాత్రలు.

అభ్యర్థులు సునంఘటిత లయేందుకు పై విషయాలలో సమగ్రంగా శిక్షణ ఇవ్వడమేకాకుండా వారు గ్రామాలలో పని చేసేటప్పుడు ఎదుర్కొనగల సమస్యలను పరిష్కరించు కొనగలిగేటట్లు, ఆచరణ దృష్ట్యా తగిన నిర్మాణాత్మకమైన అనుభవం పొందివుండడానికి ప్రాధాన్యం ఇవ్వబడింది.

గ్రామాలలో గ్రామ సేవికలు పని చేయడంలో సాధించదలచిన లక్ష్యము లేవనగా, వారు గ్రామాలలో ఆచరణ వల్లను, పనుల వల్లను గ్రామాలు ఉత్తమంగా వుంచుకొనే శ్రద్ధానక్తులను, నేర్పును గ్రామీణ మహిళలలో కలిగించడం. సుఖంగా జీవితానందం అనుభవించడానికి అనువుగా గ్రామాలను తీర్చి దిద్దుకొనడం.

ఉదాహరణకు పుష్టికరమైన ఆహారముల విషయం పరిశీలించేటట్లయితే, దంపుడు బియ్యం మంచివని తెలుసుకొనవచ్చును. వంట చేయడంలో ఉత్తమమైన పద్ధతులు అవలంబించవచ్చును. మామూలుగా లభించే ఆహార పదార్థముల విలువ గురించి గ్రామ సేవికలకు బోధన చేయబడుతుంది. ప్రాక్టికల్ కార్యక్రమంగా, ఆయా ఋతువులలో లభ్యమయ్యే ఆహార పదార్థములను నిలవ చేసే పద్ధతులు చూపబడతాయి. నిత్య భోజనంలో వేరుసెనగ కాయలను చేర్చితే, ఆహారంలో లోపించిన మాంసకృత్తులను భర్తీ చేసినట్లు అవుతుంది.

శిశు సంరక్షణ విషయంలో తక్కువ రాబడిగల కుటుంబాలకు అనుగుణమైన పద్ధతులు రూపొందింపబడతాయి. గ్రామీణాలకు అనుస్యూతంగా ఏర్పడిన అజ్ఞానం, మూఢ నమ్మకాలు, నిరక్షరాస్యత దృష్టిలో ఉంచుకొనబడినవి.

ప్రతిరోజు గ్రామాల సందర్శనమే కాకుండా, హోం సైన్స్ ఎక్స్‌టెన్షన్ సార్థక పరచే నిమిత్తం దీర్ఘకాలం ఫీల్డు వర్కు మకాములలో పని చేయడానికి కూడా ఏర్పాట్లు చేయబడినవి. ప్రతిరోజు గ్రామ సేవికలు గ్రామాలలో నాలుగు కుటుంబాలను సందర్శించి, అచట గృహ నిర్వహణ ఏవిధంగా జరుగుతున్నదీ పరిశీలిస్తుండవలెను. వంటలోను, ఆహారంలోను నూతన పద్ధతులను నేర్పుతుండవలెను. పిల్లలతో పని చేస్తుండవలెను. కుట్టుపని, ఎంబ్రాయిడరీ, తోట పనులు, పొగరాని స్టౌయ్యిలు మొదలైనవి నేర్పవలెను.

సాంఘిక సంక్షేమ కార్యకలాపాలలో నిమగ్నమైన సాంఘిక సంస్థలను, విజ్ఞాన వినోద దాయకములుగా వుండే తదితర సంస్థలను సందర్శిస్తుండే పక్షంలో నూతన విషయములు తెలుసుకొని ఒక నిర్దిష్ట రంగంలో ఎంతమేరకు సాంఘిక సేవకు అవకాశం కలదో నిర్ణయించుకొనవచ్చును.

## సమాజ జీవనం

నివాసపు శిక్షణ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం వద్ద సమాజ జీవనం ప్రాముఖ్యం వహిస్తుంది. ఎక్స్‌టెన్షన్ సమాజ వికాస పద్ధతులు వర్గాలకు చెందివుంటవి. అందువల్ల కేంద్రంవద్ద అలవాటుపడిన సమరసమైన సమష్టి జీవనం భావి కార్యక్రమానికి చాలా తోడ్పడుతుంది.

ప్రజాస్వామిక దృష్ట్యా, వివిధ మేధాశక్తుల సృజనాత్మక ప్రతిభకు తగినంత అవకాశం ఇవ్వబడుతుంది. విద్యార్థినులు నాలుగు వర్గాలుగా విభజించబడతారు. ఒక్కొక్క వర్గంలో అయిదుగురు సభ్యురాండ్రు వుంటారు. ఒక్కొక్క వర్గానికి తమలో తాము ఒక గృహస్థురాలుగాను, అకౌంటెంట్ గాను, ఇంటి పెద్దగాను, వంటమనిషి గాను, సహాయ వంటమనిషిగాను ఎన్నుకొంటారు. ప్రతి 15 రోజులకు వర్గంలో ఆయాపనులు వంతులువారీగా మార్చుకుంటారు. ఈవిధంగా కుటుంబ సభ్యులుగా చేరిన ఆ ఇంట్లో అందరూ ఒక వర్గంగా కలిసి మెలిసి వుంటారు. ఈ నాలుగు వర్గాలు వంతులవారీగా ఒక పరిపాలక వర్గాన్ని ఎన్నుకొంటవి. పరిపాలక వర్గంతో అనేక ఉపసంఘాలు తిరిగి ఏర్పడుతాయి. ఒక్కొక్క సంఘం ఒక్కొక్కవిషయంలో అనగా ఆరోగ్యం, పారిశుద్ధ్యం, ఆహారం, వినోదాలు, డబ్బునాడకం, తోటపని మొదలైనవాటిలో శ్రద్ధ తీసుకుంటుంది.

## వైజ్ఞానిక కార్యకలాపాలు

ఒక్కొక్కప్పుడు శిక్షణపొందేవారే సమయోచితంగా పాటలు, పద్యాలు రచిస్తారు. వారంతా కలిసి మృదుమధురంగా పాడేటప్పుడు పరిసరమంతా ఆనందమయమైన వాతావరణం ఆవరించి వుంటుంది. అప్పుడప్పుడు గోష్ఠులు,సమావేశాలు జరిగిన సందర్భాలలో వీరు తమ గాన ప్రదర్శనముతో సభ్యురాండ్రను ఆనందడోలికలలో ఊపుతుంటారు. కొంతమంది పెద్దలు సందర్శించిన సమయాల్లో వీరు మొక్కలలో వున్న పుష్టికర పదార్థముల గురించి ఒక చక్కని నాటక ప్రదర్శనం జరిపి అందరిని సంతోషపరిచారు.

కొత్త కార్యక్రమాలను అమలుపరచడంలో మొదట కొన్ని చిక్కులు ఏర్పడినప్పటికీ, ఈ కేంద్రం క్రమేణా కాళ్లమీద నిలవగలిగి అభివృద్ధి పథంలో పురోగమిస్తున్నది.

క్రిందటి సంవత్సరం మొదటి జట్టులో వెనుకటి హైదరాబాద్ స్టేటుకు చెందిన అనేక భాషలవారు పాల్గొన్నారు. తుది పరీక్షలో అభ్యర్థినులందరూ జయప్రదంగా ఉత్తీర్ణులయినారు.

పరీక్షలు మూడు విధాలుగా జరిగినవి:

1. వ్రాత పరీక్ష.
2. ప్రాక్టికల్సు.
3. శిక్షణ కాలంలో జరిగిన అభివృద్ధి సమీక్ష.

ఈ జట్టుకు కేంద్రంవారు ఇతర కార్యకలాపాలు కూడా అనగా బిడ్డల పెంపకం, గ్రామ పిల్లలకు పాఠశాల, శిక్షణ పొందేవారికి సునంఘటితమైన లాండ్రీ మొదలయినవి ఏర్పాటు చేయడంలో కృతకృత్యులైనారు.

ఈసారి తోటపనికి ఎక్కువ శ్రద్ధ చూపబడింది. ఇందుకుగాను అధికారులు ప్రత్యేకంగా కొంత స్థలం కేటాయించారు. ఎక్స్‌టెన్షన్ ట్రెయినింగ్ సెంటర్ వ్యవసాయ క్షేత్రంలో ప్రాక్టికల్సు, బిల్డింగులు, ఈ కాలంలో బాగా సునంఘటిత పరుపబడినవి. "వ్యక్తిగత ప్రదర్శనం" అని మరొక కార్యక్రమం ఈ సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. ఒక్కొక్క విద్యార్థిని గ్రామంలో నుంచి కొంతమంది బాలికలను తీసుకవచ్చి వారి ఎదుట, ఇతరుల యెదుట ఎండబెట్టి ఆహార పదార్థములను నిలవ చేయడం, ఒక కూరకాయను పెక్కు విధాలుగా పచనం చేయడం, వ్యాధిగ్రస్తులకు పథ్యపానాదులు మొదలైన విషయాలలో ప్రదర్శనాలు చేసి అమర్చడం వలెను.

దానివల్ల మంచి ఫలితాలు కలిగాయి. అది ప్రదర్శన చేసి చూపడంలో గ్రామసేవికల శక్తి సామర్థ్యాలను నిరూపించడానికి బాగా తోడ్పడింది.

(8 వ కాలం తరువాయి)

ఆంధ్రప్రజలకు ఒక ప్రత్యేకత ఉన్నది. నేడు కూడా దేశ పునర్నిర్మాణంలో మన ప్రజలు తమ కార్యదక్షత ద్వారా, సాంఘిక సమత్వం ద్వారా, తమ విశిష్టతను నిరూపించుకోవాలి. ప్రణాళిక అనేది గంగానది వంటిది. మన మందరము మన శక్తి సంపదల నన్నింటిని దానికి ధారపోస్తే, ఆ జీవనదీ జలాలు మన జీవన క్షేత్రాల్లోకి ప్రవహించి, మనకు బంగారు పంటలు నిస్తాయి. ప్రణాళిక విజయం నిజానికి ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని ఎంచుకున్న ప్రజల విజయమే.

## తాజ్ మహల్ హోటల్

1958 లో హైదరాబాద్‌నందు అఖిల భారత ప్రదర్శనం వారిచే జరుపబడిన ఉత్తమ హోటళ్ల పోటీలో వరుసగా రెండవయేడు తాజ్‌మహల్ గ్రూప్ హోటళ్లకు ప్రథమ బహుమతి బహూకరింప బడింది.

ప్రతి సంవత్సరం అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శకులు ఒక కమిటీని నియమిస్తారు. ఈ కమిటీ సభ్యులు రెండు నగరాలలోనున్న అన్ని హోటళ్లకు, రెస్టారెంట్లకు, కఫేలకు వెళ్లి ఒక్కొక్క హోటలులోనూ తనిఖీచేసి ప్రతి చిన్న విషయానికికూడా మార్కులు యిస్తారు. అనగా పరిశుభ్రత, సర్వీసు, ఆహార పదార్థముల నాణ్యం, మొత్తంమీద హోటళ్ల నిర్వహణ మొదలైన అంశాలను పరిశీలిస్తారు. ఉత్తమంగా నడుపబడుతున్న హోటళ్లలో ఈ సంవత్సరంకూడా తాజ్‌మహల్ గ్రూప్ హోటళ్లు ప్రశస్తమైనవని నిర్ణయింప బడింది. గత సంవత్సరంనుంచి విశేషంగా కొత్త హోటళ్లు స్థాపింపబడినందున పోటీ చాలా కఠినంగా వున్నది.

వాస్తవానికి తాజ్‌మహల్ గ్రూప్ హోటళ్లు మిక్కిలి ప్రజాదరణ పొందినవి. హోటళ్లను నడిపే పద్ధతులు మేనేజిమెంటుకు బాగా తెలుసును. ఒకటి సికింద్రాబాద్‌లోనూ, మరొకటి హైదరాబాద్‌లోను నివాసపు హోటళ్లు కలవు. న్యూ తాజ్‌మహల్ హోటల్ అనే పేరుతో హైదరాబాద్ సుల్తాన్ బజారులో కొత్తగా బోర్డింగ్ అండ్ రెస్టారెంటు నెలకొల్పబడింది.

ఆదర్శమైన స్థలానికి, సౌఖ్యానికి ఈ మూడు హోటళ్లు బాగా పేరుపొందినవి. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని పట్టణమైన హైదరాబాద్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం భారీయెత్తున ఈ హోటళ్లను వృద్ధి పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని తెలుస్తున్నది.

తాజ్‌మహల్ హోటళ్లు కేటరింగులో కూడ మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించినవి. వెలుపల (Out-door) వారి సర్వీసు ప్రజల మెప్పును పొందింది.



తాజ్‌మహల్ గ్రూప్ హోటళ్ల పార్ట్‌నర్ శ్రీ పి. ఆనందరావు 10-2-58 తేదీన బీగం ఆలి యావర్ జంగ్ గారినుండి మొదటి బహుమతి స్వీకరించడం ఈ ఫోటోలో చూడవచ్చును.

రాష్ట్రీయ సమాజ వికాస గోష్ఠిలో కలెక్టర్లకు, డెవలప్‌మెంట్ ఆఫీసర్ల సభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఉపన్యసించారు

# గ్రామ నాయకులకు శిక్షణ

లోగడ ఆంధ్రస్టేట్‌లో గ్రామ నాయకుల శిక్షణ శిబిరాలు 1956 ఏప్రిల్‌లో ప్రారంభింపబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ నిర్మాణానంతరం ఈ పథకం తెలంగాణా ప్రాంతానికి కూడ విస్తరింపబడింది.

అటువంటి శిబిరాల నిర్వహణ నిమిత్తం ఒక్కొక్క బ్లాకుకు [illegible] రు. 1,500 — మించకుండా వ్యయంచేయడానికి నిర్ణయింపబడింది. సమాజ వికాస కార్యక్రమ మూల సిద్ధాంతం అనుసరించి, ఈ సొమ్ముకు తోడు ప్రజలనుండి రొక్కం రూపేణా గాని, వస్తువుల రూపేణా గాని, శ్రమదానం రూపేణా గాని, స్వచ్ఛంద సహాయం కోరబడింది.

ఈ శిబిరాల ఏర్పాటు నూతనమైనది. అందువల్ల పథకం జయప్రదంగా నెరవేరడానికి అన్ని విషయాలు కుణ్ణంగా చర్చింపబడి రూపొందింపబడినవి. శిక్షణ ప్రదేశాలను నిర్ణయించడంలోను, అభ్యర్థులను ఎన్నుకొనడంలోను, శిక్షణ స్వరూప స్వభావములను రూపొందించడంలోను అవసరమైన తోడ్పాటు చేయవలసిందిగా బ్లాక్ డెవలప్‌మెంటు అధికారులందరికి ఆదేశాలు యివ్వబడ్డవి.

ఈ కార్యక్రమం జయప్రదంగా నిర్వహింపబడడానికి ఏ వూళ్ల ప్రజలు అన్యోన్యంగా సహకరించి, చిత్త శుద్ధితోను, ఉత్సాహ శక్తులతోను పనిచేయడానికి కుతూహలం కలిగివుంటారో ఆట్టి గ్రామాలను శిక్షణ శిబిరాలుగా ఎన్నుకొనవలసిందని సిఫారసు చేయబడింది. ఎన్నుకొనబడిన గ్రామాలలో భవనాలు, పాకలు, ఆరుబయలు ప్రదేశాలు ఉపయోగించుకొనడానికి వీలుగా వుండాలి. తగినంత నీళ్లవసతి లభ్యమై వుండాలి. గ్రామ చావడిలు, కొట్టములు, పాఠశాలలు, మండపాలు ఇందుకు వుపయోగించవచ్చును. ఇవి చాలకపోయిన గాని, పనికిరాకపోయినగాని ఆరుబయట పాకాలు నిర్మించవచ్చును.

శిక్ష అభ్యర్థుల ఎన్నిక. ఒక్కొక్క గ్రామంలో నుంచి అభ్యుదయ మనస్తత్వం, ఉత్సాహం, ఉమ్మడి ప్రయోజనంకోసం కష్టపడి పనిచేయడానికి కుతూహలం వున్న వారిని ఎన్నుకొనవలెను. బాగా చదువుకొన్నవారిని ఎన్నుకోవడం వాంఛనీయమైనప్పటికీ, సమాజ వికాస కార్యక్రమం గ్రామంలోని అన్ని తెగల ప్రజల ప్రయోజనం నిమిత్తం ఉద్దేశింపబడింది కాబట్టి ఆర్థికంగాను, సాంఘికంగాను తక్కువ స్థాయిలో వున్న స్త్రీ పురుషులను గూడ ఎన్నుకొనడానికి ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలి.

ఇతరులతో తగవులు లేకుండా అందరి గౌరవానికి పాత్రులైన కుటుంబాలలోనివారిని ఎన్నుకొనవలసి వున్నది. వయోవృద్ధులు కూడ అర్హులైనప్పటికీ, ఉత్సాహం కల యువకులు ఈ పనికి బాగా వుపయోగపడతారు. పంచాయతీలు, కో—ఆపరేటివు సొసైటీలు, గ్రామసేవ సంఘాలు తదితర అనధికార గ్రామ సంస్థలకు చెందిన కుటుంబాలలోని వారికి ప్రాముఖ్య మివ్వవలసివుంది. శిబిరాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి స్త్రీలను కూడ ఎన్నుకొనడం అవసరం.

### శిక్షణ కార్యక్రమం

రెండు నెలలకు ఒకసారి ఒక్కొక్క బ్లాకులో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయవలెను. ఈ శిబిరాల కాలపరిమితి 3 నుంచి 5 రోజుల వరకు వుంటుంది. శిక్షణ పొందే వారి సంఖ్య 40 మందికి పరిమితమై ఉండవలెను. ఈ శిక్షణకు అభ్యర్థులను వివిధ గ్రామాలనుండి ఒక్కొక్క గ్రామంలో ఇద్దరు పురుషులు, ఇద్దరు స్త్రీల వంతున ఎన్నుకొంటే ఒక్కొక్క శిబిరానికి దాదాపు 10 గ్రామాలదాక ప్రాతినిధ్యం లభిస్తుంది. మొత్తం బ్లాకులో సుమారు 10 శిబిరాలను ఏర్పాటు చేయవచ్చును. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ముందుగా కార్యక్రమాన్ని రూపొందిస్తారు. ఈ శిబిరాలను జయప్రదంగా నిర్వహించడానికి సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు (స్త్రీలు, పురుషులు) బాధ్యత వహించుదురు. ముగ్గురు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, హెల్తు ఇన్‌స్పెక్టరు శిక్షణ పొందే వారికి ప్రసంగాలద్వారా బోధన చేస్తుంటారు.

ప్రజలలో సంఘ సేవాసురక్తి, పరస్పర సహకార తత్త్వం అలవడేటట్లు చేయడమే శిక్షణ ముఖ్యోద్దేశ్యమై వుండాలి. శిక్షణ ఇచ్చే అంశాలలో వ్యవసాయము, పశుపోషణ, ఖాది అభివృద్ధి, ఆరోగ్యం, పారిశుద్ధ్యం తదితర రంగాలు ముఖ్యమైనవి. వివిధ రకాల ఎరువులు వుపయోగించే పద్ధతులు, మంచి విత్తనాలు, మొక్కల సంరక్షణ విధానాలు, ఎరువుల గోతులు త్రవ్వడం మొదలైన వాటిలో శాస్త్రీయంగా సాధనల ద్వారా బోధన చేయాలి. ఇండ్లను పరిశుభ్రంగా ఉంచే విషయంలోను, ఆరోగ్యం, పారిశుద్ధ్యం మున్నగు అంశాలలోను శిక్షణ యువ్వవలెను. మంచినీళ్ల బావులు త్రవ్వడంలో గాని, మరమ్మతులు చేయడంలో గాని, రోడ్లు వేయడంలో గాని ప్రజలు సమష్టిగా చేయవలసిన కృషి ఎంత ముఖ్యమైనదో వారికి చూపవలెను.

ఈ విధంగా స్వయం సహాయంలోను, ఆత్మవిశ్వాసంలోను గల ప్రాముఖ్యతను గురించి ప్రజలలో ప్రబోధము కలిగించడం ఆత్యవసరము. గ్రామీణులు వారంతట వారే కార్యక్రమాలను రూపొందించుకొని వాటిని అమలు పరచగలిగేటట్లు వారిలో నూతన చైతన్యం కలిగించాలి.

### తనిఖీ

శిబిరాలు సక్రమంగాను, సమర్థంగాను నిర్వహింపబడేటట్లు పరిశీలించడానికి స్టేటు ప్రభుత్వం ప్రభుత్వ స్థాయిలో సీనియర్ ఆఫీసరుగా ఒక గ్రామ నాయకుల శిక్షణ డైరెక్టరును నియమించారు.

ఈ శిబిరాలలో శిక్షణ కార్యక్రమం ఏ విధంగా జరుగుతున్నదీ ప్రతినెల నివేదికలు పంపేట్లు ఆయా జిల్లా కలెక్టర్లు ఆదేశింపబడ్డారు. కొన్ని శిబిరాలలో ప్రదర్శింపబడే వినోదాలు ధనికులకు మాత్రమే ఉద్దేశింపబడినవనీ, బీద జనులకు అందుబాటులో లేవనీ, ఫిర్యాదులు వచ్చాయి. ధనికులకు, బీదలకు మధ్య తారతమ్యం చూపడం ఈ పథకం మూల సిద్ధాంతానికే విరుద్ధమనీ, అందువల్ల ఈ లోపాన్ని వెంటనే సవరించాలనీ, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లందరికీ హెచ్చరిక జేయబడింది. హరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి గాడా ప్రేక్షకులలో స్థాన మియ్యవలెనని నొక్కి వక్కాణించబడింది.

శిబిరాలలో కార్యక్రమం సరిగా జరుగుతున్నదీ లేనిదీ తెలుసుకొనే నిమిత్తం డెవలప్‌మెంటు కమీషనరు, డిప్యూటీ డెవలప్‌మెంట్ కమీషనరు పర్యటన చేయడం మొదలు పెట్టారు. 1956 మే నెలలో కర్నూలు బ్లాకులో కాల్వవద్ద ఒక శిబిరం నిర్వహింపబడింది. డెవలప్‌మెంట్ కమిషనర్ ఆ శిబిరాన్ని తనిఖీచేసి అచటి కార్యకలాపాలను కుణ్ణంగా పరిశీలించారు. ఆయనకు కొన్ని మార్పులు అవసరమని తోచింది. తరువాత తాను చేయదలచిన సూచనలన్నీ అన్ని బ్లాకులకు తెలియ జేయబడినవి.

అన్ని శిబిరాలలోను ఒకే విధంగా కార్యక్రమం అనుసరింపబడడంలేదు. అందువల్ల ఒక నిర్దిష్టమైన కార్యక్రమం రూపొందించి, సర్వత్రా అమలు జరిగేటట్లు శిబిరాలన్నిటికీ తెలియజేయబడింది.

స్త్రీలకు ఏర్పాటు చేయబడిన శిబిరాలలో నిత్య జీవనానికి సంబంధించిన ఆరోగ్యం, సుఖవు, కుటుంబ సంక్షేమం మొదలైన అంశాల పట్ల గృహిణులు, తల్లులు నేర్చుకొనవలసిన విషయాలు బోధించవలసి ఉన్నది. వారికి గృహ నిర్వహణ, పొదుపు, బిడ్డల పోషణ మొదలైనవి నేర్పడం ముఖ్యం. చేతి పనులు, కుటీర పరిశ్రమలు, వంటిళ్లు, తోట, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం మొదలైనవి కూడ కార్యక్రమంలో చేర్చాలి.

శిక్షణ పూర్తి అయిన తరువాత, శిక్షణ పొందిన నాయకుల పేర్లు, ఆయా విలేజి లెవెల్ వర్కర్లకు, సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లకు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లకు తెలియపరచాలి. సమాజ వికాస కార్యక్రమాలకు వీరిని ఉపయోగించుకొనేట్లు చూడాలి.

### విస్తృత కార్యక్రమం

ఈ శిబిరాలలో డిస్ట్రిక్టు గజెటెడ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు పాల్గొనడమే కాకుండా, శిక్షణ పొందేవారికి ఉత్సాహం కలిగించి వారితో సన్నిహిత సంబంధం కలిగివుండేట్టుగా స్థానిక నియోజక వర్గానికి చెందిన శాసన సభా సభ్యులను కూడ ఆహ్వానించడం సముచితమని నిర్ణయింపబడింది. డిస్ట్రిక్టు ప్లానింగు ఆఫీసర్లు సైతము ఈ శిబిరాలను సందర్శింపవలసిందని కోరబడ్డారు.

ప్రధాన వర్గమైన ఉపాధ్యాయులను ఈ శిబిరాలలో చేర్చుకొనడం అవసరం.వీరిని డిస్ట్రిక్టు ఎడ్యుకేషన్ ఆఫీసర్లు ఎన్నుకొంటారు. అభ్యుదయ స్థాయిలో ఉన్న రైతులను కూడ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఆహ్వానింపవలెను. వారు వ్యవసాయానికి వాడుతున్న పద్ధతులు, కిటుకులు, మేలైన పరికరాలు గురించిన వివరాలు శిక్షణపొందే అభ్యర్థులకు బాగా చెప్పగలుగుతారు.

గ్రామాలలో అన్ని వర్గాలవారికి ప్రాతినిధ్యం ఉండేటట్లు గ్రామ హెడ్‌మెన్, కరణాలు, ఉత్సాహవంతులైన గ్రామ కర్మకారులు కూడ ఈ శిబిరాలలో చేర్చుకొనబడవలెను. ఒక్కొక్క గ్రామం నుంచి ఆ విధంగా నలుగు రైదుగురిని ఎన్నుకొనవచ్చును.

గ్రామీణులకు అనుకూలంగా ఉండేందుకుగాను పనిపాటులు లేని మందసరి రోజులలో ఒక్కొక్క బ్లాకులో జనవరినుంచి జూన్ వరకు మూడు శిబిరాలు, మిగతా వ్యవసాయం ఋతువులో 2 శిబిరాలున్ను నిర్వహించడానికి నిర్ణయింపబడింది. ఈ విధంగా సంవత్సరానికి 200 మందికి శిక్షణ ఇవ్వవచ్చును. నాల్గవ రోజు కార్యక్రమంలో నిప్పు ఆర్పే పద్ధతులను గురించి ఉపన్యాసాలు ఇవ్వబడి ప్రదర్శనల ద్వారా చూపించబడతాయి. పల్లెటూళ్లలో విశేషంగా ఉండేవి గుడిసెలు, పూరిపాకలు. ఎండాకాలంలో ఇవి తరచుగా అగ్నిదేవుడికి ఆహుతి అవుతుంటాయి. అందువల్ల గ్రామీణులు అగ్నివాపక చర్యలలో శిక్షణపొంది వుండడం చాలా అవసరం. ఈ విషయంలో కొన్ని పద్ధతులు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లందరికీ తెలియజేయబడ్డాయి.

గంటలకొలదీ కఠినమైన శిక్షణ కార్యక్రమానికి గ్రామీణులు అలవాటుపడ్డవారు కారు. అందుచేత వారికి మధ్య మధ్య విరామంలో వినోదం కలిగించడానికిగాను నాటకాలు, బుర్ర కథలు, ఫిలిం ప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతున్నాయి. స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేకవసతి ఏర్పాటు చేయబడుతుంది.

### పరిగణన

పల్లెటూరి ప్రజలకు పరిగణన అంటే ఎక్కువ మక్కువ. అందులో తమ గవర్నమెంటునుంచి మెప్పుపొందితే ఎంతో ఘనాగా ఎంచుకుంటారు. ఆ కారణంవల్ల వారికి ప్రోత్సాహం కలిగించేందుకు గ్రామ నాయకులకు ప్రభుత్వంనుంచి అచ్చు సర్టిఫికేట్లు బహూకరింపబడతాయి.

### నమూనా శిబిరాలు

1956—57 సంవత్సరాంతానికి ఈ శిబిరాలు ముమ్మరంగా పనిచేస్తున్నవి. ప్రజలకు ఎంతో శ్రద్ధాభక్తులు ఏర్పడి వారి వారి శక్తి కొలది సహాయం చేసేవారు. అన్ని శిబిరాలలోను స్త్రీలకు శిక్షణ ఏర్పాట్లు చేయబడ్డాయి. కర్నూలు బ్లాకులో అరడజన్ శిబిరాలు నిర్వహింపబడ్డాయి. విశాఖపట్టణ జిల్లాలో నక్కర్ల సాధకం ప్రాజెక్టులు రెంటిలోను 9 శిబిరాలు ఏర్పాటు చేయబడినవి. వీటిలో అనాది జాతికి చెందిన స్త్రీలు, పురుషులు చేరారు. మొత్తం 350 శిబిరాలలో 39 శిబిరాలు స్త్రీలకు కేటాయింపబడినవి. 15 000 మంది గ్రామ నాయకులకు, 2,500 మంది స్త్రీలకు ఈ కార్యక్రమం క్రింద శిక్షణ ఇవ్వబడింది. అందుకుగాను దాదాపు 2 లక్షల రూపాయలు ఖర్చయింది. ఇంత మొత్తమునకు సమానంగా గ్రామీణులు కూడ సహాయం చేశారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, చిత్తూరు, వరంగల్ జిల్లాలలో ప్రజలు గవర్నమెంటు వారి సొమ్ముకంటె ఎక్కువగానే ఇచ్చారు.

1-4-57 లగాయితు 30-11-57 వరకు శిబిరాలలో జిల్లాల వారీగా జరిగిన కార్యకలాపాలు దిగువ తెలుపబడినవి.

### శ్రీకాకుళం జిల్లా

ఈ జిల్లాలో 30 శిబిరాలు నిర్వహింపబడినవి. కొన్ని శిబిరాలు ప్రభుత్వం సొమ్ముతో నిమిత్తంలేకుండ కేవలం ప్రజల సహాయంతోనే జరుపబడ్డవి. ఇచ్ఛాపురం బ్లాకులో శిక్షణ పొందిన నాయకులు జపాన్ వరిసాగు పద్ధతులలో పాల్గొన్నారు. పచ్చిఎరువుల సప్తాహాలు మొదలైనవి కూడ జరుపబడ్డవి.

### విశాఖపట్టణం జిల్లా

39 శిబిరాలు నిర్వహింపబడినవి. వీటిలో నాలుగు శిబిరాలు స్త్రీలకు కేటాయింపబడ్డాయి.

### తూర్పు గోదావరి జిల్లా

36 శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయబడినవి. వీటిలో స్త్రీలకు 2 కేటాయింపబడినవి. పుల్లేటికురు బ్లాకులో శిక్షణ పొందిన నాయకులు గ్రామాలను పరిశుభ్రం చేయడం, రోడ్ల నిర్మాణము, మరమ్మతులు, వరిసాగులో జపాన్ పద్ధతుల ప్రచారం మొదలైన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

### పశ్చిమ గోదావరి జిల్లా

స్త్రీలకు మూడు శిబిరాలతో సహా 26 శిబిరాలు ఏర్పాటు చేయబడినవి. పెంటపాడు బ్లాకుకు చెందిన కాశిపాడు గ్రామంలోని గ్రామ నాయకులు శ్రమదాన సంఘాలుగా ఏర్పడి మురికి కాలవలను బాగు చేయడం, మంచినీళ్ల చెరువులో చెత్త చెదారం తీసివేయడం మొదలైన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

కేవలం స్త్రీల కొరకు వెంకటాచలం బ్లాకులో ఒక శిబిరం ఏర్పాటు చేయబడింది. 55 మంది స్త్రీలకు శిక్షణ ఇవ్వబడింది. ఈ కాలంలో 30 శిబిరాలు నిర్వహింపబడినవి. పొదలకూర్ బ్లాకులో శిక్షణ పొందిన నాయకులు ఎరువుల తయారీలోను, చెట్లను నాటటంలోను, వ్యవసాయ ప్రదర్శనంలోను పాల్గొన్నారు.

### కృష్ణా జిల్లా

37 శిబిరాలు నిర్వహింపబడినవి. వీటిలో స్త్రీలకు 4 శిబిరాలు ప్రత్యేకింపబడ్డవి. సహకార సంఘాల నిర్మాణంలో బ్లాక్ సిబ్బందికి ఈ జిల్లాలోని గ్రామ నాయకులు తోడ్పడ్డారు. కలిదిండి బాకుకు చెందిన కైకలూరు గ్రామంలోని గ్రామ నాయకులు గృహ నిర్మాణ సంఘం ఏర్పాటు చేయడంలోను, మూలధనం వసూలు చేయడంలోను కృషి చేశారు. పోతుమర్రు, వెంకటాపురం గ్రామాల నాయకులు సహకార సంఘం మూలధనం క్రింద ప్రజలనుండి రు. 7,000 వసూలు చేశారు.

### గుంటూరు జిల్లా

32 శిబిరాలు నిర్వహింపబడినవి. వీటిలో స్త్రీలకు అయిదు శిబిరాలు కేటాయింపబడ్డవి. మంగళగిరి బ్లాకుకు చెందిన చినవడ్లపూడిలో స్త్రీల శిబిరం అందరిని ఆకర్షించింది. శిబిరంలో శిక్షణ పూర్తి అయిన తరువాత ఒక మహిళా రత్నం శ్రీమతి వాలివేటి రత్నమ్మ కమ్యూనిటీ సెంటరు నిర్మాణానికి రు. 1,500 , శ్రీమతి మండవ వెంకమ్మ మహిళామండలి స్థాపనకు రు. 500 లు, కుర్రా లక్ష్మీకాంతమ్మ రు. 116 విరాళం యిచ్చారు. మంగళగిరిలో ఒక దాత శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్య చౌదరి మహిళా మండలి స్థాపన నిమిత్తం రు. 500 విరాళ మిచ్చారు.

### చిత్తూరు జిల్లా

43 శిబిరాలు జరుపబడినవి. వీటిలో స్త్రీలకు రెండు కేటాయింపబడినవి. నగరి బ్లాకులోని నాయకురాండ్రు పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొని గృహములను పరిశుభ్రంగా ఉంచే విషయంలో గృహిణులకు ప్రబోధం చేశారు. తంబళ్లపల్లి బ్లాకులో నాయకులు అనేక ఎరువు గోతులను త్రవ్వారు. అనేక కొబ్బరి మొక్కలను నాటారు.

### కడప జిల్లా

32 శిబిరాలు నిర్వహింపబడినవి. పొరుమామిళ్ల బ్లాకులోని శిబిరం కేవలం స్త్రీల కొరకే ఏర్పాటు చేయబడింది. అచట 23 మంది స్త్రీలకు శిక్షణ ఇవ్వబడింది.

పూండ్ల చెన్నుపల్లి బ్లాకుకు చెందిన వెంకమ్మత్రి గ్రామంలోని నాయకులు పాఠశాలకు పిల్లలను పంపించే ప్రచారం తీవ్రంగా జరిపారు. దానికి ఫలితంగా ఆ గ్రామంలో పాఠశాలలో చేరని పిల్లవాడు ఒక్కడు కూడా లేడు.

శిక్షణ పొందిన నాయకురాండ్రు కుట్టుపనులలోను, స్త్రీల సంక్షేమ కార్యకలాపాలలోను ఎక్కువ శ్రద్ధానక్తులు తీసుకొన్నారు.

జమ్మలమడుగు బ్లాకులో శిక్షణ పొందిన నాయకులు వ్యవసాయంలో నూతన పద్ధతులను ప్రవేశపెట్టడానికి కృషి చేశారు. పూండ్ల చెన్నుపల్లి బ్లాకులోని నాయకులు బ్లాక్ సిబ్బందితో సహకరించి నేషనల్ సేవింగ్స్ ప్రచారంలో పాల్గొన్నారు. వారి ప్రచారం కారణంగా రైతులు మేలిరకం విత్తనాలు, పచ్చి ఎరువులు, రసాయనిక ఎరువులు వుపయోగించడం తెలుసుకున్నారు.

చెన్నూరు బ్లాకులోని నాయకురాండ్రు ఇంటింటికీ వెళ్లి, గృహిణులకు గృహ నిర్వహణ పద్ధతుల గురించి, పరిశుభ్రత గురించి ప్రబోధం చేశారు.

### అనంతపూర్ జిల్లా

తలుపుల గ్రామంలో ఒక శిబిరం ప్రత్యేకంగా స్త్రీలకొరకు ఏర్పాటు చేయబడింది. 40 మంది స్త్రీలకు శిక్షణ ఇవ్వబడింది. ఈ జిల్లాలో 37 శిబిరాలు నిర్వహింపబడినవి. కుదైర్ బ్లాకులోని నాయకులు మేలిరకం విత్తనాలతో మంచి కూరగాయల తోటలను పెంచడానికి కృషి చేశారు.

పెనుకొండ, చెన్‌కొత్తపల్లి బ్లాకులలో స్త్రీలు విశేషంగా చేరారు. పెనుకొండ బ్లాకులో నాయకులు వయోజనులకు రాత్రిపూట పాఠశాలలను ఏర్పాటు చేశారు. చెట్లు నాటటంలోను, స్కూలు బిల్డింగులకు సామగ్రి సేకరించడంలోను,బంజరు భూములను సాగు చేయించడంలోను, మేలిరకం విత్తనాలను వుపయోగించడంవల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రచారం చేయడంలోను శ్రద్ధ తీసుకొన్నారు.

### కర్నూలు జిల్లా

36 శిబిరాలు నిర్వహింపబడ్డవి. మల్లారెడ్డి వేదనగర్ బ్లాకులోని నాయకురాండ్రు ఎంబ్రాయిడరీ, కుట్టుపని, పొగరాని పొయిలు ఏర్పాట్లు, బిడ్డలను ప్రతిరోజు స్నానం చేయించే అవసరాలను గురించి ప్రబోధన మొదలైన కార్యకలాపాలలో పాల్గొన్నారు.

### హైదరాబాద్ జిల్లా

19 శిబిరాలు నిర్వహింపబడ్డవి. వీటిలో ఒక శిబిరం స్త్రీలకు కేటాయింపబడింది. స్మాల్ సేవింగ్సు ప్రచారంలో బ్లాక్ సిబ్బందికి నాయకులు అన్ని విధాలా సహాయం చేస్తున్నారు.

### మహబూబ్‌నగర్ జిల్లా

దేవరకద్ర బ్లాకులోని శిబిరం కేవలం స్త్రీలకు ఏర్పాటు చేయబడింది. 32 మంది స్త్రీలకు శిక్షణ ఇవ్వబడింది.

కొండ్ర బ్లాకులో 54 మంది స్త్రీలకు శిక్షణ ఇవ్వబడింది. ఇచ్చట 22 శిబిరాలు నిర్వహింపబడినవి.

### నల్లగొండ జిల్లా

9 శిబిరాలు నిర్వహింపబడ్డవి. ఇచట శిక్షణ పొందిన నాయకులు రోడ్ల నిర్మాణంలోను, మరమ్మతులలోను పాల్గొన్నారు.

### ఖమ్మం జిల్లా

వైరా బ్లాకులో ఒక శిబిరం స్త్రీల నిమిత్తం ఏర్పాటు చేయబడింది. 50 మంది స్త్రీలకు శిక్షణ ఇవ్వబడింది.

### వరంగల్ జిల్లా

6 శిబిరాలు జరుపబడినవి. అచటి నాయకులు రోడ్ల నిర్మాణంలోను, పాఠశాలల నిర్మాణంలోను బ్లాక్ సిబ్బందికి సహాయం చేశారు.

మేడక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో కూడ స్త్రీలకు, పురుషులకు శిబిరాలు నిర్వహింపబడి శిక్షణ ఇవ్వబడింది.

## జాతీయ విస్తరణ

(5 వ పేజీ తరువాయి)

నేరుగా లాభపడకుండావున్న ప్రాంతాల్లోనే ప్రధానంగా ఈ ప్రణాళికలు అమలుపరచడానికి వుద్దేశింపబడినవి.

గడచిన మూడేండ్లలోనూ దేశం మొత్తంమీద స్థానికాభివృద్ధి కార్యక్రమాల పథకం క్రింద 39 వేల పనులు మంజూరైనవి. పల్లె ప్రాంతాల అభివృద్ధికై తలపెట్టబడిన స్థానికాభివృద్ధి కార్యక్రమాల పథకం గ్రామస్థులను విశేషంగా ఆకర్షించింది. గ్రామాభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడంలో ప్రజలు సర్వేసర్వత్రా ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించి, వాటి జయప్రద నిర్వహణకు ముందంజ వేశారు. గ్రామ ప్రాంతాల్లో అమలుజరిగే ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలు సమాజాభివృద్ధికై యథాశక్తి సేవ చేయడానికి అవకాశాలు లభించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 1954—55 లో రు. 66,28,903 లు, 1955—56 లో రు. 1,43,99,706 లు, 1956—57లో రు. 73,17,406 లు విలువ గల పనులు నిర్వహించడం జరిగింది.

ద్వితీయ ప్రణాళికలో దేశం మొత్తంమీద స్థానికాభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రు. 15 కోట్లు, ప్రజల సహకారాన్ని సవిశాకరించడానికి ప్రత్యేకంగా రూపొందించిన పథకాల నిమిత్తం రు. 5 కోట్లు కేటాయించబడినాయి. ప్లానింగు కమిషన్‌వారు 1957—58 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు రు. 49,72 లక్షలు కేంద్ర ప్రభుత్వపు గ్రాంటును కేటాయించారు. ఈ మొత్తంలో ఆంధ్రకు 34.16 లక్షల రూపాయలు, తెలంగాణాకు 15.56 లక్షల రూపాయలు లభించాయి.

శాఖలల్లోనూ, పాఠశాలల్లోనూ విద్య నభ్యసిస్తున్న లక్షలాది యువతీ యువకులు జాతీయాభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ఉడుతాభక్తి దేశసేవచేసే అవకాశాలు ఎన్నో వున్నాయి. వీరి నిమిత్తం యువజన శిబిరాలను, శ్రమదానోద్యమాలను నిర్వహించడం ప్రథమ ప్రణాళికలో ప్రారంభమైంది. నేషనల్ కేడెట్ కోర్, భారత్ స్కౌట్లు, భారత్ సేవక్ సమాజం, సర్వసేవాసంఘం, కస్తూర్బా జాతీయ స్మారక సంస్థ, గాంధి స్మారకనిధి మొదలైన సంస్థలు యువతీయువకులు నవభారత నిర్మాణంలో విరివిగా పాల్గొనడానికి అనువైన అనేక కార్యక్రమాలను రూపొందించినవి. అంతేకాదు. ప్రణాళికా రచనలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మెలిసి పాల్గొనటానికై పెక్కు విశ్వవిద్యాలయాల్లోనూ, కళాశాలల్లోనూ "ప్లానింగు ఫోరం"లు ఏర్పాటు చేయడం జరిగింది. అచిరకాలంలోనే దేశమందలి విద్యాసంస్థలన్నీ ఈ "ఫోరం"లను ఏర్పాటు చేయగలవని ఆశిద్దాం. అంతేగాదు. గ్రామ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానికాధికార్లు అంతా కలిసి ఒక్కుమ్మడిగా కృషి చేస్తే గ్రామాభివృద్ధి కార్యక్రమాలు జయప్రదంగా అమలు జరిగి, స్వరాజ్యం సుభిక్షమౌతుంది.



రామచంద్రపురంలో సెకండరీ ఆరోగ్య కేంద్రం

# స్వరాజ్యమే సురాజ్యం

(5 వ పేజీ తరువాయి)

పట్ల నమ్మకం కలిగితే వారు చేయగల్గినది ఎంతగా ఉండగలదో అనే దానికి ఇది నిదర్శనం.

కార్యక్రమాలను ప్రజ లెంతగా జయప్రదం చేసిందీ అంకెల వివరాల పట్టీలవలన తెలుసుకొనవచ్చు. అయితే ఒక కొత్త మానవ సంఘాన్ని నిర్మించడమే ఈ ఉద్యమ పరమలక్ష్యం అనేది గుర్తుంచుకోవాలి. అందులో ఒక భాగమే ఈ అభివృద్ధి. ఈ కార్యక్రమాల అభివృద్ధికి అవతల మరొక ముఖ్య విషయం ఉంది. ప్రజానీకపు కొత్త ఆశలు, ఆశయాలు, భావాలు, కొత్త దృక్పథం, కొత్త వ్యక్తిత్వం—వీటన్నిటికీ సంబంధించిన మానసిక వికాసం. ఈ ఆధ్యాత్మిక ప్రాతిపదికపై నిర్మితం అవ్వాలి సోషలిస్టు సమాజ నిర్మాణం. క్రియారంగాల్లోని భౌతికాభివృద్ధి ఒక లక్ష్యానికి సాధనం. మన లక్ష్యం ప్రజలకు నేటి నాగరిక జీవితావకాశాలను అందుబాటులోకి తేవడం, వారు వారి స్వశక్తితో లేచి నిలబడటం, జీవితంలో వికాసవంతంగా పురోగమించడం—ఇదీ లక్ష్యం. ఈ వివిధ కార్యక్రమాలు స్వతంత్ర భారత ప్రభుత్వ వ్యవస్థకు, రాజ్యాధికారులైన ప్రజలకు మధ్య భాగస్వామ్యాన్ని సిద్ధింపజేసి ఉభయులనూ ఏకం చేస్తవి. చిన్న పల్లెటూరు కూడ రాజధానితోసునంఘటితం అయివుంటుంది. దూర దూరాన వుండే సిబ్బంది ఇప్పుడు గ్రామస్థులతో భుజాలకు భుజాలు రాచుకుంటున్నారు. పని చేస్తున్న రెండు చేతులలో ఒకటి ప్రభుత్వానిది, రెండవది ప్రజలది. చేస్తున్న పనికి లక్ష్యం ఒక్కటే—సోషలిస్టు సమాజాన్ని ప్రజాస్వామికంగా స్థాపించుకొనటం.

మొదటి ప్రణాళికాకాలంలో ఆంధ్రలో ఈ ఉద్యమం క్రింద రొక్కం, కాయకష్టం వగైరా రూపాల్లో రు. 61 లక్షలు విరాళాలుగా ఇచ్చారు. ప్రభుత్వం రు. 80 లక్షలు ఖర్చు పెట్టింది. 1952 సంలో వేయబడిన విత్తు మొలకెత్తి, నేటికి శాఖోపశాఖలలో రాష్ట్ర మంతటా వ్యాపిస్తుంది. ఇప్పుడు నాలుగు రకాల బ్లాకులు పని చేస్తున్నవి: జాతీయ విస్తరణ, సమాజాభివృద్ధి, సకలార్థక మొదలైన బ్లాకులు.

నాటికి నేటికీ మన జీవన రంగం, క్రియారంగం గ్రామాలే. నేటి లక్ష్యాలూ, విధానాలు కూడా మన ఉన్నత సంప్రదాయాలకు విరుద్ధం కావు. కొత్తకావు. సోషలిస్టు సమాజం, ఆర్థిక సామ్యం,—సహకారం, విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవనం, శాంతి ఇవేవీ మన మనస్తత్వానికి, జాతి మనస్తత్వానికి విరుద్ధములు కావు.

శతాబ్దాలు, యుగాలు గడిచిపోతూ ఉంటాయి. ఆర్థిక ఉత్పత్తి విధానాలు మారుతూ ఉంటాయి. రాజ్య వ్యవస్థల రూపాలు మారుతూ వుంటాయి. ఆచార సంప్రదాయాలు మారుతూ వుంటాయి కాని, ఏవి సత్యాలో, ఏవి ధర్మాలో అవి చెక్కు చెదరవు. అవి శాశ్వతాలు. అన్ని కాలాలకు, అన్ని విధాల సంఘాలకు, వివిధ ఆర్థిక, రాజకీయ వ్యవస్థలకు అవి మార్గదర్శకములు.

కాబట్టి సత్యానికి, ధర్మానికి ఆదినుంచి పుట్టినిల్లయిన మన దేశానికి, వారసులయిన ప్రజలకు నేటి బాధ్యత కూడ ఆదే. సత్య ధర్మాల కనుగుణంగా నేటి ఆర్థిక రాజకీయ సాంఘిక రంగాలను సమన్వయం చేసుకొని సరిగా పునర్నిర్మించుకోవడం. దానికే ఈ యుగ విధానాలు, ప్రణాళికలు, సోషలిజం. ప్రపంచ చరిత్రలో మన దేశానికి విశిష్టత ఉన్నట్లే, మన దేశంలో

(మిగతా 2 వ కాలంలో)




మీ శరీర స్థితిలో ఒడుదుడుకులు లేకుండా కాపాడు కొనండి

రక్తాన్ని పరిశుభ్రంగా ఉంచేదంలో ఖ్యాతి గాంచినది

సాఫీ

జీర్ణ శక్తిని సమస్థితిలో ఉంచును.
ఆకలిని వృద్ధి పరచును, పరిశుభ్రమైన తాజా రక్తాన్ని ఉత్పత్తి చేయును.

హమ్‌దర్ద్ దవాఖానా (ట్రస్ట్), ఢిల్లీ

అహమ్మద్ అండ్ కో.,
డిస్ట్రిబ్యూటరు: హమ్‌దర్ద్ దవాఖానా (WAKF)
(టూప్ బజార్ కార్నర్, మొజంజాహి మార్కెట్, హైదరాబాద్ (దక్షిణ)
బ్రాంచీలు: 1. సికింద్రాబాద్, 2. అబిడ్స్ సర్కిల్ వద్ద, 3. జహీరాబాద్,
4. వరంగల్, 5. విజయవాడ-2.

## ఉబ్బసం-జలుబు రొమ్ముపడిశెం వార్త వేలాదికి సంతోషదాయకం

ఉబ్బసము, రొమ్ము పడిశెము, జలుబులతో బాధపడే వేలాది మెండాకొ (Mendaco) సేవించడంవల్ల వెంటనే శ్వాసావరోధం, దగ్గు, శ్వాసకోస చిక్కబడ్డటం, నిదుర కొని ఉండడం మున్నగువాటి నుంచి విముక్తి పొందు తున్నారు. ఈ క్రొత్త శాస్త్రీయ అమెరికన్ ఔషదం రక్తంద్వారా ఊపిరితిత్తులలోనికి. అక్కడి నుంచి శ్వాస నాళం ద్వారా ముక్కులోనికిపోయి కఫాన్ని పలచబరిచి. తర్వాత క్రమేపీ కరిగించివేస్తుంది అప్పుడు హాయిగా ఊపిరి ఆడుతుంది. వసిపిల్లవానివలె నిద్రపోతారు. మందుల దుకాణం నుంచి మెండాకో (Mendaco) తెప్పుకోండి. తృప్తి లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడగలదన్న హామీ వుంది.



## మొటిమలు మాయమగును

3 రోజులలో మూలక్రిముల సంహారణ

నిక్సోడెరం (NIXODERM) వాడిన మొదటి మోతాదుకే మొటిమలు అదృశ్యమగుచుండును. ఈ రాత్రి నిక్సోడెరం (NIXODERM) వాడండి త్వరలోనే మీ చర్మము శుభ్రముగను మృదువుగను మారుట కనిపెట్టగలరు. నిక్సోడెరం (NIXODERM) నూతన పరిశోధన. మొటిమలు, కురుపులు, మొరమచ్చలు, ఎగ్జిమా, తామర, పుండ్లు మున్నగు వాటికి కారణమైన క్రిములను చంపును, మీ చర్మ పురోమ కూపములలో దాగియున్న క్రిములను సంహరించినగాని మీరు చర్మ వ్యాధులనుండి విముక్తి చెందరు. నిక్సోడెరం (NIXODERM) మీ మొటిమలను మాన్పి చర్మమును శుభ్రపరచునని గ్యారంటీ మీద కే వేడు మీ కెమిస్టునుండి నిక్సోడెరం(NIXODERM) కొనండి. అది పనిచేయనిచో ఖాళీ ప్యాకేజీ

**Nixoderm** నిక్ సోడెర్ మ్ పంపిన మీ సొమ్ము వాపసు చేయబడును. చర్మ వ్యాధుల కు


## ప్రజల సహాయంతో స్కూలు భవన నిర్మాణం

### చివటం గ్రామంలో

చివటం, ఫిబ్రవరి 15— తణుకుతాలూకా చివటం గ్రామంలో ప్లానింగ్ శాఖ గ్రాంటుకు పంచాయతీ ద్రవ్యం, ప్రజల శ్రమదానంతోను సుమారు రూ. 30,000 లు ఖరీదు చేసే ప్రాథమిక పాఠశాల నిర్మించారు.

పాఠశాలకు స్థానిక శాసనసభ్యులు శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్‌గారిచే ప్రారంభోత్సవం గావించబడింది. చిట్టూరి ఇంద్రయ్య, టి. లక్ష్మీకాంతమ్మ, ముదిగంటి జగ్గన్నశాస్త్రిగారలు ఉపన్యసించారు. భవనంముందు గాంధీజీ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ కె. యస్. ప్రకాశరావుగారు ఆవిష్కరించారు.

## తణుకు తాలూకాలో మశూచి, విషూచి

### 43 మంది మరణం

తణుకు, ఫిబ్రవరి 16— తణుకు తాలూకాలోని అనేక గ్రామాలలో స్ఫోటకం,కలరా తీవ్రంగా వ్యాపించినవి. అత్తిలిలో స్ఫోటకంవల్ల 40 మంది పిల్లలు గత వారంలో మరణించారు.

అజ్జరంలో 25 మందికి కలరా సోకినది. తణుకు పాతూరులో కూడా ముగ్గురు కలరావల్ల మరణించారు. చుట్టుపట్ల గ్రామాలలో స్ఫోటకం చాల హెచ్చుగా వచ్చినది.

## నటునికి సన్మానం

రేలంగి, ఫిబ్రవరి 15—సుప్రసిద్ధ నటుడు తణుకు వాస్తవ్యులు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావుగారిని రేలంగి శ్రీ గోపాలస్వామివారి దేవాలయంలో నిర్వహణాధికారి బి. రంగనాయకులుగారి అధ్యక్షతను సన్మానం చేశారు. ఆయనకు దుశ్శాలువలు బహుకరించారు. బోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ నండూరి పాలశంకరరావుగారు నటులు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావుగారి ప్రతిభను ప్రస్తుతించి రజత పాత్ర బహూకరించారు.

# అనంతపురం జిల్లాలో క్షామ పరిస్థితులు

## 380 గ్రామాలు కరువు పీడితమైనవని గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ ప్రకటన

### కలెక్టర్ సిఫారసులు ప్రాతిపదికగా త్వరలో ప్రభుత్వం సాధ్యమైన సర్వసహాయం చెయ్యగలదని హామీ

అనంతపురం, ఫిబ్రవరి 20—

"ప్రజలను, పశువులను కరువు బాధనుంచి రక్షించాలనే విషయం ఎవ్వరూకాదనలేరు. ఈ విషయంలో భిన్నాభిప్రాయానికి అవకాశం లేదు. కరువులేనిదే వున్నదని ఎవ్వరూ కల్పించి చెప్పడంలేదు. నిజంగా అనంతపురం జిల్లాలోని పరిస్థితులు హృదయ విదారకంగా వున్నవనే విషయమై నాకెట్టి సందేహం లేదు." అని గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ నిన్న యిక్కడ ప్రకటించారు.

గవర్నర్ అనంతపురం జిల్లాలో తన నాలుగు రోజుల పర్యటనలో గమనించిన విషయాలను గురించి తన అభిప్రాయం ఆయన పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. గవర్నర్ హైదరాబాద్ వెళ్లబోతూ ఈ జిల్లాలో తాను చూచిన పరిస్థితులను తెలియజేశారు.

ఈ జిల్లాలో 380 గ్రామాలు క్షామపీడితమైనవని, జిల్లా కలెక్టర్ నివేదిక, సిఫారసులు ప్రాతిపదికగా ఈ గ్రామాలకు మెట్ట గ్రామాలకిచ్చే రెమిషన్ పూర్తిగా యివ్వదగునని గవర్నర్ అన్నారు.

శిస్తు రెమిషన్, బావుల త్రవ్వకానికి రైతులకు ఒక్కొక్క బావికి 750 రూపాయల చొప్పున సబ్సిడీ, విరివిగా తక్కావీ ఋణాలు యివ్వాలని, వేరుసెనగ పంటపై అమ్మకం పన్ను నిలుపుదల చెయ్యాలని కలెక్టర్ ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

జిల్లాబోర్డు నాలుగు లక్షల రూపాయలతో రోడ్ల విస్తీర్ణ కార్యక్రమం ప్రారంభించడానికి సంసిద్ధంగా వున్నదని కూడా గవర్నర్ చెప్పారు. ఇందువల్ల పనులు లేని కార్మికులకు పనులు కల్పించబడగలవని, ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసపోయే అవసరం తొలగించవచ్చునని కూడా ఆయన అన్నారు. అడవులలో నుంచి నెత్తిమూటకు సరిపడే పశుగ్రాసం తెచ్చుకోడానికి, ఇతర జిల్లాలనుంచి పశుగ్రాసాన్ని ఈ జిల్లాలోకి రవాణా చేయడానికి, మిర్చి, బెల్లం, ప్రత్తి, చెఱకుపై అమ్మకం పన్ను ప్రసక్తానికి లేకుండా చెయ్యడానికి కూడా ఆలోచనలు జరుగుతున్నవని గవర్నర్ వివరించారు.

ఈ జిల్లాలోని దుస్థితిని తొలగించడానికి ఆంధ్రప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలు తీసుకొనగలదని ఆయన హామీ యిచ్చారు. ప్రజలు కూడా ప్రభుత్వ చర్యలను బలపరచాలని ఆయన కోరారు. తాను హైదరాబాద్ వెళ్ళి, మంత్రివర్గంతో చర్చించిన తరువాత ప్రభుత్వం సహాయ చర్యలను గురించి ప్రకటన చెయ్యగలదని గవర్నర్ చెప్పారు.

గవర్నర్ భీమ్‌సేన్ సచార్ తన సతీమణితో కలిసి 1,28,00,000 రూపాయలతో నిర్మించబడుతున్న భైరవానితిప్ప ప్రాజెక్టు ఆనకట్టను చూచి అక్కడ జరుగుతున్న కృషి అభివృద్ధిని పరిశీలించిన సందర్భంలో చీఫ్ ఇంజనీర్ పైని పేర్కొన్న విషయం తెలియజేశారు. ఉక్కు కొరత కారణంగా రాయలసీమలో ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించడంలో విలంబన జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ఉక్కు సరఫరా చేయించడానికి చర్యలు తీసుకొనబడినవని, షట్టర్లు కూడా, సిద్ధం చెయ్యబడినవని చీఫ్ ఇంజనీర్ తెలియజేశారు.

తుంగభద్ర ప్రాజెక్టు వర్క్సు షాపులో షట్టర్లు తయారు చెయ్యబడినవి. సగిలేరు, పింఛ, చిన్నరాయస్వామి ప్రాజెక్టులు, ఎగువపెన్నా ప్రాజెక్టు, తదితర ప్రాజెక్టులకు షట్టర్లు అమర్చబడినవి. వరదలు లేనందున నీరు నిల్వచేసి, చెరువులకు సరఫరా చెయ్యడానికి వీలు కాకపోయినదని కూడా ఆయన చెప్పారు.

వచ్చే జూన్‌నాటికి సుమారు ఐదువేల ఎకరాలకు భైరవానితిప్ప ప్రాజెక్టునుంచి నీరు సరఫరా చెయ్యడం సాధ్యం కాగలదని కూడా చీఫ్ ఇంజనీర్ గవర్నర్‌తో అన్నారు. అయితే, అప్పటిక్కి మైసూరులో ఈ ప్రాజెక్టువల్ల మునిగిపోగల గ్రామం ఖాళీచెయ్యబడాలని కూడా ఆయన అన్నారు. గ్రామం ఖాళీచేస్తే యివ్వవలసిన నష్టపరిహారం మైసూరు ప్రభుత్వం ఆధీనంలో వుంచబడిన దని కూడా ఆయన చెప్పారు.

గవర్నర్ దంపతులకు ప్రాజెక్టు ఆనకట్ట ప్రాంతంలోని వివిధ భాగాలను చీఫ్ ఇంజనీర్ చూపారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ విషయాలు గవర్నర్‌కు సవివరంగా తెలియజెయ్యబడినవి.

గవర్నర్ శ్రద్ధతో ప్రాజెక్టు నిర్మాణం విషయం తెలుసుకొని, సంతృప్తి ప్రకటించారు. ఆయన ప్రాజెక్టు నిర్మాణంలో పనిచేస్తున్న సిబ్బంది యోగక్షేమములు అడిగితెలుసుకున్నారు. ఆయన ప్రాజెక్టు పని చూస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సత్యనారాయణ గారిని అభినందించారు.

### రాయదుర్గలో స్వాగతం

గవర్నర్ సపరివారంగా రాయదుర్గ వచ్చారు. అక్కడ ఆయనకు 15 వేలమంది ఘన స్వాగత మిచ్చారు.

ఆరబిక్ కాలేజీ మైదానంలో జరిగిన పెద్ద సభలో గవర్నర్ విద్యార్థులను, పౌరులను ఉద్దేశించి ప్రసంగించారు. కాలేజీ యాజమాన్యాన నిర్వహించబడుతున్న శరణాలయానికి గవర్నర్ 200 రూపాయల విరాళం ప్రకటించారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఇస్మాయిల్ స్వాగత పత్రం చదివి, కాలేజీ కార్యక్రమాలను సమీక్షించారు. కాలేజీ అభివృద్ధికి ధన సహాయం అర్థించారు.

గవర్నర్ తన ఉపన్యాసంలో ప్రాజెక్టు, ఫ్యాక్టరీలు నిర్మించి ఐహిక సంపదను పెంపొందించడం మాత్రమే మన ప్రభుత్వం లక్ష్యం కాదని, దుఃఖభాజనుల దుఃఖ నివృత్తికి, దీనస్థితిలోవున్న వారి సముద్ధరణకు కృషిచేయడం, పరోపకార చింతను, మానవత్వాన్ని వృద్ధి చెయ్యడం, విభిన్న మత సిద్ధాంతాలకు, సంప్రదాయాలకు చెందిన వారు భ్రాతృభావంతో కలిసి మెలిసి జీవించడం మన జాతి ఆశయాలన్నారు.

రాయదుర్గలో వివిధ మతాల వారు స్నేహభావంతో జీవిస్తున్న సంగతి, వివిధ ప్రాచ్య భాషలు—ముఖ్యంగా పర్షియన్, ఉర్దూ, హిందీ, సంస్కృతం ప్రోత్సహించబడుతున్న సంగతి విని గవర్నర్ హర్షం ప్రకటించారు. కాలేజీలో జరుగుతున్న కృషికి అభినందించారు.

## "పనులు కల్పించి క్షుద్బాధనుంచి మమ్ము కాపాడండి"

### అనంతపురంజిల్లాలో గవర్నర్‌కు గ్రామస్థుల దీనాలాపం

అనంతపురం, ఫిబ్రవరి 20—"మాకు పనులు కల్పించి, తిండిపెట్టి, పస్తుల నుంచి మమ్ము కాపాడండి. మాకు దయాధర్మంగా విరాళాలివ్వ నక్కరలేదు" అని గత నాలుగు రోజులలో ఎనిమిది తాలూకాలలో (300 మైళ్లు) గవర్నర్ దంపతులు పర్యటించిన సందర్భంలో వారికి వేలకొలది గ్రామీణప్రజలు విజ్ఞప్తి చేశారు.

గవర్నర్ దంపతులు పర్యటన చేస్తుండగా రోడ్ల కిరుప్రక్క జీర్ణవస్త్రాలు ధరించి, చంటిబిడ్డలనెత్తుకొని తమ దుస్థితిని ప్రకటిస్తూ ప్రజలు దీనాలాపాలు చేశారు. వారు గవర్నర్‌కు ఇలా తెలియజేశారు:—

"చిరకాలంగా వున్న అనావృష్టి ఫలితంగా మెట్ట పంటలు బొత్తిగా పండలేదు. నీటివనరులు లేనందున మాగాణి పంటలు వేయడానికి వీలు కాలేదు. పశుగ్రాసం కొరతగా వుంది. త్వరలో మాకు సహాయం లభించకపోతే ఆకలి తీర్చుకొనడానికి మా దగ్గరవున్న కొలది వస్తువులు తెగనమ్ముకోవలసినదే. అటుతరువాత క్షుద్బాధకు ఆహుతి అయిపోక గత్యంతరం లేదు.

"సహాయ కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలి. ఆహారధాన్యాలు కొనుక్కోడానికి, కావలసిన ధనం సంపాదించుకొనడానికి, కావలసినంతగా మాకు పనులు కల్పించండి."

వ్యవసాయ కూలీలకు పనులు ఎందుకు కల్పించలేదని గవర్నర్ కలెక్టర్‌ను ప్రశ్నించారు. త్వరలోనే రోడ్డు పనులు, ఇరిగేషన్ పనులు ప్రారంభించబడగలవని కలెక్టర్ చెప్పారు.

గవర్నర్‌పర్యటించినంతమేర బంజరుగావుంది. మద్యనిషేధం పూర్తిగా విఫలమైనదని గవర్నర్ వెళ్లిన ప్రతి గ్రామంలోను అక్కడి పెద్దలు ఆయనకు చెప్పారు.

## ఉక్కు కొరతవల్ల ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో జాగు

### గవర్నర్‌కు చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటరామన్ వివరణ

అనంతపురం, ఫిబ్రవరి 18—"రాయలసీమ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు లనేకం విశేష ధనవ్యయంతో నిర్మించబడుతున్నప్పటికీ, చాలినంత ఉక్కు సప్లయి కానందున తుది ఘట్టంలో జరగవలసిన పనులు జరుగక ఆలస్యమవుతున్నది." అని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకట్రామన్ గవర్నర్ భీమ్‌సేన్ సచార్‌కు తెలియజేశారు.

## 'విద్యార్థులలో జాతీయభావాలను దోహదం చెయ్యాలి'

### అనంతపురం సభలో ఉపాధ్యాయులకు గవర్నర్ ప్రబోధం

అనంతపురం, ఫిబ్రవరి 17—"జాతీయ పునర్నిర్మాణ కృషిలో ఉపాధ్యాయులు నిర్వహించవలసిన పాత్ర ఘనమైనది. వారు ముఖ్యంగా విద్యార్థులనుశీలసంపన్నులనుగా తర్ఫీదు చేయాలి. వారికి జాతీయ భావాలను కలిగించాలి. జాతీయ భావాలు నాయకులు కాదలచిన కొలది మందికి మాత్రమే పరిమితంకారాదు. విద్యార్థులకు దీక్షను, దోశ్శక్తులను పదునుపరచి జాతీయాభివృద్ధికి వినియోగించాలి" అని గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ నిన్న సాయంకాలం యిక్కడ ఉపాధ్యాయులను ఉద్బోధించారు.

సభకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు హాజరైనారు. సుమారు అయిదువేల మందికి పైనే వచ్చారు. సభ ఆర్ట్సు కాలేజీ మైదానంలో ఏర్పాటు చేయబడింది.

గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు :—

"ఈ కాలేజీలో చదువుతున్న విద్యార్థి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినందుకు నాకు చాలా సంతోషంగా వుంది. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు ప్రముఖ పాత్ర నిర్వహించవలసి వున్నది. జాతీయ భావాలు ఏ కొలది మందికో వుంటే చాలదు, ఉపాధ్యాయులు తమ కప్పగించిన బాధ్యతలను సమర్థతతో నిర్వహించగలరని ఆశిస్తున్నాను. ఈ కాలేజీలో పనిచేసిన అధ్యాపకుడు ఇండియా వైస్ ప్రెసిడెంట్ కావడం గర్వకారణం.

"ఈ పట్టణం విద్యాకేంద్రంగా వున్నది. ఈ కాలేజీలో చదివినవారు, ఈ కాలేజీలో పనిచేసిన వారు మహానాయకులైనారు. వారు స్వశక్తిచేత, యోగ్యతచేత గొప్పవా రయినవారే గాని, వారిని ఎవ్వరూగొప్పవారినిగా చెయ్యలేదు. గాంధీమహాత్ముడు చూపిన బాటలో, ప్రధాని నెహ్రూ నాయకత్వాన్ని అనుసరిస్తూ, కష్టపడి పనిచెయ్యగల శక్తిని, క్రమశిక్షణను, దీక్షను, ఉదారమైన హృదయాన్ని, విభిన్న శక్తుల, ప్రవృత్తుల సమన్వయంతో కూడిన సుసంఘటితమైన వ్యక్తిత్వాన్ని వృద్ధిచేసుకొనవలసిందిగా విద్యార్థులను కోరుతున్నాను.

"విద్యార్థులు మాతృదేశాన్ని ప్రేమించడం నేర్చుకోవాలి. మద్యనిషేధంవల్ల కలుగగల అనర్థాలను ప్రజలలో విద్యార్థులు ప్రచారం చెయ్యాలి."

ఇంతకుముందు శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు గవర్నర్‌కు స్వాగతం చెప్పారు.

శ్రీనటేశన్ వందన సమర్పణ చేశారు.

తరువాత గవర్నర్ సుమారు రెండు గంటలసేపు వర్తకుల ప్రతినిధులతో, పంచాయతీవారితో రైతుల ప్రతినిధులతో, ఉపాధ్యాయులతో, నాన్ గెజెటెడ్ ఉద్యోగులతో, భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తలతో వేర్వేరుగా చర్చలు జరిపారు. తుంగభద్ర హైలెవెల్ ఛానల్ నిర్మాణం త్వరలో ప్రారంభింపవలసిందిగా శ్రీయుతులు వేమారెడ్డి, చిదంబరరెడ్డి, అశ్వత్థప్పగార్లు గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. మైనర్ ఇరిగేషన్ పనులు అమలుపరచాలని, గ్రామాలకు విద్యుచ్ఛక్తి, రసాయనికపు ఎరువులు సరఫరా చెయ్యాలని కూడా కోరారు.

స్థానిక స్కూలు బాలబాలికల నృత్య ప్రదర్శనలు లలితకళా పరిషత్తు భవనంలో ఏర్పాటు చెయ్యబడినవి. గవర్నర్ లలితకళా పరిషత్తుకు రెండు వందల రూపాయలు విరాళ మిచ్చారు.

గవర్నర్ సతీమణి శ్రీమతి లలితా సచార్ కుమారి రాజేశ్వరికి, సుశీలకు, సరళకు బహుమతులు పంచిపెట్టారు. ఈ ముగ్గురి ప్రదర్శనం ఉత్తమంగా వున్నట్టు జడ్జీలు నిర్ణయించారు.

పరిషత్తుకు గవర్నర్ యిచ్చిన విరాళానికి శ్రీ వెంకటరెడ్డిగారు కృతజ్ఞత ప్రకటించారు.

విద్యార్థుల సభలో ప్రసంగించడానికి గవర్నర్ మొదట నిరాకరించారు. సభలో విద్యార్థులు ఎండలో కూర్చోవలసి వచ్చినందున తాను మాట్లాడడానికి ఆయన సమ్మతించలేదు. పలువూరు అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిపాదించగా తాను ఎండలో నిలబడి ప్రసంగించడానికి గవర్నర్ అంగీకరించారు.

సభలో జాతీయ గీతం గానం చేసినతరు. సంతృప్తిగా లేదని గవర్నర్ అన్నారు.

## 'ప్రణాళికల ఆవశ్యకతను గురించి ప్రజలకు బోధించాలి'

### అనంతపురంలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో గవర్నర్ ప్రబోధం

అనంతపురం, ఫిబ్రవరి 16—ప్రణాళికల నిర్వహణపట్ల ప్రజలకు శ్రద్ధాసక్తులు కలిగించవలసిందిగా గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రబోధించారు. ప్రణాళికలను గురించిన ఆసక్తి ప్రజలలో బాగా ప్రేరేపించడానికి పట్టుదలతో ప్రచారం చెయ్యవలసిందిగా సలహా యిచ్చారు. ప్రణాళికల ఉద్దేశ్యం, ప్రయోజనం, నిర్వహణ, వాటికి ప్రజల సహకారం మొదలైన విషయాలను గురించి ప్రజలకు సవివరంగా తెలియజెయ్యడం అవసరమని ఆయన వక్కాణించారు. ఈ విషయంలో పత్రికలు విశేషంగా తోడ్పడగలవన్న ఆశాభావం ప్రకటించారు.

ప్రణాళికల నిర్వహణకు ప్రజల సహకారాన్ని సమీకరించడంలో పార్టీ విభేదాలు, సిద్ధాంత విభేదాలు ప్రతిబంధకం కారాదని కూడా గవర్నర్ స్పష్టీకరించారు. ప్రణాళికలకు శ్రమదానం విశేషంగా కావలసి వున్నదని, ప్రణాళిలతో అన్నం, వస్త్రం మున్నగు కనీస అవసరాలు తీర్చవలసి వున్నదని అన్ని పనులకంటె ప్రణాళికల నిర్వహణ అత్యంత ముఖ్యమని చెప్పారు.

ప్రజాస్వామ్యం ఏ విధంగా పని చేస్తున్నదో, ప్రణాళికలు ఏ విధంగా జరుగుతున్నవో తెలుసుకొనడమే తన పర్యటన ముఖ్యోద్దేశ్యమని గవర్నర్ తెలియజేశారు. పత్రికా ప్రతినిధులు ఏ విషయాన్ని గూర్చి గాని నిష్పక్షపాతంగా వరి లించి అభిప్రాయం చెబుతారు దాలని వారినే ఈ విషయాలు అడిగి తెలుసుకుందా మనుకున్నా నన్నారు.

రాయలసీమలో కాలమాన పరిస్థితులు అనుకూలంగా లేవన్నమాట నిజమేనని ఈ సందర్భంలో ప్రజలకు చెయ్యదగు సహాయం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని గవర్నర్ చెప్పారు.

ఇంతకుముందు శాసన సభ్యులు శ్రీ పి. రామాచార్యులుగారు రాయలసీమలోని పరిస్థితులను గవర్నర్‌కు తెలియజేశారు. మద్యనిషేధంవల్ల మేలుకు బదులు కీడే ఎక్కువగా జరుగుతున్నదని శ్రీ రామాచార్యులుగారు చెప్పారు. దొంగతనంగా సారా తయారుచెయ్యడం, విక్రయించడం, రవాణా చెయ్యడం, త్రాగడం ఎక్కువవుతున్నదని తేటతెల్లంగా చెప్పారు.

స్కీములను అమలుపరచడంలో కాంగ్రెసేతర పార్టీల సహకారం కోరడం లేదని మరొకరు గవర్నర్‌తో అన్నారు.

గవర్నర్ అచ్చటనుంచి మునిసిపల్ ఆఫీసుకు వెళ్ళారు. అక్కడ చెయిర్మన్ శ్రీ సుబ్బయ్యగారు, కమిషనర్ శ్రీ కె. సత్యనారాయణరాజుగారు, కౌన్సిలర్లు గవర్నర్‌కు స్వాగతమిచ్చి, మెమోరాండం సమర్పించారు. మునిసిపల్ ఆఫీసు పని విస్తరణకు ధన సహాయం చెయ్యవలసిందిగా కోరారు. బస్సు స్టాండు నిర్మాణానికి ప్రభుత్వ స్థల మిప్పించవలసిందని కోరారు.

గవర్నర్ కౌన్సిలర్ల సమావేశంలో ప్రసంగిస్తూ చెయిర్మన్‌కు, కౌన్సిలర్లకు, కౌన్సిలర్లకు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు,కౌన్సిలర్లకు, రేట్‌పేయర్లకు గల సహకార సుహృద్భావాలనుబట్టి మునిసిపల్ పరిపాలనను నిర్ణయించవచ్చు నన్నారు.

కౌన్సిలర్లు కమిషనర్‌కు తోడ్పడుతూ రేట్ పేయర్లకు వారి విధులను, బాధ్యతలను గురించి తెలియజేస్తుండా లన్నారు.

## రేడియో

(ఫిబ్రవరి 23, ఆదివారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6–30 శుభోదయం; 6–35 ప్రసార విశేషాలు; 6–40 (స్వా.రి); 7–0 (తె. వా); 7–15 లాల్‌గుడి జి. జయరామన్ : వయొలిన్; 7–45 సంగీత శిక్షణ; 8–0 (ఆం. హిం. వా); 8–30 అమరవాణి : సంస్కృత కార్యక్రమం—వేద పఠనము : చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, సహపాఠీ; కావ్యపఠనము : వాల్మీకిరామాయణము (సుందర కాండం); మధ్యాహ్నం : 1–0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి (మద్రాసునుండి రిలే); 1–30 (రి); 1–40 (హిం. తె. వా); 2–0 ఆకాశవాణి రికార్డులు; 2–15 ఆటవిడుపు (మద్రాసు నుండి రిలే); సాయంత్రం: 6–0 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం—లక్ష్మమ్మ: బుర్రకథ — మేడిద రాజరత్నం బృందం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం – లక్ష్మమ్మ: బుర్రకథ (తరువాయి); 7–30 ఉభయ కుశలోపరి—శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 7–40 సుగమ్ సంగీత్ : మాధవపెద్ది రామస్వామి; 8–0 మహేంద్రవాడ బాపన్నశాస్త్రి గాత్రం; 8–30 ఢిల్లీ నుండి రిలే; 8–40 (రి); 9–0 (ఆం. వా); 9–15 సుగమ్ సంగీత్ : మాధవపెద్ది రామస్వామి; 9–30 రసమయి — ఆంధ్రదేశంలో తిట్టుకవులు—ప్రసంగం (మద్రాసునుండి రిలే); 9–45 (రి); 10–0 మహేంద్రవాడ బాపన్నశాస్త్రి: గాత్రం; 10–30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ॥ 6–50 స్వాగతం; 7–10 విరామ సంగీతం; 7–30 గౌరీ కుప్పస్వామి: గాత్రం, ఎ. సుబ్బయ్య: వయొలిన్, కల్పాతి ఎ. రామనాదన్ : మృదంగం; మధ్యాహ్నం; 1–0 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి; 1–30 (రి); 1–40 (హిం. వా); 1–50 (రి); 2–10 ఆకాశవాణి రికార్డులు; 2–30 (స్వా. రి): 3–0 ఎ. ఎస్. హరిహరభాగవతర్: జలతరంగం (తిరుచ్చినుండి రిలే); సాయంత్రం : 5–30 మన్నార్‌గుడి కృష్ణమూర్తి : గాత్రం; 6–15 (రి); 8–30 ఆర్. కె. శ్రీరాములు : వయొలిన్; 9–15 ఆకాశవాణి రికార్డులు; 9–30 (రి); 10–30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7–0 (తె. వా); 8–0 (ఆం. వా); 8–30 'అమరవాణి' సంస్కృత కార్యక్రమం (విజయవాడ నుండి రిలే); మధ్యాహ్నం : 1–30 (ఆం. వా); 1–40 (రి); 1–50 (తె. వా); 2–0 వేణువు : నిలయ విద్వాంసుడు; 2–15 ఆటవిడుపు — నిర్వహణ: పి. రామకృష్ణారావు; సాయంత్రం: 5–30 (రి); 5–50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6–0 (ఆం. వా); 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–0 (తె. వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమం; 7–30 (రి); 7–45 జ్ఞానం సంతానం; 8–30 ఢిల్లీనుండి రిలే; 8–45 విరామ సంగీతం; 9–0 (ఆం. వా); 9–15 (స్వా. రి); 9–30 రసమయి: ఆంధ్రదేశములో తిట్టుకవులు—ప్రసంగం : ఆర్. డి. శర్మ; 9–45 ఎస్. లక్ష్మీనారాయణన్; 10–30 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 405.4 మీటర్లలో ఉ॥ 6–50 (రి); 7–0 (తె. వా); 7–15 కర్ణాటక సంగీతపాఠం; 7–30 హిందూస్థానీ సంగీతపాఠం; 8–0 (ఆం. హిం. వా); 8–30 'అమరవాణి' సంస్కృత కార్యక్రమం (విజయవాడ నుండి రిలే); 8–45 (రి); 9–0 పిల్లల కార్యక్రమం (ఉ); 9–45 నేటి వినోద కార్యక్రమం (హిం); 10–15 (రి); 10–30 కమలా రాఘవన్; 11–0 ఆంథోనీ మాథ్యూస్: వయొలిన్; మధ్యాహ్నం: 12–30 (రి); 1–45 (రి); 1–50 (తె. వా); 2–0 (రి); 2–15 ఆటవిడుపు (మద్రాసునుండి రిలే); సాయంత్రం: 6–0 స్థానిక ప్రకటనలు, 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామసీమ – విజయవాడ వలె; 7–0 (తె. వా); 7–15 గ్రామసీమ-విజయవాడ వలె; 7–30 (స్వా. రి); 8–30 ఢిల్లీనుండి రిలే; 8–45 (రి); 9–0 (ఆం. ఉ. వా); 9–30 'రసమయి'; 9–45 (రి); 10–0 కమలా రాఘవన్ : గాత్రం; 10–30 ప్రసార సమాప్తి.

## పెదముక్తేవికి మంత్రి

### శ్రీ భగవంతరావుగారి రాక

పెదముక్తేవి, ఫిబ్రవరి 18—ఆంధ్ర ప్రభుత్వ దేవాదాయ మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు ఇటీవల పెదముక్తేవి గ్రామం వచ్చి లక్ష్మీపతి స్వామివారి దేవాలయాన్ని సందర్శించారు.

అక్కడ ఆయనకు దేవాలయం ధర్మకర్త శ్రీ నర్రా వెంకటరత్నంగారు స్వాగతమిచ్చారు. ఆ గ్రామంలోనే భారత్ సేవక్ సమాజ్ కన్వీనర్ శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ ఆధ్వర్యంలో జరుగుతున్న స్థానిక అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా మంత్రి చూచి అభినందించారు.

* * * *

ఫిన్‌లాండ్, అమెరికన్ ప్రభుత్వాల విరాళాలతో నడపబడుతూన్న అనాథపిల్లల శరణాలయ ప్రిన్సిపాల్ ఎ. ఐ. హోలోనెన్, ఆయన సతీమణి స్థానిక భారత్ సేవక్ సమాజ్‌లో సభ్యులుగా చేరారట. ఆంధ్రదేశ భారత్ సేవక్ సమాజ్‌లో ఇదివరకు ఎప్పుడూ తెల్లవారు సభ్యులుగా లేరు.

## మద్యనిషేధ చట్టం కింద తొమ్మిది మంది అరెస్టు

తణుకు, ఫిబ్రవరి 16— తణుకు ప్రొహిబిషన్ సిబ్బంది సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఇ. శ్రీనివాసరావుగారు తమ సిబ్బంది సహాయంతో 13 వ తేదీని తణుకుకు నాలుగు మైళ్ల దూరంలోగల యినగవరం గ్రామంపై దాడిచేసి దొంగ సారా తయారు చేస్తున్న 9 బట్టీలను పట్టుకొని ఆరుగురిని అరెస్టుచేసి రిమాండు పంపించారు. 40 శేర్ల సారా, 400 గాలన్ల ఊట పట్టుకొన్నారు.

# సంగ్రహ ప్రకటనలు

### అమ్మకము

ఆఫీసులకు నివాసమునకు అనువైన బంగళాలు అమ్మబడును. వివరములకు:

నెం. 43–బి, స్పరటాంకు రోడ్డు, ఎగ్మూర్, మద్రాసు.

అమ్మకమునకు పూర్తి సినిమా ఎక్విప్‌మెంటు మంచి కండిషనులో సిద్ధముగా వున్నది. రాప్ ప్రాజెక్టరు — ఆల్టెక్ ఆంప్లిఫయర్, ర్యాన్సప్ సౌండు సిస్టం, ఆడిటోరియం స్పీకర్లు—అన్నీ రన్నింగ్ కండిషనులో వున్నవి. వివరములకు: మెట్ల కోటయ్య సన్సు, పెడన, కృష్ణా జిల్లా.

### టెండర్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

ఫార్మసీ డిపార్టుమెంటుకు మ్యూజియం కేస్ కం–బీరువాల సప్లయికి సీల్డు టెండర్లు 28–2–58 శుక్రవారం సా. 4 గం. వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే తీసుకొనబడును. షెడ్యూళ్లు స్పెసిఫికేషన్లు వాటి ఖరీదు క్రింద రు. 4/– చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారు నుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం, అసిస్టెంట్ రిజిస్ట్రారు, (అకౌంట్సు).

### ప్రకటన

చిలుమత్తూరు పంచాయతి

చిలుమత్తూరు గ్రామం పంచాయతీకి (హిందూపురం తాలూకా) 30 పేధి లాంతరు సెట్లు కావలెను. సప్లయిదార్లు వారి కొటేషన్లను 28—2—58 తేదీలోగా ప్రెసిడెంటుగారికి పంపుకొనవలెను.

1. మునిసిపల్ టిన్ స్ట్రీటు లాంతర్లు. CODE.I=12×10
2. ఈగిల్ పెట్రను, జర్మను తయారు బర్నర్లు
3. టిన్ ఆయిల్ క్యాన్, 12 బౌన్సులువి.
4. ఓగేలు పొడుగు చిమ్నీలు.

జి. లక్ష్మయ్య, ప్రెసిడెంటు,

### వేలం ప్రకటన

పుత్తూరు పంచాయతి

చిత్తూరు జిల్లా, పుత్తూరు పంచాయతీ ఏరియాలో పంచాయతీ 1. కూరగాయల దినసరి మార్కెట్టు, 2. బస్సుస్టాండు ఫీజు, 3. బస్సుస్టాండులో స్టాల్సు పెట్టుకొనుటకు, 4. బండ్లపిట్టు, 5. జంతువధశాల 1958—59 సం. మునకు ఫీజు వసూలుచేసుకొను హక్కు పుత్తూరు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారిచేగాని, లేక వారిచే అధికారము పొందిన వారిచేగాని 27-2-58 ఉ. 10 గం. లకు బహిరంగముగా వేలం వేయబడును. వేలం షరతులు ఆఫీసు పనివేళలు వానియందు తెలుసుకొనవచ్చును.

ఐ. శ్రీరాములు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పంచాయతీ ఆఫీసు, పుత్తూరు.

### టెండరు నోటీసు

రాజమండ్రి మునిసిపాలిటీ

1958—59 సం. నకు దిగువ తెల్పిన అయిటములు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 1—3—58 తేదీ సా. 4—30 గం. లోపున ఈ ఆఫీసులో దిగువ సంతకముదారుకు చేరునట్లు కోరబడుచున్నవి. అవి కమిషనరుగారిచే ఆదే రోజు సా. 4—45 గంటలకు వారి ఆఫీసులో హాజరు కాదలచి వచ్చియుండు వారి సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు, ఇతర వివరములు ఒక్కొక్క అయిటమునకు ఎదుట తెల్పబడియుండు ఫీజు చెల్లించి పని వేళలలో ఆఫీసునుండి పొందవచ్చును.

1. కిరసనాయిలు, మొబిల్ ఆయిలు వగైరా సప్లయి. టెండరు ఫారము ఖరీదు రు. 2/—
2. ఇళ్లకు నంబర్లు వేయుట. టెండరు ఫారము ఖరీదు రు. 1/—
3. ప్రింటింగు మరియు బైండింగు పని. టెండరు ఫారము ఖరీదు రు. 1/—

(సం) డి. విశ్వనాథరెడ్డి, కమిషనరు.

### ఫెర్రో అల్లాయ్సు కార్పొరేషన్

ఫెర్రో—మాంగనీస్ ప్లాంటుకొరకు 30,000 టన్నుల సున్నపురాయి వర్క్సు సైటు (గరివిడి) కు ఎఫ్. ఓ. ఆర్. గ సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. కావలసిన సరుకు వివరణ: 93·00% కు తక్కువ కాకుండా, గరిష్టము 4·00% సిలికాయును గల 95% కాల్షియం కార్బొనేట్ ($CaCO_3$) సరుకుల సైజు 1/2" నుండి 1.1/2" వరకు ఉండవలెను.

ప్రదేశము, సమీపపు రైల్వే స్టేషను వగైరా పూర్తి వివరములతోను, నమూనాలతోను టెండర్లు శ్రీ ఎం. ఎం. హుస్సేన్, ఇండస్ట్రియల్ సెక్రటరీ, ఫెర్రో ఎల్లాయ్సు కార్పొరేషన్ లిమిటెడ్, కోడూరు పోస్టు, గరివిడికి 1958 మార్చి 10 న కాని, ఆ లోపున కాని చేరవలెను. కవర్లమీద 'సున్నపు రాయికి టెండరు' అని మార్కు చేయవలెను. మైనింగ్ లీజు హోల్డర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

### టెండరు నోటీసు

కృష్ణా జిల్లాబోర్డు ఎలిమెంటరీ పాఠశాలలకు 1957—58 సం. లో ఫర్నిచరు, బోధనోపకరణములకుగాను సీలు వేయబడిన టెండర్లను చిలకలపూడి కృష్ణా జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు గారిచేగాని, వారిచేత అనుమతిపొందిన వారిచేగాని 25—2—58 తేదీ సా. 4 గంటల వరకు జిల్లాబోర్డు ఆఫీసులో తీసికొనబడును. టెండరు ఫారం వగైరాలను రు. 3.06 కట్టి ఆఫీసులో తీసుకొనవచ్చును. ఇతర సమాచారములు జిల్లా ఆఫీసులో పనిచేయు కాలమునందు తెలిసికొనవచ్చును. (సం)వి. ఎ. ఆదినారాయణరెడ్డి, పర్ స్పెషల్ ఆఫీసరు, కృష్ణా జిల్లాబోర్డు ఆఫీసు, చిలకలపూడి, 15—2—58.

### ప్రకటన

గుంటూరు జిల్లా, కారంచేడులో 16-2-58 నుండి శ్రీ ఎస్. నారాయణ బదులు శ్రీ మాచి లక్ష్మయ్య, కారంచేడు తన బాధ్యతమీద ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మకపుదారు ఏజంటుగా నియమింపబడెను.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, మద్రాసు.





డిక్టేటర్ ఆల్ ప్రూఫ్ వాచీలు

నెం. 258 10½. క్రోం స్టీల్‌బ్యాక్, సెంటర్ సెకండ్, 17 జూయల్స్ రు. 112/–
నెం. 259 10½. ఆల్ స్టీల్, సెంటర్ సెకండ్, 17 జూయల్స్ రు. 136/–
నెం. 260 10½. రోల్డుగోల్డు 20 మైక్రోన్స్‌స్టీల్‌బ్యాక్ ఫి/ఎస్ 17జూ రు. 136/–
నెం. 267 8¾. క్రోం స్టీల్ బ్యాక్, సెంటర్ సెకండ్, 17 జూయల్స్ రు. 122/–
నెం. 268 8¾. ఆల్ స్టీల్, సెంటర్ సెకండ్ 17 జూయల్స్ రు. 148/–
నెం. 269 8¾. రోల్డుగోల్డు 20 మైక్రోన్స్ స్టీల్‌బ్యాక్ సి/ఎస్ 17జూ రు. 148/–

పై మోడలు అన్నీ అదనంగా రు. 6/–లలో 21 జూయల్స్‌లో దొరకును

సుప్రసిద్ధ వాచి డీలర్ల వద్ద దొరకును. లేదా మాకు వ్రాయండి.

Sanghvi WATCH CO. 170, Hornby Road, Bombay-1. 47, Abdul Rehman St., Bombay-3. (Nua. 501).

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.






సరియైన ఆకారముగల టూత్ బ్రష్ పక్కగా శుభ్రపరచును - చాలకాలము వాడవచ్చును!

డిస్ట్రిబ్యూటర్లు: అసోసియేటెడ్ మర్కంటైల్ కార్పొరేషన్, పో.బా. నం. 1395, మద్రాసు-1






ఇండియాలో తయారు చేయువారు: ది హింద్ రేజర్ అండ్ బ్లేడ్ కంపెనీ,ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 18; సోల్‌డిస్ట్రిబ్యూటర్లు : జెఫ్రీ మేనర్స్ అండ్ కం. ప్రైవేట్ లి.,

# రాజ్యసభలో 74 స్థానాలకు ఎన్నిక

## మార్చి 24 వ తేదీన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—రాజ్యసభలోని ప్రస్తుత సభ్యులలో మూడింట ఒక వంతు మంది రాజ్యాంగంలోని 86 వ అధ్యాయం ప్రకారం 1958 ఏప్రిల్ 2 వ తేదీన రిటైరు కానున్నందున, ఖాళీ ఏర్పడే 74 స్థానాలకు ఎన్నికలు జరగాలని రాష్ట్రపతి ఆదేశించారు.

కాశ్మీరు మినహాగా మిగిలిన రాష్ట్ర శాసన సభ సభ్యులు పై ఖాళీలకు సభ్యులను 1958 మార్చి 24 తేదీన ఎన్నుకోవలసి వుంది. జమ్ము—కాశ్మీరు శాసన సభ సభ్యులు మార్చి 14 న ఎన్నుకుంటారు.

పై 74 స్థానాలు రాష్ట్రాల వారీగా యీ క్రింది విధంగా కేటాయించబడ్డాయి: ఆంధ్ర ప్రదేశ్‌కు 6 స్థానాలు, అస్సాంకు రెండు స్థానాలు, బీహారుకు 8 స్థానాలు, కేరళకు 3 స్థానాలు, మధ్యప్రదేశ్‌కు 6 స్థానాలు, మద్రాసుకు 6 స్థానాలు, మైసూరుకు 4 స్థానాలు, పంజాబుకు 4 స్థానాలు, రాజస్థాన్‌కు 4 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌కు 11 స్థానాలు, పశ్చిమ బెంగాల్‌కు 5 స్థానాలు, జమ్ము — కాశ్మీర్‌కు 2 స్థానాలు హిమాచలప్రదేశ్‌కు ఒక స్థానం.

నామినేషనులు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ ఫిబ్రవరి 27, పరిశీలన మార్చి 1, ఉపసంహరణ మార్చి 4, అవసరమైతే పోలింగ్ మార్చి 24.

ఎన్నికలు మార్చి 31 లో పూర్తి కావాలి. రాజ్యసభలోని స్థానాలు ప్రస్తుత సంఖ్య నామినేటు చేయబడిన వారితో సహా 232.

# పాఠశాలలలో గాంధీ తత్త్వబోధన

## ప్రసంగ కార్యక్రమానికి శ్రీ సయిద్దీన్ ప్రారంభోత్సవం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 17—గాంధీ తత్వాన్ని గురించి, మహాత్ముని జీవిత విధానాన్ని గురించి ఢిల్లీలోని పాఠశాలా విద్యార్థులకు తెలియచెప్పడానికి భారత ప్రభుత్వ విద్యా, వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వ శాఖ వరుసగా కొన్ని ప్రత్యేక ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నది. మహాత్మా గాంధీ మనుమరాలైన కుమారి మనుబెన్ గాంధీని కొన్ని ప్రసంగాలను న్యూఢిల్లీ పాఠశాలలలో ఇవ్వడానికి విద్యా మంత్రిత్వ శాఖ ఆహ్వానించింది. తొలి ప్రసంగానికి ఫిబ్రవరి 18 వ తేదీన కరోల్‌బాగ్‌లోని రాయ్ కేదార్‌నాథ్ గరల్స్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో భారత ప్రభుత్వ విద్యా సలహాదారు శ్రీ కె. జి. సయిద్దీన్ ప్రారంభోత్సవం చేస్తారు.

స్కూళ్లలోను, విశ్వవిద్యాలయాలలోను పాఠ్య విషయాలలో మహాత్మాగాంధీ బోధనలను చేర్చాలని అనేక మంది వద్దనుంచి సూచనలు వచ్చాయి. 1955 జనవరిలో జరిగిన కేంద్ర విద్యా సలహా సంఘం 22 వ సమావేశంలో ఈ సూచనలు తొలిసారిగా చర్చించబడ్డాయి. ఈ సమావేశం చేసిన సిఫారసుల మేరకు విద్యా సంస్థలలో గాంధీజీ సిద్ధాంతాల బోధనలను పెంపొందించడానికి అవసరమైన చర్యలను పరిశీలించడానికి ఒక ప్రవీణుల సంఘం నియమించబడింది. ఈ సంఘం 1955 ఆగస్టులో న్యూఢిల్లీలో సమావేశమై కార్యక్రమాన్ని రూపొందించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించింది. శ్రీ కాకాసాహెబ్ కలేల్కర్, డాక్టర్ జకీర్ హుస్సేన్, శ్రీ ప్యారీలాల్, శ్రీ జి. రామచంద్రన్, కే. కే. శ్రీ భరతన్ కుమారప్ప ఆ ఉపసంఘంలో సభ్యులు.

ఈ ఉపసంఘం అనేక సార్లు సమావేశమై ఈ క్రింది సిఫారసులను చేసింది.:

1. ముఖ్యమైన రంగాలలో గాంధీజీ చేసిన కృషిని వివరించే ప్రాథమిక, సెకండరీ విశ్వవిద్యాలయ స్థాయిలకు ఒక్కొక్కటి చొప్పున మూడు గ్రంథాలను తయారు చేయాలి.
2. విద్యా విషయాలను గురించి మహాత్ముని అభిప్రాయాలను వివరించే ఒక గ్రంథం హిందీ, ఇంగ్లీష్, ఇతర ప్రాంతీయ భాషలలో తయారు చేయాలి.
3. బేసిక్ ట్రెయినింగ్ కళాశాలలలోని అధ్యాపకులకు విద్యా విషయాలపై గాంధీజీ అభిప్రాయాలు, ఆయన చేసిన ప్రయోగాలను వివరించే గ్రంథాన్ని తయారు చేయాలి.
4. బాలలకు గాంధీమహాత్ముడు రచించిన లేఖలను గ్రంథ రూపంలో ప్రచురించాలి.
5. భారత దేశంలోని విద్యా సంస్థలన్నీ ప్రతి సంవత్సరం అక్టోబర్‌లో 'గాంధీజీ వారాన్ని' జరపాలి.
6. గాంధీజీ సిద్ధాంతాలను, జీవిత విధానాన్ని వివరించే ప్రసంగాలను కొన్ని విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయాలి.
7. గాంధీజీ సిద్ధాంతాలను భారతదేశంలోని అన్ని స్కూళ్లలోను ప్రవేశపెట్టడానికి కార్య విధానాన్ని రూపొందించాలి.

"విద్యా విషయాలలో గాంధీజీ అభిప్రాయాలు, ప్రయోగాలు" అనే గ్రంథాన్ని ప్రచురించడానికి ద్వితీయ ప్రణాళికలో 5 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి.

ఈ సిఫారసులను అమలుజరపడానికి భారత ప్రభుత్వం చర్యలను తీసుకుంటున్నది.

# జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడులకు నిర్ణీత విధానం

## రూపొందించబడగలదని లోకసభలో ప్రధాని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—

చాగ్లా కమిషన్ నివేదికపై లోకసభలో జరిగిన చర్చకు ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ, ఈ విషయమై సమగ్రంగా చర్చ జరగడం, అనేక విషయాలు చర్చించబడడం చాలా మంచిదన్నారు.

చర్చలో హోం మంత్రి పండిట్ గోవింద వల్లభ పంత్ పాల్గొన్న సందర్భంలో ఈ బేరం ఎంతమాత్రం గౌరవప్రదమైనది కాదన్నారు.

ప్రతిపక్షం సవరణను త్రోసిపుచ్చి ప్రధాని నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానాన్ని లోకసభ ఆమోదించినట్టు నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది.

చర్చకు ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ, ముంద్రా చాలా చెడ్డ వ్యక్తి యని, ఈ సంగతి ప్రభుత్వానికి, కార్పొరేషన్ అధికారులకు కూడా తెలుసునని, అలాంటి పక్షంలో అతనితో బేరం ఎలా తలపెట్టబడిందని అనేకమంది సభ్యులు ప్రశ్నించినారని, ఈ ప్రశ్నకు తను సమాధానమివ్వడానికి తను ప్రయత్నించగలనని ప్రధాని అన్నారు.

జీవిత భీమా కార్పొరేషన్ చేసిన బేరంలో అనేక లోపాలు కలవని, ఇలాంటి లోపాలు ఎలా వచ్చినవో తన కర్థం కావడం లేదని ప్రధాని అన్నారు.

తను ప్రతిపాదించిన తీర్మానం మొదటి భాగంలో ఈ బేరం అక్రమంగా జరిగిందన్న చాగ్లా కమిషన్ నివేదికతో ఏకీభవిస్తున్నట్టు స్పష్టంగా పేర్కొనబడిందని అన్నారు.

ముంద్రా మంచివాడు కానంతమాత్రంచేతనే ఆయనకు సంబంధించిన కంపెనీలతో గాని, ఆయనకు ఎక్కువ వాటాలు గల కంపెనీలతో కాని ఎలాంటి లావాదేవీలు ప్రభుత్వం జరపరాదనడానికి తగు కారణం కాజాలదని, ఇతర కారణాల వల్లనే చిక్కులు వచ్చిందని, ముంద్రాతో వ్యవహరిస్తున్నపుడు కొంచెం జాగ్రత్తగా వ్యవహరించి వుండవలసిందని ప్రధాని నెహ్రూ అన్నారు.

జెస్సప్స్ కంపెనీని ప్రభుత్వం వశపరచుకోవాలని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ డాంగే చేసిన వాదన పట్ల హర్షం వెలిబుచ్చుతూ, జెస్సప్స్, క్రూడ్డాక్ కంపెనీలు ఇండియాలోని ఉత్పత్తి కార్మాగారాలలో అత్యంత ప్రధానమైనవి కనుక, ద్వితీయ ప్రణాళిక అవసరాలను తీర్చడానికి అవి కృషి చేస్తున్నవి కనుక అవి చిన్నాభిన్నమై పోకుండా చూడ్డం మాత్రమేగాక, వాటిపై క్రమేపీ యాజమాన్యాన్ని స్వీకరించి, వాటిని జాతీయం చేయాలన్నారు.

వాటిని వెంటనే జాతీయం చేయవచ్చునని, అందుకు విశేషంగా నష్టపరిహారాన్ని చెల్లించవలసి రాగలదని, అంత మొత్తాన్ని ఇప్పుడు ప్రభుత్వం చెల్లించడం అసాధ్యమని అన్నారు.

వాటిపై ఎక్కువ అజమాయిషీని హస్తగతం చేసుకోవడం కూడా మరొక మార్గమని, ఈ కంపెనీలలో షేర్లు కొనాలనడానికి ఇదే ముఖ్యంగా దోహద మిచ్చి వుంటుందని, అయితే ధరలు సరసంగా వున్నదీ లేనిదీ ఇతర విషయాలను పరిశీలించవలసి వుంటుందని అన్నారు.

ముంద్రా చెడ్డ ప్రవర్తనను, ఆయనతో సంబంధం కలిగివున్న కంపెనీలకు జోడించి ఈ సమస్యను పరిశీలింపరాదని కూడా అన్నారు.

పెట్టుబడులకు ఒక విధాన మంటూ లేదని చేయబడిన విమర్శలను గురించి మాట్లాడుతూ, అసలు విధాన మంటూ లేనేలేదని, అయితే, స్పష్టంగాను, ఖచ్చితంగాను వుండాలని తాను కూడా సమ్మతిస్తున్నానని అన్నారు. నిజానికి ఈ సమస్య గురించి పరిశీలన విశేషంగా జరుగుతున్నదని, అది ఒక స్వరూపాన్ని పొందగలదని సూచించారు.

చాగ్లా కమిషన్ నివేదికలో సూచింపబడిన నప్పసూత్రాల సంగతి ప్రస్తావించి, సర్వ స్వతంత్ర ప్రతిపత్తిని కలిగివున్న కార్పొరేషన్ల వ్యవహారాలతో ప్రభుత్వం జోక్యం కలిగించుకొనరాదన్న మొదటి సూత్రాన్ని తాను పూర్తిగా ఆమోదిస్తున్నానని, అయితే కార్పొరేషన్లు అనుసరించదగు విధానాల ప్రాతిపదికలను ప్రభుత్వం, పార్లమెంట్ ఆమోదించి,నిర్ణయించాలని అన్నారు.

కార్పొరేషన్ చెయిర్మన్ నియామకానికి సంబంధించిన రెండవ సూత్రాన్ని తాను ఆమోదించేదీ లేనిదీ వెంటనే తాను చెప్పజాలనని ప్రధాని అన్నారు.

సివిల్ సర్వీసుల నుంచి కార్పొరేషన్‌కు ఎగ్జిక్యూటివ్ అధికారులు నియమించబడినపుడు, వారు కార్పొరేషన్ పట్లనే భక్తి విశ్వాసాలతో వ్యవహరించాలని గాని, తమకన్నా సీనియర్లు అయిన ప్రభుత్వోద్యోగుల పట్ల—విశ్వాసంతో వ్యవహరించరాదని చాగ్లా కమిషన్‌లో పేర్కొనబడిన మూడవ సిఫారసులను తాను పూర్తిగా ఆమోదించగల నన్నారు.

అలాంటి అధికారులకు ప్రభుత్వం ఏమైనా సూచనలు చేస్తే, అవి వ్రాతపూర్వకం గానే వుండాలి గాని, మూజువాణిగా వుండరాదన్న సిఫారసుతో కూడా ఏకీభవిస్తున్నా నన్నారు.

మంత్రికి వ్యక్తిగతంగా ఏమీ తెలియకపోయినప్పటికీ, విధానానికి సంబంధించిన బాధ్యత మంత్రిదేనన్న సూత్రం సర్వదా వుండవేవున్నదని, ప్రత్యేక పరిస్థితులలో తప్ప, సిద్ధాంతం గాని, విధానం గాని మంత్రికి తెలిసివుంటే, దానికి ఆయనయే బాధ్యుడు కాగలడని, అయితే, ఇదే అంత ముఖ్యమైన విషయంగా పరిగణించబడరాదని, వాస్తవ పరిస్థితులను బట్టి బాధ్యత నిర్ణయించాబడాలని ప్రధాని అన్నారు.

జీవిత భీమా కార్పొరేషన్ నిధులు భీమాదార్ల ప్రయోజనాలకై మాత్రమే వినియోగించబడాలని గాని, ఇతరత్రా వినియోగించబడరాదని చాగ్లా కమిషన్ చేసిన నాల్గవ సిఫారసు గురించి ముచ్చటిస్తూ, అలాంటి నిధులు సర్వదా దేశశ్రేయస్సుకు మాత్రమే వినియోగించబడగలవని తను ఇప్పుడే హామీ నివ్వగలనన్నారు. ఇంత పెద్ద మొత్తాలతో వ్యవహరిస్తున్నప్పుడు ఇంతకు మించి వేరొక విధంగా వ్యవహరించడానికి అవకాశమే లేదని కూడా ఆయన అన్నారు.

తన దిగువ ఉద్యోగులు చేసిన పనికివుండే బాధ్యతను మంత్రి వహించాలన్న అయిదవ సూత్రం గురించి మాట్లాడుతూ ఇది మొత్తంమీద బాగానే వున్నప్పటికీ,, ఇది నూటికి నూరు పాళ్లు మంచిదా కాదా అన్న విషయమై తనకు సందేహంగా వున్న దన్నారు.

కార్పొరేషన్ చట్టంలోని 27—ఎ సెక్షన్‌ను వెంటనే అమలుజరపాలన్న ఆరవ సూత్రాన్ని గురించి ముచ్చటిస్తూ కార్పొరేషన్ అవతరించగానే చేసిన మొదటి పనులలో ఈ సెక్షన్‌ను కొంతవరకు సవరించి అమలుజరపడమే నన్నారు.

ముంద్రాతో జరిగిన బేరంలో ఈ సెక్షన్ ప్రకారం వ్యవహరించలేదని తాను అంగీకరిస్తున్నానని చెబుతూ, కంపెనీ కనుక మంచిదైతే ఆ సెక్షన్‌లో పేర్కొన్నట్లు నూటికి ఐదు వంతులకు మించి ఏ కంపెనీలో నైనా వాటాలను కార్పొరేషన్ ఎందుకు ఖరీదు చేయరాదో తనకు అర్థం కావడం లేదన్నారు.

ఈ సందర్భంలోనే ప్రధాని ఇంకా ఇలా అన్నారు:

"ఇదే కాదు. కంపెనీ మంచిదైతే దానిలో నూటికి 15 వాటాల కంటే ఎక్కువ వాటాలను ఖరీదు చేయకుండా జీవిత భీమా కార్పొరేషన్‌ను ఎందుకు నిరోధించా లన్నారు. ఉదాహరణకు—జెస్సప్స్‌లో ఎక్కువ షేర్లు ఎందుకు ఖరీదు చేయరాదు? ఇదేమంత సరసమైన వాదంగా కనుపించడం లేదు.

జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడుల విధానం స్పష్టంగా నిర్ణయించబడాలని ఆమోదిస్తూ, విధానం తు. చ. తప్పకుండా అనుసరించబడవలెనని నిర్దేశించబడరాదని సూచిస్తూ, ఏమైనప్పటికీ త్వరలోనే ఏ విధానాన్ని ప్రభుత్వం తయారుచేసి, పార్లమెంట్ కోరితే ఈ పార్లమెంటులో చర్చించి కూడా నిర్ణయించగలమన్నారు.

ఇక తన తీర్మానంలో గల రెండవ భాగం ఈ వ్యవహారంతో సంబంధం కలిగివున్న అధికారులతో వ్యవహరించడానికి సంబంధించినదని వారి ఎడతను గురించి కూడా సక్రమంగా విచారించవలసి వున్నదని ప్రధాని అన్నారు.

కార్పొరేషన్లకు పరిపూర్ణమైన స్వేచ్ఛ లేదన్నది యదార్థమేనని, ప్రారంభ దశలో వాటికి ప్రభుత్వం సహాయం చేయడం అవసరమని భావించబడిందని ప్రధాని అన్నారు.

కార్పొరేషన్ వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం కలిగించుకుంటున్నదన్న దానిని వాటికి సహాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్న దృష్టితో పరిశీలించవలసి వుంటుందని, పెద్ద సమస్యలు ఉత్పన్నమైనపుడు జీవిత భీమా కార్పొరేషన్ వంటివానిని వాటి ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడానికి వదలివేయరాదని అన్నారు.

ప్రభుత్వశాఖ కార్యదర్శి, కార్పొరేషన్ చెయిర్మన్ ఒకరేకాకూడదన్న దానితో తాను ఏకీభవించగలనని, ప్రధాని అన్నారు.

ప్రత్యేకంగా ఎకనమిక్ సర్వీసులు, స్టాటిస్టికల్ సర్వీసులు వుండాలని నిర్ణయించబడిందని కూడా ప్రధాని వెల్లడించారు.

తర్వాత తన తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ప్రధాని నెహ్రూ ప్రసంగాన్ని ముగించగా, ఈ తీర్మానం ఆమోదించబడింది.

నేటి చర్చలలో ఫిరోజుగాంధి, హీరేన్ ముఖర్జీ, అశోక్ మెహతాల ప్రసంగాలను నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది.

ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ మాట్లాడిన అనంతరం ఇండియా ప్రభుత్వం న్యాయశాఖా మంత్రి శ్రీ ఎం. కె. సేన్ మాట్లాడుతూ, హరిదాస్ ముంద్రాకు తాను న్యాయవాదిగా ఎన్నడూ వ్యవహరించలేదని, కలకత్తా హైకోర్టులో ముంద్రా తరపున తా నెన్నడూ వాదించలేదని అన్నారు.

1954 లో మొదటిసారిగా తాను శ్రీ ముంద్రాను కలుసుకొన్నానని, 1956 లో జెస్సప్స్ కంపెనీలో పెద్ద సమ్మెలు జరిగే ప్రమాదంఅసన్నమైనపుడు రెండవసారి ముంద్రా తనను కలుసుకున్నాడని, అప్పుడు తను జోక్యం కలిగించుకొని ఆ సమ్మెను నివారించినానని శ్రీ సేన్ అన్నారు. 1956 ఆగస్టులో జెస్సప్స్ కంపెనీలో డైరెక్టర్‌గా తాను నియమించబడినానని, మంత్రి పదవిని స్వీకరించగానే ఆ పదవికి రాజీనామా చేసినానని శ్రీ సేన్ అన్నారు.

చర్చలో హోం శాఖా మంత్రి పండిట్ పంత్ జోక్యం కలిగించుకొని మాట్లాడుతూ శ్రీ టి. టి. కృష్ణమాచారికి ఇలా జోహారు లర్పించారు.

"మంచి తెలివితేటలు, శక్తి సామర్థ్యాలు కలిగివున్న సహచరుడు వెళ్లిపోయినాడని నేను చాలా విచారిస్తున్నాను. దేశానికి ఆయన సేవ లభించే అవకాశం పోయినందుకు చాలా విచారిస్తున్నాను.

"ఇలాంటి పరిస్థితులలో ఎంతో ఉదాత్తంగా చర్చ జరగవలసివుండగా, కొంతమంది సందర్భశుద్ధి లేకుండా ఏమేమో మాట్లాడుతూ, ప్రజాజీవితంలో అమిత గౌరవ ప్రపత్తులు పొందిన వారిపై అనేక ఆరోపణలు చేశారు.

"కొంతమంది సభ్యులు ఈ రిపోర్టు తమ కృషి ఫలితమేనని అనుకుంటున్నట్టున్నారు. డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ కార్పొరేషన్ నిధుల వినియోగం గురించి ప్రశ్న అడిగిన లగాయతు, చాగ్లా కమిషన్ నివేదికపై చర్చ వరకు జరిగినదంతా మన దేశంలో ప్రజాస్వామికాభ్యుదయానికి అత్యంత ప్రధానమైనదని, మన దేశ ప్రజాస్వామిక చరిత్రలో అతి ముఖ్యమైనదని నేను వప్పుకుంటున్నాను. ఇందుకు కాంగ్రెసు పార్టీ సభ్యులు మాత్రమే బాధ్యులు. ఇతర పార్టీల వారికి ఎంతమాత్రం సంబంధం లేనే లేదు. ప్రజా సంస్థలకు సంబంధించిన వ్యవహారాలలో ఏమైనా లోపం వున్నదని అనుకున్నపుడల్లా కాంగ్రెసు పార్టీ సభ్యులు పార్టీ శ్రేయస్సు కంటే దేశ శ్రేయస్సు ప్రధానమని భావించి వ్యవహరిస్తున్నారు."

చర్చలో ప్రభుత్వం ఆర్థిక విధానాల సంగతి ప్రస్తావించబడిందని వివరించి, చాగ్లా కమిషన్ విచారణకు, ప్రభుత్వం ఆర్థిక విధానాలకు ఏ మాత్రం సంబంధం లేనేలేదని ప్రధాని నెహ్రూ లోగడ చెప్పివున్న విషయాన్ని పండిట్ పంత్ ఉదాహరించారు. కమిషన్ కేవలం ఈ ఒక్క కేసును మాత్రమే విచారించాలని నిర్దేశించబడిందని, [illegible] తస్సారు.

ఈ కేసుకు సంబంధించినంతవరకు ప్రయివేట్ పారిశ్రామిక రంగంగాని, పబ్లిక్ పారిశ్రామిక రంగం గాని అభినందించుకోవలసిన అవసరమేమీ లేదన్నారు. కాంగ్రెసు పార్టీ ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహించదలచిందని, అందుచేతనే ప్రయివేట్ పారిశ్రామికులకు ఎక్కువగా ధనాన్ని సమకూర్చి పెట్టడానికి ప్రయత్నించడం జరుగుతున్నదని కొందరు సభ్యులు చేసిన విమర్శల గురించి ప్రస్తావించి పండిట్ పంత్ ఇలా అన్నారు.

"ప్రభుత్వం ఇటీవలనే తీసుకున్న చర్యలను సైతం సభ్యులు ఇంతలోనే మరిచిపోగలరని నే నెన్నడూ అనుకోలేదు. ప్రపంచం లోని ఏ దేశంలో నైనా సంపదల పైన, ఖర్చుల పైన పన్ను లున్నవా? కంపెనీలు వాటాదార్లకు పంచే లాభాల పైన, బోనస్‌ల పైన పన్నులు విధర్గం పైన ప్రభుత్వం ఎంతమాత్రం అభిమానంతో వ్యవహరించడం లేదని నిరూపించవా? గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సభవారు ఆమోదించిన చట్టాల అంతర్యమేమిటి?"

చాగ్లా కమిషన్ నివేదికను గురించి పండిట్ పంత్ ముచ్చటిస్తూ జీవిత భీమా కార్పొరేషన్ స్వతంత్రమైన సంస్థ యని, దాని వ్యవహారాలపై ప్రభుత్వానికి ఎంతమాత్రం బాధ్యతలేదని ముందు గుర్తుంచుకోవడం మంచిదన్నారు. ఎవరైనా ఎప్పుడైనా ఒక సూత్రాన్ని ఆమోదించివుంటే, దానికి సంబంధించిన వివరాలన్నింటినీ వారు ఆమోదించినట్టు కానేకాదని కూడా అన్నారు.

చాగ్లా కమిషన్ వంటివానిచేత విచారణ జరిపించేటప్పుడు అనుసరించవలసిన విధానాన్ని గురించి నిర్ణీతమైన పద్ధతి వుండాలని తన అభిప్రాయంగా చెబుతూ, మన దేశంలో ఎదురైన క్లిష్ట పరిస్థితి వంటిదే బ్రిటన్‌లో కూడా కలిగిందని, మొదటిసారిగా ఇలాంటి విచారణను జరిపించిన మనకు ఇలాంటి కమిషన్‌లు అనుసరించడానికి నిర్ణీతమైన కార్యక్రమం వుండిరీరాలని అనిపించడంలో ఆశ్చర్యమేమీ లేదని అన్నారు.

మంత్రికి గల బాధ్యతలను గురించి ప్రసంగిస్తూ, ఈ సంగతి ఇంగ్లండులోను, చాగ్లా కమిషన్ విచారణ సందర్భంలోను పదే పదే చర్చించబడిందని, ఇందును గురించి నిర్దిష్టంగా ఏమైనా చెప్పడం కష్టమేనని హోంమంత్రి అన్నారు. మంత్రికి ఎలాంటి విషయం తెలియదని, ఆయనను నిందించడానికి ఎంతమాత్రం అవకాశం లేదని స్పష్టంగాతేలిన వ్యవహారాలలో తప్ప, ఇతరత్రా విమర్శకు గురికాగల అన్ని చర్యలకు మంత్రియే బాధ్యత వహించాలన్న అభిప్రాయంతో తను ఏకీభవించగలనన్నారు. ఈ విషయంలో కొంత కట్టడి వుండడమే మంచిదని కూడా ఆయన అన్నారు.

ప్రపంచం లోని ఏ దేశం లోని ఉద్యోగులతో నైనా ఇండియాలోని సివిల్ సర్వీసులు దీటు రాగలవని, మొత్తంమీద వారి విజ్ఞతను పార్లమెంట్ గుర్తించిందని వారు తెలుసుకోవాలని, వారు దేశభక్తి ప్రతిభలతో, విశ్వాసంగా శక్తి వంచన లేకుండా పనిచేయగలరని అన్నారు.

అనంతరం శ్రీ అశోక్ మెహతా (ప్రజా సోష లిస్టు—బొంబాయి) మాట్లాడుతూ, జస్టిస్ చాగ్లాకు, అటార్నీ జనరల్ శ్రీ సెటల్వాడ్‌కు జోహారు లర్పించారు. నిజాన్ని తెలుసుకోవాలన్న దీక్షతోనే వారు వ్యవహరించారని శ్రీ మెహతా అన్నారు.

చాగ్లా కమిషన్ విచారణలో అత్యున్నత స్థానాలలో వున్నవారు పూర్తిగా అసమర్థ లని తేలిందని చెబుతూ, ఇంతవరకు కార్పొరేషన్ పెట్టిన పెట్టుబడి లన్నింటి గురించి సమగ్రంగా విచారణ జరగాలన్నారు. ప్రధాని ఇలాంటి విచారణను జరిపించి, సమగ్రనివేదికను సభవారి ముందు వుంచాలని, అలా జరగని పెట్టుబడులన్నీ సవ్యంగా వున్నవన్న అభిప్రాయం సభ్యులకు కలదని అన్నారు.

అటార్నీ జనరల్ వాదాన్ని జాగ్రత్తగా ప్రధాని పరిశీలించి, కొందరు అధికారులపై ఆయన చేసిన విమర్శలను జాగ్రత్తగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తూ ఆయన వాదనను పూర్తిగా పరిశీలిస్తే ఉద్యోగులు పూర్తిగా వ్యవహరించింది బాగా తెలియగలదన్నారు.

జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడుల విషయంలో ఇలాంటి అవకతవకలు జరగడానికి నిర్ణీత విధానం లేక పోవడమే కారణమని తేలిందని అన్నారు. ప్రస్తుతం ఆర్థిక శాఖను నిర్వహిస్తున్న ప్రధాని కార్పొరేషన్ పెట్టుబడులని, కార్పొరేషన్ల పెట్టుబడులకు నిర్ణయమైన ఒక విధానాన్ని రూపొందించాలని, కార్పొరేషన్ల స్వతంత్రాధికారాల సంగతి పరిశీలించడానికి సమర్థులైన ఒక బృందాన్ని నియమించాలని అన్నారు.

తర్వాత ప్రధాని నెహ్రూ పైన పేర్కొన బడినట్టుగా సమాధాన మిచ్చారు.

# రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం

## ఋణ పరిష్కార మార్గాలపై ఢిల్లీ, బాన్‌ల మధ్య సమాధానం

బాన్, ఫిబ్రవరి 19—రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ఇండియా ఇవ్వతేలిన అప్పు పరిష్కార మార్గాలను గురించి ఇండియా ప్రతినిధి వర్గానికి, పశ్చిమ జర్మనీ ఆర్థిక మంత్రిత్వ శాఖ రాయబార వర్గానికి మధ్య జరిగిన సంభాషణలలో సమాధానం కుదిరిందని ఇక్కడి ఇండియా రాయబారి కార్యాలయం ప్రతినిధి నేడు అన్నాడు.

క్రుప్స్ కంపెనీ సహా కొన్ని పశ్చిమ జర్మన్ కంపెనీలు రూర్కేలా వద్ద నిర్మిస్తున్న ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో 60 కోట్ల మార్కులు (సుమారు 5 కోట్ల స్టర్లింగు) ఇండియా పశ్చిమ జర్మనీకి ఇవ్వవలసి వుంది. ఈ సంవత్సరంలో చెల్లించబడవలసివున్న ఈ మొత్తం ఇప్పుడు 1960 సంవత్సరాంతంలోగా చెల్లించబడుతుంది. అంటే పశ్చిమ జర్మనీ మూడేళ్ల గడువిచ్చినదన్నమాట.

కర్నూలు, ఫిబ్రవరి 20—1957 అక్టోబర్‌లో జరిగిన టైప్‌రైటింగ్ పరీక్షలకు సంబంధించిన ఓరల్, ప్రాక్టికల్ పరీక్షలు 1958 ఫిబ్రవరి 24 వ తేదీనుంచి 28 వ తేదీ వరకు బదులు మార్చి 10 వ తేదీనుంచి 14 వ తేదీ వరకు నిర్వహింపబడగలవు. 1958 ఏప్రిల్ పరీక్షలకు హాజరు కాగోరే అభ్యర్థులకు దరఖాస్తులను పంపడానికి వ్యవధి ఇవ్వబడగలదు.

# సెకండరీ పాఠశాలలలో నిర్బంధంగా సంస్కృతబోధ

## త్రిభాషా బోధన పథకంలో మార్పులకు కూడా చటర్జీ కమిషన్ సిఫార్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—

దేశంలో సంస్కృత భాషా బోధనను గురించి పరిశీలించడానికి శ్రీ సునీతి కుమార్ చటర్జీ చెయిర్మన్‌గా నియమించబడిన కమిషన్ సంస్కృత భాషా బోధనకయ్యే వ్యయంతోను విద్యార్థుల సంఖ్యతోను ప్రసక్తి లేకుండా. దేశంలోని అన్ని సెకెండరీ పాఠశాలలలోను సంస్కృత భాషను నిర్బంధంగా బోధించడానికి అవకాశం కల్పించాలని ఈ దృష్టితో ప్రభుత్వపు త్రిభాషా బోధన పథకంలో మార్పులు చేయాలని సిఫార్సు చేసింది.

నేడు రాజ్యసభలో శ్రీ అమోలక్ చంద్ అడిగిన ప్రశ్నకు విద్యాశాఖ డిప్యూటీ మంత్రి డాక్టర్ శ్రీ కె. ఎల్. శ్రీమాలి సమాధానంగా చటర్జీ కమిషన్ సిఫార్సుల సారాంశాన్ని సభవారికి అందజేశారు.

ఈ కమిషన్ సిఫార్సుల సారాంశ మిది:—

సెకెండరీ పాఠశాలలలో భారతీయ విద్యార్థులందరికీ మూడు భాషలు—(1) మాతృ భాష (లేక ప్రాంతీయ భాష), (2) ఇంగ్లీషు, (3) సంస్కృతం (లేక కొన్ని ప్రత్యేక పరిస్థితులలో సంస్కృతంతో సమానమైన అరబ్బీ, పార్సీ, ప్రాచీన, తమిళ, లాటిన్, గ్రీక్ మున్నగునవి. నేర్పబడాలి.

హిందీని అఖిల భారత ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశించదలచిన వారికి కాలేజి స్థాయిలో నేర్పాలి. ఒకవేళ సెకెండరీ పాఠశాలలలో హిందీని నేర్పవలసివస్తే, మేము సిఫార్సు చేసిన త్రిభాషా బోధక పథకాన్ని ఇంగ్లీషుకు ప్రత్యామ్నాయంగా హిందీని గాని, హిందీ మాతృభాషగాగల ప్రాంతాలలో మరొక భారతీయ భాషను దక్షిణ భారత భాష అయితే ఉత్తమం—బోధించబడంలో సవరించుకోవాలి.

హిందీకి అవకాశమిచ్చే ఏ పథకంలోగాని, సంస్కృతానికి ప్రత్యామ్నాయంగా మాత్రం దానిని ఏర్పాటు చేయరాదు.

### విద్యా విధానం

పాఠశాలలలో భాషా బోధన పద్ధతిని చటర్జీ కమిషన్ కింద పేర్కొన్న విధంగా సూచించింది:

(1) 1—5 తరగతులు: మాతృభాష విధిగా, కంగా పాఠ్యేతర విషయంగా సంస్కృతాను భాషితాలు మున్నగు పాఠాలు (2) 6 వ తరగతి: మాతృభాష, ఇంగ్లీషు మునుపటిలాగే పాఠ్యేతర విషయంగా సంస్కృతాను భాషితాలు (3) 7—11 తరగతులు: మాతృభాష (తగ్గింపుతో) ఇంగ్లీషు, సంస్కృతం. పాఠశాల సాయిలో హిందీని నాల్గవ భాషగా చదివించి బరువు మోపడం వాంఛనీయం కాదు. మాతృభాష, సంస్కృత భాషల జ్ఞానం పునాదిపై కాలేజి స్థాయిలో హిందీని నేర్పితే పుష్కలము ఫలితా లుండగలవు.

త్రిభాషా బోధన పథకం—అంటే మాతృభాష, ఇంగ్లీషు, సంస్కృతం లేక ప్రత్యామ్నాయ విధకం—మాతృభాష, హిందీ లేక మరొక నవీన భారతీయ భాష. సంస్కృతం—పెద్దదటి దిశ దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఆచరణ సాధ్యంకాకపోతే, రెండవ ప్రత్యామ్నాయంగా నాలుగు భాషల విధకాన్ని—మాతృభాష, ఇంగ్లీషు, హిందీ (లేక మరొక నవీన భారతీయ భాష) సంస్కృతం—కమిషన్ సిఫార్సు చేస్తున్నది.

### మూడవ ప్రత్యామ్నాయం

మూడవ ప్రత్యామ్నాయంగా చతుర్భాషా బోధన పథకాన్ని మాతృభాషా గానీ, హిందీ గానీ, రెండుగానీ వున్న కాంపోసిట్ కోర్సులో మాతృభాష, ఇంగ్లీషు, హిందీ సంస్కృతం—కొన్ని పరిస్థితులలో ఆచరణలో పెట్టడం ఉచితం. అంటే (1) ఒక్క దశలో అలాటి కంపోజిట్ కోర్సు మాతృభాష స్థానే నిర్బంధ పఠనీయంగా కావాలి. (2) కోర్సు ఐదు సంవత్సరాలకు తగ్గరాదు. (3) ఈ కోర్సులో రెండు భాషలకూ సమాన ప్రాధాన్య ముండాలి. పై తరగతులలో సంస్కృతానికి ప్రాధాన్య ముండాలి. కంపోసిట్ కోర్సులో ప్రతి భాషలోను ఉత్తీర్ణత విధాయకంగా వుండాలి.

నాలుగు భాషలను (మాతృభాష, సంస్కృతం, ఇంగ్లీషు, హిందీ లేక హిందీ మాతృభాషగాగల వారికి నవీన భారతీయ భాష) మాతృభాషలోని పెద్ద కోర్సులో తగ్గిస్తే, రెండు భాషల బోధనా ఒకేమారు ప్రారంభించక అంచెలవారీగా ఏర్పరిస్తే, హిందీ, ఇంగ్లీషు భాషలు ప్రావీణ్యం గడించడానికి అవసరమైన విషయాలుగా భావించే పక్షంలో—నాలుగు భాషలు నేర్పడం—ఎలాటి బరువు కాదని కమిషన్ భావిస్తున్నది.

అనూచానంగా వైదాయసిద్ధంగా వస్తున్న సంస్కృత పాఠశాల పద్ధతిని ఇతర హైస్కూళ్లు, కాలేజీలలాగే పరిగణించి రక్షించాలి. కాని, పాఠశాల పద్ధతిని, విశ్వవిద్యాలయ పద్ధతిని బలవంతంగా ఏకంచేయడం వివేకంకాదు. సంప్రదాయసిద్ధమైన సంస్కృతాధ్యాయనం అభివృద్ధికి వివిధ ప్రాంతాలలో ప్రత్యేక సంస్కృత విశ్వవిద్యాలయాలు స్థాపించాలి. కాని, అంతమాత్రాన ఈ సంస్కృత విశ్వవిద్యాలయాలు నేటి విశ్వవిద్యాలయాల్లో ఆధునిక పద్ధతులపై సంస్కృత బోధనకు అడ్డుతగులరాదు.

# విపణివీథి

## నవరసు రేటు

మద్రాసు ఫిబ్రవరి 21—

| | రు. అ. పై. |
|---|---|
| నవరం చిల్లరధర | 72 0-0 |
| పాట్లా బంగారం | 113-10-0 |
| మూసా బంగారం | 112- 4-0 |
| వెండి 100 తులాలు | 195- 8-0 |
| వెండి తులం 1-కి | 2-0-0 |

## వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 145-0-0

మొత్తం వెల రెడీ బేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

| | |
|---|---|
| 3% ఎస్. ఎస్. ఎ. రెడీ (వస్తుతోసహా) | 297·00 |
| ఆముదం 500 తిరుపత్తూరు | 315·00 |
| సేలం "తామరహంస" (37½) | 27·00 |

కొబ్బరినూనె 37½ పౌండ్

| | |
|---|---|
| ఏం. ఎస్. బ్రేండ్ | 38·00 |
| రాజా బేండ్ | 37 75 |
| ఆరోన్ బ్రేండ్ | 37·25 |

పంచదార

(సేల్స్‌టాక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 108 00 |
| ఉయ్యూరు | రు. 107·00 |
| కాన్పూర్ | రు. 106·50 |

## న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 20—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.00 |
| నేటి క్లోజింగ్ .... | 35.12 |

## బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 21—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 192- 7-0 |
| పాట్లా బంగారం | 111-14-0 |
| నవరసు | 71- 4-0 |

## కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 21—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 188·37 |
| మైసూరు బంగారం రెడీ | 112·50 |
| నవరసు | 73·25 |

1958 ఫిబ్రవరి 22, శనివారం

హేమలంబనామ సంవత్సర

ఫాల్గుణ శుద్ధ చవితి

చవితి పూర్తిగా

ఉత్తరాభాద్ర ఉ॥ 6-12 గంటలవరకు

వర్జ్యం. రా॥ 8-15 నుంచి 10-5 గం॥వరకు




Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 20 — సంచిక : 8
10 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
23-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

80/281

**"38 ఏళ్లనాటి సాహచర్యం నేటితో సరి అన్న మాటేనా!" - రాజేన్‌బాబు పరితాపం**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భౌతిక దేహాన్ని సూర్యాస్తమయానికి ఉదయం 6 గంటలకు వచ్చిన ప్రెసిడెంట్ ప్రసాద్ 45 నిమిషాలు అక్కడ వున్నారు. అందరి కంటె ముందుగా ఆజాద్ భౌతిక దేహాన్ని పూలమాల వుంచింది ఆయనే. వివారగ్రస్తుడైన రాజేన్‌బాబు నోటివెంట మాట రాలేదు. "38 ఏళ్లనాటి సహచర్యం నేటితో సరి అన్న మాటేనా" అని అంటూ కేక బయటకు వేసి కోయారు. కాని కదలలేక పోయారు. ఇంతలో ఆయన అంగరక్షకులు చేయూత నిచ్చి మెల్లిగా కారుదగ్గరకు ఆయనను తీసికొని వెళ్లారు.

# అబుల్ కలాం ఆజాద్ అస్తమయం

## మహా విద్వాంసుడు, మహావక్త, స్వాతంత్ర్య సమర అతిరథుడు, రాజనీతిజ్ఞుడు

## పక్షవాత వ్యాధిగ్రస్తుడై శుక్రవారం రాత్రి 2-15 గంటలకు కాలధర్మం

### ఆసేతు శీతనగం విషాద చ్ఛాయలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

ఇండియా విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ నేటి తెల్లవారు జామున 2.15 గంటలకు స్వగృహంలో అస్తమించారు. ఆయన వయస్సు 69 ఏళ్లు.

బుధవారం నాటి ఉదయం ఆకస్మికంగా పక్షవాతం సంభవించి నప్పటినుంచి తుదివరకు మౌలానా ఆజాద్‌కు తిరిగి స్పృహ రాలేదు.

మౌలానా ఆజాద్‌కు జబ్బు చేసినట్టు వార్త వ్యాపించినప్పటినుంచి రాజధాని నగరమంతటా విషాదచ్ఛాయలు అలముకొన్నవి.

మౌలానా సాహెబ్ కుడిపార్శ్వం పక్షవాతంతో పూర్తిగా దెబ్బతిన్నది. ఈ జబ్బు చేసినప్పటి నుంచి తుదివరకు కూడా ఆయనకు ప్రాణ వాయువును యిస్తూనే వున్నారు.

మౌలానా కన్ను మూసినప్పుడు, ఆయన మేనల్లుడు శ్రీ నూరుద్దీన్, ఆయన ఇద్దరు కార్యదర్శులు, కాశ్మీర్ ప్రధాని బక్షి ఘులాం మహమ్మద్, డాక్టర్ సయ్యద్ మహమ్మద్, డాక్టర్ మౌలానా హిఫ్‌జూర్ రహ్మాన్, శ్రీ మహావీర్ త్యాగి ఆయన వెంట వున్నారు.

మౌలానా కన్ను మూసినట్టు తెలియడంతోనే అందరికంటె ముందుగా ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఆయన గృహానికి వెళ్ళారు. అంతకు కొద్ది గంటలు ముందు వరకు మౌలానా సాహెబ్ వెంటవుండి యింటికి వెళ్ళిన ప్రధాని నెహ్రూ ఈ దారుణ వార్త విన్నంతనే తిరిగి హుటాహుటిని ఆయన గృహానికి వెళ్ళారు.

తరువాత, వైస్—ప్రెసిడెంట్ తనకు అత్యంత ఆప్తుడునిగా, సోదరునిగా పరిగణించుకుంటున్న మౌలానా ఆజాద్ కన్నుమూసినందుకు శ్రీ నెహ్రూ ఆయన శయ్యవెంట నిలబడి పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోవ లేక పోయారు. డాక్టర్ రాధాకృష్ణన్, హోంమంత్రి పండిట్ పంత్, డాక్టర్ సంపూర్ణానంద్ కూడా అక్కడకు వెళ్ళారు.

మౌలానా ఆజాద్ భౌతికదేహం అందరు వచ్చి తుది దర్శనం చేసుకొని ఆయనపట్ల తమ ప్రేమ గౌరవాలను వ్యక్తం చేసుకోడానికి అనువుగా నేటి మధ్యాహ్నం 12 గంటలవరకు ఆయన గృహంలోనే ప్రభుత్వ లాంఛనాలతో వుంచబడుతుంది. అంతట ఆయన భౌతిక దేహాన్ని అక్కడనుంచి ఇండియా గేట్, హార్డింజ్ యావెన్యూ, దర్యాగంజ్, ఫైజ్ బజార్, ఎర్విన్ రోడ్ల గుండా పూరేగింపుగా మధ్యాహ్నం రెండు గంటలకు పెరేడ్ గ్రౌండ్‌కు తీసుకు వెడతారు. అక్కడే సమాధి చేస్తారు.

నేటినుంచి ఏడు రోజులవరకు ప్రభుత్వ సంతాప దినాలుగా పరిగణించాలని ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. నేడు (శనివారం) ప్రభుత్వ కార్యాలయాలకు, ఇతర సంస్థలకు సెలవు దినంగా ప్రకటించబడింది కూడా. సంతాప దినాలలో ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకం ధ్వజానికి సగానికి దింపి వుంచబడుతుంది.

నేడు వెల్లడి బోర్డరుతో ప్రచురించబడిన అసాధారణ గెజెట్‌లో ఇండియా ప్రభుత్వం ఇలా పేర్కొన్నది: "ఫిబ్రవరి 22 వ తేదీ శనివారం తెల్లవారుజామున 2—15 గంటలకు న్యూ ఢిల్లీలో యూనియన్ విద్యామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అస్తమించినట్టు ఇండియా ప్రభుత్వం అమిత దుఃఖంతో ప్రకటిస్తున్నది:

మౌలానా ఆజాద్‌కు సుస్తీగావున్న ఈ మూడు రోజులు ఆయనకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌తోసహా సొమ్మండుగురు వైద్య ప్రముఖులు కలిసి చికిత్స చేశారు.

డాక్టర్ రాయ్ కలకత్తానుంచి విమానంలో ఢిల్లీ వచ్చి బుధవారంనాటి రాత్రి, గురువారం నాటి ఉదయం మౌలానా ఆజాద్‌ను పరీక్షించి కలకత్తాకు తిరిగి వెళ్ళారు. ఆయన తిరిగి నిన్న ఉదయం కలకత్తానుంచి విమానంలో వచ్చి మౌలానా స్థితిని పరీక్షించారు. నేటి తెల్లవారు జామున మౌలానా సాహెబ్ అస్తమించేవరకు ఆయన మౌలానా గృహంలోనే వున్నారు.

మౌలానా ఆజాద్‌కు ఒక సోదరి వున్నారు. ఆమె ప్రస్తుతం బొంబాయిలో అస్వస్థతగా వున్నందున, ఆయన తుది క్షణాలలో ఆయన చెంత వుండడానికి వీలులేకపోయింది.

మౌలానా సాహెబ్ అస్తమించినట్టు తెలియడంతోనే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్, శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ కె. ఎల్. శ్రీమాలి, శ్రీ డి. పి. కర్మార్కర్ కూడా ఆయన గృహానికి వెళ్లారు.

### తుదిదర్శనం

నేటి ఉదయం ప్రజలందరు వచ్చి మౌలానా ఆజాద్‌ను తుదిసారి దర్శించి ఆయన పట్ల తమ ప్రేమ గౌరవాలను వ్యక్తం చేసుకోడానికి అనువుగా మౌలానా సాహెబ్ భౌతిక దేహాన్ని ఆయన గృహ ప్రాంగణంలో ప్రభుత్వ లాంఛనాలతో వుంచారు. ఉదయంనుంచి కేంద్ర మంత్రులు, విదేశీ నాయకులు, పార్లమెంటు సభ్యులతో సహా ప్రజలు తండోపతండాలుగా వచ్చి విరామంలేకుండా బారులుతీరి నిలిచి ఒక్కొక్కరే ఆయన తుది దర్శనం చేసుకొని వెడుతున్నారు.

నేటి ఉదయం దాదాపు 7—30 గంటలకు జాతీయపతాకంతో కప్పబడిన ఆయన భౌతిక దేహాన్ని బయటికి తీసుకువచ్చి ప్రాంగణంలో ఒక ఎత్తయిన వేదికపై పదిలంగా వుంచారు.

భౌతిక దేహంపై ప్రముఖులు ఒక్కొక్కరే వచ్చి గౌరవ పురస్సరంగా పుష్పమాలికలను వుంచి వెళ్లారు. ఒక సేవకుడు వెండి పన్నీరు బుడ్డితో పన్నీరు చిలుకరిస్తున్నాడు. అగరు ధూపములు నిరంతరం ప్రవాహిత మౌతున్నవి.

అక్కడకు వచ్చిన వారిలో వరదాతో వున్న స్త్రీలతో సహా చాలామంది భౌతిక దేహాన్ని సమీపించడంతోనే దుఃఖం ఆపుకోలేక వెక్కివెక్కి రోదించారు. 'క్యూ'లో నిలబడినవారిలో అనేకమంది ముస్లిములు కొరాన్‌లోని శ్లోకాలను పఠించారు.

భౌతిక దేహ సమీపంలో కూర్చుని వున్న ఉలేమాలు కొరాన్‌ను పఠించారు.

రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ పూరేగింపుకు ఏర్పాట్లు చేయించారు.

ప్రతికూల పక్షాల నాయకులలో ఆచార్య జె. బి. కృపలాని, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్, శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ భూపేశ్ గుప్త, శ్రీ ఎ. కె. గోపాలన్, సోషలిస్టు నాయకుడు శ్రీ ఎ. వి. జి. రాజా, లోకసభలోని గణతంత్రవర్గం నాయకుడు మహారాజా ప్రతాప్ కేసరిదేవ్ ప్రభృతులు మౌలానా ఆజాద్‌ను కడసారి దర్శించి, ఆయన పట్ల తమకుగల గౌరవాభిమానాలను వెల్లడించారు.

### కాంగ్రెస్ ప్రెసిడెంట్ సంతాపం

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఇలా సంతాప సందేశం పంపారు:

"భారత స్వాతంత్ర్యోద్యమ నాయకులలో ఒక్కరుగా, స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత నవ భారతనిర్మాతలలో ఒక్కరుగా ఆయన నిర్వర్తించిన కృషి భారతజాతి స్మృతిపథంలో ఆయన శాశ్వతంగా అంకిత మయేలాగ చేసింది.

"ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పక్షాన, నా పక్షాన భారత దేశానికి, మానవజాతి స్వాతంత్ర్యానికి మహా సేవ చేసిన మౌలానా సాహెబ్‌కు భక్తి ప్రపత్తులతో జోహార్లు అర్పిస్తున్నాను. ఈ భారత పుత్రుని అడుగుజాడలలో మనం నడచిపోదుము గాక!"

### విద్వద్రాజనీతి చతురుడు

"ఒక విద్వద్రాజనీతి చతురుని కోల్పోయాము. తన అసమాన చిత్త శుద్ధితో, వక్తృత్వంతో ఆయన క్లిష్ట సమయాలలో జాతిలో ఆశా జ్యోతిని వెలిగించినవాడు. అతి ఘోరమైన మత విద్వేషాంధకారం ఆవరించినప్పుడు మౌలానా సాహెబ్ నిశ్చల, నిర్మల మానాతీత ప్రవృత్తి స్వాతంత్ర్యోద్యమాన్ని సవ్యమైన దారిని నడిపించింది. ఆయన సలహాలు, ఆయన మార్గదర్శకత్వం లేకపోతే, ఎంత తప్పులుచేసి వుండేవారమో ఊహించుకుంటే ఆయన గొప్పతనం ఎంత స్పష్టంగా కనిపించింది స్పష్టమౌతుంది" అని శ్రీ అశోక్ మెహతా అన్నారు.

## జాతీయతా మూర్తి

### అసువులు బాసేవరకూ దేశసేవ చేసిన మహాత్యాగి

### ఆజాద్ అస్తమయానికి ప్రెసిడెంట్ ప్రసాద్ మున్నగువారి సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

"మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అస్తమయంతో భారత దేశమొక మహా విద్వాంసుని, మహావక్తను, మహారాజనీతిజ్ఞుని, జాతీయతా మూర్తిని కోల్పోయింది" అని ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ వాపోయారు.

"భారత రాజకీయరంగంలో అసదృశ మహా వ్యక్తిని, సాంస్కృతిక రంగంలో అలభ్యుడైన అపూర్వ మార్గదర్శకుని కోల్పోయాము" అని శ్రీ రాజగోపాలాచారిగారు పరితపించారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ మౌలానా ఆజాద్ అస్తమయ సందర్భంలో పంపిన సందేశంలో ఇంకా ఇలా అన్నారు:

"మౌలానా అబుల్ కలాం ఆజాద్ అస్తమయంతో భారతదేశం మహా విద్వాంసుని, మహావక్తను, పెద్ద రాజనీతిజ్ఞుని, జాతీయతా దీక్షితుని, స్వాతంత్ర్యం కోసం నిరంతరం పోరాడిన మహావీరుని, అప్పటి కప్పుడుంచి పెక్కు క్లిష్ట సమస్యల పరిష్కారంలో అకుంఠిత ధైర్యంతో, అసమాన వివేకంతో సలహా లిస్తున్న మహా నాయకుని కోల్పోయింది. యావద్భారత దేశమూ ఆయన అస్తమయంతో శోక సంతప్తమైంది. ఆయన నాయకత్వంలోను, ఆయనతో కలిసి దేశ స్వాతంత్ర్య సమరంలోను పని చేసినవారికి ఆయన మరణం తీరని లోటు. ఆయనకు మేము అతి సన్నిహితులం. మా మనసులోని వ్యధను తెలుపలేకున్నాము. తను ప్రేమించి, గౌరవించిన దేశం కోసం తుది మజిలీ వరకూ సేవ చేస్తూనే కన్ను మూశారు. ఆయన తన జీవితాన్ని సార్థకం చేసుకున్న ధన్యజీవి. ఆయన అస్తమయానికి కోటానుకోట్ల ప్రజలు వాపోవుతున్నారు."

### మద్రాసు గవర్నర్ మేధీ సంతాపం

మద్రాసు, ఫిబ్రవరి 22— నేడు ఉదయం మౌలానా ఆజాద్ అస్తమయ వార్త వినగానే చెన్నపురిలో విషాద చ్ఛాయలు వ్యాపించాయి. అధికారవర్గాల్లో సంతాపం కనిపించింది.

మద్రాసు గవర్నర్ శ్రీ బిష్ణురాం మేధీ ప్రెసిడెంట్ ప్రసాద్‌కు, ప్రధాని పండిట్ నెహ్రూకు, హోంశాఖా మంత్రికి కింది విధంగా సంతాప సందేశం పంపారు.

ప్రెసిడెంట్‌కు పంపిన సందేశంలో "మౌలానా అబుల్ కలాం ఆజాద్ అస్తమయ వార్త వినగానే కలిగిన శోకావేశాన్ని తెలియజేయడం సంభవం కాదు. ఆయన సమర్థుడైన మంత్రి, అనుభవం పండిన రాజనీతిజ్ఞుడు. మద్రాసు ప్రభుత్వం పక్షాన, ప్రజల పక్షాన, నా పక్షాన హృదయ పూర్వకమైన సానుభూతిని అందజేస్తున్నాను." అని అన్నారు.

### రాజాజీ సంతాపం

శ్రీ సి. రాజగోపాలాచారి ఇలా సంతాప సందేశం పంపారు:

"భారత రాజకీయ రంగంలో అసమాన వ్యక్తిని కోల్పోయాము. సాంస్కృతిక రంగంలో అపూర్వ ఆదర్శప్రాయుని, మార్గ దర్శకుని కోల్పోయాము. ఆయన విశాల హృదయుడు. కుశాగ్ర బుద్ధి. ఎదుటివాని హృదయాన్ని గ్రహించగల ఉదారాశయుడు. అధ్యయనం పట్ల, గ్రంథాలపట్ల ఆయనకు గల ప్రేమ జగత్ప్రసిద్ధం. ఆయన ఇంగ్లీషులో సంభాషించడానికి సాహసించకపోయినా ఆంగ్ల భాషలోని ఉద్గ్రంథాలను నిరంతరం చదివే వారని అందరికీ తెలియదు.

"ఇవన్నీ ఒక ఎత్తు, తన కార్యకలాప మంతా మాతృదేశ భక్తితో కొనసాగించడం ఒక ఎత్తు. మన ప్రభుత్వం గౌరవ ప్రతిష్ఠలకు, స్థిరత్వానికి ఆయన ఎంతో సేవ చేశారు. మన అందరి కంటే మిన్నగా మన జాతీయ జీవితంలో సంపూర్ణ స్వాతంత్ర్య వికాసానికి తోడ్పడినవాడు. విశాల హృదయ లందరికీ పట్టుగొమ్మగా వుండినవాడు మనలను విడనాడిపోయాడు. సర్వకాల సర్వావస్థల లోను, క్లిష్ట పరిస్థితులలోను సత్వరంగాను, వివేకంతోను సలహా లిచ్చే మహా మేధావిని కాంగ్రెస్ పార్టీ, మన రాజకీయ రంగం కోల్పోయాయి. భారత జాతికి ఘోర నష్టం ఏర్పడింది. ఈ నష్టాన్ని పరిహరించడా కి మరొకరు లేరు."

* * * *

మద్రాసు, ఫిబ్రవరి 22—మౌలానా ఆజాద్ అస్తమయంపట్ల సంతాప సూచకంగా నేడు మద్రాసు నగరంలోను, రాష్ట్రంలోనూ ప్రభుత్వ కార్యాలయాలన్నింటికి సెలవు ఇవ్వబడింది. జాతీయ పతాకాలన్నీ అవనతం చేయబడినవి.

## ప్రియతమ సహచరునికి కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ భక్తిప్రపూరిత శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి —22

కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రి మౌలానా ఆజాద్ మృతిపట్ల గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేటి సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కాంగ్రెస్ వ్యవస్థ నిర్మాణానికి సంబంధించిన కొన్ని అంశాలను గురించి చర్చించడం నిమిత్తం సమావేశమైన వర్కింగు కమిటీ తీర్మానాన్ని ఆమోదించిన పిమ్మట సమావేశాన్ని వాయిదా వేసింది.

ఈ సమావేశానికై నిర్ణయించుకొన్న ఎజెండాను గురించి చర్చించే నిమిత్తం రేపు ఉదయం సమావేశ మవుతుంది.

"మార్గదర్శకుడు, సహచరుడు అయిన శ్రీ ఆజాద్‌కు వర్కింగు కమిటీ భక్తి గౌరవ ప్రపూరితమైన శ్రద్ధాంజలిని సమర్పిస్తున్నది. ఆయన ఏ లక్ష్యాల కోసమైతే కృషి చేసి, త్యాగం చేసి అసువులను విడనాడినారో, ఆ లక్ష్యాలే తన దేశ ప్రజల పురోగతికి వర్తమాన, భవిష్యత్కాలాలలో మార్గదర్శకం కాగలవనే మనఃపూర్వకంగా ఆశిస్తున్నది కూడా" అని వర్కింగు కమిటీ తన తీర్మానంలో పేర్కొన్నది.

వర్కింగు కమిటీ ఆమోదించిన తీర్మానం ఈ విధంగా తెలుపుతున్నది:

"మహా పండితుడు, మేధావి, రచయిత, బహుముఖ ప్రజ్ఞాధురీణుడు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేటి ప్రాతఃకాలం మృతినొందిన సందర్భంలో వర్కింగు కమిటీ తన గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతున్నది. అప్పటినిమించి ఆయన దేశభక్తుడు. మానవత పైన ఆయనకు గల మమత అపారం. ఆయన స్వాతంత్ర్య యోధుడు.

"ఆయన బాల్యంనుంచి ఆయన దేశస్వాతంత్ర్యం కోసం, మత సామరస్యంకోసం పాటుపడుతూ వచ్చారు. ఈ కృషిలో ఆయన రచనలు ఎంతో తోడ్పడ్డాయి. అవి ఇరుదూ సారస్వత గంగంలో అపర రత్నాలుగా ప్రకాశిస్తూ, ఆ భాషను సుసంపన్నం చేశాయి కూడా. శ్రీ ఆజాద్ తన యావజ్జీవితాన్ని దేశం కోసం ధారపోశారు. ధైర్య సాహసాలతో అనేక త్యాగాలు చేశారు. చిక్కులను సహించారు.

"భారత జాతీయ మహా సభతో ఆయనకు 40 ఏళ్ల నుంచి సంబంధం వున్నది. 1920 ప్రాంతంలో వర్కింగ్ కమిటీ స్థాపించబడిననాటినుంచీ కూడా ఆయన అందులో సభ్యులు. దేశంలోని కాంగ్రెసువాదు లందరు అదర భావంతో ఆయన మార్గదర్శకత్వానికి ఎదురుచూస్తూ వుండేవారు. వర్కింగు కమిటీలోని తన సహచరులకు ఆయన విజ్ఞతాపూర్వకమైన సలహా లిచ్చే మార్గదర్శి, ఆప్త మిత్రుడు.

"అనేకమంది మేధావులు జన్మించిన తరంలో ఆయన అపూర్వమైన వ్యక్తిత్వ ప్రభావం అందరినీ మించి ప్రసరించేది. తన దేశీయు లందరకు క్లిష్ట సమయాలలో ఆయన ఒక జ్యోతి, ఒక వెలుగు. భారత స్వాతంత్ర్య సమైక్యతల సాధనకై ప్రారంభించబడి, బలపడి, స్థిరపడి, విజయం సాధించి, ఆర్థిక, సాంఘిక రంగాలలో పురోభివృద్ధికి కొత్త ప్రయత్నాలు చేస్తున్న మహోద్యమమే ఆయన జీవితం.

"అత్యంత ప్రియతముడైన తమ సహచరునికి వర్కింగు కమిటీ భక్తిపూర్వకమైన శ్రద్ధాంజలిని సమర్పిస్తున్నది. ఆయన ఏ లక్ష్యాల కోసమైతే కృషి చేసి, త్యాగం చేసి, ప్రాణాలను అర్పించారో ఆ లక్ష్యాలే ప్రస్తుత కాలంలోను, భావి కాలంలోను ఆయన దేశీయులకు మార్గదర్శకంగా నిలుచుగలవనే కాంగ్రెస్ వర్కింగు కమిటీ ఆశిస్తున్నది కూడా."

### "మనకు ఇది తీరని లోటు"

### శ్రీ వి. వి. గిరి సంతాపం

లక్నో, ఫిబ్రవరి 22—ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరిగారు ఇలా ప్రకటన చేశారు:

"మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అస్తమయం దేశానికి తీరని లోటు. అందులోను ప్రస్తుతం మనదేశం క్లిష్ట పరిస్థితిలోవున్న సమయంలో ఆయన మనలను విడనాడిపోవడం మన దేశానికి తీరని దెబ్బ. ఈ నష్టం పూడేది కాదు. మహాత్మాజీతోచేరినవారిలో ప్రథమశ్రేణిలో మౌలానా సాహెబ్ ఒకరు. ఎంతటి త్యాగానికైనా ఆయన వెనుదీసి ఎరుగడు. ప్రజలందరు, అన్ని వర్గాలవారు ఆయనను అమితంగా ప్రేమించి, పూజించేవారు. జాతీయతకు, మత సామరస్యానికి ఆయన చిహ్నం. కాంగ్రెసులోను, కేంద్రమంత్రివర్గంలోను ఆయనతో సన్నిహితంగా వుండే భాగ్యం నా కబ్బింది.

"ఆయన అత్యుత్తమ శ్రేణికి చెందిన రాజకీయ దురంధరుడు. ఎంతటి క్లిష్ట సమస్య అయినా ఆయనకు అభేద్యమైనది కాజాలదు. ఆయన జీవితమంతా దేశానికే అంకితం చేశారు. ఆయన ఆత్మకు పరిపూర్ణమైన శాంతి లభించాలని కోరుతున్నాను."

## విషాద సాగరంలో మునిగిపోయిన భారతావని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అస్తమయ వార్త వ్యాపించగానే ఇండియా రాజధానీ నగరం ఢిల్లీ విషాదసాగరంలో మునిగి పోయింది.

నేడు పూర్తిగా దుకాణాలన్నీ మూసివేయబడినవి. షేర్ మార్కెట్‌తో సహా అన్ని మార్కెట్లు మూసివేయబడినవి.

రాష్ట్రపతి భవనంపైన, ప్రధాని భవనంపైన, ప్రభుత్వ కార్యాలయాలపైన జాతీయ పతాకాలు అవనతం చేయబడినవి. విద్యాలయాలు, ఇతర సంస్థలు అన్నీ మూసివేయబడినవి.

బొంబాయిలో సెక్రటేరియట్, బొంబాయి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన కార్యాలయాలు మూసివేయబడినవి.

దేశంలోని అన్ని ప్రాంతాలనుండి మౌలానా సాహెబ్ మృతి పట్ల సంతాప సూచకంగా హర్తాళ్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నవి.

### "ఇక అట్టి వ్యక్తిని చూడబోము"

### పండిట్ పంత్ పరితాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—"అలాంటి మహా మహుని మరి చూడలేము" అని మౌలానా ఆజాద్‌కు జోహారు లర్పిస్తూ పండిట్ గోవింద వల్లభ పంత్ అన్నారు.

"దేశానికి అంకితం చేయబడిన జీవితం సమాప్తమైంది. ఆయన మహా వ్యక్తి—సర్వ విధాల సుసంపన్నుడు—అట్టివాడు మహనీయ వ్యక్తి. అలాంటి మహా వ్యక్తిని మరి చూడలేము. ఆయనలేని లోటు దేశానికి ఇక తీరదు" అని కూడా పండిట్ పంత్ అన్నారు.

## ఆజాద్ అంతిమ యాత్ర

### ప్రభుత్వ లాంఛనాలతో ఖనన సంస్కారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

మౌలానా ఆజాద్ భౌతికకాయం అంతిమ యాత్ర నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు కింగ్ ఎడ్వర్డ్ రోడ్డులోని ఆయన నివాస భవనంనుంచి ప్రారంభమైంది.

ఈ యాత్ర ప్రారంభానికి ముందు పూరేగింపు ఏర్పాట్లకు గాను మధ్యాహ్న సమయానికి భవనం గేట్లు మూసివేశారు. కాని తమ నాయకుని కడసారి దర్శనం కోసం అక్కడ వేచివున్న ప్రజా సమూహం రెండు దఫాలు గేట్లు తోసుకొని లోపలికి వచ్చారు.

మౌలానా ఆజాద్ భౌతిక దేహాన్ని ఆయన భవన ప్రాంగణంలో దాదాపు అయిదు గంటలసేపు వుంచి, ప్రజలు కడసారి దర్శనానికి అనువుగా ఏర్పాట్లు చేశారు.

మౌలానా ఆజాద్ భౌతిక దేహాన్ని ఒక పేటికలో వుంచి త్రివర్ణ పతాకాలతో కప్పారు. ఆ పేటిక భవన ప్రాంగణంనుంచి, భవనం బయట రోడ్డు మీదవున్న పుష్పాలతో అలంకరించబడి వున్న శతఘ్ని శకటంవరకు భుజాలమీద మోసుకు వచ్చారు.

ముందుకు తోసుకు వస్తున్న ప్రజా సమూహాలు, శవ పేటికను ముందుకు తీసుకొని వెళ్ళడానికి వీలులేకుండా చేశాయి. చివరకు ప్రధాని శ్రీ నెహ్రూ, తదితర జాతీయ నాయకులు పదే పదే విజ్ఞప్తులు చేసిన పిమ్మట ప్రజా సమూహాలు ప్రక్కకు తప్పుకున్నాయి. చివరకు శవ పేటికను శతఘ్ని శకటం మీద వుంచారు.

ఆ శకటంమీద ముందు భాగంలో ప్రధాని శ్రీ నెహ్రూ విషాద వదనంతో నిలబడి వుండిపోయారు. పొంగి వస్తున్న దుఃఖాన్ని దిగమింగుతూ, అప్పుడప్పుడు చేతి రుమాలుతో కండ్లు తుడుచుకుంటూ వచ్చారు.

శతఘ్ని శకటంమీద శవ పేటికకు ప్రక్కగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్, హోం వ్యవహారాలశాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, డిప్యూటీ రైల్వే మంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్, పార్లమెంటు సభ్యుడు మౌలానా హిఫ్‌జూర్ రహ్మాన్, కాశ్మీర్ ప్రధాని బక్షి గులాం మహమ్మద్ ప్రభృతులు కూర్చుని వున్నారు.

శవపేటికతో వున్న ఈ శతఘ్ని శకటం వెనుకగా ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌గార్లు తమ కార్లలో బయలుదేరారు. ఆ వెనుక కేంద్ర మంత్రులు, లోకసభ స్పీకరు, పార్లమెంటు సభ్యులు, మద్రాసు, ఉత్తర ప్రదేశ్, బీహార్, బెంగాల్ ముఖ్య మంత్రులు, ఒరిస్సా గవర్నర్, విదేశ రాయబారులు వున్నారు.

అరబ్ దేశాలకు చెందిన విదేశ రాయబారులు శవపేటిక కదిలి వెడుతూ వుండగా, కంట నీరు పెట్టి, చలించిపోయినట్టు కనిపించారు.

కింగ్ ఎడ్వర్డ్ రోడ్డునుంచి జుమ్మా మసీదుకు ఎదురుగా వున్న శ్మశాన వాటిక నాలుగు మైళ్ళ దూరం వుంది. ఈ పొడవున ప్రజలు వేలకొలది మంది బారులుతీరి నిలబడ్డారు.

కొరాన్ పఠనం జరిగింది. "అల్లా హో అక్బర్", "మౌలానా ఆజాద్ జిందాబాద్" నినాదాలు ప్రతిధ్వనించాయి.

మౌలానా ఆజాద్ భౌతిక దేహాన్ని శవపేటికలో వుంచడానికి ముందు తుది సారి ప్రార్థనలు జరిగాయి. ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ ప్రభృతులు తుదిసారిగా వందనాలు సమర్పించారు.

మధ్యాహ్నం ఒంటి గంటకు కింగ్ ఎడ్వర్డ్ రోడ్డునుంచి బయలుదేరిన మౌలానా ఆజాద్ శవపేటికతో శతఘ్ని శకటం సరిగా రెండున్నర గంటలకు జుమ్మా మసీదుకు ఎదురుగా వున్న శ్మశాన వాటికకు చేరింది.

శ్మశాన వాటిక వద్దకు అప్పటికే కొన్ని లక్షలమంది చేరారు. ఇండియా రక్షణ బలాలకు చెందిన సైనిక, వైమానిక, నౌకాశాఖలవారు, బ్యాండు బృందాలు, శతఘ్ని దళాలవారు బారులు తీరి నిలబడివున్నారు.

ఖనన సంస్కారం జరగవలసిన స్థలానికి ఎదురుగా పెక్కుమంది ఉలేమాలు, మత నాయకులు చేరి ప్రార్థనలు చేస్తూ, ఖురాన్ పఠిస్తూ చేశారు.

మౌలానా ఆజాద్ శవ పేటికతో వున్న శతఘ్ని శకటం తన ముందు వది గజాల దూరం వెళ్లేవరకు రక్షక దళాల ప్రతినిధులు ముగ్గురు "ఎటెన్షన్"లో నిలబడి సాయుధ వందనం చేశారు.

శవ పేటిక శ్మశాన వాటికలో ప్రవేశించగానే సైన్యానికి చెందిన బ్యాండు మేళంవారు శోక గీతాలు వాయించారు.

శతఘ్ని శకటం మీంచి శవ పేటికను దించి. ఖనన స్థలానికి దగ్గరగా తెచ్చునప్పుడు ప్రభుత్వ లాంఛనాల ప్రకారం మూడుదఫాలు తుపాకి కాల్పులు జరిగాయి. పోలీసులు విలపించారు, బాకాలు వూదారు.

ఆటుపిమ్మట జామా మసీదు ఇమామ్ శవ పేటికకు ప్రక్కగా కూర్చొని వినాశన్ని నివారిస్తూ గీతాలాపనతో ప్రార్థనలు జరిపారు. అతనికు మత నాయకులు "నామా" క్రియ జరిపారు. ఆ పిమ్మట మౌలానా ఆజాద్ భౌతిక కాయాన్ని ఖననం చేశారు. ఆ సందర్భంలో ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ, కేంద్ర మంత్రులు, తదితర నాయకులు, విదేశ రాయబారులు అక్కడ వున్నారు.

## కాశ్మీర్ జాతీయవాదులపై సాయుధుల దాడి

### అయిదుగురి మృతి; 37 మందికి గాయాలు

### షేక్ అబ్దుల్లా ప్రసంగించిన వెంటనే సంఘటన

శ్రీనగర్, ఫిబ్రవరి 22—

పాకిస్తాన్‌కు అనుకూలురైన ప్లెబిసైట్ ఫ్రంట్ వాలంటీర్లు 500 మంది నేటి సాయంకాలం మిక్కడ హజరత్‌బాల్ సమీపంలోని రాజ్‌బాగ్‌లో జాతీయ మహాసభ వర్కర్లపై దౌర్జన్యంచేసి 37 మందిని గాయపరిచారు. వారిలో నేటి పుదయం ప్రభుత్వం హాస్పిటల్‌లో అయిదుగురు మరణించారు.

దౌర్జన్యం చేసిన వలంటీర్లు, పాకిస్తాన్ అనుకూలురు తమ పార్టీ బ్యాడ్జీలు ధరించారు.

రాజ్‌బాగ్‌లో ఒక దర్గా దగ్గర శుక్రవారంనాడు జరిగిన సమావేశంలో షేక్ అబ్దుల్లా ప్రసంగించాడు. తరువాత కొంతసేపటికే ఈ దౌర్జన్యం జరిగింది.

గాయపడ్డవారిలో ఇద్దరు డాక్టర్లు ఉన్నారు. వారు హజరత్ బల్‌లోని ప్రథమ చికిత్సా కేంద్రంలో మిరాజ్ ఉత్సవసందర్భంలో డ్యూటీలో వున్నారు. "ఖిద్మత్" ఉర్దూ దినపత్రిక విలేకరి మహమ్మద్ యూసఫ్ ఖద్రీ కూడా గాయపడ్డాడు.

దౌర్జన్యంచేసిన గుంపు జాతీయ మహాసభ తాలూకు జీప్‌ను తగులబెట్టివేసిరి, మరొక జీప్‌ను, మూడు మోటారు కారులను, కాశ్మీర్ పోలీసు వారి ఒక కొత్త జీపును, జాతీయ మహాసభలోని లౌడ్ స్పీకర్‌ను ధ్వంసం చేసిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

ప్రథమ చికిత్సా కేంద్రానికి చెందిన మెడికల్ స్టోర్స్ లూటీ చెయ్యబడింది. హజరత్ బల్ దర్గాకు వేలకొలది భక్తులు ప్రార్థనలు చేసుకోడానికి శుక్రవారం వచ్చారు. వారిలో జాతీయ మహాసభ పార్టీ వలంటీర్లు కూడా వున్నారు.

### ప్రార్థన పిమ్మట కొట్లాట

ప్రార్థనాదికములైన పిమ్మట వర్కర్లు రాజబాగ్ వెళ్ళారు. రాజబాగ్ హజరత్ బల్‌కు సమూరు అర మైలు దూరంలోనే వుంది. అక్కడ జాతీయ వర్కర్ల సభ ఏర్పాటు చెయ్యబడింది.

బస్సులలో ఎక్కి నగరంలోకి వెళ్ళవచ్చునని కూడా ఇన్‌స్పెక్టర్ జనరల్ అన్నాడు.

అరెస్టు చెయ్యబడిన నలుగురు జీవులు, కాలుబా పెట్టుంట చేస్తుండగా పట్టుకున్నారని ఆయన చెప్పారు.

షేక్ అబ్దుల్లా తన ఉపన్యాసంలో కాశ్మీర్ ప్రజల తరుపున, కాశ్మీర్ ప్రజల అభిప్రాయంగా, "అంతర్జాతీయ సంస్థ యాజమాన్యాన గాని, తత్తుల్యమైన మరొక విధంగా గాని కాశ్మీర్ భవితవ్యం ప్లెబిసైట్ ద్వారానే నిర్ణయించుకోవాలి" అని ఉద్ఘాటించాడు. ఆయన ఇలా చెప్పాడు:

"కాశ్మీర్ భవితవ్యం నిర్ణయించబడలేదు. కనుకనే రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి, ఆర్థిక దుస్థితి మనోవ్యధ ఏర్పడినవి.

"ఇప్పటి ఇండియా పాకిస్తాన్ల పరస్పర సంబంధం ఆసియాకు ముఖ్యంగా కాశ్మీర్‌కు ఉపద్రవకరం.

"కాశ్మీర్ భవితవ్యం కాశ్మీర్ ప్రజలు అంతర్జాతీయ సంస్థ యాజమాన్యాన గాని, అందరికీ ఆమోదకరమైన మరొక పద్ధతిని గాని నిర్ణయించుకోవాలి."

చనిపోయిన జాతీయ మహాసభ వర్కర్ మొహియుద్దీన్ బంటు.

37 మంది గాయపడినవారు గాక యింకా ఎక్కువ మంది గాయపడి వుండురని భావించబడుతున్నది.

"ఖిద్మత్" విలేకరి మహమ్మద్ యూసఫ్ పరిస్థితి ప్రమాదకరంగా వున్నది. ఆయనకు నెత్తి మీద బలమైన కర్రదెబ్బ తగిలింది.

పైని పేర్కొన్న నలుగురు కాక రాత్రి మరొకరిని కూడా పోలీసులు అరెస్టు చేసినట్టు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ ఎల్. డి. ఠాకూర్ వెల్లడించారు.

## 4,000 చతురపు మైళ్ల "నిషిద్ధ మండలం"

### అల్జీరియా, ట్యునీసియాలమధ్య ఏర్పాటుకు ఫ్రాన్సు చర్య

పారిస్, ఫిబ్రవరి 21—అల్జీరియా, ట్యునీసియాల మధ్య 4,000 చతురపు మైళ్ల మేరలో ఒక నిషిద్ధ మండలం ఏర్పాటుకు ఫ్రాన్సు వెంటనే చర్య తీసుకోబోతున్నదని జాతీయ రక్షణ శాఖా మంత్రి శ్రీ జాక్వేస్ చబన్ డెల్మాన్ నేడు యిక్కడ అన్నారు.

ఢిల్లీ ప్రాంతంలోని గ్రామాలకు కొత్తగా విద్యుత్ సౌకర్యాలు కల్పించబడ్డాయి.

**RADIATORS**
**రేడియేటర్లు**

అన్ని మోడల్ ట్రక్కులకును దిగుమతి చేయబడిన ట్యూబ్యులర్ రేడియేటర్ కోర్సు, డిస్పోజలు విడిభాగములు కూడ లభించును.

వివరములకు:
ఎం. ఏ. నారాయణన్,
82, హారిస్ రోడ్డు, మద్రాసు-2.
Phone: 86359. Gram: Motorspare.

## నగల వ్యాపారస్తుల కొక సూచన

రాళ్లులేని బంగారు నగల డిజైను క్యేటలాగు అమ్మకమునకు తయారు.

నెక్‌లెస్‌లు, గాజులు, డాలర్లు, చైనులు, గడియారపు చైనులు, పూల కమ్మలు యింకా పలురకములు ఇదివరకు మీరు కనివిని యెరుగని క్రొత్త డిజైన్లు 377 రకములు గట్టి ఆర్టు పేపరులో శుద్ధముగా ప్రింటు చేయబడినవి. ప్రతి 1 కి రు. 3/—లు. మొత్తముగా తీసిన వారికి కమీషన్ సౌకర్యము గలదు. వివరములకు 15 న. పై. స్టాంపు వెంట వ్రాయవలెను.

**SHANMUGA GOLD & SILVER INDUSTRIES,**
203, BIG BAZAAR,
COIMBATORE.

## మెషినరీ

యాన్మార్, పెట్టర్, కూపర్, లిస్టర్ ఇంకను ఇతర సెకండ్‌హేండ్ ఆయిల్ ఇంజన్లు ఏవిగాని మావద్ద నరసమైన రేట్లకు లభించును.

ఇతర వివరములకు:
భాస్కర్ ఇంజనీరింగు కంపెనీ,
37, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు—1

## కావలెను

పశువుల ఎముకలు, దుప్పి, కణుజు కొమ్ములు భారీగా కావలెను. నమ్మకంగా సప్లయి చేయగలవారు వ్రాయుండి.

(M/s. The Mysore Scientific Fertilisers, Company, Private Limited, Post Box No. 9, Kolar. (Mysore State)

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అప్పు

### 1956-57 చివరకు 135 కోట్ల 39 లక్షలు

హైదరాబాదు, ఫిబ్రవరి 22—ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి, 1956—57 సంవత్సరాంతానికి ఇండియా ప్రభుత్వంనుంచి వచ్చిన సమాచారం ప్రాతిపదికగా, తాత్కాలికంగా కాని నిర్దిష్టంగా అప్పు 135 కోట్ల 39 లక్షల రూపాయలు. ఇందులో రిజర్వు బ్యాంకివారు తాత్కాలికంగా యిచ్చిన 618 లక్షల రూపాయలు కూడా చేరివున్నాయి. మద్రాసు, హైదరాబాదుల అప్పుల కేటాయింపు యింకా పూర్తి కాలేదు.

ఈ సమాచారాన్ని నేడు అసెంబ్లీలో శ్రీ స్వర్ణ వేమయ్యగారి ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు వెల్లడించారు.

ఈ అప్పుమీద వడ్డీ కింద సాలుకు 533 లక్షలు, పెన్షన్‌ల కింద పోగల మొత్తం కూడా చేరిస్తే 750 లక్షలు కాగల దన్నారు.

## శానిటరీ ఇన్‌స్పెక్టర్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20—1958 వ 11 వ తేదీని ఆంధ్ర ప్రభుత్వం యాజమాన్యాన జరిగిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ సర్టిఫికెట్ సప్లిమెంటరీ పరీక్షలు 2 వర్షాల్లో దిగువ పేర్కొన్న రిజిస్టర్ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించబడింది.

శానిటేషన్ ఆఫ్ హైజిన్ (ఎ)

విశాఖపట్టణం కేంద్రం

1 2 5 8 11 నుంచి 13 17 నుంచి 19 24 నుంచి 27 29 30 32 33 36.

గుంటూరు కేంద్రం

37 39 41 43 46 48 51 53 55 నుంచి 57 59 60 64.

ప్రివెంటివ్ మెడిసన్ వాక్సినేషన్ ఫస్ట్ ఎయిడ్‌తో సహా (బి)

విశాఖపట్టణం కేంద్రం

1 నుంచి 3 5 6 8 12 14 నుంచి 17 19 22 28 నుంచి 33 వరకు 35.

గుంటూరు కేంద్రం

37 40 నుంచి 42 46 నుంచి 48 51 52 55 59 నుంచి 62 వరకు.

పబ్లిక్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ వైటల్ స్టాటిస్టిక్స్‌తో సహా.

విశాఖపట్టణం కేంద్రం

1 3 నుంచి 10 12 13 15 18 19 21 నుంచి 26 29 32 36.

గుంటూరు కేంద్రం

39 41 42 44 51 53 57 59 61 నుంచి 63 వరకు.

హైదరాబాద్, ఫిబ్రవరి 20—తెలంగాణాలోని ఆదివాసుల ప్రాంతాలలో ఆటవీ శాఖవారి కింద వున్న రిజర్వు అడవులు, రిజర్వు చేయని అడవులు, రక్షణ కింద వున్న అడవులలో రుసుము నాన్‌ను వేలం వేయడాన్ని, మోహాల వసూలును రెండు సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఇక్కడ ఆదివాసులు ఉచితంగా గడ్డి తీసుకొనడానికి, మేత మేపు కొవడానికి అవకాశ మిచ్చారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 23, ఆదివారం

## మౌలానా అజాద్

మౌలానా అబుల్‌కలాం అజాద్ నిర్యాణంతో భారత దేశం ఒక మహావ్యక్తిని, దేశభక్తుని, రాజ్యాంగ వేత్తను, ప్రసిద్ధ వక్తను, తత్వవిదుని, బహు భాషా కోవిదుని కోల్పోయింది.

స్వాతంత్ర్య సమరా లన్నిటిలో పాల్గొన్న వారూ, దేశ సేవలో పండువారిన వారూ అనేకు లున్నారు. అయినా, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వలె వక్తగా, గ్రంథకర్తగా, తత్వజ్ఞునిగా, రాజ్యాంగవేత్తగా బహుముఖ ప్రజ్ఞావంతులైన వారిని వేళ్ళపై మాత్రమే లెక్కించవచ్చు.

భారత రాజకీయ రంగంలో గాంధీజీ అడుగు పెట్టినది మొదలు దేశ స్వాతంత్ర్యాన్ని సాధించినంతవరకు అహర్నిశలు దేశంకోసం పాటుబడడమే కాక, స్వాతంత్ర్య సంపాదనానంతరం నిన్నటిదినం న్యూఢిల్లీలో కన్నుమూసినంత వరకు కూడా మౌలానా ఆజాద్ కాంగ్రెస్‌కు వెన్నెముకగా, జాతీయోద్యమానికి పట్టుకొమ్మగా, హిందూ - ముస్లిం సమైక్యతకు పెట్టని కోటగా, ప్రజలందరకు ప్రేమపాత్రుడుగా పరిగణించబడడం విశేషం.

స్వాతంత్ర్య సమరం కొనసాగుతున్న ప్రధాన ఘట్టాలలో పెక్కు సంవత్సరాలు కాంగ్రెస్ అధ్యక్షుడుగా, దాదాపు నాలుగు శతాబ్దాలు కాంగ్రెస్ కార్యవర్గం సభ్యుడుగా, చివరవరకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గంలో ప్రధానుడుగా, మౌలానా ఆజాద్‌వలె కాంగ్రెస్ సంస్థతో సుదీర్ఘ కాలం, సన్నిహిత సంబంధంకల వ్యక్తులు—ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వంటి ఒక రిద్దరు తప్ప— బహుశా దేశంలో మరెవ్వరు లేరనే చెప్పవచ్చు.

జాతి మత విభేదాలకు అతీతమైన భారత జాతీయతకు, హిందూ ముస్లిం సామరస్యానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను ప్రబల చిహ్నంగా పరిగణించవచ్చు. సుఫీ తెగకు చెందిన ముస్లిం పండిత వంశంలో, ముసల్మాన్‌లకు అత్యంత పవిత్రమైన మక్కాలో జన్మించి, అరేబియాలో బాల్య దశను గడిపి, ఈజిప్టులోని అల్ అహార్ విశ్వ విద్యాలయంలో విద్యాభ్యాసం చేసి, ఉర్దూ, పర్షియన్, అరబిక్ మొదలైన బహు భాషలలో పాండిత్యం గడించి, ఇరాక్, ఈజిప్టు, సిరియా, టర్కీ, మున్నగు దేశాలలో పర్యటన సల్పి, తన ఇరవై నాలుగవ సంవత్సరంలోనే 'అల్‌హిలాల్' అనే పత్రికకు సంపాదకత్వం వహించి, అనేక సుప్రసిద్ధ రచనలతోపాటు పవిత్ర మత గ్రంథమైన ఖురాన్‌పై విపుల వ్యాఖ్యను రచించిన మౌలానా ఆజాద్— భారత జాతీయోద్యమంతో ప్రారంభించి, ద్విజాతి సిద్ధాంత వాదులుగా పరిణామం చెందిన ముస్లిం నాయకులవలె కాక— సంకుచిత మతాభిమానానికి, ప్రమాణంలోను కాకుండా మత సామరస్యానికి ప్రమాణం కావడం భారతజాతికి గర్వకారణం.

స్వాతంత్ర్య సముపార్జన పిమ్మట కూడా అనేక క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్న భారత దేశానికి, కాంగ్రెస్ సంస్థకు, భారత ప్రభుత్వానికి, ప్రత్యేకించి ప్రధాని నెహ్రూకు మౌలానా అబుల్ కలాం అజాద్ నిర్యాణంచే ఏర్పడిన కొరత ఇంతటిలో మరే వ్యక్తివల్ల కూడా తీరేది కాదు.

## యునైటెడ్ అరబ్ రిపబ్లిక్

### తొలి ప్రెసిడెంట్‌గా నాజర్ ఎన్నిక

కయిరో, ఫిబ్రవరి 21—అసంఖ్యాకులైన ఈజిప్షియన్, సిరియన్ ప్రజలు నేడు మహోత్సవంతో రెండు దేశాలు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌గా అవతరణ పట్లను, తొలి ప్రెసిడెంట్‌గా గమాల్ అబ్దుల్ నాజర్‌ను ఎన్నుకొనడానికి తమ ఆమోదాన్ని ప్లెబిసైట్‌లో తెలియజేశారు.

నేడు జరిగిన ఈ నిర్ణయం ఫలితంగా 2,70,00,000 మంది ప్రజలు ఏకమై పశ్చిమ ఆసియాలో మిక్కిలి పెద్దదైన రాజ్యం ఏర్పడుతూ వుంది.

ప్లెబిసైట్ ఫలితం అధికారపూర్వకంగా రేపే తెలియగలదు. అయినప్పటికీ అనధికారపూర్వకమైన అంచనాలనుబట్టి 70 లక్షల మంది వోటర్లు ఈజిప్ట్లో, సిరియాలనుంచి 10,500 పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ వోటు వేశారు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు రేపు మహావైభవోపేతంగా ప్రారంభోత్సవం జరుగుతుంది.

సిరియాలో 10,60,000 మంది వోటరులు మాత్రమే వున్నప్పటికీ ఈ చారిత్రక దినాన్ని 40 లక్షల మంది ప్రజలు మహోత్సాహంతో జరుపుకొన్నారు.

సాయుధ బలాల సభ్యులు, పోలీసులు కూడా వోటింగ్‌లో పాల్గొన్నారు.

కయిరోలో ప్రెసిడెంట్ నాజర్, డమాస్కస్‌లో షుక్రి ఎల్ కువాట్లీ యూనియన్‌కు అనుకూలంగా వోట్లు వేశారు.

ప్రతివోట ప్రజలు సంతోషం పట్టలేక పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ 'నాజర్ చిరకాలం జీవించాలి, అరబ్బుల సమైక్యత వర్ధిల్లాలి, ఫ్రెంచి అమెరికన్ ఇంపీరియలిజం నశించాలి' అనే నినాదాలు చేస్తూ వచ్చారు.

ఈజిప్ట్, సిరియాల జెండాలు, నాజర్ ఫోటో గ్రాపులు, ఇళ్లమీద, వీధులలోను, దుకాణాలలోను అలంకరించబడ్డాయి.

సిరియాలో వోటింగ్ సాయంత్రం ఐదు గంటలకే ముగిసింది. వోట్ల లెక్కింపు సిరియా అంతటా జరుగుతూ వుంది.

65,00,000 మంది ఈజిప్షియనులు, 13,60,000 మంది సిరియనులు పాల్గొన్న ఈ ప్లెబిసైట్ ఫలితంగా ఒక ప్రెసిడెంట్ (షుక్రి ఎల్ కువాట్లి) తన పదవిని వదలుకొని తన ప్రజల సేవకే సిద్ధపడ్డాడు.

ఆయన నేటితో తన చిరంతనాభిలాష— అరబ్ సమైక్యత సాధించబడినందుకు ఎంతో ఆనందించాడు.

## శ్రీ ఆజాద్‌కు అజయ్ ఘోష్ జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— భారత కమ్యూనిస్టు పార్టీ సెక్రెటరీ శ్రీ అజయ్‌ఘోష్ ఈ విధంగా అన్నాడు:

"ఆజాద్ యిక మన మధ్య లేరు. కమ్యూనిస్టు పార్టీ కూడా దేశంలోని ప్రజలతో పాటు సంతాపం పంచుకొంటున్నది.

"కాకలు తీరిన ఈ యోధుని మృతివల్ల దేశానికి తీరని నష్టం వాటిల్లనది. జాతి హుందా గౌరవాలు ఆయనలో మూర్తీభవించినవి. ఒక తరానికిపైగా మన జాతీయోద్యమంలో ఆయన ప్రముఖ పాత్ర నిర్వర్తించారు.

"హిందూ ముస్లిం సమైక్యతకు అవిరామంగా కృషి చేసిన యోధాగ్రణిగా ఆయన ఎప్పటికీ జ్ఞాపకం వుంటారు. ముస్లిం, హిందూ అభివృద్ధి నిరోధక వర్గాల ప్రాతికూల్యాన్ని ఆయన నిర్భయంగా ఎదుర్కొని మత సామరస్యానికి, మతంతో నిమిత్తం లేని రాజ్యంగా ఇండియా అభివృద్ధి పొందాలనే లక్ష్యానికే కట్టుబడ్డారు.

"స్వాతంత్ర్య సిద్ధికి పిమ్మట పండిట్ నెహ్రూ తన అభ్యుదయ విదేశాంగ విధానంలో తోడ్పాటుకు, సలహాలకు ఆధారపడిన కొందిమందిలో ఆయన ఒకరు. అరబ్ రాజ్యాలతో ఇండియా మైత్రి అభివృద్ధి పొందడంలో ఆయన నిర్వహించిన పాత్ర దేశాని కింకా పూర్తిగా తెలియదు."

### బహుభాషా విద్వాంసుడు

మౌలానా సాహెబ్ అస్తమయం దేశానికి తీరని నష్టం కలిగించిందని ప్రజా—సోషలిస్ట్ పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ విషాదం ప్రకటించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"మౌలానా సాహెబ్ భారత జాతీయ జీవితంలోనే ఒక సంస్థగా పరిణమించారు. కాంగ్రెస్ హైకమాండులో ఆయనతో కలిసి పని చేసే భాగ్యం పొందిన నాకు ఆయన కాలధర్మం వ్యక్తిగతమైన నష్టం. ఆయన నవ భారత నిర్మాతలలో ఒక్కరు. ఆయన తన నూనూగు మీసాల కాలం నుంచే దేశస్వాతంత్ర్య సాధనకోసం స్వాతంత్ర్యోద్యమంలో వున్నారు. స్వజాతిని ప్రగాఢంగా ప్రేమించే ఆయన నిర్విరామంగా కృషి చేశారు. రాజనీతిజ్ఞునికి సహజమైన రాజకీయ కార్యకలాపంతోపాటు, ఆయన ముస్లిం మతాచార్యుడు కూడా. ఖురాన్ షరీఫ్‌పై భాష్యం కుకాలం వుండేది. ఆయన పారసీ, అరబ్బీ, ఉరుదూ సాహిత్యం పారం చూచినవాడు. ప్రాచ్య, పాశ్చాత్య తత్వశాస్త్రజ్ఞానంలో ఆయన పాండిత్యం అపరిమితం, అతి విస్తారమూను. ఆయనకు గల ఇస్లాం చరిత్ర జ్ఞానం సాటి లేనిది. భారత జాతీయ జీవనంలో ఆయన లేని లోటు తీర్చరానిది. ఆయన పవిత్ర స్మృతి దేశ ప్రజల మనఃఫలకంలో నిత్య నూతనంగా వుండగలదు."

హైదరాబాద్, ఫిబ్రవరి 20—గుంటూరు రెడ్డి మిరల యజమానులకు, కార్మికులకు మధ్య వచ్చిన పారిశ్రామిక వివాదం గుంటూరు లేబరు కోర్టు పరిష్కారానికి పెట్టబడింది.

ఇండోనీసియాలో ఉదయించిన సమస్యలపై విదేశీయుల ప్రాబల్యం కలదని ప్రెసిడెంట్ సుకర్నో ఆరోపించారు

# ఆంధ్ర-తెలంగాణాలకు ఒకే పద్ధతిని గ్రామపాలన

### అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 21— ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో గ్రామ పరిపాలనా వ్యవస్థను ఒకే విధంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్టు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ పి. వి. రాజేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు రెవిన్యూ మంత్రి సమాధానం చెబుతూ గ్రామ పరిపాలనా వ్యవస్థను ఒకే పద్ధతి కిందకు తెచ్చినప్పుడు తెలంగాణా గ్రామాలలో వున్న పోలీసు పటేల్, మాలీ పటేల్ పదవులలో ఒకటి రద్దు కాగలదని కూడా వెల్లడించారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు సోషలిస్టు సభ్యుడు శ్రీ బి. శ్రీరామమూర్తిగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ మాజీ ఆంధ్ర ప్రభుత్వంవారు నియమించిన కమిటీ సిఫార్సుపై గ్రామీణ సంక్షేమ శాఖ నియమించిన ముగ్గురు గ్రామ సేవకుల సర్వీసును ప్రభుత్వం రద్దు చేసిం దన్నారు. మొత్తం 13 మంది గ్రామ సేవకులను తొలగించాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.

సహకార శాఖా మంత్రి శ్రీ మెహదీ నవాజ జంగ్ శ్రీ బి. కేశవరెడ్డిగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ తెలంగాణాలోని 51 తాలూకాలలో తాలూకా సహకార సంఘాలు పని చేస్తున్నవని, కంట్రోల్సు తొలగించినతరువాత ఈ సొసైటీలు నష్టంమీద పనిచేస్తున్నవని, కొన్నింటి పరిస్థితి సంతృప్తికరంగా లేదని అన్నారు. వీనికి ఆర్థిక సహాయం చేసే ప్రతిపాదనలు యోచనలలో లేవన్నారు. ఈ సొసైటీలను మార్కెటింగ్ సొసైటీలుగా మార్పు చేయాలనే యోచన కల దన్నారు కూడా.

చేనేత సహకార సంఘాలకు 1957 మార్చి 31 నుంచి సెస్సు నిధినుంచి నిర్వహణ నిధికి అప్పు లివ్వడాన్ని ఇండియా ప్రభుత్వం నిలిపివేసిందని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు మరొక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను గురించి అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీ భగవంతరావుగారు సమాధానం చెబుతూ ప్రాథమిక, కేంద్ర సంఘాలకు కావలసిన నిర్వహణ నిధులకు అప్పు లిచ్చే ఏర్పాట్లను రిజర్వు బ్యాంకి ద్వారా ఇండియా ప్రభుత్వం చేసిందన్నారు. అయితే, ఇందు కింద ప్రభుత్వానికి ఎలాంటి మొత్తం అందుబాటు కాలేదన్నారు.

### భూసార పరిశోధన కేంద్రాలు

రాష్ట్రంలో మూడవ భూసార పరిశోధన కేంద్రం రాజమండ్రిలో త్వరలోనే నెలకొల్పగలరని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు. హైదరాబాద్‌కు సమీపంలోని రాజేంద్ర నగరంలో ఒకటి, బాపట్లలో మరొకటి ఇదివరలో ఏర్పాటు చేశారు.

ఇలాంటి కేంద్రాలు మొత్తం 24 దేశంలో నెలకొల్పాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించి, అందులో మూడు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిందని అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన కేంద్రాలు చాలవని ప్రభుత్వం భావిస్తున్న దన్నారు.

దీనిపై అనుబంధ ప్రశ్నలకు వ్యవసాయ మంత్రి సమాధానం చెబుతూ ప్రతి కేంద్రానికి సాలీనా వ్యయం 17 వేల రూపాయలు కాగల దన్నారు. దీనికి విదేశ ఆర్థిక సహాయం కూడా లభిస్తుం దన్నారు. ఇంతగా ఖర్చు అవసరమై వున్నందున జిల్లా కొక కేంద్రం నెలకొల్పడం సంభవం కాదన్నారు. అయితే, మొబైల్ కేంద్రాలు నెలకొల్పాలని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు చేసిన సూచనను పరిశీలింపజేయగల మన్నారు.

### మిల్లర్లనుంచి పన్నులు

కేంద్ర జిల్లాలలో మిల్లర్లు బియ్యం మీద అమ్మకం పన్నుగా 160 లక్షలు చెల్లించవలసి వున్నారనే మాట నిజమేనా అని, పాడకందారుల నుంచి వసూలు చేస్తున్న పన్నును వ్యాపారులు ప్రభుత్వానికి చెల్లించనప్పుడు అసలు ఈ పన్నును మొత్తంగా రద్దు చేయకూడదా అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు అడిగిన ప్రశ్నకు ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ ఇందుకు సంబంధించిన వార్తలు నిజం కావని, ఈ పన్నువల్ల ప్రభుత్వానికి నష్టం రావడం లేదని అన్నారు.

### వర్కింగ్ జర్నలిస్టుల చట్టం

కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు, శ్రీ పి. నరసింగరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ వర్కింగ్ జర్నలిస్టు చట్టం నిబంధనలను అమలు జరపాలని రాష్ట్రంలోని వార్తా పత్రికా సంస్థలను ప్రభుత్వం కోరిం దన్నారు. మూడు సంస్థలలో ఈ చట్టం నిర్ణయాలు పూర్తిగాను, 41 సంస్థలలో కొంత వరకును అమలు జరిగా యన్నారు.

అమలు జరపని వారిపై తీసుకున్న చర్యలను గురించి శ్రీ కృష్ణారావు అడిగిన ప్రశ్నకు కార్మికమంత్రి సమాధానం చెబుతూ చట్టాన్ని అమలు జరపడానికి కావలసిన పీనల్ అధికారాలు ఆ చట్టంలో లేవని, ఇందుకు తగిన సవరణలు చట్టంలో చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించిందని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టంకింద వేతనాలను గురించి వచ్చిన అర్జీలను లేబరు కోర్టు పరిశీలనకు పంపించా మన్నారు.

## కృష్ణా జిల్లాలో బస్సు సర్వీసులు

### జాతీయకరణను సవాలుచేస్తూ హైకోర్టులో అర్జీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 21—ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారిగార్లతో కూడిన డివిజన్ బెంచివారు, కృష్ణా జిల్లాలో మోటారు సర్వీసుల జాతీయకరణకు ప్రభుత్వం తలపెట్టిన స్కీమును సవాలు చేస్తూ వచ్చిన ఏడు రిట్ పిటీషనులను దాఖలు చేసుకున్నారు.

ప్రభుత్వానికి నోటీసులు యివ్వాలని ఉత్తరువు చేసి, తుది విచారణకు గాను మార్చి 17 వ తేదీకి అర్జీని వాయిదా వేశారు.

గత బుధవారంనాడు న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణ రాజుగారిముందు ఋవి దాఖలు కాగా, ఇందులో న్యాయ శాస్త్రానికి సంబంధించిన ప్రధాన విషయం కలదు కనుక, దీనిని డివిజన్ బెంచి ముందు దాఖలు చేయా లన్నారు.

కృష్ణా జిల్లాలో 95 బస్సులు నడుపుతున్న 3 మంది ఆపరేటర్లు ఈ అర్జీలను దాఖలు చేశారు.

శ్రీయుతులు జి. సూర్యనారాయణ, ద్వారకనాథ్, జి. ఎస్. ఆర్. ఆంజనేయులు, యం. బి. ధానుశర్మ, కె. వుణ్ణిగ్రాచారి, శ్రీమతి కె. అనునేశ్వరిగార్లు అర్జీదార్ల తరపున కోర్టులో హాజరైనారు.

### తిరుపతికి టి. టి. కృష్ణమాచారిరాక

తిరుపతి, ఫిబ్రవరి 21—ఇండియా ప్రభుత్వ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఎల్లుండి ఇక్కడికివచ్చారు. ఆయన యిక్కడ రెండు రోజులు వుండగలరని తెలుస్తున్నది.

## ఏటికొప్పాక ఫ్యాక్టరీ సమ్మె

### అసెంబ్లీలో అడ్జర్నమెంటు తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 20— ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ నేటి సమావేశంలో స్పీకర్ శ్రీ కాశీశ్వరరావుగారు విశాఖపట్టణం జిల్లాలోని ఏటికొప్పాక పంచదార ఫ్యాక్టరీలో 600 మంది కార్మికులు సమ్మె చేయడంతో ఏర్పడిన పరిస్థితులపై చర్చకుగాను ప్రతిపక్షం తెచ్చిన అడ్జర్నమెంటు తీర్మానాన్ని ఆమోదించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు, సోషలిస్టు పక్షం నాయకుడు శ్రీ బి. రత్నసభాపతిగారు, స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు ఈ తీర్మానం తెచ్చారు.

దీనిపై కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్యగారు మాట్లాడుతూ, ఈ కార్మిక వివాదం ట్రిబ్యునల్ పరిశీలనకు పెట్టబడిందని, ఫిబ్రవరి 7 వ తేదీన ప్రభుత్వం కార్మిక సంఘానికి తెలియజేసినా, ఎనిమిదవ తేదీనుంచి సమ్మె జరిగితే అందుకు బాధ్యత ప్రభుత్వానిది కాబోదన్నారు.

శ్రీ సుందరయ్యగారు మాట్లాడుతూ, కార్మికులు కోరిన దేమిటో, చివరకు ప్రభుత్వం చేసిన దేమిటో చర్చించడానికి తమ తీర్మానాన్ని ఉద్దేశించా మన్నారు.

దీనికి కార్మికమంత్రి సమాధానం చెబుతూ, ఒక విషయం ట్రిబ్యునల్ ముందు వుండగా, దానిని గురించి చర్చించడం చట్టం విరుద్ధం కాగలదేమో సభవారు పరిశీలించా లన్నారు.

దీనికి శ్రీ సుందరయ్యగారు సమాధానం చెబుతూ, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ పరిశీలనలో వున్న విషయాన్ని సభవారు చర్చించరాదన్న విషయాన్ని తాను ప్రత్యేకముంగా యిప్పుడే విన్నా మన్నారు చివరకు పార్లమెంటులో కూడా ఇలాంటి ఆంక్ష లేదన్నారు.

శ్రీ రత్నసభాపతిగారు మాట్లాడుతూ, కార్మికులు అయిదారు కోర్కెలు సూచించా రన్నారు. శ్రీ బి. శ్రీరామమూర్తిగారు, పంచదార పరిశ్రమ ప్రజోపయోగకరమైన సర్వీసు కనుక అన్ని విషయాలు ట్రిబ్యునల్ పరిశీలనకు పెడితే బాగుండేదన్నారు. పంచదార పరిశ్రమ ప్రధానమైనదని గమనించాలని శ్రీ సుందరయ్యగారు చెప్పారు.

చివరకు ఫిబ్రవరి 22 వ తేదీన దీనిపై సభవారి చర్చ జరుగుతుందని స్పీకర్ ప్రకటించారు.

# సుమత్రాపై జకార్తా ఆర్థిక దిగ్బంధన

### నౌకా, విమాన, తంతి, తపాలా సౌకర్యాల విచ్ఛేదనకు కూడా ఇండొనీసియా చర్య

జకార్తా, ఫిబ్రవరి 21— మధ్య సుమత్రాపై ఆర్థిక దిగ్బంధన ప్రయోగిస్తున్నట్లు ఇండొనీసియన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది. సుమత్రా, ఇండొనీసియాల మధ్య గల వైమానిక నౌకా తంతి తపాలా సౌకర్యాలను యింతకు ముందె విచ్ఛేదించింది.

ఇండొనీసియన్ ప్రధాని డాక్టర్ డిజువాండా పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వం తన నౌకా, వైమానిక బలాన్ని పెంపొందించుకొనగలదని, ఆ ప్రాంతంలో కోస్తా గస్తీ దళాలను హెచ్చించగలదనీ అన్నాడు.

ఈ దిగ్బంధన తొలి చర్యలనీ, సైనిక చర్యలు, యుద్ధతంత్ర రీత్యా అవసరమైన చర్యలు ఇంకా తీసుకొనబడవలసి వున్నదనీ ఆయన అన్నాడు.

"సాయుధ సంఘర్షణ జరగకుండానే ప్రభుత్వం జాగ్రత్త వహిస్తుంది. అయితే దీనికి సర్వత్రా పూచీ యివ్వలేము.

సుమత్రాలోని విప్లవ ప్రభుత్వం పడాంగ్ రేడియోలో ఒక ప్రకటన చేస్తూ, తమ ప్రభుత్వాన్ని అనేకమంది సమర్థిస్తున్నారని అన్నట్లు సింగపూర్‌నుంచి వచ్చిన వార్త తెలుపుతూ వుంది.

మసుజుమీ, నహతుల్ ఉలేమా పార్టీలు సహా పది ఇస్లామిక్ రాజకీయ సంస్థలు విప్లవ ప్రభుత్వాన్నే తాము సమర్థిస్తున్నామని ప్రకటించాయి. దిగ్బంధన ప్రమాదంపై విప్లవకారుల పట్ల అభిమానం గల ఉత్తర, దక్షిణ సెలెబెస్‌లలోని సేనాని లెఫ్టినెంట్ కర్నల్ డి. జె. సోంబా ఒక ప్రకటన చేస్తూ, ఆహారం విషయంలో కొరత ఏర్పడగలదని భయపడవలదన్నాడు.

తిరుగుబాటుపై ప్రెసిడెంట్ సుకర్నో నేడు తొలిసారిగా ఈ చిలిక విషయంలో శ్రద్ధగా వ్యవహరించాలన్నాడు. అయితే దౌర్జన్యాన్ని వారించడానికే మనం యుత్నించాలి అని ఆయన అన్నాడు.

విప్లవకారుల చర్యలు అక్రమమైనవని, ఇండొనీసియన్ ప్రజలు దేశ రక్షణకై తీసుకొనబడే చర్యలను సమర్థిస్తారనే తాను ఆశిస్తున్నానని కూడా ఆయన అన్నాడు. అయితే ఆ చర్య లేవో వివరించలేదు.

ఇండొనీసియాను, లేదా దానిలోని కొంత భాగాన్ని అగ్రరాజ్య కూటాలలో దేనిలోనో ఒక దానిలో చేరక తీరని పరిస్థితి, ఒత్తిడిని విదేశాలు తెచ్చి పెడుతున్నవని ఆయన అన్నాడు. దేశ సమైక్య స్వాతంత్ర్య పరిరక్షణకు తోడ్పడవలసిందిగా ప్రెసిడెంట్ సుకర్నో ప్రజలకు రేడియోలో విజ్ఞప్తి చేశాడు.

మధ్య సుమత్రాలోని విప్లవ ప్రభుత్వ ప్రధాని శ్రీ సజఫరుద్దీన్ ప్రవిరనగర్ ఒక ప్రకటన చేస్తూ, తన ప్రభుత్వం శాంతియుతంగా మొత్తం ఇండొనీసియాను శాసించుకొనగలదని అన్నట్లు పడాంగ్ రేడియో నేడు ప్రకటించింది.

### సుమత్రా గ్రామంపై విమానదాడి

సింగపూర్, ఫిబ్రవరి 21—మధ్య సుమత్రాలోని విప్లవ ప్రభుత్వంలో దేశీయ వ్యవహారాల మంత్రిగా వున్న కర్నల్ డల్లిన్ డిజెంబెక్ నేటి రాత్రి పడాంగు రేడియోలో ఒక ప్రకటనచేస్తూ, రెండు ఇండొనీసియన్ విమానాలు పడాంగుకు 45 మైళ్ల దూరంలోని ఒక గ్రామంపై బాంబులువేసి, కాల్పులు జరిపినవని, ప్రెసిడెంట్ సుకర్నో ప్రసంగానికి పిమ్మట ఆయన ఉత్తరువుపైనే ఈ చర్య తీసుకోబడ్డదనీ అన్నాడు.

ప్రస్తుతం కేంద్ర తోళ్ల పరిశోధనా సంస్థకు అసిస్టెంటు డైరెక్టరు—ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న డాక్టర్ యలవర్తి నాయుడమ్మగారు, ఆ సంస్థకు డైరెక్టరుగా నియమితు లయ్యారు. ఫిబ్రవరి 13 వ తేదీనుంచి ఈ నియామకం అమలులోకి వచ్చింది.

## అంబర్ చరఖాతో ఆదాయం పెంపు

### మధ్యతరగతి కుటుంబాలకు సలహా

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 15— రాజమండ్రి సీతమ్మపేటలో నూతనంగా ఏర్పాటు చేయబడిన అంబర్ చరఖా కేంద్రానికి తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సిడింపల్లి రామభద్రరాజుగారు యిటీవల ప్రారంభోత్సవం జరిపారు.

సభకు డాక్టర్ వి. బి. నాగేశ్వరరావుగారులధ్యక్షత వహించారు. అంబర్ చరఖా సహకార సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కె. కమలాదేవి గారు పరిచయ వాక్యాలు పలికారు.

శ్రీ రామభద్రరాజుగారు ప్రారంభోపన్యాసం చేస్తూ, స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన చరఖా ఈ నాడు అంబర్ చరఖాగా రూపొందిందని ఇది మధ్యతరగతి కుటుంబాల ఆర్థికాభ్యున్నతికి తోడ్పడగలదని చెప్పి గౌరవమైన మార్గంద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని బాగుచేసుకొనడానికి స్త్రీలు సంకోచించరాదన్నారు.

సహకార డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ వి. సత్యనారాయణ చౌదరిగారు మాట్లాడుతూ ప్రతివారు ఈ కేంద్రంలో చేరాలని అర్థించారు. అంబర్ చరఖా ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, శ్రీయుతులు పాలాటి అప్పారావు, సలమూరి సోమరాజు, చేబియ్యం శ్రీరామమూర్తి, షరీఫ్, చిర్రావూరి అనంతపద్మనాభ శాస్త్రి ప్రభృతులు కూడా ప్రసంగించారు.

స్టేట్ బ్యాంకి వైస్ చెయిర్మన్ శ్రీ ఎన్. వి. గాడ్గిల్ విషాదం ప్రకటిస్తూ "భారతదేశం మహామేధావిని, ఉదాత్తాదర్శం, సమాజాంతరంగం మూర్తీభవించిన మహావ్యక్తిని కోల్పోయింది. మౌలానా ఆజాద్ కాంగ్రెస్‌ను నడిపించి నప్పుడు ధైర్యంతో, గాంభీర్యంతో, ప్రాచీన వైభవంతో నడిపించారు." అన్నాడు.

## ప్రపంచ వైజ్ఞానిక సంస్థ భారత జాతీయ కమిషన్ తృతీయ సమావేశం

### శ్రీ కె. జి. సయిదీన్ స్వాగతోపన్యాసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—"అంతర్జాతీయ శాంతి సామరస్యం సాధనకు కృషిచేయడమే ప్రపంచ వైజ్ఞానిక సంస్థయొక్క ప్రధాన లక్ష్యం. అనుమానం, అవిశ్వాసం, యుద్ధోన్మాదాలతో నిండియున్న ఈ ప్రపంచంలో విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో సాధించిన అభ్యుదయాలను సమన్వయ పరచి తద్వారా ప్రపంచ శాంతి సామరస్యాల సాధనకు కృషి చేయడానికి ఈ సంస్థ కృషిచేస్తున్నది. ప్రాక్పశ్చిమ సాంస్కృతిక విలువల పరస్పర సామరస్య కార్యక్రమం ఈ లక్ష్య సాధనకే తలపెట్టబడింది. ఈ సందర్భంలో ముసాయిదా కార్యక్రమాన్ని 1959—60 వ సంవత్సరానికి ప్రపంచ వైజ్ఞానిక సంస్థ బడ్జెట్టును చర్చించడం ఈ సమావేశం యొక్క ప్రధాన కర్తవ్యం." అని భారత ప్రభుత్వ విద్యా సలహాదారు శ్రీ కె. జి. సయ్యిదీన్ నేడు యిక్కడ ప్రారంభమైన ప్రపంచ వైజ్ఞానిక సంస్థ భారత జాతీయ కమిషన్ తృతీయ సమావేశంలో చేసిన స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు:

శ్రీ సయ్యిదీన్ తన ప్రసంగంలో ఇంకాయిలా అన్నారు: "ఈ తృతీయ వార్షిక సమావేశానికి జాతీయ కమిషన్ సభ్యులకు, యితర అతిథులకు స్వాగతమిచ్చే అవకాశం నాకు కలిగినందుకు సంతోషిస్తున్నాను. మన అధ్యక్షుడు అస్వస్థత కారణంగా ఈ సమావేశానికి రాలేక పోయారు. వారికి సంపూర్ణ ఆరోగ్యం సత్వరం చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ నెలకొల్పబడినప్పటినుంచి భారతదేశం చురుకైన పాత్రను ప్రశంసనీయమైన పాత్రను నిర్వహిస్తున్నది. ఆ కృషి ఒక విధంగా వ్యక్తిగతమైందని చెప్పడానికి అవకాశమున్నది. ఈ జాతీయ కమిషన్‌లో విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థలకు చెందిన, ప్రముఖులైన స్త్రీలు, పురుషులు అనేకమంది వున్నారు. ప్రపంచ వైజ్ఞానిక సంస్థ పురోభివృద్ధికి ఈ సంస్థల యొక్క సహకారం అవసరం. ఈ కమిషన్ యొక్క కార్యదర్శి కార్యాలయం విద్యా మంత్రిత్వశాఖలో వున్నది. ఈ సంవత్సరపు వార్షిక నివేదికలో ఈ కమిషన సభ్యులు అనుబంధ సంస్థలు చేసిన ప్రశంసనీయ కృషి సవివరంగా పేర్కొనబడింది. అంతర్జాతీయ శాంతి సామరస్యాలకుసాధనకు సంబంధించి విషయాలలో ఆసక్తిగల స్థానిక, ప్రాంతీయ, జాతీయ సంస్థలకు తగిన ప్రోత్సాహం యిచ్చినప్పుడే ప్రపంచ వైజ్ఞానిక సంస్థ కృషి భారతదేశంలో సజీవమైన ఉద్యమం కాగలదు. 1345 లో లండన్‌లో జరిగిన సన్నాహక సభను, 1946 లో పారిస్‌లో జరిగిన ప్రథమ సర్వసభ్య సమావేశం జరిగినప్పటినుంచి యీ కార్యక్రమ కోసం ఈ దేశం కృషి చేస్తున్నది. మన ప్రధాన... డాక్టర్ రాధాకృష్ణన్ చెప్పినట్లు ఉన్నత విద్యా పరిశోధనలు అత్యవసరం. ఈ కృషిని జరుపుతున్న సంస్థలు అనేకం వున్నాయి. ఆసంస్థలను పటిష్ఠం చేస్తే ఈ కృషి బాగా అభివృద్ధి చెందగలదు. ఉద్రిక్త స్థితి భయ విద్వేషాలతో కలుషితమైన నేటి ప్రపంచంలో శాంతి సామరస్యాల స్థాపన ఈ సంస్థయొక్క ప్రధాన లక్ష్యం. ఈ అణుయుగంలో కూడా ఆశయాలు, విశ్వాసాలు, మంచివైనా చెడువైనా ఆయుధాలకంటే విలువైనవనే విశ్వాసం మనకు ఏర్పడిరిది.

న్యాయమైన, క్రమమైన, ఆదర్శాలను వ్యాప్తిలోకితెచ్చే ఏ ఉద్యమమైనా ప్రపంచ ప్రజలమధ్య సామరస్య సద్భావాలను సాధించగలదు. ఆ ఉద్యమం మానవుడిలోని దైవత్వాన్ని ఉత్తేజపరుస్తుంది. బుద్ధుడు, ఏసుక్రీస్తు, మహమ్మద్, లింకన్, టాల్‌స్టాయ్, గాంధీలవంటి మహాపురుషులు అట్టి ఉన్నతాదర్శాలనే ప్రజలకు బోధించారు.

వేరొక ప్రజల సాంఘిక, సాంస్కృతిక, జీవితాలను మనం ఆకళింపుచేసుకుని వారితో సన్నిహిత సంబంధాలను యేర్పరచుకొని, వారి సాహిత్యంతో పరిచయం కలిగించుకుంటే వారిపైన హైడ్రోజన్ బాంబులను, కోబాల్టు బాంబులను ప్రయోగించడానికి చేతులు రావు. ఒక వేళ యుద్ధోన్మాదులు అట్టి దుష్కృత్యానికి పాల్పడినా విద్యావంతులైన సామాన్య ప్రజలు వాటిని సహించరు. ఈ సామరస్యం అతి చిన్న సాంఘిక వర్గం నుంచి ప్రపంచ సంస్థ వరకూ నిరంతరం ప్రవహించే జ్ఞాన వాహిని వంటిది. మన మనస్సులలో విద్వేషాలు, జుగుప్సలను పెంచుకోనేవారు, వాటిని విడనాడనంతవరకు శాంతికాముకులమని, అంతర్జాతీయ సామరస్య సాధకులమని చెప్పుకోవడానికి అర్హులు కారు. జాతి, మత, కుల విచక్షణ అనే సంకుచితత్వాన్ని విడనాడనంతవరకూ పరిస్థితి చక్కబడదు. ప్రాక్పశ్చిమ దేశాలు పరస్పర ప్రశంసలను అందజేసుకున్నంత మాత్రాన సరిపోదు. ప్రపంచ ప్రజల మధ్య సామరస్య సద్భావాలను పెంపొందించడానికి వైరుధ్య విభేదాలతో నిమిత్తంలేదని గుర్తించాలి. ప్రాక్ దేశంలో వున్నా, పశ్చిమ దేశంలో వున్నా, మానవుడు మానవుడే. వారి సమస్యలు మనవి. మన సమస్యలు వారివి. అనే సమతా భావం ఏర్పడాలి.

ముఖ్యంగా 20 వ శతాబ్దం మధ్యనుంచి శాంతి, సామరస్యాలు మానవజాతి మనుగడకు అత్యవసరమైనాయి. మహా కావ్యాలను అనువదించి, కథా సంపద, గోపాలు పంచుకొని, చరిత్ర తత్వ శాస్త్రాలను అధ్యయనించి, విద్యావంతులను రేడియో, ఫిల్ములు, పత్రికలద్వారా ప్రజా సామాన్యంతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకో వచ్చును. అనుబంధ పాఠశాలల కార్యక్రమం ద్వారా విద్యార్థుల మనస్తత్వాలను సక్రమ మార్గంలో పెట్టవచ్చును. ఇట్టి సక్రమ కార్యక్రమం మనం ఆశించే సత్ఫలితాలను సాధించగలదు."

హైదరాబాద్, ఫిబ్రవరి 19—ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో, నేడు స్పీకరు శ్రీ కాశీశ్వరరావుగారు, ఈ పదవిని విజయవాడలో జరిగిన ఒక సభను గురించి శ్రీ టి. వీరరాఘవులు తెచ్చిన హక్కుల తీర్మానాన్ని తోసివేశారు. శాసన సభకు సంబంధించిన బాధ్యత నిర్వహణానికి అభ్యంతర భంగం కలిగితేనే ఇలాంటి తీర్మానానికి అవకాశం వుంటుందన్నారు.

ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

# మౌలానా సాహెబ్

## మక్కాలో జన్మించి, మనదేశ స్వాతంత్ర్య సాధనకై జీవితం అంకితంచేసిన మహాయోధుడు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సుప్రసిద్ధ మాఫీ మతాచార్యుల వంశంలో జన్మించారు. మొగల్ చక్రవర్తి అక్బర్ కాలంలో అశేష ప్రఖ్యాతి నార్జించుకున్న షేక్ జమాలుద్దీన్ ఆయన వంశానికి మూల పురుషుడు. ప్రసిద్ధ ప్రాచీన వంశానికి చెందినవాడు కావటం వల్లనేమి, మహా విద్వాంసుడైనందున నేమి అలఘమైన ఆభిజాత్యం, సహజ గాంభీర్యం ఆయనలో ఎప్పుడూ తొణికిసలాడుతూ వుండేవి. ఆయనది కుశాగ్ర బుద్ధి. ప్రతి విషయాన్ని వివేచనతో కండిత దృష్టితో పరిశీలించేవారు. హిందువులు ముస్లింలు కలిసి మెలిసి అన్యోన్యంగా సోదరులవలె జీవించాలనే సూత్రంలో ఆయనకు ప్రబల విశ్వాసం కలదు. ఆ సూత్రాన్ని కార్యరూపం పొందించడానికే ఆయన తన జీవితాన్నంతను వినియోగించి కృషి చేశారు. 'ఆజాద్' అనేదినిజానికి ఆయన అసలు పేరు కాదు. ఆ మారు పేరుతో ఆయన వ్యాసాలను వ్రాసి ప్రచురిస్తూ వుండేవారు. కడకు అదే ఆయన పేరుగా రూఢి అయిపోయింది.

అలాగే 'అబుల్ కలాం' అనేది కూడా ఆయన పేరు కాదు. అది ఒక బిరుదు. ఒకానొక కః సమ్మేళనంలో ఆయనకు ఈ బిరుదు ప్రసాదించబడింది. 'అబుల్ కలాం' అంటే 'వాక్పతి' అని అర్థం. మౌలానా అనేది కూడా గౌరవవాచకమే.

అబుల్ కలాం 1888 లో మక్కా పుణ్యక్షేత్రంలో జన్మించి బాల్యదశను అరేబియాలో గడిపారు. ఆయన ప్రయివేటు ఉపాధ్యాయుల వద్ద విద్య నేర్చారు. మౌలానా సాహెబ్ తండ్రి మహమ్మద్ ఖైరుద్దీన్ గొప్ప విద్వాంసుడు. మాఫీ సంప్రదాయాలను, మతాచార్య సంప్రదాయాలను పూర్తిగా అనుసరించిన శిష్టాచార పరాయణుడు. మొదటి పది సంవత్సరాలు, 1898 వరకు అబుల్ కలాం అరేబియాలో గడిపిన పిమ్మట, ఆయన తండ్రి తన శిష్యుడు హాజీ అబ్దుల్ వహీద్ ప్రార్థనను మన్నించి అక్కడ నుంచి కలకత్తాకు వచ్చి స్థిరపడ్డారు. అబుల్ కలాం తనతల్లివద్ద ఆరబిక్ భాషను, తండ్రివద్ద ఉర్దూను అభ్యసించి ఉభయ భాషలలోను ప్రావీణ్యం సంపాదించారు. కలకత్తాలో ఆయన ఏ పాఠశాలలోను చేరలేదు. కాని, తన తండ్రి వద్ద, ఇతర ఆరబిక్ విద్వాంసులవద్ద అధ్యయనం చేసి అపార పాండిత్యం అలవరచుకొన్నారు. నాలుగేళ్లలో, అంటే 14 ఏళ్ల వయస్సు వచ్చేసరికి ఆయన విద్యాభ్యాసం పూర్తి చేయడమేకాక, ఇతరులకు విద్యాబోధన ప్రారంభించారు కూడా.

1905 లో కైరోలోని సుప్రసిద్ధ అల్—అజార్ విశ్వవిద్యాలయంలో ఆరబిక్ భాషలో ఉన్నత విద్యలను అభ్యసించడానికి ఆయనను ఈజిప్టుకు పంపించారు. అక్కడ రెండేళ్లు వుండి 1907 ఆయన భారత దేశానికి తిరిగి వచ్చారు.

అబుల్ కలాం ఆజాద్ అనేక పత్రికలకు ఎడిటర్‌గా పనిచేసి సాటిలేని సంపాదకు డనిపించుకున్నారు. సమకాలిక సమస్య లన్నింటిపైన ఆయన తన అభిప్రాయాలను నిర్భీకంగా వ్యక్తం చేసేవారు. ఆయన పరిస్థితులను స్వయంగా తెలుసుకోవాలనే కుతూహలంతో ఇరాక్, ఈజిప్ట్, సిరియా, టర్కీ, ఫ్రాన్సులలో పర్యటించారు. ప్రయివేటుగా ఆయన యూరోపియన్ భాషలను అధ్యయనంచేసి, వాటి సాహిత్యాలతో పరిచయం అలవరచుకున్నారు. అయితే, ఈ బహు భాషా పాండిత్య ప్రకర్షను ప్రదర్శించాలనే కోరిక మాత్రం ఆయనకు లేదు.

1907తో ఇండియాకు తిరిగివచ్చిన పిమ్మట బెంగాల్ రాష్ట్రం విభజన ఫలితంగా అసంతృప్తితో సంక్షుభితమై ఒక నూతన రాజకీయ చైతన్యపూరితమై వున్న సంగతిని ఆయన గ్రహించారు. జాతీయోద్యమాన్ని వ్యతిరేకిస్తున్న ముస్లింలలో ఒక విప్లవాన్ని తీసుకువచ్చి, ముస్లింల మనస్సులలో నాటుకొనిపోయిన బ్రిటిష్ రాజభక్తిని నిర్మూలించడానికి ఆయన సంకల్పించారు. అప్పటికి ముస్లిములకు మిత్రులమని చెప్పుకొంటున్న బ్రిటిషర్లు వారిలో ఈ భావాలను పైకి తెలియరాకుండా ప్రోత్సహిస్తున్నారు. ఈ సంకల్పంతోనే మౌలానా ఆజాద్ ముస్లిం ప్రపంచ సేవకై 1912 జూన్ 1 వ తేదీన, తన 24 వ యేట ''అల్ హిలాల్'' అనే వార పత్రికను ప్రారంభించారు. అప్పటినుంచి రాజకీయ అభివృద్ధి నిరోధకత్వానికి, సంకుచిత తత్వపూరితమైన మత విద్వేషానికి వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం సాగించడానికి ఆయన నిశ్చయించుకున్నారు. బ్రిటిష్ ప్రభుత్వం పట్ల ముస్లింలలో భక్తి గౌరవాలను పెంపొందించే నిమిత్తం అలీఘర్ కళాశాల కార్యదర్శి నవాబ్ ముస్తాక్ హుస్సేన్ ముస్లిం లీగ్‌ను స్థాపించడానికి చర్యలను తీసుకున్నప్పుడు ఆ విధానాన్ని పూర్తిగా ప్రతిఘటించడానికి మౌలానా కంకణం కట్టుకున్నారు. మొదటి ప్రపంచ మహా యుద్ధం ప్రారంభమైనప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం ఆయన పత్రికను నిషేధించి, ఆయన పంజాబ్‌లోను, యు.పి. లోను, మద్రాసులోను ప్రవేశించ రాదంటూ 1915 ఏప్రిల్ 7 వ తేదీని నిషేధాజ్ఞను విధించింది బెంగాల్ ప్రభుత్వం ఆయనను తన రాష్ట్రం నుంచి బహిష్కరించింది. ఇండియా ప్రభుత్వం ఆయనను రాంచీలో నిర్బంధంలో వుంచింది.

రాంచీలో నిర్బంధంలో వున్నప్పుడే మౌలానా ఆజాద్ ''తజ్కీరా'' అనే గ్రంథం రచించారు. దీనిలో ఆయన తన పూర్వ స్మృతులను, పరిచయాలను, కొరాన్‌పై ఆయన భాష్యంలో కొంత భాగానిగ గ్రంథస్థం చేశారు.

1920 లో నిర్బంధంనుంచి విడుదల చేయబడిన పిమ్మట ఆయన ఖిలాఫత్, సహాయ నిరాకరణోద్యమాలలో పాల్గొన్నారు. తిరిగి అరెస్టు చేయబడి రెండేళ్లపాటు జైలులో వుంచబడ్డారు. తరువాత, ఆయన 1930—32 లో శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొని మళ్లీ జైలుకు వెళ్లారు.

మౌలానా ఆజాద్ 1923లో ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ ప్రత్యేక మహాసభకు, 1930 లో జరిగిన కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. 1940 లో ఆయన రెండవసారి కాంగ్రెసుకు తిరిగి అధ్యక్షుడుగా ఎన్నుకోబడి, 1946 వరకు ఆ పదవిని నిర్వహించారు. 1942 లో ఆయన ''క్విట్ ఇండియా'' ఉద్యమంలో పాల్గొని మళ్లీ జైలులో వుంచబడ్డారు. 1945 జూన్‌లో విడుదల చేయబడారు.

1942 లో క్రిప్స్ రాయబార వర్గంతోను, తరువాత 1946లో బ్రిటిష్ అమాత్య రాయబారవర్గంతోసుజరిగిన సంప్రతింపులలో మౌలానా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి వర్గ నాయకుడుగా పాల్గొన్నారు. 1947 జనవరిలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో శ్రీ అసఫ్ ఆలీ స్థానంలో ఆయన విద్యాశాఖ సభ్యుడుగా పని చేశారు. అప్పుడు శ్రీ అసఫ్ ఆలీ వాషింగ్టన్‌లో ఇండియా రాయబారిగా నియమించబడ్డారు. ఆ యేడే ఆగస్టు నెలలో మౌలానా ఆజాద్ విద్యా మంత్రి అయినారు. 1952 మే నెలలో సహజ సంపదలు, శాస్త్ర పరిశోధనల శాఖలు కూడా ఆయనకు అప్పగించబడ్డాయి. 1951 లో ఆయన పార్లమెంటులోని కాంగ్రెస్ పార్టీకి డిప్యూటీ నాయకుడుగా ఎన్నుకోబడ్డారు.

1952లో జనరల్ ఎన్నికలు జరిగిన పిమ్మట కూడా పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీకి ఆయన మళ్లీ డిప్యూటీ నాయకుడుగా ఎన్నుకోబడ్డారు. 1957 లో జరిగిన జనరల్ ఎన్నికలలో ఆయన పంజాబ్ లోని గుర్గాంవ్ నియోజక వర్గం నుంచి తిరిగి లోకసభకు ఎన్నుకోబడ్డారు.

విద్యాశాఖామంత్రిహోదాలో మౌలానాఆజాద్ ఇండియా కార్యాలయం లోని గ్రంథాలయం భవితవ్యాన్ని గురించి బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చించే నిమిత్తం 1955 జూలైలో బ్రిటన్ వెళ్లారు. తరువాత, ఆయన ఫ్రాన్సు, జర్మనీ, స్విట్జర్లెండ్ లలో కూడా పర్యటించారు. ఆయన ప్రోద్బలం వల్లనే 1948—49 లో యూనివర్సిటీ కమిషన్ నివేదిక, 1952 లో ''భారతీయ తత్వ శాస్త్ర చరిత్ర'' ప్రచురించబడ్డాయి.

మౌలానా ఆజాద్ అహమ్మద్‌నగర్ కోటలో కడసారి జైలు శిక్షలో వున్న సమయంలో ఆయన సతీమణి బేగం ఆజాద్ మరణించింది. ఆమెను జీవిత చరిత్రకు సంబంధించిన వివరాలు లభ్యం కాలేదు.

ఉత్తమ సభ్యత, సముదాత్త సంస్కృతి కల వాడైనందున మౌలానా ఆజాద్ ఎక్కడ వున్నా ఆయన విశిష్ట వ్యక్తిత్వం ప్రస్ఫుటంగా కనిపించేది. సముదారమైన జీవిత దృక్పథం గలవాడైనందున ఆయన అన్ని వర్గాలవారిని కూడ గిట్టుకొని రాగలిగేవారు.

## మౌలానా సాహెబ్ భౌతిక దేహం తుది సందర్శనం

### పట్టకుండా ప్రజల ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—మౌలానా ఆజాద్ భౌతిక దేహాన్ని తుదిసారి దర్శించి, ఆయనకు భక్తిపూర్వక ప్రణామాలు అర్పించడానికి నేటి ఉదయంనుంచి జనం తండోపతండాలుగా మౌలానా ఇంటికి రావడం ప్రారంభించారు. వారిని కట్టడి చేయడం కష్టమై పోయింది.

ప్రధాని నెహ్రూ స్వయంగా తలవాకిట నిలబడి లోపలికి వచ్చేవారిని, బయటికి వెళ్లేవారిని వరసగా పంపించారు.

భవన ప్రాంగణంలో వుంచబడిన మౌలానా ఆజాద్ భౌతిక దేహం దగ్గరగా వున్న బెంచిమీద గంటసేపు నిలబడి, ఒకరి వెనుక మరొకరుగా నిలబడి వరసగా లోపలికి వచ్చి భౌతిక దేహాన్ని సందర్శించి వెళ్లవలసిందని వచ్చేవారికి ప్రధాని నెహ్రూ సూచనలు చేశారు.

# శ్రీ రామకృష్ణుని మత సామరస్య సాధన

రచన
కుమారి సరళ

ఒకటి రెండు పురుషాంతముల క్రితము ప్రపంచ మల్లకల్లోల పరిస్థితి నుండెను. అందు భారతదేశ మత్యంత దీనావస్థ పాలైనది. అనాదినుండిఆధ్యాత్మికసంపదకు, ఆత్మాన్వేషణకు, విశుద్ధతకు జగత్ ప్రసిద్ధమైనట్టి భారత దేశము దాస్య విశృంఖలచే బంధింపబడినది. భారత పుత్రులు పశ్చిమదిశా నాగరికతా కాంత బాహ్య సౌందర్యమును చూచి—దాని మోహ బలమున బంధితులైరి. తమ స్వత్వమును పూర్తిగ మరచిరి. శ్రేయోదాయకమగు ఆధ్యాత్మిక మార్గమును వీడి వినాశకరమగు భౌతిక మాయావరణమున చిక్కుకొనిరి. యంత్ర శక్తిపై మోజు చూపి ఆధ్యాత్మిక శక్తిని మరచిరి. పాశ్చాత్య విద్యా ధురీణులగు నవీన యువకులు కొందరు ప్రాచీన హైందవ మతమును విరసింపదొడగిరి. కొందరు వారికి ప్రత్యక్ష విరుద్ధములుగ ప్రచారము సల్ప మొదలిడిరి. పెక్కురు మత ప్రవక్తలు, సంఘ సంస్కర్తలు బయలుదేరిరి. బ్రహ్మసమాజము, ఆర్య సమాజము, దివ్యజ్ఞాన సమాజము మరియు పెక్కు సమాజములు బయల్వెడలెను. కాని, ఆ సమాజములవారు పరస్పర భిన్నాభిప్రాయములు కలిగి వాదులాడుకొనజొచ్చిరి. భగవానుని నామరూపములకై, బాహ్య సాంఘికాచారములకై పెనుగులాడుకొనజొచ్చిరే కాని సత్యమును తెలిసికొని వెల్లడింపరైరి. అట్టితరి సర్వధర్మ సమన్వయమును లోకమునకు చాటి మానవుల నుద్ధరించుటకై భగవాను డీ శ్రీరామ, కృష్ణ నామమున అవతరించెను.

శ్రీరామకృష్ణు డీ పశ్చిమ బంగాళమం దొక కుగ్రామమున పేద బ్రాహ్మణ దంపతులకు 1936 ఫిబ్రవరి 17 వ తేదీ (ఫాల్గుణ శుద్ధ విదియ) న జన్మించెను. అతడు బాల్యమునుండియు అసమాన ధారణా శక్తియు, అద్భుత బుద్ధి విశేషమును కలిగి యుండెను. బొంకుట యన నెట్టిదో ఎరుగడు. పెద్దలయెడ అత్యంత గౌరవాభిమానములు. అతి సంపన్నుడు. దివ్యప్రేమ, దివ్య ప్రవర్తనలచే ఇంతటివారలే కాక గ్రామస్థు లందరు అతనిని కడు ప్రేమించెడివారు. శ్రీరామకృష్ణుని బాల్య చేష్టల వర్ణింప పవలె నన్న మన ప్రహ్లాదుని గుణగణములే జ్ఞప్తికి వచ్చుచున్నవి.

శైశవము నుండియు అతని భగవద్భక్తి అపారము. తరచు మృత్తికతో దేవతా విగ్రహములను చేసి, పూజించి, వాని యెదుట ధ్యానపరిష్నుడై బాహ్యస్మృతిని కోల్పోయెడివాడు. ఇతడేక సంతగ్రాహి. పండితులచే జరుపబడు భాగవత పురాణాది పఠనములను, గోష్ఠులను విని అర్థము చేసికొని తిరిగి వానినెల్ల ఇతరులకు బోధించెడివాడు. అట్లే వీధి నాటకములు ఒక్కసారి చూచినచో దానినెల్ల తిరుగ యథాతథముగ ప్రదర్శించెడి వాడు. బడి చదువు పూర్తిగ నలక్ష్యము చేయు వాని అన్న ఒకపరి మందలింప, ''ఈ పొట్టకూటి చదువు నా కనవసరము. శాశ్వతమగు బ్రహ్మవిద్యను నే నార్జింపగోరెదను'' అని నిశ్చయముగ బాలుడు ప్రత్యుత్తర మిడెను. సత్యమునకు, ధర్మమునకు ఆ బాలుడు అంజలి ఘటించెడివాడే. కాని అర్థరహితమైన బాహ్య ఆచార వ్యవహారముల లక్షింపడు. వయసు వచ్చినకొలది వాని భక్తి భావములు విజృంభింపదొడగెను. ఈశ్వర ధ్యాన నిమగ్నత హెచ్చెను—సాక్షాత్కార భావములు హెచ్చెను. ఈతని అచంచల ఆత్మాన్వేషణయే కాలాంతమున అఖండ విజయమును సంప్రాప్తింపజేసె—ప్రపంచమునకు జ్ఞాన జ్యోతిని వెల్గింపగల్గెను.

1855 వ సంవత్సరంలో కలకత్తాలో దక్షిణేశ్వరమున అతడు కాళికాలయములో అర్చకుడుగ కుదిరెను. నిత్యపూజా విధులతోను, సంకీర్తనలతోను, గాఢ ధ్యానముతోను దినములు గడుపుచు బాహ్యలోకమునే పూర్తిగా మరచెను. నిద్రాహారములు, శరీర స్మృతియు అన్నియు మరచెను. రాత్రులందు సమీప చిట్టడివికి వెళ్లి అందు తపస్సు కావించెడివాడు. ఇట్లుండ వాని అంతరంగమున ఒక ఘోరమగు సంశయ మావరించెను. ''తా నర్చించు కాళికాదేవి ఆలయమందలిది కేవల నిర్జీవ శిలా విగ్రహమా, లేక సృష్టి స్థితిలయకారిణియగు సాక్షాత్ పరమేశ్వరియా ? అగుచో నా కేల దర్శన మీయదు ? ఇట్టి పరితాప్తి అతనిని దహింపజేసెను సాక్షాత్కారము లేని జీవితము భరింప నలవి కాలేదు. దుర్భర విరహవేదనచే అతడు పడిన బాధ వర్ణింప శక్యముగాదు. హతాశుడై ఒక నాడు తన జీవితమునే అంతమొందింప ప్రయత్నించుకొను నంతలో మాతృదేవి సాక్షాత్కారము బడసెను.

ఇంతదనుక శ్రీరామకృష్ణుడు గురు సహాయ్యము లేకయే తన భక్తి సాధనల కావించుచుండెను. ఇకమీద గురువుల సహాయ్యమున శాస్త్రోక్తముగ వివిధ సాధనల నభ్యసింప కోర్కె కల్గెను. వెంటనే గురువు లాతనిని వెదకికొనుచు వచ్చిరి. అట్లు వెదకుకొనుచు వచ్చినవారిలో భైరవ బ్రాహ్మణి యను యోగినీమణిని మన శ్రీరామకృష్ణుడు ప్రథమ గురువుగ స్వీకరించెను. తాంత్రిక సాధనల నెల్ల నభ్యసించిసాధింపకల్గెను. పలు రూపములలో దేవీ దర్శనము బడయుటయే కాక ప్రతి స్త్రీయును జగజ్జననిగా వానికి కన్పట్టెను.

తర్వాత శ్రీరామకృష్ణుడు శాంత, దాస్య, సఖ్య, వాత్సల్య, మధుర భావన లనబడు పంచ వైష్ణవ సాధనలను అవలంబించి ఆయా సాధనల యందు తాదాత్మ్యము బొందెను. అటుపై తోతాపురి యను యతిపరేణ్యుని కడ సన్యాస దీక్ష స్వీకరించి నిర్గుణ నిరాకార బ్రహ్మోపాసనకు గడంగెను. సమస్త సాధనలకు పరమావధి యగు నిర్వికల్ప సమాధి శ్రీరామకృష్ణునకు మూడు దినములలో లభించెను.

అంతటితో ఊరకొనక శ్రీరామకృష్ణుడు ''మాఫీ'' మత గురువగు నొక ఫకీరు వద్ద మహమ్మదీయ మత సాధనల నభ్యసించెను. హైందవాచారముల నన్నియు వీడి మహమ్మదీయునివలె ప్రవర్తించెను. మూడు దినములలోనే ఆ మత గమ్యమును తెలిసికొని సిద్ధి బడసెను.

( మిగతా 7 వ పేజీలో )

# కస్తూరి గుమగుమల కన్నడ సాహిత్యం

## నృపతుంగునినుండి నేటిదాక దాని ''కవిరాజమార్గం'' సమీక్ష

రచన
బి. యస్. రాఘవ,
తిరుమల తాతాచార్లు

కన్నడ సాహిత్య సమగ్ర స్వరూప చిత్రణకు ఉపక్రమించేముందు ఈ రచనలోని సాధక బాధకాలను సూచన చేయడం సముచితమని మా భావన. పలు రకములుగా విస్తరిల్లిన కన్నడ సాహిత్య ప్రభావాన్ని సంక్షిప్తంగా ఉటంకించటంలో సరియైన న్యాయ మాశించటం కష్టము. వస్తు నిర్దేశ్యంలో స్వతంత్రించి పొరపాట్లు, కూర్పులు చేకూర్చటం జరిగింది. విశాల దృక్పథంలో నిశ్చితాభిప్రాయాలను వ్యక్తం చేయుటం దోషమైనా వేడా భాషలో ప్రచారంలో వున్న అభిప్రాయాలు నిశిత ప్రభావాన్ని గ్రహించక పోవటంతో క్రొత్త మార్గానికి సిస్తులు కాక తప్పలేదు. చారిత్రిక దృక్పథంతో విషయ పరిశీలనకు కడంగి నప్పుడే చిక్కులు అనివార్యాలే.

కర్ణాటక సాహిత్యాన్ని కాలక్రమంగా పరిశీలిస్తే, ఈ క్రింది అంశాలు మన దృష్టి నుండి తప్పించుకొనలేవు. ఆంగ్ల సాహిత్య ప్రభావ ముద్ర కర్ణాటక సాహిత్యం పైన పడకపూర్వ మా భాషలో పద్య రచనకు ప్రధాన సాహిత్య ప్రక్రియగానో లేక ఏకైక సాహిత్య ప్రక్రియగానో గౌరవ పీఠం లభించి వుండాలి. భావోద్దీపక పద్య రచనకు, ఆధునిక గేయ కల్పనకు తేడా నిర్ణయించడం సులభసాధ్యం కాదు! నీతి బోధ, మత ప్రచారాలే నేటివరకు కన్నడ సాహిత్యపు ఉపాంగాలన్నది నిక్కం. సంస్కృత సాహిత్య మొక తరగని పెన్నిధి. ఆ పెన్నిధి కర్ణాటక సాహిత్యమున కవసరమైన వ్యాకరణ, ఛంద శాస్త్రాలను వెలువరించడానికి తోడ్పడమేకాక, ప్రజా బాహుళ్యంలో పలుకుబడిని పొందిన రామాయణ, మహాభారత రచనల కాస్కారం కలిగించినది.

తమిళభాష తరువాత అతి ప్రాచీనమైనది కర్ణాటక భాష. ఆ సాహిత్యంలో అతి ప్రాచీన గ్రంథం నృపతుంగుని ''కవిరాజ మార్గము''. అది క్రీ. శ. 9 వశతాబ్దమునకు చెందినదని విమర్శకుల అభిప్రాయము. సాహిత్య విమర్శగాను, ఛందశాస్త్రముగాను పేరొందిన ఈ గ్రంథంలో నేడు మనకు కనుపించని గ్రంథాల నుండి ఉదాహరణకు లభిస్తాయని విజ్ఞు లంటారు. నిప్పులేనిది పొగ పుట్టనట్టు సాహిత్య గ్రంథాలు లేని విమర్శలు వెలువడటం కష్టము. ఈ అభిప్రాయం మన్నిస్తే ''కవిరాజ మార్గము''నకు మున్నెన్ని ఉద్గ్రంథాలలో కర్ణాటక భాషలో ఉండి ఉండాలో ఊహించు కొనండి. అలా వూహించుకుంటే దాని ప్రాచీనత మరింత స్ఫుటమవుతుంది. నృపతుంగుడు శిష్ట వ్యావహారిక భాషలో అభ్యుదయ భావములను గ్రంథస్థ మొనరించాడు. కావేరి, గోదావరి నదుల నడుమగల ప్రదేశమంతయు కర్ణాటక ప్రాంతమని ఆతని అభిప్రాయము. ఆ ప్రాంతంలో జన్మించిన ప్రతి వ్యక్తి కవి అనే ఆయన విశ్వాసం.

కన్నడ సాహిత్యాన్ని నాలుగు యుగములుగావిభజింపవచ్చు. ఆఖరు ఘట్టం ఇంకా పూర్తికాలేదు. రచయితల మతాన్ని బట్టి మొదటి మూడు యుగములు విభజింపబడినవి. మత ప్రాతిపదికపై విభజించడం భిన్నాభిప్రాయాలకు దారి తీసినా, ఇంతకంటే శ్రేయస్కరమైన పరిష్కార మార్గ మగుపించదు.

### ప్రథమ యుగం (జైనయుగం)

పండ్రెండవ శతాబ్దము వరకు విస్తరిల్లిన ఈ యుగములో జైన రచయితల ప్రాబల్య మధికము. పదునైదవ శతాబ్దమువరకు కొనసాగిన వీరశైవ యుగములో వీరశైవుల ప్రాభవం మిక్కుటము. మూడవ యుగములో బ్రాహ్మణులు వీరశైవులు సమాన ప్రతిపత్తిని పొందినారు. పాశ్చాత్య ప్రాబల్యమువలన కర్ణాటక సాహిత్యములో కనపడు విప్లవాత్మకపు పోకడలు నాలుగవ యుగంలో గోచరిస్తున్నవి. రత్నత్రయమని పేరు పొందిన మొదటి పంపడు, పొన్నుడు, రాముడు జైన యుగమున ఫరిడవిల్లి కర్ణాటక సాహిత్యోద్యానవనమునకు మూడు పువ్వులు, ఆరు కాయల మాడ్కి వినూత్న శోభను గానితెచ్చిరి. మొదటి పంపడు కర్ణాటక భాషలో లలిత గ్రంథములను పేరుగాంచు ''ఆది పురాణ'' పంప ''భారత'' ఆరబడు ''విక్రమాంక విజయ'' కావ్యముల కర్తయై భాసిల్లెను. ఒకటి మత గ్రంథముగా కీర్తినందగా, మరొకటి సాహిత్య దర్పణముగా వన్నె కెక్కినది. వ్యాస మహర్షి ప్రణీత గాంధర్వ భారతము నుండి కథా వస్తువును గ్రహించినప్పటికిని, తన ఉపజ్ఞ చేత దానికి మెరుగులు దిద్దెను. పంచ పాండవుల పత్ని ద్రౌపదిని, పంపడు తన కావ్యమున అర్జునుని అర్ధాంగిగానే పేర్కొనుట ఆతని స్వతంత్రాభిలాషకు ప్రకాశితోదాహరణము. పంపని పాత్రచిత్రణ ఉదాత్తమైనది. పాఠకులను ఉత్సాహకుల నొనర్చు శైలి మాత్రం పంపని యెడ కానరాదు. పరిమిత పదజాలముతో పఠితలనాకర్షించు నేర్పు పంపని కున్నది. పెక్కు కర్ణాటక కవుల వలె, పంపడు భావానుగుణపు ఛందస్సును సమీపించుటలో సిద్ధహస్తుడు.

పదునారవ శతాబ్దపు జైన భిక్షువు (''శిల్పాంకుని) చరిత్ర నాధారముగా గొని పొన్నుడు 'శాంతి పురాణము'' సమర్పించినాడు. సాహిత్యపు విలువల కన్న, ఈ గ్రంథము నందలి తార్కిక చింతన ప్రజా హృదయములను చూరగొన్నది.

''కవిత్రయము''లో కడపటివాడు రాముడు. కర్ణాటక కవులలో ప్రసిద్ధి గాంచిన ఈ కవి ప్రజలను తన నైపుణ్యకు త్రిప్పుకొనగలిగినాడు. ఆయన రచించిన దశ గ్రంథములో ''అర్జున పురాణం''సాహస భీమవిజయ'' పేర్కొన దగినవి. గదా యుద్ధ నామాంతరము గల సాహస భీమ విజయము మహాభారత కథ నాధారముగా గొని రచించినట్టిది. తనకు పూర్వీకుడైన ''పంపన భారతము'' భట్టనారాయణుని ''వేణీ సంహారము'' ఈ రచనకు తన్ను ప్రేరేపించినవని కవియే వాక్రొన్నాడు. ఈ వస్తువైవిధ్యము లన్నిటిని సుందర కళాఖండముగా మలచినా డాయన. పాత్ర చిత్రణలో ఆయన చతురుడు. ప్రధాన పాత్రధారులు భీమ, దుర్యోధన చిత్రణలయందు ఆయన నైపుణి కోటి కెక్కినది. కొన్ని పద్య భాగములలో ఆయన హృదయ గత భావములు ద్యోతకమై, విషాద వాతావరణ కల్పనలో మణిపూసలైనవి. ఆయన కన్నడ కవులలో పేరెన్నికకన్నవాడు. సహజముగా, కన్నడ కవులు వకుటపు టల్లికతో, సుదీర్ఘ రంగస్థల సంభాషణ రచనలో దిట్టంతులే గాక, ప్రసన్నకథా కలితార్థ యుక్తితో అందెవేసిన చేతులు. రామునివి కథాకథనము వీరికి భిన్నమై, నిర్వాతిరేకము వ్యక్తమగుచూ, విషాద వాతావరణపు ఛాయలు కావ్యమంతయు రంగరించుకున్నవి. గంభీర కథావస్తువుకు తోడు, బిగువైన శైలి, ఎటుత్తు, పదజాలములు, ఆ వాతావరణ చిత్రణకు, వీరరస పోషణకు దోహద మొసగినవి. కోపావేశము చేత భీము డొనర్చు ఘర్జన వలన సరోవరమున సంచలనము ఏర్పడుట వలన ఉత్పన్నమైన భీకర ప్రకృతి వర్ణన ఇందు ఉదహరింతము.

''భీము డొనర్చిన ఘర్జనతో సరోవరంలోని మీనము లన్ని ఎసరువేసిన తండులముల మాడ్కి, ''కుత, కుత ఉడికినవి'' అనితరసాధ్యమైన ఉత్ప్రేక్ష.

''బాణుని కాదంబరి''ని అనువదించిన వాగ్గేయ కారుడు నాగవర్మ ఇట్టి పోకడలనే తన కావ్యమున చూపించినాడు.

ఈ కాలములోనే ''చంపు'' రచనకు నాంది జరిగింది.

జైనయుగపు కావ్య ప్రవాహములతో సరితూగక పోయినను, 12 వ శతాబ్దముతో ఆరంభమైన రెండవ యుగమునను కావ్యముల సంఖ్య ఇనుమడించినది. రెండవ పంపడని నామాంతరం గల నాగచంద్రుని ''పంపరామాయణము'' భావి తరముల వారికి ధ్రువతార.

ఈ కావ్యము రెండవ పంపని కథా కథన పద్ధతికి, వర్ణన విశేషములకు ప్రబల నిదర్శనము. వాల్మీకి రామాయణము నాధారముగా గొని రచించినను, ఇందుమూలమునందగుపడని విశేషాంశము లెన్నియో కలవు. ఈ కావ్యపు నాలుగు మూలలా జైనకాలపు వాతావరణము నిండి, నిబిడీకృతమవుటయే ఒక ప్రధానాంశము. కావ్యమున మనకు తారసిల్లు మహర్షు లందరు జైన భిక్షువులే. రామలక్ష్మణ జీవన విధానమంతయు జైన సంప్రదాయ ప్రతిబింబమే. కవి ఈ కావ్యమున దైవిక శక్తుల ప్రాబల్యము తగ్గింప ప్రయత్నించినాడు. దశకంఠుడు తన ప్రసాదము నందలి దర్పప్రవర్తిత ప్రతిబింబములను దర్శించి తాను దశకంఠుడని మురిసిపోయెనట! ఏమి! ఈ వక్రోక్తి! రాముని శాంత స్వరూపునిగా చిత్రించి, లక్ష్మణునికి నాయకత్వ పట్టము కట్టెను.

''వచనము'' అనబడు ద్రుతి ప్రాసాలంకృత గద్య, పద్య మిశ్రకు పద్ధతిని ఈ యుగమున వీరశైవ కవులు సృష్టిపాదించారు. బసవుడు, చెన్నబసవుడు, కేశిరాజులు వీరిలో ముఖ్యులు. నిజానికి, వీరశైవారాధనను బోధించి, సమకాలీన సంఘ దురాచారములను ఖండించిన విమర్శకులు వీరే. వారు విగ్రహారాధనను, ఆచార వ్యవహారములను నిశితముగా విమర్శించుచూ, ఆత్మ పరమాత్మల సంయోగము, అన్యము మాయా వాదమును నిర్మొహమాటంగా ఖండించిరి. ''హరి హరు''ని ''గిరిజా కళ్యాణము'', రావు వెంకని ''హరిశ్చంద్ర కావ్యము'' సాహిత్య గ్రంథములుగా ఆచంద్ర తారార్కము లైనవి. హరిశ్చంద్ర కావ్య మొక చిరు ప్రబంధము. ఆ తరువాతి యుగంలో గణనీయులైన పదుగురు, కన్నడ సాహిత్య సుమ వృష్టి నొనర్చిరి. అందు ప్రథముడైన జన్నని ''యశోధర చరిత్రము'' కన్నడ భాషలో పిల్ల ప్రబంధము. సరళ భాషలో ముగ్ధ మనోహర వర్ణనలతో పాఠకులను మంత్రముగ్ధులగావించు శక్తి దానికి కలదు. ఆండయ్య ''కళింగ కావ్య'' కర్ణాటక భాష అందచందములకు తార్కాణము. కర్ణపేయమే గాక, మనోల్లాసమును కల్గించు నేర్పు దానికున్నది. ఆంగ్లకవి కీట్సును మనకు తెచ్చు కళా సౌందర్యము, శృంగార రసపోషణ కావ్యమునకు కాంతి నొసగినవి. మగువల హావ భావ చేష్టలు, ప్రకృతి పులకింతలు కావ్యపు టడుగడుగునా గోచరించును. వేదాంత చక్రవర్తి ముక్కంటికి, శృంగారాధినేత కందర్పునికి సాగిన సమరంతో ఆరంభమైన ఈ కావ్యము కాముని విజయోత్సవ సంబరములతో పరిసమాప్తి నొందును. కవి ప్రద్యుమ్న పక్షపాతస్న విషయం మరొకమారు స్పష్టమైనది. కవి తత్సమభాషలో కావ్య రచన కుపక్రమించినను, కృతార్థుడు కాలేకపోయినాడు. కన్నడ, సంస్కృత మిశ్రమ పదప్రయోగములే ఇందుకు సాక్షి.

ఉదా: ''మల్లియల చాటున భ్రమరములు ఝీంకారము లొనర్చుచున్నవి; మలయ సమీరుడు సుగంధ వాహనుడై నాడు; రసాలము లాస్వాదించి పంచమ స్వరమున కోకిలములు ''కుహూ, కుహూ'' అని కూయుచున్నవి. అల్లంత దూరాన మగువలు తమ మగలకై నరీక్షించుచున్నారు.''

ఏమి! ఈ ఆకస్మికపు వసంతాగమన వేళ.

''కుముదేందు రామాయణము'' ఈయుగపు మరియొక ప్రసిద్ధ కావ్యము. మత ప్రవక్తల జీవిత గాథలు, పురాణములు ఈ యుగపు ప్రత్యేకత. బాహుబలుని ''ధర్మనాథ పురాణము'' పద్మాంకుని ''పద్మరాజ పురాణము'' జైనపురాణములలో పేరెన్నికైనవి. పద్యసంపదకు పుట్టినిల్లయిన భీమకవి ఈ కాలపునాటివాడే. జైనమత ప్రభావము తగ్గుటవల్ల ఈ యుగాంతమున జైన రచయితల ప్రాబల్య మడుగంటినది. చామరాజుని ''ప్రభులింగ లీల'' చంద్రకవి ''విరూపాక్ష పురాణము'' చతుర్ముఖ బసవని ''రావణ సిద్ధేశ్వర పురాణము'' నిజగుణ శివయోగి ''అనుభవసారము'' ఈ కాలపు ప్రధానపు వీరశైవ గ్రంథములు. ఛందోబద్ధమైన నడకతో, ప్రవాహ తరంగ రీతిని సాగిన ఈ గ్రంథములు మత ప్రబోధకములే కాని, సాహిత్య గ్రంథాలుగా వాసికెక్కలేదు. పండిత పామరుల మన్ననలు గొన్న ''కుమార భారత''మును సమర్పించిన ''కుమార వ్యాస'' నామాంతరము గల నారణప్ప అన్న విప్రునకు మన కృతజ్ఞతాంజలి! మానవత్వపు విలువలను కట్టుబటపు ఈ కావ్యపు ఉత్కృష్టత. దానిలోని పాత్రలు జీవకళతో తొణికిసలాడును. మానవోద్వేగములను బహిర్గత మొనర్చినది ఈ రచనే. ద్రౌపదీ వస్త్రాపహరణపు ఘట్టమున ''పాంచాలి విలాపము'' దీనికి ప్రబల నిదర్శనము. కుమారవ్యాసు డొక ఋషితారా. కుమార వాల్మీకి అనబడు నరహరి అన్న విఖ్యాత ''తొరవె రామాయణము'' సరళ భాషలో, హృదయంగమముగా సాగించిన రచన.

మూడవ యుగమును గురించి కొంత ముచ్చటింతము. నిర్వివాదముగా ఇది వీరశైవయుగమే. ఈ కాలమున కాలప్రవాహమున కెదురీదిన కావ్యములు కొన్ని కలవు. సాంస్కృతికముగా స్వయం సమృద్ధి గాంచిన ఈ కావ్యములు మత ప్రబోధకములే. మల్లనార్యుని ''భావ చింతరత్న'', తొంటాద్రియుని ''సిద్ధేశ్వర పురాణము'' ఈ యుగపు లెక్కిడ దగిన సాహిత్య సృష్టి. జైన కావ్యములలో కాలుని ''భారత'', రత్నాకరవాణి ''భారతేశ చరితె'', నాది విద్యానందుని ''కావ్యసార'' మను సాహిత్య సంకలనలు పొగడదగినవి. బ్రాహ్మణ కవులలో తిమ్మకవి ''భారతము'' రాఘవేంద్రుని ''సౌందర్యకథారత్న''ము పాఠకులను అమందానందకందళిత హృదయార విందుల నొనర్చును. పురందరదాసు, కనకదాసులను జగన్నుత విపుల భక్తిగీతములు ఆవేదనా భరిత హృదయముల నుండి వెలువడు భగవద్వియోగ పరంపరలతో పొదగబడిన ఆణిముత్యములు. కొన్ని ఆధ్యాత్మిక చింతనను వ్యక్తపరిచి మానవుని కార్యోన్ముఖు నొనరింప, మరికొన్ని వైరాగ్య భావములను వ్యక్తపరచును. ఇంక కొన్ని మానవుడు జీవిత సంగ్రామమును సాగించుట కవసరమైన ధైర్య, స్థైర్యములను బోధించి, ఆముష్మిక మార్గమును చూపుచున్నవి. ఆ గీతములు లతి సరళములు, సర్వ సాధారణములు, నగ్న సత్యములు. ప్రబోధాత్మకములే గాక, సాహిత్య సంకలనములు. ప్రజలను చైతన్య పూరితుల నొనర్చుటయే వాటి పరమావధి. పదునేడవ శతాబ్దమున బ్రాహ్మణ కవుల ప్రాబల్య మత్యధికము. కేవలము మత గ్రంథములే గాక పెక్కు కళాఖండము లానాడు ప్రకాశితము లైనవి. సింగరాయ ''మిత్రవింద గోవింద'' ప్రాచీన కన్నడ నాటకములు, హేమాబాయి హేమమ్మ ప్రసిద్ధ కావ్యము ''హదిబడెయ ధర్మ'' ఈనాటివే. మహిళలు తమ మనుగడలను తీర్చి, దిద్దుకొను విధానపు వివరణలే ఈ కవయిత్రి ప్రధానాశయము. సరసోక్తులతో, సర్వసాధారణ సంఘటనలతో, సరళ శైలిలో సాగిన రచన అది. నగరేశుని ''భగవద్గీత'' కర్ణాట కానువాదము నాటి భిక్షే! ఈ సందర్భములో ముగ్గురు రచయితల గురించి తెలుసుకొనడం సముచితం. కుమార వ్యాసుని భారతముతో సమానముగా ప్రజాభిమానమును చూరగొన్న ''జైమినీ భారతము''ను రచించిన లక్ష్మీశుడు వీరిలో ప్రథముడు! ఈ కావ్యము ప్రబంధ మన్నది నిర్వివాదాంశము. పద్య గుంఫనములో పండిన దాతని మేధ! అతని వర్ణన శిల్పమే ఒక ప్రత్యేక శైలి. కథా కథనమున అతడు కాకలు తీరిన బంటు. ప్రత్యేకించి, చంద్రహాసకావ్యము నందలి ఉపాఖ్యానము లాతని ఉపజ్ఞకు చిహ్నములు. నాటకీయ వాతావరణ కల్పనలో సిద్ధహస్తుడు కాకపోవుటయే ఆతని పాత్ర చిత్రణకు తీరని మచ్చ. కాని కవి తన భావనా నైపుణిచే, కథా సంవిధానము చేతను ఈ పరిధుల నధిగమించినాడు. ఆయన ప్రసిద్ధ రచనగా పేరొందిన ''జానకీ విలాస ఘట్టము''ను పరికింపుడు.

''వియద్గంగా తరంగముల కదలికలలో, మెల్లమెల్లనని బిడపనిద్ర సౌరభాన్ని చేరవేస్తున్నా డ మలయానిలుడు. మందగమన మొనర్చు ఆ మారుతము భూజాని పాదపద్మముల సేవించు రింప ప్రయత్నించుచున్నది. పరోపకారము కొరకు స్వదుఃఖములను మరచి సేవ యొనర్చుటలో ఆతడు తన్ను తాను మరచును.''

కర్ణాటక భాషలో మహాకావ్యమని పేరుగాంచి కెక్కిన ''రాజశేఖర విలాస'' కావ్యకర్త షడక్షర దేవ ద్వితీయుడు! శృంగారరసమున అతని చేతులు మెలికలు తిరిగినవి. ప్రణయానుభూతిలో హొలలాడు సన్నివేశము లా కావ్యమున కోకొల్లలు. హృదయములను కదలించు శక్తి అందులో లేనప్పటికిని, ఆనందోల్లాసోత్సాహములచే రక్తి కట్టించు సన్నివేశము లందు కలవు. ఇక, చాటువుల ప్రస్రష్ట సర్వజ్ఞమూర్తి తృతీయుడు! ఆయన సంపూర్ణ జీవిత విశేషాంశాలు మన కింకా ఇదమిత్థంగా అవగతం కాలేదు. ఆయన గేయములలో పద్యలక్షణములు గాని, సూక్తులు గాని అంతగా ప్రతిబింబితము కాలేదు. ప్రతి పద్యపాదము సామాజిక పరిస్థితులతో చిత్రించబడినదై, నీతిదాయకమై యొప్పారుచుండును. గాలించిన ప్రపంచానుభవము లా పద్య పాదములలో కానవగును. వాటిని నానుడులుగా నానోట నానోట వినుచున్నాము. ఆతని సుభాషిత సూక్తిని గమనింపుడు:

''మగువకు నాట్యము నేర్పిన డొందమున
కఠినశిలపై ఎందుకీ కుంభవృష్టి!
సర్వజ్ఞా!''

వేలకొలది సుభాషితము లాతనివే. నన్న వాదములు కేవలము కట్టు కథలు కాబోలు! పదునెనిమిదవ శతాబ్దము రెండు రీతుల ప్రధానమైనది. అభినయ సంపాతమై, గానకళ కాటపట్టయిన ''యక్షగానము'' నలు నాటకము లీనాటివే! భక్తి ప్రపూరితమైన పురందర దాసుని ఛాయలలో నడచిన ''దాస'' సాహిత్యమీ దశలోనే విజృంభించినది. గిరిజమ్మ ''చంద్ర చరితె'', పాయన్న ''అహింసా చరితె'', పాండు రాజని ''రాజ్యపాద చరితె'' ... సాహిత్య పోకడల నందుకున్న కావ్యములు.

పందొమ్మిదవ శతాబ్దం సృజనాత్మకముగా ఉత్సాహమును కలిగించదు. దేవచంద్రుని ''రాజావళికథ''వంటి కావ్యములలో పేర్కొన దగినంత ప్రతిభా ఉత్పత్తులు కానరావు. ప్రాత క్రొత్తల మేలు కలయికలు అయిన ఒక ఆధునికుని గురించి కొంత తెలుసుకొనడం భావ్యం. ముద్దన్న నామాంతరముచే రాసికెక్కిన నందళిక వారానప్ప ''రామాశ్వమేధ'' ప్రాచీన కన్నడ భాషలో రచింపబడి, ప్రాచీన వాఙ్మయపు లక్షణములను పుణికి పుచ్చుకునిన ఏకైక ఉత్కృష్టమైన గ్రంథముగానే కాక, మందారమకరంద మాధుర్యము నొప్పు ఆ కావ్యము పద్యరచనలో హిమగిరి శిఖరము నందుకున్నది. ఆధునిక కావ్య లక్షణములకును ఆలంబనమై యున్నది. గ్రీకుగాయక గోష్ఠివలె కల్పితన అర్ధాంగితో కావ్య రంగమున కొచ్చి, సంఘటనలను సహేతుకముగా సమీక్షించి పాఠకులను తన్మయులను నొనర్చును, ఆంగ్ల కవి షేక్స్పియరు కల్పితమైన ''రోసిలాండు'' వంటి స్త్రీ పాత్రలవలె ''మనోరమ'' పాత్ర ... సమయోచిత ప్రజ్ఞ, వాక్చాతుర్యమును ప్రదర్శించి పాఠకులను రంజింపచేయును.

ఈ యుగపు రంగస్థలము నవలోకింపగానే, మనకు అనిశ్చిత వాతావరణము, ఆద్యంతము లగుపించని అంబుధి సాక్షాత్కరించును. ఈ సాహిత్యపు పుష్కరములలో మహోత్కృష్టములనుబట్టి కొట్టుకొనుపోవు ఆకాశములు పుష్కలములు. రచయితల వ్యక్తిత్వములు, సంఘటనలు, న్యాయాన్యాయ వివేచనమున ప్రబల శక్తులుగా పరిణమించుటకు దారి తీయుచున్నవి. అంతర్గత సంబంధయుక్తమైన సన్నివేశములే అంతో కలహముల కాస్కారము లగుచున్నవి.

పాశ్చాత్య దేశములు తమ యాంత్రిక బలముచే, నిఖిలావనిపై వారణ హేవాకము ప్రకటించి, తమ నాగరికతను సాగదీసి, విస్తరింపచేసి, వాటి పరిహద్దులను వ్యాపింపజేయుటానికి పూనుకొన్నదీ నవశకంలోనే. అందువలననే, ఇతర భాషలలో కానగు పాశ్చాత్య వాతావరణం కన్నడ భాషా ప్రాంగణంలోను చోటు చేసుకొని సహృదయుల నాకర్షింప ప్రయత్నిస్తున్నది. నిశ్చయముగా ఈ పాశ్చాత్య ప్రభావపు బారినుండి ప్రపంచంలోని ఏ ప్రాంతము తప్పించుకో లేదంటే అతిశయోక్తి కాదు. కన్నడ సాహిత్యం ఈ పాశ్చాత్య పోకడల కలయికతో; క్రొత్త ప్రక్రియలను సృష్టించు కున్నది; క్రొత్త పరిణామలను కల్పించుకొన్నది. రచనలలో క్రొత్త తీరు, తెన్ను లేర్పడి ఆధునిక కథానికకు, నవలకు అంకురార్పణం జరిగింది. కన్నడ సాహిత్యంలో విప్లవం బయలుదేరి దాని పరిధులను విస్తృత పరచడమే కాక సాహిత్య సరస్వతి క్రొత్త సొమ్ములతో సింగారించుకోవటానికి మార్గం కల్పించింది. కల్పనా కథలకు భావనా బలం, వాస్తవిక దృక్పథం సామాజిక చిత్రణ మెరుగులు దిద్దుచున్నవి. బేంద్రేవంటి రచయితలలో ఉత్తమోత్తమంగా అగుపించే ఆత్మాశ్రయ కవిత్వం, గేయ కల్పన పద్య సాహిత్యమునకు వన్నెదగిన మార్పులు. కర్ణాటక సంప్రదా

(మిగతా 7 వ పేజీలో)

రీటా కురుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్ట తల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరు కూడ నేటినుండియే రీటా వాడుడు.

రీటా హిందూ దేశమంతటా దొరకును

రీటా హెయిర్‌టానిక్

# తారాబలం-చంద్రబలం

1958 ఫిబ్రవరి 23 వ తేదీ ఆదివారంనుంచి మార్చి 1 వ తేదీ శనివారంవరకు

### గ్రహస్థితి:

గ్రహస్థితి: మేషంలో కేతువు; తులలో గురు, రాహువులు; ధనుస్సులో కుజ, శనులు; మకరంలో శుక్రుడు; కుంభంలో సూర్య, బుధులు; చంద్రుడు మేష, వృషభ, మిథునాలలో

* * * *

బంగారు ధర 25,26,28 తేదీలలో తేజీగా వుంటుంది. వేరుశనగపప్పు, సానె ధరలు 27,28 తేదీలలో తగ్గే సూచన ఉంది.

**మేషం:** [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

డబ్బు రాబడి యీ వారం తృప్తికరంగా వుంటుంది. వృత్తి ఉద్యోగాలలో హోదా మొదలయిన హంగులు పెరుగుతవి. పది మంది సహాయపడే వారు కనబడుతారు. నౌకర్ల వల్ల యెక్కువ లాభం; సౌఖ్యం కనబడుతవి. స్థిరాస్తిని వృద్ధిచేసుకొన గలుగుతారు. ఇళ్ళు కట్టడం, కొనడం, తోటలు వెయ్యడం మొదలయిన పనులు తృప్తికరంగా జరుగుతుంది. అన్ని శుభ కార్యాలు నెరవేరుతవి. వారం మొదటి సగంలో ముఖ్యమైన ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు చిక్కులేకుండా తొలగి పోతవి. 28, 1తేదీలలో పుణ్యకార్యాలు;గాయాలు; శుభవార్త.

**వృషభం:** [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

కొన్ని అశాంతికరమైన సంఘటనలను ఎదుర్కొనవలసి వస్తుంది. మీవల్ల ఉపకారం, ఉపయోగం పొందేవారే, మీకు అశాంతి కలిగిస్తారు. ఈ సందర్భంలో మిమ్ములను శోధించటానికా అన్నట్లు వేధిస్తారు. అధికారులవల్ల వ్యవహార సందర్భంలో తృప్తికరమైన పరిష్కారం వస్తుంది. శుభకార్యాలు నెరవేరుతవి. స్థిరాస్తికి సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాలలోను అశాంతి ఎక్కువ. ఈ సంబంధంలో డబ్బుచిక్కు ఎక్కువగా వుంటుంది. ఈ వారం శ్రమకరమైన త్రిప్పట కూడా యెక్కువ. వృత్తి, వ్యాపారాలలో భాగస్థులవంటి వారివల్ల నష్టాలు రాగల సూచనలున్నవి.23,24 తేదీలలో ప్రయాణాలు; తగాదాలు; విఘ్నపాలులవల్ల ఉపద్రవాలు.

**మిథునం:** [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం డబ్బు చిక్కు ఎక్కువగా వుంటుంది. ఈ వారం మీకు కావలసిన పెద్ద మొత్తాలు మొదట మీరు ఆశపడినంతసులభంగా చేతికిరావు. ఇందువల్ల మీరు అన్ని విధాలా యిబ్బందిపడవలసి వస్తుంది. శుభ, సంతోష కార్యాలు అంది వస్తవి. ఈ నిమిత్తంగా దూర ప్రయాణాలు చేస్తారు. పాడి పశువులు, వాహనాలు, భూములు మొదలయిన వాటిని పెంచుకొనగలుగుతారు. ప్రయాణ సందర్భాలలో మీరు జాగ్రత్తగా వుంటడటం అవసరం. గాయాలు తగలటం, వస్తువులుపోవటం మొదలయిన ఉపద్రవాలు తలయెత్తుతవి. వృత్తిలో గౌరవం పెరుగుతుంది. 25,26,27 తేదీలలో శుభ సంఘటనలు; ఆసౌఖ్యం.

**కర్కాటకం:** [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

ఈ వారం అంతగా అనుకూలంగా కనబడదు. ఏ ఆలోచన తలపెట్టినా అందుకు సంబంధించిన హంగులు అన్నీ ఎంతో దూరాన వున్నట్టుగా కనబడుతవి. అధికారులవల్ల కావలసిన పనులు నెరవేరవు. ఆట్లాగని నిరాశచేసుకుని వదలివేయటానికి అవకాశం కనబడదు. శుభ, సంతోష కార్య విషయాలలో మిమ్ములను ప్రేరేపించిన వారు తిరిగి మీకు ఏ విధమైన సహాయమూ చేయరు. చివరకు మాట సహాయమైనాచేయరు. స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు డబ్బులోటువల్ల నెరవేరవు. వృత్తిలో ప్రోత్సాహం కనబడుతుంది. 27,28 తేదీలలో ప్రయాణాలు; పుణ్యకార్యాలు.

**సింహం:** [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

గతవారంకన్నా ఈ వారం కొంత మేలుగా కనబడుతుంది. మీరు తలపెట్టిన పనులకు కావలసిన హంగులు ఈ వారం అమరుతవి. అందువల్ల మీ మనస్సుకు శాంతి ఏర్పడుతుంది. కుటుంబంలోని అశాంతికూడా ఈ వారం తగ్గుతుంది. పిల్లల శుభకార్యాలు ఈ వారం నెరవేరే అవకాశాలు వున్నవి. వృత్తి వ్యాపారాలలో కొత్తదారులు తొక్కటానికి ఈ వారం అనుకూలంగా కనబడుతున్నది. యంత్రాలు స్థాపించడానికి, గనులకు సంబంధించిన ప్రయత్నాలు చేయడానికి యీ వారం బాగుంది. ఉద్యోగంలో అభివృద్ధికి సూచనలు కనబడుతవి. కోర్టు వ్యవహారాలుయింకా ఒక పరిష్కారానికిరావు. 28, 1 తేదీలలో మోసగాండ్రవల్ల చిక్కులు; త్రిప్పట.

**కన్య:** [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారం అనేక విషయాలలో విజయవంతంగా కనబడుతుంది. అయితే, శాంతిఎక్కువ. డబ్బు, స్థిరాస్తి, విలువగల నగలు మొదలయిన వాటిని పెంపుచేసుకొనటానికి యీ వారం వసతి కనబడుతుంది. ఆటువంటి ప్రయత్నంలో కొంతదూరం ముందుకు సాగినతరువాత చిక్కులు తలయెత్తుతవి. శుభ, కార్యాల విషయంలో యిటువంటి పరిస్థితే ఏర్పడుతుంది. ఈ సంబంధంలో డబ్బు ఖర్చు మొదట మీరు వేసుకున్న అంచనాను మించిపోవటం వల్ల ఏమి చేయాలో తోచని స్థితిలో పడుతారు. కోర్టు వ్యవహారాలనుగురించి ఈ వారం తొందరపడవద్దు. వృత్తిలో తగాదాలువంటి చిక్కులు రావచ్చు. కాబట్టి జాగ్రత్తగా వుండటం అవసరం. 25,26 తేదీలలో శుభకార్యాలు;తగాదాలు.

**తుల:** [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం ప్రోత్సాహవంతమైన కాలం. మీరు యింతకుముందు పడినంత శ్రమ పడనవసరం లేకుండా జీవితయాత్రలో ముందుకు సాగిపోయేటందుకు వీలు కనబడుతుంది. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొనండి. ఈ వారం డబ్బురాబడి తృప్తికరంగా కనబడుతుంది. అయితే, అందుకు తగినట్లు ఖర్చులు పెరుగుతవి. పిల్లల శుభ, సంతోషకార్యాలు నెరవేర్చుకొగలుగుతారు. ఈ సంబంధంలో మీరు కోరకుండానే మీ అప్తులు మీ బాధ్యతలను పైన వేసుకుని సహాయం చేస్తారు. వృత్తి, ఉద్యోగాలలో కూడా యీ వారం ప్రోత్సాహకరంగా కనబడుతుంది. 28, 1 తేదీలలో డబ్బు రాబడి, ప్రయాణాలు.

**వృశ్చికం:** [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం అనుకూలమైన గ్రహబలం అమరి వుండడంవల్ల మీరు జీవిత పురోభివృద్ధికై చేయవలసిన ప్రయత్నాలను చేయడం మంచిది. ఈ సమయంలో మీరు చేసే ప్రయత్నాలు చాలావరకు ఫలితానికి వస్తవి. మీరు చేసే ఖర్చులో ప్రతి కాసికీ సక్రమమైన వినియోగం కనబడటంవల్ల మనస్సుకు తృప్తి కలుగుతుంది. పిల్లల శుభకార్యాలు నెరవేరుతవి. ఈ సంబంధంలో దూరపు ప్రయాణాలు చేయడం జరుగుతుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కారం అవుతవి. అనుకూలత కనబడుతుంది. స్థిరాస్తి విషయంలో యింతకుముందు ఉంటూ వచ్చిన చిక్కులు తొలగుతవి. వృత్తిలో స్థిమితం ఏర్పడుతుంది. 24, 25 తేదీలలో ధనలాభం, ప్రయాణాలు.

**ధనుస్సు:** [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం చాలా యోగదాయకమైన కాలంగా కనబడుతుంది. చెల్లా చెదురుగా చెదిరిపోయిన డబ్బు, ఆస్తి మొదలయినవి తిరిగి ఒక దరికి చేరుతవి. శుభకార్య ప్రయత్నాలు కూడా నెరవేరుతవి. ఈ వారం స్నేహితులు, బంధువులు వృద్ధిఅయ్యే సంఘటనలు జరుగుతవి. అధికారులవంటిహోదాగల వ్యక్తులు సహాయం చేయడంవల్ల కొన్ని ముఖ్యవ్యవహారాలలో ధైర్యం, స్థిమితం వస్తవి. ఇళ్ళు కొనడం, కట్టడం వంటి ప్రయత్నాలు కార్యరూపం పొందుతవి. ఉద్యోగ, వ్యాపారాలు గౌరవప్రదంగా, లాభదాయకంగా సాగుతవి. ఆరోగ్యవిషయంలో కొంచెంజాగత్తగావుండండి. 27,28తేదీలలో త్రిప్పట,కుటుంబంలోఅశాంతి.

**మకరం:** [ఉత్తరాషాఢ 2, 3, 4, పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం బాగా శుభకాలంగానే కనబడుతున్నది. మీరు ప్రోత్సాహంతో ముందుకు సాగిపోవడానికి యీ వారం దైవానుకూలత ఎక్కువగా కనబడుతుంది. మీరు చేసే ఆలోచనలు చాలా తేలికగా, శ్రమలేకుండా కార్యరూపం పొందుతవి. మీరు ఎక్కడ పొరబాట్లుచేసి, నష్ట, కష్టాలలో పడతారోనని, మీ అప్తులు మీ విషయంలో ఎంతో జాగ్రత్త వూని కంటికి రెప్పవలె కాపాడుతూ వుంటారు. వాహనాలు, నగలు, యిళ్ళు మొదలయినవి పెంపు చేసుకొనగలుగుతారు. కుటుంబంలో శుభకార్యాలు నెరవేరుతవి. వృత్తి సంబంధంలో చేసే దూరపు ప్రయాణాలు లాభిస్తవి. 25, 26 తేదీలలో వ్యవహారాలలో జయం, విందులు, శుభవార్తలు.

**కుంభం:** [ధనిష్ఠ 3, 4, పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం అస్థిరమైనా యోగకాలంగా వుంటుంది. ముఖ్యంగా వృత్తి, ఉద్యోగాలలో అప్రయత్నంగా అభివృద్ధి వచ్చే సూచనలు కనబడుతున్నవి. గౌరవ, మర్యాదలతోపాటు డబ్బు రాబడి కూడా పెరుగుతుంది. వస్త్రాలు, భూషణాలు, వాహనాలు మొదలయిన విలాస, సుఖోపకరణాలు అన్నీ అమరుతవి. పెద్ద ఖర్చులతో శుభకార్యాలను నెరవేర్చ గలుగుతారు. అశాంతి అనేది లేకుండా జీవితం గడుపుకొన గలుగుతారు. స్థిరాస్తిమీద డబ్బు వ్యయపరుస్తారు. వారాంతంలో దూరప్రయాణాలు సాగుతవి. 27,28 తేదీలలో వివాదాలు, అనారోగ్యం.

**మీనం:** [పూర్వాభాద్ర 4 వ పాదం. ఉత్తరాభాద్ర, రేవతి.]

ఆరోగ్యం విషయంలో ఈ వారం ఎక్కువ జాగ్రత్తగా ఉండవలసిన అవసరం కనబడుతున్నది. పైత్య ప్రకోప సంబంధమైన ఉపద్రవాలు కనబడుతవి. వ్యవహార సందర్భాలలో మీతో కూడా ఉంటూ వుండేవారే చిక్కులు రేపుతారు. నష్టాలు తేవడానికి చూస్తారు. ఈ వారం దూరపు ప్రయాణ సందర్భాలలో దేహ రక్షణ విషయంలో ఎక్కువ జాగ్రత్తగా వుండాలి. కోర్టు వ్యవహారాలలో కొంత నష్టం కనబడవచ్చు. అయినా, దీనితో అశాంతి వదలిపోతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో శ్రమతోపాటు లాభ, గౌరవాలు కూడా పెరుగుతవి. శుభకార్యాలు నెరవేరుతవి. 23, 24 తేదీలలో ధనలాభం; పుణ్యకార్యాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు—14.

R.S. DAYAL INK Regd. దయాల్ ఇంక్ BEST FOR ALL PENS DAYALBAGH INK FACTORY KAKINADA

ఉత్తమ సిద్ధౌషధ చికిత్సచే ఉబ్బసము ఆస్పత్రి పాపుస్పోటలకు (నెం.4-8-55) మూలాధార ఉబ్బసము, దగ్గులు, కడుపులో పుండ్లతోసహా సమస్త శూలలు— 4 వారములలో శాశ్వతముగా నిర్మూలించబడును. వివరములకు: డా. పి. భీమారావు, హన్మక్‌గంజి వెన్క, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

లూమ్ మరియు లిమిట్ స్విచ్‌లు తయారీదారులు: హిందుస్థాన్ క్లచ్ & స్విచ్‌గేర్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి. HKS

శ్రీ దుర్గా జ్యోతిషాలయము
మెయిన్ రోడ్డు, తణుకు



ప్రశ్నలు, జాతక భావములు, వాస్తు గ్రహదోషములకు మమ్ము సంప్రదించండి.
ఆంధ్రదేశమంతటా పలువురచే ప్రశంసా పత్రాలు పొందిరి.
పండిట్ శ్రీ సీతారాం నేపాక్ శర్మ.

జోలి మేహ మచ్చలు
వగైరా చర్మ వ్యాధులకు గ్యారంటి చికిత్స
వివరములకు కేటలాగు ఉచితము
జయరామ్ & కో (రిజిష్టర్డు) పసలపూడి

# భారతీయ వన్యజీవ సంరక్షణ

## మండలి తృతీయ సమావేశం

మైసూర్, ఫిబ్రవరి 16—భారతీయ వన్య జీవ సంరక్షణ మండలి తన పథకాలను సమర్థంగా అమలు జరిపేందుకు వీలుగా ఆ మండలికి తగు ఆర్థిక సహాయం చెయ్యాలని మైసూరు గవర్నరు, మండలి అధ్యక్షుడు అయిన మహారాజా జయచామరాజ వడియార్ మొన్న ప్రారంభమైన మండలి సాధారణ సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

కేంద్ర సహకార మంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశముఖ్ ప్రసంగిస్తూ, మండలి సాధారణ సభ్యత్వ పద్ధతిని ప్రవేశపెట్టాలనీ, ఇందువల్ల ధనం సమకూరడమే కాకుండా, మండలి కార్యకలాపాలలో ఆసక్తి జనించగలదనీ సూచించారు.

అరుదైన జంతువులను, మొక్కలను సంరక్షించే నిమిత్తం జాతీయ ఉద్యానవనాలు, వన్య మృగ నిలయాలను నెలకొల్పడంలో మండలి తోడ్పడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మండలి కార్యకలాపాలను విస్తృతపరచాలనీ, మండలి పేరును "భారతీయ ప్రకృతి సంరక్షణ మండలి" అని మార్చాలనీ సూచించారు.

ప్రసంగాలు అయిన తర్వాత వివిధ మండళ్ల కార్యదర్శులు నివేదికలను సమర్పించారు.

పశ్చిమ మండలి కార్యదర్శి, ఉపాధ్యక్షుడు అయిన శ్రీ కె. ఎస్. ధర్మకుమార్‌సింగ్‌జీ రాష్ట్ర ప్రభుత్వాలు వేట శాసనాలను సమర్థంగా అమలు జరిపి అరుదైన జంతువులసంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు ప్రాంత కార్యదర్శి శ్రీ ఇ.పి. గీ అస్సాం, బెంగాలులలో ఖడ్గమృగాల సంఖ్య అభివృద్ధి అవుతున్నదనీ, ఆడివి దున్నలు అస్సాంలో విరివిగా వున్నాయనీ అన్నారు. అయితే చిన్నరకం పంది, ఎర్ర తలగల బాతుల జాతులు నిర్మూలమై పోయినట్లున్నదని అన్నారు.

వేట శాసనాల ద్వారా వన్య జీవజాలం నిర్మూలమై పోకుండా ఒకవంక కాపాడుతూ, మరో వంక రాష్ట్రానికి తగుమాత్రం ఆదాయం వచ్చేటట్టు చూసుకోవాలని శ్రీ ఘోర్పడే తన నివేదికలో సూచించారు.

ఉత్తర మండల కార్యదర్శి శ్రీ ఎం. డి. చతుర్వేది వారణాసివద్ద ఛాకియా అడవిలో సింహాల నిలయాన్నిస్థాపించడం ప్రశంసనీయమనిఅన్నారు.

ఇటీవల తిరుపతిలో జరిగిన శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ అంతర్ కళాశాల స్త్రీల పోటీలలో ఛాంపియన్‌షిప్ పొందిన ఓ. శ్యామల. ఈమె శ్రీ పద్మావతి కళాశాల విద్యార్థిని

# "అన్న-తమ్ముడు"

## శ్రీ రాజరాజేశ్వరివారి క్రొత్త చిత్రం

శ్రీ రాజరాజేశ్వరీ వారి కొత్త చిత్రం "అన్న—తమ్ముడు"— 20 వ తేదీ గురువారం సాయంకాలం జయంతి సౌండ్ స్టూడియోలో పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకంగా ప్రదర్శించబడింది. వెనుక తమిళంలో తయారైన 'పితిపతి' అనే చిత్రం ఆధారంగా రూపొందించబడిన ఈ చిత్రంలోని కథ సంగ్రహంగా యిది:

జడ్జి (శ్రీ ఎ. వి. సుబ్బారావు) మంచంపట్టి వున్న సమయంలో ఆయన తమ్ముడు నాగేశ్వరరావు (శ్రీ ముక్కామల) త్రాగుబోతై, జారుడై వజ్రం అనే ఆమె (శ్రీమతి రాజసులోచన) వలలో చిక్కుకొని అన్నకు విషప్రయోగం చేసి చంపుతాడు.

వజ్రం, ఆమె మేనల్లుడు బ్రహ్మానందం (శ్రీ చదలవాడ)లతో కలిసి, నాగేశ్వరరావు కుతంత్రాలు పన్ని, వదినెను మోసంచేసే ఆస్తి అంతా వ్రాయించుకొని, చివరకు గెంటివేస్తే వున్న వదినె శాంతమ్మ (శ్రీమతి మాలతి)ను, ఆమె కుమారుడు రవిని కూడా కడతేర్చడానికి యోచిస్తాడు. ఈ మాటలు విని ఆ యింటిలో నుంచి బిడ్డతో సహా శాంతమ్మ పారిపోయి ఒక చర్చి చేరుకుంటుంది. రవి అపహరించబడుతాడు. పాదిరీ (శ్రీ కె. వి. ఎస్. శర్మ) సహాయంవల్ల శాంతమ్మ బిడ్డను కంటుంది.

పాదిరీ శాంతమ్మను ఒక పల్లెదంపతుల కుటుంబానికి అప్పగిస్తాడు. ఈలోగా నాగేశ్వరరావు అనుచరులు రవిని చూపుతానని ఆశపెట్టి శాంతమ్మను ఒక యింటిదగ్గరకు తీసుకు వెడతారు. అదే సమయంలో ఒక ధనికుల బిడ్డను తీసుకువచ్చి దొంగలు ఆ బిడ్డను అక్కడ వదిలివేసి పారిపోగా పోలీసులు శాంతమ్మను తీసుకుపోతారు.

12 ఏళ్ల జైలు శిక్షకు పిమ్మట ఆమె బయటకు వచ్చి కుమారులపై అన్వేషణ ప్రారంభిస్తుంది.

చిన్న కొడుకు రాజేంద్ర (శ్రీ జగ్గయ్య) పాదిరీ దయవల్ల అనాథ శరణాలయంలో చేర్చబడి చదువుకొని లాయరుకాగా, రవి—శత్రులు సానబట్టుకుంటూ కాలం గడుపుతాడు.తను పెరిగిన యింటిలోని పల్లె దంపతుల బిడ్డ పద్మ (కుమారిగిరిజ)అతడు అన్న చెల్లెళ్లవలె జీవిస్తూ వుంటారు. పద్మ పూలు అమ్ముకుంటూ వుంటుంది.

నాగేశ్వరరావు ఆమెను చెరచబోగా మేడమీది నుంచి క్రిందపడి మరణించడంతో రవి ఆగ్రహుడై నాగేశ్వరరావును చంపడానికి వెడతాడు. అతని చేతిలోని కత్తి లాక్కున్న నాగేశ్వరరావు దానిని విసరడంతో అది వజ్రానికి తగిలి ఆమె మరణిస్తుంది. నాగేశ్వరరావు పోలీసులకు రవిని అప్పగిస్తాడు కాని అతడు తప్పుకుపోయి మారువేషాలతో తిరుగుతూ నాగేశ్వరరావుపైన పగ తీర్చుకునే అదనుకోసం చూస్తూ వుంటాడు.

కొడుకుల కోసం వెతుకుతూ రోడ్డుమీద స్పృహ తప్పి పడిపోయిన శాంతమ్మను రాజేంద్ర ఆదరిస్తాడు. పురుషోత్తం (శ్రీ మిక్కిలినేని), కుమార్తె రాణి (శ్రీమతి జానకి) ని ప్రేమించి పెళ్లాడదలచుకున్న పిదప శాంతమ్మను రాజేంద్ర తన యింటిలోనే వుండమంటాడు.

నాగేశ్వరరావును చంపబోయి, రివాల్వరుదెబ్బ తిని పారిపోయిన రవి రాజేంద్ర యింటిలోకి రాగా శాంతమ్మ కాపాడుతుంది.

తర్వాత శాంతమ్మనుంచి రాణిని వేరుచేసి నాగేశ్వరరావు బలాత్కరించబోతుండగా రవివచ్చి నాగేశ్వరరావును చంపివేసిన సమయంలో నే శాంతమ్మ, నౌకరు అక్కడ తారసపడుతారు. రవి తన కొడుకేఅని నౌకరు ఆమెకు చెబుతాడు. పోలీసులు యింతలో వచ్చి రవిని తీసుకుపోతారు. జడ్జిగా వున్న రాజేంద్రతో తన కొడుకును కాపాడమని శాంతమ్మ బ్రతిమాలుతుంది. ఈలోగా పాదిరీ వచ్చి రాజేంద్రతో శాంతమ్మే నీ తల్లి అని చెబుతాడు. అయినప్పటికీ న్యాయం పాలించడానికి నాను అన్నకే తమ్ముడు యావజ్జీవ జైలు శిక్ష విధిస్తాడు.

ఇది చిత్రంలో కథ. చిత్రానికి మాటలు వ్రాసింది శ్రీ పినిసెట్టి,పాటలు శ్రీ చైతన్యపాలం, బి. వి. ఎన్. ఆచార్య, కొసరాజు, సముద్రాల జూనియర్‌లు వ్రాశారు. మాటలు, పాటలు బాగున్నవి.

ఇక నటీనటులలో శ్రీ జగ్గయ్య, శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీ ముక్కామల తమ పాత్రలను అద్వితీయంగా నటించారు.

స్త్రీ వేషం ధరించి, చెంచులక్ష్మి వీధి నాటకంలో నరహరి పాత్ర ధరించి శ్రీ యన్. టి. రామారావు చూపిన అభినయం ప్రశంసనీయం. శాంతమ్మగా శ్రీమతి మాలతి అమోఘంగా నటించింది.

పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీ ఆర్. నాగేశ్వరరావు, కానిస్టేబుల్‌గా శ్రీ రేలంగి, వంటవానిగా శ్రీ పద్మనాభం, పద్మగా కుమారి గిరిజ, పాదిరీగా శ్రీ కె. వి. ఎస్. శర్మ—మిగిలిన వారు తమ పాత్రలను సమర్థంగా నిర్వహించారు.

శ్రీ సి. ఎస్. రావు దర్శకత్వం బాగుంది. హృదయాలను సులభంగా కదిలించే రసవత్తరమైన కథ కావడం—శ్రీ జగ్గయ్య, ఎన్. టి. రామారావు, ముక్కామలవంటి ప్రభృతుల అభినయ ప్రజ్ఞ, చిత్రం తప్పక విజయవంతం కాగలదనే అభిప్రాయాన్ని కలిగిస్తాయి.

చిత్రాన్ని [illegible] శ్రీ కడారు వెంకటేశ్వరరావుగారు అభినందనీయులు.

—రాధాకృష్ణ

# రూపవాణి

## ఉత్తమ చిత్రాలకు నగదు బహుమతులు

భారత చలనచిత్ర పరిశ్రమ చరిత్రలో 1958వాల ముఖ్యమైనదని చెప్పవచ్చు. ఈ [illegible] దినోత్సవంనాడు ఫిల్ము పరిశ్రమ [illegible] ప్రముఖులకు రాష్ట్రపతి బిరుద ప్రదానం చేశారు. ఇది ఫిల్ము కళాకారుల ప్రతిపత్తిని హెచ్చించడమే గాక, ఫిల్ము పరిశ్రమపట్ల ప్రభుత్వ వైఖరిలోని మార్పును కూడా సూచిస్తున్నది.

ఇప్పుడు ప్రస్తుతం కళాదృష్ట్యా, సాంకేతికంగా విశిష్టతను, ఉత్కృష్టతను సమకూర్చుకొన్న చిత్రాలకు ప్రభుత్వం నగదు బహుమతులను ప్రకటించడం ద్వారా ఫిలిం నిర్మాతలను ప్రోత్సహించదలచుకొంది. ఈ నగదు బహుమతులు ఉత్తమమైన ఫీచర్ చిత్రాలకు, డాక్యుమెంటరీలకు, బాలల చిత్రాలకు ప్రతి సంవత్సరం యివ్వబడతాయి.

ప్రభుత్వ బహూకృతుల నిర్ణాయక సంఘం శ్రీ చింతామణి దేశముఖ్ అధ్యక్షతను సమావేశమై చేసిన సిఫారసులకు అనుగుణంగానే ఈ బహుమతులు యివ్వబడతాయి. ఈ సంవత్సరం ఏప్రిల్‌నుంచి ఈ బహుమతుల ప్రదానం జరుగుతుంది.

ప్రెసిడెంట్ బంగారు పతకం పొందే ప్రతి చిత్రానికీ, ప్రధాని బంగారు పతకం పొందే ప్రతి చిత్రానికి 25,000 రూపాయల వంతున, అఖిల భారత ప్రాముఖ్యంతో ఉత్తమమని నిర్ణయించబడి, యోగ్యతా పత్రాలు పొందే తరువాతి చిత్రాలకు ఒక్కొక్కదానికి 12,500 రూపాయల వంతున యివ్వబడతాయి.

అలాగే ప్రెసిడెంట్ బంగారు పతకం పొందే ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రానికి 5,000 రూపాయలు, తర్వాతి ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రానికి 2,500 రూపాయలు బహూకరించబడతాయి.

ఇంతవరకు ఉత్తమ చిత్రాలకు ప్రభుత్వ బహుమతులఫలితంగా గౌరవ ప్రతిష్ఠలుమాత్రమే లభిస్తూ వచ్చాయి. కాని ప్రస్తుతపు నగదు బహుమతుల విధానం నిర్మాతలకు ప్రోత్సాహం కలిగిస్తుంది. ఈ బహుమతులు నిర్మాతకు నష్టం సంభవిస్తే కొంత కలిసిరావడం మాట అలా వుండగా, కళాపైనే దృష్టివుంచి ప్రశస్తమైన చిత్రాలను నిర్మించడానికి సాహసించే ప్రోద్బలం సమకూరుస్తాయి.

ఈ చర్యకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ కాన్స్ ఫిలిం ప్రదర్శనోత్సవంలోవలె నవ్య కథా సంవిధానంగల చిత్రానికి,అత్యున్నతమైన మనుదిక భావ సముపేతమైన ప్రదర్శన విధానానికి కూడా ప్రత్యేక బహుమతులను నిర్ణయించవలసినదిగా మేము సూచింపగోరుతున్నాము. ఈ బహూకృతులను క్రమేపీ ఫిలిం నిర్మాణంలోని యితర శాఖలకు కూడా అనువర్తింపజేయవచ్చు. దీనివల్ల చిత్ర ప్రశస్త్యానికి దోహదమిచ్చే టెక్నీషియనులకు కూడా ప్రోత్సాహం ఒనగూర్చినట్లవుతుంది.

బహుమతులు నగదువి కావడంవల్ల ఉత్తమ చిత్రాలవి నిర్ణయించే బాధ్యత,ఎన్నుకొనే బాధ్యత ప్రభుత్వంపై పడుతుంది. ఆ తర్వాత వాదోపవాదాలకు అవకాశం లేకుండా నిర్దిష్ట నియమాలను ముందే నిర్ణయించాలి. చిత్రాలను ఎన్నుకొనే జడ్జీలలోఫిలిం నిపుణులలోను, టెక్నీషియనులలోను ప్రముఖులైన వారిని కూడా నియమించడంవల్ల సమగ్ర ప్రాతినిధ్యం కలిగి, నిర్ణయాలు ఎన్నిక సాధికారంగావుండగలవు.('స్క్రీన్'నుంచి)

## చిత్రజగతి

శ్రీ శారదావారు శ్రీ పి. పుల్లయ్య దర్శకత్వాన శ్రీమతి అంజలి, శ్రీ నాగేశ్వరరావు, రేలంగి మున్నగువారితో 'జయభేరి' చిత్రం నిర్మిస్తున్నారు.

* * * *

అన్నపూర్ణావారు శ్రీ నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, రమణమూర్తి, రామలింగయ్య, కుమారి సావిత్రి మున్నగువారితో శ్రీ ఆదుర్తి సుబ్బారావుగారి దర్శకత్వాన 'అగ్నిపరీక్ష' చిత్రం నిర్మిస్తున్నారు. శ్రీ ఆత్రేయ రచన. శ్రీ వేణు ఈ చిత్రానికి సంగీత దర్శకులు.

* * * *

వాహినివారి 'రాజమకుటం' చిత్రం శ్రీ బి. ఎన్. రెడ్డిగారి దర్శకత్వంలో కొనసాగుతూ వుంది.

* * * *

శ్రీ ఎస్. వి. రంగారావు, గుమ్మడి, శ్రీమతి లక్ష్మీరాజ్యం, శ్రీమతి శ్రీరంజని, జూనియర్ మున్నగువారితో రాజ్యం పిక్చర్స్‌వారి 'కృష్ణలీలలు' చిత్రం తయారవుతూ వుంది.

## సినితార శ్రీమతి శాంతకుమారి సోదరి వివాహం

సినితార శ్రీమతి సి. శాంతకుమారి చెల్లెలు శ్రీ అమ్మణ్ణి (బి.ఏ.), శ్రీ ఎం. జగన్నాధరావు (బి.ఎస్‌సి., బి.ఇ.) గార్ల వివాహం ఈ నెల 21వ తేదీని మద్రాసు రాయపేటలోని 155, లాయడ్స్ రోడ్‌లో 'సత్యగృహం'లో జరుపబడింది.

ఉదయం ముహూర్తానికి, సాయంత్రం విందుకు ఫిలిం రంగానికి చెందినవారు, యితరులు అనేకమంది వచ్చారు. ఆహూతులకు శ్రీమతి శాంతకుమారి, శ్రీ పి. పుల్లయ్య బి. ఏ. గారు స్వాగత మిచ్చారు. శ్రీమతి కమలా లక్ష్మణ్ నృత్య ప్రదర్శన జరిగింది.

## ఏసుక్రీస్తు శిలావిగ్రహ ఆవిష్కరణ

### భీమవరం కాలేజీలో

భీమవరం, ఫిబ్రవరి 20—భీమవరం కళాశాలలో యేసుక్రీస్తు శిలా విగ్రహాన్ని గుడివాడ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏ. ఎస్. త్యాగరాజగారు ఆవిష్కరించారు.

కళాశాల కమిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితర పుర ప్రముఖులు హాజరై సభను జయప్రదం చేశారు.

విగ్రహాన్ని అతి నిపుణంగా నిర్మించిన కళాశాల పూర్వ విద్యార్థి శ్రీ దే. శివాదత్త శిల్పి పుడయారును కళాశాలాధ్యక్షులు సన్మానించారు.

శ్రీ త్యాగరాజగారు క్రీస్తు ప్రవచనాలు కొన్నింటిని తెలియజేశారు.

# హిందీ సాహిత్యంలో భక్తి స్రవంతి

## నాలుగు పాయలై పారిన దాని తీరు తెన్నులు

శ్రీ జి. సుందరరెడ్డి

పదునాల్గవ శతాబ్ద్యుత్తరార్ధమునుండి పదునైదవ శతాబ్ద్యుత్తరార్థ పర్యంతము ఒక శతాబ్దము హిందీ సాహిత్యేతిహాసమున స్వర్ణయుగమని చెప్పవచ్చును. గ్రీకు సాహిత్యమున పెరిక్లిస్, ఆంగ్ల సాహిత్యమున ఎలిజబెత్ యుగములవలె, హిందీ సాహిత్యమున నీ కాలమట్టిది. వివిధ రీతుల కావ్య రచన సాగినను, భక్తి రచనలు మెండుగాన నీ కాలము హిందీ సాహిత్యమున 'భక్తికాల' మను పేర విఖ్యాతము. ఈ కాలమున హిందీ సాహిత్యోన్నతి చరమ సీమను గాంచినది. ఈ కాలమునకు పూర్వమే అటనట సాహిత్యమున ధార్మిక విషయ ప్రసక్తి అపభ్రంశ సాహిత్యమునను చారణ సాహిత్యముననను కాననగును.

భక్తి కావ్య ప్రాధాన్యతను పూర్తిగ గ్రహించుట కానాటి రాజకీయ సాంఘిక దశాజ్ఞానమావశ్యకము. పదునాల్గవ శతాబ్ది వరకు ఉత్తర భారతము చాలవరకు తురుష్క సేనల పదాక్రాంతమాయెను. అటనుండి తురుష్క వాహిని దక్షిణ భారతమునకు రాసాగెను. ఆనాడు దక్షిణ భారతమున విజయనగర సామ్రాజ్యము చాల పటిష్ఠముగ నుండెను. కాని దాని కెల్లపుడును ప్రక్కనుండు బహమనీ సుల్తానుల దురాక్రమణ భయముండెను. పరమతాసహనమే ముఖ్యలక్షణముగ కలిగిన తురుష్కులు హిందూ దేవాలయముల కొల్లగొట్టి వానిని నేల పాల్జేసిరి. ఇట్టి దారుణాత్యాచారముల జూచి హిందువులు భయాక్రాంతులైరి. వారు కడు నిస్సహాయస్థితిలో నుండిరి. తురుష్కుల నెదుర్కొనుటకు శక్తి లేదు. ఊరకనుండుటకు మనస్సంగీకరించదు. ధనాభావముచే నాకటితో నలమటించు నిమ్నజాతి హిందువులు శాసకుల ప్రాపులో సుఖముగ జీవించనెంచి మహమ్మదీయ మతమును స్వీకరించిరి. ఉన్నత శ్రేణికి చెందినవారు, ధనవంతులు ప్రజాబాహుళ్యముతో సంపర్కము లేక మద్యము సేవించుచు, నిరుపమ సుందరీ పాదనూపుర 'ఘలఘలారావ'ముల శ్రుతి పేయములుగ భావించుచు, పానశాలలందు, నృత్యశాలలందు కాలయాపన సేయుచుండిరి. ఇక మిగిలినది మధ్యశ్రేణివారు. ధనికులవలె నిర్విచారముగ నుండుటకు తగిన స్తోమత లేదు. నిమ్నజాతివారి వలె మత పరివర్తనకు అంతరాత్మ అంగీకరించదు. ఇట్టియెడ వారికి మిగిలిన దొకటే మార్గము; భగవద్భక్తి. నిండు మనముతో భగవద్భక్తులైయా శరణాగత రక్షకుని తమ వెతల బాపుమని వేడికొనిరి.

దక్షిణ భారతము నిస్సందేహముగ భక్త్యుద్యమ స్థానము. (భక్తి ద్రావిడ ఉపజీ) దక్షిణ భారతము నుండియే భక్తిలత ఘూర్జర మహారాష్ట్రముల ద్వారా ఉత్తర భారతమున విస్తరించినది. ఆనాటి రాజకీయ పరిస్థితులే భక్తి విజృంభణకు మూల కారణమనుకొనుట పొరబాటు. వైదిక కాలమునుండియే ధార్మిక చింతన హిందువులలో అంతర్వాహినిగ నున్నది. రాజకీయ పరిస్థితులు దానికి దోహదకారులు మాత్రమే. అనేకులు భక్తకవులీ శతాబ్దమున జన్మించిరి. వారు తమ రచనల ద్వారా పీడిత ప్రజల నుద్బోధించి కృతార్థులైరి. సాంఘికముగ ప్రజలలో ఐక్యత లేకుండెను. దానికి మూలకారణము సంఘములో సంకుచిత వర్గ వ్యవస్థయే. కబీరు మున్నగు భక్తకవులీ సంకుచిత సంఘాచారములను బాహాటముగ ఖండించి కేవల భక్తులుగనే కాక సంఘ సంస్కర్తలుగ కూడ ఖ్యాతినందిరి.

హిందీ భక్తి సాహిత్యము రెండు శాఖలుగ విభజింపబడినది. (1) నిర్గుణ నిరాకార బ్రహ్మోపాసనా మూలము (2) సగుణసాకార బ్రహ్మోపాసనా మూలము. ఒకొకటి మరల రెండుగ చీలినది. (1)(అ) జ్ఞానాశ్రయ శాఖ (ఆ) ప్రేమాశ్రయ శాఖ. (2)(క) రామభక్తి శాఖ (ఖ) కృష్ణ భక్తి శాఖ. ఇట్లు హిందీ సాహిత్యమున భక్తి కావ్యములు నాలుగు శాఖలుగ విభజింపబడినవి. (1) జ్ఞానాశ్రయ శాఖ (2) ప్రేమాశ్రయ శాఖ (3) రామభక్తి శాఖ, (4) కృష్ణభక్తి శాఖ.

**(1) జ్ఞానాశ్రయశాఖ:**

దీని ప్రవర్తకుడు భక్త కబీరుదాసు. ఈతని మతమునకు 'కబీర్ పంథ్' అని పేరు. కబీర్ సిద్ధాంతముల ననుసరించి భగవంతు డొకడే. ఆతడు సర్వాంతర్యామి. నామరూప శూన్యుడు. భౌతికేంద్రియాతీతుడు. రాముడన్నా 'రహీమ'న్నా ఆత్మ ఒకటే, నామ భేదము మాత్రమే. కాశీ ఎంతటి పుణ్యక్షేత్రమో మక్కాగూడ నంతే. మూర్తి పూజ ఆడంబర పూర్ణమని కబీర్ అభిప్రాయము. ఈ భావన కబీర్—

"పాహన్ పూజే హరిమిలైతో పూజూ పహార్" (విగ్రహమును పూజించినంత మాత్రముననే విష్ణు దర్శనము లభించునట్లయిన నేను విగ్రహమును తయారు చేయుటకుపయోగించు రాతి కొండనే పూజిస్తాను) అను దోహాలో గోచరించును.

భగవత్సాన్నిధ్య ప్రాప్తికి 'జ్ఞాన' మొకటే మార్గమని కబీర్ విశ్వాసము. అందుకనియే ఈతని మతమునకు జ్ఞానాశ్రయ శాఖ యను నామమేర్పడినది. కబీర్ దృష్టిలో భగవంతుని పొందుటకు జ్ఞానోపదేశ కర్తయగు గురువే ముఖ్యుడు.

"గురు గోవింద దోవు ఖడే కాకే లాగూ పాయ్
బలిహారీ గురు ఆపనే గోవింద దియో బతాయ్"
'గురువు గోవిందుడు యిరువురు నిలిచిన [illegible] దేరికేవు
పూజ్యు డాచార్యుడు చూపెను గోవిందు నాకు.'

అను కబీరు దోహా అందుకు తార్కాణము.

సాంఘిక సంకుచితత్వమును ఖండించుటలో కబీర్‌కు సాటి ఎవరునులేరు. హిందూ మహమ్మదీయ వివక్షత లేకుండా ఆతను దోషములను ఖండించెను. ఆతని రచనలలోని వ్యంగ్యము [illegible]. మచ్చునకు—

"కాంకర్ పాథర్ జోరికే మస్జిద్ లయీ చునాయ్
తా చఢి ముల్లా బాంగ్ దే, క్యా బహరా హువా ఖుదాయ్"

(మసీదొకటి నిర్మించి రాతిని జోడించి చేరి దానిపైనెక్కి ముల్లా, 'అల్లా' బధిరుడేమిటి?) ఎంత సున్నితము, పదునైనటువంటి వ్యంగ్యము! ఈతని రచనలలో పలు [illegible] (హిందూ, మహమ్మదీయ) [illegible] ఏకేశ్వర వాదము, సూఫీ ప్రేమ వాదము, రామానందుని వైష్ణవము, సిద్ధుల, ఘోరఖ్ పంథానుయాయుల సిద్ధాంతములు—వీని ప్రభావమున్నను, తనచే సహజత్వమ్మును నిలుపుకొని నూతనకాంతు లీనునది కబీర్ రచన.

కబీర్ తర్వాత చాలమంది భక్తకవులు నిమ్నజాతినుండి ఉద్భవించిరి. కబీర్ గూడ నిమ్నజాతికి చెందినవాడే. జాతిచే మహమ్మదీయుడు; వృత్తిచే సాలె. దాదూదయాళ్, రైదాస్, సేన్—ప్రభృతులు ముస్లిం, మాదిగ, మంగలి జాతికి చెందియుండిరి. ధార్మిక విషయములలో కట్టుబాట్లను తిరస్కరించి అందరకును సమాన ప్రాతినిధ్య మిచ్చిన వారిలో రామానంద్, నామదేవ్‌లు ముఖ్యులు. జ్ఞానాశ్రయ శాఖ కవుల రచనలలో కవిత్వ మొకొకచో భావోద్రేకములో ఛందో వ్యాకరణాదుల నతిక్రమించినను, అట్టి దోషములకన్న అర్థ గాంభీర్యము, భావ ప్రకటన మున్నగునవి ముఖ్య గుణములు గాన—'ఏకో హి దోషో గుణ సన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః'', అని సరిపెట్టవచ్చును.

**(2) ప్రేమాశ్రయశాఖ:** ఈ శాఖా ప్రవర్తకుడు మలిక్ ముహమ్మద్ జాయసీ అను మహమ్మదీయ భక్తుడు. ఈతని మతాన్ననుసరించి భగవత్సాన్నిధ్య ప్రాప్తికి 'ప్రేమ' సాధనమే కావున దీనికి 'ప్రేమాశ్రయశాఖ' యనునామము. దీనికే 'సూఫీ' మతమని నామాంతరము. సూఫీమతానుయాయులు చాలకాలము శాసకుల చిత్రహింసలకు గురియైరి. వీరి మతముననుసరించిజీవాత్మ-పరమాత్మలసంబంధం ప్రేయసీ—ప్రియసంబంధ సదృశము. జీవాత్మ ప్రేయసి పరమాత్మప్రియుడు. ప్రేయసి ప్రియునికై తపించినట్లుగా జీవాత్మ పరమాత్మకై తపించి తపించి అతనిలో లీనమగును. ఎంతో మంది ముస్లిం కవులు తమ రచనలద్వారా సూఫీ మతమును పెంపొందించిరి. అందరి రచనల యందును కథా సామగ్రి ఇంచుమించు ఒకేరీతిగా నుండును. రాకుమారుడు రాకుమారుని ప్రేమించుట, కొన్ని కారణములవలన వాటి ప్రేమ కాటంక మేర్పడుట, కడకు విఘ్నముల నతిక్రమించి పరిణయమాడి సుఖించుట, ఇదియే కథాసారాంశము. లక్షణాశక్తి ద్వారా జీవాత్మ గూడనిట్లే సాంసారిక బంధము లనెడి విఘ్నముల దాటి ప్రియుడగు పరమాత్మ సాన్నిధ్యమునందునని సూచించిరి.

జ్ఞానాశ్రయశాఖా కవుల రచనలను, ప్రేమాశ్రయశాఖా కవుల రచనలను తులనాత్మకముగ పరిశీలించినచో ప్రేమాశ్రయశాఖా కవుల రచనలు ఉత్తమములుగా గోచరించును. వీటి రచనలందు కథా గమనము కుంటుపడక సొంపారి యున్నది. రచనలన్నియును వీరు నివసించు ప్రాంతీయ భాష 'అవధి'లో నున్నవి. ఛందస్సు 'దోహా' 'చౌపాయా'ల రూపమున నున్నది.

వైష్ణవ మతము ఉత్తర భారతముకన్న చాల ముందుగనే దక్షిణ భారతమున వ్యాప్తినందినది. దీనికి మూలకారణము విష్ణు భక్తులగు ఆళ్వారాచార్యులే. ఈ యాచార్యులలో 'విశిష్టాద్వైత' మత స్థాపకుడు రామానుజాచార్యుడు ముఖ్యుడు. శంకరాచార్యుడు తన అద్వైత సిద్ధాంతముద్వారా ఈ భౌతిక ప్రపంచమంతయును మాయయని నిరూపించెను. జీవాత్మ పరమాత్మకన్న భిన్నముకాదని ఈతని యభిప్రాయము. ఈ సిద్ధాంతము నాధారముగ చేసికొని రామానుజాచార్యుడు తన విశిష్టాద్వైతమును స్థాపించెను. ఇందు జీవాత్మ ప్రత్యేక ప్రతిపత్తి అంగీకరింపబడినది. కాని యుక్తి భక్తికి సంబంధించినంతవరకు మాత్రమే. రామానుజుడు తన సిద్ధాన్తముల ద్వారా జీవాత్మ పరమాత్మల సంబంధమును నిరూపించి మోక్షమార్గమును సూచించెను.

**(3) రామభక్తి శాఖ:**—పదునాల్గవ శతాబ్దమున హిందువుల స్థితి ఎంత హీనముగ నుండెనో తెలిసికొని యుంటిమి. నిస్సహాయస్థితిలో నున్న వారికి, భగవద్భక్తిని మోక్షమార్గము సూచించు వైష్ణవమతము కొంత శాంతిని కలిగించినది.

పదునైదవ శతాబ్దమున పేర్కొనదగిన రామభక్తి ప్రచారోద్యమము ఉత్తర-భారతమున సాగెను. ఈ యుద్యమ ప్రవర్తకుడు రామానందుడు (జననం 1400–1470) ఈతడు రామానుజుని శిష్యుడు. కాశిని ముఖ్య కేంద్రముగ చేసికొని ఈతడు దూర ప్రాంతములకు గూడ నేగి భక్తి మహిమను బోధించెను. దుష్ట శిక్షణచేసి ధర్మ సంస్థాపనార్థము భువివిజయించి ఆదర్శ జీవితము గడపిన రామావతారమే అన్ని యవతారముల కన్న మిన్న యని ఈతని యభిప్రాయము. రామనామమే సర్వస్వము. శ్రీ రామచంద్రాయనమః అని పలుమారుచ్చరించుటే మోక్షసాధనము. రామానందునికి పూర్వము భక్తి ద్విజుల సొత్తేగాని నిమ్నజాతి వారికందు స్థానమే లేకుండెను. రామానందుడు సంకుచితత్వమును వదలి అన్నికులముల వారిని తన అనుయాయులుగ చేసికొనెను. రామానందు

(మిగతా 6 వ పేజీలో)

NATIONAL HOMOEO LABORATORY
110, LOWER CIRCULAR ROAD, CALCUTTA-14
ఆధునికమైన లేబరేటరీలో ఉత్తమ రకము హోమియో డైల్యూషన్స్, టించర్లు వగైరా తయారుచేయువారు.
వివిధ మునిసిపాలిటీలకు, గవర్నమెంటు, డిస్ట్రిక్టు బోర్డు, ధర్మ ఆసుపత్రులకు, ఇతర ప్రముఖేటు సంస్థలకు సప్లయిదారులు.
కోరువారికి ధరల జాబితా ఉచితము
ATTRACTIVE DISCOUNT ALLOWED TO WHOLESALERS.

దేవుని చూడ గోరుచున్నావా?
"హృదయ శుద్ధి గలవారు ధన్యులు: వారు దేవునిచూచెదరు"
యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా జేయును.
దుష్ట హృదయము శుద్ధ హృదయము
ఎట్లో క్రింది అడ్రెసుకు వ్రాసి తెలిసికొనుడు.
జీవిత ప్రకాశ్ శాల
రామాయపట్నం, నెల్లూరు జిల్లా.

ఆంధ్రప్రభ 26-2-58
సచిత్ర వార పత్రిక
ఇందులో
జంట స్వరాలు—కవిత
తిరుపతి రైల్వేస్టేషన్లో పెంచి క్రితం ఓ రోజు మూడు వస్తే నసి నీసుగు కప్పుమంటూ రోదిస్తుంటే పలుగురూ పోస్తైనారు. ఏ పాపమూ ఎరుగని లక్ష్మి ఆ పసిగుడ్డుకోసం తానే తల్లిఅవుతుంది. తానొక వ్యభిచారిణి అతి కష్టం మీద బుజాన వేసుకొంటుంది. ఆ వెనుకటి కథనం...
అపూర్వం
మరో నాలుగు అద్భుత కథలు:
విమల నవ్వింది....కమల; శూన్య సంధ్య; మమత; మనసు మార్చిన కోపం
అనుబంధాలు—సీరియల్; రాం బాబు—పెద్ద కథ
శ్రీ రమణాశ్రమ లేఖలు
ప్రమదావనం:
పిల్లలు-విధేయత—వ్యాసం; క్రాస్ స్టిచ్‌లో....చిత్రాలతో
బాలప్రభ:
విచిత్ర భవనం-పిల్లల సీరియల్; భూదేవికి ఋణపడిన నక్క; చీమ నడుము; గుణపాఠం—కథలు
చిత్రప్రభ:
నర్గీస్‌కు అభిమానుల ప్రశంసలు—వ్యాసం
తెలుపు-నలుపు
మామూలు శీర్షికలన్నీ
64 పేజీలు వెల: 25 నయాపైసలు

# చిన్నకథ

కమల పెరట్లో పూలచెట్లకు నీళ్లు పోస్తూ వుంది. వరండాలో నుంచి సవతితల్లి కనకం నాన్నగారితో గట్టిగా మాట్లాడ్తూ వుండడం వినబడింది. "ఏమండీ! ఇంకా ఇంట్లో కూర్చుంటే ఎట్లాగ? ఇవ్వాళ పెద్దాపురం నుంచి అమ్మాయిని చూడ్డానికి వాళ్లెవరో వస్తామన్నారుగా. ఇంట్లో ఒక వస్తువు లేదాయె! నేనప్పుడే చెప్పాను... అమ్మాయిని ... లు కట్టబెట్టి, అలంకరించాను ... వుంది. త్వరగా వెళ్లి కాఫీపొడి, చక్కెర, ఏమైనా ఫలాహారాలు, తాంబూలం తీసుకురండి."

కమలకు చెప్పిన గుర్తుకు వచ్చింది పెళ్లి సంబంధం. సురానా కైతే కొడుకట. బియ్యే, బియల్ చదివి గుంటూరులో కొత్తగా ప్రాక్టీసు పెట్టాడట. పేరు రామమోహన్—పేరెంత బాగుందో మనిషికూడా అంత అందంగా వుంటాడు ... చెట్లకు నీళ్లు పోస్తూ ఆలోచిస్తూ వుంది ... లక్ష్మి చాలా అదృష్టవంతురాలు. ... చూస్తే, ఈ సంబంధం కుదిరినట్లే. కుదిరితే లక్ష్మి బాగా సుఖపడుతుంది. నాజూకైన భర్త, అంతస్తుయిన ... బస్తీలో జీవితం. మరి ఇక కావలసిందేముంది? చెల్లెలి జల్సా గుణాలకీ ఈ సంబంధం నిజంగా అతికించినట్లుంటుంది. ప్రతిరోజూ సినిమాలు చూస్తుంది. పేకాట ఆడే సామర్థ్యము వుంది లక్ష్మికి.

... తిరిగి ఆలోచిస్తూ ... ఎంత చాదస్తపిల్ల! ఇస్త్రీ చేసిన ... చాకలి బట్టలు తేలేదని ఆ రోజు స్కూలుకు మానేస్తుంది గాని, ... బట్టలు కట్టమంటే కట్టదు. ఒంట్లో ఎంత ... వుండినాసరే, పుదయం సాయంత్రం ... జడ వేసుకుంటూంది. ఇంటి పెద్దకోడళ్లైన వాళ్లు వస్తే ఇక దాని ఆటోపము ...

ఆ సౌందర్యం ... పిలువారి అమ్మ (సవతితల్లి) ... కాఫీ ఇచ్చేటప్పుడు, ... కోపాలతో ... అరటాకులతో వడ్డించిందే కాని, కుట్టుడాకులు వెయ్య వచ్చిన వాళ్లు రెండు మాటలు మాట్లాడే ... రెండు నిమిషాలు మాట్లాడుతుంది. ... చూడ్డానికి అబ్బాయి గూడ వస్తాడు ... దీని అదృష్టం! వెంటనే తన్ను గూడ ఆలోచించసాగింది కమల. ఒక ... తర్వాత, లక్ష్మి నా కంటె అట్టే ... కాదు. అమ్మ నన్ను ప్రసవించి వెంటనే ... తర్వాత ఏడాది లోపునే ... లక్ష్మిని కనిందట. లక్ష్మికి, తనకు ... వుంది. ఇద్దరు ఒక్కటిగానే ... సవతితల్లి గూడ నన్నేమీ హింసించలేదనే ... కన్నతల్లి కాదుగదా. లక్ష్మిమీద వున్న ఆదరణ నామీద లేదు నిజమే కాని, ... నాదరణగూడ లేదు. ఒకవేళ నాకు ... కన్న చనువు లేదేమో! ... లేదు. నాన్నగారికి మాత్రం ... అనురాగము, దయ వుండని ... నామట్టుకు నాకు ... నేను ఎక్కువ ప్రాణము (నాన్న ...) తోచడం లేదు. నాన్నగారి దృష్టిలో ఒక్కటే. ఎందుకంటె బట్టలు, ... కడకు దువ్వెన్న కూడా నాకు, లక్ష్మికి ఇద్దరికీ వుంటారు. ... ఇవ్వడం లేదు. లేకపోతే నాకు ... లక్ష్మికి కొనియివ్వ ... జరగలేదు. మరి నామీద నాన్న ... వాత్సల్యం, అభిమానం అని ... అనుకోవడం దేనికి? అమ్మ (సవతితల్లి) గూడ అప్పుడప్పుడు ఇలా అంటూ వుంటుంది. నాన్నగారితో—నేను నాలుగోఫారం ఫెయిలయ్యినప్పుడు ఇట్లాగే జరిగింది. సవతమ్మ నాకు "చదు వెక్కదు, ఇంట్లోనే వుండిపోతది, స్కూలు మానెయ్యమనండి" అని నాన్నగారికి ప్రతిపాదించింది. అప్పుడు నాన్న నన్ను వెనకేసుకొని మాట్లాడారా? ఏం, లేదే! ఆ ప్రతిపాదనని బలపరచలేదనుకో, కాని, పూరకున్నారుగా! నాటకాల్లో చెప్పినట్లు, 'మౌన మంగీకార సూచకం'

## అమ్మ చలవ

శ్రీ కనమలూరు విశ్వనాథం

అయి, ఇప్పుడు ఆ ప్రతిపాదనే అమలుజరుప బడుతూ వుంది. నిరుడు ఏం జరిగింది? లక్ష్మి ఇదో ఫారంలో ఫెయిలయి కూర్చునింది. ఏ 'ప్రతిపాదన' లేదు; నాన్నగారు మాట్లాడలేదు.

ఇంతెందుకు? నా పెళ్లి విషయం గూడ ఇంతేగా. నాలుగేళ్ల నుండి నాన్న నాకు సంబంధాలు తెస్తూనే వున్నాడు. కుదిరే, ఇద్దరికీ ఒకే సారి జరిగించ దలిపించాలని, పాపం, నాన్నగారికి. సవతమ్మ ముందు నాకు జరిపించేయమంటుంది. ఆమె వుద్దేశం ఎవ్వరికి తెలీదు. నేనే గ్రహించ గలిగినప్పుడు, నాన్నగారు కనుక్కోలేరేమిటి? అయిందంటే అయిందని మూడు ముళ్లు నాకు వెయ్యించిన తర్వాత, తాపీగా అన్ని లాంఛనాలతో అట్టహాసంగా కూతురు పెళ్లి జరిపించవచ్చు అని చేసె ఆదుర్దా. నాన్నగారిని ఒప్పించి, బలవంతం అన్, పొలం, నగలు వున్నవన్నీ లక్ష్మికి ఇప్పించవచ్చు అని లోలోపల ప్లాను. ఏమైనా, నాన్న 'రెండో భార్య భర్త' గదా! నరేనని ఒప్పుకొన్నాడే గాని, "కాదు, ఇద్దరికి ఒకేసారి పెళ్లిళ్లు చేసేయాలి" అని ధైర్యంగా చెప్పగలిగాడా?

నేను పుట్టిన లగ్నం మంచిది కాదు. నేలబడిన లక్షణమే కన్నతల్లిని మట్టిపాలు చేశాను. ఆ పాపం అనుభవిస్తూనే వున్నా. తల్లి దగ్గర వుండే చనువు లేక నా స్వభావమే ఒక రకమై పోయింది. నలుగురిలో నిలిచి మాట్లాడడానికి, తిరగడానికి గూడ అధైర్యం; అందువలన భయం; ఏది నాచేత కాదేమో అని భీతి; అందరికంటే తక్కువ; పనికిరాని అసమర్థురాలని అనుమానం: కష్టసుఖాలు చెప్పుకోడానికి జంకు—ఇవన్నీ నాకు తెలీకుండా నాలో జాటుకొనిపోయాయి. అందుచేత మనుషులని తప్పించుకొని తిరుగుతూ వుంటా. ఇంటికి వచ్చిన బంధువులు, ఎరిగిన వాళ్లు నామీద జాలిపడి నన్ను గురించి విచారం వ్యాపేక్షిస్తే, నా గుండె పిరికిదై పోతూ వుంది.

సంబంధాలవాళ్లు నన్ను చూడ్డానికి వస్తారు, చూస్తారు. నిర్భయంగా, చలాకీగా తిరుగుతూ వున్న లక్ష్మిని గూడ చూస్తారు. పెళ్లి 'లక్ష్మిని అయితే చేసుకుంటాం' అని ఉత్తరాలు రాస్తారు. ఈవిధంగా ఒకసారా, రెండుసార్లా ! ఈ నాలుగేళ్లుగా జరుగుతూనే వుంది. ఈ కోరుకోని అవమానం. ఇదే సాకుగా, సవతితల్లి లక్ష్మిని పొగుడుతూ నన్ను "నలుగురిలోకి రాకుండా దాక్కుంటావేం ?" అని మందలిస్తూ వుంటుంది, నాన్నగారు కూడా ఆ సందర్భంలో చీవాట్లు పెడుతూ వుంటారు. అబ్బ! తలుచుకుంటే ఎంత బాధ ! నే నెన్ని ఏడ్చేదాన్ని ? పరాసరి పెరట్లోకి వెళ్లి పూలచెట్ల దాపున కూర్చొని నిశ్శబ్దంగా క్రుంగి క్రుంగి ఏడ్చుకొనేదాన్ని. నన్ను కని మరణించిన అమ్మ రూపాన్ని ఊహించుకొని కుమిలేదాన్ని...

ఇంకా గుర్తుంది. మొన్న దసరా పండుగలప్పుడు ఒకరోజు అమ్మ (సవతితల్లి), లక్ష్మి ప్రక్క వీధిలో రాజేశ్వరమ్మగారింటి కెళ్లారు, బొమ్మల కొలువు చూడ్డానికి. ఇక్కడే కూర్చొని పూలచెట్ల పాదులు త్రవ్వుతున్నా. 'అమ్మా, కమలా' అని పిలిచారు నాన్నగారు పెరట్లోకి వస్తూ. వెనక్కి తిరిగి చూశా. నాన్న ముఖం ఏదో దిగాలుగా వుంది. ఏదో చెప్పరాని బాధతో కుములుతున్నారు. నాకు జంకు గదా. "ఏం,నాన్నా" అని మెల్లగా అన్నా, ఎదుట నిల్చుకొని.

"కమలా నే నొక విషయం చెబుతా. నన్నేం అనుకోవుగదూ, తల్లీ !......నీ పెళ్లికి అంత రాయాలు చూస్తూనే వున్నాను. నువ్వేం అనుకోకుంటే, నే నిట్లా నిశ్చయించుకొన్నాను: ముందు ల....క్ష్మి....కి చేసి, తర్వాత.....నీకు........" అని గద్గదిక స్వరంతో, కళ్ల నీళ్లు కార్చుతూ అన్నారు.

నాకే తెలియకుండా 'నాన్నా!' అని నాన్నగారి మీద పడి, వెక్కి వెక్కి ఏడ్చాను. పాపం, నాన్నకు నన్ను చూసి గుండె పగిలినట్లయిందేమో ! నా తల నిమురుతూ దుఃఖపూరితమైన ఆవేశంతో "తల్లీ, కమలా ! మా తల్లి గదూ ! ఏడవకమ్మా ! నన్ను మన్నించమ్మా! నిన్నెంత బాధపెట్టాను తల్లీ!.....నీ మంచికోసమే ఆలా చేయదలిచాను కాని, నీ కేం ద్రోహం తలపెట్టలేదు తల్లీ! లక్ష్మికి గనక పెళ్లయితే, తర్వాత నీకు మంచి సంబంధం తేవాలనుకొన్నా నమ్మా......పోనీలే, తల్లీ ! నీకు కష్టంగా వున్న పని చేయను. నన్ను మన్నించమ్మా, నన్నేం అనుకోవద్దమ్మా. నీకే ముందు గొప్ప సంబంధం తెస్తా తల్లీ ! నీ అమ్మలేని కొరత లేకుండ చేస్తా నమ్మా....." అని ఇంకా ఏదేదో గొప్ప తప్పుచేసి పశ్చాత్తాప పడేవాని వలె మాట్లాడుతున్నారు. నేను భరించలేక పోయాను, మా నాన్నగారి హృదయావేదనని.

"నాన్నా ! అలాగే చేయండి, నాకేం కొరవ లేదు. లక్ష్మికే ముందు చెయ్యండి. లక్ష్మి మాత్రం నా చెల్లెలు గదా. దానికి తగిన గొప్ప సంబంధం తెచ్చి పెళ్లి చేసిపెట్టండి. నాకూ సంతోషమే. తర్వాతనే నా విషయం చూద్దురు గాని" అని చెప్పాను........

ఈనాడు తన గత చరిత్రను తలపోస్తుంటూ, కమల పాదులు పారిన పారేంతవరకు నీళ్లు పోస్తూ వుంది. చెట్లకు పారిన పారే నీళ్లు తన కన్నీరు తడిపినవి. ఆలోచన ఆగిపోయింది. తన ప్రక్కన ఎవరో ఉన్నట్లు గమనించింది ... ఎవరో ఒక పెద్ద ముత్తైదువ చిరునవ్వుతో తన్ను చూస్తూ ... కమల తలెత్తి చూసింది. ఆమె నవ్వుతూనే నిల్చొని చూస్తూ వుంది. మెరుపువలె కన్నతల్లి గుర్తు వచ్చింది. తనకు తెలియని ఏదో క్రొత్త అనుభూతి తనలో మెదిలి, తన్ను కదిలించి వేసింది. ఇదివరకే తడిగా వున్న కళ్లవెంబడి నీళ్లు ఉరుకుతూండగా, రెండు చేతులు జోడించి, 'అమ్మా' అని ఆ నూతన వ్యక్తి దగ్గరకు నడచింది కమల.

"ఏం తల్లీ ? నీకేం భయం ? ఎందు కేడుస్తున్నావు ?.....చెప్పమ్మా" అంటూ కమల చేతులు పట్టుకొంది, ఆ యపరిచితురాలు. 'ఈమె వ్వరు ? ఎందు కిలా నన్ను చూస్తూ వుంది ? అమ్మేనా ?......ఇదేం భ్రమా ?'' అని అయోమయ స్థితిలో తత్తరపాటైన మనస్సుతో చిత్తరవోయి చూస్తూన్న కమలను "కమలా" పిలుస్తూ నాన్నగారు వచ్చారు. "లక్ష్మిని చూడ్డానికి వచ్చారమ్మా వీరు. మాటా డుతూ వుండు" అని నాన్న చెప్పి పోయారు, తన పనిమీద.

కమలకు భ్రమ మాయమైంది. తన పూర్వ స్థితి వచ్చింది. పిరికి గుండె తిరిగి తన్ను చేరుకుంది. జంకుగా, భయంగా చరచర తన గదిలోకి వెళ్లిపోయింది. కొంతసేపటికి నాన్నగారు కమల గదిలోకివచ్చి, "అమ్మాయి! వచ్చినవాళ్లెవరో వచ్చి లక్ష్మిని అలంకరించి కూచోబెట్టి ఇంట్లో హడావిడిగా వుంటే నువ్వేందు కిలా వున్నావు ? మంచి చీర కట్టుకొని, హాల్లోకి రారాదూ..... ఆ కాఫీ పట్టుకొని హాల్లోకి రా, మరి, నీ అమ్మ ఒక్కతె ఇన్ని పనులెలా చూసుకుంటుంది ?" అని బ్రతిమిలాడారు. నాన్నగారి మాట కాదనలేక కమల లేచి వేరే దుస్తులు వేసుకొని, అరకొర మనస్సుతో కాఫీ ట్రే పట్టుకొని హాల్లోకి వచ్చింది బింకంగా. కుర్చీలో కూర్చొని వున్న యువకుడిని చూసి, నిజంగా కమలకు కాళ్లు, చేతులు వణకాయి. ఆతడేమో నాజూగ్గా, ఎర్రగా వున్నాడనుకొంది. అదృష్టం పండి, దేవు డనుగ్రహిస్తే, చెల్లెలు సుఖపడుతుం దనుకొంటూ లక్ష్మిని ప్రేమతో చూస్తూ తన గదికి వెళ్లిపోయింది. కాఫీల తర్వాత లక్ష్మిని చూడ్డానికి వచ్చిన పెద్దామె తన గదికి వచ్చి 'వస్తా నమ్మాయి' అని చెప్పింది. కమల తల వంచుకొని 'మంచిదండీ' అని నమస్కరించింది. వాళ్ల నాన్న గూడా బస్సు స్టాండు వరకు వెళ్లారు.

సాయంత్రం పూజా మందిరంలో దీపం బెట్టి, లక్ష్మీదేవి పూజ చేసుకొని తాపీగా పెరట్లోకి వచ్చింది కమల. కొత్తగా నాటిన పూల మొక్కలను గమనిస్తూ వుంది. అప్పుడే చీకటి పడుతోంది. నాన్నగారు వచ్చినట్లు అలికిడయింది. 'కమలా' అని పిల్చారు నాన్నగారు. ప్రథమంగా పూసిన రోజాపూలను కోస్తూ వున్న కమల 'ఏం, నాన్నా!" అని మెల్లగా అంటూ వెనక్కు తిరిగింది. "ఇప్పుడు మన యింటికి వచ్చిన పెద్దామెను చూశావుకదూ ?"

"ఆ."

"నిన్ను చాలా మెచ్చుకుంటూ వుంటివమ్మా! వాళ్ల అబ్బాయి గూడా నిన్ను ఇష్టపడ్డాడట. నిన్నే చేసుకుంటా నన్నారు......."

కమల తన్ను తానే నమ్మలేకపోయింది. పిరికి గుండె పిల్ల ! "నాన్నా, నిజమేనా?" అంటూ నాన్నగారి పాదాలపైబడి వాలిపోయింది. నాన్నగారు మాట్లాడలేదు. చీకటిలో తెలియలేదు సరిగ్గా. కండ్లు మెరుస్తూ, తల ఆడిస్తూ "అవును తల్లీ! అవును. నిన్నే చేసుకుంటారట.......ఇదంతా నీ అమ్మ చలవ" అన్నారు.

కమలకు నూడ "ఆ తల్లి చలవే" అని ... చేతిలో నుండి నాన్నగారి పాదాలపైబడి రోజాపూలలో "లక్ష్మిని" చూడ్డానికి వచ్చిన పెద్ద ముత్తైదువ చిరునవ్వు కనపడిదిది.

ఇటీవల ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా కలెక్టర్ శ్రీ ధర్మరాజుగారు ప్రారంభోత్సవం జరిపారు

పదహారవ వ్యాసం:

# “నా స్మృతి పథంలో....”

శ్రీ ఆచంట జానకిరామ్

మామిడి చెట్టును అల్లుకొన్నది
మాధవీ లతొకటి
వేమా రెండిటి ప్రేమ సంపదా
యింతింతని లేమూ

చూడలేక పాపిష్ఠి తుపానూ
పూడబీకె లతనూ
మోడయిపోయా మామిడి చెట్టూ
మొగము వేలవేసి

ముచ్చటైన ఆకులు కాయలనే
నెచ్చెలి కన్నీళ్లేప్పి
పచ్చనాకుల బొమ్మరింటితో
పండొక్కటి రాల్చి

మామిడి చెట్టూ మాధవి లతతో
మాయలో గలసింది
కవిత మిచ్చే మామిడిపండూ
కవులకు మిగిలింది!

—బసవరాజు అప్పారావు

తాజమహాల్‌ను మొదటి పర్యాయం చూచినప్పుడు చాలా ఆశాభంగమైంది. నాకు ఒక్కడకేకాదు, నాతో ఉన్న నలుగురైదుగురు స్నేహితులకు కూడా, అంత మనస్తృప్తికరంగా లేకపోయింది. ఆ మధ్య ఒక ఆంగ్ల రచయిత అన్నాడు: గగన కుసుమమే మన చేతిలో రాలితే మనకు తగని ఆశాభంగం కలుగుతుందని, మనం ఆప్యాయతతో పోల్చతగ్గ ఆదర్శం ఇక వుండదు కాబట్టి. ఆ రచయిత ఉద్దేశ్యంలో, స్వర్గంలో ఎక్కడో పరిమళభరితమైన ఒక కప్ కాఫీ ఉంటుందట. ఆ కాఫీ పరిమళాన్ని మనస్సుతో భావించుకుంటూ,ఉవ్విళ్లూరుతూ, ఇక్కడ మనం రోజూ త్రాగే కాఫీని ఆనందిస్తూ ఉంటామట. భూలోకంలో మనకు లభించే ఎంత మంచి కాఫీ అయినా, ఆ ఆదర్శ కాఫీ రుచికి కాస్త తక్కువగానే ఉంటుంది, ఎప్పటికీ. అందేతనే, ఆ ఆదర్శంతో పోల్చుకుంటూ ఇప్పటి అనుభవాన్ని ఆనందిస్తూ ఉంటాము. ఒకవేళ, విధివశాన, స్వర్గంలో పరిమళించిన ఆ కాఫీయే మనకు లభించివేస్తే, ఆ తరువాత ఇక ఎంత మంచి కాఫీని కూడా మనం ఆస్వాదించి ఆనందించ లేము; పోల్చుకోడానికి ఆదర్శం లేదు కాబట్టి. ఇది ఎంతో నిజమనిపించింది. మన పూహలోకంలోని తాజమహాల్‌కూ కట్టడుట కనిపించే చలువరాతి రమ్య హర్మ్యానికి ఎంతో తేడా ఉంది.

అంతేకాక, మేము తాజ్‌మహాల్‌ను మొదటిసారి చూచినవేళ కూడా అటువంటిది. శీతాకాలం కదా, మిట్ట మధ్యాహ్నమైనా ఫరవా లేదని మంచి ఎండలో వెళ్లాము. వెల్లరంతా ఆ చలువ రాతిపై ప్రతిఫలించి కళ్లు మిరుమిట్లు గొలిపాయి. ఈ తప్పును దిద్దుకొనే నిమిత్తం రాత్రి వేళ వెన్నెలలో మళ్లీ ఒకసారి వెళ్లాము. చాలా ఆనందించాము. జీవితంలో ఎన్నడూ మరపురాని మధురానుభవం అది. ఆ వాతావరణ నిజంగా అలౌకికమైనది. గుండ్రని ఆ నడి గోపురానికి ఒక వంకను నెలవంక. నెలవంకకు పైన్నెడు దూరాన ధగధగ మంటూ నక్షత్రం. నెలవంక షాజహాను, నక్షత్రం ముంతాజ్ అన్నాను నేను. ఈ రాత్రి అంత దగ్గరగా వచ్చి తమ ప్రేమ చిహ్నాన్ని కళ్లారా చూచుకుంటున్నారు. రేపటికి మళ్లీ దూరమైపోతారు. ఎల్లుండి ఇంకా, ఇంకా. కాని, నెల రోజులకు మళ్లా ఇలాగే, ఇంత దగ్గరగానూ, కాలమే ఉన్నంతవరకు కలుసుకుంటూ వుంటారు. ఆ వాతావరణ ఎంత నిర్మలమైనది, ఎంత గంభీరమైనది అంటే ఆ సమయాన అక్కడ ఒక ఏభైమంది స్త్రీ పురుషులు ఉన్నా, చీమ చిటుకుమన్నా గట్టిగా వినిపించేటంత నిశ్శబ్దం. ఆ అద్భుతానందం వల్ల తన్మయులైన వారికి మాటలతో పని లేకపోయింది. రాత్రి అక్కడ ఎవ్వరూ ఆగిపోరాదని నిబంధన ఉండబట్టి గాని, అందరూ రాత్రంతా అక్కడే ఉండిపోతే బాగుండును అనుకొనేవారే.

చక్రవర్తి, అతని ప్రియురాలూ ముంతాజ్ ఉన్న సమాధి వద్ద చందన ధూపం ఒక సన్నని తెల్లని లతగా పైకి ప్రాకుతూ ఉంటుంది. తొంభై ఏండ్ల ముసలి కాశీ కురాన్‌లోనిమాటలు పెదవులతో అవ్యక్తంగా పల్లిస్తూ, నెమలి కన్నుల వింజామరంతో శిలగా నిటారుగా ఉంటాడు. ముందుకువంగి చేతితో సైగ చేసి ధరిణీ లోంచి కాస్త చందనపు పొడి అడిగి పుచ్చుకున్నాను. చాలాఏండ్లు పదిలపరచుకున్నాను: ముంతాజ్ సమాధి వద్ద లభించిన ఈ చందన పొడిని, కాశీ వద్ద పిరిన గంగ మట్టితోనూ, బుద్ధ గయ వద్ద మహాబోధి తరువు నుండి కోసిన రావియాకు తోనూ, శ్రీరంగం రంగనాథస్వామి పాదయు పీఠం నుంచి సంతరించిన లక్ష్మీ స్వరూపమైన శ్రీ చందన ముద్రతోనూ, కన్యాకుమారి వద్ద ఆ కాశ్యత్రాన్మాచారిణి ముఖమునకు పూసిన హరిద్రవరాగంతోనూ, కలిపి, ఒక చందపు పేటికలో దాచి వుంచి.

అయితే, ఒక మరువరాని గుణపాఠంగా ఇంతటి మధుర స్మృతితో నా మిళితమై ఉంటుంది ఒక భయంకర దృశ్యము. ఆ మధ్యాహ్నము మేము అయిదుగురము మొదటిసారి ఆ దివ్యభవనం చుట్టూ తిరిగి వస్తూండగా, ఎడమ వైపున వున్న, పెద్ద మూడు తాళ్ల ఎత్తు స్తంభంలాంటి గోపురం మినారునుంచి చూచాము మా కంటె ముందు ఆ గోపురాగ్రాన్ని చేరిన పిచ్చిమనిషి ఎవరో అమాంతంగా క్రిందకు దూకి తల పగిలిన దృశ్యము. ఇప్పటికీ, తలుచుకుంటే భయమేస్తుంది. స్వప్నమైన ఆ చలువ రాతి నేలపై ఇంత మేర, ఎర్రని రక్తం. ఆరక్తం మధ్య వక్రమైన ఆ తల. భువన మోహనమైన సౌందర్య స్వరూపంతోపాటు ఈ ఘోరదృశ్యం మనసులోనే ఉంటుంది మనోవీధిని నిరంతరం, అమృతంతో పాటు హాలాహలంలా! ఎంతటి మానసిక వ్యధవల్ల వెర్రెత్తిపోయి క్రిందికి దూకాడో ఆ నిర్భాగ్యుడు పాపము అని చాలా బాధపడ్డాము. దరిమిలాను తాజ్‌మహాల్‌ను చూడడానికి మళ్లా మళ్లా అవకాశం కలిగినా, వెళ్ల బుద్ధయ్యేది కాదు. ఒక్కసారి మాత్రం స్నేహితురాలిని సంతోషపెట్టడం కోసం తీసుకువెళ్లాను, పండు వెన్నెలలో ఆమెను అక్కడకు. ఎంత వద్దనుకున్నా ఆ విషాద సంఘటన గురించి ఆమెతో చెప్పక తప్పినది కాదు. ఆమె "అబ్బ!" అని గుండెపై చేయి వేసుకున్నప్పటి గాజుల చప్పుడు ఇప్పటికీ వినిపిస్తూ ఉంటుంది, ఏదో హెచ్చరికలా!

* * * *

ఈ ఉత్తర హిందూదేశ యాత్రలో మేము ఐదుగురము టహల్‌రామ్ మీర్ చందాని, వజూభాయి శుక్లా, భాస్కర పనిక్కర్, నారాయణ అయ్యర్, నేను. ఆ సంవత్సరం జనవరి నెలలో వారణాశిలో జరుగుతున్న సైన్స్ కాంగ్రెస్‌కు వెళుతూ తోవలో బొంబాయి, బరోడా, అబూ పర్వతం, జయపూర్—ఈ పూళ్లు చూస్తూ ఆగ్రా చేరాము. బెంగుళూరు ఇన్‌స్టిట్యూట్‌లో కృషి చేస్తున్న వారు ఏటేటా ఈ సైన్స్ కాంగ్రెస్‌కి వెళ్లి అక్కడ తమ కృషి ఫలితాల గురించి ఇతరులతో చర్చిస్తూ, ఇతరులు చేస్తున్న కృషి గురించి తాము తెలుసుకుంటూ ఉంటారు. ఈ యాత్రలలో మా మొదటి మజిలీ బొంబాయి.

చిన్నప్పుడు మదనపల్లిలో నాతో కలిసి చదువుకున్న సింధీ యువకుడు భవనాని స్టేషన్‌కు వచ్చి మమ్మల్ని తమ ఇంటికి తీసుకువెళ్లాడు.

స్టేషన్ ఆవరణ దాటేమో లేదో, ఎదుట కార్‌లో వెళుతూ మహాత్మా గాంధి, బులాభాయి దేశాయ్, మనిబెన్ పటేల్ ప్రత్యక్ష మయ్యారు. "ఆరుగో గాంధీజీ!" అని కేక వేశాడు శుక్లా. చేతులెత్తి నమస్కరించడానికి కూడా వ్యవధి లేకుండా వారి కార్ మా ముందు నుంచి వెళ్లిపోయింది. మహాత్ముని ఆ నవ్వు ముఖం మాత్రం ఇప్పటికీ తాండవిస్తుంది మనోవీధిని. "ఉదయమే మైదానంలో పెద్ద సభ జరుగుతోంది, అక్కడకు వెళుతున్నారు" అన్నాడు శుక్లా.

శుక్లా, తను వాళ్ల అన్నగారి ఇంటికి వెళ్లాడు. మీర్‌చందాని ఆ వూళ్లో వున్న బంధువుల ఇంటికి వెళ్లాడు. పనిక్కర్, నారాయణఅయ్యర్, నేనూ భవనానితో వెళ్లాము. అతను మమ్మల్ని ఎంతో ఆదరించాడు. ఏదేండ్లకన్నా ఎక్కువై ఉంటుంది మేము ఇద్దరమూ మదనపల్లిలో కలిసి ఉండి. నిన్నలా తోచింది. జీవితంలో ఓ పదేండ్లు లెక్కలేనట్టు నిపించింది.

సింధీల భోజనం మనకు కొంత వింతగా ఉంటుంది. అప్పటిలోనూ తినే. అన్నం కూడా ఇంత నెయ్యి, బాదంపప్పు, ద్రాక్షపళ్లు, ఇంత పంచదార వేసి వండుతారు. మరీ తియ్యగా ఉండకుండా కానోలు, నాలుగు లవంగ మొగ్గలు అడ్డవేస్తారు. వారి ఊరగాయలు కూడా తియ్యగానే ఉంటాయి. "మా పూళ్లో మిరపకాయలు కూడా తియ్యగానే ఉంటాయనుకుంటారా!" అన్నాడు నవ్వుతూ. "వారి ఆదరణలో అంత తీపి ఉన్నది" అన్నాడు భాస్కర పనిక్కర్.

మధ్యాహ్నం మేమంతా ఎలిఫెంటా గుహలు చూడడానికి వెళ్లాము, సముద్రంలో స్టీమరుమైన. శుక్లా, మీర్‌చందాని స్టీమరువద్ద మమ్మల్ని కలుసుకున్నారు. భవనానికి వేరే పనివుండి, అతను రాలేదు. ఆ స్టీమర్ ప్రయాణం చాలా బాగున్నది. అదే మొదటి సారి సముద్రయానమునాకు. అక్కడ సముద్రము ఏమంత అల్లకల్లోలంగా వుండదు. కాని, కొంతదూరం వెళ్లాక ఏ వేపూ గట్టు కనుపించకపోవడం ఒక క్రొత్త అనుభవంగానే తోచింది. గట్టుకు అలవాటుపడ్డ జీవులకు కనుచూపుమేర గట్టులేకపోవడం, ఎటుచూచినా ఆకాశాన్ని అంటుతూన్న జలార్ణవమూ ఎంతో గంభీరంగా కనిపిస్తుంది. స్టీమర్ వేగంగా ముందుకు సాగిపోతూంటే వెనుక తుక్కాని వాలు మురగలు క్రమ్ముతూ తెల్లని బాటలా అనుసరించి రావడము చూస్తూ ఉండిపోయాను అల్లాగనే చాలాసేపు.

ఎలిఫెంటాలో అతి పురాతనమైన శిల్పాలున్నాయి. ఎప్పటివో రాష్ట్రకూటుల నాటివి, అంతకు పూర్వపువి కూడా. పైకొక పెద్ద రాతిలో మలిచిన అద్భుతమైన త్రిమూర్తి రూపం వున్నది ఇక్కడ. ఇంకా ఎన్నో ప్రాచీన శిల్పఖండాలు చూశాము.

ఎలిఫెంటానుండి తిరిగి వస్తూంటే, సముద్రంలో సూర్యాస్తమయ దృశ్యం చూశాను. ఇన్నాళ్లూ, ఇన్నేళ్లూ, సముద్రంలోంచి ఉదయిస్తూన్న సూర్యబింబం చూడడమేగాని, అస్తమయం చూడడం ఇదే మొదటిసారి. సూర్యోదయపు వేళ, ఎంత చూడాలని వున్నా, సూర్యబింబంకేసి అట్టే నిదానించి చూడలేము. అస్తమయమప్పుడు మన చిత్తము: పావనం! నూరు అలా కళ్లపాడిచే ఆ తీక్ష్ణత యిప్పుడు లేదు. సూర్యోదయమప్పుడు క్షణక్షణమూ అధికమౌతూ ఉంటుంది ఆ కాంతి, ఆ వేడి. ఇప్పుడు క్షణక్షణమూ క్షీణించిపోతూవుంటుంది ఆ వెలుగు, ఆ ఉష్ణత. ఎర్రని బింబమూ, నీటిలో ఆ నీడ, అలా అలా కలుసుకుపోయి, చటుక్కున మాయమైపోవడం అద్భుతంగా వుంటుంది. వెంటనే ఆకాశమంతా ఉదాతో కలిసిన ఎరుపుతో నిండిపోతుంది. ఆ వింత వాతావరణ ఒక అపురూపమైన ఆధ్యాత్మికానుభవం కలిగిస్తుంది. ఎందుకో సూర్యునిపై పట్టరాని జాలి కలుగుతుంది, నీళ్లల్లో అలా మాయమైపోతూంటే. మనమీదా జాలికలుగుతుంది. రేపు ఉదయం మళ్లా, విధిగా ఎప్పటి ఆప్యాయతతో కనిపిస్తాడనే దృఢవిశ్వాసం వుండబట్టేగాని, లేకపోతే, ఏమైపోతామో మనము! ఇలా అతను మాయమైపోతే, అనిపించింది.

మరునాడు అడయార్‌లో, పుంటూపుంటగా నాకు స్నేహమైన పురుషోత్తమ దాస్‌కు ఫోన్ చేశాను, నేను ఊళ్లోకి వచ్చినట్టు. పురుషోత్తమదాస్ లక్షాధికారి. కాని, నిగర్వి. అతి స్నేహశీలి. నేనంటే ప్రాణంగా వుండేవాడు. టెలిఫోన్‌లో నా గొంతువిని "నువ్వా! ఇక్కడున్నావా? ఎప్పుడొచ్చావు? తిన్నగా మన యింటికి రాలేదేం? ఎక్కడనుంచి మాట్లాడుతున్నావ్?"... అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు. నా స్నేహితులను కూడా తీసుకుని వెంటనే మలబార్‌హిల్‌లో వున్న అతని భవనానికి వచ్చివెయ్యమన్నాడు. అతని సంభ్రమానికి ఎంతో చకితుడనయ్యాను నేను. ఆ రాత్రే మేము ప్రయాణము పెట్టుకున్నామని, ఈ సారి వచ్చినప్పుడు తప్పక అతనితోనే వుంటానని ఒప్పించాను. కాని, సాయంత్రం అతనితో కలిసి భోంచేసి మరీ రైలు ఎక్కవలసిందని పట్టు పట్టాడు.

సాయంత్రం అతని భవనపద్దకు వేళ్లేసరికి నడవలోకి వచ్చి నన్ను అమాంతంగా కౌగలించుకొని లోపలికి తీసుకువెళ్లాడు పురుషోత్తమదాస్. అతని భార్య కుసుమాబెన్, అతిరూప లావణ్య, ఆమెకు పరిచయం చేశాడు నన్ను. "జ్ఞాపకం లేదూ! అడయార్‌లో నీకు అందమైన గులాబీ పువ్వులు తెచ్చి యిచ్చేవాడు ప్రతిదినమూ," అన్నాడు. సౌజన్యం వెల్లివిరుస్తూ ఆమెఅన్నది: "అతనిని ఎలా మరచిపోగలము!" అని. ఇలాంటి మాటలు ఏ భాషలోనైనా ఎంతో అందంగా వుంటాయి. గుజరాతీ భాషలో మరీ ఆప్యాయంగా ఉన్నాయి. కొంతసేపు పూర్వ స్మృతులు నెమరు వేశాక, పురుషోత్తమదాస్ లేచి నుంచుని అతి దీనంగా నాకేసి చూస్తూ, "ఏమీ అనుకోవద్దు, నేను వెంటనే గవర్నమెంట్ హవుస్‌కు వెళ్లాలి. లేడీ విల్లింగ్‌డన్ నన్ను రమ్మని కబురు చేసింది. వెళ్లక తప్పదు. మా తమ్ముడు నరేంద్రుడు నీతో కలిసి భోంచేస్తాడు. కార్ పంపుతా. నిన్ను రైలు ఎక్కించి వస్తాడు" అన్నాడు. "ఏమీ అనుకోవుకదూ" అని మళ్లీ అన్నాడు. "అబ్బే నరేంద్రుడు కూడా నాకు స్నేహితుడుగా! నువ్వు వెంటనే వెళ్లు" అన్నాను. అన్నగారు పిలువగా లోపలినుంచి నరేంద్రుడు వచ్చి నన్ను కలుసుకున్నాడు.

నరేంద్రదాస్‌ను కూడా నేను బాగా ఎరుగుదును. అతను తరువాత రెండుమూడేళ్ల వరకు అడయార్‌లో కన్వెన్షన్‌కు వచ్చేవాడు. ఒక పర్యాయం అతనితోకూడా, మిసెస్ జిన్నా కూడా వచ్చింది. మిసెస్ జిన్నా వింతమనిషి. చాలా అందమైన దుస్తులు ధరించేది. కాని, ఆమె మెడలో ఆభరణంగా పామును ధరించేది. బంగారపు పాము కాదు; సజీవమైన ప్రాకుతూన్న పాము! ఎటొచ్చీ నాగుపాము కాదు, విషసర్పము కాదు. పెంపుడు పాము. మనవాళ్లు మాటిమాటికీ మెళ్లో జాకులుపేరు సర్దుకున్నట్టు ఆమె మాటిమాటికీ ఆ పామును సర్దుతూ ఉండేది మెడచుట్టూ. కాలేజీ పిల్లలకందరికీ ఈ దృశ్యం బలే గమ్మత్తుగా వుండేది.

"లక్షాధికారైన లవణమన్నమె గాని, మెరుగు బంగారంబు మ్రింగబోడు" అనే కవి వచనం నిజమే గాని, అది అమర్చే విధంలో వుంటుంది తేడా, మనకీ, వారికీ. వంట కొంతభాగం ముందు చేసిఉంచినా, పూరీలు మనం వెళ్లి, పీటమీద కూర్చున్నాకనే పొంగిస్తారు. వేడి వేడి నేతిబుడగలతో అవిరిగమ్ముతూన్న పూరీలు వడ్డిస్తారు. పచ్చి గింజలు, బంగాళాదుంపలు కలిపిన వేపుడూ అంతే. ముట్టుకుంటే చెయ్యి చుర్రుమంటుంది. చెయ్యి కడుక్కోడానికి వెళితే, ముగ్గురు పరిచారకులుంటారు ముందువాలో: గులాబీ అత్తరు కలిపిన గోరువెచ్చని నీరు చెయిమీద పోస్తాడు ఒకతను; కస్తూరి నబ్బు చేతికి అందిస్తాడు ఒకతను; తుడుచుకోడానికి, పట్టువేళ్ల అత్తరు చల్లిన చాకింటే మడత చేతి తువ్వాలు అందిస్తాడు మూడో అతను.

ఇటు నడవలోకి వచ్చేసరికి, బంగారపు పువ్వులు తాపిన వెండి పళ్లెంలో కర్పూరపు విడెములతోను, ఇంకో పళ్లెంలో ద్రాక్షగుత్తులతోను, ప్రత్యక్షమైంది కుసుమాబెన్. "ఆయన యిప్పుడు వెళ్లిపోవడమేమిటి? రేపువాళ్లు ఉండమనరాదా మన ఇంట" అన్నది మరదితో.

మాధవరం ఏటేటా ఒంగోద్దు ఖండీలో వెళ్లేవాడను నేను స్నేహితుని రోల్స్‌రాయిస్ కార్‌లోంచి దిగాను బొంబాయి కొలాబాస్టేషన్ వద్ద, క్షణిక వైభోగం అనుకుంటూ.

* * * *

బరోడా, మైసూర్ లాగా ఉంటుందో, మైసూరే బరోడా లాగ ఉంటుందో చెప్పలేము. గయక్‌వాడ్ తన ప్రధాన నగరం అమరపురిలా వుండాలని ఎంతో అందంగా నిర్మించాడు. బరోడాను చూచి వచ్చి మైసూర్‌ని తమ్మపగిరాడు మైసూర్ దివాన్. ఎంతో విశాలమైన వీథులు, ఎటు చూచినా అందమైన భవనాలు, సుందరమైన ఆరామాలు, తోట గేటుకూడా భారతీయ సంప్రదాయంలోనే చెక్కబడి వుంది. రెండు రోజులు తాపీగా వుండి చూడవలసిన ఆ పూరు ఒక నాలుగు గంటలలో చూచి మళ్లా రైలుకు బయలుదేరారు, మా వాళ్లు. నాకు కోపం వచ్చింది కూడా, అంత చప్పున వెళ్లిపోవడంవల్ల. కాని వారు వేసిన టైమ్‌టేబుల్ ప్రకారం అంతకంటె ఎక్కువ వ్యవధిలేకపోయింది. కాశీకి చేరేముందు మేము చూడవలసిన చోట్లు ఇంకా చాలా ఉన్నాయి. ఐతే, ఇక్కడ ఒక వింత జరిగింది. రైలు ఎక్కి కూచున్నాక, ఇంక ఒక క్షణంలో రైలు కదలబోతుంది అనగా చూసుకున్నాను. నా కోవర్‌కోట్ కనిపించలేదు. "అయ్యో! నా కోటు!" అని అరిచాను. అందరూ వెతికారు. మేము బస చేసిన హోటల్లో మరచిపోయానని తేలింది. ఆ కోటు అసలు నాది కాదు. "శీతాకాలం ప్రయాణం, నీవు చలి భరించలేవు" అంటూ నా ఒంటిమీద కప్పాడు గోవింద్ బెంగుళూర్ స్టేషన్‌లో. ఆ కోటు పారవేస్తే ఈ జన్మలో గోవింద్ ముఖం ఎలా చూడను అంటూ, కదులుతూవున్న రైలులోంచి క్రిందకు దిగేశాను. కిటికీ లోంచి నా టికెట్ తీసి అందిచ్చాడు భాస్కర పనిక్కర్. 'మూడు గంటల రైలులో అహమ్మదాబాద్‌రా. మేము స్టేషన్‌కు వచ్చి కలుసుకుంటాము నిన్ను" అని శేఖర్ శుక్లా. "జాగ్రత్త సుమా!" అన్నాడు మీర్ చందాని ఎంతో జాలిగా. రైలు వెళ్లిపోయింది. ఇది రెండవసారి: నేను ఎక్కి వెళ్లవలసిన రైలు నేను లేకుండానే వెళ్లిపోవడం!

బరోడా టాంగావాలాలు బలే సరదాగా వుంటారు. ఆజానుబాహులు. అందమైన దుస్తులు ధరిస్తారు. తెల్లని ఖాల్సాసైన మల్ వెస్ట్‌కోట్. పెద్ద ఖరకుచ్చుపగిడీ. గుర్రాలన్నీ అరబ్బీ గుర్రాలు. జల్లా కరకర్లాడుతూ వుంటాయి. నేనెక్కిన టాంగావాలా బలే మాటకారి. పూరంతా మరొక్కసారి కళ్లారా చూశాను అతను ఎంతో పుత్సాహంతో ప్రతి స్థలం వర్ణించి చెప్పగా. ఆ పూళ్లో జామపళ్లు చాలా బాగుంటాయి. చేతితో ఇమడనంత పెద్దవిగా వుంటాయి. ఎంతో మధురం. ఓ పది పళ్లు కొనుక్కొని అతనికో పండిచ్చి, నేనో పండు తిన్నాను. హోటల్‌కి వెళ్లి నాకోటు తీసుకుని మెల్లిగా మూడు గంటలు వేళకు స్టేషన్‌కి వచ్చాను. ఎవరో దగ్గర బంధువుని సాగనంపినట్టు నన్ను నా కంపార్ట్‌మెంట్‌లో కూర్చోపెట్టి మరీ వెళ్లాడు టాంగావాలా, జయసింగ్ అను కుంటా అతని పేరు.

ఆ హమ్మదాబాద్ స్టేషన్ చేరేసరికి నా స్నేహితులంతా కంగారుతో నా కంపార్ట్‌మెంట్ వద్దకు వచ్చారు. వారి కంగారు నాకు అర్థం కాలేదు. నన్ను చూచి, ఎంతో బెంగతో అడిగాడు శుక్లా:

"భోంచేశావా?" అని. శుక్లా సాధారణంగా అందరితోనూ కాస్త ముక్తసరిగానే మాట్లాడతాడని ప్రతీతి. అతను అంత జాలిగా నన్ను అడగడము నాకు ఆశ్చర్యమేసింది. "భోంచెయ్యకేమి? ఆ హోటల్‌లోనే భోంచేశాను. జామపళ్లు కూడా కొనుక్కున్నాను. ఇదిగో మీ వంతు" అని నేను తెచ్చిన పళ్లు పొందాను అతని ముందు. వారందరి ముఖాలలోంచి కొండంత బెంగ దిగజారినట్టు కనిపించింది. జామపళ్లు చూచి అందరూ సంతోషంతో నవ్వారు కూడా. అప్పుడు చెప్పాడు మీర్ చందాని. "రైలు కదలిపోతూన్న కంగారులో భాస్కర్ పనిక్కర్ నీకు దారి ఖర్చుకు కావలసిన పైకం ఇవ్వ మరచిపోయాము. నీకు ఏమి ఇబ్బంది పడ్డావో అని భయపడ్డాము. నీ కోసం టిఫిన్‌కారియర్‌లో భోజనం తెచ్చాడు శుక్లా, ఈ పూళ్లోవాళ్ల ఇంటినుంచి" అన్నాడు. వారి కంగారుకు కారణం లేకపోలేదు. సాధారణంగా నా వద్ద పైకం వుండదు. ఎల్లాగో ఆ పూట మాత్రం నా ఐదు రూపాయలు పుంకి పోయాయి నా పర్సులో. అది సరిపోయింది, టాంగావానికీ భోజనానికీ, జామపళ్లకీ. మిగిలిన రెండు రూపాయలూ పనిక్కర్ చేతికిచ్చా తావ మని.

రాత్రి రాత్రే సబర్మతి ఆశ్రమానికి వెళ్లాము. అసలు సాయంత్రమే వెళ్లవలసినది మేము. ఆశ్రమంలో కొంత సేపు కున్నాము కూడా. కాని ఈసారి బరోడా 'విస్మృతము' వల్ల అనుకున్నట్టు జరపలేకపోయాము. చీకటిలోనే చూచాము ఆశ్రమం. అప్పుడు మహాత్మాగాంధి లేరు అప్పట—ఇంకా బొంబాయి లోనే వున్నారు.

మహాదేవ దేశాయ్ మమ్మల్ని కలుసుకొని ఆశ్రమ మంతా చూపించారు మాకు. మీరాబెన్‌కు పరిచయం చేశారు మమ్మల్ని.

విదేశాల నుంచి వచ్చి, మన దేశపు వేష భా..

(మిగతా 6 వ పేజీలో)



## టెండరు నోటీసు

వాణిజ్య పరిశ్రమల శాఖ, ఆంధ్రప్రదేశ్

1958—59 లో రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్స్‌లో కొన్ని చిన్న పనులు చేయడానికి, స్టోర్స్ సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు 17—3—58 మ. 12 గంటలవరకు తీసుకొనబడును. సామగ్రి షెడ్యూల్సు వివరములు, సప్లయి షరతులు, ఇతర వివరములు జనరల్ మేనేజర్, ఆంధ్ర పేపర్ మిల్స్, రాజమండ్రి నుండి ఒక్కొక్క షెడ్యూలుకు అమ్మకం పన్నుతో సహా రు. 2.03 న. పై. కు పొంద వచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. టెండర్లు పంపువారు మనియార్డరు కూపనులో మనియార్డరు ఎందుకు పంపబడుతున్నదో సదరు షెడ్యూలు లేదా షెడ్యూల్స్, పేరు నంబరు, తమ పేరు, పూర్తి పోస్టల్ అడ్రసు తెలియ జేయవలెను. టెండరు షెడ్యూల్సు నిమిత్తం నిర్ణీత రుసుము లేకుండా పంపే దరఖాస్తులు గమనింపబడవు. టెండర్లు రాజమండ్రి, ఆంధ్ర పేపర్ మిల్స్, జనరల్ మేనేజరు ఆఫీసులో 20—3—58 సా. 3 గం. లకు అప్పటి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవ బడును.

### 1958-59 లో కావలసిన స్టోరులు

షెడ్యూలు: 1. చిత్తు కాగితాలు మొదలైన ముడి సరుకులు, 2. రసాయనములు, 3. రంగులు అద్దకములు, 4. బేలింగుకు, రీమింగుకు సామగ్రి, 5. వంటచెరకు, 6. బాల్ అండ్ రోలర్ బేరింగులు, 7. స్టీం పైపులు ఫిట్టింగులు, 8. పెట్రోలు, 9. కార్డుబోర్డు పెక్కనుకు సామగ్రి, 10. బొగ్గు, కోక్, 11. సోప్‌స్టోన్, ఇటికలు, 12. ఫైర్ బ్రిక్సు, ఫైర్‌క్లే మొదలైన రిఫ్రాక్టరీలు, 13. పేకుకొయ్య, నాటుకొయ్య ముక్కలు, 14. జి. ఐ. పైపులు, ఫిట్టింగులు, 15. గేజీలు, థర్మామీటర్లు, 16. బోల్టులు, నట్లు, బెల్టుఫాజనర్లు, 17. వాల్వులు, 18. ఎలెక్ట్రికల్ సామగ్రి, 19. ప్యాకింగ్ అండ్ జాయింటింగ్ సామగ్రి, 20. బాయిలర్ హౌస్ సామగ్రి, పరికరాలు, 21. వి. రోపులు, ఫ్లాట్ బెల్టింగులు, రబ్బరు హోసులు, 22. బిల్డింగ్, డ్రాయింగ్, బ్లూ ప్రింటింగ్ సామగ్రి, 23. మెకానికల్ అండ్ జనరల్ ఇంజినీరింగ్ స్టోరులు, స్టెయిన్‌లెస్ స్టీల్, నాన్‌ఫెరస్ సామగ్రి, 24. ఎలెక్ట్రోడ్స్, వెల్డింగ్ పరికరాలు, 25. వర్కుషాపు పనిముట్లు, పరికరాలు, 26. పెయింట్లు, వార్నిషులు.

### 1958-59 లో చేయవలసిన పనుల షెడ్యూలు

షెడ్యూలు: 1. రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి మిల్లుకు బొగ్గు, కోక్ తీసుకువచ్చి మిల్లు కాంపౌండులో కుప్పగా పేర్చుట.

2. బొగ్గు, చిత్తు కాగితాలు, రసాయనములు స్టోరులు వగైరా రాజమండ్రి గూడ్స్ షెడ్డులో వాగన్లనుండి దించుట.

3. పేపర్‌బేలులను వాగనులలో ఎక్కించుట.

4. కాలిన బొగ్గు కణికలు, వెదురు బూడిద [illegible]

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఆంధ్రప్రదేశ్.

## ఆగ్నేయ రైల్వే - టెండర్లు

20—3—58 లగాయతు 30—11—58 వరకు వాల్తేరు షెడ్డులో కాలిన బొగ్గు, బూడిద హాండ్లింగ్ కంట్రాక్టుకు అనుభవం కల కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

టెండర్లు 7—3—1958 మధ్యాహ్నం 2—30 గంటలు మించకుండా చేరేట్లు వాల్తేరు ఆగ్నేయ రైల్వే, డిస్ట్రిక్టు మెకానికల్ ఇంజినీరుకు పంపవలెను. అవి అప్పుడు బహిరంగముగా తెరువబడును.

వివిధ పాయింట్లవద్దను, ట్రాఫిక్‌యార్డులు మున్నగువాటి వద్దను చేయవలసిన పనులు ఈ కంట్రాక్టులో ఇమిడి వున్నవని టెండరుదారులు గమనించవలెను.

ఈ కంట్రాక్టు కింద వారు చేయవలసిన పనుల అన్ని వివరాలు సమగ్రంగా తెలుసుకొని వుండవలెను. పూర్తి వివరాలు వాల్తేరు, ఆగ్నేయ రైల్వే, డిస్ట్రిక్టు మెకానికల్ ఇంజినీరునుండి తెలుసుకొనవచ్చును. కాలిన బొగ్గు కణికలు, బూడిద యావత్తు రైల్వేవారి ఆస్తియని టెండరుదారులు గ్రహించవలెను.

టెండరు ఫారముతో టెండరు షరతుల వివరములు స్వయంగా డిస్ట్రిక్టు మెకానికల్ ఇంజినీరు, ఆగ్నేయరైల్వే, వాల్తేరునుండి, ఒక్కొక్క కంట్రాక్టుకు ఫారము సెట్టు 1 కి రు. 5/—లు వంతున చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును. గెలుపొందిన టెండరుదారు స్వల్పవ్యవధితో 20—3—58 తేదీన కంట్రాక్టు నిర్వహణకు పూనుకొనవలసి యుండును.

చీఫ్ మెకానికల్ ఇంజినీరు.





# వ్యాసపీఠం

## గృహ వాస్తు గణిత రత్నావళి

రచయిత: శ్రీ గోనుగుంట బ్రహ్మయాచార్యులుగారు. గృహములు కట్టుటకు సంబంధించిన వాస్తుశాస్త్రములో వర్గ గణితము ఒక ప్రత్యేక భాగము. గృహము పొడుగు, వెడల్పు చేత గుణించగా ఏర్పడు క్షేత్రీకృత పదమునకు ధనము, ఋణము మొదలగు అంశములను నిర్ణయించుకొని అనుకూలము అగునంతటి చేదరమునకు సరిపోవునట్లు పొడుగు వెడల్పులను సరిదిద్దుకొనుటకు, ఈ వర్గ (వర్గ) గణిత భాగము ఉపయోగపడును.

వాస్తు శాస్త్రములోని ప్రధాన గణిత భాగము ఇదియే.

ఈ వర్గ గణితము, షడ్వర్గ, నవవర్గ, ఏకాదశ వర్గ, చతుర్దశ వర్గ, షోడశవర్గ, అష్టాదశ వర్గములు మొదలగు విభాగములలో వాస్తు గ్రంథములలో చెప్పిఉన్నవి.

పైన పేర్కొనిన అనేక విధ వర్గ గణితములు గ్రంథములో కనబడుచున్నను, ధనము, ఋణము వారము, తిథి, నక్షత్రము, ఆయుస్సు, ఆయము అంశము, దిక్పతి అను తొమ్మిది అంశముల గణితముగల నవ వర్గ గణితమే విశేష వ్యాప్తిలో ఉన్నది.

కాలామృతము మొదలగు గ్రంథములలో ఈ నవవర్గ గణితమునకు అవసరమైన గుణక, హారకములను, గణితా గతాంశముల ఉపయోగములను, ఫలితములను వివరించినారు.

దీనికి మొదటి మెట్టు గృహ విశాలమును ఆయామముచేత గుణించుట.

విశాలమును, ఆయామముచేత గుణించుట అనగా, పొడుగు హస్తములను వెడల్పు హస్తముల చేత గుణించుట అని అర్థము.

పూర్వపు గ్రంథములలోని క్షేత్ర విభాజక ప్రమాణీకృత హస్తములు కాలాంతరమునందు గజములుగా వ్యవహారములో నిలిచిపోయినవి. ఒక గజములో రెండు అర్థ గజములు, నాలుగు పాతికలు, ఎనిమిది పరకలు, పదునారు వీసములు అను విభాగములు ఉన్నవి అని చిన్ననాట పాఠశాలలో నేర్పినారు. నేలను కొలుచువారు గాని, కొయ్యను కొలుచువారు కాని, బట్టలను కొలుచువారు కాని, ఈ చెప్పిన విభాగములనే ఉపయోగించుట అందరును ఎరిగినదే.

గృహ వాస్తు వర్గ గణితమును చేయువారును ఈ పై విభాగములతోనే తమ గణితమును సాగించుచున్నారు.

ఒక్కొక్కరు తమ గృహమునకు తమకు సరిపడు వర్గ గణితమును తయారుచేసి ఈయవలసినది అని అడుగుట, ఆ గణితము తెలిసిన వారు దానిని తయారుచేసి యిచ్చుట పరిపాటి.

గణిత భాగములు అగు తొమ్మిదిఅంశములలో ధనము, ఋణము, వారము, తిథి, ఆయము, ఆయువు, అంశ, దిక్పతి అను ఈ ఎనిమిది వర్గములు అందరికిని సర్వ సాధారణములు. యజమాని నక్షత్రముతో గాని, మరి దేనితో గాని సంబంధము లేనివి. ఋణము కన్న, ధనము ఎక్కువగా ఉండుట, ఆయుస్సు అరువది సంవత్సరములకు ఎక్కువగా వచ్చుట. పుష్టి, గోధనాది అంశలు వచ్చుట. ఇంద్రుడు, కుబేరుడు మొదలగు దిక్పతులు వచ్చుట—ఇట్టివి వీరు, వారు అనక అందరకును సమానముగా శుభదాయకములే.

నక్షత్రము అను ఒక వర్గము మాత్రము యజమాని నక్షత్రముతో అనుకూలత కలిగి ఉండవలెను అను నియమము ఉన్నది.

అందువలన నక్షత్రము అనుకూలముగా ఉండునట్లు మిగతా ఎనిమిది వర్గములను శుభప్రదములుగా ఉండునట్లు గణితమును సాధించుట చాలా శ్రమకరమే.

చుట్టుడు చావ, విసురుడు తలుపువంటి, ఈ నవవర్గ గణితమును ఒకదారికి తెచ్చుటకు గణకులు పాతికలు, పరకలు, వీసములు, ఇంకను అవసరమయిన కానులు పిరకానులు, సురకానులు, గోకర కానులు మొదలగు విశేషాంశములను గణితమునకు తెచ్చుకొనుచుందురు.

ఇంత శ్రమపడి, మార్పిడి చేసినను, క్షేత్రీకృత పదముల వరుస పట్టికలో మొత్తము మీద పనికివచ్చు గణితాంశములు గలవి తక్కువ. నిరుపయోగముగా నిలిచిపోయినవి ఎక్కువ.

పనికి వచ్చు గణితాంశములు కలవానిలో నైనను, గృహమును నిర్మించబోవు యజమానికి గల స్థల, ధన అవకాశములకు, నక్షత్రమునకు తగిన పొడుగు, వెడల్పులు, క్షేత్ర కృతపదము ఏర్పడునట్లు ఉండు దానిని ఏర్పరుచుట బహు శ్రమ సాధ్యము.

ఈ గణితమును అదే పనిగా, పెట్టుకొనవలసి వచ్చిన. పెట్టుకొనిన వారు కొందరు సుమారు ఏ ఇరువది అయిదు గజములు క్షేత్రీకృత పదముగల దానిని మొదలుచేసి, కొన్ని వందల లేక, వేల గజముల క్షేత్రీ కృతపదమువరకు ప్రతి చతురమునకు అరలు పాతికలు, పరకలు, వీసములు కూడా చేర్చి ధనము, ఋణము, తిథి, వారము, నక్షత్రము, ఆయుస్సు, అంశ, దిక్పతి, ఆయము అను తొమ్మిది వర్గములను పట్టికలుగా వ్రాసుకొని ఉంచుకొని, వానిలో ఉపయోగకరములు అగువానిని గుర్తించుకొని, అవసర సమయములలో వానిని ఇతరులకును, తమకును ఉపయోగించుచు వచ్చిరి.

ఈ శ్రమము, లోకము ఎదుట పెట్టిన ఉభయ తారకముగా ఉండునని తలచిన పెద్దలు "దర్పణము"లుగా "దీపిక"లుగా ఇంక మరి కొన్నిగా గ్రంథ రూపమున లోకమునకు అందజేసిరి. ఇంతవరకు ఇట్టి పని ప్రశంసనీయమే. అయితే, వీనిలో పనికి వచ్చేదివి, పనికి రానివి అన్నీ చేరి ఉన్నవి. వీనిలోనుండి మరల, పనికివచ్చు గణితములను మాత్రమే ఏరుటకు శ్రమ పడవలసి వచ్చుచున్నది. ఇప్పు డిప్పుడు మరికొందరు సర్వ సాధారణముగా అందరకును పనికివచ్చు గణితములను మాత్రము ఏరి గ్రంథ రూపమున ప్రచురించుటకు పూనుచున్నారు.

ఇట్టి పూనిక పొందిన రూపమే శ్రీ గోనుగుంట బ్రహ్మయాచార్యులుగారి "గృహ వాస్తు గణిత రత్నావళి." ఇది ప్రశంసనీయమైన పూనిక.

వీరు గణిత పరిశ్రమకు పూర్వము ముహూర్త భాగస్థ విషయములను కొంత ప్రస్తావించినారు. అందులో గృహారంభము విషయమున చాంద్రమాన మాసములు, సౌరమాన మాసముల ప్రస్తావన ఒక అంశము. ఈ సందర్భములో శ్రీ గ్రంథకర్తగారు వ్రాసినది ఇది:

"ప్రాచీన గ్రంథకారుల అభిప్రాయము ననుసరించి సౌరమాసములలో మిథున, కన్యా, ధనుర్మీనములలో సూర్యు డున్నప్పుడు చాంద్రమాసములలో శ్రావణ, కార్తీక, మాఘ, ఫాల్గుణములు శ్రేష్ఠతరమగు మాసములయినను పనికిరావని అభిప్రాయము. మీన చైత్రము పనికి రాదని నప్పుడు మీన వైశాఖము కూడ నుపయోగించరు. సౌరమాసమున ద్విస్వభావములో సూర్యు డుండిన యునిన మీన మందున్నపుడు చాంద్ర మాసములో శ్రేష్ఠతరమగు వైశాఖ మాసమయినప్పటికిని నింద్యమే. మిథు నాషాఢము నింద్య మనుటలో నిదే యర్థము. సౌరమాసము మిథున మయినప్పుడు చాంద్ర మాసములో శుభ్రశ్రేణిలో చేరిన శ్రావణ మాసము కూడ దుష్ఫలిత మొసంగును."

పై వాక్యములలోని అసంగతములను చూడుడు.

గృహారంభము విషయములో సౌరమానరీత్యా మిథున మాస సంబంధముగల శుక్లాది చాంద్రమాన మాసములుగు జ్యేష్ఠ, ఆషాఢములను, కన్యామాస సంబంధముగల భాద్రపద, ఆశ్వయుజ మాసములను, ధనుర్మాస సంబంధముగల మార్గశిర, పుష్య మాసములను, మీనమాస సంబంధముగల ఫాల్గుణ, చైత్ర మాసములను దాదాపు వాస్తుశాస్త్ర గ్రంథకర్త లందరును నిషేధించినారు. ఫాల్గుణము మంచిదని ఎవరో ఒకరనినను అది బహు సమ్మతము కానిదే.

ఇక వైశాఖ, శ్రావణ, కార్తీక, మాఘ మాసములకు మీన, మిథున, కన్యా, ధనుర్మాసముల స్పర్శ స్వప్న వృత్తాంతము కంటెను అసంభవమయినట్టిది. ఇటువంటప్పుడు "సౌరమాసమున ద్విస్వభావములో సూర్యుడుండిన యునిన మీన మందున్నప్పుడు చాంద్ర మాసములో శ్రేష్ఠతరమగు వైశాఖ మాసమయినప్పటికిని నింద్యమే" అని "సౌరమాసము మిథున మయినప్పుడు చాంద్ర మాసములో శుభ్రశ్రేణిలో చేరిన శ్రావణ మాసము కూడ దుష్ఫలిత మొసంగును" అని వ్రాయుట చూడగా, శ్రీ గ్రంథకర్తగారు సౌరమాన మాస, చాంద్రమాన మాసములకు గల సంబంధమును సైతము తెలిసి వ్రాయుదలచలేదా అని సంశయము కలుగుచున్నది.

చాంద్రమాన వైశాఖమాసమునకు సౌరమాన మాస సంబంధము, చాంద్రమాన శ్రావణ మాసమునకు సౌరమాన మిథున మాస సంబంధము నభూతితో, నభవిష్యతి:

ఇటువంటి పరిస్థితిలో మీన వైశాఖ మిథున శ్రావణముల ప్రసక్తి గ్రంథమున వ్రాయుట కేవలము అనుచితము అనిపించు చున్నది.

"ఏకాదశ కరాదూర్ధ్వం యావద్ద్వాత్రింశ హస్తకం, తావదా యాదికం చింత్యం తదూర్ధ్వం నైవచింతయేత్" అను శ్లోకము ఒకటి వాస్తు శాస్త్ర గ్రంథములలో కనబడుచున్నది.

"పదకొండు హస్తములకుపైన ముప్పది రెండు హస్తముల ప్రమాణమువరకుగల గృహములకు ఆయాదులను విచారించవలెను. ముప్పది రెండు హస్తముల ప్రమాణమునకు మించిన వానికి ఆయాదులను విచారించరాదు అని పై శ్లోకమున స్పష్టముగా తెలియుచుండగా, శ్రీ గ్రంథకర్తగారు, తమ గ్రంథమును పై శ్లోకమును(39 పే) ఉదాహరించి "11 హస్తములు 31 హస్తముల ప్రమాణము మించిన గృహముల యాయాదులు యోచింపవలెను. 32 హస్తములకు మించిన యిండ్లకు ఆయాదులు కట్ట నక్కరలేదు" అని తాత్పర్యము రచించినారు. వారుదాహరించిన మూల శ్లోకమునకు శ్రీ బ్రహ్మయాచార్యులు గారు వ్రాసిన తాత్పర్యము సరికాదు.

45 వ పేజీలో ఆయము యొక్క స్వరూపము అను శీర్షిక క్రింద, కాలామృతము షష్ఠ బిందులోని 262 వ శ్లోకమును "పిండాధిక్య వమో ధ్వజ:" అను శ్లోకమును ఉదాహరించి తాత్పర్యము వ్రాసినారు.

ఇక ఏకగర్భ గణితములలో రెండవదానికి సింహాయము వచ్చియుండగా, పైన వృషభాయ స్వరూపమని, నాల్గవ గణితములో వృషభాయము చూపించి, పైన ధ్వజాయ స్వరూపమని, ఇట్లే ఆరు గదుల గృహ గణితములో ఒకదానికి ధ్వజాయము వచ్చియుండగా వృషభాయ స్వరూపమని, ఒకదానికి ధ్వజాయము వచ్చియుండగా, సింహాయ స్వరూపమని వ్రాసినారు. ఈ పద్ధతిని వీరు అనేకచోట్ల అనుసరించినారు. గణితరీత్యా ఒక ఆయము వచ్చియుండగా దానికి ఇంకొక ఆయ స్వరూపము కల్పించుట వాస్తు గ్రంథములలో లేని విషయము. చతుర్థ గర్భ గణితములలో మొదటి పదకపు తుల (నిడివి)4 1/8, అర్జ (వెడల్పు) 16 గజములు అని ఇచ్చి, దీనికి పదము (చతురపు గజములు) 65 13/16 అనివ్రాసి, ఈ తప్పు పదమును తొమ్మిదిచే గుణించి, ఎనిమిదిచే భాగించి శేషము 5/16 ధ్వజాయము అని వ్రాసి తలపై ధ్వజాయ స్వరూపము అని వ్రాసినారు. రెండవ గణితములో తుల 6, 7/16 గ. అర్జ 16 గ. అని వ్రాసి పదము 103 1/8అని వ్రాసి ధ్వజాయమును సృష్టించినారు. చతుర్థి గర్భ గణితములలో ఇట్టివి మరికొన్ని కూడ కలవు.

ఈ విధముగా వీరిచ్చిన గణిత పదములలో గణిత దృష్టాంత విషయములు కనబడుచున్నవి.

ఈ గ్రంథమును సాకల్యముగాచూచిన శిరాయపాలు లింగన్న సోమయాజులుగారు, వాస్తు విశారదులు, శ్రీ నేదునూరి గంగాధరంగారు, దైవజ్ఞ రత్న శ్రీముక్తి నూతలపాటి గోపాలకృష్ణశాస్త్రిగారు మొదలగువారు ఈ గ్రంథమునకు ప్రశంసా పత్రములు ఇచ్చియున్నారు.

ఈ గ్రంథంలో క్రౌనుసైజు 130 పేజీలున్నవి. వెల రెండు రూపాయలు.

ప్రాప్తిస్థానం: గృహ వాస్తుగణిత దైవజ్ఞులు గోనుగుంట్ల బ్రహ్మయాచార్యులుగారు, మన్నేటికోట గ్రామం, ఉలవపాడు పోస్టు, (వయా) కావలి, నెల్లూరు జిల్లా.

—సుబ్బరాయశాస్త్రి

## నా స్మృతిపథంలో....

(5 వ పేజీ తరువాయి)

మా ఆలవరచుకొని, మనతోనే ఉండిపోయిన వారిని కొందరిని ఎరుగుదును నేను, అడయార్‌లో. కాని, మిస్ స్లేడ్, మీరా బెన్‌గా మారిన ఉదంతమూ విన్నాక నాకు ఎంతో ఆశ్చర్యమైంది. "నేను ఇంతటి త్యాగం చెయ్యకలనా, ఎన్నడైనా" అన్నాను శుక్లాతో.

"ఏమో ఎవరు చూచారు. ఆమె జీవితంలో ప్రసరించిన అంత గొప్ప ప్రభావం నీజీవితంలోనూ కలిగితే, నీవు అంతకంటే ఎక్కువ త్యాగం చూపించి ఉండువేమో" అన్నాడు శుక్లా. అతను స్నేహరీత్యా అల్లా అన్నాడేగాని నాకు మాత్రం అంత నమ్మకం లేదు నాలో. కాని, అప్పుడప్పుడు మాత్రం తోస్తూ వుంటుంది కొన్ని క్షణాలలో, కాంతసేపో, అన్నీ విడిచిపెట్టి, ఏదో మహా త్యాగం చెయ్యాలని. వెర్రి ఆవేశం కలుగుతుంది. అటువంటి నిమిషాల గురించే ఇలా వ్రాశాను బెంగుళూరు చేరాక:

సారహీనమైన ఈ జీవయాత్ర యందు
కూడ,
కొన్ని సమయాల నేను నిజముగ జీవించు
చుందు . . .
అట్టి వేళల నాత్మ దృష్టి యెదుదవిన
నా కనుల
యెదుట, భావికాలపు టద్దాల పైన, వింత
రంగుల
యద్దాల నేమేమొ చిత్రింతునెటులొ దోచు.
కవులు, రాజులు, కాంతామ తల్లులు, యుద్ధ
వీరులు,
రాజ్యాంగవేత్తలు, ప్రాణమును కూడ బలి
సేయు
దేశస్థాంధ్రు, అందరొక్క మహా నాటకాంక
మందు
వింత దుస్తుల దాల్చి తమ తమ కథల వర్ణించి
నటులె జాతు
వారి గనినంత, నేను కూడ వారి వలెనె
ఉన్నత ప
దవుల నందగా వలెనని యాశయము
పొడము. . .
త్యాగ సంపత్తి తోడుత, విమల సత్కీర్తి
వలన
ప్రేమ సామ్రాజ్యాధిపతిగా వరలవలెనని
యుత్సుకత కలుగు....
కాని, అంతలోన, వర్తమానంపు టవస్థ
లన్నియు
నొక్కమారుగాను, విరుచుకొని వచ్చి నా
కలల దుర్గాని
కంచివేయు; నా వింతరంగుల యద్దాల విరిచి
వేయు.
తెన్ను గానని, ఆశయే లేని, మండు టెడారు
లందు,
నా నూతనాశయము లన్నియు నింకిపోవు.
భరింపగా రాని ఈ నిస్స్పృహా భారంబు వలన
క్రుంగిపోవుచు, నిసుక తిన్నెపై వే గూలి
నప్పుడు,
ఉన్నతంబైన యా యాకాశ మండలంబు
వేయి కన్నుల తోడ నను చూచి వెక్కిరించు!

అని వ్రాశాను. తరుచు కలుగుతూ ఉంటుంది ఇటువంటి భరింపరాని నిస్స్పృహ, ఎంతో ఆశావంతమైన ఈ జీవితంలో కూడా.



విజయవాడలో గత 13 వ తేదీన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి 78 వ జన్మదినోత్సవం జరుపబడిన సందర్భంలో బహిరంగసభకు అధ్యక్షత వహించిన డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని, శ్రీ కాళేశ్వర రావుగారిని చక్కగా అలంకరించబడిన రథంపై కూర్చుండబెట్టి 78 ఎద్దుల జతల చేత దానిని లాగించి, నగరంలో ఊరేగించారు

## ఎమర్సన్ వ్యాసావళి

డాక్టర్ అలెక్స్ ఆరోన్‌సన్ అన్నట్లు 19 వ శతాబ్దిలో ప్రాచ్యవిజ్ఞానంతో, ముఖ్యంగా భారతీయ భావనతో క్రైస్తవ మతంలో నూతన ధర్మాలను, ఆధునిక పాశ్చాత్య నాగరికతలో నూతన నైతిక ప్రమాణాలను పాదుకొల్పజేయడానికి కృషి చేసిన త్రిమూర్తులు టాల్‌స్టాయ్, రాల్ఫ్ వాల్డో ఎమర్సన్, డబ్ల్యు. బి. యేట్స్. వీరి సిద్ధాంతాలలో సాదృశ్యం స్వల్పమాత్రమేఅయినా, మూలబంధం, మూలభావనా ప్రవంతి ఒక్కటే, ప్రాచ్య భావనను పాశ్చాత్య భావనతో మేళవించి, భారతీయ మతతత్వ జ్ఞాన సహాయంతో జీవిత దృక్పథాన్ని పునరుజ్జీవింప జేయడం. ఈ త్రిమూర్తుల ప్రభావం ఎమర్సన్ తత్త్వవేత్తగా, టాల్‌స్టాయ్ రచయితగా, సంఘ సంస్కర్తగా, యేట్స్ జాతీయ పునర్వికాసమూర్తిగా — సమకాలికులను విశేషంగా ప్రభావితులను చేయడం కాదనరాని సంగతి. ఎమర్సన్ భారతదేశాన్ని తన తాత్త్విక జీవితంలోను, టాల్‌స్టాయ్ తన మత సంస్కరణలలోను, యేట్స్ ఐర్లండ్ నాగరికతా పునర్వికసనం లోను సాధించుకొన్నారు.

అమెరికావాసి అయిన ఎమర్సన్ కవి, వక్త, వ్యాఖ్యాత, మహామేధావి, మహా పండితుడు, తత్త్వవేత్త. ఇంతటివాడు కావడం వల్లనో ఏమో స్వతంత్ర భావన కలవాడయాడు. ఈయన పాండితీ పరిధి, పరిశీలన పరివేషం అతివిస్తృతమైనవి. ఉపనిషద్ జ్ఞానాన్వేషణీక కవితా కమనీయతతో మేళవించుకుని తనిసినవాడు. "బ్రహ్మన్" అనే ఈయన కవితలో ప్రాచ్యతత్వ జ్ఞానపు గుమగుమలు గోచరిస్తాయి.

"హంతా చే న్మన్యతే హంతుం
హతశ్చే న్మన్యతే హతం,
ఉభౌ తౌ నవిజానీతో
నాయం హంతి నహన్యతే"

అన్నభావం ఈకవితలో తీగలు సాగింది. ఈయనకు వార్ధక్యంలో భారతీయ వానప్రస్థ జీవిత పద్ధతి భౌద్ధ భిక్షు జీవితం వివిధ పట్టుగొమ్మ లయినవన్నా ఆశ్చర్యం లేదు.

ఇట్టి తాత్వికుని రచనలు దేశ కాలావధులను దాటగలగడంలో అసత్య మేముంది? వసుధైక కుటుంబ కాంక్ష, విశ్వాత్మ భావన పెంపొందుతున్న ఈ యుగంలో ఎక్కడ, ఏమూల కాస్త మంచి కనిపించినా గ్రహించవలసినవారం మనం. అలాంటప్పుడు భారతీయ భావనతో భావితాంతఃకరణుడై తన దేశ ప్రజల అజ్ఞానాంధకారాన్ని పటాపంచలు చేయడానికి పలు తెరగుల కృషి చేసిన ఎమర్సన్ పండితుని ప్రవచనాలను, వ్యాసాలను తెలుసుకోవడం అత్యవసరం కదూ!

ఈ సద్భావనతో ప్రేరితులైన శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచార్యులుగారు ఎమర్సన్ వ్యాస తారహారంలోని నాలుగు ఆణి ముత్యాలను ఏరి మన కందించారు. ఆ వ్యాసాలు: రాజనీతి, కళ—విమర్శ, సత్యము, మహా పురుషులు అనేవి.

ఈ పుస్తకం ఉపోద్ఘాతంలో డాక్టర్ గిడుగు సీతాపతిగా రన్నట్లు "ఈ నాలుగు వ్యాసములున్ను నాలుగు ప్రత్యేక సంస్కృతి విషయములకు సంబంధించినవి. రాజనీతి అనే వ్యాసములో అధికార మదాంధతవలన పెద్దలకులు, అజ్ఞానాంధత వలన పిన్నలకును, రాజ్యాంగ సంస్థల విధానములు, ప్రయోజనములు, విశిష్టతలు మొదలయిన అంశములను గూర్చి నెలకొనియున్న దుర్భ్రమలను తొలగించుటకు ఎమర్సన్ ప్రదర్శించిన చారిత్రక నిదర్శనములు గ్రహింపదగినవి...మానవు లందరున్ను సంపూర్ణ వివేకము గలవారయినయెడల రాజ్యాంగ చట్టములు నియమములు, నిబంధనలు మొదలయినవి అనావశ్యకములే కాదగు నని ఎమర్సన్ నిరూపించెను. నేడు ఆదర్శప్రాయముగా నున్న సంకేషము రాజ్యమునకు సంబంధించిన అంశములు కొన్ని ఇతని హృదయములో ఉండినట్లు చదివిన వారికి గోచరించును."

కళ — విమర్శ అనే వ్యాసంలో రచనే కాక విమర్శ కూడా ఒక కళ అని వివరించాడు.

సత్యం అన్న వ్యాసంలో సత్య ప్రవర్తనమే ప్రకృతి ధర్మమని, 'నాగరికత' ముదిరిన వారిలో అది తగ్గినా, నిజమైన సభ్యతా సంస్కృతులు గల వారిలో సత్యప్రవర్తన విలసిల్లగలదని నిరూపించాడు.

మహా పురుషులు—అన్నవ్యాసంలో పైకి పెద్దవిగా కనిపించేవాటిని నిర్మించినవారే గాక చిత్తశుద్ధికి, హృదయ వికాసానికి తోడ్పడిన మేధావులు గూడా మహా పురుషు లన్నాడు.

శ్రీ శ్రీనివాసాచార్యులుగారు ఈ నాలుగు వ్యాసాల చివర ఎమర్సన్ జీవిత చరిత్ర కూడా పొందుపరచి పాఠకులకు మేలు చేకూర్చారు.

అనువాదం అత్యుదాత్తంగా సాగింది. ఎమర్సన్ వ్యాసాలు అతి గహన విషయ సంభరితాలు, పండిత వేద్యాలూను. అంతేగాక ఆంగ్ల భావాలు, భావనలు, సంప్రదాయాలు మనకు క్రొత్తవి, అమెరికనులవి మరీని. కనుక, ఈ సంప్రదాయం, పాండిత్యం, గభీర భావన విలసిల్లే వ్యాసాలు అనువదించడం తేలిక కాదు. శ్రీ ఆచార్యులుగారు ప్రాచ్య సంప్రదాయాన్ని కూడా క్షుణ్ణంగా ఆకళించుకొన్నవారు గనుక ఎమర్సన్ భావ గాంభీర్యాన్ని, పలుకు సొబగును అనువాదం లోను తెచ్చి, సందుకు ప్రశంసనీయులు. శ్రీ ఆచార్యులుగారు ఇలాటి ఉత్తమ కృషినే ఇకమీద కూడ సాగించాలని కోరుతున్నాను. ఎందుకంటే, నేడు విజ్ఞానం నలుమూలల నుండి మనం సంగ్రహించుకోవాలి. దానికి వచన రచన అవసరం. ఆదిని సంప్రదాయజ్ఞులు పూనుకుంటే మూలాలలోని మెరుగులు అనువాదంలో మెరయింపజేస్తారు.

144 పుటల ఈ ఉత్తమ వ్యాసావళిని చక్కగా ముద్రించి ప్రచురించిన "గుండిమెడాప్ ఏలూరు" వారు ప్రశంసనీయులు. వెల: 1—14—0.

—రామచంద్ర

## హత్యకు ఆహ్వానం

రచన: శ్రీ జి. వి. జి.

డిటెక్టివ్ నవల: శ్రీశైలం అనే సంచారి పత్రిక ఎడిటర్ తన పత్రికలో వ్రాసిన వ్రాతలకు కినిసినవారినుంచి చంపుతామని బెదిరిస్తూ లేఖలు రావడంతో తన్ను హత్య చెయ్యవలసిందని ఆహ్వానిస్తాడు. అతనికి అవధాని ఇచ్చిన డైరీలో ఐదుగురు వ్యక్తుల రహస్య చరిత్ర లుంటాయి. ఆ డైరీకోసం కొందరు హత్య చెయ్యబడతారు. ఆ హత్యల రహస్యాన్ని డిటెక్టివ్ చాణక్య భేదిస్తాడు. ఈ ఇతివృత్తాన్ని కథకుడు, నవలా రచయిత శ్రీ జి. వి. జి. కొత్తపక్కీలో చక్కని నవలగా రూపొందించారు. రచన, కథా విధానం కూడా చాలా బాగున్నాయి.

ప్రచురణ: కాంతిసిరి ప్రచురణలు, 2, ధనకోటి అమ్మాళ్ వీధి, మద్రాసు—24.

## చంద్రోదయము

రచయిత: విద్వాన్ శ్రీ బులుసు సీతారామశాస్త్రిగారు. ఇది చరిత్రాత్మక నవల. పెద్దాపుర సంస్థాన చరిత్ర ప్రాతిపదికగా వ్రాయబడినది. విజయనగర, పెద్దాపుర రాజుల సంబంధాలు, రాయజగపతి, ఆనందగజపతుల క్రీడా విశేషాలు, బొబ్బిలి యుద్ధం—మున్నగు సంఘటనలతో రసవంతముగా వ్రాయబడిన నవల.

ఇది ద్వితీయ ముద్రణము. క్రౌన్ సైజు. 100 పేజీలు. మూల్యము: ఒక రూపాయి. ప్రతులకు: విద్వాన్ శ్రీ బులుసు సీతారామశాస్త్రి, వీరేశలింగం హైస్కూల్, రాజమండ్రి అని వ్రాయవచ్చు.

## కృతజ్ఞత

రచన: విద్వాన్ శ్రీ బులుసు సీతారామశాస్త్రి. చరిత్రాత్మక నవల. చతుర్థ ముద్రణము. ఇది కూడా పెద్దాపుర సంస్థానానికి సంబంధించిన చరిత్ర ఆధారముగా వ్రాయబడినదే. రసవంతమైన గ్రాంథిక భాషలో వ్రాయబడినది. పాఠ్యగ్రంథంగా ఉపకరించగల గ్రంథము. క్రౌన్ సైజు. 112 పేజీలు. మూల్యము ఒక రూపాయి. ప్రచురణ: విజయలక్ష్మి పబ్లికేషన్స్, రాజమండ్రి.

## శ్రీశైల క్షేత్రము

భారతదేశములోని పుణ్య క్షేత్రములలో ఒకటై, ముఖ్యంగా ఆంధ్రప్రజానీకానికి అత్యంత అభిమానపాత్రమైన శ్రీశైలక్షేత్ర చరిత్ర మిది.

ఇంతవరకు ప్రయాణ సౌకర్యాలు అంతగా లేక యాత్రికులు క్షేత్ర సందర్శనానికి ప్రయాస పడవలసి వుండేది. ఇటీవలనే ఆంధ్ర ప్రభుత్వం బస్సు ప్రయాణ సౌకర్యం కలిగించడంతో ఇప్పుడు దీని ప్రాధాన్యం, ఈ క్షేత్ర సందర్శనానుకూలత హెచ్చినవి.

ఈ శ్రీ క్షేత్ర మహాత్మ్యం, స్థల పురాణం, దేవాలయాలు, ఉత్సవాలు, ప్రయాణ సౌకర్యాలు అన్నీ సులభశైలిలో వివరించబడినవి.

దీనిని రచించినవారు: మద్రాసులోని హిందూ థియలాజికల్ హైస్కూలు ఆంధ్రోపాధ్యాయులు శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు.

చక్కని, సులభగ్రాహ్యమైన శైలిలో రచించబడిన ఈ పుస్తకము భక్తులకే గాక ఇతరులకు కూడా పఠనార్హమైనది. క్రౌను సైజు. 83 పేజీలు. గ్లేజు కాగితముపై ముద్రణ. మూల్యం: ఒక రూపాయి.

ప్రాప్తిస్థానం: బాలసరస్వతీ బుక్ డిపో, కర్నూలు.

## తలవంచని వీరుడు

సినిమా నవల. మాటలు, పాటలు శ్రీ శ్రీ. మార్పు, కూర్పు: శ్రీ పరుమాటి.

తమిళంలో తయారైన "వనంగాముడి" చిత్రం ఆధారంగా నరసరాజా అండ్ కంపెనీ వారు తెలుగులో తయారుచేసిన 'తలవంచని వీరుడు' సినిమా కథ—సంభాషణలు, పాటలు నహో వెలువరించబడిన గ్రంథం. నటీ నటుల చిత్రాలు, త్రివర్ణ ముఖచిత్రం కలవు. డెమ్మీ 1/8 సైజు. 96 పేజీలు. 50నయాపైసలు. ప్రాప్తిస్థానం: నరసరాజా అండ్ కంపెనీ, త్యాగరాయనగర్, మద్రాసు 17.

## శ్రీ విళంబినామ సంవత్సర ఫలితాలు

రచన: జ్యోతిష సాముద్రిక విద్వాన్ శ్రీ ఇనటూరి షణ్ముఖరావుగారు.

గ్రహబలసంయోగాలు ప్రాతిపదికగా ప్రముఖ జ్యోతిష శాస్త్రవేత్తయైన శ్రీ షణ్ముఖరావు గారు ఇదివరలో వెలువరించినట్లే 1958 సంవత్సరంలో 12 రాసులవారికి ముందు సంక్షిప్త సంవత్సర ఫలితాలు, పిదప మాసవారీగా విపులమైన ఫలితాలు వ్రాసిన ఉత్తమ జ్యోతిష ఫలగ్రంథ మిది. ఫుల్‌స్కేప్ 1/16 సైజు. 96 పేజీలు. వెల ఎనిమిదణాలు. ప్రాప్తిస్థానం: శ్రీ శారదా జ్యోతిష విద్యాపీఠం, మారిస్‌పేట, తెనాలి.

—జె. వి. ఆర్.

## స్వీకారం

### గౌతమి

శ్రీ గౌతమ్ సంపాదకత్వాన రాజమండ్రి నుంచి వెలువడుతున్న ద్వైవారపత్రిక. ఇంగ్లీషు సినిమా వారపత్రిక 'స్క్రీన్' సైజులో వెలువడుతూవుంది. "అనుభవంలో వానటన తీరులు" అన్న శ్రీ ఎ. నాగేశ్వరరావు వ్యాసం, నిర్మాత శ్రీ పి. వి. వి. సత్యనారాయణమూర్తి సంగ్రహ చరిత్ర, వార్తలు, విశేషాలు వున్నవి. ఆరు పేజీలు. 20 నయాపైసలు. వలయువారు: గౌతమి, రాజమండ్రి అని వ్రాయవచ్చు.

### పాతూరి పంచాంగం

విలంబి నామ సంవత్సరం పంచాంగం—శ్రీయుతులు పాతూరి [illegible] పాతూరి శ్రీరామమూర్తి [illegible] "ఆంధ్రప్రభ" కార్యాలయం చేరింది. వెల నాలుగణాలు. ప్రాప్తిస్థానం: శ్రీ పాతూరి సుబ్బరాయ శాస్త్రి, 147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు—14.

ఇండియా పాకిస్తాన్‌ల చరాస్తుల ఒప్పందం మేరకు అస్తుల క్రయ ధనం తాలూకు కొన్ని జాబితాలు, కొన్ని బ్యాంకు డ్రాఫ్టులు వచ్చాయనీ, అందుకు సంబంధించిన విర్యాసులు లేక వారి ఏజెంట్లు లేక వారి వారసులు వెంటనే క్లెయిములు దరఖాస్తులను పంపాలని భారత ప్రభుత్వ పునరావాస కల్పన మంత్రిత్వ శాఖ పత్రికా ప్రకటన చేసింది.

## హిందీ సాహిత్యం

(4 వ పేజీ తరువాయి)

డిట్లు వర్ణ వ్యవస్థను సడలించుటయే ఉత్తర భారతమున వైష్ణవ మతవ్యాప్తికి ముఖ్యకారణము. సంస్కృతమున ప్రవీణ పాండితీ పూర్ణుడయ్యు రామానందుడు సామాన్యులకు గూఢ రామభక్తి ప్రాభవమును చవిచూపనెంచి వారి వ్యావహారిక భాషయగు హిందీలోనే తన రచనల గావించెను. అతని అనుయాయులు గూడ నట్లే చేసి హిందీ సాహిత్యమును రామభక్తి కావ్యములతో శోభిల జేసిరి.

రామానందుని వైష్ణవ సిద్ధాంత ప్రభావము కబీరు మున్నగు వారి యందు ప్రచ్ఛన్నముగను, తులసీదాసు మున్నగు వారియందు స్ఫుటముగను కాననగును. రామభక్తి కవులలో తులసీదాసు అగ్ర స్థానాధిపతి. ఈతని మహా కావ్యము 'రామ-చరితమానస్' కథా వర్ణనముతోను, కావ్య లక్షణములతోను, వేదాంత చర్చలతోను, సాహితీ వైచిత్రితోను శోభిల్లుచు హిందీ సాహిత్యమున ప్రత్యేక స్థాన మాక్రమించుకొన్నది. గభీరాధ్యాత్మిక సత్యమును ఆదర్శ రూపమున ప్రకటించుటయే దీని వైశిష్ట్యము.

కృష్ణభక్తిశాఖ: ఆంధ్ర బ్రాహ్మణుడు వల్లభాచార్యుడు (1479–1531) ఈ శాఖ ప్రవర్తకుడు. కాశీలో విద్యనభ్యసించెను. ఈతడు శంకరాచార్యుని అద్వైతమునుండి మాయను తొలగించి శుద్ధాద్వైత మను పేర తన వేదాంతమును ప్రచారము చేసెను. జీవాత్మ పరమాత్మతో సాయుజ్యమందుటకు 'భక్తి'యే మార్గము, భక్తి లేక సాయుజ్యములేదు. అందుకనియే వల్లభాచార్యుని వైష్ణవమునకు 'పుష్టిమార్గ'మని నామాంతరము. వల్లభుని వైష్ణవమతం రెండు మూలసూత్రములపై ఆధారపడి యున్నది: (1) సచ్చిదానంద స్వరూపుడు, ఆద్యంత రహితుడును అయిన కృష్ణుడే పరమాత్మ స్వరూపుడు; (2) భౌతిక ప్రపంచమున జీవాత్మ పరమాత్మనుండి, స్ఫులింగములు జ్వాలనుండి వలె వియుక్తము. పరమాత్మాంశ సంభూతములైన జీవాత్మలందు త్రిగుణములలో (సత్, చిత్, ఆనందం) ఆనంద భాగము న్యూనము. భౌతిక బంధ విముక్తమై జీవాత్మ కృష్ణ పరమాత్మతో సాయుజ్య మందును. కృష్ణుని నివాసము బృందావన శోభిత వైకుంఠము. రాధ, కృష్ణ మాయాజాత. వారిరువురి రోమకూపములనుండి అసంఖ్యాకులగు గోప—గోపికలు జన్మించిరి. వీరితో రాసక్రీడల సల్పుచు కృష్ణపరమాత్మ అపరిమితానందమందుచుండును. 'శ్రీ కృష్ణ యము'' అను నమోవాకమే కృష్ణభక్తుల సర్వస్వము. రామభక్తులు రాముని ఆదర్శ పురుషునిగ భావించిన, కృష్ణభక్తులు కృష్ణుని ప్రేమికునిగ భావింతురు. ప్రేమస్వరూపుడగు కృష్ణ పరమాత్మ నారాధించి, తద్వారా తమకు గలుగబోవు పరమానందమును దలచికొని వారు పులకిత గాత్రు లగుదురు.

వల్లభాచార్యుడు, ఆతని పుత్రుడు వైకుంఠనాథుడు స్థిరపడిన వ్రజభూమియే కృష్ణభక్తుల పీఠము. కృష్ణుని నీలమేఘశ్యామ సౌందర్యము, రాసక్రీడలు, సాధుపరిత్రాణమునకు, దుష్కృత వినాశమునకును నెఱపిన సాహసకృత్యములు—ఇవన్నియును వ్రజభాషలో వ్రాయబడినవి.

తులసీదాసు రామభక్తి దాస భావపూర్ణము. కృష్ణభక్తుల భక్తి వాత్సల్య, మాధుర్య, సఖ్య, భావాశ్రితము. సూరదాసు, యశోదా కృష్ణుల నాధారముగ చేసికొని తన రచనలలో వాత్సల్య భావమును అమోఘముగ వర్ణించెను. కృష్ణభక్తి శాఖ కవులలో సూరదాసు అందరికన్న మిన్న. ఈతని రచనలను చదివి తీరవలసిందేకాని వర్ణింపనలవికాదు. రామభక్తి కావ్యముకన్న కృష్ణభక్తి కావ్యము ప్రభావమే హిందీ సాహిత్యమున నెక్కుడు కాననగును. కావుననే పై తారతమ్యమును చక్కగా వివరించు సామెత యొకటి కలదు:—

"సూర సూర, తులసీ ససీ."

హిందీసాహిత్యాకాశమును జాజ్వల్య మొనరించుటకు సూరదాసు సూర్యునివంటివాడు, తులసీదాసు చంద్రుడు. విజంగా అంతే. వాటి అవలోకనముతోనే తమతోబాటు పాఠకులు గూడ తరింపజేయు వాటి పవిత్రాత్మలు ధన్యములు.



# సమగ్రమైన తెలుగు నిఘంటువు ఆవశ్యకత

**శ్రీ బులుసు వేంకట రమణయ్య**

భాషా వాఙ్మయాలలోని విశేషాలను తెలుసుకోవడానికీ, పదపదార్థాల విజ్ఞానానికీ కోశ గ్రంథాలు ఎంతో అవసరమై ఉన్నవి. ప్రతిభావంతులైన విద్వాంసులు ఎంతో కృషిచేసి వీటి నిర్మాణానికి పూనుకుంటారు. ఈ కోశ గ్రంథాలు నిఘంటువులుగానూ, విజ్ఞాన సర్వస్వాలుగానూ ప్రసిద్ధంగా ఉన్నవి. ఆంగ్ల భాషలో నిఘంటువులు డిక్షనరీలనీ, విజ్ఞాన సర్వస్వాలు ఎన్‌సైక్లోపీడియాలనీ వ్యవహరించబడుతూ ఉన్నవి. వీనిలో నిఘంటువులు ఆయా పదాలకు వాడుకలో వున్న అర్థాలను సమగ్రంగా చూపుతవి. విజ్ఞాన సర్వస్వాలు ఆయా విషయాలను గురించిన సమగ్ర విషయాన్ని తెలుపుతవి.

దేశ కాలాలనుబట్టి, వ్యక్తులను బట్టి పదాలూ, వాటికున్న అర్థాలూ మారుతూ వుండడం సహజం. అలా మారేటప్పుడు అదివరకున్న అర్థాలతోపాటు కొత్త అర్థాలలో ఉపయోగించబడడమూ, కొన్ని పదాలు పూర్తిగా మారిపోయి మూల పదాలు పడడం జరుగుతూ ఉంటుంది. పద, పదార్థాలు మార్పులేక, ఎప్పుడూ ఒకే విధంగా వుంటే —వాటిని తెలుసుకోవడంకోసం కోశ గ్రంథాల అవసరం అంతగా లేకపోవచ్చును. కాని, కాల ప్రవాహాన్ని బట్టి మారుతూ వస్తూవున్న పద పదార్థాల వివేకానికి నిఘంటువు—అనగా శబ్దార్థకోశం ఎంతైనా అవసరం.

ప్రాచీన కాలంలో యిలాంటి కోశ గ్రంథాలు వుండినట్లు, అమరసింహుడు రచించిన నామలింగానుశాసనం వంటి గ్రంథాలను బట్టి తెలుస్తూ వున్నది. వైదిక వాఙ్మయంలోని పద, పదార్థాల అవగతికి వేదాంగమైన నిరుక్తం ఎంతో ఉపకరించేది. సంస్కృతభాషా జిజ్ఞాసువులకూ, వాఙ్మయాభిమానులకూ అమరసింహుని కోశ గ్రంథం చేసిన సేవ ఇంతా అంతా అని చెప్పవలవికాదు. దీన్నిబట్టే "అమరం నెమరువేస్తే కావ్యాలు కాల్చనా ?" అనే సామెత కూడా ఏర్పడింది. అంటే—అమరకోశాన్ని—అర్థం తెలుసుకుని కంఠస్థం చేస్తే, కావ్యాలన్నింటివల్లా కలిగే జ్ఞానం కంటె ఎక్కువ భాషాజ్ఞానం కలుగుతుందని అభిప్రాయం. ప్రాచీన కాలంలో రచించబడిన నిఘంటువులన్నీ పద్య రూపంగా వుండడం వల్ల వాటిని కంఠస్థం చెయ్యడంలో కష్టం వుండేది కాదు.

అమరకోశంలో చేరని పదాలు మరికొన్ని శతాబ్దాలు దాటిన తర్వాత వెలువడిన త్రికాండ శేషంలో యివ్వబడినాయి. ఇదికూడా పద్యరూపంలోనే వుంది. దీన్నిబట్టి కాలం గడిచినకొద్దీ కొత్త పదాలు సృజింపబడుతాయనీ, ఉన్న పదాలకు కొన్ని కొత్త అర్థాలు వస్తాయనీ స్పష్టమవుతూ వున్నది.

త్రికాండశేష కర్త అయిన పురుషోత్తమదేవుని కంటె చాలా ప్రాచీనుడైన యాదవ ప్రకాశకుడు కూర్చిన వైజయంతీ నిఘంటువు చాలా ప్రశస్తమయినది. ఇది సంస్కృత నిఘంటువే అయినా—కవి దక్షిణ భారతీయుడు కావడం వల్ల కొన్ని పదాలు "కురరః గుణము" వంటివి యిందులోకి ఎక్కినవి.

[illegible] వర్ధిల్లే అవలంబించడం వల్ల నిఘంటువులు కూడా మొదట్లో పద్య రూపంగానే రచింపబడేవి.

పదిహేనో శతాబ్దంలో—దక్షిణ దేశంలోని తంజావూరు ప్రాంతాన్ని పాలించిన రఘునాథ నాయకుని కాలంలో వుండిన కవి చౌడప్ప సీస పద్యాలలో ఒక చిన్న నిఘంటువును వ్రాసి వున్నాడు. ఆ శతాబ్దం చివర గణపవరపు వెంకట కవి 'వెంకటేశాంధ్రం' అనే పేరుతో ఒక పద్య నిఘంటువును వ్రాసివున్నాడు. ఇందులో దేశీయాలూ, తద్భవాలూ అయిన అచ్చతెనుగు పదాల వివరణము మాత్రమే ఇరవై ఎనిమిది సీస పద్యాల్లో ఉన్నది.

17-వ శతాబ్ది చివరి భాగంలో వుండినట్లు భావించబడుతూ వున్న పైడిపాటి లక్ష్మణకవి రచించిన ఆంధ్రనామ సంగ్రహం చాలా ప్రచారంలో వుంటూవున్న తెలుగు నిఘంటువులలో ప్రధానమైనది. దీనికి "ఆంధ్రం" అనే వాడుక పేరు ప్రసిద్ధం. పూర్వం ఆంగ్లభాష వ్యాప్తిలోకి రాకపూర్వం జనులు ఆంధ్ర గీర్వాణాలను అభ్యసిస్తూ వున్న కాలంలో సంస్కృతానికి అమరమూ, తెలుక్కి ఆంధ్రమూ అవశ్య పఠనీయాలుగా వుండేవి. ఈ నిఘంటువులో దేవ—మానవ—స్వర—తిర్యగ్వర్గాలు, నానార్థ వర్గ—అను వానికి సంబంధించిన అచ్చతెలుగు పదాలు వివరించబడ్డవి. కాని, శబ్దానికి 'అరవిరి నెనరులు లేచెలువు, మిక్కిలికంటె దేబర, జక్కులరేని చెలికాడు' అనే పర్యాయాలనూ, ఏనుగుకు 'సోకు మూకల రొంగ, వులుగుతత్తడి రౌతు' వంటి పర్యాయాలనూ, బ్రహ్మకు 'ఎక్కువాల్వేలుపు పొక్కిలి పసిడిపట్టుకు' వంటి వాటినీ యివ్వడం వల్ల—నిఘంటువునకు ఉండవలసిన ప్రయోజనం తీరవల్ల కలుగలేదనే చెప్పవలసి వస్తుంది.

దీని తర్వాత వెలువడిన ఆంధ్రనామశేషం, సాంబ నిఘంటువు మొదలైనవి కూడా యీ పద్ధతిలోనే వున్నవి. కాని, పురుషోత్తమ సంస్థానంలో వుండిన నుదురుపాటి వెంకనార్యుడు కూర్చిన ఆంధ్రభాషార్ణవం చాలావరకు ఉపయోగించే నిఘంటువని చెప్పవచ్చును. సంస్కృతంలోని అమర నిఘంటువు యొక్క వర్గీకరణాన్నీ, రచనా పద్ధతినీ అనుసరించి యిందులో వీలయినంతవరకూ సంస్కృత పదాలకు సరిపోయే తద్భవాలూ, దేశ్యాలూ ఇవ్వబడి వున్నవి.

ఈ విధంగావున్న నిఘంటువులు కంఠస్థం చేయడానికి, అలా వల్లించినవారి సందేహ నివృత్తికీ ఉపయోగిస్తాయి. కాని, సాధారణమైన వారికి ఆయా పదాలు ఎక్కడ వుంటాయో, వాటి అర్థం ఏమిటో తెలుసుకోవడం చాలా కష్టం. జనసామాన్యానికి అందుబాటులో వుండి, పదాలను సులభంగా అర్థం చేసుకోడానికి వీలయిన పద్ధతి అకారాదిక్రమాన్ని అనుసరించి పద, పదార్థాలను వివరించడమే !

పద్య రూపంలో కాకుండా అకారాదిక్రమాన్ని పట్టికలు యిచ్చి అర్థాలను వివరిస్తూ నిఘంటువు కూర్చే పద్ధతి మనకు పాశ్చాత్య సంపర్కం వల్లనే అలవాటయిందని చాలామంది అభిప్రాయం. ఇది గత శతాబ్ది ప్రారంభం నుంచి జరుగుతూ వచ్చినది. 19-వ శతాబ్దం ప్రారంభంలో ఈ పద్ధతి ననుసరించే మామిడి వెంకయ్య అనే విద్వాంసుడు ఒక నిఘంటువును కూర్చాడు. అది గత శతాబ్ది నడిమి భాగంలో ముద్రితమైనది. కాని, యిప్పుడు లభ్యం కాదు. ఈ నిఘంటువు రావడానికి ముందే విలియం—బ్రౌన్, కాంబెల్ అనే పాశ్చాత్య విద్వాంసులు ఆంగ్లాంధ్ర నిఘంటువులను ప్రకటించారు. తర్వాత మహా విద్వాంసుడైన సి. పి. బ్రౌన్ ఆంగ్లాంధ్ర నిఘంటువునే కాకుండా, ఆంధ్రాంగ్ల నిఘంటువును కూడా రచించి, ఆయా సందర్భాలలో శబ్దార్థాలను స్పష్టంగా తెలియజేసే లోకోక్తులనూ, పూర్వ కవి ప్రయోగాలనూ క్రోడీకరించాడు. అందువల్ల శబ్దార్థావగతికే కాకుండా భాషావాఙ్మయ స్వరూప పరిజ్ఞానానికి కూడా ఇది ఎంతో ఉపయోగకారిగా ఉన్నది.

తెలుగు పదాలకు తెలుగులోనే అర్థాల నిస్తూ సమగ్రమైన తెలుగు నిఘంటువును వ్రాయడానికి పూనుకొన్నవారిలో సుప్రసిద్ధ లాక్షణికుడూ, విద్యాభక్తుడూ అయిన శ్రీ పరవస్తు చిన్నయసూరియే ప్రథముడు. ఈయన మొదట పదాలనింటికీ పట్టికను తయారు చేసుకొని, తర్వాత ఆయా పదాలకు ఉన్న అర్థాలను, ప్రామాణిక ప్రయోగాలను ఉదాహరిస్తూ యీయదలచినాడు. శబ్ద స్వరూపాన్ని నిర్ణయించడానికి తగిన యతి, ప్రాసలలో ఉన్న ప్రయోగాలనే యీతడు గ్రహించాడు. కాని, యీ నిఘంటువు పూర్తికాక ముందే ఆయన పరమపదించడం వల్ల యిది పూర్తి కాలేకపోయినది. అంతేకాదు. చిన్నయసూరి నిఘంటువును రచింప ప్రారంభించాడనే విషయం కూడా వాఙ్మయాభిమానుల్లో చాలా మందికి తెలియలేదు.

చిన్నయసూరి అడుగుజాడల్లో నిఘంటు రచనకు పూనుకుని, దాన్ని సమగ్రంగా నిర్వహించి ఆంధ్రు లందరి ఆదరానికీ పాత్రులైనవారు శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులుగారు. ఈయన గత శతాబ్ది చివరి పాదంలోనే "శబ్దరత్నాకరం" అనే పేరుతో నిఘంటువును రచించి చెన్నపురి గ్రంథకరణ సభవారి మూలంగా అచ్చువేయించినారు. నాటినుండి నేటివరకూ సమగ్రమై, ప్రామాణికమైన నిఘంటువు ఇది ఒక్కటే అని చెప్పవలసి వున్నది. బ్రౌన్ నిఘంటువు, చిన్నయసూరిగారి పదముల పట్టిక, అప్పటికి ఉపలబ్ధములైన గ్రంథాలూ ఆధారం చేసుకుని యీ నిఘంటువు కూర్చబడినది.

దీనికి తర్వాత ఆంధ్రపద పారిజాతము, శబ్దార్థ చంద్రిక, లక్ష్మీనారాయణీయము, ఆంధ్రవాచస్పత్యము అనే నిఘంటువులు ప్రకటింపబడినవి. కాని, వానిలో ఆంధ్రపద పారిజాత, లక్ష్మీనారాయణీయాలు కేవలం అచ్చతెనుగు పదాలు సంబంధించినవి. శబ్దార్థ చంద్రిక శబ్దరత్నాకరానికి ఒకవిధంగా సంగ్రహరూపమైనదే. ఆంధ్రవాచస్పత్యం ప్రమాణంగా గ్రహించదగినది గాదు. తర్వాత ప్రమాణ నిఘంటువులుగా గ్రహింపదగిన శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువూ, వావిళ్ల నిఘంటువూ పూర్తికానందున శబ్దరత్నాకరాన్ని వీడివి శబ్దార్థ జిజ్ఞాసువులకు మరొక ఆధారం లేదు. చాలా ఏళ్ల నుంచీ ఆ నిఘంటువు కూడా పుస్తక విక్రయ శాలల్లో లభించనందున ఏ గ్రంథాలయానికో పోయి శబ్దార్థాలలోని సందేహాలను తీర్చుకోవలసి వస్తున్నది.

ప్రమాణ నిఘంటువు ఒకటి వుండగా మళ్లీ నిఘంటు గ్రథనానికి పూనుకోవడానికి కారణాలు లేకపోలేదు. శబ్ద రత్నాకరం అసమగ్రమనీ, చాలా గ్రంథాలలోని పదాలు అందులో చేరలేదనీ, కొన్ని పదాల విషయంలో సందేహాలు చాలా వున్నాయనీ కొందరు భావించారు. ఇప్పుడున్నన్ని సౌకర్యాలు ఆ నిఘంటువు రచించే కాలంలో లేకపోవడం చేతనూ, ముద్రిత గ్రంథాలు చాల తక్కువగా ఉండడం చేతనూ, ఒంటి చేతిమీద ఆ నిర్మాణం జరగడం చేతనూ కొన్ని లోపాలు వుంటే వుండవచ్చును. అంతే కాకుండా మరో విషయం ఇక్కడ గమనించవలసి వున్నది. వ్యవహారంలో వుండే భాషలు ఎప్పుడూ ఒక్క విధంగా వుండవు. కాల పరిజ్ఞానాన్నీ, సంస్కృతినీ అనుసరించి అవి మారుతూ వుంటాయి. మార్పనేది సహజం. దాన్ని ఎవరమూ అడ్డలేము. అందువల్ల జనసామాన్యానికి ఉపయోగపడే నిఘంటువులలో ముప్పయి నలభై యేళ్లకు ఒకసారి కొత్త పదాలను చేర్చడమూ, పాతవాటిని సవరించడమూ చెయ్యవలసే వుంటుంది. ఈ కాలంలో వున్న మనం గత శతాబ్ది చివరి భాగంలో రచించబడిన తప్పులను ఎంచడం భావ్యం కాదు. ఇక—ప్రాచీన గ్రంథాలలోని పదాలకు శబ్దరత్నాకర కారుడు తప్పు అర్థాలు చెప్పాడని అనడం కంటె—ఆ గ్రంథాలను చదివేటప్పుడు ఆయనకు సరియైనవని తోచిన అర్థాలను వివరించాడని అనుకోవలసి వుంటుంది.

శబ్ద రత్నాకరం రచింపబడిన కాలానికి చాలా గ్రంథాలు ఉపలబ్ధాలు కాలేదు. లభించిన వాటిలో చాలా ముద్రితాలు కాలేదు. ఒకచోట అధ్యాపకుడుగా ఉంటి, జీవయాత్రచేస్తూ వున్న ఆ నిఘంటుకారుడు ఆ గ్రంథాలను అన్నిటినీ పరిశీలించి, పదాలను సేకరించడం అసాధ్యం కూడాను. ఈ విషయాలను గ్రహించే సమగ్రమైన ప్రామాణిక నిఘంటువును శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువును నిర్మించడానికి ఆంధ్ర సాహిత్య పరిషత్తు తరపున ప్రయత్నం జరిగింది. పని ప్రారంభమయిన తర్వాత రమారమి పాతికేళ్లకు మొదటి సంపుటం వెలువడి, ఆ తర్వాత మరి పన్నెండేళ్లలో మరి మూడు సంపుటాలు వెలువడి, తర్వాత ఆ పని నిలిచిపోయింది. సుప్రసిద్ధ గ్రంథ ప్రకాశకులు శ్రీ వావిళ్లవారు 'వావిళ్ల నిఘంటువు' ప్రకటింప బూనుకొని 1949 లో తొలి సంపుటాన్ని ప్రకటించారు. 1953 లో వెలువడిన 3-వ సంపుటంతో ఆ నిఘంటువున్నూ ఆగిపోయినది. ఇప్పుడు మళ్లీ యీ రెండు నిఘంటువులున్నూ పూర్తి చెయ్యడానికి గట్టి ప్రయత్నాలు చెయ్యబడుతున్నట్లు తెలుస్తున్నది. కొద్ది కాలంలోనే అవి పూర్తి కావచ్చునని అనుకోవచ్చును.

ఈ యీ నిఘంటువులకు ప్రణాళికలు వేసి ప్రారంభించినవారు లోకరూ, వానిని పూర్తిచేసే బాధ్యత వహించినవారు వేరొకరున్నూ కావడం వల్ల వారు నమ్మితించినా, నమ్మితించకపోయినా ఏవో కొన్ని పద్ధతులలోనే వాటిని పూర్తిచేయవలసి వుంటుంది. లేకపోతే—నిఘంటు స్వరూపంలోనే గొప్ప మార్పు కలగవలసి వస్తుంది.

సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి తొలుత చాలామంది పెద్ద విద్వాంసులు నియమింపబడినా—ప్రణాళిక సరియైన పద్ధతిలో ఏర్పడినట్లు కానరాదు. వారు తత్సమ పదములకు ఆప్టే నిఘంటువు, మున్నగు వానిపైని, అచ్చ తెలుగు పదములకు శబ్ద రత్నాకరము, లక్ష్మీనారాయణీయము మున్నగు వానిపైని ఆధారపడినట్లు తోచుచున్నది. అందువల్ల సంస్కృత నిఘంటువులకు ఎక్కనివిన్నీ, తెలుగు ప్రబంధాల్లో విరివిగా ఉన్నవిన్నీ అయిన పదాలు ఆ నిఘంటువులోకి ఎక్కడం లేదు. కొన్ని పదాలు కూడా బాగా పరిశీలించబడి అర్థ నిర్ధారణ చెయ్యబడినట్లు కానరాదు. వావిళ్ల నిఘంటువు కూడా ఆ పద్ధతినే అనుసరించి వున్నది.

నిఘంటువులను కూర్చడానికి ముందు చేసుకోవలసిన ప్రయత్నమే చాలా పెద్దది. అది ఒక దిద్దరివల్ల సులభంగా జరిగేది కాదు. అనుభవజ్ఞులైన విద్వాంసులు ఎంతోమంది సహకరించి యీ పని చెయ్యాలి. మొట్టమొదట ప్రమాణంగా గ్రహింపదగిన గ్రంథాల నన్నింటినీ నిర్ణయించుకోవాలి. పిదప ముద్రిత ప్రతులను లభ్యమైనంత వరకూ వ్రాత ప్రతులతో సరిపోల్చి చూచి సరియైన పాఠ నిర్ణయం చేసుకోవాలి. ముద్రితాలు కాని ప్రతులను—ఇతర వ్రాత ప్రతులతో సరిచూచి సరియైన ప్రతిని తయారు చేసుకోవాలి. తర్వాత ఏవిధంగా నిఘంటువును తయారు చేసేదీ చర్చించి నిర్ణయించి, ఆ నిర్ణయం ప్రకారం పదాలను కార్డులమీదికి ఎక్కించాలి. ఈపని తగిన విద్వాంసులకు అప్పగించాలి. పదాల పట్టికలు కార్డులమీద కెక్కిన తర్వాత గాని నిఘంటువు కూర్పును ప్రారంభించరాదు. పట్టికలన్నీ సమగ్రంగా తయారైనవని నమ్మకం కుదిరిన తర్వాత, వాటిని అకారాది క్రమంలో ఏర్పాటు చేసుకుని ఒకసారి పరిశీలించి ఆయా పదాల క్రింద ఇవ్వవలసిన విషయాలను సంపాదకులు సంఘం నిర్ణయం చేసుకుని అకారాది క్రమంలో వ్రాత ప్రతిని తయారు చేసుకుంటేనే అచ్చుకు యివ్వవచ్చును. ప్రూఫులు చదవడంలో నేర్పు కలవారే—విసుగు లేకుండా ఒకటికి రెండుసార్లు వాటిని చదవడం అవసరం. ఒక్కొక్క పుస్తకాల సంగతి ఎలా వున్నా, నిఘంటువులో మాత్రం ఒక్క అచ్చు తప్పయినా దొరలడం అభిలషణీయం కాదు. ఈవిధంగా తయారైన నిఘంటువు అభినయమైన ప్రయోజనం కలిగి అందరి ఆదరాన్ని పొందగలదు.

కేంద్ర సాహిత్య అకాడమీవారి పోషణ్యంతో ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారు "ఎటిమాలజికల్ డిక్షనరీ" ని తయారు చేస్తున్నట్టు తెలుస్తున్నది. అది భాషాంతరాలలో తెలుగునకు వుండే సంబంధాన్ని ఆయా పదాల మూలరూపాలని వివరిస్తూ వుండగలదట ! ఇది భాషాతత్త్వ జిజ్ఞాసువులకు ఎంతయు ఉపయోగకరం కాగలదు. కేవలం భాషా వాఙ్మయాలపై అభిమానం గలిగి, పద, పదార్థాల గురించి తెలుసుకోగోరు వారికి తగిన నిఘంటువు ఎలాగూ అవసరమే! ఇదివరలో వున్నవాటిలోనూ పూర్తికాకుండా ఉన్నవాటిలోనూ కూడా ఆంధ్ర ప్రబంధాలలోని పదాలు చాలావరకూ ఎక్కలేదు కారణం వల్లా—వాటి ప్రయోజనం ఎక్కువగా వున్నా, అది పరిమితంగానే వుండడంవల్లా—యీ పద్ధతులను అనుసరించి తయారయిన నిఘంటువు ఎంతైనా అవసరమే.

భాషా వాఙ్మయాల అభివృద్ధికై—వ్యయప్రయాసలను లెక్కచేయకుండా బహుముఖంగా కృషిచేస్తూ వున్న కేంద్ర సాహిత్య అకాడమీ వారూ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారూ, ఈ అవసరాన్ని గుర్తించి ఆంధ్ర వాఙ్మయంలోని పదాలన్నిటికీ అర్థం నిరూపించే నిఘంటువును నిర్మింపజేయగలరని ఆశిస్తూ ఉన్నాను.



అనంతపురం జిల్లాలోని భైరవాని తిప్ప ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ గత 17 వ తేదీన సందర్శించారు

# కన్నడ సాహిత్యం

(3 వ పేజీ తరువాయి)

యజ్ఞాలలో పేరెన్నిక గని, కన్నడ సాహిత్యపునః పరిశోధన కుపక్రమించిన శ్రీ టి. ఎస్. శ్రీకంఠయ్యగారితో ఆధునిక యుగపు సమీక్ష ఆరంభ మగును. ఆంగ్ల రచయిత 'జాన్సన్' వలె శ్రీకంఠయ్యగారి రచనల కన్న ఆయన వ్యక్తిత్వం బహు దొడ్డది. శ్రీరాముని పాత్ర చిత్రణపై పాండిత్య పర్యవేక్షణ జరిపిన విమర్శకులు వీరే. ఆధునిక రచయితలలో నిస్సందేహంగా.

శ్రీ బి. ఆర్. బేంద్రే లోక జాతి రత్నం. ఆపాతమధురమై, గీతికాలయమై విశిష్ట సన్నివేశాలతో ఆనంద, సుఖ, సౌభాగ్యాలతో ఆయన రచన మేళవించి, ఒక అపురూప గేయ కల్పనగా రూపొందినది. జాతి, కుల, మత, వర్గ విచక్షణా రహితమై ఆయన రచన ప్రజా హృదయాలలో ముద్రితమైనది. ఆయన గేయము లాంగ్ల కవి ''షెల్లీ'' గేయముల వలె, సహజసిద్ధంగా సాగిన సరళ రచనలు. జానపద గేయముల తలదన్ను గాన కళ అందు అడుగడుగునా అగుపించును. ''నాగనాగు మీసాల నూర్ల యౌవనము''న రచించిన తూలిక'' అను అతని పద్య సంపుటి ఒక కళాఖండము. ''మయూరుని మందహాసం'' అను అతని కృతిలోని కొన్ని పంక్తులను అవలోకింపుడు.

''మయూరుని మందహాసమా నుంది వాంగి పదనార విందంలో దోబూచులాడింది. నింగిని తొంగిచూచి, గంతు లేసింది. పదనులు తీసింది. మెరుపు తీగెలా మెరిసింది. ఆ మయూరి మందహాసపు దొంతరలలో మునకలిడుతూంది.'' (స్వేయానువాదం)

శ్రీ కె. వి. పుట్టప్ప కవితావేశము సంస్కృత మిశ్రణ సంభరితమై, నారికేళ పాకపు పరిధుల నందుకున్నది. బేంద్రేవలె ఈతని రచన కూడా సహజసిద్ధము, సరళముగాను సాగినప్పటికి భావశబల పాలు అందులో అధికము, పుట్టప్పకు ''కానూరు సుబ్బమ్మ హెగ్గడితి'' అన్న నవలా రాజాన్ని సృష్టించిన ఘనత దక్కినది. ఈ నవలారాజము మనోజ్ఞమైనను, అందందు అగుపించు అసంబద్ధ సన్నివేశ కల్పనలు ఆయన కీర్తి కావడానికి ఒక మచ్చ. షేక్స్పియర్ ''ఒథెల్లో'' ''హామ్లెట్'' నాటకానుసరణములను సాగించి నదీయనే. మాతృకలోని పద్య మాధుర్యము ననుసరణలో యథాతథముగాగాని రాకపోయినను, పద్యప్రయోగమున మాతృకను మరిపించినందుకాయన అభినందనీయుడు. రామాయణమును కూలంకషంగా పరిశోధించిన ప్రజ్ఞానిధి.

నవకాలిక సాహిత్యమునకు రంగులు దిద్దిన బహుముఖ ప్రజ్ఞానిధులలో శ్రీ జి. డి. రాజరత్నంగా లోకరు. ఆయన పద్య కావ్యమే ''హెండె కొడుక రత్న''. నిరక్షరాస్యుడైన త్రాగుబోతును కథానాయకునిగా సృష్టించి కన్నడ సాహిత్య ప్రాంగణాన్ని, పరిధులన్ని విస్తరించినవారు. చపలచిత్తుడై, పేదరికంతో ఆకులు మేసి, అల్లాడుతున్న త్రాగుబోతును కథా నాయకునిగా ఆహ్వానించి, మద్యపాన దేవత నావాహన చేయించటం, అతని మెట్ట వేదాంతాన్ని తన కవితా ప్రజ్ఞచే రంజింపజేసినాడు కవి! బౌద్ధ వాఙ్మయ బ్రహ్మాకూడా ఆయన కీర్తి దశదిశలా వ్యాపించినది. ఇప్పటి రచనలలో శ్రీ నరసింహమూర్తిగారి ''మైసూరు మల్లిగె'' తన సౌరభాన్ని ఆధునిక సాహిత్యోద్యాన వనంలో రసహృదయుల నాకర్షించుచున్నది. మధ్య తరగతి కుటుంబీకుల సుఖదుఃఖ వర్ణన విందలి ప్రత్యేకత. పరిణయసంబంధోపేత ప్రణయ మిందులో తరుచుగా కనిపిస్తున్నది. కథానిక రచనకు సూత్రధారుడై, ఆ రంగములో మకుటంలేని మహారాజుగా ప్రకాశిస్తున్న దీనిధి శ్రీ మాస్తి వెంకటేశ అయ్యంగారు ''వాక్యం రసాత్మకం'' కావ్యం అన్న నానుడి ఈతనికి చక్కగా అన్వయించును. మానవ ప్రకృతిని సహృదయంతో అవగాహన చేసుకున్నట్టు, ప్రతిభా వ్యుత్పత్తులకు కళాఖండమనవను ''మసరిన మంగమ్మ'' సాహిత్య పిపాసులకు ఒక మీగడ తరక ! పద్య ప్రబంధాల ప్రవగానే గాక, కన్నడ, సాహిత్య సమీక్షకై స్థాపించిన ''జీవన'' మాసపత్రిక కన్నడ ప్రజల జీవన విధానికే అంకిత మొనర్చిన ఏకాలి ! తరతరాల సాంప్రదాయబద్ధ జీవన విధానం, అభ్యుదయోన్ముఖంగా గణించిన శివరామాకారంతుని ''మరళి మణ్ణిగె'' అనబడు నవలారాజపు ఆశయం హర్షించదగ్గది. దక్షిణ కెనరా జిల్లా ప్రాంతపు ప్రజల వర్ణన మహోన్నతంగా సాగిన దీ నవలలో.. కవితావేశ మాయనకు వెన్నతో పెట్టిన విద్య. అంతియే కాక, పాత్ర పోషణలో ఆయన ఒక మైలురాయి. ''బెట్టద జీవ'' ''ముంగిద యుద్ధ'' ఆయననవలలో అగ్రగాములు. ఆ. నా. కృష్ణారావు రససిద్ధి నొందిన నవలా రచయిత. ఆయన రచనలను గురించి అభిప్రాయభేదాలున్నప్పటికిని, ఆయన తొలి కానుక ''సంధ్యారాగ'' వంటి కావ్యముల గుణగణాల గణనలో ఆవగింజంత సంశయం కూడా లేదు. ఇటీవల కాముక క్రియాపుంజమైన మోటు సరసములలో కూరుకున్న ఆయన రచన లసంఖ్యాకములుగా ఉద్భవించినవి. ఆయన నాటకీయ సంభాషణలు భావాలంకృతమై, కథాసారమును వ్యక్తపరచుచుండును. ఆక్కుపర్తి నందు విద్యాభ్యాస మొనర్చిన వి. కె. గోకాక పునరాగమిక భావములను తన ''సమతరనే జీవన'' యందు కనపరచినాడు. ఉత్తర కర్ణాటక ప్రాంతీయుల జీవన విధానమును చిత్రించుటలో ''ఇజ్జోడు'' లో వలె ఇతర కథలలో రక్తి కట్టింపలేక పోయినాడు. తన శిక్షణ కాలమున గ్రహించిన పాశ్చాత్య పద్ధతులను చక్కటి, చిక్కటి వ్యాసములుగా వ్రాసి వాసి గాంచినను కవిగాను ఆయన కీర్తి వ్యాపించి యున్నది. కన్నడ సాహిత్యమున కాయన భవిష్యత్తునందు ఎంతో సేవ చేయుగలరని మా నమ్మిక ! మిర్జీ ఆనందరావుగారి ''నిసర్గ'' అన్న నవల నేటి కాలపు ప్రేమ పోకడలను పాల్లు పోకుండా చిత్రించిన గ్రంథములలో అత్యుత్తమమైనది. ఖ్యాతయుగమమైనది. జైన మతస్థుల ఆచార, వ్యవహార పరిశీలన సమగ్రమై నవలకు సొంపు కూర్చుచున్నది. ఆయన నుడికారములో జాతీయతావాసనలు. ప్రజా హృదయములపై ముద్ర లేసుకున్నవి. అతని ''రాష్ట్ర పురుష'' అన్న నవల నిరాశాజనకమే ! హాస్య రచయితలలో కే. శే. టి. పి. కైలాసం సుప్రసిద్ధులు. ఎన్. కస్తూరి, దేవోరి రామస్వామి అయ్యంగారు పేర్కొనదగినవారు. కే. శే. టి. పి. కైలాసంగారి నాటకాలలో హాస్యరసం తొణికిస లాడుతుంది. పద్యాడంబరాలతో విసుగెత్తింపు ప్రాచీన నాటకములపూచినుండి రంగస్థలమును బయటకు లాగి, రక్షించిన వ్యక్తి ఈయనే. ప్రాచీన శైలి వదిలి, భావోజ్వలికంగానో, మనోరంజకంగానో, ఉల్లాస అహ్లాద భావాలతో కూడుకొని, సామాన్య గ్రామ్యభాషలో సరిక్రొత్త వెలుగును విరజిమ్మి, నాటక కళా రంగమును అలంకృతి గావించిన జ్యోతి. ఈతని నాటకములు నేటి లయ, లావణ్యములతోను, రీతి గీతులతోను హృదయ రంజకములైనవి. ఈనాటి వేష, భాషలు, ఆచార, వ్యవహారములు, నేటి స్త్రీ, పురుషుల చిత్రణలో ధ్వనింపజేసి, కవి ఈ నాటకాన్ని నవనాగరికతకు ప్రతినిధిగా పాఠకలోకమునకు సమర్పించినాడు. కర్ణాటక, ఆంగ్ల పదముల మిశ్రణము వలన హాస్య రసమునకు మరింత ప్రోది కలిగించినాడు. ధ్వని గర్భితమైన హాస్య నాటక రచనలలో ఈతనిదే పైచేయి. సర్వకాలీన సాహిత్య విలువ అందులో లేకున్నను, తాత్కాలికపుటానందము నొసగుటలో వాటికి సార్థకత చేకూరు చున్నది. ''పొల్లి గట్టి'' ''హోంరూల్'' ''సేకరిత సాన్నిధి'' ''పోలీకిట్టి'' వంటి ఆయన రంగస్థల రచనలు అతి ప్రసిద్ధములు. ''పర్పస్'' ''కర్ణ'' అన్న ఆంగ్ల నాటకములలో తన సహజసిద్ధ గుణములను ప్రదర్శించక, ఆంగ్ల సాహిత్య పరిజ్ఞానమును చక్కగా వినియోగించుకున్నా డీయన.

''శ్రీరంగ'' అన్న గుప్త నామము గల ప్రొఫెసర్ ''జాగిర్దార్'' నేటి నాగరికపు సంపుటపు లోటు పాట్లను చిత్రించు ''హరిజనవార'' వంటి పరిహాసోక్తి పూర్వక నాటకములు రచించి ఘను సంస్కరణమునకు దోహద మొసంగినాడు.

కర్ణాటకపు టనువాదముల గురించిన ఒక చిన్న వివరణతో ఈ వ్యాసాన్ని ముగిస్తాం. విభిన్న దృక్పథాలు గల రచయితల మధ్య సామరస్యాన్ని పెంపొందించుటమే అనువాద సాహిత్యపు పరమావధి. కర్ణాటక భాషలో భారత, భారతేతర రచనలుమిక్కుటం. బంకించంద్రుని నవలలను కర్ణాటకభాషాభిమానులకు అందించిన శ్రీ బి. వెంకటాచారిగా రనువాదకులలో అగ్రగణ్యులు. ఇ. ఎం. ఫార్స్టర్ ''ఏ ప్యాసేజ్ టు ఇండియా'', ''మాక్సిం గోర్కి'' ''మదర్'' హెచ్. ఎస్. హరిదాస్‌భట్ ఇంలీ భాషలోని ''పాంటమేర'' లకు కర్ణాటకానువాదాలు బహుళ ప్రచారంలో వున్న అనువాద గ్రంథాలు. ''శరత్'' సాహిత్యపు టనువాదములకు గల ప్రచారం మరింకెవరికి లేదంటే అతిశయోక్తి కాదేమో!

కాంగ్రెసు సేవకుడు నా పేరుపొంది, మహాత్ముని బోధనామృతాన్ని ప్రజానీకానికి అందించినవారు శ్రీ సిద్ధవనహళ్లి [illegible] అనవసరం. బాల్యంలోని సేవాశ్రమంలో గడచిన [illegible] పిన రోజులను స్మృతిపథానికి గొనితెచ్చే ''వక్కలుటి'' ఆయన ఉత్తమోత్తమ రచన. వినోబాగారి హిందీ భాషణలకు కర్ణాటక భాషాంతరీకరణ భారాన్ని భుజస్కంధాలపై వేసుకున్న వ్యక్తి ఈనా డీయనే. సరళ, వివేచన సంహితమై, సెలయేరువలె ఏకధాటిగా వ్రాయగల అద్భుతశక్తి ఈతనియం దున్నది.

ప్రపంచంలోనిఅత్యుత్తమ గ్రంథాల భాషాంతరీకరణ, సుహృద్భావ, సహృదయతల పెంపుదలకెంతో ఉపకరిస్తుంది కనుక అన్ని భాషలలోవలె కర్ణాటక భాషలోను అనువాదాలు బహు విస్తారంగా లాభాలతాయని మన మాశిద్దాం.

కర్ణాటక సాహిత్య సింహావలోకనంతో మన సమీక్ష ముగిద్దాం. నేటివరకూ కర్ణాటక భాష సాధించిన అభ్యుదయ పరంపర, ఆనందదాయకంగాను, ఆశాజనకంగాను అగుపిస్తున్నది. భవిష్యత్తులో కన్నడ సాహిత్యము [illegible] బాధ్యతలను స్వీకరించి బహుముఖాభివృద్ధిని పొందగలదని ఆకాంక్షిస్తాం !

# శ్రీ రామకృష్ణ

(3 వ పేజీ తరువాయి)

పిమ్మట క్రైస్తవ మత ఆదర్శములు గ్రహింపగోరి, ఆ మతము స్వీకరించి ఆ మత సాధనల నభ్యసించి ఆ మతమునందలి తాదాత్మ్యము బడసెను. ఇట్లు వివిధ మతముల నభ్యసించి వానిలోని మర్మముల నెల్ల స్వానుభవమునే ఋజువుగొని సర్వ మతములు ఒకే గమ్యమును చేర్చునట్టి వివిధ మార్గములని ఢంకా ప్రమోగించి లోకమునకు వెల్లడి చేసెను. ప్రపంచ చరిత్రయందు ఇట్లు వివిధ మతముల నభ్యసించి సర్వమత సామరస్యమును చాటినట్టి వేరొక యుగ పురుషుడు కానరాడు.

## బోధనలు

శ్రీ రామకృష్ణులు మాటలకన్న చేతల మూలమునవే ఎక్కువగ బోధనల్పెను. అతి గాంభీర్య, ఆధ్యాత్మిక విషయములను అతి సులభముగ బోధించెను. అతడే ప్రత్యేక సిద్ధాంతమును కాని మతమును కాని ప్రకటింపలేదు. వివిధ మతములు, ఉపాసనలు ఒక గమ్యమును చేర్చునట్టి వేర్వేరు త్రోవలని పరిశోధన కావించి ప్రయోగము ద్వారా నిరూపించెను.

* * *

''ఒకే నీరు వేర్వేరు జాతులచేత వేర్వేరు పేరులతో పిల్వబడుచున్నది. హిందువులు 'జల' మనియు, మహమ్మదీయులు 'పానీ' అనియు, క్రైస్తవులు 'వాటర్' అనియు పిలుతురు. అట్లే అఖండమయ సచ్చిదానంద బ్రహ్మమును కొందరు దేవుడనియు, అల్లా అనియు, హరి యనియు, బ్రహ్మ మనియు వ్యవహరింతురు.''

* * *

''భగవంతుడు సాకారుడును, నిరాకారుడును సాకార నిరాకారముల కతీతుడును, వాని పూర్ణత్వము వానికే ఎరుక. భక్తుల అభీష్టముల ననుసరించి అతడు అనేక రూపముల, అనేక విధముల వ్యక్తమగుచుండును. నీకు ఏ రూపము, ఏ నామము ఏ మతము రుచించునో దానినే స్వీకరింపుము. సాక్షాత్కారమునందగలవు.'' ''భగవంతుని గూర్చి భిన్న వాదములు చేయుట ఊసరవెల్లి రంగును గూర్చి తగవులాడుట వంటిది.''

* * *

''సాకార భగవంతునకును నిరాకార భగవంతునకును గల వ్యత్యాసము మంచుగడ్డకును, నీటికిని గల వ్యత్యాసమే !''

* * *

''కామినీ కాంచనములే సర్వ దుఃఖములకు హేతువు. మానవుని అధఃపతన మొందించుచున్నవి. ''కామినీ కాంచన జయమే మానవునికి ఉత్కృష్ట పదవి నొసంగును.''

* * *

కర్మము ప్రకృతిసిద్ధము—మానవులకు అనివార్యము—కావున మీమీ పనులను యుక్తముగ నెరవేర్చుకొనుడు—నిష్కామముగ నెరవేర్చుకొనుడు త్రికరణశుద్ధిగా ప్రయత్నించి కార్యము లన్నియు జయింతురు.''

* * *

''పిరికితనము, ద్వేషము, భయము పాతుకొని యుండు హృదయములో భగవంతుడు పాదమూనడు.''

* * *

''చిలుక ముదిరి, కంఠమందలి స్వరనాడులు గిడసబారిన పిమ్మట దానికి మాటలు నేర్ప జాలము. అట్లే వయస్సు ముదిరిన పిదప మనసును భగవంతునిపై నిలుపనేర్చుట మిక్కిలి కష్టము. చిన్న వయసున నున్నచో అది చాల సులభము.''

* * *

''ప్రద్యోతక పూర్వము చిలికిన వెన్న తొగునా [illegible] పదును. అట్లే పవిత్రమున భక్తి సాధనలు చేయువారు పూర్తిగా భగవదనుభూతి పొందగలరు.''

* * *

''స్తంభమును పట్టుకొని దాని చుట్టూ గిరగిర తిరిగినను పిల్లలు పడిపోరు. అట్లే భగవంతునిపై మనసు నిలిపి ఈ సాంసారిక ధర్మములన్ని నిర్వర్తించుచున్నను నీకు ఎలాటి అపాయము కలుగదు.''

* * *

''ఒక చేతితో భగవంతుని పట్టుకొని రెండవ దానితో పనిచేయు చుండుము. తీరిక దొరికినప్పుడెల్ల రెండు చేతులతో వానిని పట్టుకొనుము.''

* * *

''కర్మయే జీవిత పరమార్థమని భావింపకుము. కర్మము ఒక సాధన మాత్రమే—అదియు నిష్కామముగ ఆచరించినపుడే. అసలు జీవిత లక్ష్యము భగవద్దర్శనము.''

* * *

''కర్మ ఫలమెల్ల భగవానున కర్పించుటయే కర్మ యోగము.''

* * *

''కర్తవ్యము భగవానునిపై ఇడి కర్మ చేయుట నేర్చుకొనవలెను. అపుడు మనలను కష్ట సుఖములు, జయాపజయములు బాధింపనేరవు. భగవంతుని పట్టుకొమ్మగా పట్టుకొన గల్గినవారే అదృష్టవంతులు.''

* * *

''పడవ నీటిలో నిలువ వచ్చును. కాని, నీరు పడవలో నిలువరాదు. సాధకుడు ప్రపంచములో ఉండవచ్చును కాని, ప్రపంచానికి అతనిలో ఉండరాదు.''

* * *

ధరణి నూతన ధర్మ సంస్థాపకుండు,
సర్వ ధర్మ స్వరూపుడు, సకల నిగమ
సారమూర్తి, వరిష్ఠావతారుడైన
రామకృష్ణు స్మరింతు నిష్కామ భక్తి.


## బి. ఐ. యస్. యస్. కంపెనీ లిమిటెడ్



**S. S. "RAJULA" ఎస్. ఎస్. "రజులా"**

మద్రాసు - నాగపట్టణం - పెనాంగ్ - సింగపూరు

పై నౌక ప్రయాణమగు వివరములు:

| మద్రాసునుండి | నాగపట్నంనుండి |
|---|---|
| 15-3-58 | 16-3-58 |
| 11-4-58 | 12-4-58 |
| 5-5-58 | 6-5-58 |

బంకులతోను, బెర్తులు లేకుండాను, "భోజనముతో" గాని, "భోజనము" లేకుండగాని కావలసినవన్ని టిక్కెట్లు దొరకును. ప్రయాణపు డాక్యుమెంట్లు చూపించి సరాసరి కంపెనీ ఏజంట్లవద్ద టిక్కెట్లు కొనవచ్చును. అన్ క్లాస్ ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ టిక్కెట్లు కంపెనీ ఏజంట్లచే రిజర్వు చేయబడును. అందుకుగాను ప్రయాణీకులు ముందుగా పూర్తి ప్యాసేజి రుసుము మనియార్డరు ద్వారాకాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాకాని పంపవలెను. అట్టి సందర్భములో ప్యాసేజి టిక్కెట్లు ప్రయాణం రోజుకు కనీసం మూడు రోజులు ముందుగా పూర్తి ప్రయాణం డాక్యుమెంట్లు చూపించి ఏజంట్ల ఆఫీసులో ప్రయాణీకులు తీసుకోవలెను.

పెనాంగు, పోర్టు స్వెట్టన్‌హాం, సింగపూరులకు సరాసరిగాను, బాంగ్‌కాక్‌కు సింగపూరు వద్ద ట్రాన్సిప్‌మెంటుతోను సరుకులు అంగీకరింపబడును.

ప్యాసేజి మరియు సరుకుల బుకింగు గురించి మిగతా వివరములు దిగువ వారి నుండి తెలుసుకొనవచ్చును.

| బిన్నీ అండ్ కో (మద్రాసు) లి॥ | మధుర కంపెనీ ప్రైవేట్ లి॥ |
|---|---|
| 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1. | ఫస్టులైన్ బీచ్ రోడ్డు, నాగపట్నం. |



# సంగ్రహ ప్రకటనలు

## ఏజంట్లు కావలెను

సినీమాతారల కేలండర్లు అమ్ముటకు అన్నిగ్రామములలోను ఏజంట్లు కావలెను. కేలండర్లు, నమూనాలు ఉచితం. 8 న. పై. స్టాంపు పంపండి. భవానీ కేలండరు డిస్ట్రిబ్యూటర్సు, తణుకు.

మా సీలింగ్ వాక్స్, బటన్ లాక్ అమ్మడానికి ఏజంట్లు/సోల్ ఏజంట్లు కావలెను. షరతులు నిబంధనలతో వ్రాయండి.
M/s Akhil Bharat Sarva Seva Sangh, Jeypore (Koraput).

వాచీలు, క్లాంప్లులకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం కమీషన్‌మీద ఏజంట్లు కావలెను. ఫ్రీ క్యాటలాగుకు, క్యాలెండరుకు వ్రాయండి.
MORISON WATCH CO., 232, D. Naoroji Road, Fort, Bombay-1.

## ఉంగరాల జుట్టు

తల జుట్టును వుంగరాలవలె వంకీలుగా చేయును. తెలుపు, చుండ్రు, పేను కొరుకు పోగొట్టును. కర్లింగ్ హెయిరాయిలు సీసా రు. 5/— యు. సా. Md. గౌసు, కర్లింగ్ ప్రోడక్ట్సు, తణుకు.

## జ్యోతిష్యం

ఐదు ప్రశ్నలు వ్రాసి కవరులోవేసి మీ పేరు వేసి పంపిన కవరు విప్పకనే సరియైన ఫలితములు వ్రాసి మీ కవరుతో సహా చేర్చి వి. పి. చేయుటకు రు. 2/—
శ్రీ దేవీ ప్రసన్న, బెంగుళూరు—2.

## కావలెను

మార్జిన్ (బాదం—రాగి—మాల్టు) కు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి జిల్లాలోను సోల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను. స్టాకుమీద పెట్టుబడి అత్యవసరము. వివరములకు:
FINE CHEMICAL LABORATORIES, P. O., Yeshvantpur, Bangalore North.

పోస్టు అండ్ టెలిగ్రాఫ్, రైల్వే, టెలిఫోను ఎక్స్‌ఛేంజి మొదలగు ఆఫీసులలో వైర్‌లెస్ ఆపరేటర్స్, సిగ్నలర్స్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్స్, వైర్‌లెస్ ఇన్‌స్పెక్టర్స్, రేడియో ఇంజనీర్స్ మరియు మెకానిక్ పుద్యోగములకోసరం ట్రెయినింగ్ పొందుటకు స్త్రీ, పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతలు:—ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాస్ లేక ఫెయిల్డ్. మీ పూర్తి వివరములతో త్వరగా 15 న. పై. పంపవలెను. Principal, INSTITUTE OF RADIO CRAFTS, Trunk Road, Guntur-1.

వాచీలు, క్లాంప్లులకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం 25% కమీషన్ మీద సమర్థులైనవారు కావలెను. ఫ్రీ కేటలాగుకు వ్రాయండి.
SWISS CO. (INDIA), P. B. No. 10030, Bombay-1.

## ప్రకటన

### ఆత్మకూరు పంచాయతీ (కర్నూలు జిల్లా)

కర్నూలు జిల్లా ఆత్మకూరు పంచాయతీకి సంబంధించిన 1. వారపు మార్కెట్టు, 2. దిన మార్కెట్టు, 3. బండ్ల పేట్ట, 4. బస్సు స్టాండు, 5. కబేళాలు, 6. మాంసపు మార్కెట్టు వగైరాల రుసుము 1958—59 సంవత్సరమునకు వసూలు చేసికొను హక్కు 10—3—58 పగలు 11 గంటల నుండి పై పంచాయతీ ఆఫీసునందు కార్యనిర్వాహకాధికారిచే బహిరంగముగా వేలము వేయబడును. వేలపు నిబంధనలు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.
(సం) వి. నరసింహయ్య, కార్యనిర్వాహకాధికారి.

## టెండర్లు

### ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు

1958—59 లో యూనివర్శిటీ బిల్డింగుల కన్నిటికీ సాలీనా మరమ్మతుల నిమిత్తం సీల్డు టెండర్లు 3—3—58 సోమవారము సా. 4 గం. వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రారుగారిచే తీసుకొనబడును. షెడ్యూళ్లు, స్పెసిఫికేషన్లు వాటి ఖరీదు క్రింద రు. 2/— చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారు నుండి పొందవచ్చును. జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంట్ రిజిస్ట్రారు (అకౌంట్స్)

## టెండరు నోటీసు

### ఆత్మకూరు పంచాయతీ

కర్నూలుజిల్లా ఆత్మకూరు పంచాయతీకి సంబంధించిన యీ దిగువ కనుబరచిన పనులు 1958—59 వ సంవత్సరమునకు అనగా 1—4—58 నుండి 31—3—1959 వరకు నెరవేర్చుటకు సీలువేసిన టెండర్లు 10—3—58 వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు పంచాయతీ ఆఫీసులో కార్యనిర్వాహకాధికారిచే తీసికొనబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4—10 గంటలకు పరిశీలించబడును. టెండరు నిబంధనలు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

(1) 400 సి. సి. పెట్రొమ్యాక్సులైట్లు (33) వెలిగించుట. ధరావత్తు రు. 100/—
(2) ఆత్మకూరు పంచాయతీ సరిహద్దులలో కసువు తోలుటకు రెండు ఎద్దుల బండి (కంట్రాక్టరు యొక్క స్వంతఖర్చులతో) (ఒకటి) ధరావత్తు రు. 50/—
(3) కిరసనాయిల్ సప్లయిచేయుట. ధరావత్తు రు. 50/—
(4) గ్రామములో మైల నీళ్ళు తోలుటకు స్వంత ఎద్దు లేక దున్నపోతు [illegible] (బండి ఆఫీసువారిచ్చును) ధరావత్తు రు. 25/—
(5) ఆఫీసుకు స్టేషనరీ సప్లయి చేయుట. ధరావత్తు రు. 25/—

(సం) వి. నరసింహయ్య, కార్యనిర్వాహకాధికారి.

## అమ్మకము

చేతితో నిర్వహింపబడే అన్ని విధములైన ప్లాస్టిక్ ఇన్‌జెక్షన్ అండ్ బ్లోమోల్డింగు మెషిన్లు సప్లయిచేయబడును. శిక్షణకు ఏర్పాట్లు చేయబడినవి. పూర్తి వివరములకు 50 న. పై. స్టాంపులు పంపుతూ వ్రాయండి. ప్లాస్టిక్ ట్రేడర్స్, 20, వెంకటాచల మొదలి వీధి, మద్రాసు—3.

## సవరణ

### పాలకొల్లు మునిసిపాలిటీ

2—2—58 తేదీ ఆంధ్రప్రభలో ప్రచురించబడిన పాలకొల్లు మునిసిపాలిటీ యొక్క ప్రకటనలో ''బండ్లదొడ్ల షరతుల క్రింద చేర్పు'' ''నందలి భాగములో———ఎగుమతులు, దిగుమతులు చేయుట'' అని చేర్చి చదవవలెను.
కమీషనరు.

## టెండరు నోటీసు

### మైలవరం పంచాయతీ కృష్ణా జిల్లా

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా, మైలవరం పంచాయతీ ఏరియాలోని యీ క్రింద కనపరచిన రోడ్డు మెటలు వేయుటకు 3—3—58 తేదీన సోమవారం సా. 4 గంటల వరకు సీల్డు టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, లేక వారిచే అధికారము పొందిన వారిచే గాని తీసుకొనబడును. సదరు టెండర్లు అదే రోజున సా. 4—30 గంటలకు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

మైలవరం—గణపవరం రోడ్డు మెటలు వేయుట. ఎస్టిమేటు రు. 2,750/—
కట్టవలసిన డిపాజిటు రు. 137.50/—
(సం)ఎం. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

### విలేజి పంచాయతీ, ధవళేశ్వరం తూర్పు గోదావరి

ఈ దిగువ సంతకము చేసిన వారిచేగాని లేక వారిచే నియమింపబడిన మరియొకరిచే గాని 1957—58 సం. నకు యీ పంచాయతీ రోడ్డు పనులు వగైరా చేయుటకు సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో 1—3—58 తేదీ సా. 4 గంటల వరకు తీసుకొనబడును. టెండర్లు ఆ రోజు సా. 4—30 గంటలకు తెరువబడును. వివిధ పనుల ఎస్టిమేట్లు మొత్తం సుమారు రు. 15,400/— వరకు గలవు. షరతులు, వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును. ధరావత్తు సొమ్ము రు. 100 కి రు. 5/— ల వంతున చెల్లించవలెను.
సి. ధర్మారావు, బి. ఏ., కార్యనిర్వాహకాధికారి.

## టెండరు వేలం నోటీసు

### తిరుత్తణి పంచాయతీ, చిత్తూరు జిల్లా

1958 సం.రం ఏప్రిల్ నెల 1 వ తేదీ మొదలు 1959 సం. రం మార్చినెల 31 వ తేదీ వరకు అనగా ఒక సం. నకు తిరుత్తణి పంచాయతీవారి ఆధీనంలోనుండు దినసరి మార్కెట్టు, (కసాయి అంగళ్లతో చేర) దినసరి మార్కెట్టు, బస్సు స్టాండు, స్లాటరు హౌసు వగైరాలలో రుసుము వసూలుచేయు బాధ్యతయున్ను, గ్రేన్ స్టాలు వెనుకటివైపు రూములు బి బ్లాకులో 1 నుండి 7 రూములును 1—4—58 తేదీ నుండి 31—3—59 తేదీ వరకు ఒక సంవత్సరమునకు ఒక్కొక్క రూము ప్రత్యేకముగా బాడుగకు యిచ్చుటకున్ను పంచాయతీ ఆఫీసునందు 5—3—58 తేదీ బుధవారం మ. 2 గంటలకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారివల్లగాని వారి అనుమతి పొందిన వారివల్లగాని బహిరంగముగా వేలం వేయబడును. వేలంపాట, షరతులు వగైరాలు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.
కె. వి. నరసింహులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

## ఫెర్రో అల్లాయ్స్ కార్పొరేషన్

ఫెర్రో—మాంగనీస్ ప్లాంటుకొరకు 30,000 టన్నుల సున్నపురాయి వర్కుసైటు (గరివిడి) కు ఎఫ్. ఓ. ఆర్. గ సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. కావలసిన సరుకు వివరణ: 93·00% కు తక్కువ కాని, గరిష్టము 4·00% సిలికాయును గల 95% కాల్షియం కార్బొనేట్ ($CaCO_3$) సరుకుల సైజు 1/2'' నుండి 1.1/2'' వరకు ఉండవలెను.

ప్రదేశము, సమీపపు రైల్వే స్టేషను వగైరా పూర్తి వివరములతోను, నమూనాలతోను టెండర్లు శ్రీ ఎం. ఎ. హుస్సైన్, ఇండస్ట్రియల్ సెక్రటరీ, ఫెర్రో ఎల్లాయ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, కోడూరు పోస్టు, గరివిడికి 1958 మార్చి 10 వ తేది, ఆ లోపున కాని చేరవలెను. కవర్లపైన 'సున్నపురాయికి టెండరు' అని వ్రాయవలెను. మైనింగ్ లీజు హోల్డర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

## నోటిఫికేషన్

### గుడివాడ మునిసిపాలిటీ

1958-59 ఆర్థిక సంవత్సరములో దిగువ ఐటమ్సుకు సీల్డు టెండర్లు 11-3-58 సా. 4 గం. వరకు దిగువ సంతకందారుచే తీసుకొనబడును.

1. ప్రింటింగ్ వర్కు.
2. స్టేషనరీ అండ్ క్లెన్సు ఐటంస్ వస్తువులు

టెండరు డాక్యుమెంట్లు ఒక్కొక్క ఐటమునకు రు. 1/- చెల్లించి మునిసిపల్ ఆఫీసు నుండి పొందవచ్చును.
(సం) డి. రామచంద్రారెడ్డి, కమీషనరు.

## కావలెను

చిత్తూరు జిల్లా, రేణిగుంటలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, ఆంధ్రప్రభ, దినమణి కదిర్, ఆంధ్రప్రభ వారపత్రికలు అమ్మేందుకు ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ, మద్రాసు.



విడుదల అమ్మకము

ఒక్కొక్క పురుషుల వాచి 5 సం. గ్యారంటీ.

| | |
|---|---|
| నం. 55 స్పైజ 10½ | నం. 56 స్పై. 10½ |
| నాన్ వాటర్ ప్రూఫ్ | వాటర్ ప్రూఫ్ |
| జూయల్స్ లెస్ 20/- | 15 జూ. 40/- |
| 5 జూ. క్రోం 27/- | 17 „ 48/- |
| 15జూ. గోల్డన్ 38/- | 21 „ 52/- |
| పాకెట్ వాచ్ 15/- | టైంపీసు 18/- |
| „ సుపీరియర్ 18/- | సుపీరియర్ 22/- |
| 51' మోడల్ పెన్ '51' పార్కర్ మాదిరి 7/- | |

FREE INDIA WATCH Co.
PO. BAG NO 6724, CALCUTTA 7


ఆంధ్ర ప్రభుత్వ అటవీశాఖ
లోయరు గోదావరి డివిజను

## కలప వేలం నోటీసు

సుమారు 4,000 ఘ. అడుగుల టేకు, మారుజాతి కలప చిన్న చిన్న లాట్లలో 25—2—58 తేదీ ఉదయం 11 గంటలకు పోలవరంలో యున్న గవర్నమెంటు సేలుడిపోలో బహిరంగంగా వేలం వేయబడును. పాటదారులు 1 కి. రు. 300/—లు ధరావత్తు కట్టి పాడవలెను.

(సం) టి. సి. కేశవరావు,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
లోయరు గోదావరి జిల్లా, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ

## కలప వేలం నోటీసు

సుమారు 15,000 ఘన అడుగుల టేకు, ఇద్ది, ఏగిశ వగైరా జాతుల కలప, మరియు టేకు ధ్వజ స్తంభములు 26—2—58 తేదీ ఉ. 11 గంటలకు అవసరమైనచో మరుసటి దినములలో రాజమండ్రి గవర్నమెంటు టింబరు డిపోలో బహిరంగంగా వేలం వేయబడును. వేలం షరతులకు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అప్పరు గోదావరి, రాజమండ్రి అని వ్రాయవలయును.

(సం) ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అప్పరు గోదావరి,
రాజమండ్రి, 14—2—58.

## దక్షిణ రైల్వే - నోటీసు

గ్రాండ్ ట్రంక్, మద్రాసు—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్సుల కోరియర్సు వద్దను, ఇతర బండ్ల గార్డుల వద్దను ముందుగా ప్రయాణీకులు ఆర్డర్లు యిచ్చినచో వారికి గూడూరు స్టేషన్ వద్ద మాంసాహార తాలి భోజనము, అదనంగా అప్పటి కప్పుడు కావలసిన పరిమితమైన ఇతర పదార్థములు 24—2—58 తేదీ లగాయతు ~~[illegible]~~

బిట్రగుంటలోని మాంసాహార ఫలహారశాల 23—2—58 తేదీ లగాయతు మూసివేయబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్,
మద్రాసు, 20—2—58.


## ది ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లి.,

ఫ్రైయిట్స్ - మద్రాసు సర్వీస్
టి.ఎస్.ఎస్. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

పై స్టీమరు ప్రయాణీకులతో సింగపూరు, పోర్టు స్వెటన్‌హాం, పెనాంగ్ నుండి నాగపట్టణము మీదుగా మద్రాసుకు 26-2-58 ఉ. 7 గం. చేరగలదని తలంచబడుచున్నది.

స్టీమరు సౌత్ క్వే వద్ద చేరినవెంటనే ప్రయాణీకులు దిగుటకు ప్రారంభింతురు.

ఏజంట్లు:
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
టెలిఫోన్ నం. 4972.

బ్రాహ్మీ మహాపాడ్
చర్మవ్యాధులకు
చికిత్స గ్యారంటీ
కేటలాగు సలహా ఉచితం
జి. వి. రెడ్డి & కో
గోపాలపురం, తూ.గో.జిల్లా. రిజిష్టర్డ్


## ప్రకటన

గుంటూరు జిల్లా, కారంచేడులో 16-2-58 లగాయతు శ్రీ ఎస్. నారాయణ బదులు శ్రీ మాతి లక్ష్మయ్య, కారంచేడు తన బాధ్యతమీద ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వార పత్రికలను అమ్మడానికి ఏజంటుగా నియమింపబడెను.

## కావలెను

టాటానగర్‌లో మా ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

# "ఇదంతా కృష్ణమాచారి మెడకు చుట్టడానికి కుంజ్రూ ప్రయత్నిస్తున్నారు" - శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

ముంధ్రా కంపెనీల వాటాలను జీవిత బీమా కార్పొరేషన్ ఖరీదు చేయడాన్ని శ్రీ టి. టి. కృష్ణమాచారి మెడకు చుట్టడానికి పండిట్ హృదయనాథ్ కుంజ్రూ ప్రయత్నిస్తున్నాడని నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ అనగా, దానిమీద తీవ్రమైన వాగ్వివాదం జరిగింది.

పండిట్ హృదయనాథ్ కుంజ్రూ, ఆయనకు ముందు భూపేష్ గుప్త మాట్లాడుతూ చాగ్లా కమిషన్ నివేదికను ఆమోదించిందీ లేనిదీ మాటగా ప్రధాని నెహ్రూచేత చెప్పించాలని ప్రయత్నించారు. జూన్ 24 వ తేదీన ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ చేసిన బేరాన్ని శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆమోదించినట్టుగా సాక్ష్యం కలదని చాగ్లా కమిషన్ నివేదికలో స్పష్టంగా కలదని వీరిద్దరూ వాదించారు. శ్రీ పటేల్ చెప్పినదానిని శ్రీ కృష్ణమాచారి ఖండించకపోవడం కూడా దీనినే ధ్రువపరుస్తున్నదన్నారు.

ఇందుకు ప్రధాని నెహ్రూ జవాబు చెబుతూ ఇలా అన్నారు:

''మీరు నా అభిప్రాయ మేమిటో చెప్పమంటే చెబుతాను. పటేల్ చెప్పినదానికి, భట్టాచార్య చెప్పినదానికి, కృష్ణమాచారి చెప్పినదానికి ఎక్కడా వ్యత్యాసం వున్నట్టు నాకు తోచడం లేదు. చాలాకాలం కిందట జరిగిన సంఘటన గురించి చెప్పడంలో ఒకరు చెప్పినదానికి మరొకరు చెప్పినదానికి కొద్దిగా భేదం వుండవచ్చు. అంతేకాని అవి పరస్పరం భిన్నంగా గాని, వ్యత్యాసంగా గాని మాత్రం లేవు.

''నిజానికి ఏదో ఒక విధంగా ఆరోపణ చేయాలన్న దృష్టితో చూడకపోతే ఈ ప్రశ్న ఉదయించనే ఉదయించదు. ఎందుచేతనంటారా తనకు బాధ్యత వున్నదని కృష్ణమాచారి ఎలాగూ ఆమోదించి వున్నారు. దానిని నేనూ అంగీకరించాను. ప్రతి ఎక్కరూ అంగీకరించారు. అందుచేతనే దీనికి ప్రధాన పాత్రధారి ఒకరిని చెప్పి, ఇదంతా ఆయన మెడకు చుట్టడానికి ప్రయత్నించినపుడు తప్ప ఈ ప్రశ్న రానేరాదు.

పండిట్ కుంజ్రూ: ఎవరి మెడకు చుట్టడానికి మేము ప్రయత్నించాము. ప్రధాన మంత్రి అంతటివాడికి ఇలాంటి ఆలోచన చేయడం భావ్యంకాదు. ఆయన ఈ రిమార్కు ఉపసంహరించుకోవాలి.

ప్రధాని నెహ్రూ: నేను ఎందుకు ఉపసంహరించుకోవాలి?

పండిట్ కుంజ్రూ: ఎవరి మెడకు చుట్టడానికి మేము ప్రయత్నిస్తున్నాము?

ప్రధాని నెహ్రూ: దీనినంతా కృష్ణమాచారి మెడకు చుట్టడానికి పండిట్ కుంజ్రూ ప్రయత్నిస్తున్నాడని నేను అనుకుంటున్నాను.

పండిట్ కుంజ్రూ: ఇది పూర్తిగా అబద్ధం. పూర్తిగా అసత్యం.

ప్రధాని నెహ్రూ: నేనేంచేస్తాను. అది నా అభిప్రాయం.

భూపేష్‌గుప్త: చాగ్లా కమిషన్ నివేదికలో ఈ బేరాన్ని మంత్రి ఆమోదించినట్టు స్పష్టంగా వుంది. మరి ప్రధాన మంత్రి ఏమంటారు?

రాజ్యసభలో జరిగిన చర్చకు ప్రధాని నెహ్రూ సమాధానం చెప్పడం పూర్తిచేసి కూర్చొనగానే భూపేష్‌గుప్త లేచి, ప్రధాని, ఇండియా ప్రభుత్వం కూడా ఆర్థిక మంత్రిని గురించి చాగ్లా కమిషన్ నివేదికలోగల భాగాలను ఆమోదిస్తున్నదీ లేనిదీ మాటగా ప్రధాని నెహ్రూ చెప్పగలరా అని ఇది చాలా చిన్న ప్రశ్నయే కనుక సమాధాన మివ్వాలని అన్నారు.

అప్పుడు అధ్యక్షత వహించివున్న శ్రీ యస్. వి. కృష్ణమూర్తిరావుగారు అందుకొని ఆ సంగతి ఆయన స్పష్టంగానే చెప్పి వున్నారు గదా అన్నారు.

పండిట్ కుంజ్రూ: నేను కూడా ప్రధానిని ఆ సంగతే అడగాలనుకుంటున్నాను.

నెహ్రూ: ఆయనకు తోచినంతవరకు కమిషన్ తీర్పు ఏమిటో శ్రీ కుంజ్రూ చెప్పగలరా? ఆయన అడిగిన దానికి నేను సమాధాన మిస్తాను.

పటేల్, మంత్రి చెప్పిన విషయాలను పరిశీలించిన పిమ్మట పటేల్, భట్టాచార్య సాక్ష్యాలను ప్రత్యేకించి పటేల్ సాక్ష్యాన్ని పూర్తిగా నమ్మడానికి ఆధారాలు వున్నవని తన నివేదికలో శ్రీ చాగ్లా పేర్కొన్నారని, మరొకచోట ఇది ప్రతిరోజూ జరిగే ప్రభుత్వ నిర్వహణ వ్యవహారానికి సంబంధించినదికాదని, ప్రభుత్వం కమిటీలో సంప్రతించకుండానే పెట్టుబడులు పెట్టిందని కూడా ఆయన పేర్కొన్నారని శ్రీ కుంజ్రూ అన్నారు.

అసాధారణంగా వ్యవహరించి, పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టవలసిందిగా కార్పొరేషన్‌ను కోరిందని, కార్పొరేషన్ పెట్టుబడులలో పటేల్ సొంత బాధ్యతమీద ఎందుకు వ్యవహరించవలసి వచ్చిందని, అందులోనూ ముంధ్రావంటి వ్యక్తితో సంబంధించిన బేరం విషయంలో పటేల్ సొంత బాధ్యతమీద ఎందుకు వ్యవహరిస్తాడని ప్రశ్నించి, ఆర్థిక మంత్రి ఆమోదించినట్టుగా ఈ బేరాన్ని గురించి ఆర్థిక మంత్రితో చర్చించడమే జరిగివుంటే, వూరికే ఈ బేరం సంగతి పటేల్ ప్రస్తావించి ఎందుకు వూరుకొని వుంటాడని ఇదంతా చూస్తే బొంబాయిలో మంత్రి వున్నప్పుడే ఈ బేరాన్ని పైసలు చేయడానికి త్వరితంగా అన్ని పనులు నిర్వహించబడినవని పటేల్ చెప్పిన మాటను నమ్మవచ్చునని కూడా శ్రీ చాగ్లా పేర్కొన్నాడని శ్రీ కుంజ్రూ అన్నారు.

పటేల్ చెప్పినదానిని భట్టాచార్య కూడా సమర్థించాడని, ఆర్థిక మంత్రి చెప్పినదానికంటే పటేల్ చెప్పినదే ఎక్కువ నిజమై వుంటుందని కూడా శ్రీ చాగ్లా వివరించినారని పండిట్ కుంజ్రూ అన్నారు.

శ్రీ కృష్ణమూర్తిరావు: మీరు ఈ సాక్ష్యమంతా చదువబోతున్నారా ఏమిటి?

ఈ బేరాన్ని ఆర్థిక మంత్రి ఆమోదించినాడనడానికి శ్రీ చాగ్లా పేర్కొన్న భాగాన్ని చెప్పదలచాను.

ప్రధాని నెహ్రూ: చాగ్లా కమిషన్ నివేదికను చదువుతూ, కృష్ణమాచారి ఈ బేరాన్ని ఆమోదించినాడని స్పష్టంగా చెప్పడానికి డాక్టర్ కుంజ్రూ ప్రయత్నిస్తున్నారు. పటేల్ సాక్ష్యంలో గాని, భట్టాచార్య సాక్ష్యంలో గాని ఈ మాటలు ఎక్కడ వున్నవో చూపించాలని పండిట్ కుంజ్రూను కోరుతున్నాను.

కుంజ్రూ: ఈ కేసుకు సంబంధించిన వివరాలు అన్నీ కమిషన్‌వద్ద గలవు. వాటి నన్నింటిని పరిశీలించియే కమిషన్ ఈ నిర్ణయానికి వచ్చింది. దానిని మీరు సవాలు చేస్తున్నారా?

నెహ్రూ: ఈ వివాదం ఇలాగే సాగరాదు. కమిషన్ ఈ విషయంలో ఎలాంటి తీర్పు చెప్పలేదు. కమిషన్ నివేదిక అంతా చదవండి. ఈ విషయమై కమిషన్ తీర్పు లేనేలేదు.

కుంజ్రూ: కమిషన్ ఎదుట ఇవ్వబడిన సాక్ష్యం ఈ బేరానికి కృష్ణమాచారి ఆమోదించాడన్న అభిప్రాయం శ్రీ చాగ్లాకు కలిగించింది.

నెహ్రూ: వాటినే తీర్పు అని మీరు చెప్పగలరా? అయితే బాగుండే.

ఆ తర్వాతనే ఈ పాపమంతటినీ కృష్ణమాచారి మెడకు చుట్టాలని కుంజ్రూ ప్రయత్నిస్తున్నాడని ప్రధాని నెహ్రూ అనడం, ఆ మాటపై వాగ్వివాదం జరగడం సంభవించింది. ఆ భాగం పైనే ప్రకటించబడింది.

## 'అట్లాస్' రాకెట్ ప్రయోగ వైఫల్యం

కేప్ కనవెరాల్ (ఫ్లోరిడా), ఫిబ్రవరి 20—

ఖండాంతరాలకు వెళ్లే ''అట్లాస్'' తరగతి రాకెట్ ఒకటి నేడు ఇచ్చట స్థావరంనుంచి ప్రయోగించబడింది.

దానిని అమర్చివుంచిన చట్రాన్ని విడిచి అది ఆకాశంలోనికి లేచిన దాదాపు రెండు నిముషాలకు ఒక అగ్నిగోళం వలె వెలిగి అదృశ్యమైపోయింది.

ఈ రాకెట్ ప్రేలిపోయినట్లు తోస్తున్నదని అనధికార పరిశీలకులు అంటున్నారు.

ఇది ప్రయోగించబడ్డంతోనే ఆకాశంలోనికి మహా ధ్వనితో ఉవ్వెత్తుగా లేచి, 30 సెకండ్ల అనంతరం నెమ్మదిగా తూర్పు వైపునకు వంగి ప్రయాణించింది. మరి రెండు నిమిషాలకు అది ఒక అగ్నిగోళంగా మెరిసి అదృశ్యమైపోయింది.

తరవాత, ఈ రాకెట్ ప్రయోగించబడిన రెండు నిమిషాల 20 సెకండ్లకు ప్రేలిపోయినట్టు అమెరికన్ వైమానిక శాఖ ధ్రువపరచింది.

ఢిల్లీలో పటేల్‌నగర్‌లో 1958 ఫిబ్రవరి 21 వ తేదీ రాత్రి ఒక విధమైన విషవాయువు ప్రసరించబడిన మాట వాస్తవమేననీ, ఇకపైన అలాంటి దుర్ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోబడతాయనీ యీ విషయమై స్థానిక పోలీసు అధికారులూ, ఆరోగ్య శాఖాధికారులూ దర్యాప్తు జరుపుతున్నారనీ ఆ ప్రాంతంలో పని చేస్తున్న ఫ్యాక్టరీల విషయమై కూడా తగు శ్రద్ధ వహించబడుతోందనీ కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ లోక సభలో శ్రీ ప్రేమ్‌జీ ఆర్. అస్సర్ అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

''కపట వాతావరణం'' అనే శీర్షికతో ఫిల్ము డివిజన్ వారు తయారు చేసిన ఒక కొత్త డాక్యుమెంటరీ ఫిబ్రవరి 21 వ తేదీన విడుదల చేయబడుతుంది. వాతావరణం ఎలా ఉండబోయ్యేదీ సూచించడంలో వాతావరణ శాస్త్రజ్ఞులు వహిస్తున్న ప్రముఖ పాత్ర యిందులో చిత్రీకరించబడింది.

# చాగ్లా నివేదికపై అధికార తీర్మానానికి రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

చాగ్లా కమిషన్ నివేదికను ఆమోదిస్తూ లోకసభ చేసినవంటి తీర్మానాన్నే నేడు రాజ్యసభ కూడా నోటిమాట వోటుతోనే ఆమోదించింది.

దాదాపు ఏడుగంటలసేపు రాజ్యసభలో చాగ్లా కమిషన్ నివేదికపై జరిగిన చర్చలో చాలా భాగం మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వ్యవహరించిన వైఖరిపైనే చర్చ సాగింది.

రాజ్యసభ చర్చలో హఠాత్తుగా ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని, తను చెప్పినవాటిని పండిట్ కుంజ్రూ విమర్శించినందుకు చాలా విచారిస్తున్నానని అన్నారు: తాను చెప్పిన మాటలు పండిట్ కుంజ్రూ ఆమోదించడానికి వీలులేనట్టి వేనని తాను మరీ, మరీ వాటిని పరిశీలించానని చెబుతూ ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు:

''పండిట్ కుంజ్రూ ఇక్కడ ప్రస్తావించిన అనేక సమస్యలలో కృష్ణమాచారి మద్రాసుకు తిరిగి వెళ్లడానికిగాను ఆయనకు భారత వైమానిక దళానికి చెందిన విమానాన్ని ఇవ్వడం ఒకటి. ఈ విషయాలను పరిశీలించడానికి ఇదే కొలతబద్ద కాగలదని నేను అనుకుంటున్నాను. ఇది నా విధి అని మాత్రమేగాక ఇలా చేయడం చాలా సముంజసమని కూడా నేను అనుకుంటున్నాను.

''మంత్రి పదవినుంచి విరమించిన వ్యక్తి స్వస్థలానికి తిరిగి వెళ్లడానికి విమాన దళానికి చెందిన విమానాన్ని ఇచ్చినందుకు ఆక్షేపించడం కంటే సంకుచితమైన దృష్టి నాకు మరొకటి కనుపించడం లేదు. ఇది నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. ఈ సమస్యను పండిట్ కుంజ్రూ పరిశీలిస్తున్న తీరుకు ఇదే కొలతబద్ద అయితే, ఆయన తప్పుడుదోవన పట్టాడనడానికి నాకేమీ సందేహం లేదు. ఆయన ఏదో ఆపోహతో ప్రారంభించి, సంకుచిత దృష్టితో, అల్ప మనస్కుడై ఈ చర్చలో మాట్లాడాడు. అలా ప్రారంభించినపుడు ఏ విషయాన్ని అయినా నిష్పాక్షికంగా పరిశీలించడ మెలా సాధ్యం.

''నేను కృష్ణమాచారికి వ్రాసిన లేఖలో విచారణలో ఒక పక్షానికి చెందిన విషయాలే ప్రస్తావించబడినవని పేర్కొన్నాను. ఇది పూర్తిగా నిజం. ఆ సంగతి మళ్లీ చెబుతున్నాను. అయితే ఆ మాటకు విచారణ నిర్వహించిన న్యాయమూర్తి, ఆయనకు సహాయం చేసిన అటార్నీ జనరల్ ప్రసక్తి ఇందులో లేనేలేదు. ఈ విచారణ జరిగిన పద్ధతి సక్రమంగా లేదని నేను లోకసభలో వివరించాను. లండన్‌లో పొందిన అనుభవాన్నిబట్టి జడ్జీలతోగాని లాయర్లతోగాని దీనికి ఏమీ సంబంధం వుండదని భావిస్తున్నాను. బ్యాంకు వడ్డీరేటు విచారణ విషయంలో విచారణ జరిపిన విధానం సక్రమంగాను, సంతృప్తికరంగాను లేదని లండన్ టైమ్స్ వ్రాసినట్టు నా జ్ఞాపకం.

ఏక పక్షానికి చెందిన వివరాలు మాత్రమే వెల్లడించబడినవని కూడా ఆ పత్రిక వ్రాసింది. ఇవన్నీ మనస్సులో వుంచుకొనే నేను ఆ లేఖ వ్రాశాను.

''అన్ని వివరాలు తెలిసినవారు వాటిని వెల్లడించలేదని లేదా అన్ని వివరాలు తెలిసినవారు సాక్ష్య మివ్వడానికి రానందువల గాని ముంధ్రా కంపెనీల వాటాల బేరానికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడి కాలేదని శ్రీ చాగ్లా చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

''ముందుగా ప్రాథమిక ఏర్పాట్లు జరిగినందున పాటి అన్ని విషయాలు చెప్పడానికి గాని లేదా సాక్ష్యాన్ని ప్రశ్నించి ఆరాతీయడానికి గాని అవకాశం లేకపోయింది. ఒక సాక్షిన్ని అడిగినపుడు చెప్పేవి, అడగకపోతే చెప్పకపోవడం సంభవించవచ్చు. జరిగిన విచారణ అంతా ప్రశ్నోత్తరాల ధోరణిలోనే నడిచింది. మీకు తెలిసినదంతా చెప్పండని ఏ సాక్షిని అడగడం జరగనే లేదు.

''జస్టిస్ చాగ్లా నివేదికను ఆమోదించాము. అధికారులను మామూలు నిబంధనల ప్రకారం విచారించదలిచాము. దర్యాప్తు జరిపిస్తాము. నియమావళి ప్రకారం చర్యలు తీసికుంటాము.''

[ప్రధాని నెహ్రూ సమాధానం చెప్పి కూర్చొనగానే భూపేష్ గుప్త లేచి నివేదికను ఆమోదించిందీ లేనిదీ మాటగా చెప్పాలనడం, దానిమీద వాగ్వివాదం వరకు దారితీయడం వేరుగా ప్రకటిస్తున్నాము—ఎడిటర్]

ఈ చర్చలో ముందు భాగాన్ని నిన్ననే ''ఆంధ్రప్రభ'' ప్రచురించింది.

పండిట్ కుంజ్రూ మాట్లాడుతూ కృష్ణమాచారికి వైమానిక దళానికి చెందిన విమానమిచ్చి ఆయనను మద్రాసు పంపినందుకు కూడా అభ్యంతరం చెప్పారు. దీనిపైనే తర్వాత చర్చలో ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని పైన పేర్కొన్నవిధంగా సమాధానం చెప్పారు.

భూపేష్ గుప్త మాట్లాడిన అనంతరం శ్రీ పి. యస్. నస్కూ మాట్లాడుతూ ఎంతటి ఘోరమైన నేరం చేసినవారికైనా, వారు చెప్పేదానిని వినే అవకాశం వుందని, ఈ విచారణలో అలాంటిది జరుగలేదని అన్నారు.

కృష్ణమాచారిపై డాక్టర్ కుంజ్రూ చేసిన విమర్శల సంగతి ప్రస్తావించి, శ్రీ చాగ్లాను తను విమర్శించడం లేదని ప్రధాని నెహ్రూ స్పష్టంగా చెప్పి వున్నారని, అయితే కమిషన్ అనుసరించిన విధానం సక్రమంగా లేదని ఆయన అన్నారని పేర్కొన్నారు.

జస్టిస్ చాగ్లా నివేదికలో కృష్ణమాచారికి రాజ్యాంగపట్ట రీత్యా బాధ్యతకలదనే పేర్కొన్నారు గాని, ఈ బేరం సంగతి ముందుగానే కృష్ణమాచారికి తెలుసునని ఎక్కడా అనలేదని కూడా శ్రీ నస్కూ అన్నారు. శ్రీ నస్కూ అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి. ఈ గిల్లంతటుకంతా కారణం ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి కార్పొరేషన్ చైర్మన్ కావడమేనని, న్యాయంగా దృష్ట్యా ఇది తప్పిదమని ఆయన అన్నారు.

శ్రీ బి. యం. గుప్త (కాంగ్రెసు) మాట్లాడుతూ ఈవిచారణ ఫలితంగా కృష్ణమాచారివంటి శక్తి సామర్థ్యాలు కలిగివున్నవారు దేశానికి సేవ చేసే అవకాశం లేకుండా పోవడం విచారకరమన్నారు.

శ్రీ ఓ. శివరావు మాట్లాడుతూ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ పటేల్ చాలా శక్తి సామర్థ్యాలు కలిగి వున్నాడని, ఆయన సేవని కూడా కోల్పోయే ప్రమాదం కాసివస్తున్నదని వివరిస్తూ, అందుచేత ఈ విషయం గురించి సమగ్రంగా విచారణ జరగాలని అన్నారు. ప్రభుత్వోద్యోగులకు సమాధానం చెప్పే అవకాశం లేనందున వారిని పార్లమెంటులో విమర్శించడానికి అవకాశం లేకుండా చేయాలని కూడా ఆయన అన్నారు.

హెచ్. సి. రాజా (స్వతంత్ర) మాట్లాడుతూ కార్పొరేషన్ ఖరీదు చేసినప్పుడు వాటాలే ఎన్నారు. 1950 లో దేశ రక్షణ శాఖకు కావలసిన వస్తువులు ఖరీదు చేయబడిన సంగతి ప్రస్తావించి, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఈ బేరాన్ని తెగనాడినప్పటికీ ఆ శాఖ కార్యదర్శిపై చర్య తీసికోబడలేదన్నారు. ప్రయివేట్ రంగాన్ని తొలగించడ మొక్కటే సోషలిజమ్ సాధనకు మార్గమని ఆయన సూచించారు.

శ్రీ టి. యస్. పట్టాభిరామన్ మాట్లాడుతూ చాగ్లా కమిషన్ యథార్థమైన విషయాలపై గాక కేవలం వూహలపైనే ఆధారపడి వ్యవహరించిందని కృష్ణమాచారి చేసిన ప్రకటనను సమర్థించారు.

తర్వాత హోంశాఖామంత్రి పండిట్ గోవింద వల్లభపంత్ చర్చకు సమాధాన మిచ్చారు.

ఈ బేరంలో కృష్ణమాచారి పాత్ర అత్యల్పమని ప్రధాని అన్నమాటలు ముమ్మాటికీ యథార్థమని, కృష్ణమాచారి వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు యథాలాపంగా ఆయనతో ఈ విషయం ప్రస్తావించడం జరిగినది తప్ప, ఆయనకు ఈ బేరం సంగతి తెలుసునని చెప్పడానికి ఆధారాలేమీ లేవని పండిట్ పంత్ అన్నారు.

తర్వాత ప్రతిపాదన ఆమోదించబడింది.

# ఈజిప్ట్ - సూడాన్ వివాదం

## ఏ నిర్ణయం చెయ్యకుండానే చర్చకు భద్రతాసంఘం సమావేశం వాయిదా

న్యూయార్క్, ఫిబ్రవరి 21—

ఈజిప్ట్-సూడాన్‌ల సరిహద్దు వివాదంపై ఏ నిర్ణయం చెయ్యకుండానే భద్రతాసంఘం నేటిరాత్రి తన చర్చను వాయిదా వేసింది.

సూడాన్‌లో ఎన్నికలు జరిగేవరకు ఈ సమస్యా పరిష్కారంపై చర్చను వాయిదా వెయ్యడానికి తాము అంగీకరించగలమన్న ఈజిప్షియన్ ప్రభుత్వ హామీని పేర్కొని, అవసరమైతే ఉభయ పక్షాలతోను, సభ్యులతోను సంప్రతించి-భద్రతా సంఘాన్ని తిరిగి సమావేశ పరచవచ్చునని భద్రతాసంఘ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ సొబొలేవ్ అన్నాడు.

దీనికిముందు సూడాన్, ఈజిప్టుల ప్రతినిధుల ప్రకటనలను గురించి యోచించుకొనడానికి జపాన్ ప్రతినిధి డాక్టర్ కోటో మట్సుదైరా సూచనపై భద్రతా సంఘం తన చర్చను ఒక గంటసేపు వాయిదా వేసింది.

తమ భూభాగంలోని పదివేల చతురపు మైళ్ల ప్రాంతంపై ఈజిప్టు దురాక్రమణ జరపనున్నదని ఆరోపిస్తూ సూడాన్ చేసిన ఫిర్యాదును విచారించడానికి భద్రతా సంఘం నేటి రాత్రి 8—12 గంటలకు (ఇండియా కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి 1—12 గంటలకు) సమావేశమైంది.

సమితిలోని ఈజిప్టు ప్రతినిధి శ్రీ ఓమర్ లెట్‌ఫీ సూడాన్ ప్రతినిధి శ్రీ యాకూబ్ ఉస్మాన్ వద్దకు సమావేశం ప్రారంభం కావడానికిముందుగా వెళ్లి సుహృద్భావ పూర్వకంగా కరచాలనం చేశాడు. ఈ దృశ్యాన్ని ఫోటోగ్రాఫర్లు ఫోటో తీశారు.

అరబ్ లీగ్ సభ్యత్వం కల రెండు అరబ్ రాజ్యాలు వివాదపడి ఈ విధంగా భద్రతా సంఘానికి రావడానికి తమకు తెలిసివున్నంతవరకు యిదే మొదలని ఉద్యోగులు అన్నారు.

ఈ సరిహద్దు సమస్యను గురించి భద్రతా సంఘంచే అధికారరీత్యా ఒక తీర్మానాన్ని ఆమోదింపజేయాలని శ్రీ ఉస్మాన్ ఆదుర్దా పడుతున్నాడని పాశ్చాత్య వర్గాలవారు అన్నారు.

సూడాన్ ప్రతినిధి శ్రీ ఉస్మాన్ ముందుగా ప్రసంగిస్తూ, భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యకుండా వారించడానికి తమ ప్రభుత్వం శాయశక్తులా కృషి చేసిందని, శాంతియుతమూ, న్యాయ సమ్మతమూ అయిన పరిష్కారానికి గల అవకాశా లన్నింటిని తాము వినియోగించి చూశామని అన్నాడు.

శ్రీ ఉస్మాన్ ఇంకా ఇలా అన్నాడు:

''ఈజిప్షియన్ సోదరులతో మేము ఎప్పుడూ స్నేహాన్నే వాంఛించినాము. ఈజిప్టు మాకు చేసిన ఉపకారాలకు కృతజ్ఞులము. కాని సూడాన్ ప్రజలు తమ స్వాతంత్ర్యం కోసం, హక్కుల కోసం ఎప్పుడూ పోరు సాగిస్తూనే వున్నారు. ఈ సంగతి ఎవరూ మరువరాదు.

''తన సరిహద్దుకు సంబంధించిన వివాదం విషయమై ఈజిప్టుతో మా ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించిన పిమ్మటనే భద్రతా సంఘానికి విజ్ఞాపన చేసింది.

''ఈజిప్షియన్ బలాలు ఉత్తర ప్రాంతంలోకి వెడుతున్నట్లు మా ప్రభుత్వానికి వార్తలు రాగానే సూడాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఈజిప్టు రాయబారిని కలుసుకొని ఈ వార్తల యాథార్థ్యాన్ని గురించి ప్రశ్నించగా అటువంటిదేదీ అసంభవమనీ, అయినా తాను దర్యాప్తు చేస్తాననీ చెప్పాడు. ఈజిప్ట్ తన సైన్యాలను పంపుతున్నదన్న వార్త నిజమైతే రెండు దేశాల స్నేహ సంబంధాలకు అది అవరోధంకాగలదనే సూడాన్ ప్రభుత్వం అభిప్రాయపడ్డది. అర్ధ శతాబ్దానికి పైగా సూడాన్ భూభాగంలోవున్న ప్రాంతాన్ని కేవలం ఉత్తర ప్రత్యుత్తరాలు ఏవో జరిగినంతలో తన ప్రభుత్వం వదులుకోవడం అసంభవమని తాత్కాలిక విదేశాంగ మంత్రి అన్నాడు. చాలా జాగ్రత్తగా పరిశీలించవలసిన విషయంలో జరుగురుగా సమాధాన మివ్వాలని ఈజిప్షియన్ ప్రభుత్వం ఆశించడం అసంభవమే కాగలదు.

''సూడానీస్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఈజిప్షియన్ రాయబారితో సమావేశం జరిపిన రెండు రోజులకు పిమ్మట కయిరోలోని సూడానీస్ రాయబారికి, సూడానీస్ ప్రధానికి ఒక సందేశం ఏకకాలమందే అందజేయబడ్డాయి. వివాదగ్రస్త ప్రాంతంలోని ప్రజలకు సిరియా, ఈజిప్టుల యూనియన్‌పై జరిగే ప్లెబిసైట్‌లో పాల్గొనే అవకాశ మివ్వడానికి తాము యోచిస్తున్నామని ఈజిప్ట్ ఈ సందేశాలలో పేర్కొన్నాయి.

''సూడాన్ సరిహద్దులు ఈనాటివి కావు. చారిత్రక ప్రసిద్ధి పొందినవి. సుమారు 60 సంవత్సరాలుగా వీటి విషయంలో ఎట్టి వివాదమూ లేదు.

''ఇది చాలా తీవ్రమైన సమస్య. సూడాన్ ఎన్నికలకు ముందు యిది సులభంగా పరిష్కారం కాజాలదు. ఈ ఎన్నికలు ఫిబ్రవరి 21 వ తేదీన ప్రారంభం కానున్నాయి. పది రోజులు జరుగుతాయి. ఇటువంటి ప్రధాన సమస్యను గురించి యోచించి, ఏ నిర్ణయమైనా చెయ్యడానికి వ్యవధి చాలదు.

''అంత్య సందేశ మిచ్చినట్టున్న ఈజిప్ట్ వైఖరి అంగీకరింపజాలదు. ఆత్మ గౌరవం గల ఏ ప్రభుత్వమూ దీనిని సహించజాలదు.

''కనుక ఉభయ దేశాల స్నేహపూర్వక సంబంధాలకు విఘాతం కలగకుండా ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని సూడాన్ ప్రభుత్వం ఆశిస్తున్నది. ఉభయ దేశాల అవశ్యకతల దృష్ట్యా యిది ఎన్నికలు పూర్తి అయ్యేవరకు వాయిదా వెయ్యవలసివుంది. ఈ సందర్భంలో న్యాయ్య సామరస్య పూర్వకమైన పరిష్కార మార్గం కుదరగలదనే సూడాన్ ప్రభుత్వం ఆశిస్తున్నది. ఉభయ దేశాల ప్రభుత్వాల మధ్య, ప్రజల మధ్య గల సంబంధాలు క్లిష్టం కాబోదనే సూడాన్ ఆశిస్తున్నది కూడా.

### ఈజిప్టు ప్రకటన

సూడాన్ ఫిర్యాదుపై తమ వైఖరిని వివరించవలసిన పరిస్థితి ఏర్పడినందుకు సంతాపాన్ని వెలిబుచ్చుతూ ఈజిప్షియన్ ప్రతినిధి శ్రీ ఓమర్ లెట్‌ఫీ ఇలా అన్నాడు:

''సూడాన్‌కు స్వాతంత్ర్యం ప్రకటించబడిన పిదప పెక్కు సమస్యలను ఈజిప్ట్, సూడాన్ అత్యంతమైన సుహృద్భావంతో పరిష్కరించుకొన్నాయి. ఇంతలోనే సూడాన్ తొందరపడి భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యడానికి నిర్ణయించుకొనడాన్ని మేము నిరసించకుండా వుండలేము. వివాద పరిష్కారానికి ఈజిప్టు చేసిన సూచనలను తిరస్కరించిన పిమ్మటనే సూడాన్ భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసింది.

''తన ఫిర్యాదులో ఈజిప్ట్ సరిహద్దు వద్ద ఈజిప్షియన్ సైన్యాలు బహుళంగా కేంద్రీకరించబడి వున్నాయని అన్నది. సరిహద్దు వద్ద రక్షక దళా లేవో కొన్ని అక్కడ శాంతిభద్రతల పరిరక్షణ కోసం వున్నవి. తప్పితే సేనలు ఏవీలేవు. అయితే ఆ ప్రాంతంలో సూడానీస్ బలాలే వున్నాయి. అవి ఒక ఈజిప్షియన్ నావను స్వాధీనం చేసుకొన్నాయి కూడా.

''సూడాన్ తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు యిది సాయుధ దురాక్రమణ కాదు. ప్రస్తుత పరిస్థితే వేరు. తన వాదం, తనవైఖరి సక్రమమైనదనే ఈజిప్ట్ రూఢిగా నమ్ముతున్నది. దీనిని బుజువు చెయ్యడానికి తగిన పత్రాలు ఈజిప్ట్ వద్ద వున్నాయి. 1899 లో ఈజిప్టుకు, బ్రిటన్‌కు మధ్య జరిగిన ఒడంబడికను గురించి ఈ సందర్భంలో పేర్కొనడం అప్రస్తుతం.

''ఈజిప్షియన్ ప్రభుత్వం సూడాన్ విషయంలో యిప్పటికీ సుహృద్భావాన్నే కలిగివున్నదనీ, ఉద్రిక్తత హెచ్చే చర్యలను తీసుకొనడానికి గాని, ప్రకటనలు చెయ్యడానికి గాని పూనుకోదనీ నేను సమితి సెక్రటరీ—జనరల్ శ్రీ హమర్ షెల్డ్‌కు తెలియజేశానని కూడా శ్రీ లెట్‌ఫీ అన్నాడు.

### నైల్‌నదిలోని నావల స్వాధీనం

నైల్ నది లోని ఒక పడవను, రెండు నావలను సూడానీస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఒక ఈజిప్షియన్ ప్రతినిధి అన్నట్లు కయిరో రేడియో నేడు ప్రకటించింది.

సూడానీస్ సరిహద్దు వద్ద ఈజిప్షియన్ బలాలు విశేషంగా కేంద్రీకరించబడివున్నట్లు సూడాన్ ఆదే పనిగా ఆరోపిస్తున్నదని, ఇప్పుడు ఈ సంఘటనతో అక్కడ సేనలు ఎక్కువగా లేవనే సంగతి రుజువవుతున్నదని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

తిరిగి నోటీసు జారీ చేయబడేవరకు ఉబుకలుంగ్‌లో కూడా వార్తా నౌకర్యాలు నిలిపివేయబడుతున్నాయని ఇండొనీషియా పరిపాలనాధికారులు తెలియజేసినట్లు బొంబాయిలోని విదేశ కమ్యూనికేషన్ల సర్వీసు డైరెక్టరు జనరల్ ప్రకటించారు.

# కాలేజీలలో షెడ్యూల్డు జాతులకు సీట్ల రిజర్వేషన్

## యూనివర్శిటీలకు ఆంధ్ర ప్రభుత్వం లేఖ

తిరుపతి, ఫిబ్రవరి 20—షెడ్యూల్డు తరగతులకు, వెనుకబడిన జాతులకు, షెడ్యూల్డు జాతులకు కాలేజీలలో సీట్లు కేటాయించడం విషయమై అభిప్రాయాలు తెలియజెయ్యవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్శిటీల అధికారులను కోరింది.

ఇప్పుడు గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీలలో, వృత్తి కళాశాలలలో క్రింది విధంగా సీట్లు రిజర్వు చెయ్యబడినట్లు ప్రభుత్వ కార్యదర్శి వ్రాసిన లేఖలో పేర్కొనబడింది:

షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులు నూటికి 15. వెనుకబడిన జాతులు నూటికి 26. ఇతరులు నూటికి 39.

యూనివర్శిటీల ఆధీనంలో వున్న కాలేజీలలోను, హాస్టళ్ళలోను పైవిధ పేర్కొన్న విధంగా సీట్లు రిజర్వు చేయించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చెయ్యబడినవని ప్రభుత్వ కార్యదర్శి లేఖలో తెలియజెయ్యబడింది. యూనివర్శిటీల అధికారులు ఈ విషయమై తమ అభిప్రాయం తెలుపవలసిందిగా లేఖలో కోరారు.

లేఖకు శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీవారు యిచ్చిన సమాధానంలో షెడ్యూల్డు తరగతులకు, షెడ్యూల్డు జాతులకు, వెనుకబడిన జాతులకు ఆచరణలో ఉచిత ప్రాధాన్య మివ్వబడుతున్నదని, రిజర్వేషన్‌లో నిర్దిష్టమైన నిర్ణయం మాత్రం చెయ్యబడలేదని పేర్కొన్నారు.

* * *

రాయలసీమలో సాంఘిక, ఆర్థిక పరిస్థితుల పరిశీలనకు శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ఒక్క సూపర్‌వైజరును, స్టాటిస్టికల్ అసిస్టెంటును, అయిదుగురు ఇన్వెస్టిగేటర్లను నియమించింది.

* * *

సైన్సుకు సంబంధించిన పరికరాలు, గ్రంథాలు కొనడానికి గాను శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీకి యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ 1957—58 సంవత్సరానికి 70 వేల రూపాయలు మంజూరు చేసింది. ఈ పద్దుకింద అయిన ఖర్చు 90 వేల రూపాయలు.

# రేడియో

(ఫిబ్రవరి 24, సోమవారం)

విజయవాడ: 387.1 మీటర్లలో ఉదయం 6-30 ఉపోద్ఘాతం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-[illegible] (న్యూ. రి); 7-45 సంగీత శిక్షణ; [illegible] (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 [illegible] 1-40 (హిం. తె. వా); 2-0 వీణ: నిలయవిద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 2-40 వీణ: నిలయవిద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు—కథావీధి-సామెతలు: పులిసిమూరి వాత పెట్టుకొన్నట్లు—ప్రసంగం; బృందగానం; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషాలేమిటి? జానపద గేయం; చిన్నచిన్న పిటి పాటలు ప్రశ్నోత్తరాలు; ప్రసంగం; మాతన వ్యవసాయ పద్ధతులు—చెరుకుసాగు: పిరు, ఎరువులు, పురుగులు తెగుళ్ళు—ప్రసంగం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—యాత్రాస్థలాలు: వాగాప్పుపకొంత రూపకం — రచన, నిర్వహణ: త్రిపురనేని గోపీచంద్; 7-30 విద్యార్థులు, జాతీయ పైనికదళము—ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే); 7-40 (న్యూ. రి); 7-45 పిలకలపూడి వెంకటేశ్వరశర్మ: గాత్రం, టి. కేశవులు: వయొలిన్, కె. హనుమంతరావు: మృదంగం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 (రి); 9-45 గంగావతరణం—హరికథా కాలక్షేపం: ప్రయాగ సంగమేశ్వరశాస్త్రి; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉదయం 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 వి. ఎన్. ఎ. సౌందరరాజన్: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 (న్యూ. రి); 6-15 టి. ఆర్. నాగేంద్రన్; 6-45 ఎ. మీనాక్షి; 7-50 (రి); 8-30 టి. ఎస్. వీరరాఘవన్ టి. ఎస్. వేదాంతం; 9-15 హిందీపాఠం; 9-30 ఆ. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, ఎస్. వి.

(మిగతా 6 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

ఎస్. నారాయణన్: మృదంగం; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా); 7-15 (రి) 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 2-40 వీణ: నిలయవిద్వాంసుడు (విజయవాడనుండిరిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు: సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 విద్యార్థులు, జాతీయ సైనికదళము — ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే); 7-40 (న్యూ. రి); 9-0 (ఆం. వా); 9-15 రాజసన్యాసి: నాటిక—రచన: జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 405.4 మీటర్లలో ఉదయం 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 పాండురంగ్ పరాటే: సితార్; 8-0 (ఆం. హిం. వా); 8-30 కర్ణాటక సంగీతపాఠం; 8-45 అంబాదాస్ ఆప్టే: ఖయాల్; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 2-40 (రి); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ - విజయవాడ రిలే; 7-0 (తె. వా), 7-15 గ్రామసీమ-విజయవాడ రిలే; 7-30 విద్యార్థులు, జాతీయ సైనికదళం—ప్రసంగం; 7-40 (రి); 7-45 (న్యూ. రి); 8-45 (రి); 9-0 (ఆం. ఉ. వా); 9-30 (రి); 9-45 పాండురంగ్ పరాటే: సితార్; 10-30 ప్రసార సమాప్తి.


ఆంధ్ర ప్రదేశ్ పశు ప్రదర్శనము

వ్యవసాయక, పారిశ్రామిక, కోళ్ళ ప్రదర్శనములు
(ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధి శాఖవారి యాజమాన్యమున)
1958 మార్చి 22 నుండి 25 వ తేదీ వరకు
విజయవాడ పశువుల ఆస్పత్రికి ఎదురుగానున్న
పి. డబ్ల్యు. డి. మైదానములో జరుపబడును.

ప్రదర్శింపబడు పశువులకు, కోళ్లకు రైల్వే కన్సెషన్లు గలవు. ప్రదర్శనములో పాల్గొన దలచినవారు, ప్రదర్శన ఆవరణలో షాపులు పెట్ట దలచినవారు ఈ క్రింది వ్రాసి తెలుసుకోవచ్చును. కార్యదర్శి,
ఆంధ్ర ప్రదేశ్ పశు ప్రదర్శన కమిటీ, విజయవాడ-2.

డోరిక్ స్టూడెంట్స్ కలాలకు చిరకాలం మనేటే డోరిక్ పాళీలు అమర్చబడతాయి. తయారీలో ఎటువంటి లోపం వుండదని గ్యారంటీ ఇవ్వబడును—డోరిక్ కలాల ఖరీదు ఎక్కువ కాదు. ప్రతి తండ్రి తన కుమారుడికి ఒక డోరిక్ కలం కొని ఇవ్వగల తాహతు కలిగివుంటాడు.

DORIC PRODUCTS
HORNBY ROAD, BOMBAY 1

వేసులుబాటుకు, సమర్థంగా పనిచేయ డానికి వీలైన నిర్మాణం

ప్రభాత్ ప్రెషర్ కుకింగ్ స్టౌలు, స్టోర్ లాంప్‌లు, గ్యాస్‌లైటు లాంప్‌లు, గ్యాస్ హాట్లు ఇండియాలో అన్నింటికంటె ముందుగా 1928 లోనే ఉత్పత్తి చేయబడినవి....

వీనాటి తర్వాత ఎనాటి అరుగుతున్న అభివృద్ధితో నేకు చాలా అవే శ్రేష్ఠతరమైనవి....

ప్రభాత్ (స్టౌవ్ & లాంప్) ప్రొడక్ట్స్ కం. ప్రైవేట్ లిమిటెడ్.
నోబుల్ ఛేంబర్స్, పార్సీ బజార్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి-1

# ‘ప్రజా స్వామ్యం పట్ల విశ్వాసంతో కృషి చెయ్యాలి’

## పంచాయితీలశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారి ప్రబోధం

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి 16—పంచాయితీశాఖ మంత్రులు శ్రీ జె. వి. నరసింగరావుగారు నిన్న ఖమ్మం జిల్లా పంచాయితీ సమితి రెండవ నాటి ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యం సుస్థిరం కావడానికి ఈ పంచాయితీలు గట్టి పునాదులపై స్థాపించబడాలనీ, అందుకు రాజ్యాంగ విహితమైన అంశమని చెప్పారు. ఇప్పటికన్నా ఎక్కువ అధికారాలు వీటికి ఇవ్వబడగలవనీ, ఆ అధికారాలు గల స్వతంత్ర సంస్థలుగా పనిచేయ్యాలని తెలిపారు. గ్రామ పంచాయితీలు ప్రజాస్వామ్యంలో సంపూర్ణ విశ్వాసంతో పరిపాలన సాగించాలని, మంత్రి ప్రబోధించారు. గ్రామ పంచాయితీల, వాటి ఎన్నికల కక్షలకు కారణమవుతున్నవన్న అంశాలను, అపోహలను నమ్మి, పంచాయితీలో వద్దని అనుకోవడం భావ్యం కాదన్నారు. ఆయన తన ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు:

"మన దేశంలో నవ సమాజ స్థాపననిమిత్తం ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసముంచి, ప్రక్కమంగా యువ పనిచేసే అవకాశాలు కల్పించాలి. భవనం నిర్మించుకో దలుచుకున్నప్పుడు గట్టి నేల చూసుకొని పునాదిని ఏ విధంగా నిర్మించి ఉన్నటువంటిదో, అలాగే ప్రజాస్వామ్య సమాజవాద సిద్ధాంతాలను సార్థకం చేసుకోవడానికి మనం కృషి చెయ్యాలి."

ప్రజా నాయకులలో నియంతృత్వ మనస్తత్వం ప్రబలితే పాల - నిరంకుశ ప్రభుత్వ మేర్పడే ప్రమాదముందని, ప్రజలు భావిస్తారని అంటూ బాధ్యతలు గమనించి పని చేయాలన్నారు.

గ్రామాలలో చిన్న నీటి వనరుల మరమ్మత్తులు, మొదలైన సౌకర్యాలు కలుగజేయడానికి, పంచాయితీలు ముందుకు రావాలన్నారు. తీరిక సమయాలలో గ్రామాలలో ప్రభుదానాలు మొదలైన వాటిని ప్రోత్సహించవలసిన నెరవేర్పు కోరారు. గ్రామస్థులు వ్యక్తి బాధ్యతనీ విధిని, సమష్టి బాధ్యతలను, సమష్టి క్షేమాన్ని అభివృద్ధిని గుర్తించాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు సంపూర్ణంగా అలవాటు పడాలని కూడా అన్నారు.

శాసన సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రసంగిస్తూ, గ్రామ పంచాయితీలలో స్త్రీలకు ఎక్కువగా ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. శ్రీ పెండ్యాల సత్యనారాయణరావు కృతజ్ఞతావందనాలతో సభా కార్యక్రమాలు ముగిసినవి.

# లక్ష రూపాయల బట్టల విక్రయం

## మోరిలో జరిగిన సప్తాహంలో

మోరి, ఫిబ్రవరి 18— మోరి చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యాన చేనేత సప్తాహం మోరిలో జరుపబడింది. పురవీధులలో మేళతాళాలతో ఊరేగింపు జరిగింది. సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ కుందెం సత్యనారాయణ మూర్తిగారు జాతీయ పతాక ప్రతిష్ఠ చేశారు. శ్రీ ... మహాలక్ష్మి ప్రసాద్‌గారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. కో-ఆపరేటివ్ సొసైటీల సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. వి. పాండురంగారావుగారు (అమలాపురం) వారోత్సవ ప్రాధాన్యంగురించి ప్రసంగంలో వివరించారు. శ్రీయుతులు పోలిసెట్టి వెంకటస్వామి, చింతా సూర్యప్రకాశరావు, కటకం వెంకటరత్నం, వతి అండ్ కో ప్రొప్రయిటర్ ... గారులు ప్రసంగించారు. ఈ వారం రోజులూ రూపాయికి బేడ వంతున రిబేట్ ఇవ్వడంవల్ల లక్ష రూపాయల చేనేత వస్త్రాలు విక్రయించబడ్డాయి.

# సాంబమూర్తిగారికి

## ఢిల్లీ ఆంధ్రుల జోహార్లు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 15—ఢిల్లీలోని ఆంధ్ర సంఘం, కరోల్ బాగ్ శాఖ వారు ఇటీవల కరోల్ బాగ్ ఆంధ్ర పాఠశాలలో బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపం ప్రకటించే నిమిత్తం సభ చేశారు.

సభకు డాక్టర్ భాగవతుల విశ్వనాథ్‌గారు అధ్యక్షత వహించారు.

సాంబమూర్తిగారు విజయనగరం కళాశాలలో పనిచేస్తున్న నాటి నుంచి తనకు వారితో సన్నిహిత సంబంధం వున్నదని విశ్వనాథ్‌గారు చెప్పారు. వారి జీవిత విశేషాలను కొన్ని తెలియజేశారు. వారి సేవాకృషిని శ్లాఘించారు.

సాంబమూర్తిగారు సత్యాగ్రహ సమరంలోను, ఇతర కార్యక్రమాలలోను వహించిన అపూర్వ పాత్రను గూర్చి ఇక్కడి ఆంధ్ర ప్రముఖులు ప్రశంసించారు.

సభారంభంలో శ్రీ లక్కావజ్ఝల సుబ్రహ్మణ్య శర్మగారు సాంబమూర్తిగారి నాయకత్వ ప్రతిభ, సేవానిరతులను పొగడుతూ కొన్ని పద్యాలు చదివారు.

సభాసదులు క్రింది సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు:

"శ్రీ బులుసు సాంబమూర్తిగారు భారతదేశ సేవలోను, తద్వారా ఆంధ్రమాతా సేవలోను అవిరళమైన శక్తియుక్తులు ప్రదర్శించి కీర్తిశేషులన్న విషయాన్ని సార్థకం చేసుకున్నారు. శారీరకంగా వారు మన మధ్య లేకపోవడం తీరని లోటైనప్పటికీ వారి స్మృతి ఆంధ్రులకు చిరస్మరణీయం. సాంబమూర్తిగారి సన్నిహిత బంధువులకు ఈ సభ ఢిల్లీలోని ఆంధ్రుల తరపున సంతాపాన్ని తెలియజేస్తున్నది. వారి ఆత్మకు శాంతి కలుగుగాక!"

బ్రిటిష్ యుద్ధ కార్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగు డైరెక్టరు మేజరు జనరల్ ఎల్. ఎన్. ... ఫిబ్రవరి 21 వ తేదీ ఉదయం ఢిల్లీ చేరుకుంటారు.

# కడపలో వివిధ ప్రజాసంస్థల కార్యక్రమాలు

## గవర్నర్ సతీమణి శ్రీమతి లలితా సచార్ పరిశీలన

కడప, ఫిబ్రవరి 16—గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ సతీమణి శ్రీమతి లలితా సచార్ తన సిబ్బంది, కడప తహసీల్దార్ శ్రీ టి. కుప్పుస్వామి గారు వెంటరాగా పట్టణంలో అంధబాలబాలికల పాఠశాల, ముస్లిం అనాథపిల్లల శరణాలయం, అంబర్ చరఖా కార్యాలయం, మహిళాసమాజం గిల్డ్ ఆఫ్ సర్వీస్, రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచి కార్యాలయం, స్త్రీజనాభ్యుదయ శిశు సంరక్షణ కేంద్రం చూచారు.

మహిళా సమాజ సభ్యులు, కార్యదర్శి శ్రీమతి యస్. నాగరాజన్ గవర్నర్ సతీమణిని పూలమాలలతో సత్కరించి సమాజ కార్యక్రమం తెలియజేశారు. మహిళా సమాజ సభ్యురాండ్రు అనాథ స్త్రీలపట్ల అనాథ పిల్లలపట్ల ఎక్కువ శ్రద్ధచూపి, వారి క్షేమ సమాచారములు విచారించి, వారికి జీవనోపాధి కల్పించే మార్గాల్ని అన్వేషించాలని, సభ్యురాండ్రు సేవాభావం అలవరచుకోవాలని సూచించారు.

ముస్లిం అనాథ బాలుర శరణాలయానికి వెళ్లి వారి స్థితిగతులను విచారించి, శరణాలయానికి వందరూపాయలు బహూకరించారు. అంధబాలబాలికలపాఠశాలకు వెళ్లి వారితో ముచ్చటించి, వారు చేసే పనులను పరిశీలించి, వారి పాఠశాలకు రు.50—లు బహూకరించారు.

అంబర్ చరఖా కార్యాలయానికి వెళ్లగానే జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. బాలయ్యశెట్టిగారు ఆహ్వానించి చరఖా కార్యకలాపాలను తెలిపారు. స్త్రీ జనాభ్యుదయ శాఖ పరిపాలకురాలు శ్రీమతి శేషు శ్రీరంగం గారు శ్రీమతి లలితా సచార్‌ను ఆహ్వానించి తమ కార్యక్రమాన్ని నివేదించారు. శ్రీమతి సచార్ వారందరికీ మంచి సలహాలు ఇచ్చారు. (మ. ఏ.)

# సి. ఆర్. రామలింగారెడ్డి కళాశాల వార్షికోత్సవం

## శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్ అధ్యక్షతను

ఏలూరు, ఫిబ్రవరి 15—"కాలాన్ని మీరు వ్యర్థం చేస్తే కాలం మిమ్ము వ్యర్థపరుస్తుంది. పోగొట్టుకున్న కాలం తిరిగి రాదు అనే సత్యాన్ని మీరెల్లప్పుడు దృష్టిలో పెట్టుకోవాలి. జీవిత మెవ్వరికిని పూలపాన్పు కాదు. సంఘానికి, దేశానికి మేలు కలగాలంటే ఒక ఆశయంతో కష్టపడి పనిచేయాలి." అని నిన్న సాయంకాలం స్థానిక సర్ సి. రామలింగారెడ్డి కళాశాల వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గారు వచించారు.

సభకు పురజనులు, విద్యార్థులు చాలా మంది హాజరయ్యారు. కళాశాలకు రాగానే శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌గారికి, ఆయన సతీమణికి, కళాశాల పాలకవర్గం తరపున, కరస్పాండెంట్ శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ, ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యంగార్లు స్వాగతమిచ్చారు.

శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌గారిని, ప్రొఫెసర్ జి. గోపాలరావుగారిని సభకు పరిచయం చేస్తూ ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యంగారిలా చెప్పారు:

"శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గారిని ఎరుగనివారంటూ మన జిల్లాలో కాదు మన ఆంధ్రప్రదేశ్‌లోనే వుండరు. సర్కారు జిల్లాలలో పేరెన్నికగన్న శ్రీమంత కుటుంబం ముళ్లపూడి వారిది. స్వగ్రామమైన తణుకులో ఆసుపత్రి నిర్మాణానికి 11 లక్షలు, సాంస్కృతిక కళాశాల నిర్మాణానికి 10 లక్షలు విరాళమిచ్చారు. శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌గారు నిరాడంబరులు వారి సతీమణిని విద్యార్థులకు బహుమతులు పంచిపెట్ట వలసినదని, శ్రీ గోపాలరావుగారిని వుపన్యసించవలసినదని కోరుతున్నాను."

తరువాత ప్రిన్సిపాల్ కళాశాల నివేదిక, కళాశాల వివిధ విద్యార్థి సంఘాల కార్యదర్శులు తమతమ సంఘాల నివేదికలు చదివి వినిపించారు.

శ్రీ ఎం. రాజాగారు కళాశాల నుంచి వెళుతున్న విద్యార్థులకు వీడ్కోలు సందేశమిచ్చారు. విద్యార్థుల తరపున శ్రీ కె. శేషయ్యగారు సముచిత రీతిని సమాధానమిచ్చారు.

తరువాత ప్రొఫెసర్ జి. గోపాలరావుగారు విద్యార్థులకు సందేశమిచ్చారు.

అధ్యక్షులు శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌గారు మాట్లాడుతూ, తమ సతీమణికి, తమకు చూపిన ఆదర సత్కారాలకు వందనాలర్పించారు. ఆయన తన ప్రసంగంలో, "ఈ కళాశాలాభివృద్ధిని గురించి విని నాకు చాలా సంతోషమైంది. గొప్ప విద్యావేత్తలని ప్రసిద్ధి పొందిన సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి పేరిట కళాశాలను స్థాపించి పని చేస్తుండడం చాలా ఆనందించతగిన విషయం. విద్యార్థులు ఈ కళాశాల పేరుకు తగినట్లుగా సత్ప్రవర్తనతో పెద్దలపట్ల వినయ విధేయతలతో మెలగి విద్యాబుద్ధుల నార్జించి, కళాశాలకు పంపిన మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి జయం పొందుతారని ఆశిస్తూ మీ సెలవు గైకొనుచున్నాను" అన్నారు.

తరువాత శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్ సతీమణి ఆట, పాటల పోటీలలో పుణీర్లు విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టారు.

ప్రిన్సిపాల్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# కవుతరం బాలబాలికల సేవా కార్యక్రమం

కవుతరం, ఫిబ్రవరి 17—శ్రీ కానూరి దామోదరయ్య బోర్డు హైస్కూలు వుపాధ్యాయుల ఆధ్వర్యాన ఇరుగు పొరుగుల బాలబాలికలు "సోషల్ సర్వీసు" పేరిట శ్రీ అన్నే వీరభద్రయ్య గారి ... పొలంలో 14, 15, 16 తేదీలలో ప్రతి రోజూ వుదయం 8—30 గంటల నుంచి 12—30 గంటలవరకు మినప తీత కొనసాగించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కాట్రగడ్డ రామారావు, శ్రీ డి. దేవదానం, శ్రీ ఎన్. పర్వతీశం, శ్రీ బండా లక్ష్మణరావుగార్లు, 74 మంది విద్యార్థులు, 11 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

తిరుపతిలో ఇటీవల జరిగిన శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ రోలింగ్‌కప్పు పోటీలో విజయం పొందిన జట్టు

# సమష్టి సంక్షేమ కాంక్షతో గ్రామాల స్వయం పోషకత్వం

## కడపజిల్లా పర్యటనలో శ్రీ కె. వైద్యనాథన్ ప్రచారం

కడప, ఫిబ్రవరి 7—ఖాదీ గ్రామ పరిశ్రమ కమిషన్ స్పెషల్ డైరెక్టర్ శ్రీ కె. వైద్యనాథన్ 14 వ తేదీన కడపకు వచ్చారు. కడపజిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ వాగిరెడ్డి సుబ్బారెడ్డిగారు, ఆనందాశ్రమవాసి శ్రీ వి. వీరబ్రహ్మం గారు ముందుగా వారు స్వాగతమిచ్చారు. దానంగా ఇవ్వబడిన గ్రామాల అభివృద్ధికి పరిశీలించే నిమిత్తం ఈయన వచ్చారు.

సాయంకాలం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కార్యకర్తల సమావేశంలో శ్రీ వైద్యనాథన్ ఉపన్యసిస్తూ భూదాన కార్యకర్తల బాధ్యతలు, కర్తవ్యం గురించి చెప్పారు. జిల్లాలో ఎక్కువగా గ్రామదానాలు లభించిన బద్వేలు తాలూకాలో పర్యటన చేయుటకు వచ్చానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సంచాలక్ శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డిగారు, శ్రీ వి. వీరబ్రహ్మం గారు శ్రీ వైద్యనాథన్ వెంట బద్వేలు తాలూకా పర్యటనకు వెళ్లారు.

మరునాడు బద్వేలు తాలూకా రూపరంపేట గ్రామమునకు వెళ్లి, అక్కడి ప్రజలతో కలిసి, గ్రామ పరిస్థితులు స్వయంగా తెలుసుకొని, అక్కడ తోళ్ల పరిశ్రమలకు కావలసిన వసతులను గురించి వారు తెలుసుకున్నారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో శ్రీ వైద్యనాథన్, శ్రీ ప్రభాకర్‌జీ గ్రామస్థుల నుద్దేశించి సర్వోదయ సిద్ధాంతాలను, గ్రామదాన విషయాలను, ప్రజలు అనుసరించవలసిన ... గురించి మాట్లాడారు. గ్రామం స్వయంపోషకంగా వుండుటకు, గ్రామస్థులెల్లరు పాటుపడాలని, అన్యోన్యత పెంపొందించుకోవాలని తెలిపారు.

16 వ తేదీన గ్రామదానంగా లభించిన పుత్తాయపల్లె వెళ్లి, ఆ గ్రామంలోని కార్యకర్తలతో పరిచయం కలుగజేసుకొని, గ్రామ ప్రజలతో ప్రసంగిస్తూ, తోళ్ల పరిశ్రమను తమ గ్రామంలో అభివృద్ధి చేసుకొనవని, గ్రామంలో పండిన పంటలను నిలువచేసుకొను పద్ధతులను గురించి చెప్పారు.

తరువాత వెరుపల్లె, గ్రామదాన గ్రామము చింతలపల్లె గ్రామాలను దర్శించారు. అక్కడ గొప్ప సభను ఏర్పాటు చేశారు. గ్రామదాన ఉద్దేశ్యాలను, గ్రామంలోని ప్రజలు నడుచుకొను రీతిని, అన్యోన్యతను, గ్రామ అభివృద్ధిని ఇతర విషయాలను తెలియజెప్పారు.

సాయంకాలం శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి మఠం చేరుకొన్నారు ఆ నాడు శివరాత్రి యగుటచే శ్రీ బ్రహ్మంగారి మఠంలో పది వేలకు పైగా ప్రజలు చేరారు. శ్రీయుతులు వైద్యనాథన్, వీరబ్రహ్మం, ప్రభాకర్‌జీ, రామలింగారెడ్డిగార్లకు ఘనమైన సన్మానం జరిగింది. ప్రజల గురుతర బాధ్యతలను గురించి, గ్రామ పరిశ్రమల అభివృద్ధిని గురించి, గ్రామాల స్వయం పోషకత్వమును గురించి తెలియజేశారు. శ్రీ పోతులూరి ఆచారిగారు, బొమ్మ పోలిరెడ్డిగారు, ఓ. ఓబులరెడ్డిగారు, ఖాదీ పరిశ్రమల డైరెక్టర్ వైద్యనాథన్ గారితో చాలా విషయాలను చర్చించారు.

ఈ రోజు ఉదయం కడప తాలూకాలో గ్రామదానములైన గ్రామాలు, గూడూరు, పసుపులవాండ్లపల్లె, ఏచ్చాపురం గ్రామాలను దర్శించారు. గ్రామ ప్రజలతో, గ్రామదానముగా లభించిన గ్రామాలలో ప్రజలు నడుచుకొనవలసిన తీరు, ఖాదీ పరిశ్రమ, కుటీర పరిశ్రమ, గ్రామ స్వయంపోషకత్వం గురించి తెలియజేశారు. ప్రజలు కష్టపడి అధికోత్పత్తి సాధించి, దేశ కల్యాణానికి తోడ్పడాలని, గ్రామాలను ఆదర్శగ్రామాలుగా తీర్చి దిద్దాలన్నారు. అన్నిటికంటె ముఖ్యంగా సామరస్యం, అన్యోన్యత పెంపొందించుకోవాలని గ్రామ ప్రజలు తృప్తులై వుండుటకు గ్రామాలను స్వయం పోషకంగా జెయ్యాలని చెప్పారు.

శ్రీ వైద్యనాథన్, ప్రభాకర్‌జీ లకు, జిల్లా కార్యకర్తలు శ్రీ ఠంతు గోపాల్, వెలిచల వీరయ్య, జి. సుబ్బన్నగార్లు జిల్లా పర్యటనలో సాయపడి పర్యటన జయప్రదంగావించారు.

కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు ఈ వారం మొదట్లో ఢిల్లీలో సమావేశమై 1958—59 లో 30 కేంద్ర గిడ్డంగులు ప్రారంభించడానికి ఒక కార్యక్రమాన్ని ఆమోదించింది.

# తెలుగునాడు

## నెల్లూరు

నెల్లూరు మునిసిపల్ వుద్యోగుల సంఘం యాజమాన్యం క్రింద నెలకొల్పబడిన రిక్రియేషన్ క్లబ్‌కు చెయిర్మన్ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి జనాబ్ మహబూబ్‌ఖాన్ (వైస్ చెయిర్మన్) గారు అధ్యక్షత వహించారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. నరసింహారావుగారు సభ్యులకు స్వాగతం చెప్పినపిదప కార్యదర్శి శ్రీ సి. హెచ్. రమణయ్యగారు 1919 వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ సంఘం చరిత్ర తెలియజేశారు.

* * * *

నెల్లూరు రైల్‌స్టేషన్‌లో కొత్తగా నిర్మించబడిన మార్గానిక విజవాడ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ సి. వి. బి. మీనన్ ప్రారంభోత్సవం చేశారు.

* * * *

చిన్న మొత్తాల పొదుపు వుద్యమ వక్తం ప్రారంభోత్సవ సందర్భంలో శనివారం సాయంత్రం పురమందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీ మొహిబుల్లాగారి అధ్యక్షత క్రింద బహిరంగసభ జరిగింది. ప్రముఖ న్యాయవాది శ్రీ ఒప్పేటి విశ్వనాథరావు, ట్రెయినింగ్ కాలేజి అధ్యాపకుడు శ్రీ డి. వీరభద్రరావు, వి. ఆర్. కాలేజి అధ్యాపకుడు శ్రీ ఎం. వి. నారాయణరావుగార్లు, శ్రీమతి డాక్టర్ ముంతాజ్ ఈ వుద్యమ ప్రాముఖ్యాన్ని, దీనికి ప్రజల తోడ్పాటు అవశ్యకతను గూర్చి మాట్లాడారు. శ్రీ మొహిబుల్లాగారు ఈ జిల్లా వాటా 60 లక్షలకుగాను ఇంతవరకూ 12.5 లక్షలు మాత్రమే వసూలైనదని, ఇకనైనా తోడ్పడవలెనని విజ్ఞప్తి చేశారు.

## గుడివాడ

గుడివాడ కళాశాల ప్రాచ్యభాషా సమితి యాజమాన్యాన ఏర్పాటు చేయబడిన సాహిత్య సమారాధనలో సంస్కృతాంధ్రాంగ్ల హిందీ సాహిత్య చరిత్రలను గూర్చి ఉపన్యాసాలివ్వబడినవి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎన్. త్యాగరాజుగారు ఉత్సవమును ప్రారంభించారు. పఠకవిద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక విద్వత్ప్రముఖులు పెక్కుమంది వచ్చారు.

శ్రీ త్యాగరాజుగారు ప్రారంభం చేసిన ఈ సాహిత్య సమారాధనలో తొలుత ఆంధ్ర సలంద ప్రాచ్యకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సర్వా వెంకటశేషయ్యగారు సంస్కృత సాహిత్య చరిత్రమున, వైదిక యుగమున ప్రథమ ఖండమును గూర్చి, గుడివాడ కళాశాల ప్రాచ్యభాషా శాఖాధ్యక్షులు శ్రీ యర్రోజు మాధవాచార్యులుగారు ఆంధ్ర సాహిత్య చరిత్రమున ప్రాఙ్నన్నయ నన్నయ యుగములను గూర్చి, ఆంగ్లోపన్యాసకులు శ్రీ గోపరాజు సాంబశివరావుగారు ఆంగ్ల సాహిత్య చరిత్రమున ఛాసర్ యుగము రినైజాన్సు గూర్చి, మున్సిపల్ హైస్కూలు హిందీ పండితులు శ్రీ పొట్లూరి శ్రీమన్నారాయణగారు హిందీ సాహిత్య చరిత్రమున వీరగాథా కాలమును గూర్చి ఉపన్యసించారు.

# పాలకొల్లులో చక్కెర ఫ్యాక్టరీ స్థాపన

## ఈ నెలాఖరులో నిధి వసూలు పూర్తికాగల అవకాశం

పాలకొల్లు, ఫిబ్రవరి 18—పాలకొల్లులో నిర్మించబోయే సహకార పంచదార ఫ్యాక్టరీ వాటాదారుల సమావేశం శ్రీ అద్దేపల్లి సింగిరాజు గారి స్వగృహంలో జరిగింది.

ప్రభుత్వం నిర్ణయించిన ఎనిమిది లక్షల షేరు ధనం నిమిత్తం ఇప్పటికి ఏడు లక్షల ఆరువేలు వసూలైంది. ఇక లక్ష రూపాయలలోపు వసూలు కావలసి వున్నది. అందువలన ఈ నెలాఖరులోగా ఎనిమిది లక్షలకు లోటు పూర్తి చేయుటకు పెద్దలు సమాలోచనలు జరిపారు.

నిన్నటి సమావేశంలో శాసన సభ్యులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీయుతులు బోళ్ల వెంకటసుబ్బారావు, దాట్ల బలరామరాజు, గాదె వెంకటాచార్యులు, బొండాడ వెంకటరాజు గుప్త, డాక్టర్ ఆచంట పెదగోపాలం, కంబంపాటి ప్రసాద్, వేగేశ్న సూర్యనారాయణరాజు జమీందార్‌గార్లు, ఇతర పెద్దలు తాలూకాలోని రైతులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో నిర్మింపబోవు మిగతా పంచదార మిల్లులతో సమానంగా పాలకొల్లు ఫ్యాక్టరీకి యంత్రాలకు ఆర్డర్ ఇవ్వడానికి శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (ఎం. ఎల్. ఏ.) ఆంధ్ర ప్రభుత్వంతో సంప్రదించుటకు ఈ వారంలో హైదరాబాద్ వెళుతున్నారు.

షేరు ధనం వసూళ్లలో కో-ఆపరేటివ్ రిజిష్ట్రార్ శ్రీ అనంతరామన్ వారి కృషి చేస్తున్నారు. (మ. ఏ.)

## పెనుగొండ

మార్టేరుకు రెండు మైళ్ల దూరాన గల పెనుగొండలో వెండి, బంగారం వర్తకులు స్థానిక వర్తక ప్రముఖులు శ్రీ మూలి వెంకటసుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను సమావేశమై శ్రీయుతులు మూలి కృష్ణమూర్తిగారిని అధ్యక్షులుగను, తుమ్మలపల్లి మాణిక్యాలరావుగారికి ఉపాధ్యక్షులుగను, రామోజు చంద్రయ్యగారిని కార్యదర్శిగాను ఎన్నుకున్నారు. ఈ సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికంగా విధించిన పన్ను విషయమై స్థానిక శాసన సభ్యులు శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారికి ఒక మహజరును సమర్పించింది.

## తాడికొండ

తాడికొండలోని శ్రీ గిరేశ్వరస్వామి ఆలయంలో డాక్టర్ శ్రీ బొడ్డపల్లి వెంకటేశ్వర శర్మగారి ఆధిపత్యాన ఇటీవల సంగీత విద్వాన్ పురాణం పురుషోత్తమ శాస్త్రిగారి పాట కచ్చేరి జరిగింది. ప్రక్క వాయిద్యాలు: ఫిడేలు: శ్రీ వెంపటి రామాంజనేయులు, శ్రీ అచ్యుతుని వెంకటేశ్వరరావు, మృదంగం: శ్రీ అవ్వారి విశ్వనాథం. పుర పెద్దలు, అనేకమంది వుద్యోగస్థులు, స్థానిక గాయకులు సభకు వచ్చారు. శ్రోతలను ఆనందింపజేసిన శ్రీ శాస్త్రిగారిని, వారి బృందమును స్థానిక దేవాలయాల మేనేజింగు ట్రస్టీ శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి (బి. ఏ.) ఉచితరీతిని సత్కరించి పురజనుల తరపున వందనము అర్పించారు.

## టేకిసెట్టిపాలెం

మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తిగారి అస్తమయానికి విచారసూచనగా టేకిసెట్టిపాలెంలో దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి. ... తాలూకాకు చెందిన ఒక ప్రధాన వర్తక కేంద్రం. గుడిమెళ్లంక మండల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వలవల గంగాధరరావుగారి అధ్యక్షతను మధ్యాహ్నం బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు కటికిరెడ్డి వెంకటేశ్వరరావు, కొర్లపాటి రామారావు, ముద్దల ఆదినారాయణగార్లు శ్రీ సాంబమూర్తి త్యాగమూర్తి అని ప్రశంసించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ వలవల గంగాధరరావుగారు శ్రీ సాంబమూర్తిగారి మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని అందజేయగోరుతూ తీర్మానాన్ని ప్రతిపాదించారు. అది ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. టేకిసెట్టిపాలెం వర్తక రైతు సంఘం దీనిని నిర్వహించింది.

## హత్యరాల

మహాశివరాత్రి నాడు కడప జిల్లా కలెక్టరు శ్రీ ఎ. రామచంద్రారెడ్డిగారు హత్యరాలలో "స్థానిక ఆరోగ్యశాఖ" వారు ఏర్పాటు గావించిన "నీళ్లట్యాంక్"కు ప్రారంభోత్సవం చేశారు. ఆరోగ్య శాఖవారు ఆరోగ్య ప్రదర్శన శాలలు ఏర్పాటు చేశారు.

* * * *

బాహుదానది తీరమైన పరశురామ క్షేత్రమందు శ్రీ త్రేతేశ్వరస్వామి మహాశివరాత్రి వుత్సవం రాజంపేట సమీపంలోని హత్యరాలయందు 16 వ తేదీ నుంచి 18 వరకు జరిగినది. ఈ సంవత్సరం అమావాస్య రథోత్సవం రోజు 30 వేలకు పైగా బాహుదానదియందు స్నానమాచరించారు.

## తిరుపతి

తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉద్యోగుల నాటక సంఘం ఆధ్వర్యాన "పెండ్లి 'పి'" నాటకం ప్రదర్శించారు. యూనివర్సిటీ ఆఫీసు సూపరింటెండెంటు శ్రీ యస్. నరసింహారావు గారి కుమార్తె, కుమారి రమణకుమారిచే ఈ నాటకం రచింపబడినది. యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ యస్. గోవిందరాజులునాయుడు, రిజిస్ట్రారు శ్రీ యం. రామానుజరావునాయుడు గార్లు కూడా నాటక ప్రదర్శనం తిలకించారు.

## రేపల్లె

రేపల్లె రైలుపేటలో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి ఏర్పాటు చెయ్యబడింది. డివిజనల్ ఇంజనీర్ (టెలిగ్రాఫ్ కర్నూలు) ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ శ్రీ కొత్తమాసు వీరభద్రయ్యగారు అధ్యక్షత వహించారు. ఆర్. సుబ్బయ్య పంతులు గారు, శ్రీ గొల్లపూడి విజయ రామయ్యగారు (పురపాలక సంఘం అధ్యక్షులు) మాట్లాడారు.

## శ్రీ సూరిబాబుగారిని సన్మానించడానికి కమిటీ నియామకం

తెనాలి, ఫిబ్రవరి 18—సుప్రసిద్ధ నటుడు, గాయకుడు శ్రీ పి. సూరిబాబుగారికి సన్మానం చెయ్యడానికి శ్రీ మాదల వెద్ది నాగభూషణంగారు అధ్యక్షులుగా, శ్రీ రాచాబత్తుని భానాటుపిగారు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ద్వారం కాళిదాసుగారు కన్వీనరుగా మరికొందరు పుర ప్రముఖులతో ఒక కమిటీ ఏర్పడింది. సన్మానం మార్చి 1 వ తేదీన జరుగుతుందట.

# ‘చేనేత బట్టలను స్థానిక సంస్థలు ప్రోత్సహించాలి’

## పొందూరు సభలో సూచన

శ్రీకాకుళం, ఫిబ్రవరి 14—పొందూరు గ్రామంలో నిన్న శ్రీ సాంబాబా పెటీ-ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొం. కోవారి అధ్వర్యాన శ్రీ పి. సూర్యనారాయణ (ఎం.ఎల్.ఏ.) గారు చేనేత సప్తాహంకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ పాలిసెట్టి సూర్యంగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వడగా వెంకటరావుగారు పరిచయ వాక్యాలు పలికారు.

సొసైటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ నారాయణ శర్మగారు సదస్యులకు స్వాగతం చెబుతూ ఇప్పుడు ఈ సొసైటీ 15,000 రూపాయల లాభంతో నడుపబడుతున్నదని, ఇప్పుడు చేనేత పారిశ్రామికులకు ఒక కాలనీ నిర్మాణం అవసరమని ప్రభుత్వానికి సూచించామని చెప్పారు.

ప్రారంభకులు సూర్యనారాయణగారు మాట్లాడుతూ, ప్రగడ కోటయ్యగార్ల వంటి నాయకుల కృషి ఫలితంగా చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించబడిందని, మునిసిపాలిటీలు, పంచాయితీలు తమ తమ సిబ్బందికి యిచ్చే బట్టలు చేనేత బట్టలే యివ్వాలని నిశ్చయించాలని కోరారు.

గిల్డ్ ఆఫ్ సర్వీసు కార్యదర్శులు శ్రీ టి. వి. శివరావు, బి. ఎస్. శాస్త్రిగార్లు ప్రసంగిస్తూ, బ్రిటిష్ సింహం జూలును పట్టుకొని ఆడించిన మాలు పొందూరు మాలే అని, నిఖిల భారతంలో పొందూరు ఖద్దరు పేరు ప్రఖ్యాతులు సంపాదించిందని, ఆంధ్రభాష తెలియని అధినేతలకు ఆంధ్రత్వం అలంగవం చేసింది పొందూరు ఖద్దరేనని, అట్టి పొందూరులో చేనేత పరిశ్రమకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధను వహించి, స్పెషల్ ఆఫీసర్ చేనేత పారిశ్రామికుల గృహ నిర్మాణం కోసం చేస్తున్న కృషికి దోహదం చేసి ప్రభుత్వం కార్యరూపంలో పెట్టాలని చెప్పారు.

గిల్డ్ ఆఫ్ సర్వీసు తరపున పెద్ద పాలడబ్బా ఒకటి బహూకరించారు. శ్రీ పమ్మిన సూర్యం గారు కూడా మాట్లాడారు.

శ్రీ శర్మగారు ధన్యవాద సమర్పణ చెప్పారు. రంగుల శిల స్పెషలిస్టు శ్రీ శాస్త్రకూరి రామం గారి భావగీతాలు మనోజ్ఞంగా ఉన్నాయి.

# చేనేత పరిశ్రమకు రక్షణ

## కొన్ని రకాల బట్టల ఉత్పత్తి కేటాయిస్తేనే సాధ్యమని వివరణ

పాలకొల్లు, ఫిబ్రవరి 14—పాలకొల్లు ప్రాంతంలోని వీవర్స్ సొసైటీలు పాలకొల్లులో చేనేత సప్తాహాన్ని దిగ్విజయంగా జరిపారు.

పాలకొల్లు స్టేట్ సేల్స్ ఎంపోరియం, పాలకొల్లు, చింతపర్రు, రాయుకుదురు, పోడూరు, మార్టేరు, మొదలైన చోటల తమ తమ సొసైటీలలో తయారైన చేనేత వస్త్రాలను బండ్లపై సుందరంగా అలంకరించి మంగళ వాయిద్యములతో ప్రదర్శనం జరిపారు. రాత్రికి కొత్త ... శ్రీ ... సూర్యారావు (మునిసిపల్ చెయిర్మన్) గారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

శ్రీ సూర్యారావుగార్లు చేనేత పరిశ్రమ ప్రాముఖ్యాన్ని గురించి చెప్పి, ప్రజలందరూ చేనేత వస్త్రాలను విరివిగా వాడి, చేనేత పరిశ్రమాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

సభా ప్రారంభకులు శ్రీ తాళ్లకోటి వీరయ్య (జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు) ప్రసంగిస్తూ, చేనేత పారిశ్రామికుల సమస్యలను ప్రజల దృష్టిలోనికి తెచ్చుటకు సప్తాహం వుద్దేశింపబడిందన్నారు. కొద్దిగా ఇస్తున్న రిబేట్ బులాలవల్ల చేనేత కార్మికుల కష్టాలు తీరవని ఈ పరిశ్రమకు శాశ్వత రక్షణ కలిగించాలంటే చేనేతకు చీరెలు, ధోవతులు కేటాయించాలని సూచించారు.

శ్రీ నెక్కలపూడి రామారావుగారు చేనేత పారిశ్రామికుల కష్టనష్టాలను పేర్కొన్నారు.

భీమవరం సర్కిల్ సహకార సంఘముల సబ్-రిజిస్ట్రార్‌గా రైన శ్రీ ఎస్ మాలకొండయ్య ప్రభుత్వం చేనేత పరిశ్రమకు చేయుచున్న సహాయమును వివరించారు.

సప్తాహ ఉత్సవంలో శ్రీయుతులు ఎన్. గియాసుద్దీన్, ఎన్. రఘునాథరావు, బి. సుబ్బారావు, పాలకొల్లు సేల్స్ ఎంపోరియం మేనేజర్ ఆర్. సత్యనారాయణగార్లు పాల్గొన్నారు.

శ్రీ పూటుకూరు కోటయ్యగారు పాలకొల్లు సొసైటీ సాధించిన అభివృద్ధిని ఎరుకపరచారు.

సభానంతరం జనవాణి ప్రజా విజ్ఞాన ప్రచార నాట్యమండలివారిచే "పరీక్ష" నాటిక ప్రదర్శించారు.

# కలరావల్ల ఏడుగురి మృతి

## ఒంగోలు తాలూకాలో

ఒంగోలు, ఫిబ్రవరి 17—ఒంగోలు తాలూకా యాదుమూరి గ్రామంలో కలరా వ్యాపిస్తున్నది. సబ్ కలెక్టర్ శ్రీ వి. పి. రామారావుగారు, శ్రీ టి. అచ్యుతరావుగారు (సివిల్ అసిస్టెంట్ సర్జన్) మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారులతో అక్కడికి వెళ్లి, వ్యాధి నివారణ చర్యలు గైకొన్నారు. పెక్కు మందికి టీకాలు వేయించారు. ఏడుగురు కలరావల్ల మరణించినట్లు 15 మంది ఈ వ్యాధితో ఇంకా బాధపడుతున్నట్లు తెలుస్తున్నది.

## కానిస్టేబిల్ సస్పెన్షన్

చినగంజాం ఔట్ పోస్టుకు చెందిన ఒక పోలీసు కానిస్టేబిల్‌ను శ్రీ టి. పి. రాజేశ్వర్ (జిల్లా పోలీసు సూపరింటెండెంట్) గారు సస్పెండ్ చేశారు. ఈ కానిస్టేబిల్ తప్పతాగి, ఒక స్త్రీని బలాత్కారం చేసినట్టు సూపరింటెండెంట్‌కు రిపోర్టు చెయ్యబడిందట.

తాజ్‌మహల్ బీడీకంపెనీ (మద్రాస్) వారు, గోపురం బీడీకంపెనీ (మద్రాస్)వారు తెనాలిలో 2 రోజులు నాటకాలు, నృత్యములు ఏర్పాటు గావించారు. ఈ సందర్భంలో ఎలెక్ట్రిక్ గొప్ప సెట్టింగులు ప్రత్యేకంగా ఏర్పాటు గావించారు.

# నాయి బ్రాహ్మణులకు సంగీతంలో శిక్షణ

## కళాశాల స్థాపించాలని మంత్రి శ్రీ ఎ. భగవంతరావుగారికి అభ్యర్థన

తిరుపతి, ఫిబ్రవరి 18—గత వారం తిరుమలకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ హిందూమత ధర్మాదాయ దేవాదాయ మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారిని తిరుమలలో తిరుమల తిరుపతి కల్యాణకట్ట మిరాశీ సంఘం వారు సన్మానించారు.

సభకు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘ సహాయ కార్యదర్శి శ్రీ దాలిపర్తి శేషయ్య గారు అధ్యక్షత వహించారు.

కల్యాణకట్ట ప్రెసిడెంట్ శ్రీ శివరామయ్యగారు సభకు వచ్చినవారికి స్వాగతంచెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణసంఘం ఉపాధ్యక్షులు శ్రీ సి. ఎం. ముని రామయ్యగారు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. అధ్యక్షులు ఇలా చెప్పారు:

"జమీందారులనాటి కాలంనుంచి నాయి బ్రాహ్మణులకు కేటాయించిన ఈనాములను మన ప్రభుత్వం రెవిన్యూ చట్టం ప్రకారం శాశ్వత జీరాయితీ హక్కుగా శాసనం గావించినది. నాటినుండి నేటివరకు అట్టి మిరాశీ హక్కును అనుభవించుచున్నారు. కాని, దేవస్థానంవారు పై సంఘీయులచే వారు చేసే మేళములనేగాక వెట్టిచాకిరివలె వూడిగపుపనులను కూడా చేయిస్తున్నారు. దేవస్థానం ట్రస్టీవారు అట్టి అధికారమును వినియోగించక సానుభూతితో చూచెదరని ప్రార్థించుచున్నాను.

"పై సంఘీయులు ఆర్థిక లోటుచే మేళం నేర్చుకొనలేక మేళం వాయించుటయందు వెనుకబడియున్నారు. కాన అట్టివారికి దేవస్థానం కమిటీ వారు సంగీత శాలను ఏర్పరచి అందు నాదస్వరం, డోలు వాయిద్యాలు నేర్పించవలసిందని కోరుతున్నాను."

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (ఎం. ఎల్. ఏ.) గారు తన ప్రసంగంలో అధ్యక్షులు కోరిన కోరికలను గురించి తగు చర్య తీసుకొందుమని హామీ ఇచ్చారు. మంత్రి ఆస్థాన డోలు విద్వాంసుని త్వరలోనే నియమించగలమన్నారు. సంగీతశాలలు కూడా ఏర్పాటు చేయుటకు ప్రయత్నించెదమన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 20 వేలు విరాళం

## గొల్లలమామిడాడ గ్రామస్థురాలి ఔదార్యం

గొల్లలమామిడాడ, ఫిబ్రవరి 18—గొల్లపాలెం బ్లాకు గొల్లలమామిడాడ గ్రామంలో జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ దయానంద వరప్రసాదగారు విజయలక్ష్మి మెమోరియల్ ప్రయిమరీ హెల్త్ సెంటర్‌కు లోగడ ప్రారంభోత్సవం చేశారు.

స్థానిక రైతు ప్రముఖులు శ్రీ కర్రి సీతారామిరెడ్డిగారి సతీమణి శ్రీమతి కర్రి సుబ్బాయమ్మగారు తమ కుమార్తె శ్రీమతి విజయలక్ష్మి జ్ఞాపకార్థం పై సెంటర్‌కు 10,000 రూపాయల కిమ్మత్తుగల రెండు ఎకరముల భూమి, 10,000 రూపాయల రొఖ్ఖం దానమిచ్చారు.

ప్రారంభోత్సవానికి శాసన సభ్యులు, ఉన్నత ప్రభుత్వాధికారులు, బ్లాకు సిబ్బంది, ఇతర ప్రముఖులు వచ్చారు.

అతిథులందరికి శ్రీ కర్రి సీతారామిరెడ్డిగారు తమ భవంతిలో విందు చేశారు.

# సెలవులలో దుకాణాలు తెరచిన నేరానికి జరిమానాలు

చీరాల, ఫిబ్రవరి 13—ప్రకటింపబడిన సెలవు రోజులలో దుకాణాలు తెరచి, వ్యాపారం చేసి, మద్రాసు షాపు ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టాన్ని ఉల్లంఘించిన నేరానికి 11 (1) వ సెక్షన్ క్రింద, స్థానిక సబ్—మేజిస్ట్రేట్ శ్రీ పి. వి. సుబ్బారావుగారు 11 మందికి 15 రూపాయలు మొదలు 30 రూపాయలవరకు జరిమానాలు విధించారు.

స్థానిక అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వెంకటరావుగారు కేసులు దాఖలు చేశారు. ముద్దాయిలు జరిమానాలు చెల్లించినట్లు తెలుస్తున్నది.




దిగువ తెలిపినవి స్టాకుమండి దొరకును.
రస్టన్ ఆయిల్ ఇంజన్లు
1 ZHR 11 B.H.P.
2 XHR 14 B.H.P.
ఇంకను రస్టన్ పంపులు.
రస్టన్ ఇంజన్లకు విడి భాగములుకూడా దొరకును.
ఇవకాకుండ, పెట్టర్, పెట్టర—ఫీల్డింగ్, యాన్మార్, లిస్టర్, రసెల్—న్యూబెర్రీ ఆరం స్ట్రాంగ్ సిడ్లీ, నేషనల్ ఆయిల్ ఇంజన్ల విడిభాగములు మా వద్ద లభించును.
ఆంధ్రావుదు డీలర్లు: సిగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లి.,
26, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు—1.



హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్‌బజార్ సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ ఎదురుగా (దక్కన్)

మచ్చలు మేహపొడలు మొదలగువానికి
3 గొప్పమందులు
దుజహరి | దుజధ్వని | యోగరత్న
శ్రీసూర్యఆయుర్వేదనిలయము ... పిఠాపురం

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
• ఎయిర్ కండిషన్ గదులు • దివ్యమైన పాకములు • సరసమైన చార్జీలు
ఫోన్: 84170 లేదా 84173

## విపణివీథి

### సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 22—

| | రు. అ. పై. |
|---|---|
| కుదరం బిల్లరథర | 71-12-0 |
| పిట్లా బంగారం | 113-8-0 |
| మూసా బంగారం | 112-0-0 |
| వెండి 100 తులాలు | 195-12-0 |
| వెండి తులం 1-కి | 2-0-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 145-0-0

మొత్తం పెంకి రేటి బేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఎ. రేటి (పన్నుతోసహా) 295·00

ఆముదం 500 తిరువళ్లూరు 315·00

పేలం "తామరహంస" (37½) 37·00

కొబ్బరినూనె 37½ పౌండ్

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 37·75 |
| రాజా బ్రేండ్ | 37·75 |
| ఆరోన్ బ్రేండ్ | 37·25 |

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 108·00 |
| ఉయ్యూరు | రు. 107·00 |
| కాన్పూర్ | రు. 107·00 |

### ఆదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 21—

పత్తి గింజలు: మురగారి—9.
లక్ష్మి—10¾ పౌనులు.
పారవ్—9¼ పౌనులు.

వేరుశెనగ:—కాయలు: పుట్టి 148.50
పీనట్ (సుత్తి)— 6-10-9
కోరమాండల్ 5-15-6

వేరుసెనగ గింజలు పుట్టి 148.00 రూ. వేరుసెనగనూనె:24-5/8 పౌనులు 14/14 ఫిబ్రవరి 14.13; మార్చి 14.19; ఏప్రిల్ 14.31. వేరుసెనగ పిండి: టన్ను 205·50.

### నెల్లూరులో ధాన్యం ధరలు

నెల్లూరు, ఫిబ్రవరి 21—ఈ వారంలో నెల్లూరులో ధాన్యం, బియ్యం ధరలు మార్పులు లేక నిలకడగా వున్నాయి. వ్యాపారంలో కొంచెం మాంద్యం ఏర్పడినట్లు చెప్పుకుంటున్నారు.

ఈ రోజున ధాన్యం ధరలు ఇలా వున్నవి. మొలగొలుకులు పాతవి పుట్టి రు. 315—లు, కొత్తవి రు. 260—లు, జి. బి. 24 రకం రు. 290—లు, కేసరి రు. 280—లు.

బియ్యం 160 పౌనుల బస్తా మొలగొలుకులు పాతవి రు. 43—లు, కొత్తవి రు. 36—లు, జి. బి. 24 రకం రు. 40—లు.

1958 ఫిబ్రవరి 23, ఆదివారం

**హేమలంబనామ సంవత్సర**

ఫాల్గుణ శుద్ధ చవితి

... 9-01 గంటలవరకు

వర్జ్యం: — —

## బస్సుల రాకపోకలపై పన్ను విధింపు

### కాళహస్తిలో గవర్నర్‌కు పంచాయితీబోర్డు అధ్యక్షుని విజ్ఞప్తి

కాళహస్తి, ఫిబ్రవరి 20—గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ తన సతీమణి శ్రీమతి లలితా సచార్‌తో కలిసి ఈరోజు కాళహస్తికి వచ్చారు. గవర్నర్ వెంట ఆయన మిలిటరీ కార్యదర్శి, అంతరంగిక కార్యదర్శి, జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ప్రభృతులు వున్నారు.

కాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు గవర్నర్ దంపతులకు దేవాలయ మర్యాదలతో స్వాగత మిచ్చారు. శ్రీ ఎ. బలరామరెడ్డి (యం. పి.) గారు కూడా స్వాగత మిచ్చారు. మహాశివరాత్రి సందర్భంలో చేసిన అలంకారాలకు గవర్నర్ రాకను పురస్కరించుకొని దేవునికి కొన్ని విశేషాలంకారాలు చెయ్యబడినవి.

గవర్నర్ దేవాలయంలో 80 నిమిషాలసేపు వున్నారు. గవర్నర్ ఆసక్తితో దేవాలయ శిల్పాలను, ఆలయంలోని దేవతా విగ్రహాలను పరిశీలించారు. అభిషేకం, అర్చన జరిగినవి. దేవాలయం చారిత్రక ప్రాధాన్యం తెలుసుకొని గవర్నర్ ఆశ్చర్యం ప్రకటించారు. దేవాలయంలోని సరస్వతి తీర్థం సేవించగా కొందరు మూగవారికి మాటలు వచ్చిన విషయం పురోహితుడు తెలియజెయ్యగా, ఆ నీటిని రసాయనిక పరీక్షకు పంపడం మంచిదని గవర్నర్ సూచించారు.

దేవాలయంనుంచి గవర్నర్ రహదారీ బంగళాకు వెళ్లారు. అక్కడ పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ జయరామారావుగారు గవర్నర్‌కు పూలమాలలు వేశారు. గవర్నర్‌కు మెమొరాండం సమర్పించారు. కాళహస్తిలో డ్రెయినేజీ స్కీము, మంచినీటి సరఫరా స్కీము అమలుపరచడానికి సహాయపడవలసిందిగా మెమొరాండంలో కోరారు. కాళహస్తికి వచ్చేవారు అనేకమంది రైళ్ళలో గాక బస్సులలో రావడంచేత యాత్రికుల పన్ను రూపంలో పంచాయితీకి వచ్చే ఆదాయం తగ్గిపోతున్నది కనుక, పంచాయితీ ఏరియాలో మోటారు రవాణాపై పన్ను విధించాలని కోరారు.

కలెక్టర్ జిల్లా అధికారులను గవర్నర్‌కు పరిచయం చేశారు.

ఈ తాలూకాలోని పరిస్థితులను, ముఖ్యంగా మద్యనిషేధ అమలును గురించి గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. శ్రీ ఎ. బలరామరెడ్డిగారు ఇటీవల విపరీతంగా కురిసిన వర్షాలవల్ల కలిగిన నష్టాలను తెలియజేశారు.

ప్రజా—సోషలిస్టు కమిటీవారు గవర్నర్‌కు మెమొరాండం సమర్పిస్తూ, జనవరినెలనుంచి యిక్కడ రెండువేలమంది చేనేత పారిశ్రామికులు పస్తుంటున్నారని తెలియజేశారు. కాళహస్తి దేవాలయం ఆదాయాన్ని వృద్ధి చెయ్యడానికి శ్రీ జె. రామయ్యగారు కొన్ని సూచనలు చేశారు.

### భద్రాచలం ఏజెన్సీలో తపాలా సౌకర్యాలు

భద్రాచలం, ఫిబ్రవరి 17—వెర్లిపాక, లక్ష్మీనగరం గ్రామాలలో ఎక్స్ట్రా డిపార్టుమెంట్ బ్రాంచి పోస్టాఫీసులో ఈ నెల రెండవవారంలో శ్రీ కె. భీమ్‌సింగ్(పోస్టల్ ఇన్‌స్పెక్టర్)తెరచారు.

ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలం పూర్తి అయ్యేసరికిరాజస్థాన్‌రాష్ట్రంలో36,45,000 జనాభాగల మొత్తం 24,585 చదరపు మైళ్ళ విస్తీర్ణానికి జాతీయ వికాస సమాజ వికాస కార్యక్రమాలు విస్తరించినవి.

# ఆంధ్ర కోర్టుఫీజుల చట్టం తెలంగాణాకు వర్తింపు

## —అసెంబ్లీలో బిల్లు ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 21—

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, ఆంధ్రకోర్టు ఫీజులు, దావాల కిమ్మతు మదింపు (1956) చట్టాన్ని, తెలంగాణాలో కూడా అమలు జరపడానికి, అక్కడ ప్రస్తుతం అమలులోవున్న హైదరాబాద్ కోర్టు ఫీజుల చట్టాన్ని రద్దు చేయడానికి ఉద్దేశించిన బిల్లును నేడు ఆమోదించింది.

ఈ బిల్లును సెలక్టు కమిటీ పరిశీలనకు పంపడానికి లేదా ప్రజాభిప్రాయం కోసం ప్రకటించడానికి ప్రతిపక్షం చేసిన ప్రయత్నాలను సభవారు నిరాకరించారు.

చివరకు ఈ బిల్లును సెలక్టు కమిటీ పరిశీలనకు పంపించాలనే ప్రతిపాదనపై వోటింగ్‌జరగాలని సభవారు కోరగా, అనుకూలంగా 40 వోట్లు వ్యతిరేకంగా 63 వోట్లు రావడంతో ప్రతిపాదన వీగిపోయింది.

అంతకుముందు ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చర్చలో జోక్యం కలిగించుకొని ఈ చట్టం తెలంగాణాలో అమలు జరపడంవల్ల హెచ్చు ఆదాయం రాగలదని ప్రభుత్వం తలంచడం లేదన్నారు కోర్టు ఫీజులు ఆంధ్ర, తెలంగాణాలలో దాదాపు ఒకే రకంగా వున్నాయని. కాగా యిప్పుడు జరుగుతున్న ఏర్పాటు కింద 50 వేలు, అంతకుమించిన కిమ్మత్తు చేసే దావాలకు ఖర్చులు మాత్రమే పెరగవచ్చు నన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని చట్టాలన్నింటిని క్రమ క్రమంగా ఏకీకరణ చేయమనేది ప్రభుత్వ విధానంగా వుందని, అమ్మకం పన్నుల చట్టం, తదితర చట్టాల సమన్వయం ఇదివరకే జరిగిందని కూడా ఆర్థిక మంత్రి అన్నారు. ఈ బిల్లుకు సంబంధించిన ఏర్పాట్లు ఈ చట్టంలోనివే చివరవని భావించరాదని, త్వరలోనే సమగ్రమైన చట్టాన్ని ప్రభుత్వం ప్రతిపాదిస్తుందని, అందుకు కొంత వ్యవధి అవసరం కనుక యిప్పుడీ బిల్లును ఉద్దేశించామన్నారు. ఈ చట్టాన్ని 1956 లోనే ఆంధ్ర అసెంబ్లీ 15 మంది సెలక్టు కమిటీ సభ్యులతో అందులోను 14 మంది లాయర్లతో దీనిని పరిశీలింపజేసి ఆమోదించిందని కూడా వివరించారు.

ఈ చట్టంకింద ఆంధ్ర ప్రాంతంలో ఈ సంవత్సరం మొదటి తొమ్మిది నెలలోను 45 లక్షలు కాగా, తెలంగాణా ప్రాంతంలో అయిదు లక్షలు మాత్రమే వచ్చిందని కూడా ఆర్థిక మంత్రి వెల్లడించారు.

న్యాయశాఖా మంత్రి శ్రీ జె. వెంకటరెడ్డి నాయుడుగారు బిల్లును ప్రతిపాదిస్తూ, ఆంధ్ర ప్రాంతంలోని కోర్టు ఫీజులు కొన్ని సందర్భాలలో తెలంగాణాలోకంటె హెచ్చుగా కలవన్నారు.

శ్రీ బసవ మనియ్య(స్వతంత్ర)గారు రెండు సవరణలు ప్రతిపాదించారు. ప్రజాభిప్రాయానికి పంపించాలని ఒక సవరణలోను, సెలక్టు కమిటీ పరిశీలనకు పంపించాలని మరొక సవరణలో కోరారు.

ఈ బిల్లు ప్రతిపాదన జరిగినప్పటికి, దానిమీద ప్రజలనుంచి ఎలాంటి సూచనలు రాలేదన్నారు.

శ్రీ బసవ మనియ్యగారు సమాధానం చెబుతూ ఖమ్మంజిల్లా లాయర్ల సంఘం, డెమొక్రాటిక్ లాయర్స్ సంఘంవారు ఈ బిల్లును గురించి ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారని, బహుశా న్యాయశాఖవారు ఆ మెమొరాండాలను మంత్రి దృష్టికి తెచ్చివుండకపోవచ్చు నన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు(స్వతంత్ర) ఆంధ్ర అసెంబ్లీలో ఈ చట్టాన్ని ఆమోదించినప్పుడు కూడా రేట్లు హెచ్చుగా వున్నాయనే భావం కనిపించిం దన్నారు. చిరకాలం ఫ్యూడల్ వ్యవస్థలోవున్న తెలంగాణాలో ఆంధ్రలో వున్నన్ని సౌకర్యాలు లేవన్నారు. కోర్టుల ద్వారా న్యాయం జరగడ మనేది ప్రజలకు అందుబాటైన పద్ధతులలో వుండాలన్నారు. ఆంధ్ర తెలంగాణాల చట్టాల సమన్వయంవల్ల వ్యతిరేకాభిప్రాయాలు ప్రబలుతున్నవే కాని భావ సమైక్యత మాత్రం పూర్తిగా కానరావడం లేదన్నారు. సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం విద్యా, సాంస్కృతిక సంస్థలపై విధించే ఫీజులను తగ్గించా లన్నారు.

శ్రీ బి. శంకరయ్య (కమ్యూనిస్టు) ఆంధ్ర, తెలంగాణాలలోని కోర్టు ఫీజుల రేట్లు వివరాలను సభవారికి మంత్రి వివరించా లన్నారు. చివరకు లెజిస్లేచర్ లైబ్రరీలో కూడా ఈ సమాచారం అందుబాటు కాలేదన్నారు. ఇంతవరకు తెలంగాణాలో రిట్ అప్లికేషనుకు ఫీజు రెండున్నరగా వుండేదని, ఇకనుంచి అది వంద రూపాయలకు పెరుగుతున్నదని, దీనితో ధనికులకు మాత్రమే కోర్టు సౌకర్యాలు లభించే పరిస్థితి ఏర్పడిన దన్నారు.

శ్రీ బి. కేశవరెడ్డిగారు (కాంగ్రెస్) మంచి చెడ్డలను సమగ్రంగా పరిశీలించకుండా శాసనాల ఏకీకరణ జరగడాన్ని విమర్శించారు. ఇలా శాసనాలు త్వరపడి చేయడం జరగదని అంటూ తెలంగాణాలోని కోర్టు ఫీజుల రేట్లు న్యాయశాఖా మంత్రికి తెలియవని అన్నారు. ఫీజులు పెంచడం ద్వారా కోర్టులను ప్రజలకు దూరం చేయడం అభివృద్ధి నిరోధక చర్య కాగలదన్నారు. శ్రీ డి. వి. సుబ్బారావుగారు (పి. డి. ఎఫ్.) ఆంధ్రలో కంటె తెలంగాణాలో కోర్టు ఫీజులు తక్కువన్న సంగతి గుర్తించా లన్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (పి. డి. ఎఫ్) చట్టాల సమన్వయంలో ప్రభుత్వం అనుసరిస్తున్నది ఉత్తమ విధానం కాదన్నారు. తగిన పరిశీలనలు జరగకుండా శాసనాల సమన్వయంవల్ల ప్రజలు చిక్కులపాలు కాగల రన్నారు. చట్టాల సమన్వయ కార్యక్రమానికి గాను ప్రభుత్వం ఒక కమిటీని నియమించి సమస్యలను పరిశీలింపజేయా లన్నారు.

మాజీ—మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే ఒక లా కమిషన్‌ను నియమించి చట్టాల సమన్వయ సమస్యలను పరిశీలించా లన్నారు. పాతే ఉభయ ప్రాంతాల పన్నుల వ్యవస్థను పరిశీలింప జేయడానికి నిపుణుల కమిటీని కూడా నియమించా లన్నారు. చట్టాలు చేయడానికి ముందు రెండు ప్రాంతాలలోని పరిస్థితులను పూర్తిగా ఆకళింపు చేసుకోవా లన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా ఈ సమస్యలను పరిశీలించాలని న్యాయశాఖా మంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ పిమ్మట తెలంగాణాలో ఆ రేడు కొత్త పన్నులు ప్రతిపాదించా రన్నారు. రిట్ అర్జీలకు తెలంగాణాలో రెండు రూపాయల ఫీజు వుండగా, ఆంధ్రలో వంద రూపాయలు వున్నందున తెలంగాణాలో కోర్టు ఫీజును ఇలా ఒకే దఫా 50 రెట్లు పెంచడం తగదన్నారు. కోర్టుల ద్వారా న్యాయం చౌకగా కలిగించా లనేది కేంద్ర ప్రభుత్వ విధానంకాగా రాష్ట్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తు న్నదన్నారు బిల్లును మరికొంతకాలం వాయిదా వేయా లన్నారు.

సోషలిస్టు పక్షం నాయకుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజుగారు బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించాలనే ప్రతిపాదనను బలపరచారు. ప్రాంతానికొక రకం రేట్లు వుండడం మంచిది కాదన్నారు.

శ్రీ వాసుదేవ నాయక్ (కాంగ్రెసు) కూడా బిల్లు పరిశీలనను వాయిదా వేయా లన్నారు. ప్రభుత్వం ఎలాగూ సమగ్రమైన చట్టాన్ని తయారుచేయ దలుస్తున్నందున, ప్రస్తుతానికి ఈ బిల్లును వాయిదా వేయా లన్నారు.

న్యాయశాఖా మంత్రి శ్రీ జె. వి. రెడ్డి నాయుడుగారు చర్చకు సమాధానం చెబుతూ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపడానికి గాని, ప్రజాభిప్రాయం కోసం ప్రకటించడానికి గాని జరగవలసిన అవసరం లేదన్నారు. ఈ బిల్లును చాలా కాలం కిందటనే ప్రభుత్వం ప్రకటించి వున్న సంగతిని సభవారికి గుర్తు చేశారు.

అంతట బిల్లును ప్రజాభిప్రాయానికి ప్రకటించాలనే ప్రతిపాదనను, సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలనే సవరణను సభవారు నిరాకరించారు. ఆ తరువాత మంత్రి ప్రతిపాదించిన రెండు సవరణలను సభవారు ఆమోదించారు. శ్రీ బసవ మనియ్యగారు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రతిపాదించిన సవరణలను స్పీకరు త్రోసివేశారు.

బిల్లుపై మూడవ దఫా జరిగిన చర్చలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రభుత్వం చర్యలవల్లనే కొన్ని రకాల రిట్ అర్జీలు అవసరమవుతున్నా యన్నారు. ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలనుంచి ప్రజలు కోర్టుల ద్వారా న్యాయం పొందడానికి ప్రభుత్వం పెక్కు రకాల అభ్యంతరాలు కలిగిస్తు న్న దన్నారు.

శ్రీ బి. శంకరయ్యగారు (కమ్యూనిస్టు) కోర్టు... వుపున్న ... సంగతి పట్టించుకోకుండా కోర్టు ఫీజులను హద్దువిడిగా పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నందుకు విమర్శించారు. కోర్టులలో లాయర్లకు, పార్టీలకు చాలా స్వల్పమైన సౌకర్యాలు వుంటున్న వన్నారు. హెచ్చుమంది జడ్జీలను నియమించి త్వరితంగా కేసులు పరిష్కార మయ్యేటట్టు చూడా లన్నారు.

శ్రీ ఎస్. వెంకయ్యగారు (కాంగ్రెసు) కోర్టుల ఏర్పాట్లు చౌకగా వుండేటే ప్రజ లందరికీ న్యాయం జరుగుతుం దన్నారు. హైకోర్టు జడ్జీల సంఖ్యను పెంచా లన్నారు శ్రీ బసవ మనియ్యగారు (స్వతంత్ర) పార్టీ పాలన జరిగే రోజులలో కోర్టుల అవసరం హెచ్చుగా వుందని, జహంగీరు పాదుషా పాలనలో న్యాయం చాలా సులభంగా జరిగేదని ''ఒక గొలుసు లాగి, గంట మోగిస్తే, న్యాయ విచారణ జరిగేది'' అని అన్నారు.

ఇంతలో మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు జోక్యం కలిగించుకొని తమ భవనంలో అలాంటి ఏర్పాటు చేయడానికి అభ్యంతరం లేదని నవ్వుతూ అన్నారు.

చివరకు బిల్లును సభవారు ఆమోదించారు. సభ రేపు మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది.

## వెనుకబడినజాతులకు ప్రభుత్వ సహాయం

### సరిగా గుర్తించి, సద్వినియోగం చేసుకొనాలని మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారి హితవు

అనంతపురం, ఫిబ్రవరి 16—హరిజనుల, వెనుకబడిన జాతుల, షెడ్యూల్డు తరగతివారి అభ్యున్నతికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా సహాయం చేస్తున్నప్పటికీ తమ్ము నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించడం భావ్యం కాదని, చేసిన సహాయమునకు కృతజ్ఞత తెల్పి, ఇంకా హెచ్చు సహాయం కావలెనని కోరుట సముచితమని ఇటీవల అనంతపురం జిల్లా హరిజన, వెనుకబడిన, షెడ్యూల్డు తరగతుల మహాసభ పురవకొండ సమీపమున గంజికుంటలో జరిగిన సందర్భంలో సంక్షేమ శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు హితవు గరిపారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన వారికి చేస్తున్న కృషిని తెలియజేసి, ఇంతకుమును ఎప్పుడైనా ఇంతటి సహాయం లభించినదా అని ప్రశ్నించారు. రాష్ట్ర జనసంఖ్యలో వెనుకబడిన కులాలవారే హెచ్చు మంది అని, ముఖ్యమగు చేతివృత్తులు వారి ఆధీనంలోనే గలవని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి ప్రాధాన్యమిచ్చుటకే ప్రభుత్వం శ్రద్ధ వహించినదన్నారు. కాబట్టి ఇప్పటికీ ఇంకా ఎక్కువ సహాయం రెండవ పంచవర్ష ప్రణాళిక ముగియువరకు సాధ్యపడదని తెలియజెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారు పై కులముల వారు తమలో గల సాంఘిక దోషములు నివారించుకొని స్వయంకృషిపై విశ్వాసం పెంచుకొని, ప్రతిదానికీ ప్రభుత్వం సహాయం ఆపేక్షించక అభ్యుదయమగుట మంచిదని హితోపదేశం చేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పంజా నారాయణప్ప (ఎం. ఎల్. ఎ.) గారు, పార్లమెంట్ సభ్యుడు శ్రీ బి. ఆంజినప్పగారును వెనుకబడిన జాతులవారి కష్టములు వివరించి వాటిని తొలగించుటకు సహాయపడవలెనని కోరారు.

హరిజన సమస్యలను గూర్చి శాసన సభ్యులు శ్రీ ఎస్. పి. కేశాద్రి, రాజారాం మొదలగువారు ప్రసంగించారు.

క్రింది ముఖ్య తీర్మానాలు గావింపబడినవి. ఇతర కులములవారి స్థాయి నందుకొనుటకు, తమ వృత్తుల పోషించుటకు కావలసిన ధన సహాయమొనర్చుటకు ధన సహాయక సంస్థను ఒక దానిని స్థాపించవలెను.

వృత్తులకు కావలసిన పరికరములు తక్కువ ధరలతో ఇప్పించి వృత్తియైన తయారీ వస్తువులకు ధరలు గిరాకీ కలిగించే ప్రయత్నం చేయాలి.

విద్యార్థులకు హాస్టల్స్, స్కాలర్‌షిప్‌లు, ఇంకా హెచ్చించి, పాఠశాలలు కళాశాలలలో ఇంకా ఎక్కువ మంది చేరే అవకాశం కల్పించవలెననీ, బంజరుభూములు, ఇండ్ల స్థలములు త్వరితగతిని ఇప్పించవలెనని కోరుతూ తీర్మానాలు గావింపబడినవి.

### న్యూయార్కు వ్రత్తి (మార్చి)

న్యూయార్కు, ఫిబ్రవరి 21—

| | | |
|---|---|---|
| నేటి ఓపెనింగ్ | ... | 35.00 |
| నేటి క్లోజింగ్ | ... | 35.10 |

## ఆహారధాన్యాల ధరల తగ్గుదల

### ఆహారశాఖ ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—దేశంలో వివిధ రాష్ట్రాలలో ఆహార ధాన్యాల ధరలు, ఈ మధ్య తగ్గుముఖం పట్టాయని కేంద్ర, ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి, శ్రీ ఏ. ఎమ్. థామస్, యీనాట లోకసభలో డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ అడిగిన ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

గోధుమ, బియ్యం, గంటెలు, జొన్న, మొక్కజొన్నల ధరలు క్రమంగా తగ్గుతున్నాయని, పంటలు దెబ్బతిన్న ప్రాంతాలలో కూడా తిండిగింజల పరిస్థితి సంతృప్తి కరంగా వుందని కూడా ఉపమంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు.

### కానిస్టేబిల్ ఆత్మహత్య

నెల్లూరు, ఫిబ్రవరి 20—ఇక్కడ టౌన్ పోలీసుస్టేషన్ దగ్గర డ్యూటీలో వున్న కానిస్టేబిల్ పెంచయ్య అనే అతను నేటి తెల్లవారుజామున తన్ను తాను తుపాకీతో కాల్చుకున్నాడు. వెంటనే అతనిని గవర్నమెంట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. అక్కడ అతడు చనిపోయాడు.




డిస్ట్రిబ్యూటర్లు:
ఆంధ్రా అండ్ నైజాం: ప్రభాత్ పిక్చర్స్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ అండ్ సికింద్రాబాద్.
సీడెడ్: వసంతా అండ్ మహాత్మా పిక్చర్స్ (ప్రైవేట్) లిమిటెడ్, గుంతకల్.







Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 45
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
24-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 801282

## ఆజాద్ ఆత్మకథ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—మౌలానా ఆజాద్ ఈ మాసారంభంలో తన "ఆత్మకథ"కు తుది మెరుగులు దిద్దినట్టు తెలుస్తున్నది. మౌలానా సాహెబ్ ఈ గ్రంథాన్ని ఉర్దూలో రచించగా, దానిని ఆయన సహచరులు ఆంగ్లభాషలోనికి అనువదించారు. ఇప్పుడు ప్రచురణకు సిద్ధంగా వున్న ఈ ఆంగ్లానువాదం ఈయేడు జనవరిలో పూర్తి చేయబడి మౌలానా ఆమోదాన్ని పొందినదట.

# యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు ఇండియా పరిగణన

## మొదటగా గుర్తించిన రాజ్యాలలో సోవియెట్ రష్యా కూడా

### రిపబ్లిక్‌కు దాదాపు ఏకగ్రీవంగా ఈజిప్టు, సిరియా ప్రజల వోట్లు

కయిరో, ఫిబ్రవరి 22—

నేటి ఉదయం 10-30 గంటలకు అధికారపూర్వకంగా ప్రకటించబడిన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను ఇండియా, రష్యాలు ఓంప్రథమంగా గుర్తించాయి.

దీనికి ముందు నేటి ఉదయం ప్రకటించబడిన నిన్నటి ప్లెబిసైట్ ఫలితాలు ఈజిప్షియనులు, సిరియనులు ఈజిప్ట్, సిరియాలను ఏకంచేసే రిపబ్లిక్ స్థాపనకు, గమల్ అబ్దుల్ నాజర్‌ను తొలి ప్రెసిడెంట్‌గా ఎన్నుకోడానికి దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించారనే సూచించాయి.

ఇండియా, రష్యాలే గాక జపాన్, స్విట్జర్లండ్, డెన్మార్క్, బల్గేరియా, చెకోస్లొవాకియా, హంగరీ, స్వీడన్‌లు కూడా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను గుర్తించి విదేశాంగ శాఖ ద్వారా ప్రెసిడెంట్ నాజర్‌కు తమ కొత్త అధికార పత్రాలను అందజేశాయి.

కయిరో, డమాస్కస్ నగరాలలో లక్షలాదిగా ప్రజలు కొత్త రిపబ్లిక్ సంస్థాపనకు "మాబ్రూక్" (అభినందనాలు) అని నినాదాలు చేస్తూ మహోత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.

#### సిరియన్ ప్రభుత్వం రాజీనామా

ప్లెబిసైట్ ఫలితాలు ప్రకటించబడగానే ప్రెసిడెంట్ షుక్రీ ఎల్ కువాట్లీ, సిరియన్ మంత్రులు నేడు రాజీనామా యిచ్చారు. రెండు ప్రాంతాలకు ప్రాంతీయ కార్య నిర్వాహక సంఘాలు ఏర్పడేవరకు శ్రీ సబ్రీ ఎల్ అస్సాలీ ప్రభుత్వం కొనసాగుతూనే వుంటుంది.

ఈ సమయంలో డమాస్కస్‌లోని విదేశ రాయబారులు తమ హోదాను కోల్పోయారు. అయితే, వారు తమ ప్రత్యేక రక్షణాది సౌకర్యాలను రెండు నెలల వరకు అట్టే పెట్టుకోగలుగుతారు.

కయిరోలోని మత దేవళాల నుంచి ప్రార్థనా సంగీతం, చర్చిల నుంచి ఘంటా నినాదాలు, దూరశ్రవణ యంత్రాల ద్వారా వినిపిస్తున్న సమయంలో, ప్లెబిసైట్ ఫలితాన్ని సూచిస్తూ పత్రికలు వెలువడసాగాయి. ఇవి "అరబ్ రిపబ్లిక్ అవతరించింది: ప్లెబిసైట్ ఫలితం—సమైక్యత" అని ప్రకటించాయి.

హర్ష ధ్వానాలు, జయధ్వానాలు మిన్నుముట్టుతూ వుండగా ప్రజలు ప్రెసిడెంట్ నాజర్‌ను అబ్దిన్ ప్రాసాదం లోని మొదటి అంతస్తు బాల్కనీ మీదకు తమ భుజాల పైన ఎత్తుకొని గొనిపోయారు. ఆ ప్రాసాదానికి అభిముఖంగా వున్న చౌకులో క్రిక్కిరిసిపోయి వున్న అయిదు లక్షల మంది ప్రజల నుద్దేశించి ప్రెసిడెంట్ నాజర్ ప్రసంగించారు.

ఈ సమావేశంలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ మొదటి ప్రెసిడెంట్‌గా నాజర్ ఎన్నుకోబడినట్లు అధికార పూర్వకంగా ప్రకటించబడడంతో ప్రజలలో పెల్లుబికిన సంతోష సంరంభంలో పెక్కుమంది స్త్రీలు స్పృహ తప్పి పడిపోయారు.

యూనియన్ స్థాపనకు, ప్రెసిడెంట్‌గా నాజర్ ఎన్నికకు అనుకూలంగా ఈజిప్ట్‌లో నూరింట 99.99 మంది వోటు వేశారని, ఈజిప్షియన్ ప్రభుత్వ దేశీయ వ్యవహారాల మంత్రి జకరియా మొహిద్దీన్ ప్రకటించాడు.

సిరియాలోని వోటర్లు 13,31,000 మందిలోను నూరింట 90 మంది వోట్లు వేశారని, వీరిలో 139 మంది మాత్రమే రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా వోటు వెయ్యగా 13,12,859 మంది 'రిపబ్లిక్'ను మేము అంగీకరిస్తున్నాము" అని వోటు వేశారు.

#### బ్రహ్మాస్త్రం

ప్రెసిడెంట్ నాజర్ అయిదు లక్షలమంది ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నేడు సాధించబడిన సమైక్యత 'బ్రహ్మాస్త్రము' వంటిదని అన్నాడు.

"శత్రు సమ్మర్దపై బాహాటంగా కుట్ర జరిపిన మన కసుష్టి శత్రువుకు వ్యతిరేకంగా మన వద్ద వున్న బ్రహ్మాస్త్ర మిది. ఆ శత్రువు తిరిగి మనపై శక్తి దూయడానికి సాహసించలేడు" అని ఆయన అన్నాడు.

"మనం తలపెట్టిన మహత్తర లక్ష్యాలను, మనం కృషి చేస్తున్న మహతర కార్యాలను సాధించడంలో దేముడు ఎల్లప్పుడూ మనకు తోడ్పడుతూనే వున్నాడు. ఆయన కృప వల్లనే నేడు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అవతరించింది" అని ఆయన అన్నాడు.

ప్రెసిడెంట్ నాజర్ ఇంకా ఇలా అన్నాడు:

"ఈ సమైక్యతను చెదరగొట్టడానికి యత్నిస్తున్న శత్రువుపై ఉపయోగించే ఆయుధంగా మనం ఈ సమైక్యతపై ఆధారపడి వుండవచ్చు. సిరియన్ ప్రజల నుద్దేశించి నేను చెప్పగోరుతున్న దిది: సోదరులకు స్వాగతము. మన సందరమూ ఒక్కటే. మన హృదయాలు ఏకమైనవి. మన లక్ష్యాలూ ఏకమైనవి. తొలి ప్రెసిడెంట్‌గా ఎన్నుకొనబడిన నేను మీకు తొలుకొల్తనా చెప్పవలసిన దొక్కటే. అరబ్ జాతి మత లక్ష్యాల సంసిద్ధికి మనం కష్టపడి కృషి చెయ్యాలి. పురోగమించాలి. పురోభివృద్ధిని సాధించాలి.

"యువజనులకు నేను చెప్పగోరుతున్న దిది: "ముందుకే మీ చూపు. ముందున్నది భావి. మీ పైనే మా ఆశ; మీ పైనే మా విశ్వాసం. మా లక్ష్యాల సాధనకు మేము ఆధారపడేది మీ బలం పైనే.

"సూడాన్‌పై ఈజిప్షియన్ బలాలు దండయాత్ర జరిపినవని ఆరోపిస్తున్నారు. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అరబ్ ప్రజలపై తన చేతిని ఎత్తబోదు."

డమాస్కస్‌నుంచి వస్తున్న వార్తలను బట్టి సిరియన్ ప్రజలు ప్లెబిసైట్ ఫలితం పట్ల మహదానందాన్ని వెలిబుచ్చారని తెలుస్తున్నది. తమ చిరకాలపు కోరికయైన అరబ్ సమైక్యతను సాధించడానికి ఇది తొలి చర్య మాత్రమే గాక పాశ్చాత్య రాజ్యాల ఇంపీరియలిస్ట్ ఎత్తులకిది తగిన సమాధానం కాగలదనీ వారు భావించారు.

"మాకు శాంతి కావాలి" 'ఐసెన్‌హోవర్ సిద్ధాంతం మాకు వలదు', 'డాలర్ ఇంపీరియలిజం' బాగ్దాద్ ఒడంబడికలు నశించుగాక!" అనే నినాదాలను వీరు చేశారు.

సిరియన్, ఈజిప్షియన్ యూనియన్ ప్లెబిసైట్ ఫలితాన్ని, తొలి ప్రెసిడెంట్‌గా ప్రెసిడెంట్ నాజర్ ఎన్నికను ప్రకటించే ఉత్తరువే షుక్రీ ఎల్ కువాట్లీ ప్రెసిడెంట్ హోదాలో సంతకం చేసిన తుది పత్రం.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు కొత్త మంత్రివర్గాన్ని ప్రెసిడెంట్ నాజర్ ఏర్పాటు చెయ్యడానికి వీలుగా ఈజిప్షియన్, సిరియన్ మంత్రులు తమ రాజీనామాలను ప్రెసిడెంట్ నాజర్‌కు నేడు అందజేస్తారని అనుకొంటున్నారు.

ప్రెసిడెంట్ నాజర్ కేంద్ర మంత్రివర్గాన్ని గురించి రెండు రాష్ట్రీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ (ఈజిప్టు, సిరియాలకు) ఏర్పాటును గురించి త్వరలోనే ఒక ప్రకటన చెయ్యగలడనుకొంటున్నారు.

#### సర్వసేనాని

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సాయుధ బలాల సర్వసేనానిగా ఫీల్డ్ మార్షల్ హోదాలో ఈజిప్షియన్ సాయుధ బలాల నాయకుడు జనరల్ అబ్దుల్ హకీం అమర్‌ను ప్రెసిడెంట్ నాజర్ నియమించాడని కయిరో రేడియో ప్రకటించింది. రిపబ్లిక్ ప్రెసిడెంట్‌గా నాజర్ చేసిన తొలి ఉత్తరు విదే.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఇప్పుడు అవతరించినందున ఎమెన్‌తో ఫెడరేషన్ త్వరలోనే ఏర్పాటుచేయబడవచ్చునని భావించబడుతూ వుంది. ఈ విషయంలో ఎమెన్ యువరాజు బదిర్ ప్రెసిడెంట్ నాజర్‌తో సంభాషణలు జరిపి ఇమాం ఆమోదం నిమిత్తం ఒక ముసాయిదా ఒడంబడికను తనతో గొనిపోయాడు.

#### ఇండియా పరిశీలన

ఇండియా ప్రభుత్వం తరపున, ప్రజల తరపున యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను ఇండియా గుర్తించినట్లు ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రెసిడెంట్ నాజర్‌కు తెలియజేశారని కయిరో రేడియో ప్రకటించింది.

ఈజిప్ట్, సిరియాల యునైటెడ్ రిపబ్లిక్‌ను రష్యా గుర్తించిందని సూచిస్తూ ప్రెసిడెంట్ వొరొషిలోవ్ ప్రెసిడెంట్ నాజర్‌కు ఒక సందేశాన్ని అందజేశాడని మాస్కో రేడియో ప్రకటించింది.

#### లీనీకరణలపట్ల హామర్‌షెల్డ్ ఆశాభావం

న్యూయార్క్, ఫిబ్రవరి 20— మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ నేడు ఒక ప్రకటన చేస్తూ ఇరాక్, జోర్డాన్‌ల యూనియన్ పశ్చిమ ఆసియాలో పరిస్థితి చక్కబడడానికి తగిన చర్య కాగలదనే తాను ఆశిస్తున్నానని అన్నాడు.

జోర్డాన్, ఇరాక్, సిరియా, ఈజిప్ట్‌ల యూనియన్‌ల ప్రభావం సమితిలోని వాటి సభ్యత్వంపై ఎలా ప్రసరించగలదనే అంశంపై తన నిర్ణయాన్ని అప్పుడే తెలియజేయ జాలనని ఆయన అన్నాడు.

#### అరబ్ సంఘానికి నాజర్ సందేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 21—ఈజిప్ట్, సిరి

(మిగతా 3 వ పేజీలో)



మౌలానా ఆజాద్ భౌతిక దేహంపై భక్తి ప్రపత్తులతో ప్రెసిడెంట్ ప్రసాద్ పుష్పమాల వుంచారు



మౌలానా ఆజాద్ భౌతికదేహం

# మౌలానా ఆజాద్ అంత్యక్రియలు

## లక్షలాది ప్రజల బాష్పాంజలి

### సకల రాజకీయ పక్షాల జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించడానికి పూర్వం, అటుపిమ్మట కూడా భారత జాతీయ వ్యవహారాలలో ప్రధాన పాత్రను నిర్వహించిన విద్వద్రాజనీతిజ్ఞుడు, ప్రధాని నెహ్రూకు సన్నిహిత సహచరుడు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేడు అస్తమించడంతో దేశం యావత్తు విషాద సాగరంలో మునిగిపోయింది.

స్వాతంత్ర్య సమరంలో తన సరసన నిలిచి పోరాడిన సహచరుని భౌతిక దేహం నేటి మధ్యాహ్నం 3—10 గంటలకు ప్రభుత్వ లాంఛనాలతో జరిగిన అంత్యక్రియల సందర్భంలో సమాధిలో వుంచబడుతున్నప్పుడు ప్రధాని నెహ్రూ వెక్కి వెక్కి రోదించారు.

మొత్తం దేశంలో గల సమస్త పక్షాల నాయకులు కూడా గొప్ప సమైక్య సాధకుడుగా మౌలానా ఆజాద్‌కు జోహారు లర్పించి, ఇండియా జాతీయ జీవనంలో తీరని పెద్ద లోటు ఏర్పడినందుకు సంతాపం ప్రకటించారు.

#### అంత్యక్రియలు

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, వైస్—ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, ఇండియా మంత్రివర్గ సభ్యులు, కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్‌తో సహా అనేక రాష్ట్రాల ముఖ్య మంత్రులు, కాంగ్రెస్ అధ్యక్షుడు డేబర్, త్రివిధ భారత యుద్ధశాఖల నాయకులు, పార్లమెంటు సభ్యులతో సహా సుమారు అయిదు లక్షలమంది జామా మసీదుకు లాల్‌ఖిల్లాకు మధ్యగల శ్మశాన వాటికవద్ద చేరారు.

అంత్య క్రియలకు హాజరైన వారిలో మౌలానా ఆజాద్‌కు సన్నిహిత బంధువులు ముగ్గురు మాత్రమే వున్నారు. వారు మౌలానా మేనల్లుడు శ్రీ నూరుద్దీన్, ఆయన వదినగారు, మరొక బంధువు శ్రీ తహీర్.

మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఒక వేయి మంది సైనికులు, 300 మంది వైమానికశాఖ సభ్యులు, 50 మంది నౌకాశాఖ సభ్యులు శ్మశాన వాటికను చేరి [illegible] నిలబడి మౌలానా సాహెబ్ భౌతిక దేహం వుంచబడిన శతఘ్ని శకటం తమని సమీపించడంతోనే తమ చేతులలోని ఆయుధాలను తలక్రిందుగా త్రిప్పి పట్టుకొని సాయుధ వందనం సమర్పించారు.

జమైత్—ఉల్— ఉలేమా నాయకుడు మౌలానా అహమ్మద్ సయీద్ 'నమాజ్—ఏ—జనాజా' (అంత్యక్రియల సందర్భంలో చేసే నమాజ్)ను ప్రారంభించారు. 'అస్సలాం—అలేకుం' అనే నినాదంతో ఈ ప్రార్థనలు ముగియడంతోనే శవపేటికను సమాధి స్థలం వద్దకు తీసుకువెళ్ళారు. అక్కడ చుట్టూ నాయకులు, విదేశాల దౌత్య ప్రతినిధులు ఆసీనులై వున్నారు.

మౌలానా ఆజాద్ భౌతిక దేహం సమాధిలో వుంచబడుతూ వుండగా సైనిక శాఖకు చెందిన బ్యూగిల్ దళంవారు నాయకునిఅంతిమయాత్రను సూచిస్తూ తుది లాంఛనంగా బాకాను ఊదారు. గస్తీ సైనికులు మూడుసార్లు ఆకాశంలోనికి తుపాకులు కాల్చారు.

అప్పటికే శ్మశాన వాటిక జనంతో ఇసుక వేస్తే రాలకుండా కిటకిటలాడి పోతున్నది.

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ మౌలానా ఆజాద్ భౌతిక దేహంపై వెండి పన్నీరు బుడ్డులతో పన్నీరు చల్లారు.

చింతాక్రాంతమై వున్న ప్రధాని నెహ్రూ వదనం సంతత బాష్పధారలతో తడిసి వున్నది. సమాధిలో వుంచబడిన శవపేటికపై మౌలానా అహమ్మద్ సయీద్ మొదటి మట్టి [illegible] వేసినప్పుడు అక్కడ వున్నవారిలో చాలామంది దుఃఖం ఆపుకొనలేక బావురు మన్నారు. తరవాత సమాధిలో ఒక్కొక్క [illegible] తలొక పిడికెడు మన్ను వేస్తున్నప్పుడు అంతమంది జనం వున్నప్పటికీ అక్కడ కొంతసేపు విషాదంతో అంతా నిశ్శబ్దమై పోయింది.

1947 నుంచి కేంద్ర మంత్రివర్గ సభ్యుడుగా పనిచేస్తున్న మౌలానా ఆజాద్ ఇండియా స్వాతంత్ర్యాన్ని పటిష్ఠతరంగా చేయడంలోను, దాని రాజకీయ, ప్రజాస్వామిక సమైక్య సాధన కృషిలోను ప్రముఖ పాత్రను నిర్వహించారు.

ఇస్లాం మత విజ్ఞానంలోనిధి అయిన మౌలానా ఆజాద్ జాతీయతత్వం ఇస్లాం మతంలో ఆయనకు గల విశ్వాసమంత అచంచలమైనట్టిదని గాంధి మహాత్ముడు ఒక సందర్భంలో శ్లాఘించారు.

#### పవిత్ర స్థలం

నేడు మౌలానా ఆజాద్ సమాధి చేయబడిన స్థలం సమీపంలోనే అంతకు పూర్వం ముగ్గురు ముస్లిం యోగులు, ఒక జాతీయ నాయకుడు సమాధి చేయబడ్డారు.

పెరేడ్ గ్రౌండ్స్‌లో పీర్ హరే భరే దర్గా సమీపంలో మౌలానా సాహెబ్ భౌతిక దేహం సమాధి చేయబడినచోటికి దగ్గరలోనే కలీముల్లా జహనాబాదీ భౌతికకాయం, ఔరంగజేబ్ చక్రవర్తి కాలంలో హత్యచేయబడిన సర్మద్ సయ్యద్ భౌతిక కాయం, భారత జాతీయ నాయకుడు మౌలానా షౌకత్ ఆలీ భౌతిక కాయం సమాధి చేయబడి వున్నవి.

క్రిందటి శనివారంనాడు మౌలానా ఆజాద్ పరిగా ఈ పెరేడ్ గ్రౌండ్స్‌లో చివరిసారి బహిరంగ సభలో ప్రసంగించారు. [illegible] ఆయన ప్రజలను ఉద్బోధించారు.

### ఆజాద్ నిధి

#### సేకరించడానికి వర్కింగ్‌కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ స్మారకార్థమై దేశంలో విద్యావృద్ధికి, సంస్కృతి ప్రచారానికి కృషి సాగించడానికిగాను ఆయన పేరిట ఒక నిధిని స్థాపించి, దానికి విరాళాలు ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేయడానికి నేడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడానికి, గ్రంథాలయోద్యమాన్ని అభివృద్ధి చేయడానికి ఈ నిధిని ఉపయోగించాలని వర్కింగ్ కమిటీ సభ్యులందరూ అభిప్రాయపడ్డారు.

### టి. టి. కె. రాజీనామాపై ఆజాద్ ఇచ్చిన సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— రాజకీయ సమస్యలలో సముచితమైన నిర్ణయాలు చేయడంలో మౌలానా ఆజాద్‌కు గల ప్రతిభ గత 25 సంవత్సరాలుగా అనేక సందర్భాలలో విశదమైంది.

చాగ్లా కమిషన్ నివేదిక రాకపూర్వమే ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామాను ఆమోదించవలసిందిగా ప్రధాని నెహ్రూకు ఆయన సలహా ఇచ్చిన ఉదంతం ఇందులో తాజాదైనది.

రాజ్యాంగ చట్టాలను, నియమావళిని తు.చ. తప్పకుండా అనుసరించాలని మాటేవారిలో మౌలానా ఆజాద్ ఒకరు.

ముస్లింలీగ్‌కు ప్రచారం చేసేనిమిత్తమై బొంబాయిలో పత్రికలను స్థాపించడానికి లోగడ జిన్నా సేకరించిననిధిని బీద ముస్లిం విద్యార్థుల విద్యాబోధనకు ఖర్చు పెట్టవచ్చునని బొంబాయి సిటీ సివిల్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు.

### కేంద్ర మంత్రివర్గంలో త్వరలోనే మార్పులు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— మౌలానా అబుల్ కలాం ఆజాద్ అస్తమయంవల్ల కేంద్ర మంత్రివర్గంలో రాగల పరిణామాలు ఎలా వుండగలనో పూర్తిగా చెప్పడానికి అప్పుడే అవకాశాలు లేనప్పటికీ, కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణం, కొత్తగా ఒకరిద్దరు సభ్యుల చేరిక ఇక తథ్యమని ఇక్కడి రాజకీయవర్గాలు యిప్పుడు విశ్వసిస్తున్నవి.

ఆర్థిక మంత్రిగా శ్రీ టి. టి. కృష్ణమాచారి గారి రాజీనామావల్ల కేంద్ర మంత్రివర్గం రాజీనామా అవసరమైనదనుకుంటే, ప్రధాని కి అత్యంత సన్నిహితుడు, చిరకాల సహచరుడైన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌వంటివారి మరణంవల్ల మంత్రివర్గ పునర్నిర్మాణం తప్పనిసరి అవుతున్నది.

ఈ సందర్భంలోనే సయ్యద్ ఆలీ జహీర్, డాక్టర్ జకీర్ హుస్సేన్, శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, శ్రీ జి. యల్. మెహతా, శ్రీ సి. డి. దేశముఖ్, శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారి పేర్లు వినవస్తున్నాయి.

మౌలానా ఆజాద్ అస్తమయంవల్ల విచారంలో మునిగివున్న ప్రధాని నెహ్రూకు యిప్పుడే ఈ విషయా లన్నింటిని గురించి ఆలోచించడం సాధ్యపడనప్పటికీ, పార్లమెంటు బడ్జెట్టు సమావేశాలలోగాను, లేదా ఆ తరువాత కొన్ని రోజులకు, మంత్రివర్గంలో మార్పులను గురించి యోచించి తుది నిర్ణయాలకు రావడం జరుగుతుందట.

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, ఫిబ్రవరి 22— టునీసియా ప్రభుత్వం అయిదు ఫ్రెంచి కాన్సలేట్లను మూసివేసి, కాన్సలర్ ఉద్యోగులను వారి ఉద్యోగ స్థానాల నుంచి తప్పించడం పట్ల ఫ్రాన్సు నేడు మిత్రరాజ్య సమితికి ఆక్షేపణ సందచేసింది.

మిత్రరాజ్య సమితి లోని ఫ్రెంచి ప్రతినిధి శ్రీ జార్జెస్ ప్రైవేట్ సెక్రెటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్‌కు వ్రాసిన లేఖలోనే ఈ ఆక్షేపణ తెలిపింది.

మౌలానా ఆజాద్ భౌతిక దేహాన్ని ఖననానికై తీసుకొని వెళ్ళుతూ: ఊరేగింపులో ప్రధాని నెహ్రూ, వి. కె. కృష్ణమీనన్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డేబర్‌లు

# "ఇండియా ప్రణాళిక విజయానికి సర్వవిధాల బ్రిటన్ పూర్తి సహాయం"

### —ప్రధాని మాక్మిలన్ సూచన

లండన్, ఫిబ్రవరి 21—

ఇండియా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సఫలం కావడం "అత్యంత ముఖ్య"మనే తాను భావిస్తున్నానని, ఈ విషయంలో ఇండియాకు తోడ్పడడానికి బ్రిటన్ సర్వవిధాల యత్నించడమే గాక, తన మిత్రరాజ్యాల చేతకూడా సాయం చేయించాలని ప్రధాని మాక్మిలన్ నేడు యిక్కడ పేర్కొన్నాడు.

ఒకే పరిస్థితిలో వున్న ఇండియా, పాకిస్తాన్‌లకు [illegible] పెట్టుబడి ద్వారాను, నిపుణులను పంపడం ద్వారాను తోడ్పడాలి అని ఆయన అన్నాడు.

కామన్‌వెల్త్ దేశాలలో తన పర్యటనను గురించి బి. బి. సి. టెలివిజన్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ కామన్‌వెల్త్ దేశాలకు సంబంధించిన [illegible] సంబంధం మాకు కలదని శ్రీ మాక్మిలన్ అన్నాడు.

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానాల ప్రభావం కామన్‌వెల్త్ దేశాల ప్రధాన సిద్ధాంతాలపై ఎలా ప్రసరించిందని ప్రశ్నించగా శ్రీ మాక్మిలన్ ఈ విధంగా అన్నాడు:

"ఆ విషయానికి మాకు సంబంధం లేదని, మేము జోక్యం పెట్టుకోవలసిన విషయం కాదని ఇండియా ప్రజలకు తెలును. నేను ఆ విధానాన్ని నిరసిస్తాను. అయితే ఆగ్నేయాసియా రక్షణ ఒడంబడికలోను, బాగ్దాద్ రక్షణ ఒడంబడికలోను ఇండియా చేరకపోవడాన్ని, పాకిస్తాన్ చేరడాన్ని మేము ఎలా అంగీకరించి వున్నామో, అలాగే ఈ విషయం కూడా అంగీకరించబడినట్లు నేను తలపోస్తున్నాను.

"దక్షిణాఫ్రికా స్వతంత్ర దేశమని వారికి తెలును. ఆ దేశం శాసనాలను మార్పు చేసే అధికారం మాకు లేదని కూడా వారికి తెలును."

ఇండియాకు తాను వెళ్ళినప్పుడు తనను ఎక్కువగా ఆదరించారని, తన వైఖరిని గ్రహించారని శ్రీ మాక్మిలన్ అన్నాడు.

"బుల్గానిన్, కృశ్చేవ్‌లకు లభించిన ఆదరణతో మీకు లభించిన ఆదరణను పోల్చి చెప్పవలసిందని పత్రికా ప్రతినిధులు అడుగగా, తనకు లభించినదే మనఃపూర్వకమైనదని భావిస్తున్నానని ఆయన అన్నాడు.

కలకత్తా—బొంబాయి మెయిలులో ఫిబ్రవరి 19 వ తేదీ రాత్రి సెకండ్‌క్లాసు పెట్టెలో జరిగిన అగ్ని ప్రమాదం గురించి దర్యాప్తు జరగాలని ఇండియా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

# ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి అనధికార తీర్మానాలు

## తెలంగాణాలో తక్కావీ బకాయిల వసూళ్ళకు సంబంధించినదానికి ప్రథమ స్థానం

హైదరాబాద్, ఫిబ్రవరి 22—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో పరిశీలించడానికి నిర్ణయింపబడిన అనధికార తీర్మానాలలో తెలంగాణాలో తక్కావీ అప్పుల వసూలుకు సంబంధించిన తీర్మానం ప్రథమ స్థానాన్ని పొందింది.

తెలంగాణా ప్రాంతంలో పోలీస్ చర్య జరగకపూర్వం ఏర్పడిన తక్కావీ అప్పుల బకాయీలను రద్దు చేయాలని ఆ తీర్మానం కోరుతున్నది.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి శ్రీ కె. ఎల్. నరసింహారావు (పి. డి. ఎఫ్.) గారు నోటీసు యిచ్చారు. ఆతీర్మానంలో ఇలా పేర్కొనబడింది:—

"తెలంగాణా ప్రాంతంలో తక్కావీ బకాయీలను వసూలు చేయడంలో దిగువ విధానాన్ని అనుసరించడం అవసరం. (1) పోలీస్ చర్యకు పూర్వంఏర్పడిన తక్కావీ బకాయీలను అన్నింటిని రద్దు చేయాలి. (2) పోలీస్ చర్య జరగడానికి, మొదటి జనరల్ ఎన్నికలు జరిగిననాటికి మధ్య ఏర్పడిన తక్కావీ బకాయీలపై వడ్డీని రద్దు చేయాలి. (3) తక్కావీ అప్పుల వాయిదాలను చెల్లించనప్పుడు చక్రవడ్డీని వసూలు చేసే పద్ధతిని రద్దు చేయాలి. (4) తక్కావీ బకాయీలు అన్నిటిని పది సంవత్సరాలలో 20 సమాన వాయిదాలలో వసూలు చేయడానికి ఏర్పాట్లు జరపాలి."

శ్రీ ఎస్. కాశిరెడ్డి (కమ్యూనిస్టు) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం రెండవ స్థానాన్ని పొందింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయిన దృష్ట్యా రాష్ట్రంలోని నాన్—గెజెటెడ్ ఆఫీసర్ల జీతాలను హెచ్చించాలని ఆ తీర్మానం కోరుతున్నది.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (కాంగ్రెసు) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం మూడవ స్థానాన్ని పొందింది. ఈ తీర్మానంలో ఇలా పేర్కొనబడింది:—

"ప్రస్తుతం ఒరిస్సాలో వున్న పర్లాకిమిడి తాలూకాను సాధ్యమైనంత త్వరలో తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో చేర్చడం విషయమై ఒరిస్సా ప్రభుత్వంతోను, ఇండియా ప్రభుత్వంతో వెంటనే సంప్రతింపులు జరిపి తగు చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి అసెంబ్లీ సిఫారసు చేస్తున్నది. ఆ తాలూకా ప్రధానంగా తెలుగు ప్రాంతం. ఆంధ్రప్రదేశ్‌కు ఆనుకొని వున్నది."

శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం నాలుగవ స్థానాన్ని పొందింది. ఉపాధ్యాయ సంఘ సభ్యులు కావడానికి ముందుగా జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ అనుమతిని పొందాలని జిల్లాబోర్డులు నిర్వహించే ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను కోరుతూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును ఉపసంహరించుకోవాలని ఆ తీర్మానం కోరుతున్నది.

శ్రీ ఎం. నాగిరెడ్డి (కమ్యూనిస్టు) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం అయిదవ స్థానాన్ని పొందిం. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతపు స్కేల్స్‌లోగల వ్యత్యాసాలను తొలగించాలని ఆ తీర్మానం కోరుతున్నది.

(మిగతా 2 వ పేజీలో)

నేతికి, వెన్నకు ప్రశస్తమైన ప్రత్యామ్నాయంగా
ఎల్లప్పుడు
గోల్డ్ మొహర్
రిఫైండ్ ఆయిల్...
శ్రేష్ఠమైన వంటసాధనం
అధునికమైన రిఫైనరీలో పరిశుద్ధ్య సూత్రముల ప్రకారం తయారు చేయబడింది — హైదరాబాదులో ఇదొక్కటే బృహత్తరమైన ఏకైక రిఫైనింగ్ యూనిట్. గోల్డ్ మొహర్ బ్రాండ్ రిఫైండ్ ఆయిల్ వంటకు శ్రేష్ఠమైన రకము నూనె అని గ్యారంటీ యివ్వబడినది.
బి. రాజేంద్ర ఆయిల్ మిల్స్ అండ్ రిఫైనరీ
అజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా హైదరాబాద్-దక్కన్
ఇంకను [illegible] సుప్రసిద్ధమైన ఔషధీయములు
ఆయుర్వేద తయారుచేయువారు

## కాపర్ సల్ఫేట్

(ప్యూరిటీ 98% నుంచి 97%)

"శీలాంటిన ఆర్. సి. ఆర్. ఓ. బ్రాండ్"

రతన్ చంద్ రికబ్ దాస్ జైన్,

[illegible], చాందినీ చౌక్, ఢిల్లీ.

109, షేక్ మెమాన్ వీధి, బొంబాయి.


## నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్.

20—2—58, 22—2—58 తేదీలలో ప్రకటించిన నోటీసులో క్లాజు రెండు ఈ క్రింది విధంగా చదువుకొనవలెను:

"టెండరు ఫారములు అర్జీదారుల కోరికపై రిజిస్టర్డు పోస్టులో పంపబడును."

(సం) యం. ఎ. రహమాన్,

సూపరింటెండింగు ఇంజనీరు,


## కావలెను

పనిచూపు చేయువారు, దుక్కి, కణజు కొనువారు భాగిగా కావలెను. పనిముట్లుగా పనులు చేయు గలవారు ప్రాయుడి.

(M/s. The Mysore Scientific Fertilisers, Company, Private Limited, Post Box No. 9, Kolar. (Mysore State)


## పి అండ్ టి డిపార్టుమెంటు

గుంటూరు, నెల్లూరు, కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలు అయిదు మండలములుగా విభజింపబడిన కర్నూలు యింజనీరింగు డివిజన్ అంతటా తంతి తపాలాశాఖ బిల్డింగులకు 1958—59 లో సుమారు రు. 5,000/— అంతకు యెక్కువ ఖరీదుచేసే పెట్టీ వర్క్స్, సాలీనా మరమ్మతులు నిర్వహించేందుకు స్టేట్ పి. డబ్ల్యు. డి., రైల్వేస్, సి. పి. డబ్ల్యు.డి., ఎం. ఇ. ఎస్., రైల్వేల అప్రూవ్డు కంట్రాక్టర్లవలన ఇండియా ప్రెసిడెంటు తరఫున కర్నూలు టెలిగ్రాఫ్స్ డివిజనల్ యింజనీర్ గారిచే కోర బడుతున్నవి. టెండర్లు 20—3—1958 వరకు తీసుకొనబడును. వివరములు గల ఫ్ స్పెక్షన్తో టెండరు ఫారములు రు. 2/— చెల్లించి, ఆఫీసులో నకంటాక్కు క్లియరెన్సు సర్టిఫికెట్టున్ను, అప్రూవ్డు కంట్రాక్టరుగా చేర్చుకొనబడినట్టు ఎవిడెన్సు మెంటు రుజువున్ను చూపించి పొందవచ్చును. DA-564 (5)

## 1957-58 టీ ఎగుమతి

### కోటా ట్రాన్సుఫర్లు రిజిస్ట్రేషన్

ఇందుమూలమున తెలియపరచున దేమనగా 1957—58 సంవత్సరంలో టీ ఎగుమతి కోటా హక్కుల ట్రాన్సుఫర్ రిజిస్ట్రేషన్ నిమిత్తం దరఖాస్తులు దాఖలు చేయడానికి కడపటి తేదీ 20—3—58. ట్రాన్సుఫరు నిమిత్తం ఉభయ పార్టీల నుండి అవసరమైన ట్రాన్స్‌ఫరు ఫారములు ఆఫీసులోగా జాయింట్ కంట్రోలర్ ఆఫ్ షిప్పింగ్, టీబోర్డు, చర్చి రోడ్డు, ఫోర్ట్ కొచ్చిన్, [illegible] ఇండియాకు చేరవలెను. కోటా ట్రాన్సుఫర్లు రిజిస్టరు చేయబడవు.

ఎస్. కె. దత్తా,

జాయింట్ కంట్రోలర్ ఆఫ్ షిప్పింగ్.

## టెండరు నోటీసు

1958—59 లో దిగువ వివరించిన ప్రకారం స్టోర్స్, ముడి సరుకులు సప్లయికి గూడూరులో గవర్నమెంట్ సెరమిక్ ఫ్యాక్టరీకి రవాణాకు సీల్డు టెండర్లు 15—3—58 ఉ. 11 గం. వరకు కోరబడుతున్నవి. సామగ్రి వివరములతో సహా స్పెసిఫికేషన్లు, సప్లయి షరతులు, ఇతర వివరములు, అమ్మకం పన్ను ఇంటుకొని, పణి అర్జీదారు ద్వారా రు. 2.03 చెల్లించి (ఈ సొమ్ము వాపసు చేయబడదు) నెల్లూరు జిల్లా, గూడూరులోని గవర్నమెంటు సెరమిక్ ఫ్యాక్టరీ, ఇన్—చార్జి సెరమిక్ ఎక్స్‌పర్టు నుండి పొందవచ్చును.

1. (1) చైనా క్లే (2) బాల్ క్లే (3) ఫైర్ క్లే (4) ఎండు గడ్డి (5) శిలా స్ఫటికము (6) భూ స్ఫటికము (Felspar) (7) స్టీం బొగ్గు (8) సున్నపు గుల్ల (9) వడపోత గుడ్డ (10) బుట్టలు (11) రసాయనములు.
2. గవర్నమెంటు సెరమిక్ ఫ్యాక్టరీకి ముడి సామగ్రి రవాణా.
3. కాలిన బొగ్గు పెంకులను ఫ్యాక్టరీనుంచి తొలగించుట.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఆంధ్రప్రదేశ్.

## వివాహ మహోత్సవం

కాళహస్తి, ఫిబ్రవరి 21— శ్రీ ఆర్. ఏ. రహీం (సబ్ రిజిస్ట్రార్ కాళహస్తి) తన ద్వితీయ పుత్రికను రేణిగుంటలో జనాబ్ జె.ఎం. ఖాదర్ మెహిద్దీన్ సాహెబ్ (ఫారస్టు కంట్రాక్టర్) కుమారుడగు జనాబ్ జె. యం. నదీర్ హుసేన్ సాహెబ్‌కు, తృతీయ పుత్రికను జనాబ్ ఎ. యం. ఇల్లియాస్ సాహెబ్ (రేణిగుంట పంచాయతీ సభ్యుడు) కు యిచ్చి స్వగృహంలో వివాహ మహోత్సవం జరిపారు. బంధు మిత్రులు, పెద్దలు పలువురు వధూవరులను ఆశీర్వదించారు.

ఢిల్లీ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు సమాజ వికాస కృషి విస్తరించింది.

## 1958 ఫిబ్రవరి 24. సోమవారం

## హేమలంబనామ సంవత్సర

### ఫాల్గుణ శుద్ధ పంచమి

పంచమి ప. 9—48 గంటలవరకు

అశ్విని ప. 12—57 గంటలవరకు

వర్జ్యం ఉ. 8-26 నుంచి 10-15 గంటలు

రా. 11-37 నుంచి 1-25 గంటలవరకు

# ఆంధ్ర ప్రదేశ్ శ్రద్ధాంజలి

(4 వ పేజీ తరువాయి)

చేయు బడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతీయ సంఘం స్థాపనకు ఆయన తాలా సహాయం చేశారన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (ఎం. ఎల్. ఏ). శ్రీ యూనస్ సలీమ్, అబూ యూసఫ్ (జమియత్ నాయకులు) ప్రభృతులు కూడా ప్రసంగించారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన కార్మిక సంఘాల ప్రతినిధులు శ్రీ యం. రహీమ్ అధ్యక్షతన సమావేశమై మౌలానా ఆజాద్ ఆత్మశాంతికి విచారం ప్రకటించారు.

# మైసూరు అసెంబ్లీ సమావేశం వాయిదా

బెంగుళూరు, ఫిబ్రవరి 22—నేటిమంచి ప్రారంభం కావలసిన మైసూరు అసెంబ్లీ బడ్జెట్టు సమావేశాలు మౌలానా ఆజాద్ అంత్యక్రియల వార్త వినగానే సోమవారానికి వాయిదా వేశారు.

ప్రభుత్వం ఆఫీసులన్నీ మూసివేశారు. జాతీయ పతాకాలను సగం వరకు జండా స్తంభాల మీద, విచార సూచకంగా దించివేశారు. ఏడు రోజులు ప్రభుత్వ సంతాపదినంగా ప్రకటించారు.

రెండు రోజులు ఇక్కడ వుండడానికి వచ్చిన ఆఫ్ఘన్ రాజు మౌలానా ఆజాద్‌కు జోహార్లు చెప్పారు. ఆయన అంత్యమయుంవల్ల విజ్ఞాన ప్రపంచానికి తీరని నష్టం సంభవించిందన్నారు.

మైసూరు గవర్నర్ శ్రీ జయచామ రాజ వడయార్ వేడుక సంతాప ప్రకటన చేస్తూ దేశానికి తీరని నష్టం సంభవించిందని, ప్రధాని చిరకాల మిత్రుని, మంత్రివర్గంలో ప్రముఖ మార్గదర్శకుని కోల్పోయా రన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప గారు ఆయనవలె కాంగ్రెసులో అందరి అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి మరొకరు లేరన్నారు. ఆయనవంటి దూరదృష్టి, విశాల దృక్పథం మరొకరికి లేదన్నారు. సత్యానికి న్యాయానికి చిహ్నంగా ఆయన చిరస్మరణీయు లన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య గారు ఆయనలేని లోపం తీరదన్నారు. ఆయన జీవితం త్యాగాలతో, మహత్తర విజయాలతో నిండివున్న దన్నారు.

స్పీకరు శ్రీ ఎస్. ఆర్. కాంతి మహానాయకుల శకం అయిపోయిందనే విషయాన్ని యువకులు గుర్తించాలన్నారు. కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ పి. సీతారామయ్యగారు దేశం నేడున్న క్లిష్ట పరిస్థితులలో మౌలానా ఆజాద్ మరణం తీరని నష్టాన్ని కలిగించిందన్నారు.

కేంద్రంలో సహకార శాఖా మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్, హాసన్ (మైసూరు) లో జరిగిన సభలో ప్రసంగిస్తూ దేశానికి ఇంతకు మించిన నష్టం మరొకటి వుండదన్నారు.

కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. చెన్నయ్యగారు, హిందూ ముస్లిం సమైక్యతను బలపరచడానికి, కాంగ్రెసు సంస్థ అభివృద్ధికి మౌలానా ఆజాద్‌వలె కృషి చేసిన వారు మరొకరు లేరన్నారు.

# కేరళ అసెంబ్లీ

## సంతాపసూచనగా వాయిదా

తిరువేంద్రం, ఫిబ్రవరి 22—నేటి మధ్యాహ్నం ప్రారంభమైన కేరళ అసెంబ్లీ బడ్జెట్టు సమావేశాలు మౌలానా ఆజాద్ అంత్యమయానికి సంతాపసూచకంగా వాయిదా వేశారు. నేటి ఉదయం జరగవలసిన గవర్నర్ ప్రసంగం సోమవారానికి వాయిదా వేశారు.

స్పీకర్ శ్రీ ఆర్. శంకరనారాయణ తంపి, ఆర్థిక మంత్రి శ్రీ అచ్యుత మీనన్, కాంగ్రెసు పక్షం నాయకుడు శ్రీ పి. టి. చాకో, ముస్లిం లీగు నాయకుడు శ్రీ మహమ్మద్‌కోయ, పి. ఎస్. పి. నాయకుడు శ్రీ నారాయణకురూప్ ప్రభృతులు మౌలానా ఆజాద్ గుణగణాలను, దేశ సేవను ఉగ్గడిస్తూ ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ మౌలానా ఆజాద్ అంత్యమయంలో అర్ధ శతాబ్దంగా ప్రముఖ నాయకత్వం వహించిన ప్రజానాయకుని దేశం కోల్పోయిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేవరకు ఇంపీరియలిస్టు శక్తులకు వ్యతిరేకంగాను, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ప్రపంచ శాంతి స్థాపనకు ఆయన చిత్తశుద్ధితో కృషి చేశారని అన్నారు.

# కాశ్మీర్ అసెంబ్లీ

జమ్ము, ఫిబ్రవరి 22—జమ్ము—కాశ్మీర్ అసెంబ్లీ నేటి ఉదయం సమావేశమై మౌలానా ఆజాద్ మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానం చేశారు. సభవారు రెండు నిముషాలు నిశ్శబ్దంగా నిలబడి ఆ తీర్మానాన్ని ఆమోదించారు.

మంత్రివర్గంలోని సీనియర్ సభ్యుడు శ్రీ శ్యామలాల్ సరాఫ్ సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, దేశానికి అత్యంత క్లిష్ట పరిస్థితులలో తిరుగులేని విధంగా మౌలానా ఆజాద్ నాయకత్వం వహించి తన దక్షతను చూపారన్నారు. మహాత్ముని తరువాత అంతటి నాయకుడు మౌలానా ఆజాద్ మాత్రమే నన్నారు.

నేషనల్ డెమొక్రాటిక్ పక్షం నాయకుడు శ్రీ జి. యం. సాదిక్ మౌలానా ఆజాద్ నిజంగా స్వాతంత్ర్య వీరుడన్నారు. బాల్కన్ యుద్ధాల కాలంలో ఆయన దేశభక్తిని, విప్లవ భావాలను ప్రచారం చేశా రన్నారు.

ప్రజా సోషలిస్టు నాయకుడు పండిట్ ప్రేమ నాథ్‌డోగ్రా, నేటి క్లిష్ట పరిస్థితులలో మౌలానా ఆజాద్ అంత్యమయం జమ్ము—కాశ్మీర్ ప్రజలకు తీరని నష్టం సంభవించిందన్నారు.

కాశ్మీర్ ప్రభుత్వం ఆఫీసులు నేడు మూసి వేశారు. వానిమీద వున్న జాతీయ పతాకాలను విచార సూచకంగా సగానికి జండా స్తంభాలమీద దించివేశారు.

[illegible] భారత [illegible] నిర్ణయించే [illegible] చేసింది.

# రాష్ట్రంలో ఒకేవిధమైన రెవిన్యూ పరిపాలన

## ఆంధ్ర-తెలంగాణా శాసనాలను సమన్వయపరచడానికి చర్యలు

## ప్రభుత్వం తలపెట్టిన ఐదు సవరణ బిల్లులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అయిదు చట్టాల సవరణ బిల్లులను ప్రకటించింది. ఈ సవరణ బిల్లుల ప్రకారం ఆయా శాసనాలు తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేయబడగలవు. ఈ చట్టాల విషయంలో మొత్తం రాష్ట్రంలో ఒకే విధానం అమలులో వుండేటట్టు చూడడానికి సవరణ బిల్లులు ఉద్దేశింపబడినవి.

ఈ సవరణ బిల్లుల ప్రకారం దిగువ శాసనాలు తెలంగాణాకు విస్తరింప జేయబడగలవు:

(1) మద్రాసు రెవిన్యూ విచారణల చట్టం (1893), (2) మద్రాసు రెవిన్యూ సమన్ల చట్టం (1869), (3) మద్రాసు సర్వే, సరిహద్దుల చట్టం (1923), (4) భూమి స్వాధీన చట్టం (1894), (5) మద్రాసు భూమి ఆక్రమణల చట్టం (1905).

### మద్రాసు రెవిన్యూ విచారణల చట్టం

మద్రాసు రెవిన్యూ విచారణల చట్టం ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో మాత్రమే అమలులో వున్నది. ఈ చట్టం ప్రకారం రెవిన్యూ శాఖ పరిపాలన గురించి, ఆ శాఖోద్యోగుల ప్రవర్తన గురించి విచారణలు జరపడానికి అధికారా లున్నవి. ప్రస్తుతం ఈ చట్టం ప్రకారం విచారణలు జరిపే అధికారాలను ఆఫీసర్లకు మాత్రమే యివ్వవచ్చు. కమిటీల ద్వారా, ఇతర అధికార సంస్థల ద్వారా విచారణలు జరిపించడానికి వీలుగా ఈ చట్టాన్ని సవరించడానికి ప్రతిపాదించబడింది. ఈ సవరణ ప్రకారం విచారణలు జరపడానికి కమిటీలను నియమించి, వాటికి అధికారాలు యివ్వడానికి ప్రభుత్వానికి అధికారాలు ఏర్పడగలవు.

భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూలులో రాష్ట్ర ప్రభుత్వం శాసన నిర్మాణం జరపగల అంశాలను సూచించే జాబితాకు సంబంధించిన విషయాలకు ఈ చట్టాన్ని వర్తింపజేయడానికి వీలుగాకూడా సవరణ ప్రతిపాదించబడింది.

### మద్రాసు రెవిన్యూ సమన్లచట్టం

రెవిన్యూ విచారణలో డాక్యుమెంట్లను దాఖలు చేసేటట్టు చెయ్యడానికి, సాక్షులు హాజరయ్యేటట్టు చెయ్యడానికి రెవిన్యూ ఆఫీసర్లు సమన్లను జారీచేసే కార్యక్రమాలు ఆంధ్ర ప్రాంతంలో మద్రాసు రెవిన్యూ సమన్ల చట్టం నిబంధనల ప్రకారం, తెలంగాణా ప్రాంతంలో హైదరాబాద్ భూమి శిస్తు చట్టం నిబంధనల ప్రకారం జరుపబడుతున్నవి.

ఈ విషయంలో మొత్తం రాష్ట్రంలో ఒకే విధానాన్ని సాధించడానికి మద్రాసు రెవిన్యూ సమన్ల చట్టాన్ని తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేయడానికి సవరణ బిల్లు ఉద్దేశింపబడింది. ఈ సవరణ బిల్లు ప్రకారం హైదరాబాద్ చట్టంలోని తత్సంబంధమైన నిబంధనలు రద్దు చేయబడగలవు.

ప్రస్తుతం ఈ చట్టం ప్రకారం రెవిన్యూ సంబంధమైన విచారణలలో సాక్షులను హాజరయ్యేటట్టు చెయ్యడానికి, డాక్యుమెంట్లను దాఖలు చేసేటట్టు చూడడానికి వ్యక్తులకు సమన్లను జారీ చేయడానికి రెవిన్యూ ఆఫీసర్లకు అధికారా లున్నవి.

అయితే, రెవిన్యూ విచారణల సందర్భంలో ఏ వస్తువు అయినా అవసరమైతే దానిని స్వాధీన పరచేటట్టు చేయడానికి ఆఫీసర్లకు అధికారాలు కల్పించడం అవసరమని ఇప్పుడు భావింపబడుతున్నది. హైదరాబాద్ చట్టం ప్రకారం ఆఫీసర్లకు అట్టి అధికారా లున్నవి. సమన్లను జారీ చేయడంలో సివిల్ ప్రొసీజర్ కోడ్ (1908) ప్రకారం సివిల్ కోర్టులకు గల అధికారాలే రెవిన్యూ ఆఫీసర్లకు వుండగలవు.

జిల్లాలో నివాసులుగా వున్న వ్యక్తులకు మాత్రమే సమన్లను జారీ చేయాలనే నిబంధనలు ప్రస్తుతం అమలులో వున్నవి. ఈ నిబంధనలను కూడా తొలగించాలని ప్రతిపాదించబడింది.

ప్రస్తుతం చట్టం ప్రకారం వివిధ పద్ధతుల ననుసరించి సమన్లను అందజేయడానికి అధికారాలు వున్నవి. వాటితోపాటు ఒక్కచోట అంటించే పద్ధతుల ద్వారా సమన్లను అందజేయడానికి అధికారాలను కల్పించడానికి కూడా ఒక నిబంధనను చేర్చడానికి ప్రతిపాదించబడింది.

ఈ చట్టం లక్ష్యాలను సాధించడానికి నిబంధనలను రూపొందించే అధికారాలు కల్పించడానికి కూడా ప్రతిపాదించబడింది.

### మద్రాసు సర్వే, సరిహద్దులచట్టం

భూములను సర్వే జరిపే కార్యక్రమాలు ఆంధ్ర ప్రాంతంలో మద్రాసు సర్వే, బవుండరీస్ చట్టాన్ని అనుసరించి, తెలంగాణా ప్రాంతంలో హైదరాబాద్ భూమి శిస్తు చట్టంలోని నిబంధనల ననుసరించి నిర్వహించబడుతున్నవి.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులో వున్న శాసనాలను సమన్వయ పరచడానికి మద్రాసు సర్వే, బవుండరీస్ చట్టాన్ని కొన్ని అవసరమైన సవరణలతో తెలంగాణా ప్రాంతానికి విస్తరింప జేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ సవరణ బిల్లు ప్రకారం హైదరాబాద్ చట్టంలో గల తత్సంబంధమైన నిబంధనలు రద్దు చేయబడగలవు.

### భూమి స్వాధీనం చట్టం

ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలో ప్రజావసరాలకు భూములను స్వాధీనం చేసుకోవడం భూమిస్వాధీనం చట్టం (సెంట్రల్ యాక్టు 1—1894) ప్రకారం జరుపబడుతున్నది. తెలంగాణా ప్రాంతంలో అట్టి కార్యక్రమాలు భూమిస్వాధీన చట్టం (హైదరాబాద్ చట్టం) ప్రకారం జరుపబడుతున్నవి. ఈ రెండు శాసనాలలోని నిబంధనలు దాదాపు ఒకటిగానే వున్నవి.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులో వున్న శాసనాలను సమన్వయ పరచడానికి భూమి స్వాధీనం చట్టాన్ని కొన్ని అవసరమైన మార్పులతో తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. హైదరాబాద్ భూమి స్వాధీన చట్టం రద్దు చేయబడుతుంది.

భూమి స్వాధీన చట్టంలోని 18 వ నిబంధన ప్రకారం ఈ చట్టం క్రింద ఇవ్వబడిన అవార్డు విషయంలో కోర్టుకు పరిశీలన నిమిత్తం దరఖాస్తులు పంపడానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్ణయింపబడినవి.

ఆ నిబంధన ప్రకారం అవార్డు ఇవ్వబడినప్పుడు దానికి సంబంధించిన వ్యక్తి హాజరు కాని పక్షంలో లేదా, ఆయన ప్రతినిధి హాజరు కాని పక్షంలో కలెక్టర్ నుంచి నోటీసు వచ్చిన తర్వాత ఆరు వారాల లోపల, లేదా, కలెక్టర్ అవార్డు యిచ్చిన తేదీ నుంచి ఆరు మాసాల లోపల ఈ రెండింటిలో ఏది ముందుగా జరిగితే దాని ప్రకారం దరఖాస్తులను పంపవచ్చు.

అవార్డు యివ్వబడిన తేదీ అంటే, అవార్డును గురించి దానికి సంబంధించిన వ్యక్తి తెలుసుకున్న తేదీగా భావించాలని, దానిని అవార్డు యిచ్చిన తేదీగా భావించరాదని కోర్టులు నిర్ణయించినవి.

అయితే, అవార్డును గురించి ఒక వ్యక్తికి ఎప్పుడు తెలిసింది అనే విషయాన్ని నిర్ణయించడం సాధ్యం కానందున ఈ నిబంధనను రద్దు చేయడానికి నిశ్చయింపబడింది.

ఈ చట్టంలోని 4వ వ సెక్షన్ కింద (2) వ సెక్షన్ కింద నోటీసు జారీ చేయబడిన తర్వాత రెండు మాసాల లోపల పరిశీలన నిమిత్తం అర్జీలను అందజేయవచ్చు. రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసు పంపబడినప్పుడు మామూలుగా పోస్టు బట్వాడా కావలసిన తేదీన ఆ నోటీసు అందజేయబడినట్టుగా పరిగణించబడుతుంది.

### మద్రాసు భూమి ఆక్రమణల చట్టం

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన భూముల ఆక్రమణలకు సంబంధించిన వ్యవహారాలు మద్రాసు భూమి ఆక్రమణల చట్టాన్ని అనుసరించి జరుపబడుతున్నవి. తెలంగాణా ప్రాంతంలో అట్టి వ్యవహారాలు హైదరాబాద్ భూమి శిస్తు చట్టంలోని నిబంధనల ప్రకారం జరుపబడుతున్నవి.

ఈ విషయంలో సారూప్యాన్ని సాధించడానికి మద్రాసు భూమి ఆక్రమణల చట్టాన్ని తెలంగాణా ప్రాంతానికి విస్తరింపజేసి, హైదరాబాద్ భూమి శిస్తు చట్టంలోని తత్సంబంధమైన నిబంధనలను రద్దు చేయడానికి నిశ్చయింపబడింది.

రోడ్డు ప్రక్క ప్రాంతాలు, లంక భూములు వంటి రకాల భూములను కౌలు లేదా ఫీజు చెల్లించే పద్ధతిపై ప్రభుత్వం కౌలు కిచ్చే ఆచారం వున్నది.

ఆ రకాలకు చెందిన భూములలో ఆక్రమంగా ఆక్రమించుకోబడినవాటి విషయంలో శిస్తుకాక అదనంగా కౌలును, లేదా ఫీజులను వసూలు చేయడానికి ప్రభుత్వానికి అధికారాలు కల్పింపబడగలవు.

ఈ సవరణ బిల్లు ప్రకారం ఆక్రమంగా భూములను ఆక్రమించిన వ్యక్తులను తొలగించడానికి, ఆక్రమంగా ఆక్రమించిన భూములలో పండించబడిన పైరులను స్వాధీనం చేసుకోడానికి 6 (1) సెక్షన్ కింద రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు గల అధికారాలు తహసీల్దారులకు కూడా కొన్ని కల్పింపబడగలవు. అయితే, 6 (2) సెక్షన్ కింద అపరాధం వేసే అధికారాలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లకు మాత్రమే వుండగలవు.

ఈ చట్టాన్ని అనుసరించి తీసుకోబడిన చర్యల విషయంలో సబార్డినేట్ అధికారులు నిర్వహించే రికార్డులను తెప్పించి పరిశీలించడానికి, వాటిపై తగు ఉత్తరువులను జారీ చేయడానికి ప్రభుత్వానికి ఈ సవరణ బిల్లు ప్రకారం అధికారాలు కల్పింపబడగలవు.

# విజ్ఞానమందిరం

## త్వరలో మండపేటలో ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 20— వికారాబాద్‌లో విజ్ఞాన మందిరం ప్రారంభించబడింది. తూర్పు గోదావరి జిల్లాలోని మండపేటలో మరొక మందిరం త్వరలోనే ప్రారంభింపబడగలదు.

శాస్త్రీయ పద్ధతుల గురించి గ్రామాలలో ఉద్దేశింపబడిన పథకం ప్రకారం ఈ విజ్ఞాన మందిరాలు ప్రారంభింపబడుతున్నవి.

ప్రస్తుతం దేశంలో ఆరు విజ్ఞాన మందిరాలున్నవి. వివిధ రాష్ట్రాలలో మరి 14 కేంద్రాలు ఏర్పాటు చేయబడగలవు.

# రైతు కాంగ్రెసు కమిటీ ఉపసంఘం సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 21— ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెసు కమిటీకి చెందిన ఉపసంఘం ప్రథమ సమావేశం నిన్న సాయంకాలం ఇక్కడ జరిగింది. శ్రీ కె. జనార్దనరెడ్డి (ఎం. ఎల్. ఏ.) గారు ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించిన తర్వాత ఈ సమావేశం వాయిదా వేయబడింది.

# ఢిల్లీ వర్గాల వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

నెహ్రూ, డాక్టర్ ప్రసాద్ ముస్లిం వారితో సహా ఆయన మన జాతీయతా భావాన్ని అభేద్యంగా రూపొందించాడు.

"అనేక ఎన్నో సమస్యలతో సతమతమౌతున్న మన ప్రధానికి ఇది వ్యక్తిగతంగా ఎంతటి నష్టమో కాని, దేశం యావత్తు ఆదరవు భావ్యత నిర్వహించడంలో ఆయనకు అండగా నిలబడగల నడం నిస్సందేహం."

బొంబాయి గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ బొంబాయి ఎలెక్ట్రిక్ హౌసెస్ ప్రారంభోత్సవం జరుపుతూ, మౌలానా ఆజాద్ స్వాతంత్ర్య సమర సందర్భంలోను, ఆటు తర్వాతను చేసిన సేవకు జోహారర్పించారు.

బొంబాయి మేయర్ శ్రీ ఎం. వి. దోండే మౌలానా భారతజాతికి చేసిన సేవ సుదీర్ఘం, శాశ్వత ప్రయోజనకరమని అన్నారు.

బొంబాయి ఆర్థికశాఖా మంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా మౌలానాకు జోహార్లర్పిస్తూ, మౌలానా మరణంవల్ల భారత ప్రజలు తమ గౌరవ ప్రేమలకు పాత్రమైన నాయకులలో ఒకరిని కోల్పోయారని అన్నాడు. "ఆయన స్వాతంత్ర్య సమరయోధులలో అతిరథుడు, ప్రాచ్యదేశాలన్నిటా విఖ్యాతిగన్న విద్వాంసుడు, అనుభవం ఉండిన రాజనీతిజ్ఞుడు. అన్నిటికన్న మిన్నగా ప్రజలమనసు చూరగొన్నవాడు. తన అసాధారణ, మహత్తర వ్యక్తిత్వంతో, ధర్మ నిష్ఠతో ప్రజలకు పెట్టని కోటగావుండేవాడు. తరతరాలపాటు జ్ఞాపకముండగల నాయకుని కోల్పోయాము. దురదృష్టకరమైన దేశ విభజన సమయంలో ఆయన అపూర్వ సేవ చేశాడు. ఆయన ఆత్మకు శాంతి ఏర్పడుగాక" అని అన్నాడు.

### మొరాకో నుంచి ఇండియావరకు ఆదర్శమూర్తి

యూనియన్ హోంశాఖ ఉపమంత్రి శ్రీమతి వాయిలెట్ ఆల్వా "ఇండో-అరబిక్" సంస్కృతి సంప్రదాయాలలో పెరిగిన మౌలానా మొరాకోనుంచి ఇండియావరకు ఆదర్శప్రాయుడు" అన్నారు.

### కుమారి పద్మజానాయుడు జోహార్లు

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు ప్రధాని నెహ్రూకు పంపిన సంతాప సందేశంలో ఇలా అన్నారు:

"మౌలానా సాహెబ్ స్వర్గస్థులైన సందర్భంగా బెంగాల్ ప్రజలు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మీతోపాటు, మీ సహచరులతోపాటు మౌలానా అంత్యమయానికి విలపిస్తున్నారు. ఆయన స్వాతంత్ర్య సంసిద్ధికి చేసిన సేవ భారత చరిత్రలో భాగం".

### పంజాబ్‌కు పెద్ద దెబ్బ

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ విలపిస్తూ, మహానాయకుని కన్న గొప్పవాడైన మౌలానాను మృత్యువు వశమునుంచి లాక్కుపోయిందన్నాడు.

"మౌలానా భారత జాతీయతకు చక్కని నిదర్శనం. ఆయన పూర్తిగా మతాచారానుయాయి. కాని మత ప్రసక్తి రహితుడు. దేశీయ సాంస్కృతిక సంప్రదాయాలను అనుసరించే వాడయినా, నూతన భావాలను, సిద్ధాంతాలను పూర్తిగా గౌరవించేవాడు." అని ఆయన అంటూ ఇంకా ఇలా వివారం ప్రకటించాడు:

"ఆయన మరణానికి పంజాబ్ విశేషంగా దుఃఖపడవలసిన కారణ ముంది. ఆయన పార్లమెంటు సభ్యుడు కావడానికి పంజాబులో ఒక నియోజక వర్గాన్ని ఎన్నుకుని మమ్మల్ని గౌరవించాడు. 25 సంవత్సరాలుగా ఆయన పంజాబ్ వ్యవహారాలలో మార్గదర్శకుడుగా వున్నాడు. ఆయన కాలధర్మం చెందడంవల్ల మా కెంత కష్టనష్టాలు కలిగాయో చెప్పవలసినదికాదు."

భారతదేశం ఒక సుపుత్రుని కోల్పోయిందని, మౌలానా మహాధీరుడైన స్వాతంత్ర్యయోధుడని పంజాబ్ గవర్నర్ శ్రీ సి. ఎన్. సింగ్ అన్నాడు.

మౌలానా అంత్యమయ దుఃఖాన్ని మాటలతో చెప్పడం కష్టమని, ఆయన మరణంతో స్వాతంత్ర్య సమర చరిత్రలో మరొక ఘట్టం, నీతి నిష్ఠా పరుల ఒకతరం మరుగయాయని, దేశంలో శాశ్వతమైన వెలితి ఏర్పడిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎల్. సుఖాడియా అన్నాడు.

"ఆయన రాజీమార్గ మెరుగని ఆదర్శవాది, దూరదృష్టిగల రాజనీతిజ్ఞుడు, గంభీర పాండిత్య విలసితుడు, స్వాతంత్ర్యోద్యమ మహావీరుడు అన్నిటికన్నా మించి మన ప్రియా దర్శులైన మత ప్రసక్తి రహితత్వ, జాతీయ సమైక్యాలకు మూర్తి" అన్నాడు.

### ధైర్య, నిష్ఠలమూర్తి

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో బహుకాలం మౌలానా సహచరుడు, పి ఎస్. పి. నాయకుడు డాక్టర్ ప్రఫుల్లచంద్రఘోష్ యిలా అన్నారు: "నేటి ఉదయం పత్రికలలో మౌలానా ఆజాద్ మరణ వార్త చదివి చాల దుఃఖం కలిగింది. నాలుగు దశాబ్దాలుగా ఆయన భారత జాతీయ రంగంలో సుప్రసిద్ధ వ్యక్తి. ఆయన ధీరుడు. తన నీడా అంతా లను దాటనివాడు. సంస్కృతి, విశాల దృక్పథం కలవాడు. రాజకీయాలు కారణంగా వ్యక్తిగతమైన స్నేహసంబంధాలను మానుకోనని వారిలో ఒకడు.

### శ్రీ ఎం. సి. చాగ్లా సంతాపం

"మౌలానా ఆజాద్ మరణం భారత జాతికి చాల విషాదదాయకం. భారతదేశం గొప్ప దేశభక్తుని, వివేకవంతుడైన రాజనీతివేత్తను కోల్పోయింది. ఈ క్లిష్ట పరిస్థితిలో ఆయన సేవను దేశం కోల్పోవడం విచారకరం" అని బొంబాయి ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. సి. చాగ్లా అన్నాడు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు యిలా అన్నాడు: "ప్రజా జీవితంలో ఒక మహా వ్యక్తిని కోల్పోయాము. క్లిష్ట సమయాలలో ప్రజలు సలహాలకు ముందుగా మహా నాయకుని కాంగ్రెస్ కోల్పోయింది. ఈ లోటు ఇంతలో తీరదు."

### గవర్నర్ ఫజల్ ఆలీ విషాదం

అస్సాం గవర్నర్ సైయద్ ఫజల్ ఆలీ నేటి ఉదయం గౌహతినుంచి షిల్లాంగుకు వెళ్తూ [illegible]

# బ్రిటన్‌లో అమెరికన్ రాకెట్ స్థావరాల నిర్మాణం

## ఒడంబడికపై సంతకాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 22— బ్రిటిష్ భూభాగంలో అమెరికాచే రాకెట్ స్థావరాల నిర్మాణానికి అవకాశ మిచ్చే 'క్షిపణీ యుగం' ఒడంబడికపై బ్రిటన్, అమెరికాలు నేడు సంతకాలు చేసుకొన్నవని అధికార వర్గాలవారు అన్నారు.

ఈ ఒడంబడిక వివరాలు సోమవారం నాడు వాషింగ్టన్‌లోను, లండన్‌లోను ఏకకాలమందే ప్రకటించబడగలవని వీరు అన్నారు.

ప్రస్తుతపు ఏర్పాట్ల ప్రకారం ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి కనీసంలో ఒక థార్ రాకెట్ దళాన్ని అమెరికా బ్రిటన్‌లో అట్టే పెట్టగలదని, అమెరికా ఆయుధాలు బ్రిటిష్ భూభాగంలో అట్టేపెట్టే నాలుగు రాకెట్ స్థావరాలు నిర్మించబడగలవని ఉద్యోగులు అన్నారు.

అయితే, అవి ఎక్కడ నిర్మించబడేదీ ఆతర్వాత బ్రిటన్‌చే ప్రకటించబడగలదట.

ఈ ఒడంబడిక విషయంలో పెక్కు మాసాలుగా బ్రిటన్, అమెరికాల మధ్య రాయబారాలు జరుగుతూ వున్నవని, వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ హెరాల్డ్ కాక్సియా, అమెరికన్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ తమ ప్రభుత్వాల తరఫున ఉత్తరువులపై సంతకాలు చేసుకొనడంతో ఒడంబడిక పూర్తి అయిందనీ అధికార వర్గాలవారు అన్నారు.

రాకెట్ స్థావరాల నిర్మాణం విషయమై ఆదిలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌ల మధ్య సంభాషణలు జరిగినవి.

స్థావరాల నిర్మాణ వ్యయాన్ని బ్రిటన్, రాకెట్ల వ్యయాన్ని అమెరికా భరిస్తాయట.

# మధ్యసుమత్రాపై ఇండొనీసియన్ విమానాల దాడి

జకార్తా, ఫిబ్రవరి 22— మధ్య సుమత్రాలోని విప్లవకారుల ఆధీనంలో గల పడంగ్, బుక్కిటింగిలపై ఇండొనీసియన్ విమానాలు జయప్రదంగా దాడి జరిపినవని ఇండొనీసియన్ విమానశాఖ ప్రకటించింది.

జాంబి గ్రామం ప్రాంతంలో ఒక బాంబు పొరపాటున పడ్డదని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది. తమ విమానాలు మధ్య సుమత్రాలోని పంటలపైన కూడా బాంబులు వేసినవనీ, ప్రజలు దాగొనడానికి వీలుగా ముందు హెచ్చరికగా కాల్పులు జరిపి బాంబులు వేయబడుతున్నవని ఈ ప్రకటన తెలుపుతున్నది.

విమాన దాడికి విప్లవ పడంగ్, బుక్కిటింగి రేడియో స్టేషన్ల నుంచి ప్రసారం నిలిచిపోయిందట.

ఇండొనీసియన్ విమానాలు తీవ్రమైన విమాన విధ్వంసక శతఘ్ని కాల్పులను ఎదుర్కొన్నవని సింగపూర్ చేరిన వార్తలు తెలుపుతున్నవి.

పొరపాటున జాంబిపై బడ్డ బాంబుమూలంగా కలిగిన నష్టాలకు ఇండొనీసియన్ ప్రభుత్వంచే పరిహారం చెల్లించబడగలదని, నష్టాన్ని సైన్యం మరమ్మత్తు చెయ్యగలదని ఇండొనీసియన్ వైమానిక శాఖ ప్రకటించింది.

# మంచూరియాలో రాకెట్ స్థావర నిర్మాణం

## రష్యా ప్రారంభించిందట

తైపే, ఫిబ్రవరి 21— రష్యా ఖండాంతర ఆకు వెళ్ళే రాకెట్ల ప్రయోగానికై మంచూరియాలో ఒక స్థావరాన్ని నిర్మించడం ప్రారంభించినట్లు చైనీస్ నేషనలిస్టు డియర్ ఆడిలర్ వియున్హాప్ నేడిక్కడ పత్రికా విలేకర్ల సమావేశంలో పేర్కొన్నాడు.

శాంతి ఉద్యమం అనే పేరుతో మొత్తం ప్రపంచాన్ని తన ఆధిపత్యం క్రిందకు తెచ్చుకోడానికి సోవియట్ రష్యా అమలుపరుస్తున్న ప్రణాళికలలో ఈ రాకెట్ స్థావర నిర్మాణం ఒక భాగమే నని ఆయన అన్నాడు.

# రోదసిలోనికి పంపిన రాకెట్లు

## భూమికి తిరిగి వచ్చేటట్టు చేయడం రష్యా కనుగొన్నదట

లండన్, ఫిబ్రవరి 22—రోదసిలోనికి పంపిన రాకెట్లు భూమండలానికి తిరిగి వచ్చేటట్టు చేయడం ఎలాగ అనే సమస్యను రష్యా పరిష్కరించిందనీ, ఇప్పుడు అది ప్రయోగార్థం రోదసిలోనికి పంపబడిన జీవ జంతువులు, యంత్రాలు భూమికి తిరిగి వచ్చేటట్టు చేయడానికి పరిశోధనలు సాగిస్తున్నదనీ నేడు మాస్కో రేడియో ప్రకటించింది.

రెండవ కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి పంపడానికి పూర్వమే రష్యన్ శాస్త్రజ్ఞులు జంతువులను రాకెట్లలో వుంచి భూగోళానికి 130 మైళ్ల ఎత్తువరకు పైకి పంపించారనీ 'ఆల్బినా' అనే ఒక కుక్క ఈ విధంగా రెండు సార్లు వాయుమండలపు టంచులవరకు పంపబడిందని, 'ఆల్బినా' రెండుసార్లు కూడా సంపూర్ణ ఆరోగ్యంతో చెక్కుచెదరకుండా భూమికి తిరిగి వచ్చిందనీ ఈ రేడియో వివరించింది.

హరిదాస్ ముంద్రా శనివారం ఉదయం కలకత్తా ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టుకు హాజరు కాగా, ఆయన ఇకమీదట స్వయంగా కోర్టుకు హాజరు కానవసరంలేదని మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

ముందు ఆజాద్ మరణవార్త విన్నాడు.

"ఈ వార్త నాకు చాల విషాదం కలిగించింది. ఆయన ప్రముఖ జాతీయ నాయకుడు. స్వాతంత్ర్య సమరంలో అగ్రగామి. క్లిష్ట సమయాలలో ఎంత సేపైనా [illegible] అనిర్వచ [illegible] తీర్చడం మహాకష్టం."

# భువనానంద దాస్ కాలధర్మం

## పక్షవాత వ్యాధిగ్రస్తుడై

క్యూటక్, ఫిబ్రవరి 11— రాజ్య సభ కాంగ్రెసు పార్టీ సభ్యుడు శ్రీ భువనానంద దాస్ నేటి మధ్యాహ్నం 11—45 గంటలకు కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 73 సంవత్సరాలు.

నేటి మధ్యాహ్నమే సింగుబోలో ఘాట్‌లో శ్రీభువనానందదాస్ భౌతికదేహానికి అంత్యక్రియలు చేయడానికి ఏర్పాట్లు జరిగినవి.

నిన్న సాయంత్రమే శ్రీ దాస్‌కు పక్షవాతం వచ్చింది.

రాజ్యసభ ఉపాధ్యక్షుడు, ఢిల్లీ ప్రెసిడెంట్ అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, మంత్రులు లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ డి. పి. కర్మార్కర్, పార్లమెంటు సభ్యులు శ్రీ విశ్వనాథదాస్ మరణ వార్త వినగానే ఆయన ఇంటికివెళ్లి, ఆయన భౌతిక దేహాన్ని చూసి, ఆయన కుటుంబీకులను పరామర్శించారు.

శ్రీ దాస్ క్రిందటి లోకసభలో సభ్యులు. తర్వాత రాజ్యసభకు ఎన్నిక అయినారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు వున్నారు.

# శ్రీనగర్‌లో జరిగిన దౌర్జన్యం

## బలి అయినవారి అంత్యక్రియలు

శ్రీనగర్, ఫిబ్రవరి 22— నిన్నటి సంఘర్షణలో మరణించిన జాతీయ మహాసభ వర్కర్ గులాం మొహద్దీన్ బండే భౌతిక దేహం పీరవరుల శ్మశాన వాటికలో ఖననం చేయబడింది. హజరత్‌బల్ సమీపంలోని రాజ్‌భాగ్ వద్ద జాతీయ మహాసభ వర్కర్లను పాకిస్తాన్ పట్ల పక్షపాతంగల ప్లెబిసైట్ వలంటీరులు ఛాకులతో పొడిచిన సందర్భంలో మరణించిన మరొక నలుగురి భౌతికదేహాలు కూడా ఇక్కడే ఖననం చేయబడినవి.

అంత్యక్రియలకు పూర్వం వీరి భౌతికదేహాలు నగరంలో పూరేగించబడినవి.

"ఇండియాలో కాశ్మీర్ ప్రవేశం నిరస్థాయి కావాలి" అన్న నినాదాలతో ఈ పూరేగింపు జరిగినది.

శ్మశాన వాటిక వద్ద చేరిన వేలాది ప్రజలనుద్దేశించి జాతీయ మహాసభ నాయకుడు సైఫుద్దీన్ ముక్బుల్ ప్రసంగిస్తూ, హింసను ప్రేరేపిస్తున్నవారికి శ్రీ బండే బలి అయినాడని అన్నారు.

అంతకుముందు జరిగిన బహిరంగ సభలో శ్రీ బండేకు జోహారు అర్పింపబడినవి.

షేక్ అబ్దుల్లా హింసను రెచ్చ గొట్టుతూ చేస్తున్న ప్రచారం వల్ల ఈ దిక్కుమాలిన ఆయన అనుచరులు హింసాచర్యలకు దిగడం కూడా ఈ తీర్మానంలో నిరసించబడింది.

# విజయవాడలో అరండేల్ సత్రం

## దేవాదాయచట్టాన్ని వర్తింప జేయడానికి ప్రతిపాదన

హైదరాబాద్, ఫిబ్రవరి 21—విజయవాడ పట్టణంలోని అరండేల్ సత్రం నిర్వహణలో చాలా అవకతవకలు జరిగినవని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయబడింది.

ఈ సత్రం నిర్వహణ విషయంలో హిందూ దేవాదాయ, ధర్మాదాయ సంస్థల నిర్వహణ చట్టంలోని నిబంధనలను అమలుపరచడానికి ప్రభుత్వం ప్రతిపాదన చేసింది.

విశాఖపట్నం జిల్లాలో యలమంచిలి తాలూకాలోగల మోటుమర్రివారి ధర్మసత్రం నిర్వహణలో అవకతవకల గురించి విజ్ఞప్తులు వచ్చినందున ఆ సంస్థకు కూడా హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణ చట్టాన్ని విస్తరింపజేయడానికి ప్రభుత్వం తన ఉద్దేశాన్ని తెల్పుతూ ప్రకటన చేసింది.

# శాంతియుతంగా సోషలిజం సాధన

## కమ్యూనిస్టుపార్టీ కొత్త లక్ష్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 20— ఇండియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఈ నెలారంభంలో న్యూఢిల్లీలో ఆరు రోజులు సమావేశమై ఆమోదించిన చిత్తు తీర్మానంలో దేశంలో శాంతియుతంగా పూర్తి ప్రజాస్వామ్యాన్ని సోషలిజాన్ని సాధించడానికి 'దీక్ష' పూనుతున్నట్టు ప్రకటించింది.

ఈ తీర్మానాన్ని ప్రస్తుతం రాష్ట్ర శాఖల పరిశీలనకు పంపించారు. ఆ తరువాత అమృత్‌సర్‌లో జరగనున్న కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేక మహాసభలో చర్చకు పెడతారు.

బలమైన ప్రజోద్యమాలను అభివృద్ధి చేయడం ద్వారాను, పార్లమెంటులో మెజారిటీని సాధించడం ద్వారాను, కార్మిక వర్గాలు వాని మిత్రశక్తుల అండదండల ద్వారాను ప్రతిపక్షాలను అధిగమించి, పార్లమెంటును ప్రజల అభీష్టానికి తగిన సాధనంగా దేశంలో ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో ప్రధానమైన మార్పులు కొనిరావడానికి అనువుగా రూపొందింపజేయాలని కూడా ఈ తీర్మానంలో స్పష్టీకరణ జరిగింది.

# నగరిలో పశువుల కృత్రిమ పిండోత్పత్తి కేంద్రం

నగరి, ఫిబ్రవరి 21—నగరి కమ్యూనిటీ బ్లాకు అభివృద్ధి శాఖ ఆధ్వర్యాన నగరిలో కృత్రిమ పశుపిండోత్పత్తి కేంద్రాన్ని స్థాపించడానికి కావలసిన ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నవి.

ఈ కేంద్రానికి రు 15,000—లు మంజూరు చేశారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సిండికేట్ తెలుగు శాఖకు చెందిన ఒకరిని భారత భాషా శాఖ అధిపతిగా నియమించడానికి నిశ్చయించింది.

# నాగార్జున సాగర్ ప్రాజెక్టు

## జరిగిన కృషి సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 20—నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఆనకట్టకు సంబంధించిన పనులు, అందులోను త్రవ్వకాల పనులు అనుకున్న దానికంటె చురుకుగా జరుగుతున్నట్టు 1958 జనవరి 31 వ తేదీతో అంతమైన కాలానికి సంబంధించిన నివేదికవల్ల తెలియ వచ్చింది. అయితే, ఆనకట్ట రాతి కట్టడం పని మాత్రం అనుకొన్నదానికంటె కాస్త ఆలస్యంగా జరుగుతున్నది.

ప్రాజెక్టు కుడికాల్వ పని అనుకున్న దానికంటె చురుకుగాను, ఎడమ కాల్వపని అనుకున్న దానికంటె నెమ్మదిగాను జరుగుతున్నది. మొత్తంమీద 1957—58 సంవత్సరానికి ఉద్దేశించిన కార్యక్రమం సకాలంలో పూర్తి కాగలదని భావిస్తున్నారు. ప్రాజెక్టు కుడివైపున ఉంపజారు చేసిన నివాస భవనాల నిర్మాణం యావత్తు పూర్తి అయింది. ఎడమవైపున నిర్మాణం ప్రారంభించిన 1355 కట్టడాలలోను 1169 నిర్మాణం పూర్తి చేశారు. మిగిలినవి రకరకాలుగా నిర్మాణ దశలలో వున్నాయి.

మాచెర్లనుంచి ఆనకట్ట వలంవరకు రైలు మార్గం వేయడం 11 మైలు వరకు పూర్తి చేశారు. మిగిలిన 3/4 వంతు మైలు పని ప్రభుత్వ శాఖ ద్వారా ప్రారంభించారు. ఎనిమిదవ మైలు వరకు పట్టాలు వేయడం, వంతెనలు నిర్మించవలసిన రెండుచోట్ల మినహా మిగిలిన భాగాలలో పూర్తి చేశారు.

కుడి కాల్వమీద, లోయ అడుగు భాగంనుంచి నాగార్జున కొండ వరకు ఘాట్ రోడ్డు వేయడం పూర్తి చేశారు. ఎడమ కాల్వనుంచి వంతెనను కొండమీద వున్న కాల్వలను, కుడికాల్వ గట్టును కలుపుతున్న రెండు రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు కూడా.

# గుడివాడ కాలేజీ నాటకమందిర నిర్మాణం

## శ్రీ ఎర్నేని వెంకటేశ్వర్లుగారి భూరి విరాళం

గుడివాడ, ఫిబ్రవరి 20-ముదినేపల్లి వాస్తవ్యులు శ్రీ ఎర్నేని వెంకటేశ్వర రావుగారు తన తండ్రి స్వర్గీయ ఎర్నేని వెంకయ్యగారి పేరిట దాదాపు లక్ష రూపాయల వ్యయంతో గుడివాడ కళాశాల నాటకసభాభవనం నిర్మించడానికి వాగ్దానం చేశారు.

నిన్న సాయంకాలం జరిగిన కళా సమితి వార్షికోత్సవ సభలో ఆయన ఈ వాగ్దానం చేశారు.

ఇంతకుపూర్వం సిసి ఆర్ను [illegible] నాగేశ్వరరావుగారి పేరు కాలేజీకి పెట్టితే లక్ష రూపాయలు ఇవ్వడానికి అంగీకరించడం, అందుకు అనుగుణంగా కాలేజీకి కాలేజీ కమిటీ శ్రీ నాగేశ్వరరావుగారి పేరు పెట్టుటకు నిర్ణయించడం 'ఆంధ్రప్రభ' పాఠకులకు విదితమే.

# తక్కావి ఋణాలు

(1 వ పేజీ తరువాయి)

పేద ప్రజలకు సంబంధించిన కేసులలో న్యాయవాదులను నియమించడానికి, ఇతర అవసరాలకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరించడం ద్వారా సహాయం చేయాలని కోరుతూ శ్రీ కె. అనంతయ్యగారు ప్రతిపాదించదలచిన తీర్మానం ఆరవ స్థానాన్ని పొందింది.

జిల్లా కలెక్టర్ల పదవులను రద్దు చేయాలని కోరుతూ శ్రీ వి. శ్రీరామమూర్తి, శ్రీ పద్మనాభరాజు (సోషలిస్టులు) గార్లు ప్రతిపాదించదలచిన తీర్మానం ఏడవ స్థానాన్ని పొందింది. శిస్తు రూపంలో వసూలయ్యే ఆదాయంలో నాలుగింట ఒకవంతు భాగాన్ని గ్రామ పంచాయతీలకు, వయోజన వోటింగ్ పద్ధతిపై ఏర్పాటు చేయబడిన జిల్లా కౌన్సిళ్లకు అప్పగించాలని కూడా ఆ తీర్మానంలో కోరబడింది.

దేవాలయాల భూములను పాటలు లేకుండా సాగు చేసుకుంటున్న కౌలుదారులకు కౌలుకివ్వాలని కోరుతూ ఒక కమ్యూనిస్టు సభ్యుడు ప్రతిపాదించదలచిన తీర్మానం ఎనిమిదవ స్థానాన్ని పొందింది.

హైదరాబాద్ కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టంలోని లోపాలను తొలగించడానికి, సవరించాలని కోరుతూ శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ (పి. డి. ఎఫ్.) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం తొమ్మిదవ స్థానాన్ని పొందింది.

రాష్ట్రంలోని దేవాదాయ, ధర్మాదాయ సంస్థల స్థితిగతుల గురించి విచారణ జరిపి వాటిని అభివృద్ధి పరచడానికి తగు చర్యలను సూచించే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని కోరుతూ శ్రీ పి. కోదండరామయ్య (కాంగ్రెసు) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం పదవ స్థానాన్ని పొందింది.

ప్లానింగ్ కమిషన్ సూచించిన పద్ధతులలో వెంటనే భూసంస్కరణల బిల్లును ప్రతిపాదించాలని కోరుతూ శ్రీ వి. శంకరయ్య (కమ్యూనిస్టు) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం పదకొండవ స్థానాన్ని పొందింది.

ఆంధ్రప్రాంతంలో జిల్లాబోర్డులు, ప్రయివేట్ మేనేజిమెంటుల కిందవున్న ప్రాథమిక పాఠశాలలు గ్రాంటులు పొందడానికి ప్రతి ఉపాధ్యాయునికి 40 మంది విద్యార్థులు వుండాలనే ఉత్తరువును రద్దు చేయాలని కోరుతూ శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కమ్యూనిస్టు) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం పన్నెండవ స్థానాన్ని పొందింది.

రాష్ట్రానికి ప్రత్యేకమైన హైకోర్టు బెంచిని ఏర్పాటు చేయాలని ఇండియా ప్రభుత్వాన్ని, హైకోర్టును కోరవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం పదమూడవ స్థానాన్ని పొందింది.

తెలుగు వర్ణ సమామ్నాయ సవరణను కోరుతూ శ్రీ పి. రామాచార్యులు (కాంగ్రెసు) గారు ప్రతిపాదించదలచిన తీర్మానం పద్నాలుగవ స్థానాన్ని పొందింది.

## మంగళవప్ప ఆనకట్ట సమస్య

వ్యాఖ్యకు—హేమర్ షెల్డ్ నిరాకరణ

న్యూయార్కు, ఫిబ్రవరి 20— తాను ఆక్రమంగా ఆక్రమించుకొనివున్న కాశ్మీర్ భాగంలో మంగళ వద్ద ఆనకట్ట నిర్మించడానికి పాకిస్థాన్ చేస్తున్న యత్నాలు భద్రతా సంఘం కోరిన ఆమోదించిన తీర్మానాలకు అనుగుణంగా వున్నవా అని ప్రశ్నించగా వ్యాఖ్యానించడానికి సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ హేమర్ షెల్డ్ నేడు నిరాకరించాడు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒక రడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, కాశ్మీర్ వివాద పరిష్కారానికి సమితి ప్రతినిధి డాక్టర్ ఫ్రాంక్ గ్రహాం యత్నిస్తున్న ప్రస్తుత సమయంలో తాను ఆ విషయమై వ్యాఖ్యానించడం సక్రమం కానేరదని ఆయన అన్నాడు.

(1 వ పేజీ తరువాయి)

యాల యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాజర్ యిక్కడి ఆలిండియా అరబ్ అసోసియేషన్‌కు ఒక సందేశాన్ని అందచేస్తూ అరబ్ భాష మాట్లాడే దేశాలన్నిటినీ ఏకం చెయ్యడానికి తన కృషిని కొనసాగించడానికి సంకల్పించుకొనివున్నానని అన్నాడు. ఇండియాలోని అరబ్ పౌరుల తరపున అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఉస్మాన్ బిన్‌సాలె ఆవోటే పంపిన అభినందన సందేశానికి జవాబుగానే ప్రెసిడెంట్ నాజర్ ఈ సందేశం పంపాడు.

## ప్లెబిసైట్ ఫలితం

కయిరో, ఫిబ్రవరి22—నేటి ఉదయం ప్రకటించబడిన నిన్నటి ప్లెబిసైట్ ఫలితం వివరాలు.

ఈజిప్టులో

| | ఓట్లు |
|---|---|
| రిపబ్లిక్‌కు అనుకూలంగా | 61,02,128 |
| వ్యతిరేకంగా | 247 |
| నాజర్‌కు అనుకూలంగా | 61,02,116 |
| వ్యతిరేకంగా | 265 |

సిరియాలో

| | |
|---|---|
| రిపబ్లిక్‌కు అనుకూలంగా | 13,12,859 |
| వ్యతిరేకంగా | 139 |
| నాజర్‌కు అనుకూలంగా | 13,12,808 |
| వ్యతిరేకంగా | 187 |

# మౌలానా సాహెబ్ మృతికి పాకిస్థాన్ నాయకుల సంతాపం

లాహోర్, ఫిబ్రవరి 22—మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అస్తమయ వార్త నేడు లాహోర్ పత్రికలన్నింటిలోను ఆయన ఫోటో సమేతంగా ప్రముఖంగా ప్రచురించబడింది.

ఉర్దూ పత్రికలు దాదాపు అన్నీ ఈ వార్తనే ప్రముఖంగా మొదటి పేజీలలో ప్రచురించినవి. "ఇమ్రోజ్" పత్రిక ఆరు కాలాల శీర్షికతో ఈ దుఃఖ వార్తను ప్రచురించింది.

ఇండియాలోని మాజీ పాకిస్థాన్ హైకమిషనర్, మౌలానా ఆజాద్‌తో కలిసి మొదటి తాత్కాలిక మంత్రివర్గంలో పనిచేసిన రాజా ముజ్ఫర్ అలీఖాన్ మౌలానా సాహెబ్ విన్యాసంపై వ్యాఖ్యానించేస్తూ "ఆధునిక యుగంలోని మహాపురుషుడు వెళ్లిపోయారు" అన్నాడు.

ఆయన ఇంకా కింది విధంగా పేర్కొన్నాడు: "సాహిత్య లోకానికి మౌలానా సేవ అమూల్యమైనది. అలాగే ప్రాథమిక రాజకీయ సూత్రాలపై కొన్ని విభేదాలున్నప్పటికీ, ఇండియా స్వాతంత్ర్య సమరంలో ఆయన వహించిన పాత్ర కూడా అనన్య సామాన్యమైంది. మౌలానా మృతికి చింతించనివారుండరు."

పాకిస్థాన్ నేషనల్ అవామీపార్టీ కార్యదర్శి మహమ్మద్ అలీక్వసూరి ఇలా వ్యాఖ్యానించాడు: "మౌలానా అస్తమయంవల్ల ప్రపంచం మొత్తానికి, విశేషించి ఇస్లాం మతానికి తీరని లోటు సంభవించింది. మత ధార్మిక విజ్ఞానంలో ఆయనతో సాటిరాగల వారెవ్వరూ లేరు. స్వాతంత్ర్య సముపార్జనకై ఆయన చేసిన త్యాగాలు అపారం. ఆయన రాజకీయ విధానాలవల్ల పాకిస్థాన్ ముస్లిములకు ఆయనతో విభేదాభిప్రాయాలు యున్నప్పటికీ, ఆ మహనీయుని పాకిస్థాన్ ముస్లిములు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరవలెనని మే మందరం ప్రార్థిస్తున్నాము."

పశ్చిమ పాకిస్థాన్ అసెంబ్లీ ముస్లింలీగ్ సభ్యుడు మహమ్మద్ సయ్యద్ ఒక ప్రకటన చేస్తూ, ముస్లిం సంస్కృతి, ప్రాచ్య సంస్కృతులలో మౌలానా సాటిలేని విద్యాపారంగతుడని, కొరాన్ భాష్యకారులలో అగ్రగణ్యుడని, ముస్లిం ప్రజలందరూ ఆయన పట్ల అవిరళ భక్తిప్రపత్తులను కలిగి వున్నారని అన్నారు. ఆయన మృతితో ఇండియాకు మాత్రమేగాక ముస్లిం ప్రపంచానికి తీరని లోటు సంభవించిందని అన్నారు.

## ఆఫ్ఘన్ రాజు అనుతాపం

బెంగుళూరు, ఫిబ్రవరి 22— ఆఫ్ఘనిస్థాన్ రాజు జహీర్ షా మౌలానా మృతికి విచారిస్తూ ఇలా ప్రకటించారు:

"మౌలానా ఆజాద్ మరణ వార్త విని చాలా చింతిస్తున్నాను. ప్రాచ్యరాజ్యాలలోని విజ్ఞాన ధనుల జోహారు లందుకొన్న విజ్ఞాననిధి ఆయన. ఖురాన్‌కు ఆయన భాష్యం, ఇస్లాం తత్వానికి ఆయన వ్యాఖ్యానం విజ్ఞాన ప్రపంచానికి ఆయన పెట్టిన భిక్షలు. ఆఫ్ఘనిస్థాన్‌లోని మేధావంతు లందరు ఆయనను ఎంతగానో కీర్తిస్తారు.

"ఇండియా స్వాతంత్ర్య సముపార్జనకు ఆయన చేసిన కృషి ప్రాచ్య ప్రపంచంలోని స్వాతంత్ర్య పిపాసులకు ఆయనపై ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెట్టింది ఆయన మృతితో ఇండియాకు మాత్రమేగాక విజ్ఞాన ప్రపంచానికి కూడా తీరని లోటు ఏర్పడింది. ఇండియా స్నేహితులందరు ఇందుకు ఎంతగానో పరితపిస్తారు.

"ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను."

ప్రస్తుతం బొంబాయిలో వున్న బ్రాహిన్ షేక్ ఒక ప్రకటన చేస్తూ, మౌలానా సాహెబ్ మరణవార్త విని తను దిగ్భ్రాంతి చెందినానని అన్నారు. ఆయన మృతి శాంతి నాకాంక్షిస్తున్న అరబ్ ప్రపంచానికి, ప్రత్యేకించి ఇండియాకు తీరని నష్టమని కూడా అన్నారు.

## లక్నో ప్రజల బాష్పాంజలి

లక్నో, ఫిబ్రవరి 22—నేటి సాయంత్రం ఇక్కడ ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మృతికి లక్నో ప్రజలు సంతాపాన్ని ప్రకటించి, రెండునిమిషాల సేపు ఆయన ఆత్మకు శాంతినికోరుతూ మౌనంగా ప్రార్థనలు జరిపారు.

భగవద్గీత, ఖురాన్, గ్రంథ సాహెబ్‌ల పఠనంతో ఈ సమావేశం ప్రారంభించబడింది.

మౌలానా ఆజాద్‌కు గల దేశభక్తి, మానవాళి పట్ల ఆయనకుగల అవ్యాజప్రేమ, దేశసౌభాగ్యానికై ఆయన చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలవగలవని, ఆయన శీలసంపత్తి భావి భారత ప్రజలకు మార్గదర్శకం కాగలదని వివరిస్తున్న తీర్మానాన్ని మాజీ మంత్రి శ్రీ సి. బి. గుప్త ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

మౌలానా సాహెబ్ భారత స్వాతంత్ర్య సమర అతిరథుడు మాత్రమేగాక, సాహిత్యవేత్త, రాజనీతిజ్ఞుడు అని, ఆయన మృతితో దేశానికి తీరని నష్టం కలిగిందని కూడా ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

న్యాయశాఖా మంత్రి అలీజహీర్ మాట్లాడుతూ దేశభక్తి ప్రపూరితులైన కుటుంబానికి మౌలానా చెందినవాడని, మతం, రాజకీయాలు ఒకదాని కొకటి విరుద్ధమైనవి కావని తన జీవితంద్వారా మౌలానా నిరూపించినారని అన్నారు.

అఖిల భారత ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి త్రిలోక్ సింగ్ మాట్లాడుతూ ఇండియాలోను, విదేశాలలోను మౌలానా విశేషంగా ప్రజలచే ఆరాధించబడుతున్నారు.

ఆయన మరణించే వరకు సామాన్య ప్రజల ఉద్ధరణకై పట్టుదలతో ఆయన కృషి చేసినారని కూడా శ్రీ త్రిలోక్‌సింగ్ అన్నారు.

ఉత్తరప్రదేశ్ హోంశాఖా మంత్రి కమలపతి త్రిపాఠి మాట్లాడుతూ భారత రాజకీయ రంగంలో మహాత్మాగాంధి ప్రవేశించే వరకు మౌలానా ఒక్కడే పోరాడినారని, గాంధీజీకి మౌలానా అనితర శక్తిని సమకూర్చినారని అన్నాడు.

## అస్సాంలో ప్రార్థనలు

గౌహతి, ఫిబ్రవరి 22—అస్సాంలో నేడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఆత్మకి శాంతిని కోరుతూ ప్రార్థనలు జరుపబడినవి.

గౌహతిలోని మసీదు లన్నింటిలోను సాయంత్రం ప్రార్థనలు జరుపబడినవి.

గౌహతి యూనివర్సిటీ కార్యవర్గం నేడు సమావేశమై మౌలానా మృతికి సంతాపం ప్రకటించి, ఆయన కుటుంబానికి సానుతాప సందేశం పంపించింది.

26 వ తేదీన ప్రారంభం కావలసిన అంతర్ కళాశాల పోటీలు మార్చి ఒకటవ తేదీదాకా వాయిదా వేయబడినవి.

అస్సాం గవర్నర్, ముఖ్యమంత్రి శ్రీ విమల ప్రసాద్ చాలిహా, అస్సాం అసెంబ్లీ స్పీకరు, మంత్రులు రేడియోలో ప్రసంగిస్తూ మౌలానాకు జోహారు లర్పించారు.

## విషాదాంధకారంలో శాంతినికేతన్

శాంతినికేతన్, ఫిబ్రవరి 22—మౌలానా సాహెబ్ నిర్యాణ వార్త శాంతినికేతన్‌ను విషాదాంధకారంలో ముంచివేసింది.

ఆయన మృతికి సంతాప సూచకంగా నేడు శాంతినికేతన్‌లోని అన్ని శాఖలు మూసివేయబడినవి.

సాయంత్రం శాంతినికేతన్ ఆశ్రమవాసులు మందిరంలో సమావేశమై ప్రత్యేకంగా ప్రార్థనలు జరిపారు. డాక్టర్ సయ్యద్ ముజ్తాబా అలీ ఈ ప్రార్థనలు జరిపించారు.

## వర్ధాలో ప్రార్థనలు

వర్ధా, ఫిబ్రవరి 22—మౌలానా ఆజాద్ ఆత్మశాంతికై నేడు సేవాగ్రాం ఆశ్రమంలో ప్రత్యేకంగా ప్రార్థనలు జరుపబడినవి.

నేడే కస్తూరిబా వర్ధంతి కూడా అయినందున కస్తూరిబా [illegible] సూత్రయజ్ఞం జరుపబడింది.

ప్రార్థన సమావేశంలో హిందూస్తానీ తాలీమీ సంఘం అధ్యక్షుడు ఆచార్య ఆర్యనాయకం ఉపన్యసిస్తూ, మౌలానా మృతి దేశానికి తీరని నష్టమని, భారత స్వాతంత్ర్య సాధనకై పోరాడిన వీరాగ్రేసరులలో అమిత ధైర్యవంతుడని అన్నారు.

వర్ధా పట్టణంలో నేడు మౌలానా మృతికి సంతాప సూచకంగా హర్తాళ్ జరిగింది.

## "ప్రపంచం మహా తత్త్వవేత్తను కోల్పోయింది"

బక్షీ సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ "మౌలానా సాహెబ్ అంతిమ యాత్ర దేశానికి అపార నష్టం కలిగించింది. భారతదేశ మొక సమర్థుని, ప్రపంచ మొక తత్త్వవేత్తను కోల్పోయింది. భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన నిర్వహించిన పాత్ర దేశ ప్రజలలో ఆయనను చిరస్మరణీయునిగా చేసింది. స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత ఆయన దేశానికి సుస్థిర, గంభీర నాయకత్వం ప్రసాదించాడు" అన్నాడు.

### శ్రీ ఎన్. జి. రంగా జోహార్లు

శ్రీ ఎన్. జి. రంగా (ఎం. పి.)గా రిలా అన్నారు: "మౌలానా ఆజాద్ అస్తమయంతో వ్యక్తిగతంగా ప్రధాని నెహ్రూకు ఘోరమైన నష్టం ఏర్పడింది. ఈ సందర్భంలో భారత జాతి ఆయనపట్ల సానుభూతిచూపి, ఆయనను సమర్థించాలి. గడచిన మూడు దశాబ్దాలుగా మహాత్మాగాంధి, మౌలానా ఆజాద్, సర్దార్ పటేల్ నాయకత్వంలో పనిచేసినవారు ఈదేశ స్వాతంత్ర్య, పునర్నిర్మాణ యోధులు చేసిన మహత్తర సేవను గుర్తించగలరు."

"మనదేశం ఒక మహా విద్వాంసుని, ఇంకు కొంకులేని దేశభక్తుని, పరిపాలనా దక్షుని కోల్పోయింది." అని భోపాల్ నవాబ్ అన్నాడు.

### "మత విద్వేష విధ్వంసకుడు"

"మౌలానాసాహెబ్ తన అత్యుదాత్త జీవితమంతా మత విద్వేషపూరిత రాజకీయాలను తుత్తునియలుచేశారు. మత పక్షపాతులు సహించరాని నిందలు మోపినా ఆయన తన జాతీయ పథంనుంచి క్షణమైనా తప్పిపోలేదు" అని అఖిల భారత మోమిన్ మహాసభ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ కయూం అన్సారీ అన్నాడు.

### రష్యా రాయబారి జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—ఇండియాలోని రష్యా రాయబారి పి. క. నోమార్చుక్ నేటి సాయంత్రం మౌలానా ఆజాద్ సమాధిపై భక్తి ప్రపత్తులతో పుష్పమాల వుంచారు.

మౌలానా మృతికి సంతాపం వెల్లడించడానికి రష్యన్ రాయబారి కార్యాలయోద్యోగులు నేటి సాయంత్రం సమావేశమైనారు. సంతాపతీర్మానం ఆమోదించబడిన అనంతరం రెండు నిమిషాల సేపు మౌనంగా ప్రార్థనలు జరిపారు.

### విచార సాగరంలో కాశ్మీర్

జమ్ము, ఫిబ్రవరి 22— నేడురాష్ట్రం మొత్తం విషాదసాగరంలో మునిగిపోయింది.

శ్రీనగర్‌లోను, కాశ్మీర్‌లోను పూర్తిగా హర్తాళ్ జరుపబడింది.

ముస్లిం మత గురువులు ఆజాద్ మృతిపట్ల గాఢానుతాపాన్ని వెల్లడించారు. ఆయన మృతితో జీవితాన్ని అంకితం చేసిన ఇస్లాం విజ్ఞాని, తత్త్వవేత్త లోపించినాడని వారు అన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకలన్నీ అవనతం చేయబడినవి.

### శ్రీమతి విజయలక్ష్మి జోహార్లు

లండన్, ఫిబ్రవరి 22—లండన్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా ఒక ప్రకటన చేశారు:

"భారత స్వాతంత్ర్య సమరానికి, స్వతంత్ర భారత జాతీయ జీవనానికి మౌలానా చిహ్నం. స్వాతంత్ర సమరమేమి, స్వతంత్ర భారత జీవితమేమి ఏ లక్ష్యాలపై ఆధారపడి వున్నవో ఆ లక్ష్యాలకు ఆయన ప్రతినిధి."

మౌలానా తనకుపెద్ద అన్నవంటి వాడని, అనేక క్లిష్ట పరిస్థితులలో ఆయన సలహా తనకెంతో ఉపకరించిందని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ సందేశంలో పేర్కొన్నారు.

---

మధురై, ఫిబ్రవరి 18— మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాం మెధీ నేడు యిక్కడ బాలభటుల సమావేశంలో ప్రసంగిస్తూ, బాలభట, గరల్ గైడ్స్ ఉద్యమాలు బాలురకు, బాలికలకు పౌరసత్వంలో శిక్షణ నిచ్చి, సంఘంలో వారికిఉచిత స్థానం లభించడానికి తోడ్పడగలవన్నారు.

## బ్రిటిష్ విదేశాంగ మంత్రి లాయిడ్ రాజీనామా

### రాజకీయ కారణాల వల్లనే విలంబన జరుగుతున్నట్టు బ్రిటిష్ పత్రిక ప్రకటన

లండన్, ఫిబ్రవరి 22— బ్రిటిష విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ వచ్చే రెండు మాసాలలోను తన పదవికి రాజీనామా యివ్వగలడని కన్సర్వేటివ్ పత్రిక 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' అధికార వర్గాలవారిని పేర్కొంటూ నేడు ఒక ప్రకటన చేసింది.

విదేశాంగ విధానంపై ఈ వారంలో కామన్సు సభ చర్చ సందర్భంగా పెట్టుకొన్న "అనర్థకర వాక్యం" వెంబడినే ఆయన రాజీనామాను గురించి బ్రిటిష్ మంత్రివర్గంలో తిరిగి ప్రస్తావించబడుతూ వుందని ఈ పత్రిక అన్నది.

శ్రీ లాయిడ్ రాజీనామా కాని, పదవిలో మార్పుగాని తక్షణమే జరగదని, దీనికి ప్రస్తుత రాజకీయ పరిస్థితులే కారణమని 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' పత్రిక వివరించింది.

ప్రాక్పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం ప్రారంభం కావడానికి ముందే శ్రీ లాయిడ్ రాజీనామా యివ్వగలరని కన్సర్వేటివ్ పత్రిక 'డెయిలీ మెయిల్' అన్నది.

ఆయన స్థానే రక్షణ మంత్రి శ్రీ డంకన్ శాండీస్, కార్మిక మంత్రి శ్రీ మెక్లియోడ్, పేమాస్టర్ జనరల్ శ్రీ రెజినాల్డ్ మాడ్లింగ్‌లలో ఎవరో ఒకరు నియమించబడవచ్చునని ఈ పత్రిక అన్నది. శ్రీ బట్లర్ ఎన్నికల కార్యక్రమంలో తీవ్రంగా నిమగ్నుడై వున్నందున ఆయన ఈ పదవి సిద్ధపడక పోవచ్చు నని కూడా ఈ పత్రిక సూచించింది.

శ్రీ లాయిడ్ అక్టోబర్ నాటికి రాజీనామా యివ్వవచ్చునని, ఆయన స్థానే శ్రీ బట్లర్‌గాని, శ్రీ మెక్లియోడ్‌గాని నియమించబడవచ్చునని లేబర్ పత్రిక 'డెయిలీ హెరాల్డ్' అన్నది.

కలోనియల్ మంత్రి శ్రీ లెన్నాక్స్‌బాయిడ్ [illegible] హోటలులోను [illegible] కొనడానికి యిష్టపడుతున్నందున ఆయన కూడా రాజీనామా యివ్వవచ్చునని 'డెయిలీ హెరాల్డ్' అన్నది. (యు. పి. ఐ.)

# "పండిట్ నెహ్రూకు కుడిభుజం కూలిపోయినట్టే"

## ఆజాద్ అస్తమయంపై ఢిల్లీ వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

"మౌలానా అబుల్ కలాం ఆజాద్ అస్తమయంవల్ల భారత జాతీయ జీవితంలో ఏర్పడిన వెలితిని—ముఖ్యంగా భారత ప్రధానికి ఏర్పడిన వెలితిని—ఇతరులు పూరించడం కష్టం" అన్నది ఇక్కడి పార్లమెంటరీ వర్గాల, అధికార వర్గాల ఏకాభిప్రాయం.

అయితే, ఇతర జాతీయ నాయకుల కన్న ఆయనలో గల విశిష్టత ఏమిటి? సర్వజనీన దృక్పథం, ప్రబల స్వేచ్ఛా భావన, అతి ప్రధాన సమస్యలలో వివేచనా యుతమైన నిర్ణయం, అన్నిటి కన్నా మించి, ధర్మనిష్ఠ—ఇవి ఆయన విశిష్టత.

నేడు భారతదేశంలో అందరికన్నా ఎక్కువ దుఃఖ సంతప్తుడు ఎవరంటే, ప్రధాని నెహ్రూ అని పరిశీలకు లంటున్నారు. అవసరమైనప్పుడల్లా సముచితమైన సలహాలు చెప్పే సహచరుడు అస్తంగతుడు కావడంతో ప్రధానికి ఈ శోక భారం అత్యంత గురుతరం కాగలదని పరిశీలకు లన్నారు.

"అలాంటి ఆయనను మనమిక చూడలేము" అని హోంశాఖా మంత్రి పండిట్ పంత్ దుఃఖ భారంతో అన్న మాటలు ప్రతివారినోటా ప్రతిధ్వనించాయి. మన దేశంలోని కోటాను కోట్ల ప్రజలేకాక పాకిస్థాన్, తదితర దేశ ప్రజలు కూడా ఈయన అస్తమయానికి దుఃఖిస్తారు. అయినప్పుడు ఇండియాకే తీరని నష్ట మనడం సుస్పష్టం.

సాంస్కృతిక రాయబారిగా ఆయన నిర్వహించిన పాత్రను ఈ రాజకీయ వ్యాఖ్యాతలు ప్రత్యేకంగా పేర్కొంటున్నారు ఆయన పశ్చిమాసియా దేశాలలో పర్యటన జరపడంవల్ల ఆ దేశాలతో భారత దేశానికి గల స్నేహసంబంధం దృఢతరం కావడమేకాక, ఇండియన్ రిపబ్లిక్ మతాతీత ప్రవృత్తి నికూడా నిరూపితమైంది.

కాంగ్రెస్‌లోను, నెహ్రూ మంత్రివర్గంలోను మౌలానా స్థానం అసదృశమైంది. కాంగ్రెస్ సంస్థలో ఆయన సంస్థ సమైక్య సుస్థిరత్వ దృష్టితో విభిన్నాభిప్రాయాలను సమన్వయపరచడానికి ప్రయత్నించేవాడు. ప్రభుత్వంలో సమస్యాపరిష్కారంలో అత్యంత వాస్తవికదృష్టిని, ఉదార వైఖరిని అవలంబించేవాడు. దానివల్ల పెక్కు లోపాలు రాకుండా నివారించబడేవి.

ఆయన ప్రామాణికుడైన కాంగ్రెస్ ప్రతినిధిగా—పంజాబులో కాంగ్రెస్ వ్యవహారాల పరిష్కారంలోనైతేనేమి, భారతదేశం నుంచి వైదొలగవలసిందిగా బ్రిటిష్ వారితో సాధించిన సంప్రతింపులలోనైతేనేమి—కాంగ్రెస్‌వారు సగర్వంగా చెబుకుంటున్నారు.

స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత కూడా మౌలానా ఆజాద్ ప్రధాని నెహ్రూతోను, కీర్తిశేషుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ తోను కలిసి నవభారత రాజ్యాంగ రచనలోను, రాజకీయ సమైక్యంలోను ప్రధానపాత్ర వహించాడు. సంస్థానాల విలీనీకరణ సందర్భంలో మౌలానా వివేకం దేశంలో శాంతి, సామరస్యాలు కలిగించిందట. భాషా సమస్య విషయంలో హిందీ అధికారభాష కావాలని, ఇతర ప్రాంతీయ భాషలకు, ఇంగ్లీషుకు తగు స్థానముండాలని ఆయన కచ్చితమైన అభిప్రాయం.

కాంగ్రెస్ పార్లమెంటరీ డిప్యూటీ నాయకుడుగా, యూనియన్ మంత్రివర్గంలో సీనియర్ మంత్రిగా పరిపాలనకు పెక్కు పుత్రువులు చేశాడు. మంత్రివర్గం తాలూకు ముఖ్యమైన ఉపసంఘాలన్నిటిలోను ఆయనకు సభ్యత్వం వుండేది. తక్కిన ఉపసంఘాలలో ఆయన పాల్గొనడం అనివార్యమైనప్పుడు ప్రత్యేకంగా ఆహ్వానించబడేవాడు. కాగా, జాతికి సంబంధించిన ఏ ముఖ్య సమస్య కూడా అధికారరీత్యానో, తదితరంగానో ఆయనతో సంప్రతించకుండాపరిష్కారమయ్యేది కాదన్న మాట.

### "విశ్వాస, సామరస్యమూర్తి"

పి. ఎస్. పి. జోహార్లు

ప్రజా-సోషలిస్టుపార్టీ కేంద్రకమిటీ ఆజాద్ అస్తమయానికి సంతాపం తెలుపుతూ కింద పేర్కొన్న విధంగా ప్రకటన చేసింది:

"మన వెన్ను విరచి, మన జీవితాలకు గౌరవ వైభవాలు సంతరించే మరొక వ్యక్తి మరుగైపోయాడు. మౌలానా అస్తమయంతో మన మొక మిత్రుని, దేశాన్ని స్వతంత్రం చేయడానికి జరిగిన మహోద్యమంలో విశేష కృషి చేసిన నాయకుని కోల్పోయాము. ఘోర దౌర్జన్య, విద్వేషాలు, అనైక్యంకారుమబ్బులుగా ఆవరించిన అంధకార యుగంలోవుండిన మనకు, ఆయన విశ్వాస సమైక్య మూర్తియని తెలుసు. ఆయనకు ప్రేమ పూర్వకమైన శ్రద్ధాంజలి అర్పిస్తున్న మనం ఆయన సమైక్య స్థాపనకు చేసిన కృషిని జ్ఞాపకముంచుకుందాము."

లోకసభలో జనసంఘ వర్గ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి "ఆజాద్ మరణంతో మన మొక విద్వాంసుని, రాజనీతిజ్ఞుని, సమర్థ పరిపాలకుని కోల్పోయాము. ఆయన స్వాతంత్ర్యోద్యమ కాలపు నవనవోత్సాహ మూర్తి. ఆయన మరణంవల్ల కలిగిన నష్టం తీర్చరానిది" అన్నాడు.

"మౌలానా సాహెబ్ మరుగైపోవడం దేశానికి, ముఖ్యంగా మనసారుగునవున్న మధ్యప్రాచ్యంలోని దేశాలతో సామరస్యం అవసరమైన ఈ సమయంలో పెద్ద నష్టం. ఆయన లోగడ చేసిన సేవకు దేశం కృతజ్ఞమై వుంటుంది. ఆయన భావితరాలవారికి ఆదర్శప్రాయుడుగా వుంటాడు." అని లోకసభలో గణతంత్ర పరిషద్‌వర్గ నాయకుడు శ్రీ ప్రతాప్ కేసరిదేవ్ అన్నాడు.

వైస్రాయి కౌన్సిల్ మాజీ సభ్యుడు డాక్టర్ సైయద్ ముల్హాన్ అహమద్ "మౌలానా ఆజాద్ గొప్ప రచయిత. "అల్ హిలాల్" వార పత్రికలో ఆయన వ్రాసిన వ్యాసాలు నాకింకా జ్ఞాపకం వున్నాయి. ఆయన దేశస్వాతంత్ర్యంకోసం అపార సేవ చేశాడనడం అతిశయోక్తి కాదు" అన్నారు.

### రాజస్థాన్ మంత్రివర్గం

రాజస్థాన్ మంత్రివర్గం నేటి ఉదయం జయపూర్‌లో ప్రత్యేకంగా సమావేశమై మౌలానా ఆజాద్ అస్తమయానికి తన అమిత విచారాన్ని వ్యక్తం చేస్తూ తీర్మానించింది.

మౌలానా ఆజాద్, మహానాయకులలో ఒకరని వర్ణిస్తున్న ఈ తీర్మానంలో దేశ స్వాతంత్ర్యం కోసం చివరకు జరిగిన రాజీ సమాలోచనలలో ఆయన గట్టిగా తన విశ్వాసాలు, జాతీయ సూత్రాలకు కట్టుబడి వుండి, నవ భారత నిర్మాణంలో తన సహచరులకు పెద్ద అండగా నిలబడి వున్నా రన్నారు.

విద్యా మంత్రిగా మౌలానాఆజాద్ దేశ విద్యా చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారని, అలాంటి ఉత్తమ నాయకుని కోల్పోయిన విచారంలో మునిగివున్న ప్రజలతోపాటు రాజస్థాన్ ప్రభుత్వం కూడా తన విచారాన్ని కూడా ప్రకటిస్తున్న దన్నారు.

### కమ్యూనిస్టు పక్షం సంతాప ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి22—కమ్యూనిస్టు పార్లమెంటు పక్షం నేటి ఉదయం యిక్కడ సమావేశమై, మౌలానా ఆజాద్ అస్తమయానికి తమ విచారాన్ని ప్రకటిస్తూ తీర్మానించింది.

ఈ తీర్మానం జరిగిన వెంటనే పార్టీ సభ్యులు మౌలానా ఆజాద్ భౌతిక దేహం అంతిమ యాత్రలో పాల్గొనడానికి వీలుగా సమావేశం వాయిదా వేశారు.

లోకసభలో కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే, భారత ప్రజానీకం ఒక ఉత్తమ మిత్రుని, తమకోసం పోరాడగల వీరుని కోల్పోయిం దన్నారు. ఉర్దూ పండిత లోకానికి తీరని కొరత ఏర్పడిందని కూడా ఆయన అన్నారు.

కమ్యూనిస్టు పక్షం డిప్యూటీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఇలా అన్నారు:

"కాంగ్రెసులో నేను వుండగా మౌలానా సాహెబ్ గుణ గణాలు పూర్తిగా తెలుసుకున్నాను. చిక్కు సమస్యలు ఏవి వచ్చినా పరిష్కార మార్గాన్ని కనుగొని, సంస్థలోని అన్ని వర్గాలవారిని సమైక్యపరచడం మౌలానా సాహెబ్ తనిగా వుండేది. కాంగ్రెసులోని అన్ని రకాల భావాలు కలవారు, అన్ని వర్గాలవారు ఆయనపట్ల గౌరవం, భక్తి కలిగి వుండేవారు. అలాంటివారి మరణం దేశానికి, మంత్రివర్గానికి తీరని నష్టం కలిగింది. ఆయన గొప్ప పండితుడు. తాను నమ్మిన విశ్వాసాల కోసం ధైర్యంగా పోరాడేవారు కూడా."

ప్రముఖ సిక్కు నాయకుడు [illegible] సింగ్ ఇలా అన్నారు:

"మైనారిటీల హక్కులకు పోరాడిన మహావీరుడు ఆయన. సిక్కు న్యాయమైన కోర్కెలను ఆయన నిరంతరం సమర్థిస్తూ వుండేవారు. ఆయన మరణం జాతికి తీరని నష్టం."

### రాజకీయాలలో మౌలానా విశిష్ట స్థానం

యూనియన్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇలా అన్నారు:

"మౌలానా ఆజాద్ మరణంతో మన రాజకీయ జీవితంనుంచి ఒక గంభీర వ్యక్తి మరుగైపోయాడు. భారత రాజకీయాలలో ఆయన స్థానం విశిష్టమైంది, అద్భుతమైంది. మన మతాతీత సమాజానికి, ఐకమత్యానికి మూలబంధమైన మత సామరస్య సాధనకు ఆయన చేసినంత కృషి మన జాతీయ నాయకు లెవరూ చేయలేదు. ప్రజాసేవా రంగంలో ఆయనలేని లోటును ఎవరూ తీర్చలేరు.

"ఆయన భారత స్వాతంత్ర్య సమర అగ్ర నాయకులలో ఒకరు. గాంధీజీ, జవాహర్‌లాల్

( మిగతా 2 వ పేజీలో )


## సంగ్రహ ప్రకటనలు

### ఏజంట్లు కావలెను

ప్రతిపట్టణము, గ్రామములు గల కేలండర్లు అమ్ముటకు ఏజంట్లు కావలెను. కేలండర్ల నమూనాలు ఉచితం. 8 న. పై. స్టాంపు పంపండి. పరాశక్తి కేలండరు డిస్ట్రిబ్యూటర్సు, తణుకు.

### ప్రకటన

ఉద్యోగం లేకపోతే వర్తకములు ప్రారంభించండి. 100 బిజినెస్ చిన్న రకం కుటీర వర్తకముల పుస్తకం చదవండి. రు. 8/—

K. Manubhai & Co., Anand (Kd.)

### టెండరు వేలం నోటీసు

ఫెర్రో అల్లాయ్సు కార్పొరేషన్

ఫెర్రో—మాంగనీస్ ప్లాంటుకొరకు 30,000 టన్నుల సున్నపురాయి వర్క్సుసైటు (గరివిడి) కు ఎఫ్. ఓ. ఆర్. గ సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. కావలసిన సరుకు వివరణ: 93·00% కు తక్కువ కాని సారును, గరిష్టము 4·00% సిలికాయును గల 95% కాల్షియం కార్బొనేట్ (CaCo3) సరుకుల సైజు, 1/2" నుండి 1.1/2" వరకు ఉండవలెను.

ప్రదేశము, సమీపపు రైల్వే స్టేషను వగైరా పూర్తి వివరములతోను, నమూనాలతోను టెండర్లు శ్రీ ఎం. ఎం. హుస్సైన్, ఇండస్ట్రియల్ సెక్రటరీ, ఫెర్రో ఎల్లాయ్సు కార్పొరేషన్ లిమిటెడ్, కొడూరు పోస్టు, గరివిడికి 1958 మార్చి 10 వ తాని, ఆ లోపున కాని చేరవలెను. కవర్లమీద 'సున్నపు రాయికి టెండరు' అని వ్రాయ్య చేయవలెను. మైనింగ్ లీజు హోల్డర్లకు ప్రాధాన్యత య్యబడును.

### టెండరు నోటీసు

అత్తిలి పంచాయతీ

పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి పంచాయతీ ఏరియాలో రు. 4,821/— మొత్తముగల ఎనిమిది ఎస్టిమేట్ల దాఖలా రోడ్ల వగైరా పనులకు సీలు టెండర్లు 3—3—58 తేదీ సా. 4 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు లేక వారివల్ల అధికారం పొందిన వారివల్లగాని తీసుకొనబడును. వివరములు ఈ ఆఫీసునుంచి తెలుసుకొనవలెను.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

### మైలవరం పంచాయతీ కృష్ణా జిల్లా

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా, మైలవరం పంచాయతీ ఏరియాలోని యీ క్రింద కనపరచిన రోడ్డు మెటలు వేయుటకు 3—3—58 తేదీన సోమవారం సా. 4 గంటల వరకు సీల్డు టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, లేక వారిచే అధికారము పొందిన వారిచే గాని తీసుకొనబడును. సదరు టెండర్లు అదే రోజున సా. 4—30 గంటలకు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

మైలవరం—గణపవరం రోడ్డు మెటలు వేయుట. ఎస్టిమేటు రు. 2,750/—
కట్టవలసిన డిపాజిటు రు. 137.50/—

(సం)ఎం. సత్యనారాయణ,ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

### వేలం నోటీసు

పొన్నూరు పంచాయతీ

1958 సం. రం మార్చినెల 1 వ తేదీ సా. 4 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద 1958—59 సం. వరకు మార్కెట్టు రుసుము వసూలు చేసుకొను హక్కు, బస్‌స్టాండింగులో కాఫీ హోటలు, కిల్లీ షాపు పెట్టుకొను హక్కు మొదలగునవి బహిరంగముగా యీ క్రింద సంతకము చేసినవారిచే వేలము వేయబడును. షరతులు యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) పి. ప్రభాకర్, బి.ఏ., బి.యల్., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

### టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లాబోర్డు ఆఫీసు

1957—58 వ అఫీషియల్ సంవత్సరమునకు శ్రీకాకుళం జిల్లాబోర్డు మేనేజిమెంటులోనున్న ప్రాథమిక కంచెల్ సరి పాటశాలలకుగాను 10'×8' అం. ప్రమాణముగల మేలురకపు స్లేట్లు 3000 అున్ను, 7 అం. పొడవుగల బలపములు 50 చ. గల పెట్టెలు 100న్ను అవసరమైయున్నవి. వానిని సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 7—3—58 వ తేదీ సా 4 గం.కు శ్రీకాకుళం జిల్లా బోర్డు ఆఫీసుతో అందునట్లు పంపుకొనవలెను. ఆ రోజున 4—30 గంటలకు టెండరు తెరువబడును. టెండరు కండిషనులును, ఇతర వివరములును కోరినవారు ఏ వర్కింగు రోజునైన స్వయముగా బోర్డు ఆఫీసుకు వచ్చి, పోస్టు ద్వారా దరఖాస్తు పొందవచ్చును. (సం) కె. వరసింహరాజు, స్పెషల్ ఆఫీసరుకుగాను.

### నెల్లూరు జిల్లాబోర్డు

1958—59 సం. నకు నెల్లూరు జిల్లాబోర్డు సెంట్రల్ డ్రగ్ అండ్ మెడికల్ స్టోర్సుకు కావలసిన 1. ఆయుర్వేద మందు ముడిదినుసులు 2. కంటింజెంటు వగైరా వస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండరులు 1958 సం. మార్చినెల 12 వ తేదీ సా. 5 గంటల వరకు నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసులో తీసికొనబడును. టెండర్లు సీల్డు కవరులలో పంపవలయును. సదరు సీల్డ కవరులపై (1) 'మందు దినుసులకు టెండరు'(2) 'కంటింజెంటు వస్తువులకు టెండరు' అని వేరు వేరుగ వ్రాసి నెల్లూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుకు నిర్ణీతమైన తేదీలోపల చేరునట్లు పంపవలయును. టెండరు ఫారములు ప్రతి యొకటికి రు. 5/—(రూపాయలు అయిదు) చెల్లించి దరఖాస్తు పెట్టి నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసు పనిచేయు దినములలో తీసికొనవచ్చును.

ఈ అయిదు రూపాయలు వాపసు చేయబడదు.

స్పెషల్ ఆఫీసరు.

### కావలెను

టాటానగర్‌లో మా ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, మద్రాసు.

## సంతృప్తికరమైన క్యూరింగులు దిగవలెనన్న సరిపోవునన్ని బ్యారన్లు ఉండుట ఎంతయో ఆవశ్యకము

ప్రతి ఐదు ఎకరముల పొగతోటకు ఒక బ్యారను వుండవలెనని రైతులకు అనేక పర్యాయములు సలహా ఇవ్వబడినది.

ఈ సంవత్సరపు పంట ప్రతి బ్యారనుకు సగటున పది ఎకరముల చొప్పున పొగాకు నాటబడినది. సరిపోవునన్ని బ్యారన్లు లేకపోవుటచేత మంచి ఆకు చేలలోనే మిగుల పండిపోవుట, బ్యారన్లకు మిక్కుటముగా ఆకును ఎక్కించుట జరుగుచున్నది. ఇందువల్ల వచ్చిన ఫలితము ఆకు దాగు పడిపోవుట, అందువల్ల విలువ తగ్గిపోవుట.

ప్రతి ఐదు ఎకరములకు ఒక బ్యారను ఎందుకు ఉండవలెను?

ఒక్కొక్క కర్రకు 100 ఆకుల చొప్పున అల్లిన, ఒక ఒంటి పొయ్యి బ్యారనుకు 750 కర్రల చొప్పున, 75,000 ఆకులు ఎక్కును. పొగతోటలో ప్రతిమొక్కకు మూడు ఆకుల చొప్పున రెలుపుకు వచ్చిన, 5 ఎకరములలో ఎకరము ఒక్కింటికి 5,500 మొక్కల చొప్పున 82,500 ఆకులు తెగును. ఇన్ని ఆకులు ఒక బ్యారనుకు మిక్కుటము.

ఈ సంవత్సరము బ్యారను ఒక్కింటికి 10 ఎకరములు నాటుటచేతను, ఒకేసారి 5 లేక 6 ఆకులు రెలుపుకు వచ్చుటచేతను, తగినన్ని బ్యారన్లు లేక బంగారముపంట పొగాకు నాశనము కాబడుచున్నది.

పైన చెప్పబడిన విషయము దృష్టినందుంచుకొని వచ్చే సంవత్సరమునకైనను తగినన్ని బ్యారన్లు ఏర్పాటు చేసుకొనగలరని ఆశించుచున్నాము.

ఇట్లు,

ఆంధ్రదేశపు పొగాకు రైతులకు తోడ్పడుచున్న

## ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్

(బ్రిటిష్ దీవులలో స్థాపితము)

నాణ్యమే లాభము: నాణ్యముననే సాధింపుడు: పరిమాణము కాదు.

ILT-41

# ఆజాద్‌కు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ శ్రద్ధాంజలి

## కేరళ, మైసూరు, కాశ్మీర్ అసెంబ్లీ సమావేశాలు సంతాప సూచకంగా వాయిదా

(మన విలేఖరి) హైదరాబాద్, ఫిబ్రవరి 22—

**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నేటి మధ్యాహ్నం సమావేశమై మౌలానా అబుల్ కలాం ఆజాద్ మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించిన తరువాత వాయిదా వేయబడింది.**

స్పీకరు శ్రీ కాశేశ్వరరావుగారు, సభా నాయకుడు శ్రీ సంజీవరెడ్డిగారు, ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు సుందరయ్య, ఆర్. బి. రామకృష్ణరాజు, శ్రీ నరసింగరావుగార్లు ప్రసంగిస్తూ మౌలానా ఆజాద్‌కు తమ జోహార్లు చెప్పారు. హిందూ ముస్లిం సమైక్యతకు ఆయన చేసిన కృషిని ఘనంగా ప్రశంసించారు.

నేటి మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశం ప్రారంభంకాగానే స్పీకరు శ్రీ కాశేశ్వరరావుగారు, దేశాన్ని దుఃఖసాగరంలో ముంచిన దుస్సంఘటనను గురించి ప్రస్తావించారు. ప్రజల హృదయాలలో తమకు తాముగా స్వయంకృషితో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న నవభారత నాయకులలో మౌలానా ఆజాద్ అగ్రగణ్యులని చెప్పారు.

ఆ తరువాత సభా నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, మౌలానా అబుల్ కలాం ఆజాద్ మరణానికి సభవారి విచారాన్ని తెలియజేస్తూ, భారతజాతి తన అత్యుత్తమ నాయకుని కోల్పోయినందుకు తమ సంతాపాన్ని ప్రధానికి, మౌలానా ఆజాద్ కుటుంబానికి తెలియజేస్తున్న తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఆ తరువాత శ్రీ సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్యంకోసం తిరుగులేని ధైర్య సాహసాలను చూపిస్తూ పోరాడిన నాయకులలో మౌలానా ఆజాద్ అగ్రగణ్యులన్నారు. ఆయన మతంవారు కొంతమంది ఆయనను స్వమత ద్రోహి అనే ఆరోపణలతో నిశితంగా విమర్శలు చేసినప్పటికీ, మౌలానా ఆజాద్ తాను నిర్ణయించుకున్న మార్గంలోనే వ్యవహరిస్తూ తాను నమ్మిన విశ్వాసాలకోసమే కృషిచేస్తూ వచ్చారన్నారు. ముస్లింలలో జాతీయ భావాలు ఆయనకువలె ప్రకోపింపజేసిన వ్యక్తి మరొకరు లేరన్నారు. దేశంలోని మతతత్త్వులమీద ఆయన అమోఘంగా పోరాడారని, నిజానికి ఆయనవంటి మహానుభావులే అలా పోరాడగలరని కూడా వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి మత తత్వాలను రెచ్చగొట్టడానికి కొందరు ప్రయత్నిస్తున్న సందర్భంలో వారికి కొంత వివేకం కలిగించడానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మౌలానా ఆజాద్‌కు విజ్ఞప్తి చేసిందని, ఆరోగ్యం కుదుటపడగానే తా నిక్కడికి రాగలనని కూడా ఆయన వాగ్దానం చేశారని ముఖ్యమంత్రి వెల్లడించారు. కాని ఇంతలోనే మృత్యుదేవత ఆయనను మనకు దూరంగా తీసుకొని వెళ్లిందన్నారు. అందరూ మౌలానా ఆజాద్‌ను మార్గదర్శకులుగా తీసుకొని, ఆయనవలెనే దేశానికి సేవ చేయాలని అన్నారు.

కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు, మౌలానా ఆజాద్ అస్తమయంవల్ల, ఆయన తన జీవితం యావత్తు ఏ లక్ష్యంకోసం త్యాగం చేశారో, ఆ లక్ష్యంకోసం మిగిలిన వారందరూ కృషి చేయవలసిన బాధ్యత హెచ్చిందన్నారు. మౌలానా ఆజాద్ జాతీయ సమైక్యతను నిలబెట్టడానికిగాను మహత్తరంగా కృషిచేస్తూ తన లక్ష్యాన్ని సాధించడానికి తన శక్తి నంతటినీ ధారపోసిమార్గదర్శకులైనారన్నారు.

జాతీయ పక్షం నాయకుడు శ్రీ రామకృష్ణ రాజుగారు, గాంధీజీకి మౌలానా ఆజాద్ మీద ఎంతో నమ్మకం వుండేదని, అందువల్లనే ఆయనకు గొప్ప అండగా మౌలానా ఆజాద్ నిలబడగలిగారని అన్నారు. పెద్ద నాయకత్వం క్రమ క్రమంగా జాతీయ రంగంనుంచి వైదొలగుతున్నదని, వారు చూపిన మార్గంలో దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికిగాను ఈ తరం యువకులు త్వరగా సిద్ధం కావాలని అన్నారు.

సోషలిస్టు డిప్యూటీ నాయకుడు శ్రీ పి. నరసింగరావుగారు, మౌలానా ఆజాద్‌ను గొప్ప మత ప్రవక్తగా పరిగణించా లన్నారు. తిరుగులేని దేశభక్తికి ఆయన చిహ్నంగా వుండేవా రన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు, ఆంధ్రరాష్ట్ర స్థాపన పట్ల మౌలానా ఆజాద్‌కుగల సానుభూతిని, ఆ తరువాత విశాలాంధ్ర స్థాపనలో ఆయన చేసిన కృషిని వివరించి, ప్రశంసించారు.

శ్రీయుతులు షేక్ మౌలా సాహెబ్, జి. బి. ముత్యాలరావు, మహబూబ్ అలీఖాన్, శ్రీమతి మసూమా బేగం, శ్రీ సి. తిమ్మారెడ్డిగార్లు కూడా ప్రసంగించారు.

సహకార శాఖామంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్, మౌలానా ఆజాద్ గుణగణాలను ప్రశంసించారు. శ్రీ ఏ. వెంకటసుబ్బయ్యగారు, మౌలానా ఆజాద్ జ్ఞాపక చిహ్నంగా వ్రాసిన కొన్ని పద్యాలను చదివి వినిపించారు.

## ఆంధ్ర నాయకుల సంతాపం

మౌలానా అబుల్ కలాం ఆజాద్ అస్తమయ వార్త తెలియడంతోనే ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంలో విషాదచ్ఛాయలు కానవచ్చాయి. హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలోని కార్యక్రమాలన్నీ ఎక్కడి వక్కడ నిలిచిపోయాయి. అన్ని ప్రభుత్వం ఆఫీసులు, కోర్టులు, విద్యా సంస్థలు మూసివేయబడ్డాయి. జాతీయ పతాకాలు విచార సూచకంగా జెండా స్తంభాలమీద సగానికి దించి వేయబడినవి.

శుక్రవారంనాడు అనేక మసీదులలో మౌలానా ఆజాద్ ఆరోగ్యంకోసం ప్రార్థనలు, ఖురాన్ షెరీఫ్ పఠనం జరిగింది.

నేటి ఉదయం ప్రారంభమైన సమాజ వికాస కార్యక్రమాలమీద విద్వద్గోష్ఠి ముఖ్యమంత్రి ప్రతిపాదించిన సంతాప తీర్మానం ఆమోదించిన తరువాత వాయిదా పడింది.

జిల్లా కలెక్టర్ల సమావేశం సోమవారం మధ్యాహ్నం వరకు వాయిదా వేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజులు సంతాపదినాలుగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడు రోజులలోను రాష్ట్రం మొత్తంమీద ఎక్కడా ప్రభుత్వ యాజమాన్యాన సాంస్కృతిక ప్రదర్శనాలు, విందులు, వినోదాలు వగైరాలు జరగవని ప్రకటించారు.

మౌలానా ఆజాద్ అస్తమయ వార్త వినగానే ఆంధ్రప్రదేశ్ నాయకులు ఇలా సంతాప ప్రకటనలు చేశారు:

గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్:—

"నవభారత నిర్మాతలలో మరొక మహావీరుడు జాతీయ రంగంనుంచి తొలగించబడ్డాడు. ఒక్కొక్కరుగా, మార్గదర్శకులుగా అత్యవసరమైన వారందరూ అస్తమిస్తూ వుంటే, ప్రజా జీవితంలో మరింతగా అగాధం పెరిగిపోతున్నది."

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు:—

"దేశం మొత్తానికి ఇది విచారకరమైన రోజు. అత్యంత గౌరవనీయులైన నాయకుడు అస్తమించారు. దేశభక్తుడు, పండితుడు, రాజకీయ దక్షుడు అయిన మౌలానా ఆజాద్ అర్ధశతాబ్దం దేశసేవకు జీవితాన్ని అంకితం చేశారు. ఆయనది సంపూర్ణ జీవితం. దేశం స్వాతంత్ర్యం పొందడాన్ని ఆయన చూచారు. దేశ పునర్నిర్మాణానికి కూడా ఆయన మహత్తరంగా కృషి చేశారు."

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు:

"మౌలానా ఆజాద్ అస్తమయంతో ఒక ఉత్తమ దేశభక్తుడు, దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడిన ప్రముఖ నాయకుడు మనకు లేకుండా పోయారు. ఆయన మహా పండితుడు. ఖురాన్ మీద 16 వ సంవత్సరంలోనే ఆయన రచించిన భాష్యం ఈనాటికీ ప్రసిద్ధంగా వుంది. సాంస్కృతికంగా జాతీయాభివృద్ధికి ఆయన చేసిన కృషి మహత్తరమైనది. వర్కింగ్ కమిటీలో మూడు సంవత్సరాలపాటు ఆయన సహచర్యం చేసే అదృష్టం నాకు లభించింది. క్లిష్ట సమస్యలను సులభంగా అవగాహనం చేసుకొని, వెంటనే పరిష్కార మార్గాలను సూచించడంలో ఆయనకుగల మహత్తరశక్తి వ్యక్తిగతంగా నాకు తెలుసు. స్వాతంత్ర్యంపొంది, శైశవావస్థలో వున్న మన దేశానికి ఆరంభదశలో అత్యంత సహాయకారిగా వుండవలసిన మహామహుని మన మిప్పుడు కోల్పోయాం."

ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు:

"మహా పండితుడు, అనుపమ దేశభక్తులు, గొప్ప విద్యావేత్త అస్తమించారు. ఆయన దేశం కోసం పెక్కు బాధలు అనుభవించారు. చివరకు మహాత్మా గాంధీకి, ప్రధాని నెహ్రూకు కుడి భుజంగా వున్నారు. ఆయన మహా పండితుడు కనకనే గత దశాబ్దంగా ఆయన విద్యాశాఖ మంత్రిగా వుండడం ఉదాత్తంగా వుంది. మత తత్వానికి వ్యతిరేకంగా, సోదర ప్రజలకోసం ఆయన నిలబడినంత గట్టిగా మరెవ్వరూ నిలబడ లేదు కూడా."

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు:

"ఒక మహా నాయకుని మనం కోల్పోయినందుకు నాకు చాలా విచారంగా వుంది."

సహకార మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్:

"మాతృదేశం కోసం ఆయన చేసిన త్యాగాలు అమోఘమైనవి. దేశ ప్రజలకు అవి మార్గదర్శకాలు. ఆయన అస్తమయానికి విచారపడడం కంటె, ఆయనను మార్గదర్శకంగా తీసుకొని, ఆయన లక్ష్యాలకోసమే కృషి చేయడానికి మనం దీక్ష పూనాలి. ఆయన జీవితం భారత ప్రజలకు దివ్యజ్యోతి వంటిది. మౌలానా ఆజాద్ స్వచ్ఛమైన ముస్లిం. ఉత్తమ జాతీయవాది. ఆయనతో నేను మాట్లాడినప్పుడు, తన సలహాలను పాటించనందున, అందులోను రజాకార్ చర్యల వల్ల ప్రజలకు కలిగిన కష్ట నష్టాలను గురించి ఆయన ఎంతగానో విచారం వ్యక్తం చేసివున్నారు."

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు:—

"మహత్తరమైన మన ప్రజాస్వామ్యాన్ని ప్రవర్ధమానం చేయడానికి కృషి చేసిన మహా నాయకులలో లలో ఆజాద్ అగ్రగణ్యులు. ఆయన లేని లోపం తీర్చడం కష్టం."

హోంమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి గారు:

"మరొక మహావీరుడు అస్తమించాడు. దేశమాత తన ఉత్తమ పుత్రుని, గొప్ప దేశభక్తుని కోల్పోయింది. పండితుడు, రాజకీయవేత్త, తత్వవేత్త, మతప్రవక్తగా వున్న మౌలానా ఆజాద్, మన సంస్కృతిలోని ఉన్నతమైన, ఉదాత్తమైన శక్తులకు చిహ్నంగా వున్నారు. ఆయన అస్తమయంతో ఆయన దేశ ప్రజలు తనమీద పని చేస్తున్న మహత్తర శక్తిని కోల్పోయారు. హైదరాబాద్ అన్నా, దాని ప్రజలు అన్నా ఆయనకు ఎంతో అభిమానం. హైదరాబాద్ రాష్ట్రం పొందిన పెక్కు పరిణామాలలో అందులోను ఆ రాష్ట్ర విభజన సందర్భంలో ఆయనవనుంచి అమూల్యమైన సలహాలను పొందుతూ వచ్చాను. ఆయన మాకు మార్గదర్శకులుగా వుండేవారు."

## "చిరస్మరణీయుడు"

శ్రీ అల్లూరి జోహార్లు

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు:—

"మరొక భారత స్వాతంత్ర్యోద్యమ సారథి అస్తమించారు. ప్రముఖ దేశభక్తుడుగా, గొప్ప పండితుడుగా, నిర్భయ విమర్శకుడుగా మూర్తీభవించిన జాతీయవాదిగా మౌలానా ఆజాద్ దేశానికి చేసిన సేవ భారత ప్రజలకు చిరస్మరణీయం. ఆయన ప్రగాఢ విశ్వాసంతో సేవ చేసిన కాంగ్రెస్ సంస్థకు ముఖ్యంగా ఇది తీరని లోటు."

నిజాం నవాబు ప్రధాన మంత్రికి కేంద్రి టెలిగ్రాం పంపించారు:—

"నా చిరకాల మిత్రుడు మౌలానా ఆజాద్ అస్తమయవార్త నా కెంతో విచారాన్ని కలిగించింది. ఆయన అస్తమయంవల్ల దేశం మహత్తర నేత నొకరిని కోల్పోయింది. ముస్లిం సమాజం ఒక ప్రముఖ నాయకుని కోల్పోయింది."

లోకసభ సభ్యుడు స్వామి రామానందతీర్థ:

"ఇది తీరని నష్టం. పాండిత్యం, దేశభక్తి, పరిపాలనా దక్షత ఆయనలో మూర్తీభవించాయి. అలాంటి వారు లభించడం చాలా కష్టం. ఆయన చిరస్మరణీయుడు."

## "నెహ్రూ తర్వాత అంతటి గొప్ప వ్యక్తి"

డాక్టర్ పట్టాభి జోహార్లు

మద్రాసు, ఫిబ్రవరి 22— మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఆజాద్ అస్తమయ వార్త విని దుఃఖ గద్గద కంఠంతో ఇలా అన్నారు.

"మౌలానా సాహెబ్ ఇంకా డెబ్బై ఏండ్లు నిండీనిండనివాడు. మన ప్రధానికి సమానవయస్కుడు. కాంగ్రెస్‌లో ఆయన తర్వాత ఆయనంతటి రాజనీతిజ్ఞుడు. ఆయన హిందూ, ముస్లిముల మధ్య సామరస్య సంధాయకుడు, స్వదేశంగా వరించిన భారతదేశం కోసం పెక్కుసార్లు పలు సంవత్సరాలు కారాగారవాస క్లేశం అనుభవించాడు. ఆయన మొదట పాకిస్థాన్‌కు వ్యతిరేకి, కాని తర్వాత కాంగ్రెస్ నిర్ణయాన్ని ఆమోదించాడు. బహుశః పాక్షికంగా దాని నిర్మాణానికి దోహదం చేశాడు. ఆయన వద్ద అరబ్బీ, పార్సీ, ఉరుదూ, ఇంగ్లీషు గ్రంథాల గొప్ప గ్రంథాలయాలు కలకత్తాలోను, ఢిల్లీ లోను వుండేవి. ఆయనకు కావలసినంత ఆంగ్ల భాషా జ్ఞానం వుండేది. కాని, ఆయన ఇంగ్లీషులో మాట్లాడకూడదనే నియమం పెట్టుకున్నాడు. ఇంగ్లీషులో వ్రాసిన కాంగ్రెస్ తీర్మానాలను ఆయన తరచు విమర్శిస్తూ, పదజాలాన్ని మార్చేవాడు. ఆయన అపార పాండిత్యం, వ్యుత్పత్తి ఆయన విద్యాశాఖా మంత్రి పదవికిగల అర్హతలను నిరూపించాయి. విదేశ వ్యవహారాలలో, క్లిష్ట సన్నివేశాలలో ప్రధాని ఆయన సలహాను తీసుకోకుండా వుండేవాడు కాదు. ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ విలీనీకరణను ఆయన హృదయ పూర్వకంగా సమర్థించినవాడు. నిర్విరామంగా దేశ సేవ చేసినా ఆ మహా వ్యక్తికి ఈ హఠాన్మరణం సుఖకరం కావచ్చునేమో కాని, భారత దేశానికి మాత్రం మహా నష్టమని చెప్పక తప్పదు."

### బహిరంగసభ

నేటి సాయంకాలం గాంధిభవన్‌లోని ప్రకాశం హాలులో స్పీకర్ శ్రీ కాశేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగిన సంతాప సభలో పెక్కుమంది పెద్దలు కీర్తిశేషుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గుణగణాలను ప్రశంసిస్తూ జోహార్లు చెప్పారు.

అంతకు పూర్వం ప్రతాప్ గిర్జీ కోఠీనుంచి గాంధిభవన్ వరకు దాదాపు రెండు మైళ్ల పొడవున వూరేగింపు జరిగింది.

శ్రీ కాశేశ్వరరావుగారు ఈ సభలో ప్రసంగిస్తూ, ఉద్ధతమైన భారత జాతీయోద్యమానికి మౌలానా ఆజాద్ మూర్తీభవించిన ప్రతినిధిగా వున్నారన్నారు. ఆయన ఆశయాల ప్రకారం దేశాభ్యున్నతికి అందరూ కృషి చేయడమే ఆయనకు నిజమైన స్మృతిచిహ్నం కాగల దన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ, నాలుగు రోజుల కిందటనే తాను ఢిల్లీ వెళ్లినప్పుడు, ఇక్కడ తలెత్తుతున్న కొన్ని మత శక్తులకు విజ్ఞత కలిగించడానికిగాను హైదరాబాదుకు రావలసిందిగా ఆహ్వానించివున్న సంగతిని వెల్లడించారు. మౌలానా ఆజాద్‌కు దృఢమైన కొన్ని నమ్మకాలు కలవని, ప్రధాని శ్రీ నెహ్రూకు కుడిభుజంగా వుండేవారని చెప్పారు. ముస్లిం మత తత్వవాదులు తమ పూర్వ ధోరణికి స్వస్తి చెప్పి విజ్ఞతతో వ్యవహరించాలని, లేకపోతే ప్రభుత్వం పరిస్థితులనుబట్టి తగు చర్యలు తీసుకోవలసి వస్తుందన్నారు.

"కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. సుందరయ్యగారు మాట్లాడుతూ, మౌలానా ఆజాద్ తమ యావజ్జీవితాన్ని హిందూ—ముస్లింసమైక్యతకు ధారపోశారని చెప్పారు. దేశంలో పెక్కుమంది ముస్లింలు వున్నందున మౌలానా ఆజాద్ ప్రారంభించిన కృషిని మరింతగా కొనసాగించవలసిన అవసరం కలదన్నారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు హిందూ—ముస్లిం సమైక్యతకు మౌలానా ఆజాద్‌ను మార్గదర్శకులుగా తీసుకొని కృషిచేయా లన్నారు.

ప్రముఖ సోషలిస్టు నాయకుడు శ్రీ బి. మహదేవ్‌సింగ్, దేశంకోసం కృషి చేయడంలో మౌలానా ఆజాద్‌కు మార్గదర్శకమైన ఉన్నత లక్ష్యాలు అందరికీ అనుసరణీయ మన్నారు.

మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు తెలంగాణా వాసులకు మౌలానా ఆజాద్ చిరస్మర

(మిగతా 2 వ పేజీలో)

## రేడియో

(ఫిబ్రవరి 25, మంగళవారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసారవిశేషాలు; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 కోరుమిల్లి రామదాసు: నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు—ఆహారమునిచ్చే మొక్కలు, ఫలవృక్షములు: మామిడి—ప్రసంగం; హిందీపాఠం; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషాలేమిటి? పాట; వ్యవసాయ గోష్ఠి: సి. వెంకటేశ్వరరావు; ఫిల్మ్‌గీతం; హాస్యరచయితలు: పానుగంటి — ప్రసంగం: ఆకొండి వెంకటశాస్త్రి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — పురాణ కాలక్షేపం: కిష్కింధకాండ (భాస్కరరామాయణం); 7-30 అగ్నిశుద్ధి: నాటిక (సంస్కృతము)—నిర్వహణ: పింగళి లక్ష్మీకాంతం; 8-0 బలిజేపల్లి రామకృష్ణ: గాత్రం; 8-30 (రి); 8-55 నేటి పార్లమెంటు కార్యక్రమం; 9-0 (ఆం. వా); 9-15 సాహిత్యసంధి:—స్థానిక: ఎస్. వెంకటేశ్వరరావు; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 10-0 కోరుమిల్లి కామదాసు: నాదస్వరం; 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 శీర్కాళి వి. ఆర్. సుబ్రహ్మణ్యం (గా); మధ్యాహ్నం: 1-30 (రి); 1-40 (హిం.వా): 1-50 (రి); 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 ఆర్. వెంకటరామన్: వయొలిన్; 6-15 శీర్కాళి వి. ఆర్. సుబ్రహ్మణ్యం: గాత్రం; 6-45 జి. పి. కమల; 7-30 (రి); 7-45 తిరుప్పాంబురం ఎన్. శివసుబ్రహ్మణ్యపిళ్లై (తిరుచ్చినుండి రిలే); 9-0 (న్యూ. రి); 9-15 హిందీ పాఠం; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (విజయవాడనుండి రిలే); 10-0 (రి); 10-30 ప్రసా సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 (న్యూ. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికులకార్యక్రమం; 1-0 (న్యూ.రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 (న్యూ. రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా); 10-30 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 405.4 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 కోరుమిల్లి రామదాసు: నాదస్వరం (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; 8-45 (రి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళా సమాజం—'చెప్పుకోండి చూద్దాం' ప్రశ్నావళి;

(మిగతా 5 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

ప్రేలపాటలు — పెళ్లిళ్లలో వినోదఘట్టాలు: పెళ్లిలారభనాలు — ప్రసంగం; మాటామంతీ; 1-30 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు-ప్రబంధ కథలు: దానరికథ; సంగీతపాఠం: ఖరహరప్రియ రాగం; పాఠశాల దినచర్య; 2-40 (రి); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ—విజయవాడ వశే; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ - విజయవాడ వశే; 7-30 ప్రసంగం (హిం); 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిం); 7-50 (న్యూ. రి); 8-0 సంగీతగోష్ఠి; 9-0 (ఆం. ఉ. వా); 9-30 మల్లినాథ—నాటిక (హిం); 10-0 ఘులామ్ ముహ్మద్‌ఖాన్: సారంగి; 10-30 ప్రసార సమాప్తి.


For Iris INKS
CONTACT M/s. RESEARCH CHEMICAL LABORATORIES, MADRAS-4 BANGALORE-3

ఉయ్యాల తొట్టిలో ప్రశాంతము

ఎల్లప్పుడు ఒక సీసా బర్గాయిన్స్ గ్రైప్ మిక్శ్చర్ సిద్ధంగా వుంచుకొనండి. వాయువు, నొప్పి, కడుపు మంట, అజీర్ణాధిక్యత వగైరాలనుండి అది వెంటనే శమనం కలుగజేయును. అది నిరపాయమైనది. అమోఘంగా గుణమిచ్చును.

బర్గాయిన్స్ గ్రైప్ మిక్శ్చర్



బర్గాయిన్ బర్‌బిడ్జెస్ అండ్ కో (ఇండియా)
25, దలాల్ వీధి, బొంబాయి—1.
ఇది విడిల్‌పాయర్ సంస్థ.

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పౌడర్

సచైతన్య క్లోరోఫిల్‌వల్ల పొందే పూర్తి ప్రయోజనాలు




మీకే మైనా మంచి జరిగితే సచైతన్యక్లోరోఫిల్ ఒక్కదానివల్లనే!
దుర్గంధ నివారణ! నోటిలో చెడు వాసన పుట్టనివ్వదు. త్వరగా, పూర్తిగా పనిచేసి, నోటిని శుభ్రంగా వుంచుతుంది.
దంతక్షయంనుంచి రక్షణ! ప్రమాదకరమైన ఆమ్లాలను తొలగిస్తుంది.
చిగుళ్లను గట్టి పరుస్తుంది! చిగుళ్ల రక్షణ క్లోరోఫిల్‌వల్ల చేకూరుతుంది.
* నీళ్ళలో కరిగిపోయే క్లోరోఫిలిన్‌లు కలవు

1958 లో మీ అదృష్టము



మీ పేరు, అడ్రసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డుమీద వ్రాసి పంపండి. రు. 1-4-0 లకు (పోస్టేజి అదనం) రాబోవు 12 నెలలకు మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సుఫర్, పుట్టుక, పెన్షన్ వగైరాలు వ్రాసి పంపెదను. దుష్ట గ్రహాల బాధ తొలగించవడానికి తగిన విధానంకూడా తెలుపుతాను. ఒకసారి తెప్పించుకొని చూడండి.
పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎం-13) జలంధర్‌సిటీ,
Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.

'అనాసిన్'

తలనొప్పులు, జలుబులు, జ్వరం, వొళ్లు నొప్పుల నుండి శీఘ్ర విముక్తిని గలిగించును
ఎందుచేతననగా దానిలో నాలుగు మందులున్నవి




ప్యాకెట్ ధర 12 నయాపైసలు
Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

మీ ఖరీదైన దుస్తులకు — తాతావారి 501 స్పెషల్ సబ్బు మంచిది!

మీ ఖరీదైన దుస్తులను ఉతుకుకొనుటకు, సోలికరమైన పదార్థములు చేరని శుద్ధమైన తాతావారి 501 స్పెషల్ సబ్బు దివ్యమైనది. దీనితో ఉతుకుకొంటే దుస్తులు క్రొత్త వాటివలె చాల కాలము ఉంటాయి!

తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

NÉMOS
స్విస్ ఉత్తమ తయారి




Ref. 2204

సన్నని, అల్ ప్రూఫ్, 21 జూయల్స్, 28 ఎం ఎం. స్టీలులోను, ఆర్. జి. 20 మైక్రోన్స్‌లోను వివిధ రకముల ఆధునికమైన డయల్సులో దొరకును

మెసర్స్ రూసీ ప్రైవేట్ లిమిటెడ్,
62, అబ్దుల్ రహిమాన్ స్ట్రీట్, బొంబాయి—3

సూపర్ ఇండియా స్పెషల్

క్రొత్త దృఢమైన ట్రెడ్
క్రొత్త దృఢమైన కేసింగ్
క్రొత్త పనిచేయు-సామర్థ్యము




ఎటువంటి గతుకుల రోడ్ల మీదైనా ధక్కాముక్కీలకు ఓర్చే టయరు
ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

ఎల్లప్పుడు ఆదర్శమైన టానిక్
సనటోజన్ నీరసమును, వ్యసనమును, విచారమును, అలసటను, ఆకలిలేమిని, నరముల బలహీనతను, మానసికంగా కృంగుటను మరియు దౌర్బల్యమును పోగొట్టును, 25,000 డాక్టర్లచే పరీక్షించబడి సిఫారసు చేయబడినది.
క్రొత్త రుచి-క్రొత్త ప్యాకింగ్-ఇప్పుడు విటమినులు గలది
ఎల్లప్పుడు ఆదర్శమైన టానిక్
సనటోజన్
జర్మన్ రెమిడీస్ అండ్ ట్రేడింగ్ కం ప్రైవేట్ లిమిటెడ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.


Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD
NEWS PAPER REGISTER
FILE COPY

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 46
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
25-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు

### మహా నాయకుల కోవలో...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—మహా నాయకులు దాదాభాయ్ నౌరోజీ, లోకమాన్య బాలగంగాధర తిలక్, మోతీలాల్ నెహ్రూ, లాలా లజపతిరాయ్, పండిట్ మదనమోహన మాలవ్యాల చిత్రపటాల సరసనే పార్లమెంట్ సెంట్రల్ హాలులో మౌలానా ఆజాద్ చిత్రపటం కూడా వుంచబడగలదు. ఈ సూచనను ప్రధాని నెహ్రూ చేయగా లోకసభ ఆమోదించింది. ప్రఖ్యాత చిత్రకారునిచేత ఆ చిత్రపటం వ్రాయించబడగలదు.

# మౌలానా ఆజాద్‌కు పార్లమెంట్ ఉభయ సభల జోహార్లు

## సమన్విత భారతీయ సంస్కృతికి ఆయన ప్రతినిధి అని ప్రధాని పండిట్ నెహ్రూ వివరణ

### మౌలానా ఆజాద్‌కు హైదరాబాద్ పౌరుల జోహార్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 23—తెలంగాణా మహాసభ యాజమాన్యాన నిన్న సాయంకాలం కాచిగూడాలో జరిగిన సభలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించబడింది.

ఈ మహాసభ సికిందరాబాద్ శాఖ సమావేశంలో కూడా అట్టి తీర్మానం చెయ్యబడింది.

మౌలానా ఆజాద్ మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ ఈ సంస్థల తరఫున ప్రధాని నెహ్రూకు టెలిగ్రాములు పంపబడినవి.

నిన్న సాయంకాలం ఇక్కడ జరగవలసిన సైఫాబాద్ సైన్స్ కాలేజీ హాస్టల్ దినోత్సవాలు యూనియన్ విద్యామంత్రి మౌలానా ఆజాద్ మృతి పట్ల సంతాపసూచకంగా రద్దు చేయబడినవి.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలు రెండింటిలోను నిన్న సినిమా హాల్స్ అన్నీ మూసివేయబడినవి.

సైఫాబాద్ సైన్స్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు మౌలానా ఆజాద్ మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ ప్రధాని నెహ్రూకు టెలిగ్రామ్ పంపారు. నేడు జరగవలసిన మార్వాడీ హాస్టల్ దినోత్సవం రద్దు చేయబడింది. నేడు ముఫీద్ ఉల్ అనం హైస్కూల్ ఉత్సవాలు రద్దు చేయబడినవి.

రాజ బహదూర్ వెంకటరామరెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు నిన్న సమావేశమై మౌలానా ఆజాద్ మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు.

మక్కా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరిగినవి.

ఆదాయంపన్ను శాఖకు చెందిన గజెటెడ్, నాన్‌గజెటెడ్ ఆఫీసర్లు తమ కార్యాలయంలో సమావేశమై సంతాపతీర్మానాన్ని ఆమోదించారు.

అఖిలభారత పిలాత్ ఇ జాకత్ కమిటీ నిన్న సమావేశమై సంతాప తీర్మానాన్ని ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘ సభ్యులు నిన్న సమావేశమై మౌలానా ఆజాద్ మృతికి సంతాప తీర్మానాన్ని చేశారు.

### ఆంధ్ర-మైసూరు సరిహద్దులో జరిగే నేరాల పరిశోధన

#### పోలీస్ అధికారుల చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23—నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలకు చెందిన పోలీస్ అధికారుల సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్, మైసూరు సరిహద్దు ప్రాంతాలలో జరిగే నేరాల పరిశోధనకు, నేరస్థులను అరెస్టు చేయడానికి సంబంధించిన కార్యక్రమాలను సమన్వయపరచడానికి తీసుకోదగు చర్యల గురించి ఈ సమావేశంలో చర్చలు జరుపబడినవి. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ ఎ. కె. నంబియార్ సమావేశానికి అధ్యక్షత వహించారు. హైదరాబాద్, వరంగల్లు రేంజీలకు చెందిన పోలీస్ అధికారులు, మైసూరు రాష్ట్రంలోని గుల్బర్గా, బీదర్ల పోలీసు సూపరింటెండెంటులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### ఆజాద్ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఉద్బోధ

#### లోకసభ, రాజ్యసభలలోని వివిధ పక్షాల నాయకుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

మౌలానా అబుల్‌కలామ్ మృతిపట్ల సంతాప సూచకంగా నేడు పార్లమెంట్ ఉభయ సభలు సమావేశమైన తర్వాత ఎట్టి కార్యక్రమాన్ని నిర్వహించకుండానే విరమించబడినవి.

మౌలానాసాహెబ్‌కు ఉభయ సభలలోని వివిధ పక్షాల నాయకులు—ప్రధాని నెహ్రూ, యస్. ఎ. డాంగే, ఆచార్య కృపలానీ, జైపాల్‌సింగ్, పి. వి. జి. రాజు, రాజామహేంద్ర ప్రతాప్‌లు, లోకసభలో స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్, రాజ్య సభలో చెయిర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్‌లు జోహారు అర్పించారు.

మౌలానా ఆజాద్ విజ్ఞాన నిధి, మహా మేధావి అని వివరిస్తూ, యూరప్ పునరుజ్జీవనానికి కారకులైన మహా నాయకులతో ఆయనను తేలికగా పోల్చవచ్చునని లోక సభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ అన్నారు.

గాంధీజీ నిర్యాణానంతరం, దేశం మళ్లీ అంత గాఢ విషాదంలో మునిగింది మౌలానా అస్తమయం వల్లనే అని హోం శాఖా మంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ రాజ్య సభలో అన్నారు.

లోక సభలో కాంగ్రెసు పక్ష నాయకుడు ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విజ్ఞాన నిధి యని, మహా మేధావి అని, యూరప్ పునరుజ్జీవనానికి కృషి చేసిన మహా నాయకులతో తేలికగా ఆయనను పోల్చవచ్చునని వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు :

"మహా మేధావి, విజ్ఞాన నిధి-అయిన మహా పురుషుడు మరణించినందుకు నేడు మనం చింతిస్తున్నాము. మన సహచరుడు, మన స్నేహితుడు, గురువు, నాయకుడు అయిన మహా వ్యక్తి మన నుంచి దూరమైనప్పుడు అంతా శూన్యంగా కన్పిస్తుంది. ప్రారంభంలో ఆ శూన్యం ఎంతటిదో సంగా గ్రహించలేకపోవచ్చు. కాని కాలం గడిచినకొద్దీ ఆ శూన్యం ఎంత ఎక్కువైనదో గ్రహించగలుగుతాము. అప్పుడు దానిని భర్తీ చేయడం మరింత కష్టమని తేలుతుంది.

"కాని ఇదే ప్రపంచ రీతి. ప్రపంచాన్ని మనం ఎదుర్కొనవలసిందే. ఏ మహనీయుని మృతికి మనం విచారిస్తున్నామో ఆ మహనీయుని లక్ష్యాల సాధనకు చిత్తశుద్ధితో, దృఢ సంకల్పంతో కృషి చేయడం మన విధి. స్వాతంత్ర్య సమర అతిరథులు, భారత అభ్యున్నత కృషిలో సర్వస్వాన్ని త్యజించిన సేనాధిపతులు, మనకు సందేశాలు ఇచ్చి వెళ్లిపోయారు. మౌలానా సాహెబ్ వెళ్లిపోయివుండవచ్చు. కాని, ఆయన మనకు సందేశమిచ్చారు. ఇంతవరకు ఆయన మనలను ఉత్తేజపరిచినట్టే, ఇకనుంచి ఆయన సందేశం మనలను ఉత్తేజ పరచగలదు."

అతి దుఃఖప్రదమైన పని చేసే భారం తనమీద పడిందని అంటూ, మనందరికీ చిర పరిచితుడైన మౌలానా సాహెబ్ పాండిత్యాన్ని గురించి గాని, ఆయన వ్యక్తిత్వాన్ని గురించి గాని వివరించవలసిన అవసరం లేదని ప్రధాని అన్నారు.

"మౌలానాసాహెబ్ ప్రముఖ రచయిత అనేకవిధాల ఆయన మహామహుడు. అనేకమంది మహా రచయితలున్నారు. అనేకమంది మేధావులున్నారు అనేకమంది మహా వక్తలున్నారు. కాని, ఇవి అన్నీ ఒక్కరే అయినవారు వుండడం అరుదు. అందుచేతనే ఆయన మహనీయ వ్యక్తి. పాత, కొత్తలకు ఆయన మేలి కలయిక. అనేక వందల సంవత్సరాల కిందటి చరిత్రను తలచినా, యూరప్ పునరుజ్జీవనను సాధించిన మహా నాయకులను తలపోసినా, మౌలానా నాకు జ్ఞాపకం వస్తాడు.

అలనాటి మహాపురుషులలో గల ఉత్తమ లక్షణాలన్నీ ఆయనలో వున్నవి. ఆ రోజులలో చాలా పెద్ద గుణాలు కలిగివున్న వారు కూడా కొందరు లేకపోలేదు. అట్టివి నేడు కూడా కనిపిస్తూనే వున్నవి. విజ్ఞాన శాస్త్రంలో నేమి, సాంకేతిక శాస్త్రంలో నేమి మనం ఎంతగా పురోగమించినప్పటికీ, నేడు కూడా వెనుకటి కంటె ఘోర పరిస్థితులే వున్నవి. మనం చంద్రుని దగ్గరకు వెళ్లడానికి ప్రయత్నిస్తున్నా ఉదాత్తంగా ఆ పనికి తలపెట్టలేము. జాతి మనుగడకు ఏది అవసరమో అది లోపిస్తున్నది. అలనాడుగాని, నేడుగాని ఏది లోపించిందనుచు, దేనిని కావాలని మనం కోరుకుంటున్నామో అవి అన్నీ— ఆ మంచి [illegible] అన్నీ, ఉదాత్త, విజ్ఞత, ఓరిమి — అన్నీ ఆయనలో మూర్తీభవించినవి.

"అతి పిన్న వయస్సుకుడై వుండగానే, ఆయనలో భారత స్వాతంత్ర్య పిపాస ఎంత ప్రబలంగా వుండేదో ప్రతి ఒక్కరికీ తెలుసు. హింసా మార్గాన్ని కూడా అవలంబించి చూశాడు. అర్వాత నిజ పరిస్థితిని గ్రహించి దానితో ప్రయోజనం లేదని తెలుసుకున్నాడు.

"ఇండియాలో క్రమేపీ వృద్ధి గాంచుతున్న సమైక్య సమస్యలో సంస్కృతికి అది చిహ్నం. ప్రతి ఒక్కరు మౌలానా ఆజాద్ వలెనే సమైక్య సమన్వయ సంస్కృతికి ప్రాతినిధ్యం వహించాలని నేను అన్నాను. ఇండియాలోని వివిధ ప్రాంతాలలో ఆ సంస్కృతికి అనేకమంది ప్రతినిధులు వున్నారు. ఆయన తనకు తోచిన తెరగున ఢిల్లీలో వున్నా, బెంగాల్‌లో వున్నా, కలకత్తాలో వున్నా ఎక్కడ వున్నా ఈ సంస్కృతికి ప్రాతినిధ్యం వహించాడు.

పర్షియన్, అరబిక్ సంస్కృతుల సంపర్కంతో పశ్చిమ ఆసియాలో రూపొందిన సంస్కృతి ఆదేశాలకు అనేకవేల సంవత్సరాల క్రితమే ఇండియాతో సంబంధం కలిసి వున్నప్పటికీ భారతీయ సంస్కృతిని కూడా మార్పుచేయ జొచ్చింది. ఇలా పరివర్తనం చెందిన మహా సంస్కృతులకు ఆయన ప్రతినిధి. అందుచేతనే ఆయన స్థానాన్ని భర్తీ చేయగల వ్యక్తి వుండడని నాకు తోస్తున్నది. ఆయన తరం గడిచిపోతున్నది. ఆ తరం సంగతి మనలో కొందరికి లీలగా గుర్తుండవచ్చు. ఇప్పుడు పెరుగుతున్న తరం వారికి, ఆ తరంనాటి ఉత్సాహ ఉద్వేగాలను వూహించనైనా వూహించగలరో లేదో నాకు తెలియదు. ఒక తరానికి, మరొక తరానికి భావనాపటిమలో వ్యత్యాసం వుండడం సహజం. మనం మారిపోవడం సహజం. అవసరం కూడా. ఇందుకు నే నేమీ ఫిర్యాదు చేయడం లేదు. మార్పు ముఖ్యావసరం. అది లేకపోతే పాతవ్యవస్థకు గుదిబండ వలె మనం కట్టుబడి వుండిపోతాం. ఒకప్పుడు అది బాగానే వున్నట్లు కనిపించినా, తర్వాత అది పెద్ద పరిణామాలకు దారి తీస్తుంది. పాత రోజులలో పెద్దతోపాటు మంచి కూడా తుడుచుకొని పోతున్నందుకు నేను విచారిస్తున్నాను."

ఈ సందర్భంలోనే మౌలానా ఆజాద్ విద్యాభ్యాసం గురించి తనకు వున్న అభిప్రాయం సరియైనది కాదని, దానిని సవరించుకొన దలచినానని, ఇది తుదకు ఇండియా ప్రభుత్వం తీర్మానంలో కూడా ఉదహరించబడిందని వివరిస్తూ ఇలా అన్నారు :—

"కైరోలోని అల్ అజహార్ విశ్వవిద్యాలయంలో మౌలానాఆజాద్ విద్యాభ్యాసం చేసినాడన్న అభిప్రాయం చాలామందికి వుంది. అది సరికాదు. అల్‌అజ్‌హార్ యూనివర్శిటీలో ఆయన ఎన్నడూ చదువుకొనలేదు. అయితే ఆయన కయిరో వెళ్లాడు. ఆ యూనివర్శిటీకి కూడా విజిటర్‌గా ఆయన వెళ్లాడు. అంతేగాని ఆయన ఎక్కడా చదువుకొన లేదు. కలకత్తాలోని అరబిక్ స్కూల్సులోను, ఇతర స్కూల్సులోను మూలాలను ఆయన చదువుకున్నాడు. ఆయన

(మిగతా 2 వ పేజీలో)

మౌలానా ఆజాద్ భౌతిక దేహాన్ని తుది సారి దర్శించి, భక్తి ప్రపత్తులతో పుష్పమాలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ సమర్పించినప్పటి ఫొటో

### శోకపరితప్త హృదయాలతో మౌలానా ఆజాద్‌కు ఢిల్లీ పౌరుల జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

నేడిక్కడ రామలీలా మైదానంలో ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో భారత రాజకీయాలలో అనదృశ మహావ్యక్తి, భారత స్వాతంత్ర్య మహారథులలో ఒకరు, మత సామరస్యమూర్తి అయిన మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌కు పలువురు ప్రముఖులు బాష్పాంజలి సమర్పించారు.

ఈ సందర్భంలో ప్రసంగించిన 12 మంది ప్రముఖులు దుఃఖగద్గద కంఠంతో జోహార్లర్పించారు. ప్రధాని నెహ్రూ ప్రసంగించిన కొంతసేపటిలోను, శోకాభారంతో మాట పెగలక ఆగిపోయి, కన్నీరు తుడుచుకున్నారు. "సందేహాలు, చిక్కులు ఏర్పడినప్పుడు సలహాల కోసం ఇక ఎవరివద్దకు వెళ్లను?" అని ఆయన ప్రశ్నించారు.

వివిధ వర్గ ప్రతినిధులు ఈ బహిరంగ సభలో ప్రసంగించారు. వారు వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేబర్, ప్రధాని నెహ్రూ, కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్, బీహార్ గవర్నర్ జకీర్ హుసేన్, ప్రజా-సోషలిస్ట్‌పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ, కమ్యూనిస్ట్ నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్, డాక్టర్ హెచ్. ఎన్. కుంజ్రూ, శ్రీమతి అరుణా ఆసఫ్‌అలీ, గియానీ గురుముఖ్‌సింగ్ ముసాఫర్, మౌలానా హఫీజర్ రహమాన్.

ఆజాద్ సిద్ధాంతాలకు, పవిత్రస్మృతికి అనుగుణమైన చిహ్నాన్ని నెలకొల్పాలని బక్షీ ఘులాం మహమ్మద్, అదితరులు సూచించారు. ప్రధాని నెహ్రూ వారికి సమాధానం చెబుతూ, కాంగ్రెస్ పార్లమెంటు కమిటీ, సాహిత్య అకాడమీ ఈ విషయంలో చేసిన నిర్ణయాలను తెలియజేశారు.

అస్తమించిన నాయకుని పట్ల గౌరవ చిహ్నంగా దుఃఖపూరితమైన జనసమూహం ఒక్క నిమిషంపాటు లేచినిలబడి మౌనం అవలంబించింది. వేదిక ముందు ఒక త్రివర్ణ పతాక, నల్లజెండా సగం దించి ఎగురవేయబడ్డాయి.

వక్తలు మౌలానా ఆజాద్ దేశస్వాతంత్ర్యం కోసం అర్పించిన త్యాగమయ జీవితాన్ని ప్రశంసించి ఆయన కుశాగ్రబుద్ధి అని, పరేంగితజ్ఞుడని, గంభీర పాండిత్యశీలుడని, ఉదార మనస్కుడని, సందేహ, క్లేశాలలో వివేకవంతమైన సలహానిచ్చేవారని అన్నారు. ఆయన మరణంవల్ల జాతీయ జీవితంలో ఏర్పడిన వెలితి ఎప్పటికీ తీరదని వా రన్నారు.

#### హిందూ-ముస్లిం సామరస్యం ఆయన జీవిత ధర్మం

ప్రెసిడెంట్ ప్రసాద్ తన అధ్యక్షోపన్యాసంలో మౌలానా ఆజాద్ త్యాగమయ జీవితం స్వాతంత్ర్య రక్షణకు నవభారత నిర్మాణానికి పూనుకున్న మనకు పెనుగుబాటు కావాలన్నారు. ఆయనఇంకా ఇలా అన్నారు:

"మౌలానా ప్రజా హృదయాలను ఎంతగా మారగొన్నారనడానికి నేడిక్కడ సమావేశమైన అసంఖ్యాక ప్రజానీకం, నిన్న ఆయన అంత్యక్రియలలో హాజరైన ప్రజానీకం నిదర్శనం. దేశంలోని కోటానుకోటి ప్రజలు తమ ఈ ప్రియతమ నాయకుని అస్తమయానికి జాతి మత వర్గ కుల ప్రాంత వివక్షణ లేకుండా విలపించారు. ఆయన 45 సంవత్సరాల గత జీవితం భారత స్వాతంత్ర్య, భారత పునర్నిర్మాణోద్యమ చరిత్రనుంచి విడదీయరానిది.

"మౌలానా ఆజాద్ తన అసాధారణ వక్తృత్వంతోను, శక్తిమంతమైన రచనతోను ప్రజలను స్వాతంత్ర్యసమర సమాయత్తులను చేశాడు. ఒక జాతి తన చిక్కులను ఏ విధంగా అధిగమించగలదనేదే ఆయన తన కర్తవ్య పరాయణతతోను, త్యాగంతోను నిరూపించారు. అతి తరుణ వయస్సులోనే ఆయన విద్వాంసుడు, తత్త్వవేత్త అయారు. కనుకనే హిందువులు, ముస్లిములు ఈ దేశంలో మనాలి, సామరస్య సద్భావాలతో మనాలి అన్న నిర్ణయానికి వచ్చారు. ఈ నిర్ణయానికే ఆయన జీవితం అంటిపెట్టుకుని వున్నారు. ఈ ధర్మనిర్వహణలో ఆయన ఎన్నో చిక్కులను, అవమానాలను సహించారు. కాని, ఇవన్నీ ఆయన లెక్కపెట్టక తను నమ్మిన దాని కోసం కృషి సాగిస్తూనే వెళ్లారు.

"నాకు, ఆయనకుగల సన్నిహితత్వం అత్యంత పునిష్టం గనుక ఈ సందర్భంలో ఆయన ధర్మ ప్రవృత్తిని గురించి వివరించడానికి మాటలు రావడంలేదు. కాని ఇంత మాత్రం చెప్పగలను. సమైక్య స్వాతంత్ర్యాల సాధన కోసం అంకితమైన ఆయన జీవితాన్ని మనం ఆదర్శంగా గ్రహించవచ్చు. అదే ఆయనకు మనం అర్పించే శ్రద్ధాంజలి. ఆ విధంగానే మనం దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోగలం.

"మౌలానా ఆజాద్ చూపిన మార్గాన్ని, అంటే, అన్నిటికన్నా మించి ప్రజాసంక్షేమమే అతి ముఖ్యమన్న దానిని-అనుసరించడానికి మన మిప్పుడు సంకల్పించుకుందాం. భారత ప్రజలు ఆయన జీవితాన్ని సరిగ్గా గ్రహిస్తే, కుల, మత, భాషాభేదాలలో ఏర్పడిన సంఘర్షణలకు గురికారు."

#### ఇక ఎవరిని సలహా అడగను?—
#### నెహ్రూ ప్రశ్న

ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ మౌలానా ఆజాద్ భారతదేశపు అమీర్-ఇ-కారవాన్ (భారత మహోద్యమ నాయకుడు) అని, ఆయన అస్తమయం వల్ల కలిగిన లోటు తీరదని, ఆయన పాత కొత్తల మేలి కలయిక అని భారత చరిత్రను

(మిగతా 2 వ పేజీలో)

### 'లాయిడ్‌ను తొలగించే ఉద్దేశం నాకు లేదు'

#### ప్రధాని మాక్మిలన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 23—"ఒత్తిడికి లోబడి" శ్రీ సెల్విన్ లాయిడ్‌ను విదేశాంగ మంత్రి పదవినుంచి తొలగించి ఆయన స్థానే మరొకరిని తాను నియమించదల్చుకోలేదని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేటి రాత్రి ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ స్పష్టం చేశాడు.

శ్రీ లాయిడ్‌ను పదవినుంచి తొలగించి ఆయనస్థానే మరొకరిని నియమించడం తథ్యమంటూ పత్రికలలో వెలువడుతున్నవార్తలపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, ప్రధాని మాక్మిలన్ పై విధంగా తెలియజేశాడు.

శ్రీ లాయిడ్ విదేశాంగ మంత్రిగా తన విధ్యుక్త ధర్మాలను అత్యంత శ్లాఘాపాత్రంగా నిర్వర్తిస్తున్నాడనీ, తనకు ఆయనపట్ల ఈ అభిప్రాయం లేకపోతే తాను ఇదివరకే మంత్రివర్గంలో మార్పులు చేసి వుండేవాడిననీ ఆయన వివరించాడు.

"ఒత్తిడి ఫలితంగా నే నెట్టి మార్పుచేయదల్చుకోలేదు" అని ఆయన పునరుద్ఘాటించాడు.

### తిరుగుబాటుదారుల పట్టణంపై ఇండొనీసియన్ బాంబర్ దళం దాడులు

సింగపూర్, ఫిబ్రవరి 23—

ఇండొనీసియన్ వైమానిక దళానికి చెందిన పదకొండు విమానాలు, తిరుగుబాటుదార్లు ప్రభుత్వం స్థాపించుకొన్న మధ్య సమత్రా ముఖ్యపట్టణం పడాంగ్‌కు 73 మైళ్ళ దూరంలో వున్న పసబారు పట్టణంపై నిన్న బాంబుల వర్షం కురిపించినట్టు నే డిక్కడకు చేరిన వార్తలు తెల్పుతున్నవి.

ముస్టాంగ్ ఫైటర్ విమానాలు, మిచెల్ బాంబర్ విమానాలు కలిసి చేసిన ఈ బాంబుల దాడి ఫలితంగా అక్కడ ఒక వంతెన కూలిపోయిందనీ, ఒక వ్యక్తి మరణించాడనీ పై వార్తలు వివరిస్తున్నవి.

నిన్న పడాంగు, బుకుట్టింగులలోగల తిరుగుబాటు దార్ల రేడియో స్టేషన్‌లు ధ్వంసం చేయబడిన దాడులలో ఈ విమానాలలో కొన్ని పాల్గొని వుండవచ్చునని ఊహించబడుతున్నది.

ఈ రెండు రేడియోస్టేషన్‌లనుంచికూడా నేడెట్టి కార్యక్రమాలు వినిపించలేదు.

ఆ రేడియోస్టేషన్‌లలోని యంత్రసామగ్రి పెద్దపెట్టున దెబ్బ తినివుంటే, క్రొత్త యంత్రాలను జకార్తా ప్రభుత్వం అమలు జరుపుతున్న దిగ్బంధాన్ని ఛేదించుకొని మధ్య సుమత్రాకు చేర్చవలసి వుంటుంది కనుక, అవి తిరిగి పనిచేయడానికి చాలా కాలం పట్టవచ్చునని ఇక్కటి ఇండొనీసియన్ తిరుగుబాటువర్గాల వారు అంటున్నారు.

మధ్య సుమత్రాకు పశ్చిమ రోడ్లను ఛేదించడమే తమ ప్రధానోద్దేశమైనందున తమ విమానాలు వంతెనలను విధ్వంసం చేయడంపైన ప్రత్యేకమే తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నవని నేడు జకార్తాలో ఇండొనీసియన్ వైమానిక శాఖా కార్యాలయం ప్రకటించింది.

శుక్రవారంనాడు దక్షిణ సుమత్రాలోని జాంబీ ప్రాంతంపై పొరపాటున, ప్రమాద వశాత్తు జరిగిన విమాన దాడిని గురించి కేంద్రప్రభుత్వం దరియాప్తు జరిపిస్తున్నట్లు జకార్తానుంచి ఇండొనీసియన్ వార్తాసంస్థ "పి. ఐ. ఏ." నేడు ప్రకటించింది.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌లో తూర్పుకొసనుగల మొలుక్కాస్ ద్వీపావళి తాత్కాలిక సేనాని కేంద్రప్రభుత్వం పట్ల భక్తి గౌరవాలు కలిగి పనిచేయగలనని ప్రతిజ్ఞ చేసినట్టు కూడా ఈ వార్తాసంస్థ విశదం చేసింది.

* * * *

మనిలా, ఫిబ్రవరి 23—వ్యాపారంలో వినియోగానికి, "ఇదితర ప్రయోజనాలకు" కొన్ని రవాణా విమానాలను ఖరీదు చేయడానికి ఈ 'విప్లవ ప్రభుత్వం' యోచిస్తున్నదని ఇండొనీసియన్ తిరుగుబాటుదారుల ప్రచురణ శాఖాధికారి శ్రీ డెన్ ఆల్వి నేటి రాత్రి ఇక్కడ విశదంచేశాడు.

జకార్తా ప్రభుత్వం అప్పుడే తమ రాకపోకల మార్గాలను, వార్తాప్రసార సౌకర్యాలను ఛేదించివేసిందనీ, అందుచేత తాము సొంతానికి విమానాలను కొనుక్కోవలసి వున్నదనీ ఆయన వివరించాడు.

#### తైపేకు ఇండొనీసియన్ తిరుగుబాటు నాయకుని రాక

తైపే, ఫిబ్రవరి 23—ఇండొనీసియన్ తిరుగుబాటు నాయకుడు మేజర్ సొంటొహోయ్ ఇప్పుడు తైపేలో వున్నాడనీ, యిక్కడ ఆయన కార్యకలాపాలు రహస్యంగా వుంచబడుతున్నవనీ నేడు ధ్రువపరచ బడింది.

ఆయన కిందటి శుక్రవారం నాడు మనిలా నుంచి ఇక్కడకు వచ్చాడు.

### ఉస్మానియా విశ్వ విద్యాలయం

#### 1958-59 బడ్జెటులో 3.94 లక్షల లోటు

హైదరాబాద్, ఫిబ్రవరి 24—నిన్న ఇక్కడ జరిగిన ఉస్మానియా యూనివర్శిటీ సెనేట్ సమావేశంలో గౌరవ కోశాధికారి శ్రీ పి. దామోదర్ రెడ్డిగారు సమర్పించిన 1958—59 వ సంవత్సరపు బడ్జెట్టు అంచనాలలో 3.94 లక్షల రూపాయల మేరకు లోటు వున్నట్టు ప్రకటించబడింది.

ఈ కొత్త సంవత్సరపు బడ్జెట్టు అంచనాల ప్రకారం 95.30 లక్షల రూపాయల మేరకు ఆదాయం రాగలదు. మొత్తం 99.24 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదు. అంటే, 3.94 లక్షల రూపాయల మేరకు లోటు వుండగల దన్నమాట.

శ్రీ దామోదరరెడ్డిగారు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేయబడగల నిధులు ఖర్చులకు సరిపోగలవని, విశ్వ విద్యాలయానికి సాధారణంగా వచ్చే ఆదాయం మామూలు వ్యయానికి చాలదని తెలిపారు.

ఈ సంవత్సరంలో 1957—58 సవరించబడిన అంచనాల ప్రకారం 5.32 లక్షల రూపాయల మేరకు లోటు వుంటే ఇంతకు కిందటి సంవత్సరాలలో మిగిలిన నిధుల నుంచి భర్తీ చేయబడుతున్నదని ఆయన అన్నారు.

మామూలు వ్యయాన్ని తగ్గించడానికి వెంటనే తగు చర్యలను తీసుకోడం అత్యవసరమని యూనివర్శిటీ వ్యయాన్ని తగ్గించడానికి తగు సూచనలు చేసే నిమిత్తం నియమించబడిన కమిటీవారు వివిధ కళాశాలల, ఇతర సంస్థల వ్యయాన్ని గురించి పరిశీలిస్తున్నారని, 1958—59 లో ఖర్చులను తగ్గించడానికి తగు చర్యలను తీసుకోవలసిన అవసరాన్ని గురించి ఆ కమిటీ వారికి నచ్చచెప్పడం అవసరమని ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేస్తూ, ఇంజనీరింగు కాలేజీ విస్తరింప చేయబడగలదని, నిజామియా ఖగోళ పరిశోధనాలయం అభివృద్ధిపరచబడగలదని ఆయన వెల్లడించారు.

వైస్—ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డిగారు మాట్లాడుతూ, యూనివర్శిటీ పరిపాలనకు కరువుబత్తెమును హెచ్చించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయాన్ని కోరినామని తెలిపారు.

యూనివర్శిటీ బడ్జెట్టును, 1956—57వ సంవత్సరపు పరిపాలన నివేదికను సెనేట్ ఆమోదించింది.

### “టునీసియా నుంచి ముందు ఫ్రెంచిసేనలు వైదొలగాలి”

#### —ప్రెసిడెంట్ బౌర్గిబా హెచ్చరిక

టునిస్, ఫిబ్రవరి 24—

టునీసియానుంచి తన సైన్యాలను పూర్తిగా ఉపసంహరించుకోడానికి ఫ్రాన్సు సూత్రప్రాయంగా అంగీకరించినప్పుడే, తమ దేశంలో ఫ్రెంచివారు యథేచ్ఛగా తిరగడానికి తాము అనుమతించగలమని టునీసియా ప్రెసిడెంట్ బౌర్గిబా నేటిరాత్రి ఇక్కడ "ఫ్రెంచి న్యూస్ ఏజన్సీ" ప్రతినిధి కిచ్చిన ఇంటర్వ్యూలో ఉద్ఘాటించాడు.

"తన భూభాగంపై విదేశీయ సేనల ఉనికిని ఏ స్వతంత్ర దేశం కూడా సహించజాలదని నేను స్పష్టం చేయగోరుతున్నాను. అందుచేతనే, మా దేశం నుంచి ఫ్రెంచి సైన్యాల ఉపసంహరణ అమలు జరిగితీరాలని నేను పట్టు పడుతున్నాను" అని ఆయన ప్రకటించాడు.

టునీసియాకు, ఫ్రాన్సుకు మధ్య మధ్యవర్తిత్వం జరపగోరుతున్నామంటూ అమెరికా, బ్రిటన్‌లు చేసిన సూచన పట్ల హర్షం ప్రకటిస్తూ, అవి తమ మధ్యవర్తిత్వాన్ని ఫ్రెంచి సేనల రాకపోకలు, అల్జీరియా—టునీసియా సరిహద్దు కంట్రోలు, ఫ్రాన్సు, టునీసియాల మధ్య సంభాషణల పునఃప్రారంభం మున్నగువాటికి మాత్రమే పరిమితం చేసుకోరాదనీ, అల్జీరియా సమస్యను స్వాతంత్ర్య ప్రియ ప్రపంచం పరిష్కరించదల్చుకుంటే దానికి ఇది చక్కని అవకాశమనీ ప్రెసిడెంట్ బౌర్గిబా స్పష్టం చేశాడు.

అల్జీరియా—టునీసియా సరిహద్దు కంట్రోలును ఫ్రెంచి, టునీసియన్ దళాలు, మరొక మూడవ దేశపు దళాలు కలిసి నిర్వహించాలనే ఫ్రెంచి ప్రతిపాదనను గురించి తాను ఆలోచించదల్చుకోలేదనీ, ఫ్రాన్సు చిత్తశుద్ధిలో తన కింకవంతైనా నమ్మకం లేదనీ ఆయన ప్రకటించాడు.

అయితే ఫ్రెంచి కాన్సలేట్‌లను మూసివేయించి, ఫ్రెంచి ఉద్యోగులను వారి పదవులనుంచి తొలగిస్తూ టునీసియా ప్రభుత్వం తీసుకొన్న చర్యల పట్ల ఆక్షేపణ తెల్పుతూ ఫ్రాన్సు నేడు మిత్రరాజ్య సమితికి ఒక లేఖను అందజేసింది.

#### మోలే పరిష్కారమార్గం

బోర్డో (నైరుతి ఫ్రాన్సు), ఫిబ్రవరి 23—ఫ్రాన్సు టునీసియాల మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం టునీసియన్ ప్రభుత్వంతో సంప్రతింపులను పునః ప్రారంభించడం ఇప్పుడు ఏదైనా అవసరమని ఫ్రెంచి మాజీ ప్రధాని గై మోలే నే డిక్కడ స్పష్టం చేశాడు.

అల్జీరియా-టునీసియా సరిహద్దు భద్రతకు భంగం కలుగకుండా కాపాడటం ఇప్పుడు అన్నింటికంటె ముఖ్యమైన సమస్య అని తెల్పుతూ, ఆ సరిహద్దు పొడుగునా అల్జీరియన్ భూభాగంలో ఒక తటస్థ మండలాన్ని ఏర్పాటుచేసి, ఒక అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యం క్రింద ఫ్రాంకో—టునీసియన్ మిలిటరీ కమిషన్‌లను నెలకొల్పడం అవసరమని ఆయన ఒక సోషలిస్టు సమావేశంలో సూచించాడు.

#### మర్ఫీ సంభాషణలు

లండన్, ఫిబ్రవరి 23— అమెరికన్ మధ్యవర్తి శ్రీ రాబర్ట్ మర్ఫీ నే డిక్కడ టునీసియన్ రాయబారిని, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌ను విడివిడిగా కలుసుకొని ఫ్రాంకో— టునీసియన్ వివాదాన్ని పరిష్కరించడానికి గల అవకాశాలను గురించి వారితో చర్చించాడు.

### మచిలీపట్టణం రేవు అభివృద్ధికి కొన్ని స్కీములు

#### ఇసుక మేటలు తొలగించడానికి కాకినాడనుంచి డ్రెడ్జరు తరలింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 23—

మచిలీపట్టణం రేవు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలోనే కొన్ని పథకాలను అమలు జరపగలదని తెలుస్తున్నది.

మచిలీపట్టణం రేవులో మేటవేసిన ఇసుకను తొలగించడానికి గాను ప్రస్తుతం కాకినాడ రేవులో వున్న "అఖండ గోదావరి" అనే డ్రెడ్జరును మచిలీపట్టణం పంపించగలరట.

రేవులో ఆగిన నౌకలకు సరకులను తీసుకుని వెళ్లవలసిన పడవలు ప్రయాణంచేసే కాల్వను వెడల్పుచేయడానికి, లోతు చేయడానికికూడా ఈ డ్రెడ్జరు ఉపయోగపడగలదట. ప్రస్తుతం ఈ కాల్వ వంకరటింకరలుగా యిరుకైనట్లు పొడవు వుంది. దీని పొడవును మూడు మైళ్లు వరకు తగ్గించడానికి కూడా ఒక పథకం వుందట.

మచిలీపట్టణం రేవు ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సప్లయిచేయనున్నారట కూడా.

త్వరలోనే మచిలీపట్టణానికి ఒక రేవు ఆఫీసును కూడా నియమిస్తారట.

ఈ రేవు హైడ్రోగ్రాఫిక్ సర్వే 30 సంవత్సరాలకిందట జరిగింది. తిరిగివెంటనే ఈ సర్వేను జరిపించాలనే ఉద్దేశ్యం కూడా వుందట.

ఈ సందర్భంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు గారు నేడు రవాణాశాఖామంత్రి శ్రీ యం. నరసింగరావు గారిని కలుసుకున్నారు.

శ్రీ వెంకట కృష్ణారావుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రేవు సలహా సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని తాను మంత్రికి వివరించినట్లు చెప్పారు. ఈ విషయం ప్రభుత్వం పరిశీలనలో వుందని మంత్రి వీరికి వివరించారట కూడా.

### బెంగాల్ కౌన్సిల్ సంతాపం

కలకత్తా, ఫిబ్రవరి 24—పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు సమావేశమై, మౌలానా అబుల్ కలాం ఆజాద్ అస్తమయానికి సంతాప సూచకంగా ఏలాంటి కార్యక్రమం నిర్వహించకుండా ఫిబ్రవరి 26 వ తేదీ వరకు వాయిదా వేయబడింది.

సభ్యులు తమ స్థానాలలో లేచి నిలబడి, రెండు నిమిషాలు మౌనంగా వుండిపోయారు.

జంకార్
మాడల్ "ప్రిన్స్"
అందమైన ఆకారంతో మధురమైన స్వరము గల రేడియో



5 వాల్వులు 3 బ్యాండ్స్ ఏ సి మెయిన్స్‌కు
ధర రు. 250/- నికరం.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
జే.ఓ.ఫోన్ కంపెనీ
13, మింట్ స్ట్రీట్, మద్రాసు—3.

## టెండరు నోటీసు

స్పెసిఫికేషన్ నం. ఏ/33/58

ఎం. ఎస్. ఆంగిల్స్ (పరీక్ష చేసిన రకం) దిగువ మొత్తములలో రెడి స్టాకునుండి రామగుండం ఎఫ్. ఓ. ఆర్.గా సప్లయిచేయుడానికి (టెండర్ కేటులో సీల్డు టెండర్లు 3—3—58 సా. 4—30 గం.లోగా అందునట్లు కోరబడు తున్నవి. టెండర్లు 4-3-58 మ. 2 గం.కు అదట హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

| | |
|---|---|
| 1¾"×1¾"×3/16" | 50 టన్నులు |
| 1½"×1¾"×3/16" | 65 టన్నులు |
| 2"×2"×¼" | 30 టన్నులు |
| | 145 టన్నులు |

సమానమైన ఎం. ఎం. సెక్షనులు, ఇంకను కొంచెము పెద్ద సెక్షనులకుకూడ ధరలు తెలుప వచ్చును.

షరతులు నిబంధనల కాపీ దరఖాస్తు మీద దిగువ సంతకందారునుండి పొందవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
టెక్నికల్ (ఎలెక్ట్రికల్),
ఇన్‌తెఖాబ్ మంజిల్, 10-2-3 ఏ.సి. గార్డ్స్,
హైదరాబాద్-దక్కన్, 21-2-58.

# చిన్న ఇళ్లకు పన్ను మినహాయింపు

## రేపల్లె మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

(మన విలేకరి)

రేపల్లె, ఫిబ్రవరి 20— రేపల్లె పురపాలక సంఘ సమావేశం అధ్యక్షులు శ్రీ గొల్లపూడి విజయరామయ్యగారి అధ్యక్షతన యిటీవల జరిగింది. సంఘ సభ్యులు అందరు సమావేశానికి హాజరైనారు. 1958—59 వ సంవత్సరం బడ్జెట్టు అంచనాలు ఏకగ్రీవంగా ఆమోదించ బడినవి.

రేపల్లె మునిసిపాలిటీ ఏరియాలో రు 18 ల కంటె తక్కువ అద్దె గల ఇళ్లకు, 320 చతురపు గజాల ఖాళీ స్థలాలకు పన్ను మినహాయించడానికి నిర్ణయించారు.

1958—59 లో ఆస్తి పన్ను క్రింద రు. 2,000 లు తగ్గించుటకు, ఇన్‌కంటాక్సు క్రింద 1958—59 లో రు. 300 లు తగ్గించుటకు తీర్మానించారు.

1958—59 బడ్జెట్టులో అంచనాల కింద చూపబడిన రోడ్ల మరమ్మత్తు క్రింద రు. 40,000 కు బదులు రు. 80,000 లు చూపుతూ తీర్మానించారు.

మార్కెట్టులో కొట్లు కట్టుటకు గాను 1958—59 లో చూపిన అంచనాల క్రింద రు. 8,000 కు బదులు రు. 20,000 లు చూపుటకు తీర్మానించారు.

1958—59 బడ్జెట్టులో అదనంగా పది వేలరూపాయలు పబ్లిక్ రిలేషన్స్‌కు కేటాయించారు.

1958—59 బడ్జెట్టులో అదనంగా చూప బడిన రు. 90,000 లు జనరల్ ఫండ్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయుటకు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆయుర్వేద ఆసుపత్రిని రు. 2,000 లు ఖర్చు పెట్టి ప్రారంభించుటకు తీర్మానించారు. మరి కొన్ని తీర్మానములు గావించినమీదట కమీషనర్ తయారు చేసిన 1957—58 బడ్జెట్టు 1958—59 బడ్జెట్టులు పైన చూపిన మార్పులతో ఏకగ్రీవంగా అంగీకరించారు.

## డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావుగారి చిత్రపటావిష్కరణ

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 18—స్థానిక హిందీ విద్యాలయం విద్యార్థుల పీడ్సోలు సభ 16 వ తేదీన యిక్కడ గౌతమీ గ్రంథాలయం ఆవరణలో శ్రీ కె. వి. పున్నయ్యగారి అధ్యక్షతను జరిగింది.

హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు (ఎం. ఎల్. ఏ.) గారి చిత్రపటాన్ని శ్రీ బులుసు పాపయ్య శాస్త్రిగారు ఆవిష్కరించారు.

మండలి తరఫున డాక్టర్ నాగేశ్వరరావుగారు శ్రీ చెరుకుపల్లి జమదగ్ని శర్మగారిని సత్కరించారు.

హిందీ ఆవశ్యకతను, హిందీ విద్యార్థుల కర్తవ్యాన్ని గురించి శ్రీయుతులు బి. కృష్ణమూర్తి, మేడూరి సత్యనారాయణ, ఎ. వి. వి. రాఘవాచార్యులు ప్రభృతులు మాట్లాడిన తర్వాత విద్యార్థుల తరపున కుమారి జి. వి. సుభద్ర, సి. హెచ్. అన్నపూర్ణ, యం. కృష్ణమోహన్ (పాత విద్యార్థి) ప్రభృతులు అధ్యాపకులకు కృతజ్ఞత తెలిపారు.

శ్రీ జి. ఆర్. త్రివేదిగారి అభివందనాలతో సభ ముగిసింది.

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 25, మంగళవారం

# సంయుక్త అరబ్ రిపబ్లిక్

శ్రీ గమాల్ అబ్దుల్ నాజర్ ప్రెసిడెంట్‌గా గత శనివారం అమలులోకి వచ్చిన సంయుక్త అరబ్ రిపబ్లిక్‌ను భారత ప్రభుత్వం పరిగణించడమే కాక, పశ్చిమ ఆసియాలో అరబ్ జాతుల సమైక్యతకు ఉత్తమసాధనమని ఇండియా ప్రధాని నెహ్రూ దానిని కొనియాడారు.

ఈజిప్టు, సిరియాల లీనీకరణ ఇదివరకే ప్రకటించబడినా, శనివారం జరిగిన వోటింగులో ఉభయ రాజ్యాల ప్రజలు సంయుక్త అరబ్ రిపబ్లిక్ స్థాపనకు, శ్రీ నాజర్ దానికి మొదటి ప్రెసిడెంట్ కావడానికి ఏకగ్రీవంగా అంగీకరించారు.

ఈజిప్టు, సిరియా రెండు దేశాలలో కలిసి మొత్తం 7,400,000 మంది ప్రజలు ఎన్నికలో పాల్గొన్నారని, ఈజిప్టు ప్రజలలో నూటికి 99 మందికి పైగాను, సిరియా ప్రజలలో నూటికి 90 మందికి అధికంగాను లీనీకరణకు, శ్రీ నాజర్ ఎన్నికకు సమ్మతి తెలియ చేశారనీ, కయిరో, డమాస్కస్ నగరాలలో ప్రజోత్సాహం మిన్ను ముట్టిందనీ మొన్నటి వార్తలు తెలియజేస్తున్నాయి.

ఇండియా గాక, ఇదివరకే 17 రాజ్యాలు సంయుక్త అరబ్ రిపబ్లిక్ పరిగణనకు అంగీకరించాయి. కొత్తగా చైనా, ఇటలీ, స్పెయిన్, యూగోస్లావియా, వాటికన్‌లు కూడా అరబ్ రిపబ్లిక్ అవతరణను ఆహ్వానించాయి. పోతే, పాకిస్తాన్ మొదట కొంచెం ముందువెనుకాడినా మొన్న లాహోర్‌లో పాక్ ప్రధాని మాలిక్ ఫిరోజ్ ఖాన్‌నూన్ పత్రికా విలేకరులకు చెప్పిన దానిని బట్టి పాకిస్తాన్ పరిగణన కూడా ఖాయమే అనుకోవచ్చు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఎట్టి పరిస్థితులలోనైనా అరబ్ జాతి ప్రజలపై కత్తి ఎత్తదనీ, అరబ్ జాతులను విభజింప చూచే శత్రువుల నెదుర్కోడానికి అరబ్ ప్రజల ఐకమత్యమే ఉత్తమాయుధమనీ ప్రెసిడెంట్‌గా ఎన్నుకొనబడిన వెంటనే శ్రీ నాజర్ ప్రకటించాడు.

సరిహద్దు సమస్యల సందర్భంగా సూడాన్, ఈజిప్టుల మధ్య ఇటీవల ఉదయించిన వివాదంవల్లనేమి, సూడాన్‌పై ఈజిప్టు సేనలు దాడి చేశాయని వెలువడిన వందతులవల్లనైతేనేమి ప్రెసిడెంట్ నాజర్ ఇట్టి ప్రకటనను చెయ్యడం అత్యంత సమయోచితం. ఈజిప్టు, సిరియాలు రెండూ శాంతి, సహజీవన సిద్ధాంతాలను ఇదివరకే అంగీకరించి వుండడంచేత సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఇక ముందు సయితం అదేమార్గాన్ని అవలంబిస్తుందని ఆశిస్తున్నాము.

అరబ్ రిపబ్లిక్ సందర్భంలో లోగడ మేము వివరించిన విధంగా ఈజిప్టు, సిరియాల లీనీకరణవల్ల మొత్తం అరబ్ ప్రజలలో సగం మంది కంటె అధికంగా సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో చేరిపోయారు. యెమెన్ రాకుమారునికి, ప్రెసిడెంట్ నాజర్‌కు ఇటీవల జరిగిన సంభాషణల ఫలితంగా యెమెన్ కూడా అనతి కాలంలోనే అరబ్ రిపబ్లిక్‌లో చేరవచ్చు.

ఈజిప్టు, సిరియాల లీనీకరణ ప్రకటించబడిన కొలది రోజులకే ఇరాక్, జోర్డాన్‌ల ఏకీకరణ వార్త వెలువడడం గమనార్హం. ఇరాక్, జోర్డాన్‌ల ఏకీకరణపట్ల ప్రెసిడెంట్ నాజర్ ఆక్షేపణను ప్రకటించని మాట వాస్తవమే. దాని యెడల సద్భావం వెల్లడించిన సంగతి కూడా నిజమే. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులలో ఇరాక్, జోర్డాన్‌ల కలయిక సంయుక్త అరబ్ రిపబ్లిక్‌ను బలపరచదు సరికదా, అరబ్ జాతుల సమైక్యతకు అది భంగకరంగా పరిణమించడం కూడా సంభవం.

ఈజిప్టు, సిరియాల సమ్మేళనం ఉభయ రాజ్యాల ప్రజానుమతిపై, ఇంచుమించు సర్వజనాంగీకారంతో జరిగింది. ఉభయ దేశాలలో కూడా వారం, పది రోజులపాటు ప్రజలందరు ఆనందోత్సవాలతో తమ హర్షం ప్రకటించారు. ఇరాక్, జోర్డాన్‌ల ఏకీకరణపై రెండు దేశాల రాజుల మధ్య జరిగిన సమాధానమే తప్ప ప్రజలకు దానితో సంబంధం లేదు. ఏకీకరణ ప్రకటించబడిన తరవాతనైనా ప్రజానుమతిని పొందగలమని జోర్డాన్, ఇరాక్ రాజ్యాధిపతులు వెల్లడించలేదు; లీనీకరణను ప్రజలు హర్షించినట్టు ఒక వార్త కూడా వెలువడ లేదు.

జోర్డాన్ ప్రజలలో అధిక సంఖ్యాకులు ఈజిప్టు, సిరియాల పట్ల అభిమానం కలవారే కాని, బాగ్దాద్ ఒడంబడికలో భాగస్వామియైన ఇరాక్‌తో చేతులు కలపడానికి సమ్మతించరన్న విషయం లోకవిదితం. అయినా, తన పదవికి భంగం కలగ వచ్చునన్న భయంతో జోర్డాన్ రాజు హుసేన్ తన దగ్గర చుట్టమైన ఇరాక్ పాలకునితో లీనీకరణకు ఒడంబడిక కుదుర్చుకున్నాడు.

జోర్డాన్ ప్రజలలో అధిక సంఖ్యాకులు ఇరాక్‌తో లీనీకరణకు సుముఖులు కాకపోవడమే కాకుండా, ఇరాక్, జోర్డాన్‌ల విదేశాంగ విధానాలు భిన్నం కావడంవల్ల కూడా పై రెండు రాజ్యాల చేరిక సుదృఢం కాదు. బాగ్దాద్ రక్షణ వ్యవస్థలో ప్రవేశించిన ఇరాక్ విధానానికీ, దాని వాసనైనా కిట్టక ఇంతవరకు దూరంగా తొలిగివున్న జోర్డాన్ విధానానికీ సాపత్యమే లేదు. విభిన్న అంతర్జాతీయ విధానాలతో రెండు రాజ్యాలు ఒకే కాడి కిందికి గలవా?

# ఇద్దరు సభ్యుల మృతికి రాజ్యసభ సంతాపం

## శ్రీ బి. దాస్, శ్రీ అబీదుల్లా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—పార్లమెంటు ఉభయ సభలు, నేడు రాజ్యసభలో ప్రస్తుతం సభ్యులుగా వున్న శ్రీ వి. ఎం. అబీదుల్లా (మద్రాసు) శ్రీ భువనానందదాస్ (ఒరిస్సా) గార్ల మరణానికి సంతాపాన్ని ప్రకటించాయి.

రాజ్యసభలో అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ శ్రీ అబీదుల్లా 16 వ సంవత్సరం వయస్సు నుంచి స్వాతంత్ర్యోద్యమంలో పనిచేస్తున్నారని పెక్కు పదవులను నిర్వహించారని, ప్రస్తుతం తమిళనాడు కాంగ్రెసు కమిటీకి ఉపాధ్యక్షులుగా వున్నారన్నారు. ఇలాంటి అజ్ఞాతవీరుల త్యాగాలవల్లనే దేశం కీర్తి ప్రతిష్ఠలు పెరిగిన వన్నారు.

35 సంవత్సరాలుగా పార్లమెంటరీ జీవితం గడిపిన శ్రీ బి. దాస్ మరణాన్ని గురించి కూడా డాక్టర్ రాధాకృష్ణన్ ప్రస్తావిస్తూ ఆయన పెక్కు సంవత్సరాలు పబ్లిక్ అకౌంట్సు కమిటీకి చైయిర్మన్‌గా వున్నా రన్నారు. ఆయన తన బాధ్యతల నన్నింటిని, క్లిష్ట పరిస్థితులలో కూడా చిత్తశుద్ధితోను, హుందా తనంతోను నిర్వహించి ప్రజల హృదయాలను ఆకర్షించా రన్నారు.

లోకసభలో స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ శ్రీ అబీదుల్లా, శ్రీ దాస్‌గార్ల గుణగణాలను ప్రశంసించారు. 1923 నుంచి కౌన్సిల్ సభ్యులుగా వుంటున్న శ్రీ దాస్ గారిని పార్లమెంటుకు పితామహుడుగా పరిగణించవలసి వుంటుందని అన్నారు.

భారత ప్రమాణీకరణ సంస్థ "గుర్తింపు చిహ్నాన్ని" తయారీ వస్తువులపై ఉపయోగించుకోడానికి బొంబాయిలోని రాష్ట్రీయ మెటల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు రెండు లైసెన్సులు మంజూరుచేయబడ్డాయి. ఆ కంపెనీ తయారు చేసే అల్యూమినియంపాత్రలకు ఒకటి, అల్యూమినియం రేకులకు రెండవది ఉపయోగించ బడతాయి. ఈ పాత్రలు, రేకులు భారత ప్రమాణీకరణ సంస్థల ప్రమాణాలను బట్టి తయారు చేయబడినవని ఆ గుర్తింపు చిహ్నంవల్ల విరూపించబడగలదు.





ఆ బొమ్మ - ఈ బొమ్మ

ప్రజల సంపూర్ణ అమోదంతో ఈజిప్టు, సిరియాల లీనీకరణ జరిగింది. రాజుల భయంవల్ల జోర్డాన్, ఇరాక్‌ల ఏకీకరణ సంభవించింది

# బ్రిటన్‌పై అటో, యిటో తేల్చివేయగల యుద్ధం

## సైప్రస్‌లో 'ఇయోకా' ఉద్యమం హెచ్చరిక

నికోసియా, ఫిబ్రవరి 23—"అటో ఇటో తేల్చివేసే యుద్ధం ప్రారంభమైనట్టు నేను ప్రకటించే ఘడియలు సమీపిస్తున్నవి" అని హెచ్చరిస్తూ సైప్రస్‌లోని అజ్ఞాత సంస్థ నాయకుడు డైఘెనిస్ విడుదల చేసిన కొత్త 'ఇయోకా' కరపత్రాలు నేడిక్కడ పంచిపెట్ట బడ్డాయి.

ఈ యుద్ధం కేవలం తుపాకులతో మాత్రమే కాక, బ్రిటన్‌పై ఆర్థిక ఆంక్షల రూపంలోను, స్వాతిక నిరోధం రూపంలోను కూడా ఒకపెట్టున కొనసాగగలదని ఈ కరపత్రంలో స్పష్టం చేయ బడింది.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ అంకారాకు వెళ్లివచ్చి కామన్సు సభలో సైప్రస్ సమస్యపై ప్రకటన చేసినసమ్మట తొలిసారిగా విడుదల చేయబడిన ఈ కరపత్రంలో "బ్రిటన్‌కు వ్యతిరేకంగా సాగించబడే ఆర్థిక యుద్ధంలో బ్రిటన్‌నుంచి, కామన్‌వెల్తునుంచి సైప్రస్‌కు దిగుమతులను తగ్గించివేయడం ఒక భాగ" మని పేర్కొనబడింది.

ఈ "మహా యుద్ధం" ఎప్పుడు ప్రకటించబడేదీ తేదీని మాత్రం డైఘెనిస్ సూచించలేదు గాని, "ప్రతి ఒక్కరూ సర్వసన్నద్ధంగావుండండి, ముందుగా చెప్పే తుది ఉత్తరువులను జారీచేస్తా" మని హెచ్చరిక చేశాడు.

"ఈ కొత్త పోరాటంలో పాల్గొన వలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. ఆ ఘడియలు సమీపిస్తున్నవి. మన మందరం సాయుధ సంఘర్షణలో ప్రవేశించాలి" అని కూడా ఆయన పేర్కొన్నాడు.

బ్రిటిష్ వాణిజ్య, పారిశ్రామిక నేత్తలతో లావాదేవీలు గల ఒక తరగతి వర్తకులు వారితో తమ వ్యాపారాన్ని కట్టిపెట్టడమో, పరిమితం చేసుకోడమో విధిగా చేయాలని 'ఇయోకా' కోరగలదని ఆయన ప్రకటించాడు.

సైప్రస్ గ్రీస్‌తో చేరివుండాలని కోరే ఈ 'ఇయోకా' ఉద్యమం ప్రారంభించబడి దాదాపు మూడేళ్లు అయింది. బ్రిటన్‌ను ఆర్థికంగా బహిష్కరించాలని ఈ ఉద్యమం ప్రకటించడం ఇదే ప్రథమం.

# యునైటెడ్ అరబ్ రిపబ్లిక్

## క్రొత్త మంత్రివర్గం ఏర్పాటుకు ప్రెసిడెంట్ నాజర్ కృషి

కయిరో, ఫిబ్రవరి 23—ఈజిప్టు సిరియాల సమ్మేళనానికి సుముఖంగా ప్రజలలో నూటికి 99 మంది వోటు చేసినట్టు నిన్న ప్రకటించబడిన పిమ్మట, క్రొత్తగా స్థాపించబడిన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడంలో ప్రెసిడెంట్ నాజర్ నేడు ఏకాంత నిమగ్నుడై వున్నాడు.

సిరియన్ మంత్రివర్గం శనివారంనాడే రాజీనామా చేసింది. కాని, ఈజిప్షియన్ మంత్రివర్గం ఇంకా రాజీనామాను సమర్పించలేదు. కొత్త మంత్రివర్గం ఏర్పడేవరకు ప్రభుత్వాన్ని నిర్వహించవలసిందిగా ఆది కోరబడింది.

నేడు కూడా కయిరో నగరంలో క్రొత్త రిపబ్లిక్‌కు అనుకూలంగా పెద్ద పెట్టున ఆనందోత్సాహాలతో ప్రజలు ప్రదర్శనాలు జరిపారు.

ఇక్కడున్న లెబనీస్, జోర్డానియన్, ఇరాకీ ప్రముఖులు నేడు గవర్నమెంటు హౌస్‌కు వెళ్లి ప్రెసిడెంట్‌ను అభినందించారు.

### మరికొన్ని దేశాల పరిగణన

నేడు మరి నాలుగు దేశాలు— ఇటలీ, స్పెయిన్, యూగోస్లావియా, వాటికన్‌లు క్రొత్త అరబ్ రిపబ్లిక్‌ను తాము గుర్తిస్తున్నట్టు నేడు ప్రకటించాయి.

పాకిస్తాన్ కూడా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను త్వరలో పరిగణించగలదని పాక్ ప్రధాని నూన్ నేడు లాహోర్‌లో ప్రకటించాడు.

నిన్న తాము కొత్త రిపబ్లిక్‌ను గుర్తిస్తున్నట్టు ఇండియా, రష్యాలతో సహా 17 దేశాలు ప్రకటించాయి. వాటి రాయబారులు లాంఛనంగా తమ క్రొత్త నియామక పత్రాలను నిన్న ప్రెసిడెంట్ నాజర్‌కు సమర్పించారు కూడా.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు ఇద్దరు విదేశాంగ మంత్రులు వుండవచ్చుననీ, వీరిలో ఒకరు మొత్తం విదేశాలతో వ్యవహారాలను, రెండవ వారు కేవలం తక్కిన అరబ్ దేశాలతో వ్యవహారాలను చూడగలరనీ నేడు డమాస్కస్ నుంచి వచ్చిన ఒక వార్త సూచిస్తున్నది.

# బియ్యం సేకరణలో కేరళ చిక్కులు

## అసెంబ్లీలో గవర్నరు వివరణ

తిరువేంద్రం, ఫిబ్రవరి 24—కేరళ గవర్నరు డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారు, నేడు అసెంబ్లీ బడ్జెట్టు సమావేశాలకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ఆహారం కొరత, నిరుద్యోగ సమస్య అనే రెండు ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి అనువుగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలన్న నూతన దృక్పథంతో పరిశీలించి తన ప్రభుత్వం అమలు జరపగలదని ప్రకటించారు.

ముందుగా వ్యవసాయోత్పత్తిని పెంచడానికి తొలి ప్రాధాన్య మివ్వగల రన్నారు. ఆ తరువాత కుటీర పరిశ్రమలు, లఘు పరిశ్రమల అభివృద్ధికిగాను పారిశ్రామిక సహకార సంఘాలు, అలాంటి తదితర సంస్థ నెలకొల్పడానికి ప్రాధాన్య మివ్వగల రన్నారు. ఆ తరువాత మధ్యరకం భారీరకం పరిశ్రమలకు ప్రాధాన్య మిస్తారని, ఆ తరువాతనే విద్యాభివృద్ధి, రహదారి సౌకర్యాల వంటి వానినంగతి యోచించగల రన్నారు.

దక్షిణ ఆహార మండలం ఏర్పాటు తరువాత కేంద్ర ప్రభుత్వం నుంచి సప్లయిలు ఆగిపోవడం, దక్షిణ ఆహార మండలంలో బియ్యం నిల్వలు పొందడానికి ప్రభుత్వం ఎదుర్కొంటున్న చిక్కులవల్ల రాష్ట్ర ఆహార సమస్య క్లిష్టమైన దన్నారు.

రాష్ట్రంలో ఆహారధాన్యాల అధికోత్పత్తికి ప్రభుత్వం ఉద్దేశించిన భూ సంస్కరణల బిల్లు వల్ల పూర్తి సహాయం జరగగలదనే ప్రభుత్వం ఆశిస్తున్న దన్నారు.

ఈ ఏడాది అసెంబ్లీ సమావేశాలలో మొత్తం 30 బిల్లులు చర్చకు రాగలవని సూచించారు కూడా.

# ఉత్తర సెలిబీస్ స్థావరాలపై జకార్తా విమానాల దాడి

జకార్తా, ఫిబ్రవరి 24—కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన వారిపై చర్యలో భాగంగా, ఇండోనీసియన్ రిపబ్లిక్ ఈశాన్య భాగంలో గల ఉత్తర సెలిబీస్‌లోని స్థావరాలపై నేడు ఇండోనీసియన్ వైమానిక శాఖకు చెందిన బాంబర్ విమానాలు దాడి చేసినట్టు ఇక్కడకు వచ్చిన వార్తలు తెల్పుతున్నవి.

మధ్య సుమత్రాలో పది రోజుల క్రిందట విప్లవ ప్రభుత్వాన్ని స్థాపించిన తిరుగుబాటు నాయకులను సమర్థిస్తూ వార్తలను, వ్యాఖ్యలను ప్రసారం చేస్తున్న మెనాడో రేడియో స్టేషన్‌పై జకార్తా బాంబర్‌లు దాడి జరిపినట్టు ఒక వార్త తెలుపుతున్నది.

ఉత్తర సెలిబీస్ కమాండర్ లెఫ్టినెంట్—కర్నల్ సోంబా మధ్య సుమత్రాలోని తిరుగుబాటు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాడు.

ఇండియా రక్షణ శాఖా మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఢిల్లీలోని విజ్ఞానభవనంలో ఫిబ్రవరి 28 న వైమానికదళ వైద్య సంఘం 5 వ వార్షికసమావేశాన్ని ప్రారంభిస్తారు. వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తారు.

# ఆజాద్‌కు ఢిల్లీ పౌరుల జోహార్లు

(1 వ పేజీ తరువాయి)

ప్రభావితం చేసిన వివిధ భావనల, తత్వాల, సంస్కృతుల, సభ్యతల సమన్వయ స్వరూపమని, పాత కొత్తలకు పసిడి వంతెన అని, ఆయనవంటి వారిని ఇక చూడబోమని అన్నారు. ఆయన యింకా యిలా అన్నారు.

"ఏదో ఒకరోజు మన మంతా ఈ విధంగానే మృత్యుగర్భంలో లీనం కావలసి వుంటుంది. కాని, జాతి అభ్యుదయ యాత్ర, ప్రజోద్యమయాత్ర కొనసాగుతూనేవుంది. అయితే, ఆజాద్ అస్తమయంవల్ల ఈ యాత్రలో కలిగిన వెలితి మాత్రం తీరదు. ఇక ఎవరూ ఆ లోటును తీర్చరు. దేశంలో గొప్పవారు లేదని నే ననను. కాని, ఆయనవంటి వారు మాత్రం లేరు.

"ఈయన వివిధ భావనల, తత్వాల, సంస్కృతుల, సభ్యతల సమన్వయస్వరూపం. పాత, కొత్త ప్రపంచాలకు ఆయన సేతువు.

"గతకాలపు మంచిని, వైభవ ప్రాభవాలను ఆయన ఒక్క మాటలలోనే కాక, మనోవాక్కాయ కర్మల ప్రజలకు తెలిపేవారు. ఉరుదూ సాహిత్యాన్ని సంపన్నం చేసిన రచనలతోను తెలిపేవారు.

"ఆయనకు తగు స్మారక చిహ్నం స్థాపించడమనే విషయమై ప్రభుత్వం తగు తరుణంలో ఆలోచిస్తుంది. కాని, ఆయనకు నిజమైన స్మారక చిహ్నం ప్రజల హృదయాలలోనే. నిన్నటి అంత్యక్రియలలో జాతికుల మత వర్గ వివక్షలేక ప్రజా సందోహం పాల్గొనడమే దానికి సాక్షి.

"భారతదేశం వివిధ భావనల, వివిధ సభ్యతల, వివిధ సంస్కృతుల సంగమం. ఈ సమన్వయం సహస్రాబ్దాలుగా సాగుతున్నది. భారతదేశం నుందర సమన్వయాన్ని సాధించింది. దీనికి తార్కాణాలు భారతీయ కళలో, భావనలో వాస్తుశిల్పాలలో, సంగీతంలో కానవస్తున్నాయి. ఈ సమన్వయానికి మౌలానా ఒక ఉత్తమ చిహ్నం. ఆయన వివిధ సంస్కృతులకు, భావాలకు సువర్ణసేతువు ఆయన జీవితమంతా తన చర్యలతోను, రచనలతోను సమన్వయ సంధాయకుడుగా వున్నారు.

"సాహిత్య అకాడెమీ మౌలానా ఉరుదూ రచనలన్నిటినీ సేకరించి ఆయన సుందర భాషలోనే ప్రచురించడానికి నిర్ణయిస్తుంది. అవి తర్వాత ఇతర భాషలలోకి అనువదించబడుతాయి.

"కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ "ఆజాద్ స్మారక నిధి"కోసం విరాళాలు చెల్లించవలసిందిగా కోరింది. ఆయనకు అతి ప్రియమైన విద్యా ప్రచారం కోసం ఇది వినియోగించబడుతుంది. ఈ విధంగా ఆయన సంస్మరణకు కృషిచేయబడుతుంది. మనం ఎలాటి స్మారకచిహ్నం నెలకొల్పినా ఈ ఆదర్శాలను మనం మనసులో వుంచుకోవాలి. ఈ ఆదర్శ సంసిద్ధికి ఢిల్లీ పౌరులే కాక, దేశ ప్రజలందరూ తోడ్పడాలని కోరుతున్నాను."

### మానవతామూర్తి

తర్వాత డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ, ఆజాద్ మానవత్వం, కరుణ మూర్తీభవించిన వారని, తన తోడి ముస్లిములు తన నెంతో అవమానించినా, తన కృతనిశ్చయం నుంచి వైదొలగలేదని అన్నారు. ఆయన యింకా ఇలా అన్నారు:

"మౌలానా ఆజాద్ మన స్వాతంత్ర్యోద్యమానికి, తర్వాత దేశ పురోగతికి చేసిన అపార త్యాగానికి, ఈ దుఃఖసమయంలో అంచనా వేయలేకున్నాను.

"భారత ప్రజలు మౌలానాను జ్ఞాపకం పెట్టుకోవలసిన గొప్ప విషయం ఆయన దేశ సమైక్యానికి చేసిన కృషి. ఆయన ఉత్తమ సుహమ్మదీయుడు; కాని, ఆయన గొప్ప దేశభక్తుడు. ఈ దేశంలో పెక్కు జాతుల, మతాల వారు వున్నారు గనుక వారంతా జాతి సమైక్యం కోసం పాటుపడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అభిప్రాయానికి ఎంతో అవమానపడవలసి వచ్చింది. కష్టపడవలసి వచ్చింది. అయినా ఆయన ఈ దృక్పథం నుంచి అణుమాత్రమూ ఆయనచ్యుతుడు కాలేదు. పారుగునవున్న విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆయనను ఎంత దూషించారో నాకుతెలుసు. నిప్పున్న నైఖరులు పెరుగుతున్న ఈ రోజులలో భారతాభ్యుదయానికి అతి ముఖ్యమైనది దేశ సమైక్యం. ఈ లక్ష్యం కోసం తక్కిన ప్రయోజనాలన్నిటినీ గౌణంగా భావించడమూ అవసరమని ఆజాద్ జీవితంతో మనం గ్రహించాలి.

"మౌలానా ఆజాద్ మరొక గొప్ప సిద్ధాంతం ప్రజలకు సంబంధించిన వ్యవహారాలలో న్యాయం; వ్యక్తి గత సంబంధాలలో కరుణ — అనేది ఆయన జీవిత మొక సాధన సిద్ధి, ఆయన భారతీయుడు గర్వపడదగినంతగా గౌరవ ప్రతిష్ఠలతో గడిపారు. ఈ క్లిష్ట పరిస్థితులలో ఎలా చిత్తశుద్ధిగల ఉత్తమ జీవితం గడపాలో ఆయన నిరూపించారు. ఆయన స్మృతి మన హృదయాలలో పెక్కు దశాబ్దాలపాటు మసలగలదనడం, నిరంతరం కొనసాగుతూనే వుండగలదనడం నిస్సందేహం."

### ప్రముఖ నాయకుడు

తర్వాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేబర్ ప్రసంగిస్తూ, సర్దార్ వల్లభభాయి పటేల్, శ్రీ రఫీ అహ్మద్ కిద్వాయ్‌ల తర్వాత భారత జాతికి ఆజాద్ అస్తమయంతో మరొక ఆఘాతం కలిగిందని అంటూ ఇలా అన్నారు:

"ఎప్పుడో 1914 నుంచే స్వాతంత్ర్య సమరంలో దూకిన ఆజాద్ ఐకమత్యాన్ని, భారత దేశ సమష్టి సంస్కృతి పరిరక్షణను ప్రజలకు వాటి చెప్పిన మహా నాయకుడు. ఆయన తనకు ప్రియమైన సిద్ధాంతాల కోసం నిశ్చలంగా, నిర్భయంగా, సంకుచిత హృదయులు చేసిన దుష్ప్రచారానికి జంకకుండా పనిచేశారు. మతాలతో ప్రమేయం లేక అందరూ సహకారంతో దేశాభ్యుదయం కోసం కృషి చేయాలనేది ఆయన జీవితపాఠం."

ప్రజాసోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ ప్రసంగిస్తూ, భారత జాతీయ రంగం నుంచి 'పాతతరం' క్రమంగా అస్తమించి పోతున్నందుకు విచారం ప్రకటిస్తూ, ఆజాద్ అస్తమయం మరింత విషాదకరమన్నాడు.

"ఆజాద్ ఒక మహా విద్వాంసుడు, విప్లవకారుడు. భారత స్వాతంత్ర్యానికి హిందూ—ముస్లిం లిద్దరూ కలిసి పనిచేయడం అవసరమని ఆయన ఎప్పుడో గుర్తించాడు. దానికోసం కృషిచేశాడు." అని అన్నాడు.

పాతకాపు లందరూ ఒకరి తర్వాత ఒకరు అస్తమిస్తుండడం, వారి స్థానంలో ప్రజలకు మార్గదర్శకులు కాదగినవారు రాకపోవడం విచారకర మన్నాడు. ఏమైనా ఆజాద్ మరణంతో కలిగిన లోటు తీరేదికాదని అన్నాడు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రసంగిస్తూ, మౌలానా ఆజాద్ అందరి ప్రేమ గౌరవాలకు పాత్రముయినవాడని, దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడినవాడని, స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత దేశ పునర్నిర్మాణంలో నిమగ్నుడయాడని అన్నాడు. హిందూ-ముస్లిం ఐకమత్యమనే ఏ లక్ష్యంకోసమైతే ఆయన జీవితమంతా ధారపోశాడో దానికోసం మనం కృషిచేయాలని ఈ సమయంలో నిశ్చయించుకోవాలని అన్నాడు.

కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ ప్రసంగిస్తూ, కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణ జరిపినప్పుడు ఆజాదు ఇచ్చిన సలహాలు నేటికీ ప్రయోజనకరంగాను ఆయన దూరదృష్టికి నిదర్శనమని అన్నాడు. ఆయనకు సముచితమైన స్మారకచిహ్నం స్థాపించాలన్నాడు.

తర్వాత బిహార్ గవర్నర్ డాక్టర్ జకీర్ హుసేన్ ప్రసంగిస్తూ, మౌలానా ఆజాద్ మానవత్వానికి, దయాంతరంగానికి పెక్కు దృష్టాంతాలు చూపాడు. కొన్ని అభిప్రాయభేదాలవల్ల సంవత్సరం క్రితం నుంచి ఆయనకు తాను దూరంగా వుండినానని, కాని సంవత్సరం తర్వాత ఆయన తనపై ప్రేమామృతం కురిపించాడని, దానితో తాను తన చిన్నతనానికి నొచ్చుకున్నానని అన్నాడు.

మతం ఏ విధంగా సమైక్య సాధనం కాగలదో నిరూపించడం ఆయన మహత్తర కృషి అని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తిస్తే జాతి పునర్నిర్మాణానికి సహాయం కాగలదన్నాడు.

పండిట్ కుంజ్రూ ప్రసంగిస్తూ మౌలానా ఆజాద్ భారతజాతి ధర్మచింతనకు చిహ్నమని ప్రశంసించాడు.

ఆయన నైష్ఠికుడైన ముస్లిమని, హిందూ సద్భావ ప్రతీకుడని శ్రీమతి అరుణా అసఫ్ అలీ అన్నారు.

తర్వాత గ్యానీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ (ఎం. పి.), మౌలానా హఫీజుర్ రహమాన్ ప్రసంగించారు.

# శ్రీ కృష్ణశాస్త్రిగారి కుమారుని వివాహమహోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 21—శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి కుమారుడు చిరంజీవి సుబ్బరాయశాస్త్రికి, మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి మనుమరాలు, శ్రీ బల్లొసిగడ రామారావుగారి ద్వితీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి లక్ష్మికి నేటి రాత్రి 8-36 గంటలకు గాంధీనగరంలోని ఆంధ్ర మహిళా సభ హాల్సులో ఘనంగా వైభవోపేతంగా వివాహం జరిగింది. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు మున్నగు పలువురు పెద్దలు వధూవరులను ఆశీర్వదించారు.

# మైసూరుకు ఆంధ్రబియ్యం సప్లయి

## శాసన సభలో గవర్నర్ ప్రస్తావన

బెంగుళూరు, ఫిబ్రవరి 24—మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్ నేటి ఉదయం మైసూరు శాసన సభల బడ్జెట్టు సమావేశాలకు ప్రారంభోత్సవం చేస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యిస్తున్న పెట్టుబడికి, దేశంలో అందుబాటు అవుతున్న నిధులకు మధ్య వున్న లోటును భర్తీ చేయుడానికిగాను స్మాల్ సేవింగ్స్ ఉద్యమాన్ని ప్రజలలో హెచ్చుగా ప్రచారం చేయవాలని సభ్యులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ప్రభుత్వం చేస్తున్న కృషివల్ల ఆశించిన ఫలితాలు కన్పించడం లేదన్నారు.

ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికిగాను కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాలను త్వరితం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన భూసంస్కరణల కమిటీ సిఫారసులను శాసన సభ వ్యక్తం చేయగల సూచనల దృష్ట్యా తగిన మార్పులతో భూసంస్కరణల బిల్లు చిత్తును ప్రభుత్వం సిద్ధపరచగలదని కూడా గవర్నరు ప్రసంగించారు.

రాష్ట్రంలో ఆహార సప్లయిలను గురించి ప్రస్తావిస్తూ, తగినంతగా మిగులు బియ్యం వున్న ఆంధ్రప్రదేశ్ నుంచి మామూలు వ్యాపారుల ద్వారా తగినంతగా బియ్యం సప్లయి కాగలవో లేదో ధరల స్థాయి అందుబాటులో వుంటుందో లేదో అప్పుడే చెప్పడం సాధ్యపడదన్నారు.

తుంగభద్ర ప్రాజెక్టు క్రింద రాయిచూర్ వైపున 61,000 ఎకరాలు, బళ్లారి వైపున 41,000 ఎకరాలు సాగులోకి వచ్చిందని కూడా గవర్నరు ప్రకటించారు.

### మహారాష్ట్ర సభ్యుల వాకౌట్

గవర్నరు ప్రసంగం ప్రారంభం కావడానికి ముందు సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన బెల్గాం, కార్వార్, బీదర్ ప్రాంతాల సభ్యులు అయిదుగురు సభ్యులు సభనుంచి వాకౌట్‌చేశారు. సరిహద్దు సమస్యను ప్రభుత్వం పరిష్కరించనందుకు నిరసనగా తా మీ పని చేస్తున్నట్టు వీరు ప్రకటించారు.

# బొగ్గుగనుల కార్మికుల వేతనాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23—అఖిల హైదరాబాద్ బొగ్గు గనుల కార్మిక సంఘం కార్యవర్గం వారు కొత్త గూడెంలో సమావేశమై బొగ్గు గనుల కార్మికుల జీవన పరిస్థితులను దర్యాప్తు చేయడానికిగాను ప్రభుత్వం ఒక వేతనాలబోర్డును ఏర్పాటుచేయాలన్నారు. జీవన వ్యయాన్నిదృష్టిలో వుంచుకొని రోజువారీ కూలీరేట్లను తగు విధంగా నిర్ణయించాలని కూడా వీరు సూచించారు. తమ సంస్థను గుర్తించాలని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు, అఖిల భారత జాతీయ బొగ్గుగనుల కార్మికుల ఫెడరేషన్‌కు విజ్ఞప్తి చేశారు కూడా.

(1 వ పేజీ తరువాయి)

అనేక సంవత్సరాలు అరేబియాలో వున్నాడు. పుట్టింది కూడా అక్కడే. పశ్చిమ ఆసియా దేశాలన్నింటితోపాటుగానే ఈ దిక్కును కూడా ఆయన సందర్శించాడు."

తర్వాత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ డాంగే మాట్లాడుతూ, ఆయనను చూసినప్పుడల్లా తనకు అరబ్ నాయకులు గుర్తుకువచ్చి వుండేవారని, ఆయనది సుందరమైన విగ్రహమే గాక పాత కొత్తలకు ఆయన మేలు కలయికకు ఆయన ప్రతినిధి అని అన్నారు.

# రాజ్యసభలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—నేడు రాజ్యసభలో మౌలానా ఆజాద్ అస్తమయానికి సంతాపాన్ని ప్రకటించిన తరువాత, సమావేశం రేపటికి వాయిదా పడింది.

సభా నాయకుడు పండిట్ పంత్ ప్రసంగిస్తూ "గాంధీజీ వీర మరణం తరువాత, మౌలానా సాహెబ్ అకాల అస్తమయంతో కుంగిపోయినట్టు మరెన్నడూ దేశం కుంగిపోలే" దన్నారు.

సభాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ సభావాయకుడు వ్యక్తం చేసిన భావాలతో ఏకీభవిస్తూ, జాతీయ సమైక్యం కోసం ఆర్థికాభ్యున్నతి కోసం, పరిపాలనలో పవిత్రతకోసం పట్టుదలగా కృషి చేశారన్నారు. ఈ ఆదర్శాలకోసం మనం కూడా కృషి చేయడం, దైనందిన జీవితంలో వానిని మార్గదర్శకంగా చేసుకొనడం ద్వారానే ఆయనను మనం చిరస్మరణీయునిగా చేసుకొనగల మన్నారు.

హోం మంత్రి పండిట్ పంత్ ప్రసంగిస్తూ, ఈనాడు భారత ప్రజ లందరూ దుఃఖ సముద్రంలో మునిగివున్నారని, మౌలానా ఆజాద్ పట్ల ప్రజలకు గల అభిమానం యిప్పుడు వ్యక్తమైనది అన్నారు. జామా మసీదు వరకు నిన్న జరిగిన ఊరేగింపులో పాల్గొన్న జన సందోహం, నిన్న జరిగిన స్మారక సభలో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజా సమూహాల వల్ల మౌలానా ఎంతగా అన్ని వర్గాలవారిని ఆకర్షించినదీ స్పష్టమైన దన్నారు. 45 సంవత్సరాలుగా దేశానికి ఆయన చేసిన సేవ చిరస్మరణీయ మన్నారు.

చివరకు సభవారు రెండు నిముషాలు నిశ్శబ్దంగా నిలబడిన తరువాత, సమావేశం వాయిదా వేయబడింది.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు గుంటూరు ముస్లింల జోహార్లు

గుంటూరు, ఫిబ్రవరి 22—మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎం ఏ. సలాం శ్రీ మౌలానా ఆజాద్ మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ, ఇలా అన్నారు:

"మౌలానా ఆజాద్ గొప్ప స్వాతంత్ర్య యోధుడు. మహా విద్వాంసుడు. రాజనీతిజ్ఞుడు. ఆయన మరణ వార్తవిని మేము దుఃఖ సముద్రంలో మునిగి పోయాము. ఆయన మరణం భారతీయులకు ప్రత్యేకించి ముస్లింలకు తీరని నష్టం. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక."

అంజుమాన్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఏ. షఫీ అధ్యక్షతన నేటి ఉదయం ఇక్కడ జరిగిన అంజుమాన్—ఇ—ఇస్లామియ ట్రస్టు బోర్డు ఉత్సవ ప్రత్యేక సమావేశంలో ఇండియా విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ మృతికి హృదయ పూర్వక సంతాపాన్ని ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదింపబడింది.

RADIATORS
రేడియేటర్లు



అన్ని మోడల్ ట్రక్కులకును దిగుమతి చేయబడిన ట్యూబ్యులర్ రేడియేటర్ కోర్లు, డిస్ట్రిబ్యూటర్ విడి భాగములు కూడ లభించును.

వివరములకు:
ఎం. పి. నారాయణన్,
82, థాస్ రోడ్డు, మద్రాసు 2.
Phone: 86359. Gram: Motorspare






స్టాకువద్ద 15, 18, 30, 36, 45 54, 60, 72 హా. ప. లో దొరకును.

JAYEMS ENGINEERING CO.
26, Erabalu Chetty Street, MADRAS.
Phone: 55137. Gram: "JAYEMS"
— also at —
AHMEDABAD BANGALORE COIMBATORE CALCUTTA NEW DELHI KANPUR BOMBAY NAGPUR SECUNDERABAD LUDHIANA BATALA
R.C.Advt.



బెంగుళూరు, మద్రాసు, హైదరాబాద్ పిలుపు శ్రేష్ఠమైన మీ వ్యాధులకు దిగువనోట్ల వీరిని సంప్రదించండి

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచప్రసిద్ధిగాంచిన



నవరత్న కల్ప
కనిపెట్టినవారు

బెంగుళూరు: (తిరుగు ప్రయాణములో) ప్రతి నెల 25 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్స్ హోటల్, 5, నంపుంగి టాంకు రోడ్డు, ఫోన్: 2161.

మద్రాసు: (తిరుగు ప్రయాణములో) ప్రతినెల 26 తేదీ (ఉ. 9-30 నుంచి మ. 12-30 వరకు సా. 4 గం. నుంచి 7-30 గం. వరకు) అంబాసడర్ హోటల్, 151, మౌంట్‌రోడ్, ఫోన్: 84291.

హైదరాబాద్: తిరుగు ప్రయాణములో ప్రతి నెల 27 తేదీ (ఉ. 9-30 నుంచి మ. 12-30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడు ఫోన్: 5591.

యందు వీరిని కలుసుకొని ఉచితమైన వారి సలహా పొందండి.

వారు వేళకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న-కల్ప
వాడి చూడండి.

ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.
జీర్ణ సంబంధమైన వ్యాధులు, పిప్పుళ్లు, బోద కాలు, రక్తం విషమెక్కుట, మూలవ్యాధి, బొల్లి, ఉబ్బసం వగైరాలకు, తదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘ నివారిణి.
తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇది యొక్కటే.
ఉచిత కరపత్రాలకు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
N 26


# సహనభావం, సేవాపరత, మానవత మూర్తీభవించిన మహావ్యక్తి: మౌలానాకు భారత ప్రభుత్వం జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 — భారత ప్రభుత్వం మౌలానా అబుల్ కలాం ఆజాద్ అస్తమయానికి చింతిస్తూ, ఆయన భారత దేశానికి చేసిన అసదృశ సేవను ముక్తకంఠంతో కీర్తిస్తూ చేసిన తీర్మానంతో నేడు అసాధారణ గెజెటు ప్రకటించింది. ఈ గెజెట్ చుట్టూ దుఃఖసూచకంగా నల్లబార్డర్లు గీచబడ్డాయి.

భారత ప్రభుత్వం తీర్మానం పాఠం ఇది:

"విశ్వ విఖ్యాతుడైన భారత సుపుత్రుడు, భారత ప్రజలకు అపార సేవ చేసిన మహా దేశభక్తుడు, దేశ స్వాతంత్ర్య సమైక్యాల కోసం పోరాడిన మహావీరుడు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను ఫిబ్రవరి 22వ తేదీ శనివారం తెల్లవారుజామున మృత్యువు మననుంచి దూరం చేసింది. ఆయన భౌతిక కాయం ఆయన అనేక కార్యకలాపాలకు తానులమైన ఢిల్లీ నగరంలోని జుమ్మా మసీద్ సమీపంలో ఖననం చేయబడింది.

"1857 లో చెలరేగిన విప్లవం తర్వాత భారతదేశంనుంచి అరేబియాకు వలసపోయిన పండితులైన ముస్లిం మతాచార్యుల వంశంలో మక్కా క్షేత్రంలో ఆయన జన్మించి, బాల్యం అరేబియాలో గడిపారు. 1905 లో కైరోకు వెళ్లి అక్కడి సుప్రసిద్ధ అల్ అజహర్ విశ్వవిద్యాలయంలో రెండేండ్లు చదివి ఇస్లాం విజ్ఞానంలో గంభీర పాండిత్యం సంపాదించుకుని కలకత్తాకు తిరిగివచ్చారు.

"ప్రాచ్య పాశ్చాత్య తత్వశాస్త్రాలను కుణ్ణంగా మథించిన ఆజాద్ తన పాండిత్యంతో, ఒక్క భారతదేశ గౌరవాన్నేకాక ఇతర దేశాల గౌరవాదరాలను కూడా చూరగొన్నారు. ఉరుదూ, అరబ్బీ, ఫారసీ భాషలు వ్యవహారంలో వుండే ప్రాంతాలలో ఆయన రచనలు ప్రజాదరణ చూరగొన్నాయి. ఖురాన్ షరీఫ్‌కు ఆయన వ్రాసిన భాష్యం ఇస్లాం సాహిత్యంలో ప్రామాణికమైనదిగా ఖ్యాతి కెక్కింది.

"ప్రజాసేవ జీవితం ప్రారంభమైన నాటి నుంచి జాతీయవాదిగా వున్న ఆజాద్ దాదాపు 40 సంవత్సరాల క్రితం గాంధీజీ ప్రభావానికి, జాతీయోద్యమ ప్రభావానికి వశుడై అప్పటినుంచి స్వాతంత్ర్యోద్యమం అగ్రశ్రేణిలో వుంటూ, ఖిలాఫత్ ఉద్యమంలోను, సహాయ నిరాకరణోద్యమంలోను, శాసనోల్లంఘనోద్యమంలోను, క్విట్ ఇండియా ఉద్యమంలోను, ఇతర ఆందోళనలలోను పాల్గొంటూ, జాతీయ నాయకుడుగా, పెక్కుసార్లు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా భక్తి ప్రపత్తులతో దేశానికి సేవచేశారు. తుదిసారి ఆయన 1940 నుంచి 1946 వరకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుంటూ, ఆ హోదాలో, బ్రిటిష్ ప్రభుత్వంతో జరిగిన రాయబారాలలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతినిధిగా వ్యవహరించారు. స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత ఆయన మహా వ్యక్తిత్వం సుస్థిరాధ్యానికి చిహ్నంగాను, ఆశా విశ్వాసాలకు వెలుగుబాటగాను నిలిచింది. 1947 జనవరిలో తాత్కాలిక ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా చేరి, అస్తమయపర్యంతం ఆ పదవిలో పనిచేశారు.

"ఆయన శ్రద్ధాసక్తులు, కార్యకలాపాలు జాతీయ కార్యక్రమమంతా విస్తరించాయి; అన్ని గొప్ప పనులలోను ఆయన చేయూత, ఆయన మహా వ్యక్తిత్వ ప్రభావం, ఆయన విశిష్ట గుణాలు కనిపించేవి.

"వివిధ భాషల ప్రజల, వివిధ మతాల, సంప్రదాయాల సమ్మేళనంతో రూపొందిన భారతీయ సంస్కృతికి వాస్తవ ప్రతినిధి అయిన ఆజాద్‌కు భారతజాతి భవితవ్యంపై ప్రగాఢ విశ్వాసముండేది. అనారోగ్య స్థితిలోను ఆయన భారత దేశానికి నిర్విరామంగాను, నిరంతరంగాను సేవచేశారు; తన కర్తవ్యం నిర్వహిస్తూ కన్నుమూశారు. మౌలానా ఆజాద్ కాలధర్మం భారత ప్రజలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విషాదకరం, తీర్చరాని లోటు. ఆయనలో మూర్తీభవించిన మానవత, సహనభావం, సేవాపరత మనకు మార్గదర్శకంగా చిరస్థాయిగా మనగలవు."

## ఆజాద్ స్మారక నిధి వినియోగం

### విద్యా, సంస్కృతి ప్రచారాలకోసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 — మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు అర్హమైన స్మారక చిహ్నాన్ని స్థాపించడంకోసం నిధి సేకరించవలసిందిగాను, దానికి విరాళాలు చెల్లించవలసిందిగాను కాంగ్రెస్ వర్కింగు కమిటీ నిర్ణయించింది. "ఆంధ్రప్రభ" ఈ నిర్ణయాన్ని సంగ్రహంగా నిన్ననే ప్రచురించింది. దీని వివరాలివి:

మౌలానా విద్యావ్యాప్తిలోను, సంస్కృతి వ్యాప్తిలోను విశేష శ్రద్ధ వహించినవారు గనుక ఈ స్మారక నిధిని ఆయనకు ఇష్టమైన లక్ష్యాల కోసం వినియోగించాలని వర్కింగ్ కమిటీ అభిప్రాయపడింది. ఈ నిధి వినియోగం ఈ కార్యకలాపాలకు జరగాలని అభిప్రాయపడింది.

పశ్చిమాసియా దేశాల తత్వశాస్త్ర, సాహిత్యాలధ్యయనానికి భారతదేశ పండితులను పశ్చిమాసియా దేశాలకు పంపడం, ఆ దేశాలకు, భారత దేశానికి మధ్య సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధి చేయడానికి అక్కడి పండితులను భారత దేశానికి ఆహ్వానించడం. భారత దేశానికి ఇతర దేశాలకు మధ్య సాంస్కృతికానుబంధాలను సాహిత్యాలను అధ్యయనం చేయడానికి విశ్వవిద్యాలయాలలో ఆచార్య పీఠాలు నెలకొల్పడం, పెక్కు గ్రంథాలయాలను నెలకొల్పడం.

ప్రధాని పండిట్ నెహ్రూ నేడు రామలీలా మైదానంలో నేడు మౌలానా ఆజాదు స్మారకార్థం జరిగిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ, రాళ్లతోను, ఇటుకలతోను కట్టే స్మారక చిహ్నాలు తన కేమీ ఇష్టంలేదని, తగు అవసరంలో ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తుందని అన్నారు. కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ మరికొందరు స్మారక చిహ్నం నెలకొల్పాలనే సూచన చేశారు.

సాహిత్య అకాడెమీ మౌలానా ఆజాద్ ఉరుదు రచన లన్నిటినీ ప్రచురిస్తుందని, తర్వాత అవి ఇతర భాషల్లోకి అనువదించబడుతాయని ప్రధాని అన్నారు.

## 'కాంగ్రెస్ త్రిమూర్తులలో ఒకరు'

### "లండన్ టైమ్స్" జోహార్లు

లండన్, ఫిబ్రవరి 22 — బ్రిటిష్ పత్రికలలో "లండన్ టైమ్స్" పత్రిక ఒక్కటే నేడు మౌలానా ఆజాద్ అస్తమయ వార్తతో పాటు ఆయన జీవిత సంగ్రహాన్ని ప్రముఖంగా అరకాలం వ్యాసంగా ప్రచురించింది. దీనితో మౌలానా జీవితంలో ఇండియాలో స్వాతంత్ర్య సంసిద్ధి పూర్వంనాటి ఘట్టాలకు అధికతర ప్రాధాన్య మివ్వబడింది.

యుద్ధ కాలంలో ఇండియా, బ్రిటన్‌ల మధ్య జరిగిన రాయబారాలను గురించి ప్రస్తావించిన పిమ్మట "టైమ్స్" పత్రిక ఈ వ్యాసాన్ని ఇలా ముగించింది:

"భారత దేశం స్వపరిపాలనాధికారం పొందాలనే కాంగ్రెస్, ముస్లిం లీగ్ కూడా సమానంగా కోరాయి. కాని, ఈ రెండు పక్షాల మధ్య సామరస్య సాధనకు, కాంగ్రెస్ అధ్యక్షునితో సంప్రతించడానికి ముస్లిం లీగ్ నాయకుడు జిన్నా పూర్తిగా నిరాకరించడం ఒక పెద్ద ప్రతిబంధకంగా పరిణమించింది. శ్రీ జిన్నా కాంగ్రెస్ అధ్యక్షుని స్వపక్షాన్ని త్యజించి పరపక్షంలో చేరిన ద్రోహిగా పరిగణించాడు. అయినప్పటికీ, ఖురాన్ షరీఫ్‌కు పాండిత్య ప్రకర్షతో కూడిన భాష్యాన్ని, ఇంకా పెక్కు మత గ్రంథాలను రచించి ఖ్యాతి గాంచిన ఈ ఇస్లాం మతాచార్యుడు (ఆజాద్) ద్విజాతి సిద్ధాంతాన్ని, పాకిస్తాన్ స్థాపనోద్దేశాన్ని ఖండించిన కాంగ్రెస్ అగ్ర నాయకులలో ముఖ్యుడు కాగా, పూర్తిగా పాశ్చాత్య సంప్రదాయాలలో పుట్టి పెరిగి తన మతానికి చెందని వనితను వివాహమాడిన శ్రీ జిన్నా ముస్లిం లీగ్ నాయకుడు కావడం మాడగా ఎవరికైనా చాలా విడ్డూరంగా తోచక మానదు. పొట్టిగా కత్తిరించిన గడ్డంతో, ఎత్తయిన ఆస్ట్రకాన్ టోపీతో, వరుశమైన బోట్‌పూర్ దుస్తులతో వుండే మౌలానా సాహెబ్ గాంధీజీ ఆశ్రమంలో వుండడం చిత్రంగా కనిపించవచ్చు. కాని, ఆయనే (ఆజాద్) కాంగ్రెస్ విధాన నిర్ణేతలైన ముగ్గురు నాయకులలోను (తక్కిన ఇద్దరు నెహ్రూ, సర్దార్ పటేల్) ఒకరు కావడం అత్యంత గమనార్హమైన విశేషం."

రాక్వెబ్రూన్ (కేప్ మార్టిన్), ఫిబ్రవరి 23 — బ్రిటిష్ మాజీ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు జ్వరం తగ్గిందని నేటి సాయంత్రం ప్రకటించబడింది.

## 'సమైక్యతకు చిహ్నం'

### మౌలానా ఆజాద్‌కు మైసూరు గవర్నరు జోహార్లు

బెంగుళూరు, ఫిబ్రవరి 24 — మైసూరు అసెంబ్లీ, సభ్యులు, మౌలానా ఆజాద్ అస్తమయానికి సంతాపసూచకంగా నేడు రెండు నిముషాలు నిలబడ్డారు.

మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజేంద్ర వడయార్ బహదూర్, అసెంబ్లీ సమావేశాలకు ప్రారంభోత్సవప్రసంగం చేయడానికి ముందు మౌలానా ఆజాద్‌కు జోహార్లు చెప్పారు. మహాపండితుడు, ప్రముఖ రాజకీయవేత్త, గొప్పవక్త, అన్నింటికంటె దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావీరుడుగా ఆయన చిరస్మరణీయులన్నారు. కుల మత తత్వాలకు అతీతంగా ఆయన వ్యవహరించడం మాత్రమే, ఆ ప్రాతిపదికపై అందరినీ సమైక్యపరచడానికి ఆయన నిరంతరం కృషి చేశారు కనుకనే ఆయన అస్తమించినా అందరికీ మార్గదర్శకులు గాగలిగి వున్నారు.

# సోవియెట్ యూనియన్‌లో క్రుశ్చేవ్ సర్వాధికారి కాడా?

## అమెరికాలోని కొత్త రష్యన్ రాయబారి ప్రకటన

న్యూయార్క్, ఫిబ్రవరి 21 — అమెరికాలోని కొత్త సోవియెట్ రాయబారి శ్రీ మైకెల్ మెన్షికోవ్ 'న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్' ప్రతినిధితో నిన్న జరిపిన ఇంటర్వ్యూలో అమెరికాలో అనుకొంటున్నట్లు సోవియెట్ యూనియన్‌లో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ క్రుశ్చేవ్ తనకుతానై సర్వాధికారిగా వ్యవహరించజాలడనీ, ఏ నిర్ణయాలనైనా తీసుకోవడానికి ముందు ఆయన తన సహచరులతో సంప్రతించవలసి వున్నదనీ వివరం చేశాడు.

వాషింగ్టన్ లోని సోవియెట్ ప్రతినిధి ఏ అమెరికన్ పత్రికతోనైనా ఇంటర్వ్యూ జరపడం ఇదే ప్రథమం.

ద్విభాషి గాని, ప్రభుత్వోద్యోగులు గాని ఎవరూ లేకుండానే ఉల్లాసపూరితమైన వాతావరణంలో జరిగిన ఈ ఇంటర్వ్యూలో అమెరికా, రష్యాల మధ్య ఇటీవల సంతకాలు జరిగిన సాంస్కృతిక సంబంధాల ఒడంబడికను ఇంకా బలపరచడానికి రష్యా సూత్రప్రాయంగా సిద్ధపడగలదనీ, అమెరికా, రష్యాలమధ్య విమానాల సర్వీసుపైన కూడా ఒడంబడికకు సూత్రప్రాయంగా అంగీకారం కుదరాలనే రష్యా వాంఛిస్తున్నదనీ శ్రీ మెన్షికోవ్ అన్నాడు.

మాస్కో నుంచి న్యూయార్క్‌కు ఎక్కడా ఆగకుండా రాగల టి. యు. 114 కొత్త జెట్ విమానంతో దీనిని పరిశోధనప్రాయంగా అమలు జరిపి చూడవచ్చునని కూడా ఆయన అన్నాడు.

### పాశ్చాత్య రాజ్యాలతో రష్యా సమానపాటవం

మాస్కో, ఫిబ్రవరి 22 — సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ నికిటా క్రుశ్చేవ్ సోవియెట్ సైనిక నౌకాదళాల సంస్థాపన జరిగిన 40వ వార్షికోత్సవం రేపు జరగనుండగా నేడు లెనిన్ స్టేడియంలో జరిగిన ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయుధ నిర్మాణంలో పాశ్చాత్య రాజ్యాలు సాగిస్తున్న పోటీ దృష్ట్యా సోవియెట్ సాయుధ బలాలు ఉన్నత స్థాయిలో వుంచబడుతున్నవని అన్నట్లు "టాస్ న్యూస్" ఏజన్సీ తెలుపుతున్నది.

సోవియెట్ రక్షణ మంత్రి మార్షల్ రోడియన్ మాలినోవ్స్కీ మాట్లాడుతూ సోవియెట్ బలాల వద్ద అణ్వస్త్ర, అగ్రగంగల రకరకాల రాకెట్లు, సర్వవిధ యుద్ధ సాధనాలు కలవని, రష్యా పైన గాని దాని మిత్రరాజ్యాల పైనగాని ఎవరైనా దురాక్రమణ జరిగితే 'చావుదెబ్బ' తీయడానికి సోవియెట్ బలాలు సన్నద్ధమై వుండవలెననీ అన్నాడు.

## ఈజిప్ట్, సూడాన్‌ల అంగీకారం

### ఇథియోపియా చక్రవర్తి మధ్యవర్తిత్వానికి

అడిస్అబాబా, ఫిబ్రవరి 22 — ఈజిప్ట్, సూడాన్‌ల వివాదాల శాంతియుతంగా పరిష్కారం కావడంలో తాను మధ్యవర్తిత్వం వహించగలనన్న ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ సూచనకు ఈజిప్టు, సిరియాలు రెండూ అంగీకరించినవని నేడు ఇథియోపియన్ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు. ప్రెసిడెంట్ నాజర్, సూడాన్ ప్రధాని అబ్దుల్లా ఖలీలీలు తమ అంగీకారాన్ని లేఖలలో తెలియజేశారట.

## సహారాలో పెట్రోలు గనుల త్రవ్వకం

పారిస్, ఫిబ్రవరి 22 — సహారాలో పెట్రోలు గనులు త్రవ్వుకోవడానికై ఫ్రాన్సు ఆరు అమెరికన్ — ఫ్రెంచి జాయింటు కంపెనీలకు, ఒక బ్రిటిష్ — ఫ్రెంచి జాయింట్ కంపెనీకి అనుమతి ఇచ్చినట్లు 'జర్నల్ అఫిషియల్' పత్రికలో ప్రకటించబడింది.

దక్షిణ అల్జీరియాలో లిబియా సరిహద్దుకు దగ్గరగా వున్న హస్సిమెస్సాద్ ప్రాంతంలోనే ఈ కంపెనీలు గనులు త్రవ్వడానికి యత్నించగలవట. ఫ్రాన్సు ఇంతవరకు ఈ ప్రాంతంలో పెట్రోలు గనులు త్రవ్వకం అధికారాన్ని తన కోసమే ప్రత్యేకంగా పదిలంగా అట్టే పెట్టుకొంది.

# అబ్దుల్లా రెచ్చగొట్టిన ఫలితమే జాతీయ మహాసభ వర్కర్లపై దాడి

## —శ్రీనగర్ సంఘటన వివరాలు

శ్రీనగర్, ఫిబ్రవరి 23 — మొన్న రాజ్‌బాగ్‌వద్ద జాతీయ మహాసభ వర్కర్లపై పాకిస్తాన్ పట్ల పక్షపాతం కలిగివున్న పాకిస్తాన్ పొలిటికల్ కాన్ఫరెన్స్, ప్లెబిసైట్ ఫ్రంట్‌ల వలంటీర్లు జరిపిన దాడి ముందుగా నిర్ణీత కార్యక్రమాన్ని నిర్ణయించుకొని, క్రమబద్ధంగా సాగించబడిన క్రిమినల్ చర్య మాత్రమేనని శ్రీనగర్ జిల్లా జాతీయ మహాసభ అధ్యక్షుడు సైపుద్దీన్ మక్దూమీ నేడు ప్రకటించాడు.

తన లక్ష్యాల సాధనకు సర్వస్వాన్ని త్యాగం చేయవలెనని అంతకు ముందే జరిగిన సభలో షేక్ అబ్దుల్లా రెచ్చగొట్టి వున్నాడని కూడా సైపుద్దీన్ మక్దూమీ ఈ సందర్భంలో ఆయన వివరించాడు.

జాతీయ మహాసభ వర్కర్ల పై ప్లెబిసైట్ ఫ్రంట్ వలంటీర్లు దాడి చేసినప్పుడు 50 మంది జాతీయ మహాసభ వర్కర్లకు గాయాలు తగిలినవని, అందులో ఒకరు మరణించినారని వివరిస్తూ పాకిస్తాన్ పొలిటికల్ కాన్ఫరెన్స్, ప్లెబిసైట్ ఫ్రంట్ వలంటీర్లు కత్తులు, కటారులు, లాఠీలు, చాకులు కూడా ఉపయోగించినారు కనుక, ఇవి అన్నీ వారికి ఇవ్వబడినవని, అందుచేత ముందుగానే ఒక నిర్ణీత కార్యక్రమం ప్రకారమే ఈ దాడి జరిగించని భావించవచ్చునని మక్దూమీ అన్నాడు.

ప్రసంగించినంత సేపు వలంటీర్లను రెచ్చగొట్టుతూనే వున్న షేక్ అబ్దుల్లా తన లక్ష్యాల సాధనకు సర్వస్వాన్ని త్యాగం చేయవలసిందిగా తుదిసారి హెచ్చరిక చేయడం ద్వారా షేక్ అబ్దుల్లా ప్రసంగాన్ని ఆపివేసి, ఆ ప్రసంగానికి పరాకాష్ఠ చేకూర్చినాడని కూడా మక్దూమీ అన్నాడు.

వీపుమీద, భుజాలమీద గాయాలు తగులగా, సెంట్రల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మక్దూమీ ఆ ఆసుపత్రినుంచే ఈ ప్రకటన చేశాడు.

సెంట్రల్ హాస్పిటల్‌లోని 20 గదులు వున్న ఒక వార్డు నిండా మొన్నటి దాడిలో గాయపడిన జాతీయ మహాసభ వర్కర్లే వున్నారు. గాయపడిన జాతీయ మహాసభ వర్కర్లలో ప్రముఖులు మహమ్మద్ షా ఖాన్, గులామ్ కదిర్‌ఖాన్, స్థానిక జర్నలిస్టు మహమ్మద్ యూసఫ్ కద్రీ ప్రభృతులు వున్నారు.

తను కూడా వేలాది భక్తులతోపాటుగానే మామూలుగా హజరత్‌బల్‌లో ప్రార్థనలకు వెళ్లినానని, దర్గాలోనికి వెళ్ళేసరికి అక్కడ మూడు గుడారాలు వేసి వుండడం చూసినానని, ఆ గుడారాలలో ఏమి వున్నదీ తను చెప్పలేనని, తన కేమీ తెలియనందున తన కేమీ అనుమానం కూడా కలుగలేదని, సరాసరి వెళ్లి ప్రార్థనలు ముగించుకొని కొన్ని శుక్రవారాలలో జాతీయ మహాసభ వర్కర్ల సభ జరిగే రాజ్‌భాగ్‌కు వెళ్లిపోయినానని ఈ ప్రకటనలో మక్దూమీ పేర్కొన్నాడు.

సభ జరుగుతూ వుండగా, అక్కడికి దాదాపు 6వ మైలు దూరంలో వున్న హజరత్‌బల్ దర్గా వైపు నుంచి గోలగా నినాదాలు వినిపించినవని, వెంటనే దాదాపు అయిదారు వందల మంది వలంటీరులు పొలిటికల్ కాన్ఫరెన్స్ బ్యాడ్జీలు కట్టుకొని పరుగెత్తుకొని, తమ సభవైపు వచ్చినారని, ఆ బ్యాడ్జీలమీద ఎదురు బొదురుగా వున్న కత్తుల ముద్రలు కూడా ఎర్ర సిరాతో ముద్రించబడి వున్నవని ఆయన వివరించాడు.

పొలిటికల్ కాన్ఫరెన్స్, ప్లెబిసైట్ ఫ్రంట్‌ల నాయకులలో ముఖ్యులు కొందరు ఈ గుంపునకు ముందేత్తుత వున్నారని, "హింద్—కాశ్మీర్ ఇలాక్ ముర్దాబాద్", "నెహ్రూ ముర్దాబాద్", "బక్షీ ముర్దాబాద్", "పాకిస్తాన్ జిందాబాద్", "ప్లెబిసైట్ జిందాబాద్" అని నినాదాలు చేసినారని శ్రీ మక్దూమీ అన్నాడు.

ఈ నినాదాలు వినపడగానే జాతీయ మహాసభ వర్కర్లు కూడా ప్రతి నినాదాలు చేసినారని వివరిస్తూ శ్రీ మక్దూమీ ఇంకా ఇలా అన్నాడు:—

"జాతీయ మహాసభ వర్కర్ల ప్రతి నినాదాలు చేయడం పొలిటికల్ కాన్ఫరెన్స్, ప్లెబిసైట్ ఫ్రంట్‌ల వలంటీరులకు కష్టం కలిగించినట్టు వుంది. వెంటనే వారు జాతీయ మహాసభ వర్కర్లను పట్టుకొని, ఇండియాకు వ్యతిరేకంగా నినాదాలు చేయవలసిందని వారిని గద్దించారు. ఏదో ఘర్షణ జరిగే ప్రమాదం కలదని గుర్తించి, నేను మా జాతీయ మహాసభ వర్కర్లనందరినీ శాంతంగా ఇళ్లకు వెళ్లిపొమ్మని చెప్పాను. కాని ఇంతలోనే జాతీయ మహాసభ వర్కర్లపై ప్లెబిసైట్ ఫ్రంట్, పొలిటికల్ కాన్ఫరెన్స్‌ల వలంటీరులు కలబడ్డారు. కర్రలు, లాఠీలు, గుడారాలను పాతే కట్టు కొయ్యలు మాత్రమే గాక చాకులు కూడా వారు ఉపయోగించారు. జాతీయ మహాసభ వర్కర్లలో కొందరు రాజ్ భాగ్ సమీపంలోనే వున్న డాక్ సరస్సువైపు, మరికొందరు ఇతర వైపులకు తప్పుకొన్నారు."

(మిగతా 4 వ పేజీలో)

## లాహోర్ శిబిరంలో హిందువుల దుర్భర పరిస్థితి

### క్షామపీడితులై నారని వివరణ

అమృత్‌సర్, ఫిబ్రవరి 22 — బన్ను, సైల్‌కోట, ముల్తాన్, రావల్పిండి, పెషావర్ ప్రాంతాలకు చెందిన 835 మంది హిందూ, శిక్కు శరణార్థులు లాహోర్‌లోని డి. ఎ. వి. కాలేజి శిబిరంలో వున్నారని, వారందరూ క్షామ పీడితులై వున్నారని, రామ్‌లాల్ అనే వ్యక్తి నేడు 'ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా' విలేకరికి చెప్పాడు.

లాహోర్‌లోని ఇండియన్ హైకమిషనర్ కార్యాలయం ఇచ్చిన వలస సర్టిఫికెట్లను పాకిస్తాన్ అధికారులు ఖాతరు చేయడం లేదని, పాకిస్తాన్ పోలీసులు సర్టిఫికెట్లు ఇవ్వనిదే సరిహద్దులను దాటేందుకు ఎవ్వరికీ అవకాశం వుండదు కనుక, ఈ శరణార్థు లందరూ ఆ శిబిరంలోనే క్రుంగిపోవలసి వస్తున్నదని శ్రీ రామ్‌లాల్ వివరించారు.

ఈ శిబిరాన్ని గత నవంబరు ఒకటవ తేదీనే ఇండియా ప్రభుత్వం మూసివేసినందున ఇండియన్ హైకమిషన్ లోగడ ఏర్పాటుచేసిన రేషన్‌ల సౌకర్యం కూడా ఉపసంహరించబడిందని, శరణార్థులు తమ వద్ద వున్న సర్వస్వాన్ని అమ్మివేసి ఇంతవరకూ వారు జీవనం గడుపుకుంటూ వస్తున్నారని, వారు ఎక్కడైనా పనులు చేసుకొని జీవిద్దామంటే, పనులు కూడా ఇవ్వడం లేదని, పైపెచ్చు వారిపై పోలీసులు బూటకపు కేసులు బనాయించి పీడిస్తున్నారని, ఈ శరణార్థులలో అత్యధిక సంఖ్యాకులు స్త్రీలు, పిల్లలే నని రామ్‌లాల్ అన్నాడు.

వారికి వెంటనే ఇండియా ప్రభుత్వం సహాయం చేయాలని, వారు ఇండియాకు వలస రావడానికి వీలుపడేవరకైనా వారికి రేషన్‌లు ఇప్పించాలని కూడా రామ్‌లాల్ అన్నాడు.

రామ్‌లాల్ బన్ను జిల్లాలోని మార్వాల్ గ్రామానికి చెందిన వాడు. అక్కడే ఇస్లాం మతం స్వీకరించి, గులాంనబీ అని పేరు మార్చుకున్నాడు.

పాకిస్తాన్‌లో మతం మార్చుకోకుండా హిందువులు నివసించడం అసంభవమని కూడా అతడు అన్నాడు.

హైదరాబాద్, ఫిబ్రవరి 23 — [illegible] ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం వారు మునిసిపల్ సిబ్బందితోపాటు సమాన వేతనాలు కోరుతూ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు మార్చి 12 నుంచి సమ్మె చేయగలమనే నోటీసు యివ్వాలని తీర్మానించారు.





పులి మార్కు తేయాకు
బలమునకు పులిమార్కు తేయాకు
LIPTON (INDIA) LIMITED (Incorporated in England)
LTC.2 56


## ఆంధ్రప్రదేశ రైస్ మిల్లర్స్ అసోసియేషను

(రిజిష్టర్డు నెం. 30/57)

### జనరల్ బాడీ మీటింగు నోటీసు

5-3-58 తేదీన బెజవాడ శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్లులో మధ్యాహ్నం 12 గంటలకు మన అసోసియేషన్ జనరల్‌బాడీ మీటింగు జరుపబడును గాన ప్రతి మెంబరు రాగలందులకు కోరుచున్నాను.

### ఎజెండా

1. సెంట్రల్ సేల్సుటాక్సును గురించియు, మున్సరు కొత్తపైన ఆధారపడి సేల్‌టాక్సు విధించుటను గురించియు, ఇనేకమ్‌టాక్సు నిర్ణయించు పద్ధతులను గురించియు చర్చించి తగు చర్య తీసుకొను విషయము.
2. తూర్పు గోదావరి జిల్లా రైసుమిల్లు అసోసియేషన్‌వారి 2—2—58 తేదీ మీటింగులో నెం. 4 రు గా దిగువ సుదహరించిన తీర్మానము గురించి చర్చించి తీర్మానించుటకున్ను, "మిల్లులకు గల యిబ్బందులను తొలగించి ప్రభుత్వమువారిని మిల్లర్సుకు న్యాయము చేకూర్చవలసినదిగా కోరుటకును, అట్లు ప్రభుత్వమువారు మిల్లర్సుకు నెట్టి న్యాయము కలుగజేయని యెడల క్రమప్రకారము నోటీసు యిచ్చి మిల్లులు కట్టివేయుటకు" ఏకగ్రీవముగా తీర్మానించుచున్నది. సదరు తీర్మానము రాష్ట్ర అసోసియేషనుకు పంపి, ఆ తీర్మానము రాష్ట్రమంతటా అమలు పరచునట్లు చేయుమని రాష్ట్ర అసోసియేషనును కోరుట.

ప్రెసిడెంటుగారిచే ప్రవేశపెట్టబడు యితర ముఖ్య విషయములు.

(సం) కె. నాగభూషణం,
ప్రెసిడెంటు,
భీమవరం, 18—2—58.

సూచన: ప్రస్తుత స్థితి పరిస్థితులలో చాల ముఖ్య విషయములు యీ మీటింగులో చర్చించబడవలసియున్నది. ... యెడల మరుసటి దినము మీదా వుండి పై విషయములు ... చర్చించబడును. మెంబర్లు యీ సన్నిందితప్పక రాగలందులకు కోరడమైనది.




పల్లకీలోను, గుర్రంమీదను, ఒంటెమీదను, ఏనుగమీదను ఎక్కి ప్రయాణాలు చేసే రోజులు అంతరించినవి. ఈనాడు వేగంగాను, హాయిగాను ప్రయాణం చేయడానికి ఉత్తమ సాధనం విమానం—సాధ్యమైతే వైకౌంట్‌లో.

విమాన ప్రయాణాలకు వైకౌంట్‌లో అనేక అభివృద్ధులు ప్రవేశపెట్టబడినవి—ఇది ఇండియాకు జెట్ యుగం. అది గాలికి పైన—కుదుపులుగానీ, శబ్దంగానీ లేకుండా ప్రయాణం విసుగుతం కలగనీయకుండా చాలా ఎత్తున ప్రయాణం చేస్తుంది. దానికి కారణం మహాశక్తివంతమైన నాలుగు 'టర్బో—ప్రాప్' ఇంజన్లు అమర్చడమే. వాటివల్లనే గాస్ టర్‌బైన్ సిద్ధాంతం దీనికి కూడా వర్తిస్తుంది.

వైకౌంట్ పద్ధతిన

ఇంకను ప్రయాణికుల సౌకర్యార్థం వైకౌంట్ కాబిన్‌లో పూర్తిగా ప్రజరైజు చేయబడింది. ఇంకను ఎయిర్ కండిషనింగ్—సౌండ్ ప్రూఫ్ మొదలైన సౌకర్యాలు కూడా కల్పించబడ్డవి. దానికి అమర్చిన పెద్ద కిటికీలగుండా క్రింది దృశ్యమును చూస్తుండవచ్చును.

వైకౌంట్‌లో ప్రయాణమంటే త్వరితకాలములో ఒక చోటనుంచి ఇంకొక చోటికి చేరుకొనడమే కాదు. ఎంతో వుల్లాసకరమైన విషయంకూడ.

ఢిల్లీ-కలకత్తా, కలకత్తా-రంగూన్, ఢిల్లీ-బొంబాయి, బొంబాయి-కరాచీ, బొంబాయి-మద్రాసు-కొలంబో ప్రయాణాలలో ఇప్పుడు కొత్త విమానాల అనుభవం కూడా పొందవచ్చును.

కొద్ది రోజులలో ఇతర ఐ. ఏ. సి. ట్రంకు మార్గాలన్నిటిలో వైకౌంట్ సర్వీసులు ప్రారంభింపబడగలవు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్.

"బిప్కో"
తేబిల్సు
నాణ్యమైన తయారీ
ఎలెక్ట్రికల్ సామానులు, ఫోక్‌లు, పట్టీలు వగైరా.
వితరణులకు:
బాంబే ప్రీమియర్ ట్రేడింగ్ కంపెనీ,
(కేసి లాంప్‌లు వగైరాలకు కూడ దక్షిణ ఇండియా అంతటికీ సోల్ ఏజంట్లు)
18/14, సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు-1.

## నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సబార్డినేట్ సర్వీసులు, బ్రాంచ్ III, నర్సింగులో, స్టాఫ్ నర్సులుగా నియమింపబడే నిమిత్తం దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. స్త్రీలు మాత్రమే దరఖాస్తు పెట్టుకోవలెను.
2. అభ్యర్థినులు దిగువ అర్హతలు కలిగి వుండవలెను.

(ఏ) 1926 మద్రాస్ నర్సెస్ అండ్ మంత్రసానుల చట్టం 11 సెక్షన్ (2) సబ్ సెక్షన్ క్రింద చేయబడిన 37 వ రూలు ప్రకారం, స్టేట్ గవర్నమెంటుచే ఆమోదించబడిన సంస్థలో జనరల్ సిక్ నర్సింగ్ (స్త్రీలు, పురుషులు) లో మూడు సంవత్సరములకు తక్కువ కాకుండను, మంత్రసాని పనిలో 6 నెలలకు తక్కువ కాకుండను, జయప్రదంగా శిక్షణ పొంది, సదరు ఆక్టు క్రింద నర్సులుగాను, మెటర్నిటీ అసిస్టెంటులుగాను రిజిస్ట్రేషను కాబడుటకు నిర్ణయించిన అర్హతలు పొందివుండవలెను. లేదా రికగ్నైజు కాబడిన సంస్థలో జనరల్ నర్సింగ్‌లోను, మంత్రసాని పనిలోను జనరల్ నర్సింగ్‌లోను డిప్లమోపొంది వుండవలెను.

లేదా

(బి) పై శిక్షణకు సమానమైనదిగా లేదా అధికమైనదిగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ గారిచే పరిగణింపబడిన విదేశపు శిక్షణ పొంది వుండవలెను.

సి) వయస్సు: 1—4—58 తేదికి 35 సంవత్సరముల మించి వయస్సు కలిగి వుండకూడదు.

ఈ ఉద్యోగానికి రు. 85—5—150 జీతం స్కేలున్ను, స్టేట్‌లో నర్సింగ్ సిబ్బందికి అనుమతింపబడు మామూలు అలవెన్సులున్ను ఇవ్వబడును.

ఈ ఉద్యోగములు తాత్కాలికము మాత్రమే. నోటీసు ఇవ్వకుండా గాని, కారణములు తెలుపకుండా గాని ఈ ఉద్యోగములు ఎప్పుడైనను తీసివేయబడవచ్చును.

దరఖాస్తు—పూర్తి వివరములతో దిగువ చూపిన ఫారములో దాఖలు చేయవలెను.

వయస్సు, పుట్టిన తేది, విద్యార్హతలు, ట్రెయిండ్ నర్సు అండ్ మిడ్‌వైఫరీ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వగైరాల సర్టిఫైడ్ కాపీలు దరఖాస్తుతో జతపరిచి పంపవలెను.

పైన తెలిపిన ఎంక్లోజర్లతో దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, దక్కన్ పేర ఈ ఆఫీసులో 10—3—58 మించకుండా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. సదరు తేదీ తరువాత చేరు దరఖాస్తులు పరిశీలింపబడవు.

దరఖాస్తుదారులు ఇంటర్వ్యూ నిమిత్తం కోరినప్పుడు తమ స్వంత ఖర్చులతో హైదరాబాద్, దక్కన్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసుల డైరెక్టరు ఆఫీసుకు హాజరు కావలెను.

కె. ఎస్. రావు,
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్,
ఏ. పి. హైదరాబాద్, దక్కన్.

### ఫారము

1. పూర్తి పేరు.
2. సంవత్సరములలో వయస్సు, ఇంగ్లీషు శకంలో పుట్టిన తేదీ.
3. వివాహితురాలా, అవివాహితయా లేదా వితంతువా.
4. ఎవరైనా ఆశ్రితులు వున్నారా, వున్నచో వారి పేర్లు, వయస్సు.
5. జాతి, పుట్టిన స్థలము.
6. తల్లిదండ్రులు, భర్త (వివాహమైనచో) పేరు, వృత్తి, వారి జాతి, అడ్రెసు.
7. నర్సింగు తప్ప ఇతర వృత్తి ఏదైనా వున్నదా.
8. విద్యార్హత, చదివిన స్కూలు (ప్యాసైనది, తప్పినది స్పష్టంగా తెలుపవలెను)
9. ఏదైనా లోగడ జబ్బు.
10. జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ శిక్షణ పొందిన స్కూలు.
11. ట్రెయినింగు, గవర్నమెంటు సంస్థలోనా లేదా మిషన్ సంస్థలోనా.
12. జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీలో శిక్షణకు బోధన చేయబడిన భాష.
13. ఉన్నచో లోగడ అనుభవము.
14. జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల నంబర్లు, రిజిస్ట్రేషన్ కౌన్సిల్ పేరు.
15. అవసరమైనచో రిఫరెన్సు కోసం, బంధువులుకాని, ఇద్దరు వ్యక్తుల పేర్లు, వారి పర్మనెంట్ అడ్రసులతో.
16. అభ్యర్థిని పర్మనెంట్ అడ్రస్.
17. ఉత్తరములు పంపవలసిన అడ్రెసు.

దరఖాస్తుదారిణి సంతకం.

షరా: సర్టిఫికెట్ల కాపీలు అనగా, స్కూల్ లీవింగ్, జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ, హెల్తు, వయస్సు, రిజిస్ట్రేషను వగైరాలకు సంబంధించినవి, ఒక గెజెటెడ్ ఆఫీసరుచేత అటెస్టు చేయించవలెను. ఇద్దరు ఘరానా మనుష్యుల నుండి యోగ్యతా పత్రములు, ప్రోఫార్మాకు జతపరిచి పంపవలెను.

## ఉద్యోగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 21—గిరిజన సంక్షేమ శాఖా డైరెక్టర్ (ప్రస్తుతం సాంఘిక సంక్షేమశాఖా డైరెక్టర్) ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ సలహా సంఘం ఎక్స్ —అఫీషియో సెక్రెటరీగా నియమింపబడ్డారు.

హైదరాబాద్‌లోని శిల్ప కుటీరంకు చెందిన శ్రీ టి. లక్ష్మణాచారి ఆంధ్రప్రదేశ్ చేతిపరిశ్రమల సలహా బోర్డు కొత్త అనధికార సభ్యుడుగా నామినేట్ చేయబడ్డారు.

డాక్టర్ అబ్దుల్ హఫీజ్ హైదరాబాద్‌లో నిలోఫర్ ఆస్పత్రి, ఉస్మానియా మెడికల్ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్‌గా, సికిందరాబాద్‌లోని కె. ఇ. ఎం. ఆస్పత్రిలో పెడియాట్రిషియన్‌గా తాత్కాలిక పద్ధతిపై నియమించబడ్డారు.

గుంటూరు మెడికల్ కాలేజీలో సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. ఆంజనేయులు తాత్కాలికంగా ప్రమోట్ చేయబడి హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలోని పెడియాట్రిక్ సెంటర్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమించబడ్డారు.

ఉస్మానియా కాలేజీలో పెడియాట్రిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై. రామచంద్రారెడ్డి తాత్కాలికంగా ప్రమోట్‌చేయబడి, గుంటూరులో పెడియాట్రిక్స్ ప్రొఫెసర్‌గా నియమించబడ్డారు.

విశాఖపట్నం జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ శ్రీ కె. సుబ్బారావు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమింపబడ్డారు. తిరిగి ఉత్తరువులను జారీచేసేవరకు జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ పదవిని అడిషనల్ ఛార్జీగా నిర్వహిస్తారు.

కాకినాడలో జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ శ్రీ సి. హనుమంతరావు ఏలూరులో వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమింపబడ్డారు. ఈ స్థానంలోవున్న జీవనరావు హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ డైరెక్టర్ కార్యాలయంలో సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేయబడ్డారు.

కాకినాడలో అడిషనల్ జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ శ్రీ జి. కామేశ్వరరావు జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ పదవిని స్వీకరిస్తారు. ఆయన అడిషనల్ జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ పదవిని అడిషనల్ చార్జీగా నిర్వహిస్తారు.

విజయవాడలో డిప్యూటీ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ శ్రీ పి. రామన్న రివర్షన్‌పై అమలాపురంలో ఆఫీషియేటింగ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా నియమింపబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ పి. కామేశ్వరరావు కందుకూరులో ఆఫీషియేటింగ్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటుగా నియమించబడ్డారు.

ఈ స్థానంలో వున్న శ్రీ ఎస్. అబ్రహాంకు సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ వి. రామమూర్తి సివిల్ సప్లయిల డైరెక్టర్‌గా పదవి స్వీకారం చేశారు.

శ్రీ సయ్యద్ హైదర్‌రజా సెలవు అనంతరం ఉట్నూరులో ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా తిరిగి నియమింపబడ్డారు.

సాంఘిక సంక్షేమ, కార్మిక శాఖలో కార్యదర్శి శ్రీ మీర్జానజఫ్ అలీఖాన్ ఫిబ్రవరి 19 తేదీన రిటైర్ అయ్యారు. తిరిగి ఉత్తరువులు జారీ చేసేవరకు ఆ పదవిని ఫుల్ అడిషనల్ చార్జీగా విద్యాశాఖా కార్యదర్శి శ్రీ జె. పి. ఎల్. గ్విన్ నిర్వహిస్తారు.

విజయనగరంలో మునిసిపల్ హెల్తు ఆఫీసర్ డాక్టర్ బి. సీత నల్లగొండలో హెల్తు ఆఫీసర్‌గా బదిలీచేయబడారు.

## ఏటికొప్పాక కార్మిక వివాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 20— హింద్ మజ్దూర్ సభ కార్యదర్శి శ్రీ ఎస్. బి. గిరిగారు నేడొక ప్రకటన చేస్తూ, విశాఖపట్నం జిల్లాలోని ఏటికొప్పాక పంచదార ఫ్యాక్టరీ యజమానులకు, సమ్మె చేస్తున్న ఆరు వందల మంది కార్మికులకు మధ్య ఏర్పడిన వివాదం విషయంలో జోక్యం కలిగించుకొని పరిష్కారం నిమిత్తం పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద తగు చర్యను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

(3 వ పేజీ తరువాయి)

అప్పటికే రెచ్చిపోతూవున్న ముఠా జాతీయ మహాసభకు చెందిన జీపును తగులబెట్టి, ఆ సమీపంలోని రోడ్డు ప్రక్కగా వున్న మరికొన్ని కార్లపై రాళ్లు రువ్వారు. రాళ్లు, రప్పలు విశేషంగా విసరబడినవి. మిగిలివున్న జాతీయ మహాసభ వర్కర్లు అందరూ ఒకటిగా చేరి, ఆ మూకబారి నుంచి తప్పించుకొని, ప్రక్కనే వున్న ఇంటిలోనికి వెళ్లి దాచుకొన్నాము. ఇతరుల కేమి సంభవించిందో నాకు తెలియదు. కాని, ఈ ఆసుపత్రిలోనే వా రందరూ వున్నారు. కనుక, వారిని చూసి, వారి కేమి సంభవించిందో తెలుసుకోవచ్చు.

### జర్నలిస్టు కథనం

"ఖిద్మత్" పత్రికా విలేకరి మహమ్మద్ యూసఫ్ కద్రీ కూడా బాకుపోట్లు తగిలినందున ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పత్రికా రచయితల మీద, ప్రథమ చికిత్సా కేంద్రాలకు చెందిన ఉద్యోగులపైన దాడులు జరగడం అపూర్వమని, యుద్ధంలో కూడా పత్రికా రచయితలకు, రెడ్‌క్రాస్ దళాలకు ఎంతమాత్రం ముప్పు రాకుండా ఇరుపక్షాలవారు చూస్తూవుంటారని శ్రీ కద్రీ అన్నాడు.

[illegible] (ఫ్రంట్, పొలిటికల్ కాన్ఫరెన్సుల వలంటీరులు జాతీయ మహాసభ వర్కర్లపై పడగానే, ఇతర పత్రికా రచయితలతో సహా తను కూడా సభనుంచి బయటికి వచ్చేశామని, కాని తర్వాత ఒత్తిడిలో తను తన సహచరుల నుంచి వేరైపోయినానని, వెంటనే అక్కడికి 100 గజాల దూరంలో వున్న మెడికల్ గుడారంలోనికి వెళ్లి తను దాక్కున్నానని, అక్కడికి ఎవ్వరూ రారని తను అనుకున్నానని శ్రీ కద్రీ అన్నాడు.

అయితే, తన వెంటబడియే ఒక గుంపు వచ్చి ఆ గుడారాన్ని పీకివేసి, అక్కడి మందులన్నీ లూటీ చేసి, డాక్టర్లను, కాంపౌండర్లను కొట్టినారని, అంతట వారు తనపై బడగా, తను పత్రికా రచయితనని, తనకు రాజకీయాలతో నిమిత్తం లేదని చెప్పినా, వినక, పీకివేసిన గుడారపు కట్టు కొయ్యలతో తన తలపై మోదినారని, అంతట తను స్పృహతప్పి పడిపోయినానని, తర్వాత ఏమి జరిగిందీ తనకేమీ తెలియదని శ్రీ కద్రీ అన్నాడు.

# రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలనిర్వహణ

## హైదరాబాద్ గోష్ఠిలో కేంద్ర ప్రభుత్వం సమాజాభ్యుదయ శాఖామంత్రి సూచనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23—

యూనియన్ ప్రభుత్వం సమాజాభ్యుదయ శాఖామంత్రి శ్రీ ఎస్. కె. దే నేడిక్కడ ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య వికేంద్రీకరణను ఎట్టి ఆలస్యం లేకుండా సాధించాలని తెలిపారు.

"ప్రజలు స్వపరిపాలనకు సిద్ధంగా లేరనే సాకుపై బ్రిటిష్‌వారు ఇండియా నుంచి వైదొలగడానికి నిరాకరించేవారు. మనం కూడా అట్టి సాకుపైనే ప్రజాస్వామ్య వికేంద్రీకరణను నిరోధించజాలము" అని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్లానింగ్. డెవలప్‌మెంట్ శాఖవారు ఇక్కడ సమాజాభ్యుదయ సాధనకు సంబంధించిన సమస్యలను చర్చించడానికి ఏర్పాటుచేసిన రాష్ట్ర విద్వద్గోష్ఠిలో ప్రసంగిస్తూ, స్థానిక సంస్థలు ఇతోధిక అధికారాలను వాంఛిస్తున్న ఈ సమయంలో ప్రజలకు ఆధునిక, సాంకేతిక విధానాల గురించి బోధించడంలో అధికారులు నిపుణుల పాత్రను నిర్వహించాలని శ్రీ డే సూచించారు. ఆయన ఇంకా యిలా అన్నారు:—

"వికేంద్రీకరణ పద్ధతులలో ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పడానికి సంబంధించిన వివరాలను రూపొందించడానికి రాష్ట్రాలకు విచక్షణాధికారాలు ఇవ్వబడినవి. అయితే, ప్రధాన సూత్రాలలో మాత్రం మార్పులు వుండవు. మొత్తం దేశంలో ఒకే విధానాన్ని ప్రవేశపెట్టడానికి ఆ ప్రధాన సూత్రాలను అనుసరించడం అత్యవసరం. ఆ ప్రధాన సూత్రాలు ఇవి: అభివృద్ధి కార్యక్రమాలకు బ్లాకును ప్రాతిపదికగా తీసుకోవడం ఒకటి. కార్యక్రమం, దానితోపాటు బడ్జెట్టు వ్యయం ఒకటిగానే వుండడం రెండవది. అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే ఉద్యోగుల విషయంలో ఒకే పద్ధతిని అమలులో వుంచడం మూడవది.

"ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలోను అద్భుతంగా కృషి చేస్తున్నది. వెనుకబడిన రాష్ట్రాలు అభివృద్ధి కార్యక్రమాలను త్వరితంగా నిర్వహించడానికి కృషి చేయడం అవసరం.

"ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో కొన్ని లోపాలు లేకపోలేదు. చాలా రాష్ట్రాల కంటె, కొన్ని విషయాలలో ఇతర అన్ని రాష్ట్రాలకంటె ఆంధ్రప్రదేశ్ ముందంజ వేస్తున్న విషయం నిజమే. కాని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యక్రమాలకు అనుకున్నంత త్వరగా సొమ్మును వినియోగించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఇరిగేషన్ సౌకర్యాలు అభివృద్ధిపరచడానికి విశేషమైన అవకాశాలు వున్నవి. ఇందు నిమిత్తం కావలసినంత మేరకు నిధులు కేటాయింపబడినప్పటికీ మైనర్ ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధికి తగినంత సొమ్ము వినియోగించబడలేదు. అందుకు నిబంధనలు ప్రతిబంధకంగా వున్నవని చెబుతున్నారు. నిబంధనలను, విధానాలను తు. చ. తప్పకుండా అనుసరించే రాష్ట్రాలలోగల లోపమే యిది. రైతులకు సకాలంలో ఇతోధిక పరపతి సౌకర్యాలను కల్పించడానికి సులభమైన పద్ధతులను కనుగొనడం ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యావసరం.

"ఈ సమస్యల గురించి ఒక బృందంవారు శ్రద్ధగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తగు మార్గాలను సూచించాలి. ఈ కృషి జరుపకపోతే సక్రమమైన, శాస్త్రీయ పద్ధతులలో వ్యవసాయాన్ని, లేదా గ్రామ పరిశ్రమలను అభివృద్ధిపరచడం సాధ్యంకాదు. ఖాదీ పరిశ్రమాభివృద్ధి విషయంలో ఇతర రాష్ట్రాలలోకన్నా ఆంధ్రప్రదేశ్‌లో మంచి ఫలితాలు సాధించబడినవి. మహిళా సంక్షేమ రంగంలో ఇంకా చేయవలసిన కృషి చాలా వున్నప్పటికీ ఇప్పటికి సాధించబడిన విజయాలు గణనీయమైనవే. ఆంధ్ర ప్రాంతంలో వలె తెలంగాణా ప్రాంతంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలను త్వరితంగా నిర్వహించడానికి ప్రయత్నించాలి.

"మత్స్య పరిశ్రమాభివృద్ధికి అపారమైన అవకాశాలు వున్నవి. కాబట్టి, ఈ మత్స్య పరిశ్రమను ఆధునిక పద్ధతులలో అభివృద్ధిపరచడానికి కృషి చేయడం అవసరం. కోళ్ల పరిశ్రమాభివృద్ధికి కూడా ప్రోత్సాహ మివ్వాలి.

"ప్రజాస్వామ్య సంస్థలు పరిణతిని పొందుతున్నప్పుడు వాటి సూచనలకు ప్రభుత్వం ప్రాధాన్య మివ్వడం అత్యవసరం. ఈ మార్పు రాకతప్పదు. శాసన సభలు వాటికి బాధ్యత వహించే మంత్రివర్గాల ప్రాధాన్యం హెచ్చుతున్నప్పుడు ప్రభుత్వ యంత్రాంగం వాటి ఉత్తరువులను పాటించడం అవసరం. జిల్లా, బ్లాకు, గ్రామ స్థాయిలలో ప్రభుత్వ యంత్రాంగంలో పూర్తి మార్పులు రావడం అవసరం. ప్రజా సంస్థలు క్రమంగా బాధ్యతలను స్వీకరించాలి. ప్రభుత్వ యంత్రానికి ప్రస్తుతం వున్న కృత్రిమ ప్రాధాన్యం తొలగిపోగలదు. అప్పుడు ప్రభుత్వ సంస్థలు నిజమైన ప్రజా సంస్థలు కాగలవు.

"ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార వికేంద్రీకరణ విషయమై బల్వంతరాయ్ మెహతా కమిటీ వారు చేసిన సిఫారసులను ఆమోదించిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొదటిది. అందుకు ఆంధ్రప్రదేశ్‌ను నేను అభినందిస్తున్నాను. అధికార వికేంద్రీకరణకు ఆంధ్రప్రదేశ్ తగు చర్యలను తీసుకుంటున్నది కూడా. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం కాగలదని నేను విశ్వసిస్తున్నాను. ప్రజాస్వామ్య వికేంద్రీకరణమంటే అధికారాలను ఉన్నత పదవులలో వున్న వారి చేతులలో నుంచి ప్రజలకు బదిలీ చేయడమని నేను భావిస్తున్నాను.

"కింది ఎదవులలో వున్న వారిలో కార్యదక్షత, ఉత్సాహం లోపిస్తున్నవని ఉన్నత ఎదవులలోని వారు భావిస్తున్నారు. పరిస్థితులు ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో అవి మరింతగా అధ్వాన్నం కాగలవు. నెలకు 3,000 రూపాయలను జీతంగా పొందుతున్న ఆఫీసర్ గుమాస్తా ఉద్యోగాలలో వున్నవారు వెనుకటి రోజులలో వలె సమర్థంగా, త్వరితంగా కృషి జరుపగలరని కోరడం పొరబాటు. ఈ పరిస్థితులను చక్కబరచడానికి ఉత్పత్తిని హెచ్చించడం ఒక్కటే మార్గం.

"ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్న వారికి ప్రత్యేకమైన శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడానికి మేము ప్రయత్నిస్తున్నాము. అఫీసర్లకు ఏర్పాటు చేయబడుతున్న శిక్షణ కేంద్రాల విషయంలో అనుసరించదగు విధానాల గురించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది."

ఈ గోష్ఠి సందర్భంలో నేటి ఉదయం ఇక్కడ పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబిలీ హాలులో చర్చలు ప్రారంభించబడినవి. మౌలానా ఆజాద్ మృతికి సంతాప దినాలు జరుపుతున్నందున ఈ గోష్ఠికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేసే కార్యక్రమం రద్దు చేయబడింది.

ఈ గోష్ఠికి హాజరైన వారిలో ప్లానింగు శాఖామంత్రి శ్రీ వి. బి. రాజు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్, ప్లానింగు శాఖా కార్యదర్శి శ్రీ సి. నరసింహంగార్లు, రెవిన్యూబోర్డు సభ్యులు, వివిధ శాఖల అధిపతులు, కార్యదర్శులు కలెక్టర్లు వున్నారు.

వివిధాంశాల పరిశీలనకు అయిదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడినవి. అధికాహారోత్పత్తి సమస్యల గురించి తొలి బృందంవారు పరిశీలించారు. ఆధునిక పరికరాలను ప్రవేశపెట్టడం, మేలిరకం విత్తనాలను, రసాయనపు ఎరువులను సప్లయి చేయడం, పైరుల రక్షణ పద్ధతులు, భూసార సంరక్షణ, ఋణ సహాయం, బ్లాకు ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరా, ఇరిగేషన్ సహకార సంఘాలు, చిన్న రకం సీటివనరుల పూర్తి వినియోగం, ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణ— ముఖ్యసమస్యల గురించి ఆ బృందంవారు చర్చలు జరిపారు.

రెండవ బృందంవారు పశుపోషణ సమస్యల గురించి పరిశీలించారు. పాడి పరిశ్రమాభివృద్ధి, పశుగణాభివృద్ధి, పాల సప్లయికి సహకార సంఘాలు ముఖ్యమైన ప్రధాన సమస్యల గురించి వారు చర్చలు జరిపారు.

మూడవ బృందంవారు సాంఘిక విద్యా సమస్యల గురించి పరిశీలించారు. భోజన సౌకర్యాలను కల్పించడం, ఉత్సవాలు ఏర్పాటు చేయడం, చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం, కుటుంబ నియంత్రణ పద్ధతుల ప్రచారం, పొగరాని పొయ్యిల, కొత్తరకం మరుగుదొడ్లు ఏర్పాటుకు సంబంధించిన సమస్యల గురించి వారు చర్చలు జరిపారు.

సమాజాభ్యుదయ కార్యక్రమాలలో గ్రామ నాయకులకు, ఉపాధ్యాయులకు శిక్షణ, సామర్లకోట, రాజేంద్రనగర్ వర్కుషాపులలో శిక్షణ గ్రామసేవకుల శిక్షణ సమస్యల గురించి కూడా చర్చలు జరుపబడినవి.

నాలుగవ బృందం వారు పోస్ట్—ఇంటెన్సివ్ బ్లాకులలో అమలుపరచదగు కార్యక్రమాల గురించి పరిశీలించారు. సమాజాభ్యుదయ కార్యక్రమాల నిర్వహణలో పంచాయితీల పాత్ర గురించి, పంచాయితీలు లేని ప్రాంతాలలో చేయదగు ఏర్పాట్ల గురించి చర్చలు జరపబడినవి.

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక స్వపరిపాలన విధానంలో సంస్కరణలు ప్రవేశపెట్టే లక్ష్యంతో మెహతా కమిటీవారు సమర్పించిన నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన "వైట్ పేపర్" లోని అంశాల గురించి అయిదవ బృందం వారు పరిశీలించారు. ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల ప్రకారం బ్లాక్, జిల్లా కౌన్సిళ్లు ఏర్పాటు చేయబడగలవు. జాతీయ వికాస కార్యక్రమాలు, సమాజాభ్యుదయ పథకాల క్రింద కార్యక్రమాలను నిర్ణయించి, అమలుపరచడంలో పంచాయితీలకు ఇతోధిక అధికారాలు అప్పగించాలని ప్లానింగు కమిషన్‌వారు చేసిన సూచనలను అనుసరించి ఈ కొత్త ఏర్పాట్లు ఉద్దేశింపబడినవి.

## మహిళా సంక్షేమం

### కస్తూర్బా ట్రస్ట్ హైదరాబాద్ శాఖవారి కృషి

హైదరాబాద్, ఫిబ్రవరి 23—కస్తూర్బా గాంధి స్మారక నిధికి చెందిన హైదరాబాద్ శాఖవారు ఆర్థిక సంబంధమైన పరిమితుల దృష్ట్యా ప్రస్తుతానికి కొత్త కేంద్రాలను ప్రారంభించకుండా ఇప్పటికి ఏర్పాటు చేయబడిన కేంద్రాల కార్యక్రమాలను సమన్వయపరచడానికి నిశ్చయించారు.

ప్రస్తుతం ఆరు గ్రామ సేవా కేంద్రాలు మూడు ప్రసూతి కేంద్రాలు నడుపబడుతున్నవి. కొన్ని కేంద్రాలలో మహిళా మండలులు ఏర్పాటు చేయబడినవి. ఈ సంస్థల కార్యక్రమాలలో గ్రామ ప్రాంతాలలోని స్త్రీలు ఇతోధిక శ్రద్ధ వహిస్తున్నారు.

అలంపురం, పీర్జాపురం గ్రామాలలో పొగరాని పొయ్యిల ప్రదర్శనాలు ప్రజల ఆదరణ పొందినవి.

హైదరాబాద్‌లోని కస్తూర్బా గ్రామ సేవిక శిక్షణ కేంద్రంలో రెండవ జట్టుగా 43 మంది శిక్షణ పొందుతున్నారు.

## శ్రీ కొవ్వలి గోపాలరావుగారి మృతి

తణుకు, ఫిబ్రవరి 16—గత 30 సంవత్సరాలుగా దేశసేవకు తమ జీవితాన్ని అంకితంచేసిన శ్రీ కొవ్వలి గోపాలరావుగారు వద్దిపర్రు గ్రామంలో 14 వ తేదీన పరమపదించారు. ఈయన మృతికి సంతాపసూచకంగా తణుకు పట్టణంలోని కొట్లు 15 వ తేదీన మూసివేశారు. పౌరులు సాయంత్రం బహిరంగ సభ జరిపి సంతాపం ప్రకటించారు. శ్రీ గోపాలరావుగారి వయస్సు సుమారు 62 సంవత్సరాలు.

## గ్యాస్ సిలిండర్ ప్రేలుడు ప్రమాదం

### బాధితులకు నిజాం నవాబ్ సహాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 23—ఇక్కడ జరిగిన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో గత జనవరి 22 వ తేదీన సంభవించిన గ్యాస్ సిలెండర్ ప్రేలుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆరుగురు వ్యక్తులకు వైద్య సహాయార్థం ఒక్కొక్కరికి 150 రూపాయల చొప్పున నిజాం నవాబ్ తన ధర్మ నిధి నుంచి మంజూరు చేశారు.

ఈ ప్రేలుడు ప్రమాదంలో గాయపడిన వారిలో తొమ్మిది మంది వ్యక్తులకు, మరణించిన వారిలో ఆరుగురు వ్యక్తుల కుటుంబాలకు అలవెన్సులు మంజూరు చేయబడినవి. మరి ముగ్గురు బాలురకు నెలకు 10 రూపాయల చొప్పున విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడినవి.

## గోదావరిగట్టు రోడ్డుకు గట్టి మరమత్తు

### సత్వరమే చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కొవ్వూరు, ఫిబ్రవరి 18—ఇటు మద్రాసు నుంచి, అటు విశాఖపట్నం నుంచి బస్సులు, లారీలు, చిన్న కార్లు, ఇతర వాహనాల రాకపోకలకు ఇచ్చట వున్న గోదావరి నదికి శ్రీ కాటన్ దొరచే నిర్మించబడిన ధవళేశ్వరం ఆనకట్ట దాటవలసి వున్నది.

గోదావరి నది వరదకాలంలో తప్ప మిగిలిన కాలంలో జనవరి నుంచి జూన్‌వరకు బళ్ల రాకపోకలకుగాను ఈ ఆనకట్ట తెరువబడి వుంటుంది. ఇందువల్ల సంవత్సరానికి ప్రభుత్వ పబ్లిక్‌వర్క్సు శాఖకు ఒక లక్షా 50వేలవరకు రాబడివుంటుంది. కొవ్వూరు— బొబ్బర్లంక—రాజమహేంద్రవరపు రేవు పాటలవల్ల సంవత్సరానికి సరాసరి రు. 50 వేలు ఆదాయం వుంటుంది.

ఇటునుంచి అటు విశాఖపట్నం వరకు వెళ్లే బండ్లు అన్నీ గ్రాండ్ ట్రంక్ రోడ్డుమీదుగా కొవ్వూరు పట్టణం చివరవరకు వచ్చి, అచ్చట గోదావరి నదిగట్టు రోడ్డువెంట ఆరున్నరమైళ్లు విజ్జేశ్వరం లాకులవరకు వెళ్లి, పిమ్మట ఆనకట్ట దాటవలసి వుంటుంది. ఆ విధంగానే అటునుంచి వచ్చేవి ధవళేశ్వరం వచ్చి ఆనకట్ట దాటి తిరిగి పైన వివరించిన దారిగుండా యిచ్చట గ్రాండ్‌ట్రంక్ రోడ్డుకు రావాలి.

ఇంత ప్రాముఖ్యం గల రహదారి అయిన ఈ రోడ్డు ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో మిలిటరీ అధికారులు అప్పటి పరిస్థితిని బట్టి గోదావరిగట్టు కొవ్వూరునుంచి విజ్జేశ్వరం వరకు ఎత్తుచేసి బలిష్టమైన రోడ్డు—అనగా మిలిటరీ కారుల రద్దీకి తట్టుకునే విధంగా నిర్మించారు. గోదావరి రైల్వే బ్రిడ్జిమీద కూడా మిలిటరీ వాహనాలు పోవడానికి తాత్కాలికంగా ఏర్పాటుచేసుకున్నారు. ఇప్పుడు బ్రిడ్జిమీద బస్సులు పోవుటకు వీలులేదు.

1954 లో కొంత ఖర్చుపెట్టి 1956లో సుమారు రు. 30,000 లు ఖర్చుచేసి, తిరిగి ఈ సంవత్సరారంభంలో ఆరున్నరమైళ్ల గోదావరి గట్టు రోడ్డులో ఇంచుమించు రెండు ఫర్లాంగులు ప్రదేశంలో చిన్న చిన్న మరమ్మత్తులు పబ్లిక్ వర్క్సు శాఖ వారిచే చేయించబడినవి. అంతేగాని కట్టుదిట్టమైన రోడ్డు ఆ గట్టుమీద వేయించలేదు. రోడ్డంతటా గోతులు పడినవి. మరి పంగిడి క్వారీనుంచి తెచ్చి పరచిన నల్లకంకరం—పైకి లేచిపోయి గట్టు కిరువైపుల పడివున్నది. ఇందువల్ల ఆ రోడ్డువెంట ప్రయాణం సాగించడం కష్టంగా వుంది.

ఇంత అధ్వాన్నస్థితిలో గోదావరి గట్టు రోడ్డు వున్నదని ధవళేశ్వరం పబ్లిక్‌వర్క్సు శాఖాధికారులు గుర్తించారో లేదో తెలియదు. ఇప్పుడు రోడ్డు మరమ్మత్తు చేయుటకు వేసవిలోనే టెండర్లు పిలిచారు.

గత ఆగస్టు 27 వ రెవిన్యూబోర్డు రెండవ సభ్యులు శ్రీ అనంతరామన్ పోలవరంలో గోదావరి వరద బీభత్సం స్వయంగా పరిశీలించుటకు వచ్చినప్పుడు పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు (యం ఎల్. ఏ.) గారు శ్రీ అనంతరామన్‌కు పోలవరంనుంచి కొవ్వూరు వరకు నున్న గోదావరి గట్టు ఎప్పుబెచ్చుట కట్టుదిట్టం చేయించవలెనో విన్నవించుకున్నారు. శ్రీ బాపినీడు గారు ధవళేశ్వరం పబ్లిక్ వర్క్సు శాఖవారు ఒక కాసీ కూడా మరమత్తు నిమిత్తం ఈ వైపు గట్టుకు ఆ సంవత్సరంలో ఖర్చుపెట్టలేదని కూడా శ్రీ అనంతరామన్‌కు తెలియజేశారు.

1956లో ఈ ఆరున్నరమైళ్ల గట్టురోడ్డు తారు వెయ్యడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపబడినవని, అందుకు కావలసిన ధనం గ్రాంట్ అయిందని ఒకరు, కాలేదని ఒకరు యిక్కడ చెబుతున్నారు.

ధవళేశ్వరం పబ్లిక్ వర్క్సు శాఖాధికారులు ప్రభుత్వం స్పెషల్ గ్రాంటు పొందకుండానే తమకున్న ప్రస్తుత అధికారాలతోనే కొంత డబ్బు ఈ రోడ్డు వేయుటకు అంచెలవారిగా ఖర్చు పెట్టే అధికారం కలదని అంటున్నారు. ప్రజా క్షేమం దృష్ట్యా ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకసారి వచ్చి రోడ్డు పరిశీలించి స్వయంగా పరిస్థితి అవగాహన చేసుకుంటే బాగుంటుందని యిచ్చటి ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## రేడియో

(ఫిబ్రవరి 26, బుధవారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 కె. రంగస్వామి: గాత్రం; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-50 ఆకాశవాణి రికార్డులు; 1-40 (హిం. తె. వా); 2-0 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు—ఇంగ్లీషుపాఠము: మిస్. మోతీముల్లన్; చరిత్రలో ప్రఖ్యాతినొందిన రాణులు: చాంద్ బీబీ—ప్రసంగం; పాఠశాలదినచర్య; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషాలేమిటి? యెంకిపాట; రైతుకు ఉపవృత్తులు: బొమ్మలుచేయడం—ప్రసంగం; వచ్చేమాసానికి రైతులకు సూచనలు; ప్రశ్నోత్తరాలు — వ్యవసాయ విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం —పురాణ కాలక్షేపం: కిష్కింధకాండ (భాస్కర రామాయణము); 7-30 మన హక్కులు, విధులు: రైతు—ప్రసంగం (మద్రాసునుండి రిలే); 7-40 (రి); 8-0 బిళ్లల మొలత్రాడు—నాటిక (మద్రాసు నుండి రిలే); 8-30 ఢిల్లీనుండి రిలే; 8-50 (రి); 8-55 నేటి పార్లమెంటు కార్యక్రమం; 9-0 (ఆం. వా); 9-15 కె. రంగస్వామి; 10-0 ఎస్. సి హెచ్. కృష్ణమాచారి: వయొలిన్; 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఏ):** 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 ఎస్. సీల: వేణువు (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 1-30(రి); 1-40 (హిం.వా); 1-50 (రి); 2-40 గోటువాద్యం: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30(స్టూ. రి); 6-15 (స్టూ. రి); 6-35 (రి); 7-30 జంత్రసమ్మేళనం: 8-0 పి. జి. నిత్యానందం, సి. జి. సదానందం; 8-30 కె. ఆర్. మాధవి; 9-0 వేణువు; 9-30 పాశ్చాత్య సంగీతం; 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 (స్టూ. రి) 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 క్లారినెట్: నిలయవిద్వాంసుడు (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 మనహక్కులు, విధులు: రైతు — ప్రసంగం: వి. బాలసుబ్రహ్మణ్యం; 7-40 (స్టూ. రి); 8-0 బిళ్ళల మొలత్రాడు: నాటిక — రచన: సుందరమ్మ; 8-30 ఢిల్లీనుండి రిలే; 8-50 విరామ సంగీతం; 9-0 (ఆం.వా); 9-30 (స్టూ.రి); 10-30 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 405.4 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 కె. రంగస్వామి (విజయవాడనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 కర్ణాటక సంగీత పాఠం; 8-45 చోటేఖాన్: తబ్లా; మధ్యాహ్నం: 12-30 (రి); 1-30 లయవిన్యాసం; 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు—వృత్తులు, ఉద్యోగులు: సైనికుడు—ప్రసంగం; హిందీపాఠం; 2-40 (రి); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ — విజయవాడ వలె; 7-0 (తె. వా): 7-15 గ్రామసీమ-విజయవాడ వలె; 7-30 మన హక్కులు, విధులు: రైతు—ప్రసంగం (మద్రాసునుండి రిలే); 7-40 (రి); 8-0 బిళ్లల మొలత్రాడు—నాటిక (మద్రాసునుండి రిలే); 8-30 ఢిల్లీనుండి రిలే; 8-50 సుగమ సంగీతం; 9-0 (ఆం. ఉ. వా); 9-30 ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం; 10-0 బొంబాయినుండి రిలే; 11 00 ప్రసార సమాప్తి.


వర్ణనాతీతమైన ఆనందం... అమ్‌జెల్ బ్యాటరీ రేడియో
మోడల్-సి-63బి
8 ఫిలివాల్వులు—శక్తివంతమైన వాల్యూమ్.
స్పీకరు కనక్షన్ అదనము—
బ్యాటరీ వాల్యూమ్ కట్-ఆఫ్ పద్ధతి ఏర్పాటు.
ధర రు. 375/- అన్ని పన్నులు అదనము.
మీ అభిమానతారల మధుర గానమును వారి సహజ కంఠస్వరములతో అమ్‌జెల్ బ్యాటరీసెట్టు మీకు వినిపించును. మీరు కోరే రేడియో ఇదే....పనిచేయుటలో సాటిలేనిది. ఈ రోజే మీ అమ్‌జెల్ డీలరుని చూడండి.
AMZEL ఈ పేరు మీకు పూచీ

మీరు కళ్ళరా చూచి, చెవులారా విన్నాక నిశ్చయించండి.
అమ్‌జెల్ ప్రైవేట్ లి.
న్యూ క్వీన్సు రోడ్డు, బొంబాయి-4
AM-58-1 TL.
డీలర్లు. (1) గ్రీన్ రేడియో కంపెనీ, మౌంట్ రోడ్డు, మద్రాసు—2
(2) మూర్తి-ఇండస్ట్రియల్ ఎంటర్ ప్రయిజెస్, రంగయ్యప్పారావు వీధి, విజయవాడ.

సిల్వర్ ఎక్సైడ్
ఇది మూడు రెట్లు శ్రేష్ఠమైనది


మామూలు ఖరీదుకే
క్లోరైడ్ అండ్ ఎక్సైడ్ తయారీ
దక్షిణ ఇండియాలో అన్ని స్టేట్స్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్., మద్రాసు—2.
బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగళూరు మరియు సికింద్రాబాద్. GECZ-7

మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
• మద్రాసునగరం మధ్యలో స్థాపించబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినల్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాకిలి వద్దనే రవాణా వసతులు కలవు.
• హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రశస్తమైన భోజన సదుపాయములు కలవు.
టెలిఫోన్: 84170

ఎల్లప్పుడూ మెరిసే చిరునవ్వు
గ్రీన్ కోలినోస్‌కు ధన్యవాదాలు
గుణవంతమైన క్లోరోఫిల్ గూడియున్న టూత్‌పేస్టు
గ్రీన్ 'కోలినోస్' టూత్‌పేస్టును వాడుటకు నేనే ప్రారంభించండి, అది మీ పళ్లను ఎంత అద్భుతమైన మెరిసే తెల్లగా శుభ్రపరుస్తుందో మీకే ఆశ్చర్యము కలుగును. దీనిలో రహస్యమేమనగా గ్రీన్ 'కోలినోస్' యందలి గుణవంతమైన క్లోరోఫిల్ యున్న మృదువైన నురగయున్ను అతి చిన్న సందులలోకి చొచ్చుకుపోయి, దంతక్షయమును గలిగించే క్రిములను ధ్వంసపర్చి మీ పళ్లను ఇంతకు ముందుకంటె ఎక్కువ తెల్లగాను పరిశుభ్రంగాను చేయును!
ఎల్లప్పుడూ గ్రీన్ 'కోలినోస్'ను అడగండి


Registered User
Geoffrey Manners & Company
Private Limited

# 'కనిగిరి తాలూకాలో కరువుపనులు వెంటనే ప్రారంభించాలి'

పార్లమెంటు సభ్యుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—పార్లమెంటు సభ్యులు శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

''దర్శి, పొదిలి తాలూకాలను, కరువు ప్రాంతాలుగా ప్రకటించినందులకు, ఆంధ్ర ప్రభుత్వాన్నీ, రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారినీ అభినందిస్తున్నాను. మైనర్ ఇరిగేషన్, రోడ్డు పనులు, ఎస్టిమేట్ల కొరకై కాలయాపన చేయకుండా వెంటనే పనులు ప్రారంభించి, క్షామపీడితులకు పని కల్పించాలి. ఇప్పటికే చాలామంది రైతులు పొలాలను, యిండ్లనూ వదలి, నాగార్జునసాగర్ నిర్మాణ స్థలానికి తరలి పోయారు.

''దర్శి, పొదిలి తాలూకాలతో పాటు, కనిగిరి తాలూకాను కూడా కొరత ప్రాంతంగా ప్రకటించి పనులు ప్రారంభించ వలసిందిగా, 5 వ తేదీన రెవిన్యూ మంత్రిని నెల్లూరులో విన్నవించాము. జిల్లా కలెక్టర్ రిపోర్టు దానికి అనుకూలంగా లేదన్నారు. కనిగిరి తాలూకాలో కూడా పంటలు, దర్శి, పొదిలి ప్రాంతాలలో వలెనే పూర్తిగా నష్టమైనవి. పరిస్థితి మరింత అధ్వాన్నమే గాని, రెవెన్యూ అధికారుల, కరణాల దయకు అర్జీలు కాని కారణంతో, ప్రజలు బాధ పడవలసివచ్చింది. స్థానిక కాంగ్రెసు, రైతు సంస్థలు తగు రీతిని, ఆందోళన చేసి, కనిగిరి వాస్తవిక పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి.''

---

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 20— పోలీసు సబిన్‌స్పెక్టర్ శ్రీ ఎ. యస్. ప్రబోధరావుగారు, కానిస్టేబిల్స్‌తోను, గ్రామాధికారులతోను కలిసి, గొల్లగూడెం వద్ద దొంగతనంగా సారా రవాణా చేస్తున్న ఉద్దరిని అరెస్టు చేశారు. వారు 300 సేర్ల సారా గంటావారిగూడెం నుంచి తెస్తున్నారట. సారా తీసుకవస్తున్న రిక్షావానిని కూడా అరెస్టు గావించారు.



గత 16 వ తేదీని హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ అసోసియేషన్ మహాసభ సందర్భంలో తీయబడిన ఫొటో

## ఆంధ్ర నాటక కళా పరిషత్తు వార్షిక మహాసభలు

మే నెల మొదటి వారంలో

గుడివాడ, ఫిబ్రవరి 16—ఆంధ్ర నాటక కళా పరిషత్తు ఇరువదవ వార్షిక మహాసభలు మే నెల మొదటి వారంలో గుడివాడలో జరపడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. త్వరలో కార్యవర్గం సమావేశమై తేదీలు, ఇతర వివరాలు నిర్ణయించగలదట.

పరిషత్తు నాటక, నాటికా ప్రదర్శనముల పోటీలలో పాల్గొనదలచిన సమాజాలవారు తగు సన్నాహములు చేసుకోవచ్చునని, పోటీలలో పాల్గొనేవారు ప్రదర్శనముల నియమావళి, దరఖాస్తు ఫారములు వగైరాకు గుడివాడ కార్యాలయమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చునని ఆంధ్ర నాటక కళా పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావుగారు తెలియజేస్తున్నారు.

## 'ప్రజలలో కార్యోత్సాహాన్ని ప్రేరేపించాలి'

ఉద్యోగులకు మంత్రి శ్రీ సంజీవయ్యగారి సూచన

అనంతపురం, ఫిబ్రవరి 18—అనంతపురం జిల్లాలోని జాతీయ విస్తరణ, సాంఘిక వికాస కేంద్రాలలోని కార్యకర్తలందరు జిల్లా స్థాయిలో నాల్గవవారు ఇటీవల సమావేశమై తమ కార్య నిర్వహణకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించుకున్నారు. సభ సాయిబాబా హైస్కూలులో జరిగింది.

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు పంచవర్ష ప్రణాళికలో జరిగిన కృషిని అందుకొరకు వెచ్చించిన ధనంతో పోల్చడంకంటె అందువల్ల వుత్పత్తియైన ఆహార ధాన్యాల ఆధిక్యమును బట్టి నిర్ణయించుట వుచితమని నుడివారు.

ఈ కేంద్రాల వుద్యోగులు గ్రామ జనులను ప్రోత్సహించి సాముదాయక కార్యములకు స్వయంకృషిచే పూనుకొని గ్రామాభివృద్ధికి ఇతరులపై ఆధారపడక కావించుకొనునట్లు చేయవలెనని సలహా ఇచ్చారు.

రెండవ పంచవర్ష ప్రణాళికాంతమునకు దేశములో ఆహారధాన్యోత్పత్తి నాటికి నలభై వంతులైనా హెచ్చించవలెననెడి లక్ష్యంతో ప్రయత్నించి, ధాన్యంకొరకు ఇతర దేశములను యాచించుకోవలసిన అవమాన పరిస్థితి తొలగించి దేశాభివృద్ధికి తోడ్పడగోరారు.

కార్యనిర్వహణలో కలుగుతున్న అనుమానములకు నియమావళిలోని ఆటంకములను తొలగించుటకు ముఖాముఖిని చర్చించుకొని పరిష్కరించుకొనుటకు ఇట్టి సమ్మేళనములు దోహదమొనర్చుననియు క్రింద అధికారుల ప్రశ్నలకు సమాధానం వచ్చుటలో జరుగు ఆలస్యం నివారింపవచ్చునని చెప్పారు.

ప్రజలు బియ్యం వాడకను తగ్గించుకొని గోధుమలు వంటి ఆహారమును కొంతవరకు చేర్చి భుజించుట అలవరచుకోవలెనని, అందువల్ల పరాయి దేశముల నుండి బియ్యం తెప్పించవలసిన ఆగత్యం కొంత తగ్గునని సూచించారు.

శ్రీ కల్లూరు సుబ్బరావుగారు ప్రసంగిస్తూ గ్రామాలలోని ధనవంతులు, బలవంతులు రస్తాలు మొదలగు సాముదాయక కార్యములకు కావలసిన స్థలములు మొదలగునవి ఇచ్చుటలో ఆటంకములు కల్పించి ప్రణాళికా విజయమునకు అభ్యంతరపరచుచున్నారని, హరిజనులకు ఇండ్ల స్థలములు లభించుటలేదని, అట్టి వారి నుండి 5 సంవత్సరములు బంజరుగానున్న భూములు బలవంతంగానైనా నాలాగుకొనుటకు తగినచట్టములు చేయుట మంచిదని సలహా ఇచ్చారు.

ఏకోపాధ్యాయ పాఠశాలలు చక్కగా పని చేయుటలేదని, ఈ ప్రణాళికలు సక్రమంగా నిర్వహింపబడుటలేదని అధికారులే వ్యతిరేక ప్రచారము చేయుచుండుట విచారకరమని, స్త్రీ ప్రచారకుల పట్ల గౌరవంతో ప్రవర్తించుట అలవరచుకోవలెనని, ప్రణాళికా విజయమునకు సర్వులు తోడ్పడవలెనని కోరారు.

అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ బి. ఎన్. జయసింహగారు సభాసదులకును, మంత్రిగారికిని స్వాగతమిచ్చి జిల్లాలో కేంద్రముల ద్వారా ఈ కార్యక్రమం సాగింపబడుచున్నదని, వుద్యోగులందరు శ్రద్ధతో పనిచేయుచు ఆంధ్ర రాష్ట్రంలో ప్రథమ శ్రేణికి గణింపబడునట్లు పని చేశారని అన్నారు.

తత్పూర్వము సమాజ వికాస కేంద్రాలలో తయారుచేసిన వస్తువులు, పెంచబడుచున్న పశువులు, పండించిన పండ్లు మొదలగు కార్యక్రమం వివరించుచు ఏర్పరచిన వస్తు ప్రదర్శనానికి మంత్రి ప్రారంభోత్సవంచేశారు. విద్యార్థులు మంత్రికి సైనిక వందనం చేశారు.

## «కవిత్వ రచనకు సంప్రదాయం కూడా తెలియాలి»

సభలో శ్రీ విశ్వనాథంగారి అభిభాషణ

విజయవాడ, ఫిబ్రవరి 20—''కాస్తో కూస్తో భాషాజ్ఞానం కలిగితేగాని ఒక కవి కావ్యం అర్థం కాదు. జ్ఞానానందకవి కవిత మీరంతా విన్నారు. ఆయన రచనకూడా అర్థం కావాలంటే భాషాజ్ఞానం అవసరం. మధుర కవిత్వం రావాలంటే భగవత్ప్రసాదం కావాలి. భగవంతునిమీద కవికి విశ్వాసం కూడా ఉండాలి. నాకీ రెంటిపైనా విశ్వాసం వుంది. రససిద్ధి కల కవిత్వం భగవత్ప్రసాదం'' అంటూ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ప్రజా సాహిత్య కళాపీఠం వారు ఏర్పాటు చేసిన శ్రీ జ్ఞానానందకవి సన్మాన సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

ఆయన తన ఉపన్యాసంలో యింకా యిలా చెప్పారు:

''జ్ఞానానందకవి రచనలో మాధుర్యం, స్నిగ్ధత, కూర్పు, నేర్పుల మెలకువలెరిగినవాడు. రసస్ఫోరకమైన కవితా శక్తికి మంచి కృషి దానికి తోడుగా ప్రజా సహకారం అవసరం. కడుపు నిండితే దోషంలేని కవిత వ్రాయగలు ఈ కవి ఒక మహా కావ్యం వ్రాయగలడు. ఈయన వాడే ప్రాసలు వాడాలంటే పూర్వ సుకృతం, అభ్యాస సిద్ధి వుంటే తప్ప వ్రాయడం కష్టం. అట్టి దుష్కర ప్రాసాసంధానంలో ఈతనిది అందివేసిన చెయ్యి. కవిగా చెలామణి కాగోరేవాడు శాస్త్రసిద్ధమైన, సంప్రదాయ బద్ధమైన రచన సాగించాలి.

''ఇంతకుముందు జ్ఞానానందకవి రచనలు చూచాను. కాని నేటి ఈతని 'పర్జన్య' కావ్యంలోని రచన ఒక విశిష్టస్థానం అందుకున్నది. ఈయన యింకా గొప్ప కావ్యాలు వ్రాయాలని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.''

సభను ప్రారంభిస్తూ శ్రీ కొప్పరపు రావూరి సత్యనారాయణగారు యిలా అన్నారు:

''శ్రీ జ్ఞానానందకవి విజయవాడకు చిర పరిచితులు. ఈయన కవిత్వం చాలా రసబంధురమైంది. ప్రస్తుతం ప్రచారంలోనున్న మహాకవులకంటె మహత్తర కవితాశక్తి గల ఈ కవికి తగిన ప్రచారం తగిన పోషణ వుంటే ఈ నాటి మహాకవుల కెవరికీ తీసిపోరు.''

శ్రీ జ్ఞానానంద కవి తాను క్రొత్తగా రచించిన 'పర్జన్య' కావ్యాన్ని పఠించారు. కవిగారికి ప్రజాసాహిత్య కళాపీఠము తరఫున చందన తాంబూలాది నూతన వస్త్ర బహూకరణ జరిగింది.

శ్రీ పిల్లా వెంకటరత్న కవి, శ్రీ పాటిబండ్ల దానియేలుకవి ప్రసంగించారు.

శ్రీ జ్ఞానానంద కవి తమకు గావించిన సన్మానానికి కృతజ్ఞతా వందనాలు సమర్పించారు.

సభకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ సహాయ కార్యదర్శి శ్రీ చదలవాడ పిచ్చయ్య, అరుణోదయ సంగీత నాట్యమండలి వ్యవస్థాపకులు శ్రీసుంకర కనకారావు, పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి బుద్ధారాములు, శ్రీ ముదిలి వెంకటేశ్వరరావు, పండిత గానాల రామమూర్తి ప్రభృతులు, పలువురు పుర ప్రముఖులు సభకు విచ్చేశారు.

సభా ప్రారంభమున శ్రీ నూకాడ లక్ష్మణరావుగారి శిష్యురాండ్రు కుమారి రమాదేవి, కుమారి సుశీలగార్లు ప్రార్థన, స్వాగతగేయాలను ఆలాపించారు.

## ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీలో సమ్మె సన్నాహం

హైదరాబాద్, ఫిబ్రవరి 21—విజయవాడకు 15 మైళ్ళ దూరంలో వున్న ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ కార్మికులు వెయ్యిమంది తమ కోర్కెలను సాధించుకొనడానికిగాను మార్చి 10 వ తేదీనుంచి సమ్మె చేయగలరని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌వారు నేడు ప్రకటించారు.

ఫ్యాక్టరీ మేనేజిమెంటుకీ, కార్మిక సంఘానికి మధ్య జరిగిన ఒడంబడికను సరిగా అమలు జరపాలని, నలుగురు కార్మికులను తిరిగి పనులలో చేర్చుకోవాలని వీరు కోరారు.

ఏటికొప్పాక ఫ్యాక్టరీ సమ్మె సందర్భంలో అరెస్టు చేసిన కార్మికుల విడుదల జరగాలని కూడా వీరు కోరుతున్నారు.

## సాంబమూర్తిగారి మృతికి పాలకొల్లు కౌన్సిల్ సంతాపం

పాలకొల్లు, ఫిబ్రవరి 20—పాలకొల్లు మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చెయిర్మన్ శ్రీ చోడిసెట్టి సూర్యారావుగారి అధ్యక్షతను జరిగింది.

మహర్షి బులుసు సాంబమూర్తిగారి మరణానికి సంతాప తీర్మానం చెయిర్మన్ శ్రీ సూర్యారావుగారు ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది. శ్రీ సాంబమూర్తిగారి కుటుంబానికి సానుభూతిని తెలియజెయ్యడానికి నిర్ణయించారు.

పట్టణంలో 12 మెర్క్యురీ లైట్లు ఏర్పాటు చెయ్యడానికి తీర్మానించారు.

## భద్రాచలంనుంచి ఇతర పట్టణాలకు రహదారులు

నిర్మాణం వివరణ

(మన విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 17—భద్రాచలం మన్యం ప్రాంతాలను రాజమండ్రి మొదలగు ప్రాంతాలతో కలిపే రహదారి గిరిజన సంక్షేమ కార్యక్రమం క్రింద భారత ప్రభుత్వం మంజూరు చేసింది. సుమారు ఒక సంవత్సరం ఆరు మాసాల క్రిందట పని ప్రారంభించబడింది.

రంపచోడవరం నుంచి నెల్లిపాక వరకు 65 మైళ్ళు. అందు 13.5 మైళ్ళు ప్రఖ్యాతమైన పాపికొండల మీదుగా కలదు. దీనిని ఘాట్ సెక్షన్ అంటారు.

ఈ రహదారీ పూర్తి కావింపబడినయెడల మన్యప్రాంతమంతా పెద్ద పట్టణాలతో వ్యాపార సంబంధాలు కలుగజేసుకొనడానికి వీలు కలుగగలదు.

ఈ రహదారి మూడు భాగాలు చెయ్యబడింది. మారేడుపల్లి, చింతూరు, నెల్లిపాక గ్రామాలు. మారేడు పల్లి భాగంలో సుమారు రెండు మైళ్ళ మాత్రమే మట్టిరోడ్డు తయారు చెయ్యబడింది. చింతూరు భాగమునందు సుమారు ఆరు ఫర్లాంగుల దూరం మాత్రమే పని జరిగినది. పని చాలా మందకొడిగా జరుగుచున్నట్లు తెలుచున్నది.

నెల్లిపాక—చింతూరు భాగంలో 17 మైళ్ళ వరకు చక్కని మట్టిరోడ్డు నిర్మాణం జరిగినది. ఇంకా 15 మైళ్ళ మాత్రమే మిగిలివున్నది. ఈ భాగమునందు 450 మందికిపైగా పనివారలు చురుకుగా పనిచేస్తున్నారు. ఇందుకు సదరు కంట్రాక్టరు—ఇంజనీరింగ్ ట్రేడర్లు కాకినాడ వారు పనివారలకు సౌకర్యాలు కలుగజేయుటయే యిందుకు కారణం.

శ్రీ పిల్లారిసెట్టి విష్ణురావు అసిస్టెంటు ఇంజనీరు, వారి బృందం చాలా నిపుణతతో పనిచురుకుగా కొనసాగించుచున్నారు. నేటి వరకు 2 లక్షల 91 వేల రూపాయలు ఈ రహదారిపై ఖర్చు అయినట్లు అంచనా వేయబడింది.

భారత ప్రభుత్వ సహాయంతో 18 మైళ్ళ చింతూరు — కూనవరం రహదారి కూడా మొదలుపెట్ట బడింది. తొమ్మిది మైళ్ళ మట్టి రోడ్డు అయి, మెటల్ కూడా సేకరించబడినది.

భద్రాచలం వద్ద గోదావరిపై డాం గాని, బ్రిడ్జిగాని నిర్మించిన యెడల రాజమహేంద్రవరం నుండి భద్రాచలం, మన్యం మీదుగా విజయవాడ, హైదరాబాద్ నగరాలకు చక్కని రహదారి కలిగి వ్యాపారం వృద్ధిపొందగలదని ఆశించబడుతున్నది యీ రహదారి యింకా ఆరు సంవత్సరాల పైగా కాగలదని తెలుస్తున్నది

## ఆంధ్ర సంస్కృతి విశిష్టత

రాజమండ్రి కాలేజీ సభలలో ప్రసంగాలు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 18—స్థానిక గవర్నమెంటు ఆర్ట్సు కళాశాల ఆంధ్ర సాంస్కృతిక సభలు 13, 14, 15 తేదీలలో కళాశాల ఆవరణలో జరిగాయి.

13 వ తేదీ సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. యస్. త్యాగరాజుగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర సంస్కృతిని గురించీ, ఆంధ్ర భాషాభివృద్ధిని గురించీ డాక్టర్ సి. సన్యాసిరాజు, శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, శ్రీ వేరెళ్ల వేణుమాధవ్‌గార్లు ప్రసంగించారు.

రెండవ రోజు సభకు శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పెద్దాడ రామచంద్రరావు, భమిడిపాటి కామేశ్వరరావుగార్లు ప్రసంగించిన పిమ్మట 'మానవుడు' ఏకాంకిక ప్రదర్శించ బడింది.

15 వ తేదీ సభ శ్రీ కె. వి. వి. సుబ్బరాజుగారి అధ్యక్షతన జరిగింది. విద్యార్థుల కర్తవ్యాన్ని గురించీ, మన సంస్కృతి ప్రాశస్త్యాన్ని గురించీ శ్రీయుతులు యం. యస్. ప్రకాశరావు, అంకరాజు శంకరరావు, బి. వి. యస్. శాస్త్రులు(ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపన్యాసకులు) గార్లు మాట్లాడారు.

''పెళ్లి చూపులు'' నాటిక ప్రదర్శించబడింది.

## మన్యప్రాంతంలోని సిబ్బందికి స్పెషల్ అలవెన్సు లివ్వాలని

విజ్ఞప్తి

భద్రాచలం, ఫిబ్రవరి 19—రంపచోడవరం, భద్రాచలం రహదార్ల స్కీములో చింతూరు, మారేడుమిల్లి సెక్షన్‌లలో పనిచేస్తున్న సిబ్బందికి మన్య ప్రాంత అనారోగ్య అలవెన్సులు యిస్తూ, నెల్లిపాక సెక్షన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి యివ్వడంలేదని వున్నతాధికారుల దృష్టికి తెచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ రహదారి ప్రాజెక్టు అలవెన్సును ఈ ప్రాజెక్టులో పనిచేయుచున్న సిబ్బంది యావన్మందికి యిచ్చుట లేదని, దీనిని కూడా ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినట్లు తెలుస్తున్నది.

## ప్రణాళికల నిర్వహణలో యువకుల కర్తవ్యం

మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి హితవు

సాతులూరు, ఫిబ్రవరి 18—గుంటూరు జిల్లా, నాదెండ్ల జాతీయ విస్తరణ సేవా కేంద్ర సహాయంతో ఈ గ్రామ యువజనులందరు ''ఆంధ్ర కేసరి యువజన సమితి'' స్థాపించుకున్నారు.

స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు సమితికి మంగళ తూర్యారావముల మధ్య ప్రారంభోత్సవం చేశారు. సమాజ విస్తరణ కేంద్రం ఆశయాలను పూర్తిగా అవగాహన చేసుకొని సమితిని జయప్రదంగా నడుపుకోవలసినదిగా మంత్రి సలహా ఇచ్చారు.

తదనంతరం గాంధిబొమ్మ వద్ద జరిగిన బహిరంగసభలో వుపన్యసిస్తూ, సమాజ విస్తరణ కేంద్రం ఆశయాలను తెలియజేసి, బ్లాక్ ఆఫీసర్లతో సహకరించి గ్రామాలు అభివృద్ధి చేసుకోవలసిందిగా సలహా నిచ్చారు. ఇందుకొరకు ప్రజలు ముందంజ వేయవలసినదిగా అభ్యర్థించారు.

తదుపరి శ్రీ ఆర్. నరసింహారెడ్డి (బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్)గారు బ్లాక్‌ను స్థాపించిన ఈ కొద్ది కాలంలో గ్రామాలకు బ్లాకువారు చేసిన సహాయం తెలియజేశారు. గ్రామంలో అభివృద్ధి చెందుటకు గ్రామ ప్రజలు విశేషంగా కృషి చేయువలసిందిగా కోరారు.

యువజనులందరు శ్రమదానంకూడా చేశారు.

## హిందీవ్యాప్తికి కృషి

పత్తికొండ ప్రేమీమండలి సమావేశంలో సూచనలు

పత్తికొండ, ఫిబ్రవరి 20—పత్తికొండ తాలూకా హిందీ ప్రేమీమండలి వార్షిక సర్వసభ్య సమావేశం స్థానిక హైస్కూలులో యిటీవల శ్రీ బి. సంజీవరాయుడుగారి అధ్యక్షత క్రింద జరిగింది.

ఆంధ్ర హిందీ ప్రేమీమండలి ఆర్గనైజరు శ్రీ నండూరి శోభనాద్రిఆచార్యులుగారు సమావేశంలో పాల్గొని హిందీ భాషావ్యాప్తిలో హిందీ ప్రేమీ మండలులు నిర్వహించవలసిన గురుతర బాధ్యతలను గురించి చెప్పారు.

శ్రీయుతులు బి. నారాయణరాజు, యమ్. రంగారావుగార్లు హిందీభాషావ్యాప్తికి తీసుకోవలసిన చర్యలను గూర్చి చెప్పారు. జనాబ్ మహమ్మద్ అజామ్ హిందీభాషా వ్యాప్తికై ఉచిత బోధనా తరగతులు ప్రారంభించవలె నన్నారు.

నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు: శ్రీ వనం శంకరశర్మగారు, ఉపాధ్యక్షులు: డాక్టర్ డి. నారాయణరావుగారు; కార్యదర్శులు: శ్రీ గరిమెళ్ల కృష్ణమూర్తిగారు; జనాబ్ మొహమ్మద్ అజామ్ గారు.

గత సంవత్సరం జరిగిన జమా ఖర్చులను, క్రొత్త సంవత్సరమునకు బడ్జెట్టును ఆమోదించారు.

## రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ ముళబాగుల నాగేశ్వరరావుగారి మృతి

కడప, ఫిబ్రవరి 16—కడప పట్టణంలో డిప్యూటీ కలెక్టర్‌గా చాలాకాలం ఉద్యోగం చేసి, 1935 వ సంవత్సరంలో ఉద్యోగం విరమణచేసిన శ్రీ ముళబాగుల నాగేశ్వరరావుగారు నిన్న కడప పట్టణంలో పరమపదించారు. ఈయనవయస్సు 81 సంవత్సరాలు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. కుమారుడు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యం. యస్. మాధవమూర్తిగారు.

## రామాపురం అగ్నిబాధితులకు రెడ్‌క్రాస్‌వారి సహాయం

ఇప్పటికి అయిదు రోజుల క్రిందట సిద్దవటం తాలూకా రామాపురంలో అగ్ని ప్రమాదంవల్ల చాలా నష్టపడిన హరిజనులకు, ఇండియన్ రెడ్ క్రాస్, కడప బ్రాంచి వారు వందరూపాయల ఖరీదు గల బట్టలు పంపిపెట్టారు. ఈ విషయం రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ జి. జగన్నాథరావుగారు తెలియజేశారు. మరియు రామాపురం రెవరెండ్ ఫాదర్ జోసెఫ్, రోమన్ కాథలిక్ మిషన్ వారు కొన్ని మూటల గోధుమలు యిచ్చారు. (మ.ఏ.)

# సంగ్రహ ప్రకటనలు

### టెండరు నోటీసు

**నైజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.**

మా షరతుల ప్రకారం గ్యారంటీగా 6.5% కంటె తక్కువ కాకుండ ఆర్గానిక్ నైట్రోజన్ వున్న 500 టన్నులు తక్కువ కాకుండ వేరుశనగ పిట్టు (ఎక్స్‌పెల్లరు) సుమారు 8,600 టన్నులుకానీ అందులో కొంత భాగం కానీ సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. బోధన్ రైల్వే స్టేషన్‌కు ఎఫ్. ఓ. ఆర్. గా పంపవలెను. దిగువ తెలిపిన ప్రకారం రెడీ డెలివరికీ, ఫార్వర్డు డెలివరికి సప్లయి చేయువలెను.

1—4—58 నుంచి 31—5—58 వరకు 4,500 టన్నులు.

1—10—58 నుండి 30—11—58 వరకు 41,00 టన్నులు.

ఒక్కొక్క ఐటంకు 500 టన్నులు అంతకు హెచ్చు సప్లయికి టెండర్లు పరిశీలింపబడును. సదరు టెండర్లు మాకు 10—3—58 మ. 1 గం. లోపుగా చేరునట్లు పంపవలెను. ప్రతి టెండరుతో ఒక్కొక్క టన్నుకు రు. 5/—ల వంతున ధరావతు సొమ్మును, ''గుడ్ ఫర్ పేమెంట్'' అని సర్టిఫై చేసి ఏ షెడ్యూల్డు బ్యాంకిమీదనైనా చెక్కుగా గాని, పైరేటు ప్రకారం చెల్లించినట్లు మా అక్కౌంట్స్ డిపార్టుమెంటునుంచి పొందిన నగదు రశీదుగాగాని టెండరుతో జతపరిచి పంపవలెను. సప్లయి చేయదలిచిన మూనాపిట్టు శాంపిలు కూడ పంపవలెను.

టెండరు షరతులు సెట్టు 1 కి రు. 1/— వంతున నగదుగా గాని, మణిఆర్డరు ద్వారాగాని చెల్లించి ఈ ఆఫీసునుండి పొందవచ్చును.

ఏ టెండరుగాని, పూర్తిగాగాని, కొంత భాగం గాని ఎట్టి కారణములు తెలుపకుండ అంగీకరించడానికి, నిరాకరించడానికి, మాకు అధికారము కలదు.

పర్చేజింగు డిపార్టుమెంటు,
అబిడ్ రోడ్డు, హైదరాబాద్, దక్కన్.

**కాకినాడ మునిసిపాలిటీ**

1958—59లో దిగువ అయిటములు సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు 15—3—58 సా. 4 గం. వరకు కాకినాడ మునిసిపల్ ఆఫీసులో కమీషనరు గారిచే తీసుకొనబడును.

1. స్టేషనరీ సామానులు.
2. కన్సర్వెన్సీ సరుకులు.
3. ఎడ్లకు మేత.
4. ప్రింటింగ్ పని.
5. ఫర్నిచరు, మునిసిపల్ సెకండరీ స్కూళ్లకు, సైన్స్, సోషల్‌స్టడీస్, లెక్కలు వగైరాల పరికరాలు సప్లయి.

మిగతా వివరములు, టెండరు షెడ్యూళ్లు, నిర్ణీతమైన రుసుము చెల్లించి మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

కమీషనరు, 20—2—58.

**ఆదోని మునిసిపాలిటీ**

1958—59 లో స్టేషనరీ సామానులు, నంబర్ ప్లేట్లు, పశువుల మేత, ఉలవలు, పెట్రోలు, హై స్పీడ్ ఆయిలు, కిరసనాయిలు, ప్రింటింగ్ అండ్ బైండింగ్ పనులు సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. స్టేషనరీ సామానులు, నంబర్ ప్లేట్లు, వులవలు వగైరాలకు సాంపిల్సుతో సహా, ధరావతు సొమ్ముతో టెండర్లు 10—3—58 సా. 4 గం. లోగా మునిసిపల్ ఆఫీసుకు చేరవలెను. పూర్తి వివరములు మునిసిపల్ ఆఫీసు నుండి తెలుసుకోవచ్చును.

(సం.) ఎస్. రామమూర్తి,
కమీషనరు, 17—2—58.

### అమ్మకం నోటీసు

**బళ్లారి మునిసిపాలిటీ**

1958—59 సం.కు మునిసిపల్ లీజులు, కంట్రాక్టులు, బళ్లారి మునిసిపల్ ఆఫీసు వద్ద, 6—3—58 గురువారం ఉ. 11 గంటలకు వేలంలో అమ్మబడును. పాట పెట్టదలచినవారు ఆఫీసు రోజులలో ఉ. 11 గం.లు మొదలు సా. 5 గం.లు వరకు ఆఫీసులో లభించు అమ్మకం అచ్చు షరతులు పొందవచ్చును.

(సం) టి. కె. కన్నన్, కమీషనరు.

### టెండరు-నోటీసు

**నెల్లూరు జిల్లాబోర్డు**

1958—59 సం. నకు నెల్లూరు జిల్లాబోర్డు సెంట్రల్ డ్రగ్ అండ్ మెడికల్ స్టోర్సుకు కావలసిన 1. ఆయుర్వేదమందు ముడిదినుసులు 2. కంటింజెంటు వగైరా వస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండరులు 1958 సం. మార్చినెల 12 వ తేదీ సా. 5 గంటల వరకు నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసులో తీసికొనబడును. టెండర్లు సీల్డు కవరులలో పంపవలయును. సదరు సీల్డు కవరులపై (1) 'మందు దినుసులకు టెండరు'(2) 'కంటింజెంటు వస్తువులకు టెండరు' అని వేరు వేరుగ వ్రాసి నెల్లూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుకు నిర్ణీతమైన తేదీలోపల చేరునట్లు పంపవలయును. టెండరు ఫారములు ప్రతి యొకటికి రు. 5/—(రూపాయలు అయిదు) చెల్లించి దరఖాస్తు పెట్టి నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసు పనిచేయు దినములలో తీసికొనవచ్చును.

ఈ అయిదు రూపాయలు వాపసు చేయబడదు.

స్పెషల్ ఆఫీసరు.

### ప్రకటన

**ప్రొద్దుటూరు మునిసిపాలిటీ**

1920 వ సంవత్సరపు సవరణ కాబడిన మద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీస్ ఆక్టు 78 వ సెక్షను ననుసరించి ప్రొద్దుటూరు పురపాలక సంఘపు 27—1—58 తేదీ గల 34 తీర్మానమునందు 1—4—58 తేదీతో ఆరంభమగు అర్థ సంవత్సరము నుండి దీపముల పన్ను సంవత్సరమునకు 2% ఎక్కువ చేయునట్లు తీర్మానించబడినది.

పై వివరించిన దీపముల పన్ను హెచ్చింపుకు ఎలాటి ఆక్షేపణ యున్నయెడల ఈ ప్రకటన గావించిన తేదీనుండి 30 రోజులలోగా తెలుపుకొనవలెను.

(సం) బి. షేక్ షరీఫ్, కమీషనరు,

### వేలం నోటీసు

**హొస్పూరు పంచాయతీ**

1958 సం. రం మార్చినెల 1 వ తేదీ సా. 4 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద 1958—59 సం. నకు మార్కెటు రుసుము వసూలు చేసుకొను హక్కు, బస్‌స్టాండింగులో కాఫీ హొటలు, కిళ్లీ షాపు పెట్టుకొను హక్కు మొదలగునవి బహిరంగముగా యీ క్రింద సంతకము చేసినవారిచే వేలము వేయబడును. పాట షరతులు యితర వివరములు ఆ ఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) వి. ప్రభాకర్, బి.ఎ., బి.యల్.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.




కుటుంబమంతా వాడుకొనదగిన సబ్బు

మార్గో సబ్బును క్రమం తప్పకుండా వాడడంవల్ల చర్మం మృదువుగాను, సాఫీగాను కాంతిమీనుటూ కేలుతుంది. మార్గో సబ్బు నురుగు బాగా వస్తుంది, కేవలం అది చర్మ రంధ్రాలలోనికి పోయి, బాగా పరిశుభ్రపరుస్తుంది. ఘాటుగా వుండని మెత్తాటైన వాసనతో కుటుంబం మొత్తానికి వాడుకొనదగిన సబ్బు. పిల్లలకు లేత చర్మానికి కూడా హాని లేకూర్చదు. వాతావరణం పొడిగా వున్న వుడుకూడా ఇది హాయి నిస్తుంది.

మార్గో సబ్బు

పరిశుభ్రం చేయబడిన వేప నూనెతో తయారుచేయబడింది

కలకత్తా కెమికల్ కం. లి. కలకత్తా 29

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

టుడర్ అగ్గిపెట్టెలు

తయారు చేసినవారు: గవర్నమెంట్ మాచ్‌వర్క్స్, పెరంబూర్, మద్రాసు

మద్రాసు, వాణిజ్య పరిశ్రమశాఖలో ఒకభాగము.

మద్రాసు సిటీ, ఆంధ్రప్రదేశ్‌కు సోల్ సెల్లింగు ఏజంట్లు: నేషనల్ ప్రాడక్ట్సు సిండికేట్, 292, టి.హెచ్. రోడ్డు, మద్రాసు—21. ఫోన్: 3189.

మిక్కిలి ఆదాయకరం!

కుటుంబం మొత్తానికి ఒకే ఒక టాల్క్ పౌడర్

ప్రొటెక్స్

సర్వోపయోగమైన టాయిలెట్ పౌడర్

అందమైన పళి అయ్యంట్ సైజులో దొరుకును!

మీ పొలాలలో ఎక్కువపంటలు పండించండి

నానాటికీ పెరిగే దేశావసరాలకుగాను మరొక 15.5 మిలియన్ టన్నుల ఆహారధాన్యాలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో మనం తప్పని సరిగా పండించాలి.

ఎరువులు అధికంగా వినియోగించి, మంచి రకం విత్తులు నాటి, ఆధునిక పద్ధతులతో భూసారం రక్షించుకొంటూ పెద్ద ఎత్తున సాగు చేయడం వలననే ఈ అధికోత్పత్తి సాధ్యమవుతుంది.

ప్రణాళిక

పురోగతి

సంపదలకూ, సర్వతోముఖాభివృద్ధికీ—

DA 57/297



"నేడు జబ్బువారికి, జబ్బునుండి కోలుకొంటున్న వారికీ హార్లిక్సు అవసరం"

నేడు హార్లిక్స్ దొరుకుట ఎంతో కష్టంగా వుంది కాబట్టి మీకు తప్పనిసరైతేనే దయ చేసి హార్లిక్స్‌ను కొనండి. గుర్తుంచుకోండి, మీకంటె ముఖ్యంగా హార్లిక్సు కావలసినవారు అనేకమంది వున్నారు. వారే జబ్బువారు, జబ్బునుండి కోలుకొంటున్నవారు. హార్లిక్సు వారికి అదనపు పోషణ, పుష్టిని యిచ్చి త్వరగా కోలుకొనుటకు తోడ్పడు ఆహారము.

జబ్బుగా వున్నప్పుడు హార్లిక్సును సేవించమని డాక్టర్లు సిఫారసు చేస్తారు. ఏమంటే అది రోగి జీర్ణకోశానికి శ్రమ లేకుండా జీర్ణమై కావలసినంత పుష్టి, పోషణను చేకూర్చును.

అలాంటప్పుడు యింత ముఖ్యమైన హార్లిక్సు యింత తక్కువగా ఎందు చేత లభిస్తోంది? ఏలనన భారతదేశం హార్లిక్సును పైదేశంనుండి దిగుమతి చేసి, దాని ధరను విదేశ నాణాలలో చెల్లించాలి... కాని ప్రస్తుతం మన విదేశ నాణాల నిల్వలు అంత ఎక్కువగా లేవు. ఉన్నవి మన రెండవ పంచవర్ష ప్రణాళికకు కావలసిన విదేశ వస్తువులకు, సాంకేతిక సహాయానికి ముఖ్యంగా ఖర్చవుతున్నాయి.

అయినప్పటికీ చాలా కొద్దిపాటి హార్లిక్సును ప్రభుత్వం దిగుమతి చేయనిస్తోంది. ఏలనన అది ఎంతో మందికి అతి ముఖ్యమైన ఆహారమని తెలుసును. ఉన్న కొద్దిపాటి హార్లిక్సు ముఖ్యంగా కావలసినవారికి లభించేలా అతి జాగ్రత్తగా సరఫరా చేయబడుతోంది.

హార్లిక్ లిమిటెడ్

HL 1733



హింద్ సైకిల్. ఆర్డరులో రు. 40/- పంపిన తరువాత 10 నెలల వరకు నెలకు రు. 11/- చొప్పున చెల్లించి ఒక హింద్ సైకిల్ కొనండి. సమీపమున గల రైల్వే స్టేషన్ పేరు వ్రాస్తూ ఇంగ్లీషులో ఆర్డరు పంపండి.

BOMBAY MERCANTILE CO., 'C' Bombay-23.



DON'T USE MAKE-UPS THAT DRY YOUR SKIN...

USE PAN-STIK* MAKE-UP

So good for your skin, so quick and easy to use and so gorgeous for your appearance. Just a few light strokes to forehead, nose, chin and cheeks, a quick easy fingertip blending and—presto!—your complexion is flawless, satin-smooth and ever so inviting.

MAX FACTOR HOLLYWOOD



*PAN-STIK (trademark) means Max Factor Hollywood cream type make up

SARITA MONTIEL In RKO'S "RUN OF THE ARROW"

సుప్రసిద్ధ కాస్మెటిక్ అండ్ జనరల్ స్టోర్సన్నిటిలో దొరకును.

SOLE AGENTS IN INDIA: ORIENT COSMETICS PRIVATE LTD; MADRAS, BOMBAY, CALCUTTA.

Aiyars : PS 71


## భౌరా గనులలో వరదలు

### 23 మంది కార్మికులు మునిగిపోయినట్టు వార్తలు

ఝరియా, ఫిబ్రవరి 22—సెంట్రల్ భౌరా బొగ్గు గనుల నుంచి నీటిని తోడివేయడం చురుకుగా సాగుతున్నది. నిన్న 23 మంది గని కార్మికులు ఈ నీటిలో మునిగిపోయినట్టు తెలుస్తున్నది. ఈ గనుల నుంచి గంటకు నాలుగు లక్షల గ్యాలన్ల నీరు తోడివేయబడుతున్నది.

నిన్న ఈ గనులను చూచిన యూనియన్ మంత్రి శ్రీ నందా పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, కార్మికుల భౌతికదేహాలు పైకి తీయడానికి కనీసం పక్షం రోజులు కావలసి వస్తుందన్నాడు. ఈ దుర్ఘటన జరిగినందుకు కారణాలేమిటా అని అని దర్యాప్తు జరుగుతున్నదని, కాని దురదృష్టమే కారణమని తను వ్యక్తిగతంగా భావిస్తున్నానని అన్నాడు. ఆయన నిన్న గనుల యజమానితోను, స్థానికాధికారులతోను సంప్రతింపులు జరిపారు.

ఈ గనులలో పని పూర్తిగా జరుగుగలదనే ఆశ లేనందున 250 మంది కార్మికులు తీసివేయబడుతారని, ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు 150 రూపాయలు, అదనంగా చట్టబద్ధంగా ఇవ్వగల నష్టపరిహారం కూడా ఇవ్వబడుతుందని అన్నాడు.

అంతకు ముందు శ్రీ నందా ఇటీవల ప్రమాదం జరిగిన చినకూరి గనులను చూచి వచ్చాడు. ఈ ప్రమాదంలో మరణించినవారి తలిదండ్రులు, భార్యా పిల్లలు చాల దయనీయ స్థితిలో వున్నారని అన్నాడు.

బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ కృష్ణ సిన్హా చినకూరి గనులలో జరిగిన దుర్ఘటనకు సంతాపం తెలుపుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రికి తంతి పంపాడు. ధన్‌బాద్ డిప్యూటీ కమిషనర్‌కు కూడా మరొక సంతాప సందేశం పంపాడు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబసు, ఇతర వామపక్ష నాయకులు నిన్న చినకూరికి వెళ్లివచ్చారు.

కష్టనిష్ఠురాలపాలయిన కార్మికుల కుటుంబాల సహాయంకోసం అమెరికా గని కార్మికుల సంఘం 9,500 రూపాయల చెక్కును ఇండియన్ నేషనల్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ మైకేల్ జాన్‌కు అందజేయబడుతుందని ఇండియాలో అమెరికా రాయబారి కార్యాలయం కార్మిక వ్యవహార నిపుణుడు శ్రీ డేవిడ్ బర్గస్ తెలిపాడు.

ఇండియాలో అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ అసన్‌సోల్, ధన్‌బాద్ గని ప్రమాదాల పట్ల విచారం ప్రకటిస్తూ భారత ప్రధానికి తంతి పంపాడు.

## అస్సాంలో కొత్తమంత్రి

### ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్

షిల్లాంగ్, ఫిబ్రవరి 23—అస్సాం ప్రభుత్వంలో ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు మంత్రి పదవీ ప్రమాణాన్ని స్వీకరించారు. వీరితో మంత్రివర్గం సంఖ్య తొమ్మిదింటికి పెరిగింది. 1938 లో కాంగ్రెసు మిశ్రమ మంత్రివర్గం ఏర్పడినప్పుడు శ్రీ అహమ్మద్ ఆర్థికమంత్రిగా పని చేశారు. గత సంవత్సరం మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరైన భారత ప్రతినిధివర్గంలో ఆయన సభ్యుడు.

మాస్కో—ఢిల్లీ విమాన సర్వీసు త్వరలోనే ప్రారంభం కాగల అవకాశం కలదని ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ వైస్-చెయిర్మన్ బి. ఆర్. పటేల్ బొంబాయిలో చెప్పారు.

# అన్ని బొగ్గు గనులలో పూర్తిరక్షణకు ఏర్పాట్లు

## కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 23—

కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిచ్చట మాట్లాడుతూ గనులలో సురక్షితమైన ఏర్పాట్లు చేయించడానికి తగిన ప్రతిపాదనలు తదితర సన్నాహాలు మూడు నెలలలో రూపొందగలవని, వానిని అమలు జరిపించడానికిగాను త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయగలదని అన్నారు.

అసన్‌సోల్ బొగ్గు గనిలో జరిగిన దారుణమైన ప్రమాదాన్ని గురించి శ్రీ నందా మాట్లాడుతూ, గనులలో పనిచేసే వారి రక్షణకు సంబంధించిన సమస్యను నిరంతరం తన మనస్సులో వుండగలవని, మానవ సాధ్యమైన చర్యలన్నింటినీ తీసుకొనేవరకు ఈ విషయానికే తాను నిరంతరం శ్రద్ధ చూపగలనని కూడా కార్మిక మంత్రి అన్నారు.

ఝరియాకు సమీపంలోని భాగాలో జరిగిన భారతజాతీయ గనుల కార్మికుల ఫెడరేషన్ వార్షిక సమావేశంలో కార్మిక మంత్రి ప్రసంగిస్తూ, గనులలో పని సమస్యల పరిశీలనకు సంబంధించిన కమిటీలు చాలా చోట్ల లేవని, ఒకవేళ వున్నా అవి పనిచేయడం లేదని కూడా శ్రీ నందా అన్నారు. కార్మికుల, యజమానుల, గనుల మేనేజర్ల వంటి నిపుణుల సంఘాలను, వెంటనే తమ ప్రతినిధులను కొందరిని ఒక సమావేశంలో ఏర్పాటుకుగాను సాధ్య సంఘంగా పని చేయడానికి పంపించాలని, కార్మికుల, యజమానుల, నిపుణుల ప్రతినిధులు పాల్గొనగలరని అన్నారు.:—

అయన ఇంకా యిలా అన్నారు:

"ఈ సమావేశానికి ఆహ్వానించబడుతున్న వారందరూ, ముందుగా తమకు సంబంధించిన సమస్యలను, ఆచరణయోగ్యమైనది, ఆ తరువాత సభలో చర్చకు రాగలవానిని చర్చించగలరన్నారు. ఆ తరువాత ఉమ్మడిగా చర్చలు, పరిశీలనలు జరిగి వాని నుంచి రూపొందగల సూచనలను వెంటనే బొగ్గుకు సంబంధించిన పారిశ్రామిక సంఘం పరిశీలనకు పెట్టగలమన్నారు. ఈ వ్యవహారం యావత్తు మూడు నెలలో పూర్తి కాగలదని కూడా స్పష్టం చేశారు.

గనులలో పలి భాగాలకు సంబంధించిన కమిటీలను గురించి కార్మిక మంత్రి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:—

"నేటి పరిస్థితులను బట్టి ఈ విషయాలన్నింటిని నేను ఆలోచిస్తున్నాను. ఈ కమిటీలు కనక చురుకుగా పనిచేస్తూ వున్నట్టయితే గనులలో రక్షణ ఏర్పాట్లు కొన్ని జరిగేవి. లేదా కార్మికుల సహకారంతో గనులలో భద్రతకు కొన్ని ఏర్పాట్లు జరిగి వుండేవి. ఇవి, ఇలాంటి మరి కొన్ని భావాలు వెంటనే పరిశీలనకు, ఆచరణకు రాగలవు."

"గనులలో పనిచేసే వారికి, వారిపైన ఆధారపడివున్న వారికి ప్రస్తుతానికి నేనొక వాగ్దానం చేయగలను. వారి భద్రతను గురించి నేను నిరంతరం ఆలోచిస్తూ వుంటాను. మానవ సాధ్యమైన చర్యలన్నీ తీసుకునే వరకు, వీరిని గురించే ఆలోచిస్తూవుంటాను. ఈ మధ్యనే చినకూరి, భౌరాగనులలో సంభవించిన ప్రమాదాలను, అందులో చిక్కుకున్న వారి భార్యలను, పిల్లలను, ముసలి తలిదండ్రులను నేను చూచాను. వారి దీనవదనాలు నన్నింకా వెన్నాడుతున్నాయి. వానిని నేనెన్నటికీ మర్చిపోలేను."

అంకెలనుబట్టి చూస్తే, ఏ దేశంతో పోల్చిచూచినా ఇండియా గనులలో ప్రమాదాల వల్ల మరణిస్తున్న వారి సంఖ్య చాలా తక్కువగా వుందని తెలియవస్తున్న దన్నారు. దేశంలోని అన్ని గనులలో సంభవించిన ప్రమాదాలవల్ల మరణించిన వారందరికంటే ఇండియాలోని ఒక పెద్ద నగరంలో మోటారు ప్రమాదాలవల్ల హెచ్చుమంది మరణించారన్నారు. యిలా పోల్చి చూచుకున్నందువల్ల లాభం లేదని, ఇప్పటికి అందుబాటులో వున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకున్నప్పుడు, పెక్కు రకాల ప్రమాదాలను నివారించడానికి అవకాశం కలదనే అభిప్రాయం తనకు కలుగుతున్న దన్నారు. ఇందుకు సంబంధించిన విషయాలు ప్రస్తుతం కోర్టు దర్యాప్తులో వున్నందున, ఇంతకుమించి తానిప్పుడేమీ చెప్పడానికి వీలుపడదన్నారు. ఒక కమిషన్‌ను నియమించి ఆయా విషయాలను పరిశీలింపజేయడం సముచితమేకాని, అందుకు కొంత వ్యవధి పడుతుందని, ఈలోగా తగిన చర్యలు తీసుకొనడం కూడా అవసరం కాగలదని వివరించారు.

## నిరుపయోగంగా వున్న గనినుంచి మంటలు

అసన్‌సోల్, ఫిబ్రవరి 23—అసన్‌సోల్‌కు తూర్పున 12 మైళ్ల దూరంలో వున్న బ్యాంకిష్ మూలియాలో నిరుపయోగంగా వదలివేయబడిన బొగ్గు గనినుంచి నేటి ఉదయం మంటలు ప్రజ్వరిల్లాయి.

ఆ సమీపంలోని బొగ్గుగనులలో పనిచేస్తున్న దాదాపు 1000 మంది బొగ్గుగని కార్మికులను గనులనుంచి బయటికి తీసుకొనివచ్చారు. ప్రాణనష్టం సంభవించినట్టు వార్తలు యింతవరకు రాలేదు.

నెలకు 18,000 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసే ఈ ప్రాంతపు గనులలో బొగ్గుతీయడాన్ని తిరిగి ఉత్తరువులు జారీచేసేవరకు నిలిపివేశారు.

ఈ బొగ్గుగని బెంగాల్ కోల్ కంపెనీకి చెంది వున్నది. ఈ కంపెనీకి చెందిన మరొక గని యిక్కడ పది మైళ్ల దూరంలోని చినాకురిలో వుంది. అది బుధవారం రాత్రి ప్రేలిపోయింది.

మూడవ నెంబరు గదిలో సీలింగ్‌లో పగులు కారణంగా మంటలు బయలుదేరాయట. సీలింగ్‌లోని పగులుద్వారా గాలి లోపలికి ప్రవేశించడంతో గనిలోని బొగ్గు వాయువు, బొగ్గు నుసి భగ్గున మండినదట. అయితే సీలింగ్‌లో పగులు ఎలా ఏర్పడిందీ తెలియడం లేదు.

చినాకురి బొగ్గుగనిలో సీలింగ్ వేయడం నేటితో పూర్తి అయింది. గనినుంచి సెగరానందున, మంటలు ఆగిపోయినట్టుగా భావిస్తున్నారు.

బెంగాల్ కోల్ కంపెనీ చెయిర్మన్ శ్రీ డి. ఎఫ్. మాక్మిలన్ నేటి రాత్రి కలకత్తానుంచి ఒక ప్రకటనచేస్తూ చినాకురి బొగ్గు గనిలో

## బొంబాయిలో జిన్నా సేకరించిన నిధి

### ముస్లిం విద్యార్థుల సహాయంకోసం వినియోగం

బొంబాయి, ఫిబ్రవరి 23—జనాబ్ ఎం. ఎ. జిన్నా 1939 లో ముస్లింలీగ్ ప్రచారం కోసం పత్రికను స్థాపించడానికి బొంబాయిలో సేకరించిన నిధులు బొంబాయి సిటీసివిల్ కోర్టు జడ్జి శ్రీ కె. ఎం. వకీలు మంజూరు చేసిన పథకం ప్రకారం పేద ముస్లిం బాలబాలికల చదువుకోసం వినియోగించబడుతాయి.

1939 లో ముస్లింలీగ్ అధ్యక్షుడుగా వున్న జనాబ్ జిన్నా ముస్లింలీగ్ అభిప్రాయాలను ప్రచారం చేయుడంకోసం బొంబాయిలో "బొంబాయి ప్రావిన్షియల్ ముస్లింలీగ్ ప్రెస్", "ప్రాపగాండ ఫండ్" అనే పేరుతో రెండు సంస్థలు నెలకొల్పడానికి బొంబాయి, గుజరాత్, కథియవాడ్ ముస్లిములనుంచి 2,20,000 రూపాయలు సేకరించి ఒక ట్రస్టును నెలకొల్పాడు. కాని 1956మార్చి నెలలో ట్రస్ట్ నిర్వాహకులు ఈ నిధి ఉద్దేశం విఫలమైందని కనుక, ఈ మొత్తం పత్రిక పెట్టడానికి తగినంతలేదు కనుక, ఇంతకూ లోగడ అనుకున్న ప్రకారం పత్రిక స్థాపించడం సాంధ్యనీయం కాదు గనుక బీద ముస్లిం బాలబాలికల విద్యా సహాయంకోసం నియోగించడానికి అవకాశ మివ్వాలంటూ సిటీ సివిల్ కోర్టులో దావా వేశారు.

జడ్జి దీనికి ఆమోదించి తొమ్మండుగురు ట్రస్టీలను నియమించాడు.

# కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులో శ్రీ నెహ్రూ స్థానే శ్రీమతి ఇందిరా గాంధి

(మన విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యత్వం నుంచి ప్రధాని శ్రీ నెహ్రూ స్వచ్ఛందంగా తప్పుకున్నారు. ఆయనస్థానే శ్రీమతి ఇందిరా గాంధిని పార్లమెంటరీ బోర్డు సభ్యురాలుగా నియమించారు.

ఆరుగురు సభ్యులతో వున్న కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులో అధ్యక్షుడు శ్రీ ధేబర్ కాక మిగిలిన సభ్యుల పేర్లు యివి:

పండిట్ గోవిందవల్లభ పంత్, శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీమతి ఇందిరాగాంధి.

మౌలానా ఆజాద్ అస్తమయంతో ఏర్పడిన ఖాళీకి మరొక ముస్లిం నాయకుని నియామకం త్వరలోనే జరుగుతుందట.

ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటరీ బోర్డు సభ్యులు కానప్పటికీ, ఆయనను బోర్డు సమావేశాలన్నింటికి ఆహ్వానిస్తూ వుంటారట.

ప్రధాని నెహ్రూ వర్కింగ్ కమిటీ సభ్యులుగా వుంటున్నారు కూడా.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీలోను, పార్లమెంటరీ బోర్డులోను మంత్రుల ప్రాతినిధ్యం హెచ్చుగా వుంటున్నదనే విమర్శలకు సమాధానంగా ప్రధాని నెహ్రూ ఈ నిర్ణయానికి వచ్చినట్టు కాంగ్రెసులోని అభిజ్ఞవర్గాల వారు భావిస్తున్నారు. అయితే, పార్లమెంటరీ బోర్డు తుది నిర్ణయాలు చేయుడమనేది సామాన్యంగా జరుగదు కనుక, అన్ని విషయాలకు బాధ్యత వర్కింగ్ కమిటీది కాగలదు కనుక, ప్రధాని శ్రీ నెహ్రూకు పార్లమెంటరీ బోర్డులో సభ్యత్వం లేనందువల్ల వచ్చే తేడా ఏమీలేదని కూడా చెబుతున్నారు.

ఇందుకుసంబంధించిన ఈ పరిణామాలు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేటి ఉదయం యిక్కడ సమావేశమైనప్పుడు తెలియవచ్చాయి.

ఈ సందర్భంలోనే పి. టి. ఐ. విలేకరి కింది విధంగా వ్రాస్తున్నాడు.

పార్లమెంటరీ బోర్డులో కొత్త సభ్యురాలుగా శ్రీమతి ఇందిరగాంధి నియామకం జరిగింది.

ప్రధాని శ్రీ నెహ్రూ గత ఏడు సంవత్సరాలుగా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సభ్యులుగా వుంటున్నారు.

హోం మంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ కూడా పార్లమెంటరీ బోర్డునుంచి తప్పుకోవాలనే వాంఛను వ్యక్తంచేశారట కాని, ఇంకా సభ్యులుగా వుండాలని కాంగ్రెసు హైకమాండ్ వారు ఆయనకు నచ్చచెప్పారట.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేటి ఉదయం రెండు గంటలసేపు సమావేశమైనప్పుడు గౌహతి కాంగ్రెసు మహాసభలో చేసిన తీర్మానాలను, ముఖ్యంగా భూ సంస్కరణలకు, ఆహార సమస్య, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన వానిని అమలు జరిపించడానికి తీసుకొనదగు చర్యలను గురించి అనుమగ్రంగా చర్చలు జరిపింది. ఈ తీర్మానాల ప్రచారానికి ఏర్పాట్లు జరగాలని భావించింది.

వచ్చే కాంగ్రెసు మహాసభ కేరళలోను లేదా ఒరిస్సాలోను జరపాలని కమిటీ వారు నిర్ణయించారు. ఎక్కడ జరపాలనే నిర్ణయాన్ని మరొక సమావేశానికి వాయిదా వేశారు.

స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వేలకొలది స్వాతంత్ర్య వీరులను, అప్పటికి ప్రభుత్వం చేసిన ఆరోపణలు, చార్జీలనుంచి విముక్తులైనట్టుగా సర్టిఫికేట్లు యివ్వాలని గౌహతి కాంగ్రెసులో సేఠ్ గోవిందదాస్ తెచ్చిన తీర్మానాన్ని కూడా వర్కింగు కమిటీ నేడు పరిశీలించింది. దేశంలో వచ్చిన మార్పులదృష్ట్యా ఈ తీర్మానంలో వున్న సూచనలకు బలం లేదని, అయితే, కావాలంటే రాష్ట్ర కమిటీలు ఈ విషయాన్ని పరిశీలించా అన్నారు.

కాంగ్రెసు నియమావళి ప్రకారం ఏ. ఐ.సి.సి. సభ్యులలో పది వంతుల మందిని, తగినంతగా ప్రాతినిధ్యంవహించని వర్గాలనుంచిలేదా కాంగ్రెసు ఆశయాలు, లక్ష్యాలు వంటి వానిని కలిగివున్న ఇతర సంస్థలనుంచి కో—ఆప్టు చేసుకోవలసి వుంటుంది. ఇందుకుగాను రాష్ట్ర కమిటీల నుంచి పేర్లను ఆహ్వానించడానికి, ఏప్రిల్ సమావేశంలో ఆ పేర్ల జాబితాను సిద్ధ పరచడానికి కమిటీ వారు నిర్ణయించారు.

ఈ ఏడాది రెండు దఫాలు ఏ. ఐ. సి. సి. సమావేశాలు జరుగుతాయట. ఒకటి మే నెలలోను, రెండవది అక్టోబర్ నెలలోను జరుగుతుంది. ఇవి ఎక్కడ జరగవలసిందీ, వర్కింగు కమిటీవారు ఆ తరువాత నిర్ణయిస్తారు.

నేటి వర్కింగు కమిటీ సమావేశంలో శ్రీయుతులు నెహ్రూ, పంత్, జగజీవనరాం, ప్రతాప్ సింగు కైరాన్, సేఠ్ గోవిందదాస్, కందూభాయ్ దేశాయ్, కామరాజనాడార్, మాధవనాయర్ గార్లు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానాలమీద శ్రీ బి. ఆర్. మెహతా, శ్రీ ఎం. యల్. వర్మ, డాక్టర్ సంపూర్ణానంద్, శ్రీ కృష్ణమీనన్ గార్లు పాల్గొన్నారు.

## కేంద్ర సాహిత్య అకాడెమీ

### 8 మంది కొత్త సభ్యులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—సాహిత్య అకాడెమీ జనరల్ కౌన్సిల్ నేడిచ్చట ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షతను సమావేశమై, అకాడెమీ అధ్యక్షులుగా శ్రీ నెహ్రూను తిరిగి ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాధాకృష్ణన్ ఎన్నికైనారు.

సాహిత్య రంగంలో ప్రసిద్ధులైన కింది ఎనిమిది మందిని కొత్త సభ్యులుగా జనరల్ కౌన్సిల్ ఎన్నుకున్నారు కూడా.

డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, శ్రీ పి. రాజగోపాలాచారి, డాక్టర్ జకీర్‌హుసేన్, శ్రీ మైథిలీశరణ్‌గుప్త, సర్దార్ కె. ఎం. పణిక్కర్, శ్రీ శ్రీ మామావారేర్కర్, శ్రీ మస్తి వెంకటేశయ్యర్, డాక్టర్ ముల్కరాజ్ ఆనంద్.

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అస్తమయానికి సంతాపం ప్రకటిస్తూ ఈ సమావేశంలో క్రింది తీర్మానం ఆమోదించబడింది:

"సాహిత్య అకాడెమీ వారు, తమ ప్రముఖ సభ్యులైన మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అస్తమయానికి తమ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నారు. మహా పండితుడు, ఉత్తమ దేశభక్తుడు అయిన ఆయన విద్యామంత్రిగా వుండి ఈ సాహిత్య అకాడెమీని నెలకొల్పారు. చివరకు ఆయన దీని కార్యక్రమాలతో సన్నిహితమైన సంబంధాలను కలిగించుకున్నారు. విచారంలో మునిగివున్న ఆయనకుటుంబం వారికి సాహిత్య అకాడెమీ వారు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

ప్రముఖ రచయితలకు అకాడెమీ అధ్యక్షుడుగా శ్రీ నెహ్రూ నేడు బహుమతులు పంచిపెట్టడానికి ఏర్పాటుచేసిన సభను, మౌలానా ఆజాద్ అస్తమయం కారణంగా రద్దుచేశారు. రేపు ఉదయం పదిగంటలకు విదేశాంగ శాఖలో అనధికార రీత్యా జరుగనున్న సమావేశంలో ఈ బహుమతుల ప్రదానం జరుగుతుంది.

## పోలీసు స్టేషన్‌పై గుంపు దాడి

### నిర్బంధంలో వున్న వ్యక్తి మరణించిన సందర్భంలో

మద్రాసు, ఫిబ్రవరి 22—ఫిబ్రవరి 20 వ తేదీ రాత్రి 9—45 గంటలకు చోరీ దర్యాప్తు సందర్భంగా మద్రాసులోని కోడంబాకంలో పోలీసులు ఆరుముగం అనే వానిని అరెస్టు చేసి సంజాయిషీ నిమిత్తం లాకప్‌లో వుంచగా మూర్ఛ ప్రారంభమై మరణించడంతో పోలీసులే అతనిని చంపివుండాలని అపోహపడి సుమారు 1,000 మంది కోడంబాకం పోలీస్ స్టేషన్‌పై నేటి సాయంకాలం దాడి జరిపి, రాళ్లు, కర్రలు 15 నిముషాలపాటు ప్రయోగించారు.

14 మంది పోలీసులకు, ఒక సబిన్‌స్పెక్టర్‌కు గాయాలు తగిలాయి. ప్రధాన పోలీసు దళం వచ్చిన పిదప వీరు చెదిరిపోయారు.

గాయపడిన పోలీసులు రాయపేట ఆసుపత్రిలో చికిత్స పొందారు.

## విపణి వీథి

### సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 24—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 71-8-0 |
| పాట్లా బంగారం | 113-3-0 |
| మూసా బంగారం | 111-10-0 |
| వెండి 100 తులాలు | 195-8-0 |
| వెండి తులం 1-కి | 2-0-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 145-0-0

మొత్తం వెల రెడీ బేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

| | |
|---|---|
| 3% ఎస్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోసహా) | 295·00 |
| ఆముదం 500 తిరుపత్తూరు | 315·00 |
| సేలం "తామరహంస" (37½) | 27·00 |
| కొబ్బరినూనె 37½ పౌండ్ | |
| ఎం. ఎస్. బ్రేండ్ | 37·75 |
| రాజా బ్రేండ్ | 37 25 |
| ఆరోన్స్ బ్రేండ్ | 37·00 |

పంచదార

(సేల్స్‌టాక్స్, అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 108·00 |
| కాన్పూర్ | రు. 107·25 |
| సామరకోట | రు. 107·00 |

1958 ఫిబ్రవరి 25, మంగళవారం

హేమలంబనామ సంవత్సర

ఫాల్గుణ శుద్ధ షష్ఠి

షష్ఠి ప॥ 12—6 గంటలవరకు

భరణి ప॥ 3-33 గంటలవరకు

వర్జ్యం: తె॥ 4-42 గంటలనుంచి

## "ప్రజలు తలుచుకుంటే పొదుపు ఉద్యమం ఫలప్రదం కాగలదు"

శ్రీకాకుళం, ఫిబ్రవరి 20—"మాటలు చెప్పే రోజులు పోయాయి. పనిచేసి చూపించే రోజు లివి. పూర్వం రామభక్తుడయిన హనుమంతుడు లంకకు వెళ్లి సీతను చూడగలనా లేదా అనుకొన్నాడు. తన శక్తిని తాను సరిగా తెలుసుకోలేకపోయాడు. ప్రతి వ్యక్తి ఒక హనుమంతుడు. తనలో నిబిడీకృతమైన శక్తిని ప్రదర్శిస్తే నేషనల్ సేవింగ్స్ ఉద్యమం జయప్రదం కాగలదు" అని యిటీవల శ్రీకాకుళం మునిసిపల్ హైస్కూల్‌లో జరిగిన నేషనల్ సేవింగ్స్ పక్షోత్సవపు ఉత్సవాల మొదటి సభకు అధ్యక్షత వహించిన కలెక్టర్ పి. ఎ. శ్రీ ఎస్. సుందరేశన్ గారు ప్రబోధించారు.

శ్రీయుతులు ఆర్. ఎల్. నరసింహం (మాజీ స్పీకర్), వి. నరసింహం ("హెడ్‌మాస్టర్") గార్లు కూడా మాట్లాడారు.

ఉదయం నేషనల్ సేవింగ్స్ ఉద్యమాన్ని విశదీకరించే ప్లకార్డులతో సుమారు 2,000 మంది పిల్లలు వూరేగింపు తహసీల్దార్ శ్రీ రాజగోపాలరావు గారి ఆధ్వర్యాన బయలుదేరింది.

ఇటువంటి సభలు జిల్లాలో అన్ని ప్రాంతాలలో జరుపుటకు సన్నాహాలు చేయబడినవి.

కలెక్టర్ శ్రీ వి. సుందరేశన్ పమరవిల్లి పరిసర గ్రామాలు తిరిగి దేశం పురోగమించాలంటే—రైతులంతా నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు కొనాలని విజ్ఞప్తి చేశారు.

కార్తికేయా పంపులు

వ్యవసాయ భూముల ఇరిగేషన్‌కు ఆదర్శమైన పంపు




* శ్రేష్ఠమైన బాల్ బేరింగులతో అమర్చబడినవి.
* ఇబ్బంది పెట్టకుండా పనిచేయును.
* దీర్ఘకాలం మనును.
* పోడిమి గలవి.

2" నుంచి 6" వరకు దొరకును.

కార్తికేయా ఫౌండ్రీ, ... 207, కోయంబత్తూరు.




104,600,000,000 కప్పులకుపైగా భారతీయ టీ 1956లో ప్రపంచం మొత్తంలో సేవించబడింది.




ITB 110


Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 47
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: బుధవారం
26-2-1958

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

801284

## కోతుల ఎగుమతిపై నిషేధం

బొంబాయి, ఫిబ్రవరి 24—ఆరు పౌనులలోపు బరువుగల కోతుల ఎగుమతిని వెంటనే నిషేధించడానికి భారతప్రభుత్వం నిశ్చయించినట్టు ఎగుమతుల జాయింట్ చీఫ్ కంట్రోలర్ నేడొక ప్రకటన చేశాడు. ఆరు పౌనులకన్న హెచ్చు బరువున్న కోతులుమాత్రమే వైద్యశాస్త్ర పరిశోధనల నిమిత్తం, మందుల తయారీ నిమిత్తం ఎగుమతి చేయబడుతాయని ఈ ప్రకటనలో వివరించబడింది.

# బొగ్గుగనుల ప్రమాదాల విచారణకై కోర్టుల ఏర్పాటు

## బాధ్యతలను నిర్ణయించాలని కూడా ఇండియా ప్రభుత్వం ఆదేశం

### రక్షణ చర్యలను గురించి యజమానుల, కార్మికుల ప్రతినిధులతో సమష్టి చర్చలు

#### లోక సభలో మంత్రి శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—

అసన్‌సోల్ సమీపంలోని చినకురి, సెంట్రల్ భౌరా బొగ్గుగనులలో ఇటీవల సంభవించిన ప్రమాదాన్ని గురించి విచారించడానికి వెంటనే రెండు కోర్టులను ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని, ప్లానింగ్, కార్మికశాఖల మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా నేడు లోకసభలో ప్రకటించారు.

ఈ ప్రమాదాలకు బాధ్యులెవరో కూడా నిర్ణయించవలెనని ఈ న్యాయస్థానాలను ప్రభుత్వం కోరనున్నది.

చినకురి ప్రమాదం గురించి విచారణ జరిపే న్యాయస్థానానికి కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎన్. గుహ అధ్యక్షత వహిస్తారు. సెంట్రల్ భౌరాగని ప్రమాదంగురించి బీహార్ డివిజనల్ కమిషనర్ విచారణ జరుపుతుంది.

ప్రమాదం సంభవించిన ప్రాంతాలకు వెళ్లి స్వయంగా తను పరిస్థితులను పరిశీలించివచ్చినమీదట గనుల కార్మికుల ప్రతినిధులను, గనుల యాజమానుల ప్రతినిధులను, నిపుణులను, త్వరలోనే సమావేశానికి ఆహ్వానించి, వారితో గనులను సురక్షితంగా వుంచడానికి గల మార్గాలను గురించి తను చర్చించ దలిచానని శ్రీ నందా వివరించారు.

జరిగిన రెండు ప్రమాదాలను గురించి రెండు కోర్టులు విచారణ జరపనున్నప్పటికీ, యజమానుల పద్ధతులు, కార్మికుల శిక్షణ, ఇన్‌స్పెక్షన్‌కు గల అవకాశాలదృష్ట్యా గనులలోని కార్మికుల భద్రతా సమస్యను గురించి మొత్తంగా పరిశీలించవలసి వున్నదని తను భావిస్తున్నానని, ఇలాంటి ప్రమాదాల నివారణకు గైకొనదగు చర్యలుకూడా ఈ సమావేశంలో చర్చించబడగలవని కార్మిక మంత్రి అన్నారు.

ఈ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి, అందులో చర్చించదగు అంశాలను నిర్ణయించడానికి ఒక స్టీరింగ్ గ్రూప్ నియమించబడుతున్నదని కూడా శ్రీ నందా అన్నారు. ఈ స్టీరింగ్ గ్రూప్‌కు, తర్వాత జరుగనున్న సమావేశానికి కూడా పార్లమెంటు ఉభయ సభలకు చెందిన సభ్యులను ఆహ్వానించగలనని శ్రీ జైపాల్‌సింగ్‌కు కార్మిక శాఖామంత్రి హామీ నిచ్చారు.

## ఇండొనీసియా సమస్యా పరిష్కారం

### డాక్టర్ హట్టా కృషి

సింగపూర్, ఫిబ్రవరి 24—ఇండొనీసియా మాజీ-ప్రెసిడెంట్ డాక్టర్ మహమ్మద్ హటా నేడు జకార్తాలో ఒక జాతీయ యువజనోద్యమ ప్రతినిధి వర్గంతో ప్రసంగిస్తూ, ఇండొనీసియా ప్రస్తుతం ఎదుర్కొంటున్న చిక్కుల పరిష్కారంలో తోడ్పడడానికి తాను యత్నిస్తున్నానని, ఇండొనీసియనులు విదేశాల జోక్యాన్ని వారించుకోవాలని అన్నాడు.

ఇండొనీసియా జాతీయ సమైక్యతను కాపాడుకొంటూ ప్రభుత్వ లక్ష్యాలను, శాసనాలను మన్నించాలని డాక్టర్ హట్టా అన్నట్టు నేడు మలేయాలో వినిపించిన జకార్తా రేడియో ప్రకటన తెలుపుతున్నది.

జకార్తాకువచ్చిన ఒక దక్షిణ సుమత్రా ప్రతినిధి వర్గనాయకుడు తమ రాష్ట్రం మధ్య సుమత్రా సమస్య రాయబారాల ద్వారా పరిష్కరించుకోవాలనే కోరుతున్నదని అన్నట్లు జకార్తా రేడియో నేడు ప్రకటించింది.

ఈ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎ. కె. గని ఒక ప్రకటన చేస్తూ తమ రాష్ట్రం మరో ప్రభుత్వం ఏర్పడాలనే సూచనను తిరస్కరిస్తున్నదనీ, ప్రెసిడెంట్ సుకర్నో, హట్టా ఇద్దరూ ఇండొనీసియా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవలెనని అన్నాడు.

ఇండొనీసియన్ ప్రధాని శ్రీ జువాండా నేడు ఇండొనీసియన్ సాయుధ బలాల యుద్ధతంత్ర శాఖాధ్యక్షులతో సమావేశం జరిపాడని ఏషియన్ ఏజెన్సీ అన్నది.

## జిల్లా బోర్డుల స్థానే జిల్లా కౌన్సిల్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 24—ప్రస్తుతం వున్న జిల్లాబోర్డుల స్థానే జిల్లా కౌన్సిల్స్ నిర్మాణం సాధ్యమైనంత త్వరలోనే జరిపించగలమని స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి గారునేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

దీనిపై అనుబంధ ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ జిల్లా కౌన్సిల్స్ ఎప్పటికి ఏర్పాటు కాగలవో కచ్చితంగా చెప్పలే మన్నారు.

శ్రీ పి. వి. రాజేశ్వరరావుగారి ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ జిల్లా కౌన్సిల్స్ నిర్మాణానికి గాను తెలంగాణాలోని నామినేటెడ్ జిల్లా బోర్డులను రద్దు చేయగలమని వివరించారు.

## హిందీ టైప్‌రైటర్ కీ బోర్డులు

### కమిటి సిఫారసుల ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—హిందీ టైప్‌రైటర్ల కీబోర్డులను ప్రమాణీకరించే విషయమై తగు సలహా లివ్వడానికి ప్రభుత్వంచే లోగడ నియమించబడిన కమిటీ చేసిన సిఫారసులను ప్రభుత్వం ఆమోదించిందని నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు కమ్యూనికేషన్ల శాఖా మంత్రి శ్రీ రాజ్ బహదూర్ జబాబు చెప్పారు.

ఈ హిందీ టెలిప్రింటర్ కీబోర్డు విషయమై ఈ కమిటీ చేసిన సిఫారసులు ఇంకా పరిశీలించబడుతున్నవని కూడా మంత్రి వివరించారు.

కమిటీ సిఫారసుల ప్రకారం వుండగల కీబోర్డులతో హిందీ టైప్‌రైటర్లను ఉత్పత్తి చేయించే విషయమై పారిశ్రామిక, వాణిజ్య శాఖలతో సంప్రతించి, రహదార్ల శాఖ తగు చర్యలు తీసుకొనగలదని కూడా మంత్రి చెప్పారు.

## సంతోషకుమార్ బెనర్జీ మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—లోకసభ సభ్యుడు శ్రీ సంతోషకుమార్ బెనర్జీ మృతి పట్ల లోకసభ నేడు సంతాపాన్ని ప్రకటించింది.



సాహిత్య అకాడెమీ బహుమతులను సోమవారంనాడు ఢిల్లీలో ప్రధాని నెహ్రూ పంచిపెట్టిన సందర్భంలో "శ్రీ రామకృష్ణ జీవిత చరిత్ర" రచించిన శ్రీ చిరంతనానందస్వామికి ప్రధాని బహుమతి నందచేయడం ఈ ఫొటోలో చూడవచ్చు

# "పర్లాకిమిడి ఏ విధంగా చూచినా ప్రధానంగా తెలుగు ప్రాంతమే"

## ఆంధ్ర ప్రదేశ్‌కు బదిలీ విషయమై వెంటనే సంప్రతింపులు జరపాలని ప్రభుత్వానికి సిఫారసు

### అనధికార తీర్మానానికి ఏకగ్రీవంగా అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 24—

ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్రంలోగల పర్లాకిమిడితాలూకా ఏదృష్టితో చూచినా సరే ప్రధానంగా తెలుగు ప్రాంతమనే కారణంపై, ఆంధ్ర ప్రదేశ్‌కు అనుకొనివున్నదనే కారణంపై దానిని ఆంధ్ర ప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరే అనధికార తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎల్. లక్ష్మణదాసు (శ్రీకాకుళం) గారు ప్రతిపాదించారు. రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు గారు తీర్మానాన్ని అంగీకరించారు.

ఈ విషయమై ఒరిస్సా ప్రభుత్వంతోను, ఇండియా ప్రభుత్వంతోను రాయబారాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ తీర్మానం కోరుతున్నది.

ఈ తీర్మానాన్ని అసెంబ్లీలోని అన్ని పార్టీల వారు బలపరచారు. ఈ తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర) శ్రీ పి. గున్నయ్య (కాంగ్రెస్), శ్రీ ఎం. సత్యనారాయణరాజు (సోషలిస్టు) గార్ల సమేతంగా కొందరు సభ్యులు ప్రసంగిస్తూ, బరంపురం, బస్తర్, గుణుపూరు, గంజాం, కోరాపుట్టివంటి ఇతర ప్రాంతాలను కూడా ప్రధానంగా తెలుగు ప్రాంతాలుగా వున్నందున ఆంధ్రప్రదేశ్‌తో విలీనం చేయాలని కోరారు.

మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రసంగిస్తూ, ఈ తీర్మానం పర్లాకిమిడి తాలూకాకు మాత్రమే సంబంధించినదనీ, ఆ తాలూకాను ఆంధ్రప్రదేశ్‌లో లీనం చేయాలని కోరడానికి ఆంధ్రులకు హక్కు ఉన్నదని, కాబట్టి ఈ తీర్మానాన్ని ఆమోదిస్తున్నానని తెలిపారు.

ఇతర ప్రాంతాల విషయంలో మన వాదనను రూపొందించుకోడానికి కావలసిన వివరాలను సేకరించడం అవసరమని అప్పుడే వాటిని కూడా మనం కోరగలమని ఆయన వివరించారు.

ఆ తీర్మానం పాఠ మిది :—

"ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్రంలో గల పర్లాకిమిడి తాలూకా ఏ దృష్టితో చూచినా ప్రధానంగా తెలుగు ప్రాంతం. ఆంధ్రప్రదేశ్‌కు అనుకొని వున్నది కూడా. కాబట్టి ఆ తాలూకాను వీలైనంత త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి చేర్చే విషయమై వెంటనే ఒరిస్సా ప్రభుత్వంతోను, ఇండియా ప్రభుత్వంతోను రాయబారాలు జరిపి, దానిని సాధించడానికి అవసరమైన చర్యలు అన్నిటినీ తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆసెంబ్లీ సిఫారసు చేస్తున్నది."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ, గుణుపూరు, బరంపురం, బస్తర్ వంటి ప్రధాన తెలుగు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌తో లీనం చేయబడేటట్లు చూడడానికి అవసరమైన చర్యలను కూడా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం జరిగిన తర్వాత తెలుగు మాట్లాడే ప్రజలను ఒకే రాష్ట్రంలో సమైక్యపరచడం అవసరమైందనీ, అది జరిగిన పక్షంలో వంశధార ప్రాజెక్టు నిర్మాణాన్ని, ప్రత్యేకంగా ఆ ప్రాజెక్టు నిర్మాణానికి స్థల నిర్ణయం జరపడంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఎదుర్కొంటున్న చిక్కులు తొలగిపోగలవని, ఈ ప్రాజెక్టును ప్రారంభించడానికి ఆనకట్ట స్థలం విషయమై ఒడంబడిక కుదరక పోవడం పెద్ద చిక్కుగా వున్నదని, తమ ప్రాంతంలోని భూములు మునిగిపోగలవని ఒరిస్సా ప్రభుత్వంవారు అభ్యంతరం చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (సోషలిస్టు) గారు మాట్లాడుతూ తీర్మానాన్ని ఆమోదించినంత మాత్రాన ప్రయోజనం కలుగబోదని, ప్రభుత్వం ఈ తీర్మానాన్ని అమలు పరచడానికి శ్రద్ధతో కృషి చేయగలదో లేదో అన్నదే ప్రధానమని తెలిపారు.

#### బౌండరీ కమిషన్

ఇతర రాష్ట్రాలలోని తెలుగు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌లో చేర్చాలనే కోరిక గురించి విచారణ జరపడానికి సరిహద్దుల నిర్ణాయక సంఘాన్ని (బౌండరీ కమిషన్) నియమించాలని ఆయన సూచించారు.

శ్రీ పి. గోపాలరెడ్డి (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవడంలో, లేదా, ఇతర రాష్ట్రాలలోని తెలుగు ప్రాంతాలను కోరడంలో తగు జాగ్రత్తతో వ్యవహరించడం అవసరమని, మద్రాసుతో గల సరిహద్దు వివాద పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరగడమే అందుకు కారణమని తెలిపారు.

మద్రాసుతో గల సరిహద్దు వివాద పరిష్కారానికి మధ్యవర్తిగా వ్యవహరించిన శ్రీ హెచ్. వి. పటాస్కర్‌ను నిందించవలసిన అవసరంలేదని, ఆయన సమర్పించిన నివేదికకు అప్పుడు వివరాలు ప్రాతిపదికగా వుండడమే అందుకు కారణమని, ఇతర రాష్ట్రాలలోని తెలుగు ప్రాంతాల లీనీకరణకు ఆంధ్రులు తమ కేసును సిద్ధం చేయడంలో తగు జాగ్రత్త వహించడం అత్యవసరమని, ఆ విషయంలో సమర్పించగల వివరాలకు సరియైన ఆధారాలు వుండేటట్టు చూసుకోవడం అవసరమని, ఆవిధంగా జరిగినప్పుడే న్యాయం జరగగలదని ఆయన తెలిపారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, ఇండియా ప్రభుత్వాన్ని కదిలించి తగు చర్యలు తీసుకొనేటట్టు చేయడానికి సాధారణంగా ఇట్టి తీర్మానాలు చాలవని, కాబట్టి, ఏదో ఒక విధంగా ఆందోళన జరపడం అవసరమని, ప్రజలు తమ న్యాయమైన కోరికలను గుర్తించి వాటికోసం ఉద్యమాన్ని జరపకపోతే కేంద్రం ఈ విషయంలో శ్రద్ధ వహించబోదని తెలిపారు.

శ్రీ పి. గున్నయ్య (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, ఒరిస్సాలోని గంజాం, కోరాపుట్టి జిల్లాలు కూడా తెలుగువారు అత్యధిక సంఖ్యాకులుగా వున్న ప్రాంతాలు అనీ, కాబట్టి వాటిని ఆంధ్రప్రదేశ్‌లో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరాలని తెలిపారు.

శ్రీ ఎం. సత్యనారాయణరాజు (సోషలిస్టు పార్టీ) గారు మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రాలలో వున్న తెలుగు ప్రాంతాలన్నింటిని కోరడం అత్యవసరమని, తెలుగు ప్రజలను స్వరాష్ట్రంలో సమైక్యం చేయడానికి అదొక్కటే మార్గమని తెలిపారు.

#### మంత్రి సమాధానం

మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు చర్చకు సమాధాన మిస్తూ, ఇతర రాష్ట్రాలలో తెలుగువారు మెజారిటీగా వున్న ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌లో చేర్చాలని కోరుతూ సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నానని, అయితే, ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించడం అత్యవసరమని, సరిహద్దుల సర్దుబాట్లు జరుపుకోవడం లేదా సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోడం మద్రాసుతో వలె ఇతర రాష్ట్రాల విషయంలో అంత తేలికగా జరగబోదని తెలిపారు.

#### ఆంధ్ర-మద్రాసు సరిహద్దు సర్దుబాట్లు

మద్రాసు విషయంలో చిక్కులకు గాని, విద్వేషాలకుగాని తావు వుండేది కాదని, పరస్పర రాయబారాల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోడానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ అత్యంత సామరస్యంతో వ్యవహరించేవారని, పటాస్కర్ నివేదిక వర్తించని మరి నాలుగైదు చిన్న చిన్న గ్రామాల విషయంలో సర్దుబాట్ల నిమిత్తం మద్రాసు ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుతున్నదని, ఈ వ్యవహారం కూడా పూర్తి అయిన తర్వాత సరిహద్దు సర్దుబాట్లు జరపడానికి బిల్లు రూపొందింపబడి, పార్లమెంటు ఆమోదం పొందబడగలదని మంత్రి శ్రీ వెంకటరావుగారు పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాల విషయంలో ఇండియా ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడం ద్వారా తగు చర్యలను తీసుకోవలసి వుంటుందని, కాని, పర్లాకిమిడి తాలూకా విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు బలమైన కేసు వున్న దనడంలో ఎట్టి సందేహం లేదని, పర్లాకిమిడి ప్రాంతాన్ని రెండు భాగాలుగా విభజింపవచ్చునని, దిగువ భాగం పూర్తిగా తెలుగు ప్రాంతం కాగలదని, ఆ ప్రాంతంలోనివారు మాటికి 90 వంతుల మందికి పైగా తెలుగు జాతికి చెందిన వారేనని, కనీసం ఆ భాగాన్ని అయినా ఆంధ్రప్రదేశ్‌లో చేర్చడం న్యాయం కాగలదని తాము భావిస్తున్నానని మంత్రి శ్రీ వెంకటరావుగారు పేర్కొన్నారు.

ఈ తీర్మానం వర్తించని ఇతర ప్రాంతాల గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుతానికి ఎట్టి చర్యను తీసుకోజాలమని, సరియైన ఆధారాలతో, వివరాలతో వాదనను సిద్ధం చేయడానికి కొంత కాలం పట్టగలదని ఆయన అన్నారు.

# కొత్త గూడెం బొగ్గు గనులలో అగ్ని ప్రమాదం

### కొంత సామగ్రి, యంత్ర పరికరాల నష్టం

కొత్తగూడెం, ఫిబ్రవరి 24—

కొత్తగూడెంలోని ఒక బొగ్గుగనిలోనుంచి మంటలు, పొగలు వస్తున్నవని, సింగరేణి కాలరీస్ అధికారులు గనిని మూసివెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని వార్తలు వస్తున్నవి.

ఇప్పటికి మోటార్లు, కేబిల్స్‌వంటి యంత్రపరికరాలు ధ్వంసమై పోయినవట.

ఈ గనిలో తీయదగిన బొగ్గు యిక లేదనే అభిప్రాయంతో ఒక వారంరోజులలో గని మూసివెయ్యడానికి లోగడ అధికారులు నిర్ణయించారు.

గనిలోని స్తంభాలు తీసివేస్తుండగా అందు మిగిలిపోయిన కలప చిన్న నిప్పంటుకున్నట్లు భావించబడుతున్నది.

ఈ కాలరీస్‌లో రెండేళ్ల క్రితం విషవాయువు పరిశీలక కేంద్రాలు తీసివెయ్యబడినవి. విషవాయువులేవీ లేవనే అభిప్రాయంతో అక్కడవి తీసివెయ్యబడినవి.

గనిలోనుంచి మంటలు, పొగలు వస్తున్నట్టు ఆదివారం కనుగొనబడింది. అప్పు డక్కడ పనివారెవ్వరూ లేరు. అందుచేత ప్రాణనష్టం కలుగలేదు. మోటార్లు, కేబిల్స్ వగైరా యంత్ర పరికరాలు ధ్వంసమై పోయినవి.

ముందు జాగ్రత్త కోసం సమీపంలోని గనిలో పనిచేస్తున్న 1,200 మంది కార్మికులు గనిలోనుంచి బయటికి వచ్చారు.

సింగరేణి కాలరీస్ వర్కర్ల యూనియన్ ప్రెసిడెంట్, ఇండియన్ మైన్ వర్కర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ టి. బి. విఠల్‌రావుగారు గనిలో మంటలు, పొగలు రావడానికి కారణమేమిటో న్యాయ విచారణ జరిపించవలసిందిగా కోరారు.

చినకూరి గని ప్రమాదం విషయంలో విచారణ జరపడానికి కేంద్రప్రభుత్వం నియమించే కోర్టు చేత గనుల నిర్వహణ, తనిఖీ, అజమాయిషీ మున్నగు విషయాలను కూడా పరిశీలన చేయాలని శ్రీ విఠల్ రావుగారు కోరారు.

## ఆంధ్రప్రదేశ్ బడ్జెట్

### బుధవారం నాడే ప్రతిపాదన

హైదరాబాదు, ఫిబ్రవరి 24— 26 వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 1958-59 సంవత్సరం బడ్జెట్టును ప్రతిపాదిస్తారు.

ఇండియా ప్రభుత్వం ఆహ్వానంపై 5 గురు సభ్యులతో కూడిన నేపాల్ యూనివర్సిటీ కమిషను ఇండియా వస్తోంది.

# ఆంధ్ర ప్రదేశ్‌కు ఎరువుల ఫ్యాక్టరీ

## దాని ఆవశ్యకతపై కేంద్ర ప్రభుత్వానికి నచ్చ జెప్పాలని హైదరాబాద్ గోష్ఠిలో సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 24—

బ్లాకు ప్రాంతాలలో ఇతర కార్యక్రమాలకంటె అధికాహారోత్పత్తికి హెచ్చు ప్రాధాన్యమివ్వాలని యిక్కడ సమాజాభ్యుదయానికి సంబంధించిన సమస్యలపై ఏర్పాటు చేయబడిన రెండవ రాష్ట్ర విద్వద్గోష్ఠిలో నిశ్చయింపబడింది.

ఈ గోష్ఠి యిక్కడ రెండు రోజులు జరిగింది. నేడు అది సమాప్తమైంది. కమ్యూనిటీ ప్రాజెక్టులలో, జాతీయ విస్తరణ కేంద్రాలలో స్కీములను అమలు పరచడానికి సంబంధించిన ప్రత్యేకాంశాలను గురించి చర్చలు జరిపిన వివిధ పరిశీలక బృందాలు చేసిన సూచనలు ఆమోదించబడినవి. నేడు జరిగిన సమావేశానికి ప్లానింగ్ శాఖా మంత్రి శ్రీ వి. బి. రాజుగారు అధ్యక్షత వహించారు.

వ్యవసాయదారులకు సౌకర్యాలు అభివృద్ధి పరచే కార్యక్రమాలకంటె వారి ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి పరచే పథకాలకు అధిక ప్రాధాన్య

(మిగతా 2 వ పేజీలో)

## ఆంధ్రలో జనపనార ధరలు

### నాసిరకంవల్లనే తక్కువట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— బీహారులో ఉత్పత్తి జరిగిన జనపనార, అక్కడ వర్షాభావ పరిస్థితులు కారణంగా మేలురకానిదిగా లేదని వ్యవసాయశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కృష్ణప్ప గారు నేడు లోక సభలో చెప్పారు. అందువల్లనే బీహారు జనపనార ధర తక్కువగా వుందన్నారు. ఆంధ్రలో కూడా నాసిరకం జనపనార ధర చాలా తక్కువగా వుందన్నారు.

జనపనారకు గరిష్ఠపు ధరను నిర్ణయించడం చాలాకష్టమని దానివల్లంయుధర ప్రపంచమార్కెట్టు మీద ఆధారపడి వుంటుందని అన్నారు. అయితే రైతుకు తగిన ధర రావడానికి, దేశంలో తగినంతగా జనపనార ఉత్పత్తి జరగడానికి వీలుగా ప్రభుత్వం మరికొన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఇందులో పాకిస్తాన్‌నుంచి జనపనార దిగుమతిని క్రమబద్ధం చేయడం, ఎగుమతి మంకాల సర్దుబాటు, స్పెక్యులేషన్ వ్యాపారం కంట్రోలు, సహకార సంఘాల ఏర్పాటు వంటివి చేరి వున్నాయన్నారు.

పంచదార మిల్లుల తయారీకి భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను నిర్ణయించి ప్రకటించింది.

## పఠాన్‌కోట ప్రమాదం

### రైల్వేమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—పఠాన్‌కోట రైల్వే యార్డ్‌లో నిన్న ప్రేలిపోయిన మందుగుండు సామగ్రి ఎగుమతి, దిగుమతుల బాధ్యత పూర్తిగా సైన్యానిదేనని, అందుచేత దీని బాధ్యత రైల్వే మంత్రిత్వ శాఖకుగాని, దేశ రక్షణ శాఖకుగాని వుండదని నేడు లోకసభలో రైల్వే మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు. నేటి ఉదయమే ఇక్కడినుంచి బయలుదేరి పఠాన్‌కోటకు వెళ్లిన దేశ రక్షణ శాఖా మంత్రి శ్రీ కృష్ణమీనన్, సాయంత్రం 5 గంటలలోగా తిరిగి వచ్చి, లోకసభలో ఆ ప్రమాదం గురించి ప్రకటన చేయగలరని చెప్పినారని డిప్యూటీ స్పీకర్ సర్దార్ హుకుమ్‌సింగు వెల్లడించారు. ప్రతిపక్ష సభ్యులు నలుగురు కలిసి పఠాన్‌కోట ప్రమాదం గురించి చర్చించాలని అడ్జర్నమెంట్ తీర్మానాన్ని ప్రతిపాదించ దలచగా అందుపైన ఈ ప్రకటనలు చేయబడినవి.

# పఠాన్‌కోటలో మందు సామగ్రి పెట్టెల ప్రేలుడు

## 25 మంది మరణం: 18 మందికి గాయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

పఠాన్‌కోట రైల్వే యార్డ్‌లోని మిలిటరీ విభాగానికి సంబంధించిన ప్రాంతంలో మందుగుండు సామగ్రిపెట్టెలు బ్రహ్మాండంగా ప్రేలిపోగా ఆ ప్రాంతమంతా దద్దరిల్లి పోయింది. అంబాలాలోని అధికారవర్గాలవారు ఈ ప్రమాదంలో 25 మంది మరణించారని, 18 మంది గాయపడినారని ప్రకటించారు.

అయితే ఈ ప్రమాదంలో 40 మందివరకు మరణించినారని, 13 మందిదాకా గాయపడినారని అనధికార వర్గాల వారు చెబుతున్నారు.

న్యూఢిల్లీకి దాదాపు 200 మైళ్ల దూరంలో కాశ్మీర్‌కు వెళ్లే రైలు మార్గానికి చివరి స్టేషన్ పఠాన్‌కోట.

మరణించినవారిలోను, గాయపడిన వారిలోను సివిల్ కార్మికులు, సైనిక దళాలకు చెందినవారు కలరని గాయపడిన వారిలో కనీసం 15 మంది అత్యంత ప్రమాదస్థితిలో వున్నారని, ఢిల్లీలోని సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

దేశ రక్షణ శాఖామంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ రేపు ఉదయమే బయలుదేరి పఠాన్‌కోట వెళ్లుతున్నారు.

రైల్వే వాగన్లనుంచి మందుగుండుసామగ్రి పెట్టెలను దింపుతూ వుండగా ఈ ప్రేలుడు ప్రమాదం సంభవించిందని పఠాన్ కోటనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. ఈ ప్రేలుడుకు రైల్వే వాగన్‌లు కూడా ముక్కలుచెక్కలుగా పడిపోయినవని, ప్రమాదానికి లోనై మరణించినవారి శవాలు చాలా దూరానికి ఎగిరిపోయి పడినవని కూడా ఈ వార్తల వల్ల తెలుస్తున్నది.

ఇక్కడ బయలుదేరిన మంటలు చాలాదూరం వరకు కనుపించినవి కూడా.

వెంటనే మంటలు నార్పడానికి అగ్నిమాపు దళాలు రావించబడినవి. సైనికాధికారులుకూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి తక్షణమేవచ్చారు. గాయపడినవారందరినీ పఠాన్ కోటలో మిలిటరీ ఆసుపత్రిలో చేర్చారు.

## సహకార సంఘాల సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 24— స్థానిక సహకార సంఘాలు చురుకుగా పనిచేయడానికి అనువుగా అదనపు బాధ్యతలు అప్పగింతపెట్టే మార్గాలను కనిపెట్టడానికి గాను తాను త్వరలోనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయ దలచినట్టు శ్రీ శివేశ్వరరావుగారి ప్రశ్నకు సమాధానంగా మంత్రి మొహిదీ నవాజ్‌జంగ్ నేడు అసెంబ్లీలో చెప్పారు.

మెట్రిక్ పద్ధతి కొలత పాత్రలను భారీ ఎత్తున తయారు చేయడానికి భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను నిర్ణయించింది.




అమ్మకమునకు సిద్ధముగ నున్నది
ఆంధ్రప్రభ
విళంబినామ సంవత్సర పంచాంగము
1958-'59
సుప్రసిద్ధ సిద్ధాంతి శ్రీ కె. ఎస్. రామమూర్తి గారిచే గుణింపబడినది.
వెల నాలుగు అణాలు
కాపీలు మా ఏజంట్లవద్ద లభించగలవు

నార్గహాన్ సెంట్సు
5 రోజులుపరిమళముండును
అన్నిచోట్లదొరకును
దేవరపల్లి సత్యనారాయణరావు, కొవ్వూరు

దొరకును:
జే.ఓ.ఫోన్ కంపెనీ
13, మింట్ స్ట్రీట్, మద్రాసు—3.

## వేలం నోటీసు

టెండరు ఎ. డి. ఓ. 254 ఫోర్డు—వి-8-1942 నమూనా 4—3—58 తేదీ ఉదయం 11 గంటలకు సంధ్యాల ఫైర్‌స్టేషన్‌లో బహిరంగముగ వేలం వేయబడును. వివరములు సంధ్యాల ఫైర్‌స్టేషన్ ఆఫీసర్‌గారివల్ల తెలుసుకొనవచ్చును.

(సం) డి. వెంకటేశ్వర్లు,
డిస్ట్రిక్టు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్.

## టెండరు నోటీసు

1958—59 లో దిగువ వివరించిన ప్రకారం స్టోర్స్, ముడి సరుకులు సప్లయికి గూడూరులో గవర్నమెంట్ సెరామిక్ ఫ్యాక్టరీకి రవాణాకు సీల్డు టెండర్లు 15—3—58 ఉ. 11 గం. వరకు కోరబడుచున్నవి. సామగ్రి వివరములతో సహా స్పెసిఫికేషన్లు, సప్లయి షరతులు, ఇతర వివరములు, అమ్మకం పన్ను కలుపుకొని, మణి ఆర్డరు ద్వారా రు. 2.03 చెల్లించి (ఈ సొమ్ము వాపసు చేయబడదు) నెల్లూరు జిల్లా, గూడూరులోని గవర్నమెంటు సెరామిక్ ఫ్యాక్టరీ, ఇన్—చార్జి సెరామిక్ ఎక్స్‌పర్టునుండి పొందవచ్చును.

1. (1) చైనా క్లే (2) బాల్ క్లే (3) ఫైర్ క్లే (4) ఎండు గడ్డి (5) శిలా స్ఫటికము (6) భూ స్ఫటికము (Felspar) (7) స్టీం బొగ్గు (8) సున్నము గుల్ల (9) వడపోత గుడ్డ (10) బుట్టలు (11) రసాయనములు.
2. గవర్నమెంటు సెరామిక్ ఫ్యాక్టరీకి ముడి సామగ్రి రవాణా.
3. కాలిన బొగ్గు కణికలను ఫ్యాక్టరీనుంచి తొలగించుట.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్.
ఆంధ్రప్రదేశ్.

## పార్వతీపురం ఎన్నిక వివాదం

### హైకోర్టులో విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 24—ఒక చట్టం క్రింద ఏర్పాటుచేయబడిన ట్రిబ్యునల్‌కు, ఆ చట్టంలోని నిబంధనలను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించడానికి అవకాశం వుందా? లేకపోతే ఈ ట్రిబ్యునల్ నిర్ణయం మీద అప్పీలును విచారించ వలసిన హైకోర్టుకు అలా చేయగల అదే అధికారాలు ఉన్నాయా? అనే విషయం నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ మనోహర ప్రసాద్, శ్రీ ఎం. ఏ. అన్సారీ గార్లతో కూడిన డివిజన్ బెంచిముందు విచారణకు వచ్చాయి.

శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం జనరల్ నియోజక వర్గంనుంచి శ్రీ డి. సూరి దొరగారు లోక సభకు ఎన్నిక కావడం చెల్లదని, అర్జీదారు శ్రీ వి. వి. గిరిగారు (ప్రస్తుతం ఎం. పి. గవర్నర్) ఎన్నికైనట్టుగా ప్రకటిస్తున్నామని ఎలెక్షన్ ట్రిబ్యునల్ చెప్పిన తీర్పుపై శ్రీ సూరి దొరగారు చేసుకున్న స్పెషల్ అర్జీలు నేడు హైకోర్టులో విచారణ కు వచ్చింది.

శ్రీ డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామి నాయుడు గారితో ఏర్పడిన ఎలెక్షన్ ట్రిబ్యునల్, చట్ట సంబంధమైన కొన్ని విషయాలనుబట్టి, కొన్ని వాస్తవిక విషయాలనుబట్టి తన తీర్పుచెప్పగా హైకోర్టుకు అప్పీలు చేస్తున్న అర్జీదారు వానిని సవాలు చేశారు.

పార్వతీపురం ద్విసభ్య నియోజకవర్గంలో షెడ్యూల్ తరగతుల అభ్యర్థులు యిద్దరూ ఎన్నికైనారు. జనరల్ సీటులో పోటీచేసిన ఇద్దరికంటే రిజర్వు సీటులో వోడిపోయిన షెడ్యూల్ తరగతుల అభ్యర్థికి హెచ్చువోట్లు వచ్చినందున ఇలా జరిగింది.

అయితే జనరల్ సీటుకు ఎన్నికైనట్టు ప్రకటించబడిన షెడ్యూల్ తరగతుల అభ్యర్థి, తన నామినేషన్ పత్రాల ద్వారా రిజర్వు సీటుకు మాత్రమే పోటీచేశాడు కాని జనరల్ సీటుకు పోటీచేయలేదు కనుక రాజ్యాంగరీత్యాను, చట్టరీత్యాను ఆయన జనరల్ సీటుకు ఎన్నికైనట్టు ప్రకటించడంచెల్లదని ట్రిబ్యునల్ తీర్పుచెప్పింది.

శ్రీ గిరిగారి అర్జీమీద ఎలెక్షన్ ట్రిబ్యునల్ చెప్పిన ఈ తీర్పును కాదంటూ శ్రీ సూరిదొరగారు హైకోర్టుకు అప్పీలుచేశారు. శ్రీ గిరిగారి తరపున శ్రీ ఎం. కె. నంబియార్, అర్జీదారు తరపున శ్రీ పి. రామారెడ్డిగార్లు హాజరైనారు. విచారణ జరుగుతున్నది.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 26, బుధవారం

## సముచిత తీర్మానం

ప్రస్తుతం ఒక్క బొంబాయి రాష్ట్రం మినహాగా ఇంచుమించు దేశంలోని రాష్ట్రాలన్నీ భాషా సూత్రం ప్రాతిపదికగా నిర్మించబడినవనే చెప్పవచ్చు. కాబట్టి, రాష్ట్ర సరిహద్దులు కూడా రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రాతిపదికమైన భాషా సూత్రానుగుణ్యంగానే పరిష్కారం కావడం అవసరం.

రాష్ట్ర సరిహద్దుల నిర్ణయంతో వివిధ రాష్ట్రాలలో భాషలకు సంబంధించిన అల్పసంఖ్యాకుల సమస్యలన్నీ తీరిపోవు; నిజమే. అయితే, సరిహద్దు వివాదాలు పూర్తిగా పరిష్కారం కావడంతో ఇరుగు పొరుగు రాష్ట్రాలమధ్య సంఘర్షణలు సమసిపోగలవు. దానివల్ల పరస్పర సహకారం వృద్ధిచెందగలదు.

అంతేకాకుండా, భాషా సూత్రానుగుణ్యంగా రాష్ట్రపు పొలిమేరలు నిర్ణయమైనప్పుడే కాని భాషా ప్రయుక్తరాష్ట్ర నిర్మాణ కార్యక్రమం పూర్తి అయినట్టు కాదు. అందుచేత, సాధ్యమైనంత త్వరలో సౌష్టవమైన సూత్రాలపై రాష్ట్ర సరిహద్దు తగాదాలను పరిష్కరించడం వాంఛనీయం.

ఒరిస్సా రాష్ట్రంలోని ఆంధ్రుల అసౌకర్యాలను తొలగించడానికేమి, ఆంధ్రోత్కళ రాష్ట్రాలమధ్య అన్యోన్యతను పెంపొందించడానికేమి, ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్రంలో గల పర్లాకిమిడి తాలూకాను ఆంధ్రప్రదేశ్‌కు చేర్చవలసిందని కోరుతూ నిన్న రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం మిక్కిలి సమంజసమైనది.

ఆంధ్రోత్కళ రాష్ట్రాలమధ్య వివాదగ్రస్తమైన మరికొన్ని ప్రాంతాలున్నప్పటికీ, ఏ దృష్టితో చూచినా నిర్వివాద ఆంధ్రప్రాంతమైన పర్లాకిమిడి తాలూకాకు మాత్రమే తీర్మానాన్ని పరిమితం చేసి ప్రభుత్వంతో సహా మొత్తం అసెంబ్లీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం విజ్ఞత కాగలదు.

అసెంబ్లీ తీర్మానాన్ని ఒక్క పర్లాకిమిడి తాలూకాకు పరిమితం చేసినంత మాత్రాన ఒరిస్సాలోని తక్కిన వివాద ప్రాంతాలను గురించి ఆంధ్రులు శ్రద్ధ వహించడంలేదని కాని, వానిపై తమ హక్కు వదులుకున్నారని కానీ భావించరాదు. వాస్తవంలో, ప్రస్తుతం ఆంధ్ర—ఒరిస్సా రాష్ట్రాల మధ్యనున్న సరిహద్దు మొదలుకుని రుషికుల్యానది వరకు గల సముద్రతీర ప్రాంతమంతా ఆంధ్రులకే న్యాయంగా చెందవలసినట్టు వెనుకటి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణ సంఘానికి తెలియచేసింది. పై ప్రాంతంలో కోరాపుట్ జిల్లా మొత్తం, పర్లాకిమిడి ఎస్టేటు, ఛత్రపురం, బరంపురం తాలూకాలలో కొంత భాగం చేరివున్నాయి.

అయితే, నిన్న అసెంబ్లీ చర్చలో ప్రభుత్వ పక్షాన మాట్లాడిన రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు చెప్పినట్టు ఇతర ప్రాంతాల విషయంలో మన వాదనలను ధృవపరచుకోదగిన పూర్తి వివరాలను సేకరించుకొనడం అవసరం. ప్రాదేశికంగా మన రాష్ట్రాన్ని ఆనుకునివుండి, జనాభానుబట్టి అత్యధిక సంఖ్యాకులు ఆంధ్రులుగా గల నిర్వివాద ప్రాంతాల విషయంలో ముందు రాయబారాలు కొనసాగించడం యుక్తియుక్తం.

స్వల్పమైన కొన్ని హెచ్చుతగ్గులున్నా, మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ - మద్రాసు రాష్ట్ర సరిహద్దులు సమరసంగా పరిష్కారం కావడం సంతోషించ వలసిన విషయం. అదే విధంగా ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని ఆంధ్ర ప్రాంతాల విషయంలో కూడా ఆవేశాలకు, అల్లరులకు తావివ్వకుండా, సాధ్యమైనంతవరకు సామరస్యంతోనే సరిహద్దులు సర్దుబాటు చేసుకొనడం మంచిది.

సరిహద్దు తగాదాలను అపరిష్కృతంగా కొనసాగనివ్వడం వల్ల ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య సంఘర్షణ అనివార్యమనడానికి మైసూరు రాష్ట్రంలోని మహారాష్ట్ర ప్రాంతాల సమస్యపై అసమ్మతిని తెలియచేస్తూ నిన్న మైసూరు శాసనసభనుంచి సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన సభ్యులు నిర్గమించడమే తార్కాణం.

సరిహద్దు వివాదాలకు సంబంధించిన ఇట్టి అసంతృప్తి మరింత ప్రబలం కాకుండా మొలకలోనే దానిని త్రుంచివేయడం అవసరం. పై దృష్టిని బట్టికూడా నిన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం విషయంలో ఒరిస్సా ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు రెండూ సత్వర చర్యలు పుచ్చుకొనడం అభిలషణీయం.

## ఎరువుల ఫ్యాక్టరీ

(1 వ పేజీ తరువాయి)

మివ్వాలని పరిశీలక బృందం వారు చేసిన సూచనలు అంగీకరించబడినవి.

మేలిరకం విత్తనాలను అధికంగా ఉత్పత్తిచేసి వాటిని వ్యవసాయదారులకు సప్లయిచేయడానికి తగు ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించబడింది.

రాష్ట్రంలో రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించవలసిన అవసరాన్ని గురించి కేంద్ర ప్రభుత్వానికి నచ్చ చెప్పడానికి కృషిచేయాలని కూడా సూచించబడింది.

రాష్ట్రంలో రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించబడే వరకు వివిధ ప్రదేశాలలో డిపోలను ప్రారంభించి, రసాయనపు ఎరువులను బాగా వినియోగించే వ్యవసాయపు తరుణంలో రైతులకు సప్లయి చేయడానికి ఏర్పాటు జరపవలసిందిగా కేంద్రాన్ని కోరాలని సూచించబడింది. ఈ విధమైన ఏర్పాట్లు జరపబడిన పక్షంలో సకాలంలో అందని కేంద్రం సప్లయిలపై ఆధారపడవలసిన అవసరం వుండబోదని తెలియచేయబడింది.

కంపోస్టు ఎరువుల ఉత్పత్తిచేసే భాధ్యతలను పంచాయతీలకు, మునిసిపాలిటీలకు అప్పగించాలని కూడా సిఫారసు చేయబడింది.

చిన్నరకం నీటి వనరులను మరమ్మత్తులు జరిపి సక్రమంగా నిర్వహించడానికి ఇతోధిక ప్రాధాన్య మివ్వాలని కూడా సిఫారసు చేయబడింది. అందు నిమిత్తం దీర్ఘకాలపు అప్పులను పూర్తిగా వినియోగించడానికి, ప్రజల సహకారాన్ని పొందడానికి ఏర్పాట్లు జరపాలని తెలియజేయబడింది.

పశుగణాభివృద్ధికి, కోళ్ల పరిశ్రమాభివృద్ధికి చేయబడిన సూచనలు కూడా ఆమోదింపబడినవి.

సహకార సంఘాలనుంచి అప్పులను తీసుకొనడానికి ఆస్తులు లేని వారిని సభ్యులుగా చేర్చుకోడానికి అనుసరించవలసిన విధానం గురించి చర్చించబడింది. సహకార సంఘాల మేనేజింగు కమిటీలచే నిరాకరించబడిన వ్యక్తులను సభ్యులుగా చేర్చుకొనే విషయమై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. గ్రామీణ పరపతి సౌకర్యాలను గురించి సమర్పించబడిన నివేదికలో చేయబడిన సూచన ననుసరించి ఈ సమస్య పరిశీలింపబడుతున్నది.

గ్రామ సేవకులకు శిక్షణ నివ్వడానికి ప్రస్తుతం అమలులో వున్న విధానం సక్రమంగాలేదని, కాబట్టి, అన్ని విషయాలలోను 18 మాసాల పాటు శిక్షణ గరపడం అత్యవసరమని సూచించబడింది.

సమాజాభ్యుదయ కార్యక్రమాలలో పోలీసులు పాల్గొనడంపట్ల హర్షం ప్రకటిస్తూ, పూర్తి పథకాన్ని పోలీసులకు అప్పగించడం వాంఛనీయం కాదని తెలియజేయబడింది.

### బ్లాకు కౌన్సిల్స్ ఏర్పాటు

బల్వంతరాయ్ మెహతా కమిటీ నివేదిక పై ప్రభుత్వం ప్రకటించిన "వైట్ పేపర్" లో సూచించబడిన విధంగాన బ్లాక్ కౌన్సిల్స్‌ను, జిల్లా కౌన్సిల్స్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదనం గురించి చర్చించబడింది. బ్లాక్ కౌన్సిల్స్ ద్వారా సమాజాభ్యుదయ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులకు అధికారాలను అప్పగించడానికి నిర్ణయించబోయే ముందు పంచాయతీలు, స్థానిక సంస్థలు సక్రమంగా పనిచేసేటట్టు చూడడానికి తగు చర్యలను తీసుకోవాలని సూచించబడింది.

ఎగుమతుల పెంపుదలను ప్రోత్సహించడానికిగాను లినోలియం ఉత్పత్తిలో ఉపయోగించబడే ఆక్సిడైజ్డు ఆయిల్, ఫిల్లరు, డ్రైయర్లు మొదలైనవాటి దిగుమతి సందర్భంలో చెల్లించే సుంకాలు, కేంద్ర ఎక్సైజు పన్నుల మీద రిబేటు యివ్వడానికి భారతప్రభుత్వం నిర్ణయించినదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పత్రికా ప్రకటన చేసింది.

మొగలాయి చక్రవర్తుల కాలంనాటి 24 చారిత్రక పత్రాలు, భారత జాతీయ ప్రాచీన పత్ర శాఖకు అందాయి. కీ. శే. మౌలానా అబ్దుల్ కలామ్ అజాద్ వహించిన శ్రద్ధ ఫలితంగా యీ పత్రాలు ఆ శాఖకు లభించాయి.

కార్య కారణాలు

"కాశ్మీర్‌లో జాతీయ మహాసభ ప్రచారకులపై జరిగిన దాడికి షేక్ అబ్దుల్లా ప్రచారమే కారణం"—సైఫుద్దీన్ మగ్రూమీ

## మౌలానా జీవితంనుంచి నేర్వవలసిన గుణపాఠాలు

### రాజ్య సభలో జోహార్లర్పిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—నిన్న రాజ్య సభలో మౌలానా ఆజాద్ అస్తమయానికి సంతాపం ప్రకటిస్తూ సభా నాయకుడు పండిట్ పంత్ ప్రసంగించిన భాగం అందినంతమేరకు 'ఆంధ్రప్రభ' నిన్ననే ప్రకటించింది. దాని మరికొన్ని వివరాలివి:

పండిట్ పంత్ ఇంకా ఇలా ప్రసంగించారు:

"నేడు మనం అతిఘోర విషాదచ్ఛాయలో సమావేశమవుతున్నాము. గౌరవ భాజనుడైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ మనమధ్యనుంచి మరుగైపోయాడు. గాంధీజీ వీరమరణంతర్వాత సాహెబ్ అకాల అస్తమయంతో కుంగిపోయినట్టు దేశం మరెప్పుడు కుంగిపోలేదు. నేడు భారతజాతి యావత్తు దుఃఖ సముద్రంలో మునిగివుంది. మౌలానా సాహెబ్ బసనుంచి జామా మసీదువరకు నిన్న జరిగిన వూరేగింపులో పాల్గొన్న జన సందోహం, అంత్యక్రియలలో పాల్గొన్న ప్రజా సమూహం, నిన్న జరిగిన స్మారక సభలో పాల్గొన్న ప్రజావాహిని అన్నివర్గాల ప్రజల ఆదర్శాన్ని ఆయన చూరగొన్నదీ స్పష్టంగా నిరూపించింది. ఢిల్లీలో జరిగిన స్మారక సభలాటిదే దేశమంతటా జరిగింది. వేలాది ప్రజలు ఆయనకు జోహార్లర్పించారు. 45 సంవత్సరాలుగా దేశానికి నిరంతర సేవచేసిన మౌలానా సాహెబ్‌కు దేశ ప్రజలు ముక్తకంఠంతో కృతజ్ఞత వెలిబుచ్చారు.

భారత చరిత్రలో గడచిన పెక్కు సంవత్సరాలు మౌలానా సాహెబ్ నిర్వహించిన పాత్రకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఆయన మనకు అత్యంత ముఖ్య ప్రాచీన సంపదైన సంస్కృతి స్వరూపం. ఆవిధంగా ఆయన సమైక్య, సహన, సద్భావ స్నేహ శక్తులకు గొప్ప ప్రతినిధి. ఆయన వివేకంగల రాజనీతిజ్ఞుడు, చిత్తశుద్ధిగల దేశభక్తుడు; నిర్భీక యోధుడు. స్వదేశంలోనే కాక విదేశాలలోను గౌరవ ప్రతిష్టలు పొందిన గభీర విద్వాంసుడు. ఆయన కాంగ్రెస్‌ను, దేశాన్ని స్వాతంత్ర్యోద్యమ సమయంలో పెక్కు సంవత్సరాలు నడిపించాడు. ఆయన క్రిప్స్ రాయబార వర్గంలోను, ఇతర రాయబార వర్గాలలోను, సిమ్లాలో జరిగిన మొదటి మహాసభలో వేవెల్‌తోను సంప్రతింపులు జరిపాడు. సత్య, న్యాయాల నుంచి ఆయన ఎన్నడూ తప్పిన వాడుకాడు. ఆయన తనదంతా ఇతరుల మంచికోసం ధారపోశాడు. ఆయన మానవజాతి స్వాతంత్ర్యంకోసం, భారత స్వాతంత్ర్యంకోసం, ఈ దేశంలోని వారందరి ఐకమత్యం కోసం పోరాడాడు.

"ఇలాటి నాయకుల కృషివల్లనే మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. ఆయన స్మృతి భారత ప్రజల మనస్సులలో స్థిరంగా వుంటుంది; ఆయన జీవితం ప్రజలకు ఆదర్శప్రాయంగా, ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రజాజీవితంలోను, వ్యక్తిగతమైనజీవితంలోను ఉన్నత ప్రమాణాలకోసం ఆయన పోరాడాడు. అన్ని రంగాలలోనూ ఆయన ప్రభావం కనిపిస్తుంది. వచ్చే తరాలవారు ఆయన గొప్పతనాన్ని జ్ఞాపక ముంచుకుంటారు. ఆయన అక్షరాల మహాపురుషుడు. ఆయన వంటి వారిని ఇక చూడలేము. మౌలానా ఆజాదు తరం అంతమౌతున్నది. కనుక మనం ఆ మహామహుని స్మృతిని భద్రపరచుకోవాలి. నిన్న నేనన్నట్టు ఆయన ఆశావిశ్వాసాల జ్యోతి. ప్రజలేకాదు, ప్రభుత్వం కూడా ఒక మార్గదర్శకుని, అన్ని పరిస్థితులలోను న్యాయధర్మాలకు, ఉత్తమ ప్రమాణాలకు అండగా వున్నవానిని, ప్రభుత్వంలోను, వెలుపలను స్వార్థరహితంగా, నిశ్చల భక్తితో సేవచేసిన వానిని కోల్పోయింది. ఈ ఆఘాతాన్ని దేశం సహించగలదని, ఆయన అభిలషించిన వుద్దేశాలు, ఆయన లక్షించిన ఆదర్శాలు, ఆయన అనుసరించిన సిద్ధాంతాలూ మనకు మార్గదర్శకం అవుతూ వుండాలని కోరుతున్నాను."

### కొన్ని గుణపాఠాలు

రాజ్యసభ చెయిర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా ప్రసంగించారు:

"మౌలానా సాహెబ్ అపూర్వ ధైర్యం, నిర్భీకత, అసదృశ చిత్తశుద్ధి, నిర్బంధ స్వాతంత్ర్య పిపాసగల విశిష్ట వ్యక్తి. ప్రజలు అస్వతంత్రులు కావడానికి గల కారణాలను ఆయన గ్రహించి, వాటిని రూపుమాపడానికి ఆయన శాయశక్తులా పోరాడాడు. మనం పలుసార్లు పరాజితులై అస్వతంత్రులై పోవడానికి దేశంలోని అనైకమత్యమే విభేదాలే కారణం. దీనికి విరుద్ధంగా ఆయన ఎలుగెత్తాడు. ఆయన మన దేశంలో ఐకమత్యాన్ని సాధించగోరాడు. ఆయనకు హిందూ, ముస్లిం, శిక్, క్రైస్తవ-అన్న భేద మేమి లేదు. ఈ దేశంలో నివసించే వారంతా ఒకజాతి అని ఆయన మనసుకు వచ్చింది. కనుక జాతీయత ఆయన జీవితానికి మార్గదర్శకమైంది. ఆయన జాతీయ సమైక్యానికి మత సామరస్యానికి దేవదూత వంటివాడు. దేశంలో నేటికీ ఇంకా విచ్ఛిన్న శక్తులు మనలను విడదీయడానికి పని చేస్తున్నవి గనుక ఈ గుణపాఠాన్ని మనం జ్ఞాపక ముంచుకోవాలి. ఇది ఆయన జీవితపు గొప్ప గుణపాఠం.

"ఆయన మనకు నేర్పిన మరొక విషయం పరిపాలనలో పవిత్రత. ఇది లేకపోతే, ప్రభుత్వంలో స్థిరతకు, మన సాంఘిక వ్యవస్థలో స్థిరతకు భంగం కలుగుతుంది. ధర్మ సందేహం కలిగినప్పుడల్లా ఆయన న్యాయదృష్టితోనే పరిష్కార మార్గం వెతికేవాడుగాని, తాత్కాలిక ప్రయోజనం ఆశించిగాని, అన్యాయం వైపుగాని మొగ్గేవాడు కాదు. పరిపాలనలో పవిత్రతకోసం పట్టుదలగా పోరాడేవాడు. మనం జ్ఞాపక ముంచుకోవలసిన మరొక పాఠమిది.

"స్వాతంత్ర్య సంప్రాప్తి తర్వాత ఆయన ఈ స్వాతంత్ర్యాన్ని సంఘ సంక్షేమానికి, వ్యాధులను, నిరక్షరాస్యతను, తక్కిన చెడుగులను రూపుమాపడానికి, మూఢవిశ్వాసాలను, దురాచారాలను ధ్వంసం చేయడానికి వినియోగించాలని భావించాడు.

"ఆయన విముక్త మనస్సుకోసం అంటే, జాతి, మత, భాష, ప్రాంతాల దురభిమాన విముక్తమైన మనస్సును జాతికి కలిగించడం కోసం పోరాడాడు. అలాటి సభ్యతా విలసితమైనది మౌలానా మనస్సు. నే నెప్పుడు ఆయనతో మాట్లాడినా అరబ్బీ, పారసీక భాషల నుండి పెక్కు దృష్టాంతాలు వినిపించే వారు. నాకు తెలీదుకాని, ఈ రెండు భాషలలోను ఆయన పాండిత్యం అసదృశ్యమైనదని అన్నారు. ఆయన ఉరుదూ ప్రసంగాలు మనను మంత్రముగ్ధులను చేసేవి. ఆ ప్రసంగాల శైలి గంభీరం, భాష ఉదాత్తం, భావం శ్రోతల మనస్సులో నాటేది. ఆయన లేని లోటును తీర్చగలవారు మనదేశంలో లేరనే నే ననుకుంటాను. ఆయన మహా వ్యక్తి. ఆయన జాతీయ సమైక్యం, పరిపాలనలో పవిత్రత, ఆర్థికాభ్యుదయం — అనే సిద్ధాంతాలకోసం పోరాడాడన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఈ ఆశయాలకోసం మనం కూడా కృషి చేయడం, దైనందిన జీవితంలో వీనిని మార్గదర్శకంగా చేసుకొనడం ద్వారానే ఆయనను మనం చిరస్మరణీయునిగా చేసుకోగలం."

తర్వాత రాజ్యసభ రెండు నిమిషాలపాటు మౌనం అవలంబించింది.

### పార్లమెంటరీ పార్టీ సంతాపం

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఆజాద్ అస్తమయానికి సంతాపం తెలుపుతూ తీర్మానించింది.

పార్లమెంటు సభ్యులు శ్రీ బి. దాస్, శ్రీ వి. ఎం. ఉబైదుల్లాల కాలధర్మానికి కూడా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సంతాపం తెలిపింది.

### వైభవం విలసిల్లే వ్యక్తిత్వం

#### శ్రీ డాంగే జోహార్లు

నిన్న లోకసభలో కమ్యూనిస్టు వర్గ నాయకుడు శ్రీ ఎస్. ఏ. డాంగే ఆజాద్‌కు జోహార్లర్పిస్తూ ప్రధాన మంత్రి ప్రకటించిన భావంతో ఏకీభవించాడు. "ప్రధాని నెహ్రూ చెప్పిన మౌలానా చిత్రం ఎంతో సముచితంగా వుంది. ఆయన ఫ్రెంచి విప్లవంనాటి విజ్ఞాన నిధులను, యూరప్ పునరుజ్జీవనం నాటి మహానాయకులను ఆయన తలపిస్తాడు. ఇక్కడనో, ఈ సభా భవనం వెలుపల గదులలోనో కూర్చున్న ఆయనను చూచినప్పుడు, తత్వశాస్త్రాన్ని, గణిత శాస్త్రాన్ని, మేళవించిన 10 వ శతాబ్దపు గొప్ప అరబ్ నాయకులు కొంత ఉమర్‌ఖయ్యాం తత్వంవారు, ఉపనిషత్ ద్రష్టలయిన మహర్షులు నాకు జ్ఞాపకం వచ్చేవారు. ఆయనది సుందరమైన వైభవం విలసిల్లే వ్యక్తిత్వం. ఆయనది పాతకాలపు మంచినంతా వడపోసిన సుందర సిద్ధాంతం'' అన్నాడు.

మత విద్వేష జల ప్రళయం దేశాన్ని ముంచినప్పుడు ఆయన జాతీయత అనే ధారాతలంపై ధారాధరంలాగా నిలబడ్డాడని ఆయన జోహార్లర్పించాడు.

పి. ఎస్. పి. నాయకుడు ఆచార్య కృపలానీ ప్రధాని నెహ్రూ భావాలతో పూర్తిగా ఏకీభవిస్తూ, మొన్న అంత్యక్రియల సందర్భంలోను, నిన్నటి బహిరంగ సభలోను సామాన్య ప్రజలు ఆయన కాలధర్మానికి ఎంతగా పరితపిస్తున్నారో స్పష్టం చేశారనీ, ప్రధాని నెహ్రూ అన్నట్టు ఆయన గడిచిన కొన్ని శతాబ్దాలుగా భారత దేశంలో వున్న సంస్కృతికి సమన్వయ స్వరూపమని, మరల తిరిగి రాని ఒక యుగపు పరాకాష్ఠ అని అన్నాడు. ఆయన ఒక యుగపు అంత్యదశకు చిహ్నమైనప్పుడు, నూతన యుగ ప్రారంభ సదృశుడని కూడా అన్నాడు.

1912 లో ఆయన ''అల్ హిలాల్'' అనే వారపత్రిక తొలి సంచికను ప్రచురించడాన్ని ఆచార్య కృపలానీ ప్రస్తావించి, యూరోపియన్ భాష లేమీ తెలియని మౌలానా, ఎంతో పరిచితమైనట్టు రాజకీయ, చారిత్రక విషయాలను గురించి వ్రాయడం అప్పుడు అందరికీ ఆశ్చర్యం కలిగించిందన్నాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

''ఇండియా స్వతంత్రమైనప్పుడే ముస్లిం దేశాలన్నీ సామ్రాజ్యవాదుల పిడికిలి నుంచి విముక్తి చెందుతాయనే విషయాన్ని గుర్తించడమే ఆయన ఇస్లాముకు చేసిన మహాసేవ. ఆయన ఇస్లామునే హెచ్చుగా ప్రేమించాడో, భారతదేశాన్నే హెచ్చుగా ప్రేమించాడో చెప్పలేను.

''స్వాతంత్ర్యోద్యమ సమయంలో నేనాయనకు అతి సన్నిహితుణ్ణి. అప్పుడు రాజకీయాలలో ప్రవేశించిన ఆయన తరంవారు దేశం స్వతంత్రమై ఉంటే రాజకీయాలలో ప్రవేశించే వారు కారు. వారిని రాజకీయాలలోకి దింపింది దేశ ప్రేమే కాని, అధికార వాంఛ కాదు.

''మనం నూలు సన్నగా వడికినా, ముతకగా వడికినా చూచుకోవలసింది దారం తెగకుండా. మౌలానా సన్నగా వడకడమే కాదు, తెగిపోకుండా చూచే వాడు. అంటే ఆయన తన మతం వారిలో ఎక్కువ మందికి విరుద్ధంగా నిలిచాడు. తను ఒంటరివాణ్ణయానని గ్రహించినప్పటికీ, చెక్కు చెదరలేదు. పెక్కుసార్లు అవమానపడ్డాడు. కాని, తాను నమ్మిన దానినుంచి వైదొలగలేదు. మన జాతిలో మనం పూరించరాని వెలితి తెచ్చాడాయన.

''ఒకరి తర్వాత ఒకరుగా పాత కాపు లందరూ మరుగైపోతున్నారు. వారి స్థానాలు పూరించబడుతాయో లేదో చెప్పలేను. ప్రతి జాతి చరిత్రలోను పునస్సృష్టి యుగం, తర్వాత ఆ సృష్టి పరిరక్షణ యుగం ప్రారంభమౌతుంది. ప్రజాస్వామ్యంలో ప్రతి సామాన్య మానవుడు నాయకుడు కావడానికి అవకాశముందని భావిస్తున్నాను. మనం కొందరు విశిష్ట వ్యక్తులను కోల్పోయినప్పుడు వారి స్థానాన్ని సామాన్య మానవులలో మేధా, దేశభక్తి, పెంపొందించడం ద్వారా పూరించడానికి అవకాశముంది.''

లోకసభలో స్వతంత్రవర్గ నాయకుడు శ్రీ జైపాల్‌సింగు, రాజామహేంద్రప్రతాప్ (స్వతంత్ర) శ్రీ పి. వి. జి. రాజు (సోషలిస్టు) మున్నగువారు మౌలానాకు జోహార్లర్పించారు.

తర్వాత స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రసంగిస్తూ, మౌలానా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావీరుడని, మహా దేశభక్తుడని రాజకీయాలలో మత దృష్టికి అవకాశ మిచ్చేవాడు కాడని అన్నారు.

### బొంబాయి పౌరుల జోహార్లు

బొంబాయి, ఫిబ్రవరి 23—నేడిక్కడ చౌపాటి బీచిలో గవర్నర్ శ్రీప్రకాశ అధ్యక్షతన జరిగిన బ్రహ్మాండమైన సంతాపసభలో మౌలానా మరణానికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించబడింది. ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్, బొంబాయి ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. సి. చాగ్లా, ఇతర వర్గాల నాయకులు ప్రసంగించారు.

### ఉస్మానియా సెనెట్ సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 23—ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనెట్ నేడు మౌలానా ఆజాద్ కాలధర్మానికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించింది.

మౌలానా ఆజాద్ మృతి పట్ల సానుతాపం వెల్లడిస్తూ, ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు విదేశాల నుండి ప్రముఖులు యీ క్రింది సందేశాలు అందజేశారు :—

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ ఇలా సందేశం పంపాడు:

విద్యా, వైజ్ఞానిక పరిశోధన శాఖ మంత్రి మౌలానా ఆజాద్ మరణ వార్త విని చాలా విచారించాను. మీకు, ఆయనను ఎరిగిన అందరికీ తీరని లోటు ఏర్పడింది.

ఎర్ల్ ఆఫ్ హోం, కామన్వెల్త్ సంబంధాల మంత్రి ఇలా అన్నాడు :—''విద్యా, వైజ్ఞానిక పరిశోధనా శాఖ మంత్రి, మౌలానా ఆజాద్ మరణవార్త నాకు చాలా విషాదం కలిగించింది. ఈ దుఃఖ సమయంలో మీకు, భారత ప్రజలకు నా సానుభూతి తెలుప కోరుతున్నాను.''

బర్మా ప్రధానమంత్రి ఇలా సందేశం పంపాడు: ''భారత స్వాతంత్ర్య సమర వీరులలో ఒకరైన మౌలానా ఆజాద్ మరణవార్త విని చాలా విచారించాను. బర్మా ప్రజల తరపున, ప్రభుత్వం తరపున, మౌలానా ఆజాద్ కుటుంబానికి, ఇండియా ప్రభుత్వానికి, ప్రజలకు హార్దికమైన సానుభూతి అందజేయ గోరుతున్నాను.''

''మౌలానా ఆజాద్ నిర్యాణ వార్త మాకు చాలా విషాదం కలిగించింది. ఆఫ్ఘనిస్తాన్ ప్రజలలో ఆయన ఎడల మన్నన గలవారు, ఆయనతో నేస్తం కలవారు అసంఖ్యాకంగా ఉన్నారు. ఈ విషాదసమయంలో ఆఫ్ఘనిస్తాన్ ప్రజల తరపున, ప్రభుత్వం తరపున నా తరపున సానుభూతి తెలుప కోరుతున్నాను'' అని ఆఫ్ఘనిస్తాన్ ప్రధాన మంత్రి సందేశం పంపాడు.

## సమితి తయారు చేయించిన దేశ పటాలు

### ఇండియా ఫిర్యాదుపై సమాలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—జమ్ము, కాశ్మీర్ల ప్రతిపత్తి ఏమిటో ఇంకా నిర్ణయించబడవలసి వున్నదని వివరిస్తూ మిత్రరాజ్యసమితి తయారు చేసిన చిత్ర పటంలో ఉదాహరించబడిన విషయమై సమితి కార్యాలయంతో సమితిలోని ఇండియా శాశ్వత ప్రతినిధి జరుపుతున్న చర్చలు ఇంకా పూర్తి కాలేదని నేడు రాజ్య సభలో శ్రీ ఎం. హెచ్. శామ్యూల్ అడిగిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ జవాబు చెప్పారు.

నవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ సమాధానం చెబుతూ, కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించుకొనివున్న ఇండియాను అక్కడినుంచి సమితి వెళ్లగొట్టలేక పోయినందుకు చింతను వెల్లడిస్తూ, ఇండియా సైనిక దళాలు కేవలం ప్రజలను పీడిస్తున్నవని వివరిస్తూ పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి ఒక ప్రకటన చేసినట్టుగా పత్రికలలో ప్రచురించబడిన వార్తలను ఇండియా ప్రభుత్వం గమనించిందని, ఈ సంగతి ఢిల్లీలోని అమెరికన్ రాయబారి దృష్టికి తెచ్చి ఈ వార్త ఎంతవరకు సత్యమో తెలుసుకొనవలసిందిగా ఆయనకు సూచించబడిందని అన్నారు.

ఈ ప్రకటన ఇండియాకు అన్యాయం చేయడమే కాగలదని, కాశ్మీర్ కమిషన్ 1948 జనవరి 17 వ తేదీన, ఆగస్టు 13 వ తేదీన, 1949 జనవరి 5 వ తేదీన చేసిన తీర్మానాలకు విరుద్ధమని కూడా ఢిల్లీలోని అమెరికన్ రాయబారికి వివరించబడిందని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఢిల్లీలోని అమెరికన్ రాయబారి వద్ద నుంచి ఇందుకు సమాధానం వచ్చినట్టు తనకు గుర్తులేదని, ఇలాంటి విషయాలలో ఎంతోదూరం పోవడానికి వీలు లేదని కూడా ప్రధాని అన్నారు.

ఇటీవల ఇండియాకు వచ్చి వెళ్లిన హెన్రీ కాబెట్‌లాడ్జి ఢిల్లీలో పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ దురాక్రమణ పరరాజ్యమని ఇండియా మాత్రమే భావిస్తున్నదని, అలా మిత్రరాజ్య సమితి భావించడం లేదని చెప్పిన మాట నిజమేనా అని జస్వంత్ సింగ్ ప్రశ్నించగా, ఈ సమస్యలు భద్రతా సంఘం దీర్ఘంగా చర్చించబడిన సంగతి దీనిపై ఇండియా వైఖరి ఏమిటో వివరించబడిన సంగతి సభ్యునికి తెలుసునని, భద్రతా సంఘం ప్రతినిధులు కొందరు ఈ సమస్యపై వెలువరించే అభిప్రాయాలు మన అభిప్రాయాలకు అనుగుణంగా లేనందుకు తను చింతిస్తున్నానని ప్రధాని నెహ్రూ అన్నారు.

భద్రతా సంఘంలో ఇండియా ప్రతినిధి సుదీర్ఘ ప్రసంగాలు చేసినప్పటికీ, అవి భద్రతా సంఘం సభ్యుల అభిప్రాయాలను మార్చినట్టుగా కనిపించదని శ్రీ జస్వంత్ సింగ్ అనగా, వారి మనస్సులు మారివుంటే కాశ్మీర్ సమస్య ఎన్నడో పరిష్కారమై వుండేది కదా అని ప్రధాని జవాబు చెప్పారు.

## ఐదు ఉత్తమ గ్రంథాలకు సాహిత్య అకాడెమీ బహుమతి

### శ్రీరామకృష్ణుని జీవిత చరిత్రకు 5,000 రూపాయలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—1957 సంవత్సరానికి సాహిత్య అకాడెమీ అవార్డులను ఐదు భారతీయ భాషలలో ఉత్తమ గ్రంథాలు రచించిన రచయితలకు నేడు భారత ప్రధాని, సాహిత్య అకాడెమీ అధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బహూకరించారు. ఈ గ్రంథాలు 1954—57 లో ప్రచురించబడ్డాయి.

బహుమతులు పొందినవారు వీరు: బెంగాలీ: శ్రీ ప్రేమేంద్ర మిత్ర—సాగర్ థాకే ఫేర్ (కవితా గుచ్ఛం). హిందీ: ఆచార్య నరేంద్ర దేవ్—బుద్ధ ధర్మ దర్శన్ (బౌద్ధ మత గ్రంథం). తెలుగు: శ్రీ చిరంతనానందస్వామి—రామకృష్ణుని జీవిత చరిత్ర. ఉరుదూ: డాక్టర్ ఖ్వాజా అహమద్‌ఫరూకీ-మీర్‌తకీమీర్ (ఉరుదూ కవి మీర్ కవితపై ఉత్తమ విమర్శ గ్రంథం) మలయాళం: శ్రీ తకళి శివశంకర్ పిళ్లే—చెమ్మీన్ (నవల).

వీరికి 5,000 రూపాయల చెక్కు, రచయిత పేరు, గ్రంథ నామం, బహుమతియిచ్చిన సంవత్సరం తెలిపే తామ్రశాసనం ఇవ్వబడ్డాయి. ఈ తామ్రశాసనంలో సాహిత్య అకాడెమీ అధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సంతకం చెక్కబడిఉంది.

ఆచార్య నరేంద్రదేవ్ మరణించినందు ఆయనకు హిందీ గ్రంథానికిచ్చిన బహుమతి ఆయన కుమారుడు, శ్రీ హర్షవర్ధన్ స్వీకరించాడు.

ప్రధాని నెహ్రూ ఈ సందర్భంలో ముక్తసరిగా ప్రసంగిస్తూ, బహుమతులు పొందినవారిని అభినందించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మరణం కారణంగా బహుమతి ప్రదానం బహిరంగంగా జరుపడానికి అవకాశం లేకపోయిందన్నారు. ఈ బహుమతులు సృజనాత్మక రచన ప్రోత్సహించగలవని భావిస్తున్నానన్నారు.

నేడు సాహిత్య అకాడెమీ బహుమతిపొందిన 'బుద్ధ-ధర్మ-దర్శన్' ను ఆచార్య నరేంద్రదేవ్ 1942 లో క్విట్ ఇండియా ఉద్యమం తర్వాత తనతోపాటు ఇతరులతోను అహమద్ నగర్ జైలులో వున్నప్పుడే ప్రారంభించిందని అన్నారు.

సాహిత్య అకాడెమీ ఉపాధ్యక్షుడు, వైస్-ప్రెసిడెంట్, డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ, బహుమతి పొందిన రచయితలను అభినందించారు. ఈ బహుమతులు రచయితలలో ఇతోధిక ఉత్సాహావేశాలు కలిగించి, తమ తమ సాహిత్యరంగాలలో కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప జేసుకోగలరని ఆశిస్తున్నానన్నారు.

సాహిత్య అకాడెమీ 1954 లో స్థాపింపబడింది మొదలు భారత భాషలలో ఉత్తమ గ్రంథాలను ఇస్తూనే వుంది.

### బహుమాన గ్రహీతల పరిచయం

శ్రీ ప్రేమేంద్ర మిత్ర బెంగాలీ 1904 లో బెనారెస్‌లో జన్మించారు. ఈ బెంగాల్‌లో ప్రసిద్ధ కవి, కథానిక రచయిత, వ్యాసకర్త.

ఆచార్య నరేంద్రదేవ్ గొప్ప విద్వాంసుడు, విద్యావేత్త, సోషలిస్టు నాయకుడు, స్వాతంత్ర్యోద్యమ ప్రముఖ యోధుడు. ఇండియా సోషలిస్టు పార్టీ స్థాపకులలో ఒకరు. కాశీవిద్యా పీఠ్ స్థాపించారు. లక్నో, బెనారస్ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు. పార్లమెంటు సభ్యుడుగావున్నారు. బుద్ధ-ధర్మ-దర్శన్ బౌద్ధమత తత్వాల అభివృద్ధిని వివరించే ఉద్గ్రంథం. ఈయన 1956 లో మరణించారు.

శ్రీ తకళి శివశంకరపిళ్లై కేరళంలోని అంబలపుళ గ్రామంలో 1914 లో జన్మించారు. మలయాళంలో ప్రముఖ కథా రచయిత, నవలాకారుడు. కర్షకుల వంశంలో జన్మించి న్యాయవాద వృత్తి అవలంబించాడు. రచన అభిమాన విషయం. అకాడెమీ ఈయన లోగడ రచించిన "రంతంగజి" అనే నవలను ప్రధాన భారతీయ భాషలలోకి అనువదించడానికి ఎన్నుకుంది.

52 సంవత్సరాల వయస్సుగల శ్రీ చిరంతనందస్వామి ఆంధ్రప్రదేశ్‌లోని ముమ్మిడివరంలో జన్మించారు. ఈయన తెలుగు వచన రచన అత్యద్భుతం. ఈయన ఇంతవరకు రామకృష్ణ, వివేకానంద తత్వవిచారానికి సంబంధించిన దాదాపు 20 గ్రంథాలు రచించారు. రామకృష్ణుని జీవిత చరిత్ర 1956 లో ప్రచురించబడింది. ఈయన వచన రచనశైలి, సూక్ష్మాతి సూక్ష్మ వేదాంత భావాలను ఈయన పొంకంగా, సూత్రప్రాయంగా చెప్పే తీరు విశిష్టమైనవి.

"మీర్‌తకీమీర్" అనే కవితా విమర్శ గ్రంథం రచించిన డాక్టర్ ఖ్వాజా అహమ్మదు ఫరూకీ ఉత్తర ప్రదేశ్‌లోని మూరాదాబాదుజిల్లా బచ్రాంవ్‌లో జన్మించారు. గంభీర పాండిత్యంకలవారు. ఉత్తమ విమర్శకులు: 1957 లో పశ్చిమ జర్మనీలోని మ్యూనిచ్‌లో జరిగిన 24 వ అంతర్జాతీయ ఓరియంటల్ కాంగ్రెస్‌కు ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రతినిధిగా వెళ్లారు. ఈయన రాయల్ ఏషియాటిక్ సొసైటీ ఫెలో కూడా.

## బెంగుళూరు ఫ్యాక్టరీలో బైఠాయింపు సమ్మె

బెంగుళూరు, ఫిబ్రవరి 25—హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీలోని మొదటి షిఫ్టు కార్మికులు 3,000 మంది నిన్న ఉదయం పనికి వచ్చినప్పటినుంచి బైఠాయింపు సమ్మె జరుపుతున్నారు. నిన్న సాయంత్రం నాలుగు గంటలకు పనికి వచ్చిన షిఫ్టు కార్మికులు కూడా బైఠాయింపు సమ్మె సాగించారు. నేడు కూడా ఈ సమ్మె సాగుతూనే వుంది.

గ్రామీణ నీటి సరఫరా పథకాలను జరుపుకొనే నిమిత్తం ఇండియా ప్రభుత్వం కేరళ ప్రభుత్వానికి 4 లక్షలు, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి 7 లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఈ విరాళాన్ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వినియోగించుకోవలసి ఉంటుంది.

# బ్రిటన్‌లో వుంచబడే అమెరికన్ రాకెట్లు

## రాయల్ వైమానిక దళం చేతనే ప్రయోగం

### ఎప్పుడు ప్రయోగించేదీ ఆంగ్లో-అమెరికన్ ప్రభుత్వాలే సమష్టి నిర్ణయం చెయ్యగలవట

లండన్, ఫిబ్రవరి 24—

బ్రిటన్‌లోని రాకెట్ స్థావరాలలో వుంచబడే అమెరికన్ రాకెట్లను ప్రయోగించే భారం రాయల్ వైమానిక దళమే వహించగలదనీ, వాటిని ప్రయోగించడం విషయమై బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలే "సమష్టి నిర్ణయం" చేస్తూ వుండగలవని ఆ రెండు దేశాల మధ్య అధికార పూర్వకంగా జరిగిన ఒడంబడిక వివరాలు తెలుపుతున్నవి.

నేడు ప్రకటించబడిన ఈ వివరాలనుబట్టి రాకెట్లకు అమర్చబడే అణ్వస్త్రాలు అమెరికనుల ఆధీనంలో ప్రేలడానికి అవకాశం లేని నిరాయుధ పరిస్థితిలో వుంచబడగలవని, ప్రమాదవశాత్తు ప్రయోగించబడడం అసంభవం కాగల విధంగానే అవి రూపొందించబడినవనీ ఈ వివరాలు తెలియజేస్తున్నవి.

ఈ సందర్భంలో జరిగిన ఆంగ్లో—అమెరికన్ ఒడంబడిక అయిదు సంవత్సరాలకు తక్కువ కాకుండా అమలులో వుండగలదని, ఆ గడువుకు పిమ్మట ఏ ప్రభుత్వమైనా ఆరు మాసాల నోటీసుతో ఒడంబడికను రద్దు చేసుకోవచ్చుననీ కూడా ఈ వివరాలు సూచిస్తున్నవి.

అమెరికన్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్, వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ హెరాల్డ్ కాక్సియాల మధ్య నేడు లేఖల మార్పిడి జరగడంతో ఒడంబడిక పూర్తి అయింది.

బ్రిటిష్ రక్షణ మంత్రి శ్రీ డంకన్ శాండిస్ నేడు కామన్సు సభలో ఒక ప్రకటన చేస్తూ అమెరికన్ రాకెట్ స్థావరాలు ముఖ్యంగా ఈస్ట్ ఆంగ్లియా, లింకన్ షైర్, యార్క్ షైర్‌లలో ఏర్పాటు చెయ్యబడగలవని అన్నారు. అవి కొన్ని ప్రాంతాలలో చెదురుగా అట్టే పెట్టబడగలవనీ, ఎన్ని స్థావరాలు నిర్మించబడేదీ, స్థావరానికి ఎన్ని రాకెట్లు వుంచబడేదీ, సరిగా అవి ఏ స్థలంలో ఏర్పాటు చెయ్యబడేదీ వెల్లడించడం శ్రేయస్కరం కాదని శ్రీ శాండిస్ అన్నాడు.

### శాండిస్ వివరణ

శ్రీ శాండిస్ ప్రకటనకు వెంబడినే పార్లమెంటులోని లేబర్ సభ్యులు ఆంగ్లో—అమెరికన్ ఒడంబడికను గురించిన ప్రశ్న పరంపరతో ముట్టడించారు. ఏ పరిస్థితిలో ఈ రాకెట్లు ప్రయోగించబడేదీ చెప్పమన్నారు.

రక్షణ మంత్రి శ్రీ శాండిస్ జవాబిస్తూ బడిన రాకెట్లు ఎప్పుడు ప్రయోగించబడేదీ బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలే సమష్టిగా నిర్ణయించగలవనీ, ప్రభుత్వాలే గాని సేనానులు ఈ నిర్ణయం చెయ్యరనీ నొక్కి చెప్పాడు.

ఆయన ఇంకా ఈ విధంగా వివరించాడు :—

"అమెరికా తన స్వంత ఖర్చుపై సరఫరా చేసే థార్ రాకెట్లను బ్రిటన్‌లోని రాయల్ వైమానిక దళంవారే ఉపయోగిస్తారు. వారికి ప్రయోగం విషయమై అమెరికాలో శిక్షణ ఇవ్వబడుతుంది.

రాకెట్లకుండే అణ్వస్త్ర ముఖాలు అమెరికా ఆధీనంలోనే వుంటాయి. ఉభయ ప్రభుత్వాలు సమష్టి నిర్ణయం చేసిన మీదటనే యివి ప్రయోగించబడుతాయి. స్థావరాల నిర్మాణ వ్యయం సుమారు ఒక కోటి స్టర్లింగ్ బ్రిటన్ భరిస్తుంది.

"వాటిని నిర్వహించి ప్రయోగించగలిగే శక్తిని సంపాదించుకోగానే ఆ రాకెట్ల యాజమాన్యం బ్రిటిష్ ప్రభుత్వానికి సంక్రమిస్తుంది."

వీటి నిర్మాణం రష్యాకు, పాశ్చాత్య రాజ్యాలకు మధ్య శిఖరాగ్ర చర్చలకు ముందుగా ప్రారంభించబడడానే పోమీ యువ్వవలసినదని లేబర్ ప్రతిపక్షం కోరింది. కాని శ్రీ శాండిస్ అందుకు నిరాకరించాడు.

"రష్యనులు తమ రాకెట్ నిర్మాణ ప్రయత్నాలను నిలిపివేశారని భావించడానికి తగినంత కారణం కనిపించడం లేదు. మనం మన ప్రయత్నాలను నిలుపుకుంటే వారికి ఆశ్చర్యం కలుగుతుంది."

రాకెట్ల ప్రయోగంలో శిక్షణ పరీక్షలు అమెరికాలోనే జరుగగలవనీ, వాటిని పరిశోధన ప్రాయంగా పరీక్షించే నిమిత్తం ఉమ్మెరా ప్రాంతాన్ని ఉపయోగించుకొనడం విషయమై అమెరికా అనుమతిపై ఆస్ట్రేలియన్ ప్రభుత్వంతో బ్రిటన్ ఒక ఏర్పాటు చేయగలదనీ, వీటి ప్రయోగాన్ని గురించి బ్రిటిష్ ఉద్యోగులకు అమెరికాలో శిక్షణ నివ్వడానికి అయ్యే వ్యయాన్ని రాకెట్ల ఖరీదులను, అందు కవసరమైన ప్రత్యేక యంత్ర పరికరాల ఖరీదును అమెరికాయే భరిస్తుందనీ, స్థావరాల నిర్మాణానికి కొన్ని రకాల యంత్ర సామగ్రి సరఫరాకు అయ్యే వ్యయం సుమారు ఒకకోటి స్టర్లింగ్‌ను బ్రిటన్ భరిస్తుందనీ శ్రీ శాండిస్ పేర్కొన్నాడు.

అణ్వస్త్ర ముఖాలను అమెరికా తన ఆధీనంలోనే వుంచుకొనే పరిస్థితిలో వాటిని బ్రిటన్ స్వయంగా నిర్ణయించుకొనేయత్నం చెయ్యగలదా అని ప్రశ్నించగా వానికి శ్రీ శాండిస్ ఈవిధంగా జవాబిచ్చాడు:

"1500 మైళ్ల దూరం పోగల అమెరికన్ థార్ రాకెట్‌కు అమర్చే అణ్వస్త్రాలను బ్రిటన్ తయారు చేసుకొనలేకపోవడం లేదు. అంతకంటె యింకా ఎక్కువ విజ్ఞానపూర్ణమైన పూర్తి బ్రిటన్ రాకెట్‌ను అభివృద్ధి చేసుకొనడం పట్లనే తన శక్తి యుక్తులను కేంద్రీకరిస్తున్నది.

"యుద్ధ ప్రేరేపకులను నిరుత్సాహపరచడానికి యివి ఉపకరించబడగలవు. ఆయుధ విసర్జన జరిగేలోపుగా శాంతి స్థాపనకు పాశ్చాత్య రాజ్యాలు చేసే కృషిని యివి బలపరచగలవు. యుద్ధం సంభవిస్తే తప్ప వీటిని పరిశోధనకోసం ప్రయోగించే పరిస్థితి కూడా బ్రిటన్‌లో రానేరాదు."

### "అమెరికా, బ్రిటన్‌లకు, రష్యాకు కూడా ముప్పే"

లండన్, ఫిబ్రవరి 25—రాకెట్ స్థావరాలపై బ్రిటన్, అమెరికాల మధ్య జరిగిన ఒడంబడికను గురించి మాస్కో రేడియో నేడు వ్యాఖ్యానిస్తూ బ్రిటన్‌లోని అమెరికన్ రాకెట్లు బ్రిటిష్ వారికి, రష్యనులకు అమెరికనులకు, కూడా ప్రమాదకరమేనని అన్నది.

ఉత్తర అమెరికా నుద్దేశించి బ్రాడ్‌కాస్ట్ చేసిన ప్రకటనలో మాస్కో రేడియో ఇంకా ఇలా అన్నది :

"ఇవి మనదేశం నడిగడ్డ మీద వుండడంవల్ల తనకేమీ భయంలేదని అమెరికా భావిస్తున్నదా? ఈ ఆయుధాలన్నీ యుద్ధంకోసం నిర్దేశించబడినవి. ఇవి ఒకరికి వ్యతిరేకంగానే నిల్వ చెయ్యబడుతున్నది. ఆ ఒకరు రష్యా. సరే, మమ్మల్ని బెదిరించినపుడు మేము కూడా తగు జాగ్రత్తలోనే వుండాలి. ప్రస్తుతసమయంలో యుద్ధానికిదూరం ఒక నిరోధం కాదు. యుద్ధానికి దూరం, హద్దులు అనేవి లేవు. అమెరికాయే కనక తొలి కాల్పు జరిపితే ప్రతీకారం జరగబోదనే అనుకొంటుందా ?

"బ్రిటన్‌లోని అమెరికన్ రాకెట్లు బ్రిటిష్ వారికి, రష్యనులకు, అమెరికనులకు కూడా

## బంకూర్మూలా గనులలో తిరిగి పనులు ప్రారంభం

కలకత్తా, ఫిబ్రవరి 24—అసన్‌సోల్‌కు తూర్పున పన్నెండు మైళ్ల దూరంలో వున్న బంక్యామూలా బొగ్గుగనులలో, నిరుపయోగంగా వున్న ఒక గనినుంచి నిన్నను మంటలు ప్రజ్వరిల్లడంతో నాలుగు గనులలో పనిచేసిన పనులన్నీ నేడు మామూలుగా ప్రారంభమైనట్లు గనుల మేనేజిమెంటు వారు నేడు ప్రకటించారు.

### హోచిమిన్ సంతాప సందేశం

ఉత్తర వియత్నాం అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ ఫిబ్రవరి 9 వ తేదీన చిన్నాకురి గనిలో జరిగిన ప్రేలుడు ప్రమాదానికి తమ సంతాపాన్ని తెలియజేస్తూ సందేశం పంపించారు.

హెనోయ్‌నుంచి, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌కు ఆయన కింది కేబుల్‌ను పంపించారు:

"చిన్నాకురి ప్రాంతం ప్రజలు త్వరగా కోలుకొని, మామూలు పనులు చేసుకుంటూ నవ భారత నిర్మాణానికి సహాయపడాలని కోరుతున్నాను"

దీనికి గవర్నర్ పద్మజ నాయుడు సమాధానం పంపిస్తూ సానుభూతితో సందేశాన్ని పంపించినందుకు డాక్టర్ హెూకు అభినందనాలు తెలియజేశారు. ఆ ప్రమాదానికి గురిఅయిన వారందరికీ ఈ సందేశంవల్ల కొంతవరకు సంతాపం తగ్గిపోగలదన్నారు.

### అమెరికా బొగ్గుగనుల కార్మికులనుంచి సహాయం

ధన్‌బాద్, ఫిబ్రవరి 23—గత బుధవారం నాడు చినాకురిలోను, కేంద్ర బొరాగనులలోను జరిగిన ప్రేలుడు ప్రమాదంలో అసువులు కోల్పోయిన బొగ్గు కార్మికులమీద ఆధారపడివున్న వారికి సహాయంగా అమెరికా బొగ్గుగనుల కార్మికులు పంపిన 2,000 డాలర్ల బహుమతిని నేడిచ్చట అందజేశారు.

అమెరికా రాయబారి కార్యాలయంలో కార్మిక శాఖ ప్రతినిధి డేవిడ్ బర్జెస్, ఈ చెక్కును, ఇండియా గనుల కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షుడు మైకేల్ జాన్‌కు అమెరికా రాయబారి శ్రీ ఎల్వర్త్ బంకర్ తరపున అందజేశారు.

ఈ బహుమతిని స్వీకరిస్తూ శ్రీ జాన్ ఈ సహాయానికి హర్షాన్ని తెలియజేస్తూ అభినందనాలతో కూడిన కేబులును అమెరికా గనుల కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జాన్ ల్యూయీకి తాను పంపించినట్లు చెప్పారు. ఇక్కడ జరిగిన ఈ ఫెడరేషన్ వార్షిక సభలో ఈ చెక్కును బహూకరించారు.

అంతర్జాతీయ స్వతంత్ర ట్రేడ్ యూనియన్‌ల కాన్ఫెడరేషన్ విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. మధుర్, ఈ సంస్థ వారు కూడా భారతీయులైన కార్మికుల కుటుంబాలనుకు 5,000 రూపాయలు బహూకరించగలరన్నారు.

## అంబాలాలో ప్రమాదం

### ముగ్గురి మృతి

అంబాలా, ఫిబ్రవరి 24—అంబాలా ప్రాంతంలో గత 22 వ తేదీన సైనికులకు శిక్షణ గరపబడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు ఒక ఫిరంగి గుండు ప్రేలి ముగ్గురు సైనికోద్యోగులు మరణించినారని, మరొక ఇద్దరికి గాయాలు తగిలినవని నేడు ప్రకటించబడింది.

శిక్షణ నిమిత్తమై సైనిక పటాలాలు కాల్పులు సాగించి, తరువాత నిర్ణీత కార్యక్రమం ప్రకారం గుండ్లు పడిన స్థావరాలను గుర్తుపెట్టడానికి వెళ్లినప్పుడు ప్రేలకుండా పడివున్న ఒక గుండు కనుపించిందని, ఇంతలోనే అది అకస్మాత్తుగా ప్రేలినందున ఈ ప్రమాదం సంభవించిందని, కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

గాయపడిన వారిద్దరికీ మొప్పం లేదని కూడా పేర్కొనబడింది.

# కొత్త అరబ్ రిపబ్లిక్‌కు ఇండియా ప్రెసిడెంట్ ప్రసాద్ శుభాకాంక్షలు

('ఆంధ్రప్రభ' ప్రత్యేక ప్రతినిధి), న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

ఈజిప్టు, సిరియాల యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను ఇండియా అధికార రీత్యా గుర్తించినట్లు అరబ్ రిపబ్లిక్ తొలి ప్రెసిడెంట్ శ్రీ గమాల్ అబ్దుల్ నాజర్‌కు ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు తెలియ జేశారు,

ప్రెసిడెంట్ ప్రసాద్ తన సందేశంలో ఇలా పేర్కొన్నారు :—

"యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సంస్థాపనకు ఈజిప్టు, సిరియాలు ఏకమైనవని, కొత్త రిపబ్లిక్‌కు తొలి ప్రెసిడెంట్‌గా మీరు ఎన్నుకొనబడినారని విని నేను చాలా సంతోషించాను. ఇండియా ప్రభుత్వం తరపున, ప్రజల తరపున, స్వయంగానూ—ఈ కొత్త రిపబ్లిక్ అవతరణను హర్షిస్తున్నాము. అధికారరీత్యా మీ రిపబ్లికను ఇండియా గుర్తిస్తున్నది కూడా.

"ప్రపంచంలోని ప్రజల మధ్య సన్నిహిత సహకారం పొసగి, ఒకరి నొకరు అర్థం చేసుకొన గలిగినప్పుడే మానవత మనుగడ సాధ్యపడగలదు. ఆర్థిక, సాంఘిక రంగాలలో అభివృద్ధి సాధనకు ప్రజల శక్తి యుక్తులు వినియోగించబడాలి. ప్రజల జీవన ప్రమాణం హెచ్చించబడాలి. ఈజిప్టు సిరియాల యూనియన్ ఈ లక్ష్యాల సాధనకై కృషి చెయ్యగలదనే నేను ఆశిస్తున్నాను. మీకు సదా ఆరోగ్యం కలగాలని, మీ కొత్త రిపబ్లిక్ ప్రజలు అభ్యుదయం పొందాలని నేను కోరుతున్నాను.

## డమాస్కస్‌కు నాజర్ రాక

### సిరియన్ ప్రజలచే బ్రహ్మాండమైన స్వాగతం

డమాస్కస్, ఫిబ్రవరి 24—కొత్త యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ కర్నల్ గమాల్ అబ్దుల్ నాజర్ నేడు డమాస్కస్‌కు రాగానే లక్షమందికి పైగా సిరియన్ ప్రజలు బ్రహ్మాండమైన స్వాగత మిచ్చి హర్షధ్వానాలు చేశారు.

రిపబ్లిక్ అవతరణకు పిమ్మట ప్రెసిడెంట్ నాజర్ డమాస్కస్‌కు రావడాని కిదే మొదలు.

ప్రెసిడెంట్ ప్రసాదంలో ప్రెసిడెంట్ నాజర్‌ను మక్రీవిల్ కువాట్లీ ఆలింగనం చేసుకున్నారు. తరువాత ప్రాసాదం బాల్కనీపైకి ప్రెసిడెంట్ నాజర్ రాగా అక్కడ గుమిగూడిన అశేష ప్రజానీకం హర్షధ్వానాలు చేశారు.

రెండవసారి ప్రెసిడెంట్ నాజర్‌ను బాల్కనీ మీదికి తీసుకువచ్చిన మక్రీవిల్ కువాట్లీ ఆ జనాన్ని వుద్దేశించి—"ఈయన మీ కొత్త ప్రెసిడెంట్. మీ మాతృభూమిపై ఎవరు దురాక్రమణ జరిపినా చెదరగొట్టగల సమర్థుడు." అని పరిచయం చేశాడు.

లక్షమంది ప్రజల జయజయ ధ్వానాల మధ్య ప్రెసిడెంట్ నాజర్ "కొత్త రిపబ్లిక్ శాంతి స్వాతంత్ర్యాల పతాకాన్ని ప్రతిష్ఠించడానికే అవతరించిం" దని అన్నాడు.

దీనికి ముందు ప్రెసిడెంట్ నాజర్ వచ్చినట్లు తెలియగానే ప్రజలు వందలు, వేలుగా ప్రెసిడెంట్ ప్రాసాదం వద్దకు వచ్చి "మా ప్రెసిడెంట్‌ను మేము చూడాలి. నాజర్‌ను మేము చూడాలి" అని నినాదాలు చేశారు.

"డమాస్కస్ సందర్శించాలని నేను ఎల్లప్పుడూ కోరుకుంటాను. అరబ్ జాతీయతకు ఉత్తేజం కలిగినది యిక్కడ నుంచే నని నా అభిప్రాయం. అరబ్ ప్రాబల్యాధికారాలకు తార్కాణమైన కొత్త రిపబ్లిక్ అవతరించింది. ఇది శాశ్వతమైన సంఘటన. ప్లెబిసైట్ ఫలితం ప్రకటించబడగానే డమాస్కస్‌కురావలసిందన్న శ్రీ కువాట్లీ సలహా ప్రకారమే నేను యిక్కడకు వచ్చాను. రిపబ్లిక్‌పై ప్లెబిసైట్ ఫలితానికి నేను గర్విస్తున్నాను. ఆ బాధ్యతను పూర్తిగా గుర్తిస్తున్నాను" అని ఆయన అన్నాడు.

ప్రెసిడెంట్ నాజర్‌తో కూడా వచ్చిన రిపబ్లిక్ సాయుధబలాల సర్వ సేనాని జనరల్ అబ్దుల్ హకీం అమర్ ప్రసంగిస్తూ కొత్త రిపబ్లిక్‌ను కాపాడుకోవలసిన బాధ్యత మీపై కలదు అని వారిని హెచ్చరించాడు.

"మీరు మీ హృదయాలతో— రక్తంతో, స్వేదతో చర్యలతోదానిని కాపాడుకోవలసి వుంది" అని ఆయన అన్నాడు.

కొత్త మంత్రివర్గం ఏర్పాటునుగురించి, రెండు ప్రాంతీయ సలహా సంఘాల సంస్థాపనను గురించి శ్రీ ఎల్ కువాట్లీతోను, యితర సిరియన్ మంత్రి తోను చర్చించడం నిమిత్తమే ప్రెసిడెంట్ నాజర్ యిక్కడకు వచ్చాడు.

## బాగ్దాద్ సంధిలో జోర్డాన్ ప్రవేశం?

### రష్యా అనుమానం

మాస్కో, ఫిబ్రవరి 23 ఈజిప్టు, సిరియాలతో స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించుకొనడానికి తాను పూర్తిగా సిద్ధంగా వున్నట్లు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను గుర్తిస్తూ పంపిన అధికారపూర్వక సందేశంలో రష్యా పేర్కొన్నది.

మాస్కో పత్రికలలో ప్రకటించబడిన ఈ సందేశం జోర్డాన్ ఇరాక్ యూనియన్ పాశ్చాత్య రాజ్యాలు బాగ్దాద్ రక్షణ సంధిని బలపరచడానికి వేసిన ఎత్తు మాత్రమే అని వ్యాఖ్యానించింది.

ఇరాక్‌కు యింతకుముందే సభ్యత్వం కల బాగ్దాద్ రక్షణ సంధిలో జోర్డాన్ చేరిక తీరని పరిస్థితి ఏర్పడవచ్చుననే భయసందేహాలు ఇక్కడ వెలిబుచ్చ బడుతున్నవి.

ఈజిప్ట్, సిరియాలు రెండింటితోను రష్యా దీర్ఘకాలిక ఆర్థిక ఒడంబడికలు చేసుకొన్నది. ఆ దేశాలలోని ఆంతరంగిక రాజకీయాలమాట ఎలా వున్నప్పటికీ, రెండు దేశాలు యూనియన్‌గా ఏర్పడాలనే ఆశిస్తూ వచ్చింది.

ఈ ఒడంబడికలు పూర్తిగా అమలు జరిగితే సోవియట్ ఆర్థిక విధానాలకు ఈజిప్ట్, సిరియాల ఆర్థిక విధానాలకు మధ్య దృఢతర సంబంధమేర్పడ గలదు.

సవూదీ అరేబియాలోని జెడ్డా నుంచి అమ్మాన్‌కు చేరుతున్న వార్తలనుబట్టి సవూద్ రాజు ఫైజల్‌తో ఫెడరేషన్‌లు సహా అరబ్ రాజ్యాలలోని రాజకీయ పరిస్థితిని గురించి చర్చించ గలడని తెలుస్తున్నది

సవూదీ అరేబియా ప్రస్తుతానికి అందులో చేరనప్పటికీ ఫెడరల్ అరబ్ రాజ్యంతో సంపూర్ణ సహకార సామరస్యాలు నెరపగలదని ఈ వార్తలు తెలుపుతున్నది.

# సూడాన్ సరిహద్దు ప్రాంతంలో ఈజిప్షియన్ సైనిక పటాలం

## భద్రతాసంఘానికి ఖార్టూం ఫిర్యాదు?

ఖార్టూమ్, ఫిబ్రవరి 24—

ఈజిప్ట్, సూడాన్‌లు, వివాదపడుతున్న సరిహద్దు ప్రాంతంలోని ఒక దూరప్రదేశంలో ఒక ఈజిప్షియన్ పటాలం సూడానీస్ గస్తీ దళానికి కనిపించిందని సూడాన్ ప్రధాని అబ్దుల్లా ఖలీల్ నిన్న రాత్రి యిక్కడ పేర్కొన్నాడు. దీనిపై భద్రతాసంఘం సమావేశానికి ఏర్పాటు చెయ్యవలసినదిగా సమితిలోని తమ ప్రతినిధికి ఆదేశించబడుతూ వుందని కూడా ఆయన అన్నాడు.

సూడానీస్ బలాలు ఎట్టి చర్యను తీసుకోలేదని శ్రీ ఖలీల్ రాయిటర్ విలేకరితో అన్నాడు.

గత రెండు రోజులలోను చెప్పినదానికి భిన్నంగా ఈజిప్షియన్ బలాలు సూడాన్ భూభాగంలో ప్రవేశించినందున భద్రతా సంఘం సమావేశానికి తిరిగి ఏర్పాటు చెయ్యవలసినదిగా ఆదేశిస్తూ సమితిలోని తమ ప్రతినిధికి ఒక సందేశం పంపబడుతూ వుందని కూడా ఆయన పేర్కొన్నాడు.

"సరిహద్దు ప్రాంతానికి మేము పంపిన సైన్యాన్ని ఉపసంహరించుకునే ప్రసక్తే రానేలేదు. సూడాన్ జనరల్ ఎన్నికలలో ఆ ప్రాంతంలోని సైనికులు పాల్గొనడానికి వీలుగా గురువారం నాడు అక్కడకు ఒక కమీషన్ వెళ్లి తగిన ఏర్పాట్లు చెయ్యగలదు" అని ఆయన అన్నాడు.

దీనికి ముందు ఎన్నికలలో పాల్గొనడానికి వీలుగా ఈ అదనపు దళాలు ఉపసంహరించబడవచ్చునని వార్తలు వచ్చినవి.

### మార్చి 20 వరకు చర్చ వాయిదా

సింక్వారా, ఫిబ్రవరి 24—సూడాన్ సాంఘిక వ్యవహారాల మంత్రి శ్రీ మహమ్మద్ అబూసిన్ నేడు ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ ఈజిప్టు నుంచి దాని రాయబారి ద్వారా అందజేయబడిన మెమోరాండంలో సూడాన్ సరిహద్దు ప్రాంతంలో ప్రవేశించిన ఈజిప్షియన్ సైనిక పటాలం ఉపసంహరణమాట స్పష్టంగా పేర్కొనబడలేదని అన్నాడు.

"హలెయిబ్‌కు ఉత్తరంగా 20 మైళ్ల దూరంలోని అబురుమడా వద్ద ఒక సూడాన్ గస్తీ దళానికి ఒక ఈజిప్షియన్ పటాలం కనిపించింది, ఆ సైనికులు కందకాలు త్రవ్వి కొన్నారు. వారు తమ పతాకాన్ని ప్రతిష్ఠించుకున్నారు కూడా. స్థానిక జిల్లా కమీషనర్ వారిని వైదొలగవలసిందని కోరగా వారు నిరాకరించారు. తమ ప్రభుత్వంతో ఉపసంహరణ విషయమై సంప్రతిస్తానని ఆ పటాలం ఉద్యోగి అన్నాడు. వారి వద్ద రేడియో ట్రాన్స్‌మిటర్లు కూడా వున్నవి. బహుశా వాటి ద్వారానే వారు తమ పై అధికారులతో సంప్రతించవచ్చు" నని మంత్రి శ్రీ మహమ్మద్ అబూసిన్ అన్నాడు.

### సూడాన్ ప్రతినిధి ప్రకటన

మిత్రరాజ్య సమితి కార్యాలయం.

(న్యూయార్క్) ఫిబ్రవరి 24—మిత్రరాజ్య సమితిలోని సూడాన్ ప్రతినిధి శ్రీ యాకూబ్ ఉస్మాన్ నేడు ఒక ప్రకటన చేస్తూ ఖార్టూమ్ నుంచి అధికార పూర్వకంగా తనకు ఆదేశాలు అందగానే ఈజిప్టుకు తమ దేశానికి మధ్య ఏర్పడిన విభేదాలను గురించి చర్చించే నిమిత్తం 'జరుగరు'గా సమావేశం ఏర్పాటు చెయ్యవలసిందిగా తాను భద్రతా సంఘాన్ని కోరగలనని అన్నాడు. ప్రధాని శ్రీ అబ్దుల్ ఖలీల్ నుంచి తనకు ఇంకా ఉత్తరువులు అందలేదని ఆయన అన్నాడు.

ఈ విషయం చర్చించే నిమిత్తం భద్రతా సంఘం శుక్రవారంనాడు సమావేశం జరిపింది. ఆ రెండు దేశాలు రాయబారాల ద్వారా తమ వివాదాన్ని పరిష్కరించుకొనే అవకాశమివ్వడానికి చర్చను వాయిదా వేసింది.

అవసర పరిస్థితులు ఏర్పడితే భద్రతా సంఘాన్ని వెంటనే సమావేశ పరచవచ్చునని సంఘానికి ఈ నెలలో అధ్యక్షత వహిస్తున్న సోవియట్ ప్రతినిధి శ్రీ ఎ. సొబోలేవ్ అన్నాడు.

## అజాద్ మృతికి డాక్టర్ హెూ సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—వియత్నాం ప్రజాస్వామిక రిపబ్లిక్ అధ్యక్షుడు, డాక్టర్ హోచిమిన్ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు కింది విధంగా సందేశం పంపించారు :—

"విద్యామంత్రి శ్రీ అబుల్‌కలాం అజాద్ మరణవార్త విన్నప్పుడు, నాకు ఆఘాతం తగిలినట్లయింది. ఆయన మృతితో భారత ప్రజలు ప్రఖ్యాతులను ఒక మహా దేశభక్తుణ్ణి కోల్పోయారు. భారత స్వాతంత్ర్యం కోసం నవభారత నిర్మాణం కోసం ప్రాణాలను ధారపోసిన ఒక పుత్ర రత్నాన్ని భారతదేశం కోల్పోయింది. భారత ప్రజలకు వాటిల్లిన యీ వియోగ దుఃఖంలో వారికి నా సానుభూతి అందజేయ గోరుతున్నాను.

# కాశ్మీర్‌లో కొత్త ఉద్యమం బయలుదేరిందట

## పాకిస్తాన్ ప్రధాని నూన్ వింత ప్రచారం

### తీవ్ర పరిణామాలు సంభవించగలవని ఇండియాకు హెచ్చరిక !

కరాచీ, ఫిబ్రవరి 24—

కాశ్మీర్‌పట్ల తన వైఖరిని ఇండియా మార్చుకొనకపోతే, అతి తీవ్రతరమైన పరిణామాలు తప్పవని, నిన్న సాయంత్రం ముల్తాన్‌లో జరిగిన సభలో ఉపన్యసిస్తూ పాకిస్తాన్ ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్ హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ లోయలోని ప్రజలు విదేశీయుల దమననీతిని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు గనుక కాశ్మీర్ సమస్య మళ్లీ "ప్రతిష్టం"దని కూడా పాకిస్తాన్ ప్రధాని అన్నట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ వాంఛిస్తున్నదని, ఇండియా, పాకిస్తాన్‌లు స్నేహపూర్వకంగా మెలగడానికి, ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనాలని పాకిస్తాన్ అభిప్రాయపడుతున్నదని కూడా ఆయన అన్నాడట.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ వైఖరిని సమస్త ప్రపంచం హర్షించిందని చెబుతూ, ఈ సమస్యను తుదకు ప్లెబిసైట్ మాత్రమే పరిష్కరించబడగలదని తనకు పూర్తిగా నమ్మకం కలదని కూడా ఆయన అన్నాడు. ఈ సమస్యను పరిష్కరించడానికి సమితి ప్రతినిధి డాక్టర్ గ్రాహం ప్రయత్నిస్తున్నాడని కూడా పాకిస్తాన్ ప్రధాని అన్నాడు.

రెండు నెలల క్రితమే ఏర్పడిన తన మంత్రివర్గం ఊగిసలాడుతున్నదన్న వదంతులు నిరాధారము లైనవని, తన మంత్రివర్గానికి పూర్తిగా మెజారిటీ కలదని కూడా ఆయన అన్నాడట.

సర్దార్ అబ్దుల్ రషీద్ నాయకత్వాన గల పశ్చిమ పాకిస్తాన్ మంత్రివర్గం నిర్విరోధంగా కృషిచేసే అవకాశమివ్వడం ప్రజాశ్రేయస్కరానికి అత్యవసరమని కూడా శ్రీ నూన్ అన్నాడట.

## ఆఫ్ఘనిస్తాన్ ఆందోళన

### నయీమ్ వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 25—ఆఫ్ఘనిస్తాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన సర్దార్ మహమ్మద్ నయీమ్ నేడు ఇక్కడ మాట్లాడుతూ కాశ్మీర్ సమస్య ముఖ్యంగా ఇండియా, పాకిస్తాన్‌లకు మాత్రమే చెందినదిట్లని అన్నాడు.

అయితే, ఈ సమస్య శాంతియుతంగా పరిష్కరింపబడి, ఆ ప్రాంతంలో శాంతి నెలకొల్పబడాలని ఆఫ్ఘనిస్తాన్ వారు ఆందోళన చెందుతున్నారని కూడా ఆయన అన్నాడు.

ఈ సమస్య పరిష్కారానికై ఆఫ్ఘనిస్తాన్ దౌత్యం నెరపగలదా అని పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రశ్నించగా, ఈ సమస్యా పరిష్కారానికి తాను చేతనైనంత చేయడానికి తామెప్పుడూ సంసిద్ధులమేనని, అయితే ఇందును గూర్చి ఎలాంటి చర్యలు తాము ఇంతవరకు తీసుకొనక పోవడానికి కారణం వివాదానికి సంబంధించిన పక్షాలలో ఒక్కరుకూడా తమను అడగకపోవడం వల్లనేనని కూడా ఆయన అన్నాడు.

ప్రమాదకరమే అని దీనిబట్టి మీరు గ్రహించగలరు. ఇదే నిజం. ఈ నిజమే అమెరికా తన ప్రజలకు తెలియకుండా మభ్యపెట్ట బడుతూ వుంది.

హిందూస్తాన్ ఐడియల్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
(ఇండియాలో 1935 లో స్థాపించబడినది)
అడ్రసు మార్పు
లోగడ మా ఆఫీసు పనిచేస్తున్న స్థలమునుంచి 17—2—58 సోమవారము లగాయితు
హైదరాబాద్, గుల్‌బాగ్, సుల్తాన్ బజారు,
నం. 4/3/377 కు
మార్చబడినది. ఈ మా అడ్రెసు మార్పును ఖాతాదారులందరు గమనించ కోరుతున్నాము.
ఎస్. రామాచార్, జనరల్ మేనేజరు.

మద్రాస్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
38, వైట్స్ రోడ్డు, రాయపేట, మద్రాసు - 14.
ప్రభుత్వపు గ్యారంటీమీద ఫిక్స్‌డ్ డిపాజిట్లు
వివిధమైన కాల వ్యవధులకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు తీసికొనబడి వడ్డీ చెల్లించబడును.

| | | | |
|---|---|---|---|
| 1 సంవత్సరము | సాలుకు 4½% | 2 సంవత్సరములు | సాలుకు 4¾% |
| 3 సంవత్సరములు | సాలుకు 5% | 4 సంవత్సరములు | సాలుకు 5¼% |

కనీస మొత్తము రు. 5,000/—
ఈ డిపాజిట్లు అసలుకు, వడ్డీకి కూడ మద్రాసు ప్రభుత్వముచే గ్యారంటీ ఇవ్వబడినవి.
దరఖాస్తు ఫారములకు, నిబంధనలకు సెక్రటరీకి వ్రాయండి.
మద్రాసు, 4 12-57.		ఎస్. రాజరత్నం, సెక్రటరీ.

## ఆంధ్రప్రభ దినపత్రిక చందా వివరాలు

| | లోకల్ | | పోస్టుద్వారా | |
|---|---|---|---|---|
| | రు. | న. పై. | రు. | న. పై. |
| నెలకు | 2 | 40 | 2 | 65 |
| 3 నెలలకు | 7 | 00 | 7 | 90 |
| 6 నెలలకు | 14 | 00 | 15 | 50 |
| ఏడాదికి | 28 | 00 | 31 | 00 |

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.



"జూబ్లీ" రిమ్స్
శ్రేష్ఠమైన ఉక్కుతో చేయబడినవి
ఆధునిక యంత్రములమీద ప్రాసెసింగ్ చేయబడ్డవి. స్టాటిస్టికల్ క్వాలిటీ కంట్రోలు పద్ధతులలో కంట్రోలు చేయబడినవి. మీరు బైసికిల్ కొనేటప్పుడు అది "జూబ్లీ" రిమ్ములతో అమర్చబడిందిగా ధృవపరచుకొనండి.
తయారుచేసినవారు		జూబ్లీ రిమ్స్
ది పీల్ & రిమ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
సెంబియం, మద్రాసు-11

రండి!		వినండి!
విశ్వాస ఫలితాలను ప్రత్యక్షంగా చూడండి
పెంటెకోస్టల్ క్రైస్తవ మహాసభ—దివ్య శక్తితో చికిత్సచేసే ఉద్యమం పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు రైల్వే స్టేషన్ దగ్గర 25-2-58 లగాయితు 2-3-58 వరకు జరుగుతవి. జర్మనీ మున్నగు ఇతరదేశాలనుండి సుప్రసిద్ధ వక్తలు వస్తున్నారు దివ్య శక్తిచే చికిత్సచేసే జర్మన్ మహాపురుషుడు, గంభీర ప్రబోధకుడు హెర్ హెర్మన్ జైన్, ఇంకను పాస్టర్ కె.యి. అబ్రహాం, బ్రదర్ కుంజప్ప ఉపదేశి (కేరళ), ఆదితర ఆచార్యులు పాల్గొందురు. అందరు విచ్చేయవలసిందిగా ఆహ్వానింపబడుతున్నారు.
సభా వివరాలు : డాక్టర్ పి. ఎం. శామ్యుయల్, డి.డి., మాచవరం, బెజవాడ-2 నుంచి తెలుసుకొనవచ్చును.

ఇప్పుడు! పాపులర్ తగ్గింపు ధర

ఆర్ సి ఏ డీలక్స్ టేప్ రికార్డర్
2 గంటలవరకు రికార్డు చేస్తుంది-వినిపిస్తుంది. సులభమైన పుష్‌బటన్ ఆపరేషన్, సమర్థమైన పెద్ద స్పీకరు. 2 ఇన్‌పుట్సు, 2 స్పీడ్స్—3¾ అండ్ 7½ పి ఎస్. సపరేట్ టోన్, వాల్యూం కంట్రోల్స్. అమెరికాలో చేయబడింది.
జనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్,
1/18, మౌంట్ రోడ్డు, మద్రాసు—2.
36/79, సిల్వర్ జూబ్లీ సర్కల్‌రోడ్డు, బెంగుళూరు.
RCA

కేరళ సోప్ ఇన్స్టిట్యూట్ ఉత్పత్తులకు ప్రాతినిధ్యం కలిగివున్న ఏజంట్ల పేర్లు

కేరళ సబ్బులు

| | | |
|---|---|---|
| 1. | మలబార్ హోల్‌సేల్ కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్, కోజికోడు. | కేరళ. |
| 2. | నేషనల్ ప్రాడక్ట్సు సిండికేట్, 292, తిరువత్తియూర్ హై రోడ్డు, మద్రాసు—21. | మద్రాసు, చెంగల్పట్టు, గుంటూరు, కడప, కృష్ణా, కర్నూలు, బళ్లారి, అనంతపురం, నెల్లూరు, చిత్తూరు, నార్త్ ఆర్కాట్ జిల్లాలు, పాత మైసూరు, కూర్గ్ స్టేట్స్. |
| 3. | శ్రీ జి. పళనియప్పమొదలియార్, 32, దానప్పమొదలియార్ వీధి, మధురై. | మధురై, పుదుక్కోట, తిరుచిరాపల్లి, రామనాడ్, తిరునల్వేలి, శేలం, కోయంబత్తూరు, నీలగిరులు, కన్యాకుమారి జిల్లాలు. |
| 4. | శ్రీ కే. రాఘవేంద్రరావు సన్స్, 'చంద్ర విలాస్' పి. బి. నం. 4, కుంభకోణం, | తంజావూరు, దక్షిణ ఆర్కాట్ జిల్లాలు. |
| 5. | శ్రీపాద నరసింహం బ్రదర్స్, పి. బి. నం. 10, కాకినాడ. | విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు. |
| 6. | పుండరీక్ అండ్ కంపెనీ, 3/99, సుభాష్ రోడ్డు, సికింద్రాబాద్. | పాత హైదరాబాద్ స్టేట్ అంతా. |

కేరళ సోప్ ఇన్స్టిట్యూట్, కోజికోడ్
(వాణిజ్య పరిశ్రమల శాఖలో ఒక సంస్థ) కేరళ ప్రభుత్వం.

తలనొప్పి, ఇన్‌ఫ్లూయెంజా, నొప్పులు, జలుబు, జ్వరమునుండి
శీఘ్ర శమనమునకు


బెంగాల్ ఇమ్యూనిటి
ఆంధ్రకు డిపో హోల్డర్సు : సౌత్ ఇండియా కెమికల్ అండ్ బయోలాజికల్ ఏజన్సీ, మెయిన్‌బజార్, విజయవాడ (ఆంధ్ర)
మద్రాసుకు డిపో హోల్డర్సు : మహేంద్ర అండ్ కో, 161, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు—3



ఇండియా ప్రభుత్వం సమాజాభివృద్ధిశాఖా మంత్రి ఇటీవల కోయబత్తూరులో జరిగిన సభలో ఉపన్యసించారు. ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపిన మద్రాసు కార్మికశాఖా మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ కుర్చీలో కూర్చొనివున్నారు

# వోడి పోయిన కాంగ్రెసు వాదులకు ఎగువ సభలకు అభ్యర్థిత్వం నిరాకరణ

## —కేంద్ర పార్లమెంటరీబోర్డు నిర్ణయం

(మన విలేఖరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

కొత్తగా ఏర్పడిన కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు రాజ్యసభ సీట్లకు, రాష్ట్ర అసెంబ్లీలలో బై-ఎలక్షన్‌లకు పార్టీ అభ్యర్థులను నిర్ణయించడంలో గత జనరల్ ఎన్నికలలో వోడిపోయిన అభ్యర్థులను "దొడ్డి దోవను" ప్రవేశ పెట్టరాదనే సూత్రాన్ని కచ్చితంగా పాటించి తగు నిర్ణయాలు చేశారు.

అందువల్లనే గుజరాత్‌లో ఓడిపోయిన మాజీ కార్మిక మంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్, కేరళలో ఓడిపోయిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్ వంటి ప్రముఖ కాంగ్రెస్ నాయకుల పేర్లను రాజ్య సభ సీట్లకు అభ్యర్థులుగా నిర్ణయించడంలో పరిశీలనకు కూడా రాలేదని తెలుస్తున్నది.

అయితే, భవిష్యత్తులో మహిళలు, షెడ్యూల్డు కులాల వర్గాలు ప్రతినిధుల విషయంలో ఈ సూత్రాన్ని పాటించడాన్ని కొంతవరకు సడలించగలరట.

గత జనరల్ ఎన్నికలలో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులకు, అలా ఓడిపోయిన ఒక సంవత్సరం తరువాత అసెంబ్లీలకు, లోకసభ సీట్లకు జరిగే బై—ఎలెక్షన్లలో పోటీలకు అవకాశ మివ్వగలరేకాని, కేంద్రంలో కాని, రాష్ట్రాలలో కాని ఎగువ శాసన సభలకు పరోక్షంగా జరిగే ఎన్నికలకు ఎంతమాత్రం అవకాశం మివ్వరుకూడా.

అందువల్లనే ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీకి హమీర్‌పురా జిల్లాలో మౌదాహా నియోజకవర్గంనుంచి జరిగే బై—ఎలెక్షన్‌లో పోటీ చేయడానికి అవకాశమిచ్చారు. అక్కడ శ్రీ రామగోపాల్ అనే అభ్యర్థి ఎన్నికను ఎలెక్షన్ ట్రిబ్యునల్ రద్దు చేసినందున ఈ బై—ఎలెక్షన్ జరుగుతున్నది. శ్రీ గుప్త యు. పి. కాంగ్రెసు ప్రముఖ నాయకులు. మాజీ మంత్రి గత ఎన్నికలలో ప్రజా సోషలిస్టు కార్యదర్శి శ్రీ త్రిలోక్ సింగ్‌తో వోడిపోయారు.

బీహారు అసెంబ్లీకి, సరాన్ జిల్లాలో దక్షిణ మష్రక్ నియోజకవర్గంనుంచి శ్రీమతి రాజకుమారి దేవికి, తన భర్త మరణం కారణంగా జరుగుతున్న బై—ఎలెక్షన్‌లో పోటీ చేయడానికి పార్లమెంటరీ బోర్డు అనుమతించింది.

అస్సాం అసెంబ్లీలో, మాజీ—ముఖ్యమంత్రి, ప్రస్తుతం మద్రాసు గవర్నరు శ్రీ బి. విష్ణురాం మేధీ రాజీనామా వల్ల ఏర్పడిన బై—ఎలెక్షన్‌లో పోటీకి, మాజీ—కాంగ్రెసు కార్యదర్శి, ప్రాగ్జ్యోతిషపురం కాంగ్రెసు ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ మనోమోహన్ చౌదరి పోటీచేయడానికి నిర్ణయించింది.

కేరళ, అస్సాం, బొంబాయి, ఉత్తరప్రదేశ్‌ల నుంచి రాజ్యసభకు పోటీచేయవలసిన అభ్యర్థుల పేర్లను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నేడు నిర్ణయించింది. పంజాబు, రాజస్థాన్ అభ్యర్థుల పేర్లను కొంతవరకు నిర్ణయించింది. మిగిలిన పేర్లను కాంగ్రెసు అధ్యక్షుడు నిర్ణయిస్తారు. మైసూరు సభ్యుల జాబితా ఇంకా చేరనందున, దానిని సభ్యుల మధ్య సర్క్యులేట్ చేస్తారని తెలుస్తున్నది.

రాజ్యసభకు పోటీచేయుగల 18 మంది అభ్యర్థుల పేర్లను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నేడు ప్రకటించింది. వీనిలో అస్సాంనుంచి రెండు సీట్లకు, బొంబాయికి అయిదు సీట్లకు, కేరళకు మూడు సీట్లకు, రాజస్థాన్‌కు మూడు సీట్లకు, ఉత్తర ప్రదేశ్ నుంచి ఎనిమిది సీట్లకు, పంజాబునుంచి నాలుగు సీట్లకు కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు ఉన్నాయి. వీరిలో ఇద్దరు మాత్రమే కొత్త సభ్యులు వున్నారు. వారిలో ఒకరు భారత వాణిజ్య మండలుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ బాబూభాయ్ చినాయ్ బొంబాయి నుంచి పోటీ చేస్తున్నారు. రెండవ వారు అస్సాం మాజీ—డిప్యూటీ మంత్రి శ్రీ బైభద్రహజీర్ మిగిలినవా రందరూ ప్రస్తుతం సభ్యులుగా వున్నవారే. వీరిలో పండిట్ పంత్, రాజకుమారి అమృత్‌కౌర్, శ్రీ అబీదాలీ ప్రభృతులు వున్నారు.

నేడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశం ప్రధాని నెహ్రూ భవనంలో జరిగింది. బోర్డు సభ్యులు శ్రీయుతులు డేబర్, పంత్, మొరార్జీదేశాయ్, జగ్‌జీవనరాం, శ్రీమతి ఇందిరా గాంధిలతోపాటు మరి నలుగురు ప్రత్యేక ఆహ్వానాలమీద ఈ సమావేశంలో పాల్గొన్నారు. వారిలో ప్రధాని నెహ్రూ ఒకరు. మిగిలిన వారు శ్రీ సత్యనారాయణ సిన్హా, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ కె. సి. పంతన్ నాయర్‌గార్లు.

---

చిన్నరకం పరిశ్రమల అభివృద్ధి [illegible] క్రింద [illegible] అరువు—కొనుగోలు [illegible] 63 లక్షల రూపాయల [illegible] 770 [illegible] రకాల యంత్రాలు చిన్నరకం పరిశ్రమలకు [illegible] లకు సప్లయిచేయబడ్డాయి.

# ఆయుర్వేదం, యునానీ వైద్యాభివృద్ధి

### రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 24—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆయుర్వేదంలో పరిశోధనలకు గాను కొన్ని పథకాలను కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయానికిగాను పంపించింది.

నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు నే త విషయాన్ని శ్రీ ఎస్. నారాయణప్పగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ వెల్లడించారు.

ఈ క్రింది పథకాలు మెడికల్ శాఖ పరిశీలనలో కలవని కూడా ఆయన అన్నారు. (1) ఆయుర్వేదం, యునానీ కాలేజీని, అనువర్తిని అప్‌గ్రేడ్ చేయడం. (2) పోస్టు గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ సెంటరును ప్రారంభించడం. (3) ఆయుర్వేదం అనువర్తిలో పరిశోధనలు.

దీనిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ ఆయుర్వేదం, యునానీ వైద్యాభివృద్ధి పథకాలను ద్వితీయ పంచవర్ష పథకంలో చేర్చమని, ఇందుకుగాను అందులో కోటి రూపాయలు ప్రత్యేకించామని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందన్నారు.

హైదరాబాద్‌లోని ఆయుర్వేదం, యునానీ కాలేజీలను అప్‌గ్రేడ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 60 వేల రూపాయలు మంజూరు చేసిందని, ఈ రెండు వైద్య విధానాలలోను టీచింగ్ ఇన్‌స్టిట్యూషనులు ఏర్పాటు చేయడానికి ఉద్దేశిస్తున్నదని వివరించారు.

ఈ ఏర్పాట్లు జరిగినందుచే మద్రాసులోని దేశీయ వైద్య కళాశాలలో ఆంధ్ర విద్యార్థులకు కేటాయించిన సీట్లను ఇకనుంచి వినియోగించుకోనరాదని, అక్కడ విద్యార్థులకు కాగల ఖర్చులతో ఇక్కడ కాలేజీలను అభివృద్ధి చేయవచ్చునని అనుబంధ ప్రశ్నలకు సమాధానాలతో ఐక్యం కలిగించుకొని, ముఖ్య మంత్రి ప్రకటించారు.

# బొంబాయి బడ్జెట్టు

### 300 లక్షల రెవిన్యూ రాగల కొత్త పన్నుల ప్రతిపాదనలు

బొంబాయి, ఫిబ్రవరి 25—బొంబాయి ప్రభుత్వం 1958—59 బడ్జెట్టు 201 లక్షల రూపాయల లోటుతో నేడు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి డాక్టర్ జీవరాజ మెహతా ప్రతిపాదించారు.

ఈ లోటును భర్తీ చేయడం మాత్రమే కాక 24 లక్షల రూపాయలు మిగులు వుండేటట్లుగా దాదాపు మూడు కోట్ల రూపాయల ఆదాయం రాగల కొత్త పన్నులను ఆయన ప్రతిపాదించారు కూడా.

బొంబాయి ప్రభుత్వం ఆదాయం 120 కోట్లు. ఖర్చులు 122 కోట్లు అని అంచనా వేశారు. దేశం మొత్తంమీద అన్ని రాష్ట్రాలలోను బొంబాయి రాష్ట్రానిదే పెద్ద బడ్జెట్టు.

ఆర్థిక మంత్రి క్రొత్తగా చేసినపన్నుల ప్రతిపాదనలు యివి:—

# రాష్ట్ర భాషగా తెలుగు వెంటనే ప్రవేశ పెట్టడానికి గల చిక్కులు

## అసెంబ్లీలో మంత్రి శ్రీ వెంకటరావు వివరణ

### అనధికారపు బిల్లు ప్రతిపాదనకు నిరాకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 24—

రాష్ట్ర అధికార భాషగా తెలుగును ప్రవేశ పెట్టడానికి తగు చర్యలను తీసుకోవాలని కోరుతూ అనధికారపు బిల్లును ప్రతిపాదించే నిమిత్తం అనుమతి నివ్వడానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నేడు నిరాకరించింది.

ఈ అనధికారపు బిల్లును ప్రతిపాదించడానికి అసెంబ్లీలో స్వతంత్ర పక్ష నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అనుమతిని కోరారు. అసెంబ్లీలో నేడు అనధికార తీర్మానాలు చర్చింపబడినవి.

ఆంధ్రప్రదేశ్ అధికార భాషా బిల్లు (1958) గా ఈ అనధికారపు బిల్లును ప్రతిపాదించే నిమిత్తం అనుమతి నివ్వడానికి అనుకూలంగా 36 మంది సభ్యులు వోటు చేయగా, 85 మంది సభ్యులు ప్రతికూలంగా వోటు చేశారు.

కమ్యూనిస్టు—పి. డి. ఎఫ్ బ్లాకుకు చెందిన సభ్యులు, సోషలిస్టు పార్టీ సభ్యులు, స్వతంత్రులు తీర్మానాన్ని బలపరచారు. ప్రభుత్వ పక్షంతో పాటు సోషలిస్టు పార్టీ సభ్యులు తీర్మానాన్ని నిరాకరించారు.

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఈ బిల్లు ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ, ఇట్టి బిల్లును ప్రతిపాదించడానికి ఇది తగిన సమయం కాదని తెలిపారు.

తెలుగును రాష్ట్ర అధికార భాషగా చేయాలనడంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారితో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని, కాని, అట్టి మార్పును కోరే బిల్లును పరిశీలించబోయే ముందు అన్ని ఏర్పాట్లు జరిగేటట్టు చూడడం అత్యవసరమని, అన్నిటికంటె ముందుగా తెలుగు టైప్ రైటర్‌కు తగిన కీబోర్డు ఇంతవరకు ఏర్పాటు కాలేదని మంత్రి శ్రీ వెంకటరావుగారు పేర్కొన్నారు.

తెలుగు టైప్‌రైటర్‌కు తగిన కీబోర్డు నిర్ణయం విషయమై ఇంకా ప్రయోగాలు జరిగి తుది నిర్ణయం చేయవలసి వున్నదని ఆయన అన్నారు.

పార్లమెంటరీ [illegible] తెలుగులో పారిభాషిక [illegible] పదకోశాన్ని సిద్ధం చేయవలసి వున్నదని, ఈ [illegible] పూర్తి [illegible] అధికార భాషగా తెలుగును ప్రవేశపెట్టజాలమని ఆయన అన్నారు.

తెలంగాణాకు కొన్ని రక్షణలు కల్పింపబడినవని, అయిదు సంవత్సరాల వరకు ఉర్దూ భాషను గుర్తించడం ఆ రక్షణలలో ఒకటని, ఆ గడువు పూర్తి అయిన తర్వాత కూడా ఉర్దూ భాషా వ్యాప్తిని ఎవ్వరూ ప్రతిఘటించజాలరని, ప్రభుత్వోద్యోగులలో తెలుగు తెలియనివారు పెక్కుమంది వున్నారనే విషయం ఈ సందర్భంలో గమనించదగినదని, అనవసరంగా త్వరపడి అధికార భాషగా తెలుగును ప్రవేశపెట్టడం సముచితం కాజాలదని, తెలుగు నేర్చుకోడానికి ప్రతి వ్యక్తికి తగినంత వ్యవధి నివ్వడం అవసరమని మంత్రి శ్రీ వెంకటరావుగారు స్పష్టీకరించారు.

మద్రాసులో కూడా కొన్ని పరిమితులలోనే అధికార భాషగా తమిళం నిర్ణయింప బడిందని, ఇంగ్లీషు టైప్‌రైటర్లు లేని కార్యాలయాలలో మాత్రమే అధికార భాషగా తమిళం ఉపయోగించ బడుతున్నదని ఆయన అన్నారు.

ప్రారంభంలో బిల్లును ప్రతిపాదించే నిమిత్తం అనుమతిని కోరుతూ, అధికార భాషగా తెలుగును గుర్తించడంలో ఎట్టి ఆలస్యం తగదని, భాషా ప్రయుక్త రాష్ట్రంలో అది తప్పదని పేర్కొన్నారు.

ఈ బిల్లు రాజ్యాంగానికి అనుగుణమైనదని, ప్రజాసామాన్యానికి తెలిసిన భాషలో అధికార వ్యవహారాలను జరపడం అత్యవసరమని ఆయన తెలిపారు.

ఈ బిల్లులో కొత్త విషయం ఏమీ లేదని, అధికారభాషగా తెలుగును ఉపయోగించాలని సిఫారసు చేస్తూ పూర్వపు ఆంధ్ర అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించిందని ఆయన తెలిపారు.

ఈ బిల్లును ప్రతిపాదించే నిమిత్తం అనుమతి నివ్వాలని కోరే తీర్మానాన్ని స్పీకర్ వోటింగుకు పెట్టగా 33 మంది సభ్యులు అనుకూలంగా వోటుచేసి, 86 మంది సభ్యులు ప్రతికూలంగా వోటు చేయగా వీగిపోయింది.

# 5 లక్షల రూపాయలకు నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ల విక్రయం

### తణుకు, కొవ్వూరు, పోలవరం తాలూకాలలో

కొవ్వూరు, ఫిబ్రవరి 21—చిన్నమొత్తాల పొదుపు ఉద్యమ కార్యక్రమం కొవ్వూరు రెవిన్యూ డివిజన్‌లో సఫలం చెయ్యడానికి అధికారులు ప్రచారం చేస్తున్నారు. డివిజన్ మొత్తంలో అనగా తణుకు, కొవ్వూరు, పోలవరం తాలూకాలలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఆయా తాలూకాల ప్రజలు వరసగా 10,5,2 లక్షల రూపాయల విలువ గల జాతీయ సేవింగ్ సర్టిఫికెట్లు కొనవలెనని ఆదేశించగా ఇప్పటివరకు మొత్తంమీద ప్రజలు అయిదు లక్షల రూపాయల విలువ గల పత్రాలు కొన్నారు. (మ.వి.)

### బాపట్ల తాలూకాలో పొదుపు ఉద్యమ ప్రచారం

బాపట్ల, ఫిబ్రవరి 20— పొదుపు ఉద్యమ ప్రచారం 15 రోజులపాటు విరామం లేకుండా జరపవలెనని ఈ రోజు ఉదయం యిక్కడ ప్రారంభించారు. బాపట్ల తహసీల్‌దారు శ్రీ పి. వీరయ్య చౌదరిగారు పక్ష ప్రచారోద్యమాన్ని ప్రారంభించారు. బాపట్ల పట్టణంలోని వివిధ విద్యాసంస్థలలోని యన్. సి. సి., ఎ. సి. సి. కేడెట్లు, విద్యార్థులు ఊరేగింపులో బ్యాండు వాద్యంతో పుర ముఖ్యవీధుల వెంట పొదుపు ఉద్యమ ప్రచారం చేస్తూ వెళ్లారు. తహసీల్‌దార్ శ్రీ వీరయ్య చౌదరి, సబ్-మేజిస్ట్రేట్ శ్రీ కరీం సాహెబ్, మునిసిపల్ చైయిర్మన్ శ్రీ శిరం రాధాకృష్ణమూర్తి, మునిసిపల్ కమీషనర్ శ్రీ యన్. రామకృష్ణ నాయుడుగార్లు, ఇంకా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, పురప్రముఖులు ఉత్సవంలో పాల్గొన్నారు. గడియారం స్తంభం వద్ద చేరిన పుర ప్రజలకు చైయిర్మన్ రాధాకృష్ణమూర్తిగారు పొదుపు ఉద్యమానికి విరివిరిగా సహాయం చేయవలసిందిగా కోరారు.

ఊరేగింపు ముఖ్య వీధుల గుండా వెడలి తాలూకా ఆఫీసు వద్దకు చేరింది. అక్కడ స్కూల్ పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడినది.

ఈ ఉద్యమం మార్చి 6 వతేదీ వరకు గ్రామ గ్రామాలలోను జరుపబడుతుంది. ఇందుకొక పథకం ఏర్పాటు చేయబడి అమలుజరుపబడుతున్నది.

### ఏలూరులో నిధి సేకరణకు అధికారుల కృషి

ఏలూరు, ఫిబ్రవరి 20—నేషనల్ సేవింగ్సు ప్రచారం సందర్భంలో అధికార అనధికారులు యింటింటికి వెళ్లి, గత శుక్రవారం ఏలూరులో సుమారు 54 వేల రూపాయలు సేకరించారని, మునిసిపల్ ఆఫీసులో జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహించిన జిల్లాకలెక్టర్ శ్రీ కె. యస్. ప్రకాశరావుగారు తెలియజేశారు.

శుక్రవారం ఉదయం తాలూకా ఆఫీసునుంచి ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో జిల్లాకలెక్టర్, జిల్లా ఆఫీసర్లు, కాంగ్రెసు పెద్దలు పురజనులు చాలా మంది పాల్గొన్నారు. ఏలూరు రిజర్వు పోలీసు దళం వారు బ్యాండుతో ఊరేగింపు ఉత్సవంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆఫీసులో అధికార అనధికారులు జట్లుగా విడిపోయి ఇంటింటికి వెళ్లి మధ్యాహ్నం రెండు గంటలకు సుమారు 54 వేల రూపాయలు నేషనల్ సేవింగ్సు నిధికి పోగుచేయగలిగారు.

సాయంకాలం జరిగిన సభకు జిల్లాకలెక్టర్ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వీరవాసవేని వెంకట నారాయణ, యన్. కె. వి. కృష్ణావతారం (ఎం. ఎల్. ఏ.), తిలక్‌గార్లు పొదుపు ఉద్యమాన్ని గురించి ఉపన్యసించారు.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ పి. బాలకృష్ణగారు రచించిన "పొదుపానందస్వామి" హాస్య నాటికను భీమడోలు బ్లాకు ఉద్యోగస్థులు ప్రదర్శించారు. సభ్యులను ఆనందపరిచారు. జిల్లా పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ యం. శ్యామలరావుగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

---

హైదరాబాద్, హరిజన ఫిబ్రవరి 18—నర్సారావుపేట తాలూకా హరిజన, హరిజన క్రైస్తవ చేనేత కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ నాటి పాటి ఆనందరావుగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"హరిజన క్రైస్తవ చేనేతవారి పల్లెలకు స్వయంగా వెళ్లి చూశాను. వారికి సరియైన జీవనోపాధి లేక ఇండ్లు విడిచి, పరాయి గ్రామాలకు కూలీ పనులకు వెళ్లుతున్నారు. అట్టివార్ల ప్రథమ వృత్తి అయిన చేనేతకు ప్రభుత్వం నిర్ణయించిన ఖాదీ హాండ్లూమ్ బోర్డు వారు ద్వారా వీరికి కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. వారికి [illegible] చేస్తూ, వారు [illegible] ఖాదీ బోర్డువారే తీసుకుంటూ, వారికి [illegible] యివ్వాలని కోరుతున్నాను."

# రేడియో

(ఫిబ్రవరి 27, గురువారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 ఎ. కృష్ణమూర్తి: వాద్యసంగీతం; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళామండలి (మద్రాసునుండి రిలే); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు—నవభారత నిర్మాతలు: అనిబిసెంట్—ప్రసంగం; సంస్కృత పాఠము; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు: వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషాలేమిటి? ఆలరులు కుటుంబ: కీర్తన; వ్యవసాయగోష్ఠి; వార్తలు; మఱ్ఱిచెట్టుకింద లోకాభిరామాయణం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 రాష్ట్రాభివృద్ధి: గోష్ఠి (హైదరాబాద్‌నుండి రిలే); 7-30 రాజాజీ కట్టుకథలు: ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే); 7-45 రాగం, తానం, పల్లవి: ఓలేటి వెంకటేశ్వర్లు: గాత్రం, ఎ. రామస్వామి: వయొలిన్, వై. సోమన్న: మృదంగం; 8-30 ఢిల్లీనుండి రిలే; 8-40 ఆంధ్రదేశపు జానపదగీతాలు; 8-55 నేటి పార్లమెంటు కార్యక్రమం; 9-0 (ఆం.వా); 9-15 (న్యూ. రి); 9-30 వీణ, వేణువు: నిలయ విద్వాంసులు; 10-0 (న్యూ. రి); 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ|| 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 సి. జయమణి; మధ్యాహ్నం; 1-0 మహిళామండలి—పురోభివృద్ధి: క్రమశిక్షణ—ప్రసంగం: డాక్టర్ వి. యశోదాదేవి; ఆహారము, దాని విలువ: పండ్లు, కూరలు—ప్రసంగం; 'అమ్మతో కలిసి విను పాప'; మంగళం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-40 వేణువు: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 ఎస్. కె. స్వామినాథ పిళ్లై: నాదస్వరం; 6-15 సి. జయమణి; 6-45 పాల్‌ఘాట్ వి. ఎ. సుందరం: గాత్రం; 7-40 విరామ సంగీతం; 7-45 రాగం, తానం పల్లవి: ఓలేటి వెంకటేశ్వర్లు (విజయవాడ నుండి రిలే); 8-30 (రి); 9-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ|| 7-0 (తె. వా); 7-15 (న్యూ. రి); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వయొలిన్: నిలయవిద్వాంసుడు (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 రాష్ట్రాభివృద్ధి: గోష్ఠి (హైదరాబాద్‌నుండి రిలే); 7-30 ఆకాశవాణి రికార్డులు; 8-30 ఢిల్లీనుండి రిలే; 8-40 ఆంధ్రదేశపు జానపద గీతాలు (విజయవాడనుండి రిలే); 8-55 విరామ సంగీతం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 రాగప్రదర్శిని: శివరంజని; 9-25 (న్యూ. రి); 10-30 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 405.4 మీటర్లలో ఉ|| 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 వి. విశ్వనాథం: వీణ; 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; 8-45 (రి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళామండలి (మద్రాసునుండి రిలే); 1-30 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు—బడిలో నాటకాలు: ఇండియాలో పరిశోధన-రూపకం; 2-40 (రి); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ-విజయవాడ రిలే; 7-0 (తె. వా); 7-15 రాష్ట్రాభివృద్ధి: గోష్ఠి; 7-30 రాజాజీ కట్టుకథలు—ప్రసంగం; వి. ఆంజనేయశర్మ; 7-45 రాగం, తానం, పల్లవి—ఓలేటి వెంకటేశ్వర్లు (విజయవాడ నుండి రిలే); 8-30 ఢిల్లీనుండి రిలే; 8-40 ఆంధ్రదేశపు జానపద గీతాలు (విజయవాడ నుండి రిలే); 8-55 విరామ సంగీతం; 9-0 (ఆం. ఉ. వా); 9-30 టి. ఎన్. రాజరత్నం పిళ్లై: నాదస్వరం; 10-0 [illegible]; నాగ్ కామోద్-విలంబిత్ (ఏక్‌తాళ్); 10-30 ప్రసార సమాప్తి.

---

పశ్చిమ పాకిస్తాన్‌లో నిర్వాసితులు వదలివచ్చిన అనంత తాలూకా క్లెయిమ్‌దారులకు సంబంధించిన ఒక జాబితా తమకు చేరిందని, ఆ అనంత తాలూకా క్లెయిముదారులు స్వయంగాగాని, అధికారం పొందిన ఏజెంట్ల ద్వారాగాని క్లెయిము దరఖాస్తులను పంపాలని భారత ప్రభుత్వ పునరావాస కల్పన మంత్రిత్వ శాఖ పత్రికా ప్రకటన చేసింది.


## దక్షిణ రైల్వే

1—3—58 నుండి [illegible] 445 అండ్ 444 రేణిగుంట—గూడూరు ప్యాసెంజర్ [illegible] దినం ఈ క్రింద [illegible] నడుచును.

| దిగువకు చదవండి. | | ఎగువకు చదవండి. |
|---|---|---|
| నం. 445 రేణిగుంట—గూడూరు మిక్స్‌డ్. | | నం. 444 గూడూరు—రేణిగుంట మిక్స్‌డ్. |
| | స్టేషన్లు | |
| గం. ని. | | గం. ని. |
| 5—10 పో | రేణిగుంట | రా 21—55 |
| 9—40 రా | గూడూరు | పో 17—35 |

2. మధ్య స్టేషనుల వద్ద టైమింగులు ఆయా స్టేషన్‌మాస్టర్లనుండి తెలుసుకొనవచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

## దక్షిణ రైల్వే - నోటీసు

ద్రోణాచలం స్టేషన్‌లో మాంసాహార ఫలహారశాల
హొస్పేట స్టేషనులో శాకాహార ఫలహారశాల
హిందూపూర్ స్టేషనులో శాకాహార ఫలహారశాల అండ్ ప్లాట్‌ఫారం స్టాల్

ఫలహారములు, పానీయములు, భోజనము వగైరాలు మూడు సంవత్సరములపాటు విక్రయించే నిమిత్తం ఆయా అంటువునులు యిందు తెలిపిన లైసెన్సు రుసుములు చెల్లించి దిగువ కాటరింగ్ సంస్థలు నడపడానికి వృత్తిరీత్యా అనుభవం గల కాటరర్లనుండి విడివిడిగా దరఖాస్తులు కోరబడుతున్నవి.

| | |
|---|---|
| ద్రోణాచలం స్టేషన్‌లో మాంసాహార ఫలహారశాల. | సాలుకు రు. 1,600/— |
| హొస్పేట స్టేషనులో శాకాహార ఫలహారశాల. | సాలుకు రు. 700/— |
| హిందూపూర్ స్టేషనులో శాకాహార ఫలహారశాల అండ్ ప్లాట్‌ఫారం ఫలహారశాల. | సాలుకు రు. 1,300/ |

సెలెక్టు చేయబడిన దరఖాస్తుదారులు లైసెన్సు రుసుములు ముందుగా చెల్లించవలెను.

సెలెక్టు కాబడిన దరఖాస్తుదారులు లైసెన్సు రుసుములతోపాటు, నీరు, ఎలక్ట్రిసిటీ చార్జీలు చెల్లించవలెను. ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్‌కు అద్దె కూడ చెల్లించవలెను.

లోగడ అనుభవం పూర్తి వివరములు తెలుపుచూ, యోగ్యతా పత్రములు, [illegible] ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లతో దరఖాస్తులు సీల్డు కవర్లలో చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ అడ్రెసు పేర, మద్రాసు—3, పార్కుటౌన్, దక్షిణ రైల్వే, కమర్షియల్ బ్రాంచి హెడ్ క్వార్టర్స్ ఆఫీసుకు 8-3-58 లోగా చేరునట్లు పంపుకొనవలెను.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.
మద్రాసు, 21—2—58.



**ఆంధ్రప్రభ** 26-2-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

**జంట స్వరాలు—కవిత**

తిరుపతి క్రైస్తవ స్టేషన్లో [illegible] ఓ రోజు ముందు పుట్టిన పసి [illegible] ఎవ్వరిమంటూ రోదిస్తుంటె నలుగురూ పోగైనారు. ఏ అమ్మ ఆ పసిగుడ్డుకోసం తానే తల్లినంటుంది. తా నొకా కష్టం మీద [illegible] చేసు కొంటుంది. ఆ వెనుకటి కథనం...

అపూర్వం

మరో నాలుగు అద్భుత కథలు:

విమల నవ్వింది....కమల; శూన్య సంధ్య; మమత; మనసు మార్చిన కోపం

అనుబంధాలు—సీరియల్; రాం బాబు—పెద్ద కథ

శ్రీ రమణాశ్రమ లేఖలు

ప్రమదావనం:

పిల్లలు-విధేయత—వ్యాసం; క్రాస్ స్టిచ్‌లో...చిత్రాలతో

బాలప్రభ:

విచిత్ర భవనం—పిల్లల సీరియల్; భూదేవికి ఋణపడిన నక్క; చీమ నడుము; గుణపాఠం—కథలు

చిత్రప్రభ:

నర్గీస్‌కు అభిమానుల ప్రశంసలు—వ్యాసం

తెలుపు—నలుపు

మామూలు శీర్షికలన్నీ

**64 పేజీలు వెల: 25 నయాపైసలు**



ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
**హోటల్ ఎయిర్‌లైన్సు**
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* ఎయిర్ కండిషన్ గదులు * విశ్వాస్యమైన సేవకులు * సరసమైన చార్జీలు
ఫోన్: 84170 లేదా 84173



**'అనాసిన్'**
తలనొప్పులు, జలుబులు, జ్వరం,
వొళ్లు నొప్పుల నుండి
శీఘ్ర విముక్తిని గలిగించును
ఎందుచేతననగా దానిలో
నాలుగు మందులున్నవి




ప్యాకెట్ ధర 12 నయాపైసలు
Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

**మఱ్ఱిచెట్టు క్రింద**

**బాబు**

తయారుచేసే వస్తువులన్నీ అతి త్వరగా అమ్ముడైపోతున్నాయి. మంచి నగిషీకి పనితనానికి కూడా ముఖ్యంగా ఉండవలసినది తుది మెరుగు అని అతడికి తెలుసు. తన లోహపు వస్తువుల తుది మెరుగులకు కార్బొరండమ్ యూనివర్సల్‌వారి గరుకు కాగితములను ఉపయోగిస్తున్నా డతడు.

**కార్బొరండమ్ యూనివర్సల్**

గరుకు కాగితములు

ఫ్లింటు (ఇసుక), గార్నెట్, ఎమరీ, ఎలాక్ట్రైటు, సిలికాన్ కార్బైడ్, రోల్సు, బెల్టులు, డిస్కులు, రీము స్లాకులు—కాగితాలలో, గుడ్డలలో, రెండు చేరిన వాటిలో వగైరా.

Ajax

ఈ గుర్తుకే గరుకు-కాగితముల విశిష్టతను తెలియజేస్తాయి

**కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్.**

హెడ్ ఆఫీసు: "స్వాతిక్ హౌస్", 160, అర్మీనియను స్ట్రీటు, టెలిఫోను: 2341 (4 లైనులు)
ఫ్యాక్టరీ తిరువత్తియూరు, మద్రాసు.

మద్రాసు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు స్టేట్లుకు డిస్ట్రిబ్యూటర్లు:
**మెసర్స్ ఆర్. సుబ్బరామన్ అండ్ కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్,**
"వాన్‌గార్డ్ హౌస్"
11/12, సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు-1.
టెలిఫోన్: 3590
టెలిగ్రామ్సు: ABRASIVES



**ది ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లి.,**

అండమాన్స్/మద్రాసు సర్వీసు
**ఎం. వి. "అండమాన్స్"**

పై స్టీమరు ప్రయాణీకులతో పోర్టు బ్లేయర్‌నుండి మద్రాసుకు 27-2-58 తేదీ ఉ. 7 గం.లకు చేరును.

స్టీమరు ఓల్డ్ క్వేవద్ద చేరినవెంటనే ప్రయాణీకులు దిగుటకు ప్రారంభింతురు.

స్టీమరు 5—3—58 తేదీ బయలుదేరును.

ఏజంట్లు:
**కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,**
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
టెలిఫోన్ నం. 4972.
Telegrams: "EASTSHIPCO"



ప్రసవించేదాకా **'ప్రెగ్నో బోన్'** వాడుము (రిజిష్టర్డు)

ప్రథమ మాసముల వేవిళ్ల బాధలు, మధ్య మాసముల అకాల గర్భస్రావ భయము, నీరసము, దద, తర్వాత మాసముల నీరుమూపుట, రక్తక్షీణము వీట్లనుంచి గర్భిణీస్త్రీలను రక్షించుచు, సుఖ ప్రసవమునకు అనుకూలించును. అన్ని మందుల షాపులలో దొరకును. ఓనధి ఫార్మస్యుటికల్స్, గుడివాడ అండ్ విజయవాడ—2.





## ఆరేళ్లలో 12 వాయిదాల మీద తక్కావీ బకాయిలు పూర్తి వసూలు

### —అసెంబ్లీలో రెవిన్యూమంత్రి శ్రీ వెంకటరావు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 24—రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ, తక్కావీ రుణాల బాకాయిలను వ్యవసాయదారులు చెల్లించడలో మరి కొన్ని వసతులు చూపుతున్నట్లు ప్రకటించారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (పి. డి. ఎఫ్.) గారు తెచ్చిన అనధికార తీర్మానంలోని సూచనలను కొంతవరకు అంగీకరించడానికి రెవిన్యూ మంత్రి సిద్ధపడుతూ తక్కావీ అప్పుల బకాయీలు ఆరు సంవత్సరాలమీద ఆరు వాయిదాలలో కాక, పన్నెండు వాయిదాలలో తీర్చడానికి తాను అవకాశమివ్వగలననిన్నారు. ఆ మీదట తీర్మానం ఉపసంహరించబడింది.

వ్యవసాయదారులమీద భారాన్ని తగ్గించడానికి వీలుగా తక్కావీ బకాయిలన్నింటినీ పది సంవత్సరాల మీద 20 సమానమైన వాయిదాలలో చెల్లించేటట్లు చేయాలని ఈ అనధికార తీర్మానంలో కోరారు.

బకాయిలు చెల్లించినప్పుడు మడతవడ్డీని ప్రభుత్వం వసూలుచేయదని కూడా రెవిన్యూ మంత్రి సభవారికి వాగ్దానం చేశారు.

దీనిపై జరిగిన చర్చలలో శ్రీ గోపిడి గంగారెడ్డిగారు (సోషలిస్టు) పటేల్ పట్వారీలు కొన్ని సందర్భాలలో సొమ్ము వసూలుచేసి వానిని ప్రభుత్వ రికార్డులో జమకట్టడంలేదనే ఫిర్యాదులను ప్రభుత్వం పరిశీలించవలెయాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల కొందరు రైతులు నానాబాధలు అనుభవిస్తున్నారని, దర్యాప్తు జరిగితే ఇవి తగ్గిపోగలవని అన్నారు.

శ్రీ జనన మునియప్పగారు (స్వతంత్ర) పంటలకు నష్టం సంభవించినందున గత ఏడాది చాలామంది వ్యవసాయదారులు నష్టాలు అనుభవించి తక్కావీ అప్పులు చెల్లించలేకపోయినారనీ, అలాంటి వారిపట్ల కొంత ఉదారం చూపాలని కోరారు.

శ్రీ మాధవరావుగారు (స్వతంత్ర) తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, ఇలా దీర్ఘకాలపు వాయిదాలకు అవకాశమిస్తే, అప్పులు తీసుకున్న వారు చిత్తం వచ్చినప్పుడు చెల్లించే ధోరణి పెరిగిపోతుందని వ్యవసాయ రంగానికి యిది మంచిది కాదని అన్నారు.

రెవెన్యూమంత్రి శ్రీ కళావెంకటరావుగారు చర్చకు సమాధానం చెబుతూ స్వల్పమైన సర్దుబాట్లకు తాను సిద్ధపడగలను కాని, ఈ మధ్యను ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపుల తరువాత బకాయిల రద్దుకు తాను అంగీకరించ నన్నారు. ప్రభుత్వం కూడా ఆర్థికంగా చిక్కులలో వుందని, దాని రెవెన్యూను పూర్తిగా రాబట్టాలనే సంకల్పంలో వుందని వివరించారు.

చివరకు శ్రీ నరసింహారావుగారు తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

## 'ప్రజలు కోరే వైద్యపద్ధతిని ప్రోత్సహించాలి'

### రాజమండ్రి సభలో సూచన

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 18—ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజమండ్రి శాఖ వార్షికోత్సవం రాజమండ్రి మునిసిపల్ మ్యూజియం హాలులో కర్నల్ డి. ఎస్. రాజు (యం. పి.) గారి అధ్యక్షతను 16 వ తేదీని జరిగింది.

కార్యదర్శి డాక్టర్ భావరాజు రామచంద్రరావుగారు వార్షిక నివేదిక సమర్పించారు.

నూతన సంవత్సర కార్యవర్గానికి డాక్టర్ ఇమాదుద్దీన్ (గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్) గారు అధ్యక్షులుగా, డాక్టర్ పి. శకుంతలగారు కార్యదర్శినిగా ఎన్నుకోబడ్డారు.

వైద్య శాస్త్రానికి సంబంధించిన వివిధ విషయాలపై ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. వి. యస్. మూర్తి, డాక్టర్ పి. తిరుమలరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఈ వార్షికోత్సవ సందర్భంలో ఏర్పాటు చెయ్యబడిన బహిరంగ సభకు చెయిర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావుగారు అధ్యక్షత వహించారు.

డాక్టర్ జి. వి. యస్. మూర్తిగారు ఉపన్యసిస్తూ, ప్రజల క్షేమాన్ని దృష్ట్యా వైద్యం అత్యవసరమనీ, అయితే తమకు పరివద్ద చికిత్సా విధానాన్ని నిర్ణయించుకోవలసినది ప్రజలేనని అన్నారు.

కార్యదర్శి శ్రీ రామచంద్రరావు గారి వందనాలతో సభ ముగిసింది.

లక్నో, ఫిబ్రవరి 24—ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 1958—60 బడ్జెట్టుపై విధాన సభలో నేడు మూడు రోజుల చర్చ జరిగింది. ఎగువ సభలో బడ్జెట్టు చర్చ ఈ రోజునే ప్రారంభమైంది.

## వరి ఆకుమళ్లను యంత్ర సహాయంతో దమ్ము చేసే పద్ధతి

### భీమడోలు బ్లాక్‌లో ఫర్గూసన్ డీలర్ల ప్రదర్శనం

ఏలూరు, ఫిబ్రవరి 18—ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖాధికారుల పర్యవేక్షణ క్రింద ఫర్గూసన్ డీలర్లు కె. పి. రాజు అండ్ కో (ఏలూరు) వారు భీమడోలు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకులోని వరి ఆకుమళ్ల ఫారంలో యంత్ర సహాయంతో ఆకు మళ్లను యెలా దమ్ము చేయవచ్చునో ప్రత్యేకంగా యిందుకోసం చేయబడిన ఫర్గూసన్ స్పాడీ, డిస్క్ హారోతో రెండు రోజులుగా ప్రదర్శించి చూపారు.

ఈ ప్రదర్శనకాలమును చూడడానికి చుట్టుపట్ల గల రైతులు, భూస్వాములు చాలామంది హాజరయ్యారు. ఆ వచ్చిన వారిలో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఎస్. ప్రకాశరావుగారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా వ్యవసాయశాఖ ఆఫీసర్, గోవన్నపాలెం బేసిక్ ట్రెయినింగు సెంటర్ ప్రిన్సిపాల్, విద్యార్థులు కూడా ఉన్నారు.

ప్రదర్శనానికి వచ్చిన పెద్దలకు, రైతులకు ఫర్గూసన్ "35"కు గల ప్రత్యేక నైపుణ్యాలను గురించి, యంత్ర వ్యవసాయ రంగంలో ముఖ్యభాగం అయిన ఆకుమళ్లను దున్నడం స్పాడీ డిస్క్ హారోతో ఎలా సాధ్యమవుతుందో చూపుతూ శ్రీయుతులు కె. పి. రాజు, యస్. ఇ. బర్కర్ గార్లు విపులంగా తెలియజేశారు.

## 'విద్యావిధానంలో అనిశ్చిత పరిస్థితి గడ్డు సమస్య'

### దాని సత్వర పరిష్కారానికి శ్రీ ఎ. త్యాగరాజుగారి విజ్ఞప్తి

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 20—స్థానిక ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం యిటీవల శ్రీ ఆర్. విశ్వేశ్వరరావు (విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్) గారి అధ్యక్షతను జరిగింది.

సభాధ్యక్షులు తమ ప్రసంగంలో ప్రెసిడెంట్ ప్రసాద్‌కు అభినందనలు తెలుపగా, ఆచార్య దామెర్ల వెంకటావుగారు ఆర్ట్సు కళాశాలను ప్రస్తుతించి కళాశాల పేరు ప్రతిష్ఠలు నిలపవలసిందని ప్రస్తుత విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు మల్లికార్జునరావుగారు, అర్జున శాస్త్రిగారు పాత విద్యార్థులకు కృతజ్ఞతాభినందనలు అందజేస్తూ కళాశాల శతవార్షికోత్సవాన్ని త్వరలో జరిపించాలని కోరారు.

శ్రీ చిత్రపు గురురాజారావుగారు కార్యదర్శి నివేదిక సమర్పించిన తరువాత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. త్యాగరాజుగారు మాట్లాడుతూ విద్యావిధానంలో అనిశ్చిత పరిస్థితులే నేటి ముఖ్య సమస్యలని, అదీగాక విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నందున అధ్యాపకులకు, విద్యార్థులకు వుండవలసినంత సన్నిహితత్వం వుండడం సాధ్యం కావడం లేదనీ, దానివల్ల విద్యార్థులలో క్రమశిక్షణ లేదనుకోవలసి వస్తున్నదనీ, నిజానికి అనిశ్చిత విధానమే యిందుకు కారణం గాని మరేమీ కాదనీ అన్నారు.

అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో ప్రస్తుత సమాజ వ్యవస్థకు అనుగుణంగా విద్యార్థులు తయారు కావాలని హెచ్చరించారు. ఆటల పోటీలలో గెలిచిన వారికి డాక్టర్ వై. ధనలక్ష్మిగారు బహుమతులు పంచిపెట్టారు.

## ఏజెన్సీ ప్రాంతంలో హిందీ ప్రచారం

### శారదా మండలి కృషికి ప్రశంస

భద్రాచలం, ఫిబ్రవరి 18—మన్యప్రాంత శారదా హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవం, ప్రమాణపత్ర వితరణోత్సవం చిత్రకూటంలో ఇటీవల జరుపబడినవి.

శ్రీ వి. పార్థసారథిగారు సభకు అధ్యక్షత వహించారు. ఆయన హిందీ, దాని వ్యాప్తి ప్రాముఖ్యం గూర్చి ప్రసంగించారు. మన్యప్రాంతంలో ఈ మండలి చేస్తున్న కృషిని అభినందించారు.

అనంతరం కార్యదర్శి నివేదిక శ్రీ రాఘవాచార్యులుగారు చదివారు.

పిమ్మట శ్రీ పొపూరి నరసింహంగారు తమ ఉపన్యాసంలో హిందీ వ్యాప్తిని గురించి చెప్పారు. శ్రీ వడలి మందేశ్వరరావు, ఎం. జి. కె. మూర్తి, శ్రీ ఎ. రంగాచార్యులుగార్లు హిందీ దినదినాభివృద్ధి గాంచుచున్నదని, మన్యప్రాంతమునందు ఈమండలి చేస్తున్న కృషిని ప్రశంసించారు. దక్షిణ భారత హిందీ మండలిగాని, ప్రభుత్వంగాని ఈ మండలికి సహాయం చెయ్యకపోవడం శోచనీయమన్నారు.

ఆగస్టు మాసంలో వివిధ పరీక్షలలో పుత్తీర్ణులయినవారికి ప్రమాణపత్రాలు, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు డాక్టర్ సీతమ్మగారిచే పంచిపెట్టబడినవి.

శ్రీమతి సీతమ్మగారు పిల్లలకే కాక వయోవృద్ధులకు కూడా ఈ మండలి చేస్తున్న కృషిని అభినందించారు. ఇక్కడ సాంస్కృతిక సంస్థ నొకదానిని నెలకొల్పవలసిందని సూచించారు. అనంతరం బాలికలు కొన్ని నాటికలు ప్రదర్శించారు.

కుమారి మందరపు మల్లేశ్వరి నృత్య ప్రదర్శనం జరిగింది.

నాటికలలో ప్రథమ, ద్వితీయ, తృతీయులుగా ఎన్నికైనవారికి శ్రీ పొపూరి నరసింహంగారిచే బహుమతులు పంచిపెట్టబడినవి.

అనంతరం మండలి పుపాధ్యక్షులు శ్రీ టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ [illegible] సమావేశంపై ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకంకింద భీమా చేసిన వారి కుటుంబాలకు వైద్య సౌకర్యాలు కల్పించాలని, ఆస్పత్రుల నిర్మాణం త్వరితంగా సాగించాలని తీర్మానించింది.

## స్పిరిట్ కలిసిన ఔషధాల దిగుమతికి అనుమతి

### పశ్చిమ గోదావరి జిల్లా డ్రగిస్టుల విజ్ఞప్తి

భీమవరం, ఫిబ్రవరి 20—పశ్చిమ గోదావరి జిల్లా కెమిస్టు అండ్ డ్రగిస్టు అసోసియేషన్ వార్షికోత్సవం ఫిబ్రవరి 16 వ తేదీన వర్తక సంఘ భవనంలో శ్రీ వి. మాధవరావుగారి అధ్యక్షతను జరుపబడింది.

శ్రీయుతులు మానేపల్లి నాగేశ్వరరావు, బంగారు వెంకటచలంగార్లు, ఆహ్వాన సంఘం తరువున సభికులకు స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ డ్రగ్ వ్యాపారస్థుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. కాళిదాసుగారు సభను ప్రారంభించారు. దేశ సౌభాగ్యం కొరకు ఆరోగ్య పరిస్థితులను చక్కబెట్టడం ప్రభుత్వం ప్రథమ బాధ్యత అని, దానిని అనుసరించి నడుచుట డ్రగ్ వ్యాపారస్థుల ముఖ్యవిధియని, మద్యపాన నిషేధ విషయంలో ప్రభుత్వంతో సహకరించి జయప్రదం చేయాలని, ఈ వ్యాపారస్థులందరు ఐకమత్యంతో మెలగి సంఘాన్ని పటిష్ఠం చేయవలసినదని కోరారు.

మధ్యాహ్నం జరిగిన సభకు శ్రీ సాంబశివరావుగారు అధ్యక్షత వహించారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జి. జె. అగస్త్యన్, కార్యదర్శి నివేదిక చదువగా ఆమోదించబడింది. స్పిరిట్ కలిసి ఔషధాలను యితర రాష్ట్రాలనుంచి నిర్బంధము లేకుండా తెప్పించుకొనుటకు అనుమతించవలసిందిగాను, మల్టిపల్ సేల్సు టాక్సుకు బదులు ఎక్సైజు డ్యూటీని వేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

తరువాత నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ వి. మాధవరావు, అధ్యక్షుడు; శ్రీ ఎమ్. నాగేశ్వరరావు—ఉపాధ్యక్షుడు; శ్రీ జి. జె. అగస్త్యన్—కార్యదర్శి; ఎస్. నారాయణమూర్తి, సంయుక్తకార్యదర్శి; శ్రీ టి. వి. ఆర్. గుప్త—కోశాధికారి; శ్రీయుతులు ఎల్. సాంబశివరావు, వి. వి. హనుమంతరావు, ఎస్. నరసింహమూర్తి, ఆర్. నాగేశ్వరరావు, కార్యనిర్వాహక వర్గసభ్యులు. మధ్యాహ్నం, సాయంకాలం చక్కని విందు భోజనము, తేనీటి విందు జరిగింది. (మ. వి.)

## కంభం జిల్లాలో భద్రాచలం లీనీకరణ

### ప్రజాభిప్రాయ సేకరణ

(మన విలేఖరి)

భద్రాచలం, ఫిబ్రవరి 20—భద్రాచలం తాలూకాను కంభం జిల్లాలో విలీనంచేసే విషయమై పరిశీలించే నిమిత్తం కంభంజిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ జలగం వెంకటావుగారు యిటీవల భద్రాచలం వచ్చి కొందరు కాంగ్రెసు వాదుల అభిప్రాయములను సేకరించినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో శ్రీ కోటగిరి కొండలరావుగారు (భద్రాచలం తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు) లీనీకరణకు సుముఖత్వం చూపినట్లు, డివిజనల్ ఆఫీసుమాత్రం భద్రాచలంలోనే వుండవలెనని చెప్పినట్లు తెలుస్తున్నది.

దేశంలో తగిన కేంద్రాలలో క్రీడా మందిరాలనూ, ఆట స్థలాలనూ ఏర్పాటు చేసే ఒక పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించిందనీ, వాటిని నిర్మించడానికయ్యే ఖర్చులో (భూమి ఖర్చుకాక) సగభాగాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం లేదా ఆ సంస్థ భరిస్తే మిగిలిన భాగాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని కేంద్ర విద్యా వైజ్ఞానిక పరిశోధనల శాఖలో మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి, లోక సభలో శ్రీ ఎం. ఆర్. కృష్ణ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెప్పారు.

## లలిత కళలలో వాస్తవికతకుగల స్థానం

### లలితకళాసమితి వార్షికోత్సవంలో శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి ప్రసంగం

తిరుపతి, ఫిబ్రవరి 21—తిరుపతి శ్రీ లలిత కళాసమితి దశాబ్ది మహోత్సవాలు శ్రీ వేంకటేశ్వర ఆర్ట్సు కళాశాల ఆవరణలో గత మంగళ, బుధవారాలలో జరిగినవి. మొదటిరోజు శ్రీ వేంకటేశ్వర్లుగారు సభకు అధ్యక్షత వహించగా, శ్రీ ముట్నూరి సంగమేశం గారు ఉత్సవాలను ప్రారంభించారు. శ్రీ ఎస్. శ్రీరాములుగారు సభికులకు స్వాగతం చెప్పారు. సమితి కార్యదర్శి శ్రీ కె. వి. నరసింహమూర్తిగారు ఒక నివేదిక చదివారు.

రెండు రోజులు ఏకాంకిక నాటికల ప్రదర్శనపు పోటీలు జరిగినవి. మొదటి దినం తిరుపతి అశోకా ఆర్ట్సు థియేటర్స్‌వారు 'మానవుడు', తిరుపతి విజయ నాట్య మండలివారు "ఆడది", తిరుపతి గీతా నాట్యమండలివారు 'ఆత్మహత్య' ప్రదర్శించారు.

రెండవరోజు తిరుపతి పూర్వ విద్యార్థుల సంఘంవారు "ఇదే (నా) లోకం", శ్రీ వేంకటేశ్వర ఆర్ట్సు కళాశాల నాట్యమండలివారు 'స్వయంవరం' ప్రదర్శించారు.

ఇవి పూర్తి అయిన పిమ్మట ఆచార్య శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టారు. ఆయన ఈ సందర్భంలో ప్రసంగిస్తూ తన అనుభవాలు కొన్నిటిని తెలియజేస్తూ ఇలా అన్నారు:

"44 సంవత్సరాలుగా నేను చేసిన పరిశీలనలను మీముందు పెట్టదలచాను. చెడుగులో కూడా మంచి వున్నదనే సత్యాన్ని గ్రహించాను. "కన్యాశుల్కం" నేను 1912 వ సంవత్సరంలో చదివాను. అది అప్పటికి రెండవ ప్రచురణ. శ్రీ గురజాడ అప్పారావుగారు రెండవ ప్రచురణకు ఇంగ్లీషులోనే ఒక పీఠిక వ్రాశారు. ఆ పీఠికలో మొదటి ప్రచురణకు, రెండవ ప్రచురణకుగల మార్పునుతెలియచేశారు. అప్పటికి మద్రాసులో ఇంగ్లీషు చదువుకుంటున్న ఆంధ్ర విద్యార్థులకు ఆంధ్ర భాషయందు అధిక ప్రీతి వుండేది. రెండవ ప్రచురణలోని భాష గుర్తుపట్టని భాష అని శ్రీ అప్పారావుగారే వ్రాశారు. అది తిరుపతి వేంకటకవులకాలం. వాడుక భాషలో కన్యాశుల్కాన్ని వ్రాశారు. సంఘ సంస్కారం కోసం వ్రాశారు. అందువల్ల సామాన్య ప్రజలు అర్థం చేసుకోవాలని వాడుక భాషలో వ్రాశారు. ఆకాలం పండితులు తిరగబడ్డారు. శ్రీ అప్పారావుగారిని విమర్శించారు. ఏనుగులు పోట్లాడుకుంటే దుమ్ము లేచినట్లు దుమారం లేచింది. ఆ దుమ్ము కొంత చిన్నవాళ్లపై పడింది. అంటే కొన్నికొన్ని కొత్త విషయాలు వారి విమర్శనల వల్లను, శ్రీ అప్పారావుగారి జవాబుల వల్లను మెరుపుగా మాపై పడినవి.

"కన్యాశుల్కం"లో ఏది ప్రధాన పాత్రయని తెలియదు. కథ అడ్డం తిరుగుతుంది. అప్పుడు విజయనగరంలో గొప్ప పండితులు వుండేవారు. ఏ విషయానికిని, అనుకూలంగా గాని, ప్రతికూలంగా గాని, శాస్త్రాలు కావాలంటే ఎత్తి ఇచ్చేవారు. వితంతు వివాహానికి అనుకూలంగాను, ప్రతికూలంగాను శాస్త్రాలు ఎత్తియిచ్చేవారు. అట్లే విగ్రహారాధనకు ప్రతికూలంగాను, అనుకూలంగాను శాస్త్ర ప్రమాణాలు కావలసినవారికి చూపేవారు.

"శ్రీ బలిజేపల్లి తన నాటక అనుభవాలను చెబితే ఆశ్చర్యం కలిగేది. స్థానంవారు కూడా తన నాటక అనుభవాలను చెప్పేవారు. మంచి విమర్శ అవసరం. సంగీతం, సాహిత్యం, కళలు, వీటిమీద ఆసక్తి లేకపోతే మానవుడు పశువుతో సమానమే.

"శృంగారం ప్రాచీన నాటకాలలో వుంది. దీనికి తార్కాణం ఋగ్వేదంలోని నాటకాలు. పచ్చి శృంగారం కూడా దానిలో వుంది. స్త్రీ పాత్రలేని నాటకాలు కొలదిగానే వుండేవి. మనవారు సత్యభామను తెలుగు పిల్లగా చేశారు. సత్యభామను గూర్చి ఏ భాషలో కూడా ఇంత చెప్పబడి వుండలేదు. చాలా అందగత్తె అనేవారు. పిమ్మట చిత్రనళీయం మనకు గొప్ప నాటకం. స్వతంత్రంగా వ్రాయబడిన నాటక మిది. హరిశ్చంద్ర శ్రీ బలిజేపల్లి వ్రాసిన 'భక్తిమత' గొప్ప నాటకాలు. ఈ నాటకాలు పిమ్మటనే 'ప్రస్తుతకాలం', వంటి సాంఘిక నాటకాలు అనబడుతున్నవి. ప్రస్తుత రచయితలకు చక్కని భావం, అనుభూతి వున్నది. కాని, వ్రాయడం దేనిని అర్థించి వ్రాసినారో తెలియడంలేదు. కేవలం వినోదానికా? నాటకాలకు, సాంఘికులకు సంబంధం లేదు. నాటకంలో చచ్చిపోతుంటే ప్రజలు నవ్వుతున్నారు. వాస్తవానికి దగ్గర వుంటే మాత్రం ఏమి ప్రయోజనం? "స్వయంవరం" చిన్న విషయం ప్రతి దినం యిటువంటి పెళ్ళిళ్ళు జరుగుతున్నవా? అందరు తమ బిడ్డ పెండ్లికి యిట్లు 'స్వయంవరం' జరుపుతున్నారా? ఇది వికటమా, వికృతియా? అనుకృతియా? ఇప్పటి నాటకాలలో అందం లేదు. జీవకళ లేదు. ఆకలి ఆకలి అని నాటకాలలో వినిపిస్తుంది. ఆకలి తీరినదే దేశం నాగరికత సంస్కృతి పొందగలదా? అన్నం పూర్తిగా వుంటున్న దేశాలు బాగుంటున్నవా? నెత్తురు నెత్తురు అని అరవడం. ఎంత మాట్లాడినా నెత్తురు చూడగానే పరుగెత్తేవారే అనేకమంది. అవాస్తవమైన శబ్దాలు విషయాలు మనస్సులో నిలబడవు. ఈ విషయాలను గూర్చి నటులు, రచయితలు ఆలోచింపవలసినది. నాటకాల ప్రదర్శనం వల్ల ప్రయోజనం ఏమిటని యోచించవలసినది.'

"ఈ లలిత కళా సమితి వారికి ధనాకాంక్ష లేదు. కళాకాంక్ష ఒక్కటే పీకకున్నది. నిత్య జీవితము లోని సౌందర్యం, సంస్కారంతో ఆనందింపజేయాలి నాటకాలు కేవలం వికారాలుగా వుండకూడదు. ఈ విషయంలో సమితివారు తగు చర్య తీసుకొని యితరులకు ఆదర్శంగా వుండాలి."

శ్రీ సచ్చిదానందంగారి వందన సమర్పణతో ఉత్సవాలు పూర్తి అయినవి.

## "పండ్ల రవాణాలో ఆలస్యాన్ని నివారించాలి"

### రైల్వే అధికారులకు రాజమండ్రి సభ విజ్ఞప్తి

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 20—గోదావరి పండ్ల వర్తక సంఘం సర్వసభ్య సమావేశం యిటీవల రాజమండ్రి ఆల్‌కట్ హోటలో సంఘాధ్యక్షులు శ్రీ టి. వెంకటురెడ్డిగారి అధ్యక్షతను జరిగింది.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అరటి పండ్ల పెంపకం దారులుకూడా సభలో పాల్గొన్నారు. అరటిపండ్ల వర్తకులు, యీ సంఘం వారు కూడా యెన్నిసార్లు రైల్వే అధికారులవద్దకు రాయబారం వెళ్లినా అరటి వాగన్‌లు సకాలంలో నిర్ణీతమైన స్థలానికి పంపక మధ్యలో ఆపు చేస్తున్నందువల్ల కలుగుతున్న విపరీత నష్టానికి ఈ సమావేశంలో తీవ్రఆందోళన ప్రకటించారు.

గత రెండు మాసాలలోనూ నిడదవోలు రాజమండ్రి, సామర్లకోట స్టేషన్‌లనుండి ఎగుమతి చేయబడిన అరటి వాగన్లలో నూటికి 60 వంతులు వరకూ సక్రమంగా రవాణా కాక, మధ్య స్టేషన్‌లలో ఆపుచేసినందువల్ల వర్తకులకు 5 లక్షల రూపాయలు, పెంపకం దారులకు 4 లక్షల రూపాయలు నష్టం కలిగిందని కూడా వివరించబడింది. కనుక రైల్వేమంత్రిత్వశాఖవారూ, రైల్వేబోర్డువారూ, యిందుకు గల కారణాలను వెంటనే దర్యాప్తుచేయించి పాడైపోయే పండ్ల సరకులను తొందరగా రవాణా చేయుడానికి తగు ఏర్పాట్లు చేయాలని సమావేశంలో కోరారు.

## రేపల్లె మునిసిపాలిటీ ఉపాధ్యక్షుని ఎన్నిక

రేపల్లె, ఫిబ్రవరి 20— రేపల్లె మునిసిపల్ కౌన్సిల్ సమావేశం చెయిర్మన్ శ్రీ గొల్లపూడి విజయరామయ్యగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ యన్నం. కృష్ణమూర్తిగారిని ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కంట్రాక్టు కమిటీకి జనాబ్ ఉమరుల్లా బేగ్ సాహెబ్‌గారిని, అపాయింట్‌మెంట్ కమిటీకి శ్రీ మేకా కోటేశ్వరరావుగారిని ఎన్నుకొన్నారు.

* * * *

రేపల్లె బ్రాంచి రెడ్‌క్రాస్ సంఘ సర్వసభ్య సమావేశం సంఘ కార్యాలయంలో డాక్టర్ నాదెళ్ల కృష్ణారావుగారి అధ్యక్షతను జరిగినది. కార్యదర్శి శ్రీ వెలగపూడి నాగయ్య చౌదరిగారు ఇప్పటికి అగ్నిబాధితులకు ఇచ్చిన వస్త్రములు కలరా వచ్చిన గ్రామాల పంచిపెట్టడానికి అంగీకరించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీకి ప్రతినిధిగా శ్రీ వెలగపూడి నాగయ్యగారిని ఎన్నుకొన్నారు.

కృష్ణా జిల్లా ఆయుర్వేద మహాసభలు జగ్గయ్యపేటలో మార్చి నెల మొదటి వారంలో జరపడానికి నిశ్చయించబడింది. సభలకు శ్రీ ఆచంట లక్ష్మీపతిగారు, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు, శ్రీ స్వామి ప్రజ్ఞానందాజీ ప్రభృతులను ఆహ్వానించడానికి ఆహ్వాన సంఘంవారు నిర్ణయించారు. సభలు జరిగే తేదీలు తరువాత ప్రకటింపబడగలవు.

## సంగ్రహ ప్రకటనలు

### ఏజంట్లు కావలెను

వాచీలకు, క్లాకులకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం కమీషన్‌మీద ఏజంట్లు కావలెను. ఫ్రీ క్యాటలాగుకు, క్యాలెండరుకు వ్రాయండి.
MORISON WATCH CO.,
282, D. Naoroji Road, Fort, Bombay-1.

### ప్రకటన

**పులివెందుల పంచాయతీ**

జిల్లా పులివెందుల పంచాయతీకి ఉత మార్కెట్టులో 1958—59 సం. నకు సుంకము వసూలుచేయు హక్కు, నదరు వారపు సంత మార్కెట్టులో కమవు పూడ్చుకొను హక్కు పంచాయతీ ఆఫీసువద్ద 17—3—58 వ తేదీన మ. 3 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

2. పులివెందుల పంచాయతీ చెత్త బండ్లకు ఎద్దులు, డ్రైవర్లతోను, వైలబండికి దున్నపోతు, డ్రైవరుతో సహా కంట్రాక్టు పద్ధతిపైన 1958—59 సం. నకు సప్లయి చేయుటకుగాను 14—3—58 వ తేదీ సా. 4 గం.ల వరకు సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును.

ఇందుకు సంబంధించిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

టి. వెంకటరత్నం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

**ఈపూరుపాలెం పంచాయతీ**

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, ఈపూరుపాలెం గ్రామ పంచాయతీ మార్కెట్టులో 1958—59 సం. నకు రుసుములు వసూలు చేసుకొను హక్కును 10—3—58 వ తేదీ సోమవారం ఉ. 11 గంటలనుండి పంచాయతీ ఆఫీసువద్ద యీ దిగువ సంతకము చేసినవారిచే బహిరంగ వేలము వేయబడును. వేలము షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

2. 12—3—58వ తేదీ బుధవారము సా. 3 గంటల వరకు ఈపూరుపాలెం పంచాయతీ ఏరియాలో 1958—59 సం. నకు హ్యాంగింగ్ పెట్రొమాక్సు లైట్లు వెలిగించుటకు సీలు వేయబడిన టెండర్లు దిగువ సంతకము చేసినవారిచే తీసుకొనబడును. టెండరు కండిషన్లు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) యస్. పార్థసారథి,
కార్యనిర్వాహక అధికారి.

నా క్లయింటు తూములూరి అనసూయమ్మ, గుడివాడ డి॥ మునసబు కోర్టులో ఓ. ఎస్. 34/58 దావాను, పామర్తి సాంబశివరావు వగైరాల మీద ఆతను 5-8—1955వ వ్రాసిన రిజిష్టరు—లీలుజాడీడును రద్దుపరచుటకుగాను దావాలు చేసినదని యిందుమూలముగా నేను ఆమె కోరికపైన తెలియజేయుచున్నాను.

టి.వి.ఎస్.ఎస్.ఆర్. అప్పారావు,
వాది అడ్వకేటు, గుడివాడ.

### వేలం ప్రకటన

**మంగళగిరి పంచాయతీ**

1958—59 సం. నకు మంగళగిరి పంచాయతీ తాలూకు కూరగాయల మార్కెట్టు, మేకలేక గొర్రెల, పశువుల అండ్ సంబంధ వధశాలలు, బస్సు స్టాండు, బండ్లదొడ్డి వగైరా రుసుములు వసూలు చేసుకొనే హక్కులున్నూ, [illegible] మార్కెట్టు కొట్లు అద్దె వసూలు చేసుకొనే హక్కులున్నూ, పంచాయతీ ఎరువు డిపోలో [illegible] అమ్ముకొనుటకున్నూ 12—3—58 తేదీ బుధవారము సా. 3 గం. నుండి మంగళగిరి పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగ వేలంలు జరుపబడును. వేలం షరతులు వగైరా యితర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

కొత్త సంగమేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

### అమ్మకము

7% నైట్రోజన్, 7% ఫాస్ఫరిక్ ఆసిడ్ కలిసి ఉన్న సార్డైన్ ఫిష్ GUANO మావద్ద లభించును. ఇది పొగాకు పంటకు శ్రేష్ఠమైన ఎరువు. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి. బాక్సు నం. 314, C/o ఆంధ్రప్రభ, మద్రాసు.

### అమ్మకం నోటీసు

**బళ్లారి మునిసిపాలిటీ**

1958—59 సం.కు మునిసిపల్ రిజాలు కంట్రాక్టులు, బళ్లారి మునిసిపల్ ఆఫీసు వద్ద 6—3—58 గురువారం ఉ. 11 గంటలకు వేలంలో అమ్మబడును. పాట పెట్టదలచినవారు ఆఫీసు రోజులలో ఉ. 11 గం.లు మొదలు సా. 5 గం.లు వరకు ఆఫీసులో లభించు అమ్మకం అచ్చు షరతులు పొందవచ్చును.

(సం) టి. కె. కన్నన్, కమీషనరు.

### టెండరు

**విజయనగరం మునిసిపాలిటీ**

1958—59 సం. లో కన్సర్వెన్సీ డిపోకు సామానులు వగైరా సప్లయి చేసే నిమిత్తం నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు 4-3-58 సా. 4 గం. వరకు కమీషనరుగారిచే తీసుకొనబడును. టెండరుషరతులు షెడ్యూళ్లు మునిసిపల్ ట్రెజరీలో రు. 1/— చెల్లించి పొందవచ్చును.

సి. వి. సుబ్బయ్య చౌదరి, కమీషనరు.

### టెండరు నోటీసు

**మంగళగిరి పంచాయతీ,**
**(గుంటూరు జిల్లా)**

మంగళగిరి పంచాయతీకి 1958—59 సం.కు యీ దిగువ వుదహరించిన వాటిని సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు పంచాయతీ ఆఫీసువద్ద 11—3—58 తేదీ మంగళవారము సా. 4 గంటల వరకు తీసుకొనబడును. టెండరు షరతులు, యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసువద్ద తెలుసుకొనవచ్చును.

1. వీధి లైటింగుకు నెల 1 కి తెల్ల కిర్సనాయిల్ సుమారు 15 డబ్బాలు సప్లయి చేయుట. టెండరు ధరావతు రు. 25/—
2. వీధి లైటింగు సామాగ్రి సప్లయిచేయుట. టెండరు ధరావతు రు. 40/—
3. స్టేషనరీ సామాగ్రి సప్లయి చేయుట. టెండరు ధరావతు రు. 20/—
4. 3 (ఎ.డి.వి.) రబ్బర్ బండ్లకు బండి 1 కి ఒక ఎద్దు, 1 మనిషి సప్లయి చేయుట. టెండరు ధరావతు రు. 50/—

కొత్త సంగమేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

### కోర్టు నోటీసు

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
ఎస్. సి. 34 ఆఫ్ 1957

సోంపల్లి కొండమనాయుడు—వాది
మండవ రామిరెడ్డి—ప్రతివాది

మండవ రామిరెడ్డి అనువారికి పై నెంబర్లు వాది సిమిడ్ రు. 450/— లకు దావా చేసినందుకు సమన్సు నోటీసు నిమిత్తం 28-2-58 దికి వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉ. 10 గం.లకు పై కోర్టులో హాజరయినచో [illegible] తీర్మానించబడును. [illegible]

ఓ. ఏ. వి. ఎల్., వాది వకీలు.






జె. బాలాజీ అండ్ కంపెనీ, 260, ఎస్ప్లనేడ్, మద్రాసు—1.

# కాశ్మీర్ జాతీయ మహాసభ వర్కర్లపై తిరిగి మరొక దాడి

## —అబ్దుల్లా అనుయాయులచే

శ్రీనగర్, ఫిబ్రవరి 24—

షేక్ అబ్దుల్లాకు చెందిన ప్లెబిసైట్ ఫ్రంట్, పాకిస్తాన్‌పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్న పాకిస్తాన్ పొలిటికల్ కాన్ఫరెన్స్‌లకు చెందిన వర్కర్లు శ్రీనగర్‌లోని ప్రముఖ వాణిజ్య కేంద్రమైన మహారాజ్‌గంజ్‌కు అనుకొనివున్న అలికాదల్‌లో జాతీయ మహాసభ వర్కర్లపై నేడు తిరిగి దాడిచేశారు.

జాతీయ మహాసభ వర్కర్లలో ప్రముఖుడైన ఘులాం అహమ్మద్‌లోన్, మరికొందరు గాయపడ్డారు.

సంఘర్షణ జరిగిన ప్రాంతానికి వెంటనే పోలీసులు వచ్చి శాంతి నెలకొల్పి, పదిమందిని అరెస్టు చేశారు.

జాతీయ మహాసభ వర్కర్లు కొందరు ఒక దుకాణంవద్ద వుండగా, ఏమాత్రం కారణం లేకుండానే, ఎలాంటి తగాయిదా రాకుండానే వారిపై ప్లెబిసైట్ ఫ్రంట్, పాకిస్తాన్ పొలిటికల్ కాన్ఫరెన్స్‌లకు చెందిన వర్కర్లు దాడి చేసినారని తెలుస్తున్నది.

గత శుక్రవారం నాడు హజరత్ బల్ దర్గా సమీపంలో జాతీయ మహాసభ వర్కర్లపైన కూడా ప్లెబిసైట్ ఫ్రంట్, పొలిటికల్ కాన్ఫరెన్స్‌లకు చెందిన వర్కర్లు దాడి చేసినారని, ఆ దాడిలో జాతీయ మహాసభ వర్కర్ ఒకరు మరణించినారని, 30 మందికి పైగా గాయపడినారని పాఠకులకు విదితమే. నేడు జరిగిన దాడి రెండవది.

### శుక్రవారం దాడి సందర్భంలో 16 మంది అరెస్టు

శ్రీనగర్, ఫిబ్రవరి 24—శుక్రవారంనాడు జాతీయ మహాసభ వర్కర్లపై ప్లెబిసైట్ ఫ్రంట్, పొలిటికల్ కాన్ఫరెన్స్‌లకు చెందిన వర్కర్లు దాడి చేసిన సందర్భంలో నేడు మరొక 16 మందిని అరెస్టు గావించబడినారు.

నేడు అరెస్టు గావించబడిన వారిలో రెడ్ క్రాస్ సొసైటీ మాజీ కార్యదర్శి, ప్లెబిసైట్ ఫ్రంట్ ఆఫీసు కార్యదర్శి, పొలిటికల్ కాన్ఫరెన్స్ ప్రధాన ఆర్గనైజర్, పొలిటికల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుని సోదరుడు వున్నారు.

నేడు అరెస్టు చేయబడిన వారితో సహా శుక్రవారం నాటి సంఘర్షణ సందర్భంలో దాడి చేయబడిన్న వారి సంఖ్య 76 వరకు చేరినది.

### బందే తుది పల్కులు

గత శుక్రవారం నాడు జాతీయ మహాసభ వర్కర్లపై ప్లెబిసైట్ ఫ్రంట్, పొలిటికల్ కాన్ఫరెన్స్‌లకు చెందిన వర్కర్లు దాడి చేసిన సందర్భంలో మరణించిన జాతీయ మహాసభ వర్కర్ మొహిద్దీన్ బందే మరణించే ముందు అన్న మాటలను పోలీసులు రికార్డు చేశారు.

ఆయన అన్న దిది :—

"నేను చచ్చిపోతున్నాను — ఏం ఫర్వాలేదు— ఇండియాతో మన సమైక్యతను దృఢపరచడానికి చేసిన త్యాగ మిది — కుల, మతాలతో నిమిత్తం లేకుండా మానవులందరూ సమానులే నని నిరూపించడానికి చేసిన త్యాగ మిది."

శ్రీ బందే వయస్సు 50 సంవత్సరాలు. 1947 అక్టోబర్‌లో పాకిస్తాన్ దుండగులు కాశ్మీర్‌పై దాడి చేసినప్పుడు ఆత్మ బలిదానం చేసిన మక్బూల్ షేర్వానీ వలెనే శ్రీ బందే నాడు జాతీయ మహాసభలో చిరకాలంగా సేవ చేస్తున్న వర్కర్.

నహర్‌షా బంద్ సాహిబ్ సమీపంలో శ్రీ బందే భౌతిక దేహం ఖననం చేయబడింది. నేడు దాదాపు 200 మం పౌరులు ఆయన సమాధి వద్దకు వెళ్లి, పుష్ప మాలలు సమర్పించారు.

### కాశ్మీర్ ప్రెస్‌క్లబ్ నిశిత విమర్శ

శ్రీనగర్, ఫిబ్రవరి 24—గత శుక్రవారం నాడు జాతీయ మహాసభ వర్కర్లపై దాడి చేసిన ప్లెబిసైట్ ఫ్రంట్, పాకిస్తాన్ పొలిటికల్ ఫ్రంట్‌లకు చెందిన వర్కర్కర్లు దాడి చేసిన సందర్భంలో దాడిచేసినవారు "ఖిద్మత్" పత్రిక ప్రత్యేక విలేకరి మహమ్మద్ యూసఫ్ కద్రీపై జరిపిన అత్యాచారాన్ని తీవ్రంగా నిరసిస్తూ కాశ్మీర్ ప్రెస్‌క్లబ్ నేడొక తీర్మానం చేసింది.

ఆ తీర్మానంలో ఇలా పేర్కొనబడింది :—

"పత్రికా విలేకరిగా తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించడానికి శ్రీ కద్రీ రాజ్‌బాగ్‌వద్ద ఏర్పాటు చేయబడిన జాతీయ మహాసభ వర్కర్ల సభకు వెళ్లాడు. దుండగీడులు ఉన్మత్తులై దాడి చేసినప్పుడు శ్రీ కద్రీ వెళ్లి ప్రథమ చికిత్సా కేంద్రంలో తల దాచుకున్నాడు. దానిలోనికి కూడ దుండగీడులు జొరబడి, ఆ గుడారాన్ని పీకివేసి, గుడారపు కట్టు కొయ్యలతో శ్రీ కద్రీ స్పృహతప్పి పడిపోయేవరకు తలపై మోదారు. ఎలాంటి కారణం లేకుండానే జరిగిన ఈ దాడి వల్ల గాని, ఇలాంటి దౌర్జన్య చర్యలవల్లగాని పత్రికల స్వాతంత్ర్యాన్ని గాని, పత్రిక విలేకరుల న్యాయ దృక్పథాన్ని గాని నిరోధించడం ఎవరికీ సాధ్యం కాదు. ఇలాంటి చర్యలు సాగుతూ వుంటే పత్రికా విలేకరులు న్యాయంగా వార్తలను సేకరించి, ప్రచురించడానికి అవరోధం కలుగుతుంది."

### శ్రీనగర్ కౌన్సిల్ తీవ్ర నిరసన

శ్రీనగర్ మునిసిపల్ కౌన్సిల్ నేడు అత్యవసరంగా సమావేశమై అబ్దుల్లాకు చెందిన ప్లెబిసైట్ ఫ్రంట్, పాకిస్తాన్ పొలిటికల్ కాన్ఫరెన్స్‌లకు చెందిన వర్కర్లు జాతీయ మహాసభ వర్కర్లపై జరిపిన దాడిని నిరసిస్తూ తీర్మానించింది.

ఆ తీర్మానంలో ఇలా పేర్కొనబడింది :—

"జాతీయ మహాసభ వర్కర్లపైన,పౌరులపై జరుపబడిన అవమానకరమైన ఈ దాడి ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమం ప్రకారం నిర్వహించబడి నట్టిదే.

"జాతీయ మహాసభ వర్కర్లలో ప్రముఖుడైన మొహిద్దీన్ బందే మృతికి దారి తీసిన ఈ దాడికి శ్రీనగర్ ప్రజ అందరు విస్తుపోయారు."

కాశ్మీర్‌లో శాంతి భద్రతల రక్షణకై తగు చర్యలను తీసుకొనవలసిందిగా కాశ్మీర్ ప్రభుత్వాన్ని శ్రీనగర్ మునిసిపల్ కౌన్సిల్ ఈ తీర్మానంలో కోరింది.

శ్రీ బందే వీరస్వర్గ మలంకరించినాడని, ఆయనను ప్రజ అందరు సర్వదా గుర్తుంచుకో గలరని కూడా ఇందులో ఉదహరించబడింది.

### షేక్ అబ్దుల్లా దేశ ద్రోహకర ప్రచారం

#### సభ్యుల విమర్శలు

జమ్ము, ఫిబ్రవరి 24—కాశ్మీర్ అసెంబ్లీ సమావేశానికి గత 20 వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతూ సదర్—ఇ—రియాసత్ చేసిన ప్రసంగంపై కాశ్మీర్ అసెంబ్లీలో నేడు చర్చ ప్రారంభమైంది.

ఈ ప్రసంగ మిచ్చినందుకు సదర్—ఇ—రియాసత్‌కు ధన్యవాదా లర్పిస్తున్న తీర్మానాన్ని అబ్దుల్ గనిగోనీ (జాతీయ మహాసభ) ప్రతిపాదిస్తూ కాశ్మీర్ ప్రభుత్వం సాధించిన ఘన విజయాలకు దానిని అభినందించవచ్చు నన్నారు.

షేక్ అబ్దుల్లా సాగిస్తున్న విద్రోహకర ప్రచారం గురించి ప్రస్తావించి, షేక్ అబ్దుల్లా ప్రసంగాలు అర్థం లేనివని, ప్రజలకు చాలా నష్టదాయకములని శ్రీ గోనీ అన్నాడు.

భారతీయ పత్రికలు ఉన్న దున్నట్లుగా వార్తలను, ఆయన ప్రసంగాలను ప్రచురిస్తున్నందుకు హర్షం వెల్లడిస్తూ, గత సంవత్సరం ప్రకృతి వైకల్యాలు సంభవించినప్పుడు ప్రజలకు ప్రభుత్వం చేసిన సహాయాన్ని ఆయన మెచ్చుకున్నాడు.

ఇండియాలో కాశ్మీర్ విలీనం కావాలని చేయబడిన నిర్ణయం తిరుగు లేనిదని, కొందరు నినాదాలు చేసినంతమాత్రాన ఆ నిర్ణయం మార్పుబడబోదని డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు శ్రీ సాదిక్ అన్నాడు.

ప్రస్తుతం పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకొని వున్న కాశ్మీర్ భూభాగమునుంచి పాకిస్తాన్ వెంటనే వెళ్లిపోవాలని కూడా శ్రీ సాదిక్ హెచ్చరించాడు. వరదలు వచ్చినపుడు సకాలంలో ప్రజలకు సహాయం చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు సమర్పించాడు.

ఇటీవల శ్రీనగర్‌లో జాతీయ మహాసభ వర్కర్లపై జరిగిన దాడి అత్యంత ఘోరమైనట్టిదని వివరిస్తూ, దానిని గురించి ప్రభుత్వం నిష్పక్షికంగా విచారణ జరిపించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సాదిక్ అన్నాడు.

ప్రజా పరిషత్ నాయకుడు పండిట్ ప్రేమ్‌నాథ్ డోగ్రా మాట్లాడుతూ ఇండియాలో కాశ్మీర్ ప్రవేశం గురించి అంతిమ నిర్ణయం జరిగిందని, ఇక దానికి పునూరు లేదని అన్నాడు.

ఇండియాలోని ఇతర రాష్ట్రాలకు వలెనే కాశ్మీర్‌లో కూడా జాతీయ పతాకం వుండాలని, ఇతర రాష్ట్రాలతో పాటుగానే కాశ్మీర్ కూడా భారత రాజ్యాంగాన్నే అనుసరించాలని అన్నారు.

సర్దార్ కుల్‌బీర్‌సింగు (జాతీయ మహాసభ) తీర్మానాన్ని విమర్శిస్తూ ప్రసంగించారు.

కాశ్మీర్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో సదర్—ఇ—రియాసత్‌కు ధన్యవాదా లర్పిస్తున్న తీర్మానాన్ని పీర్ జియాఉద్దీన్ ప్రతిపాదించారు.

కాశ్మీర్ అన్ని రంగాలలోను త్వరితంగా పురోభివృద్ధి గాంచుతున్నదని, ప్రజలగా జీవన వ్యయ ప్రమాణాన్ని అభివృద్ధిపరచడానికై అనేక చర్యలు గైకొనబడినవని ఆయన అన్నారు.

శ్రీ ఓ. పి. మెహతా మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యను భద్రతా సంఘం పరిష్కరించలేక పోయిందని చెప్పి, కాశ్మీర్‌లో విధ్వంసకుల చర్యలను నిరోధించడానికి ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల పట్ల హర్షామోదాలు వెల్లడించారు.

కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు రియాజాదా అమీర్‌చంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సౌకర్యార్థమై బ్యాంకింగు సౌకర్యాలు తగినంతగా లేవన్నారు. చిన్న పరిశ్రమలను, కుటీరపరిశ్రమలను అభివృద్ధి చేసి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆయన సూచించారు.

శ్రీ ముఖ్తార్ అహమ్మద్ (జాతీయ మహాసభ) మాట్లాడుతూ తీర్మానాన్ని బలపరిచి, లడక్ ప్రాంతంలో ప్రభుత్వం సాధించిన [illegible] అభినందించారు.

శ్రీ ఆర్. ఎన్. [illegible] మాట్లాడుతూ రాష్ట్రంలో గల ఖనిజ సంపదను పూర్తిగా వినియోగించుకోవా లన్నారు.

వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ ఇటీవల సింహళంలో పర్యటించిన సందర్భంలో జాఫ్నా వెళ్ళగా జాఫ్నా మేయర్ కాశీపిళ్ళె ఆయనకు స్వాగత మిచ్చారు

# పంటల గిడ్డంగుల కార్పొరేషన్ ఏర్పాటు

## పొగాకు నిల్వలకు అవకాశం వుండదట

హైదరాబాదు, ఫిబ్రవరి 24—

రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్‌ను, కేంద్ర ప్రభుత్వం చేసిన వ్యవసాయపు పంటల (అభివృద్ధి నిల్వల) కార్పొరేషన్ చట్టం ప్రకారం త్వరలోనే ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి గారి తరపున విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు గారు నేడు అసెంబ్లీలో శ్రీ ఓ. వి. శివయ్యగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ పై విషయాన్ని వెల్లడించారు.

కేంద్ర చట్టాన్ని ఇండియా ప్రభుత్వం సవరించేవరకు, పొగాకు పంటకు ఈ చట్టం ప్రకారం గిడ్డంగుల సౌకర్యం కలిగించడానికి వీలుపడదని కూడా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు వివరించారు. ఈ చట్టంలో వ్యవసాయపుపంటలు అనే దానికి చెప్పిన నిర్వచనంలో పొగాకు పంటను చేర్చలేదన్నారు.

### నాగార్జున సాగర్

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద మునిగిపోగల గ్రామాల వారికి ఇతరత్రా సౌకర్యాలు చూపించడానికి సంబంధించిన పథకాన్ని గురించి నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డువారు చురుకుగా ఆలోచిస్తున్నారని కూడా వ్యవసాయ మంత్రి తరపున నేడు అసెంబ్లీలో విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు ప్రకటించారు.

కొత్తచోటు కూడా తమ పాతగ్రామాల వద్దనే సౌకర్యాలు కావాలని ఆయా గ్రామాల వారు తెలియజేశారని కూడా ఆయనఅన్నారు.

దీనిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ తగినంత ముందుగానే ఈ గ్రామీణులకు పునరావాస సౌకర్యాలు కలిగించగలరని, నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు వారు ఈ విషయాన్ని గురించి శ్రద్ధగా ఆలోచిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

### భద్రాచలంలో శ్రీరామనవమి ఉత్సవ సన్నాహం

(మన విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 20— భద్రాచల శ్రీరామాలయ కమిటీ సమావేశం కంభం జిల్లా కలెక్టర్ శ్రీ ధర్మరాజుగారి అధ్యక్షతను చిత్రకూటంలో జరుపబడింది.

వైకుంఠ ఏకాదశి పుణ్యకాలంలో యాత్రికుల వద్ద నుంచి చందాలు వసూలు చేసిన డబ్బీలు తెరచి నాణెములు లెక్కించారు. సుమారు నాలుగు వేల రూపాయలు వసూలైనవి.

రానున్న శ్రీరామనవమి (మార్చి 20 వ తేదీ) నాడు గోసపీడు సన్నాయి దళం, ప్రత్యేకముగు హరికథా కాలక్షేపములు, కవి సమ్మేళనములు ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు.

యాంప్లిఫైర్లు, లౌడ్ స్పీకర్లు కొనుటకు, నవమి పుణ్యకాలంలో అద్దెకు పుచ్చుకొనుటకు శాంక్షన్ చేశారు.

దేవాలయపు పనివారలకు రు. 6 లు కరువు భత్యం గురించి లెక్కలు తయారుచేయుటకు బూర్గంపాడు తహసీల్‌దారుని నియమించారు.

జరిగిన సంవత్సరం వలెనే కళ్యాణ మంటపము నందు శ్రీరామునికి కట్నాలు ఖాదీరుల ద్వారానే జరుపుటకు నిశ్చయించినారు.

# పాక్ ఏజెంట్లకు ధన సహాయం

## తనపై జరిగిన ఆరోపణపై సారాభాయ్ ఖండన

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 24—కాశ్మీర్‌లో వున్న పాకిస్తాన్ గూఢచారులకేమి, పాకిస్తాన్ ఏజెంట్లకేమి, విధ్వంసకులకేమి తనుగాని, అంబాలాల్ సారాభాయి ట్రస్ట్‌గాని ఎన్నడూ డబ్బు ఇచ్చివుండలేదని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ అంబాలాల్ సారాభాయ్ నేడొక ప్రకటన చేశాడు.

అంబాలాల్ సారాభాయ్‌గాని, అంబాలాల్ సారాభాయ్ ట్రస్ట్‌గాని కాశ్మీర్‌లోని పాకిస్తాన్ ఏజెంట్లకు, దాని గూఢచారులకు విధ్వంసకులకు డబ్బు ఇస్తున్నారని ఇటీవల కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ చేసిన ప్రకటనను ఖండిస్తూ శ్రీ సారాభాయ్ ఈ ప్రకటన చేశాడు.

ఆ ప్రకటనలో ఇలావుంది :—

"కాశ్మీర్‌లోని పాకిస్తాన్ ఏజెంట్లకు, గూఢచారులకు విధ్వంసకులకు అంబాలాల్ సారాభాయ్‌గాని, అంబాలాల్ సారాభాయ్ ట్రస్ట్‌గాని డబ్బు ఇస్తూ వున్నదని కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహ్మద్ ఒక ప్రకటన చేసినట్లు ఫిబ్రవరి 3 వ తేదీనాటి పత్రికలలో ప్రకటించబడింది.

"అందుమీదట కాశ్మీర్ ప్రధానికి ఒక టెలిగ్రాం పంపి, తర్వాత ఒక లేఖ వ్రాసి ఆయన అలాంటి ఆరోపణ చేసిన సంగతి నిజమేమో తెలియజేయవలసిందని నేను కోరాను.

"ఈ ఆరోపణ ప్రకటించబడి మూడు వారాలైనా కాశ్మీర్ ప్రధాని బహిరంగంగా ఆ వార్తలను ఖండించనూ లేదు. నా లేఖకు సమాధానం వ్రాయనూ లేదు. నేను కూడా మౌనం వహిస్తే ఈ ఆరోపణ నిజమేమోనని ప్రజలు అనుమానించవచ్చు. కనుక ప్రజలపట్ల, నా అంతరాత్మ పట్ల నాకు గల విధ్యుక్తధర్మాన్ని బట్టి, ఆ ఆరోపణ కేవలం అసత్యమని, నేను గాని, అంబాలాల్‌సారా భాయ్ ట్రస్ట్‌గాని ఎన్నడూ వారికి డబ్బు ఇచ్చివుండలేదని స్పష్టంగా వివరించదలచాను."

# బొగ్గు గనులలో క్రమ శిక్షణ

## మేనేజర్ల సంఘం విజ్ఞప్తి

ఝరియా, ఫిబ్రవరి 24—ఇండియా గనుల మేనేజర్ల సంఘం వారి అభిప్రాయం ప్రకారం, బొగ్గు గనులలో క్రమశిక్షణ లేకపోవడం, చిత్తం వచ్చినట్లుగా ప్రవర్తించడంవల్ల, అజ్మాయిషీ చేసే సిబ్బందిలో నైతిక బలంలోపించి, చివరకు భద్రత కూడా ప్రమాదం సంభవించే పరిస్థితులు ఏర్పడుతున్నవట.

గత శనివారంనాడు ధన్‌బాద్‌లో ఈ సంఘం వారు కేంద్ర కార్మిక మంత్రిని కలుసుకుని సమర్పించిన రెండవ మెమొరాండంలోను ఈ ఈ విషయాలు స్పష్టీకరించబడినట్లు తెలుస్తున్నది.

బొగ్గుగనులలో భద్రతకు సంబంధించిన సమస్యలను, కార్మికులలో క్రమశిక్షణ, సంక్షేమానికి సంబంధించినసమస్యలు పరిశీలించడానికి ప్రభుత్వం త్వరలోనే రెండు సారధ్య సంఘాలను నియమించడానికి జరిగిన నిర్ణయాన్ని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ నందా యిక్కడ ప్రకటిస్తూ పరిశ్రమలలో శాంతిని కాపాడడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేయగలదని వీరికి సమాధానంగా చెప్పారట.

బొగ్గుగనుల మేనేజర్ల సంఘం వారు తమ మెమొరాండంలో ఇతర విషయాలతోపాటు పనికి సంబంధించిన శిక్షణ పూర్తిగా పొందనిదే ఏ కార్మికుని పనిలో చేర్చుకోరాదని, యంత్రాల ద్వారా నిర్వహించే గనులలో ఇది చాలా అవసరమని, రకరకాల సిబ్బందికి తర్ఫీదు యివ్వడానికి గాను ట్రెయినింగ్ స్కూల్సు ప్రారంభించాలని కూడా సూచించారడట.

గనుల మేనేజర్లమీద పెరిగిపోతున్న పన్ను భారాన్ని తగ్గించడానికి గాను గనులలో భద్రతకు సంబంధించిన సమస్యలపట్ల హెచ్చుశ్రద్ధ చూపడానికి మేనేజర్లకు వ్యవధి వుండేటట్లుగా చేయదగు పద్ధతులను కనుగొనాలన్నారు. కార్మికులలో క్రమశిక్షణను పాటించేటట్లుగా వెంటనే తగిన ఏర్పాట్లు చేయాలన్నారు కూడా. ఈ మధ్యను ఢిల్లీ సమావేశంలో ఆమోదించిన ప్రవర్తన నియమావళిని వెంటనే అమలు జరిపించడానికి చట్టాన్ని, దానిని అతిక్రమించినప్పుడు విధించే జరిమానాలను కూడా వివరించారు.

# విపణి వీథి

## సవరను రేటు

మద్రాసు ఫిబ్రవరి 25—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 71-8-0 |
| పాట్లా బంగారం | 113-3-0 |
| మూసా బంగారం | 111-10-0 |
| వెండి 100 తులాలు | 195-0-0 |
| వెండి తులం 1-కి | 2-0-0 |

### వేరుసెనగ గింజలు

(531 కిలోలు) కొత్త పంట 145-0-0

మొత్తం వెల రెడి జేరం 1¼

ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రెడి (వస్తుతోసహా) 296·00

ఆముదం 500 తిరువత్తూరు 315·00

పేలం "తామరహంస" (37½) 27·00

కొబ్బరినూనె 37½ వీసె

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 37·75 |
| రాజా బ్రేండ్ | 37·25 |
| ఆరోస్ బ్రేండ్ | 37·00 |

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 25—

| | రు. అ.పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 191- 9-0 |
| పాట్లా బంగారం | 111- 4-0 |
| సవరను | 71- 2-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 25—

| | రు. న.పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 187·12 |
| మైనూరు బంగారం రెడి | 113·50 |
| సవరను | 73·00 |

### న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 24—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.37 |
| నేటి క్లోజింగ్ .... | 35.51 |

1958 ఫిబ్రవరి 26, బుధవారం

హేమలంబనామ సంవత్సర

ఫాల్గుణ శుద్ధ సప్తమి

సప్తమి ప॥ 1—48 గంటలవరకు

కృత్తిక సా॥ 5-45 గంటలవరకు

శేష వర్జ్యం: ఉ॥ 6-26 గంటలవరకు

### కలరావల్ల శ్రీశైలం యాత్రికుని మృతి

మార్టేరు, ఫిబ్రవరి 20— మార్టేరు వాస్తవ్యులు వైశ్య కులస్థుడు శ్రీ పులవర్తి సూరయ్యగారి కుమారుడు శ్రీరామమూర్తిగారు సతీ సమేతంగా శ్రీశైలం వెళ్లి స్వామి దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా ప్రయాణంలో కలరా వ్యాధికి గురిఅయి శ్రీశైలం సమీపంలో చనిపోయినారు.

ఈయన మరణంవల్ల సానుభూతి సూచకంగా స్థానిక బట్టల కొట్లు మూసివేశారు.

ఈ ప్రాంతంలో అక్కడక్కడ కలరా వ్యాధి వున్నట్లు, కొద్దిమంది మరణించినట్లు తెలుస్తున్నది.

### అష్టావధాన ప్రదర్శనం

రాయవరం, ఫిబ్రవరి 19— తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురం తాలూకా రాయవరం శ్రీ రామయ్య ఉన్నత పాఠశాల భవనంలో విజయనగర వాస్తవ్యులు శ్రీ కులను వెంకటరావు మూర్తిగారు నిన్న అష్టావధానం చేశారు. పలువురు పురప్రముఖులు గూడా ఈ సభకు వచ్చారు. పాఠశాల తరపున సభాధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులును అగు శ్రీ దేవులపల్లి పద్మనాభ శాస్త్రిగారు అవధానిగారిని అర్ద నూటపదహారులతో సత్కరించారు. పౌరులు గూడా అవధానిగారిని ఉచిత రీతిని సత్కరించారు.


ఎందుకు హింద్ మీరు కొనవలసినంత విలువైనది?

ఎందుకంటే హింద్ సైకిల్ ప్రత్యేకమైన పనితనంవారిచే, మెత్తగా కష్టపడకుండా, అలంకారాలు లేని ఉచితవేళ నిచ్చునట్లుగా, నిర్మింప బడినది. హింద్‌ను వని తనానికి గాని, తయారీలో గాని ఏ యితర రకంతో నైనా సరిపోల్చి చూడండి. హింద్ తప్పక అయిపోతుంది.




ASP/HC-115

హింద్ సైకిల్స్ లిమిటెడ్, 250, వర్లి, బొంబాయి 18.






ఎక్కువ సమయాన్ని పొందండి

...జెనిత్ బ్లేడ్లతో త్వరితంగా క్షవరం చేసుకుని ఉదయం, పేపరు చదవడంకొరకు

జెనిత్

ట్రాఫిక్ కిన్ బ్లేడ్లు.

ఇండియాలో తయారు చేయువారు: ది హింద్ రేజర్ అండ్ బ్లేడ్ కంపెనీ,ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 18.

పోషకులు: జెఫ్రీ మేనర్స్ అండ్ కం. ప్రైవేట్ లి.

TL EVEREST GP. 57.14



పరిశుద్ధతకు సీలువేసిన డబ్బా హామీ

సరసమైన ధర కనుక

కొనేవానిలో మంచిది.

తుషార్

వనస్పతి

విటమిన్‌లు చేర్చబడినవి

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్., కర్నూలు.

TI-4/57



మద్రాసు, హైదరాబాద్ పిలుపు.

క్లిష్టమైన మీ వ్యాధులను దిగువచోట్ల వీరిని సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ

వైద్య వాచస్పతి

ప్రపంచప్రసిద్ధిగాంచి



నవరత్న కల్ప

కనిపెట్టినవారు

మద్రాసు: (తిరుగు ప్రయాణములో) ప్రతినెల 26 తేదీ (ఉ. 9–30 నుంచి మ. 12–30 వరకు సా. 4 గం. నుంచి 7–30 గం. వరకు) అంబాసడర్ హోటల్, 151, మౌంట్‌రోడ్, ఫోన్: 84291.

హైదరాబాద్: తిరుగు ప్రయాణములో) ప్రతినెల 27 తేదీ ఉ. 9–30 నుంచి మ. 12–30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడు, ఫోన్: 5591.

యందు వీరిని కలుసుకొని ఆరితేరిన వారి సలహా పొందండి.

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న-కల్ప

వాడి చూడండి.

ఇది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

తిరిగి ఆరోగ్యమును చేకూర్చు అద్భుతమైన ఔషధం ఇది యొక్కటే.

ఉచిత కరపత్రాలకు వ్రాయుండి:

NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India).

N 19-A



బాల్మి మహాపాద

చర్మవ్యాధులకు చికిత్సగ్యారంటీ

కేటలాగు సలహాఉచితం

జి.వి.రెడ్డి & కో

గోపాలపురం,తూ.గో.జిల్లా (రిజిష్టర్డ్)


Printed and Published by A Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 48
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
27-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 801285

### లోథాల్ వద్ద మానవ కంకాళాలు

అహమదాబాదు, ఫిబ్రవరి 25— ఇండియా ప్రభుత్వం - పురాతత్వశాఖవారు లోథాల్‌లో జరిపిన తవ్వకాలలో 5,000 సంవత్సరాల నాటి హరప్పా సంస్కృతికి సంబంధించిన మానవ కంకాళాలు దొరికాయి. లోథాల్ అహమదాబాద్‌కు 50 మైళ్ల దూరంలో వుంది. పురాతత్వశాఖ పశ్చిమ మండలం డైరెక్టర్ శ్రీ ఎస్. ఆర్. రావ్ గారి నాయకత్వాన ఈ తవ్వకాలు జరిగాయి. లోథాల్ క్రీస్తు పూర్వం 3,000 సంవత్సరాల క్రితం అత్యున్నత స్థాయి నందుకున్న నాగరికత విలసిల్లిన స్థానాలలో ఒక్కటని పురాతత్వ వేత్తల నమ్మకం. ఈ ప్రాంతంలోని ఎనిమిది సమాధులలో మూడు తవ్వబడ్డాయి. వీటిలో ఒక దానిలో మూడు కంకాళాలు కనిపించాయి. వీటిలో ఒక దాని పొడవు ఐదడుగుల తొమ్మిది అంగుళాలు; తక్కినవి రెండూ చిన్నవి.

# కొత్త పన్నులు లేకుండా 79 లక్షల మిగులుతో 1958-59 బడ్జెట్టు

## స్వల్పమైన మిగులుచూచి సంతృప్తి తగదని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి హెచ్చరిక

## ఆదాయం 63 కోట్ల 66 లక్షలు, వ్యయం 62 కోట్ల 87 లక్షలు

### ప్రయిమరీ, సెకండరీ టీచర్లకు హెచ్చు జీతాలు | ఆంధ్ర ప్రాంతం ఉద్యోగులకు జీవిత భీమా సౌకర్యాలు

### రెవిన్యూ కాతా ఖర్చులు 491 లక్షలు పెరుగుదల; ప్రణాళిక కింద వ్యయం 202 లక్షలు తగ్గుదల

(మన విలేకరి) హైదరాబాదు, ఫిబ్రవరి 26—

ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 1958-59 ఆంధ్రప్రదేశ్ బడ్జెటును కొత్త పన్నుల ప్రతిపాదనలు లేకుండా 79 లక్షల రూపాయల మిగులుతో ప్రతిపాదించారు. ఆదాయం 63 కోట్ల 66 లక్షలు కాగా, వ్యయం 62 కోట్ల 87 లక్షలు కావచ్చునని అంచనా వేశారు.

అయితే తాత్కాలికంగా కానవచ్చిన ఈ మిగులును గురించి "సంతృప్తి, సంతోషం తగదని" ఆర్థిక మంత్రి సభ్యులను హెచ్చరిస్తూ భవిష్యత్తులో రాగల అవసరాల దృష్ట్యా జాగ్రత్తగా వుండాలని హెచ్చరించారు.

1957—58 బడ్జెటు పరిస్థితిని ఆర్థిక మంత్రి సమీక్షిస్తూ 548 లక్షలు లోటు రాగలదని అంచనా వేయగా, నికరపు లెక్కల ప్రకారం 312 లక్షలు మిగులు కనిపించ వచ్చునని తలంచబడుతున్నదని ఆర్థిక మంత్రి అన్నారు. ఆదాయం పెరిగి, ఖర్చులు తగ్గినందునే యిలా జరిగిందన్నారు.

1956—57 పూర్తి ఖాతాల్ని చూచినా రివిన్యూ ఖాతాను 43 లక్షలు మిగులు కానవస్తున్నదన్నారు.

ఈ 1958—59 సంవత్సరానికి అంచనా వేస్తున్న మిగులు 79 లక్షలుగా వుంది.

కేంద్రప్రభుత్వం నియమించిన పైనాన్సు కమిషన్ సిఫారసుల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాల వాటాకు రాగల మొత్తాలు 1957—58లో 6 కోట్ల 27 లక్షలు కాగా, 1958—59 లో 7 కోట్ల అయిదు లక్షలు కాగలదని అంచనా వేశారు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదాయం పెరిగింది.

అంతేకాదు. ఆంధ్రలోను, తెలంగాణాలోను కూడా భూమి శిస్తులు, ఎక్సయిజు, తక్కావి బకాయిల వసూళ్లు హెచ్చుగా జరిగినట్లు ఆర్థిక మంత్రి ప్రసంగం వల్ల తెలియవచ్చింది. 1958—59 లో ఇంకా 2 కోట్లు వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

స్వల్ప మొత్తాల పొదుపు ఉద్యమం వల్ల ఆశించిన మొత్తాలు వసూలు కాలేదు. కనుకనే ఈ ఏడాది మార్కెట్‌లో ఋణం చేయవలసిన అవసరం ఏర్పడవచ్చునని ఆర్థిక మంత్రి సూచించారు. అందుకు తగినట్టుగానే స్మాల్ సేవింగ్స్‌కు, మార్కెట్‌లో ఉద్దేశిస్తున్న ఋణానికి గాను ఆరు కోట్ల రూపాయలను బడ్జెట్టు పత్రంలో ముందుగా జమవేసుకుని వుంచారు.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు తన బడ్జెట్టు ప్రసంగంలో ముఖ్యమైన ప్రకటనలు మూడు చేశారు.

(1) ప్రయిమరీ, సెకండరీ స్కూలుటీచర్ల వేతనాలు పెంచడానికి గాను బడ్జెట్టులో 34 లక్షలు ప్రత్యేకిస్తున్నామన్నారు. ఇందుకింద కాగల ఖర్చులో కొంత భాగం కేంద్రప్రభుత్వం భరిస్తుంది.

(2) ప్రభుత్వ జీవిత భీమా నిధి సౌకర్యాలను ఆంధ్రప్రాంతంలోని తన ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(3) సెక్రెటేరియెట్ పునర్నిర్మాణానికి నియమించిన వ్యయ కర్తన సంఘం చేసిన సిఫారసులు 1958 ఏప్రిల్ 1 నుంచి రెండు దశలలో అమలు జరుపుతారు. ఈ సిఫారసులలో చాలా భాగం ప్రభుత్వామోదాన్ని పొందాయి. వీనిని అమలు జరిపిస్తున్నందువల్ల ప్రభుత్వానికి సాలుకు పది లక్షలు రూపాయలు కలిసి వస్తుంది.

### బడ్జెట్టు సంగ్రహ చిత్రం

1958—59

[అంకెలు లక్షల రూపాయలలో]

| | | ఆంధ్ర | తెలంగాణా | ఆంధ్రప్రదేశ్ |
|---|---|---|---|---|
| 1. | ఆదాయం | 38,33.20 | 25,32.68 | 63,65.88 |
| 2. | వ్యయం | 40,05.40 | 22,81.94 | 62,87.34 |
| | మిగులు | —1,72.20 | 2,50.74 | 78.54 |

### అభివృద్ధి ప్రణాళికలు

1958—59 సంవత్సరంలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, రహదార్లు, భవనాల వంటి పథకాల కింద 21 కోట్ల 29 లక్షల రూపాయలను ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిందని ఆర్థిక మంత్రి శ్రీ గోపాల రెడ్డి గారు ప్రకటించారు: ఇందులో ప్రధానమైన పథకాలు యివి:—

నాగార్జునసాగర్ 700 లక్షలు; రాజోలిబండ డైవర్షను స్కీము 36.06 లక్షలు. కృష్ణా బరాజ్ 23.07 లక్షలు, భైరవాని తిప్ప ప్రాజెక్టు 28.67 లక్షలు; తుంగభద్ర దిగువ కాల్వ 55.70 లక్షలు. తుంగభద్ర ఎగువకాల్వ 40 లక్షలు, కె. సి. కాల్వ 26.03 లక్షలు.

మాచ్‌ఖండ్ స్కీములు 173 లక్షల 94 వేలు. తుంగభద్ర హైడ్రో థర్మల్‌స్కీము 81 లక్షల 64 వేలు. తెలంగాణా హైడ్రో థర్మల్ స్కీములు 55 లక్షల 12 వేలు.

పురపాలక సంఘాలకు నీటి సప్లయి, డ్రైనేజీ స్కీములకు, రైతులకు, లఘుపరిశ్రమలకు కుటీర పరిశ్రమలకు, స్వల్పమైన ఆదాయాలు కల వారి గృహ వసతులకు, సహకార సంఘాలకు భూమి తనఖా బ్యాంకుల అప్పులకు గాను 692 లక్షలు ప్రత్యేకించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పథకాల క్రింద 1957—58 లో దాదాపు 31 కోట్లు ఖర్చు కాగా 1958—59 లో 30 కోట్ల రెండులక్షలు ఖర్చు చేయడానికి బడ్జెట్టు కేటాయింపులు జరిగాయి. ఈ 30 కోట్ల రెండు లక్షలలోను రివిన్యూ ఖాతాను ఖర్చు 931 లక్షలు. పెట్టుబడుల ఖాతాను వ్యయం 18 లక్షల 42 కోట్లు. అప్పులు, అడ్వాన్సుల ఖాతాను ఖర్చు 229 లక్షలు.

ఇందు కింద కేంద్రంనుంచి రాగల సహాయం 18 కోట్లు పోను మిగిలిన 12 కోట్ల రెండు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చ వలసి వుంటుంది. రెవిన్యూ మిగులుగా వున్న 669 లక్షలతోను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కొత్త పన్నుల వల రాగల కోటి రూపాయలతోను, మార్కెట్‌లో అప్పులద్వారాను; స్మాల్ సేవింగ్స్ ద్వారాను ఆరు కోట్లు, తక్కావి బకాయిలు, తదితర రవాణాల వసూలు ద్వారా 455 లక్షలు చేర్చి, కేంద్రానికి చెల్లించవలసిన 622 లక్షలు పోను, మిగిలిన మొత్తంతో ఈ 12 కోట్ల రెండు లక్షల రూపాయలను ప్రభుత్వం సమకూర్చ దలచింది.

ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద మొదటి రెండు సంవత్సరాలలో జరిగిన ఖర్చుతోను, 1958—59 కి ఉద్దేశించిన దానితోను చూడగా ప్రణాళిక వ్యయంలో 202 లక్షలు తగ్గుదల కలదని ఆర్థిక మంత్రి వెల్లడించారు. కనుకనే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద రాష్ట్రానికి లక్షించిన 175 కోట్లు ఖర్చుచేయడానికిగాను, ప్రణాళిక చివర రెండు సంవత్సరాలలోను హెచ్చుగాను చురుకుగాను వ్యయపరచవలసి వుంటుందని ఆర్థిక మంత్రి చెప్పారు.

1958—59 లో జాతీయ వికాస కార్యక్రమాలను చురుకుగా అమలు జరిపించడానికి గాను కొత్తగా 65 జాతీయ వికాస కేంద్రాలను ప్రారంభించదలుస్తున్నారు. 18 కేంద్రాలలోను కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు లుగాను, 17 కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకులను బ్లాకులను మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగే కేంద్రాలుగాను మార్చ దలుస్తున్నారు. ప్రస్తుతానికి రాష్ట్రంలో 12,917 గ్రామాలలో 136 లక్షల జనాభాకు చెందిన 185 బ్లాకులలో ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

### మైనర్ ఇరిగేషనులు

1958—59 బడ్జెట్టులో మరొక గమనీయమైన విశేషం, సహకార బ్యాంకులు, భూమితనఖా బ్యాంకుల ద్వారా గ్రామీణ పరపతి సౌకర్యాలకు 17 కోట్ల 23 లక్షలు కేటాయించడం.

మైనర్ ఇరిగేషన్ల అభివృద్ధికిగాను 10 లక్షల 20 వేలు ప్రత్యేకించారు. అందులో 7 లక్షలు శ్రీకాకుళం జిల్లాకు, రెండు లక్షలు నెల్లూరు జిల్లాకు, లక్ష కడప జిల్లాకు, 20 వేలు కర్నూలు జిల్లాకు ప్రత్యేకించారు.

అలంపురం, గద్వాల తాలూకాలలో తక్కావి అప్పులుగా యివ్వడానికి 215 వేలు కేటాయించారు.

[మిగతా 8 వ కాలంలో]

## హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీ కార్మికులపై కాల్పులు

### ఒకరి మరణం, పలువురికి గాయాలు

కార్మికుల దౌర్జన్య వైఖరి కారణంగా ఫ్యాక్టరీ లాకౌట్

బెంగుళూరు, ఫిబ్రవరి 25—

నేడు సాయంకాలం హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ సమీపంలో గుమిగూడి దౌర్జన్య చర్యలకు పూనుకున్న కార్మికులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరుపగా, ఒక కార్మికుడు తూటా దెబ్బలూ తగిలి రాత్రి పొద్దుపోయిన తర్వాత ఆస్పత్రిలో మరణించాడు.

కార్మికుల గుంపు ఫ్యాక్టరీకి అరమైలు దూరంలో ఒక పోలీసు జీపును చుట్టుముట్టి రాళ్ళు విసరగా, పోలీసులు ఐదుసార్లు కాల్చారు.

అంతకు ముందు కార్మికులు ఫ్యాక్టరీ సమీపంలో గుమిగూడి, ఫ్యాక్టరీ బస్సులపై దుండగాలు జరుగకుండా నివారించడంకోసం వచ్చిన పోలీసులపై రాళ్లు రువ్వారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. సుబ్రహ్మణ్యంకు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీకృష్ణస్వామికి, మరి 20 మంది పోలీసులకు గాయాలు తగిలాయి.

తుపాకి కాల్పులవల్ల గాయపడిన వారిలో నలుగురు కార్మికులు, మరి ముగ్గురు 'బౌరింగ్' ఆస్పత్రిలోను, ఏడుగురు కార్మికులు, మరి యిద్దరు సిటీ విక్టోరియా ఆస్పత్రిలోను చికిత్స పొందుతున్నారు.

సుబేదార్ సత్రం రోడ్ వాసి అయిన పాండ్యన్ ఆచారి అనే వ్యక్తి ఆస్పత్రిలో మరణించినట్లు పోలీసు ఇన్‌స్పెక్టర్- జనరల్ శ్రీ మొకాప్పు ధ్రువపరిచారు.

పోలీసులు గుంపును చెదరగొట్టడానికి రెండుసార్లు - ఒకసారి ఫ్యాక్టరీ సమీపంలోను, మరొకసారి మహాత్మాగాంధి రోడ్డులోగల రాణి విగ్రహం ముందు-లాఠీచార్జి జరిపారు. గుంపు నగరంలో విధించబడిన నిషేధాజ్ఞలను ధిక్కరించి ముందుకు తోసుకుపోదంచినందున లాఠీచార్జి జరుపబడింది.

హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీలో నేడు రెండవరోజు కూడా కార్మికుల కైలాయింపు సమ్మె జరిగింది.

మొదటి షిప్టు తర్వాత వెలుపలికివచ్చిన దాదాపు 3,000 మంది కార్మికులు వుద్యోగులను ఇండ్లకు తీసుకువెళ్తున్న ఫ్యాక్టరీ బస్సులపై రాళ్లు రువ్వారని తెలుస్తున్నది. బస్సుల లోని కొందరికి గాయాలు తగిలాయని, కొన్ని బస్సులు కూడా దెబ్బ తిన్నాయని తెలుస్తున్నది.

నిషేధాజ్ఞలు విధించబడివున్నందున చెదరిపోవలసిందిగా అప్పుడు ఫ్యాక్టరీ ముందున్న పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్- జనరల్ శ్రీ వి. చంద్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు శ్రీ కె. సుబ్రహ్మణ్యం, శీలేవణ్ణగార్లు గుంపును కోరారు. కాని గుంపు వారి సలహాను పాటించక పోలీసులపై రాళ్లు రువ్వడం ప్రారంభించిందని తెలుస్తున్నది. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారికి చెంపపై గాయం తగిలి రక్తం కారింది. ప్రథమ చికిత్స చేశారు. కొందరు కానిస్టేబుల్సుకు కూడా గాయాలు తగిలాయి.

అప్పుడక్కడ వున్న మేజిస్ట్రేటు శ్రీ నాయక్ లాఠీచార్జి జరుపవలసిందిగా వుత్తరువు చేశాడు.

తర్వాత ఒక పోలీసు జీపుపై కూడా రాళ్లు విసరబడ్డాయి. జీపు ప్రమాదానికి కూడా గురి అయింది. దానిలోవున్న స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణస్వామికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఆయనను హుటాహుటిగా ఆస్పత్రికి తీసుకుపోబడ్డాడు.

తర్వాత కార్మికులు మరఫ్యాక్టరీకి అరమైలు దూరంలో గుమిగూడి అల్లరి జరిగిన ప్రదేశానికి వస్తున్న ఆరడజను పోలీసు వ్యానులపై రాళ్లు రువ్వారు. ఈ వార్తవిని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ధ్రువరావు నలుగురు సాయుధ పోలీసులతోపాటు ఒక జీపులో బయలుదేరాడు. గుంపు ఆ జీపును ఎత్తి, వారిని కిందికి తోసి, జీపును పాడుచేయడానికి ప్రయత్నించగా శ్రీ ధ్రువరావు జీపులో నుంచి ఆత్మరక్షణకోసం కాల్పులు సాగించడానికి వుత్తరువుచేశాడు. ఐదుసార్లు కాల్పబడ్డాయి. గుంపులు దీనివల్ల ఒక్కరికి గాయాలు తగిలాయి. గుంపులు చెదరిపోయి జీపుకు దారి ఏర్పడింది. గాయాలు తగిలిన వ్యక్తి చికిత్స నిమిత్తం సమీపంలోని మిలిటరీ ఆస్పత్రికి తీసుకుపోబడ్డాడు. ఈ వ్యక్తి కార్మికుడని అనుమానించబడుతూవున్నది.

సాయంకాలం పొద్దుపోయిన తర్వాత మహాత్మాగాంధీ రోడ్డు రాణి విగ్రహంవద్ద మరల లాఠీచార్జి జరిగింది. జనం నిషేధాజ్ఞలు ధిక్కరించి వూరేగింపు జరుపడానికి ప్రయత్నించినట్లు తెలుస్తున్నది. పోలీసులువచ్చి చెదరిపోవలసిందని కోరగా, జనం వారిపై రాళ్లు రువ్వినట్లు తెలుస్తున్నది. కనుక మరల వారిని చెదరగొట్టడానికి లాఠీచార్జి జరుపబడింది.

రాత్రి 7-0 గంటలవరకు మొత్తం 30 మంది అరెస్టు చేయబడ్డారు.

సిల్వర్‌జూబ్లిపార్క్ రోడ్డు సమీపంలో వూరేగింపు జరుపడానికి ప్రయత్నించిన పట్టపని కార్మికులు పోలీసుల సలహాపై చెదరిపోయారు. దుర్ఘటన లేమీ జరుగలేదు.

### ఫ్యాక్టరీలో సమ్మె

నాలుగు శాఖలలోని కార్మికులు-మెటల్‌షీట్, మెషీన్‌షీట్, టూల్‌రూమ్, వెల్డింగ్ శాఖల కార్మికులు-మొదటి షిప్టులో పనిచేయడానికి అంగీకరించలేదని ఫ్యాక్టరీ నిర్వాహకులంటున్నారు. తర్వాత వారు ఇతర శాఖలకు కూడా వెళ్లి తమ "న్యాయబద్ధంకాని సమ్మెలో" చేరవలసిందిగా కార్మికులను బెదిరించారు. ఉదయం 9-0 గంటలకెల్లా ఈ గుంపు రెచ్చిపోయి ఒక విమానం సర్వీస్ కంట్రోలును పాడుచేసి, అక్కడి ఉద్యోగులపై చేయిజేసుకున్నారు. వారిలో ఒకడు తీవ్రంగా గాయపడ్డాడు.

తర్వాత ఈ గుంపు ఫ్యాక్టరీ అంతా గోల చేస్తూ తిరుగుతూ, ఫ్యాక్టరీ పని పూర్తిగా

(మిగతా 2 వ పేజీలో)

### మొక్కజొన్న బంగారం

లండన్, ఫిబ్రవరి 25— మొక్కజొన్న నుంచి వెలికి తీయబడిన బంగారంతో కూడిన ఒక ప్రయోగనాళికను రష్యా ఏప్రిల్‌లో బ్రస్సెల్స్‌లో ప్రారంభం కానున్న అంతర్జాతీయ వస్తు ప్రదర్శనంలో ప్రదర్శించబోతున్నట్టు నిన్న రాత్రి మాస్కో రేడియో ప్రకటించింది.

మొక్కలు భూమిలోనుంచి కొంచెం కొంచెంగా ఖనిజాలను తమలోనికి పీల్చు కొనగలవనే సంగతిని శాస్త్రజ్ఞులు కనుగొన్నారని ఈ రేడియో వివరించింది.

## ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకుల అరెస్టు

### గత శుక్రవారంనాటి దాడి సందర్భంలో

శ్రీనగర్, ఫిబ్రవరి 25—ప్లెబిసైట్ ఫ్రంట్ తాత్కాలిక అధ్యక్షుడు సూఫీ మహమ్మద్, ఫ్రంట్ కార్యదర్శి గులాం మొహియిద్దీన్ హమ్‌దాని నేటి ఉదయం అరెస్టు గావించబడినారు.

గత శుక్రవారంనాడు జాతీయ మహాసభ వర్కర్లపై ప్లెబిసైట్ ఫ్రంట్, పొలిటికల్ కాన్ఫరెన్సులకు చెందిన వర్కర్లు దాడిచేసిన సందర్భంలో ఈ అరెస్టులు జరిగినవి. మరి కొందరిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ప్లెబిసైట్ ఫ్రంట్ మాజీ తాత్కాలిక అధ్యక్షుడు ఆలీ మహమ్మద్ నాయక్ కూడా వున్నారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యదర్శి వద్ద నుంచి ఒక రివాల్వరును, 40 గుళ్ళను కూడా పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

## బావిలో బస్సు పడిపోగా 39 మంది మరణం

### అనంతపురంజిల్లా హిందూపురం సమీపాన లోచర్ల గ్రామందగ్గర దుర్ఘటన

(స్వకీయ విలేకరి) హిందూపురం, ఫిబ్రవరి 25—

అనంతపురం జిల్లా పెనుకొండ తాలూకాలో నిన్నరాత్రి జరిగిన బస్సు ప్రమాదంలో 39 మంది ప్రయాణీకులు చనిపోయినారు. వీరిలో 17 మంది స్త్రీలు, 13 మంది పురుషులు, 9 మంది పిల్లలు అని చెప్పబడుతున్నది. ఈ సంఘటన బుక్కపట్టణం-పెనుకొండ రోడ్డు మీద లోచర్ల గ్రామం దగ్గర జరిగింది.

చనిపోయిన ప్రయాణీకులలో సేలం, కోయంబుత్తూరు జిల్లాలకు చెందిన వారుకూడా వున్నారట.

బస్సు స్వాధీనం తప్పి, బావిలో పడిపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందట.

సదరన్ రైల్వే ఇంజన్ డ్రైవర్ శ్రీ ఆర్ రాజాచెట్టి (సేలం జంక్షన్) కుటుంబంలోని వారందరు ఈ ప్రమాదంలో చనిపోయినారు. ఆతడుమాత్రం బ్రతికి బయటపడ్డాడు. ఆతనిని పత్రికా ప్రతినిధులు ఇంటర్వ్యూ చెయ్యగా బస్సు ప్రమాదం వివరాలు ఇలా తెలియ జేశాడు:

"బస్సును కుడిప్రక్క నుంచి ఎడమప్రక్కకు త్రిప్పడానికి డ్రైవర్ ప్రయత్నించాడు. కాని, సాధ్యంకాకపోయింది. అంతట బ్రేకులు వేశాడు. కాని,కంట్రోలు కాలేదు. విచిత్రమైన శబ్దం వినబడింది.బస్సు రోడ్డు ప్రక్క కాల్వలోకి పోయి, తరువాత ఈతచెట్టుకు గుద్దుకున్నది. అంతటితో ఆగక రోడ్డు ప్రక్కనున్న బావి కటకటాల పైకి ప్రాకి బావిలో పడి, మునిగి పోయింది. బస్సు ముందుభాగం (బానెట్) పైకి కనబడే విధంగా నిటారుగా పడిపోయింది ఈ సంఘటన అంతా కొలది నిమిషాలలో జరిగింది. కొలది మంది ప్రయాణీకులు మాత్రమే అపాయం నుంచి తప్పించుకొని బయట పడగలిగారు.

"బస్సు నిండుగా వుంది. ప్రయాణీకులలో తమిళనాడుకుచెందిన స్త్రీలు, పిల్లలు ముఖ్యంగా సేలం జిల్లాకు చెందిన వారు కూడా వున్నారు. వారు పుట్టపర్తిలో సాయిబాబా ఆలయంలో పూజలుచేసి తిరిగి వస్తున్నారు.

డ్రైవర్‌కు గాయాలు తగిలినవి. అతనిని పెనుకొండ హాస్పిటల్‌లో చేర్చారు. కండక్టర్ కనబడ్డం లేదని చెప్పబడుతున్నది.

ఆలస్యంగానే అయినప్పటికి సహాయక చర్యలు ప్రారంభింపబడినవి. పెద్దతాళ్లతో బస్సును బావిలోనుంచి పైకి తీయడానికి గ్రామస్థులు చేసిన ప్రయత్నం విఫలమైంది. అనంతపురం నుంచి నేటి ఉదయం ఫైర్ ఇంజన్ వచ్చింది. అది 16 అడుగుల నీరు తోడింది.

ఇంతటి ఘోర సంఘటన ఈ ప్రాంతంలో యింతకు ముందెన్నడు జరగలేదు. చనిపోయిన వారిలో అనేక మంది శవాలు బావిలో దగ్గర దగ్గరగా ఇరుక్కుపోయినవి.

సదరన్ రైల్వే ట్రాఫిక్ అక్కౌంట్స్ బ్రాంచికి చెందిన ఉద్యోగి శ్రీ కె. యస్. మూర్తి, ఆయన భార్య, కొమార్తె కూడా ఈ సంఘటనలో చనిపోయినారు. పెనుకొండలో యింటివలనే పెళ్ళి అయిన వధూవరులు కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినారు.

చనిపోయిన వారిలో మరి కొందరు: పొన్నమ్మాళ్ (35), ఎ. రాజాచెట్టి, గోపాల్ (14), సులోచన, జయకుమార్ (4), రాజారాంచెట్టి (60), నల్లతంబిచెట్టి భార్య అలగమ్మాళ్ (55), పల్లడం పొగాకు వర్తకుడు యం. గణేశన్ భార్య సుందరం (20), కోమల (6), చంద్రశేఖరన్ (2), అబ్దుల్ సామద్ (హిందూపురం), రత్నం (మడకశిర).

సేలం ప్రాంతానికి చెందిన వారిలో బ్రతికి వున్నవారు: రాజాచెట్టి, రాజమాణిక్యం, రాధాకృష్ణన్, ధర్మలింగం.

పంచనామా జరిగిన తరువాత గుర్తించబడ్డ 23 శవాలు చనిపోయినవారి బంధువుల కివ్వబడినవి. గుర్తించబడని శవాలు మద్రాసు ప్రయాణీకుల బట్టలకు చెందినట్లు భావించబడుతున్నది.

బాధితుల సహాయార్థం రాయలసీమ పాసింజర్ గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ (హిందూపురం) వారు రు 500/- లు విరాళ మిచ్చారు.

దర్యాప్తు జరుగుతున్నది.

ఈ సంఘటనను గురించి హైదరాబాద్‌లోని అధికారవర్గాలకు చేరిన సమాచారాన్ని బట్టి ఇలా తెలుస్తున్నది.

"నిన్న రాత్రి బుక్కపట్టణం నుంచి మడకశిరకు వెడుతున్న బస్సు రోడ్డు ప్రక్కనవున్న ఒక బావిలో పడిపోయిన సందర్భంలో ప్రయాణీకులలో 30 మందికి పైగా చనిపోయినారు.

"చనిపోయినవారిలో 17 మంది స్త్రీలు, 13 మంది పురుషులు, కొందరు పిల్లలు కలరట.

"ఆరుగురు పిల్లలు చనిపోయినట్లు అనధికార వార్త.

"ఈ దుర్ఘటన పెనుకొండ తాలూకాలో జరిగింది."

పత్రికా ప్రతినిధులు సంఘటన జరిగిన చోటికి వెళ్లారు. బుక్కపట్టణం- పెనుకొండ రోడ్డు తొమ్మిదవ మైలు దగ్గర ఈ ప్రమాదం జరిగింది. ప్యాసింజర్ బస్సు నిండుగా బుక్కపట్టణం నుంచి వస్తున్నదట. చనిపోయిన పిల్లలలో ముగ్గురు బాలురు, ఆరుగురు బాలికలు.

సంఘటన వార్త తెలియగానే తహసీల్దార్ శ్రీ పి. జి. మీనన్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కె. సత్యనారాయణరావు, ఆసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ రామచంద్ర నాయర్‌గార్లు ఇన్‌స్పెక్టర్లతో, పోలీసులతో కలిసి అక్కడికి వెళ్లారు. రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ శ్రీ వి. భానుమూర్తి, మోటారు వెహికిల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఎ. శాస్త్రి, అనంతపురం జిల్లా కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటు శ్రీ జగన్నాథాచారిగారు కూడా హుటాహుటి ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లారు. ఇంతవరకు అరెస్టులు జరగలేదు.

అనంతపురం విలేకరి ఇలా వ్రాస్తున్నాడు:

బస్సు బుక్కపట్టణం నుంచి పెనుకొండకు తిరిగి వస్తున్నది. ప్రమాదం పెనుకొండకు తొమ్మిదిమైళ్లదూరంలో ఓబుల దేవరయ్యపల్లి వద్ద జరిగింది. బస్సు పడిపోయిన మోటబావి పొడుగు వెడల్పు, లోతు 45 అడుగులు, 39 అడుగులు, 15 అడుగులు. బస్సు బావిలో మునిగిపోగా, ఊపిరాడక 39 మంది ప్రయాణీకులు మరణించారు.

సంఘటన జరిగిన చోటికి అనంతపురం జిల్లా కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటు శ్రీ జగన్నాథాచారిగారు వెళ్లివచ్చారు. ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇంతవరకు 20 శవాలు గుర్తించబడినవని చెప్పారు. ఈ 20 మందిలో తొమ్మిది మంది సేలంజిల్లా వారు.

శ్రీ రాజమాణిక్యం, శ్రీ రాజాచెట్టిగార్లు (ప్రమాదం నుంచి తప్పించుకున్నవారు) చెబుతున్న సమాచారాన్ని బట్టి చనిపోయిన వారిలో ముగ్గురు మద్రాసు ప్రాంతంవారని తెలుస్తున్నది. సేలం, మద్రాసు ప్రాంతాలకు చెందిన మొత్తం 12 మంది శివరాత్రి ఉత్సవాలకు పుట్టపర్తి వెళ్ళి, సాయిబాబా ఆలయంలో జరిగిన ఉత్సవాలలో పాల్గొని తిరిగివస్తున్నారట.

బస్సు జనం నిర్ణీతమైన సంఖ్యకు మించి వున్నారట. కొందరు ప్రయాణీకులు బస్సు టాపుమీద కూర్చున్నారు. బస్సు మలుపు తిరిగే సమయంలో డ్రైవర్ స్వాధీనం తప్పిపోయింది. బస్సు టాపుమీద కూర్చున్నవారు ప్రమాద సమయంలో దూకి, గాయాలతో ప్రాణాపాయం తప్పించుకున్నారు. బస్సులో కూర్చున్నవారు నీటిలో మరణించారు. గాయాలతో తప్పించుకున్నవారు సమీప గ్రామాలకు పరుగెత్తుకొని పోయి ఈ దారుణ దుర్ఘటనను గురించి చెప్పారు. నీటిలోనివారిని కాపాడ్డానికి గ్రామస్థులు చేసిన ప్రయత్నాలు వృథా అయినవి.

(8 వ కాలం తరువాయి)

వారు. అలాగే అలంపురం తాలూకాకు 16,000 ప్రత్యేకించారు.

### ప్రభుత్వం ఋణ భారం

ఆంధ్ర—హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణాకు రాగల వాటాతో సహా 1957 మార్చి ఆఖరుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గల ఋణం 129 కోట్లు. 1958 మార్చి ఆఖరుకు అది 144 కోట్ల 46 లక్షలకు పెరగగలదని అంచనా వేశారు. 1959 మార్చి ఆఖరుకు 162 కోట్ల 7 లక్షల వరకు పెరగవచ్చునట. ఇలా అప్పు పెరగడంతోపాటు దానిమీద చెల్లించవలసిన వడ్డీ కూడా 1957—58 లో వున్న 545 లక్షల నుంచి 666 లక్షలకు పెరగవచ్చునట.

రిజర్వు బ్యాంకిదగ్గర అడ్వాన్సుగా తీసుకున్న పెద్ద మొత్తాన్ని, రాష్ట్ర ప్రభుత్వం దగ్గర వున్న కొన్ని స్టాకులను అమ్మివేసి అయినా చెల్లింగట్టాలని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు తమ ప్రసంగంలో హెచ్చరించారు.

## అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లల మృతి, 250 ఇళ్లు నష్టం

### —యలమంచిలి సమీప గ్రామంలో

(స్వకీయ విలేకరి)

యలమంచిలి, ఫిబ్రవరి 24—

యలమంచిలికి మూడు మైళ్ళ సమీపాన గల రేగుపాలెం శివారు పోతురెడ్డిపాలెం గ్రామంలో 22 వ తేదీ మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించగా గ్రామంలోని సుమారు 250 ఇళ్లు పూర్తిగా తగులబడి పోయినవి.

ప్రచండ వాయువు వీచడం చేతను, గ్రామస్థులు కూలినాలి చేసికొని జీవించు వారగుటచేత ప్రమాదం జరిగిన సమయంలో ఇళ్లవద్ద లేని కారణంచేత మిద్దెలపై దాచుకొనిన వస్తు సామగ్రులు-తినుబండారాలు ధ్వంసమై పోయినవి.

వడాల వెంకటస్వామి అనేఅతను తన పిల్లలను యింటివద్ద విడిచి బయటికివెళ్లాడు. ఒక మొగపిల్లవాడు ఒక ఆడపిల్ల వెంటనే అగ్నికి ఆహుతి అయినారు.

మరొక పిల్ల, ఒక ముదుసలి వాలు ప్రమాదస్థితిలోవున్నారు. యలమంచిలి హాస్పిటల్‌కు చికిత్సకు తీసికొనివచ్చారు.

అదే గ్రామస్థునికి చెందిన రు. 250/-లు విలువగల పాలగేడె కట్టుకర్రను ఉండిపోవుటచేత ప్రాణాలు కోల్పోయింది.

మంటలార్పుటకు నీటివసతి తక్కువగుటచే అపారనష్టము సంభవించింది. 50 వేల రూపాయల నష్టం జరిగినట్టు అంచనా వేయబడుతున్నది.

### చెన్నూరులో అగ్ని ప్రమాదం

గూడూరు, ఫిబ్రవరి 23—గూడూరుకు సమీపంలోని చెన్నూరు గ్రామం అరుంధతీయ పాలెంలో అగ్ని ప్రమాదం సంభవించగా 15 ఇండ్లు కాలిపోయాయి. వెన్నూరునుంచి ఫైర్ ఇంజను వచ్చినది. ఈలోగా గ్రామస్థులచే పూర్తిగా మంటలు చల్లార్చబడినవి. 12 కుటుంబాలకు సుమారు రు. 3000 లు. నష్టం కలిగినట్లు అంచనా వేయబడింది.

మరునాడు పంచాయతీవారు పంచాయతీనిధి నుండి అగ్ని బాధితులకు రెండు పూటలు భోజనవసతులు ఏర్పాటు చేశారు. (స్వ. వి.)

## కొత్తగూడెం బొగ్గుగని మూసివేత

### అగ్ని ప్రమాదం వివరాలు

కొత్తగూడెం, ఫిబ్రవరి 25— గత ఆదివారం నాడు కొత్తగూడెం బొగ్గుగనిలో కనుగొనబడిన మంటలు, పొగలు యిప్పటికి చాలా వరకు అగ్గిపోయినవి.

అధికారులు నేటి వుదయం గని సీలుతీసి, గోతిని పరిశీలించారు. అందులో మనుష్యులు ప్రవేశించ వచ్చునని వారు నిర్ణయించారు. గనిలోని సామగ్రిని, యంత్ర పరికరాలను బయటికి చేరవేయడానికి ఏర్పాట్లు చెయ్యబడినవి. గనిలోని బొగ్గు యావత్తు తీసివేసినందున శాశ్వతంగా గని మూసివెయ్యబడగలదు.

ఆదివారం నాడు గనిలో మంటలు కనబడగానే లోపలికి నీరు పంపబడినది. కాని, అంతమాత్రం చేత మంటలు చల్లారలేదు. అంతట గనిని మూసివెయ్యడానికి నిర్ణయించబడింది. అది నిన్న పూర్తి అయింది. ఈ రోజు వుదయం మంట లారిపోయినవి.

ఆదివారం నాడు గనిలో పనిచెయ్యనందున ఎవరికి ప్రమాదం జరగలేదు.

ముందు జాగ్రత్తకోసం సమీపంలోగల గనులలోని పనివారందరు బయటికి వచ్చారు.

## రష్యా కొత్త రాకెట్

లండన్, ఫిబ్రవరి 24— చాలాదూరం పయనించగలిగి అణ్వస్త్రాలను ప్రపంచం లోని ఏ దేశానికైనా గొనిపోగల రాకెట్లు సోవియెట్ సైన్యానికి కలవని కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" నేడు అన్నది.

ఇంపీరియలిస్టు రాజ్యాల పాలకులు ఉద్రిక్తత తగ్గించడానికై కృషి చెయ్యడానికి బదులు ఆయుధ నిర్మాణంలో పోటీని సాగిస్తున్నారని కూడా ఈ పత్రిక అన్నది.

## కలకత్తా సమీపంలో రైలు ప్రమాదంలో అయిదుగురి మృతి

కలకత్తా, ఫిబ్రవరి 26—

కలకత్తాకు ఆగ్నేయంగా పది మైళ్లదూరంలో వున్న సోనాపూర్‌వద్ద నేటి ఉదయం 5-30 గంటలకు లోకల్ రైళ్ళు ఢీకొనగా అయిదుగురు ప్రయాణీకులు మరణించారు. 44 మంది గాయపడ్డారు.

గాయపడిన వారిలో 27 మంది సీల్దాలోని రైల్వే ఆసుపత్రిలో చేర్చబడినారు. వీరిలో ఏడుగురి పరిస్థితి ప్రమాదకరంగావుంది. 17 మందికి ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే ప్రథమ చికిత్స చేసి, వారి ఇళ్లకు పంపించివేశారు.

సీల్దా నుంచి వెళ్ళుతున్న రైలు సోనాపూర్ స్టేషన్ నుంచి బయలుదేరుతుండగా, సీల్దాకు వచ్చేరైలు ఆ స్టేషన్‌లోనికి వచ్చిందని, అప్పుడు ఈ ప్రమాదం సంభవించిందని, ఆగ్నేయ రైల్వే మండలం ప్రధాన కార్యాలయానికి చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

## హిందూస్తాన్ లీవర్ లిమిటెడ్

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచున దేమనగా, కంపెనీ మెంబర్ల రిజిస్టరు, ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు 10–3–58 లగాయతు 14–3–58 (రెండు రోజులు సహా) వరకు, మరల 31–3–58 లగాయతు 7–4–58 (రెండు రోజులు సహా) వరకు మూసి వుంచబడును.

కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశము 7–4–58 తేదీ సోమవారం బొంబాయిలో జరుగును. 10–3–58 తేదీ నాటికి కంపెనీ మెంబర్ల రిజిస్టరులో పేరు నమోదై వున్న సభ్యు లందరికీ నోటీసు, లెక్కలు పంపబడును.

ఏదైన డివిడెండ్ డిక్లేరు చేయబడిన పక్షంలో, 29–3–58 తేదీ నాటికి కంపెనీ మెంబర్ల రిజిస్టరులో రిజిస్టరు అయివున్న షేరు హోల్డర్లకు 8–4–58 తేదీన చెల్లింపబడునట్లు వార్షిక సర్వ సభ్య సమావేశమునకు సిఫారసు చేయుటకు ఉద్దేశింపబడింది.

కే. టి. చాండి,
సెక్రటరీ,
బోర్డువారి అనుమతిని,
బొంబాయి, 27–2–58.

## పెనుమత్స మహాయోగిని

### మార్చి 5 వ తేదీ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమనాడు దివ్య సందర్శనము

ఆంధ్రదేశంలో కృష్ణామండలం వుకుటూరు మానవ్యేంది. అందు గన్నవరం తాలూకా పెనుమత్స గ్రామం ధనధాన్య సమృద్ధమై పేరెన్నిక గన్నది. ఆ గ్రామంలో సామాన్య కర్షక కుటుంబంలో కమ్మ వంశంలో పుణ్య దంపతులైన శ్రీ చెరుకూరి బ్రహ్మయ్య, శ్రీ రామమ్మ గారల ప్రియ పుత్రికగా జన్మించింది ఈ సాధ్వీమణి. పూవు పుట్టగనే పరిమళించు నన్నట్లు, బాల్యమునుండియే ఈమె వినయ సౌశీల్యములతో భక్తి శ్రద్ధలతో సామాన్య విద్యాభ్యాసం చేసింది. ఆ కుగ్రామంలో యుక్త వయస్సురాగా తల్లిదండ్రులు ఈమెకు సమీపంలో గల గండిగుంట గ్రామ వాస్తవ్యులు నాదెళ్ల కృష్ణయ్యగారి పుత్రులు సీతారామయ్య గారి కిచ్చి వివాహము చేసిరి. దాంపత్య జీవితం కొంతకాలమైనా పనులు సాగకముందే భర్త పరమపదించెను. అప్పటి కామెకు 18 వత్సరముల ప్రాయం. పతిపరమపదించిన నాటి నుండియే ఆమెలో ఏదో మహత్తర శక్తి ఆవేశించినట్లయింది. పూర్వజన్మ వాసనలు ఒక్కసారి పెల్లుబికినట్లయినవి. అనంత పరమాత్మ సాక్షాత్కరించినట్లే అయినది. ఏదో దివ్యాత్మ పవిత్ర కర్తవ్యాన్ని బోధించినట్లయింది. ఇక నప్పటినుండి ఆ పుణ్యాత్మ భక్తి భావంతో రామకోటి వ్రాసింది. పుణ్య తీర్థాలు సేవించింది, మహాత్ములు, మహాయోగుల దర్శనం చేసికొన్నది. జ్ఞానజ్యోతి విద్యుత్ప్రవాహం లాగ ప్రవేశించింది ఆమెలో. కాని ఇంకను ఆమెకు తృప్తి కలుగలా, వెంటనే తల్లిదండ్రుల అనుమతితో దండమూడి పూర్ణ చౌదరిగారి వలన జ్ఞానోపదేశంపొంది, అనంతరం 1946 లో [illegible] శ్రీ ఆదిశ్వరస్వామిగారి వద్ద యోగవిద్య నభ్యసించింది. ధన్యాత్మ అయింది. అరిషడ్వర్గాలను జయించింది. ఇంద్రియాలను నిగ్రహించింది. సిద్ధి నొందింది.

నేటికి సుమారు 8 సంవత్సరములనుండి ఆ తల్లికి ఆహార పానీయాలు లేవు. మలమూత్ర విసర్జనలు లేవు. యోగామృతమే ఆమె ఆహారం. దిగంబరి. కృశీభూత శరీర. అయినా బ్రహ్మ తేజస్సుతో, చందన పరిమళంతో ఆమె దివ్య స్వరూపం సాక్షాత్కరిస్తుంది. ఎట్టి అజ్ఞానియైనా, కురెట్లై పాషండుడైనా ఆ మహాయోగిని దివ్య సందర్శనం చేసినంతనే తన అహంకార, మమకారాలను అజ్ఞాన తిమిరాన్ని పరిత్యజించి ఆదివ్యాత్మకు మోకరిల్లి, భక్తి ప్రపత్తులతో దివ్యహారతులు పట్టవలసినదే.

ఆ దివ్యక్షేత్రంలో ప్రతి శుక్రవారం, ప్రతి ఏకాదశి పర్వదినం. స్త్రీలు, బాలురు, వృద్ధులు, మహా భక్తులు, యెంతోమంది ఆయా దినములలో వెళ్లి ఆ పుణ్యాత్మల దర్శనం చేసికొని, మంగళప్రదమైన విభూతిని స్వీకరించి, భవాని దర్శనమైనట్లు సంతృప్తితో భవనాలకు తిరిగి వస్తూ వుంటారు. ఇంకనూ ఆది వ్యాధులకు లోనైనవారు, సంతానహీనులైనవారు, సంసార బాధలచే నిరంతరము సతమతమయ్యేవారు యెంతోమంది ఆ మహాయోగిని దివ్యసందర్శనం చేసికొని, ఆ ధన్యాత్మ అనంత మహత్తుచే కృతార్థులై పుణ్యం గట్టుకొంటున్నారు. ఆమె మహిమలు అనంతములు. ఆమె లీలలు నిరుపమానములు.

ఆ మహాయోగిని, ఆ పుణ్యాత్మ ఫాల్గుణ శుద్ధ పౌర్ణమినాడు (5-3-1958) ఒక రోజు మాత్రము తన జ్యోతిర్నిలయం నుండి బయటకు వచ్చి ప్రజలకు దర్శనం యిస్తుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికొని ఆ మహాత్మ దివ్య సందర్శనం చేసికొనండి.

## ఆంధ్రప్రదేశ్ హోమియోపతి వైద్యుల మహాసభ

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 20— ప్రథమ ఆంధ్రప్రదేశ్ హోమియోపతి వైద్యుల మహాసభ రాజమండ్రిలో మార్చి 1, 2, 3 తేదీలలో జరుగుతుందనీ, అఖిల భారత హోమియో వైద్య సంఘాధ్యక్షులు డాక్టర్ డి. యన్. ఛటర్జీ సభకు అధ్యక్షత వహించగలరనీ, ఆంధ్రప్రదేశ్ హోమియో వైద్య సంఘాధ్యక్షులు డాక్టర్ యన్. యం. జయసూర్య ప్రారంభోత్సవం జరపగలరనీ పెక్కుమంది ప్రముఖ వైద్యులు పాల్గొనగలరనీ, హోమియోపతి ఔషధాల, గ్రంథాల ప్రదర్శనం కూడా ఏర్పాటు చేయబడగలదనీ ఆంధ్రప్రదేశ్ హోమియోపతి వైద్య సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం. కామకృష్ణారావుగారు తెలియజేస్తున్నారు. సభకు ఆంధ్రప్రదేశ్‌లోని హోమియోపతి డాక్టర్లందరు తప్పక హాజరు కావలసిందని డాక్టర్ కామకృష్ణారావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆంధ్రప్రభ
సంపాదకుడు: నార్ల వెంకటేశ్వర రావు
1958 ఫిబ్రవరి 27, గురువారం

## ఆంధ్ర బడ్జెట్టు

1953లో ఆంధ్ర రాష్ట్రావతరణ జరిగినది మొదలుకుని నిరుటివరకు ఏటేట తరుగు బడ్జెట్టులు మనకు తప్పకపోగా, నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన 1958-59 సంవత్సరపు బడ్జెట్టులో ఓంప్రథమంగా 79 లక్షల రూపాయల మిగులు కన్పించడం ముదావహమే.

తొలిసారిగా మిగులు బడ్జెట్టును సమర్పించడంతోపాటు, బడ్జెటులో ఈ యేడు కొత్త పన్నుల ప్రతిపాదనలను ప్రవేశ పెట్టనందుకు కూడా ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు "ముఖారి" రాగాలాపనను ముగించి, "ఆనంద భైరవి"ని అందుకొంటున్నందుకు హర్షించని వారుండరు.

క్రిందటి సంవత్సరం వరకు ప్రజలపై విధించబడిన కొత్త పన్నుల మూలంగా నైతేనేమి, ముఖ్యంగా ఆర్థిక విచారణ సంఘం సిఫార్సుల ద్వారా సమకూరిన సహాయంవల్ల నైతేనేమి 1954-55 లో (ఆంధ్రరాష్ట్రం వరకు) 19.82 కోట్లతో ఆరంభమైన రాష్ట్రాదాయం (తెలంగాణాను కూడా కలుపుకుని) ఈ యేడు 63.66 కోట్ల రూపాయలకు వృద్ధికావడం అభినందనీయమే.

దేశంలో ఆర్థిక ప్రణాళికలు అమలు జరిగే సందర్భంలో తరుగు బడ్జెట్టు లన్నవి ఒక్క ఆంధ్రరాష్ట్రానికి మాత్రమే పరిమితం కాలేదనీ, తరుగు బడ్జెట్టుల కారణంగా అభివృద్ధి ప్రణాళికలను ఎంతమాత్రం సంకుచిత పరచరాదనీ, వివిధ రంగాలలో ప్రణాళికల నిర్వహణ కొనసాగిన కొలదీ రాష్ట్రాదాయం క్రమంగా పెరగడానికి అవకాశాలు కలవనీ ప్రతి సంవత్సరం మేము చెబుతూ వచ్చాము.

నేడు అసెంబ్లీలో బడ్జెటుపై ప్రసంగించిన ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు కూడా "పారిశ్రామిక ఉత్పత్తిని మరికొంత అధికం చేసుకుని, అనుకున్న విధంగా ఖనిజోత్పత్తిని పెంచుకుంటే రాగల మూడు నాలుగు సంవత్సరాల లోపల 100 కోట్ల రూపాయల రెవిన్యూ బడ్జెటును సమకూర్చుకోగలమ"ని ధైర్యోత్సాహాలను ప్రకటించారు.

అవసరం వచ్చినప్పుడు తన కష్టాలను పంచుకొనవలసిందని ప్రభుత్వం ప్రజలను కోరిన విధంగానే, అవకాశం అబ్బినప్పుడు సంతోషంలో కూడా పాల్గొన మని చెప్పినప్పుడే ప్రభుత్వం కష్టసుఖాలలో ప్రజలు భాగస్వాములు కావడానికి, ప్రభుత్వ కార్యకలాపాలతో సహకరించడానికి సిద్ధపడగలరు. అందుచేత, ఆర్థికమంత్రి ప్రకటించిన ఆశావహ దృక్పథం సమర్థనీయమే.

ఆర్థిక విచారణసంఘం సిఫార్సుల ఫలితంగా ఆదాయపు పన్ను మొత్తంలో మన రాష్ట్రపు వాటాను నూటికి 55 పాళ్ళ నుంచి 60 పాళ్ళకు పెంచడం వల్లనేమి, యూనియన్ ఎక్సయిజ్ డ్యూటీలు, సహాయపు గ్రాంటులు, రైల్వే రుసుముల పన్ను మొదలైనవాని మూలంగానేమి మొత్తం రాబడి 1957-58 బడ్జెట్టులో 6.83 కోట్లనుంచి ఈయేడు 13.88 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ విధంగా ఆర్థిక విచారణ సంఘం సిఫార్సులు మనకు చాలా ఉపకరించిన మాట వాస్తవమే.

అయితే, అంతమాత్రం చేత మనం ఇక మన రాష్ట్రాదాయాన్ని పెంచుకోడానికి విశేష ప్రయత్నం చెయ్యకుండా నిబ్బరంగా నిద్రపోవచ్చునని అనుకోడం ప్రమాదకరం.

మొత్తం ఆంధ్రప్రదేశ్ లో పెక్కు జిల్లాలలో, విశేషించి మెట్టప్రాంతాలలో సకాల వర్షాలు లేక పంటలు పండక పోవడమో, వరదలు, అధిక వర్షాలు మొదలైన ప్రమాదాలవల్ల రైతులు నష్టపడడమో తరుచూ సంభవిస్తుంటుంది. ఇట్టి ప్రమాదాలను ఎదుర్కొని ప్రజలకు సహాయపడేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా వుండాలి. ఇది కాక, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని అభివృద్ధి కార్యక్రమాల పరంగా కాగల ఖర్చులో హెచ్చువాటాను భరించడానికి రాష్ట్రం సామర్థ్యం కలిగివుండాలి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో అభివృద్ధి కార్యక్రమాలకై రాష్ట్రానికి కేటాయించబడిన మొత్తం కంటె తక్కువ ఖర్చు చేయబడిన విషయాన్ని పై సందర్భంలో గమనించక తప్పదు. ఏ కారణం చేత నైతేనేమి, 1958-59 సంవత్సరానికి నిర్ణయించబడిన ప్రణాళిక వ్యయం కూడా చాలా తక్కువే. అందుచేత, ప్రణాళిక గడువు ముగిసే లోపల, కడపటి రెండు సంవత్సరాలలోనైనా ఎక్కువ ఖర్చుచేసి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించబడిన మొత్తం రు. 175 కోట్లను వినియోగించుకోడానికి సర్వవిధాలా ప్రయత్నించాలి. ఇందుకు పొదుపు ఉద్యమం ద్వారా ఎక్కువ ధనాన్ని సేకరించడం అవసరం.

ఆంధ్రప్రదేశ్ లో సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణ కార్యక్రమాల నిర్వహణలో ప్రజలు ప్రభుత్వంతో సహకరించడం, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శకం కావడం సంతృప్తికరం. రాష్ట్ర ప్రభుత్వం స్టేటు ఫైనాన్షియల్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి రాష్ట్రంలోని పరిశ్రమలకు తోడ్పడడం కూడా ప్రశంసనీయమే.

అయినా, ఆంధ్రప్రదేశ్ త్వరగా అభివృద్ధి చెందవలెనంటే, ప్రజల ఆర్థిక ప్రమాణాలు పెంపొందాలంటే పారిశ్రామికంగా రాష్ట్రం అభ్యుదయం కాంచడం అత్యవసరం. రాష్ట్రంలో కనీసం ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికైనా కేంద్రాన్ని ఒప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నం చెయ్యాలి.

ప్రభుత్వ జీవిత భీమా నిధి ప్రయోజనాలను ఆంధ్ర ప్రాంతంలోని ఉద్యోగులకు కూడా వర్తింప చెయ్యడం, తక్కువ జీతాలు వచ్చే ప్రభుత్వోద్యోగుల కరువు భత్యాలను మంజూరు చెయ్యడం, గ్రామోద్యోగుల జీతాలను పెంచడం, ప్రాథమిక, సెకండరీ ఉపాధ్యాయుల వేతనాలను పెంచడానికి నిశ్చయించడం మొదలైన వానికి ప్రభుత్వాన్ని అభినందించవలసిందే.

అయినా, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని ప్రభుత్వోద్యోగుల వేతనాలను సమన్వయపరిచే విషయాన్ని కూడా ప్రభుత్వం సానుభూతితో పరికించడం అవసరం. బడ్జెటు లోటును భర్తీ చెయ్యడమే కాక మిగులు బడ్జెటును ప్రవేశపెట్టడం దృష్ట్యా, ఎకానమీ కమిటీ నిర్ణయాల ద్వారా సాలుకు పది లక్షల ఖర్చును తగ్గించుకొనడం కారణంగా, మొట్టమొదట కనీసం రాజధానీ నగరంలో వుండి ఎక్కువ ఖర్చులను భరించవలసి వచ్చే ఉద్యోగులకైనా ఈ సౌకర్యాన్ని అందజెయ్యడం సహేతుకం కాగలదు.

# పఠాన్‌కోట ప్రమాదంలో జరిగిన దారుణ నష్టం

## 18 మంది పౌరులు, 8 మంది సైనికులు మరణించినవారిలో కలరని శ్రీ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— పఠాన్‌కోట రైల్వేయార్డ్‌లో నిన్న సంభవించిన ప్రేలుడు ప్రమాదం గురించిన వివరాలుగాని, అందువల్ల సంభవించిన నష్టం వివరాలు గాని ఇంకా పూర్తిగా తెలియలేదుగాని 18 మంది పౌరులు, సైనిక దళాలకు చెందినవారు 8 మంది ఇంతవరకు మరణించినట్టు తెలిసిందని నేడు లోకసభలో దేశ రక్షణశాఖా మంత్రి శ్రీ కృష్ణమీనన్ చెప్పారు.

నేటి ఉదయమే ఇక్కడి నుంచి బయలుదేరి పఠాన్ కోటకు వెళ్లిన శ్రీ కృష్ణమీనన్, లోకసభ స్పీకరుకు చెప్పిన ప్రకారం సాయంత్రం 5 గంటల లోగానే తిరిగివచ్చి, నేడు లోకసభ సమావేశం ముగియక పూర్వమే పఠాన్‌కోట ప్రమాదం గురించి ప్రకటన చేశారు.

మరణించిన 26 మందిలోను ఇంతవరకు 23 శవాలు మాత్రం బయటికి తీయబడినవని, మరొక మూడు శవాలు వాగన్‌లలోనే వున్నందున అవి ప్రేలిపోయే ప్రమాదం వున్నందున వాటిని తీయడం సాధ్యపడలేదని కూడా శ్రీ కృష్ణమీనన్ వివరించారు.

సివిలియన్ ఉద్యోగులు మొత్తం 28 మంది దాకా ఇప్పుడు కనుపించడం లేదని, వారిలో ఎంత మంది ఈ ప్రమాదంలో మరణించిందీ, ఎంత మంది బ్రతికి వున్నదీ ఇంకా తెలియలేదని అన్నారు. అయితే కార్మికులలు స్థానికులు కావడంచేత, వారిలో కొందరు స్వగ్రామాలకు పారిపోయి వుండవచ్చునని సైనికాధికారులు భావిస్తున్నారు. వీరిని గురించి సివిల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రేలుడు ధ్వని పఠాన్‌కోటకు 23 మైళ్ల దూరంలో వున్న గురుదాస్‌పూర్‌లో కూడా వినిపించిందని, డిపోలోని దేశరక్షణ శాఖ తాలూకు గిడ్డంగి కూడా అంటుకున్నదని, అయితే ఒక గంటలోపునే ఈ గిడ్డంగిలో మంటలను ఆర్పివేయడం వల్ల అక్కడ జననష్టమేమీ సంభవించలేదని కృష్ణమీనన్ అన్నారు.

అయితే, ఇప్పటికీ ప్రమాదావకాశం కలదని భావించబడినందున, అక్కడినుంచి సివిలియన్ ఉద్యోగు లందరినీ ఖాళీ చేయించినారని చెప్పారు.

సైనిక నిబంధనల ప్రకారం ఈ ప్రమాదం గురించి దర్యాప్తు జరపడానికి కోర్టు నియమించబడిందని, ప్రస్తుతానికి ఇంతకు మించిన వివరాలు లభ్యం కాలేదని, కోర్టు విచారణ పూర్తి అయ్యే వరకు ఇంతకు మించిన వివరాలు వెల్లడించడానికి వీలు లేదని కూడా దేశ రక్షణ శాఖా మంత్రి అన్నారు.

ఇందును గురించిన సమాచారం అందినవుడల్లా సభవారికి నివేదించగలనని ఆయన హామీ నిచ్చారు. దేశ రక్షణ శాఖామంత్రి ఇచ్చిన హామీ దృష్ట్యా నేటి ఉదయం సభలో అడ్జర్నమెంటు తీర్మానాలను ప్రతిపాదించగలమని నోటీసులు ఇచ్చివున్న సభ్యులకు అనుమతిని నిరాకరిస్తున్నానని స్పీకర్ చెప్పారు.

జరిగిన ప్రమాదం అతి దారుణంగా వున్నదని, వివరిస్తూ ప్రమాదం వివరాలను శ్రీ కృష్ణమీనన్ ఇలా పేర్కొన్నారు:—

"పఠాన్ కోటలోని ఆర్డినెన్స్ రైల్వే హెడ్ గ్రూప్‌లో 24వ తేదీ ఉదయం 8—15 గంటలకు ఈ ఘోర ప్రమాదం సంభవించింది. జన నష్టం, ఆస్తి నష్టం చాలా విశేషంగా సంభవించి, ప్రమాదం సంభవించిన సమయంలో మిలిటరీ సైడింగులో దిగుమతి చేయడానికి సిద్ధంగా ఆరు వాగెన్‌లు నిలిచి వున్నవి. దిగుమతి ప్రారంభమైన వెంటనే ప్రేలుడు ప్రమాదం సంభవించింది. మందుగుండు సామగ్రి పెట్టెలు వున్న రెండు వాగెన్‌లు పూర్తిగా తుత్తునియలై పోయినవి. మరొక మూడు వాగెన్‌లు బాగా నష్టపడినవి. ఆరవ వాగెన్‌కు అంత ప్రమాదం సంభవించినట్టు ఇంతవరకు తేలలేదు.

తుత్తునియలై పోయిన వాగెన్ ముక్కలతో ఎగిరి 1000 గజాల దూరం వరకు చెల్లా చెదురుగా పడిపోయినవి.

"పఠాన్ కోటకు 23 మైళ్ల దూరంలో వున్న గురుదాస్‌పూర్‌లో కూడా ఈ ప్రేలుడు ధ్వని వినిపించిందని చెబుతున్నారు. దాదాపు 45 నిమిషాల సేపు మంటలు మింటి నంటుతూ చుట్టు ముట్టె మిలిటరీస్టోర్స్‌లో చాలా భాగాన్ని బూడిద చేసినవి. అయితే స్టోర్స్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో జననష్టం సంభవించలేదు. పఠాన్‌కోట రైల్వే స్టేషన్‌లో వున్న అగ్నిమాపక యంత్రాలు, సివిల్ అగ్నిమాపక యంత్రాలు వెంటనే వచ్చి ఒక గంట లోపునే అతి ధైర్య సాహసాలు ప్రదర్శించి మంటల నార్పివేసినవి. మిలిటరీ ఆసుపత్రికి చెందిన ఫీల్డ్ అంబ్యులెన్స్, నర్సింగు ఉద్యోగులతోను, రక్తాన్ని దానంచేసే వారితోను ప్రమాదం జరిగిన వెనువెంటనే ఆ ప్రాంతానికి వచ్చి ప్రమాదానికి లోనైన పౌరులను, సైనికులను మిలిటరీ ఆసుపత్రికి చేర్పించింది.

"ఇంకా ప్రేలుళ్లు సంభవించే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, అగ్నిమాపక దళాలు, మిలిటరీ డిపో సిబ్బంది, సివిల్ అధికారులు కలిసి అత్యంత ధైర్య సాహసాలతోను, అత్యంత వేగంగా రక్షణ చర్యలను సాగించారు. ఆర్డినెన్స్ రైల్వే హెడ్డు గ్రూప్, వెహికల్ పార్కులలో సివిల్, మిలిటరీ గార్డులు వుంచబడినారు. డిపోలో వున్న సివిలియన్‌లు అందరు వెంటనే ఆ ప్రాంతం నుంచి ఖాళీ చేయించబడినారు.

"రోడ్డుమీద, రైలు మార్గం మీద రాకపోకలన్నీ నిలిపివేయబడినవి.

"ఈ ప్రమాదంలో మొత్తం ఎంతమంది మరణించిందీ ఇంకా తెలియలేదు. ఇంతవరకు 18 మంది పౌరులు, సైనిక దళాలకు చెందిన వారు 8 మంది మాత్రమే మరణించినట్టు తెలుస్తున్నది. వీరిలో 23 శవాలు మాత్రమే ఇంతవరకు బయటికి తీయబడినవి. మరొక మూడు శవాలు ఒక వాగెన్‌లో వున్నవి. కాని, వాటిని తీయడానికి ప్రయత్నిస్తే మళ్లీ ప్రేలుడు సంభవించవచ్చు. సైనిక దళాలకు చెందిన వారు 8మందికి, ఒకపౌరునికి ఒకసైనికుని కుటుంబానికి చెందిన వారికి గాయాలు తగులగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదంగానే వుంది గాని వారు తేరుకొనవచ్చు.

"సివిల్ ఉద్యోగులు మొత్తం 28 మంది కనిపించడం లేదు. వీరిలో ఎంతమంది మరణించిందీ, ఎంతమంది బ్రతికివున్నదీ తెలియడం లేదు. అయితే వీ రందరు స్థానికులే కావడంచేత, బ్రతికివున్న వారిలో కొందరు తమ తమ గ్రామాలకు పారిపోయి వుండవచ్చునని సైనికోద్యోగులు భావిస్తున్నారు.

"ఈ ప్రమాదం గురించి వార్త వచ్చిన లగాయతు సైనిక ప్రధాన కార్యాలయం, దేశ రక్షణ మంత్రిత్వ శాఖ సర్వదా పఠాన్‌కోటలోని సివిల్, మిలిటరీ అధికారులతో సంప్రదిస్తూ ఎప్పటి కప్పుడు సమాచారాన్ని తెలుసుకొని, సూచనలు చేస్తున్నవి.

"నేటి ఉదయం నేను, యుద్ధ తంత్ర కార్యాలయాధ్యక్షుడు మందు గుండు సామగ్రి, ప్రేలుడు పదార్థాల నిపుణులతో కలిసి ఉదయం 8 గంటలకల్లా పఠాన్‌కోట చేరాము. మిలిటరీ ఆసుపత్రికి కూడా వెళ్లి, అక్కడ చికిత్స పొందుతున్న వారిని కూడా చూశాము.

మరణించిన, గాయపడిన వారి ఇళ్లకు వెళ్లి వారి బంధువులను పరామర్శ చేశాము. సంభవించిన జన నష్టం, కలిగిన ఆపత్తు చాలా దారుణమైనది.

బాధితులకు సహాయం చేయడానికి, సైనిక, సివిల్ అధికారులు అప్పుడే తగు చర్యలు తీసుకొన్నారు. సైనిక దళాలకు చెందిన వారిద్దరి కుటుంబాలు మాత్రమే పఠాన్‌కోటలో వున్నవి. ఆ రెండు కుటుంబాలకు తల కొక 300 రూపాయలు ఇవ్వబడినవి. మరణించిన సైనికులలో మిగిలిన వారి బంధువులు ఎక్కడ వున్నారో విచారించబడుతున్నది. వారి జాడ తెలియగానే వారికి కూడా ఇలాగే సహాయం చేయబడుతుంది.

## 50 మంది వరకు మరణం

### అనధికారుల అంచనా

పఠాన్‌కోట, ఫిబ్రవరి 25—నిన్న ఉదయం రైల్వే యార్డ్‌లో సంభవించిన ప్రేలుడు ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 50 వరకు పెరిగిందని నేటి రాత్రి ఇక్కడి అనధికార వర్గాలవారు అంచనా వేశారు.

మరణించిన సివిలియన్‌లలో 11 మంది, సైనిక దళాలకు చెందిన వారిలో 9 మంది ఇంతవరకు గుర్తుపట్టబడినారని కూడా ఈ వర్గాలవారు చెబుతున్నారు. అయిదుగురు పౌరులు, 8 మంది సైనికులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత ప్రమాదకరమని కూడా తెలుస్తున్నది.

ప్రమాదం జరిగిన ప్రాంతంలో వెతికలు జరిగి, కొన్ని అవయవాలు పోయివున్న శవాలు చాలా దొరికినవని, వీటిని మిలిటరీ ఆసుపత్రికి చేర్పినారని కూడా ఈ వర్గాలవారు అంటున్నారు. గుర్తుపట్టబడని శవాలు చాలా వున్నవట.

## రాజమండ్రిలో చౌక బియ్యం డిపోలు

### మండల కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 20— స్థానిక 3 వ మండల కాంగ్రెస్ ఆధ్వర్యాన యిటీవల కోటగుమ్మంవద్ద బహిరంగ సభ జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొల్ల సదాశివరావుగారు సభకు అధ్యక్షత వహించారు.

భూసంస్కరణలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాన్ని ప్రతిఘటించే నిమిత్తం ఏర్పాటు చెయ్యబడిన ఈ సభలో జరపవలసిన ఆవశ్యకతను గురించి శ్రీయుతులు కుసుమ వాగన్న, యామన వెంకటస్వామి, ఏలూరి సూర్యారావు, వసం నాగేశ్వరరావు, చామకూర శ్రీనివాసరావు, ముట్నూరి సోమసుందరం ప్రభృతులు ప్రసంగించారు.

అభివృద్ధి నిరోధకుల ఆందోళనను లెక్కచేయకుండా ప్రభుత్వంవారు వెంటనే భూసంస్కరణలను ప్రవేశపెట్టాలని కోరుతూ ఒక తీర్మానం, రాజమండ్రిలో చౌక బియ్యం డిపోలు ఏర్పాటు చేయాలనీ, అశోక మెహతా కమిటీ సూచించిన ధరలకే బియ్యం అమ్మించాలనీ కోరుతూ మరొక తీర్మానం ఆమోదించారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా ఇండియా ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్‌కు పంపిన సందేశంలో మౌలానా తన దేశ స్వాతంత్ర్యం కోసం జీవిత మంతా పోరాడినవారిలలో ఒక్కరని, ఇస్లామిక్ రచయితగా ఆయనతో పోటీచేయగలవారు చాలా కొద్దిమందే నని, ఆయ ననుజనులలో అగ్రేసరుడని అన్నాడు.

భారత దేశంలో పర్యటన జరుపుతున్న సోవియట్ పార్లమెంటరీ రాయబారవర్గం ఆజాద్ మరణానికి సంతాపం తెలుపుతూ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్‌కు, ప్రధాని నెహ్రూకు సందేశాలు పంపింది.

## విప్లవ నాయకుల పలాయనయత్నం

### జకార్తా రేడియో ప్రకటన

సింగపూర్, ఫిబ్రవరి 24—మధ్య సుమత్రాలోని విప్లవ నాయకులు ప్రజలను, సాయుధ బలాల సభ్యులను వారి మానానికి వారిని వదలివేసి విదేశాలకు పారిపోనున్నారనీ నేడు యిక్కడ వినిపించిన జకార్తా రేడియో ప్రకటన తెలుపుతున్నది.

తమ ద్రవ్యాన్ని విదేశాలలో పెట్టుబడి పెట్టడానికి యత్నించేసినందున వీరు ఆ దేశాలలోనే ఆశ్రయం కోరడం నిశ్చయమని కూడా జకార్తా రేడియోఅన్నది.

మధ్య సుమత్రాకు వాయువ్యంగా ఒక ప్రభుత్వ విమానం ఒక స్టీమరును ముంచివేయడం ద్వారా పక్కానేభారూకు, పడాంగుకు మధ్య రాకపోకలు లేకుండా చేసిన దని కూడా జకార్తా రేడియో అన్నది.

పక్కానేభారూ కాల్టెక్స్ పెట్రోలు గనుల కేంద్రం. సింగపూర్‌కు దక్షిణంగా వున్న వాణిజ్య మార్గాల మీదుగా వున్న రియో దీవులనుంచి దండయాత్ర జరగగలదనే విప్లవ నాయకులు భావిస్తున్నట్లు యిక్కడకు చేరుతున్న వార్తలు తెలుపుతున్నవి.

కేంద్ర ప్రభుత్వ బలాలు పడాంగ్‌పై దాడికి ముందు పక్కానేభారూను వశపరచుకోవచ్చునని అనుకుంటున్నారు. పక్కానేబారూలోని కాల్టెక్స్ పెట్రోల్ గనివద్ద కొన్ని వందల మంది అమెరికనులు పనిచేస్తున్నారు.

విప్లవ ప్రభుత్వం పత్రిక శాఖాధికారి నేడు ఒక ప్రకటనచేస్తూ పెట్రోల్ సరఫరాలపై విప్లవ కారుల కంట్రోలు ఫలితంగా గరుడా ఇండొనీసియన్ ఎయిర్వేస్ బోర్నియోకు తన సర్వీసును నిలిపివేయ గలవని అన్నాడు.

కేంద్రప్రభుత్వం అప్పుడే పెట్రోల్ విషయంలో కొరవను ఎదుర్కొంటున్నందున దీని ఫలితం మూడు వెలలలో కనిపిస్తుందని" ఆయన అన్నాడు.

ఇండొనీసియన్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేస్తూ విప్లవ కారుల ప్రాంతాలపై బాంబులు వేసేటప్పుడు జననష్టం సంభవించకుండా వారించడానికి తమ విమానాలు యత్నిస్తున్నవని అన్నది.

ఆక్రమ చర్యలకు వినియోగించబడుతున్నందువల్లనే పడాంగ్, బుక్కిట్టింగిలవద్ద వున్న రేడియో కేంద్రాలు 1500 మైళ్ల దూరాన ఉత్తర సెలిబిస్‌లో మెనాడో వద్ద వున్న రేడియో కేంద్రం ధ్వంసం చెయ్యబడినవని కూడా ఇండొనీసియన్ ప్రభుత్వం అన్నది.

* * * *

జకార్తా, ఫిబ్రవరి 24—ఇండొనీసియన్ విమానాలు ఉత్తర సెలిబిస్‌లోని మెనాడో రేడియో కేంద్రంపై బాంబులు వేసి ధ్వంసం చేసినవని నేటి రాత్రి యిక్కడ ప్రకటించబడింది.

మెనాడో రేడియో మధ్య సుమత్రాలోని విప్లవ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ ప్రకటనలు చేస్తున్నది.

## డచ్ యుద్ధ నౌకపై కాల్పులు

### ఇండొనీసియన్ నావికుల చర్య

హేగ్, ఫిబ్రవరి 25—కాసింబర్ అనే డచ్ రిజిస్టర్ నౌకలోని సాయుధులైన ఇండొనీసియన్ నావికులు ఒక డచ్ యుద్ధ నౌకపై కాల్పులు జరిపారనీ, ఆ యుద్ధ నౌక వారిని నిరాయుధులను కావించి, ఆ నౌకను పశ్చిమ న్యూగినీకి గొనిపోయినదని తెలుస్తున్నది.

ఇండొనీసియన్ ప్రభుత్వంచే స్వాధీనం చేసుకొబడిన డచ్ నౌక కాసింబర్ మకాస్సార జలసంధిలో గత గురువారం నాడు డచ్ యుద్ధ నౌక 'క్రైన్' పై కాల్పులు జరిపినదనీ, దీనిలో 14 మంది సాయుధులైన ఇండొనీసియన్ నావికులు కలరని తెలుస్తున్నది.

## విదేశాల జోక్యమే దీనికి కారణం

### ప్రెసిడెంట్ సుకర్నో ఆరోపణ

జకార్తా, ఫిబ్రవరి 24—మధ్య సుమత్రాలో కొందరు విప్లవకారులు తమకు తామై విప్లవ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొనడం ప్రజాస్వామిక విరుద్ధమైన చర్యఅనీ, ఆ చర్యను సహించరాదనీ అన్నాడు.

ఇండొనీసియా విప్లవ సమయంలో రూపొందించబడిన "విద్యార్థి సైన్యం" సభ్యులతో ప్రసంగిస్తూ ఈ ప్రాంతంలోని విభేదాలను స్వప్రయోజనానికి వినియోగించుకొనడానికి ఒక విదేశం యత్నిస్తున్నదని, తాను ఆరోగ్యంకోసం ఆరువారాలపాటు ఆసియా దేశాలలో పర్యటన జరిపిన సమయంలోనే ఈ సంగతి తెలియవచ్చినదని ప్రెసిడెంట్ సుకర్నో అన్నాడు.

అగ్రరాజ్య కూటాలలో దేనిలోనో ఒక దానిలో ఇండొనీసియా చేరకతీరని పరిస్థితిని కల్పించడానికి జరుగుతున్న ఈ జోక్యాన్ని సహించరాదని ఆయన అన్నాడు.

ఏ కూటంలోను చేరక సహజీవనాన్ని పెంపొందించడమే ప్రభుత్వ విధానమని, ఈ విధానానికి తిరుగు లేదని కూడా ఆయన అన్నాడు.

### "అంతర్యుద్ధం జరగక పోవచ్చు"

లాస్‌ఏంజిలెస్, ఫిబ్రవరి 23—సుమత్రాలోని విప్లవకారులపై బాంబులు వేయడం అంతర్యుద్ధానికి దారితీయక పోవచ్చునని ప్రిన్స్ హామెంగ్‌కు బువోనో నేడు అన్నాడు.

ప్రెసిడెంట్ సుకర్నోకు పిమ్మట ఇండొనీసియాకు అధ్యక్షుడు కాగల డనుకొంటున్న ప్రిన్స్ బువోనో ఈ కల్లోలానికి కారణం ఆర్థిక పరిస్థితేనని, ప్రభుత్వం పరిశ్రమల నభివృద్ధి చెయ్యడం ద్వారా నేమి, చెరకు ఉత్పత్తిని పునరుద్ధరింపజేయడం ద్వారానేమి ఆర్థిక పరిస్థితిని చక్కబరచడానికి యత్నిస్తున్నదనీ కూడా ఆయన అన్నాడు.

# పశ్చిమ జర్మన్ సైన్యాలను అణ్వస్త్ర సమన్వితంగా చేయవలసిన అగత్యం

## —అట్లాంటిక్ వ్యవస్థ సర్వసేనాని వివరణ

హాంబర్గ్, ఫిబ్రవరి 25— పశ్చిమ జర్మన్ సైన్యాలను అణ్వస్త్ర సమన్వితంగా చేయడం సైనిక తంత్రం దృష్ట్యా అత్యంత అవసరమని యూరప్‌లోని ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ సమష్టి సైన్యం సర్వసేనాని జనరల్ లారిస్ నార్‌స్టడ్ నేడిక్కడ ప్రకటించాడు.

ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ జనరల్ నార్‌స్టడ్ ఇంకా యిలా వివరించాడు:—

"కాగా, ఈ పశ్చిమ జర్మన్ సైన్యాలను రక్షణకు పనికిమాలిన ద్వితీయ శ్రేణికి చెందినట్టివిగా పరిగణించ బూనడంకూడా ఎంత మాత్రం తగదు.

"జర్మన్ సేనలను మనం కొన్ని తరాలకు వెనుకటి ప్రాతకాలపు ఆయుధాలతో ఆధునిక యుద్ధానికి సన్నద్ధంగా చేయజాలము.

"ఇక, పోలిష్ ప్రణాళికలో సూచించబడినట్టు మధ్య యూరప్‌లో అణ్వస్త్ర నిషిద్ధ మండలాన్ని ఏర్పాటు చేయడం యుద్ధతంత్ర దృష్ట్యా ఎంత మాత్రం వాంఛనీయంగాని, ఆచరణ యోగ్యంగాని కాబోదు.

"యుద్ధ ప్రమాదాలను పూర్తిగా తొలగించగల విధంగా ముందుగా రాజకీయంగాను, సైనికంగాను తగు పునాదులు వేయబడితే తప్ప, మధ్య యూరప్‌లో అణ్వస్త్రాలు నిల్పబడరాదంటూ ఒడంబడికలు చేసుకోవడం వల్ల మన యుద్ధ తంత్రం దెబ్బతినడమే కాక, కడకు మనకు రక్షణ లేకుండా పోగలదు కూడా."

అణ్వస్త్రాలతో సన్నద్ధం చేయబడిన సేనలపై అట్లాంటిక్ వ్యవస్థగాని దాని సమష్టి సర్వ సైన్యాధ్యక్షుడుగాని వహించగల కంట్రోల్‌ను గురించి ప్రశ్నించగా, తుది కంట్రోల్ అట్లాంటిక్ వ్యవస్థ కౌన్సిల్ చేతులలో వుండగలదని జనరల్ నార్‌స్టడ్ స్పష్టం చేశాడు.

అయితే, అట్లాంటిక్ వ్యవస్థ రాజ్యాలు తనపట్ల వుంచిన విశ్వాసాన్ని పురస్కరించుకొని కఠినంగా కేంద్రీకృతం చేయబడిన కంట్రోల్ విధానం క్రింద, అణ్వస్త్రాలను వినియోగించే సైనిక దళాలను తన ఆధిపత్యం క్రింద వుంచుకొనగలనని ఆయన వివరించాడు.

ఖండాంతరాలకు రేడియోతరంగ చోదితములై వెళ్లే రాకెట్‌లలో స్వల్పదూరం వెళ్లే తరగతికి చెందినవి, మధ్యతరగతికి చెందినవి రష్యన్‌లకు, అట్లాంటిక్ వ్యవస్థ రాజ్యాలకు కూడా వున్నవంటె సత్యదూరం కాబోదని ఆయన అన్నాడు.

ఖండాంతరాలకు వెళ్లగల మధ్యతరగతి రాకెట్‌ల ప్రయోగానికి పశ్చిమ జర్మనీలో స్థావరాల నిర్మాణాగత్యం కలదా, లేదా? అని ప్రశ్నించగా, రాకెట్ ప్రయోగ స్థావరాలను యూరప్‌లో ఎక్కడెక్కడ స్థాపించాలో ఇంకా ఇదమిత్థంగా ప్లాను చేయబడలేదనీ, అయితే పశ్చిమ జర్మనీతోసహా అట్లాంటిక్ వ్యవస్థలో సభ్యత్వంగల రాజ్యాలన్నికూడా తమ రక్షణకు మొత్తం అట్లాంటిక్ వ్యవస్థ రక్షణకు అవసరమైన చర్యల నన్నింటిని తీసుకొనగలవని తాను నమ్ముతున్నాననీ ఆయన తెలియజేశాడు.

### రాకెట్ స్థావర స్థాపన కార్యక్రమం

ఈ రాకెట్ స్థావర స్థాపన కార్యక్రమం తొలి మెట్టులో యూరప్‌లో బ్రిటన్‌తోసహా వివిధ ప్రాంతాలలో పదిహేనేసి రాకెట్లు వుండే ఆరో, ఏడో స్థావరాలు నెలకొల్పబడవలసి వుంటుందనీ, మరొక ఏడాది లోపల ఖండాంతరాలకు వెళ్లే మధ్య తరగతి "థార్", "జూపిటర్" అనంటి రాకెట్లు అట్లాంటిక్ వ్యవస్థ రక్షణ సన్నాహాలలో భాగంగా ప్రవేశపెట్టబడగలవనీ జనరల్ నార్‌స్టడ్ వివరించాడు.

రేడియో తరంగ చోదితములై ఖండాంతరాలకు వెళ్లే రాకెట్‌లు, రోదసీ అస్త్రాలు నిర్మించబడుతున్న ఈ యుగంలో కూడా పదాతి సేనలను పుష్కలంగా వుంచుకోవలసిన అగత్యం ఎంతైనాకలదని ఆయన స్పష్టంచేశాడు.

ముందు తరంలో శత్రు సైనికస్థావరాలను కనిపెట్టడానికి, శత్రు సేనల సంచలనాన్ని తెలుసుకోడానికి కృత్రిమ ఉపగ్రహాలు గస్తీ చర్యలకై వినియోగించబడే అవకాశంకలదని మరొక ప్రశ్నకు సమాధానంగా ఆయన వివరించాడు.

## బెంగుళూరు కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

ఆగిపోయేట్టు చేశారు. తర్వాత ఆ గుంపు తమ సెక్షన్‌లకు తిరిగిపోయింది. అక్కడవారు పనిచేయకుండా ఊరికేగడిపి, సాయంకాలం 4 గంటలకు ఫ్యాక్టరీనుంచి వెలుపలికి వెళ్లారు.

కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల ఉద్యోగుల ఫెడరేషన్ పిలుపుపై చిక్‌లాల్‌బాగ్‌లో సమావేశం రాదలచిన 2,000 మంది నిషేధాజ్ఞలున్నవని పోలీసులు తెలిపినందున శాంతంగా చెదరిపోయారు.

ముందు జాగ్రతల నిమిత్తం నగరంలోని ప్రధాన కీలక స్థానాలలో పోలీసు కాపలా వుంచబడింది.

### పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ధ్రువీకరణ

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి. ఆర్. మోనప్ప నేటిరాత్రి పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, పోలీసు జీపును చుట్టుముట్టి జీపులోనివారిపై రాళ్లు రువ్విన 4,000 మంది హిందూస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ ఉద్యోగులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారని, ఐదు బారు కాల్పబడ్డాయని, గాయపడిన వారిలో ఒక్కడు తర్వాత ఆస్పత్రిలో మరణించాడని తెలుస్తున్నది. గుంపులు జీపును ధ్వంసం చేయడానికి కూడా ప్రయత్నించారని దానిలో డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ధ్రువరావు నలుగురు సాయుధ పోలీసులు వున్నారని అన్నాడు.

అంతకు ముందు ఒక పోలీసు ఇన్‌స్పెక్టరుకు కూడా రాతిదెబ్బ తగిలిందని అన్నా

ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చింది. రెండవ షిఫ్టు తాలూకు 500 మంది కార్మికులు బైఠాయింపు సమ్మె జరుపుతున్నట్లు తెలుస్తున్నదని అన్నాడు.

### ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఆరోపణ

హిందూస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం తాత్కాలిక కార్యదర్శి డేనియల్ నేటిరాత్రి ఒక ప్రకటనచేస్తూ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటువారు కార్మికులను గొట్టారని ఆరోపించాడు. ప్రభుత్వం వెంటనే నిషేధాజ్ఞలను ఉపసంహరించుకుని, వివాదంలో జోక్యం చేసుకుని, ఉద్యోగులకు, మేనేజ్‌మెంటుకు మధ్య సామరస్య పూర్వకమైన సమాధానానికి ప్రయత్నించాలని కోరాడు. కార్మికులు ప్రశాంతంగా వుండాలని ఆయన కోరాడు.

### బెంగళూరులో నిషేధాజ్ఞలు

బెంగుళూరు నగరంలోను, దానిచుట్టూ-ఐదు మైళ్ల పరిసరాలలోను నేటినుంచి 15 రోజుల వరకు నిషేధాజ్ఞలు విధించబడినట్లు, అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు ప్రకటించారు.

హిందూస్తాన్ ఎయిర్ [illegible] బైఠాయింపు సమ్మె, ఈ ఫ్యాక్టరీలోని రెయిల్ కోచ్ సెక్షన్‌ను లాకౌట్ కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల ఉద్యోగుల సంఘం తలపెట్టిన ప్రదర్శనాలు, సభలు మున్నగువాటి ఫలితంగా ఈ నిషేధాజ్ఞలు విధించబడ్డాయని ప్రకటనలో వివరించబడింది.

### ఫ్యాక్టరీ లాకౌట్ చేయబడినట్లు ప్రకటన

నేడు అర్ధరాత్రి నుంచి హిందూస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ మూసివేయబడినట్లు దాని మేనేజిమెంటువారు ప్రకటించారు.

కార్మికుల దౌర్జన్య వైఖరి దృష్ట్యా రెండు రోజులపాటు ఎంతో సహనంతో వున్నా మేనేజ్‌మెంటు గత్యంతరం లేనందున నేడు, అర్ధరాత్రి నుంచి ఫ్యాక్టరీని లాకౌట్ చేయవలసివచ్చిందని మేనేజ్‌మెంట్ ప్రతినిధి "ఆంధ్రప్రభ" విలేకరితో అన్నాడు.

11 వేల మందికిపైగా కార్మికులు పని చేస్తున్న ప్రభుత్వ నిర్వహణలో వున్న పెద్ద ఫ్యాక్టరీలలో ఒక్కటైన హిందూస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీలో రెయిల్ కోచ్ సెక్షన్‌లోని 800 మంది కార్మికులు బైఠాయింపు సమ్మె చేయడంతో గడచిన శనివారం నుంచి ఈ వివాదం ఏర్పడింది. రెయిల్ కోచ్ సెక్షన్ మూసివేయబడినట్టు మరునాటి రోజే మేనేజ్‌మెంటువారు ప్రకటించారు. కాని, బైఠాయింపు సమ్మె క్రమంగా ఇతర సెక్షన్‌లకు కూడా వ్యాపించి నిన్న మధ్యాహ్ననికి ఫ్యాక్టరీ అంతటా వ్యాపించింది.

## 75 మంది అరెస్టు

బెంగుళూరు, ఫిబ్రవరి 26—బెంగుళూరు నేడు ప్రశాంతంగావుంది. ఉదయం 10-0 గంటలవరకు దుర్ఘటనలేమీ జరుగలేదని పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ మోనప్ప ఆంధ్రప్రభ విలేకరితో అన్నారు. నిన్న రాత్రి జరిగిన దౌర్జన్యాల సందర్భంగా నేడు వుదయంవరకు 75 మంది అరెస్టు చేయబడ్డారని అన్నారు.

నిన్న రాత్రి చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చబడిన ఐదుగురు ఫ్యాక్టరీ ఉద్యోగులలో ఇద్దరు ఫ్యాక్టరీ బస్సు డ్రైవర్లు. వీరికి రాతి దెబ్బలు తగిలాయి. 122 మంది పోలీసులకు రాతిగాయాలు తగిలాయి. ఇన్‌స్పెక్టర్ కృష్ణస్వామి ఒక పోలీసు దవాఖానా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

### చంపావతీ రిజర్వాయరు

హైదరాబాద్, ఫిబ్రవరి 24—నేడు అసెంబ్లీలో శ్రీ ఎరుకు నాయుడు గారు అడిగిన ప్రశ్నకు విద్యా మంత్రి సమాధానం చెబుతూ సాలూరు తాలూకాలో చంపావతి నది రిజర్వాయరు నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక పరిశీలనలు మాత్రమే సమాప్తమైన వన్నారు. దీని కింద 37 లక్షలు 31 వేల రూపాయలు ఖర్చు కాగలవని, సాగుకు రాగల 2973 ఎకరాలలోను 1410 ఎకరాలు మాగాణిగా, 1863 ఎకరాలు మెట్టగా వుండగలవన్నారు.

# ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి స్కీములకు 22 కోట్లు: బడ్జెట్ ప్రసంగం పాఠం

హైదరాబాద్, ఫిబ్రవరి 26— ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి బడ్జెట్టు ప్రసంగం పూర్తి పాఠమిది:—

1958—59 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్టును శాసన సభకు సమర్పించుచున్నాను. బడ్జెట్టును నివేదించుచూ, ప్రసంగించడ మనేది నాకు ఇది ఎనిమిదవసారి. ఇదివరలో సంయుక్త మద్రాసు రాష్ట్ర శాసన సభకు నాలుగుసార్లు బడ్జెట్టును నివేదించాను. కర్నూలులో ఆంధ్రరాష్ట్ర శాసనసభకు రెండుసార్లు సమర్పించాను. మరి యిక్కడ ఆంధ్రప్రదేశ్ శాసన సభలో కూడా ఇది రెండవ సారి. తొలిసారిగా, ఓంప్రథమంగా మద్రాసు శాసన సభకు బడ్జెట్టును నివేదించిన ఆనాటి రోజులు జ్ఞప్తికి వచ్చి నాకు ఎంతో సంతోషంగా ఉన్నది. స్వరాజ్యం సిద్ధించినప్పటి నుంచి అన్ని రంగాల్లో అభివృద్ధి వేగంగా సాగి పోతున్నది. అప్పటి మద్రాసు రాష్ట్రం, దాని నుంచి విడివడిన జిల్లాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నవి. మనము సాధిస్తున్న ఈ విజయములు ఏమంత స్వల్పములు కావు. ముందు ముందు అభ్యుదయ వేగం మరింత హెచ్చుతుందని ఆశించుదాము.

1957వ సంవత్సరం ఎన్నో విధముల ముఖ్యమైన సంవత్సరం. మన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ శత వార్షికోత్సవాన్ని 1957 లో జరుపుకొని యుంటిమి. శతాబ్దము పూర్వము తలాయి ప్రభుత్వముపై విప్లవ ధ్వజ మెత్తిన ఆ సాహస శౌర్యవంతు లందరకు, స్త్రీ పురుషులకు నమోవాకము లర్పించినాము. 1857 నాటి స్వప్నం 1947 లో సత్యమైనది. ఈ స్వరాజ్య [illegible] దశాబ్ది ఉత్సవములను 1957 లో జరుపుకొంటిమి. పదేళ్లలో మనం చేసిన కృషిని, [illegible] ఆశయములను సమీక్ష చేసుకొంటిమి. [illegible] దశాబ్దిలో మరింత వేగముతో పురోగమించవలెనని కృతనిశ్చయుల మైతిమి. మరి [illegible] జాతీయ ఉత్సవముల తో పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రథమ వార్షికోత్సవమును జరుపుకొంటిమి. రాష్ట్ర పునర్నిర్మాణము, సమీకరణ వలన ఆదిలో కలిగిన సమస్యలు చాలావరకు పరిష్కారమైనందుకు సంతృప్తి చెందితిమి.

ఈ విధముగా రాజకీయ స్వాతంత్ర్యం కోసం, ఆర్థిక విముక్తి కోసం మన దేశము సాగించిన అద్వితీయ మహోద్యమ చరిత్రలో 1957 వ సంవత్సరం చాల ముఖ్యమైన ఘట్టము.

[illegible] అటు విశ్వరంగమున కూడా ఈ సంవత్సరము విశిష్టమైనది. ఈ సంవత్సరములోనే తొలి సారిగా మానవుడు కృత్రిమ చంద్రుని సృష్టించి, ప్రకృతి సృష్టికి ప్రతిసృష్టి చేసి, గగన మార్గమున వదిలినాడు. భూమిమీది మరుగుజ్జు మానవుడు దేవతలు సంచరిస్తారని చెప్పే ఆకాశ సీమలలో అడుగు పెట్ట నున్నాడు. ప్రకృతి రహస్యములను వశవేములను విజ్ఞాన శాస్త్రము బహిర్గతం చేయుచున్నది. ఇదివరకు అగమ్య గోచరముగ వున్న విషయములు కొన్నియో ఇప్పుడు కరుగుచున్నవి. జ్ఞానమునకు, వివేకమునకు పేరుపొందిన భారతదేశము ఈ [illegible] రంగమున కూడ తన విశిష్టతను [illegible] కాలములో నిరూపించుకొనగలదని ఆశిస్తున్నాను.

## మిగులు బడ్జెటు

గడచిన మార్గశిర నుంచి మరల నేటివరకు తిరిగి వచ్చాను. గత సంవత్సరం బడ్జెట్టు ప్రసంగము చేసినప్పుడు, ఆనాడు నే గీసిన చిత్రపటం, మన పరిస్థితులకు సంబంధించినంతవరకు, అంత ఆశాజనకంగా లేదు. అప్పట్లో ముందెక్కువగా చీకటే ముట్టుకొన్నది. వెలుగు తగల లేదు. కాని, ఇప్పుడు ఈసారి ఆ చీకటి మబ్బు తొలగిపోయినది. నా కెక్కువ ఉత్సాహముగా ఉన్నది. మిగులు బడ్జెట్టును సమర్పించడ మనేది సంతోషము గాదా మరి. అందులోను, ఆంధ్ర రాష్ట్రం అవతరించి నప్పటి నుంచి మనది తరుగు బడ్జెటులనుభవించాము. తొలిసారిగా, ఈసంవత్సరమే మిగులు బడ్జెటును ప్రకటించే నా ఆశా స్ఫురిత ప్రసంగాన్ని వింటున్నారు. ముఖారిలోంచి ఆనంద భైరవిలోకి వస్తున్నాను.

మొత్తంమీద పన్నుల విషయంలో మన కృషి బాగానే ఉన్నది. మనం ఇబ్బందులలోంచి బైట పడడానికి కొంతవరకు ఆర్థిక విచారణ సంఘపు (ఫైనాన్స్ కమిషన్) సిఫార్సులు కూడా సహాయ పడినవి. కాని, మన లావాదేవీల (వేస్ అండ్ మీన్స్) వ్యవహారం మాత్రం ఇంకా కుదుట పడ లేదు.

ఋణాల ద్వారా గాని, లేక పొదుపు ఉద్యమం ద్వారా గాని చెప్పుకో దగినంత మొత్తాలను మనం సేకరించగలిగితే చాలు. మనకు ఇక ఆందోళన అనేది వుండదు. ఇతే, మన ప్రణాళిక చివరి రెండు సంవత్సరాల్లో మళ్లీ మనకు కొన్ని ఇబ్బందులు ఏర్పడవచ్చును. కాబట్టి మన ఈ తాత్కాలిక మిగులు బడ్జెట్టుతో తృప్తిచెంది అజాగరూకతతో వుండవలదని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. సమీప భవిష్యత్తులోని మన అవసరాలకు తగిన సర్దుబాట్లను సమకూర్చుకొనేందుకు గాను అప్రమత్తంగా, వేకువగా వుండమని విజ్ఞప్తి చేస్తున్నాను. మన ఇబ్బందులను అర్థం చేసుకొని రాజ్యాంగపు 275 (1) వ సూత్రం క్రింద ఈ ఐదేళ్ల కాలంలో ఏడాదికి రు. 4 కోట్లను సహాయ గ్రాంటుగా మన కివ్వ వలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసినందుకు గాను ఆర్థిక విచారణ సంఘపు (ఫైనాన్స్ కమిషన్) అధ్యక్షుడు శ్రీ కె. సంతానాన్ని, ఆయన సహచరులను అభినందిస్తున్నాను.

కార్పొరేషన్ పన్ను, ఆదాయపు పన్నుపై సర్‌చార్జీ వీటిని మినహాయించగా వుండే ఆదాయపు పన్ను మొత్తంలో, పంపకాలు చేయదగిన మొత్తంలో మన రాష్ట్రపు వాటా 100 కి 55 పాళ్ల నుంచి 60 పాళ్లకు పెంచబడింది. రాష్ట్రాలకు కేటాయించవలసిన మొత్తంలో ఆంధ్రప్రదేశ్ వాటా పూర్వంలో 8.01 శాతం ఉంటే యిప్పుడు 8.12 శాతం నిర్ణయించబడింది. ఎక్సైజ్ డ్యూటీల సంపర్కంలో రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర ప్రభుత్వం పంచుకోవలసిన విషయాల పట్టి ఇంకెక్కువగా విస్తరించబడింది. ఇప్పుడు పొగాకు, నిప్పు పెట్టెలు, పంచదార, తేయాకు, కాఫీ, కాగితం, ముఖ్యం గాని దుంపనూనెలు ఈ పట్టీలో చేర్చబడినవి కాని, వనస్పతిలో రాష్ట్రపు వాటా 40 నుంచి 25 శాతమునకు తగ్గించబడింది. పూర్వములో 8.9 శాతమునకు బదులు యిప్పుడు ఆంధ్రప్రదేశ్ వాటా 9.38 శాతముగా వుంటుంది.

వరదలు, క్షామాలు లాంటి ప్రకృతి ప్రమాదముల సందర్భములలో అనుకోకుండా చేయవలసి వచ్చే ఖర్చు నిమిత్తమై ఏర్పాటు చేయుటకై నిధిని ప్రతి సంవత్సరమూ ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ కొంత మొత్తాన్ని కేటాయించవలె కూడా పైన చెప్పిన సంఘం సూచించినది. ఆంధ్రప్రదేశ్ ఏడాదికి ఈ విధంగా రు. 75 లక్షల మొత్తాన్ని కేటాయించవలసి వుంటే.

ఎస్టేట్ డ్యూటీ పంపకాల విషయమై, వాటి పంపకానికి ఈ సంఘం నిర్దిష్టమైన సూత్రాలను నిర్వచించింది.

(1) ప్రతి రాష్ట్రంలో ఉన్న స్థిరాస్తి మొత్తపు విలువను ఆధారం చేసుకోవటం.

(2) స్థిరాస్తి కాని వాటికి సంబంధించిన మొత్తాల విషయంలో జనాభాను ప్రాతిపదికగా ఎంచటం.

రైల్వే రుసుములపై పన్ను, పాత అమ్మకపు పన్ను స్థానే మిల్లు బట్టలపై, పంచదారపై, పొగాకుపై విధించిన అదనపు యూనియన్ ఎక్సైజ్ డ్యూటీలు—వీటిమీద వచ్చే మొత్తాలను రాష్ట్రాల మధ్య ఏ సూత్రాల ననుసరించి పంచవలసింది కూడా పై సంఘం నిర్దేశించింది. ఐతే, ఈ అదనపు ఎక్సైజ్ డ్యూటీల ద్వారా వచ్చే ఆదాయం అమ్మకపు పన్ను రద్దు కావటం వల్ల వచ్చే నష్టాన్ని భర్తీ చేయటానికి వినియోగించ బడుతుంది.

రెండవ ఆర్థిక విచారణ సంఘపు సిఫార్సుల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు కలిగే మొత్తం అభివృద్ధి ఈ విధంగా వుంటుంది:—

| | 1957—58 బడ్జెట్టు | సవరింపు | 1958—59 బడ్జెట్టు |
|---|---|---|---|
| | | తర్వాత | |
| | రూ. కోట్లు, | రూ. కోట్లు, | రూ. కోట్లు |
| 1. ఆదాయపు పన్నులో వాటా | 4.88 | 5.95 | 6.25 |
| 2. యూనియన్ ఎక్సైజు డ్యూటీలలో వాటా | 1.71 | 2.69 | 2.76 |
| 3. సహాయ గ్రాంటు | 0.24 | 4.00 | 4.00 |
| 4. రైల్వే రుసుములపై పన్ను | ... | 0.46 కోట్లు, | 0.87 కోట్లు. |
| మొత్తం | 6.83 | 13.10 | 13.88 |

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వ మిచ్చే ఋణాలను తిరిగి తీర్చుకునే గడువు గురించి, వాటిపై వడ్డీ రేటు గురించి, ఏర్పాట్లను సులభం చేయడానికి, వడ్డీ బాకీ విషయమై రాష్ట్రాలకు ఆర్థిక సౌకర్యం కలిగించడానికి, రెండవ ఆర్థిక విచారణ సంఘం ఈ విధంగా సిఫార్సు చేసింది. కలసివచ్చిన వారి పునరావాసానికని ఇచ్చిన ఋణాలు, వడ్డీ లేని ఋణాలు కాకుండా 15—8—1947 నుంచి 31—3—1956 వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల కిచ్చిన అన్ని ఋణాలు (31—3—1957 నాటికి వున్న) మొత్తాలను నాలుగు ఋణాలుగా ఏర్పాటు చేయవలెనని, వీటిని 2½, 3 శాతముల వడ్డీ రేట్లతో 15, 30 సంవత్సరాల తర్వాత తీర్చుకోవచ్చును.

కేంద్ర ప్రభుత్వ ఋణాల స్థిరీకరణకు సంబంధించిన పై ఏర్పాట్లతో సహా ఆర్థిక విచారణ సంఘ సిఫార్సుల నన్నిటినీ అంగీకరించడానికి నిశ్చయించుకొన్నట్లు మొదట్లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కాని, తర్వాత ప్రత్యేకంగా ఈ ఏర్పాట్ల సిఫార్సు మాత్రం ఇంకా పరిశీలనలో వున్నదని, ఈ ప్రశ్నను గురించి తుది నిర్ణయానికి వచ్చేదాకా, పాత ఏర్పాట్లే అమలులో వుంటాయని తెలియ చేసింది. ఇందుమూలంగా, వడ్డీ రేట్ల విషయమై అసలు మొత్తం చెల్లింపు విషయమై సిద్ధించే తగ్గింపులను 1957—58 సవరింపు అంచనాలలో గాని, 1958—58 బడ్జెట్టు అంచనాలలో గాని, లెక్కలోకి తీసుకొనలేదు. ఈ పునరాలోచన జరిగాక అయినా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల కనుకూలంగా నిర్ణయిస్తుం దని ఆశిద్దాం.

ఆర్థిక విచారణ సంఘ సిఫార్సులు మొత్తం మీద మనకు చాలావరకు తోడ్పడినవి.

కాని దురదృష్టవశాత్తు, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లోని మెట్ట భూముల్లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు. సరియైన వానలు లేకపోవటం మూలంగా పైరులు దెబ్బతిన్నవి. శిస్తు మినహాయింపులు చేయడానికి, అవసరమైన సందర్భాలలో తక్కావి, శిస్తు బకాయీల వసూళ్లను వాయిదా వేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. వంట చెరువుల మరమ్మతుల ద్వారా కొంత సహాయాన్ని సమకూరుస్తున్నాము కూడా.

తెలంగాణా ప్రాంతీయ సంఘం:—త్వరలో తెలంగాణా ప్రాంతీయ సంఘం ఏర్పాటు కానున్నది. శాసనాలు, పరిపాలనకు సంబంధించిన ఉత్తర్వులు తెలంగాణా జిల్లాలకు ప్రతికూలంగా వుండకుండా ఈ సంఘం చూసుకోవచ్చు. తెలంగాణా ప్రజల న్యాయబద్ధమైన ప్రయోజనాలకు రక్షణ చేకూర్చుకోటమే గాక, ఈ సంఘం రెండు ప్రాంతాల హృదయ ఐక్యతకు పాటు పడాలి.

లెజిస్లేటివ్ కౌన్సిల్:—ఆంధ్రప్రదేశ్‌లో 90 మంది సభ్యులతో లెజిస్లేటివ్ కౌన్సిల్ త్వరలో ఏర్పాటు కానున్నది. ఎన్నికలన్నీ జరిగి, 1958 జూలై 1 వ తేదీన కౌన్సిల్ ఏర్పడ గలదని అనుకుంటున్నాము.

## 1956-57 నికరపు లెక్కలు

రివిన్యూ ఖర్చు:—1956—57 సంవత్సరపు ఆంధ్రరాష్ట్రపు బడ్జెటులో రివిన్యూ రాబడి పద్దు క్రింద రు. 23.71 కోట్లు అని, రివిన్యూ ఖర్చు క్రింద రు. 26.95 కోట్లు అని అంచనా వేయబడింది. అంటే రివిన్యూ తరుగు రు. 3.24 కోట్లు అన్న మాట. పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణా రాబడి ఖర్చు పద్దులు 1956 నవంబరు 1 వ తేదీనుండి ఆంధ్రరాష్ట్ర [illegible] జతపరచబడినవి. ఇందు మూలంగా 1957 మార్చి మాసాంతానికి ఆంధ్రప్రదేశ్ పద్దులు క్రింది విధంగా వున్నవి:—

(అ) ఆంధ్రరాష్ట్రపు పూర్తి 12 నెలల రివిన్యూ, ఖర్చు,

(ఆ) తెలంగాణా ప్రాంతపు 5 నెల (అంటే 1956 నవంబరు 1 నుంచి 1957 మార్చి 31 వరకు) రివిన్యూ, ఖర్చు.

ఈ లెక్కలబట్టి మొత్తం రివిన్యూ కింద రు. 38.44 కోట్లు, రివిన్యూ ఖర్చు రు. 38.01 కోట్లు అని తెలుస్తుంది. అనగా 1956—57 సంవత్సరానికి రు. 43 లక్షల రివిన్యూ మిగులు వుందన్న మాట.

పెట్టుబడి పద్దు (కింద ఖర్చు):—1956—57) ఆంధ్ర ప్రాంతాలకు 12 నెలలు, తెలంగాణా ప్రాంతానికి 5 నెలలు) లో జరిగిన మొత్తం పెట్టుబడి ఖర్చు రు. 21.24 కోట్లు.

పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో 1956—57 సంవత్సరపు మొదటి ఏడు మాసాలకు రివిన్యూ రు. 13.04 కోట్లు అని, ఖర్చు రు. 16.62 కోట్లు అని ఇటీవల సమాచారం వలన తెలిసింది. అంటే రివిన్యూ తరుగు రు. 3.58 కోట్లు. 1956 ఏప్రిల్ 1 నుంచి అక్టోబరు 31 వరకు పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన పెట్టుబడి ఖర్చు రు. 3.17 కోట్లు. ఈ అంకెల్లో, సుమారు 100 కి 60 పాళ్లు తెలంగాణాకు సంబంధించినట్లు ఎంచుకొనవచ్చును.

ప్రభుత్వ ఋణం:—1957 మార్చి నెలాఖరుకు పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణా వాటాతో సహా ఆంధ్రప్రదేశ్ మొత్తపు ప్రభుత్వ ఋణం రు. 129.11 కోట్లు — రిజర్వు బ్యాంకు నుంచి తీసుకొన్న తాత్కాలికపు అడ్వాన్సులు కాకుండా.

ఋణం, డిపాజిట్లు వగైరా వ్యవహారాలు:—1956—57 లో ఋణం, డిపాజిట్లు వగైరా వ్యవహారముల నికర ఫలితం రు. 18.94 కోట్లు.

రొక్కపు నిల్వలు:—1957 మార్చి ఆఖరుకు ఉన్న రొక్కపు నిల్వల మొత్తం రు. 16 లక్షలు. అయితే ఇందుకు రిజర్వు బ్యాంకునుంచి తెచ్చుకున్న 'ఓవర్ డ్రాఫ్ట్' రు. 3.71 కోట్లు ఉన్నది. కాబట్టి నిజానికి రొక్కపు నిల్వ మొత్తం రు. 3.55 కోట్లు తరుగు అన్న మాట.

## 1957-58 సవరింపు అంచనాలు

రివిన్యూ రాబడి:—1957—58 బడ్జెట్ అంచనాలలో మొత్తం రివిన్యూ రు. 53.14 కోట్లు ఉంటుందని లెక్కించబడింది. ఇందులో రివిన్యూ పద్దు క్రింద తను వంతు ప్రణాళిక ఖర్చుకుగాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లు రు. 5.19 కోట్లు అని, మిగతా రు. 47.95 కోట్లు రాష్ట్రపు మామూలు రివిన్యూ అని అంచనా వేయబడింది. సవరింపబడిన అంచనాల ప్రకారం రివిన్యూ రాబడి రు. 61.08 కోట్లు అని తేలింది. ఇందులో మామూలు రాబడి రు. 57.51 కోట్లు. ప్రణాళికా కార్యక్రమాలకుగాను కేంద్రప్రభుత్వపు గ్రాంట్లు రు. 3.57 కోట్లు.

1957—58 మామూలు రాబడి క్రింద రు. 9.56 కోట్లు పెరుగుదలకు కారణం రెండవ ఆర్థిక విచారణ సంఘపు తీర్పు ఫలితంగా కలిసివచ్చిన కేటాయింపులు. క్రొత్తగా వేసిన పన్నుల మూలంగా కూడా రాబడి కొంత పెరిగింది. అయితే ఆటున్నవు కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లలో రు. 1.62 కోట్లు తగ్గింపు జరిగింది. దీనికి కారణం 1957—58 లో ప్రణాళికా కార్యక్రమాలపై రివిన్యూ ఖర్చు పొంతం జరుగక పోవటం.

రివిన్యూ ఖర్చు:—1957—58 లో మొత్తం రివిన్యూ ఖర్చు రు. 58.62 కోట్లు వుండగలదని అంచనా వేయబడింది. సవరింపబడిన అంచనాల ప్రకారం ఈ మొత్తం రు. 57.96 కోట్లు అని తేలింది.

వివరాలు:—

| | 1957—58 బడ్జెటు | 1957—58 సవరించిన అంచనా |
|---|---|---|
| | రూ కోట్లు | రూ కోట్లు |
| మామూలు ఖర్చు | 48.69 | 50.05 |
| ప్రణాళిక ఖర్చు | 9.93 | 7.91 |
| | 58.62 | 57.66 |

మామూలు ఖర్చులో రు. 1.36 కోట్లు పెరుగుదల ఉంటే ప్రణాళిక ఖర్చు క్రింద రు. 2.02 కోట్ల తరుగుదల వున్నది. మామూలు ఖర్చు క్రింద పెరుగుదల క్రింది విధంగా ఉన్నది:

| అంశం | పెరుగుదల రు. లక్షలు |
|---|---|
| వడ్డీ | 16 |
| విద్య | 7 |
| వైద్యం | 16 |
| పరిశ్రమ... | 7 |
| ఆప్, ఖనీ | 21 |
| సివిల్ నిర్మాణాలు | 27 |
| క్షామపీడితులకు సహాయం | 76 |
| కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం | 34 |

పెరుగుదల ఇలా వుంటే కొంత తరుగుదల కూడా ఉన్నది. ఆ వివరాలు:—

| అంశం | తరుగుదల రు. లక్షలు |
|---|---|
| మూల నిధికి (సింకింగ్ ఫండు)కి ఇవ్వవలసిన పద్దు క్రింద | 58 |
| ఇతర పద్దుల క్రింద | 10 |

క్షామ పీడితుల సహాయం క్రింద కనబడే పెద్ద కేటాయింపు క్షామ నివారణ నిధికి ఇచ్చే వాటాను తెలియజేస్తుంది. కరువు, కాటకం, అనావృష్టి, వరదలు వగైరా ప్రకృతి ప్రమాదాల సందర్భంలో సహాయ కార్యక్రమాల నిమిత్తం గత దశాబ్దిలో రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ఖర్చును, ఈ అనుకోని అవసరాల మూలంగా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితుల్లో కలిగిన ఇబ్బందులను పరిశీలించి రెండవ ఆర్థిక విచారణ సంఘం, అట్టి అనుకోని ప్రమాదాల నిమిత్తమై రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మొత్తాలను ఏర్పరచుకోవాలనే ఉద్దేశ్యంతో, వివిధ రాష్ట్రాలకుగాను సిఫార్సు చేసిన సహాయ గ్రాంట్ల మొత్తాల నుంచి ఇందు నిమిత్తమై కొంత వినియోగించు కొనటానికి అంగీకరించింది. ఆంధ్రప్రదేశ్ ప్రతి ఏటా ఇందు నిమిత్తమై రు. 75 లక్షలను ప్రత్యేకించాలని, తేలిగ్గా విక్రయ మయ్యే ప్రభుత్వ సెక్యూరిటీల రూపంలో ఈ మొత్తాన్ని వినియోగించాలని సిఫార్సు చేసింది. ఈ సూచన అంగీకరించబడింది. అందు కనుగుణంగా 1957—58 సవరింపబడిన అంచనాల్లోనూ, 1958—59 బడ్జెటు అంచనాల్లోనూ తగిన కేటాయింపులు చేయబడినాయి.

మహబూబ్‌నగర్, శ్రీకాకుళం, అనంతపురం, నెల్లూరు, కర్నూలు, గుంటూరు ప్రాంతాల్లోని కొన్ని భాగాల్లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నందున, ఆయా గ్రామాల్లో, ఈ ఏడాది శిస్తు వసూలును బకాయీల వసూళ్లను, అలాగే తక్కావి అప్పుల వసూళ్లను ఒక ఏడాది దాకా వాయిదా వేస్తూ ప్రభుత్వం ఇటీవలనే ఉత్తర్వులు జారీచేసింది. ఇలా వాయిదా వేయటమే గాక, ఈ క్రింది జిల్లాల్లో చిన్న నీటి పారుదల పనుల క్రింద అదనంగా రు. 10.20 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడానికి నిశ్చయించింది.

| జిల్లా | రు. లక్షలు. | |
|---|---|---|
| శ్రీకాకుళం | 7.00 | (ఇందులో ఈ ఏడాది రు. 5 లక్షలు, పై ఏడాది రు. 2 లక్షలు ఖర్చు పెట్టబడుతవి.) |
| నెల్లూరు | 2.00 | |
| కడప | 1.00 | |
| కర్నూలు | 0.20 | |

అలంపూర్, గద్వాల తాలూకాలలో దెబ్బతిన్న గ్రామాలకు తక్కావి అప్పుల క్రింద రు. 2.15 లక్షల అదనపు కేటాయింపు మంజూరు చేయబడింది. అలాగే అలంపూరు తాలూకాలో 8 గ్రామాలకు తక్కావి పద్ధతి క్రింద పశుగ్రాసాన్ని కొని, పంపకం చేయడానికిగాను రు. 16,000 మొత్తం మంజూరు చేయబడింది. ఇతర ప్రాంతాల కలెక్టర్ల నుంచి ఇంకా నివేదికలు రావాలి. ఈ పై మొత్తాలు క్షామ నివారణ నిధి నుంచి ఖర్చు చేయబడుతాయి. మూల నిధి (సింకింగ్ ఫండ్) క్రింద జరిగిన రు. 58 లక్షల తగ్గింపు గురించి—రాష్ట్రాల పునర్నిర్మాణ చట్ట నిబంధనల ప్రకారం పూర్వ హైదరాబాద్ ప్రభుత్వం ప్రజలనుంచి సేకరించిన [illegible] ఋణాల బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించింది. కాబట్టి, ఈ ఋణాలను తీర్చడానికిగాను ఒక మూల నిధిని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదు. ఈ నిమిత్తమై 1957—58 బడ్జెట్టు అంచనాలలో వేసిన రు. 58 లక్షల కేటాయింపును 1957—58 సవరింపబడిన అంచనాల నుంచి, అలాగే 1958—59 బడ్జెటు అంచనాల నుంచి మినహాయించడమైనది.

రివిన్యూ మిగులు:—రాబడిలో అభివృద్ధి, ఖర్చులో తగ్గింపుల ఫలితంగా 1957—58వ సంవత్సరం అనుకున్న రు. 5.48 కోట్ల తరుగుదలకు బదులు రు. 3.12 కోట్ల రివిన్యూ మిగులుతో ముగియబోతుందని అనుకుంటున్నాను.

పెట్టుబడి వినియోగం:—1957—58 బడ్జెట్టు అంచనాల్లో మొత్తం పెట్టుబడి వినియోగం క్రింద రు. 25.04 కోట్లు కేటాయించబడినవి. సవరింపబడిన అంచనాల బట్టి ఈ మొత్తం రు. 24.75 కోట్లు అని తేలింది.

వివరాలు:—

| | 1957—58 బడ్జెటు | 1957—58 సవరింపు |
|---|---|---|
| | రూ. కోట్లు, | |
| ప్రణాళిక క్రింద వినియోగం | 21.93 | 21.40 |
| ప్రణాళిక క్రింద కాకుండా మిగతా వినియోగం | 3.11 | 3.35 |
| మొత్తం | 25.04 | 24.75 |

ప్రభుత్వ ఋణం:—ప్రభుత్వ ఋణం 1958 మార్చి నెలాఖరుకు రు. 144.46 కోట్లకు పెరగవచ్చును.

ఋణం, డిపాజిట్లు వగైరా వ్యవహారాలు:—1957—58 సంవత్సరము ఋణం, డిపాజిట్లు వగైరా వ్యవహారాలబట్టి నికరాదాయం రు. 10.30 కోట్లు ఉండవచ్చును.

రొక్కపు నిల్వ:—పై వ్యవహారాల ఫలితంగా 1957—58 సంవత్సరాంతానికి రొక్కపు నిల్వ తరుగు రు. 11.17 కోట్లు వుండవచ్చును.

## 1958-59 బడ్జెటు అంచనాలు

రివిన్యూ, ఖర్చు:—1958—59 బడ్జెట్ అంచనాల ప్రకారం రివిన్యూ రు. 63.66 కోట్లు, ఖర్చు రు. 62.87 కోట్లు అని లెక్కించబడింది. 1957—58 సవరింపు అంచనాల ప్రకారం ఈ అంకెలు వరుసగా రు. 61.08 కోట్లు, 57.96 కోట్లు. కాబట్టి 1957—58 సవరింపు అంచనాలలో ని రు. 3.12 కోట్లు రివిన్యూ మిగులు స్థానే 1958—59 లో రివిన్యూ మిగులు రు. 79 లక్షలుంటుందని అంచనా వేయబడింది.

రివిన్యూలోని రు. 2.58 కోట్లు పెరుగుదల ఈ క్రింది పద్దుల క్రింద జరిగిన హెచ్చు తగ్గుల మూలంగా కలిగింది. వివరాలు ఇవి:—

| | రు. లక్షలు. |
|---|---|
| 1. బట్ట, పొగాకు, పంచదారలపై అమ్మకం పన్ను బదులు అదనంగా వేసిన యూనియన్ ఎక్సైజు డ్యూటీలు | 202 |
| 2. ఆదాయపు పన్ను | 32 |
| 3. రైల్వే రుసుములపై పన్ను | 41 |
| 4. భూమి శిస్తు | 76 |
| 5. స్టేట్ ఎక్సైజు డ్యూటీలు | 41 |
| 6. అడవులు | 17 |
| 7. మోటారు బండ్లపై పన్ను | 19 |
| 8. డ్యూటీలపై ఇతర పన్నులు | (—) 131 |
| 9. వ్యవసాయం | 34 |
| 10. విద్యుచ్ఛక్తి పథకాల ద్వారా వసూళ్లు | (—) 33 |
| 11. రోడ్డు రవాణాల పథకాల ద్వారా వసూళ్లు | (—) 10 |
| 12. కమ్యూనిటీ ప్రాజెక్టులు వగైరా | (—) 21 |
| 13. ఇతర పద్దులు | (—) 9 |
| మొత్తం | 258 |

1957—58 సంవత్సరపు సవరింపు అంచనాలతో పోలిస్తే 1958—59 లో రివిన్యూ ఖర్చు రు. 4.91 కోట్లు పెరిగింది వివరాలివి:—

| | 1957 58 సవరింపు అంచనా | 1958—59 బడ్జెట్ అంచనా | రూ. కోట్లు. పెరుగుదల |
|---|---|---|---|
| ప్రణాళిక | 7.91 | 9.30 | 1.39 |
| మిగతా పద్దులు | 50.05 | 53.57 | 3.52 |
| మొత్తం | 57.96 | 62.87 | 4.91 |

ప్రణాళిక కార్యక్రమాలకై చేసిన కేటాయింపుల గురించి తర్వాత వివరిస్తాను. ప్రణాళిక క్రిందకు రాని అంశాల విషయమై జరిగిన రు. 3.52 కోట్ల పెరుగుదల- క్రింది పద్దుల క్రింద జరిగిన మార్పుల వలన కలిగింది:

| | రు. లక్షలు. |
|---|---|
| 1. భూమి శిస్తు | 22 |
| 2. అడవులు | 9 |
| 3. వడ్డీ | 65 |
| 4. పోలీసు | 16 |
| 5. విద్య | 64 |
| 6. వైద్యం, ఆరోగ్యం | 63 |
| 7. సివిలు నిర్మాణాలు | 77 |
| 8. ఆప్, ఖనీ, మిగతా పద్దులు | 36 |
| మొత్తం | 352 |

1958—59 బడ్జెట్టు పైన ఆర్థిక కార్యదర్శి నివేదించిన వివరణ పత్రం (మెమోరాండం)లో ఈ మార్పులన్నీ విశదం చేయబడినవి. ప్రణాళిక క్రిందకు రాని రెండవ భాగపు స్కీముల క్రింద కేటాయింపు రూ. 21.37 లక్షలకు మాత్రమే పరిమితం చేయబడింది.

పెట్టుబడి వినియోగం:—పై ఏడాది బడ్జెట్టులో పెట్టుబడి ఖర్చు క్రింద రూ. 21.29 కోట్ల రూపాయల మొత్తం కేటాయించబడింది. వివరాలు:—

| | రూ. లక్షలు |
|---|---|
| జమీందారీల రద్దు మూలంగా భూస్వాములకు ఇవ్వవలసిన నష్టపరిహారం | 18.75 |
| నీటి పారుదల స్కీములు | 429.16 |
| ప్రజారోగ్యాభివృద్ధి | 27.20 |
| వ్యవసాయాభివృద్ధి, పరిశోధన | 49.35 |
| పారిశ్రామికాభివృద్ధి | 87.80 |
| బహుళార్థసాధక నదీలోయ స్కీములు | 715.00 |
| సివిల్ నిర్మాణాలు | 365.71 |
| విద్యుచ్ఛక్తి స్కీములు | 356.70 |
| రివిన్యూ పద్దుల క్రిందకురాని ఇతర స్టేటు పనులు | 60.13 |
| పింఛనుల మార్పిడి (కమ్యూటేషన్) విలువ | 9.43 |
| ఆప్, ఖనీ, మిగతా పద్దులు | 9.53 |
| మొత్తం | 2128.76 |

ఈ క్రింది ముఖ్యమైన నీటి పారుదల, విద్యుచ్ఛక్తి స్కీముల క్రింద 1958—59 బడ్జెట్టు కేటాయింపు వివరాలు:—

| నీటిపారుదల స్కీములు: | రూ. లక్షలు. |
|---|---|
| 1. నాగార్జునసాగర్ | 700.00 |
| 2. రాజోలిబండ | 36.06 |
| 3. కృష్ణా బరాజ్ | 23.07 |
| 4. భైరవాని తిప్ప | 28.67 |
| 5. తుంగభద్ర దిగువ కాల్వ | 55.70 |
| 6. తుంగభద్ర ఎగువ కాల్వ | 40.00 |
| 7. కర్నూలు—కడప కాల్వ | 26.03 |
| విద్యుచ్ఛక్తి స్కీములు: | |
| 8. మాచ్‌ఖండ్ | 173.94 |
| 9. తుంగభద్ర | 81.64 |
| 10. తెలంగాణా స్కీములు | 55.12 |

ఋణాలు, అడ్వాన్సులు: 1958—59 బడ్జెట్టు అంచనాలలో ఈ క్రింది ముఖ్య ఋణాలకు, అడ్వాన్సులకు చేయబడిన కేటాయింపుల వివరాలు.

| | రు. లక్షలు. |
|---|---|
| 1. మంచినీటి సప్లై, మురుగు పారుదల, రోడ్లు వగైరా పనులకు పురపాలక సంఘాలకు ఋణాలు | 119.79 |
| 2. వ్యవసాయదారులకు అడ్వాన్సులు: | |
| (అ) అమోనియం సల్ఫేటు సప్లైకు స్వల్ప గడువు అప్పులు | 160.65 |
| (ఆ) విత్తనాల పెంపకం, పంపకం | 23.51 |
| (ఇ) ఇతర తక్కావి అడ్వాన్సులు | 31.12 |
| (ఈ) వ్యవసాయ ఋణాల చట్టం క్రింద ఋణాలు | 47.00 |
| 3. చిన్న పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు అడ్వాన్సులు | 14.60 |
| 4. కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ సేవా పథకాల క్రింద ఋణాలు | 72.92 |
| 5. పారిశ్రామిక, తక్కువ ఆదాయ వర్గాల గృహ నిర్మాణ పథకాలకు ఋణాలు | 68.35 |
| 6. సహకార భూమి తనఖా బ్యాంకులకు స్వల్ప గడువు ఋణాలు | 42.00 |
| 7. సహకార విక్రయాభివృద్ధి పథకం కింద సహకార సంఘాలకు ఋణాలు | 22.45 |
| 8. ఇతర చిన్న పథకాలకు ఋణాలు | 89.26 |
| మొత్తం | 691.65 |

ప్రభుత్వ ఋణం:—1958—59 బడ్జెటు అంచనాల్లో, కేంద్ర ఋణ సహాయం రూ. 17.83 కోట్లు ఉంటుందని, పొదుపు ఉద్యమం ద్వారా, బహిరంగ మార్కెట్టు ఋణం ద్వారా మరొక రు. 6 కోట్ల మొత్తం లభించగలదని లెక్కించబడింది.

చెల్లింపు వైపున కేంద్ర ప్రభుత్వం వద్ద నుంచి వివిధ ఉద్దేశాలకై తీసుకున్న ఋణాలను తీర్చడానికి గాను రు. 6.22 కోట్లు కేటాయించబడినవి. ముఖ్యమైన అంశాలు:

| | రూ. లక్షలు. |
|---|---|
| 1. రసాయనపు ఎరువుల కొనుగోలుకై స్వల్పగడువు ఋణాలు | 60.00 |
| 2. దరిమిలాదారీ చెల్లింపువగు ఋణాల అసలు మొత్తపు దరిమిలాదారీ చెల్లింపు | 423.10 |
| 3. మద్రాసు ప్రభుత్వ ఋణంలో ఈ ప్రభుత్వపు వాటా | 38.86 |
| మొత్తం | 521.96 |

## ప్రణాళిక కింది వినియోగం

ఆంధ్రప్రదేశ్ రెండవ పంచవర్ష ప్రణాళికపై మొత్తం రు. 175 కోట్లు ఖర్చవుతుంది. ప్రణాళిక మొదటి సంవత్సరంలో, అనగా 1956—57 లో రు. 29.78 కోట్ల కేటాయింపుకు, నికర ఖర్చు రు. 24.96 కోట్లు అయింది. 1957—58 సంవత్సరానికి రు. 35.2 కోట్లు కేటాయించబడింది. ఇప్పటికి జరిగిన పనిబట్టి చూస్తే నికర ఖర్చు రు. 31 లేదా రు. 32 కోట్లను దాటుతుందని అనిపించదు.

1958—59 సంవత్సరానికి ప్రణాళికా సంఘం ఆమోదించిన ఖర్చు రు. 30.02 కోట్లు. వివరాలు:—

| | రు. కోట్లు. |
|---|---|
| రివిన్యూ పద్దు కింద | 9.31 |
| పెట్టుబడి పద్దు క్రింద | 18.42 |
| ఋణాలు, అడ్వాన్సులు | 2.29 |
| మొత్తం | 30.02 |

1958—59 సంవత్సరానికి నిర్ణయించబడిన ఈ ప్రణాళిక వ్యయపరిమాణం నాతోపాటు శాసన సభ యావత్తుకూ నిరుత్సాహ జనకంగా ఉందనే భావిస్తాను. కాని ఇట్టి తక్కువ పరిమాణాన్ని ప్రణాళికా సంఘం నిర్ణయించటానికి కారణాలు లేకపోలేదు. విదేశీ ద్రవ్య మారకపు ఇబ్బందులు, ప్రణాళికలోని ముఖ్య భాగాలపైనే డబ్బు వెచ్చించవలసిన ఆవశ్యకత, మరి ఖర్చులో మన రాష్ట్రం తన వాటాను తాను భరించగలిగే సామర్థ్యం ఇవన్నీ కారణాలు. అయితే పై ప్రణాళిక మొత్తానికి అదనంగా కేంద్రం సూచించే కార్యక్రమాల నిమిత్తమై కేంద్రప్రభుత్వం రు 2.61 కోట్లను ఇస్తుంది.

ప్రణాళిక గడువులోని మొదటి రెండేళ్లలో అయిన ఖర్చు బట్టి 1958—59 లో చేయదలచుకున్న ఖర్చు బట్టి చివరి రెండు సంవత్సరాల్లో ఖర్చు వేగాన్ని త్వరితం చేయవలసివస్తుంది—ప్రణాళిక మొత్తం వ్యయ ధనాన్ని రు. 175 కోట్లను పూర్తిగా వినియోగించుకొనటానికి.

బడ్జెట్‌తోపాటు ప్రత్యేక సంపుటిలో ప్రణాళికా కార్యక్రమాలన్నింటి జాబితా ఇవ్వబడింది. ఏ పద్దు కాపద్దు కేటాయింపు వివరాలు మాత్రమే యీ క్రింద యివ్వబడినవి:

(అ) రివిన్యూ పద్దు—

| | రు. లక్షలు. |
|---|---|
| 7. భూమిశిస్తు | 1.71 |
| 10. అడవులు | 10.61 |
| 25. సామాన్య పరిపాలన | 13.99 |
| 37. విద్య | 126.22 |
| 38. వైద్యం | 68.17 |
| 39. ప్రజారోగ్యం | 39.98 |
| 40. వ్యవసాయం | 132.62 |
| 41. పశువైద్యం | 46.36 |

(అ) రివిన్యూ పద్దు—(తరువాయి)

| | రు. లక్షలు. |
|---|---|
| 42. సహకారం | 78.91 |
| 43. పరిశ్రమలు | 68.98 |
| 47. ఆప్, ఖనీ | 109.56 |
| 50. సివిల్ నిర్మాణాలు | 24.25 |
| 52. ఎ. విద్యుచ్ఛక్తి పథకాలకు సంబంధించిన ఇతర రెవిన్యూ ఖర్చు | 3.00 |
| 57. ఆప్, ఖనీ | 7.66 |
| 63—బి. సమాజాభివృద్ధి జాతీయ విస్తరణ కార్యక్రమాలు వగైరా | 198.37 |
| మొత్తం (అ) | 930.39 |

(ఆ) పెట్టుబడి పద్దు కింద

| | |
|---|---|
| 65—ఎ. అడవులపై పెట్టుబడి వినియోగం | 6.19 |
| 68. నీటి పారుదల పనుల్లు, వగైరా (వ్యాపార సంబంధపు) నిర్మాణాలు | 324.38 |
| 68. డిటో (వ్యాపారపువి కానివి) | 23.58 |
| 70. ప్రజారోగ్యాభివృద్ధిపై పెట్టుబడి వినియోగం | 14.03 |
| 71. వ్యవసాయాభివృద్ధి, పరిశోధన పథకాలపై పెట్టుబడి వినియోగం | 62.62 |
| 72. పారిశ్రామికాభివృద్ధిపై పెట్టుబడి వినియోగం | 59.80 |
| 80 ఎ. బహుళార్థ సాధక నదీ స్కీములపై పెట్టుబడి వినియోగం | 715.00 |
| 81. రివిన్యూ పద్దు క్రిందకు రాని సివిల్ నిర్మాణం పెట్టుబడిపద్దు | 267.72 |

(ఆ) పెట్టుబడి పద్దు కింద—(తరువాయి)

| | రు. లక్షలు |
|---|---|
| 81. ఎ. విద్యుచ్ఛక్తి స్కీములపై పెట్టుబడి వినియోగం | 310.70 |
| 82. రివిన్యూ పద్దు క్రిందకు రాని ఇతర ఎస్టేట్ పనులపై పెట్టుబడి వినియోగం | 52.05 |
| 85—ఎ. ప్రభుత్వ వ్యాపారపు స్కీములపై పెట్టుబడి వినియోగం | 6.08 |
| మొత్తం (ఆ) | 1842.15 |

(ఇ) ఋణాలు అడ్వాన్సులు—

ఋణాలు, అడ్వాన్సులు రు.229.08 లక్షలు చేరిస్తే మొత్తం రు.3001.62 లక్షలు లేక రు. 30.02కోట్లు.

1958—59 సంవత్సరపు రు. 30.02 కోట్లు ప్రణాళిక ఖర్చుకు గ్రాంట్లద్వారా, ఋణాలద్వారా కేంద్రప్రభుత్వం రు. 18కోట్లు సహాయం చేస్తానని మాట ఇచ్చింది. మిగతా రు. 12.02 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం క్రింది విధంగా సమకూర్చుకుంటుంది:

| | రు. కోట్లు |
|---|---|
| 1. రివిన్యూ మిగులు | 6.69 |
| 2. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం విధించే అదనపుపన్నులు | 1.00 |
| 3. ప్రభుత్వ ఋణం, పొదుపు ఉద్యమం | 6.00 |
| 4. తక్కావి బకాయిలు, మిగతా అప్పులు వగైరా చిల్లరమల్లర పెట్టుబడి వసూళ్లు | 4.55 |
| 5 కేంద్ర ఋణాల చెల్లింపు | 62 22 |
| మొత్తం | 12.02 |

## సమాజాభివృద్ధి కార్యక్రమం

సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో 1952—53నుంచి అమలులో వున్నవి. ప్రస్తుతం మన రాష్ట్రంలో మొత్తం 185 బ్లాకులు పనిచేస్తున్నవి—సమాజాభివృద్ధి బ్లాకులు 47, జాతీయ విస్తరణ సేవా బ్లాకులు 112, అభివృద్ధ్యానంతరం బ్లాకులు 22, సకలార్థ సాధక ప్రాజెక్టులు 4. ఈ బ్లాకుల మొత్తం వైశాల్యం 43,886 చ. మైళ్లు, మొత్తం గ్రామాల సంఖ్య 12,917. జనాభా 136 లక్షల మంది. పై ఏడాది క్రొత్తగా 65 జాతీయ విస్తరణ బ్లాకులు ఏర్పాటు చేయబడుతవి. 18 జాతీయ విస్తరణ సేవా బ్లాకులు సమాజాభివృద్ధి బ్లాకులుగా మార్చబడుతవి. 1955—56 సంవత్సరపు 17 సమాజాభివృద్ధి బ్లాకులు 1958 ఏప్రిల్ 1వ తేదిన అభివృద్ధ్యానంతర బ్లాకులుగా మారుతవి. అప్పటికి అభివృద్ధ్యానంతర బ్లాకులు మొత్తం 39 ఉంటాయి.

జిల్లా అధికార్లతో సంప్రతింపులు జరిగాక, బ్లాకులన్నింటికీ 1957—58 సంవత్సరంలో చేయవలసిన కార్యక్రమాలకు లక్ష్యాలు నిర్దేశించబడినవి. బ్లాకుల్లో జరుగుతున్న పని ఎలా అభివృద్ధి చెందుతుందో అనే విషయమై రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో పరిశీలన జరుగుతూ వుంటుంది. సమీక్ష చేయబడుతూ వుంటుంది. ఆహారోత్పత్తి అధికం చేయటానికి వ్యవసాయ కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడుతున్నది. 1957 ఏప్రిల్ 1వ తేది నుండి 1957 డిసెంబరు 31 వ తేది వరకు వున్న మధ్య కాలానికి వ్యవసాయం, నీటి పారుదల, భూమి బాగుచేత క్రింద నిర్దేశించబడినలక్ష్యాలు చాలా సందర్భాల్లో పూర్తి చేయబడినవి.

వివిధ అభివృద్ధి కార్యక్రమాల క్రింద రు 151 లక్షల మొత్తం బ్లాకులన్నింటిలో ఖర్చు అయింది. ప్రజలు రు. 76 లక్షలను విరాళంగా ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వం సగం ఖర్చు భరించే స్థానిక అభివృద్ధి పనుల కార్యక్రమం గడచిన నాలుగేళ్ల నుంచి అమలులో ఉన్నది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం రు. 49.72 లక్షలు గ్రాంటుగా ఇచ్చింది. మళ్లీ అంత మొత్తం ప్రజల నుంచి, స్థానిక సంస్థల నుంచి సమకూరినది. ఖర్చు మొత్తంమీద తృప్తికరంగానే జరుగుతోంది. కాని, తెలంగాణాలోని కొన్ని జిల్లాల్లో ప్రజలు అంతగా తోడ్పడక పోవటం వలన, ఖర్చు అనుకొన్నంతగా జరగలేదు. ఈ స్థానికాభివృద్ధి పనుల నిర్వహణకు ప్రత్యేకంగా ఇంజనీరింగు సిబ్బంది లేకపోవటంలాంటి కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నవి. ఇందు నిమిత్తమై ప్రత్యేక ఇంజనీరింగు సిబ్బందిని నియమించటానికి ప్రభుత్వం అంగీకరించింది. ఈ కార్యక్రమాన్ని అమలు జరపటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కలెక్టర్లను, ఇతర రెవిన్యూ అధికార్లను ఆదేశించటం మైనది.

## లావాదేవీలు జమాఖర్చులు

1957—58 సంవత్సరం రు. 16 లక్షల రొక్కపు నిల్వతో ఆరంభమైనది. అయితే, దీనికి ప్రతిగా ఆటు రిజర్వు బ్యాంకు నుంచి తీసుకొన్న రు. 3.71 కోట్లు 'ఓవర్ డ్రాఫ్టు' ఉన్నది. కాబట్టి నిజానికి రొక్కపు నిల్వ రు. 3.55 కోట్లు తరుగులో ఉన్నది. 1957—58 సవరింపు అంచనాల బట్టి రు. 3.12 కోట్ల రివిన్యూ మిగులు, పెట్టుబడి పద్దు [illegible] రు. 10.74 కోట్ల తరుగు కనబడు [illegible] అంటే మొత్తం మీద తరుగు రు. 7.62 కోట్లు. ఆరంభపు రొక్కపు నిల్వకు దీనిని చేర్చినచో, 1957—58 సంవత్సరం రు. 11.17 కోట్ల తరుగు రొక్కపు నిల్వతో ముగుస్తుంది. ఈ పై అంకెలు వివిధ శాఖల ప్రణాళికా వినియోగం క్రింద నిర్దేశించిన రు. 33.11 కోట్ల మొత్తం మీద ఆధారపడి తయారు చేసినట్టివి. అయితే, ప్రస్తుత పని వేగాన్ని బట్టి చూస్తే, ప్రణాళికా కార్యక్రమాలపై జరిగే నికర ఖర్చు రు. 31 కోట్లు దాటక పోవచ్చును. కాబట్టి ముగింపు రొక్కపు నికర నిల్వ రు. 9.06 కోట్ల తరుగులో ఉండవచ్చును.

ఈ 1958—59 సంవత్సరం ఈ క్రింది వ్యవహారాల ఫలితంగా రు. 11.75 కోట్ల రొక్కపు నిల్వతో ముగియవచ్చును.

| | రు. లక్షలు. |
|---|---|
| (అ) ఆరంభపు నిల్వ — | 1117.11 |
| (ఆ) రెవిన్యూ మిగులు | 78.54 |
| (ఇ) పెట్టుబడి ఖర్చు | 2128.76 |
| (ఈ) కేంద్ర ప్రభుత్వము నుండి ఋణాలు | 1783.33 |
| (ఉ) బహిరంగ మార్కెట్టు ఋణాలు, పొదుపు ఉద్యమంతో మూళ్ల వాటా | 600.00 |
| (ఊ) కేంద్ర ప్రభుత్వానికి, మద్రాసు ప్రభుత్వానికి ఋణాలు చెల్లింపు | 621.96 |
| (ఋ) రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఋణాలు అడ్వాన్సులు (నికరపు వసూళ్లు) | 6.07 |
| (ౠ) ఇతర అప్పు, డిపాజిట్లు పద్దుల వగైరా నికరం) | 237.49 |
| (ఏ) ముగింపు నిల్వ — | 1174.54 |

## ప్రభుత్వ ఋణం

రిజర్వు బ్యాంకు నుంచి తీసుకొన్న తాత్కాలిక అడ్వాన్సులు మినహాయిస్తే మొత్తం ప్రభుత్వ (మిగతా 4 వ పేజీలో)






## అసెంబ్లీ బడ్జెట్టు చర్చల కార్యక్రమం

### మార్చి 31 వ తేదీ వరకు

హైదరాబాద్, ఫిబ్రవరి 25— ఆంధ్రప్రదేశ్ 1958—59 బడ్జెట్టుపై అసెంబ్లీలో చర్చకు, వద్దులపై వోటింగుకు కింది కార్యక్రమం నిర్ణయించారు.

ఆర్థిక మంత్రిచే బడ్జెట్టు ప్రతిపాదన ఫిబ్రవరి 26 సాయంకాలం నాలుగు గంటలకు. దానిమీద నాలుగు రోజులు చర్చ మార్చి ఒకటి నుంచి నాల్గవ తేదీ వరకు.

పద్యం నుంచి బడ్జెట్టుకు వద్దులకు సంబంధించిన ప్రతిపాదనలు తీసుకొనడానికి తుది గడువు మార్చి 14 మధ్యాహ్నం మూడు గంటలవరకు.

బడ్జెట్టు పద్దులపై వోటింగు 16 రోజులు (మార్చి 8 నుంచి 27 వరకు, మార్చి 9, 16, 21, 23 తేదీలలోని సెలవులు మినహా మార్చి 22 వ తేదీ శనివారం కూడా చేర్చి)

1957—58 సప్లిమెంటరీ బడ్జెట్టు ప్రతిపాదన—మార్చి 24.

దానిమీద చర్చ వోటింగు—మార్చి 28.

1958 — 59 బడ్జెట్టుకు సంబంధించిన అప్రోప్రియేషన్ బిల్లులు, 1957—58 కి సంబంధించిన సప్లిమెంటరీ ప్రకటన మార్చి 28 సాయంకాలం. దాని మీద వోటింగు చర్చ—మార్చి—31.

## రాష్ట్ర అసెంబ్లీనుంచి రాజ్యసభకు ఎన్నికలు

### నాలుగు నామినేషనులు

హైదరాబాద్, ఫిబ్రవరి 25—రాజ్యసభకు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి జరగవలసిన ఎన్నికలకుగాను నేడు నాలుగు నామినేషనులు దాఖలు అయినాయి.

నామినేషనులు దాఖలు చేసిన వారి పేర్లు ఇవి :—శ్రీ యం. హెచ్. శామ్యూల్, శ్రీ ఇస్కా రామయ్య నాయుడు (గూడూరు), శ్రీ కర్లపాలెం లక్ష్మీనరసింహం (విజయవాడ), శ్రీమతి సీతాయుద్‌వీర్.

రాజ్యసభనుంచి వరుసక్రమంగా 1958 ఏప్రిల్ 2 వ తేదీనుంచి రిటైర్ కావలసి వున్న ఈ క్రింద ఆరుగురు సభ్యుల సీట్లకుగాను ప్రస్తుతం ఈ ఎన్నికలు జరుగుతున్నాయి :—శ్రీయుతులు టి. జె. యం. విల్సన్, శ్రీ మైదా వెంకటనారాయణ, శ్రీ యం. హెచ్. శామ్యూల్, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శ్రీ ఎస్. చెన్నారెడ్డి, శ్రీ కృష్ణచంద్ గార్లు.

రాజ్యసభ ఎన్నికలకు నామినేషనులు దాఖలు చేయడానికి తుది గడువు ఫిబ్రవరి 27.

---

పట్టు పరిశ్రమను అభివృద్ధి చేయడానికి మైసూరు, అస్సాం, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మద్రాసు రాష్ట్రాలకు భారత ప్రభుత్వం 5.65 లక్షల రూపాయలుమంజూరు చేసింది.

---

### ప్రజారోగ్య శాఖ - ఆంధ్రప్రదేశ్

### కావలెను

హైదరాబాద్‌లోని 'నిలోఫర్ ఆరోగ్య పాఠశాల' లోను, విశాఖపట్టణం హవామహల్‌లోని 'హెల్త్ విజిటర్ల శిక్షణ పాఠశాల' లోను 1958 ఏప్రిల్ నెలనుండి ప్రారంభింపబడుచున్న 'హెల్త్ విజిటర్ల — ఇంటిగ్రేటెడ్ కోర్సులో' శిక్షణ పొందుటకై మహిళల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దిగువ పేర్కొనబడిన అధికారుల వద్ద దరఖాస్తు ఫారములు మరియు ఇతర వివరములు లభించగలవు. దరఖాస్తులను 1958 మార్చి 15 వ తేదీనగాని అంతకు ముందుగా గాని సదరు అధికారులకు చేరునట్లు పంపవలెను. అనంతరం 'ఇంటర్వ్యూ' తేదీని గురించి తెలియజేయబడును.

1. ప్రజారోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మాతా శిశు సంరక్షణ శాఖ, 3-4-424 నారాయణగూడ, హైదరాబాద్.
2. సూపరింటెండెంట్, ఆరోగ్య పాఠశాల, హవామహల్, మహారాణిపేట, విశాఖపట్టణం దరఖాస్తు ఫారముల కొరకు 15 నయా పైసల స్టాంపుగల 9 అంగుళముల పొడవుగల కవరుపై సొంత చిరునామా వ్రాసి పంపవలెను.

శిక్షణ వివరాలు :

1 అవసరమైన కనీస యోగ్యతలు :—మెట్రిక్యులేషన్ లేక తత్సమమైన పరీక్షలో ఉత్తీర్ణత.

2. వయఃపరిమితి :— 18 సంవత్సరములకు తక్కువ, 27 సంవత్సరములకు ఎక్కువ కాకూడదు.

3 శిక్షణ కాల పరిమితి :—రెండున్నర సంవత్సరాలు.

4 శిక్షణ కాలములో వేతనము :—నిలోఫర్ ఆరోగ్య పాఠశాల, హైదరాబాద్‌లో నెలకు రు. 40 లు, హెల్త్ విజిటర్ల శిక్షణ పాఠశాల, విశాఖపట్టణంలో నెలకు రు. 50 లు స్టయిపెండు ఇవ్వబడును. హాస్టల్‌లో వసతి, సౌకర్యం ఉచితంగా కల్పించబడును. హాస్టల్‌లో తప్పనిసరిగా ఉండవలెను.

ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే అభ్యర్థినులకు ప్రాధాన్య మీయబడును. శిక్షణ తరగతులు ఆంగ్లములో నిర్వహింపబడును.

సెలెక్టు చేయబడిన అభ్యర్థిని, తన భర్త లేక తల్లి లేక తండ్రి లేక గార్డియన్ వద్ద నుండి శిక్షణ కొరకును మరియు శిక్షణ పొందిన అనంతరము సర్వీసు చేయునట్లును అంగీకార పత్రమును సమర్పించవలెను.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థినులు వారి స్వంత ఖర్చుపై ఆయా పాఠశాలలకు రావలసియుండును. ఒక నెల బోర్డింగ్ అలవెన్సు క్రింద రు. 30 లు అడ్వాన్సుగా చెల్లించవలెను.

(సం) ఇ. మక్‌బూల్ అలీ,
ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య శాఖ డైరెక్టర్,
తరపున — హైదరాబాద్.

---

# కొత్తగా 65 జాతీయ వికాస కేంద్రాలు

(1 వ పేజీ తరువాయి)

ఋణం 1957 మార్చి నెలాఖరుకు రు.129.11 కోట్లు ఉన్నది. ప్రణాళిక కార్యక్రమాలకు, ఇతరాలకు మామూలుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఋణ సహాయానికి అదనంగా ప్రభుత్వం రు. 5 కోట్లు ప్రజల నుంచి ఋణం సేకరించగలదని, పొదుపు ఉద్యమంతో రాష్ట్రపు వాటా క్రింద రు. 89 లక్షలు మొత్తం రాగలదని భావించి 1957—58 బడ్జెట్టు అంచనాలను తయారు చేయటం జరిగింది. దేశంలోని ద్రవ్య పరిస్థితుల బట్టి, ముఖ్యంగా ప్రభుత్వ ఋణాలకు ప్రస్తుత మున్న తక్కువ విలువ బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఋణ సంపాదనను విరమించుకోవలసి వచ్చినది. పొదుపు ఉద్యమంపైనే దృష్టిని అధికం చేయాలని నిర్ణయించటం జరిగింది. ఇకముందు నుంచి పొదుపు ఉద్యమపు నికర వసూళ్ళలో మూడింట రెండు పాళ్ళు రాష్ట్రాలకు అదనపు ఋణాల రూపం ఇవ్వటం జరుగవచ్చునని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. పొదుపు ఉద్యమం క్రింద రాష్ట్రంలో రు. 9.25 కోట్లను వసూలు చేయాలని నిర్ణయింపబడింది. ఇందులో రు. 6 కోట్లు రాష్ట్రానికి తన వాటాగా రావచ్చును. పూర్వ సంవత్సరాల బకాయిలతో సహా 1957—58 సంవత్సరపు పొదుపు మొత్తాలలో రాష్ట్రపు వాటా రు. 4 కోట్లు అని అంచనా వేయబడింది.

వివిధ పద్దుల క్రింద కేంద్ర ఋణ సహాయం రు. 17.85 కోట్లు ఉంటుంది. కేంద్రానికి చెల్లించవలసిన పాత ఋణాలు రు.6.50 కోట్లు ఉంటుంది. 1958 మార్చి ఆఖరుకు ఈవిధంగా ప్రభుత్వ ఋణం రు. 144.46 కోట్లు ఉండవచ్చును. 1958—59 సంవత్సరానికి, క్రింది పద్దుల క్రింద కేంద్ర ఋణ సహాయం రు. 17.83 కోట్లు ఉండగలదని అంచనా వేయబడింది.

| | రు. కోట్లు |
|---|---|
| 1. ప్రణాళిక కార్యక్రమాలకు ఋణ సహాయం | 14.60 |
| 2. రసాయనపు ఎరువుల కొనుగోలు సంవకాలపై స్వల్ప గడువు ఋణం | 1.60 |
| 3. వరద నిరోధక కార్యక్రమాలకు ఋణం | 0.51 |
| 4. నీటి సప్లయి కార్యక్రమాలకు ఋణం | 0.80 |
| 5. గృహనిర్మాణ స్కీములకు (ప్రణాళిక లోనివి కాక) ఋణం | 0.26 |
| 6. చిల్లర మల్లరకుల ఋణాలు | 0.06 |
| మొత్తం | 17.83 |

పొదుపు ఉద్యమం ద్వారా, బహిరంగ మార్కెట్ ఋణం ద్వారా పై ఏడాది రు. 6 కోట్లు లభించవచ్చును. కేంద్ర ప్రభుత్వానికి తీర్చవలసిన ఋణాల క్రింద రు. 6.22 కోట్ల మొత్తం కేటాయించబడింది. ఈవిధంగా ప్రభుత్వ ఋణం 1958—59 లో రు. 17.61 కోట్లు పెరగవచ్చును. 1959 మార్చి నెలాఖరుకు మొత్తం రు. 162. 07 కోట్లు ఉండవచ్చును. ప్రభుత్వ ఋణంమీద చెల్లించవలసిన వడ్డీకూడా 1957—58 లో రు. 5.45 కోట్ల నుండి 1958—59 లో రు. 6.66 కోట్లకు పెరిగింది.

### పొదుపు ఉద్యమం

ద్వితీయప్రణాళికకు తగిన ధన వనరుని సమకూర్చటంలో పొదుపు ఉద్యమానికి చాల ప్రాముఖ్యం చూపబడింది. సూటిగా ప్రభుత్వ ఋణాలకు డబ్బు ఇచ్చేందుకు గాని, లేక పెట్టుబడి పెట్టే వ్యక్తులకు ఆర్థిక సహాయం చేసేందుకుగాని బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు లాంటి పెద్ద పెద్ద సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం అంత ఆధారపడి వుండటానికి వీలులేదు. అందుకే రాష్ట్రంలోని వనరులపైనే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై ఎక్కువగా ఆధారపడక తప్పదు. ఈ ప్రాంతాల్లోంచి పొదుపు ఉద్యమం ద్వారా ధనాన్ని సేకరించవచ్చును.

పొదుపు ఉద్యమాన్ని ఎన్ని విధాల సాధ్యమైతే అన్ని విధాల విస్తృతం చేయటానికి, తీవ్రతరం చేయటానికి సమాజంలోని అన్ని వర్గాల్లోనూ పొదుపుదృష్టిని అలవరచటానికి రాష్ట్రంలో వివిధ ఏజెన్సీ విధానాలు ఏర్పాటు చేయబడినవి.—ప్రభుత్వ ఆఫీసులు, ఫ్యాక్టరీలు, దుకాణాలు, విద్యా సంస్థలు వగైరాల్లో పనిచేసేవారికై 'ఇంటర్నల్ ఏజెన్సీ' విధానం, పాఠశాలోపాధ్యాయులకు ప్రాథమికపాఠశాల ఏజెన్సీ విధానం, ఇతరప్రజానీకానికి, గ్రామాధికార్లకు 'జనరల్ ఆథరైజ్డ్ ఏజెన్సీ' విధానం. ఒక సంవత్సరం క్రితం వరకు అమలులో వున్న 'పంచాయతీ అధ్యక్షుల ఏజెన్సీ' విధానాన్ని మళ్ళీ అవలంబించే విషయం ఆలోచనలో ఉన్నది.

జనరల్ ఆథరైజ్డ్ ఏజెన్సీ' విధానాన్ని అమలు జరిపి లనుకునే గ్రామాధికార్లు ఒక ఏడాది వరకు ధరావతుగాని జామీనుగాని కట్టనక్కరలేదు.

ఈ పొదుపు ఉద్యమ బాధ్యత జిల్లాల్లో కలెక్టర్లపై వున్నది. కేంద్ర ప్రభుత్వపు ప్రాంతీయ జాతీయ పొదుపు అధికారి చేసే పనిని, వివిధ జిల్లాల కలెక్టర్ల కృషిని సమన్వయం చేయడానికి రివిన్యూ బోర్డులో మొదటి సభ్యుడు పొదుపు ఉద్యమానికి ఎక్స్—అఫీషియో డైరెక్టరుగా ఒక అనుబంధ సంస్థ ఏర్పాటు చేయబడింది. రివిన్యూబోర్డు మిగతా సభ్యులు, మంత్రులు తమ పర్యటనల్లో పొదుపు ఉద్యమాన్ని బాగా వ్యాప్తిలోకి తీసుకొనిరావటానికి తగిన శ్రద్ధ తీసుకుంటారు. శాసన సభ్యులతో, ప్రముఖులైన సంఘ సేవాపరులతో జాతీయ పొదుపు ఉద్యమపు రాష్ట్ర సలహా సంఘం తిరిగి ఏర్పాటు చేయబడింది. ఫిబ్రవరి 15 వ తేదీ నుంచి రాష్ట్ర మంతటా పొదుపు వారం జరుపబడింది.

ఇప్పటివరకు జరిగిన వసూళ్ళు ఆశించినంతగా లేవు. ప్రభుత్వోద్యోగులు, సంఘ సేవాపరులు ఇంకొంచెం ఎక్కువ కృషి చేస్తే, పై సంవత్సరంలో పని ఇంకొంచెం ఎక్కువ బాగా జరుగుతుంది.

### తక్కావీ వగైరా బకాయిలు

వ్యవసాయ, రివిన్యూ తక్కావి, భూమి శిస్తు, ఎక్సయిజు బకాయిల మొత్తం రు. 10 కోట్లు దాటుతుంది. తెలంగాణా ప్రాంతంలోని తక్కావి బకాయిల పరిస్థితిని సమీక్షించి, ప్రభుత్వం క్రింది సౌకర్యాలను మంజూరు చేయడానికి నిశ్చయించింది.

(1) 1—4—52 వరకు సంక్రమించిన వడ్డీ బకాయి యావత్తూ రద్దు చేయబడుతుంది. వడ్డీకై ఇంతకు ముందు పేమైనా చెల్లింపులు జరిగివుంటే, అవి వాపసు చేయబడవు.

(2) 1366 ఫసలీలో రు. 100 లకు తక్కువ భూమి శిస్తు కట్టవలసి వున్న బాకీదార్ల విషయంలో 1—4—1952 కి ముందు మంజూరు చేయబడిన ఋణాల మొత్తాలు పూర్తిగా రద్దు చేయబడుతవి.

(3) 1—7—1957 నాటికి వసూలు కాని తక్కావి బకాయి మొత్తాలను ఆరు సంవత్సరిక దఫాల్లో చెల్లించవచ్చును. ఆరు లేక ఇంకెక్కువ దఫాల్లో చెల్లించదగు మొత్తాలు ఏమైనా ఇదివరలో వుండివుంటే, అట్టి దఫాల సంఖ్యలో మార్పు వుండదు.

నిజంగా కష్టాలు వున్న సందర్భాలను ప్రభుత్వము సానుభూతితో పరిశీలిస్తుంది. పరిస్థితుల బట్టి కొన్ని సౌకర్యాలు మంజూరు చేస్తుంది. కాని అలా అని, ఒక ప్రక్కన ప్రభుత్వం ఆర్థికమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పుడు, ఉన్న వనరులకు, రెండవ ప్రణాళిక ఖర్చుకు మధ్య నున్న లోటును భర్తీ చేసుకొనడానికై చేతి కందిన ప్రతి రూపాయిని భద్రం చేసుకొనక తప్పనప్పుడు, భూమి శిస్తు, ఎక్సయిజు, తక్కావి బకాయిలూ పేరుకుపోతూవుంటే చూస్తూ కూర్చోటంలో సందర్భం ఏమీ లేదు. ఈ సంవత్సరంలో ఈ బకాయీ లన్నిటిని వసూలు చేసివేయటానికి ప్రత్యేకంగా కృషి చేయాలి. ఆ విధంగా పై ఏడాది బడ్జెటులో రు. 2 కోట్లకు జమ చూపబడింది.

### గ్రామీణ పరపతి

రాష్ట్రంలోని కేంద్ర సహకార బ్యాంకులు, భూమి తనఖా బ్యాంకులు గ్రామీణ పరపతి సౌకర్యాలను సమకూరుస్తవి. ఇవి బాగానే పని చేస్తున్నాయి. రిజర్వు బ్యాంకి నుంచి ఇతరత్రా అవి తెచ్చుకునే ఋణాలకు పూచీ కత్తు పడటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వీటికి సహాయ పడుతోంది. ఉదాహరణకు, ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం క్రింది విధంగా పూచీ పడింది :—

| కార్యక్రమం | పూచీపడిన మొత్తం రు. లక్షలు. |
|---|---|
| ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడు, విజయవాడ. | |
| (1) వ్యవసాయ తరుణపు పనులకై ప్రత్యేక పరపతి పరిమితి ... ... | 150 |

| కార్యక్రమం | పూచీపడిన మొత్తం రు. లక్షలు. |
|---|---|
| (2) వ్యవసాయపు పనులకు మధ్య రకపు ఋణం | 50 |
| (3) రసాయనపు ఎరువుల సంవకానికి ఋణం | 100 |
| హైదరాబాద్ సహకార కేంద్ర (ఏపెక్సు) బ్యాంక | |
| (4) చేనేత సహకార సంఘాలకు ఋణం | 75 |
| (1) వ్యవసాయపు పనులకు రిజర్వు బ్యాంకు నుంచి తెచ్చుకున్న మధ్యరకపు ఋణం | 25 |
| (2) వ్యవసాయ తరుణంలో పనులకు స్వల్ప గడువు ఋణాలు | 100 |
| (3) చేనేత సహకార సంఘాలకు ఋణం | 47 |

ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు ఈ ఏడాది వ్యవసాయపు పనులకు గాను తనకు రు. 11 కోట్లు ఋణం అవసరమని అంచనా వేసింది. ఇందులో స్వల్ప గడువు ఋణాల కింద రు. 7 కోట్లు, మధ్యరకపు ఋణాల క్రింద రు. 1 కోటి, విక్రయానికై ఉత్పత్తిపై ఋణం రు. 3 కోట్లు. 1958—59 లో రు. 12.50 కోట్ల ఋణ వ్యాపారం వుండవచ్చును. ఇందులో స్వల్ప గడువు ఋణాల క్రింద రు. 8.3 కోట్లు, మధ్యరకం ఋణాల క్రింద రు. 1 కోటి, ఉత్పత్తిపై ఋణాల క్రింద రు. 3.2 కోట్లు, హైదరాబాద్ సహకార కేంద్ర (ఏపెక్సు) బ్యాంకు ఈ పద్దుల కింద ఈ ఏడాది రు. 1.4 కోట్లు, పై ఏడాది రు. 3.4 కోట్లు పంపిణీ చేస్తుంది.

ఆంధ్ర సహకార భూమి తనఖా బ్యాంకు 1956—57 లో రు. 71 లక్షల వరకు ఋణాలు ఇచ్చింది. 1957—58 లో రు. 92 లక్షల వరకు ఋణా లివ్వవచ్చును. 1958—59 ఋణాలు 1.10 కోట్లు ఉండవచ్చునని అంచనా వేయబడింది. ఈ ఏడాదిలో ఈ బ్యాంకు కోటి రూపాయల విలువ వున్న డిబెంచర్లను ప్రకటించింది. అంత మొత్తమూ లభించింది. హైదరాబాద్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు పై ఏడాది రు. 23 లక్షల ఋణాలను సమకూర్చాలని అంచనా వేయబడింది.

### ప్రభుత్వ జీవిత భీమా నిధి

పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులకుగాను ఒక జీవిత భీమా నిధి వుండేది. 1—11—1956 న మైసూరు రాష్ట్రానికి బదిలీ చేయబడిన ఉద్యోగులకు సంబంధించిన భీమా పనిని మైసూరు ప్రభుత్వ భీమా శాఖ నిర్వహిస్తోంది. బొంబాయి రాష్ట్రానికి వెళ్లిపోయిన పట్టాదార్లు ఆంధ్రప్రదేశ జీవిత భీమా నిధికి ప్రీమియా రుసుములు చెల్లిస్తూనే వున్నారు. మన పుస్తకాల్లో వారి లెక్కలు వున్నవి. పట్టాదార్లకు త్వరగా సౌకర్యం కల్పించేందుకై బొంబాయి ప్రభుత్వం తన వాటాను తానే 1—4—1958 నుంచి నిర్వహించుకొనడానికి నిశ్చయించింది. ఈ జీవిత భీమా నిధి ప్రయోజనములను ఆంధ్ర ఉద్యోగులకు కూడ వర్తింపజేయాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించింది. పూర్వ ఆంధ్రరాష్ట్రంలో వారికి కంట్రిబ్యూటరీ పెన్షన్ ప్రావిడెంట్ ఫండు రూల్సు వర్తించేవి. వాటి ప్రకారం వారు జీవిత భీమా సంస్థలోనో, లేక పోస్టల్ జీవిత భీమా నిధిలోనో భీమా చేయవలసి వుండేది. కాని ఇకముందు అలాకాక రాష్ట్ర ప్రభుత్వపు రాష్ట్ర జీవిత భీమా నిధినుంచే ఉద్యోగు లందరూ పట్టాలు తీసుకోవలెనని నిర్ణయం చేయటం జరిగింది.

### ట్రెజరీ, అకౌంట్సు సిబ్బంది ఏర్పాటు

ట్రెజరీల నిర్వహణను అభివృద్ధి పరచడానికిగాను ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ట్రెజరీ సిబ్బందిని జిల్లాలోని మిగత రెవిన్యూ సిబ్బంది నుంచి వేరుచేయాలని 1956 ఆరంభంలో నిశ్చయించింది. క్రింది సిబ్బందిని వేరుచేయటం పూర్తి చేయబడినప్పటికీ, ట్రెజరీ డిప్యూటీ కలెక్టర్లను మాత్రం ఇంకా రెవిన్యూ డిప్యూటీ కలెక్టర్లలోంచే నియమించటం జరుగుతోంది. తెలంగాణా ప్రాంతంలో ఏర్పాట్లు కొంచెం తేడాగా వున్నవి. పూర్వ హైదరాబాద్‌రాష్ట్రంలో జిల్లా ట్రెజరీ అధికార్లకు, ప్రభుత్వ వివిధ శాఖల్లోని అకౌంట్సు అధికార్లకు కలిపి ఒక అకౌంట్సు సిబ్బంది శాఖ ఏర్పాటు చేయబడింది. ఈ ఏర్పాటు యింకా తెలంగాణాలో అమలు ఉన్నది. ఈ సిబ్బంది ఆర్థిక శాఖ అదివత్యం క్రింద పని చేస్తుంది.

ఆంధ్రలో, తెలంగాణాలో సబ్—ట్రెజరీలను తహశీల్దార్లే నిర్వహిస్తూ వుంటారు. ఇప్పుడు ఆంధ్ర, తెలంగాణాలోని ట్రెజరీ అకౌంట్సు సిబ్బందిని సమాన జీత ప్రమాణాలతో ఉద్యోగ నిబంధనతో ఒకే సిబ్బందిగా ఏకం చేయాలని ఉద్దేశించబడింది. ఈ సిబ్బంది ఇకముందు ట్రెజరీ అవసరాలకు, ప్రభుత్వ ఆఫీసు లోని అకౌంట్సు విభాగాలకు ఉపయోగపడుతుంది. ట్రెజరీలకు, అకౌంట్సుకు పూర్తి కాలపు డైరెక్టరు వుంటాడు. డిప్యూటీ డైరెక్టర్లు, ట్రెజరీ ఆఫీసర్లు, అకౌంట్సు ఆఫీసర్లు వగైరా ఉంటారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలు ఉంటాయి. ఉదాహరణకు లోకల్‌ఫండ్ అకౌంట్సు ఎగ్జామినర్, జీవిత భీమా నిధి ఆఫీసర్—ఇన్—ఛార్జి వగైరాలు.

హైదరాబాద్‌లో ఒక అకౌంట్సు ట్రెయినింగ్ స్కూలు వున్నది. ఇక్కడ ట్రెజరీలకు, సబ్—ట్రెజరీలకు, వివిధ అకౌంట్సు ఆఫీసులకు సంబంధించిన అకౌంటెంట్లకు, అకౌంట్సు గుమాస్తాలకు శిక్షణ యివ్వబడుతుంది. ఇలాంటిది ఆంధ్రప్రాంతానికి లేదు. ఇందు నిమిత్తమై గుంటూరులో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వున్నది.

ఈ మార్పులకు, అకౌంట్సుకు సిబ్బంది ఏర్పాట్లకు అయ్యే అదనపు ఖర్చు కోసం పై ఏడాది బడ్జెట్టులో రు. 2.26 లక్షల మొత్తం కేటాయించబడింది.

### రోడ్డు రవాణా కార్పొరేషన్

1958 జనవరి 11 వ తేదీన ఒక రోడ్డు రవాణా కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. ప్రారంభంలో యీ కార్పొరేషన్ తెలంగాణా లోని రోడ్డు రవాణా సంస్థను తన ఆధ్వర్యంలోనికి తీసుకుని, 1958 ఏప్రిల్ నుండి కృష్ణా జిల్లాలో తన కార్యకలాపాలను వ్యాపింపజేయాలని ఆలోచిస్తున్నది. దీని కేపిటల్ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంచే పూర్తిగా ఏర్పాటు చేయబడింది. కేంద్రప్రభుత్వం కూడా యీ కేపిటల్ లో 25 శాతం రైల్వే నిధులనుండి యివ్వడానికి తమ అనుమతిని తెలిపారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడుగాను, మరి నలుగురు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఇద్దరు కేంద్రప్రభుత్వ నామినీలు, యిద్దరు అనధికారులు కూడిన ఒక స్వతంత్ర బోర్డు యీ కార్పొరేషన్‌ను నిర్వహిస్తుంది.

పరిపాలనకు సంబంధించిన పై మార్పుల తోను, కేంద్ర ప్రభుత్వం నుండి ధనసహాయం తోను యీ కార్పొరేషన్ రాష్ట్ర మంతటను సమర్థమైన రోడ్డు రవాణా సౌకర్యాలను త్వరలో కలిగించగల స్థితిలో ఉండగలదని ఆశించబడుతున్నది.

### స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

ఆంధ్ర, హైదరాబాద్‌లోని రెండు ఫైనాన్షియల్ కార్పొరేషన్ల స్థానే 1956 నవంబర్ 1 వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటుచేయబడింది.దీని ఆథరైజ్డు కాపిటల్ రు. 4 కోట్లు. రు. 100 లు చొప్పున 1,50,000 షేర్లద్వారా రు. 1.50 కోట్లు వసూలైన షెయిడు—అప్ కాపిటల్ ఉన్నది. రు. 70 లక్షల షేర్లు ప్రభుత్వానివి ఉన్నవి. రిజర్వు బ్యాంకు రు. 20 లక్షలు షేర్లు తీసుకొన్నది. మిగతా షేర్లు బ్యాంకులు, జీవిత భీమా సంస్థ, మిగతా భీమా కంపెనీలు, వ్యక్తులు తీసుకున్నారు.

ఈ కార్పొరేషన్‌ను ఒక బోర్డు నిర్వహిస్తుంది. డైరెక్టర్లు 10 మంది. వీరిలో ముగ్గురిని రాష్ట్ర ప్రభుత్వం 'నామినేట్' చేస్తుంది. రిజర్వు బ్యాంకు ఒకరిని, ఇండియా ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఒకరిని 'నామినేట్' చేస్తవి. మేనేజింగ్ డైరెక్టరును కూడా రాష్ట్ర ప్రభుత్వమే 'నామినేట్' చేస్తుంది.

రు. 1,0000 ల నుంచి రు. 10 లక్షల దాకా అవసరం ఉండే చిన్న రకం, మధ్యరకం పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయడానికి గాను ఈ సంస్థ ఉద్దేశింపబడింది. రు. 10 లక్షలకు మించిన అప్పు దరఖాస్తులను ఇండియా ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ పరిశీలిస్తుంది. రు. 10,000 లకు తక్కువ వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల శాఖ పరిశీలిస్తుంది.

వివిధ స్కీముల క్రింద రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంజూరు చేసే ఋణాల పంపిణీ విషయాలను కూడా ఈ సంస్థ నిర్వహిస్తుంది. స్టేట్ బ్యాంకు ఋణాల పరిశీలన, పంపిణీ విషయాలలో ఈ సంస్థ సహాయ పడుతుంది.

ఈ సంస్థ విధించే వడ్డీ రేటు 6 శాతము. మిగతా కొన్ని ఇట్టి సంస్థల రేట్లలో పోలిస్తే, ఈ రేటు ఏమంత ఎక్కువ కాదు.

1956—57 లో ఈ సంస్థ నికర లాభం రు. 2,29,524 లు. పూచీపడ్డ 3½ శాతము డివిడెండును కార్పొరేషన్ ఇవ్వగలందులకై రాష్ట్ర ప్రభుత్వం రు. 2,95,476 లు సబ్‌వెన్షన్‌గా ఇచ్చింది. 1957—58 లో కార్పొరేషన్ మొత్తం లాభం రు. 6,40,000 లు ఉండవచ్చును. ఆదాయపు పన్ను, చట్టబద్ధ నిల్వ నిధులు వగైరాలకు రు. 4 లక్షలను మినహాయిస్తే, నికర లాభం రు. 2,40, 000లు ఉంటుంది. అంటే ప్రభుత్వం రు.2,90,000 లు సబ్‌వెన్షన్‌గా ఇవ్వవలసి వస్తుంది. ఇందుకు అంచనాల్లో తగిన కేటాయింపు చేయబడింది.

కార్పొరేషన్ చేస్తున్న సహాయం ప్రస్తుతం పరిశ్రమల అభివృద్ధికి, విస్తరణకు, కొత్త పరిశ్రమలను ప్రారంభించటానికి పూర్తిగా ఉపయోగించబడు చున్నది.

1957 డిసెంబరు నెలాఖరు వరకు, కార్పొరేషన్ రు. 112 లక్షల వరకు ఋణాలను మంజూరు చేసింది. ఇందులో రు. 45 లక్షల మొత్తం క్రింది పరిశ్రమలకు ఇవ్వబడింది.

పరిశ్రమ
1. పొగాకు, సిగరెట్లు
2. ముద్రణ
3. కెమికల్సు
4. నూనె విత్తుల మరలు
5. లైట్ ఎంజినీరింగ్
6. బియ్యం మిల్లులు
7. బట్టల మిల్లులు
8. ఇవీ, ఇవీ

| మంజూరైన దరఖాస్తులు | మంజూరైన మొత్తం రు. లక్షలు | ఇచ్చిన మొత్తం రు.లక్షలు |
|---|---|---|
| 6 | 17.25 | 9.66 |
| 4 | 3.80 | 0.89 |
| 4 | 11.55 | 2.70 |
| 10 | 34.63 | 15.67 |
| 11 | 6.73 | 4.09 |
| 16 | 4.94 | 2.05 |
| 4 | 11.60 | 0.23 |
| 7 | 21.45 | 9.25 |
| 62 | 111.95 | 44.54 |

### ఏకానమి కమిటీ

ఖర్చు తగ్గించడానికి, సామర్థ్యాన్ని పెంపొందించటానికి వీలుగా పరిపాలనా వ్యవస్థను పునర్నిర్మించడానికి తగిన సిఫారసులను చేయవలసిందిగా ప్రభుత్వం ఒక ఎకానమీ కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి అధ్యక్షుడు స్థానిక పరిపాలనా శాఖామంత్రి. సెక్రటేరియట్‌కు సంబంధించిన పునర్నిర్మాణపు నివేదికను ఈ సంఘం సమర్పించింది. ప్రభుత్వం ఈ నివేదికను పరిశీలించి చాలా సిఫార్సులను ఆమోదించటానికి నిశ్చయించింది. ఇందు మూలంగా ఏడాదికి రు. 10 లక్షల ఖర్చు తగ్గుతుంది. 1958 ఏప్రిలు 1 వ తేదీ నుంచి రెండు అంచెలుగా ఈ నిర్ణయాలు అమలు జరపబడుతాయి. హెడ్సు ఆఫ్ డిపార్టుమెంట్సుకు సంబంధించిన వ్యవహారాలను ఈ సంఘం ఇప్పుడు పరిశీలిస్తోంది. జిల్లా తాలూకా ఆఫీసుల విషయాలు తదనంతరం పరిశీలింపబడుతవి.

### జీవిత ప్రమాణాల సవరణ

ఆహార ధాన్యాల ధరలు, ఇతర వస్తువుల ధరలు పెరిగిపోతూ వుండటం మూలంగా తక్కువ జీతపు ప్రభుత్వ వుద్యోగుల స్థితి చాలా కష్టంగా వున్నది. ఈ విషయం మా అందరి మనస్సుకూ పట్టిందని నేను శాసన సభకు హామీ నివ్వగలను. కేంద్ర ప్రభుత్వోద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు చేసేది ఒకరకం పనే. అర్హతలు సమానమైనవే. పనిచేసేది ఒకే ప్రాంతములోనే. సమాజం లోని స్థాయి కూడా ఒకటే. అయినప్పటికీ వారి జీతాల మధ్య వ్యత్యాసం చాలా ఉన్నది. ప్రభుత్వపు తక్కువ జీతపు ఉద్యోగస్థులందరి పరిస్థితులను బాగుపరచటానికి ఏమైనా చేయాలంటే, కేంద్ర ప్రభుత్వం స్థాయిలకు సమాన స్థానాల్లో ఉన్న ఉద్యోగాలకు చెందిన వారి విషయం ముందు చూడాలి. కాని సెంట్రల్ పే కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పరిస్థితులను కూడా పరిశీలించవలసినదిగా ఆదేశ మివ్వలేదు. అలా చేసివుంటే ఇప్పటికీ వ్యత్యాసాలు తగ్గింప బడటానికి వీలుండేది. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాల విషయమై సిఫార్సులు ఏమీ చేయకపోయినప్పటికీ, కేంద్ర వేతనాల సంఘం వారు కేంద్ర ఉద్యోగుల పరిస్థితులను యావత్తు దేశపు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పరిశీలించవలసిందిగా కేంద్ర వేతనాల సంఘానికి తెలియజేశాము. దేశంలోని యావత్తు వసతుల పరిస్థితి దృష్ట్యా కేంద్ర ఉద్యోగుల జీతాల విషయం ఆలోచించాలి. తర్వాత కేంద్ర రాష్ట్ర నాన్ గెజెటెడ్ ఉద్యోగు లందరి జీతాలను పెంచటానికి తగిన స్తోమతు ఉన్నదా లేదా అనేది విచారించాలి. మరి దేశం యావత్తుకు ఒక్కే ప్రమాణం పనికిరాదు. ధరలు తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఒకానొక ప్రమాణాన్ని ప్రాతిపదికగా నిర్ణయించి, అవసరమై ధరలు హెచ్చుగా ఉన్న ప్రాంతాల్లో అధికం చేయటానికి వీలుగా ఏర్పాట్లు చేయాలి. అలా ఒక ప్రాతిపదికను, మూల ప్రమాణాన్ని నిర్ణయించటంలో, రాష్ట్ర ప్రభుత్వ జీతాలను లెక్కలోకి తీసుకోవాలి. స్థానికంగా కేంద్ర రాష్ట్ర ఉద్యోగుల జీతాల మధ్య వ్యత్యాసాలు లేకుండా చూడాలి. ఇక మేము రాష్ట్రోద్యోగుల జీతాలను పెంచలేక పోతున్నామంటే, అందుకు కారణం అట్టి అభిమతం మాకు లేకపోవటం మాత్రం కాదు. కేవలం రాష్ట్ర ఆర్థిక పరిస్థితియే అందుకు కారణం. పెద్దగా ఈ విషయంలో ఆదుకొనటానికి తగిన సావకాశం లేకుండా ఉన్నది. అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కూడా కొంత భారం వహిస్తామనటం మూలంగా, కరువుభత్యం కింద రు. 6 లు హెచ్చించాము. ఈ హెచ్చింపు రాష్ట్ర ఉద్యోగులకు, స్థానిక సంస్థల ఉద్యోగులకు వర్తిస్తుంది.

కరువు భత్యంతో సహా మొత్తం వేతనం నెలకు రు. 60 లకు మించనట్టి ఉద్యోగుల విషయంలో, రు. 12 లకు మించకుండా కరువు భత్యం పెంచటానికి అయ్యే ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 100కి 66 2/3 పాళ్లు భరిస్తానని, అలాగే మొత్తం నెలసరి వేతనం రు.100 లకు మించనట్టి ఉద్యోగుల విషయంలో 100 కి 33 1/3 పాళ్లు భరిస్తానని మొదట్లో తెలియజేసినది. కాని మేము ఇంకొక అడుగు ముందుకు వెళ్లినాము. మొత్తం నెలసరి వేతనం రు.106 లకు మించని ఉద్యోగు లందరకూ నెలకు రు6లకు అదనపు కరువుభత్యాన్ని మంజూరు చేసినాము— ఈ వేతన నిర్ణయంలో అవసరమైన సర్దుబాట్లు వుంటాయి. 1958 జనవరి నెలలో పరిస్థితులను తిరిగి పరిశీలించిన పిదప, నెలకు రు. 100 లు సంపాదిస్తున్న వా రందరకూ మరొక ఆరు రూపాయల నధికంగా మంజూరు చేసితిమి. అంతేకాదు రు. 100 లకు ఎక్కువ రు. 200 లకు తక్కువ సంపాదిస్తూ హైదరాబాద్-సికిందరాబాద్ నగరాల్లో ఉంటున్న ఉద్యోగులకు కూడా ఈ అదనపు ఆరు రూపాయల కరువు భత్యం వర్తించేట్టు నిర్ణయించినాము. పై వేతన ప్రమాణ విషయంలో కూడా అవసరమైన సర్దుబాట్లు వుంటాయి. ఈ కరువు భత్యపు హెచ్చింపు మూలంగా మొత్తం ఖర్చు రు. 178 లక్షలు అవుతుందని అంచనా వేయబడింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రు. 78 లక్షలు భరిస్తుంది. మిగతా రు. 100 లక్షల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవాలి. అయితే, కేంద్ర ప్రభుత్వం పైన వివరించిన తన మొదటి అభిప్రాయాన్ని మనకు వీలుగా సవరించుకొన్నది. అదనపు కరువు భత్యంతో సహా నెల జీతం రు. 100 లకు మించని ఉద్యోగు లందరి విషయంలో రు. 12 దాటకుండా అదనపు కరువు భత్యం ఇవ్వటానికయ్యే ఖర్చులో మూడింట రెండు పాళ్లను భరించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఇందు మూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకెక్కువ ఆరి కసహాయం లభిస్తుంది.

గ్రామోద్యోగుల విచార సంఘపు సిఫార్సులను పరిశీలించి, ప్రభుత్వం గ్రామోద్యోగుల జీతాలను క్రిందివిధంగా హెచ్చించడానికి నిశ్చయించింది. ఈ హెచ్చింపులు 1958 జనవరి 1 వ తేదీనుండి అమలులోకి వచ్చాయి.

| | | నెలకు |
|---|---|---|
| గ్రామ కరణాలు ... | రు. | 5 |
| గ్రామ మునసబులు ... | రు. | 3 |
| గ్రామ ఐంట్రోతులు ... | రు. | 2 |

ఇందువూలంగా ఏడాదికి రు. 15 లక్షలు ఖర్చు అవుతుంది.

ప్రాథమిక. సెకండరీ ఉపాధ్యాయుల వేతనాలను కూడా పెంచాలని నిశ్చయించినాము. ఇందుకుగాను పై ఏడాది బడ్జెటులో రు. 34 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో కొంత కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది.

### ముగింపు

నా ప్రసంగాన్ని ముగించే ముందు, మరొకసారి నేను ఉద్ఘాటించవలసి వుంది — మన ఆర్థిక పరిస్థితి విషయంలో నిశ్చితంగా,దిలాసాగా ఉండటానికి వీలులేదని, వివిధ రంగాల్లో మనం స్థిరంగా పురోగమిస్తున్నా మనే మాట నిజమే. కాని ప్రజల కింకెక్కువ సంతృప్తిని కలిగించడానికి మన మింకెంత చేయవలసి వున్నదో కూడా మనకు బాగా తెలును. ప్రజలు కోరుతున్న కార్యక్రమాలలో ఇంకా అనేకం ప్రారంభించవలసి యున్నవి. వాటికి మనం ఇకముందు పూనుకోవాలి. కాని వాటి విషయంలో ఈ ఏడాది బడ్జెటులోగాని, లేక రెండవ పంచవర్ష ప్రణాళికలో గాని ఎట్టి కేటాయింపూ చేయలేకపోయినాము. కొన్ని వైపులనుండి జీత భత్యాలధికం చేయవలసిందిగా కోరుతున్నారు. ఇందు మూలంగా ఖర్చు బాగా అధికం అవుతుంది. మన వనరులను అధికం చేసుకునేందుకై క్రొత్త ఆధారాలను, వరుపాయాలను మనం అన్వేషిస్తూనే వుండాలి. ఇంకెక్కువ ఆదాయాన్ని ఆర్జించుకోవాలి. దానిని ప్రజా సౌకర్యములకై వినియోగించాలి. మన పెట్టుబడి పద్దు క్రింద ఖర్చులకుగాను మనం విస్తారంగా అప్పు తెచ్చుకోవాలి కూడా. పొదుపు ఉద్యమం నిర్విరామంగా సాగిపోవాలి. ఖర్చులు తగ్గించుకొని, పొదుపు చేసుకొని, ప్రభుత్వ కార్యక్రమాలకై వినియోగించవలసిందిగా మనం ప్రజలను ఉత్సాహపరుస్తూ వుండవలె. ప్రబోధిస్తూ వుండాలి. మన రెండవ పంచవర్ష ప్రణాళిక నిజానికి రెండవ 'స్పుట్నిక్' లాంటిది. ఇంకా మరెన్నో అట్టివి ఉద్భవించాలి. 1958—59 సంవత్సరంలో ప్రణాళికా ఖర్చులో మన వంతు రు. 12 కోట్లను సమకూర్చగలమని మనము ప్రణాళికా సమితికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి.

మరి, రిజర్వు బ్యాంకి నుంచి తీసుకున్న ఓవర్‌డ్రాఫ్టును ఏదో విధంగా తీర్చేసుకోవాలి. అవసరమైతే ఇందుకు బ్యాంకులో వున్న మన 'స్టాక్సు' ను అమ్మి అయినాసరే. 100 కి 4 రూపాయలు వడ్డీ చెల్లించుకుంటూ, పెద్ద ఓవర్‌డ్రాఫ్టును ఉంచుకొనటం ఏమంత వాంఛనీయమూ కాదు. మంచిదీ కాదు. మన 'స్టాక్సు' మీద నగటున 100 కి 2 3/4 వస్తుంది. 1954 — 1955 లో ఆంధ్రరాష్ట్రం రు. 19.82 కోట్ల రెవిన్యూ రాబడితో ఆరంభమైంది. ఈ ఏడాది, ఆంధ్రప్రదేశ్‌లో రు. 63.66 కోట్లు దాటవచ్చునని అనుకుంటున్నాము. ఇందులో తెలంగాణా భాగం కూడా ఇమిడి వున్నది. పారిశ్రామిక ఉత్పత్తిని ఇంకొంచెం అధికం చేసుకుని, ఖనిజ ఉత్పత్తిని అనుకొన్న రీతిన పెంపొందించుకుంటే, రానున్న మూడు నాలుగు సంవత్సరాలలో రు. 100 కోట్ల రెవిన్యూ బడ్జెట్‌ను సమకూర్చుకో గలుగుతాము.

ప్రసంగాన్ని ముగించే ఈ తరుణంలో మన ఆర్థిక శాఖా కార్యదర్శి శ్రీ దామోదర రెడ్డిని, ఉప కార్యదర్శి శ్రీ యమ్. ఎ. అబ్బాసీని, ఆర్థిక శాఖలోని ఇతర అధికార్లను, మిగతా ఉద్యోగులను — మన రెవిన్యూ జమా ఖర్చులను నిరంతర జాగరూకతతో కనిపెట్టుతూ, వారు చేస్తున్న గణనీయమైన సేవకు వారిని—నేను ప్రశంసిస్తున్నాను.

బడ్జెట్టును సమర్పిస్తూ నేనుచేసిన ఈ ప్రసంగాన్ని ఓపికతో విన్నందుకు అధ్యక్షుని, గౌరవనీయులైన శాసనసభ్యులను అభినందిస్తున్నాను.

---

వర్తమాన ఆర్థిక సంవత్సరాంతం నాటి దేశంలో 2,925 పెద్దరకం సహకారసంఘాలూ 2,000 చిన్న రకం సహకార సంఘాలు నెలకొల్పబడగలవని సహకార శాఖాభివృద్ధి కార్యక్రమ సమీక్ష నుబట్టి తెలుస్తోంది.

## రేడియో

(ఫిబ్రవరి 28, శుక్రవారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 శిష్ట్లా (బ్రహ్మయ్యశాస్త్రి); వయొలిన్; 7-40 గాంధీ చర్చ — భజనావళి; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం : 1-0 (న్యూ. ఇ); 1-30 (ఇ); 1-40 (హిం. తె. వా); 2-0 వేణువు: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వేణువు: నిలయ విద్వాంసుడు; 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు—వక్త్రావళి కార్యక్రమం; సంగీతపాఠం; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—పిటికి దూరంగా ఉండాలి : విసపు కురుపు—ప్రసంగం; ఎల్లమ్మ పురాణకాలక్షేపం; భజన కీర్తనలు; ఊరిబావి ముచ్చటలు; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—బృందగానం; మల్లెతోటలు—రూపకం; పల్లెపాటలు, కబుర్లు, కాకరకాయలు;7-30 కె. ఎస్. వెంకటరామయ్య: వయొలిన్, వి. త్యాగరాజన్ : వయొలిన్; (మద్రాసునుండి రిలే); 8-55 వేటి పార్లమెంటు కార్యక్రమం; 9-0 (ఆం. వా); 9-15 వజ్రాదాసి కథోరాని : నాటిక—రచన: టి. హేమలతాదేవి; 9-30 (న్యూ. ఇ); 10-0 శిష్ట్లా (బ్రహ్మయ్యశాస్త్రి): వయొలిన్; 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ):** 319.1 మీటర్లలో ఉ॥ 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; 7-30 (న్యూ. ఇ), మధ్యాహ్నం; 1-30 (ఇ); 1-40 (హిం. వా); 1-50 (ఇ); 2-40 వయొలిన్ : నిలయ విద్వాంసుడు; సాయంత్రం : 5-30 ఆకాశవాణి రికార్డులు; 5-45 గాంధీచర్చ; 6-0 విరామ సంగీతం; 6-15 మొక్కపాటి నాగేశ్వరరావు: వీణ; 6-45 కల్యాణి వర్ధనాథన్ : గాత్రం; 7-30 కె. ఎస్. వెంకటరామయ్య: వయొలిన్, వి త్యాగరాజన్ : వయొలిన్, వి. నాగరాజన్ : మృదంగం; 9-0 (న్యూ. ఇ); 9-15 ఆకాశవాణి రికార్డులు; 9-30 (న్యూ. ఇ); 9-50 (ఇ); 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 (ఇ); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (ఇ); 1-30 (ఆం. వా); 1-40 (ఇ); 1-50 (తె. వా); 2-0 (ఇ); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 వేణువు: నిలయ విద్వాంసుడు (విజయవాడనుండి రిలే); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం : 5-30 (ఇ); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-45 (ఇ); 10-30 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 405.4 మీటర్లలో ఉ॥ 6-50 (ఇ); 7-0 (తె. వా); 7-15 (న్యూ. ఇ); 8-0 (ఆం. హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; 8-45(న్యూ.ఇ); మధ్యాహ్నం : 12-30(ఇ); 1-0 ప్రీసంపార (ఉ); 1-45(ఇ); 1-50 (తె. వా); 2-0 (ఇ); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు—సంస్కృత నాటక కథలు : ప్రతిమ జరుగుతూవున్న వ్యవహారాలు; 2-40 (ఇ); 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 3-45 పాఠశాలలకు (ఉ); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామసీమ — విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—విజయవాడ వలె; 7-30 కె. ఎస్. వెంకటరామయ్య: వయొలిన్. వి. త్యాగరాజన్ : వయొలిన్ (మద్రాసునుండి రిలే); 9-0 (ఆం. ఉ. వా); 9-30 (న్యూ. ఇ); 9-50 గాంధీచర్చ—కె. దాశరథి; 10-0 డి. శంకరబాయ్ : రాగ్ జైజైవంతి—విలంబిత్ (ఏక్‌తాళ్), ద్రుత్ (తీన్‌తాళ్); 10-30 ప్రసార సమాప్తి.

ఎల్లోరా ఆర్ట్ ఇండస్ట్రీస్,
లోహర్ చాల్, బొంబాయి-2.

మధురమైన మీ ఆనందాని
నూట్రైన్ మేలిరకం మిఠాయిలు
దినూట్రైన్
కన్‌ఫెక్షనరీ కంపెనీ లిమిటెడ్
చిత్తూరు — ఆంధ్ర.

హింద్ సైకిల్. ఆర్డరుతో రు. 40/- యిచ్చిన తరువాత 10 నెలల వరకు నెలకు రు. 11/- లున్ను చెల్లించి ఒక హింద్ సైకిల్ కొనుక్కోండి. సమీపమున గల రైల్వే స్టేషను పేరు తెలుపుతూ ఇంగ్లీషులో ఆర్డరు పంపండి.
BOMBAY MERCANTILE CO.,
'O' Bombay-23.

లూమ్ మరియు లిమిట్ స్విచ్‌లు


పూర్తిగా మూయబడిన స్క్వేరల్ కేజ్ క్రేన్ ప్రొటెక్టెడ్ మోటార్లు కూడ.
ఇండియాలో ముఖ్య కేంద్రములందరి దాలకు, డీలర్లకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

గొంతు నొప్పి?


పాటిక్ కన్ఫెక్షనరీ లిం. మద్రాసు-1

## 1958లో మీ అదృష్టము


మీ పేరు, అడ్రెసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డు మీద వ్రాసి పంపండి. రు. 1-4-0 లకు (పోస్టేజి అదనం.) రాబోవు 12 నెలలకు మీ జీవితఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్స్‌ఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్ట గ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి.
పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్‌జ్యోతిషి,(ఎం-13)జులుందర్‌సిటీ,
Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.

మద్రాసు సిటీ మధ్యలో
# హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్సు బుకింగ్ ఆఫీసు ఎదురుగా
- మద్రాసునగరం మధ్యలో స్థాపింపబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినల్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాకిలి వద్దనే రవాణా వసతులు కలవు.
- హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రశస్తమైన భోజన వదుపాయములు కలవు.

టెలిఫోన్ : 84170

# సంగ్రహ ప్రకటనలు

## వేలం నోటీసు

**గుంటూరు మార్కెట్టు కమిటీ, గుంటూరు**

ఈ కమిటీ తాలూకు ఒక విల్లిస్ జీప్ యుటిలిటీ వ్యాన్, రెండు కాన్‌టో మీటర్లు (అన్నియు మంచి స్థితిలో ఉన్నవి) 10—3—58 తేది సాయంకాలం రెండు గంటలకు గుంటూరు మార్కెట్టు కమిటీ ఆఫీసులో బహిరంగ వేలంలో విక్రయించబడును. ఆఫీసు పనిచేయు కాలంలో అనగా ఉదయం 10—30 గంటలనుంచి సాయంత్రం 5 గంటల లోపల వ్యాన్, కాన్‌టో మీటర్లు తనిఖీ చేసికొనవచ్చును. వేలం పాట కమిటీ ఆమోదమును పొందిన తరువాత వస్తువులు డెలివరీ యివ్వబడును. వేలం వివరములు షరతులు పోస్టుద్వారా గాని, స్వయముగా గాని ఉచితముగా కమిటీ ఆఫీసునుండి పొందవచ్చును.

(సం) ఎం. వెంకట్రామయ్య, సెక్రటరీ.

**నరసరావుపేట మునిసిపాలిటీ**

1958 — 59 సంవత్సరమునకు మునిసిపల్ మార్కెట్లు, బండ్లదొడ్లు, బస్సుస్టాండు, కబేళాలు మున్నగు వాటిలో రుసుము వసూలు చేసుకొను హక్కులను 14—3—58 తేదీ శుక్రవారం రోజునను, అవుసరమైన యెడల దరిమిలా ఆఫీసు పనిచేయురోజులలో ఉదయం 9 గంటల నుండి మునిసిపల్ ఆఫీసులో కమీషనరు గారిచే గాని, వారిచే అనుమతించబడినవారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులను, కావలసిన యితర విషయములను మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఆర్. వెంకటరాజు, కమీషనరు.

## టెండరు నోటీసు

**పెదపాడు పంచాయతీ, ప. గో.**

పెదపాడు పంచాయతీకి ఆర్. సి. సి. పైపులు, స్తంభములు, తాతా వారి ముళ్ల తీగె చుట్టలు పంచాయతీ ఆఫీసువద్ద డెలివరీకి సప్లయి చేయుటకు సీల్డు కొటేషన్లు గవర్నమెంటు వారిచే అప్రూవు చేయబడిన ఇండస్ట్రీస్ నుండి 7—3—1958 వ తేదీ మ. 3 గం. వరకు అందుకొనబడును. పై వస్తువుల వివరములు పంచాయతీ ఆఫీసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును. ఇందుకు రు. 100/—లు డిపాజిట్టుతో సహా దాఖలైనవి మాత్రమే విచారించబడును.

(సం.) పి. వి. సుబ్బారావు, కార్యనిర్వాహకాధికారి.

## ఐ.ఏ.సి. మోటార్‌బండ్ల అమ్మకం

**ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్, మద్రాసు - 27.**

మద్రాసు—27, ఎయిర్‌పోర్టు నందలి ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ వారు బహిరంగ వేలములో 7—3—58 తేది మ. 2—30 గం. లకు మీనంబాకంలో తమ అదనంగా ఉన్న 4 బండ్లను, (కార్లు, ప్యాసెంజరు కోచీలు వగైరా) విక్రయించెదరు. సదరు బండ్లను 28—2—58 లగాయితు 5—3—58 వరకు ఉ. 9 గం. నుంచి సా. 4 గం. వరకు తనిఖీ చూచుకో వచ్చును. మిగతా వివరములు మద్రాసు—27, [illegible] సప్లయిస్ ఆఫీసరు ఆఫీసు నుండి పొందవచ్చును.

**నైజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.**

మా షరతుల ప్రకారం గ్యారంటీగా 6.5% కంటె తక్కువ కాకుండ ఆర్గానిక్ నైట్రోజన్ వున్న 500 టన్నులు తక్కువ కాకుండ వేరుశనగ పిట్టు (ఎక్స్‌పెల్లరు) సుమారు 8,600 టన్నులుకాని అందులో కొంత భాగం కాని సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. బోధన్ రైల్వే స్టేషన్‌కు ఎఫ్. ఓ. ఆర్. గా పంపవలెను. దిగువ తెలిపిన ప్రకారం రెడీ డెలివరీకి, ఫార్వర్డు డెలివరీకి సప్లయి చేయవలెను.

1—4—58 నుంచి 31—5—58 వరకు 4,500 టన్నులు.

1—10—58 నుండి 30—11—58 వరకు 41,00 టన్నులు.

ఒక్కొక్క ఐటంకు 500 టన్నులు అంతకు హెచ్చు సప్లయికి టెండర్లు పరిశీలింపబడును. సదరు టెండర్లు మాకు 10—3—58 మ. 1 గం. లోపుగా చేరునట్లు పంపవలెను. ప్రతి టెండరుతో ఒక్కొక్క టన్నుకు రు. 5/—ల వంతున ధరావతు సొమ్మును, "గుడ్ ఫర్ పేమెంట్" అని సర్టిఫై చేసి ఏ షెడ్యూల్డు బ్యాంకిమీదనైనా చెక్కుగా గాని, పైరేటు ప్రకారం చెల్లించినట్లు మా అక్కౌంట్స్ డిపార్టుమెంటునుంచి పొందిన నగదు రశీదుగాగాని టెండరుతో జతపరిచి పంపవలెను. సప్లయి చేయదలిచిన మూనెపిట్టు శాంపిలు కూడ పంపవలెను.

టెండరు షరతులు పెట్టు 1 కి రు. 1/- వంతున నగదుగా గాని, మణిఆర్డరు ద్వారాగాని చెల్లించి ఈ ఆఫీసునుండి పొందవచ్చును.

ఏ టెండరుగాని, పూర్తిగాగాని, కొంత భాగం గాని ఎట్టి కారణములు తెలుపకుండ అంగీకరించడానికి, నిరాకరించడానికి, మాకు అధికారము కలదు. పర్చేజింగు డిపార్టుమెంటు, అబిద్ రోడ్డు, హైదరాబాద్, దక్కన్.

## ప్రకటన

శ్రీ అన్నమాచార్యుల వార్షికోత్సవము 1958 మార్చి నెల 16, 17, 18 లలో తిరుపతి యందు శ్రీ త్యాగరాజ మందిర ముందు జరుగును. శ్రీ తాళ్లపాకం అన్నమాచార్యుల కృతులను బాగుగ తెలిసిన వాటిని బహుళ ప్రచారమునకు తెచ్చుటయే ముఖ్యోద్దేశముగా గల సంగీత విద్వాంసు లెల్లరును ఈ వార్షికోత్సవములలో పాల్గొనవచ్చును. ఈ ఉత్సవములో పాల్గొను సంగీత విద్వాంసులు ఈ దిగువ కనబరచిన చిరునామాకు 28—2—58 తేదీలలో తెలియపరచవలయును. ఎన్నికయిన సంగీత విద్వాంసులు తమ ఖర్చులను తామే భరించవలయును. భోజనము, వసతి సదుపాయము ఉచితముగ ఏర్పాటు చేయబడును.

ప్రిన్సిపాల్,
శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కాలేజి, తిరుపతి.

## ప్రకటన

**కోనూరు గ్రామ పంచాయతి**

కృష్ణాజిల్లా దివి తాలూకా కోనూరు గ్రామ పంచాయతీ యెగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే వారి ఆఫీసులో 8-3-58 తేదీ సాయంకాలము 4 గంటలకు యీ క్రింద చూపబడినవాటికిగాను సీలు వేయబడిన టెండర్లు అంగీకరించబడును. దాఖలు చేయబడిన టెండర్లు అదేరోజు సాయంకాలము 4-15 ని. లకు తెరువబడును. సదరు పనుల కెదురుగా—చూపబడిన టెండరు డిపాజిట్టు చెల్లింపనివారి టెండర్లు అంగీకరింపబడవు. సదరు పనికి ఒక్కొక్కదానికి టెండరు ఫారం ఖరీదు ఒక రూపాయి. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసులో ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. నక్కలకోడులో ఓపెన్ డ్రైవు కల్వర్టు దొడ్డి నిర్మించుట
   యెస్టిమేటు మొత్తం రు. 1150/—
   టెండరు డిపాజిట్టు రు. 57.50/—
2. 1958-59 సం. నకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట
   టెండరు డిపాజిట్టు రు. 10/—
3. (ఏ) 1958-59 సం. నకు లైటింగు సామానులు సప్లయిచేయుట
   టెండరు డిపాజిట్టు రు. 25/—
   (బి) 1958-59 సం.నకు కిర్సనాయిలు, అగ్గిపెట్టెలు సప్లయి చేయుట
   టెండరు డిపాజిట్టు రు. 25/—
4. 1958-59 సం.నకు పంచాయతీ రబ్బిష్ కార్టుటు దున్నపోతును, డ్రయివరును సప్లయి చేయుట
   టెండరు డిపాజిట్టు రు. 10/—

మరియు:

ఈ క్రింద చూపబడిన ఐటములకు 8-3-58 తేదీ ఉదయం 10-30 గంటలనుండి సదరు పంచాయతీ యెగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే వారి ఆఫీసువద్ద బహిరంగ వేలము వేయబడును. దిగువ చూపబడిన ధరావతు సొమ్ము చెల్లించినవారు మాత్రమే పాటయందు పాల్గొనవలెను. యితర వివరములు పంచాయతీ ఆఫీసులో ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును:

1. 1958-59 సంగనకు భీమనది చానల్‌పై (పంచాయతీ యేరియాలో) మామిడిచెట్ల కాయలను కోసుకునే హక్కు
   ధరావతు రు. 10/—
2. 1958-59 సంగనకు కంపోస్టు యెరువు పాట
   ధరావతు రు. 10/—
3. 1958-59 సంగనకు పాత పేపర్ల పాట
   ధరావతు రు. 10/—
4. 1958-59 సం.నకు గ్రామంలో టూరింగ్ టెంటార్సునుండి ఫీజు వసూలు చేసుకునే హక్కు
   ధరావతు రు. 25/—

యెగ్జిక్యూటివ్ ఆఫీసరు, కోనూరు.

## టెండరు నోటీసు

**హిందూస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్ (ప్రైవేట్) లిమిటెడ్, బెంగుళూరు**

**టెండరు నోటీసు నం. HAL/బియ్యం/Wel/268–58**

ఒక్కొక్కటి 100 మైసూరు శేర్ల వంతున 810 పల్లాల పాలిషు చేసిన సన్నని పచ్చి బియ్యం సప్లయి చేసేనిమిత్తం సీల్డు టెండర్లు దిగువ సంతకందారు ఆఫీసులో 10—3—58 ఉ. 10 గం. వరకు తీసుకొనబడి, తరువాత వెంటనే అచట హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. దీనికి నిర్ణీత టెండరు ఫారం లేదు. టెండరుదార్లు తమ టెండర్లను డబుల్ కవర్లలో పంపవలెను. లోపలి కవరుమీద **Tender For Rice/WEL/268-58** అని సూపర్ స్క్రైబ్ చేసి సీలు చేయవలెను. పై కవరుమీద, అందులో టెండరు వున్నదనే సంగతి ఏమీ తెలియకుండా, దిగువ సంతకందారు అడ్రెసు వ్రాయవలెను. ఒక్కొక్క టెండరుతో, హిందూస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్ (ప్రైవేట్) లిమిటెడ్‌కు చెల్లింపబడేట్టు రు. 12-50 లకు క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరు జతపరిచి పంపవలెను. ఈ సొమ్ము వాపసు చేయబడదు. ఒక్కొక్క దానికి అర "సెవు" వంతున బియ్యానికి మూడు శాంపిల్సు సీలుచేసి చీటీలు అంటించి పంపని యెడల సదరు టెండర్లు గమనింపబడవు.

**డెలివరీ :** 1958 మార్చి 4 వ వారంలో మా ఆహార ధాన్యముల డిపోవద్ద డెలివరీ చేయవలెను. కాళీ గోనెలు మాచే సప్లయి చేయబడును. లేదా డెలివరీ అయిన వెంటనే టెండరుదారుల గోనెలు వాపసు చేయబడును.

**కొలత : HAL** వారిచే సరిచూడబడును. గెలుపొందిన టెండరుదారు టెండరు అంగీకరించినట్లు తెలియజేయబడిన మూడు రోజులలో టెండరు విలువలో ధరావతు సొమ్ముక్రింద 5% సొమ్మును డిపాజిట్ చేయవలెను. **HAL** వారికి తృప్తికరంగా వుండేట్లు కంట్రాక్టు నిర్వహింపబడని పక్షంలో సదరు సొమ్ము **HAL** కు ధుక్తపరచుకొనబడును. ఆర్డరుజయప్రదంగాను, తృప్తికరంగాను నెరవేర్చిన తరువాత ధరావతు సొమ్ము వడ్డీ లేకుండ వాపసు చేయబడును. ఈ టెండరుకు సంబంధించిన ఆర్డరు మా కంట్రాక్టు నియమ నిబంధనలకు లోబడి యుండును.

తక్కువ టెండరు గానీ, ఏ టెండరు గాని ఎట్టి కారణములు తెలుపకుండనేనిరాకరించుటకు దిగువ సంతకందారుకు హక్కు గలదు.

పర్చేజ్ మేనేజరు,
బెంగుళూరు, 24–2–58.

## కావలెను

చిత్తూరు జిల్లా, రేణిగుంటలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, ఆంధ్రప్రభ, దినమణి కదిర్, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మేందుకు ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ, మద్రాసు.

# జపాన్ నౌకల ఖరీదుకు ఇండియా నిర్ణయం

## వాణిజ్యనౌకల చట్టాన్ని జాయింటు కమిటీకి పంపాలని సూచిస్తూ రవాణా మంత్రి ప్రకటన

('ఆంధ్రప్రభ' పార్లమెంటరీ విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—

వాణిజ్య నౌకల చట్టాన్ని పార్లమెంటు ఉభయసభల జాయింట్ సెలక్టు కమిటీకి పంపాలని ప్రతిపాదిస్తూ జపాన్ అనుకూలమైన షరతులతో వాగ్దానం చేసిన ఎన్ ఋణంనుంచి ఇండియా ఆరు నౌకలను కొనడానికి అవకాశం వున్నదని కేంద్ర రవాణా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పేర్కొన్నారు.

"అగినంత విదేశ మారక ద్రవ్యం లభించే పక్షాన మనం వచ్చే రెండు సంవత్సరాలలోను 20 నుంచి 24 నౌకలను సేకరించుకోవాలి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి తొమ్మిది లక్షల టన్నేజీ గల నౌకలను సమకూర్చుకోవాలన్న లక్ష్యానికి అనుగుణంగా మరికొన్ని నౌకలను ఆ తర్వాత ఖరీదు చెయ్యాలి" అనికూడా శ్రీ శాస్త్రి వివరం చేశారు.

లోకసభ వాణిజ్య నౌకల చట్టాన్ని జాయింటు సెలెక్టు కమిటీకి పంపింది. బిల్లుపట్ల సభ్యులు ఏకగ్రీవంగా హర్షం వెలిబుచ్చారు. అన్ని పక్షాల సభ్యులు కూడా ప్రణాళిక ముగిసే నాటికి నౌకల విషయంలో పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని మంత్రికి సూచించారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి జవాబిస్తూ, ప్రణాళిక పరంగా పెట్టుకొన్న లక్ష్యాన్ని చేరుకొనడమేగాక, ఇంకా ఎక్కువగా కూడా ఇండియా సాధించగలదనే తాను ఆశిస్తున్నానని అన్నారు. విదేశమారక ద్రవ్యంలో ఎటువంటిచిక్కులున్నప్పటికీ ప్రణాళిక లక్ష్యంలో మరొక లక్ష టన్నులు చేర్చాలనే తాను అభిలషిస్తున్నానని ఆయన అన్నారు.

మంత్రి యింకా యిలా అన్నారు:

"కొత్త ఓడలు, ఒకసారి ఉపయోగించబడిన నౌకలను ఖరీదు చేయడానికి యిప్పుడు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. జపాన్ ఇండియాకు యిచ్చే ఋణంనుంచి కనీసం ఆరడజను నౌకలను కొనడం సంభవం కావచ్చు. జపాన్ సూచించిన షరతులు "చాలా అనుకూలంగా" ఉన్నాయి. పశ్చిమ జర్మనీ, అమెరికా వంటి దేశాలతో యిప్పుడు రాయబారాలు జరుగుతున్న ఋణాలలో కూడా కొంత భాగంగా నౌకల అభివృద్ధికి గాను మా శాఖకు కేటాయింపబడగలదనే నేను విశ్వసిస్తున్నాను."

స్టేట్ మంత్రి శ్రీ రాజబహదూర్ ప్రసంగిస్తూ, పెద్ద ఓడలనే గాక మైనర్ రేవులను ఎక్కువగా ఉపయోగించుకొనడానికి వీలుగా చిన్న నౌకలు, వేగంగా వెళ్లే నౌకలు కూడా అవసరమని నొక్కి చెప్పారు.

నౌకా మంత్రి శ్రీ రాజబహదూర్ శాస్త్రి యిలా అన్నారు:

"వచ్చే రెండు సంవత్సరాలలోను కనీసంలో 20 నుంచి 24 నౌకలను సమకూర్చుకొనడానికి ప్రయత్నాలు జరగగలవు. పదిలక్షల టన్నుల లక్ష్యాన్ని ద్వితీయప్రణాళికా కాలపరిమితి ముగిసే లోపుగా చేరుకొనడానికి యింకా పెక్కు నౌకలు సమకూర్చుకొనబడగలవు. ముఖ్యమైన రేవుల అభివృద్ధికి వీలుగా కొన్ని పథకాలు పరిశీలించబడుతున్నవి. కలకత్తా, మద్రాసు రేవుల అభివృద్ధికి ప్రపంచం బ్యాంకి వాగ్దానం చేసిన ఋణాలను గురించి తుది ఏర్పాట్లు చేసే నిమిత్తం కొందరు ఉద్యోగులు అమెరికాకు పంపబడుతున్నారు.

ప్రయివేటు నౌకా సంస్థలు తమ టన్నేజీని హెచ్చించే పక్షంలో హెచ్చు ముదరాలు యివ్వడాన్ని గురించి ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ సందర్భంలో ఒక నిర్ణయం త్వరలోనే ప్రకటించబడవచ్చు".

శ్రీ ఎం. ఎలియాస్ (కమ్యూనిస్టు—పశ్చిమ బెంగాల్) బిల్లును హర్షిస్తూ, మరి రెండు నౌకా కార్మాగారాలు నిర్మించబడాలని సూచించారు. విదేశ నౌకా సంస్థల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, నావికులకు కూడా పారిశ్రామిక వివాదాల చట్టాన్ని అనువర్తింప జేయాలని ఆయన అన్నారు. శ్రీ హెచ్. సి. హెడా (కాంగ్రెసు—ఆంధ్ర) మాట్లాడుతూ, మధ్యరకం రేవుల మైనరు రేవులపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలన్నారు.

కేంద్రంలో నౌకాశాఖకు ప్రత్యేకమంత్రివర్గం వుండాలని శ్రీ ఎన్. జి. గోరే (పి. ఎస్. పి. బొంబాయి) అన్నారు.

మొహియుద్దీన్ (కాంగ్రెసు—ఆంధ్ర) ఇతర సౌకర్యాలతోపాటు హజ్ యాత్రీకులకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు సమకూర్చబడాలని అన్నారు.

శ్రీ డి. శర్మ (కాంగ్రెసు—పంజాబ్) డెక్ ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యాలు కలిగించబడాలన్నారు.

శ్రీ జైపాల్ సింగ్ (జార్ఖండ్—బీహార్) భారతీయ నావికుల పనిపాటుల విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించాలన్నారు.

శ్రీ కె. కె. వరియర్ (కమ్యూనిస్టు—కేరళ) మాట్లాడుతూ, కోస్తా నౌకలు మైనర్ రేవుల వద్ద ఆగే ఏర్పాట్లు చెయ్యాలనీ, యిప్పుడున్న నిబంధనలను అందుకు అనుగుణంగా సడలించాలనీ అన్నారు.

వాణిజ్య నౌకల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీ కె. ఆర్. ఆచార్ (కాంగ్రెస్—మైసూరు) అన్నారు. ప్రభుత్వం వాణిజ్య నౌకలను నిర్మించుకొంటే విదేశ నౌకలకు చెల్లిస్తున్న ద్రవ్యం కలిసిరాగలదని కూడా ఆయన అన్నారు.

వాణిజ్య నౌకలలో నౌకరీలకు కోస్తా ప్రాంతంలో నివసించే ప్రజల దరఖాస్తులకు ప్రభుత్వం ప్రాముఖ్య మివ్వాలని శ్రీ ఎస్. బి. మైతి (కాంగ్రెస్—పశ్చిమ బెంగాల్) అన్నారు.

భారతీయ నౌకాదళంలోను, వాణిజ్య నౌకలలోను భారతీయులనే నియమించాలని శ్రీ ఎస్. వై. జాదవ్ (పి. ఎస్. పి.—బొంబాయి) అన్నారు.

ప్రయివేటు నౌకాసంస్థల 'అపార లాభాల'లో కొంత భాగాన్ని ప్రభుత్వం వశపరచుకోవాలని, వారు దానికి సమ్మతించకపోతే ప్రభుత్వమే స్వయంగా నౌకా నిర్మాణానికి పూనుకోవాలని శ్రీ బాలాసాహెబ్‌పాటిల్ (పి. ఎస్. పి.-బొంబాయి) అన్నారు.

మంత్రి శ్రీ రాజబహదూర్ 30 నిమిషాలపాటు సమాధానం చెప్పిన పిదప సభ బిల్లును జాయింట్ సెలెక్టు కమిటీకి పంపింది.

## దేశీయ నౌకలకు కోస్తా వాణిజ్యం ప్రత్యేకింపు

### చట్టం కాలపరిమితి పొడిగింపు

('ఆంధ్రప్రభ' పార్లమెంటరీ విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—1947 నుంచి భారతీయ నౌకలకే కోస్తా వాణిజ్యాన్ని ప్రత్యేకించే శాసనం కాలపరిమితి, నౌకా కంట్రోలు శాసనం కాలపరిమితి పొడిగించబడింది.

రవాణా మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు ఈ నౌకా కంట్రోలు శాసనం కాల పరిమితి పొడిగించడానికి ఉద్దేశింపబడిన బిల్లును లోకసభలో ప్రవేశపెట్టారు.

కోస్తా వాణిజ్యాన్ని భారతీయ నౌకలకు ప్రత్యేకించాలనే ప్రభుత్వ విధానానికి అనుగుణమైన ఈ శాసనం గడువు వచ్చే నెలతో ముగియనున్నందున ఆ శాసనంలోని నిబంధనలు సెలెక్టుకమిటీకి పంపబడిన వాణిజ్య నౌకల బిల్లులో చేర్చబడ్డాయి. ఆ బిల్లు మార్చి 31వ తేదీలోగా శాసన మయ్యే అవకాశం లేనందున మరి రెండేళ్ల పాటు శాసనం కాలపరిమితిని పొడిగించడానికి నిర్ణయించబడింది.

## రెండవ నౌకా నిర్మాణ కర్మాగారం

ఇండియాలో రెండవ నౌకానిర్మాణ కర్మాగారం స్థాపించదగు స్థలం విషయమై బ్రిటిష్ సలహా సంఘం వచ్చే మాసాంతానికి తన నివేదికను ఇండియా ప్రభుత్వానికి అందజేయగలదని నౌకా నిర్మాణ శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు లోకసభలో శ్రీమతి తారకేశ్వరి సిన్హా ప్రశ్నకు జవాబిచ్చారు.

## పార్వతీపురం ఎన్నికల వివాదం

### హైకోర్టులో వాదనలు

హైదరాబాదు, ఫిబ్రవరి 25—పార్వతీపురం లోకసభసీటు ఎన్నిక వివాదంపై నేడు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో డివిజన్‌బెంచి ముందు, సుప్రీంకోర్టు అడ్వకేటు శ్రీ యం. కె. నంబియార్ రెస్పాండెంటు శ్రీ వి. వి. గిరి తరఫున వాదిస్తూ ఎలక్షన్ ట్రిబ్యునల్, ఎలక్షన్ చట్టంలోనివిచిట్టాల్మీదరీయలు చెప్పవచ్చు నన్నారు. ఎన్నికకు సంబంధించిన ప్రతివిషయంమీద ఎలక్షన్ ట్రిబ్యునల్ తీర్పు చెప్పవచ్చునన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 54 (4) వ సెక్షన్ రాజ్యాంగ విరుద్ధంగావుందని వివరించారు.

అంతకు పూర్వం అర్జీదారు శ్రీ సూరిదొర గారి తరఫున శ్రీ పి. రామారెడ్డిగారు వాదించడాన్ని పూర్తిచేశారు రిటర్నింగు ఆఫీసరు ముందు నామినేషనుల పరిశీలన విషయంలో దాని సమన్వయమీద ఎలక్షన్ ట్రిబ్యునల్‌కు అధికారం లేదన్నారు.

శ్రీ నంబియార్ వాదనలు ముగింపు కాకపూర్వమే కోర్టు సమావేశం వాయిదావడింది.

## గరివిడి మాంగనీసు గనులు

### తిరిగి పని చేయించే ప్రయత్నం

హైదరాబాదు, ఫిబ్రవరి 26—శ్రీకాకుళం జిల్లాలోని గరివిడి మాంగనీసు గనుల పనిని ప్రారంభించేటట్లు చేయడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం ఆగనుల మేనేజిమెంటువారికి నచ్చ జెప్పడానికి ప్రయత్నించగలదని సోషలిస్టు సభ్యుడు శ్రీ యం. సత్యనారాయణ రాజు (సోషలిస్టు)గారి ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో చెప్పారు.

నిల్వలు పేరు కొని వున్నందున ఈ గనులలో పనులను నిలిపి వేయడం జరిగింది.

ఈ నిల్వలలో చాలా భాగం గరివిడినుంచి విశాఖపట్నానికి తరలించారని శ్రీ సత్యనారాయణరాజుగారు చెప్పారు. ఈ గనులను మూసివేసినందున పదివేల మంది కార్మికులకు పని లేకుండా ఖాళీగావుండి పోయారన్నారు.

దీనిపై ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోరి కప్పై, వ్యాగనులను తగురీతిని సప్లయి చేస్తూ గరివిడినుంచి మాంగనీసు నిల్వల రవాణాకు రైల్వేవారు తగిన ఏర్పాట్లు చేశారని వివరించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 24—రాష్ట్రంలో ప్రస్తుతానికి రెండు మాత్రమే టూరింగ్ టాకీసు డిమానిస్ట్రేషన్ దళాలు కలవని, వీని సంఖ్యను త్వరలోనే పెంచ దలుస్తున్నామని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ భగవంతరావు గారు నేడు అసెంబ్లీలో శ్రీ రాజారాం ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## 1957-58 రైల్వే సప్లిమెంటరీ బడ్జెట్టు

### 14 కోట్ల రూపాయల పద్దులు లోకసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—రైల్వేమంత్రి శ్రీ జగజీవనరాం, 1957—58 సప్లిమెంటరీ బడ్జెట్టు కింద 45 కోట్ల రూపాయల మంజూరును కోరుతూ కొన్ని పద్దులను నేడు లోకసభలో ప్రతిపాదించారు.

ఈ పద్దులలోని 14 కోట్ల రూపాయలలోను హెచ్చుభాగం విదేశాలలో రైల్వేవారు కొన్న సామానులకు సంబంధించినదిగా వుంది. అందులో ఏడుకోట్లు రైల్వే ఇంజన్లు, కోచీలకు చెంది వుంది. 561 లక్షల సిబ్బంది ఖర్చులకు, 493 లక్షలు రైల్వేలలో మరమ్మత్తులకు చెందినదిగావుంది.

## హైస్కూల్సులో 7 వ ఫారం తరగతులు

### ఈ ఏడాది 67 పాఠశాలలలో

హైదరాబాద్, ఫిబ్రవరి 26—ఆంధ్రప్రదేశ్‌లో 1958—59 విద్యా సంవత్సరం నుంచి 67 హైస్కూల్సులో ఏడవ ఫారం తరగతులు ప్రారంభించగలరని విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎస్. నారాయణప్పగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ హైస్కూల్సును మూడు సంవత్సరాల కింద సర్వార్థ సాధక పాఠశాలలు లేదా హైయర్ సెకండరీ స్కూల్సుగా మార్చడానికి అనుమతిని యిచ్చివున్నా మన్నారు కూడా.

# కొన్ని విలాస వస్తువులపై అమ్మకం పన్ను మార్పు

## సవరణ బిల్లుపై అసెంబ్లీలో చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 25—

ఫైనాన్సు కమిషన్‌వారు చేసిన సిఫారసుల ననుసరించి అమ్మకం పన్ను చట్టాన్ని సవరించడానికి ఉద్దేశింపబడిన బిల్లుపై ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో నేడు చర్చ ప్రారంభమైంది.

ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేసిన అమ్మకం పన్ను చట్టం ప్రకారం పన్ను విధింపబడగల వస్తువుల జాబితా నుంచి పంచదార, పొగాకు, వస్త్రాలను తొలగించడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడిందని, ఆ వస్తువులపై కేంద్రప్రభుత్వం అదనపు ఎక్సైజ్ సుంకాలను విధించగలదని తెలిపారు.

ఈ బిల్లు ప్రకారం 15 విలాస వస్తువులపై అమ్మకం పన్ను హెచ్చింపబడగలదు. ఈ వస్తువుల జాబితా ఇండియా ప్రభుత్వంతోను, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలతోను సంప్రతింపులు జరిపిన తర్వాత తుదిసారిగా నిర్ణయింపబడింది. ఈ జాబితాలోని వస్తువులపై ఒకే విధంగా పన్నుల రేట్లు నిర్ణయింపబడినవి.

ఈ బిల్లు ప్రకారం వెండి బంగారులపై, నగలపై గల అమ్మకం పన్నుల రేట్లు సవరింపబడగలవు. ప్రస్తుతం వెండి బంగారులపై ఒకే దఫా వసూలుచేసే పద్ధతిలో రూపాయకు 1 నయాపైసా చొప్పున, నగలు, వెండి, బంగారు వస్తువులపై రెండు నయాపైసలు చొప్పున అమ్మకం పన్నుల రేట్లు వున్నవి. ఈ బిల్లు ప్రకారం ఆ వస్తువులపై రూపాయకు 2 నయాపైసల చొప్పున ఒకేవిధమైన రేటు వుండగలదు.

ఈ బిల్లు ప్రథమ పఠనం సందర్భంలో తీవ్రమైన వాద ప్రతివాదాలు జరిగినవి. విలాస వస్తువులపై, మైకా, మాంగనీస్ వంటి ఎగుమతి చేసే ఖనిజాలపై బిల్లులో సూచించబడిన విధంగా నూటికి ఏడు వంతుల కంటె అధికంగా పన్నులను విధించాలని ప్రతిపక్షం సభ్యులు కోరారు.

నిత్యావసర వస్తువులపై, ఆహార ధాన్యాలపై అమ్మకం పన్నుల రేట్లు తక్కువగా వుండాలని వారు వాదించారు.

ఈ బిల్లు ప్రథమ పఠనం పూర్తికాకముందే స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు.

ఈ బిల్లును పరిశీలనార్థం సెలెక్టు కమిటీకి పంపాలని కోరుతూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర) గారు తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, రాష్ట్రాలలో అమ్మకం పన్ను నుంచి పంచదార, పొగాకు, వస్త్రాలుమినహాయింపబడినవని, ఈవస్తువులపై ఇండియా ప్రభుత్వం అదనపు ఎక్సైజ్ సుంకాన్ని విధించి, ఆ పన్ను రూపంలో రాగల ఆదాయాన్ని రాష్ట్రాలకు పంచిపెట్టగలదని, కాబట్టి, రాష్ట్రంలో అమ్మకం పన్ను మినహాయించబడిన వస్తువుల జాబితాలో ఈ వస్తువులను కూడా చేర్చడానికి బిల్లు ఉద్దేశింపబడిందని తెలిపారు.

ఇండియా ప్రభుత్వం వారు చేసిన సూచన ననుసరించి విలాస వస్తువులపై నూటికి ఏడు వంతుల చొప్పున ఒకే విధంగా పన్నును విధించడానికి కూడా ఈ బిల్లు తలపెట్టబడిందని, విలాస వస్తువులపై వివిధ రకాలుగా అమ్మకంపన్నుల రేట్లు వున్నందువల్ల వర్తకులు ఆ పన్నుల నుంచి తప్పించుకోడానికి వివిధ పద్ధతులను అనుసరించడానికి అవకాశాలు కలిగినవని, అట్టి అవకాశాలు లేకుండా చేయడానికి ఒకేవిధమైన అమ్మకం పన్నుల రేట్లను విధించడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడిందని ఆయన వివరించారు.

ప్రస్తుతం వెండి, బంగారాలపై ఒకే దఫా వసూలుచేసే పద్ధతిలో రూపాయకు 1/4 నయాపైసల చొప్పున, నగలపై, వెండి బంగారు వస్తువులపై రెండు నయాపైసల చొప్పున అమ్మకం పన్నుల రేట్లు వున్నవని, వివిధ రకాలుగా అమ్మకం పన్ను రేట్లు వుండడం ఒక లోపంగా పరిణమించిందని, ఈ లోపాన్ని తొలగించడానికి బిల్లు ఉద్దేశింపబడిందని, ఈ బిల్లు ప్రకారం ఒకేదఫా వసూలుచేసే పద్ధతిలో రూపాయకు 1/2 నయాపైసల చొప్పున ఒకే విధంగా అమ్మకం పన్ను రేటు నిర్ణయింపబడగలదని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు వివరించారు.

ఈ బిల్లును పరిశీలనార్థం సెలెక్టు కమిటీకి పంపాలనే తీర్మానాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర) గారు ప్రతిపాదిస్తూ, రాష్ట్రంలో పొగాకు, పంచదార, వస్త్రాలపై అమ్మకం పన్ను రద్దు చేయడంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తగ్గిపోగల దన్నారు.

అప్పుడు ఆర్థిక మంత్రి శ్రీ గోపాల రెడ్డి గారు జోక్యం కలిగించుకొని, సభ్యుడు చెప్పిన విషయం నిరాధారమైనదని, ఈ వస్తువులపై అమ్మకం పన్ను రూపంలో గత సంవత్సరంలో 300 లక్షల రూపాయల మేరకు ఆదాయం లభించినదని, ఈ వస్తువులపై అదనపు ఎక్సైజు సుంకాన్ని విధించినప్పుడు రాగల నికరాదాయంలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాకింద 305 లక్షల రూపాయల వరకు రాగలదని భావింపబడుతున్నదని పేర్కొన్నారు.

అన్ని వస్తువులపై ఒకేదఫా వసూలుచేసే పద్ధతిని అమ్మకం పన్ను విధించడం వాంఛనీయమని తాను భావిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

శ్రీ పి. సత్యనారాయణ (పి. డి. ఎఫ్. కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, ఇంగ్లండులో మోటారు కారులపై నూటికి నూరు వంతుల చొప్పున అమ్మకం పన్ను విధింపబడిందని, కాని, ఇండియాలో సోషలిస్టు సమాజ స్థాపన లక్ష్యంతో కృషి చేస్తున్నప్పుడు విలాస వస్తువులపై నూటికి 7 వంతుల చొప్పున మాత్రమే అమ్మకం పన్ను విధించా లనడం శోచనీయమైన, ఈ పన్ను రేటును రూపాయకు కనీసం 50 నయాపైసల వరకు హెచ్చించాలని తెలిపారు.

ఎగుమతి చేయబడుతున్న మైకా, మాంగనీస్ ఖనిజాలపై హెచ్చు పన్నును విధించాలని, విదేశాలు అదనపు భారాన్ని వహించలేకపోవని ఆయన అన్నారు.

వర్తకులలో సాలుకు 25 వేల రూపాయల వరకు టర్నోవర్ గల వారి విషయంలో పన్నును మినహాయించాలని ఆయన కోరారు.

శ్రీ బసవమానయ్య (స్వతంత్ర) గారు మాట్లాడుతూ, బియ్యం, రాగులు, తదితర నిత్యావసర వస్తువులపై అమ్మకం పన్నును మినహాయించాలని కోరారు.

శ్రీ ఇ. చెన్నప్పరెడ్డి (స్వతంత్ర) గారు మాట్లాడుతూ, అమ్మకం పన్నుల ఎగవేతలను నివారించడానికి తగు చర్యలను తీసుకోవా లన్నారు.

శ్రీ తిమ్మయ్యసెట్టి (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, పన్నుల ఎగవేతలకు కేవలం వర్తకులను మాత్రమే బాధ్యులను చేయరాదని, అధికారులకు కూడా కొన్ని కేసులలో సంబంధం వుంటున్నదని, అమ్మకం పన్నుల ఎగవేతలకు వర్తకులను మాత్రమే కాక, అధికారులను శిక్షించడం అవసరమని తెలిపారు.

శ్రీ టి. జాలయ్య (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, అమ్మకం పన్ను చట్టాన్ని అంతులేనన్ని సార్లు సవరించడం మూలంగా గందరగోళ పరిస్థితి ఏర్పడిందని, అమ్మకం పన్ను విధించడానికి సాధారణ సూత్రాలను ప్రాతిపదికగా తీసుకొని సమగ్రమైన బిల్లును రూపొందించడానికి ఒక కమిటీని నియమించాలని కోరారు.

మైకా, మాంగనీస్ వంటి ఎగుమతి చేసే వస్తువులపై పన్నుల రేట్లను, హెచ్చించాలని కూడా ఆయన సూచించారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (పి. డి. ఎఫ్.—కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, అమ్మకం పన్ను చాలా వర్గాలకు నష్టదాయకంగా వున్నదని, అమ్మకం పన్నుల ఎగవేతలు సులభమే నని ఈ బిల్లులో చాలా లోపా లున్నవని, కాబట్టి సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపడం అవసరమని తెలిపారు.


రండి! వినండి!

విశ్వాస ఫలితాలను ప్రత్యక్షంగా చూడండి

పెంటికోస్టల్ క్రైస్తవ మహాసభ—దివ్య శక్తితో చికిత్సచేసే ఉద్యమం కృష్ణాకు గోదావరి జిల్లా ఏలూరు రైల్వే స్టేషన్ దగ్గర 25–2–58 లగాయితు 2–3–58 వరకు జరుగుతని. జర్మనీ మున్నగు ఇతరదేశాలనుండి సుప్రసిద్ధ వక్తలు వస్తున్నారు. దివ్య శక్తిచే చికిత్సచేసే జర్మన్ మహోపదేశకుడు, గంభీర ప్రబోధకుడు హెర్ హెర్మన్ జైన్, ఇంకను పాస్టర్ కె.యం. అబ్రహాం, బ్రదర్ మంత్రి ఉమ్మెన్ (కేరళ), ఆదిగా ఆచార్యులు పాల్గొందురు. అందరు విచ్చేయవలసిందిగా ఆహ్వానించుచున్నారు.

సభా వివరాలు : డాక్టర్ పి. ఎం. శామ్యూయెల్, డి.డి., మాచవరం, బెజవాడ-2 నుంచి తెలుసుకోవచ్చును.

ఆది ఏపని అయినా



దానికితగిన షాలిమార్ పెయింట్ వారి ప్రత్యేక రంగు వేయవచ్చును.



be BRIGHT – specify

వివేకముతో వివరించండి

షాలిమార్ పెయింట్ ప్రాడక్టులు

SHALIMAR PAINT, COLOUR & VARNISH CO. PRIVATE LTD.

SPW 350.



**ఆంధ్రప్రభ 5-3-58**

సచిత్ర వార పత్రిక

ఇందులో

చిన్ననాటి స్నేహం పెద్ద పెరిగాక ప్రణయంగా మారింది. కాని అది ఒకరికి యిల్లాలైంది. భర్తను వీడి ప్రియుని చేరవచ్చిన ఆయింతికి జీవిత సత్యాలను బోధించి తిరిగి భర్తకే అప్పగించాడా త్యాగి—రసవత్తరమైన కథ...

అప్పగింత

ఇంకా

శిఖరాలు; తిరుగుబాటు; ఫొటో కోసం

అనుబంధాలు—సీరియల్

రాం బాబు—పెద్ద కథ

శ్రీ రమణాశ్రమ లేఖలు

ప్రమదావనం:

మన మెంతో లోకమంత—వ్యాసం: సీటిలో పువ్వులు; కొన్ని వంటలు; జవాబులు

బాలప్రభ:

చెరుగుడు—గేయం; విచిత్ర భవనం—పిల్లల సీరియల్; తగిన శాస్తి; నగర రక్షణ; కీ తెరిగిన వాత—కథలు

చిత్రప్రభ:

రాజ్‌కపూర్‌పై విదేశీయుల మోజు—వ్యాసం

"గంగా గౌరీ"; "అన్న—తమ్ముడు"—చిత్ర సమీక్షలు

యింకా చిత్రాలు, ఫోటోలు వగైరా

64 పేజీలు వెల: 25 నయాపైసలు





డాల్మియా ఉత్పత్తులు

ఆధునిక గృహములకు, ఆఫీసులకు శ్రేష్ఠమైన రాతి సరుకులు, పింగాణి సరుకులు

డాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్,
డాల్మియాపురం (తిరుచిరాపల్లి)

# ఆంధ్ర ప్రదేశ్‌కు విడిగా ఆహార మండలం

## రైతులకు నష్టమని అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి స్పష్టీకరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 25—

ఆంధ్ర ప్రదేశ్‌ను విడిగా ఒకే ఆహారమండలంగా చేయడంవల్ల రాష్ట్రంలో ధాన్యాల ధరలు పడిపోయి, వ్యవసాయదారులు గట్టిగా దెబ్బతినిపోగలరని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకొని ఆంధ్రప్రదేశ్ వంటి మిగులు రాష్ట్రంనుంచి దక్షిణ ఆహారమండలం లోని తరగు రాష్ట్రాలకు బియ్యం రవాణా కావడంవల్లనే రాష్ట్రంలో ధరలు పెరుగుతున్న వని కూడా అన్నారు.

ఈ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్‌ను విడిగా ఒకే ఆహారమండలంగా చేసినప్పుడు రాష్ట్రంలో ధరలు తప్పని సరిగా పడిపోగలవని, ఇలా జరగడం వ్యవసాయదారుల శ్రేయస్సుదృష్ట్యా మంచిది కాదని అన్నారు.

అంతకుముందు వ్యవసాయమంత్రి తరపున విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ 1957 ఆగస్టునుంచి నవంబరు 2 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి 33,026 టన్నుల బియ్యం వివిధ రాష్ట్రాలకు తరలించబడిన వన్నారు. దక్షిణ ఆహార మండలం నుంచి బయటి ప్రాంతాలకు 1957 నవంబరు నాటికి రవాణా జరిగిన బియ్యం 8,090 టన్నులని కూడా ఆయన అన్నారు.

శ్రీ జాలయ్య:—దక్షిణ ఆహార మండలం నుంచి ఇతర ప్రాంతాలకు బియ్యం ఎగుమతి జరగరాదనే ఆంక్షవల్ల ఆంధ్రలో 40 నుంచి 50 వేల టన్నులవరకు బియ్యం నిల్వ వుండిపోయిన మాట నిజమేనా? మరింత ధారాళంగా ఎగుమతులకు అవకాశమిస్తారా?

మంత్రి:—రైతుల దగ్గర సన్న బియ్యం ఎంతగా అందుబాటులో వున్నాయో ప్రభుత్వానికి తెలియదు. అయినప్పటికి ప్రత్యేక పరిస్థితులలో ఇండియాప్రభుత్వం వారు ఆంధ్రప్రదేశ్‌నుంచి దక్షిణ ఆహార మండలంలోని లోటు రాష్ట్రాలకు ఈ ఆహారమండలం బయుడిటికి సన్నయి చేయడానికి గాను ప్రొక్యూర్ చేస్తున్నది.

శ్రీ లక్ష్మణదాస్:—ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల రాష్ట్రంలోని ఉత్పత్తిదారులు నష్టపోవడం లేదా?

మంత్రి:—ఆహార మండలాల ఏర్పాటు ఎలా పని చేస్తున్నది ఇండియా ప్రభుత్వం వారు శ్రద్ధగా పరిశీలిస్తున్నారనడం నిస్సందేహం.

దీనిపై సభ్యులు ఇంకా ప్రశ్నలు అడగడంతో ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకొని దక్షిణ ఆహార మండలంలోని మద్రాసు, కేరళవంటి తరుగు రాష్ట్రాలుఆంధ్రప్రదేశ్‌నుంచిసన్నయి అవుతున్నవి కాక విదేశాలనుంచి దిగుమతి అవుతున్న బియ్యాన్ని కూడా పొందుతూ వానిమీద ఇండియా ప్రభుత్వం సబ్సిడీరేట్ల సహాయాన్ని కేవలం ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రమైనందున అది యిలాంటి ప్రయోజనాలను పొందలేకపోతున్నదని వివరించారు.

సభ్యుల అనుబంధ ప్రశ్నలకు విద్యామంత్రి సమాధానం చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో బియ్యం సేకరించడం లేదని, దక్షిణ ఆహార మండలం బయటి ప్రాంతాలకు ఎగుమతికి గాను కేంద్రం పర్మిట్లు యిస్తున్నదనిఅన్నారు.

ఎక్కువ ధరలు యివ్వజాలున్నందున రైతుల నష్టపడుతున్నందున రాష్ట్ర ప్రభుత్వమే బియ్యం సేకరించి, వానిని రాష్ట్రంనుంచి ఎందుకు ఎగుమతి చేయకూడదని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి సమాధానం చెబుతూ ఈ పరిస్థితి విచిత్రంగా వుందన్నారు. బియ్యం సన్నయిలలో మనది మిగులు రాష్ట్రమని, ఆ మిగులు బియ్యాన్ని కేంద్రం సేకరిస్తున్నదని కూడా వివరించారు.

రాష్ట్రంలో సన్నబియ్యం 50 వేల టన్నుల వరకు కలవని, అందులో 10,000 టన్నులు మాత్రమే బెంగాల్‌కు, బొంబాయికి ఎగుమతి చేయడానికి అవకాశమిచ్చారని, మిగిలిన 40 వేల టన్నులు ఏమి కావాలని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వానికి అందుకు సంబంధించిన సమాచారం లేదని విద్యా మంత్రి సమాధానం చెప్పారు.

దీనిపై మరొక అనుబంధ ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ దక్షిణ ఆహార మండలం లోని ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతిని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించలేదని అన్నారు. ఆహార మండలంనుంచి బయటి ప్రాంతాలకు ఎగుమతిని పర్మిట్ల ద్వారా జరిపిస్తున్నారన్నారు.

## దామోదరలోయ కార్పొరేషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— దామోదర లోయ కార్పొరేషన్ వారు 1958—89 సంవత్సరంలో, అంటే దాని కార్యక్రమాలు ప్రారంభమైన పదవ సంవత్సరంలో 17 కోట్ల 10 లక్షల రూపాయలు ఖర్చు చేయ దలుస్తున్నారు. ఈ మొత్తం 1956—57 లో ఖర్చుచేసిన దానికంటె హెచ్చుగా వుంది. ఈ బడ్జెట్టు వివరాలను ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో ప్రతిపాదించారు.

## ప్రభుత్వానికి అర్జీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24—కోర్టుఫీజు రసీదులు లేకుండా ప్రభుత్వ కార్యాలయాలకు పెక్కు పిటీషన్‌లు, అర్జీలు పంపబడుతున్నవని, ప్రభుత్వ కార్యాలయాలకు పంపే అర్జీలలో కోర్టు ఫీజుల చట్టం ప్రకారం కోర్టు ఫీజులు చెల్లించవలసినవి కూడా వుంటున్నవని, కోర్టు ఫీజు చెల్లించని పక్షంలో ఆ పిటీషన్‌లు పరిశీలింపబడజాలవని, కాబట్టి, పిటీషన్‌లతోపాటు కోర్టు ఫీజు రసీదులను కూడా పంపాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో తెలియ జేసింది.

## ఉపాధ్యాయుల సంఘాలు

### అసెంబ్లీలో అనధికార తీర్మానంపై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 24— ఉపాధ్యాయుల యూనియన్ సభ్యులు కావడానికి జిల్లా బోర్డులు నిర్వహించే ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ముందుగా జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ అనుమతినిపొందాలని ఆదేశిస్తూ 1956 సెప్టెంబర్ 12 వ తేదీన జారీ చేసిన ఉత్తరువును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నేడు అసెంబ్లీలో కొంత చర్చ జరిగింది. ఆ చర్చ పూర్తి కాకముందే సభ రేపటికి వాయిదా వేయబడింది.

ఈ తీర్మానాన్ని కమ్యూనిస్టులు, సోషలిస్టులు, స్వతంత్రులు బలపరచగా, కాంగ్రెసు సభ్యులు ప్రతిఘటించారు.

శ్రీ జి. యల్లమందా రెడ్డి (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఇదేవిధమైన ఉత్తరువు జారీ చేయబడితే హైకోర్టులో రద్దు చేయబడిందని, అది జరిగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఆ ఉత్తరువును జారీ చేసిందని, ఈ ఉత్తరువు రాజ్యాంగానికి విరుద్ధమైనదని తెలిపారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (సోషలిస్టు) గారు మాట్లాడుతూ, ఈ సమస్యను పునః పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీ బసవ మానయ్య (స్వతంత్ర) గారు మాట్లాడుతూ, ఆ ఉత్తరువు ప్రజాస్వామ్యానికి విరుద్ధ మన్నారు.

శ్రీ ధర్మభిక్షం (కమ్యూనిస్టు) గారు తీర్మానాన్ని బలపరచగా, శ్రీ టి. జాలయ్య (కాం'గ్రెసు) గారు వ్యతిరేకించారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (కాం'గ్రెసు) గారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు యూనియన్‌లో చేరడాన్ని ఈ ఉత్తరువు నిషేధించడం లేదని, కాని, ముందుగా స్పెషల్ ఆఫీసర్ అనుమతిని పొందాలని మాత్రమే కోరుతున్నదని తెలిపారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ, ఇదేవిధమైన ఒక ఉత్తరువును హైకోర్టు రద్దు చేసినా కొత్త ఉత్తరువును ప్రభుత్వం జారీ చేసినందుకు విమర్శించారు.

శ్రీ ప్రగడ కోటయ్య (కాంగ్రెసు) మాట్లాడుతూ, ప్రాథమికోపాధ్యాయులు యూనియన్‌లో చేరడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తరువును జారీ చేసిందనే విషయాన్ని ఖండించారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (పి. డి. ఎఫ్. కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు సభాస్వాతంత్ర్యానికి భంగకరమన్నారు.

శ్రీ జి. గంగారెడ్డి (సోషలిస్టు) గారు తీర్మానాన్ని బలపరచారు. యూనియన్‌లు ఏర్పాటు చేసుకోడానికి ఉపాధ్యాయులకు హక్కు వుండా లన్నారు.

శ్రీ కల్లూరు సుబ్బారావు (కాం'గ్రెసు) గారు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, విద్యా సంస్థలు క్రమశిక్షణతో సమర్థంగా నడుపబడేటట్లు చూసే బాధ్యత ప్రభుత్వానికి వున్నదన్నారు.

శ్రీ ఇ. చిన్నప్ప (ప్రజాపార్టీ) గారు మాట్లాడుతూ, రాజకీయపక్షాలు తమ లక్ష్యాలకు విద్యార్థులను ఉపయోగించుకుంటున్నట్లుగానే ఉపాధ్యాయులను వినియోగించుకోవాలని ప్రయత్నిస్తున్నవన్నారు. ఆయన ప్రసంగం పూర్తి కాకముందే సభ వాయిదా పడింది.

## కమిటీలలో హరిజనులకు ప్రాతినిధ్యం

### తెలంగాణా ఎం. ఎల్. ఏ. ల అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 25— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసే వివిధ సలహా సంఘాల లోను, కమిటీ లలోను హరిజన శాసన సభ్యులకు, కార్యకర్తలకు తగు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణా నుంచి అసెంబ్లీలో రిజర్వుడు స్థానాలకు ఎన్నుకోబడిన సభ్యుల సంఘంవారు తీర్మానించారు.

ఇంతవరకు ఏర్పాటు చేయబడిన కమిటీలలో తమకు ప్రాతినిధ్య మివ్వలేదని ఆతీర్మానంలో ఆ సంఘంవారు పేర్కొన్నారు. రాజ్య సభకు జరగనున్న ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం పట్ల కూడా వారు ఫిర్యాదు చేశారు. హరిజనులు ఉపేక్ష్యం చేయబడినట్లు వారు పేర్కొన్నారు.

## టైప్‌రైటింగ్ పరీక్షలు

కర్నూలు, ఫిబ్రవరి 24—1957 అక్టోబర్‌లో జరిగిన టైప్‌రైటింగ్ పరీక్షలకు సంబంధించిన ఓరల్, ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 10 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు కాక, మార్చి 7, 8,10, 11, తేదీలలో జరపబడగలవని, 1958 ఏప్రిల్ పరీక్షలకు హాజరు కాగోరే అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపడానికి తగు వ్యవధి ఇవ్వబడగలదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరీక్షల నిర్వహణ శాఖవారు ప్రకటిస్తున్నారు.

## భార్యను, బావమరిదిని పొడిచి, తన్ను పొడుచుకున్న వైనం

### ధవళేశ్వరంలో

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 23—ధవళేశ్వరంలో ఒకడు 21 వ తేదీన ఒక తగవులాటలో ఉద్రిక్తుడై భార్యను, బావమరిదిని చాకుతో పొడిచి, వెంటనే యింటికి నిప్పుపెట్టి తన్నుకూడా పొడుచుకున్నాడు. ఇరుగు పొరుగువారు వచ్చి వారందరినీ బయటకులాగి పోలీసువారికి రిపోర్టు యివ్వగా ధవళేశ్వరం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. నాగేశ్వరరావుగారు వెళ్ళి వారికి ప్రథమ చికిత్స చేసి తక్షణం రాజమండ్రి ఆస్పత్రిలో చేర్పించారు.

ముగ్గురు యింకా చికిత్స పొందుతున్నారు.

## రాష్ట్రంలో ఉద్యోగుల వేతనాలు

### సమన్వయపరచే యోచన లేదట

హైదరాబాద్, ఫిబ్రవరి 25—రాష్ట్ర పునర్నిర్మాణం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ఉద్యోగుల వేతనాలను, స్కేల్సును రాష్ట్రం అంతటా ఒకే విధంగా వుంచేటట్లు చేయాలనే యోచన లేదని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి గారు నేడు అసెంబ్లీలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇలా వేతనాలను ఒకే విధంగా వుంచినందువల్ల పరిపాలనా వ్యవస్థ మెరుగుపడగలదనే అభిప్రాయం కూడా వుండవచ్చును కాని, ఇందుకు కాగల ఖర్చు చాలా హెచ్చుగా వుంటుందని ఆర్థిక మంత్రి అన్నారు.

దీనిపై అనుబంధ ప్రశ్నకు ఆర్థిక మంత్రి సమాధానం చెబుతూ సెక్రటేరియట్ ఉద్యోగుల వేతనాలను మాత్రమే సమన్వయపరచడం జరిగితే రాష్ట్ర ప్రభుత్వానికి సాలుకు మూడు లక్షలు అదనంగా ఖర్చు కాగలవని వివరించారు.

## స్మాల్ సేవింగ్స్ వసూళ్ళు

### అసెంబ్లీలో ప్రశ్నలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24—ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ పి. నరసింగరావుగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ స్మాల్ సేవింగ్స్ కింద గత డిసెంబరు ఆఖరుకు రాష్ట్రంలో మొత్త 262 లక్షల రూపాయలు వసూలు జరిగిందన్నారు.

దీనిపై అనుబంధ ప్రశ్నలకు ఆర్థిక మంత్రి సమాధానం చెబుతూ అదిలాబాద్ జిల్లాకు కేటాయించిన కోటా సొమ్ము పూర్తిగా వసూలైందన్నారు. ప్రతి జిల్లాలోను వసూలు అవుతున్న భూమి శిస్తు ప్రాతిపదికగా ప్రతిజిల్లాకు స్మాల్ సేవింగ్స్ వసూళ్ళ కోటాను నిర్ణయించారనే ఆరోపణను నిరాకరించారు.

చిత్తూరు జిల్లా కోటాను 35 లక్షలనుంచి 50 లక్షల రూపాయలకు ఎందువల్ల పెంచవలసి వచ్చిందని శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజుగారు ప్రశ్నించగా ముఖ్య మంత్రి జోక్యం కలిగించుకొని, ఆ జిల్లా అధికారులను, అనధికారులను వారిచ్చిన సహకారానికి అభినందించవలసి వుంటుందన్నారు. అయితే అంతటితో వారి బాధ్యత తీరలేదని, ఎక్కువ వసూలు చేయగలిగితే అందుకు జంకరాదనీ అన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఒక రాయలసీమ సభ్యునికి సమాధానం చెబుతూ మనుష్యుల తర్వాతరీత్యా రాయలసీమ వారిలో పొదుపరితనం హెచ్చు కనుకనే ఆ ప్రాంతంనుంచి స్మాల్ సేవింగ్స్‌కు హెచ్చు మొత్తాలు ధనవంతమైన కోస్తా ప్రాంతాలనుంచి కంటె అధనంగా వచ్చాయన్నారు.

డిసెంబరు తరువాత జరిగిన వసూళ్లతో సర్కార్లతో హెచ్చుగా వచ్చాయని ఒక సభ్యుడు చెప్పారు.

స్మాల్ సేవింగ్స్ వసూళ్ళు ఏ ప్రాంతంనుంచి వచ్చినా ప్రభుత్వం హర్షామోదాలతో స్వీకరించగలదని అన్నారు.

## ఏటికొప్పాక కార్మికుల సమ్మె

### ట్రేడ్ యూనియన్‌లు ప్రభుత్వంపై వొత్తిడి చెయ్యాలని సూచన

ఏటికొప్పాక, ఫిబ్రవరి 24— తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల కార్మిక నాయకుల ఐక్యత సమావేశమై ఇక్కడ సాగిస్తున్న చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల సమ్మెను గురించి చర్చించారు.

రాష్ట్రం లోని ట్రేడ్ యూనియన్‌లు ఆస్తి ప్రభుత్వాన్ని, మేనేజిమెంటు వారిని వొత్తిడి చేసి, సమ్మె సమస్యను పరిష్కరింగావలసిందిగా కోరాలని కార్మిక నాయకులువిజ్ఞప్తి చేశారు. ఇందుకు ప్రభుత్వానికి, ఫ్యాక్టరీ మేనేజిమెంటుకు టెలిగ్రాములు పంపవలసిందిగా కోరారు.

పనిలోనుంచి తొలగించిన పలుగురు కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని, బోనస్‌విషయం మధ్యవర్తిత్వేత పరిష్కరించుకోవాలని, ఫిట్టర్లకు ప్రమోషన్ యిచ్చే విషయమై సమాధానానికి రావాలని మాయిస్తూ తీర్మానాలు చేశారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు వారు, రాజస్థాన్ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు జరిగే మిగిలిన రెండుసీట్లకు తన అభ్యర్థుల పేర్లను నేడు ప్రకటించింది. అందులో ఒకరు ప్రస్తుతం సభ్యులు స్వామి కేశవానంద్, రెండవ వారు మాజీ—ముఖ్యమంత్రి శ్రీ టిక్కారాం పాలీవాల్. విన్నను పేరు ప్రకటించిన మూడవ సభ్యుడు మౌలానా అబ్దుల్ షకూర్.

# పెట్రోల్‌పై పన్నుల రేట్లు

## ఆంధ్ర-తెలంగాణాలలో ఒకే విధంగా వుండేటట్టు చూడడానికి చర్య

### సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 25—

మొత్తం రాష్ట్రంలో పెట్రోల్‌పై పన్నుల రేట్లు ఒకేవిధంగా వుండేటట్టు చూడడానికి ఉద్దేశింపబడిన సవరణ బిల్లును ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ నేడు ఆమోదించింది.

ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, ఈ సవరణ బిల్లు ఫలితంగా హైదరాబాద్ చట్టం రద్దు చేయబడి, మద్రాసు పెట్రోల్ పన్నుల చట్టం (మోటార్ స్పిరిట్ పన్నుల చట్టం) తెలంగాణా ప్రాంతానికి విస్తరింపజేయబడగలదని తెలిపారు.

ఈ బిల్లును పరిశీలనార్థం సెలెక్టు కమిటీకి పంపాలని కోరుతూ శ్రీ బసవమానయ్య (స్వతంత్ర) గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని, ఈ బిల్లును పరిశీలనార్థం తెలంగాణా ప్రాంతీయ సంఘానికి పంపాలని కోరుతూ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు నిరాకరించారు.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, ఈ సవరణ బిల్లు ఫలితంగా తెలంగాణాలో పెట్రోల్ వగైరాలలో కొన్నిటిపై గల పన్నుల రేట్లు తగ్గిపోగలవని, కొందరు సభ్యులు అనుకొంటున్నట్లుగా పన్నుల రేట్లు హెచ్చిపోవని వివరించారు.

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు తన ప్రకటనను ధ్రువపరచడానికి దిగువ పన్నుల రేట్లను గురించి తెలియజేశారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో డీసెల్ ఆయిల్‌పై పన్నుల రేట్లు ఒకటిగానే వున్నవి. ప్రస్తుతం మూడు అణాల చొప్పున పన్నుల రేట్లు వసూలు చేయబడుతున్నవి. ఈ బిల్లు ప్రకారం ఉభయ ప్రాంతాలలోను 19 నయాపైసల చొప్పున పన్నుల రేట్లు, విధింపబడగలవు. అంటే యిప్పటి పన్నుల రేట్లలో మార్పు వుండదన్నమాట.

లూబ్రికేటింగ్ ఆయిల్స్‌పై ఆంధ్ర ప్రాంతంలో మూడు అణాల చొప్పున, తెలంగాణా ప్రాంతంలో నాలుగు అణాల చొప్పున పన్నుల రేట్లు వున్నవి. ఈ బిల్లు ప్రకారం 19 నయాపైసల చొప్పున మొత్తం రాష్ట్రంలో ఒకే రేటు వుండగలదు.

మోటార్ స్పిరిట్ పన్నువులో ఒకటైన యావియేషన్ స్పిరిట్‌పై ఆంధ్ర ప్రాంతంలో ఆరు అణాల చొప్పున, తెలంగాణా ప్రాంతంలో మూడు అణాల చొప్పున రేట్లు అములులో వున్నవి. ఈ బిల్లు ప్రకారం 19 నయాపైసల చొప్పున మొత్తం రాష్ట్రంలో ఒకే రేటు వుండగలదు.

ఈ యావియేషన్ స్పిరిట్‌పై ఆంధ్ర ప్రాంతంలో ఇండియా ప్రభుత్వం చేసిన సూచన ననుసరించి గత అయిదు, లేదా, ఆరు సంవత్సరాలుగా పన్ను వసూలు చేయడంలేదని, అయితే, ఇకముందు ఆంధ్ర ప్రాంతంలో కూడా 19 నయాపైసల చొప్పున పన్ను వసూలు చేయబడగలదని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు వెల్లడించారు.

మోటార్ స్పిరిట్ పన్నువులోకి రాని యావియేషన్ స్పిరిట్‌పై ఆంధ్ర ప్రాంతంలో మూడు అణాల చొప్పున, తెలంగాణా ప్రాంతంలో కూడా మూడు అణాల చొప్పున పన్నుల రేట్లు వున్నవి. ఈ బిల్లు ప్రకారం 19 నయాపైసల చొప్పున మొత్తం రాష్ట్రంలో ఒకే రేటు వుండగలదు.

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ ఈ బిల్లు ప్రకారం ఏ ప్రాంతంలోను పన్ను రేట్లు హెచ్చించబడవని, ఆంధ్ర ప్రాంతంలో యావియేషన్ స్పిరిట్‌పై పన్ను వసూలు చేయడానికి పాత చట్టం ప్రకారం గల అధికారాలు తిరిగి ఉపయోగింపబడగలవని తెలిపారు.

తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం లూబ్రికేటింగ్ ఆయిల్స్‌పై నాలుగు అణాల చొప్పున పన్నుల రేట్లు వున్నవని, ఈ బిల్లు ఫలితంగా ఇకముందు 19 నయాపైసల చొప్పున మాత్రమే పన్ను విధింపబడగలదని ఆయన పేర్కొన్నారు.

ప్రారంభంలో శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, ఈ బిల్లు ఫలితంగా హైదరాబాద్ చట్టం రద్దు కాగలదని, కాబట్టి, పరిశీలనార్థం ఈ బిల్లును మొట్టమొదట తెలంగాణా ప్రాంతీయ సంఘానికి పంపడం అత్యవసరమని తెలిపారు.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర్లుగారు విషయాలను పూర్తిగా తెలుసుకోకుండా మాట్లాడుతున్నట్టు తెలుస్తున్నదని, ఆంధ్ర శాసనాన్ని తెలంగాణాకు విస్తరింపజేయడం ఫలితంగా పెట్రోల్ ధరలు తగ్గిపోగలవని, అంతే కాకుండా, ఈ బిల్లును పరిశీలన నిమిత్తం ప్రాంతీయ సంఘానికి పంపవలసిన అవసరం లేదని పేర్కొన్నారు.

అంతట స్పీకర్ తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ ప్రెసిడెంట్ జారీ చేసిన ఉత్తరువును చదివి వినిపించారు. ఇది మనీ బిల్లు కాదని, ప్రెసిడెంట్ ఉత్తరువులో పేర్కొనబడిన షెడ్యూలు కిందకు ఈ విషయం రాదని తెలియజేసి, శ్రీ వెంకటేశ్వర్లుగారి అక్షేపణను స్పీకర్ త్రోసివేశారు.

ఈ బిల్లు ప్రథమ పఠనం సందర్భంలో శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ మేజర్ జనరల్ జె. ఎన్. చౌదరి హైదరాబాద్ మిలిటరీ గవర్నర్‌గా వున్నప్పుడు హైదరాబాద్ చట్టం ఆమోదింప బడిందని, ఈ బిల్లు ఫలితంగా పెట్రోల్, యావియేషన్ స్పిరిట్, లూబ్రికేటింగ్ ఆయిల్స్ వగైరాల ధరలు తగ్గిపోగలవని తెలిపారు.

శ్రీ బసవ మానయ్య (స్వతంత్ర) గారు మాట్లాడుతూ, ఈ బిల్లును పరిశీలనార్థం సెలెక్టు కమిటీకి పంపాలని కోరారు. ఈ బిల్లును త్వరపడి ఆమోదించడం తగదని ఆయన అన్నారు.

ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలనే తీర్మానం వోటుమూట వోటింగులో వీగిపోయింది.

## హిందీ విజ్ఞాన సర్వస్వం పరిమితి

### సలహా సంఘం సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—10 సంపుటాలలో ప్రకటించ దలపెట్టిన హిందీ విజ్ఞాన సర్వస్వం నిర్మాణ సలహా సంఘం నేడిక్కడ యూనియన్ హోం మంత్రి పండిట్ గోవింద వల్లభ పంత్ అధ్యక్షతన సమావేశమై విజ్ఞాన సర్వస్వం స్వరూప, పరిమితులను గురించి చర్చించింది.

30 వేల విషయాల ఆరోపి ఉండగల ఈ విజ్ఞాన సర్వస్వం ఇక ఐదు సంవత్సరాలలో పూర్తి కాగలదు. దీనిలో భారతదేశ విషయాలు వివరింపబడుతాయి. తక్కినవి సంక్షిప్తంగా వుంటాయి.

నేడు తృతీయ సమావేశం జరిపిన సలహా సంఘం విజ్ఞాన సర్వస్వం సంపుటాల సంఖ్య హెచ్చించవచ్చునని అభిప్రాయపడింది.

ఈ విజ్ఞాన సర్వస్వ నిర్మాణ పథకం సంవత్సరం క్రితంనాగరీ ప్రచారిణీ సభయాజమాన్యాన ప్రారంభించబడింది. దీనికి కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆరున్నర లక్షల రూపాయలు మంజూరు చేసింది.

నేటి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ శ్రీ మాలి, కాకాసాహెబ్ కాలేల్కర్, తెలుగు విజ్ఞాన సర్వస్వం ప్రధాన సంపాదకుడు డాక్టర్ గిడుగు సీతాపతి, మరాఠీ విజ్ఞాన సర్వస్వం సంపాదకుడు శ్రీ డాతార్, డాక్టర్ ఎస్. కె. సేట్, డాక్టర్ బి. ఎన్ ఉపాధ్యాయ యున్నగువారు పాల్గొన్నారు.

## వస్త్రాల నిల్వల పెరుగుదల

### రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—దేశంలో వస్త్రోత్పత్తి పెరుగుదలతోపాటు వస్త్రాల వాడకం పెరగని కారణానే అవి హెచ్చుగా నిల్వవుండిపోతున్నవని పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్య సభలో ప్రకటించారు.

అంతకుముందు పరిశ్రమల శాఖలో మంత్రి శ్రీ నిత్యానంద కనుంగొ, ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ దేవకీనందన నారాయణ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ 1957 అక్టోబరు నుంచి 1958 జనవరి వరకు వస్త్రాల నిల్వలవల్లను, తదితర చిక్కులవల్లను మూడు జవుళిమిల్లులు మూతపడిపోయిన వన్నారు. కేవలం వస్త్రాలు నిల్వ వున్నందునే ఏ ఒక్క మిల్లు మూత బడలేదన్నారు. ఈ కాలంలోనే ఈ కారణాలతోనే తొమ్మిది మిల్లులలోను ఒక షిఫ్టు పనిని నిలిపివేశారన్నారు. పూర్తిగా మూత పడినందున 5401 మంది కార్మికులకు, కొంత వరకు మూత బడినందున 4040 మంది కార్మికులకు నష్టం కలిగిందన్నారు.

ప్రస్తుతం వస్త్రాల నిల్వలు చురుకుగా కదలుతున్నవని, పన్నులు భారం తగ్గించాలనే మామూలు కోర్కెలు మిల్లులనుంచి వినవస్తున్నవని, దేశంలో వస్త్రాల ధరలు కూడా క్రమక్రమంగా తగ్గుతున్న వని సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా ఆయన చెప్పారు.

## దేశీయ వైద్యాలలో పరిశోధన

### ప్రోత్సహించడం ప్రభుత్వ విధానమని లోకసభలో సమాధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడు లోకసభలో భక్తదర్శన్ ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆయుర్వేద, తదితర దేశీయ వైద్య విధానాలను బాటి సంస్థలలో పరిశోధనకు, పరిశోధన సంస్థల నిర్వహణకు ధన సహాయం చేయడం ద్వారా ప్రోత్సహించడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు.

దేశీయ వైద్య విధాన పరిశోధననిమిత్తం ధన సహాయం కోసం తగినంత అభ్యర్థన లేమి రాలేదని, కనుక ఈ విషయ ప్రభుత్వం అనుకున్నంతగా ఖర్చు పెట్టడానికి అవకాశం కలగలేదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం హెల్త్ కౌన్సిల్ దవే కమిటీ సిఫార్సులను పరిశీలించి, ఇప్పటి పరిస్థితులలో దేశీయ వైద్య విధానాభివృద్ధికి అన్ని రాష్ట్రాలలోను ఒకే విధమైన విధానాన్ని అనుసరించడం సాధ్యం కాదనే నిర్ణయానికి వచ్చిందని శ్రీ కర్మార్కర్ తెలియజేశారు. ఆయుర్వేద,తదితర దేశీయ వైద్య విధానాల అభివృద్ధికి తగినవని తాము భావించే చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్రాలకు సిఫార్సు చేయబడిందని కూడా ఆయన అన్నారు.

ఆయుర్వేదం, యునానీ, హోమియోపతి, తదితర దేశీయ వైద్య విధానాలలో పరిశోధనను కేంద్ర ప్రభుత్వం చురుకుగా ప్రోత్సహించాలని కూడా కౌన్సిల్ సిఫార్సు చేసిం దన్నారు.

## విపణి వీథి

### సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 26—

| | రు. అ. పై. |
|---|---|
| సవరం చిల్లరధర | 71-4-0 |
| పాట్లా బంగారం | 113-6-0 |
| మూసా బంగారం | 111-8-0 |
| వెండి 100 తులాలు | 195-0-0 |
| వెండి తులం 1-కి | 2-0-0 |

### వేరుసెనగ గింజలు

| | |
|---|---|
| (531 పౌనులు) కొత్త పంట | 145-0-0 |

మొత్తం వెల రెడీ బేరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

| | |
|---|---|
| 3% ఎస్. ఎస్. ఎ. శెడీ (ప్రస్తుతం) | 296·00 |
| ఆముదం 500 తులములా రు | 315·00 |
| సేలం "తామరహంస" (37½) | 27·00 |

| కొబ్బరినూనె 37½ పౌండ | |
|---|---|
| ఎం. ఎస్. బ్రేండ్ | 37·75 |
| రాజా బేండ్ | 37 25 |
| ఆరోస్ బ్రేండ్ | 37·00 |

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైస్ డ్యూటీతోసహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్), | రు. 107·25 |
| కాన్పూర్ | రు. 107·75 |

### బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 26—

| | రు. అ. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 191- 9-0 |
| పాట్లా బంగారం | 111-7-0 |
| సవరను | 71- 6-0 |

### కలకత్తా మార్కెట్

కలకత్తా, ఫిబ్రవరి 26—

| | రు. న. పై. |
|---|---|
| వెండి 100 తులాలు | 186·75 |
| మైసూరు బంగారం రెడీ | 113·25 |
| సవరను | 73·00 |

### న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 25—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.54 |
| నేటి క్లోజింగ్ .... | 35.41 |

1958 ఫిబ్రవరి 27, గురువారం

హేమలంబనామ సంవత్సర

ఫాల్గుణ శుద్ధ అష్టమి

అష్టమి ప॥ 2—45 గంటలవరకు

రోహిణి రా॥ 7-6 గంటలవరకు

వర్జ్యం ప॥ 10 39 నుంచి 12-21 వరకు

తిరిగి రా॥ 12-51 నుంచి 2-28 గం. వరకు

భారతదేశంలో 1957—58 వ సంవత్సరంలో 5,28,70,000 ఎకరాలలో నువ్వుల పంట వేయబడిందని, 1956—57 వ సంవత్సరంలో 5,145,000 ఎకరాలలో మాత్రమే నువ్వుల పంట వేయబడిందని యీ సంవత్సరం నువ్వుల పంట వేయబడిన భూమి వైశాల్యం గత సంవత్సరపు వైశాల్యం కంటె నూటికి 2.8 వంతులు ఎక్కువని, ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలోని ఈ సంవత్సరపు నువ్వుల పంట గత సంవత్సరపు పంటకంటె నూటికి 3,4 వంతులు తక్కువని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.



Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 49
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శుక్రవారం
28-2-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

# ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 3०।286

...లో ... ఆరగ
దానికి కూడ ... ...స్వరాలు అతడు
ఆ గదిలోనే ... లోకసభలో ప్రజా
సోషలిస్టు పార్టీ ... ...రే వెల్లడించారు.

# ఆంధ్రలో కేరళ కొన్న బియ్యం విషయంలో అవినీతి ఆరోపణలు

## అవసరమైతే దర్యాప్తు జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

### 16 లక్షలు నష్టం తెచ్చినట్టుగా ప్రతిపక్షాల ఆరోపణలు

తిరువేంద్రం, ఫిబ్రవరి 27—

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్ నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ, ఆంధ్ర నుంచి తన ప్రభుత్వం బియ్యం కొనడాన్ని గురించి రాష్ట్ర ఆహార మంత్రి నేడు చేసిన ప్రకటన తరువాత కూడా ఆ విషయమై ఇంకా కోరదమంటూ జరిగితే తగిన దర్యాప్తు జరుగుతుందని ప్రకటించారు.

అంతకు ముందు ఆహార మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఆంధ్రనుంచి తన ప్రభుత్వం బియ్యం కొనడంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు నిరాధారములని ఖండించారు.

గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీ రెండు రోజుల చర్చకు ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు సమాధానం చెబుతూ, ఆహార మంత్రి చేసిన ప్రకటన పూర్తి పాఠం సభ్యులకు అందజేయగలమని వివరించారు.

అసెంబ్లీలో నిన్నను జరిగిన చర్చలో ప్రతిపక్ష సభ్యులు మాటాడుతూ, గత ఏడాది జరిగిన ఈ ఆంధ్ర బియ్యం బేరాన్ని గురించి ఉన్నతాధికార సంఘంచే దర్యాప్తు జరిపించాలని కోరారు.

ముందుగా కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. ఆర్. నారాయణ్ సూచించారు. మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. ఎం. జార్జి దీనిని బలపరచారు.

అంతట ఇందులో స్పష్టమైన ఆరోపణలు కలవా అని ఆహార మంత్రి జోక్యం కలిగించుకొని ప్రశ్నించగా కాంగ్రెసు సభ్యులు నవ్వారు.

ఆహార మంత్రి అడిగిన ప్రశ్న చాలా చిత్రంగా వుందని, కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. ఓ. బవా గత అసెంబ్లీ సమావేశంలో దీనిని గురించి అన్ని విషయాలు వివరించివున్నా, ఇది తనకు తెలియని విషయమని ఆహార మంత్రి అనగలరా అని కాంగ్రెసు సభ్యులు అన్నారు.

ఆ తరువాత శ్రీ కె. జోసెఫ్ (పి. ఎస్. పి.) ఆరోపణలను వివరించారు. ఆంధ్ర బియ్యం వ్యాపారంలో 16 లక్షల రూపాయలు కనుమరుగైనట్టు అందరూ చెప్పుకుంటున్నారని, ఇందులో నిజం తెలుసుకొనడానికి కోటిన్నర మంది రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నట్టుగా వివరించారు.

ఇలా ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలకు, సవాలుకు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మాధవన్ పిళ్లె సమాధానం చెబుతూ, ఈ ఆరోపణలు నిజమని రుజువు కానప్పుడు రాజీనామా చేయడానికి ప్రతిపక్ష సభ్యులు అంగీకరిస్తే, ఈ సవాలును తాము అంగీకరించగలమన్నారు.

ఇది మీ వ్యక్తిగతాభిప్రాయమా లేక మీ ప్రభుత్వం అభిప్రాయమా అని కాంగ్రెసు సభ్యులు ప్రశ్నించగా, ఇది తన అభిప్రాయం మాత్రమే నని శ్రీ పిళ్లె సమాధానం చెప్పారు.

గవర్నర్ ప్రసంగంపై రెండు రోజుల చర్చకు ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు సమాధానం చెప్పిన తరువాత గవర్నర్‌కు అభినందన తీర్మానానికి కేరళ అసెంబ్లీ నేడు ఆమోదించింది. తీర్మానానికి అనుకూలంగా 64 వోట్లు వ్యతిరేకంగా 51 వోట్లు వచ్చాయి.

ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు, ప్రజా-సోషలిస్టు, ముస్లింలీగ్ సభ్యులు తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేశారు. స్వతంత్ర సభ్యుడు శ్రీ ఉమేశ్‌రావు ప్రభుత్వం తరఫున వోటు చేశారు.

అంతకు పూర్వం కాంగ్రెసు సభ్యులు తెచ్చినవి రెండు, పి. ఎస్. పి., ముస్లింలీగ్ సభ్యులు తెచ్చినవి ఒక్కొక్కటి, మొత్తం నాలుగు సవరణలను సభవారు త్రోసివేశారు కూడా.

#### ఆహారమంత్రి ప్రకటన

ఆహార మంత్రి శ్రీ కె. సి. జార్జి తన ప్రకటనలో, బియ్యం కొనుగోలు ప్రభుత్వం కాతానే జరగాలని ఆదినుంచి గట్టిగా కోరుతున్న బాధ్యత గలిగిన ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వం మీద విపరీతమైన, నిరాధారమైన ఆరోపణలు చేయడం శోచనీయ మన్నారు. అంతే కాదు. ఈ విషయంలో వాస్తవిక విషయాలను తెలుసుకొనడానికి ప్రయత్నించకుండా కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ వంటి బాధ్యత కలిగిన సంస్థ తీర్మానం చేయడం చాలా దురదృష్టమన్నారు.

గత ఆగస్టులో జరిగిన ఈ బేరం వివరాలు వెల్లడిస్తూ, అప్పుడు 5 వేల టన్నులు ఆంధ్ర నుంచి ఖరీదు చేయబడినవని, దానిని గురించే విమర్శ చేయబడిందని ఆహార శాఖా మంత్రి అన్నారు. అప్పుడు వున్న మార్కెట్ ధరలను గురించి ఆంధ్రలో వున్న కేరళ రైస్ ఆఫీసర్ పంపిన నివేదికలోని భాగాలు ఉదహరిస్తూ, ఈ బియ్యాన్ని సరఫరా చేసిన మద్రాసు లోని ఒక కంపెనీ వద్ద కొన్న ధరలు, మార్కెట్ రేట్ల కంటె తక్కువగా వున్నవని, మార్కెట్ రేట్లతో కొన్ని ఇన్‌వాయిస్‌లను బేరీజు వేసి చూస్తే తేలగలదని మంత్రి అన్నారు.

ఈ బేరం బావతు డబ్బు ఇంకా పూర్తిగా చెల్లించబడలేదని, అందుచేత, ఈ బేరంవల్ల కేరళ ప్రభుత్వం నష్టం పొందిందనీ ఆరోపించడం న్యాయం కాదని అన్నారు.

అయితే, నిర్ణయించబడిన ధర ప్రకారం నూటికి 95 వంతుల డబ్బు అడ్వాన్సుగా ఆ కంపెనీకి చెల్లించబడిందని కూడా మంత్రి వివరించారు.

### కేంద్ర అమ్మకం పన్నుల బిల్లు

#### కాశ్మీర్‌కు కూడా వర్తింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—కేంద్ర అమ్మకం పన్నుల చట్టం సవరణ బిల్లును లోకసభ ఆమోదించిన రూపంలో నేడు రాజ్యసభ కూడా సమ్మతించింది.

జమ్ము — కాశ్మీర్‌కు కూడా కేంద్ర అమ్మకం పన్నుల చట్టాన్ని వర్తింపజేయడానికి ఉద్దేశించిన ఈ బిల్లును సభ్యులు సమర్థిస్తూ, ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ అంతరామనడానికి అనువుగా ఇది మరొక నిదర్శనం కాగలదన్నారు.

### విదేశాల నుంచి సిమెంటు దిగుమతి

#### ఇప్పటికి 471 వేల టన్నులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—ఇండియానుంచి ఏడు లక్షల టన్నుల సిమెంటు దిగుమతికి కంట్రాక్టులు జరిగినట్టు పరిశ్రమల శాఖలో మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ రామేశ్వరి తాంతియా ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఇందులో 429 వేల టన్నులు దేశానికి చేరిందని, ఇంకా 42 వేల టన్నులు చేరవలసి వుంటుందని అన్నారు. మిగిలిన దానికి ఆర్డర్లను, దేశంలో ఉత్పత్తి పెరిగిన కారణంగా రద్దు చేశారన్నారు. జపాన్, పోలెండ్, యుగోస్లేవియా, సోవియెట్ రష్యా, రుమేనియా, పోలెండులనుంచి ఈ సిమెంటు దిగుమతి జరిగిందన్నారు.

### ముడి ఇనుము ఎగుమతి

#### ఒడంబడిక జరిగినట్టు లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27— పోలెండుకు రాబోయే [illegible] లక్షల టన్నుల ఇండియా ముడి ఇనుమును ఎగుమతి చేయడానికి ఒక ఒడంబడిక కుదిరిందని వాణిజ్య శాఖలో మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు లోకసభలో ప్రకటించారు.

శ్రీ పి. సింగ్ ... ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ 1959—60 లో ఈ ముడి ఇనుమును ఎగుమతి చేయగలరని కూడా ఆయన వివరించారు.

ప్రధానమంత్రికి కొత్త భవనం నిర్మించడానికై ప్లానులు తయారుచేయబడినవని, త్వరలో అంచనాలు తయారు చేయబడుతున్నవని లోకసభలో ఒక ప్రశ్నకు వర్క్స్ శాఖా మంత్రి జవాబు చెప్పారు.

### కొత్తగూడెం బొగ్గుగని తనిఖీ

#### నెల్లూరు ఇన్‌స్పెక్టర్ చే

కొత్తగూడెం, ఫిబ్రవరి 26—గత ఆదివారం మంటలు, పొగలు కనబడిన గనిని తనిఖీ చెయ్యడానికి గనుల ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. శంకరన్ నెల్లూరు నుంచి నేడిక్కడికి వచ్చారు. ఆయన ఈ చుట్టుపట్ల గనులను పరిశీలించారు.

గనిలోని అగ్ని నిశ్శేషంగా ఆర్పివేయబడిందని గనుల అధికారులు ఇన్‌స్పెక్టర్‌కు తెలియజేశారు. గనులను తనిఖీచేసే సిబ్బంది గనిలోకి ప్రవేశించి సుమారు నూరు అడుగుల వరకు వెళ్లి చూచారు. అక్కడ కప్పు విరిగి పడిపోయినందున అంతకు మించివెళ్ళడానికి వీలులేకపోయింది. ఆ ప్రాంతంలో అవరోధం తొలగించబడిన పిమ్మట యింకా ముందుకుపోయి అధికారులు పరిశీలిస్తారట. యంత్ర పరికరాలు వగైరా వస్తువులు బయటికి చేరవేసిన తరువాత ఆ గని శాశ్వతంగా మూసివెయ్యబడగలదు.

సమీపంలోని గనులలో నిన్న రెండవ షిఫ్ట్‌తో పని ప్రారంభించబడింది. మంటలు వచ్చిన గనిని, ఈ గనులను కలిపే రెండు దారులు మూసివెయ్యబడిన తరువాతనే ఈ గనులలో పని ప్రారంభించబడింది.

### గోవా జైలులో శ్రీమతి సుధా జోషి నిరాహారదీక్ష

#### —అధికారుల ప్రవర్తనపట్ల నిరసనగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—

ప్రస్తుతం గోవాలోని మడ్‌గోవన్ సెంట్రల్ జైలులో పదేళ్ళ కఠిన వరకం అనుభవిస్తున్న గోవా జాతీయ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి సుధాజోషీ, ఆ జైలులో వున్న రాజకీయ ఖైదీలపట్ల అధికారులు అనుసరిస్తున్న దమన నీతికి నిరసనగా, నిరశనవ్రతం ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

పార్లమెంటు ప్రజా-సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ యన్. జి. గోరే నేడు ఈ సంగతి వెల్లడిస్తూ ఒక ప్రకటన చేశారు. తమ కొక లేఖ చేరిందని, దాని ప్రకారం శ్రీమతి సుధాజోషీతో పాటుగా ఆ జైలులోని మరికొందరు మహిళలు కూడా నిరశన వ్రతం ప్రారంభించినట్టు ఆ లేఖవల్ల తెలుస్తున్నదని శ్రీ గోరే ఈ ప్రకటనలో వివరించారు.

గోవా సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నందుకు శిక్ష విధించబడగా, శిక్ష ననుభవించిన తర్వాత శ్రీ గోరేను గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో గోవా అధికారులు జైలునుంచి విడుదల చేశారు.

1955 ఏప్రిల్‌లో శ్రీమతి సుధాజోషీ అరెస్టు గావించబడినారు. జైలు అధికారులు రాజకీయ ఖైదీల పట్ల అనుసరిస్తున్న దమన నీతిని నిరసిస్తూ శ్రీమతి జోషీ గోవా గవర్నర్-జనరల్‌కు ఒక లేఖ కూడా వ్రాశారు.

ప్రత్యేకించి గోవా జైలులోని ఆడ ఖైదీలను జైలు అధికారులు హింసిస్తున్నందుకు శ్రీమతి జోషీ పోర్చుగీసు అధికారులకు అనేకసార్లు నిరసన తెలిపినారని, అధికారులు ఖాతరు చేయులేదని పూనా నుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పోర్చుగీసు అధికారులు తమ వైఖరిని మార్చుకొనకపోతే, తను నిరాహార దీక్షను ప్రారంభించవలసి రాగలదని కూడా ఆమె పోర్చుగీసు అధికారులకు ఇటీవలనే తెలియజేసిందట.

మడ్‌గోవన్ జైలు సూపరింటెండెంట్ చాలా పొగరుబోతుగా వ్యవహరిస్తున్నాడని, అతనిని వెంటనే బదిలీ చేయాలని శ్రీమతి జోషీ హెచ్చరించారట కాని, పోర్చుగీసు అధికారులు ఆమె హెచ్చరికను పట్టించుకొనలేదట. అందుచేతనే, తన కోర్కె తీరే వరకు నిరాహార దీక్షను నిర్వహించాలని సంకల్పించి, ఆమె వ్రత దీక్షను ప్రారంభించారు.

### కాశ్మీర్ బడ్జెట్టు

#### 287 లక్షలు మిగులు

జమ్ము, ఫిబ్రవరి 26—జమ్ము - కాశ్మీర్ 1958—59 బడ్జెట్టు 286 లక్షల 54 వేల రూపాయల మిగులుతో ఆర్థిక మంత్రిగా కూడా వున్న ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

ఆదాయం 1046 లక్షల 90 వేలు కాగా, ఖర్చులు రెవిన్యూ ఖాతాను 760 లక్షల 36 వేలుగా ఉన్నాయి.

కొత్త పన్నుల ప్రతిపాదనలు లేవు కాని, ప్రస్తుతం వున్న పన్నులలో ఇచ్చిన మినహాయింపులు కొన్నింటిని ప్రభుత్వం ఉపసంహరించుకున్నది.

ప్రణాళిక కింద వ్యయానికి ప్రప్రథమంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు సొంతంగా ఇస్తున్నదని కూడా ప్రధాని ప్రకటించారు. విద్యాభివృద్ధికి 30 లక్షలు ప్రత్యేకించామన్నారు కూడా.

'జనుడ' అనే నౌక బర్మానుండి 8 వేల టన్నుల బియ్యంతో ఫిబ్రవరి 24 వ తేదీన మద్రాసు రేవు చేరుకున్నది. నౌకనుండి 2 వేల టన్నుల బియ్యం మద్రాసు రేవులో దింపడం జరుగుతుంది. తక్కిన బియ్యం అదే నౌకలో కలకత్తాకు రవాణా చేయబడుతుంది.

### పంజాబు బడ్జెట్టులో 10 లక్షలు మిగులు

#### కొత్తగా విధించిన 229 లక్షలు ఆదాయం రాగల పన్నులతో

చండీఘర్, ఫిబ్రవరి 27—పంజాబు ప్రభుత్వం 1958—59 బడ్జెట్టును 208 లక్షల రూపాయల లోటుతో ఆర్థిక మంత్రి పండిట్ మోహన్‌లాల్ నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

ఆదాయం 47 కోట్ల 81 లక్షలు కాగా వ్యయం 49 కోట్ల 89 లక్షలుగా అంచనా వేశారు. లోటు 208 లక్షలు.

ఈ లోటును భర్తీచేయడం మాత్రమే కాక పది లక్షల రూపాయలు మిగులుకూడా వుండగల విధంగా కొత్త పన్నుల ప్రతిపాదనను ఆర్థికమంత్రి ప్రకటించాడు.

కొత్త పన్నుల ప్రతిపాదనలు యివి:— (1) ఆహార ధాన్యాల మీద విద్యుచ్ఛక్తి మీద ఎడ్యుకేషన్ సెస్సు. (2) షెడ్యూల్డ్ శ్రామికులు కొనే ముడి పదార్థాల మీద అమ్మకం పన్ను, (3) అమ్మకం పన్ను రేట్లు పెరుగుదల (4) ఆయుధాల లైసెన్సులమీద ఫీజు రెట్టింపు చేయడం (5) పత్తి విత్తనాలు, గానుగపిండి, ముడి చర్మాలు, ముడి ఉన్నిమీద అమ్మకం పన్ను విధింపు.

ఈఅయిదు పన్నుల వల్ల ప్రభుత్వానికి 229 లక్షల ఆదాయం రాగలదని అంచనా వేస్తున్నారు. భూమి శిస్తుల మీద సర్‌ఛార్జీకి ఇది వరలో ఆమోదించిన బిల్లువల్ల 15 లక్షలు వస్తుంది. కనక దానితోకూడా చేరగా, సాలు చివరకు పది లక్షలు మిగులు వుండవచ్చు నన్నారు.

### ఆహార ధాన్యాల ధరలలో తగ్గుదల

#### దానిని అరికట్టే నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోడం సంభవమటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—

ఆహారధాన్యాల ధరలలో ఇప్పటి తగ్గుదల ఇకముందు కూడా వుండే పక్షంలో ధరల స్థిరీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చునని పరిశీలకుల ద్వారా తెలుస్తున్నది.

సాధారణంగా ఆహార ధాన్యాల ధరలు జనవరి, ఫిబ్రవరి మాసాలలో హెచ్చి, ఏప్రిల్‌లో కొత్త పంటలు రావడంతో తగ్గుముఖం పట్టేవాయి. కాని, ఈ సంవత్సరం ఆహారధాన్యాల ధరలలో ముందే తగ్గుదల కనిపించింది. అందరు అనుకుంటున్నట్టుగా ఈ సంవత్సరం పంటలు బాగా వుండేటట్టయితే ధరలు యింకా పడిపోవడం తథ్యమని భావింపబడుతున్నది.

ఆహార ధాన్యాల ధరలు ఇంకా పడిపోయిన పక్షంలో అశోకమెహతా కమిటీవారు చేసిన సూచన ననుసరించి ధరల స్థిరీకరణ బోర్డు ఏర్పాటు చేసేవిషయమై ప్రభుత్వం సత్వరమే నిర్ణయం చేయవలసి వుండగలదని, ఒక పరిమితిలో ఆహార ధాన్యాల ధరలు నిలుకడకు తగు చర్యలను తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడగలదని భావింపబడుతున్నది.

1952—53 సంవత్సరం ప్రాతిపదికగా ఆహార ధాన్యాల ధరల సూచిక వివరాలు ఇవి :

ఫిబ్రవరి ఆరంభంలో 100.7 పాయింట్లు. గత సంవత్సరంలో ఇదే కాలంలో ధరల సూచిక 104.3 పాయింట్లు. ఈ సంవత్సరం జనవరి ఆఖరు వారంలో ధరల ప్రమాణం 102.2 పాయింట్లు.

తృణ ధాన్యాల విషయంలో గత సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో ధరల సూచిక 98 వరకు వుండగా ఈ సంవత్సరం ఆదే కాలంలో 95 మాత్రమే వున్నది. కాయ ధాన్యాల విషయంలో గత సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో ధరల సూచిక 87 వరకు వుండగా ఈ సంవత్సరం ఆదే కాలంలో 76 మాత్రమే వున్నది.

గోధుమ వంటి ముఖ్య ఆహార ధాన్యాల విషయంలో గత సంవత్సరంలో ధరల సూచిక 96 వరకు వుండగా, ఈ సంవత్సరంలో 84 వరకు మాత్రమే వున్నది.

బియ్యం ధరల విషయంలో గత సంవత్సరం ఫిబ్రవరిలో వున్న ధరలతో పోల్చి చూస్తే ఈ సంవత్సరం ధరలలో తగ్గుదల ఏమీ కనుపించలేదు. కాని, కొత్త సంవత్సరం ఆరంభం నుంచి బియ్యం ధరలలో కూడా తగ్గుదల కనిపించింది. బియ్యం ధరల విషయంలో గత సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో ధరల సూచిక 95 వరకు వుండగా ఈ సంవత్సరంలో 100 వరకు వున్నది. కాని, ఫిబ్రవరి మధ్యలో గత సంవత్సరంలో ధరల సూచిక 100 వరకు వుండగా ఈ సంవత్సరంలో 102 వరకు వున్నది.

ఈ కారణాల దృష్ట్యా ఆహార ధాన్యాల ధరలు ఇంకా పడిపోగలవని, న్యాయమైన పరిమితిలో ఆహార ధాన్యాల ధరల స్థిరీకరణకు ప్రభుత్వం తగు చర్యలను తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడగలదని భావింపబడుతున్నది.

మలయాండి పట్నంలో హార్లెక్ ఎక్స్‌చేంజికి అనుబంధించబడిన ఒక పబ్లిక్ టెలిఫోను ఫిబ్రవరి 24 వ ప్రారంభింపబడింది.

### ఆహారధాన్యాల సప్లయి

#### కార్డుల పద్ధతికి ఆంధ్ర ప్రభుత్వం విముఖత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 26—ఆహార ధాన్యాల సప్లయి విషయంలో ఐడెంటిటీ కార్డుల పద్ధతిని ప్రవేశపెట్టడానికి సుముఖంగా లేనట్టు కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలియజేసింది.

ఈ విషయాన్ని నేడు అసెంబ్లీలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు వెల్లడిస్తూ, కార్డుల పద్ధతిని ప్రవేశపెట్టిన పక్షంలో తిరిగి రేషనింగ్ అమలులోకి తీసుకొని రాబడగలదనే అభిప్రాయం ప్రజలకు కలుగగలదనే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం అందుకు సమ్మతించలేదన్నారు.

### వనస్పతికి రంగు

#### పరిశోధకుల వైఫల్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—వనస్పతికి అనువైన రంగును కనుగొనడానికి పరిశోధనలు కొనసాగించిన ఎనిమిది లేబొరేటరీలలోను ఆరు లేబొరేటరీలు ఈ పరిశోధనలు నిష్ప్రయోజనమనే అభిప్రాయంతో విరమించినవని శాస్త్ర పరిశోధనల శాఖలో మంత్రి డాక్టర్ మన్ మోహన్‌దాస్ నేడు రాజ్య సభలో చెప్పారు.

కర్తే నేయి సమస్యల పరిశీలక సంఘం వారు వనస్పతికి వేయదగు రంగును గురించి పెక్కు షరతులు పెట్టారని కూడా శ్రీ రామ్ సహాయ్ ప్రశ్నకు సమాధానంగా డాక్టర్ దాస్ చెప్పారు. ఈ షరతుల ప్రకారం ఈ రంగు కంటికినచ్చాలి. స్వల్పంగా వాడితే సరిపోవాలి; రుచిని, వాసనను అది మార్చకూడదు. చౌకగా వుండి సులభంగా అందుబాటు కావాలి. అలాంటి రంగు కనుగొనడం ఇంతవరకు సాధ్యపడలేదు.

డాక్టర్ రాధాకృష్ణన్:—బహుశా అది కంటికి బాగా వుండవచ్చునేమో కాని మనస్సుకు నచ్చటం లేదు. కనక ఏమిటి చేయడం (నవ్వు)

సాంకేతిక అనుభవం గల విద్యార్థుల వినిమయ వ్యవహారాల అంతర్జాతీయ సంఘం అధ్వర్యం క్రింద ఇద్దరు భారత జాతీయులకు పశ్చిమ జర్మనీలో ఖనిజ శాస్త్రం, మెకానికల్ ఇంజనీరింగులో ఆరు నెలల ప్రత్యక్ష శిక్షణ ఇవ్వబడగలదని భారత ప్రభుత్వ విద్యా, వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వ శాఖ పత్రికా ప్రకటన తెలిపింది.

### గోవా ఖైదీలకు సహాయం

#### ముఖ్యధర్మమని ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27-గోవాలో రాజకీయ ఖైదీలపట్ల ప్రత్యేకించి ఆడ ఖైదీలపట్ల అధికారులు జరుపుతున్న దమననీతి పట్ల ప్రధాని నెహ్రూ ప్రజాసోషలిస్టు పార్టీసభ్యుడు శ్రీ ఎన్. జి. గోరే నేడు లోక సభలో ఆందోళన వెల్లడించారు.

శ్రీమతి సుధాజోషీ జైలులో నిరాహారదీక్ష ప్రారంభించిన విషయమై చర్చించడానికి నేడు లోక సభలో అడ్జర్నమెంట్ తీర్మానం ప్రతిపాదించబడిన సందర్భంలో శ్రీ గోరే మాట్లాడుతూ గోవాలో ఖైదీలలో వున్న రాజకీయ నాయకులు ఎంతటి కష్టాలను అనుభవిస్తున్నారో వివరించారు.

ఆడ ఖైదీలను చాలా అమర్యాదకరంగా జైలు అధికారులు చూస్తున్నందున, ఆ విషయమై గోవా గవర్నర్ జనరల్‌కు తను ఎన్నిసార్లు వ్రాసినా ప్రయోజనం కనుపించనందున శ్రీమతి సుధాజోషీ నిరాహార దీక్షకు సంకల్పించినట్టు శ్రీ గోరే వివరించారు.

జైలులో వున్న ఖైదీలకు వైద్య చికిత్సా సౌకర్యాలు లేనేలేవనీ, ఈ ఖైదీలకు కొన్ని మందులనైనా పంపడానికి ప్రయత్నించడం మంచిదని ఆయన సూచించారు.

ఖైదీలను గౌరవంగా అధికారులు చూచేటట్టు గానైనా ప్రజలందరూ ఆందోళన చేయాలని కూడా శ్రీ గోరే అన్నారు.

శ్రీమతి సుధాజోషీ నిరాహార దీక్ష ప్రారంభించినట్టు పత్రికలలో పడిన వార్తలు చూచినాని, శ్రీ గోరేకూడా చెప్పినారని, ఇంతకుమించి తనకు యితర సమాచార మేమీ తెలియదని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఈ సంగతి విచారించగా తను ఉత్తరువు చేసినవానని చెప్పి, అయితే గోవాలో జరుగుతున్న సంగతులను గురించి తెలుసుకొనడం అంత తేలిక పని కాదని, ఇక ఈ విషయం ప్రత్యేకించి మరీ కష్టమని, గోవాయే ఒక జైలుగా వున్నప్పుడు అట్టి గోవాలోని జైలులో జరుగుతున్న సంఘటనలు తెలుసుకొనడం మరింత కష్టమని ప్రధాని అన్నారు.

లోక సభలో ఉన్న ప్రతి సభ్యునికి గోవా

(మిగతా 2 వ పేజీలో)

### నల్లగొండనుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్దకు రోడ్డు నిర్మాణం

#### —15.25 లక్షల ఖర్చుతో స్కీము

హైదరాబాద్, ఫిబ్రవరి 26—నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఈ సంవత్సరంలో కేటాయింపబడిన మొత్తాన్ని 8 కోట్ల రూపాయల వరకు హెచ్చించవలసిందిగా కేంద్రాన్ని తిరిగి కోరడానికి ప్రాజెక్టు కంట్రోలు బోర్డు నిన్న యిక్కడ జరిగిన సమావేశంలో నిశ్చయించింది.

ఈ ప్రాజెక్టుపై ఇప్పటికి మొత్తం 6.6 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడింది. అందులో 1958 ఫిబ్రవరి 21 వ తేదీ వరకు 5.3 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చు చేయబడింది, ఇంకా 1.3 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చు చేయడానికి నిశ్చయింపబడింది. ఈ ప్రాజెక్టుకు 6.5 కోట్ల రూపాయల సొమ్ము మాత్రమే మంజూరు చేయబడింది.

ప్రాజెక్టుకు కాగల వ్యయాన్ని తగ్గించడానికి తీసుకోదగిన వివిధ చర్యలలో రాతి కట్టడానికి వుపయోగించే సున్నంలో సిమెంటు భాగాన్ని తగ్గించడం ఒకటి. ఇందువల్ల వ్యయంలో 40 లక్షల రూపాయల సొమ్ము పొదుపు కాగలదని భావింపబడుతున్నది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద మాచెర్ల వైపున విమానాశ్రయానికి ఎన్నుకోబడిన స్థలాన్ని పౌర విమానయాన శాఖ అధికారులుపరిశీలించారు.

నల్లగొండ నుంచి ఆనకట్ట స్థలం వద్దకు 18 మైళ్ల పొడవున 15.25 లక్షల రూపాయల ఖర్చుతో రోడ్డు నిర్మింపబడగలదు. ఇందుకు కాగల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం, ప్రాజెక్టు బోర్డువారు సమానంగా భరిస్తారు.

ప్రాజెక్టు కంట్రోల్‌బోర్డు సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ శ్రీ ఎన్. చక్రవర్తి, ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ నారాయణస్వామి, కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్ సభ్యుడు డాక్టర్ కె. ఎల్. రావుగారు అ సమావేశంలో పాల్గొన్నారు.

సవూది అరేబియా నుంచి 16 మంది సభ్యులు గల అధికార వాణిజ్య ప్రతినిధి వర్గం వాణిజ్య మంత్రి మహమ్మద్ రజా నాయకత్వం క్రింద మార్చి 5 వ తేదీన న్యూఢిల్లీకి వచ్చి, భారత దేశంలో మూడు వారాలు పర్యటించగలరు. భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులతోను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానులతోను ఆ ప్రతినిధి వర్గం సంప్రతింపులు జరుపగలదు.

### లోచర్ల బస్సు ప్రమాదానికి కారణం

#### —టెక్నికల్ ఆఫీసర్ల అభిప్రాయం

(స్వకీయ విలేకరి)

అనంతపురం, ఫిబ్రవరి 26—బస్సు ప్రమాదానికి వేగంగాను, అజాగ్రత్తగాను బస్సు నడపడం కొంతవరకు కారణమై వుండవచ్చునని బ్రేకులు వెయ్యడానికి బదులు యాక్సిలరేటర్ నొక్కడం మరికొంతవరకు కారణమై వుండవచ్చునని లోచర్ల వద్ద ప్రమాదానికి గురి అయిన బస్సును తనిఖీ చేసిన టెక్నికల్ ఆఫీసర్ అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

బస్సు ప్రమాదాన్ని గురించి జరిగిన ప్రాథమిక పరిశీలనవల్ల క్రింది విషయాలు తెలుస్తున్నవి.

సంఘటన ఓబుల దేవరపల్లి దగ్గర సోమవారం సాయంకాలం జరిగింది.

బస్సులో 33 మంది మాత్రమే ఎక్కవలసి వుండగా, 50 మంది ఎక్కించబడ్డారు. 39 మంది బనిసిగా డ్రైవర్, కండక్టర్‌తో సహా 11 మంది అపాయం నుంచి తప్పించుకున్నారు.

రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్, మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ప్రమాదానికి గురి అయిన బస్సును తనిఖీ చేశారు. బస్సు యింకా బావిలోనే వుంది.

టెక్నికల్ ఆఫీసర్లు బస్సును తనిఖీచేసి బస్సు ముందు చక్రాల టైర్లను, స్టీరింగ్ రాడ్ కనెక్షన్లు దిన్నగానే వున్నవని అభిప్రాయపడ్డారు. "వేగంగాను, అజాగ్రత్తగాను" నడపడం ప్రమాదానికి ఒక కారణం కావచ్చునని, బ్రేకులు వెయ్యడానికి బదులు పొరబాటున యాక్సిలరేటర్ నొక్కడం మరొక కారణం కావచ్చునని టెక్నికల్ ఆఫీసర్ల అభిప్రాయపడ్డట్టు తెలుస్తున్నది.

బస్సు రోడ్డుకు 150 అడుగుల దూరంగా పోయింది. రెండు ఈత చెట్లకు తగులుకొని, వాటిని కూలదోసి, పంటకాల్వ దాటి, అయిదు అడుగుల ఎత్తున వున్న బావి పిట్టగోడ ఎక్కి బావిలో పడిపోయింది.

చనిపోయిన వారి దేహాలమీద గాయాలు లేవు. 33 మంది మాత్రమే ఎక్కవలసిన బస్సులో 50 మంది ఎక్కించబడ్డారట. బస్సు డ్రైవర్ సుశిక్షితుగా వుండడంవల్ల, లారీ డ్రైవర్ బస్సు నడిపాడు. బస్సు యజమాని శ్రీ సీతారామయ్యగారు (బుక్కపట్నం) సోమవారంనాడు వ్యాపలిలో ఒక వివాహ మహోత్సవానికి వెళ్లారు.

ప్రశ్నలు వేసి సమాధానం తెలుసుకొనడానికి పోలీసువారు డ్రైవర్ కె. పెన్నప్పను కస్టడీలోకి తీసుకున్నారు. కాని, అతనివేత మాట్లాడించడానికి చేసిన ప్రయత్నాలన్నీ వృథా అయినవి. అతడు పెనుకొండ గవర్నమెంటు హాస్పిటల్‌కు పంపబడ్డాడు.

విషాద సంఘటన జరిగిన చోట నుంచి కండక్టర్ పలాయన మైనాడు. అతనిని నిన్న సాయంకాలం చెన్న కొత్తపల్లిలో అరెస్టు చేశారు. సంఘటనను గురించి అతడు చెప్పినది పోలీసువారు రికార్డు చేశారు.

ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డవారు 11 మంది అని విశ్వసించబడుతున్నది. కాని, వారిలో నలుగురిని మాత్రమే పోలీసువారు కలుసుకో గలిగారు. వారిలో ఇద్దరు సేలం నుంచి వస్తున్న యాత్రికులు. మిగిలినవారు భయభ్రాంతులై తమ గ్రామాలకు పారిపోయినారట

(మరికొన్ని వివరాలు 5 వ పేజీలో)

### కరణ్‌సింగ్‌కు కొద్దిలో తప్పిపోయిన ప్రమాదం

జమ్మూ, ఫిబ్రవరి 26—కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ యువరాజా కరణసింగ్‌కు నేటి ఉదయం కొద్దిలో ప్రమాదం తప్పిపోయింది.

ఉదయం ఆయన కారులో కాంగ్రా వెళ్లుతూ వుండగా, ఆ కారు వెనుకనే వస్తున్న బస్సు తావీ వంతెనవద్ద ఆయన కారునుఢీ కొన్నది. కారు చెడిపోయింది కాని, సదర్-ఇ-రియాసత్‌కు, ఆయన వెంట వున్నవారికి దైవికంగా ఎలాంటి గాయం కూడా తగుల లేదు.

ఈ ప్రమాదం కారణంగా కాంగ్రా ప్రయాణాన్ని యువరాజా కరణ్‌సింగ్ విరమించుకున్నారు.

### రక్షణ బలాల వేతనాలు

#### సవరణపై యిప్పుడు యోచన జరగడం లేదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—రక్షణ శాఖలోని సిబ్బంది వేతనాలను సవరించే యోచన ఏదీ ప్రస్తుతంలో జరగడం లేదని రక్షణ శాఖ ఉప మంత్రి సర్దార్ సుర్జిత్ సింగ్‌మజీథియా నేడు లోక సభలో పేర్కొన్నాడు.

డాక్టర్ రాంసుభాగ్ సింగ్, ఎస్. ఎన్. బెనర్జీల ప్రశ్నలకు జవాబిస్తూ కేంద్రప్రభుత్వం ఉద్యోగులలో కొన్ని తరగతుల వారికి కరువుభత్యం అయిదు రూపాయలు హెచ్చించ వలసిందిగా వేతన నిర్ణాయక సంఘం తాత్కాలికంగా సిఫారసు చేసిందని, అయితే రక్షణ శాఖల సిబ్బంది కొన్ని వస్తువులను ఉచితంగా పొందుతున్నందున సిఫారసుచెయ్యబడిన మొత్తంలో సగం చాలుననే ప్రభుత్వం తలపోస్తున్నదని ఆయన అన్నారు.

నేతికి, వెన్నకు ప్రశస్తమైన ప్రత్యామ్నాయంగా

ఎల్లప్పుడు

గోల్డ్ మొహర్ రిఫైండ్ ఆయిల్..

శ్రేష్ఠమైన వంటసాధనం

ఆధునికమైన రిఫైనరీలో పరిశుద్ధ్య సూత్రముల ప్రకారం తయారుచేయబడింది — హైదరాబాదులో ఇదొక్కటే బృహత్తరమైన ఏక్సిక్రషింగ్ యూనిట్. గోల్డ్ మొహర్ బ్రాండ్ రిఫైండ్ ఆయిల్ వంటకు శ్రేష్ఠమైన రకము నూనె అని గ్యారంటీ యివ్వబడినది.

బి. రాజేంద్ర ఆయిల్ మిల్స్ అండ్ రిఫైనరీ

ఆజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా హైదరాబాద్‌దక్కన్

ఇంకను బి. పి. స్టాండర్డ్ శుద్ధమైన ఔషధీయము ఆముదం తయారుచేయువారు

నోటు: శ్రేష్ఠమైన రకం, సరసమైన ధరలు, క్రమం తప్పకుండ సప్లై చేయబడును.

ప్రతి పట్టణంలోను, వ్యాపారకేంద్రంలోను డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ఈ లైనులో మంచి అనుభవం, సెల్ఫ్ ఆర్గనైజేషన్, స్వంత షాపు, ఆఫీసు కలిగివుండి చేసరుకు నిలవ చేయగలవారే మాకు వ్రాయండి.

మెషినరి అమ్మకం

రైసు పాలిషింగ్ కోన్లు, షెల్లర్లు, సెంట్రిఫ్యూగల్ పంపులు, క్రషర్లు (పవర్ అండ్ బులక్ డ్రివెన్) అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి.

చోడే అప్పారావు ఇంజనీరింగ్ వర్క్సు, పోస్టు బాక్సు నం. 8, కాకినాడ.

లక్షలాది ప్రజలు వాడునది! గుణమునకు-సరసతకు




అమర్‌చంద్ శోభాచంద్ మదరాసు-1

సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు

విజయవాడ సివిల్ విమానాశ్రయంలో (1) ఏప్రిల్ 58 ఒకటవ తేదీనుండి మూడేళ్లపాటు 40 ఎకరాల భూమిలో వ్యవసాయపు హక్కులు, (2) ఏప్రిల్ 58 ఒకటవ తేదీ నుండి ఒక సంవత్సరం గడ్డి కోసుకొనే హక్కులు, (3) ఏప్రిల్ 58 ఒకటవతేదీ నుండి ఒక సంవత్సరం పాటు 1,800 తాడిచెట్లు, 228 మామిడి చెట్లు తాలూకు ఫలసాయం అనుభవించడానికి గాను, పై అన్నింటికీగాని, ఏ ఒక్కదానికిగాని ఈ హక్కులు పొందడానికి అందరిమండి కొటేషన్లు ఆహ్వానిస్తున్నారు. డైరెక్టరు జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పేర ఏ షెడ్యూలు బ్యాంకు మీద నైనా రు. 100/— డిమాండు డ్రాఫ్టు ద్వారా ధరావతు సొమ్ము చెల్లించి, "వ్యవసాయపు హక్కులకోసం టెండరు" అని పైన వ్రాయబడివున్న కవరులో 1958 మార్చి 12 వ తేదీ నాటికి కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్, మద్రాసు ఏర్ పోర్టు, మద్రాసు—27 కు పంపుకోవాలి. ధరావతు సొమ్ము చెల్లించకుండాగానీ, తేదీ దాటిన తర్వాత గాని పంపిన టెండర్లు స్వీకరించబడవు. న్యూఢిల్లీలోని డైరెక్టరు జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వారికి అన్ని టెండర్లున్గా గాని, లేక కొన్నింటిని గాని కారణం చెప్ప నవసరం లేకుండా నిరాకరించే హక్కు వున్నది. ఇతర వివరాలు కావలసినవారు విజయవాడలోని ఏరోడ్రోం ఆఫీసరుగారినుండి పొందవచ్చును.

DA-822 (18)

## కలకత్తావద్ద రైలుబండి లూటీ

### ఆరుగురి అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 26—నిన్న సాయంకాలం హౌరానుంచి బయలుదేరిన మొకమేష్ ప్యాసింజర్ మూడవ తరగతి పెట్టెలోని ... హౌరాకు 5 మైళ్ల దూరంలో మెయురీ, రాను ... మధ్య ఒక లెవెల్ క్రాసింగు వద్ద ఈ దోపిడీ జరిగింది. ... మెయిలు ప్రక్కనే వున్న మూడవ తరగతి పెట్టెలోని ప్రయాణీకులు ప్రయాణిస్తున్నట్లు వార్త ... జరుపబడిందని భావించబడుతున్నది. రాత్రి ... గంటలకు దోపిడీదారులు గొలుసు లాగి రైలు ఆపినారట. రైలు ఆగగా దోపిడీదారులు ఒక్కుమ్మడిగా మూడవ తరగతి ప్రయాణీకులపై దోపిడీ ప్రారంభించారు. ప్రయాణీకులు కేకలు వేయగా లెవెల్ క్రాసింగు గేట్‌మన్ విని సమీప రైల్వే స్టేషనుకు లూటీ సంగతి చెప్పాడు. స్టేషన్ ... కౌరా రైల్వే పోలీసుల ... నుంచి పోలీసులు ... వచ్చి ఆరుగురు అరెస్టు చేశారు.

...రి 25— పాకిస్తాన్ ... వచ్చే ఏప్రిల్ నుంచి పని ...భించ గలదని నేడిక్కడ తెలు...

లోపల దేశంలోని పలు ప్రాంతాలలో బొగ్గు గనులలో, రైల్వేలు, రోడ్లు మొదలైన వానిపై దారుణ ప్రమాదాలు వాటిల్లడం, అనేక మంది ప్రజలు ప్రాణాలను కోల్పోవడం అత్యంత విషాదకరం.

చినకురి బొగ్గుగని ప్రమాదంలో సుమారు 200 మంది కార్మికులు ప్రాణాలను కోల్పోయినారన్న వార్తచే జనించిన శోకాన్ని దిగమ్రింగక పూర్వమే పఠాన్‌కోట రైల్వే యార్డులో మందు సామగ్రి పెట్టెల ప్రేలుడువల్ల 25 మంది మరణించారనీ, 18 మంది గాయాల పాలైనారనీ వినవచ్చింది.

పై రెండు వార్తలవల్ల కలిగిన కంటతడి ఆరకముందే కలకత్తాకు ఆగ్నేయంగా సోనార్‌పూర్ వద్ద రైళ్ళు ఢీకొన్న ఫలితంగా ఆర్గురు మరణించినట్టు, 44 మందికి గాయాలు తగిలినట్టు మరొక సంతాపకర వార్త వెలువడింది.

బొగ్గు గనులలో, రైల్వేలలో సంభవించిన ప్రమాదాలు చాలవేమో అన్నట్టు, దేశంలో మరే మూలనో కాకుండా మనరాష్ట్రంలోనే అనంతపురం జిల్లాలో బుక్కపట్టణం - పెనుగొండ రోడ్డుపై మొన్న రాత్రి తటస్థించిన ఘోరమైన బస్సు ప్రమాదం 39 నిండు ప్రాణాలను బలిగొన్నది. దుర్మరణం పాలైన 39 మందిలో 17 మంది స్త్రీలు, 13 మంది పురుషులు, మిగిలిన తొమ్మిది మంది బాలబాలికలని నేటి వార్తలవల్ల ధ్రువపడింది.

బుక్కపట్టణంనుంచి మడకశిరకు వెళ్ళుతున్న బస్సు మలుపు తిరగబోయి 45 అడుగుల లోతుగల మోట బావిలో పడిపోయిందట. బస్సు డ్రైవర్‌తోపాటు పదిమంది మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. 39 మంది బస్సుతోపాటు బావిలో కూరుకుపోయి దుర్మరణం చెందారు.

పై ప్రమాదాన్ని గురించి సమగ్ర విచారణ జరిగిన పిమ్మట సాధికారంగా ఇంకా పెక్కు విషయాలు బయల్పడవచ్చు. ప్రస్తుతం వెలువడిన వార్తలను బట్టి 33 మంది మాత్రమే కూర్చోడానికి తావుగల బస్సులో 49 మంది ప్రయాణీకులను ఎక్కించుకున్నారనీ, బస్సు టాపుపైన కూడా మనుష్యులు కూర్చున్నారనీ, మలుపు తిప్పుకొనడంలో డ్రైవర్ స్వాధీనం తప్పడం మూలంగా దారి తొలగి బస్సు బావిలో పడిందనీ తెలుస్తున్నది.

అతిదారుణమైన ఈ ప్రమాదంలో అసువులు కోల్పోయిన వారికై విలపించనివారుండరు. వారి పట్ల సానుభూతిని ప్రకటించడం కూడా సహజమే. అయితే, ఇట్టి ఘోర ప్రమాదాలు వాటిల్లినప్పుడల్లా ఇన్ని కన్నీళ్లు కార్చడంతో, గతించిన వారి పట్ల సానుభూతిని ప్రకటించడంతో మన కర్తవ్యం ముగిసినట్లేనా? మానవ ప్రయత్నంలో సాధ్యమైనంతవరకు ఇట్టి దుస్సంఘటనలు సంభవించకుండా తగు చర్యలు పుచ్చుకొనడం అవసరం కాదా?

ఏ విధంగానూ లోపాలు లేని బస్సులకు మాత్రమే రోడ్లపై నడవడానికి అధికారులు అనుమతు లిస్తున్నారా? ప్రతి నిత్యం అసంఖ్యాక ప్రజల ప్రాణరక్షణకు బాధ్యత వహించవలసిన బస్సు డ్రైవరు లంతా సుశిక్షితులా, ...రా? అస..., బాధ్యతా రహి... బస్సులను తోలి ...లకు కారకులైన ...గు శిక్షలు విధించ...న్నవా? బస్సులో ఉండవలసినంత మందికంటె ఎక్కువ మంది ప్రయాణీకులను ఎక్కించరాదన్న నిబంధనలు తు. చ. తప్పకుండా పాటించబడుతున్నాయా?

లోచర్ల బస్సు ప్రమాదం సందర్భంలో ప్రభుత్వం తగుమైన విచారణను జరిపించగలదనడానికి సందేహం లేదు. కాని, అంతమాత్రంతోనే చాలదు. సాధ్యమైనంతవరకు ఇకముందైనా ఇట్టి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్త వహించడం అవసరం. పట్టణవాసులకే కాక, ప్రజాసామాన్యాని కంతటికీ బస్సు ప్రయాణం అనివార్యమైన ప్రస్తుత కాలంలో బస్సు ప్రయాణాలను ప్రమాద రహితంగా చెయ్యడం అవసరం. అందుకు మే ముదహరించిన పై విషయాలన్నిటిని గురించి తగు జాగరూకత వహించడం అవసరం.

అదేవిధంగా, రైల్వేలపై తరుచు ప్రమాదాలు జరగడానికి కారణాలేమో రైల్వే అధికారులు పరిశీలించడం ముఖ్యం. రైల్వే ప్రమాదాల సంఖ్య పెరగడం రైల్వే నిర్వహణకు పెద్ద కళంకం. నిన్న రైల్వే బడ్జెట్టుపై ప్రసంగిస్తూ పార్లమెంటు సభ్యులు సూచించిన విధంగా రైల్వే ప్రమాదాల విచారణ సంఘం చేసిన సిఫార్సులను అమలు పరిచి రైలు ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వం తగు చర్యలు పుచ్చుకోవాలి.

## పఠాన్‌కోట ప్రేలుడు ప్రమాదం

### మరణించినవారిసంఖ్య 34 దాకా హెచ్చినట్లు శ్రీ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—పఠాన్‌కోట రైల్వే యార్డ్‌లో నిన్న సంభవించిన ప్రేలుడు ప్రమాదం ఫలితంగా మరణించిన వారి సంఖ్య 34కు హెచ్చిందని ఇండియా ప్రభుత్వం రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు లోకసభలో పేర్కొన్నారు.

ప్రేలుడు ప్రమాదంలో సంభవించినసష్టిని వివరిస్తూ, నిన్న రాత్రి తొమ్మిది గంటలకు సైనిక దళాలకు చెందిన వారు తొమ్మండుగురు మరణించినట్లు తేలిందని శ్రీ మీనన్ అన్నారు.

సైనిక దళాలకు చెందిన వారేమీ, పౌరులేమి నిహతులైన వారి మృతదేహాలు 34 బయటకు తీయబడినవని, వీటిలో కొన్ని మృతదేహాలను గుర్తించడానికి అవకాశ ముస్నదనీ, వీటిలో ముగ్గురి దేహాలు యింకా వాగనులలోనే చిక్కుబడిపోయి వున్నవని. వాటిని బయటకు తీయడం వల్ల ఆ వాగనులలో యింకా ప్రేలుడు సంభవించవచ్చునని, అవి ప్రేలిపోవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు'' అని శ్రీ మీనన్ అన్నారు.

కోర్టు దర్యాప్తు కూడా ప్రారంభమైందని రక్షణ మంత్రి అన్నారు.

ఫిబ్రవరి 24 వ తేదీని గల్లంతైనట్లు చెప్పబడుతున్న 28 మంది పౌరులలోనుకొందరు మరణించిన వారిలో వుండవచ్చునని, అజాపజా తెలియకుండా పోయినవారిలో అయిదుగురి జాడ తెలుసుకోబడినదని, ప్రస్తుతపు అంచనాల ప్రకారం యింకా ఆరుగురి జాడ తెలియవలసి వున్నదనీ శ్రీ మీనన్ అన్నారు. వీరికోసం పౌరుగు గ్రామ ప్రాంతాలలో అన్వేషణ జరుగుతూ వుందట.

నిలిపివేయబడిన రోడ్డు రాకపోకలు ఫిబ్రవరి 25 వ తేదీనుంచి, రైళ్ల రాకపోకలు ఫిబ్రవరి 26 వ తేదీనుంచి పునః ప్రారంభమైనాయని ఆయన అన్నారు.

సహాయక చర్యలను గురించి వివరిస్తూ, పంజాబ్ ప్రభుత్వం పది కుటుంబాలకు తలకొక రెండు పందల రూపాయలు యిచ్చిందనీ, నష్టపడ్డ వారి అవసరాలనను గురించి దర్యాప్తు కొనసాగుతున్నదని, శ్రీ మీనన్ పేర్కొన్నారు.

పఠానుకోట ప్రేలుడు ప్రమాదంపై శ్రీ మీనన్ రాజ్య సభలో నేడు ఒక ప్రకటన చేశారు కూడా.

ఈ ప్రమాదానికి ఏదో కుట్ర కారణమై వుండాలన్న అనుమానం నిరాధారమైనదని స్థానికాధికారులు అన్నారు.

దీనికి ముందు లోక సభలో ప్రకటన జరగగా ప్రేలుడు ప్రమాదంపై రాజ్య సభలో ప్రకటన జరగలేదేమని ఒక సభ్యుడు అధ్యక్షుని ప్రశ్నించగా లోకసభలో అడ్జర్నమెంటు ప్రతిపాదనపై ప్రకటన చెయ్యడం జరిగిందని రాజ్య సభలో కూడా ఒక ప్రకటన జరిగి వుండవలసినదేననీ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ గారు అన్నారు.

భూ, సముద్ర, విమాన మార్గాల ద్వారా భారత దేశం 1957 నవంబరులో ప్రభుత్వ పరంగాను, ప్రయివేటు వర్గాల ద్వారాను, జరిపిన విదేశ వాణిజ్యం వివరాలను కలకత్తాలోని కమర్షియల్ ఇంటలిజెన్స్ శాఖ జారీచేసిన పత్రికా ప్రకటనలో వెల్లడించబడినవి.



«ఆనంద భైరవి ఆలాపన»

ఆంధ్రరాష్ట్రం అవతరించినప్పటినుంచి మనది తరుగు బడ్జెట్టుల "ముఖారిరాగం." ఈ సంవత్సరమే మిగులు బడ్జెటుతో "ముఖారి"లో నుంచి "ఆనందభైరవి"లోకి వస్తున్నాము— ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి

## విదేశాలకు సహాయ కార్యక్రమం

### శాంతి రక్షణకు పెట్టని కోటవంటిదని ఐక్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 25—''మన భద్రతను కాపాడుకొని నిజమైన శాంతిని వర్ధిల్లజేయడానికి విదేశాల సహాయ కార్యక్రమం, ప్రపంచ వాణిజ్య విస్తృతీకరణ ఇప్పుడు అత్యంత అవసర''మని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేటి రాత్రి ఇక్కడ స్పష్టంచేశాడు.

విదేశ సహాయ కార్యక్రమానికి ప్రజాదరణను సంపాదించే నిమిత్తం ఇక్కడ ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో చదవడానికి ముందుగా సిద్ధపరచుకున్న ఈ ప్రసంగంలో ఆయన ఇంకా యిలా పేర్కొన్నాడు:

''అమెరికా ఇప్పుడు రాకెట్ల నిర్మాణానికై పెద్ద మొత్తాల ధనాన్ని వ్యయపరచడం ఎంత ముఖ్యమో విదేశాలకు పెద్దపెట్టున సహాయం చేయడం కూడా అంత ముఖ్యం.''

వెనుకబడ్డ దేశాలకు ఆర్థికసహాయం చేస్తానంటూ రష్యా చేస్తున్న వాగ్దానాలను విమర్శిస్తూ, ఆ బడుగుదేశాలపై మొదట ఆర్థికంగాను, కడకు రాజకీయంగాను ఆధిపత్యాన్ని పొందడమే ఈ రష్యన్ వాగ్దానాల లక్ష్యమని శ్రీ ఐసెన్‌హోవర్ పేర్కొన్నాడు.

కాగా, ఈ దేశాలు వాటి కాళ్లపై అవి స్వతంత్రంగా, సగర్వంగా నిలిచి తనకు మిత్రదేశాలుగా వుండేటట్లు చేసేనిమిత్తం అమెరికా వాటికి సహాయం అందజేస్తున్నదేగాని, దాని స్వప్రయోజన మేమీ లేదని ఆయన వివరించాడు.

అమెరికా సాగిస్తున్న శాంతి సాధన కృషి రష్యాతో దాని సంబంధ బాంధవ్యాలపై చాలవరకు ఆధారపడి వుండగలదని కూడా ఆయన అన్నాడు.

### ఇండియాకు సహాయం అందజేయవలసిన అగత్యం

అమెరికానుంచి సహాయం అత్యంత అవసరమైన దేశాలలో ఇండియా ఒకటనీ,ఆ సహాయం వల్ల ఇండియా అమిత ప్రయోజనాన్ని పొందగలదనీ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు శ్రీ అడ్లయ్ స్టీవెన్‌సన్ ఈ సమావేశంలోనే ప్రసంగిస్తూ పేర్కొన్నాడు.

ఇండియా తన పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా అమలు జరుపుకొనడానికి అనువుగా దీర్ఘకాలిక సహాయం అందజేసి, తక్కిన దేశాలకు కూడా ఆ విధంగానే దానికి సహాయపడేటట్లు చూడడం అమెరికాకు విధ్యుక్త ధర్మమనీ, ఈ విషయంలో అమెరికా వెనుకబడిన నాడు అది తన లక్ష్యాన్ని చేరజాలదనీ ఆయన స్పష్టం చేశాడు.

### శ్రీ డల్లెస్ సమర్థన

వాషింగ్టన్, ఫిబ్రవరి 26—కమ్యూనిస్టు రాజ్యకూటంతో వ్యవహరిస్తున్న దేశాలకు సహాయాన్ని నిరాకరించే విధానాన్ని అమెరికా అనుసరించజాలదని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్, ప్రతినిధుల సభకు చెందిన విదేశాంగ వ్యవహారాల సంఘంలో ఐసెన్‌హోవర్ విదేశ సహాయ కార్యక్రమం బిల్లును సమర్థిస్తూ ప్రకటించాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

''కమ్యూనిస్టు దేశాలతో వ్యవహరిస్తున్న దేశాలలో ఇండియా ఒకటి. అయితే, ఇండియా గనక అంతర్జాతీయ కమ్యూనిజం వలలో పడిపోయినట్టయితే అది మనకు పెద్ద దెబ్బ కాగలదని అందరు భావిస్తున్నారు. అందువల్ల చైనా నడిగడ్డను కమ్యూనిస్టులు స్వాధీనం చేసుకున్నప్పుడు సంభవించినంతటి మహానర్థం సమకూడగలదు.

''తన మిత్రరాజ్యాలకు సహాయం అందజేయడం మాత్రమేకాక, ఏ రాజ్య కూటంలోనూ చేరకుండా తటస్థంగా వుంటున్న నాన్—కమ్యూనిస్టు దేశాలకు వాటి స్వాతంత్ర్యాన్ని నిల్పుకొనగలిగేటట్లు సహాయం చేయడం కూడా అమెరికా విదేశాంగ సహాయ కార్యక్రమం లక్ష్యమైవుంది.

''సౌదీ, ఈజిప్టు, సిరియాల సమ్మేళనం మిత్రరాజ్య సమితి పటిష్ఠత మరింతగా పెంపొందడానికి దోహదం చేయగలదనీ, ఆ క్రొత్త అరబ్ ఫెడరేషన్ అంతర్జాతీయ కమ్యూనిజం ఆధిపత్యం క్రిందకు పోబోదనీ అమెరికా ఆశిస్తున్నది.

పాలఘాట్ సమీపంలోని పదకాంతార గ్రామంలో ప్రపంచ శాంతిసాధనకై అతిరుద్ర యాగం చేయడానికి ఏర్పాట్లు జరిగినవి.

## విశాఖపట్టణంలో మురికిపేటల నిర్మూలనం

### భారత ప్రభుత్వ ధన సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—విశాఖపట్టణంలో మురికిపేటలలో నివసించే కుటుంబాలకు పరిశుభ్రమైన చోట 180 నివేశన స్థలాలను ఇవ్వాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఆమోదించింది.

ఆ భూములను ఖరీదుచేసి, బాగుచేసి, తగు సౌకర్యాలు కల్పించేందుకు దాదాపు 2,07,000 రూపాయలు ఖర్చు అవుతుంది.

ఈ మొత్తంలో నూటికి 50 వంతులు అంటే, 1,03,950 రూపాయలను అప్పుగానూ, నూటికి 25 వంతులు అంటే, 51,975 రూపాయలను సబ్సిడీగాను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీగా ఇవ్వవలసి వుంది.

1960 జూన్ 30 వ తేదీ లోగా ఈ పథకం నిర్వహణ పూర్తి కాగలదని ఆశించబడుతోంది.

## గోవా ఖైదీలు

(1 వ పేజీ తరువాయి)

పరిస్థితులు తెలుసునని అక్కడి పరిస్థితులు మరింత దారుణంగా వున్నవని, ఇది చాలా బాధాకరమని అన్నారు.

శ్రీ గోరే చెప్పిన వాటితో తను దాదాపు పూర్తిగా ఏకీభవిస్తున్నాననీ, గోవా జైళ్లలోని ఖైదీలకు సహాయం చేయడానికి ప్రయత్నించడం పార్లమెంటుకు, దేశానికి విధ్యుక్త ధర్మమని ప్రధాని అన్నారు.

శ్రీమతి సుధాజోషీ భారతీయ పౌరురాలు అన్న విషయం నిజమేనని తాను నమ్ముతున్నానని ఆమె భారత పౌరురాలు అయినా కాకపోయినా ఆమె, తదితర రాజకీయ ఖైదీలు కూడా జైలులో సభ్యంగా చూడబడవలెనని చెప్పవచ్చునని ప్రధాని అన్నారు.

శ్రీ గోరే మందులు పంపవలెనని చేసిన సూచన సంగతి మాట్లాడుతూ మందులు పంపడం తనకు సంతోషకరమేనని అయితే అవి ఖైదీలకు చేరగలవో లేదో తెలుసుకొనడం కష్టమని ప్రధాని అన్నారు. శ్రీ గోరే గోవా జైలులో వుండగా తాను కొన్ని పుస్తకాలు సేకరించి ఆయనకు పంపినానని, అవి పంపి మాసాలు, సంవత్సరాలు గడిచినా అవి ఏమైనవో తనకు తెలియలేదని, అందులో ఒక్క పుస్తకం కూడా శ్రీ గోరేకు అందలేదని, అవి ఎక్కడ వున్నదీ తనకే తెలియదని ప్రధాని అన్నారు.

అడ్జర్నమెంట్ తీర్మానం అవసరం కాదని చెప్పి దానికి స్పీకర్ అనుమతించలేదు. ప్రభుత్వం తన వద్ద గల సమాచారాన్నంతకూ సభవారికి నివేదించిందని, మరికొంత సమాచారం అందగానే దానిని కూడా సభవారికి తెలియజేయగలదని స్పీకర్ అన్నారు.

## నాజీలకంటే కూడా దారుణం

బొంబాయి, ఫిబ్రవరి 26—ఇటీవలనే గోవాలోని ఒక జైలునుంచి విడుదల చేయబడిన సత్యాగ్రహి ఫెలిక్స్ వెలోయిస్, రొడ్రిగెస్ నేడొక ప్రకటన చేస్తూ, సాలాజార్ పోలీసుల దౌర్జన్య కాండను వర్ణించడానికే అసంభవమని, నాజీల చర్యలకంటె అవి దారుణమైనవని పేర్కొన్నాడు.

శ్రీ రొడ్రిగెస్ కరాచికి చెందిన జర్నలిస్టు. 1954 సెప్టెంబరు 21 వ తేదీన సత్యాగ్రహం చేయడానికై 19 వ తేదీన ఆయన గోవాలో ప్రవేశించాడు. 19 వ తేదీనే రైల్వే స్టేషన్ లోనే ఆయనను గోవా అధికారులు అరెస్టుచేసి మిలిటరీ ట్రిబ్యునల్‌చేత ఆయనను విచారణ చేయించగా, ఆయనకు ఆరేళ్ళ కఠిన శిక్ష విధించబడింది. దాదాపు నాలుగేళ్ల శిక్ష అనుభవించిన తర్వాత ఆయన విడుదల చేయబడినాడు.

గోవాలోని మిలిటరీ ట్రిబ్యునల్ కేవలం ఒక ఫార్సు వంటిదని, జైలు బందీలను అధికారులు హింసిస్తున్న తీరును చూచిన తర్వాత తను ఎంతో అదృష్టవంతుడనైనందునే ప్రాణాలతో బయటపడగలిగానని చెప్పుకోవచ్చునని ఆయన అన్నాడు.

## అమెరికా రక్షణ వ్యయం

### హెచ్చించాలని కాంగ్రెస్‌ను ప్రభుత్వం కోరనున్నదట

వాషింగ్టన్, ఫిబ్రవరి 26—''కొన్ని అతి ముఖ్యమైన కార్యక్రమాలను నిర్వహించడం నిమిత్తం'' వచ్చే ఆర్థిక సంవత్సరంలో రక్షణ వ్యయం క్రింద మునుపటి కంటె చాలా హెచ్చు మొత్తం ప్రత్యేకించవలసిందని కాంగ్రెస్‌ను ప్రభుత్వం త్వరలో కోరనున్న దని రక్షణ శాఖ మంత్రి శ్రీ నీల్ మెకిరాయ్ నేడు వెల్లడిచేశాడు.

సెనేట్‌కు చెందిన ఒక సబ్ కమిటీ యెదుట ఆయన సాక్ష్య మిస్తూ, ఈ కార్యక్రమాల గురించి యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షులతోను, సైనిక శాఖల కార్యదర్శులతోను వివరంగా చర్చిస్తున్నట్లు వెల్లడించాడు.

జూలై 1 వ తేదీనుంచి ప్రారంభం కానున్న ఆర్థిక సంవత్సరంలో దాదాపు 3,950 కోట్ల డాలర్లు ప్రత్యేకించవలసిందని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కాంగ్రెసును ఈవరకే కోరి వున్నాడు.

## సరిహద్దులో ఫ్రెంచి సైన్యం కేంద్రీకరణ

### టునీసియా ఆరోపణ

టునిస్, ఫిబ్రవరి 24—ఫ్రెంచి బలాలు, సాయుధ కవచ శకటాలు అల్జీరియన్, టునీసియన్ సరిహద్దు పొడుగునా కేంద్రీకరించబడుతున్నవని టునీసియా నేటి రాత్రి ప్రకటించింది.

నేటి ఉదయం నుంచి అయిన్‌కర్మా వద్ద వున్న టునీసియన్ సైనిక స్థావరాలకు అభిముఖంగా ఫ్రెంచి సైనికులు, కవచ శకటాలు, లారీలు కేంద్రీకరించ బడుతున్నవని, ఫ్రెంచి విమానాలు తమ సైనిక స్థావరాల మీదుగా ఎగిరి వెళ్లినవనీ టునీసియన్ ప్రభుత్వ సమాచార శాఖా కార్యాలయం నేడు ప్రకటించింది.

బిజర్టా దగ్గర ఒక ఫ్రెంచి జెట్ విమానం కూలిపోయి ఒక టునీసియన్ రైతు మరణించిన సందర్భంలో టునీసియా ఫ్రాన్సుకు ఆక్షేపణ తెలిపింది.

శిక్షణ విన్యాసం జరుపుతున్న ఆ విమానం పైలట్ కూడా మరణించాడని ఫ్రెంచి వర్గాల వారు అన్నారు.

కూలిపోయిన విమానానికి మర తుపాకులు కూడా అమర్చబడినవనీ, దీనినిబట్టి ఫ్రెంచి విమానాలు ఎన్నిసార్లు ఆక్షేపణ తెలిపినప్పటికీ టునీసియన్ సరిహద్దులను ఏవిధంగా ఉల్లంఘించినదీ తేటపడుతున్నదనీ టునీసియన్ సమాచార శాఖ ఉద్యోగులు నేడు అన్నారు.

## ఉత్తరాఫ్రికాను ఫ్రాన్సు నష్టపడితే...

### పాశ్చాత్యరాజ్యా లన్నిటికీ నష్టమే కాగలదని పినో ప్రకటన

పారిస్, ఫిబ్రవరి 25— ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ క్రిస్టియన్ పినో నేడు యిక్కడ ఒక ప్రకటన చేస్తూ ఫ్రాన్సు, ఉత్తరాఫ్రికాను నష్టపడితే ఆ నష్టం పాశ్చాత్య రాజ్యా లన్నిటిదీ కాగలదని అన్నాడు.

ఫ్రెంచి పార్లమెంటు ఎగువ సభలో ఫ్రాన్సు టునీసియాల సంబంధాలను పై చర్చలో మాట్లాడుతూ ఫ్రాన్సు ఉత్తరాఫ్రికాను నష్టపెడితే ఆ లోటుకు బ్రిటన్ కాని, అమెరికా కాని తీర్చజాలదనీ, అట్లాంటిక్ రక్షణ ఒడంబడికకు అందులో సభ్యత్వం గల రాజ్యాలు ప్రపంచంలో ఎక్కడైనా ఒక్క మాటమీద నిలబడి నప్పుడే విలువ కలదని శ్రీ పినో అన్నాడు.

ఈ సంగతి అమెరికాతో చెప్పాము. బాగ్దాద్ రక్షణ సంధి విషయంలోను, సూయజ్ విషయంలోను జరిగిన తప్పులను కూడా వివరించాము. సూయజ్ వ్యవహారంలో విజయం లభించనందునే అమెరికా జోక్యం కల్పించుకొని మమ్ము నిలవరించడంతో సర్వము ఆసియాలో పాశ్చాత్య రాజ్యాల ప్రాబల్యమే పోయింది. మేము అన్నీ చెప్పాము. కాని మామాట లెక్క చెయ్యబడలేదు.'' అని ఆయన అన్నాడు.

## 'శిఖరాగ్ర' సభకు షరతులు

### శ్రీ డల్లెస్ వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 25— ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య 'శిఖరాగ్ర' సమావేశం జరిగేదీ, లేనిదీ పూర్తిగా సోవియట్ యూనియన్‌పై ఆధారపడివున్నదని అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్ నిన్న ఇక్కడ ప్రకటించాడు.

అమెరికన్ కాంగ్రెస్‌కు చెందిన ఒక ఉపసంఘంలో సాక్ష్యమిస్తూవుండగా, ''త్వరలో జరగనున్న శిఖరాగ్ర సమావేశాన్ని'' గురించి ఒక సభ్యుడు ప్రశ్నించగా, శ్రీ డల్లెస్ ఇలా సమాధానం చెప్పాడు:

''త్వరలోనే జరగనున్న 'శిఖరాగ్ర' సమావేశమని మీరు అంటున్నారు. కాని, అట్టి సమావేశం జరగబోతున్నట్లు ప్రస్తుత ఘట్టంలో నేను భావించడం లేదు.

''ఆ సమావేశంలో చర్చించవలసిన అంశాలకు సంబంధించి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కొన్ని షరతులను పేర్కొన్నాడు. రష్యన్‌లు ఆ షరతులకు అంగీకరించవలసి వున్నందున 'శిఖరాగ్ర' సమావేశం జరిగేదీ, లేనిదీ ఇప్పుడు పూర్తిగా రష్యన్‌ల వైఖరిపై ఆధారపడి వున్నది. వారు శ్రీ ఐసెన్‌హోవర్ ప్రతిపాదనలకు సమ్మతిస్తే ఆ సమావేశం జరగగలదనుకుంటాను. సమ్మతించకపోతే అట్టి సమావేశం జరగడం సందేహాస్పదమే కాగలదు.

''ఒక విదేశ భూభాగం నుంచి ప్రయోగించబడగల ఆయుధాల ద్వారా అమెరికా సర్వవిధ్వంసం పొందే పరమ ప్రమాదం దాని చరిత్రలో తొలిసారిగా ఇప్పుడు ఏర్పడింది.

''స్వాతంత్ర్య ప్రియ ప్రపంచం అపూర్వ సమైక్యంతో నిలవగల్గడమే ఇప్పుడు సుస్థిర శాంతి పరిరక్షణకు ఏకైక మార్గమని నేను వేరే చెప్పనవసరం లేదు.''

## 'భారతీయులపట్ల పక్షపాత మేమీ లేదు'

### బ్రిటిష్ బస్సు పనివారి ఆరోపణ ఖండన

న్యూకాసిల్ ఆన్—టైన్ (ఇంగ్లండు), ఫిబ్రవరి 24— ఉద్యోగాలకు నియామకం విషయంలో భారతీయుల పట్ల, పాకిస్తానీలపట్ల ప్రత్యేకాభిమానం ప్రదర్శించ బడుతున్నట్లు చేయబడిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని ఇచ్చటి ట్రాన్సుపోర్టు అథారిటీ జనరల్ మేనేజర్ శ్రీ ఫ్రాంక్ టెంపుల్ నేటిరాత్రి ఖండించాడు.

స్థానిక బస్సు పనివారి ప్రతినిధివర్గం ఇక భారతీయులను, పాకిస్తానీలను నియమించడం నిలిపివేయ వలసిందిగా రేపు సిటీ కార్పొరేషన్‌ను కోరబోతున్నది. ఇచ్చటి బస్సు పనివారు సుమారు 1800 మందిలోను భారతీయులు, పాకిస్తానీలు కలిపి 120 మంది వున్నారట.

తమ యూనియన్ జాతి విచక్షణ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తుందనీ, అయితే న్యూకాసిల్‌లో మాత్రం కొద్దిమంది బస్సు పనివారు జాతివిచక్షణ కోసం తీవ్రంగా ఆందోళన జరుపుతున్నారనీ ట్రాన్స్‌పోర్టు, జనరల్ వర్కర్స్ యూనియన్ ప్రాంతీయ సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. హిల్ నేటిరాత్రి స్పష్టం చేశాడు.

## డేరాడూన్‌కు ఆఫ్ఘన్ రాజు రాక

డేరాడూన్, ఫిబ్రవరి 26— ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్ షా బొంబాయినుంచి సహారన్‌పూర్ మీదుగా నిన్న ఇక్కడకు వచ్చినపుడు ఆయనకు ఘనంగా స్వాగత మివ్వబడింది.

తన వంశానికి డేరాడూన్‌తో సన్నిహిత సంబంధం కలదనీ, అటువంటి చోట తాను కొంచెంసేపు మాత్రమే వుంటున్నందుకు తనకు విచారంగా వున్నదనీ, తన తండ్రి నాదిర్‌షా రాజు డేరాడూన్‌లో జన్మించాడనీ, మరొకసారి డూన్‌కు రాగలనని ఆశిస్తున్నాననీ ఆఫ్ఘనిస్తాన్ రాజు ఈ స్వాగతం సందర్భంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

## బెంగుళూరు కాల్పుల అడ్జర్నమెంట్ తీర్మానం

### లోకసభలో త్రోసివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26— నిన్న బెంగుళూరులోని హిందూస్తాన్ ఏయిర్ క్రాఫ్టు ఫ్యాక్టరీ కార్మికులపై జరిగిన కాల్పులను గురించి ఫ్యాక్టరీ లాకౌట్‌ను గురించి చర్చించాలని కోరుతూ నేడు లోకసభలో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రతిపాదించ దలచిన అడ్జర్నమెంట్ తీర్మానానికి స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అనుమతి నిరాకరించారు.

లాకౌట్, పోలీస్ కాల్పులు పారిశ్రామిక వివాదం ఫలితం కావని హోంశాఖా మంత్రి ప్రకటన చెయ్యడం దృష్ట్యా అడ్జర్నమెంట్ తీర్మానం అవసరం లేదని స్పీకర్ అంటూ, ఈ కార్మికుల వివాదం పరిష్కారమై అతి ముఖ్యమైన ఈ ఫ్యాక్టరీలో పని సాధ్యమైనంతత్వరలో పరిష్కారం కాగల విధంగా హోంశాఖా మంత్రి తన పలుకుబడిని వినియోగించ గలడని ఆశిస్తున్నానని అన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అడ్జర్నమెంటు తీర్మానము ప్రతిపాదనకు గల కారణాలను వివరిస్తూ, పోలీసులు కాల్పులు, లాఠీ ఛార్జీ జరిపారని తనకు హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్టు ఫ్యాక్టరీ కార్మికుల యూనియన్ నుంచి టెలిగ్రాం వచ్చిందని ఫ్యాక్టరీ మేనేజిమెంటుతో న్యాయమైన సమాధానం ఏర్పడడానికి తాము సహకరిస్తామని కూడా కార్మికులు తెలియజేశారని అన్నారు. 1957 సెప్టెంబర్ నెల నుంచి ఫ్యాక్టరీ కార్మికులవాంఛల పరిష్కారం కాకుండా వున్నాయని అన్నాడు.

హోంశాఖా మంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ సమాధానం చెబుతూ, తనకు అందిన సమాచారాన్ని బట్టి, మేనేజిమెంటువారు జరిపిన దర్యాప్తులో సాక్ష్యమిచ్చిన కార్మికులను ఆ సాక్ష్యం నచ్చని ఇతర కార్మికులు ఐదుగురు కొట్టారని, ఈ సందర్భంలో అక్కడికి వెళ్లిన పోలీసులు ఆ ఐదుగురు కార్మికులను కొట్టబడిన కార్మికులు ఫిర్యాదుపై అరెస్టు చేశారని, దీని ఫలితంగా పనికి వచ్చిన కార్మికులు తర్వాత రెండు షిఫ్టులలోను పని చేయలేదని, కనుక పని ఆగిపోయిందని తెలుస్తున్న దన్నారు. చాలా దౌర్జన్యం జరిగిందని, పలువురికి గాయాలు తగలడం జరిగిందని కూడా అన్నారు. 144 వ సెక్షన్ ను ధిక్కరించి దాదాపు 4000 మంది కార్మికులు ఊరేగింపు జరిపారని, కనుక పోలీసులు లాఠీచార్జీ, కాల్పులు జరపవలసివచ్చిందని హోంశాఖా మంత్రి అన్నారు. కాల్పులు జరిపినందుకు తాను చాలా విచారపడుతున్నప్పటికీ, శాంతి భద్రతలకు ప్రత్యక్షంగా బాధ్యత వహించిన మైసూరు ప్రభుత్వం శాంతి భద్రతల రక్షణకు ఈ చర్య (కాల్పులు) అవసరమని భావించిందని అన్నారు.

'ఫ్యాక్టరీలో దేశ రక్షణకు అత్యవసరమైన సామగ్రి, యంత్రాలు వున్నాయి. కార్మిక పరిభాషలో వ్యవహరించే లాకౌట్ జరుగలేదు. కాని, ఫ్యాక్టరీ దౌర్జన్య చర్యలకు బలి కాకుండా రక్షణ తీసుకోడం జరిగింది. ఫ్యాక్టరీ లోని యంత్రాలు, ఆస్తులు, సిబ్బంది - ప్రభుత్వం ... తీసుకుంది'' అని హోం... వివరించారు.

దానిపై శ్రీ బెనర్జీ లేచి, హోంశాఖామంత్రి ప్రకటనపై ఆశ్చర్యం ప్రకటించారు. 1957 సెప్టెంబర్ నుంచి కార్మిక వివాదం కొనసాగుతున్నవని, ఫ్యాక్టరీ నిర్వాహకులు కార్మికులను రెచ్చ గొట్టారని ఆయన అన్నారు.

## బెంగుళూరులో అల్లర్లు

### 90 మందికిపైగా అరెస్టు

బెంగుళూరు, ఫిబ్రవరి 26-బెంగుళూరులో నిన్న జరిగిన అల్లర్ల సందర్భంలో, నిషేధపు ఉత్తరువు ఉల్లంఘించిన సందర్భంలో కర్ణాటక ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. ఎల్. ఉపాధ్యాయ సమేతంగా 90 మందికి పైగా వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు.

బెంగుళూరు నగరంలో మొత్తంమీద పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. నేటి ఉదయం మల్లేశ్వరంలో మాత్రం కొంచెం అల్లరి జరిగితే పోలీసులు మూకను చెదరగొట్టారు.

హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు ఫ్యాక్టరీ రాత్రి లాకౌట్ చేయబడింది. నేడు కూడా ఈ ఫ్యాక్టరీ పని చేయలేదు. అత్యవసర కార్యక్రమాల నిర్వహణకు కొద్దిమంది ఉద్యోగులు పనిచేశారు.

నేటి ఉదయం వరకు 75 మంది వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు. సాయంకాలానికి అరెస్టు చేయబడినవారి సంఖ్య 90 వరకు పెరిగింది. ఈ అల్లర్ల సందర్భంలో పోలీసులు ఇంకా అరెస్టులు జరపవచ్చునని తెలుస్తున్నది.

## పార్వతీపురం ఎన్నికల వివాదం

### హైకోర్టులో వాదనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26—పార్వతీపురం ద్విసభ్య నియోజకవర్గం నుంచి ఇద్దరు షెడ్యూల్ తరగతుల అభ్యర్థులు ఎన్నిక కావడంపై ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి ముందుకు వచ్చిన ఎన్నికల వివాదం అప్పీలులో న్యాయశాస్త్రానికి సంబంధించిన అంశాలపై వాదోపవాదాలు సమాప్తమైనాయి.

ఈ అర్జీదారు శ్రీ సూరి దొరగారి తరపున శ్రీ పి. రామారెడ్డిగారు, రెస్పాండెంట్ శ్రీ వి. వి. గిరిగారి తరపున శ్రీ ఎం. కె. నంబియార్ వాదించారు

రిజర్వు సీట్లకు సంబంధించిన ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని ఏర్పాట్లు రాజ్యాంగ నిబంధనకు విరుద్ధమని శ్రీ ఎం. కె. నంబియార్ వాదించారు. జనరల్ సీటుకు పోటీ చేయనివారే, జనరల్ సీటు నుంచి గెలుపొందినట్లుగా ప్రకటించడం ''సమాన న్యాయ'' సూత్రానికి విరుద్ధమన్నారు. ఈ వాదనకు శ్రీ రామారెడ్డిగారు సమాధానం చెబుతూ, కమ్యూనల్ అవార్డు నాటి నుంచి రిజర్వు సీట్ల ఏర్పాటుకు సంబంధించిన చరిత్రను వివరిస్తూ సమాధానాలు చెప్పారు.

కార్తికేయా పంపులు

వ్యవసాయ భూముల ఇరిగేషన్‌కు ఆదర్శమైన పంపు



KARTHIKEYA PUMPS

- శ్రేష్ఠమైన బాల్ బేరింగులతో అమర్చబడినవి.
- ఇబ్బంది పెట్టకుండా పనిచేయును.
- దీర్ఘకాలం మనును.
- పొదుపు గలవి.
- 2" నుంచి 8" వరకు దొరకును.

కార్తికేయా ఫౌండ్రి

పాపానాయకన్ పాళయం, పి. బి. 207, కోయంబత్తూరు.

సేల్సు బ్రాంచి: 34, తంబుశెట్టి వీధి, మద్రాసు-1.


# ఇరాక్, జోర్డాన్‌ల ఫెడరేషన్ పట్ల ప్రధాని నెహ్రూ హర్ష ప్రకటన

## — జయప్రదం కావాలని శుభాకాంక్షలు

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28— ఇరాక్, జోర్డాన్‌లు కలిసి కొత్త ఫెడరేషన్‌గా ఏర్పడినందుకు ఇండియా హర్షం ప్రకటిస్తున్నది. అయితే, దానిని ఇండియా గుర్తించడం ప్రశ్న ఆ ఫెడరేషన్ అమలులోనికి వచ్చినట్టు ప్రకటించబడినప్పుడుగాని ఉత్పన్నం కాబోదు.

ఈజిప్టు, సిరియాల సమ్మేళనంతో క్రొత్తగా ఏర్పడిన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను ఇండియా ఇదివరకే గుర్తించింది.

ఇరాక్, జోర్డాన్‌ల ప్రధాన మంత్రులకు పంపిన ఒక సందేశంలో ప్రధాని నెహ్రూ ఇలా పేర్కొన్నారు:

"మీ కొత్త ఫెడరేషన్ జయప్రదం కావాలని ఇండియా ప్రభుత్వం తరఫున నేను కోరుతున్నాను. అది అనుసరించగల విధానం ఆసియా, ఆఫ్రికా ఖండాల ప్రజల మధ్య ఇతోధికంగా సౌహార్ద్యం పెంపొందడానికి, సుస్థిర ప్రపంచ శాంతి సాధనకు దోహదకరంగా వుండగలదని నమ్ముతున్నాను."

రెండు కొత్త అరబ్ ఫెడరేషన్‌ల స్థాపనపట్ల కూడా ఇండియా హర్షం ప్రకటించిన మాట నిజమే అయినప్పటికీ, ఇరాక్—జోర్డాన్ ఫెడరేషన్ ప్రపంచం మన్ననలను ఈజిప్టు—సిరియా ఫెడరేషన్ చూరగొన్నంతగా పొందగలదో లేదో స్పష్టంగా తెల్సుకోవలసి వున్నదని ఇక్కడి పరిశీలక వర్గాల వారు అంటున్నారు.

ఈ పరిణామాలపై ప్రధాని నెహ్రూ వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఈ సందర్భంలో గమనార్హమైనట్టివి. ఈజిప్టు—సిరియా ఫెడరేషన్ వాటి ప్రజాభిమతం ప్రాతిపదికగా ఏర్పడినట్టిదని ఇదివరకు పండిట్ నెహ్రూ అంటూ అన్నారు:

"యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అవతరణ సందర్భంగా దానిలో భాగాలైన ఈజిప్టు, సిరియాల ప్రజలందరుకూడా సమధికానందోత్సాహాలతో ఉత్సవం చేసుకున్నారు. దీని ఫలితంగా కొన్ని శక్తులు కదలి అడుగిడడం ప్రారంభించాయి. అవి ఎక్కడకు దారితీయగలవో నేనింకా చెప్పలేను.

"ఇరాక్, జోర్డాన్‌ల ప్రజలు కూడా తమ దేశాలు ఏకమై ఫెడరేషన్‌గా ఏర్పడాలని హృదయపూర్వకంగా కోరుతూ వుంటే అది మనం పూర్తిగా సంతోషించవలసిన విషయమే. కాని, ఆ ఫెడరేషన్ స్థాపన కేవలం ఒక రాజకీయపు ఎత్తుగా ఉద్దేశించబడినదైతే మాత్రం, దాని ఫలితం ఏవిధంగా వుంటుందో మనం ఇదమిత్థంగా చెప్పలేము."

పశ్చిమ ఆసియాలో వస్తున్న ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ ఇజ్రాయిల్‌నుంచి అశుభాన్ని సూచించే మాటలు వినవస్తున్నవని, యూనియన్‌లుగా ఏర్పడుతూ అరబ్ రాజ్యాలు తీసుకుంటున్న చర్యల ఫలితంగా ఇజ్రాయిల్ తొందరపడి పెద్ద పెట్టున చర్య తీసుకొనగల ప్రమాదం లేకపోలేదని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు కూడా.

### ఇరాక్-జోర్డాన్ ఫెడరేషన్‌పట్ల నాజర్ విమర్శ

డమాస్కస్, ఫిబ్రవరి 28—ఇరాక్, జోర్డాన్‌ల ఫెడరేషన్ గట్టి పునాదులపై నిర్మించబడినట్టిది కాదనీ, అది "గాలికి పెంపొందినవాసి ఎగిరిపోగల"దని ప్రెసిడెంట్ నాజర్ నేటి రాత్రి విమర్శించాడు.

ఈ ఫెడరేషన్ ఈజిప్టు—సిరియా యూనియన్‌కు కేవలం ప్రత్యర్థిగా ఉద్దేశించబడిందని ఇక్కడ ఒక సభలో ఉపన్యసిస్తూ ఆయన వివరించాడు.

ఈజిప్టు—సిరియా ఫెడరేషన్ సంస్థాపించబడినట్టు ప్రకటించబడిన వెంటనే జరిగిన ఈ ఇరాక్—జోర్డాన్ సమ్మేళనాన్ని ప్రెసిడెంట్ నాజర్ బహిరంగంగా విమర్శించడం ఇదే ప్రథమం.

ప్రభుత్వపు అతిథి సౌధం బాల్కనీపై నిలబడి, క్రింద తండోపతండాలుగా వచ్చి హర్షధ్వానాలు చేస్తున్న ప్రజానీకాన్ని ఉద్దేశించి ఉపన్యసిస్తూ ఆయన "కపటపు అరబ్ ఫెడరేషన్‌లను" ఈజిప్టు—సిరియా యూనియన్‌తో పోల్చి ఇలా పేర్కొన్నాడు:

"స్వతంత్రంగా ఆలోచించుకొని, తం పూర్ణమైన ప్రజాభిమత బలంతో సంస్థాపించుకొన్న మన యూనియనే నిష్కళంకమైనట్టిది.

"మన యూనియన్ లక్ష్యం ప్రముఖుల ప్రయోజనాల రక్షణ కాదు. ప్రజారంజకంగా ప్రజలు పరిపాలన నిర్వహించేటట్టు చేయడమే దాని లక్ష్యం. ఒకరికి ముఖ్యం వున్నా, లేకపోయినా మన ఫెడరేషన్ అరబ్ భూమిలో గల అరబ్ ప్రజల యొక్క ఆధిపత్యాన్ని పురస్కరించుకొని మొత్తం అరబ్ జాతి సమైక్యాన్ని సాధించి తీరుతుంది.

"బాగ్దాద్ ఒడంబడిక సంధిని మనం ఎందుకు ప్రతిఘటిస్తున్నామని మీరు అడగవచ్చు. దానికి బాగ్దాద్ సంధి అని నామకరణం చేయబడడం అందుకు కారణం కాదు. అది కేవలం అరబ్‌ల ప్రయోజనాలదృష్ట్యా అరబ్‌లు చేసుకున్న సంధిగా వుండాలని మనం కోరాము. ఈ ముఖ్యలక్షణం ఆ సంధికి వుండివుంటే దానిలో మనం అందరికంటె ముందుగా చేరి వుండేవారం.

"బాగ్దాద్ పేరును, ఇరాక్‌ను, దాని ప్రజలను చూసుకొని మనం నిజానికి గర్విస్తున్నాము. కాని, బాగ్దాద్ సంధి విదేశాల జోక్యానికి, పలుకుబడికి లోబడి, మన ప్రాంతంపై వాటి ఆధిపత్య సాధనకు అనువుగా చేసుకోనబడినదైనందున దానిని మనం వ్యతిరేకిస్తున్నాము."

### కొత్త యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు అమెరికా పరిగణన

వాషింగ్టన్, ఫిబ్రవరి 25— ఈజిప్టు, సిరియాల సమ్మేళనంతో కొత్తగా అవతరించిన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను తాను గుర్తిస్తున్నట్టు అమెరికా నేడు ప్రకటిస్తూ దానికి తన శుభకాంక్షలను అందజేసింది.

ఫిబ్రవరి 21 వ తేదీని ఈజిప్టు, సిరియాలలో జరిగిన ప్లెబిసైట్ ఫలితం వెలియడంతోనే యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సంస్థాపన జరిగినట్టు అమెరికాకు అధికారరీత్యా తెల్పబడిందని అమెరికన్ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

"ఈజిప్టు, సిరియాలకు ఇంతవరకు విడివిడిగా గల అంతర్జాతీయ బాధ్యతలతో సహా అన్ని అంతర్జాతీయ బాధ్యతలను గౌరవించి, పాటించగలనని, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ యిచ్చిన హామీల దృష్ట్యా అమెరికా ప్రభుత్వం యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను గుర్తిస్తూ, దానికి తన శుభకాంక్షలను అందజేసింది" అని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

## సూడాన్ నుంచి ఈజిప్షియన్ బలాల ఉపసంహరణ

ఖార్టూమ్, ఫిబ్రవరి 25—ఈజిప్షియన్ బలాలు అబురమడినుంచి ఉపసంహరించబడినవని, ఆ ప్రాంతంలో ప్రతిష్ఠించబడిన ఈజిప్షియన్ పతాకం దించివేయబడిందని సూడానీస్ సాంఘిక వ్యవహారాల మంత్రి శ్రీ మహమ్మద్ అహమ్మద్ అబుసిన్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు.

సూడాన్ భూభాగంలో సరిహద్దుకు 80 మైళ్ల దూరంలోని అబురమడి వరకు వచ్చి ఈజిప్షియన్ బలాలు కందకాలు త్రవ్వుకున్నవని సూడానీస్ ప్రభుత్వం అన్నది. 22 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా వున్న భూభాగమంతా ఈజిప్టుకు చెందినదే కనక అక్కడ ప్లెబిసైట్ జరుపుతామని అంటూ ఈజిప్టు ఒక ప్రకటనచెయ్యడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్త స్థితి ఏర్పడ్డది.

### సూడాన్‌కు సందేశంపై ఈజిప్ట్ వివరణ

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ రాయబారి కార్యాలయంలోని పత్రికా శాఖ సలహాదారు నేటి రాత్రి ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ, సూడానీస్ ప్రభుత్వానికి నిన్న అందజేయబడిన సందేశంలో ఈజిప్టు అమర్యాదకరమైన దేమీలేదు అని అన్నాడు.

ఎన్నికలు జరిగి కొత్త మంత్రివర్గం ఏర్పడే వరకు ఈ విషయాన్ని గురించి ఒత్తిడి చేయబోమని ఈజిప్టు అన్నది.

ఒక ఈజిప్షియన్ సైనిక పటాలం సూడాన్ భూభాగంలో ప్రవేశించిందని సూడాన్ ప్రధాని శ్రీ అబ్దుల్లా ఖలీల్ రెండు రోజుల క్రితం ఒక ప్రకటన చేశాడు.

ఈజిప్షియన్ రిపబ్లిక్ ఇప్పుడు లేనందున సూడాన్‌కు అధికారపూర్వకంగా ఎట్టి సందేశాన్ని అందజేయడానికి అవకాశం లేకపోయిందనీ, కొత్త అరబ్ రిపబ్లిక్‌ను సూడాన్ ఇంకా గుర్తించ లేదని, కాగా తను రాయబారి పంపిన వారి చిరునామా లేకుండా సూడాన్ ప్రధాని పేరిటనే సందేశం పంపాలసి కూడా ఈయన అన్నాడు.

## అల్జీరియాలో 24 గురు ఫ్రెంచి సైనికుల మృతి

### విప్లవకారుల దాడి ఫలితంగా

అల్జీయర్స్, ఫిబ్రవరి 28— పశ్చిమఅల్జీరియాలోని ట్లెమసెన్‌కు దక్షిణంగా 12 మైళ్ల దూరంలో అల్జీరియన్ విప్లవకారులు పొదల మాటున దాగి ఆకస్మికంగా జరిపిన దాడి ఫలితంగా 24 మంది ఫ్రెంచి సైనికులు మరణించినట్టు నేటి ఉదయం ఇక్కడకు చేరిన వార్తలు తెల్పుతున్నవి.

మరి ఎనమండుగురు ఫ్రెంచి సైనికుల జాడ తెలియకుండా పోయారని, పోరాటం ఇంకా కొనసాగుతున్నదనీ ఈ వార్తలు వివరిస్తున్నవి.

### ఢిల్లీలో కొత్త అరబ్ రిపబ్లిక్ రాయబారి కార్యాలయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— సమ్మేళనానికి, పూర్వం న్యూఢిల్లీలోగల ఈజిప్టు, సిరియాల రాయబారి కార్యాలయాలు రెండూ ఇప్పుడు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ రాయబారి కార్యాలయంగా చేసివేయబడినట్టు ఇండియాలోని ఆ క్రొత్త అరబ్ రిపబ్లిక్ రాయబారి కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

ఈ రాయబారి కార్యాలయానికి ఇండియాలో బొంబాయిలో ఒకటి, కలకత్తాలో ఒకటి, మొత్తం రెండు కాన్సలేట్ — జనరల్ కార్యాలయాలు వున్నట్టు కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

# "ఇండియా ముఖ్యం" - నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 26— అమెరికా భద్రతకు ఇండియా స్వాతంత్ర్యం ముఖ్యమైనదని అమెరికా వైస్-ప్రెసిడెంట్ శ్రీ రిచర్డ్ నిక్సన్ నిన్న యిక్కడ పేర్కొన్నాడు.

పరస్పర సహాయక కార్యక్రమాల పట్ల ప్రజాభిప్రాయాన్ని సమకూర్చుకొనే నిమిత్తం జరుపబడిన సమావేశంలో సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను అనుసరించే దేశాలకు అమెరికా ఎందుకు సహాయం చేస్తున్నదని ప్రశ్నించగా శ్రీ నిక్సన్ "స్వతంత్రంగా మనుగడ కొనసాగించగల విధంగా ఏ దేశాన్ని అయినా మనం పటిష్ఠం గావిస్తే, కమ్యూనిస్టులు తాము గెలవ గోరుతున్న యుద్ధాన్ని ఓడిపోయినట్లే" అని అన్నాడు.

శ్రీ నిక్సన్ ఇంకా ఇలా అన్నాడు :—

"మనం ఇండియానే తార్కాణంగా తీసుకొందాము. ఇండియా స్వతంత్రంగాను, బలిష్ఠంగాను వుంటే—మనకు ప్రయోజనం కలదన్న మాటే. ఇండియా కాని, తదితర దేశాలు గాని కమ్యూనిస్టుల పక్షాన వుండడం కంటె స్వతంత్రంగా, తటస్థంగా వుంటడమే మేలన్న సంగతి మనం విస్మరించరాదు.

"ఇండియా ప్రభుత్వాన్ని గురించి మనం ఏవిధంగా భావించినప్పటికీ, ఇండియా నాయకులతో మనకు అభిప్రాయభేదా లున్నప్పటికీ కొన్ని ప్రధాన విషయాలను జ్ఞాపకం పెట్టుకోవాలి. మనలాగే ఆ దేశాలకు కూడా కొన్ని సంప్రదాయాలుంటాయి. మనవలెనే వారికి కూడా వాక్స్వాతంత్ర్యం పట్ల, పత్రికా స్వాతంత్ర్యం పట్ల విశ్వాసం కలదు. వాటి ఆర్థిక వ్యవస్థకు సంబంధించినంతవరకు కొన్ని విభాగాలు జాతీయం చేయబడ్డాయి.

"ఇండియాలోని పరిశ్రమలలో అధికభాగం ప్రభుత్వ యాజమాన్యంలో గాక ప్రయివేటు యాజమాన్యంలోనే వున్నదని ఇండియా రాయబారి (శ్రీ జి. ఎల్. మెహతా) నాతో కొన్ని రోజులకు పూర్వమే చెప్పివున్నాడు.

"సోషలిస్టు వ్యవస్థ గల విదేశాలకు మనం ద్రవ్య సహాయం చెయ్యడమా అనే సమస్య ఉత్పన్నమౌతుంది. అమెరికా ఈ దేశాలకు చేసే సహాయ కార్యక్రమానికి షరతులు పెట్టడం కంటె అసలు సహాయం చెయ్యకుండా వుంటే మేలు.

"మన ప్రభుత్వ వ్యవస్థ పట్ల మనకు విశ్వాసం వుంది. మన ప్రయివేటు వాణిజ్య విధానం మనకు అత్యంతోపయుక్తమైనది. ఇది ఇతర దేశాలకు కూడా ఉపయుక్తమైనదని మనం భావించవచ్చు కాని ఇతర దేశాలలోని ప్రతి దేశం పరిస్థితులకు, మన దేశం పరిస్థితులకు తేడా వుంది. ప్రతి దేశం నాయకులకు, ప్రజలకు కూడా మనవలెనే తమకు నచ్చిన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకొనడానికి, తమకు అనురూపమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి అధికారం వుంది.

"మనం ఇతర దేశాలపై ప్రీతిని కొనుక్కొనడం లేదు. ఈ కార్యక్రమం ద్వారా యితర దేశాలు స్వతంత్ర, పటిష్ఠ రాజ్యాలుగా రూపొందడానికి తోడ్పడుతున్నామా లేదా అనే మనం యోచించుకోవాలి. ఒకవేళ అవి పటిష్ఠమై, స్వాతంత్ర్యం కలిగివుంటే అంతర్జాతీయ కమ్యూనిజానికి, జాతీయ స్వాతంత్ర్యానికి పొత్తు కుదరదు కనక అవి కమ్యూనిజానికి తగు విధంగా జవాబివ్వ గలవు."

...దానికిగాను తీసుకున్న ... మిగిలిన మొత్తాన్ని ...యంలో చెల్లించడానికి అంగీకరించవలసిందిగా ఇండియా అమెరికాను కోరినట్టు నేడిక్కడ భారత రాయబారి కార్యాలయం ప్రకటించింది.

ఈ ప్రతిపాదనను గురించి, ఇంకా ఇతర విషయాలను గురించి అమెరికన్ ఉపవిదేశాంగ మంత్రి (ఆర్థిక వ్యవహారాల శాఖ) శ్రీ సి. డగ్లస్ డిల్లాన్‌తో ఇండియా ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ బి. కె. నెహ్రూ, ఇప్పటి భారత రాయబారి శ్రీ జి. ఎల్. మెహతా చర్చించారనీ, ఈ పాత ఋణం తీరుమానం విషయమై విదేశాంగశాఖ పరిశీలన పూర్తి కావడంతోనే దానిపై ఒక నిర్ణయం ప్రకటించబడగలదనీ, నేటి ప్రకటనలో వివరించబడింది.

1951 నాటి ఈ పాత అప్పు బాపతు అసలు మొత్తంలో ఇంకా 18,73,92,000 డాలర్లను ఇండియా అమెరికాకు చెల్లించవలసి వున్నట్టు తెలుస్తున్నది.




FLICK THE LEVER —and up goes the shutter

so says Mr WISEMAN about:

STANDARD ELECTRICALLY OPERATED ROLLING SHUTTERS

THE STANDARD ROLLING SHUTTERS & ENGINEERING WORKS

OPP. JAI HIND CINEMA, NEXT TO BYCULLA GOODS YARD, BOMBAY-12

Tel: 41624 Grams: 'ROLSHUTTER'

మద్రాసు బ్రాంచి: మెసర్స్. "కల్పనా", 25/28, ఈవినింగ్ బజార్, మద్రాసు-3.





మోటార్లు 200 హా. ప. వరకు

KIRLOSKAR ELECTRIC CO. LTD. BANGALORE-3.

Sole Agents PARRY & CO. LIMITED MADRAS, BOMBAY, CALCUTTA, NEW DELHI.

రుచికరమైన పదార్థములు వండుటకు

అన్ని సమయములలో
- పుష్టికి
- జవసత్వములకు

వాడండి.

బృందావన్




శుద్ధిచేసిన వంట నూనె

బృందావన్ వనస్పతి రుచికరమైనది-విటమినులు గలది-ఆరోగ్య పద్ధతులతో తయారుచేయబడినది - పొదుపు గలది.

రవి వెజిటబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్

దవాంగిరి

RI-5 Sukala


## రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీకి పశ్చిమ జర్మనీ సహాయం

### మూడేళ్లవరకు 75 కోట్ల మేరకు ఇండియా చెల్లింపుల వాయిదాకు ఒడంబడిక

బాన్, ఫిబ్రవరి 26— రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇండియా చెల్లించవలసిన ధనాన్ని మూడు సంవత్సరాలవరకు వాయిదా వేయడానికి ఇండియా, పశ్చిమ జర్మనీల మధ్య జరిగిన ఒడంబడికపై నేడు సంతకాలు జరిగినవి.

ఈ ఒడంబడిక ప్రకారం ఇండియా చెల్లించవలసిన మొత్తంలో వాయిదా వేయబడిన సొమ్ము 660 మిలియన్ మార్కులు (75 కోట్ల రూపాయలు పైగా).

ఈ ఒడంబడిక ప్రకారం అత్యవసర పారిశ్రామిక సామగ్రిని మరికొంత వరకు ఇండియా పశ్చిమ జర్మనీ నుంచి కొనుక్కోడానికి కూడా అవకాశాలు కలిగినవని జర్మన్ న్యూస్ ఏజెన్సీ చేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

ఈ ఒడంబడిక ప్రకారం ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి 1961 నుంచి మాత్రమే ధనాన్ని చెల్లించగలదు. తొలి వాయిదాగా దాదాపు 14 కోట్ల రూపాయలను ఈ నెలలోనే చెల్లించవలసి వచ్చింది. అయితే, 800 మిలియన్ మార్కుల మేరకు సొమ్మును చెల్లించడానికి ఇండియా వాయిదాను కోరింది. ఆదిలో జర్మనీ 600 మిలియన్ మార్కుల సొమ్మును చెల్లించడాన్ని వాయిదా వేయడానికి అంగీకరించింది. కాని, ఇప్పుడు ఆ మొత్తాన్ని 660 మిలియన్ మార్కుల వరకు హెచ్చించడానికి జర్మనీ సమ్మతించింది.

ఈ ఒడంబడికను పశ్చిమ జర్మనీ బ్యాంకులు, పశ్చిమ జర్మనీ ప్రభుత్వం, రూర్కేలా ఫ్యాక్టరీకి యిన్నలను జరిపే ప్రధానమైన కంపెనీగా వున్న గ్రూప్—డిమాగ్ కంపెనీలు ఆమోదించినవి. ఈ ఒడంబడికపై భారత రాయబారి శ్రీ ఎ. సి. ఎన్. నంబియార్, పశ్చిమ జర్మనీ విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ హెయిన్‌రిచ్‌వాన్ బ్రెంటానో సంతకాలు చేశారు. ఈ ఒడంబడిక జరగబోయే ముందు కొన్ని వారాలపాటు రాయబారాలు జరిగినవి.

అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి గత అక్టోబర్‌లో బాన్ సందర్శించినప్పుడు ఈ చర్చలు ప్రారంభమైనవి.

ఈ ఒడంబడిక ఫలితంగా ద్వితీయ ప్రణాళికలో తలపెట్టబడిన పెద్ద ప్రాజెక్టులను చిన్న ప్రాజెక్టులను కొనసాగించడానికి ఇండియాకు సహాయం లభించగలదనే ఆశాభావం ఆ ఒడంబడిక జరిగిన తర్వాత చేయబడిన అధికార ప్రకటనలో వ్యక్తపరచబడింది.

జర్మనీ సహాయానికి రాజకీయ సంబంధమైన ఎట్టి షరతులు విధింపబడలేదని పశ్చిమ జర్మనీ అధికార వర్గాలు స్పష్టీకరించినట్టు న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

## మరొక అమెరికన్ రాకెట్ ప్రయోగ వైఫల్యం

కేప్ కనవెరల్ (ఫ్లారిడా), ఫిబ్రవరి 25— అమెరికన్ నైమానిక శాఖ నిర్మించిన ఖండాంతరాలకు వెళ్లే "నవాహో" రాకెట్ నే డిప్పటి పరిశ్రాస్థావరంనుంచి ప్రయోగించబడిన వెంటనే పేలిపోయింది.

పాటవ పరీక్షార్థం అమెరికన్ నైమానిక శాస్త్రజ్ఞులు ప్రయోగించిన కాలంలో బదవదైన ఈ రాకెట్ ఆకాశంలోకి ఉవ్వెత్తుగా కొన్ని వేల అడుగుల ఎత్తువరకు లేచి అక్కడనుంచి పేలిపోయి భూమిమీద పడిపోయింది.


మీకు మల్లు అవసర



మున్నప్పుడు

"గోల్డెన్ బ్రూచ్" లేక "హై సొసైటీ"

శ్రేష్టమైన మల్లుకొరకు అడగండి

ది ఫిన్‌లే గ్రూప్ ఆఫ్ మిల్స్

సులేఖా ఫౌంటెన్‌పెన్ ఇంక్

ఇండియాలో అత్యధికం అమ్మబడుతున్న ప్రఖ్యాతి పొందినది

సులేఖా వర్క్స్ లిమిటెడ్ కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మదరాసు



తలనొప్పి, ఇన్‌ఫ్లుయెంజా, నొప్పులు, జలుబు, జ్వరమునుండి

శీఘ్ర శమనమునకు




బెంగాల్ ఇమ్యూనిటి

ఆంధ్రకు డిపో హోల్డర్సు: సౌత్ ఇండియా కెమికల్ అండ్ బయోలాజికల్ ఏజన్సీ, మెయిన్‌బజార్, విజయవాడ (ఆంధ్ర)

మద్రాసుకు డిపో హోల్డర్సు: మహేంద్ర అండ్ కో, 161, తైనియప్పనాయక్ వీధి, మద్రాసు-3

క్రాంతులు... ఈ ...
కడుపులోని అత్యధిక వాయు
వక్రమదర్యాప్తికి పెద్ద కను.
శేయు విధారణ అవసరం.

సంతుష్టిగా భుజించుటయెట్లు

'బిస్మాగ్' (Bismag) శీఘ్రవిముక్తిని కలిగించును. దాని వెల్లప్పుడూ దగ్గరయుంచుకొనుడు భోజనానంతరము సేవించిన యెడల 'బిస్మాగ్' (Bismag) కడుపును శీఘ్రముగా శమనపర్చును మరియు అత్యధిక వాయువును హరించివేయును. మీ శీర్ణము మామూలుగా వక్రము చర్యను జరుపు తుండును గనుక మీరు మరోమారు సంతుష్టిగా భుజించగలరు.

'బిస్మాగ్' (Bismag) అతిత్వరితంగా శ్రేష్ఠ విముక్తికి, మార్గము లేక మాత్రలు.

రిజిస్టర్డు ఉపయోగకులు
జాఫ్రె మేన్నర్సు అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

# కుండా బడ్జెట్టు ప్రతిపాదన
## —నేడే ప్రధాని పండిట్ నెహ్రూచే

(మా ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—

ప్రధాని శ్రీ నెహ్రూ శుక్రవారంనాడు తానుగా ప్రతిపాదించనున్న తొలి బడ్జెటు ఆర్థిక మంత్రిగా శ్రీ కృష్ణమాచారిగారు అంచనా వేసినట్టు 1958 మార్చి 31 వ తేదీ ఆఖరుకు 44 కోట్ల 73 లక్షలు మిగులుతోకాక, లోటు మొత్తంతో వుండగలదని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవస్తున్నది.

వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరానికి కొత్తగా పన్నులు విధించడం జరగనప్పటికీ, ఎస్టేటు సుంకాల చట్టం సవరణ బిల్లు, బహుమతులుగా యిచ్చే ఆస్తి పాస్తులమీద పన్ను అనేవి పన్నుల ప్రతిపాదనలో అంతర్భాగంగా వుండగలవట.

ఎస్టేటు సుంకాలను తప్పించుకొనడానికిగాను బహుమతులుగా ఆస్తులను దత్తంచేసివేయడాన్ని నిరుత్సాహపరచడానికిగాను, ఎస్టేటు సుంకాలు విధిస్తున్నంతటి హెచ్చు రేటులోనే బహుమతుల పన్నుకూడా విధించే ప్రతిపాదనలు జరగగలవని భావిస్తున్నారు.

ఎస్టేటు సుంకాల విధింపుచట్టంలో వ్యక్తులకు యిస్తున్న లక్ష రూపాయల మినహాయింపును మరింతగా తగ్గించగలరని కూడా చెబుతున్నారు.

మాజీ—ఆర్థిక మంత్రి చేసిన కృషి ఫలితంగా విదేశ కరెన్సీ నిల్వల సమస్యలో క్లిష్ట పరిస్థితులను దేశం అధిగమించినప్పటికీ, దేశంలో ప్రభుత్వం ఆర్థిక స్థోమతకు సంబంధించిన పరిస్థితులు ఏమాత్రం సంతృప్తికరంగా లేవని భావిస్తున్నారు.

గత ఏడాది బడ్జెట్టులో రెవెన్యూ ఖాతాను పెట్టుబడుల ఖాతాను మొత్తం లోటు 275 కోట్ల రూపాయలు కాగలవని అంచనా వేశారు. కాని యిప్పుడు పూర్తి మదింపులు ప్రకారం చూడగా, ఈ లోటు చాలా హెచ్చుగా వుందని, బహుశా మరి 200 కోట్ల రూపాయల వరకు పెరగవచ్చునని కొందరు అంచనా వేస్తున్నారు.

అనుకున్న మిగులు స్థానే ఇంతగా లోటు కనిపించడానికి పెక్కు కారణాలు కలవట. పన్నుల వల్లను, కస్టమ్సు సుంకాల వల్లను, అప్పుల ద్వారాను, పొదుపరితనం వల్లను ఆశించిన మొత్తాలు రాలేదని భావిస్తున్నారు. ప్రతి రంగంలోను, ప్రతి శాఖలోను, అందులోను ముఖ్యంగా రక్షణ శాఖలోను రెవెన్యూ ఖాతాను ఖర్చులు నానాటికి పెరిగిపోతున్నాయి.

ఫైనాన్సు కమిషన్ సిఫారసులవల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తాలు రాష్ట్రాలకు వెళ్ళుతున్నవి కూడా.

### బడ్జెట్టు వార్తలకు రేడియో ఏర్పాట్లు

మద్రాసు, ఫిబ్రవరి 27—ఆల్ ఇండియా రేడియోలో ఫిబ్రవరి 28 శుక్రవారం సాయంకాలం ఆరు గంటలకు చెప్పే ఇంగ్లీషువార్తలలో పార్లమెంటు బడ్జెట్టు సమావేశపు వార్తలను 15 నిముషాలు ప్రసారం చేస్తారు. వీనిని మద్రాసు ఎ, బి. మీటర్లమీద వినవచ్చు. తెలుగులో ప్రాంతీయ వార్తలలో సాయంకాలం 6—15 గంటలకు మద్రాసు 'బి' మీటరు మీద వీనిని వినవచ్చు కూడా.

## అజాద్ అస్తమయ వార్తపట్ల పాక్ పత్రికల ఉపేక్ష

### పెషావర్ సంతాప సభలో గప్ఫార్ ఖాన్ నిశిత విమర్శ

లాహోర్, ఫిబ్రవరి 25— మౌలానా అబుల్ కలాం అజాద్ అస్తమయానికి సంతాపం ప్రకటించడం నిమిత్తం సరిహద్దు రాష్ట్ర నేషనల్ అవామీ పార్టీ ఆధ్వర్యాన పెషావర్లో జరిగిన సభలో సరిహద్దు గాంధి ఖాన్ అబ్దుల్ గప్ఫార్ ఖాన్ ప్రసంగిస్తూ మౌలానా అజాద్ అస్తమయ వార్తకు పాకిస్థాన్ పత్రికలు, పాకిస్థాన్ రేడియో తగినంత ప్రాధాన్యం, తగినంత కాలం వినియోగించ లేదని విమర్శించాడు.

బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిమివేయడానికి మౌలానా అజాద్ ఆయన సహచరులు బాధ్యులని ఆయన నొక్కి వక్కాణించాడు.

ఇండో — పాకిస్థాన్ స్వాతంత్ర్య సంసిద్ధికి, ప్రపంచ మంతటా ముస్లింలు స్వాతంత్ర్యం కోసమూ మౌలానా అజాద్ చేసిన సేవను కీర్తిస్తూ, తీర్మానం చేయబడింది.

### కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ ఉద్యోగులు 2,500 మంది నేడు మధ్యాహ్నం విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి అధ్యక్షతన పార్లమెంటు భవనం సెంట్రల్ హాలులో సమావేశమై మౌలానా అజాద్కు జోహార్లర్పిస్తూ తీర్మానించారు.

విద్యా, వైజ్ఞానిక పరిశోధన శాఖ డిప్యూటీ మంత్రి డాక్టర్ ఎం. ఎం. దాస్, విద్యాశాఖ సలహాదారు శ్రీ కె. జి. సయుదిన్, కార్యదర్శి ప్రొఫెసర్ ఎం. ఎస్. థాకర్, మూడవ, రెండవ తరగతి ఉద్యోగుల ప్రతినిధులు పలువురు అజాద్ గుణగణాలను వర్ణిస్తూ ప్రసంగించారు.

విద్యాశాఖ కార్యాలయం నేడు మూసివేయబడింది.

### సుకర్ణో పరితాపం

''ఇండియా ప్రభుత్వం విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ కాలధర్మ దుఃఖవార్త విని నాకు చాలా దుఃఖం కలిగింది. మీకు నా హృదయపూర్వకమైన సానుభూతి'' అని ఇండొనేసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్ణో ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాదుకు సందేశం పంపారు.

### న్యూజిలెండ్ ప్రధాని సానుభూతి

న్యూజిలెండు ప్రధాని భారత ప్రధానికి పంపిన సందేశంలో మౌలానా అజాద్ మరణానికి సంతాపం ప్రకటించాడు.

## లండన్లో సంతాప సభ

### షాజహాన్ మసీదులో ప్రార్థనలు

లండన్, ఫిబ్రవరి 25—భారత ప్రభుత్వం విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ మరణానికి సంతాపం ప్రకటించడం కోసం ఇక్కడి ఇండియా హైకమిషనర్ కార్యాలయంలో నేడు ఉదయం జరిగిన సభకు పెక్కు పశ్చిమ ప్రాచ్య, ఆగ్నేయాసియా దేశాల రాయబారులు పాల్గొన్నారు. ఆయన మరణానికి గాఢ సంతాపం తెలుపుతూ తీర్మానం చేయబడింది.

తీర్మానాన్ని ఇండియా డిప్యూటీ హైకమిషనర్ శ్రీ అజాక్ హుసేన్ ప్రతిపాదించారు. ఆఫ్గనిస్థాన్ రాయబారి శ్రీ మహమ్మద్ కబీర్ లూదిన్ బలపరచాడు.

స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత తొలి భారత ప్రభుత్వం ఏర్పడినప్పుడు గవర్నర్ జనరల్గా వున్న ఎర్ల్ మౌంట్బాటన్, పాకిస్థాన్, లంక, మలయా, బర్మా, హైకమిషనర్లు, ఆఫ్గనిస్థాన్, యమన్, మొరాకో, జోర్డాన్, ఇరాన్, టర్కీ, టునీసియా, లెబనాన్ రాయబారులు సంతాప సభకు హాజరయ్యారు. పాకిస్థాన్ హైకమిషనర్ సతీమణి బేగం ఇక్రముల్లా కామన్వెల్త్ శాఖామంత్రి ప్రతినిధి పాల్గొన్నారు.

''మౌలానా అజాద్ స్వదేశంలోనే కాక విదేశాలలోను దేశ భక్తి, పాండిత్యం, రాజనీతిజ్ఞత మేళవించిన అపూర్వవ్యక్తిగా మాత్రమే గాక, అన్నిటి కన్నా మించిన హాసం, అసమానధైర్యం, సంపూర్ణ సేవాభాగంగా విలసిల్లే వ్యక్తిగా గౌరవించబడ్డాడు. ఆయన జీవితమంతా భారతదేశ సమైక్యాభ్యుదయాల కోసం అంకితం చేయబడింది. నూతన మతాతీత భారత ప్రభుత్వానికి పునాది అయినసిద్ధాంతాలకు ఆయన మూర్తీభవించిన తార్కాణ. ఆయన మరణం భారత దేశానికి తీర్చని లోటు.''అని తీర్మానంలో తెలుపబడింది.

ఇండియా హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ మతాతీత నవభారత రాజ్యాంగానికి మూలాబంధమైన భారతీయ సిద్ధాంతాలకు అజాద్ ప్రతీకవున్నది. అంతటి గొప్పవాడయినప్పటికీ ఆయన వినయమూర్తిగా వుండేవాడని అన్నారు.

## కలకత్తా రైల్వే ప్రమాదంలో మరొకరి మృతి

### ఒక రైలు ఇంజన్ డ్రైవర్ అరెస్ట్

కలకత్తా, ఫిబ్రవరి 26—కలకత్తాకు పది మైళ్ల దూరంలో వున్న సోనార్పూర్ స్టేషన్వద్ద నేటి ఉదయం సంభవించిన రైలు ప్రమాదంలో గాయపడిన వారిలో మరొకరు ఆసుపత్రిలో మరణించడంతోలో, ఈ ప్రమాదంలో మరణించినవారి సంఖ్య ఆరుకు పెరిగింది.

సోనార్పూర్ స్టేషన్కు ఉత్తరపైపుగా ఉన్న కేబిన్వద్ద సంభవించిన ఈ ప్రమాదంలో చిక్కుకున్న మూడవ తరగతి ప్యాసెంజర్ల పెట్టెలోని వారు అయిదుగురు అక్కడి కక్కడే మరణించారు. గాయపడిన 47 మందిని ఆసుపత్రిలో చేర్చగా ఆసుపత్రిలో ఒకరు మరణించారు. మిగిలిన వారిలో 27 మంది అతి ప్రమాద స్థితిలో వున్నారు.

[నేడు న్యూఢిల్లీలో రాజ్యసభలో రైల్వే మంత్రి శ్రీ జగ్జీవన్రాం ఒక ప్రకటన చేస్తూ 10 మందికి ప్రమాదకరమైన గాయాలు తగిలినవని, 37 మందికి స్వల్పంగా గాయాలు తగిలినవని ప్రకటించారు.]

గాయపడిన వారిలో ఒకరు స్వగ్రామానికి వెళ్ళి ఆసుపత్రిలో చేరకుండా తప్పించుకొనడానికి ప్రయత్నించగా, అతనిని కూడా సాయంత్రానికి తీసుకొనివచ్చి ఆసుపత్రిలో చేర్చారు. ప్రమాదం సంభవించిన ప్రాంతంలోనే ప్రథమ చికిత్స చేసి గాయపడినవారు 17 మందిని ఇళ్లకు పంపించివేశారు.

సీల్దా నుంచి కానింగ్ వెళ్లుతున్న రైలు, సీల్దాకు వస్తూన్న రైలు ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం సంభవించింది.

కానింగ్ వెళ్లుతున్న రైలు ఇంజన్ డ్రైవర్ను బేపర్వాగా రైలును నడిపినాడన్న నేరంపై పోలీసులు అరెస్టు చేశారు. కేబిన్మాన్, పాయింట్స్మన్ పారిపోయారు.

ఈ ప్రమాదం గురించి నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ ఒక ప్రకటన చేస్తూ, స్టేషన్ సిగ్నల్స్లో ఏదో లోపం వున్నట్టు ప్రాథమిక విచారణలో తేలిందని, ఏమైనా ఇందును గురించి ఇంకా దర్యాప్తు జరగవలసి వున్నదని అన్నాడు.

నేటి రాత్రి పొద్దుపోయే వరకు ఈ మార్గం మీద రైళ్ల రాకపోకలు సాగలేదు.

నేటి మధ్యాహ్నం పశ్చిమ బెంగాల్ హోం శాఖా మంత్రి శ్రీ కాళీపద ముఖర్జీ, పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని పరిశీలించి వచ్చారు.

ఆగ్నేయ రైల్వే మండలం పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ మధ్యాహ్నం ఒక ప్రకటన చేస్తూ ప్రమాదంలో అయిదుగురు మరణించినారని, 44 మంది గాయపడినారని పేర్కొన్నాడు.

సీనియర్ రైల్వే ఉద్యోగులు వెంటనే ప్రమాదం సంభవించిన ప్రాంతానికి వెళ్లినారని, స్వల్పంగా గాయపడిన 17 మందిని ప్రథమ చికిత్స చేసి ఇళ్లకు పంపించివేసినారని, మిగతా వారిని కలకత్తా తీసుకొనివచ్చి సీల్దాలోని బి. ఆర్. సింగ్ ఆసుపత్రిలో చేర్చినారని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

ప్రమాద కారణం గురించి దర్యాప్తు జరుగుతున్నదని, ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు తలకొక 400 రూపాయలను జనరల్ మేనేజరు మంజూరు చేసినట్టుగా ప్రకటించబడింది.

గాయపడిన 44 మందికి తలకొక వంద రూపాయలు కూడా మంజూరు చేయబడినట్టు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ వివరించాడు.

వేపల కేరగాడు భూదర్ బిశ్వాస్ బాగా దెబ్బలతో ఆసుపత్రిలో పడివున్నాడు. అతడు ప్రమాదం జరిగిన తీరును వివరిస్తూ తను సీల్దా వెళ్తున్న రైలులోని మూడవ తరగతి ప్రయాణికుల పెట్టెలో వున్నానని, సోనార్పూర్ స్టేషన్ నుంచి తను వున్న రైలు బయలుదేరి కేబిన్ వద్దకు వెళ్లేసరికి, కానింగ్ వెళ్తున్న రైలు వచ్చి తను పెట్టెను గుద్దుకున్నదని, ముందు తనకు ఇంజన్ కూత వినిపించిందని, ఈ లోపలనే ఆ ఇంజన్ వచ్చి ఢీకొన్నదని, భయంకరమైన పెద్ద ధ్వనితో నానాబీభత్సంగా హాహాకారాలు వినిపించినవని, తర్వాత ఏమి జరిగింది తనకు తెలియదని అతడు అన్నాడు. అతనిని తర్వాత కింద పడివుండగా ఆసుపత్రిలో చేర్చారు.

ఈ ప్రమాదంలో మరణించినవారి పట్ల సంతాప సూచకంగా నేడు పశ్చిమ బెంగాల్ సభ్యులు రెండు నిమిషాలసేపు మౌనం వహించారు.

### రైల్వే ఇన్స్పెక్టర్చే సమగ్ర విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—ఇండియా ప్రభుత్వం రైల్వే శాఖామంత్రి శ్రీ జగ్జీవన్రామ్ నేడు రాజ్యసభలో చర్చలు జరుగుతూ వుండగా మధ్యలో వాటిని ఆపించివేసి, కలకత్తా సమీపంలోని సోనాపూర్వద్ద సంభవించిన రైలు ప్రమాదం గురించి ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రమాదం గురించి రైల్వేల గవర్నమెంట్ ఇన్స్పెక్టర్ సమగ్రంగా విచారణ జరుపగలరని మంత్రి శ్రీ జగ్జీవన్రామ్ వెల్లడించారు. ప్రమాదానికి లోనైనవారి కుటుంబాలకు జనరల్ మేనేజర్ కొంత డబ్బు ఉచితంగా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారని కూడా మంత్రి పేర్కొన్నారు.

### నాగపూర్వద్ద ఇంజన్ల ఢీ

నాగపూర్, ఫిబ్రవరి 26—నాగపూర్—అజానీ లోకల్ రైలుకు చెందిన ఖాళీపెట్టెను షంటింగ్ చేస్తున్న రైల్వే ఇంజన్ ఒకటి నేటి సాయంత్రం అజానీ స్టేషన్లోని లోకో షెడ్డులో వున్న ఇంజన్ను గుద్దుకొన్నది. ఈ స్టేషన్ నాగపూర్కు మూడుమైళ్ల దూరంలో వుంది.

ముగ్గురు రైల్వే ఉద్యోగులకు గాయాలు తగిలినవి.

### అంబాలావద్ద రైలుప్రమాదం

అంబాలా, ఫిబ్రవరి 25— నేటి తెల్లవారు జామున జెండ్ రైల్వే స్టేషన్లో అప్ పంజాబ్ మెయిల్ ఇంజన్ ముందు చక్రాలు పట్టాల నుంచి తొలగినవని, ఇక్కడికి చేరిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

వెంటనే అంబాలా నుంచి రిలీఫ్ రైలును పంపించవలసిందిగా ముందు కబురు వచ్చింది గాని, జెండ్ చేరిన క్రేన్ సహాయంతో పంజాబ్ మెయిల్ ఇంజన్ చక్రాలను తిరిగి పట్టాల పైకి ఎక్కించగలిగినందున, రిలీఫ్ రైలు అవసరం లేదని మళ్లీ కబురు చేయబడింది.

ఈ ప్రమాదంలో జననష్టం వేమీ సంభవించలేదు. కాని, ఏదో పెంపుడుతోతు గొడ్డు ఒకటి అడ్డంగా వచ్చి ఇంజన్కింద పడినందునే ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తున్నది.

## మరమ్మతుల నిర్లక్ష్యం వల్లనే రైలు ప్రమాదాలు పెరుగుదల

### రైల్వేబడ్జెట్టుపై లోకసభ చర్చలలో విమర్శలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—లోక సభలో నేడు రైల్వే బడ్జెట్టుపై తొలిరోజు చర్చ, ఆంగ్లో—ఇండియన్ నాయకుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ రైల్వే శాఖమీదను, రైల్వే మంత్రి విధానాలమీదను నిశితమైన విమర్శలతో ప్రారంభమైంది. రైల్వే శాఖలో సామర్థ్యం పూర్వంకంటె చాలా వరకు తగ్గిపోయినప్పటికీ, రైల్వేశాఖ వారు మాత్రం సామర్థ్యం పెరిగినట్టు చూపడానికి అంకెలను గారడీచేసి చూపించారన్నారు.

ప్రజా- సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతా, రైల్వేశాఖ మొత్తం మీద అవాంఛనీయమైన సంతృప్తి హెచ్చుగా కానవస్తున్నదన్నారు.

ఇప్పటి రైల్వేమంత్రి నాయకత్వాన రైల్వే కార్మికులను, ప్రభుత్వానికి చెందిన రైల్వే కార్మికుల జాతీయ ఫెడరేషన్లో ''మందకట్టడానికి'' ప్రయత్నాలు హెచ్చినవని ఆరోపించారు.

స్వామి రామానంద తీర్థ (కాంగ్రెసు) రైల్వే కార్మికుల నందరినీ ఒకే యూనియన్లో చేర్పించడానికి రైల్వే మంత్రి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ రాంసుభాగ్ సింగ్ (కాంగ్రెసు) శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ (సోషలిస్టు) గార్లు ఏర్కండిషన్ తరగతులను, ఫస్టుక్లాసు తరగతిని రద్దు చేయాలని కోరారు. దేశం అంతటా అన్ని రైళ్ల లోను మూడవ తరగతి మాత్రమే వుండాలని, అప్పుడు రైళ్లలో రద్దీ పూర్తిగా తగ్గిపో గలదని వారు వాదించారు. రైల్వే బోర్డులో రైల్వే సిబ్బందికి కూడా ప్రాతినిధ్యం వుండాలని డాక్టర్ సింగ్ కోరారు.

శ్రీ జగన్నాథరావు (కాంగ్రెసు) గారు నానాటికీ పెరిగి పోతున్న రైలు ప్రమాదాలను చూచి రైళ్లలో ప్రయాణం చేయడానికి ప్రజలు భీతిచెందుతున్నారన్నారు.

కాశ్మీర్ సభ్యుడు శ్రీ ఠాకూర్ దాస్ మల్హోత్రా, తన రాష్ట్రంలో రైలు మార్గాలను సాధ్యమైనంత త్వరగా విస్తరింప జేయాలని కోరారు.

లోక సభలో నేడు జరిగిన రైల్వే బడ్జెట్టుపై తొలిరోజు చర్చను ఫ్రాంక్ ఆంథోనీ ప్రారంభిస్తూ రైలు మార్గాలను, రైల్వే ఇంజనులను మరమ్మతు చేయకుండా అశ్రద్ధ, నిర్లక్ష్యం పెరిగినందున దేశంలో రైలు ప్రమాదాలు పెరిగిపోయినవని ఆరోపించారు. పట్టాలు తప్పడం, ఇంజనులు పనిచేయకపోవడం, నివారించబడిన ప్రమాదాల సంఖ్య గతంలో ఎన్నడూలేనంతగా పెరిగిందన్నారు. బడ్జెట్టులో అంచనావేసి చూపుతున్న ఖర్చులు ఆచరణలో పెరిగిపోవడం చూడగా అంచనాలు యిష్టం వచ్చినట్టు వేస్తున్నారనేది స్పష్టమవుతున్న దన్నారు.

సర్దార్ అమర్ సింగ్ సైగల్ (కాంగ్రెసు, ఎం. పి.) లోకో వర్కుషాపులలో వ్యాగనులు, క్యారేజీల సెక్షన్లు విడదీయాలని అన్నారు.

శ్రీమతి పార్వతీ కృష్ణన్ (కమ్యూనిస్టు, మద్రాసు) శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ రైల్వేల సామర్థ్యాన్ని గురించి చేసిన విమర్శతో ఏకీభవించారు. వర్కుషాపులలో విడిభాగాల కొరత హెచ్చుగా వుందని, దక్షిణాదిని కొన్ని వర్కు షాపులలో సిబ్బంది సామర్థ్యం చాలా తక్కువగా వుందని అన్నారు. అన్ని రైల్వే యూనియనులను గుర్తించాలని, రైలు, రోడ్డు, కాల్వలు, నదులు, సముద్రం, విమాన సర్వీసు లన్నింటిని సమన్వయపరచగల రవాణా విధానాన్ని అనుసరించాలని సూచించారు.

శ్రీ అశోక మెహతా (పి. ఎస్. పి., బీహారు) రైల్వేల మండళాల నిర్మాణం వంటి సమస్యలను నిపుణుల సంఘం పరిశీలనకు పెట్టాలన్నారు. కొత్త మండలాల నిర్మాణం, లేదా వాని కేంద్ర కార్యాలయాల ఏర్పాటు వంటి వానిలో రాజకీయమైన వత్తిడి హెచ్చుగా వున్నట్టు కానవస్తున్నదని, వీనికి రైల్వేలు దూరంగా వుండాలని అన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు అనువుగా దేశంలో రవాణా సౌకర్యాలు పెరగడానికి అన్ని శాఖల మధ్య సమన్వయం, ముందు యోచనలు జరగాలన్నారు. రైల్వేలలో దక్షత తగ్గిన మాట నిజమేనన్నారు.

డాక్టర్ రాంసుభాగ్సింగ్(కాంగ్రెసు, బీహారు) వ్యవసాయానికి ప్రసిద్ధిచెందిన కేంద్రాలన్నింటికీ రైల్వే సౌకర్యాలు కలిగించాలని, ప్రయివేటు వ్యక్తుల యాజమాన్యం కిందవున్న లైట్ రైల్వేలను స్వాధీనపరచుకోవాలని సూచించారు.

శ్రీ జగన్నాథరావు (కాంగ్రెసు—ఒరిస్సా) ప్రమాదాలు లేకుండా రైలు ప్రయాణాలు జరిపించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించా లన్నారు.

శ్రీ ఠాకూర్దాస్ మల్హోత్రా (జమ్మూ—కాశ్మీర్) శ్రీ నగర్కు సరాసరి రైలుమార్గం వేయాలన్నారు.

శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ (సోషలిస్టు, యు.పి.) రైల్వేలలో భోజన సదుపాయాలు రైల్వే శాఖ ద్వారా జరగాలి లేదా సహకార సంఘాల ద్వారా అయినా జరగాలని కోరారు.

శ్రీ రామకృష్ణ (కాంగ్రెసు—పంజాబు) ప్రయాణీకుల సౌకర్యాలకోసం హెచ్చుమొత్తాలు వెచ్చించాలని అన్నారు.

శ్రీ బి. బి. దాస్ గుప్త (స్వతంత్ర, బెంగాల్) మూడవ తరగతి ప్రయాణీకుల వల్ల హెచ్చు ఆదాయాలు వస్తున్నా ప్రయాణాలు చేయడంలో వారికి చేసే సౌకర్యాలు మాత్రం పెరగలే దన్నారు.

శ్రీ భగవాన్దిన్ మిశ్ర (కాంగ్రెసు,యు.పి.) రైల్వే సిబ్బందికి క్రమబద్ధంగా ప్రమోషనులు వుండాలన్నారు.

శ్రీ రాంసింగ్ యాదవ్ (సోషలిస్టు, యు.పి.) ఏర్కండిషన్ కోచీల నిర్మాణాన్ని నిలిపివేసి, ఆ సొమ్ముతో కింది తరగతి ప్రయాణికులకు సౌకర్యాలు పెంచాలన్నారు.

శ్రీ గణపతి రాం (కాంగ్రెసు., యు. పి.) ప్రసంగిస్తూ వుండగా సభ గురువారానికి వాయిదా పడింది.

## శాసన సభలలో షెడ్యూల్డు తెగలకు రిజర్వుడు స్థానాలు

### 1962 వరకు వుండగలదని శ్రీ దాతార్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26-పార్లమెంటులోను శాసన సభలలోను షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యర్థులకు రిజర్వుడు స్థానాల సౌకర్యాలు 1960తర్వాత పొడిగింపు విషయమై షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషనర్ చేసిన ప్రకటనను ప్రభుత్వ దృష్టికి తెస్తూ శ్రీ బి. యస్. మూర్తి నేడు లోకసభలో చేసిన ప్రతిపాదనకు దేశీయ వ్యవహారాల శాఖలో స్టేట్ మంత్రి శ్రీ బి. యన్. దాతార్ యీ క్రింది సమాధానం చెప్పారు:

''షెడ్యూల్డు కులాలు, తెగల కమిషనర్ కొన్ని రోజుల క్రిందట మారత్లో పత్రికా విలేకరుల గోష్ఠిలో చేసిన ప్రకటన దేశీయాంగ మంత్రి దృష్టికి తీసుకు రాబడింది. పార్లమెంటులోను, శాసన సభలలోను పై వర్గాల వారికి స్థానాల ప్రత్యేకింపుకు 10 సంవత్సరాల గడువును పొడిగించ నవసరం లేదని కమిషనర్ చెప్పినట్లు పత్రికలలో ప్రకటించ బడింది. ఈ విషయమై కమిషనర్ను అడుగగా, స్థానాల ప్రత్యేకింపు విషయంలో గడువును పొడిగించడం, పొడిగించకపోవడం అన్న విషయాన్ని పరిశీలించే ముందు అంటరానితనం, సాంఘిక లోపాలు పూర్తిగా నివారించబడినదీ, లేనిదీ తెలుసుకోవాలని తాను అన్నట్లు కమిషనర్ చెప్పారు. ఆ సమాచారం సేకరించవిదే ఏ మీ చెప్పడానికి వీలులేదు. షెడ్యూల్డు తెగలవిషయంలో ఈ గడువును పొడిగించవలసిన అవసరం వున్నది. వచ్చే జనరల్ ఎన్నికలు జరిగేలోగా ఈ విషయంలో పూర్తిగా పరిశీలించి నిర్ణయాలు చేయబడతాయి.''

మద్రాసు రాష్ట్రంలో 1958 జనవరి నెలలో ఏడు కొత్త కంపెనీలు రిజిస్టరు చేయబడినవనీ, అందులో ఆరు లిమిటెడ్ కంపెనీలనీ, ఏడవది లాభాల నపేక్షించని ఉత్పత్తిదార్ల సంఘమనీ, దాని పేరు మద్రాసు జేబు రుమాళ్ల ఉత్పత్తిదార్ల సంఘమనీ ప్రకటించబడింది. పై నెలలో 6 కంపెనీలు విరిపోయాయి.

తరచుగా మూత్ర విసర్జన

చక్కెరలో కాని, చక్కెర లేకుండా కాని తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకవస్తుంటుంది. ఆరంభంలో, శారీరకంగా కాని, మానసికంగా కాని శ్రమపడడానికి అయిష్టత, వడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడల వద్ద తిమ్మిరి, సర్వసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనబడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంతోనే తగిన చికిత్స చేయకపోతే, పుత్రరోత్తరా అమిత దాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్లలో సంకటం, బరువు తగ్గడం, శరీరమంతా పొట్లు, కీళ్లవాతం, కళ్లపొర, టి. బి., కురుపులు, రాచ పుండు వదితర తీవ్ర వ్యాధులకు గురికావలసి వస్తుంది. ''పినస్ చారం'' బిళ్లలు వాడి, వేలాది మంది శమనపొంది మృత్యువాత పడకుండా తప్పించుకొన్నారు. ''పినస్ చారం'' బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా, అరుదైన మూలికలలోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారు చేయబడ్డవి. ఈ చికిత్స మొదలుపెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే మూత్రంలో చక్కెర తగ్గిపోతుంది. తరచుగా మూత్ర విసర్జన చేయడం విరిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు సగానికి పైగా స్వస్థత చేకూరినట్టనిపించును. ''పినస్ చారం'' ఖర్చు తక్కువ. నిరపాయమైనది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠిన పథ్యాలు కాని, ఉపవాసాలు చేయవలసిన అవసరం కాని వుండవు. రోగులు పుష్టికోసం బలవర్ధకమైన వివిధ పదార్థములను భుజించవచ్చును. కోరిన వారికి పూర్తి వివరాలు కల సారస్వతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు రు. 6.75 న.పై. మాత్రమే.ప్యాకింగు,పోస్టేజీ వువ్వెతం.దొరకుచోటు

పెనస్ రీసర్చి లేబరేటరి, (A.H.)
పో. బా. నం. 587, కలకత్తా.

అబ్బా—ఏమి యీ
కండ్లుచెదరగొట్టే వెలుతురు...



అహా! ఆర్జెంటా
కండ్లుచెదరగొట్టని
ప్రకాశవంతమైన వెలుతురు నిచ్చును!




చల్లని వెన్నెల వెలుగు, పట్టపగటివంటి కాంతినిచ్చు ఆర్జెంటా లోపట్టు పూత బల్బులు మీ యింట్లో వాడుటకు, పనిపాటులకు ఎంతో శ్రేష్ఠమైనవి.

నేడే ఆర్జెంటా బల్బును కొని అది మీ కండ్లకెంత చలవ దనమిచ్చునో, మీకెట్టి హాయి నిచ్చునో గమనించండి.

నాణ్యమైన ఫిలిప్స్ బల్బులను
సరియైన ధరలకే కొనండి

దయచేసి ఫిలిప్స్ ధరల పట్టీని చూపమని
మీ డీలరుని అడగండి

PHILIPS

ఫిలిప్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్
స్థాపితం : 1895
హెడ్ ఆఫీసు: ఢిల్లీ

మీకు లాభప్రదమైన క్యాష్ సర్టిఫికేట్ల స్కీముతో లాభం పొందండి

| 3-ఏళ్ల క్యాష్ సర్టిఫికెట్లు వడ్డీ | 5-ఏళ్ల క్యాష్ సర్టిఫికెట్లు వడ్డీ |
| --- | --- |
| 4.23% | 4.39% |
| పెట్టుబడి పెట్టండి రు. 88.75 | పెట్టుబడి పెట్టండి రు. 82.00 |
| పుచ్చుకోండి రు. 100.00 | పుచ్చుకోండి రు. 100.00 |

స్వల్పకాలిక డిపాజిట్లు కూడా మీకు లాభప్రదమైన షరతులపైన తీసికొనబడగలవు.

మీ సమీపంలో వున్న బ్రాంచిలో సలహా చేయండి

చెయిర్మన్ ఎస్. పి. జైన్ — జనరల్ మేనేజర్ ఎ. యం. వాకర్



సర్వదా
కోరండి
కావేరి సూపర్ సబ్బు
మంచి గుణమున్న టాయిలెట్ సబ్బు
వాల్ మూగ్రా నూనె కలిగి వున్నది.

ఉత్పత్తిదారులు:
మేట్టూరు కెమికల్ & ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్
మేట్టూరు డామ్, ఆర్. యస్. సేలం జిల్లా
మేనేజింగ్ ఏజెంట్లు: శేషసాయి బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్




MC/TE/392

పాత్రుడుగారి
బాల సంజీవిని (Regd.)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టరు పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణవాడ వీధి, మైలాపూరు, మదరాసు-4. ఫోన్ నెం. 71354.
బ్రాంచి: సారంగపాణి కోవిల తూర్పు వీధి, కుంభకోణం.
అన్ని మందుల షాపులలోను దొరకును.

మెక్లీన్సు యింతకు
ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరచును!

MTY 44TEL

మెక్లీన్సుతో తెలుపు చేయబడిన పళ్లు చాలా ఆరోగ్యవంతమైనవి. దంతక్షయం నుండి సురక్షితము!

'అనాసిన్'



తలనొప్పులు, జలుబులు, జ్వరము,
వొళ్లునొప్పులనుండి
మీకు అతిశీఘ్ర బాధానివారణను గలిగించును
ఎందుచేతనగా దానిలో
నాలుగు మందులున్నవి

'అనాసిన్' ఒక్క ఔషధముగాదు, అది వైద్యుని ఔషధయోగము వంటి నాలుగు మందులతో గూడియున్న వైజ్ఞానిక ఔషధ సూత్రము. అది తలనొప్పులు, జలుబులు, జ్వరము, వంటి నొప్పి, వొళ్లు నొప్పులనుండి మీకు పూర్తిగా శీఘ్ర బాధావిముక్తిని గలిగించును. ఒక్క మందునే గలిగియుండే ఇంకే బాధానివారిణియైననూ అనాసిన్ వలె మీకు దూరిగా...సురక్షితమైన... శీఘ్ర బాధావిముక్తిని గలిగింప జాలదు.
'అనాసిన్' ను గృహమందు ఎల్లప్పుడూ ఉంచుకోండి.




ఒక ప్యాకెట్ ధర, 12 నయా పైసలు.

Geoffrey Manners & Co. Private Ltd. Registered User.

# సారనాథ్‌కు రాజధాని మార్పు

లోక్‌సభ సభ్యుని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24-ఇండియా రాజధాని ఢిల్లీనుంచి సారనాథ్ కావాలని లోక సభలోని సభ్యుడు శ్రీ కలికాసింగ్ నేడు సూచించారు ...ంటూ ఆయన ఒక అనధికార ... ప్రతిపాదించాడు కూడా. అయితే పై లోక సభ చర్చ జరిపేదీ లేనిదీ ... ఆధారపడి వుంటుంది. దీనిపై ...ంకా తీసుకోనబడవలసి వుంది.

...లోయలో మంగళవారం రాత్రి ...టకు స్వల్పంగా భూమి కంపించింది.


## విగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

వాచీలు, ట్రెంపీసులకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం 25% కమీషన్ మీద సమర్థులైనవారు కావలెను. ఫ్రీ కేటలాగుకు వ్రాయండి.
SWISS CO. (INDIA), P. B. No. 10080, Bombay-1.

కావలెను

మా మేలిరకం 'జూపిటర్' బ్రాండ్ మసాలా పొడరు అమ్మడానికి డిస్ట్రిబ్యూటర్లు కావలెను. జాబులు ఇంగ్లీషులోగాని, అరవంలోగాని వ్రాయండి:
Jupiter Agencies, Sivakasi, S.India.

ప్రకటన

ఉద్యోగం లేకపోతే పరిశ్రమలు ప్రారంభించండి. 100 జపానీస్ చిన్న రకం కుటీర పరిశ్రమల పుస్తకం చదవండి. రు. 8/—
Manubhai & Co., Anand (Bd.)

పులివెందుల పంచాయతీ

1. కడప జిల్లా పులివెందుల పంచాయతీకి చెందిన వారపు-సంత మార్కెట్టులో 1958—59 సం. నకు సుంకము వసూలుచేయు హక్కు, పశువు వారపు సంత మార్కెట్టులో పశువు పుద్యుకొను హక్కు పంచాయతీ ఆఫీసునందు 17—3—58 వ తేదీన మ. 3 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

2. పులివెందుల పంచాయతీ చెత్త బండ్లకు ఎద్దులు, డ్రైవర్లతోను, వెల్లంటికి దున్నపోతు, డ్రైవరుతో సహా కంట్రాక్టు పద్ధతిపైన 1958—59 సం. నకు సప్లయి చేయుటకుగాను 14—3—58 వ తేదీ సా. 4 గం. ల వరకు సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును.

ఇందుకు సంబంధించిన వివరములు ఆఫీసు [illegible].

—ఆఫీసరు.

కొవ్వూరు పంచాయతీ ఆఫీసు

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు పంచాయతీ ఎడ్లకు 1958—59 సంవత్సరమునకు మేత సప్లయి (Fodder Supply) చేయుట అనగా ఎండు గడ్డి చిట్టు తవుడు వగైరాలకు గాను రు. 25/—టెండరు డిపాజిట్టు చెల్లించిన వారివద్దనుండి టెండర్లు 10—3—58 వ తేదీ మ. 2—0 గం. వరకు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. అదే రోజు 2—30 గంటలకు తెరువబడును.

మరియు 10—3—58 వ తేదీ మ. 3 గం. అగాయతు కొవ్వూరు పంచాయతీ కంపోస్టు డిపోలో వున్న ఎరువున్నూ, పంచాయతీ తాలూకు 3 ఎడ్లనున్నూ వేలం వేయబడును. టెండర్లు తీసుకొనుట, వేలం వేయుట పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారి వలనగాని వారి అధికారము పొందిన మరి ఒకరి వల్లగాని జరిగించబడును. టెండరు షరతులున్నూ, వేలం షరతులున్నూ వివరములున్నూ పంచాయతీ ఆఫీసు నందు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

(సం) వి. విశ్వనాథరాజు, బి. ఏ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

హెచ్చరిక

నం. 6,500 నుండి, 6,600 నెంబర్లు గలిగే మా ఆర్డరు పుస్తకము విశాఖపట్నంలో మా రిప్రెజెంటేటివ్ వద్దనుండి పోయినది. ఆ పుస్తకమును చిక్కించుకొన్న ఇతరు లెవరైనా, మా రిప్రెజెంటేటివ్ నని అబద్ధము చెప్పి, ...కులను గాని, మరెవరినైనా గాని మభ్యపరచి, పై నెంబర్లు గలిగిన ఆర్డరు ఫారములు వినాద ... వ్యాపారకులకు ఆర్డర్లు తీసుకోచూచిన యెడల, ...రికి ఎంతమాత్రమూ ఆర్డర్లు ఇవ్వవద్దనియూ, ...ట్టిపైని అడ్వాన్సులు వగైరాలు కూడా ఇవ్వవద్దనియూ, అట్లు ఇచ్చిన వాటికి మే మెంత మాత్రమూ బాధ్యులము కామనిన్నీ ఇందు మూలముగా అందరికీ తెలియజేయుచున్నాము.

ది తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్, సేల్సు ఆఫీసు, మదరాసు.

టెండరు

విజయవాడ మునిసిపాలిటీ

గ్రూపులలో ఇన్‌ఫీరియర్ అండు మీని సిబ్బందికి యూనిఫారములు కుట్టే...ం నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు ...3—58 సా. 4 గం. వరకు కమీషనరు ఆయన ఆఫీసులో తీసుకొనబడి అదే సా. 4—30 గంటలకు మునిసిపల్ ఆఫీసులో కమీషనరు గారిచే తెరువబడును.

టెండరు నోటీసు వివరములు, స్పెసిఫి... వగైరా ఫారములు 10—3—58 సా. వరకు మునిసిపల్ ఆఫీసులో ఆఫీసు ఒక్కొక్క గ్రూపుకు రు. 1/— పొందవచ్చును.

(సం) వై. గురురెడ్డి, కమీషనరు.


# అసెంబ్లీలో ప్రశ్నలకు మంత్రుల జవాబులు

భాషా సమస్యపై నాయకులతో సంప్రతింపులకు నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 26—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు వివిధ భాషలలో జవాబు లివ్వడం జరుగుతున్నందువల్ల సభ్యులు వ్యక్తపరచిన చిక్కులను తొలగించడం గురించి సభా నాయకునితో, ప్రతిపక్షాల నాయకులతో సంప్రతింపులు జరపడానికి స్పీకర్ నిశ్చయించారు.

నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు మంత్రి ఇంగ్లీషులో ప్రధానంగా సమాధానం చెప్పిన సందర్భంలో భాషా సమస్య తిరిగి చర్చకు వచ్చింది. జవాబులు తెలుగులో చెబితే మెజారిటీ సభ్యులకు అర్థం కాగలవనే అభిప్రాయాన్ని స్పీకర్ వ్యక్తపరచారు.

తెలుగులో జవాబులు చెబితే ఎవ్వరికైనా అర్థం కానప్పుడు ఇంగ్లీషు అనువాదాన్ని కోర వచ్చునని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగా రన్నారు.

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు మాట్లాడుతూ, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఇంగ్లీషులో సిద్ధం చేసిన జవాబులను మంత్రులు స్వయంగా తెలుగులోకి అనువాదం చేసి చెప్పవలసి వస్తున్నదని, ఆ విధంగా కాకుండా అధికారులే ఇక ఇంగ్లీషులో వున్న జవాబులను తెలుగులోకి అనువాదం చేస్తే తెలుగులో ఏమి చెప్పింది తెలుసుకోడానికి సభ్యులకు కష్టం కాగలదని తెలిపారు.

ముఖ్య మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, ఈ భాషా సమస్య అసెంబ్లీతో తరుచుగా చర్చకు వస్తున్నదని, ఈ సమస్య ఉదయించినప్పుడల్లా పరిష్కారానికి ప్రయత్నించేదానికి బదులు దానిని గురించి శ్రద్ధతో పరిశీలించి శాశ్వత పరిష్కారాన్ని సాధించడం అవసరమని, సెక్రటేరియట్‌లో తెలుగు తెలియని అధికారులు, గుమాస్తాలు వున్నారని, ఈ రాష్ట్రం వారు కాని ఐ. సి. ఎస్. ఆఫీసర్లు కూడా వున్నారని, అసెంబ్లీ కార్యక్రమాలను తెలుగులో మాత్రమే జరపా లనుకుంటే వారి విషయం కూడా ఆలోచించవలసి వుంటుందని, శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు, శ్రీ పి. సుందరయ్యగార్ల సమేతంగా ప్రతిపక్ష నాయకులతో ఒక కమిటీని స్పీకర్ ఏర్పాటు చేయడం సముచితం కాగలదని తెలిపారు.

మంత్రులు ఇంగ్లీషులో మాత్రమే మాట్లాడాలనే పట్టుదలతో లేరని, కాని, ఈ విషయంలో ఎదుర్కొనవలసిన చిక్కులను గురించి కూడా దృష్టిలో వుంచుకొని పరిశీలించడం అవసరమని, తెలుగులో వున్న జవాబులను ఇంగ్లీషులోకి అనువాదం చేసి చెప్పడంకంటె ఇంగ్లీషులో వున్న సమాధానాలను తెలుగులోకి అనువాదం చేసి చెప్పడమే మంత్రులకు తేలికగా వుండగలదని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టీకరించారు.

స్పీకర్ శ్రీ ఎ. కాశేశ్వరరావుగారు అసెంబ్లీలో ఏ విధానాన్ని అనుసరించాలన్న విషయం మాత్రమే చర్చనీయాంశమని, తెలుగు తెలియని అధికారుల విషయంలో పెట్టే విధానాన్ని అనుసరించాలన్న విషయంతో ఇక్కడ సంబంధం లేదని, ఈ విషయంలో అసెంబ్లీలో ఏ విధానాన్ని నిర్ణయిస్తే దానినే అనుసరించవలసి వుంటుందని తెలిపారు.

ముఖ్య మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, ఈ విషయంలో అధికారులకు గల చిక్కులను గురించి పరిశీలించకపోతే దీనిని మంత్రుల నిర్ణయానికి విడిచిపెట్టా లన్నారు.

స్పీకర్ శ్రీ కాశేశ్వరరావుగారు మాట్లాడుతూ, అసెంబ్లీ కార్యక్రమాలను వీలైనంతవరకు తెలుగులోనే జరుపుకోవలసిన అవసరాన్ని గురించి సభా నాయకుడు శ్రీ సంజీవరెడ్డిగారు సమేతంగా అందరు ఆమోదించినారని, అసెంబ్లీలోని వివిధ పక్షాల నాయకులతో సంప్రతింపులు జరపడం ద్వారా ఈ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించుకోవచ్చుననే భావిస్తున్నానని పేర్కొన్నారు.

తెలుగులో చేసిన ప్రసంగాలను అర్థం చేసుకోలేని తెలుగు సభ్యులు కూడా వున్నారా? అని శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ప్రశ్నించారు.

స్పీకర్ :—అప్పుడు మీరు ఇంగ్లీషు, తెలుగు భాషలలో దేనిలోను కాకుండా మరొక భాషలో మాట్లాడవచ్చు. (నవ్వు)

ప్రశ్నలకు ప్రధానంగా ఇంగ్లీషులో జవాబులు చెప్పవచ్చునని శ్రీమతి మసూమా బేగమ్ సూచించారు.

ఆ సూచనను ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఆమోదించారు.

## తెలంగాణాలో వినోదపు పన్ను

సవరణ బిల్లు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 25— తెలంగాణా ప్రాంతంలో కూడా వినోదపు పన్నులను విధించే బాధ్యతలను ప్రభుత్వం స్వీకరించడానికి వీలుగా ఉద్దేశించబడిన సవరణ బిల్లును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ బిల్లు ప్రకారం వినోదపు పన్ను రూపంలో వసూలు అయిన మొత్తంలో నూటికి 80వంతుల భాగం స్థానిక సంస్థలకు ప్రతి సంవత్సరం చెల్లింపబడగలదు.

స్థానిక సంస్థలకు వినోదపు పన్నులో వాటా చెల్లించడానికి ప్రత్యామ్నాయ పద్ధతి కూడా సూచించబడింది. ఈ పద్ధతి ప్రకారం 1957 మార్చి 31 వ తేదీతో అంతమైన సంవత్సరంలో స్థానిక సంస్థలు వినోదపు పన్ను రూపంలో పొందిన నికరాదాయానికి సమానమైన మొత్తం చెల్లింపబడగలదు. ఈ పై రెండు మొత్తాలలో ఏది ఎక్కువగా వుంటే ఆ మొత్తం చెల్లింపబడగలదు.

తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం స్థానిక సంస్థలు వినోదపు పన్నులను విధించి, వసూలు చేస్తున్నవి.

ఈ సవరణ బిల్లు ప్రకారం మద్రాసు వినోదపు పన్ను చట్టం అవసరమైన మార్పులతో తెలంగాణా ప్రాంతానికి విస్తరింప జేయబడగలదు. స్థానిక సంస్థలకు సంబంధించిన హైదరాబాద్ శాసనాలలో తత్సంబంధమైన నిబంధనలు రద్దు చేయబడగలవు కూడా.

# బడ్జెట్టులో భూసంస్కరణల ప్రస్తావన చేయనందుకు ప్రతిపక్ష సభ్యుల విమర్శలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26—ఆంధ్రప్రదేశ్ 1958—59 బడ్జెట్టులో 79 లక్షల రూపాయల మిగులు కానవచ్చినప్పటికీ, అది ప్రతిపక్షాల విమర్శలకు, వ్యాఖ్యానాలకు గురి అయింది.

కమ్యూనిస్టు—పి. డి. ఎఫ్. బ్లాకు డిప్యూటీ నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డిగారు, తన తొలి అభిప్రాయాలను చెబుతూ, ఇది మిగులు బడ్జెటుగా వున్నప్పటికీ, అది సామాన్య పౌరుని అవసరాలను తీర్చడం లేదన్నారు. కొత్త పన్నులు లేవని ఆర్థిక మంత్రి చెప్పి వున్నప్పటికీ, గత కొన్ని నెలలుగా ఆమోదించిన కొత్త పన్నుల బిల్లులను కాదనడానికి వీలులేదన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో భూ సంస్కరణలకు సంబంధించిన, తదితర సాంఘిక సంక్షేమ పథకాలకు సంబంధించినపథకాలనుగురించి ప్రస్తావించకపోవడమనేది కావాలని చేసినట్లుగా కనిపిస్తున్న దన్నారు.

సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు, మిగులు బడ్జెట్టుగా వున్నందుకు తనకు సంతోషం కలుగు తున్నా, వ్యాఖ్యానాలు చేయడానికి ముందు దానిని కొంతవరకు పరిశీలించ దలుస్తున్నా మన్నారు. పన్నులానికి పన్నులు విధించకుండా వ్యవహరించడానికి తగినంతగా మిగులు వున్నదనేది మాత్రమే ఆయన తొలి వ్యాఖ్యానంగా వుంది.

కాంగ్రెసు సభ్యుడు, ప్రముఖ వ్యాపారి శ్రీ వాసుదేవనాయక్ మాట్లాడుతూ గత బడ్జెటులకు దీనికి ప్రతిపాదనలలో వ్యత్యాసం వుందని ఇది "అభ్యుదయ పథంలో వున్నట్టు కానవస్తున్నద" ని అన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు, బడ్జెట్టు కాతాలలో మిగులు, ఆచరణలో తరుగు వుంటున్న దన్నారు. చివరకు ఇది యుద్ధోద్యోగాన్ని పోలిన "భూపాల రాగానికి" దారితీయవచ్చు నన్నారు. ప్రజల సమస్యలను ఇది పరిష్కరించలేకపోతున్నందున, పరిస్థితులు యింకా విషమించి ప్రజలు బహుశా తిరుగుబాటు చేయవలసి వస్తుం దన్నారు.

ఆర్థిక మంత్రి తన బడ్జెట్టు ప్రసంగంలో ప్రభుత్వం లోటు బడ్జెట్టుల ప్రతిపాదనకు స్వస్తి చెప్పి, మిగులు బడ్జెట్టులను ప్రతిపాదించే దశకు వచ్చిం దనడాన్ని "ముఖారిరాగాన్ని" స్వస్తి చెప్పి, "ఆనందభైరవి" రాగాన్ని అందుకున్నట్టుగా చెప్పారు. అందువల్లనే శ్రీ గోపాలకృష్ణయ్యగారు తన వ్యాఖ్యానంలో, బహుశా ఇది భూపాలరాగానికి కూడా దారితీయవచ్చు నన్నారు.

అయితే గ్రామాధికారులకు పెంచిన వేతనాలు స్వల్పంగా వున్నా, ప్రాథమికోపాధ్యాయుల వేతనాలను పెంచడం ద్వారా ఈ బడ్జెట్టువల్ల కొంత మేలు జరిగినమాట నిజమే నన్నారు.

### కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వ్యాఖ్యానం

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు మాట్లాడుతూ, కేరళలో కమ్యూనిస్టుప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి, దానితో తాను పోటీ చేయగలనని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు సవాలు చేస్తున్నారు కాని, ఆచరణలో ఆయన దానితో పోటీ చేయడం కాని, ఏ రంగంలోనైనా జయం పొందడం గాని జరగలేదని అన్నారు. అయితే కనీసం ఫైనాన్సు కమిషన్ సహాయం వల్లను, జమా ఖర్చుల మార్పులతోను మిగులు బడ్జెట్టును మాత్రం ప్రతిపాదించ జేయగలిగా రన్నారు.

## భూమి శిస్తుల ప్రమాణీకరణ

సవరణ బిల్లుకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 25—ఆంధ్ర భూమి శిస్తుల ప్రమాణీకరణ చట్టానికి ప్రతిపాదించబడిన సవరణ బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నేడు ఆమోదించింది. ఆ చట్టంలో జమీందారీ, ఈనాము భూములకు సంబంధించిన కొన్ని నిబంధనలను తొలగించడానికి ఈ సవరణ బిల్లు ఉద్దేశింపబడింది.

ఈ బిల్లును రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రతిపాదించారు. మద్రాసు ఎస్టేట్ల రద్దు చట్టం క్రింద స్వాధీనం చేసుకోబడిన భూములకు సంబంధించిన శిస్తు తగ్గింపు చట్టంలోని తాత్కాలిక నిబంధనలను తొలగించడానికి ఈ సవరణ బిల్లు ఉద్దేశింపబడిందని ఆయన అన్నారు.

అన్ని రకాల భూములపై భూమి శిస్తు రేట్లు ఒకే సిద్ధంగా ఉండేటట్లు చూడడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడిందని, జమీందారీ, ఈనాము ప్రాంతాలలోని భూస్వాములపై, కౌలుదారులపై పన్నుల భారం విషయమై కొందరు సభ్యులు చేసిన ఫిర్యాదులను తాను అర్థం చేసుకోలేకుండా వున్నానని మంత్రి శ్రీ వెంకటరావుగారు పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కూడా ఒక వర్గం వారికి, మరొక వర్గం వారికి మధ్య విచక్షణ చూపడం తగదని, దేశ శ్రేయస్సు దృష్ట్యా పన్నుల భారాన్ని వహించడం అవసరమని ఆయన తెలిపారు.

కాంగ్రెసు సభ్యులతో సహా కొందరు సభ్యులు కౌలుదారులపై పన్నుల భారం హెచ్చుగా వున్నదని ఫిర్యాదు చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ బసవమానయ్యగార్లు వ్యవసాయదారులపై గల పన్నులలో వున్న వ్యత్యాసాల గురించి తెలియజేశారు.

మాజీ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు మాట్లాడుతూ, ఈనాము కౌలుదారుల విషయంలో ఉదార పూర్వకమైన విధానాన్ని అనుసరించాలని కోరినారు.

శ్రీ బి. శంకరయ్య, శ్రీ జి. యల్లమందారెడ్డి గార్లు మాట్లాడుతూ సెటిల్మెంట్ రేట్లను తగ్గించాలని కోరారు.

## బస్సు ప్రమాదంలో చనిపోయినవారిపట్ల గవర్నర్ సానుభూతి

సంఘటన వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26—లోయర్ బస్సు ప్రమాదంలో చనిపోయిన వారు 39 మంది అని ధ్రువపడినట్టు ఇక్కడికి వచ్చిన తాజావార్తల వల్ల తెలుస్తున్నది. వీరిలో 17 మంది స్త్రీలు, 13 మంది పురుషులు, మిగిలిన వారు పిల్లలు. చనిపోయిన 39 మంది శవాలు బావిలోనుంచి బయటికి తీయబడినవి. ఇందు నిమిత్తం బావిలోని నీరు బయటికి ఫైర్ ఇంజన్ సహాయంతో తోడివేయబడింది. ప్రమాదం జరిగిన సందర్భం క్రింది విధంగా తెలుస్తున్నది :

బస్సు దొర్లకల్లు నుంచి నందవరం వెళుతున్నది. ఒకచోట మలుపు తిరగడంలో బస్సు డ్రైవర్ స్వాధీనం తప్పిపోయినది. 45 అడుగుల లోతుగల బావిలో బస్సు పడిపోయింది. ఆ బావిలో 15 అడుగుల నీరు వుంది. ఈ సంఘటన ఓబులరెడ్డి పల్లె దగ్గర జరిగింది.

బస్సులో 33 మంది మాత్రమే కూర్చొనడానికి చోటు వుంది. కాని, ఆ సమయంలో బస్సులో 49 మంది వున్నారట. పదిమంది అపాయం నుంచి తప్పించుకున్నారు. 39 మంది నీటిలో మునిగిపోయినారు. చనిపోయిన వారిలో ముగ్గురు బాలురు, ఆరుగురు బాలికలు కలరు.

డ్రైవర్, కండక్టర్ అపాయం నుంచి తప్పించుకున్నారట. వారు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారట.

అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సంఘటన జరిగిన చోటుకి వెళ్లారు. వారు అక్కడ జరుగుతున్న సహాయ చర్యలకు తోడ్పడ్డారు.

చనిపోయిన వారందరి పేర్లు, చిరునామాలు తెలియలేదు. చనిపోయిన వారిలో చాలామంది చుట్టుపట్ల ప్రాంతాల వారే నని ఒక పోలీసు అధికారి చెప్పారు.

గండంలో నుంచి గట్టెక్కిన ఇరువురినల్ల ఆ బస్సులోని వారు యాత్రికులని భావించబడుతున్నది.

ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సానుభూతి సందేశం పంపారు. ఆయన కలెక్టర్‌కు ఈ విధంగా టెలిగ్రాం పంపారు.

"సోమవారం సాయంకాలం నందవరం దగ్గర బస్సు ప్రమాదం జరిగిందని, ఆ ప్రమాదంలో 39 మంది చనిపోయినారని విని నేను మిక్కిలి బాధపడ్డాను. చనిపోయిన వారి కుటుంబాలకు నా సానుభూతి తెలియజెయ్యవలసినది."

## అసెంబ్లీలో చెప్పిన విషయాలకు వైశ్య మహాసభ ఆక్షేపణ

రికార్డు నుంచి కొన్ని భాగాలను తొలగిస్తూ స్పీకర్ ఉత్తరువు

హైదరాబాద్, ఫిబ్రవరి 25— వెనుకటి ఆంధ్ర అసెంబ్లీలో వైశ్య కులాన్ని గురించి చెప్పబడిన విషయాలలో కొన్ని భాగాలను అసెంబ్లీ రికార్డు నుంచి తొలగించడానికి ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎ. కాశేశ్వరరావుగారు నేడు ఉత్తరువు చేశారు.

అసెంబ్లీలో చేయబడిన ప్రసంగాల లోని కొన్ని భాగాలు తమ కులానికి అప్రతిష్ఠాకరంగా వున్నవని ఆంధ్ర ప్రదేశ్ వైశ్య మహాసభవారు ఆక్షేపణ తెలుపగా స్పీకర్ ఈ చర్య తీసుకున్నారు.

ఆ కార్యక్రమానికి సంబంధించిన భాగాలు ఇదివరకే అచ్చు వేయబడినప్పుడు కొన్నింటిని తొలగించడం ఇప్పుడు ఏ విధంగా సాధ్యం కాగలదని ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు ప్రశ్నించారు.

ఆక్షేపణీయ భాగాల క్రింద అండర్ లైన్ చేసి, అవి తొలగింపబడినట్లుగా వివరిస్తూ నోట్ వ్రాయబడగలదని స్పీకర్ వివరించారు.

సభవారు అందరు గొల్లున నవ్వుతుండగా సోషలిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ పి. నరసింహారావుగారు మాట్లాడుతూ, ఆక్షేపణీయమైన భాగాలేవో స్పీకర్ తెలియజేస్తే సభ్యులు కూడా తమకు ఇవ్వబడిన ప్రతుల నుంచి ఆ భాగాలను తొలగించగలరని సూచించారు.

### రాజ్యసభ ఎన్నికలకు నామినేషనులు

హైదరాబాద్, ఫిబ్రవరి 26—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీనుంచి రాజ్యసభ ఎన్నికలకుగాను శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు (ఎడిటర్—ఆంధ్రప్రభ) నేడు నామినేషన్ దాఖలు చేశారు.

దీనితో ఎన్నికలు జరగవలసిన ఆరు సీట్లకు ఇప్పటికి అయిదు నామినేషనులు దాఖలు అయినవి. నామినేషనులు దాఖలు చేయడానికి గడువు రేపటితో పూర్తి అవుతుంది.

### ఏటికొప్పాక చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

యలమంచిలి, ఫిబ్రవరి 24—ఏటి కొప్పాక పంచదార సహకార ఫ్యాక్టరీ కార్మికులు 450 మందిపైగా ఈ నెల 8 వ తేదీనుంచి సమ్మె చేస్తున్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఈ సందర్భంలో ప్రభుత్వం నుండి ఫ్యాక్టరీ వారికి వచ్చిన ఆర్డర్లననుసరించి 25మంది కార్మికులనుఅరెస్టుచేసియలమంచిలిసబ్‌జైలులో ... లేనందున విశాఖపట్నం తీసుకుని వెళ్లారు. షేరుహోల్డర్లు సహకరించి, ఫ్యాక్టరీ పని నిలుపుదల కాకుండా నిర్విఘ్నంగాసాగిస్తున్నారు.

# రేడియో

(మార్చి 1, శనివారం)

**విజయవాడ:** 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 బొమ్మరిల్లు కార్యక్రమం; 8-0 (ఆం.హిం.వా); మధ్యాహ్నం: 1-0 వనితావాణి-సుందరితో పరిచయం: ఊహాచిత్రం; నాటిక, బాలవిహార్, మంగళం; 1-30 (రి); 1-40 (హిం.తె.వా); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — అందరి ఆనందం: రంగస్థల నాటకము-రచన: కె. గంగాధరరావు —నిర్వహణ: 'లలితకళాసమితి, వేటపాలెం'; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-అందరి ఆనందం: రంగస్థలనాటకం (తరువాయి); 7-30 తెలుగు తత్వాలు: యడ్ల రామదాసు జీవితము, తత్వాలు-ప్రసంగం: హరి ఆదిశేషువు; 7-40 (రి); 8-0 సుసర్ల శివరామ్: గాత్రం; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 (న్యూ. రి); 9-0 (ఆం. వా); 9-15 రాగప్రస్తారము: వీణ — ఎ. ఐ. ఆర్. వాద్య బృందం సహా; 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

**మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥** 6-50 స్వాగతం; 7-10 విరామ సంగీతం; మధ్యాహ్నం; 1-0 (న్యూ. రి); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); సాయంత్రం: 5-30 జానకీ నాథన్; 6-15 వసంతా రాఘవేందర్; 8-30 ఎస్. రాజం: గాత్రం, టి. ఆర్. పాప: వయొలిన్, మద్రాసు ఎ. కణన్: మృదంగం; 9-30 (రి); 10-30 ప్రసార సమాప్తి.

**మద్రాసు (బి):** 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 ఆకాశవాణి రికార్డులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 పిల్లల కార్యక్రమం (ఆం); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 వీణ: విజయవిద్యాంసుడు; సాయంత్రం: 5-30(రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుండి రిలే); 7-40 కల్యకం స్వామినాథన్: వీణ; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 విరామ సంగీతం; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

**హైదరాబాద్:** 405.4 మీటర్లలో ఉ॥ 6-50 (రి); 7-0 (తె. వా); 7-15 ఎస్. రామకృష్ణ అయ్యర్: గాత్ర 8-0 (ఆం. హిం. వా); 8-30 కర్ణాటక సంగీత పాఠం; 8-45 (రి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 వనితావాణి (విజయవాడనుండి రిలే); 1-30 (రి); 1-50 (తె. వా); 4-0 బాలానందం కార్యక్రమం; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామసీమ — విజయవాడ రిలే; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—విజయవాడ రిలే; 7-30 తెలుగు తత్వాలు: యడ్ల రామదాసు జీవితము, తత్వాలు — ప్రసంగం (విజయవాడ నుండి రిలే); 7-40 విరామసంగీతం; 7-45 పుస్తక సమీక్ష (ఉ) — ప్రొఫెసర్ అబ్దుల్ క్వాదర్ సర్వారీ; 8-0 ప్రసంగం (ఆం); 8-15 సంస్కృత కార్యక్రమం; 7-30 రేడియో న్యూస్ రీల్; 8-40 విరామ సంగీతం, 8-45 (రి); 9-0 (ఆం. ఉ. వా); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

### అడ్జర్న్‌మెంట్ తీర్మానం త్రోసివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 26—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు శ్రీ జి. యల్లమందారెడ్డి (కమ్యూనిస్టు) గారు ప్రతిపాదించ దలచిన అడ్జర్న్‌మెంట్ తీర్మానాన్ని స్పీకర్ శ్రీ ఎ. కాశేశ్వరరావుగారు నిరాకరించారు.

ఒక కార్మిక నాయకుని పట్ల ఒక డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ అక్రమంగా ప్రవర్తించినట్టు చేయబడిన ఆరోపణల గురించి చర్చించడానికి ఈ అడ్జర్న్‌మెంట్ తీర్మానం ఉద్దేశింపబడింది. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లవచ్చునని స్పీకర్ తెలిపారు.

ఈశాన్యమండల రైల్వేలో కతీహార్, బర్‌సోయ్‌ల మధ్య మరొక 17 మైళ్ల రైలు మార్గాన్ని నిర్మించడానికిగాను ప్రాథమిక ఇంజినీరింగ్ సర్వే జరిపించే కార్యక్రమానికి రైల్వే బోర్డు ఆమోదం లభించింది. ఈశాన్య మండల రైల్వే అధికారులే యీ ఇంజినీరింగ్ సర్వేను నిర్వహిస్తారు.





# మీకు తెలుసా?

భారత ప్రభుత్వంవారినుంచి
నెలకి 'ఇంత' అని
పదిహేను ఏళ్లపాటు
రాబడి పన్ను చెల్లించ నక్కరలేకుండా
డబ్బు రాబట్టవచ్చు.

ఉదాహరణకు చూడండి:

రూ 6,650 చెల్లిస్తే, ఎన్నో సౌకర్యాలతో నెలకు రు 50 చొప్పున పదిహేను సంవత్సరాలు మీకు చెల్లిస్తారు.

## 15 సంవత్సరాల అన్యుయిటీ సర్టిఫికేట్లు

(రెండవ దఫా)

దేశమంతటా వున్న జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ కార్యాలయాలు, ప్రభుత్వ ఋణాల వాపసు కార్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని బ్రాంచీలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, బ్యాంక్ ఆఫ్ మైసూరు లిమిటెడ్, ట్రెజరీలు, సబ్ ట్రెజరీలు - లాభప్రదమైన ఈ పెట్టుబడి పెట్టడంలో మీకు సంతోషంగా సహకరిస్తాయి.

## జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA-57/311



అసలైన రకము.
... నలుపు, స్టీం, ఇంకను బాయిలర్ ట్యూబులు, దిగుమతి చేయబడిన ఫిట్టింగులు మావద్ద దొరకును.




హెడ్డాఫీసు:
6, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.
బ్రాంచీలు:
బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్, విజయవాడ, మంగుళూరు, కొచ్చిన్.



మద్రాస్—శ్రీ పద్మనాభ థియేటర్‌లో
విజయవంతమైన 3 వ వారం
28-2-58 శుక్రవారం నుండి రోజా 3 ఆటలు
"రామ్ హనుమాన్ యుద్ధం" (హిందీ)
(అరవ కామెంటరితో)
శ్రీరామచంద్రునకు, ఆయన భక్తుడు హనుమంతునికి హృదయవిదారక యుద్ధము.
తారాగణం: నిరుపరాయ్, మన్‌హర్‌దేశాయ్, ప్రేమ్‌అదీబ్, దుర్గాఖోటె, భుఖల్ సింగ్ అండ్ ఎస్. ఎన్. త్రిపాఠి.
సంగీతం అండ్ డైరెక్షన్: ఎస్. ఎన్. త్రిపాఠి.
ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్.





ఓరియంటల్ మర్కంటైల్ కంపెనీ లిమిటెడ్,
కలకత్తా—ఢిల్లీ—కాన్‌పూర్—బొంబాయి—మద్రాసు.


## ఆంధ్రప్రభ దినపత్రిక చందా వివరాలు

| | లోకల్ | | పోస్టుద్వారా | |
|---|---|---|---|---|
| | రు. | న.పై. | రు. | న.పై. |
| నెలకు | 2 | 40 | 2 | 65 |
| 3 నెలలకు | 7 | 00 | 7 | 90 |
| 6 నెలలకు | 14 | 00 | 15 | 50 |
| పాలుకు | 28 | 00 | 31 | 00 |

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

## [illegible]

### ...యిట్ లిఫ్టింగ్‌లో కొత్త రికార్డు

లైట్ వెయిట్ తరగతికి చెందిన సోవియెట్ ప్రవీణునిచే స్థాపన

మాస్కో, ఫిబ్రవరి 26—లైట్ వెయిట్ తరగతికి చెందిన సోవియెట్ వెయిట్ లిఫ్టింగ్ ప్రవీణుడు బార్జిలొవ్స్కీ మొన్న నిక్కడ ...స్ రీతిలో 282 పౌనులు ఎత్తి, కొత్త ప్రపంచ ప్రమాణం స్థాపించినట్లు సోవియెట్ వార్తా సంస్థ "టాస్" ప్రకటించింది.

ఉత్తర కాస్కేసస్‌లోని నాల్చిక్‌లో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంటులో పాల్గొంటూ ఆయన పై ప్రజ్ఞా ప్రదర్శనం చేశాడు.

ఇంతవరకు ఈ తరగతిలో ప్రపంచం రికార్డు శ్రీ టి. హెయిట్ డినోవ్ స్థాపించినది—281 పౌనులు.

### హైదరాబాద్‌కు సంతోష్ ట్రోఫీ

బొంబాయిపై విజయం

హైదరాబాద్, ఫిబ్రవరి 25—18 వ తేదీన ఇక్కడ జరిగిన సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ అంతిమ పోటీలలో హైదరాబాద్ (నిరుటి విజేతలు) బొంబాయిని 3—0 గోలులతో ఓడించివేసింది.

వరుసగా రెండు సంవత్సరాలు సంతోష్ ట్రోఫీని ఇంతవరకు చేబట్టిన జట్లు రెండే రెండు. వాటిలో మొదటిది బెంగాల్, రెండవది హైదరాబాద్.

నేడు పోటీ ప్రారంభమైన నిదవ నిముషం నుంచి హైదరాబాద్ బొంబాయిపై సర్వాధిపత్యం వహించింది.

రెండు జట్ల ఆటగాళ్ల పేర్లివి:

హైదరాబాద్: నబి; అజీజ్ (కెప్టెన్), లతీఫ్; పాట్రిక్, ఖలీల్, నూర్; మొయిన్, లాయక్, కన్నన్, జుల్ఫికర్, యూసఫ్.

బొంబాయి: ఎస్. నారాయణ్; చంద్రశేఖర్, శానిల్; డి. సాలమన్, కొర్రియా, ఫెర్నాండెజ్; జోడిసి (కెప్టెన్), గోన్సేల్వ్స్, సుగుణన్, జఫర్, పవిత్రన్.

రిఫరీ: ఎస్. కె. భట్టాచార్జీ (ఢిల్లీ).

లైన్స్‌మన్: మొయినుద్దీన్ హుస్సేన్ (మైసూర్), పింటో (బొంబాయి).

### హైదరాబాద్‌పై బెంగాల్ గెలుపు

రంజీ క్రికెట్ పోటీలో

హైదరాబాద్, ఫిబ్రవరి 25—23 వ తేదీన ఇక్కడ రంజీట్రోఫీ క్రికెట్ క్వార్టర్ ఫైనల్సులో బెంగాల్ హైదరాబాద్‌ను 10 వికెట్లతో ఓడించింది.

ఇక సెమిఫైనలు ఫిబ్రవరి 28 వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు న్యూఢిల్లీలో సర్వీసెస్, బెంగాల్ జట్లకు జరుగుతుంది.

ఈ సెమిఫైనలులో నెగ్గిన వారు అంతిమ పోటీలో బరోడాతో ఆడవలసి వుంటుంది. బరోడా ఈవరకే రాజస్థాన్‌ను ఓడించి ఫైనల్సుకు వచ్చింది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ మరణం పట్ల తమ విచారాన్ని తెలుపుతూ స్వదేశ విదేశాలకు చెందిన విద్యా సంస్థల నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలో మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలికి అనేక సానుభూతి సందేశాలు అందాయి.

వాటిని పంపిన వారిలో వియత్‌నామ్ ప్రజాస్వామిక రిపబ్లిక్ విద్యామంత్రి, రుమేనియా సాంస్కృతిక సంబంధాల ఉపాధ్యక్షుడు, చిలీ రాయబారి, భారతదేశంలోని తాత్కాలిక బ్రిటిష్ హైకమీషనరు, పుదుచ్చేరి విద్యాశాఖ సలహాదారు, విక్రమ్ విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ఉన్నారు.

# రవాణా ఛార్జీల సంఘం సిఫారసులపై నిర్ణయాలు

## పార్లమెంటుకు తెలియజేయబడగలవని కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—రైల్వే బడ్జెట్‌పై రాజ్యసభలో జరిగిన చర్చకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ జవాబిస్తూ రవాణా ఛార్జీల నిర్ణాయక సంఘం సిఫారసులపై ప్రభుత్వం చేసే నిర్ణయాలను సభకు తెలియజేయడం అవసరం కానప్పటికీ, వాటిని అమలు జరపడానికి పూర్వం సభకు వివరిస్తూ వుండగలనని పేర్కొన్నారు.

ద్వితీయ ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమం ఫలితంగా ఏర్పడదగు రవాణా బాధ్యతను రైల్వేలు పూర్తిగా వహించడానికి గల అవకాశాలను గురించి నేడు రాజ్య సభలో ముఖ్యంగా చర్చ జరిగింది.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ జవాబిస్తూ, అనుకున్న ప్రకారం ద్వితీయ ప్రణాళిక ముగిసే నాటికి 18 కోట్ల టన్నుల సరుకు రవాణా కావలసి వుంటే అదనంగా ద్రవ్యం కావలసి వుంటుందనే విషయాన్ని తన మంత్రివర్గం ఎన్నడూ దాచిపెట్టలేదని ఆయన అన్నారు.

"రైల్వేల విషయంలో సభ్యుల అభిప్రాయాలను నేను గ్రహించగలను. ఈ విషయాన్ని గురించి నేను ప్లానింగు కమిషన్‌తో చర్చిస్తున్నాను. అభివృద్ధి ప్రణాళిక లన్నీ అమలు జరగవలసి వుంటే రైల్వేలకు అదనంగా ద్రవ్యాన్ని సమకూర్చవలసి వుంటుందనే సంగతిని ప్లానింగు కమిషన్ కూడా గుర్తించింది." అని ఆయన అన్నారు.

మంత్రి సమాధానానికి ముందు పెక్కుమంది సభ్యులు ప్రసంగిస్తూ, ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

రవాణా ఛార్జీల నిర్ణాయక సంఘం సిఫారసులను అమలు జరపడాన్ని గురించి చర్చిస్తూ, ఆ సిఫారసులను పరిశీలించడానికి ప్రభుత్వానికి ఎక్కువ వ్యవధి కావలసి వచ్చిందంటే, వాటిని అమలు జరపడానికై తీసుకునే ఏ చర్య మూలంగా నైనా దేశం ఆర్థిక పరిస్థితికి భంగపాటు కలుగకుండా వుండేటట్లు చూడాలన్న ప్రభుత్వం అభిమతమే దానికి కారణ మన్నారు. ఆ సిఫారసులను తాము ఆమోదించినంత వరకు, అమలు జరిపే ముందు సభకు వివరించగలమని ఆయన అన్నారు.

కొత్త రైలు మార్గాల నిర్మాణాన్ని గురించి ప్రతిపాదించిన వారికి జవాబిస్తూ వారి సూచనల పట్ల తనకు సానుభూతి వున్నప్పటికీ, తగినంత ద్రవ్యం లేకపోవడంవల్ల అందుకు తాను పూనుకొనలే నన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు —

"కాశ్మీరుకు రైలు మార్గం నిర్మించాలని ఒకరు సూచించారు. తగిన సాధన సంపత్తి వుంటే ఈ పని తప్పక చేసి వుండేవాణ్ణి. ఈ ప్రాంతానికి రైలు మార్గం వేయడానికి ఎంతవరకు అవకాశం వుందో చూడడానికి గట్టి ప్రయత్నం చేస్తాను. వెస్ట్‌కోస్ట్ పైన—బొంబాయి నుంచి గోవాకు రైలు మార్గం వెయ్యాలని కొందరు అన్నారు. ఈ విషయంలో కూడా అవే పరిమితులు వున్నాయి.

దీనికి ముందు చర్చ సందర్భాన శ్రీ కె. మాధవ మీనన్ (కాంగ్రెస్—కేరళ) ప్రసంగిస్తూ కాలికట్ స్టేషన్ మరమ్మతు చెయ్యాలని సర్వే పూర్తి అయిన తెలిచ్చేరి-మైసూర్-కూర్గు రైలు మార్గం నిర్మించాలని అన్నారు.

డాక్టర్ ఎం. డి. డి. గిల్డర్ (కాంగ్రెస్—బొంబాయి) కొంకణ్ ప్రాంతం ప్రజల అవసరాలు తీరే నిమిత్తం దివా—దశగన్ రైలు మార్గం నిర్మించబడాలని కోరారు.

షా మహమ్మద్ ఉమెయిర్ (కాంగ్రెస్—బీహార్) తమ రాష్ట్రంలో ప్రయివేటు యాజమాన్యాన నిర్వహించబడుతున్న లైట్ రైల్వేను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవా లన్నారు.

కలకత్తా — సిలిగిరి రైల్వే సెక్షన్‌లో మెయిల్ బండిని ప్రవేశపెట్టాలని శ్రీ రాధాకుముదముఖర్జీ సూచించారు. ప్రమాదాలకు దారితీస్తున్న నిర్లక్ష్య చర్యలకు బాధ్యులైన వారిని కఠినంగా దండించాలని శ్రీ టి. వి. కమలస్వామి (కాంగ్రెస్—మద్రాసు) అన్నారు.

ఒరిస్సాలో రవాణా, రైల్వే సౌకర్యాలు ఎక్కువగా సమకూర్చబడాలని శ్రీ మహేశ్వరనాయక్ శ్రీ ఎస్. పాణిగ్రాహి (కాంగ్రెస్—ఒరిస్సా) పేర్కొన్నారు.

శ్రీ అక్బర్ అలీఖాన్ (కాంగ్రెస్—ఆంధ్ర) రైల్వేలలో పింఛన్ పథకాలను ప్రవేశపెట్టడం పట్ల హర్షం వెలిబుచ్చుతూ రైల్వే నౌకరులు మృతినొందినపుడు వారి భార్యా బిడ్డలకు భృతి కల్పించే ఏర్పాటు కూడా జరగాలని సూచించారు.

శ్రీ ఆర్. పి. సిన్హా (పి. ఎస్. పి.) బీహార్, రైల్వేలను ఇంకా అభివృద్ధి చెయ్యాలనీ, రైల్వేలకు ఎక్కువ ప్రాధాన్య మీయడానికి వీలుగా ప్రణాళికను అవసరమైతే సవరించాలనీ సూచించారు.

రైళ్లు సరిగా వేళకు నడిచేటట్లు చూడాలని శ్రీమతి నల్లముత్తు రామమూర్తి (కాంగ్రెస్—మద్రాసు) అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రైల్వే కార్మికుల ఫెడరేషన్‌లు రెండూ గుర్తించబడాలని శ్రీ బి. కె. ముఖర్జీ (కాంగ్రెస్—ఉత్తరప్రదేశ్) అన్నారు.

రాయ్‌పూర్ నుంచి విజయవాడకు, ఝాన్సీ నుంచి పన్నాకు కొత్త రైల్వే మార్గాలను వేయాలని శ్రీ మహమ్మదాలీ (కాంగ్రెస్—మధ్యప్రదేశ్) అన్నారు.

శ్రీమతి రుక్మిణి అరండేల్ (నామినేటెడ్) ట్రావెల్ ఏజెన్సీలను ప్రోత్సహించాలని, కళాకారులకు ప్రయాణ సౌకర్యాలను సమకూర్చాలనీ సూచించారు.

### మంత్రి ప్రకటన

చర్చకు రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమాధాన మిస్తూ తను మంత్రివర్గాన్ని గురించి సభ్యులు వెలిబుచ్చిన సదభిప్రాయాలకు అభినందిస్తూ తన మంత్రివర్గం రైల్వే శాఖలోని లోట్లను పూర్తిగా గమనించిందనీ, ప్రయాణికుల సౌకర్యాలకు, సరకు రవాణాకు సంబంధించి నంతవరకుసాధ్యమైనంత ఎక్కువశ్రద్ధాసక్తులతో వ్యవహరించడమే తమ విధాన మన్నారు.

పశ్చులు, జంతువుల విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించబడాలన్న శ్రీ రుక్మిణీదేవి సూచనకు జవాబిస్తూ రైల్వే పనివారికి వదలక ప్రయాణికులకే వీటి విషయమై శ్రద్ధ, జాగ్రత వహించాలనీ, వీటి ప్రయాణం విషయంలో కొన్ని నిబంధనలు కలవని అన్నారు.

రైలు ప్రమాదాలను గురించి తాను వేర్వేరు రైల్వేల జనరల్ మేనేజర్లతో చర్చిస్తున్నాననీ, ఈ విషయంలో తన శాఖపై ఎక్కువగా విమర్శలు జరిగినవనీ, డ్రైవర్, ఫైర్‌మెన్ వంటి వారు ఎంత జాగ్రత వహించినప్పటికీ ఒక్కొక్కసారి ప్రమాదాలు సంభవిస్తూనే వున్నవనీ, వీటిని ఎంతవరకు తప్పించవచ్చుననే అంశాన్ని గురించే తాము ఎక్కువ శ్రద్ధతో యోచిస్తున్నామనీ అన్నారు.

1951—52 కు — 1956—57 కు మధ్య రైల్వేలలో రవాణా రద్దు, బ్రాడిగేజీ మీద నూరింట 14 వంతులు, మీటర్ గేజీమీద నూరింట 13 వంతులు హెచ్చిందనీ, దీనివల్ల గూడ్సు బండ్ల వేగం నూరింట 10.3 వంతులు తగ్గించివేయబడిందనీ గత మూడు సంవత్సరాలలోను సరుకు రవాణా 10 కోట్ల 50 లక్షల టన్నుల నుంచి 12 కోట్ల 40 లక్షల టన్నులకు హెచ్చిందనీ ఆయన అన్నారు. రైల్వే మార్గాల అభివృద్ధి కార్యక్రమాలు మరమ్మత్తు స్థావరాల అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా అనుపూర్తిగా వున్నవనీ అవి పూర్తి అయ్యేవరకు సరుకు రవాణాను ఎక్కువ వేగంతో కొనసాగించడానికి చేసే కృషి అంతగా ఫలించక పోవచ్చుననీ, ఇంజన్లను, వాగనులను వినియోగించుకొనే పరిస్థితిని చక్కబరచడానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నవనీ శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

రైలు పెట్టెల పరిశుద్ధ్యాన్ని గురించి చెబుతూ వాటిని పూర్తి శుభ్రం చేసేవారు, మొదటి, రెండు తరగతి పెట్టెల విషయంలోనే ఎక్కువ శ్రద్ధ వహించేటట్లు కనిపిస్తున్నదనీ, ముఖ్యమైన జంక్షనులలో ముఖ్యంగా మూడవ తరగతి పెట్టెలను పరిశుభ్రం చెయ్యడానికే వారిని వినియోగించడాన్ని గురించి తాను యోచిస్తున్నా నని మంత్రి అన్నారు.

## విపణి వీథి

### సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 27—

| | రు. అ. పై. |
|---|---|
| నవరం చిల్లరధర | 71-8-0 |
| పాట్నా బంగారం | 113-8-0 |
| మూసి బంగారం | 112-0-0 |
| వెండి 100 తులాలు | 194-8-0 |
| వెండి తులం 1-కి | 2-0-0 |

### వేరుసెనగ గింజలు

(531 పౌనులు) కొత్త పంట 144-0-0

మొత్తం తెల రెడి ధరం 1కి ఎక్సయిజు డ్యూటీ రు 25/—
వేరుసెనగనూనె బజారు ధర—
3% ఎస్. ఎస్. ఎ. కడి (పన్నులోనహా) 296·50
ఆముదం 500 తిరుపతూరు 315·00
పేలం "తామరహంస" (37½) 27·00

కొబ్బరినూనె 37½ పౌండ్

| | |
|---|---|
| ఎం. ఎస్. బ్రాండ్ | 37·75 |
| రాజా బ్రాండ్ | 37·25 |
| ఆరోన్స్ బ్రాండ్ | 37·00 |

### పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోనహా)

| | |
|---|---|
| సామర్లకోట (2 కట్స్), | రు. 108·00 |
| పుయ్యూరు | రు. 108·10 |
| కాన్పూర్ | రు. 108.25 |

### న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 26—

| | |
|---|---|
| నేటి ఓపెనింగ్ .... | 35.44 |
| నేటి క్లోజింగ్ .... | 35.64 |

1958 ఫిబ్రవరి 28, శుక్రవారం
హేమలంబనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ నవమి
నవమి ప॥ 2—50 గంటలవరకు
మృగశిర రా॥ 7—40 గంటలవరకు
వర్జ్యం సా॥ 3-56 మంచి 5-30 గం. వరకు

### రైల్వేలు దోమల వ్యాప్తికి స్థావరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—దోమలు పుట్టి పెరగడానికి, వ్యాపించడానికి రైల్వేలే స్థావరాలుగా ఉపకరిస్తున్నవని మాజీ బొంబాయి ప్రభుత్వ ఆరోగ్య మంత్రి డాక్టర్ ఎం. డి. డి. గిల్డర్ నేడు అన్నారు.

రాజ్య సభలో రైల్వే బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడుతూ, రైలు గట్లకు ప్రక్కగా త్రవ్వబడుతున్న గోతులలో పెక్కు చోట్ల మురికి నీరు నిల్వవుంటున్నదని ఆయన అన్నారు.

"ఆరోగ్య మంత్రుల ద్వితీయ సమావేశంలో రైల్వేలు మలేరియాను వ్యాపకం చేస్తున్నవని ఆరోపించబడింది. మలేరియా వ్యాప్తికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడకుండా వారించే విషయం పరిశీలించే నిమిత్తం ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందికూడా. ఆ కమిటీ సిఫారసులు ఏమైనట్టు?" అని ఆయన ప్రశ్నించారు.




పిలుపు:
ఈ దిగువ వారిని అహమ్మదాబాద్ మస్కటి మార్కెట్టు వద్ద చూడండి—
1. చునీలాల్ చందన్‌మల్ 2 దలీప్ కుమార్ రమన్ లాల్
3. హెమీలాల్ అశోక్ కుమార్ 4 కేశవ్ లాల్ జోతాలాల్ 5. కాంతీలాల్ లాల్ బాయ్.



పెట్టుబడి అవకాశాలు

బొంబాయిలోని ఫ్యూచర్స్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టడానికి పెట్టుబడిదారులకు, స్పెక్యులేటర్లకు అప్పుడప్పుడు మంచి అవకాశాలు దొరుకుతుంటవి. పెట్టుబడులు జయప్రదంగా నిర్వహించాలంటే ముఖ్యంగా కావలసింది సరైన యదార్థ సమాచారము. మీ వద్ద ఎంత పెట్టుబడి ధనమున్నా, మీరు ఎక్కడ నివసిస్తున్నా మార్కెటు ధరల సరళి ఎట్లా ఉన్నదో తెలుసుకొని సరైన దూరదృష్టి కలిగి వుంటే మంచి అవకాశములను మీరు ఉపయోగించుకొనవచ్చును. మా జే. జి. డైలీ మార్కెట్ రిపోర్టు ప్రతి సంచికలోను మేము ముఖ్యమైన ఫ్యూచర్స్ మార్కెట్ల సమీక్షలు ప్రకటిస్తూ, అద్యతనమైనవీ, దీర్ఘకాలికమైనవీ మార్కెటు పరిస్థితులను తెలుపుతుండడమే కాకుండ, షేర్లు, వెండి, బంగారం, కాటన్, నూనెవిత్తులు మొదలైన వాటి క్రయవిక్రయముల గురించి అమూల్యమైన సమాచారమును తెలియచేస్తుంటాము.
మెయిలులో రు.18/— ఎయిర్ మెయిలులో రు. 30
ఉచితంగా పంపుతాము. దయచేసి జాబులు ఇంగ్లీషు...
జవార్‌మల్ గులాబ్‌చంద్
పో. బా. నం. 1883, బొంబాయి-1.
Phones. 253024, 252360, 253734. Grams: 'MANASGANGA'.



మూలవ్యాధికి ఆపరేషన్ అవసరంలేదు



"హార్‌సోమా" (HARSOMA) ఇది శుద్ధ ఆయుర్వేద వనస్పతి ఇన్య మలామాగావుండును. దీన్ని వుపయోగించినందువల్ల వేలమంది ప్రజలు మూలవ్యాధి ఆపరేషన్ లేకుండానే వదులుకున్నారు. మూలవ్యాధి మూలంగా దుస్సహమైన బాధ ననుభవించు రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అనేక కష్టాలననుభవిస్తున్నారు. అందువల్ల జీర్ణకోశం సరిగా పని చేయక వచ్చేబాధలు, తలదివశ సాగడం, ఉబ్బరం, రక్తస్రావం, దురద మొదలగునవి లేకుండా నిలిచిపోవును. మరియు చల్లబరచును. దీన్ని సేవించిన కొన్ని రోజులకే ఆపరేషన్ లేక వెంటనే గుణం కనిపించును.
వెల: 5 రూపాయలు. తపాలా ఖర్చు ప్రత్యేకం.
ఉత్తర ప్రత్యుత్తరములు హిందీ లేక ఇంగ్లీషులో జరపండి.
వి.పి. లకు: మధుసూదన & కంపెని, పి.బి. 91, జామ్‌నగర్, సౌరాష్ట్ర.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswar Rao.